లక్కీ Anniversary by Kalyan Padala

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

లక్కీ Anniversary by Kalyan Padala

విశాఖపట్నం 3-1-2026 శనివారం సిటీ సంపుటి 52 . సంచిక 144

రూ. 6-50 పేజీలు 16 www.eenadu.net

Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



(c) eenadu

సెల్‌టవర్లూ.. నిఘా నేత్రాలే!

రణంబడి గ్రామంలో సెల్‌టవర్‌కు అమర్చిన సీసీ కెమెరాలు

మన్యం.. సున్నితమైన ప్రాంతం కావడంతో శాంతి భద్రతల పరిరక్షణకు నిఘా విభాగం అధికారులు అనేక ఆధునిక యంత్ర పరికరాలను వినియోగిస్తున్నారు. ఏజెన్సీలో గంజాయి సాగు, రవాణాతోపాటు మావోయిస్టు కదలికలను గుర్తించేందుకు డ్రోన్ కెమెరాలు ఉపయోగిస్తున్నారు. దీంతోపాటు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రదేశాల వద్ద సీసీ కెమెరాలను అమర్చేవారు. తాజాగా ఏజెన్సీలో సమాచార వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు సెల్ టవర్లు ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నారు. అల్లూరి జిల్లావ్యాప్తంగా సుమారు 1,560 సెల్‌టవర్లను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. నిఘా విభాగం అధికారులు ఈ టవర్లను సైతం వినియోగించుకుంటున్నారు. ఈ టవర్లకూ సీసీ కెమెరాలను అమరుస్తున్నారు. ఆయా గ్రామాల్లో కదలికలు, అపరిచిత వ్యక్తుల సంచారం వంటి అంశాలు ఇందులో నిక్షిప్తమవుతున్నాయి. సెల్ టవర్లకు అమర్చిన కెమెరాలు గ్రామాల్లో డేగ కన్నులా ఉంటూ.. ప్రజలకు రక్షణగా నిలుస్తున్నాయి.

– పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

వలిసెపూలకు తెరల రక్షణ

వలిసె పూలు.. తేనెటీగలది విడదీయరాని అనుబంధం. తేనె దిగుబడులు వలిసె పూలపైనే ఆధారపడి ఉంటాయి. ఈ పూలపై తేనెటీగలు వాలి అందులోని మకరందాన్ని సేకరిస్తుంటాయి. ఆహారాన్వేషణలో భాగంగా తేనెటీగలు పువ్వులపై వాలడం వల్ల పరపరాగ సంపర్కం జరిగి ఫలదీకరణ, దిగుబడులు పెరుగుతాయి. చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం శాస్త్రవేత్తలు వలిసెసాగుపై జాతీయ స్థాయి ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా సేకరించిన సుమారు 3 వేల రకాల విత్తనాలపై ఇక్కడ పరిశోధనలు నిర్వహిస్తున్నారు. తేనెటీగల వల్ల పరిశోధనలకు విఘాతం కలగకుండా కొత్తరకాల అన్వేషణ, వంగడాల అభివృద్ధికి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన క్షేత్రాల్లో కొన్ని రకాల వలిసె విత్తనాలను సంరక్షిస్తున్నారు. ఆ క్షేత్రాల్లోకి తేనెటీగలు ప్రవేశించకుండా ప్రత్యేకంగా తెరలను అమర్చారు. ఈ విషయం తెలియని కొందరు వలిసెల పూలకు దోమతెరలు కట్టారేమిటని అనుకుంటున్నారు.

– చింతపల్లి, న్యూస్‌టుడే

శిక్షణ.. స్వీయ రక్షణ

పీఎం ఉషా కార్యక్రమంలో భాగంగా అరకులోయ ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు స్వీయ రక్షణపై శిక్షణను శుక్రవారం ప్రారంభించారు. శిక్షకులు పాండు, సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థినులకు నెలరోజులపాటు ఈ శిక్షణ అందించనున్నట్లు ప్రిన్సిపల్స్ నాయక్, చలపతిరావు తెలిపారు. పాడేరు డిగ్రీ కళాశాల పరిధిలోని పీఎం ఉషా నిధులను శిక్షణకు కేటాయిస్తున్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్ట్ అధికారులు నాగబాబు, బాలరాజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. – అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే

ఆమెకు ఆర్థిక భరోసా!

గర్భిణి వివరాలు నమోదు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మాతృమూర్తులను ఆర్థికంగా ఆదుకోవాలనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయి. గర్భిణుల ప్రసవ ఖర్చులకు ప్రధాన మంత్రి మాతృవందన యోజన (పీఎంఎంవీవై) పేరుతో ఆర్థిక సాయం చేస్తోంది. గర్భిణుల ప్రసవ సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండటంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంపు, మరణాల సంఖ్య తగ్గింపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. అర్హత కలిగిన మహిళలు పేర్లను నమోదు చేసుకుంటే ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. తొలిసారి గర్భం దాల్చిన మహిళ అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలి. మొదటి కాన్పులో రూ.5 వేలు నేరుగా మహిళ ఖాతాలో జమ చేస్తారు. గర్భం దాల్చిన తర్వాత పేరు నమోదు చేసుకుంటే రూ. వెయ్యి, ఆరు నెలల పరీక్షలు చేయించుకున్నప్పుడు రూ.2 వేలు ఇస్తారు. రెండో కాన్పులో ఆడబిడ్డ పుడితే రూ.6 వేలు పొందే అవకాశం ఉంది.

అంగన్‌వాడీలదే బాధ్యత: గతంలో గర్భిణుల నమోదు నుంచి వారికి సాయం అందించే బాధ్యతను వైద్య ఆరోగ్యశాఖ చేపట్టేది. ప్రస్తుతం స్త్రీ శిశు సంక్షేమశాఖ బదలాయించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణుల పేర్ల నమోదు బాధ్యతను కార్యకర్తలకు అప్పగించారు. డుంబ్రిగుడ మండలవ్యాప్తంగా 158 మంది గర్భిణులు సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు.

అర్హు లందరికీ అందిస్తాం: ప్రతి గర్భిణికి పీఎంఎంవీవై లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నాం. క్షేత్రస్థాయిలో గిరిజన మహిళల బ్యాంకు ఖాతాలకు ఈ-కేవైసీ చేయకపోవడంతోపాటు చరవాణులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటిని అధిగమించి అర్హులైన గర్భిణులకు సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. – ఎస్తేరురాణి, సీడీపీవో

అక్రమాలకు రామ్‌రామ్‌జీ!

ఉపాధి హామీలో సమూల మార్పులు

అల్లూరి జిల్లాలో వివరాలిలా..

- జాబ్‌కార్డులు: 2.59 లక్షలు
- వేతనదారులు: 4.95 లక్షల మంది
- యాక్టివ్ జాబ్‌కార్డులు: 2.21 లక్షలు
- యాక్టివ్ వేతనదారులు: 4.06 లక్షల మంది
- ప్రస్తుతం పనికి హాజరవుతున్నవారు: 24,991 మంది
- అల్లూరి జిల్లాలో మొత్తం రికవరీ: రూ.73.25 లక్షలు
- సామాజిక తనిఖీల్లో గుర్తించిన అక్రమాలు: సుమారు రూ. 6.5 కోట్లు

పాడేరు, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ పథకం.. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్(వీబీజీరామ్‌జీ) పథకంగా మారింది. దీంతోపాటు పథకంలో అమల్లో కేంద్ర ప్రభుత్వం సమూల మార్పులు చేస్తూ.. కొత్త చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. మార్గదర్శకాలను జిల్లాల వారీగా జారీ చేయాలని రాష్ట్రాల సీఎస్‌లకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. తద్వారా ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని స్పష్టం చేసింది.

అవినీతికి అడ్డుకట్ట: ఉపాధి హామీ పథకంలో అక్రమాలు అనేకం. చేయని పని చేసినట్లు మస్టర్లు వేయడం, నాయకులు అనుకూలమైన పేర్లు ఆన్‌లైన్‌లో చేసి వారి ఖాతాల్లో వేతనాలు జమ చేయడం. ఎంతో కొంత వారికిచ్చి మిగిలిన మొత్తాన్ని కాజేయడం. యంత్రాలతో గోతులు తీసి, మనుషులతో నగిషీలు చెక్కించి పలుగు, పారతో పనిచేసినట్లు చిత్రాలు తీసి, రూ.కోట్లలో స్వాహా చేశారు.

● ఇకనుంచి మస్టర్లు, వివరాలను రియల్ టైమ్‌లో జియోట్యాగ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఇప్పటికే శ్రామికుల జాబ్‌కార్డులతో ఈ-కేవైసీని అనుసంధానించారు. పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం శ్రామికుల ఫొటోలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఎవరైనా బినామీ పేర్లతో హాజరువేసినా, ఫొటోలు తీసినా ప్రత్యేక యాప్ గుర్తించి తిరస్కరిస్తుంది. కొత్త చట్టం నిబంధనలపై గ్రామాల్లో విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో విస్తృతంగా ఈ పథకంపై అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.

పనసపుట్టుపై పాలనురగ

ప్రకృతి అందాలకు నిలయం మన్యం. దీనికితోడు చలికాలంలో దట్టంగా కురిసే మంచు తోడైతే అందాన్ని మాటల్లో వర్ణించలేం. పాల సంద్రంలాంటి మంచు అందాలతో డుంబ్రిగుడ మండలం బోడికొండ పర్యాటకులను ఆకట్టుకుంటోంది. దాపరాయి జలవిహారికి కిలోమీటరు దూరంలో.. పాడేరుకు వెళ్లే రహదారిని ఆనుకుని పనసపుట్టు మోడల్ కాలనీ సమీపంలో ఇది ఉంది. ట్రెకింగ్‌కు ఈ కొండ అనుకూలంగా ఉంటుందని స్థానికులు తెలిపారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

ఆహ్వానిస్తోంది 'అమీబా'

అందాలకు నిలయమైన అరకులోయ సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఆతిథ్యం అందించేందుకు అమీబా కాటేజీలు అందుబాటులోకి వచ్చాయి. అరకులోయలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలోని మయూరి హిల్ రిసార్ట్స్ ఆవరణలో అమీబా కాటేజీలు చాలా కాలంగా శిథిలావస్థకి చేరి నిరుపయోగంగా ఉన్నాయి. పర్యాటకశాఖ అధికారులు వీటికి మరమ్మతులు చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. 12 కాటేజీలు అందుబాటులోకి వచ్చాయి. – అరకులోయ, న్యూస్‌టుడే

ఆగలేదు.. ఆపలేదు!

కొత్త ఎత్తుగడలతో గంజాయి రవాణా

ఈనాడు డిజిటల్, పాడేరు

జిల్లాలో గంజాయి అక్రమ రవాణాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడలేదు. పోలీసులు జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు పెట్టి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నా.. అక్రమార్కులు కొత్త ఎత్తుగడతో దందా సాగిస్తున్నారు. అక్రమ రవాణా, క్రయవిక్రయాలు, వినియోగించే వారిపై ప్రత్యేక నిఘాపెట్టి.. ఎప్పటికప్పుడు నివారణ చర్యలు తీసుకుంటున్నా ఆశించిన స్థాయిలో మార్పు కనిపించడం లేదు.

యువకులే అధికంగా గంజాయి రవాణా ఊబిలో కూరుకుపోతున్నారు. జల్సాలకు అలవాటు పడి.. అధికంగా డబ్బు వస్తుందన్న ఆశతో.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మరీ గంజాయి తరలిస్తున్నారు. ఒడిశా నుంచి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలమీదుగా తరలిస్తున్నారు. ఒడిశాలో కేజీ రూ. 5 వేల నుంచి రూ. 6 వేల మధ్య కొనుగోలు చేసి.. వారి స్వస్థలాల్లో కేజీ రూ. 25 వేలకు అమ్ముతున్నారు. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చి.. రోడ్డు, రైలు మార్గాల ద్వారా రవాణా చేస్తున్నారు. కొద్దిరోజుల నుంచి దందాతీరు మారింది. పోలీసుల కళ్లుగప్పేందుకు మహిళలతో రవాణా చేయిస్తున్నారు.

- గత రెండేళ్లలో జిల్లాలో కేసులు: 290
- పట్టుబడిన మాదక ద్రవ్యాలు: 17 వేల కేజీలు
- నిందితులు: 312 మంది

ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో (ఏఓబీ) దేశంలో ఎక్కడా లభించని శీలావతి రకం పండుతుంది. దేశవిదేశాల్లో దీనికి మంచి డిమాండ్ ఉంది. దీంతో ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠాలు.. ఏజెన్సీ బాటపడుతున్నాయి. ఏజెన్సీకి దగ్గరగా ఉన్న నర్సీపట్నాన్ని ఆసరాగా చేసుకుని దందా సాగిస్తున్నారు. ఇటీవల విజయనగరం జిల్లా సంతకవిటి మండలానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గాదె రేణుక నర్సీపట్నంలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని బృందంగా ఏర్పరుచుకున్నారు. ఈమె నెట్‌వర్క్ రాష్ట్రాలు దాటి విదేశాలకు చేరింది. ఏజెన్సీలో గంజాయి కొనుగోలు చేసి.. కర్ణాటక, తమిళనాడుతోపాటు శ్రీలంకకు కూడా సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

శిక్షలు	
ఆస్తుల జప్తు	6
మరణ శిక్ష	1
జీవిత ఖైదు	2
20 ఏళ్ల జైలు	2
పదేళ్ల జైలు	10

దొరికితే కఠిన చర్యలు

జిల్లాలో సంకల్పం పేరుతో అవగాహన కార్యక్రమాలు, సదస్సులు పెడుతున్నాం. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాలో పట్టుబడిన వారికి చట్టప్రకారం కఠిన చర్యలుంటాయి. గంజాయి రవాణా చేస్తున్నట్లు ఎవరికైనా తెలిస్తే.. సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

– తుహిన్‌సిన్హా, ఎస్పీ, అనకాపల్లి

సంప్రదాయ వైద్యానికి ఊపిరి

చింతపల్లిలో సేవలందిస్తున్న హోమియో వైద్యుడు

చింతపల్లి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో సంప్రదాయ వైద్యచికిత్సకు కూటమి ప్రభుత్వం ఊపిరిలూదింది. ఇంతకాలం నిధుల్లేక నిద్రాణ స్థితిలో ఉన్న ఆయుష్ విభాగానికి తాజాగా ఏకంగా రూ. 112.08 కోట్ల నిధులను మంజూరు చేసింది. దీంతో ఈ వైద్య సేవల కోసం ఎదురుచూస్తున్న వారికి మేలు జరగనుంది.

వైద్య, ఆరోగ్యశాఖలో ఆయుష్ విభాగానికి ఒక ప్రత్యేకత ఉంది. దీని పరిధిలో ఆయుర్వేద (ఎ), యోగ (వై), యునాని (యు), సిద్ధ వైద్యం (ఎస్), హోమియోపతి (హెచ్) సేవలు అందిస్తారు. ఇంగ్లిష్ వైద్యవిధానంతో ఆశించిన ఫలితాలు లభించని వారు ఈ ప్రత్యామ్నాయంగా వీటిపై మొగ్గు చూపుతున్నారు. గత ప్రభుత్వం ఈ విభాగాలను పూర్తిగా గాలికొదిలేసింది. వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయలేదు. ఆసుపత్రి భవనాల నిర్మాణం వంటివి చేపట్టకపోగా ఉన్న భవనాలకు కనీసం మరమ్మతులు చేపట్టకపోవడంతో అల్లూరి జిల్లాలో చాలా చోట్ల శిథిలావస్థకు చేరుకున్నాయి.

■ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ ఆయుష్ విభాగానికి పునరుజ్జీవం వచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లాతోపాటు శ్రీకాకుళం, ఎన్టీఆర్, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఆసుపత్రులకు నిధులిచ్చింది. దీంతోపాటు ఆయా ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టులు భర్తీ చేసింది.

■ జిల్లావ్యాప్తంగా ఆయుష్ విభాగంలో పలు డిస్పెన్సరీలున్నాయి. వాటిలో కొయ్యూరు మండలం ఆడాకుల, అరకులోయ డుంబ్రిగుడ, పెదబయలు గంపరాయి మండలం తదితర చోట్ల ఆయుర్వేద ఆసుపత్రులున్నాయి. పాడేరు, సీలేరు, తాజంగి ప్రాంతాల్లో హోమియో ఆసుపత్రులున్నాయి.

■ ఆయుష్ వైద్యానికి సంబంధించిన భవనాలు చాలాచోట్ల వినియోగంలో లేవు. చింతపల్లి మండలం తాజంగి, సీలేరులో ఇలాంటి పరిస్థితులున్నాయి. దీంతో దాదాపు అన్ని మండలాల్లోనూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే తాత్కాలికంగా ఆయుష్ విభాగాలు కొనసాగిస్తున్నారు.

హోమియో వైద్యానికి ఆదరణ : హోమియో వైద్యానికి ఇప్పుడిప్పుడే మళ్లీ ఆదరణ పెరుగుతోంది. తాజంగిలో ఆసుపత్రి భవనం పూర్తిగా శిథిలమైంది. దీంతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోనే సేవలను అందిస్తున్నాం. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలున్న రోగులు అధికంగా వస్తున్నారు. మధుమేహం, రక్తపోటు, కీళ్లవాతం వంటి సమస్యలకు హోమియోలో మంచి చికిత్స అందుబాటులధుంది. రానున్న రోజుల్లో ఈ విభాగాలకు సొంత భవనాలు సమకూరతాయి.

– డాక్టర్ ఉదయ సందీప్, హోమియో వైద్యాధికారి, తాజంగి

నేనేం పాపం చేశానమ్మా?

ఆసుపత్రి మరుగుదొడ్డిలో మృత శిశువు

అరకులోయ, న్యూస్‌టుడే: అమ్మ ఒడిలో హాయిగా నిద్రపోవాల్సిన ఆ పసిపాప.. ఆసుపత్రి మరుగుదొడ్డిలో ప్రాణం లేకుండా కనిపించింది. కళ్లు తెరిచి ప్రపంచం చూడకముందే ప్రపంచాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయింది. నా పుట్టుక పాపమా అంటూ తల్లడిల్లుతూ ప్రాణాలొదిలింది. నవమాసాలు మోసి కన్న బిడ్డని ఓ తల్లి ఇలా వదిలేసింది. పురిటినొప్పులకు ఓర్చి.. బిడ్డకు జన్మనివ్వడమంటే చావు చివర అంచులు వరకు చేరుకోవడమే. అలా ప్రసవించిన బిడ్డను ఆసుపత్రి మరుగుదొడ్డిలో వదిలేసింది. అరకులోయ ప్రాంతీయ వైద్యకేంద్రంలోని మరుగుదొడ్లో పసికూన మృతదేహం కలకలం రేపింది. మరుగుదొడ్డిని శుభ్రం చేసేందుకు శుక్రవారం ఉదయం పారిశుద్ధ్య సిబ్బంది వెళ్లగా.. మరుగుదొడ్డి కప్పులో కాళ్లు మాత్రమే కనిపించేలా మృతదేహం కనిపించింది. అప్పుడే పుట్టిన ఆడబిడ్డగా వైద్యకేంద్రం సిబ్బంది గుర్తించారు. తమ ఆసుపత్రిలో జన్మించిన బిడ్డ కాదని వైద్యాధికారి రాము తెలిపారు. సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నామన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

రైతుల గౌరవం పెంచిన సీఎం

పాడేరు, న్యూస్‌టుడే: రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందించి అన్నదాతల గౌరవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచారని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లావ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి రైతులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఇరడాపల్లి పంచాయతీ లాడపుట్టు గ్రామంలో తహసీల్దార్ అరుణ్ చంద్ర అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఈశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో ఉన్న పాసుపుస్తకాలను కూటమి ప్రభుత్వం రద్దు చేసి కొత్తగా ముద్రించిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రైతుల భూములు కొట్టేసేందుకు నాటి సీఎం జగన్ వ్యూహం పన్నారని ఆరోపించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెదేపా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బొర్రా విజయరాణి, పాడేరు నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి కుమారి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరమణ, తెదేపా మండల అధ్యక్షులు రేగం కొండబాబు, లగిశపల్లి సర్పంచి పార్వతమ్మ, ఎంపీటీసీ రాంబాబు, వెంకటకుమారి, అల్లంగి సుబ్బాలక్ష్మి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పాసుపుస్తకం పంపిణీ చేస్తున్న ఈశ్వరి, తెదేపా నాయకులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు యాదవ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' యాదవ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జనవరి 03న), రేపు (ఆదివారం, జనవరి 04న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✦ మరిన్ని వివరాలకు 91549 18858, 80080 01616 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, విశాఖపట్నం

జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

విద్యార్థితో ప్రిన్సిపల్ మూర్తి, కోచ్ శ్రీనివాస్

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ గిరిజన సంక్షేమ గురుకుల క్రీడా పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పీఎస్ఎన్ మూర్తి తెలిపారు. పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న చోడి లక్ష్మయ్య ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఈనెల 4 నుంచి నిర్వహిస్తున్న 69వ ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థిని ప్రిన్సిపల్ మూర్తి, కోచ్ శ్రీనివాస్ అభినందించారు.

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలెంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్
రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే
ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255, 9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే ప్రతీ ఆదివారం శెలవు

పర్యాటకం అదిరింది.. ఆదాయం పెరిగింది!

ఈనాడు, విశాఖపట్నం

విశాఖ, అరకు పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల తాకిడి పెరిగింది. పర్యాటక శాఖకు ఆదాయం ఆశించిన స్థాయిలో పెరిగింది. గత ఏడాది ఇదే సీజన్‌కు డివిజన్ నుంచి రూ.8 కోట్లు వస్తే ఈసారి రూ.9 కోట్లకుపైగా వచ్చింది. కొవిడ్-19 తర్వాత ఒక సీజన్‌లో విశాఖ డివిజన్‌కు ఆదాయం ఈ స్థాయిలో రావడం ఇదే మొదటిసారి.

▮ విశాఖలో పర్యాటక ప్రాంతాలకు అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలు కీలకం. రాష్ట్రం నుంచే కాకుండా...ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్రాల నుంచి ఎక్కువగా వస్తారు. సందర్శకుల్లో చాలా మంది పర్యాటకాభివృద్ధి సంస్థ రిసార్టుల్లో ఉండేందుకు ఆసక్తి చూపారు. గత డిసెంబరులో దాదాపు అన్ని రోజుల్లోనూ విశాఖ, అరకు, అనంతగిరిలోని గదులు నిండిపోయాయి. ▮ విశాఖలో అప్పూఘర్ హరితా హోటల్‌ను పునరుద్ధరించిన తర్వాత ఆక్యుపెన్సీ బాగా పెరిగింది. గత ఏడాది అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో రూ.14.61 లక్షల ఆదాయం వస్తే ఈ ఏడాది ఈ మూడు నెలల్లో రూ.1.46 కోట్లు వచ్చింది. అరకులోని మయూరి రిసార్టు నుంచి గత ఏడాది రూ.1.34 కోట్లు వస్తే ఈ ఏడాది రూ.1.68 కోట్లు వచ్చింది.

బొర్రా గుహల వద్ద పర్యాటకుల సందడి

ప్రత్యేక ప్యాకేజీలపై దృష్టి: పర్యాటకుల నుంచి ఏపీటీడీసీ హోటళ్లకు డిమాండ్ పెరిగింది. పర్యాటక ప్రాంతాల్లో సాహస విన్యాసాలను ప్రారంభిస్తున్నాం. రుషికొండ బీచ్‌లో జల క్రీడలతో పాటు విహంగ వీక్షణకు పారామోటరింగ్ నిర్వహిస్తున్నాం. టూర్ ప్యాకేజీలకు సంబంధించి కొత్త బస్సులు తీసుకుంటే ఆదాయం మరింత పెరుగుతుంది. దానిపై దృష్టిసారిస్తున్నాం.

– జి.జగదీష్, డీవీఎం, ఏపీటీడీసీ

ఆదాయం ఇలా (రూ.లక్షల్లో-అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలకు)

యూనిట్	2024-25	25-26
ఏపీటీడీసీ హోటళ్లు	465	588
బొర్రా గుహలు	277	236
జల క్రీడలు	48.71	58.4
ప్యాకేజీలు	46.92	3.23

అర్జీదారులకు భరోసా కల్పించండి

పాడేరు, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో పరిశీలించి వినతులకు పరిష్కారం చూపాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ అధికారులకు సూచించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఆర్డీవో లోకేశ్వరరావుతో కలిసి వినతులు స్వీకరించారు. పీవో మాట్లాడుతూ.. అర్జీదారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్న భరోసా కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ 79 వినతులు వచ్చాయి. వీటిలో రహదారులు, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు భవనాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఇళ్ల మంజూరుకు సంబంధించినవే ఉన్నాయి. పెదబయలు మండలం జామిగుడ పంచాయతీలోని తారాబు జలపాతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ఆ గ్రామానికి చెందిన రాముడు వినతిపత్రం అందజేశారు. హుకుంపేట మండలం పాతకోట పంచాయతీకి చెందిన పాంగి వెంకటరమణ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. పాడేరు, హుకుంపేట, పెదబయలు మండలాల్లో ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు, పింఛన్లు మంజూరు చేయాలని ఆదివాసీ మహాసభ సభ్యురాలు ధనలక్ష్మి కోరారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో శ్రీపూజ, ఇన్‌ఛార్జి ఆర్డీవో లోకేశ్వరరావు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU THE Ec WAY CLASSIFIEDS
పదవీ విరమణ
జన్మదిన శుభాకాంక్షలు
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

5న 'ఈఎస్ఎల్' ఫైనల్ పోరు

▲ అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్న జట్లు

▲ ఆసక్తిగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025'

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు- ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు- స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' టోర్నీలో ఫైనల్ పోరు సోమవారం (ఈనెల 5న) జరగనుంది.

▲ జూనియర్స్ విభాగంలో విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) కళాశాల జట్టుతో క్రైస్ట్ జూనియర్ కళాశాల జట్టు తలపడనుంది. మహిళా విభాగంలో ఆదిత్య డిగ్రీ కళాశాల (గోపాలపట్నం) జట్టుతో విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల జట్టు పోటీ పడనుంది. సీనియర్స్ విభాగంలో ఫైనల్‌కు చేరిన గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టుతో.. శనివారం జరిగే సెమీస్‌లో గెలుపొందే జట్టు ఆడనుంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల్లో ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు బౌలర్ జి.సురేష్ (4 వికెట్లు) 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా ఎంపికయ్యాడు.

▲ డాక్టర్ లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాల 'వర్సెస్' శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల (సీనియర్స్): తొలుత డాక్టర్ లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. జట్టులో జీవీఎస్‌డీ.మణికంఠ 30, సీహెచ్.శ్రావణ్‌కుమార్ 10 పరుగులు చేశారు. శ్రీ కశ్యప్ జట్టు బౌలర్లు జి.శ్రీకర్ రెండు వికెట్లు తీయగా, నాయుడు, సతీష్ చెరో వికెట్ తీశారు. తర్వాత శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల జట్టు 9.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసింది. జట్టులో సుదీర్ 17, ఎన్.సతీష్ 16, శ్రీకర్ 10 పరుగులు చేశారు. బుల్లయ్య జట్టు బౌలర్లు నిశ్వస్ రెండు వికెట్లు, శ్రీవర్ధన్ ఓ వికెట్ తీశారు.

గెలుపొందిన శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల జట్టు (సీనియర్స్)

విజయం సాధించిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ-పాలిటెక్నిక్ (జూనియర్స్)

▲ విశాఖ పాలిటెక్నిక్ కళాశాల 'వర్సెస్' సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాల (జూనియర్స్): మొదట సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 59 పరుగులు చేసింది. జట్టులో జి.అంజికుమార్ 26, బి.భరత్ 10 పరుగులు చేశారు. విశాఖ పాలిటెక్నిక్ కళాశాల బౌలర్లు నరేష్, జగదీష్, హేమసుందర్ తలో వికెట్ తీశారు. అనంతరం విశాఖ పాలిటెక్నిక్ జట్టు 9 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 62 పరుగులు చేసింది. జట్టులో ఎ.బాలభద్ర 22, జి.పవన్‌సాయి 10 పరుగులు చేశారు. సాంకేతిక జట్టు బౌలర్లు ప్రవీణ్ 2 వికెట్లు, భరత్, శ్రీనివాస్ చెరో వికెట్ తీశారు.

▲ అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ 'వర్సెస్' ఆంధ్ర మెడికల్ కళాశాల (సీనియర్స్): అనిల్ నీరుకొండ జట్టు 10 ఓవర్లలో 72 పరుగులు చేసి ఆలౌటైంది. జట్టులో డి.అనిల్‌కుమార్ 17, కె.హరికృష్ణ 16 పరుగులు చేశారు. ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు బౌలర్లు జి.సురేష్ 4, యోగేంద్ర 3, దివ్యాన్షు 2 వికెట్లు తీశారు. తర్వాత ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు 8 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేసింది. జట్టులో బి.అంబేద్కర్, బి.వేణుగోపాల్ చెరో 22 పరుగులు చేశారు.

గెలుపొందిన ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు (సీనియర్స్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

జి.సురేష్ (4 వికెట్లు)

నేటి మ్యాచ్ (03-01-26)

▲ **ఉదయం 8 గంటలకు :** ఆంధ్ర మెడికల్ కళాశాల × శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల (సీనియర్స్)

04.01.26 ఆదివారం మ్యాచ్‌లు లేవు

05-01-26న జరిగే ఫైనల్ మ్యాచ్‌లు

▲ **ఉదయం 8 గంటలకు :** విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) × క్రైస్ట్ జూనియర్ కళాశాల(జూనియర్స్)

▲ **10 గంటలకు :** ఆదిత్య డిగ్రీ కళాశాల(గోపాలపట్నం)× విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (మహిళల విభాగంలో..)

▲ **మధ్యాహ్నం 12 గంటలకు :** గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు × శనివారం జరిగే మ్యాచ్‌లో విజేత జట్టు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life
Gift Partner
KL UNIVERSITY
Regional Sponsor
GGU
GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner
ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

బలరామావతారంలో దర్శనం

గోవిందరాజ స్వామి

సింహాచలం, న్యూస్‌టుడే: భక్త బాంధవుడైన సింహాద్రినాథుడు బలరామావతారంలో అనుగ్రహించారు. సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా రాపత్తు వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం అప్పన్న స్వామి గ్రామ తిరువీధి వేడుక వైభవోపేతంగా జరిగింది. అర్చకులు గోవిందరాజ స్వామిని హలాయుధంతో బలరాముడిగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. వేదమంత్ర పారాయణలు, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ సింహగిరి మాడవీధుల్లో దేవదేవుడి తిరువీధి శోభాయమానంగా నిర్వహించారు. భక్తజనం స్వామిని దర్శించుకుని గోవింద నామస్మరణ చేశారు.

అంతర్జాతీయ వేదికపై సత్తా..

ఛాంపియన్‌ట్రోఫీ, షీల్డ్‌తో పడాల సాంబశివ

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం మండలం టి.అర్జాపురానికి చెందిన బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పడాల సాంబశివ భారత జట్టు తరఫున సౌత్ ఆసియా ఇంటర్నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆడి సత్తాచాటాడు. ఈ పోటీలు డిసెంబరు 27, 28, 29 తేదీల్లో బిహార్ రాజధాని పట్నాలో జరిగాయి. ఇండియాతోపాటు నేపాల్, భూటాన్, శ్రీలంక దేశాలకు చెందిన నాలుగు జాతీయ జట్లు పాల్గొన్నాయి. కేరళ, బిహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పది మంది క్రీడాకారులు జట్టులో ఉన్నారు. సాంబశివను టి.అర్జాపురం ఉన్నత పాఠశాల పూర్వ పీడీ రమేష్‌నాయుడు, గ్రామస్థులు శుక్రవారం అభినందించారు.

నైపుణ్యాలే ఉపాధికి వారధి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యకు నైపుణ్యాలు తప్పక నేర్చుకుంటే ఉపాధికి మార్గం సుగమం అవుతుందని హిందుస్థాన్ షిప్‌యార్డు షిప్‌బిల్డింగ్ డైరెక్టర్ కెప్టెన్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. విశాఖపట్నం సెమ్స్‌లో శుక్రవారం పార్వతీపురం-మన్యం జిల్లా నిరుద్యోగ యువతకు శిక్షణ తరగతులను ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించి మాట్లాడారు. ఐటీఐ వెల్డింగ్ ట్రేడు పూర్తయిన వారికి సమగ్ర తర్ఫీదు, ప్రాక్టికల్స్ పరిజ్ఞానాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్ (సెమ్స్)లో ఆధునిక ల్యాబ్ సదుపాయంతో ఉచితంగా మూడు నెలల శిక్షణను తమ సీఎస్సార్ నిధులతో ఇస్తుండటం శుభ పరిణామమన్నారు. సంస్థ సీవోవో కమాండర్ (ఆర్) గోపీకృష్ణ శివ్వం మాట్లాడుతూ ఈ బ్యాచ్‌లో మరింత మంది నిరుద్యోగ యువత కోసం ఈనెల 5వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సెమ్స్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో షిప్‌యార్డు చీఫ్ జనరల్ మేనేజర్ డి.శ్రీనివారావు, ఏజీఎం ఐ.బేగ్, డీజీఎం వి.ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షిప్‌యార్డు (షిప్‌బిల్డింగ్) డైరెక్టర్ కెప్టెన్ వెంకటేశ్వర్లు

JOBS

ఒమెగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

పరిశుభ్ర గ్రామాలే లక్ష్యం

సీలేరు, న్యూస్‌టుడే: గ్రామాలను శుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టనున్నట్లు ఎంపీడీవో రమణబాబు చెప్పారు. మండలంలోని 16 పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రింతాడ పంచాయతీ ఏబులం, దుశ్చరిపాలెంలో తుప్పల తొలగింపు కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. డిప్యూటీ ఎంపీడీవో జగదీష్, కార్యదర్శి అరుణ్‌కుమార్, ఉప సర్పంచి సోమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారాయుడిపేట కల్వర్టు కష్టాలకు త్వరలో తెర

దేవరాపల్లి, న్యూస్‌టుడే : కృష్ణారాయుడుపేట కల్వర్టు కష్టాలకు త్వరలో తెరపడనుంది. దేవరాపల్లి-విశాఖ మార్గంలో మహానగరపాలక సంస్థకు రైవాడ నుంచి తాగునీటిని సరఫరా చేసే కాలువపై కృష్ణారాయుడుపేట వద్ద కల్వర్టు నిర్మించారు. భారీ వాహనాలు అధికంగా రాకపోకలు సాగించడంతో ఇది కుంగిపోయింది. ప్రస్తుతం దీనిపై నుంచి ద్విచక్ర వాహనాలు, కార్లు మినహా మిగతా వాహనాల రాకపోకలను నిషేధించారు. బస్సులు నిలిపివేయడంతో దేవరాపల్లి, అనంతగిరి, వేపాడ, కె.కోటపాడు తదితర మండలాలకు చెందిన ప్రయాణికులు కొత్తవలస మీదుగా విశాఖ, విజయనగరం తదితర ప్రాంతాలకు చేరుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వచ్చింది. ఈ కల్వర్టు కుంగక ముందు, కుంగిన తరువాత ప్రయాణికులు పడుతున్న కష్టాలపై 'ఈనాడు' పలుసార్లు కథనాలు ప్రచురితం చేసింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడానికి కీలకపాత్ర పోషించారు. ఈ కల్వర్టు జీవీఎంసీ కాలువపై ఉండటంతో మేయరు పీలా శ్రీనివాసరావు, కమిషనరు కేతన్ గార్గ్‌ని ఎమ్మెల్యే కలిసి పరిస్థితిని వివరించారు. స్పందించిన మేయరు జీవీఎంసీ జనరల్ ఫండ్ నుంచి కల్వర్టు నిర్మాణానికి రూ. 91 లక్షలు మంజూరుకు ప్రతిపాదించడంతో కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

నిర్మాణంలోనున్న కల్వర్టు

శరవేగంగా నిర్మాణ పనులు: కల్వర్టు నిర్మాణ పనులకు నగర మేయరు శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు నవంబరు 25న శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఈ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. విశాఖకు తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా అదనంగా పైపులు వేసి నీటిని మళ్లించే పనులు చేపట్టారు. దీంతో పాటు పని పూర్తయ్యే వరకు కార్లు, ద్విచక్ర వాహనాలు తిరగడానికి వీలుగా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేశారు. ఓ వైపు మంచినీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా మరో పక్క వాహనాల రాకపోకలు యథావిధిగా సాగించేందుకు వీలుగా కల్వర్టు పనులు ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నెలాఖరులోగా పూర్తి చేస్తాం : ఈ నెలాఖరులోగా కొత్త కల్వర్టు నిర్మాణం పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. కాలువ మీద 10 మీటర్ల పొడవు, 4 మీటర్ల వెడల్పు కలిగిన స్లాబు కల్వర్టు నిర్మిస్తున్నాం. పనులు పూర్తయ్యేంత వరకు ప్రయాణికులు, వాహనదారులు సహకరించాలని కోరుతున్నాం.

– మురళీకృష్ణ, ఈఈ, జీవీఎంసీ

జాతీయ స్థాయిలోనూ రాణించాలి : అయ్యన్న

జట్టు ప్రతినిధులకు నగదు అందజేస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లోనూ రాణించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని సభాపతి అయ్యన్నపాత్రుడు ఆకాంక్షించారు. హరియాణాలో ఈ నెల 6 నుంచి జరగనున్న జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు హాజరవుతున్న రాష్ట్ర జట్టును పెదబొడ్డేపల్లిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. దాతలు సమకూర్చిన నగదును వారికి అందజేశారు. కృష్ణదేవిపేట పూర్వ విద్యార్థుల సంఘం తరఫున రూ.35 వేలు, డైట్ కళాశాల అధినేత దాడి రత్నాకర్ రూ.50 వేలు క్రీడాకారులకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం అందజేయడం అభినందనీయమన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నర్సీపట్నంలో ఈ నెల 9 నుంచి మూడు రోజులపాటు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు సంబంధించి ప్రచార గోడపత్రికలను జనసేన కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఆసక్తి ఉన్న జట్లు ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 12 గంటల్లోగా 98495 72230, 98495 33983 నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. విజేతగా నిలిచే జట్టుకు రూ. లక్ష నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. నాయకులు అప్పన దొరబాబు, అద్దేపల్లి గణేష్, రాజా, కిరణ్, కృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
వైజాగ్ సర్కిల్ ఆఫీస్ : డి.నెం.9-13-45/2/8/1, 8వ అంతస్తు, ఎమ్‌వివిఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్ : 0891-2526467, సెల్ : 63741 37780, ఇ-మెయిల్ : covizaggad@pnb.bank.in

బ్యాంకు కొరకు ఆవరణ కావలెను

మా బ్రాంచి కార్యాలయము నూతనముగా ఈ దిగువ ప్రదేశము నందు లీజు ప్రాతిపదికపై ఏర్పాటు చేయుటకు చట్టబద్ధ అధికారులచే తగిన అనుమతులతో ఉన్న బాగుగా నిర్మించబడిన వ్యాపార ఆవరణ కొరకు వెంటనే స్వాధీనత చేసికొనుటకు కావలెను. అట్టి ఆవరణ క్రింది అంతస్తు లేదా లిఫ్ట్ సదుపాయంతో గల మొదటి అంతస్తు ప్రాధాన్యత కలిగి తగినంత పార్కింగ్ స్థలము, అక్కడే ఏ.టి.ఎమ్. ఏర్పాటు చేయు సౌకర్యము, 3 ఫేజ్ విద్యుత్ కనెక్షన్ 20 కె.వి.ఏ లోడ్ సామర్థ్యముతో ఉండవలెను.

వ.నెం.	ప్రదేశం	జిల్లా	కార్పెట్ ఏరియా* (చ॥అ॥లలో)
1	రంప చోడవరం	అల్లూరి సీతారామరాజు	1280 నుండి 1700 చ॥అ॥లు

సదరు ఆస్తి యొక్క స్పష్టమైన హక్కు గల భూమి యజమానులు పూర్తి నోటిఫికేషన్ యొక్క వివరములు కొరకు మరియు సంబంధిత నమూనా దరఖాస్తు కొరకు మా వెబ్‌సైట్ **pnb.bank.in** ను దర్శించండి. అప్లికేషన్లు **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ ఆఫీస్,** 8వ అంతస్తు, ఎమ్‌వివిఆర్ వినాయగర్ ప్లాజా, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003 వద్ద **తేదీ: 09-01-2026 సా॥ 04.00 గం॥**ల వరకు మా సర్కిల్ ఆఫీస్ వద్ద కూడా లభించును. **దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరి తేదీ.09.01.2026, సాయంత్రం 5.00 గం॥లోగా సమర్పించవలెను.** నియమనిబంధనలలో ఏవైనా తదుపరి మార్పుల కొరకు దయచేసి **pnb.bank.in** దర్శించండి.

బ్యాంక్ ఎటువంటి బ్రోకరేజ్ చెల్లించదు. ఎటువంటి కారణం తెలుపకుండానే ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను తన స్వంత అభీష్టానుసారం అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంకుకు కలదు.

తేది: 02-01-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- సర్కిల్ హెడ్, వైజాగ్ సర్కిల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (పం.వి), అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆర్.సి.నెం.889/2025 తేది. 30.12.2025

టెండర్ ప్రకటన

అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1. అడ్డతీగల, 2. రంపచోడవరం, 3. రాజవొమ్మంగి, 4. చింతూరు, 5.అరకు, 6. చింతపల్లి, 7. పాడేరు, 8. జి.కే.వీధి, 9. కొయ్యూరు, 10. అనంతగిరి మండలాలలో మండలంకి ఒక యూనిట్‌గా.. 11. డుంబ్రిగూడ, 12. హుకుంపేట మండలాలకు ఒక యూనిట్.. 13. పెదబయలు 14. ముంచంగిపుట్టు మండలాలకు ఒక యూనిట్‌గా "స్వచ్ఛరథం" నిర్వహణ కోసం దరఖాస్తులు అర్హులైన వ్యక్తులు / సంస్థలు / స్క్రాప్ డీలర్స్ / ఆపరేటర్స్ నుండి దరఖాస్తులు అహ్వానించడమైనది. ప్రతి యూనిట్‌కి విడివిడిగా దరఖాస్తులు చేసుకోవాలి.

స్వచ్ఛరథం ఆపరేటర్లుగా దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు కనీసం మూడు (3) సంవత్సరాలపాటు పొడి చెత్త, స్క్రాప్ నిర్వహణ అనుభవం కలిగి ఉండాలని, అలాగే చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగిఉండాలి.

అభ్యర్థులు తన అప్లికేషన్ అవసరమైన పత్రాలతో కలిసి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు (MPDO)లకు నేరుగా అందచేయాలని సూచించారు. ఆయా MPDOలు అందుకున్న అప్లికేషన్లను జిల్లా కార్యాలయానికి సమర్పించాలి.

దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ (టెండర్ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 దినముల లోపు)

● స్క్రాప్ డీలింగ్, ఘనవ్యర్థాల స్వీకరణ. ● స్క్రాప్ డీలింగ్, ఘనవ్యర్థాల సేకరణ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల నిర్వహణలో కనీసం మూడు (3) సంవత్సరాల ధ్రువీకరించదగిన అనుభవం కలిగి ఉండాలి. ● స్క్రాప్ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల డీలింగ్ కోసం చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి.

దరఖాస్తుదారుడు దరఖాస్తును ఈ క్రింది పేర్కొన్న వాటిని జతపరచాలి

● ఆధార్, పాన్ కాపీ ● నివాసం లేదా సంస్థ రిజిస్ట్రేషన్ రుజువు ● అనుభవ ధ్రువీకరణపత్రం మరియు సహాయక పత్రాలు ● స్క్రాప్ డీలింగ్ / MRF ఆపరేషన్ కోసం ట్రేడ్ లైసెన్స్ ● GST రిజిస్ట్రేషన్ (వర్తిస్తే) ● గత మూడు సంవత్సరాల టర్నోవర్ స్టేట్‌మెంట్ మరియు IT రిటర్న్ ● స్వచ్ఛరథం కోసం ప్రతిపాదించబడిన వాహనం వివరాలు (RC కాపీ, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య ధ్రువీకరణ పత్రం, భీమా ధ్రువీకరణ పత్రం, ఫిట్‌నెస్ సర్టిఫికెట్) ● బ్యాంకు పాస్‌బుక్ ● ఉమ్మడి ఆపరేషన్ వివరాలు, వర్తిస్తే (స్క్రాప్ డీలర్ అమరిక + వాహన యజమాని + ఆపరేటర్) ● అధికారుల నుండి నెలకు వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ పొందడానికి బిడ్డర్ కోట్‌చేసే మొత్తం సీలింగ్ (**1-పరిమితి మోడల్ -I కి రూ. 25000/-, మోడల్ -II కి రూ. 21000లు**) మించకూడదు. ● పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ మరియు సంప్రదింపు వివరాలు ● దరఖాస్తుదారుడు 10000/- రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్‌ను ఎంపీడీవో చిరునామాతో దరఖాస్తుతోపాటు సమర్పించాలి. **ఇది తిరిగి చెల్లించబడదు.** ● టెండర్ ఆమోదించుటకుగాని, రద్దు పరచుటకుగాని మరియు వాయిదా వేయుటకుగాని జిల్లా పంచాయతీ అధికారి మరియు కన్వీనర్ వారికి పూర్తి అధికారం కలదు.

ఒక స్క్రాప్ డీలర్ రెండు అంతకంటే ఎక్కువ స్వచ్ఛరథాలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చును. అయితే, ప్రతి మండలాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, ఒక్కో యూనిట్టుకు విడివిడిగా అప్లికేషన్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. **తేది. 31.12.2025 నుండి 5 రోజుల్లో** అప్లికేషన్లు సమర్పించాల్సి ఉండగా, జిల్లా స్థాయి కమిటీ ద్వారా 10 రోజుల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేయబడుతుంది.

అర్హులైన అభ్యర్థులలో అత్యల్ప వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కోట్ చేసిన అభ్యర్థిని సంబంధిత మండలానికి స్వచ్ఛరథం ఆపరేటర్లుగా ఎంపిక చేస్తారు. ఈ విషయంలో అధికారులది తుది నిర్ణయంగా ఉంటుంది.

ఎంపికైన ఆపరేటర్ల జాబితాను సంబంధిత ఎం.పి.డి.ఓ.లు మరియు పంచాయతీ కార్యదర్శులకు తెలియజేసి, ఒప్పందాలు కుదుర్చుకోవడం మరియు లైసెన్సులు జారీచేసి తదుపరి చర్యలు గైకొనగలరు.

అర్హత కలిగిన, ఆసక్తిఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారులు విజ్ఞప్తి చేశారు. **ఇతర వివరములు పరిపాలన అధికారి మరియు జిల్లా గ్రామపంచాయతీ అధికారి వారి కార్యాలయం వారిని సంప్రదించవలెను.**

జిల్లా కలెక్టర్ (పం.వి) వారి తరఫున
అల్లూరి సీతారామరాజు జిల్లా.

బైక్ ఢీకొని ఇటుక బట్టీ యజమాని మృతి

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: గబ్బాడలో బియ్యం మిల్లు సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో నర్సీపట్నంలోని శివపురం ప్రాంతానికి చెందిన ఇటుక బట్టీ యజమాని గొల్లపల్లి లచ్చబాబు (38) మృతి చెందారు. ఎస్సై రాజారావు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటుక బట్టీలో పనులు ముగించుకుని రోడ్డు దాటుతుండగా నర్సీపట్నం నుంచి డౌనూరు వైపు బైక్‌పై వెళ్తున్న మర్రి గోపాల్ ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన లచ్చబాబు ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

వీధికుక్కల దాడిలో 11 మందికి గాయాలు

రావికమతం, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ కొత్తకోటలో శుక్రవారం వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి. గుంపులుగా రోడ్లపై తిరుగుతూ జనాన్ని బెంబేలెత్తించాయి. బడికి వెళుతున్న విద్యార్థులనూ వదలకుండా ఒక్కరోజులోనే 11 మందిపై దాడి చేశాయి. కుక్కల దాడిలో కొత్తకోట, మర్రివలస, టి.అర్జాపురానికి చెందిన విద్యార్థులు, మహిళలు సహా 11 మంది గాయపడ్డారు. మోదకొండమ్మ గుడి రోడ్డులో వెల్లంకి వారి వీధి వరకూ వీధి కుక్కలు భయాందోళన రేపాయి. వీరందరికీ కొత్తకోట పీహెచ్‌సీలో ప్రాథమిక చికిత్స చేయించి పది మందిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మరోమారు ఇలాంటి ఘటనలు జరగకుండా స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మద్యం మత్తులో యువకుల దాడి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో యువకుల దాడిలో బిహార్ రాష్ట్రానికి చెందిన ఒకరు తీవ్రంగా గాయపడ్డాడు. అచ్యుతాపురంలో గురువారం రాత్రి ఈ సంఘటన జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎలమంచిలి మండలం పులపర్తికి చెందిన కూరపాటి దానియేల్‌పై అచ్యుతాపురానికి చెందిన కొందరు యువకులు మద్యం మత్తులో దాడి చేయడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో బిహార్‌కు చెందిన అఖిలేష్‌కుమార్‌సింగ్ వారించడానికి ప్రయత్నించాడు. దీంతో ఆగ్రహానికి గురైన రాయితో దాడి చేయడంతో అఖిలేష్‌కుమార్‌సింగ్ తలకు తీవ్రగాయమై రక్తస్రావమైంది. తీవ్రం గాయపడిన ఇతన్ని స్థానికులు 108 వాహనంలో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఓ యువకుడిపై కొందరు గంజాయి మత్తులో దాడి చేయడానికి రాగా అడ్డుకోవడానికి ప్రయత్నించానని, తనపై అన్యాయంగా దాడిచేసి గాయపరిచారని బాధితుడు పేర్కొన్నారు.

గంజాయితో ముగ్గురి అరెస్టు

గొలుగొండ, న్యూస్‌టుడే: మన్యం నుంచి మైదాన ప్రాంతానికి గంజాయి తరలిస్తూ ముగ్గురు పోలీసులకు పట్టుబడ్డారు. నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ, గొలుగొండ ఎస్సై రామారావు కథనం ప్రకారం.. ముందస్తు సమాచారంతో ఏటిగైరంపేట వద్ద పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బ్యాగులతో కాలినడకన వస్తున్న వారిని ఆపి తనిఖీ చేయగా రెండు కేజీల గంజాయి లభ్యమైంది. నిందితులు ఏలూరు జిల్లాకు చెందిన ప్రశాంత్‌కుమార్, హరీష్‌కుమార్, సుమంత్‌గా గుర్తించారు. వారిని నర్సీపట్నం కోర్టులో హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

నిందితులతో పోలీసులు

హామీలు నెరవేర్చాలి

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీ జెన్‌కో అధికారులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రాజెక్టు జేఏసీ సభ్యులు నక్కా జ్ఞానేశ్వరరావు, కారే శ్రీనివాసు, వల్లీప్రసాద్, చిటికెల రాము, బాలకృష్ణ, మింది డిమాండ్ చేశారు. సీలేరులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జలవిద్యుత్కేంద్రం నిర్మాణ సమయంలో ఇక్కడకు వచ్చి స్థిరపడ్డామని.. తమకు ఎక్కడా ఉపాధి అవకాశాలు లభించలేదన్నారు. రాబోయే కొత్త ప్రాజెక్టులోనైనా స్థానిక నిరుద్యోగ యువతకు మాత్రమే ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలన్నారు. సీలేరు పీహెచ్‌సీని సీఎస్ఆర్ కింద అప్‌గ్రేడ్ చేసి వైద్య సేవలు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. జి.పిలోన్, వై.నర్సింహమూర్తి, ఎం.సత్తిబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చలో విశాఖకు తరలిరండి

చింతపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 4న సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చలో విశాఖ కార్యక్రమానికి కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని సీఐటీయూ అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. చింతపల్లిలో శుక్రవారం సీఐటీయూ నాయకులు, కార్మికులతో కలసి గోడప్రతులు ఆవిష్కరించారు. డిసెంబరు 31 నుంచి ఈనెల 4 వరకూ విశాఖలో సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. కార్మిక సంఘాల నాయకులు రాజులమ్మ, భవానీ, గంగమ్మ, జయ పాల్గొన్నారు.

చెరకు బకాయిలపై నోరు మెదపరేం?

చెరకు రైతులకు మద్దతుగా అఖిలపక్ష నాయకుల సంఘీభావం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: గోవాడ చక్కెర కర్మాగారానికి చెరకు సరఫరా చేసిన రైతులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండు చేశారు. కార్మికులు, సభ్య రైతులకు రూ. 35 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉన్నా.. చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. చోడవరంలోని మాధవి కల్యాణ మండపంలో శుక్రవారం అఖిలపక్ష సమావేశం జరిగింది. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. గోవాడ కర్మాగారంలో ఈ ఏడాది గానుగాడే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ.. బకాయిలు విడుదల చేయాలని ఈనెల 7న కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు చెప్పారు. రైతులు, కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకముందే సంక్రాంతి పండగలోగా బకాయిలు విడుదల చేయాలని మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ, కార్మిక సంఘ నాయకుడు భాస్కరరావు మాట్లాడారు. బొడ్డేడ ప్రసాద్, కాండ్రేగుల డేవిడ్, దిలీప్‌కుమార్, మహలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కమ్మేసిన పొగమంచు

మంచులో లైట్లు వేసుకొని వస్తున్న ఆర్టీసీ బస్సు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండలంలో చలితీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. ఉదయం పది గంటలైనా మంచు తెరలు వీడడం లేదు. దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. రహదారులపై ముందు వెళ్లే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాల భయం నెలకొంది.

ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె

విశాఖపట్నం, న్యూస్‌టుడే: భాజపా పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతి చెందలేదని సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ విమర్శించారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్‌సెంటర్ ప్రాంగణంలో శుక్రవారం మాట్లాడారు. కొత్త విద్యుత్తు సవరణ బిల్లుతో కార్పొరేట్లు లబ్ధి పొందేలా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నూతన ఉపాధి హామీ చట్టం గ్రామస్థాయిలో ఉపాధి ఉసురు తీసేస్తుందన్నారు. వీటన్నింటిపై ప్రభుత్వ విధానంలో మార్పు తేవడానికి సీఐటీయూ త్వరలో ఉద్యమం నిర్వహించనుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే నూతన కార్మిక చట్టాలకు నిరసనగా ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్లు వెల్లడించారు. భాజపా విధానాలతో సామాన్య ప్రజల ఆదాయాలు పడిపోతూ ఉపాధి తగ్గిపోతోందన్నారు. మరోవైపు దేశ ప్రజలను కులమతాల వారీగా విభజించే విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే లేబర్ కోడ్‌ను రద్దుచేసి పాతకార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కుపై భాజపా రాజకీయ కుట్రలను తిప్పికొడతామన్నారు. విద్యుత్తు చట్టాన్ని అమలు చేస్తే రైతులు నష్టపోతారని, తరువాత గృహ వినియోగదారులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్నారు. వీటన్నింటిపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్.నర్సింగరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తపన్‌సేన్, నర్సింగరావు

పన్నుల్లో సంస్కరణలతో అభివృద్ధి సాధ్యం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పారిశ్రామిక, మౌలిక వసతుల కల్పన వేగంగా జరగాలంటే ప్రస్తుతం అమల్లో ఉన్న పన్ను విధానంలో సంస్కరణలు తీసుకురావాలని ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం వారు దసపల్లాహిల్స్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణాభివృద్ధికి పన్ను తగ్గింపు చర్యలు ఉపకరిస్తాయన్నారు. విశాఖపట్నంలో మెట్రోరైలు, పోర్టు, తీరప్రాంతం, మాస్టర్‌ప్లాన్ రహదారుల అభివృద్ధి దృష్ట్యా పన్నులు తగ్గించాలని కోరారు. ఆయా విషయాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, నగరాభివృద్ధికి కృషి చేస్తామని మాధవ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ ఛైర్మన్ శోభన్‌ప్రకాష్, ప్రతినిధులు ఎంవీ పవన్‌కార్తీక్, జి.శివకుమార్, పాండురంగ ప్రసాద్, ఓ.నరేష్, నరసింహారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	133	130
లైవ్	160	150
డ్రెస్డ్	232	270
స్కిన్‌లెస్	264	280

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

గలగండ పంచాయతీ గలగండ ప్రధాన వీధిలో గ్రావిటీ పథకం కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉంది. మరమ్మతులు చేయాలి – చిట్టిబాబు, గలగండ ✓: గ్రావిటీ పథకాల మరమ్మతులకు ఏడాదిన్నర నుంచి నిధులు విడుదల కాలేదు. నిధులు మంజూరైతే మరమ్మతులు చేయిస్తాం – జగదీశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ

పాడేరు, న్యూస్‌టుడే: తలారిసింగి గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికక్కడ మురుగు నీరు నిల్వ ఉండిపోతుండటంతో దుర్వాసన వస్తోంది. – మోహన్ బాబు, ఉపాధ్యాయుడు, తలారిసింగి ✓: 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మిస్తాం. – తేజరతన్, మండల అభివృద్ధి అధికారి

అర్చకుల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కొయ్యూరు, న్యూస్‌టుడే: అర్చకుల శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ధార్మిక సంస్థల ప్రతినిధి డీవీడీ ప్రసాద్ తెలిపారు. ఆదివాసీ ప్రాంతంలోని అర్చకులకు హైదరాబాద్‌లోని చినజీయర్ స్వామి ఆశ్రమంలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్, వికాస తరంగిణి సమన్వయంతో అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 53 మంది శిక్షణ పొందుతున్నారన్నారు. కొత్తబ్యాచ్‌కు జనవరి మూడో వారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తి కలిగిన వారంతా 94926 73017, 62817 48119 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

పరాయిపంచన సచివాలయాలు!

ఆరోగ్య ఉప కేంద్రంలో కొనసాగుతున్న సచివాలయం

చింతపల్లి, న్యూస్‌టుడే

గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అట్టహాసంగా ప్రారంభించింది. వీటికి భవనాలు నిర్మించడంలో మాత్రం విఫలమైంది. మన్యంలో సచివాలయ భవనాలు అసంపూర్తిగా ఉండిపోయాయి. చింతపల్లి మండలంలో 22 సచివాలయ భవనాల నిర్మాణానికి గత ప్రభుత్వంలో చర్యలు చేపట్టారు. ఇప్పటికి 11 పూర్తయ్యాయి. తమ్మంగుల, బలపం సచివాలయాలు నిర్మాణాలు పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. అంజలీశనివారం, తాజంగి, కుడుముసారి, కిటుముల, ఎర్రబొమ్మలు, అంతర్ల, కొమ్మంగిలో భవనాలు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉండిపోయాయి. వీటిని తాత్కాలికంగా పాత పంచాయతీ కార్యాలయాలు, సామాజిక భవనాలు, ఏఎన్ఎం సబ్ సెంటర్లలో కొనసాగిస్తున్నారు. పాత భవనాల నిర్మాణాలు కొనసాగించడానికి కొన్ని సాంకేతిక కారణాలు అడ్డంకిగా మారాయని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

పైనంపాడులో అసంపూర్తిగా భవనం

నిధుల్లేక నిరుపయోగంగా..

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరి మండలంలోని మారుమూల పైనంపాడు సచివాలయ నిర్మాణం నేటికీ పూర్తికాకపోవడంతో ప్రజలు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పూర్తిస్థాయిలో నిధులు విడుదల కాకపోవడంతో గుత్తేదారు పనులు మధ్యలోనే నిలిపేశారు. వేంగడ, పైనంపాడు పంచాయతీలకు ఒకటే సచివాలయం కావడంతో పనుల నిమిత్తం వచ్చే ప్రజలు చెట్ల నీడన వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఓ చిన్న పాటి భవనంలో సచివాలయాన్ని నిర్వహిస్తుండటంతో సిబ్బందికి సైతం ఇబ్బందులు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం స్పందించి దీని నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.

అవకాశాలు అందిపుచ్చుకోండి

అఖిల్‌కు ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి శ్రీపూజ

పాడేరు, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాడేరు ఐటీడీఏ పీఓ శ్రీపూజ పేర్కొన్నారు. అనంతగిరి మండలం శివలింగపురం గ్రామానికి చెందిన శెట్టి వెంకటరావు కుమారుడు అఖిల్ మన్యం జిల్లా జోగంపేటలో ఇంటర్ చదివి.. అసోంలోని ఎన్ఐటీలో సీటు దక్కించుకున్నాడు. శుక్రవారం పాడేరు ఐటీడీఏ సమావేశ మందిరంలో విద్యార్థికి ల్యాప్‌టాప్ అందించారు. పీఓ మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందన్నారు. సరైన ప్రోత్సాహం అందిస్తే గ్లోబల్ స్థాయిలో రాణించగలరన్నారు. ఐటీడీఏ ఏపీఓ వెంకటేశ్వరరావు, ఏఓ హేమలత పాల్గొన్నారు.

చిత్రలేఖన ప్రదర్శన రేపు

సీలేరు, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలు వంటి సామాజిక దుష్ప్రభావాలపై విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో గీసిన ఉత్తమ చిత్రాలతో ఈనెల 4న ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు సునీల్ శుక్రవారం తెలిపారు. సీలేరు రామాలయం మండపం వద్ద ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు.

కొరవడిన స్వచ్ఛత

పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో స్వచ్ఛత కొరవడింది. వేర్వేరు ప్రాంతాల నుంచి పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు. ఎకో టూరిజం అధికారుల నిర్లక్ష్యంతో ఇక్కడ చెత్తాచెదారాలు పేరుకుపోతున్నాయి. జలవిహారి ప్రవేశానికి రుసుం వసూలు చేస్తున్న సిబ్బంది.. పారిశుద్ధ్య నిర్వహణను పట్టించుకోవడం లేదని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిసారించి చాపరాయి జలవిహారి స్వచ్ఛతకు చర్యలు చేపట్టాలని పర్యాటకులు కోరుతున్నారు.
– డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

చాపరాయి జలవిహారిలో పేరుకుపోయిన చెత్త

దయనీయంగా దారెల రహదారి

ముంచంగిపుట్టు మండలంలోని కిలగాడ కూడలి నుంచి దారెల వరకు రహదారి దయనీయంగా దర్శనమిస్తోంది. సుమారు 12 ఏళ్ల క్రితం నిర్మించిన రహదారికి కనీస మరమ్మతులు చేపట్టక రాళ్లు తేలి, గుంతలు పడి, కల్వర్టులు కుంగి ప్రమాదకరంగా మారింది. మూడు కి.మీ.ల పొడవున రోడ్డు ఛిద్రమై రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దారెల, గన్నెడ, పెదపేట, కుమ్మరిపుట్టు, పేట మాలిపుట్టు, తలింబా, రంగిలిసింగి, మురళిపుట్టు, డీంబుగుడ గ్రామాల ప్రజలు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు రాళ్లు తేలడంతో వీరంతా ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొత్తులబయలు కూడలి సమీపంలో కల్వర్టు కుంగి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

వైద్యుల కొరత.. మూగజీవాలకు కలత

మన్యంలోని పశువైద్య కేంద్రాల్లో వైద్యులు లేక మూగజీవాలకు వైద్యం అందని ద్రాక్షగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 300కు పైగా పశువైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గిరిజన ప్రాంతంలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. పశు, గ్రామీణ పశువైద్య కేంద్రాల్లో వైద్యులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ముంచంగిపుట్టు పశువైద్యశాలలో వైద్యుడి పోస్టు ఖాళీగా ఉంది. జోలాపుట్టులోని గ్రామీణ పశువైద్యశాలలోనూ ఇదే పరిస్థితి. కిలగాడలో వైద్యాధికారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఒక్కరే మూడు కేంద్రాలను చూసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 323 గ్రామాల్లో 50 వేలకు పైగా ఆవులు, మేకలు, గేదెలు ఉన్నాయి. పశువులకు వ్యాధులు ప్రబలినా, గాయలైనా గిరిజనులు వారికి తెలిసిన నాటువైద్యం చేసి మూగజీవాలను కాపాడుకొంటున్నారు. వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేసి, అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచాలని గిరిజనులు కోరుతున్నారు.
– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

ఏడాదైనా పట్టదా?

మన్యంలోని మారుమూల గ్రామాల గిరిజనులకు తాగునీరు అందని ద్రాక్షగా మిగులుతోంది. రూ.లక్షల వ్యయంతో నిర్మించిన తాగునీటి పథకాలకు కనెక్షన్ ఇవ్వడంలో జాప్యంతో ఇక్కట్లు తప్పడం లేదు. కొర్రా పంచాయతీ పీవీటీజీ గ్రామం పెదపాడులో జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఏడాది క్రితం మోటారు బోరును తవ్వి.. ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు. దీనికి విద్యుత్తు సౌకర్యం కల్పించకుండా వదిలేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్తు సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే



పెదపాడులో నిరుపయోగంగా మోటారు

అ.వీ.ఇ.వీ

సేవలకు ప్రశంస

కొయ్యూరు, న్యూస్‌టుడే: చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గరెంగి రాజేశ్వరి తెదేపా కార్యక్రమాలను బాధ్యతతో నిర్వహిస్తున్నారని అధిష్ఠానం గుర్తించింది. మంత్రి నారా లోకేశ్ పంపించిన ప్రశంసాపత్రాన్ని మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి పాడేరులో ఆమెకు అందించి సన్మానించారు. పార్టీలో బాగా పనిచేసే వారికి తగిన గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని ఈశ్వరి తెలిపారు.

సీపీఐ బలోపేతానికి కృషి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అల్లూరి జిల్లాలో సీపీఐ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తెలిపారు. ఎర్రబంద గ్రామంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పేట్ల పోతురాజుతో కలసి శుక్రవారం పార్టీ సమావేశం నిర్వహించారు. సీపీఐకు గ్రామాల్లో మంచి ఆదరణ ఉందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన పార్టీ నాయకులు సెగ్గె కొండలరావును పరామర్శించారు. ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు, సూరిబాబు, దేముడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ

అనంతగిరి, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంత ప్రజల కోసం సుమారు 8 వేల రగ్గులను చినజీయర్‌స్వామి పంపించారని రామానుజజీయర్ స్వామి తెలిపారు. టోకూరు పంచాయతీలో జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన రగ్గుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజన ప్రాంత ప్రజలు చలితీవ్రతకు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న చినజీయర్ స్వామి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. టోకూరు పంచాయతీ జాకరవలస, బొరిబొరివలస, కుమ్మరివలసతోపాటు ఎగువశోభ, పొర్నపాదోర్, పూలుగుడ గ్రామాల్లో సుమారు 300 మందికి వీటిని అందించినట్లు చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు మాట్లాడుతూ.. గిరిజనుల తరఫున చినజీయర్‌స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. సురేంద్ర, మోస్య, దొన్ను, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు రగ్గులను అందిస్తున్న గంగరాజు, రామానుజజీయర్ స్వామి

రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన

పాడేరు, న్యూస్‌టుడే: రహదారి భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని సీఐ దీనబంధు సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో డీఎం శ్రీనివాస్ అధ్యక్షతన డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఘాట్ రోడ్లపై బస్సులను నెమ్మదిగా నడపాలని సూచించారు. మద్యం సేవించి విధులకు రావద్దన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ దీనబంధు, ఆర్టీసీ డీఎం శ్రీనివాస్

రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

కంపుమానుపాకలులో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ అన్నాజీరావు

చిలకలగెడ్డలో..

తొరంగులలో పుస్తకాలు అందిస్తున్న వైస్ ఎంపీపీ సోనే, డీటీ రంగారావు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరి రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేస్తున్నామని తహసీల్దారు శంకరరావు, ఎంపీపీ అనూషాదేవి తెలిపారు. చిన్నగెడ్డ రైతుసేవా కేంద్రం వద్ద జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్యతో కలిసి రైతులకు శుక్రవారం పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేశారు. మండలంలోని 357 మందికి ఇవి మంజూరయ్యాయన్నారు. మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్ ఊర్మిళ, కూటమి నాయకులు పూర్ణచంద్రరావు, ఆనంద్, బేతాళుడు, ఈశ్వరమ్మ, శ్రీను పాల్గొన్నారు.

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: పెదబయలు మండలంలో ఈనెల 2 నుంచి 9వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి.. 273 మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు డిప్యూటీ తహసీల్దారు రంగారావు పేర్కొన్నారు. అడుగులపుట్టు పంచాయతీ తొరంగులలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఆర్ఎస్‌డీటీ వెంకటరమణ, వైస్ ఎంపీపీ సోనే పాల్గొన్నారు.

జి.మాడుగుల, డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దారు రాజ్‌కుమార్ తెలిపారు. వంజరి పంచాయతీ గొయ్యిగుంటలో 40 మంది రైతులకు వీటిని అందజేశారు. ఎంపీపీ అప్పలరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు త్రిమూర్తులు, కూటమి నాయకులు చిట్టిబాబు, చిరంజీవి, రీ సర్వే డీటీ ఈశ్వరరావు పాల్గొన్నారు. కించుమండ పంచాయతీ కుసుమగుడ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ త్రివేణి, కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు సుబ్బారావు, తెదేపా మండలాధ్యక్షుడు ఆనందరావు, సుబ్బారావు, స్వామి పాల్గొన్నారు.

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: చిలకలగెడ్డ సచివాలయంలో తహసీల్దార్ వీరభద్రచారి ఆధ్వర్యంలో రైతులకు పుస్తకాలు అందించారు. సర్పంచి అప్పారావు, గ్రామ కార్యదర్శి లావణ్య, తెదేపా మండల అధ్యక్షులు సుబ్బారావు, కార్యదర్శి నరేంద్ర పాల్గొన్నారు.

సీలేరు, న్యూస్‌టుడే: కంపుమానుపాకలులో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జరిగింది. తహసీల్దారు అన్నాజీరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో తెదేపా మండల అధ్యక్షుడు కొండలరావు, ఉప తహసీల్దారు సత్యనారాయణ, జనసేన నాయకుడు వీరవెంకట్, పెసా ప్రతినిధి భూపతి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత శిఖరాలకు..

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన వాసవ్య మహిళా మండలి సభ్యులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరి విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వాసవ్య మహిళామండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.సునీతారాణి అన్నారు. కొత్తపాలెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 29 మంది విద్యార్థినులకు శుక్రవారం ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. సోలార్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 70 మందికి ధ్రువపత్రాలు, కిట్లు అందజేశారు. నిరుపేద గిరిజన బాలికలను సంస్థ అన్ని విధాలా ఆదుకుంటుందని పేర్కొన్నారు. సభ్యులు సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర సందర్శన

తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: రాములు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం క్షేత్ర సందర్శన చేశారు. ముంచంగిపుట్టులోని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భాస్కరఅప్పారావును కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయం నుంచి ప్రజలకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. అనంతరం భారతీయ స్టేట్‌బ్యాంకులో మేనేజర్ శ్రీనివాస్‌ను కలిసి.. బ్యాంకు సేవల గురించి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లి శాఖాపరమైన సేవలను వీక్షించారు. శాంతిభద్రతల అమలు తీరుపై ఏఎస్సై లక్ష్మయ్య వివరించారు. సీహెచ్‌సీ, మండల పరిషత్, ఎంఈఓ కార్యాలయాలకు వెళ్లారు. పిల్లల ఆసక్తికి ముగ్ధులైన అధికారులు.. చిన్నారులతో కేక్ కట్ చేయించి.. మిఠాయిలు అందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన్యం అభివృద్ధే ధ్యేయం

బొండాపుట్టులో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దొన్నుదొర తదితరులు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని విజయనగరం రీజియన్ ఆర్టీసీ ఛైర్మన్ దొన్ను దొర అన్నారు. ముంచంగిపుట్టు మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఏనుగురాయి పంచాయతీలోని బొండాపుట్టు గ్రామానికి వెళ్లే రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఏడేళ్లుగా రాళ్లు తేలిన రహదారిని తారురోడ్డుగా అభివృద్ధి చేస్తున్నామని, దీనికి రూ.60 లక్షలు కేటాయించామని పేర్కొన్నారు. తెదేపా మండల అధ్యక్షురాలు సన్యాసమ్మ, పీఏసీఎస్ అధ్యక్షులు బాబూజీ, సీనియర్ నాయకులు బలరామ్, సర్పంచి లక్ష్మణ్, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని తెదేపా డివిజన్ నాయకులు, దారెల సర్పంచి పాండురంగస్వామి అన్నారు. దారెల పంచాయతీలోని డీంగుడ గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. పెదపేట, డీంగుడ గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణానికి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర రూ.10 లక్షలు మంజూరు చేశారని మండల నాయకులు మూర్తి తెలిపారు. పెసా కమిటీ నాయకులు సాధురామ్ తదితరులు పాల్గొన్నారు.

దుడుమలో రద్దీ

నూతన ఏడాది రెండో రోజూ పర్యాటక ప్రాంతాల్లో రద్దీ నెలకొంది. శుక్రవారం డుడుమ జలపాతాన్ని పెద్ద సంఖ్యలో పర్యాటకులు సందర్శించారు. ఇక్కడ వనభోజనాలు జరుపుకొన్నారు. దాదాపు 180 వాహనాల్లో పర్యాటకులు వచ్చారు.
– న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు గ్రామీణం

విద్యా సామర్థ్యాలు మెరుగుపడేలా బోధన

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: బాలల విద్యా సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో కృష్ణమూర్తి అన్నారు. ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల సరిహద్దులోని చీపురుగొంది, కెందుగుడ, కిముడుపుట్టు, పిట్టగెడ్డ, డెంగాగుడ పాఠశాలలను శుక్రవారం సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, రికార్డులను తనిఖీ చేశారు. పిల్లలతో పాఠ్యాంశాలు చదివించి వారి సామర్థ్యాలు తెలుసుకున్నారు. ఎఫ్ఎల్ఎన్, తరల్ తదితర రోజువారీ కార్యక్రమాలపై ఆరాతీశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

వాతావరణ ఆధారిత వ్యవసాయంపై అవగాహన

మాట్లాడుతున్న విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి డాక్టర్ కుమార్, వేదికపై ఏడీఆర్ అప్పలస్వామి, బాబూరావునాయుడు తదితరులు

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో వాతావరణ ఆధారిత వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవాలని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి డాక్టర్ ఎస్‌వీజే కుమార్ అన్నారు. చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో గిరిజన ప్రాంతాల్లో వాతావరణ ప్రభావం, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. విశాఖలోని తుపాను హెచ్చరిక కేంద్రం అధికారులు మాట్లాడుతూ.. మన్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో మార్పులు చేసుకోవాలని సూచించారు. ముందుగా వాతావరణ వివరాలు తెలుసుకోవడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. వాతావరణ విభాగం నిపుణులు డాక్టర్ చంద్రహాసన్, రైతు సాధికారిత సంస్థ ఈడీ బాబూరావు నాయుడు, పరిశోధనాస్థానం ఏడీఆర్ డాక్టర్ అప్పలస్వామి, శాస్త్రవేత్తలు డాక్టర్ బయ్యపురెడ్డి, డాక్టర్ వెంకటేష్‌బాబు, సందీప్‌నాయక్, జోగారావు, వాతావరణ విభాగం పరిశోధనాసహాయకులు డాక్టర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

జీవ ఎరువులతో భూసార పరిరక్షణ

చింతపల్లి, న్యూస్‌టుడే: సేంద్రియ వ్యవసాయాన్ని పెంచడంతోపాటు జీవ ఎరువుల వినియోగంతో భూసారం మెరుగుపడుతుందని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి అన్నారు. పరిశోధనాస్థానంలో ఎంపిక చేసిన గిరిజన రైతులకు శుక్రవారం గిరిజన ఉపప్రణాళిక నిధులతో జీవన ఎరువులు, కీటకనాశిని మందులు పంపిణీ చేశారు. అల్లూరి జిల్లా పూర్తిగా సేంద్రియ వ్యవసాయ ప్రాంతంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులను వినియోగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ బయ్యపురెడ్డి, డాక్టర్ వెంకటేష్‌బాబు, సందీప్‌నాయక్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు పాటుపడండి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవాదృక్పథాన్ని అలవర్చుకుని, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ప్రిన్సిపల్ విజయభారతి అన్నారు. చింతపల్లి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శుక్రవారం సేవా శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా కళాశాలలో వాలంటీర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. పెండ్లిమామిడి, చవటపాడు గ్రామాలను దత్తత తీసుకున్నామని, ఈ గ్రామాల్లో ఈనెల 2 నుంచి 8వ తేదీ వరకు వారం రోజులపాటు ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అధ్యాపకులు జగదీష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పూర్ణారావు, నాగేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరంలో చింతపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థులు

బడి విలీనంతో బాలల పాట్లు

ఐటీడీఏ వద్ద నిరసన విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన

పాడేరు, న్యూస్‌టుడే: కొయ్యూరు మండలం చింతలపూడి పంచాయతీ గింజర్తి గ్రామంలో బడులను యథావిధిగా కొనసాగించాలని తల్లిదండ్రులు, విద్యా కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం పాడేరు ఐటీడీఏ వద్ద నిరసన చేపట్టారు. గింజర్తి గ్రామంలో 50 ఏళ్లుగా నడుస్తున్న మండల ప్రజా పరిషత్ పాఠశాలను.. కిలోమీటరు దూరంలోని చింతలపూడి బడిలో విలీనం చేయడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కొంతమంది బడికి వెళ్లలేక చదువుకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. చింతలపూడి పాఠశాలలో కనీస వసతులు లేవన్నారు. డీఈఓతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని పీవో హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయిని గైర్హాజరుపై ఫిర్యాదు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: బంగారుమెట్ట పంచాయతీలోని బాధిపుట్టు పాఠశాల ఉపాధ్యాయిని ఆరు నెలలుగా విధులకు రావడం లేదని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేశారు. సర్పంచి రుక్నా ఆధ్వర్యంలో గ్రామస్థులు శుక్రవారం పాడేరులో ప్రజాసమస్యల పరిష్కార వేదికకు హాజరయ్యారు. పాఠశాలలో 96 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఉపాధ్యాయిని గైర్హాజరుతో చదువుకు దూరమవుతున్నారని వాపోయారు. గ్రామస్థులు మోహన్‌రావు, దేవన్న, రామారావు, డొంబు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

చలిమంట కాగుతూ బాలికకు తీవ్రగాయాలు

సీలేరు, న్యూస్‌టుడే: చలి మంట కాగుతూ బాలిక తీవ్రంగా గాయపడింది. ధారకొండ పంచాయతీ పేట్రాయికి చెందిన కొర్రా దేవీ గురువారం రాత్రి చలిమంట కాగుతుండగా ప్రమాదవశాత్తు గౌనుకు మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడింది. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ధారకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి బాబ్జికి ఈ విషయం తెలియజేయడంతో వెంటనే అంబులెన్స్‌ను పంపించి బాధితురాలిని ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యాధికారి వైద్యం చేయించి మెరుగైన వైద్యం కోసం చింతపల్లి సీహెచ్‌సీకి రిఫర్ చేశారు.

జూదరుల అరెస్టు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎర్రబొమ్మలు పరిసరాల్లో జూద శిబిరంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ముందస్తు సమాచారంతో అక్కడకు చేరుకున్న పోలీసులు జూదం ఆడుతున్న ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.6,120 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వీరబాబు చెప్పారు.

మెట్టవలసకు తారురోడ్డు!

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతగిరి మండలంలోని గుమ్మకోట పంచాయతీ మెట్టవలస గ్రామానికి తారురోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని డీఈఈ రవికుమార్ తెలిపారు. మెట్టవలస, గాలిపాడు గ్రామాల రింగు రోడ్డును పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

పెదబయలు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పెదబయలు ఎస్సై టి.వెంకటేష్ అన్నారు. స్థానిక గురుకుల కళాశాల ఆవరణలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. లాటరీస్కామ్స్, పెట్టుబడుల మోసాలు, డిజిటల్ అరెస్టు, దొంగనోట్ల చలామణి తదితర అంశాలను వివరించారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. సైబర్ క్రైమ్ ఎస్సై పి.వెంకటరమణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై వెంకటేష్

(c) eenadu

ఈనాడు
అమరావతి
గుంటూరు
శనివారం జనవరి 3, 2026 5

చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా...

తెలుగు పండగ ఆరంభం నేడే

ప్రాంగణం: 20 ఎకరాలు
వేదికలు: 5
కార్యక్రమాలు: 3 రోజులు

బాలల నృత్య సాధన

న్యూస్‌టుడే - గుంటూరు సాంస్కృతికం

తెలుగు వెలుగులకు గుంటూరు నగరం ఏటుకూరురోడ్డులోని సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ముస్తాబైంది. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులపాటు ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించనున్నారు. ఇందుకోసం ఐదు సువిశాల వేదికలను సిద్ధం చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై తెలుగు సంస్కృతి.. సంప్రదాయాలను అనుసరించి లక్ష్మీగణపతి హోమంతో శనివారం ఉదయం 5 గంటల నుంచే కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

✷ తొలిరోజు పద్మావతి వేంకటేశ్వర స్వామి కల్యాణం.. రెండోరోజు శివ పార్వతుల కల్యాణం.. మూడో రోజు వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం నిర్వహించనున్నారు. ఇక్కడే విష్ణుసహస్ర నామ, హనుమాన్ చాలీసా పారాయణాలు, అన్నమాచార్య సంకీర్తన ఉంటాయి.

✷ ఘంటసాల, ఎస్పీ బాలు కళా వేదికపై పలు రాష్ట్రాల నుంచి వచ్చిన గాయకులు వీనులవిందుగా గానాలాపన చేయనున్నారు. ✷ మూడో వేదికను జానపద కళాప్రదర్శనలకు ఉద్దేశించారు. అంతరించిపోతున్న కళల ప్రదర్శనలు ఉంటాయి. ✷ శ్రీనాథమహాకవి పేరుతో ఏర్పాటు చేసిన వేదికపై సంప్రదాయ సాహిత్యంపై చర్చలు, సెమినార్లు, సుప్రసిద్ధ సాహిత్య ప్రముఖుల ప్రసంగాలు, అవధానాలు ఉంటాయి.

స్మరణ...

● ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు సహా ఎన్టీఆర్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ తదితరుల విగ్రహాలు ఏర్పాటు చేశారు.
● వివిధ ద్వారాలకు ధూళిపాళ సీతారామశాస్త్రి లాంటి చలన చిత్ర, నాటక రంగ ప్రముఖుల పేర్లు పెట్టారు.

తెలుగింటి రుచులతో...

తెలుగునాట డొక్కా సీతమ్మ పేరు వినని వారుండరు. ఆమె ఔన్నత్యాన్ని తలచుకునేలా వంటశాలకు డొక్కా సీతమ్మ పేరు పెట్టారు.

కళల సమాహారంగా...

తెలుగునాట విశేషాదరణ పొందిన, ప్రాచీన కళారూపాల ప్రదర్శనలుంటాయి.

ప్రాంగణంలో సరస్వతీ విగ్రహం

హస్తకళా ప్రదర్శనలు...

పుస్తకాల ప్రదర్శనలకు వీలుగా అంగళ్లు ఏర్పాటు చేశారు. వివిధ వస్తువుల విక్రయాలకు మరికొన్ని కేటాయించారు. హస్తకళా ప్రదర్శనల కోసం ఒక వేదిక నిర్మించారు. తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్టు పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ చెప్పారు.

హోమగుండం

నిమ్మతోటలో.. నిలువ స్తంభాల్లా..

తెనాలి మండలం సంగమేశ్వర స్వామి ఆలయ సమీపంలో తలలు లేని కొబ్బరి చెట్లు ఇవి. ఈ ప్రాంతంలో కొబ్బరిలో అంతర పంటగా నిమ్మ సాగు చేస్తున్నారు. కొబ్బరి చెట్ల నీడతో నిమ్మ సాగు పడిపోతుండడం, కొబ్బరి దిగుబడి తగ్గుతుండడంతో ఇలా చెట్ల పైభాగాన్ని కొట్టివేయడంతో నిలువు స్తంభాల్లా దర్శనమిస్తున్నాయి.
-ఈనాడు, అమరావతి

అమరావతిలో గణతంత్ర దినోత్సవం

ఈనాడు, అమరావతి: నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి ఏర్పాటైన తర్వాత రాజధాని వేదికగా తొలిసారిగా ఈ వేడుక నిర్వహించనున్నారు. కొండమరాజుపాలెం పరిధిలో హైకోర్టుకు వెళ్లే దారిలో మంత్రుల నివాసాల ఎదురుగా ఉన్న స్థలాన్ని ఎంపిక చేసి చదును చేస్తున్నారు. పార్కింగ్‌కు వీవీఐపీల వాహనాలకు ఒక ఎకరం, వీఐపీల వాహనాలకు నాలుగు ఎకరాలు కేటాయించారు. మైదానంలో చుట్టూ కవాతు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వేదికకు మూడువైపులా ప్రజలు కూర్చొని వీక్షించేలా సభా వేదిక నిర్మిస్తారు. గవర్నరు, ముఖ్యమంత్రి, డీజీపీ, వీవీఐపీలు, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు పాల్గొంటున్నందున సభావేదిక, శకటాల ప్రదర్శన, వాహనాల పార్కింగ్ తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

అన్నదాతలకు ధరలు తెలిపేలా డిజిటల్ బోర్డులు

మిర్చియార్డుకు గడిచిన ఏడాదిలో వివిధ అభివృద్ధి పనులకు రూ. కోటి వరకు వెచ్చించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చే రైతులు ధరల విషయంలో మోసపోకుండా ఉండేందుకు డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేశారు. మిర్చిలో ఏయే రకాలకు.. ఎంత ధర లభిస్తుందో రైతులు వీక్షించేలా వీటిని ప్రధాన ప్రాంతాల్లో అమర్చారు. నాన్ ఏసీ, ఏసీలో సాధారణ, ప్రత్యేక మిర్చి రకాలకు సంబంధించిన ధరలు స్పష్టంగా కనిపించేలా మిర్చియార్డులో అయిదు ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. రైతుల సంక్షేమంలో భాగంగా సీజన్‌లో ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేశారు. రైతులు సరకు దిగుమతి చేసుకునేందుకు ఆర్ నంబర్ గేటు వద్ద రోడ్డు ఎగుడుదిగుడుగా ఉండడంతో ఇబ్బందులు పడ్డారు. దీంతో ఆ ప్రాంతంలో మరమ్మతులు నిర్వహిస్తున్నారు. - మిర్చియార్డు, న్యూస్‌టుడే

శంకరవిలాస్ వంతెన సకాలంలో పూర్తి చేస్తాం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: శంకరవిలాస్ వంతెన నిర్మాణంపై ఎవరూ అపోహలు పడాల్సిన అవసరం లేదని, సకాలంలో పూర్తి చేస్తామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. శంకరవిలాస్ వంతెన నిర్మాణ పనులను ఆయన ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, మహమ్మద్ నసీర్, మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి పరిశీలించారు. పనులు ఎంతవరకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎందుకు జాప్యం జరుగుతోందో ఆరా తీశారు. పెమ్మసాని మాట్లాడుతూ గత ఏడాది జులై 27న పనులు ప్రారంభించాం. 2027 జులై 27 నాటికి వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. బ్రిడ్జికి సంబంధించి ప్రభుత్వాసుపత్రి వైపు ఇప్పటికే తొమ్మిది పిల్లర్ల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. అవసరమైన టెక్నికల్ క్లియరెన్స్‌లు ఇప్పటికే వచ్చాయని, రైల్వేశాఖ నుంచి రెండు, మూడు రోజుల్లో తుది అనుమతులు వస్తాయన్నారు. వక్ఫ్ రోజుల్లో బోర్డు క్లియర్ అవుతుందని, మధ్యలో ఉన్న భాగం కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. వాటా వ్యాపారులు ముందుకు వచ్చి సహకరిస్తున్నారని, కొంతమంది మాత్రమే నగదు కావాలని అడుగుతున్నారని.. వారితో మేయర్, కమిషనర్ సంప్రదింపులు జరుపుతున్నారన్నారు. భూసేకరణ కారణంగా పనులు నిలిచిపోయే పరిస్థితి లేదని, రెండు నెలల్లో అన్ని అంశాలు క్లియర్ అవుతాయన్నారు. రూ.100 కోట్ల ప్రాజెక్టు ఇది. ఎస్టిమేషన్, భూసేకరణ, పరిహారం మొత్తం కలిపి రూ.160 కోట్ల వరకు ఉంటుందని వివరించారు. రైల్వే శాఖ అనుమతులు లేకుండా పనులు జరుగుతున్నాయన్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. రైల్వే బోర్డు సమావేశం ఈనెల 10, 14 తేదీల్లో జరిగే అవకాశం ఉంది. చిన్న భూసంబంధ సమస్యలు ఉన్నా పరిష్కారమవుతాయన్నారు. అండర్ పాస్ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఇక్కడ ఫేజ్ పిల్లర్లతో ప్రత్యేక డిజైన్ రూపొందించామని, భవిష్యత్తులో అండర్ పాస్‌కు అవకాశం ఉండేలా 60 అడుగులు వరకు గ్యాప్ ఉంచామని వెల్లడించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు పి.మాణిక్యరావు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, జీఎంసీ రోడ్డు భవనాలశాఖ అధికారులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, గళ్లా మాధవి, మహమ్మద్ నసీర్

పుస్తక వేదిక.. పాఠక వేడుక

● 36వ ప్రదర్శనను ప్రారంభించిన జస్టిస్ శ్రీనరసింహ
● స్టేడియంలో కొలువుదీరిన 309 స్టాళ్లు

విద్యుత్తు వెలుగుల్లో ప్రాంగణం

ఈనాడు, అమరావతి- న్యూస్‌టుడే, విజయవాడ సాంస్కృతికం

36వ విజయవాడ పుస్తక మహోత్సవం శుక్రవారం ఘనంగా ఆరంభమైంది. ఈనెల 12వ తేదీ వరకూ నగరంలోని ఇందిరాగాంధీ మైదానంలో ప్రదర్శన కొనసాగుతుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా.. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, సీపీఐ జాతీయ నేత నారాయణ తదితరులు హాజరయ్యారు. మొదటి రోజు.. స్టాళ్లలో పుస్తకాలను సర్దుకోవడానికే సాయంత్రం వరకూ సమయం పట్టింది. శని, ఆదివారాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచే పుస్తక మహోత్సవ ప్రాంగణం తెరుచుకోనుంది. రాత్రి 9 గంటల వరకూ కొనసాగుతుంది.

★ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పుస్తక పఠనాసక్తి పెరుగుతోందన్నారు. గత మూడున్నర దశాబ్దాలుగా పుస్తక మహోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించడంలో వీబీఎఫ్ఎస్ ప్రతినిధుల కృషి అమోఘమని కొనియాడారు. ★ ఈ ఏడాది ప్రదర్శనకు కనీసం ఎనిమిది లక్షల మందికి పైగా పుస్తకప్రియులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని.. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం(వీబీఎఫ్ఎస్) సమన్వయకర్త ఎమెస్కో విజయకుమార్ తెలిపారు. ★ 1989 నుంచి మూడున్నర దశాబ్దాలకు పైగా పుస్తక మహోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించడానికి.. ప్రచురణకర్తలు, పాఠకుల ప్రోత్సాహమే కారణమని.. వీబీఎఫ్ఎస్ కార్యదర్శి కె.లక్ష్మయ్య పేర్కొన్నారు. ★ పుస్తక ప్రదర్శనకు ఈసారి గతంలో కంటే మరింత ఎక్కువ స్పందన ఉండబోతోందని.. వీబీఎఫ్ఎస్ అధ్యక్షులు టి.మనోహర్‌నాయుడు తెలిపారు. హైదరాబాద్ పుస్తక ప్రదర్శనకు వచ్చిన స్పందన చూస్తే.. ఈసారి ఇక్కడా భారీగా పుస్తక ప్రియులు వస్తారనే అంచనా వేస్తున్నామన్నారు.

పుస్తక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ

పుస్తక మహోత్సవంలో 'ఈనాడు'

బి.వి.పట్టాభిరామ్ సాహిత్య వేదిక

✦ సాయంత్రం 5 గంటలకు మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'మనుస్మృతిలో ఏముంది?' పుస్తకావిష్కరణ. ✦ 5:45 గంటలకు సూరపనేని విమల సంస్మరణ సభ. ✦ 6 గంటలకు 'పాతికేళ్ల ప్రచురణ రంగం' అంశంపై చర్చా గోష్ఠి సభ.

జయంత్ నార్లికర్ ప్రతిభావేదిక

✦ సీనియర్ విభాగాల్లో విద్యార్థులకు సాయంత్రం 5:30 నుంచి రాత్రి 8 గంటల వరకు పద్యాలు, చిత్రలేఖనం పోటీలు ఉంటాయి.

ఎన్నెన్నో పుస్తకాలు: కొలువుదీరిన స్టాళ్లు

గంజాయి.. మాదక ద్రవ్యాల సమాచారం ఉందా

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

గంజాయి, మాదక ద్రవ్యాలను తరిమివేయడానికి ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో సంకల్పం డ్రాప్ బాక్సులను పోలీసు విభాగం నేరుగా ఏర్పాటు చేయిస్తోంది. యాజమాన్యాలు, నిర్వాహకుల అనుమతితో వాటిని కళాశాలలు, ఉన్నత పాఠశాలల ఆవరణలో అందుబాటులో ఉంచుతున్నారు. విద్యార్థులు తమకు తెలిసిన సమాచారాన్ని ఒక పేపర్‌పై రాసి ఈ డబ్బాల్లో వేయవచ్చని, వారి పేరు, వివరాలు కూడా అవసరం లేదని పోలీసులు అవగాహన కలిగిస్తున్నారు. ఏదైనా సమాచారం ఉన్నా పోలీసులకు చెబితే తమకు ఏమైనా ఇబ్బంది ఉంటుందేమో అన్న ఆలోచనతో చాలామంది ముందుకు రారు. ఈ సమస్యను అధిగమించడానికి ఈ చర్య తీసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో కొందరు మత్తు మహమ్మారికి బానిసలుగా మారుతున్న క్రమంలో తోటి విద్యార్థుల నుంచి అటువంటి వారి సమాచారం తెలిస్తే వారి జీవితాలను కాపాడాలనే ప్రయత్నం చేయవచ్చని పోలీసులు ఆలోచన. కార్యక్రమంలో భాగంగా తెనాలి గ్రామీణ పోలీస్ సర్కిల్ పరిధిలోని కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో ఈ డ్రాప్ బాక్సులను డీఎస్పీ జనార్దనరావు, సీఐ నాయబ్‌రసూల్, ఎస్సై ఆనంద్ ఏర్పాటు చేయించారు. ఈ పెట్టెల తాళాలు పోలీసుల వద్దే ఉంటాయి. వారంలో రెండు రోజులు వాటిని తెరిచి సమాచారం ఏమైనా ఉంటే పరిశీలిస్తారు.

సమాచారాన్ని రాసి ఈ డబ్బాల్లో వేయండి

డ్రాప్ బాక్స్

అందుబాటులోకి 1.5 కి.మీ సీడ్ యాక్సెస్ రోడ్డు

పరిశీలించిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని పెనుమాక వద్ద రాజధాని అమరావతిలో 1.5 కిలోమీటర్ల సీడ్ యాక్సెస్ రోడ్డు అందుబాటులోకి వచ్చిందని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి కొండవీటివాగు ఎత్తిపోతల వద్ద కృష్ణా పశ్చిమ డెల్టా ప్రధాన కాలువపై నిర్మిస్తున్న స్టీల్ వంతెన పనులను పరిశీలించారు. నెల రోజుల్లో వంతెన పనులు పూర్తి చేయాలని ఆయన గుత్తేదారులకు సూచించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు పనుల్లో పురోగతి కారణంగా కృష్ణా నది కరకట్టపై వాహనాలు రాకపోకలు తగ్గుముఖం పట్టాయన్నారు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ రహదారి గుంటూరు ఛానల్ వద్ద డెల్టా ప్రధాన కాలువపై నుంచి నిర్మించనున్న స్టీల్ వంతెన మీదుగా పాత జాతీయ రహదారికి అనుసంధానం అవుతుందని తెలిపారు.

వందేళ్ల వైభవం.. నీటిలోనే ఆలయం

ఉప్పలపాడులో గ్రామ దేవత పోలేరమ్మ తల్లి ఆలయం చెరువు మధ్యలో ఉంటుంది. మొక్కులు తీర్చుకునే భక్తులు పొంగళ్లు పెట్టుకున్న తర్వాత పడవలో వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యం పెట్టి వస్తారు. వందేళ్ల కిందట చెరువులో ఈ దేవాలయం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. తొలుత అమ్మవారి విగ్రహం ఉండగా అనంతరం ఆలయం నిర్మించారు. చెరువు గట్టు వద్ద చెట్టుకు, ఆలయానికి కట్టిన తాడు సాయంతో పడవ ద్వారా భక్తులు ఇక్కడికి రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో వర్షాలు కురవని సమయంలో రైతులు పొంగళ్లు పెట్టి పసుపు గ్రామంలో ఊరేగించి మినిలా గ్రామ దేవతకు నైవేద్యం పెట్టి అనంతరం పడవలో వెళ్లి అమ్మవారి విగ్రహంపై పాయసం(అమ్మ వారి విగ్రహంపై పాయసంతో అభిషేకం) చేసేవారు.
- న్యూస్‌టుడే, పెదకాకాని

31 వరకు '30 పోలీసు యాక్ట్' అమలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి పోలీసు సబ్ డివిజన్ పరిధిలో శుక్రవారం నుంచి ఈ నెల 31 వరకు '30 పోలీసు యాక్ట్' అమల్లో ఉంటుందని డీఎస్పీ మురళీకృష్ణ శుక్రవారం తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలవారు, వాటి సానుభూతిపరులు ఊరేగింపులు నిర్వహించాలని యోచిస్తున్నారు. వీటి వల్ల ప్రజల సాధారణ జీవితానికి, శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉన్నందున యాక్ట్‌ను ప్రకటించినట్లు తెలిపారు. బహిరంగ సభలు, ఊరేగింపులు, ర్యాలీలు, నిషేధించినట్లు చెప్పారు. ఊరేగింపులు సమయంలో ఎవరూ కర్రలు, రోడ్లు, రాళ్లు, ఆయుధాలు వంటి ప్రాణాంతకమైన వాటిని తీసుకురాకూడదని, రెచ్చగొట్టే ప్రసంగాలు, నినాదాలు చేయకూడదని సూచించారు. రాజకీయ నాయకులు, మతసంస్థలు మొదలైన వాటికి సంబంధించిన దిష్టిబొమ్మలను ఎవరూ తీసుకురావడం కానీ దహనం చేయడం వంటి చర్యలకు పాల్పడకూడదని చెప్పారు. తాడేపల్లి, మంగళగిరి పట్టణ, మంగళగిరి గ్రామీణ, దుగ్గిరాల, పెదకాకాని, పోలీసుస్టేషన్ల పరిధిలో ఈ యాక్ట్ అమల్లో ఉంటుందన్నారు.

ప్రభుత్వం దృష్టికి విలీన గ్రామాల ప్రతిపాదన

ఈనాడు, అమరావతి: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 18 గ్రామాల విలీనానికి సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వానికి చేరింది. 11 గ్రామాల్లో ఇప్పటికే గ్రామ సభలు నిర్వహించి.. తీర్మానాలను జీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. మిగిలిన ఏడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాల్సి ఉంది. గత ఏడాది డిసెంబరు 31లోపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండడంతో ఆఘమేఘాలపై కౌన్సిల్ ముందు ఉంచారు. చర్చల అనంతరం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపించినట్లు జీఎంసీ వర్గాలు తెలిపాయి. దీనిపై ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందన్నది ఉత్కంఠగా మారింది. 2012కు ముందు 45.71 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గుంటూరు నగరం పుష్కరకాలం క్రితం 10 గ్రామాల విలీనంతో 145.12 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ప్రస్తుతం 18 గ్రామాలు విలీనమైతే పరిధి 267.18 చదరపుకిలోమీటర్లకు పెరుగుతుంది.

రాజధానిలో మట్టి దొంగలు

రాత్రి వేళల్లో తరలించి సొమ్ము చేసుకుంటున్న వైనం

తుళ్లూరు, న్యూస్‌టుడే

☛ గత నెల 28న నేలపాడు రెవెన్యూ పరిధిలోని భూముల్లో అనుమతులు లేకుండా యంత్రాల సహాయంతో లారీల్లో లోడ్ చేసుకొని వెళుతుండగా ఎన్-9 జంక్షన్ వద్ద తుళ్లూరు ఎస్.ఐ జి.మురళీధర్‌రావు సిబ్బందితో అడ్డుకున్నారు. ఈ ఘటనలో నల్ల మట్టిని తరలిస్తున్న మూడు లారీలను స్వాధీనం చేసుకున్నారు. నలుగురి వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

☛ గత ఏడాది నవంబరు 11న ఈ-9 రహదారి వద్ద ఆర్‌వీఆర్ ప్రాజెక్టుకు సంబంధించి నిల్వ చేసిన మట్టిని కొందరు వ్యక్తులు అక్రమంగా లారీల్లో తరలిస్తుండగా సంస్థ లైజనింగ్ మేనేజర్ అడ్డుకున్నారు. డ్రైవర్ తప్పించుకొని అక్కడి నుంచి పారిపోయాడు.

రాజధానిలో మట్టి దొంగలు రెచ్చిపోతున్నారు. నిర్మాణ పనుల్లో భాగంగా తవ్వి తీసిన మట్టిని స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక డంపింగ్ యార్డుల్లో గుత్తేదారు సంస్థల ప్రతినిధులు నిల్వ చేస్తున్నారు. కొంత మంది వ్యక్తులు రాత్రి వేళ సంస్థలు నిల్వ చేసిన ఆ మట్టిని అనుమతులు లేకుండా లారీల్లో తరలిస్తూ అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల నేలపాడు, ఐనవోలు ప్రాంతాల నుంచి నల్ల మట్టిని విజయవాడ పశ్చిమ బైపాస్ మీదుగా తరలిస్తున్న లారీలను తుళ్లూరు పోలీసులు పట్టుకున్నారు. లారీలను స్వాధీనం చేసుకొని డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. తరచూ ఇలాంటి సంఘటనలు ఎదురవుతూనే ఉన్నాయి. ఇదే విషయాన్ని ఇటీవల రాయపూడిలో జరిగిన సమావేశంలో స్థానికులు సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. రాజధాని రైతులకు సీఆర్డీఏ అభివృద్ధి చేసి తిరిగి ఇవ్వాల్సిన రిటర్నబుల్ ప్లాట్లలో తవ్వకాల్లో వచ్చిన మట్టిని లెవెలింగ్ పనులకు వినియోగించాలని అన్నదాతలు కోరుతున్నారు. చోరీలు జరగకుండా పోలీసులు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ తవ్వకాల కట్టడికి తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే పలు కేసులు నమోదు చేశామని సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీ

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి ఉన్నది. జోనల్ కార్యాలయం, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034 మరియు బ్రాంచ్ ఆఫీస్ : గుంటూరు-2 (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలుపబడుతుంది) నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు ఋణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 31.08.2017	డిమాండ్ నోటీసు తేది 10.12.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. GNTR4TF1604290006, తేది.28-12-2012 1. ఆర్. వెంకటేశ్వర్లు, తండ్రి : రామ కృష్ణయ్య, నివాస హెచ్ నెం 9-173, తూర్పు బజార్, బాల హరికృష్ణ టవర్స్ ఎదురుగా, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034. 2. ఆర్. శివ పార్వతి, భర్త : వెంకటేశ్వర్లు, నివాస హెచ్ నెం 9-173, తూర్పు బజార్, బాల హరికృష్ణ టవర్స్ ఎదురుగా, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034. 3. కె. హనుమంత రావు నాయక్, తండ్రి : లక్ష్మయ్య నాయక్, నివాస హెచ్ నెం.19-8-71, సుగాలి కాలనీ, 1వ లైన్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు, గుంటూరు జిల్లా-522003.	ఋణం మొత్తం రూ. 12,00,000/- (పన్నెండు లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.37,17,587/- (ముప్పై ఏడు లక్షల పదిహేడు వేల ఐదు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) తేది 10.12.2025 నాటికి

ఆర్. వెంకటేశ్వర్లు గారికి చెందిన షెడ్యూల్ ఆస్తి వివరములు :

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్ జిల్లా, ఇంతకుముందు లింగంగుంట్ల అగ్రహారం, డి నెం. 35/B1 మరియు ప్రస్తుతం నరసరావుపేట మున్సిపాలిటీ, నరసరావుపేట, షాలేమ్ నగర్, వార్డు నెం.1, బ్లాక్ నెం.27, టి.ఎస్ నెం.1787 నందు విస్తీర్ణం 197 చ॥గ॥లు లేదా 167.71 చ॥మీ॥లులోని ఇంటి స్థలంతో పాటు అందులోని పెంకిటిల్లు. హద్దులు : తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: మారుతి రాజమ్మ గారి ఆస్తి.

పైన చెప్పబడిన విస్తీర్ణం 197 చ॥గ॥లు లేదా 167.71 చ॥మీ॥లులోని ఇంటి స్థలంతో పాటు అందులోని పెంకిటిల్లు మాత్రమే. (ఈ ఆస్తి నరసరావుపేట ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.3/2007 కు సంబంధించినది).

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 10.12.2025, ప్రదేశం : గుంటూరు   సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

[illegible]

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 29.02.2012	డిమాండ్ నోటీసు తేది 26.11.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. CTFGNTR40001069 1. నరేంద్ర కుమార్ కూరాకుల, [illegible] 2. [illegible] 3. [illegible] 4. [illegible]	ఋణం మొత్తం రూ. 10,00,000/- (పది లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.43,90,698/- [illegible] తేది 26.11.2025 నాటికి

[illegible]

తేది: 26.11.2025, ప్రదేశం : గుంటూరు   సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

క్రికెట్ విజేత మోహన్‌బాబు యూనివర్సిటీ

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామంలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో జరుగుతున్న విజ్ఞాన్స్ మహోత్సవ్- 2కే26 జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో తిరుపతికి చెందిన మోహన్ బాబు విశ్వవిద్యాలయం జట్టు విజయం సాధించినట్లు ఉప కులపతి పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. క్రికెట్ ఫైనల్స్‌లో మోహన్ బాబు యూనివర్సిటీ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 96 పరుగులు చేసింది. విజయవాడ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 90 పరుగులకే పరిమితమైందని చెప్పారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

ప్రగతికి ఊతం.. పల్లె పండగ 2.0

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఉపాధి హామీ పథకం అండగా నిలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరును ఇటీవల వీబీ-జీరామ్‌జీగా మార్చింది. పూర్వం ఉపాధి హామీ పథకం నిధులతో పల్లె పండగ 2.0 కింద సామాజిక అభివృద్ధి పనులు చేపట్టారు.

పశువులకు రక్షణ: గ్రామాల్లోని రహదారులు, కాలువ గట్ల పక్కన పశువులను కట్టేస్తుంటారు. పలువురికి స్థలాలున్నా.. ఆరుబయట పశువులను కట్టేయడంతో అవి ఎండకు ఎండి, వానకు తడిసి, చలికి వణుకుతూ ఉండాల్సిన పరిస్థితి. కొందరు మాత్రమే పాకల్లో కట్టేస్తుంటారు. జిల్లాలో ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండగ 2.0లో 256 పశువుల షెడ్లు నిర్మించేందుకు ఉపాధి హామీ నిధులు మంజూరు చేసింది. 2 పశువుల షెడ్డుకు రూ.1.35 లక్షలు, 4 పశువుల షెడ్డుకు రూ.1.85 లక్షలు, 6 పశువుల షెడ్డుకు రూ.2 లక్షలు చొప్పున నిధులు కేటాయిస్తుంది. యూనిట్ విలువలో 10 శాతం లబ్ధిదారుడి వాటా కింద సొమ్ము జమ చేయాలి. షెడ్ల నిర్మాణంతో పల్లెల్లో పశువులకు రక్షణ లభిస్తుంది. జిల్లాలో 99 పశువుల షెడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిని జనవరి 2 నుంచి 15 మధ్య ప్రారంభించేలా జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు ప్రణాళిక రూపొందించారు.

అత్తోట గ్రామంలో నిర్మించిన పశువుల షెడ్డు

పంచాయతీ భవనాల నిర్మాణాలకు రూ.32 లక్షలు: జిల్లాలో 12 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు రూ.32 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. ఉపాధి హామీ కింద రూ.7 లక్షలు, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ కింద రూ.25 లక్షలు కేటాయిస్తారు. ఇప్పటికే మేడికొండూరు మండలం భీమినేనివారిపాలెం, పెదనందిపాడు మండలం నాగభైరువారిపాలెం, ప్రత్తిపాడు మండలం తిమ్మాపురం, దుగ్గిరాల మండలం వీర్లపాలెం, తెనాలి మండలం సోమసుందరపాలెం, కొల్లిపర మండలం దంతలూరు, కుంచవరం, చేబ్రోలు మండలం వీరనాయకునిపాలెం, నారాకోడూరు గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. మరో మూడు పంచాయతీ భవనాలకు సంబంధించి ప్రతిపాదనలు డీపీవో నుంచి వచ్చాక పనులు ప్రారంభిస్తారు.

ఐదు సామాజిక పశువుల వసతిగృహాలు: జిల్లాలో గ్రామీణ ప్రాంతాలున్న తాడికొండ, ప్రత్తిపాడు, పొన్నూరు, తెనాలి, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కొక్క సామాజిక పశువుల వసతిగృహం నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. ఒక్కొక్క వసతిగృహం రూ.10 లక్షలతో నిర్మించనున్నారు. వీటి నిర్మాణానికి ప్రభుత్వ స్థలం 50 సెంట్లను డ్వామా అధికారులకు అప్పజెప్పాలి. ఇప్పటికి ప్రత్తిపాడు నియోజకవర్గం యనమదలలో స్థలం చూపించారు. గ్రామంలో పశువులను వీటిలో కట్టేసుకునే అవకాశం కల్పిస్తారు.

రీసర్వే వేగవంతం చేయాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో ఇప్పటి వరకు 30 గ్రామాల్లోనే రీసర్వే పూర్తయ్యిందని, మిగిలిన గ్రామాల్లోనూ ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, వాటిని పరిష్కరించి ప్రజలు, రైతుల సంతోషాన్ని చూడాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తీసుకొచ్చి రైతులను భయాందోళనలకు గురి చేసిందన్నారు. రైతులు అమ్ముకున్న ధాన్యం డబ్బులను జగన్ సక్రమంగా ఇవ్వలేదు కానీ.. భూమి పత్రాలపై అతని ఫొటోలు వేసుకున్నారన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వచ్చిన తప్పిదాలను సరిచేసి జిల్లాలో 35,690 పాసు పుస్తకాలను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం జరిగే పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో భూ సమస్యలపై రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేసి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు, హజ్ కమిటీ ఛైర్మన్ హసన్‌బాషా, సర్వే సెటిల్‌మెంట్, ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ ఆర్.కూర్మనాథ్, డీఆర్వో ఖాజావలి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (3 & 4 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

త్వరలోనే అమరావతిలో బసవతారకం ఆసుపత్రి పనులు ప్రారంభం

హైదరాబాద్: బసవతారకం ఆసుపత్రి ద్వారా.. క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు, రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు క్షేత్రస్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ) ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో బసవతారకం ఆసుపత్రి నిర్మాణ పనులను రెండు, మూడు నెలల్లో ప్రారంభిస్తామన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. బాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ ట్రస్టు బోర్డు సభ్యుడు జేఎస్ఆర్ ప్రసాద్, ఆసుపత్రి ఉన్నతాధికారులు, క్యాన్సర్ బాధిత చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ప్రజలు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ గడిచిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లో 146కు పైగా ప్రివెంటివ్ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించి 23,000 మందికి పరీక్షలు చేశామన్నారు. త్వరలో రెండో మొబైల్ స్క్రీనింగ్ యూనిట్ ద్వారా ఈ మిషన్‌ను మరింత విస్తరిస్తామని వెల్లడించారు. 50 ఏళ్ల నిరంతర నట ప్రస్థానానికి అంతర్జాతీయ గుర్తింపు దక్కుతుంటే పాటు పద్మభూషణ్, ఎన్టీఆర్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న గౌరవం పొందానని పేర్కొన్నారు. ఈ ఘనత అంతటినీ తెలుగు ప్రజలకు, తన తండ్రికి, బసవతారకం వైద్యసంస్థకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు.

రాజధాని పనుల్లో కార్మికుల భద్రతకు ప్రాధాన్యం

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రమాద రహిత పని వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ఏపీ సీఆర్డీఏ పర్యావరణ పరిరక్షణ (ఈఎస్ఎం) డైరెక్టర్ నితిన్ కుమార్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం రాజధానిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రాజధాని నిర్మాణంలో వృత్తిపరమైన ఆరోగ్యం, భద్రత, కార్మిక నిర్వహణ అంశాలపై సీఆర్డీఏ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. దీనికి ఏపీ సీఆర్డీఏ, ఏడీసీఎల్, పీజీఎంసీ, పీసీఎస్, గుత్తేదారు సంస్థల ప్రతినిధులు, కాంట్రాక్ట్ సంస్థ ఏజెన్సీలు, సైట్ ఇంజినీర్లు, లేబర్ సూపర్‌వైజర్లు, ఫీల్డ్ సిబ్బంది మొత్తం 149 మంది హాజరయ్యారు. నితిన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ప్రాజెక్ట్ సైట్‌లలో బలమైన భద్రతా వ్యవస్థలు, సరైన డాక్యుమెంటేషన్, కాలానుగుణ తనిఖీలు, నిరంతర పర్యవేక్షణ అవసరమని చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వనితా వాణి మాట్లాడుతూ కార్మిక చట్టాలు, కాంట్రాక్టర్ల బాధ్యతలు, చట్టబద్ధమైన రిజిస్టర్ల నిర్వహణ, కాంట్రాక్ట్ లేబర్ యాక్ట్ కింద కల్పించాల్సిన సంక్షేమ సౌకర్యాలపై స్పష్టత ఇచ్చారు. కెపాసిటీ బిల్డింగ్ టీం సభ్యులు సీనియర్ ఎక్స్‌పర్ట్ డా. కె.సూర్యనారాయణ, సీనియర్ స్పెషలిస్ట్ డా. గంగాద్రి మోహనరావు, మణికొండ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

హాజరైన సీఆర్డీఏ, ఏడీసీఎల్, పీజీఎంసీ, గుత్తేదారు ఏజెన్సీల ప్రతినిధులు

ఎట్టకేలకు రుణ బకాయి చెల్లింపు

ఈనాడు కథనానికి స్పందన

పొన్నూరు, న్యూస్‌టుడే: వైకాపా పొన్నూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు మూకిరి అనీలాకుమారి ఎట్టకేలకు టీఎల్ఎఫ్‌కు బకాయి చెల్లించారు. అప్పటి వైకాపా ప్రభుత్వ హయాంలో 2021లో టీఎల్ఎఫ్ నుంచి రూ.లక్ష రుణం తీసుకున్నారు. రూ.24 వేలే తిరిగి చెల్లించారు. మెప్మా విభాగంలో అప్పట్లో రుణాల పేరుతో సొమ్ము దారి మళ్లించినవారికి నోటీసులిస్తున్న వైనంపై ఈ నెల 1న 'ఈనాడు'లో 'రుణ బకాయిలు' చెల్లించండి శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అనీలాకుమారి రూ.76 వేలను టీఎల్ఎఫ్ ఖాతాకు జమ చేశారని అధ్యక్షురాలు పద్మావతి, కోశాధికారి లతశ్రీ శుక్రవారం తెలిపారు.

ఏఎన్‌యూ ఖాతాలను స్తంభింపజేసిన ఈపీఎఫ్?

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఖాతాలను ఈపీఎఫ్ విభాగం స్తంభింపజేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. మూడు రోజుల కిందట నిర్వహించిన ఆడిట్‌లో ఈపీఎఫ్ సొమ్ముల నిర్వహణ సక్రమంగా లేదని గుర్తించినట్లు సమాచారం. దినసరి వేతన ఉద్యోగుల పీఎఫ్ చెల్లింపులు సకాలంలో కట్టడం లేదని గుర్తించిన ఈపీఎఫ్ ఏఎన్‌యూ క్యాంపస్‌లో ఉన్న ఓ బ్యాంకులోని ఖాతాలను ఫ్రీజ్ చేసింది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ఈపీఎఫ్ అధికారులతో చర్చలు జరుపుతున్నామని రెండు, మూడు రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఓ ఉద్యోగి పీఎఫ్ శాఖకు సమాచారం ఇచ్చినట్లు గుర్తించారు. గతంలోనూ ఇదే ఉద్యోగి పీఎఫ్ విభాగానికి ఫిర్యాదు చేయగా.... సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకునే సమయంలో అప్పట్లో ఉన్న ఓ ప్రజాప్రతినిధి సాయంతో బయటపడ్డారు. మళ్లీ అదే ఉద్యోగి పీఎఫ్ విభాగానికి, కార్మిక శాఖకు సమాచారం ఇచ్చినట్లు గుర్తించినా....ఆయనపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నట్లు తెలిసింది.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు: 30,095
అమ్మకాలు: 36,136
నిల్వలు: 5,235

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)	
334	10,000-17,000
నంబర్ 5	12,000-15,800
273	11,000-17,600
341	11,000-17,600
సూపర్10	12,000-16,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	10,000-16,500
బాడిగ	11,000-17,000
దేవనూరు డీలక్స్	11,000-17,800
ఆర్మూర్	10,000-12,800

ఏసీ కామన్ వెరైటీ	
334	10,500-16,800
నంబర్ 5	11,000-15,300
341	11,000-16,500
4884	12,000-14,300
సూపర్10	12,000-16,300

ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	10,000-14,800
బాడిగ	10,000-16,700
దేవనూరు డీలక్స్	12,000-17,000
తాలు	5,200-7,500

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

కలకలం రేపిన ఫ్లెక్సీ

పొన్నూరు, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పొన్నూరు మండలం దొప్పలపూడి గ్రామంలో వైకాపా కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ శుక్రవారం కలకలం లేపింది. అందులో 'ఒక్కొక్కడికి... సినిమా ఎలా చూపించాలో అలా చూపిస్తాం. ఎవరినీ విడిచిపెట్టేదు లేదు... 'అని మాజీ సీఎం చిత్రపటంతో పాటు ముద్రించారు. ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన విషయం పొన్నూరు గ్రామీణ ఎస్సై శ్రీహరి దృష్టికి వెళ్లగా ఆయన వెంటనే దొప్పలపూడి వచ్చి దాన్ని తీయించి, ఏర్పాటు చేసిన వారి గురించి ఆరా తీశారు. దీన్ని ముగ్గురు వ్యక్తులు కలిసి ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఇంకా కేసు నమోదు చేయలేదని, ఫిర్యాదు రాగానే కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

దొప్పలపూడిలో వైకాపా కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, రిటైల్ ధర - 179, చికెన్ విత్‌స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -147 రిటైల్ ధర 174 చికెన్ విత్ స్కిన్ - 252, చికెన్ స్కిన్‌లెస్ - 287.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 183 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

91.9 FM Vijayawada — ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు — శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

GST టర్నోవర్ మరియు ఇన్‌కంట్యాక్స్ రిటన్స్ ఆధారంగా ఎటువంటి హామీ లేకుండా బిజినెస్ లోన్స్ ఇవ్వబడును. కాంటాక్ట్ : 94944 02285.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ MG ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళస్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

FLAT FOR SALE

PATTABHIPURAM

గుంటూరు, పట్టాభిపురం, NCC పార్క్ స్కేర్ ప్రాజెక్ట్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ నందు, 100% వాస్తుతో 1733చ.అ. 3BHK ప్రీమియం ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మబడును. సంప్ర|| 8121142332.

GENERAL

KLయూనివర్సిటీ (కెనాల్‌రోడ్) SP's గ్రీన్ నెస్ట్, 201, 1000 S.Ft., 2 BHK, W/F కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ కేవలం 32 ల||కే. అమ్మకం. 7729972411.

PLOT FOR SALE

VINUKONDA

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

JOBS

Exp Principals, IIT, NEET, Civils Faculty & 6th - 10th all subjects Teachers (B.Ed/ M.Ed) Required. Interview: 4-1-26, 10Am-4Pm. Jonathan E.M. School, Pedaravuru, (Tenali). ✆ 91778 62662, 96038 65658.

Wanted Data Entry Operators - 100 Vacancies, Location Sattenapalli, Ph: 7013894058. Email: arfteam909@gmail.com.

female Tele Callers, Ql: B.Tech & MBA Only. Salary - 15K. Contact ✆: 83743 25002 & 88858 79076.

Wanted Sales Managers, Sales Executives, Technicians for Jaya Bharath Solar Gnt. Salary + Incentive. 93922 27337.

Wanted Marketing Managers to Work in a Reputed N.G.O. with Salary 32,000/- Near Benzi Circle, Vijayawada. 6304328479.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైం బిజినెస్ పార్టనర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అః 10th, వః 30-65 సం||. 79892 46788.

గుంటూరు సిటీ ప్రజలకు న్యూ ఇయర్ & సంక్రాంతి శుభాకాంక్షలు. KKR ఫుడ్ కోర్ట్, బ్రాడీపేట 5/14, గుంటూరు. స్వచ్ఛమైన నేతి జీడిపప్పు మటన్ & చికెన్ బిర్యానీలు లభించును. డ్రింక్ ఫ్రీ. ఆర్డర్స్ కొరకు. 6301895461.

ప్రముఖ కంపెనీకి తెనాలి, బాపట్ల ఏరియాలలో పని చేయుటకు ఫెర్టిలైజర్స్ కంపెనీలో Min. 3 సం||ల ఆపైన అనుభవం కల్గిన ఫీల్డ్ స్టాఫ్ కావలెను. 78938 61485.

గుంటూరు, ఆటోనగర్‌లో HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. 7799689889, 8074546302.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663.

గుంటూరులో ప్రముఖ హాస్పటల్ నందు సీనియర్ సిస్టర్స్,మెడికల్ షాపులో పనిచేయుటకు,రిసెప్షనిస్ట్, డాక్టరు గారు PA లు కావలెను. ఆసక్తిగలఅభ్యర్థులు 9247862689.

సూపర్‌వైజర్స్ (M), లేడీ వర్కర్స్ కావలెను. తెనాలి దగ్గర పెదరావూరు లోని చెప్పుల ఫ్యాక్టరీ కొరకు సంప్ర|| 8 AM-6 PM/ 9 P.M. - 7 A.M. ✆: 9553383555.

GNT, గుజ్జనగుండ్లలో టిఫిన్ సెంటర్‌ను నడిపించుటకు హోటల్‌లో అనుభవం కల్గిన కుటుంబము గాని (లేదా) సిబ్బంది కావలెను. ✆: 99660 41818.

రాజశేఖర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, కొత్తపేట, గుంటూరులో పనిచేయుటకు 1) డ్యూటీ డాక్టర్, 2) ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT), 3) PRO's, 4) OT టెక్నీషియన్స్, 5) నర్సింగ్‌స్టాఫ్ కావలెను. 94907 93946, 83749 99059.

ఇంటీరియర్ డిజైనర్ కావాలి. Autocad, 3 dx Max/ Sketchup/ లేదా ఇతర ఇంటీరియర్ డిజైన్ సాఫ్ట్‌వేర్‌లలో నైపుణ్యం ఉండాలి. మాడ్యులర్ ఇండస్ట్రీలో 1-2 సం|| అనుభవం అవసరం. అర్హత: డిప్లొమా/ బీటెక్. 89776 27857, 7674967857.

పూర్ణ ఎంటర్‌ప్రైజెస్, గోరంట్ల, గుంటూరు 1-3 సం|| Tally, Exel లో అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. జీ:13K-15K/. 9390896165.

ప్రముఖ యూట్యూబ్ ఛానల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన కెమెరా మెన్, యాంకర్ M/F, స్క్రిప్ట్ రైటర్, ఎడిటర్స్ కావలెను. సం|| 7997018666.

ప్రముఖ సోలార్ కంపెనీ ఆఫీసు నందు పనిచేయుటకు టెలికాలర్, కంప్యూటర్ ఆపరేటర్ (లేడీస్) కావలెను. సం|| 79970 18666.

MARKETING/ SALES

జీతం 25వేలు. రియల్ ఎస్టేట్ సంస్థనందు పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. M/F రిటైర్డ్ Govt. ఎంప్లాయిస్, LIC ఏజెంట్స్. ✆ 9493585365.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14a, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచ్ ఆఫీసు: [illegible], గుంటూరు-522034.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిచ్చు ముఖ్యప్రకటన

[illegible]

తేది : 31.12.2025
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

తెనాలి

•తెనాలి •పొన్నూరు

సామూహిక లక్ష్మీనారాయణ పూజలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా శరణాగతి గోష్ఠి ఆశ్రమ పీఠాధిపతి నరేంద్ర రామానుజ దాసస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ జయప్రకాశ్‌నగర్‌లో నిర్వహించిన వెన్న తాళింపులో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అష్టాక్షరి జీయర్ స్వామి సమక్షంలో సామూహిక లక్ష్మీనారాయణ పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆశీస్సులు పొందారు.

ఎస్టీయూ కాలమానిని ఆవిష్కరణ

కొల్లిపర, న్యూస్‌టుడే : రాష్ట్రోపాధ్యాయ సంఘం కాలమానిని తహసీల్దార్ సిద్ధార్థ ఆవిష్కరించారు. శుక్రవారం కొల్లిపర తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ఎస్.రామచంద్రయ్య, జిల్లా నాయకులు జి.ఏడుకొండలు, టీవీవీ ప్రసాద్, కొల్లిపర మండల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమీవుల్లాఖాన్, పొన్నపల్లి సురేష్, వి.రవితేజ, కె.నరసింహారావు, అలివేలు కుమారి, ఉమాదేవి పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న అధికారులు, సంఘ నేతలు

విడతల వారీగా అన్ని గ్రామాల్లో రీసర్వే పూర్తి

చేబ్రోలు, న్యూస్‌టుడే : అనుభవదారు అధీనంలో ఉన్న పంట భూమిని సర్వే చేసి వారి వారసులకు ఇబ్బందులు లేకుండా చేయడమే రీసర్వే ముఖ్య ఉద్దేశమని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. మండలంలోని శలపాడులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రీసర్వే పూర్తి అయిన 342 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడతల వారీగా అన్ని గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి అందరికీ పాసు పుస్తకాలు అందిస్తామని చెప్పారు. 3వ తేదీ నుంచి నారాకోడూరు, వేజెండ్ల, సుద్దపల్లి గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. తహసీల్దార్ శ్రీనివాస శర్మ, ఎంపీడీవో ఉషారాణి, ఏవో ప్రియదర్శిని, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

మహిళా రైతుకు పట్టాదారు పాసు పుస్తకం ఇస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

మౌలిక వసతులకు ప్రాధాన్యం

పొన్నూరు, న్యూస్‌టుడే : మాజీ మంత్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి స్టేడియంలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యం కల్పిస్తామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. నిడుబ్రోలులోని వీరయ్య చౌదరి స్టేడియంలో వాకర్స్‌తో ఆయన శుక్రవారం సమావేశమై మాట్లాడారు. వాకింగ్ చేసే సమయంలో బల్లలపై కొంత మంది యువకులు కూర్చుని మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఈ సందర్భంగా వాకర్లు ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. వాకింగ్ చేసే ప్రాంతంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయమని శాప్ అధికారి గోపీకి సూచించారు. పోలీసులను షుహరా చేయమని, ఆకతాయిల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ఎ. రమేష్‌బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అద్దె కారు.. అవినీతి జోరు

✤ అలవెన్సు చెల్లింపులో అవకతవకలు
✤ అధికారుల తీరుపై విమర్శలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే

పురపాలక సంఘం అనుమతితో నడుపుతున్న అద్దె కార్ల అలవెన్సు చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ తతంగం కూటమి ప్రభుత్వంలో కూడా అడ్డుకట్ట వేయక పోవడం గమనార్హం. అలవెన్సు బిల్లుల్లో తప్పిదాలను చూసీ చూడనట్లు వదిలేసి గుత్తేదార్లకు ప్రజాధనం దోచిపెట్టడం పరిపాటిగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

✤ మున్సిపల్ పరిధిలోని అద్దె కార్ల కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారు ఒప్పందం ప్రకారం నెలకు 2,500 కిలోమీటర్లు తిప్పినందుకు అలవెన్స్ కింద రూ.35 వేలు బిల్లు చెల్లిస్తారు. వీటికి కచ్చితంగా స్పీడోమీటరు బిగించి నిబంధనల ప్రకారం తిప్పాలని ఆడిట్ అధికారులు సూచించినా అమలు చేసింది లేదు. తక్కువ దూరం తిరిగి ఎక్కువ తిరిగినట్లు రాసి ఇచ్చిన లాగ్‌బుక్ ప్రకారం మున్సిపల్ అధికారులు బిల్లు చేసి పంపడం, ఆడిట్ అధికారులు ఆమోదించటం ఐదేళ్లుగా పరిపాటి అయింది.

✤ నిబంధనల ప్రకారం రాజధాని నుంచి తెనాలికి, పురపాలక వార్డుల్లో పర్యటించిన వాస్తవ దూరం కన్నా ఎక్కువ కిలోమీటర్లు లాగ్‌బుక్‌లో రాయడం చూసిన ఓ మున్సిపల్ డీఈ సంతకం చేయటానికి నిరాకరించారు. వాస్తవాలు రాసి తేవాలని గుత్తేదారుకు సూచించారు. అంతే.. వెంటనే ఆ బాధ్యతల నుంచి ఆ అధికారిని తప్పించి వేరొకరిని నియమించారు. ఈయన ఆ బిల్లులపై సంతకాలు చేయడం, మున్సిపల్, ఆడిట్ అధికారులు చెల్లించటం షరా మామూలైంది.

✤ నిబంధనల ప్రకారం అద్దెకార్లకు చోదకుల నియామకం, ఇంధనం నింపటం, మొరాయించినప్పుడు మరమ్మతులు గుత్తేదారే చూసుకోవాలి. దీనికి భిన్నంగా కమిషనర్ అద్దె కారును ఏళ్లుగా మున్సిపల్ పొరుగు సేవల చోదకులు నడపటం పరిపాటిగా మారింది. వీరికి మున్సిపల్ ఖజానా నుంచి వేతనం చెల్లించటం గమనార్హం. ఈ మొత్తాన్ని బిల్లుల నుంచి మినహాయించి గుత్తేదారుకు ఇవ్వాలి. కానీ అధికారులు చెల్లించి ఇస్తున్నట్లు విమర్శలు విన్పిస్తున్నాయి. అలాగే అద్దె కార్లకు ఇంధనం కూడా నింపుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఇలా ప్రభుత్వ ధనం అప్పనంగా వారికి సమర్పిస్తున్నారు.

✤ దీనిపై మున్సిపల్ ఇంజినీరును శ్రీకాంత్‌ను అడుగగా తాను వచ్చిన నాలుగు నెలల్లో తన వద్దకు అద్దె కార్ల అలవెన్సు బిల్లులు రాలేదని పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి కమిషనర్‌గా నెల రోజులు ఉన్నా అద్దె కారు వినియోగించలేదన్నారు. కొత్తగా వచ్చానని.. అద్దె కార్ల అలవెన్సు మంజూరు నిబంధనలను పరిశీలిస్తానని కమిషనర్ రామ అప్పలనాయుడు తెలిపారు.

ఉద్యానం పనులు త్వరగా చేయండి

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : పట్టణంలో పునరుద్ధరిస్తున్న పైకప్ ఉద్యానాన్ని సంక్రాంతి నాటికి సందర్శకులకు అందుబాటులోకి తేవటానికి చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం పార్కులో అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల్లో పురోగతి గురించి మున్సిపల్ ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

బీఎస్ఎన్ఎల్‌లో రూ.1తో కొత్త పథకం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సందర్భంగా బీఎస్ఎన్ఎల్ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, రూ.1తో 30 రోజుల వ్యాలిడిటీ, అపరిమిత కాలింగ్, రోజుకు 2 జీబీ డేటా, రోజుకు 100 సంక్షిప్త సందేశాలతో ఉచిత సిమ్ కార్డు పొందవచ్చని తెనాలి డివిజనల్ ఇంజినీర్ (ఉపరేషన్స్) ఆకవరపు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఎంఎన్‌పీ వినియోగదారులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని, ప్రజలు సమీప బీఎస్ఎన్ఎల్ సేవా కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

రేషన్ దుకాణంపై కేసు

పొన్నూరు : పట్టణ పరిధి 5వ వార్డులోని రేషన్ దుకాణాన్ని గుంటూరు విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, తహసీల్దారు లక్ష్మీనారాయణ శుక్రవారం రాత్రి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 11,726 కిలోల బియ్యం రికార్డుల్లో కంటే తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. రేషన్ డీలరు చిలకా వెంకట రమణపై 6ఎ కేసు నమోదు చేయమని స్థానిక పౌర సరఫరా శాఖాధికారులకు విజిలెన్స్ అధికారులు సూచించారు.

ఏజీపీ వట్టికూటికి సన్మానం

పొన్నూరు, న్యూస్‌టుడే : పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఏజీపీ వట్టికూటి లీలా ప్రసాద్‌ను మండల సేవాధికార సంస్థ ఛైర్మన్, సివిల్ జడ్జి జి.రుక్మిణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్, తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఘనంగా సత్కరించారు.

లీలా ప్రసాద్‌ను సత్కరిస్తున్న సివిల్ జడ్జి రుక్మిణి, పక్కన న్యాయవాదులు

తండ్రి పేరిట 23 ఏళ్లుగా సేవలు

తెనాలి టౌన్ : తెనాలి ప్రభుత్వ వైద్యశాల వద్ద అల్పాహార బండి నిర్వహించే ఏడుకొండలు తన తండ్రి కటకంశెట్టి చిన్నవీరయ్య 23వ వర్ధంతి సందర్భంగా తెనాలి స్వర్ధాల్ హోం నివాసితులకు శుక్రవారం భోజనం అందించారు. తండ్రి పేరిట 23 సంవత్సరాలుగా ప్రతి నెలా పేదలకు అన్నదానం చేస్తున్న ఏడుకొండలను హోం ప్రతినిధులు అభినందించారు. మల్లేశ్వరి, గోపికృష్ణ, నిరంజనకుమార్, అనురాధ, నంద, కావ్యాంజలి పాల్గొన్నారు.

విలువైన జలం.. రహదారి పాలు

మడుగులా మారిన రోడ్డు

పట్టణంలోని బోస్‌రోడ్డు పక్క భాగాల్లోని తాగునీటి పైపులు లీకై తాగు నీరు వృథా అవుతోంది. ఇదంతా మడుగులా మారి వాహనాల రాకపోకలతో చిందీ మీద పడటంతో జనం ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ అధికారులు పైపులకు మరమ్మతులు చేయించి వృథా అరికట్టాలని కోరుతున్నారు. -తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే

పట్టాలు ఇచ్చారు... స్థలం చూపించలేదు

వైకాపా హయాంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలంటూ పట్టాలు ఇచ్చారు కానీ స్థలాలు చూపించలేదని పలువురు వాపోయారు. తెనాలి తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాదును కలిసి వినతిపత్రం అందించారు. వసతి గృహ వార్డెన్ విద్యార్థుల వంట కోసం అంటూ కూరగాయలు తీసుకెళ్లి బకాయి చెల్లించడం లేదని, ఫోన్ చేసినా స్పందించడం లేదని రైతు అర్జీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు, వ్యక్తిగత అంశాలపై మొత్తం 15 అర్జీలు వచ్చాయని, పరిష్కారాలకు ప్రయత్నిస్తామని ఆలపాటి వివరించారు. నాయకులు ఖుద్దూస్, మహేష్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ప్రపంచ తెలుగు మహాసభల్లో తెనాలి కళాఖండాలు

గుంటూరు తరలిన శిల్పాల ఫొటో ఫ్రేమ్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి గుంటూరులో నిర్వహించే ప్రపంచ తెలుగు మహాసభల్లో తెనాలి శిల్ప కళా సంపద ప్రదర్శించనున్నారు. శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు రూపొందించిన వివిధ శిల్పాలతో పాటు, ఫొటో ప్రేములను ప్రదర్శన నిమిత్తం శుక్రవారం తెనాలి నుంచి తరలించారు. మహాసభల్లో శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు 'ఆంధ్రశ్రీ- పూర్ణకుంభ పురస్కారం' అందుకోనున్న నేపథ్యంలో సంతోషం వ్యక్తం చేశారు.

అంబేడ్కర్ భవనం పరిశీలన

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : పట్టణంలోని పొట్టి శ్రీరాములు పార్కులో నిర్మించిన అంబేడ్కర్ భవనం పనులు తుదిదశలో నిలిచి పోయిందని 'అసంపూర్తి భవనం.. ఆకతాయిలకు నిలయం' శీర్షిక శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రవార్తకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు చెన్నయ్య స్పందించారు. ఆయన ఆదేశం మేరకు తెనాలి సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి చెంచులక్ష్మి భవనం వద్దకు వెళ్లి పరిశీలించారు. మున్సిపల్ అధికారులను కలిసి నిధుల లభ్యత, పనుల పునరుద్ధరణపై అడిగి తెలుసుకున్నారు. సమగ్ర నివేదికను డీడీకి అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.

పట్టాదారు పాసు పుస్తకాలు అందజేత

తెనాలి టౌన్ : రీ సర్వే పూర్తయిన తెనాలి మండలం గుడివాడలో రైతులకు నూతన పట్టాదారు పుస్తకాలను తహసీల్దార్ గోపాలకృష్ణ శుక్రవారం అందించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తీరు మారకుంటే కఠిన చర్యలు

తెనాలి టౌన్ : తీరు మారకుంటే కఠిన చర్యలు తప్పవని, బైండోవర్ తర్వాత కూడా తిరిగి నేరాలు, గొడవలు చేస్తే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని తహసీల్దార్ గోపాలకృష్ణ రౌడీషీటర్లను హెచ్చరించారు. తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన బైండోవర్ కార్యక్రమంలో మాట్లాడారు. వీరిలో కొంతమంది విద్యార్థులు, ప్రైవేటు ఉద్యోగులు ఉండటంతో వారి వివరాలు తెలుసుకున్నారు. సీఐ సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు పరిధిలోని 7వ వార్డులో వీధి దీపం చుట్టూ పిచ్చి మొక్కలు అల్లుకుపోయాయి. - డి.రామయ్య, 7వ వార్డు ✔ పిచ్చి మొక్కలు తొలగించే విధంగా చూస్తాం. - షేక్ హసీనా, పురపాలక సంఘం సహాయ ఇంజినీరు ? పొన్నూరు పరిధి 5వ వార్డులోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - షేక్ బాజీ, 5వ వార్డు. ✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం.- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి ? తెనాలి పట్టణం 38వ వార్డు వినాయకుని గుడి రోడ్డులో కాలువలు పూడి మురుగు పారుదల లేక దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. -నాగేశ్వరరావు. ✔ అడ్డంకులు తొలగింపజేస్తాం. ? తెనాలి ఐతానగర్ ఐటీఐ మార్గంలో వీధి దీపాలు మూడు నెలలుగా వెలగడం లేదు. సచివాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. -స్థానికులు. ✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం. – పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సమాధానాలు ఇచ్చారు.

స్పందనకు వందనం

★ 'మేమున్నాం...మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పాత పొన్నూరు శివారులో పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తీయించారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

★ తెనాలి సుల్తానాబాద్‌లో రెండు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని డిసెంబరు నెల 28న స్థానికులు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా మున్సిపల్ అధికారులకు తెలిపారు. దీంతో వారు మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

సంకల్పం నెరవేర్చుకుందాం

కొల్లిపర, న్యూస్‌టుడే : మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) లేని సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉంటామంటూ కళాశాల విద్యార్థినులతో కొల్లిపర ఎస్సై ఎన్‌సీ ప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు. పోలీసు శాఖ చేపట్టిన సంకల్పం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తూములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని కళాశాల విద్యార్థినులతో ఆయన సమావేశమయ్యారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల సమస్యలను వివరించారు. సహ విద్యార్థులు మత్తుమందులు వినియోగిస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు తెలిస్తే ఉపాధ్యాయులకు లేదంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సంఘటిత నిర్ణయాలతో ఆదర్శ జీవితానికి బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయిని కె.నాగలక్ష్మి, ఏఎస్ఐ టి.ప్రసాదరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై ప్రసాద్

హిందూ సమ్మేళనం గోడపత్రికల విడుదల

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : తెనాలిలో ఈనెల 12న నిర్వహించనున్న హిందూ సమ్మేళనానికి రమ్మని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఆహ్వానించినట్లు సమ్మేళన సన్నాహక కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వీరు శుక్రవారం ఆయన్ను తాడేపల్లిలోని నివాసంలో కలిసినట్లు తెనాలిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించినట్లు వారు చెప్పారు. కుటుంబాలతో వచ్చి హిందూ సమ్మేళనంలో పాల్గొనాలని ఆయన పిలుపు ఇచ్చినట్లు వారు తెలిపారు. అంబటి మారుతీరామ్, జాస్తి సరళ, శ్రీనివాస్, హనుమత్ ప్రసాద్, కృష్ణయ్య, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

గోడ పత్రికలు చూపుతున్న కేంద్ర మంత్రి చంద్రశేఖర్ తదితరులు

పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలి

పెదకాకాని, న్యూస్‌టుడే : మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం బాషా తెలిపారు. నంబూరు, వెనిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆయన శుక్రవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం అమలు, విద్యార్థుల ప్రగతి, పాఠశాల ప్రాంగణాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు ప్రణాళికతో పాఠాలు చెప్పడంతో పాటు పిల్లలు బాగా చదివేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు తిరుపతిరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో సలీం బాషా

మహిళలకు శిక్షణ తరగతులు ప్రారంభం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సంఘ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) విభాగం ఆధ్వర్యంలో మహిళలకు ఏర్పాటు చేసిన టై అండ్ డై శిక్షణ తరగతులను రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్ ప్రారంభించారు. మధ్య తరగతి మహిళలకు ఈ తరహా శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని చెప్పారు. శిక్షకురాలు రమాదేవి, ప్రోగ్రాం అధికారి వెంకటరమణ, పరిశోధకులు కిషోర్, అపర్ణ, స్ఫూర్తి, శ్యామల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్

రీసర్వేలో భాగస్వాములు కావాలి

పొన్నూరు : రైతులు రీసర్వేలో భాగస్వాములు కావాలని తహసీల్దారు మహమ్మద్ జియావుల్ హక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గోళ్లమూడిపాడు, వెల్లలూరులో ప్రారంభించిన రీసర్వేను ఆయన శుక్రవారం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రీసర్వేకు వచ్చిన అధికారులు, సిబ్బందికి అన్నదాతలు పూర్తిగా సహకారం అందించాలని కోరారు.

రబీ ఈ క్రాప్ నమోదు ప్రారంభించాలి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : రబీ సీజన్‌కు సంబంధించి మన ప్రాంతంలో సాగు అవుతున్న పంటల ఈ క్రాప్ నమోదు ప్రారంభించి, నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని, రైతులకు క్షేత్రస్థాయిలో సమగ్ర సూచనలు, సలహాలు అందించాలని తెనాలి సహాయ వ్యవసాయ సంచాలకుడు రాగాల విజయబాబు తెలిపారు. తెనాలి మార్కెట్ యార్డులో శుక్రవారం తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల అధికారులు, సిబ్బందితో సమావేశమై కార్యాచరణపై చర్చించారు. మండల వ్యవసాయాధికారి సుధీర్‌బాబు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఉద్యోగి మృతి

దుగ్గిరాల : తెనాలి-మంగళగిరి రోడ్డులో మోరంపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన దివ్యాంగుడు బండి సురేష్ బాబు(49) గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారని పోలీసులు తెలిపారు. తెనాలి జీఎస్టీ కార్యాలయంలో ఉద్యోగి అయిన ఆయన డిసెంబర్ 30న తన త్రిచక్ర వాహనంపై మంగళగిరి వైపు వెళుతుండగా వెనుక నుంచి కారు ఢీ కొట్టడంతో సురేష్‌బాబు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆస్పత్రికి తరలించారు. మూడు రోజులు చికిత్స అనంతరం మృతి చెందారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : భర్త వేధిస్తున్నాడని పట్టణంలోని బాలాజీరావుపేటకు చెందిన మహిళ త్రీ టౌన్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేశారు.

బస్సు ఎప్పుడొస్తుందో?

★ తెనాలి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల ఎదురుచూపులు
★ స్త్రీ శక్తి పథకంతో పెరిగిన రద్దీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

అవసరాల మేరకు తగిన ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికులు గంటల కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితులు ఆర్టీసీలో నెలకొన్నాయి. డివిజన్ కేంద్రంగా ఉన్న తెనాలి బస్టాండ్ నుంచి ప్రతి రోజూ 81 బస్సులు 142 గ్రామాలు, 10 పట్టణాలు, 4 నగరాలను అనుసంధానం చేస్తూ ఉంటాయి. ప్రతి రోజూ ఈ బస్సుల ద్వారా 30 వేల నుంచి 32 వేల మంది వరకు ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరేవారు. గత ఏడాది ఆగస్టు 15న రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తూ స్త్రీ శక్తి పథకాన్ని అమల్లోకి తెచ్చింది. తర్వాత ప్రతి రోజూ ప్రయాణించే వారి సంఖ్య సుమారు 10 వేల వరకు పెరిగి సుమారు 40 వేల నుంచి 42 వేల వరకు చేరింది. రద్దీ మార్గాల్లో బస్సుల్లో ఓఆర్ (ఆక్యుపెన్సీ రేట్) సుమారు 65 శాతం నుంచి 70 శాతం ఉండేది. పథకం తర్వాత అది 100 శాతానికి చేరింది.

ఒక్క బస్సు కూడా లేని ప్లాట్‌ఫారాల వద్ద వేచి చూస్తున్న ప్రయాణికులు

కొత్త సర్వీసులు వస్తేనే..

ఇంత వరకు బాగానే ఉన్నా పెరిగిన రద్దీకి తగిన విధంగా అదనపు బస్సులు బస్టాండ్‌కు రాలేదు. వాస్తవానికి ప్రతి మార్గంలోనూ వీటి కొరత స్పష్టంగా ఉంది. అవే 81 బస్సులతోనే 10 వేలమందిని అదనంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. దీని వల్ల ప్రతి బస్సులో విపరీతమైన రద్దీ, బస్సుల కోసం ప్రయాణికులు ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. త్వరలో బస్సులు వస్తాయని అధికారులు నెలలుగా చెబుతున్నారు తప్ప అమల్లోకి రాలేదు. శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 'న్యూస్‌టుడే' తెనాలి బస్టాండులో పరిశీలిస్తే అధిక సమయం ప్రధాన బస్టాండ్‌లోని ఏ ఫ్లాట్‌ఫారం వద్ద కూడా బస్సు లేక ఖాళీగా కనిపించింది. వచ్చే అరకొర బస్సుల వద్ద విపరీత రద్దీ నెలకొంది. ముఖ్యంగా తెనాలి- విజయవాడ, తెనాలి- గుంటూరు మార్గాల్లో బస్సులు లేక పెద్దసంఖ్యలో ప్రయాణికులు ఎదురుచూస్తూ కనిపించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా రవాణాలో కీలక సమస్యపై దృష్టి సారించాల్సి ఉంది. కనీసం రద్దీ సమయాల్లో అదనపు సేవల కోసం కసరత్తు చేయాల్సి ఉంది.

సైబర్ మోసాలపై అవగాహనకు కార్యాచరణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : ఖాతాదారులు సైబర్ మోసాలకు గురి కాకుండా సమగ్ర అవగాహనకు కార్యాచరణతో సాగుతున్నామని, ఈ తీరు నష్టాల నివారణకు ఖాతాలోని నగదుకు సైతం బీమా ఉందని ఎస్‌బీఐ తెనాలి ప్రాంతీయ కార్యాలయ అధికారి వి.వి.జగదీష్‌కుమార్ తెలిపారు. కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాంకు సేవల వినియోగంలో పెను మార్పులు వచ్చాయని, ఆధునిక సాంకేతిక సాయంతో మెరుగైన సేవలను ఖాతాదారులు పొందే అవకాశాలను సమగ్రంగా వివరించారు. అధికారులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ప్రాంగణ ఎంపికలు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇంజినీరింగ్ నాలుగో ఏడాది చదువుతున్న సీఎస్ఈ, డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్, ఈసీఈ విద్యార్థులకు విజయ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ చేపట్టారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రీ ప్లేస్‌మెంట్, అసైన్‌మెంట్ పరీక్షలు పెట్టారు. అర్హత సాధించిన వారికి శనివారం టెక్నికల్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ తౌసీఫ్ అహ్మద్ చెప్పారు.

వక్ఫ్ భూముల సేకరణ వద్దు

తెనాలి టౌన్ : చినకాకాని రెవెన్యూ పరిధిలోని 71 ఎకరాల వక్ఫ్ భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించాలన్న నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని, ఈ భూములను 70 ఏళ్లుగా వంద మంది పేద రైతులు సాగు చేసుకుంటున్నారని సీపీఎం నాయకులు తెలిపారు. శుక్రవారం తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహను కలిసి వినతిపత్రం అందించారు. అప్పారావు, దుర్గారావు, బాబు వరప్రసాద్, శివశంకరరావు, శివసాంబిరెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

బీఈడీ మొదటి సెమిస్టర్ షెడ్యూల్ విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలల్లో మొదటి సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ శుక్రవారం విడుదల అయ్యింది. ఫిబ్రవరి 5 నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఈ ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. పరీక్షలు రాసే వారు ఈ నెల 27 లోపు రూ.100ల అపరాధ రుసుంతో ఈ నెల 28 లోపు ఫీజులు చెల్లించాలని సీఈ సూచించారు. మరో వైపు ఏపీ ఉన్నత విద్యామండలి నుంచి బీఈడీ విద్యార్థుల అనుమతులు, యాజమాన్య కోటా, స్పాట్ అడ్మిషన్లకు ఆమోద ముద్ర పెండింగ్‌లో ఉంది. ఒక సబ్జెక్టు బదులు మరో సబ్జెక్టు చేర్చుకున్న విద్యార్థుల అనుమతులకు ఉన్నత విద్యా మండలి ఆమోదం లభించలేదు. 29న గ్యాలీలను సమర్పించాలని వర్సిటీ అధికారులు షెడ్యూల్‌లో వెల్లడించారు. ఫిబ్రవరి 5న పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. అయిదు రోజుల్లో ఆరు వేల మంది విద్యార్థుల వివరాలు పరిశీలించి హాల్ టికెట్లు జారీ చేయాల్సి ఉంది. ఇంత స్వల్ప వ్యవధి ఉన్నా...ఇప్పటి వరకు ఉన్నత విద్యామండలి నుంచి అనుమతుల జాబితా రాకుండా ఏ విధంగా పరీక్షలు నిర్వహిస్తారని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఒక వైపు ప్రవేశాలు పూర్తి కాకుండానే పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడంపై బీఈడీ కళాశాలల యాజమాన్యాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఎంటెక్ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో గతేడాది ఆగస్టులో నిర్వహించిన ఎంటెక్ రెండో ఏడాది రెండో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. పరీక్ష రాసిన 15 మంది ఉత్తీర్ణత సాధించారని సీఈ తెలిపారు.

వాహనాలు జాగ్రత్తగా నడపండి

తెనాలి టౌన్ : ఎదురుగా ఉన్న, వస్తున్న వాహన వేగాన్ని సరైన తీరుతో అంచనా వేస్తూ సాగాలని, చరవాణి మాట్లాడుతూ వాహనం నడిపితే పెను ప్రమాదాలకు కారణం అవుతుందని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ రాములు నాయక్ తెలిపారు. తెనాలి ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అసిస్టెంట్ మేనేజర్ ఐజే ప్రసాదరావు అప్పారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతిభావంతుడైన విద్యార్థికి చేయూత

తెనాలి టౌన్ : ఐఐటీ, ఖరగ్‌పూర్‌లో ఇంజినీరింగ్ చదువుతున్న ఎం.బంటి అనే విద్యార్థి ఫీజు నిమిత్తం తెనాలి మానవత సంస్థ తరుపున రూ.52 వేలను శుక్రవారం పట్టణంలో అందించారు. ప్రతిభావంతుడైన విద్యార్థికి చేయూత ఇవ్వాలన్న ఆలోచనతో సంస్థ సభ్యులు ముందుకు వచ్చారని సంస్థ ఛైర్మన్ కొలసాని రాంచంద్ తెలిపారు. వాసు, వెంకట్, ఓంకార్ ప్రసాద్, సోమయ్య శాస్త్రి, ఎస్‌వి.శర్మ, వెంపటి సత్యనారాయణ, వెంకట్రామయ్య, నాగేశ్వరరావు, మల్లికార్జునరావు, శివరాజకుమారి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

మంగళగిరి

● మంగళగిరి ● తాడికొండ ● ప్రత్తిపాడు

దైనందిని ఆవిష్కరణ

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యూటీఎఫ్ డైరీ (దైనందిని)ని ప్రధానోపాధ్యాయుడు తాతిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు షేక్ అన్వర్, డాక్టర్ శ్రీనివాసరావు, రాంబాబు, యోగానంద, పద్మజ నాగ శేషులు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా జగన్ బొమ్మ వేస్తే..చంద్రబాబు 'రాజముద్ర' వేశారు

ప్రత్తిపాడు: రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, నాయకులు

వరగానిలో ..

దుగ్గిరాలలో..

వట్టిచెరుకూరు: అనంతవరప్పాడులో..

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: రైతుల భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాలపై వైకాపాలో జగన్ బొమ్మ వేసుకుంటే చంద్రబాబు రాజముద్ర వేశారని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. ప్రత్తిపాడు మండలంలోని కొండేపాడులో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను శుక్రవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. వైకాపా సర్వే రాళ్లపై కూడా జగన్ బొమ్మలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని చెప్పినట్టుగానే. .తొలి సంతకం దానిపైనే చేశారన్నారు. 1158 ఎకరాల భూమికి సంబంధించి 590 రైతులకు పుస్తకాలు ఇచ్చామన్నారు. అనంతరం రూ. 13 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. జనసేన సమన్వయకర్త నాగేశ్వరరావు, తహసీల్దారు సుజాత, ఎంపీడీవో శివపార్వతి, తెదేపా నాయకులు శివరాంప్రసాద్, వెంకటేశ్వరరావు, పెంటారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడికొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని వరగానిలో రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను రెవెన్యూ అధికారులు, స్థానిక కూటమి నాయకులు రైతులకు అందించారు. ఈ సందర్భంగా తహసీల్దారు రాఘవరావు మాట్లాడుతూ మండల పరిధిలో ఆయా గ్రామాల్లో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించి మొత్తంగా 10,480 పుస్తకాలు అందిస్తున్నామన్నారు. 3న పాలడుగు, పొట్లపాడు. 6న విశదల, యలవర్తిపాడు. 7న సిరిపురం. 8న కొర్రపాడు. 9న మంగళగిరిపాడు, పొనుగుపాడు కండ్రికలో గ్రామ సభలు ఉంటాయని తెలిపారు.

రైతుల్లో ఆనందం... **అనంతవరప్పాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే:** పొలం పట్టాదారు పాస్ పుస్తకాలు రైతుల ఇళ్లకు వెళ్లి అందిస్తుండడంతో రైతుల్లో ఆనందం నెలకొందని ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ నార్నెబాబు తెలిపారు. అనంతవరప్పాడు గ్రామంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు చేపట్టిన పట్టాదారు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తహసీల్దారు క్షమారాణి, తెదేపా మండల అధ్యక్షుడు మర్రి సాంబశివరావు, సర్పంచి దారా వెంకటరావు, యర్రగుంట్ల శేఖర్ పాల్గొన్నారు.

పెదపాలెం(దుగ్గిరాల): పెదపాలెం, చినపాలెం గ్రామాలకు శుక్రవారం పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ శుక్రవారం ప్రారంభించారు. అదనపు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ వెంకట మురళి హాజరయ్యారు. రైతులతో మాట్లాడారు. తహసీల్దార్ సునీత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ జబీన్, తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత పాల్గొన్నారు.

నేటి నుంచి కేఎల్‌యూలో జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు

తాడేపల్లి, : తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో శనివారం నుంచి ఈ నెల 5వరకు సౌత్‌జోన్ జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు కేఎల్‌యూ క్రీడల డైరెక్టర్ హరికిషోర్ తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 900 మంది క్రీడాకారులు పాల్గొంటారని, పోటీలను శాప్ డైరెక్టర్ రవినాయుడు ప్రారంభిస్తారని తెలిపారు.

శివాభిషేక మహోత్సవం నేడు

దుగ్గిరాలే: స్థానిక రథశాల వద్ద ఏర్పాటు చేసిన మంటపంపై శనివారం ఉదయం 8 గంటల నుంచి సామూహిక శివాభిషేక మహోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. పూజా ద్రవ్యాలు సమకూరుస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: ? లేమల్లెపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారి అధ్వానంగా మారింది. గుంతలు పూడ్చించి రాకపోకలకు ఇబ్బందులు తొలగించాలి.

- రామారావు ✔ కంకరతో అంతర్గత రహదారిని మెరుగుపరుస్తాము. రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తాము.

- పాతూరి శివపార్వతి, సర్పంచి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: ? నాగులపాడు (లక్ష్మీపురం)లో మురుగుకాలువలో పిచ్చిమొక్కలు, గడ్డి మొలిచి నీరు ముందుకు వెళ్లడం లేదు. కాలువలో గడ్డి తొలగింపజేసి ముందుకు వెళ్లేలా పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

- గ్రామస్థులు, నాగులపాడు ✔ మురుగు కాలువలో గడ్డి తొలగించి నీరు సక్రమంగా ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. **- శ్వేత, పంచాయతీ కార్యదర్శి**

5న మంగళగిరికి మారిషస్ దేశ అధ్యక్షుడు

మంగళగిరి, తాడేపల్లి, న్యూస్‌టుడే: మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్‌బీర్ గోకుల్ ఈ నెల 5వ తేదీ మంగళగిరికి రానున్నారు. ఈ మేరకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ వకుల్‌జిందాల్, డీఎస్పీ మురళీకృష్ణ స్థానిక పోలీసు అధికారులతో కలసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. గుంటూరులోని ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన అనంతరం శ్రీలక్ష్మీనృసింహ స్వామి వారిని దర్శించుకోనున్నారు.

రుణం ఇప్పిస్తానని రూ. 50 వేలకు టోకరా

మంగళగిరి: మొబైల్ యాప్ రుణం ఇప్పిస్తానని మోసం చేసిన ఘటన ఇది. మంగళగిరిలో పాలకేంద్రం వద్ద పనిచేస్తున్న రమేష్‌బాబు అనే వ్యక్తి వద్దకు శుక్రవారం రాత్రి ఓ యువకుడు వచ్చి మొబైల్ యాప్‌లో రుణం ఇప్పిస్తానని వ్యక్తిగత, బ్యాంకు వివరాలు తీసుకున్నాడు. అనంతరం ఇప్పుడు వస్తాను అని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కొద్దిసేపటికి తన బ్యాంకు ఖాతాలోని రూ.50 వేలు విత్‌డ్రా చేసినట్లు రమేష్‌బాబు చరవాణికి సందేశం వచ్చింది. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



(c) eenadu



దరఖాస్తు చేశారా?

☛ ఎండీఎస్ఎల్‌లో 200 ఇంజినీరింగ్ డిప్లొమా, గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌లు
చివరి తేదీ: 2026, జనవరి 5

☛ బామర్ లారీలో మేనేజీరియల్ ఖాళీలు
చివరి తేదీ: 2026, జనవరి 4

ప్రాక్టీస్ బిట్స్

పర్యావరణ అంశాలు

1. అడాప్టేషన్ ఫండ్‌కు సంబంధించిన అంశాల్లో సరైనవి?

ఎ) వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పర్యావరణ అనుకూల పథకాలకు సాయం చేయడానికి ఈ నిధిని సృష్టించారు.

బి) వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ జీవ వైవిధ్య సమావేశానికి అనుగుణంగా స్థాపించారు.

సి) క్లీన్ డెవలప్‌మెంట్ మెకానిజం ప్రాజెక్టు కార్యకలాపాలు, ఇతర వనరుల నుంచి వచ్చే నిధులు అడాప్టేషన్ ఫండ్‌కు మద్దతు ఇవ్వడానికి ఉపయోగిస్తారు.

1) సి 2) ఎ, బి, సి 3) ఎ, బి 4) ఎ, సి

2. వియన్నా కన్వెన్షన్‌కు సంబంధించిన అంశాల్లో సరైనవి?

ఎ) 'వియన్నా కన్వెన్షన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ ది ఓజోన్' 1985లో కుదిరిన బహుపాక్షిక పర్యావరణ ఒప్పందం. ఇది ఓజోన్‌పొరను నాశనంచేయడంలో ప్రముఖపాత్ర వహించే సీఎఫ్‌సీల ఉత్పత్తిని తగ్గించడానికి చేసిన అంతర్జాతీయ ఫ్రేమ్‌వర్క్.

బి) 1985లో వియన్నా సమావేశంలో దీన్ని అంగీకరించారు. 1988, సెప్టెంబరు 22న అమల్లోకి వచ్చింది.

సి) భారతదేశం ఈ ఒప్పందాన్ని ఆమోదించలేదు.

1) బి, సి 2) ఎ, బి, సి 3) ఎ, బి 4) ఎ, సి

సమాధానాలు: 1–4; 2–3.

పదో తరగతి – గణిత శాస్త్రం
బహుపదులు

ఫైనల్ పరీక్షలు 2026 – ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

2 మార్కులు

1. శూన్యాల మొత్తం, లబ్ధం వరుసగా –3, 2 అయ్యేలా ఒక వర్గ బహుపదిని రూపొందించండి.

సాధన: శూన్యాల మొత్తం $= \alpha + \beta = -3$

శూన్యాల లబ్ధం $= \alpha\beta = 2$

వర్గబహుపది $= k[x^2 - (\alpha + \beta)x + \alpha\beta], k \in R$

$= k[x^2 - (-3)x + 2]$

$= k[x^2 + 3x + 2]$

$= 1[x^2 + 3x + 2]$ ($k = 1$ అయితే) $= x^2 + 3x + 2$

∴ కావాల్సిన వర్గ బహుపది $= x^2 + 3x + 2$

2. బహుపది శూన్యాలు సమానంగా ఉండే వర్గబహుపదిని రూపొందించండి.

సాధన: బహుపది శూన్యాలు α, β అనుకుందాం.

ఇక్కడ $\alpha = \beta$ కాబట్టి $k[x^2 - (\alpha + \beta)x + \alpha\beta]$ లో $\alpha = \beta$ అయ్యే ఏవైనా విలువలు ప్రతిక్షేపించగా

ఉదాహరణకు $\alpha = \beta = 2, k = 1$, అనుకుంటే, $1[x^2 - (2 + 2)x + 2.2]$

కావాల్సిన బహుపది $= x^2 - 4x + 4$.

3. ఒక శూన్యం, రెండో శూన్యానికి రెట్టింపు ఉండే ఒక వర్గ బహుపదిని రూపొందించండి.

సాధన: బహుపది శూన్యాలు α, β అనుకుందాం.

ఇక్కడ $\alpha = 2\beta$ కాబట్టి $k[x^2 - (\alpha + \beta)x + \alpha\beta]$ లో $\alpha = 2\beta$ అయ్యే ఏవైనా విలువలు ప్రతిక్షేపించగా

ఉదాహరణకు $\alpha = 2, \beta = 4, k = 1, 1[x^2 - (2 + 4)x + 2.4]$

కావాల్సిన వర్గ బహుపది $= x^2 - 6x + 8$

4. శూన్యాలు ఒక దానికొకటి విలోమాలుగా ఉండే వర్గ బహుపదిని రూపొందించండి.

సాధన: బహుపది శూన్యాలు α, β అనుకుందాం.

ఇక్కడ $\alpha = \frac{1}{\beta}$ కాబట్టి $k\left[x^2 - \left(\frac{1}{\beta} + \beta\right)x + \frac{1}{\beta}\beta\right]$ లో $\alpha = \frac{1}{\beta}$ అయ్యే ఏవైనా విలువలు ప్రతిక్షేపించగా

ఉదాహరణకు $\beta = \frac{1}{2}, \alpha = 2, k = 2$,

$$2\left[x^2 - \left(2 + \frac{1}{2}\right)x + 2.\frac{1}{2}\right] \Rightarrow 2\left[x^2 - \left(\frac{4+1}{2}\right)x + 1\right]$$

$$2\left(x^2 - \frac{5}{2}x + 1\right) \Rightarrow 2x^2 - 5x + 2$$

కావాల్సిన వర్గ బహుపది

$2x^2 - 5x + 2$

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు



రచయిత: డా.టీఎస్‌వీఎస్ సూర్యనారాయణమూర్తి

జనరల్ స్టడీస్ – రీజనింగ్

ఛాయలు చేసే చిత్రాలు!





ఇళ్లు లేదా భవనాలను నిర్మించేటప్పుడు సూర్యరశ్మి ఇంట్లోకి రావడానికి వీలుగా నీడలు ఎటువైపు పడతాయో ముందే గ్రహించి కిటికీలు, తలుపులను ఏర్పాటు చేస్తారు. ప్రాచీన కాలంలో నీడ పొడవును బట్టి సమయాన్ని లెక్కించేవారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో కొందరు ఆ పద్ధతిని పాటిస్తున్నారు. రీజనింగ్‌లో దిశలు అధ్యాయంలో భాగంగా నీడలు, వాటి అనువర్తనాలపై పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అడుగుతున్నారు. వాటి ద్వారా అభ్యర్థుల ప్రాదేశిక అవగాహనను, తార్కిక విశ్లేషణ సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. ఇందులో సూర్యుడి స్థానాన్ని అనుసరించి ఒక వ్యక్తి లేదా వస్తువు నీడ లేదా ఛాయ ఎటువైపు పడుతోందో ఊహించాల్సి ఉంటుంది. సమాధానాలను తేలికగా కనుక్కోవాలంటే దిక్కులు, వాటి మధ్య కోణాలపై స్పష్టత ఉండాలి. ఉదయం, సాయంత్రం సహా వివిధ సమయాల్లో నీడలు పడే స్థానాలను గుర్తుంచుకోవాలి.

నీడలు - అనువర్తనాలు

పోటీ పరీక్షల్లో దిశల అనువర్తనాల్లో భాగంగా నీడలపై ప్రశ్నలు అడుగుతుంటారు. ఉత్తరం, దక్షిణం, తూర్పు, పడమర అనే నాలుగు ప్రధానమైన దిక్కులు ఉన్నాయి. వాటితోపాటు ఈశాన్యం, ఆగ్నేయం, నైరుతి, వాయవ్యం అనే నాలుగు మూలలు ఉన్నాయి. ప్రతీ రెండు వరుస దిక్కులు లేదా మూలల మధ్య కోణం 90°లుగా ఉంటుంది. ఒక వ్యక్తి లేదా వస్తువు ఒక దిక్కుకు అభిముఖంగా ఉన్నప్పుడు సమయానుగుణంగా అతడి/వస్తువు నీడ ఏ దిశకు అభిముఖంగా ఉందో కనుక్కోవడం లాంటి అంశాలపైన అవగాహన కలిగి ఉండాలి.

★ సాధారణంగా వ్యక్తి నీడ ప్రధానంగా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్ర సమయం అనే మూడు అంశాలపైన ఆధారపడి ఉంటుంది.

సూర్యోదయ సమయానికి:

★ ఉదయం సమయాల్లో తూర్పు దిశకు అభిముఖంగా ఉన్న వ్యక్తి నీడ, అతడి వెనక వైపు అంటే పడమర వైపున ఉంటుంది.

★ ఉదయం సమయంలో ఉత్తర దిశకు అభిముఖంగా ఉన్న ఒక వ్యక్తి నీడ ఎల్లప్పుడూ అతడి ఎడమ వైపున ఉంటుంది.

మిట్ట మధ్యాహ్న సమయానికి:

★ మిట్ట మధ్యాహ్న సమయంలో సూర్య కిరణాలు నిట్టనిలువుగా పడటం వల్ల ఏ రకమైన నీడ ఏర్పడదు.

సూర్యాస్తమయ సమయానికి:

★ సాయంత్ర సమయాల్లో పడమర దిశకు అభిముఖంగా ఉన్న ఒక వ్యక్తి నీడ ఎల్లప్పుడూ తూర్పు వైపున ఉంటుంది.

★ ఇచ్చిన సమాచారం నుంచి ఉదయం సమయాల్లో నీడ ఎల్లప్పుడూ పడమర వైపు, సాయంత్ర సమయాల్లో నీడ ఎల్లప్పుడూ తూర్పు వైపున ఉంటుంది.

పైథాగరస్ సూత్రం

ఒక లంబకోణ త్రిభుజంలో కర్ణం మీది వర్గం మిగతా రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.



$AC^2 = AB^2 + BC^2$

మాదిరి ప్రశ్నలు

1. ఉదయం సమయంలో A, B అనే ఇద్దరు వ్యక్తులు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎదురెదురుగా నిల్చొని మాట్లాడుతున్నారు. ఒక వేళ B నీడ, A కు ఎడమ వైపున ఉంటే, A ఏ దిశకు అభిముఖంగా ఉంటాడు?

1) తూర్పు 2) ఉత్తరం 3) దక్షిణం 4) పడమర

వివరణ: ఇలాంటి సందర్భాల్లో వ్యక్తి నీడను ముందుగా అమర్చాల్సి ఉంటుంది. ఉదయం సమయం కాబట్టి నీడ పడమర వైపున ఉంటుంది.



B నీడ A కు ఎడమ వైపున ఉండాలంటే A అనే వ్యక్తి ఉత్తర దిశకు అభిముఖంగా ఉండాలి. **జ: 2**

2. సూర్యోదయ సమయంలో P, Q అనే ఇద్దరు వ్యక్తులు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎదురెదురుగా నిల్చొని మాట్లాడుతున్నారు. ఒక వేళ P నీడ Q కు కుడివైపున ఉంటే, P అనే వ్యక్తి ఏ దిశకు అభిముఖంగా ఉంటాడు?

1) దక్షిణం 2) తూర్పు 3) పడమర 4) ఉత్తరం

వివరణ:





సూర్యోదయ సమయం కాబట్టి నీడ పడమర వైపున ఉంటుంది.

P నీడ Q కు కుడివైపున ఉండాలంటే, Q అనే వ్యక్తి దక్షిణం వైపు, P ఉత్తరం వైపు ముఖం చేసి ఉండాలి. **జ: 4**

3. సాయంత్రం సమయంలో మనీష్, మృణాల్ అనే ఇద్దరు వ్యక్తులు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎదురెదురుగా నిల్చొని మాట్లాడుతున్నారు. ఒక వేళ మనీష్ నీడ మృణాల్‌కు ఎడమవైపు ఉంటే, మృణాల్ ఏ దిశకు అభిముఖంగా ఉంటాడు?

1) దక్షిణం 2) తూర్పు 3) పడమర 4) వాయవ్యం

వివరణ: సాయంత్రం సమయంలో వ్యక్తి నీడ ఎల్లప్పుడూ తూర్పు వైపున ఉంటుంది.



మనీష్ నీడ మృణాల్‌కు ఎడమవైపు ఉండాలంటే, మృణాల్ దక్షిణం వైపు, మనీష్ ఉత్తరం వైపునకు అభిముఖంగా ఉండాలి. **జ: 1**

4. సూర్యాస్తమయ సమయంలో సోను, మెహర్ అనే ఇద్దరు వ్యక్తులు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎదురెదురుగా నిల్చొని మాట్లాడుతున్నారు. ఒకవేళ సోను నీడ, మెహర్‌కు కుడి వైపున ఉంటే మెహర్ ఏ దిశకు అభిముఖంగా ఉంటాడు?

1) తూర్పు 2) పడమర 3) ఉత్తరం 4) దక్షిణం

వివరణ:



సోను నీడ మెహర్‌కు కుడి వైపున ఉండాలంటే మెహర్ ఉత్తరం వైపు అభిముఖంగా ఉండాలి. **జ: 3**

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

సరికొత్తగా కార్మిక చట్టాలు!

కరెంట్ అఫైర్స్ – రౌండప్ - 2025 – నవంబరు

వందేమాతరం గేయానికి గత నవంబరులో నూటయాభై ఏళ్లు పూర్తయ్యాయి. అదే నెలలో క్రికెట్, కబడ్డీ ప్రపంచకప్ పోటీల్లో భారత మహిళా జట్లు విజేతలుగా నిలిచాయి. పాత కార్మిక చట్టాలను ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా సవరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. స్టేట్ బ్యాంకు వ్యాపార పరిమాణం వంద లక్షల కోట్ల రూపాయలకు చేరింది. తాజా భారీ దానశీలుర జాబితాలో దేశంలో శివ్ నాడార్ అగ్రస్థానంలో నిలిచారు. భారత రాష్ట్రపతి తొలిసారిగా అంగోలా, బోట్స్‌వానా దేశాల్లో పర్యటించారు. విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో పదమూడు లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందాలు కుదిరాయి. 'జన భాగస్వామ్యంతో జల సంరక్షణ' విభాగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది. దక్షిణాఫ్రికాలో జీ-20 సమావేశాలు, థాయ్‌లాండ్‌లో మిస్ యూనివర్స్ పోటీలు నిర్వహించారు. ఇలాంటి ముఖ్యమైన పరిణామాలు, వార్తల్లో నిలిచిన స్థానిక, జాతీయ, అంతర్జాతీయ అంశాలు, కీలక నియామకాలు, క్రీడల విజేతల వివరాలను పోటీ పరీక్షార్థులు మరోసారి మననం చేసుకోవాలి.

ముఖ్యాంశాలు

✦ దేశంలోనే తొలిసారిగా నాలుగేళ్ల బీఎస్సీ వ్యవసాయ కోర్సును సంయుక్తంగా నిర్వహించేందుకు తెలంగాణ అగ్రివర్సిటీ, ఆస్ట్రేలియాలోని సిడ్నీ వెస్టర్న్ విశ్వవిద్యాలయాలు ఓ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

✦ దేశంలో ఆవిష్కరణలు, పరిశోధనల రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ రూ.లక్ష కోట్ల పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణ(ఆర్‌డీఐ) పథకాన్ని ప్రారంభించారు. నవంబరు 3న న్యూదిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ (ఈఎస్‌టీఐసీ) 2025లో మోదీ దీన్ని ప్రారంభించారు.

✦ తొలిసారి మహిళల వన్డే ప్రపంచకప్ 2025 విజేతగా భారత్ నిలిచింది. నవంబరు 2న ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా జట్టును ఓడించింది. భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా దీప్తి శర్మ (215 పరుగులు, 22 వికెట్లు) నిలిచింది.

✦ భారతీయ స్టేట్ బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.100 లక్షల కోట్ల మైలురాయిని చేరినట్లు ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి ప్రకటించారు. ఆస్తులపరంగా ప్రపంచంలో 43వ అతిపెద్ద బ్యాంకుగా ఎస్‌బీఐ నిలిచింది.

✦ అమెరికా మాజీ ఉపాధ్యక్షుడు, డిక్ చెనీగా ప్రసిద్ధిగాంచిన రిచర్డ్ బ్రూస్ చెనీ (84) నవంబరు 3న మరణించారు. 9/11 ఉగ్రదాడుల అనంతరం అఫ్గానిస్థాన్, ఇరాక్‌లపై అమెరికా చేపట్టిన భీకర దాడుల నిర్మాతగా ప్రసిద్ధి పొందిన డిక్ చెనీ అమెరికా చరిత్రలోనే అత్యంత శక్తిమంతమైన ఉపాధ్యక్షుడిగా ఖ్యాతిగాంచారు.

✦ 2007, జనవరి 1 తర్వాత జన్మించిన ప్రతిఒక్కరికీ పొగాకు వాడకాన్ని పూర్తిగా నిషేధించిన ఏకైక దేశంగా మాల్దీవులు వార్తల్లో నిలిచింది.

✦ ఉత్తర కొరియా మాజీ దేశాధినేత కిమ్ యోంగ్ నామ్ (97) మరణించారు. నవంబరు 3న 1998 నుంచి 2019 వరకు దేశాధ్యక్షుడిగా ఉన్నారు.

నవంబరు 22, 23 తేదీల్లో దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జీ-20 దేశాల శిఖరాగ్ర సదస్సు నిర్వహించారు. ప్రధాని మోదీ ఈ సదస్సులో పాల్గొని 'సమ్మిళిత, సుస్థిర ఆర్థికాభివృద్ధి' అనే అంశంపై ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదని, అది ఏ రూపంలో ఉన్నా తెగనాడాల్సిందేనని జీ-20 సదస్సు తీర్మానం చేసింది.

✦ భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ (34) న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికయ్యారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా భారత్‌లో జన్మించి అమెరికాలో స్థిరపడిన గజాలా హష్మీ విజయం సాధించారు. సిన్సినాటి మేయర్‌గా భారత సంతతికి చెందిన ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికయ్యారు.

✦ ఎడెల్‌గివ్ హురున్ ఇండియా ఫిలాంత్రపీ జాబితా-2025 ప్రకారం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ దేశంలో 2025లో దాతృత్వ కార్యక్రమాలకు అత్యధిక మొత్తం అందించిన వారిలో అగ్రస్థానంలో నిలిచారు. 2025లో ఈయన కుటుంబం రూ.2,708 కోట్లు దానం చేసింది. గత ఐదేళ్లలో దేశంలో అత్యంత దానశీలిగా శివ్ నాడార్ నిలవడం ఇది నాలుగోసారి. జాబితాలో తర్వాత స్థానాలో ముఖేష్ అంబానీ, బజాజ్ కుటుంబం, కుమార్ మంగళం బిర్లా కుటుంబం, గౌతమ్ అదానీ కుటుంబం ఉన్నాయి.

✦ జాతీయ గేయం వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నవంబరు 7న ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో స్మారక స్టాంపు, ప్రత్యేక నాణెం విడుదల చేశారు. ఏడాది పొడవునా జరిగే 'వందేమాతరం' ఉత్సవాలను ప్రారంభించారు.

ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియాన్ని నవంబరు 1న ఈజిప్ట్‌లో ప్రారంభించారు. దాదాపు రూ.8,320 కోట్ల వ్యయంతో కైరోలోని గాజా పిరమిడ్‌ల వద్ద నిర్మించిన ఈ మ్యూజియంలో ఈజిప్టు పురాతన నాగరికతను ప్రతిబింబించే 50 వేల కళాఖండాలు కొలువు దీరాయి.

✦ దేశంలోనే తొలిసారిగా ఆధునిక సాంకేతికతతో ఆరు గంటల్లోనే వివిధ జీవవ్యర్థ పదార్థాల (బయోవేస్ట్)ను పోషకాలు అధికంగా ఉండే జీవఎరువు (బయోఫెర్టిలైజర్)గా మార్చే భారీ పరిశ్రమను హైదరాబాద్‌లోని జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసేందుకు వియత్నాంకు చెందిన ప్రసిద్ధ జీవ ఎరువుల తయారీ సంస్థ 'బయోవే'తో అగ్రి వర్సిటీ ఒప్పందం కుదుర్చుకుంది.

✦ కర్బన ఉద్గారాలను పీల్చుకునే ఉష్ణమండల అరణ్యాల సంరక్షణ కార్యక్రమం (టీఎఫ్ఎఫ్ఎఫ్- ట్రాపికల్ ఫారెస్ట్ ఫర్ ఎవర్ ఫెసిలిటీ)లో భారత్ నవంబరు 8న పరిశీలకురాలి హోదాలో చేరింది. బ్రెజిల్ రూ.12,500 కోట్ల డాలర్లతో టీఎఫ్ఎఫ్ఎఫ్ నిధిని ప్రారంభించింది. ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు ఈ కార్యక్రమానికి నిధులు సమకూరుస్తాయి.

✦ జన్యు శాస్త్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ఆధునిక శాస్త్రాన్ని పునర్నిర్మించిన మార్గదర్శక బయాలజిస్ట్, డీఎన్‌ఏ డబుల్ హెలిక్స్‌ను కనుక్కోవడంలో సహాయపడి, హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్‌కు నాయకత్వం వహించిన జేమ్స్ డి.వాట్సన్ (97) నవంబరు 6న న్యూయార్క్‌లో మరణించారు.

✦ నవంబరు 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆఫ్రికాలోని అంగోలాలో పర్యటించారు. అధ్యక్షుడు జోవో మాన్యుయేల్ గొన్ సాల్వెష్ లోరెన్సోతో సమావేశమయ్యారు. భారత రాష్ట్రపతి అంగోలాలో పర్యటించడం ఇదే తొలిసారి.

✦ నవంబరు 12 నుంచి 14 వరకు హైదరాబాద్‌లోని భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం (ఇన్‌కాయిస్)లో 32వ అంతర్జాతీయ సునామీ సదస్సు నిర్వహించారు.

✦ మూడు రోజుల బోట్స్‌వానా పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశాధ్యక్షుడు డ్యూమా గిడియోన్ బోకోతో నవంబరు 12న భేటీ అయ్యారు. 2026లో బోట్స్‌వానా, భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు 60వ ఏట అడుగుపెట్టనున్నాయి. భారతరాష్ట్రపతి బోట్స్‌వానాలో పర్యటించడం ఇదే మొదటిసారి.

✦ కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో జల్ సంచయ్ జన్ భాగీదారీ (జన భాగస్వామ్యంతో జల సంరక్షణ) విభాగం కింద తెలంగాణ జాతీయ స్థాయిలో తొలి ర్యాంకు సాధించింది.

✦ నవంబరు 10-13 వరకు ప్రపంచ ఆక్వాకల్చర్ సదస్సు-2025ను హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించారు.

నవంబరు 2న ఇస్రో సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి బాహుబలి రాకెట్‌గా పేరొందిన 'ఎల్‌వీఎం3-ఎం5' వాహక నౌక ద్వారా ఈ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టారు. 2013లో ప్రయోగించిన జీశాట్-7 ఉపగ్రహ స్థానంలో ఇది సేవలు అందిస్తుంది.

✦ భారత క్రీడాకారిణి అనుపమ రామచంద్రన్ మహిళల ప్రపంచ స్నూకర్ టైటిల్-2025ను నెగ్గింది. ప్రపంచ స్నూకర్ టైటిల్ (15-రెడ్) సాధించిన తొలి భారత మహిళా క్రీడాకారిణిగా ఆమె ఘనత సాధించింది.

✦ సీఐఐ భాగస్వామ్య సదస్సును ఏపీ ప్రభుత్వం విశాఖపట్నంలో నిర్వహించింది. మూడు రోజుల్లో 12 రంగాల్లో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు, 613 ఒప్పందాలు కుదిరాయి. తద్వారా 16.31 లక్షల మందికి ఉద్యోగావకాశాలు రానున్నట్లు అంచనా.

✦ టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టాటా ఎలక్ట్రిక్ మొబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శైలేష్ చంద్ర 'ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ మోటార్ వెహికల్ మ్యానుఫ్యాక్చరర్స్' (ఓఐసీఏ) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

మిస్ యూనివర్స్-2025 టైటిల్ విజేతగా ఫాతిమా బాష్ (మెక్సికో) నిలిచింది. థాయ్‌లాండ్‌లో జరిగిన ఈ పోటీల్లో తొలి రన్నరప్‌గా ప్రవీణార్ సింగ్ (థాయ్‌లాండ్), రెండో రన్నరప్‌గా వెనుజువెలాకు చెందిన స్టిఫానీ అబాసలీ నిలిచారు.

✦ భారతదేశపు మొదటి క్వాంటం డైమండ్ మైక్రోస్కోప్‌ను న్యూదిల్లీలో జరిగిన ఈఎస్‌టీఐసీ-2025 (ఎమర్జింగ్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్)లో ఆవిష్కరించారు. ఐఐటీ బాంబేలోని పీ-క్వెస్ట్ గ్రూప్ అభివృద్ధి చేసిన ఈ మైక్రోస్కోప్ న్యూరోసైన్స్, సెమీకండక్టర్ విశ్లేషణ, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో ఉపయోగపడుతుంది.

✦ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 17 ఏళ్ల కుంచల కైవల్య రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక వ్యోమగామి శిక్షణ కార్యక్రమానికి ఎంపికైంది. 2026 నుంచి 2029 వరకు ఫ్లోరిడాలో జరిగే శిక్షణ కార్యక్రమం అనంతరం కైవల్య 2029 అంతరిక్ష మిషన్‌లో పాల్గొంటుంది.

✦ సవరించిన భారత్ నెట్ పథకాన్ని పూర్తిగా అమలుచేసిన మొదటి రాష్ట్రంగా పంజాబ్ నిలిచింది.

✦ ప్రపంచంలో 2024లో అత్యధిక క్షయ కేసులు భారత్‌లోనే నమోదయ్యాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకటించింది. తర్వాత స్థానాల్లో ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, చైనా, పాకిస్థాన్ ఉన్నట్లు పేర్కొంది.

✦ వృక్షమాతగా గుర్తింపు పొందిన 'సాలుమరద' తిమ్మక్క (114) నవంబరు 14న బెంగళూరులో మరణించారు.

✦ ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీ(ఎఫ్ఐహెచ్) ఉత్తమ పురుష ఎంపైర్(2025)గా భారత హాకీ ఎంపైర్ రఘుప్రసాద్ ఎంపికయ్యారు. తన కెరీర్ మొత్తం మీద 198 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో విధులు నిర్వహించాడు.

✦ జేడీయూ అధినేత నీతీష్ కుమార్ నవంబరు 20న బిహార్ 22వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన సీఎం పదవి చేపట్టడం ఇది పదోసారి. 2000లో నీతీష్ తొలిసారి అధికారంలోకి వచ్చారు.

✦ దేశవ్యాప్తంగా కార్మికులందరికీ సామాజిక భద్రత న్యాయం అందించేందుకు నవంబరు 21న నాలుగు కార్మిక (లేబర్) కోడ్‌లను అమల్లోకి తీసుకొచ్చినట్లు కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో రూపొందించిన వేతనాల కోడ్-2019, పారిశ్రామిక సంబంధాల కోడ్-2020, సామాజిక భద్రత కోడ్-2020, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం- పని ప్రదేశాల్లో పరిస్థితుల కోడ్-2020 అనే నాలుగు కోడ్‌లు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి.

✦ కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి ఇస్తున్న ఆర్టికల్ 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తేవాలని కేంద్రం ప్రతిపాదించింది. చట్టసభల్లేని కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్-నికోబార్ దీవులు, దాద్రా-నగర్ హవేలీ, దమన్-దీవ్ ప్రస్తుతం అధికరణం 240 పరిధిలో ఉన్నాయి.

✦ మహిళల కోసం జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) 24 గంటలు అందుబాటులో ఉండే కొత్త హెల్ప్‌లైన్ నంబరు 14490ను నవంబరు 24న ప్రారంభించింది.

✦ నవంబరు 24న సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. దేశ న్యాయవ్యవస్థలో ఈ అత్యున్నత పదవి చేపట్టిన తొలి హరియాణా వాసిగా ఘనత సాధించారు. 2027, ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగుతారు.

✦ భారత అంధ మహిళల క్రికెట్ జట్టు తొలి టీ-20 వరల్డ్‌కప్ విజేతగా నిలిచింది. రన్నరప్‌గా నేపాల్ నిలిచింది.

✦ మహిళల కబడ్డీ ప్రపంచకప్‌ను భారత్ నెగ్గింది. నవంబరు 24న ఢాకాలో జరిగిన ఫైనల్లో భారత్ 35-28తో చైనీస్ తైపీని ఓడించింది. రీతూనేగి సారథ్యంలోని భారత జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టైటిల్ నిలబెట్టుకుంది.

✦ హైదరాబాద్ మహానగరం మరింత విస్తరించి బృహత్ నగరంగా మారనుంది. బాహ్యవలయ రహదారి (ఓఆర్ఆర్) లోపల, దాన్ని ఆనుకుని బయట ఉన్న 27 నగర, పురపాలక సంఘాలను గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.



అరవింద్ పనగడియా నేతృత్వంలోని 16వ ఆర్థిక సంఘం 2026-31 మధ్య కాలానికి రాష్ట్రాలకు పంపిణీ చేసే ఆర్థిక వనరులకు సంబంధించిన నివేదికను నవంబరు 17న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసింది. ఈ కొత్త సిఫార్సులు 2026, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. 2023, డిసెంబరు 31న 16వ ఆర్థిక సంఘాన్ని కేంద్రం ఏర్పాటు చేసింది.

✦ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ ప్రజాస్వామ్యం, ఎన్నికల సహాయ అంతర్జాతీయ సంస్థ (ఐడీఈఏ) అధ్యక్ష పదవికి ఎన్నికయ్యారు.

✦ ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంలో మానవ హక్కుల ఉల్లంఘనపై విచారణ జరిపేందుకు ఏర్పాటైన ప్యానెల్‌కు నేతృత్వం వహించేందుకు ఒడిశా మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్ ఎన్నికయ్యారు.

✦ ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం (జులై-సెప్టెంబరు)లో భారత్ 8.2 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది ఆరు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి.

రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్

(c) eenadu

వసతిగృహ విద్యార్థులకు అండగా నిలవండి

కలెక్టర్ తమీమ్ అన్సారియాతో జిల్లా ఎంపీడీవోల అసోసియేషన్ ప్రతినిధులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: జిల్లా ఎంపీడీవో అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ తరఫున సేకరించిన 200 దుప్పట్లను కలెక్టర్‌కు అందించగా వాటిని డీడీకి అందజేయాలని సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగే వసతి గృహాల్లోని విద్యార్థులకు అందించాలని, ఆ కార్యక్రమానికి తాను హాజరవుతానని కలెక్టర్ అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దీప్తి, సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'నక్ష' సర్వేకు 'మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్' ఎంపిక

మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ అలీంబాషా, వేదికపై డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ నక్ష (నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ - బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్) పైలట్ ప్రాజెక్టుకు ఎంపికైనట్లు నగరపాలక కమిషనర్ అలీం బాషా తెలిపారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో సచివాలయ అడ్మిన్లతోపాటు పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్వేయర్లు, ప్లానింగ్ కార్యదర్శులకు నక్ష సర్వేకి సంబంధించి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రోన్ ద్వారా భూములను ఆక్రమణలు, రహదారులు ఆధారంగా గుర్తించి.. ట్యూబర్ కోడ్, విశిష్ట సంఖ్యతో కూడిన ఆస్తి ధ్రువీకరణకు సంబంధించిన కార్డులను సంబంధిత యజమానులకు జారీ చేయనున్నారు. ఆధునిక పట్టణ భూపరిపాలన, వివాదాల పరిష్కరణ వంటి వాటితోపాటు భూ వివాదాలు తగ్గించేందుకు సర్వే ఉపయోగపడుతుందన్నారు. డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఉండవల్లిలో చోరీలకు విఫలయత్నం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని ఉండవల్లిలో గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్ల ముందు నిలిపిన ద్విచక్ర వాహనాల డిక్కీలను పగలగొట్టి చోరీకు విఫలయత్నం చేశారు. సీఐ వీరేంద్రబాబు తెలిపిన వివరాల మేరకు ఉండవల్లి లార్డ్ ప్రాంతం నుంచి అంబేడ్కర్ నగర్‌కు వెళ్లే మార్గంలో ఆ ప్రాంతవాసులు తమ వాహనాలను రహదారి వెంబడి నిలిపి తాళాలు వేశారు. దుండగులు తెల్లవారుజామున సుమారు 15 ద్విచక్ర వాహనాల సీట్ల డిక్కీలను దుండగులు పగలగొట్టారు. వాటిలో నగదుకాని, ఇతర వస్తువులు లభ్యం కాకపోవడంతో వాహన పత్రాలను చిందరవందరగా విసిరేసి పారిపోయారు. శుక్రవారం ఉదయం స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు సీఐ చెప్పారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఐ వీరేంద్రబాబు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ దుర్మరణం

గుంటూరు రూరల్: విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి చెందిన సంఘటన ఇది. రెడ్డిపాలేనికి చెందిన తోకల పరంజ్యోతి(24) ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. రింగ్ రోడ్డులోని లిలీస్ రెస్టారెంట్ సమీపంలో స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తుండగా.. షాక్ తగిలి కిందపడిపోయారు. స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా, సబ్ స్టేషన్ సిబ్బంది నిర్లక్ష్యంతోనే తమ కుమారుడు మృతిచెందాడని తండ్రి ప్రసాద ఆరోపించారు. మృతుని కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

తగ్గిన నీరు.. తప్పదా కన్నీరు..?

మేడికొండూరు: యలవర్తిపాడు మేజర్ కాలువలో పడిపోయిన నీటి మట్టం

తాడికొండ: పైపుల ద్వారా పొలాలకి నీరు అందిస్తూ..

మేడికొండూరు, తాడికొండ, న్యూస్‌టుడే:

పంటలకు సాగు నీరు అందించే ప్రధాన కాలువలకు నీటి ప్రవాహం తగ్గడంతో సమస్యగా మారింది. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గుంటూరు బ్రాంచ్ కెనాల్స్‌లో నీటి ప్రవాహ మట్టం తగ్గింది. యలవర్తిపాడు, నరకుళ్లపాడు, పాలడుగు మేజర్ వంటి కాలువలకు నీరు పూర్తిస్థాయిలో అందడం లేదు. ప్రధానంగా మిర్చి, పసుపు, జొన్న, మొక్కజొన్న, శనగ పంటలకు నీరు అవసరం వస్తోంది. ఈ నేపథ్యంలో మోటార్ల ద్వారా తడులు పెట్టాల్సి రావడంతో ఖర్చు పెరుగుతుంది. ఈ విధంగా గత నాలుగు రోజులుగా ఇబ్బందులు పడుతున్నాం. తక్షణమే సంబంధిత అధికారులు కలగజేసుకుని కాలువలకు నీరు పుష్కలంగా విడుదల చేయాలని కర్షకులు కోరుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో కాలువలకు నీరు పుష్కలంగా విడుదల అవుతుందని సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు, సాగు నీటి సంఘం అధ్యక్షుడు స్పష్టం చేశారు.

సాగునీరందక రైతుల అష్టకష్టాలు

ఎకరానికి రూ.3,500 అదనపు ఖర్చు..

తాడికొండలో మొదటి పైరుగా జూటు, వరి, మినుము, ప్రతి పంటలు వేశారు. వరుస తుపాన్లతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం కొండంత ఆశతో రెండో పైరు కింద శనగ, జొన్న, పెసర వేశారు. కానీ సాగునీటి ఎద్దడి వేధిస్తోంది. పైరు మెలిచేందుకు భారీ ఇంజిన్ల సహాయంతో పంటకాలువలు, కుంటలు, వాగుల్లో నీటిని అందిస్తున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా అధిక భారం మోయాల్సి వస్తోంది. సొంతంగా ఇంజిన్లు, నీటి పైపులు, స్ప్రింక్లర్లు ఉన్న వారికి రోజుకు 10 లీటర్ల ఇంధనం, కూలీలకు రూ.2,000 ఖర్చు అవుతుంది. సగటున ఒక రోజుకి ఒక ఎకరం చొప్పున నీరు అందిస్తే రూ.3500 ఖర్చు చేయాల్సి వస్తుంది. 10 ఎకరాలు ఉంటే రూ.35,000లు ఖర్చు చేయాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంజిన్, పైపులు బాడుగకు తెస్తే 100అడుగుల పైపుకి రోజుకి రూ.60 చొప్పున అద్దె, ఇంజిన్ బాడుగలు కట్టలేక రైతులు అల్లాడుతున్నారు. మొదటి పైరుకి వరదలతో అతివృష్టి రెండవ పైరుకి నీరందక అనావృష్టితో నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు.

దాతల సహకారం అభినందనీయం

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఈవో సత్యనారాయణమూర్తి తదితరులు

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వట్టిచెరుకూరు విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని రూ.2.75 లక్షల ఉపాధ్యాయుల విరాళంతో ఆధునీకరించారు. దీనికి సంబంధించిన శిలాఫలకాన్ని ఎంఈవో సత్యనారాయణమూర్తి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాతల సహకారాన్ని ఆయన అభినందించారు. హెచ్ఎం శాంతమ్మ, ఉపాధ్యాయులు పసుపులేటి శ్రీధర్, షహనాజ్, వీవీఐటీ యూనివర్సిటీ కోఆర్డినేటర్ మేడుగుల రవికృష్ణలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాల బాట

సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

పెదనందిపాడు, న్యూస్‌టుడే: రసాయనాల వాడకం వల్ల ప్రకృతి సిద్ధంగా భూమిలో ఉన్న సూక్ష్మజీవులు నశిస్తాయని, దీంతో సారం కోల్పోయే ప్రమాదం ఉందని ప్రకృతి వ్యవసాయ విభాగ జిల్లా ప్రాజెక్టు అదనపు మేనేజర్ సత్యనారాయణ అన్నారు. నాగులపాడు రైతు వాయిలలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై జరిగిన శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 80 గ్రామాల్లో 25 వేల మంది రైతులు ప్రకృతి విధానంలో సాగు చేస్తూ లాభాలు పొందుతున్నారు. ఏపీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శనగ పైరు వేసిన వారు క్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బంది కషాయాల తయారీ విధానాన్ని చేసి రైతులకు వివరించారు. శిక్షణ పొందిన రైతులకు ధ్రువీకరణపత్రాలను అందజేశారు. పెదనందిపాడు ప్రాంతంలో ఫిబ్రవరిలో శనగల కొనుగోలుకు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేయించాలని రైతులు అధికారులను కోరారు

చిరు వ్యాపారులకు మంత్రి లోకేశ్ చేయూత

పెదకొండూరులో ఇస్త్రీబండి అందజేస్తున్న కేసంనేని శ్రీఅనిత తదితరులు

గొడవర్రు (దుగ్గిరాల), న్యూస్‌టుడే: గొడవర్రులో పెండ్యాల బుజ్జికి బడ్డీకొట్టు, పెదకొండూరులో వల్లభాపురం లక్ష్మయ్యకు ఇస్త్రీ బండిని మంత్రి నారా లోకేశ్ సమకూర్చారు. వీటిని శుక్రవారం తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, ఆయా గ్రామాల నాయకులు విశ్వనాథపల్లి శివకుమార్, సర్పంచి ఉమాదేవి పెదకొండూరులో మొలబంటి ధనుంజయ, కొండూరు నరసింహ, తొమ్మండ్ర రమేష్ తదితరులు లబ్ధిదారులకు అందజేశారు.

సీఎం సహాయ నిధితో భరోసా

మంగళగిరి గ్రామీణం: పెదవడ్లపూడి గ్రామానికి చెందిన తాతా సుధా పద్మశ్రీకి రూ.1,75,000 ఎల్‌వోసీ చెక్కును మంత్రి నారా లోకేశ్ చొరవతో మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ అందజేశారు. తెదేపా గ్రామ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, వెంకటేశ్వరరావు, కనపాల సాగర్, కంచర్ల బద్రి, జాలాది సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవలకు గుర్తింపు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి, తాడేపల్లి నగర పరిధిలోని ఆత్మకూరు వద్ద ఉన్న నిర్మలా ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు విశ్వవిద్యాలయ స్థాయి పురస్కారాలు లభించాయి. 2024-25 విద్యాసంవత్సరానికిగాను సంజన, కార్తికేయ, శ్రీరామ్ ఏఎన్‌యూ నుంచి పురస్కారాలు అందుకున్నారని కళాశాల అధ్యక్షుడు సిస్టర్ డాక్టర్ శౌరీలు, కరస్పాండెంట్ సిస్టర్ నిర్మలజ్యోతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రిన్సిపల్ డాక్టర్ పాములరెడ్డి, పీవో రేఖా నరేష్‌బాబులను అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

గంజాయి వినియోగం, విక్రయం నేరం

కాలనీవాసులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ భానోదయ, పోలీసు సిబ్బంది

గుంటూరు రూరల్: గంజాయి విక్రయం, వినియోగం, సరఫరా చట్టప్రకారం నేరమని, అలాంటి కార్యకలాపాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని డీఎస్పీ భానోదయ అన్నారు. మాదక ద్రవ్య రహిత జిల్లాలో భాగంగా అడవి తక్కెళ్లపాడు టిడ్కో గృహ సముదాయంలో నల్లపాడు పోలీసులు కట్టడి.. ముట్టడి(కార్డెన్ సెర్చ్) నిర్వహించారు. 'సంకల్పం' గోడప్రతులు ఆవిష్కరించి కాలనీ వాసులతో ప్రతిజ్ఞ చేయించారు. రౌడీషీటర్లకు, గంజాయి కేసుల్లో అరెస్టు అయినవారికి డీఎస్పీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మొత్తం 84 మంది సిబ్బంది 8 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. 450 వావానాలు తనిఖీ చేసి రూ. 59,975 మేర జరిమానాలు విధించారు. పత్రాలు లేని 14 వాహనాలు సీజ్ చేశారు. సీఐ వంశీధర్, ఎస్సైలు నారాయణరెడ్డి, రామకృష్ణ, మహేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ మిషన్ పథకానికి సొపాడు ఎంపిక

సొపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: వ్యవసాయ మిషన్ పథకానికి సొపాడు గ్రామం ఎంపికైందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి అన్నారు. మండలంలోని సొపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు ఏర్పాటు చేసిన పూర్వ అభ్యాసన కార్యక్రమంలో ఆమె మండల వ్యవసాయశాఖ అధికారి సునీతతో కలసి శుక్రవారం మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన నేల, పంటలు అందుతాయని తెలిపారు. యూరియా వినియోగం తగ్గించాలని సూచించారు.

4న హిందూ సమ్మేళనం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: హిందువులంతా ఐక్యం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ నెల 4న సాయంత్రం 4 గంటలకు స్థానిక రైలుపేటలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగనున్న హిందూ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాల్ని వారు ఆవిష్కరించారు. తితిదే హిందూ ధర్మప్రచార మండలి జిల్లా కార్యవర్గ సభ్యుడు చుండూరు ఉమామహేశ్వరరావు, భాజపా మండల అధ్యక్షుడు అడపా వెంకట్రావ్ పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేశ్ సంతాపం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్తలు దుగ్గిరాల ఏఎంసీ ఛైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీరాణి భర్త ఉన్నం వెంకయ్య, మోరంపూడి పార్టీ నాయకుడు ఇత్తడి చంటి మృతి పట్ల రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఝాన్సీరాణి కుటుంబంలో వరుసగా ముగ్గురు చనిపోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

ప్రత్యామ్నాయ పంటగా నువ్వులు వేసుకోవాలి

ఫిరంగిపురం: గుంటూరు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో గొల్లపాలెం గ్రామంలో శుక్రవారం నువ్వుల పంటపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఏ. మనోజ్ మాట్లాడుతూ నువ్వులు వేస్తే తక్కువ పెట్టుబడితో మేలైన దిగుబడులు పొందవచ్చునని వివరించారు. వై.ఎల్.ఎం66, వై.ఎల్.ఎం146 ఎకరానికి 5 నుండి 6 క్వింటాలు దిగుబడి అందించగలవన్నారు. మండల ఏవో వాసంతి, సర్పంచి దాసరి మెల్కియ, రైతులు పాల్గొన్నారు.

అవీ ఇవీ

తెదేపా కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల, మోరంపూడిలలో మృతి చెందిన తెదేపా కార్యకర్తలు ఉన్నం వెంకయ్య, ఇత్తడి చంటి మృతదేహాలకు జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా శుక్రవారం నివాళులర్పించారు. రెండు కుటుంబాల సభ్యులను పరామర్శించారు. పలువురు తెదేపా, కూటమి నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

దైనందిని ఆవిష్కరణ

పెదనందిపాడు: యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం నూతన ఏడాది-2026 దైనందిని, కాలమానినిలను ఎంఈవోలు రమేష్‌బాబు, జాకబ్‌లు యూటీఎఫ్ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు రత్నకుమార్, పాణిరెడ్డి, గోపిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువులతో మంచి ఆదాయం

ప్రత్తిపాడు(కాకుమాను): పాడి పశువులతో మంచి ఆదాయం ఆరోగ్యం వస్తుందని జిల్లా సమన్వయకర్త సునీత అన్నారు. నడింపాలెంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకంలో భాగంగా శుక్రవారం పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ ధ్రువీకరణ పత్రాలను ఆమె అందజేసి మాట్లాడారు. పాడి పశువులు, కోళ్ల పెంపకంలో వైద్యుల సలహాలతో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి ఆదాయం వస్తుందన్నారు. పశువైద్యాధికారులు నందకిశోర్, హరీష్ ఖన్నా, పాడి రైతులు పాల్గొన్నారు.

ఆధార్ శిబిరాలు ఎప్పుడెప్పుడంటే..

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ఈమని జిల్లా పరిషత్తు హైస్కూలు, చిలువూరులోని కె.ఆర్.ఆర్.ఆంగ్ల మాధ్యమ హైస్కూలు, దుగ్గిరాలలోని మాంటిస్సోరి అంగ్ల మాధ్యమ పాఠశాలలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన గ్రామాల్లో 5న పేరకలపూడి సచివాలయం, 6, 7 తేదీల్లో శృంగారపురం గ్రామ సచివాలయం, 8, 9 తేదీల్లో పెదకొండూరు సచివాలయంలో శిబిరాలు ఉంటాయన్నారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు పనులకు నేడు శంకుస్థాపన

గుంటూరు రూరల్: మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులకు శనివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేయనున్నారని ఎమ్మెల్యే రామాంజనేయులు తెలిపారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులపై ముఖ్య నాయకులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు.

మొక్కలను సంరక్షించాలి

పెదనందిపాడు: ఉపాధి పథకం కింద నాటిన మొక్కలను బతికించాలని ఏపీడీ శ్యామలా దేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆమె ఎంపీడీవో లక్ష్మీదేవి సమక్షంలో దస్త్రాలను పరిశీలించారు. క్షేత్రసహాయకులకు పలు సూచనలు చేశారు. ఏపీవో సాంబశివరావు పాల్గొన్నారు.

మద్యం తాగుతూ సెంట్రింగ్ కూలీ మృతి

తాడికొండ, న్యూస్‌టుడే: వైన్ షాపులో మద్యం తాగుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. తాడికొండ సీఐ వాసు తెలిపిన వివరాల మేరకు పొన్నెకల్లు గ్రామానికి చెందిన ధారా జగదీష్‌బాబు (42) సెంట్రింగ్ కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. భార్య ఎలిజబేత్‌రాణి నంబూరులోని వీవీఐటీలో ఆయాగా పనిచేస్తున్నారు. జగదీష్‌బాబు శుక్రవారం మద్యం తాగేందుకు రావెల బైపాస్‌కు వెళ్లే మార్గంలో ఉన్న ఏ.కె వైన్ షాపునకు వెళ్లారు. అక్కడ పర్మిట్ రూంలో మద్యం తాగుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అంబులెన్స్‌లో ఆయన్ను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. కాగా, అనారోగ్య కారణంతోనే తన భర్త మృతి చెందినట్లుగా ఎలిజబేత్‌రాణి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడికి గతంలోనే రెండు సార్లు గుండెకు స్టంట్ వేయించామని ఆమె తెలిపింది. ఈ మేరకు తాడికొండ సీఐ వాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

మద్యం నమూనాల పరిశీలన.. జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణకుమారి, సీఐ వీరాంజనేయులు ఆధ్వర్యంలో మద్యం దుకాణంలో ఉన్న మద్యం సీసాలను ఏపీ సురక్ష యాప్ ద్వారా తనిఖీ చేశారు. జగదీష్‌బాబు తాగిన మద్యాన్ని ఎక్సైజ్‌శాఖ అధికారులు నాణ్యత పరీక్షలకు పంపారు. విచారణలో మద్యం నకిలీది కాదని తేలింది. సీఐ నయనతార, ఎస్ఐ రవికుమార్‌లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఉద్యోగి..

దుగ్గిరాల, న్యూస్‌టుడే: తెనాలి-మంగళగిరి రోడ్డులో మోరంపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన దివ్యాంగుడు బండి సురేష్‌బాబు(49) గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతిచెందారని పోలీసులు తెలిపారు. తెనాలి జీఎస్టీ కార్యాలయంలో ఉద్యోగి అయిన ఆయన డిసెంబర్ 30న తన త్రిచక్ర వాహనంపై మంగళగిరి వైపు వెళుతుండగా వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో సురేష్‌బాబు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆస్పత్రికి తరలించారు. మూడు రోజులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం మృతి చెందారు. భార్య రాధికారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటరవి తెలిపారు.

(c) eenadu

గుంటూరు తూర్పు

మనిషికి దిశానిర్దేశం చేసే రచన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రస్తుత సమాజంలో మనిషికి దిశానిర్దేశం చేసేలా రచయిత నర్రా రామకృష్ణ తాత్విక ధోరణిలో అనగనగా ఓ నేను అనే పుస్తకాన్ని రాయడం అభినందనీయమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో పుస్తకావిష్కరణ జరిగింది. మారుతున్న మానవ సంబంధాల వెనుక ఉన్న పరమార్థాన్ని తట్టిలేపుతూ, పాఠకుడిని ఉన్నత స్థితి వైపు నడిపించేలా రచన ఉండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యుడు బూర్ల రామాంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 45, వంగ 20, బెండ 34, పచ్చిమిర్చి 36, కాకర 45, క్యారెట్ 32, క్యాబేజీ 24, బీర 30, దొండ 42, బంగాళదుంప 25, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుళ్లు 48, దోస 36, పొట్ల 34, చామదుంప 24, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 28, కీర 35, క్యాప్సికం 55, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 80, సొర 15, అరటి 8. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

✷ షాప్ ఎంప్లాయిస్ కాలనీ ప్రధాన రోడ్డులో చెత్తకుప్పలు రెండు రోజులుగా అలాగే ఉండటం వల్ల వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు నరేష్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్త కుప్పలు తీయించారు. ✷ సీతానగర్ 5వ లైన్‌లో సైడు కాలువల్లో వ్యర్థాలు తీయకపోవడంతో మురుగునీరు ముందుకు కదలడం లేదని స్థానికుడు ప్రసాద్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సిల్ట్ తీయించారు.

- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

మనసు పెడితే చాలు.. ట్రాఫిక్ కష్టాలకు చెల్లు

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

నగరంలో శంకర్‌విలాస్, నందివెలుగు రహదారుల్లో ఆర్వోబీల పనులు వేగంగా సాగుతున్న నేపథ్యంలో మిగిలిన ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్యలు పెరిగి వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. జాతీయ రహదారివైపు వెళ్లేవారు అమరావతి రోడ్డు నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వైపు... మణిపురం బ్రిడ్జి నుంచి వచ్చే వాహనాలు ఆటోనగర్ వై.జంక్షన్‌వైపు ఒక్క మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుండడంతో నిత్యం ట్రాఫిక్ కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రత్యామ్నాయ రహదారుల్లో అభివృద్ధి పనులు చేపడితే ఉపయోగకరంగా ఉంటుంది. వాసవినగర్ ప్రధాన రహదారి, ఆటోనగర్ టాటా షోరూం పక్కన ఉన్న రహదారులను అభివృద్ధి చేసి వినియోగంలోకి తెస్తే బస్టాండువైపు నుంచి వచ్చే వాహనాలు జాతీయ రహదారివైపు వెళ్లేందుకు వై.జంక్షన్ వరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మధ్యలోనే నేరుగా ఎన్‌హెచ్‌కు చేరుకోవచ్చు. తద్వారా ట్రాఫిక్ సమస్యలు కొంతవరకైనా నియంత్రణలోకి వచ్చే అవకాశం ఉంది.

మధ్యలో ఆగిన వాసవీనగర్ ప్రధాన రహదారి నిర్మాణం

ఆటోనగర్‌లో టాటా షోరూం పక్కన రహదారి

సగం..సగం పనులతో...

గత వైకాపా ప్రభుత్వ హయాంలో వాసవీనగర్ ప్రధాన రహదారి పనులను సగం వరకు చేసి వదిలేశారు. జాతీయరహదారి వరకు భూసేకరణ చేపట్టి పనులు పూర్తి చేయాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచనలు చేయలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనైనా ఈ రహదారిని ఎన్‌హెచ్ వరకు అభివృద్ధి చేసేందుకు భూసేకరణపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. మరోవైపు ఆటోనగర్ పక్కగా ఉన్న రహదారిపై నాడు బీటీ లేయర్ వేశారు. అదీ నాసిరకంగా. దీంతో కొద్దికాలానికే రహదారి మొత్తం గోతులమయమైంది. వాహనాల రాకపోకలు మందగించాయి. ఆటోనగర్‌లోని పరిశ్రమలు, ఆయా సంస్థల వారు వ్యర్థాలను ఈ రహదారి పక్కనే పడేయడంతో కుప్పలు పేరుకుపోయాయి. జీఎంసీ అధికారులు స్పందించి ఈ రహదారిని అభివృద్ధి చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. నగరంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్న తరుణంలో వీటిపైనా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

నాలుగు వేల కిలోల చౌకబియ్యం పట్టివేత

గుంటూరు నేరవార్తలు, పట్నంబజారు, న్యూస్‌టుడే: చౌక బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను శుక్రవారం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. గుంటూరులోని పొన్నూరు బైపాస్ వద్ద అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారంతో ఆకస్మిక తనిఖీలు చేశారు. అనుమానాస్పదంగా ఉన్న ఓ లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 80 బస్తాల్లో చౌక బియ్యం ఉన్నట్లు గుర్తించారు. 4 వేల కిలోల చౌకబియ్యం జప్తు చేశారు. సుద్దపల్లి డొంకకు చెందిన నరేంద్ర, శ్యాంప్రసాద్‌లపై 6ఏ కేసు నమోదు చేశారు. వారిని అరెస్టు చేసిన పాతగుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో సీఐ చంద్రశేఖర్, తహసీల్దారు లక్ష్మీమాధవి, ఎఫ్ఆర్వో సైదులు, ఎస్సై అమీర్ సిబ్బంది పాల్గొన్నారు. ఆ బియ్యాన్ని సమీపంలోని కోళ్లఫారాలకు హెచ్చు ధరకు విక్రయిస్తున్నారని సీఐ వెంకటప్రసాద్ చెప్పారు.

నరేంద్ర, శ్యాంప్రసాద్‌లను అదుపులోకి తీసుకున్న విజిలెన్స్ అధికారులు

వసతిగృహ విద్యార్థులకు అండగా నిలవండి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: జిల్లా ఎంపీడీవో అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ తరఫున సేకరించిన 200 దుప్పట్లను కలెక్టర్‌కు అందించగా వాటిని డీఆర్డీఏ అందజేయాలని సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగే వసతి గృహాల్లోని విద్యార్థులకు అందించాలని, ఆ కార్యక్రమానికి తాను హాజరవుతానని కలెక్టర్ అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దీప్తి, సుబ్బారావు, కార్యదర్శి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సమత వాణి, డేవిడ్ ప్రభాకర్, రమేష్, ఊహారాణి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ తమీమ్ అన్సారియాతో జిల్లా ఎంపీడీవోల అసోసియేషన్ ప్రతినిధులు

మారిషస్ అధ్యక్షుడి రాక సందర్భంగా బందోబస్తు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ గుంటూరు రాక సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభల ప్రారంభోత్సవానికి ఆయనతోపాటు ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరవుతున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. విటిజే ఇల్లమ్ హోటల్, తెలుగు మహాసభల ప్రాంగణం, మంగళగిరిలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంతాల్లో ఇంటెలిజెన్స్ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్‌తో కలిసి పర్యవేక్షించారు. వీవీఐపీల భద్రత, రూట్ బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు, రెవెన్యూ ఇతర అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రవికుమార్, డీఎస్పీలు అజీజ్, మురళీకృష్ణ, భానోదయ, అరవింద్, గొట్టిపాటి శ్రీనివాసులు, సీవీ ఆహారి శ్రీనివాస్, తెలుగు సాంస్కృత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీలు వకుల్ జిందాల్, ఆరిఫ్ హఫీజ్, ఏఎస్పీలు

ఏఆర్ విభాగం కీలకం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు శాఖలో ఏఆర్ విభాగం ఎంతో కీలకమని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. శుక్రవారం పోలీసు కవాతు మైదానంలో ఏఆర్ పోలీసులకు పరేడ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో అత్యంత ప్రాధాన్యం చూపాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు ఇతర ముఖ్యమైన కార్యాలయాలున్నందున ప్రముఖుల భద్రతలో నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ హనుమంతు, ఆర్ఐలు సురేష్, శివరామకృష్ణ, శ్రీహరిరెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీ హనుమంతు

సరస్ ప్రదర్శన విజయవంతం చేయండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే మొట్టమొదటగా గుంటూరు వేదికగా నిర్వహిస్తున్న సరస్(సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) జాతీయ స్థాయి ప్రదర్శన విజయవంతానికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. రెడ్డికళాశాల ఎదురుగా సరస్ ప్రదర్శనకు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుంచి 18 వరకు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సరస్ ప్రదర్శన నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, డీపీవో నాగసాయికుమార్, డీఎంహెచ్ఓ కె.విజయలక్ష్మి, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం

పట్నంబజారు, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వీ రమణ అన్నారు. ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో శుక్రవారం 46వ 'పేషెంట్-డాక్టర్ ఇంటరాక్షన్' కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఎస్ఎస్వీ రమణ మాట్లాడుతూ జీజీహెచ్ ప్రాంగణంలోని సూపర్ స్పెషాలిటీ బ్లాక్ డాక్టర్ పొదిలి ప్రసాద్ పేరుతో నిర్మించినట్లు తెలిపారు. సెల్లార్, మూడు అంతస్తులు ఉన్న భవనానికి అదనంగా మరో రెండు అంతస్తులు నిర్మించటంలో డాక్టర్ పొదిలి ప్రసాద్ కీలక పాత్ర పోషించారన్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం నాగరాజు కుమారి ప్రజలకు మల్టీ విటమిన్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పొదిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మల్టీ విటమిన్ మాత్రల పంపిణీలో వైద్యులు

రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: రహదారి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రయాణికుల సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం ఆర్టీసీ బస్టాండులోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి డిప్యూటీ సిఎంఇ కె.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సామ్రాజ్యం మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించకపోవటం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం

టీపీఎస్‌పై క్రమశిక్షణ చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో 2016లో ఓ అపార్ట్‌మెంట్ నిర్మాణం విషయంలో అవకతవకలకు పాల్పడిన నాటి టీపీఎస్ టి.షణ్ముఖ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తప్పు చేసినట్లు సదరు అధికారి విచారణలో అంగీకరించడంతో వార్షిక ఇంక్రిమెంట్‌లో కోత విధించారు.

బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ కాలమానిని ఆవిష్కరణ

గుంటూరు నేరవార్తలు న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌ను శుక్రవారం ఏపీ బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎక్సైజ్ గుంటూరు డీసీ డాక్టర్ కె. శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శులు మారయ్యబాబు, సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయానంద్ చేతుల మీదుగా ఏపీ రాష్ట్ర బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ 2026 నూతన కాలమానిని ఆవిష్కరించారు. బీసీ ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు, ఇళ్లస్థలాల కేటాయింపు తదితర సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందించారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న సీఎస్ దేవానంద్, డీసీ శ్రీనివాస్, మారయ్యబాబు, సుబ్బారావు

ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులకు నేడు శంకుస్థాపన

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులకు శనివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేయనున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు తెలిపారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులపై ముఖ్య నాయకులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ పనులు పూర్తయితే నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. ఎలాంటి ఆటంకాలు రాకుండా కూటమి నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కూటమి నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

పేరుకుపోతున్న వ్యర్థాలు

పాతగుంటూరు రైల్వే క్యాబిన్ రోడ్డులో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దాదాపు వారం రోజుల నుంచి పారిశుద్ధ్య సిబ్బంది వాటిని తొలగించటం లేదు. వీటి చుట్టూ ఆవులు చేరి చెల్లాచెదురు చేస్తున్నాయి. వ్యర్థాలతో వస్తున్న దుర్వాసనకు ఇళ్లల్లో ఉండలేక పోతున్నామని స్థానికులు తెలిపారు. జీఎంసీ సిబ్బందికి ఫిర్యాదు చేసినా స్పందించలేదని వాపోయారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

తవ్వించారు.. వదిలేశారు

అధికారుల నిర్లక్ష్యం చౌత్రా సెంటర్‌వాసులకు శాపంగా మారింది. ఇటీవల అధికారులు పైపులైన్ల మరమ్మతుల కోసం తవ్వించారు. నాటి నుంచి అలాగే వదిలేశారు. ఇటువైపు రాకపోకలు సాగించేవారు వాటిని సిమెంటు రాళ్లను ఢీకొని పడిపోతున్నారు. అధికారులు స్పందించి రాళ్లను తొలగించి తిరిగి రోడ్డును నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

కూచిపూడిలో అదుర్స్

న్యూస్‌టుడే - పట్నంబజారు

ఎంతోమంది చిన్నారులు చదువుతోపాటు ఇష్టమైన అంశాల్లో సాధన చేస్తూ రాణిస్తున్నారు. వారి అభిరుచులను తల్లిదండ్రులు సైతం ప్రోత్సహిస్తున్నారు. ఇలా.. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో నృత్యంలో శిక్షణ పొందుతూ పలు అవార్డులు సాధించి అందరినీ అబ్బురపరుస్తున్నారు నగరానికి చెందిన మౌక్షిత, మౌనిమా.

అమ్మమ్మ, తాతయ్య ప్రోత్సాహంతో..



బస్టాండు సెంటర్‌కు చెందిన **మౌనిమా** మూడో తరగతి చదువుతూనే కూచిపూడిలో ప్రతిభ చాటుతోంది. అమ్మమ్మ, తాతయ్య ప్రోత్సాహంతో రెండేళ్ల నుంచి శిక్షణ తీసుకుంటోంది. 2023లో విజయమాధవి సేవా సంస్కృతి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి పోటీల్లో నటరాజ అవార్డు కైవసం చేసుకుంది. 2025లో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం పొందింది. జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని ఉందని మౌనిమా చెప్పింది.

నృత్యంలో ప్రతిభ

పాతగుంటూరుకు చెందిన **జి.మౌక్షిత** మూడో తరగతి చదువుతూ కూచిపూడిలో రాణిస్తోంది. ఏడాదిన్నర కిందట టీవీలో ప్రసారమైన కూచిపూడి, భరతనాట్యం చూసి ఆసక్తి పెంచుకుంది. తండ్రి విజయభాస్కర్ ప్రోత్సహించి.. శిక్షణ ఇప్పిస్తున్నారు. చదువుతోపాటు నృత్యంలోనూ ప్రతిభ చాటుతోంది. శ్రీమంజునాథ నాట్య క్షేత్రం ఆల్ ఇండియా డాన్స్ ఫెస్టివల్ 2024 పోటీల్లో తాండవ తపస్వి అవార్డు కైవసం చేసుకుంది. అదే ఏడాది తితిదేలో అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి నృత్య నీరాజనంలో పాల్గొని అందరి మన్నన పొందింది. కూచిపూడిలో డిప్లొమా కోర్సు చేయాలని ఉందని చెప్పింది.

వైభవంగా సామూహిక కుంకుమార్చన

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఆయిశెట్టి సీతారామయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. కోమలవల్లి తాయారు సమేత శ్రీ సారంగపాణి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు, కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏబీ బర్ధన్‌కు నివాళి

బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అజయ్‌కుమార్, మాల్యాద్రి, అరుణ్‌కుమార్, హనుమంతురావు, నాసర్‌జీ, అంజిబాబు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: సీపీఐ జాతీయ పూర్వ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ ఆశయాలను కొనసాగిద్దామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. కొత్తపేటలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం బర్ధన్ సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మాల్యాద్రి, అరుణ్‌కుమార్, హనుమంతరావు, నాసర్‌జీ, అంజిబాబు, చిన్న, సురేష్, చైతన్య, మరియదాసు, లక్ష్మి, రామచంద్రుడు పాల్గొన్నారు.

బీఈడీ మొదటి సెమిస్టర్ షెడ్యూల్ విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలల్లో మొదటి సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ శుక్రవారం విడుదల అయ్యింది. ఫిబ్రవరి 5 నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఈ ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. పరీక్షలు రాసే వారు ఈ నెల 27 లోపు రూ.100ల అపరాధ రుసుంతో ఈ నెల 28 లోపు ఫీజులు చెల్లించాలని సీఈ సూచించారు. మరో వైపు ఏపీ ఉన్నత విద్యామండలి నుంచి బీఈడీ విద్యార్థుల అనుమతులు, యాజమాన్య కోటా, స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి అన్ని కళాశాల్లో విద్యార్థుల ఆమోద ముద్ర పెండింగ్‌లో ఉంది. ఒక సబ్జెక్టు బదులు మరో సబ్జెక్టు చేర్చుకున్న విద్యార్థుల అనుమతులకు సంబంధించి ఉన్నత విద్యా మండలి ఆమోదం ఇంకా లభించలేదు. ఈ నెల 29న గ్యాలీలను సమర్పించాలని వర్సిటీ అధికారులు షెడ్యూల్‌లో వెల్లడించారు. ఫిబ్రవరి అయిదో తేదీన పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. కేవలం అయిదు రోజుల్లో ఆరు వేల మంది విద్యార్థుల వివరాలు పరిశీలించి హాల్ టికెట్లు జారీ చేయాల్సి ఉంది. ఇంత స్వల్ప వ్యవధి ఉన్నా...ఇప్పటి వరకు ఉన్నత విద్యామండలి నుంచి అనుమతుల జాబితా రాకుండా ఏ విధంగా పరీక్షలు నిర్వహిస్తారని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఒక వైపు ప్రవేశాలు పూర్తి కాకుండానే పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడంపై బీఈడీ కళాశాలల యాజమాన్యాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఎంటెక్ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో గతేడాది ఆగస్టులో నిర్వహించిన ఎంటెక్ రెండో ఏడాది రెండో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. పరీక్ష రాసిన 15 మంది ఉత్తీర్ణత సాధించారని సీఈ తెలిపారు. గతేడాది జులై, సెప్టెంబరులో నిర్వహించిన ఎమ్మెస్సీ గణితం, ఫిజిక్స్, ఆక్వాకల్చర్, ఎంసీఏ పునఃమూల్యాంకన ఫలితాలను సీఈ వెల్లడించారు.

అన్న క్యాంటీన్ల వద్ద శుభ్రత పాటించాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద ఆహారం సరఫరా అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఆయన బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అక్కడే భోజనం చేశారు. అక్కడికి వచ్చిన వారితో మాట్లాడారు. భోజన నాణ్యతపై ఆరా తీశారు. క్యాంటీన్ల వద్ద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు.

వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ శ్రీనివాసులు

ఖాళీల ఆధారంగా బదిలీలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ స్వయంగా సిబ్బంది నుంచి వినతులు స్వీకరించారు. పలువురు సిబ్బంది వ్యక్తిగత, సర్వీసు సంబంధిత, బదిలీలు, పరిపాలనా సమస్యలపై వినతులు అందించారు. ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. ఆయా స్టేషన్లలో ఉన్న ఖాళీల ఆధారంగా బదిలీలు చేపడతామని స్పష్టం చేశారు.

సిబ్బంది వినతి స్వీకరించిన ఎస్పీ వకుల్ జిందాల్

డీఎంఈతో జీజీహెచ్ సూపరింటెండెంట్ భేటీ

ఈనాడు, అమరావతి: విజయవాడలో శుక్రవారం డీఎంఈ డాక్టర్ రఘునందన్‌తో గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జీజీహెచ్ నాట్కో సెంటర్‌లో అందుబాటులోకి రాకుండా ఉన్న పెట్ సీటీ స్కాన్ సమస్యను పరిష్కరించడం, 30న సీఎం చంద్రబాబు ఎంసీహెచ్ బ్లాక్ ప్రారంభోత్సవానికి వస్తున్న నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణకు అవసరమైన నిధులపై చర్చ జరిగింది. ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరత, ఆక్సిజన్ ప్లాంటు పైపులైను నిర్వహణ ఇబ్బందుల పరిష్కారానికి అదనపు సిబ్బంది అవసరంపైనా చర్చించారు.

జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కలిసిన బ్లడ్‌బ్యాంకు సిబ్బంది

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుంటూరు సమగ్రాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వీ రమణను శుక్రవారం డాక్టర్ రమణనాయక్, బ్లడ్‌బ్యాంకు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ రమణనాయక్ మాట్లాడుతూ.. పేదలకు సేవ చేసేందుకే ఇక్కడికొచ్చామని చెప్పారు.

నలుగురి అరెస్టు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఏటుకూరురోడ్డులో సింగిల్ నంబరు ఆడుతున్న నలుగురి యువకులను శుక్రవారం లాలాపేట పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 3 సెల్‌ఫోన్లు, 19 లాటరీ పుస్తకాలు, రూ.5,110 నగదు సీజ్ చేసినట్లు లాలాపేట పోలీసులు తెలిపారు.

రెడ్లబజారులో.. పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు రెడ్లబజారులో సింగిల్ నంబరు లాటరీ టికెట్లు విక్రయిస్తున్న సూరజ్ అనే యువకుడిని శుక్రవారం పాతగుంటూరు పోలీసులు అరెస్టు చేశారు.

4న ఉపకార వేతనాల పంపిణీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామం కౌండిన్యపురంలోని కౌండిన్య ఐఏఎస్ అకాడమి భవన్‌లో ఈ నెల 4న ఉదయం 9 గంటలకు ప్రతిభ కలిగిన 500 మంది పేద విద్యార్థులకు రూ.20 లక్షల ఉపకార వేతనాలు అందజేస్తామని కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఇ.వి.నారాయణ తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌వో సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొంటారన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఇ.వి.నారాయణ

రేపటి నుంచి త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక లక్ష్మీపురం త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి 8వ తేదీ వరకు త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు జరుగుతాయని సంఘం ఉపాధ్యక్ష, కార్యదర్శులు గిరిజాశంకర్, వల్లూరి కృష్ణకిషోర్ తెలిపారు. రోజూ ఉదయం లఘు కచేరీలు, సాయంత్రం శాస్త్రీయ సంగీత కచేరీలు జరుగుతాయన్నారు. చెన్నై నుంచి వస్తున్న కళాకారులు కేఎస్ విష్ణుదేవ్ నంబూద్రి గాత్ర కచేరీ, రెండోరోజు సాయంత్రం విశ్వాస్ హరి మాండలిన్ కచేరీ, మూడో రోజు సాయంత్రం డాక్టర్ సేలం గాయత్రి శాస్త్రీయ సంగీత గాత్ర కచేరీ, బుధవారం అనిరుధ్ సుబ్రహ్మణ్యం గాత్ర కచేరి ఉంటాయని వెల్లడించారు. గురువారం ఉదయం నాదస్వరం, త్యాగరాజ స్వామికి అభిషేకం, పంచరత్న సేవ, అన్నప్రసాద వితరణ ఉంటాయన్నారు. సాయంత్రం ప్రత్యేకంగా నాట్యాచార్య కాజ వెంకట సుబ్రహ్మణ్యం నిర్వహణలో ప్రహ్లాద భక్తి విజయం నృత్య రూపకం ప్రదర్శితమవుతుందన్నారు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.107/2023

బిట్వీన్:

గంగిరెడ్డి శివ నాగేంద్ర రెడ్డి. ....వాది

మరియు

కొమ్మినేని సీతారామయ్య వగైరాలు ..ప్రతివాదులు

టు,

7వ ప్రతివాది:లక్ష్మిశెట్టి గణేష్, తండ్రి.లేటు అనిల్ కుమార్ మైనరు అయినందున గార్డియన్ నాయనమ్మ లక్ష్మిశెట్టి ధనలక్ష్మి, నివాసం:డోర్ నెం. 80-11-406, ఇసుకవాగు వీధి, పట్నంబజార్, ఆర్.అగ్రహారం, గుంటూరు సిటీ.

పై నెంబరు దావాలో 7వ ప్రతివాది అయిన మీకు సమన్లు నిమిత్తం ది.09-01-2026కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:09-01-2026

బాపతు రామ కోటి రెడ్డి, వాది తరపు అడ్వకేట్, యస్.వి.యస్.కాలనీ,గుంటూరు, సెల్.6302065600

వేలం ప్రకటన

In The Court of the Hon'ble IIIrd Addl. Junior Civil Judge, Guntur

E.P. No. 264/2023 in A A/CF No. 994/2021

Between: M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Bala Nagar, Branch ... Decree Holder

and

Mr. M.Srivarama Krishna Reddy and Others ... Judgement Debtors

పై నెంబరు E.P. లో Decree Holder కు రావలసిన బాకీ నిమిత్తము Mr. Siva Rama Krishna Reddy, S/o. M. Sambasiva Reddy ...JDR-1 కి చెందిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్థి ది. 19-01-2026 తేదిన పై కోర్టు ఉత్తర్వుల మేరకు వేలం జరిపించుటకు ఉత్తర్వులు పొంది యున్నారు. ది. 19-01-2026 తేదిన శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుగునని వేలంలో పాల్గొన దలిచినవారు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి వేలపు షరతులకు లోబడి పాల్గొనవచ్చునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Document No. 3831/2015, Dated 22-06-2015, SRO, Koretipadu.

షెడ్యూలు: All that Dilapitated (Condition), House No. 4-5-60/14 Asst. No. 5261/B/2 admeasuring 195.44 Sq. Yds in D.No. 34/1, Situated at Sai Baba Road area, Koretipadu Village & Mandal, Guntur Sub-Urban, Guntur Town, Guntur Dist, and Boundaries as follows: **North:** Property of N.Govindamma, **South:** 20' Ft Wide Road left by M.Sambhi Reddy, **East:** Boundary of Property of A. Sambaiah, **West:** Property of A. Uday Kumari.

D.H.R. Value **Rs. 40,00,000/-**

Amin Value **Rs. 58,00,000/-**

వేలం వాయిదా Date: **19-01-2026**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు, Smt. **D.S.K. Kumari**, Mr. **K.Srineevas**, Mr. **K.Seetha Ramaiah**, Advocate for D.H.R., 1/5 Brodipet, Guntur. Mobile Nos. **96039 11172, 80085 36566**

(c) eenadu

గుంటూరు పశ్చిమ

డీఎంఈతో జీజీహెచ్ సూపరింటెండెంట్ భేటీ

ఈనాడు, అమరావతి: విజయవాడలో శుక్రవారం డీఎంఈ డాక్టర్ రఘునందన్‌తో గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జీజీహెచ్ నాట్కో సెంటర్‌లో అందుబాటులోకి రానున్న పెట్ సీటీ స్కాన్ సమస్యను పరిష్కరించడం, 30న సీఎం చంద్రబాబు ఎంసీహెచ్ బ్లాక్ ప్రారంభోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణకు అవసరమైన నిధులపై చర్చ జరిగింది. ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరత, ఆక్సిజన్ ప్లాంటు పైప్‌లైను నిర్వహణ ఇబబ్బందుల పరిష్కారానికి అవసరమైన సిబ్బంది అవసరంపైనా చర్చించారు.

ధర వరలు



పట్టాభిపురం,న్యూస్‌టుడే: కృష్ణనగర్ రైతుబజార్‌లో ధరలు(కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 44, వంగ 24, బెండ 24, పచ్చిమిర్చి 40, కాకర 36, బీర 36, కాలీ ఫ్లవర్ 25, క్యాబేజీ 24, క్యారెట్ 34, దొండ 35, బంగాళాదుంప 25, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుళ్లు 42, దోస 32, సొర 20, పొట్ల 35, అరటికాయ 10, పెద్దచిక్కుడు 35, చామదుంప 22, బీట్‌రూట్ 25, కీరదోసకాయ 30, బీన్స్ 63, క్యాప్సికమ్ 50, కార్తిమిర్చి 24, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 25, అల్లం 75, వెల్లుల్లి 155.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

★ నగరంపాలెం దగ్గర చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోందని 'మేమున్నాం మీకు తోడుగా'కు స్థానికులు తెలిపారు. జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

★ శివరామ్‌నగర్ సైడ్ డ్రెయిన్‌లో మురుగు ముందుకు కదలక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు తెలిపారు. జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయించారు.

- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

రోగాలకు హేతువులు..ఖాళీ స్థలాలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే

సమస్య: పిచ్చి మొక్కలు, వ్యర్థాలతో చిట్టడవులను తలపిస్తున్న ఇళ్ల మధ్యలోని ఖాళీస్థలాలు.

ఏయే ప్రాంతాల్లో: అక్కడా... ఇక్కడా... అని ఏముంది... చాలా ప్రాంతాల్లో ఇదే సమస్య...

ఎటువంటి సమస్యలంటే: డ్రెయినేజీ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు కొన్ని ప్రాంతాల్లో ఖాళీస్థలాల్లోకి చేరుతోంది. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దోమలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వ్యర్థాలు పడేయడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.

కృష్ణనగర్‌లో విద్యుత్తు సబ్‌స్టేషన్ వెనుక వైపు ఇళ్ల మధ్య చిట్టడవిని తలపిస్తున్న కార్పొరేషన్ స్థలం

అధికారులకు తెలియదా..?

ఎందుకు తెలియదు.. తెలిసినా పట్టించుకోరంతే.

ఇళ్ల మధ్య ఉన్న ఖాళీస్థలాల వల్ల పడరాని పాట్లు పడుతున్నామని, దోమలే కాకుండా ఇళ్లల్లోకి పురుగులు, కీటకాలు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ప్రతి వారం కార్పొరేషన్‌కు ఫిర్యాదులు వస్తున్నాయి. ఇదే అంశంపై ఎమ్మెల్యే గల్లా మాధవి స్వయంగా శాసనసభ, కౌన్సిల్ సమావేశాల్లోనూ ప్రస్తావించారు. నగరపాలక సంస్థ అధికారులకు పలుమార్లు ఖాళీస్థలాల సంగతి పట్టించుకోవాలని సూచించారు. అయినా పరిస్థితిలో మాత్రం మార్పు రాలేదు. కొన్నాళ్లకు హడావుడి చేసి ఆ తర్వాత మిన్నకుండిపోతున్నారు. ఖాళీస్థలాల సమస్య పరిష్కారానికి పలు ప్రతిపాదనలు చేసినా ఏదీ కార్యరూపం దాల్చలేదు. విద్యానగర్, వికాస్‌నగర్, ఉద్యోగనగర్, శ్యామలనగర్, ఆదర్శనగర్, సంతోష్‌నగర్, రాజేంద్రనగర్, కృష్ణనగర్ మిర్చియార్డు చుట్టుపక్కల ప్రాంతాలు ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా చాలానే ఉంటుంది. ప్రధాన ప్రాంతాల్లో ధరలు పెరుగుతాయని.. ఎప్పుడో కొనుగోలు చేసిన స్థలాలను వదిలేసి యజమానులు దేశవిదేశాల్లో, వేరే ప్రాంతాల్లో ఉంటున్నారు.

నోటీసులతో సరి...

ఇళ్ల మధ్య స్థలాలను యజమానులు బాగుచేయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు పదేపదే కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. నివాసితులు ఏదోఒక విధంగా యజమానుల వివరాలు సేకరించి నేరుగా వారితో మాట్లాడినా బాగుచేయడం లేదు. పక్కన మీరే ఉంటున్నారు... అవసరమైతే మీరే బాగు చేయించుకోమని ఉచిత సలహాలు ఇస్తున్నారు. అధికారులైతే నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్నారు. స్థలాలు రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకుంటామని, అపరాధ రుసుం భారీగా విధిస్తామని చెప్పారు తప్ప అమలు చేయలేదు.

కార్పొరేషన్ స్థలాలనూ వదిలేశారే..

కోట్లాది రూపాయల విలువ చేసే కార్పొరేషన్ స్థలాలను సైతం ఆలనాపాలనా పట్టించుకోకుండా వదిలేశారు. కృష్ణనగర్ విద్యుత్తు సబ్‌స్టేషన్ వెనుక వైపు ఉన్న స్థలం చిట్టడవిని తలపిస్తుంది. అదే ప్రాంతంలోని మరో స్థలంలో పక్కనే నిర్మిస్తున్న అపార్టుమెంటుకు చెందిన బిల్డర్ వ్యర్థాలన్నీ పడేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. వాటిని బాగు చేయించి ఏదో ఒక విధంగా వినియోగించుకుంటే కార్పొరేషన్‌కు ఆదాయం సమకూరే అవకాశం ఉన్నా..ఆదిశగా ఆలోచించే వారే లేకుండా పోయారు.

సరస్ ప్రదర్శన విజయవంతం చేయండి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే మొట్టమొదటగా గుంటూరు వేదికగా నిర్వహిస్తున్న సరస్(సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) జాతీయ స్థాయి ప్రదర్శన విజయవంతానికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. రెడ్డికళాశాల ఎదురుగా సరస్ ప్రదర్శనకు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుంచి 18 వరకు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సరస్ ప్రదర్శన నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, డీపీవో నాగసాయికుమార్, డీఎంహెచ్ఓ కె.విజయలక్ష్మి, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: సిద్ధార్థనగర్ ఫీడర్‌లో టవర్ లైన్ మరమ్మతులు చేపట్టిన కారణంగా సమీప ప్రాంతాల్లో శనివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని డీఈఈ గురవయ్య తెలిపారు. సిద్ధార్థనగర్ ఆర్చి రోడ్డు, 1, 2 లైన్లు, యూనియన్ బ్యాంకు, కొటక్ మహేంద్ర బ్యాంకు లైన్లు, మెయిన్ రోడ్డులో కరెంటు ఉండదని డీఈఈ వెల్లడించారు.

మనిషికి దిశానిర్దేశం చేసే రచన

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, రామాంజనేయులు తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రస్తుత సమాజంలో మనిషికి దిశానిర్దేశం చేసేలా రచయిత నర్రా రామకృష్ణ తాత్విక ధోరణిలో అనగనగా ఓ నేను అనే పుస్తకాన్ని రాయడం అభినందనీయమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో పుస్తకావిష్కరణ జరిగింది. మారుతున్న మానవ సంబంధాల వెనుక ఉన్న పరమార్థాన్ని తెలిపేలా, పాఠకుని ఉన్నత స్థితి వైపు నడిపించేలా రచన ఉండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, టీడీపీ నేత మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మారిషస్ అధ్యక్షుడి రాక సందర్భంగా బందోబస్తు

లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీలు వకుల్ జిందాల్, ఆరిఫ్ హఫీజ్, ఏఎస్పీలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ గుంటూరు రాక సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభలకు గోకుల్‌తోపాటు ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరవుతున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. ఐటీసీ వెల్కమ్ హోటల్, తెలుగు మహాసభల ప్రాంగణం, మంగళగిరిలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంతాల్లో ఇంటెలిజెన్స్ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్‌తో కలిసి పర్యటించారు. వీవీఐపీల భద్రత, రూట్ బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు, రెవెన్యూ ఇతర అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రవికుమార్, డీఎస్పీలు అజీజ్, మురళీకృష్ణ, భానోదయ, అరవింద్, గొట్టిపాటి శ్రీనివాసులు, సీఐ అళహరి శ్రీనివాస్, తెలుగు సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ కాలమానిని ఆవిష్కరణ

గుంటూరు నేరవార్తలు న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌ను శుక్రవారం ఏపీ బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎక్సైజ్ గుంటూరు డీసీ డాక్టర్ కె. శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శులు మారయ్యబాబు, సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయానంద్ చేతుల మీదుగా ఏపీ రాష్ట్ర బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ 2026 నూతన కాలమానిని ఆవిష్కరించారు. బీసీ ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు, ఇళ్లస్థలాల కేటాయింపు తదితర సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందించారు.

ఎంపీడీవోల సంఘం తరఫున దుప్పట్లు అందజేత

కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఎంపీడీఓల సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షురాలు ఎ.దీప్తి తదితరులు

కలెక్టర్ తమీమ్ అన్సారియాతో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు తదితరులు

కలెక్టరేట్(గుంటూరు), జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: జిల్లా ఎంపీడీఓల సంఘం నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా సంఘం తరఫున 200 దుప్పట్లను అందిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు తెలిపారు. వాటిని సాంఘికసంక్షేమ శాఖ అధికారులకు అందించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షురాలు ఎ.దీప్తి, సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

★ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు, ప్రధాన కార్యదర్శి చాంద్‌బాష శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సంగీత సరస్వతి పద సేవలో..తెలుగు పాట

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచ తెలుగు మహాసభలు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వస్తున్న గాయనీగాయకుల గానాలాపనలతో ప్రతిధ్వనించనున్నాయి. ముంబయి, చెన్నై, ఒడిశా, కర్ణాటక, దిల్లీ తదితర అన్ని రాష్ట్రాల నుంచి 250 మంది దాకా వస్తున్నట్లు కార్యక్రమ సమన్వయకర్త అమ్మపండు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. మూడు రోజుల పాటు సంగీతం నిరంతరం పల్లవించేలా ఘంటసాల, ఎస్పీబాలు వేదికను సిద్ధం చేసి 'పాడనా తెలుగు పాట' కార్యక్రమానికి ఏర్పాట్లు చేశారు. వేదికలో తెలుగు నాట సుప్రసిద్ధులైన గాయనీ గాయకులు, గీత రచయితల చిత్రపటాలను అమర్చారు.

బీమా మోసంపై దర్యాప్తు చేయాలని వినతి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరువారితోటలోని ఓ ఆసుపత్రిలో న్యాయవాదికి జరిగిన బీమా మోసంపై దర్యాప్తు కమిటీని నియమించి వాస్తవాలను వెలుగులోకి తెవాలని న్యాయవాదులు కూరపాటి కిషోర్, షేక్.సుభానీ, షేక్.కిఫాయత్, కోట సాంబశివరావులు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాను కోరారు. ఈమేరకు శుక్రవారం కలెక్టర్‌ను ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందించారు. పేషెంట్ ఆసుపత్రిలో చేరకపోయినా చేరినట్లు రికార్డులు సృష్టించి..వారి వివరాలతో బీమా కంపెనీలకు తప్పుడు క్లెయిమ్‌లు సమర్పించి బీమా మొత్తాన్ని కాజేశారని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ విషయంపై ప్రత్యేక కమిటీని నియమించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులకు నేడు శంకుస్థాపన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు రూరల్: మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులకు శనివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేయనున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు తెలిపారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులపై ముఖ్య నాయకులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ పనులు పూర్తయితే నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. ఎలాంటి ఆటంకాలు రాకుండా కూటమి నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

4న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ

నగరంపాలెం, న్యూస్‌టుడే: భాజపా జాతీయ నాయకులు, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శతజయంతి సందర్భంగా లక్ష్మీపురం కూడలిలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఈనెల 4న ఆవిష్కరించనున్నారని పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు వెల్లడించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో తిరుపతిరావు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని, తెదేపా, జనసేన నాయకులు పాల్గొననున్నారని తెలిపారు. సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ర శివన్నారాయణ మాట్లాడుతూ వాజ్‌పేయీ ఆశయాలకు అనుగుణంగా మోదీ అద్భుతమైన పాలన సాగిస్తున్నారన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ తాడువాయి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు

వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి సహకరించాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని ఏపీ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ ఛైర్మన్ సామినేని కోటేశ్వరరావు కోరారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను టెక్స్‌టైల్ అసోసియేషన్ నేతలు శుక్రవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆధునిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రీన్ ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టాలన్నారు. ఈ పాలసీ పరిశ్రమ విద్యుత్తు అవసరాలను పరిష్కరించేందుకు దోహదం చేస్తుందన్నారు. కాలుష్య కారక సమస్యలు కూడా తగ్గుతాయన్నారు. సబ్సిడీల విడుదలకు పరిశ్రమకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్లు సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు కోటిరావు, సలహాదారు రఘురామిరెడ్డి, కార్యదర్శి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెమ్మసాని చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సామినేని కోటేశ్వరరావు

సామూహిక కుంకుమార్చనలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు సౌజన్యంతో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం సామూహిక కుంకుమార్చన జరిగింది. ఆధ్యాత్మికవేత్త డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి తిరుప్పావైలోని 18వ పాశురం వివరించి చెప్పారు.

రేపటి నుంచి త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక లక్ష్మీపురం త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి 8వ తేదీ వరకు త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలు జరుగుతాయని సంఘం ఉపాధ్యక్ష, కార్యదర్శులు గిరిజాశంకర్, వల్లూరి కృష్ణకిషోర్ తెలిపారు. రోజూ ఉదయం లఘు కచేరీలు, సాయంత్రం శాస్త్రీయ సంగీత కచేరీలు జరుగుతాయన్నారు. చెన్నై నుంచి వస్తున్న కళాకారులు కేవీఎస్ విష్ణుదేవ్ నంబూద్రి గాత్ర కచేరీ, రెండోరోజు సాయంత్రం విశ్వాస్ హరి మాండలిన్ కచేరీ, మూడో రోజు సాయంత్రం డాక్టర్ సేలం గాయత్రి శాస్త్రీయ సంగీత గాత్ర కచేరీ, బుధవారం అనిరుధ్ సుబ్రహ్మణ్యం గాత్ర కచేరి ఉంటాయని వెల్లడించారు. గురువారం ఉదయం నాదస్వరం, త్యాగరాజ స్వామికి అభిషేకం, పంచరత్న సేవ, అన్నప్రసాద వితరణ ఉంటాయన్నారు. సాయంత్రం ప్రత్యేకంగా నాట్యాచార్య కాజ వెంకట సుబ్రహ్మణ్యం నిర్వహణలో ప్రహ్లాద భక్తి విజయం నృత్య రూపకం ప్రదర్శితమవుతుందన్నారు.

నేటి నుంచి కేఎల్‌యూలో జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో శనివారం నుంచి ఈ నెల 5వ రకు సౌత్‌జోన్ జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు కేఎల్‌యూ క్రీడల డైరెక్టర్ హరికిషోర్ తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 900 మంది క్రీడాకారులు పాల్గొంటారని, పోటీలను శాప్ డైరెక్టర్ రవినాయుడు ప్రారంభిస్తారని తెలిపారు.

జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కలిసిన బ్లడ్‌బ్యాంకు సిబ్బంది

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుంటూరు సమగ్రాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణను శుక్రవారం డాక్టర్ రమణనాయక్, బ్లడ్‌బ్యాంకు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ రమణనాయక్ మాట్లాడుతూ.. పేదలకు సేవ చేసేందుకే ఇక్కడికొచ్చామని చెప్పారు.

టీపీఎస్‌పై క్రమశిక్షణ చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో 2016లో ఓ అపార్ట్‌మెంట్ నిర్మాణం విషయంలో అవకతవకలకు పాల్పడిన నాటి టీపీఎస్ టి.షణ్ముఖరెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తప్పు చేసినట్లు సదరు అధికారి విచారణలో అంగీకరించడంతో వార్షిక ఇంక్రిమెంట్‌లో కోత విధించారు.

అన్న క్యాంటీన్ల వద్ద శుభ్రత పాటించాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద ఆహారం సరఫరా అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఆయన బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అక్కడే భోజనం చేశారు. అక్కడికి వచ్చిన వారితో మాట్లాడారు. భోజన నాణ్యతపై ఆరా తీశారు. క్యాంటీన్ల వద్ద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు.

వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ శ్రీనివాసులు

వేలం ప్రకటన

In The Court of the Hon'ble IIIrd Addl. Junior Civil Judge, Guntur
E.P. No. 264/2023 in A A/CF No. 994/2021

Between: M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Bala Nagar, Branch ... **Decree Holder**
and
Mr. M.Srivarama Krishna Reddy and Others ... **Judgement Debtors**

పై నెంబరు E.P. లో Decree Holder **కు రావలసిన బాకీ నిమిత్తము** Mr. Siva Rama Krishna Reddy, S/o. M. Sambasiva Reddy ...JDR-1 **కి చెందిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్థి ది. 19-01-2026 తేదిన పై కోర్టు ఉత్తర్వుల మేరకు వేలం జరిపించుటకు ఉత్తర్వులు పొంది యున్నారు. ది. 19-01-2026 తేదిన శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుగునని వేలంలో పాల్గొన దలిచినవారు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి వేలపు షరతులకు లోబడి పాల్గొనవచ్చునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.**

Document No. 3831/2015, Dated 22-06-2015, SRO, Koretipadu.

షెడ్యూలు: All that Dilapitated (Condition), House No. 4-5-60/14 Asst. No. 5261/B/2 admeasuring 195.44 Sq. Yds in D.No. 34/1, Situated at Sai Baba Road area, Koretipadu Village & Mandal, Guntur Sub-Urban, Guntur Town, Guntur Dist, and Boundaries as follows: **North:** Property of N.Govindamma, **South:** 20' Ft Wide Road left by M.Sambhi Reddy, **East:** Boundary of Property of A. Sambaiah, **West:** Property of A. Uday Kumari.
D.H.R. Value **Rs. 40,00,000/-**
Amin Value **Rs. 58,00,000/-**
వేలం వాయిదా Date: **19-01-2026**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు, Smt. **D.S.K. Kumari,** Mr. **K.Srineevas,** Mr. **K.Seetha Ramaiah,** Advocate for D.H.R., 1/5 Brodipet, Guntur. Mobile Nos. **96039 11172, 80085 36566**

ఉత్తమ వాలంటీర్లకు అభినందన

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: టీజేపీఎస్ కళాశాల విద్యార్థులు సీహెచ్ ఐశ్వర్య, షేక్ షారిన్‌లకు 2024-25 సంవత్సరానికి జాతీయ సేవా పథకం ఉత్తమ వాలంటీర్ల పురస్కారాలు వచ్చాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బీవీహెచ్ కామేశ్వరశాస్త్రి తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వీసీ ప్రొఫెసర్ గంగాధర్ నుంచి వీరు పురస్కారాలు అందుకున్నారని వెల్లడించారు. అదేవిధంగా డిసెంబరు నెలలో కళాశాల నుంచి నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపునకు వెళ్లి వచ్చిన నల్లగొండ నరేష్‌ను, పురస్కారాలు పొందిన వాలంటీర్లను కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ కేవీ బ్రహ్మం, పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.అనితాదేవి, ఎన్ఎస్ఎస్ నిర్వహణాధికారి సుధీర్‌కుమార్ అభినందనలు తెలిపారు.

రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: రహదారి భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం ఆర్టీసీ బస్టాండులోని తిక్కన్న సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి డిప్యూటీ సీఎంఇ కె.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సామ్రాజ్యం మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించకపోవటం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం

బీఈడీ మొదటి సెమిస్టర్ షెడ్యూల్ విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలల్లో మొదటి సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ శుక్రవారం విడుదల అయ్యింది. ఫిబ్రవరి 5 నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఈ ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. పరీక్షలు రాసే వారు ఈ నెల 27 లోపు రూ.100ల అపరాధ రుసుంతో ఈ నెల 28 లోపు ఫీజులు చెల్లించాలని సీఈ సూచించారు. మరో వైపు ఏపీ ఉన్నత విద్యామండలి నుంచి బీఈడీ విద్యార్థుల అనుమతులు, యాజమాన్య కోటా, స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి అన్ని కళాశాల్లో విద్యార్థుల ఆమోద ముద్ర పెండింగ్‌లో ఉంది. ఒక సబ్జెక్టు బదులు మరో సబ్జెక్టు చేర్చుకున్న విద్యార్థుల అనుమతులకు సంబంధించి ఉన్నత విద్యా మండలి ఆమోదం ఇంకా లభించ లేదు. ఈ నెల 29న గ్యాలీలను సమర్పించాలని వర్సిటీ అధికారులు షెడ్యూల్‌లో వెల్లడించారు. ఫిబ్రవరి అయిదో తేదీన పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. కేవలం అయిదు రోజుల్లో ఆరు వేల మంది విద్యార్థుల వివరాలు పరిశీలించి హాల్ టికెట్లు జారీ చేయాల్సి ఉంది. ఇంత స్వల్ప వ్యవధి ఉన్నా. ..ఇప్పటి వరకు ఉన్నత విద్యామండలి నుంచి అనుమతుల జాబితా రాకుండా ఏ విధంగా పరీక్షలు నిర్వహిస్తారని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఒక వైపు ప్రవేశాలు పూర్తి కాకుండానే పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడంపై బీఈడీ కళాశాలల యాజమాన్యాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఎంటెక్ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో గతేడాది ఆగస్టులో నిర్వహించిన ఎంటెక్ రెండో ఏడాది రెండో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. పరీక్ష రాసిన 15 మంది ఉత్తీర్ణత సాధించారని సీఈ తెలిపారు. గతేడాది జులై, సెప్టెంబరులో నిర్వహించిన ఎమ్మెస్సీ గణితం, ఫిజిక్స్, ఆక్వాకల్చర్, ఎంసీఏ పునఃమూల్యాంకన ఫలితాలను సీఈ వెల్లడించారు.

చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా..

తెలుగు పండగ ఆరంభం నేడే

ప్రాంగణం: 20 ఎకరాలు
వేదికలు: 5
కార్యక్రమాలు: 3 రోజులు

న్యూస్‌టుడే - గుంటూరు సాంస్కృతికం: తెలుగు వెలుగులకు గుంటూరు నగరం ఏటుకూరురోడ్డులోని సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ముస్తాబైంది. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులపాటు ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించనున్నారు. ఇందుకోసం ఐదు సువిశాల వేదికలను సిద్ధం చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై తెలుగు సంస్కృతి.. సంప్రదాయాలను అనుసరించి లక్ష్మీగణపతి హోమంతో శనివారం ఉదయం 5 గంటల నుంచే కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ✦ తొలిరోజు పద్మావతి వేంకటేశ్వరస్వామి కల్యాణం.. రెండోరోజు శివపార్వతుల కల్యాణం.. మూడోరోజు వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం నిర్వహించనున్నారు. ఇక్కడే విష్ణుసహస్రనామ, హనుమాన్ చాలీసా పారాయణాలు, అన్నమాచార్య సంకీర్తనలు ఉంటాయి. ✦ ఘంటసాల, ఎస్పీ బాలు కళావేదికపై పలు రాష్ట్రాల నుంచి వచ్చిన గాయకులు వీనులవిందుగా గానాలాపన చేయనున్నారు. ✦ మూడో వేదికను జానపద కళాప్రదర్శనలకు ఉద్దేశించారు. అంతరించిపోతున్న కళల ప్రదర్శనలు ఉంటాయి. ✦ శ్రీనాథమహాకవి పేరుతో ఏర్పాటు చేసిన వేదికపై సంప్రదాయ సాహిత్యంపై చర్చలు, సెమినార్లు, సుప్రసిద్ధ సాహిత్య ప్రముఖుల ప్రసంగాలు, అవధానాలు ఉంటాయి. ✦ ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు సహా ఎన్టీఆర్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ తదితరుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. ✦ వివిధ ద్వారాలకు ధూళిపాళ సీతారామశాస్త్రి లాంటి చలన చిత్ర, నాటక రంగ ప్రముఖుల పేర్లు పెట్టారు. ✦ తెలుగునాట డొక్కా సీతమ్మ పేరు వినని వారుండరు. ఆమె ఔన్నత్యాన్ని తలచుకునేలా వంటశాలకు డొక్కా సీతమ్మ పేరు పెట్టారు. ✦ విశేషాదరణ పొందిన, ప్రాచీన కళారూపాల ప్రదర్శనలుంటాయి. పుస్తకాల ప్రదర్శనలకు వీలుగా అంగళ్లు ఏర్పాటు చేశారు. హస్తకళా ప్రదర్శనల కోసం ఒక వేదిక నిర్మించారు. ✦ తెలుగుదనం ఉట్టిపడేలా రూపకల్పన చేసినట్లు పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ చెప్పారు.

ప్రాంగణంలో సరస్వతీ విగ్రహం

కలెక్టర్‌కు సీఎం అభినందన

ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం: కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేపడుతున్న వినూత్న కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం అభినందనలు తెలిపారు. ఏటా బాలాజీ పలు వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నూతన సంవత్సరం సందర్భంగా వృథా ఖర్చులు చేయకుండా ప్రజాప్రయోజనం కోసం ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలనే కలెక్టర్ సూచనను జిల్లా యంత్రాంగం స్ఫూర్తిగా తీసుకొంది. గుర్తించిన సమస్యల్లో వసతి గృహాల్లో బాలికలకు అవసరమయ్యే 48 ఇన్సినిరేటర్లు (ఒక్కోటి రూ.12500), విద్యార్థులు కూర్చునేందుకు 972 చిన్న బల్లలను నూతన ఏడాది సందర్భంగా విద్యార్థులకు కానుకలుగా ఇచ్చారు. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లగా ఆయన సామాజిక మాధ్యమం ద్వారా కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

కలెక్టర్ బాలాజీని అభినందిస్తూ సామాజిక మాధ్యమాల్లో సీఎం పోస్టు చేశారిలా..

స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యాల సాధన...

కలెక్టర్ బాలాజీ రోజు వారి విధులతోపాటు ఆయన ఎక్కడ పనిచేసినా ప్రజాప్రయోజనం కోసం పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత ఏడాది అధికారులకు అభినందనలు, శుభాకాంక్షలు చెప్పాలనుకునే వారు శాలువాలు, పుష్పగుచ్ఛాలకు అనవసర ఖర్చులు చేయవద్దనీ.. వాటి స్థానంలో పుస్తకాలు ఇవ్వాలని సూచించారు. ఇచ్చిన పుస్తకాలను కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో బీరువాలు ఏర్పాటు చేసి గ్రంథాలయంగా రూపొందించారు. వాయు, శబ్ద కాలుష్యాన్ని తగ్గించడంలో భాగంగా ప్రతి శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలోకి వాహనాలు అనుమతించకుండా సైకిళ్లు, కాలినడకన విధులకు వచ్చేలా ఏర్పాట్లు చేశారు. తీసుకున్న నిర్ణయాలు తాను శతశాతం పాటిస్తుండటంతో.. వాటిని తప్పకుండా అమలు అయ్యేలా అధికారులు సైతం సహకారం అందిస్తున్నారు. ఈ ఏడాది బాలికల వసతి గృహాలకు శానిటరీ ఇన్సినిరేటర్లు, విద్యార్థులు కింద కూర్చొని చదువుకునేందుకు వీలుగా చిన్న బల్లలు.. కలెక్టరేట్ ప్రాంగణంలో పూర్తిగా ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల నిషేధం అమలుకు శ్రీకారం చుట్టారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ‘అమృత కృష్ణా’ పేరుతో ప్రత్యేక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. గాజు సీసాలను మాత్రమే వినియోగించేలా చర్యలు చేపట్టనున్నారు.

అందుబాటులోకి 1.5 కి.మీ సీడ్ యాక్సెస్ రోడ్డు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని పెనుమాక, ఉండవల్లి గ్రామాల వద్ద అమరావతిలో 1.5 కిలోమీటర్ల సీడ్ యాక్సెస్ రోడ్డు అందుబాటులోకి వచ్చిందని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి కొండవీటివాగు ఎత్తిపోతల వద్ద కృష్ణా పశ్చిమ డెల్టా ప్రధాన కాలువపై నిర్మిస్తున్న స్టీల్ వంతెన పనులను పరిశీలించారు. నెల రోజుల్లో వంతెన పనులు పూర్తి చేయాలని ఆయన గుత్తేదారులకు సూచించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు పనుల్లో పురోగతి కారణంగా కృష్ణా నది కరకట్టపై వాహనాలు రాకపోకలు తగ్గుముఖం పట్టాయన్నారు.

పుస్తక వేదిక.. పాఠక వేడుక

36వ ప్రదర్శనను ప్రారంభించిన జస్టిస్ శ్రీనరసింహ ★ స్టేడియంలో కొలువుదీరిన 309 స్టాళ్లు

ఈనాడు, అమరావతి- న్యూస్‌టుడే, విజయవాడ సాంస్కృతికం

36వ విజయవాడ పుస్తక మహోత్సవం శుక్రవారం ఘనంగా ఆరంభమైంది. ఈనెల 12వ తేదీ వరకూ నగరంలోని ఇందిరాగాంధీ మైదానంలో ప్రదర్శన కొనసాగుతుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ ముఖ్యఅతిథిగా హాజరై ప్రదర్శనను శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా.. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, సీపీఐ జాతీయ నేత నారాయణ తదితరులు హాజరయ్యారు. మొదటి రోజు.. స్టాళ్లలో పుస్తకాలను సర్దుకోవడానికే సాయంత్రం వరకు సమయం పట్టింది. శని, ఆదివారాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచే పుస్తక మహోత్సవ ప్రాంగణం తెరుచుకోనుంది. రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుంది. ✦ పుస్తక మహోత్సవానికి హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పుస్తక పఠనాసక్తి పెరుగుతోందన్నారు. గత మూడున్నర దశాబ్దాలుగా పుస్తక మహోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించడంలో వీబీఎఫ్ఎస్ ప్రతినిధుల కృషి అమోఘమని కొనియాడారు. ✦ ఈ ఏడాది ప్రదర్శనకు ఎనిమిది లక్షల మందికి పైగా పుస్తకప్రియులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని.. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం(వీబీఎఫ్ఎస్) సమన్వయకర్త ఎమెస్కో విజయకుమార్ తెలిపారు. ✦ 1989 నుంచి మూడున్నర దశాబ్దాలకు పైగా పుస్తక మహోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించడానికి.. ప్రచురణ కర్తలు, పాఠకుల ప్రోత్సాహమే కారణమని.. వీబీఎఫ్ఎస్ కార్యదర్శి కె.లక్ష్మయ్య పేర్కొన్నారు. ✦ పుస్తక ప్రదర్శనకు ఈసారి గతంలో కంటే మరింత ఎక్కువ స్పందన ఉంటుందని.. వీబీఎఫ్ఎస్ అధ్యక్షులు టి.మనోహర్‌నాయుడు తెలిపారు. హైదరాబాద్ పుస్తక ప్రదర్శనకు వచ్చిన స్పందన చూస్తే.. ఈసారి ఇక్కడా భారీగా పుస్తక ప్రియులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.

విద్యుత్తు వెలుగుల్లో ప్రాంగణం


పుస్తక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ

హాజరైన పుస్తకప్రియులు

ఎన్నెన్నో పుస్తకాలు: కొలువుదీరిన స్టాళ్లు


పుస్తకాన్ని పరిశీలిస్తున్న జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ

పుస్తక మహోత్సవంలో ‘ఈనాడు’

బి.వి.పట్టాభిరామ్ సాహిత్య వేదిక

✦ సాయంత్రం 5 గంటలకు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ‘మనుచరిత్రలో ఏముంది’ పుస్తకావిష్కరణ. ✦ 5.45 గంటలకు సూరవరపు విమల సంస్మరణ సభ. ✦ 6 గంటలకు ‘పాతికేళ్ల ప్రమాణ రంగం’ అంశంపై చర్చా గోష్ఠి సభ.

జయంత్ నార్లికర్ ప్రతిభావేదిక

✦ సీనియర్ విభాగాల్లో విద్యార్థులకు సాయంత్రం 5:30 నుంచి రాత్రి 8 గంటల వరకు పద్యాలు, చిత్రలేఖనం పోటీలు ఉంటాయి.

పట్టాలపై మంచు.. పట్టుకుంటే ముంచు

గత వారం రోజులుగా నిత్యం తెల్లవారుజామున పొగ మంచు నగరాన్ని కమ్మేస్తోంది. ఉదయం 8గంటలైనా దారి కనిపించని పరిస్థితి. రామవరప్పాడు రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు, కూలీలు రైల్వే ట్రాక్ దాటుకుని వెళ్తుంటారు. మంచు తెరల మధ్య రైలు వస్తున్నా కనిపించని పరిస్థితి. మంచు కురిసే వేళ అప్రమత్తంగా లేకుంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

-ఈనాడు, అమరావతి

దుర్గగుడిలో ఆరుద్రోత్సవాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై నటరాజస్వామి ఆలయంలో ఆరుద్రోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈవో శీనానాయక్‌తో రుత్వికులు గణపతి పూజ చేయించారు. శివకామసుందరీ సమేత నటరాజస్వామి వార్ల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా మంగళ స్నానాలు చేయించి వధూవరులుగా అలంకరించారు. సాయంత్రం అంకురార్పణ, మండపారాధన, అగ్నిప్రతిష్టాపన, ధ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం నటరాజస్వామి ఆలయంలో సాయంత్రం 6 గంటలకు దివ్య లీలా కల్యాణం, రాత్రి 10 గంటలకు ఆరుద్రోత్సవ కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహిస్తామని ఈవో శీనా నాయక్ తెలిపారు. కార్యక్రమంలో వైదిక కమిటీ సభ్యులు కోట ప్రసాద్, ఆలయ నిర్మాణ దాతలు చెన్నాప్రగడ కోటంరాజు వంశీకులు లీలా నాగేశ్వరి, విశ్రాంత ఏఈవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

అమరావతిలో గణతంత్ర దినోత్సవం

ఈనాడు, అమరావతి: నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి ఏర్పాటైన తర్వాత రాజధాని వేదికగా తొలిసారిగా ఈ వేడుక నిర్వహించనున్నారు. కొండమరాజుపాలెం పరిధిలో హైకోర్టుకు వెళ్లే దారిలో మంత్రుల నివాసాల ఎదురుగా ఉన్న స్థలాన్ని దీనికోసం ఎంపిక చేసి యంత్రాలతో చదును చేస్తున్నారు. పార్కింగ్‌కు వీవీఐపీల వాహనాలకు ఒక ఎకరం, వీఐపీల వాహనాలకు నాలుగు ఎకరాలు కేటాయించారు. మైదానంలో చుట్టూ కవాతు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వేదికకు మూడువైపులా ప్రజలు కూర్చొని వీక్షించేలా సభా వేదిక నిర్మిస్తారు. గణతంత్ర వేడుకలకు గవర్నరు, ముఖ్యమంత్రి, డీజీపీ, వీవీఐపీలు, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు పాల్గొంటున్నందున సభా వేదిక, శకటాల ప్రదర్శన, వాహనాల పార్కింగ్ తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

పీఎన్‌బీఎస్- బెంజ్‌సర్కిల్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలి

✦ బెంజ్ సర్కిల్ నుంచి గోశాల వరకు మరో పైవంతెన అవసరం
✦ ఎన్‌హెచ్65, 216 అభివృద్ధికి త్వరలో రూ.400 కోట్లు మంజూరు
✦ బందరులో ఉమ్మడి జిల్లా ఎన్‌హెచ్ సమీక్షలో ప్రజాప్రతినిధులు

ఈనాడు, అమరావతి, ఈనాడు డిజిటల్, మచిలీపట్నం- న్యూస్‌టుడే, కలెక్టరేట్, బందరు గ్రామీణం: ‘విజయవాడ బస్టాండ్-బెంజ్ సర్కిల్, బెంజ్ సర్కిల్-గోశాల వరకు రెండు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించాలి. లేదంటే ఎన్టీఆర్ సర్కిల్, ఆటోనగర్, కానూరు, తాడిగడప, పోరంకి, పెనమలూరు, గంగూరు, గోశాల వరకు వెహికల్ అండర్ పాస్ (వీయూపీ) నిర్మించాలని’ మచిలీపట్నం, విజయవాడ ఎంపీలు బాలశౌరి, కేశినేని శివనాథ్ అధికారులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారుల ప్రగతి తీరుపై శుక్రవారం మచిలీపట్నంలోని ఎంపీ కార్యాలయంలో సమీక్షించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ, డీపీఆర్‌లో అభ్యంతరాలు, తదితర అంశాల్లో సమస్యలపై చర్చించారు. రహదారుల అభివృద్ధికి అధికారులు చేపడుతున్న కార్యాచరణను ప్రజాప్రతినిధులకు వివరించారు.

పోర్టు అనుసంధానానికి భారీగా నిధులు..

✦ మచిలీపట్నం పోర్టు నుంచి ఎన్‌హెచ్ 216, 65 అనుసంధాన రోడ్డు నిర్మాణానికి రూ.400 కోట్లు మంజూరవనున్న నేపథ్యంలో తదుపరి చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రజాప్రతినిధులు సూచించారు. ✦ ఎన్‌హెచ్65ని ఎన్‌హెచ్16కి అనుసంధానిస్తూ తాడిగడప-ఎనికేపాడు వరకు 4 కిమీ, పోరంకి-నిడమానూరు 6 కిమీ, కంకిపాడు-కేసరపల్లి 10 కిమీ అనుసంధాన దారులు కావాలి. దీంతో ట్రాఫిక్ భారం తగ్గి విమానాశ్రయానికి ప్రయాణం సునాయాసం అవుతుందన్నారు. ✦ బందరు పోర్టు నుంచి ఎన్‌హెచ్65, ఎన్‌హెచ్216 వరకు నిర్మించే రహదారిలో పోర్టు నుంచి మాచవరం రైస్‌మిల్ సెంటర్ వరకు 3.7 కిమీ వరకు 4 వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారి, మాచవరం రైస్ మిల్ నుంచి ఎన్‌హెచ్-65 దగ్గర అండర్ పాస్ వరకు 4 కిమీ వరకు ప్రస్తుతం ఉన్న రెండు వరసలను 4 వరసలుగా విస్తరించాలి. ✦ మంగినపూడి తీరం నుంచి మచిలీపట్నం వరకు 8 కిమీ రోడ్డును 4 వరసల రహదారిగా అభివృద్ధి చేయడానికి నివేదికలు సిద్ధం చేయాలి. రెండు రహదారుల్లో అవసరమైన చోట్ల ఆర్వోబీల నిర్మాణానికి నిధుల కోసం ప్రతిపాదనలు రూపొందించాలి. ✦ గుడివాడలో ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ప్రస్తుత ఆర్వోబీ నుంచి 3.2 కిమీ మేర 4 వరుసల దారిని ఎన్‌హెచ్-216తో అనుసంధానం కోసం డివైడర్లు, విద్యుదీకరణ, డ్రెయినేజీ ఏర్పాటుకు ప్రతిపాదించారు.


అధికారులతో చర్చిస్తున్న ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు

ఎన్‌హెచ్65 డీపీఆర్‌లో మార్పులు చేస్తాం...

☆ ఎన్‌హెచ్ 65 డీపీఆర్‌లో ప్రజాప్రతినిధులు అడిగిన మార్పుల గురించి ఉన్నతస్థాయిలో చర్చించి మళ్లీ సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు. గుడివాడ నుంచి కంకిపాడు వరకు 27 కిమీ పొడవున మూడు జాతీయ రహదారులను కలిపేలా రహదారి నిర్మాణం. ☆ గన్నవరం మండలం మర్లపాలెం ఆర్వోబీ దగ్గర అప్రోచ్ రహదారుల నిర్మాణం, విజయవాడ-బందరు రహదారిలో పూర్తిస్థాయిలో లైట్లు ఏర్పాటు ☆ ఒంగోలు- కత్తిపూడి జాతీయ రహదారి పెడన పరిధిలో లోసరి వంతెన నుంచి మచిలీపట్నం సమీపంలోని తాళ్లపాలెం, గిలకలదిండి మీదుగా కోడూరులోని ఉల్లిపాలెం వంతెన వరకు అనుసంధానం. ☆ ఎన్‌హెచ్-216పై పెడన వద్ద నిర్మిస్తున్న ఆర్వోబీ నిర్మాణం మార్చికల్లా పూర్తి. కంకిపాడు-గుడివాడ రోడ్డు దుస్థితితో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున నిర్మాణం పూర్తి చేయాలి. ☆ గతిశక్తి పథకం ద్వారా పామర్రు, చల్లపల్లి ప్రాంతాలను జాతీయ రహదారులతో అనుసంధానించాలి. ☆ గుడివాడ నుంచి పామర్రు మీదుగా నిర్మించిన జాతీయ రహదారి-165 చల్లపల్లి వరకు ఎన్‌హెచ్216కు అనుసంధానించాలి. సమీక్షలో ఎమ్మెల్యేలు బుద్ధప్రసాద్, బోడే ప్రసాద్, ఎన్‌హెచ్ ఆర్వో ఆర్కే సింగ్, మోర్త్ ఆర్వో హరికృష్ణ, మోర్త్ పీడీ సాయిశ్రీనివాస్, అమరావతి ఎన్‌హెచ్ పీడీ పార్వతీశం, ఎన్‌హెచ్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ శంకర్‌రెడ్డి, ఈఈ శ్రీనివాస్, డీఆర్వో చంద్రశేఖర్, ఆర్డీవోలు పాల్గొన్నారు.

కృష్ణలంక వద్ద ప్రమాదాలు నివారించాలి...

లక్షకుపైగా జనాభా ఉన్న కృష్ణలంక ప్రాంతంలో తరచూ రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడ దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. బస్టాండ్ నుంచి నిర్మించే కారిడార్‌లో కనకదుర్గ వారధి వద్ద హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా నుంచి వచ్చే వాళ్లకు ఎంట్రీ, ఎగ్జిట్ ఇవ్వాలి.

- కేశినేని శివనాథ్(చిన్ని), విజయవాడ ఎంపీ

రూ.450 కోట్లతో పోర్టు అనుసంధాన దారులు

రూ.450 కోట్లతో పోర్టు అనుసంధాన రోడ్లు, రూ.2 వేల కోట్లతో విజయవాడ-మచిలీపట్నం రహదారి విస్తరణ చేపడుతున్నాం. రూ.25 కోట్లతో గుడివాడలో జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. కత్తిపూడి-ఒంగోలు రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

- బాలశౌరి, ఎంపీ, మచిలీపట్నం

భూసేకరణ తగ్గుతుంది..: కొల్లు రవీంద్ర, మంత్రి

లోసరి నుంచి కోడూరులోని ఉల్లిపాలెం వరకు 70 కిమీ తీర ప్రాంతాన్ని కలుపుతూ 216 అభివృద్ధి చేస్తే తీర ప్రాంతంలో కరకట్టగా అభివృద్ధి చెందుతుంది. రహదారితో పోర్టు అనుసంధానానికి మొదటగా లీఫ్ ఫ్లైఓవర్ నమూనా ప్రతిపాదించాం. రైతుల కోరిక మేరకు మార్చాం. భూసేకరణ తగ్గుతుంది.

దాటలేక దండాలు.. దారిపై గండాలు..

విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిలో స్థానికులు రోడ్డు దాటే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్వహణ సక్రమంగా లేక ఆకతాయిలకు అడ్డాగా మారాయి. కొందరు మద్యం తాగి సీసాలను వాటిపై పడేస్తున్నారు. ఫ్లెక్సీల కారణంగా వాటిపై చీకట్లు అలముకుంటున్నాయి. రాత్రివేళ విద్యుత్తు దీపాలు లేక వాటిపై నుంచి వెళ్లడానికి జంకుతున్నారు. సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉన్నా.. విద్యార్థులు, స్థానికులు డివైడర్‌పై ఉన్న ఇనుప చువ్వల మధ్యలో నుంచి దూరి ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యలకు పరిష్కారం చూపాల్సి ఉంది.

- ఈనాడు, అమరావతి

జోగి భార్య.. కుమారులకు నోటీసులు

ఈనాడు - అమరావతి: మాజీ మంత్రి జోగి రమేష్ సతీమణి, కుమారులకు మాచవరం పోలీసులు నోటీసులు ఇచ్చారు. గత నవంబరులో నకిలీ మద్యం కేసులో జోగి సోదరులను అరెస్టు చేసిన తర్వాత విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలకు తేగా వైకాపా శ్రేణులు వీరంగం సృష్టించాయి. అద్దాలు పగలగొట్టి బీభత్సం సృష్టించాయి. ఈ ఘటనపై అప్పట్లో జోగి రమేష్ భార్య, ఇద్దరు కుమారులు, మరికొందరిపై మాచవరం పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రమేష్ భార్య శకుంతల, కుమారులు రాజీవ్, రోహిత్‌లతోపాటు రాము, శివాజీలకు శుక్రవారం నోటీసులు ఇచ్చారు. ఘటన జరిగిన రోజు వారిని పోలీసులు ఆపే ప్రయత్నం చేసినా ఆగకుండా రచ్చ చేశారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. సాక్షులను బెదిరించకూడదనీ, మరో నేరానికి పాల్పడకూడదనీ, దర్యాప్తు అధికారి పిలిచినప్పుడు విచారణకు రావాలనీ, దర్యాప్తునకు సహకరించాలనీ, రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని నిందితులకు ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ డిప్లొమా ప్రవేశ పరీక్షకు శిక్షణ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఐటీఐ రెండేళ్ల కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా రెండో ఏడాదిలో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఆ పరీక్ష రాసే అభ్యర్థులకు విజయవాడ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) ఈ నెల 5వ తేదీ నుంచి ఫిబ్రవరి నాలుగో తేదీ వరకు శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఎం.కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు, జెరాక్స్ కాపీలతో విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రధానాధికారిని సంప్రదించాలని సూచించారు.

భాష్పాంజలి

జననం: 05-05-1950
మరణం: 20-12-2025

కీ॥శే॥ శ్రీ అన్నే వెంకట్రావు గారు
గుడ్లవల్లేరు

తల్లిని దైవంగా కొలిచిన సౌభాగ్యపుత్రునిగా,
“నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డు లక్ష్మీ “ అనే విజయలక్ష్మీ నాథునిగా,
కూతుళ్ళే కొడుకులని నిండుగుండెతో గర్వించిన నాన్నగా,
“ బాబూ ! “ అంటూ అల్లుళ్ళని అప్యాయంగా ఆదరించిన మామగా,
మనువరాండ్రకి భుజాలనే పల్లకిగా మార్చిన తాతగా,
మనవడి ఘనమైన మాటలతో మురిసిన “నాన్నగారు“ తాతగా,
బంధువులందరికి ప్రియమైన “చిన్నా“గా,
వాడకట్టు ఆబాలగోపాలనికి “గురు“గా ,
అశేషమైన శిష్యగణానికి ఆదర్శమైన “ AVR మాష్టారు“ గా,

జీవితాంతం విలువల ఆస్థులు కూడబెట్టిన పేదవాడిగా,
ఓపిక ఉడిగినా నమ్మిన సిద్ధాంతానికి నేను సైతం
అని ఊపిరిలూదిన బాధ్యత కల పౌరుడిగా,

నీ వార్తలతో నిజానికి నీతికి ప్రాణం పోసిన విలేకరిగా,
నీ అద్వితీయమైన ప్రసంగాలతో జగమెరిగిన వక్తగా,
మనసు కదిలించే పాటలకి నిత్యశ్రోతగా,
మనసు కరిగించే చిత్రాలకి నిత్యాభిమానిగా..

ఎన్నో విధాలుగా మరెన్నో మనసుల్ని గెలుచుకొని,
నీవు వెళ్ళిపోతే మేము ఓడిపోయాము నాన్నగారూ!!

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (3 & 4 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

కానూరు, న్యూస్‌టుడే : సంక్రాంతి సంబరాల్లో భాగంగా కానూరులోని వీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో 'ఈనాడు' ఈఎఫ్ఎం 91.9 ఆధ్వర్యంలో శుక్రవారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని పండగ విశిష్టత, పర్యావరణ పరిరక్షణపై సందేశాత్మక ముగ్గులు వేసి ఔరా అనిపించారు. తోటి విద్యార్థినులను ప్రోత్సహిస్తూ, విద్యార్థులంతా సందడి చేశారు. ద్వితీయ సంవత్సరం సివిల్ విభాగానికి చెందిన బి.కావేరి మొదటి బహుమతి, ఈఈఈ మూడో సంవత్సరం చదువుతున్న కె.వేదశ్రీ ద్వితీయ బహుమతి, సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.సుప్రియ తృతీయ బహుమతి సాధించారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు, అధ్యాపకులు ప్రీతిరంగమణి, లక్ష్మీతులసీ తదితరులు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి మెయిన్ స్పాన్సర్‌గా డైమండ్ నెక్ట్స్, సపోర్ట్ స్పాన్సర్‌గా పద్మజాసుజుకీ, అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించాయి.

వీవీపీ సిద్ధార్థలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

విజేతలతో ప్రిన్సిపల్ శివాజీబాబు, ప్రీతిరంగమణి, లక్ష్మీతులసీ తదితరులు

విశ్వవిద్యాలయంలో రంగులు అద్దుతూ..

విజేతలతో పద్మజా సుజుకీ సీఈవో అనురాధ, ఉపకులపతి వెంకటేశ్వరరావు, రత్నప్రసాద్, రవిచంద్, డైమండ్ నెక్ట్స్ మేనేజర్ నజీర్ అహ్మద్

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో.. పండగ వాతావరణం

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఈనాడు' ఈఎఫ్ఎం 91.9 నేతృత్వంలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సుందరంగా ముగ్గులు వేశారు. పండగ వాతావరణాన్ని సృష్టించారు. ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జ్ఞానశ్రీ మొదటి బహుమతి, సీఎస్ఈ ఏఐ డీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎ.గౌరీ గీతిక ద్వితీయ బహుమతి, ఎంసీఏ మొదటి సంవత్సరం బిందుశ్రీ తృతీయ బహుమతి సాధించారు. వారికి పద్మజ సుజుకీ సీఈవో సీహెచ్ అనురాధ, డైమండ్ నెక్ట్స్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రొ వైస్‌ఛాన్స్‌లర్ ఏవి రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్ బహుమతులు అందించారు. కార్యక్రమానికి మెయిన్ స్పాన్సర్‌గా డైమండ్ నెక్ట్స్, సపోర్ట్ స్పాన్సర్‌గా పద్మజాసుజుకీ, అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించాయి.

91.9 VIJAYAWADA

ఇక.. పారదర్శక పాలన

15 నుంచి పూర్తి స్థాయిలో ఈ- కార్యాలయం అమలు ● కలెక్టర్ ఆదేశాలతో చర్యలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: పాలన పారదర్శకంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగానే ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా జిల్లాలో పూర్తిస్థాయిలో ఈ ఆఫీస్ పాలన చేయాలన్న కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాలతో అధికారులు ఆ దిశగా కార్యాచరణ చేపట్టారు. ● జిల్లాలో ఈనెల 15 నుంచి ఈ ఆఫీస్ పాలన సాగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వివిధ కార్యాలయాల్లో ఇది అమలవుతోంది. అయితే ఇంకా కొన్ని కార్యాలయాల్లో అధికారులతో పాటు సిబ్బంది మాన్యువల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. దీనివల్ల అవకతవకలకు అవకాశం ఉండటంతో పాటు దస్త్రాల నిర్వహణ ఇబ్బందిగా మారింది. వైకాపా ప్రభుత్వ హయాంలో పలు దస్త్రాలు దహనం చేయడం, చెత్తకుప్పల్లో పడి ఉండటం గమనించి ఉన్నతాధికారులు విచారణ చేశారు. ఇకపై ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రతి దస్త్రం ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉంటే ప్రజలకు పారదర్శక సేవలు అందించవచ్చు. అందుకే ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఆదేశాలతో ఈ ఆఫీస్ పాలన సాగించేందుకు చర్యలు తీసుకున్నారు.

అందరికీ టోకెన్లు జారీ: జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు ఈ ఆఫీస్ నిర్వహించని వారి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో ఈ ఆఫీస్ లాగిన్ లేని అధికారులు, సిబ్బందికి లాగిన్ సంబంధించిన డిజిటల్ టోకెన్లు జారీ చేస్తున్నారు. జిల్లా పరిషత్ కార్యాలయ పరిధిలోని ఎంపీడీవోలు అందరికీ జారీ చేశారు. మండల పరిషత్‌లకు అనుబంధంగా ఉండే పంచాయతీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. టోకెన్లు జారీ చేయడంతో పాటు వాటి నిర్వహణకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమం అమలు తీరు పర్యవేక్షణకు నోడల్ అధికారిగా డీఆర్వో కె.చంద్రశేఖరరావుకు బాధ్యతలు కేటాయించారు.

గుడివాడలో తెదేపా నేత, కుటుంబీకులపై కత్తులతో దాడి

- నూతన సంవత్సర వేడుకల్లో వివాదం
- వైకాపా నేతలే కారణమంటున్న బాధితులు
- పార్టీల ప్రమేయం లేదు: డీఎస్పీ వి.ధీరజ్ వినీల్

గుడివాడ, న్యూస్‌టుడే

గుడివాడ పట్టణంలోని గుడ్‌మెన్ పేటలో వర్గ తెదేపా ఇన్‌ఛార్జి కుటుంబంపై కొందరు వ్యక్తులు కత్తులతో శుక్రవారం దాడి చేశారు. పేటలో ప్రతి ఏటా నూతన సంవత్సర వేడుకలు భారీగా నిర్వహిస్తుంటారు. స్థానిక సీఎస్ఐ చర్చి నుంచి క్రైస్తవుల పెద్దనున్న సీఎస్ఐ క్రైస్ట్ చర్చి వరకు ర్యాలీ నిర్వహిస్తుంటారు. ఈమేరకు గురువారం సాయంత్రం జరిగిన ర్యాలీలో స్వల్ప వివాదాలు జరిగాయి. వాటి విషయమై పెద్దలు రాజీ చేశారు. ఆపై గుడివాడ టూటౌన్ పోలీసులు కేసు కూడా నమోదు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో గుడ్‌మెన్ పేటలో గత రాత్రి జరిగిన గొడవ విషయమై రెండు వర్గాల మధ్య మళ్లీ మాటామాటా పెరిగింది. దీనిపై పెద్దలు ఇరువర్గాలతో చర్చిస్తున్న సమయంలో ఓ వర్గానికి చెందిన మన్నేపల్లి క్రాంతి, తేజ, రాజేశ్ మార్, ప్రభు గుడ్‌మెన్‌పేట తెదేపా ఇన్‌ఛార్జి వేసపోగు విజయ్ ఇమ్మానియేలు కుటుంబంపై దాడి చేశారు. మన్నేపల్లి క్రాంతి అనే వ్యక్తి కత్తితో వేసపోగు విజయ్, సుధీర్, ఇమ్మానియేలుపై విచక్షణా రహితంగా దాడి చేశాడని బాధితులు చెబుతున్నారు. విజయ్‌కు తీవ్రంగా, సుధీర్, ఇమ్మానియేల్‌కు ఓ మోస్తరు గాయాలయ్యాయి. అవతలి వర్గానికి చెందిన మన్నేపల్లి క్రాంతి తలకు గాయమైంది. వీరిని గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ● తెదేపాలో ఎదుగుతున్నానని ఓర్వలేని వైకాపా నేతలు తనపై కావాలని దాడి చేయించారని ఇమ్మానియేలు ఆరోపించాడు. తనకు వైకాపా నేతలతో ప్రాణ హాని ఉందన్నారు. కత్తులతో దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, తన కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

గాయపడ్డ వేసపోగు విజయ్, ఇమ్మానియేలు, సుధీర్ — మన్నేపల్లి క్రాంతి తలకు గాయం

ప్రాథమిక విచారణలో.. ఈ దాడిపై నిర్వహించిన ప్రాథమిక విచారణలో పార్టీల ప్రమేయం ఏమాత్రం లేదని తేలిందని, అయినా అన్ని కోణాల్లో కేసును విచారిస్తున్నామని గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ పేర్కొన్నారు. ఈ దాడి కేవలం నూతన సంవత్సర ర్యాలీలో జరిగిన గొడవ వలన జరిగిందన్నారు. ఇరు వర్గాల మధ్య ఉన్న వ్యక్తిగత విభేదాల వలన ఇది జరిగినట్లు తెలుస్తోందని చెప్పారు. అంతా ఒకే సామాజిక వర్గం వారని, ఒకే ప్రాంతంలో నివసిస్తారని, భవిష్యత్‌లో ఎలాంటి గొడవలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ● బాధితులను గుడివాడ జనసేన బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్ సంఘటనా స్థలానికి వెళ్లి పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అగ్రస్థానమెప్పుడో...

మోపిదేవి, న్యూస్‌టుడే

మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో లోటుపాట్లను సరిదిద్దుకుని అగ్రస్థానంలో నిలవాలని దేవదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు ఇక్కడి యంత్రాంగానికి సూచించారు. భక్తుల అభిప్రాయ సేకరణలో భాగంగా ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్(ఐవీఆర్ఎస్) ద్వారా సేకరించిన సమాచారం ర్యాంకులో మోపిదేవి ద్వితీయ స్థానంలో నిలిచింది. ● నాలుగు అంశాలను మేళవించి సగటు చేయగా భక్తుల అనుకూలత 69.3 శాతం, అననుకూలత (వ్యతిరేకత) 30.7శాతంతో రాష్ట్ర వ్యాప్తంగా 2వ స్థానం వచ్చింది. ● మహన్యాస ఏక రుద్రాభిషేకాలు చేయించుకున్న భక్తులు అంతరాలయంలో అభిషేకం పూర్తయ్యాక పుట్టలో పాలుపోసుకునే సదుపాయం ప్రస్తుతానికి లేదని, కల్పించాలని కోరుతున్నారు. ఆది, మంగళ, గురు, శనివారాల్లో క్యూలైన్లలో గంటల కొద్దీ వేచి ఉంటున్న విషయాన్ని ప్రస్తావించారు. ● వీఐపీలు, ప్రజాప్రతినిధులు దర్శనానికి వస్తే దాదాపు గంట వరకు ఆర్జిత టికెట్లు తీసుకున్న భక్తుల పూజలను ఆపివేస్తున్నారు. వీటికి ప్రత్యామ్నాయ పద్ధతిని భక్తులు కోరుతున్నారు. ● స్వామివారి నిత్యశాంతి కల్యాణం ప్రారంభించే సమయంలో ఆన్‌లైన్, ప్రత్యక్షంగా టికెట్లు తీసుకున్న భక్త కుటుంబాలతో పాటు వారి బంధువులు గ్యాలరీలోకి వస్తున్నారు. దీంతో పేర్లు పిలవగానే కల్యాణ వేదికకు చేరుకోలేకపోతున్నామని అసహనానికి గురవుతున్నారు. టికెట్లు చూసి పంపేలా చర్యలను చేపట్టాలని ఆశిస్తున్నారు. ● పార్కింగ్ పెద్ద సమస్యగా పరిణమిస్తోంది. జటిలంగా మారుతున్న ట్రాఫిక్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అంశం	సంతృప్తి శాతం	అసంతృప్తి శాతం	స్థానం
తాగునీరు-మౌలిక వసతులు	50	50	14
పారిశుద్ధ్యం నిర్వహణ	71.2	28.8	1
దర్శనాలు	80.3	19.7	1
ప్రసాదం (రుచి శుచి)	79.8	20.2	4

నవనీత స్వామి

చల్లపల్లి: చల్లపల్లిలోని శ్రీగరుడ ఆంజనేయ సహిత శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా నవనీత అలంకారంలో స్వామి భక్తులకు శుక్రవారం దర్శనమిచ్చారు. అనంతరం పూజలు చేశారు.

రీ సర్వేతో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం

గుడివాడ: పరిపాలన చేతకాక గత వైకాపా ప్రభుత్వం అడ్డగోలుగా చేసిన తప్పిదాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సరిచేస్తూ రైతన్నలకు అండగా ఉంటోందని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) స్పష్టం చేశారు. గుడివాడ మండలం సిద్ధాంతం గ్రామంలో రీ సర్వే గ్రామ సభలో భూ యాజమాన్య హక్కు, పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భూమిని సర్వే చేసి పలు వివాదాలకు వైకాపా తెర తీసిందన్నారు. ఈ వివాదాలకు కూటమి ప్రభుత్వం రీ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారాలను చూపి రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తోందన్నారు. ప్రజల డబ్బుతో పాసుపుస్తకాలపై జగన్ తన చిత్రం ముద్రించుకుని ప్రచారం చేసుకున్నారన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని 25 వేల మందికి రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలు పంపిణీ చేసి రైతుకు ఇది తమది అనే భరోసా కల్పించామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ వరకూ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ జరుగుతుందన్నారు. ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, తహసీల్దారు కిరణ్ కుమార్, మార్కెట్ యార్డు ఛైర్మన్ రవి కుమార్, నేతలు బూరగడ్డ శ్రీకాంత్, వాసే మురళీ, లింగం ప్రసాద్, గొరిపర్తి సుబ్బారావు, జగన్ మోహన్‌రావు, అడుసుమిల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు పట్టాదారు పాస్‌పుస్తకాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రాము, ఎంపీ కేశినేని శివనాథ్

NALLI'S సంక్రాంతి SALE UPTO 51% DISCOUNT

కంచి పట్టుశారీస్ ~~10995~~ ₹4999	కంచి టిష్యూ జకార్డ్ ~~7935~~ ₹3499
కంచి జకార్డ్ ~~6945~~ ₹1999	కంచి సాఫ్ట్ శిల్క్స్ ~~4965~~ ₹1599
పోచంపల్లి పట్టు ~~3975~~ ₹1299	గోదావరి పట్టు ~~1495~~ ₹499
కంచి బుట్టా ~~1995~~ ₹899	వెంకటగిరి కాటన్ ~~999~~ ₹499

NALLI SILKS HALL
Masjid Lane, Eluru Road Cross, Arundelpet, Near Sonovision, VIJAYAWADA-2
Ph : 94905 03563, 91606 36373

చెల్లని చెక్కు కేసులో జైలు, జరిమానా

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాకీ తీర్మానం నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని నేరానికి హనుమాన్ జంక్షన్‌కు చెందిన పొట్లూరి సుభాష్ చంద్రబోస్‌కు 6 నెలల జైలు, రూ.8 లక్షల జరిమానా విధిస్తూ నూజివీడు స్పెషల్ కోర్టు మెజిస్ట్రేట్ వేల్పుల కృష్ణమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. కోర్టు నుంచి వచ్చిన సమాచారం మేరకు.. హనుమాన్ జంక్షన్‌కు చెందిన ముప్పాల రమాదేవి 2021 సెప్టెంబరు 3న రూ.7 లక్షల నగదును సుభాష్ చంద్రబోస్‌కు అప్పుగా ఇచ్చారు. కొంతకాలం తరువాత రమాదేవి అప్పు చెల్లించాలని కోరగా సుభాష్ చంద్రబోస్ జనవరి 2023లో రూ.7 లక్షల చెక్కు ఇచ్చారు. ఆ చెక్కును రమాదేవి బ్యాంకులో వేయగా అకౌంట్‌లో నగదు లేదని తిప్పిపంపారు. దీంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించగా న్యాయమూర్తి జైలు, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -147 రిటైల్ ధర 174 చికెన్ విత్ స్కిన్ - 252, చికెన్ స్కిన్‌లెస్ - 287.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

బాల్య వివాహాలను నిరోధించాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లాలో బాల్య వివాహాలు చేయకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. బాల్య వివాహాల వల్ల అనర్థాలు, బాల్య వివాహ నిరోధక చట్టం, చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో జిల్లా ముందంజలో ఉండాలని చెప్పారు. సకాలంలో బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. బాల్య వివాహ ముక్తభారత్ గోడపత్రికలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఐసీడీఎస్ పీడీ రాణి, నోడల్ అధికారిణి సుధారాణి, ఈవో విజయలక్ష్మి, జిల్లాలోని ఎనిమిది ప్రాజెక్టుల సీడీపీవోలు, శిశు సంరక్షణ అధికారి కిషోర్, సంరక్షణ అధికారులు మధుబాబు, ప్రశాంతి, శైలజ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మేజర్ జనరల్ యశ్‌పాల్‌సింగ్, రతన్‌టాటా హబ్ సీఈవో కృష్ణన్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహనరావు, బోడే ప్రసాద్ తదితరులు

విద్యార్థులు అవకాశాలు సృష్టించుకోవాలి

కానూరు: ప్రస్తుత తరుణంలో మారుతున్న సాంకేతికతను ఉపయోగించుకుని ప్రపంచ వ్యాప్తంగా అవకాశాలు సృష్టించుకోవాలని మేజర్ జనరల్ యశ్‌పాల్‌సింగ్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కానూరులోని స్కాట్ స్పైన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన ఐఐఎంయూఎన్ విజయవాడ కాన్ఫెనర్స్ - 2026 కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలన్నారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ విజయవాడ సీఈవో జి.కృష్ణన్ మాట్లాడుతూ.. ఆధునిక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహనరావు, బోడే ప్రసాద్‌లు మాట్లాడుతూ.. నైపుణ్యాలు పెంచుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రవీంద్ర భారతి విద్యాసంస్థల ఛైర్మన్ వీరమాచనేని వంశీ కృష్ణ, డైరెక్టర్ వి.శాంతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శుభాంగిరావు, సీఈవో జాహ్నవి, ప్రిన్సిపల్ చలసాని ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా

Bank of India — Relationship beyond banking

విజయవాడ బ్రాంచి, చిరునామా: డి.నెం.27-21-39, మా నాన్న నిలయం, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఎపి-520002. ఫోన్: 0866-2573165

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ.5,47,00,000/- ఇంఆడి రిజర్వు ధర యొక్క 10% అనగా : రూ.54,70,000/-

[illegible]

రిజర్వుధర: రూ.83,00,000/- ఇంఆడి రిజర్వుధర యొక్క 10% అనగా : రూ.8,30,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 10-02-2026 న ఉ|| 11.00 గం.ల నుండి సా|| 05.00 గం.ల వరకు (ప్రతి 10 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో)

[illegible]

తేదీ: 31.12.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

పసికందు అనుమానాస్పద మృతి

వెంకటాపురం(మోపిదేవి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. రావి ప్రభుకుమార్, సాయిచైతన్య దంపతులకు 45 రోజుల క్రితం జన్మించిన పసిపాప ఇంటి పక్కనున్న నీటికుంటలో విగతజీవిగా కనిపించింది. గురువారం చీకటి పడ్డాక పాప కనిపించకపోవటంతో చుట్టుపక్కల గాలిస్తుండగా నీటికుంటలో మృతిచెంది ఉండటాన్ని గుర్తించారు. దీంతో ఆ ఇంట విషాదఛాయలు అలముకున్నాయి. తల్లి గర్భం నుంచి 8 నెలలకే పాప జన్మించటంతో కొన్ని రోజులు ప్రైవేటు ఆసుపత్రి ఐసీయూలో ఉంచి చికిత్స అందించి మెరుగయ్యాక ఇంటికి తీసుకుని వచ్చారు. పసికందు మృతిపై మేనమామ వీరమాచనేని సతీష్ ఫిర్యాదుపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

పసిపాప మృతదేహంతో బంధువులు, పోలీసులు

అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం..

ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశాం. పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టాం. పూర్తి స్థాయి విచారణ అనంతరం వివరాల్ని వెల్లడిస్తాం. **- ఈశ్వరరావు, చల్లపల్లి సీఐ**

గుడివాడలో కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహిద్దాం

మాట్లాడుతున్న డీఈవో యూవీ సుబ్బారావు

మచిలీపట్నం కార్పొరేషన్: గుడివాడలో నిర్వహించనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహిద్దామని డీఈవో యూవీ సుబ్బారావు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని రుస్తుంబాద బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పోటీల నిర్వహణపై జిల్లాలోని ఆయా మండలాల ఎంఈవోలు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 19 నుంచి 24 వరకు జాతీయ స్థాయి అండర్- 14 బాలికల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వసతులు, భోజనం తదితర విభాగాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసుకుని సమర్థంగా పని చేయాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి బాలికలు పోటీలకు వస్తారని, వారి సంరక్షణకు గట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు. డీవైఈవో శేఖర్‌సింగ్, ఎస్‌సీఈఆర్టీ ప్రొఫెసర్ ఎం.హరిగోపాల్, ఎస్‌జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.భానుమూర్తి, జిల్లా నాయకులు జి.రాంబాబు, ఎం.అరుణ, టోర్నమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి సింహాద్రి గంగాధర్ పాల్గొన్నారు.

91.9FM Vijayawada — ఈఎఫ్ఎం కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును.బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. ఆయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 93969 99669

REAL ESTATE

FLAT FOR SALE

కాటూరు నుండి గుడివాడ రోడ్డు ముదునూరు గ్రామంలో 2ఎకరాల వ్యవసాయ భూమి డొంకరోడ్డుఫేస్ అమ్మకానికి కలదు. సంప్ర: ✆ 99517 77775.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HOUSE FOR SALE

బందరురోడ్డులో తుర్లపాటి కుటుంబరావు వీధిలో సెమీ కమర్షియల్ 209గ. స్థలంలో 3 ఫ్లోర్లు గల బిల్డింగ్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. సంప్ర. ✆ 98481 93191

PLOT FOR SALE

GOLLAPUDI

గొల్లపూడి వెస్ట్‌బైపాస్ దాటి CA కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్ ప్రక్క రోడ్డులో 209, 207 చ||గ|| లే అవుట్ ప్లాట్లు, గజం: 25000/- సంప్ర. ✆ 92907 63488.

GENERAL

ఠి.జి. ప్రీ కంచికచర్ల దగ్గర- చెవిటికల్లు రోడ్డులో- HYD హైవేకి 500మీ|| పరిటాల రైల్వేహబ్‌కి, ఐకాన్ బ్రిడ్జికి దగ్గరలో CRDA ప్లాట్లు. లోన్ కలదు. ✆78427 58859

గొల్లపూడి ఖలీల్‌భాయ్ రెస్టారెంట్ ఎదురు రోడ్డులో E/W ఫేస్ 42x53 కొ||తో 247చ||గ||ల లేఅవుట్ ప్లాటు గజం: 35000/-లకే. (నో బ్రోకర్స్). ✆ 81429 75999

విజయవాడ ఎయిర్‌పోర్టుకు దగ్గరలో అంపాపురం గ్రామ పరిధిలో 470 చ||గ|| (9.8 సెంట్లు) యింటి స్థలము అమ్మకమునకు కలదు. Contact: 99482 94205.

మచిలీపట్నం బస్టాండ్ దగ్గర, ఈడేపల్లి గానుగ కొట్టు సమీపంలోని బుక్కా వారి వీధిలో W/F గల 160 గజాల స్థలం అమ్మకం. ✆ 94944 72627.

SHOP FOR SALE

మచిలీపట్నం AXIS బ్యాంకు ఎదుట గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 షాప్స్ & UPSTAIRSతో సహా అమ్మబడును. ✆ 98665 02268.

JOBS

ఫ్యాక్టరీ మార్కెటింగ్ ఆఫీస్ నందు అసిస్టెంట్‌గా పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ/ డిప్లొమా ఉన్నవారు క్రింది వాట్సాప్ నెంబరుకు మీ బయోడేటా పంపగలరు. ఉద్యోగం అత్యవసరం ఉన్నవారు వ్యక్తిగతంగా హాజరు కాగలరు. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. లోకేష్ ఇండస్ట్రీస్, VJA. ✆ 94935 79226

Wanted Marketing Managers to Work in a Reputed N.G.O. with Salary 32,000/- Near Benzi Circle, Vijayawada. 63043 28479.

Wanted Mobile Technician with S/W Skills, Vijayawada. Contact. ✆ 85004 99396.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.A: 25-30Y,Sal:18-25k Qul: డిగ్రీ. ✆ 99495 58181, 81215 58181.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. ★విజయవాడలో వ్యాన్లు కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవర్స్ కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి కల్పించబడును. ✆ 80084 66998.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

సదస్సులో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ రాజు, వేదికపై డీపీటీవో, డీఎం తదితరులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా ప్రజా రవాణాశాఖాధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం నగరంలోని ఆర్టీసీ డిపో ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవర్లు పూర్తి ఏకాగ్రతతో వాహనాలు నడుపుతూ ఎదుటి వాహనాలు, పాదచారులు, రోడ్డు సంకేతాలను కూడా గమనిస్తూ ఉండాలన్నారు. ప్రయాణికులకు సుఖవంతమైన, సురక్షిత ప్రయాణ సౌకర్యాన్ని అందించాలని చెప్పారు. ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా అతి వేగం కారణంగానే జరుగుతున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ వేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సీఐ సున్న రాజు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలని, కారు నడిపేవారితో పాటు కారులో ప్రయాణించేవారు కూడా సీటుబెల్టు ధరించాలని తెలిపారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ట్రాఫిక్ ఎస్సై బాలాజీ తదితరులు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.

నాంచారయ్య నేటితరం నాయకులకు ఆదర్శం

పాడె మోస్తున్న మంత్రి రవీంద్ర, గోపీచంద్ తదితరులు

నాంచారయ్య (పాతచిత్రం)

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : నాంచారయ్య నేటితరం నాయకులకు ఆదర్శమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నగరానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు సాతులూరి నాంచారయ్య (76) గుండెపోటుతో గురువారం అర్ధరాత్రి మృతి చెందారు. శుక్రవారం మంత్రి రవీంద్రతో పాటు పలువురు నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా నాంచారయ్య గుర్తింపు పొందారని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగిగా ఉంటూ తెదేపా సానుభూతిపరునిగా కొనసాగారని, ఉద్యోగ విరమణ అనంతరం క్రియాశీలక నాయకుడిగా అనేక బాధ్యతలు నిర్వహించారని అన్నారు. తెదేపా ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యునిగా సమర్థంగా పని చేశారని కొనియాడారు. తెదేపా రాష్ట్ర నాయకులు, బందరు డివిజన్ ఎన్టీఆర్ అభిమాన సంఘాల అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ నాంచారయ్య ఎన్టీఆర్ అభిమాని అని, అభిమానుల సంఘంలో కూడా తనతో కలిసి బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి రవీంద్ర, గోపీచంద్, తెదేపా శిష్టకరణం సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ అక్కు మహంతిరాజా తదితరులు పాడె మోసి కన్నీటి వీడ్కోలు పలికారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణికుమార్, విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యుడు గుమ్మడి విద్యాసాగర్, తెదేపా నాయకులు పల్లపాటి సుబ్రహ్మణ్యం, బత్తిన దాసు, గనిపిశెట్టి గోపాల్, చిట్టూరి యువరాజ్ తదితరులు నివాళి అర్పించారు.

వేలాడుతున్నాయ్.. ప్రమాదం కలిగిస్తాయ్



తపసిపూడి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలతో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుపాను సమయంలో విద్యుత్తు స్తంభాలు విరిగిపోగా సుదీర్ఘకాలం తర్వాత సిబ్బంది కొత్తవి అమర్చారు. ఈ సమయంలో నేలకు తక్కువ ఎత్తులో విద్యుత్తు తీగలు అమర్చారు. భారీ వాహనం రోడ్డు మార్జిన్‌లో వెళితే తీగలు తగిలే ప్రమాదం ఉంది. ప్రమాదం జరగక ముందే తీగలను నిర్ణీత ఎత్తులో అమర్చాలని ప్రజలు కోరుతున్నారు. - **తపసిపూడి (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే**

ధరవరలు



టమాట 45, వంగ 18, బెండ 32, పచ్చిమిర్చి 36, కాకర 48, క్యాబేజీ 22, క్యారెట్ 35, దొండ 33, బంగాళాదుంప 23, ఉల్లిపాయలు 28, గోరుచిక్కుడు 36, దోస 40, సొర 20.25, అరటికాయ 7,8, చిక్కుళ్లు 28, బీర 34, చామదుంప 26, మునగ 15/14, కంద 42, బీట్‌రూట్ 28, కీరదోస 32, బీన్స్ 50, క్యాప్సికం 56, అలసందలు 34, చిలకడదుంప 32, కొత్తిమీర 12/06, పుదీనా 15/05 శనివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలి చక్రధర్, ఫోన్ 9182361295లో ఏవైనా సమస్యలు ఉంటే సంప్రదించవచ్చు. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)**

సినిమాలు

రేవతి: ఈషా
మినీ రేవతి: శంబాల
సిరికృష్ణ: అఖండ-2
సిరివెంకట్: ఛాంపియన్
- న్యూస్‌టుడే మచిలీపట్నం(గొడుగుపేట)

పూడిక తొలగింపు మరిచారా?

• మురుగు కాలువల్లో పేరుకున్న గుర్రపుడెక్క • ఏటా నీరందక రైతులకు కష్టాలు

గూడూరులో తూడు, గుర్రపుడెక్కతో లజ్జబండ డ్రెయిన్

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

సాగులో కీలకమైన డ్రెయిన్లలో పూడిక తొలగించి ఏళ్లు గడిచింది. ఈ కారణంగా బందరు, పెడన నియోజకవర్గాల్లో వేలాది ఎకరాల్లో పంటలు ముంపు బారినపడి రైతులు నష్టపోతున్నారు. గతేడాది అక్కడక్కడ కొన్ని చోట్ల తూడు తొలగింపు తప్ప పూడిక తొలగించలేదు.

మచిలీపట్నంలోని శివగంగ మేజర్ డ్రెయిన్లతో పాటు లంకపల్లి, మల్లవోలు, కప్పలకోడు, తాళ్లపాలెం, పోతేపల్లి డ్రైన్లు అధ్వానంగా తయారయ్యాయి. గూడూరు మండలంలోని ముక్కొల్లు, గండలంలో పాటు గుడ్లవల్లేరు మండల పరిధిలోని వడ్లమన్నాడు తదితర ప్రాంతాల్లో విస్తరించి ఉన్న వడ్లమన్నాడు డ్రెయిన్ అస్తవ్యస్తంగా మారింది. సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో తూడు తొలగింపు పనులు చేపట్టినా షరా మామూలే అన్నట్లుగా తయారవుతోంది. పెడన, గూడూరు మండలాల పరిధిలో విస్తరించి ఉన్న లజ్జబండ డ్రెయిన్ సగం మేర పూడిక తొలగించి వదిలేశారు. మిగిలిన డ్రెయిన్లలో గుర్రపుడెక్క దట్టంగా అల్లుకుంది.

ప్రతిపాదనలు చేసేదెప్పుడో?.. పూడిక తొలగింపు చేపట్టేందుకు అధికారులు ప్రతిపాదనలు తయారు చేయడం లేదు. గతేడాది నీటి తీరువా పన్నుల డబ్బుతో కొన్ని చోట్ల పనులు చేసినా అవి కేవలం తూడు తొలగింపు, రసాయనాల పిచికారీ మాత్రమే పరిమితమయ్యాయి. మేట అలాగే ఉండటంతో మురుగు దిగువకు పారక పొలాల్లో నిల్వ చేరుకుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక గతేడాది ప్రతిపాదనలు చేశారు. కానీ నిధుల విడుదలలో జాప్యంతో పనులు చేపట్టలేదు. గూడూరు, బందరు మండలాల పరిధిలో విస్తరించిన కుక్కలకోడు, రాయల కోడు డ్రెయిన్ పరిధిలో 3 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ కాలువలు తవ్వి ఏళ్లు గడిచింది. పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల పరిధిలోని మురుగు కాల్వలు అలానే తయారయ్యాయి. ఈ ఏడాదైనా పూడిక తొలగింపు పనులు చేపడతారన్న ఆశతో ఆయా ప్రాంతాల రైతులు ఎదురు చూస్తున్నారు.

ప్రతిపాదనలకు ఆదేశాలు

వివిధ ప్రాంతాల్లో డ్రెయిన్లతో పాటు పంట కాల్వల్లో పూడిక తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద ఆదేశాలతో ఇటీవల నీటి సంఘాల అధ్యక్షులు, ఇరిగేషన్, డ్రెయినేజీ అధికారులతో సమావేశం నిర్వహించాం. ఎక్కడెక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నాయో అధికారులకు వివరించాం. ఆ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి నివేదించాల్సిందిగా అధికారులకు సూచించాం. - **పోతన లక్ష్మీ నరసింహస్వామి, డీసీ ఛైర్మన్, గూడూరు**

హిందూ సమ్మేళనం నేడు

పెడన, న్యూస్‌టుడే : పెడనలో శనివారం హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఆహ్వాన సమితి ఓ ప్రకటనలో తెలిపింది. స్థానిక గూడూరు రోడ్డులోని పాత ఉప్పుడు మిల్లు ఆవరణలో నిర్వహిస్తున్న సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పెడ కళ్లేపల్లి ఓంకార పీఠం అధిపతి విజయానంద గిరి స్వామీజీ హాజరవుతారని పేర్కొంది. సాయంత్రం 4 నుంచి ప్రారంభం కానున్న కార్యక్రమానికి హిందువులు అధికసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది.

నేడు పైడమ్మ నిజ రూప దర్శనం

పెడన, న్యూస్‌టుడే : స్థానిక గ్రామదేవత పైడమ్మ ఆలయంలో శనివారం అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో గోవాద వెంకట కృష్ణారావు తెలిపారు. 15 వేల మంది భక్తులు హాజరవుతారని చెప్పారు. గత నెల 4 నుంచి 14 వరకు నిర్వహించిన అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని సమారాధన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శనివారం అమ్మవారు నిజరూప దర్శనంలో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ధర్మకర్త దాసు లీలా ప్రకాశ్ అన్నారు.

నందమూరులో యూజీసీ పరీక్షలు

పెడన, న్యూస్‌టుడే : డిగ్రీ బోధనకు అవసరమైన జాతీయ అర్హత పరీక్షలు (యూజీసీ నెట్) నందమూరు వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం షిఫ్టుల్లో నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 53 మంది అభ్యర్థులకు 45 మంది హాజరైనట్లు పరీక్ష కేంద్రం టీసీఎస్ సూపరింటెండెంట్ డా.బీఆర్‌ఎస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 6 వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

4న విజయవాడలో చేనేత సదస్సు

పెడన, న్యూస్‌టుడే : విజయవాడ లబ్బీపేటలోని పద్మశాలీ కల్యాణ మండపంలో 4న ఆదివారం చేనేత సమస్యలపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు బండారు ఆనంద ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. 'దుస్థితిలో చేనేత పరిశ్రమ-భవిష్యత్తు కార్యాచరణ' అనే అంశంపై సదస్సులో చర్చ ఉంటుందని అన్నారు. పరిశ్రమకు చెందిన మాస్టర్ వీవర్లు, కార్మికులు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

నిధులు మంజూరు చేయించిన ఎంపీకి సన్మానం

ఎంపీకి గజమాల వేస్తున్న సంఘు నాయకులు

భాస్కరపురం (మచిలీపట్నం): మచిలీపట్నంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేయించిన ఎంపీ వల్లభనేని బాలశౌరిని జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం శుక్రవారం సన్మానించింది. ఎంపీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ రూ.10 కోట్ల నిధుల్లో మొదటి విడతగా రూ.4 కోట్లు మంజూరు చేయించారన్నారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ త్వరలోనే భవన్ పనులు ప్రారంభమవుతాయని, రెండో విడత నిధులు రూ.6 కోట్ల గురించి కోల్ ఇండియా లిమిటెడ్‌తో శుక్రవారం మాట్లాడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు కర్ర సునీల్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు నాదెళ్ల అరవింద కుమార్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ వేము కోటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది జక్కుల పృథ్వీరాజ్, బీఎస్పీ నాయకులు బొమ్మిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి పక్కన చెత్త తొలగింపు

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : మండలంలోని లక్ష్మీపురం పల్లెపాలెం- లోసరి రహదారి పక్కన చెత్త పడేయడంతో స్థానికులకు ఇబ్బందిగా మారింది. దుర్వాసన భరించలేక చెత్తను తొలగించాలని పల్లెపాలెం గ్రామస్థులు ఎంపీడీవో నూతులపాటి శ్రీనివాసరావుకు సమస్య వివరించారు. ఆయన స్పందించి సిబ్బందితో చెత్త తీయించి, బ్లీచింగ్ చల్లించారు

కష్టపడి చదివితే ఉన్నతి సాధ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి కృష్ణయ్య

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : కష్టపడితే ఏదైనా సాధించవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. నగరంలోని పద్మావతి జూనియర్ కళాశాలలో శుక్రవారం సృజన- 2026 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు ప్రయోగాల ప్రదర్శనతో పాటు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన వారికి నిర్వహించిన బహుమతులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యతోనే వ్యక్తి ఉన్నతి సాధ్యమని, విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ సింగరాజు భారతి, పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణ, న్యాయవాది అజ్మతున్నీసా తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

మారయ్యకు పార్టీ కండువా కప్పుతున్న రామకృష్ణ

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : మచిలీపట్నం ఉత్తర మండలం బుద్దాలపాలేనికి చెందిన వైకాపా నాయకుడు జొన్నల మారయ్య శుక్రవారం జనసేనలో చేరారు. జనసేన గ్రామ బాధ్యుడు, పీఏసీఎస్ ఛైర్మన్ కొక్కు లక్ష్మణరావు నాయకత్వంలో శుక్రవారం మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ మారయ్యకు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పట్టణ అధ్యక్షుడు గడ్డం రాజు, వాలిశెట్టి నాగేంద్రం, కొక్కు శ్యామలరావు, వాకాలరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి ఆధ్వర్యంలో వేడుకలు

వేడుకలో అధికారులు, ఉపాధ్యాయులు

పెడన, న్యూస్‌టుడే : స్థానిక మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల (బంగ్లా స్కూలు) పూర్వ విద్యార్థి మట్టా రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈయన పాఠశాల అభివృద్ధికి కొంత కాలంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. విద్యార్థుల సమక్షంలో వేడుకలను చేసుకోవాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంఈవో సలోమి తెలిపారు. ఎంఈవో- 2 వైవీ హరినాథ్, హెచ్ఎం గమిడి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తోటమూల పాఠశాల పరిశీలన

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఎంఈవో- 2 వైవీ హరనాథ్ తెలిపారు. పట్టణంలోని తోటమూల జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. అసెంబ్లీలో పాల్గొని ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతం చూశారు. 100 రోజుల ప్రణాళిక కచ్చితంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. నూరు శాతం ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐదు గ్రామాల్లో రీ సర్వే

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండల కేంద్రం బంటుమిల్లితో పాటు అర్తమూరు, పెందుర్రు, ముంజులూరు, కంచడాలలో రీ సర్వే ప్రారంభమైనట్లు మండల సర్వేయర్ దాసు తెలిపారు. ఆయా గ్రామాల్లోని రైతులు, భూ యజమానులు, భూ హక్కుదారులు రీ సర్వేని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కొర్లపాడులో పాస్ పుస్తకాలతో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, రైతులు

పెడన : రైతుకు పుస్తకం అందిస్తున్న తహసీల్దార్ అనిల్‌కుమార్

ఎండపల్లిలో తహసీల్దార్ శశికుమార్, సిబ్బంది

రాజముద్రతో పాస్ పుస్తకాలు అందజేత

కొర్లపాడు (బంటుమిల్లి), న్యూస్‌టుడే : ప్రజల ఆస్తిహక్కు పత్రాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తన చిత్రం వేయించుకున్నారని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ విమర్శించారు. మండలంలోని కొర్లపాడులో శుక్రవారం తహసీల్దార్ కాగిత వనపూర్ణ చంద్రరావు అధ్యక్షతన మాజీ సీఎం చిత్రాలతో ఉన్న పాస్ పుస్తకాల స్థానంలో రాజముద్ర, భూ యజమాని, హక్కుదారు చిత్రంతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని 171 మంది భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు. ఆర్ఐ శివశంకర్, తెదేపా మండల కన్వీనర్ కూనపురెడ్డి వీరబాబు, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ, మాగంటి గంగరాజు, నజీర్ పాల్గొన్నారు.

పెడన : కూటమి ప్రభుత్వం రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తోందని తహసీల్దార్ కె.అనిల్‌కుమార్ అన్నారు. దేవరపల్లి, జింజేరులో కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు పాసు పుస్తకాలను అందజేశారు. మండలంలోని మడక, బల్లిపర్రు, ముచ్చర్ల, చోడవరం, నందిగామ మొత్తం ఐదు గ్రామాల్లో స్వామిత్వ సర్వేను శుక్రవారం అధికారులు ప్రారంభించారు. మండల సర్వేయర్ ప్రభుదాస్, డిప్యూటీ తహసీల్దార్ సల్మా, ఆర్ఐ ఈడే విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎండపల్లి (కృత్తివెన్ను) : మండలంలోని ఎండపల్లిలో గ్రామసభ ఏర్పాటు చేసి, రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను తహసీల్దార్ శశికుమార్ అందజేశారు. గ్రామంలో రైతులకు రీసర్వే వల్ల ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. సర్పంచి పిన్నెంటి ప్రభుప్రసాద్, ఆర్ఐ మాధవి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కేయూ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరం

గ్రామీణులకు విద్యార్థుల సేవలు

మచిలీపట్నం (కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన ఏడు రోజుల ప్రత్యేక సేవా శిబిరాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. బందరుకోట ఎస్టీ కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సేవా శిబిరాన్ని నగరపాలక సంస్థ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, డివిజన్ ఇన్‌ఛార్జి అనిల్‌కుమార్ ప్రారంభించారు. తొలిరోజు కార్యక్రమంలో కాలనీలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. విద్య ఆవశ్యకత, ఆరోగ్య సంరక్షణ, బాల్య వివాహాల నియంత్రణ వంటి అంశాలపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. కాలనీలోని నిరుపేదలకు ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి డా.సల్మా మాట్లాడుతూ ఏడు రోజుల పాటు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. డా.శేషారెడ్డి, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

కలసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి

మండల కమిటీ సభ్యులతో స్థానిక నాయకులు, కార్యకర్తలు

గూడూరు, న్యూస్‌టుడే : అందరం కలసికట్టుగా పని చేసి తెదేపా అభివృద్ధికి కృషి చేద్దామని పార్టీ మండల అధ్యక్షుడు గోపి నాగబాబు పిలుపునిచ్చారు. కొత్తగా ఎంపికైన తెదేపా మండల కమిటీ సభ్యులకు శుక్రవారం మండలంలోని రామరాజుపాలెంలో నాయకులు, కార్యకర్తలతో సన్మానం నిర్వహించారు. ఆయన, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోట వేణు దుశ్శాలువా, పూలదండలతో సభ్యులను సత్కరించి అభినందనలు తెలిపారు. మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, నాయకులు ఎన్ఏ బేగ్, కాట్రగడ్డ రత్నబాబు, యారా ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈవో సుబ్బారావు, నాయకులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ (257) నూతన సంవత్సర కాలమానిని, దైనందినిని జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు ఆవిష్కరించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈవీ రామారావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంబటిపూడి సుబ్రహ్మణ్యం, వి.సాంబశివరావు, నాయకులు నాగప్రసాద్, కృష్ణకాంత్, నాగరాజు, సాంబశివరావు, సత్యనారాయణ, రామ్‌గోపాల్, కరామత్ అలీ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో, నాయకులు, ఉద్యోగులు...

మచిలీపట్నం (గొడుగుపేట): ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని శుక్రవారం డీఎంహెచ్‌వో పి.యుగంధర్ మచిలీపట్నంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. సంఘ నాయకులు ఆంథోని, ఆనంద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం : ✦ నగరంలోని వలందపాలెం బీసీ వసతి గృహం సమీపంలోని కల్వర్టు వద్ద డ్రెయిన్‌లో వ్యర్థాలు మేట వేసుకున్నాయని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. దీనికి అధికారులు స్పందించి సిబ్బందిని పంపి కాలువలో పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. – **న్యూస్‌టుడే, గొడుగుపేట**

✦ నగరంలో పరాసుపేట నుంచి దిమ్మల సెంటరుకు వెళ్లే దారిలో రహదారి పక్కన వేసిన చెత్తను తొలగించక స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకురాగా అధికారులు సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. –**న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

మరుగుదొడ్లకు మరమ్మతులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని సర్వజన ఆసుపత్రిలో వ్యాధి నిర్ధారణ పరీక్షల విభాగంలో మరుగుదొడ్డి తలుపులు అడుగు భాగంలో విరిగాయి. దీంతో పాటు పలు కుర్చీలు విరిగి పరీక్షల నిమిత్తం వచ్చే రోగులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఆశాలత దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించారు. మరుగుదొడ్డి మరమ్మతులు చేయించారు. కొత్త కుర్చీలు ఏర్పాటు చేయించారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించరా?

సమావేశంలో వివిధ పక్షాల నాయకులు, ఉద్యోగులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : 104 ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని వివిధ పక్షాల నాయకులు డిమాండ్ చేశారు. 104 ఎంఎంయూ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నగరంలోని జ్యోతిబా పులె విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం వివిధ పక్షాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షుడు అర్జా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం 104 నిర్వహిస్తున్న భవ్య యాజమాన్యం ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఎన్ని సార్లు యాజమాన్యాన్ని కలిసి సమస్యలు పరిష్కరించాలని మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, స్పందించకుంటే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు బూర సుబ్రహ్మణ్యం, వివిధ సంఘాల నాయకులు డి.వినయ్, ఎం.పోలినాయుడు, సీహెచ్ రవి, సీహెచ్ జయరావు, కేవీ గోపాలరావు, ఎంఏ బెనర్జీ పాల్గొన్నారు.

5 నుంచి ఎఫ్ఏ-3 పరీక్షలు

పెడన గ్రామీణం: జిల్లాలో ఈ నెల 5 నుంచి 8 వరకు ఎఫ్ఏ- 3 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డీసీఈబీ కార్యదర్శి కె.విజయ్ తెలిపారు. ఎస్‌సీఈఆర్టీ అందజేసిన ప్రశ్నపత్రాలను ఎంఈవో కార్యాలయాలకు పంపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఈ పరీక్షలు ఉంటాయని చెప్పారు.

భూ వివాదాలు తలెత్తకుండా రీసర్వే

కాటూరు (ఉయ్యూరుగ్రామీణం), న్యూస్‌టుడే : భూ వివాదాలు తలెత్తకుండా రీ సర్వే నిర్వహిస్తున్నామని, భూ యజమానులు సహకరించాలని జేసీ ఎం.నవీన్ పేర్కొన్నారు. రెండో విడత భూ సర్వేను శుక్రవారం కాటూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయిస్తారని తెలిపారు. సర్వేలో ఎదురయ్యే వివాదాలను తహసీల్దార్, గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరేశ్‌కుమార్, సర్వేయర్ సురేశ్, ఆర్ఐ యతేంద్రియులు, రైతులు ఆళ్ల శ్రీకాంత్, సోమవరపు వెంకట నారాయణ, సజ్జా మధు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం - మచిలీపట్నం
డి.నెం. 24/582-1, 1వ అంతస్తు, 5 రోడ్డు సెంటర్, రామానాయుడుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా-521001

లీజు/అద్దె ప్రాతిపదికన భవనము కావలెను

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి కృష్ణాజిల్లా – 521324, కృత్తివెన్ను మండలం, లక్ష్మీపురం గ్రామం నందు కొత్త బ్రాంచి ప్రారంభించుటకు బాగా నిర్మించిన వ్యాపార ఆవరణ [illegible]

ఉన్నచోటు / ప్రదేశం		కార్పెట్ ఏరియా చదరపు అడుగులలో	ప్రాంతీయ కార్యాలయం
లక్ష్మీపురం గ్రామం, కృత్తివెన్ను మండలం	కృష్ణా జిల్లా-521324	1080 చ.అ. - 1320 చ.అ.	మచిలీపట్నం

[illegible] 03-01-2026 [illegible] 17-01-2026 [illegible] (http://eprocure.gov.in) [illegible] (www.unionbankofindia.co.in) [illegible]

"యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, మచిలీపట్నం, డి.నెం. 24/582-1, 1వ అంతస్తు, 5 రోడ్ల సెంటర్, రామానాయుడుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా-521001

బిడ్లు సమర్పించుటకు గల ఆఖరు తేది : 17-01-2026 [illegible] 03.00 గం.ల వరకు.
బిడ్లు, తేది : 17-01-2026 [illegible] 05.00 గం.లకు [illegible]
[illegible]
సం/- రీజనల్ హెడ్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, మచిలీపట్నం

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

రైతుకు పాసు పుస్తకాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయానికే పరిమితమని, గెలిచిన తర్వాత అభివృద్ధిపైనే తన దృష్టి ఉంటుందన్నారు. గన్నవరం మండలంలోని కొత్తగూడెం, తెంపల్లిలో ఆయన శుక్రవారం పర్యటించారు. 'పల్లె పండగ 2.0' కార్యక్రమంలో భాగంగా రూ.85 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సీసీ రోడ్లు, డ్రెయిన్లను ప్రారంభించారు. రూ.1.85 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్, సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రీ-సర్వే గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే.. రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ.. ప్రజల సొంత ఆస్తులైన భూములకు సంబంధించిన పాస్ పుస్తకాలపై గత పాలకులు తమ ఫొటోలు వేసుకోవడం ఎంతవరకు ధర్మమని ప్రశ్నించారు. ఆస్తి హక్కు పత్రాలపై రాజకీయ నాయకుల బొమ్మలు ఉండకూడదనే ఉద్దేశంతోనే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాలను అందిస్తోందన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఫరీన్, తహసీల్దార్ శివయ్య, ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, ప్రత్యేకాధికారి షాహిద్ బాబు, నాయకులు గూడపాటి తులసీమోహన్, బోడపాటి రవి, జొన్నలగడ్డ సుధాకర్, కొణతం పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రీ సర్వే

కార్యక్రమంలో అధికారులు, నాయకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వ్యవసాయ భూముల రీసర్వే ప్రక్రియను కూటమి ప్రభుత్వం అత్యంత పక్కాగా, పారదర్శకంగా నిర్వహించేలా కార్యాచరణ చేపట్టిందని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక గ్రామాల్లో రీసర్వే తప్పులతడకగా జరగడంతో నేటికీ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం రీసర్వేకు తగినంత సమయం ఇచ్చి, కచ్చితమైన వివరాలతో నిర్వహించేలా మార్గదర్శకాలు రూపొందించిందన్నారు. శుక్రవారం వేలేరులో రీసర్వే ప్రక్రియను ప్రారంభించారు. 1956-57 సంవత్సరంలో రీసర్వే నిర్వహించినప్పుడు బాపులపాడు మండలం వేలేరు, రేమల్లె, నూజివీడు మండలం మర్రిబంధం సరిహద్దులో వేసిన పొలిమేర రాయి వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి రీసర్వే ప్రారంభించారు. మొత్తం 3,650 ఎకరాలను రీసర్వే చేయాల్సి ఉందని మండల సర్వేయరు ఫణికుమార్ తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన ధ్రువపత్రాలను, రెవెన్యూ సిబ్బందికి అందజేసి సహకరించాలన్నారు. వీఆర్వో కిరణ్, నాయకులు పాల్గొన్నారు.

భూ వివాదాలు తలెత్తకుండా..

రైతులతో చర్చిస్తున్న జేసీ నవీన్

కాటూరు(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే : భూ వివాదాలు తలెత్తకుండా రీ సర్వే నిర్వహిస్తున్నామని, భూ యజమానులు సహకరించాలని జేసీ ఎం.నవీన్ పేర్కొన్నారు. రెండో విడత భూ సర్వేను శుక్రవారం కాటూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయిస్తారని తెలిపారు. సర్వేలో ఎదురయ్యే వివాదాలను తహసీల్దార్, గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేశ్‌కుమార్, సర్వేయర్ సురేశ్, ఆర్ఐ యతేంద్రియులు, రైతులు ఆళ్ల శ్రీకాంత్, సోమవరపు వెంకటనారాయణ, సజ్జా మధు పాల్గొన్నారు.

డొంక రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ఉయ్యూరు(గ్రామీణం, న్యూస్‌టుడే : చిన ఓగిరాల, పెద ఓగిరాలలో నేల స్వభావాన్ని స్థిరీకరించే విధానంలో అభివృద్ధి చేస్తున్న డొంకరోడ్డును శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ శుక్రవారం పరిశీలించారు. రోడ్డు పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. రోడ్డు నాణ్యత, సామర్థ్యాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. పీఆర్ ఇంజనీర్ ఇన్ చీఫ్ బాలు నాయక్, ఎస్ఈ రమణరావు, పీడీ శివప్రసాద్, డీఈ శ్రీనివాస్, పీడీఈ రాజశేఖర్‌రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్, తెదేపా మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, పాలడుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ.. భవితకు నిచ్చెన

✤ హైస్కూళ్లలో వృత్తి విద్యా కోర్సులు ✤ అందిపుచ్చుకుంటున్న విద్యార్థినులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

జడ్పీ ఉన్నత పాఠశాలలను దశల వారీగా పీఎంశ్రీ కింద ఎంపిక చేస్తున్న ప్రభుత్వం పలు వసతులు కల్పించడంతోపాటు, స్వయం ఉపాధికి దోహదం చేసేలా వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెడుతుంది. ప్రధానంగా బాలికలకు బేకరీ ఉత్పత్తుల్లో కేకు, జామ్, జెల్లీ తయారీ, పాలు తదితర నిత్యావసరాల నాణ్యత పరీక్షించేలా నైపుణ్య శిక్షణ ఇస్తున్నారు. వీటితో పాటు బ్యూటీ అండ్ వెల్‌నెస్, ఎంబ్రాయిడరీ, అగ్రికల్చర్, కంప్యూటర్స్ తదితర కోర్సులను జిల్లా వ్యాప్తంగా ప్రవేశపెట్టారు. ఏడాది వ్యవధిలోనే బేకరీ శిక్షణను అందిపుచ్చుకున్న కానుమోలు హైస్కూల్ విద్యార్థినులు జిల్లా స్థాయి పోటీల్లోనూ సత్తా చాటుతున్నారు.

పూర్తి స్థాయి ఏర్పాట్లు

వృత్తి విద్యా కోర్సులకు సంబంధించిన తరగతులు నిర్వహించేందుకు హైస్కూల్ ఆవరణలోనే ప్రత్యేకంగా ఓ గదిని కేటాయించారు. నిపుణురాలైన శిక్షకురాలిని నియమించారు. పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చేందుకు వీలుగా అవసరమైన అన్ని ఉపకరణాలు సమకూర్చారు. మైక్రోవేవ్ ఓవెన్, శాండ్‌విచ్ మేకర్, బ్రెడ్ టోస్టర్, ఫ్రిజ్ వంటి 40 రకాల అధునాతన సామగ్రిని అందుబాటులో ఉంచి, వారానికి నాలుగు తరగతులు నిర్వహిస్తున్నారు.

విద్యార్థినుల ప్రతిభ

వృత్తి విద్యా కోర్సుల్లో విద్యార్థుల నైపుణ్యం తెలుసుకునేందుకు వీలుగా గత నెలలో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు. మచిలీపట్నంలో జరిగిన ఈ పోటీల్లో ఫుడ్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో కానుమోలు విద్యార్థినులు ప్రథమ బహుమతి సాధించి భళా అనిపించారు. 10వ తరగతి విద్యార్థిని సీహెచ్ ఉమాదేవి, 9వ తరగతి విద్యార్థిని జె.బాలచంద్రిక సొంతంగా తయారు చేసిన బేకరీ ఉత్పత్తులు న్యాయనిర్ణేతల చవులూరించాయి.

ఆసక్తి చూపుతున్నారు

ఏడేళ్ల కాలం నుంచి బేకరీ ఉత్పత్తుల తయారీలో విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్నా. చాలామంది ఎంతో శ్రద్ధగా వీటిని నేర్చుకుంటున్నారు. భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందేందుకు ఇవి దోహదం చేస్తాయి. పైగా ఆహార ఉత్పత్తుల కల్తీ నివారణలోనూ వీరు పూర్తి అవగాహన పెంపొందించుకొనే అవకాశం లభించింది. **- షామిలీ, శిక్షకురాలు**

బేకరీ ఉత్పత్తులు సులభంగా తయారు చేస్తున్నాం

మొదట అయిష్టంగానే శిక్షణ తరగతులకు హాజరైనా క్రమంగా బేకరీ ఉత్పత్తుల తయారీపై ఆసక్తి ఏర్పడింది. అధునాతన పరికరాలతో సులభంగా కేకు, శాండ్‌విచ్, బర్గర్, పిజ్జా తదితర పదార్థాలను తయారు చేయడం నేర్చుకున్నాం. తొలిసారి జిల్లా పోటీల్లో పాల్గొనడంతోపాటు ప్రథమ బహుమతి దక్కించుకోవడం ఆనందంగా ఉంది. **- ఉమాదేవి, బాలచంద్రిక, విద్యార్థినులు**

ప్రమాద బీమా అందజేత

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే: ఇటీవల ప్రమాదంలో తెదేపా కార్యకర్త బంధువులపల్లి సుబ్బారావు మృతి చెందారు. ఈ క్రమంలో బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే బోడె ప్రసాద్ శుక్రవారం పార్టీ కార్యాలయంలో మృతుడి భార్య కోటేశ్వరమ్మకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్, సంగెపు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ వినియోగంలోకి తెచ్చేలా..

కార్యాచరణకు తీర్మానం ఆమోదించిన పంచాయతీ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు గ్రామ పంచాయతీ పరిధిలో దాదాపు 20 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు కార్యాచరణ ప్రారంభమైంది. జంక్షన్ కూడలి నుంచి బైపాస్ ఫ్లైఓవర్ వరకు గతంలో ఏర్పాటు చేసిన స్తంభాలు, దీపాలు చాలా వరకు పూర్తిగా పాడైపోయాయి. విద్యుత్తు బిల్లు భారమవుతుందని అప్పట్లో గ్రామ పంచాయతీలు వీటిని వెలిగించకుండా మూలకు చేర్చాయి. దీంతో రూ.లక్షల వ్యయం వృథాగా అయ్యింది. వీటిని వినియోగంలోకి తేవడంతోపాటు గుడివాడ రోడ్డులో కూడా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేలా తాను నిధులు మంజూరు చేయిస్తానని ఆర్టీసీ డైరెక్టర్ గరికపాటి శివశంకర్ ఇటీవల పంచాయతీ వర్గాలకు తెలిపారు. గ్రామ పంచాయతీ విద్యుత్తు బిల్లు చెల్లించడంతోపాటు నిర్వహణ చేపడుతుందని తీర్మానం చేస్తే నిధులు మంజూరు బాధ్యత తాను తీసుకుంటానని శివశంకర్ చెప్పడంతో శుక్రవారం పంచాయతీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు తీర్మానం ఇవ్వడంతోపాటు, గ్రామంలో డ్రెయిన్ల పూడిక తీసేందుకు నిర్ణయించారు. సర్పంచి కమలాబాయి, ఉపసర్పంచి దుట్టా శివన్నారాయణ, ఈవో శేషపూర్ణేశ్వరి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దత్త పీఠంలో ప్రత్యేక పూజలు

ప్రసంగిస్తున్న గణపతి సచ్చిదానంద స్వామీజీ

పటమట, న్యూస్‌టుడే: పటమట దత్త పీఠంలోని మరకత రాజరాజేశ్వరి అమ్మ వారికి శుక్రవారం గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహాలక్ష్మి యాగం నిర్వహించారు. సాయంత్రం భాగవతంలోని మూల శ్లోకాన్ని పఠించి 8 రోజుల పాటు జరగనున్న భగవత్ సప్తాహం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ వృద్ధిలోకి రావాలనే బృహత్ సంకల్పంతో... ప్రజలు బాగుండి, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ఆ కృష్ణ భగవానుడిని వేడుకుంటూ విజయవాడలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని స్వామీజీ పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. పలువురు దంపతులు ఈ వ్రతాల్లో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త కాకాని బాబు, అరుణ దంపతులు భక్తులకు అవసరమైన పూజా సామగ్రిని ఉచితంగా అందించారు. అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న డీఎం శివాజీ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆర్టీసీ డీఎం పి.శివాజీ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గన్నవరం ఆర్టీసీ డిపో పరిధిలో రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైక్‌పై ప్రయాణించే వారు తప్పనిసరిగా శిరస్త్రాణం పెట్టుకోవాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్టు ధరించాలన్నారు.

CHANGE OF SURNAME

I, **MALLADI KAVITHA**, W/o MALLADI MOHANA KRISHNA, resident of D.No: 4-126, Peda Avutapalli, Unguturu Mandal Krishna District, PIN: 521286, AP, INDIA. I have changed my surname as **DEVIREDDY KAVITHA (Old Name)** to **MALLADI KAVITHA (New Name)**, Hence after all my documents and Correspondence will be continue with my New name as **MALLADI KAVITHA**

అభివృద్ధి చెందుతూ.. ఆకాంక్షలు నెరవేర్చుకుంటూ

కానూరు, తాడిగడప, పోరంకి, న్యూస్‌టుడే

తాడిగడప పురపాలిక ఏర్పడి 5 ఏళ్లు పూర్తవుతుంది. 2021 జనవరిలో కానూరు, యనమలకుదురు, పోరంకి, తాడిగడపలు కలిసి గ్రేడ్-1 పురపాలిక సంఘంగా ఆవిర్భావం చెందింది. దీనికి గత 5 ఏళ్లు పాలకవర్గం లేకుండానే పాలన సాగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హయాంలో అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు ఏర్పాటవుతున్నాయి. గ్రేటర్ విజయవాడ నేపథ్యంలో నగరానికి దీటుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

✤ వైఎస్ఆర్ పేరు తొలగింపు

2021లో వైకాపా ప్రభుత్వం హయాంలో వైఎస్ఆర్ తాడిగడప పురపాలిక సంఘంగా నాలుగు సర్కిల్స్ కలిపి ఏర్పాటు చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2025లో వైఎస్ఆర్ పేరును తొలగించారు. ప్రస్తుతం కమిషనర్‌గా షేక్ నజీర్ విధులు నిర్వహిస్తున్నారు. కానీ పురపాలికకు ఇంకా పూర్తిస్థాయిలో ఉద్యోగులను కేటాయించలేదు.

తాడిగడప పురపాలికకు ఐదేళ్లు

జనాభా: 2,00,000
ఓటర్లు: 1,31,000
వార్డులు: 38

✤ పెరుగుతున్న ఆదాయ మార్గాలు

సాధారణ నిధులతో పాటు, సీఆర్‌డీఏ నిధులు రూ.40 కోట్లతో గత 19 నెలలో అభివృద్ధి పనులు జరిగాయి. ప్రస్తుతం బీపీఎస్, ఎల్ఆర్ఎస్, హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తే ఆదాయం చెల్లించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో పురపాలికకు ఆదాయ మార్గాలు పెరిగాయి. దీంతోపాటు అమృత్-2 నిధులు వాటర్ పైప్‌లైన్లు, మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయడానికి నిధులు వస్తున్నాయి.

✤ అడ్డంకులు అధిగమించి..

ప్రస్తుతం సాధారణ, సీఆర్‌డీ, అమృత్-2 తదితర నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. ఇంటి పన్నుల్లో తప్పులు సరిచేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని సేవలు అందిస్తున్నాం. **- షేక్ నజీర్, కమిషనర్**

✤ పన్నులు వేయడానికి రెండేళ్లు..

2021లో దాదాపుగా 60 వేల కుటుంబాలున్నాయి. వాటికి పన్నులు వేయడానికి 2 ఏళ్లు పట్టింది. అందులో తప్పులు ఉండడంతో రీసర్వే కార్యక్రమం చేపట్టారు. గతేడాది వరకు జరిగింది.

ఆర్థిక లావాదేవీలపై అవగాహన

మాట్లాడుతున్న రోహిత్ అగర్వాల్

కానూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఆర్థిక రంగాలపై.. లావాదేవీలపై అవగాహన అవసరమని ప్రతినిధి రోహిత్ అగర్వాల్ పేర్కొన్నారు. శుక్రవారం పీవీపీ సిద్ధార్థలో ఆర్‌బీఐ బ్యాంకు ప్రతినిధులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అవసరానికి, ఆవశ్యకతకు మధ్య వ్యత్యాసం తెలుసుకోవాలన్నారు. ఆర్‌బీఐ ప్రతినిధి రామకృష్ణ, ప్రిన్సిపల్ కె.శివాజీబాబు, ఎంబీఏ విభాగాధిపతి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాల పంపిణీ నేడు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో భూమి రీసర్వే పూర్తయిన రైతులకు శనివారం పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దారు భావన్నారాయణ శుక్రవారం తెలిపారు. ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఈ రీసర్వే ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

మిని ఆర్ఏసిపిసి, నూజివీడు, ఏలూరు జిల్లా

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది 04-02-2026

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ మరియు దానిక్రింద చేయబడిన రూల్స్ మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే చూపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం ఆస్థి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్థిని దిగువ నిర్దేశించబడిన 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ https://baanknet.com ద్వారా విక్రయించబడును.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీమతి కందుకూరి సత్యవాణి భర్త: ఆస్కరరావు & శ్రీ కందుకూరి ఆస్కరరావు తండ్రి: చిన్న సుబ్బారావు

స్థిరాస్తి యజమాని పేరు: శ్రీమతి కందుకూరి సత్యవాణి భర్త: ఆస్కరరావు

బకాయి మొత్తం: రూ.44,41,235/- మరియు ది.05-06-2025 నుండి తదుపరి వడ్డీ

డిమాండ్ నోటీసు తేది: 04-06-2025

స్థిరాస్తి వివరము: కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, తాడిగడప గ్రామం, లిమ్రా కాలని, ఆర్‌యస్ నెం.5/3ఎ, సమీప డోర్ నెం.5-56, మొత్తం గ్రౌండ్ ఫ్లోర్ లోని ప్లింత్ ఏరియా 1080 చ॥అడుగులతోపాటు మొత్తం విస్తీర్ణం 120.14 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 60.07 చ॥గ॥లు కలిగిన ఆర్‌సిసి భవనము యొక్క రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.5703/2020, తేది:08-10-2020, పటమట జెయస్‌ఆర్ఓ, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా. భవనము హద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పుగల పంచాయితీ రోడ్డు, దక్షిణం: దైదా రవి యొక్క ఆస్థి, పడమర: పాపోలు సుబ్బారావు మొ॥లగు వారి ఆస్థి, ఉత్తరం: పొన్నం వెంకటేశ్వరరావు మొ॥లగు వారి క్రాస్ సైట్. గ్రౌండ్ ఫ్లోర్ హద్దులు: తూర్పు: మెట్లు & ఉమ్మడి వరండా తరువాత 30 అడుగుల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: దైదా రవి యొక్క ఆస్థి, పడమర: పాపోలు సుబ్బారావు మొ॥లగు వారి ఆస్థి, ఉత్తరం: పొన్నం వెంకటేశ్వరరావు మొ॥లగు వారి క్రాస్ సైట్.

రిజర్వు ధర: రూ.36,36,000/- ధరావత్తు: రూ. 3,63,600/- బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 04-02-2026 ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ ల వరకు

NEFT/RTGS సొమ్మును సమర్పించుటకు https://baanknet.com వెబ్‌పోర్టల్ ద్వారా (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://baanknet.com లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ పియస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్, టోల్ ఫ్రీ నెం: +91 8291220220 వారి వెబ్ పోర్టల్ https://baanknet.com మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తుల తనిఖీ కొరకు ఆథరైజ్డ్ ఆఫీసర్, SBI, MINI RACPC, నూజివీడు, ఏలూరు జిల్లా, మొబైల్ నెం.9676380525, ఇ-మెయిల్ ఐడి: sbi.64515@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సి: M/s.PRS Associates, మొబైల్ నెం:7013439314 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

ప్రదేశం: నూజివీడు
తేది : 02-01-2026

సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

పాఠశాలకు పలువురు దాతల చేయూత

ప్రిన్సిపల్ శిరీషకు కంప్యూటర్, వస్తువులు అందిస్తున్న దాతలు

యనమలకుదురు, న్యూస్‌టుడే : యనమలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాకర్ల మధుసూధనరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కాకర్ల రవికిరణ్ రూ.50 వేల విలువ చేసే కంప్యూటర్‌ను శుక్రవారం ప్రిన్సిపల్ కె.శిరీషకు అందించారు. పోరంకికి చెందిన గుమ్మడి చంద్రశేఖర్ రూ.22 వేల విలువ చేసే సీసీ కెమెరాలు, రూ.25 వేల ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఈవో పర్వతనేని సీతారామయ్య, శివరామప్రసాద్, కె.సరళాదేవి, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల పరిసరాలపై 'డ్రోన్' నిఘా

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎస్సై ఉషారాణి

పెనమలూరు, న్యూస్‌టుడే : నగరంలోని అన్ని విద్యా సంస్థల పరిసరాల్లో డ్రోన్ నిఘా ఏర్పాటు చేసినట్లు సీఐ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం కానూరు సిద్ధార్థ, గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలల సమీపంలో డ్రోన్లను ప్రయోగించారు. ఆకతాయిల వేధింపులు, గుంపులుగా చేరి అల్లరి చేయడం వంటి నేరాలను అరికట్టడానికి ఈ చర్యలు తీసుకున్నామన్నారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై నిఘా, సురక్షిత వాతావరణం లక్ష్యంగా డ్రోన్ల పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భార్యపై సీసాతో భర్త దాడి

పెనమలూరు, న్యూస్‌టుడే: భార్యను సీసాతో దాడి చేసిన భర్తపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. జుజ్జువరపు కవిత భర్త కోటేశ్వరరావుతో కలిసి వల్లూరుపాలెంలో నివాసముంటున్నారు. ఆమె తాడిగడపలోని ఓ కార్పొరేట్ కళాశాలలో పని చేస్తున్నారు. భర్త మద్యానికి బానిసై ఆమెను వేధించడంతో కొంతకాలంగా దంపతులు విడివిడిగా ఉంటున్నారు. గత నెల 31న ఆమె కళాశాల నుంచి ఇంటికి వెళ్తుండగా అడ్డుకొని సీసాతో దాడి చేసి పొడిచి పారిపోయాడు. గమనించిన స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందిన అనంతరం శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించరా?

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : 104 ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని వివిధ పక్షాల నాయకులు డిమాండ్ చేశారు. 104 ఎంఎంయూ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నగరంలోని జ్యోతిబా పులే విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం వివిధ పక్షాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

రోలర్ బాస్కెట్ బాల్ పోటీల్లో పతకం

బంగారు పతకం సాధించిన ధ్రితిశ్రీ

తాడిగడప(కానూరు), న్యూస్‌టుడే : గత నెల 28 నుంచి 31 వరకు మహారాష్ట్రలో నిర్వహించిన జాతీయస్థాయి 5వ నేషనల్ రోలర్ బాస్కెట్ బాల్ పోటీల్లో తాడిగడపకు చెందిన ధ్రితిశ్రీ, ఆమె బృందం బంగారు పతకం సాధించి సత్తా చాటారు. పలువురు అభినందించారు.

జాతీయ స్థాయిలో..

విద్యార్థిని ఎష్మితతో కరస్పాండెంట్, ప్రిన్సిపల్

కంకిపాడు, న్యూస్‌టుడే : సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థిని గోగులమూడి ఎష్మిత గత నెల 28 నుంచి 30 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని నందేడ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి రోలర్ బాస్కెట్ బాల్, స్కేటింగ్ విభాగాల్లో ప్రతిభ చూపారు. ఆ పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మువ్వల సాల్మన్‌రాజు, ప్రిన్సిపల్ చిత్ర ఒక ప్రకటనలో తెలిపారు.

'వైకాపా తీరు సిగ్గు చేటు'



పాసు పుస్తకం పంపిణీ చేస్తున్న రాజేశ్వరరావు తదితరులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వ్యవసాయ భూముల హక్కు పత్రాలను సైతం గత వైకాపా ప్రభుత్వం రాజకీయ ప్రచారానికి వాడుకోవడం సిగ్గుచేటని రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు పేర్కొన్నారు. రీసర్వే అనంతరం కచ్చితమైన వివరాలతో జారీ చేయాల్సిన హక్కు పత్రాలను తప్పుల తడకగా రూపొందించి, వాటిపై జగన్ చిత్రాలు, వైకాపా రంగులు వేసుకోవడం దారుణమన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం వాటి స్థానే ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాలను జారీ చేస్తుందన్నారు. శుక్రవారం బిళ్లనపల్లి, అంపాపురం గ్రామాల్లో కొత్త పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. బిళ్లనపల్లిలో దయాల రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తహసీల్దార్ మురళీకృష్ణ, రీసర్వే డీటీ రాజేంద్ర, తెదేపా గ్రామ అధ్యక్షుడు ఆలూరి రామకృష్ణప్రసాద్, సహకార సంఘం ఛైర్మన్ వాసు తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువలో తాగునీటి పైపులైను

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి పైపులైన్ల పరిస్థితి అత్యంత ఘోరంగా తయారైంది. దాదాపుగా అన్ని పైపులైన్లు మురుగు నీటి కాల్వల్లోనే ఏర్పాటు చేయడంతో అవన్నీ మోకాల్లోతుకు పైగా ప్రవహిస్తున్న మురుగు నీటిలోనే ఉండిపోతున్నాయి. దీంతో చిన్నపాటి లీకులు ఏర్పడినా తెలిసే పరిస్థితి లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీరు చాలాచోట్ల కలుషితంగానే ఉంటుందన్న ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. దశాబ్దాల కిందట నిర్మించిన పైపులైన్లను మార్చడంతోపాటు డ్రెయిన్లలో ఏర్పాటు చేయకుండా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

మిని ఆర్ఏసిపిసి, నూజివీడు, ఏలూరు జిల్లా

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.04-02-2026

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ మరియు దానిక్రింద చేయబడిన రూల్స్ మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే చూపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం ఆస్థి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్థిని దిగువ నిర్దేశించబడిన 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ https://www.baanknet.com ద్వారా విక్రయించబడును.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీమతి నీలపు సుగుణవతి, భర్త: విజయ కుమార్ & శ్రీ నీలపు విజయ కుమార్, తండ్రి: జోసఫ్

బకాయి మొత్తం: రూ.48,73,425/- మరియు ది.02-04-2025 నుండి వడ్డీ & డిమాండ్ నోటీసు తేది:02-04-2025

స్థిరాస్తి యజమాని పేరు: శ్రీమతి నీలపు సుగుణవతి, భర్త: విజయ కుమార్ & శ్రీ నీలపు విజయ కుమార్, తండ్రి: జోసఫ్

స్థిరాస్తి వివరము: కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, తాడిగడప గ్రామం, లిమ్రా కాలని, సమీప డోర్ నెం.5-56, ఆర్‌యస్ నెం.5/3ఎ లోని 120.14 గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 60.07 చ॥గ॥లతోపాటు ప్లింత్ ఏరియా 1080 చ॥అడుగులు యొక్క రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.5270/2020, తేది:25-09-2020, పటమట జెయస్‌ఆర్ఓ, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా. భవనము హద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు గల పంచాయితీ రోడ్డు, దక్షిణం: దైదా రవి గారి ఆస్థి, పడమర: పాపోలు సుబ్బారావు మొ॥ వారి ఆస్థి, ఉత్తరం: పొన్నం వెంకటేశ్వరరావు మొ॥ వారి క్రాస్ సైట్. మొదటి అంతస్థు హద్దులు: తూర్పు: మెట్లు & వరండా, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై

రిజర్వు ధర: రూ.37,71,000/- ధరావత్తు: రూ. 3,77,100/- బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 04-02-2026 ఉ॥ గం॥ 11.00 ల నుండి సా॥ గం॥4.00 ల వరకు

NEFT/RTGS సొమ్మును సమర్పించుటకు https://www.baanknet.com వెబ్‌పోర్టల్ (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://www.baanknet.com లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ పియస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్. టోల్ ఫ్రీ నెం: +91 8291220220 వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తుల తనిఖీ కొరకు ఆథరైజ్డ్ ఆఫీసర్, SBI, MINI RACPC, నూజివీడు, ఏలూరు జిల్లా, మొబైల్ నెం.9676380525, ఇ-మెయిల్ ఐడి: sbi.64515@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సి: PRS Associates, మొబైల్ నెం:7013439314వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

ప్రదేశం: నూజివీడు
తేది : 02-01-2026

సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

(c) eenadu

గుడివాడ
● గుడివాడ ● పామర్రు ● అవనిగడ్డ

నేత్రవైద్య శిబిరానికి స్పందన

తాడంకి (పమిడిముక్కల), న్యూస్‌టుడే: తాడంకిలో యేనుగ మస్తాన్‌రావు సోదరులు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తాడంకి పరిసర గ్రామాల నుంచి పలువురు కంటి వైద్యం చేయించుకొన్నట్లు తెలిపారు. శస్త్రచికిత్సలు అవసరమైనవారికి తగు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రజా దర్బార్‌కు అర్జీలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో 11 అర్జీలు స్వీకరించినట్లు ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు చెప్పారు. వాటిని ఆయా శాఖల అధికారులకు పంపించి పరిష్కరిస్తామన్నారు. రామమోహన్‌రావు, వినయ్, రాంబాబు పాల్గొన్నారు.

గ్రామాల అభ్యున్నతికి పవన్‌కల్యాణ్ కృషి

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో అవనిగడ్డ నియోజకవర్గంలో పల్లె పండుగ 2.0 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. శుక్రవారం చల్లపల్లి మండలం రామానగరం క్లబ్‌రోడ్‌లో రూ.45 లక్షలతో బీటీ రహదారి నిర్మాణానికి శిలాఫలకాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఇప్పుడు 2.0 కింద రూ. 1.90కోట్లతో ఆరు తారురోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్ కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు రాంబాబు, వెంకటేశ్వరమ్మ, ఏఎంసీ ఛైర్మన్ కనకదుర్గ, చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి, సొసైటీ ఛైర్మన్‌లు లంకబాబు, వీరబాబు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, ఎంపీడీవో ఆనంద కుమారి, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే :? గుడివాడ పట్టణం చెంచు కాలనీలో డ్రైనేజీ మురుగు నిండుకుని రోడ్డుపై పారుతోంది. కనీసం నడవటానికీ వీల్లేకుండా ఉంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. -బండి రాము, చెంచు కాలనీ ✔ సమస్యను పరిష్కరిస్తాం. -మున్సిపల్ సహాయ కమిషనర్ పి.శ్రీనివాసరావు

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక పశువైద్యశాల వెనుక వైపున చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని ఆ ప్రాంత ప్రజలు మేమున్నాం మీకు తోడుగా ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌కి తెలిపారు. స్పందించిన అధికారి సిబ్బందిని పంపి చెత్తను తొలగించి సమస్య పరిష్కరించారు. ❖ పాత స్టేట్ బ్యాంక్ బజారులో డ్రైనేజీ పొంగి మురుగునీరు రోడ్డుపైకి వస్తుండటంతో సమస్య పరిష్కరించారు. ❖ కోతిరెడ్డితోటలో వీధి దీపాలు వెలగడం లేదని పంచాయతీ కార్యదర్శి సలీమ్ దృష్టికి ఆ ప్రాంత ప్రజలు మేమున్నాం మీకు తోడుగా ద్వారా తీసుకెళ్లారు. స్పందించిన కార్యదర్శి సిబ్బందిని పంపి వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

అభివృద్ధిలో ఆదర్శం.. బొబ్బర్లంక గ్రామం

బొబ్బర్లంక (మోపిదేవి), న్యూస్‌టుడే

వరదలతో తరచూ సతమతం అవుతున్నా అభివృద్ధిలో ఆ గ్రామం ముందుకు సాగుతోంది. కృష్ణానదీ గర్భంలో ఉండే ఈ గ్రామంలో 220 కుటుంబాలు, 1000 మంది జనాభా ఉంటారు. ఏ పదవి వచ్చినా ఒడిసి పట్టుకొని సత్తా ఉన్న ప్రజాప్రతినిధులు, దాన్ని అందిపుచ్చుకొనే స్థానికులు ఉన్నారు. చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలిచి అభివృద్ధి పథంలో సాగుతోంది. అవార్డులు సాధిస్తూ జిల్లాకు వన్నె తెస్తోంది... అదే బొబ్బర్లంక గ్రామం.

నిర్మించిన సిమెంటు రహదారి

● 20 సంవత్సరాల నుంచి నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేస్తూ మండలంలో ప్రథమ స్థానంలో నిలుస్తోంది.

గంగాభవానీ సర్పంచి

నిర్మల్‌పురస్కార్ అవార్డు

● 2003లో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు బొబ్బర్లంకను ఎంపిక చేసింది. 70మందికి పైగా నిరక్షరాస్యులు ఉన్నారు. వారికి ప్రభుత్వ లక్ష్యం మేరకు రాత్రిపూట అక్షరాలు నేర్పించి అనుకున్న సమయం కన్నా ముందుగానే సంపూర్ణ అక్షరాస్యతలో అవార్డులు అందుకుంది.

● 2008లో కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా బొబ్బర్లంకను ఎంపిక చేసింది. బహిరంగ మలవిసర్జనను రూపుమాపి ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు నిర్మించారు. చెత్త వేసేందుకు సిమెంటు తొట్లు కట్టారు. కేంద్రం నుంచి నిర్మల్ పురస్కార అవార్డు, ప్రోత్సాహక పారితోషికం అందుకుంది.

● తరచూ కృష్ణానదికి వచ్చే వరదలతో రహదారులు కొట్టుకుపోతున్న తీరు, పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం దొరికింది. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పల్లెపండుగ పథకం తొలివిడతలో స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆలోచనతో 16 సీసీ రహదారులు, ఎంపీపీ పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి రూ. 93లక్షలు కేటాయించారు. సర్పంచ్ దొప్పలపూడి గంగాభవానీ వేగంగా వాటి నిర్మాణాలను జిల్లాలో మొదటిగా పూర్తి చేసి ప్రజాప్రతినిధులు, అధికారుల మన్ననలు అందుకున్నారు.

● గతేడాది వరదల సమయంలో ఉప ముఖ్యమంత్రి వరద ప్రభావిత నదీగర్భ గ్రామ పంచాయతీలకు తన స్వీయ నిధులు రూ.1లక్ష కేటాయించారు.

రహదారి భద్రతా నియమాలు పాటించాలి

ప్రసంగిస్తున్న సీఐ యువకుమార్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యువకుమార్ చెప్పారు. స్థానిక ఆర్టీసీ బస్ డిపోలో శుక్రవారం జరిగిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో మాట్లాడారు. నిదానమైన ప్రయాణం సురక్షితం అన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సమయంలో చేస్తున్న సాధారణ తప్పిదాలను వివరించి, వాటిని సరిచేసుకోవాలన్నారు. ఈనెల 1వ తేదీ నుంచి 31వ వరకు జాతీయ రహదారి భద్రతా మాసంగా పాటిస్తున్నట్లు చెప్పారు. డిపో మేనేజర్ కె.హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యాభివృద్ధికి సహకారం

గుడివాడ, న్యూస్‌టుడే: రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రాథమిక విద్యను పటిష్టం చేయడం కోసం పాఠశాలల్లో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) పేరుతో రూపొందించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుడివాడ మండల విద్యాశాఖ అధికారి 1 సీహెచ్.రజిని పేర్కొన్నారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎస్టీయూ కాలమానిని, డైరీని శుక్రవారం ఆమె ఎంఈవో 2 బాలాజీ, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కె.జె.డానియేల్, పరసా శ్రీను, జిల్లా నేతలు అరవింద్, పీవీఎన్‌డీ.ప్రసాద్, నాగమణి, సుధారాణి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణలో మండల విద్యాశాఖ అధికారి రజని, తదితరులు

7న హిందూ సమ్మేళనం

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాల జలదీశ్వర ఆలయ ప్రాంగణంలో 7న తేదీ ఉదయం జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిబోయిన బుచ్చిరాజు అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి 100 ఏళ్ల అయినందున కరపత్రాలను విడుదల చేసి, విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వెంకటరామకృష్ణ, నిర్వాహక కమిటీ సభ్యులు విజయకుమార్, ఆశోక్, వెంకటేశ్వరరావు, రవి, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

నిడుమోలు (కూచిపూడి): మొవ్వ మండలం నిడుమోలు సెంటర్లో ఆదివారం సాయంత్రం 4గంటలకు హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జొన్నలగడ్డ సత్యనారాయణ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు. జొన్నలగడ్డ రవి, నిడుమోలు శ్రీనివాసరావు, కుర్మల నాగేశ్వరరావు, తమ్మన హరికృష్ణప్రసాద్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ

పామర్రు(గ్రామీణం): మండలంలోని ఎలకుర్రులో ప్రజాదర్బార్ (గ్రీవెన్స్ సెల్) నిర్వహించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, వివిధ శాఖల అధికారులు హాజరుకాగా ఎలకుర్రు, ప్రొకెర్ల, నెమ్మలూరు ప్రాంతాలకు చెందిన 15 మంది వివిధ సమస్యలతో ఎమ్మెల్యేకు అర్జీలు సమర్పించారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ క్రమంలో ఎలకుర్రుకి చెందిన కృష్ణకుమారి తన సొంత స్థలం 22ఎలో ఉండగా సమస్య పరిష్కరించాలని గత 15 సంవత్సరాల నుంచి కార్యాలయాల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా లాభంలేకపోయింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వర్ల వద్ద ప్రస్తావించి అర్జీ సమర్పించగా రెవెన్యూ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

'ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం

ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల, తదితరులు

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: జాతీయ స్థాయి కూచిపూడి నృత్య పోటీలకు వ్యాఖ్యాతగా వ్యవహరించిన గుడివాడ పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ సత్యనారాయణ బాబు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో 'సువర్ణ స్వర సభా వాక్‌భూషణ' బిరుదు, అవార్డును అందుకున్నారు. ఆయన్ను తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పలువురు అభినందించారు.

పోలీసు శాఖకి రూ.లక్ష విరాళం

సీఐ శ్రీనివాస్‌కు చెక్కును అందిస్తున్న దృశ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ డీఎస్పీ కార్యాలయం నిర్మాణానికి రూ. 50 వేలు, గుడివాడ వన్‌టౌన్ పోలీసు స్టేషన్ అభివృద్ధికి రూ.50 వేలను అక్కినేని నాగేశ్వరరావు కళాశాల కమిటీ విరాళంగా ఇచ్చింది. ఈమేరకు చెక్కును శుక్రవారం వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్‌కు కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఎల్ఆర్‌కె.ప్రసాద్, వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాస్ అందించారు.

పొలంపై శ్రద్ధ చూపితే అధిక దిగుబడులు

మాట్లాడుతున్న జ్యోతి రమణి

గుడివాడ, న్యూస్‌టుడే: రైతులు పొలంపై శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకొంటే అధిక దిగుబడులు వస్తాయని జిల్లా వ్యవసాయ శాఖ సమన్వయకర్త జ్యోతి రమణి పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం పీఎం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా సహ సమన్వయకర్త శ్రీనివాసరావు అపరాల సాగులో మినుము పంటకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ కవిత, ఏవో అనంతలక్ష్మి పాల్గొన్నారు.

అప్రమత్తతతో ప్రమాదాల నివారణ

గుడివాడ, న్యూస్‌టుడే: వాహన చోదకులు అప్రమత్తంగా ఉంటే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని గుడివాడ టూటౌన్ సీఐ జె.ఆర్.కె.హనీష్ పేర్కొన్నారు. ఆర్టీసీ డిపోలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్ని శుక్రవారం ప్రారంభించారు. డిపో మేనేజర్ ఎస్.సునీల్ కుమార్ మాట్లాడుతూ డ్రైవర్ల జాగ్రత్త వల్ల గత ఏడాది డిపోలో అతి తక్కువ ప్రమాద రేటు నమోదు అయ్యిందన్నారు. కార్యక్రమంలో ఏఈ కేశవ్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌ఛార్జి ఈశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ హనీష్

నేడు మోపిదేవిలో ఆర్జిత సేవలు రద్దు

దుర్గాదేవికి పూలతో అభిషేకం

మోపిదేవి, న్యూస్‌టుడే: శివముక్కోటిని పురస్కరించి శనివారం మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో పలు ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు ఈవో శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. స్వామి వారి నిత్యశాంతి కల్యాణం ఉదయం 7గంటలకే నిర్వహిస్తామన్నారు.

❖ పెదప్రోలులో శ్రీదుర్గాసమేత నాగమల్లేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి 10వేల చామంతి పూలతో అర్చన చేశారు.

జూదం జోలికెళితే తీవ్ర చర్యలు!

హెచ్చరికల ఫ్లెక్సీతో పోలీసులు

పమిడిముక్కల, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలో ఎక్కడైనా కోడిపందాలు, గుండాట, ఇతర జూదాలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదని, దీనిని ఉల్లంఘిస్తే చట్టరీత్యా తీవ్ర చర్యలు తీసుకుంటామని పమిడిముక్కల ఎస్ఐ బి.శ్రీను తెలిపారు. ఈ మేరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

నిర్లక్ష్యం పెరుగుతూ...

గుడివాడ పట్టణం బేతవోలు వంతెన సమీపంలోని విద్యుత్ స్తంభానికి తీగజాతి మొక్కలు అల్లుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. స్తంభం మొదలు నుంచి పిచ్చిమొక్కలు పెరిగి వీధి దీపం వెలుగుకు అడ్డువస్తుందని, రాత్రి సమయంలో నడిచి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని స్థానికులు చెబుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి పిచ్చిమొక్కలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, గుడివాడ(సత్యనారాయణపురం)

నిరుపయోగంగా సంపద సృష్టి కేంద్రాలు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలకు ఆర్థిక వసతులు సమకూర్చేందుకు నాటి తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన సంపద సృష్టి కేంద్రాలను వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసింది. రామచంద్రపురంలో రూ.లక్షలతో కట్టించిన కేంద్రాలలో ఎరువుల తయారీ లేక నిరుపయోగంగా ఉంది. దాని చుట్టూ ముళ్ల పొదలు పెరిగి, శిథిలావస్థకు చేరింది. గ్రామంలోని తడి, పొడిచెత్తను కేంద్రానికి తరలించి ఎరువు తయారు చేస్తారు. వాటిని తక్కువ ధరకు రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీకి ఆర్థికంగా బలం చేకూరుతుంది. అవనిగడ్డ మండలంలో 9 కేంద్రాలు ఉన్నా ఒక్కటి కూడా వినియోగంలో లేవని, తిరిగి ప్రారంభించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్ల పక్కన చెత్తతో అవస్థలు

మొవ్వ మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన రహదారుల పక్కన వేస్తున్న చెత్త డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. పెదపూడిల పంచాయతీ పరిధిలోని పెదసనగల్లు రోడ్డులో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఆ చెత్తను తొలగించాల్సిన పంచాయతీ సిబ్బంది తగలబెడుతున్నారు. కూచిపూడి శివారు మొవ్వ పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి పక్కనే డంపింగ్ యార్డులా చెత్త పోస్తున్నారు. పంచాయతీ అధికారులు తొలగించడం లేదు. దీంతో ప్రజలే ఆ చెత్తను తగలబెడుతున్నారు. ఆ సమయంలో వస్తున్న పొగ, మంటలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని చెత్త కుప్పలు తొలగించాలని కోరుతున్నారు. -కూచిపూడి, న్యూస్‌టుడే

నేడు, రేపు ఉచిత వైద్య శిబిరాలు

గుడ్లవల్లేరు: స్థానిక జన్మభూమి వైద్యశిబిరంలో శని, ఆదివారాల్లో ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వైద్యులు సీఎల్.వెంకట్రావ్ తెలిపారు. సాధారణ, గ్యాస్ట్రో, దంత, గుండె, నరాలు, మానసిక రోగాలకు పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

పేదలకు దుప్పట్ల అందజేత

కూరాడ(గుడ్లవల్లేరు): కూరాడలో వరుూ వెంకటకోటేశ్వరరావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల వితరణతో నిరుపేదలకు దుప్పట్లు, పండ్లను పంపిణీ చేసినట్లు జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్ వెల్లడించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు కల్యాణపు నవాబు, సత్తిరాజు, పరంధామయ్య, పెరుమాళ్లు పాల్గొన్నారు.

మురుగుకాల్వలో గడ్డి తొలగింపు

శివాలయం పక్కన మురుగుకాల్వలో గడ్డిని తొలగిస్తున్న దృశ్యం

మోపిదేవి: 216 జాతీయ రహదారి పక్కనే ఉన్న మురుగుకాల్వను శుక్రవారం బాగు చేశారు. ఈనాడులో మురుగునీరు పోయేదెలా? శీర్షికన కథనం అన్న ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. సమస్య ఉన్నతాధికారులకు చేరటంతో శుభ్రపర్చారు.

చెత్త తరలింపు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక నాగాయలంక రహదారిలోని గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డులో చెత్త పేరుకుపోయింది. ఆ చెత్తను మండలంలోని ఒక పొలం యజమాని కావాలని కోరడంతో గ్రామ పంచాయతీ అంగీకరించింది. ఖర్చులు భరించి తీసుకువెళుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు చెప్పారు.

5న పంచాయతీల్లో గ్రామ సభలు

నాగాయలంక, న్యూస్‌టుడే: ఈనెల 5వ తేదీన ఉదయం 10 నుంచి 4 గంటల వరకు మండలంలోని 22 పంచాయతీలలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం నూతనంగా ప్రవేశపెట్టిన వీబీ జి-రామ్-జి పథకంపై గ్రామ సభలు నిర్వహించాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ కోరారు. సభలను ఏపీఓ టీవీఎన్ ముత్యాలు పర్యవేక్షిస్తారని తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: మండలంలోని రైతులకు శుక్రవారం కూటమి ప్రభుత్వం కొత్తగా ముద్రించిన 15000 పాసుపుస్తకాల పంపిణీ చేపట్టింది. గుడ్లవల్లేరులో ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి రవికుమార్, చినగొన్నూరులో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ శాయన పుష్పావతి ప్రసాదరావు, కౌతవరం, పోలిమెట్లలో సొసైటీ అధ్యక్షులు వడ్లమూడి యుగంధర్, అట్లూరి శ్రీరామచంద్రప్రసాద్, శేరికల్వపూడిలో డీసీ ఉపాధ్యక్షులు చలసాని చంటి, కూరాడలో తెదేపా అధ్యక్షులు కల్యాణం నవాబు, ఎంపీడీవో ఇమ్రాన్, వీఆర్వో శాయన ప్రకాశ్ తదితరులు పంపిణీ చేశారు.

గుడ్లవల్లేరులో రైతులకు పుస్తకాలు అందజేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ రవి, తదితరులు

పెడసనగల్లు(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలంలో గత ఏడాది రీసర్వే జరిగిన పొలాలకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలను తెదేపానాయకులు నన్నపనేని వీరేంద్ర, సర్పంచి అన్నామణి అందించారు. పెడసనగల్లులో 716, బార్లపూడిలో 191 మందికి పంపిణీ చేశారు. తహసీల్దారు కె.మస్తాన్, ఆర్ఐ ఎ.విజయదుర్గ, సచివాలయ సర్వేయర్లు బి.రామప్రసాద్, బార్లపూడి సర్పంచి కె.ఎల్.వి.ప్రసాద్, పెడసనగల్లు నీటి సంఘ అధ్యక్షుడు యద్దనపూడి రాజశేఖర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

మంటాడ (పమిడిముక్కల): పమిడిముక్కలలో భూమి నిజనిర్ధారణ ప్రక్రియ శుక్రవారం ప్రారంభించినట్టు తహసీల్దారు నవీన్‌కుమార్ తెలిపారు. వీఆర్వో కె.ప్రసాద్, సర్వేయరు బి.శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెదపారుపూడి, న్యూస్‌టుడే: భూషణగుళ్ల, గుర్విందగుంట, మహేశ్వరపురం గ్రామాల్లో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. తెదేపా నేతలు చలసాని రమేష్‌చౌదరి, మసిముక్కు రాంబాబు, చిలకా ఆంజనేయులు, గోగం రామారావు, నీటి సంఘం అధ్యక్షుడు చలసాని నవీన్, కొల్లి శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు. ❖ చినపారుపూడి, అప్పికట్ల, జువ్వనపూడి గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహిస్తామని తహసీల్దారు శ్రీనునాయక్ తెలిపారు.

కోడూరు: భూముల రీసర్వేను మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సర్వేను ప్రారంభించారు.

తోట్లవల్లూరు: రాజముద్రతో ఉన్న నూతన పాస్ పుస్తకాలను 100 మంది రైతులకు అందజేశామని తహసీల్దార్ ఎం. కుసుమకుమారి పేర్కొన్నారు. రీసర్వే డీటీ వెంకటేశ్వరరావు, వీఆర్వో జోత్స్నదేవి, తెదేపా నాయకులు అంజిరెడ్డి, బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణతే మనందరి లక్ష్యం

విద్యార్థులతో సమాయత్త కార్యక్రమంలో తహసీల్దార్ హరనాథ్, హెచ్ఎం జయంతి

మోపిదేవి, న్యూస్‌టుడే: పరీక్షలలో నూరుశాతం విజయాన్ని సాధించటమే మనందరి ముందు ఉన్న లక్ష్యమని తహసీల్దార్ ఎం.హరనాథ్ పేర్కొన్నారు. మోపిదేవి జడ్పీ పాఠశాల 10వ తరగతి పరీక్షలు ముగిసేవరకు ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ ఆయన్ను నియమించారు. దీంతో హెచ్ఎం జయంతి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులను ఆయనకు పరిచయం చేశారు. వెనుకపడిన వారికి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ఎంతో దోహదపడుతుందన్నారు.

ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు

వారపు సంత మార్గంలో వాహనాల క్రమబద్ధీకరణ

కోడూరు, న్యూస్‌టుడే: ఎప్పటి నుంచో కోడూరులోని సంతమార్కెట్ వద్ద కూరగాయలు కొనుగోలు చేసేవారు, వాహనాలతో రహదారి మార్గం కిక్కిరిసిపోయి ఇబ్బందులు పడేవారు. ఈవిషయాన్ని గమనించిన ఎస్.ఐ చాణక్య శుక్రవారం ట్రాఫిక్‌ను అయ్యప్పస్వామి ఆలయం వైపు నుంచి మార్కెట్ దాటిన తర్వాత ప్రధాన రహదారిలోకి వచ్చేలా నియంత్రించారు.

వైకాపా పాలనలో రీసర్వేలో అన్నీ తప్పులే

పామర్రు(గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా హయాంలో చేపట్టిన రీసర్వే ప్రక్రియలో అన్నీ తప్పుల తడకలేనని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కచ్చితమైన భూహద్దులతో రాజముద్ర చిహ్నంతో భూయజమానులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం మండలంలోని ఎలకుర్రులో రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. యలకుర్రులో 303, నెమ్మలూరులో 392, ప్రాకెర్లలో 212 నూతన పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జన్ను శోభన్‌బాబు, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

భూముల ధ్రువపత్రాలు అందించి సహకరించాలి

అవనిగడ్డ: 'మీ భూమి-మీ హక్కు' నాల్గవ దశ కార్యక్రమం రీసర్వేను స్థానిక ఒకటో వార్డులో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోదరుల భూమిలో శుక్రవారం ఇన్‌ఛార్జి తహసీల్దార్ శ్రీనివాసరావు చేపట్టారు. రైతులు తమ భూములకు సంబంధించిన ధ్రువపత్రాలు అధికారులకు అందించి సహకరించాలన్నారు. ఎంఆర్వో బాలాజీ, వీఆర్వోలు చంద్రమోహన్, వేణు, నారాయణరావు, నాగవసంతి, లక్ష్మీ తిరుపతమ్మ, చాంద్రీలత, ఎమ్మెల్యే సోదరుడు సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన

పెదప్రోలు (మోపిదేవి), న్యూస్‌టుడే: 216 జాతీయ రహదారి ఏర్పాటు సమయంలో అధికారుల అనాలోచిత నిర్ణయాలతో వందలాది ఎకరాల్లో పంట నష్టపోతున్నామని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రైతుల పక్షాన పెదప్రోలు గ్రామానికి చెందిన ఆకుల వెంకట్రామయ్య ఎంపీ వల్లభనేని బాలశౌరికి వినతిపత్రం అందించారు. శుక్రవారం బందరులో జాతీయ రహదారుల శాఖ అధికారులతో సమావేశంలో సమస్యను విన్నవించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఇటీవల అవనిగడ్డలో జరిపిన ప్రజాదర్బార్‌లో కూడా ఈ సమస్యపై వినతిపత్రం అందించి మురుగునీటి సమస్య పరిష్కారం కావట్లేదన్నారు. దీంతో ఏఈ అనుదీప్, కన్సల్టేషన్ ఆర్వో సౌరభ్‌సింగ్, గుత్తేదారులు వెంకటరమణ, దుర్గారావు, గౌతమ్‌కుమార్‌ల బృందం క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చారు. అయిదారు ప్రదేశాల్లో సమస్య ఉందని, దీనిపై శాశ్వత పరిష్కారం కావాలని రైతులు డిమాండ్ చేశారు. సర్పంచ్ ఏసుబాబు, సొసైటీ ఛైర్‌పర్సన్ శరశ్చంద్రబాబు, రామకృష్ణ, శ్రీనివాసరావు, రాజేష్, వెంకటేశ్వరరావు, నాగరాజు, బాలకోటేశ్వరరావు తదితర రైతులు పాల్గొన్నారు.

సమస్యను పరిశీలిస్తున్న అధికారుల బృందంతో రైతులు

చురుగ్గా బోసుబొమ్మ ఆధునికీకరణ పనులు

పనుల్ని పర్యవేక్షిస్తున్న రాజా, నాయుడు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక మంచినీటి చెరువు వద్ద 78 ఏళ్ల కిందట గ్రామస్థులు ఏర్పాటు చేసిన నేతాజీ సుభాస్‌చంద్రబోస్ విగ్రహ ఆధునికీకరణ పనులు ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. 1947 సెప్టెంబరు 9న ఇక్కడ బోసు బొమ్మను ఏర్పాటు చేశారు. నాటి నుంచి ఈ ప్రాంతం బోసు బొమ్మ సెంటర్‌గా ప్రసిద్ధి చెందింది. దాదాపు 8 దశాబ్దాలు కావడంతో విగ్రహం వెనక్కి ఒరిగిపోతోంది. దీంతో ఎన్నారై వల్లభనేని రవీంద్ర, చాపరాల రాజేశ్వరరావు, తెదేపా నేత కోలా రాధాకృష్ణనాయుడు పూనుకుని రూ.1.50 లక్షల వ్యయంతో పనులు చేయిస్తున్నారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీ దండమూడి సీతారామయ్య గారు
జననం: 14-02-1939, మరణం: 21-12-2025
అనురాగం, ఆప్యాయత, మంచితనానికి మారుపేరుగా నిలిచిన మీ నిష్క్రమణం మాకు తీరనిలోటు. మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడు మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో..
భార్య: శాంతకుమారి
కుమారుడు - కోడలు: డి. శ్రీనివాస్ రావు - డి. సుధా నాగిని
కూతురు - అల్లుడు: సి.హెచ్ సుధారాణి - సి.హెచ్ మురళీధర్
మనుమళ్ళు: డా. రవితేజ, రోహన్, రోహిత్
పెద్దకర్మ: తేది 4-1-2026 మధ్యాహ్నం 12 గం.లకు మధుర బేంకెట్స్, జైన్ బాలాజీ బిగ్ టౌన్, సఫిల్‌గూడ, మల్కాజిగిరి నందు జరుగును.
ఫోన్: 9491292929, 9989991427

(c) eenadu

సమాధానం ఇవ్వడం... సమస్యగా మారితే..!

సెల్‌ఫోన్‌లో నోటిఫికేషన్ శబ్దం వచ్చిందా.. వెంటనే బదులివ్వాలనే తొందర. తింటున్నా, వాష్‌రూమ్‌లో ఉన్నా.. తల్లిదండ్రులతో మాట్లాడుతున్నా.. చేతివేళ్లు కీబోర్డుపైకి వెళ్లిపోవాల్సిందే. మితిమీరిన ఈ ఎవైలబిలిటీ భవిష్యత్తును గందరగోళంలో పడేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

మనకు నచ్చిన వారి మెసేజ్ నోటిఫికేషన్ పడిన వెంటనే రిప్లై ఇవ్వాలన్న ఆలోచన మొదట మంచిగానే అనిపిస్తుంది. బాధ్యతగా ఉంటున్నామని, ఎదుటివారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటున్నామని మనమే తక్కువగా ఆనందపడతాం. అలవాటుగా మొదలైన ఈ తంతు ఏమని చెప్పేస్తున్నా.. ఆఖరికి నిద్రలో కూడా ఆ రిప్లైల గురించే ఆలోచించే స్థాయికి చేరేలా చేస్తుంది. దీనివల్ల మెదడు దీనికి బానిసగా మారడంతో మన లక్ష్యాలు, బాధ్యతలను కూడా మర్చిపోతుంటాం. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఉండదు...అలాగే కాలం చేజారాక బాధపడినా ప్రయోజనం ఉండదు.

● వివేక్ సెకండియర్ చదువుతున్నాడు. రమేష్ ఎంత పనిలో ఉన్నా సరే నోటిఫికేషన్ శబ్దం వస్తే చాలు ఆ పని ఆపేసి రిప్లై ఇస్తాడు. ఇవ్వకపోతే ఏవరేమనుకుంటారోననే ఆందోళనే దీనికి కారణం. ఒకసారి వాష్‌రూమ్‌లో ఉన్నప్పుడు మెసేజ్ వచ్చింది. ఆ శబ్దం విని ఫోన్ తీసుకునే క్రమంలో జారి కింద పడ్డాడు. కాసేపాగి కూడా రిప్లై ఇవ్వొచ్చన్న విషయం కూడా అతడికి తట్టలేదు.

● కొత్తగా సాఫ్ట్‌వేర్ జాబ్‌లో చేరిన అనూజకు మంచి పేరు తెచ్చుకోవాలని కోరిక. అందుకే బాస్, సహోద్యోగులకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఆఫీస్ వాట్సప్ గ్రూప్‌లో యాక్టివ్‌గా ఉండేది. ఏ టాస్క్ ఇచ్చినా నేనున్నా అంటూ తీసుకునేది. కొన్నాళ్ల తర్వాత తాను తీరికలేని పనిలో ఉన్నా సరే పనులు చెప్పడం మొదలుపెట్టారు. మితిమీరిన ఎవైలబిలిటీ ఇంత చేటు చేస్తుందని అనూజకు ఆలస్యంగా అర్థమైంది.

డ్రగ్స్ కన్నా తక్కువేం కాదు..

- క్రష్ లేదా గర్ల్ ఫ్రెండ్ విషయంలో అబ్బాయిల్లో ఇన్‌స్టంట్ రిప్లయింగ్ మరీ విపరీతానికి చేరుతోంది.
- వెంటనే బదులివ్వాలని చేస్తున్న పని పక్కనపెట్టి మరీ ఫోన్ పట్టుకుని కూర్చుంటున్నారు.
- బదులు రాకపోతే మానసిక ఆందోళనకు గురవుతుంటారు.
- డ్రగ్స్ సమయానికి తీసుకోకపోతే ఎదురయ్యే అనుభవం కన్నా ఇది తక్కువేమీ కాదు.
- ఈ అలవాటు క్రమంగా కెరీర్‌ను దెబ్బతీయడమే కాక మానసిక అనారోగ్యానికీ దారితీస్తుంది.
- పైగా ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వెంటనే ప్రతిస్పందించే వారికి కాలగమనంలో అంత విలువా ఉండదు.

మనసు చెదిరి.. కాలం కరిగి..

- కంపల్సివ్ రెస్పాన్సివ్‌నెస్, నోటిఫికేషన్ డ్రివెన్ బిహేవియర్, ఇన్‌స్టంట్ రిప్లయింగ్.. పేరేదైనా ఈ దురలవాటు మానసికంగా చేటు చేస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.
- ముఖ్యంగా అప్పటికే మనం చేస్తున్న పని ఆగిపోతూ సాగడంతో ఫలితం అనుకున్నంత ప్రభావవంతంగా ఉండదు.
- మెదడులో ఆలోచనలు ఎప్పుడూ ఆ నోటిఫికేషన్ చుట్టే తిరుగుతుండటంతో కుదురుగా కూర్చోలేని స్థాయికి చేరిపోతాం.
- క్రమంగా చేతిలో కాలం కరిగిపోతుంది.
- మన ఎవైలబిలిటీ ఎదుటివారికి అలుసుగా మారి బంధాలు బీటలు వారుతాయి.
- ఆఖరికి ఒత్తిడి, కంగారు, అభద్రతా భావం వంటి సమస్యలు ఎదురవుతాయి.
- తల్లిదండ్రులు, స్నేహితులతో సరిగ్గా మాట్లాడకపోవడంతో వారి ప్రేమకూ దూరం కావాల్సి వస్తుంది.
- ఇన్‌స్టంట్ మెసేజింగ్ చూడ్డానికి నిమిషాల వ్యవహారంగా కనిపిస్తున్నా.. ఒక దశకు వచ్చేసరికి సరిదిద్దుకోలేని సమస్యగా మారిపోతుంది.

ఇలా ప్రయత్నిద్దాం..

- రోజుకు కొద్ది సమయాన్ని రిప్లైలకు కేటాయించాలి.
- ఆఫీస్ బాస్, కొద్ది మంది కుటుంబ సభ్యుల మెసేజ్‌లకు నోటిఫికేషన్ వచ్చే సెట్టింగ్స్ ప్రయత్నించవచ్చు.
- మెసేజ్ నోటిఫికేషన్ శబ్దం, ఫోన్ లైట్ మన మెదడులో డోపమైన్‌ను పెంచుతాయి. ఇది రిప్లై ఇచ్చేలా ఉత్సాహపరుస్తుంది.
- అందుకే ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టుకుంటే క్రమంగా మెదడు అలవాటు పడుతుంది.
- ఇంతకు ముందు వెంటనే రిప్లై ఇచ్చేవారు.. ఇప్పుడేంటి ఇలా అని కొందరు అడగవచ్చు.
- దానికి అవసరమైతే సమాధానం ఇవ్వకుండా కాస్త బిజీగా ఉంటున్నానని చెప్పవచ్చు.
- లేదంటే కాల్ యు లేటర్, ఐయామ్ బిజీ.. లాంటి మెసేజ్‌లు ఆటోమేటిక్‌గా వెళ్లేలా ఫీచర్ ఎనేబుల్ చేసుకోవచ్చు.

- ఈనాడు, ఆంధ్రప్రదేశ్ డెస్క్

హత్యాయత్నం కేసులో వంశీకి.. అరెస్టు నుంచి ఉపశమనం

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరంలోని మాచవరం పోలీసులు నమోదు చేసిన కేసులో వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు వంశీని అరెస్ట్ చేయొద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. బెయిల్ పిటిషన్‌పై సంక్రాంతి సెలవుల అనంతరం విచారించనున్నట్లు పేర్కొంటూ విచారణను వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు శుక్రవారం ఈ ఉత్తర్వులిచ్చారు. తనపై దాడికి పాల్పడ్డారంటూ సునీల్ అనే వ్యక్తి ఫిర్యాదు ఆధారంగా వంశీ తదితరులపై హత్యాయత్నం, వివిధ సెక్షన్ల కింద మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం వంశీ హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం నాటి విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది సత్యశ్రీ వాదనలు వినిపించారు. అయితే, పిటిషనర్‌పై మొత్తం 19 కేసులున్నాయని, ఆ వివరాలతో బెయిల్ పిటిషన్ వేయలేదని ఏపీపీ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. న్యాయమూర్తి స్పందిస్తూ ఘటన జరిగిన 16 నెలల తర్వాత కేసు పెట్టడాన్ని గుర్తుచేశారు. ముందస్తు బెయిల్‌పై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు సమయం లేదంటూ.. తదుపరి విచారణ వరకు పిటిషనర్‌ను అరెస్ట్ చేయొద్దని పోలీసులను ఆదేశించారు.

కాకినాడ ఐఐఎఫ్‌టీకి రూ.57.10 కోట్లు విడుదల

ఈనాడు, అమరావతి: కాకినాడలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.57.10 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని ఐఐఎఫ్‌టీ బ్యాంకు ఖాతాకు బదిలీ చేయాలని పేర్కొంది.

పెద్ద చేపలపై నిఘా పెంచాం

- బినామీల గుట్టువిప్పేందుకు కృత్రిమ మేధ టూల్స్ వినియోగం
- అవినీతి, అక్రమాస్తుల కేసు నమోదైన మూడేళ్లలో శిక్షలు పడేలా చేస్తాం
- ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్

ఈనాడు, అమరావతి: 'వివిధ ప్రభుత్వశాఖల్లో తీవ్ర అవినీతిపరులైన కొన్ని పెద్ద చేపలపై నిఘా పెంచాం. ఈ ఏడాది అక్రమాస్తుల కేసులు భారీగా నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాం' అని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్ తెలిపారు. గత సంవత్సరం అక్రమాస్తుల కేసులు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ ఏడాది వాటిని మరింత పెంచుతామన్నారు. కొందరు బినామీల పేరిట అక్రమాస్తులు కూడబెడుతున్నారని, వారి గుట్టు విప్పేందుకు త్వరలో కృత్రిమమేధ (ఏఐ) టూల్స్ వినియోగిస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సమాచారం, బ్యాంకు లావాదేవీల వివరాలు విశ్లేషించి బినామీ సంబంధాలను వెలికితీస్తామని అన్నారు. విజయవాడలోని ఏసీబీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతేడాది ఏసీబీ పనితీరు, ఈ సంవత్సరం లక్ష్యాలను వివరించారు. 'ఏసీబీ కేసుల్లో విచారణ పూర్తయ్యి శిక్ష పడేసరికి 10-12 ఏళ్లు పడుతోంది. ఇకపై మూడేళ్లలో విచారణ పూర్తిచేయించి శిక్షలు పడేలా చేయాలనేది లక్ష్యం. అందుకు తగినట్లు సిద్ధమవుతున్నాం' అని వివరించారు. ఇతర ప్రధానాంశాలివీ.

★ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా కూడా ఏసీబీకి ఫిర్యాదు చేసే వ్యవస్థను త్వరలో అందుబాటులోకి తెస్తాం. వివిధ శాఖల్లో అవినీతిపై ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వస్తున్న ఫిర్యాదులు ఏసీబీకి చేరుతున్నాయి. వాటి ఆధారంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారిని నియమించాం.

★ ఏసీబీ కేసుల్లో కనీసం 75% మేర శిక్షలు పడాలనేది లక్ష్యం. అంతకుముందుతో పోలిస్తే గతేడాది శిక్షల శాతం పెరిగింది. మొత్తం 36 కేసుల్లో విచారణ పూర్తికాగా.. 12 కేసుల్లో (46%) శిక్షలు పడ్డాయి. ఏసీబీలో ఉండాల్సిన సిబ్బందిలో 55-60% మందే ఉన్నారు. సిబ్బందిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరాం.

ట్రాప్ కేసుల్లో ఎక్కువమంది రెవెన్యూ శాఖ ఉద్యోగులే

★ గతేడాది మొత్తం 69 ట్రాప్ కేసులు (లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం) నమోదు చేయగా.. అందులో 19 కేసుల్లో (25.73%) నిందితులు రెవెన్యూశాఖ ఉద్యోగులే ఉన్నారు. పాస్‌బుక్కులు, మ్యుటేషన్లు, కౌలు కోసం లంచాలు తీసుకుంటూ వీరు పట్టుబడ్డారు.

★ రెవెన్యూ తర్వాత అత్యధికంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉద్యోగులపై 5 ట్రాప్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత స్థానాల్లో హోమ్, ఫైనాన్స్ శాఖలున్నాయి.

★ లంచం తీసుకున్న వారిపై, అవినీతి అధికారులపై ఏసీబీకి టోల్‌ఫ్రీ నంబర్: 1064 లేదా 9440440057 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటాం.

గతేడాది ఏసీబీ నమోదుచేసిన కేసులు	
ట్రాప్ కేసులు	69
అక్రమాస్తుల కేసులు	8
నేరపూరిత దుష్ప్రవర్తన	7
రెగ్యులర్ ఎంక్వైరీస్	19
ఆకస్మిక తనిఖీలు	12
మొత్తం	115

బీసీల భద్రతకు చట్టం చేయడం హర్షణీయం

విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల భద్రతకు రక్షణ చట్టాన్ని తీసుకురావడం హర్షణీయమని అఖిల భారత వెనుకబడిన తరగతుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. కొన్నేళ్లుగా బీసీలకు జరుగుతున్న అన్యాయానికి అడ్డుకట్ట వేయడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టం ప్రధాన ఉద్దేశం మానవ హక్కుల్ని కాపాడడమేనని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని, ఇందుకోసం తమిళనాడు తరహాలో చట్టం చేయాలని ఆయన సూచించారు.

8న విజయవాడలో బీసీ ఉద్యోగుల సభ: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ.. రెండు తెలుగు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల సభను ఈ నెల 8న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు బీసీ ఐకాస ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు హాజరవుతారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్‌ప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని తీర్పునిచ్చింది. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నాయి' అని మండిపడ్డారు.

ఒప్పంద పత్రాలను చూపుతున్న క్యూపీఆర్ఐ ముఖ్య ప్రతినిధి అపర్ణ, ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ చంద్రశేఖర్. చిత్రంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి తదితరులు

వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు నిలువరించే వ్యూహం

క్యూపీఆర్ఐ సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఒప్పందం

ఈనాడు, అమరావతి: వైద్య విద్యార్థుల్లో ఒత్తిడి, ఆత్మహత్యలు తగ్గించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు మానసిక వికాసం దిశగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం.. క్యూపీఆర్ఐ సంస్థతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి, క్యూపీఆర్ఐ ముఖ్య ప్రతినిధి, ప్రవాసాంధ్రురాలు..డాక్టర్ అపర్ణ ఉప్పల పాల్గొన్నారు. తొలి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు, వైద్య విద్య బోధకులకు ఎంపిక చేసిన తేదీల్లో ఈ శిక్షణ ఇస్తారు. ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ క్యూపీఆర్ఐ సంస్థతో ఒప్పందం ఐదేళ్లు కొనసాగుతుందన్నారు.

రెండు విమానాల అత్యవసర ల్యాండింగ్

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం రెండు విమానాలు అత్యవసరంగా ల్యాండయ్యాయి. హైదరాబాద్ విమానాశ్రయంలో ఉదయం ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో పలు విమానాలను దారి మళ్లించారు. దిల్లీ, ముంబయి నుంచి వచ్చిన ఇండిగో సంస్థకు చెందిన రెండు విమానాలను స్థానిక విమానాశ్రయంలో ఉదయం 9 గంటల సమయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించారు. గంటసేపటి తర్వాత అవి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్లాయి.

మారిషస్ అధ్యక్షుడి రాకతో ప్రత్యేక బందోబస్తు

దేవస్థానం, పోలీసు అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఈనెల 5న దుర్గమ్మ దర్శనానికి మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ రానున్న నేపథ్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శీనానాయక్ తెలిపారు. ఇంద్రకీలాద్రిపై మహామండపం నాలుగో అంతస్తులోని ఈవో కార్యాలయంలో ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం, ఏడీసీపీ రామకృష్ణలతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. రాష్ట్ర పర్యటనలో భాగంగా దుర్గమ్మను దర్శించుకునేందుకు వస్తున్నారని చెప్పారు. విదేశీ అతిథి కావడంతో వారి వాహనాల పార్కింగ్, దర్శనం అన్ని నిర్ణీత సమయంలో ప్రొటోకాల్ పాటించాలన్నారు. రెవెన్యూ, పోలీసు, కార్పొరేషన్, దేవస్థానం అధికారులు వారికి కేటాయించిన విధుల్లో అలసత్వం లేకుండా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీలు దుర్గారావు, రామచంద్రరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిపై అఘాయిత్యం.. యువకుడికి 20 ఏళ్ల జైలు

విజయవాడ(భవానీపురం), న్యూస్‌టుడే: చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన యువకుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి... భవానీపురం ప్రాంతంలో చిన్నారి (5) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటుంది. 2024న 9 సెప్టెంబరు రాత్రి ఇంటి పైభాగంలోకి వెళ్లింది. అదే సమయంలో బంధువు షేక్ ఖాసీం(24) చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఇంటి దిగువున వదిలి వెళ్లిపోయాడు. చిన్నారి ఏడుస్తుండడంతో తల్లి అడగ్గా.. జరిగిన విషయాన్ని చెప్పింది. దీంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. విచారించిన పోలీసులు అదే నెలలో ఖాసీంను అరెస్టు చేసి.. ఆధారాలను కోర్టు ముందు ఉంచారు. 11 మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి వేల్పుల భవానీ తీర్పు చెప్పారు. బాధిత బాలికకు రూ.5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీని ఆదేశించారు.

మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితులకు కోర్టు రిమాండ్ పొడిగించింది. శుక్రవారంతో నిందితులకు రిమాండ్ ముగియనుండటంతో న్యాయస్థానంలో హాజరుపరిచారు. విజయవాడ, గుంటూరు కారాగారాల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న నిందితులను శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టుకు తీసుకొచ్చారు. ఈనెల 16 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులిచ్చారు. అనంతరం నిందితులను కారాగారాలకు తరలించారు. బెయిల్‌పై విడుదలైన బాలాజీ గోవిందప్ప, మిథున్‌రెడ్డి కోర్టుకు హాజరుకాలేదు. వారి తరఫున న్యాయవాదులు గైర్హాజరు పిటిషన్ వేశారు. చాణక్య రిమాండ్ గడువు పెంపునకు ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన మెమోలో రెండు పేరాలపై అతని తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటిని రికార్డు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు.

● తాను చాలా రోజులుగా జైలు ఆహారం తింటున్నాననీ, సరిగా పడడం లేదనీ.. ఇంటి నుంచి భోజనం తెప్పించుకునేందుకు అనుమతి కావాలని చాణక్య కోర్టును కోరారు. పిటిషన్ దాఖలు చేసుకోవాలని కోర్టు సూచించింది. ● తనకు ఉబ్బసం ఉందని.. తాగేందుకు వేడి నీటిని అందజేసేలా ఆదేశాలివ్వాలని అనిల్ చోక్రా కోర్టును కోరారు. పిటిషన్ దాఖలు చేసుకోవాలని న్యాయాధికారి సూచించారు. ● మరోవైపు సిట్ అధికారులు సీజ్ చేసిన తమ వాహనాన్ని తిరిగి ఇప్పించాలని కోరుతూ ఇస్పాత్ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఇటీవల వాహనాన్ని తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది. వాహనదారుడు రూ.10 లక్షలు పూచీకత్తు మరొక వ్యక్తి రూ.లక్ష పూచీకత్తు సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది.

మావోయిస్టులపై బీజాపూర్ పోలీసుల పీటీ వారెంట్ దాఖలు

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరంలో అరెస్టు అయి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న నలుగురు మావోయిస్టుల కోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. శుక్రవారం బీజాపూర్ నుంచి వచ్చిన పోలీసులు.. విజయవాడలోని కోర్టులో వారెంట్ ఫైల్ చేశారు. అక్కడి కేసుల్లో పటమట పోలీసులు అరెస్టు చేసిన రంగు, మనీలా, మదన్, మంగి నిందితులుగా ఉన్నారు.

ఒక పైసా నుంచి 20 రూపాయల వరకు..

పుస్తక మహోత్సవంలో ఆకర్షణగా నిలిచిన నాణేల స్టాల్

సేకరించిన వాటితో హేమంత్

అరుదైన నాణేలు... కరెన్సీ నోట్లు...

విజయవాడ నగరానికి చెందిన హేమంత్ అరుదైన నాణేలు, కరెన్సీ నోట్లు, విదేశీ కరెన్సీ, ఫ్యాన్సీ నంబర్ల కరెన్సీ సేకరించి పుస్తక మహోత్సవంలో స్టాల్‌లో ప్రదర్శనకు ఉంచారు. ఆసక్తి ఉన్న ఆయా నాణేలని, కరెన్సీని కొనుగోలు చేసుకోవచ్చు. ఒక పైసా నాణెం నుంచి 20 రూపాయల నాణేలను ఒక బోర్డు మీద ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. దీంతో పుస్తక మహోత్సవంలో ఈ స్టాల్ కాస్తంత ఆకర్షణీయంగా మారింది.

- ఈనాడు, అమరావతి

రాయితీపై మురుగు శుద్ధి వాహనాలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : సఫాయి కర్మచారిలకు రాయితీపై ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. పథకం కింద మురుగు శుద్ధి (సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్) వాహనాలు మంజూరు చేయడానికి దరఖాస్తుల గడువును ఈనెల 10వ తేదీ వరకు పొడిగించినట్టు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ షేక్ షాహిద్ బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క వాహనం విలువ రూ.31,67,326 ఉంటుంది. ఇందులో రూ.14,16,831.50లు రాయితీగా వస్తుంది, మిగతా రూ.17,50,494.50లు ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. రుణంగా పొందవచ్చన్నారు. అయిదుగురు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడాలి. దరఖాస్తులను నేరుగా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలి. ఇతర వివరాలకు చరవాణి నంబరు 96520 57244లో సంప్రదించాలని ఆయన సూచించారు.

సమాజంపై సంధించిన అస్త్రాలే 'సత్యాన్వేషణ'

'సత్యాన్వేషణ' వ్యాస సంపుటిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, రచయిత బండారు రాధాకృష్ణ తదితరులు

పటమట, న్యూస్‌టుడే: సీనియర్ పాత్రికేయుడు, కాలమిస్టు బండారు రాధాకృష్ణ అక్షరాలు సమాజంపై సంధించిన అస్త్రశస్త్రాలని అవనిగడ్డ ఎమ్మెల్యే, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బండారు రాధాకృష్ణ రచించిన 'సత్యాన్వేషణ' వ్యాస సంపుటిని శుక్రవారం బెంజ్ సర్కిల్ సమీపంలోని సర్వోత్తమ గ్రంథాలయ భవనంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాత్రికేయుడికి తప్పనిసరిగా ప్రశ్నించే గుణం ఉండాలన్నారు. రాధాకృష్ణ పాత్రికేయుడిగా సుదీర్ఘకాలం సమాజాన్ని లోతుగా పరిశీలిస్తూ.. వ్యాసాలు రాస్తున్నారని గుర్తు చేశారు. నేటి ప్రజాస్వామ్యం క్రమంగా ధనస్వామ్యంగా మారిపోతోందని, అనేక సందర్భాల్లో అవినీతి రాజ్యమేలుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు సంపుటిని సమీక్షిస్తూ, రాధాకృష్ణ వ్యాసాలు సరళ శైలిలో ఉంటూ.. లోతైన ఆలోచనలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. గతంలో ఆయన వందలాది వ్యాసాలు రాయగా, వాటిలో ఎంపిక చేసిన 50 వ్యాసాలు 'సత్యాన్వేషణ' పేరుతో సంపుటిగా వెలువరించినట్లు తెలిపారు. తన రచనలకు ప్రేరణనిచ్చిన అంశాలను రచయిత వివరించారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు సభకు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి జీవీ పూర్ణచందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆకాశవాణి-దూరదర్శన్ విశ్రాంత సంచాలకుడు గుత్తికొండ కొండలరావు, సంపాదకుడు కలిమిశ్రీ, సర్వోత్తమ గ్రంథాలయ కార్యదర్శి రావి శారద పాల్గొన్నారు.

తొలుత అండాల దానం.. ఆనక కమీషన్‌కు మధ్యవర్తిత్వం

ఈనాడు, అమరావతి

నిందితురాలు సరోజిని విచారణలో వెలుగులోకి..

పిల్లల విక్రయాల కేసులో కస్టడీకి

తొలుత సరోజిని ఫెర్టిలిటీ సెంటర్లలో అండాలను దానం చేసేది. పరిచయాలు పెరగడంతో కమీషన్ల కోసం ఎగ్ డోనార్స్, సంతాన సాఫల్య కేంద్రాల నడుమ మధ్యవర్తి అవతారం ఎత్తింది. తర్వాత సంతానం లేని వారిని గుర్తించి డబ్బులు తీసుకుని పిల్లల్ని అప్పజెప్పేది. పిల్లల విక్రయాల కేసులో నిందితుల నుంచి అసలు విషయాలు రాబట్టే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. కోర్టు ఆదేశాలతో నిందితులు సరోజిని, బర్తిలను భవానీపురం పోలీసులు ఏడు రోజుల కస్టడీలో భాగంగా శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 9వ తేదీ వరకు నిందితులను విచారించనున్నారు. వీరిపై భవానీపురం స్టేషన్‌తో పాటు మహిళా స్టేషన్, నున్న, రెండో పట్టణ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. దీంతో నున్న, రెండో పట్టణ పోలీసులు కూడా విచారించారు. ఈ సందర్భంగా నిందితులు పలు అంశాలను వెల్లడించినట్లు తెలిసింది.

ఆదాయం కోసం అడ్డదారులు: హైదరాబాద్‌లోని పలు సంతాన సాఫల్య కేంద్రాలకు వెళ్లి ప్రధాన నిందితురాలు సరోజిని అండాలను దానం చేసేది. దీనికి గాను కేంద్రాల నిర్వాహకులు డబ్బులు ఇచ్చేవారు. పరిచయాలు విస్తృతంగా పెరగడంతో అండాలను దానం చేసేందుకు ఆసక్తి చూపించే వారిని గుర్తించి ఫెర్టిలిటీ కేంద్రాలకు తీసుకెళ్లే అవతారం ఎత్తింది. దీనికిగాను ఆమెకు రూ.25వేలు వరకు ముట్టేది. ఇలా అన్ని విధాలా ఆదాయం వస్తున్న సమయంలో పిల్లల విక్రయ ముఠా పరిచయమైంది. ఇదే సమయంలో సంతానం లేని పలువురు దంపతులు పెంచుకునేందుకు తమకు పిల్లలు కావాలని సరోజినిని అడుగుతుండడంతో ఆమె ముఠాలతో పూర్తి స్థాయిలో సంబంధాలు పెట్టుకుని పిల్లల్ని తెప్పించి విక్రయించేది. ఒక్కో శిశువు అమ్మకంలో ఆమెకు రూ.50వేలు వరకు మిగిలేదని పోలీసుల విచారణలో వెల్లడించింది. పిల్లల ముఠాతో తనకు సంబంధం లేదని బర్తి చెప్పినట్లు సమాచారం. సహాయంగా రమ్మని కోరితేనే తాను దిల్లీ నుంచి విజయవాడ వచ్చానని, రూ.5వేలకు ఆశపడి వచ్చి కేసులో ఇరుక్కున్నానని అన్నట్లు తెలిసింది.

దుర్గగుడికి విద్యుత్తు నిలిపివేత ఉదంతంలో డీఈఈపై చర్య

సీపీడీసీఎల్ కార్యాలయానికి సరెండర్ చేసిన ఎస్ఈ

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: దుర్గగుడికి విద్యుత్తు సరఫరా నిలిపివేత ఘటనపై విద్యుత్తు శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. కనెక్షన్‌ను తొలగించిన విద్యుత్తు డీఈఈ ఎంవీవీ రామకృష్ణను సీపీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్‌కు సరెండర్ చేస్తూ ఎస్ఈ ఉత్తర్వులిచ్చారు. ఉన్నతాధికారులకు కనీస సమాచారం ఇవ్వకుండానే విద్యుత్తు సరఫరా ఆపేశారనే కారణంతో ఆయనపై అధికారులు చర్యలు తీసుకున్నారు. దుర్గగుడికి విద్యుత్తు సరఫరా నిలిపివేత ఘటన రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపగా.. అనంతర పరిస్థితులపై ఇరుశాఖల అధికారులు పలుమార్లు సమావేశమయ్యారు. మంత్రులు సైతం దీనిలో జోక్యం చేసుకుని విద్యుత్తు బకాయిలపై ఒక నిర్ణయం తీసుకునేలా సమాలోచనలు జరిపారు. సరఫరా నిలిపివేతకు కారకులెవరో తేల్చాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై విచారణ జరిపి... డీఈఈ రామకృష్ణ కారకులని తేల్చారు. దీంతో అతడిని కార్పొరేట్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

వివాదాస్పద వైఖరి... డీఈఈ వ్యవహారశైలి ఆది నుంచి వివాదాస్పదమేనని వినిపిస్తోంది. ఆటోనగర్ ఏఈగా విధులు నిర్వహించే సమయంలో సామగ్రి మాయం ఘటనపై ఆయనను అప్పటి గుణదల డీఈగా పని చేసిన శివప్రసాద్‌రెడ్డి సస్పెండ్ చేశారు. దసరా ఉత్సవాల్లో ఇతని వ్యవహారశైలిపై కలెక్టర్ లక్ష్మీశ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్తు శాఖ ఖాళీ స్థలంలో పార్కింగ్ ఏర్పాట్లకు ఆయన అంగీకరించకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గగుడి విద్యుత్తు బకాయిల చెల్లింపుపై ఆలయ అధికారులతో ఆయనే చర్చించారు. పలుమార్లు నోటీసులు జారీ చేశారు. జరిగిన వ్యవహారానికి ఆయనే బాధ్యుడని అధికారులు తేల్చారు.

ఆవకాయ్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

8 నుంచి 10 వరకు నిర్వహణ

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ నెల 8వ తేదీ నుంచి 10 వరకు నిర్వహించే అమరావతి అవకాయ్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. సినిమా, సంస్కృతి, సాహిత్య ఉత్సవాలకు సమన్వయ శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. నగరంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం సన్నద్ధతా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నగరంలోని పున్నమి ఘాట్, భవానీ ద్వీపం (ఐల్యాండ్)లో నిర్వహించే ఉత్సవాలకు ప్రవేశం ఉచితమన్నారు. సందర్శకుల నమోదు, సీటింగ్ ఏర్పాట్లు, భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక, వేదికల వద్ద ఏర్పాట్లు తదితరాలపై చర్చించారు. 8న ఉత్సవాల ప్రారంభోత్సవ ఊరేగింపు మొదలు, పదో తేదీ సాయంత్రం జావేద్ అలీ సంగీత కచేరీ వరకు వివిధ కార్యక్రమాల షెడ్యూల్‌ను పరిశీలించారు. ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబు, ప్రముఖుల సందర్శన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. జేసీ ఎస్.ఇలక్కియా, టీమ్ వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీసీపీ షేక్ షెరీన్ బేగం, అదనపు డీసీపీ జి.రామకృష్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి ఎ.శిల్ప, ఏడీసీ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పట్టాలపై మంచు.. పట్టకుంటే ముంచు

గత వారం రోజులుగా నిత్యం తెల్లవారుజామున పొగ మంచు నగరాన్ని కమ్మేస్తోంది. ఉదయం 8గంటలైనా దారి కనిపించని పరిస్థితి. రామవరప్పాడు రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు, కూలీలు రైల్వే ట్రాక్ దాటుకుని వెళ్తుంటారు. మంచు తెరల మధ్య రైలు వస్తున్నా కనిపించని పరిస్థితి. మంచు కురిసే వేళ అప్రమత్తంగా లేకుంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.
-ఈనాడు, అమరావతి

అమరావతిలో గణతంత్ర దినోత్సవం

ఈనాడు, అమరావతి: నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి ఏర్పాటైన తర్వాత రాజధాని వేదికగా తొలిసారిగా ఈ వేడుక నిర్వహించనున్నారు. కొండమరాజుపాలెం పరిధిలో హైకోర్టుకు వెళ్లే దారిలో మంత్రుల నివాసాల ఎదురుగా ఉన్న స్థలాన్ని దీనికోసం ఎంపిక చేసి యంత్రాలతో చదును చేస్తున్నారు. పార్కింగ్‌కు వీవీఐపీల వాహనాలకు ఒక ఎకరం, వీఐపీల వాహనాలకు నాలుగు ఎకరాలు కేటాయించారు. మైదానంలో చుట్టూ కవాతు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వేదికకు మూడువైపులా ప్రజలు కూర్చొని వీక్షించేలా సభా వేదిక నిర్మిస్తారు. గణతంత్ర వేడుకలకు గవర్నరు, ముఖ్యమంత్రి, డీజీపీ, వీవీఐపీలు, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు పాల్గొంటున్నందున సభావేదిక, శకటాల ప్రదర్శన, వాహనాల పార్కింగ్ తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

కళ తెస్తామన్నారు.. కన్నీళ్లు మిగిల్చారు..!

☆ రూ.4.2 కోట్ల ప్రజాధనం బూడిదలో పోసినట్లే
☆ వైకాపా సర్కారు నిర్వాకంతో తప్పిన జలకళ

‘మెట్ట ప్రాంత సాగుకు కళ తెస్తాం.. ఉచితంగా బోర్లు వేసి మోటార్లు బిగించి రైతులకు దన్నుగా ఉంటామని చెప్పిన వైకాపా సర్కారు.. ఊరించి.. ఉసూరుమనిపించింది. కొంతమేర బోర్లు వేసినా మోటార్లు బిగించకపోవడంతో అవి ఎందుకూ పనికిరాకుండా పోయాయి. రూ.కోట్ల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరైంది.’

2,548 బోర్లకు 106 మోటార్లేనా?..

ఇదండీ లెక్క..
★ జలకళకు వచ్చిన దరఖాస్తులు: 5,748
★ కేటాయించిన నిధులు: రూ.21.8 కోట్లు
★ మంజూరైన బోర్లు: 3,580
★ ఏర్పాటు చేసిన బోర్లు: 2,548
★ వీటిలో మోటార్లు బిగించినవి: 106
★ ఖర్చు చేసిన నిధులు: రూ.4.22 కోట్లు

✪ జిల్లాలో ఎక్కువ భాగం బోర్లపై ఆధారపడి సాగు చేస్తున్నారు. 2020లో జలకళ ద్వారా బోర్లు వేసి, మోటార్లు బిగించి.. ఏకంగా విద్యుత్తు సర్వీసులు సైతం ఉచితంగా ఇస్తామని వైకాపా సర్కారు ప్రకటించింది. 2.5 ఎకరాల నుంచి 5 ఎకరాలున్న వారికి పథకం వర్తింపజేస్తామని చెప్పుకొచ్చారు. ✪ కనీసం బోర్లు, మోటార్లన్నా బిగించారా అంటే అదీ పూర్తిగా చేయలేదు. 5 ఎకరాలు మించిన పెద్ద రైతులకు వేగంగా బోర్లు వేసి సన్నకారు రైతులను అవస్థలు పెట్టారు. ✪ 2,548 బోర్లు వేసినా వాటిలో కేవలం 106 బోర్లకే మోటార్లు బిగించారు. తర్వాత విద్యుత్తు సర్వీసుల బాధ్యత రైతులదే అని మాట

నంది గామ, మైలవరం, చందర్లపాడు, తిరువూరు, ఏ.కొండూరు మండలాల్లో చాలా మంది మోటార్లు, విద్యుత్తు సర్వీసులు రప్పించుకునే స్థోమత లేక బోర్లను నిరుపయోగంగా మిగిల్చారు. ✪ బోర్లు, మోటార్లు వేసినందుకు రూ.4.22 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం పూర్తి స్థాయిలో విద్యుత్తు సర్వీసులు ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా మారాయి. కనీసం ముందుచూపు లేకుండా రూ.కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారు.

మార్చారు. దీంతో 368 మంది రైతులు సొంత నిధులతో సర్వీసులు తెప్పించుకుని ఆర్థికంగా చితికిపోయారు. ✪ బోర్లు, మోటార్లు, పంపుసెట్లు తదితర పనులు చేపట్టిన గుత్తేదారులకు సైతం రూ.కోట్లలో బకాయిలున్నాయి. ఇప్పటికీ కొందరు గుత్తేదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ✪ కూటమి ప్రభుత్వం కొలువుదీరాక.. ఎన్టీఆర్ జలసిరిగా మారుస్తున్నట్లు ప్రకటించింది. వచ్చే ఏప్రిల్ నుంచి పట్టాలెక్కించనుంది. జలసిరి పథకం మార్గదర్శకాలు, దరఖాస్తు విధానంపై స్పష్టత రావాల్సి ఉందని డ్వామా డీపీ రాము తెలిపారు.
- ఈనాడు, అమరావతి

పుస్తక వేదిక.. పాఠక వేడుక

36వ ప్రదర్శనను ప్రారంభించిన జస్టిస్ శ్రీనరసింహ ★ స్టేడియంలో కొలువుదీరిన 309 స్టాళ్లు

ఈనాడు, అమరావతి- న్యూస్‌టుడే, విజయవాడ సాంస్కృతికం

విద్యుత్తు వెలుగుల్లో ప్రాంగణం

36వ విజయవాడ పుస్తక మహోత్సవం శుక్రవారం ఘనంగా ఆరంభమైంది. ఈనెల 12వ తేదీ వరకు నగరంలోని ఇందిరాగాంధీ మైదానంలో ప్రదర్శన కొనసాగుతుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ ముఖ్యఅతిథిగా హాజరై ప్రదర్శనను శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా.. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, సీపీఐ జాతీయ నేత నారాయణ తదితరులు హాజరయ్యారు. మొదటి రోజు.. స్టాళ్లలో పుస్తకాలను సర్దుకోవడానికే సాయంత్రం వరకూ సమయం పట్టింది. శని, ఆదివారాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచే పుస్తక మహోత్సవ ప్రాంగణం తెరుచుకోనుంది. రాత్రి 9 గంటల వరకూ కొనసాగుతుంది. * పుస్తక మహోత్సవానికి హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పుస్తక పఠనాసక్తి పెరుగుతోందన్నారు. గత మూడున్నర దశాబ్దాలుగా పుస్తక మహోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించడంలో వీబీఎఫ్ఎస్ ప్రతినిధుల కృషి అమోఘమని కొనియాడారు. ✦ ఈ ఏడాది ప్రదర్శన కోసం ఎనిమిది లక్షల మందికి పైగా పుస్తకప్రియులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని.. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం(వీబీఎఫ్ఎస్) సమన్వయకర్త ఎమెస్కో విజయకుమార్ తెలిపారు. ✦ 1989 నుంచి మూడున్నర దశాబ్దాలకు పైగా పుస్తక మహోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించడానికి.. ప్రచురణ కర్తలు, పాఠకుల ప్రోత్సాహమే కారణమని.. వీబీఎఫ్ఎస్ కార్యదర్శి కె.లక్ష్మయ్య పేర్కొన్నారు. ✦ పుస్తక ప్రదర్శనకు ఈసారి గతంలో కంటే మరింత ఎక్కువ స్పందన ఉంటుందని.. వీబీఎఫ్ఎస్ అధ్యక్షుడు టి.మనోహర్‌నాయుడు తెలిపారు. హైదరాబాద్ పుస్తక ప్రదర్శనకు వచ్చిన స్పందన చూస్తే.. ఈసారి ఇక్కడ భారీగా పుస్తక ప్రియులు వస్తారనే అంచనా వేస్తున్నామన్నారు.

హాజరైన పుస్తకప్రియులు

ఎన్నెన్నో పుస్తకాలు: కొలువుదీరిన స్టాళ్లు



పుస్తక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ



పుస్తకాన్ని పరిశీలిస్తున్న జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ

పుస్తక మహోత్సవంలో 'ఈనాడు'

బి.వి.పట్టాభిరామ్ సాహిత్య వేదిక
✦ సాయంత్రం 5 గంటలకు మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'మనుస్మృతిలో ఏముంది' పుస్తక ఆవిష్కరణ. ✦ 5:45 గంటలకు సూరవరపు విమల సంస్మరణ సభ. ✦ 6 గంటలకు 'పాతికేళ్ల ప్రచురణ రంగం' అంశంపై చర్చా గోష్ఠి సభ.

జయంత్ నార్లికర్ ప్రతిభావేదిక
✦ సీనియర్ విభాగాల్లో విద్యార్థులకు సాయంత్రం 5:30 నుంచి రాత్రి 8 గంటల వరకు పద్యాలు, చిత్రలేఖనం పోటీలు ఉంటాయి.

గొల్లపూడి పచ్చళ్లు.. విదేశాల్లో ఘుమఘుమలు

ఈనాడు, అమరావతి

ప్రతి కుటుంబం నుంచి మహిళా వ్యాపార వేత్త రావాలి’ అన్న సీఎం చంద్రబాబు పిలుపే స్ఫూర్తిగా తీసుకుని ఆమె అడుగులు వేశారు. ఇంటి నుంచి బయటికి రాని పరిస్థితుల నుంచి పచ్చళ్ల వ్యాపారం ఏర్పాటు చేసి విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగారు. గొల్లపూడికి చెందిన సుహాసిని వెలుగు రుణాల చేయూతతో మాంసాహార పచ్చళ్లే తన ప్రత్యేకతగా ముందుకు సాగుతున్నారు.

సుహాసినిది మధ్య తరగతి కుటుంబం. ఇంట్లో ఖర్చులు, జీవనాధారం కోసం రొయ్యల పచ్చడి తయారు చేయడం.. చుట్టుపక్కల వారికి అమ్మకాలు మొదలుపెట్టారు. తీసుకున్న వారి నుంచి బాగున్నాయని అభినందనలు రావడం, మరిన్ని ఆర్డర్లు ఇవ్వడంతో చికెన్, మటన్, చేప పచ్చళ్లు తయారు చేయడం మొదలుపెట్టారు. ★ భర్త, పిల్లల సహకారంతో ఎక్స్‌పోల్లో స్టాళ్లు ఏర్పాటు చేయడం, వాట్సప్ గ్రూపుల ద్వారా ప్రచారం వంటి అనేక పనులు చక్కబెడుతున్నారు. తెలిసినవారు, స్నేహితుల ద్వారా ఈ పచ్చళ్ల రుచులు ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు వ్యాపించాయి. ★ చిత్తూరు, నెల్లూరు, నరసరావుపేట, మహారాష్ట్ర, తమిళనాడు ఇలా అనేక రాష్ట్రాల నుంచి ఆర్డర్లు వస్తున్నాయి. క్రమంగా అమెరికా, యూకే, సౌది వంటి దేశాలకు పంపిస్తున్నారు. విజయవాడ ఉత్సవ్, కలెక్టరేట్ ఆవరణలో తాజాగా వైజాగ్ పారిశ్రామిక సదస్సులో సుహాసిని ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. ★ దీంతో పచ్చళ్లకు మరింత ప్రాచుర్యం వచ్చింది. ప్రస్తుతం నెలకు 200 కేజీలకు పైగా పచ్చళ్లు అమ్ముతున్నారు. వీటితో పాటు ప్రోటీన్ లడ్డూ, పప్పుల పొడి, పల్లీలు, కొబ్బరి, నువ్వులు, కరివేపాకు, మునగాకుతో చేసిన కారప్పొడులు తయారు చేసి విక్రయిస్తున్నారు. ★ ప్రస్తుతం ఏడాదికి రూ.10 లక్షలకు పైగా టర్నోవర్ సాధిస్తున్నారు. సీఎం స్ఫూర్తి, వెలుగు సంఘాల చేయూత, భర్త, పిల్లల ప్రోత్సాహంతోనే ఇవన్నీ చేయగలుగుతున్నానని సుహాసిని చెబుతున్నారు.

స్టాళ్లలో పచ్చళ్లు అమ్ముతున్న సుహాసిని

పీఎన్‌బీఎస్- బెంజ్‌సర్కిల్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలి

✦ బెంజ్ సర్కిల్ నుంచి గోసాల వరకు మరో పైవంతెన అవసరం
✦ ఎన్‌హెచ్65, 216 అభివృద్ధికి త్వరలో రూ.400 కోట్లు మంజూరు
✦ బందరులో ఉమ్మడి జిల్లా ఎన్‌హెచ్ సమీక్షలో ప్రజాప్రతినిధులు

ఈనాడు, అమరావతి, ఈనాడు డిజిటల్, మచిలీపట్నం- న్యూస్‌టుడే, కలెక్టరేట్, బందరు గ్రామీణం

‘విజయవాడ బస్టాండ్-బెంజ్ సర్కిల్, బెంజ్ సర్కిల్-గోసాల వరకు రెండు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించాలి. లేదంటే ఎన్టీఆర్ సర్కిల్, ఆటోనగర్, కానూరు, తాడిగడప, పోరంకి, పెనమలూరు, గంగూరు, గోసాల వరకు వెహికల్ అండర్ పాస్ (వీయూపీ) నిర్మించాలని’ మచిలీపట్నం, విజయవాడ ఎంపీలు బాలశౌరి, కేశినేని శివనాథ్ అధికారులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారుల ప్రగతి తీరుపై శుక్రవారం మచిలీపట్నంలోని ఎంపీ కార్యాలయంలో సమీక్షించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ, డీపీఆర్‌లో అభ్యంతరాలు, తదితర అంశాల్లో సమస్యలపై చర్చించారు. రహదారుల అభివృద్ధికి అధికారులు చేపడుతున్న కార్యాచరణను ప్రజాప్రతినిధులకు వివరించారు.

పోర్టు అనుసంధానానికి భారీగా నిధులు..

✦ మచిలీపట్నం పోర్టు నుంచి ఎన్‌హెచ్ 216, 65 అనుసంధాన రోడ్డు నిర్మాణానికి రూ.400 కోట్లు మంజూరవనున్న నేపథ్యంలో తదుపరి చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రజాప్రతినిధులు సూచించారు. ✦ ఎన్‌హెచ్65ని ఎన్‌హెచ్16కి అనుసంధానిస్తూ తాడిగడప-ఎనికేపాడు వరకు 4 కిమీ, పోరంకి-నిడమానూరు 6 కిమీ, కంకిపాడు-కేసరపల్లి 10 కిమీ అనుసంధాన దారులు కావాలి. దీంతో ట్రాఫిక్ భారం తగ్గి విమానాశ్రయానికి ప్రయాణం సునాయాసం అవుతుందన్నారు.
✦ బందరు పోర్టు నుంచి ఎన్‌హెచ్65, ఎన్‌హెచ్216 వరకు నిర్మించే రహదారిలో పోర్టు నుంచి మాచవరం రైస్‌మిల్ సెంటర్ వరకు 3.7 కిమీ వరకు 4 వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారి, మాచవరం రైస్ మిల్ నుంచి ఎన్‌హెచ్-65 దగ్గర అండర్ పాస్ వరకు 4 కిమీ వరకు ప్రస్తుతం ఉన్న రెండు వరసలను 4 వరసలుగా విస్తరించాలి.
✦ మంగినపూడి తీరం నుంచి మచిలీపట్నం వరకు 8 కిమీ రోడ్డును 4 వరసల రహదారిగా అభివృద్ధి చేయడానికి నివేదికలు సిద్ధం చేయాలి. రెండు రహదారుల్లో అవసరమైనచోట్ల ఆర్వోబీల నిర్మాణానికి నిధుల కోసం ప్రతిపాదనలు రూపొందించాలి.
✦ గుడివాడలో ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ప్రస్తుత ఆర్వోబీ నుంచి 3.2 కిమీ మేర 4 వరుసల దారిని ఎన్‌హెచ్-216తో అనుసంధానం కోసం డివైడర్లు, విద్యుదీకరణ, డ్రెయినేజీ ఏర్పాటుకు ప్రతిపాదించారు.

అధికారులతో చర్చిస్తున్న ఎంపీలు బాలశౌరి, కేశినేని శివనాథ్, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు తదితరులు

ఎన్‌హెచ్65 డీపీఆర్‌లో మార్పులు చేస్తాం...

☆ ఎన్‌హెచ్ 65 డీపీఆర్‌లో ప్రజాప్రతినిధులు అడిగిన మార్పుల గురించి ఉన్నతస్థాయిలో చర్చించి మళ్లీ సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు. గుడివాడ నుంచి కంకిపాడు వరకు 27 కిమీ పొడవున మూడు జాతీయ రహదారులను కలిపేలా రహదారి నిర్మాణం. ☆ గన్నవరం మండలం మర్లపాలెం ఆర్వోబీ దగ్గర అప్రోచ్ రహదారుల నిర్మాణం, విజయవాడ-బందరు రహదారిలో పూర్తిస్థాయిలో లైట్లు ఏర్పాటు ☆ ఒంగోలు- కత్తిపూడి జాతీయ రహదారి పెడన పరిధిలో లోసరి వంతెన నుంచి మచిలీపట్నం సమీపంలోని తాళ్లపాలెం, గిలకలదిండి మీదుగా కోడూరులోని ఉల్లిపాలెం వంతెన వరకు అనుసంధానం. ☆

కృష్ణలంక వద్ద ప్రమాదాలు నివారించాలి...

లక్షకుపైగా జనాభా ఉన్న కృష్ణలంక ప్రాంతంలో తరచూ రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడ దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. బస్టాండ్ నుంచి నిర్మించే కారిడార్‌లో కనకదుర్గ వారధి వద్ద హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా నుంచి వచ్చే వాళ్లకు ఎంట్రీ, ఎగ్జిట్ ఇవ్వాలి.
- కేశినేని శివనాథ్(చిన్ని), విజయవాడ ఎంపీ

రూ.450 కోట్లతో పోర్టు అనుసంధాన దారులు

రూ.450 కోట్లతో పోర్టు అనుసంధాన రోడ్లు, రూ.2 వేల కోట్లతో విజయవాడ-మచిలీపట్నం రహదారి విస్తరణ చేపడుతున్నాం. రూ.25 కోట్లతో గుడివాడలో జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. కత్తిపూడి-ఒంగోలు రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశాం.
- బాలశౌరి, ఎంపీ, మచిలీపట్నం

భూసేకరణ తగ్గుతుంది..: కొల్లు రవీంద్ర, మంత్రి

లోసరి నుంచి కోడూరులోని ఉల్లిపాలెం వరకు 70 కిమీ తీర ప్రాంతాన్ని కలుపుతూ 216 అభివృద్ధి చేస్తే తీర ప్రాంతంలో కరకట్టగా అభివృద్ధి చెందుతుంది. రహదారితో పోర్టు అనుసంధానానికి మొదటగా లీఫ్ ఫ్లైఓవర్ నమూనా ప్రతిపాదించాం. రైతుల కోరిక మేరకు మార్చాం. భూసేకరణ తగ్గుతుంది.

ఎన్‌హెచ్-216పై పెడన వద్ద నిర్మిస్తున్న ఆర్వోబీ నిర్మాణం మార్చికల్లా పూర్తి. కంకిపాడు-గుడివాడ రోడ్డు దుస్థితితో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున నిర్మాణం పూర్తి చేయాలి. ☆ గతిశక్తి పథకం ద్వారా పామర్రు, చల్లపల్లి ప్రాంతాలను జాతీయ రహదారులతో అనుసంధానించాలి. ☆ గుడివాడ నుంచి పామర్రు మీదుగా నిర్మించిన జాతీయ రహదారి-165 చల్లపల్లి వరకు ఎన్‌హెచ్216కు అనుసంధానించాలి. సమీక్షలో ఎమ్మెల్యేలు బుద్ధప్రసాద్, బోడే ప్రసాద్, ఎన్‌హెచ్ ఆర్వో ఆర్కే సింగ్, మోర్త్ ఆర్వో హరికృష్ణ, మోర్త్ పీడీ సాయిశ్రీనివాస్, అమరావతి ఎన్‌హెచ్ పీడీ పార్వతీశం, ఎన్‌హెచ్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ శంకర్‌రెడ్డి, ఈఈ శ్రీనివాస్, డీఆర్వో చంద్రశేఖర్, ఆర్డీవోలు పాల్గొన్నారు.

జోగి భార్య.. కుమారులకు నోటీసులు

ఈనాడు - అమరావతి: మాజీ మంత్రి జోగి రమేష్ సతీమణి, కుమారులకు మాచవరం పోలీసులు నోటీసులు ఇచ్చారు. గత నవంబరులో నకిలీ మద్యం కేసులో జోగి సోదరులను అరెస్టు చేసిన తర్వాత విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలకు తేగా వైకాపా శ్రేణులు వీరంగం సృష్టించాయి. అద్దాలు పగలగొట్టి బీభత్సం సృష్టించాయి. ఈ ఘటనపై అప్పట్లో జోగి రమేష్ భార్య, ఇద్దరు కుమారులు, మరికొందరిపై మాచవరం పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రమేష్ భార్య శకుంతల, కుమారులు రాజీవ్, రోహిత్‌లతోపాటు రాము, శివాజీలకు శుక్రవారం నోటీసులు ఇచ్చారు. ఘటన జరిగిన రోజు వారిని పోలీసులు ఆపే ప్రయత్నం చేసినా ఆగకుండా రచ్చ చేశారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. సాక్షులను బెదిరించకూడదనీ, మరో నేరానికి పాల్పడకూడదనీ, దర్యాప్తు అధికారి పిలిచినప్పుడు విచారణకు రావాలనీ, దర్యాప్తునకు సహకరించాలనీ, రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని నిందితులకు ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ డిప్లొమా ప్రవేశ పరీక్షకు శిక్షణ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఐటీఐ రెండేళ్ల కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా రెండో ఏడాదిలో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఆ పరీక్ష రాసే అభ్యర్థులకు విజయవాడ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) ఈ నెల 5వ తేదీ నుంచి ఫిబ్రవరి నాలుగో తేదీ వరకు శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఎం.కనకారావు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు, జెరాక్స్ కాపీలతో సంప్రదించాలని సూచించారు.

బొంబే డయింగ్
పండుగ ఆఫర్స్
కింగ్ సైజ్ MRP. 2899
క్వీన్ సైజ్ MRP. 2699
సింగిల్ కాట్ MRP. 1499
బెడ్‌షీట్ సెట్స్‌పై
60% డిస్కౌంట్
Raymond / TRIDENT
200 T.C. డబుల్‌కాట్ MRP. 2999
3 సెట్స్ కేవలం రు.3300 లకే
2 ప్యాంట్సు కొనండి
1 ప్యాంటు ఉచితం
మానస బీసెంట్‌రోడ్ 2571497
మానస ఎం.జి. రోడ్ 2497476
మానస గాయత్రినగర్ 2486598
మానస పోరంకి. 2582939
అనూష పటమట 9440137486
సౌమ్య పంటకాలువ రోడ్ 9440609448

దాటలేక దండాలు.. దారిపై గండాలు..

విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిలో స్థానికులు రోడ్డు దాటే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్వహణ సక్రమంగా లేక ఆకతాయిలకు అడ్డాగా మారాయి. కొందరు మద్యం తాగి సీసాలను వాటిపై పడేస్తున్నారు. ఫ్లెక్సీల కారణంగా వాటిపై చీకట్లు అలముకుంటున్నాయి. రాత్రివేళ విద్యుత్తు దీపాలు లేక వాటిపై నుంచి వెళ్లడానికి జంకుతున్నారు. సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉన్నా.. విద్యార్థులు, స్థానికులు డివైడర్‌పై ఉన్న ఇనుప చువ్వల మధ్యలో నుంచి దూరి ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యలకు పరిష్కారం చూపాల్సి ఉంది. - **ఈనాడు, అమరావతి**

చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా..

తెలుగు పండగ ఆరంభం నేడే

ప్రాంగణంలో సరస్వతీ విగ్రహం

ప్రాంగణం: 20 ఎకరాలు
వేదికలు: 5
కార్యక్రమాలు: 3 రోజులు

న్యూస్‌టుడే - గుంటూరు సాంస్కృతికం: తెలుగు వెలుగులకు గుంటూరు నగరం ఏటుకూరురోడ్డులోని సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ముస్తాబైంది. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులపాటు ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించనున్నారు. ఇందుకోసం ఐదు సువిశాల వేదికలను సిద్ధం చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై తెలుగు సంస్కృతి.. సంప్రదాయాలను అనుసరించి లక్ష్మీగణపతి హోమంతో శనివారం ఉదయం 5 గంటల నుంచే కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ✦ తొలిరోజు పద్మావతి వేంకటేశ్వరస్వామి కల్యాణం.. రెండోరోజు శివపార్వతుల కల్యాణం.. మూడోరోజు వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం నిర్వహించనున్నారు. ఇక్కడే విష్ణుసహస్రనామ, హనుమాన్ చాలీసా పారాయణాలు, అన్నమాచార్య సంకీర్తన ఉంటాయి. ✦ ఘంటసాల, ఎస్పీ బాలు కళా వేదికపై పలు రాష్ట్రాల నుంచి వచ్చిన గాయకులు వీనులవిందుగా గానాలాపన చేయనున్నారు. ✦ మూడో వేదికను జానపద కళాప్రదర్శనలకు ఉద్దేశించారు. అంతరించిపోతున్న కళల ప్రదర్శనలు ఉంటాయి. ✦ శ్రీనాథమహాకవి పేరుతో ఏర్పాటు చేసిన వేదికపై సంప్రదాయ సాహిత్యంపై చర్చలు, సెమినార్లు, సుప్రసిద్ధ సాహిత్య ప్రముఖుల ప్రసంగాలు, అవధానాలు ఉంటాయి.

స్మరణ... ✦ ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు సహా ఎన్టీఆర్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ తదితరుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. ✦ వివిధ ద్వారాలకు ధూళిపాళ సీతారామశాస్త్రి లాంటి చలన చిత్ర, నాటక రంగ ప్రముఖుల పేర్లు పెట్టారు.
తెలుగింటి రుచులతో.... తెలుగునాట డొక్కా సీతమ్మ పేరు విననివారుండరు. ఆమె ఔన్నత్యాన్ని తలచుకునేలా వంటశాలకు డొక్కా సీతమ్మ పేరు పెట్టారు.

కళల సమాహారంగా... తెలుగునాట విశేషాదరణ పొందిన, ప్రాచీన కళారూపాల ప్రదర్శనలుంటాయి.
హస్తకళా ప్రదర్శనలు... పుస్తకాల ప్రదర్శనలకు వీలుగా అంగళ్లు ఏర్పాటు చేశారు. వివిధ వస్తువుల విక్రయాలకు మరికొన్ని కేటాయించారు. హస్తకళా ప్రదర్శనల కోసం ఒక వేదిక నిర్మించారు. తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్టు పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ చెప్పారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

కానూరు, న్యూస్‌టుడే : సంక్రాంతి సంబరాల్లో భాగంగా కానూరులోని వీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో 'ఈనాడు' ఈఎఫ్ఎం 91.9 ఆధ్వర్యంలో శుక్రవారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని పండగ విశిష్టత, పర్యావరణ పరిరక్షణపై సందేశాత్మక ముగ్గులు వేసి ఔరా అనిపించారు. తోటి విద్యార్థినులను ప్రోత్సహిస్తూ, విద్యార్థులంతా సందడి చేశారు. ద్వితీయ సంవత్సరం సివిల్ విభాగానికి చెందిన బి.కావేరి మొదటి బహుమతి, ఈఈఈ మూడో సంవత్సరం చదువుతున్న కె.వేదశ్రీ ద్వితీయ బహుమతి, సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.సుప్రియ తృతీయ బహుమతి సాధించారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు, అధ్యాపకులు ప్రీతిరంగమణి, లక్ష్మీతులసీ తదితరులు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి మెయిన్ స్పాన్సర్‌గా డైమండ్ నెక్ట్స్, సపోర్ట్ స్పాన్సర్‌గా పద్మజాసుజుకీ, అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించాయి.

పీవీపీ సిద్ధార్థలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

విజేతలతో ప్రిన్సిపల్ శివాజీబాబు, ప్రీతిరంగమణి, లక్ష్మీతులసీ తదితరులు

విశ్వవిద్యాలయంలో రంగులు అద్దుతూ..

విజేతలతో పద్మజా సుజుకీ సీఈవో అనురాధ, ఉపకులపతి వెంకటేశ్వరరావు, రత్నప్రసాద్, రవిచంద్, డైమండ్ నెక్ట్స్ మేనేజర్ నజీర్ అహ్మద్

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో.. పండగ వాతావరణం

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఈనాడు' ఈఎఫ్ఎం 91.9 నేతృత్వంలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సుందరంగా ముగ్గులు వేశారు. పండగ వాతావరణాన్ని సృష్టించారు. ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జ్ఞానశ్రీ మొదటి బహుమతి, సీఎస్ఈ ఏఐ డీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎ.గౌరీ గీతిక ద్వితీయ బహుమతి, ఎంసీఏ మొదటి సంవత్సరం బిందుశ్రీ తృతీయ బహుమతి సాధించారు. వారికి పద్మజ సుజుకీ సీఈవో సీహెచ్ అనురాధ, డైమండ్ నెక్ట్స్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రొ వైస్‌ఛాన్స్‌లర్ ఏవి రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్ బహుమతులు అందించారు. కార్యక్రమానికి మెయిన్ స్పాన్సర్‌గా డైమండ్ నెక్ట్స్, సపోర్ట్ స్పాన్సర్‌గా పద్మజాసుజుకీ, అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించాయి.

91.9 FM Mee FM VIJAYAWADA

కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించడానికి విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు రెవెన్యూ క్లినిక్‌లను నిర్వహించనున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఫిర్యాదులను వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్పష్టత, పారదర్శకత అనేది అధికారులకు ముఖ్యమని వివరించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాలకు సంబంధించిన అన్ని రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రిసెప్షన్, రిజిస్ట్రేషన్ కౌంటర్లలో సరైన విధంగా అర్జీల నమోదు చేయించాలని సూచించారు. అర్జీదారులు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన పత్రాలను ఇవ్వాల్సిందిగా పిటిషనర్‌కు మార్గనిర్దేశం చేయాలన్నారు. అనంతరం విచారణ సిబ్బంది టేబుల్ వద్దకు వెళ్లాలని అర్జీదారులకు సూచనలు చేయాలన్నారు.

ఈ అంశాలపై ఫిర్యాదు చేయవచ్చు...

★ అడంగల్‌లో తప్పుల సవరణ (భూ వ్యత్యాసాలు, భూ వర్గీకరణ, విస్తీర్ణ సవరణ, సర్వే నంబరులో తప్పులు తదితరాలు). ★ ఎఫ్ లైన్‌లో అర్జీలు, రీ సర్వే సమస్యలు, జాయింట్ ఎల్పీఎం సమస్యలు. ★ ఆర్వోఆర్ అప్పీలు చేసుకోవడం. ★ 22ఏ నిషేధిత భూముల రిజిస్టరు నుంచి పట్టా భూములను తొలగించడం. ★ ఆక్రమణల తొలగింపు, ఆర్వోఎఫ్ఆర్ పట్టా, డీ పట్టా సమస్యలు, ఇళ్ల స్థలాల పట్టాలు. ★ భూ సేకరణ సమస్యలు. ★ ఇతర రెవెన్యూ సంబంధిత ఇబ్బందులు.

దుర్గగుడిలో ఆరుద్రోత్సవాలు ప్రారంభం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై నటరాజస్వామి ఆలయంలో ఆరుద్రోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈవో శీనానాయక్‌తో రుత్వికులు గణపతి పూజ చేయించారు. శివకామసుందరీ సమేత నటరాజస్వామి వార్ల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా మంగళ స్నానాలు చేయించి వధూవరులుగా అలంకరించారు. సాయంత్రం అంకురార్పణ, మండపారాధన, అగ్నిప్రతిష్ఠాపన, ధ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం నటరాజస్వామి ఆలయంలో సాయంత్రం 6 గంటలకు దివ్య లీలా కల్యాణం, రాత్రి 10 గంటలకు ఆరుద్రోత్సవ కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహిస్తామని ఈవో శీనా నాయక్ తెలిపారు. కార్యక్రమంలో వైదిక కమిటీ సభ్యులు కోట ప్రసాద్, ఆలయ నిర్మాణ దాతలు చెన్నాప్రగడ కోటంరాజు వంశీకులు లీలా నాగేశ్వరి, విశ్రాంత ఏఈవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులకు మంగళ స్నానాలు నిర్వహిస్తున్న రుత్వికులు

జీఆర్‌టీలో స్వర్ణ సంక్రాంతి ఆఫర్లు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని జీఆర్‌టీ జ్యువెలర్స్‌లో స్వర్ణ సంక్రాంతి ఆఫర్లతో పండగ సీజన్‌ని మరింత ఆనందమయం చేసుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్ జి.ఆర్.ఆనంద్ అనంత పద్మనాభన్ కోరారు. దక్షిణాదిలోని 65 షోరూమ్‌ల్లో బంగారం, వజ్రాలు, ప్లాటినం, వెండి, రత్నాలతో కూడిన విభిన్న శ్రేణుల ఆభరణాలు జీఆర్‌టీలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా బంగారు ఆభరణాలకు వేస్టేజీపై 20 శాతం, వెండి విభాగంలో వేస్టేజీపై 25 శాతం, వెండి ఆభరణాల ఎంఆర్‌పీపై 10 శాతం తగ్గింపు ఉంటుందని వివరించారు. ప్లాటినం ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 30 శాతం తగ్గింపు వర్తిస్తుందని పేర్కొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (3 & 4 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ క్రీడాకారులు

విజయవాడ క్రీడలు: గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ఈఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల బ్యాడ్మింటన్ (పురుషులు), బెంగళూరులోని వ్యాస్ వర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు జరిగే ఆలిండియా అంతర్ వర్సిటీ యోగాసన (మహిళలు) పోటీల్లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ జట్లను శుక్రవారం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులకు శుక్రవారం వర్సిటీ ప్రాంగణంలో వీడ్కోలు పలికారు. సమావేశానికి వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి సౌరభ్ గౌర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులు కూడా క్రీడా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ బహూకరించారు. బ్యాడ్మింటన్ జట్టులో పి.రవితేజ, దర్శ్ జైన్, వి.కీర్తివాసన్, ఎస్.నాయుడు, ఎం.గురుసాగర్ రెడ్డి, వి.జోసెఫ్ ఆనంద్, పి.సూర్య ప్రకాష్ స్థానం సంపాదించారు. యోగాసన జట్టులో కె.హరిణి, టి.హేమ కావ్య, ఎం.వర్షిత, కె.అంజని, కె.రక్షిత, ఎం.జ్యోతి కాళి ప్రియ, టి.చందనలకు చోటు దక్కింది. జట్టు సభ్యులను వర్సిటీ ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి తదితరులు అభినందించారు.

NALLI'S సంక్రాంతి SALE UPTO 51% DISCOUNT

కంచి పట్టుశారీస్ ~~10995~~ ₹4999	కంచి టిష్యూ జకార్డ్ ~~7935~~ ₹3499
కంచి జకార్డ్ ~~6945~~ ₹1999	కంచి సాఫ్ట్ శిల్క్స్ ~~4965~~ ₹1599
పోచంపల్లి పట్టు ~~3975~~ ₹1299	గోదావరి పట్టు ~~1495~~ ₹499
కంచి బుట్టా ~~1995~~ ₹899	వెంకటగిరి కాటన్ ~~999~~ ₹499

NALLI SILKS HALL
Masjid Lane, Eluru Road Cross, Arundelpet, Near Sonovision, VIJAYAWADA- 2
Ph : 94905 03563, 91606 36373

టిప్పర్ల రాక్షస వేగానికి ఒకరి దుర్మరణం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : అతి వేగం ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోగా మరొకరిని గాయాలపాలు చేసింది. ఇంటి పెద్దను దూరం చేసి ఆ కుటుంబాన్ని అనాథగా మార్చింది. కంకర, బూడిద, ఆయిల్ టిప్పర్ల అతి వేగానికి రెండు రోజుల్లోనే మూడో ప్రాణం పోయిన సంఘటన ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం మధిరకు చెందిన వి.బాబూరావు(55), తన భార్య మరియమ్మ(50)తో కలిసి ద్విచక్ర వాహనంపై గుంటుపల్లిలోని బంధువుల ఇంటికి వెళ్తున్నారు. డాన్ బాస్కో పాఠశాల ఎదురుగా జాతీయ రహదారిపై యూటర్న్ వద్దకు చేరుకోగానే ఇబ్రహీంపట్నం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కంకర లోడ్ టిప్పర్ వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొంది. ఈ సంఘటనలో బాబూరావు అక్కడికక్కడే మృతి చెందగా ... [illegible] ... వెళ్లిపోయారు. టిప్పర్ వేగం అదుపు కాక డివైడర్‌ను ఢీకొని నిలిచిపోయింది. ఈ ప్రమాదం మరో పది నిమిషాల తర్వాత జరిగి ఉంటే రెండు పాఠశాలల పిల్లలు రోడ్డుపైకి చేరుకునే వారని, పెద్ద విపత్తే సంభవించి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు వచ్చి ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన మరియమ్మను విజయవాడ ఆసుపత్రికి తరలించారు.

వాహనం కింది భాగంలో ఇరుక్కున్న బాబూరావు

రహదారిపై పడిన కంకర దస్త్

స్తంభించిన ట్రాఫిక్..

ప్రమాదానికి కారణమైన టిప్పర్ రోడ్డుకు అడ్డంగా నిలవడంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్సై ... [illegible] ... రెండు భారీ క్రేన్ల సాయంతో టిప్పర్‌ను తీయించి, రోడ్డుపై పడిన కంకర దస్త్‌ను తొలగించారు. దీనిపై కేసు నమోదు చేసి డ్రైవర్‌తో పాటు వాహన యజమానులను బాధ్యులను చేస్తామని సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.లలో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -147 రిటైల్ ధర 174 చికెన్ విత్ స్కిన్ - 252, చికెన్ స్కిన్‌లెస్ - 287. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

పోలియో నిర్మూలనకు సహకారం అందించండి

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పోలియో నిర్మూలన కోసం విరాళాలు సేకరించేందుకు ఏర్పాటు చేసిన రోటరీ ఫెయిర్ ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసి తమ వంతు సహకారం అందించాలని రోటరీ 3020 జిల్లా గవర్నర్ కల్యాణ్ చక్రవర్తి కోరారు. లబ్బీపేట ఎస్.ఎస్. కన్వెన్షన్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ ఆధ్వర్యంలో ... [illegible] ... రోటరీ ఫెయిర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ... [illegible] ... ఈ నెల నాలుగో తేదీ వరకు ఉంటుందని, మొత్తం 120 స్టాళ్లలో లెదర్, బంగారం, డైమండ్, గృహోపకరణాలు తదితర ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సందర్శించి వాటిని కొనుగోలు చేయాలని కోరారు. ✦ రోటరీ ఫెయిర్‌కు కో స్పాన్సర్‌గా మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహరించింది. ప్రదర్శనలో సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. వివిధ చిట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్గదర్శి చిట్ ఫండ్ బీసెంట్ రోడ్ బ్రాంచి మేనేజర్ కొల్లి కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఫెయిర్‌ని ప్రారంభిస్తున్న రోటరీ 3020 జిల్లా గవర్నర్ కల్యాణ్ చక్రవర్తి

డప్పులతో నాట్యం చేస్తున్నారని కత్తితో దాడి

పటమట, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డప్పులతో నాట్యం చేస్తున్న వారిపై ఇద్దరు యువకులు కత్తితో దాడి చేసిన ఘటన గుణదలలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. [illegible]

రౌడీషీటర్ హల్‌చల్

పటమట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం రోజున నడి రోడ్డుపై రౌడీషీటర్ హల్‌చల్ చేశాడు. [illegible]

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వు నేను	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్‌ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - ఉ. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India Relationship beyond banking
విజయవాడ బ్రాంచి, చిరునామా: డి.నెం.27-21-39, మా నాన్న నిలయం, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఎపి-520002. ఫోన్: 0866-2573165

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి దిగువ ఋణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ ఇండియా (హామీగల ఋణదాత)కు తనఖా ఉంచిన/ చార్జ్ చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనత చేపట్టినందున **ఋణగ్రహీతలు: 1) M/s.నూజెన్ ఎంటర్‌ప్రైజెస్ – యజమానురాలు: శ్రీమతి తోటకూర సుష్మిత, హామీదారులు: శ్రీ శ్రీనివాస రాజశేఖర్ తోటకూర, శ్రీ రాహుల్ చౌదరి తోటకూర, 2) M/s.నూజెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ – డైరెక్టర్-1: శ్రీమతి సుష్మిత తోటకూర, డైరెక్టర్-2: శ్రీ శ్రీనివాస రాజశేఖర్ తోటకూర, 3) హౌసింగ్ లోన్ – శ్రీ శ్రీనివాస రాజశేఖర్ తోటకూర & శ్రీమతి సుష్మిత తోటకూర** నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ శాఖ వారికి బాకీ ఉన్న రూ.**6,23,97,075.06 (అక్షరాల ఆరు కోట్ల ఇరవై మూడు లక్షల తొంభై ఏడు వేల డెబ్బై ఐదు రూపాయలు మరియు ఆరు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఖర్చులు, ఛార్జీలు రాబట్టుకొనుట కొరకు **10.02.2026**న "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును. రిజర్వు ధర, ఇఎండి మొత్తం మరియు ఆస్తి వివరాలు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తి వివరణ

1) కృష్ణా జిల్లా–520008, విజయవాడ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ యొక్క అధికార పరిధిలో, గుణదల, వెటర్నరీ కాలనీ, డోర్ నెం.54-16-1/7C, మునిసిపల్ వార్డు నెం.33, గుణదల, అసెస్‌మెంట్ నెం.1073201497 ఆర్.యస్.నెం.396/3A నందు **శ్రీ టి.శ్రీనివాస రాజశేఖర్ మరియు శ్రీమతి టి.సుష్మితలకు ఉమ్మడిగా సొంతమైన** 450 చ॥గ॥ లేదా 376.256 చ॥మీ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ స్థలము మరియు అందులో నిర్మించిన గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్లు కలిగిన రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **భవనము యొక్క సరిహద్దులు: తూర్పు:** వెంకటేశ్వర ఐకాన్ అపార్ట్‌మెంట్స్ ప్లాట్ నెం.26; **దక్షిణం:** 60 అ॥ వెడల్పుగల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు; **పడమర:** నబ్బినేని భవానీ యొక్క ఆస్తి; **ఉత్తరం:** పెద్ది వెంకట రత్నం యొక్క ఆస్తి ప్లాట్ నెం.53. ఈ పై హద్దుల మధ్యలోని 450 చ॥గ॥ లేదా 376.256 చ॥మీ॥ విస్తీర్ణము గల ఇంటి స్థలము మరియు అందులో ప్లింత్ ఏరియా 1828 చ॥అ॥లలోని గ్రౌండ్, 1732 చ॥అ॥లలోని ఫస్ట్, 1732 చ॥అ॥లలోని సెకండ్ ఫ్లోర్ కలిగిన ఆర్‌సిసి భవనము, అందలి అన్ని అనుబంధములు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, ఎలక్ట్రికల్ డిపాజిట్ మరియు అన్ని అనుషంగిక హక్కులతో సహా యావత్తు.

రిజర్వుధర: రూ.5,47,00,000/- ఇఎండి రిజర్వుధర యొక్క 10% అనగా : రూ.54,70,000/-

2) రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం సబ్ జిల్లా రిజిస్ట్రేషన్, మహేశ్వరం మండలం, గొల్లూరు రెవెన్యూ గ్రామము, సర్వే నెం. 108 నుండి 112, 117 & 126 నుండి 136 నందు **శ్రీ టి.శ్రీనివాస రాజశేఖర్ & శ్రీ తోటకూర రాహుల్ చౌదరిలకు ఉమ్మడిగా సొంతమైన** 650 చ॥గ॥ లేదా 540.8 చ॥మీ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ప్లాట్ నెం.19 & 20 స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.21; **దక్షిణం:** ప్లాట్ నెం.15; **పడమర:** ప్లాట్ నెం.18; **ఉత్తరం:** 40 అ॥ వెడల్పుగల రోడ్డు.

రిజర్వుధర: రూ.83,00,000/- ఇఎండి రిజర్వుధర యొక్క 10% అనగా : రూ.8,30,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 10-02-2026 న ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు (ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో)

అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు పైన ఉదహరించిన ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు అయితే ఆసక్తిగల బిడ్డర్లు ఋణభారాలు, ఆస్తి యొక్క టైటిల్ మరియు వాటిని పరిశీలించుట మరియు సంతృప్తి చెందుటకు సంబంధించి వారు స్వయంగా వ్యక్తిగతంగా విచారణ చేపట్టగలరు. వేలం ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం / బిడ్డింగ్ ద్వారా ఉండును మరియు వెబ్‌సైట్: https://baanknet.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ప్రక్రియ" ద్వారా మాత్రమే జరుగును. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల కొరకు https://www.bankofindia.bank.in/tenders లో ఇవ్వబడిన లింక్‌ను దయచేసి పరిశీలించగలరు మరియు ఆసక్తిగల కొనుగోలుదారులు దిగువ సంతకందారుని **ఫోన్ నెం. 0866-2573165 మరియు శ్రీమతి టి.కృష్ణకుమారి, చీఫ్ మేనేజర్, విజయవాడ బ్రాంచి వారిని వారి మొబైల్: +91-8500324789 ను సంప్రదించవచ్చును. ఇ-వేలం తేది & సమయం: 10.02.2026న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు.** (ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో)

ఈ-వేలం "ఉన్నది ఉన్నట్లుగా ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో" మరియు "అక్కడ ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడుతుంది. వేలంలో గెలిచిన బిడ్డర్, SRO మార్గదర్శకాల ప్రకారం వర్తించే TDS చెల్లించడానికి కట్టుబడి ఉండాలి.

ఋణగ్రహీతలు/ గ్యారంటార్లకు అమ్మకం ప్రకటన

ప్రియమైన అయ్యా/అమ్మా,

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులో ఏర్పరిచిన రూల్స్ క్రింద ఇట్టి అమ్మకం నోటీసు జారీచేయుటకు మరియు అమ్మకం యొక్క అన్ని అధికారాలు ఉపయోగించుటకు **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుకు అన్ని హక్కులు కలవు. పైన పేర్కొనబడిన బ్యాంకు ద్వారా మంజూరు చేయబడిన అడ్వాన్సులకు సంబంధించి చెల్లించవలసిన బాకీలు మరియు నెలసరి మిగులుతో వడ్డీ, ఖర్చులు మరియు చార్జీలు మొదలగువాటిని చెల్లించడంలో మీరు విఫలమైనారు. కావున, **60 రోజులలోపు** పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా సెక్షన్ 13(2) క్రింద మీకు బ్యాంకు వారు **హౌసింగ్ లోన్ కొరకు డిమాండు నోటీసు తేది: 29.08.2025 మరియు** M/s.నూజెన్ ఎంటర్‌ప్రైజెస్, M/s.నూజెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ **లిమిటెడ్ కొరకు డిమాండు నోటీసు తేది: 11.09.2025** జారీ చేసారు. 60 రోజులు గడిచిన తర్వాత కూడా మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైనారు. కావున, సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను అధీకృత అధికారి ఉపయోగించుకుంటూ పైన పేర్కొనబడిన షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా వివరించిన విధంగా హామీగల ఆస్తులను **హౌసింగ్ లోన్ కొరకు స్వాధీనత తేది: 03.11.2025 మరియు** M/s.నూజెన్ ఎంటర్‌ప్రైజెస్ **కొరకు స్వాధీనత తేది: 17.11.2025,** M/s.నూజెల్ ఇండస్ట్రీస్ **ప్రైవేట్ లిమిటెడ్ కొరకు స్వాధీనత తేది: 21.11.2025 లలో లాంఛనముగా స్వాధీనపరచుకున్నారు.** ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీలోపు పైన పేర్కొనబడిన విధంగా వాటిని చెల్లించవలసిందిగా మిమ్ములను కోరడం జరుగుచున్నది. విఫలమైన యెడల ఆస్తి విక్రయించబడును మరియు ఒకవేళ ఏదేని బ్యాలెన్స్ ఉంటే వడ్డీ మరియు ఖర్చుతో మీ నుండి రాబట్టుకోవడం జరుగుతుంది. డిమాండు నోటీసుకు స్వాధీనత చేపట్టుటకు, వాల్యుయేషన్ మరియు ఆస్తుల అమ్మకం మొదలగు వాటికి సంబంధించిన అన్ని ఖర్చులను దిగువ సంతకందారుచే రాబట్టబడే అమ్మకం ప్రొసీడింగ్స్ నుండి ముందుగా తగ్గించడం జరుగుతుంది మరియు అమ్మకం ప్రొసీడ్స్ యొక్క బ్యాలెన్స్‌ను పైన పేర్కొనబడిన విధంగా మీ బాకీల నిమిత్తం సర్దుబాటు చేయడం జరుగుతుందని దయచేసి గమనించగలరు. ఏదయినా సొమ్ము ధరావతు సహా నియమనిబంధనల ప్రకారం నిర్వహించబడే వేలంలో పాల్గొనుటకు మీకు స్వేచ్ఛ కలదు.

తేది: 31.12.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును.బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 93969 99669

REAL ESTATE

FLAT FOR SALE

కాటూరు నుండి గుడివాడ రోడ్డు ముదునూరు గ్రామంలో 2ఎకరాల వ్యవసాయ భూమి డొంకరోడ్డుఫేస్ అమ్మకానికి కలదు. సంప్ర: ✆ 99517 77775.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HOUSE FOR SALE

బందరురోడ్డులో తుర్లపాటి కుటుంబరావు వీధిలో సెమీ కమర్షియల్ 209గ. స్థలంలో 3 ఫ్లోర్లు గల బిల్డింగ్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. సంప్ర. ✆ 98481 93191

PLOT FOR SALE

GOLLAPUDI

గొల్లపూడి వెస్ట్‌బైపాస్ దాటి CA కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్ ప్రక్క రోడ్డులో 209, 207 చ॥గ॥ లేఅవుట్ ప్లాట్లు, గజం: 25000/- సంప్ర. ✆ 92907 63488.

GENERAL

రి.జి. శ్రీ కంచికచర్ల దగ్గర- చెవిటికల్లు రోడ్డులో- HYD హైవేకి 500మీ॥ పరిటాల రైల్వేహబ్‌కి, ఐకాన్ బ్రిడ్జికి దగ్గరలో CRDA ప్లాట్లు. లోన్ కలదు. ✆78427 58859

గొల్లపూడి ఖలీల్‌భాయ్ రెస్టారెంట్ ఎదురు రోడ్డులో E/W ఫేస్ 42x53 కొ॥తో 247చ॥గ॥ల లేఅవుట్ ప్లాటు గజం: 35000/-లకే. (నో బ్రోకర్స్). ✆ 81429 75999

విజయవాడ ఎయిర్‌పోర్టుకు దగ్గరలో అంపాపురం గ్రామ పరిధిలో 470 చ॥గ॥ (9.8 సెంట్లు) యింటి స్థలము అమ్మకమునకు కలదు. Contact: 99482 94205.

మచిలీపట్నం బస్టాండ్ దగ్గర, ఈడేపల్లి గానుగ కొట్టు సమీపంలోని బుక్కా వారి వీధిలో W/F గల 160 గజాల స్థలం అమ్మకం. ✆ 94944 72627.

SHOP FOR SALE

మచిలీపట్నం AXIS బ్యాంకు ఎదుట గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 షాప్స్ & UPSTAIRSతో సహా అమ్మబడును. ✆ 98665 02268.

JOBS

ఫ్యాక్టరీ మార్కెటింగ్ ఆఫీస్ నందు అసిస్టెంట్‌గా పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ/ డిప్లొమా ఉన్నవారు క్రింది వాట్సప్ నెంబరుకు మీ బయోడేటా పంపగలను. ఉద్యోగం అత్యవసరం ఉన్నవారు వ్యక్తిగతంగా హాజరు కాగలరు. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. లోకేష్ ఇండస్ట్రీస్, VJA . ✆ 94935 79226

Wanted Marketing Managers to Work in a Reputed N.G.O. with Salary 32,000/- Near Benzi Circle, Vijayawada. 63043 28479.

Wanted Mobile Technician with S/W Skills, Vijayawada. Contact. ✆ 85004 99396.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.A: 25-30Y,Sal:18-25k Qul: డిగ్రీ. ✆ 99495 58181, 81215 58181.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. ★విజయవాడలో వ్యాన్లు, కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవర్స్ కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి కల్పించబడును. ✆ 80084 66998.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ఘనంగా క్రైస్తవాలయం వార్షికోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న విశ్వాసులు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండల కేంద్రం లోని పడమర ఎస్సీవాడలో కృపా సంఘం క్రైస్తవాలయం 5వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ కె.ప్రకాశ బాబు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుల ఆధ్వర్యంలో విశ్వాసులకు భోజనం ఏర్పాటు చేశారు.

6 నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : సంక్రాంతి పర్వదినం నేపథ్యంలో ఈ నెల 6 నుంచి పశ్చిమ ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు కబడ్డీ కమిటీ అధ్యక్షుడు ఫణి తెలిపారు. మూడు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

★ మునగపాడు గ్రామంలో ఎస్సీ ఏరియాలో పంచాయతీ బోరు మరమ్మతులకు గురై నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి మనోజ్ సిబ్బందితో బోరుకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు

★ తాతకుంట్ల యాదవుల బజారులో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈవో గోపాలకృష్ణ స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపించి శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, విస్సన్నపేట

సాగర్ జలాలు విడుదల

గంపలగూడెం, న్యూస్‌టుడే : ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు శుక్రవారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక నుంచి 1200 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదల య్యాయని ఏఈ మహేష్ బాబు తెలిపారు. గంపలగూడెం మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 587 క్యూసెక్కులు చేరగా దిగువన మేజర్ల వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు- 1కి 80, పెదకొమిర 30, మధిర 60, నిదానపురం 70 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు.

గ్రామాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశం

గంపలగూడెం : మండలంలోని మేడూరు పంచాయతీని ఎంపీడీవో టి.సరస్వతి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలో చెత్త నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తడి, పొడి చెత్త అందజేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి రోజు ఇంటింటా వ్యర్థాలను సేకరించాలని ఆదేశించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ అధికారుకు సూచించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

రెడ్డిగూడెం : మండల కేంద్రమైన రెడ్డిగూడెంలో శనివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తామని ఏఈ కిరణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. నూతన విద్యుత్తు లైన్లు ఏర్పాటు పనుల నిమిత్తం సరఫరా నిలుపుతున్నట్లు చెప్పారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

లావాదేవీలకు పరిమితం.. కొరవడిన సహకారం

అనుమతులకు ఎదురుచూస్తున్న రైతులు

మైలవరం, న్యూస్‌టుడే

సభ్యత్వం ఉన్న రైతులు 700 మంది.. ఏడాదికి రూ.45 కోట్లకు పైగా లావాదేవీలు. అయినా ఒక యూరియా కట్ట కూడా పరపతి సంఘంలోని వారికి దక్కడం లేదు. 'అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' చందంగా... ఎరువుల అమ్మకాలకు అనుమతుల కోసం ఎదురు చూస్తుంటే, సీజన్ ముగుస్తున్నా ఆచూకీ కన్పించడం లేదు. పరస్పర సహకార పరపతి పేరులోనే తప్ప, ఎరువుల విషయంలో లేదంటూ రైతులు నిట్టూర్చుతున్నారు.

పెద్ద ఎత్తున సాగు.. మైలవరం నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం రుణ లావాదేవీలకు పరిమితమైంది. మైలవరంతో పాటు పొందుగల పంచాయతీల్లోని రైతులకు రుణాలు, ఇతర లావాదేవీలు దీర్ఘకాలంగా నిర్వహిస్తున్నారు. సంఘం పరిధిలో వ్యవసాయం పెద్ద ఎత్తున సాగుతుంది. అందులో భాగంగా ప్రతి ఏటా రుణాల టర్నోవర్ సైతం భారీగా ఉంటోంది. అయితే ఆ మేరకు ఎరువుల అమ్మకాలకు చొరవ చూపడం లేదు. ఫలితంగా గడిచిన దశాబ్ద కాలంగా రైతులు రుణాలకే పరిమితమయ్యారు.

కట్ట కావాలన్నా..

దాదాపు రెండు దశాబ్దాల నుంచి సహకార సంఘాల్లో ఎరువులను విక్రయిస్తున్నారు. దాని వల్ల ఆయా సంఘాలకు కొంత ఆదాయంతో పాటు ప్రభుత్వ ధరలకే రైతులకు ఎరువులు అందడంతో బ్లాకు మార్కెట్ చాలా వరకు తగ్గేది. ఈ నేపథ్యంలో మండలంలో ఏడు సహకార సంఘాలుండగా అందులో మైలవరం మినహా సంఘాలకు ఎరువుల సరఫరా, విక్రయాలు సాగుతున్నాయి. దాంతో ఈ సంఘం పరిధిలో గల రెండు పంచాయతీల్లోని వందలాది మంది రైతులు కొన్నేళ్లుగా చుట్టు పక్కల సంఘాలకు పరుగులు పెడుతున్నారు. అక్కడ స్థానిక ప్రాధాన్యం మేరకు ఎరువులు విక్రయాలు ఉండటంతో అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదు. దాంతో ప్రైవేటు దుకాణాల్లో వారు చెప్పిన ధరలకే కొనుగోలు చేయాల్సి వస్తోంది.

ఎరువుల సరఫరాకు చర్యలు: ఎరువుల విక్రయాలకు సంబంధించి వ్యవసాయ సంబంధిత గుర్తింపు కలిగిన వ్యక్తుల పేరిట అనుమతులు ఇస్తారు. ప్రస్తుతం మైలవరం సొసైటీ నుంచి ఒకరిని ప్రతిపాదించగా అతని పేరిట ఐడీ కోసం సిఫారసు చేశాం. మరో వారంలో అనుమతి వచ్చే అవకాశం ఉంది. అప్పటి వరకు రైతులకు ఇబ్బందులు లేకుండా మైలవరంలోని గ్రోమోర్ సెంటర్ ద్వారా ఎరువుల సరఫరాకు చర్యలు తీసుకుంటున్నాం.

- సంధ్యారాణి, మండల వ్యవసాయాధికారి, మైలవరం

ట్రాఫిక్ నియమాలపై అవగాహన అవసరం

ప్రసంగిస్తున్న గిరిబాబు, పక్కన అధికారులు

తిరువూరు, న్యూస్‌టుడే : స్థానిక ఆర్టీసీ డిపోలో మేనేజరు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం రహదారి భద్రత మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. దీనికి సీఐ.గిరిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రజల్లో ట్రాఫిక్ నియామాలపై అవగాహన అవసరమని చెప్పారు. రహదారి భద్రత నియమాలపై జనాలకు అవగాహన కల్పించాలని సూచించారు. జనవరి 1 నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు శాతకర్ణి, రాజు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

రేషన్ దుకాణంలో తనిఖీ చేస్తున్న ఆర్డీవో మాధురి

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు పట్టణ పరిధిలోని పలు రేషన్ దుకాణాలను ఆర్డీవో కె.మాధురి శుక్రవారం తనిఖీ చేశారు. బియ్యం, పంచదార తదితర నిత్యావసరాల నిల్వలు, పంపిణీ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనిఖీల్లో 40వ నంబరు రేషన్ దుకాణంలో 460 కిలోల బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. డీలర్ వీరంకి శ్రీనుపై కేసు నమోదు చేశామని, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ డీలర్లు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆమె సూచించారు. తహసీల్దార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కృష్ణా నదిలో చేప పిల్లల విడుదల నేడు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : కృష్ణానదిలో చేప పిల్లలు వదిలే కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్‌లో శనివారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు ఆ శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, పురపాలిక ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

ప్రతిభ చాటాలి.. బహుమతులు పొందాలి

మైలవరం : విజేతలతో హెచ్ఎం రాజశేఖర్, ఉపాధ్యాయులు

విస్సన్నపేట: గెలుపొందిన వారితో కృష్ణమాచారి, ధర్మయ్య, చిన్న రవి, నరసింహారావు

మైలవరం, న్యూస్‌టుడే : పాఠశాలలో విద్యార్థి దశ నుంచే పోటీల్లో ప్రతిభ చాటాలని స్థానిక బాలికోన్నత పాఠశాల ప్లస్ ప్రధానోపాధ్యాయుడు వై.రాజశేఖర్ సూచించారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం ఆ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ అంశంపై క్విజ్ పోటీలు జరిగాయి. ఇందులో సీనియర్ బైపీసీ విద్యార్థిని మోదుగువరపు లక్ష్మీప్రసన్న, జూనియర్ ఎంపీసీ విద్యార్థినులు పుల్లూరు రాధిక, వెల్లంకి త్రివేణి వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పి.సూరిబాబు, కె.గోపాల, పి.శంకర్‌రావు బహుమతులు అందజేసి అభినందించారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజన శక్తులను వెలికి తీయడానికి 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలు తోడ్పడతాయని వికాస్ విద్యా సంస్థల కరస్పాండెంట్ నరెడ్ల నర్సిరెడ్డి అన్నారు. స్థానిక వికాస్ జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో టి.లోకేశ్, పి.సంహిత్ (సీఈసీ, రెండవ సంవత్సరం), వి.వెంకట సాయి(ఎంపీసీ, మొదటి ఏడాది) విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి వికాస్ విద్యా సంస్థల కరస్పాండెంట్ నరెడ్ల నర్సిరెడ్డి, డైరెక్టర్ కుమారి ఎన్.కీర్తి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ వి.కృష్ణమాచారి, అధ్యాపకులు బి.ధర్మయ్య, బి.చిన్న రవి, జి.నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడమే లక్ష్యం

మారేపల్లిలో రైతుకు పాసు పుస్తకం అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

మారేపల్లి(ఎ.కొండూరు), న్యూస్‌టుడే : ప్రజల స్వార్జితమైన ఆస్తులకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రైతులకు రాజముద్రతో కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని మారేపల్లిలో 765 మంది అన్నదాతలకు మంజూరైన కొత్త భూ హక్కు పత్రాలను పంపిణీని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఇన్‌ఛార్జి తహసీల్దార్ అరవింద్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభ ఏర్పాటు చేయగా సర్పంచి తాళ్లూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, ఆర్ఐ దివ్యప్రసాద్, వీఆర్వో మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

కనుమూరు, అనుమల్లంక(గంపలగూడెం), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం రాజముద్రలతో ఆధునికంగా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని భూముల రీసర్వే పూర్తయిన కనుమూరులో 1414, అనుమల్లంకలో 729 కొత్త పట్టాదారు పుస్తకాలను ఆయన రైతులకు పంపిణీ చేశారు. తహసీల్దారు వి.రాజకుమారి ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. కనుమూరులో సర్పంచి ఎం.మారేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు టి.అప్పిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు జె.చెంచురెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పి.రాజేశ్వరి, తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు ఆర్.సిద్దారెడ్డి పాల్గొన్నారు.

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు మండలం వాముకుంట్లలో నిర్వహించిన సభలో 885 మంది రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు పంపిణీ చేశారు. మండల రెవెన్యూ అధికారి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన కొలికపూడి.. గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని కనుమూరులో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించారు. వై.రంగారెడ్డి, కె.కుమారి, ఎం.శేషుకుమారి, పి.పద్మావతి తదితరుల గృహాలకు వెళ్లి వారి ఆరోగ్యంపై ఆరా తీశారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్‌ను పరిశీలించారు.

నిధులు కేటాయించారు.. పనులు వదిలేశారు

కొండపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

చెత్త నిల్వ కేంద్రంగా భవన నిర్మాణ స్థలం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో కొండపల్లిలో అన్న క్యాంటీన్ పునరుద్ధరణకు శ్రామికులు ఎదురు చూస్తున్నారు. తెదేపా హయాంలో కొండపల్లి బీ.కాలనీ సెంటరులో ఏర్పాటు చేసిన దాంట్లో రోజుకు దాదాపు వంద మందికి పైగా అతి తక్కువ ధరకు భోజనం చేసేవారు. ఇందులో భాగంగా శాశ్వత భవన నిర్మాణానికి రూ.36 లక్షల నిధులు కేటాయించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి పారిశ్రామిక కార్మికులు జీవనం కోసం ఇబ్రహీంపట్నం, కొండపల్లికి వచ్చేవారు. గతంలో వారు ఉదయం పనులకు వచ్చేటప్పుడు మధ్యాహ్నం భోజనం ఇంటి నుంచి తెచ్చుకునే వారు. దూరభారం నుంచి వచ్చే శ్రామికులు స్థానికంగా ఉన్న హోటళ్లలో భోజనం చేసేవారు. దీంతో వారి రోజు వారి సంపాదనలో అగ్రభాగం దీనికే వినియోగించాల్సి వచ్చేది. ఆనాడు తెదేపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో రూ.5లకే మధ్యాహ్న భోజనం చేసేవారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కారు వీటిని అటకెక్కించడంతో భవన నిర్మాణం కూడా పునాదులకే పరిమితమైంది. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో తెదేపా నాయకులు కొద్ది రోజులు తాత్కాలికంగా కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో అన్న క్యాంటీన్ తరహాలో మధ్యాహ్న భోజనం అందించారు. పునాదుల వరకు వచ్చిన భవన నిర్మాణ స్థలం ప్రస్తుతం చెత్త నిల్వ కేంద్రమైంది.

చోదకులు నిబంధనలు ఉల్లంఘించొద్దు

మాట్లాడుతున్న ఎంవీఐ శివరాం

మైలవరం, న్యూస్‌టుడే : వాహన చోదకులు మోటారు వెహికల్ చట్టాల నిబంధనలను ఉల్లంఘించొద్దని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు శివరాం గౌడ్, ఎండీ ఆలీ, జీవీఎస్ఎన్ మూర్తి పేర్కొన్నారు. 37వ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతా, ప్రమాదాల నివారణ అంశంపై చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేగ నియంత్రణ ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు, ఉప ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్స్‌లో బోలెడు అవకాశాలు

విద్యార్థులకు సూచనలిస్తున్న ప్రిన్సిపల్ రంగారావు

మైలవరం, న్యూస్‌టుడే : రోబోటిక్స్ రంగంలో విద్యార్థులకు అనేక అవకాశాలు లభిస్తున్నాయని స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.రంగారావు తెలిపారు. కళాశాలలో రోబోటిక్స్‌పై రెండ్రోజుల కార్యశాలను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో రోబోల పాత్ర కీలకంగా ఉందని, వాటి తయారీపై దృష్టి సారించేలా శిక్షణ పొందాలని సూచించారు. ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను జోడించి తయారు చేయడం ద్వారా అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ ఉమాలక్ష్మి, అధ్యాపకులు ఫణికుమార్, జె.రాముడు, వెంకటాద్రి, ఐక్వాక్ కోఆర్డినేటర్ సుభాషిణి పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించండి

ఆసుపత్రి ముందు నినాదాలు చేస్తున్న సుధాకర్, కార్మికులు

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ సుపత్రిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, బకాయిలను వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్.సుధాకర్ పేర్కొన్నారు. బకాయిలు చెల్లించాలంటూ శుక్రవారం ఆసుపత్రి ముందు నిల్చొని నిరసన తెలిపారు. పండగల సమయంలోనూ బకాయిలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. కొత్తగా వచ్చిన పారిశుద్ధ్య గుత్తేదారు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక నాయకులు రమేష్‌బాబు, రూతుమ్మ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొలతల కచ్చితత్వానికి రోవర్లు వినియోగం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : భూమి కొలతల కచ్చితత్వం కోసం ఆధునిక సర్వే పరికరాలైన రోవర్ల ద్వారా రీసర్వేను నిర్వహిస్తున్నామని విస్సన్నపేట మండలం తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి తెలిపారు. మండలంలోని విస్సన్నపేట, నరసాపురం రెవెన్యూ గ్రామాల పరిధిలోని భూముల రీసర్వేను ఆమె శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ సుజాత, సర్వేయర్ డీటీ విజయ భాస్కర్, మండల సర్వేయర్ శంకరరావు, కె.సత్యవతి, వీఆర్వోలు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

రీసర్వే ప్రారంభిస్తున్న తహసీల్దార్ లక్ష్మీకల్యాణి తదితరులు

అష్టోత్తర శత దీపాలంకరణ సేవ

గోసవీడు: సంతాన వేణుగోపాల స్వామి

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని నెమలి వేణుగోపాల స్వామి గుడిలో శుక్రవారం రాత్రి అష్టోత్తర శత దీపాలంకరణ సేవ నిర్వహించారు. అర్చకుడు గోపాలాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు.

వైష్ణవాలయాల్లో ధనుర్మాస పూజలు

రెడ్డిగూడెం : గోదాదేవికి సారె సమర్పించి పూజలు చేస్తున్న భక్తులు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని గోసవీడు, ఊటుకూరు, గంపలగూడెం, పెనుగొలను, వినగడప, నెమలిలోని వైష్ణవాలయాల్లో శుక్రవారం ధనుర్మాసం సందర్భంగా గోదా రంగనాథులకు అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. గోదాదేవి తిరుప్పావై పాశురం పఠించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని శ్రీరాజగోపాల స్వామి దేవాలయంలో మహిళా భక్తులు గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించారు.

గొల్లపూడిలో హిందూ సమ్మేళనం రేపు

గోడపత్రులు ఆవిష్కరిస్తున్న బాలకోటేశ్వరరావు, నాయకులు

గొల్లపూడి, న్యూస్‌టుడే : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్)ను స్థాపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 4న గొల్లపూడి గ్రామంలో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు భాజపా మైలవరం నియోజకవర్గ బాధ్యుడు నూతలపాటి బాలకోటేశ్వరరావు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన గోడపత్రుల ఆవిష్కరణ కార్యక్రమం గొల్లపూడిలోని కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బాబూ రాజేంద్రప్రసాద్, కావూరి రవికృష్ణ, దుర్గాకిషోర్, బెనర్జీ, ఎం.వి.రాజేంద్రకుమార్, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ ఏ.కాలనీ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 4న హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు భాజపా నియోజకవర్గ నాయకుడు రఘునాథరెడ్డి తెలిపారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మెనోపాజ్ దశపై అవగాహన

తిరువూరు, న్యూస్‌టుడే : స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో లయన్స్, వాకర్స్, సమతా, లెజెండ్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో స్త్రీలలో మెనోపాజ్ దశపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ వి.పద్మజ మాట్లాడుతూ మగువల్లో మెనోపాజ్ సమయంలో ఎదురయ్యే పలు శారీరక, మానసిక మార్పులు, ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు.

జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కోతులు

ఎంపీడీవో రాట్నాలుకు వినతిపత్రం ఇస్తున్న కొండపర్వ గ్రామస్థులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : కోతుల బెడద నుంచి తమను కాపాడాలని కోరుతూ కొండపర్వ గ్రామస్థులు ఎంపీడీవో చేకు చిన్న రాట్నాలుకు స్థానిక కార్యాలయంలో శుక్రవారం అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ మాట్లాడుతూ ఎనిమిది నెలల నుంచి కోతుల బెడద తీవ్ర స్థాయికి చేరిందని, సుమారు 1000 కోతులకు పైగా నివాసాల్లో సంచరిస్తూ ఇంట్లోని వస్తువులను తీసుకెళ్లడం తదితర పనులు చేస్తున్నాయన్నారు. అడ్డు వచ్చిన వారిపై దాడి చేస్తున్నాయని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని వాపోయారు. వేముల గోపి, మహమ్మద్ సుభాని, కొవ్వూరి సురేష్, కుక్కల పూర్ణచంద్రరావు, కారంగుల శివ కిరణ్ పాల్గొన్నారు.

క్యాలెండరు.. డైనందిని ఆవిష్కరణ

ఎస్వీఆర్జీఎన్నార్ జడ్పీ బాలుర హైస్కూల్‌లో..

తునికిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో..

రెడ్డిగూడెం ఎమ్మార్సీ కార్యాలయం దగ్గర..

మైలవరం, న్యూస్‌టుడే : పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఏడాది క్యాలండర్లు, డైనందినిలను శుక్రవారం స్థానిక ఎస్వీఆర్జీఎన్నార్ జడ్పీ బాలుర హైస్కూల్‌లో ఆ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.రాజశేఖర్, నాయకులు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. హెచ్ఎం సతీష్, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.పుల్లారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శి సీహెచ్ సతీష్, ఎం.వెంకటేష్, నాయకులు గోపాల్, శేషగిరిరావు, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండరు, డైరీలను తహసీల్దార్ జె.సుశీలాదేవి, ఎంఈవో పి.రమేష్‌బాబు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రభాకరరావు శుక్రవారం ఆవిష్కరించినట్లు సంఘ మండల అధ్యక్షుడు బి.అనిల్ కుమార్ తెలిపారు. వై.మోహన్ కృష్ణ, వై.పిచ్చియ్య, ఎన్.శ్రీనివాసరావు, టి.రామారావు, వి.చంద్రయ్య, ఎన్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ.. గంపలగూడెం, న్యూస్‌టుడే : డీపీఆర్టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 డైనందిని, కాలమానినిలను సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు బి.జమలయ్య, కె.సుందరరావు, వనం శ్రీనివాసరావు, ఎన్.నరసింహారావు, ఏవీ.నరసింహారావు తదితరుల ఆధ్వర్యంలో మండల పరిధి ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు శుక్రవారం పంపిణీ చేశారు. తునికిపాడులో హెచ్ఎం పీవీఎస్ఏ.శర్మ, సంఘం నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ద్విచక్ర వాహనంపై నుంచి పడి యువకుడి మృతి

భవానీపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై నుంచి పడి యువకుడు చనిపోయినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి... గొల్లపూడి పశువుల ఆసుపత్రి వద్ద షేక్.రఫీక్(25) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆటోనగర్‌లోని కారు షెడ్డులో మెకానిక్‌గా పని చేస్తున్నారు. ఈ నెల ఒకటో తేదీ ఉదయం పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. గొల్లపూడి వై-జంక్షన్ వద్దకు వచ్చేసరికి అతడికి ఫిట్స్ రావడంతో ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడిపోయాడు. తల డివైడర్‌కు తగలడంతో తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు



చిన్నారులను పరామర్శిస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు ఆంధ్రా శివారు తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలం మొద్దులగూడెంలోని వివేకనంద విద్యాలయానికి చెందిన పాఠశాల బస్సు ప్రమాదవశాత్తు గణేష్‌పాడు వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో చిన్నారులకు బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108లో 27 మంది విద్యార్థులను తిరువూరులోని పలు ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో వంద మందికి పైగా చిన్నారులున్నారు. వీరిలో ఒకరి తలకు బలమైన గాయం తగలడంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడ తీసుకెళ్లారు. ప్రమాద వార్త తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా.రాగమయి తిరువూరు చేరుకుని చిన్నారుల పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: రామరాజ్యనగర్ ప్రాంతంలో కె.సత్యనారాయణ భార్యతో పదేళ్ల కిందట విడిపోయి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. గత నెల 6న ఇంటి నుంచి బయటకు వెళ్లిన సత్యనారాయణ తిరిగి రాలేదు. చుట్టు పక్కల, బంధువులను విచారించినా ఆచూకీ తెలియలేదు. దీంతో తల్లి అప్పాయమ్మ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్టు.. పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని పెనుగొలనులో శుక్రవారం నిర్వహించిన దాడిలో నలుగురు జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1600 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు.

తెలంగాణకు ఇసుక తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

అమ్మిరెడ్డిగూడెం(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని అమ్మిరెడ్డిగూడెం సమీప కట్లేరు నుంచి ఇసుకను అక్రమంగా తెలంగాణకు తరలిస్తున్న తన్నీరు దుర్గాప్రసాద్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై అనిల్ శుక్రవారం తెలిపారు. మండలంలోని కొణిజెర్ల సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా తెలంగాణ తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

నందిగామ
• నందిగామ • జగ్గయ్యపేట

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

పెండ్యాల(కంచికచర్ల), న్యూస్‌టుడే: గొప్ప వ్యక్తుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. పెండ్యాల జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించిన ఆయన పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ అబ్దుల్ కలాం, అంబేడ్కర్ వంటి మహానుభావులు చదువుతోనే ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధతపై ఆయన పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. వంద రోజుల కార్యాచరణ అమలు తీరును తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.శ్రీను, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లారీ బోల్తా

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ముక్త్యాల-చిల్లకల్లు రహదారిలో శుక్రవారం బొగ్గు లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఆ సమయంలో ఏ ఇతర వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

విద్యార్థినికి ఆర్థికసాయం

కంచికచర్ల: పేదరికంతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు కాకతీయ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి బాబు అన్నారు. విజయవాడ స్టెల్లా కళాశాలలో ఫోరెన్సిక్ కోర్సు చదువుతున్న పరిటాలకు చెందిన షేక్ జవేరియా అనే విద్యార్థినికి ఫౌండేషన్ అందిస్తున్న రూ.25 వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో కాకతీయ ఫౌండేషన్ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయ ఉత్సవ కమిటీ నియామకం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ఉత్సవ కమిటీని నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అమ్మవారి రంగుల మహోత్సవం, పెద్ద తిరునాళ్లకు ఈ నెల ఐదు నుంచి ఫిబ్రవరి ఐదో తేదీ వరకు కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా పెనుగంచిప్రోలుకు చెందిన చుంచు రమేష్‌బాబు, పాకాలపాటి అనసూయ, పి.జోత్స్న ప్రియాంక, గుగులోతు రమేష్, గజ్జి పెద్ద ఆంజనేయులు, ఒర్సు సూరమ్మ, తన్నీరు గోపీనాథ్, కల్లూరి శ్రీవాణి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు శనగవరపు వెంకటేశ్వరరావు, కొలిపాక హైమావతి, జగ్గయ్యపేటకు చెందిన కాకులపాటి విజయలక్ష్మి, ముక్త్యాలకు చెందిన సరిపినేని అప్పారావు, అనిగండ్లపాడుకు చెందిన కర్నాటి కవిత నియమితులయ్యారు. ఇదే కమిటీని పూర్తిస్థాయిలో కొనసాగించాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) ప్రభుత్వాన్ని కోరారు. ఛైర్మన్‌గా తెదేపా సీనియర్ నాయకుడు చుంచు రమేష్‌బాబును నియమించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

సంప్పదనకు వందనం.. ✦ జుజ్జూరు బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికుడు ఎన్.కుటుంబరావు 'మేమున్నాం..మీకు తోడుగా'కు తెలిపారు. కార్యదర్శి మీర్జావలి స్పందించి సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు. ✦ నరసింహారావుపాలెం ముస్లిం బజారు సమీపంలో మురుగు పారక దుర్వాసన వస్తోందని స్థానికుడు నాగుల్‌మీరా 'మేమున్నాం..మీకు తోడుగా'కు తెలిపారు. కార్యదర్శి సునీల్‌కుమార్ స్పందించి, పారిశుద్ధ్య కార్మికులను పంపి వ్యర్థాలను తీయించారు. – న్యూస్‌టుడే, వీరులపాడు

అపూర్వ సహకారం.. అభివృద్ధి సాకారం

న్యూస్‌టుడే, చందర్లపాడు

స్థానిక వాసిరెడ్డి కోటయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. 1951లో ప్రారంభించిన పాఠశాల ఈ ఏడాది 75 వసంతాలు పూర్తి చేసుకుంది. పాఠశాలలో చదివి ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గడుపూడి గిరివరప్రసాద్ పలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పూర్వ విద్యార్థుల సహకారం కోరారు. పాఠశాలలో చదివి వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న పూర్వ విద్యార్థులు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందజేస్తున్నారు.

● 1985-86లో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు రూ.90 వేలతో సభావేదిక పైకప్పు ఏర్పాటు చేయించారు. ● సమావేశాలు నిర్వహణకు మరికొందరు 200 కుర్చీలు అందజేశారు. ● రూ.37,600 విలువ జేసే మైక్ బహూకరించారు. ● విద్యార్థుల భోజనాలకు వీలుగా 350 పళ్లేల బహూకరించారు. ● ఎన్నారైలు రూ.1.40 లక్షల విలువ జేసే కంప్యూటర్, ప్రింటర్ అందజేశారు. ● కరెంటు బిల్లుల చెల్లింపునకు ఎన్నారైలు రూ.32 వేలు ఇచ్చారు.

కాలువ నిర్మాణం

ఏర్పాటు చేసిన సభావేదిక పైకప్పు

● వీసీఆర్, ల్యాబ్‌లు, ప్రధానోపాధ్యాయుడి గదులకు రక్షణగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు. ● వర్షపు నీరు ప్రవహించటానికి వీలుగా కాలువ నిర్మించారు. ● ప్రహరీ ఎత్తు పెంచి గాజు పెంకులు అమర్చారు.

● పూర్వ విద్యార్థులు సహకరిస్తే ఆట స్థలాన్ని మెరుగుపరుస్తామని, పాఠశాల గదులను తీర్చిదిద్దుతామని ప్రధానోపాధ్యాయుడు గిరివరప్రసాద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

విజేతలకు బహుమతులు అందించి అభినందిస్తున్న కళాశాల వైస్‌ప్రిన్సిపల్ కె.ఎన్.రమేష్

నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి

మాగల్లు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని మాధవీలత

ప్రతిభా పాటవ పోటీల్లో సత్తా

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జీబీఆర్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం 'ఈనాడు- ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, క్రీడలు, జనరల్ నాలెడ్జ్ తదితర అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన అప్పన నందగణేష్‌రావు, జి.త్రిలోక్‌చంద్రశ్రీ సాయి. రామిశెట్టి లక్షిత విద్యార్థులకు కళాశాల వైస్‌ప్రిన్సిపల్ కె.ఎన్.రమేష్ బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. కళాశాల లెక్చరర్ వి.బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం: నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులు కె.ప్రశాంత్‌కుమార్, పి.శంకర్, ఎస్.అఖిల వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని పి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఆరుద్ర కొండ, ఉమాకాంత్, చదల శ్రీనివాసరావు, వై.శ్రీనివాసరావు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు.

నందిగామ గ్రామీణం: మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల్లో ఉప్పెల్లి జెస్సీగిఫ్ట్ (ఏడో తరగతి), కె.పవన్‌ప్రసాద్ (ఏడో తరగతి), కె.శ్రుతి (ఎనిమిదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రధానోపాధ్యాయిని ఎ.మాధవీలత, ఉపాధ్యాయులు డి.కొండయ్య, సీహెచ్.రాణి అందజేసి అభినందించారు.

రంగుల మహోత్సవంలో అపశ్రుతులు ఉండొద్దు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఎక్కడా లోటుపాట్లు రాకుండా ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. స్థానిక అమ్మవారి సత్రంలో శుక్రవారం అమ్మవారి రంగులోత్సవం, పెద్ద తిరునాళ్లపై అధికారులతో సమీక్షించారు. ఈ నెల ఐదో తేదీన అమ్మవారు సహ దేవల విగ్రహాలు ఆలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరి, అదేరోజు రాత్రి ఎడ్లబండ్లపై జగ్గయ్యపేటకు తీసుకెళ్తారని చెప్పారు. ఈనెల 28న జగ్గయ్యపేట నుంచి బయలుదేరి తిరిగి పెనుగంచిప్రోలుకు వస్తున్నందున తగిన

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు చేసిన సమీక్షలో ఆలయం వద్ద పారిశుద్ధ్యం, ప్రసాదాల నాణ్యతపై భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చినందున వీటిపై దృష్టి సారించాలని కోరారు. అమ్మవారి లడ్డు, ప్రసాదాల నాణ్యతను జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లతో తనిఖీ చేయిస్తామన్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఇటీవల జరిగిన గ్రామోత్సవంలో ఎద్దు బెదిరి భక్తులపైకి దూసుకెళ్లిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఎడ్ల బండ్ల ఊరేగింపు సమయంలో పోలీస్, రెవెన్యూ, దేవాదాయ, అగ్నిమాపక, పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమ్మవారు వెళ్లే దారిలో గుంతలు మరమ్మతులు చేయాలని, ఇరువైపులా కంప చెట్లు తొలగించాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో కె.బాలకృష్ణ, డీసీపీ లక్ష్మీనారాయణ, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడు చుంచు రమేష్‌బాబు, ఈవో మహేశ్వరరెడ్డి, ఏసీపీ తిలక్, ఆలయ ఈఈ రమాదేవి, తహసీల్దారు శాంత లక్ష్మి, ఎంపీడీవో శ్రీను, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రంథం రామాయణం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రామాయణం సమాజానికి దారి చూపే ఆదర్శ గ్రంథమని తిరుపతికి చెందిన వాకాని రామకృష్ణ శేషసాయి పేర్కొన్నారు. శుక్రవారం నందిగామ ముక్కోటి మండపంలో రామాయణంలోని సుందరకాండపై పురాణ ప్రవచనం చెప్పారు. కార్యసాధకుడైన హనుమంతుని గుణగణాలను తెలిపారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా కడవరకు పోరాడి విజయం సాధించాలని చెప్పారు. మనోధైర్యాన్ని కోల్పోకుండా ఆదర్శ గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. దుర్భాకుల కుమార అవధాని కృష్ణ యజుర్వేద పారాయణం చేశారు.


ప్రవచనం బోధిస్తున్న రామకృష్ణశేషసాయి

పెసల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కంచికచర్ల, న్యూస్‌టుడే : వైకాపా ప్రభుత్వంలో నిరాదరణకు గురైన రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడిందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్‌ల ఆధ్వర్యంలో కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పెసల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. పెసలకు ప్రభుత్వం రూ.8768 మద్దతు ధర కల్పించిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డుల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి బాబు, కూటమి నాయకులు, మార్క్‌ఫెడ్ డీఎం నాగమల్లిక, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

సమస్యలకు సత్వర పరిష్కారం

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే: ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. కీసరలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆమె పాల్గొని ప్రజల వినతులు స్వీకరించారు. ప్రజల అర్జీలపై అధికారులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నీట మునిగి బాలుడు దుర్మరణం

యశ్వంత్

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బలుసుపాడు గ్రామానికి చెందిన పత్తిపాటి యశ్వంత్(17) శుక్రవారం పాలేరు వాగులో మునిగి చనిపోయాడు. బంధువులతో కలిసి సరదాగా ఈత కొడుతున్న సమయంలో ఒక్కసారిగా లోతులోకి వెళ్లాడు. ఈత రాక మునిగిపోయి మృతి చెందాడు. వెంటనే స్థానికులు వచ్చి బాలుడిని వెలికితీయగా అప్పటికే మృతిచెందాడు. తండ్రి రాజేంద్ర వ్యవసాయం తల్లి ప్రైవేట్ కర్మాగారంలో పని చేస్తూ జీవనం సాగిస్తూ బాలుణ్ని చదివిస్తున్నారు. యశ్వంత్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

పల్లె పండగలో ఎమ్మెల్యే

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లె పండగ 2.0లో భాగంగా బలుసుపాడు, అన్నవరం గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. బలుసుపాడులో రూ.10లక్షల వ్యయంతో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన ఐదు గోకులం షెడ్లను ప్రారంభించారు. అన్నవరంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.నితిన్, ఏఈ శ్రీనివాసరావు, కట్టా వెంకటనరసింహారావు, కానూరి కిషోర్, యానాల గోపి తదితరులు పాల్గొన్నారు.

బలుసుపాడులో గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

చికిత్స పొందుతూ ఒకరి మృతి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గండ్రాయి గ్రామానికి చెందిన ముల్లపాటి రాంబాబు(57) అనే వ్యక్తి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందారు. పది రోజుల క్రితం రాంబాబు ఇంట్లో విద్యుదాఘాతానికి గురవగా, బంధువులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయారు.

కాల్వలో కదలదు.. దారిని వదలదు

మురుగు కాల్వల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో కంచికచర్లలో పలు వీధులు మురికి కూపాలను తలపిస్తున్నాయి. పెరిగిన కాలనీలకు అనుగుణంగా సీసీ డ్రైన్లు లేకపోవడంతో పలు చోట్ల మురుగు రహదారులపైకి చేరుతోంది. ఉన్న కాల్వలు సైతం నిర్వహణ కొరవడి మురుగు పారక వ్యాధులకు నిలయంగా మారుతున్నాయి. మురుగు రోజుల తరబడి నిల్వ ఉండడంతో రాత్రి వేళ దోమలు విజృంభిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మురుగు కష్టాల నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కంచికచర్ల

హైందవ సంప్రదాయాలకు పుట్టిల్లు

జయంతి(వీరులపాడు), న్యూస్‌టుడే: సనాతన ధర్మంలో అందరూ సమానమేనని, దీని ఔన్నత్యాన్ని దేశ ఘనతను నేటి పౌరులకు తెలపాలని అభయ హిందూ వ్యవస్థాపకులు రాధా మనోహర్ దాస్ స్వామీజీ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల వేడుకల్లో భాగంగా జయంతి గ్రామంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. స్వామీజీ మాట్లాడుతూ..భారతదేశం అనాది నుంచి హైందవ సంప్రదాయాలకు పుట్టిల్లు అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాకాల త్రినాథ్, జమలాపురం వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు శ్రీనివాస్ శర్మ, హిందూ సంఘాలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాధా మనోహర్ దాస్ స్వామీజీ

పాఠశాలకు మైక్ బహూకరణ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పోచంపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన తెల్లూరి గోవిందరెడ్డి ఎంఈఓ చిట్టిబాబు సమక్షంలో రూ.17.500 విలువ గల మైక్ బహూకరించారు. గోవిందరెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి విద్యాబుద్ధులు నేర్పిన ఈ పాఠశాలకు తనవంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో మైక్ బహూకరించానన్నారు. ఎంఈఓ చిట్టిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు గోవిందరెడ్డిని సత్కరించారు.

భూవివాదాలకు శాశ్వత పరిష్కారం

పెండ్యాల(కంచికచర్ల), న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతికత, రాజముద్రతో రైతులకు వారి భూములపై పూర్తి హక్కులతో ప్రభుత్వం పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తోందని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. పెండ్యాలలో శుక్రవారం నిర్వహించిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియాతో కలిసి ఆయన పాల్గొన్నారు. భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఆధునిక సాంకేతికత సహాయంతో భూముల సర్వే జరిగిందన్నారు. రీసర్వే పూర్తయిన భూముల వివరాలు మొత్తం డేటా సెంటరులో భద్రపరచి ఉంటాయని, వాటిని ఎవరూ మార్చేందుకు వీలు కాదన్నారు. జిల్లా సర్వే అధికారి వై.మోహన్‌రావు, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తహసీల్దారు నరసింహారావు, ఎంపీడీవో వెంకటేశ్వరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వీరులపాడు: రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదారు పాసుపుస్తకాలను శుక్రవారం నుంచి రైతులకు అందజేయనున్నట్లు తహసీల్దారు పి రవికుమార్ తెలిపారు. శుక్రవారం జగన్నాథపురం, బోడవాడ గ్రామాల్లో పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

జుజ్జూరు(వీరులపాడు): నాలుగో విడత భూముల సమగ్ర రీ సర్వేను జుజ్జూరు గ్రామంలో రెవెన్యూ సిబ్బంది శుక్రవారం ప్రారంభించారు. మొత్తం 6323 ఎకరాల భూమిని రీ సర్వే చేయనున్నారు. సర్వే లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై రెవెన్యూ సిబ్బందికి తహసీల్దారు పి.రవికుమార్ పలు సూచనలు చేశారు. మండల ఇన్‌ఛార్జి సర్వేయర్ విశ్వనాథ్, రీ సర్వే డీటీ వెంకటేశ్వరరావు, గ్రామ రెవెన్యూ అధికారి డి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పల్లగిరిలో పాసు పుస్తకాలు చూపిస్తున్న రైతులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లగిరి గ్రామంలో శుక్రవారం నూతన పట్టాదారు పాసు పుస్తకాలను తహసీల్దార్ ఎన్.సురేష్‌బాబు పంపిణీ చేశారు. గ్రామంలో 711మంది రైతులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ లావణ్య, వీఆర్వో ప్రకాష్, వీఆర్‌ఏ నరసింహారావు, మాజీ సర్పంచి వేల్పుల భిక్షాలు, నీటిసంఘం అధ్యక్షుడు మౌళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం సిమెంట్ రోడ్లు నిర్మిస్తాం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మున్సిపల్ పరిధిలో 100 శాతం సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని ఛైర్మన్ రాఘవేంద్ర పేర్కొన్నారు. పట్టణంలోని ఒకటో వార్డులోని మట్టి రోడ్డును మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర, తెదేపా నాయకుడు శ్రీరాం సాయిప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. రోడ్డు గుంతలు పడి రాకపోకలు కొనసాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలియజేశారు. సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని ఛైర్మన్‌ను కోరారు. ఈ ప్రాంతంలో ఉన్న నాలుగు రోడ్ల అభివృద్ధికి అంచనాలు తయారు చేయాలని అధికారులకు సూచించారు.

మట్టి రోడ్డును పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర శ్రీరాం తదితరులు

నిబంధనలు పాటించండి

కీసర (కంచికచర్ల): రహదారి ప్రమాదాల నివారణకు వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని స్వర్ణ టోల్ ప్లాజా అధికారులు సూచించారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కీసరలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పలు వాహనాలకు రేడియం స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డీసీపీ లక్ష్మీనారాయణ

నేరాలపై అప్రమత్తత అవసరం

గండేపల్లి (కంచికచర్ల): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని గ్రామీణ డీసీపీ లక్ష్మీనారాయణ సూచించారు. గండేపల్లి సెంథినీ కర్మాగారంలో శుక్రవారం నిర్వహించిన సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్ఫలితాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలకు పోక్సో చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో నందిగామ ఏసీపీ బాల గంగాధర్ తిలక్, గ్రామీణ సీఐ చవాన్, ఎస్సైలు విశ్వనాథ్, నరేందర్ నానిలు పాల్గొన్నారు.

కంచికచర్ల: వార్షిక తనిఖీలో భాగంగా గ్రామీణ డీసీపీ లక్ష్మీనారాయణ కంచికచర్ల పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. స్థానిక పరిస్థితులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నందిగామ ఏసీపీ బాలగంగాధర్ తిలక్, నందిగామ గ్రామీణ సీఐ చవాన్, ఎస్సైలు విశ్వనాథ్, నరేంద్ర నాని పాల్గొన్నారు.

ఆధ్యాత్మికవేత్త అనంతలక్ష్మికి సన్మానం

నందిగామ గ్రామీణం: నందిగామ ముక్కోటి మహామండపంలో శుక్రవారంరాత్రి హైదరాబాద్‌కు చెందిన ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మిని అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ సత్కరించారు. దీనికి ముందు ఆమె పురాణ ప్రవచనం చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆమె భక్తులకు సూచించారు. ఎస్.భారతి (ఏలూరు) హరికథాగానం వీనుల విందుచేసింది. కార్యక్రమంలో బళ్లారి రాఘవ కళావతి వ్యవస్థాపక అధ్యక్షుడు గోపాలకృష్ణసాయి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేపాల మోహనరావు, అంబారుపేట సత్యమ్మతల్లి దేవాలయ మాజీ ఛైర్మన్ గరికపాటి నానయ్య, ఉత్సవ కమిటీ కన్వీనర్ దీవి వెంకటరత్నమాచార్యులు, తురగా వెంకటసుబ్రహ్మణ్యం, భాజపా నాయకుడు తొర్లికొండ సీతారామయ్య, జనసేన నాయకులు పూజారి రాజేష్, కొట్టే బద్రి తదితరులు పాల్గొన్నారు.

అనంతలక్ష్మికి జ్ఞాపిక బహూకరిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

వసంతతో మండలి భేటీ .. నందిగామ గ్రామీణం: ఐతవరం గ్రామంలో మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావును అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. వసంతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేపాల మోహనరావు తదితరులు పాల్గొన్నారు

పాఠశాలలకు రూ.60 వేలు డిపాజిట్

గొల్లమూడి జడ్పీహెచ్‌ఎస్‌లో ఎఫ్‌డీ పత్రం అందజేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు స్వామి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: గొల్లమూడి జడ్పీ ఉన్నత పాఠశాలకు పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు రావూరి స్వామి శుక్రవారం రూ.10 వేలు స్థిర డిపాజిట్ పత్రాన్ని ప్రధానోపాధ్యాయుడు ఆరేపల్లి భిక్షాలుకు అందజేశారు. ఆయన్ను ఉపాధ్యాయులు షేక్ నవాబ్ జాని, ఎం.రజనిచౌదరి, అమృతసుధాకర్ తదితరులు అభినందించారు. జొన్నలగడ్డ, రుద్రవరం, కొణతమాత్మకూరు, శనగపాడు, పెద్దవరం జడ్పీ ఉన్నత పాఠశాలలకు కూడా రూ.10 వేలు వంతున డిపాజిట్ పత్రాలను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. వీటిపై వచ్చిన వడ్డీతో ప్రతిభగల విద్యార్థులకు బహుమతులు ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులను కోరారు.

చరవాణి అపహరించి.. పైసలు కాజేసి!

చౌటుప్పల్(గ్రామీణం, న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామ పరిధిలో దేవలమ్మనాగారానికి చెందిన కొండ యాదయ్య అనే ఆటో డ్రైవర్ చరవాణిని అపహరించి అందులోని ఫోన్‌పే ద్వారా నిందితుడు రూ.42వేలు కాజేశాడు. బాధితుడు, పోలీసుల వివరాల ప్రకారం..డిసెంబరు 31న యాదయ్య వద్దకు స్కూటీపై వచ్చిన నిందితుడు ఎల్లంబావిలోని ఓ దుకాణం నుంచి సామగ్రిని ఆటోలో కొత్తగూడెం తీసుకెళ్లాలని నమ్మించాడు. దుకాణం వద్దకు వెళ్లి సామగ్రి బిల్లు మొత్తం వేయించాడు. తన ఫోన్ పే నంబరుకు నగదు రావడం లేదంటూ ఆటో డ్రైవర్ యాదయ్యను ఫోన్‌పే చేయమని అడిగాడు. డ్రైవర్ యాదయ్య తన ఫోన్ పే నుంచి ఒక రూపాయి పంపించే క్రమంలో యూపీఐ పిన్ నంబరు గమనించాడు. ఆ తర్వాత యాదయ్య వద్ద కాల్ చేసుకోవాలని ఫోన్ తీసుకొని మాట్లాడుతున్నట్టు నటించి స్కూటీపై పరారయ్యాడు. దండుమల్కాపురంలోని పెట్రోల్ బంకు వద్దకెళ్లి బంధువులు ఆసుపత్రిలో ఉన్నారని నమ్మించి, అపహరించిన చరవాణి ద్వారా ఫోన్ పే చెల్లించి వారి వద్ద నగదు రూపంలో రూ.42వేలు తీసుకొన్నాడు. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి స్కూటీ నంబరు ఆధారంగా దర్యాప్తు చేయగా ఏపీలోని నందిగామలో రెండు నెలల క్రితం ఇదే విధంగా ఓ వ్యాపారిని నమ్మించి స్కూటీని చోరీ చేసినట్టు తెలిసింది.

రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రాఘవాపురం కొండవద్ద కేంద్రీయ విద్యాలయానికి ఉపాధిహామీ పథకం నిధులు రూ.20 లక్షలతో నిర్మించే రహదారి నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య శుక్రవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. 30 అడుగుల వెడల్పుతో 600 మీటర్ల పొడవున రహదారి విస్తరిస్తున్నారు. సౌమ్య మాట్లాడుతూ నియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడంవల్ల పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, సొసైటీల అధ్యక్షులు సాంబశివరావు, ప్రసాద్, సురేష్, తహసీల్దార్ ఎన్.సురేష్‌బాబు, ఎంపీడీవో ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే సౌమ్య, కూటమి నాయకులు

ప్రకృతి సాగు విధానంపై అవగాహన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మాగల్లు, రామిరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. పకృతి వ్యవసాయ విభాగం ఐసీఆర్పీలు(ఎల్-2) పి.లక్ష్మీతిరుపతమ్మ, మాధవి, సాయి తదితరులు పకృతిసాగుతో పెట్టుబడితగ్గి మేలైన పంట దిగుబడి వస్తుందని చెప్పారు. మాగల్లులో సేంద్రియ విధానంలో పెరటి తోట సాగు చేస్తున్న ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మాచారపు రామకోటేశ్వరరావును సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సూరంపల్లి అప్పారావు, వీఆర్వో గోపి, పంచాయతీ కార్యదర్శి నాగరాణి, ఏఈవో గోపి, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. రామిరెడ్డిపల్లిలో సేంద్రియ పద్ధతిలో పండ్లమొక్కలు సాగుచేస్తున్న రైతులు బొద్దులూరి శ్రీనివాసరావు, తేలప్రోలు శ్రీనివాసరావును సన్మానించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య దైనందిని ఆవిష్కరణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో శుక్రవారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ నూతన సంవత్సర దైనందిని, కాలమానినిని ఎంఈవో రవీందర్ ఆవిష్కరించారు. సంఘ రాష్ట్ర కౌన్సిలర్ పి.లీల సౌజన్యంతో ఉపాధ్యాయులకు సీఎల్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.భారతి, చాగర్ల రామారావు, గౌరవ అధ్యక్షుడు పాము నాగేశ్వరరావు, కోశాధికారి మంగినేని రామకృష్ణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ కిషోర్, సంఘ నాయకులు వెంకటేశ్వర్లు నాయక్, చెవుగాని శ్రీనివాసరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

ప్రతిభ చూపి.. బహుమతులు సాధించి..

బహుమతులు ప్రశంసా పత్రాలు అందుకున్న వారితో యుగంధరాచార్య, సరస్వతి, దివ్య తదితరులు

పోటీలకు హాజరైన విద్యార్థులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీ కొత్తపేట కోమలవిలాస్ సెంటర్ కూడలిలోని శ్రీకూరపాటి చంద్రశేఖర్‌రావు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను శుక్రవారం నిర్వహించారు. పాఠశాల స్థాయిలో వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్, క్రీడలపై క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. స్కూల్ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఐ.విజయ్‌కుమార్(07వ తరగతి), లాజ్‌జైన్(09వ తరగతి), గౌరవ్ జైన్(08వ తరగతి) నిలిచారు. వారికి పాఠశాల ప్రిన్సిపల్ డా.యుగంధరాచార్య, ఉపాధ్యాయులు సరస్వతి, దివ్య, సాయి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం: ★ గొల్లపాలెం గట్టు ఆర్‌సీఎం స్కూల్ వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు.
– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? సాయిరామ్ థియేటర్ వెనుక రాజీవ్‌శర్మనగర్ వీజీఎస్ పబ్లిషర్స్ బుక్స్, శక్తి వక్కపొడి భవనం మార్గంలో రోడ్డుపై చెత్త పారపోస్తున్నారు. - **వంశీ, స్థానికుడు.** ✔ పరిశీలించి చెత్త తరలిస్తాం. - **ఆనంద్‌కృపాల్, స్థానిక శానిటరీ అధికారి**

? హెచ్‌బీ కాలనీ పాత పోలీసు స్టేషన్ వద్ద మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - **శ్రీరామ్, స్థానికుడు** ✔ పూడిక తీయిస్తాం. - **బ్రహ్మయ్య, స్థానిక శానిటరీ అధికారి**

? చిట్టినగర్ బంకారామకృష్ణ వీధిలో పూడిక తీయడం లేదు. - **శివమ్మ, స్థానికురాలు.** ✔ పరిశీలిస్తాం. - **వేణుగోపాల్, స్థానిక శానిటరీ అధికారి** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఉచితంగా మొక్కల పంపిణీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో కాలుష్య నివారణకు గాను ప్రజలకు వివిధ రకాల మొక్కలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర వెల్లడించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు, మూడు సర్కిల్ కార్యాలయాల్లో వివిధ రకాల పండ్లు, పూలు, ఇతర మొక్కలను శుక్రవారం నుంచి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆసక్తిగల స్వచ్ఛంద సేవా సంస్థలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, నగర ప్రజలు మొక్కలు తీసుకెళ్లి నాటి సంరక్షించాలని కోరారు.

ఈ-ఆఫీస్‌పై అవగాహన

అధికారులకు వివరిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సుహాసిని

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్లు ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన ఈ-ఆఫీస్‌పై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని సూచించారు. నగరంలోని పీహెచ్‌సీలో శుక్రవారం ఆమె జిల్లాలోని వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. పీహెచ్‌సీకి వచ్చే ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను, పరిశీలించి అక్కడికి వచ్చిన రోగులకు వారి ఆధార్‌ను పరిశీలించి 'అభా' ఐడీని రూపొందించాలని సూచించారు. తద్వారా వారు పొందిన సేవల వివరాలు పట్టిక రూపంలో పొందుపరిచి ఉంటాయని, ఏ వైద్యుడికి చూపించినా వారి ఆరోగ్య సమస్యలు సదరు వైద్యాధికారికి తెలుస్తాయని తెలిపారు. అనంతరం సిబ్బందికి ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు.

వంకాయలు-18/22, టమాటా-44, బెండ-32, పచ్చిమిర్చి-36, కాకర-48, బీర-34/40, క్యాలీ ఫ్లవర్-30/25, క్యాబేజీ-22, క్యారెట్-34, దొండ-32, బంగాళదుంప-22, ఉల్లిపాయలు-28, గోరుచిక్కుళ్లు-36, దోస-30/40, సొర-25/20, పొట్ల-35, అరటికాయ-7/8, చామదుంప-24, అల్లం-74, మునగ-14/15, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-42, బీట్‌రూట్-28, కీరదోస-32, బీన్స్-65, క్యాప్సికమ్-56, చింతకాయలు-60, నిమ్మ (డజను)-24/18, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - **ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

4న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

విజయవాడ క్రీడలు: స్థానిక టిక్కిల్ రోడ్డు శ్యామ్ నగర్ 2వలైన్‌లోని కమ్యూనిటీ హాలులో ఈ నెల 4వ తేదీన జిల్లా స్థాయి అండర్-15 ఓపెన్ చెస్ టోర్నీ నిర్వహిస్తామని ది విజయవాడ చెస్ సంఘం అధ్యక్షుడు ఎండీ అక్బర్ పాషా, కార్యదర్శి ఎం.రాజీవ్ తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు నగదు, బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. చిన్నారులను ప్రోత్సహించేందుకు వివిధ వయసు విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా జ్ఞాపికలు అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 90303 08811 నంబరులో సంప్రదించాలని సూచించారు.

నెట్‌బాల్ పోటీలో పతకాలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తూర్పు గోదావరి జిల్లా రావులపాలెంలో ఇటీవల జరిగిన ఆకాష్‌వర్మ స్మారక 10వ రాష్ట్ర స్థాయి సీనియర్ (స్త్రీ, పురుషుల) నెట్‌బాల్ పోటీలో ఉమ్మడి కృష్ణా జిల్లా మహిళల జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకుందని జిల్లా సంఘం కార్యదర్శి బి.హిమబిందు తెలిపారు. పోటీలో ఉమ్మడి 13 జిల్లాల నుంచి స్త్రీ, పురుషుల జట్లు తలపడ్డాయని పేర్కొన్నారు. పురుషుల విభాగంలో జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచిందని వివరించారు. గెలుపొందిన క్రీడాకారులను జిల్లా నెట్‌బాల్ సంఘం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బి.శివరామ్, కార్యవర్గ సభ్యులు తదితరులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని కోరారు.

పట్టుకుంటే.. తుక్కే..

పోలీస్‌స్టేషన్‌లో వాహనాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే

వివిధ సందర్భాల్లో పలు కేసుల్లో పట్టుబడిన, రికార్డులు సరిగా లేక దొరికిన, ప్రమాదాలకు గురైన, జూద, కోడి పందేల శిబిరాల వద్ద పట్టుకున్న వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలిస్తారు. అయితే ఆ వాహనాలు సంవత్సరాలు గడిచినా వాహనదారులు తీసుకు వెళ్లక, కొన్ని తీసుకెళ్ల లేని స్థితిలో పోలీస్ స్టేషన్లలో ఉండి పోతున్నాయి. కారణాలు ఏమైనప్పటికీ పోలీస్ స్టేషన్లకు వాహనాలు చేరితే తుక్కు కిందకు చేరుతున్నాయి. విజయవాడ పశ్చిమ మండలం పరిధిలోని వన్‌టౌన్, కొత్తపేట, భవానీపురం పోలీస్ స్టేషన్లలో గుట్టలుగా వాహనాలు అధ్వాన స్థితిలో కనిపిస్తున్నాయి.

ఎండైనా.. వానైనా..

ఏ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా వాహనాలు ఎండకు ఎండి.. వానలో తడుస్తూ తుప్పు పట్టి, ఎందుకు పనికిరాకుండా గుట్టలుగా దర్శనమిస్తున్నాయి. పోలీస్ స్టేషన్ల వెనుక భాగాలకు వెళ్లి చూస్తే ద్విచక్ర, ఆటోల, కార్ల దయనీయ స్థితిలో ఉంటున్నాయి. ఆ వాహనాలకు షెల్టర్లు ఉన్నప్పటికీ సంవత్సరాల తరబడి పడేయడం వల్ల తుప్పు పట్టి కదల్లేని విధంగా ఉన్నాయి. కొన్ని వాహనాల విడి భాగాలు కనిపించవు.

న్యాయస్థానాల నుంచి అనుమతితో..

న్యాయస్థానాల అనుమతితో వాహనాలను తిరిగి తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ వాహనదారులు కోర్టులను ఆశ్రయించకపోవడం ఒక కారణమైతే, పోలీసులు తప్పిదాలు మరొక కారణంగా ఉన్నాయి. తద్వారా వాహనాలు పోలీస్ స్టేషన్లలో అలానే ఉండిపోతున్నాయి. పట్టుబడిన వాహనాలకు షెడ్లు ఉన్నా వాటిని వినియోగించడం లేదు. దీంతో రూ.లక్షల రూపాయలు ఖరీదైన వాహనాలు తుక్కుగా మారుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపాల్సిన అవసరం ఉంది.

కేఎల్‌రావు పార్కులో ఓపెన్ ఎయిర్ థియేటర్

పనులను పరిశీలిస్తున్న ఏఈ శరత్, అసోసియేషన్ అధ్యక్షుడు పట్నాయక్

చిట్టినగర్, న్యూస్‌టుడే: కేఎల్‌రావు పార్కులో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణ పనులు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. అబ్దుల్‌కలాం వాకర్స్ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర దీని నిర్మాణానికి నాలుగు నెలల కిందట అనుమతులు ఇచ్చారు. సుమారు రూ.20 లక్షలతో నిర్మాణం చేపట్టారు. పలు విధాలుగా ప్రజలకు ఓపెన్ ఎయిర్ థియేటర్ ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. వీటి ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం కూడా లభిస్తుంది. ప్రధానంగా కేఎల్‌రావునగర్, లంబాడీపేట, వైజర్‌పేట, భీమనవారిపేట రాజీవ్‌శర్మనగర్, సింహాచలంపాలెం కాలనీ, అంబేడ్కర్ నగర్, చిట్టినగర్ తదితర ప్రాంతవాసులకు అందుబాటులో ఉంటుందని చెప్పారు. శుక్రవారం నిర్మాణ పనులను ఏఈ శరత్, అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్ పట్నాయక్, ఇతర సిబ్బంది పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.

నగరాభివృద్ధికి కృషి చేయండి

అధికారులు, ఉద్యోగులతో మేయర్ రాయన భాగ్యలక్ష్మి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేసి నగరాభివృద్ధికి కృషి చేయాలని మేయర్ రాయన భాగ్యలక్ష్మి కోరారు. నూతన సంవత్సర సందర్భంగా కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మేయర్‌ని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర ప్రజల అభివృద్ధికి మరింత చేరువ చేయాలని, మౌలిక వసతులు పెంచి, సమస్యలు పరిష్కరించి ప్రజలకు రక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రత కార్యక్రమాలు మెరుగు పర్చాలని కోరారు. [illegible] రూ.కోట్ల వ్యయంతో గత ఏడాది అభివృద్ధి పనులు చేపట్టాము, అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మేయర్‌ని కలిసిన వారిలో అధికారులు డి.చంద్రశేఖర్, కె.అర్జునరావు, కె.సంజయ్‌రత్నకుమార్, చక్రవర్తి, బి.సత్యనారాయణ, బాబ్జి, జి.సృజన, వెంకటనారాయణ, కె.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు సృష్టిస్తే కేసులు

మొబైల్ కోర్టు నిర్వహిస్తున్న జడ్జి జి.లెనిన్ బాబు, పక్కన అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్రజారోగ్యానికి సమస్యలు సృష్టించే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు హెచ్చరించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్కిల్-2 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించారు. రహదారులపై చెత్త వేసే సమస్యలు సృష్టించే వారితో పాటు, ఇతర ఇబ్బందులు కలిగిస్తున్న వారిని ప్రవేశపెట్టారు. జడ్జి లెనిన్‌బాబు వీరిని విచారించి అపరాధ రుసుము విధించారు. అధికారులు మాట్లాడుతూ.. మొత్తం 11 మందిని న్యాయస్థానంలో హాజరుపర్చగా, జడ్జి విచారించి రూ.3,100 అపరాధ రుసుం విధించారని అన్నారు. అధికారులు ప్రభుదాస్, అప్పుల్రావు, సలీం మహమ్మద్, శివరాం ప్రసాద్, జైపాల్ శివరామకృష్ణ, రాజకుమార్, గోపిరాజు పాల్గొన్నారు.

దత్త పీఠంలో ప్రత్యేక పూజలు

పటమట, న్యూస్‌టుడే: పటమట దత్త పీఠంలోని మరకత రాజరాజేశ్వరి అమ్మవారికి శుక్రవారం గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహాలక్ష్మి యాగం నిర్వహించారు. సాయంత్రం భాగవతంలోని మూల శ్లోకాన్ని పఠించి 8 రోజుల పాటు జరగనున్న భగవత్ సప్తాహం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ వేదికలపై రాణించే బృహత్ సంకల్పంతో... ప్రజలు బాగుండి, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ఆ కృష్ణ భగవానుడిని వేడుకుంటూ విజయవాడలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని స్వామీజీ పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం ఊర్మిళానగర్ మసీదురోడ్డులో రహదారి నిర్మాణానికి తెదేపా డివిజన్ అధ్యక్షుడు మోదబోయిన రాంబాబు, నాయకులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రహదారిని రూ.17 లక్షలతో నిర్మించనున్నారు. కార్యక్రమంలో డీఈ పురుషోత్తం, ఏఈ జాస్మిన్, తెదేపా నాయకులు ఈశ్వరమ్మ, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీల రక్షణ చట్టం అమలుకు అడుగులు

పటమట, న్యూస్‌టుడే: ఏపీలో బీసీల రక్షణ చట్టం అమలుకు ఏపీ ప్రభుత్వం అడుగులు వేసిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జి నూకానమ్మ, రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. బీసీలపై దాడులకు నిరసనగా అనేక పోరాటాలు చేశామని, సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. గతంలో సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యతో వెళ్లి ప్రధాని మోదీని కలిసి బీసీలపై జరుగుతున్న దాడులను వివరించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీల రక్షణకు సంబంధించి ముసాయిదా చట్టాన్ని రూపొందించి న్యాయశాఖకు పంపడం అభినందనీయమని అన్నారు.

వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలి

సూచనలు ఇస్తున్న అధికారి

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే: వాహనాలు నడిపేటపుడు చోదకులు అప్రమత్తంగా ఉండాలని.. ఇరువైపులా వచ్చే వాహనాలను గమనించాలని పలువురు అధికారులు సూచించారు. ఈనెల 31 వరకు నిర్వహిస్తున్న రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం గవర్నర్‌పేట-2 డిపో ఆవరణలో ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో విజయవాడ జోన్ ఈడీ విజయరత్నం, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆపరేషన్స్ సాయిచరణ్ తేజ, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పీఎన్‌బీఎస్ సీహెచ్ సూర్య పవన్ కుమార్, గవర్నర్‌పేట ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతులు చేయరూ!

నియోజకవర్గంలోని పలు చోట్ల కల్వర్టు, రోడ్లు దెబ్బతినడంతో రాకపోకల సమయంలో వాహనచోదకులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. 46వ డివిజన్‌లోని భీమనవారిపేట, విశ్వబ్రాహ్మణవీధి అడ్డరోడ్డులో కల్వర్టు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకున్నా ఫలితం శూన్యమని వాపోతున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, చిట్టినగర్**

చిన్నారులు.. నాట్యంలో చిచ్చర పిడుగులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే

ఆంధ్రరాష్ట్రంలో పలువురు చిన్నారులు ప్రతిభ చాటుతున్నారు. పాతబస్తీ, చిట్టినగర్ ప్రాంతంలో ఆంధ్ర నాట్యం నేర్చుకుంటున్న భోగవల్లి పీయూష్ ఆనందిని, యార్లంకి జానశ్రీ, ఉప్పల హాక్టిక స్థానిక పాఠశాలల్లో మూడో తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులకు నృత్యంపై ఉన్న ఆసక్తితో నాట్యాచార్యులు రాయన శ్రీనివాసరావు వద్ద ఆంధ్రనాట్యం శిక్షణ పొందారు. ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో నృత్య ప్రదర్శన ఇచ్చిన వీరు ముగ్గురు [illegible] అనేక ప్రదర్శనలు ఇచ్చారు. గత డిసెంబరు 27న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో వీరు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలు దుర్గ గుడితోపాటు ద్వారకా తిరుమల, సింహాచలం, కాళహస్తి, అన్నవరం దేవి ఆలయం, తిరుపతి, శ్రీశైలం, కాణిపాకంలోని వినాయక దేవస్థానంలో వీరు చేసిన అనేక నృత్య ప్రదర్శనలు అలరించాయి.

భోగవల్లి పీయూష్ ఆనందిని

జ్ఞాపికలతో యార్లంకి జానశ్రీ

గచ్చిబౌలి స్టేడియం ప్రాంగణంలో ఉప్పల హాక్టిక

కొత్త పింఛన్లు మంజూరు చేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: సామాజిక పింఛన్లు 50 ఏళ్లు పైబడిన వారికి అందిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం, ఏడాదిన్నర గడిచినా హామీ నెరవేర్చకపోవడం అన్యాయమని సీపీఎం ఫ్లోర్ లీడర్ బి.సత్యబాబు తెలిపారు. గొల్లపాలెంగట్టు, సాయి బాబా గుడి కూడలిలో శుక్రవారం పింఛను సాధన కమిటీ కన్వీనర్ సిహెచ్.దుర్గారావు ఆధ్వర్యంలో కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2026 నూతన సంవత్సర కానుకగా ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్ల పథకాన్ని మంజూరు చేస్తారని ఎదురు చూసిన పది లక్షల మందికి పైగా అర్హులైన వారికి నిరాశే మిగిలిందన్నారు. సదరన్ ధ్రువపత్రాల సర్వే పేరుతో ఉన్న పింఛన్లు తొలగిస్తున్నారంటూ దివ్యాంగులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, మాజీ కార్పొరేటర్ ఆదిలక్ష్మి, సీపీఎం నాయకులు కె.సూరిబాబు, బాజీ, శ్యామల, రాజు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనానికి తరలిరండి

స్థానికులకు కరపత్రాలు పంచుతున్న నాయకులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాల ప్రాక్టర్ ఫంక్షన్ హాల్లో ఈనెల 4న నిర్వహించే హిందూ సమ్మేళనానికి తరలిరావాలని దుర్గగుడి పాలకమండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి పిలుపునిచ్చారు. శుక్రవారం కేఎల్‌రావు పార్కులో హిందూ సమ్మేళనం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ బంధువులు ఒక్కటై ముందుకు సాగేందుకు ఇలాంటి సమ్మేళనాలు దోహదపడతాయని అన్నారు. కుటుంబ సమేతంగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జి.విజయ్‌కుమార్, అధ్యక్షుడు శివకుమార్ పట్నాయక్, హ్యాపీ వాకర్స్ క్లబ్ కార్యదర్శి బెల్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాత శివాలయం ట్రస్టు బోర్డు ఛైర్మన్‌కు అభినందన

మధును సన్మానిస్తున్న నాయకులు చంటిబాబు, కెనడి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: శ్రీ మరకత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం(పాత శివాలయం) ట్రస్టుబోర్డు ఛైర్మన్ బొమ్మా మధు పదవీ కాలం గురువారంతో ముగిసింది. ఈసందర్భంగా స్థానిక నాయకులు ఆయనను కుమ్మరిపాలెం సెంటరులో సత్కరించారు. రెండేళ్ల పదవీ కాలంలో ఎటువంటి అవినీతి ఆరోపణలకు తావులేకుండా పాత శివాలయం అభివృద్ధికి కృషి చేసినందుకు అభినందించారు. కార్యక్రమంలో నాయకుడు చంటిబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన ప్రదర్శన

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో దోమల నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు కోరారు. ఫ్రైడే-డ్రైడే సందర్భంగా ప్రైజర్‌పేట, ప్రజాశక్తినగర్, కండ్రిక, పటమట లంక, రామలింగేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. దోమల లార్వా గుర్తించి నిర్మూలన చర్యలు చేపట్టారు. అధికారులు మాట్లాడుతూ దోమలు పెరగకుండా ప్రజలు చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ ఇళ్లలోని పాత్రలు, ఇతర వస్తువులు, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. కార్పొరేషన్ పరంగా దోమల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బయోలజిస్టు కామేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు తగవు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని నియోజకవర్గ తెదేపా అధికార ప్రతినిధి ధనేకుల వెంకటహరికృష్ణ ఆరోపించారు. శుక్రవారం పాతరాజరాజేశ్వరిపేటలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వైకాపా నాయకులు ఇటీవల రాష్ట్రాభివృద్ధిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. గత వైకాపా హయాంలో అభివృద్ధిని విస్మరించి దోచుకోవడమే పాలనగా సాగించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి, పోలవరం నిర్మాణాలకు కృషి చేస్తున్నారని.. పెట్టుబడులు తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్నారని చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ద్విచక్ర వాహనంపై నుంచి పడి యువకుడి మృతి

భవానీపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం పై నుంచి పడి యువకుడు చనిపోయినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి... గొల్లపూడి పశువుల ఆసుపత్రి వద్ద షేక్.రఫీక్(25) కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆటోనగర్‌లోని కారు షెడ్డులో మెకానిక్‌గా పని చేస్తున్నారు. ఈనెల ఒకటో తేదీ ఉదయం పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. గొల్లపూడి వైజంక్షన్ వద్దకు వచ్చే సరికి అతడికి ఫిట్స్ రావడంతో ద్విచక్రవాహనంపై నుంచి కింద పడిపోయాడు. తల డివైడర్‌కు తగలడంతో తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ ఒకరు..

భవానీపురం, న్యూస్‌టుడే: ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి చనిపోయినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. స్థానిక హెచ్‌బీకాలనీలో దేసు నాగేశ్వరరావు(52) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. చిట్టినగర్‌లో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. ఇటీవల భార్య లక్ష్మీకుమారికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో ఆసుపత్రిలో చూపించగా క్యాన్సర్ ఉన్నట్లు చెప్పారు. అప్పటి నుంచి నాగేశ్వరరావు మనస్తాపానికి గురయ్యారు. దీనికి తోడు వ్యాపారం నిమిత్తం అప్పులు చేశారు. దీంతో ఈ నెల ఒకటో తేదీ ఎలుకల మందు నీళ్లలో కలిపి తాగారు. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: రామరాజ్యనగర్ ప్రాంతంలో కె.సత్యనారాయణ భార్యతో పదేళ్ల కిందట విడిపోయి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. గత నెల 6న ఇంటి నుంచి బయటకు వెళ్లిన సత్యనారాయణ తిరిగి రాలేదు. చుట్టు పక్కల, బంధువులను విచారించినా ఆచూకీ తెలియలేదు. దీంతో తల్లి అప్పాయమ్మ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారని కత్తితో దాడి

పటమట: ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారని విద్యార్థిపై కత్తితో దాడి చేసిన ఘటన మాచవరం ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ఇద్దరు కళాశాల విద్యార్థులు బస్టాండ్ వైపు నుంచి గుణదల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. మాచవరం ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట వారి ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఎదుట వెళ్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. కానీ ముందు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు రెచ్చిపోయాడు. విద్యార్థుల ద్విచక్ర వాహనాన్ని కింద పడేశాడు. తన వద్దనున్న కత్తితో ఓ విద్యార్థి ముఖంపై దాడి చేశాడు. స్థానికులు అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా... తన వాహనాన్ని ఢీకొట్టారని, అందుకే కత్తితో దాడి చేశానంటూ రెచ్చిపోయాడు. బాధితులు మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం

సినిమాలు

సైక్ సిద్ధార్థ, 45, మార్క్: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). **మదం:** అప్సర(గవర్నరుపేట), తారా స్క్రీన్స్(పాయకాపురం), రామ్ సినిమాల్(గుణదల). **సఃకుటుంబానాం:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట). **వినరా ఓవేమ, ఘంటసాల:** నవరంగ్(గవర్నరుపేట). **వినరా ఓవేమ, నిలకంఠ:** పీవీఆర్ మాల్(బందరురోడ్డు). **నిలకంఠ:** ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట). **సైక్ సిద్ధార్థ:** అలంకార్. **శంబాల, వనవీర, ఛాంపియన్,ఈషా:** జీ-3(రాజ్, యువరాజ్). **శంబాల, ఈషా, దండోర, ఛాంపియన్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు).– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ప్రకటన

నా క్లయింట్లు ఎన్.టి.ఆర్.జిల్లా,విజయవాడ,ఆవుల వారి వీధి,డోర్ నెం.11-29-31 రు కాపురస్తులు మునిలాల్ జైన్ గారి కుమారులు రతన్ చంద్ జైన్,పింటు కుమార్ జైన్ గారి భార్య పర్ష జైన్,రతన్ చంద్ జైన్ గారి కుమారుడు లలిత్ కుమార్ జైన్ గార్లు కలసి జాయింటుగా,విజయవాడ,కందుల వారి వీధి కాపురస్తులు సోకల్ చంద్ జైన్ గారి కుమారుడు అమ్రిత్ లాల్ జైన్ గారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనదలచి కొంత పైకము బయానగా చెల్లించి అగ్రిమెంట్ పొందియున్నారు.ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని అమ్రిత్ లాల్ జైన్ గారు ది.04-01-2022 వతేదీన మెస్సర్స్ గురువులు అండ్ సన్స్ తరుపున మేనేజింగ్ పార్టనర్స్ కోరాడ లేటు గురువులు గారి కుమారులు వెంకట నాగేశ్వరరావు,ఈశ్వర ప్రసాద్ గార్ల వలన క్రయమును పొంది వారిచే పటమట సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో క్రయ దస్తావేజు నెం.216/2022 రుగా రిజిస్టరు కాబడివారి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవిస్తూ నాక్లయింట్లుకు విక్రయించ దలచి విక్రయ అగ్రిమెంట్ ఇచ్చియున్నారని తెలియచేయుచున్నారు. కనుక ఈదిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు.కోర్టు జప్తులు, ఇంజక్షన్లు, భాగలబ్ధ తగాదాలు వగైరాలు ఏదైనా వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు ఈ దిగువ తెలిపిన అడ్రస్‌నకు రిజిస్టరు పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినది, లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నాక్లయింట్లు పైన తెలిపిన వారికి పూర్తి క్రయధనమును పైన తెలిపిన వారికి చెల్లించి నాక్లయింట్లు వారిచే సంబంధిత రిజిస్ట్రారు వారి ఆఫీసులో క్రమమైన విక్రయ దస్తావేజును రిజిస్టరు చేయించుకొనగలరు.తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు నాక్లయింటును ఏ విధముగాను బైండు చేయజాలవు. ఆస్తి షెడ్యూలు: ఎన్.టి.ఆర్.జిల్లా,విజయవాడ,కొత్త పేట,వెలగలేటి వారి వీధి,పాత మునిసిపల్ వార్డు నెం.9,కొత్త మునిసిపల్ వార్డు నెం.9/1,రెవిన్యూ వార్డు నెం.4,బ్లాకు నెం.7,ఎన్.టి.ఎస్.నెం.534/1 పి.పాత అసెస్మెంట్ నెం.1909 దరిమిలా అసెస్మెంట్ నెం.6330ఏ.కొత్త అసెస్మెంట్ నెం.55502,ప్రస్తుత అసెస్మెంట్ నెం.1073022903,పాత డోర్ నెం.11-14-22 ఏ దరిమిలా డోర్ నెం.11-14-21,ప్రస్తుత డోర్ నెం.11-14-22ఏ రు దాఖలా స్థిరాస్తికి హద్దులు.తూర్పు:కోనేరు ప్రసాదరావు గారి ఆస్తి,దక్షిణము:గ్రంధి రఘుగారి ఆస్తి,పడమర:వెలగలేటివారి వీధి అనే మునిసిపల్ రోడ్డు,ఉత్తరము:గుంట్ల జయజగదర రావు గారి ఆస్తి.పై నాలుగు హద్దుల మధ్య చ.గ 193.5 ర్లు లేక చ.మీ 161.79 ర్లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి కట్టడములు అందలి యావత్తు ఈజ్ మెంటు హక్కులతో సహా.

పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్, అడ్వకేట్స్,
డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922

(c) eenadu

విజయవాడ మధ్య

విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందిస్తున్న నాంచారయ్య, కృష్ణారెడ్డి

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రతిభ చాటి.. విజేతగా నిలిచి

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : న్యూరాజరాజేశ్వరి పేటలోని కేర్ అండ్ షేర్ పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా వర్తమాన వ్యవహారాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. జి.అనిల్ కుమార్(7వ తరగతి), లాస్య(9వ తరగతి), భిక్షమ్మ(8వ తరగతి) తొలి మూడు స్థానాల్లో గెలుపొందారు. వీరికి ప్రిన్సిపల్ ఎం.నాంచారయ్య, కె.కృష్ణారెడ్డి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

డివిజన్ ఒక్కటే.. పోలీస్ స్టేషన్లు రెండు!

సరిహద్దు సమస్యలతో ప్రజల అవస్థలు

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే

✤ స్థానిక జీరో లైను ప్రభాస్ కళాశాల వైపు నివసించే గోపీనాథ్ ఇంటి సమీపంలో మందు బాబులు ప్రతి రోజూ మద్యం తాగుతూ గొడవలు చేస్తున్నారు. దీనిపై 100కి ఫోన్ చేయగా.. పోలీసులు వచ్చేలోపే అక్కడి నుంచి జారుకున్నారు.

✤ రెండో లైను చార్మినార్ టీ సెంటర్ సమీపంలో నివసించే మహాలక్ష్మి ఇంట్లో అర్ధరాత్రి దొంగతనం జరిగింది. సత్యనారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే స్పందించి ఇంటికి చేరుకున్నారు. ఆ ప్రాంతం అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి కావడంతో.. అక్కడి స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

సరిహద్దు సమస్యలు ప్రజల పాలిట శాపంగా మారుతోంది. ఒకే డివిజన్‌లో రెండు పోలీస్ స్టేషన్లు ఉండడంతో తికమకపడుతున్నారు. అత్యవసర సమయాల్లో ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియడం లేదు. ప్రభాస్ కళాశాల ప్రధాన రహదారికి ఒకవైపు ఉన్న నివాసాలు.. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుండగా.. మరో వైపు ప్రాంతం అజిత్‌సింగ్‌నగర్ స్టేషన్ పరిధి కిందకి వస్తుంది. ఈ ప్రాంతంలో బ్లేడ్, గంజాయి బ్యాచ్, మద్యంబాబుల గొడవలు, రాజకీయ గొడవలు ఎక్కువగా జరుగుతుంటాయి. ఘటన జరిగిన వెంటనే ప్రజలు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక అవస్థలు పడుతున్నారు. గతంలో కేదారేశ్వరపేట మొత్తం సత్యనారాయణపురం స్టేషన్ పరిధిలోనే ఉండేది. తర్వాత విభజించడంతో రెండు స్టేషన్ల పరిధిలోకి చేరింది. అజిత్‌సింగ్‌నగర్ వెళ్లాలంటే చాలా దూరం. సత్యనారాయణపురం.. దగ్గరలోనే ఉంటుంది. ఇక్కడే అందరికీ సౌకర్యవంతంగా ఉంటుంది. ఏదైనా ఘటన జరిగితే అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు సమయానికి రావాలన్నా ఇబ్బందులు తప్పడం లేదు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా డివిజన్ మొత్తాన్ని సత్యనారాయణపురం స్టేషన్‌లో కలపాలని ప్రజలు కోరుతున్నారు.

రెండు ప్రాంతాలను విడదీసే రహదారి

❖ డివిజన్ నంబరు : 34 ❖ సత్యనారాయణపురం పరిధి : 0 నుంచి 8వ లైను వరకు
❖ మొత్తం జనాభా : సుమారు 10వేల మంది
❖ నమోదవుతున్న కేసులు : ప్రతి నెలా 50 వరకు

ఉచితంగా మొక్కల పంపిణీ : కమిషనర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో కాలుష్య నివారణకు గాను ప్రజలకు వివిధ రకాల మొక్కలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర వెల్లడించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు, మూడు సర్కిల్ కార్యాలయాల్లో వివిధ రకాల పండ్లు, పూలు, ఇతర మొక్కలను శుక్రవారం నుంచి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల కార్యాలయాల్లో కూడా వాటిని అందుబాటులో ఉంచుతున్నామని, ఆసక్తిగల స్వచ్ఛంద సేవా సంస్థలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, నగర ప్రజలు మొక్కలు తీసుకెళ్లి నాటి సంరక్షించాలని కోరారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ఎలాంటి జాప్యం లేకుండా... ప్రజా సమస్యలను జవాబుదారీతనంతో పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన వినతి పత్రాలను ఆయన స్వయంగా స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పింఛన్లు, ఇళ్ల స్థలాలు, వైద్య సహాయం, మౌలిక వసతులు, సచివాలయ సేవలకు సంబంధించిన అర్జీల సమస్యలను అధికారుల ద్వారా పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. మధ్య నియోజకవర్గంలో గత 18 నెలల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.5 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. అభివృద్ధి పనులపై రూ.300 కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ, నిరంతరం అందుబాటులో ఉండే పాలన అందిస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, 30వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి ఘంటా కృష్ణమోహన్, రాష్ట్ర నాగవంశ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

పాయకాపురం, న్యూస్‌టుడే : కొత్తరాజరాజేశ్వరీపేట రైలుకట్ట రోడ్డులో రాత్రివేళ పలువురు యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై 'ఈనాడు'లో ప్రచురించిన వార్తకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు స్పందించారు. ఆ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేశారు.

❖ పాయకాపురం శారదా విద్యాపీఠ్ మార్గంలో పక్కకాలువలో పూడిక పేరుకుందని స్థానికులు స్థానికులు సమాచారం ఇచ్చారు. దీనిపై శుక్రవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు.. కార్మికులతో పూడిక తీయించారు.

? అజిత్‌సింగ్‌నగర్ కృష్ణా హోటల్ సెంటర్ ప్రధాన రోడ్డులోని డ్రైనేజీలో పూడిక తీయడం లేదు. పరిశుభ్రం చెత్త పేరుకు పోతోంది. దోమల వ్యాప్తికి కారణమవుతోంది. – వెంకటేశ్వరరావు

✔ తరచూ పూడిక తీయించేలా చర్యలు చేపడతాం. – బాబు శ్రీనివాసన్, ఏఎంవోహెచ్

? శాంతినగర్ ప్రధాన కూడలి నుంచి వాంబేకాలనీకి వెళ్లే మార్గంలో యువకులు సాయంత్రం వేళల్లో మకాం వేస్తున్నారు. గంజాయి అమ్మకాలు నిర్వహిస్తున్నారు.

– విజేశ్, స్థానికులు ✔ వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటాం. – కృష్ణమోహన్, సీఐ, నున్న

– న్యూస్‌టుడే, పాయకాపురం

క్రైస్తవులకు ప్రభుత్వం అండ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్, రామ్‌నగర్ కాలనీలోని యేసు విశ్వాసుల ప్రార్థనా మందిరంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కేకు కోశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో ఆరోగ్యం, సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. చర్చి నిర్మాణ కార్యక్రమంలో భాగస్వామిగా ఉండడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

గాంధీనగర్, న్యూస్‌టుడే : లయన్స్ క్లబ్ విజయవాడ ఐకాన్ ఆధ్వర్యంలో శుక్రవారం సత్యనారాయణపురంలోని ప్రశాంతి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలోని గ్రంథాలయానికి రెండు ఐరన్ ర్యాక్‌లు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ గవర్నర్ ఎన్.వి.వి.ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని దాత రాజేశ్వరరావు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు పద్మజ, శేఖర్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహను బెజవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ పుస్తక మహోత్సవం ప్రారంభోత్సవానికి విజయవాడ విచ్చేసిన ఆయన్ని బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా, న్యాయవాది చిత్తరువు జగదీష్, సభ్యులు రాజ్యలక్ష్మి తదితరులు కలిశారు. బెజవాడ బార్ అసోసియేషన్ విశిష్టతను వివరించారు. మానవ హక్కులను కాపాడడంలో చేస్తున్న కృషిని వివరించారు. ఏపీ తొలి శాసనసభ స్పీకర్ అయ్యదేవర కాళేశ్వరరావు బీబీఏ సభ్యులేనని గుర్తు చేశారు. న్యాయస్థానాల్లో రెన్స్ సమయాన్ని ఉదయం నుంచి సాయంత్రానికి మార్చడంతో కింది కోర్టుల్లోని న్యాయవాదులు ఇబ్బందులు పడుతున్నారు. మళ్లీ ఉదయానికి మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు.

జస్టిస్ శ్రీనరసింహతో బాషా, జగదీష్, రాజ్యలక్ష్మి తదితరులు

అధికారులు, ఉద్యోగులతో మేయర్ రాయన భాగ్యలక్ష్మి

నగరాభివృద్ధికి కృషి చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేసి నగరాభివృద్ధికి కృషి చేయాలని మేయర్ రాయన భాగ్యలక్ష్మి కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మేయర్‌ని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగర ప్రజలకు అభివృద్ధితో పాటు మెరుగైన సేవలు అందించాలని, మౌలిక వసతులను పెంచి, సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు రక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు మెరుగు పర్చాలని కోరారు. పార్కులు అభివృద్ధి చేసి, నగరంలో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. రూ.కోట్ల వ్యయంతో గత ఏడాది అభివృద్ధి పనులు చేపట్టామని, అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మేయర్‌ని కలిసిన వారిలో అధికారులు డి.చంద్రశేఖర్, కె.అర్జునరావు, కె.సంజయ్‌రత్నకుమార్, చక్రవర్తి, బి.సత్యనారాయణమూర్తి, జి.సృజన, వెంకటనారాయణ, కె.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి శుభాకాంక్షలు

కేశినేని శివనాథ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న బాలస్వామి

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్‌కు తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ బాలస్వామి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ శుక్రవారం ఉదయం నగరానికి రాగా.. ఆయన్ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. విజయవాడ అభివృద్ధిలో ఎంపీతో కలిసి ముందుకు వెళతామని ఆయన తెలిపారు. రత్న, సూర్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

రిక్షాలకు ఇంజిన్లు అమర్చడం నేరం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : అనుమతులు లేకుండా ఫ్లాట్ రిక్షాలకు వివిధ రకాల ఇంజిన్లు అమర్చుకుని తిరగడం చట్టరీత్యా నేరమని ఆర్ ట్రాఫిక్ సీఐ సువర్ణరాజు హెచ్చరించారు. ఇలాంటి వాటికి అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైఓవర్ మీదుగా రాకపోకలు సాగించే వీలు లేదన్నారు. పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు ఆదేశాలతో ట్రాఫిక్ డీసీపీ షిరీన్‌బేగం పర్యవేక్షణలో శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్ పైవంతెన వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో రిక్షా వాహనదారులు పైవంతెన మీదుగా కాకుండా కిందనున్న ఆర్‌యూబీ మార్గంలో రాకపోకలు సాగించాలని సూచించారు. రిక్షాల్లో మోటార్ వినియోగం చట్టరీత్యా నేరమని, ప్రమాదాల సమయంలో బీమా వర్తించదని పేర్కొన్నారు. తక్షణమే వాటిని తొలగించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఎస్సై జయకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

రిక్షావాలాలతో మాట్లాడుతున్న సీఐ సువర్ణరాజు

ప్రణాళికతో చదువుకోవాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే : విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకుని.. లక్ష్యాలు చేరుకోవాలని ముత్యాలంపాడు సాయిబాబా మందిర గౌరవాధ్యక్షుడు పూనూరు గౌతంరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక దుర్గాపురం ఎస్‌టీవీఆర్ నగరపాలక సంస్థ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మందిర సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకాలు చూపుతున్న విద్యార్థులు

ముంచెత్తినా.. మీనమేషాలే..!

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నగరం నడిబొడ్డున ఉన్న గవర్నర్‌పేట, సూర్యారావుపేటల్లో పొంగుతున్న మురుగునీరు స్థానికులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. గవర్నర్‌పేట ప్రకాశంరోడ్డులో ఐవీ ప్యాలెస్ సమీపంలో రోడ్డు అంచుల్లో చేరింది. ఇక్కడి కోదండరామిరెడ్డిరోడ్డులో భూగర్భడ్రైనేజీ పైపులైను పగిలింది. దీనికి మరమ్మతులు చేయాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడంతో రోజుల తరబడి సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

గవర్నర్‌పేట అంచుల్లో చేరిన భూగర్భడ్రైనేజీ మురుగు

సూర్యారావుపేటలో...

సూర్యారావుపేట కాళేశ్వరరావురోడ్డులో ఓపెన్ డ్రెయిన్ నుంచి పొంగుతున్న మురుగునీరు రోడ్డు అంచుల్లో నిలబడిపోయింది. పాదచారులకు చిన్న అడ్డంకి ఏర్పడినా.. నిలిచిపోయి పొంగి రోడ్డు మీదకు చేరుతోంది. గతంలో ఈ సమస్య ఉన్నా డ్రెయిన్ గోడ ఎత్తు పెంచారు. అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. మురుగునీటి పారుదలకు అడ్డంకులు ఏర్పడకుండా చూస్తే ఈ సమస్య ఉత్పన్నం కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

సమస్యలు సృష్టిస్తే కేసులు తప్పవు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్రజారోగ్యానికి సమస్యలు సృష్టించే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు హెచ్చరించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్కిల్-2 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించారు. రహదార్లపై చెత్త వేసి సమస్యలు సృష్టించే వారితో పాటు, ఇతర ఇబ్బందులు కలిగిస్తున్న వారిని ప్రవేశపెట్టారు. జడ్జి లెనిన్‌బాబు విచారించి అపరాధ రుసుము విధించారు. అధికారులు మాట్లాడుతూ.. మొత్తం 11 మందిని న్యాయస్థానంలో హాజరుపర్చగా, జడ్జి విచారించి రూ.3,100 అపరాధ రుసుం విధించారని అన్నారు. అధికారులు ప్రభుదాస్, అన్నపూర్ణ, సలీం మహమ్మద్, శివరాం ప్రసాద్, జైపాల్ శివరామకృష్ణ, రాజ్‌కుమార్, గోపిరాజు పాల్గొన్నారు.

మొబైల్ కోర్టు నిర్వహిస్తున్న జడ్జి జి.లెనిన్‌బాబు, పక్కన అధికారులు

'ట్రూ డౌన్ చేశామని చెప్పడం శోచనీయం'

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : గత 26 సంవత్సరాల్లో ఏనాడు లేనివిధంగా కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ చేసిందని మంత్రి ప్రకటించడం శోచనీయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సి.హెచ్.బాబూరావు విమర్శించారు. విద్యుత్తుపై నూతన సంవత్సరంలోనూ పాత అబద్ధాలనే కూటమి ప్రభుత్వం మళ్లీ వల్లె వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గవర్నర్‌పేటలోని శ్రీశ్రీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2019-24 సంవత్సరాల్లో వినియోగించుకున్న విద్యుత్తుపై రూ.12,771 కోట్ల ట్రూ అప్ భారం ప్రతిపాదిస్తూ పంపిణీ సంస్థలు నియంత్రణ మండలికి ప్రతిపాదనలు పంపాయని చెప్పారు. అందులో రూ.8,274 కోట్లు తప్పుడు లెక్కలని నియంత్రణ మండలి తిరస్కరించిందన్నారు. గత 18 నెలల్లో వివిధ రూపాల్లో రూ.24వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.15,485 కోట్లు వసూళ్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. 2024-25 సంవత్సరంలో అక్రమంగా రూ.2,700 కోట్లు వసూలు చేసి, అందులో రూ.923 కోట్లు తగ్గించి ట్రూ డౌన్ చేశామని ప్రకటించడం సరికాదన్నారు. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తోందని దుయ్యబట్టారు. చిత్తశుద్ధి ఉంటే విద్యుత్తు రంగంలో అవినీతి, అక్రమ ఒప్పందాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ.. విద్యుత్తు సంస్కరణల పేరుతో భారాలు పెంచిన పాపం తెదేపా, భాజపాలదేనన్నారు. వాటిని తగ్గించకపోతే ప్రజల నిరసనలు ఎదుర్కోక తప్పదని చెప్పారు.

ప్రభుత్వ ఉత్తర్వులు చూపుతున్న బాబూరావు. పక్కన కాశీనాథ్

బీసీల రక్షణ చట్టం.. చరిత్రాత్మకం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీల తరహాలో బీసీలకు చట్టపరమైన రక్షణ కల్పిస్తూ కూటమి ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయం వద్ద నియోజకవర్గ బీసీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీలపై దాడులు, అవమానాలు, అణచివేతలను కట్టడి చేసేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావడం గొప్ప విషయం అన్నారు. దాడులకు పాల్పడితే ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చేయడం.. బీసీల స్వర్ణయుగానికి నాందిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇప్పిలి రామ్మోహన్, రాష్ట్ర నాయకులు నందేటి భానుసింగ్, దేవర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు

గాంధీనగర్, న్యూస్‌టుడే : బీసీల రక్షణ కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడంపై అమరావతి బీసీ ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు బోను హరిబాబు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఐకాస నాయకులు మూర్తి, ఇంతియాజ్, ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పాయకాపురం, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి మృతిచెందాడు. నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే జి.కోటేశ్‌బాబు.. ఓ ప్రైవేటు కంపెనీలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నారు. గురువారం రాత్రి కృష్ణలంక వరకు వెళ్లివస్తానని, పని ఉందని ఇంట్లో చెప్పి ద్విచక్రవాహనంపై బయటకు వెళ్లారు. రాత్రి 9:30 గంటలకు కుమార్తె వెనీలా ఆయనకు ఫోన్ చేశారు. హైవే పోలీసులు ఫోన్ లిఫ్ట్ చేశారు. మీ నాన్నకు నున్న డీ-మార్ట్ వద్ద ప్రమాదం జరిగిందని, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళుతున్నామని సమాధానం ఇచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ కోటేశ్‌బాబు మృతి చెందారు. అతని సోదరుడు సురేష్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారని కత్తితో దాడి

పటమట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారని విద్యార్థిపై కత్తితో దాడి చేసిన ఘటన మాచవరం ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ఇద్దరు కళాశాల విద్యార్థులు బస్టాండ్ వైపు నుంచి గుణదల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. మాచవరం ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట వారి ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఎదుట వెళ్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. కానీ ముందు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు రెచ్చిపోయాడు. విద్యార్థుల ద్విచక్ర వాహనాన్ని కింద పడేశాడు. తన వద్ద నున్న కత్తితో ఓ విద్యార్థి ముఖంపై దాడి చేశాడు. స్థానికులు అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా... తన వాహనాన్ని ఢీకొట్టారని, అందుకే కత్తితో దాడి చేశానంటూ రెచ్చిపోయాడు. బాధితులు మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

అలరించిన సినీ సంగీత విభావరి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో నూతన సంవత్సరం పురస్కరించుకుని శుక్రవారం ఏర్పాటు చేసిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. టిల్లూస్ ఈవెంట్స్ అండ్ ఎంటర్‌టైన్మెంట్స్ వ్యవస్థాపకుడు, గాయకుడు టి.లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పరుచూరి విజయలక్ష్మి, బి.వి.వీరభద్రరావు, అశోక్ ఆనంద్, చావా నరసింహారావు, జోసెఫ్, జి.శ్రీనివాస్, చింతకాయల చిట్టిబాబు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. సంస్థ కార్యక్రమాలను కొనియాడారు. గాయకులు కె.డేవిడ్‌రాజు, మల్లేశ్వరరావు, ఆర్.మధు, శ్రియ, విష్ణుప్రియ, మహేశ్వరి తదితరులు సినీ గేయాలను ఆలపించి ప్రేక్షకులను మెప్పించారు.

గేయాలు ఆలపిస్తున్న లక్ష్మణ్ నాయక్, శ్రియ

పర్యావరణ పరిరక్షణ బాధ్యత

మధురానగర్, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. చిన్న వయసు నుంచే ప్రకృతి, పర్యావరణం పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. శుక్రవారం ఉదయం 31వ డివిజన్‌లోని అజయ్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు నాటటమే కాకుండా వాటిని పరిరక్షించాలని సూచించారు. పిన్నంరాజు త్రిమూర్తి రాజు, గడ్డం శ్రీనివాసరావు, దాట్ల రాజేష్‌వర్మ, రామారావు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు అందిస్తున్న విప్ ఉమామహేశ్వరరావు

దోమల నివారణపై అవగాహన ప్రదర్శన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో దోమల నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు కోరారు. ఫ్రైడే-డ్రైడే సందర్భంగా ఫ్రైజర్‌పేట, ప్రజాశక్తినగర్, కండ్రిక, పటమట లంక, రామలింగేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. దోమల లార్వా గుర్తించి నిర్మూలన చర్యలు చేపట్టారు. అధికారులు మాట్లాడుతూ దోమలు పెరగకుండా ప్రజలు చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ ఇళ్లలోని పాత్రలు, ఇతర వస్తువులు, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. కార్పొరేషన్ పరంగా దోమల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్ (RACPC), గుంటూరు, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004. ఇ-మెయిల్ : sbi.05256@sbi.co.in
స్వాధీనత ప్రకటన (రూల్ 8(1) ననుసరించి (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ [illegible]
షెడ్యూలు వివరాలు
[illegible]
తేది : 30.12.2025
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

విజయవాడ తూర్పు

ఉచితంగా మొక్కల పంపిణీ : కమిషనర్

విజయవాడ నగర పాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో కాలుష్య నివారణకు గాను ప్రజలకు వివిధ రకాల మొక్కలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర వెల్లడించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు, మూడు సర్కిల్ కార్యాలయాల్లో వివిధ రకాల పండ్లు, పూలు, ఇతర మొక్కలను శుక్రవారం నుంచి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల కార్యాలయాల్లో కూడా వాటిని అందుబాటులో ఉంచుతున్నామని, ఆసక్తిగల స్వచ్ఛంద సేవా సంస్థలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, నగర ప్రజలు మొక్కలు తీసుకెళ్లి నాటి సంరక్షించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కరెన్సీనగర్ : 80085 74652

❖ 3వ డివిజన్ శ్రీరామచంద్రనగర్ పంటకాలువ డ్రెయిన్‌లో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి కుమార్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల పొగ పెట్టించి, మందులు చల్లించారు.

❖ 10వ డివిజన్ ఆర్టీసీ కాలనీ భూగర్భ డ్రైనేజీ పైపు లీకేజీ అవుతోందని స్థానిక నివాసి చక్రధర రావు ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మరమ్మతులు చేయించారు.

❖ 10వ డివిజన్ పంటకాలువ రోడ్డు న్యూ పోస్టల్ కాలనీ 5వ రోడ్డులో 10-28/15 విద్యుత్ స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి అనంత కుమారి ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

మసీదుల అభివృద్ధికి కృషి

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : కుల, మతాలకు అతీతంగా అందరూ మసీదులను సందర్శించాలని, వాటి అభివృద్ధికి తాము కృషి చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. లబ్బీపేటలో పునః నిర్మించిన మస్జిద్-ఎ-తౌహిద్‌ని శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ముస్లింలు ఎవరిపైనా ఆధార పడకుండా.. సొంతంగా నాలుగు అంతస్తుల మసీదు నిర్మించుకోవడం అభినందనీయమని అన్నారు. నగర అభివృద్ధిలో ముస్లింల పాత్ర చాలా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ముస్లిం పెద్దలు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె తదితరులు

దోమల నివారణపై అవగాహన ప్రదర్శన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో దోమల నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు కోరారు. ఫ్రైడే-డ్రైడే సందర్భంగా ప్రైజర్‌పేట, ప్రజాశక్తినగర్, కండ్రిక, పటమట లంక, రామలింగేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. దోమల లార్వా గుర్తించి నిర్మూలన చర్యలు చేపట్టారు. అధికారులు మాట్లాడుతూ దోమలు పెరగకుండా ప్రజలు చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ ఇళ్లలోని పాత్రలు, ఇతర వస్తువులు, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. కార్పొరేషన్ పరంగా దోమల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బయోలజిస్టు కామేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో రాణిస్తూ.. స్కేటింగ్‌లో దూసుకెళ్తూ..

నగరానికి చెందిన సంజన, అంచిత వాలీబాల్, స్కేటింగ్‌లో రాణిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నిత్యం సాధన చేస్తూ వివిధ స్థాయిల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. చదువుకుంటూనే తమకు ఇష్టమైన క్రీడల్లో సత్తా చాటుతున్నారు. వారిపై కథనం.

క్రీడా కోటాలో ఉద్యోగం సాధిస్తా..

లబ్బీపేటకు చెందిన సరిపల్లి రత్నప్రకాష్, సువర్ణ దంపతుల కుమార్తె సంజన(17) క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే దిశగా ముందుకు సాగుతోంది. తల్లిదండ్రులిద్దరూ ప్రైవేటు ఉద్యోగులు. పాఠశాల విద్యనభ్యసించే రోజుల్లోనే త్రోబాల్, అథ్లెటిక్స్‌లో సాధన చేసింది. బాబాయ్ సునీల్ ప్రోత్సాహంతో 2022లో వాలీబాల్ శిక్షణ ప్రారంభించింది. కోచ్ ఆంజనేయులు పర్యవేక్షణలో సాధన చేస్తోంది. జాతీయ సబ్ జూనియర్, జాతీయ అండర్-19 స్కూల్ గేమ్స్, సౌత్ జోన్ అంతర్ వర్సిటీ వాలీబాల్ పోటీల్లో తలపడింది. ప్రస్తుతం ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాలలో బీఏ చదువుతోంది. తన కళాశాల జట్టుకు ప్రాతినిధ్యం వహించి వర్సిటీ అంతర్ కళాశాలల పోటీల్లో విన్నర్ ట్రోఫీ సొంతం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించింది.

జాతీయ స్థాయి పతకాలే లక్ష్యం

అయోధ్యనగర్‌కు చెందిన వి.రమేష్‌కుమార్, సంధ్యరమేష్ దంపతుల కుమార్తె అంచిత రమేష్ పయ్(18) జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంగా కృషి చేస్తోంది. పాఠశాల విద్యనభ్యసించే రోజుల్లో స్కేటింగ్‌పై ఆసక్తి పెంచుకుంది. పదేళ్లుగా కోచ్ ఎండీ ఖాజా పర్యవేక్షణలో సాధన చేస్తోంది. గత నెల 5 నుంచి 15వ తేదీ వరకు విశాఖలో జరిగిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలో రాష్ట్ర జట్టుకు ఆడి సీనియర్స్ క్వాడ్ విభాగంలో పసిడి, రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకుంది. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో ఆరు, రాష్ట్ర స్థాయిలో సుమారు 30 పతకాలు సొంతం చేసుకుంది. బీటెక్ చదువుతోంది. క్రీడల్లో రాణించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమంటోంది.

నగరాభివృద్ధికి కృషి చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేసి నగరాభివృద్ధికి కృషి చేయాలని మేయర్ రాయన భాగ్యలక్ష్మి కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా కార్పొరేషన్లోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మేయర్‌ని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర ప్రజలకు అభివృద్ధిని మరింత చేరువ చేయాలని, మౌలిక వసతులు పెంచి, సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు రక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య కార్యక్రమాలు మెరుగు పర్చాలని కోరారు. పార్కులు అభివృద్ధి చేసి, నగరంలో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. రూ.కోట్ల వ్యయంతో గత ఏడాది అభివృద్ధి పనులు చేపట్టామని, అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మేయర్‌ని కలిసిన వారిలో అధికారులు డి.చంద్రశేఖర్, కె.అర్జునరావు, కె.సంజయ్‌రత్నకుమార్, చక్రవర్తి, బి.సత్యనారాయణమూర్తి, జి.సృజన, వెంకటనారాయణ, కె.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

దత్త పీఠంలో ప్రత్యేక పూజలు

పటమట: పటమట దత్త పీఠంలోని మరకత రాజరాజేశ్వరి అమ్మ వారికి శుక్రవారం గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహాలక్ష్మి యాగం నిర్వహించారు. సాయంత్రం భాగవతంలోని మూల శ్లోకాన్ని పఠించి 8 రోజుల పాటు జరగనున్న భగవత్ సప్తాహం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ వృద్ధిలోకి రావాలనే బృహత్ సంకల్పంతో... ప్రజలు బాగుండి, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ఆ కృష్ణ భగవానుడిని వేడుకుంటూ విజయవాడలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని స్వామీజీ పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న స్వామీజీ

4న చదరంగం పోటీలు

విజయవాడ క్రీడలు: స్థానిక టిక్కిల్ రోడ్డు శ్యామ్ నగర్ 2వలైన్‌లోని కమ్యూనిటీ హాలులో ఈ నెల 4వ తేదీన జిల్లా స్థాయి అండర్-15 ఓపెన్ చెస్ టోర్నీ నిర్వహిస్తామని ది విజయవాడ చెస్ సంఘం అధ్యక్షుడు ఎండీ అక్బర్ పాషా, కార్యదర్శి ఎం. రాజీవ్ తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు నగదు, బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 90303 08811 నంబరులో సంప్రదించాలన్నారు.

బీసీల రక్షణ చట్టం అమలుకు అడుగులు

పటమట, న్యూస్‌టుడే: ఏపీలో బీసీల రక్షణ చట్టం అమలుకు ఏపీ ప్రభుత్వం అడుగులు వేసిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జి నూకానమ్మ, రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. బీసీలపై దాడులకు నిరసనగా అనేక పోరాటాలు చేశామని, సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రాలు అందజేశామని గుర్తు చేశారు. గతంలో సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యతో వెళ్లి ప్రధాని మోదీని కలిసి బీసీలపై జరుగుతున్న దాడులను వివరించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీల రక్షణకు సంబంధించి ముసాయిదా చట్టాన్ని రూపొందించి న్యాయశాఖకు పంపడం అభినందనీయమని అన్నారు.

ప్రతిభ చూపి... బహుమతి పట్టి..

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్తమాన అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం.విద్యాసాయిష (10వ తరగతి) ప్రథమ, సి.మనస్విని (9వ తరగతి) ద్వితీయ, టి.సునీత్ (7వ తరగతి) తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ ఫణిప్రసాద్ ముక్తేవి, అకడమిక్ డీన్ డి.జి.శేఖర్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

విజేతలతో డైరెక్టర్ ఫణిప్రసాద్, శేఖర్

సమస్యలు సృష్టిస్తే కేసులు తప్పవు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్రజారోగ్యానికి సమస్యలు సృష్టించే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు హెచ్చరించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్కిల్-2 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించారు. రహదార్లపై చెత్త వేసి సమస్యలు సృష్టించే వారితో పాటు, ఇతర ఇబ్బందులు కలిగిస్తున్న వారిని ప్రవేశపెట్టారు. జడ్జి లెనిన్‌బాబు విచారించి అపరాధ రుసుము విధించారు. అధికారులు మాట్లాడుతూ.. మొత్తం 11 మందిని న్యాయస్థానంలో హాజరుపర్చగా, జడ్జి విచారించి రూ.3,100 అపరాధ రుసుం విధించారని అన్నారు. అధికారులు ప్రభుదాస్, అన్నపూర్ణ, సలీం మహమ్మద్, శివరాం ప్రసాద్, జైపాల్ శివరామకృష్ణ, రాజ్‌కుమార్, గోపిరాజు పాల్గొన్నారు.

మొబైల్ కోర్టు నిర్వహిస్తున్న జడ్జి జి.లెనిన్‌బాబు

ప్రజాదర్బార్‌ని సద్వినియోగం చేసుకోవాలి

పటమట: సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ కోరారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సమావేశంలో పాల్గొనడానికి బందరు వెళ్లిన నేపథ్యంలో ఆయన కార్యాలయ సిబ్బంది, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం పార్టీ ఆదేశాల మేరకు నాయకులతో గద్దె క్రాంతి కుమార్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రజాదర్బార్‌ను వినియోగించుకోవాలని సూచించారు. డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గద్దె క్రాంతి కుమార్

లక్ష్య సాధనకు ఆత్మవిశ్వాసం అవసరం

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : రాక్షసులు ఉన్నప్పటికీ ఎటువంటి ఆయుధాలు లేకుండా.. హనుమంతుడు లంకలో ప్రవేశించి సీతాదేవి దగ్గరికి వెళ్లి తాను అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేశారని విశ్రాంత ప్రిన్సిపల్ మైలవరపు శ్రీనివాసరావు అన్నారు. హనుమంతుడికి ఉన్న ధైర్యం, ఆత్మవిశ్వాసమే దానికి కారణమని తెలియజేశారు. 'హనుమ వ్యక్తిత్వం - నేటి యువతకు ఆదర్శం' అనే అంశంపై లబ్బీపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి ఆయన ప్రవచనం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయుడిని స్ఫూర్తిగా తీసుకొని ఏ పనైనా మనం చేయగలమనే ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని సూచించారు. ఆలయ ఇన్‌ఛార్జి చిలుకూరి రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్రాంత ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

(c) eenadu

సమాధానం ఇవ్వడం... సమస్యగా మారితే..!

సెల్‌ఫోన్‌లో నోటిఫికేషన్ శబ్దం వచ్చిందా.. వెంటనే బదులివ్వాలని తొందర.. తింటున్నా, వాష్‌రూమ్‌లో ఉన్నా.. తల్లిదండ్రులతో మాట్లాడుతున్నా.. చేతివేళ్లు కీబోర్డుపైకి వెళ్లాల్సిందే. మితిమీరిన ఈ ఎవైలబిలిటీ భవిష్యత్తును గందరగోళంలో పడేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

మనకు నచ్చిన వారి మెసేజ్ నోటిఫికేషన్ పడిన వెంటనే రిప్లై ఇవ్వాలన్న ఆలోచన మొదట మంచిగానే అనిపిస్తుంది. బాధ్యతగా ఉంటున్నామని, ఎదుటివారికి ఎప్పుడూ అవసరంలో ఉంటామని మన మనసు సమాధానం చెబుతుంది. అలవాటుగా మొదలైన ఈ తంతు ఏ పని చేస్తున్నా, ఆఖరికి నిద్రలో కూడా ఆ రిప్లై గురించి ఆలోచించే స్థాయికి చేరేలా చేస్తుంది. దీంతో మెదడు మారడంతో మన లక్ష్యాలు, బాధ్యతలను కూడా మర్చిపోతుంటాం. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఉండదు...అలాగే కాలం చేజారాక బాధపడినా ప్రయోజనం ఉండదు.

● బీటెక్ సెకండియర్ చదువుతున్న రమేశ్ ఎంత పనిలో ఉన్నా సరే నోటిఫికేషన్ శబ్దం వస్తే చాలు ఆ పని ఆపేసి రిప్లై ఇస్తాడు. ఇవ్వకపోతే ఏవరేమనుకుంటారోనన్న ఆందోళన దీనికి కారణం. ఒకసారి వాష్‌రూమ్‌లో ఉన్నప్పుడు మెసేజ్ వచ్చింది. ఆ శబ్దం విని ఫోన్ తీసుకోవడానికి బయటకు వచ్చే క్రమంలో కాలు జారి కిందపడ్డాడు. కాసేపటి తర్వాత కూడా రిప్లై ఇవ్వచ్చన్న విషయం కూడా అతడికి తెలియలేదు.

● కొత్తగా సాఫ్ట్‌వేర్ జాబ్‌లో చేరిన అనూజకు మంచి పేరు తెచ్చుకోవాలని కోరిక. అందుకే బాస్, సహోద్యోగులకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఆఫీస్ వాట్సాప్ గ్రూప్‌లో యాక్టివ్‌గా ఉండేది. ఏ టాస్క్ ఇచ్చినా నేనున్నా అంటూ తీసుకునేది. కొన్నాళ్ల తర్వాత తాను తీరికలేని పనిలో ఉన్నా సరే పనులు చెప్పడం మొదలుపెట్టారు. మితిమీరిన ఎవైలబిలిటీ ఇంత చేటు చేస్తుందని ఆమెకు ఆలస్యంగా అర్థమైంది.

డ్రగ్స్ కన్నా తక్కువేం కాదు..

- క్రష్ లేదా గర్ల్ ఫ్రెండ్ విషయంలో అబ్బాయిల్లో ఇన్‌స్టంట్ రిప్లైయింగ్ మరీ విపరీతానికి చేరుతోంది.
- వెంటనే బదులివ్వాలని చేస్తున్న పని పక్కనపెట్టి మరీ ఫోన్ పట్టుకుని కూర్చుంటున్నారు.
- బదులు రాకపోతే మానసిక ఆందోళనకు గురవుతుంటారు.
- డ్రగ్స్ సమయానికి తీసుకోకపోతే ఎదురయ్యే అనుభవం కన్నా ఇది తక్కువేమీ కాదు.
- ఈ అలవాటు క్రమంగా కెరీర్‌ను దెబ్బతీయడమే కాక మానసిక అనారోగ్యానికీ దారితీస్తుంది.
- సైగా ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వెంటనే ప్రతిస్పందించే వారికి కాలగమనంలో అంత విలువా ఉండదు.

మనసు చెదిరి.. కాలం కరిగి..

- కంపల్సివ్ రెస్పాన్సివ్‌నెస్, నోటిఫికేషన్ డ్రివెన్ బిహేవియర్, ఇన్‌స్టెంట్ రిప్లైయింగ్.. పేరేదైనా ఈ దురలవాటు మానసికంగా చేటు చేస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.
- ముఖ్యంగా అప్పటికే మనం చేస్తున్న పని ఆగుతూ సాగడంతో ఫలితం అనుకున్నంత ప్రభావవంతంగా ఉండదు.
- మెదడులో ఆలోచనలు ఎప్పుడూ ఆ నోటిఫికేషన్ చుట్టే తిరుగుతుడడంతో కుదురుగా కూర్చోలేని స్థాయికి చేరిపోతాం.
- క్రమంగా చేతిలోని కాలం కరిగిపోతుంది.
- మన ఎవైలబిలిటీ ఎదుటివారికి అలుసుగా మారి బంధాలు బీటలు వారుతాయి.
- ఆఖరికి ఒత్తిడి, కంగారు, అభద్రతా భావం వంటి సమస్యలు ఎదురవుతాయి.
- తల్లిదండ్రులు, స్నేహితులతో సరిగ్గా మాట్లాడకపోవడంతో వారి ప్రేమకూ దూరం కావాల్సి వస్తుంది.
- ఇన్‌స్టెంట్ మెసేజింగ్ చూడ్డానికి నిమిషాల వ్యవహారంగా కనిపిస్తున్నా.. ఒక దశకు వచ్చేసరికి సరిదిద్దుకోలేని సమస్యగా మారిపోతుంది.

ఇలా ప్రయత్నిద్దాం..

- రోజుకు కొద్ది సమయాన్నే రిప్లైలకు కేటాయించాలి.
- ఆఫీస్ బాస్, కొద్ది మంది కుటుంబ సభ్యుల మెసేజ్‌లకు నోటిఫికేషన్ వచ్చే సెట్టింగ్స్ ప్రయత్నించవచ్చు.
- మెసేజ్ నోటిఫికేషన్ శబ్దం, ఫోన్ లైట్ మన మెదడులో డోపమైన్‌ను పెంచుతాయి. ఇది రిప్లై ఇచ్చేలా ఉత్సాహపరుస్తుంది.
- అందుకే ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టుకుంటే క్రమంగా మెదడు అలవాటు పడుతుంది.
- ఇంతకు ముందు వెంటనే రిప్లై ఇచ్చేవారు.. ఇప్పుడేంటి ఇలా అని కొందరు అడగవచ్చు.
- దానికి అపరాధిలా సమాధానం ఇవ్వకుండా కాస్త బిజీగా ఉంటున్నానని చెప్పవచ్చు.
- లేదంటే కాల్ యు లేటర్, ఐయాం బిజీ.. లాంటి మెసేజ్‌లు ఆటోమేటిక్‌గా వెళ్లిపోయే ఐచ్ఛికాన్ని ఎనేబుల్ చేసుకోవచ్చు.

- ఈనాడు, ఆంధ్రప్రదేశ్ డెస్క్

హత్యాయత్నం కేసులో వంశీకి.. అరెస్టు నుంచి ఉపశమనం

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరంలోని మాచవరం పోలీసులు నమోదు చేసిన కేసులో వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు వంశీని అరెస్టు చేయొద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. బెయిల్ పిటిషన్‌పై సంక్రాంతి సెలవుల అనంతరం విచారించనున్నట్లు పేర్కొంటూ విచారణను వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు శుక్రవారం ఈ ఉత్తర్వులిచ్చారు. తనపై దాడికి పాల్పడ్డారంటూ సునీల్ అనే వ్యక్తి ఫిర్యాదు ఆధారంగా వంశీ తదితరులపై హత్యాయత్నం, వివిధ సెక్షన్ల కింద మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం వంశీ హైకోర్టులో వ్యాజ్యం వేశారు. శుక్రవారం నాటి విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది సత్యశ్రీ వాదనలు వినిపించారు. అయితే, పిటిషనర్‌పై మొత్తం 19 కేసులున్నాయని, ఆ వివరాలేవీ బెయిల్ పిటిషన్‌లో పేర్కొనలేదని ఏపీపీ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. న్యాయమూర్తి స్పందిస్తూ.. మాచవరం ఘటన జరిగిన 16 నెలల తర్వాత కేసు పెట్టడాన్ని గుర్తుచేశారు. ముందస్తు బెయిల్‌పై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు సమయం లేదంటూ.. తదుపరి విచారణ వరకు పిటిషనర్‌ను అరెస్టు చేయొద్దని పోలీసులను ఆదేశించారు.

కాకినాడ ఐఐఎఫ్‌టీకి రూ.57.10 కోట్లు విడుదల

ఈనాడు, అమరావతి: కాకినాడలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.57.10 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని ఐఐఎఫ్‌టీ బ్యాంకు ఖాతాకు బదిలీ చేయాలని పేర్కొంది.

పెద్ద చేపలపై నిఘా పెంచాం

- బినామీల గుట్టువిప్పేందుకు కృత్రిమ మేధ టూల్స్ వినియోగం
- అవినీతి, అక్రమాస్తుల కేసు నమోదైన మూడేళ్లలో శిక్షలు పడేలా చేస్తాం
- ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్

ఈనాడు, అమరావతి: 'వివిధ ప్రభుత్వశాఖల్లో తీవ్ర అవినీతిపరులైన కొన్ని పెద్ద చేపలపై నిఘా పెంచాం. ఈ ఏడాదిలో అక్రమాస్తుల కేసులు భారీగా నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం' అని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్ తెలిపారు. గత సంవత్సరం అక్రమాస్తుల కేసులు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ ఏడాది వాటిని మరింత పెంచుతామని అన్నారు. కొందరు బినామీల పేరుతో అక్రమాస్తులు కూడబెడుతున్నారని, వారి గుట్టు విప్పేందుకు త్వరలో కృత్రిమమేధ (ఏఐ) టూల్స్ వినియోగించనున్నామని చెప్పారు. ప్రభుత్వ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సమాచారం, బ్యాంకు లావాదేవీల వివరాలు విశ్లేషించి బినామీ సంబంధాలను వెలికి తీస్తామని అన్నారు. విజయవాడలోని ఏసీబీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతేడాది ఏసీబీ పనితీరు, ఈ సంవత్సరం లక్ష్యాలను వివరించారు. 'ఏసీబీ కేసుల్లో విచారణ పూర్తయ్యి శిక్ష పడేసరికి 10-12 ఏళ్లు పడుతోంది. ఇకపై మూడేళ్లలో విచారణ పూర్తిచేయించి శిక్షలు పడేలా చేయాలనేది లక్ష్యం. అందుకు తగినట్లు సిద్ధమవుతున్నాం' అని వివరించారు. ఇతర ప్రధానాంశాలివి.

★ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా కూడా ఏసీబీకి ఫిర్యాదు చేసే వ్యవస్థను త్వరలో అందుబాటులోకి తెస్తాం. వివిధ శాఖల్లో అవినీతిపై ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వస్తున్న ఫిర్యాదులు ఏసీబీకి చేరుతున్నాయి. వాటి ఆధారంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారిని నియమించాం.

★ ఏసీబీ కేసుల్లో కనీసం 75% మేర శిక్షలు పడాలనేది లక్ష్యం. అంతకుముందుతో పోలిస్తే గతేడాది శిక్షల శాతం పెరిగింది. మొత్తం 36 కేసుల్లో విచారణ పూర్తికాగా.. 12 కేసుల్లో (46%) శిక్షలు పడ్డాయి. ఏసీబీలో ఉండాల్సిన సిబ్బందిలో 55-60% మందే ఉన్నారు. సిబ్బందిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరాం.

ట్రాప్ కేసుల్లో ఎక్కువమంది రెవెన్యూ శాఖ ఉద్యోగులే

★ గతేడాది మొత్తం 69 ట్రాప్ కేసులు (లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం) నమోదు చేయగా.. అందులో 19 కేసుల్లో (25.73%) నిందితులు రెవెన్యూశాఖ ఉద్యోగులే ఉన్నారు. పాసుపుస్తకాలు, మ్యుటేషన్లు, కొలతల కోసం లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు.

★ రెవెన్యూ తర్వాత అత్యధికంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉద్యోగులపై 5 ట్రాప్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో హోమ్, పైనాన్స్ శాఖలున్నాయి.

★ లంచం తీసుకున్న వారిపై, అవినీతి అధికారులపై ఏసీబీకి టోల్‌ఫ్రీ నంబర్: 1064 లేదా 9440440057 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటాం.

గతేడాది ఏసీబీ నమోదుచేసిన కేసులు	
ట్రాప్ కేసులు	69
అక్రమాస్తుల కేసులు	8
నేరపూరిత దుష్ప్రవర్తన	7
రెగ్యులర్ ఎంక్వైరీస్	19
ఆకస్మిక తనిఖీలు	12
మొత్తం	115

బీసీల భద్రతకు చట్టం చేయడం హర్షణీయం

విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల భద్రతకు రక్షణ చట్టాన్ని తీసుకురావడం హర్షణీయమని అఖిల భారత వెనుకబడిన తరగతుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. కొన్నేళ్లుగా బీసీలకు జరుగుతున్న అన్యాయానికి అడ్డుకట్ట వేయడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టం ప్రధాన ఉద్దేశం మానవ హక్కుల్ని కాపాడటమేనని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని, ఇందుకోసం తమిళనాడు తరహాలో చట్టం చేయాలని ఆయన సూచించారు.

8న విజయవాడలో బీసీ ఉద్యోగుల సభ: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ.. రెండు తెలుగు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల సభను ఈ నెల 8న విజయవాడలో నిర్వహిస్తున్నట్లు బీసీ ఐకాస ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు హాజరవుతారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్‌ప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని తీర్పునిచ్చింది. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నాయి' అని మండిపడ్డారు.

ఒప్పంద పత్రాలను చూపుతున్న క్యూపీఆర్‌ఐ ముఖ్య ప్రతినిధి అపర్ణ, ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ చంద్రశేఖర్. చిత్రంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి తదితరులు

వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు నిలువరించే వ్యూహం

క్యూపీఆర్‌ఐ సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఒప్పందం

ఈనాడు, అమరావతి: వైద్య విద్యార్థుల్లో ఒత్తిడి, ఆత్మహత్యలు తగ్గించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు మానసిక వికాసం దిశగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం.. క్యూపీఆర్‌ఐ సంస్థతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ వీసీ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి, క్యూపీఆర్‌ఐ ముఖ్య ప్రతినిధి, ప్రసాదరావు.. డాక్టర్ అపర్ణ ఉప్పల పాల్గొన్నారు. తొలి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు, వైద్య విద్య బోధకులకు ఎంపిక చేసిన తేదీల్లో ఈ శిక్షణ ఉంటుంది. ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ క్యూపీఆర్‌ఐ సంస్థతో ఒప్పందం చేసుకోవడం కొనసాగుతుందన్నారు.

రెండు విమానాల అత్యవసర ల్యాండింగ్

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం రెండు విమానాలు అత్యవసరంగా ల్యాండయ్యాయి. హైదరాబాద్ విమానాశ్రయంలో ఉదయం ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో పలు విమానాలను దారి మళ్లించారు. దిల్లీ, ముంబయి నుంచి వచ్చిన ఇండిగో సంస్థకు చెందిన రెండు విమానాలను స్థానిక విమానాశ్రయంలో ఉదయం 9 గంటల సమయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించారు. గంటసేపటి తర్వాత అవి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్లాయి.

మారిషస్ అధ్యక్షుడి రాకతో ప్రత్యేక బందోబస్తు

దేవస్థానం, పోలీసు అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఈనెల 5న దుర్గమ్మ దర్శనానికి మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ రానున్న నేపథ్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శీనానాయక్ తెలిపారు. ఇంద్రకీలాద్రిపై మహామండపం నాలుగో అంతస్తులోని ఈవో కార్యాలయంలో ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం, ఏడీసీపీ రామకృష్ణలతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. రాష్ట్ర పర్యటనలో భాగంగా దుర్గమ్మను దర్శించుకునేందుకు వస్తున్నారని చెప్పారు. విదేశీ అతిథి కావడంతో వారి వాహనాల పార్కింగ్, దర్శనం అన్ని నిర్ణీత సమయంలో ప్రొటోకాల్ పాటించాలన్నారు. రెవెన్యూ, పోలీసు, కార్పొరేషన్, దేవస్థానం అధికారులు వారికి కేటాయించిన విధుల్లో అలసత్వం లేకుండా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీలు దుర్గారావు, రామచంద్రరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిపై అఘాయిత్యం.. యువకుడికి 20 ఏళ్ల జైలు

విజయవాడ(భవానీపురం), న్యూస్‌టుడే: చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన యువకుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి... భవానీపురం ప్రాంతంలో చిన్నారి (5) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటుంది. 2024న 9 సెప్టెంబరు రాత్రి ఇంటి పైభాగంలోకి వెళ్లింది. అదే సమయంలో బంధువు షేక్ ఖాసీం(24) చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఇంటి దిగువున వదిలి వెళ్లిపోయాడు. చిన్నారి ఏడుస్తుండడంతో తల్లి అడగ్గా.. జరిగిన విషయాన్ని చెప్పింది. దీంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. విచారించిన పోలీసులు అదే నెలలో ఖాసీంను అరెస్టు చేసి.. ఆధారాలను కోర్టు ముందు ఉంచారు. 11 మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి వేల్పుల భవానీ తీర్పు చెప్పారు. బాధిత బాలికకు రూ.5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీని ఆదేశించారు.

మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితులకు కోర్టు రిమాండ్ పొడిగించింది. శుక్రవారంతో నిందితులకు రిమాండ్ ముగియనుండటంతో న్యాయస్థానంలో హాజరుపరిచారు. విజయవాడ, గుంటూరు కారాగారాల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న నిందితులను శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టుకు తీసుకొచ్చారు. ఈనెల 16 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులిచ్చారు. అనంతరం నిందితులను కారాగారాలకు తరలించారు. బెయిల్‌పై విడుదలైన బాలాజీ గోవిందప్ప, మిథున్‌రెడ్డి కోర్టుకు హాజరుకాలేదు. వారి తరఫున న్యాయవాదులు గైర్హాజరు పిటిషన్ వేశారు. చాణక్య రిమాండ్ గడువు పెంపునకు ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన మెమోలో రెండు పేరాలపై అతని తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటిని రికార్డు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు.

● తాను చాలా రోజులుగా జైలు ఆహారం తింటున్నాననీ, సరిగా పడడం లేదనీ. . ఇంటి నుంచి భోజనం తెప్పించుకునేందుకు అనుమతి కావాలని చాణక్య కోర్టును కోరారు. పిటిషన్ దాఖలు చేసుకోవాలని కోర్టు సూచించింది. ● తనకు ఉబ్బసం ఉందని.. తాగేందుకు వేడి నీటిని అందజేసేలా ఆదేశాలివ్వాలని అనిల్ చోక్రా కోర్టును కోరారు. పిటిషన్ దాఖలు చేసుకోవాలని న్యాయాధికారి సూచించారు. ● మరోవైపు సిట్ అధికారులు సీజ్ చేసిన తమ వాహనాన్ని తిరిగి ఇప్పించాలని కోరుతూ ఇస్పాత్ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఇటీవల వాహనాన్ని తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది. వాహనదారుడు రూ.10 లక్షలు పూచీకత్తు మరొక వ్యక్తి రూ.లక్ష పూచీకత్తు సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది.

మావోయిస్టులపై బీజాపూర్ పోలీసుల పీటీ వారెంట్ దాఖలు

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరంలో అరెస్టు అయి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న నలుగురు మావోయిస్టుల కోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. శుక్రవారం బీజాపూర్ నుంచి వచ్చిన పోలీసులు.. విజయవాడలోని కోర్టులో వారెంట్ ఫైల్ చేశారు. అక్కడి కేసుల్లో పటమట పోలీసులు అరెస్టు చేసిన రంగు, మనీలా, మదన్, మంగి నిందితులుగా ఉన్నారు.

సమాజంపై సంధించిన అస్త్రాలే 'సత్యాన్వేషణ'

'సత్యాన్వేషణ' వ్యాస సంపుటిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, రచయిత బండారు రాధాకృష్ణ తదితరులు

పటమట, న్యూస్‌టుడే: సీనియర్ పాత్రికేయుడు, కాలమిస్టు బండారు రాధాకృష్ణ అక్షరాలు సమాజంపై సంధించిన అస్త్రశస్త్రాలని అవనిగడ్డ ఎమ్మెల్యే, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బండారు రాధాకృష్ణ రచించిన 'సత్యాన్వేషణ' వ్యాస సంపుటిని శుక్రవారం బెంజ్ సర్కిల్ సమీపంలోని సర్వోత్తమ గ్రంథాలయ భవనంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాత్రికేయుడికి తప్పనిసరిగా ప్రశ్నించే గుణం ఉండాలన్నారు. రాధాకృష్ణ పాత్రికేయుడిగా సుదీర్ఘకాలం సమాజాన్ని లోతుగా పరిశీలిస్తూ.. వ్యాసాలు రాస్తున్నారని గుర్తు చేశారు. నేటి ప్రజాస్వామ్యం క్రమంగా ధనస్వామ్యంగా మారిపోతోందని, అనేక సందర్భాల్లో అవినీతి రాజ్యమేలుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు సంపుటిని సమీక్షిస్తూ, రాధాకృష్ణ వ్యాసాలు సరళ శైలిలో ఉంటూ.. లోతైన ఆలోచనలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. గతంలో ఆయన వందలాది వ్యాసాలు రాయగా, వాటిలో ఎంపిక చేసిన 50 వ్యాసాలు 'సత్యాన్వేషణ' పేరుతో సంపుటిగా వెలువరించినట్లు తెలిపారు. తన రచనలకు ప్రేరణనిచ్చిన అంశాలను రచయిత వివరించారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు సభకు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి జీవీ పూర్ణచందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆకాశవాణి-దూరదర్శన్ విశ్రాంత సంచాలకుడు గుత్తికొండ కొండలరావు, సంపాదకుడు కలిమిశ్రీ, సర్వోత్తమ గ్రంథాలయ కార్యదర్శి రావి శారద పాల్గొన్నారు.

తొలుత అండాల దానం.. ఆనక కమీషన్‌కు మధ్యవర్తిత్వం

నిందితురాలు సరోజిని విచారణలో వెలుగులోకి..

పిల్లల విక్రయాల కేసులో కస్టడీకి

ఈనాడు, అమరావతి

తొలుత సరోజిని ఫెర్టిలిటీ సెంటర్లలో అండాలను దానం చేసేది. పరిచయాలు పెరగడంతో కమీషన్ల కోసం ఎగ్ డోనార్స్, సంతాన సాఫల్య కేంద్రాల నడుమ మధ్యవర్తి అవతారం ఎత్తింది. తర్వాత సంతానం లేని వారిని గుర్తించి డబ్బులు తీసుకుని పిల్లల్ని అప్పజెప్పేది. పిల్లల విక్రయాల కేసులో నిందితుల నుంచి అసలు విషయాలు రాబట్టే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. కోర్టు ఆదేశాలతో నిందితులు సరోజిని, బర్తిలను భవానీపురం పోలీసులు ఏడు రోజుల కస్టడీలో భాగంగా శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 9వ తేదీ వరకు నిందితులను విచారించనున్నారు. వీరిపై భవానీపురం స్టేషన్‌తో పాటు మహిళా స్టేషన్, నున్న, రెండో పట్టణ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. దీంతో నున్న, రెండో పట్టణ పోలీసులు కూడా విచారించారు. ఈ సందర్భంగా నిందితులు పలు అంశాలను వెల్లడించినట్లు తెలిసింది.

ఆదాయం కోసం అడ్డదారులు

హైదరాబాద్‌లోని పలు సంతాన సాఫల్య కేంద్రాలకు వెళ్లి ప్రధాన నిందితురాలు సరోజిని అండాలను దానం చేసేది. దీనికి గాను కేంద్రాల నిర్వాహకులు డబ్బులు ఇచ్చేవారు. పరిచయాలు విస్తృతంగా పెరగడంతో అండాలను దానం చేసేందుకు ఆసక్తి చూపించే వారిని గుర్తించి ఫెర్టిలిటీ కేంద్రాలకు తీసుకెళ్లే అవతారం ఎత్తింది. దీనికిగాను ఆమెకు రూ.25వేలు వరకు ముట్టేది. ఇలా అన్ని విధాలా ఆదాయం వస్తున్న సమయంలో పిల్లల విక్రయ ముఠా పరిచయమైంది. ఇదే సమయంలో సంతానం లేని పలువురు దంపతులు పెంచుకునేందుకు తమకు పిల్లలు కావాలని సరోజినిని అడుగుతుండడంతో ఆమె ముఠాలతో పూర్తిస్థాయిలో సంబంధాలు పెట్టుకుని పిల్లల్ని తెప్పించి విక్రయించేది. ఒక్కో శిశువు అమ్మకంలో ఆమెకు రూ.50వేలు వరకు మిగిలేదని పోలీసుల విచారణలో వెల్లడించింది. పిల్లల ముఠాతో తనకు సంబంధం లేదని బర్తి చెప్పినట్లు సమాచారం. సహాయంగా రమ్మని కోరితేనే తాను దిల్లీ నుంచి విజయవాడ వచ్చానని, రూ.5వేలకు ఆశపడి వచ్చి కేసులో ఇరుక్కున్నానని అన్నట్లు తెలిసింది.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారని కత్తితో దాడి

పటమట: ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారని విద్యార్థిపై కత్తితో దాడి చేసిన ఘటన మాచవరం ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ఇద్దరు కళాశాల విద్యార్థులు బస్టాండ్ వైపు నుంచి గుణదల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. మాచవరం ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట వారి ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఎదుట వెళ్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. కానీ ముందు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు రెచ్చిపోయాడు. విద్యార్థుల ద్విచక్ర వాహనాన్ని కింద పడేశాడు. తన వద్దనున్న కత్తితో ఓ విద్యార్థి ముఖంపై దాడి చేశాడు. స్థానికులు అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా... తన వాహనాన్ని ఢీకొట్టారని, అందుకే కత్తితో దాడి చేశానంటూ రెచ్చిపోయాడు. బాధితులు మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

నెట్‌బాల్ పోటీలో పతకాలు

విజయవాడ క్రీడలు: తూర్పు గోదావరి జిల్లా రావులపాలెంలో ఇటీవల జరిగిన ఆకాష్‌వర్మ స్మారక 10వ రాష్ట్ర స్థాయి సీనియర్ (స్త్రీ, పురుషుల) నెట్‌బాల్ పోటీలో ఉమ్మడి కృష్ణా జిల్లా మహిళల జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకుందని జిల్లా సంఘం కార్యదర్శి బి.హిమబిందు తెలిపారు. పోటీలో ఉమ్మడి 13 జిల్లాల నుంచి స్త్రీ, పురుషుల జట్లు తలపడ్డాయని పేర్కొన్నారు. పురుషుల విభాగంలో జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. క్రీడాకారులను జిల్లా నెట్‌బాల్ సంఘం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బి.శివరామ్, కార్యవర్గ సభ్యులు అభినందించారు.

విన్నర్ ట్రోఫీతో మహిళా జట్టు, బి.శివరామ్

రాయితీపై మురుగు శుద్ధి వాహనాలు

ఎన్టీఆర్ కలెక్టరేట్: సఫాయి కర్మచారిలకు రాయితీపై ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. పథకం కింద మురుగు శుద్ధి (సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్) వాహనాలు మంజూరు చేయడానికి దరఖాస్తుల గడువును ఈనెల 10వ తేదీ వరకు పొడిగించినట్టు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ షేక్ షాహిద్ బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క వాహనం విలువ రూ.31,67,326 ఉంటుంది. ఇందులో రూ.14,16,831.50లు రాయితీగా వస్తుంది, మిగతా రూ.17,50,494.50లు ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. రుణంగా పొందవచ్చన్నారు. అయిదుగురు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడాలి. దరఖాస్తులను నేరుగా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలి. ఇతర వివరాలకు చరవాణి నంబరు 96520 57244లో సంప్రదించాలని ఆయన సూచించారు.

ఈ-ఆఫీస్‌పై అవగాహన

విజయవాడ పాతాసుపత్రి: వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్లు ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఈ-ఆఫీస్‌పై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని సూచించారు. నగరంలోని పీహెచ్‌సీలో శుక్రవారం ఆమె జిల్లాలోని వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. పీహెచ్‌సీకి వచ్చే ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను, పరిశీలించి అక్కడికి వచ్చిన రోగులకు వారి ఆధార్‌ను పరిశీలించి 'అభా' ఐడీని రూపొందించాలని సూచించారు. తద్వారా వారు పొందిన సేవలను వివరాల పట్టిక రూపంలో పొందుపరిచి ఉంటాయని, ఏ వైద్యుడికి చూపించినా వారి ఆరోగ్య సమస్యలు సదరు వైద్యాధికారికి తెలుస్తాయని తెలిపారు. అనంతరం సిబ్బందికి ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు.

దుర్గగుడికి విద్యుత్తు నిలిపివేత ఉదంతంలో డీఈఈపై చర్య

సీపీడీసీఎల్ కార్యాలయానికి సరెండర్ చేసిన ఎస్ఈ

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: దుర్గగుడికి విద్యుత్తు సరఫరా నిలిపివేత ఘటనపై విద్యుత్తు శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. కనెక్షన్‌ను తొలగించిన విద్యుత్తు డీఈఈ ఎంవీవీ రామకృష్ణను సీపీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్‌కు సరెండర్ చేస్తూ ఎస్ఈ ఉత్తర్వులిచ్చారు. ఉన్నతాధికారులకు కనీస సమాచారం ఇవ్వకుండానే విద్యుత్తు సరఫరా ఆపేశారనే కారణంతో ఆయనపై అధికారులు చర్యలు తీసుకున్నారు. దుర్గగుడికి విద్యుత్తు సరఫరా నిలిపివేత ఘటన రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపగా.. అనంతర పరిస్థితులపై ఇరుశాఖల అధికారులు పలుమార్లు సమావేశమయ్యారు. మంత్రులు సైతం దీనిలో జోక్యం చేసుకుని విద్యుత్తు బకాయిలపై ఒక నిర్ణయం తీసుకునేలా సమాలోచనలు జరిపారు. సరఫరా నిలిపివేతకు కారకులెవరో తేల్చాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై విచారణ జరిపి... డీఈఈ రామకృష్ణ కారకులని తేల్చారు. దీంతో అతడిని కార్పొరేట్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

వివాదాస్పద వైఖరి... డీఈఈ వ్యవహారశైలి ఆది నుంచి వివాదాస్పదమేనని వినిపిస్తోంది. ఆటోనగర్ ఏఈగా విధులు నిర్వహించే సమయంలో సామగ్రి మాయం ఘటనపై ఆయనను అప్పటి గుణదల డీఈగా పని చేసిన శివప్రసాద్‌రెడ్డి సస్పెండ్ చేశారు. దసరా ఉత్సవాల్లో ఇతని వ్యవహారశైలిపై కలెక్టర్ లక్ష్మీశ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్తు శాఖ ఖాళీ స్థలంలో పార్కింగ్ ఏర్పాట్లకు ఆయన అంగీకరించకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గగుడి విద్యుత్తు బకాయిల చెల్లింపుపై ఆలయ అధికారులతో ఆయనే చర్చించారు. పలుమార్లు నోటీసులు జారీ చేశారు. జరిగిన వ్యవహారానికి ఆయనే బాధ్యుడని అధికారులు తేల్చారు.

ఆవకాయ్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

8 నుంచి 10 వరకు నిర్వహణ

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ నెల 8వ తేదీ నుంచి 10 వరకు నిర్వహించే అమరావతి అవకాయ్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. సినిమా, సంస్కృతి, సాహిత్య ఉత్సవాలకు సమన్వయ శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. నగరంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం సన్నద్ధతా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నగరంలోని పున్నమి ఘాట్, భవానీ ద్వీపం (ఐల్యాండ్)లో నిర్వహించే ఉత్సవాలకు ప్రవేశం ఉచితమన్నారు. సందర్శకుల నమోదు, సీటింగ్ ఏర్పాట్లు, భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక, వేదికల వద్ద ఏర్పాట్లు తదితరాలపై చర్చించారు. 8న ఉత్సవాల ప్రారంభోత్సవ ఊరేగింపు మొదలు, పదో తేదీ సాయంత్రం జావేద్ అలీ సంగీత కచేరీ వరకు వివిధ కార్యక్రమాల షెడ్యూల్‌ను పరిశీలించారు. ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబు, ప్రముఖుల సందర్శన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. జేసీ ఎస్.ఇలక్కియా, టీమ్ వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్సు, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీసీపీ షేక్ షెరీన్ బేగం, అదనపు డీసీపీ జి.రామకృష్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి ఎ.శిల్ప, ఏడీసీ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

సమాధానం ఇవ్వడం... సమస్యగా మారితే..!

సెల్‌ఫోన్‌లో నోటిఫికేషన్ శబ్దం వచ్చిందా.. వెంటనే బదులివ్వాలనే తొందర.. తింటున్నా, వాష్‌రూమ్‌లో ఉన్నా.. తల్లిదండ్రులతో మాట్లాడుతున్నా.. చేతివేళ్లు కీబోర్డుపైకి వెళ్లాల్సిందే. మితిమీరిన ఈ ఎవైలబిలిటీ భవిష్యత్తును గందరగోళంలో పడేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

మనకు నచ్చిన వారి మెసేజ్ నోటిఫికేషన్ పడిన వెంటనే రిప్లై ఇవ్వాలన్న ఆలోచన మొదట మంచిగానే అనిపిస్తుంది. బాధ్యతగా ఉంటున్నామని, ఎదుటివారికి ఎప్పుడూ అవసరమైన వ్యక్తిగా [illegible]... చివరకు మెదడు దీనికి బానిసగా మారడంతో మన లక్ష్యాలు, బాధ్యతలను కూడా మర్చిపోతుంటాం. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఉండదు...అలాగే కాలం చేజారాక బాధపడినా ప్రయోజనం శూన్యం.

- వివేక్ సెకండియర్ చదువుతున్నాడు. ఎంత పనిలో ఉన్నా సరే నోటిఫికేషన్ శబ్దం వస్తే చాలు ఆ పని ఆపేసి రిప్లై ఇస్తాడు. ఇవ్వకపోతే ఏదో కోల్పోతున్నట్లు ఆందోళనే దీనికి కారణం. ఒకసారి వాష్‌రూమ్‌లో ఉన్నప్పుడు మెసేజ్ వచ్చింది. ఆ శబ్దం విని ఫోన్ తీసుకోవడానికి బయటకు వచ్చే క్రమంలో కాలు జారి కిందపడ్డాడు. కాసేపాగి కూడా రిప్లై ఇవ్వొచ్చన్న విజ్ఞత కూడా అతడిలో లేకపోయింది.
- కొత్తగా సాఫ్ట్‌వేర్ జాబ్‌లో చేరిన అనూజకు మంచి పేరు తెచ్చుకోవాలని కోరిక. అందుకే బాస్, సహోద్యోగులకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఆఫీస్ వాట్సప్ గ్రూప్‌లో యాక్టివ్‌గా ఉండేది. ఏ టాస్క్ ఇచ్చినా నేనున్నా అంటూ తీసుకునేది. కొన్నాళ్ల తర్వాత తాను తీరికలేని పనిలో ఉన్నా సరే పనులు చెప్పడం మొదలుపెట్టారు. మితిమీరిన ఎవైలబిలిటీ ఇంత చేటు చేస్తుందని ఆమెకు ఆలస్యంగా అర్థమైంది.

డ్రగ్స్ కన్నా తక్కువేం కాదు..

- క్రష్ లేదా గర్ల్ ఫ్రెండ్ విషయంలో అబ్బాయిల్లో ఇన్‌స్టంట్ రిప్లయింగ్ మరీ విపరీతానికి చేరుతోంది.
- వెంటనే బదులివ్వాలని చేస్తున్న పని పక్కనపెట్టి మరీ ఫోన్ పట్టుకుని కూర్చుంటున్నారు.
- బదులు రాకపోతే మానసిక ఆందోళనకు గురవుతుంటారు.
- డ్రగ్స్ సమయానికి తీసుకోకపోతే ఎదురయ్యే అనుభవం కన్నా ఇది తక్కువేమీ కాదు.
- ఈ అలవాటు క్రమంగా కెరీర్‌ను దెబ్బతీయడమే కాక మానసిక అనారోగ్యానికీ దారితీస్తుంది.
- పైగా ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వెంటనే ప్రతిస్పందించే వారికి కాలగమనంలో అంత విలువా ఉండదు.

మనసు చెదిరి.. కాలం కరిగి..

- కంపల్సివ్ రెస్పాన్సివ్‌నెస్, నోటిఫికేషన్ డ్రివెన్ బిహేవియర్, ఇన్‌స్టంట్ రిప్లయింగ్.. పేరేదైనా ఈ దురలవాటు మానసికంగా చేటు చేస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.
- ముఖ్యంగా అప్పటికే మనం చేస్తున్న పని ఆగిపోతూ సాగడంతో ఫలితం అనుకున్నంత ప్రభావవంతంగా ఉండదు.
- మెదడులో ఆలోచనలు ఎప్పుడూ ఆ నోటిఫికేషన్ చుట్టే తిరుగుతుండటంతో కుదురుగా కూర్చోలేని స్థాయికి చేరిపోతాం.
- క్రమంగా చేతిలోని కాలం కరిగిపోతుంది.
- మన ఎవైలబిలిటీ ఎదుటివారికి అలుసుగా మారి బంధాలు బీటలు వారుతాయి.
- ఆఖరికి ఒత్తిడి, కంగారు, అభద్రతా భావం వంటి సమస్యలు ఎదురవుతాయి.
- తల్లిదండ్రులు, స్నేహితులతో సరిగ్గా మాట్లాడకపోవడంతో వారి ప్రేమకూ దూరం కావాల్సి వస్తుంది.
- ఇన్‌స్టంట్ మెసేజింగ్ చూడ్డానికి నిమిషాల వ్యవహారంగా కనిపిస్తున్నా.. ఒక దశకు వచ్చేసరికి సరిదిద్దుకోలేని సమస్యగా మారిపోతుంది.

ఇలా ప్రయత్నిద్దాం..

- రోజుకు కొద్ది సమయాన్నే రిప్లైలకు కేటాయించాలి.
- ఆఫీస్ బాస్, కొద్ది మంది కుటుంబ సభ్యుల మెసేజ్‌లకే నోటిఫికేషన్ వచ్చే సెట్టింగ్స్ ప్రయత్నించవచ్చు.
- మెసేజ్ నోటిఫికేషన్ శబ్దం, ఫోన్ లైట్ మన మెదడులో డోపమైన్‌ను పెంచుతాయి. ఇది రిప్లై ఇచ్చేలా ఉత్సాహపరుస్తుంది.
- అందుకే ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టుకుంటే క్రమంగా మెదడు అలవాటు పడుతుంది.
- ఇంతకు ముందు వెంటనే రిప్లై ఇచ్చేవారు.. ఇప్పుడేంటి ఇలా అని కొందరు అడగవచ్చు.
- దానికి అవతలివారికి సమాధానం ఇవ్వకుండా కాస్త బిజీగా ఉంటున్నానని చెప్పవచ్చు.
- లేదంటే కాల్ యు లేటర్, ఐయాం బిజీ.. లాంటి మెసేజ్‌లు ఆటోమేటిక్‌గా వెళ్లిపోయే ఐచ్ఛికాన్ని ఎనేబుల్ చేసుకోవచ్చు.

- ఈనాడు, ఆంధ్రప్రదేశ్ డెస్క్

హత్యాయత్నం కేసులో వంశీకి.. అరెస్టు నుంచి ఉపశమనం

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరంలోని మాచవరం పోలీసులు నమోదు చేసిన కేసులో వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు వంశీని అరెస్ట్ చేయొద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. బెయిల్ పిటిషన్‌పై సంక్రాంతి సెలవుల అనంతరం విచారించనున్నట్లు పేర్కొంటూ విచారణను వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు శుక్రవారం ఈ ఉత్తర్వులిచ్చారు. తనపై దాడికి పాల్పడ్డారంటూ నూతక్కి సునీల్ అనే వ్యక్తి ఫిర్యాదు ఆధారంగా వంశీ తదితరులపై హత్యాయత్నం, వివిధ సెక్షన్ల కింద మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం వంశీ హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం నాటి విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది సత్యశ్రీ వాదనలు వినిపించారు. అయితే, పిటిషనర్‌పై మొత్తం 19 కేసులున్నాయని, ఆ వివరాలేవీ బెయిల్ పిటిషన్లో పేర్కొనలేదని ఏపీపీ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. న్యాయమూర్తి స్పందిస్తూ ఘటన జరిగిన 16 నెలల తర్వాత కేసు పెట్టారని గుర్తుచేశారు. ముందస్తు బెయిల్‌పై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు సమయం లేనందున.. తదుపరి విచారణ వరకు పిటిషనర్‌ను అరెస్ట్ చేయొద్దని పోలీసులను ఆదేశించారు.

కాకినాడ ఐఐఎఫ్‌టీకి రూ.57.10 కోట్ల విడుదల

ఈనాడు, అమరావతి: కాకినాడలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.57.10 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని ఐఐఎఫ్‌టీ బ్యాంకు ఖాతాకు బదిలీ చేయాలని పేర్కొంది.

పెద్ద చేపలపై నిఘా పెంచాం

- బినామీల గుట్టువిప్పేందుకు కృత్రిమ మేధ టూల్స్ వినియోగం
- అవినీతి, అక్రమాస్తుల కేసు నమోదైన మూడేళ్లలో శిక్షలు పడేలా చేస్తాం
- ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్

ఈనాడు, అమరావతి: 'వివిధ ప్రభుత్వశాఖల్లో తీవ్ర అవినీతిపరులైన కొన్ని పెద్ద చేపలపై నిఘా పెంచాం. ఈ ఏడాదిలో అక్రమాస్తుల కేసులు భారీగా నమోదుచేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాం' అని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్ తెలిపారు. గత సంవత్సరం అక్రమాస్తుల కేసులు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ ఏడాది వాటిని మరింత పెంచుతామని అన్నారు. కొందరు బినామీల పేరిట అక్రమాస్తులు కూడబెడుతున్నారని, వారి గుట్టు విప్పేందుకు త్వరలో కృత్రిమమేధ (ఏఐ) టూల్స్ వినియోగిస్తామని చెప్పారు. ప్రధానంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సమాచారం, బ్యాంకు లావాదేవీల వివరాలు విశ్లేషించి బినామీ సంబంధాలు వెలికి తీస్తామని అన్నారు. విజయవాడలోని ఏసీబీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతేడాది ఏసీబీ పనితీరు, ఈ సంవత్సరం లక్ష్యాలను వివరించారు. 'ఏసీబీ కేసుల్లో విచారణ పూర్తయ్యి శిక్ష పడేసరికి 10-12 ఏళ్లు పడుతోంది. ఇకపై మూడేళ్లలో విచారణ పూర్తిచేయించి శిక్షలు పడేలా చేయాలనేది లక్ష్యం. అందుకు తగినట్లు సిద్ధమవుతున్నాం' అని వివరించారు. ఇతర ప్రధానాంశాలివి.

★ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా కూడా ఏసీబీకి ఫిర్యాదు చేసే వ్యవస్థను త్వరలో అందుబాటులోకి తెస్తాం. వివిధ శాఖల్లో అవినీతిపై ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వస్తున్న ఫిర్యాదులు ఏసీబీకి చేరుతున్నాయి. వాటి ఆధారంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారిని నియమించాం.

★ ఏసీబీ కేసుల్లో కనీసం 75% మేర శిక్షలు పడాలనేది లక్ష్యం. అంతకుముందుతో పోలిస్తే గతేడాది శిక్షల శాతం పెరిగింది. మొత్తం 36 కేసుల్లో విచారణ పూర్తికాగా.. 12 కేసుల్లో (46%) శిక్షలు పడ్డాయి. ఏసీబీలో ఉండాల్సిన సిబ్బందిలో 55-60% మందే ఉన్నారు. సిబ్బందిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరాం.

ట్రాప్ కేసుల్లో ఎక్కువమంది రెవెన్యూ శాఖ ఉద్యోగులే

★ గతేడాది మొత్తం 69 ట్రాప్ కేసులు (లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం) నమోదు చేయగా.. అందులో 19 కేసుల్లో (25.73%) నిందితులు రెవెన్యూశాఖ ఉద్యోగులే ఉన్నారు. పాస్‌బుక్‌లు, మ్యుటేషన్లు, కొలతల కోసం లంచాలు తీసుకుంటూ వీరు పట్టుబడ్డారు.

★ రెవెన్యూ తర్వాత అత్యధికంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉద్యోగులపై 5 ట్రాప్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో హోమ్, ఫైనాన్స్ శాఖలున్నాయి.

★ లంచం తీసుకున్న వారిపై, అవినీతి అధికారులపై ఏసీబీకి టోల్‌ఫ్రీ నంబర్: 1064 లేదా 9440440057 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటాం.

గతేడాది ఏసీబీ నమోదుచేసిన కేసులు	
ట్రాప్ కేసులు	69
అక్రమాస్తుల కేసులు	8
నేరపూరిత దుష్ప్రవర్తన	7
రెగ్యులర్ ఎంక్వైరీస్	19
ఆకస్మిక తనిఖీలు	12
మొత్తం	115

బీసీల భద్రతకు చట్టం చేయడం హర్షణీయం

విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల భద్రతకు రక్షణ చట్టాన్ని తీసుకురావడం హర్షణీయమని అఖిల భారత వెనుకబడిన తరగతుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. కొన్నేళ్లుగా బీసీలకు జరుగుతున్న అన్యాయానికి అడ్డుకట్ట వేయడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టం ప్రధాన ఉద్దేశం మానవ హక్కుల్ని కాపాడడమేనని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని, ఇందుకోసం తమిళనాడు తరహాలో చట్టం చేయాలని ఆయన సూచించారు.

8న విజయవాడలో బీసీ ఉద్యోగుల సభ: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ.. రెండు తెలుగు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల సభను ఈ నెల 8న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు బీసీ ఐకాస ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు హాజరవుతారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్‌ప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని తీర్పునిచ్చింది. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నాయి' అని మండిపడ్డారు.

ఒప్పంద పత్రాలను చూపుతున్న క్యూపీఆర్ఐ ముఖ్య ప్రతినిధి అపర్ణ, ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ చంద్రశేఖర్. చిత్రంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి తదితరులు

వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు నిలువరించే వ్యూహం

క్యూపీఆర్ఐ సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఒప్పందం

ఈనాడు, అమరావతి: వైద్య విద్యార్థుల్లో ఒత్తిడి, ఆత్మహత్యలు తగ్గించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు మానసిక వికాసం దిశగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం.. క్యూపీఆర్ఐ సంస్థతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి, క్యూపీఆర్ఐ ముఖ్య ప్రతినిధి, ప్రవాసాంధ్రురాలు..డాక్టర్ అపర్ణ ఉప్పల పాల్గొన్నారు. తొలి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు, వైద్య విద్య బోధకులకు ఎంపిక చేసిన తేదీల్లో ఈ శిక్షణ ఇస్తారు. ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ క్యూపీఆర్ఐ సంస్థతో ఒప్పందం ఐదేళ్లు కొనసాగుతుందన్నారు.

రెండు విమానాల అత్యవసర ల్యాండింగ్

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం రెండు విమానాలు అత్యవసరంగా ల్యాండయ్యాయి. హైదరాబాద్ విమానాశ్రయంలో ఉదయం ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో పలు విమానాలను దారి మళ్లించారు. దిల్లీ, ముంబయి నుంచి వచ్చిన ఇండిగో సంస్థకు చెందిన రెండు విమానాలను స్థానిక విమానాశ్రయంలో ఉదయం 9 గంటల సమయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించారు. గంటసేపటి తర్వాత అవి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్లాయి.

మారిషస్ అధ్యక్షుడి రాకతో ప్రత్యేక బందోబస్తు

దేవస్థానం, పోలీసు అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఈనెల 5న దుర్గమ్మ దర్శనానికి మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ రానున్న నేపథ్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శీనానాయక్ తెలిపారు. ఇంద్రకీలాద్రిపై మహామండపం నాలుగో అంతస్తులోని ఈవో కార్యాలయంలో ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం, ఏడీసీపీ రామకృష్ణలతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. రాష్ట్ర పర్యటనలో భాగంగా దుర్గమ్మను దర్శించుకునేందుకు వస్తున్నారని చెప్పారు. విదేశీ అతిథి కావడంతో వారి వాహనాల పార్కింగ్, దర్శనం అన్ని నిర్ణీత సమయంలో ప్రొటోకాల్ పాటించాలన్నారు. రెవెన్యూ, పోలీసు, కార్పొరేషన్, దేవస్థానం అధికారులు వారికి కేటాయించిన విధుల్లో అలసత్వం లేకుండా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీలు దుర్గారావు, రామచంద్రరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిపై అఘాయిత్యం.. యువకుడికి 20 ఏళ్ల జైలు

విజయవాడ(భవానీపురం), న్యూస్‌టుడే: చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన యువకుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి... భవానీపురం ప్రాంతంలో చిన్నారి (5) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటుంది. 2024న 9 సెప్టెంబరు రాత్రి ఇంటి పైభాగంలోకి వెళ్లింది. అదే సమయంలో బంధువు షేక్ ఖాసీం(24) చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఇంటి దిగువున వదిలి వెళ్లిపోయాడు. చిన్నారి ఏడుస్తుండడంతో తల్లి అడగ్గా.. జరిగిన విషయాన్ని చెప్పింది. దీంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. విచారించిన పోలీసులు అదే నెలలో ఖాసీంను అరెస్టు చేసి.. ఆధారాలను కోర్టు ముందు ఉంచారు. 11 మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి వేల్పుల భవానీ తీర్పు చెప్పారు. బాధిత బాలికకు రూ.5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీని ఆదేశించారు.

మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితులకు కోర్టు రిమాండ్ పొడిగించింది. శుక్రవారంతో నిందితులకు రిమాండ్ ముగియనుండటంతో న్యాయస్థానంలో హాజరుపరిచారు. విజయవాడ, గుంటూరు కారాగారాల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న నిందితులను శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టుకు తీసుకొచ్చారు. ఈనెల 16 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులిచ్చారు. అనంతరం నిందితులను కారాగారాలకు తరలించారు. బెయిల్‌పై విడుదలైన బాలాజీ గోవిందప్ప, మిథున్‌రెడ్డి కోర్టుకు హాజరుకాలేదు. వారి తరఫున న్యాయవాదులు గైర్హాజరు పిటిషన్ వేశారు. చాణక్య రిమాండ్ గడువు పెంపునకు ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన మెమోలో రెండు పేరాలపై అతని తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటిని రికార్డు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు.

- తాను చాలా రోజులుగా జైలు ఆహారం తింటున్నాననీ, సరిగా పడడం లేదనీ.. ఇంటి నుంచి భోజనం తెప్పించుకునేందుకు అనుమతి కావాలని చాణక్య కోర్టును కోరారు. పిటిషన్ దాఖలు చేసుకోవాలని కోర్టు సూచించింది.
- తనకు ఉబ్బసం ఉందని.. తాగేందుకు వేడి నీటిని అందజేసేలా ఆదేశాలివ్వాలని అనిల్ చోక్రా కోర్టును కోరారు. పిటిషన్ దాఖలు చేసుకోవాలని న్యాయాధికారి సూచించారు.
- మరోవైపు సిట్ అధికారులు సీజ్ చేసిన తమ వాహనాన్ని తిరిగి ఇప్పించాలని కోరుతూ ఇస్పాత్ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఇటీవల వాహనాన్ని తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది. వాహనదారుడు రూ.10 లక్షలు పూచీకత్తు మరొక వ్యక్తి రూ.లక్ష పూచీకత్తు సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది.

మావోయిస్టులపై బీజాపూర్ పోలీసుల పీటీ వారెంట్ దాఖలు

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరంలో అరెస్టు అయి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న నలుగురు మావోయిస్టుల కోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. శుక్రవారం బీజాపూర్ నుంచి వచ్చిన పోలీసులు.. విజయవాడలోని కోర్టులో వారెంట్ ఫైల్ చేశారు. అక్కడి కేసుల్లో పటమట పోలీసులు అరెస్టు చేసిన రంగు, మనీలా, మదన్, మంగి నిందితులుగా ఉన్నారు.

ఒక పైసా నుంచి 20 రూపాయల వరకు..

పుస్తక మహోత్సవంలో ఆకర్షణగా నిలిచిన నాణేల స్టాల్

సేకరించిన వాటితో హేమంత్

అరుదైన నాణేలు... కరెన్సీ నోట్లు...

విజయవాడ నగరానికి చెందిన హేమంత్ అరుదైన నాణేలు, కరెన్సీ నోట్లు, విదేశీ కరెన్సీ, ఫ్యాన్సీ నంబర్ల కరెన్సీ సేకరించి పుస్తక మహోత్సవంలో స్టాల్‌లో ప్రదర్శనకు ఉంచారు. ఆసక్తి ఉన్న ఆయా నాణేలని, కరెన్సీని కొనుగోలు చేసుకోవచ్చు. ఒక పైసా నాణెం నుంచి 20 రూపాయల నాణేలను ఒక బోర్డు మీద ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. దీంతో పుస్తక మహోత్సవంలో ఈ స్టాల్ కాస్తంత ఆకర్షణీయంగా మారింది.

- ఈనాడు, అమరావతి

రాయితీపై మురుగు శుద్ధి వాహనాలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : సఫాయి కర్మచారిలకు రాయితీపై ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. పథకం కింద మురుగు శుద్ధి (సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్) వాహనాలు మంజూరు చేయడానికి దరఖాస్తుల గడువును ఈనెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ షేక్ షాహిద్ బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క వాహనం విలువ రూ.31,67,326 ఉంటుంది. ఇందులో రూ.14,16,831.50లు రాయితీగా వస్తుంది, మిగతా రూ.17,50,494.50లు ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. రుణంగా పొందవచ్చన్నారు. అయిదుగురు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడాలి. దరఖాస్తులను నేరుగా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలి. ఇతర వివరాలకు చరవాణి నంబరు 96520 57244లో సంప్రదించాలని ఆయన సూచించారు.

సమాజంపై సంధించిన అస్త్రాలే 'సత్యాన్వేషణ'

'సత్యాన్వేషణ' వ్యాస సంపుటిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, రచయిత బండారు రాధాకృష్ణ తదితరులు

పటమట, న్యూస్‌టుడే: సీనియర్ పాత్రికేయుడు, కాలమిస్టు బండారు రాధాకృష్ణ అక్షరాలు సమాజంపై సంధించిన అస్త్రశస్త్రాలని అవనిగడ్డ ఎమ్మెల్యే, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బండారు రాధాకృష్ణ రచించిన 'సత్యాన్వేషణ' వ్యాస సంపుటిని శుక్రవారం బెంజ్ సర్కిల్ సమీపంలోని సర్వోత్తమ గ్రంథాలయ భవనంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాత్రికేయుడికి తప్పనిసరిగా ప్రశ్నించే గుణం ఉండాలన్నారు. రాధాకృష్ణ పాత్రికేయుడిగా సుదీర్ఘకాలం సమాజాన్ని లోతుగా పరిశీలిస్తూ.. వ్యాసాలు రాస్తున్నారని గుర్తు చేశారు. నేటి ప్రజాస్వామ్యం క్రమంగా ధనస్వామ్యంగా మారిపోతోందని, అనేక సందర్భాల్లో అవినీతి రాజ్యమేలుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు సంపుటిని సమీక్షిస్తూ, రాధాకృష్ణ వ్యాసాలు సరళ శైలిలో ఉంటూ.. లోతైన ఆలోచనలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. గతంలో ఆయన వందలాది వ్యాసాలు రాయగా, వాటిలో ఎంపిక చేసిన 50 వ్యాసాలు 'సత్యాన్వేషణ' పేరుతో సంపుటిగా వెలువరించినట్లు తెలిపారు. తన రచనలకు ప్రేరణనిచ్చిన అంశాలను రచయిత వివరించారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు సభకు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి జీవీ పూర్ణచందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆకాశవాణి-దూరదర్శన్ విశ్రాంత సంచాలకుడు గుత్తికొండ కొండలరావు, సంపాదకుడు కలిమిశ్రీ, సర్వోత్తమ గ్రంథాలయ కార్యదర్శి రావి శారద పాల్గొన్నారు.

తొలుత అండాల దానం.. ఆనక కమీషన్‌కు మధ్యవర్తిత్వం

ఈనాడు, అమరావతి

నిందితురాలు సరోజిని విచారణలో వెలుగులోకి..

పిల్లల విక్రయాల కేసులో కస్టడీకి

తొలుత సరోజిని ఫెర్టిలిటీ సెంటర్లలో అండాలను దానం చేసేది. పరిచయాలు పెరగడంతో కమీషన్ల కోసం ఎగ్ డోనార్స్, సంతాన సాఫల్య కేంద్రాల నడుమ మధ్యవర్తి అవతారం ఎత్తింది. తర్వాత సంతానం లేని వారిని గుర్తించి డబ్బులు తీసుకుని పిల్లల్ని అప్పజెప్పేది. పిల్లల విక్రయాల కేసులో నిందితుల నుంచి అసలు విషయాలు రాబట్టే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. కోర్టు ఆదేశాలతో నిందితులు సరోజిని, బర్తిలను భవానీపురం పోలీసులు ఏడు రోజుల కస్టడీలో భాగంగా శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 9వ తేదీ వరకు నిందితులను విచారించనున్నారు. వీరిపై భవానీపురం స్టేషన్‌తో పాటు మహిళా స్టేషన్, నున్న, రెండో పట్టణ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. దీంతో నున్న, రెండో పట్టణ పోలీసులు కూడా విచారించారు. ఈ సందర్భంగా నిందితులు పలు అంశాలను వెల్లడించినట్లు తెలిసింది.

ఆదాయం కోసం అడ్డదారులు: హైదరాబాద్‌లోని పలు సంతాన సాఫల్య కేంద్రాలకు వెళ్లి ప్రధాన నిందితురాలు సరోజిని అండాలను దానం చేసేది. దీనికి గాను కేంద్రాల నిర్వాహకులు డబ్బులు ఇచ్చేవారు. పరిచయాలు విస్తృతంగా పెరగడంతో అండాలను దానం చేసేందుకు ఆసక్తి చూపించే వారిని గుర్తించి ఫెర్టిలిటీ కేంద్రాలకు తీసుకెళ్లే అవతారం ఎత్తింది. దీనికిగాను ఆమెకు రూ.25వేలు వరకు ముట్టేది. ఇలా అన్ని విధాలా ఆదాయం వస్తున్న సమయంలో పిల్లల విక్రయ ముఠా పరిచయమైంది. ఇదే సమయంలో సంతానం లేని పలువురు దంపతులు పెంచుకునేందుకు తమకు పిల్లలు కావాలని సరోజినిని అడుగుతుండడంతో ఆమె ముఠాలతో పూర్తి స్థాయిలో సంబంధాలు పెట్టుకుని పిల్లల్ని తెప్పించి విక్రయించేది. ఒక్కో శిశువు అమ్మకంలో ఆమెకు రూ.50వేలు వరకు మిగిలేదని పోలీసుల విచారణలో వెల్లడించింది. పిల్లల ముఠాతో తనకు సంబంధం లేదని బర్తి చెప్పినట్లు సమాచారం. సహాయంగా రమ్మని కోరితేనే తాను దిల్లీ నుంచి విజయవాడ వచ్చానని, రూ.5వేలకు ఆశపడి వచ్చి కేసులో ఇరుక్కున్నానని అన్నట్లు తెలిసింది.

దుర్గగుడికి విద్యుత్తు నిలిపివేత ఉదంతంలో డీఈఈపై చర్య

సీపీడీసీఎల్ కార్యాలయానికి సరెండర్ చేసిన ఎస్ఈ

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: దుర్గగుడికి విద్యుత్తు సరఫరా నిలిపివేత ఘటనపై విద్యుత్తు శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. కనెక్షన్‌ను తొలగించిన విద్యుత్తు డీఈఈ ఎంవీవీ రామకృష్ణను సీపీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్‌కు సరెండర్ చేస్తూ ఎస్ఈ ఉత్తర్వులిచ్చారు. ఉన్నతాధికారులకు కనీస సమాచారం ఇవ్వకుండానే విద్యుత్తు సరఫరా ఆపేశారనే కారణంతో ఆయనపై అధికారులు చర్యలు తీసుకున్నారు. దుర్గగుడికి విద్యుత్తు సరఫరా నిలిపివేత ఘటన రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపగా.. అనంతర పరిస్థితులపై ఇరుశాఖల అధికారులు పలుమార్లు సమావేశమయ్యారు. మంత్రులు సైతం దీనిలో జోక్యం చేసుకుని విద్యుత్తు బకాయిలపై ఒక నిర్ణయం తీసుకునేలా సమాలోచనలు జరిపారు. సరఫరా నిలిపివేతకు కారకులెవరో తేల్చాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై విచారణ జరిపి... డీఈఈ రామకృష్ణ కారకులని తేల్చారు. దీంతో అతడిని కార్పొరేట్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

వివాదాస్పద వైఖరి... డీఈఈ వ్యవహారశైలి ఆది నుంచి వివాదాస్పదమేనని వినిపిస్తోంది. ఆటోనగర్ ఏఈగా విధులు నిర్వహించే సమయంలో సామగ్రి మాయం ఘటనపై ఆయనను అప్పటి గుణదల డీఈగా పని చేసిన శివప్రసాద్‌రెడ్డి సస్పెండ్ చేశారు. దసరా ఉత్సవాల్లో ఇతని వ్యవహారశైలిపై కలెక్టర్ లక్ష్మీశ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్తు శాఖ ఖాళీ స్థలంలో పార్కింగ్ ఏర్పాట్లకు ఆయన అంగీకరించకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గగుడి విద్యుత్తు బకాయిల చెల్లింపుపై ఆలయ అధికారులతో ఆయనే చర్చించారు. పలుమార్లు నోటీసులు జారీ చేశారు. జరిగిన వ్యవహారానికి ఆయనే బాధ్యుడని అధికారులు తేల్చారు.

ఆవకాయ్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

8 నుంచి 10 వరకు నిర్వహణ

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ నెల 8వ తేదీ నుంచి 10 వరకు నిర్వహించే అమరావతి అవకాయ్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. సినిమా, సంస్కృతి, సాహిత్య ఉత్సవాలకు సమన్వయ శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. నగరంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం సన్నద్ధతా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నగరంలోని పున్నమి ఘాట్, భవానీ ద్వీపం (ఐల్యాండ్)లో నిర్వహించే ఉత్సవాలకు ప్రవేశం ఉచితమన్నారు. సందర్శకుల నమోదు, సీటింగ్ ఏర్పాట్లు, భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక, వేదికల వద్ద ఏర్పాట్లు తదితరాలపై చర్చించారు. 8న ఉత్సవాల ప్రారంభోత్సవ ఊరేగింపు మొదలు, పదో తేదీ సాయంత్రం జావేద్ అలీ సంగీత కచేరీ వరకు వివిధ కార్యక్రమాల షెడ్యూల్‌ను పరిశీలించారు. ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబు, ప్రముఖుల సందర్శన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. జేసీ ఎస్.ఇలక్కియా, టీమ్ వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీసీపీ షేక్ షెరీన్ బేగం, అదనపు డీసీపీ జి.రామకృష్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి ఎ.శిల్ప, ఏడీసీ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

లక్కీ Anniversary by Kalyan Padala

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

లక్కీ Anniversary by Kalyan Padala

విశాఖపట్నం 3-1-2026 శనివారం సిటీ సంపుటి 52 . సంచిక 144

రూ. 6-50 పేజీలు 16 www.eenadu.net

Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



పతంగుల పండగ.. ఉత్సాహం నిండుగా

గాలిపటంతో యువతుల ఉత్సాహం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: రంగురంగుల పతంగులు నింగిలో ఎగురుతుంటే బాలికలు సంబరపడ్డారు. అందరికంటే ఎత్తులో గాలిపటం ఎగిరేలా వారంతా పోటీ పడ్డారు. వీరిని ఉత్సాహపరుస్తూ తోటి విద్యార్థులు చప్పట్లు, కేరింతలు కొట్టారు. సంక్రాంతి పండగ గొప్పతనాన్ని తెలియజేస్తూ శుక్రవారం ఏర్పాటైన ఈ కార్యక్రమానికి నర్సీపట్నం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికైంది. లయన్స్ క్లబ్, యూత్ హాస్టల్ అసోసియేషన్ సభ్యులు సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో యాభై మందికిపైగా పాల్గొన్నారు. వి.కుమారి ప్రథమ, ఇ.కామేశ్వరి ద్వితీయ, ఎ.గాయత్రి తృతీయ, సీహెచ్ నాగరత్నం, పి.మహాలక్ష్మి ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ రాఘవేంద్రరావు, అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, రామారావు విజేతలకు బహుమతులు అందజేశారు. యూత్ హాస్టల్ కన్వీనర్ సత్యానందం పాల్గొన్నారు.

విశాఖ కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం అంతర్జాతీయ సంప్రదాయ నృత్య కాంగ్రెస్ (ఐ.టి.డి.సి.) ఛాప్టర్2-2026 కార్యక్రమం ప్రారంభమైంది. పలు ప్రాంతాల నుంచి కళాకారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. – విశాఖపట్నం, న్యూస్‌టుడే

బెల్లం మార్కెట్ కళకళ

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్ శుక్రవారం కళకళలాడింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు తీసుకువచ్చిన బెల్లం దిమ్మలతో యార్డు నిండిపోయింది. 11,556 దిమ్మలు అమ్మకం చేశారు. దీని విలువ దాదాపు రూ. 70 లక్షలు ఉంటుందని అంచనా. మార్కెట్‌కి ఆగస్టు నుంచి సీజన్ ప్రారంభమవుతుంది. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక బెల్లంగా వ్యాపారులు తెలిపారు. వీటి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రత్యేక రకం క్వింటా రూ.4,590 ధర పలికింది. నాసిరకాలు సైతం రూ.3,900కు అమ్మకం చేశారు. ఇక్కడ నుంచి బెల్లం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతోపాటు బెంగాల్, ఒడిశా ప్రాంతాలకు ఎగుమతి అవుతుంది. సంక్రాంతి సీజన్ కావడంతో డిమాండ్ ఉందని వర్తకులు కొలపర్తి కన్నబాబు, మళ్ల సాగర్ తెలిపారు.

అమ్మకానికి వచ్చిన బెల్లం దిమ్మెలు

ఆగలేదు.. ఆపలేదు!

కొత్త ఎత్తుగడలతో గంజాయి రవాణా

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లాలో గంజాయి అక్రమ రవాణాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడలేదు. పోలీసులు సైతం జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు పెట్టి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నా.. అక్రమార్కులు కొత్త ఎత్తుగడతో దందా సాగిస్తున్నారు. అక్రమ రవాణా, క్రయవిక్రయాలు, వినియోగించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టినా.. ఎప్పటికప్పుడు నివారణ చర్యలు తీసుకుంటున్నా మార్పు అంతగా కనిపించడంలేదు.

యువకులే అధికంగా గంజాయి రవాణా ఊబిలో కూరుకుపోతున్నారు. జల్సాలకు అలవాటు పడి.. అధికంగా డబ్బు వస్తుందన్న ఆశతో.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మరీ గంజాయి తరలిస్తున్నారు. ఒడిశా నుంచి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలమీదుగా తరలిస్తున్నారు. ఒడిశాలో కేజీ రూ. 5 వేల నుంచి రూ. 6 వేల మధ్య కొనుగోలు చేసి.. వారి స్వస్థలాల్లో కేజీ రూ. 25 వేలకు అమ్ముతున్నారు. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చి.. రోడ్డు, రైలు మార్గాల ద్వారా రవాణా చేస్తున్నారు. కొద్దిరోజుల నుంచి దందాతీరు మారింది. పోలీసుల కళ్లుగప్పేందుకు మహిళలతో రవాణా చేయిస్తున్నారు.

గత రెండేళ్లలో జిల్లాలో కేసులు	290
పట్టుబడిన మాదక ద్రవ్యాలు	17 వేల కేజీలు
నిందితులు	312 మంది

ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో (ఏవోబీ) దేశంలో ఎక్కడా లభించని శీలావతి రకం పండుతుంది. దేశవిదేశాల్లో దీనికి మంచి డిమాండ్ ఉంది. దీంతో ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠాలు.. ఏజెన్సీ బాటపడుతున్నాయి. ఏజెన్సీకి దగ్గరగా ఉన్న నర్సీపట్నాన్ని ఆసరాగా చేసుకుని దందా సాగిస్తున్నారు. ఇటీవల విజయనగరం జిల్లా సంతకవిటి మండలానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గాదె రేణుక నర్సీపట్నంలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని బృందంగా ఏర్పరుచుకున్నారు. ఈమె నెట్‌వర్క్ రాష్ట్రాలు దాటి విదేశాలకు చేరింది. ఏజెన్సీలో గంజాయి కొనుగోలు చేసి.. కర్ణాటక, తమిళనాడుతోపాటు శ్రీలంకకు కూడా సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

శిక్షలు	
ఆస్తుల జప్తు	6
మరణ శిక్ష	1
జీవిత ఖైదు	2
20 ఏళ్ల జైలు	2
పదేళ్ల జైలు	10

దొరికితే కఠిన చర్యలు

జిల్లాలో సంకల్పం పేరుతో అవగాహన కార్యక్రమాలు, సదస్సులు పెడుతున్నాం. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాలో పట్టుబడిన వారికి చట్టప్రకారం కఠిన చర్యలుంటాయి. గంజాయి రవాణా చేస్తున్నట్లు ఎవరికైనా తెలిస్తే.. సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

– తుహిన్‌సిన్హా, ఎస్పీ, అనకాపల్లి

వృథా వస్తువులిస్తారా.. సరకులిస్తారు!

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

శుభ్రమైన పల్లెసీమలే లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛ రథాలను సిద్ధం చేసింది. ఇంటిలో నెలల తరబడి ఎందుకూ పనికిరాకుండా పడి ఉండే వస్తువులను తీసుకుని వాటికి బదులు నిత్యావసరాలను నేరుగా ఇంటివద్దే అందజేస్తారు. స్వచ్ఛ రథం రోజుకు రెండు గ్రామాలకు వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

★ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మూడు మండలాలకు ఈ స్వచ్ఛరథాలను కేటాయించారు. అనకాపల్లి మండలానికి కేటాయించిన స్వచ్ఛరథాన్ని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ వాహనంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, లోహపు వస్తువులు తీసుకుని మార్కెట్ ధరకు అనుగుణంగా నగదు అందజేస్తారు. నగదు వద్దంటే నిత్యావసర వస్తువులను అందిస్తారు. ఈ విధానం వల్ల గ్రామాల్లో ఇబ్బడి ముబ్బడిగా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

★ గతంలో ఇంటింటికీ బియ్యం పంపిణీ చేసిన ఎండీయూ వాహనాలను అద్దెకు తీసుకొని అవసరమైన మార్పులు చేసి స్వచ్ఛ రథంగా మార్పు చేశారు. స్వచ్ఛ రథం నిర్వహణకు ప్రభుత్వం నెలకు రూ. 25 వేల చొప్పున అందిస్తుంది.

★ నిత్యావసరాలకు కేజీ పాత ఇనుము రూ. 20, పేపర్లు రూ.15, పుస్తకాలు రూ. 10, అట్ట పెట్టెలు రూ.10, ప్లాస్టిక్ సీసాలు రూ. 20, స్టీలు వస్తువులు రూ. 20, అల్యూమినియం రూ. 120, గాజుసీసా రూ. 2 చొప్పున కొనుగోలు చేస్తారు. వస్తుమార్పిడి విధానం కావాలని కోరుకునే వారికి కొబ్బరినూనె, దుస్తుల సబ్బులు, ఉల్లిపాయలు, కందిపప్పు, గోధుమపిండి ఇలా పలురకాల నిత్యావసర సరకులు ఇస్తారు.

సరకులతో సిద్ధమైన స్వచ్ఛ రథం

★ ప్రభుత్వం మంజూరు చేసిన స్వచ్ఛరథం జనవరి 1 నుంచి సేవలు ప్రారంభించింది. షెడ్యూల్ ప్రకారం నిర్దేశించిన రోజుల్లో ఆయా గ్రామాల్లో పర్యటిస్తుంది. గ్రామాలను శుభ్రంగా ఉంచే ప్రక్రియలో ఇదో ముందడుగుగా నిలుస్తుందని ఎంపీడీఓ ఆశాజ్యోతి తెలిపారు.

పాఠం సులువే చిన్నా!

పాల్ ల్యాబ్‌ల్లో ప్రత్యేక బోధన

నక్కపల్లి, న్యూస్‌టుడే

బోధనా విధానంలో ఎప్పటికప్పుడు నూతన పద్ధతులు అమలుచేస్తున్న కూటమి ప్రభుత్వం.. పాల్ (పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్) ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు కృషి చేస్తోంది. జిల్లాలోని పలు పాఠశాలల్లో దీన్ని పటిష్ఠంగా అమలు చేస్తున్నారు.

ట్యాబ్‌లో పాఠాలు వింటున్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిరోజూ జరిగే బోధనతోపాటు, కనీస ప్రాథమిక అంశాల్లో విద్యార్థుల సమర్థత తెలుసుకోడానికి విద్యాశాఖ పాల్ ల్యాబ్‌ను ప్రవేశపెట్టింది. గతేడాది తొలివిడతగా 29 (20 కేజీబీవీలు, అయిదు ఆదర్శ, గురుకుల, గిరిజన సంక్షేమ పాఠశాలలు) పాఠశాలల్లో అమలులోకి తెచ్చారు. ఈ ఏడాది మరో 18 పీఎంశ్రీ పాఠశాలల్లో కూడా ప్రవేశపెట్టారు. రెండు విడతల్లో వెరసి 47 పాఠశాలల్లో 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులకు పాల్ ల్యాబ్ అమలు చేస్తున్నారు. ప్రతి పాఠశాలకు 30 చొప్పున ట్యాబ్‌లు, హెడ్‌ఫోన్ సెట్లు అందించారు. ట్యాబ్‌లో ప్రతి పాఠానికి సంబంధించి ప్రత్యేకంగా 45 నిమిషాల చొప్పున విద్యార్థులకు పరీక్ష ఉంటుంది. ఇందులో వారి సామర్థ్యాన్ని ఆన్‌లైన్‌లో గుర్తించి నివేదిక ఇస్తారు. 10 వేల మంది విద్యార్థులకు దీనిపై సాధన చేస్తున్నారు.

ఆత్మవిశ్వాసం పెరిగింది

పాల్ ల్యాబ్ విధానంలో మాకు బోధించిన పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకునే అవకాశం కలుగుతోంది. దీని ద్వారా సందేహాలుంటే పూర్తిగా నివృత్తి అవుతున్నాయి. మరింత ఆత్మవిశ్వాసం పెరిగింది.

– కె.సింధు, ఎం.రేవతి, తొమ్మిదో తరగతి విద్యార్థినులు

ఎన్నో ప్రయోజనాలు..

★ బడిలో విద్యార్థి చదివిన చదువుకు సంబంధించి రోజువారీ ప్రణాళిక పాఠశాలలకు ఇచ్చిన ట్యాబ్‌ల్లో ఉంటుంది. ఇందులో తెలుగు, ఆంగ్లం, గణితంపైనే సాధన జరుగుతుంది. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రాథమిక అంశాలపై పరీక్ష ఉంటుంది. ఇది ట్యాబ్‌లోనే చేయాల్సి ఉంటుంది. దీని ఆధారంగా వారి చదువు పరిస్థితిని స్థానిక, జిల్లా స్థాయి అధికారులు గుర్తిస్తారు.

★ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ట్యాబ్‌లో మరోసారి వస్తాయి. వీటిని విద్యార్థులు చదువుకుని పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఎవరైనా వెనుకబడినట్లు ఉంటే మరింత సాధన చేసేలా ఇందులో సూచనలు తెలుస్తాయి. దీనికనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాల్సి ఉంటుంది.

పక్కాగా అమలు

దశలవారీగా పాల్ ల్యాబ్‌ల సంఖ్య పెంచుతున్నారు. విద్యార్థుల చదువు సామర్థ్యం మెరుగుపరిచేలా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. ఇందుకోసం ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చాం. కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసేలా ఉపాధ్యాయులు, బోధనా సిబ్బందికి సూచనలు ఇస్తున్నాం.

– అప్పారావు నాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి

కేజీబీవీల్లో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: కస్తూర్బా విద్యాలయాల్లో బోధనేతర పోస్టులకు పొరుగుసేవల ప్రాతిపదికన భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమగ్రశిక్ష అదనపు పథక సమన్వయకర్త గిడ్డి అప్పారావునాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. టైప్-3 కేజీబీవీల్లో ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ -2, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్-4, ఏఎన్ఎం-8, అకౌంటెంట్-1, నైట్ వాచ్ ఉమెన్-2, టైప్-4 వార్డెన్-11, పార్ట్ టైం టీచర్లు-13, చౌకీదార్-9, హెడ్‌కుక్-9, అసిస్టెంట్ కుక్-21 పోస్టులకు మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు ఈ నెల 3 నుంచి 11 లోగా అనకాపల్లి జిల్లా సమగ్రశిక్షా అదనపు పథక సమన్వయకర్త కార్యాలయంలో అందజేయాలని కోరారు.

నేనేం పాపం చేశానమ్మా?

ఆసుపత్రి మరుగుదొడ్డిలో మృత శిశువు

అరకులోయ, న్యూస్‌టుడే: అమ్మ ఒడిలో హాయిగా నిద్రపోవాల్సిన ఆ పసిపాప.. ఆసుపత్రి మరుగుదొడ్డిలో ప్రాణం లేకుండా కనిపించింది. కళ్లు తెరిచి ప్రపంచం చూడకముందే ప్రపంచాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయింది. పురిటినొప్పులకు ఓర్చి.. బిడ్డకు జన్మనివ్వడమంటే చావు చివర అంచులు వరకు చేరుకోవడమే. అలా ప్రసవించిన బిడ్డను ఆసుపత్రి మరుగుదొడ్డిలో వదిలేసింది. అరకులోయ ప్రాంతీయ వైద్యకేంద్రంలోని మరుగుదొడ్లో పసికూన మృతదేహం కలకలం రేపింది. మరుగుదొడ్డిని శుభ్రం చేసేందుకు శుక్రవారం ఉదయం పారిశుద్ధ్య సిబ్బంది వెళ్లగా.. మరుగుదొడ్డి కప్పులో కాళ్లు మాత్రమే కనిపించేలా మృతదేహం కనిపించింది. అప్పుడే పుట్టిన ఆడబిడ్డగా వైద్య కేంద్రం సిబ్బంది గుర్తించారు. తమ ఆసుపత్రిలో జన్మించిన బిడ్డ కాదని వైద్యాధికారి రాము తెలిపారు.

జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

తేజస్విని, మౌనిక

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: న్యూదిల్లీలోని గ్రేటర్ నోయిడాలో ఈ నెల 4 నుంచి 10 వరకు జరగనున్న తొమ్మిదో జాతీయ సీనియర్ మహిళా బాక్సింగ్ పోటీలకు నర్సీపట్నంకు చెందిన యర్రా తేజస్విని (80 కేజీల విభాగం), బొంతు మౌనిక (75 కేజీల విభాగం)లో పాల్గొననున్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో ఇటీవల జరిగిన పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించి బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కోచ్‌లు యర్రా శేఖర్, సన్యాసిరావు తదితరులు వీరిని అభినందించారు.

చక్కగా చిరుధాన్యాల చిక్కీలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: పోషక విలువలుండేలా బెల్లం, చిరుధాన్యాలతో చిన్నపిల్లలు ఇష్టంగా తినే చిక్కీలను అనకాపల్లి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు రూపొందించారు. ఇవి రుచితో పాటు ఆరోగ్యపరంగానూ మంచివని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బెల్లం 50 శాతం, వేరుశనగ పిక్కలు 25 శాతం, చోడి, కొర్ర, జొన్నలు 25 శాతం కలిపి వీటిని తయారు చేస్తున్నారు. మార్కెట్‌లో చాలా రకాల చిక్కీలు లభిస్తున్నా ఎటువంటివో తెలియక కొనడానికి చాలా మంది భయపడుతుంటారు. అనకాపల్లి పరిశోధన స్థానంలో ఆరోగ్యానికి మేలు చేసే నాణ్యమైన సేంద్రియ బెల్లం, చిరుధాన్యాలతో వీటిని తయారీ చేస్తున్నారు. వీటికి వినియోగదారుల నుంచి మంచి స్పందనే లభిస్తోంది. అందరికి అందుబాటులో ఉండే విధంగా ధర నిర్ణయించారు. 30 గ్రాముల బరువు ఉండే చిక్కీ ధర రూ. 15గా నిర్ణయించారు. రుచి కోసం కోకో పొడరును కలుపుతున్నట్లు పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.వి.కె.జగన్నాథరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఎటువంటి రసాయనాలు కలపని సేంద్రియ బెల్లం పొడిని వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రతి వంద గ్రాముల్లో 11 మిల్లీగ్రాములు ఇనుము ఉంటుందన్నారు. అంతే కాకుండా విటమిన్ బి-1, విటమిన్-ఎ ఉంటాయని తెలిపారు.

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలెంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్

రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే
ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255, 9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే ప్రతీ ఆదివారం శెలవు

ఎకరాకు 32 బస్తాల ధాన్యం

1318 పంట కోత ప్రయోగాలు పూర్తి

నర్సీపట్నం, న్యూస్‌టుడే

జిల్లాలో పంట కోత ప్రయోగాలు విజయవంతంగా పూర్తయ్యాయి. దిగుబడులను అంచనా వేయడంతోపాటు పంటలకు బీమా వర్తింపునకు ఏటా వీటిని చేపడుతుంటారు. గత ఏడాది నవంబరు మూడో వారం నుంచి ప్రారంభించారు. డిసెంబరు నెలాఖరు వరకు 1318 పంట కోత ప్రయోగాలు చేసి వాటి వివరాలను ఇటీవల ఆన్‌లైన్లో నమోదు చేశారు.

★ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) కింద ఈ ప్రయోగాలు చేపడుతుంటారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంటలకు నష్టం వాటిల్లితే బీమాతో అన్నదాతలను ఆదుకునేందుకు వీటిని నిర్వహిస్తారు.

నర్సీపట్నంలో పంట కోత ప్రయోగం

గతంలో పొలాల్లో ఉండిపోయి నాశనమైన పంటకు బీమా వర్తించేది కాదు. ఇప్పుడు నారుమడి మొదలు ధాన్యం ఇంటికి చేరే వరకు ఏ దశలో పంటకు నష్టం వాటిల్లినా బీమా వర్తించేలా చర్యలు చేపడుతున్నారు. నర్సీపట్నం డివిజన్‌లతో ఉప గణాంకాధికారి భానూజీ పర్యవేక్షణలో పంట కోత ప్రయోగాలు ముగిశాయి.

★ జిల్లాలోని సిబ్బంది అందరికీ ముందుగా శిక్షణ ఇచ్చి ప్రయోగాలను ప్రారంభించారు. 200 ఎకరాలను యూనిట్‌గా తీసుకుని జిల్లాను 325 యూనిట్లుగా విభజించారు. నర్సీపట్నం డివిజన్‌లో 169 యూనిట్లలో ప్రయోగాలు చేశారు. వరి, చెరకు సాగులో 5x5 ప్లాట్లలో ర్యాండమ్ విధానంలో చేపట్టారు. వరి 60 హెక్టార్ల విస్తీర్ణంలో సాగవుతోంది. చెరకు 4 వేల హెక్టార్లలో ఉంది. వరిలో 97, చెరకులో 61 ప్రయోగాలు చేశారు. ఒక్కో ప్లాటుకు సగటున 13 నుంచి 15 కేజీలు, ఎకరాకు 32 బస్తాల చొప్పున దిగుబడి వస్తుందని అంచనాలు రూపొందించారు.

రీసర్వేతో తప్పుల సవరణ : సభాపతి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: భూసంబంధ రికార్డుల్లో తప్పులను సరిచేసేందుకు కూటమి ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తోందని సభాపతి అయ్యన్నపాత్రుడు చెప్పారు. పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం రెవెన్యూ గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రీసర్వే పూర్తయిన గ్రామాలకు చెందిన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో ఒక్కరోజే 16,209 పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. పుస్తకంలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి భూవివరాలు తెలుసుకోవచ్చన్నారు. రికార్డుల టాంపరింగ్, అక్రమ రిజిస్ట్రేషన్లకు ఆస్కారం ఉండదన్నారు. ఆర్డీవో రమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, జనసేన నాయకుడు సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాన్ని అందజేస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు యాదవ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' యాదవ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జనవరి 03న), రేపు (ఆదివారం, జనవరి 04న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ✦ మరిన్ని వివరాలకు 91549 18858, 80080 01616 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 02-04-1947
మరణం: 23-12-2025
కీ॥శే॥ వేచలపు దేముడమ్మ (నాయుడమ్మ) గారు
W/o చిట్టినాయుడు (లేటు), వారాడ సంతపాలెం, కె. కోటపాడు మండలం
మాతృమూర్తిగా మాకు ప్రేమాభిమానాలు పంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మాకు మంచి భవిష్యత్తును అందించావు. నీవు లేని లోటు తీరనిది. నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...
కుమారులు - కోడళ్ళు : వేచలపు సింహాద్రప్పడు (వి.యస్. నాయుడు) - మంగ
వేచలపు ఎరుకునాయుడు - శోభారాణి
కుమార్తె - అల్లుడు: వేచలపు వెంకట రమణమ్మ - రెడ్డి తిరుమలరావు నాయుడు
చెల్లెలు: పూడి దేముడమ్మ, మనుమలు, మనుమరాళ్ళు మరియు ఇతర కుటుంబ సభ్యులు
పెద్దకర్మ: తేది. 03-01-2026 శనివారం మ॥ 12 గం॥ల నుండి విశాఖపట్నం, సాగర్‌నగర్‌లో మోర్ జంక్షన్ వద్ద మా స్వగృహము నందు జరుపబడును.

మిషన్ పునర్వనం భావితరాలకు స్ఫూర్తి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మిషన్ పునర్వనం భావితరాలకు స్ఫూర్తి కావాలని, రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంతో భారీ వృక్షాలను తొలగించకుండా తిరిగి నాటే చర్యలు తీసుకున్నామని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. దీనిని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఆదర్శంగా నిలిచారని అభినందించారు. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా 150 ఏళ్ల నాటి భారీ వృక్షాలను తొలగించకుండా తిరిగి నాటే కార్యక్రమం శుక్రవారం చోడిపల్లి వద్ద ప్రారంభించారు. రూ. 37 లక్షలతో చేపట్టిన ఈ కార్యక్రమం భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలనే లక్ష్యంతో ప్రారంభించామన్నారు. నాటిన ప్రతి వృక్షం మీద దాని చరిత్రతో పాటు ఎక్కడ నుంచి తీసుకొచ్చాం, ఎప్పుడు తిరిగి నాటాం అనే వివరాలను ప్రదర్శించి వృక్షాలను సంరక్షించాల్సిన బాధ్యత ఎంత ఉందో తెలియజేస్తామన్నారు.

ఎమ్మెల్యేను అభినందిస్తున్న కలెక్టర్

చెట్లను తొలగించడాన్ని వ్యతిరేకరించి తిరిగి నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంతో కృషిచేశారని కొనియాడారు. దీనిని జిల్లాలో నిరంతరం కొనసాగిస్తామన్నారు. ఇకపై భవనాలు, రోడ్లు, ఇతర అవసరాలకు చెట్ల తొలగింపు ఉండదన్నారు.

● ఎలమంచిలి నియోజకవర్గంలో 4 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకొని... ఇప్పటికి 30 వేల మొక్కలను నాటామని ఎమ్మెల్యే విజయకుమార్ తెలిపారు. అభివృద్ధితోపాటు పర్యావరణానికి అందరూ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఏపీఐఐసీ, కలెక్టరేట్, ఆర్డీఓ, సెజ్ కాలనీ, ప్రభుత్వ కార్యాలయాలు, కొండకర్ల ఆవ వద్ద తొలగించిన వృక్షాలను తిరిగి నాటుతామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను గ్రామస్థులు సన్మానించారు. నాయకులు రాజాన సన్యాసినాయుడు, జనపరెడ్డి శ్రీనివాసరావు, బైలపూడి రాందాసు, గండిబోయిన వెంకట్ పాల్గొన్నారు.

పేద పిల్లల కడుపు కొడితే సహించం

అచ్యుతాపురం, ఎలమంచిలి, న్యూస్‌టుడే: పేద పిల్లల కడుపు కొడితే మీ పిల్లలకు భవిష్యత్తు ఉండదని ఏపీ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఎలమంచిలి, అచ్యుతాపురంలలో అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు జరిగే పథకాలపై నిరంతరం ఉంచుతామన్నారు. మోసయ్యపేట అంగన్‌వాడీ కేంద్రం గందరగోళంగా ఉందని, సిబ్బందిని మరో కేంద్రానికి బదిలీ చేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి భోజనం ఏవిధంగా అందుతుందో? తెలుసుకున్నారు. వేతనాలు సరిపడక అంగన్‌వాడీ కార్యకర్తలు కొందరు అడ్డదారుల్లో నడుస్తున్నారన్నారు. ఇంతే జీతం వస్తుందని తెలిసీ ఉద్యోగం చేరి పిల్లల నోటివద్ద పోషకాహారం లాక్కోవడం మంచిది కాదన్నారు. వసతి గృహ పాలకులు పిల్లలకు కడుపు కొడుతున్నారని, ఇది వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందన్నారు. ఎక్కడ లోపాలు ఎదురైనా 94905 51117 కమిషన్ వాట్సాప్ నంబర్‌కు వీడియో పెడితే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. కక్కుర్తి పడకుండా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు, ఎంఈఓలు దేవరాయల్, రజని, హెచ్ఎం పద్మావతి, సీఆర్పీ శివాజీ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి

భోజనం బాగోలేదు

ఎలమంచిలి మండలం కొక్కిరాపల్లి బాలికల గురుకుల పాఠశాలను కమిషన్ ఛైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం బాగాలేదని విద్యార్థులు ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. చికెన్ ఒక ముక్కే పెడుతున్నారని వివరించడంతో ఆయన ప్రిన్సిపల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పెట్టాల్సిన ఆహారం పెట్టకుండా డబ్బులు మిగుల్చుకుంటే మీ జీవితాలు నాశనమవుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

గోపాలపురంలో పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, ఆర్డీఓ ఆయిషా, తహసీల్దార్ ఆనందరావు

ప్రజల చెంతకే రెవెన్యూ సేవలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ సేవలు ప్రజల చెంతకు చేరువ చేసినట్లు కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. గోపాలపురంలో శుక్రవారం రైతులు, భూ యజమానులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ రాజముద్రతో ఉన్న కొత్తపట్టాదారు పాసుపుస్తకాలను నేరుగా గ్రామసభల్లో రైతులకు అందిస్తున్నామన్నారు. జిల్లాలో రీసర్వే జరిగిన 373 గ్రామాల్లో 2,01,841 కొత్తపట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు. ఈనెల 9 వరకు ఆయా గ్రామల పరిధిలో గ్రామసభలు నిర్వహించి రెవెన్యూ అధికారులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. గతంలో మంజూరు చేసిన పాసు పుస్తకం ఇచ్చి కొత్త పుస్తకం తీసుకోవాలన్నారు. రీసర్వేలో భూ రికార్డులు సరిచేసి తప్పులు లేకుండా పూర్తి హక్కులతో ఈ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పుస్తకాలకు ఎలాంటి రుసుం అందించాల్సిన అవసరం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారిక ముద్రతో నూతన పుస్తకాలు రైతులకు అందిస్తున్నామన్నారు. ఎలాంటి తప్పులకు తావులేకుండా వీటిని కూటమి ప్రభుత్వం ముద్రించిందన్నారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తీసుకువచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఆర్డీవో ఆయిషా, తహసీల్దార్ ఆనందరావు, అధికారులు పాల్గొన్నారు.

5న 'ఈఎస్‌ఎల్' ఫైనల్ పోరు

▲ అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్న జట్లు
▲ ఆసక్తిగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025'

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు- ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు- స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్)-2025' టోర్నీలో ఫైనల్ పోరు సోమవారం (ఈనెల 5న) జరగనుంది.

▲ జూనియర్స్ విభాగంలో విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) కళాశాల జట్టుతో కైట్స్ జూనియర్ కళాశాల జట్టు తలపడుతుంది. మహిళల విభాగంలో ఆదిత్య డిగ్రీ కళాశాల (గోపాలపట్నం) జట్టుతో విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల జట్టు పోటీ పడనుంది. సీనియర్స్ విభాగంలో ఫైనల్‌కు చేరిన గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు... శనివారం జరిగే సెమీస్‌లో గెలుపొందే జట్టుతో ఆడుతుంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల్లో ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు బౌలర్ జి.సురేష్ (4 వికెట్లు) 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా ఎంపికయ్యాడు.

▲ డాక్టర్ లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాల 'వర్సెస్' శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల (సీనియర్స్) : తొలుత డాక్టర్ లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. జట్టులో జీవీఎస్‌డీ.మణికంఠ 30, సీహెచ్.శ్రావణ్‌కుమార్ 10 పరుగులు చేశారు. శ్రీ కశ్యప్ జట్టు బౌలర్లు జి.శ్రీకర్ రెండు వికెట్లు తీయగా, నాయుడు, సతీష్ చెరో వికెట్ తీశారు. తర్వాత శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల జట్టు 9.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసింది. జట్టులో సుధీర్ 17, ఎన్.సతీష్ 16, శ్రీకర్ 10 పరుగులు చేశారు. బుల్లయ్య జట్టు బౌలర్లు నిశ్వాస్ రెండు వికెట్లు, శ్రీవర్ధన్ ఓ వికెట్ తీశారు.

గెలుపొందిన శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల జట్టు (సీనియర్స్)

విజయం సాధించిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ-పాలిటెక్నిక్ (జూనియర్స్)

▲ విశాఖ పాలిటెక్నిక్ కళాశాల 'వర్సెస్' సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాల (జూనియర్స్) : మొదట సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 59 పరుగులు చేసింది. జట్టులో జి.అంజినికుమార్ 26, టి.భరత్ 10 పరుగులు చేశారు. విశాఖ పాలిటెక్నిక్ కళాశాల బౌలర్లు నరేష్, జగదీష్, హేమసుందర్ తలో వికెట్ తీశారు. అనంతరం విశాఖ పాలిటెక్నిక్ జట్టు 9 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 62 పరుగులు చేసింది. జట్టులో ఎ.బాలభద్ర 22, జి.పవన్‌సాయి 10 పరుగులు చేశారు. సాంకేతిక జట్టు బౌలర్లు ప్రవీణ్ 2 వికెట్లు, భరత్, శ్రీనివాస్ చెరో వికెట్ తీశారు.

▲ అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ 'వర్సెస్' ఆంధ్ర మెడికల్ కళాశాల (సీనియర్స్) : అనిల్ నీరుకొండ జట్టు 10 ఓవర్లలో 72 పరుగులు చేసి ఆలౌటైంది. జట్టులో డి.అనిల్‌కుమార్ 17, కె.హరికృష్ణ 16 పరుగులు చేశారు. ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు బౌలర్లు జి.సురేష్ 4, యోగేంద్ర 3, దివ్యాన్షు 2 వికెట్లు తీశారు. తర్వాత ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు 8 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. జట్టులో బి.అంబేడ్కర్, బి.వేణుగోపాల్ చెరో 22 పరుగులు చేశారు.

గెలుపొందిన ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు (సీనియర్స్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

జి.సురేష్ (4 వికెట్లు)

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

నేటి మ్యాచ్ (03-01-26)

▲ **ఉదయం 8 గంటలకు :** ఆంధ్ర మెడికల్ కళాశాల × శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల (సీనియర్స్)

04.01.26 ఆదివారం మ్యాచ్‌లు లేవు

05-01-26న జరిగే ఫైనల్ మ్యాచ్‌లు

▲ **ఉదయం 8 గంటలకు :** విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) × కైట్స్ జూనియర్ కళాశాల(జూనియర్స్) ▲ **10 గంటలకు :** ఆదిత్య డిగ్రీ కళాశాల(గోపాలపట్నం)× విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (మహిళల విభాగంలో..) ▲ **మధ్యాహ్నం 12 గంటలకు :** గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు × శనివారం జరిగే మ్యాచ్‌లో విజేత జట్టు.

గంజాయితో ముగ్గురి అరెస్టు

గొలుగొండ, న్యూస్‌టుడే: మన్యం నుంచి మైదాన ప్రాంతానికి గంజాయి తరలిస్తూ ముగ్గురు పోలీసులకు పట్టుబడ్డారు. నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ, గొలుగొండ ఎస్సై రామారావు కథనం ప్రకారం.. ముందస్తు సమాచారంతో ఏటిగైరంపేట వద్ద పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బ్యాగులతో కాలినడకన వస్తున్న వారిని ఆపి తనిఖీ చేయగా రెండు కేజీల గంజాయి లభ్యమైంది. నిందితులు ఏలూరు జిల్లాకు చెందిన ప్రశాంత్‌కుమార్, హరీష్‌కుమార్, సుమంత్‌గా గుర్తించారు. వారిని నర్సీపట్నం కోర్టులో హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

సంక్రాంతి కలెక్షన్స్
మిడ్డీస్, బోటమ్స్, కో-ఆర్డ్ సెట్స్, టాప్స్, కుర్తాసెట్స్, కుర్తీస్, వెస్ట్రన్‌వేర్ & శారీస్
JSR SILKS
జగదాంబ థియేటర్ కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
ఈ క్రింది చిట్ గ్రూపులు మా అనకాపల్లి బ్రాంచి వద్ద లభించును

చిట్ (గ్రూపు)	వ్యవధి నెలల్లో	నెలవారీ వాయిదా	చిట్ విలువ
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000

తదుపరి వివరాల కొరకు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎం. సుధీర్ గారిని సంప్రదించగలరు.
మొబైల్ నెం.లు 80082-46969, ల్యాండ్‌లైన్: 08924-224988.

అంతర్జాతీయ వేదికపై సత్తా..

రావికమతం, న్యూస్‌టుడే: టి.అర్జాపురానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పడాల సాంబశివ భారత జట్టు తరఫున సౌత్ ఆసియా ఇంటర్నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో ఆడి సత్తా చాటాడు. ఈ పోటీలు డిసెంబరు 27, 28, 29 తేదీల్లో బిహార్ రాజధాని పట్నాలో జరిగాయి. ఇండియాతో పాటు నేపాల్, భూటాన్, శ్రీలంక దేశాలకు చెందిన నాలుగు జాతీయ జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. కేరళ, బిహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పది మంది క్రీడాకారులు జట్టులో ఉన్నారు. సాంబశివను టి.అర్జాపురం ఉన్నత పాఠశాల పూర్వపు పీడీ రమేష్‌నాయుడు, గ్రామస్థులు శుక్రవారం అభినందించారు.

ఛాంపియన్ ట్రోఫీ, పతకంతో సాంబశివ

జాతీయ స్థాయిలోనూ రాణించాలి: అయ్యన్న

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లోనూ రాణించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని సభాపతి అయ్యన్నపాత్రుడు ఆకాంక్షించారు. హరియాణాలో ఈ నెల 6 నుంచి జరగనున్న జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు హాజరవుతున్న రాష్ట్ర జట్టును పెదబొడ్డేపల్లిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. దాతలు సమకూర్చిన నగదును వారికి అందజేశారు. కృష్ణదేవిపేట పూర్వ విద్యార్థుల సంఘం తరఫున రూ.35 వేలు, డైట్ కళాశాల అధినేత దాడి రత్నాకర్ రూ.50 వేలు క్రీడాకారులకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం అందజేయడం అభినందనీయమన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జట్టు ప్రతినిధులకు నగదు అందజేస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు

వీధికుక్కల దాడిలో 11 మందికి గాయాలు

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోటలో శుక్రవారం వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి. బడికి వెళ్తున్న విద్యార్థులతో సహా 11 మందిపై దాడి చేశాయి. కొత్తకోట, మర్రివలస, టి.అర్జాపురానికి చెందిన విద్యార్థులు, మహిళలు గాయపడ్డారు. కొత్తకోట పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అనంతరం పది మందిని నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మోదకొండమ్మ గుడి రోడ్డులో వెల్లంకివారి వీధి వరకూ వీధి కుక్కలు భయాందోళన రేపాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దేవరాపల్లి ప్రయాణ కష్టాలకు త్వరలో తెర

దేవరాపల్లి, న్యూస్‌టుడే: కృష్ణారాయుడుపేట కల్వర్టు కష్టాలకు త్వరలో తెరపడనుంది. దేవరాపల్లి-విశాఖ మార్గంలో మహానగరపాలక సంస్థకు రైవాడ నుంచి తాగునీటిని సరఫరా చేసే కాలువపై కృష్ణారాయుడుపేట వద్ద కల్వర్టు నిర్మించారు. భారీ వాహనాలు అధికంగా రాకపోకలు సాగించడంతో ఇది కుంగిపోయింది. ప్రస్తుతం దీనిపై నుంచి ద్విచక్ర వాహనాలు, కార్లు మినహా మిగతా వాహనాల రాకపోకలను నిషేధించారు. బస్సులు నిలిపివేయడంతో దేవరాపల్లి, అనంతగిరి, వేపాడ, కె.కోటపాడు తదితర మండలాలకు చెందిన ప్రయాణికులు కొత్తవలస మీదుగా విశాఖ, విజయనగరం తదితర ప్రాంతాలకు చేరుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ఈ కల్వర్టు కుంగక ముందు, కుంగిన తరువాత ప్రయాణికులు పడుతున్న కష్టాలపై 'ఈనాడు' పలుసార్లు కథనాలు ప్రచురితం చేసింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడానికి కీలకపాత్ర పోషించారు. ఈ కల్వర్టు జీవీఎంసీ కాలువపై ఉండటంతో మేయరు పీలా శ్రీనివాసరావు, కమిషనరు కేతన్ గార్గ్‌ని ఎమ్మెల్యే స్వయంగా కలిసి పరిస్థితిని వివరించారు. స్పందించిన మేయరు జీవీఎంసీ జనరల్ ఫండ్ నుంచి కల్వర్టు నిర్మాణానికి రూ. 91 లక్షల మంజూరుకు ప్రతిపాదించడంతో కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

నిర్మాణంలోనున్న కల్వర్టు

శరవేగంగా నిర్మాణ పనులు: కల్వర్టు నిర్మాణ పనులకు నగర మేయరు శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు నవంబరు 25న శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఈ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. విశాఖకు తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా అదనంగా పైపులు వేసి నీటిని మళ్లించే పనులు చేపట్టారు. దీంతో పాటు పని పూర్తయ్యే వరకు కార్లు, ద్విచక్ర వాహనాలు తిరగడానికి వీలుగా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేశారు. మంచినీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా, వాహనాల రాకపోకలు యథావిధిగా సాగించేందుకు వీలుగా కల్వర్టు పనులు ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నెలాఖరులోగా పూర్తి చేస్తాం

ఈ నెలాఖరులోగా కొత్త కల్వర్టు నిర్మాణం పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. కాలువ మీద 10 మీటర్ల పొడవు, 4 మీటర్ల వెడల్పు కలిగిన స్లాబు కల్వర్టు నిర్మిస్తున్నాం. పనులు పూర్తయ్యేంత వరకు ప్రయాణికులు, వాహనదారులు సహకరించాలని కోరుతున్నాం.

– మురళీకృష్ణ, ఈఈ, జీవీఎంసీ

చెరకు బకాయిలపై నోరు మెదపరేం?

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: గోవాడ చక్కెర కర్మాగారానికి చెరకు సరఫరా చేసిన రైతులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండు చేశారు. కార్మికులు, సభ్య రైతులకు రూ. 35 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉన్నా చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. చోడవరంలోని మాధవి కల్యాణ మండపంలో శుక్రవారం అఖిలపక్ష సమావేశం జరిగింది. మాజీ మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ.. కర్మాగారంలో ఈ ఏడాది గానుగాడే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ.. బకాయిల విడుదల కోరుతూ ఈనెల 7న కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ, కార్మిక సంఘ నాయకుడు భాస్కరరావు మాట్లాడారు. బొడ్డేడ ప్రసాద్, కాంద్రేగుల డేవిడ్, దిలీప్‌కుమార్, మహలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెరకు రైతులకు మద్దతుగా అఖిలపక్ష నాయకుల సంఘీభావం

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

Coffee Shop for Sale. Reputed Franchise Outlet Ownership transfer only (Rented Primises). Opp. Sampathvinayaka Temple, CBM Compound. ✆ 7993712165, 8466079792.

EDUCATION

CRT, English Skills & Personality Development. Excellent Coaching with Multimedia Approach. Cont: 7780580303.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 9396999669

ఆంధ్రప్రదేశ్‌లోGovt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదాలేదా నెలవారీవడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి 7386201191

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex.ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సేవ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086

REAL ESTATE

FLAT FOR SALE

MADHURAWADA

Madhuawada Chandrampalem E/F 1180 Sft. Furnished 2BHK 10Yrs. Old Flat Near NH-16 For Sale. Cont: 8125920193.

MVP COLONY

3B/R 2025 Sft. Delux Flats, Each Floor one Flat at MVP Sector-VI, Ready to Occupy. Contact: A.S.Rao. ✆ 8885556575.

SIRIPURAM

Excellent Three bedroom Flat 1212 Sft, Four Car Parkings, Full Granite flooring at prime area CBM Compound Near Sampath Vinayak temple. Contact: 9492569999

SEETHAMMADHARA

Rs.6999/Sft 3bhk Smart Flat 2450 sft Google Automation, Touch Swiches, Glass Lift, Generator, 2 parking. Ph: 7893126804

GENERAL

Chinawaltair Road Opp. 3Town Police Station 3BHK E/W 1539 Sft. Ready to Occupy in 3 Months Contact: 9573493811.

PREMIUM FLATS FOR SALE
READY TO OCCUPY
GATED COMMUNITY
In the HEART of The City
PEDDAWALTAIR, VISAKHAPATNAM
LIMITED FLATS AVAILABLE
CONTACT: 7382516799 9290926882 6281980348
E-Mail: customers. gayathriestates@gmail.com
*Terms & Conditions Apply

2BHK 1125 Sft. East & West Facing Flats for Sale at Pineapple Colony, Arilova with Car Park. 7396663627, 9985746625.

HOUSE FOR SALE

MURALINAGAR

266 Sqyds East Face Individual Old House Sale. Prime Locality, Muralinagar. Only Direct Parties Contact : 9000720732.

LAND FOR SALE

CHODAVARAM

Excellent Farmland 2 acres, with 2000 Sft G+1 guest house, 1000 Red Sandalwood trees and Srigandham plantation. 12 years old At Kandipudi village chodavaram. Contact: 9492569999, 9951606106.

GENERAL

పూసపాటిరేగ మం గోవిందపురం రోడ్డు, హైవేకి ½km తార్రోడ్డుఫేసింగ్ 9 ఎకరాలు కొబ్బరితోట & 4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం. 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

CMR Gold Fields @ Savaravilli-Jn towards Sun-ray resort road premium Plots E/N facing 251, 267, 402, 533 Sq.yds 8309646918.

MADHURAWADA

మధురవాడ IT కంపెనీ Concentrix కి 2KM దూరంలో SKML లేఅవుట్ నందు 101.25+ 103.25 (204.50) సౌత్‌ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 9493694567.

GENERAL

VMRDA LP Housing Plots 167, 200, 220, 400, 600 S.Yds. SRO Sabbavaram-AKP Rd. Nr. Edu Hub @ Pallavanipalem, Gbvm. Sport Reg./ Loan. ✆ 9346516388.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

1570 sft +100 sft car parking. Sri Vyshnavi Enclave, NAD Junction. Front open bike parking. ✆ 7702621117

TO LET

KURMANNAPALEM

TO-LET
A) 4 - BHK, Green City Heights @ VPL Green City, VADLAPUDI
B) 3 - BHK, Fully Furnished with A/C, Green City Heights @ VPL Green City, VADLAPUDI
✆ 98487 71300

COMMERCIAL

MURALINAGAR

1500 Sft. G/F & F/F Each Comml. Space Suitable for Banks/ Offices Opp. Vaibhava Venkateswara Temple, Muralinagar. ✆ 9849261662

2000 Sft Commercial Space for Rent (G/F) Full or Partial at Varma Complex Jn., Muralinagar. ✆ 9849128228.

JOBS

Jobs: A well established Real Estate Company is looking for *Team Leaders (One Year Experience in any Marketing) *Marketing Executives: Part Time/ Full Time (M/F) Preferably Retd. Employees/ LIC Agents/ Homemakers/ above 30 Yrs. MFA+ Commission. 9346202030, 7675964466.

RECRUITMENT
Are you RETIRED but not "TIRED"
A Leading MNC Looking for New Operations In Vizag
Age Limit: 55 yrs to 70 yrs (Male/Female).
A Great Opportunity for Retired Government / (State & Central) / Private Employees.
Offering An exciting Opportunity to attend "FREE" ONE DAY WORKSHOP for exploring the New Trending Opportunities in VIZAG exclusive for Retired Government (State & Central) / Private Employees.
NOTE: This Workshop Timings is from 9am to 3pm. (Breakfast, Lunch & Evening Snacks will be provided during training).
Call between 10AM to 7PM HR Ph: 83096 55089.
Kalyani, Aishwarya Towers, R&B Jn., Nr. NAD Kotha Road, Vizag.

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైఫ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం +Incen కలదు. 9550097707

Receptionist cum Telecaller & Assistants Work from your Area Earn Upto 30,000/- PM. AJA HCS. ✆ 91004 28173

Wanted Office Assistant (M/F) To Work in VIZAG. Need Fluency in English/Hindi & Computer Knowledge. Contact: ✆ 81252 91333.

Wanted Lab Technician to work from 8AM to 2PM in Diagnostic Centre Nr. Collector Office Jn., Visakhapatnam ✆ 7702022216.

అమెజాన్ సంస్థలో డెలివరీ చేయుటకు డెలివరీ అసోసియేట్స్ కావలెను. జీ॥ 25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. 8885216128, 8919110170

Wanted Computer ఆపరేటర్ టైపింగ్ తెలుగు,ఇంగ్లీషులో ప్రావీణ్యం కల్గి స్పీడుగా టైప్ చేయగల Exp. కావలెను. 9989765615, 9912208283

ప్రైవేటు బ్యాంకు ఫైనాన్స్, లోన్స్, ఇన్స్యూరెన్స్‌లో 10th -డిగ్రీ, బి.టెక్. డిప్లమో MBA క్యాషియర్, టెలికాలర్, సిస్టం, అటెండర్. 8341177761, 8019647888.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Water కంపెనీ నందు పనిచేయుటకు * ఎగ్జిక్యూటివ్ * డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. 8258889888, 6303814449.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 50మంది 8గం॥ డ్యూటీ, జీతం: 18815/- PF, ESI., సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex- Service) జీతం:22690/-, సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్‌ఆఫీసర్) జీతం: 30,000/- యూనిఫామ్-ఫ్రీ. ✆63091 17776

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బైక్ ఢీకొని ఇటుక బట్టీ యజమాని మృతి

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: గబ్బాడలో బియ్యం మిల్లు సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో శివపురం ప్రాంతానికి చెందిన ఇటుక బట్టీ యజమాని గొల్లపల్లి లచ్చబాబు (38) మృతి చెందారు. ఇటుక బట్టీలో పనులు ముగించుకుని రోడ్డు దాటుతుండగా డౌనూరు వైపు బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తి ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన లచ్చబాబు ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

మెట్లపై నుంచి జారిపడి ఉద్యోగి..

అనకాపల్లి పట్టణం: తుమ్మపాలలో మెట్లపై నుంచి జారిపడి ఒకరు మృతిచెందారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం కూండ్రం గ్రామానికి చెందిన మజ్జి రాజారావు (41) తుమ్మపాలలోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ అదే కంపెనీ మేడపై నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి మెట్లపై నుంచి జారిపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. భార్య అరుణ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

మద్యం మత్తులో యువకుల దాడి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో యువకుల దాడిలో బిహార్ రాష్ట్రానికి చెందిన ఒకరు తీవ్రంగా గాయపడ్డాడు. అచ్యుతాపురంలో గురువారం రాత్రి ఈ సంఘటన జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎలమంచిలి మండలం పులపర్తికి చెందిన కూరపాటి దానియేల్‌పై అచ్యుతాపురానికి చెందిన కొందరు యువకులు మద్యం మత్తులో దాడి చేయడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో బిహార్‌కు చెందిన అఖిలేష్‌కుమార్‌సింగ్ వారించడానికి ప్రయత్నించాడు. దీంతో ఆగ్రహానికి గురైన రాయితో దాడి చేయడంతో అఖిలేష్‌కుమార్‌సింగ్ తలకు తీవ్రగాయమై రక్తస్రావమైంది. తీవ్రం గాయపడిన ఇతన్ని స్థానికులు 108 వాహనంలో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఓ యువకుడిపై కొందరు గంజాయి మత్తులో దాడి చేయడానికి రాగా అడ్డుకోవడానికి ప్రయత్నించానని, తనపై అన్యాయంగా దాడిచేసి గాయపరిచారని బాధితుడు పేర్కొన్నారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	133	130
లైవ్	160	150
డ్రెస్డ్	232	270
స్కిన్‌లెస్	264	280

తెరపై ఈనాడు

రాజా: ఈషా, రామచంద్ర: దండోరా, వెంకటేశ్వర: శంబాల, సత్యనారాయణ స్క్రీన్-1: ఛాంపియన్, స్క్రీన్-2: అవతార్3 ఉదయం, మొదటి ఆట, దండోరా మేట్నీ, రెండోఆట, పర్తిసాయి: అవతార్3 తెలుగుతెడి, షిర్డిసాయి: అఖండ2. అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: ఛాంపియన్, స్క్రీన్-2: శంబాల

అన్నక్యాంటీన్ పరిశీలన

పనులు పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

పాయకరావుపేట: ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అన్న క్యాంటీన్‌ను శుక్రవారం అధికారులు, నాయకులు పరిశీలించారు. ఈనెల 5 లేదా 6 తేదీల్లో దీన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, . తెదేపా మండల, పట్టణ అధ్యక్షులు చింతలపు ప్రదీప్, యాళ్ల వరహాలబాబు, పెదిరెడ్డి చిట్టిబాబు, బి.కాశీవిశ్వనాథ్, పెదిరెడ్డి శ్రీను ఏర్పాట్లను పరిశీలించారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

కమ్మేసిన పొగమంచు

అనకాపల్లి పట్టణంలో శుక్రవారం దట్టంగా పొగమంచు కమ్మేసింది. తెల్లవారు జాము నుంచి పొగమంచు కురుస్తుండడంతో రింగు రోడ్డు, నెహ్రూచౌక్, పెరుగుబజార్ తదితర ప్రాంతాలు కనిపించలేదు. ఉదయం 8 గంటల వరకు ఇదే పరిస్థితి నెలకొంది. వాహనదారులు లైట్లు వేసుకొని రాకపోకలు సాగించారు.
– లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే

చురుగ్గా ఏకీకృత కుటుంబ సర్వే

కలెక్టరేట్, న్యూస్‌టుడే

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా, కుటుంబ స్థితిగతులు, అవసరాలు తెలుసుకునేలా ఇటీవల ఏకీకృత కుటుంబ సర్వేకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత వైకాపా ప్రభుత్వం వాలంటీర్ల ద్వారా నిర్వహించిన హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో పలు రకాల తప్పులు దొర్లాయి. దీంతో చాలా మంది అర్హత ఉన్నా పథకాలు అందుకోలేకపోయారు. కొందరు అనర్హులుగా మిగిలిపోయారు. వీటిని సరిచేసేందుకు జిల్లాలో డిసెంబరు 18న ఈ సర్వే ప్రారంభమైంది. జిల్లాలో ఉన్న 24 మండలాలతోపాటు అనకాపల్లి జీవీఎంసీ, నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీల పరిధిలో సచివాలయ ఉద్యోగులు సర్వే చేస్తున్నారు.

జిల్లాలో ఉన్న 522 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 5,86,634 కుటుంబాల్లో ఈ ఏకీకృత సర్వే జరుగుతోంది. 2956 మంది సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారు. ఒక్కో ఉద్యోగి తమ పరిధిలో 250 కుటుంబాలను సర్వే చేయాలి. ఇంట్లో ఎంత మంది ఉన్నారు. ప్రభుత్వ పథకాలు అవసరం ఉన్నవారు ఎంత మంది. వారు ఏం చేస్తున్నారు. ఏ రకమైన అవసరం కోసం ఎదురుచూస్తున్నారు తదితర వివరాలను సేకరిస్తున్నారు. ప్రత్యేక యాప్‌లో వ్యక్తిగత, కుటుంబ వివరాలు

అనకాపల్లిలో కుటుంబ వివరాలు సేకరిస్తున్న సచివాలయ ఉద్యోగిని

నమోదు చేస్తున్నారు. ★ ఆధార్, పేరు, జనన తేదీ, చరవాణి నంబరు, ఉమ్మడి కుటుంబ స్థాయిలో తండ్రి, భర్త పేరు, కులం, మతం, విద్యార్హత నమోదు చేస్తున్నారు. ఉపాధి, గ్యాస్ కనెక్షన్, వాహనాలు, ఆస్తుల వివరాలు తీసుకుంటున్నారు.

★ సర్వే పూర్తయిన వెంటనే కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందిస్తారు. ఈ కార్డు ఆధారంగా భవిష్యత్తులో వీరికి ఎలాంటి పథకాలు, ప్రభుత్వ సహాయం అందించాలో నిర్ణయిస్తారు.

ఫిబ్రవరి 10లోగా సర్వే పూర్తి: ప్రస్తుతం జిల్లాలో 5,86,634 కుటుంబాల సర్వేకు గాను 4,257 కుటుంబాల్లో సర్వే పూర్తి చేశారు. ఇంకా 5,82,377 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. జనవరి 12తో సర్వే పూర్తి చేయాల్సి ఉన్నా ప్రారంభంలో సాంకేతికత సమస్యతో సర్వే చురుగ్గా సాగలేదు. దీంతో ఫిబ్రవరి 10లోగా సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. ఇంకా 482 మంది సచివాలయ ఉద్యోగులు ఈ సర్వేలో పాల్గొనలేదు. వీరందరూ పాల్గొంటే సర్వే మరింత వేగం పుంజుకొని ఈనెల చివరి నాటికి పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఉద్యోగులు, సిబ్బందికి అధికారులు దిశానిర్దేశం చేస్తున్నారు. ఉద్యోగికి కేటాయించిన అన్ని ఇళ్లను తప్పనిసరిగా సర్వే చేయాలి. అందరూ సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలి.

వివరాలు పరిశీలిస్తున్నాం: జిల్లాలో జరుగుతున్న ఏకీకృత కుటుంబ సర్వేను ప్రతి రోజూ పరిశీలిస్తున్నాం. ఎన్ని కుటుంబాలు సర్వే చేస్తున్నారు. ఇంకా ఎన్ని కుటుంబాలు ఉండిపోయాయి. ఎంత మంది ఉద్యోగులు సర్వే చేయడం లేదు వంటి వివరాలు నిత్యం సేకరిస్తున్నాం. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 4,257 కుటుంబాల్లో సర్వే పూర్తి చేశాం. సర్వేకు ప్రజలు అందరూ సహకరించాలి. ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వే చేయాలని ఉద్యోగులకు సూచించాం.
– మంజులవాణి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారిణి

అంగన్‌వాడీల్లో గడువు ముగిసిన సరకులా?

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: గెడ్డపాలెంలో ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. అక్కడి రేషన్ డిపోను తనిఖీ చేశారు. బియ్యం తీసుకుని సరకులు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు వచ్చిందని, దీనిపై పరిశీలనకు వచ్చినట్లు ఆయన చెప్పారు. డిపోలో బియ్యం నిల్వలు సరిపోయాయని, సరకుల పంపిణీపై స్థానికులతో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గడువు ముగిసిన నూనె, రాగి పిండి నిల్వలను గుర్తించారు. కోడిగుడ్లు నమోదు కంటే ఎక్కువగా ఉన్నాయని, బాలింతలు, గర్భిణులకు ఇవ్వాల్సిన రేషన్‌లో సంతకాలు ముందుగా ఉండటంపై అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రశ్నించారు. దీనిపై సూపర్‌వైజర్ మున్నీ షాబేగంతో ఫోన్‌లో మాట్లాడారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

రికార్డులు పరిశీలిస్తున్న విజయప్రతాప్‌రెడ్డి

ఒకబల్బు.. ఒక ఫ్యాన్.. బిల్లు రూ.14 వేలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే

ఆ అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్నది ఒక ఫ్యాన్, ఒక బల్బు. చలికాలం కావడంతో కేవలం బల్బు మాత్రమే వాడుతున్నారు. అయినా ఆ కేంద్రానికి విద్యుత్తు బిల్లు రూ. 14 వేలు వచ్చింది. కంగుతిన్న అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.సోమేశ్వరి ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చారు. అయినా సమస్య పరిష్కరించలేదు సరికదా.. బిల్లు చెల్లించలేదని వారం కిందట విద్యుత్తు సరఫరా నిలిపివేశారు.

పట్టణంలోని ఏడీఈ, ఏఈ కార్యాలయాల వెనుకనే కొత్తపేట ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీకి సొంత భవనం ఉంది. ఈ కేంద్రానికి ఎనిమిది మంది పిల్లలు వస్తున్నారు. చాలా కాలంగా విద్యుత్తు సౌకర్యం లేదు. పిల్లలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అయిదు నెలల కిందట విద్యుత్తు కనెక్షన్ ఇచ్చారు. ప్రారంభంలో నెలకు రూ. 180 బిల్లు వచ్చేది. ఇలా రెండు, మూడు నెలలు బిల్లు చెల్లించాక ఒక్కసారిగా రూ. 14 వేలు బిల్లు వచ్చింది. ఒక బల్బు వాడుతుంటే ఇంత బిల్లు వచ్చిందేంటని సిబ్బందిని కార్యకర్త అడిగినా తమకు తెలియదని, ఎంత వస్తే అంతే కట్టాలని చెప్పారు. ఇంతమొత్తం చెల్లించలేకపోవడంతో వారం

కొత్తపేట అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు

కిందట సరఫరా నిలిపి వేశారు. శుక్రవారం ఈ కేంద్రాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి సందర్శించారు. పిల్లలు చీకట్లో ఉండటం చూసి ప్రశ్నించారు. దీంతో అసలు విషయం బయట పడింది. వెంటనే ఆయన విద్యుత్తు అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. మీ కార్యాలయం వెనుకే ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి బిల్లు అంత ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కనీసం మానవత్వం లేకుండా సరఫరా ఎందుకు నిలిపివేశారని అడిగారు. వెంటనే సరఫరా పునరుద్ధరిస్తామని ఏడీ హామీ ఇచ్చారు.

★ ఏఈ కనకరాజును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సిబ్బందిని పంపించి మీటరు చూడమని చెబుతామన్నారు. దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడి బిల్లు సమస్య పరిష్కరిస్తామన్నారు.

రైఫిల్ షూటింగ్‌లో ఆకాష్‌కు కాంస్య పతకం


గెడ్డం ఆకాష్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఏపీ స్టేట్ షూటింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో గెడ్డం ఆకాష్‌కు కాంస్య పతకం దక్కింది. గుంటపల్లికి చెందిన ఆకాష్ కొన్నేళ్ల నుంచి షూటింగ్ పోటీల్లో ప్రతిభ చూపుతున్నారు. గత నెలలో హైదరాబాదులో పోటీలు నిర్వహించారు. 2.2రైఫిల్ 50 మీటర్ల విభాగంలో సత్తా చాటారు. దీనిలో ఆయనకు కాంస్య పతకం దక్కింది.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న శ్రీలత, రాంకుమార్

అచ్యుతాపురం: జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు శ్రీభవాని విద్యానికేతన్ ఎనిమిదో విద్యార్థిని అర్చన ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాంకుమార్, డైరెక్టర్ శ్రీలత శుక్రవారం బాలికను అభినందించారు. కరస్పాండెంట్ సంతోష్, వ్యవస్థాపకులు మూర్తిప్రసాద్ పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణ ఎస్సైగా శ్రీనివాసరావు

అనకాపల్లి పట్టణం: అనకాపల్లి పట్టణ ఎస్సైగా డి.శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి నుంచి బదిలీపై వచ్చారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: వైద్య, ఆరోగ్య శాఖలో 104 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆ సంఘ జిల్లా కోశాధికారి జి చంద్రుడు కోరారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సంఘ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కన్వీనర్ కాళ్ల తేలయ్యబాబు, ఎం మూర్తి, ప్రశాంత్, మధు, వైవీ నాయుడు, శ్రీను, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ నిర్వహణను శిక్షణ డీఎస్పీ కృష్ణ చైతన్య శుక్రవారం పరిశీలించారు. దిమిలి రోడ్డులో ట్రాఫిక్ అధ్వానంగా ఉండటంపై ఆయన అధికారులతో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని పోలీసులకు సూచించారు.

నిబంధనలు పాటించాల్సిందే!

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అందరి సంక్షేమాన్ని దృష్టిలో అమల్లోకి తీసుకువచ్చిన నిబంధనలు పాటించాల్సిందేనని పట్టణ ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ అన్నారు. ఆర్టీసీ అనకాపల్లి డిపో ఆవరణలో శుక్రవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల అవగాహన సదస్సు నిర్వహించారు. డిపో మేనేజర్ హనుమశ్రీ, సహాయ మేనేజర్ గౌరి పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: వ్యవసాయ విశ్వ విద్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, రోజువారీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా శ్రీరామ్ కోరారు. అనకాపల్లిలో శుక్రవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛలో విశాఖ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే మేలు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే ప్రాణభయం ఉండదని మాజీ ఎంపీ భీశెట్టి వెంకటసత్యవతి పేర్కొన్నారు. పట్టణంలో రోటరీక్లబ్ క్యాన్సర్ అవగాహన ఛైర్మన్ కొయిలాడ రామ్మోహనరావు ఆధ్వర్యంలో ఆంధ్ర నర్సింగ్ మెడికల్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. వైద్యులు కాండ్రేగుల విష్ణుమూర్తి, శేషుకుమార్, శ్యామ్‌సుందర్, కళాశాల కరస్పాండెంట్ అచ్చియ్యనాయుడు, రోటరీక్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగేంద్రబాబు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా శ్రీరాంపురానికి చెందిన గారా నాగేంద్రబాబును నియమించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు ఈ నియామక పత్రాన్ని అందజేశారు.

వైద్య సేవలపై టాస్క్‌ఫోర్స్ బృందం ఆరా

ఉప్పవరం ఆరోగ్య కేంద్రం వద్ద టాస్క్‌ఫోర్స్ బృందం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఉప్పవరం ఆరోగ్య ఉపకేంద్రాన్ని టాస్క్‌ఫోర్స్ బృంద ప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై టాస్క్‌ఫోర్స్ అధికారిణి ప్రశాంతి ఆరా తీశారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు రక్తహీనత బారినపడకుండా చూడాలన్నారు. జిల్లా గణాంకాధికారి రామచంద్రరావు, డీపీవో జగదీష్, వైద్యాధికారిణి షికీనా, శ్రీనివాస్, రామలక్ష్మి, సునీత, దేవకి, నాగవరలక్ష్మి పాల్గొన్నారు.

పదిలో మెరుగైన ఫలితాలు సాధించండి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పదిలో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు కోరారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. వంద రోజుల ప్రణాళికను అంకితభావంతో అమలు చేయాలన్నారు. సకాలంలో పాఠశాలకు హాజరవుతూ మంచి బోధన అందివ్వాలన్నారు. విలువతో కూడిన విద్యను అందిస్తే జీవితంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు డీఈఓని సన్మానించారు.

డీఈఓకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఉపాధ్యాయులు

పగిలిన పైపు.. తాగునీరు వృథా

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని చినరాజుపేట శివాలయం వీధిలో తాగునీటి పైపు పగిలి నీరు వృథాగా పోతోంది. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొన్నా నీటి సరఫరా విభాగం అధికారులు పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సమీప ప్రాంతాలకు తాగునీరు అందడం లేదు. తక్షణమే జీవీఎంసీ అధికారులు స్పందించి పైపు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.

ఎరువుల కోసం బారులుదీరిన రైతులు

మునగపాక, న్యూస్‌టుడే: యూరియా వెతలు రబీ సీజన్‌లోనూ రైతులకు తప్పడంలేదు. ఇక్కడి రైతు సేవా కేంద్రానికి గురువారం 240 బస్తాల యూరియా దిగుమతికాగా.. వందల సంఖ్యలో రైతులు శుక్రవారం చేరుకొన్నారు. తక్కువ విస్తీర్ణంలో భూమి ఉన్న వారికి అరబస్తా, ఎక్కువున్న వారికి బస్తా యూరియా ఇస్తామని సిబ్బంది తెలపడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు యూరియా లేకుండానే తిరుగుముఖం పట్టారు.

వలల షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేట తీరంలో వలలు భద్రపరిచే షెడ్డు నిర్మాణానికి శుక్రవారం మత్స్యకార నాయకులు శంకుస్థాపన చేశారు. స్థానిక మత్స్యకారులకు వలలు, ఇంజిన్లు, ఇతర వేట సామగ్రి భద్రపరచడానికి సరైన వసతి లేదన్న వినతిపై రూ. 30లక్షలతో భవన నిర్మాణం చేయడానికి హెటెరో ఛైర్మన్ పార్థసారథిరెడ్డి ఆమోదం తెలిపారు. దీంతో పరిశ్రమ ప్రతినిధుల ఆధ్వర్యంలో స్థానికులు శంకుస్థాపన చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోసల కాసులమ్మ, సర్పంచి గోసల అప్పలనర్స, పిక్కి సత్తియ్య, పిక్కి రాము, ఎరిపల్లి నాగేశ్, పిక్కి గంగరాజు, వాసుపల్లి శివాజీ, నూకరాజు, సీఎస్ఆర్ ఉద్యోగులు శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

భూముల పరిరక్షణకు ప్రాధాన్యం


పులకుర్తిలో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే

ఎలమంచిలి, అచ్యుతాపురం, మునగపాక, రాంబిల్లి, కశింకోట, న్యూస్‌టుడే: పేదల భూములను కాపాడడానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు. ఎలమంచిలి మండలంలో పులపర్తిలో, రాంబిల్లి మండలం కుమ్మరాపల్లిలో శుక్రవారం పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది ఎకరాలు వైకాపా నాయకులు దోచుకుంటే వాటిని రక్షించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రజల ఆస్తులపై జగన్ ఫొటోలు వేసుకున్నారని విమర్శించారు. పట్టణంలో పాఠశాలలో పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. వేదపండితులు వారణాసి, మనోహర్‌జోషి, సూర్యనారాయణమూర్తి, గోపినాథ్, లోవకుమారి, శ్రీనివాసశర్మ పాల్గొన్నారు. మునగపాక మండలం చూచుకొండలో ఎమ్మెల్యే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులకు రాజముద్రతో ప్రభుత్వం రూపొందించిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. తహసీల్దార్ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఓ జ్యోత్స్నకుమారి, సర్పంచి దొడ్డి సూరి అప్పారావు, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ పెంటకోట నరసింగరావు, నాయకులు కాండ్రేగుల నాయుడు, దాడి మునిలినాయుడు పాల్గొన్నారు. కశింకోట మండలం ఏఎస్‌పేట, నరసాపురం, గొబ్బూరుపాలెం, చింతలపాలెం, నర్సింగబిల్లి, జెట్టపురెడ్డి తుని గ్రామాల్లో తహసీల్దారు సీహెచ్.తిరుమలరావు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. అచ్యుతాపురం మండలం పెదపాడు, తిమ్మరాజుపేట గ్రామాల్లో సర్పంచి భాగ్యలక్ష్మి, శ్రీనివాసరావు, జగ్గారావు, శివబాపునాయుడు, చినబాబు శుక్రవారం గ్రామసభ నిర్వహించి రైతులకు పుస్తకాలు పంపిణీ చేశారు. పెదపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్పీటీసీ మాజీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు.

అనకాపల్లి ఆసుపత్రిలో ఆధునిక వైద్యసేవలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో పేద రోగులకు ఆధునిక వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తెలిపారు. కార్పొరేట్ సామాజిక నిధులతో ఆసుపత్రిలో రూ. కోటితో నిర్మించిన ఆధునిక శస్త్రచికిత్స గదులు, రోగుల బంధువుల నిరీక్షణ గదులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామన్నారు. టిఫా స్కాన్ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ★ ఆసుపత్రిలో పరిశుభ్రత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యేతో కలిసి ఆసుపత్రి

టిఫా స్కాన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. జీవీఎంసీ, ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఆసుపత్రిలోని డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని మరో చోటికి తరలించాలన్నారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ కృష్ణారావు, కమిటీ సభ్యులు డాక్టర్ డి.డి.నాయడు, రామచంద్రరావు, తాడి శాంతికుమారి, గొర్లి శేఖర్ పాల్గొన్నారు.

గురుకులం సుమన చలవే

నక్కపల్లి, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన నియోజకవర్గంలో తక్కువ కాలమే ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ తెదేపా హయాంలో ఆమె నక్కపల్లికి బాలికల ఎస్సీ గురుకుల పాఠశాల మంజూరు చేయించారు. 1984లో జాతీయ రహదారిని ఆనుకుని దాదాపు 14 ఎకరాల విస్తీర్ణంలో ఈ గురుకుల పాఠశాలను నిర్మించారు. దీన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో గంటెల సుమన పేరు చెబితే అందరికీ ఈ గురుకులమే జ్ఞప్తికి వస్తుంది.

★ తెదేపా ఆవిర్భావ సమయంలో సుమన పాయకరావుపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 1989, 1994, 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా, 2004లో స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగి ఓటమి చెందారు. మళ్లీ తెదేపాలో చేరి 2014లో తెదేపా అభ్యర్థి వంగలపూడి అనితకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. 1984లో విశాఖ నగరంలోని అక్కయ్యపాలెం జగన్నాథపురంలో తన కూతురు ప్రియదర్శిని పేరుతో వృద్ధాశ్రమం స్థాపించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ప్రజల సందర్శనార్థం ఆమె భౌతికకాయాన్ని ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో ఉంచారు. రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

మంత్రి అనిత దిగ్భ్రాంతి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన మృతి పట్ల హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. నియోజకవర్గ తెదేపా కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ విశాఖలో సుమన మృతదేహం వద్ద నివాళులర్పించారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, భాజపా, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోసూరు శ్రీనివాసరావు, మేడేటి శంకర్ సంతాపం తెలిపారు.

అప్పలరాజును విడుదల చేయకుంటే ఉద్యమిస్తాం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పీడీ యాక్టులో అక్రమంగా అరెస్టు చేసిన రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజును విడుదల చేయకపోతే ఉద్యమం దేశవ్యాప్తం చేస్తామని ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ తెలిపారు. శుక్రవారం ధర్మవరం-అగ్రహారంలో రైతు సంఘం నాయకులతో కలిసి అప్పలరాజు తల్లి లచ్చుమ్మ, భార్య లక్ష్మిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టాన్ని ధిక్కరిస్తున్న ప్రభుత్వ పెద్దలను అరెస్టు చేసి, జైలులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా వ్యవసాయ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, రైతు జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే ప్రారంభం

నక్కపల్లి, కోటవురట్ల, న్యూస్‌టుడే: నాలుగో విడత భూముల రీసర్వేపై ఉపమాకలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దారు నరసింహమూర్తి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. గొట్టివాడ, కొడవటిపూడి, పి.కొత్తపల్లి గ్రామాల్లో భూముల రీసర్వేను తహసీల్దారు తిరుమలబాబు ప్రారంభించారు. ఈ సర్వేతో సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు.

అనకాపల్లి గ్రామీణం: తుమ్మపాల, మారేడిపూడి, కోడూరు గ్రామాల్లో నాలుగో విడత రీసర్వే పనులు ప్రారంభించారు. వీఆర్వోలు, సర్వే అధికారులు గ్రామాల పరిధిలో భూ రికార్డుల ఆధారంగా ముందుగా సరిహద్దులను నిర్ణయిస్తున్నారు.

పేదలందరికీ సొంత ఇల్లు

వినతిపత్రం స్వీకరిస్తున్న పీలా

అనకాపల్లి, ఎలమంచిలి, న్యూస్‌టుడే: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నెరవేరుస్తామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా సుందరయ్యపేటలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని, పింఛన్లు మంజూరు చేయాలని పలువురు వినతులు అందించారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, పార్టీ మండల శాఖ అధ్యక్షులు కర్రి బాబి, నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల రత్నకుమారి, నంబారి శ్రీనివాసరావు, తలారి కాశీనాయుడు, కాండ్రేగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

★ ప్రజా దర్బార్ దృష్టికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరిస్తామని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు చెప్పారు. ఎలమంచిలి తెదేపా కార్యాలయంలో పలువురి నుంచి వినతులు స్వీకరించారు. నాయకులు రంగనాయకులు, శివన్నారాయణమూర్తి, సన్యాసినాయుడు, రమేష్, రామకృష్ణ, వెంకటస్వామి, మల్లికార్జునరావు, ఖాసిం పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట-
ఎలమంచిలి- 80085 74726	80085 74750

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: నూకాలమ్మ కోవెల రహదారి విస్తరణ పనులు మధ్యలో ఆగిపోయాయి. రద్దీ సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. – సౌజన్య, అనకాపల్లి ✓: విస్తరణ పనులపై నిర్ణయం తీసుకుని ప్రతిపాదనలు పంపుతాం. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతాం. – గోపాలకృష్ణ, జీవీఎంసీ ఈఈ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: రాజుగారిబీడులో నేరెళ్ల కాలువ మదుంకు ఇరువైపులా రక్షణగోడ నిర్మించాలి. పల్లపు ప్రాంతం కావడంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. – శ్రీను, స్థానికుడు ✓: రక్షణగోడ నిర్మాణానికి చర్యలు చేపడతాం. – కె.డేవిడ్, ఈవో

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: రాజుగారిబీడులో పీహెచ్‌సీ వెనుక వీధిలో చెత్త పేరుకుపోయింది. దుర్గంధం భరించలేకున్నాం. – సురేష్, స్థానికుడు ✓: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త తొలగిస్తాం. – కె.డేవిడ్, ఈవో

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: శేషుకొండ కాలనీలోని కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు నిలుస్తోంది. దోమల వ్యాప్తి అధికమై ఇబ్బంది పడుతున్నాం. – ఎం.రమణ ఎలమంచిలి. ✓: కాలువల్లో పూడిక తీయిస్తాం. దోమల నివారణ చర్యలు చేపడతాం. – ప్రసాద రాజు, పుర కమిషనర్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: పాత జాతీయ రహదారి పక్కన అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన ఉండటం లేదు. – నాయుడు ఎలమంచిలి ✓: విచారణ చేపడతాం. అనుమతుల్లేని నిర్మాణాలను నిలిపివేస్తాం. – పద్మావతి టీపీవో, ఎలమంచిలి

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: స్థానిక గవరపాలెం వేగివారివీధిలో చెత్త పేరుకుపోతోంది. – వేగి వెంకటరావు, అనకాపల్లి ✓: వెంటనే చెత్త తొలగిస్తాం. – రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల అమల్లో అధికారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలకు కనీస సమాచారం కూడా ఇవ్వడంలేదని పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మండిపడ్డారు. ఎంపీపీ కేసుబోయిన వెంకటలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. కొందరు అధికారుల తీరు ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు ఇచ్చే రాయితీ ఇంజన్లు మార్కెట్లో రూ. 60 వేలు రాగా, ప్రభుత్వం 40 శాతం రాయితీ అని చెప్పి, రూ. 50 వేలకు విక్రయిస్తున్నారని కొత్తరేవుపోలవరం సర్పంచి మల్లే లోవరాజు ఆరోపించారు. ఎస్.రాయవరంలో పనులు పూర్తి చేసి రెండేళ్లు గడుస్తోందని, వెంటనే నీటిని సరఫరా చేయాలని ఉప ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు కోరారు. ఎస్.రాయవరంలో ఆసుపత్రి లేదని, ఎస్.రాయవరం నుంచి పాయకరావుపేట, నర్సీపట్నం బస్సులు నడపాలని ఆయన కోరారు. గృహనిర్మాణ సంస్థ అధికారులు లబ్ధిదారుల ఎంపికలో పక్షపాతం చూపుతున్నారని పెదఉప్పలం సర్పంచి వెంకటరమణ ప్రశ్నించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలు లేకుండా హాజరు వేస్తున్నారని, పర్యవేక్షణ లేక సరకులను తరలిస్తున్నారని సైతారుపేట సర్పంచి రావి రమణబాబు, ఎంపీటీసీ సభ్యుడు శానాపతి రాము, ఎస్.రాయవరం సర్పంచి అప్పారావు విమర్శించారు. రెండు శాఖల అధికారులు తమ ఆదేశాలను పట్టించుకోవడం లేదని, దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని ఎంపీడీఓ మీనాకుమారి తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు కాకర దేవి, ఉప ఎంపీపీ చోడిపల్లి అప్పలరాజు, పీఏసీఎస్ ఛైర్మన్లు గుర్రం రామకృష్ణ, రెడ్డి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచులు

శ్రద్ధాంజలి

మరణం: 21-12-2025
శ్రీ మండ (చాగంటి) రుక్మిణి గారు
ప్రధానోపాధ్యాయురాలు: ZPH స్కూల్, నర్సాపురం, పాయకరావుపేట.
గౌరవ అధ్యక్షురాలు: APTG Women Wing
కుమారుడు: చాగంటి రామ్‌వరుణ్ Software Eng. (USA)
తమ్ముడు: మండ నరేంద్ర, మండ శివరాం
చెల్లెలు: డి. తనూజ మరియు కుటుంబ సభ్యులు
పెద్దకర్మ తేదీ: 03-01-2026 అనకాపల్లి, గాంధీనగరం (రామాలయం వీధిలో) గల మా స్వగృహమునందు జరుగును.

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

సెంటర్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ పద్మావతి

బాధితులకు భరోసా కల్పించండి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: బాధిత మహిళలకు భరోసా కల్పించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటైన జెండర్ రిసోర్స్ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కేంద్రం నిర్వాహకులు, కమిటీ సభ్యులు సాయం కోరుతూ వచ్చే వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆస్తి, కట్నాలు, ఇతర కారణాలతో అత్తమామలు, కుటుంబ సభ్యుల నుంచి వేధింపులకు గురయ్యే వారికి ఈ కేంద్రం ద్వారా ఉపశమనం లభిస్తుందన్నారు. అవసరమైతే పోలీసులు, కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందవచ్చన్నారు. రత్నప్రభ, కల్యాణి, రమణకుమారి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

టేకు చెట్ల నరికివేతపై ఫిర్యాదు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పెదబొడ్డేపల్లిలోని మున్సిపల్ కోనేరు పార్కు గట్టుపై మూడు టేకు చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు చిటికెల కన్నయ్యనాయుడు తదితరులు కమిషనర్ సురేంద్రకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మిగిలిన చెట్లు నరికివేతకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. చెట్ల నరికివేతపై విచారణ చేస్తున్నట్లు కమిషనర్ చెప్పారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** ఈషా, దండోరా, వృషభా, అఖండ-2, **ఆడి 2:** ఛాంపియన్, అనకొండ, **ఆడి3:** శంబాల, బ్యాడ్ గాళ్స్, **ఆడి 4:** అవతార్, అఖండ-2, **రాజు:** అఖండ-2, **బంగార్రాజు:** ఈషా, శంబాల **చోడవరం:** సాయిలక్ష్మి: శంబాల, శ్రీ సాయిలక్ష్మి: ఛాంపియన్, లక్ష్మి: ఛాంపియన్, పూర్ణా: అఖండ2

రోడ్డుపైనే వరి కుప్పలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే : వరికుప్పలు పెట్టడంతో రోడ్లు ఇరుకుగా మారి వాహనాలపై రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. వాహనాలను తప్పించే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలోని చాలా రోడ్లపై ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పొలాల్లో మడులు, కళ్లాల్లో వరికుప్పలు పెట్టడానికి ఖాళీగా ఉన్నా నూర్పిడులకు అనువుగా ఉంటాయని రోడ్లపై కుప్పలు పెడుతున్నారు.

రాకపోకలకు అవస్థలు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: చోడవరం నుంచి గవరవరం వైపు వెళ్లే ప్రయాణికులు రహదారి అధ్వానంగా ఉండటంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. 7 కి.మీ. రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు నానాఅవస్థలు పడుతున్నారు. గతంలో ఏర్పడిన గుంతలు పూడ్చినా నాసిరకం పనుల కారణంగా మూణ్నాళ్లకే పూర్వస్థితికి వచ్చింది. అధికంగా రాత్రిపూట ప్రయాణిస్తున్నవారు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

క్వారీల్లో గనులశాఖ అధికారుల దాడులు

రోలుగుంట: మండలంలోని కొవ్వూరు సమీపంలో 'జమీలా' స్టోన్‌క్రషర్‌కి చెందిన నల్లరాతి క్వారీలో గనులశాఖ సిబ్బంది శుక్రవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఇక్కడి క్వారీలో పెద్ద ఎత్తున బోర్ డ్రిల్లింగ్‌తో అక్రమ మైనింగ్ చేపడుతూ చుట్టుపక్కల వ్యవసాయ పనులకు విఘాతం కలుగజేస్తున్నారంటూ ఈ గ్రామానికి చెందిన ఐ-టీడీపీ ఇన్‌ఛార్జి బంటు రాజు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం గనులశాఖ విజిలెన్స్ అధికారులతో సిబ్బంది ఆకస్మికంగా దాడులు చేశారు. వారి నుంచి పేలుళ్లకోసం ఉపయోగించే పలు వస్తువులు స్వాధీనం చేసుకుని మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

తనిఖీలు చేస్తున్న అధికారులు

ఆశల హరివిల్లు...

సాకారం కానున్న నవ్య నర్సీపట్నం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

జిల్లాలో శరవేగంగా విస్తరిస్తున్న నర్సీపట్నం అభివృద్ధిపై కొత్త ఆశలు చిగురించాయి. ఇటీవల ప్రవేశపెట్టిన పురపాలక బడ్జెట్ ఇందుకు చక్కటి ఉదాహరణ. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వివిధ పథకాల కింద రూ.18.95 కోట్లు వస్తాయని అంచనా. ప్రారంభ నిల్వతో కలుపుకొంటే మరిన్ని నిధులు అందుబాటులో ఉంటాయని చెబుతున్నారు. బీపీఎస్ ద్వారా రూ.4 కోట్లు వరకు వస్తాయని అంచనా వేశారు. ఈ నిధులతో సిమెంటు కాలువల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. పదహారో ఆర్థిక సంఘం నుంచి దాదాపు రూ.5 కోట్లు వస్తాయి. మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) నుంచి రూ.5 కోట్లు వరకు వస్తాయని భావిస్తున్నారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ గ్రాంట్ నుంచి భారీగా ఆశిస్తున్నారు.

★ నర్సీపట్నంలో భారీ తాగునీటి ప్రాజెక్టు పనులు తిరిగి పట్టాలెక్కనున్నారు. వైకాపా ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఈ పనులను సంక్రాంతి తరువాత తిరిగి మొదలయ్యేలా శాసన సభాపతి అయ్యన్న ఇప్పటికే ఆదేశాలిచ్చారు. ఉత్తరవాహిని వద్ద అసంపూర్తిగా ఉన్న కల్యాణ మండపాన్ని రూ.75 లక్షల తో పూర్తి చేయనున్నారు. స్కేటింగ్‌రింక్ అభివృద్ధికి రూ.25 లక్షలు కేటాయించారు. పారిశుధ్య విభాగానికి కొత్త వాహనా

ఐదేళ్లలో బడ్జెట్ ఇలా..

సంవత్సరం	ఆదాయం	ఖర్చు (రూ.లక్షల్లో)
2021-22	1178.95	624.48
2022-23	1243.66	1269.4
2023-24	1492.06	1016.44
2024-25	1825.04	1472.07
2025-26	1025.98	743.90 (నేటివరకు)

పురపాలికలోని పెదబొడ్డేపల్లి ప్రాంతం

లొస్తున్నాయి. ప్రధాన కూడళ్లను సుందరీకరిస్తున్నారు.

★ పట్టణానికి ప్రధాన ఆదాయ వనరు ఆస్తిపన్నే. వచ్చే ప్రతి రూపాయి ఆదాయంలో రూ. 48.30 దీని నుంచే వస్తోంది. మిగతా ఆదాయమంతా ఖాళీ జాగాల పన్ను, నీటి పన్ను, మార్కెట్ గుత్త, దుకాణాల అద్దె, ప్రకటనల పన్ను, ట్రేడ్ లైసెన్సుల ఫీజు, బిల్డింగ్ అనుమతుల మంజూరు తదితరాల నుంచి వస్తోంది. ఖర్చులు పరిశీలిస్తే సిబ్బంది జీతభత్యాలకు ప్రతిరూపాయిలో 23.85 పైసలు ఖర్చవుతోంది. మిగతా మొత్తం పబ్లిక్‌వర్క్స్, సాధారణ నిర్వహణ, ట్రాక్టర్లకు ఇంధనం, వీధిదీపాలు తదితరాలకు వెళ్లాల్సి వస్తోంది.

అభివృద్ధికి ఆస్కారం...

నర్సీపట్నాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న ఆశయంతో శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నాం. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడింది. డంపింగ్ యార్డులో ఏళ్లుగా గుట్టలుగా నిల్వ ఉండిపోయిన చెత్తంతా తొలగిస్తున్నాం. క్రీడల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అభివృద్ధికి అన్ని విధాలా అవకాశాలు ఉన్నాయి.

– జంపా సురేంద్ర, మున్సిపల్ కమిషనర్

సర్వేలో పాల్గొన్న అధికారులు

గ్రామ పెద్దల సహకారంతో రీసర్వే

మాకవరపాలెం, న్యూస్‌టుడే: భూముల రీసర్వే గ్రామ పెద్దల సహకారంతో విజయవంతం అవుతుందని తహసీల్దారు వెంకటరమణ చెప్పారు. గిడుతూరు, తామరం, భీమబోయినపాలెం, వజ్రగడ గ్రామాల్లో శుక్రవారం రీసర్వే చేపట్టారు. సర్వేయర్ వెంకటేశ్వరరావు, ఆర్ఐ చక్రపాణి, భీమబోయినపాలెం సర్పంచి నంద కిశోర్ పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పొరపాట్లకు ఆస్కారం లేకుండా భూముల రీసర్వే పక్కాగా జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పేర్కొన్నారు. లోపూడిలో రీసర్వేను శుక్రవారం ప్రారంభించిన మాట్లాడారు. ఒకసారి సర్వే పూర్తయితే రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం రాకూడదన్నారు. తహసీల్దారు లక్ష్మి, సర్పంచి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు జగ్గయ్యమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీను, మాజీ సర్పంచి దాసు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: రాజాం సబ్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాలకు శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ ఏవీఎస్ఎం అప్పారావు తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం పెదమదిన, చినమదిన, గున్నెంపూడి, అయితంపూడి, [illegible], కె.పి. అగ్రహారం, కొండపాలెం గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

కుంకుమార్చన నేడు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక స్వయంభూ గౌరీశ్వరాలయంలో శనివారం పుష్య శుద్ధ పౌర్ణమి సందర్భంగా గౌరీపార్వతీదేవి అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన నిర్వహించనున్నట్లు అర్చకులు చలపతి చెప్పారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మండల పరిధిలో ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ప్రత్యేకంగా నివారణ చర్యలు చేపట్టినట్లు ఎస్సై దామోదర నాయుడు శుక్రవారం చెప్పారు. మలుపులు, వంతెనల వద్ద తుప్పల తొలగింపు, డివైడర్లు, సూచీ బోర్డులపై రేడియం స్టిక్కర్లు అతికిస్తున్నట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపినా, లైసెన్సు లేకున్నా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా జరిమానా విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు.

డివైడర్లకు రేడియం స్టిక్కర్లు అంటిస్తున్న పోలీసులు

పీజీ విద్యార్థినికి అభినందనలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం ప్రభుత్వ కళాశాలలో ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ మొదటి సంవత్సరం విద్యార్థిని జి.భారతి ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ టీసీఎస్‌లో ఉద్యోగానికి ఎంపికైంది. శిక్షణ అనంతరం ఉద్యోగంలో చేరనుందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు చెప్పారు. బాగా చదువుకుంటూ నైపుణ్యాలు పెంచుకుంటే ఉద్యోగం సాధించడం సులువేనని నిరూపించారన్నారు.

జూనియర్ అసిస్టెంట్‌కు సన్మానం

రావికమతం, న్యూస్‌టుడే: ఇంటి పన్నుల వసూలులో లక్ష్యానికి చేరువలో ఉన్న కొత్తకోట పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మిని పాలకవర్గం, అధికారులు శుక్రవారం సన్మానించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.30 లక్షల వరకు ఇంటి పన్నులు వసూలు కావాల్సి ఉండగా.. ఇప్పటివరకు రూ.10 లక్షలకుపైగా వసూలయ్యాయి. ఈ నేపథ్యంలో నాగలక్ష్మిని సర్పంచి లోవరాజు, ఉప సర్పంచి దేవా, ఈవో జ్యోతేశ్వరరెడ్డి సన్మానించారు.

కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

రోలుగుంట, న్యూస్‌టుడే: గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ కష్టపడే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని ఎమ్మెల్యే రాజు పేర్కొన్నారు. తెదేపా తరపున గతఏడాది నవంబరులో చేపట్టిన 'సుపరిపాలన-తొలిఅడుగు' కార్యక్రమంలో మెరుగైన సేవలను అందించిన కార్యకర్తలను గుర్తించింది. ఇందులో భాగంగానే రోలుగుంట మండలానికి కార్యకర్తలకు తెదేపా ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు. చంద్ర, సబ్బవరపు పెద్దినాయుడు, గొల్లు రమణ పాల్గొన్నారు.

తునివలస మాజీ సర్పంచి మృతి

చీడికాడ, న్యూస్‌టుడే: తునివలస మాజీ సర్పంచి, వైకాపా నాయకుడు పడాల అప్పలనాయుడు శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. అప్పటివరకు అందరితో తిరిగి ఇంటికి వచ్చి కూర్చున్న ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నర్సీపట్నంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నర్సీపట్నంలో ఈ నెల 9 నుంచి మూడు రోజులపాటు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు సంబంధించి ప్రచార గోడపత్రికలను జనసేన కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఆసక్తి ఉన్న జట్లు ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 12 గంటల్లోగా 98495 72230, 98495 33983 నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. విజేత జట్టుకు రూ.లక్ష నగదు బహుమతి ప్రకటించారు.

గోడపత్రిక విడుదల చేస్తున్న నాయకులు

సురక్షిత ప్రయాణమే లక్ష్యం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: సురక్షిత ప్రయాణమే లక్ష్యమని నర్సీపట్నం డిపో మేనేజర్ ధీరజ్ చెప్పారు. రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం డిపో ఆవరణలో డ్రైవర్లతో సమావేశమయ్యారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ప్రైవేటు బస్సులు ఎన్ని ఉన్నా.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని విశ్వసించడమే ఇందుకు కారణమన్నారు. ప్రయాణికుల నమ్మకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బస్సు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడవద్దని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. పట్టణ ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న డిపో మేనేజర్ ధీరజ్, ఎస్సై రమేష్

సీఐటీయూ మహాసభ రేపు

రోలుగుంట, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో సీఐటీయూ మహాసభ ఆదివారం జరగనుంది. ఈ సందర్భంగా రోలుగుంట పీహెచ్‌సీ వద్ద ఆశా కార్యకర్తలు శుక్రవారం సమావేశమయ్యారు. సీఐటీయూ నాయకుడు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని డిమాండు చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయవద్దని, ఉపాధి శ్రామికులకు భరోసా కల్పించాలన్నారు. మండల కన్వీనరు ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఆశా కార్యకర్తలు

రైతుల హక్కులను కాలరాసిన వైకాపా

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రైతుల హక్కులను కాలరాసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే వైకాపా అని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. పొంగలిపాకలో శుక్రవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచి నాయన దేముడమ్మ, సత్యనారాయణ, కింతలి పీఏసీఎస్ ఛైర్పర్సన్ దేముడు ఆధ్వర్యంలో చేపట్టారు. తహసీల్దారు కె. రమాదేవి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మండలంలో సుమారు 10,500 పైగా పాసుపుస్తకాలు వచ్చాయని [illegible] గ్రామాల్లో రెవెన్యూశాఖ అధికారుల సిబ్బంది అందజేయనున్నట్లు తెలిపారు. డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ [illegible] పీఏసీఎస్‌లకు త్వరలో సొంత భవనాలు ఏర్పాటు చేస్తామన్నారు. హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ [illegible] కార్పొరేషన్ డైరెక్టర్ [illegible], మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల అధ్యక్షుడు [illegible] నాయుడు, కార్యదర్శి [illegible] జగ్గారావు, ఎంపీటీసీ సభ్యుడు మైచర్ల సన్యాసిరావు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు, తాతారావు, తాతయ్యబాబు

చీడికాడ : చీడికాడ మండల ఎల్.బి.పట్నంలో శుక్రవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి చేతులమీదుగా రైతులకు పాసుపుస్తకాలు అందించారు. తహసీల్దార్ కిశోర్‌లింకన్, ఎంపీడీఓ హేమసుందరరావు, సర్పంచి బండారు వెంకటలక్ష్మి, ఉపసర్పంచి నారాయణమూర్తి, ఉప తహసీల్దార్ సింహాగిరి, ఆర్ఐ కృష్ణ పాల్గొన్నారు.

సందడిగా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వైకాపా చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిచేస్తోందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. అయితంపూడిలో శుక్రవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 25 వేల మందికి రాజముద్రతో కూడిన పుస్తకాలను అందించారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, ఎంపీపీ నాగేశ్వరిదేవి, సర్పంచులు పెద్దిరెడ్డి నాయుడు, సుంకర లక్ష్మి, పడాల గోవింద, అప్పన్న, పైడిబాబు పాల్గొన్నారు.

అయితంపూడిలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే

రావికమతం : రావికమతంలో శుక్రవారం జరిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి ఆయన హాజరై ప్రభుత్వ రాజముద్రతో ఉన్న కొత్తపాసు పుస్తకాలను రైతులకు అందజేశారు. తహసీల్దారు ఎస్వీ అంబేడ్కర్, ఎంపీడీఓ మహేష్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కొండబాబు, తెదేపా మండల అధ్యక్షుడు శంకరరావు, సర్పంచి మంగ మోది నాయుడు, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మి నాగేశ్వరరావు, సూర్యనారాయణ, పీఏసీఎస్ ఛైర్పర్సన్ నాగేశ్వరరావు, మండల జనసేన అధ్యక్షుడు మైచర్ల నాయుడు పాల్గొన్నారు.

రోలుగుంట, ఆర్థిక భారం పడకుండా రూ. 10 లక్షల విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్ ఒక్క రూపాయితోనే పొందవచ్చని చెప్పారు. రోలుగుంట మండలానికి సంబంధించి 30 రెవెన్యూ గ్రామాల పరిధిలో 656 పుస్తకాలను సిద్ధం చేశారన్నారు. ఎంపీడీఓ నాగేశ్వరరావు, డీటి శివ, సర్పంచి లక్ష్మి, ఉపసర్పంచి చీరంజీవి నాయకులు పంచాడ చంద్ర, సుర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

ఆయుష్‌కు నూతన భవనం మంజూరు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లి ఆయుర్వేద ఆసుపత్రి (ఆయుష్)కి సొంత భవనం త్వరలో సమకూరనుంది. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కొంత స్థలాన్ని కేటాయించారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రి ఎంపీడీఓ కార్యాలయం పాత భవనంలో నడుస్తోంది. ఇక్కడ పని చేసే ఆయుర్వేద వైద్యాధికారి ఎనిమిదేళ్ల కిందట బదిలీ అయ్యారు. నాటి నుంచి 2022 వరకు దిగువస్థాయి సిబ్బందితో నడిపించారు. తదనందర కాలంలో వారూ బదిలీ కావడంతో ఆసుపత్రి మూతపడింది.

★ దీనిపై పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురితమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయుష్ వైద్యానికి తిరిగి జవసత్వాలు వచ్చాయి. కొత్త వైద్యులతో పాటు సిబ్బందిని నియమించారు. దీంతో ఈ ఆసుపత్రి గతేడాది జనవరి 11న పునఃప్రారంభమైంది. ప్రభుత్వ ఆసుపత్రిలో పాడుబడిన భవనంలో దీనిని ప్రారంభించగా, దానిని ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎంపీడీఓ కార్యాలయ భవనంలోకి మార్చారు. ఈ ఆసుపత్రికి శాశ్వత భవనం కోసం కేంద్రప్రభుత్వం ఆయుష్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేసింది. నూతన భవన నిర్మాణ స్థలాన్ని ఆయుష్ డీఈఈ పి.మన్మథరావు, ఏఈఈ బి. సంజయ్‌నాయుడు, ఆయుర్వేద వైద్యాధికారిణి జి.గ్రీష్మ తదితరులు శుక్రవారం పరిశీలించారు. అనంతరం డీఈఈ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులకు సంబంధించి మార్కింగ్ ఇచ్చామన్నారు. పనులు వెంటనే ప్రారంభిస్తామన్నారు. మార్చిలోగా పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. దీంతో పాటు కె.కోటపాడులో రూ.30 లక్షలు, గవరవరంలో రూ. 30లక్షల వ్యయంతో నూతన భవనాల నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

గొలుగొండ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంబంధ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ పోరాటం చేస్తోందని సంఘ నాయకులు రమణమూర్తి, బాలకృష్ణ చెప్పారు. గొలుగొండలో శుక్రవారం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను విడుదల చేశారు. సభ్యులు ఉమ, చిట్టితల్లి తదితరులు పాల్గొన్నారు.



గొలుగొండలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

రైతుల సంక్షేమానికి సహకారం

చీడికాడ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. చీడికాడ మండలం కె.ఎల్.బి.పట్నంలో ఉపాధి హామీ పథకంలో నిర్మించిన మినీ గోకుల షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. గోకులాలు పశువుల పెంపకానికి రైతులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హేమసుందరరావు, ఏపీఎం గంగునాయుడు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

గోకుల షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

ఆటో, కారు ఢీ.. నలుగురికి గాయాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది చెరకు కాటా వద్ద రోడ్డుపై శుక్రవారం సాయంత్రం ప్రమాదం జరిగింది. వడ్డాది నుంచి బుచ్చెయ్యపేట వెళ్తున్న ఆటోని ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో బుచ్చెయ్యపేటకు చెందిన అయితిరెడ్డి రమణమ్మ, డొంకిన పుష్ప, మరో ఇద్దరు గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ రోడ్డుపైనే దుకాణాలు ఏర్పాటు చేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దుకాణాలు, పార్కింగ్ వాహనాలతో రోడ్డుపై ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉంటుంది. గతంలో రోడ్డును వెడల్పు చేసి ఇరువైపులా కాలువలను నిర్మించారు. వ్యాపారులందరూ కాలువలను దాటి రోడ్డు మధ్య వరకు దుకాణాలను ఏర్పాటు చేశారు. దీంతో వంతెన వద్ద నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఆక్రమణలతో రోడ్డు ఇరుకుగా మారింది. పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

క్షతగాత్రులను 108 వాహనంలో తరలింపు

'పది' విద్యార్థులపై పర్యవేక్షణ

రోలుగుంట, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండటంతో మెరుగైన ఫలితాలను సాధించేందుకు స్థానిక జిల్లా పరిషత్తు ఉపాధ్యాయులు విద్యార్థుల గృహాలను సందర్శిస్తూ వారు పరీక్షలకు సిద్ధమవుతున్న తీరుపై ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగానే రోలుగుంట జడ్పీఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయిని పీవీఎం నాగజ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం కొద్దిరోజులుగా విద్యార్థుల చదువులపై ఆరా తీస్తున్నారు.

విద్యార్థులను పర్యవేక్షిస్తున్న ఉపాధ్యాయులు

ఆకట్టుకున్న మత్స్య పరిశోధనా సంస్థ ఎగ్జిబిషన్

కె.కోటపాడు, న్యూస్‌టుడే : విశాఖకు చెందిన భారతీయ మత్స్య పరిశోధనాసంస్థ అధికారులు శుక్రవారం స్థానిక వేణు విద్యానికేతన్ పాఠశాలలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. సర్పంచి యర్రంశెట్టి భవాని ప్రారంభించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించారు. అరుదైన చేపలను వేటాడటం, ప్రమాదంలో ఉన్న పడవల్లోని జాలర్లను రక్షించడం, సముద్రం పరిశుభ్రత, చేపల సాంద్రత తదితర వాటిపై అధికారులు విద్యార్థులకు వివరించారు. మత్స్యపరిశోధనా సంస్థ ప్రధానాధికారి ధనుంజయరావు, మత్స్యకార శాస్త్రవేత్త ప్రసాదు, కరస్పాండెంట్ వేణు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ పరిశీలిస్తున్న ధనుంజయరావు తదితరులు

రాయితీ సద్వినియోగం చేసుకోండి

చీడికాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న రాయితీ దాణాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జైతవరం సర్పంచి కోడూరు సత్యవతి, ఎంపీటీసీ సభ్యుడు పైలా ముత్యాలనాయుడు అన్నారు. చీడికాడ మండలం జైతవరంలో శుక్రవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రాయితీ పశుదాణా రైతులకు పంపిణీ చేశారు. 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ గ్రామ సహాయకుడు శ్రీనివాసరావు చెప్పారు. తెదేపా నాయకులు శరగడం శివ, గణేశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు రెవెన్యూ గ్రామసభలు

చీడికాడ, న్యూస్‌టుడే: పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శనివారం చీడికాడ మండలం వీరపురాజుపేట, తంగుడుబిల్లి, పెదగోగాడ గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించనున్నట్లు తహసీల్దారు కిశోర్‌లింకన్ చెప్పారు. రైతులు పాసుపుస్తకాలు పొందవచ్చున్నారు.

ఆసుపత్రికి బల్లల వితరణ

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వాసుపత్రికి దాత 50 బల్లలు వితరణ చేశారు. గూనూరు ఎర్ర అప్పలనాయుడు సొంత నిధులు రూ.50వేలతో బల్లలు చేయించి ఇచ్చారు. అనంతరం రోగులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. ఎమ్మెల్యే రాజు, తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లునాయుడు, శేఖర్, ఆసుపత్రి ఛైర్మన్ వెంకటఅప్పారావు, డైరెక్టర్ దాలిబోయిన దేవుడు, పప్పు శ్రీను, జనసేన పట్టణ అధ్యక్షుడు గూనూరు మూలినాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడేడ్డ గంగాధర్, చిన్నా, నౌడు సుధాకర్, మల్లిబాబు, రాజు, సత్తిబాబు పాల్గొన్నారు.

వరికోత యంత్రాలతో ఊరట

గొలుగొండ, న్యూస్‌టుడే: కూలీల కొరతతో వరి కోతలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో అన్నదాతలకు యంత్రాలతో ఊరట లభిస్తోంది. ఆలస్యంగా నాట్లు వేసిన పొలాల్లో వరి కోతలు చివరి దశకు వచ్చాయి. ఈ సమయంలో కూలీలు ఉపాధి హామీ పనులకు వెళ్తూ వరి కోతలకు రావడం లేదు. పొలాల్లోనే గింజలు రాలిపోతున్నాయని ఆందోళన చెందుతున్న రైతులు కోత, నూర్పు ఒకేసారి యంత్రాలతో జరుగుతుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎకరా విస్తీర్ణంలో కూలీలతో కోత కోయించి కుప్పలు వేయడం, నూర్పిడి చేసేందుకు రూ.11 వేలు ఖర్చవుతుండగా.. యంత్రంతో రూ.3,300 కే అన్ని పనులు పూర్తవుతున్నాయని రైతులు చెబుతున్నారు.

వరిచేను కోస్తున్న యంత్రం

కూరగాయల సాగుతో ఆదాయం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కూరగాయల సాగుతో రైతులకు అదనంగా ఆదాయం లభిస్తుందని కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.రాజకుమార్ అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస యోజన నిధులతో కూరగాయల సాగుపై రైతులకు శుక్రవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రబీలో నీటిసదుపాయం ఉన్న ప్రాంతాల్లో రైతులందరూ కూరగాయల సాగు చేసుకోవాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించే కూరగాయలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందన్నారు. ఉద్యాన శాస్త్రవేత్త సత్తిబాబు మాట్లాడుతూ నారు పెంపకం నుంచి పంటకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు సౌజన్య, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ యూన్నీస్ విజేత, తులసీమణి, నర్సీపట్నం ఏడీఏ శ్రీదేవి పాల్గొన్నారు.

శిక్షణ పొందిన రైతుకు ధ్రువపత్రాన్ని అందిస్తున్న శాస్త్రవేత్తలు

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ థియేటర్-1: శంబాల (మార్నింగ్, ఫస్ట్ షో), ఈషా (మ్యాట్నీ, సెకండ్ షో) థియేటర్-2: 45

నేడు ఫిర్యాదుల స్వీకరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ శనివారం ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు సబ్బవరం మండల తెదేపా అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులంతా హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

మినీ స్టేడియం ఏర్పాటు చేయరూ..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ శాప్ డైరెక్టర్లు టీడీపీ ఎస్‌ఎన్ రాజు, శైలజలకు శుక్రవారం ప్రిన్సిపల్ బి.శంకర్ ఓ వినతిపత్రాన్ని సమర్పించారు.

పెందుర్తి గోశాల చెరువు వద్ద ఇలా..

కమ్ముకున్న పొగమంచు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలో కొన్ని రోజులుగా చలి తీవ్రత, పొగ మంచు ప్రభావం పెరుగుతోంది. వేకువజాము నుంచి ఉదయం 9గంటల వరకు దట్టంగా పొగమంచు కమ్ముకుంటోంది. దీంతో రహదారుల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. ఉదయపు నడకకు వెళ్లే వారు అవస్థలు పడుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ.10 నుంచి మ.ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం ఊటగెడ్డ కూడలి నుంచి ఎన్టీపీసీకి వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -పవన్, ఎన్టీపీసీ ✓: రహదారికి త్వరలో మరమ్మతులు చేయిస్తాం. -లలిత, ఆర్‌అండ్‌బీ ఏఈ

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కేజీబీవీ వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. -డి.ఎస్.ఈశ్వరరావు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: బంగారమ్మపాలెంలో వాటర్ ట్యాంకు కూలిపోయి ఏడాది గడిచినా ఇంకా కొత్తది నిర్మించలేదు. -డాడి కన్నమనాయుడు, బంగారమ్మపాలెం ✓: ఈ విషయాన్ని మండల సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. -ఎంపీపీ బోకం సూర్యకుమారి, సబ్బవరం

ఇద్దరి అదృశ్యం

పెందుర్తి, న్యూస్‌టుడే: ఇద్దరు అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలివీ.. విజయనగరం జిల్లా కొత్తవలస సమీప మంగళపాలెం గ్రామానికి చెందిన మల్ల దిలీప్ (24) పెందుర్తి మండలం చింతలగ్రహారంలోని సోదరి ఇంట్లో ఉంటున్నాడు. షీలానగర్‌లోని ఓ ప్రయివేటు సంస్థలో పని చేస్తుంటాడు. ఇదిలా ఉండగా గత నెల 29వ తేదీన ద్విచక్ర వాహనంపై విధులకు వెళ్లిన దిలీప్ తిరిగి రాలేదు. బంధువులు పలు చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. ★ నాయుడుతోట ప్రాంతానికి చెందిన ఓ మహిళ గత నెల 30వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సంబంధిత కుటుంబీకుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

పండగ రోజుల్లో హద్దు మీరితే చర్యలు తప్పవు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాబోయే సంక్రాంతి, ఇతర గ్రామ దేవతల పండగల నేపథ్యంలో ప్రజలు, నిర్వాహకులు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, వార్డుల్లోని రద్దీ ప్రాంతాల్లో హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కోడి పందేలు, పేకాట, గుండాట, జూదం చట్ట విరుద్ధమన్నారు. అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీనిపై ప్రజలు 112 నంబరుకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ప్రాథమిక స్థాయిలో ‘పునాది’ బాగుండాలని..

విద్యార్థుల్లో పఠన, గణన నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి

సర్కారు బడుల్లో 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక

పరవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు ఏటా పై తరగతులకు మారుతున్నా కొందరు చదవడంలో కంగారు, గణితంలో తడబాటు, అక్షరాలు గుర్తు పట్టలేకపోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక స్థాయిలో వారిని చక్కగా తీర్చిదిద్దడానికి విద్యాశాఖ ప్రత్యేక బోధన కార్యక్రమం అమలు చేస్తోంది. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ప్రతి విద్యార్థి పఠనం, సంఖ్యా శాస్త్రంలో లక్ష్యాలను సాధించేలా చూడడానికి ప్రభుత్వం జీఎఫ్ఎల్ఎన్ (గ్యారంటెడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని డిసెంబరు 8, 2025న ప్రారంభించింది. ఇది 75 రోజుల పాటు అంటే మార్చి 24, 2026 వరకు అమలు కానుంది. ★ జీఎఫ్ఎల్ఎన్ అమలుకు ముందు డిసెంబరులో డైట్ విద్యార్థులు సరివాలను ఉపాధ్యాయులతో కలిసి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్‌లో బేస్‌లైన్ పరీక్ష నిర్వహించారు. ఆ పరీక్షలో వారికి వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను స్టీమ్ (వెనుకబడిన), మొలకెత్తే (గ్రీన్), స్కై (బాగా చదివే విద్యార్థులు)గా విభజించి 75 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కనీస అక్షర జ్ఞానం ఉండేలా చూడడమే ఈ కార్యక్రమం ప్రధానోద్దేశం.

వివిధ అంశాలపై చార్టులు తయారు చేసిన విద్యార్థులతో ఉపాధ్యాయుడు

నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాలలు విద్యార్థుల సంఖ్య

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పెందుర్తి	64	2282
సబ్బవరం	43	982
పరవాడ	52	1256
మొత్తం	159	4520

అమలు ఇలా..

ఇందులో భాగంగా మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3.30 గంటల వరకు తెలుగు, గణితం, ఆంగ్లంపై తరగతులు ఉంటాయి. 1, 2 తరగతులను ఒక భాగంగా, 3 నుంచి 5 తరగతులను మరో భాగంగా విభజించారు. ఈ ప్రణాళిక కింద రోజువారీ కార్యక్రమాల కోసం అవసరమైన విద్యా సామగ్రిని సమగ్ర శిక్షా విభాగం పాఠశాలలకు సమకూర్చింది. చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, తెలుగు అక్షరాలు, పదాలు గుర్తించడం, పలికించడంతో పాటు గణితం మెలకువలు నేర్పించడం, ఇంగ్లిష్‌లో పట్టు సాధించేలా చేయడంతో పాటు ఆయా అంశాల్లో నైపుణ్యాలు సాధించేలా చేస్తున్నారు. కృత్యాధార బోధనతో పాటు చిన్నచిన్న పరీక్షలు నిర్వహించి హోంవర్క్ ఇస్తారు. ఈక్రమంలో ఉన్నత పాఠశాలలకు వెళ్లే సరికి విద్యార్థులను చదువులో చురుగ్గా తీర్చిదిద్దుతారు. ప్రాథమిక పాఠశాలల్లో ఈ కార్యక్రమం పక్కాగా అమలవుతోందని మండల విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

కాలుష్యం సమస్య పరిష్కారానికి కృషి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మాసిటీ, ఎన్టీపీసీ, హిందూజా కాలుష్య సమస్య పరిష్కారంతో పాటు నిరుద్యోగ యువతకు ఆయా సంస్థలలో ఉపాధి కల్పించడానికి కృషి చేస్తున్నట్లు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ఈ మేరకు కలెక్టర్ ఆధ్వర్యంలో త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన పరవాడ, రావాడ, కన్నూరు, పెదముసిడివాడలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. పరవాడలో కల్యాణ మండపం నిర్మాణానికి దశలవారీగా నిధులు మంజూరు చేస్తామన్నారు. వచ్చే ఏడాది పరవాడలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై పలువురు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ద్వాక్రా సంఘాలకు రూ.1.38 కోట్ల స్త్రీనిధి రుణాల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీడీవో గోవిందరావు, సర్పంచులు సిరిపురపు అప్పలనాయుడు, మోటూరు సన్యాసినాయుడు, కూటమి నాయకులు పైలా జగన్నాథరావు, మాసరపు అప్పలనాయుడు, కన్నూరు వెంకటరమణ, బొద్దపు శ్రీనివాసరావు, రెడ్డి శ్రీను, పైలా రామచంద్రరావు, వెన్నెల సూర్యనారాయణ పాల్గొన్నారు.

పన్నుల్లో సంస్కరణలతో అభివృద్ధి సాధ్యం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పారిశ్రామిక, మౌలిక వసతుల కల్పన వేగంగా జరగాలంటే ప్రస్తుత అమల్లో ఉన్న పన్నుల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం వారు దసపల్లా హిల్స్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణాభివృద్ధికి పన్ను తగ్గింపు చర్యలు ఉపకరిస్తాయన్నారు. విశాఖపట్నంలో మెట్రోరైలు, పోర్టు, తీరప్రాంతం, మాస్టర్‌ప్లాన్ రహదారుల అభివృద్ధి దృష్ట్యా పన్నులు తగ్గించాలని కోరారు. ఆయా విషయాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, నగరాభివృద్ధికి కృషి చేస్తామని మాధవ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ ఛైర్మన్ శోభన్‌ప్రకాశ్, ప్రతినిధులు పవన్‌కార్తిక్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాకపోకలకు నిత్యం ఇక్కట్లే..

పాత పీహెచ్‌సీ కూడలిలో నో పార్కింగ్ బోర్డు వద్ద ఇలా..

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి బీఆర్టీఎస్ రహదారిలో పాత పీహెచ్‌సీ కూడలి నుంచి పెందుర్తి కూడలి వరకు నిత్యం ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహన చోదకులు, పాదచారులు సహనానికి పరీక్ష పెడుతోంది. ఈ ప్రాంతంలో రహదారి విస్తరణ జరగకపోవడంతో సేవామార్గాలు ఇరుకుగా మారాయి. మరోవైపు రహదారిని ఆనుకుని ఉన్న నడకదారుల వెంబడి వాహనాల పార్కింగ్ వల్ల సమస్య మరింత ఇబ్బందికరంగా ఉంటోంది. పలుచోట్ల ట్రాఫిక్ పోలీసులు నో పార్కింగ్ బోర్డులు పెట్టినా ప్రయోజనం లేకపోతోంది. పండగ రోజులను దృష్టిలో పెట్టుకుని జీవీఎంసీ, ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న తహసీల్దార్ చిన్నికృష్ణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం అంబేడ్కర్ గురుకుల విద్యార్థులు జాతీయ స్థాయి బాలుర సబ్‌జూనియర్ టెన్నికాయిట్ పోటీల్లో సత్తా చాటారు. ఈ పోటీలు డిసెంబరు 22 నుంచి 27వ తేదీ వరకు కేరళలో నిర్వహించారు. ఈ పోటీల్లో సబ్బవరం అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి ఒ.రవికిషోర్ (8వ తరగతి) డబుల్స్‌లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచాడు. జె.సంపత్ వినయ్‌కుమార్ (9వ తరగతి) టీమ్ చాంపియన్‌షిప్ సాధించాడు. ఈ సందర్భంగా శుక్రవారం సంబంధిత విద్యార్థులను తహసీల్దార్ బి.చిన్నికృష్ణ, ప్రిన్సిపల్ సీహెచ్ కేశవరావు అభినందించారు. పీఈటీ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన నియామకం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ఎస్సీ కాలనీకి చెందిన భూపతి అప్పారావుకు అనకాపల్లి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడుగా నియమిస్తూ జిల్లా భాజపా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు శుక్రవారం సంబంధిత నియామకపత్రాన్ని అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించిన పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. భాజపా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సామ్రాట్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు నెలలుగా అవస్థలే..

గుంతలతో ధ్వంసమైన రహదారి

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి జనచైతన్య లేఅవుట్‌లో రహదారి నిర్మాణ పనులు నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీలో రహదారుల నిర్మాణానికి మేయర్ పీలా శ్రీనివాసరావు రూ.కోటి నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు నాలుగు నెలల క్రితం శంకుస్థాపన కూడా జరిగింది. అయినా ఇంత వరకు పనులు ప్రారంభం కాకపోవడంతో కాలనీ వాసులకు అవస్థలు తప్పడం లేదు. రాత్రివేళ ఈ దారిలో ప్రయాణం ప్రమాదకరంగా ఉంటోందని నివాసితులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు దృష్టి సారించి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

‘ఉక్కు యాజమాన్యం తీరు అమానుషం’

ఉక్కునగరం(స్టీల్ సెక్టార్-3), న్యూస్‌టుడే: ఉక్కు ఉద్యోగులకు ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించడం సరికాదని తక్షణమే గత నెల జీతాలు చెల్లించాలని రీజినల్ లేబర్ కమిషనర్ (ఆర్‌ఎల్‌సీ) ఆదేశించినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమని, అన్యాయమని ఏఐటీయూసీ నాయకులు కె.ఎస్.ఎన్.రావు, డి.ఆదినారాయణ, వీఎస్ఈయూ ప్రధాన కార్యదర్శి పాడి త్రినాథరావు అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డీపీఈ) అధికారులు సైతం ఈ విధానాన్ని తప్పుపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఉక్కు యాజమాన్యం తీరులో మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఇటీవల ఉత్పత్తితో ముడిపెట్టి చెల్లించని బకాయిలను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

బలరామావతారంలో దర్శనం

సింహాచలం, న్యూస్‌టుడే: భక్త బాంధవుడైన సింహాద్రినాథుడు బలరామావతారంలో అనుగ్రహించారు. సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా రాపత్తు వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం అప్పన్న స్వామి గ్రామ తిరువీధి వేడుక వైభవోపేతంగా జరిగింది.

మృతుని కుటుంబానికి చేయూత

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం కన్నూరు పంచాయతీ మడక పాలెం గ్రామానికి చెందిన పి.సురేశ్ ఇటీవల మృతి చెందాడు. ఈమేరకు గ్రామానికి చెందిన మడక శ్రీనివాసరావు బ్రదర్స్ రూ.50వేలు, కొందరు స్నేహితులు రూ.10వేలు సమకూర్చారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకుడు మడక వెంకటరమణ ఆధ్వర్యంలో మృతుని కుటుంబీకులకు ఎమ్మెల్యే పంచకర్ల చేతులమీదుగా పైమొత్తాన్ని అందజేశారు. మడక రమణ, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: మెరైన్ ఇంజినీరింగు విభాగంలో ఉపాధి అవకాశాలపై విశాఖ ఇంజినీరింగు కళాశాల విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఆయా విషయాలను క్యాంప్‌బెల్ షిప్పింగ్ మెరైన్ చీఫ్ ఇంజినీరు ప్రతాప్‌కుమార్, సినర్జిస్ మారిటైమ్ మెరైన్ చీఫ్ ఇంజినీరు లక్కోజు శ్రీనివాసరావు వివరించారు. ప్రిన్సిపల్ ప్రదీప్ వర్మ, ఏవో పి.సుబ్బరాజు, అకడమిక్స్ డీన్ శాంతారావు, సెమినార్ కోఆర్డినేటర్ కె.చందన పర్యవేక్షణలో మెకానికల్, ట్రిపుల్‌ఈ, ఈసీఈ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

5 నుంచి అధ్యాపకులకు ‘ఎఫ్‌డీపీ’

పెందుర్తి, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకల సందర్భంగా పెందుర్తిలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ‘ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్’ జరగనుంది. దీనికి సంబంధించిన ప్రచార గోడపత్రికలను శుక్రవారం ఏయూలో వీసీ ఆచార్య జి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు జరగనుందని, ఔత్సాహిక డిగ్రీ కళాశాలల అధ్యాపకులు శనివారంలోగా పేర్లు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎన్.ఈ.ఫ్లోరా, కార్యదర్శి టి.థియోఫిలస్ కోరారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ రాజశేఖర్, తదితరులు

వైభవంగా తిరుమంజనం

పూజలందుకుంటున్న శ్రీనివాసుడు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన బ్రహ్మాండ నాయకుడు వేంకటేశ్వర స్వామికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. వేదమంత్రాల నడుమ పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు చేపట్టారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావై సేవాకాలం నిర్వహించి 18వ పాశురాన్ని విన్నపం చేశారు. ఆరాధన, విశేష నివేదనలు సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వైదిక కార్యక్రమాల్లో పాల్గొని సామూహిక పాశుర పారాయణం చేశారు. అర్చకులు తీర్థగోష్ఠి నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.

తిరుప్పావై సేవాకాలంలో పాల్గొన్న భక్తజనం

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం తిరుప్పావై ప్రవచనం, పాశుర విన్నపం తదితర పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పారాయణం చేశారు. లక్ష్మీపురం పోర్టుకాలనీ కల్యాణ వేంకటేశ్వర, చింతలగ్రహారం కృష్ణాలయ మందిరాల్లోనూ ప్రత్యేక పూజలు జరిగాయి.

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు

పరవాడ రామాలయంలో..

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ, సినిమాహాల్ కూడలి, కలపాక, వాడచీపురుపల్లి, లంకెలపాలెం తదితర గ్రామాల్లో శుక్రవారం మేలుకొలుపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించాక స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగించి నగర సంకీర్తన చేపట్టారు. సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో..

క్రీడలతో మానసికోల్లాసం

సబ్బవరం న్యూస్‌టుడే: క్రీడలు ఆత్మస్థైర్యాన్ని, మానసిక వికాసాన్ని కల్పిస్తాయని సబ్బవరం డీఎస్‌ఎన్‌ఎల్‌యూ ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు అన్నారు. స్థానిక ప్రతిభా విద్యాలయంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. నిర్వాహకులు ఎ.రమణ మాట్లాడుతూ గడచిన 11 సంవత్సరాలుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది 17 విద్యాలయాల నుంచి విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. అనంతరం వక్తలను ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శాప్ డైరెక్టర్లు రాజు, శైలజ ఎంఈవో లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్‌ఎన్‌ఎల్‌యూ వీసీ సూర్యప్రకాశరావు

బ్యాంకుల పరిరక్షణకు జనచైతన్య యాత్ర

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిరక్షణ, బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, బ్యాంకింగ్ రంగంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి జనచైతన్య యాత్ర పేరుతో సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో శుక్రవారం సాయంత్రం రావులపాలెం యూనియన్ బ్యాంకు క్యాషియర్ ఎన్.ఎస్.రామరాజు విశాఖ నుంచి తిరుపతి వరకు 850 కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్ర చేపట్టారు. ఏపీ తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ముఖ్య కార్యదర్శి బి.ఎస్.రాంబాబు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో తగినంత సిబ్బంది లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా సోలో సైకిల్ యాత్ర నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు. విశాఖ బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం కార్యదర్శి ఆర్.వసంతరావు, నాయకులు మహేంద్ర, కమలాకర్, రమేష్, శ్రీనివాసులు, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకు పాసు పుస్తకాల పంపిణీ

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను భూయజమానులంతా తీసుకోవాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పరవాడ సంతబయలు వద్ద శుక్రవారం ఈ.భోనంగి పంచాయతీకి చెందిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురికి వాటిని అందజేశారు. పాసుపుస్తకాల్లో ఏమైనా తప్పులు దొర్లితే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ అరుణ్‌కుమార్, సర్పంచులు సిరిపురపు అప్పలనాయుడు, బొద్దపు శ్రీనివాసరావు, నాయకులు పైలా జగన్నాథరావు, కన్నూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పుస్తకాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

జోనల్ కార్యాలయంలో దొంగలు పడ్డారు

వేపగుంట, న్యూస్‌టుడే: జోనల్ కార్యాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఏసీ యంత్రాల కాపర్ వైర్లు అపహరించుకుపోయారు. దీనికి సంబంధించి సిబ్బంది తెలిపిన వివరాలిలా.. కార్యాలయం చుట్టూ 10 ఏసీ బాక్సులున్నాయి. గురువారం అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని వ్యక్తి వైర్లు కత్తిరించాడు. తర్వాత వాచ్‌మెన్ గుర్తించి కేకలు వేయగా అతడిని ఇనుప రాడ్డుతో బెదిరించి పరారయ్యాడు. దీనిపై శుక్రవారం జెడ్సీ శంకరరావు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు ఘటనా స్థలికి చేరుకుని వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

★ జోనల్ కార్యాలయం వద్ద సరైన రక్షణ వ్యవస్థ లేకపోవడం, కార్యాలయ గోడల ఎత్తు తక్కువగా ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తులు సులువుగా ప్రవేశిస్తున్నారు. సెలవు రోజుల్లో కార్యాలయం గేట్లు తెరిచి ఉండడం విశేషం. ఇక్కడ సీసీ కెమెరాలున్నా పూర్తి స్థాయిలో పనిచేయడం లేదు. ఏడాదిన్నర క్రితం సుమారు రూ.50లక్షలు వెచ్చించి కార్యాలయాన్ని ఆధునికీకరించినా భద్రతను దృష్టిలో పెట్టుకుని ఆ మేరకు పనులు చేయించకపోవడం శోచనీయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి

పాఠశాల ప్రాంగణంలో మొక్క నాటుతున్న డీఈవో ప్రేమకుమార్

వేపగుంట, న్యూస్‌టుడే: ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని డీఈవో ప్రేమకుమార్ అన్నారు. వేపగుంట జడ్పీ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి కొద్దిసేపు మాట్లాడారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న దృష్ట్యా మరింత ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికతో విద్యార్థులను చదివించాలని సూచించారు. రైజింగ్‌స్టార్స్ (లెవెల్1) నుంచి షైనింగ్ స్టార్స్ (లెవెల్-2)లోకి వచ్చేందుకు 100 రోజుల ప్రణాళిక ఉపకరిస్తుందన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఓ మొక్క నాటారు. ప్రధానోపాధ్యాయిని కమలకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వసతి గృహాల పనితీరుపై ఆరా..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ప్రభుత్వ బీసీ బాలుర, ఎస్సీ బాలికల వసతిగృహాలను శుక్రవారం రాత్రి రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ సీహెచ్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహాల పరిసరాలతో పాటు వంటశాలలను, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కొద్దిసేపు బాలికలతో మాట్లాడారు. క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలని, ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. వార్డెన్లు రజని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బాలికలతో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి

పశుగణాభివృద్ధితో పాడి రైతులకు మేలు

లేగదూడల ప్రదర్శనలో పాల్గొన్న అధికారులు, నాయకులు

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పశువుల పెంపకాన్ని వృద్ధి చేయడం ద్వారా పాడిరైతులు ఆర్థికంగా బలోపేతమవుతారని పశు సంవర్ధక శాఖ డీడీ చంద్రశేఖర్ సూచించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెందుర్తి మండలం రాంపురంలో లేగదూడల ప్రదర్శన జరిగింది. మండలంలోని రాంపురం, పెదగాడి, పినగాడి, చింతలగ్రహారం, లక్ష్మీపురం గ్రామాల నుంచి పాడి రైతులు 72 లేగదూడలను ప్రదర్శనకు తీసుకువచ్చారు. ఉత్తమ లేగదూడలకు బహుమానాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, ఎంపీటీసీ సభ్యురాలు గండి హిమబిందు, పశుసంవర్ధక శాఖ ఈడీ శ్రీనివాసరావు, పశు వైద్యాధికారి డాక్టర్ గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణంతోనే ప్రాణాలకు భరోసా

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ నరసింహమూర్తి

పెందుర్తి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ఇద్దరూ తప్పనిసరిగా శిరస్త్రాణాలు ధరించాలని పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింహమూర్తి సూచించారు. పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీప బీఆర్టీఎస్ రహదారిలో శుక్రవారం ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శిరస్త్రాణం ప్రయోజనం, అతివేగం, చరవాణి డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలను వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రథమ వర్ధంతి



మంచికి మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, మా కుటుంబ ఉన్నతికై నిరంతరం శ్రమించిన మీరు మానుండి దూరమై సంవత్సర కాలం గడిచిననూ మీ జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో..

కీ॥శే॥ బొబ్బర అప్పారావు (మేస్త్రి) గారు
వేపగుంట
జననం: 01-07-1954, మరణం: 03-01-2025

భార్య: రమణమ్మ

కుమారులు - కోడళ్ళు
బొబ్బర ముత్యాలరావు (Steel Plant) - మాధవి
బొబ్బర అప్పలరాజు (GVMC) - లోవ

కుమార్తెలు - అల్లుళ్ళు
కంపర లక్ష్మీకాంత - నరసింగరావు (GVMC)
గంట్ల నూకరత్నం - మోహనరావు (NSTL)

మనుమలు - మనుమరాండ్రు
భాగ్యశ్రీ, రఘువీర్, హేమంత్, జోషిత, హేమంత్, శశిప్రీతము, హేమవర్షిణి

(c) eenadu

రైతుకు పట్టాదారు పాసుపుస్తకాన్ని అందజేస్తున్న మంత్రి, ఎంపీ అంబికా, కలెక్టర్ ఆనంద్

కొత్త పాసుపుస్తకాలతో రైతుల్లో భరోసా

గుండ్లపల్లిలో మంత్రి పయ్యావుల

బెళుగుప్ప, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలు అందించి రైతుల్లో భరోసా నింపిందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం బెళుగుప్ప మండలం గుండ్లపల్లిలో నిర్వహించిన కొత్త పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. అన్ని వర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి సర్కారు పని చేస్తోందన్నారు. రీసర్వేలో భూకొలతలు, హద్దుల్లో తేడా లుంటే రైతుల సమక్షంలోనే సరిచేసినట్లు ఆయన వివరించారు. బూదిగుమ్మ బ్రిడ్జి నిర్మాణానికి రూ.100 కోట్లు కేటయించామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 544 మంది రైతులకు పాసుపుస్తకాలు ఇచ్చినట్లు తెలిపారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ సర్వే పూర్తయిన గ్రామాల్లో 64 వేల పాసుపుస్తకాలు అందిస్తున్నామని.. 42 గ్రామాల్లో రీసర్వే వివిధ దశల్లో కొనసాగుతోందన్నారు. భూసమస్యలపై ఉప తహసీల్దార్లు.. రైతులతో సమావేశం నిర్వహించి పరిష్కారం చూపనున్నట్లు ఆయన వివరించారు. అనంతరం గ్రామంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వివిధ సమస్యలపై 72 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు, అధికారులు, తెదేపా నాయకులు ప్రసాద్, తిప్పయ్య, మల్లి, రాధాకృష్ణ, సునీల్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు తీసే చైనా మాంజా మనకొద్దు!

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: సంక్రాంతి వస్తోందంటే చాలు పిల్లల హడావుడి అంతా ఇంతా కాదు. మరికొన్ని రోజుల్లో సంక్రాంతి సెలవులు ప్రారంభం కానున్నాయి. అన్ని వయసుల వారు మిద్దెలు, డాబాలు ఎక్కి పోటాపోటీగా గాలి పటాలు ఎగుర వేస్తుంటారు. అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం పట్టణాల్లో ప్రతి ఏటా ఎగురవేస్తుంటారు. ఈ క్రమంలో దారం తెగిపోకుండా ఉండాలనే ఆలోచనతో పిల్లలు చైనా మాంజాతో ఎగరేస్తుంటారు. ఈ దారం అత్యంత ప్రమాదకరమైంది. ఇప్పటికే ఎంతోమంది ఉసురుతీసి ఈ చైనా మాంజాను ఇక నుంచైనా దూరం పెట్టాల్సిందే.

జాగ్రత్తలు అవసరం..

- బైక్‌పై వీధులు, సందుల్లో వెళ్లేటపుడు పరిసరాలను గమనిస్తూ తక్కువ వేగంతో ప్రయాణించాలి. గాలిపటం తెగితే ఎగరేసిన వ్యక్తే మాంజా తొలగించాలి.
- పతంగులను ఎగరవేసేందుకు సంప్రదాయ పత్తితో తయారు చేసిన, పర్యావరణ హితదారాలను వాడటం మేలు.
- రోడ్లు, విద్యుత్తు తీగలు, చెట్లు, పైవంతెనల సమీపంలో పతంగులు ఎగరవేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చెట్లకు, తీగల్లో ఇరుక్కున్న గాలిపటాలను తీసేందుకు సాహసం చేయొద్దు,
- క్రీడా మైదానాల్లో గాలిపటాలను ఎగురవేయడం మేలు. ఇంటి డాబా, మేడలపై ఎగరవేసే క్రమంలో జాగ్రత్తలు ఉండాలి.

మెత్తని దారంతో పతంగులు ఎగరేద్దాం

- పతంగులు ఎగుర వేసే క్రమంలో కొన్నిసార్లు అవి కరెంటు తీగలకు తగిలి ఏకంగా వైర్లు తెగిపోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. పతంగి చెట్లకు చిక్కుకున్న క్రమంలో మాంజా వేలాడుతూ ఉంటుంది. ఆ మార్గంలో వెళ్లే ద్విచక్ర వాహనదారుల మెడకు చుట్టుకుని గొంతు తెగి చనిపోయే ప్రమాదం ఉంది. పక్షులు సైతం వాటికి చిక్కుకుని చనిపోయిన ఘటనలు ఎన్నో..

ఎందుకు ప్రమాదం?

చైనా మాంజా తయారీ ప్రమాదకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నైలాన్, సింథటిక్ ఫైబర్ దారాలతో దీన్ని తయారు చేస్తారు. గాజు పొడి, అల్యూమినియం ఆక్సైడ్, లోహ చూర్ణం, రంగులు, కృత్రిమ జిగురు మిశ్రమాన్ని పూసి ఎండలో ఆరబెడతారు. ఇలా చేయడం వల్ల తెగిపోకుండా పదునుగా ఉంటుంది. దారాన్ని గట్టిగా లాగితే చేయి తెగిపోయే ఆస్కారం ఉంది. మెడ, గొంతు లాంటి సున్నిత భాగానికి చుట్టుకుంటే గాయాల తీవ్రత అధికంగా ఉంటుంది. ఒక్కోసారి తీవ్ర రక్తస్రావమై ప్రాణం పోయే ప్రమాదం ఉందని వైద్యులు పేర్కొన్నారు.

నిఘా ఉంచుతాం..

శ్రీనివాసరావు, డీఎస్పీ, అనంతపురం అర్బన్

సంక్రాంతి పండగకు పతంగులు ఎగురవేసే వారు చైనా మాంజాను ఉపయోగించకపోవడమే ఉత్తమం. విక్రయాలు జరుపుతున్న దుకాణాలపై దృష్టి పెడతాం. ఈ వస్తువు అమ్మకంపై నిషేధం ఉంది. ఎవరైనా విక్రయించినట్లు తేలితే చట్టపర చర్యలు తీసుకుంటాం. విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలి. త్వరలో విక్రయాలు జరిపే దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తాం. ప్రత్యామ్నాయ దారాలతో పతంగి ఎగరేయడం ఉత్తమం.

దాటేందుకు అడ్డదారి.. నియంత్రించేవారేరీ?

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగడానికి రెప్పపాటు కాలం నిర్లక్ష్యం చాలు. ఎదురుగా వచ్చే వాహనాల వేగం పసిగట్టడం అంత తేలికైన వ్యవహారం కాదు. అటు ఇటు వాహనాల రాకపోకలు లేని సమయంలోనే రోడ్డు దాటాల్సి ఉంటుంది. ఇవేమీ పట్టించుకోకుండా.. అడ్డంగా పోనిస్తున్నారు. అనంతపురంలోని పాములూరు గ్రామం వద్ద నుంచి కొత్తగా నిర్మించిన అనంతపురం అమరావతి జాతీయ రహదారికి చేరుకోవడానికి అన్ని వాహనాలు ఇలా అడ్డదారిలోనే ప్రమాదకరంగా వెళ్తున్నాయి. రాప్తాడు కూడలి వద్ద కూడా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా వాహనదారులు అడ్డంగా రోడ్డెక్కి.. విభాగినిపై రాంగ్ రూట్‌లో ఇతలి వైపు ప్రమాదకరంగా వెళ్తున్నారు.

- ఈనాడు, అనంతపురం

వేగంగా దస్త్రాల పరిష్కారానికి చర్యలు!

ఆర్డీవో, తహసీల్దార్లకు మరిన్ని అధికారాలు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: అనంత, శ్రీసత్యసాయి జిల్లాల రెవెన్యూ శాఖలో పేరుకుపోయిన సమస్యలు.. దస్త్రాల పరిష్కారంలో వేగం పెరగనుంది. జాయింట్ కలెక్టర్ల (జేసీ) నుంచి 17 రకాల అధికారాలను ఆర్డీవో, తహసీల్దార్లకు బదలాయిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలకు ఉపక్రమించింది. రెండు జిల్లాల్లో దాదాపు 20 వేలకుపైగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో మండల, డివిజన్ కార్యాలయాల్లో కొన్ని రకాల దస్త్రాల పరిష్కారం క్రమంలో అవినీతి, అక్రమాలు సాగుతున్నాయన్న అభియోగాల నేపథ్యంలో అనేక అధికారాలను తహసీల్దార్, ఆర్డీఓల నుంచి జేసీకి కట్టబెట్టారు. జేసీలకు బదలాయించిన తర్వాత సమస్యల పరిష్కారానికి నెలలు జాప్యం సాగుతోంది. దీంతో ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈనేపథ్యంలో ప్రభుత్వం మళ్లీ పలు అధికారాలను జేసీల నుంచి బదలాయించింది. ఇక నుంచి ప్రతి దస్త్రం ఈ-ఆఫీసు ద్వారానే కొనసాగాలి. ఏ చిన్న తప్పు, అక్రమం జరిగినా నేరుగా చర్యలకు ఉపక్రమించే అధికారాన్ని కలెక్టర్‌కు అప్పగించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో అనంత జిల్లాలో 32 మండలాల తహసీల్దార్లు, అనంత, గుంతకల్లు, కళ్యాణదుర్గం ఆర్డీఓలు, శ్రీసత్యసాయి జిల్లాలో 32 మండలాల తహసీల్దార్లు, పెనుకొండ, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, మడకశిర ఆర్డీఓలకు బదలాయించిన అధికారాలు ఇలా ఉన్నాయి.

- జేసీల నుంచి తహసీల్దార్లకు పది రకాల అధికారాలు బదలాయించారు. వాటిలో కోర్టు ఆదేశాల కారణంగా అవసరమైన మార్పులు (సివిల్ కోర్టు/రెవెన్యూ కోర్టు), అన్యాక్రాంత భూమి, భూసేకరణ, కేటాయింపు, మాజీ సైనికోద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులకు భూమి కేటాయింపు, భూమార్పిడి, ఆధార్ అనుసంధానం, ఒక గ్రామంలో ఒక పట్టాదారుడికి ఎక్కువ ఖాతాలు ఉన్నా, నకిలీ సర్వే నంబర్ల తొలగింపు. వంటి అధికారాలను కల్పించారు.
- ఆర్డీఓలకు ఏడు రకాల అధికారాలను బదలాయించారు. భూ రీసర్వేలో తప్పులు సరిదిద్దడం, మ్యూటేషన్, ఆర్ఓఆర్, ఎల్‌పీఎంల సవరణ, కొత్త సర్వే నంబర్ల కేటాయింపు, భూమి స్వభావం, వర్గీకరణ మార్పులు, వివాద భూముల పరిష్కారం, ఇందులో చేర్పు,మార్పులు, ప్రభుత్వ భూమిని పట్టాగా మార్పు.. వంటి అధికారాలను కట్టబెట్టారు.

రేకులకుంట వంకలో మట్టితవ్వకాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రేకులకుంట గ్రామ శివార్లలో వంకలో గుర్తు తెలియని వ్యక్తులు మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. నాలుగు రోజులుగా రేకులకుంట నుంచి నార్పల వెళ్లే దారి పక్కనే వాగులో జేసీబీలతో మట్టిని తవ్వి టిప్పర్లలో తరలిస్తున్నారు. పంట పొలాలు ఉండే వంక దగ్గర మట్టిని తవ్వడం కారణంగా బోర్లలో భూగర్భ జలాలు అడుగంటుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పంచాయతీ అధికారులు స్పందించి మట్టి తవ్వకాలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

రేకులకుంట శివార్లలో తవ్వకాలు ఇలా..

అండర్-15 రాష్ట్ర క్రికెట్ జట్టుకు కదిరి క్రీడాకారిణి

తేజశ్విని

కదిరి, న్యూస్‌టుడే: అంతర్రాష్ట్ర అండర్-15 క్రికెట్ రాష్ట్ర బాలికల జట్టుకు కదిరి క్రీడాకారిణి తేజశ్విని ఎంపికైనట్లు కదిరి మండల క్రికెట్ సంఘ కార్యదర్శి ఎల్లప్ప, కోశాధికారి ముబారక్ తెలిపారు. ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి ప్రాబబుల్స్ క్రికెట్ పోటీల్లో తేజశ్విని పది వికెట్లు సాధించిందన్నారు. బ్యాటింగ్‌లో 42 పరుగులతో ప్రతిభ చాటినట్లు వివరించారు. గత సీజన్‌లోనూ తేజశ్విని రాష్ట్ర జట్టులో చోటు పొందటంతోపాటు 12 వికెట్లు తీసి జాతీయస్థాయి క్యాంపులో పాల్గొన్నట్లు తెలిపారు.

హిందూపురం రోడ్డుపై నిందితులను నడిపిస్తున్న పోలీసులు

గంజాయి విక్రేతల అరెస్ట్

రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లిన కదిరి పోలీసులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి శివారు ప్రాంతాన్ని అడ్డాగా మార్చుకుని గంజాయి విక్రయిస్తున్న నలుగురికి పోలీసులు ప్రత్యేక ట్రీట్మెంట్ ఇచ్చారు. కదిరికి చెందిన ఆంజనేయులునాయక్, పవన్‌కుమార్, సూరితోపాటు గంజాయికి అలవాటు పడిన అనంతపురానికి చెందిన ఆదిని శుక్రవారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. వీరు ఇతర ప్రాంతాల నుంచి గంజాయి కొనుగోలు చేసి, వాటిని ప్యాకెట్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. వారి నుంచి 1200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ నలుగురిని హిందూపురం రోడ్డులోని కోనేరు నుంచి ప్రధాన రహదారుల మీదుగా పట్టణ పోలీస్ స్టేషన్ వరకు నడిపించారు. అదేవిధంగా గంజాయికి అలవాటు పడిన మరో పది మందిని స్టేషన్‌కు తీసుకొచ్చి వారి తల్లిదండ్రుల సమక్షంలో డీఎస్పీతోపాటు సీఐ నారాయణరెడ్డి, ఎస్సైలు బాబ్జాన్, ధనుంజయరెడ్డి, భువనేశ్వరీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మత్తుపదార్థాలను అక్రమంగా తరలించినా, విక్రయించినా, వినియోగించినా కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు హెచ్చరించారు.

రూ.20కే కిలో గోధుమపిండి

అనంత నగరంలో రేషన్ కార్డుదారులకు గోధుమపిండి పొట్లాలను పంపిణీ చేస్తున్న డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఎం రమేశ్‌రెడ్డి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరకులతోపాటు గోధుమ పిండి పంపిణీ చేస్తున్నారు. ఈనెల నుంచి తొలుత జిల్లా కేంద్రం అనంతపురానికి మాత్రమే గోధుమ పిండి సరఫరా చేశారు. అనంతపురంలో మొత్తం 57 వేల మంది కార్డుదారులు ఉన్నారు. 43.57 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి కేటాయించారు. ఈనెల ఒకటో తేదీ నుంచి గోధుమ పిండి పంపిణీ ప్రారంభించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రమేశ్‌రెడ్డి గోధుమపిండి పంపిణీని ప్రారంభించారు. అనంతపురం నగరంలో 137 చౌకధరల దుకాణాలు ఉండగా ఇప్పటివరకు 66 దుకాణాలకు 21.82 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి రవాణా చేశారు. కార్డుకు కిలో చొప్పున రాయితీతో రూ.20కే పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంకా 21.75 మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని, ఈ వారంలో పంపిణీ పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. జిల్లాలోని 1,645 చౌకధరల దుకాణాల పరిధిలో 6,74,352 కార్డుదారులు ఉండగా రెండ్రోజుల్లో 3,02,713 మంది కార్డుదారులకు సరకులు పంపిణీ చేశామని వారు తెలిపారు.

కార్యాచరణ అమలు తీరుపై చర్చిస్తున్న డీఈవో ప్రసాద్‌బాబు

వంద రోజుల కార్యాచరణ గాలికి!

46 మంది హెచ్‌ఎంలకు తాఖీదులు

పామిడి మండలం ఖాదర్‌పేట, రాయదుర్గం మండలం 74ఉడేగోళం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో వంద రోజుల కార్యాచరణ వివరాలు గతనెల 26 నుంచి నమోదు చేయలేదు. రామసాగరం, జూటూరు, కిష్టపాడు, రాయదుర్గం ఆదర్శ, నింబగల్లు పాఠశాలల్లో 3 రోజులుగా ఇదే పరిస్థితి.

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలనే ఉద్దేశంతో రాష్ట్రవిద్యాశాఖ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులోకి తెచ్చింది. ఇందులో భాగంగా ప్రత్యేక తర్ఫీదు, రోజువారీగా పరీక్షల నిర్వహణ, అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచడం.. తదితరాలు ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. దీన్ని చాలా మంది ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ప్రధానోపాధ్యాయులూ పర్యవేక్షించడం లేదు. దీంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రధానోపాధ్యాయులకు తాఖీదులు జారీ అయ్యాయి. డిసెంబరు 6వ తేదీ నుంచి మార్చి12 వరకు ప్రణాళిక అమలు చేయాల్సి ఉంది. ప్రతిరోజూ ఉదయం ఒక సబ్జెక్టును విద్యార్థులతో చదివించి... సాయంత్రం పరీక్షలు రాయించాలి. మూల్యాంకనం చేసి... వచ్చిన మార్కులు మరుసటిరోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రధానోపాధ్యాయుడి లాగిన్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. కార్యక్రమం ఆరంభమైన నాటి నుంచి సక్రమంగా జరగడమే లేదు.

ఉత్తీర్ణత పెరిగేదెలా..?

అనంతపురం జిల్లాలో 354 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలున్నాయి. వాటి పరిధిలో సుమారు 19 వేల మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. వంద రోజుల కార్యక్రమానికి రోజూ సుమారు 2 వేల మంది విద్యార్థులు గైర్హాజరవుతున్నారు. చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు హాజరుకావడం లేదు.

చర్యలు తీసుకుంటున్నాం..

- ప్రసాద్‌బాబు, డీఈవో, అనంతపురం

విద్యార్థుల మార్కులు నమోదు చేయని ప్రధానోపాధ్యాయులకు తాఖీదులు జారీ చేశాం. 46 పాఠశాలల్లో ఏవీ నమోదు చేయలేదు. సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుంది. తరువాత వారిపై తగిన చర్యలు తీసుకుంటాం.

విద్యుత్తు కనెక్షన్లకు నిరీక్షణ

కార్యాలయాల చుట్టూ వినియోగదారుల ప్రదక్షిణ

గోరంట్లలో మనోహర్ అనే వ్యక్తి నూతనంగా మూడు గృహాలను నిర్మించారు. భవన నిర్మాణ సమయంలో ఒక సర్వీసుకు రూ.2,800 చెల్లించారు. దీంతో వాణిజ్య విద్యుత్తు సర్వీసును విడుదల చేశారు. రెండు గృహాలకు నూతన సర్వీసులు విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసి రూ.14,920 కట్టారు. ఇప్పటికీ మీటర్లు ఇవ్వలేదు. ప్రస్తుతం మూడు గృహాలకు ఒకే సర్వీసు ద్వారా విద్యుత్తు వినియోగిస్తుండటంతో ప్రతి నెలా రూ.3వేల నుంచి రూ.5వేలకు పైగా బిల్లు వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: నిబంధనల ప్రకారం విద్యుత్తు శాఖకు డబ్బులు చెల్లించినా సకాలంలో గృహ, వాణిజ్య సర్వీసులకు సంబంధించిన మీటర్లను వినియోగదారులకు అందించని పరిస్థితి నెలకొంది. దీంతో విద్యుత్తు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గృహాలు, వాణిజ్య సముదాయాలు నిర్మించుకునే సమయంలో ఒక సర్వీసు ఇచ్చారని... నిర్మాణాలు పూర్తిచేసుకుని మిగిలిన సర్వీసులు విడుదల చేయాలని దరఖాస్తు చేయగా మంజూరు చేయడం లేదని వాపోతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

జిల్లా	గృహ,వాణిజ్య సర్వీసులకు దరఖాస్తులు	చెల్లించిన మొత్తం (రూ.లో)
అనంతపురం	500	28లక్షలు
శ్రీసత్యసాయి	700	35లక్షలు

ఒకే సర్వీసుతో పలు గృహాలకు వాడుతుండటంతో రూ.వేలల్లో బిల్లు వస్తోంది. కార్యాలయానికి వెళ్లి అడిగితే మీటర్లు లేవని.. దరఖాస్తు చేయవద్దని సిబ్బంది చెబుతున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

కొత్త మీటర్లు రావడం లేదు

- శేషాద్రిశేఖర్, సంపత్‌కుమార్, ఎస్‌ఈలు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు

గతంలో గృహ, వాణిజ్య సర్వీసులకు ఐఆర్‌డీఏ మీటర్లు ఇచ్చేవాళ్లం. వాటికి ఐఆర్‌డీఏ మీటర్లు తొలగించి స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్నాం. ఇందులో భాగంగా ఐఆర్‌డీఏ నూతన మీటర్ల సరఫరా ఆగిపోయింది. ఈక్రమంలో మీటర్ల విడుదలలో కొంత జాప్యం జరుగుతోంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

పెన్షనర్ల భవన్‌లో లైవ్ సర్టిఫికెట్ నమోదు కేంద్రం

అనంతపురం (రుద్రంపేట), న్యూస్‌టుడే : లైవ్ సర్టిఫికెట్ ఆన్‌లైన్ నమోదు చేసుకునేందుకు జిల్లా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల భవన్‌లో నమోదు కేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్న గౌడ్, జయరామప్ప తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 28లోపు జీవన ప్రమాణ్ పోర్టల్ ద్వారా సంబంధిత ఉపఖజానా శాఖ అధికారికి సమర్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్, పెన్షన్ పుస్తకం, బ్యాంక్ ఖాతా నంబరు వెంట తీసుకురావాలని వివరించారు.

చిరిగిన సంచుల్లోనే ధాన్యం

● అన్నదాతలకు అవస్థలు ● కొనుగోళ్లలో ఇదీ పరిస్థితి

చిరిగిన గోనె సంచుల్లో నుంచి పడిపోయిన ధాన్యం ఇలా..

న్యూస్‌టుడే, కణేకల్లు, బొమ్మనహాళ్: రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్నారు. చేతికి వచ్చిన పంటను విక్రయించడానికి నానా తంటాలు పడాల్సి వస్తోంది. జిల్లాలో హెచ్చెల్సీ, చెరువులు, వ్యవసాయ బోర్ల కింద సుమారు లక్ష ఎకరాల్లో వరి సాగైంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. మద్దతు ధర క్వింటాలుకు రూ.2,389 ప్రకటించింది. ఖరీఫ్‌లో సుమారు 25 వేల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేసి.. కొనుగోళ్లు చేపట్టారు.

సగానికి సగం అధ్వానం

జిల్లాలో ఏర్పాటు చేసిన పలు కొనుగోలు కేంద్రాల్లో అన్నదాతలకు చిరిగిన గోనె సంచులు ఇస్తుండటంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం 40, 60 కిలోల ధాన్యం పట్టే గోనె సంచులు పంపిణీ చేస్తోంది. వాటిల్లో సగానికిపైగా చిరిగిపోయి ఉన్నాయి. మరికొన్ని వినియోగించుకోలేని దుస్థితిలో ఉన్నాయని అన్నదాతలు వాపోతున్నారు. వాటిల్లో నింపాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. మరోవైపు హమాలీలు సైతం లారీల్లో లోడ్ చేయడానికి అవస్థలు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాలు ద్వారా బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో సేకరించిన ధాన్యాన్ని వందలాది లారీల్లో కాళహస్తి, తిరుపతి తదితర ప్రాంతాల్లోని మిల్లులకు తరలిస్తున్నారు. సంచులకు రంధ్రాలు ఎక్కువగా ఉండటంతో రవాణాలో ధాన్యం పోతుండటంతో నష్టం వాటిల్లుతోంది.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

- రమేష్‌రెడ్డి, డీఎం, పౌర సరఫరాల సంస్థ

క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. రైతులు అధైర్యపడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి. ఇప్పటికే సుమారు 20 వేల టన్నులు కొనుగోలు చేశాం. మంచి సంచులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం.

(c) eenadu

కదిరి ఆలయ సమాచారం

కదిరి: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని నేడు వేకువ జామునే పూజలు ప్రారంభమవుతాయి. ఉదయం ఐదు నుంచి ఏడు గంటల వరకు అభిషేక పూజలు ఉంటాయి. తర్వాత 7.30నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 వరకు సర్వదర్శనం ఉంటుంది.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

Change Of Name I, A. Charan kumar s/o A. Janardhan Naidu resident of D-No: 5/30, kondepalli village, putlur mandal, anantapur district, Andhra Pradesh have changed my name to Allu Charan kumar for all future purposes.

REAL ESTATE

PLOT FOR SALE

ప్రముఖ కంపెనీ నందు AHUDA & Rera Approvalతో చేసిక New వెంచర్ హైవేకి అతి సమీపంలో రాప్తాడు దగ్గర ఇందులో క్లబ్ హౌస్@ స్విమ్మింగ్‌పూల్ కలదు. ✆ 6301532895

JOBS

Required Civil Site Supervisors/ Engg/ Diploma with or without Experience. Location Karnataka. Contact: 9347083151

ATP **ప్లైవుడ్** షాపు నందు అకౌంటెంట్‌గా Tally Input, Output మరియు GST Returns వేయడంలో అనుభవం గల జెంట్స్ మాత్రమే కావలెను. ✆ 8096006606

కావలెను: M.G.B Mobiles (మహీంద్రా కార్ షోరూమ్) నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా పని చేయుటకు డిగ్రీ పూర్తి చేసినవారు కావలెను. ఆటోమొబైల్ సేల్స్ నందు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును. సంప్ర: 8333929186.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Jr. కాలేజీలో Maths / Physics/ Chemistry/ Botany / Zoology/ Civics / Economics / Commerce / Sanskrit / English Sr & JR Faculty, Accountant, Computer Operator, Hostel Incharge, Receptionist, Wardens, Attender, MEOs కావలెను. ✆ 8125881231

ATP **టౌన్‌లో ప్రముఖహోటల్** నందు పనిచేయుటకు దోశ మాస్టర్, పార్సిల్ కట్టడంలో అనుభవం కలిగిన స్టాల్ బాయ్స్ కావలెను. సెల్: 9441143515, 9885149928

FACULTY/ TEACHERS

ప్రముఖ కార్పొరేట్ స్కూల్ గుంతకల్ నందు పనిచేయుటకు (హిందీ, ఇంగ్లీష్) హైస్కూల్ టీచర్లు మరియు (లేడీ ప్రిన్సిపాల్) కావలెను. సంప్రదించండి: 9000088631, 9492740139.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE CLASSIFIEDS — 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

నవోదయం.. ఉజ్వల భవితవ్యం

విద్యాలయ పూర్వ విద్యార్థుల మనోగతం

నవోదయ విద్యాలయంలో కలిసిన పూర్వ విద్యార్థులు

లేపాక్షి, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: నవోదయ విద్యాలయాలు సర్వ ప్రగతి కేంద్రాలుగా, క్రమశిక్షణ, సహనశీలతకు నిలయాలుగా ఉన్నాయని పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జవహర్ నవోదయ విద్యాలయ అలూమిని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల 14వబ్యాచ్(2000-07) విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో మొదటి బ్యాచ్ నుంచి చదివి వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు వచ్చి తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారు తమ ఉన్నతికి నవోదయా విద్యాలయం ఎలా తోడ్పాటు అందించిందనే వివరాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

వ్యక్తిత్వ వికాసానికి పునాది



నవోదయ విద్యాలయం కేవలం విద్యామార్గానికే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి గట్టి పునాది వేసింది. ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలు, క్రమశిక్షణ, సహనశీలత నా ప్రతి అడుగులోనూ మార్గదర్శకంగా నిలిచాయి. ఇక్కడ నేను 3వబ్యాచ్ (1989-1996) వరకు చదవడంతోనే అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా రాణించగల్గుతున్నాను. ప్రస్తుతం నేను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్‌గా గుంటూరు హెడ్ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్నా. **-జనార్దన్‌రావు, జనరల్ మేనేజర్, ఏపీ గ్రామీణ బ్యాంకు, గుంటూరు**

విలువలతో కూడిన విద్య..

బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు కుటుంబంలో పుట్టిన నేను నవోదయలో విలువలతో కూడిన విద్యను నేర్చుకున్నా. ఇంటర్ వరకు ఇక్కడే చదివి బీటెక్ గేట్స్ కళాశాల గుత్తిలో, ఎంటెక్ ఎస్వీ విశ్వవిద్యాలయం, తిరుపతిలో చదివాను. బేగంపేటలో ఓ కంపెనీలో శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్నా. నా స్నేహితులతో కలిసి విద్యాలయంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాను. **-బి.రమేశ్, శాస్త్రవేత్త, ఆటోమెటిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లొరేషన్, బేగంపేట**

జీవిత పాఠాలు నేర్చుకున్నా

నవోదయ విద్యాలయంలో విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల తరహాలో గైడ్లు ఇచ్చి బట్టీ కొట్టించడం కాకుండా నిజ జీవితంలో మనిషికి ఉపయోగపడే జీవిత పాఠాలు నేర్పుతారు. విద్యార్థులను చదువుకు మాత్రమే పరిమితం చేయకుండా అంకితభావం. పెద్దల పట్ల గౌరవం కల్గి ఉండటం వంటి సద్గుణాలను నేర్పుతారు. ప్రస్తుతం నేను హైదరాబాద్‌లో ఐసీఐసీఐ బ్యాంకులో రీజినల్ బ్రాంచ్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నా. **- ఆర్‌ఎం.శ్యాంసుందర్, రీజినల్ బ్రాంచ్ మేనేజర్, ఐసీఐసీఐ బ్యాంక్, హైదరాబాద్**

దేశవ్యాప్త గుర్తింపు..

రైతు కుటుంబంలో పుట్టిన నాకు నవోదయలో చదవడంతోనే దేశవ్యాప్తంగా గుర్తింపు లభించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నవోదయ విద్యాలయ సమితి అసోసియేషన్‌తో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. ప్రస్తుతం నేను హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ కంపెనీలో డెలివరీ మేనేజర్‌గా పని చేస్తున్నా. **-కవితారుమాలే, డెలివరీ మేనేజర్, ఇన్ఫోసిస్, హైదరాబాద్**

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కమ్మ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరంపరలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, జనవరి 03న), రేపు (ఆదివారం, జనవరి 04న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఏడుగురు విద్యార్థుల డిబార్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న ఎంబీఏ ఎంసీఏ మూడో సెమిస్టర్ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కు పాల్పడుతున్న 7 మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు జీవీ రమణ తెలిపారు. హిందూపురంలోని ఎస్‌జీడీఎస్ డిగ్రీ కళాశాలలో ఎంసీఏ విద్యార్థులు నలుగురు, సప్తగిరి డిగ్రీ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులు ముగ్గురు డిబార్ అయినట్లు ఆయన తెలిపారు.

జాతీయ అండర్-19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

అమర్‌ను అభినందిస్తున్న డీవీఈఓ వెంకటరమణ నాయక్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని ఔరంగబాద్‌లో జరగనున్న పాఠశాల క్రీడల అండర్-19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా నుంచి అమర్ ఎంపికయ్యాడు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఈ బాలుడు ఇటీవల గుంటూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తాచాటాడు. జాతీయ పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తాడు. జాతీయ పోటీలకు ఎంపికైన అమర్‌ను డీవీఈఓ వెంకటరమణ నాయక్, పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణలు అభినందించారు.

ఎస్పీడీసీఎల్ క్వాలిటీ కంట్రోల్ సీజీఎంగా సంపత్‌కుమార్

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్తుశాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఈ)గా పనిచేస్తున్న కొమ్ము సంపత్ కుమార్‌కు ఎస్పీడీసీఎల్ సీజీఎం క్వాలిటీ కంట్రోల్‌గా పదోన్నతి కల్పిస్తూ సీఎండీ శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. కదిరికి చెందిన సంపత్ కుమార్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏఈ, డీఈఈ, ఈఈ, ఎస్ఈగా సుదీర్ఘ కాలం పనిచేశారు. ఆయన త్వరలోనే నూతన స్థానంలో బాధ్యతలు చేపడతానని వెల్లడించారు.

శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈగా మోసెస్

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: ఎస్పీడీసీఎల్ విజిలెన్స్ ఎస్ఈగా పనిచేస్తున్న మోసెస్‌ను శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈగా నియమిస్తూ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గతంలో కదిరి డివిజన్ ఈఈగా నాలుగున్నర సంవత్సరం పనిచేశారు. త్వరలోనే నూతన స్థానంలో బాధ్యతలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

ఐటీఐ విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ఐటీఐ రెండేళ్ల కోర్సుల్లో ఉత్తీర్ణులై డిప్లమో రెండో సంవత్సరంలో ప్రవేశం కోరుకునే విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు తరగతులు ఈనెల 5 నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ రాయపరెడ్డి తెలిపారు. నెలరోజులపాటు జరిగే ఈ తరగతుల్లో గణితం, భౌతిక, రసాయనశాస్త్రం సబ్జెక్టుల్లో థియరీ, ప్రాక్టికల్స్ బోధిస్తారని తెలిపారు. ఈ తరగతులు అనంతపురం ప్రభుత్వ ఐటీఐలోనే నిర్వహిస్తామన్నారు. బ్రిడ్జి కోర్సు పరీక్షలు ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు నిర్వహిస్తామని ఇందులో ఉత్తీర్ణులైన వారు ఎస్‌బీటెట్ ప్రవేశ పరీక్షకు అర్హత సాధిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రెండేళ్ల ఐటీఐ కోర్సు ఉత్తీర్ణులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

గ్రామకంఠం ఆక్రమణ!

ఆక్రమణదారులు చదును చేసిన భూమి

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు మండలం వడ్డేపాళ్యంలో స్థానికులు కొందరు గ్రామకంఠం భూమిని ఇష్టారాజ్యంగా ఆక్రమిస్తున్నారు.! సుమారు 6.50 ఎకరాల్లోని ఖాళీగా ఉన్న గ్రామ కంఠం భూమిని కొన్నాళ్లుగా ఒకరిని చూసి మరొకరు కంపచెట్లను తొలగించి చదును చేసుకుని హద్దులు ఏర్పాటు చేసుకుంటున్నారు. దీనివల్ల గ్రామ ఉమ్మడి అవసరాల కోసం భూమి మిగిలేలా లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. శుక్రవారం పోలీసులు వెళ్లి పరిశీలించి ఆక్రమణలను అడ్డుకున్నారు. తహసీల్దారు ఈశ్వరమ్మ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ గ్రామ కంఠం భూమి ఆక్రమణకు గురవకుండా వీఆర్వో, ఆర్ఐలను పంపి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

O/o Executive Engineer, APMSIDC Division, JNTU Engineering College Road, Sarada Nagar, Govt. Nursing College Campus, Ananthapuramu

'e' Procurement Short Tender Notice No. 10/EE/APMSIDC/ATP/2025-26/Dt. 02-01-2026

Tenders are invited through 'e' procurement platform for the works "11 works for Repairs & Renovations to the existing buildings CHC's & AH's and 2 works Homeo Dispensaries in Ananthapuramu District (2nd call)". The other details can be seen at website: **www.apeprocurement.gov.in.** Contact No. **8297467436.**

Sd/- Executive Engineer, APMSIDC, Ananthapuramu

VASAVI POLYTECHNIC

[Sponsored by Vasavi Academy of Education (Reg.) Hyderabad-31]
[Approved by A.P. State Govt. and AICTE New Delhi]
BANAGANAPALLE - 518 124
NANDYAL DIST. ANDHRA PRADESH, Ph.No. 08515-227060

requires

S.No.	Post	Department	Qualification
1.	Lecturer	CSE, ECE	1st Class in B.Tech
		Maths, Physics, Chemistry	1st Class in M.Sc.,
		English	1st Class in M.A.,

- Qualifications: as per AICTE-2019 Regulations.
- Guidelines to Candidates are available on the website: **vasavipoly.ac.in**
- **Salary will be commensurate with qualifications and experience.**
- Filled-in application in the prescribed format (available on website) along with photocopies of relevant certificates, etc. **should be sent by post/courier or in person** so as to reach the undersigned within 20 days of this notification.

Secretary

'సీమలో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టాలి'

ఉమానగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రాయలసీమలో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు సాధించడానికి పాలకులు కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతామోహన్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అనంతపురం నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాయలసీమ నుంచి ఎంతోమంది ముఖ్యమంత్రులుగా పని చేశారు. వారు సీమ అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. మైక్రోసాఫ్ట్ దిగ్గజం సత్యనాదెళ్ల అనంతపురం జిల్లాకు చెందిన వారే. రాయలసీమను రతనాలసీమగా మార్చే శక్తి ఆయనకుంది. ఆయనతో తాను మాట్లాడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకొని మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు సీమకు తీసుకురావాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడం దేశద్రోహమని మండిపడ్డారు. టీటీడీలో వందల కిలోల బంగారు ఉంది. బంగారం వివరాలు వెల్లడించాలని బోర్డు ఈవోకి డిమాండ్ చేశారు. టీటీడీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను రాయలసీమ నిరుద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు ఇద్దరి ఎంపిక

పరిమళ

కె.ద్వారకనాథరెడ్డి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: చెన్నైలో జరగనున్న జాతీయస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ పోటీలకు జిల్లా నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి కె.నరేంద్ర చౌదరి ప్రకటించారు. రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ శిక్షణ శిబిరం గత నెల 15నుంచి ఈనెల 2 వరకు జరిగింది. ఈ శిబిరంలో క్రీడాకారుల ప్రతిభను పరీక్షించిన తర్వాత జిల్లా నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. గతంలో అంతర్జాతీయ స్థాయిలో ఆడిన కె.ద్వారకనాథరెడ్డి, పాఠశాల క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదిగిన పరిమళ మరోసారి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటడంతో వీరిని ఎంపిక చేశారు. పరిమళ గతంలో మూడుసార్లు శిక్షణ శిబిరాలకు ఎంపికైనా జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కలేదు. ఈసారి అసాధారణ ప్రతిభతో ఆకట్టుకోవడంతో ఆమెను సెలెక్టర్లు ఎంపిక చేశారు. ద్వారనాథరెడ్డి అనేక సార్లు జాతీయస్థాయికి ఎంపికై జిల్లా కీర్తిని రెపరెపలాడించాడు. జాతీయ స్థాయికి ఎంపికైన ఇద్దరిని జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి కె. నరేంద్రచౌదరి, కోశాధికారి హబీబుల్లా, పీడీ వెంకటేష్, సభ్యులు బలరామరావు, నాగరాజు, మనోజ్ తదితరులు అభినందించారు. ఈనెల 4 నుంచి 11 వరకు చెన్నైలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటి రాష్ట్ర జట్టును గెలిపించాలని ఆకాంక్షించారు.

వాహన చోదకులు రహదారి నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.రాజశేఖర్

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: వాహనాలు నడిపే చోదకులు కచ్చితంగా రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్. రాజశేఖర్, ప్రాంతీయ రవాణా అధికారి సురేష్ నాయుడు తెలిపారు. గురువారం అనంతపురంలోని డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కార్యాలయంలో రహదారి భద్రతపై వాహనదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వాహనాలు నడిపేటపుడూ చిన్నపాటి నిర్లక్ష్యం చేసినా ప్రమాదం జరిగి తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంటుందని వివరించారు. ఇటీవల జరిగిన కొన్ని ప్రమాదాల్లో కొంతమంది చనిపోవటం వల్ల వారి కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించుకోవాలని, ద్విచక్ర వాహనాలు నడిపే వారు తలకు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి నిధులు మంజూరు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 4.23 కోట్లు నిధులు మంజూరయ్యాయి. కలెక్టర్ ఓ.ఆనంద్ చొరవతో ఈ నిధులు మంజూరైనట్లు సమగ్ర శిక్షా ఏపీసీ శైలజ తెలిపారు. జిల్లాలోని 31 పాఠశాలల్లో 131 మరుగుదొడ్లు, కొర్రపాడు సమీపంలోని ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో 10 మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు.

5 నుంచి అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అనుబంధ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు ఈ నెల 5నుంచి ప్రారంభం కానున్నట్లు కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు సి.చక్రధర్‌రెడ్డి తెలిపారు. ఈ పోటీల కోసం ఆర్డీటీ మైదానంలో ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు. ఐదు రోజులపాటు ఈ పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ చూపిన వారిని అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ పోటీల్లో అనుబంధ డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలల జట్లు పాల్గొంటాయన్నారు. ఎస్వీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రవేశ ఫారాలను కళాశాల పీడీ శ్రీనివాసుల నాయక్‌కు పంపాలని సూచించారు.

యల్లనూరు దాడి ఘటనలో ఇరువర్గాలపై కేసు

యల్లనూరు, బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : యల్లనూరు మండల కేంద్రంలో గురువారం తెదేపా, వైకాపా వర్గీయులు పరస్పరం దాడులు చేసుకున్న ఘటనలో ఇరు వైపుల నుంచి 36 మందిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ సత్యబాబు తెలిపారు. వైకాపా వర్గీయులు ఇచ్చిన ఫిర్యాదుతో తెదేపా మండల కన్వీనర్ రామాంజనేయులుతో సహా 22 మందిపై కేసు నమోదు చేశామన్నారు. తెదేపా వర్గీయులు ఇచ్చిన ఫిర్యాదుతో వైకాపా జడ్పీటీసీ సభ్యుడు విజయప్రతాప్‌రెడ్డితో సహా 12 మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఐదుగురిని రిమాండుకు తరలించినట్లు ఆయన తెలిపారు. వారు ఎవరెవరనేది ఒకటి రెండు రోజుల్లో విలేకరుల సమావేశంలో వెల్లడిస్తామన్నారు. గొడవల దృష్ట్యా ఈ నెల 31వ తేదీ వరకు యల్లనూరులో 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రముఖ **ఆర్థోపెడిక్ & రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్** ఇప్పుడు మన **అనంతపురంలో**

ఉచితంగా చూడబడును (ప్రతి నెల రెండవ శనివారం)

10-01-2026

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు

Dr. R.Kartheek
MBBS, MS (Ortho),
Fellowship in Joint Replacement Surgery,
Fellowship in Knee Surgery (Netherlands),
Fellowship in Hip Preservation and Tumor Surgery (Switzerland)
Consultant Joint Replacement, Arthroscopy and deformity Correction Surgeon



ఎవరు సంప్రదించాలంటే?
- మోకాళ్ళు, తుంటి నొప్పులు మరియు మోకాళ్ల మార్పిడి చికిత్స
- కీళ్ల మార్పిడి చికిత్స తర్వాత ఇన్ఫెక్షన్ మరియు చీము పట్టినవాళ్ళు
- క్రీడలు మరియు లిగమెంట్ ఇంజూరీవాళ్ళు, ఎముకల క్యాన్సర్ వాళ్ళు
- వంకరగా & దీర్ఘకాలికంగా ఎముకలు అతకని (Non-union) వాళ్ళు

కార్తీక్ ఆర్థో క్లినిక్
మహా డయాగ్నొస్టిక్ ప్రక్కన, సాయినగర్ 3వ క్రాస్, అనంతపురం.

అపాయింట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి సెల్: **7989495687**

సావిత్రిబాయి ఫూలే జయంతి శుభాకాంక్షలు

చేనేత హస్తకళా ప్రదర్శన మరియు అమ్మకం

BIG Festivel SALE

కళా సిల్క్స్ HANDLOOM INDIA

TIME: 10.30 AM TO 9.30 PM | COLOURFUL EXHIBITION | All Debit / Credit Cards Accepted

Last date 5th JAN — AMBEDKAR BHAVAN SAINAGAR-8th CROSS, ANANTHAPURAM

తక్షణమే పశువ్యాధులను నిర్ధారించండి: జేడీఏహెచ్

సిబ్బందికి పరికరాలు అందజేస్తున్న జేడీఏహెచ్ ప్రేమ్‌చంద్, ఏడీఏహెచ్ రవిబాబు, శృతి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలోని పశువులు, జీవాలకు సోకిన వ్యాధుల నుంచి సేకరించిన నమూనా పరీక్షలు సకాలంలో నిర్ధారించాలని పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమ్‌చంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరం సాయినగర్‌లోని పశు వ్యాధి నిర్ధారణ కేంద్రంలో నియోజకవర్గం ల్యాబ్ టెక్నీషియన్లు, ల్యాబ్ అటెండెన్సులకు ల్యాబ్ ఏడీఏ డాక్టర్ రవిబాబు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జేడీఏహెచ్ మాట్లాడుతూ.. పశువులు, జీవాల నుంచి వ్యాధి నిర్ధారణ కోసం రక్తం, మూత్రం, మలం, పాలు, కణజాలం వంటి పరీక్షలకు అవసరమైన నమూనాలు సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో బయటపడే లోపాలను సకాలంలో పశు పోషకులకు, కాపర్లకు అందజేయాలన్నారు. తద్వారా మరణాలను తగ్గించవచ్చన్నారు. నియోజకవర్గాల ల్యాబ్‌ల్లో విధుల పట్ల అలసత్వం లేకుండా పనిచేయాలన్నారు. అనంతపురం గ్రామీణం ఆకుతోటలపల్లిలో ఈనెల 7, 8 తేదీల్లో జరిగే పాల దిగుబడి పోటీలు విజయవంతం చేయాలని జేడీఏ పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మారుతి

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రాయదుర్గం- అనంతపురం జాతీయ రహదారి సమీపంలోని మద్దానేశ్వరస్వామి ఆలయ సర్కిల్‌లో వద్ద పై వంతెనను ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో బొమ్మక్కపల్లికి చెందిన బోయ మారుతి(26) దుర్మరణం చెందాడు. పోలీసులు, గ్రామ ప్రజలు తెలిపిన వివరాల మేరకు... వ్యవసాయంతోపాటు కూలి పనులు చేసుకునే మారుతి రాయదుర్గంలో పనులు ముగించుకొని బొమ్మక్కపల్లికి వేగంగా మోటర్ సైకిల్‌పై వెళ్తుండగా అదుపు తప్పి పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఆయన తలకు బలమైన దెబ్బలు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్సైలు సురేష్, ప్రసాద్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మారుతికి ఇప్పటికే ఇద్దరు కుమార్తెలు ఉండగా ప్రస్తుతం ఆయన భార్య గర్భిణి అని తెలిసింది.

ఐదుగురిపై కేసు నమోదు

రామగిరి, న్యూస్‌టుడే: డిసెంబరు అర్ధరాత్రి మద్యం మత్తులో వెంకటాపురం, చెర్లోపల్లి గ్రామాలకు చెందిన యువకుల మధ్య జరిగిన ఘర్షణలో చెర్లోపల్లికి చెందిన ఐదుగురిపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన లోచరణ్, నరేష్, బాలు, పవన్ కుమార్, హర్షలపై కేసు నమోదైనట్లు తెలిపారు. పోలీసులు విచారణ అనంతరం వీరిపై కేసు నమోదు చేశారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

రెండు వాహనాలు ఢీ.. ఇద్దరు డ్రైవర్ల మృత్యువాత

రఫిక్

రఘురాం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కొడికొండ చెక్‌పోస్టు నుంచి శిరకు వెళ్లే ఎన్‌హెచ్-544 జాతీయ రహదారిపై మడకశిర మండలం అగ్రంపల్లి వద్ద గురువారం అర్ధరాత్రి దాటాక ఐచర్, బొలెరో వాహనాలు ఢీకొన్న ఘటనలో డ్రైవర్లు ఎం.రఫిక్(32), రఘురాం(19) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు, మృతుల బంధువులు అందించిన వివరాల మేరకు.. మడకశిర పట్టణం వడ్రపాళ్యంనకు చెందిన రఘురాం బొలెరో వాహనంలో గుడిబండ నుంచి పశువులను హిందూపురం తీసుకెళ్లి అక్కడ వాటిని దించి రెండో దఫా గుడిబండ వస్తున్నాడు. అదే సమయంలో శివమొగ్గకు చెందిన ఎం.రఫిక్ ఐచర్ వాహనంలో కియా పరిశ్రమకు సంబంధించిన వస్తువులను పుణెలో దించి వస్తున్నాడు. రెండు వాహనాలు అగ్రంపల్లి వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృతి చెందారు. బొలెరోలో ఉన్న మరోవ్యక్తి భువనేశ్వర్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. రఘురాంకు ఇంకా పెళ్లి కాలేదు. అతడి తండ్రి శివానంద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. మృతదేహాలను పంచనామా నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎం.రఫిక్ చెన్నేకొత్తపల్లికి ఉపాధి కోసం వచ్చి..

కర్ణాటక రాష్ట్రం శివమొగ్గకు చెందిన రఫిక్ భార్య పిల్లలతో పాటు శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లిలో నివాసముంటున్నాడు. ఇతను గతంలో కియాలో కంటైనర్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. కార్పెంటర్, వెల్డింగ్ వంటి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. గురువారం ఐచర్ వాహనానికి వేరే డ్రైవర్ లేకపోవడంతో రఫిక్ వెళ్లాడు. ఇతడికి భార్య రేష్మ, ముగ్గురు సంతానం. ప్రస్తుతం ఆమె 7 నెలల గర్భవతి. రఫిక్ అందరితో ఎంతో కలివిడిగా ఉండేవాడు. విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులతో పాటు ఇతరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సంతాపాన్ని తెలియజేశారు.

ఇంటి మెట్లపై నుంచి పడి వ్యక్తి దుర్మరణం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులోని దర్గా ఏరియాలో నివాసం ఉంటున్న నారాయణస్వామి(55) గురువారం అర్ధరాత్రి ఇంటి మెట్లపై నుంచి కిందకు జారి పడి మృతి చెందాడు. శుక్రవారం రెండో పట్టణం పోలీసులు తెలిపిన వివరాలు మేరకు అర్ధరాత్రి నారాయణస్వామి బాత్‌రూమ్ కోసం బయటకు వచ్చి తిరిగి ఇంటి మెట్లను ఎక్కేటప్పుడు కాలు జారీ సిమెంటు రోడ్డుపై పడటంతో తలకు గాయాలయ్యాయి. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య నారాయణమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

(c) eenadu

రాయదుర్గం
• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

సంఘం అభ్యున్నతికి చేయూత

విరాళం అందజేస్తున్న విశ్రాంత హెచ్‌ఎం నారాయణస్వామి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల అభ్యున్నతికి ఆర్థికంగా విరాళాలు ఇచ్చి చేయూత అందిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం ఆ సంఘం సభ్యులు సమావేశమయ్యారు. విశ్రాంత హెచ్‌ఎం ఆర్.నారాయణస్వామి రూ.10 వేలు, విశ్రాంత ఉపాధ్యాయురాలు పద్మావతి రూ.10 వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, తిప్పేస్వామి, సభ్యులు మారెన్న, అంజనప్ప, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

రీసర్వే ప్రారంభం

కణేకల్లు: బ్రహ్మసముద్రం, బెణికల్లు గ్రామాల్లో శుక్రవారం రోవర్ సాయంతో రెవెన్యూ అధికారులు భూరీసర్వే చేసినట్లు డీటీ విశ్వనాథ్, రీసర్వే డీటీ విజయ్ తెలిపారు. బ్రహ్మసముద్రంలో 3901,62 ఎకరాలు, బెణికల్లులో 4195.19 ఎకరాల్లో రీసర్వే చేయనున్నట్లు వివరించారు.

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

బాబు పాలనలోనే రైతులకు మేలు: కాలవ

రాయదుర్గం గ్రామీణం: చంద్రబాబు నాయుడు న్యాయకత్వంలోని కూటమి పాలనతో అన్నదాతలు సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. 74ఉడేగోళంలో రాయదుర్గం తహసీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన పాసుపుస్తకాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తొలి విడతలో నియోజకవర్గంలో 19 వేల పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సర్పంచి దుర్గమ్మ, ఎంపీటీసీ, మండల తెదేపా కన్వీనర్ హనుమంతు, మాజీ జడ్పీటీసీ విజయకుమార్, పురుషోత్తం, మాజీ సర్పంచి గురుసిద్ధప్ప పాల్గొన్నారు.

మహిళల భద్రతకు పెద్దపీట: మహిళల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కాలవ జూనియర్ కళాశాలలో సఖి సురక్ష కార్యక్రమంలో పేర్కొన్నారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి, కమిషనర్ దివాకర్‌రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు చిన్న, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, వెంకటేశులు, కౌన్సిలర్ ప్రశాంతి పాల్గొన్నారు.

రైతులకు పాసుపుస్తకాల పంపిణీ

కణేకల్లు, డి.హీరేహాళ్, బొమ్మనహాళ్: కణేకల్లు మండలానికి 8504 పాసుపుస్తకాలు వచ్చినట్లు శుక్రవారం డీటీ విశ్వనాథ్, డీటీ విజయ్ తెలిపారు. బిదురుకుంతంలో 582 మందికి వీటిని పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ● మలపనగుడి, హెచ్.సిద్ధాపురం గ్రామాల్లో డీటీ సురేష్ బాబు, తెదేపా కన్వీనరు పాటిల్‌మోహన్‌రెడ్డి పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. రెవెన్యూ అధికారి బాలాజీనాయక్, సర్పంచి రుద్రేష్ పాల్గొన్నారు.● బొమ్మనహాళ్‌తోపాటు కొలగానహళ్లి, ఉంతకల్లు, బండూరు, ఉద్దేహాళ్‌లో పాసుపుస్తకాలు రైతులకు ఇచ్చినట్లు తుంగభద్ర కమిటీ వైస్‌ఛైర్మన్ కేశవరెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ మల్లికార్జున తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: జంబుగుంపలలో ఆరోగ్య ఉప కేంద్రానికి సొంత భవనం లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **-ఈరన్న**

సమాధానం: అనువైన భవనంలోకి ఉప కేంద్రాన్ని మార్పు చేయిస్తాం. -లక్ష్మీశంకర్, ఎంపీడీవో **- న్యూస్‌టుడే, కుందుర్పి**

సమస్య: శెట్టూరు బస్టాండులో నిరుపయోగంగా ఉన్న గదులను వినియోగంలోకి తేవాలి. **- చనమల్ల బసంపల్లి**

సమాధానం: కొన్ని పనులు చేయాల్సి ఉంది. అవి పూర్తవగానే వినియోగంలోకి తెస్తాం. **- కుమార్, సర్పంచి**

సమస్య: కరిడిపల్లి రోడ్డుకు మరమ్మతులు చేయించాలి. **-రుద్ర, కరిడిపల్లి**

సమాధానం: ఇంజినీర్‌తో మాట్లాడి మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. **- రఘురామ్ రావు, ఈవోఆర్డీ - న్యూస్‌టుడే, శెట్టూరు**

మరింత మందికి సౌర వెలుగులు

● 'సూర్యఘర్' పథకానికి ప్రోత్సాహం ● ఎస్సీ, ఎస్టీలతోపాటు బీసీలకూ రాయితీ వర్తింపు

న్యూస్‌టుడే, రాయదుర్గం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సూర్యఘర్ పథకం మరింత మందికి వర్తించేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలకు వర్తింప చేసిన సౌర విద్యుత్తు వెలుగుల యూనిట్లు ఇకపై బీసీలకూ రూ.20 వేల రాయితీతో వర్తింపజేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించిన కార్యాచరణను విద్యుత్తు శాఖ అధికారులు రూపొందించారు. ఇందుకు నియోజకవర్గంలోని బీసీ వర్గాలకు అవగాహన కల్పించి వారి జాబితా సిద్ధం చేశారు. రొటో మ్యాక్ ఏజెన్సీ సంస్థ వీరిలో కొందరికి సోలార్ పలకల ఏర్పాటు ప్రక్రియను సిబ్బంది చేపట్టారు.

బీసీ వర్గాలను గుర్తిస్తున్నాం

సూర్యఘర్ సోలార్ విద్యుత్తు పథకం కోసం బీసీలను గుర్తిస్తున్నాం. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చిన వెంటనే లబ్ధిదారులతో దరఖాస్తులు స్వీకరించి సోలార్ పలకలు ఏర్పాటు చేస్తాం.
-: శ్రీనివాసులునాయుడు, డీఈ, రాయదుర్గం

లబ్ధిదారుల ఖాతాలోనే రాయితీ జమ

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వాడుతున్న విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా 2 కిలో వాట్స్ యూనిట్ రూఫ్ టాప్ పలకల బిగింపునకు మొత్తం రూ.1.50 లక్షలు ఖర్చవుతుండగా... కేంద్ర ప్రభుత్వం రూ.60 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేలు రాయితీ ఇవ్వగా మిగతా రూ.70 వేలు లబ్ధిదారుడు చెల్లించాల్సి వస్తోంది. అదేవిధంగా 3 కిలోవాట్స్ యూనిట్‌కు మొత్తం రూ.2.10 లక్షలు ఖర్చవుతుండగా.. కేంద్రం రూ.78 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల రాయితీ పోను మిగతా మొత్తం రూ.1.12 లక్షలు లబ్ధిదారులు చెల్లించాల్సి వస్తోంది. సోలార్ వ్యవస్థ బిగించిన తర్వాత నేరుగా లబ్ధిదారుని వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు రాయితీ మొత్తం జమ అవుతుంది. సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రెండు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ఉచితంగా అమర్చుతున్నారు. లబ్ధిదారులు ఇంటి అవసరాలకు వాడుకోగా మిగిలిన విద్యుత్తును సంస్థలే కొనుగోలు చేస్తాయి.

రాయదుర్గంలో ఏర్పాటు చేసిన సోలార్ పలకలు

రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో...

కేటగిరి	విద్యుత్తు సర్వీసులు	సూర్యఘర్ నమోదు
బీసీలు	16089	634
ఎస్సీలు	6759	3335
ఎస్టీలు	1010	381
ఓసీలు	-	100

క్రమశిక్షణ అలవర్చుకోండి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్న వయసు నుంచే క్రమ శిక్షణను అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు ఫణీంద్ర తెలిపారు. శుక్రవారం మండలంలోని 74 ఉడేగోళం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌పై 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో మొదటి స్థానంలో సి.స్నేహ (7వ తరగతి), ద్వితీయ స్థానంలో డి.రక్షిత (7వ తరగతి), తృతీయ స్థానంలో కె.పుష్ప (9వ తరగతి) నిలవగా విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, వెంకట్, నాగేంద్ర, గోపికృష్ణ, నాగరాజు, గోవిందు, పర్వీన్, గీత, లక్ష్మి, సుభాషిణి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: క్విజ్ పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటి విజేతలుగా నిలిచారు. శుక్రవారం పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని పరీక్షలు రాశారు. ఈ పోటీల్లో పదో తరగతి విద్యార్థి రాహుల్ ప్రథమ, ఎనిమిదో తరగతి విద్యార్థి రేవంత్‌కుమార్ ద్వితీయ, పదో తరగతి విద్యార్థి ఇలియాజ్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతిదేవి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

కళ్యాణదుర్గం ఆదర్శ పాఠశాలలో విజేతలతో ప్రిన్సిపల్ పద్మావతిదేవి, ఉపాధ్యాయులు

74ఉడేగోళం పాఠశాలలో బహుమతులు అందుకున్న విజేతలతో హెచ్‌ఎం, సిబ్బంది

పట్టణ ఎస్సైగా నగేష్

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కుందుర్పి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నగేష్ శుక్రవారం బదిలీపై వచ్చి కళ్యాణదుర్గం పట్టణ ఎస్సైగా బాధ్యలు స్వీకరించినట్లు సీఐ హరినాథ్ తెలిపారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

రాయదుర్గం, రాయదుర్గం గ్రామీణం: రాయదుర్గం పట్టణంలో ఎంవీఐ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రహదారుల్లో వేగంగా తిరుగుతున్న వాహనాలకు కేసులు రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. ఈనెల 31 వరకు మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ● డిపో మేనేజరు శ్రీనివాసరావు అధ్యక్షతన రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. డ్రైవర్లు మత్తు పదార్థాలు, ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టి డిపో అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం గ్రామీణం: ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని, ఉద్యోగులు నిబంధనలు తప్పకుండా పాటించాలని డీఎం రామచంద్ర, ఎస్సై నగేష్ పేర్కొన్నారు. భద్రతా మాసోత్సవాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సూపరింటెండెంట్ జయంద్రనాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్ మాదన్న, యూనియన్ల నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ విశ్వనాథరెడ్డి

ఉరవకొండ: ఉరవకొండ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఏఎస్‌ఐ శ్రీశైలం, ఆర్టీసీ డీఎం హంపన్న మాట్లాడారు. ఏదైనా వ్యక్తిగత సమస్యలు ఉన్నా, వాటిని విధుల్లో చూపరాదన్నారు.

పిల్లర్లకే పరిమితం!

శెట్టూరు మండలం చింతర్లపల్లిలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణ పనులు పిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయాయి. నాసికరం పనులు చేయడం వల్ల పునాదికి పగుళ్లు వచ్చాయి. నిధుల కొరతతో గుత్తేదారు అరకొరగా పనులు చేసి వదిలేశాడు. దీంతో ఈ ప్రాంతంలో పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిర్మాణ పనులు పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈవోఆర్డీ రఘురామ్‌రావు, ఇన్‌ఛార్జి ఇంజినీరు నరేష్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనుల పూర్తికి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, శెట్టూరు**

రోడ్డు పక్కనే గుంత... ప్రమాదం చెంత!

కణేకల్లు మండలంలోని యర్రగుంట శివారు జగన్ కాలనీ సమీపంలో కళ్యాణదుర్గం ప్రధాన ర.భ రోడ్డు పక్కన గుంత ప్రమాదకరంగా తయారైంది. రాత్రి పూట వాహనదారులు గుంతలో పడే ప్రమాదం నెలకొంది. గతంలో ఇక్కడ అనేక ప్రమాదాలు జరిగాయి. వీటిని నివారించేలా అధికారులు వెంటనే గుంతను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, కణేకల్లు

మైదానం ఇలా.. క్రీడల సాధన ఎలా?

కణేకల్లు మండలంలోని యర్రగుంట పాఠశాల క్రీడా మైదానంలో భవనాల శిథిలాలు ఆటల సాధనకు అడ్డంకిగా మారాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'నాడు- నేడు' పనుల అనంతరం శిథిలాలలను పక్కకు తొలగించక వదిలేయడంతో ఈ దుస్థితి నెలకొంది. దీంతో పాటు కంపచెట్లు, ముళ్ల పొదలు పెరగడంతో పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయి. హెచ్‌ఎం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ శిథిలాలను పక్కకు జరిపిస్తామని చెప్పారు.
- న్యూస్‌టుడే, కణేకల్లు

సూచికల్లేక.. వాహనదారుల తికమక

కణేకల్లు మండలంలోని రాయదుర్గం-కణేకల్లు నాలుగు రహదారుల కూడలిలో క్రాసింగు వద్ద ఏర్పాటు చేసిన సౌర విద్యుత్తు దీపం, ప్రమాదాన్ని తెలిపే సూచిక పక్కకు తిరగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా వచ్చిన వాహనదారులకు సూచికలు కనిపించకపోవడంతో ప్రమాదం అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సూచికలు సరిచేసి ప్రమాదాలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కణేకల్లు

ఆర్థిక సంఘం నిధులు స్వాహా!

రాయదుర్గం పట్టణం, గుమ్మఘట్ట న్యూస్‌టుడే: ఆర్థిక సంఘం నిధులు ఇస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుండగా క్షేత్రస్థాయిలోని పంచాయతీ కార్యదర్శులే వీటిని కాజేస్తున్న పరిస్థితి మండలంలోని శిరిగేదొడ్డిలో నెలకొంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. శిరిగేదొడ్డి పంచాయతీలో 15 ఆర్థిక సంఘం నిధులు పక్కదారి పట్టిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పంచాయతీ ఖాతా నుంచి గ్రామానికి సంబంధం లేని తిమ్మరాజు అనే వ్యక్తి ఖాతాకు రూ.52421లు నగదును వెళ్లాయి. సర్పంచి ఫోన్ నంబర్‌కు ఓటీపీ రాగా.. కార్యదర్శి కారణాలు చెప్పి తెలుసుకుని నగదు డ్రా చేసినట్లు సమాచారం. విషయం తెలిశాక సర్పంచి అధికారిని నిలదీయగా కార్యదర్శి పొంతన లేని సమాధానం ఇస్తున్నట్టు సమాచారం. ఈ విషయంపై ఎంపీడీఓ జయరాములు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ విచారించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఏపీటీఎఫ్ కాలమాని, డైరీలను ఆవిష్కరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి

ఉరవకొండ, బెళుగుప్ప, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరారు. ఏపీటీఎఫ్ కాలమానిని, డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఉపాధ్యాయ, ఉద్యోగుల వేతనాలను ప్రతిపనెల ఒకటో తేదీనే జమ చేస్తున్నామని మంత్రి ఏపీటీఎఫ్ నాయకులకు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు 100 రోజుల ప్రణాళికను సెలవు రోజుల్లోనూ అమలు చేయాలన్న అంశం నుంచి ఉపశమనం కలిగించాలని వారు మంత్రికి విన్నవించారు. పన్నెండో వేతన సవరణను తక్షణం అమలు చేయాలని, గత రెండేళ్లుగా పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల ఆర్థిక బిల్లులను మంజూరు చేయాలన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పాతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్‌కుమార్, నాయకులు మోహన్‌రెడ్డి, నరేశ్‌కుమార్, ఉరవకొండ ప్రాంత నాయకులు లోకేశ్, భువనేశ్వరచౌదరి, నజీర్‌అహమ్మద్, ధనుంజయ పాల్గొన్నారు.

పింఛన్ మంజూరు చేయించండి: మూర్ఛవ్యాధితో పాటు ఎదుగుదల లేని కూతురికి పింఛన్ మంజూరు చేయాలని గుండ్లపల్లి గ్రామానికి చెందిన వనిత మంత్రి పయ్యావుల కేశవ్‌కు ప్రజాదర్బార్‌లో విన్నవించుకుంది. పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.

ఎమ్మెల్యే అమిలినేనికి శుభాకాంక్షలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు శుక్రవారం పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజావేదికలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో జింక మృతి
ఇద్దరికి గాయాలు

కళ్యాణదుర్గం గ్రామీణం, శెట్టూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని చిన్నంపల్లి- బచ్చేహళ్లి గ్రామాల మధ్య ద్విచక్రవాహనం ఢీకొనడంతో జింక అక్కడికక్కడే మృతిచెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మాకొడికి తండాకు చెందిన రాజు నాయక్, రవినాయక్ కళ్యాణదుర్గం పట్టణంలో పనులు ముగించుకొని స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది.

వాహనం బోల్తా.. కూలీ దుర్మరణం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: బోరంపల్లి గ్రామం వద్ద కాంక్రీట్ కలిపే(ఐజాక్స్ వాహనం) బోల్తాపడిన ఘటనలో మధ్యప్రదేశ్‌కు చెందిన కూలీ నవీన్(26) అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఒంటిమిద్ది వద్ద కాలువ పనులు చేసిన కూలీలు విశ్రాంతి తీసుకొనేందుకు బోరంపల్లికి ఐజాక్స్ వాహనంపై వెళ్తుండగా చెట్టుకు ఢీకొంది. ఇదే వాహనంలో ఉన్న బీహార్‌కు చెందిన ఇంద్రపాల్‌రామ్, మునేశ్వర్లు తీవ్రంగా గాయపడ్డారు.

కాలమానినిల ఆవిష్కరణ

కళ్యాణదుర్గం, శెట్టూరు, వజ్రకరూరు, బ్రహ్మసముద్రం, బెళుగుప్ప, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: ఎస్టీయూ కాలమానిని, డైరీని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గంధమనేని శ్రీనివాసుల చేతులమీదుగా విడుదల చేశారు. ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ మల్లికార్జున గౌడ్, ఉపాధ్యాయులు గోవిందరాజులు, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.● శెట్టూరు ఎంఆర్సీలో డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంఈవోలు శ్రీధర్, వాణీదేవి పాల్గొన్నారు. ● వజ్రకరూరు ఎంఈవోలు ఎర్రిస్వామి, తిమ్మప్ప, హెచ్‌ఎం స్వర్ణలత యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. జిల్లా సహాధ్యక్షుడు రామప్పచౌదరి, జిల్లా కార్యదర్శి శేఖర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ● బ్రహ్మసముద్రం ఎంఈఓలు కృష్ణానాయక్, ఓబుళపతి డైరీలు పంపిణీ చేశారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రామాంజినేయులు, కార్యదర్శి సాయిరాం పాల్గొన్నారు. ● గుండ్లపల్లిలో మంత్రి పయ్యావుల కేశవ్, ఎంఈవో మల్లారెడ్డి చేతుల ఏపీటీఎఫ్ కాలమాని, దైనందిని ఆవిష్కరించారు.● బొమ్మనహాళ్ ఎమ్మార్సీలో డైరీలు కాలమానిలను ఎంఈఓలు ఈరన్న, మల్లికార్జున పంపిణీ చేశారు.

రోడ్డు నిర్మాణానికి కొలతలు

కుందుర్పి, న్యూస్‌టుడే: గుంతలు పడి అధ్వానంగా మారిన బొమ్మాజిపల్లి- మాయదార్లపల్లి 2.5 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరైనట్లు గ్రామ తెదేపా నాయకులు తెలిపారు. శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులు తెదేపా నాయకుల ఆధ్వర్యంలో కొలతలను వేశారు. రోడ్డు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు. తెదేపా నాయకులు పెద్దన్న, తిమ్మప్ప, రంగప్ప, డీలర్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కార్మికుడికి గాయాలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గరుడాపురం సమీపంలో కృషివిజ్ఞాన కేంద్రం వద్ద శుక్రవారం సబ్‌స్టేషన్ పనులు చేస్తుండగా పవన్ అనే కార్మికుడు విద్యుదాఘాతంతో స్తంభంపై నుంచి కింద పడ్డారు. స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకెళ్లారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఇలా అయిందని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

తెదేపాలో చేరికలు

గుమ్మఘట్ట: మారెంపల్లికి చెందిన వైకాపా మాజీ సర్పంచి వెంకటేశులు తమ్ముడు గోపాల్ శుక్రవారం కాలవ భరత్ సమక్షంలో తెదేపాలోకి చేరారు. కాలవ భరత్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడి పరిపాలన విధానాలు నచ్చి పార్టీలోకి పలువురు చేరుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ కాలవ సన్నన్న, మాజీ ఎంపీపీ గిరిమల్లప్ప, మారెంపల్లి ఉస్మాన్‌సాబ్, దేవరెడ్డిపల్లి వెంకటేశులు, సంజీవ, రాజ్‌కుమార్, సర్పంచి రామాంజినేయులు, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: దురదకుంటలో శతాధిక వృద్ధురాలు లక్ష్మక్క(115) శుక్రవారం మృతి చెందారు. ఆమెకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. మూడు తరాలవరకు ఆమె ఎంతో ఆరోగ్యంగా ఉండేదని కుటుంబ సభ్యులు చెప్పారు. వృద్ధురాలి భౌతికకాయం వద్ద పలువురు నివాళి అర్పించారు.

అవార్డు గ్రహీతలకు అభినందన

రాయదుర్గం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలు అందించిన 7వ వార్డు సచివాలయానికి చెందిన పోలీసు తేజస్విని, 9వ వార్డు సచివాలయానికి చెందిన రేణుకాదేవిలను జిల్లా ఎస్పీ జగదీష్ ప్రసంసాపత్రాలతో సత్కరించారు. బాల్య వివాహాలు అరికట్టడం, స్టేషన్ దస్త్రాల నిర్వహణ, ఇతర సేవల్లో వీరికి ప్రసంసా పత్రాలు దక్కాయి. శుక్రవారం పోలీసులను కమిషనర్ దివాకర్‌రెడ్డి అభినందించారు.

సచివాలయ పోలీసులను సత్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి

వ్యర్థాలు దహనం.. అవస్థల్లో ప్రజలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన డంపింగ్ యార్డులో వ్యర్థాలు కొన్ని రోజులుగా దహనం అవుతున్నాయి. వాటిలోని తడి, పొడి చెత్తలను వేరు చేసి, పంచాయతీకి ఆదాయం తీసుకురావాలని ప్రభుత్వం చెబుతున్నా.. ఇక్కడ మాత్రం వాటి గురించి పట్టించుకున్న వారు లేరు. సంపద సృష్టి కేంద్రం సమీపం వద్దే ఈ తతంగం సాగుతున్నా.. స్థానిక అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఒకవైపు వ్యర్థాలు దహనం మరోవైపు వాటినుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసనతో సమీప కాలనీల ప్రజలు, గుంతకల్లు దారిలో రాకపోకలు సాగించే వారు ఇబ్బంది పడుతున్నారు.

కాలిపోతున్న వ్యర్థాల నుంచి వెలువడుతున్న పొగ

సామగ్రి వినియోగం మరిచారు

పట్టణంలో రోజుకు పది ట్రాక్టర్ల వరకు వ్యర్థాలు లభ్యమవుతాయి. వాటిని ఎప్పటికప్పుడు వేరు చేయించే ప్రక్రియను పంచాయతీ అధికారులు చేపట్టడం లేదు. కనీసం దానికి ప్రయత్నించిన దాఖలాలు కూడా లేవు. ఎవరైనా అధికారులు వస్తే, చూడడానికి సంపద కేంద్రంలోని తొట్టెల్లో తడి, పొడి చెత్తను వేరుగా ఉంచి మమ అనిపిస్తుంటారు. ఈ కేంద్రానికి మంజూరైన యంత్ర సామగ్రి కూడా వినియోగంలోకి తెచ్చిన సందర్భాలు లేవు. స్థానికంగా విద్యుత్తు, ప్రహరీ సదుపాయాలు లేవనే సాకులు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు. వాటిని సమకూర్చుకునే దిశగా చేపట్టిన చర్యలు శూన్యమనే చెప్పాలి. ఇప్పటికైనా సంపదను సృష్టించే చర్యలతో పాటు పొగ వల్ల ప్రజల ఆరోగ్యాలకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

తెదేపా జిల్లా అధ్యక్షుడికి ఘన స్వాగతం

రాయదుర్గం, రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఎమ్మెల్యేలు, తెదేపా నాయకులు, కార్యకర్తలందరినీ సంఘటితం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని అనంతపురం పార్లమెంటు అధ్యక్షుడు పూల నాగరాజు పేర్కొన్నారు. అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టి శుక్రవారం తొలిసారిగా రాయదుర్గానికి వచ్చిన ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆయన మాట్లాడారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పూల నాగరాజును సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళు పురుషోత్తం, తెదేపా జిల్లా కార్యదర్శి ప్రశాంతి, సంపత్‌కుమారి, ఇండేన్ గ్యాస్ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి నాగరాజు, గాజుల వెంకటేశులు, వై.వెంకటేశులు, పోరాళ ధనార్జున తదితరులు పాల్గొన్నారు.

కాన్వాయ్‌కి ప్రమాదం: తెదేపా జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు వెళ్తున్న వాహన కాన్వాయ్‌కి ప్రమాదం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం కదరంపల్లి టోల్‌గేట్ వద్ద స్పీడ్ బ్రేకర్ సమీపంలో ముందున్న కారు బ్రేకు వేయడంతో వెనకాలే వస్తున్న వాహనాలు వేగంగా వచ్చి దానిని ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో జీబుతోపాటు ఐదు కార్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి. అప్పటికే పూల నాగరాజు కారు టోల్‌గేట్ దాటి ముందుకు వెళ్లిపోయింది. కణేకల్లు మండలం కళేకుర్తికి చెందిన తెదేపా నాయకులు వన్నూరప్ప, లాలెప్పకు స్వల్ప గాయాలయ్యాయి.

పూల నాగరాజును సత్కరిస్తున్న కౌన్సిలర్లు, తదితరులు

పాఠశాల ఉంది.. ఉపాధ్యాయులు లేరు

అనంతపురం విద్య: మా గ్రామంలో పాఠశాల ఉంది. కానీ ఉపాధ్యాయులు లేరు. పిల్లలు బడికి వెళ్లినా పాఠాలు చెప్పేవారు లేరు. ఉపాధ్యాయుడిని నియమించాలని మల్లాపురం గ్రామస్థులు విద్యాశాఖాధికారులను కోరారు. ఎస్.మల్లాపురం గ్రామస్థులు శుక్రవారం డీఈవో ప్రసాద్‌బాబుని కలసి వినతిపత్రం సమర్పించారు. ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నారు. ఒక ఉపాధ్యాయుడు, ఒక ఎంటీఎస్ ఉపాధ్యాయుడు ఉన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయుడు సెలవులో ఉన్నారు. ఎంటీఎస్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉపాధ్యాయుడు తరచూ విధులకు గైర్హాజరవుతున్నారని విమర్శించారు. ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేకపోవడంతో పిల్లలకు బడికి వెళ్లినా ప్రయోజనం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ బాలాజీ, గోపాల్‌నాయక్, హనుమంతరాయుడు, దేవేంద్ర, చంద్రశేఖర్, రమేష్, భరత్, బాలు పాల్గొన్నారు.

డీఈవోకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్.మల్లాపురం గ్రామస్థులు

(c) eenadu

గుంతకల్లు

• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

కార్తికేయన్‌ను అభినందిస్తున్న రవివర్మ తదితరులు

చదరంగంలో అసమాన ప్రతిభ

గుంతకల్లు, న్యూస్‌టుడే : చదరంగంలో గుంతకల్లు భాష్యం పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న కార్తికేయన్ అసమాన ప్రతిభ చాటడం చాలా గర్వంగా ఉందని పాఠశాలల జోనల్ ఇన్‌ఛార్జి రవివర్మ అన్నారు. బాలుడు ఒకే ఏడాదిలో మూడు విభాగాల్లో అంతర్జాతీయ రేటింగ్‌లను సాధించినందుకు పాఠశాలలో శుక్రవారం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇతని రేటింగ్‌లను శుక్రవారం ప్రపంచ చదరంగం సమాఖ్య, అఖిలభారత చదరంగం సమాఖ్యలు విడుదల చేశాయన్నారు. ప్రధానాచార్యులు జ్యోత్స్న, వ్యాయామోపాధ్యాయులు మాధవి, అనిల్ పాల్గొన్నారు.

భాజపా కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట

పార్టీ కార్యకర్తను పరామర్శిస్తున్న జిల్లా అధ్యక్షుడు రాజేష్ తదితరులు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: భారత జనతా పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ అన్నారు. మండల పరిధిలోని పాపినేపాళ్యం గ్రామానికి చెందిన కార్యకర్త వెంకటేష్ ప్రమాదంలో గాయపడడంతో విషయం తెలుసుకుని శుక్రవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కష్ట సమయంలో కార్యకర్తల వెంట నిలబడటం బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ మిట్టరాజా, శింగనమల నియోజకవర్గ మాజీ కన్వీనర్ రవిరాజ్, నాయకులు చాణిక్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు విద్యార్థుల సత్తా

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లుకు చెందిన ఐదుగురి విద్యార్థులు చదరంగంలో అంతర్జాతీయ రేటింగ్ సాధించారు. గత డిసెంబరులో కర్నూలు, బళ్లారి, బెంగళూరు ప్రాంతాల్లో ఫిడే, ఏపీసీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన టోర్నీల్లో స్నేహిత్ బ్లిట్జ్‌లో 1684 రేటింగ్ (కేంద్రీయ విద్యాలయం), కార్తికేయన్ క్లాసిక్ రేటింగ్ 1430 (భాష్యం స్కూల్), జ్యోస్నిప్రియ 1473 రాపిడ్ రేటింగ్(సెయింట్ పీటర్స్ స్కూల్), లిశాంత్ క్లాసిక్‌లో 1416 రేటింగ్, రాపిడ్‌లో 1497 రేటింగ్(సెయింట్‌పీటర్స్ స్కూల్), లక్ష్మీనరసింహ (రోటరీ స్కూల్) క్లాసిక్‌లో 1416 రేటింగ్, రాపిడ్‌లో 1473 రేటింగ్ సాధించారు. విజేతలను తల్లిదండ్రులు, కోచ్ అనిల్ అభినందించారు.

విద్యుత్తు కార్యాలయం.. నిర్వహణ అధ్వానం!

జమ్ముగడ్డి పొదల్లో విద్యుత్తు కార్యాలయం

పామిడి, న్యూస్‌టుడే : కొన్నేళ్లుగా జమ్ముగడ్డి పొదల్లో పామిడి విద్యుత్తు కార్యాలయం దర్శనమిస్తోంది. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులే మిన్నకుండిపోయారు. దీంతో కార్యాలయం చుట్టూ జమ్ముగడ్డి అల్లుకుపోయింది. ప్రాంగణంలో విషపురుగుల సంచారం ఎక్కువగా ఉందని ఉద్యోగులు చెబుతున్నారు. కార్యాలయం చుట్టూ నీరు చేరడంతో వెళ్లాలంటే అవస్థలు తప్పడం లేదు. విద్యుత్తు ఉపకరణాలు తరలించాలంటే లబ్ధిదారులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్తు కార్యాలయ ప్రాంగణంలోకి నీరు చేరకుండా చర్యలు చేపట్టి, జమ్ముగడ్డిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న కమిషనర్ నయాం అహ్మద్

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఇళ్ల స్థలాల అమ్మకాలు చేసేవారు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరముందని మున్సిపల్ కమిషనర్ నయాం అహ్మద్, సహాయ సిటీ ప్లానర్ శ్రీనివాసులు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పట్టణంలోని లైసెన్స్‌డ్ టెక్నికల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లేఅవుట్ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఈనెల 23 వరకు సమయం ఉందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇళ్ల యజమానులు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటే, ఆ తరువాత అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. టెక్నికల్ సిబ్బంది సంఘం రాష్ట్ర కార్యదర్శి రాము మాట్లాడారు. అనంతరం సంఘం ముద్రించిన డైరీలను కమిషనర్ ఆవిష్కరించారు.

అయ్యప్ప ఆలయానికి పూజా సామగ్రి వితరణ

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నెలో నూతనంగా నిర్మించిన గుజరకుంట అయ్యప్ప స్వామి ఆలయానికి శుక్రవారం పూజా సామగ్రిని దాతలు అందజేశారు. గార్లదిన్నెకు చెందిన శ్రీనివాసులు గుప్తా, భార్య నర్మద రూ.28వేలు విలువచేసే పూజా సామగ్రిని కమిటీ వారికి అందజేశారు.

నీరుగారుతున్న లక్ష్యం!

☛ రహదారుల శుభ్రతకు ఎగనామం ☛ రూ.లక్షల విలువైన యంత్రాలు వృథా

నిరుపయోగంగా జేసీబీ

గుంతకల్లు, న్యూస్‌టుడే : పట్టణంలోని ప్రధాన రహదారులే కాకుండా కాలనీల్లోని రోడ్లు కూడా శుభ్రంగా చేసేందుకు ఉద్దేశించి కొనుగోలు చేసిన యంత్రాలను అధికారులు వినియోగించకుండా మూలనపడేశారు. గత తెదేపా ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద రోడ్ల పక్కనున్న మట్టిని, పిచ్చిమొక్కలను తొలగించడానికి జేసీబీలను, ప్రధాన రోడ్లను శుభ్రం చేసేందుకు స్వీపింగ్ యంత్రాలను రూ. 3 కోట్లు వ్యయం చేసి ఏడేళ్ల కిందట అందజేసింది. చిన్నపాటి మరమ్మతులు వస్తే చేయించడకుండా మూలనపడేయడంతో అవి చిలుంపట్టి పాడైపోతున్నాయి. దీనికి తోడు ఆయా యంత్రాలను నడపడానికి చోదకులు లేరని సాకులు అధికారులు కాలం గడుపుతున్నారు.

మట్టితో నిండుకుంటున్న రోడ్లు

వివిధ కాలనీల్లో రోడ్లకు ఇరువైపులా మట్టికుప్పలు దర్శనమిస్తున్నాయి. దీనికి తోడుగా ముళ్లపొదలు ఉండటంతో కాలనీల ప్రజలు అవస్థ పడుతున్నారు. వాహనాలు వెళ్లే సమయంలో రేగుతున్న దుమ్ముకారణంగా వాతావరణం కాలుష్యం అవుతోంది. ఇళ్లలోని వస్తువులు కూడా దుమ్ముతో నిండుకుంటున్నాయి. పట్టణంలోని అంజలినగర్, హనుమాన్‌నగర్, ఏకలవ్యనగర్, ఆదర్శనగర్, హంపయ్య కాలనీ, సిద్ధార్థనగర్, దోనిముక్కల కాలనీ, మొదినాబాదు, సంతోష్‌నగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ, పాతగుంతకల్లు తదితర కాలనీల్లోని రోడ్లకు ఇరువైపులా మట్టి పేరుకు పోయింది. అంతేకాకుండా కొన్ని కాలనీల్లోని రోడ్లను పిచ్చిమొక్కలు, కంపచెట్లు కప్పేస్తున్నాయి. వీటిని తొలగించడానికి రెండు మినీ జేసీబీలు, రెండు స్వీపింగ్ యంత్రాలు ఉన్నాయి. అవన్నీ మున్సిపల్ కార్యాలయ ఆవరణల, మండీబజారు నీటి ట్యాంకుల ఆవరణలో అధికారులు వృథా ఉంచారు.

సమస్య పరిష్కారానికి కృషి

వృథాగా ఉన్న స్వీపింగ్ యంత్రాలతో పాటు మినీ జేసీబీలను వినియోగంలోకి తెవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం యంత్రాలను కేటాయించిందే తప్పా వాటిని నడపడానికి అనుభవమున్న చోదకులను నియమించలేదు. మున్సిపాలిటీలో చోదకుల కొరత ఉంది. - హరికృష్ణ, ఏఈ

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులోని ఎస్ఎల్వీ థియేటర్ దగ్గర రవీంద్రనాథ్ ఠాగూర్ పురపాలక ప్రాథమిక పాఠశాల ప్రహరీ బయట పక్కన డ్రైనేజీ వద్ద కొందరు మూత్రవిసర్జన చేస్తున్నారు. - **రఘు**

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ముస్తాక్ అహ్మద్, శానిటేషన్ కార్యదర్శి, ఇన్‌ఛార్జి, నాలుగో డివిజన్**

– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

'గత ప్రమాదాలను మరవొద్దు'

గుంతకల్లు, న్యూస్‌టుడే: గతంలో జరిగిన ఆర్టీసీ బస్సులు, ఇతర వాహన ప్రమాదాలను గుర్తుంచుకుని, అలాంటివి జరగకుండా చూడాలని గుంతకల్లు మోటారు వాహనాల తనిఖీ అధికారి వెంకటరాజాబాబు అన్నారు. గుంతకల్లు ఆర్టీసీ డిపోలో శుక్రవారం రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో మంది ప్రయాణికులు చోదకులపై నమ్మకముంచి బస్సుల్లో ప్రయాణిస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా వారిని గమ్య స్థానాలకు చేర్చాలన్నారు. బస్సులు మంచి కండిషన్‌లో ఉండేవిధంగా సిబ్బంది మరమ్మతులు చేయాలన్నారు. డిపో మేనేజరు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వంతెన నిర్మాణాలు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి-నాగసముద్రం మధ్య వాగుల వద్ద పంచాయతీరాజ్ ఇంజినీర్లు వంతెనలను నిర్మిస్తున్నారు. పెద్దొడ్డి వద్ద రెండు వంతెనలను 6నెలల నుంచి నిర్మిస్తున్నారు. పనులు పూర్తి దశలో ఉన్నాయి. ఆయా పనులను వేగంగా చేయిస్తున్నారు. రెండు వంతెనలను రూ.40 లక్షలతో చేపట్టారు. వంతెనలు నిర్మిస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

తాడిపత్రి: తాడిపత్రి పట్టణంలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీఈ ప్రభాకర్‌రావు తెలిపారు. తాడిపత్రి పట్టణంలోని తేరన్నపల్లి విద్యుత్తు కేంద్రంలో మరమ్మతుల కారణంగా తాడిపత్రి పట్టణం, గ్రామీణం, యాడికి మండలంలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు.

ప్రతిభా పాటవ పోటీలు

విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు

తాడిపత్రి: తాడిపత్రిలోని ఎస్ఎస్ఎస్ ఎంఆర్ఎం పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చాటి మొదటి, రెండు, మూడో స్థానాల్లో నిలిచిన ఆయేషా కౌసర్, లక్ష్మి, కావ్యలకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

గుంతకల్లు : బహుమతులు అందుకున్న విద్యార్థులు

గుంతకల్లు: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఎస్ఎస్జీఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు వర్తమాన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు అఖిల్, నిసార్, చంద్రిక ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానాచార్యుడు వరప్రసాద్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రాజముద్రతో పాసుపుస్తకాలు

గార్లదిన్నె : అన్నదాతకు పాసు పుస్తకాన్ని పంపిణీ చేస్తున్న ఆర్డీవో కేశవనాయుడు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించి ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాలను ఆర్డీవో కేశవనాయుడు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కల్లూరు అగ్రహారం పొలంలో ఉన్న రీ సర్వే పూర్తి కావడంతో భూములకు సంబంధించి రైతులకు కొత్త పాసుపుస్తకాలు అందజేస్తున్నామన్నారు. అగ్రహారం పొలంలో ప్రభుత్వ, దేవాలయ భూములు కొందరు ఆక్రమించారని, వాటిపై విచారణ చేపట్టి ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి శర్మాస్ వలి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఈరమ్మ, రీసర్వే ఉప తహసీల్దార్ దివాకర్, రెవెన్యూ గ్రామ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

శింగనమల: మండల పరిధిలోని నాయనవారిపల్లి, బుక్కేపల్లి, కర్తనపర్తి గ్రామాల్లో శుక్రవారం గ్రామ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం చేపడుతున్న రీసర్వే అయిన గ్రామాల్లో కొత్త పట్టదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసినట్లు తహసీల్దార్ శేషారెడ్డి తెలిపారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో పట్టాదారు పాసు పుస్తకాలపై రాజముద్ర కలిగిన ప్రభుత్వ చిహ్నం ఉన్న వాటిని పంపిణీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం రీసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం చూపుతోందన్నారు. డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి, శింగనమల తెదేపా మండల కన్వీనర్ మారుతీనాయుడు, గుత్తా ఆదినారాయణ, సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు వెన్నెల, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రణాళిక అధికారిణి సుజాత హెచ్చరించారు. శుక్రవారం సామాజిక మాధ్యమాలలో ఆమె మాట్లాడుతూ పట్టణంలోని అంబేడ్కర్ కూడలి, పోలీస్ స్టేషన్, యల్లనూరు రోడ్డు కూడలిలో ఎక్కువగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా విగ్రహాల వద్ద ఎవరూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకూడదన్నారు. ఎవరికీ ఇబ్బంది లేని చోట ఏర్పాటు చేయాలనుకుంటే అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

డీఎస్పీ, సీఐలను సత్కరిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

పోలీసుల సేవల్ని వెలకట్టలేం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం గ్రామీణ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు ప్రవీణ్‌కుమార్, మనోహర్‌లకు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు దొడ్డప్ప, ఓబయ్య, ఎంపీపీ భర్త మోహన్ తదితరులు పోలీస్ అధికారులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీస్ అధికారుల సేవలను సంఘం నాయకులు కొనియాడారు. సమాజానికి వారందిస్తున్న సేవలు అమోఘమన్నారు.

సూచిక బోర్డు ఏర్పాటు చేయరూ!

తాడిపత్రి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో కడప వెళ్లే రహదారిపై సూచిక బోర్డు కూలిపోయింది. పట్టణంలోని నాలుగు రహదారుల కూడలి సమీపంలో బోర్డు కింద పడటంతో ప్రమాదకరంగా మారింది, ప్రయాణికులు వారికి బోర్డు ఎక్కడ అని పైకి చూస్తే కనబడని కిందకు చూడాల్సిన పరిస్థితి. సంబంధిత అధికారులు స్పందించి కూలిన బోర్డును మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

కంపచెట్లుంటే పశువైద్యం ఎలా?

పెద్దవడుగూరు మండలంలోని చిన్నవడుగూరు సచివాలయం వద్ద పాడి రైతుల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య పరికరం కంపచెట్ల మధ్యన నిరుపయోగంగా మారింది. రైతులు పాడి పశువులను తీసుకొస్తే వైద్యం ఎలా చేస్తారని స్థానిక ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని పాడి రైతులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, పెద్దవడుగూరు

మూలకు చేరిన చెత్త రిక్షా

శింగనమలలోని సచివాలయం వెనకాల చెత్త తరలించే రిక్షాలు వృథాగా ఉన్నాయి. పంచాయతీ పరిధిలో రెండు వాహనాలు ఉండటంతో చెత్త తరలింపు పారిశుద్ధ్య కార్మికులకు కష్టంగా మారింది. అధికారులు స్పందించి అదనంగా చెత్త తరలింపు వాహనాలు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, శింగనమల**

కదలని మురుగుతో ఇబ్బందులు

యాడికిలోని చింతవనం ఆంజనేయస్వామి ఆలయం ముందు మురుగు నిల్వతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు ముందుకు కదలని కారణంగా గత వారం రోజుల కిందట కాలువ మరమ్మతులను పంచాయతీ, ఆలయ కమిటీ సభ్యులు సంయుక్తంగా చేపట్టారు. దీంతో ఆలయానికి ఎదురుగా కాలువను తవ్వడంతో భక్తుల ఆలయ ప్రవేశం ఆగింది. స్వామి దర్శనం, లోపల దీపారాధన చేయలేకపోతున్నందుకు భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కాలువ పనులకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, యాడికి

న్యాయం చేయాలని మహిళ నిరసన

రోడ్డుపై నిరసన తెలుపుతున్న నాగవేణి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: వెంకటాపురం గ్రామానికి చెందిన దొంగల నరేష్ కుమార్‌రెడ్డి అప్పు కింద రూ.25 లక్షలు తీసుకుని మోసం చేశారని కొండ్రెడ్డి నాగవేణి ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం వెంకటాపురం ప్రధాన రహదారిపై పడుకుని నిరసన తెలిపారు. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు మూడేళ్ల కిందట బంగారం బ్యాంకులో తాకట్టుపెట్టి నరేష్‌కుమార్‌రెడ్డికి రూ.24 లక్షలు ఇచ్చానన్నారు. అసలు, వడ్డీ కట్టకుండా మూడేళ్లగా తనను మానసిక వేదనకు గురిచేశారన్నారు. డబ్బుల కోసం వెళితే చులకనగా మాట్లాడుతున్నారని వాపోయారు. డబ్బులు ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకోవడమే మిగిలి ఉందని, పోలీసులు నరేష్‌కుమార్ రెడ్డి తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని విన్నవించారు.

మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలిగా హేమలత

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పట్టణ భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా హేమలత నియమితులయ్యారు. ఈమెకు శుక్రవారం భాజపా పట్టణ అధ్యక్షుడు వెంకప్ప నియామకపత్రం ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో మహిళా మోర్చాను బలోపేతం చేస్తామన్నారు. అనంతరం ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నార్పల, న్యూస్‌టుడే: యల్లనూరు మండలం కేంద్రంలో వైకాపా నాయకుల దాడిలో గాయపడిన తెదేపా నాయకులు, కార్యకర్తలను తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు శుక్రవారం పరామర్శించారు. తొలుత విషయం తెలుసుకున్న ఆయన ఆసుపత్రికి వెళ్లి తెదేపా మండల అధ్యక్షుడు రామాజినేయులను కలిసి ఓదార్చారు. యల్లనూరు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'నాలుగు ఎకరాలు ఆక్రమించారు'

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: చెన్నంపల్లి గ్రామంలో మా తాత, ముత్తాలకు చెందిన నాలుగు ఎకరాల భూమిని వైకాపా నాయకుడు ఆక్రమించి, కంచె వేశాడని, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు నాగన్న, ఈశ్వరయ్య కోరారు. శుక్రవారం చెన్నంపల్లిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బాధితులు మాట్లాడుతూ.. పూర్వీకుల నుంచి సర్వేనంబరు 371-2లో 4 ఎకరాల వ్యవసాయ పొలం ఉందన్నారు. అయితే గత వైకాపా ప్రభుత్వంలో చెన్నంపల్లి గ్రామానికే చెందిన ఓ వైకాపా నాయకుడు ఆన్‌లైన్‌లో యజమాని పేరు తొలగించి వారి పేరుతో ఎక్కించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి తహసీల్దారు మహబూబ్ బాషా, సర్వేయర్ రఘునాథ్ అక్రమాలర్కులకు వత్తాలు పలికి దగ్గర ఉండి కంచె వేయించారన్నారు. ఈ విషయంపై తహసీల్దారు, కలెక్టరు, ఆర్డీవోకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ శాఖ అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

విద్యుదాఘాతంతో డ్రైవర్ దుర్మరణం

తాడిపత్రి: తాడిపత్రిలో విద్యుదాఘాతంతో టిప్పర్ డ్రైవర్ శివరాముడు(40) దుర్మరణం పాలయ్యాడు. కర్నూలు జిల్లా అవుకు మండల కేంద్రానికి చెందిన శివరాముడు టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం తాడిపత్రి శివారులో కడప రోడ్డులో టిప్పర్‌కు గ్రీసు వేయించడానికి ట్రాలీని పైకి ఎత్తాడు. ఆ సమయంలో 11 కేవీ విద్యుత్తు తీగలు ఉండటంతో ఒక్కసారిగా టిప్పర్‌కు విద్యుత్తు ప్రసారం కావడంతో డ్రైవర్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

గార్లదిన్నె: కనంపల్లి, తలగాచిపల్లి గ్రామ సమీపాల్లో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. కనంపల్లి గ్రామ సమీపంలో రెండు ఆటోలు ఢీకొనడంతో భీమప్ప గాయపడగా, కల్లూరు నుంచి అనంతపురం వైపు వస్తున్న రామకృష్ణ ద్విచక్రవాహనంపై వస్తుండగా ఆటో ఢీనడంతో గాయపడ్డాడు.

యానిమేటరు విషయంలో ఘర్షణ

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: వెంకటాంపల్లిలో పొదుపు సంఘాల యానిమేటరును తీసివేయాలని కోరుతూ కొన్ని నెలలుగా జరుగుతున్న వివాదంతో శుక్రవారం డీఆర్‌డీఏ అధికారులు గ్రామానికి వచ్చి విచారణ చేపట్టారు. ఆ శాఖ నుంచి వేణు, అబ్దుల్, ఓబులేసు, మల్లికార్జున గ్రామానికి వెళ్లి గ్రామసంఘానికి సంబంధించిన పలు దస్త్రాలను పరిశీలించారు. కాగా యానిమేటరు విషయంలో రెండువర్గాలకు చెందిన వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై ఆంజనేయులు శుక్రవారం ఇరువర్గాలను రమ్మన్నారు. తిరిగి ఇంటికి వెళ్లిన తర్వాత రాత్రి 9 గంటల సమయంలో గ్రామంలో యానిమేటరుకు పోటీపడిన వ్యక్తులు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఎస్సై ఆంజనేయులు సిబ్బందిని రంగంలోకి దింపి రెండువర్గాలను చెదరగొట్టి ప్రశాంతంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు.

రహదారి నిబంధనలు పాటించాలి

తాడిపత్రి: రహదారి నిబంధనలను తప్పక పాటించి, సురక్షిత ప్రయాణం చేయాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రాజగోపాల్, శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. చరవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాలు ఎక్కువగా జరిగి అవకాశాలు ఉన్నాయన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. అతివేగం కూడా ప్రమాదకరమన్నారు. చోదకులు తప్పనిసరిగా వాహన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

'చివరకు మిగిలేది హిందూ ధర్మమే'

సమ్మేళనంలో మాట్లాడుతున్న వీవీ బ్రహ్మం

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: ప్రపంచంలో చివరకు మిగిలేది హిందూ ధర్మమేనని తాడిపత్రి రమణ మహర్షి ఆశ్రమ ట్రస్టు అధ్యక్షుడు వీవీ బ్రహ్మం పేర్కొన్నారు. పెద్దపప్పూరులో శుక్రవారం ఆర్‌ఎస్‌ఎస్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మట్లాడారు. ప్రపంచంలో అత్యంత గొప్ప నాగరికత కలిగిన దేశం భారత దేశం అని అన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదివి అహింసను వదిలివేయాలని పిలుపునిచ్చారు. జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ నరేష్‌కుమార్‌రెడ్డి, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షుడు చందా చితంబరి, ఉపాధ్యక్షులు రుషింగప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నామని.. మీకేం కాదని!

అభాగ్యులకు అండగా.. సౌభాగ్య సింధు ఆశ్రమం

ఆశ్రమంలోని చిన్నారులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: అనాథ పిల్లలు కనిపిస్తే వెనకా ముందు ఆలోచించకుండా అక్కున చేర్చుకొని ఆశ్రయం కల్పిస్తున్నారు తాడిపత్రిలోని సౌభాగ్యసింధూ బాల కల్యాణ ఆశ్రమ నిర్వాహకులు. పట్టణంలో 1998లో అప్పటి ఉపాధ్యాయుడు రవీంద్ర కొంతమంది స్నేహితులతో కలిసి ఎలాంటి ఆశ్రయం లేని చిన్నారులకు సాయపడాలని తలిచారు. అనుకున్నదే తడువుగా స్నేహితులైన వేణుగోపాల్‌రావు, రాజేంద్రప్రసాద్, రామసుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యంలతో సౌభాగ్య సింధూ ట్రస్టును ఏర్పాటు చేశారు. స్నేహితులంతా తమ సంపాదనలో కొంత ట్రస్టుకు వినియోగిస్తూ చిన్నారులకు ఆశ్రయం కల్పించారు. అప్పటి నుంచి అద్దెభవనాల్లోనే ఆశ్రమాన్ని నడుపుతూ వందలాది మంది విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

దాతల కరుణతో నిర్విఘ్నంగా!

ప్రస్తుతం కొందరు దాతలు స్థలం ఇవ్వడమే కాకుండా నూతన భవనం నిర్మించి ఇచ్చారు. దీంతో పిల్లలకు అన్ని రకాల వసతులు సమకూరాయి. దాతలు అందించే సాయంతో విద్యార్థులకు భోజనం, పాఠశాలకు వెళ్లేందుకు వాహనం వంటివి సమకూరుస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం ఆశ్రమంలో 18 మంది విద్యార్థులు ఉన్నారు. 28 ఏళ్లుగా సుమారు 500 మందికి పైగానే ఇక్కడే ఆశ్రయం పొందారు. వారంతా ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని నిర్వాహకుడు రవీంద్ర సంతోషంగా చెబుతున్నారు.

ఏపీటీఎఫ్ కాలమానిని, డైరీల ఆవిష్కరణ

గార్లదిన్నె :ఏపీటీఎఫ్ కాలమానిని విడుదల చేస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మండల విద్యాశాఖాధికారులు తారా చంద్రానాయక్, వెంకటరమణ నాయక్ అన్నారు. మండల కేంద్రం గార్లదిన్నెలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం ఏపీటీఎఫ్ కాలమానిని ఎంఈవోల చేత ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు పర్వతయ్య, ప్రధాన కార్యదర్శి మహేష్‌కుమార్, కన్వీనర్లు వన్నప్ప, రంగనాయకులు, విమల, సలహాదారుడు నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు తిప్పేస్వామి తెలిపారు. శుక్రవారం సాయంతో ఏపీటీఎఫ్ నాయకులు బుక్కరాయసముద్రంలో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఎంఈవోలు నవీద, లింగానాయక్ చేతుల మీదుగా నూతన కాలమానిని, డైరీ ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ ప్రతినిధులు శ్రీనివాసులుపాల్గొన్నారు.

నార్పల: నార్పలలోని మండల వనరుల కేంద్రంలో శుక్రవారం ఏపీటీఎఫ్ నాయకులు నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 కృష్ణయ్య, ఎంఈఓ-2 నారపరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, ఉపాధ్యక్షుడు నాగేంద్ర, మాజీ ఏపీటీఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

అనంతపురం
• అనంతపురం • రాప్తాడు

నేడు దివ్యాంగుల సమ్మేళనం

అనంత సాంస్కృతికం: నగరంలోని జడ్పీ ఎదురు సాయికృష్ణ గీతామందిరంలో శనివారం ఉదయం 10గంటలకు దివ్యాంగుల సమ్మేళనం జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గీతా మందిరం సమీపాన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దివ్యాంగులతో ర్యాలీ అనంతరం సమావేశానికి అనంత ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా డీఎంహెచ్‌ఓ డా. ఈబీ దేవి, ఆత్మీయ అతిథులుగా కొత్త ఢిల్లీ ఐడీఈఏ వ్యవస్థాపకుడు డా. ఐతా మల్లికార్జున, అక్షయ మ్యాక్ సొసైటీ ఛైర్మన్ పరుచూరి రమేశ్‌బాబు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ సక్షమ్ సంఘటనా కార్యదర్శి కృష్ణమోహన్, ముఖ్య వక్తగా ఏపీ ఆర్ఎస్ఎస్ ప్రాంత సంపర్క్ ప్రముఖ్ అలూరు రామచంద్ర హాజరు అవుతున్నారని తెలిపారు.

కాలమానిని ఆవిష్కరణ

ఆవిష్కరిస్తున్న ఎస్కేయూలోని కురుబ ఉద్యోగుల సంఘం నాయకులు

ఎస్కేయూ: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కురుబ ఉద్యోగులసంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఎస్కేయూలోని సైన్స్ సెమినార్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఆచార్య రామగోపాల్, సహాయరిజిస్ట్రార్ మద్దిలేటి ఆవిష్కరించారు. బోధనేతర ఉద్యోగుల సంఘం నాగముణీంద్ర, ఈశ్వరయ్య, శంకర, సూర్యనారాయణ, రామాంజనేయులు, కేశవ, శేషప్ప, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

4న దత్తాత్రేయ మందిరంలో ధార్మిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: నగరంలోని పాతూరు శృంగేరి మఠం దత్తాత్రేయ దేవాలయంలో ఈనెల 4న రుద్రాభిషేకం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. శ్రీ శంకర విజయ పరంపర సభ్యులతో జరిగే ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 8గంటలకు విఘ్నేశ్వర పూజతో ప్రారంభమవుతుందన్నారు. ఈ ఉత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే: గౌరి : అఖండ-2, గాయత్రి : ఈషా, సైకో సిద్ధార్థ, మార్క్, గౌతమి : పతంగ్, నీలిమ, తేజస్విని : అవతార్ ఫైర్ అండ్ యాష్, ద్రోణ్ : 45, శంబాల, తరుణి : ఛాంపియన్, శివనీర్, మదం, ఎస్వీ సినిమా : ధురంధర్, శాంతి : ఛాంపియన్, సుధ : దండోరా.

అర్హత ప్రామాణికంగా సంక్షేమం!

ఏకీకృత కుటుంబ సర్వే ఆరంభం

అనంతపురం ఆదిమూర్తినగర్‌లో సర్వే నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బంది

1. కుటుంబ ఐడీ, కుటుంబంలోని సభ్యుల జాబితా, ఈకేవైసీ, వ్యక్తిగత సర్వే
2. ప్రాథమిక ప్రొఫైల్‌లో రుజువులు, జాబితాలు, ఓటరు ఐడీ, పాస్‌పోర్ట్, రేషన్ కార్డు, మ్యారేజ్ ధ్రువపత్రాలు, కళాశాల ఐడీలు
3. సామాజిక ప్రొఫైల్ నమోదు
4. విద్య నైపుణ్యం
5. ఉద్యోగం, జీవనోపాధి
6. ఆదాయ వివరాలు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ ఫలాలకు దూరం కాకూడదు. ప్రతి కుటుంబ వివరాలు పక్కాగా క్రోడీకరిస్తున్నారు. గతంలో పలు కారణాలతో అర్హత ఉన్నవారు సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారు. ఒక్కో పథకానికి ఓ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్వే చేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. హడావుడిగా అప్పటికప్పుడు చేపట్టిన చర్యలతో అర్హులైన కొందరు పలు కాల కారణాలతో అందుబాటులో లేకపోవడం, అవగాహన లేకపోవడంతో పథకం చేరువ కాలేకపోయింది. పథకాలు చేరువ కావడం అనంతరం తెలుసుకున్నా ప్రయోజనం లేకుండా పోతోంది. ఈనేపథ్యంలో 'ఏకీకృత కుటుంబ సర్వే' పేరుతో సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. పథకం ఉద్దేశం, ప్రయోజనం తెలియక కొందరు సచివాలయ సిబ్బందికి సహకరించకుండా ఉండటంతో రాబోవు రోజుల్లో ఇబ్బంది పడే అవకాశం ఉంది.

తొమ్మిదేళ్ల తర్వాత సర్వే

గతంలో ఎప్పుడో సర్వే జరగడంతో పూర్తి స్థాయిలో కొందరి వివరాలు అప్‌డేట్ కావడం లేదు. తెదేపా హయాంలో 2016లో సర్వే చేయగా వాటినే ప్రామాణికంగా తీసుకొని వైకాపా హయాంలో పథకాలు అమలు చేస్తూ వచ్చారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్, కుటుంబ వివరాలన్నీ ప్రస్తుతం చేస్తున్న సర్వేలో వివరాలన్నీ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే యాప్‌లో అనుసంధానం చేయడంతో వివరాలన్నీ నమోదు అవుతాయి. ఆయా సచివాలయాల పరిధిలోని ఉద్యోగులు వారికి కేటాయించిన నివాసాలకు వెళ్లి కుటుంబ ఆర్థిక, సామాజిక, అర్హత, ఉద్యోగ వివరాలన్నీ క్రోడీకరిస్తున్నారు.

ప్రాంతం:	అనంత నగరం
మొత్తం సచివాలయాలు:	74
అంశం:	ఏకీకృత సర్వే
సర్వేలో పాల్గొంటున్న సచివాలయ సిబ్బంది:	564
సర్వే ప్రారంభించిన వారు:	512
నగర జనాభా:	3.64 లక్షలు
మొత్తం నివాసాలు:	81,953
ఇప్పటిదాకా సర్వే పూర్తి అయిన నివాసాలు:	347
ఇంకా సర్వే చేయాల్సినవి:	81,606
గడువు:	12.1.2026

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అధికారులు, కార్పొరేటర్లు

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలోని రాంనగర్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పలు ప్రాంతాలకు ఏడేళ్లుగా ఉన్న రోడ్డు, మురుగు సమస్యలకు రూ.1.25కోట్లు వెచ్చించి పరిష్కారం చూపుతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని రాంనగర్‌లోని సీసీ రోడ్డు, మురుగు కాలవ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఏడేళ్లుగా సమస్య ఉందని ప్రజలు చెబుతున్నా తెదేపా సానుభూతి పరులు ఎక్కువగా ఉన్నారనే ఉద్దేశంతోనే పనులు చేయకుండా వైకాపా పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఇప్పటికే నగరంలో రూ.130 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రెవెన్యూలో వేగంగా దస్త్రాల పరిష్కారం

వీఆర్‌ఓ, డిజిటల్ సహాయకులతో కలెక్టర్

వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్, డీఆర్‌ఓ మాలోల

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో సమస్యలు, దస్త్రాలు పేరుకుపోవడానికి క్షేత్ర స్థాయి సిబ్బంది అశ్రద్ధ, నిర్లక్ష్యమే కారణమని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. ఇక నుంచి దస్త్రాల పరిష్కారానికి నిర్దేశిత గడువు విధిస్తున్నాం. ఈలోపు పరిష్కరించకపోతే శాఖపరమైన చర్య ఉంటుందని హెచ్చరించారు. శుక్రవారం తన కార్యాలయం నుంచి డీఆర్‌ఓ మాలోలతో కలిసి వీఆర్‌ఓ, డిజిటల్ సహాయకులతో దస్త్రాల సమీక్ష నిర్వహించారు. అంతకుముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నిర్వహించిన వీసీకి కలెక్టర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఆ తర్వాత జిల్లా, క్షేత్ర అధికారులతో మాట్లాడారు. క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరు, పర్యవేక్షణ ప్రక్రియను నేరుగా చూడాలని అక్కడే ఉన్న డీఆర్‌ఓకు కలెక్టర్ సూచించారు. దిశానిర్దేశం చేయాలన్నారు. రైల్వే అండర్ పాస్, లెవల్ క్రాసింగ్ వంటి పనుల్లో వేగం పెంచాలని సూచించారు.

క్విజ్ పోటీలు.. భవిష్యత్తుకు బాటలు

పొట్టిశ్రీరాములు నగరపాలకసంస్థ పాఠశాలలో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

కేశవరెడ్డి పాఠశాలలో బహుమతులు అందుకుంటూ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించడానికి క్విజ్ పోటీలు బాటలు వేస్తాయని పలువురు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం పలు పాఠశాలల్లో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా జనరల్ నాలెడ్జ్, వర్తమాన అంశాలపై క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

విజేతలు వీరే: పొట్టి శ్రీరాములు నగరపాలకసంస్థ పాఠశాలలో జరిగిన పోటీల్లో 8వ తరగతి విద్యార్థి ఎస్.విజ్ఞాన్ ప్రథమ, 9వ తరగతి విద్యార్థి వి.బాలు ద్వితీయ, 8వ తరగతి విద్యార్థి తరుణ్‌తేజ తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి బహుమతులు అందజేశారు.

● కేశవరెడ్డి పాఠశాలలో జరిగిన పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు మేఘన ప్రథమ, రిషిత నందు ద్వితీయ, శ్రీజా రెడ్డి తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు వైస్ ప్రిన్సిపల్ రవీంద్రనాయక్ బహుమతులు అందజేశారు.

వారంలోగా నక్ష మొదటి దశ పూర్తి చేయాలి

అవగాహన కల్పిస్తున్న కమిషనరు బాలస్వామి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలోని ఆస్తుల నిర్ధరణ, ఆన్‌లైన్‌లో అనుసంధాన ప్రక్రియ నక్ష ద్వారా వారం లోగా మొదటి దశను పూర్తి చేసే విధులు అందుతాయని కమిషనరు బాలస్వామి పేర్కొన్నారు. శుక్రవారం నగరపాలక కౌన్సిల్ హాల్లో నగరంలోని వార్డు ప్లానర్లు, రెవెన్యూ అధికారులకు నక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో 62వేల వరకు నివాసాలు ఉండగా కేవలం 5500 ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందన్నారు. ఆ ప్రక్రియను వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి దాకా 16 మంది మొదటి దశను వంద శాతం పూర్తి చేశారని మరో 25 సచివాలయాల్లో వివరాలను నమోదు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఓలు లక్ష్మీదేవి, దేవశంకర్, టీపీఎస్ దుర్గాంజలి పాల్గొన్నారు.

విజయవాడలో అవార్డు అందుకున్న పీవీకేకే ఐటీ ఐసీటీ అకాడమీ స్టేట్ ప్రోగ్రాం అధికారిని వహిదా

పీవీకేకేకు పురస్కారం

రుద్రంపేట, న్యూస్‌టుడే: విజయవాడలో నిర్వహించిన బ్రిడ్జ్-25, జాతీయ స్థాయిలో ఐబీఎం స్కిల్స్ బిల్డ్ ప్రోగ్రామ్ ఐసీటీ అకాడమీ సహకారంతో నిర్వహించిన పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలకు పురస్కారం లభించింది. కళాశాల ప్రతినిధిగా హాజరైన ఐసీటీ అకాడమీ స్టేట్ ప్రోగ్రామ్ అధికారిని వహిదా.. ఏపీ స్టేట్ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ మధు మూర్తి, ఐసీటీ అకాడమీ సీఈఓ శ్రీకాంత్, స్టేట్ హెడ్ దినకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస అవార్డు అందుకున్నట్లు తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఛైర్మన్ పల్లె కృష్ణ కిశోర్ రెడ్డి ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ రమేశ్‌బాబు పాల్గొన్నారు.

చిత్రాన్నంతో సరిపెడుతున్నారు!

చిన్నారులకు వడ్డిస్తున్న చిత్రాన్నం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: చిన్నారులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించింది. చౌక దుకాణాల ద్వారా బియ్యం, బ్యాళ్లు, నూనె తదితర సామగ్రిని అందిస్తోంది. అయితే కొద్ది నెలలుగా ప్రభుత్వం నుంచి సరైన సరకులు అందక అంగన్వాడీ సిబ్బంది తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. సర్వర్ సమస్యల కారణంగా సరిగా రేషన్ సరకులు అందడం లేదంటూ నాలుగు నెలలుగా వారు సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రాలను అందజేస్తున్నా ఎలాంటి స్పందన రావడం లేదని తెలిపారు. మండల వ్యాప్తంగా 47 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1260మంది చిన్నారులు, 198 మంది బాలింతలు ఉన్నారు. దీంతో చిత్రాన్నాలతో సరిపెడుతున్నారు. పలువురు తల్లి దండ్రులు సిబ్బందిని నిలదీస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

శివకోటి ఆలయంలో సత్యనారాయణ వ్రతం

వ్రతం నిర్వహణలో అర్చక బృందం

అనంత సాంస్కృతికం: నగరంలోని బెంగళూరు రోడ్డు శివకోటి ఆలయంలో పుష్య శుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని శుక్రవారం రాత్రి సత్యనారాయణస్వామి వ్రతం నేత్రపర్వంగా జరిగింది. ఆలయ ప్రధాన గురువు అప్పాస్వామి ఆధ్వర్యంలో అర్చక బృందం చేసిన వేదమంత్రోచ్చారణ మైకుల ద్వారా హోరెత్తించింది. ఈ సందర్భంగా మూలమూర్తికి చేసిన ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక అభిషేకాది పూజలు జరిగాయి.

రోడ్డుపై మహిళ నిరసన

బుక్కరాయసముద్రం: వెంకటాపురం గ్రామానికి చెందిన దొంగల నరేష్‌కుమార్‌రెడ్డి అప్పు కింద రూ. 25 లక్షలు తీసుకుని మోసం చేశారని కొండ్రెడ్డి నాగవేణి ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం వెంకటాపురం ప్రధాన రహదారిపై పడుకుని నిరసన తెలిపారు. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు మూడేళ్ల కిందట బంగారం బ్యాంకులో తాకట్టుపెట్టి నరేష్‌కుమార్‌రెడ్డికి రూ. 24 లక్షలు ఇచ్చానన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.15 లక్షల సాయం

రాప్తాడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 31వ తేదీ రాప్తాడు మండలం హార్మోనిసిటీలో ప్రత్యేక ఈవెంట్ నిర్వహించారు. అనంతపురానికి చెందిన దూదేకుల షౌకత్ అలీఖాన్ కార్బన్ హార్మోనిసిటీ ప్రాంగణంలో విద్యుత్తు పనుల కోసం నియమించారు. షౌకత్ బుధవారం రోజు రాత్రి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. దీనితో న్యాయం చేయాలని హార్మోనిసిటీ ముందు మృతుడి బంధువులు నిరసన తెలియజేయగా స్పందించిన మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ రవికుమార్ వారి మృతుడి బంధువులకు రూ. 15 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు.

కళాశాలకు పురస్కారాలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: నగరశివారులోని ఆలమూరు రోడ్డులో ఉన్న ఎస్ఎస్ఎల్ మహిళా డిగ్రీ కళాశాలకు ఐసీటీ అకాడమి విజయవాడలో పలు అవార్డులు అందజేసింది. మోస్ట్ ఎంగేజ్డ్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ది ఇయర్, ఐబీఎమ్ స్కిల్‌బిల్డింగ్ అవార్డు, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం అవార్డు, బెస్ట్‌కోఆర్డినేటర్ అవార్డు ఆ కళాశాలకు దక్కినట్లు ఏజీఎం వెంకటరెడ్డి తెలిపారు.

అవార్డులు అందుకుంటున్న కళాశాల యాజమాన్యం

పొంచి ఉన్న ప్రమాదం

రుద్రంపేట పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి-44లో మురుగు ప్రవహించేందుకు నిర్మించిన డ్రైనేజీ కాలువ ప్రమాదకరంగా మారింది. రహదారికి సమీపంలో డ్రైనేజీ కాలువ వద్ద ప్రమాదకర హెచ్చరిక బోర్డు లేకపోవడంతో వేగంగా ప్రయాణించే వాహనాలు ప్రమాదం బారిన పడుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని చోదకులు, ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, రుద్రంపేట

కంకర దారిలో ప్రయాణం ఎలా?

44వ జాతీయ రహదారి అనంతపురం నుంచి అయ్యవారిపల్లికి వెళ్లే దారి అధ్వానంగా తయారైంది. కొన్ని ఏళ్ల క్రితం నిర్మించిన తారు రోడ్డు పూర్తిగా రూపు కోల్పోయి మట్టి రోడ్డుగా మారింది. గుంతలు పడి దుస్థితికి చేరడంతో ప్రయాణానికి చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, రాప్తాడు

షార్ట్ ఫిలిం ఫెస్టివల్ 2026 పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్

సమాజానికి స్ఫూర్తినివ్వాలి

కమలానగర్, న్యూస్‌టుడే : నేటి సమాజంలో నిర్మిస్తున్న లఘు చిత్రాలు సమాజానికి స్ఫూర్తినిచ్చేలా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. అనంతపురం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు రషీద్ భాష ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ చేతుల మీదుగా షార్ట్ ఫిలిం ఫెస్టివల్ 2026 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రషీద్ భాష మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న లఘు చిత్రాల దర్శకులు మంచి చిత్రాలను జనవరి 20లోపు సొసైటీ కార్యాలయానికి తమ వివరాలను అందించాలని 27 నుంచి వాటిని పరిశీలించి 31న అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు.

పాఠశాల ఉంది.. ఉపాధ్యాయులు లేరు

డీఈవోకి వినతి పత్రం సమర్పిస్తున్న ఎస్.మల్లాపురం గ్రామస్థులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: మా గ్రామంలో పాఠశాల ఉంది. కానీ ఉపాధ్యాయులు లేరు. పిల్లలు బడికి వెళ్లినా పాఠాలు చెప్పేవారు లేరు. ఉపాధ్యాయుడిని నియమించాలని మల్లాపురం గ్రామస్థులు విద్యాశాఖాధికారులను కోరారు. కుందుర్పి మండలం ఎస్.మల్లాపురం గ్రామస్థులు శుక్రవారం డీఈవో ప్రసాద్‌బాబుని కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నారు. ఒక ఉపాధ్యాయుడు, ఒక ఎంటీఎస్ ఉపాధ్యాయుడు ఉన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయుడు సెలవులో ఉన్నారు. ఎంటీఎస్ ప్రాతిపదికన పని చేస్తున్న ఉపాధ్యాయుడు తరచూ విధులకు గైర్హాజరవుతున్నారని విమర్శించారు. ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేకపోవడంతో పిల్లలకు బడికి వెళ్లినా ప్రయోజనం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ బాలాజీ, గోపాల్‌నాయక్, హనుమంతరాయుడు, దేవేంద్ర, చంద్రశేఖర్, రమేష్, భరత్, బాలు పాల్గొన్నారు.

వివాహానికి నిత్యావసరాలు

కమలానగర్, న్యూస్‌టుడే : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఛైర్ పర్సన్ నిర్మల మురళి చేతుల మీదగా ఓ ముస్లిం యువతి వివాహానికి రూ.10 వేలు విలువ చేసే నిత్యావసర సరకులు అందించారు. అవసరంలోను, ఆపదలోను ఉన్న పేదలకు వీలున్న ప్రతి ఒక్కరూ సాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో మరింత సాయం చేయటానికి కృషి చేస్తామని తెలిపారు.

ఏపీఎన్జీవో జిల్లా శాఖ తరఫున నామినేషన్

రుద్రంపేట: ఏపీ ఎన్జీవోశాఖ అనంతపురం జిల్లా తరఫున ప్యానల్, అధ్యక్ష పదవికి జె.మాధవ నామినేషన్‌కు వేయనున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఆర్ట్స్ కళాశాల నుంచి ర్యాలీగా వెళ్లి ఏపీ ఎన్జీవో భవనంలో నామినేషన్ ఉంటుందని మద్దతుదారులు తరలి రావాలని ఆయన కోరారు.

వైభవంగా వాసవీ మాత పూజోత్సవం

అనంత సాంస్కృతికం: నగరంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవీమాత అంబలం పూజోత్సవం శోభాయమానంగా జరిగింది. పలువురు దీక్షలు చేట్టారు. శుక్రవారం అరటి అంబంలో దేవతామూర్తులను కొలువుదీర్చి పంచామృతాభిషేకంతో ఉత్సవం నిర్వహించారు. దీక్షాసమితి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులుశెట్టి, అరుణ్ కుమార్, నిచ్చెనమెట్ల బాలాజీ, కృష్ణకుమార్, వాసవీ భజనమండలి అధ్యక్షుడు శ్రీధర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు సత్యవెంకట నారాయణగుప్త, ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చల్లా కృష్ణ రంగయ్య, రత్నం, నాగరాజు పాల్గొన్నారు.

పూజోత్సవంలో ఆర్యవైశ్యులు

అలంకరణలో దేవతామూర్తులు

భక్తిశ్రద్ధలతో లలిత నామస్మరణం

అనంత సాంస్కృతికం: స్థానిక లక్ష్మీనగర్ కోదండరామాలయంలో శుక్రవారం శ్రీలలిత పరమేశ్వరీదేవి కోటి కుంకుమార్చన వైభవంగా జరిగింది. నెల్లూరు జిల్లా పెంచలకోన మణిద్వీప మహా సంస్థానం వ్యవస్థాపకురాలు విజయేశ్వరి దేవి మాత ఆదేశాల మేరకు లలితా సహస్రనామ కోటి కుంకుమార్చన నిర్వహించారు. వెయ్యి నామాల బీజాక్షరాలతో శాస్త్రోక్తంగా జరిపారు. లక్ష్మీనగర్ కోదండ రామాలయం, మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమం అనంతపురం శాఖ సంయుక్త నిర్వహణలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్సై బలరాం, కిషోర్ స్వామి ఆశ్రమం నిర్వాహకురాలు ఆర్వేటి శ్యామల, ప్రమోద్ స్వామి పర్యవేక్షించారు. శ్యామల మాట్లాడుతూ పాల్గొన్న ప్రతి వ్యక్తితో వెయ్యి చొప్పున బీజాక్షరాలు పలికించామని, ఇప్పటివరకు 24లక్షల పైగా అమ్మవారి నామస్మరణ చేశామన్నారు. కోటి కుంకుమార్చన నిర్వహించాలనే లక్ష్యమని తెలిపారు.

కుంకుమార్చనలో భక్తులు

ఆలయ నిర్వహణపై శ్రద్ధ ఏదీ?


కొండపై దెబ్బతిన్న శంఖం, నామాలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని వై. కొత్తపల్లి సమీపంలో కొండపై ఉన్న శ్రీ మలహోబుళ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధమైంది. శ్రీ కృష్ణ దేవరాయలు నిర్మించిన ఈ ఆలయానికి ఎంతో ప్రత్యేకత ఉంది. అన్నీ వసతులు కల్పిస్తే భక్తుల సంఖ్య పెరిగి ఆలయానికి ఆదాయం పెరుగుతుంది. అయితే ఆలయ నిర్వహణ చేపట్టడంలో అధికారులు విఫలమవుతున్నారు. నిర్వహణ లోపంతో ఆలయ గోపురానికి ఉన్న విగ్రహాలకు రంగులు పోయి నెర్రలిచ్చాయి. పలు విగ్రహాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న విగ్రహాలను మరమ్మతులు చేయడం లేదా కొత్తవి వేయడం ఖర్చుతో కూడుకున్నది. ఏటా నిర్వహణ చేపడితే ఖర్చు పూర్తిగా తగ్గుతుంది. ఆలయ సమీపంలోని కొండపై ఏర్పాటు చేసిన శంఖు చక్ర నామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ విషయంపై ఈవో దేవదాసుని వివరణ కోరగా త్వరలోనే రానున్న బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని పూర్తిగా మరమ్మతులు చేస్తామని తెలిపారు.

In the Court of the Prl. Senior Civil Judge, Anantapuramu.
E.P. 56/2023 in O.S. No: 740/2017

Between:
ఎలిందల గోవిందరెడ్డి, S/o ఇ.చిన్న కుళ్ళాయప్ప, R/o నరసనాయనికుంట గ్రామం, అనంతపురం రూరల్ మండలం మరియు జిల్లా ..**Decree Holder**
మరియు
తాండా ఆంజనేయులు, S/o టి.దాదా నాయక్, ఉద్యోగి, నరసనాయనికుంట గ్రామం, అనంతపురం రూరల్ మండలం మరియు జిల్లా. (బీసీ వెల్ఫేర్ ఆఫీస్ కదిరి నందు హాస్టల్ వార్డెన్) ..**Judgement Debtor**

వేలం ప్రకటన
అర్జీదారుడు E.P. మొత్తము డబ్బులు రాబట్టుకొనుటకు J.Dr. కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచినవారు 20-1-2026వ తేదీన ఉదయం 10.30 గంలకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు
అనంతపురం రెవెన్యూ డివిజన్, సబ్ రెవెన్యూ డివిజన్‌కు చెందిన గొట్కూర్ గ్రామ రెవెన్యూ మరియు పంచాయతీకి చెందిన పొలం.

బాబు	సర్వే నెంబర్	విస్తీర్ణం
Govt. Dry	315-2	ఎ. 9.90 సెంట్లు
	312	ఎ. 25.94 సెంట్ల పైకి ఎ. 17.92

సెంట్ల పైకి ఎ. 7.50 సెంట్ల పైకి ఎ. 3.00, హెక్టార్లు: 1.215 లో గల
1వ ఐటం: ఎ.1.42 సెంట్ల భూమికి సంబంధించిన సరిహద్దులు: **తూర్పు:** కొడిదెల వెంకట రాముడు భూమి, **పడమర:** సుభాష్ చంద్రబోస్ భూమి, **ఉత్తరం:** ఇదే సర్వే నంబరులో మిగిలిన అమ్మగా మిగిలిన భూమి, **దక్షిణం:** శ్రీరాములు భూమి.
2వ ఐటం: పై షెడ్యూల్‌కే చెందిన ఎ. 1.58 సెంట్లకు సంబంధించిన సరిహద్దులు: **తూర్పు:** కొడిదెల వెంకటరాముడు భూమి, **పడమర:** సుభాష్ చంద్రబోస్ భూమి, **ఉత్తరం:** కొండ (గుట్ట), **దక్షిణం:** తాండా రామా నాయక్ సొంత భూమి (దానంగా వచ్చిన భూమి).
EP Amount: Rs. 11,93,202/-, **D.Hr. Value:** Rs. 8,00,000/-, **Market Value:** Rs. 9,00,000/-, **Ameena Value:** Rs. 18,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఎన్.పి.శ్రీనివాసులు, అడ్వకేట్, అనంతపురం.
సెల్ నెం. 9440753607

(c) eenadu

చంద్రగిరి మండలంలోని కొత్తశానంబట్ల గ్రామంలో శుక్రవారం పశువుల పండుగ ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచే కాక తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి 200కి పైగా కోడెగిత్తలను తీసుకొచ్చారు. తిలకించేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. పశువుల కొమ్ములకు కట్టిన పలకలను చేజిక్కించుకునేందుకు యువత పోటీపడ్డారు. తీవ్రగాయాలకు గురైన వారిని 108లో రుయాకు తరలించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడంతో కొందరిపై కేసు నమోదు చేశారు. **- న్యూస్‌టుడే, చంద్రగిరి**

ఎస్పీడీసీఎల్‌లో ఇంజినీర్లకు ఉద్యోగోన్నతి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఎస్పీడీసీఎల్‌కు చెందిన ముగ్గురు ఇంజినీర్లకు కోర్టు ఆదేశాల మేరకు తాత్కాలికంగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కంపెనీ సీఎండీ ఎల్.శివశంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి ఆపరేషన్ ఎస్ఈగా ఉన్న ఎం.కృష్ణారెడ్డికి అదే విభాగం చీఫ్ జనరల్ మేనేజరు (సీఈ)గా ఉద్యోగోన్నతి కల్పించారు. శ్రీసత్యసాయి జిల్లా ఆపరేషన్ ఎస్ఈ కె.సంపత్‌కుమార్‌కు సీఈ హోదాలో ప్రణాళికతో పాటు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో చీఫ్ జనరల్ మేనేజరుగా, ఎంఆర్‌టీ విభాగం ఈఈ పి.రవికుమార్‌కు అసెస్‌మెంట్ ఎస్ఈగా కార్పొరేట్ కార్యాలయంలో నియమించారు.

ఈనాడు అన్నమయ్య

శనివారం జనవరి 3, 2026 5

కార్గో.. ఆదాయం పరుగో... పరుగు

పీలేరు, న్యూస్‌టుడే: ప్రజా రవాణాశాఖకు అనుబంధంగా నడుస్తున్న కార్గో సరకుల రవాణాతో అన్నమయ్య జిల్లాలోని ఐదు డిపోల ద్వారా గతేడు ఏప్రిల్ నుంచి డిసెంబరు చివరి వరకు రూ.3,38,30,043 ఆదాయం వచ్చింది. ఏప్రిల్ 2024 నుంచి 30 డిసెంబరు 2024 వరకు కార్గో ఆదాయం రూ.2,95,74,278 ఉండగా 2025 డిసెంబరు వరకు రూ.3,38,30,043 వచ్చి అదనంగా రూ.42,55,765 పెరిగి 114.39 శాతం ఆదాయం తెచ్చినట్లు అయింది. గత డిసెంబరు నెలకు పరిశీలిస్తే జిల్లాలోని డిపోల నుంచి కార్గో ఆదాయం రూ.36,09,460 వచ్చింది. మదనపల్లె జిల్లా ఏర్పాటైనందున వచ్చే నెల నుంచి జిల్లాలో రాజంపేట వైఎస్సార్ కడప జిల్లాలో కలిసినందున కొత్తగా మదనపల్లె జిల్లాలో పుంగనూరు డిపోతో పాటు మదనపల్లె-1, మదనపల్లె-2, పీలేరు, రాయచోటి డిపోలుంటాయి. రాజంపేట కన్నా పుంగనూరు డిపో నుంచి కార్గో ఆదాయం ఎక్కువగా ఉంటున్నందున ఆదాయం పెరిగే అవకాశం ఉంది.

20 వరకు మాసోత్సవాలు

గత నెల 19 నుంచి జనవరి 20 తేదీ వరకు ఆర్టీసీ కార్గో కార్యాలయాల్లో డోర్ డెలివరీ మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గత నెల 19 నుంచి 31వ తేదీ వరకు అన్నమయ్య జిల్లాలోని ఐదు డిపోల్లో డోర్ డెలివరీలు 3,344 చేయాల్సి ఉండగా 1,879 పార్శిళ్లు బుక్ చేశారు. ఇందులో కూడా మదనపల్లె-1 డిపో 715కు 739, మదనపల్లె-2 660కి 629, పీలేరు 660కి 203, రాజంపేట 539కి 119, రాయచోటి 770కి 189 పార్శిళ్లు బుక్ చేశారు. డోర్ డెలివరీల సంఖ్య లక్ష్యం మేరకు సాధించాలని సిబ్బందికి ఆదేశించినట్లు కార్గో జిల్లా అధికారి శరత్‌బాబు తెలిపారు.

మదనపల్లె బస్సు.. రాబడిలో ఉషస్సు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆర్టీసీ ఒకటో డిపో ఉత్తమ సేవలతో ఆదర్శంగా నిలిచిందని జిల్లా ప్రజా రవాణాధికారి పి.రాము పేర్కొన్నారు. డీఎం ఎం.వి.రమణారెడ్డిని అభినందించారు. గతేడాది జిల్లాలో అధిక ఆదాయం సాధించినట్లు చెప్పారు. సిబ్బంది, పర్యవేక్షకుల ఐక్యంగా పని చేయాలన్నారు. కొత్త ఏడాదిలో హార్సిలీహిల్స్‌కు 24 సర్వీసులు నడపడంతో రూ.3,87,146, పుణ్యక్షేత్రం పల్లె యాత్రికులకు ఆరు బస్సులు తిప్పడంతో రూ.1,43,477 ఆదాయం వచ్చిందన్నారు.

డీఎం రమణారెడ్డికి పూల మొక్క అందజేస్తున్న డీపీటీవో రాము

అవే తప్పులు.. తప్పని తిప్పలు

- చాలాచోట్ల నిలదీసిన రైతులు
- పాసు పుస్తకాల పంపిణీలో గందరగోళం

■ సంబేపల్లి మండలం రౌతుకుంట గ్రామ సభలో 150 పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయగా 30 వరకు వివిధ రూపాల్లో తప్పులు దొర్లినట్లు రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. జాయింట్ ఎల్పీఎం సమస్యతో పాటు చనిపోయిన వారి పేరిట పుస్తకాలు జారీ అయ్యాయి. వారసుల పేరిట మ్యుటేషన్ చేయకపోవడంతో సమస్య తలెత్తింది. చనిపోయిన వారి పేరుతో వచ్చిన పుస్తకాల జారీకి సాంకేతిక సమస్యల కారణంగా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్య కిందే చాలా వరకు పంపిణీ ఆగిపోయింది. **ఈనాడు, అన్నమయ్య**

మదనపల్లె: అంకిశెట్టిపల్లిలో పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ చేస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా

■ ములకలచెరువు మండలం వేపూరికోటకు చెందిన కృష్ణారెడ్డికి 2.10 ఎకరాలుండగా పాసు పుస్తకంలో 10 సెంట్ల విస్తీర్ణం భూమి మాత్రమే నమోదు చేశారు. మ్యుటేషన్ సమస్య ముందే తెలుసుకుని దరఖాస్తు చేసుకుని ఫీజు సైతం చెల్లించారు. కాలపరిమితి దాటిపోయిందంటూ రెండోసారి దరఖాస్తు చేసుకోమనగా ప్రయోజనం లేకపోగా రూ.7 వేల వరకు వృథా అయింది.

■ రామాపురం మండలం బండపల్లి గ్రామంలో పలువురికి జాయింట్ ఎల్పీఎంల సమస్య తలెత్తింది. రైతులే సమస్యంతో సమస్య పరిష్కరించుకోవాలంటూ రెవెన్యూ అధికారులు వారిపైనే నెపాన్ని మోపుతున్నారు. ఎక్కువ సంఖ్యలో ఈ సమస్యతో భూములు పాసు పుస్తకంలో నమోదుకాని పరిస్థితి నెలకొంది.

■ కంభంవారిపల్లె మండలం బొప్పసముద్రం గ్రామంలో 40 మందికి ఇవ్వగా వాటిలో సగం వరకు జాయింట్ ఎల్పీఎం సమస్యలున్నాయి. మరో 5 పాసు పుస్తకాలు మరణించిన వ్యక్తుల పేరిట జారీ కాగా వాటిని పంపిణీ చేయకుండా తిప్పిపంపారు.

■ చాలా గ్రామ సభల్లో సర్వర్ సమస్య కారణంగా పంపిణీకి అంతరాయం ఏర్పడింది. రాత్రి వరకు పంపిణీ కొనసాగింది.

అన్నీ వైకా'పాపాలు'

■ వైకాపా పాపాలు రైతులను వెంటాడుతూనే ఉన్నాయి. ఆ పార్టీ హయాంలో జరిగిన భూముల రీసర్వేలో పొరపాట్లు సరిదిద్దకుండానే పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేపట్టారు. ఇప్పుడు జాయింట్ ఎల్పీఎంలతో చాలాచోట్ల చిక్కులు ఎదుర్కొంటున్నారు. చనిపోయినవారి పేరిట జారీ కావడంతోనూ సమస్య తలెత్తింది. మ్యుటేషన్ సక్రమంగా చేపట్టకపోవడంతో చనిపోయిన వారి పేరిట పాసు పుస్తకాలు జారీ అయ్యాయి. ఇప్పుడు వారి వారసులు లబోదిబోమంటున్నారు. జగన్ ముద్రతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్రతో రూపొందించిన వాటిని శుక్రవారం నుంచి గ్రామసభల్లో ఏర్పాటు చేసి పంపిణీ చేపట్టారు. తప్పులు సరిదిద్దకుండానే పంపిణీ చేయడంతో రైతులు పలువురు విస్తుపోయారు. తప్పులు దొర్లితే వాటిని అర్జీ పెట్టుకుని పరిష్కరించుకోవాలని అధికారులు సూచించారు. తప్పిదాలపై చాలాచోట్ల రైతులు అధికారుల్ని నిలదీశారు.

పేద విద్యార్థులకు సాయం

పేద విద్యార్థులకు సాయం అందిస్తే వారు చక్కగా చదువుకుంటారని నా నమ్మకం. గత ఏడాది జూన్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పీఎస్ ప్రధానోపాధ్యాయురాలిగా వచ్చాను. పాఠశాలలో ఓ తరగతి గదికి గోడ సొంతంగా కట్టించాను. పిల్లలకు విద్యాసామగ్రి అందించాను. ఎక్కడ పనిచేసినా ఇదేలా ఉంటూ జిల్లా స్థాయిలో మూడు సార్లు, మండల స్థాయిలో నాలుగు సార్లు, సావిత్రి బాయి పులే పురస్కారం ఒకసారి అందుకున్నాను. మొక్కలు నాటించాను. **- రాధామణి, హెచ్.ఎం. వలసపల్లి**

సావిత్రి బాయి పులే జయంతి నేడు

గురు సాక్షాత్ సావిత్రి

మదనపల్లె విద్య, రామసముద్రం, న్యూస్‌టుడే : ఎవరో వస్తారని, ఏదో చేస్తారని అనుకోకుండా వారు పనిచేస్తున్న పాఠశాలను చక్కదిద్దుకోవడానికి ముందడుగు వేశారు. తమకు వచ్చిన వేతనంలో పిల్లలు, పాఠశాలకు కొంత ఖర్చు చేస్తూ పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. దేశంలో తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి మహిళా విద్యను ప్రోత్సహించిన సావిత్రి బాయి పులే జయంతి సందర్భంగా జిల్లాలోని అలా ప్రత్యేకతను చాటుకుంటున్న మహిళా ఉపాధ్యాయినుల ఉదంతంపై ప్రత్యేక కథనం.

అండగా.. మూతబడి పోకుండగా

విద్యార్థుల సంఖ్య చాలా వరకు తగ్గిపోయింది. మూతపడే పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చు చేసేందుకు చాలా కృషి చేశాను. పెద్దకురప్పల్లె పాఠశాలలో 23 మంది విద్యార్థులుండేవారు. ఇంటింటికీ తిరిగి 45 మంది విద్యార్థులను చేర్చుకున్నాం. ప్రైవేటు బడులకు వెళ్లకుండా అందరినీ ప్రభుత్వ పాఠశాల వైపు మళ్లించాను. విద్యాసామగ్రి ఉచితంగా అందించడం, పాఠశాలకు రంగులు వేయించడం వరకు సొంత డబ్బు ఖర్చు చేశాను. ఏటా ప్రతిభావంతులకు నగదు సాయం, పాఠశాల అభివృద్ధికి వేతనంలో కొంత ఖర్చుపెడుతున్నా. **- టి.శాంతి, ఉపాధ్యాయురాలు**

రామసముద్రంలో వెలసిన దుర్గమ్మకు పట్టణ ప్రజలు శుక్రవారం దీలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని ఏటా అమ్మవారికి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని చిత్రంలో చూడవచ్చు. **- న్యూస్‌టుడే, రామసముద్రం**

మైనార్టీ లబ్ధిదారులకు రూ.50 వేలు అధనం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను పూర్తి చేసుకోవడానికి మైనార్టీ లబ్ధిదారులకు అదనంగా రూ.50 వేలు ఇస్తున్నామని గృహనిర్మాణశాఖ పీడీ రమేశ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం 5 లక్షల ఇళ్ల నిర్మాణాలను ఉగాదిలోగా పూర్తి చేయించాలని లక్ష్యంగా పెట్టుకుందని, ఇందులో భాగంగా అన్నమయ్య మదనపల్లె జిల్లాలో 24 వేల ఇళ్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 20 వేలు పూర్తి చేయిస్తామన్నారు. జిల్లాలో 61 శాతం పనులతో రాష్ట్రంలో 7వ స్థానంలో అన్నమయ్య జిల్లాను నిలిపామన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లు అసంపూర్తిగా ఉండగా వాటిని పూర్తి చేసుకోవడానికి బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.70 వేలను అదనపు ఆర్థిక సాయంగా మంజూరు చేస్తోందన్నారు.

రమేశ్‌రెడ్డి, పీడీ

డీడీఈ పీజీ ఫలితాల విడుదల

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీ యూనివర్సిటీ దూరవిద్య విభాగం గతేడాది ఏప్రిల్‌లో నిర్వహించిన పీజీ పరీక్షా ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఎంఏ, తెలుగు (ప్రీవియస్, ఫైనల్), హిస్టరీ (ప్రీవియస్) ఫలితాలను ప్రకటించారు. వివరాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని పరీక్షల విభాగం అధికారులు తెలిపారు.

● 'కురబలకోట మండలం చేనేతనగర్ సమీపంలో ఓ హార్డ్‌వేర్ దుకాణంలో దుండగులు చొరబడ్డారు. దుకాణంలో ఉన్న రూ.లక్ష విలువైన వస్తువులు, నగదు అపహరించుకుని వెళ్లారు. దీంతో దుకాణ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ చేపట్టారు. దుకాణంలో యజమాని సీసీ కెమెరా ఏర్పాటు చేశాడు. దీంతో దుండగుడు చోరీ చేయడం నమోదు అయ్యింది. దీంతో నిందితుడిని పట్టుకుని అతని వద్ద నుంచి పెద్ద ఎత్తున రాగి వైరు, టీవీ, వస్తువులు స్వాధీనం చేసుకున్నారు'.

● 'మదనపల్లె పట్టణంలోని చంద్రాకాలనీ సమీపంలో ఉన్న ఓ ఇంటి వద్ద కొంత మంది దౌర్జన్యం చేసి ఇంటిని ఖాళీ చేయాలని గొడవ పెట్టుకున్నారు. యజమాని ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ద్వారా వచ్చిన వారందరూ రికార్డు అయ్యారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ కెమెరా రికార్డు ప్రకారం పలువురిపై కేసులు పెట్టి జైలుకు తరలించారు'.

నిఘా పెట్టేస్తాయ్.. దొంగలను పట్టిస్తాయ్

- సీసీ కెమెరాలతో నేర శోధనలో ప్రగతి

మదనపల్లె నేరవార్తలు: పట్టణంలోని అన్నమయ్య కూడలి, ఎన్టీఆర్ కూడలి, బిసెంట్ కూడలి, బెంగళూరు బస్టాండు, చిత్తూరు బస్టాండు, నిమ్మనపల్లె కూడలి, బసినికొండ, ఆర్టీసీ బస్టాండు, గొల్లపల్లె కూడలి, తట్టివారిపల్లె, ఎస్టేట్, ఈశ్వరమ్మ కాలనీ, నక్కదిన్నె నీరుగట్టువారిపల్లె, టౌన్‌బ్యాంక్ కూడలి, వైజంక్షన్ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సుమారు 90 వరకు సీసీ కెమెరాలను పోలీసు కమాండ్ కంట్రోల్ విభాగానికి అనుసంధానం చేశారు. పోలీసుల సూచనతో పట్టణంలోని దుకాణాలు, ఇళ్ల వద్ద, పలు వీధుల్లో సుమారు 540 వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. మదనపల్లె జిల్లా ప్రధాన కేంద్రం అయిన నేపథ్యంలో దుకాణాలు, పట్టణాల్లోని సంక్షేమ సంఘాలు కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర సూచించారు. పట్టణంలోకి వచ్చే అన్ని మార్గాల్లో ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు అవసరం ఉందో పరిశీలిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఉపయోగంగా ఉంటుందని సూచించారు.

జిల్లాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు: **12,738**

డ్రోన్ల ద్వారా నిర్వహించిన బీట్లు : **1,017**

● మదనపల్లె డివిజన్‌లో గత ఏడాది వరకు 11 స్టేషన్ల పరిధిలో 112 చోరీ కేసులు నమోదు అయ్యాయి. రూ.2,34,68,280 ప్రాపర్టీ చోరీ జరిగింది. రూ.1,77,55,600 విలువైన ప్రాపర్టీ రికవరీ చేశారు.

లక్ష్యానికి వాత.. ఆదాయంలో కోత

- అన్నమయ్యకు పుంగనూరు, సోమల రాక

పీలేరు, న్యూస్‌టుడే: జిల్లాల పునర్విభజనతో అన్నమయ్య జిల్లాలో మార్కెటింగ్ శాఖ ఆదాయంపై ప్రభావం పడుతోంది. రాజంపేట, రైల్వేకోడూరు మార్కెట్ కమిటీలు ఇతర జిల్లాలకు వెళ్లగా.. పుంగనూరు నియోజకవర్గంలోని పుంగనూరు, సోమల కమిటీలు కొత్తగా జిల్లాలో చేరాయి. కమిటీల సంఖ్య మారకున్నా ఆదాయంలో మాత్రం కోత పడనుంది.

టమాట విక్రయాలతో కలిసొచ్చినా..

ఇతర జిల్లాలకు వెళ్లిన రాజంపేట, రైల్వేకోడూరు కమిటీల్లో పసుపు, అరటి కాయల నుంచి రుసుములు వస్తుండగా.. కొత్తగా చేరిన పుంగనూరు కమిటీలో టమాట విక్రయాలతో కొంత ఆదాయం పెరిగినా సోమల కమిటీ ఆదాయం ఏడాది ఆదాయ లక్ష్యం కేవలం రూ.8.54 లక్షలు కావడంతో జిల్లా ఆదాయం తగ్గే పరిస్థితి వచ్చింది.

పరిస్థితి ఇది..

జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడాది రుసుముల లక్ష్యం గతంలో రూ.915 లక్షలు ఉండగా.. ప్రస్తుతం రూ.885.54 లక్షలకు తగ్గింది. పాత అన్నమయ్య జిల్లాలో డిసెంబరు చివరకు 82.52 శాతం లక్ష్యాల మేరకు రుసుములు వసూలు చేశారు. కొత్త జిల్లాలో 86.52 శాతం సాధించినా ఆదాయం అప్పట్లో రూ.755.06 లక్షలు సాధించినట్లు గణాంకాలు స్పష్టం చేశారు. ప్రస్తుత లక్ష్యం రూ.881.54 లక్షలకు గాను రూ.759.88 లక్షలు సాధించినట్లు గణాంకాలు వివరిస్తున్నాయి.

అదే సంఖ్య

పుంగనూరు కమిటీ రుసుముల ఏడాది లక్ష్యం రూ.135 లక్షలుండగా ఇప్పటికే రూ.132.05 లక్షలు వసూలయ్యాయి. కొత్త జిల్లాలో కూడా గతంలో లాగా పది కమిటీలుండగా మదనపల్లె, ములకలచెరువు, పుంగనూరు, వాల్మీకిపురం కమిటీల నుంచి ప్రధానంగా టమాట మార్కెట్లతో ఆదాయం బాగుంది.

ప్రథమ స్థానంలో జిల్లా కేంద్రం

పది కమిటీల్లో ఎక్కువ ఆదాయంలో జిల్లా కేంద్రమైన మదనపల్లె కమిటీ రూ.204.36 లక్షలతో ప్రథమ స్థానం, పుంగనూరు నియోజకవర్గంలోని సోమల కమిటీ కేవలం రూ.8.54 లక్షలతో చివర్లో ఉంది.

ర్యాలీగా వెళ్తున్న ముస్లిం మైనార్టీలు

రాయచోటిలో ముస్లింల నిరసన

రాయచోటి, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగించాలని పట్టణంలోని ముస్లిం మైనార్టీ సోదరులు శుక్రవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని ఠాణా కూడలిలోని పెద్ద మసీదులో ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు రోడ్డుపైకి వచ్చి నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. యునానీ వైద్య కళాశాలను రాయచోటిలోనే నెలకొల్పాలన్నారు. తహసీల్దార్ నరసింహకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఐకాస, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్ : రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలని శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు నిరసన తెలియజేశారు. రెండు రోజుల పాటు పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రకటించారు.

దారిచూపు గోవిందా

శ్రీవారి వైకుంఠద్వార దర్శనానికి రద్దీ కొనసాగుతోంది. భక్తులను రింగురోడ్డులోని బాటగంగమ్మ ఆలయం మీదుగా క్యూలైన్‌లోకి వదులుతున్నారు. దాదాపు ఆరు కిలోమీటర్లు భక్తులు క్యూలైన్‌లో నడుచుకుంటూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. రద్దీ అధికంగా ఉన్న సమయంలో హోల్డింగ్ పాయింట్లలో కాసేపు ఆపుతున్నారు. సాయంత్రం తరువాత యాత్రికుల వసతి సముదాయంలో విశ్రాంతి తీసుకోవాలని సూచిస్తున్నారు.

- న్యూస్‌టుడే, తిరుమల

అరచేతిలో డిజిటల్ లైబ్రరీ

కలకడ, న్యూస్‌టుడే : విద్యార్థులతో పాటు.. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు నైపుణ్యాలు పెంచుకోవడం కోసం భారత ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెచ్చింది. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకొనేలా నాలుగు కోట్లకు పైగా పోటీ పరీక్షల పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి ఉంచింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో డిజిటల్ గ్రంథాలయాన్ని రూపొందించింది. ఇందులో విషయ నిపుణుల వీడియోలు అందుబాటులో ఉంటాయి. పాఠశాల స్థాయి మొదలుకొని కళాశాల వరకు ఇంజినీరింగ్, న్యాయ విద్య, వైద్యం, సాహిత్యం, సంస్కృతి ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో సంక్షిప్తంగా ఉంచారు.

వినియోగించుకోవటం ఇలా...

స్మార్ట్‌ఫోన్, డెస్క్ టాప్, ల్యాప్‌టాప్‌ల్లో ఈ డిజిటల్ లైబ్రరీని సులువుగా వినియోగించుకోవచ్చు. ఇందుకోసం ఏదైనా సెర్చ్ ఇంజిన్‌లోకి వెళ్లి ndl.litkgp.ac.in లింకుపై క్లిక్ చేయాలి. డిజిటల్ లైబ్రరీ తెరుచుకున్న తర్వాత మనకు ఏ అంశం కావాలో ఎంచుకొని చదువుకోవచ్చు. అలాగే సంబంధిత వీడియోలు వీక్షించడమే కాకుండా డౌన్‌లోడ్ చేసుకొనే వెసులుబాటు ఉంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎల్ఈ) అని టైపు చేస్తే ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

బాల మంధానాలు.. భావి జమీమాలు

ఉత్తమ బౌలర్‌గా రాణించాలని..

అండర్-15 రాష్ట్ర స్థాయి మహిళా క్రికెట్ పోటీల్లో రాణించా. అండర్-15 క్రికెట్ సౌత్ జోన్‌కు ఎంపికై అండర్-15 ఆంధ్రా జట్టుకు కూడా ఆడాను. రాష్ట్రంలో జరిగిన అంతర్ జిల్లాల పోటీల్లో విశేషంగా రాణించా. రాష్ట్ర స్థాయిలో బెస్ట్ బౌలర్‌గా ఎంపికై ప్రస్తుతం అండర్-19 ఆంధ్ర ఉమెన్ క్రికెట్ జట్టుకు స్టాండ్ బైగా ఎంపికయ్యా. ఎస్‌జీఎఫ్ అండర్-17 ఆంధ్రప్రదేశ్ జట్టుకు కూడా ఎంపికయ్యాను. **- రుఖ్సర్, ఎడమ చేతి వాటం బౌలర్, పుంగనూరు**

క్రికెట్‌తోనే మంచి గుర్తింపు

క్రికెట్‌తో మహిళలకు మంచి గుర్తింపు లభిస్తోంది. మిగతా క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించినా పట్టించుకోరు. అదే క్రికెట్‌లో కనీసం రాష్ట్రస్థాయిలో బాగా ఆడితే ఫేమ్ అవుతాం. అందుకే క్రికెట్‌నే ఎంచుకుని కుడి చేతి వాటం బౌలింగ్‌లో రాణిస్తున్నా. భవిష్యత్తులో మంచి బౌలర్‌గా గుర్తింపు పొందాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నా. అండర్-15 రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఎంపిక కావడమే లక్ష్యంగా ఆడుతున్నా. **- సుజశ్రీ, కుడిచేతివాటం బౌలర్, వాల్మీకిపురం**

క్రికెట్‌లో భారత మహిళా జట్టు సంచలనాలు సృష్టిస్తూ అంతర్జాతీయ స్థాయిలో దూసుకుపోతున్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో అమ్మాయిలను పాఠశాలలకు పంపడానికి కూడా జంకే తల్లిదండ్రులు నేడు వారిని ఉన్నత విద్య చదివించడమే కాదు.. ఆటల్లోనూ ప్రోత్సహిస్తున్నారు. భారత మహిళా జట్టులో క్రీడాకారిణులే స్ఫూర్తిగా క్రికెట్ శిక్షణ శిబిరాలకు విద్యార్థినులు హాజరవుతుండడం శుభపరిణామం. ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాల్మీకిపురంలో క్రికెట్ సబ్‌సెంటర్‌ను ఏర్పాటు చేశారు. బీసీసీఐ-ఎన్‌సీఏ లెవల్‌వన్ కోచ్‌గా సునీల్ వీరికి శిక్షణ ఇస్తుండగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్‌కుమార్, సీడీసీఏ సభ్యుల సహకారంతో ముందుకెళ్తోంది. **- న్యూస్‌టుడే, వాల్మీకిపురం**

శిక్షణతో రాటుదేలుతున్నాం

బాలికలు క్రికెట్‌లో రాణించడానికి జిల్లా స్థాయిలో క్రికెట్ సబ్ సెంటర్ ఉండడం అదృష్టంగా భావిస్తున్నాం. ఈ మాత్రం సౌకర్యాలుంటే తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించి రాణించవచ్చు. క్యాంపులో శిక్షణ పొందుతూ మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందుతా. డివిజన్ స్థాయి క్రికెట్‌లో రాణించి విశేష ప్రతిభ కనబరిచి అండర్-15 జిల్లా క్రికెట్ ప్రాబబుల్స్‌లో ఆడా, రాబోయే రోజుల్లో అండర్-15 రాష్ట్ర క్రికెట్ మహిళా జట్టుకు ఎంపిక కావడమే లక్ష్యం. **- సరియా, బ్యాటర్, పుంగనూరు**

ఆల్‌రౌండ్ ప్రతిభకు బీజం

బాల్యం నుంచే తల్లిదండ్రులు ప్రోత్సహించి శిక్షణ ఇప్పించడం వల్ల ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరచగలుగుతున్నాం. ప్రత్యేకత చాటిన వారు ఆయా విభాగాల్లో మరింత సాధన చేసి ప్రత్యేకత సాధించవచ్చు. క్రికెట్ సబ్ సెంటర్‌లో శిక్షణ చూసే నేను ఇప్పుడు అక్కడే సాధన చేస్తున్నా. పెద్దలు మారారు. వారిచ్చిన ప్రోత్సాహంతో మేమూ సత్తా చాటతాం. క్రికెట్ జట్టుకు ఎంపిక వ్వడమే లక్ష్యం. **- జాహ్నవి, బ్యాటర్, వాల్మీకిపురం**

ఊళ్లకు ఊళ్లు.. సాగయ్యేది పూలు

జిల్లాలో రామసముద్రం మండలం పూల సాగుకు పెట్టింది పేరు. ఇక్కడ పండే వివిధ రకాల పూలు మదనపల్లె మార్కెట్‌తో పాటు తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం, బెంగళూరుకు అత్యధికంగా రవాణా అవుతున్నాయి. బంతి, చామంతి, రబ్బరు చామంతి, బటన్ రోజా, చిట్టి గులాబీ వంటి రకాలను ఇక్కడి రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో ఊళ్లకు ఊళ్లే పూలను సాగు చేస్తున్నాయి. చెంబకూరు, బలిజపల్లె, పూలకుంట్లపల్లె, ఎగువ, దిగువలంబంవారిపల్లె, రామసముద్రం, ఊలపాడు, దిగువపల్లె, అజ్జమరెడ్డిపల్లె పూల పల్లెలుగా పేరొందాయి. సాగు చేసిన పూల తోటలు ఆ దారి వెంట వెళ్లే వారిని ఆకట్టుకుంటున్నాయి. రైతులకు లాభాలను అందిస్తున్నాయి. **- న్యూస్‌టుడే, రామసముద్రం**

(c) eenadu

కేఎస్ఆర్ఎంకు ఘన విజయం

కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) జట్టు 38 పరుగుల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. టాస్ గెలిచిన కేఎస్ఆర్ఎం జట్టు తొలుత బ్యాటింగ్ చేపట్టి పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. జట్టులో వి. గణేష్ 36 (4-ఫోర్లు, 1-సిక్స్), డి. గణేష్ 22 పరుగులు (4-ఫోర్లు) చేశారు. శ్రీనివాస డిగ్రీ కళాశాల (మదనపల్లె) జట్టు బౌలర్ ఇర్షాన్ రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం శ్రీనివాస డిగ్రీ కళాశాల జట్టు బ్యాటింగ్‌కు దిగి పది ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 53 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో కిరణ్‌కుమార్ అజేయంగా 19 పరుగులు చేశాడు. కేఎస్ఆర్ఎం జట్టులో వి.గణేష్, జగదీష్, చైతన్య తలా ఒక్కో వికెట్ తీసుకున్నారు.

ఉత్కంఠ పోరులో ఆదిత్య గెలుపు

హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (మదనపల్లె) జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన గవర్నమెంట్ మెడికల్ కళాశాల (రిమ్స్, కడప) జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసింది. జట్టులో రమణ అజేయంగా 35 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల బౌలర్ పార్థు సిద్ధార్థ 3 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ఆదిత్య కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో తేజవర్ధన్ అజేయంగా 31 (4-ఫోర్లు), మహేష్ 21 పరుగులు చేశారు. గవర్నమెంట్ మెడికల్ కళాశాల జట్టు బౌలర్ అంజి రెండు వికెట్లు తీశాడు.

గెలుపే లక్ష్యం.. హోరాహోరీ పోరాటం

కొనసాగుతున్న ఈనాడు క్రికెట్ పోటీలు

చెలరేగిన మన్సూర్.. గెలిచిన శ్రీసాయి జట్టు

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి) జట్టు పది ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 133 పరుగులు భారీ స్కోర్ సాధించింది. జట్టులో మన్సూర్ అలీ అజేయంగా 68 పరుగులు (7-ఫోర్లు, 5-సిక్స్‌లు), పుష్పరాజ్ 28 పరుగులు (4-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. శ్రీవైష్ణవి డిగ్రీ కళాశాల (రాజంపేట) బౌలర్లు వెంకటేష్, రెహమాన్ చెరో వికెట్ తీసుకున్నారు. ఆపై బ్యాటింగ్‌కు వచ్చిన శ్రీవైష్ణవి జట్టు పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 59 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో వెంకటేశ్ అజేయంగా 18 పరుగులు చేశాడు. శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ జట్టులో సుహైల్ రెండు వికెట్లు తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ జట్టు 74 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

టాస్ వేసి పోటీలు ప్రారంభిస్తున్న ధనిక్ భారత్ సంస్థ ఏజీఎం శ్రీనివాసులురెడ్డి

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఈనాడు క్రికెట్ పోటీలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. యువ క్రికెటర్లు పోటీ పడి ఆడుతున్నారు. పలువురు బ్యాట్స్‌మెన్లు నిలకడగా రాణిస్తూ పరుగుల వరద పారిస్తున్నారు. బౌలర్లు సైతం అదే రీతిన రాణిస్తూ ఆకట్టుకుంటున్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 ఆధ్వర్యంలో కడప నగర శివారులోని కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం మైదానాల్లో క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ధనిక్ భారత్ జూనియర్ కాలేజి, గుంటూరు ఏజీఎం పాలేటి శ్రీనివాసులురెడ్డి, మైదుకూరు ఆర్ఎం జి. రవికుమార్, ప్రొద్దుటూరు ఆర్ఎం ఎస్.సుబ్బారెడ్డి శుక్రవారం నాటి క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. సీనియర్ మెన్స్ విభాగంలో జరుగుతున్న ఈ పోటీల్లో శుక్రవారం స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా మన్సూర్ అలీ, హమీద్, లోకేశ్ నిలిచారు.

EENADU SPORTS LEAGUE 2025

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

మన్సూర్ అలీ (68 పరుగులు నాటౌట్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

హమీద్ (43 పరుగులు)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

లోకేశ్ (4 వికెట్లు, 16 పరుగులు)

నేటి మ్యాచ్‌లు (03-01-2026) కేఎస్ఆర్ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్) ● **ఉదయం 8.00 గంటలకు:** సీకాం డిగ్రీ కాలేజ్ (కలికిరి) - అన్నమాచార్య (రాజంపేట) ● **ఉదయం 10.00 గంటలకు :** ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్ (మదనపల్లె) - గవర్నమెంట్ డెంటల్ కాలేజ్ (రిమ్స్), కడప ● **మధ్యాహ్నం 1 గంటకు:** శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి) - సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కాలేజ్ (కమలాపురం)

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY
MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV Bharat
ETV ఆంధ్రప్రదేశ్
Organised by
ఈనాడు

రామిరెడ్డి ఫార్మసీ జట్టుదే గెలుపు

మొదట బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఆర్ఎన్‌బీ డిగ్రీ కళాశాల (బద్వేలు) జట్టు 9.5 ఓవర్లలో 67 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులో సుమంత్ 16, జిలాన్ 15 పరుగులు చేశారు. పి.రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (కడప) బౌలర్లు లోకేశ్ 4, పవన్ 3, నిఖిల్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం పి. రామిరెడ్డి ఫార్మసీ జట్టు 6.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో అఖిల్‌రాజ్ అజేయంగా 21 పరుగులు (3-ఫోర్లు), లోకేశ్, ప్రేమ్‌సాయి చెరో 16 పరుగులు చేశారు. ఎస్ఆర్ఎన్‌బీ జట్టు బౌలర్లు ప్రశాంత్, శివ తేజ చెరో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో పి.రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జట్టు 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

హమీద్ రాణింపు.. ఎస్ఆర్ఐటీ గెలుపు

మొదట బ్యాటింగ్ చేసిన అన్నమాచార్య (కడప) జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసింది. జట్టులో నవీన్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి అజేయంగా 66 పరుగులు (5-ఫోర్లు, 4-సిక్స్‌లు) చేశాడు. ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) బౌలర్లు సుబ్బు, దాదు చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ఎస్ఆర్ఐటీ జట్టు 8.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో హమీద్ 43 (3-ఫోర్లు, 4-సిక్స్‌లు), సంతోష్ అజేయంగా 24 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. అన్నమాచార్య జట్టు బౌలర్ రోహిత్ రెండు వికెట్లు తీసుకున్నాడు. హమీద్ రాణించడంతో ఎస్ఆర్ఐటీ జట్టు 7 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం) రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

డీకేటీ ముసుగు.. సహజ వనరుల ధ్వంసం

❖ చోద్యం చూస్తున్న యంత్రాంగం
❖ ఆందోళనలో ప్రకృతి ప్రేమికులు

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడు మండలంలోని సహజ వనరులపై అక్రమార్కుల కన్ను పడింది. లే అవుట్ ప్లాట్లకు అనుకూలంగా యంత్రాలతో చదును చేస్తున్నారు. గతంలో గుట్టలు, వాగులు, లోయల ప్రాంతాల్లో డీకేటీ పట్టాలు మంజూరు చేశారు. వీటిల్లో ఎలాంటి వ్యవసాయ పనులు చేయకుండా కాలం గడిపారు. కేవలం బ్యాంకుల్లో పత్రాలు తాకట్టు పెట్టి వ్యవసాయ రుణాలు పొందేవారు. నివాస స్థలాలకు మంచి గిరాకీ ఏర్పడింది. భూముల ధరలు ఆకాశాన్నంటాయి. వెలిగల్లు జలాశయం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడంతో సమీపంలోని భూములపై దృష్టి పెట్టారు. క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోకపోవడంతో డీకేటీ భూములకు హద్దులు చూపాలని సర్వే చేయిస్తున్నారు. కాసులకు కక్కుర్తి పడిన కొందరు సిబ్బంది గుట్టలు, కొండల్లో హద్దులు గుర్తిస్తున్నారు. సహజ వనరులను తవ్వేస్తున్నారు. లోపాయికారి ఒప్పందంతో సంబంధిత శాఖ అధికారులు మిన్నకుండి పోతున్నారనే ఆరోపణలున్నాయి. డీకేటీ భూములు కొనుగోలు చేసిన మరికొందరు లే అవుట్ ప్లాట్లకు ఉపయోగపడేలా యంత్రాలతో మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ఇంకొందరు మట్టిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతుంటే సాగు కోసం భూములను అభివృద్ధి చేస్తున్నారని అధికారులు చెప్పడం గమనార్హం. ఇలా ఉపేక్షిస్తే పర్యాటకం దెబ్బతింటుందని, వనరులను కాపాడాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

గాలివీడు-కదిరి మార్గంలో తవ్వేసిన గుట్ట

అనగనగా ఈ దారిలో..

ఆకుపచ్చ రంగులో యాంటీ గ్లేర్ బారికేడ్లు

కలికిరి, న్యూస్‌టుడే: అధునాతన సాంకేతికతతో మదనపల్లె- తిరుపతి జాతీయ రహదారి నిర్మాణం శరవేగంగా సాగుతోంది. దూరాన్ని తెలిపే సూచిక బోర్డులను రోడ్డుకు సమాంతరంగా కాకుండా.. ఓ స్తంభంపై ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు ఎదురుగా వచ్చే వాహనాల కాంతి చోదకుల కంటిపై పడకుండా తీవ్రత తగ్గించేందుకు ఆకుపచ్చ రంగులో ఉండే యాంటీ గ్లేర్ బారికేడ్లను పెడుతున్నారు.

10న రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు

తిరుపతి(బైరాగిపట్టెడ): ఈ నెల 10న తిరుపతిలో రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు నిర్వహించనున్నారు. వీటి గోడప్రతులను తుడా ఛైర్మన్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ వైస్ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.

శ్రీ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వారి కార్యాలయం
అన్నమయ్య జిల్లా

రె.క.నెం.2481/2025-A2 **తేదీ : 02.01.2026**

టెండర్ ప్రకటన

పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ వారి సూచనల మేరకు, గ్రామీణ ప్రాంతాలలో రోజువారీ చెత్త సేకరణ మరింత పటిష్టపరచుటకు అన్నమయ్య జిల్లా యందు మండల యూనిట్ గా 1. గాలివీడు 2. తంబళ్లపల్లె 3. మదనపల్లె మండలములు మరియు 4. పీలేరు మండలములు యందు స్వచ్ఛరథం నిర్వహణ కోసం, అర్హులైన వ్యక్తులు/సంస్థలు/ స్క్రాప్ డీలర్లు/ ఆపరేటర్ల నుండి స్వచ్ఛ రథం ఆపరేటర్ల (వెహికల్ డ్రైవర్) నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. కనుక, అభ్యర్థులు ప్రతి మండలము ఒక యూనిట్‌గా విడివిడిగా దరఖాస్తు చేసుకోవలెను. వర్తించే గరిష్ట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (మోడల్-I మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలు కలిపి మండల యూనిట్ గా నెలకు వేతనము రూ.25,000/-లు, మోడల్-II గ్రామ పంచాయతీలోని అన్ని గ్రామాలు కలిపి యూనిట్గా నెలకు కి వేతనము రూ.21,000/-లు).

◆ **అర్హతలు :**
● స్క్రాప్టింగ్, ఘన వ్యర్థాల సేకరణ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల నిర్వహణలో కనీసం మూడు (3) సంవత్సరాల ధృవీకరించదగిన అనుభవం.
● స్క్రాప్ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల డీలింగ్ కోసం చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్/రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి.

◆ **దరఖాస్తుదారుడు దరఖాస్తును ఈ క్రింది విధంగా జతపరచాలి**
● ఆధార్ పాన్ కాపీ / మరియు నివాసం లేదా సంస్థ రిజిస్ట్రేషన్ రుజువు.
● అనుభవ ధృవీకరణ పత్రం మరియు సహాయక పత్రాలు.
● స్క్రాప్టీలింగ్/MRF ఆపరేషన్కోసంట్రేడ్లైసెన్స్.
● GST రిజిస్ట్రేషన్ (వర్తిస్తే).
● గత మూడు సంవత్సరాల టర్నోవర్ స్టేట్‌మెంట్ మరియు IT రిటర్నులు
● స్వచ్ఛ రథం కోసం ప్రతిపాదించబడిన వాహనం వివరాలు) RC కాపీ, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య ధృవీకరణ పత్రం, బీమా ధృవీకరణ పత్రం, ఫిట్‌నెస్ సర్టిఫికేట్(మరియు బ్యాంక్ పాస్‌బుక్)
● ఉమ్మడి ఆపరేషన్ వివరాలు, వర్తిస్తే (స్క్రాప్ డీలర్ అమరిక + వాహన యజమాని + ఆపరేటర్),
● పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ మరియు సంప్రదింపు వివరాలు--
● దరఖాస్తు రుసుము కింద అధిక జనాభా కలిగిన Mandal / GP యొక్క MPDO / PS కు రూ.10,000/-లుమండల యూనిట్ అయితే సంబంధిత MPDO పేరు మీదగాని, గ్రామ పంచాయతీ యూనిట్ అయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శి పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించవలెను. ఇది తిరిగి చెల్లించబడదు.
● పై తెలిపిన విధముగా దరఖాస్తులు జిల్లా పంచాయతీ అధికారి వారి కార్యాలయము, అన్నమయ్య జిల్లా వారికి సమర్పించవలెను.
● దరఖాస్తులను సమర్పించడానికి చివరితేది: 07.01.2026.
● ఇతర వివరములకు జి.టి.వినోద్ కుమార్ **(Mobile No. 7382418713)** జిల్లా పంచాయతి అధికారి వారి కార్యాలయము వారిని సంప్రదించవలెను.

జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, అన్నమయ్య జిల్లా.

శిలాఫలకంపై మంత్రి చిత్రాన్ని చెరిపేసిన దుండగులు

రాయచోటి, సంబేపల్లె, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం మార్పును నిరసిస్తూ దుండగులు సంబేపల్లె మండలం దేవరాయి నల్లగంగమ్మ ఆలయం వద్ద వారం కిందట వేసిన సిమెంట్ రోడ్డు శిలాఫలకంపై ఉన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చిత్రంపై రాళ్లతో గీసి పాడు చేశారు. మరో ప్రాంతంలో బ్యానర్‌పై ఉన్న చిత్రాలను చించేశారు. ఈ విషయాన్ని తెదేపా నాయకులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. శిలాఫలకాన్ని పరిశీలించిన పోలీసులు స్థానిక పంచాయతీ కార్యదర్శి నుంచి ఫిర్యాదు స్వీకరించారు. సంబేపల్లెకు చెందిన కొందరు వైకాపా నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. అయితే శుక్రవారం వరకు ఎలాంటి కేసు నమోదు కాలేదు.

ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రం

మదనపల్లె నేరవార్తలు: మదనపల్లెలో కొత్తగా ఏర్పాటు చేసిన కార్యాలయాల భవనాల్లో పురపాలక సిబ్బంది శుభ్రత పనులు చేపట్టారు. ఒకటో పట్టణ ఠాణా సమీపంలోని డీఎంహెచ్‌వో కార్యాలయం చుట్టూ పనికిరాని మొక్కలు తొలగించారు. డీఎంహెచ్‌వో లక్ష్మీనరసయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ పర్యవేక్షించారు. రేస్ బీఈడీ కళాశాల భవనంలోని ఎస్పీ కార్యాలయంలో పొక్లెయిన్ సాయంతో శుభ్రత పనులు జరిగాయి. ఏఎస్పీ వెంకటాద్రి, డీఎస్పీ మహేంద్ర, సీఐ మహమ్మద్ రఫీ సిబ్బందికి సూచనలు చేశారు.

రాయలసీమ నిరుద్యోగులకు దారి చూపాలి

మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్, చిత్రంలో నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రాయలసీమ పరిస్థితి దయనీయంగా మారిందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతా మోహన్ అన్నారు. శుక్రవారం మదనపల్లె పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. రాయలసీమ నుంచి ముఖ్యమంత్రులుగా ఎన్నికైన వారి కుటుంబాలు స్థిరపడినా, ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు రాలేదన్నారు. నిరుద్యోగులు బయట రాష్ట్రాలకు వలస వెళ్తున్నట్లు చెప్పారు. రాయలసీమలో సాంకేతిక విప్లవం తీసుకురావాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించడం అన్యాయమన్నారు.

పోలీసుల సాయంతో యూరియా పంపిణీ

మద్రికుంటపల్లె (కలికిరి), న్యూస్‌టుడే: యూరియా నిల్వలకు మించి రైతులు రావడంతో కలికిరి మండలం మద్రికుంటపల్లె రైతు సేవా కేంద్రం వద్ద పోలీసుల సాయంతో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కేంద్రానికి 150 బస్తాల యూరియా రాగా. . శుక్రవారం రైతులు ఎక్కువ సంఖ్యలో తరలిరావడంతో రైతు సేవా కేంద్రం సిబ్బంది పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయాన్ని ఏవో హేమలత దృష్టికి తీసుకెళ్లగా.. ఇకపై యూరియా అవసరమున్న రైతుల వివరాలు సేకరించి పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పాసుపుస్తకంలో తప్పులుంటే సరిచేయించుకోండి

గుర్రంకొండ, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకంలో తప్పులుంటే అధికారులకు తగిన వివరాలు అందజేసి సరిచేయించుకోవాలని జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. శుక్రవారం సంగసముద్రం పంచాయతీలో నిర్వహించిన పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రీసర్వేలో భూ వివరాలు సక్రమంగా నమోదు కాకుంటే సరిచేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు నాయిని జగదీష్‌కుమార్. ఇన్‌ఛార్జి తహసీల్దార్ ఫణికుమార్, ఆర్ఐ సదాశివ, తెదేపా నేతలు సుంకర శేఖర్, రెడ్డెప్పరెడ్డి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

దేవుడా.. ఎంత పని చేశావ్!

❖ భక్తుల ఆటోను ఢీకొన్న మరో వాహనం
❖ ఇద్దరి మృతి, 9 మందికి గాయాలు

సూర్యోదయం అవుతుండగా..
నల్లగంగమ్మ దర్శనానికి పయనమయ్యారు
అమ్మవారిని కళ్లారా చూసి.. కోర్కెలు కోరుకున్నారు
వంటావార్పు చేసుకొని.. ఆనందంగా భోజనాలు చేశారు
సూర్యాస్తమ సమయంలో..
భక్తినంతా మూటగట్టుకుని ఆటోలో తిరుగుముఖం పట్టారు
చీకటి పడుతుండగా.. పొగ మంచు పరుచుకుంది
ఈ సమయంలో.. మృత్యువు రూపంలో ఓ వాహనం ఢీకొంది
ఏం జరుగుతుందో తెలిసేలోపే..
ఆటో నుజ్జయింది.. రోడ్డు రక్తసిక్తమైంది
తేరుకునే లోపు.. ఒకరు మృతి చెందారు
ఆసుపత్రిలో మరొకరు ప్రాణాలు కోల్పోయారు
మిగిలిన వారు గాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు.

నారాయణమ్మ

శరణ్య

చికిత్స పొందుతున్న క్షతగాత్రులు →

పుంగనూరు పట్టణంలో జరిగిన ప్రమాద ఘటనకు సంబంధించి సీఐ సుబ్బరాయుడు వివరాల మేరకు.. రామసముద్రం మండలంలోని చెంబకూరు దిన్నెమీద దళితవాడకు చెందిన 12 మంది ఆటోలో పెద్దపంజాణి మండలం వీరప్పల్లె సమీపంలోని నల్లగంగమ్మ ఆలయానికి శుక్రవారం వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తుండగా పుంగనూరు సమీపంలోని జే టౌన్ కూడలి దాటుతున్న ఆటోను పెద్దపంజాణి నుంచి వేగంగా వస్తున్న క్వాలిస్ వాహనం ఢీకొంది. ఆటో చోదకుడు రెడ్డెప్ప (56) తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరో భక్తుడు నారాయణప్ప (50) ప్రాణాలు కోల్పోయారు. మరో మహిళ నారాయణమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో మదనపల్లె ఆసుపత్రికి తరలించారు. రాజమ్మ, కదిరప్ప, లక్ష్మీపతి, గాయత్రి, రూపశ్రీ, మనోజ్, నాలుగేళ్ల లావణ్య, ఏడాది పాప శరణ్య పుంగనూరు ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బంధువులు, గ్రామస్థులు ఆసుపత్రికి చేరుకొని బోరున విలపిస్తున్నారు. కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు. **- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం**

అప్పులతో కార్మికుడి ఆత్మహత్య

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: అప్పులతో మనస్తాపానికి గురై భవన నిర్మాణ కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. తూర్పు పీఎస్ ఎస్ఐ స్వాతి వివరాల మేరకు.. మదనపల్లికి చెందిన అమీరు (38) భవనాలకు పీయూపీ పనులు చేస్తుంటారు. ప్రస్తుతం తిరుపతి కొర్లగుంటలో నివాసముంటూ పనులు చేస్తుంటారు. 20 ఏళ్లుగా పని చేస్తున్నా.. ఆర్థికంగా ఎదగక.. చేసిన అప్పులు తీర్చకపోవడంతో మనస్తాపానికి గురయ్యారు. ఏడాది కిందటే ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ నేపథ్యంలో గతేడాది డిసెంబర్ 31న మదనపల్లికి వెళ్లి తమ్ముడితో కలసి సరదాగా గడిపి మరుసటి రోజు తిరుపతికి వచ్చారు. అప్పుడే భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఊరికి వెళ్లారు. ఒంటరిగా ఉన్న అమీరు స్నేహితుడు రియాజుద్దీన్‌కు సమాచారం ఇచ్చి.. ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. అతను ఇంటికొచ్చి చూసే సరికి ఉరికి వేలాడుతున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరీక్షల నిమిత్తం రుయాకు మృతదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ [illegible] గోల్డ్ ట్రేడింగ్ కం|| ✆7382114647.

TO LET

COMMERCIAL
సిద్ధవటం కోర్టు సమీపమున మెయిన్ రోడ్డు [illegible] ఫంక్షన్ హాలు, [illegible] గానీ లీజుకు ఇవ్వబడును. Cell : 9949741939.

JOBS
Mr. Korra's English & English PDTR Branch Wanted Tele Callers, Office Incharge, English Teachers. ✆ 7995492034, 9014078404.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను / పేషంట్స్‌ / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

బీటీఏ కాలమానిని ఆవిష్కరణ

బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవోలు పద్మావతి, నారాయణ ఆవిష్కరించారు. మండల బీటీఏ సంఘం అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు రమణప్ప, రంజిత్, హరిప్రసాద్, గోపాల్, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నిమ్మనపల్లె

నేడు మండల సమావేశం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లీలామాధవి శుక్రవారం తెలిపారు. అన్ని శాఖల అధికారులు దస్త్రాలతో విధిగా హాజరుకావాలని కోరారు. ప్రజాప్రతినిధులు, సర్పంచులను ఆహ్వానించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
మదనపల్లె పట్టణం: 80085 74611
పీలేరు గ్రామీణం: 80085 74958
పుంగనూరు: 80085 74622

? మదనపల్లె మండలంలోని బసినికొండ- పుంగనూరు రోడ్డుకు ఇరువైపులా వ్యర్థాలు వేస్తున్నారు. - **సుబ్బారెడ్డి** ✦ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - **తాజుద్దీన్, ఎంపీడీవో** ? కోళ్లఫారాలు పంచాయతీ బయ్యారెడ్డికాలనీ రోడ్డు పక్కన ఉండటంతో దుర్వాసన వస్తోంది. - **బాషా** ✦ చెత్త తొలగించి పరిసరాలు శుభ్రం చేయిస్తాం. - **భారతి, డిప్యూటీ ఎంపీడీవో** ? చిన్నతిప్పసముద్రంలోని గంగమ్మగుడి వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ ఇబ్బందులు పడుతున్నాం. - **రమేశ్** ✦ పరిశీలించి వీధి దీపాలు బాగు చేస్తాం. - **పవన్‌కుమార్, కార్యదర్శి** ? సత్యసాయి కాలనీలో జనశక్తికాలనీ రోడ్డులో మురుగు పారుతోంది. - **చరణ్** ✦ మురుగు నివారణకు చర్యలు చేపడతాం. - **నాగరాజు, ఈవోపీఆర్‌డీ**
– న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణం

వైద్యులపై చర్యలకు డిమాండ్

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న పుర అధ్యక్షురాలు మనూజ, నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కోరారు. నాలుగు రోజుల్లో వైద్యుల నిర్లక్ష్యంతో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. నాయకులు జిలానీబాషా, ఆది, శశికుమార్, సాయికుమార్, వినయ్, గణేశ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.
● మదనపల్లె పట్టణం: కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను పురాధ్యక్షురాలు వి.మనూజ, ఉపాధ్యక్షులు నూర్‌ఆజామ్, వెంకటచలపతి, ఏపీఎండీసీ మాజీ ఛైర్పర్సన్ షమీంఅస్లాం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కొత్త మండలాల్లో సేవలు విస్తృతం

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ లోకవర్ధన్ సూచించారు. శుక్రవారం మదనపల్లెలో 104 వాహనాన్ని తనిఖీ చేశారు. రికార్డులు, మందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. అన్నమయ్య జిల్లా కేంద్రంలో కొత్తగా చేరిన మండలాల్లో సేవలు విస్తృతం చేయాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

చుట్టూ నీరు.. అన్నదాత కన్నీరు

పెద్ద చెరువులున్నా సాగుకు సమస్యలే

పనికిరాని మొక్కలతో నిండిన సాగునీటి కాలువ

ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పెద్దతిప్పసముద్రం మండలంలో పెద్ద పెద్ద చెరువులున్నా.. రైతులు సాగుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ వ్యాసరాయసముద్రం, రంగరాయ చెరువు, తిప్పరాయచెరువు వందల ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. రాయలవారి కాలంలో ప్రజలు కరవును జయించేందుకు వీటిని నిర్మించారు. కానీ ప్రస్తుతం అవి రూపు కోల్పోయాయి.

వేల ఎకరాల్లో ఆయకట్టు..

2014లో అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు ఉపాధి హామీ పథకంలో భాగంగా చెరువులు, వాటి కిందనున్న కాలువలు శుభ్రం చేయించారు. కందుకూరు వ్యాసరాయ చెరువు 1,760 ఎకరాల్లో విస్తరించి ఉంది. దాని కింద 2,400 ఎకరాల్లో ఏటా పంటలు సాగు చేస్తారు. ❖ రంగరాయ చెరువు 960 ఎకరాల్లో ఉండగా 1,100 ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. ❖ 800 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రంగసముద్రం రంగరాయ చెరువు కింద 1,200 ఎకరాల్లో పంటలు పండిస్తారు. 2021లో కురిసిన భారీ వర్షాలకు కాలువలు పాడయ్యాయి. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

రెండున్నరేళ్లుగా బీడువారి..

పెద్దతిప్ప సముద్రం మండలంలో చెరువుల కింద 4 వేల ఎకరాలు సాగు చేయాలి. కానీ రెండున్నరేళ్లుగా ఆయకట్టుకు నీరు చేరక పోవడంతో భూములు బీళ్లుగా మారిపోయాయి. పనికిరాని చెట్లు పెరిగిపోయాయి. అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. గతంలో చేపట్టిన లైనింగ్ పనులు నాసిరకంగా ఉండటంతో చెరువు నీరు కాలువలకు చేరడం లేదు.

పెద్దేరుకు మంచిరోజులు..

తంబళ్లపల్లె మండలంలో పెద్దేరు ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. దీనికింద 5 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాలువ పనులకు నిధులు మంజూరు చేసింది. కాలువలు శుభ్రం కావడంతో రైతులు సక్రమంగా పంటలు పండిస్తున్నారు. కానీ వ్యాసరాయ, తిప్పరాయ, రంగరాయ చెరువులను మాత్రం వదిలేయడంతో అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదు.

సమస్యలకు పరిష్కారం

స్పందనకు వందనం

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని 81.ఉప్పరపల్లె పంచాయతీ మల్లెలవారిపల్లె పైపులైను గేటు వాల్వు పాడై నీరు వృథా అయ్యేది. ✦ కందూరు బీసీ కాలనీ నీరు సరఫరా అయ్యే స్టార్టర్ పాడై ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ రెండు సమస్యలపై 'ఈనాడు'లో వార్తలు ప్రచురించగా కార్యదర్శి జయశంకర్ స్పందించి సమస్యలను పరిష్కరించారు. ✦ పెద్దఉప్పరపల్లె గొల్లపల్లె వీధిలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయని 'ఈనాడు'లో వార్త ప్రచురించగా కార్యదర్శి జగదీష్ స్పందించి కాలువలు శుభ్రం చేయించారు.

అసంపూర్తి నిర్మాణంతో అవస్థలు

పుంగనూరు టిడ్కో ఇళ్ల ప్రాంతంలో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంకు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. 1,536 ఇళ్ల నిర్మాణాలు పూర్తవగా 1,458 ఇళ్లు లబ్ధిదారులకు కేటాయించారు. వారికి నీరు అందించేందుకు బోర్లు వేసి భూగర్భ ట్యాంకులు నిర్మించారు. మరికొన్ని ఇళ్లకు నీరు అందించేందుకు చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, పుంగనూరు

ముందే తెచ్చారు.. అక్కడే ఉంచారు!

పుంగనూరు మండలంలోని రాగానిపల్లె పంచాయతీ కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్ర భవనం నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తి కాకుండానే తలుపులు, కిటికీలు, విద్యుత్తు బోర్డులు, మీటరు, వైర్లు, పంకాలు, గ్రీన్‌బోర్డులు తీసుకొచ్చారు. పాఠశాల ఆవరణలో భవనం పనులు ఆగి పోవడంతో మూడేళ్లుగా పరికరాలు మూలనే ఉన్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.
– న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం

అంగన్‌వాడీ కేంద్రం లేక ఇబ్బందులు

సోమల మండలంలోని వల్లిగట్ల పంచాయతీ కొత్తపల్లెలో అయిదేళ్ల క్రితం అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులు చేపట్టారు. నిధులు సరిపోకపోవడంతో అప్పట్లో అసంపూర్తిగా వదిలేశారు. గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఇప్పటికీ చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా పనులు పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సోమల

రహదారిపై మురుగు పరుగు

రాజీవ్‌నగర్ విస్తరణ ప్రాంతంలో అంతర్గత రహదారులపై మురుగు పారుతోంది. పుంగనూరు మార్గంలో కాలువలు లేకపోవడంతో సమస్య ఏర్పడుతోంది. ఆయా ప్రాంతాల్లో శుభ్రత పనులు చేయకపోవడంతో ఇళ్లు, హోటళ్ల నుంచి వచ్చే మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. కాలువల నిర్మాణానికి ప్రతిపాదించినట్లు పురపాలిక కమిషనర్ ప్రమీల తెలిపారు.
– న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణం

పొంచి ఉన్న ప్రమాదం

పెద్దతిప్పసముద్రం మండలంలోని కాట్నగల్లులో అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ గతంలో విలేజ్ క్లినిక్ భవన నిర్మాణం ప్రారంభించారు. మురుగునీటి కోసం గొయ్యి తవ్వి మూతలు ఏర్పాటు చేయలేదు. దీంతో అంగన్‌వాడీకి వచ్చే పిల్లలు ఆటలా వెళ్తే పడిపోయే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు. వెంటనే మూతలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెద్దతిప్పసముద్రం

దివ్యాంగుల అభ్యున్నతికి కృషి

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రతిభావంతుల అభ్యున్నతికి కృషి చేస్తోందని ఉమ్మడి చిత్తూరు జిల్లా సంఘాధ్యక్షుడు ఇర్షాద్ అన్నారు. శుక్రవారం దివ్యాంగులకు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. తెదేపా నియోజకవర్గ అధ్యక్షుడు చల్లా రామచంద్రారెడ్డి సమక్షంలో కేకు కోశారు.

క్యాలెండర్లు చూపుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, నాయకులు

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అంకిశెట్టిపల్లెలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అన్నమయ్య జిల్లాకు మదనపల్లె పేరు పెట్టాలని ముఖ్యమంత్రి కార్యాలయానికి ప్రతిపాదన పంపించినట్లు చెప్పారు.

విద్యుత్తు సమస్యలపై ఆరా

పుంగనూరు, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో విద్యుత్తు సంబంధిత సమస్యలను వినియోగదారులు, ప్రజలు తెలియజేయాలని ఆ శాఖ ఈఈ శ్రీనివాసమూర్తి సూచించారు. శుక్రవారం మండలంలోని చెర్లోపల్లెలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం చేపట్టారు. విద్యుత్తు ఛార్జీలు, మీటరు సమస్యలు, తీగలు, తుప్పు పట్టిన స్తంభాలు మొదలైన సమస్యలుంటే తెలియజేయాలన్నారు. ఏడీఈ శ్రీనివాసులు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

సోమల, న్యూస్‌టుడే: నడిచి వెళ్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. సోమలలోని శెట్టివారివీధికి చెందిన రెడ్డెమ్మ శుక్రవారం వీధిలో నడిచి వెళ్తున్నారు. షిర్డీ సాయి ఆలయం సమీపంలో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వచ్చి 24 గ్రాముల బంగారు గొలుసు లాగేశారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పాసు పుస్తకాల పంపిణీలో రగడ

ములకలచెరువు, పెద్దమండ్యం, న్యూస్‌టుడే: పెద్దమండ్యం మండలంలో శివపురంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో వివాదం నెలకొంది. ఇక్కడ తెదేపాకు రెండు వర్గాలున్నాయి. శివపురం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గతంలో కృష్ణారెడ్డిని నియమించారు. కానీ మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గానికి చెందిన మహేశ్వర్‌రెడ్డి అధ్యక్షుడు అంటూ కొందరు వేదికపైకి ఆహ్వానించారు. దీంతో మండలాధ్యక్షుడు వెంకటరమణను కృష్ణారెడ్డి, ఆయన కుమారుడు నాగేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగి దాడులకు పాల్పడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సర్దిచెప్పారు. తాము వైకాపాకు చెందిన వర్గంగా కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని కృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం

మాట్లాడుతున్న జనసేన నాయకులు రాందాస్ చౌదరి, శివరామ్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని జనసేన రాయలసీమ కోకన్వీనర్ జి.రాందాస్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం కమ్మవీధి పార్టీ కార్యాలయంలో ఏఎంసీ ఛైర్మన్ జి.శివరామ్, పుంగనూరు, తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లె నియోజకవర్గాల బాధ్యులతో కలిసి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని అధికారులు ప్రజా సమస్యలపై స్పందించాలన్నారు. జనసేన నాయకులు ఐకమత్యంగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. త్వరలో జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం కలెక్టర్ నిశాంత్‌కుమార్, డీఎస్పీ మహేంద్రను కలసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. నియోజకవర్గాల పార్టీ బాధ్యులు బి.దినేశ్, గంగాధర్, సాయి, చిన్నారాయల్, నాయకుడు ఎ.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో అర్జీల స్వీకరణ

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: గ్రామ, మండల స్థాయిలో ప్రజలు అందజేసిన అర్జీలకు అధికారులు పరిష్కారాలు చూపాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సూచించారు. శుక్రవారం తన ఇంటి వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్‌లో నియోజకవర్గంలోని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, ఇళ్లు అందజేయాలని, వైద్య చికిత్సలకు ఆర్థిక సాయం మంజూరు చేయాలని, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని పలువురు అర్జీలు ఇచ్చారు. సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు.

నూతన ఆవిష్కరణలపై దృష్టి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు పరిశోధనలు, ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, ఈసీఈ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.కుమార్ సూచించారు. శుక్రవారం చంద్రగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఈసీఈ విద్యార్థులు మిట్స్‌ను సందర్శించారు. విశ్వవిద్యాలయాల సందర్శనతో కొత్త అంశాలపై అవగాహన పెరుగుతుందని, ఆలోచన పరిజ్ఞానం విస్తరిస్తుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు రజని, విజయ్‌కుమార్, మిట్స్ ఆచార్యులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో మంటలు అంటుకొని ఒకరికి గాయాలు

నిమ్మనపల్లె : అంత్యక్రియల్లో భాగంగా మృతదేహానికి నిప్పు పెట్టేందుకు పెట్రోలు పోస్తుండగా, ప్రమాదవశాత్తు మరో వ్యక్తిపై పడి మంటలు వ్యాపించాయి. బాలినాయునిపల్లెకు చెందిన ఓ వ్యక్తి మృతి చెందగా దహన క్రియలకు నిమ్మనపల్లె మండలం వెంగంవారిపల్లె గ్రామస్థుడు నీరుగట్టి వెంకటరమణ వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదం జరిగి గాయాలపాలయ్యాడు. వెంటనే నిమ్మనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మదనపల్లె తీసుకువెళ్లారు.

ఒంటరి ఏనుగు దాడి

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని దేవళంపేట పంచాయతీ దిగువమూర్తివారిపల్లె పంట పొలాలపై ఒంటరి ఏనుగు దాడి చేసింది. గురువారం రాత్రి దిగువమూర్తివారిపల్లెకు చెందిన వెంకట్రామయ్య, నారాయణస్వామి పొలాల్లో రాగులు, వరి పైరు, మామిడి చెట్లను నాశనం చేసింది. శివరామయ్య పొలంలో మామిడి, అరటి, మునగ చెట్లు విరిచేసినట్లు రైతులు తెలిపారు.

సారా కేసులో నిందితుడికి రిమాండు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: రొంపిచెర్ల మండలంలోని మోటుమల్లెల పంచాయతీ ఆదెనవారిపల్లెకు చెందిన సోమశేఖర్ సారా విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. ఆయనను అరెస్టు చేసి 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మధుసూదన్ తెలిపారు. పీలేరు కోర్టులో హాజరుపర్చగా రిమాండు విధించినట్లు చెప్పారు.

సూచికలుండవు.. చూస్తూ పోవాల్సిందే!

పుంగనూరు, న్యూస్‌టుడే: పుణ్య క్షేత్రాలు, ఆలయాలతో పాటు వ్యాపారాలకు పుంగనూరు పేరు గాంచింది. ఈ ప్రాంతానికి రోజూ వందల సంఖ్యలో ప్రజలు వివిధ పనులపై వచ్చిపోతుంటారు. బెంగళూరు- తిరుపతి, హైదరాబాద్- కుప్పం, పుంగనూరు- నెల్లూరు, విజయవాడ, కడప మార్గాలు నిత్యం రద్దీగా ఉంటాయి. కానీ సరైన సూచికలు లేక ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి.

దారి తప్పుతున్న వాహనాలు..

చింతపండు, పాడిఆవులు, ఎద్దులు, గొర్రెల సంతలతో పాటు క్వారీలకు ఈ ప్రాంతం పేరొందింది. కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వందల సంఖ్యలో వాహనాలు రోజూ వస్తుంటాయి. కానీ ఆయా ప్రాంతాల్లో ఎక్కడా సరైన సూచికలు లేక బయటి నుంచి వచ్చే వారు దారితప్పుతున్నారు. పలుమార్లు ప్రమాదాలకు గురవుతున్నారు.

ఈ ప్రాంతాల్లో అధికం..

పుంగనూరు నుంచి మేలుపట్ల, భగత్‌సింగ్ కాలనీ, చదళ్ల, గొల్లపల్లె, లద్దిగం, బోయకొండ మార్గంలో కొలింపల్లె వరకు మలుపులు ఉన్నాయి. లద్దిగం మలుపు- కొలింపల్లె రోడ్డు ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తిరుపతి మార్గంలో 29ఎ.చింతమాకుపల్లె, యల్లకుంట్ల, ఇరికిపెంట, నడింపల్లె తదితర ప్రాంతాల్లో ప్రమాదకర మలుపులున్నాయి. పుంగనూరు- సింగిరిగుంట, రామసముద్రం మార్గాల్లో సూచిక, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇటీవల పలు రోడ్లు బాగు చేశామని, సూచికలు పెడతామని ర.భ.శాఖ డీఈఈ వెంకటయ్య తెలిపారు.

భగత్‌సింగ్ కాలనీ సమీపంలో సూచిక బోర్డులు లేని మలుపు

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

సమావేశంలో ద్వారకనాథరెడ్డి, అమర్నాథరెడ్డి, అనూషరెడ్డి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: వైకాపాను బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని రాజంపేట ఎమ్మెల్యే ఎ.అమర్నాథరెడ్డి సూచించారు. మదనపల్లెలో శుక్రవారం మదనపల్లె, తంబళ్లపల్లె నాయకులతో సమావేశమయ్యారు. అమర్నాథరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీలో కమిటీలు ఏర్పాటు చేసి ముందుకు సాగాలన్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, పరిశీలకులు అనూషరెడ్డి, మదనపల్లె సమన్వయకర్త నిషార్‌అహ్మద్, పురాధ్యక్షురాలు వి.మనూజ, ఏపీఎండీసీ మాజీ ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం తదితరులు పాల్గొన్నారు.

తెదేపా కార్యకర్తలకు పురస్కారాలు

చల్లా రామచంద్రారెడ్డితో సుబ్రహ్మణ్యం నాయుడు, నాయకులు

సోమల, రొంపిచర్ల, న్యూస్‌టుడే: తెదేపా అమలు చేసిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో సోమల మండలానికి అత్యధిక అవార్డులు దక్కినట్లు పుంగనూరు నియోజకవర్గ బాధ్యుడు చల్లా రామచంద్రారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు పేర్కొన్నారు. నియోజకవర్గానికి 38 అవార్డులు వస్తే, సోమల నాయకులు 20 దక్కించుకున్నట్లు చెప్పారు. పీఏసీసీ అధ్యక్షుడు శివశంకర్, నాయకులు జనార్దన్, శ్రీనివాసులు, మల్లికార్జున, ఉమాపతినాయుడు, వేణుగోపాల్‌నాయుడు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ✦ రొంపిచర్ల తెదేపా కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తల పురస్కారాలను చల్లా రామచంద్రారెడ్డి అందజేశారు.

ఆర్టీసీ ప్రయాణికుల భద్రతే ముఖ్యం

మదనపల్లె అర్బన్: ఆర్టీసీ బస్సుల్లోని ప్రయాణికులకు భద్రత కల్పించాలని సిబ్బందిని మదనపల్లె రెండో డిపో మేనేజరు బి.అమరనాథ్ సూచించారు. ఈ నెల 1 నుంచి 31 వరకు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోడ్డు పరిస్థితికి అనుగుణంగా బస్సులు నడపాలన్నారు. ఈ నెల 3 నుంచి 6 వరకు బస్సులకు మరమ్మతులు, 7, 8 తేదీల్లో కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్, 20, 21- భద్రతా దినోత్సవం, 22, 23- సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు, 24- డ్రైవర్ల దినోత్సవం, 25, 26- రక్తదాన శిబిరాలు, 27, 28- భద్రతపై సిబ్బందికి శిక్షణ, 29, 30- ఆడిట్, 30, 31 తేదీల్లో సమన్వయ సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పర్యవేక్షకులు రాజు, ఝాన్సీ, ఏడీసీ హరి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

మదనపల్లె నేరవార్తలు: రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. బి.కొత్తకోట మండలంలోని కనికలతోపునకు చెందిన లోకేశ్వర్ (50) ద్విచక్ర వాహనంపై అంగళ్లుకు వెళ్లి తిరిగి వస్తున్నారు. కురబలకోట మండలం కంటేవారిపల్లె సమీపంలో బొలేరో ఢీకొంది. గాయాలైన ఆయనను స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పరిసరాల శుభ్రత తప్పనిసరి

కల్లూరు, న్యూస్‌టుడే: డెంగీ, మలేరియా, గన్యా వంటి జ్వరాలు దోమల ద్వారా వ్యాపిస్తాయని, వాటి నివారణకు ఫ్రైడే- డ్రైడేను తప్పనిసరిగా పాటించాలని జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ సూచించారు. శుక్రవారం కల్లూరు మండలంలోని దేవళంపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి చంద్రయ్య, పర్యవేక్షకులు పురుషోత్తం, అధికారిణి జబీన్ తాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న ఆరోగ్య సిబ్బంది

రైతులకు పాసు పుస్తకాలు

ములకలచెరువు: వేపూరికోటలో పాసు పుస్తకాలను చూపుతున్న అధికారులు, నాయకులు

బి.కొత్తకోట, ములకలచెరువు, తంబళ్లపల్లె, రామసముద్రం, పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: బి.కొత్తకోట మండలం గోళ్లపల్లెలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను తహసీల్దారు బావాజాన్ అందజేశారు. 300 మందికి రాజముద్రతో కూడిన పుస్తకాలు ఇచ్చారు. ◆ తంబళ్లపల్లె, ములకలచెరువు మండలాల్లో తహసీల్దార్లు శ్రీనివాసులు, ప్రదీప్, తెదేపా నాయకులు పుస్తకాలు ఇచ్చారు. ◆ రామసముద్రంలో 510 మందికి అందజేసినట్లు తహసీల్దారు అజారుద్దీన్ తెలిపారు. ◆ పెద్దతిప్పసముద్రం మండలంలోని అనంతాపురంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ శ్రీనాథ్‌రెడ్డి, తహసీల్దారు శ్రీరాములునాయక్ పుస్తకాలు అందజేశారు.

పాఠశాలలకు క్రీడా సామగ్రి

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని 139 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు 39 రకాల క్రీడా సామగ్రి అందజేయనున్నట్లు ఎంఈవో నటరాజ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని అడవినాథునికుంట ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు హెచ్‌ఎం రమ సామగ్రి అందజేశారు. విద్యార్థులు క్రీడల్లో శిక్షణ పొందేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు.

క్రీడా సామగ్రి ఇస్తున్న హెచ్‌ఎం రమ

దస్త్రాలు పరిశీలిస్తున్న అదనపు డీఎంహెచ్‌వో రాధిక

క్షయ రోగులకు మెరుగైన సేవలు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: ఆసుపత్రికి వచ్చే క్షయ రోగులకు మెరుగైన సేవలు అందించాలని అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ రాధిక సూచించారు. శుక్రవారం మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలోని క్షయ విభాగాన్ని ఆమె తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. జిల్లాలో 1,400 మంది క్షయ రోగులు ఉన్నారని, వీరిలో 32 మంది ఎండీఆర్ ఎల్‌తో, 65 మంది క్షయ, హెచ్‌ఐవీతో బాధ పడుతున్నట్లు చెప్పారు. క్షయ, ఏఆర్‌టీ విభాగం సమన్వయంతో పనిచేయాలన్నారు. సూపర్‌వైజర్లు ప్రభాకర్, దయాలన్, శాంతి, చెన్నారెడ్డి, జ్ఞానతిలగం తదితరులు ఉన్నారు.

(c) eenadu

రోడ్డుకిరువైపులా కంపచెట్ల తొలగింపు

కంపచెట్లు తొలగించడంతో విశాలంగా కన్పిస్తున్న రహదారి

కలకడ, న్యూస్‌టుడే: మండలంలోని కలకడ-గుర్రంకొండ మార్గంలో బుడ్డకాలువవంక సమీపంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో కథనం ప్రచురించడంతో అధికారులు స్పందించారు. జేసీబీతో కంప చెట్లు తొలగించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయడంతో చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాయచోటి
• రాయచోటి • పీలేరు

రెవెన్యూ కార్యాలయం సందర్శన

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని జేసీ రాజేందర్ శుక్రవారం పరిశీలించారు. పలు శాఖల కేటాయింపుపై ఆరా తీశారు. పీలేరు తహసీల్దార్ శివకుమార్‌తో చర్చించారు. పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అని జేసీ అన్నారు. దీని పరిధిలోని ఎనిమిది మండలాల ప్రజలు వారి సమస్యలను ఇక్కడే పరిష్కరించుకోవాలని జేసీ సూచించారు.

పీలేరు రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జేసీ రాజేందర్

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
రాయచోటి: 9703622242
పీలేరు: 8008574958
చిన్నమండెం: 9440170752

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పీలేరు వారపుసంత ముగియగానే వ్యర్థాలు తొలగించకుండా వదిలేస్తున్నారు. అవి కుళ్లి పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోంది. - బాషాసాహెబ్, ఆర్టీసీ సల్లగుట్ట

✔ వారపు సంత పూర్తవ్వగానే వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. - బ్రహ్మారెడ్డి, ఈవో, పీలేరు

? పీలేరు ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ ఆనుకుని వ్యర్థాలు, చెత్తాచెదారం పడేస్తున్నారు. - ప్రసాద్, స్థానికుడు

✔ చెత్త తొలగిస్తాం. - శివకుమార్, ఎంపీడీవో

గాలివీడు, న్యూస్‌టుడే: ? గాలివీడు ఆర్టీసీ బస్టాండు వద్ద సంత ప్రాంతంలో దారిలో చేపలు, మాంసం దుకాణాలు నిర్వహిస్తున్నారు. వ్యర్థాలతో దుర్వాసన వస్తోంది. - వెంకటరమణ, స్థానికుడు

✔ వ్యర్థాలు దూరంగా వేయిస్తాం. దుర్వాసన రాకుండా ఏర్పాట్లు చేస్తాం.- అంజనేయులునాయక్, పంచాయతీ కార్యదర్శి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: ? రాయచోటి ఎన్జీవో కాలనీలో చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. - శ్రీనివాసులు, స్థానికుడు

✔ సిబ్బందితో తొలగింపజేస్తాం. - రవి, కమిషనర్

? పట్టణంలోని రాయుడు కాలనీలో మట్టిదారులే దిక్కు. సీసీ రోడ్లు నిర్మించాలి. - నరసింహులు, స్థానికుడు

✔ ఇప్పటికే ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే రోడ్ల నిర్మాణం చేపడతాం.- రవి, కమిషనర్

? బాలికల జూనియర్ కళాశాల వెనుక వీధిలో ఓ వ్యక్తి తన ఇంటి ముందర రోడ్డుపై శాశ్వత పందిరి వేయడంతో వీధి ఇరుగ్గా మారింది. - రమేష్, స్థానికుడు

✔ పరిశీలించి పందిరి తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - విశ్వ కిరీటి, పురపాలిక ఏఈ

బస్సు తిప్పక.. ఎన్ని తిప్పలో..!

❖ మదనపల్లె చేరుకోవాలంటే అదనపు ప్రయాణం

గాలివీడు, న్యూస్‌టుడే: రాయచోటి నియోజకవర్గ పరిధిలోని గాలివీడు నుంచి జిల్లా కేంద్రం మదనపల్లెకు వెళ్లాలంటే గ్రామీణ ప్రాంత వాసులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రస్తుతం గాలివీడు-పెద్దమండ్యం, గుర్రంకొండ, కోటకొండ మీదుగా జిల్లా కేంద్రానికి సర్వీసులు నడుపుతున్నారు.

దూరం తగ్గినా తిరగని సర్వీసులు

గాలివీడు నుంచి దానంరెడ్డిగారిపల్లె, తంబళ్లపల్లె మీదుగా మదనపల్లె వరకు రోడ్డు సదుపాయం కల్పించారు. ఈ మార్గంలో సర్వీసులు నడపడానికి యంత్రాంగం ముందుకు రాలేదు. ఇలా వెళ్తే పది కి.మీ. దూరం తగ్గడమే కాకుండా గ్రామీణులకు సదుపాయం. విద్యార్థులు, ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. సరైన రవాణా మార్గం లేక మదనపల్లెకు వెళ్లాలనుకుంటే గాలివీడు చేరుకొని పెద్దమండ్యం, గుర్రంకొండ, కోటకొండ మీదుగా ప్రయాణం సాగిస్తున్నారు. గతంలో నడుస్తున్న వాటిని రద్దు చేయడంతో ప్రయాణం కష్టంగా మారింది.

మండల సమావేశంలో తీర్మానించినా..

గాలివీడు, పెద్దమండ్యం, శ్రీసత్యసాయి జిల్లా నంబులపూలికుంట మండలాలకు చెందిన సుమారు 30 గ్రామీణ ప్రాంతాలకు రవాణా సులభంగా ఉండేది. వైద్యం, విద్య కోసం పట్టణాలకు వెళ్లేవారికి రాకపోకలు అనుకూలంగా నడుస్తున్న బస్సు సర్వీసు రద్దు చేశారు. తర్వాత పునరుద్ధరించడానికి ముందుకు రాలేదు. మండల సర్వసభ్య సమావేశంలో గాలివీడు-తంబళ్లపల్లె మీదుగా మదనపల్లె వరకు సర్వీసు వేయాలని సభ్యులు తీర్మానించారు. అయినా ఫలితం దక్కలేదు.

గాలివీడు-మదనపల్లె రహదారి

ప్రజల నిరీక్షణ

విద్యాహక్కు చట్టం అమల్లోకి రావడంతో గాలివీడు-దిగువపల్లె వరకు విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సును నడుపుతున్నారు. ఇదే మార్గంలో మదనపల్లె వరకు బస్సు సర్వీసు వేయాలని కోరుతున్నా పట్టించుకోలేదు. జిల్లా కేంద్రానికి రవాణా కోసం బస్సు సదుపాయం కల్పిస్తారని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

మదనపల్లె వరకు సర్వీసు నడపాలి

మాది పెద్దమండ్యం మండలం దిగువపల్లె. పల్లె ప్రాంతం. మాకు రోడ్డు ఉన్నా బస్సు సౌకర్యం లేదు. గాలివీడు, తంబళ్లపల్లెకు పోవాలంటే ఆటోల్లో వెళ్లాల్సి ఉంది. మదనపల్లెకు వెళ్లాలంటే 8 కి.మీ. దూరంలోని గాలివీడు వచ్చి ఆపై పెద్దమండ్యం మీదుగా చేరుకోవాలి. ఈ రోడ్డులో సర్వీసు నడిపితే నేరుగా మదనపల్లె వెళ్లొచ్చు.
- రమణారెడ్డి, దిగవపల్లె, పెద్దమండ్యం మండలం

గ్రామీణులకు అనుకూలం

గాలివీడు-మదనపల్లెకు బంద్రేవు, తంబళ్లపల్లె మీదుగా బస్సు సర్వీసు నడపాలి. జిల్లా కేంద్రానికి పలు పనుల కోసం వెళ్లేవారికి అనుకూలం. పట్టణాలకు వెళ్లాలంటే చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా చేరుకోవచ్చు.
- పసుపులేటి శేఖర్‌రెడ్డి, దానంరెడ్డిగారిపల్లె

సమస్యల పరిష్కారమే ఆపస్ ధ్యేయం

సమావేశంలో మాట్లాడుతున్న ఆపస్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్

కంభంవారిపల్లి (న్యూస్‌టుడే), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడమే ఆపస్ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా అధ్యక్షుడు పచ్చార్ల సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గ్యారంపల్లె ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మూడు డీఏ బకాయిలను వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ కమిటీ వేయాలని డిమాండు చేశారు. ఉపాధ్యాయులకు సమస్యలుంటే సంఘ నాయకుల దృష్టికి తేవాలన్నారు. సమావేశంలో ఎంఈవో రెడ్డిబాషా, ఉపాధ్యాయ సంఘం నాయకులు శివశంకర్, సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: దేవళంపల్లె సెక్టారులో శుక్రవారం పీఆర్టీయూ డైరీ, కాలమానిని సంఘ జిల్లా అధ్యక్షుడు మూడే సూర్యుడునాయక్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణంరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల

కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: పీలేరు నియోజకవర్గంలో ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక బైపాస్ రోడ్డులో శుక్రవారం ఉదయం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో గ్రామస్థాయిలో వైకాపాను బలోపేతం చేసే దిశగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

4న హిందూ సమ్మేళనం

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలోని మదనపల్లె రోడ్డులో కొత్తపేట హాకీ క్రీడా మైదానంలో ఈ నెల 4న హిందూ సమ్మేళనం జరుపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కడప చిన్మయ మిషన్ అధ్యక్షుడు స్వామి తురియానంద సరస్వతి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

5 నుంచి గ్రామసభలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలో ఈ నెల 5వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివకుమార్ తెలిపారు. వికసిత్ భారత్, చెత్తరహిత గ్రామాలు, గ్రామీణ రోజ్‌గార్ అజీవిక మిషన్‌పై అవగాహన కల్పించి, కావాల్సిన అభివృద్ధి పనులు గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని వివరించారు.

రీసర్వే చేసిన గ్రామాల్లో పాసుపుస్తకాల పంపిణీ

రామాపురం, న్యూస్‌టుడే: రీసర్వే జరిగిన గ్రామాల్లో రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రెవెన్యూ గ్రామసభల్లో పంపిణీ చేస్తున్నామని రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన రామాపురం మండలం బండపల్లి, కుమ్మరపల్లెల్లో లబ్ధిదారులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

● **కలకడ** తహసీల్దారు కార్యాలయంలో రీసర్వే పూర్తయిన కె.కొత్తపల్లె రైతులకు ఆంధ్రప్రదేశ్ రాజముద్రతో వచ్చిన పాసుపుస్తకాలను తహసీల్దారు మహేశ్వరీబాయి పంపిణీ చేశారు. ● **లక్కిరెడ్డిపల్లె:** రీ సర్వే పూర్తి చేసిన గ్రామాల్లోని రైతులకు ఈ నెల 9 వరకు పాసుపుస్తకాలు అందిస్తామని తహసీల్దారు క్రాంతికుమార్ తెలిపారు. శుక్రవారం కాకుళారంలో పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

● **సంబేపల్లె:** రౌతుకుంటలో పట్టాదారు పాసుపుస్తకాలను జడ్పీటీసీ మాజీ సభ్యుడు మల్లు నరసారెడ్డి.. తహసీల్దార్ సుబ్రహ్మణ్యంరెడ్డితో కలిసి పంపిణీ చేశారు.

● **కంభంవారిపల్లి:** గాలివారిపల్లె పంచాయతీ బొప్పసముద్రంలో 26 మంది రైతులకు పాసుపుస్తకాలను తహసీల్దార్ నరేంద్ర కుమార్ పంపిణీ చేశారు. ● **చిన్నమండెం:** వండాడి గ్రామంలో శుక్రవారం నూతన పట్టాదారు పాసుపుస్తకాలను తహసీల్దారు నరసింహులు పంపిణీ చేశారు. మల్లూరు రెవెన్యూ గ్రామానికి సంబంధించి కొత్తపల్లెలో ఈ నెల 5న, మల్లూరులో 6న, బోనమలలో 8వ తేదీన పంపిణీ చేస్తామన్నారు.

లబ్ధిదారుకు నూతన పట్టాదారు పాసుపుస్తకాన్ని అందజేస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

పీలేరు.. నిత్యం ఇదే తీరు

✦ ట్రాఫిక్ చక్రబంధంలో పట్టణం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ నుంచి రెవెన్యూ డివిజన్ వరకు స్థాయి పెరిగిన పీలేరు పట్టణాన్ని ట్రాఫిక్ సమస్య వెంటాడుతోంది. పట్టణం బళ్లారి- నాయుడుపేట, హైదరాబాద్ - చెన్నై జాతీయ రహదారులకు కేంద్ర బిందువుగా ఉండటంతో వాహనాల రద్దీ అధికంగా ఉంది. ఈ క్రమంలో వ్యాపారాలు, విద్యాసంస్థలు, ఇతర అవసరాల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారు.

ఆక్రమణలో నడకదారులు: పట్టణంలో ఎక్కడికక్కడ నడకదారులు ఆక్రమణకు గురయ్యాయి. దుకాణాల ముందర మెట్లు, రోప్‌లు నిర్మించుకున్నారు. ఫలితంగా పాదచారులు, అన్ని రకాల వాహనాల ప్రయాణాలు రోడ్లపైనే సాగించాల్సి రావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

పీలేరు పట్టణంలోని తిరుపతి మార్గంలో స్తంభించిన ట్రాఫిక్

సమస్య ఎక్కడెక్కడంటే..

పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి పద్మావతినగర్ కూడలి, నాలుగు రోడ్ల కూడలి నుంచి తిరుపతి మార్గం కోటపల్లె మలుపు వరకు తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉంటోంది. ఇక్కడ నడిరోడ్డుపై కార్లు, ఆటోలు నిలిపివేస్తుండటంతో ఈ సమస్య తలెత్తుతోంది.

సత్వర చర్యలు

పట్టణంలో నడక దారిని ఆక్రమించిన వారికి నోటీసులు జారీ చేశాం. సత్వరమే ఆక్రమణలను తొలగిస్తామని పీలేరు ఈవో బ్రహ్మారెడ్డి తెలిపారు. అవసరమున్న ప్రాంతంలో సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని పీలేరు సీఐ వివరించారు.

వ్యర్థాలతో కొంచెం కొంచెంగా పూడ్చి..

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు మండలం బోడుమల్లువారిపల్లె పంచాయతీ మొరవపల్లె చెరువును వ్యర్థాలు, మట్టితో నింపి కొంచెం కొంచెంగా పూడ్చేస్తున్నారు. ఈ చెరువు కింద సాగు భూమిపై బళ్లారి-నాయుడుపేట ఆరు వరుసల జాతీయ రహదారి వెళ్తుండటంతో ఆ ప్రాంతంలోని భూములన్నింటినీ స్థిరాస్తి వెంచర్లుగా మార్చేశారు. ఈ క్రమంలోనే ఈ చెరువు కట్టపై మట్టి, వ్యర్థాలు నింపుతూ క్రమంగా పూడ్చుతున్నారు. సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

మంచు కురిసే వేళలో..

జనవరి నెల రావడంతోనే చలితో పాటు మంచు కురుస్తోంది. ఉదయం 9 గంటల సమయంలో సైతం సూర్యుడు కానరాకపోవడంతో పాటు చలి విపరీతంగా ఉండటంతో స్థానికులు చలి మంటలు వేసుకున్నారు. శుక్రవారం ఉదయం వాల్మీకిపురాన్ని మంచు దుప్పటి కప్పేసింది. ఊటీని తలపించేలా మంచు మబ్బులు కప్పేశాయి. జాతీయ రహదారిలో సైతం వాహనాలు లైట్లు వేసుకుని వెళ్లాల్సి వచ్చింది.
- న్యూస్‌టుడే, వాల్మీకిపురం

ఉరుస్తున్న గది.. ఇదీ దుస్థితి

మహల్ (కలికిరి), న్యూస్‌టుడే: కలికిరి మండలం మహల్ పశువైద్యశాలలో మందులు నిల్వచేసే గది ఉరుస్తున్నా.. అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నారు. ఏడాదిగా చిన్నపాటి వర్షం కురిసినా ఉరుస్తున్నా పట్టించుకోవడం లేదని వైద్యశాలకు వచ్చే పశుయజమానులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని పశువైద్య సిబ్బంది, రైతులు కోరుతున్నారు.

చెరువు చెంత.. వృథా చింత

పీలేరు, న్యూస్‌టుడే: వ్యవసాయానికి అనువుగా పూర్వీకులు నిర్మించిన చెరువుల మరమ్మతులను విస్మరించడంతో వర్షాలకు వచ్చిన నీరు వృథాగా పోతోంది. ఈ క్రమంలోనే పీలేరు మండలం తలపుల పంచాయతీ చింతలబైలు వద్ద ఉన్న చిన్నపాటి చెరువు 2020 నవంబరులో వచ్చిన తుపానుకు పాక్షికంగా తెగిపోయింది. ఐదేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు మరమ్మతులు చేయలేదు. వైకాపా ప్రభుత్వంలో రూ.20 లక్షలతో ప్రతిపాదనలు పంపినా నిధులు రాకపోవడంతో క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. ఈ సమస్యపై నీటి పారుదల శాఖ ఏఈ ఝాన్సీ వివరణ ఇస్తూ చెరువుల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని, నిధులు వచ్చిన వెంటనే బాగు చేయిస్తామన్నారు.

తపాలా ఉద్యోగి దుర్మరణం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వాహనం ఢీకొని తపాలా ఉద్యోగి మరణించిన ఘటన శ్రీకాళహస్తి-తడ ప్రధాన రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వైఎస్‌ఆర్ జిల్లా వీరబల్లి మండలం మట్లీ కృష్ణాపురానికి చెందిన రమణయ్య కుమారుడు చందు(22) సూళ్లూరుపేట సమీపంలోని కోటపోలూరు తపాలా కార్యాలయంలో బీపీవోగా పనిచేస్తున్నారు. శుక్రవారం విధులు ముగించుకున్న చందు తిరుపతిలోని అమ్మమ్మ ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మార్గమధ్యలో తొట్టంబేడు పీహెచ్‌సీ సమీపంలోని మలుపులో అతని ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లింది. 108 సిబ్బంది క్షతగ్రాతుడ్ని శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించిన కొద్దిసేపటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ఆటో చోదకుడి మృతి

కలికిరి గ్రామీణ: పత్తేగడ పంచాయతీ గొల్లతోపు మలుపులో గురువారం రాత్రి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గండబోయనపల్లెకు చెందిన ఆటోడ్రైవరు షేక్ ఇంతియాజ్ (35) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య షెహనాజ్ ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

క్రైం కార్నర్

వ్యక్తిపై దాడి

రామాపురం: పశువులు మేపుతున్న వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచిన ఘటన రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ చెరువు ముందరపల్లెలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. చెరువు ముందరపల్లెకు చెందిన రామచంద్రారెడ్డి గ్రామ సమీపంలో పశువులు మేపుతుండగా దుండగులు మాస్కులు ధరించి దాడి చేశారు. గాయపడిన రామచంద్రారెడ్డిని కడప రిమ్స్‌కు తరలించారు.

ప్రమాదంలో సింగిల్ విండో అధ్యక్షుడికి గాయాలు

పీలేరు గ్రామీణ: రోడ్డు ప్రమాదంలో పీలేరు సింగిల్ విండో అధ్యక్షుడు యల్లెల రెడ్డెప్పరెడ్డి గాయపడ్డారు. శుక్రవారం ఉదయం కారులో పలమనేరు వెళ్లి తిరుగు వస్తుండగా పీలేరు మండలం బాలంవారిపల్లె వద్ద పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో రెడ్డెప్పరెడ్డి స్వల్ప గాయాలతో బయటపడగా పీలేరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పీలేరులో పోలీసులు తెలిపారు.

దేవగుడిపల్లెలో రీసర్వే ప్రారంభం

చిన్నమండెం: దేవగుడిపల్లెలో శుక్రవారం రీసర్వే పనులు ప్రారంభించారు. మండల సర్వేయరు శ్యామల ఆధ్వర్యంలో మొదట ప్రభుత్వ భూములను గుర్తించేందుకు సర్వే చేశారు. సర్వే పక్కాగా ఉండాలని తహసీల్దారు నరసింహులు సిబ్బందిని ఆదేశించారు.

చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలి

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని పంచాయతీల్లో రోజువారీ చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో ఆదినారాయణ కోరారు. చాకిబండ గ్రామంలో శుక్రవారం ఉదయం చెత్త సేకరణ, కేంద్రాన్ని తనిఖీ చేశారు. తడి, పొడి చెత్తలను వేరు చేసి.. వానపాములతో ఎరువుల తయారీ చేయాలన్నారు.

హాకీ టోర్నీలో రాయచోటి క్రీడాకారిణి సత్తా

నాగనందిని

రాయచోటి: ఖేలో ఇండియా దక్షిణాది రాష్ట్రాల టోర్నీలో రాయచోటిలోని రాజు హాకీ అకాడమీకి చెందిన శ్రీపద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థిని ఎం.నాగనందిని రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తోంది. శుక్రవారం కేరళ జట్టుపై 15-0తో రాష్ట్ర జట్టు విజయం సాధించిందని అన్నమయ్య జిల్లా హాకీ కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు. ఈమె పలు జాతీయస్థాయి పోటీల్లో ఉత్తమ క్రీడాకారిణిగా రాణించిందని వివరించారు.

జిల్లా కేంద్రం మార్పును వ్యతిరేకిస్తూ పిటిషన్

రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మార్చడాన్ని తప్పుబడుతూ శుక్రవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మార్పు విషయంలో రాయచోటి ప్రాంత ప్రజల అభిప్రాయాలను ఎక్కడా సేకరించలేదన్నారు.

బాలబడులకు మోక్షం

✦ నిర్మాణాల పూర్తికి రూ.90 లక్షలు

పీలేరు, న్యూస్‌టుడే: పిల్లలను చిన్నతనం నుంచే పాఠశాలలకు వెళ్లేందుకు సంసిద్ధులను చేసేందుకు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల భవనాలను వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో 2018 నుంచి నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అప్పటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు దాతల భవనాలు, పొరుగున ఉన్న ప్రభుత్వ పాఠశాలల గదుల్లో నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వం పీలేరు నియోజకవర్గంలో తొమ్మిది అసంపూర్తి భవనాలకు రూ.90 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పంచాయతీరాజ్‌శాఖ ఇంజినీరింగ్ విభాగానికి పనుల బాధ్యత అప్పగించింది.

పీలేరు మండలం కంభమిట్టపల్లెలో అసంపూర్తిగా అంగన్‌వాడీ కేంద్రం

ఎక్కడెక్కడంటే..

గుర్రంకొండ మండలం కొత్తపేట కేంద్రానికి, కృష్ణాపురం, గరికుంటపల్లెకు రూ.10 లక్షలు చొప్పున, కలకడలో కోన, నడించెర్లకు రూ.13 లక్షలు చొప్పున, కలికిరిలో గుట్టపాళెం పంచాయతీ జంగంపల్లె దళితవాడకు రూ.8 లక్షలు, గుండ్లూరు పంచాయతీ కొర్నమిట్టపల్లెకు రూ.13లక్షలు, పీలేరు మండలం అగ్రహారం పంచాయతీ కంభమిట్టపల్లెకు రూ.5 లక్షలు, వాల్మీకిపురం మండలం చింతలవారిపల్లెకు రూ.8 లక్షలు మంజూరయ్యాయి. కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించడంతో అసంపూర్తి అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

త్వరగా పూర్తి చేయాలి

2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఒక్కో కేంద్రానికి రూ.ఏడు లక్షలు మంజూరు చేసినా పనులు పూర్తి చేయనందున అసంపూర్తిగా ఉన్నాయి. తాజాగా మంజూరైన నిధులు వినియోగించుకుని నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను కోరినట్లు పీలేరు ఐసీడీఎస్ క్లస్టర్ అధికారిణి రాజమ్మ తెలిపారు.

తెదేపా బలోపేతమే లక్ష్యం

రాయచోటి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. రాయచోటిలోని తన కార్యాలయంలో శుక్రవారం సుండుపల్లి, ఒంటిమిట్ట మండలాలకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తెలిపారు. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య పార్టీ నేతలు అనుసంధానకర్తలుగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెదేపా మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, భగవాన్‌రెడ్డి, కిరణ్‌కుమార్, రామ్మోహన్‌నాయుడు, సుధామురళీ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్‌బాబును సత్కరిస్తున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు

కుటుంబ వివరాలు చెప్పి సహకరించండి

గుర్రంకొండ, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సిబ్బందికి ప్రతి ఒక్కరూ కుటుంబ వివరాలు చెప్పి సహకరించాలని స్థానిక డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి శుక్రవారం కోరారు. ప్రభుత్వ ఆదేశానుసారం సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తారన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలంటే అధికారుల వద్ద పూర్తిస్థాయి వివరాలు ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నిస్సార్, సంధ్యారాణి, సచివాలయ ఇంజినీర్ సతీష్, మహిళా కార్యదర్శి రాశి, సంక్షేమ సహాయకులు గీత పాల్గొన్నారు.

వివరాలు సేకరిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, సచివాలయ సిబ్బంది

క్లాప్‌మిత్రలకు వేతనాలు పెంచాలి

చిన్నమండెం, న్యూస్‌టుడే: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పంచాయతీల్లో పనిచేసే క్లాప్ మిత్రలకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. శుక్రవారం చిన్నమండెంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలకు రూ.6వేల నుంచి రూ.8వేల లోపు వేతనాలు ఇస్తున్నా కుటుంబ పోషణకు చాలడం లేదన్నారు. కార్యక్రమంలో సలీం బాషా, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

పెద్దకర్మ

కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీ మరణం మాకు తీరనిలోటు. దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. బాధాతప్త హృదయాలతో..

భార్య: శ్రీమతి కామిని వెంకటసుబ్బమ్మ
కుమారులు: కె.హోమశేఖర్ Software Engineer, కె.కళ్యాణ్‌బాబు Kalyan Studio, Rayachoti
కోడళ్ళు: శ్రీమతి వనజమ్మ, శ్రీమతి ప్రమీల
కుమార్తె: సి.కాదంబరి Techer
అల్లుడు: సి.శివశంకరయ్య Techer
తమ్ముడు: కె.క్రిష్ణయ్య Rtd. Senior Manager, UBI, Hyd.
మరదలు: శ్రీమతి భారతి
మనుమళ్ళు, మనుమరాండ్రు మరియు కుటుంబ సభ్యులు

కీ॥శే॥ కామిని శంకరయ్య గారు
రిటైర్డ్ సర్వేయర్
సంఘంవాండ్లపల్లె, పెద్దివీడు గ్రామము
వీరబల్లి (మండలం)
జననం: 22-11-1953
మరణం: 24-12-2025

గమనిక: 03-01-2026వ తేదీ శనివారం ఉ॥ 10.30 గం॥లకు వీరబల్లి మండలం, సంఘంవాండ్లపల్లెలోని మా స్వగృహము నందు పెద్దకర్మ జరుగును.

(c) eenadu

భూములపై రైతులకు సమగ్ర హక్కులు

కొల్లూరు, బాపట్ల, న్యూస్‌టుడే: భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కారం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రీ-సర్వే ప్రారంభించిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. దోనేపూడిలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ భావన, ఆర్డీవో రామలక్ష్మి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ రైతులకు రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన పాసు పుస్తకం అందజేస్తున్నామన్నారు. దీని వల్ల రైతులు తమ భూముల వివరాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పడంతో పాటు ప్రభుత్వం అందజేసే ఆర్థిక సాయం, వివిధ సంక్షేమ పథకాలు రైతులకు నేరుగా అందుతాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఆధారంగా నిర్వహించిన సర్వే రైతుల్లో ఆందోళన కలిగించిందని, కూటమి ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే వల్ల రైతులకు ఊరట కలుగుతోందన్నారు. అవసరమైతే రెండో సారి రీసర్వే చేయించి రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో 17,500 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని వీటిలో క్షేత్రస్థాయిలో కోకొల్లలుగా భూ వివాదాలు పరిష్కారం కాకుండా ఉన్నాయని తెలిపారు. రైతులు ఏళ్లుగా అధికారులు, న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో రీ సర్వే పూర్తి చేసిన భూములన్నిటికీ యుద్ధప్రాతిపదికన పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు.

రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే..

సీసీఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికే ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూమి రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే ఆన్‌లైన్ ద్వారా 1బీ అడంగల్ రానున్న జులై నుంచి వాటంతటవే పేర్లు మార్పు జరుగుతాయన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ భూముల వివరాలన్నీ వెబ్‌ల్యాండ్ ద్వారా అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ మండలంలోని ఈపూరు, చిలుమూరు, తిప్పలకట్ట, జువ్వలపాలెం, కిష్కింధపాలెం తదితర గ్రామాల పరిధిలోని హెచ్‌వో పెండింగ్, జమిందారీ, ఆర్సీ భూములకు ఇచ్చిన ఏక్ సాల్ పట్టాలు పొందిన రైతులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని, ఆ రైతులకు శాశ్వత పట్టాలు మంజూరు చేయించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించేందుకు రైతు క్లినిక్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మంత్రి సత్యప్రసాద్

ఒక్క క్లిక్‌తో ఉపశమనం

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: విద్యుత్తు సేవలు పొందడంతో వినియోగదారులకు ఊరట లభిస్తోంది. ఒక్క క్లిక్‌తోనే ఉన్న చోట నుంచి అన్ని పనులు పూర్తవుతున్నాయి. ఈపీడీసీఎల్ 'ఈస్టర్న్ పవర్' యాప్‌తో విద్యుత్తు సంబంధ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన శ్రమ తప్పుతోంది. ఈ యాప్‌నకు మరింత ఆదరణ పెరిగింది. 50 శాతంపైగా కరెంటు బిల్లులను ఇందులోనే చెల్లిస్తున్నారు. ఇతర సేవలను ఇప్పటివరకు 35 శాతం మంది వినియోగించుకున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

❖ విద్యుత్తు సమస్యల పరిష్కారానికి గతంలో జనం యాతన పడాల్సి వచ్చేది. బిల్లులు చెల్లింపునకు ఎక్కడో ఉన్న కార్యాలయాలకు వెళ్లి క్యూలో నిల్చోవాల్సిన పరిస్థితి. ఇప్పుడీ యాప్‌తో అందరికీ ఉపశమనం లభిస్తోందని పిట్టలవానిపాలెం ఏఈ హుసేన్‌ఖాన్ పేర్కొన్నారు. యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

❖ ప్లేస్టోర్ నుంచి ఈస్టర్న్ పవర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బిల్లుల చెల్లింపుతో పాటు సేవల్లో లోపాలు, సరఫరాలో అంతరాయాలపై ఫిర్యాదు చేయవచ్చు. రోజువారీ విద్యుత్తు వినియోగమూ చూసుకోవచ్చు.

ఉత్తపోతలే..

పిచ్చిమొక్కల మధ్య నగరం మండలం పమిడిమర్రు ఎత్తిపోతల పథకం పైపులు

జిల్లాలో ఎత్తిపోతల పథకాలు: 76
సాగు విస్తీర్ణం: 82 వేల ఎకరాలు
మూలన పడినవి: 38
అసంపూర్తిగా నిలిచినవి: 06
మంజూరు చేయాల్సిన నిధులు: రూ.68 కోట్లు

కొత్తగా ప్రతిపాదిస్తున్నవి: నాగులపాలెం, పూసపాడు, పోతినేనివారిపాలెం, భీమవరం

నిరుపయోగంగా పథకాలు

న్యూస్‌టుడే, బాపట్ల

జిల్లాలో మూలనపడిన ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణలో జాప్యం జరుగుతోంది. అధికారులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. వీటిని పొరుగు సేవల సంస్థలకు అప్పగించి వినియోగంలోకి తెచ్చి రైతుల ద్వారా నడిపించాలని భావిస్తోంది. పథకాల మరమ్మతులు, అసంపూర్తిగా ఉన్నవి పూర్తి చేయడానికి రూ.120 కోట్లకు పైగా నిధులు కావాల్సి ఉంది.

అక్కడ 1200 ఎకరాలకు..

❖ నగరం మండలం పమిడిమర్రు ఎత్తిపోతల పథకం ద్వారా చివరి ఆయకట్టులోని 1200 ఎకరాలకు సాగు నీరు అందించాలని ప్రణాళిక రూపొందించారు. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వంలో 80 శాతం పనులు జరిగాయి. గత ప్రభుత్వ పాలనలో పట్టించుకోలేదు. అయిదేళ్లలో 20 శాతం పనులు కూడా పూర్తి చేయలేదు. నీటి పంపింగ్, కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ అమర్చే పనులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. పనుల కోసం తెచ్చిన పైపులను మూలన పడేయటంతో పిచ్చిమొక్కల మధ్య నిరుపయోగంగా ఉన్నాయి.

భావపురి ఎత్తిపోతల పథకం పంపు హౌస్ బావి ఇలా..

సుబ్బారెడ్డిపాలెం వద్ద..

బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీ పరిధి సుబ్బారెడ్డిపాలెం వద్ద 2100 ఎకరాలకు సాగు నీరందించే బావపురి ఎత్తిపోతల పథకం శిథిలావస్థకు చేరింది. పంపుహౌస్, బావి నిరుపయోగంగా మారాయి. నీరందించే కాలువ మట్టి చెట్లతో మూసుకుపోయింది.

కొల్లూరు మండలంలో..

వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలంలో కొల్లూరు-దోనేపూడి మధ్య పోతార్లంక బ్యాంక్ కెనాల్‌పై నిర్మించిన పోతార్లంక ఎత్తిపోతల పథకం కింద ఐదు వేల ఎకరాల ఆయకట్టు ఉంది. రైతులు అరటి, కంద, పసుపు, బొప్పాయి. జామ తోటలు సాగు చేస్తున్నారు. అయితే మూడు వేల ఎకరాలకు మాత్రమే నీరు అందుతోంది. మరో రెండు వేల ఎకరాలకు నీరందక పంటలు సరిగా పండక అన్నదాతలు నష్టపోతున్నారు. ప్రస్తుతం ఉన్న ఎత్తిపోతల పథకం బావుల ఎత్తు పెంచటంతో పాటు మొత్తం ఆయకట్టుకు నీరందేలా అదనంగా బావులు నిర్మించి పైప్‌లైన్లు వేయాలని రైతులు కోరుతున్నారు.

గతంలో ఈ పథకం కింద వరి సాగు చేసేవారు. పథకం పునరుద్ధరణ కోసం నిధులు మంజూరు చేయాలని రైతులు కోరినా గత ప్రభుత్వ హయాంలో పట్టించుకోలేదు. రైతులు బోర్లపై ఆధారపడి మిర్చి సాగు చేస్తున్నారు. వరి సాగు నిలిచింది. వీటిపై ఎత్తిపోతల శాఖ ఈఈ భాగ్యలక్ష్మిని సంప్రదించగా ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించామన్నారు. నిధులు, అనుమతులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కొత్త పథకాలకు అంచనా వ్యయాలు రూపొందించి నిధుల కోసం డీపీఆర్ అందజేశామన్నారు.

9న పర్చూరుకు సీఎం చంద్రబాబు?

మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అన్నదాతల కోసం రాజముద్రతో పంపిణీకి సిద్ధం చేసిన పాసు పుస్తకాల పంపిణీకి ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విచ్చేస్తారని అధికారులు సమాయత్తమయ్యారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాసు పుస్తకాల పంపిణీ పర్చూరు నియోజకవర్గంలో ఆగిపోయింది. ముందుగా వివిధ మండలాల రైతులకు రెవెన్యూ అధికారులు పాసుపుస్తకాల పంపిణీ చేపట్టారు. కొద్దిసేపటికే ఉన్నతాధికారుల నుంచి సీఎం చేతులమీదుగా పంపిణీ జరగనున్నట్లు సమాచారం రావడంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పంపిణీ ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా వేసినట్లు రెవెన్యూ ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు. సీఎం చంద్రబాబు నియోజకవర్గానికి విచ్చేస్తున్నారనే సమాచారంతో గ్రామాల్లో తెదేపా శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో ఎదురుచూస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రెండోసారి నియోజకవర్గ పర్యటనకు సీఎం రానుండటంతో గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తారని ఆకాంక్షిస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయ వర్గాలకు పూర్తిసమాచారం అందలేదు. నియోజకవర్గంలోని ఏ ప్రాంతంలో సీఎం పర్యటన ఉంటుందోనని అధికారులు సైతం ఆసక్తిగా వేచిచూస్తున్నారు.

నాలుగున్నర నెలలు..
95 లక్షల మంది ప్రయాణికులు

బాపట్ల, న్యూస్‌టుడే: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకాన్ని జిల్లాలో అతివలు సద్వినియోగం చేసుకుంటున్నారు. నిరుడు ఆగస్టు 15న పథకం ప్రారంభమైనప్పటి నుంచి నాలుగున్నర నెలల్లో 95 లక్షల మంది ప్రయాణాలు సాగించారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగపడుతోంది. రద్దీ ప్రాంతాల్లో సర్వీసులు పెంచనునట్లు డీపీటీవో సీహెచ్ విమల తెలిపారు.

నెల	ప్రయాణికులు (లక్షల్లో)	మహిళలు
ఆగస్టు	16.67	9.70
సెప్టెంబరు	32.41	20.96
అక్టోబరు	31.39	20.26
నవంబరు	33.94	22.60
డిసెంబరు	32.98	21.85

❖ జిల్లాలో బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి బస్సు డిపోల పరిధిలోని ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులు కిటకిటలాడుతున్నారు. అద్దంకి డిపో డిసెంబరు 31 వరకు జిల్లా పరిధిలోనే ఉంది. జనవరి ఒకటి నుంచి ప్రకాశం లోకి వెళ్లింది. బాపట్ల-గుంటూరు మార్గంలో బస్సుల్లో నిలబడటానికి ఖాళీ ఉండటం లేదు. ఆగస్టు 15 నుంచి డిసెంబరు 31 వరకు 1.50 కోట్ల మంది ప్రయాణించగా మహిళలు 95 లక్షల మంది ఉన్నారు.

❖ జిల్లాలో అత్యధికంగా చీరాల, అద్దంకి డిపోల పరిధిలో మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారు. నవంబరులో ఎక్కువ మంది ప్రయాణం చేశారు. ఇప్పటి వరకు అతివలకు రూ.36.50 కోట్ల లబ్ధి కలిగింది. అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల ఆక్యుపెన్సీ శాతం వంద దాటడం గమనార్హం.

లోపాలు సవరించుకుంటేనే విజయం

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, వినుకొండ

ఐఈఎస్ 45వ ర్యాంకర్ వెంకటేష్

ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు ఎక్కువ మంది సాఫ్ట్‌వేర్ రంగాన్ని ఎంచుకుంటారు. కొంతమందే ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతారు. ఐఏఎస్, ఐపీఎస్‌లాగానే ఐఈఎస్ (ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసు) ఉంటుందనేది చాలామందికి తెలిసినా అటువైపు వెళ్లాలనుకునే వారు చాలా తక్కువ మంది ఉంటారు. కఠోర శ్రమ, పట్టుదలతో ప్రయత్నిస్తే తప్ప దానిని అందుకోలేరు. వినుకొండకు చెందిన తానికొండ వెంకటేష్ మూడేళ్లపాటు శ్రమించి లక్ష్యాన్ని చేరుకున్నారు. డిసెంబర్లో విడుదలైన ఐఈఎస్ ఫలితాల్లో 45వ ర్యాంకు సాధించారు.

పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తానికొండ శ్రీనివాసరావు, వెంకటరమణల కుమారుడు వెంకటేష్ రాజస్థాన్‌లోని బిట్స్ పిలానీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ✦ బీటెక్ చదువుతున్నప్పుడే చాలామంది ఐఈఎస్‌కు సిద్ధమవుతుంటారని, తనకు అప్పుడు అవగాహన లేదని, బయటకొచ్చాక తెలిసిందని అంటారు వెంకటేష్. మొదటిసారి మెయిన్స్ వరకు. రెండోసారి ఇంటర్వ్యూ వరకు వెళ్లి. మూడోసారి అనుకున్నది సాధించానని తెలిపారు. ఎప్పటికప్పుడు లోపాలు తెలుసుకుని తర్వాత పరీక్షలో అధిగమించేలా శ్రమ పడ్డానన్నారు. ఒకట్రెండు సార్లు ఓటమి ఎదురైతే డీలా పడిపోకుండా లోపాల్ని సవరించుకుంటూ ముందుకెళ్తే విజయం తప్పకుండా వరిస్తుందని.. అందుకు తానే ఉదాహరణ అంటున్నారు.

క్విజ్‌తో మెదడుకు పదును

విజయంలో తల్లిదండ్రులతోపాటు సోదరుడు వెంకట అనిత్ ప్రోత్సాహం మరవలేనిదని వెంకటేష్ చెబుతున్నారు. ఫిజిక్స్‌పై బాగా పట్టు సాధించేందుకు విద్య సంబంధ యాప్‌ల్లో క్విజ్ పోటీల్లో పాల్గొని, జవాబుల కోసం మెదడుకు పదును పెట్టేవాడినని, అది ఐఈఎస్ విజయంలో కీలకపాత్ర పోషించిందన్నారు. మార్చి నాటికి సర్వీసులు ప్రకటిస్తారని.. రోడ్లు, రైల్వేలు, రక్షణ, ప్రజా పనులు, టెలీకమ్యూనికేషన్స్, విద్యుత్తు వంటి రంగాల్లో సేవలందించే అవకాశం ఉంటుందని వివరించారు.

'పరీక్షా పే' రిజిస్ట్రేషన్లలో 'పల్నాడు' ప్రథమం

సత్తెనపల్లి: విద్యార్థుల్లో పబ్లిక్ పరీక్షల భయం పోగొట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్షా పే చర్చ(పీపీసీ-2026) కార్యక్రమంలో పాల్గొనేందుకు చేపట్టిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పల్నాడు జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచింది. ఈ నెల 2వ తేదీ వరకు జిల్లాలో 1,21,791 మంది విద్యార్థులు, 5,600 మంది ఉపాధ్యాయులు, 1,106 మంది తల్లిదండ్రులు కలిపి మొత్తం 1,28,497 మంది నమోదయ్యారు. గతేడాది డిసెంబరు 1న మొదలైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 11న ముగియనుంది.

గర్భిణులు, బాలింతల నుంచి వివరాలు సేకరిస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం ప్రతినిధులు

చినగంజాం ఆసుపత్రిలో వైద్య సదుపాయాలపై ఆరా

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా టాస్క్‌ఫోర్సు బృంద సభ్యులు ఎన్.లక్ష్మణ్, ఎం.మల్లికార్జునలు శుక్రవారం సందర్శించారు. గర్భిణులు, బాలింతలు, అయిదేళ్ల వయసులోపు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరికి వైద్యపరంగా అన్ని సదుపాయాలు అందుతున్నాయా లేదా అనే విషయాలను గర్భిణులు, బాలింతలను అడిగి తెలుసుకున్నారు. బాగానే అందుతున్నాయని వారు అధికారులకు చెప్పారు. అనంతరం, చినగంజాం-1, కొత్తపాలెం సచివాలయాలను సందర్శించి, వివరాలు సేకరించారు. డాక్టర్ పి.సాయిశ్రీచరణ్, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సస్పెన్షన్

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చీరాల మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిటీ మిషన్ మేనేజరుగా పని చేస్తున్న సీహెచ్ చినకొండయ్యను ఆ శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు. గతంలో ఒంగోలులో పనిచేసిన సమయంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఈయనను సస్పెండ్ చేసినట్లు అందులో పేర్కొన్నారు.

ప్రభుత్వం దృష్టికి విలీన గ్రామాల ప్రతిపాదన

ఈనాడు, అమరావతి: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 18 గ్రామాల విలీనానికి సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వానికి చేరింది. ఇందులో 11 గ్రామాల్లో ఇప్పటికే గ్రామసభలు నిర్వహించి.. తీర్మానాలను జీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. మిగిలిన ఏడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాల్సి ఉంది. గతేడాది డిసెంబరు 31లోపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండడంతో ఆఘమేఘాలపై కౌన్సిల్ ముందు ఉంచారు. చర్చల అనంతరం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపించినట్లు జీఎంసీ వర్గాలు తెలిపాయి. దీనిపై ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందన్నది ఉత్కంఠగా మారింది. 2012కు ముందు 45.71 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గుంటూరు నగరం పుష్కరకాలం క్రితం జరిగిన 10 గ్రామాల విలీనంతో 145.12 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ప్రస్తుతం 18 గ్రామాలు విలీనమైతే పరిధి 267.18 చదరపుకిలోమీటర్లకు పెరుగుతుంది.

అన్నదాతలకు ధరలు తెలిపేలా డిజిటల్ బోర్డులు

గుంటూరు : మిర్చియార్డుకు గడిచిన ఏడాదిలో వివిధ అభివృద్ధి పనులకు రూ.కోటి వరకు వెచ్చించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చే రైతులు ధరల విషయంలో మోసపోకుండా ఉండేందుకు డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేశారు. మిర్చిలో ఏయే రకాలకు.. ఎంత ధర లభిస్తుందో రైతులు వీక్షించేలా వీటిని ప్రధాన ప్రాంతాల్లో అమర్చారు. నాన్ ఏసీ, ఏసీలో సాధారణ, ప్రత్యేక మిర్చి రకాలకు సంబంధించిన ధరలు స్పష్టంగా కనిపించే మిర్చియార్డులో అయిదు ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. రైతుల సంక్షేమంలో భాగంగా సీజన్‌లో ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేశారు. రైతులు సరకు దిగుమతి చేసుకునేందుకు ఆరో నంబర్ గేటు వద్ద రోడ్డు ఎగుడుదిగుడుగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఆ ప్రాంతంలో మరమ్మతులు నిర్వహిస్తున్నారు.

చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా...

తెలుగు సంబరం ఆరంభం నేడే

న్యూస్‌టుడే – గుంటూరు సాంస్కృతికం

తెలుగు వెలుగులకు గుంటూరు నగరం ఏటుకూరురోడ్డులోని సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ముస్తాబైంది. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులపాటు ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించనున్నారు. ఇందుకోసం ఐదు సువిశాల వేదికలను సిద్ధం చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై తెలుగు సంస్కృతి.. సంప్రదాయాలను అనుసరించి లక్ష్మీగణపతి హోమంతో శనివారం ఉదయం 5 గంటల నుంచే కార్యక్రమాలు ప్రారంభవుతాయి.

❖ తొలిరోజు పద్మావతి వేంకటేశ్వర స్వామి కల్యాణం.. రెండోరోజు శివపార్వతుల కల్యాణం.. మూడోరోజు వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం నిర్వహించనున్నారు. ఇక్కడే విష్ణుసహస్రనామ, హనుమాన్ చాలీసా పారాయణాలు, అన్నమాచార్య సంకీర్తన ఉంటాయి. ❖ ఘంటసాల, ఎస్పీ బాలు కళా వేదికపై పలు రాష్ట్రాల నుంచి వచ్చిన గాయకులు వీనులవిందుగా గానాలాపన చేయనున్నారు.

బాలల సాధన

స్మరణ... : ❖ ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు సహా ఎన్టీఆర్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ తదితరుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. ❖ వివిధ ద్వారాలకు ధూళిపాళ సీతారామశాస్త్రి లాంటి చలన చిత్ర, నాటక రంగ ప్రముఖుల పేర్లు పెట్టారు.

తెలుగింటి రుచులతో... తెలుగునాట డొక్కా సీతమ్మ పేరు విననివారుండరు. ఆమె ఔన్నత్యాన్ని తలచుకునేలా వంటశాలలకు డొక్కా సీతమ్మ పేరు పెట్టారు.

కళల సమాహారంగా... తెలుగునాట విశేషాదరణ పొందిన, ప్రాచీన కళారూపాల ప్రదర్శనలుంటాయి.

హస్తకళా ప్రదర్శనలు.. పుస్తకాల ప్రదర్శనలకు వీలుగా అంగళ్లు ఏర్పాటు చేశారు. వివిధ వస్తువుల విక్రయాలకు మరికొన్ని కేటాయించారు. హస్తకళా ప్రదర్శనల కోసం ఒక వేదిక నిర్మించారు. తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్టు పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ చెప్పారు.

జీవన్ ప్రమాణ పత్రం సమర్పిద్దాం

దర్బార్ రోడ్డు (చీరాల అర్బన్), న్యూస్‌టుడే: జిల్లాలో సుమారు 18 వేల మంది వరకు వివిధ శాఖల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొంది, పింఛను తీసుకునే విశ్రాంత ఉద్యోగులు ఉన్నారు. వీరు ఏటా జీవన్ ప్రమాణ పత్రాలు సమర్పించాలి. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపు వాటిని ఇవ్వకపోతే పింఛను నిలిచిపోయే ప్రమాదం ఉంది. దీని కోసం గతంలో మాదిరిగా ఖజానా శాఖ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండానే యాప్, పోర్టల్, ఆన్‌లైన్ ద్వారా ఎక్కడనుంచైనా సమర్పించే వెసులుబాటు అందుబాటులోకి వచ్చింది.

యాప్‌లో ఇలా.. ఫోన్‌లో ప్లేస్టోర్‌లోకి వెళ్లి జీవన్ ప్రమాణ్ యాప్ డౌన్‌లోడ్ చేసి, ఆధార్, చరవాణి, ఈమెయిల్ ఐడీ సబ్మిట్ చేయాలి. ఆ తరువాత ఫోనుకు వచ్చిన ఓటీపీని నమోదు చేయగానే రౌండ్ సర్కిల్ వస్తోంది. ముఖ ఆధారిత నిర్ధారణతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం ఆధార్, మొబైల్, ఈ మెయిల్ నంబర్లు అడుగుతోంది. వాటిని నమోదు చేస్తే పింఛనుదారుడి వివరాలు వస్తాయి. గతంలో జీవన పత్రం పొందని వారు మాత్రం వారి వివరాలు కొత్తగా చేర్చాలి. పేరు, పీపీవో నంబరు, బ్యాంకు, ప్రభుత్వ శాఖ, పింఛను మంజూరు సంస్థ వివరాలు సరి చూసుకుని సబ్మిట్ చేయాలి. చివరిగా వృత్తంలో ముఖం స్పష్టంగా కనిపించేలా ఫొటో తీసుకుంటే... పత్రం సమర్పించే ప్రక్రియ పూర్తవుతోంది. వెంటనే సంక్షిప్త సందేశం వస్తోంది.

మీసేవ, తపాలా కార్యాలయంలో...

ఈ పత్రాన్ని తపాలా, మీసే కేంద్రాల్లోనూ సమర్పించవచ్చు. దీనికోసం మీ ఆధార్, మొబైల్, పీపీవో, బ్యాంకు ఖాతా నంబర్లు తీసుకెళ్లాలి. ఫిబ్రవరి 28వ తేదీలోగా వీటిని సమర్పించాలని ఖజానా అధికారులు పేర్కొంటున్నారు. బయోమెట్రిక్(వేలిముద్రలు) సరిగా లేని వారు, మంచానికి పరిమితమైన వారు సమీపంలోని సబ్‌ట్రెజరీ కార్యాలయంలో తెలియజేస్తే సిబ్బంది నేరుగా పింఛనుదారుడి ఇంటికి వచ్చి ధ్రువీకరించనున్నారు.

బీఈడీ మొదటి సెమిస్టర్ షెడ్యూల్ విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలల్లో మొదటి సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ శుక్రవారం విడుదలైంది. ఫిబ్రవరి 5 నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఈ ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. పరీక్షలు రాసే వారు ఈ నెల 27 లోపు రూ.100 అపరాధ రుసుంతో ఈ నెల 28 లోపు ఫీజులు చెల్లించాలని సీఈ సూచించారు. మరోవైపు ఏపీ ఉన్నత విద్యామండలి నుంచి బీఈడీ విద్యార్థుల అనుమతులు, యాజమాన్య కోటా, స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి అన్ని కళాశాలల్లో విద్యార్థుల ఆమోద ముద్ర పెండింగ్‌లో ఉంది. ఒక సబ్జెక్టు బదులు మరో సబ్జెక్టు చేర్చుకున్న విద్యార్థుల అనుమతులకు సంబంధించి ఉన్నత విద్యామండలి ఆమోదం ఇంకా లభించలేదు. ఈ నెల 29న గ్యాలీలను సమర్పించాలని వర్సిటీ అధికారులు షెడ్యూల్‌లో వెల్లడించారు. ఫిబ్రవరి అయిదో తేదీన పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. కేవలం అయిదు రోజుల్లో ఆరు వేల మంది విద్యార్థుల వివరాలు పరిశీలించి హాల్ టికెట్లు జారీ చేయాల్సి ఉంది. ఇంత స్వల్ప వ్యవధి ఉన్నా... ఇప్పటి వరకు ఉన్నత విద్యామండలి నుంచి అనుమతుల జాబితా రాకుండా ఏ విధంగా పరీక్షలు నిర్వహిస్తారని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఒక వైపు ప్రవేశాలు పూర్తి కాకుండానే పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడంపై బీఈడీ కళాశాలల యాజమాన్యాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అత్యవసర వైద్యం.. అంతంత మాత్రం

బాపట్ల, న్యూస్‌టుడే

జిల్లా ఆసుపత్రి హోదా వస్తేనే సేవలు మెరుగు

జిల్లాలో ప్రాంతీయ వైద్యశాలలు తప్ప జిల్లా ఆసుపత్రి లేదు. బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రిలో అత్యవసర వైద్యం అంతంతమాత్రంగానే అందుతోంది. ఈకారణంగా ప్రజలు 60 కి.మీ. దూరంలోని గుంటూరుకు పరుగులు తీయాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలోని వైద్యశాలకు జిల్లా హోదా కల్పించి అదనంగా వైద్యులు, సిబ్బందిని నియమించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కూటమి ప్రభుత్వానికి ఏడాది కిందటే ప్రతిపాదనలు వెళ్లాయి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా కృషి చేసి ప్రభుత్వం నుంచి అనుమతులు, నిధులు సాధించాల్సి ఉంది.

బాపట్ల వైద్యశాలకు నిత్యం 450 నుంచి 500 మంది రోగులు వస్తుంటారు. ఐసీయూలో మెరుగైన వైద్యం అందించడానికి అవసరమైన పరికరాలు లేవు. ఫిజీషియన్ ఒక్కరే ఉన్నారు. రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారికి సత్వర వైద్యం అందడం లేదు. ప్రజలు మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరులోని కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారు. రాత్రులు శస్త్రచికిత్సలు జరగడం లేదు. గుండె నొప్పి వస్తే బాధితులకు అత్యవసర వైద్యం అందే పరిస్థితి లేదు.

ఓపీ నమోదుకు బారులు తీరిన రోగులు

వైద్యులు, సిబ్బంది కొరత

నవజాత శిశువుల కోసం ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేసినా పిల్లల వైద్యులు, స్టాఫ్‌నర్సులు సరిపడా లేరు. పది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్యశాలకు అంబులెన్స్ లేదు. మార్చురీలో మూడు ఫ్రీజర్ బాక్సులున్నా అవి సరిగా పని చేయడం లేదు. మృతుల కుటుంబ సభ్యులే బయట నుంచి అద్దెకు ఫ్రీజర్లను తెచ్చుకోవాల్సి వస్తోంది. ఓపీ సేవల నమోదు, ఔషధాలిచ్చే కౌంటర్ ఒక్కొక్కటి మాత్రమే ఉండటంతో రోగులు, వారి సహాయకులు బారులు తీరాల్సి వస్తోంది. రోగులతో పాటు వచ్చే కుటుంబసభ్యులు, బంధువులు వేచి ఉండటానికి గదులు లేవు. సీటీ, ఎంఆర్ఐ స్కానింగ్ సౌకర్యాలు లేవు.

'జిల్లా ఆసుపత్రి హోదా వస్తే కొత్తగా వైద్య నిపుణులు, స్టాఫ్ నర్సులు, నర్సులు, సిబ్బంది పోస్టులు మంజూరవుతాయి. అత్యవసర వైద్య సేవలు మరింత మెరుగ్గా అందుతాయి. పడకలు పెంచడానికి నూతన భవనాలు నిర్మాంచాల్సి ఉంటుంది' అని ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ సిద్ధార్థ తెలిపారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి ఉన్నది. జోనల్ కార్యాలయం, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034 మరియు బ్రాంచ్ ఆఫీస్ : గుంటూరు-2 (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది) నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా పర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 29.02.2012	డిమాండ్ నోటీసు తేది 26.11.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. CTFGNTR40001069 1. నరేంద్ర కుమార్ కురాకుల, తండ్రి : వెంకటేశ్వర్లు కె, డి నెం.22-5-77, లాలాపేట్, గుంటూరు పోస్ట్ మరియు మండలం, గుంటూరు జిల్లా. 2. కురాకుల యాదగిరి, తండ్రి : వెంకటేశ్వర్లు కె, డి నెం.22-5-77/1, మదార బజార్, లాలాపేట్, గుంటూరు పోస్ట్ మరియు మండలం, గుంటూరు జిల్లా. 3. నరసింహారావు కురాకుల, తండ్రి : వెంకటేశ్వర్లు కె, డి నెం.22-5-77, లాలాపేట్, గుంటూరు పోస్ట్ మరియు మండలం, గుంటూరు జిల్లా. 4. వెంకటేశ్వర్లు దాసరి, తండ్రి : కోటేశ్వరరావు డి, డి నెం.15-65, గోనెపూడి పోస్టు, నరసరావుపేట, పల్నాడు జిల్లా.	రుణం మొత్తం రూ. 10,00,000/- (పది లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.43,90,698/- (నలభై మూడు లక్షల తొంభై వేల ఆరు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తేది 26.11.2025 నాటికి

గుంటూరు ఎస్.ఆర్.ఓ. డాక్యుమెంట్ నెం.619/2010 ప్రకారం నరేంద్ర కుమార్ కురాకుల మరియు కురాకుల యాదగిరి మరియు నరసింహా రావు కురాకుల గార్లకు చెందిన షెడ్యూల్ ఆస్తి :

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రామచంద్రపుర అగ్రహారం, హజారువారి వీధి, పాత వార్డు నెం.15, కొత్త వార్డు నెం.23, బ్లాక్ నెం.3, టౌన్ సర్వే నెం.133 మరియు 135 నందు విస్తీర్ణం 59 చ॥గ॥లు మరియు ఇందులో నిర్మించబడిన టైల్డ్ ఇల్లు మరియు షీట్ రూఫ్డ్ షాప్ అసెస్‌మెంట్ నెం.31109, పాత డి నెం.23-4-11, కొత్త డి నెం.23-4-111/2 తో కలదు. హద్దులు : తూర్పు: తుమ్మల సాంబ శివరావు గారి ఆస్తి & ఈ ఆస్తి యొక్క గోడ – 22.10 అ॥లు, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు – 5.6 అ॥లు, ఉత్తరం: ఈ ఆస్తి యొక్క గోడ – 17.9 అ॥లు, తడివిశెట్టి బాపనయ్య మరియు కాకుమాను లక్ష్మీ బాలసుమిత్ర గార్ల ఆస్తి – 7 అ॥లు, మొత్తం 24.9 అ॥లు, దక్షిణం: ఈ ఆస్తి మరియు తుమ్మల సాంబ శివ రావు గారి ఆస్తికి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ – 9.10 అ॥లు మరియు త్రిపురామల్లు రాధాకృష్ణ మూర్తి గారి గోడ నుండి – 31.10 అ॥లు, మరలా పడమర : తడివిశెట్టి బాపనయ్య & కాకుమాను లక్ష్మీ బాల సుమిత్ర గార్ల ఆస్తి మరియు ఈ ఆస్తి యొక్క గోడ – 17.6 అ॥లు, మరలా ఉత్తరం : నార్ని సారంగపాణి గారి ఆస్తి & ఈ ఆస్తి యొక్క కామన్ వాటర్ స్థలం – 176 అ॥లు.

పైన చెప్పబడిన విస్తీర్ణం 59 చ॥గ॥లు లేదా 49.32 చ॥మీ॥లులోని ఇంటి స్థలం మరియు ఇందులో టైల్డ్ ఇల్లు మరియు రూఫ్ షాప్ రూమ్ అన్ని ఫిక్చర్లుతో HSC నెం.100377, నీటి కుళాయి కనెక్షన్‌తో కలదు.

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 26.11.2025, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి

మాట్లాడుతున్న పరంధామరెడ్డి

బాపట్ల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ఎన్జీవోలు ప్రముఖ పాత్ర పోషించాలని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామరెడ్డి అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక రవాణాశాఖ కార్యాలయంలో ఎన్జీవో, బాపట్ల ఇంజినీరింగ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024లో రోడ్డు ప్రమాదాల్లో రాష్ట్రంలో 8,346 మంది మరణించినట్లు తెలిపారు. సగటున రోజుకు 23 మంది చనిపోతున్నారన్నారు. ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంవీఐ ప్రసన్న కుమారి, బాపట్ల ఇంజినీరింగ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి నిరంజన్‌బాబు, సైకాలజిస్టు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రత్యేకాధికారి

పదో తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించేలా పర్యవేక్షణ

చీరాల అర్బన్, వేటపాలెం, రేపల్లె అర్బన్ న్యూస్‌టుడే: పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేస్తోంది. రోజు వారీ జరుగుతున్న దీన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారులను పాఠశాలలకు నియమించింది. వీరిలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, గృహనిర్మాణం, వ్యవసాయం, పశు సంవర్ధక, ఉద్యాన శాఖలతో పాటు వివిధ శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు ఉన్నారు.

విధులు ఇవే

★ రోజు వారీ నిర్వహించే పరీక్షల్లో విద్యార్థులు సాధిస్తున్న మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలి. ★ పాఠ్యాంశాల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడం, ఇతర అంశాలు అమలయ్యేలా చూడటం. ★ రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు పరిశీలించాలి.

పది విద్యార్థులకు ప్రత్యేక తరగతి

★ వెనుకబడిన వారిపై తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులతో చర్చించాలి. ★ ఎక్కువ రోజులు బడికి హాజరు కాని పిల్లల విషయంలో ఇప్పటి వరకు ఉపాధ్యాయులు తీసుకున్న చర్యలను పరిశీలించి వారి తల్లిదండ్రులతో చర్చించాలి. ★ ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో, డిప్యూటీ డీఈవో, డీఈవో, సమగ్ర శిక్షా అధికారులను సమన్వయం చేసుకుంటూ వంద రోజుల ప్రణాళికను మెరుగ్గా నిర్వహించాలి

మెరుగైన ఫలితాలు: డి.శ్రీనివాస్, డీఈవో, బాపట్ల

ప్రభుత్వం తీసుకున్న పాఠశాలలకు ప్రత్యేకాధికారుల నియామకం మెరుగైన ఫలితాల సాధనకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ప్రణాళిక అమల్లో ఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరించేందుకు అవకాశం ఏర్పడుతోంది.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (3 & 4 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌తో సమస్యల పరిష్కారం

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో భూ సమస్యలు పరిష్కరించేందుకు తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ తహసీల్దారు కార్యాలయంలో 33 రకాలు, ఆర్డీవో కార్యాలయంలో ఏడు, కలెక్టరేట్లో 12 రకాల సేవలు అందిస్తామన్నారు. రెవెన్యూ క్లినిక్ సోమవారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు కార్యాలయాల్లో ఎక్కడ పరిష్కరించాల్సిన సమస్యలను అక్కడికే వెళ్లి పరిష్కారం పొందాలన్నారు.

వీఆర్ఏతో కారు కడిగించిన డీటీ

బాపట్ల, కర్లపాలెం, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా కర్లపాలెం మండల తహసీల్దారు కార్యాలయం వద్ద పెదపులుగువారిపాలెం వీఆర్ఏ నరేందర్‌రెడ్డితో డిప్యూటీ తహసీల్దారు(డీటీ) శ్రీదేవి కారు కడిగించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో శుక్రవారం వైరల్ అయింది. గ్రామ సహాయకుడితో కారు కడిగించి, తుడిపించటంపై పలువురు ప్రజా సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కిందిస్థాయి ఉద్యోగితో చాకిరి చేయిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విషయాన్ని ఆర్డీవో గ్లోరియా దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా తహసీల్దారు షాకిర్‌పాషాను వివరణ కోరినట్లు తెలిపారు. ఘటనపై విచారణ చేయించి కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. ఆయన ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని చెప్పారు.


కారు కడుగుతున్న వీఆర్ఏ

ఏఎస్సై రవికుమార్ సస్పెన్షన్

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చీరాల పట్టణంలో గత నెల 24న అర్ధరాత్రి వేటపాలెం పోలీసు స్టేషనులో ఏఎస్సైగా పనిచేస్తున్న పిల్లి రవికుమార్ తాగి నడిరోడ్డుపై వీరంగం వేసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో వారించబోయిన సీఐ, పోలీసు సిబ్బందితో వాగ్వాదం చేయడమే కాకుండా విధుల్లో ఉన్న పోలీసులను నెట్టివేశాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో హల్ చేయడంతో ఎస్పీ ఉమామహేశ్వర్ స్పందించి అతడ్ని వీఆర్‌కి పిలిచారు. దీనిపై సమగ్ర నివేదిక తెప్పించుకున్న ఏఎస్సైని సస్పెండ్ చేశారు.

సరస్ ప్రదర్శన విజయవంతం చేయండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే మొట్టమొదటగా గుంటూరు వేదికగా నిర్వహిస్తున్న సరస్(సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) జాతీయ స్థాయి ప్రదర్శన విజయవంతానికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. రెడ్డికళాశాల ఎదురుగా సరస్ ప్రదర్శనకు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుంచి 18 వరకు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సరస్ ప్రదర్శన నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మమూరు కాలువే ఆసరా

న్యూస్‌టుడే, చినగంజాం: కొమ్మమూరు కాలువ సాగు, తాగునీటి అవసరాలు తీర్చడమే కాదు మూగజీవాలకు ఆసరాగా నిలుస్తోంది. చినగంజాం మండల పరిధిలో సుమారు 28,500 గొర్రెలు ఉండగా.. 300 మందికి పైగా పోషకులున్నారు. పగలంతా గొర్రెలను చేల వద్ద మేపి, రాత్రివేళ ఏదో ఒక ప్రదేశానికి తీసుకెళుతుంటారు కాపలాదారులు, పోషకులు. రాత్రివేళ ఎక్కువగా పొలాల్లో నిలుపుతారు. ప్రస్తుతం పంటల సీజన్ కావడంతో చేలల్లో వీలుకాక గొర్రెల మందలను కొమ్మమూరు కాలువ పక్కనే వలలతో షెడ్లు వేసి, రాత్రుళ్లు వాటిలోనే ఉంచుతున్నారు. గతంలో రాత్రివేళ కుక్కలు, దోమలతో ఇబ్బందులు ఎదురయ్యేవి. ప్రస్తుతం షెడ్లు వేయడంతో ఆ సమస్య తగ్గిందని పోషకులు వెంకటేశ్వర్లు, సుబ్బారావు తెలిపారు.

కాలువ పక్కనే గొర్రెల కోసం వలల దొడ్లు

అరచేతిలో అన్ని సేవలు.. ఉమాంగ్ యాప్‌తో లభ్యం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చరవాణి వినియోగం బాగా పెరిగిపోయింది. దీంతో ప్రజలకు అరచేతిలోనే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇదే కోవలోకి కేంద్ర ప్రభుత్వం ఉమాంగ్ యాప్‌ను తీసుకొచ్చింది. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలకు చెందిన వివిధ రకాల సర్వీసులు వాడుకలోకి వచ్చాయి. ట్రావెల్స్, హెల్త్, వెల్‌నెస్, పోలీస్, న్యాయ సహాయం, రేషన్, ఆధార్, రవాణా, విద్య, నైపుణ్య శిక్షణ, ఉద్యోగం, ఉపాధి, బిల్లుల చెల్లింపు, మహిళలు, పిల్లలు, వృద్ధుల సంరక్షణ, ఈ-డిస్ట్రిక్ సర్వీస్, రైతు, వ్యవసాయం, ఉపాధి కల్పన, సోషల్ సెక్యూరిటీ, పెన్షనర్స్, ప్రజా ఫిర్యాదులు లాంటివి దీని ద్వారా పొందడానికి అవకాశం ఏర్పడుతోంది.

ప్రభుత్వ పథకాలు సైతం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న 15 ముఖ్య శాఖలకు చెందిన పథకాల వివరాలు యాప్‌లో ఉన్నాయి. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, బ్యాంకింగ్, వ్యాపారం, విద్య, వైద్యం, రుణాలు, రాయితీల సేవలు లభ్యమవుతాయి. ఉద్యోగులు, పెన్షనర్ల భవిష్యనిధి (పీఎఫ్), జీవన్ ప్రమాణ్ డిజిటల్ నిర్ధారణ సేవలు తేలికగా పొందడానికి వీలు పడుతోంది. ఇవి కాకుండా మున్సిపాలిటీ ఇంటి, కుళాయి పన్నుల చెల్లింపులు, రేషన్, బస్సు, రైల్వే, విమాన సర్వీసుల వివరాలు, టిక్కెట్ బుకింగ్ సేవలు ఉన్నాయి.

హెల్ప్‌లైన్ నంబర్లు

ఈ యాప్ ఫోన్‌లో ఉంటే అత్యవసర (హెల్ప్‌లైన్) సేవల నంబర్లు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. నేరుగా యాప్ నుంచే ఆయా నంబర్లకు ఫోను చేసే వెసులుబాటు కలుగుతోంది.

ఇలా డౌన్‌లోడ్

గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి యూఎంఏఎన్‌జీ అని టైప్ చేస్తే యాప్ కనిపిస్తోంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకుని ఫోన్ నంబరు, ఈ మెయిల్ ఐడీ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటే పైన పేర్కొన్న అన్ని సేవలు వినియోగించుకోవచ్చు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్

బాపట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ, రైల్వే లెవల్ క్రాసింగ్, ఎరువులు, ప్రజా సానుకూల అవగాహన తదితర విషయాలపై విజయానంద్ మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ భావన, డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్ ఉన్నారు.

హాజరైన కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ భావన, డీఆర్వో గంగాధర్‌గౌడ్

బడి బస్సు కిందపడి బాలుడి దుర్మరణం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: పాఠశాల బస్సు కింద పడి ఐదేళ్ల బాలుడు దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం స్థానిక ఎన్ఎస్ఎల్ వస్త్ర పరిశ్రమ ఆవరణలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పరిశ్రమలో పొంగి రమేష్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. అతని కుమారుడు ఓంకార్(5) ఉదయం పరిశ్రమ ఆవరణలోని క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకుని, క్వార్టర్స్‌లోని ఇంటికి వెళుతూ ప్రమాదవశాత్తు బస్సు టైరు కింద పడిపోవడంతో తల ఛిద్రమై, అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం చీరాల తరలించారు. బాలుడి కోసం తల్లి విలపించిన తీరు చూపరులకు కన్నీళ్లు తెప్పించింది.

బాలుడి మృతదేహం దగ్గర విలపిస్తున్న తల్లి

ఓంకార్

చీరాల బస్టాండ్‌లో వృద్ధురాలి..

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు వృద్ధురాలు బస్సు కింద పడి దుర్మరణం చెందారు. ఈ ఘటన శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చోటు చేసుకుంది. కారంచేడు మండలం జరుబులవారిపాలేనికి చెందిన బొనిగల ఆదిలక్ష్మి(60) చేతిలో సంచితో బస్టాండ్‌కి వచ్చారు. ఆ సమయంలో పొన్నూరు వెళ్లే బస్సును స్టాండ్‌లో పక్కన నిలిపారు. అనంతరం డ్రైవర్, కండక్టర్ భోజనానికి వెళ్లి వచ్చి బస్సును పాయింట్‌లో పెట్టే సమయంలో వృద్ధురాలు దాని కింద పడి, మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఒకటో పట్టణ పోలీసులు ఘటనాస్థలానికి విచ్చేసి ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించారు.

విద్యార్థులు నూతనంగా ఆలోచించాలి

బాపట్ల, బాపట్ల వెస్ట్: విద్యార్థులు తమ ఆలోచనలను ఇన్నోవేషన్ దిశగా మార్చుకోవాలని డిప్యూటీ డీఈవో శివబాబు అన్నారు. జిల్లా విద్యాశాఖ సమగ్రశిక్ష ఆధ్వర్యంలో పట్టణంలోని కాపు కల్యాణ మండపంలో శుక్రవారం జిల్లాస్థాయి కెరీర్ ఎక్స్‌పో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులే సరికొత్త ఆలోచనలతో దేశాన్ని ముందుకు నడిపించాలన్నారు. న్యాయ నిర్ణేతలుగా ఫుడ్ సైన్సు అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన భావన, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయకిశోర్, బాపట్ల ఫార్మసీ కళాశాలకు చెందిన జాన్ సాగిల్ వ్యవహరించారు. ఎగ్జిబిషన్ ప్రదర్శనలో తిమ్మాయపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకున్నారు. ప్రొఫెషనల్ డ్రెస్ కాంపిటిషన్లో ఉపాధ్యాయినుల వేషధారణ వేసిన జడ్పీ హెచ్ఎస్ అడవిదిపాలెం విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. 35 పాఠశాలల నుంచి 210 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి సైన్స్ అధికారి సాధిక్, సమగ్రశిక్ష జీసీడీవో చారులత పాల్గొన్నారు.

బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

మత్స్యకారుడు గల్లంతు

నిజాంపట్నం, న్యూస్‌టుడే: బోటులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి హార్బర్ వద్ద గల్లంతైన ఘటన నిజాంపట్నంలో చోటుచేసుకుంది. నిజాంపట్నానికి చెందిన పీతా పానకాలు(49) శుక్రవారం చేపల వేటకు వెళ్తూ బోటు ఫ్యాను చెక్ చేసేందుకు నీటిలోకి దిగి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న బోటు నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన పోలీసులు గజ ఈతగాళ్లతో నీటిలో వెతికిస్తున్నారు.

ఫోన్లు వదలండి.. పుస్తకాలు పట్టండి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో జీవితంలో ఉన్నతస్థితికి చేరుకోవచ్చని రాష్ట్ర ఆర్య వైశ్య యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి కొత్త రామకృష్ణ అన్నారు. పట్టణంలోని వావిలాల పార్కులో అమరావతి సేవా సమితి ఆధ్వర్యంలో 'ఫోన్లు వదలండి.. పుస్తకాలు పట్టండి' పేరుతో ఓపెన్ బుక్ రీడింగ్ సెషన్‌ను శుక్రవారం నిర్వహించారు. రామకృష్ణ సేవా సంస్థకు పుస్తకాలు అందజేశారు. తమకు నచ్చిన పుస్తకాల్ని చిన్నారులు, యువత తీసుకుని చదివారు. ఓపెన్ బుక్ రీడింగ్ సెషన్లు అంతటా నిర్వహించాలని వక్తలు అన్నారు. సంస్థ బాధ్యులు వీరాంజనేయులు, రవిరాజా, నాగమల్లేశ్వరరావు, గోపి, బాబు తదితరులు పాల్గొన్నారు.

పార్కులో పుస్తకాలు చదువుతున్న చిన్నారులు

వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయండి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉప విద్యాశాఖ అధికారులు, ఎంఈవో, సీఆర్పీలు, ఏఈలతో మండలంలోని లింగంగుంట్ల శంకరభారతీపురం పాఠశాలలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు జరుగుతున్న 75 రోజుల జీఎఫ్ఎల్ఎన్‌ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన నిధులకు సరిపడా బిల్లులు అప్‌లోడ్ చేయాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు విషయంలో రాజీ పడవద్దన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ వివరాలు అన్నీ టీఐఎస్‌లో నమోదు చేసుకోవాలని, తద్వారా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగేందుకు దోహదపడుతుందని చెప్పారు. పరీక్షా పే చర్చ నమోదులో పల్నాడు జిల్లా రాష్ట్రంలో ముందుండేలా కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి సుభాని, సమగ్రశిక్షా సిబ్బంది పూర్ణచంద్రరావు, పద్మారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, రిటైల్ ధర - 179, చికెన్ విత్‌స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -147 రిటైల్ ధర 174 చికెన్ విత్ స్కిన్ - 252, చికెన్ స్కిన్‌లెస్ - 287.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 183 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

తైక్వాండోలో 'పేట' విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర తైక్వాండో పోటీల్లో సత్తా చాటి బంగారు, కాంస్య పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ ఎం.ఎస్.సుధీర్ శుక్రవారం తెలిపారు. తాజాగా తెనాలిలో నిర్వహించిన 2వ ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ కప్ పోటీల్లో భాగంగా ఎం.శివసాయిశ్రీకర్ అండర్-68 కిలోల విభాగంలో బంగారు పతకం, బి.తేజనాయక్ అండర్-63 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించారని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా అభినందించారు.

నేటి నుంచి కేఎల్‌యూలో జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు

తాడేపల్లి: తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో శనివారం నుంచి ఈ నెల 5వరకు సౌత్‌జోన్ జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు కేఎల్‌యూ క్రీడల డైరెక్టర్ హరికిషోర్ తెలిపారు. 900 మంది క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES

PLOT FOR SALE
VINUKONDA

JOBS

Exp Principals, IIT, NEET, Civils Faculty & 6th - 10th all subjects Teachers (B.Ed/M.Ed) Required. Interview: 4-1-26, 10Am-4Pm. Jonathan E.M. School, Pedaravuru, (Tenali). ✆ 91778 62662, 96038 65658.

Wanted Data Entry Operators - 100 Vacancies, Location Sattenapalli, Ph: 7013894058. Email: arfteam909@gmail.com

female Tele Callers, Ol: B.Tech & MBA Only. Salary - 15K. Contact ✆: 83743 25002 & 88858 79076.

Wanted Sales Managers, Sales Executives, Technicians for Jaya Bharath Solar Gnt. Salary - Incentive. 93922 27337.

Wanted Marketing Managers to Work in a Reputed N.G.O. with Salary 32,000/- Near Benzi Circle, Vijayawada. 6304328479.

FINANCIAL SERVICES

REAL ESTATE

GENERAL

FLAT FOR SALE
PATTABHIPURAM

GENERAL

MARKETING/ SALES

గమనిక

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

చెత్త నిల్వలు తొలగించండి

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని చెత్త నిల్వలు ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి కమిషనర్ పట్టణంలో ఆయా వార్డులను విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల గురించి ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్ల వెంబడి చెత్త నిల్వలు చేయవద్దని ప్రజలకు సూచించారు.

సావిత్రీబాయి ఫులే జయంతి

నిజాంపట్నం: మహిళా విద్యకు కృషి చేసిన సావిత్రీబాయి ఫులే చిరస్మరణీయురాలని రాష్ట్ర బీసీ సంఘ అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. బొర్రావారిపాలెంలో శుక్రవారం నిర్వహించిన ఆమె జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యతోనే పేదల అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రహించిన ఆమె పలు పాఠశాలలు స్థాపించి పేదలకు ముఖ్యంగా మహిళకు విద్యాబుద్ధులు నేర్పించారని గుర్తు చేశారు.

డ్వాక్రా లెక్కలు పక్కా

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలను పారదర్శకం చేసేందుకు ప్రభుత్వం మన సంఘం- మన లెక్కలు పథకాన్ని ప్రవేశపెట్టిందని వెలుగు మండల ఏపీఎం చిన్నయ్య తెలిపారు. ఖాజీపాలెంలో మహిళలకు శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఉమెన్ పవర్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని, డ్వాక్రా సభ్యులు డౌన్‌లోడ్ చేసుకుని తమ సంఘానికి సంబంధించి ఆర్థిక లావాదేవీలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: పదిలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఎంపీడీవో శేఖర్‌బాబు అన్నారు. చందోలు, పిట్టలవానిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శుక్రవారం పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశారు. వంద రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? రేపల్లె 14వ వార్డు నక్కవాని చెరువు వద్ద రెండు, పట్టణ గ్రామ దేవత బూరుగలమ్మ గుడి వద్ద ఒక చేతిపంపు పని చేయడం లేదు. **- వెంకటేశ్వరరావు, మోహన్, స్థానికులు**

✔ వెంటనే మూడు చేతిపంపులను బాగు చేయించేందుకు కృషి చేస్తాం. **- శామ్యూల్, మున్సిపల్ ఏఈ రేపల్లె**
– న్యూస్‌టుడే రేపల్లె అర్బన్

వీధి దీపాలు ఏర్పాటు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం గంగడిపాలెం పంచాయతీ అడవిపాలెంలో పలుచోట్ల వీధిదీపాలు వెలగడంలేదు. సమస్యను ఈనెల 2న ఈనాడు మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి బొర్రా ప్రసాద్ శుక్రవారం కార్మికులను పంపి 25 చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: భట్టిప్రోలు బస్టాండు సెంటరులో పెద్ద వీధి దీపం వెలగడం లేదని మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. లైటు ఏర్పాటు చేశారు.

తరుణం.. ప్రగతి బాటలో పయనం

బాపట్ల టౌన్, బాపట్ల న్యూస్‌టుడే: ప్రోత్సహిస్తే మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరు. వారి అభ్యున్నతికి వివిధ పథకాల రూపంలో ఆర్థికంగా సహాయం చేయడానికి ప్రభుత్వం ముందు వస్తోంది. నియోజకవర్గంలో డ్వాక్రా ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు పొంది ఒకరిపై ఆధారపడకుండా మహిళలు ఇతరులకు జీవనోపాధి కల్పిస్తూ ఇతర మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

ట్రెండ్‌కు తగ్గట్టు దుస్తుల డిజైనింగ్

కంకటపాలెం గ్రామానికి చెందిన **కె.కళ్యాణి** 16 ఏళ్ల నుంచి డ్వాక్రాలో సభ్యురాలిగా ఉన్నారు. పీఎం ఈజీపీ, డ్వాక్రాలో రూ.7.35 లక్షలు రుణం తీసుకుని బాపట్ల పట్టణంలోని పోలేరమ్మ గుడి సమీపంలో ఎంబ్రాయిడరీ వర్క్ ప్రారంభించారు. రూ.5 లక్షలతో మగ్గం వర్క్ మిషన్ ఏర్పాటు చేశారు. ఈమె నలుగురికి పని కల్పిస్తున్నారు. మారుతున్న ట్రెండ్‌కు తగ్గట్టు యువతకు వస్త్రాలు రూపొందిస్తారు. ఈమె నెల టర్నోవర్ రూ.2 లక్షలు ఉన్నట్లు తెలిపారు. ఖర్చులు పోను నెలకు రూ.30వేలు మిగులుతున్నాయన్నారు.

పిండి వంటలతో నెలకు రూ. 2.50 లక్షల వ్యాపారం

మండల పరిధిలోని చెరువు జమ్ములపాలేనికి చెందిన **పి.అమరేశ్వరి** 22 ఏళ్ల నుంచి డ్వాక్రా ఉన్నారు. గతంలో డ్వాక్రా, స్త్రీనిధి రుణాలు తీసుకుని పిండి వంటల వ్యాపారం మొదలు పెట్టారు. ఆమె మరో 5 గురికి జీవనోపాధి కల్పిస్తున్నారు. గత సంక్రాంతికి 5 క్వింటాళ్ల పిండి వంటకాలు ఆర్డర్లు వచ్చాయని, ఈ ఏడాది అంతకు మించి ఆర్డర్లు ఉన్నాయని తెలిపారు. నెలకు రూ.2.50 లక్షలు టర్నోవర్ ఉన్నట్లు తెలిపారు. ఖర్చులు పోనూ నెలకు రూ.50 వేల పైగా మిగులుతున్నట్లు చెప్పారు. 2022 నుంచి ఆమెకు ఫుడ్ లైసెన్స్ గుర్తింపు ఉంది. గతంలో కొత్తగొల్లపాలెంలో ఆమె చేసిన ఆహారం పదార్థాలు స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు. వాటిని సీఎం చంద్రబాబు పరిశీలించి వాటి గురించి తెలుసుకున్నారు.

సుగంధ బండి నడుపుతూ, పట్టలు కుడుతూ..

వెదుళ్లపల్లి గ్రామానికి చెందిన **నూర్‌బాషా జాన్‌బీ** 20 ఏళ్లనుంచి డ్వాక్రాలో సభ్యురాలిగా ఉన్నారు. స్త్రీనిధి, డ్వాక్రా, సీఐఎఫ్‌లో బ్యాంకు రుణం తీసుకున్నారు. వెదుళ్లపల్లి కూడలిలో సుగంధ బండి నడపటంతో పాటు పట్టలు కుడుతూ ఆర్థికంగా బలపడ్డారు. డ్వాక్రాలో చేరాక తన పిల్లలను ఇద్దరిని బీటెక్ చదివిస్తున్నారు. తన ఆర్థిక వృద్ధి డ్వాక్రాలో చేరడం వల్లే సాధ్యమైందని ఆమె చెబుతున్నారు.

కలప దొంగలపై చర్యలు తీసుకోండి

డీఎఫ్‌వో వినోద్‌కుమార్, ఆర్వో సురేంద్రతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, న్యూస్‌టుడే: ముత్తాయపాలెంలో అడవిలో అక్రమంగా జామాయిల్ చెట్లు నరికి కలప తరలించి విక్రయించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పీ-4 కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశనను ఇన్‌ఛార్జి డీఎఫ్‌వో వినోద్‌కుమార్, ఆర్వో సురేంద్ర శుక్రవారం కలిశారు. ఆయన మాట్లాడుతూ బయట వ్యక్తులు అడవిలోకి వచ్చి యంత్రాలతో చెట్లు నరికి కలప ట్రాక్టర్లలో తరలిస్తుంటే అటవీ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలప తరలించిన వ్యక్తులు ఎవరో వెంటనే గుర్తించి వివరాలు తెలియజేయాలన్నారు. డీఆర్వో బాలకృష్ణ, ఎఫ్‌బీవోలు గోపీచంద్, రామారావు పాల్గొన్నారు. *ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పీ-4 కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

మంజూరు పత్రం అందజేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లె తెదేపా కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న 66 మందికి వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.71,06,035 మంజూరు పత్రాలు అందజేశారు. రాష్ట్రంలో మధ్య తరగతి, పేదలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం చేయూత అందిస్తుందని తెలిపారు.

ధనుర్మాస పూజలు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని వైష్ణవాలయాల్లో నిర్వహిస్తున్న ధనుర్మాస పూజలు 18వ రోజుకు చేరాయి. చెరుకుపల్లి చెన్నకేశవస్వామి దేవాలయంలో శుక్రవారం స్వామివారికి చేసిన విశేష అలంకరణ భక్తులను ఆకట్టుకొంది. మహిళలు పెద్దఎత్తున హాజరై సామూహిక పూజలు చేశారు.

గోదాదేవి, రంగనాయకస్వామికి..

అమృతలూరు: అమృతలూరు వేణుగోపాలస్వామి, బావనారాయణస్వామి దేవస్థానాల్లో ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి, రంగనాయకస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. వేకువజాము నుంచి నిర్వహిస్తున్న పూజల్లో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈనెల 17న ప్రారంభమైన పూజలను పురస్కరించుకుని మదనగోపాలస్వామి భజన సంఘం ఆధ్వర్యంలో సాయంత్రం వేళ నిత్యం భజనలు జరుగుతున్నాయి.

సామూహిక కుంకుమార్చనలు

పూజలు చేస్తున్న మహిళలు

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: ధనుర్మాసం పురస్కరించుకుని స్థానిక భావనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు. ఆలయ ఆవరణలో గోదాదేవి చిత్ర పటం వద్ద ప్రత్యేక పూజలు చేసిన గావించిన అనంతరం సత్‌సేవా సంఘం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా దీపాలు వెలిగించి వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కుంకుమ పూజలు చేశారు.

బీఎస్ఎన్ఎల్ ప్రత్యేక ఆఫర్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) జనవరి 1 నుంచి 31 వరకు ప్రత్యేక ఆఫర్ ఫ్రీడమ్ ప్లాన్ ప్రారంభమైందని తెనాలి డివిజనల్ ఆపరేషన్స్ ఇంజినీరు ఆకవరపు శ్రీనివాసరావు తెలిపారు. రూపాయికే 30 రోజుల వ్యాలిడిటీ అపరిమిత కాల్స్, 2 జీబీ డేటా, వంద మెసేజెస్ ఉచితంగా సిమ్‌కార్డు అందజేస్తారని తెలిపారు. ఈ ఆఫర్ ఎంఎన్‌పీ వినియోగదారులకు వర్తిస్తుందని, సిమ్‌కార్డు కావాల్సిన వారు దగ్గరలోని బీఎస్ఎన్ఎల్ సేవా కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

డ్రైవర్లకు తగినంత నిద్ర అవసరం

మాట్లాడుతున్న సీఐ రాంబాబు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: వాహన చోదకులు కంటినిండా నిద్ర అవసరమని పట్టణ సీఐ రాంబాబు అన్నారు. పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆయన బస్సు డ్రైవర్లకు సూచనలు చేశారు. [illegible] బస్సులో పదుల సంఖ్యలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు. [illegible] ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాలన్నారు. [illegible] బస్సులు రివర్స్ చేసేటప్పుడు కండక్టర్లు దిగి డ్రైవర్లకు సిగ్నల్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీఎం గురవారెడ్డి ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

ప్రశంస పత్రాలతో విజేతలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: తెనాలిలో గత నెల 27, 28 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో రేపల్లె బోధిధర్మ అకాడమీ క్రీడాకారులు ప్రతిభకనబరిచారు. వివిధ విభాగాల్లో బాలబాలికలకు నిర్వహించిన పోటీల్లో తొమ్మిది బంగారు, నాలుగు వెండి, రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. స్వర్ణ పతకాలు సాధించిన వారు ఈనెల 16న జైపుర్‌లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటారు. విజేతలను శిక్షణ ఇచ్చిన రోహిత్‌వర్మను పలువురు అభినందించారు.

రేపల్లెలో ఎన్టీఆర్ కంటి వైద్య సేవలు

సేవల ప్రారంభోత్సవంలో తెదేపా నేత అనగాని శివప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె నియోజకవర్గ ప్రజలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషితో ఎన్టీఆర్ కంటి వైద్యం అందుబాటులోకి వచ్చిందని, తద్వారా మెరుగైన సేవలు అందుతాయని తెదేపా నేత అనగాని శివప్రసాద్ అన్నారు. రేపల్లె [illegible] ఎన్టీఆర్ వైద్య సేవల కౌంటర్‌ను [illegible] ప్రారంభించారు. [illegible]

రెవెన్యూ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలి

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: రెవెన్యూ ఉద్యోగులు బాధ్యతతో, అంకిత భావంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ [illegible] అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ సురేష్‌బాబు అన్నారు. రాష్ట్ర స్థాయిలో రెవెన్యూ పాలన మరింత చేరువయ్యేలా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ గతంలో తహసీల్దార్ల నుంచి జాయింట్ కలెక్టర్లకు బదలాయించిన అధికారాలను తిరిగి తహసీల్దార్లకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన విషయం అన్నారు.

పదహారేళ్లయినా.. పూర్తి కాని భవనం

పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కాలనీలో మెప్మా భవనం అసంపూర్తిగా నిలిచింది. 2010లో రూ.25 లక్షలు ఖర్చు చేసి శ్లాబు వేసి వదిలేశారు. మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాల సమావేశాల నిర్వహణ కోసం ఈ భవన నిర్మాణం చేపట్టారు. గోడలు నిర్మించకుండా వదిలేశారు. మరో రూ.25 లక్షలు కేటాయిస్తే భవనం పూర్తయి అందుబాటులోకి వస్తుంది. అసంపూర్తి భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. సమస్యను పురపాలక డీఈ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ప్రతిపాదనలు రూపొందించి అనుమతి తీసుకుని నిధులు మంజూరు చేయించి భవన నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, బాపట్ల**

ఏర్పాటు చేసి.. నిరుపయోగంగా మార్చి

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే

పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు నేరుగా కొనుగోలు చేసేలా, వ్యవసాయానికి అవసరమైన సమాచారాన్ని తెలుసుకునేలా గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్కెటింగ్ విధానం, పంటలకు గిట్టుబాటు ధర తదితర విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఈ కేంద్రాల్లో కియోస్క్‌లను ఏర్పాటు చేసింది. వీటి వినియోగంపై క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధిత అధికారులు అవగాహన కల్పించలేదు. కేంద్రాల సిబ్బంది వినియోగించకపోవడంతో అప్పట్లోనే ఈ యంత్రాలు మూలకు చేరాయి. అంతే కాక వాటికి ఇంటర్ నెట్ సదుపాయం అందుబాటులో లేకపోవడం, ఉన్నా సిగ్నల్స్ సమస్యలు, యాప్ ఓపెన్ అయ్యేందుకు ఎక్కువ సమయం పట్టడం, డిస్‌ప్లేలు పనిచేయకపోవడం సమస్యలు తలెత్తాయి. సెల్‌ఫోన్లలోనూ అవే యాప్‌లు అందుబాటులో ఉండటం తదితర కారణాలతో కియోస్క్‌లను వినియోగించకుండా సిబ్బంది పక్కన పెట్టేశారు. కూటమి ప్రభుత్వం అయినా కియోస్క్‌లను రైతులకు ఉపయోగపడేలా వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరముంది. నియోజకవర్గంలో 47 రైతు సేవా కేంద్రాల్లో 47 కియోస్క్‌లు ఉన్నాయి. ఒక్కోదానికి రూ.67 వేల చొప్పున రూ.31.49 లక్షలు ఖర్చు చేశారు. వీటిని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు బాపట్ల ఏడీఏ ధనరాజ్ పేర్కొన్నారు.

ప్రమాదాల జోరు.. పట్టించుకోరు!

తెనాలి- చందోలు ఆర్అండ్‌బీ రహదారిలో పెదపూడి గ్రామం వెలుపల కృష్ణా పశ్చిమ డెల్టా మధ్య కాలువపై వంతెన ప్రమాదాలకు నెలవుగా మారింది. వంతెనకు ఒకవైపు రక్షణగా ఏర్పాటు చేసిన ఇనుప కంచె కూలిపోయి ఏళ్లు గడుస్తోంది. తరచూ ఇక్కడ వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. తురుమెళ్ల నుంచి వచ్చే వాహనాలకు దగ్గరకు వచ్చే వరకు మలుపు, వంతెన కనిపించవు. గతేడాది కారు, 108 వాహనం సైతం కాలువలోకి దూసుకెళ్లాయి. రెండేళ్ల క్రితం ద్విచక్రవాహనం కాలువలో పడిన ఘటనలో వ్యక్తి మృతి చెందారు. సమస్యపై ఆర్అండ్‌బీ డీఈ అరుణ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు నివేదిక పంపామని, నిధులు మంజూరయ్యాక మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తామని ఆమె పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, అమృతలూరు**

స్వామిత్వ సర్వేపై సమీక్ష

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం స్వామిత్వ సర్వే సిబ్బందితో మండల అధికారులు సమీక్ష నిర్వహించారు. సర్వే వేగవంతం చేసి నెలాఖరులోగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ కోరారు. డిప్యూటీ ఎంపీడీవో కేజేఏ శ్రీనివాసన్, మండల సచివాలయ అధికారి రెహమాన్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

మైక్ బహూకరణ

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విశ్రాంత ఎస్సై మహమ్మద్ హబీబ్ ఇక్బాల్ శుక్రవారం మైక్ అందజేశారు. చందోలు మాజీ సర్పంచి షేక్ మగ్దుమ్ అతని భార్య మహమ్మద్ బేగం జ్ఞాపకార్థం వారి కుమారుడు హబీబ్ ఇక్బాల్ దీనిని వితరణ చేశారు.

యడ్లపల్లి విద్యార్థులకు ద్వితీయ స్థానం

చుండూరు, న్యూస్‌టుడే: బాపట్లలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కెరీర్ ఎగ్జిబిషన్‌లో యడ్లపల్లి విద్యార్థులు కె.హేమవర్ధిని, పి.జనని ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు తెలిపారు. వీరు బాగా చదువుకుంటే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయో చార్టు ద్వారా రూపొందించారని చెప్పారు. విద్యార్థులను, ఒకేషనల్ శిక్షకులు జాన్‌వెస్లీ, తిరపతి రావును అభినందించారు.

రీ-సర్వేకు రైతులు సహకరించండి

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: రీ-సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దారు వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని చందోలు, భవనంవారిపాలెం, ఖాజీపాలెంలో నాలుగో విడత భూ సర్వే ప్రారంభించారు. భూములు, పరిమితులు, హక్కులు, హద్దులు సరిచూడడం, పొలాల్లో వాస్తవిక వివరాలను నమోదు చేయడం లక్ష్యంగా ఈ సర్వే జరుగుతుందని వివరించారు. నోటీసులు తీసుకున్న రైతులందరూ తగిన పత్రాలతో తమ పొలాల్లో అందుబాటులో ఉండాలని కోరారు.

హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా చెరుకుపల్లిలో ఈనెల 4న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ ఆర్ఎస్ఎస్ నాయకులు శుక్రవారం మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సంఘ్ రేపల్లె ఖండ్ కార్యవాహ్ ఉప్పు సాంబశివరావు, రాంపల్లి జగన్నాథ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

4 నుంచి రామనామ స్మరణ కోటి మహోత్సవాలు

భట్టిప్రోలు : రామనామ క్షేత్రంలో ఈనెల 4నుంచి 10వ తేదీ వరకు 75వ శ్రీరామనామ స్మరణ కోటి మహోత్సవాలు జరుగుతాయని కమిటీ అధ్యక్షుడు కొన్నిపాటి భాస్కరరావు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

లంక భూముల రైతులకు దెబ్బ మీద దెబ్బ

మినుము సాగుతో మళ్లీ నష్టం

కొల్లూరు కరకట్ట వద్ద దెబ్బతిన్న మినుము పంట

కొల్లూరు, న్యూస్‌టుడే: ఇటీవల సంభవించిన కృష్ణానది వరదల వల్ల నష్టపోయిన లంక భూముల రైతులు ఆ తర్వాత విత్తిన మినుము పంట కూడా దారుణంగా దెబ్బతింది. దీంతో తాము అప్పుల ఊబిలో కూరుకు పోతున్నామంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వరద ముంపు నుంచి బయటపడిన పొలాల్లో జనవరిలో మొక్కజొన్న సాగు చేసుకుందామనే ఆలోచనతో కొందరు రైతులు మూడు నెలల కిందట మినుము విత్తారు. విత్తిన దగ్గర నుంచి మొక్కల ఎదుగుదల ఆశాజనకంగా లేకపోవడంతో కొందరు రైతులు ఆ పంటను పొలంలో కలియదున్నేసి మొక్కజొన్న విత్తుకుని తక్కువ నష్టంతో బయటపడ్డారు. అత్యధిక సంఖ్యలో రైతులు తమ పంటను కాపాడుకునేందుకు అదనంగా వేల రూపాయలు వెచ్చించి తెగుళ్లు, పురుగు నివారణ మందులు చల్లినా ఫలితం లేకుండా పోయింది. ఎకరానికి రూ. 30 వేల వరకు రైతులు ఖర్చు చేసినా చారెడు మినుములు కూడా చేతికి రాలేదు. పూత, కాత సక్రమంగా లేకపోగా అక్కడక్కడా కాసిన కాపు సైతం పిందె దశలోనే ఎండి పోవడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల వైరస్ సోకి ఉండవచ్చని కొందరు రైతులు చెబుతున్నారు. వరదల వల్ల తన నాలుగు ఎకరాల పొలంలోని అరటి తోట పనికి రాకుండా పోవడంతో రూ.లక్షకు పైగా నష్టపోయానని తదుపరి ఆ పొలంలో విత్తిన మినుము కూడా పూర్తిగా దెబ్బతినడంతో మరో రూ. లక్ష నష్టం వాటిల్లిందని గాజుల్లంకకు చెందిన సనకా వెంకటేశ్వర్లు వాపోయాడు. దీనిపై వ్యవసాయాధికారి బుష్ మాట్లాడుతూ మినుము పంట దెబ్బతిన్న విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారంలో క్లబ్ సభ్యులు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: వాసవీ క్లబ్ భట్టిప్రోలు శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం స్థానిక సాయి కృష్ణ కళావేదికలో శుక్రవారం జరిగింది. అధ్యక్షుడిగా తూనుగుంట్ల నాగభూషణం, కార్యదర్శిగా చెన్నా వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. మహిళా క్లబ్ అధ్యక్షురాలిగా పెనుగొండ నాగరాజకుమారి, కార్యదర్శిగా శిరం పద్మావతి నియమితులయ్యారు. వారితో జిల్లా గవర్నర్ నంబూరు నాగభూషణం ప్రమాణ స్వీకారం చేయించారు.

కనగాలలో తీరనున్న మురుగు సమస్య

కల్వర్టు నిర్మాణ పనులు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: కనగాల మండపం కూడలిలో ఎన్నో ఏళ్లుగా పీడిస్తున్న మురుగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఆర్అండ్‌బీ రోడ్డు కింద ఉన్న మురుగునీటి తూములు పూడిపోవటంతో గ్రామాల్లో వాడుక నీరు అంతర్గత రోడ్లలో తిష్టవేసేవి. వానాకాలంలో అయితే గ్రామంలోని కొన్ని రోడ్లపై మురుగు నీరు చేరి దోమలవ్యాప్తితో ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నమయ్యేవి. మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో సమస్య పరిష్కారానికి నోచుకుంది. మండల పరిషత్తు నిధులతో రోడ్డు కింద ఉన్న పూడిపోయిన తూములను తొలగించి కల్వర్టు నిర్మాణం ప్రారంభించినట్లు ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ తెలిపారు.

అల్లుకున్న నిర్లక్ష్యం

కర్లపాలెం మండలం పేరలి పంచాయతీ మసీదు సమీపంలో విద్యుత్తు తీగలకు చెట్ల తీగలు అల్లుకుపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. స్థానికులు విద్యుత్తు శాఖ అధికారులకు తెలిపినా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రమాదం జరిగేవరకు పట్టించుకోరా అని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి ఏఈ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్తు తీగలకు అల్లుకున్న చెట్ల తీగలను వెంటనే తొలగిస్తామని ఆయన చెప్పారు.
- న్యూస్‌టుడే, బాపట్ల టౌన్

అధిక లోడు.. ఆపై పట్ట లేదు

బాపట్ల పరిధిలో అధిక లోడుతో ఇసుక లారీలు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ఇసుకను లారీ ట్రక్కు కన్నా రెండు మూడు అడుగుల ఎత్తులో ఇసుక లోడు చేసి తరలిస్తున్నారు. గుంతలు, గాలికి వెనుక వస్తున్న ద్విచక్ర వాహనదారుల కళ్లలో ఇసుక రేణువులు కళ్లలో పడి ఇబ్బంది పడుతున్నారు. శుక్రవారం హైదర్ పేట రోడ్డులో అధిక లోడుతో ఇసుక లారీ ఇలా ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తూ వెళ్లింది. అధికారులు ఇలా ఇసుక తరలించే లారీలపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, బాపట్ల, టౌన్**

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాతకు స్వామి చిత్రపటం అందజేస్తున్న వేదపండితుడు

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం వెల్లటూరుకు చెందిన లుక్కా అశోక్, సంధ్యారాణి దంపతులు రూ. 1,00,116 విరాళాన్ని శుక్రవారం అందించారు. వేద పండితుడు ఫణి దాతలకు స్వామివారి చిత్రపటం అందజేసి అభినందించారు.

శివాలయాల్లో ఆరుద్రోత్సవం నేడు

చెరుకుపల్లి న్యూస్‌టుడే: పరమేశ్వరునికి ప్రీతిపాత్రమైన ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని శనివారం చెరుకుపల్లి బాలకోటేశ్వరస్వామి దేవాలయం, గుళ్లపల్లి గంగాంబికా సమేత శ్రీ ఆనందీశ్వరస్వామి దేవాలయాల్లో ఆరుద్రోత్సవం నిర్వహించనున్నారు. ఆలయాల్లో వేకువజామునే ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం స్వామి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గోవాడ శైవక్షేత్రంలో..

అమృతలూరు: గోవాడ బాలకోటేశ్వరస్వామి దేవస్థానంలో శివముక్కోటి పురస్కరించుకుని శనివారం స్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అన్నాభిషేకం తదితర ప్రత్యేక పూజలు జరుగుతాయని అర్చకుడు శ్రీధర్ శర్మ తెలిపారు. భక్తులు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

కల్వర్టు వద్ద గుంతలు.. రైతుల ఇబ్బందులు

మండలంలోని భవనంవారిపాలెం పంచాయతీ పరిధిలోని చోడిపాలెం చెరువుకు నీరు వచ్చే కాలువపై నిర్మించిన కల్వర్టు వద్ద గుంతలు పడి ప్రమాదకరంగా ఉంది. వర్షా కాలంలో కురిసిన వర్షాలకు కల్వర్టు అంచులు కోతకు గురై గుంతలు ఏర్పడ్డాయి. గుంతలపై గడ్డి, పిచ్చిమొక్కలు మొలవడంతో పొలంలో ధాన్యం తీసుకువచ్చే ట్రాక్టర్లు, రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాహనాలకు ఇబ్బంది లేకుండా కల్వర్టు వద్ద మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

(c) eenadu

చీరాల

• చీరాల • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
చీరాల: 915484713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 8919838695 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ? ఇంకొల్లు నుంచి కడవకుదురు వెళ్లే రహదారిలో ఒకటో మైలు దగ్గర గ్రామంలో ఊడ్చు చెత్తవేసి, తగులబెడుతున్నారు. వ్యర్థాలు కాలుస్తున్నపుడు వస్తున్న పొగ రాకపోకలకు అంతరాయం కలిగిస్తోంది. **రాఘవయ్య, రైతు, భీమవరం** ✔ వ్యర్థాలను తెలియకుండా తగులబెడుతున్నారు. ఇకపై అలా జరగకుండా చర్యలు తీసుకుంటాం: **రామసుబ్బారెడ్డి, కార్యదర్శి, ఇంకొల్లు**

చినగంజాం, న్యూస్‌టుడే: ? పెదగంజాం ఏటిమొగ లోని తూర్పు వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రులు ఇబ్బందిగా ఉంది. **సుబ్బారావు, స్థానికుడు**

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిస్తాను. **కె.కృపారావు, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి, పెదగంజాం**

నేడు హిందూ సమ్మేళనం

చీరాల, న్యూస్‌టుడే: హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో శనివారం వాడరేవులో హిందూ సమ్మేళనం, సాగర హారతి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తాడివలస దేవరాజు, జ్వాలా నరసింహం తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జరిగే కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

4న శ్రీవారి తిరుకల్యాణం

వేటపాలెం, న్యూస్‌టుడే: రావూరిపేటలోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యంలో 4న శ్రీవారి తిరుకల్యాణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ పండితులచే ఈ క్రతువు ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమవుతుందన్నారు. విజయవంతం చేయాలన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

పర్చూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్ చెప్పారు. మండల పరిధిలోని దేవరపల్లిలో చెత్త సేకరించేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా రూ.3.5 లక్షలతో మంజూరైన ఈ ఆటోను శుక్రవారం గ్రామ నాయకులకు అందజేశారు. గ్రామ సర్పంచి కె.సురేష్, ఎంపీటీసీ సభ్యుడు కె.రవి, డిప్యూటీ ఎంపీడీవో అబ్దుల్‌ఖాదర్ జిలానీ, కార్యదర్శి పి.చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన భూమి కేటాయించాలని వినతి

తహసీల్దార్ గీతారాణికి వినతి పత్రం అందిస్తున్న కాలనీ వాసులు

వేటపాలెం, న్యూస్‌టుడే: రామన్నపేట పంచాయతీ నాగవరపమ్మ ఆలయానికి వెళ్లేదారిలో ఉన్న బాబుజగ్జీవన్‌రామ్ కాలనీని 23 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దాదాపు 120 కుటుంబాలకు ఇక్కడ స్థలాలు ఇచ్చి, కొంతమందికి గృహాలు కట్టించారు. సుమారు 50 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఆనాటి నుంచి ఇప్పటి వరకు శ్మశానభూమి కేటాయించకపోవడంతో ఎవరైనా మృతిచెందితే మృతదేహాన్ని ఖననం చేయడానికి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై శుక్రవారం స్థానిక తహసీల్దార్ గీతారాణిని కలిసి ఆప్రాంతవాసులు వినతి పత్రం అందజేశారు. సమస్యను త్వరలో పరిష్కరిస్తానని తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు.

రంగు రంగుల ఉపాధి

కొత్తపేట (వేటపాలెం), ఎంజీసీ కాలనీ (చీరాల అర్బన్), న్యూస్‌టుడే:

తీరిక సమయంలో ఇంటి వద్ద ఉండకుండా ఎందరో మహిళలు చీరలపై స్క్రీన్ ప్రింటింగ్ ద్వారా డిజైన్లు వేసే పని ద్వారా ఉపాధి పొందుతున్నారు. మరికొందరు వీటిని సొంతంగా ఏర్పాటు చేసుకుని పలువురికి ఉపాధి కల్పిస్తున్నారు. చీరాల అంటే చీరలకు పెట్టింది పేరు. ఈపూరుపాలెం, కొత్తపేట, బండారు నాగేశ్వరరావు కాలనీ తదితర ప్రాంతాల్లో చీరలపై ప్రింటింగ్ వేసే యూనిట్లు ఉన్నాయి. ఒకప్పుడు ఈ ప్రాంతాల్లో చేతితో చీరలపై అందమైన డిజైన్లు వేసేవారు. ప్రస్తుతం సాంకేతికత పెరగడంతో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కంప్యూటర్ ద్వారా డిజైన్లు గుర్తించి, ప్రింట్ తీసి దాన్ని స్క్రీన్ క్లాత్‌తో చట్రానికి ఏర్పాటు చేస్తారు. వీటి ద్వారా మహిళలతో చీరలపై ప్రింటింగ్ వేయిస్తున్నారు. ఇందుకోసం వాటర్ పెయింట్స్ వినియోగిస్తారు.

చీరపై స్క్రీన్ ప్రింటింగ్ ద్వారా డిజైన్ వేస్తున్న మహిళలు

వెయ్యి మందికిపైగా..

ఈ రంగంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి దాదాపు వెయ్యిమంది వరకు ఉపాధి పొందుతున్నారు. మహిళలైతే ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సాయంత్రం 2 నుంచి 6 గంటల వరకు పనిచేస్తారు. దీనికోసం రూ.400పైగా వేతనం అందుతోంది. ఒక చీరపై డిజైను వేయడానికి ఇద్దరు మహిళలు పనిచేయాలి.

ఇతర ప్రాంతాలకు ఎగుమతి

స్థానిక దుకాణాలతో పాటు విజయవాడ, తిరుపతి, చెన్నై, హైదరాబాద్, నగరి ప్రాంతాలకు డిజైన్లు వేసిన వాటిని పంపిస్తారు. ఆయా ప్రాంతాలకు చెందిన వ్యాపారులు ముడి వస్త్రాన్ని పంపించి, వారికి కావల్సిన డిజైన్లు ఇక్కడ వేయిస్తారు. డిజైన్ బట్టి ధరలు ఉంటాయని నిర్వాహకులు తెలుపుతున్నారు.

మురుగు తొలగదా?

జొన్నతాళి సమీపంలో సర్వీసు రోడ్డులో మురుగు

మార్టూరు,న్యూస్‌టుడే: చెన్నై-కోల్‌కతా 16వ నంబరు జాతీయ రహదారి సర్వీసు రోడ్డుపై మురుగు ముంచెత్తుతోంది. జొన్నతాళి-మార్టూరు మార్గంలో కాలువల్లో నిండిన మురుగు రోడ్డుపైకి చేరి, వాహన చక్రాల వెంట ఎగిసిపడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. దీంతో ఇటుగా ప్రయాణించాలంటే ప్రజలు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రూ.1.25 లక్షల బల్లలు అందజేత

దాతతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

వేటపాలెం, న్యూస్‌టుడే: బాలికోన్నత పాఠశాలలో పాల్ ల్యాబ్‌కి అవసరమైన బల్లలను రూ.1.25 లక్షలతో పరణం అంజన్ కుమార్ అందజేశారు. వీటిని విద్యార్థులు బాలాజీరావు నాయుడు, సావిత్రీదేవి, అక్కాబావల జ్ఞాపకార్థం అందించారు. ప్రధానోపాధ్యాయిని దేవరకొండ సరోజిని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

చీరాల, న్యూస్‌టుడే: రైతుల సమస్యలు పరిష్కరించి, వారు తలెత్తుకొని జీవించేలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య పేర్కొన్నారు. గత ప్రభుత్వం జగన్ ఫొటోతో జారీ చేసిన పాసు పుస్తకాల్లో తప్పులను సరిచేసి ప్రభుత్వ రాజముద్రతో, క్యూఆర్ కోడ్‌తో రూపొందించిన కొత్త పాసు పుస్తకాల పంపిణీని శుక్రవారం నిర్వహించారు. స్థానిక విజిలీపేటలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించిందన్నారు. కష్టపడి సంపాదించుకున్న రైతుల ఆస్తులపై జగన్ ఫొటోలు వేయడం దారుణమన్నారు. దీని కోసం తప్పుల తడకగా వీటిని పంపిణీ చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రీసర్వే చేయించి, తప్పులను సరిచేసి రాజముద్రతో పుస్తకాలు అందజేస్తున్నట్లు వివరించారు. ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్, తహసీల్దార్ గోపీకృష్ణ పాల్గొన్నారు.

పట్టాదారు పాసు పుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

మందుబాబులకు అడ్డాగా ఇడుపులపాడు డొంక

పాడేసిన సీసాలు, ఆహార పదార్థాల కవర్లు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: మందుబాబులకు ఇడుపులపాడు డొంక అడ్డాగా మారింది. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదు అన్న నిషేధం ఉన్నా రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం తాగి రహదారిపై సీసాలు పగులగొడుతున్నారు. పశువైద్యశాల నుంచి సాగర్ కాలువ వరకు పొలాలకు పోవడాని ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ద్విచక్ర వాహనాలు, కార్లలోవచ్చి మద్యం తాగి నానా గొడవ చేస్తున్నారు. మధ్యాహ్నం వేళ రైతులు, రైతు కూలీలు భోజనం చేసేందుకు ఏర్పాటు చేసుకున్న చోట తిష్ట వేస్తుండటంతో వారంతా వేరేచోట ఎండలోనే భోజనాలు చేసి సేదతీరుతున్నారు. ఆమార్గంలో ఉదయం సాయంత్రం 50మంది మహిళలు వాకింగ్ చేస్తుంటారు. రహదారి పక్కన మద్యం తాగుతున్న వారిని చూసి హడలిపోతున్నారు. పోలీసులు అప్పుడప్పుడూ డ్రోన్ కెమెరాలతో నిఘాపెట్టి హెచ్చరిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. రైతులు మద్యం సేవిస్తున్న ఫ్రిస్తే దాడికి దిగుతున్నారు. పోలీసులు ప్రత్యేక నిఘాపెట్టి ఆమార్గంలో మద్యం తాగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

పరిశీలిస్తున్న సమగ్రశిక్షా జిల్లా కో-ఆర్డినేటర్ సత్యసాగర్

రాజుపాలెం (మార్టూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సమగ్రశిక్షా జిల్లా ఎ.ఎల్.ఎస్ కో-ఆర్డినేటర్ వి.సత్యసాగర్ చెప్పారు. శుక్రవారం రాజుపాలెం హరిజన కాలనీలోని ప్రాథమిక ఆదర్శ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. బడిలో అమలవుతున్న 75 రోజుల జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ పురోగతిని పర్యవేక్షించారు. మధ్యాహ్న భోజనాన్ని, పాఠశాల రికార్డులను పరిశీలించారు. అపార్ నంబర్లు, ఎకో క్లబ్ ఏర్పాటు, వలస వెళ్లిన చిన్నారుల కుటుంబాల వివరాలపై సమీక్షించారు. సీఆర్ ఎంటీ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగరాన్ని తలపించేలా బహుళ అంతస్తులు

కొత్తపేట (వేటపాలెం), న్యూస్‌టుడే: చిత్రంలోని బహుళ అంతస్తులు చూస్తుంటే ఏదో నగరంలోనివి అనుకుంటున్నారా.. ఇవి వేటపాలెం మండలం కొత్తపేటలోనివి. ఇక్కడ దాదాపు 23 బహుళ అంతస్తుల భవనాలకు పైగా ఉన్నాయి. చీరాలకు దగ్గరగా ఉండటంతో ఇక్కడ వ్యాపారులు, ఉద్యోగులు, ఆర్థిక స్థితిమంతులు నివాసం ఉండేందుకు ఆసక్తి చూపడంతో వీటిని నిర్మించారు. ప్రస్తుతం ఆ సంస్కృతి మారింది. ఇప్పుడు ఎక్కువ మంది వ్యక్తిగత గృహాల్లో ఉండేందుకు ఆసక్తి చూపడంతో ఇక్కడ మళ్లీ వాటి నిర్మాణాలు ఊపందుకున్నాయి.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

చీరాల: అభివృద్ధి పేరుతో అడవులను నరికివేయడంతో పర్యావరణ సమతుల్యం లోపించిందని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య పిలుపునిచ్చారు. శ్రీవాసవీ పాఠశాల విద్యార్థులు తమ చేతి ఖర్చుల డబ్బులతో మొక్కలు కొనుగోలు చేసి, వాటిని బడిలో నాటడంతో పాటు పరిసర ప్రాంతాల వారికి పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ప్రయత్నాన్ని అభినందించదగ్గదన్నారు. మున్సిపల్ ఛైర్మన్ ఎ.సాంబశివరావు, వైస్‌ఛైర్మన్ సుబ్బయ్య, ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్, నక్కల మురళి పాల్గొన్నారు. ✦ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కాలమానిని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. చీరాల, వేటపాలెం పీఏసీఎస్ ఛైర్మన్లు కోటి మోహన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ✦ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బారులో కొండయ్య ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సజ్జా హేమలత పాల్గొన్నారు. ✦ మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీ పద్మావతి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.

అభిప్రాయాల సేకరణ

ఆదిపూడి(కారంచేడు), న్యూస్‌టుడే: మండల పరిధి ఆదిపూడిలో శుక్రవారం సాయంత్రం స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో జరిగిన సర్వేను, ప్రజలకు అందించనున్న ఆస్తికార్డుల జారీ ప్రక్రియపై ఎంపీడీవో కె.నేతాజీ, పంచాయతీ కార్యదర్శి ఎల్.కె కృష్ణ గ్రామస్థుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. సర్వే వివరాలను ప్రజలకు వివరించారు. నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమోజిపాలెంలో నేత్రదానం

హనుమోజిపాలెం (ఇంకొల్లు), న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. హనుమోజిపాలేనికి చెందిన ఉప్పుగుండూరు లక్ష్మీదేవమ్మ(86) శుక్రవారం మృతిచెందారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు రోటరీ అవయవ, నేత్రదాన సహాయ కేంద్రం ప్రతినిధులు జెట్టి స్వామి, ఎస్.రామమోహనరావులు పెద కాకాని శంకర కంటి ఆస్పత్రి సిబ్బందిని పిలిపించి, మృతురాలి కార్నియాలను సేకరించారు. దాత కుటుంబ సభ్యులు రంగారావు, నాగరాజకుమారి, దుర్గాప్రసాద్, సురేఖ, శివాజిలను రోటరీ ప్రతినిధులు కోటేశ్వరరావు, రాఘవరెడ్డి, నాగేశ్వరరావు అభినందించారు.

లక్ష్మీదేవమ్మ

అనుమతి రాక.. తుదిరూపు ఇవ్వక

ఎన్‌హెచ్ 167ఏలో వంతెన నిర్మాణానికి ఆటంకాలు

ఆర్వోబీపై వెల్డింగ్ చేసి ఉంచిన ఇనుప పోస్టింగ్

విజయ్‌నగర్ కాలనీ, ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: వాడరేవు - పిడుగురాళ్ల మధ్య నిర్మాణంలో ఉన్న ఎన్‌హెచ్ 167ఏ పూర్తి కావడానికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. రహదారి పనులు మొత్తం పూర్తి చేసిన అధికారులు ఈపూరుపాలెం, విజయనగర్ కాలనీ గ్రామాల మధ్య ఉన్న రైల్వే లైన్‌పై వంతెన నిర్మాణానికి మాత్రం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రైల్వే శాఖ నుంచి అనుమతులు రాకపోవడంతో తుది రూపు ఇవ్వలేకపోతున్నారు. రెండు నెలల క్రితమే వంతెన పూర్తి చేసిన అధికారులు ఆర్వోబీపై నిర్మాణానికి రైల్వే శాఖ అనుమతులు కోరారు. అక్కడ నుంచి కొర్రీ వేసి దస్త్రాన్ని వెనక్కు పంపారు. నిర్మాణ సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలపై పూర్తి వివరాలతో కూడిన నివేదిక పంపాలని కోరడంతో ఎన్‌హెచ్ అధికారులు తిరిగి నివేదిక తయారుచేసి, పంపారు. ఈలోపల వంతెన వద్ద భారీ క్రేన్ మంటలలో దగ్ధం కావడంతో అనుమతులు ఇచ్చే ప్రక్రియలో మరింత జాప్యం చోటుచేసుకుంది. ఆకతాయి నిర్లక్ష్యంగా సిగరెట్ తాగి పారవేయడంతో మంటలు అంటుకున్నాయని ఎన్‌హెచ్ వారు చెబుతున్నారు. ప్రస్తుతం వంతెనపై ఏర్పాటు చేసే భారీ ఇనుప పోస్టింగ్, దీని కింద అమర్చే భారీ సిమెంట్ సెటింగ్‌లు సిద్ధం చేసి ఉంచారు. అనుమతి ఇచ్చిన వెంటనే రైల్వే ట్రాక్‌పై వంతెన పూర్తి చేయాలని చూస్తున్నారు.

✦ 167ఏ నిర్మాణంతో చిలకలూరిపేట నుంచి చీరాల, వాడరేవుకు రాకపోకలు పెరిగాయి. ఒక్క వంతెన వద్ద పనులు ఆగడంతో ప్రయాణికులు విజయనగర్ కాలనీ వద్ద టర్న్ తీసుకుని, ఈ గ్రామం ద్వారా పేరాల మీదుగా వాడరేవు చేరుకుంటున్నారు. వారాంతాలలో హైదరాబాద్ నుంచి వాడరేవు, రామాపురం బీచ్‌లను సందర్శించే పర్యాటకుల పెరుగుతోంది. వీరంతా వంతెన నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందా అని ఎదురు చూస్తున్నారు. దీనిపై ఎన్‌హెచ్ ఏఈ నవాజ్‌ను వివరణ కోరగా.. మరో వారం రోజులలో రైల్వే శాఖ నుంచి అనుమతి ఉత్తర్వులు అందే అవకాశం ఉందని వీరు తెలిపారు. వెంటనే పనులు చేసి 167ఏని ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తామని వివరించారు.

ధర బాగు.. విస్తారంగా మొక్కజొన్న సాగు

చీరాల, పర్చూరు డివిజన్‌ల్లో 5423 హెక్టార్లలో వేసిన వైనం

చీరాల అర్బన్, పర్చూరు,మార్టూరు, న్యూస్‌టుడే: గత ఏడాది మొక్క జొన్న దిగుబడితో పాటు ధర ఆశాజనకంగా ఉంది. దీంతో ఈ సంవత్సరం రబీలో ఎక్కువ విస్తీర్ణంలో దీన్ని సాగు చేయడానికి అన్నదాతలు ముందుకొచ్చారు. ఇప్పటికే సాగు చేసి రెండు నెలలు అవుతోంది. వాతావరణం అనుకూలిస్తే ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

చీరాల ప్రాంతంలో మొక్కజొన్న

చీరాలలో 1880 హెక్టార్లు

చీరాల వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల్లో ఇప్పటి వరకు 1880 హెక్టార్లలో సాగుచేశారు. చినగంజాంలో తక్కువ విస్తీర్ణం ఉండగా చీరాలలో అత్యధికంగా ఉంది. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో పంట అధికంగా వేశారు. ప్రధానంగా బుర్రవారిపాలెం, బోయినవారిపాలెం, గవినివారిపాలెం, వాడరేవు, అక్కాయిపాలెం, రామాపురం ప్రాంతాల్లో సాగుచేశారు. ఎకరానికి కౌలు రూ.25 వేల వరకు ఉంది. కౌలుతో కలుపుకొని ఎకరానికి దాదాపు రూ.50వేలు వరకు వ్యయం చేస్తున్నారు. గత ఏడాది ఎకరానికి సరాసరి అన్ని ఖర్చులు పోను రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ఆదాయం వచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.2400లుగా ఉంది. ఈనేపథ్యంలో ఈసారి సాగు పెరిగిందనే అభిప్రాయాన్ని వ్యవసాయాధికారులు వ్యక్తం చేస్తున్నారు.

పర్చూరులో 3543

పర్చూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని పర్చూరు, యద్దనపూడి, కారంచేడు, ఇంకొల్లు మండలాల్లో 3543 హెక్టార్లలో సాగు చేశారు. అత్యధికంగా పర్చూరులో 1600, యద్దనపూడి 640, కారంచేడు, ఇంకొల్లు ప్రాంతాల్లో 1303 హెక్టార్లో సాగుచేశారు. మెట్ట ప్రాంతం కావడంతో ఒక్కొక్క నీటి తడికి ఎకరానికి రూ.నాలుగు వేలు వంతున, రెండుసార్లు ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నదాతలు పేర్కొంటున్నారు. మార్టూరులో మరో నాలుగు వేల ఎకరాల్లో ఈ పంట సాగుచేశారు.

ఏపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

ఆవిష్కరణలో ఎంఈవో, సంఘ ప్రతినిధులు

చీరాల, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని, కాలమానిని శుక్రవారం ఎంఈవో టి.రమాదేవి ఆవిష్కరించారు. ఎంఈవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కె.వెంకటేశ్వరరెడ్డి, దండా నారాయణ, శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, సుధామణి, సుశీల, ప్రతాప్, యల్లమందయ్య, సుబ్రహ్మణ్యం, రాంప్రసాద్, కామేశ్వరరావు, మదీన పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

చెరుకూరు(పర్చూరు), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వీరన్నపాలెం యూనియన్ బ్యాంకు రీజనల్ అధికారి బి.శ్రీనివాసరావు, బ్యాంకు మేనేజర్ రాజశేఖర్‌లు అన్నారు. ఇటీవల మృతిచెందిన కొమ్మనబోయిన సురేష్ కుటుంబానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన(పీఎంజేజేబీవై) కింద మంజూరైన రూ.2 లక్షల నగదు చెక్కును మృతుడి భార్య తిరుపతమ్మకు శుక్రవారం రాత్రి అందజేశారు. పలు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు నోడల్ ఆఫీసర్ డి.మహేందర్, ఎ.రామకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చురుగ్గా రహదారి నిర్మాణ పనులు

అడుసుమల్లి, తిక్కరాజుపాలెం (పర్చూరు), న్యూస్‌టుడే: గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టింది. మండల పరిధిలోని పర్చూరు-గుంటూరు రహదారిలో అడుసుమల్లి శివారు గ్రామమైన తిక్కరాజుపాలెం నుంచి చెరుకూరు వరకు ఐదు కిలోమీటర్ల రహదారి గుంతలమయం కావడంతో రూ.1.50 కోట్ల నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభించారు. దీంతో కొద్దిరోజులుగా తారు రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పనులను ఆర్అండ్‌బీ ఏఈ శ్రీకాంత్ పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణ సమయంలో గుంతలతో ఇబ్బందులు పడ్డామని, ఈ రహదారి పూర్తిస్థాయిలో నిర్మాణం జరుగుతుండటంతో చెరుకూరు, భూషాయపాలెం, తిక్కరాజుపాలెం, అడుసుమల్లి గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంట్లో ఉన్న బాలిక అదృశ్యమైన సంఘటనపై ఈపూరుపాలెం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదు అయింది. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. చీరాల మండలంలోని ఒక గ్రామంలో తల్లిదండ్రులు గురువారం రాత్రి దేవాలయానికి వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా.. 15 ఏళ్ల కుమార్తె కనిపించలేదు. ఈమె చీరాలలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అతివలకు అండగా...

జీఆర్సీ కేంద్రాలతో భద్రత

పర్చూరు, మార్టూరు, కారంచేడు, ఇంకొల్లు, వేటపాలెం, న్యూస్‌టుడే

మహిళలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. కుటుంబం, సమాజం నుంచి వేధింపులు ఎదుర్కొంటూ మగ్గిపోతున్న మహిళలకు భరోసా కల్పించేలా జీఆర్సీ (జెండర్ రిసోర్స్ సెంటర్) కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది. దీంతో గృహహింస, వరకట్నం, లైంగిక వేధింపులకు గురయ్యే గ్రామీణ ప్రాంత మహిళల భవిష్యత్తును, భద్రతను దృష్టిలో పెట్టుకుని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మండలాల్లో ఈ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇటీవల కాలంలో ఎక్కువగా గ్రామీణ మహిళలు పలు రకాల వేధింపులకు గురికావడంతో వారికి అండగా నిలిచేందుకు ఈ కేంద్రాలు దిక్సూచి కానున్నాయి. ఇప్పటికే వేమూరు నియోజకవర్గం అమృతలూరులో ఈ కేంద్రం నడుస్తుండగా తాజాగా చీరాల, బాపట్ల, చెరుకుపల్లి, ఇంకొల్లు, వేటపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో వీటి నిర్మాణాలు చేపట్టనున్నారు.

పనితీరు ఇలా..

మహిళలను ఆర్థికంగా, సామాజికంగా, బలోపేతం చేసేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయి. హక్కులు, నిబంధనలు, వైద్యం, మానసిక, న్యాయపరమైన సేవలు మహిళలకు అందనున్నాయి. అతివలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసేందుకు ఇవి కేంద్రాలుగా నిలవనున్నాయి. పోలీస్, న్యాయ శాఖ, ఐసీడీఎస్ సిబ్బంది ఈ కేంద్రాల ద్వారా మహిళలకు భద్రత, భవిష్యత్తుపై అవగాహన కల్పిస్తారు. వీటి ఏర్పాటుకు ప్రభుత్వం ఒక్కొక్క కేంద్రానికి రూ.5లక్షల నిధులను ఇప్పటికే మంజూరు చేసింది.

సిబ్బంది నియామకం

ప్రధానంగా ఈ జీఆర్సీ కేంద్రాల్లో జనరల్ స్టీరింగ్ కమిటీ, మండల స్థాయిలో అన్నిశాఖలతో కలిసి జెండర్ ఫోరమ్ విధులు నిర్వహిస్తుంది. స్వయంసహాయక సంఘాల్లో విద్యావంతులతో పాటు మహిళల సమస్యలపై అవగాహన కలిగిన వారిని జీఆర్సీ కేంద్రం ప్రతినిధులుగా ఎంపిక చేసి, శిక్షణ ఇవ్వనున్నారు. ప్రధానంగా గ్రామస్థాయిలోనే మహిళల సమస్యలు పరిష్కరించేలా సామాజిక కార్యాచరణ కమిటీలు పనిచేస్తాయి. అక్కడ సమస్య పరిష్కారం కాని పక్షంలో మండల సమాఖ్య ద్వారా జీఆర్సీ కేంద్రాలకు బదిలీ చేస్తారు. ఈ కేంద్రాల్లో పనిచేసే వారంతా స్వచ్ఛందంగా విధులు నిర్వహించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు చేసింది.

చీరాలలోని జీఆర్సీ కేంద్రం

తాత్కాలిక వసతి ఏర్పాటు

- ఎస్.లవన్న, డీఆర్‌డీఏ పీడీ, బాపట్ల జిల్లా

వేధింపుల బాధిత మహిళలకు ఈ కేంద్రాల్లో తాత్కాలిక వసతి కల్పిస్తాం. వారికి కుటుంబ సహకారం అందేంత వరకు ఈ కేంద్రాల్లో ఉండేలా ఏర్పాట్లు చేస్తాం. గ్రామీణ ప్రాంత మహిళలు వేధింపులకు గురైతే ఈ కేంద్రాలను సంప్రదించి, న్యాయం పొందవచ్చు.

రీసర్వే ప్రారంభం

ఇనగల్లు,ఉప్పుటూరు(పర్చూరు), కుంకలమర్రు(కారంచేడు), న్యూస్‌టుడే: పర్చూరు, కారంచేడు మండలాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం రీసర్వే ప్రారంభించారు. పర్చూరు మండలం ఇనగల్లు, ఉప్పుటూరు, కారంచేడు మండలం కుంకలమర్రులో సిబ్బంది పొలాలను రోవర్లతో సర్వే చేపట్టారు. రైతుల సమక్షంలోనే సర్వే చేపట్టాలని, ఎక్కడా తప్పులు దొర్లకుండా చూడాలని తహసీల్దార్లు పి.బ్రహ్మయ్య, జి.నాగరాజు సిబ్బందికి సూచించారు. వీఆర్వోలు నాగలక్ష్మి, నవ్య, సర్వేయర్లు వసంతకుమార్, గోపి, సతీష్, టి.లత పాల్గొన్నారు.

మహిళా విద్యకు కృషి

నిజాంపట్నం: మహిళా విద్యకు కృషి చేసిన సావిత్రిబాయి పులె చిరస్మరణీయురాలని రాష్ట్ర బీసీ సంఘ అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. బొర్రావారిపాలెంలో శుక్రవారం నిర్వహించిన ఆమె జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యతోనే పేదల అభివృద్ధి సాధ్యమని గ్రహించిన ఆమె పలు పాఠశాలలు స్థాపించి, పేదలకు ముఖ్యంగా మహిళకు విద్యాబుద్ధులు నేర్పించారన్నారు.

బీఎస్‌ఎన్‌ఎల్ ప్రత్యేక ఆఫర్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్‌ఎన్‌ఎల్) జనవరి 1 నుంచి 31 వరకు ప్రత్యేక ఆఫర్ ఫ్రీడమ్ ప్లాన్ ప్రారంభమైందని తెనాలి డివిజనల్ ఆపరేషన్స్ ఇంజినీరు ఆకవరపు శ్రీనివాసరావు తెలిపారు. రూపాయికే 30 రోజుల వ్యాలిడిటీ అపరిమిత కాల్స్, 2 జీబీ డేటా, వంద మెసేజెస్ ఉచితంగా సిమ్‌కార్డు అందజేస్తారని తెలిపారు. ఈ ఆఫర్ ఎంఎన్‌పీ వినియోగదారులకు వర్తిస్తుందని, సిమ్‌కార్డు కావాల్సిన వారు దగ్గరలోని బీఎస్‌ఎన్‌ఎల్ సేవా కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

సామూహిక కుంకుమార్చనలు

పూజలు చేస్తున్న మహిళలు

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: ధనుర్మాసం పురస్కరించుకుని స్థానిక భావనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు. ఆలయ ఆవరణలో గోదాదేవి చిత్ర పటం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సత్‌సేవా సంఘం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా దీపాలు వెలిగించి, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కుంకుమ పూజలు చేశారు.

లింక్ డాక్యుమెంట్ పోయినది

పెద్దప్రోలు రామస్వామిరెడ్డి S/o పోలిరెడ్డి, మోటుపల్లి గ్రామం, చిన్నగంజాం మండలం, బాపట్ల జిల్లా నాకు సంక్రమించిన డాక్యుమెంట్ నెం: 1356/1973 మా ఇంటి నుండి చిన్నగంజాం సెంటరుకు జిరాక్స్ తీసుకొను నిమిత్తం వెళ్ళగా మార్గమధ్యలో పోయినది ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు సంప్రదించగలరు.

(c) eenadu

ఇంటింటా.. దిగులే

కొద్ది నెలల క్రితం చిత్తూరు నగరంలో కురిసిన వర్షాలకు నగరంలోని కొన్ని ప్రాంతాలు జల దిగ్బంధమయ్యాయి. నగరంలోని కాణిపాకం రోడ్డులోని సంతపేట ప్రాంతంలో మురుగు కాలువలు చిన్నవిగా ఉండి నీరు రోడ్డుపై ఉండటంతో సమస్య పరిష్కరించేందుకు ఇరుగ్గా ఉన్న కాలువలు తొలగించి నీటి ప్రవాహాన్ని తగ్గించారు. ఇలా ఇళ్ల ముందున్న మెట్లు తొలగించటంతో స్థానికులు తమ ఇళ్ల ముందు తాత్కాలికంగా కర్రలు, కడ్డీలు ఉపయోగించి వారధిగా వేసుకుని వాటిపైనే రాకపోకలు సాగిస్తున్నారు. పైఅంతస్తులో ఉన్న వారి పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కింద నుంచి సగం దూరం వరకు కర్రలపై వెళ్లాల్సి రావడంతో బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. - ఈనాడు, చిత్తూరు

దారిచూపు గోవిందా

శ్రీవారి వైకుంఠద్వార దర్శనానికి రద్దీ కొనసాగుతోంది. భక్తులను రింగురోడ్డులోని బాటగంగమ్మ ఆలయం మీదుగా క్యూలైన్‌లోకి వదులుతున్నారు. దాదాపు ఆరు కిలోమీటర్లు భక్తులు క్యూలైన్‌లో నడుచుకుంటూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. రద్దీ అధికంగా ఉన్న సమయంలో హోల్డింగ్ పాయింట్లలో కాసేపు ఆపుతున్నారు. సాయంత్రం తరువాత యాత్రికుల వసతి సముదాయంలో విశ్రాంతి తీసుకోవాలని సూచిస్తున్నారు. - న్యూస్‌టుడే, తిరుమల

క్వాంటమ్.. ఆసక్తి

- శిక్షణకు జిల్లా నుంచి 1,614 మంది నమోదు
- నేడు ఆన్‌లైన్‌లో ఆచార్యులకు అవగాహన

రాజధాని అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోంది. సిలికాన్ వ్యాలీ తరహాలో అభివృద్ధి చేస్తామని, సాంకేతిక విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా రెండు ప్రఖ్యాత సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల నమోదుకు అవకాశం కల్పించింది. 4 వారాల ఆన్‌లైన్ శిక్షణను కేవలం రూ. 500కే ఇచ్చేలా ఏర్పాట్లు చేసింది. దీంతో ఇంజినీరింగ్, ఐటీ విద్యార్థులు నమోదుకు ఆసక్తి చూపారు. ఇంజినీరింగ్ కళాశాలల ఆచార్యులకు శనివారం ప్రభుత్వం ఆన్‌లైన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించనుంది.

నిర్ణయమిలా.. క్వాంటమ్ వ్యాలీ అవసరాలు తీర్చేలా రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మందికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం అమెరికాకు చెందిన 'వైజర్', హైదరాబాద్‌లోని 'క్యూబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్' సంస్థలతో ఒప్పందం చేసుకుంది. దరఖాస్తులు ఆహ్వానించగా 54 వేల మందికి పైగా ఆసక్తి చూపారు. వీరికి నాలుగు వారాల పాటు మొదటి విడత శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకు గాను ఒకరికి రూ. 2 వేల ఫీజుగా నిర్ణయించగా అందులో ప్రభుత్వమే రూ. 1500 చెల్లిస్తుంది. మిగిలిన రూ.500 విద్యార్థి భరించాలి. ■ మొదటి విడతలో క్వాంటమ్ కంప్యూటింగ్, డీప్ టెక్, ఏఐ, అల్గారిథంలపై ప్రాథమిక అవగాహన కల్పిస్తారు. తిరుపతి జిల్లాలో రెండు ప్రభుత్వ, నాలుగు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు, ఓ ఐఐటీకి చెందిన 1614 మంది నమోదు చేసుకున్నారు. ఇందులో ఎస్వీయూకు చెందినవారే 473 మంది ఉన్నారు.

న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)

విద్యార్థులకు వరమే

క్వాంటమ్ శిక్షణ డిగ్రీతోపాటు ఎంటెక్ చేసిన వారికి, చదివేవారికి ఉపయోగం. ఎంఎస్సీ, ఎంసీఏ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, స్టాటిటిక్స్ విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. నూతన సాంకేతిక విధానాలు నేర్చుకుంటే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి.

- జి.శ్రీనివాసులు, ప్రిన్సిపల్, ఎస్వీయూ

అవే తప్పులు.. అదే గారడీ

- పాసు పుస్తకాలు చూసి అన్నదాతల అవాక్కు
- తిరుపతి జిల్లాలో పొరపాట్లు సరిదిద్దకుండానే పంపిణీ

ఈ చిత్రంలోని రైతు పేరు కొడవలూరు సీతారామిరెడ్డి. ఈయనకు వాకాడు మండలం ఇస్కనట్టు రెవెన్యూలో 6.91 ఎకరాల పొలం ఉంది. రీసర్వేలో అధికారుల తప్పిదంతో 8 సెంట్లుగా నమోదైంది. అప్పట్లోనే రైతు అప్పీలుకెళ్లినా పరిష్కరించలేదు. ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేసిన పట్టాదారు పుస్తకంలోనూ అదే తప్పిదం పునరావృతమైంది. తనకున్న మిగిలిన 6.83 ఎకరాల పొలం ఎక్కడికి పోయిందని సీతారామిరెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఈ గ్రామంలోనే మరో 70 మంది వరకు రైతులూ ఇదేవిధంగా ఇబ్బందులు పడుతున్నారు.

ఈనాడు- తిరుపతి, న్యూస్‌టుడే, వాకాడు: పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం ఆదేశించినా పలు చోట్ల పరిస్థితిలో మార్పు లేదు. తిరుపతి జిల్లాలో ఇది ఎక్కువగా కనిపించగా చిత్తూరు జిల్లాలో తప్పులు దొర్లిన వాటిని పక్కన పెట్టినట్లు తొలిరోజు శుక్రవారం జరిగిన పంపిణీని బట్టి తెలుస్తోంది.

జగన్ పాలనలో రీసర్వే లోపభూయిష్టంగా మారింది. తప్పిదాలు సరిదిద్దడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించింది. ప్రతి అర్జీపై అధ్యయనం చేసి రైతుల ఇక్కట్లు తొలగించాలని కలెక్టర్లు.. రెవెన్యూ, రీసర్వే యంత్రాంగానికి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో క్షుణ్నంగా పరిశీలించకుండానే తూతూమంత్రంగా ముగించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 95 శాతం దరఖాస్తులు పరిష్కరించామని చేతులు దులుపుకొన్నారు. పేర్లు, ఆధార్ వంటి ప్రాథమిక వివరాలు మాత్రమే అప్పట్లో సరిచేశారు. కీలకమైన విస్తీర్ణం, సంయుక్త ఎల్‌పీఎంల గురించి పట్టించుకోలేదు. దాంతో 1బీలోనూ అవే వివరాలు ఉన్నాయి. దీని ఆధారంగానే పాసుపుస్తకాలు ముద్రించారు. తాజాగా పంపిణీ చేసినప్పుడు వాటిని చూసి అవాక్కవడం అన్నదాతల వంతయింది. సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాల్లో ప్రధానంగా ఇలాంటి ఉదంతాలు వెలుగు చూశాయి. దీంతో మళ్లీ కొత్త పుస్తకాలు ముద్రించాల్సి వస్తోంది.

చిత్తూరు జిల్లాలో రీసర్వే జరిగిన గ్రామాలు	319
వచ్చిన పాసుపుస్తకాలు	70,000
పంపిణీకి సిద్ధం చేసినవి	59,701
తిరుపతి జిల్లాలో పంపిణీ చేయనున్నవి	26,112

కుప్పం మండలం ఉర్లఓబనపల్లిలో పంపిణీ చేస్తున్న తహసీల్దారు చిట్టిబాబు, నాయకులు

చిత్తూరులో పక్కనపెట్టి

తిరుపతి జిల్లాకు మొదటి విడతలో వచ్చిన 26,112 పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. చిత్తూరు జిల్లాకు 70వేలు రాగా 59,701 మాత్రమే అన్నదాతలకు ఇస్తున్నారు. మిగిలిన వాటిలో తప్పులు ఉన్నాయని గుర్తించి పక్కన పెట్టారు. దాంతో తొలిరోజు పెద్దగా రైతుల నుంచి అభ్యంతరాలు రాలేదు. ఈనెల 9 వరకు కార్యక్రమం ఉన్నందున లోటుపాట్లు అప్పటిలోగా తెలిసే అవకాశం ఉంది. విస్తీర్ణం, ఎల్‌పీఎంల పరంగా తప్పిదాలు ఉంటే ఇప్పుడైనా అన్నదాత విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని సరిదిద్దాలి. లేదంటే పంట రుణాలకూ ఇబ్బందులు తప్పవు. రైతులు సైతం రెవెన్యూ సిబ్బంది అడగ్గానే ఓటీపీలు చెప్పకుండా తప్పొప్పులు సరిచూసుకున్నాక ధ్రువీకరించుకోవాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

గోవిందరాజస్వామి గోపురం పనుల్లో బంగారు దోపిడీ

ఈవోకు ఫిర్యాదు అందజేత

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: స్థానిక గోవిందరాజస్వామి ఆలయ విమాన గోపురం బంగారు తాపడం పనుల్లో 50 కిలోల బంగారం దోపిడీ చేశారని పనుల్లో పాల్గొన్న బి.యోగేశ్వర్ తితిదే ఈఓకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్ జ్యోతి, సబ్ కాంట్రాక్టర్లు రహమతుల్లా బాబు, సయ్యద్ కరీంలు కలిసి ఆగమశాస్త్ర విరుద్ధంగా విగ్రహాలు ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. రాగి రేకుల ఫిట్టింగ్ కోసం గోపురానికి 200 రంధ్రాలు చేశారని, ఖాళీలు పూడ్చడానికి 100 కిలోల ఎంసీల్ కెమికల్ వాడి దానిపై బంగారు రంగు వేశారని అందులో పేర్కొన్నారు. బంగారు బిస్కెట్లను రేకులుగా మార్చే క్రమంలోనూ, పాత రేకులపై ఉన్న బంగారాన్ని గీకి పొడి రూపంలోనూ దోచుకున్నారని వెల్లడించారు. గతంలో వారిని విజిలెన్స్‌కు పట్టించినా తితిదే అధికారుల ఒత్తిడితో విడిచిపెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలు ప్రశ్నించిన తనపై హత్యాయత్నం జరగడంతో ప్రాణభయంతో వారణాసికి వెళ్లిపోయానని, నిందితుల కాల్ డేటా ఇతర అంశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పాఠశాలకో అధికారి

పదిలో వందశాతం సాధనపై పర్యవేక్షణ

చిత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ప్రత్యేక తరగతిలో విద్యార్థులు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతిలో వంద శాతం ఫలితాల సాధనే సంకల్పంతో విద్యాశాఖ కార్యాచరణ చేపట్టింది. ఇప్పటికే విద్యాశాఖ జిల్లా వ్యాప్తంగా వంద రోజుల ప్రణాళికను పకడ్బందీగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించేందుకు ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రత్యేకాధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో 353 ఉన్నత పాఠశాలల్లో 15,087 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

ఒక్కోచోట ఒక్కో అధికారి.. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళిక పకడ్బందీ నిర్వహణకు ప్రతి పాఠశాలకు ప్రత్యేకాధికారిని నియమించారు. రోజూ నిర్వహించే పరీక్షల్లో విద్యార్థులు సాధిస్తున్న మార్కులను ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయించడం, సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను అంచనా వేయడం తదితర అంశాలను పక్కగా అమలయ్యేలా పర్యవేక్షించాలి. ఎక్కువ రోజులు పాఠశాలకు గైర్హాజరయ్యే పదో తరగతి విద్యార్థుల విషయంలో ఉపాధ్యాయులు ఏవిధమైన చర్యలు తీసుకున్నారో చర్చించాలి. నిత్యం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, ఇతర అంశాలు పరిశీలిస్తారు.

మెరుగైన ఫలితాల కోసమే..

పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రత్యేకాధికారులు పర్యవేక్షిస్తారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించేందుకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో పర్యవేక్షణాధికారులను నియమించాం.

- రాజేంద్రప్రసాద్, డీఈవో, చిత్తూరు

ఎస్పీడీసీఎల్‌లో 46 మందికి ఉద్యోగోన్నతి

కృష్ణారెడ్డి

తిరుపతి (నగరం), చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: ఏపీఎస్పీడీఎల్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు 46 మందికి ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ఆ సంస్థ సీఎండీ శివశంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్న ఎం.కృష్ణారెడ్డికి చీఫ్ ఇంజినీర్(ఆపరేషన్స్)గాను, శ్రీసత్యసాయి సర్కిల్ ఎస్‌గా విధులు నిర్వహిస్తున్న సంపత్‌కుమార్‌కి చీఫ్ ఇంజినీర్(క్వాలిటీ కంట్రోల్-ప్లానింగ్)గా ఉద్యోగోన్నతి కల్పించారు. తిరుపతి సర్కిల్‌లో ఎంఆర్‌టీ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్‌కు ఎస్ఈ(ఎంక్వైరీ, అసెస్మెంట్)గా ఉద్యోగోన్నతి కల్పించారు. నెల్లూరు సర్కిల్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా విధులు నిర్వహిస్తున్న వెంకటపవన్‌కుమార్‌కు తిరుపతి ఎంఆర్‌టీ విభాగం ఈఈగా ఉద్యోగోన్నతి ఇచ్చారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లుగా విధులు నిర్వహిస్తున్న హరిప్రసాద్, విజయ వెంకటేష్‌లను డీఈఈగా.. జూనియర్ స్థాయి నుంచి అసిస్టెంట్ ఇంజినీర్లుగా 28 మందికి, గ్రాడ్యుయేట్ జూనియర్ ఇంజినీరు నుంచి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లుగా ఆరుగురిని, జూనియర్ పర్సనల్ ఆఫీసర్ నుంచి పర్సనల్ ఆఫీసర్లుగా నలుగురికి, జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్లుగా ఇద్దరికి ఉద్యోగోన్నతి కల్పించారు.

చంద్రగిరి మండలంలోని కొత్తశానంబట్ల గ్రామంలో శుక్రవారం పశువుల పండుగ ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచే కాక తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి 200కి పైగా కోడెగిత్తలను తీసుకొచ్చారు. తిలకించేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. పశువుల కొమ్ములకు కట్టిన పలకలను చేజిక్కించుకునేందుకు యువత పోటీ పడ్డారు. తీవ్రగాయాలకు గురైన వారిని 108లో రుయాకు తరలించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడంతో కొందరిపై కేసు నమోదు చేశారు. - న్యూస్‌టుడే, చంద్రగిరి

విక్రయాల్లో.. అక్రమాలే లేవట

- తూతూమంత్రంగా తనిఖీలు
- 66.19 టన్నుల ఎరువుల విక్రయాలు నిలిపివేత

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలోని ఎరువుల దుకాణాల్లో ప్రత్యేక తనిఖీ అధికారులు ఇటీవల విస్తృతంగా దాడులు నిర్వహించారు.. జిల్లా ప్రత్యేక తనిఖీ అధికారి సాలురెడ్డి పర్యవేక్షణలో తవణంపల్లె, పలమనేరు, పెద్దపంజాణి, పుంగనూరు, వి.కోట, శాంతిపురం, రామకుప్పం, కుప్పం, సోమల, సదుం, చిత్తూరు, బంగారుపాళ్యం, చౌడేపల్లె, నగరి తదితర మండలాల్లో తనిఖీలు చేపట్టారు.. నిబంధనలు అతిక్రమించి 'ఓ'ఫారమ్ లేకుండా విక్రయిస్తున్న రూ. 66.19 లక్షల విలువజేసే 27.56 టన్నుల ఎరువుల విక్రయాలు నిలిపేశారు.. రికార్డులు తనిఖీ చేశారు.. ఆరు నెలల్లో జరిగిన విక్రయాలు ఎంత..? అధిక ధరకు విక్రయిస్తున్నారా..? డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు తీసుకుంటేనే యూరియా ఇస్తున్నారా..? వినియోగం ఎలా ఉంది..? పక్కదారి పడుతోందా..? తదితర అంశాలపై ఆరా తీశారు. జిల్లాలో ఎక్కడా యూరియా విక్రయాల్లో అక్రమాలే లేవని తనిఖీ అధికారులు నిర్ధారించినట్లు సమాచారం.. తనిఖీలపై సమగ్ర వివరాలను రాష్ట్ర వ్యవసాయ శాఖకు నివేదించనున్నామని తనిఖీ అధికారి సాలురెడ్డి పేర్కొన్నారు.

లేనిచోట్ల ఎందుకో..?

జిల్లాలో కొద్ది నెలలుగా ప్రైవేటు డీలర్ల ద్వారా విక్రయాలు జరగడం లేదు. రైతుసేవా కేంద్రాలు, సహకార సంఘాల ద్వారానే 90 శాతం యూరియా విక్రయిస్తున్నారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. జిల్లాలో 90-100 మంది ప్రైవేటు డీలర్లు ఉండగా వీరిలో కేవలం 10-15 శాతం డీలర్ల ద్వారానే విక్రయిస్తున్నారు. ఈ దుకాణాల్లో అధిక ధరకు విక్రయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నా నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టేశారు. కొందరు డీలర్లు బిల్లులు ఇవ్వరని, నగదు ఇస్తేనే యూరియా ఇస్తామంటూ ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇన్ని అక్రమాలు జరుగుతున్నా ఇవేవీ తనిఖీ అధికారులకు కనపడకపోవడం గమనార్హం. వ్యవసాయశాఖ అధికారుల పర్యవేక్షణ, ప్రణాళిక కొరవడటంతోనే జిల్లాలో యూరియా సమస్యలు తలెత్తుతోందని రైతులు ఆరోపిస్తున్నారు.

ఏర్పాట్లపై మాట్లాడుతున్న కడా పీడీ వికాస్ మర్మత్

6 నుంచి కంగుందిలో బోల్డరింగ్ ఫెస్టివల్

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలం కంగుందిలో ఈనెల 6 నుంచి తదేకం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోల్డరింగ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నారు. 6న కంగుంది కోటలో క్లైంబింగ్, వాల్మీకి తెగల సంబరాలు, 7న క్లైంబింగ్‌తోపాటు కత్తిమానిపల్లిలో మ్యారిగోల్డ్ ఫెస్ట్, 8న కంగుంది ఫెస్ట్‌లో సెమీ ఫైనల్ పోటీలు, కుప్పం మండలం పెద్దవంక వద్ద కొబ్బరిచెట్లు ఎక్కే పోటీలు, 9న కంగుంది క్లైబింగ్ ఫైనల్ కప్ పోటీలు, 10న గుడుపల్లె మండలం యామగానిపల్లెలో క్లైంబింగ్ విజేతలకు బహుమతులు అందిస్తారు. ఏర్పాట్లపై కడా పీడీ వికాస్‌మర్మత్ ఆరా తీశారు. కంగుందిలో శుక్రవారం పర్యటించిన ఆయన తదేకం ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశమై పోటీల నిర్వహణకు ఎంపిక చేసిన ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఉచిత బియ్యానికి అష్ట కష్టాలు

పాలసముద్రం, చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించే ఉచిత రేషన్ బియ్యం ఇంటికి చేరేలోగా ఉన్న ప్రాణం గాల్లో కలిసిపోయేలా ఉందని, పాలసముద్రం మండల కేంద్రంలోని పదో నంబరు రేషన్ దుకాణంలో ఉచిత బియ్యం అందడం లేదని కార్డుదారులు దుకాణం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. దుకాణంలో ప్రతి నెలా బియ్యం తీసుకోవాలంటేనే రోజుల తరబడి తిరగాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు విన్నవిస్తే రెండు టన్నులు తక్కువగా ఉందని చెప్పి పంపుతున్నారు తప్ప కనీసం తమ సమస్య పరిష్కరించలేదని వాపోయారు. అనంతరం వీఆర్వో రమణయ్య దుకాణానికి వచ్చి బియ్యాన్ని పంపిణీ చేశారు.

చౌకధరల దుకాణం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్డుదారులు

37% సరకుల పంపిణీ

జిల్లాలో బియ్యం కార్డుదారులకు జనవరి నెల కోటా నిత్యావసర సరకుల పంపిణీ వేగంగా సాగుతోంది. లబ్ధిదారులకు బియ్యం, చక్కెర, రాగులు, జొన్నలు అందజేస్తున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా చిత్తూరు నగరాన్ని ఎంపిక చేసి 37 టన్నుల గోధుమపిండి కేటాయించి ఆపై కిలో రూ. 20కే అందజేస్తున్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా దీన్ని అమలు చేయనున్నారు. జిల్లాలో 5.47 లక్షల కార్డుదారులు ఉండగా.. ఇప్పటి వరకు 2.01 లక్షల కార్డులకు సరకులు అందజేసి పంపిణీ 37శాతం పూర్తి చేశామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శంకరన్ తెలిపారు.

డీడీఈ పీజీ ఫలితాల విడుదల

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీ యూనివర్సిటీ దూరవిద్య విభాగం గతేడాది ఏప్రిల్‌లో నిర్వహించిన పీజీ పరీక్షా ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఎంఏ, తెలుగు (ప్రీవియస్, ఫైనల్), హిస్టరీ (ప్రీవియస్) ఫలితాలను ప్రకటించారు. వివరాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని పరీక్షల విభాగం అధికారులు తెలిపారు.

8న తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా కమిటీ ఈనెల 8వ తేదీ గురువారం ప్రమాణ స్వీకారం చేయనుంది. చిత్తూరులోని పార్టీ కార్యాలయ ఆవరణలో అందుకు అవసరమైన ఏర్పాట్లపై శుక్రవారం నాయకులు సమావేశమై చర్చించారు. జిల్లా వ్యాప్తంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. తదనుగుణంగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్‌చౌదరి, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, రాష్ట్ర అధికార ప్రతినిధులు సురేంద్రకుమార్, సప్తగిరిప్రసాద్, మోహన్‌రాజ్ పాల్గొన్నారు.

VASAVI POLYTECHNIC

[Sponsored by Vasavi Academy of Education (Reg.) Hyderabad-31]
[Approved by A.P. State Govt. and AICTE New Delhi]
BANAGANAPALLE - 518 124
NANDYAL DIST. ANDHRA PRADESH, Ph.No. 08515-227060

requires

S.No.	Post	Department	Qualification
1.	Lecturer	CSE, ECE	1st Class in B.Tech
		Maths, Physics, Chemistry	1st Class in M.Sc.,
		English	1st Class in M.A.,

- Qualifications: as per AICTE-2019 Regulations .
- Guidelines to Candidates are available on the website: **vasavipoly.ac.in**
- **Salary will be commensurate with qualifications and experience.**
- Filled-in application in the prescribed format (available on website) along with photocopies of relevant certificates, etc. **should be sent by post/courier or in person** so as to reach the undersigned within 20 days of this notification.

Secretary

మ్యాప్స్ తొలగింపు.. దాతలే దిక్కు

తిరుమల, న్యూస్‌టుడే: ఎస్వీ మ్యూజియం ఆధునికీకరణ పనుల నుంచి బెంగళూరుకు చెందిన మ్యాప్స్ సిస్టమ్స్ (సాఫ్ట్‌వేర్) సంస్థను తితిదే తొలగించింది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మ్యూజియాన్ని అందుబాటులోకి తీసుకురావాలని 2020లో నిర్ణయించి దాతల సహకారంతో పనులు ప్రారంభించారు. 3డీ, 7డీ టెక్నాలజీ కోసం టీసీఎస్ సంస్థ రూ. 125 కోట్లు, బెంగళూరుకు చెందిన మ్యాప్ సంస్థ రూ. 20 కోట్లు వెచ్చించడానికి ముందుకు వచ్చాయి. టీసీఎస్ సంస్థ అంతర్గత ఆధునికీకరణ పనులు పూర్తిచేయడంతో పలు గ్యాలరీలు అందుబాటులోకి వచ్చాయి. మ్యాప్స్ సంస్థ సివిల్, ఎలక్ట్రికల్, ఏసీ డక్టింగ్ వర్క్స్‌ను కొంతవరకు చేసి నిలిపివేసింది. ఐదు గ్యాలరీల పనులు చేయాల్సిఉన్నా ఒక్క దానిలో మాత్రమే 80 శాతం పూర్తిచేసింది. ఈ నేపథ్యంలో తితిదే అధికారులు పలుమార్లు లేఖలు రాసినా పట్టించుకోలేదు. చివరకు గత సంవత్సరం జులైలోగా పూర్తిచేస్తామని చెప్పినా పట్టించుకోలేదు. దీంతో డిసెంబర్ 16న జరిగిన తితిదే ధర్మకర్తల మండలి తీర్మానం మేరకు సదరు సంస్థను అభివృద్ధి పనుల నుంచి తొలగించారు.

నత్తనడకన ఎస్వీ మ్యూజియం నిర్మాణం

రూ.20 కోట్ల పనులు

ప్రస్తుతం మ్యాప్స్ సంస్థ చేపట్టాల్సిన మిగిలిన పనులు పూర్తిచేసేందుకు ఆసక్తి కలిగిన దాతలను సంప్రదించి వారిచ్చే విరాళాలతో ఉచితంగా పూర్తిచేయాలని తితిదే బోర్డులో నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రూ. 20 కోట్ల కోసం ఏళ్ల తరబడి పనులు సాగదీయడంపైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధర్మకర్తల మండలి, అధికారులు చొరవతీసుకుని నూతన సంవత్సరంలోనైనా అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

స్విమ్స్‌కు రూ.8.55 కోట్ల మంజూరు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్‌కు కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు సంచాలకుడు డాక్టర్ ఆర్వీ కుమార్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం (పీఎం-ఏబీహెచ్ఐఎం) కింద మైక్రోబయాలజీ విభాగంలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐఆర్‌డీఎల్) ల్యాబ్ నిమిత్తం రూ. 8.55 కోట్లు నిధులు మంజూరు చేశారు. మైక్రో బయాలజీ విభాగం పరిశోధన పథకానికి ప్రథమ సంవత్సర కాలపు గ్రాంట్‌ను విడుదల చేసినట్లు చెప్పారు. అంటువ్యాధుల నిర్ధారణ, పరిశోధనలు, ల్యాబ్ బలోపేతం నిమిత్తం వెచ్చించనున్నట్లు తెలిపారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి వెంకటరమణ, ప్రొఫెసర్ జయప్రద, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ సంచాలకుడి నుంచి పత్రం అందుకుంటున్న వైద్యులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం

ఆరు వికెట్ల తేడాతో.. ఎస్వీయూ విజయం

విజయం సాధించిన ఎస్వీయూ కళాశాలలు జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎస్‌కే హుస్సేన్

తొలి మ్యాచ్‌లో ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యానగర్, ఎస్వీయూ కళాశాలలు తిరుపతి జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన ఎస్వీయూ బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన ఎన్‌బీకేఆర్ 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన ఎస్వీయూ 9 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి విజయం సాధించింది. జట్టులో ఎస్‌కే హుస్సేన్ (13 బంతుల్లో 5×4) 27 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

గ్రౌండ్-1: ఎస్వీ హై స్కూల్ మైదానం

లక్ష్యాన్ని ఛేదించిన.. సీకాం

గెలుపొందిన సీకాం జూనియర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా జయంత్

రెండో మ్యాచ్‌లో శ్రీవివేకానంద జూనియర్ కళాశాల పలమనేరు, సీకాం జూనియర్ కళాశాల తిరుపతి జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన శ్రీవివేకానంద 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేసింది. స్వల్ప లక్ష్యాన్ని సీకాం 6.5 ఓవర్లలోనే ఛేదించి 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. జయంత్ (23 బంతుల్లో 8×4, 1×6) 48 పరుగులు, బౌలింగ్‌లో 2 ఓవర్లలో 2 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

సిద్ధార్థ ప్రభంజనం..

విజయం సాధించిన సిద్ధార్థ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా వంశీ

తొలి మ్యాచ్‌లో సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ (ఎస్ఐఈటీకే) పుత్తూరు, పీవీకేఎన్ డిగ్రీ కళాశాల చిత్తూరు జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన పీవీకేఎన్ బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్ చేసిన సిద్ధార్థ నిర్ణీత 10 ఓవర్లలో 2 వికెట్లు నష్టపోయి 146 పరుగులు చేసింది. విజయమే కోసం బరిలోకి దిగిన పీవీకేఎన్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 55 పరుగులే చేయగా సిద్ధార్థ 92 పరుగులతో విజయం సాధించింది. జట్టులో వంశీ (18 బంతుల్లో 5×4, 1×6) 35 పరుగులు, బౌలింగ్‌లో 2 ఓవర్లలో వికెట్ తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

హోరాహోరీ పోరులో.. శ్రీరామ గెలుపు

శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా దివాకర్

మూడో మ్యాచ్ శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల తిరుపతి, ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల తిరుపతి జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. టాస్ గెలిచిన ఎస్‌డీహెచ్‌ఆర్ బ్యాటింగ్‌తో 8 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన శ్రీరామ 5 బంతులు మిగిలి ఉండగానే గెలిచారు. జట్టులో దివాకర్ 2 ఓవర్లలో 5 వికెట్లు తీసి, 9 పరుగులిచ్చి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ఎమరాల్డ్స్.. విజయకేతనం

సత్తాచాటిన ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ప్రణయ్

రెండో మ్యాచ్‌లో గీతం జూనియర్ కళాశాల రామాపురం, ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల తిరుపతి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన గీతం బౌలింగ్ ఎంచుకోగా, ఎమరాల్డ్స్ 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 183 పరుగులతో అత్యధిక స్కోర్ చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన గీతం నిర్ణీత ఓవర్లలో 62 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఎమరాల్డ్స్ 121 పరుగుల భారీ తేడాతో జయకేతనం ఎగురవేసింది. జట్టులో ప్రణయ్ (31 బంతుల్లో 11×4, 2×6) 74 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ఆర్యే విద్యాలయ ప్రతిభ

గెలుపొందిన ఆర్యే విద్యాలయ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా సాయి లోహిత్ రెడ్డి

మూడో మ్యాచ్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల వరదయ్యపాళెం, ఆర్యే విద్యాలయ జూనియర్ కళాశాల చిత్తూరు జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన వరదయ్యపాళెం జట్టు బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్ చేసిన ఆర్యే 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన వరదయ్యపాళెం జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 59 పరుగులు చేయగా 22 పరుగుల తేడాతో ఆర్యే విద్యాలయ జట్టు గెలిచింది. జట్టులో సాయిలోహిత్ రెడ్డి (21 బంతుల్లో 4×4) 26 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

పరుగుల వేట.. విజయాల బాట

రసవత్తరంగా 'ఈనాడు' క్రికెట్ మ్యాచ్‌లు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్' (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ మ్యాచ్‌లు జోరందుకున్నాయి. తిరుపతిలోని ఎస్వీ హైస్కూల్ క్రికెట్ మైదానం, ఎస్వీయూ స్టేడియం వేదికగా సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో జరుగుతున్న మ్యాచ్‌లు రసవత్తరంగా సాగుతున్నాయి. నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న మ్యాచ్‌లో క్రీడాకారులు ప్రతిభ చాటుతున్నారు. శుక్రవారం జరిగిన 'ఈనాడు' క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY, MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ FM Partner TV Partner
Organised by ఈనాడు

నేడు 03.01.2026

గ్రౌండ్-1: ఎస్వీ హై స్కూల్ మైదానం (జూనియర్స్, సీనియర్స్)
- **ఉదయం 8:00:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తిరుపతి × ఎస్వీ జూనియర్ కళాశాల, తిరుపతి (జూనియర్స్)
- ఉదయం 10:30: అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, తిరుపతి × బీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల, తిరుపతి (సీనియర్స్)
- మధ్యాహ్నం 2:00: శ్రీవిద్యాకేతన్ ఇంజినీరింగ్ కాలేజ్, రంగంపేట × సీకాం డిగ్రీ కళాశాల, తిరుపతి (సీనియర్స్)

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (జూనియర్స్, సీనియర్స్)
- **ఉదయం 8:00:** ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల, తిరుపతి × సీకాం జూనియర్ కళాశాల, తిరుపతి (జూనియర్స్)
- ఉదయం 10:30: సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, సి.గొల్లపల్లి × ఎస్వీయూ కళాశాలలు, తిరుపతి (సీనియర్స్)
- మధ్యాహ్నం 2:00: ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి × చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతి (సీనియర్స్)

రేపు 04.01.2026 గ్రౌండ్-1: ఎస్వీ హై స్కూల్ మైదానం (సీనియర్స్)
- **ఉదయం 8:00:** శ్రీరామ ఇంజినీరింగ్ కాలేజీ, తిరుపతి × సిద్ధార్థ ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, పుత్తూరు
- **ఉదయం 10:30:** గ్రౌండ్-1లో నేటి మ్యాచ్-2 విజేత × గ్రౌండ్-1లో నేటి మ్యాచ్ -3 విజేత
- **మధ్యాహ్నం 2:00:** కృష్ణతేజ కాలేజీ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి × గ్రౌండ్-2లో నేటి మ్యాచ్-3 విజేత

జరిగిన 'ఈనాడు' క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

కాలమానిని ఆవిష్కరిస్తున్న డీఐఈవో రఘుపతి, ఉమ్మడి జిల్లా జూనియర్ కళాశాలల బోధనేతర సిబ్బంది సంఘం నాయకులు

కాలమానిని ఆవిష్కరించిన డీఐఈవో

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల బోధనేతర సిబ్బంది సంఘం కాలమానిని.. డీఐఈవో రఘుపతి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. నాన్ టీచింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మాధవ నివాస్, గౌరవాధ్యక్షుడు నజీర్ అహ్మద్, నాయకులు మునిశంకర్‌రెడ్డి, చరణ్‌కుమార్, హరికృష్ణ, పార్వతి, దేవికారాణి, వంశీ, రాజేష్, ఉత్తమన్ పాల్గొన్నారు.

కంకర క్వారీ వద్దు..

గొడవ పడ్డ ఇరువర్గాలు.. ఐదుగురికి గాయాలు

కృష్ణసముద్రం దళితవాడలో స్థానికులతో మాట్లాడుతున్న ఏఎస్ఐ పొన్నుస్వామి

పుత్తూరు, న్యూస్‌టుడే: కృష్ణసముద్రం దళితవాడ సమీపంలో కంకర క్వారీకి మైనింగ్ అధికారులు ఇటీవల అనుమతులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు క్వారీ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు బీటలు వారుతాయని, భారీ టిప్పర్ల రాకపోకల వల్ల ప్రమాదాలు జరుగుతాయని, తమ గ్రామ పరిధిలో క్వారీ నిర్వహించడానికి వీలులేదని ఆ గ్రామ యువకులు పృధ్వీరాజ్, దివాస్, అశోక్, రాజేష్ తదితరులు అభ్యంతరం తెలిపారు. అదే గ్రామానికి చెందిన మధు సదరు క్వారీలో పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మధు.. క్వారీలోని మరో ఇద్దరితో కలిసి వచ్చి గురువారం రాత్రి గ్రామ యువకులతో గొడవ పడ్డారు. విషయం తెలిసిన గ్రామస్థులు అక్కడకు వెళ్లి ఇరువర్గాలను సర్దుబాటు చేశారు. మరో గంట తరవాత మళ్లీ గొడవ మొదలై ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. దీంతో గ్రామానికి చెందిన రామరాజ్‌కు గాయాలవడంతో ఏఎస్ఐ పొన్నుస్వామి వచ్చి ఇరు వర్గాలతో మాట్లాడారు. సమస్యపై ఫిర్యాదు చేయాలే తప్ప గొడవపడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడు చిత్తూరులో హిందూ సమ్మేళనం

చిత్తూరు(క్రీడలు): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేతృత్వంలో చిత్తూరు నగరం గంగినేని చెరువు కట్ట సమీపంలో శనివారం సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు హిందూ సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సభాధ్యక్షులు చిట్టిబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

తప్పుడు సాక్ష్యం చెప్పిన కేసు 20కి వాయిదా

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: చిత్తూరు నగర మేయరు దంపతులు కఠారి అనురాధ, మోహన్ హత్య కేసు విచారణలో తప్పుడు సాక్ష్యం కేసును ఈ నెల 20వ తేదీకి వాయిదా వేస్తూ స్థానిక ఆరో అదనపు జిల్లా కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. 14 మంది నగరపాలక సంస్థ ఉద్యోగులు శుక్రవారం కోర్టుకు హాజరయ్యారు. 12 మంది ఉద్యోగులు సంజాయిషీ ఇవ్వగా.. మిగిలిన ఇద్దరు వాయిదా కోరారు. పూర్వాపరాలు పరిశీలించిన పిదప కేసును 20కు వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్) డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్థు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ-520007. ఫోన్ నెం.: 0866-2428160 ఈ-మెయిల్: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ ఆఫీస్ SAM, విజయవాడ (999000)** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 3వ రూల్‌తో కలిపి చదువవలసిన సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **తేది.31-08-2025 నాటికి రూ.15,20,411.22 పై. (అక్షరాలా పదిహేను లక్షల ఇరవై వేల నాలుగు వందల పదకొండు రూపాయలు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు ఈ నోటీసు స్వీకరించిన తేది నాటి నుండి 60 దినములలోగా పూర్తి చెల్లింపు అగువరకు తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత / హామీదారు: శ్రీమతి ఆర్.శశికళ, భర్త: యస్.బి.రాజాబాబు, # 14/5/13,** లక్ష్మీ లే అవుట్, హెచ్.పి.రోడ్డు, కుప్పం జిల్లా, చిత్తూరు-517425. **శ్రీ యస్.బి.రాజాబాబు, తండ్రి: యస్.సి.బయన్న,** # 14/5/13, లక్ష్మి లే అవుట్, హెచ్.పి.రోడ్డు, కుప్పం జిల్లా, చిత్తూరు-517425. **(ఖాతా నెం. 753300NC00000241)** వారిని కోరుతూ **తేదీ.30.09.2025న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత / హామీదారులు / తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్సు యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.29.12.2025న** దిగువ వివరించిన ఆస్తులపై **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారులు సెక్యూర్డు అస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 లోని నిబంధనలు గమనించగలరు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీత / హామీదారులు / తనఖాదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది.31-08-2025 నాటికి రూ.15,20,411.22 పై. (అక్షరాలా పదిహేను లక్షల ఇరవై వేల నాలుగు వందల పదకొండు రూపాయలు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే)** మరియు దానిపై పూర్తిగా చెల్లింపు అగునంత వరకు తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీస్: కుప్పం (753300)** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

సెక్యూరిటీ వివరములు

డాక్యుమెంట్ నెం.2282/2006, తేదీ 15.11.2006 ప్రకారం అర్. శశికళ, భర్త: యస్.బి. రాజబాబు గారి పేరున గల ఆస్తి: చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా-కుప్పం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా-కుప్పం మండలం, కుప్పం టౌన్ నెం.128లో, సర్వే నెం.37-1, 37-2, 14వ వార్డు, 14వ బ్లాక్, నార్త్ ప్యాలెస్ రోడ్ ఎక్స్‌టెన్షన్, లక్ష్మీనగర్ లేఅవుట్‌లో, డోర్ నెం.14-514/4 సమీపంలో ఉన్న ప్లాట్ నెం.33లో గల భూమి మరియు భవనం యావదాస్తి. **కొలతలు:** తూర్పు-పడమర 30 అడుగులు, ఉత్తర-దక్షిణం 50 అడుగులు = 1500 చదరపు అడుగులు లేదా 166.66 చదరపు గజాలు. **హద్దులు: తూర్పు:** డోర్ నెం.14-530 తో గల ఈశ్వరమ్మ గారి ఇల్లు, **పడమర:** కె. అముద గారి ఖాళీ స్థలం, **ఉత్తరం:** రాజకాలువ, **దక్షిణం:** 15 అడుగుల వెడల్పు గల 2వ క్రాస్ రోడ్డు.

తేది: 29.12.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: కుప్పం పంజాబ్ నేషనల్ బ్యాంక్

EENADU Classifieds

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

గూడూరుకు 5 కి.మీ. పరిధిలో 1 3/4 ఎకరము పొలము అమ్మబడును. వివరములకు సెల్: ✆ 96522 14810.

JOBS

Tele Callers Female Qua: Any Degree & Basic system knowledge. N Sreenatha Reddy Recovery Agency, Bairaga pattida, TPT ✆ 9032801545

Wanted Sales Executives For Leading Automobiles Hoshi Kia Tirupati. Qual: Any Degree. Con: 91007 73493. Email: hr@hoshikia.com

Wanted B.Com/M.Com/MBA Finance/ CA IPCC Dropouts To Be Work as Field Executive in Chittoor/ Tirupati in a Reputed Audit Firm. Interested Persons (Male Only) Contact: 70135 11502 or mail to kowthahr@gmail.com

తిరుపతిలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. Q: DMLT, B.Sc., MLT+పారా మెడికల్ బోర్డ్ రిజిస్ట్రేషన్ ✆ 90309 67624, 94926 93382.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

THE EENADU WAY CLASSIFIEDS B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800 ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కన్న తండ్రే కాటేశాడు..!

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: కన్నబిడ్డను కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే.. సభ్యసమాజం తలదించుకునేలా ప్రవర్తించాడు. ముక్కుపచ్చలారని కుమార్తెపై అత్యాచారం చేసిన అమానవీయ ఘటన పెద్దపంజాణి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఎస్టీ కాలనీకి చెందిన పెద్దప్పకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య కుమార్తె గురువారం గ్రామంలో చికెన్ తీసుకుని ఇంటికి వస్తుండగా.. పెద్దబండ వద్ద బాలికను తండ్రి పెద్దప్ప చేయిపట్టుకుని లాక్కెళ్లాడు. నానమ్మ అడ్డుకునేందుకు యత్నించగా ఆమెపై దాడి చేశాడు. కుమార్తెను పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాలిక నానమ్మ బంధువులను తీసుకుని వెళ్లగా అప్పటికే బాలిక ఏడ్చుకుంటూ ఎదురుగా వచ్చి జరిగిన విషయాన్ని వివరించింది. నానమ్మ స్థానికుల సాయంతో మనుమరాలిని శుక్రవారం పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు పలమనేరు గ్రామీణ సీఐ పరశురాముడు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

పుత్తూరు, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న స్కూటర్‌ను ఢీకొని రోడ్డుపై పడటం.. అదే సమయంలో నగరి నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు యువకుడిపై దూసుకెళ్లడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. సీఐ శేఖర్‌రెడ్డి కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రం పల్లిపట్టు తాలూకా కేశవరాజు కుప్పానికి చెందిన 20 మంది యువకులు నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నారాయణవనం మండలం అరణ్యం గోవిందప్ప నాయుడు కండ్రిగ సమీప కైలాసనాథ కోన జలపాతానికి ద్విచక్ర వాహనాలపై వచ్చారు. అక్కడ సేద తీరాక అందరూ ద్విచక్ర వాహనాలపై తిరుగు ప్రయాణమయ్యారు. తులసీరామ్, మనోహర్, దేవేంద్ర ముగ్గురూ పల్సర్ బైక్‌పై వెళ్తుండగా పుత్తూరు మండలం పరమేశ్వర మంగళం వద్ద వేపగుంటకు చెందిన రాజేంద్ర(65) టీవీఎస్‌పై వెళ్తుండగా అతడిని ఢీకొట్టారు. దీంతో వెనుక కూర్చున్న దేవేంద్ర(16) రోడ్డుపై పడ్డారు. అదే సమయంలో నగరి నుంచి పుత్తూరు వస్తున్న ఆర్టీసీ బస్సు అతడిపై వెళ్లింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాజేంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడి దుర్మరణం

తవణంపల్లె, న్యూస్‌టుడే: అరగొండ-చిత్తూరు ప్రధాన రహదారిలో ఐరాలక్రాస్ దగ్గర ఓ ప్రైవేటు పాఠశాల సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఎస్సై నాయక్ కథనం మేరకు.. కడప జిల్లా పోరుమామిళ్ల మండలం యల్లవపల్లి గ్రామానికి చెందిన వంకరాజు సుధాకర్ కుమారుడు సురేష్‌కుమార్ (21) చిత్తూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. గురువారం రాత్రి కాణిపాకం వచ్చి ద్వారకాపురం మీదుగా ద్విచక్ర వాహనంలో చిత్తూరుకు తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఐరాలక్రాస్ దగ్గర ఓ ప్రైవేటు పాఠశాల సమీపంలో వాహనం అదుపుతప్పి దుకాణాన్ని ఢీకొట్టి కిందపడ్డాడు. ప్రమాదంలో ముక్కు చెవులకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) చిత్తూరు నగరం: 80085 74598 నగరి: 9866112017 గంగాధరనెల్లూరు: 80085 74605 పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, తవణంపల్లె, సమస్య: పొన్నేదుపల్లిలో మురుగునీరు రహదారిపైనే వదిలేస్తున్నారు. –స్థానికులు
సమాధానం: గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. – ప్రభుకిరణ్, డిప్యూటీ ఎంపీడీవో

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని దిగువముద్దికుప్పం ఎస్సీకాలనీలో రోడ్డు పక్కనే చెత్త పేరుకుపోయింది. – స్థానికులు
సమాధానం: చెత్తను తొలగిస్తాం. – నాగరత్నమ్మ, ఈవోపీఆర్డీ.

న్యూస్‌టుడే, నగరి: సమస్య: పద్మావతినగర్‌లో దోమల బెడద అధికంగా ఉంది, గత నాలుగు నెలల్లో ఒకసారైనా ఫాగింగ్ చేయలేదు. –శంకర్, స్థానికులు
సమాధానం: సమస్య పరిశీలించి ఫాగింగ్ చేయిస్తాం. –పురుషోత్తం, శానిటరీ ఇన్‌స్పెక్టర్

న్యూస్‌టుడే, కార్వేటినగరం: సమస్య: స్థానిక మూర్తిరాజు వీధిలో మురుగునీరు నిల్వ ఉండటంతో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. –ప్రసాద్, స్థానికులు
సమాధానం: మురుగునీటి కాలువను వెంటనే శుభ్రం చేయిస్తాం. –సెల్వి, కార్యదర్శి, కార్వేటినగరం

ఇసుక తవ్వకాల నిలిపివేత
స్పందనకు వందనం

స్థానిక నీవానది వంతెన పక్కనే అక్రమ ఇసుక తవ్వకాలపై వీఆర్వో భాస్కర్ స్పందించి గ్రామసేవకులచే ప్రత్యేక నిఘా పెట్టి నివారించారు. పట్టుబడితే జరిమానా, కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. **-న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు**

నింద్రలో ఉచిత నేత్ర వైద్య శిబిరం..
నింద్ర: నింద్రలో శనివారం నుంచి ఈ నెల 11 వరకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆర్వీఆర్ బాలసుబ్రహ్మణ్యం ట్రస్టు నిర్వాహకులు రమేష్‌నాయుడు తెలిపారు. శంకర నేత్రాలయ సహకారంతో కె.ప్రసాద్‌రెడ్డి, కోటారెడ్డి దాతృత్వంతో శిబిరాన్ని శ్రీ వి. సినిమా థియేటర్ వెనుక ఉన్న శ్రీ.వి.కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించనున్నామని తెలిపారు.

విరాళం అందజేస్తున్న దేవరాజులునాయుడు కుటుంబ సభ్యులు

నిత్యాన్నదాన పథకానికి విరాళం
కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి పూతలపట్టు మండలం పంటపల్లె గ్రామానికి చెందిన దేవరాజులునాయుడు రూ.లక్ష మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ రవికి శుక్రవారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

నిర్మించు.. అనుభవించు
● నీవానదిలో యథేచ్ఛగా ఆక్రమణలు
● నిర్మాణాలతో కుంచించుకుపోతున్న నది

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

చిత్తూరు నగరంలోని నీవానదిలో ఆక్రమణలు ఎక్కువయ్యాయి.. అధికారులు పట్టించుకోకపోవడంతో యథేచ్ఛగా నదిలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి నది రూపురేఖలు లేకుండా చేస్తున్నారు. గతంలో చిత్తూరుకే తలమానికంగా నిలిచిన ఈ నదిని సంరక్షించడంలో నగరపాలక, జలవనరుల శాఖలు విఫలమయ్యాయి. ఫలితంగా దురాక్రమణల్లో ఉన్న నది కాస్తా ఆక్రమణ కోరల్లో చిక్కుకుంది. నదులు, చెరువుల్లో దురాక్రమణలు చేయరాదని, అలా చేసేవారిపై సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసినా వాటిని తోసిరాజంటూ నదిని కబ్జా చేసి పరివాహక ప్రాంతాల వాసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

సంతపేట సమీప నీవానదిలో ఆక్రమ నిర్మాణాలు

ఐరాల, బంగారుపాళ్యం మండలాల నుంచి రెండు వంకలు కలిసి చిత్తూరు మీదుగా నీవానదిగా ప్రవహించి తమిళనాడులోని పొన్నై నదిలో కలుస్తుంది. చిత్తూరు నగరానికి ఒకవైపు ప్రధాన నీటి వనరుగా ఉండి నగర ప్రజల అవసరాలను ఈ నది తీర్చింది. నగరంలో ఐరావరం పోతుకుల్లా నుంచి దొడ్డిపల్లి వరకు విస్తరించి ఉంది. నగరం ఒడ్డున ఉన్న ఈ నదిని ఆనుకుని నివాసాలు, భవన సముదాయాలు ఉన్నాయి. కాలక్రమేణ నదికి వచ్చే ప్రధాన కాలువ మూసుకుపోవడంతో నీటి ప్రవాహం తగ్గి చివరకు మురుగునీటి ప్రవాహంగా మారింది. నల్లటి రంగులో బురదతో కూడిన నీరు నదిలో ప్రవహిస్తోంది.

● నది విస్తీర్ణం: 6 కిమీ
● అక్రమ నిర్మాణాల సంఖ్య(అంచనా): 400

● ఆక్రమణల ప్రాంతాలు: గంగనపల్లె నుంచి తేనెబండ, వీర భద్రకాలనీ, రంగాచారివీధి, సంత పేట లిల్లీ వంతెన కింది భాగం, తోటపాళ్యం, కైలాసపురం

నోటీసులు జారీ చేస్తాం..
నీవా నదిలో ఆక్రమణలపై సర్వే చేశాం. రెవెన్యూశాఖ సమన్వయంతో ఆక్రమణల నివారణకు చర్యలు చేపడతాం. ఎవరినీ ఉపేక్షించం. **-మురళీకుమార్, ఈఈ, జలవనరులశాఖ**

కొట్టుకుపోయిన తాత్కాలిక వంతెన
నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న భవనాలు పొడిగించడమేకాక ఇళ్ల నిర్మాణాలు పెరిగాయి. గతంలో కైలాసపురంలో నదిలో పునాదుల నిర్మాణం ప్రారంభించగా నగరపాలక అధికారులు పునాదులను ధ్వంసం చేశారు. ఆక్రమణలు పెరిగిపోవడంతో పరివాహక ప్రాంతాల్లో నది వెడల్పు విస్తీర్ణం కుంచించుకుపోయింది. వర్షాలు పడిన సందర్భాల్లో ప్రవాహం ఎక్కువై నది మీదుగా రాజుగుడికి (ఈశ్వరాలయం) వెళ్లే తాత్కాలిక వంతెన కొట్టుకుపోవడం పరిపాటిగా మారింది.

ఆక్రమణలు అరికడితేనే
నదిలో అక్రమంగా నిర్మించిన ఇళ్లకు ప్రమాదాలు లేకపోలేదు. ప్రస్తుతం నదిలో నీటి ప్రవాహం భారీగా లేకపోయినా వరదల సమయంలో ఈ నది ఉప్పొంగే ప్రమాదం ఉంది. గతంలో పొన్నై నదికి వరదలు వచ్చినప్పుడు దీని ప్రభావం నీవానదిలో కనిపించింది. ఐదు నుంచి పది సెంటీమీటర్ల వర్షాలు పడినప్పుడు పొన్నై నదికి వరద చేరితే చిత్తూరుకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రెండు దశాబ్దాల కిందట ఇలాంటి ప్రమాదమే సంభవించింది. నీవానదికి వరదలు రావడంతో తోటపాళ్యం వద్ద ఇళ్లు మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో నదిలో ఆక్రమణలు గుర్తించి అరికడితే అటు సహజవనరుల్ని రక్షించడంతో పాటు పరివాహక ప్రాంతాల ప్రజలకు రక్షణ కల్పించినట్లవుతుంది. ఈ దిశగా నగరపాలక, జలవనరుల శాఖల అధికారులు చర్యలు ప్రారంభించాలని నగర ప్రజలు కోరుతున్నారు.

నేడు గిరి ప్రదక్షిణ
చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: నగరంలో శనివారం సాయంత్రం 6.30 గంటలకు గిరి ప్రదక్షిణ ఉత్సవం జరగనుంది. స్థానిక గిరింపేటలోని వెంగల్రాయ కొండపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంలో పూజల అనంతరం భక్తులు కొండచుట్టూ ప్రదక్షిణ నిర్వహించనున్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
గుడిపాల, న్యూస్‌టుడే: వైద్యాధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ సుమిత్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక పీహెచ్‌సీని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో అధికారులు సేవాభావంతో వ్యవహరించాలన్నారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. పీహెచ్‌సీలోని అన్ని విభాగాలు పరిశీలించారు. సంజీవని కార్యక్రమంపై ఓపీ, కంప్యూటరైజ్డ్ డేటా పరిశీలించారు. రోగులకు ఇచ్చే మందులు పరిశీలించి లాగిన్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పని సిబ్బందిని హెచ్చరించారు. ఆస్పత్రిలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శిరీష, సీహెచ్‌వో బాలసూర్య నారాయణ, హెల్త్ సూపర్‌వైజర్ విజయ, పర్యవేక్షకుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాత్రలు పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సేంద్రియ సాగుపై అవగాహన
చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సేంద్రియ సాగుతోనే అధిక దిగుబడి, సామాజిక ఆరోగ్యం సాధ్యమని ప్రకృతి వ్యవసాయ శాఖ ఏడీ వాసు తెలిపారు. సేంద్రియ ఎరువుల వాడకంపై ముత్తుకూరులో రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ఏడీ ఉమ, ఏవో వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఉత్తమ కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

'తెదేపాతోనే కార్యకర్తలకు గుర్తింపు'
చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కార్యకర్తలకు గుర్తింపునిచ్చే పార్టీ తెదేపా అని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో బాధ్యతగా పనిచేసిన కార్యకర్తలకు సర్టిఫికెట్లను శుక్రవారం ఆయన అందజేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు చేరాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు కార్యకర్తలను భాగస్వాములను చేశారన్నారు. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో 56 మందిని ఉత్తమ కార్యకర్తలుగా ఎంపిక చేశామన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, నాయకులు బాలాజీనాయుడు, దీపశ్రీ, రఘు, ప్రతాప్‌నాయుడు, వెంకటేష్‌యాదవ్, అనురాధ, మోహన్‌రాజ్ పాల్గొన్నారు.

'ప్రజల సొమ్ము దోచేసిన వైకాపా'
విజయపురం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం రైతుల పాసుపుస్తకం పేరుతో ప్రజల సొమ్మును దోచుకుందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆరోపించారు. శుక్రవారం ఎల్లసముద్రంలో రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను రైతులకు ఆయన పంపిణీ చేశారు. గతంలో జగన్ ఫొటోతో రైతులను నిలువునా మోసం చేసి ప్రభుత్వ ఖజానా దోచుకున్నారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక.. హక్కు, రాజముద్రతో పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం బూచివానత్తంలో రూ.4.5 లక్షలతో నిర్మించిన తాగునీటి ప్లాంట్, రూ.4.9 లక్షలతో నిర్మించిన చెత్త సంపద తయారీ కేంద్రం, తిరుత్తణి-నాగలాపురం రోడ్డు ఆమగుంట గ్రామానికి సంబంధించిన బస్సు షెల్టర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆమగుంటలోనే జిల్లా వ్యవసాయాధికారి మురళి సమక్షంలో నువ్వుల విత్తనాలు పంపిణీ చేశారు. ఆర్డీవో అనుపమ, నాయకులు పాల్గొన్నారు. ● **పుత్తూరు:** ఏపీ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం కాలమాన పట్టికలను ఎమ్మెల్యే భానుప్రకాష్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యేను.. విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు సత్కరించారు. అధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుప్పయ్య, గౌరవాధ్యక్షుడు యుగంధర్‌రాజు, కోశాధికారి రామలింగం, రాష్ట్ర కార్యదర్శి కృపావరమ్మ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకట్రామయ్య, ఉపాధ్యక్షురాలు లోకేశ్వరి, మాలినీదేవి, కార్యదర్శి రామచంద్రరాజు, టీవీ రమేష్, అరుణాచలంరెడ్డి, రామూర్తిరాజు, భాస్కర్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

విజయపురం: ఎల్లసముద్రంలో పాసుపుస్తకం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

సమస్యలకు పరిష్కారం చూపండి
యాదమరి, న్యూస్‌టుడే: సమస్య ఏదైనా పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే మురళీమోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి 269 అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలు ఎక్కువ మంది విన్నవించగా వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. పింఛన్లు, రోడ్లు, వివిధ సమస్యలు తెలియజేశారు. తర్వాత రీసర్వే పూర్తి చేసుకున్న గ్రామాలకు సంబంధించి 4,660 పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీడీవో పెంచల వీరేంద్ర, తహసీల్దారు పార్థసారధి, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ చిత్ర పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

బర్దన్ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న సీపీఐ నాయకులు

బర్దన్ ఆశయ సాధనకు కృషిచేయండి
చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సీపీఐ అగ్రనేత ఎ.బి.బర్దన్‌ను ఆదర్శంగా తీసుకొని, పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై అందరూ కలసి ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ కోరారు. బర్దన్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ఎనలేని సేవలందించారన్నారు. ఆయన పోరాటాలను నాయకులు, కార్మికులు స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించాలని కోరారు. నాయకులు గోపీనాథ్, విజయగౌరీ, మణి, విజయగౌరీ, రఘు, బాలాజీరావు పాల్గొన్నారు.

చిత్తూరు నగరం నుంచి జీడీనెల్లూరు వెళ్లే మార్గంలో సాంబయ్య కండ్రిగ వద్ద డివైడర్‌పై ఉన్న ఇనుప స్తంభం ప్రమాదరకంగా ఉంది. కింద దిమ్మె వద్ద స్తంభం దెబ్బతిని ఒకవైపునకు ఒరిగిపోయింది. ప్రమాదవశాత్తూ అది కూలితే రోడ్డుపై వెళ్లే వాహనదారులపై పడే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. **-ఈనాడు, చిత్తూరు**

అడుగుకో గుంత.. ప్రయాణం చింత

ఈ చిత్రంలో కనిపిస్తున్న గుంత మండలంలోని పెనుమూరు-పూతలపట్టు మార్గంలో బి.అగ్రహారం కాలనీ వద్ద ఉంది. ఈ మార్గం 11 కిమీ దూరం ఉంది. ఈ మార్గంలో ఎటు చూసినా గుంతలే. ఇటీవలి భారీ వర్షాలకు రోడ్డు అధ్వానంగా మారింది. ద్విచక్ర వాహనదారులు ఆయా గుంతల్లో అదుపు తప్పి ప్రమాదాల బారిన పడిన ఘటనలు అనేకం. ఈ రోడ్డు ఇద్దరు ఎమ్మెల్యేల పరిధిలో ఉండటంతో నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శలు లేకపోలేదు. **-న్యూస్‌టుడే, పెనుమూరు**

కాలమాన పట్టికల ఆవిష్కరణ
నగరి, న్యూస్‌టుడే: ఎస్టీయూ కాలమానిని, దైనందినిని శుక్రవారం ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం ఆవిష్కరించారు. ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి పురుషోత్తం, డివిజన్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు గిరిబాబు, జి.లక్ష్మీనారాయణ, నాగభూషణం, మోహన్ పాల్గొన్నారు. **జీడీనెల్లూరు:** పీఆర్‌టీయూ కాలమానిక పట్టిక, దినచర్య పుస్తకాన్ని ఎమ్మార్సీ వద్ద ఎంఈవోలు ఆంజనేయులశెట్టి, గుణశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నకేశవరెడ్డి, పురుషోత్తం, గౌరవాధ్యక్షుడు గంగాధరం పాల్గొన్నారు. **పాలసముద్రం:** మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో యూటీఎఫ్ కాలమానిని, దైనందినిని ఎంఈవో రాజేంద్రప్రసాద్, గిరిజ, సంఘం మండల అధ్యక్షుడు నాగరాజు ఆవిష్కరించారు. జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ యువరాజు, గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రోస్లిన్, భార్గవి, వేణుగోపాల్, గోవిందస్వామి, హరి పాల్గొన్నారు. **కార్వేటినగరం:** ఉపాధ్యాయ సంఘాలు విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని ఎంఈవోలు విజయ్‌కుమార్, మనోజ్‌కుమార్ అన్నారు. కార్వేటినగరంలో ఎస్టీయూ కాలమాన పట్టికను వారు ఆవిష్కరించారు. ఎస్టీయూ మండల అధ్యక్షుడు శివశంకర్, కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు నాగేంద్ర, చంద్రశేఖర్, శివాజీ, యువరాజు, కార్తీక్ పాల్గొన్నారు. **ఐరాల:** యూటీఎఫ్ కాలమానిని ఎంఈవో-2 భానుప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయాలని ఆకాంక్షించారు. సంఘ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఏకాంబరం, మండల అధ్యక్షుడు దేవరాజులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి
పుత్తూరు, న్యూస్‌టుడే: మండలంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని దళిత కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ వెంకటేశ్వర్లును కలిసి వినతి అందజేశారు. జస్టిస్ పున్నయ్య సిఫార్సు కమిటీ జీవోలు అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. త్వరలో కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారన్నారు. దిలీప్‌కుమార్, రాంబాబు, చంద్రశేఖర్ ఉన్నారు.

లక్ష్య సాధనకు యువత కృషిచేయాలి
శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: అనవసర గొడవల్లో పాల్గొని.. పోలీసు కేసులు నమోదు చేసుకుని విలువైన జీవితాన్ని జైళ్లలో కోల్పోవద్దని నగరి డీఎస్పీ మహ్మద్ అజీజ్ యువతకు సూచించారు. ఇటీవల కొత్తపల్లెమిట్ట, పాతపాళ్యంలో జరిగిన గొడవల విచారణకు వచ్చిన ఆయన మాట్లాడుతూ యువత క్రమశిక్షణతో చదివి ఉన్నత ఉద్యోగాల వైపు పయనించాలన్నారు. తప్పుడు మార్గాలు, కక్షలను ఎంచుకుంటే కఠినతరమైన పోలీసు కేసులకు గురై జీవితం మొత్తం స్టేషన్లు, న్యాయస్థానాలు, జైళ్ల చుట్టూ తిరగాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆయనతో పాటు ఎస్సై సుమన్ ఉన్నారు.

యువతతో మాట్లాడుతున్న డీఎస్పీ మహ్మద్ అజీజ్

నింద్ర: పాదిరిలో రైతులకు పాసుపుస్తకం అందజేస్తున్న ఆర్డీవో అనుపమ

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
నింద్ర, న్యూస్‌టుడే: పాదిరి రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఆర్డీవో అనుపమ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తాజాగా వచ్చిన పాసుపుస్తకాల్లో తప్పులు ఉంటే రైతులు తహసీల్దారుకు విన్నవిస్తే పరిష్కరిస్తామన్నారు. తహసీల్దారు ఈశ్వర్, వీఆర్వో జోనా, స్థానిక రైతులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. **గంగాధరనెల్లూరు:** రైతుల సేవకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా యాదవ సాధికార సంఘ అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్, జిల్లా తెదేపా కార్యవర్గ సభ్యులు దేవరాజుల నాయుడు అన్నారు. వారు నెల్లేపల్లెలో రైతులకు పాసు పుస్తకాలు అందజేశారు. ఆర్ఐ ఏకాంబరం, వీఆర్వో సుబ్రహ్మణ్యం, సాంఘిక సంక్షేమాధికారిణి మాధవి పాల్గొన్నారు. **పాలసముద్రం:** పట్టాదారు పాసు పుస్తకాలను ఆముదాలలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ అరుళ్‌నాథన్ పంపిణీ చేశారు. తహసీల్దార్ గురప్ప, వీఆర్వో శ్రీనివాసులు పాల్గొన్నారు.

చౌక దుకాణాల్లో తక్కువ ధరకే గోధుమ పిండి
చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: చౌక దుకాణాల ద్వారా కూటమి ప్రభుత్వం నాణ్యమైన ఆహార పదార్థాల్ని పంపిణీ చేస్తోందని భాజపా చిత్తూరు సెంట్రల్ అధ్యక్షుడు షణ్ముగం అన్నారు. చిత్తూరు నగరం 37వ డివిజన్‌లోని చౌక దుకాణంలో రేషన్ కార్డుదారులకు నిత్యావసరాల పంపిణీని శుక్రవారం ఆయన ప్రారంభించారు. బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తుండగా, కిలో గోధుమ పిండిని రాయితీతో రూ.20కే అందిస్తున్నారని పేర్కొన్నారు.

వేడుకగా శివపార్వతుల విహారం

శేష వాహనంపై శివపార్వతులు

పెనుమూరు, న్యూస్‌టుడే: మండలంలోని పులిగుండు వద్ద వెలసిన శ్రీ పార్వతి సమేత గుంటీశ్వర స్వామి గిరి ప్రదక్షిణ శుక్రవారం రాత్రి వేడుకగా జరిగింది. ఉదయం బాలాలయంలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులను అలంకరించి శేష వాహనంపై ఉంచి పులిగుండు చుట్టూ గిరి ప్రదక్షిణ చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేయాలి

నగరిలో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

నగరి, విజయపురం, న్యూస్‌టుడే: రైతు సేవా కేంద్రాల ద్వారా ఆధునికత, సాంకేతికతను రైతులకు అందుబాటులో తేవాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి పేర్కొన్నారు. నగరి వ్యవసాయ డివిజన్ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పంటలను డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేయాలని, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేలా క్షేత్రస్థాయి ప్రదర్శనలు పెంచాలన్నారు. రైతులకు నువ్వులు, మినుము విత్తనాలు పంపిణీ చేశారు. ఏడీఏ కవిత, ఏవోలు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. **నింద్ర:** మినుములో వచ్చే బూడిద తెగుల నివారణతో రైతులు ఆశించిన దిగుబడులు సాధించడం జరుగుతోందని జిల్లా వ్యవసాయాధికారి మురళి అన్నారు. నింద్రలో రైతులు సాగు చేసిన మినుము, వేరుసెనగ పంటల ప్రదర్శనా క్షేత్రాలను ఏవోలతో కలిసి ఆయన పరిశీలించారు. ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఏవో తులసీరామ్ పాల్గొన్నారు.

బాలికలు భళా..
● సహ పాఠ్యాంశాల్లో పతకాలు
● చక్కటి ప్రతిభతో గుర్తింపు

న్యూస్‌టుడే, చిత్తూరు(సంతపేట)

బాలికలు చదువుతో పాటు క్రీడలు, వ్యాసరచన తదితర సహ పాఠ్యాంశాల్లో బాలురకు దీటుగా సత్తా చాటుతున్నారు.. పోటీ ఎక్కడ జరిగినా పాల్గొని పతకాల వేటలో ముందంజలో నిలుస్తున్నారు.. భవిష్యత్ లక్ష్యాల సాధన దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు.

రాష్ట్ర స్థాయిలో రజతం..

సాఫ్ట్‌బాల్ క్రీడలో సత్తా చాటుతోంది చిత్తూరులోని పీసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థిని **అక్షిత.** గత రెండేళ్లుగా సాఫ్ట్‌బాల్‌లో సాధన చేస్తోంది. అలా జిల్లా జట్టుకి ఎంపికై ఇటీవల విశాఖపట్టణం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరుగైన ఆటతీరుతో జిల్లా జట్టుకి రజత పతకాన్ని సాధించడంలో కీలకంగా వ్యవహరించింది. హరియాణలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైంది. జాతీయ స్థాయిలో సత్తా చాటుతానని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అక్షిత.

కరాటేలో స్వర్ణం..

శ్వేత.. చిత్తూరు నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. బాలికలకు ఆత్మరక్షణ విద్య అవసరమని గుర్తించిన తల్లిదండ్రులు గోజు-ర్యూ కరాటేలో శిక్షణ ఇప్పించారు. కొద్దికాలంగా సాధన చేస్తోన్న శ్వేత.. ఇటీవలి జిల్లా స్థాయి పోటీల్లో మూడు స్వర్ణ పతకాలు సాధించింది. వ్యక్తిగత కటా, టీం కటా, కుమితే కటా ఈవెంట్లలో సత్తా చాటి బ్లాక్‌బెల్ట్ అందుకుంది.

వ్యాసరచనలో మేటిగా..

ఆలోచింపజేసే రచనతో వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరచింది పదో తరగతి విద్యార్థిని **లక్ష్మీప్రియ.** సత్యసాయి జయంతి వేడుకల్లో భాగంగా 'వృత్తియే దైవం' అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో విజేతగా నిలిచింది. గుర్తింపు కోసం పనిచేయకుండా.. వృత్తిలో నైపుణ్యం సాధిస్తే తప్పకుండా రాణించగలరని తన రచన ద్వారా సందేశమిచ్చింది.

మద్యం మత్తులో ఇద్దరిపై దాడి
గంగాధరనెల్లూరు: జీడీనెల్లూరు-అంబోధరపల్లె మార్గంలో నాశంపల్లె సమీపంలో గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముక్కళత్తూరుకు చెందిన జ్యోతీశ్వర్ నాయుడు, ఆత్మకూరుకు చెందిన సుధాకర్‌పై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు దాడి చేశారని పోలీసులకు బాధితులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గురువారం రాత్రి వీరు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, ఇద్దరు వ్యక్తులు అటకాయించి, వీరిని తీవ్రంగా కొట్టి వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్, నగదు లాక్కుని వీరి ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. క్షతగాత్రులను కుటుంబీకులు చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి ఆపై శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలోనూ ఈ మార్గంలో వెళ్లేవారిపై పలుమార్లు దాడులు, దౌర్జన్యాలు జరగడం గమనార్హం. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ నిత్యబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి
తవణంపల్లె, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు తమవంతు సహకారం అందించాలని ఎస్సై నాయక్ కోరారు. గాజులపల్లిలో శుక్రవారం రాత్రి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి, నిద్ర మత్తులో వాహనం నడపరాదన్నారు. శిరస్త్రాణం ధరించాలని, మైనర్లకు వాహనం ఇవ్వరాదని చెప్పారు.

మునిచంద్రకు పరామర్శ
కార్వేటినగరం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెదేపా నాయకుడు మునిచంద్రను మండల పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అధిష్ఠానం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామన్నారు. సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ రాజు, పార్టీ మండల అధ్యక్షుడు చెంగల్రాయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజా, నాయకులు రాజేంద్రరెడ్డి, హేమంత్‌రెడ్డి, వెంకటముని, మునికృష్ణ, సోమశేఖర్ పాల్గొన్నారు.

(c) eenadu

సమాధానం ఇవ్వడం... సమస్యగా మారితే..!

సెల్‌ఫోన్‌లో నోటిఫికేషన్ శబ్దం వచ్చిందా.. వెంటనే బదులివ్వాలనే తొందర... తింటున్నా, వాష్‌రూమ్‌లో ఉన్నా, తల్లిదండ్రులతో మాట్లాడుతున్నా.. చేతివేళ్లు కీబోర్డుపైకి వెళ్లాల్సిందే. మితిమీరిన ఈ ఎవైలబిలిటీనే భవిష్యత్తును గందరగోళంలో పడేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

మనకు నచ్చిన వారి మెసేజ్ నోటిఫికేషన్ పడిన వెంటనే రిప్లై ఇవ్వాలన్న ఆలోచన మొదట మంచిగానే అనిపిస్తుంది. బాధ్యతగా ఉంటున్నామని, ఎదుటివారికి ఎవ్వరూ ఇవ్వనంత విలువిస్తున్నామని మన భుజం మనమే తట్టుకుని ఆనందపడతాం. అలవాటుగా మొదలైన ఈ తంతు ఏపని చేస్తున్నా, ఆఖరికి నిద్రలో కూడా ఆ రిప్లైల గురించే ఆలోచించే స్థాయికి చేరేలా చేస్తుంది. చివరకు మెదడు దీనికి బానిసగా మారడంతో మన లక్ష్యాలు, బాధ్యతలను కూడా మర్చిపోతుంటాం. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఉండదు... అలాగే కాలం చేజారాక బాధపడినా ప్రయోజనం శూన్యం.

- బీటెక్ సెకండియర్ చదువుతున్న రమేశ్ ఎంత పనిలో ఉన్నా సరే నోటిఫికేషన్ శబ్దం వస్తే చాలు ఆ పని ఆపేసి రిప్లై ఇస్తాడు. ఇవ్వకపోతే ఎవరేమనుకుంటారోనన్న ఆందోళన దీనికి కారణం. ఒకసారి వాష్‌రూంలో ఉన్నప్పుడు మెసేజ్ వచ్చింది. ఆ శబ్దం విని ఫోన్ తీసుకోవడానికి బయటకు వచ్చే క్రమంలో కాలు జారి కిందపడ్డాడు. కాసేపాగి కూడా రిప్లై ఇవ్వచ్చన్న విచక్షణ కూడా అతడిలో లేకపోయింది.
- కొత్తగా సాఫ్ట్‌వేర్ జాబ్‌లో చేరిన అనూజకు మంచి పేరు తెచ్చుకోవాలని కోరిక. అందుకే బాస్, సహోద్యోగులకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఆఫీస్ వాట్సప్ గ్రూప్స్‌లో యాక్టివ్‌గా ఉండేది. ఏ టాస్క్ ఇచ్చినా నేనున్నా అంటూ తీసుకునేది. కొన్నాళ్ల తర్వాత తాను తీరికలేని పనిలో ఉన్నా సరే పనులు చెప్పడం మొదలుపెట్టారు. మితిమీరిన ఎవైలబిలిటీ ఇంత చేటు చేస్తుందని ఆమెకు ఆలస్యంగా అర్థమైంది.

డ్రగ్స్ కన్నా తక్కువేం కాదు..

- క్రష్ లేదా గర్ల్ ఫ్రెండ్ విషయంలో అబ్బాయిల్లో ఇన్‌స్టెంట్ రిప్లైయింగ్ మరీ విపరీతానికి చేరుతోంది.
- వెంటనే బదులివ్వాలని చేస్తున్న పని పక్కనపెట్టి మరీ ఫోన్ పట్టుకుని కూర్చుంటున్నారు.
- బదులు రాకపోతే మానసిక ఆందోళనకు గురవుతుంటారు.
- డ్రగ్స్ సమయానికి తీసుకోకపోతే ఎదురయ్యే అనుభవం కన్నా ఇది తక్కువేమీ కాదు.
- ఈ అలవాటు క్రమంగా కెరీర్‌ను దెబ్బతీయడమే కాక మానసిక అనారోగ్యానికి దారితీస్తుంది.
- పైగా ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వెంటనే ప్రతిస్పందించే వారికి కాలగమనంలో అంత విలువా ఉండదు.

మనసు చెదిరి.. కాలం కరిగి..

- కంపల్సివ్ రెస్పాన్సివ్‌నెస్, నోటిఫికేషన్ డ్రివెన్ బిహేవియర్, ఇన్‌స్టెంట్ రిప్లైయింగ్.. పేరేదైనా ఈ దురలవాటు మానసికంగా చేటు చేస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.
- ముఖ్యంగా అప్పటికే మనం చేస్తున్న పని ఆగుతూ సాగడంతో ఫలితం అనుకున్నంత ప్రభావవంతంగా ఉండదు.
- మెదడులో ఆలోచనలు ఎప్పుడూ ఆ నోటిఫికేషన్ చుట్టే తిరుగుతుడడంతో కుదురుగా కూర్చోలేని స్థాయికి చేరిపోతాం.
- క్రమంగా చేతిలోని కాలం కరిగిపోతుంది.
- మన ఎవైలబిలిటీ ఎదుటివారికి అలుసుగా మారి బంధాలు బీటలు వారుతాయి.
- ఆఖరికి ఒత్తిడి, కంగారు, అభద్రతా భావం వంటి సమస్యలు ఎదురవుతాయి.
- తల్లిదండ్రులు, స్నేహితులతో సరిగ్గా మాట్లాడకపోవడంతో వారి ప్రేమకూ దూరం కావాల్సి వస్తుంది.
- ఇన్‌స్టెంట్ మెసేజింగ్ చూడ్డానికి నిమిషాల వ్యవహారంగా కనిపిస్తున్నా.. ఒక దశకు వచ్చేసరికి సరిదిద్దుకోలేని సమస్యగా మారిపోతుంది.

ఇలా ప్రయత్నిద్దాం..

- రోజుకు కొద్ది సమయాన్నే రిప్లైలకు కేటాయించాలి.
- ఆఫీస్ బాస్, కొద్ది మంది కుటుంబ సభ్యుల మెసేజ్‌లకు నోటిఫికేషన్ వచ్చే సెట్టింగ్స్ ప్రయత్నించవచ్చు.
- మెసేజ్ నోటిఫికేషన్ శబ్దం, ఫోన్ లైట్ మన మెదడులో డోపమైన్‌ను పెంచుతాయి. ఇది రిప్లై ఇచ్చేలా ఉత్సాహపరుస్తుంది.
- అందుకే ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టుకుంటే క్రమంగా మెదడు అలవాటు పడుతుంది.
- ఇంతకు ముందు వెంటనే రిప్లై ఇచ్చేవారు.. ఇప్పుడేంటి ఇలా అని కొందరు అడగవచ్చు.
- దానికి అపరాధిలా సమాధానం ఇవ్వకుండా కాస్త బిజీగా ఉంటున్నానని చెప్పవచ్చు.
- లేదంటే కాల్ యు లేటర్, ఐయాం బిజీ.. లాంటి మెసేజ్‌లు ఆటోమేటిక్‌గా వెళ్లిపోయే ఐచ్ఛికాన్ని ఎనేబుల్ చేసుకోవచ్చు.

- ఈనాడు, ఆంధ్రప్రదేశ్ డెస్క్

హత్యాయత్నం కేసులో వంశీకి.. అరెస్టు నుంచి ఉపశమనం

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరంలోని మాచవరం పోలీసులు నమోదు చేసిన కేసులో వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు వంశీని అరెస్ట్ చేయొద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. బెయిల్ పిటిషన్‌పై సంక్రాంతి సెలవుల అనంతరం విచారించనున్నట్లు పేర్కొంటూ విచారణను వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు శుక్రవారం ఈ ఉత్తర్వులిచ్చారు. తనపై దాడికి పాల్పడ్డారంటూ నూతక్కి సునీల్ అనే వ్యక్తి ఫిర్యాదు ఆధారంగా వంశీ తదితరులపై హత్యాయత్నం, వివిధ సెక్షన్ల కింద మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం వంశీ హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం నాటి విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది సత్యశ్రీ వాదనలు వినిపించారు. అయితే, పిటిషనర్‌పై మొత్తం 19 కేసులున్నాయని, ఆ వివరాలేవీ బెయిల్ పిటిషన్లో పేర్కొనలేదని ఏపీపీ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. న్యాయమూర్తి స్పందిస్తూ ఘటన జరిగిన 16 నెలల తర్వాత కేసు పెట్టారని గుర్తుచేశారు. ముందస్తు బెయిల్‌పై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు సమయం లేనందున.. తదుపరి విచారణ వరకు పిటిషనర్‌ను అరెస్ట్ చేయొద్దని పోలీసులను ఆదేశించారు.

కాకినాడ ఐఐఎఫ్‌టీకి రూ.57.10 కోట్లు విడుదల

ఈనాడు, అమరావతి: కాకినాడలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.57.10 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని ఐఐఎఫ్‌టీ బ్యాంకు ఖాతాకు బదిలీ చేయాలని పేర్కొంది.

పెద్ద చేపలపై నిఘా పెంచాం

- బినామీల గుట్టువిప్పేందుకు కృత్రిమ మేధ టూల్స్ వినియోగం
- అవినీతి, అక్రమాస్తుల కేసు నమోదైన మూడేళ్లలో శిక్షలు పడేలా చేస్తాం
- ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్

ఈనాడు, అమరావతి: 'వివిధ ప్రభుత్వశాఖల్లో తీవ్ర అవినీతిపరులైన కొన్ని పెద్ద చేపలపై నిఘా పెంచాం. ఈ ఏడాదిలో అక్రమాస్తుల కేసులు భారీగా నమోదుచేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాం' అని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్ తెలిపారు. గత సంవత్సరం అక్రమాస్తుల కేసులు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ ఏడాది వాటిని మరింత పెంచుతామని అన్నారు. కొందరు బినామీల పేరిట అక్రమాస్తులు కూడబెడుతున్నారని, వారి గుట్టు విప్పేందుకు త్వరలో కృత్రిమమేధ (ఏఐ) టూల్స్ వినియోగిస్తామని చెప్పారు. ప్రధానంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సమాచారం, బ్యాంకు లావాదేవీల వివరాలు విశ్లేషించి బినామీ సంబంధాలు వెలికి తీస్తామని అన్నారు. విజయవాడలోని ఏసీబీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతేడాది ఏసీబీ పనితీరు, ఈ సంవత్సరం లక్ష్యాలను వివరించారు. 'ఏసీబీ కేసుల్లో విచారణ పూర్తయ్యి శిక్ష పడేసరికి 10-12 ఏళ్లు పడుతోంది. ఇకపై మూడేళ్లలో విచారణ పూర్తిచేయించి శిక్షలు పడేలా చేయాలనేది లక్ష్యం. అందుకు తగినట్లు సిద్ధమవుతున్నాం' అని వివరించారు. ఇతర ప్రధానాంశాలివి.

★ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా కూడా ఏసీబీకి ఫిర్యాదు చేసే వ్యవస్థను త్వరలో అందుబాటులోకి తెస్తాం. వివిధ శాఖల్లో అవినీతిపై ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వస్తున్న ఫిర్యాదులు ఏసీబీకి చేరుతున్నాయి. వాటి ఆధారంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారిని నియమించాం.

★ ఏసీబీ కేసుల్లో కనీసం 75% మేర శిక్షలు పడాలనేది లక్ష్యం. అంతకుముందుతో పోలిస్తే గతేడాది శిక్షల శాతం పెరిగింది. మొత్తం 36 కేసుల్లో విచారణ పూర్తికాగా.. 12 కేసుల్లో (46%) శిక్షలు పడ్డాయి. ఏసీబీలో ఉండాల్సిన సిబ్బందిలో 55-60% మందే ఉన్నారు. సిబ్బందిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరాం.

ట్రాప్ కేసుల్లో ఎక్కువమంది రెవెన్యూ శాఖ ఉద్యోగులే

★ గతేడాది మొత్తం 69 ట్రాప్ కేసులు (లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం) నమోదు చేయగా.. అందులో 19 కేసుల్లో (25.73%) నిందితులు రెవెన్యూశాఖ ఉద్యోగులే ఉన్నారు. పాస్‌బుక్‌లు, మ్యుటేషన్లు, కొలతల కోసం లంచాలు తీసుకుంటూ వీరు పట్టుబడ్డారు.

★ రెవెన్యూ తర్వాత అత్యధికంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉద్యోగులపై 5 ట్రాప్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో హోమ్, ఫైనాన్స్ శాఖలున్నాయి.

★ లంచం తీసుకున్న వారిపై, అవినీతి అధికారులపై ఏసీబీకి టోల్‌ఫ్రీ నంబర్: 1064 లేదా 9440440057 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటాం.

గతేడాది ఏసీబీ నమోదుచేసిన కేసులు

ట్రాప్ కేసులు	69
అక్రమాస్తుల కేసులు	8
నేరపూరిత దుష్ప్రవర్తన	7
రెగ్యులర్ ఎంక్వైరీస్	19
ఆకస్మిక తనిఖీలు	12
మొత్తం	115

బీసీల భద్రతకు చట్టం చేయడం హర్షణీయం

విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల భద్రతకు రక్షణ చట్టాన్ని తీసుకురావడం హర్షణీయమని అఖిల భారత వెనుకబడిన తరగతుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. కొన్నేళ్లుగా బీసీలకు జరుగుతున్న అన్యాయానికి అడ్డుకట్ట వేయడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టం ప్రధాన ఉద్దేశం మానవ హక్కుల్ని కాపాడడమేనని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని, ఇందుకోసం తమిళనాడు తరహాలో చట్టం చేయాలని ఆయన సూచించారు.

8న విజయవాడలో బీసీ ఉద్యోగుల సభ: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ.. రెండు తెలుగు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల సభను ఈ నెల 8న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు బీసీ ఐకాస ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు హాజరవుతారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్‌ప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని తీర్పునిచ్చింది. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నాయి' అని మండిపడ్డారు.

ఒప్పంద పత్రాలను చూపుతున్న క్యూపీఆర్ఐ ముఖ్య ప్రతినిధి అపర్ణ, ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ చంద్రశేఖర్. చిత్రంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి తదితరులు

వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు నిలువరించే వ్యూహం

క్యూపీఆర్ఐ సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఒప్పందం

ఈనాడు, అమరావతి: వైద్య విద్యార్థుల్లో ఒత్తిడి, ఆత్మహత్యలు తగ్గించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు మానసిక వికాసం దిశగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం.. క్యూపీఆర్ఐ సంస్థతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి, క్యూపీఆర్ఐ ముఖ్య ప్రతినిధి, ప్రవాసాంధ్రురాలు..డాక్టర్ అపర్ణ ఉప్పల పాల్గొన్నారు. తొలి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు, వైద్య విద్య బోధకులకు ఎంపిక చేసిన తేదీల్లో ఈ శిక్షణ ఇస్తారు. ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ క్యూపీఆర్ఐ సంస్థతో ఒప్పందం ఐదేళ్లు కొనసాగుతుందన్నారు.

రెండు విమానాల అత్యవసర ల్యాండింగ్

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం రెండు విమానాలు అత్యవసరంగా ల్యాండయ్యాయి. హైదరాబాద్ విమానాశ్రయంలో ఉదయం ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో పలు విమానాలను దారి మళ్లించారు. దిల్లీ, ముంబయి నుంచి వచ్చిన ఇండిగో సంస్థకు చెందిన రెండు విమానాలను స్థానిక విమానాశ్రయంలో ఉదయం 9 గంటల సమయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించారు. గంటసేపటి తర్వాత అవి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్లాయి.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం) రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

తితిదే ట్రస్టులకు రూ.20 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన రైడాన్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్ రూ.10 లక్షలు, శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్‌కు గ్లోబల్ మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య రూ.10 లక్షలు విరాళం అందించారు. స్థానిక తితిదే ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడికి దాతల తరఫున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ రూ.20 లక్షల డీడీలను అందజేశారు.

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి విరాళం డీడీలు అందిస్తున్న కుప్పాల గిరిధర్ కుమార్ తదితరులు

టమాటా తోటలో నగదు సంచి..?

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని నాగమంగళం వద్ద ఉన్న టమాటా తోటలో నగదు సంచి కలకలం రేపింది. కూలీలు చూస్తుండగా హడావుడిగా వచ్చిన కొందరు వ్యక్తులు తోటలో దాచిన సంచిని తీసుకుని వేగంగా వెళ్లిపోయారు. అయితే అందులో నగదు కట్టలు ఉన్నట్లు సమాచారం. ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనకు సంబంధించి వివరాలిలా.. గతేడాది డిసెంబరు 25న గోవిందరెడ్డి అనే రైతుకు చెందిన టమాటా తోటలో పనికి కూలీలు వెళ్లారు. భోజన సమయం కావడంతో కూలీలందరూ గట్టుపై కూర్చున్నారు. ఆ సమయంలో హడావుడిగా వచ్చిన నలుగురు వ్యక్తులు ఓ యువకుడిని బలవంతంగా తోసుకుంటూ తోటలోకి వచ్చారు. తోటలో దాచిన సంచిని ఆ యువకుడు గుర్తించి వారికి చూపించాడు. వారు దాన్ని తీసుకుని ఆ యువకుడితో పాటు వాహనంలో కర్ణాటక వైపు వెళ్లారు. అంతలోనే తోట యజమాని రావడంతో వారు జరిగిన విషయం చెప్పారు. వచ్చిన వారు పోలీసులా..? లేదా మరెవరనే..? విషయంలో స్పష్టత లేక వారు ఎవరికీ చెప్పలేదు. తాజాగా ఆ నోటా ఈ నోట విషయం వెలుగు చూసింది. పలమనేరు సీఐ మోహన్‌రెడ్డిని వివరణ కోరగా.. ఘటనకు సంబంధించి ఎలాంటి సమాచారం లేదన్నారు.

పారదర్శకంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ: కలెక్టర్

వసంతాపురంలో లాంఛనంగా ప్రారంభం

గుడిపాల, న్యూస్‌టుడే: పట్టాదారు పాస్‌పుస్తకం అనేది దశాబ్దాలుగా కొనసాగుతున్న కార్యక్రమం అని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. మండలంలోని వసంతాపురంలో శుక్రవారం జరిగిన రీసర్వే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టు కింద జనవరి రెండు నుంచి 9వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి రైతులకు పుస్తకాలు పంపిణీ చేస్తారన్నారు. జిల్లాలో మొత్తం 59,701 రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను 298 గ్రామాల్లో రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనతో 'వ్యక్తులు శాశ్వతం కాదు-రైతులు భూమి శాశ్వతం' అనే ఉద్దేశంతో మళ్లీ పుస్తకాలు అందజేస్తున్నామన్నారు. సర్వే, ల్యాండ్ రికార్డ్స్ శాఖ తన పరిధిలో ఉండటంతో భూమి సర్వే-రీసర్వే ప్రక్రియలో ఆధునిక సాంకేతికత ఉపయోగిస్తున్నామని చెప్పారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శిరీష, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బాలాజీ, సర్పంచి రజని, రైతులు పాల్గొన్నారు.

వసంతాపురం గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

పారిశ్రామికవేత్తలకు అనుమతులు ఇవ్వాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పరిశ్రమల స్థాపన నిమిత్తం పారిశ్రామికవేత్తలకు అనుమతులు పారదర్శకంగా మంజూరు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఐసీ జీఎం సూరిబాబు, ఏపీఐఐసీ జడ్‌ఎం సుబ్బారావు ఉన్నారు. ● పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద పనులు, ఎరువుల పంపిణీ తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా అధికారులతో నిర్వహించిన వీసీలో సమీక్షించారు.

చిత్తూరు జిల్లా వార్తలు

గాండ్లమిట్ట కూడలిలో నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలపక్ష నాయకులు

'కార్వేటినగరాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలి'

కార్వేటినగరం, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లాలో కార్వేటినగరాన్ని చేర్చాలంటూ అఖిలపక్ష నాయకులు శుక్రవారం గాండ్లమిట్ట కూడలిలో ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ తుడా పరిధిలో ఉన్న కార్వేటినగరాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని డిమాండ్ చేశారు. భౌగోళికంగా తమ మండలం తిరుపతి జిల్లాకు దగ్గరగా ఉందని, తితిదే పరిధిలోని వేణుగోపాలస్వామి ఆలయం, చారిత్రక ప్రాధాన్యం గల స్కంధ పుష్కరిణి, వరద వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఇక్కడ ఉన్నాయన్నారు. గతేడాది ఎన్నికల సమయాన నేటి సీఎం చంద్రబాబు.. తిరుపతి జిల్లాలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. తెదేపా జిల్లా నాయకులు తిరుమలనాథ్, పర్వేజ్, రవికుమార్, కాంగ్రెస్ నాయకులు గౌతంరాజు, గ్రామస్థులు ప్రసాద్, జయరాం, కుమార్, నిస్సార్, రఘు, శేఖర్ పాల్గొన్నారు.

గణనాథుడి సేవలో బాంబే హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంతోష్ కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం దర్శించుకున్నారు. ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శన అనంతరం శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. సూపరింటెండెంట్ వాసు పాల్గొన్నారు.

న్యాయమూర్తి జస్టిస్ సంతోష్‌కు జ్ఞాపికను అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు

12న జాతీయ యువజన దినోత్సవం

మాట్లాడుతున్న ప్రదీప్‌కుమార్

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా ఈ నెల 12న చిత్తూరులోని మెసానికల్ మైదానంలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించనున్నామని మై భారత్ జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. 12న మెసానికల్ మైదానంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నామని, ఆసక్తిగల జట్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలకు క్రీడా కిట్లు అందజేస్తామన్నారు. సంఘాల ప్రతినిధులు తమ సంఘ లెటర్ హెడ్ ద్వారా ఈ నెల ఎనిమిదో తేదీలోగా dyc.chittoor@gmail.com మెయిల్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంఘ రిజిస్ట్రేషన్ పత్రం, రెన్యువల్ పత్రాన్ని తప్పనిసరిగా సమర్పించాలని ఆయన సూచించారు.

10న రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతి నగరంలో ఈనెల 10వ తేదీన రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన గోడప్రతులను తుడా ఛైర్మన్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ వైస్ ఛైర్మన్ దివాకర్ రెడ్డి శుక్రవారం నిర్వాహకులతో ఆవిష్కరించారు. పోటీలను శ్రీ దివ్యాంగ కళాక్షేత్రం, వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో, తిరుపతి చెస్ అసోసియేషన్ నిర్వహించనుంది. దివ్యాంగ సేవా కేంద్రం ప్రెసిడెంట్ నెల్లూరు మునిలక్ష్మి, చెస్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస సూరి, బాలాజీ చౌదరి, వెంకట అనిల్, రత్నశేఖర్ పాల్గొన్నారు.

ఆర్‌డీఎస్‌ఎస్ పనుల వేగవంతానికి చర్యలు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: జిల్లాలో పట్టణాలతో పాటు పల్లెల్లోనూ త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాకు ప్రభుత్వం ఆర్‌డీఎస్‌ఎస్(రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం) పథకం అమలు చేస్తోందని, ఆయా పనుల వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఎస్‌ఈ ఇస్మాయిల్ అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌ఈ కార్యాలయంలో కన్‌స్ట్రక్షన్ విభాగం ఇంజినీర్లతో శుక్రవారం ఆయన సమీక్షించారు. జిల్లాలో ఆర్‌డీఎస్‌ఎస్ పనులు 40 శాతం మాత్రమే పూర్తయ్యాయని, వాటిని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని చెప్పారు. అధిక సంఖ్యలో సిబ్బందిని సమకూర్చి పనుల వేగవంతానికి దృష్టి సారించాలని గుత్తేదారు సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఉప-కేంద్రాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆర్‌డీఎస్‌ఎస్ పనుల ప్రగతిపై ఫీడర్లవారీగా సమీక్షించారు. కన్‌స్ట్రక్షన్ విభాగం ఈఈ భాస్కర్‌నాయుడు, ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో సమీక్షిస్తున్న ఎస్‌ఈ ఇస్మాయిల్ అహ్మద్

పాలిటెక్నిక్ పరీక్షకు ఉచిత శిక్షణ

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఐటీఐ పూర్తిచేసి పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ రవీంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. ఐటీఐ రెండేళ్ల కోర్సులో 60శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు ఈనెల 5లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 5 నుంచి ఫిబ్రవరి నాలుగో తేదీ వరకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. శిక్షణ కాలంలో భత్యం చెల్లించబోమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

గుర్తుతెలియని వృద్ధురాలి మృతి

బంగారుపాళ్యం: చిత్తూరు- పలమనేరు హైవేలో బలిజపల్లె సమీపంలో శుక్రవారం గుర్తుతెలియని వృద్ధురాలు(65) అనారోగ్యంతో ఉన్నట్లు గ్రామస్థులు గుర్తించారు. చికిత్స నిమిత్తం 108 వాహనంలో బంగారుపాళ్యం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిల్లల పక్కన కేకు కోస్తున్న వైద్యులు

అరుదైన జనన వేడుక

పలమనేరు, న్యూస్‌టుడే: సాధారణంగా పుట్టిన తేదీలు, రోజులు ప్రత్యేకంగా ఉంటే గొప్పగా భావిస్తుంటారు. వారి పుట్టినరోజు వేడుకలను ఇంట్లోని వారు మాత్రమే చేస్తారు. అయితే జనవరి 1న పుట్టిన వారికి ప్రపంచమే పుట్టిన రోజు వేడుకలు చేస్తుంది. ప్రస్తుతం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఇలాంటి అరుదైన ఘటనకు వేదికగా మారింది. పలమనేరు ఏరియా ఆస్పత్రిలో ఆరోజున ఐదుగురు గర్భిణులు ప్రసవించారు. అందులో ముగ్గురు ఆడపిల్లలు కాగా ఇద్దరు మగ పిల్లలు. వారికి ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్ సమక్షంలో వైద్యులు శుక్రవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చినట్లు తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నారని, లోపాలు లేకుండా రీసర్వే పూర్తి చేసిన 7,200 గ్రామాల పరిధిలోని 23 లక్షల మందికి ఈ నెల 9వ తేదీ వరకు నూతన పాసుపుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం ప్రజల ఆస్తులు, భూములను వివాదాల్లోకి నెట్టేలా అస్తవ్యస్తంగా రీసర్వే చేసి సమస్యలు సృష్టించిందని, వాటిని సరిచేసి కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించిందన్నారు. అభ్యంతరాలు లేని స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తున్నట్లు తెలిపారు.

వైకాపా నాయకుల సస్పెన్షన్

నగరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో వైకాపాకు వ్యతిరేకంగా ప్రవర్తించారంటూ వడమాలపేట ఎంపీపీ విజయలక్ష్మి, నిండ్ర మండలం అత్తూరు ఎంపీటీసీ సభ్యురాలు దుర్గాదేవి, ఆరూరు ఎంపీటీసీ సభ్యురాలు ఎం.రమ్య, విజయపురం మండలం బూచివానత్తం ఎంపీటీసీ సభ్యుడు రాజగోపాల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని మాజీ మంత్రి రోజా కార్యాలయం నుంచి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుందని మాజీ మంత్రి కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

పలమనేరు

•పలమనేరు • కుప్పం

ర్యాలీలో మెకానిక్‌లు

ప్రాణరక్షణ సాధనం శిరస్త్రాణం

పలమనేరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరి ప్రాణరక్షణకు శిరస్త్రాణం ఉపయోగపడుతుందని పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద మెకానిక్‌ల సంక్షేమ సంఘం సభ్యులు వంద మందికి డీఎస్పీ చేతుల మీదుగా ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. పలమనేరు సీఐ మోహన్‌రెడ్డి, ఎస్సై లోకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్‌కు సత్కారం

పలమనేరు, న్యూస్‌టుడే: మున్సిపల్ కమిషనర్‌ను ఆర్టీసీ డీఎం అల్తాఫ్, సిబ్బంది శుక్రవారం సత్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

నెహ్రూనగర్‌లో పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని నెహ్రూనగర్‌లో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన రావడంతో సమస్యపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. అధికారులు ఆ మేరకు స్పందించారు.

నిర్మాణం.. నిరుపయోగానికేనా..?

కుప్పం పురపాలిక పరిధిలోని గెర్సిబాయి వద్ద రూర్బన్ నిధులతో ఏడేళ్ల కిందట ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించారు. భవనం పూర్తయినా అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా మారింది. ఆకతాయిలు చీకటి కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకున్నారు. ఆ ప్రాంతంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అధ్వానంగా స్థితికి చేరింది. – న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

పార్కింగ్ కాదు. దుకాణ సముదాయం

పట్టణంలోని సూపర్‌బజార్ సమీపంలోని మున్సిపల్ దుకాణ సముదాయంలో కొందరు కార్లు, ఆటోలను పార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ వ్యాపారాలు సక్రమంగా లేక దుకాణాలు మూతపడుతున్నాయి. ఇలా వాహనాలను ఆపేస్తుంటే మరిన్ని దుకాణాలు మూతపెట్టాల్సి ఉంటుందని వ్యాపారులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వాహనాలు లోపలికి రాకుండా ప్రధాన గేటు వద్ద రాళ్లను నాటిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి తెలిపారు. – న్యూస్‌టుడే, పలమనేరు

మురుగు పరుగు..!

మండలంలోని చిన్నారికుంట గ్రామంలో ఇళ్లలోని మురుగునీరు వీధుల్లోకి వస్తోంది. ఇక్కడ సరైన కాలువలు లేకపోవడంతో మురుగు రోడ్లపై నిల్వ ఉంటోంది. దీంతో స్థానికులు వీధుల్లో నడిచేందుకు ఇబ్బంది పడుతున్నారు. అక్కడక్కడా ఉన్న కాలువలను కొందరు ఆక్రమించుకుని పూడ్చివేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురుగు నీరు వీధుల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెద్దపంజాణి

దశాబ్దం దాటింది.. దయచూపరూ..?

ఆవులతిమ్మనపల్లెలో దశాబ్ద కాలం దాటినా అద్దె భవనంలోనే అంగన్‌వాడీ కేంద్రం నడుస్తున్నా పాలకులు, అధికారులు ఏమాత్రం దయచూపడం లేదు. 2012లో శిశు సంక్షేమ శాఖ కింద మంజూరైన ఓ పాత పెంకుటిల్లులో ప్రారంభమైన అంగన్‌వాడీ కేంద్రం నేటికీ అక్కడే కొనసాగుతోంది. ఏడేళ్ల కిందట భవనం మంజూరైనా నేటికీ పనులు పూర్తి కాక అర్ధంతరంగా దర్శనమిస్తోంది. అధికారులు స్పందించి భవనాన్ని పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, గుడుపల్లె**

రైతులకు పాసు పుస్తకాల అందజేత

బైరెడ్డిపల్లె: పాసు పుస్తకాలు అందజేస్తున్న తహసీల్దార్ ప్రసన్నకుమార్, నాయకులు

కుప్పం గ్రామీణ: కొత్తపల్లెలో రైతుకు పాసు పుస్తకం అందిస్తున్న పీఎస్ మునిరత్నం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: దొంతిరాళ్లపల్లె రెవెన్యూ పరిధిలోని రైతులకు తహసీల్దార్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆర్ఐ దామోదర్, నాయకుడు జయన్న పాల్గొన్నారు. **వి.కోట:** కూటమి ప్రభుత్వంతోనే రైతుల సంక్షేమం సాధ్యమని రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టరు రంగనాథ్ పేర్కొన్నారు. చింతమాకులపల్లెలో రైతులకు నూతన పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. **పెద్దపంజాణి, న్యూస్‌టుడే:** శంకర్రాయలపేట, శివాడి గ్రామాల్లోని రైతులకు తహసీల్దార్ హనుమంతు పట్టాదారు పుస్తకాల పంపిణీ చేశారు. డీటీ యుగేష్‌రెడ్డి, ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు. **బెగ్గిలిపల్లె(గుడుపల్లె):** గుడుపల్లె మండలం బెగ్గిలిపల్లెలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం కుప్పం ఏఎంసీ ఛైర్మన్ జీఎం.రాజు ప్రారంభించారు.

మంచుకొస్తున్న ముప్పు..!

✦ వ్యాధుల బారిన పడుతున్న జనం

పలమనేరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా కొన్ని రోజులుగా మంచు విపరీతంగా కురుస్తోంది. సాధారణంగా నవంబరు చివరి నుంచి మంచు కురుస్తూ.. మధ్యాహ్నానికి వాతావరణంలో చలి శాతం తగ్గుతుంది. ప్రస్తుతం దానికి భిన్నంగా ఉదయం నుంచి రాత్రి వరకు మంచు కురుస్తూనే ఉంటోంది. పలమనేరు ప్రాంతంలో పగటి పూట కూడా మంచు ఉంటోంది. ఫలితంగా పలువురు వ్యాధుల బారిన పడుతున్నారు. అంతేకాకుండా చలికాలంలో వచ్చే బెల్స్ పాల్సీ వచ్చే ప్రమాదం లేకపోలేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇలాంటి వ్యాధులు వస్తున్నాయని వైద్యులు ఇప్పటికే గుర్తించారు.

సాధారణంగా ఆస్తమా, బ్రాంకిల్ ఆస్తమా ఉన్నవారు ఈ మంచుకు ఇబ్బంది పడుతుంటారు. అయితే ఇప్పుడు ప్రతి ఒక్కరూ పగటి పూట మంచు కారణంగా అవస్థలు పడాల్సి వస్తోంది. జలుబు, దగ్గు, జ్వరాలతో ఆసుపత్రులకు వరుస కడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు 500 మంది చికిత్స కోసం ఓపీ తీసుకుంటున్నారు. వీరిలో 90 శాతం జలుబు, దగ్గు, జ్వర పీడితులే ఉన్నారు.

దట్టంగా కప్పేసిన మంచు

మాస్కు తప్పనిసరి

చలికి శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. మంచులోకి వెళ్లాల్సి వస్తే ఉలెన్ దుస్తులతో శరీరాన్ని కప్పుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. పీల్చేగాలిలో తేమశాతం ఎక్కువగా ఉన్నందున తప్పనిసరిగా మాస్కు వేసుకోవాలి. **- మమతారాణి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యాధికారిణి, పలమనేరు**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని అంకిశెట్టివీధిలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. శుభ్రం చేయించాలి. – మురళి, పలమనేరు

సమాధానం: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. – ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని ప్యాలెస్ రోడ్డు కూడలి వద్ద ప్రమాద నివారణకు ఏర్పాటు చేసిన సోలార్ సిగ్నల్ లైటు ధ్వంసమైంది. – కృష్ణ, కుప్పం

సమాధానం: సిగ్నల్స్‌ను బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. – శంకరయ్య, అర్బన్ సీఐ, కుప్పం.

రీసర్వే విజయవంతం చేయాలి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలని తహసీల్దార్ ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. కమ్మనపల్లె, గంగినాయనిపల్లె, ధర్మపురి రెవెన్యూ గ్రామాల్లో శుక్రవారం రీ సర్వే పనులను పూజ చేసి ఆయన ప్రారంభించారు. మూడో దశలో ఎంపికైన గ్రామాల్లో రీసర్వే పనులను సర్వేయర్లు, సిబ్బంది పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. నాయకులు చంద్రారెడ్డి, దామోదర్‌రెడ్డి, రేణుకప్రసాద్, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

చెక్కునత్తంలో గ్రామసభ

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: చెక్కునత్తంలో కడా పీడీ వికాస్ మర్మత్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అన్ని శాఖల అధికారులతో గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, మొదలియార్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మణి, తెలుగుయువత మండల అధ్యక్షుడు కనకరాజ్, నాయకులు బీరప్ప, రాము, గణపతి పాల్గొన్నారు.

బాటగంగమ్మకు పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక శ్రీబాటగంగమ్మ ఆలయంలో భక్తులు అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయంలో ఉదయం అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణతో అర్చనలు చేశారు. ధనుర్మాసం సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని ప్రార్థించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.

వేడుకగా పౌర్ణమి పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక శ్రీశేషాద్రిస్వామి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి పూజలు వేడుకగా జరిగాయి. ఆలయంలో ఉదయం అర్చకులు తిప్పాచార్యులు స్వామివారి మూలవిగ్రహాలకు పంచామృతాభిషేకం, సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించి అర్చనలు చేశారు. ఉత్సవమూర్తులను ఆలయం చుట్టూ ప్రాకారోత్సవం చేశారు. కళాకారులు ప్రదర్శించిన కోలాటం, పండరిభజనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

విరాళం అందజేస్తున్న దేవరాజులునాయుడు కుటుంబ సభ్యులు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నిత్యాన్నదాన పథకానికి పూతలపట్టు మండలం పంటపల్లె గ్రామానికి చెందిన దేవరాజులునాయుడు రూ.లక్ష మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ రవికి శుక్రవారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

కార్మికులకు చీరల పంపిణీ

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాగమణి ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు శ్రీపురం సీతారామయ్య ఆధ్వర్యంలో 40 మంది కార్మికులకు చీరలను అందించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఈ కానుక ఇచ్చినట్లు దాతలు తెలిపారు.

చీరలు పంపిణీ చేస్తున్న దాతలు

రక్తదానం చేస్తున్న విద్యార్థి

కళాశాలలో రక్తదాన శిబిరం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం 55 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. పలమనేరు ఏరియా ఆసుపత్రి సహకారంతో చిత్తూరు బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు, ఛైర్మన్ సునీల్, డైరెక్టర్ రాజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్జనపై దృష్టి సారించాలి

పలమనేరు, న్యూస్‌టుడే: బాలికలు ఉన్నత విద్యార్జనపై దృష్టి సారించాలని పలమనేరు సీడీపీవో ఉమారాణి తెలిపారు. గురువారం మండలంలోని కొలమాసనపల్లెలో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. ఆమె మాట్లాడుతూ.. బాల, బాలికలు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండటానికి ప్రయత్నించాలన్నారు. ఎంపీడీవో భాస్కర్, ఎంఈవో లీలారాణి, ప్రధానోపాధ్యాయుడు ధర్మేంద్ర పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో విద్యార్థులు

మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సుధారాణి

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

వి.కోట, న్యూస్‌టుడే: వైద్య సిబ్బంది తమ రోజువారి పనులను వాయిదా వేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సుధారాణి హెచ్చరించారు. మండల పరిధిలోని ఓగు పీహెచ్‌సీలో శుక్రవారం ఆమె వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. 18 ఏళ్లు పైబడిన వారికి అబ ఐడీ క్రియేషన్ పూర్తిచేయ్యాలన్నారు. కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారి వెంకటప్రసాద్, వైద్యులు ప్రవీణ, జార్జ్, శ్రీవాణి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సత్కారం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కర్ణాటకలోని యాదగిరిలో ఆ రాష్ట్ర సైంటిఫిక్ రీసెర్చ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలోని కన్నడ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ దుర్గా ప్రవీణ్‌కు ఉత్తమ అవార్డును అందించారు. విద్యారంగంలో విశేష సేవలు అందించినందుకుగాను ఈ అవార్డు అందించారు. ఉత్తమ అవార్డు గ్రహీతను శుక్రవారం వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ సత్కరించారు.

అవార్డు గ్రహీతను సత్కరిస్తున్న వీసీ ఆచార్య దొరస్వామి తదితరులు

జింకను తప్పించబోయి.. ఆటో బోల్తా

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని లక్కనపల్లె సమీపంలో శుక్రవారం ఆటో బోల్తా పడిన ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. బైరెడ్డిపల్లె-పుంగనూరు రహదారిలో ఆటో వెళ్తుండగా అకస్మాత్తుగా జింక అడ్డురావడంతో తప్పించేందుకు వాహన చోదకుడు పక్కకు తిప్పడంతో బోల్తా పడింది. ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు. ఈ మార్గంలో వెళ్తున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి గాయపడిన వ్యక్తులను పరామర్శించి ఆస్పత్రికి తరలించే ఏర్పాటు చేశారు.

వసతి గృహాల్లో 'ముస్తాబు'

పలమనేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముస్తాబు కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని సంక్షేమ హాస్టళ్లలో అధికారులు నిర్వహించారు. మొత్తం ఐదు ఎస్సీ, మూడు బీసీ సంక్షేమ హాస్టళ్లలో 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మంకీ క్యాప్‌ల వితరణ

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చిల్డ్రన్ వార్డులోని పిల్లలకు మంకీ క్యాపులను దాత శ్రీపురం సీతారామయ్య అందించినట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి మమతారాణి తెలిపారు.

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

శాంతిపురం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న, కుప్పం ప్రభుత్వాస్పత్రి డైరెక్టర్ మంజునాథ్ పేర్కొన్నారు. శుక్రవారం కడపల్లెలో రైతులకు ఈ-పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. నాయకులు దొరస్వామి, బీరేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పడిపోయిన బంతి ధరలు

మండలంలో బంతి ధరలు పతనమయ్యాయి. శుక్రవారం స్థానిక పూల మార్కెట్‌లో కిలో బంతి పూలు గరిష్ఠంగా రూ.8 మాత్రమే పలికాయి. చిన్న సైజు పూలను వ్యాపారులు కొనుగోలు చేయకపోవడంతో రైతులు చేసేది లేక రోడ్లపై పారబోశారు. బంతి తోటలను కొందరు పశువుల మేతగా విడిచిపెట్టారు.

- న్యూస్‌టుడే, వి.కోట

కర్రిపల్లెలో పశువులకు మేతగా బంతిపూల తోట

పీఆర్‌టీయూ కాలమానిని ఆవిష్కరిస్తున్న సభ్యులు

పీఆర్‌టీయూ కాలమానిని ఆవిష్కరణ

రామకుప్పం, న్యూస్‌టుడే: మండల వనరుల కేంద్రంలో శుక్రవారం పీఆర్‌టీయూ సంఘం నూతన కాలమానిని మండల విద్యాధికారి నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ నిరంతరం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శంకర్, నాయకులు నందకుమార్, విజయ్‌కుమార్, ఆనంద్ బాబు, అన్బుల్‌గన్, రమేశ్ పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం కాలమానిని శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు స్వామికన్నన్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రీసర్వేతో సమస్యలు పరిష్కారం

రామకుపం, న్యూస్‌టుడే: రీసర్వేతోనే రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయని తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కెంపసముద్రంలో రీసర్వే పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. గ్రామస్థులు గంట్లరెడ్డి, కోదండరామిరెడ్డి, జయప్ప, రమేశ్, మునిరత్నం, సురేశ్ పాల్గొన్నారు.

సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి

రామకుప్పం, న్యూస్‌టుడే: మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరమణ కోరారు. శుక్రవారం తహసీల్దారు కౌలేశ్‌ను తన కార్యాలయంలో కలిసి సమస్యలపై చర్చించారు. ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహులు, సింగిల్ విండో ఛైర్మన్ మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

ఏకాగ్రత, సాధన ముఖ్యం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఏకాగ్రత సాధన ముఖ్యమని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ అన్నారు. శుక్రవారం మండలంలోని రాయలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు ఏకాగ్రత, క్రమశిక్షణ, పట్టుదలతో చదవడంపై దృష్టి పెట్టాలని సూచించారు.

కార్యకర్తలకు గుర్తింపునిచ్చేది తెదేపానే

చిత్తూరు(జిల్లా పంచాయతీ): కార్యకర్తలకు గుర్తింపునిచ్చే పార్టీ తెదేపా అని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో బాధ్యతగా పనిచేసిన కార్యకర్తలకు సర్టిఫికెట్లను శుక్రవారం ఆయన అందజేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు చేరాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు కార్యకర్తలను భాగస్వాములను చేశారన్నారు. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో 56 మందిని ఉత్తమ కార్యకర్తలుగా ఎంపిక చేశామన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, నాయకులు బాలాజీనాయుడు, దీపశ్రీ, రఘు, ప్రతాప్‌నాయుడు, వెంకటేష్‌యాదవ్, అనురాధ, మోహన్‌రాజ్ పాల్గొన్నారు.

తక్కువ ధరకే గోధుమ పిండి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: చౌక దుకాణాల ద్వారా కూటమి ప్రభుత్వం నాణ్యమైన ఆహార పదార్థాల్ని పంపిణీ చేస్తోందని భాజపా చిత్తూరు సెంట్రల్ అధ్యక్షుడు షణ్ముగం అన్నారు. చిత్తూరు నగరం 37వ డివిజన్‌లోని చౌక దుకాణంలో రేషన్ కార్డుదారులకు నిత్యావసరాల పంపిణీని శుక్రవారం ఆయన ప్రారంభించారు. బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తుండగా, కిలో గోధుమ పిండిని రాయితీతో రూ.20కే అందిస్తున్నారని పేర్కొన్నారు.

కూడళ్లలో ప్రమాద ఘంటికలు..!

✦ జాతీయ రహదారిలో అనర్థాలకు ఆస్కారం

శాంతిపురం, న్యూస్‌టుడే: పలమనేరు-కృష్ణగిరి జాతీయ రహదారిలో మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో అంతర్రాష్ట్ర మార్గాలు, గ్రామీణ రోడ్ల కూడళ్లు ఉన్నాయి. ప్రధానంగా నాలుగు రోడ్ల కూడళ్లలో వేగనియంత్రణ పాటించకపోవడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. కుప్పం-పలమనేరు మధ్య 80 కి.మీ. పరిధిలో అనేక కూడళ్ల వద్ద సూచికలు దెబ్బతిన్నాయి. కనీసం జీబ్రా గుర్తులు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

గరిష్ఠంగా 200 వాహనాలు

శాంతిపురం, కుప్పం, రామకుప్పం, వి.కోట, బైరెడ్డిపల్లె మండలాల పరిధిలో నిత్యం వేలాది సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. జిల్లా నుంచి తమిళనాడు, కర్ణాటకకు వెళ్లే వాహనాలు కుప్పం మీదుగానే వెళ్తుంటాయి. నిమిషానికి గరిష్ఠంగా 200 వరకు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇందులో ద్విచక్ర వాహనాలే అధికం. క్రమేణా పెరుగుతున్న ట్రాఫిక్.. మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు అధికమైనట్లు స్పష్టమవుతోంది.

ఎక్కడెక్కడంటే..

శాంతిపురం మండల కేంద్రంతో పాటు బడుగుమాకులపల్లె, గుండిశెట్టిపల్లె, కూతేగానిపల్లె, ఏడోమైలు, కదిరిఓబనపల్లె, గణేషపురం, శెట్టిపల్లె వద్ద నాలుగు రోడ్ల కూడళ్లు ఉన్నాయి. రామకుప్పం మండలంలో చెల్దిగానిపల్లె, అన్నవరం క్రాసు, వి.కోట పరిధిలో కారుకుంట, కొంగాటం, మండల కుంట, కుప్పం పరిధిలో గెసికపల్లె రోడ్డు, నలగాంపల్లె, తంబిగానిపల్లె, వెండుగాంపల్లె, బైరెడ్డిపల్లె మండల కేంద్రంతో పాటు కస్తూరినగరం, నాగిరెడ్డిపల్లె, సందగట్టు, పలమనేరు పరిధిలో గొల్లపల్లె, కొలమాసనపల్లె వద్ద మూడు రోడ్ల కూడళ్లు ప్రమాదాలకు నిలయంగా మారాయి.

శాంతిపురం మండలం తుమ్మిశి రోడ్డులోని కూడలిలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి.. కుప్పం-పలమనేరు జాతీయ రహదారి.. రాళ్లబూదుగూరు-గోవిందపల్లె బీటీ రోడ్డు(నాలుగు రోడ్ల) కూడలిలో వాహనాల రద్దీతో పాటు వేగనియంత్రణ లేనందున అనర్థాలు జరుగుతున్నాయి.

ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

మండలంలోని రామనపల్లె గ్రామ శివారులో విద్యుత్తు తీగలు తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. స్థానిక శివాలయం సమీపంలో తీగలు చేతికందే ఎత్తులో ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పశువులు, పిల్లలకు తాకితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరవైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ
శనివారం జనవరి 3, 2026

కనులపండువగా గోదాదేవి గ్రామోత్సవం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గోదాదేవి అమ్మవారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా తిరుప్పావై పదకొండవ పాశురం విన్నపం జరిగింది. అర్చకులు పాశుర విశేషాన్ని భక్తులకు వివరించారు. తొలుత శ్రీవారికి, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థగోష్ఠి, ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. ఈవో నల్లం సూర్య చక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బొమ్మల కొలువు అతివల సందడి

గంగలకుర్రు అగ్రహారానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు హిందూ సంస్కృతీ సంప్రదాయాలను వివరించాలనే సంకల్పంతో శుక్రవారం గ్రామంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి ముందే వచ్చిందా అనే రీతిలో సందడి చేశారు. బంగారు, వెండి వస్తువులతో తయారు చేసిన వివిధ రకాల బొమ్మల కొలువు ఆకట్టుకుంది. గొబ్బెమ్మలు, ముగ్గులు, హరిదాసు కీర్తనలు, భోగి మంటలు ఆకట్టుకున్నాయి. **- న్యూస్‌టుడే, అంబాజీపేట**

ప్రాణం పోద్దాం.. రహ-వీర్‌లు అవుదాం

న్యూస్‌టుడే, అల్లవరం

జిల్లాలో నిత్యం ఎక్కడోచోట జరిగే రహదారి ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడుతున్నారు. ప్రమాదం జరిగిన గంటలోపు సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పరిగణిస్తారు. ఈ సమయంలో చికిత్స అందించగలిగితే మరణాల శాతాన్ని సగం పైగా తగ్గించవచ్చునేది వైద్యుల సూచన. చాలామంది ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి వెనకంజ వేస్తున్నారు. పోలీసు కేసుల భయమే దీనికి కారణం. ప్రజల్లో నెలకొన్న ఇటువంటి భయాలను పోగొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. రోడ్డు ప్రమాద బాధితులకు చికిత్స అందించే వారిని రహ-వీర్, గుడ్ సమారిటన్‌ల పేరుతో ప్రోత్సహించడమే కాకుండా నజరానా, ప్రత్యేక గుర్తింపు ఇవ్వనుంది.

రాజోలులో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితులకు సహాయం అందిస్తున్న స్థానికులు

నగదు బహుమతి

గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులను ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి ప్రాణాలు కాపాడే వారికి రూ.25 వేలు నగదు ప్రోత్సాహం అందిస్తారు. రహ-వీర్‌లుగా వారికి ప్రత్యేక గుర్తింపునిస్తారు. క్షతగాత్రులకు సకాలంలో చికిత్స అందేలా ప్రతిఒక్కరూ చొరవ చూపాలని జిల్లా రవాణాధికారి శ్రీనివాసరావు సూచించారు.

గత రెండేళ్ల వివరాలు

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	గాయపడిన వారు
2024	572	185	606
2025	612	242	620

వేధింపులు ఉండవు

రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారికి ఎవరైనా మానవతా దృక్పథంతో ఆసుపత్రికి తీసుకువెళ్లి సాయం అందిస్తే వారికి పోలీసులు, ఆసుపత్రి సిబ్బంది నుంచి వేధించకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రాణాలు కాపాడిన వ్యక్తికి చట్టపరమైన రక్షణ కల్పిస్తుంది. వేధింపుల భయం లేకుండా రహ-వీర్‌లు సేవలు అందించాలని కోరుతోంది.

ప్రయోగ మాయేనా?

ఇంటర్మీడియట్ కళాశాలల్లో కానరాని పరికరాలు

ఈనాడు పరిశీలన

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

జిల్లాలో ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రయోగశాల గదుల బోర్డులకే పరిమితం అవుతున్నాయి. వాటి తలుపులు తెరిచి చూస్తే లోపల ఖాళీ టేబుళ్లు, పగిలిన సీసాలు, బూజు పట్టిన పరికరాలే దర్శనమిస్తున్నాయి. ఈ నెల 27 నుంచి ప్రయోగ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఎంతవరకు రాణిస్తారోనన్న సందేహం తల్లిదండ్రుల నుంచి వ్యక్తమవుతోంది.

అమలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న రసాయన సీసాలు

కొరవడిన తనిఖీలు

విద్యాశాఖ అధికారుల తనిఖీలు నామమాత్రంగా మారడంతో సైన్స్ ప్రయోగశాలల నిర్వహణపై ఎవరికీ పట్టింపులేకుండా పోయింది. విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు జరుగుతున్నాయా.. లేదా.. కావాల్సిన ముడిసరకులు, రసాయనాలు, అందుబాటులో ఉన్నాయా.. లేవా.. వంటివి ఎవరూ పట్టించుకోవడం లేదు.

80 శాతం పైగా ఇదే తీరు

జిల్లాలోని కొన్నిచోట్ల మాత్రమే విద్యార్థులకు ప్రయోగాలకు సంబంధించిన పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. ముఖ్యంగా ప్రైవేటులో వీటికి ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వడం లేదు. రెండో సంవత్సరంలో ప్రయోగ పరీక్షలకు 30 మార్కులు ఉన్నా ఏదోలా మాయ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

హైస్కూల్ ప్లస్‌లలో..

గత ప్రభుత్వం జిల్లాలో 26 ఉన్నత పాఠశాలలను ఇంటర్మీడియట్ స్థాయికి పెంచింది. ఇక్కడ అవసరమైన కనీస వసతుల కల్పించడంలో మాత్రం పూర్తిగా విఫలమైంది. దీంతో ఇక్కడ చేరిన సైన్సు విద్యార్థులను సమీపంలో ఉన్న గురుకులాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు తీసుకు వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నారు.

జిల్లా వివరాలు
- ప్రభుత్వ కళాశాలలు: 13
- ప్రైవేటు: 86
- హైస్కూల్ ప్లస్: 26
- సాంఘిక సంక్షేమ: 6
- ఒకేషనల్: 19
- పరీక్షల తేదీ: ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు
- ద్వితీయ సంవత్సరం విద్యార్థులు: 13,771

చర్యలు తీసుకుంటాం

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్మీడియట్ కళాశాలల్లో ప్రయోగ పరీక్షలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం. హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు సమీపంలో ఉన్న కళాశాలల్లో, ఇతర కళాశాలల వారికి జంబ్లింగ్ విధానంలో నిర్వహిస్తాం.
- చంద్రశేఖర్‌బాబు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

- అల్లవరం హైస్కూల్ ప్లస్‌లో ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులు 32 మంది ఉన్నారు. వీరికి ప్రయోగ పరీక్షల ప్రాక్టీసును గోడి గురుకుల పాఠశాలలో నిర్వహించేవారు. పరీక్షలను అమలాపురంలో పూర్తి చేయనున్నారు.
- అల్లవరం జూనియర్ కళాశాలలో ప్రయోగ తరగతులు నిర్వహించలేదు. అయినా వారితో రికార్డులు రాయించి, వారికి కేటాయించిన కేంద్రాల్లో సిబ్బందిని సర్దుబాటు చేసుకుని పరీక్షలు పూర్తయ్యాయి అనిపించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.
- రావులపాలెం పరిధి ఓ కళాశాలలో పూర్తి సామగ్రి అందుబాటులో లేకపోవడంతో ఉన్నవాటితోనే విద్యార్థులకు అవగాహన కల్పించారు.

రాష్ట్ర పండగగా సంక్రాంతి సంబరాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మండలంలో ఈ నెల 11 నుంచి మూడు రోజులపాటు జరగనున్న సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలను రాష్ట్ర పండగగా ప్రభుత్వం గుర్తించిందని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పులిదిండి రేవులో ప్రధాన కాలువ వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎస్పీ రాహుల్‌మీనా, ఆర్డీవో పి.శ్రీకర్‌తో కలిసి పడవ పోటీల ట్రయల్ రన్‌ను ఆయన పరిశీలించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొద్ది సమయం పడవను కాలువలో నడిపారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ గత ఏడాది కన్నా రెట్టింపు ఉత్సాహంతో పోటీలు నిర్వహించాలన్నారు. డీఎస్పీ మురళీమోహన్, జిల్లా పర్యాటక అధికారి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

పోటీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు, కలెక్టర్, ఆర్డీవో తదితరులు

ఆహ్లాదకరం.. దీపస్తంభం

కందికుప్ప శివారులో శాక్రమెంటో దీపస్తంభం చారిత్రకమైనది. 1848లో అమెరికన్ ఓడ శాక్రమెంటో మునిగిపోగా దాని గుర్తుగా 1902లో ఆ పేరుతో దీన్ని నిర్మించారు. వందేళ్లు పూర్తవ్వడంతో 2015లో పక్కన మరొకటి నిర్మించారు. పక్కనే సముద్రంలో శత్రునౌకలు, వేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లను పసిగట్టేందుకు రాడార్ ఏర్పాటు చేశారు. చుట్టూ మడ అడవులు, సరుగుడు తోటలు, సాగర సంగమం వంటి ప్రాంతాలు ఉండటంతో వీక్షించడానికి పర్యాటకులు నిత్యం పెద్ద సంఖ్యలో విచ్చేస్తుంటారు. **- న్యూస్‌టుడే, కాట్రేనికోన**

రూ.13.40 కోట్లతో 4 అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు

న్యూస్‌టుడే, పి.గన్నవరం, అంతర్వేది

రాళ్లకాలువ అవుట్‌ఫాల్ స్లూయిస్

రాజోలు దీవిలో సుమారు 70 సంవత్సరాల క్రితం నాటి నాలుగు అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల స్థానే కొత్తవి నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం రూ.13.40 కోట్లు మంజూరు చేసింది. గత ఏడాది ఫిబ్రవరిలో ఉత్తర్వులు రాగా గోదావరి హెడ్‌వర్క్స్ ఇంజినీరింగ్ అధికారులు డిజైన్లు, డ్రాయింగ్‌లు ఖరారైన అనంతరం డిసెంబరులో టెండర్లు పిలిచారు. ఈ పనులు చేసేందుకు టెండరు ఖరారు కావడంతో ఆమోదం లభించిన వెంటనే పనులు మొదలుపెట్టనున్నారు. పి.గన్నవరం నియోజకవర్గంలో రెండు, రాజోలు నియోజకవర్గంలో రెండు వెరశి నాలుగు స్లూయిస్‌లు నిర్మించేందుకు నిధుల మంజూరులో ఆయా శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, దేవ వరప్రసాద్ చొరవ తీసుకున్నారు.

నిధుల కేటాయింపు ఇలా..

అవుట్‌ఫాల్ స్లూయిస్	నిధులు (రూ.కోట్లలో)
అంతర్వేది రాళ్లకాలువ	2.85
గోగన్న మఠం వద్ద కడలి	3.70
ఆదుర్రు వద్ద బచ్చలబంద	2.31
లూటుకుర్రు వద్ద వాడబోది	4.54

నేటి పరిస్థితులకు అనుగుణంగా..

పూర్వం వివిధ మురుగు కాలువల్లోంచి ముంపు నీరు గోదావరిలో కలిసే విధంగా అప్పటి అవసరాలకు అనుగుణంగా వీటిని నిర్మించారు. కాలక్రమేణా ఆయకట్టు అధికం కావడంతోపాటు విడుదల పెరగడంతో నేటి పరిస్థితులకు అనుగుణంగా వీటి నిర్మాణాలకు రూపకల్పన చేశారు. అవుట్‌ఫాల్ స్లూయిస్-కం-రోడ్డు, బ్రిడ్జిలుగా నిర్మించేందుకు ప్రతిపాదన చేశారు. తలుపుల సంఖ్య పెంచటం వల్ల ముంపు నీరు స్లూయిస్‌ల నుంచి వేగంగా గోదావరిలోకి చేరుతుంది. పై భాగంలో వంతెన వెడల్పు పెరిగితే వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. నాలుగు కొత్త అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల నిర్మాణాలకు టెండరు ఖరారైందని, ఆమోదం కోసం సీవోటీ(కమిషరేట్ ఆఫ్ టెండర్)కు పంపామని హెడ్‌వర్క్స్ డివిజన్ ఈఈ గంగుమళ్ల శ్రీనివాస్ తెలిపారు.

5న వీబీ జీ రామ్ జీ గ్రామసభలు

న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం, పట్టణం

నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మార్పుచేస్తూ వికసిత్ భారత్ వీబీ జీ రామ్ జీని తీసుకొచ్చింది. ఈ నూతన పథకంలో మార్పులపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద జనవరి 5న ఏకకాలంలో గ్రామసభలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ రోజున దీనిపై గ్రామస్థులు, వేతనదారులకు అవగాహన కల్పిస్తారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మేట్‌లు విధిగా హాజరయ్యేలా చర్యలు తీసుకున్నారు.

మార్పులు ఇవీ..

- ప్రతి జాబ్‌కార్డు కలిగిన లబ్ధిదారుడికి ఏడాదికి గరిష్ఠంగా ఇప్పటివరకు వంద రోజుల పని కల్పిస్తుండగా ఇకపై 125 రోజులు కల్పిస్తారు.
- వేతనదారుడు కోరితే సకాలంలో పని కల్పించకపోతే నేరుగా నిరుద్యోగ భృతి అందుతుంది.
- పనిచేసిన రోజులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి. ఆలస్యమైతే పరిహారంతో కూడిన వేతనం అందిస్తారు.
- వ్యవసాయ పనుల(వరికోతలు, నాట్లు వేసే) సమయంలో 60 రోజుల పాటు పనులను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకున్నారు. దీనివల్ల కూలీల సమస్య పరిష్కారం అవుతుంది.
- పరిపాలనా వ్యయం ఇప్పటివరకు ఆరుశాతం ఇస్తుండగా దానిని 9 శాతానికి పెంచారు.

ఫల, పుష్ప ప్రదర్శన షురూ

న్యూస్‌టుడే, యానాం

బాలయోగి స్టేడియంలో స్టాళ్ల ఏర్పాటు

యానాంలో 22వ ప్రజా ఉత్సవాలు, 24వ ఫల, పుష్ప ప్రదర్శన కోసం ఏర్పాట్లు మొదలయ్యాయి. స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియం వేదికైంది. ఈసారి ఫల, పుష్ప ప్రదర్శన జనవరి 6 నుంచి 9 వరకు నాలుగు రోజుల పాటు జరగనుంది. గతేడాది మొంథా తుపానుతో వ్యవసాయశాఖ నర్సరీలో నాటిన 25 వేల పూల మొక్కలు దెబ్బతిన్నాయి. దీంతో పుణె, కడియం నుంచి తెచ్చే వాటిపైనే పూర్తిగా ఆధార పడుతున్నారు. ప్రజల్లో పచ్చదనం పెంపుపై చైతన్యం తీసుకొచ్చేందుకు ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు రావాలని ప్రముఖులను ఆహ్వానించడానికి పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు శుక్రవారం పుదుచ్చేరి బయల్దేరారు. సీఎం ఎన్.రంగసామి, ఎల్జీ కె.కైలాష్‌నాథన్, మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

రూ.53.60 లక్షలు మంజూరు

ఈ ఏడాది ఫల, పుష్ప ప్రదర్శన కోసం ప్రభుత్వం రూ.53.60 లక్షలు కేటాయించింది. ఇళ్లు, కార్యాలయాల వద్ద పెంచుతున్న పూలతోటల పోటీ నిమిత్తం ఐదుగురు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారు. వివిధ రకాల వంటలు, ముగ్గుల పోటీలు సైతం ఏర్పాటు చేస్తున్నారు.

ప్రజా ఉత్సవాల కోసం

జనవరి 6 నుంచి 8 వరకు 22వ ప్రజా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు మొదలయ్యాయి. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుకు ప్రణాళిక ఖరారు చేశారు.

ఫిబ్రవరి 20 నుంచి అన్నవరంలో ఖడ్గమాల పూజ

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలోని వనదుర్గ అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 20 నుంచి ప్రారంభం కానున్న ఖడ్గమాల పూజ.. సత్యదేవుని సన్నిధిలో మాఘమాసంలో జరిగే కోటి తులసి అర్చనలో భక్తులు పాల్గొనాలని ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు కోరారు. కుటుంబ సమేతంగా ఆయన సత్యనారాయణ స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. ఛైర్మన్ రోహిత్, ఈవో త్రినాథరావులు స్వాగతం పలికారు. వనదుర్గ అమ్మవారి ఆలయంలో భక్తులకు ఖడ్గమాల స్తోత్రంతో ఉండే శ్రీ చక్రం ఇచ్చి పూజ చేసే అవకాశం కల్పించనున్నారన్నారు.



మాట్లాడుతున్న చాగంటి.. చిత్రంలో ఛైర్మన్, ఈవోలు

గలగల గోదారి.. ఇలా మురుగు చేరి

లక్షలాది మంది ప్రజలకు తాగునీరు, లక్షల ఎకరాలకు సాగునీరు అందించే గోదావరి నది రోజురోజుకూ కాలుష్యకాసారంగా మారుతోంది. రాజమహేంద్రవరంలో నివాసాలు, డ్రెయిన్ల నుంచి వచ్చిన మురుగునీటిని నగరపాలక అధికారులు వివిధ దశల్లో శుభ్రపరిచి గోదావరి నదిలో వదలాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను తూతూ మంత్రంగానే నిర్వహిస్తున్నారు. నల్లా ఛానల్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నుంచి నేరుగా మురుగు నదిలో కలిపేస్తున్నారు. దీంతో స్వచ్ఛమైన నదీ జలాలు నురగలతో నల్లగా మారిపోతున్నాయి. వ్యర్థాలు నదిలో కలిసిపోయి ఘాట్ల వద్దకు చేరుతున్నాయి. **-ఈనాడు, రాజమహేంద్రవరం**

పరీక్షా పే చర్చా నమోదులో అగ్రగామిగా నిలవాలి

పామర్రు, న్యూస్‌టుడే: ప్రధానితో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించే పరీక్ష పే చర్చా కార్యక్రమానికి సంబంధించి నమోదులో కోనసీమ జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా హెచ్‌ఎంలు కృషి చేయాలని సమగ్రశిక్షా ఏఎంవో పిల్లి రాంబాబు సూచించారు. శుక్రవారం ఆయన పామర్రులో మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందన్నారు. ఈ నెల 11 వరకూ గడువుందని అప్పటికి మొదటి స్థానంలోకి వచ్చేలా ప్రయత్నిస్తున్నామన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

జూనియర్స్ శుభారంభం.. సీనియర్స్ వీరవిహారం

శ్యామలా సెంటర్, రాజానగరం, న్యూస్‌టుడే: ఈనాడు క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో జూనియర్లు శుభారంభం చేయగా.. సీనియర్లు బ్యాట్ ఝుళిపించారు. రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' ఈనాడు స్పోర్ట్సు లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు జరిగిన పోటీల్లో శుక్రవారం ఏబీఎన్, పీఆర్ఆర్ జట్టు, గైట్ ఇంజినీరింగ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 45 పరుగుల అత్యల్ప స్కోరు నమోదైంది. జూనియర్స్ మ్యాచ్‌లో మెగా జట్టు 104 పరుగుల మైలురాయిని నమోదు చేయడం తొలిసారి.

సత్తాచాటిన శ్రీరాజరాజేశ్వరి జట్టు క్రీడాకారులు

రాజరాజేశ్వరి గెలుపు..

సంహిత జూనియర్ కళాశాల (రావులపాలెం), శ్రీరాజరాజేశ్వరి జూనియర్ కళాశాల (పెద్దాపురం) మధ్య మ్యాచ్‌లో శ్రీరాజరాజేశ్వరి జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సంహిత జట్టు 7వికెట్ల నష్టానికి 92పరుగులు చేసింది. ఇందులో 30కు పైగా పరుగులు బైస్ రూపంలో రావడం విశేషం. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీరాజరాజేశ్వరి జట్టు కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 93 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా సాధించింది. జట్టులోని ఐ.గణేష్ 4 ఫోర్లతో 31 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

విజయం సాధించిన మెగా జూనియర్ కళాశాల జట్టు

'మెగా' విజయం..

మెగా జూనియర్ కళాశాల (రాజమహేంద్రవరం), శ్రీరాజరాజేశ్వరి (కాకినాడ) మధ్య మ్యాచ్‌లో మెగా జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన మెగా జూనియర్ జట్టు 6 వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. ఈ జట్టులో హృతికేష్ 16 బంతుల్లో 30 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీరాజరాజేశ్వరి జట్టు 7వికెట్ల నష్టానికి 71 పరుగులు మాత్రమే చేసింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే మోజెస్ (59 పరుగులు)

EENADU SPORTS LEAGUE 2025

అర్ధ సెంచరీతో అదరగొట్టాడు..

ఆదికవి నన్నయ యూనివర్సిటీ, రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్) మధ్య మ్యాచ్‌లో ఆర్ట్స్ కళాశాల జట్టు గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆర్ట్స్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు మూడు వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. ఇందులో జి.మోజెస్ 30 బంతుల్లో 59 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నన్నయ యూనివర్సిటీ జట్టు రెండో ఓవర్లోనే కీలకమైన వికెట్లు కోల్పోయి పరుగులు చేయడంలో తడబడింది. 9 వికెట్ల నష్టానికి 60 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. మోజెస్ బౌలింగ్‌లోనూ రాణించి 2 ఓవర్లలో 5 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీశాడు. అతనే స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డేగా నిలిచాడు.

ప్రతిభ చాటిన రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల జట్టు

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Gift Partner
KL UNIVERSITY
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in
Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT
FM Partner
ఈ FM Mee FM
TV Partner
ETV ఆంధ్రప్రదేశ్
Medical Partner
GSL
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఉత్తరం క్రీడలు

హోరాహోరీగా ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నీ

గెలుపొందిన గైట్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడాకారులు

గైట్ బౌలర్ల మెరుపులు..

ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్, గైట్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గైట్ జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్ జట్టు 10 ఓవర్లకు కేవలం 45 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. గైట్ జట్టులోని బౌలర్ కుమార్ 2 ఓవర్లకు కేవలం 5పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గైట్ జట్టు ఒక వికెట్ కోల్పోయి కేవలం 4.5 ఓవర్లలోనే 48 పరుగులు చేసి విజయకేతనం ఎగురవేసింది.

విజేతగా నిలిచిన పైడా ఇంజినీరింగ్ కళాశాల జట్టు

పైడా.. ఆఖరులో పుంజుకుని

పైడా ఇంజినీరింగ్ కళాశాల (కాకినాడ), గైట్ డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పైడా జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి గైట్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించగా నిర్ణీత 10 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 70పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పైడా జట్టు 6వికెట్ల నష్టానికి 9.4 ఓవర్లలో 74పరుగులు చేసి విజయం సాధించింది. ఒకానొక దశలో పైడా జట్టు ఓటమి అంచుల వరకు వెళ్లగా ఆఖరి ఓవర్లో బ్యాటర్లు పుంజుకొని జట్టును గెలిపించారు. ఈ జట్టులోని మాధవ్ 25 బంతుల్లో 32 పరుగులు చేసి చక్కని విజయం అందించాడు.

నేటి మ్యాచ్‌లు (శనివారం)

గ్రౌండ్ - 1 **ఉదయం 8 గంటలకు:** కైట్- 2(కాకినాడ) x బీవీసీ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల(భట్లపాలెం). ● **ఉదయం 11 గంటలకు:** ఐడియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (కాకినాడ) x కైట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (కాకినాడ). ● **మధ్యాహ్నం 2 గంటలకు:** చైతన్య ఇంజినీరింగ్ కళాశాల x ఎస్‌కేజీఆర్ అండ్ ఎస్ఎస్ కుమారి జూనియర్ కళాశాల (తాళ్లపూడి)

గ్రౌండ్ - 2 **ఉదయం 8 గంటలకు:** కైట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(కాకినాడ) x మంగెన గైరయ్య కళాశాల(లక్కవరం)
ఉదయం 11 గంటలకు: గొలుగూరి బాపిరాజు జూనియర్ కళాశాల(అనపర్తి) x దివ్య జూనియర్ కళాశాల (రాజానగరం).

రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

సదస్సులో అందజేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ఆత్రేయపురం: రైతులకు ప్రయోజనకరంగా ఉండే విధంగా రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్‌కుమార్ చెప్పారు. ఆయన శుక్రవారం ఆత్రేయపురం సచివాలయ ఆవరణలో ఆర్డీవో పి.శ్రీకర్ అధ్యక్షతన జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి పాల్గొన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి రైతుల భూములకు సంబంధించిన విషయాలు తెలుసుకోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా 1.15 లక్షల పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకొన్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అందజేసిన పాస్ పుస్తకాల్లో అనేక తప్పిదాలు దొర్లడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సొంత జాగీరులా అప్పటి ముఖ్యమంత్రి జగన్ తన ఫోటో ముద్రించుకున్నారని మండిపడ్డారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్‌లోని ఐదు మండలాల్లో 40 గ్రామాల్లో 36,979 పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు. వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, నాయకులు ఆకుల రామకృష్ణ, ముళ్లపూడి భాస్కరరావు, కూసంపూడి బాబు, సర్పంచి గెడ్డం సుధ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నుంచి తెదేపాలోకి 50 కుటుంబాల చేరిక

బండారు సమక్షంలో తెదేపాలో చేరిన కుమ్మరిగూడెం వాసులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం ఆత్రేయపురం వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు సమక్షంలో 50 సాలివాహన కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఆకుల రామకృష్ణ, ముళ్లపూడి భాస్కరరావు, కూసంపూడి రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను సమర్థంగా నిర్వహించాలి: జేసీ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సంక్రాంతి, అంతర్వేది ఉత్సవాలను సమర్థంగా నిర్వహించాలని జేసీ నిశాంతి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డీఆర్వో కె.మాధవితో కలిసి భూ రికార్డులు, మ్యూటేషన్లు, రీసర్వే అభ్యంతరాలపై దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే అంతర్వేది ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములు, క్రమబద్ధీకరణ, ధ్రువీకరణ పత్రాల మంజూరు, నీటిపన్ను వసూలు తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (03 జనవరి 2026, శనివారం), రేపు (04 జనవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పి.గన్నవరం: పి.గన్నవరం మండలం ఊడుమూడిలో తెదేపా, జనసేన సానుభూతిపరులపై

14 మంది వైకాపా కార్యకర్తలపై కేసు

బుధవారం అర్ధరాత్రి దాటాక వైకాపా శ్రేణులు దాడి చేసిన ఘటనకు సంబంధించి మొత్తం 14 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఘర్షణలో వైకాపా శ్రేణులు మద్యం సీసా పగలగొట్టి జనసేన సానుభూతిపరులు వంకా వెంకటకేశవనారాయణమూర్తి, నారిన యశ్వంత్‌లను గాయపర్చారు. వెంకటకేశవ నారాయణమూర్తికి ఉదర భాగంలో బలమైన గాయం కావటంతో అమలాపురం నుంచి రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు శస్త్ర చికిత్స చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన సబ్బితి చందుతో సహా మొత్తం 14 మందిపై కేసు నమోదు చేశామని ఎస్సై బి.శివకృష్ణ వెల్లడించారు. వీరిని త్వరలో అరెస్టు చేస్తామన్నారు.

చికిత్సకు రూ.మూడు లక్షలు..

ఎవరితోనూ ఎప్పుడూ గొడవలకు వెళ్లని తన కుమారుడు వెంకటకేశవ నారాయణమూర్తిపై వైకాపా వారు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారని తండ్రి వంకా వీరన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఉదర భాగంలో బలమైన గాయం కావటంతో గురువారం అమలాపురంలోని రెండు ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్లామని, అక్కడ చికిత్స అందకపోవటంతో గురువారం సాయంత్రం రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించామన్నారు. అక్కడ వైద్యులు కుమారుడికి శస్త్రచికిత్స చేసి ఐసీయూలో ఉంచారని చెప్పారు. మొత్తం రూ.మూడు లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పగా ముందుగా రూ.రెండు లక్షలు చెల్లించామన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి		17,000
కురిడీ (వెయ్యింటికి):		
పాతకాయ:	గండేరా	27,000
	గటగట	25,000
కొత్తకాయ:	గండేరా	26,000
	గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		14,000-15,000
కొత్త (పచ్చి) కాయ		13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		6,000
కిలో		400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.ల్లో

ఫారంరేటు	147-00
రిటైల్ లైవ్	174-00
డ్రెస్డ్	252-00
స్కిన్‌లెస్	287-00

వాడపల్లి ఆలయంలో నేడు

వాడపల్లి వేంకటేశ్వర ఆలయంలో శనివారం వేకువజామున అర్చన, ఐశ్వర్య లక్ష్మీ హోమం, సేవాకాలం, బాలభోగం, నివేదన, అనంతరం 3.15 గంటలకు తిరుప్పావై సేవ పాశుర విన్నపం, తొలిహారతి, తీర్థప్రసాద వితరణ అనంతరం 4 గంటలకు దర్శనాలు ప్రారంభం. -న్యూస్‌టుడే, ఆత్రేయపురం

దాడిలో ఇద్దరికి కత్తిపోట్లు

కొత్తపేట: పాతకక్షల నేపథ్యంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ కత్తిపోట్లకు దారితీసింది. నలుగురు దాడి చేయడంతో ఇద్దరు గాయపడిన ఘటన కొత్తపేట మండలం గంటిలో శుక్రవారం చోటుచేసుకుంది. మెకానిక్‌గా పనిచేస్తున్న కర్రి మణికంఠ గంటిలో దుర్గమ్మ గుడి వద్ద కర్రి దుర్గారావుతో మాట్లాడుతుండగా, పెదపేటకు చెందిన విశాల్ తన స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనాలపై వచ్చి పదునైన ఆయుధాలతో దాడి చేశారు. గాయపడిన మణికంఠ, దుర్గారావును ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. మణికంఠ పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమహేంద్రవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గతంలో చోటుచేసుకున్న ఘర్షణ కారణంగా ఈ దాడి జరిగినట్లు మణికంఠ తండ్రి రాంబాబు తెలిపారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ అడ్రస్: జోనల్ ఆఫీస్, డి.నెం. 6-12-5/1, 2వ ఫ్లోర్, పిరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం నోటీసు.

[illegible]

లోన్ అగ్రిమెంట్ నెంబరు: RAJA2TF2209290008

[illegible]

తేదీ: 30.12.2025 ప్రదేశం: రాజమహేంద్రవరం — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం. 6-12-5/1, రెండవ అంతస్తు, కోటిపల్లి బస్ స్టాండ్ ఎదురుగా, ఇన్నీస్ పేట, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

[illegible]

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు (లు) పేరు	ఎన్.పి.ఏ తేది బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. గొలకోటి పరశురామ్ ... [illegible]	07.02.2022 రూ. 15,00,000/-	22.11.2025 రూ. 29,75,402/-
2. [illegible]		
3. [illegible]		

లోన్ అగ్రిమెంట్ నెంబరు: RVPLMTF2102200001, తేది: 20.02.2021

[illegible]

ప్రదేశం: రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 9396999669

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీకి పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191

HEALTH & CARE
AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL

BHANUGUDI Jn., Srinagar Cly, Kakinada, 2BHK 1190 Sft/ 900 Sft. (50 Sqyds/40 Sqyds), S/N/E Facing, Car park, Lift & DG Facilities, 10+ Yrs. Constn., 5 Fl.Bld. on Main Rd., Close to Hosp/ Mark & Schools for Resi/Comm. ✆ Nihar: 9840979369.

HOUSE FOR SALE
KAKINADA CITY

సామర్లకోట గేటెడ్ కమ్యూనిటీలో కళ్యాణమండపం చేర్చి రోడ్ ఫేసింగ్ కమర్షియల్ & రెసి. ప్లాట్స్; KKD అచ్చంపేట దగ్గర ఇండివిడ్యువల్ హౌస్‌లు, విల్లాలు కలవు. ✆ 9391065819

RAJANAGARAM

రాజమండ్రి, గాడాల, లోరల్ స్కూల్‌కు ఎదురుగా E/F 2 BHK ఇండిపెండెంట్ హౌస్ రెడీ టు ఆక్యుపై. 37 లక్షలు మాత్రమే, 90% బ్యాంక్ లోన్. Note: IT రిటర్న్స్, సాలరీ స్లిప్స్ అవసరం లేదు. ✆ 7981281359, 9885028899

LAND FOR SALE
GENERAL

7.5 ఎకరాల భూమి తుని సమీపంలో (డి.పోలవరం) వ్యవసాయభూమి, 3 బోర్లు మామిడితోట, కొబ్బరి, సపోటా, గెస్ట్‌హౌస్ సౌకర్యం భూమిచుట్టూ (Barbed Wire) ✆ 70936 63737, 99660 92536.

PLOT FOR SALE
KAKINADA CITY

262.2 yds, S/F, Plot Ready to Const., in Kakinada Opp. APSP. Jawa Showroom. 30000/- Per Sq.yd. Ph. 80746 98885, Whatsapp 63092 79691.

GENERAL

రాజమండ్రి, కోలమూరు నాలుగు రోడ్ల జంక్షన్ తరువాత రోడ్ నుంచి 3వ బిట్, దక్షిణ ఫేసింగ్, 200 గజాల స్థలం అమ్మకంనకు కలదు. ✆ 888 533 3336.

KKD, JNTU స్టేడియం వెనుక, తోట సుబ్బారావునగర్ రోడ్ నెం.2లో 375 చ॥గ॥ (45x75) S/F స్థలం బ్యాంక్ వేలంలో అమ్మబడును. 9393944595, 9848944595.

SECOND SALE

New Jewellery shop Furniture, cash counter, 2 display counters etc for sale ✆ Contact Cell: 98850 76741.

JOBS

Wanted B.Com/ M.Com/ MBA Finance/CA IPCC Dropouts To Be Work as Field Executive in Kakinada, Bhimavaram in a Reputed Audit Firm. Interested Persons (Male Only) Contact: 70135 11502 or mail to kowthahr@gmail.com

రాజమండ్రిలో ప్రముఖ రెడీమేడ్ గార్మెంట్సు షాపులో పనిచేయుటకు సేల్స్‌స్టాఫ్. డైలీవేజస్ (పు)-500/-, స్త్రీ-300-400/- కావలెను. Contact: 90523 81026.

ఇంటిపని వంటపనిలో అనుభవం కలిగిన 35 సం॥లోపు ఏ బాదరబందీలేని మహిళలు హైదరాబాద్‌లో ఇంటిలో పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. నమ్మకంతో పనిచేయుటకు ఇష్టం గలవారు సంప్ర॥. ✆ 98481 93191, 98493 49999.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌చార్జిలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-25** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆకట్టుకున్న అయ్యప్పస్వామి ఆలయం నమూనా

అంబాజీపేట పశువుల ఆసుపత్రి ఎదురుగా ఉన్న సత్యసాయినగర్‌లో పడిపూజ నిర్వహించిన సందర్భంగా అయ్యప్పస్వామి కేరళ ఆలయం నమూనా సెట్ ఆకట్టుకుంది. స్థానిక పెదమల్లు శ్రీనివాసవెర్రియ్యగుప్త, శశికళ, సాయితేజస్వామి ఆధ్వర్యంలో దీన్ని తీర్చిదిద్దారు. కోన వెంకట్రాజు గురుస్వామి మాలధారణ భక్తులతో పడిపూజ చేయించారు. చిరుతపూడికి చెందిన రాజేష్‌స్వామి భజన మండలి ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్పస్వామి ఆధ్యాత్మిక గీతాలు అలరించాయి. – న్యూస్‌టుడే, అంబాజీపేట

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

శుభ్రపడిన చింతలపల్లి కాలువ

మలికిపురం, న్యూస్‌టుడే: చింతలపల్లి ప్రధాన పంట కాలువలో గుర్రపుడెక్క, తూడు పెరిగిపోయిందని, వీటిని తొలగించాలన్న రైతుల విన్నపం మేరకు జలవనరుల శాఖ ఏఈ రమేశ్‌బాబు ప్రధాన కాలువతోపాటు దీని ఉప కాలువలను శుభ్రం చేయించారు. ఈ పంట కాలువ నుంచి గూడపల్లి 1, 2, బట్టేలంక 1, 2, కత్తిమండ పంట కాలువలు విస్తరించి చేలకు సాగు నీరందుతుంది. కాలువల్లో గుర్రపుడెక్క, తూడు తొలగించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తూడు, గుర్రపు డెక్క తొలగించి శుభ్రం చేసిన తర్వాత చింతలపల్లి పంట కాలువ

క్షణముక్తేశ్వరస్వామికి మంత్రి సుభాష్ పూజలు

అయినవిల్లి, న్యూస్‌టుడే: ముక్తేశ్వరంలో ముక్తికాంత సమేత క్షణముక్తేశ్వరస్వామి వారిని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వేదాశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. స్థానిక నాయకులు కడలి పెద్ద, కముజు రామప్రసాద్, తోలేటి ఉమ, దంగేటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో మంత్రి సుభాష్ తదితరులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి జేసీ నిశాంతి శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. దీనికి సంబంధించి వివరాలిలా.. రావులపాలేనికి చెందిన వానపల్లి ప్రసాద్ ఇజ్రాయిల్ వెళ్లి అక్కడ ప్రమాదవశాత్తు మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్, ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ సభ్యులు సమకూర్చిన రూ 2.85 లక్షలను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి కె.మాధవి, రమేష్ పాల్గొన్నారు.

నగదు అందిస్తున్న జేసీ నిశాంతి

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: రామేశ్వరం సరేళ్లవారి పేటలో అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన నల్లివెంకటరత్నం కుటుంబానికి రెడ్‌క్రాస్ తరఫున వంట సామగ్రి, నిత్యావసర సరకులు, టార్పాలిన్, బియ్యం, దుస్తులు, కూరగాయలను జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు జంపన బుజ్జిరాజు అందించారు. మధురవిరాజు, సరేళ్ల విజయ్‌ప్రసాద్, పాటిశివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ● జిల్లా రవాణాశాఖ అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ-4 స్ఫూర్తితో అంతర్వేది పల్లిపాలెంలో దత్తత తీసుకున్న కామాడి ఆదిలక్ష్మి కుటుంబాన్ని నూతన సంవత్సరం సందర్భంగా పరామర్శించి దుస్తులు, నిత్యావసర సరకులు అందజేశారు. ఇబ్బందులుంటే ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు.

రంగస్థల కళాకారుడికి..

అంబాజీపేట, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధ పడుతున్న అంబాజీపేటకు చెందిన రంగస్థల కళాకారుడు కొప్పిశెట్టి అజయ్‌కుమార్‌కు దాతల నుంచి తెదేపా నాయకులు సేకరించిన రూ.36 వేలు మొత్తాన్ని శుక్రవారం రాత్రి స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద అందజేశారు. రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, సొసైటీ అధ్యక్షుడు అరిగెల సూరిబాబు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, కూటమి నేతలు కొర్లపాటి గోపి, మహిపాల తాతాజీ, రవణం రాము, కొప్పినీడి ఈశ్వరరావు పాల్గొన్నారు.

డ్రైనేజీ శుభ్రం...

స్పందనకు వందనం

రావులపాలెం పట్టణం: రావులపాలెంలోని కొత్తకాలనీలో డ్రైనేజీలో పూడిక తీయకపోవడంతో మురుగునీరు ముందుకు పారక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

లోవోల్టేజీ కష్టాలకు చెల్లుచీటి!

● పరివర్తకాల ఏర్పాటుకు కార్యాచరణ

న్యూస్‌టుడే, మామిడికుదురు, రాజోలు

వేసవిలో విద్యుత్తు వినియోగం అధికంగా ఉండటంతో లోవోల్టేజీ సమస్యలు, తరచూ అంతరాయాలు ఏర్పడుతుంటాయి. ఈ సమస్యలను అధిగమించేందుకు ఉప కేంద్రాల సామర్థ్యాలను పెంచడం, పరివర్తకాల ఏర్పాటు, ప్రత్యేక ఫీడర్ల ద్వారా విద్యుత్తు సరఫరా వంటి అంశాలపై శాఖ అధికారులు దృష్టి పెట్టారు. రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని ఉప కేంద్రాలను సమర్థంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపట్టారు.

సరఫరా.. నాణ్యంగా

రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, మామిడికుదురు మండలాల్లోని 60 గ్రామాల్లో 2.42 లక్షల మంది జనాభా ఉన్నారు. తీరప్రాంత గ్రామాలు ఎక్కువగా ఉండడంతో గృహ, గృహేతర అవసరాలు, తాగునీటి ప్రాజెక్టులకు విద్యుత్తు వినియోగం బాగా పెరిగింది. గుడిమెళ్లంక, రామేశ్వరం, అంతర్వేదిపాలెం, ములికిపల్లి, తాటిపాక, కొమరాడ, ఈదరాడ, ముత్యాలపాలెం సమగ్ర రక్షిత తాగునీటి ప్రాజెక్టులకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాల్సి ఉంది. పలుచోట్ల పరివర్తకాలు, స్తంభాలు, తీగలు అందుబాటులో లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. పునరుద్ధరించిన పంపిణీ పథకం (ఆర్‌డీఎస్ఎస్) ద్వారా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు, నష్టాలను నివారించేందుకు పనులు చేపడుతున్నారు. దీంతోపాటు మలికిపురం మండలం శంకరగుప్తంలో రూ.80 కోట్ల వ్యయంతో 132/33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాన్ని కొత్తగా ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు. నియోజకవర్గంలో కొత్తగా మరో 188 విద్యుత్తు పరివర్తకాలతోపాటు దాదాపు 150 కిలోమీటర్ల మేర తీగలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. తాటిపాక, జగ్గన్నపేట, మొగలికుదురుతో అనుసంధానమైన నగరం ఉప కేంద్రంలో ఆర్‌డీఎస్ఎస్ ఏర్పాటుతో లోవోల్టేజీ సమస్య పరిష్కారం, అంతరాయం లేని విద్యుత్తు సరఫరా కానుంది. ఇందులో భాగంగా 8 ఎంవీఏ పరివర్తకాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మూడు కొత్త ఫీడర్ల ఏర్పాటుకు కూడా కార్యాచరణ జరుగుతోంది.



నగరంలో ఉపకేంద్రం

పూర్తి స్థాయి సరఫరాపై దృష్టి

గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య లేకుండా వినియోగదారులకు, తాగునీటి ప్రాజెక్టులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు కార్యాచరణ చేస్తున్నాం. ఏడాదిన్నర కాలంలో 150 వరకు పరివర్తకాలను ఏర్పాటు చేయగా కొత్తగా మరో 200 వరకు సిద్ధం చేయాలని ప్రతిపాదించా. విద్యుత్తు అంతరాయాలను పూర్తిగా నివారించేదుకు ప్రత్యేకంగా ఎల్‌టీ తీగలతో స్తంభాల ఏర్పాటుకు కృషి జరుగుతోంది. శంకరగుప్తంలో 132/33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం కోసం 5 ఎకరాల స్థలాన్ని సేకరిస్తున్నాం. – దేవ వరప్రసాద్, ఎమ్మెల్యే, రాజోలు

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

రాజోలు, మలికిపురం: పొన్నమండ, మగటపల్లి విద్యుత్తు ఉప కేంద్రాల వద్ద వివిధ పనుల నిమిత్తం శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని అమలాపురం ఈఈ రాంబాబు తెలిపారు. పొన్నమండ, చింతలపల్లి, కాట్రేనిపాడు, మెరకపాలెం, కూనవరం, ములికిపల్లి, మామిడికుదురు మండలంలోని కరవాక, మగటపల్లి, గోగన్నమఠం, ఈదరాడ, కొమరాడ, ఆదుర్రు, లూటుకుర్రు, పాశర్లపూడిలంక గ్రామాల్లో సరఫరా ఉండదన్నారు. ● మండలంలోని చింతలమోరిలో విద్యుత్తు మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ బి.ప్రసాద్ చెప్పారు.

ఆయుర్వేదం ఆసుపత్రి చిరునామా మార్పు

అంబాజీపేట: అంబాజీపేట ఆయుర్వేదం ఆసుపత్రిని స్థానిక మార్కెట్ కమిటీలోకి మార్చినట్లు ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ బి.శ్యామ్‌సుందర్ శుక్రవారం తెలిపారు. ఆసుపత్రి భవనం నిర్మాణానికి రూ.30 లక్షలు కూటమి ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. నిర్మాణం పూర్తయ్యేవరకు మార్కెట్ కమిటీలో కొనసాగుతుందన్నారు.

కొత్త పాసుపుస్తకాలతో రైతులకు మేలు

రాజోలు, న్యూస్‌టుడే: భూ పరిపాలనను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకే ప్రభుత్వం భూ రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తోందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. తాటిపాకలో శుక్రవారం అమలాపురం ఆర్డీవో మాధవితో కలిసి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. భూముల సరిహద్దులు, విస్తీర్ణం కచ్చితంగా నమోదవుతున్నాయని, రైతు భూమిపై ఉండే హక్కులకు భరోసా కల్పిస్తుందన్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, ఎంపీపీ శ్రీదుర్గ, సర్పంచి కోటిపల్లి రత్నమాల, ఉప సర్పంచి కటికిరెడ్డి బుజ్జి, సొసైటీ ఛైర్మన్ గుండాబత్తుల తాతాజీ, మండల జనసేనపార్టీ అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాస్, తహసీల్దార్ సీహెచ్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో రైతుల భూ యాజమాన్య హక్కులను కాలరాస్తూ చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిచేస్తోందని జనసేన నాయకుడు తోట వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం సంపత్‌నగరంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ ప్రసాద్‌బాబుతో కలిసి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు.

తాటిపాకలో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్న రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఆర్డీవో కె.మాధవి

చైతన్యమూర్తి ఎన్టీఆర్

పి.గన్నవరం, న్యూస్‌టుడే: తెదేపా వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రాజకీయ చైతన్యమూర్తి అని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరంలోని డొక్కా సీతమ్మ అక్విడక్టు వద్ద ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. తెదేపా కో-కన్వీనర్లు మోకా ఆనందసాగర్, దాసరి వీరమ్మ కటసత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

అయినవిల్లి: ముక్తేశ్వరం-కె.జగన్నాథపురం ప్రధాన రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ రహదారి దుస్థితిపై 'ఈనాడు'లో పలుమార్లు ప్రత్యేక కథనాలు ప్రచురితమయ్యాయి. కూటమి ప్రభుత్వం రూ.3.25 కోట్లు మంజూరు చేయడంతో తారురోడ్డు నిర్మిస్తున్నారు. అనంతరం నల్లచెరువు గ్రామంలో జరిగిన వాడవాడకు ఎమ్మెల్యే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని, పలువురు దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన బ్యాటరీ రిక్షాలను అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, వీవీఎస్ వైస్ ఛైర్మన్ వర్రే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

చింతలూరు అభివృద్ధికి ఎన్నారై కృషి

ఆలమూరు, న్యూస్‌టుడే: చింతలూరు అభివృద్ధికి ఎన్నారై సహకారంతో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు గన్ని వెంకట్రావు, మాజీ ఎంపీపీ దండంగి రామారావు శుక్రవారం తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుదలకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ఎన్నారై సహకారంతో రూ.1.8లక్షలు ఖర్చు చేసి రూ.6వేల విలువైన మొత్తం 30 స్టీలు చెత్తకుండీలను గ్రామంలో ఏర్పాటు చేశారు. వీధులను, పరిసరాలను శుభ్రం చేయించారు. స్వచ్ఛ చింతలూరు సాకారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వీరన్నబాబు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామంలో ఎన్నారై సహకారంతో ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్లు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి నిత్యాన్నదాన పథకానికి బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం వెల్లటూరుకు చెందిన లక్కా అశోక్, సంధ్యారాణి దంపతులు రూ.1,00,116 విరాళం శుక్రవారం అందించారు. వేద పండితులు దాతలకు స్వామివారి చిత్రపటం అందజేసి అభినందించారు.

స్వామివారి చిత్రపటంతో దాతలు

చెత్తకుప్పలు.. ముప్పుతిప్పలు

గ్రామంలోకి వెళ్లాలంటే చెత్తకుప్పలు స్వాగతం పలుకుతాయి. ఇటువంటి పరిస్థితి మండలంలోని వెదిరేశ్వరంలో నెలకొంది. చెత్తాచెదారాలను కుప్పలుగా రోడ్డు ముఖద్వారం వద్ద పడవేయడంతో అటుగా ప్రయాణాలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తాచెదారాలను తొలగించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

విద్యుత్తు తీగలు.. యమపాశాలు

పులిదిండి, ఉచ్చిలి రహదారి పక్క నుంచి కాలువ అవతలి వైపుకు వెళ్లే విద్యుత్తు లైన్ తీగలు ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్నాయి. తీగలు చేతికందేంత ఎత్తులో ఉండడం వల్ల పడవల ద్వారా ప్రయాణించేవారు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగక ముందే వాటిని సరిచేయాలని కోరుతున్నారు. ఈ సమస్యను విద్యుత్తు ఏఈ అశోక్ దృష్టికి తీసుకెళ్లగా చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కాలువలో కొమ్మలు.. పారుదలకు విఘాతం

పెదపట్నంలో పంట కాలువను ఆనుకుని తొలగించిన చెట్ల కొమ్మలను అందులోనే వేయడం వల్ల పారుదలకు విఘాతంగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరు గ్రామాల్లో 1,150 ఎకరాల వరి ఆయకట్టుకు సాగునీరు అందించే కాలువలో పలుచోట్ల ఇలా వ్యర్థాలు అడ్డంకిగా ఉండడంతో వరినాట్లకు నీరు పూర్తిగా అందక ఇబ్బందులు పడుతున్నారు. జలవనరుల శాఖ ఏఈఈ రమేష్‌బాబు దృష్టికి తీసుకువెళ్లగా పారుదలకు అవరోధంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

మలుపులో పొంచి ఉన్న ప్రమాదం

కేశనపల్లిలో గ్రంథాలయం ఎదురుగా మలుపులో ర.భ. రహదారి గుంతతో ప్రమాదం పొంచి ఉంది. కేశనపల్లి-కేశవదాసుపాలెం రహదారిలో మలుపు వద్ద రోడ్డు కోతకు గురై లోతైన గుంత ఏర్పడింది. పలు వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయి. రాత్రి వేళల్లో రాకపోకలు ప్రమాదకరంగా ఉన్నాయని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను ర.భ.శాఖ ఏఈ కె.రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లగా గుంతను పూడ్చే చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

తాగునీరు వృథా

అంబాజీపేట మండలం పసుపల్లి పంచాయతీ పరిధిలోని పెద్దవాగొమ్మపేట ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న పైపులైన్ నుంచి తాగునీరు వృథాగా పోతోంది. స్థానికంగా ఉన్న ప్రజలకు తాగునీరు అందించేందుకు ఇక్కడి ప్రాథమిక పాఠశాల వెనుక ట్యాంకు నిర్మించారు. దానినుంచి కుళాయిలు వేశారు. ఇక్కడున్న పైపులైన్ నుంచి తాగునీరు వృథాగా పోతోందని, లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

ఆదర్శమూర్తి సావిత్రీబాయిఫులె

పి.గన్నవరం, న్యూస్‌టుడే: తొలి మహిళా ఉపాధ్యాయినిగా కీర్తి గడించిన సావిత్రీబాయిఫులె ఆదర్శమూర్తని పి.గన్నవరం ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి అన్నారు. శనివారం సావిత్రీబాయి జయంతి పురస్కరించుకుని శుక్రవారం యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో పి.గన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ నాగలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. ఉపాధ్యాయిని బి.చిట్టితల్లి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయినులు పి.సుబ్రహ్మణ్యేశ్వరి, ఎస్‌కేవీ దేవితోపాటు, ఇటీవల త్రోబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయినులను సత్కరించారు. ఎంఈవో-2 చింతా వీరభద్రానందం, ముంగండ జడ్పీ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని డి. గీతాకల్యాణి, యూటీఎఫ్ నాయకులు బి.ఇందిర తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయిఫులె చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపీపీ నాగలక్ష్మి, ఉపాధ్యాయినులు

బోధనేతర పనులే విద్యాభివృద్ధికి ఆటంకాలు

మామిడికుదురు: ఉపాధ్యాయులకు అప్పగిస్తున్న బోధనేతర పనులే విద్యాభివృద్ధికి ఆటంకాలుగా ఏర్పడ్డాయని, ఈ భారాన్ని వారిపై పూర్తిగా తొలగించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి అన్నారు. కృతజ్ఞతా పర్యటనలో భాగంగా మండలంలోని 13 జడ్పీ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం పర్యటించిన అనంతరం మామిడికుదురులోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద సంఘ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం పీఆర్సీని వెంటనే ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన దాదాపు రూ.30 వేల కోట్ల ఆర్థిక బకాయిలను చెల్లించాలని కోరారు. తొలుత ఆయనకు ఎంఈవోలు ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.వెంకన్నబాబు, సీఆర్ఎంటీలు పుష్పగుచ్ఛాలు అందజేశారు. యూటీఎఫ్ జిల్లా కోశాధికారి సీహెచ్ కేశవరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు జి.నాగేంద్రప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మామిడికుదురులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపీమూర్తి

ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత ఉండాలి

మలికిపురం: ఉపాధి హామీ పథకం పనుల్లో పారదర్శకత ఉండాలని డ్వామా పీడీ ఎస్.మధుసూదన్ అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం(నరేగా)లో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన పనులపై మలికిపురం మండల స్థాయి సామాజిక తనిఖీ శుక్రవారం నిర్వహించారు. మండలంలోని 21 గ్రామాల్లో రూ.7.84 కోట్లతో 888 పనులు జరిగినట్లు ఏపీవో జి.లక్ష్మి చెప్పారు. ఇందులో రూ.13,06 మేర కూలీల హెచ్చుతగ్గులు గుర్తించి, రికవరీ చేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీరాజ్ ద్వారా రూ.3.17 కోట్లతో 144 సీసీ రహదారుల నిర్మాణాలు జరిగాయన్నారు. ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్యవాణి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీకల్యాణి, విజిలెన్స్ అధికారి సత్యనారాయణ, అంబుడ్స్‌మన్ అధికారి శ్రీనివాస్, ఎస్ఆర్‌సీ సింహాద్రి, పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్, ఎన్నార్ఈజీఎస్ జేఈ నేతల శ్రీనివాస్, టీపీకమ్ ఏఈ సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

మామిడికుదురులో వివరాలు తెలుసుకుంటున్న డ్వామా పీడీ మధుసూదన్

నరేగా పనులపై సామాజిక తనిఖీ

మామిడికుదురు: మామిడికుదురు మండలంలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన వివిధ పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సామాజిక తనిఖీ జరిగింది. రూ. 9.14 కోట్ల వ్యయంతో జరిగిన 819 పనులకు సంబంధించి డ్వామా పీడీ ఎస్.మధుసూదన్ గ్రామాల వారీగా అన్ని వివరాలను పరిశీలించారు. ఇందులో సామగ్రికి రూ.5.08 కోట్లు, వేతనాలుగా రూ.4.06 కోట్లు వ్యయం చేశారు. నరేగాలో రూ.5.46 కోట్లు, పంచాయతీరాజ్‌లో రూ.3.68 కోట్ల మేర పనులు జరిగాయి. ఎంపీపీ కుసుమ వనజకుమారి, ఎంపీడీవో జి.భవాని, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, విజిలెన్స్ అధికారి సత్యనారాయణ, అంబుడ్స్‌మెన్ వెంకటశ్రీనివాస్, సింహాద్రి, రమేష్, ఆనంద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రాజోలు: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య అన్నారు. తాటిపాకలో శుక్రవారం నిర్వహించిన 'క్యాడర్ విత్ లీడర్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులను స్వీకరించారు. పార్టీ పరిశీలకుడు చిటికెన రామ్మోహనరావు, సర్పంచి కోటిపల్లి రత్నమాల, నగరం సొసైటీ ఛైర్మన్ ఈలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఆర్సీఈ డైరెక్టరుకు సత్కారం

మలికిపురం: ఏపీ రహదారుల అభివృద్ధి సంస్థ (ఏపీఆర్డీసీ) రాష్ట్ర డైరెక్టరు ముదునూరి చినబాబు పుట్టిన రోజు వేడుకలు లక్కవరంలోని ఆయన నివాసం వద్ద శుక్రవారం నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, తెదేపా రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి మంగెన భూదేవి, సర్పంచి కోటిపల్లి రత్నమాల, ఆత్మ మాజీ ఛైర్మన్ అడబాల సాయిబాబా తదితరుల ఆధ్వర్యంలో ఆయన కేక్ కోసి పంచారు. పలువురు అభినందించారు.

దాళ్వా సాగుకు సమాయత్తం

మలికిపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సార్వా కోతలు పూర్తయి రైతులు దాళ్వా వరి సాగులో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 9 వేల ఎకరాల్లో నాట్లు వేయడానికి సిద్ధమయ్యారు. దీనికి సరిపడేలా 430 ఎకరాల్లో నారుమళ్లు వేయగా ఇప్పటి వరకు 185 ఎకరాల్లో నాట్లు వేశారు. ప్రస్తుతం ఆయా సొసైటీలు, ప్రైవేటు డీలర్ల వద్ద 450 టన్నుల యూరియా సిద్ధంగా ఉంది. దాళ్వాకు 80 శాతం మంది రైతులు ఎంటీయూ 1121 రకం నారు మళ్లు వేశారు.

కాలువలు బాగుపడ్డాయి

దాళ్వా సాగును దృష్టిలో పెట్టుకొని పంట కాలువలన్నిటినీ బాగు చేశారు. తూడు, గుర్రపుడెక్క తొలగించారు. ఆయా నీటి సంఘాల ఆధ్వర్యంలో 90 శాతం పనులు పూర్తవ్వగా మిగతా పది శాతం కూడా త్వరలో పూర్తి చేయనున్నట్లు జలవనరుల శాఖ డీఈఈ బీహెచ్ రవిప్రసాదరాజు, ఏఈ రమేశ్‌బాబు చెప్పారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

దాళ్వా సాగులో దిగుబడుల కోసం రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. 5 సెంట్ల నారుమడికి కిలో కార్బండిజమ్ గుళికలు వేయాలి. కేజీ యూరియా, 2 కేజీల డీఏపీ, జింక్ 100 గ్రాములు వేయాలి. నాట్లు వేసిన చేలో ఎకరానికి 30 కిలోల చొప్పున యూరియా, 20 కేజీల పొటాష్ చొప్పున మూడు విడతలుగా వేయాలి. దమ్ము చేసేటప్పుడే సూపర్ ఎరువు వేసుకోవాలి. నాట్లు వేసిన పది రోజుల్లో డీఏపీ వేయాలి. దాళ్వా పంటకు అవసరమైన యూరియా అన్ని దుకాణాల్లోనూ సిద్ధంగా ఉంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- రమ్యప్రియాంక, ఏవో, మలికిపురం మండలం

వైకాపా జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పాలి

కొత్తపేట: శ్రీకృష్ణదేవరాయుల చిత్రపటం కింద పడేసి కాలితో తన్నడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తోందని జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా వైకాపా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి జరిగిన సంఘటనకు క్షమాపణలు చెప్పాలని డిమాండు చేశారు. గనిశెట్టి విరేష్, కంఠంశెట్టి శ్రీనివాసరావు, భావన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణం ప్రారంభం

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. శృంగవరప్పాడులో ఆంజనేయ స్వామి గుడి వద్ద చౌక ధరల దుకాణాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. మండలంలో ఇప్పటి వరకు 39 దుకాణాలు ఉండగా, మరొకటి మంజూరు చేసినట్లు తెలిపారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, శ్రీనివాస నగేష్, సర్పంచి నాగవెంకటలక్ష్మీదేవి, పెదకాపు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామి రథ శకలాల నిమజ్జనం వాయిదా

ఈనాడు, అమరావతి: అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి రథ శకలాల నిమజ్జన కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు దేవాదాయ శాఖ ప్రకటించింది. వైకాపా హయాంలో ఈ రథం దహనమైన విషయం తెలిసిందే. దాని స్థానంలో దేవస్థానం కొత్త రథాన్ని తయారుచేయించింది. పాత రథాన్ని శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నిమజ్జనం చేస్తామని తొలుత ప్రకటించింది. ఆగమశాస్త్ర నిబంధనలు, ముహూర్తాలపై చర్చించిన అనంతరం ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసింది.

మహారాజశ్రీ రాజోలు సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్)

E.P.No.7/2024 O.S.No.26/2019

పిటీషన్:

DHR: ఇంజేటి సంజుబాబు

మరియు

JDR: బూశిం వెంకట నాగవేణి

పై నెంబరు పిటీషన్ నందు DHRకు దావాల్సిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDRకు చెందిన ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని పై కోర్టువారి ఎదుట ది.19-01-2026వ తేదీ ఉదయం గం.10.30 నిల లగాయితు వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు 1/4 వంతు ధరావతు సొమ్ముతో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ ఆస్తి వివరము: తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు మండలం, రాజోలు సబ్ - రిజిస్ట్రార్ పరిధిలో శివకోడు గ్రామానికి చెందిన R.S.No.263 :: ZD :: 0-05 1/2 ట్లు (Out of 0-14 1/2 సెంట్లు Out of 0-83 సెంట్లు) లో నెంబరు లేని పూర్తి కాని రెండు అంతస్తుల బిల్డింగ్‌కు హద్దులు: తూర్పు: బూశిం రామలక్ష్మి భూమి; దక్షిణం: శ్రీ శివలింగేశ్వరస్వామి భూమి; పడమర: బూశిం రామలక్ష్మి భూమి; ఉత్తరం: బూశిం సత్యశివప్రసాద్ భూమి.

ఈ హద్దుల మధ్య గల నెంబరు లేని పూర్తి కాని రెండు అంతస్తులు భవనం, నానావిధ ఫలవృక్షములు సర్వం సహా.

DHR విలువ : రూ. 10,00,000/-

మార్కెట్ విలువ : రూ. 10,00,000/-

అమీనా విలువ: రూ. 25,00,000/-

JDR విలువ : ఇవ్వలేదు

కొడవటి పి.ఆర్.ఆర్.నాయుడు

దొడ్డా ఎల్.రవిచంద్ర

న్యాయవాదులు, రాజోలు

CHANGE OF SURNAME

I, CHELLINGI SOWJANYA (Old Name), W/O. CHELLINGI VENKATA DURGA PRASADU, Resident of Door No:6-104, Gubbala Suryanarayana Gari Street, Tatipaka, Razole Mandal, Dr.B.R Ambedkar Konaseema District, PIN: 533249, Andhra Pradesh, India. I have changed my surname as KANCHI SOWJANYA (New Name), W/o.CHELLINGI VENKATA DURGA PRASADU. Hereafter my surname is known as KANCHI SOWJANYA (New Name), W/o.CHELLINGI VENKATA DURGA PRASADU.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

జాతీయస్థాయిలో వైశాలి ప్రతిభ

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి పంచాయతీ పరిధి భట్నుపాలేనికి చెందిన ఆకేటి వైశాలి ఇటీవల ఒడిశాలో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో మెరిసింది. ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున మిక్స్‌డ్ టీమ్, మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆడి స్వర్ణ, రజత పతకాలు కైవసం చేసుకుంది. శుక్రవారం ఆమెను రాష్ట్ర ఆక్వా బోర్డు డైరెక్టర్ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, సొసైటీ అధ్యక్షుడు ఆకేటి పెద్ద, గ్రామస్థులు అభినందించారు.

రైతుబజార్‌లో ధరలు (కిలో రూ.లలో)

అమలాపురం పట్టణం: అమలాపురం రైతుబజారులో శుక్రవారం నాటి ధరల వివరాలు ఇలా.. టమాటా: 42, వంగ(నలుపు/తెలుపు): 30, బెండ: 42, పచ్చిమిర్చి: 38, కాకర: 46, బీర: 46, క్యాలీఫ్లవర్: 26, క్యాబేజీ: 32, క్యారెట్: 34, దొండ: 38, బంగాళదుంప: 18, ఉల్లి: 20/30, గోరుచిక్కుళ్లు: 45, దోస: 26, చిక్కుడు: 24, చామదుంప: 43, కంద: 45, బీట్‌రూట్: 32, కీరదోస: 35, అల్లం: 75, క్యాప్సికం: 65, చిలకడదుంప: 40, గుమ్మడి: 30, ముల్లంగి: 45, ఉసిరి: 80, నిమ్మ: 30, ఆనప: 28, పొట్ల: 25, అరటి(1): 6, మునగ(1): 20, కొత్తిమీర(కట్ట): 15, కొబ్బరికాయ: 25.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, న్యూస్‌టుడే: అమలాపురం మండలం కామనగరువు సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల నిమిత్తం శనివారం విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని ఈఈ కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కామనగరువు, భట్నవిల్లి, ఎ.వేమవరం, జనుపల్లి, నల్లమిల్లి, రెడ్డిపల్లి, చిందాడగరువు, వన్నెచింతలపూడి, తాండవపల్లి, సమనస, రంగాపురం, సవరప్పాలెం గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరా ఉండదన్నారు. ● ఉప్పలగుప్తం మండలంలోని టి.చల్లపల్లి, ఎస్.యానాం, వాసాలతిప్ప, నక్కా రామేశ్వరం గ్రామాలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. ● ముమ్మిడివరం మండలంలోని ముమ్మిడివరం, కొత్తలంక, క్రివానిరేవు, గాడిలంక, అన్నంపల్లి, చింతపల్లిలంక, చినకొత్తలంక, గేదెల్లంక, కొమానపల్లి, వరగల్లంక, వడ్డిగూడెం, గోదశివారిపాలెం గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

రథ శకలాల నిమజ్జనం తగదు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్వేదిలో అయిదేళ్ల క్రితం రథాన్ని దగ్ధం చేశారని, ఇప్పటికీ నిందితులను గుర్తించకుండా రథ శకలాలను నిమజ్జనం చేయడం తగదని భాజపా, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డీవో మాధవి, ఎస్పీ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ముందుగా అమలాపురం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. దేవాలయ ఆస్తులను రక్షించాలని, ఈ కేసుపై దర్యాప్తు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీవేమ, అయ్యల బాషా, దొమ్మేటి ప్రభాకరరావు, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు విన్నవిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఈ-గవర్నెన్స్‌పై ముగిసిన శిక్షణ

ద్రాక్షారామ: జిల్లా పరిషత్ సీఈవో ఆదేశాల మేరకు 2025-26 ఏడాదికి సంబంధించి ఈ-గవర్నెన్స్‌పై మండల పరిషత్ సిబ్బందికి శుక్రవారం రామచంద్రపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం, కె.గంగవరం, రామచంద్రపురం మండలాలకు చెందిన డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లకు సామర్లకోట డీపీఆర్‌సీకు చెందిన మాస్టర్ ట్రైనర్ సుధాకర్, ద్రాక్షారామ పంచాయతీ కార్యదర్శి పి.సత్యనారాయణ శిక్షణ ఇచ్చారు.

ఆపద మిత్ర శిక్షణలో ఉత్తమ ప్రతిభ

ముమ్మిడివరం: విపత్తుల సమయంలో బాధితులకు అండగా ఉంటూ వారిని రక్షించడంపై ఇచ్చిన శిక్షణలో లంక ఆఫ్ ఠాణేలంకకు చెందిన పాము దివ్య రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఆపద మిత్ర కార్యక్రమంలో 22 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. జిల్లా నుంచి ముగ్గురు వెళ్లగా వారిలో దివ్య తృతీయ స్థానం సాధించారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, తెదేపా జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి ఆమెను అభినందించారు.

హోటల్‌కు జరిమానా విధింపు

అమలాపురం పట్టణం: అమలాపురం పట్టణంలోని ఓ హోటల్‌లో తాగునీరు సరాఫరా చేయడం లేదని మున్సిపల్ అధికారులు శుక్రవారం రూ.వెయ్యి జరిమానా విధించారు. ఇక్కడ తాగడానికి వాటర్ బాటిళ్లు మాత్రమే అమ్ముతున్నారని, సాధారణ మంచినీరు అందించడం లేదని పలువురి ఫిర్యాదుల మేరకు చర్యలు చేపట్టారు.

రోడ్డుపైకొస్తే నరకమే..

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో నిత్యం ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది. ప్రస్తుతం సంక్రాంతి నేపథ్యంలో మరింత జటిలమైంది. పండగకోసం ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకుంటారు. వీరికి ఏ అవసరం వచ్చినా అమలాపురం రావాల్సిందే. అత్యంత రద్దీగా ఉండే సినిమారోడ్డు, గడియార స్తంభం కూడలి, ఎర్రవంతెన, నల్లవంతెన, కాలేజీ రోడ్డు, ముమ్మడివరం గేట్, ముస్లింవీధి, హైస్కూల్ సెంటర్ తదితర ప్రాంతాల్లో రహదారులే పార్కింగ్ స్థలాలుగా మారాయి. కె.అగ్రహారం బ్యాంకువీధి, కాలేజీరోడ్డులో ఇరువైపులా వాహనాలు నిలుపుదల చేయడంతో తరచూ ట్రాఫిక్‌జామ్ అవుతుంది. విద్యాసంస్థల బస్సులు, బ్యాంకుల వద్దకు వచ్చే వ్యాన్లు అక్కడే పార్కింగ్ చేస్తున్నారు. వాణిజ్య సముదాయాలు, దుకాణాలు, ప్రైవేట్ అసుపత్రులు, బ్యాంకులు, హోటళ్లకు పార్కింగ్ స్థలాలు లేవు. పెరిగిన వాహనాల సంఖ్యకు సరిపడా రహదారులు విస్తరణకు నోచుకోలేదు. రోజురోజుకూ తీవ్రత పెరుగుతోంది. ప్రయాణికులు, వాహనదారులు గంటలకొద్దీ నిరీక్షించాల్సి వస్తోంది.

అమలాపురం ముస్లిం వీధిలో ఇలా..

ఇప్పటికైనా దృష్టిపెడితే..

పట్టణంలో రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేయడంతో కొన్ని సమయాల్లో అంబులెన్స్‌లకు దారి ఉండటం లేదు. ఇటీవల అభివృద్ధి చేసిన ప్రధాన రహదారుల్లో కొందరు దుకాణదారులు ముందుకు వచ్చి వ్యాపారాలు చేస్తున్నారు. ఎవరికి వారు తమకు అవసరమైన చోటల్లా తవ్వేస్తున్నారు. ప్రతిరోజు కళాశాల, పాఠశాల బస్సులు ఒకేసారి రావడంతో తరచూ ట్రాఫిక్ నిలిచిపోతుంది. దీనికితోడు ఎక్కడా ఆటోస్టాండ్లు లేకపోవడంతో ఆటోడ్రైవర్లు రహదారులను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేట్ బస్సులకు స్థలాలు లేక బస్టాండ్ నుంచి ఈదరపల్లి వంతెన వరకు పార్కింగ్, ప్రయాణికులను ఎక్కించుకునేందుకు వినియోగిస్తున్నారు. కల్యాణ మండపాల్లో వేడుకలు ఏమైనా జరిగితే అటుగా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు నరకం అనుభవించాల్సిందే. అధికారులు కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు. ఫిబ్రవరి మాసం నుంచి శుభ ముహూర్తాలు ప్రారంభవుతుండటంతో ఇప్పటికైనా దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం..

రహదారులపై వాహనాలు నిలిపినా, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటాం. జరిమానా విధించి హెచ్చరిస్తాం. మున్సిపల్ అధికారులు భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు సరిచూసుకోవాలి. పట్టణంలో పోలీస్ సిబ్బందిని ఉంచి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తాం.

- వీరబాబు, సీఐ, అమలాపురం పట్టణం

చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలి

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించి పాఠశాలకు మంచిపేరు తేవాలని తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ గుర్లింక చిన్నా ఆకాంక్షించారు. భీమనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన వాలీబాల్ కోర్టు, క్రికెట్ పిచ్, రన్నింగ్ ట్రాక్, లాంగ్‌జంప్ పిట్‌లను హెచ్‌ఎం నూకల సత్యనారాయణతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గొలకోటి తాతాజీ, మంచెం బాబి, అరిగెల వెంకటరామరావు పాల్గొన్నారు.

పంటకాలువలో గుర్రపుడెక్క తొలగింపు

కాట్రేనికోన: రబీ సాగులో ఇబ్బందులు తలెత్తకుండా చెయ్యేరు పంటకాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క తొలగింపు పనులు నీటిసంఘం అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టారు. శివారు ఆయకట్టుకు ఇబ్బందులు లేకుండా మిగిలిన పనులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

పరీక్ష రాసి.. పతకం పట్టి..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉత్సాహంగా పోటీలు

అమలాపురం పట్టణం న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలోని నల్లవంతెన దిగువున గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్‌లో జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, క్రీడలు, సినిమాలు, జనరల్ నాలెడ్జ్‌లో రాష్ట్రాలు - రాజధానులు, ఆవిష్కరణలు - ఆవిష్కర్తలు అనే అంశాలపై నిర్వహించిన రాత పరీక్షల్లో 7, 8, 9వ తరగతుల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో వరుసగా కుడుపూడి జ్ఞానతేజశ్రీ, యడ్ల జ్ఞానప్రియాంక, పిల్లి నిహారికాశరణ్య నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను హెచ్‌ఎం గౌరీశంకర్, ఉపాధ్యాయులు ఎస్.నాగవల్లి, ఎం.శాంతికుమారి, కె.ఈశ్వర్, సునీత, నాగజ్యోతి అందజేశారు.

విజేతలతో హెచ్‌ఎం గౌరీశంకర్, ఉపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వర్లు, నాగవల్లి తదితరులు

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థినులు

శ్రీచైతన్య పాఠశాల ఆధ్వర్యంలో..

అమలాపురం పట్టణం: అమలాపురం పట్టణం అబ్బిరెడ్డివారివీధిలో గల శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్‌లో జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, క్రీడలు, సినిమాలు, జనరల్ నాలెడ్జ్‌లో రాష్ట్రాలు-రాజధానులు, ఆవిష్కరణలు-ఆవిష్కర్తలు తదితర అంశాలపై నిర్వహించిన రాత పరీక్షల్లో 7, 8, 9వ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో వరుసగా ఎం.రామకృష్ణరాజు, ఎం.భువనేశ్వరి, ఎం.వరమీనాక్షి విజేతలుగా నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు, డీన్ శ్రీనివాస్ అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు, డీన్ శ్రీనివాస్

అమలాపురం శ్రీచైతన్య పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి జేసీ నిశాంతి శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. దీనికి సంబంధించి వివరాలిలా.. రావులపాలేనికి చెందిన వానపల్లి ప్రసాద్ ఇజ్రాయిల్ వెళ్లి అక్కడ ప్రమాదవశాత్తు మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్, ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ సభ్యులు సమకూర్చిన రూ 2.85 లక్షలను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి కె.మాధవి, రమేష్ పాల్గొన్నారు.

నగదు అందిస్తున్న జేసీ నిశాంతి

ప్రతిభావంతులను ప్రోత్సహిద్దాం

ఉప్పలగుప్తం: ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తారని శాన్‌ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ)లో ఉంటున్న ఏరోస్పేస్ ఇంజినీర్ బుట్టే కల్యాణ్‌గురు అన్నారు. అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు కుమారి దివ్యసాయి, సంఘమిత్ర, అపర్ణలకు తన తండ్రి శంకరరావు గుర్తుగా ఏర్పాటు చేసిన స్మారక విద్యాపరిషత్ తరఫున రూ.1.45 లక్షల విలువైన చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.సుబ్బారావు, కోశాధికారి పీకే రావు, ఏవో అల్లూరి వెంకటపతిరాజు పాల్గొన్నారు.

విద్యార్థినికి చెక్కు అందిస్తున్న కళ్యాణ్‌గురు, తదితరులు

కూలితే పెను ప్రమాదమే..

చెయ్యేరు రాయుడుపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో శిథిల పాత పెంకుటిల్లు తొలగించాలని పలువురు కోరుతున్నారు. ఇక్కడ 31 మంది పిల్లలు చదువుకుంటున్నారు. ప్రస్తుత పాఠశాల భవనం పక్కన 43 ఏళ్ల క్రితం నిర్మించిన రేకులషెడ్డు గోడలు పగుళ్లు ఏర్పడ్డాయి. ఏ సమయంలోనైనా కూలే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి ముందుగానే తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

సేవా కార్యక్రమాలు అభినందనీయం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా 480 మంది రక్తదానం చేయడం అభినందనీయమని మంత్రి వాసంశెట్టి సుభాష్ కొనియాడారు. అమలాపురం పట్టణంలోని కొంకాపల్లి సత్యమ్మతల్లి ఆలయం వద్ద ఎస్ఏఎఫ్ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి హాజరై రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేశారు. త్వరలో సంస్థకు నిధులు కేటాయిస్తానని, యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

రక్తదాతకు ధ్రువపత్రం అందించిన మంత్రి సుభాష్

బంగ్లాదేశ్‌లో దాడులపై నిరసన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు దారుణమని, బాధ్యులపై అక్కడి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ముమ్మిడివరంలో ముస్లింలు నినదించారు. స్థానిక మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎం.గౌస్‌బాషా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతా సోదరభావంతో శాంతియుతంగా జీవించాలని కోరారు.

జగ్గిరెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రావులపాలెంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు విషయంలో ఆయన చిత్రపటాన్ని అవమానపరచిన మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామచంద్రపురం నియోజకవర్గ కాపు ఐక్యత (గ్రూపు) సభ్యులు శుక్రవారం ద్రాక్షారామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వీసీసీ ఛైర్మన్ ముమ్మన్నసెట్టి గణేష్, ఆళ్ల బుజ్జి, దంబాల భద్రరావు, నున్న మురళీకృష్ణ, మహిపాల రాంబాబు, బాలు, సతీష్ అడబాల పాల్గొన్నారు.

ఎస్సైకు ఫిర్యాదు పత్రమిస్తున్న కాపుఐక్యత (గ్రూపు) సభ్యులు

మాట్లాడుతున్న రుద్రరాజు, ఇతర నాయకులు

ఉపాధిహామీ పథకం పేరుమార్పు తగదు

అమలాపురం పట్టణం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చడం దారుణమని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యుడు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. అమలాపురం కె.అగ్రహారంలోని స్వగృహంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పార్టీలోకి భారీగా చేరికలు ఉన్నాయన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు తమవైపు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్, జంగా గౌతమ్, వంటెద్దు బాబి, వై.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై రాత పరీక్ష తేదీ మార్పు

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి పోలీసు శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి మార్చి 8న నిర్వహించతలపెట్టిన రాత పరీక్షను ఫిబ్రవరి 22కు మార్చినట్లు పరీక్షల నిర్వహణ అథారిటీ అండర్ సెక్రటరీ వి.జైశంకర్ శుక్రవారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పరీక్ష పుదుచ్చేరిలో నిర్వహిస్తామని, అభ్యర్థులకు హాల్‌టికెట్లు ఎప్పుడు జారీ చేసేది తదితర వివరాల్ని త్వరలో ప్రకటిస్తామన్నారు.

పరిహారం చెల్లింపునకు చర్యలు

అల్లవరం, న్యూస్‌టుడే: ఓడలరేవు తీరంలో కోత నివారణ నిమిత్తం చేపడుతున్న పనులతో భూమిని నష్టపోతున్న వారికి చమురు సంస్థ నుంచి పరిహారం మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ నరసింహారావు తెలిపారు. ఇక్కడ తమకు కనీస సమాచారం ఇవ్వకుండా ఓఎన్జీసీ సంస్థ పనులు చేపట్టిందని కొంత మంది రైతులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు అందాయి. రైతులు సంబంధిత దస్త్రావేజులతో వస్తే సర్వేచేసి వివరాలను ఉన్నతాధికారులకు ఇవ్వడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.

రాజముద్రతో పాస్ పుస్తకాల పంపిణీ

ఉప్పలగుప్తం, కాజులూరు, పామర్రు: ప్రభుత్వ రాజముద్రతో కొత్తగా ముద్రించిన పాస్ పుస్తకాల పంపిణీని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శుక్రవారం ప్రారంభించారు. ఉప్పలగుప్తంలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సభలో రైతులకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు వంగా గిరిజాకుమారి, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, అరిగెల నానాజీ, చిక్కం ఉమేష్, సూర్యమోహన్, భీముడు తదితరులు పాల్గొన్నారు. ● కొత్త పాసుపుస్తకాల్లో రైతుల లావాదేవీలతో పాటు సమగ్ర వివరాలు ఉంటాయని రామచంద్రపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్ అన్నారు. కాజులూరు మండలంలోని జగన్నాథగిరి, పెనుమళ్ల, అండ్రంగి గ్రామాల్లో తహసీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో రైతులకు అందజేశారు. ఆర్ఐ వేగేశ్వరరావు, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ● కె.గంగవరం మండలం అమజూరు, పామర్రు, సత్యవాడ, యండగండి గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఎంపీపీ పంపన నాగమణి, తహసీల్దార్ శ్రీరామప్రసాద్ పుస్తకాలు పంపిణీ చేశారు.

పాస్‌పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

సంప్రదాయాలు పాటించాలి

ద్రాక్షారామ: ఆగమశాస్త్రాన్ని పట్టించుకోకుండా ద్రాక్షారామలో హడావుడిగా లింగాన్ని తీసుకొచ్చి ప్రతిష్ఠించారని మాజీ ఎంపీ భరత్ ఆరోపించారు. ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలో దుండగుడు ధ్వంసం చేసిన కపాలేశ్వరస్వామి లింగాన్ని ఆయన శుక్రవారం దర్శించుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతిష్ఠకు సంబంధించి నియనిబంధనలు ఎందుకు పాటించలేదో దేవాదాయశాఖ సమాధానం చెప్పాలని డిమాండు చేశారు.

మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఐ.పోలవరం: మురమళ్లలో దాట్ల వెంకటసీతారామరాజు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మెగా టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బుచ్చిబాబు ప్రారంభించారు. యువతకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించడానికి ఈ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా తెదేపా అధ్యక్షుడు గుత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలులో విఫలం : వైద్యనాథన్

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో గత నాలుగున్నరేళ్లుగా అధికారంలో ఉన్న ఎన్నార్ కాంగ్రెస్-భాజపా ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని లాస్‌పేట ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీఎల్‌పీ నాయకుడు ఎం.వైద్యనాథన్ ఆరోపించారు. పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో, అంతకముందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్నార్ కూటమిని, దిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తీరును తీవ్రంగా విమర్శించారు. యానాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరదాని దినేష్ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన వైద్యనాథన్, మాజీ ఎమ్మెల్యే ఆర్‌కేఆర్ అనంతరామన్, కార్తికేయన్ బృందం వివిధ అంశాలపై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం సాధించి తీరుతుందన్నారు. యానాం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కాటంశెట్టి రామ్మూర్తి, వీసీకే పార్టీ ప్రతినిధి మెల్లం శ్రీనివాసరావు, చెక్కల అరుణ్, మేధానిధిశర్మ, తిరుకోటి ఆదిమూర్తి పాల్గొన్నారు. బహిరంగ సభ అనంతరం ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు బారికేడ్లను పెట్టి నిలువరించాల్సి వచ్చింది.

క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, కూటమి నాయకులు

పొట్టిశ్రీరాములు సేవలు మరువలేనివి

అమలాపురం పట్టణం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు గోదావరి జిల్లాల జలధార మంచినీటి పథకానికి అమరజీవి పొట్టిశ్రీరాములు పేరు పెట్టారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘ నాయకుల ఆధ్వర్యంలో గడియారస్తంభం కూడలిలో శుక్రవారం అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు, సీఎం, పవన్‌కల్యాణ్, భాజపా అధ్యక్షుడు మాధవ్ చిత్రపటాలకు ఎమ్మెల్యేతో పాటు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడస్వామినాయుడు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, కంకటాల రామం, కల్వకొలను తాతాజీ, ఆర్డీఎస్ ప్రసాద్, బొర్రా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

6న ఉద్యోగ మేళా

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అమలాపురం ఉపాధి కార్యాలయంలో ఈ నెల 6న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు. పలు ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు. పదోతరగతి నుంచి డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో కోర్సులు పూర్తిచేసిన వారు అర్హులన్నారు. ఆసక్తి గలవారు విద్యార్హతకు సంబంధించిన నకళ్లతో హాజరు కావాలని కోరారు.

పాలగుమ్మి మాజీ సర్పంచి మృతి

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: అమలాపురం మండలం పాలగుమ్మి మాజీ సర్పంచి, తెదేపా గ్రామకమిటీ అధ్యక్షుడు ఎమ్‌వీఎస్ఆర్ విశ్వనాథరాజు(చంటిరాజు 75) శుక్రవారం మృతిచెందారు. గత 20 ఏళ్లుగా గ్రామకమిటీ అధ్యక్షుడిగా ఆయన విశేష సేవలందించారు. భౌతికకాయానికి అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పార్టీ జెండాకప్పి పూలమాలలతో నివాళి అర్పించారు. చంటిరాజు మరణం పార్టీకి తీరనిలోటు అని బడుగు సత్యనారాయణ తదితరులు పేర్కొన్నారు.

బ్యాంకు రుణాలు రద్దు చేయాలని వినతి

అల్లవరం: తమకు ఇచ్చిన బ్యాంకు రుణాలు రద్దు చేయాలని అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో లబ్ధిదారులు ఎమ్మెల్యే ఆనందరావుకు శుక్రవారం వినతి పత్రం అందించారు. 2016లో తమకు సొంతింటిని సమకూర్చేందుకు అప్పటి తెదేపా ప్రభుత్వం వీటిని నిర్మించిందని, బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం గృహాలను సకాలంలో అందించకపోవడంతో అనేక సంవత్సరాలు గడిచిపోయాయన్నారు. దీంతో బ్యాంకు అధికారులు రుణాల చెల్లింపునకు తీవ్ర ఒత్తిడి తీసుకు వస్తున్నారని, కొన్ని నివాసాలకు తాళాలు వేస్తున్నట్లు వాపోయారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

రహదారి భద్రత.. ప్రాణానికి రక్షణ

అమలాపురం కలెక్టరేట్, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, రామచంద్రపురం, న్యూస్‌టుడే: రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. దీనికి సంబంధించిన ప్రచార గోడపత్రికలను శుక్రవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. జిల్లా రవాణాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ వారోత్సవాలను ఈ నెల 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రహదారి ప్రమాదాల నియంత్రణ, నిబంధనలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

● రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అమలాపురం ఆర్టీసీ డిపోలో సిబ్బందికి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్ అవగాహన కల్పించారు.

● ఈ నెల 31 వరకు నిర్వహించే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలకు సంబంధించి గోడపత్రికలను ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

● గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రమాదాల శాతం 0.05 శాతం తక్కువగా నమోదైందని రామచంద్రపురం ఆర్టీసీ డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావు అన్నారు. సిబ్బందికి అవగాహనా సమావేశం నిర్వహించారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రెడ్డి రాజేంద్రప్రసాద్, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో మాట్లాడుతున్న డిపో మేనేజరు భాస్కరరావు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

(c) eenadu

అందెల రవళి.. సాంస్కృతిక సవ్వడి

రాజమహేంద్రవరం విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల స్వర్ణోత్సవం ఆనం కళాకేంద్రంలో శుక్రవారం ఉదయం నుంచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అలరించాయి. - న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏరోడ్డు

ఫిబ్రవరి 20 నుంచి అన్నవరంలో ఖడ్గమాల పూజ

మాట్లాడుతున్న చాగంటి..

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలోని వనదుర్గ అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 20 నుంచి ప్రారంభం కానున్న ఖడ్గమాల పూజ.. సత్యదేవుని సన్నిధిలో మహామండపంలో జరిగే కోటి కుంకుమ అర్చనలో భక్తులు పాల్గొనాలని ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు కోరారు. కుటుంబసమేతంగా ఆయన సత్యనారాయణ స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. ఛైర్మన్ రోహిత్, ఈవో త్రినాథరావులు స్వాగతం పలికారు. వనదుర్గ అమ్మవారి ఆలయంలో భక్తులు ఖడ్గమాల స్తోత్రంతో ఉండే శ్రీ చక్రం ఇచ్చి పూజ చేసే అవకాశం కల్పించనున్నారన్నారు.

పర్యాటకాభివృద్ధితో ఉపాధి అవకాశాలు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): జిల్లాలో పర్యాటక రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించవచ్చని, ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా టూరిజం కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షత నిర్వహించారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ) ద్వారా చేపట్టాల్సిన పనులపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిడ్జిలంక ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఉండవల్లి వద్ద పీపీపీ విధానంలో పనులు చేపట్టాలని సూచించారు.

తుప్పలతో గిరి ప్రదక్షిణ రహదారి

నృసింహ ఇటు చూడవా..

కోరుకొండ, న్యూస్‌టుడే: ప్రసిద్ధి చెందిన కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో సమస్యలు వెంటాడుతున్నాయి. స్వామి వారు స్వయంభువుగా ఉన్న కొండ చుట్టూ ఉన్న ప్రాంతం అధ్వానంగా మారింది. దీంతో భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

సమస్యలివే..: ✦ కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ కోసం నిర్మించిన కాలిబాట తుప్పలు, చెత్తాచెదారంతో అధ్వానంగా మారింది. ✦ కొండ వెనుక భాగంలో రహదారికి ఆనుకుని స్థానికులు కొందరు బహిర్భూమికి వెళ్తున్నారు. ✦ కొండ రహదారికి ఆనుకుని పాత దుస్తులు, చెత్త వేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ✦ కొందరు పశువులశాలలు ఏర్పాటు చేసి, గడ్డి వేయడంతో కొండ చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.

వసూళ్లాలయం..!

గాడి తప్పిన సచివాలయాలు

నిఘా

● రాజమహేంద్రవరం క్వారీ ప్రాంతంలో ఉన్న సచివాలయంలో ఓ వ్యక్తి ఖాళీ స్థల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఇంటికొచ్చి పరిశీలించిన వీఆర్వో రూ.వెయ్యి డిమాండ్ చేశారు.

● రాజమహేంద్రవరం బాలాజీపేటలో ఉంటున్న ఓ మహిళ భర్త చనిపోవడంతో ఫ్యామిలీ ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేశారు. గతంలో వారు దేవీచౌక్ ప్రాంతంలో ఉండేవారు. దీంతో సచివాలయంలో దరఖాస్తు తీసుకోలేదు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో వీఆర్వో వారింటికొచ్చి, రూ.12000 డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే దరఖాస్తు కాగితాలు వెనక్కి ఇచ్చేశారు.

పౌరసేవలు సులభంగా, వేగంగా ప్రజలకు మెరుగైన సేవలందించడానికి తెరపైకి తెచ్చిన సచివాలయాల వ్యవస్థ పూర్తిగా గాడి తప్పింది. ప్రస్తుతం ఏ సంక్షేమ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నా సచివాలయాలకు వెళ్లాల్సిందే. రేషన్‌కార్డు నుంచి పలు ధ్రువీకరణ పత్రాల వరకు ఇక్కడే మంజూరు చేస్తారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని సర్కారు భావిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. - న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

సచివాలయంలో ఏదైనా పని కోసం ముందుగా దరఖాస్తు చేయాల్సి ఉంది. అక్కడ నుంచి మున్సిపల్ కార్యాలయం, అర్బన్ తహసీల్దార్ కార్యాలయాలకు దరఖాస్తులు వెళ్తాయి.

కొరవడిన పర్యవేక్షణ

ఆ తర్వాత సంబంధిత శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది సహకారంతో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి ధ్రువీకరించాల్సి ఉంటుంది. సచివాలయాల్లోనే బేరసారాలు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారులకు కూడా ఇది సులువైన మార్గంగా మారింది. దీంతో వారంతా సచివాలయం సిబ్బందిని ప్రోత్సహిస్తున్నారు. సచివాలయాలు డివిజన్ పరిధిలో ఉండటంతో పర్యవేక్షణ కొరవడింది.

కొన్ని చోట్ల పూర్తి స్థాయిలో సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు వీరు అందుబాటులో ఉండాలి. ప్రధానంగా సాయంత్రం 3 గంటల నుంచి

అందుబాటులో లేక

సాయంత్రం 5 గంటల వరకు ప్రజా సమస్యలపై అర్జీల స్వీకరణ గ్రీవెన్స్ నిర్వహించాల్సి ఉంది. కానీ ఇవేమీ ఆచరణకు నోచుకోవడం లేదు. మరో వైపు నగరపాలక సంస్థ యంత్రాంగం చేయాల్సిన పనులు కూడా సచివాలయాల సిబ్బందికి అప్పగించడంతో వారిలో అసహనం పెరుగుతోంది. ఒక్కొక్క సచివాలయంలో పది మంది వరకు ఉద్యోగులు ఉన్నా.. ప్రయోజనం లేకుండా ఉంది.

పనికో రేటు

ప్రస్తుతం సచివాలయంలో ఏ పని కావాలన్నా సిబ్బంది చేయి తడపాల్సిందేనన్న విమర్శలు ఉన్నాయి. ప్రత్యేకించి రేటు చొప్పున వసూలు చేస్తున్నారు. దీంట్లో ఎవరైనా ప్రశ్నిస్తే.. 'మీరు ఇచ్చే నగదు అంతా మాకే కాదు. రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ నుంచి తహసీల్దార్ వరకు వాటాలున్నాయి.' అని సిబ్బంది చెబుతుండటం గమనార్హం. రాజమహేంద్రవరం నగరంలో 96 సచివాలయాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది.

పురపాలిక సంఘం	సచివాలయాలు	సిబ్బంది
రాజమహేంద్రవరం	96	986
నిడదవోలు	13	215
కొవ్వూరు	12	184
మండపేట	14	190

పోటీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు, కలెక్టర్, ఆర్డీవో తదితరులు

రాష్ట్ర పండగగా సంక్రాంతి సంబరాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మండలంలో ఈ నెల 11 నుంచి మూడు రోజులపాటు జరగనున్న సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలను రాష్ట్ర పండగగా ప్రభుత్వం గుర్తించిందని కలెక్టర్ మహేశ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పులిదిండి రేవులో ప్రధాన కాలువ వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎస్పీ రాహుల్‌మీనా, ఆర్డీవో పి.శ్రీకర్‌తో కలిసి పడవ పోటీల ట్రయల్ రన్‌ను ఆయన పరిశీలించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొద్ది సమయం పడవను కాలువలో నడిపారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ గత ఏడాది కన్నా రెట్టింపు ఉత్సాహంతో పోటీలు నిర్వహించాలన్నారు. డీఎస్పీ మురళీమోహన్, జిల్లా పర్యాటక అధికారి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ మార్గాలు తళతళ..!

రూ.11.10 కోట్ల నిధుల మంజూరు

మండపేట, అనపర్తి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాకతో కొన్నిదశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని మండపేట, అనపర్తి నియోజకవర్గాల్లోని గ్రామీణ ప్రాంతాల రహదారులకు మోక్షం కలగనుంది. ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో పట్టణాలకు, మండల కేంద్రాలకు అనుసంధానమయ్యే గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ.11.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మండపేటకు రూ.7.05, అనపర్తికి రూ.4.05 కోట్ల చొప్పున కేటాయించారు. మండపేట నియోజకవర్గాల పరిధిలో చేపట్టే రహదారుల నిర్మాణం, మరమ్మతులకు గ్రామీణ ఉపాధిహామీ నిధులు వెచ్చించనున్నారు. త్వరలో టెండర్లు ఖరారు చేసి సీసీ రహదారులు, డబ్ల్యూబీఎం రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.

మండపేట, పీరారామచంద్రపురం ప్రధాన రహదారి

నిధుల కేటాయింపు ఇలా

మండపేట నియోజకవర్గం పరిధిలో 43 గ్రామ పంచాయితీలు ఉండగా 14 గ్రామాల్లో ప్రతిపాదించిన ముఖ్యమైన రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అర్తమూరు గ్రామంలో రూ.53.40లక్షలు, కేశవరానికి రూ.1.68 కోట్లు, ఏడిదకు రూ.1.75 కోట్లు, పాలతోడుకు రూ.34.50లక్షలు, మారేడుబాకకు రూ.52 లక్షలు, ఏడిద సీతానగరానికి రూ.19.80లక్షలు, ఇప్పనపాడుకు రూ.5లక్షలు, జెడ్‌మేడపాడుకు రూ.5లక్షలు, వెలగతోడుకు రూ.5లక్షలు, మెర్నిపాడుకు రూ.5లక్షలు మంజూరయ్యాయి.

అనపర్తి నియోజకవర్గం పరిధిలో

పీరారామచంద్రపురం పరిధిలోని పెదపర్తి- రాజానగరం రహదారి అభివృద్ధికి రూ.3.40 కోట్లు మంజూరయ్యాయి. పందలపాక రహదారి నిర్మాణానికి రూ.40లక్షలు, ముక్కినాడ- కాపవరం రహదారి మరమ్మతులకు రూ.25లక్షలు మంజూరయ్యాయి. 'గ్రామీణ ప్రాంతాల్లో మండల కేంద్రాలకు, పక్కగ్రామాలకు, నియోజకవర్గ కేంద్రాలకు చేరుకునే లింకు రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలో టెండర్లు ఖరారు చేసి పనులు చేపట్టే అవకాశం ఉంది.' అని జేఈ కె.నాగేశ్వరరావు అన్నారు.

ప్రాధాన్య క్రమంలో మండపేట సమస్యల పరిష్కారం : కలెక్టర్

పాస్‌పుస్తకాలు అందిస్తున్న కీర్తి చేకూరి, ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట గ్రామీణం, ద్వారపూడి, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లాలో విలీనమైన మండపేట నియోజకవర్గ సమస్యలన్నీ ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. మండపేట మండలం మారేడుబాకలో ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామ సర్పంచి మట్టపర్తి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మారేడుబాకలో తొలి సభ కావడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటుచేసి రెవెన్యూ సమస్యను తక్షణమే పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు. మారేడుబాకలో 356 పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట శాసనసభ్యుడు వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడారు. తూర్పుగోదావరి జిల్లాలో విలీనమైన మండపేటను గాడిలోపెట్టాలని ఎమ్మెల్యే కోరారు. రాజమహేంద్రవరం ఆర్డీవో కృష్ణ నాయక్, మండపేట తాహసీల్దార్ తేజేశ్వరరావు, ఎంపీడీవో సత్యనారాయణమూర్తి, ఎంపీపీ ఉండమట్ల వాసు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కాలుష్యం నుంచి కాపాడండి..

గ్రామంలో పంచాయతీ కార్యాలయం పక్కనున్న నెయ్యి ఫ్యాక్టరీ నుంచి వస్తున్న కాలుష్య సమస్యను పరిష్కరించాలని స్థానిక మహిళలు కలెక్టర్ కీర్తి చేకూరి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో సత్యనారాయణ మూర్తిని కలెక్టర్ ఆదేశించారు.

నైపుణ్యం పోర్టల్‌తో జీవనోపాధి మెరుగు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: సరైన నైపుణ్య ధ్రువపత్రాలు లేక వివిధ సంస్థల్లో తక్కువ వేతనాలకు పనిచేస్తున్న యువత జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో నైపుణ్యం పోర్టల్‌లో రిజ్యూమ్ బిల్డింగ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.జి.డి. మురళి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులు తమ వృత్తి అనుభవం, నైపుణ్యాలు, శిక్షణ వివరాలను నైపుణ్యం పోర్టల్ www.naipunyam.ap.gov.in లో నమోదు చేసుకోవడం ద్వారా ఉద్యోగావకాశాలు, మెరుగైన వేతనాలకు పొందేందుకు అనుగుణంగా ప్రామాణిక రిజ్యూమ్‌ను సిద్ధం చేసుకునే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు.

వేడినీళ్లకు వెచ్చించాల్సిందే..!

● అసలే చలి.. ఆపై చన్నీటి స్నానం..

● జీజీహెచ్‌లో 'అమ్మ'కు అవస్థలు

ప్రస్తుతం శీతాకాలం నేపథ్యంలో జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం పది గంటలు దాటినా చలి తీవ్రత తగ్గడం లేదు. ఈ సమయంలో వేడినీటి స్నానం, గోరు వెచ్చని నీరు తాగడం శ్రేయస్కరమని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. చన్నీటి స్నానం చేయాలంటే అందరికీ ఇబ్బందే. అదీ బాలింతలు, గర్భిణులు, పసికందులైతే ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముంది. రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మాతాశిశు విభాగంలో ప్రసవానికొచ్చిన గర్భిణులు, పురుడు పోసుకున్న బాలింతలకు చన్నీటితో కష్టాలు తప్పడం లేదు.

–న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం, కోటగుమ్మం

జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగంలో చికిత్స పొందుతున్న బాలింతలు

జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగానికి రోజుకు 150కు పైగా ఓపీతోపాటు 15 వరకు ప్రసవాలు జరుగుతాయి. గర్భిణులు, బాలింతలకు 100 పడకలున్నాయి.

కానరాని సౌకర్యం..

నిత్యం జిల్లాతోపాటు మన్యం, కోనసీమ ప్రాంతాల వాసులు ఎక్కువగా వస్తుంటారు. పురుడు కోసం వచ్చిన వారు వారం నుంచి పది రోజులు వార్డుల్లో ఉండాల్సి ఉంది. జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో మాతాశిశు విభాగాలకు వేడినీళ్ల కోసం గీజర్ల సౌకర్యం ఉంటుంది. ఇంత పెద్దాసుపత్రి అయినా ఇక్కడ ఆ సౌకర్యం లేక బాలింతలు, గర్భిణులు స్నానాలకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి.

బయట కొనుగోలు చేసి..

చలి తీవ్రత తట్టుకోలేక కొందరు ఆసుపత్రి బయట వేడి నీళ్ల బకెట్‌కు రూ.80 చెల్లించి కొనుగోలు చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగేందుకు సైతం వేడినీళ్లు రావడం లేదని వాపోతున్నారు. వాటిని లీటరు రూ.30-40 చెల్లించి కొనుగోలు చేసుకుంటున్నామని పోలవరం జిల్లాకు చెందిన ఓ బాలింత సహాయకురాలు ఆవేదన వ్యక్తం చేశారు. మన్యం ప్రాంతం నుంచి వచ్చే గర్భిణులు, బాలింతల సహాయకులు జీజీహెచ్‌లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వారి కోసం ప్రత్యేకంగా 'బర్త్ వెయిటింగ్ హాలు' పేరిట భవనం ఉండేది. సంబంధిత అధికారులు స్పందించి గీజర్ల కొనుగోలుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

కూతురి కాపురాన్ని చక్కదిద్దేందుకు వెళ్లి..

● క్షణికావేశంలో గోదావరిలో దూకి మహిళ గల్లంతు

● కుమార్తె, మనుమరాలిని కాపాడిన స్థానికులు

ఈగల ధనలక్ష్మి (పాత చిత్రం)

కొవ్వూరు పట్టణం: కూతురి కాపురాన్ని చక్కదిద్దేందుకు వెళ్లి సమన్వయం కుదరదని తెలిసి కుమార్తె, మనుమరాలితో కలసి చనిపోవాలనుకున్న ఓ తల్లి గోదావరిలో దూకి గల్లంతైంది. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం రోడ్‌కం రైలు వంతెనపై చోటుచేసుకుంది. బాధితులు, స్థానికుల వివరాల ప్రకారం.. దేవరపల్లి మండలం దుద్దుకూరుకు చెందిన ఈగల ధనలక్ష్మి(40) తన కుమార్తె విజయకుమారిని మండపేటకు చెందిన బూసాల విజయ్ కుమార్‌కు ఇచ్చి 2020లో వివాహం చేశారు. వారికి నాలుగేళ్ల కుమారుడు మోక్షిత్, ఏడాదిన్నర కుమార్తె లక్ష్మీప్రసన్న ఉన్నారు. లారీ డ్రైవరుగా పని చేసే విజయ్‌కుమార్ భార్యను వేధిస్తున్నాడని, మనస్పర్థల కారణంగా కొన్నాళ్లుగా ఘర్షణ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ధనలక్ష్మి శుక్రవారం ఉదయం మండపేట వెళ్లారు. గొడవలు జరగడంతో కుమార్తె, మనుమరాలితో కలిసి మధ్యాహ్నం బయటకు వచ్చేశారు. ఆ సమయంలో మనుమడు పాఠశాలకు వెళ్లాడు. ముగ్గురూ రాజమహేంద్రవరం వచ్చి గోదావరిలో దూకాలని నిర్ణయించుకున్నారు. ఆటోలో వంతెనపైకి వచ్చారు. కొంత దూరం నడిచాక ఉన్నట్లుండి ధనలక్ష్మి గోదావరిలో దూకారు. ఆ వెంటనే విజయకుమారి దూకబోగా స్థానికులు అడ్డుకున్నారు. కొవ్వూరు పట్టణ పోలీసులు వెళ్లి రోదిస్తున్న విజయకుమారి, చిన్నారిని స్టేషనుకు తీసుకొచ్చారు. గల్లంతైన ధనలక్ష్మి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వాహన రాకపోకలు అరగంట పాటు నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

నా వల్లే అమ్మకు ఇంత కష్టం..

నేను బాగుండాలని, కుటుంబాన్ని చక్కదిద్దాలని అమ్మ కోరుకునేది. ముగ్గురం చనిపోవాలని అనుకున్నా అమ్మ నా కళ్ల ముందే గోదావరిలో దూకి గల్లంతైంది. ఇప్పుడు నేనేం చేయాలంటూ విజయకుమారి ఆవేదన చెందుతోంది. అభం శుభం తెలియని చిన్నారి చూపులు అక్కడ ఉన్న అందరినీ కలచివేశాయి.

11వ ర్యాంకుతో మెరిసిన దుర్గాఈశ

ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్‌లో రాజమహేంద్రవరానికి చెందిన కంద్రపు దుర్గాఈశ టాప్-11 ర్యాంకు సాధించింది. గతేడాది 14 టోర్నమెంట్‌లు ఆడిన ఈమె మొత్తంగా 10,665పాయింట్లతో ప్రపంచ బ్యాడ్మింటన్‌లో 11వ ర్యాంకు సాధించింది. గతేడాది బల్గేరియన్ అంతర్జాతీయ పోటీల్లో ద్వితీయస్థానం, స్కాట్లాండ్, ఇంగ్లండ్, చెక్ రిపబ్లిక్ దేశాలపై వరుస విజయాలు నమోదు చేయడంతో ఈ ర్యాంకు పొందింది. 'ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. నెదర్లాండ్, సింగపూర్, శ్రీలంకలో జరిగే సీనియర్స్ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపాలని సాధన చేస్తున్నా. తండ్రి రాజారెడ్డి నన్నెంతగానో ప్రోత్సహిస్తున్నారు. ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే లక్ష్యం' అని ఆమె పేర్కొన్నారు. –న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్

మంచు కమ్మేస్తోంది..!

న్యూస్‌టుడే, నల్లజర్ల : మును పెన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఉష్ణోగ్రతలు రోజురోజుకు కనిష్ఠస్థాయికి పడిపోతున్నాయి. చలిగాలుల తీవ్రత పెరగడంతోపాటు పొగమంచు దట్టంగా కురుస్తోంది. వేకువజామున వీటి తీవ్రత మరింత అధికంగా ఉంటోంది. ముందు ఏముందో కనిపించక రహదారులపై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శుక్రవారం ఉదయం 10 గంటలకు వరకు మంచుకమ్మేసింది. దీంతో పలుచోట్ల మలుపుల వద్ద, కాలనీల నుంచి జాతీయ రహదారి పైకి వచ్చే చోదకులు సమీపానికి వచ్చేవరకు వాహనాలు కనిపించడం లేదు. అటువంటి చోదకులు ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా ప్రమాదాలకు ఆస్కారం కలుగుతోంది.



ప్రకాశరావుపాలెం ప్రధాన రహదారిలో ఉదయం 8 గంటలకు ఇలా..

జాగ్రత్తలు తప్పనిసరి

✦ అత్యవసరమైతే తప్ప తెల్లవారుజామున ప్రయాణాలు చేయకపోవడం మంచిది. ✦ ప్రయాణ సమయంలో తప్పనిసరిగా వాహనం లైట్లు వేయాలి. పరిమిత వేగంతో ముందుకు సాగాలి. ✦ అద్దాలు తరచూ శుభ్రం చేస్తుండాలి. ✦ కూడళ్ల వద్ద వాహనాల రాకపోకలను గమనించాలి. మరమ్మతులకు గురైన వాహనాలను రహదారులకు ఆనుకుని నిలిపి ఉంచే అవకాశం ఉన్నందున చూసుకుని ముందుకు సాగాలి. ✦ వాహనం ఇతరులకు కనపడేలా ముందు, వెనుక రేడియం స్టిక్కర్లు ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా పసుపులైట్లు (ఇండికేటర్) ఏర్పాటు చేసుకోవాలి.

పది ఫలితాల్లో మెరిసేలా..!

పాఠశాలకో ప్రత్యేక అధికారి



శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇప్పటికే వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని రోజూ పర్యవేక్షించేలా ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించింది. బోధన, సాధన, పరీక్షలు, ఇతర అంశాలను పరిశీలించి మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోనున్నారు.

మండలాలు 22

ఉన్నత పాఠశాలలు: 283

పదోతరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు: 24,537

● మండల స్థాయి అధికారులు.. తహసీల్దారు, ఎంపీడీవో, ఎంఈవో, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణం, వ్యవసాయం, పశుసంవర్ధక, ఇతర శాఖలకు సంబంధించిన అధికారులను ఉన్నత పాఠశాలలకు ప్రత్యేకాధికారులుగా నియమించారు.

నిత్యం తనిఖీలు..

● వీరు హెచ్‌ఎం, ఎంఈవో, డిప్యూటీ డీఈవో, డీఈవో సమగ్ర శిక్షా అధికారులను సమన్వయం చేసుకుంటూ వంద రోజుల ప్రణాళిక మెరుగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకుంటారు.

● రోజూ నిర్వహించే పరీక్షల్లో విద్యార్థులు సాధిస్తున్న మార్కులు ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయడం, సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను అంచనా వేయడం, ఇతర అంశాలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షించాలి.

● రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, ఇతర అంశాలను పరిశీలిస్తారు. విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఉపాధ్యాయులతో చర్చిస్తారు.

● ఎక్కువ రోజులు పాఠశాలకు గైర్హాజరయ్యే విద్యార్థులు విషయంలో తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చేస్తారు.

గలగల గోదారి.. ఇలా మురుగు చేరి

లక్షలాది మంది ప్రజలకు తాగునీరు, లక్షల ఎకరాలకు సాగునీరు అందించే గోదావరి నది రోజురోజుకూ కాలుష్యకాసారంగా మారుతోంది. రాజమహేంద్రవరం నగరంలో నివాసాల నుంచి, డ్రెయిన్ల నుంచి వచ్చిన మురుగునీటిని నగరపాలక అధికారులు వివిధ దశల్లో శుభ్రపరిచి అనంతరం గోదావరి నదిలో వదలాల్సి ఉంటుంది. పకడ్బందీగా జరగాల్సిన ఈ ప్రక్రియను సంబంధిత అధికారులు తూతూ మంత్రంగానే నిర్వహిస్తున్నారు. నల్లా ఛానల్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నుంచి నేరుగా మురుగు నదిలో కలిపేస్తున్నారు. దీంతో స్వచ్ఛమైన నదీ జలాలు నురగలతో నల్లగా మారిపోతున్నాయి. మురుగునీటితో పాటు వచ్చిన వ్యర్థాలు నదిలో కలిసిపోయి ఘాట్ల వద్దకు చేరుతున్నాయి. 2027లో గోదావరి నదికి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో అఖండ గోదావరి ప్రాజెక్టు పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి నదీ పరిసరాలను, ఘాట్‌లను సుందరంగా తీర్చిదిద్దేందుకు రూ.వందల కోట్లను ఖర్చుచేస్తున్నాయి. ఈ సందర్భంలోనే గోదావరి నదిని కాలుష్యం నుంచి కాపాడడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

–ఈనాడు, రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరం నల్లా ఛానల్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్-I వద్ద నేరుగా నదిలోకి వదిలేస్తున్న మురుగునీరు

తూతూ మంత్రంగా సాగుతున్న మురుగునీటిని శుభ్ర పరిచే ప్రక్రియ

PATIL RAIL INFRASTRUCTURE Pvt.Ltd.
Job Vacancy
Required Staff in Railway Projects Duvvada to Rajahmundry
● Site Engineers (Exp.1-5 Yrs) - 6 Nos.
● Site Supervisors (Exp. 0-3 Yrs) - 10 Nos.
Qualification: ITI/ Diploma/ Intermediate
Benefits: Accommodation and Food Provided by Company.
Civil Experience will be Preferred. Interested Candidate Please Send CV to sravankumar@patilgroup.com
+91 99123 44563 + 91 9621351364. Singarayakonda

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

జూనియర్స్ శుభారంభం.. సీనియర్స్ వీరవిహారం

శ్యామలా సెంటర్, రాజానగరం, న్యూస్‌టుడే: ఈనాడు క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో జూనియర్లు శుభారంభం చేయగా.. సీనియర్లు బ్యాట్ ఝళిపించారు. రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' ఈనాడు స్పోర్ట్సు లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు జరిగిన పోటీల్లో శుక్రవారం ఏబీఎన్, పీఆర్ఆర్ జట్టు, గైట్ ఇంజినీరింగ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 45 పరుగుల అత్యల్ప స్కోరు నమోదైంది. జూనియర్స్ మ్యాచ్‌లో మెగా జట్టు 104 పరుగుల మైలురాయిని నమోదు చేయడం తొలిసారి.

EENADU SPORTS LEAGUE 2025

సత్తాచాటిన శ్రీరాజరాజేశ్వరి జట్టు క్రీడాకారులు

రాజరాజేశ్వరి గెలుపు..

సంహిత జూనియర్ కళాశాల (రావులపాలెం), శ్రీరాజరాజేశ్వరి జూనియర్ కళాశాల (పెద్దాపురం) మధ్య మ్యాచ్‌లో శ్రీరాజరాజేశ్వరి జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సంహిత జట్టు 7వికెట్ల నష్టానికి 92పరుగులు చేసింది. ఇందులో 30కు పైగా పరుగులు బైస్ రూపంలో రావడం విశేషం. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీరాజరాజేశ్వరి జట్టు కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 93 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా సాధించింది. జట్టులోని ఐ.గణేష్ 4 ఫోర్లతో 31 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

విజయం సాధించిన మెగా జూనియర్ కళాశాల జట్టు

'మెగా' విజయం..

మెగా జూనియర్ కళాశాల (రాజమహేంద్రవరం), శ్రీరాజరాజేశ్వరి (కాకినాడ) మధ్య మ్యాచ్‌లో మెగా జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన మెగా జూనియర్ జట్టు 6 వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. ఈ జట్టులో హృతికేష్ 16 బంతుల్లో 30 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీరాజరాజేశ్వరి జట్టు 7వికెట్ల నష్టానికి 71 పరుగులు మాత్రమే చేసింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే మోజెస్ (59 పరుగులు)

అర్ధ సెంచరీతో అదరగొట్టాడు..

ఆదికవి నన్నయ యూనివర్సిటీ, రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్) మధ్య మ్యాచ్‌లో ఆర్ట్స్ కళాశాల జట్టు గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆర్ట్స్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు మూడు వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. ఇందులో జి.మోజెస్ 30 బంతుల్లో 59 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నన్నయ యూనివర్సిటీ జట్టు రెండో ఓవర్లోనే కీలకమైన వికెట్లు కోల్పోయి పరుగులు చేయడంలో తడబడింది. 9 వికెట్ల నష్టానికి 60 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. మోజెస్ బౌలింగ్‌లోనూ రాణించి 2 ఓవర్లలో 5 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీశాడు. అతనే స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డేగా నిలిచాడు.

ప్రతిభ చాటిన రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల జట్టు

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT
Medical Partner: GSL
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఛాంపియన్స్ క్లబ్

హోరాహోరీగా ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నీ

గెలుపొందిన గైట్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడాకారులు

గైట్ బౌలర్ల మెరుపులు..

ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్, గైట్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గైట్ జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్ జట్టు 10 ఓవర్లకు కేవలం 45 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. గైట్ జట్టులోని బౌలర్ కుమార్ 2 ఓవర్లకు కేవలం 5పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గైట్ జట్టు ఒక వికెట్ కోల్పోయి కేవలం 4.5 ఓవర్లలోనే 48 పరుగులు చేసి విజయకేతనం ఎగురవేసింది.

విజేతగా నిలిచిన పైడా ఇంజినీరింగ్ కళాశాల జట్టు

పైడా.. ఆఖరులో పుంజుకుని

పైడా ఇంజినీరింగ్ కళాశాల (కాకినాడ), గైట్ డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పైడా జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి గైట్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించగా నిర్ణీత 10 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 70పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పైడా జట్టు 6వికెట్ల నష్టానికి 9.4 ఓవర్లలో 74పరుగులు చేసి విజయం సాధించింది. ఒకానొక దశలో పైడా జట్టు ఓటమి అంచుల వరకు వెళ్లగా ఆఖరి ఓవర్లో బ్యాటర్లు పుంజుకొని జట్టును గెలిపించారు. ఈ జట్టులోని మాధవ్ 25 బంతుల్లో 32 పరుగులు చేసి చక్కని విజయం అందించాడు.

నేటి మ్యాచ్‌లు (శనివారం)

గ్రౌండ్ - 1 **ఉదయం 8 గంటలకు:** కైట్- 2(కాకినాడ) x బీవీసీ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల(భట్లపాలెం). ● **ఉదయం 11 గంటలకు:** ఐడియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (కాకినాడ) x కైట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (కాకినాడ). ● **మధ్యాహ్నం 2 గంటలకు:** చైతన్య ఇంజినీరింగ్ కళాశాల x ఎస్‌కేజీఆర్ అండ్ ఎస్ఎస్ కుమారి జూనియర్ కళాశాల (తాళ్లపూడి)

గ్రౌండ్ - 2 **ఉదయం 8 గంటలకు:** కైట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(కాకినాడ) x మంగెన గైరయ్య కళాశాల(లక్కవరం) **ఉదయం 11 గంటలకు:** గొలుగూరి బాపిరాజు జూనియర్ కళాశాల(అనపర్తి) x దివ్య జూనియర్ కళాశాల (రాజానగరం).

రైతుల హక్కుల పరిరక్షణ ఘనత చంద్రబాబుదే : మంత్రి దుర్గేష్

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్. వేదికపై రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ శేషారావు తదితరులు

నిడదవోలు, న్యూస్‌టుడే: రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసి, వారి హక్కులను పరిరక్షించిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు మండలం సూరాపురంలో 166 మంది రైతులకు శుక్రవారం పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో రీసర్వే చేసి భూములకు సంబంధించి 13,477 పట్టాదారు పాసు పుస్తకాలను క్రమపద్ధతిలో రైతులకు అందిస్తామన్నారు. వీటిలో లోపాలుంటే అధికారుల దృష్టికి తీసుకెళితే సరి చేస్తారన్నారు. మన తాత, నాన్న సంపాదించిన ఆస్తిపై ఎవరి ఫొటోలో ఉంటే ఎలా అని, అది మన కర్మ అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వాటిని తొలగించి రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తోందన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచి వద్దిరెడ్డి శ్రీలక్ష్మి, తహసీల్దార్ నాగరాజు నాయక్, కూటమి నాయకులు వెలగన సూర్యారావు, పోలిరెడ్డి వెంకటరత్నం, కొరశిఖ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మండపేట-కపిలేశ్వరపురం రోడ్డుకు రూ.70లక్షలు

మండపేట, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గం పరిధిలో మండపేట-కపిలేశ్వరపురం రహదారి నిర్మాణానికి రూ.70లక్షలు మంజూరైనట్లు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలోనూ ఈ రహదారికి రూ. 85లక్షలు మంజూరు చేయడంతో కొంతమేరకు రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం రోడ్డు అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. మిగిలిపోయిన రోడ్డు పనులకు ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

ధవళేశ్వరం: పోలవరం ప్రాజెక్టు భూసేకరణ ప్రత్యేక కలెక్టరు ఎస్ సరళావందనం వృత్తినే దైవంగా భావించారని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్ అన్నారు. ప్రత్యేక కలెక్టరు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో 36 ఏళ్లుగా వివిధ హోదాలలో అంకితభావంతో పనిచేశారన్నారు. శాలువాతో సత్కరించారు. పీఏ టు స్పెషల్ కలెక్టర్ రాజేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్లు సతీష్, చంద్రశేఖర్, ముక్కంటి, నాగమల్లేశ్వరరావు, ఆంజనేయులు, కనకరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ సభలో మాట్లాడుతున్న పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్

ఇద్దరికి ఉత్తమ రైతు పురస్కారం

పొగాకు బోర్డు ఈడీ విశ్వశ్రీ, ఛైర్మన్ యశ్వంత్ కుమార్ నుంచి పురస్కారం అందుకుంటున్న రామకృష్ణ, వెంకటేశ్వరరావు

గోపాలపురం: పొగాకు బోర్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుని సాగులో మంచి ఫలితాలు సాధించి రైతులకు అందించే ఉత్తమ పురస్కారానికి ఈ ఏడాది గోపాలపురం వేలం కేంద్ర పరిధిలో వాదాలకుంటకు చెందిన ఆచంట వెంకట రామకృష్ణ, దేవరపల్లి వేలం కేంద్రం రైతు వల్లేపల్లి వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు. గుంటూరులోని ఒక ప్రైవేటు పంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు బోర్డు ఈడీ విశ్వశ్రీ, ఛైర్మన్ యశ్వంత్ కుమార్ చేతుల మీదుగా వారు పురస్కారం అందుకున్నారు. వేలం కేంద్ర అధికారులు, పొగాకు రైతులు అభినందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్. స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 9396999669

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీకి పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191

HEALTH & CARE

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

BHANUGUDI Jn., Srinagar Cly, Kakinada, 2BHK 1190 Sft/ 900 Sft. (50 Sqyds/40 Sqyds), S/N/E Facing, Car park, Lift & DG Facilities, 10+ Yrs. Constn., 5 Fl.Bld. on Main Rd., Close to Hosp/ Mark & Schools for Resi/Comm. ✆ Nihar: 9840979369.

HOUSE FOR SALE

KAKINADA CITY

సామర్లకోట గేటెడ్ కమ్యూనిటీలో కళ్యాణమండపం చేర్చి రోడ్ ఫేసింగ్ కమర్షియల్ & రెసి. ప్లాట్స్; KKD అచ్చంపేట దగ్గర ఇండివిడ్యువల్ హౌస్‌లు, విల్లాలు కలవు. ✆ 9391065819

RAJANAGARAM

రాజమండ్రి, గాడాల, లోరల్ స్కూల్‌కు ఎదురుగా E/F 2 BHK ఇండిపెండెంట్ హౌస్ రెడీ టు ఆక్యుపై. 37 లక్షలు మాత్రమే, 90% బ్యాంక్ లోన్. Note: IT రిటర్న్స్, సాలరీ స్లిప్స్ అవసరం లేదు. ✆ 7981281359, 9885028899

LAND FOR SALE

GENERAL

7.5 ఎకరాల భూమి తుని సమీపంలో (డి.పోలవరం) వ్యవసాయభూమి, 3 బోర్లు మామిడితోట, కొబ్బరి, సపోటా, గెస్ట్‌హౌస్ సౌకర్యం భూమిచుట్టూ (Barbed Wire) ✆ 70936 63737, 99660 92536.

PLOT FOR SALE

KAKINADA CITY

262.2 yds, S/F, Plot Ready to Const., in Kakinada Opp. APSP. Jawa Showroom. 30000/- Per Sq.yd. Ph. 80746 98885, Whatsapp 63092 79691.

GENERAL

రాజమండ్రి, కోలమూరు నాలుగు రోడ్ల జంక్షన్ తరువాత రోడ్ నుంచి 3వ బిట్. దక్షిణ ఫేసింగ్, 200 గజాల స్థలం అమ్మకొనకు కలదు. ✆ 888 533 3336.

KKD, JNTU స్టేడియం వెనుక, తోట సుబ్బారావునగర్ రోడ్ నెం.2లో 375 చ॥గ॥ (45x75) S/F స్థలం బ్యాంక్ వేలంలో అమ్మబడును. 9393944595, 9848944595.

SECOND SALE

New Jewellery shop Furniture, cash counter, 2 display counters etc for sale ✆ Contact Cell: 98850 76741.

JOBS

Wanted B.Com/ M.Com/ MBA Finance/CA IPCC Dropouts To Be Work as Field Executive in Kakinada, Bhimavaram in a Reputed Audit Firm. Interested Persons (Male Only) Contact: 70135 11502 or mail to kowthahr@gmail.com

రాజమండ్రిలో ప్రముఖ రెడీమేడ్ గార్మెంటు షాపులో పనిచేయుటకు సేల్స్‌స్టాఫ్, డైలీవేజస్ (పు)-500/-, స్త్రీ-300-400/- కావలెను. Contact: 90523 81026.

ఇంటిపని వంటపనిలో అనుభవం కలిగిన 35 సం||లోపు ఏ బాదరబందీలేని మహిళలు హైదరాబాద్‌లో ఇంటిలో పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. నమ్మకంతో పనిచేయుటకు ఇష్టం గలవారు సంప్ర||. ✆ 98481 93191, 98493 49999.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జీలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-25 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రూ.లక్షలు వెచ్చించినా.. లక్ష్యానికి దూరం

● పర్యవేక్షణ లోపంతో నిరుపయోగంగా నీటితొట్టెలు

న్యూస్‌టుడే, తాళ్లపూడి, గోపాలపురం

పంచాయతీల్లో ఏర్పాటు చేసిన తొట్టెలు నిరుపయోగంగా మారాయి. కొన్నిచోట్ల పైపులైన్ లేకపోవడం, ఉన్నచోట లీకేజీలు ఇందుకు కారణంగా కనిపిస్తున్నాయి. దీంతో మూగజీవాల దాహార్తి తీర్చాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.

గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, చాగల్లు, తాళ్లపూడి తదితర మెట్ట ప్రాంత మండలాల్లో భూగర్భ జలమట్టం పరిస్థితి దయనీయంగా ఉంది. మిగిలిన డెల్టా మండలాల్లోనూ పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదు. వేసవిలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. మూగజీవాలు తాగునీటికి తహతహలాడుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి ఉపాధి హామీ పథకంలో నీటి తొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వాటికి పైప్‌లైన్ ఏర్పాటు చేసి పంచాయతీల పర్యవేక్షణలో నీరు నింపి.. పశుసంవర్ధక, పంచాయతీరాజ్‌శాఖలు నిర్వహణ చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు. గత తెదేపా హయాంలో నిర్మించిన కొన్ని నీటితొట్టెలు కొన్ని ఉపయోగంలో ఉన్నా... కొత్త వాటికి నిధులు మంజూరు చేశారు. దీంతో జిల్లాలో లక్ష్యానికి మించి నిర్మాణాలు చేపట్టారు. ఇందుకు ఒక్కొక్క దానికి రూ. 36 వేల చొప్పున జిల్లా మొత్తం మీద రూ. 79.92 లక్షలు మంజూరు చేశారు. తొట్టెల నిర్మాణాలు పూర్తి చేసినా.. చాలాచోట్ల పైపులైను ఏర్పాటు చేయలేదు. దీంతో నీటి వసతి లేక అలంకారప్రాయంగా మారాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పథకం లక్ష్యం నెరవేరలేదు. పశువుల దాహార్తి తీరక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూగజీవాలు తాగునీటికి ఇబ్బంది పడకుండా తొట్టెలను నిరంతరం నీటితో నింపి అందుబాటులోకి తీసుకు రావాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలిచ్చినట్లు డ్వామా ఏపీడీ రామ్‌ప్రసాద్ తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఇలా..

మండలాలు	19
నిర్మాణ లక్ష్యం	207
పూర్తయినవి	222
ఒక్కో దానికి	36వేలు
ఖర్చుచేసిన మొత్తం	79.92లక్షలు

నీరు లేక అలంకారప్రాయంగా..

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం), రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

గ్రేడ్-I వీఆర్వోలకు ఉద్యోగోన్నతులు

కాకినాడ కలెక్టరేట్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గ్రేడ్-1 గ్రామ రెవెన్యూ అధికారులు(వీఆర్వో)గా పనిచేస్తున్న 34 మందికి రెవెన్యూశాఖలో సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతులు కల్పించారు. ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసి, శుక్రవారం నియామకపత్రాలను అందజేశారు. వీరికి ఆయా జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రచార కార్యదర్శి బాపూజీ, రామకృష్ణ, యల్లేశ్వరరావు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో గొడవ.. స్నేహితుడిపై హత్యాయత్నం

రాజానగరం: నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటూ మద్యం మత్తులో నలుగురు స్నేహితులు ఘర్షణ పడ్డారు. అందులో ఒకరిపై హత్యాయత్నం చేసిన ఘటన రాజానగరం పోలీసుస్టేషన్ పరిధిలోని కొంతమూరులో శుక్రవారం జరిగింది. కొంతమూరు భవానీపురానికి చెందిన ఆటోడ్రైవర్ మంద భరత్‌కృష్ణ తన ముగ్గురు స్నేహితులతో గురువారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు చేసుకున్నాడు. తెల్లవారుజామున నాలుగు గంటలకు భరత్‌కృష్ణ స్వల్ప గాయాలతో ఇంటికొచ్చాడు. తండ్రి రామకృష్ణ గమనించి కారణమడిగితే ప్రమాదం ఏం లేదని, చిన్న గొడవ జరిగిందని బదులిచ్చాడు. శుక్రవారం ఉదయం 6.30 గంటలకు అతని ముగ్గురు స్నేహితులు ద్విచక్రవాహనంపై భరత్‌కృష్ణ ఇంటికొచ్చారు. పని ఉందని అతనిని బయటకు తీసుకెళ్లారు. ఆపై తమ వెంట తెచ్చుకున్న చాకుతో అతని ఛాతి దిగువ భాగం, పొట్ట పైభాగంలో పొడిచి పరారయ్యారు. స్పృహ కోల్పోయిన భరత్‌కృష్ణను స్థానికులు గుర్తించి రామకృష్ణకు సమాచారం అందించారు. ఆయన వచ్చి కుమారుడిని చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. శస్త్రచికిత్స జరిగిందని, ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారని సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ తెలిపారు. దీనిపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని ఎస్సై ప్రియకుమార్ తెలిపారు.

సేద్యం కలిసిరాక.. అప్పులు తీర్చలేక

● విషం కలిపిన మద్యం తాగిన యువకుడు ● చికిత్స పొందుతూ మృతి

తాళ్లపూడి: వ్యవసాయంలో వరుస నష్టాలు రావడంతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక విషం కలిపిన మద్యం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా పోలవరం మండలం కొత్త పట్టిసీమకు చెందిన గంటా రాధాకృష్ణ(22) వ్యవసాయంలో నష్టాల కారణంగా భారీగా అప్పులు చేశాడు. వాటిని తీర్చే మార్గం లేక గత ఏడాది డిసెంబరు 31వ తేదీ సాయంత్రం ఇప్పుడే వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయటకు వచ్చాడు. తాళ్లపూడి మండలం పైడిమెట్ట ఎత్తిపోతల పథకం సమీపంలో విషం కలిపిన మద్యం తాగాడు. ఆ విషయం తన గ్రామానికి చెందిన ఒకరికి చరవాణి ద్వారా సందేశం పంపించడంతో తండ్రి శ్రీనివాసు, బంధువులు అక్కడకు చేరుకుని రాధాకృష్ణను చికిత్స నిమిత్తం తాళ్లపూడిలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్చారు. అక్కడి నుంచి పోలవరం ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. దీనిపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వేగులయ్య శుక్రవారం తెలిపారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	147-00
రిటైల్ లైవ్	174-00
డ్రెస్డ్	252-00
స్కిన్‌లెస్	287-00

నష్టాలు మిగిల్చిన పంట

● యువ కౌలు రైతు ఆత్మహత్య

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పొలం కౌలుకు తీసుకున్న ఆ యువ రైతు అప్పు చేసి పెట్టుబడి పెట్టినా దిగుబడి రాలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గుర్రంపాలెంలో చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. గుర్రంపాలేనికి చెందిన ముప్పల అప్పలరాజు (26) పొరుగు గ్రామం గొల్లలగుంటలో పది ఎకరాల పొలం కౌలుకు తీసుకుని గత రెండేళ్లుగా సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల వరి దిగుబడి సరిగా లేక నష్టం వాటిల్లింది. పెట్టుబడుల కోసం అప్పటికే రూ. 2.50లక్షలు ఆయన అప్పులు చేశారు. బాకీలు చెల్లించాలంటూ ఒత్తిడి పెరగడంతో ఇటీవల నిజామాబాద్‌లో చెరకు నరికే పనికోసం అప్పలరాజు వెళ్లాడు. వారం పాటు అక్కడ పనులు చేసి ఇంటికి వచ్చాడు. అప్పులు ఇచ్చినవారు ప్రశ్నించడం, కుటుంబ కలహాలు, తల్లిదండ్రులు మందలించడంతో గురువారం రాత్రి ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మృతదేహాన్ని కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. అప్పలరాజుకు భార్య గంగాభవానీ, ఇద్దరు కుమార్తెలు తనూజ (2), వీర వైష్ణవి (9 నెలలు) ఉన్నారు. ఆయన మృతితో వారంతా అనాథలయ్యారు.

ముప్పల అప్పలరాజు (పాతచిత్రం)

రోదిస్తున్న భార్య, పిల్లలు

రాజమహేంద్రవరం

తెదేపా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

టి.నగర్: నగర తెదేపా ఆధ్వర్యంలో భవానీ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నగరంలో ముగ్గుల పోటీలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం 1, 2, 9, 11, 50 డివిజన్లలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. 10న పుష్కరఘాట్ వద్ద జరిగే సంక్రాంతి వేడుకల్లో బహుమతులు అందిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. కాగా నగరపాలక సంస్థ ఎన్నికల విషయంపై ఆయన స్పందించారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనేదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. మేయర్ అభ్యర్థి తెదేపాకు చెందిన వారే ఉంటారన్నారు.

ఆర్ట్స్ కళాశాలకు ఐఎస్‌వో గుర్తింపు

శ్యామలా సెంటర్: రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో పునఃధ్రువీకరణ పత్రం వచ్చింది. కళాశాలలో పర్యావరణం, విద్యాసంస్థలు, సమాచార భద్రత, ఇంధనశక్తి తదితర విభాగాల్లో ఉత్తమ ప్రమాణాలకు ఐఎస్‌వో పత్రం దక్కటం గర్వకారణమని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు అన్నారు. పునఃధ్రువీకరణ ప్రక్రియలో ఈవా క్వాలిటీ సర్టిఫికేషన్ సర్వీసెస్ ఆడిటర్, కన్సల్టెంట్ శ్రీనివాస్ మద్దిపాటి సహకారం అందించారన్నారు.

ఐఎస్‌వో ధ్రువపత్రంతో ప్రిన్సిపల్ రామచంద్రరావు తదితరులు

ఐడీఏ అధ్యక్షుడిగా చరణ్‌తేజ

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాజమహేంద్రవరం శాఖ అధ్యక్షుడిగా హ్యాపీ డెంటల్ ఆసుపత్రి అధినేత డాక్టర్ జీవీ చరణ్‌తేజ ఎన్నికయ్యారు. నగరంలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఐడీఏ కార్యదర్శిగా డాక్టర్ ఎం.పవన్, కోశాధికారిగా టి.రమేష్, ఉపాధ్యక్షులుగా పి.చంద్రశేఖర్, జి.సురేంద్రనాథ్ ఇతర కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీవీఆర్ చౌదరి, దంత వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాక నేడు

టి.నగర్(రాజమహేంద్రవరం): ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు రాజమహేంద్రవరం చేరుకుంటారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో 'మహిళా విద్యావేత్తల సాధికారత వృత్తి, వ్యక్తిగత సమతుల్యత' అంశంపై జరగనున్న ఒకరోజు జాతీయ సింపోజియం కార్యక్రమంలో 12 గంటల వరకు పాల్గొంటారు. అనంతరం ర.భ.శాఖ అతిథిగృహానికి చేరుకుని పాత్రికేయుల సమావేశంలో మాట్లాడతారు. 1.30 గంటలకు కాకినాడ జిల్లాలోని పెద్దాపురం మండలం కట్టమూరుకు చేరుకుంటారు. 3.10 గంటలకు కార్యక్రమాలు ముగించుకుని తాడేపల్లికి తిరుగు ప్రయాణమవుతారు.

సూర్యనమస్కారాలతో ఆరోగ్యానికి మేలు

రాజానగరం: సూర్యనమస్కారాల సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యంతోపాటు ఆధ్యాత్మిక ప్రశాంతత చేకూరుతుందని కానవరంలోని యోగా చైతన్య సంస్థ ప్రిన్సిపల్ ఎన్.శివశంకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కానవరంలోని తమ సంస్థ ద్వారా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈనెల 19 నుంచి ఫిబ్రవరి 17 వరకు ఉదయం ఆరు నుంచి ఏడు గంటల వరకు సూర్యనమస్కారాల శిక్షణా ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు 7382308440 నంబరులో సంప్రదించాలన్నారు.

హుకుంపేట, పిడింగొయ్యి గ్రామాలకు కొత్త కార్యదర్శులు

బొమ్మూరు(హుకుంపేట): రాజమహేంద్రవరం గ్రామీణంలో హుకుంపేట, పిడింగొయ్యి గ్రామాలకు గ్రేడ్-1 కార్యదర్శులు రాబోతున్నారు. కూటమి ప్రభుత్వం గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1కు ప్రమోషన్లు కల్పించడంతో కాకినాడ జిల్లా నుంచి వి.శ్రీదేవి హుకుంపేట పంచాయతీకి, పిడింగొయ్యి పంచాయతీకి ఎస్.నాగవేణి బాధ్యతలు స్వీకరిస్తారని ఎంపీడీవో తెలిపారు.

నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ముఖాముఖి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేపడుతున్నట్లు **అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్** తెలిపారు. అఖండ గోదావరి తీరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. రానున్న పుష్కరాల నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన పనులు చేడుతున్నామన్నారు. పచ్చదనం, పారిశుద్ధ్యంకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రానున్న పుష్కరాల నేపథ్యంలో పనుల ప్రణాళికపై న్యూస్‌టుడేతో మాట్లాడారు.

మౌలిక వసతుల కల్పనపై దృష్టి

కొత్త ఏడాదిలో నగరంలో మౌలిక వసతుల కల్పనకు సుమారు రూ 200 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించాం. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. ప్రధానంగా ముంపు నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. కాలువల విస్తరణ, రోడ్ల అభివృద్ధికి కేటాయించిన నిధులు ఖర్చుచేస్తాం. కోటిపల్లి బస్టాండ్, ఆల్కట్‌గార్డెన్స్, ఆర్యాపురం, తుమ్మలావ, హైటెక్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ముంపు సమస్య పరిష్కరించేందుకు కాలువల విస్తరణ పనులు చేపట్టాం.

ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్య

నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ఇప్పటికే పోలీసులు, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సర్వే చేసి ప్రణాళిక సిద్ధం చేశాం. ముఖ్యంగా రోడ్ల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని ప్రాథమికంగా గుర్తించాం. ముందు వాటిపై దృష్టి పెట్టి అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్రధాన రహదారులను గుర్తించి, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక జోన్‌లు ఏర్పాటు చేస్తాం.

ఉద్యానవనాల ఆధునికీకరణకు కృషి

పార్కుల్లో పచ్చదనం పెంచడం, చిన్నారులకు ఆట వస్తువుల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం. 24 పార్కులను గుర్తించి పచ్చదనం మెరుగుపర్చడంతోపాటు, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం. కాతేరు వద్ద అదనంగా మరో ఎస్‌టీపీ (మురుగుశుద్ధి కేంద్రం)కు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. ఆవ ఛానల్ వద్ద 50 ఎంఎల్‌డీ ఎస్‌టీపీ పనులు జరుగుతున్నాయి.

నేరాల నియంత్రణకు చర్యలు

అధికారం చేపట్టగానే బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లపై ఉక్కుపాదం మోపే విధంగా పోలీసులకు ఆదేశాలు జారీ చేశాం. ఆయా డివిజన్లలో సమావేశాలు ఏర్పాటు చేసి మహిళలకు అవగాహన కల్పిస్తున్నాం. ఎక్కడ ఎటువంటి అల్లర్లు జరిగినా వెంటనే ఫోన్ చేయవచ్చు. లేదా పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చు.

గోధుమ పిండి పంపిణీ ప్రారంభం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం అర్బన్‌లో ప్రస్తుత నెల నుంచి చౌకధర దుకాణాల ద్వారా ప్రతి రైస్ కార్డుకు కేజీ చొప్పున గోధుమ పిండిని రూ.20కి అందిస్తున్నట్లు జేసీ మేఘాస్వరూప్ తెలిపారు. శుక్రవారం నగరంలోని 23వ డివిజన్ పరిధిలోని చందాసత్రం సచివాలయం సమీపంలోని రేషన్ దుకాణం వద్ద గోధుమ పిండి పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. నగరంలో 105 చౌకధర దుకాణాలు, 83,482 రైస్ కార్డులు ఉన్నాయన్నారు. డీఎస్‌వో పార్వతి, అర్బన్ తహసీల్దారు పాపారావు, రేషన్ డీలర్ సూరిబాబు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గోధుమ పిండి ప్యాకెట్ అందిస్తున్న జేసీ మేఘాస్వరూప్

పర్యావరణాన్ని కాపాడాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పర్యావరణాన్ని పరిరక్షించాలని.. కాలుష్యాన్ని తగ్గించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి తెలిపారు. రాజమహేంద్రవరంలోని ఏపీ పేపరుమిల్లులో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ చట్టం-1986పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎలాంటి న్యాయ సమస్యలు ఎదురైనా డీఎల్‌ఎస్‌ఏను సంప్రదించాలన్నారు. ఏపీ పేపరుమిల్లు యాజమాన్యం, ఉద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి

పాసుపుస్తకాల పంపిణీ వేగవంతానికి చర్యలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఏపీ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి కలెక్టర్, జేసీ మేఘాస్వరూప్ ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. డీఆర్వో సీతారామమూర్తి, ఆర్డీవోలు కృష్ణనాయక్, రాణిసుస్మిత, ఇరిగేషన్ డీడీవో వీరాదేవి, సీపీవో అప్పలకొండ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్ కీర్తి చేకూరి, జేసీ, ఇతర అధికారులు

పాఠశాలకు సామగ్రి అందజేత

రాజమహేంద్రవరం సాంస్కృతికం: గౌతమ్ హాల్ రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవాసంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆనంద్ నగర్ మున్సిపల్ ప్రైమరీ పాఠశాలకు రూ.63 వేల విలువైన వస్తువులు అందించామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం విద్యార్థులకు అవసరమైన ఆయుధ బరన్ ర్యాక్స్, ఆరు సీలింగ్ ఫ్యాన్లు, కంప్యూటర్, ప్రింటర్‌లను స్కూల్ ఇన్‌ఛార్జ్ పి.నరేష్‌కుమార్, శ్రీనుకు అందజేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు యయ్యప్ప మురళీధర్, గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్‌గుప్త, సహాయ కార్యదర్శి దేవత సుధాకర్, డైరెక్టర్లు లక్ష్మీరావు వీరభద్రరావు, మండలి వెంకటరావు, శ్రీహరి సీతారామాంజనేయులు పాల్గొన్నారు.

సంప్రదాయ కళలు దేశ సంస్కృతికి గర్వకారణం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: భారతీయ సంప్రదాయ కళలు దేశ సంస్కృతికి గర్వకారణమని ప్రభుత్వ సంగీత విద్యాలయం, పద్మశ్రీ అన్నవరపు రామస్వామి అన్నారు. రాజమహేంద్రవరం విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల స్వర్ణోత్సవ ఆనందోత్సవం ద్వితీయ రోజు శుక్రవారం ఉదయం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి, ప్రస్తుత, పూర్వ విద్యార్థుల సంయుక్త నిర్వహణలో మొదలైన స్వర్ణోత్సవంలో ఆయన మాట్లాడుతూ ఎందరో సంగీత, వాయిద్య, నృత్య కళాకారుల నిలయంగా గోదావరి తీరంలో పాఠశాల నిలిచిందన్నారు. ఇక్కడ చదువుకున్న వేలాదిమంది విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా కళాకారులుగా తరిస్తున్నారన్నారు. అంతకు ముందు సంగీత పాఠశాల నుంచి ఆనందోత్సవం వరకు విద్యార్థులు, పాఠశాల సిబ్బంది నగర సంకీర్తనతో చేరుకున్నారు. వేదికపై నాదస్వర కచేరీ, ప్రార్థనా గీతాలతో సంబరాలు ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాసశర్మ నిర్వహణలో జరిగిన వేడుకలో రామస్వామికి నార్ని కేదారేశ్వరుడు పురస్కారంతో సత్కరించారు. అనంతరం వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న కళాకారులను రామస్వామి చేతుల మీదుగా సత్కరించారు.

చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

పద్మశ్రీ అన్నవరపు రామస్వామికి నార్ని కేదారేశ్వరుడు పురస్కారం అందజేత

రోడ్డు భద్రత మాసోత్సవాలకు వాలంటీర్ల ఎంపిక

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): రోడ్డు భద్రత మాసోత్సవాలు-2026 కార్యక్రమంలో భాగంగా సేవలందించేందుకు 25 మంది వాలంటీర్లను ఎంపిక చేసినట్లు జిల్లా రవాణాశాఖ అధికారి ఆర్.సురేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆదిత్య కళాశాలలో సందర్భంగా వాలంటీర్లుగా ఎంపిక చేసి వారికి రోడ్డు భద్రత మాసం అజెండా, లక్ష్యాలు, ఉద్దేశాలపై అవగాహన కల్పించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సీహెచ్ సంపత్‌కుమార్, ఎం.రవికుమార్, పీవీవీ సాయికుమార్, జి.ప్రణీత్‌కుమార్, బి.ఉమామహేశ్వరరావు, కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లుగా ఎంపిక చేసిన విద్యార్థులతో రవాణాశాఖ అధికారులు

పుష్కరాల పనులపై సమీక్ష

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాల నాటికి నగరంలో మౌలిక వసతులు మెరుగుపర్చాలని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, కాలువలు, వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, పుష్కర శిబిరాలపై నివేదిక అందజేయాలన్నారు. అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, ఎస్ఈ రీటా, ఎంహెచ్‌ఓ వినూత్న, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ● నగరంలో కంబాలచెరువు పార్కును కమిషనర్ రాహుల్ మీనా సందర్శించారు. పార్కులో పర్యాటకులు మరింత ఆకర్షించే విధంగా చేపట్టాల్సిన పనులపై ఆదేశాలు జారీ చేశారు.

సమీక్షలో పాల్గొన్న కమిషనర్ రాహుల్ మీనా

అక్రమ నిర్మాణాల కూల్చివేత

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అనధికార నిర్మాణాలపై నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. శుక్రవారం 8వ డివిజన్ ఏవీ అప్పారావు రోడ్డు రామాలయం జంక్షన్ సమీపంలో నిబంధనలు పాటించని భవనం నాలుగో అంతస్తు సెంట్రింగ్‌ను కూల్చివేసింది. అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు బీపీఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు.

సెంట్రింగ్ కూల్చివేస్తున్న సిబ్బంది

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

టి.నగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఫీడర్ల మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 3న పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నక్కపల్లి శామ్యూల్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నగరంలో కేవీఆర్ స్వామి రోడ్డు, మేదర పేట, గొల్ల మారెమ్మటెంపుల్ వీధి, బెస్తవీధి, గంటాలమ్మ గుడి వీధి, సౌభాగ్య ఆప్టికల్స్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తామన్నారు. క్వారీ ప్రాంతం, ఆదర్శనగర్, కోలమూరు, కొంతమూరు, కళ్యాణ్‌నగర్‌తోపాటు, ప్రగతి మార్గ్, షిరిడిసాయి మార్గ్, జేఎన్ రోడ్డు, ఏకేసీ కళాశాల, శ్రీనివాసనగర్, వికాస నగర్, సాయి నగర్, ఏవీ అప్పారావు రోడ్డు, తిలక్ రోడ్డు, వీఎల్‌పురం, కోదండ రామాలయం ప్రాంతాల్లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకూ సరఫరా ఉండదన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నగరంలోని తాడితోట గుర్తుతెలియని వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడికి సుమారు 50 ఏళ్ల వయసు ఉంటుందని పోలీసులు తెలిపారు. వీఆర్‌వో ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీలో భద్రపరిచినట్లు వివరించారు.

పొంచి ఉన్న ప్రమాదం

రాజమహేంద్రవరం నగరంలోని నందంగనిరాజు జంక్షన్ నుంచి తితిదే కల్యాణ మండపానికి వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. భారీ వాహనాలు వెళ్తున్న సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించాలని కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, కోటగుమ్మం

మార్గం..అధ్వానం

పట్టణంలో అతి ముఖ్యమైన జనావాస ప్రాంతాల్లో ఒకటి తుమ్మలావ. సాంబశివరావుపేటలోని వీధుల్లో రోడ్లు గుంతలతో అధ్వానంగా ఉన్నాయి. మూడేళ్ల కిందట మంచినీటి పైపులైన్ పనులకు రోడ్డు తవ్వి వదిలేశారు. వర్షం వస్తే ఈ ప్రాంతం నీట మునుగుతుంది.

\- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ప్రకటన

నా క్లయింట్ అయిన తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి శ్యామలా నగర్, శ్రీ ధనలక్ష్మి స్ట్రీట్, డోరు నెం 78-15-20 రు రాజమండ్రి కాపురస్తులు యేరుకొండ లేటు రామారావు గారి కుమారులు (1) యేరుకొండ వెంకటేశ్వర వరప్రసాద్ (2) యేరుకొండ దుర్గా ప్రసాద్, యేరుకొండ వనమయ్య గారి కుమారులు (3) యేరుకొండ సూర్యనారాయణ (4) యేరుకొండ కృష్ణ మూర్తి గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

యేరుకొండ వనమయ్య గారి కుమారులు (1) యేరుకొండ రామారావు (2) యేరుకొండ సూర్యనారాయణ (3) యేరుకొండ కృష్ణ మూర్తి గార్లు ముగ్గురు కలసి ది 25-04-2002 సంరం తేదిన AMG India International, చిలకలూరిపేట తరుపున ది.20-08-2001 తేదీ గల Resolution ప్రకారం అధికారం గల Founder & President అయిన సురాల గాబ్రియేల్ గారి కుమారుడు జాన్ డేవిడ్ మరియు Director అరుణ కుమార్ K మహంతి S/o ఆల్ ఫ్రైడ్ గారి వద్ద నుండి క్రయం పొంది రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 5188/2002 (21-10-2002) రుగా రిజిస్ట్రీ కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా వారికి దఖలు పడిన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన రి స నెం.401/3 రు దాఖలా య. 4.00 ట్లు భూమిలో ఆగ్నేయం వైపున చేర్చి య.1.50ట్లు భూమి వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవిస్తూ ఉండగా సదరు యేరుకొండ రామారావు గారు వారి జీవిత కాలంలో అనగా ది.19-07-1999 సంరం తేదిన వీలునామా వ్రాయించి రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 3వ పుస్తకం నెం 212/1999 రుగా రిజిస్ట్రీ చేయించిన విలునామాకు అనుబంధముగా ది.30-01-2003 సంరం తేదిన కోడిశిల్ వ్రాయించి వారు ది.23-03-2003 తేదీన కాలం చేయగా, వారి వాటా ఆస్తి వారి కుమారులైన (1) యేరుకొండ వెంకటేశ్వర వరప్రసాద్ (2) యేరుకొండ దుర్గాప్రసాద్ గార్లకు దఖలు పడిన దర్మిలా యేరుకొండ లేటు రామారావు గారి కుమారులు (1) యేరుకొండ వెంకటేశ్వర వరప్రసాద్ (2) యేరుకొండ దుర్గాప్రసాద్, యేరుకొండ వనమయ్య గారి కుమారులు (3) యేరుకొండ సూర్యనారాయణ (4) యేరుకొండ కృష్ణమూర్తి నలుగురు కలసి (1) యేరుకొండ శ్యామ సుందరరావు (2) యేరుకొండ రాజారావు (3) యేరుకొండ ప్రభాకరరావు గారి కుమారుడు యేరుకొండ శివరామ కుమార్ గార్లతో రోడ్డు ఏర్పాటు నిమిత్తం ది.19-02-2016 సంరం తేదీన దస్తావేజు నెం.997/2016రుగా వ్రాయించుకొన్న ఫిరాయింపు దస్తావేజు రీత్యా మరియు ది.24-12-2018 సంరం తేదీన దస్తావేజు నెం.12678/2018 రుగా వ్రాయించుకొన్న ఫిరాయింపు దస్తావేజు నా క్లయింట్ దఖలు పడి ఆనాటి నుండి నేటి వరకు సదరు ఆస్తిని నా క్లయింట్ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు జరుగుచున్న ఆస్తియై యున్నది.

అయితే సదరు దస్తావేజులు గురించి గానీ పైన తెలిపిన ఆస్తి గురించి గానీ ఎవ్వరికైనా ఎట్టి తనఖాలు, చార్జులు గాని, ఏవిధమైన అభ్యంతరములు, హక్కులు, ఆక్షేపణలు గానీ వున్న ఎడల ఈ ప్రకటన తేదీ నుండి పది (10) రోజులలోగా నాకు గానీ నా క్లయింటుకు గానీ లిఖిత పూర్వకముగా తెలియజేయవలెను. తదుపరి వచ్చు CLAIMS మమ్మలిని బైండ్ చేయవు అని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

రాజమహేంద్రవరం,
ది. 02-01-2026.

పుత్రేవు ఉపేంద్ర కుమార్, అడ్వకేట్
రాజమహేంద్రవరం, సెల్ నెం 8330983308

అడుసుమిల్లి రమేష్ నందరాడ | అడుసుమిల్లి రామప్రభు నందరాడ
మార్ని రాము దోసకాయలపల్లి | గోలి రాజుచౌదరి నందరాడ PACS ఛైర్‌పర్సన్
అడుసుమిల్లి సాయిరామ్ | అడుసుమిల్లి ఉదయ్ వెంకటగిరి Ex. PACS అధ్యక్షులు, నందరాడ
అడుసుమిల్లి ప్రసాద్‌చౌదరి నందరాడ | అడుసుమిల్లి లయన్ బాబుసార్ నందరాడ
అడుసుమిల్లి సర్వేశ్వరరావు నందరాడ | కొయ్యలమూడి వెంకన్నదొర పుష్కర కాలువ ప్రెసిడెంట్
అడుసుమిల్లి శ్రీనివాస్ (రామమోహన్‌రావు) | అడుసుమిల్లి వెంకన్న దొర (బుల్లిదొర)
అడుసుమిల్లి శ్రీనివాసు (విశ్వనాథం) నందరాడ | అడుసుమిల్లి శ్రీనివాసరావు (వీరభద్రం), నందరాడ
శైలజ ఫుడ్ & ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మురారి | యెలూరి రాధాకృష్ణ వడిశలేరు
చాపర్ల గోపాల మురళీకృష్ణ, హైదరాబాద్
మద్దిరెడ్డి గంగారావు, Ex. సర్పంచ్, పుణ్యక్షేత్రం
దేవరపల్లి వెంకటేశ్వరరావు, రాజమండ్రి
బొల్లిన శేఖర్‌బాబు, నందరాడ, బొల్లిన శరత్‌బాబు, నందరాడ
నెక్కంటి వెంకటరామకృష్ణ, దోసకాయలపల్లి
మీనవల్లి రమేష్, B.Com., B.L., రాజమండ్రి
బొల్లిన ప్రభాకరరావు డైరెక్టర్ ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, వైజాగ్ | బొల్లిన కృష్ణస్వరూప్ డైరెక్టర్: కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, వైజాగ్

మార్ని ప్రసాద్, రాజమండ్రి
పసుపులేటి కృష్ణ, రాజమండ్రి
సూరాబత్తుల శ్రీకృష్ణ, రాజమండ్రి సూరాబత్తుల వెంచర్స్ LLP
కాజ బలరామప్రసాద్ లక్ష్మీశారద హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్
M.రత్నాజీ, తణుకు
జాస్తి బాపయ్య చౌదరి రాజమండ్రి
జాస్తి రామప్రసాద్ (రాంబాబు) రాజమండ్రి
జాస్తి ఉమామహేశ్వరరావు (బుజ్జిబాబు) రాజమండ్రి
చిట్టూరి రమేష్, కాటవరం
చిట్టూరి సూరిబాబు, రాజమండ్రి
పరిమి శ్రీనివాస్ (వాసు) తెలుగుదేశం పార్టీ నాయకులు, రాజమండ్రి
కోడూరి నరశింహారావు అడ్వకేట్, కొవ్వూరు
G.సూర్యనారాయణ (కళింగ) Ex. కార్పొరేటర్, రాజమండ్రి
VSN చౌదరి, దంగేరు
అల్లూరి రామచంద్రప్రసాద్ తణుకు

(c) eenadu

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

గోకవరం : మండపేటకు చెందిన మదర్‌థెరిస్సా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన పోటీల్లో గుమ్మళ్లదొడ్డి జడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. చిత్రలేఖనంలో ఏడుగురు, నృత్యంలో ముగ్గురు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రలేఖన ఉపాధ్యాయురాలు డీవీవీ శ్రీదేవితో పాటు విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు కె.లక్ష్మీకాంతం, ఎస్ఎంసీ ఛైర్మన్ పి.సురేష్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 95333 66637

వీధి దీపాలు వెలుగుతున్నాయి

సమస్య: బొమ్మూరు కృష్ణానగర్ మూడో వీధిలో వీధి దీపాలు పని చేయడం లేదు. రాత్రిళ్లు స్థానికులు చీకటి వల్ల ఇబ్బందులు పడుతున్నారు.

స్పందనకు వందనం

పరిష్కారం: సమస్యను గ్రామకార్యదర్శి కాశీ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా ఆయన స్పందించి కొత్త వీధి దీపాలు అమర్చారు.

– న్యూస్‌టుడే, బొమ్మూరు

వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తప్పులు సరిదిద్ది.. ప్రయోజనాలు చేకూర్చి..

రాజానగరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాల లబ్ధి ఎంపికలో వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్ల కారణంగా నేటికీ ఎదురు అవుతున్నాయి. వైకాపా హయాంలో కుటుంబ గణన చేసి మ్యాపింగ్ చేశారు. అప్పట్లో గ్రామ, వార్డు వాలంటీర్ల భాగస్వామ్యంతో హడావుడిగా చేయడంతో కొన్ని పొరపాట్లు జరిగాయి. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని సరిచేయడానికి తాజాగా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొచ్చింది. దీని కోసం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యుఎఫ్ఎస్-2025)కు శ్రీకారం చుట్టింది. రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణం నియోజకవర్గాల పరిధిలో 93 గ్రామ పంచాయతీలలో మూడురోజుల క్రితం యుఎఫ్ఎస్ సర్వే ప్రారంభించారు. అందులో భాగంగా అన్ని గ్రామ, వార్డు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు ఆయా మండల కార్యాలయాల్లో ఇప్పటికే శిక్షణ ఇచ్చారు.

రాజానగరంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేస్తున్న సచివాలయ ఉద్యోగి

ఏం చేస్తారంటే..

● ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ● మృతిచెందినా, శాశ్వత వలస వెళ్లిన వారి పేర్లను తొలగిస్తారు. ● యుఎఫ్ఎస్ సర్వేకు సంబంధించిన యాప్‌లో వ్యక్తిగత, కుటుంబ స్థాయి వివరాలు నమోదు చేస్తారు. ● వ్యక్తిగత ఆధార్, పేరు, జనన తేదీ, చరవాణి నంబరు, ఉమ్మడి కుటుంబస్థాయిలో వివాహ స్థితి, తండ్రి, భర్త పేరు, వారి ఆధార నెంబర్లు, కులం, మతం, విద్యార్హత, నమోదు చేయనున్నారు. ● ఉపాధి, ఆదాయం, ఇల్లు, తాగునీరు, మరుగుదొడ్డి, అంతర్జాలం, ఎల్‌పీజీ కనెక్షన్లు, వాహనాలు, ఆస్తుల వివరాలు నమోదు చేస్తారు.

ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు..

ప్రభుత్వం లబ్ధిదారులకు అందించే సంక్షేమ పథకాలు వివిధ శాఖల ద్వారా అమలు అవుతున్నాయి. ఫించన్లు, పీఎం కిసాన్-అన్నదాత, సుఖీభవ, తల్లికి వందనం, ఆటోడ్రైవర్ల సేవలో, మత్స్యకార భృతి తదితర పథకాలు వేర్వేరు శాఖల పరిధిలో అమలు చేస్తున్నారు. వీటిని క్రోడీకరించి లబ్ధిదారులకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందించనున్నారు. ఆ వివరాల ఆధారంగా వారికి ఏయే పథకాలు అందించాలో ప్రణాళికలు రూపొందించనున్నారు.

ఘనంగా సావిత్రిబాయి ఫులె జయంతి

కడియం, న్యూస్‌టుడే: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి ఫులె చేసిన కృషి అజరామరమని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు కొనియాడారు. కడియం జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల శాఖ మహిళా ఉపాధ్యక్షురాలు బ్యూలా రత్నం మాట్లాడుతూ దేశంలో బాలికలతో పాటు మహిళా విద్యకు ప్రాధాన్యత తెచ్చిన ఘనత ఆమెకే సొంతమని అన్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. అనంతరం చిన్నారుల వేషధారణలు అలరించాయి. యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు వి.శాస్త్రీ, బి.అబ్బాయి, అనిత, గండి స్వామి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

రాజానగరం: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్).. అనారోగ్యంతో ఉన్న నిరుపేదల పాలిట సంజీవని అని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ సమన్వయకర్త బత్తుల వెంకటలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురై చికిత్స పొందిన నిరుపేదలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. శ్రీరాంపురంలో సంగుల సుబ్బారావుకు రూ.40 వేలు, ఆదిమూలం అర్జున్ రూ.65 వేలు, భూపాలపట్నంలో పి.వెంకటేశులకు రూ.10 వేలు, కురుమళ్ల సుబ్బాయమ్మకు రూ.20,227, మల్లంపూడిలో పడాల గంగాభవానికి రూ.1,64,061, అనదాసు పార్వతికి రూ.25 వేలు, గోపిశెట్టి వెంకట్రావుకు రూ.25 వేలు, పాండా ప్రసాద్‌కు రూ.38,732, తోకాడ పి.మణికంఠేశ్వరికి రూ.23,400, పల్లకడియంలో టేకుమూడి సుబ్బారావుకు రూ.25 వేలు, వెలుగుబందలో కూటి సత్యవతికి రూ.23,920, తూము దేవికి రూ.23,920, లాలాచెరువు హౌసింగ్‌బోర్డుకాలనీ మహ్మద్ ఇబ్రహీంకు రూ.85 వేలు చెక్కులను పంపిణీ చేసారు. శ్రీకృష్ణపట్నం సర్పంచి కిమిడి శ్రీరామ్, భూపాలపట్నం సొసైటీ పర్సన్ ఇన్‌ఛార్జి మద్దిరెడ్డి బాబులు, పేపకాయల శ్రీరామచంద్రరావు నాయకులు పాల్గొన్నారు.

వెలుగుబందలో లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న వెంకటలక్ష్మి

రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ

బొమ్మూరు(రాజవోలు), న్యూస్‌టుడే: రైతులకు మరింత మెరుగైన సేవలందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజవోలులో శుక్రవారం రైతులకు మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుందన్నారు. భూ యజమాని హక్కులు సరిగా నిర్ధారించకపోవడం వల్ల గ్రామాల్లో తగాదాలు జరుగుతున్నాయని చెప్పారు. అధునాతన యంత్రాలతో సర్వే చేసి ప్రతి రైతుకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తారన్నారు. గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మలతో భూ హక్కు లేకుండా చట్టాన్ని చేశారని గుర్తు చేశారు. కొత్తగా ఇచ్చిన పుస్తకాల్లో రాజముద్ర, రైతు ఫొటోతోపాటు భూమి వివరాలు ఉంటాయన్నారు. రాజవోలు, హుకుంపేట, బొమ్మూరులో 1086 పాస్ పుస్తకాలకుగాను 763 వచ్చాయని, మార్పులు సరిచేసి అధికారులు రైతులకు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మార్ని వాసుదేవరావు, మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, నిమ్మలపూడి రామకృష్ణ, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రాజానగరం: కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి, వారి అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలను అందిస్తుందని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. మండలంలోని సీతారాంపురం, నరేంద్రపురం, కోరుకొండ మండల గాడాల తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను భూ యజమానులకు ఎమ్మెల్యే బత్తుల అందజేశారు. తహసీల్దారు జి.ఎ.ఎల్.ఎస్.దేవి, డీటీ రాజు, కూటమి పార్టీల నాయకులు అడపా శ్రీనివాస్, మేడిశెట్టి శివరాం, నాతిపాం జాన్, చిట్టిప్రోలు పద్దరాజు, సాగర్, సర్పంచ్ తంగెళ్ల ముసలయ్య, వడ్డి చిన్న, ప్రగడ నాగు, చిట్టిప్రోలు సత్తిబాబు, గట్టి రాంబాబు, ఆళ్ల శివనాగరాజు, కర్రి నరేష్, సుంకర అరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండ: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. గాడాలలో శుక్రవారం జరిగిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ సుస్వాగతం తదితర రెవెన్యూ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతుకు పాస్‌పుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

గాడాలలో పాసుపుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

హుకుంపేట, పిడింగొయ్యి గ్రామాలకు కొత్త కార్యదర్శులు

బొమ్మూరు(హుకుంపేట), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణంలో హుకుంపేట, పిడింగొయ్యి గ్రామాలకు గ్రేడ్-1 కార్యదర్శులు రాబోతున్నారు. గత కొన్నేళ్లుగా హుకుంపేట పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి పాలనలో కొనసాగుతోంది. బొమ్మూరు, హుకుంపేటలకు ఒకరే కార్యదర్శి ఉండటంతో పరిపాలన పరంగా సమస్య ఎదురవుతోంది. అధికారులు సైతం ఈ విషయంలో ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడింది. తాజాగా కూటమి ప్రభుత్వం గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1కు ప్రమోషన్లు కల్పించడంతో కాకినాడ జిల్లా నుంచి వి.శ్రీదేవి హుకుంపేట పంచాయతీకి, పిడింగొయ్యి పంచాయతీకి ఎస్.నాగవేణి బాధ్యతలు స్వీకరిస్తారని ఎంపీడీవో తెలిపారు.

బ్రిడ్జి కోర్సు కోసం దరఖాస్తుల ఆహ్వానం

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో నేరుగా రెండో సంవత్సరంలో ప్రవేశానికి (లేటరల్ ఎంట్రీ) అవసరమైన అర్హత పరీక్షను ఎస్బీటీఈటీ వారు నిర్వహిస్తున్న నేపథ్యంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటీఐలో బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఐటీఐలో ఏదైనా రెండు సంవత్సరాల కోర్సును పూర్తి చేసి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులుగా పరిగణించబడతారని అన్నారు. ఈ కోర్సులో అభ్యర్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సంబంధిత ల్యాబ్ ప్రాక్టికల్స్ ఈ నెల 5 నుంచి ఫిబ్రవరి 4వ తేది వరకు ఉచిత శిక్షణ ఇస్తారని అన్నారు. బ్రిడ్జి కోర్సు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు అన్ని సర్టిఫికెట్లు, ఆధార్ జిరాక్స్ కాపీలు, పాస్ పోర్టుసైజు ఫొటోతో ఐటీఐ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ టి.గణేష్

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ధవళేశ్వరం బస్టాండ్ సెంటర్లో లక్ష్మీ గణపతి ఆటో వెల్ఫేర్ అసోసియేషన్‌లోని ఆటో డ్రైవర్లకు, సీఐ టి.గణేష్ శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లైసెన్స్, ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు ఆటోలు ఇవ్వవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. రాత్రి సమయంలో తిరిగే ఆటోలకు పోలీస్ స్టేషన్ నుంచి పాసులు తీసుకోవాలని అన్నారు.

CHANGE OF NAME

I, COMMURI SANDHYA RANI, W/o. Commuri Naga Rama Krishna Rao, Resident of D.No. 11-93, Aditya Nagar, Morampudi Junction, Rajahmundry- 533107. Have Changed my name from COMMURI SANDHYA RANI (Old Name) to SATYAVOLU SANDHYA RANI (New Name). Hereafter my name is known as SATYAVOLU SANDHYA RANI.

ఐడీఏ అధ్యక్షుడిగా చరణ్‌తేజ

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాజమహేంద్రవరం శాఖ అధ్యక్షుడిగా హ్యాపీ డెంటల్ ఆసుపత్రి అధినేత డాక్టర్ జీవీ చరణ్‌తేజ ఎన్నికయ్యారు. నగరంలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఐడీఏ కార్యదర్శిగా డాక్టర్ ఎం.పవన్, కోశాధికారిగా టి.రమేష్, ఉపాధ్యక్షులుగా పి.చంద్రశేఖర్, జి.సురేంద్రనాథ్ ఇతర కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీవీఆర్ చౌదరి, దంత వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

సూర్యనమస్కారాలతో ఆరోగ్యానికి మేలు

రాజానగరం : సూర్యనమస్కారాల సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక ప్రశాంతత చేకూరుతుందని కానవరంలోని యోగా చైతన్య సంస్థ ప్రిన్సిపల్ ఎన్.శివశంకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కానవరంలోని తమ సంస్థ ద్వారా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈనెల 19 నుంచి ఫిబ్రవరి 17 వరకు ఉదయం ఆరు నుంచి ఏడు గంటల వరకు సూర్యనమస్కారాల శిక్షణా ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు 7382308440 నంబరులో సంప్రదించాలన్నారు.

కాలువగట్లపై చెట్ల నరికివేత

కడియం, న్యూస్‌టుడే : కడియం నుంచి వేమగిరి వెళ్లే రహదారిలో కాలువగట్టుపై ఉన్న చెట్టును అటవీశాఖ అనుమతులు లేకుండానే తొలగించారు. రేవు అభివృద్ధిలో భాగంగా తొలగించామని కొందరు స్థానికులు వివరించారు. పచ్చని చెట్లను తొలగించడం భావ్యం కాదని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో రమేశ్‌ను వివరణ కోరగా సంబంధిత పంచాయతీ సిబ్బందిపై విచారణ చేపడతామని బదులిచ్చారు.

శ్రద్ధాంజలి

అందరినీ చిరునవ్వుతో పలకరించే మంచి మనుషులు, మా ఆత్మీయులు శ్రీ పాటంశెట్టి రామారావు - శ్రీమతి వెంకటలక్ష్మి పుణ్యదంపతుల మరణానికి చింతిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..

రవీంద్ర నర్సరీ అండ్ ఫామ్

ప్రొ: పాటంశెట్టి రవీంద్ర, [illegible]

బుర్రిలంక, సెల్: 90307 64495, 96521 03915

శ్రద్ధాంజలి

సుప్రియ నర్సరీ

ప్రొ: నాగిరెడ్డి వీర గోవిందరాజు

బుర్రిలంక, సెల్: 98489 04212, 90638 01999

శ్రద్ధాంజలి

పుల్లా రామారావు

జనసేన నాయకులు

మాజీ సర్పంచ్, కడియపులంక, 9399993679

పుణ్యదంపతులకు అశ్రునివాళి

శ్రీ పాటంశెట్టి రామారావు గారు మరణం: 15-12-2025

శ్రీమతి పాటంశెట్టి వెంకటలక్ష్మి గారు మరణం: 23-12-2025

బుర్రిలంక, కడియం మండలం

ప్రొ: శివరామ నర్సరీ & ఫ్లవర్ మర్చంట్స్

మంచితనానికి మారురూపంగా నిలిచి, ప్రేమ, ఆప్యాయతానురాగాలు పంచిన పుణ్యదంపతులు మాతో గడిపిన జ్ఞాపకాలు, మధురస్మృతులు ఎల్లప్పుడూ మా మదిలో పదిలంగానే ఉంటాయి. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుటుంబసభ్యులు

పెద్దకర్మ: ది. 3-1-2026 శనివారం, కడియం మండలం, బుర్రిలంక గ్రామంలో మా స్వగృహం నందు జరుపబడును.

Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా

ROSARB - రాజమండ్రి
5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102.

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం-IV-A (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

[illegible]

ఈ-వేలం తేదీ & సమయం: 04-02-2026 ఉ. 02:00 గం.ల నుండి సా. 06.00 గం. వరకు

రూ.9,32,012.13; రూ.19,00,000/-; రూ.1,90,000/-; రూ.10,000/-

[illegible]

తేదీ: 02-01-2026, ప్రదేశం: రాజమండ్రి

సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

అడుసుమిల్లి రమేష్ నందరాడ
అడుసుమిల్లి రామప్రభు నందరాడ
మార్ని రాము దోసకాయలపల్లి
గోలి రాజుచౌదరి నందరాడ PACS ఛైర్‌పర్సన్
అడుసుమిల్లి సాయిరామ్
అడుసుమిల్లి ఉదయ్ వెంకటగిరి Ex. PACS అధ్యక్షులు, నందరాడ
అడుసుమిల్లి ప్రసాద్‌చౌదరి నందరాడ
అడుసుమిల్లి లయన్ బాబుసార్ నందరాడ
అడుసుమిల్లి సర్వేశ్వరరావు నందరాడ
కొయ్యలమూడి వెంకన్నదొర పుష్కర కాలువ ప్రెసిడెంట్
అడుసుమిల్లి శ్రీనివాస్ (రామమోహన్‌రావు)
అడుసుమిల్లి వెంకన్న దొర (బుల్లిదొర)
అడుసుమిల్లి శ్రీనివాసు (విశ్వనాథం) నందరాడ
అడుసుమిల్లి శ్రీనివాసరావు (వీరభద్రం), నందరాడ
శైలజ ఫుడ్ & ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మురారి
యెలూరి రాధాకృష్ణ వడిశలేరు
చాపర్ల గోపాల మురళీకృష్ణ, హైదరాబాద్
మద్దిరెడ్డి గంగారావు, Ex. సర్పంచ్, పుణ్యక్షేత్రం
దేవరపల్లి వెంకటేశ్వరరావు, రాజమండ్రి
బొల్లిన శేఖర్‌బాబు, నందరాడ, బొల్లిన శరత్‌బాబు, నందరాడ
నెక్కంటి వెంకటరామకృష్ణ, దోసకాయలపల్లి
మీనవల్లి రమేష్, B.Com., B.L., రాజమండ్రి
బొల్లిన ప్రభాకరరావు డైరెక్టర్ ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, వైజాగ్
బొల్లిన కృష్ణస్వరూప్ డైరెక్టర్: కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, వైజాగ్

మార్ని ప్రసాద్, రాజమండ్రి
పసుపులేటి కృష్ణ, రాజమండ్రి
సూరాబత్తుల శ్రీకృష్ణ, రాజమండ్రి సూరాబత్తుల వెంచర్స్ LLP
కాజ బలరామప్రసాద్ లక్ష్మీశారద హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్
M.రత్నాజీ, తణుకు
జాస్తి బాపయ్య చౌదరి రాజమండ్రి
జాస్తి రామప్రసాద్ (రాంబాబు) రాజమండ్రి
జాస్తి ఉమామహేశ్వరరావు (బుజ్జిబాబు) రాజమండ్రి
చిట్టూరి రమేష్, కాటవరం
చిట్టూరి సూరిబాబు, రాజమండ్రి
పరిమి శ్రీనివాస్ (వాసు) తెలుగుదేశం పార్టీ నాయకులు, రాజమండ్రి
కోడూరి నరశింహారావు అడ్వకేట్, కొవ్వూరు
G.సూర్యనారాయణ (కళింగ) Ex. కార్పొరేటర్, రాజమండ్రి
VSN చౌదరి, దంగేరు
అల్లూరి రామచంద్రప్రసాద్ తణుకు

(c) eenadu

కొవ్వూరు

●కొవ్వూరు ●నిడదవోలు ●గోపాలపురం

'బోధనేతర పనులు తగ్గించాలి'

నల్లజర్ల, న్యూస్‌టుడే: బోధనేతర పనులు తగ్గించాలని యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.ఎస్.ఎస్.మనోహర్‌కుమార్ కోరారు. సంఘం మండలస్థాయి సమావేశం శుక్రవారం నల్లజర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక సెలవు దినాలతో మినహాయింపు, 12వ పీఆర్‌సీ నియమించి రావాల్సిన డీఏలు సకాలంలో ఇవ్వాలన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తమ సంఘం ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల 10, 11 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ఎక్కువమంది ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండలశాఖ అధ్యక్షుడు బి.కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం నేడు

గోపాలపురం: స్థానిక మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజ్‌మనోహర్ తెలిపారు. ఎమ్మెల్యే వెంకటరాజు పాల్గొంటారని, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

క్షేత్రస్థాయి వెతల పరిష్కారమే ధ్యేయం

కొవ్వూరు పట్టణం: కొవ్వూరులోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలకు లబ్ధి, రెవెన్యూ సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై 10 మంది అర్జీలు అందించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయి వెతలను పరిష్కరించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. అర్బన్‌బ్యాంకు అధ్యక్షుడు మద్దిపట్ల శివరామకృష్ణ, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, పట్టణ పార్టీ అధ్యక్షుడు అర్జెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పండగ పేరు.. జూదం జోరు

నిర్మానుష్య ప్రదేశాలు, పొలాలే వేదికలు

న్యూస్‌టుడే, గోపాలపురం, కొవ్వూరు పట్టణం

సంక్రాంతి పండగ పేరిట పల్లెలు, పట్టణాల్లో జూదం జోరందుకుంటోంది. నిర్మానుష్య ప్రదేశాలు, పొలాల్లో జూదం, కోడి పందేలు యథేచ్ఛగా సాగుతున్నాయి. పోలీసులు నియంత్రణ చర్యలు చేపడుతున్నా.. వారి కళ్లుగప్పి రోజుకో ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతూనే ఉన్నాయి. కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో 11 పోలీసు స్టేషన్లు ఉన్నాయి. వాటి పరిధిలో నిత్యం ఏదో ఒక చోట జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసుకు నమోదు చేస్తూనే ఉన్నారు. అయినా జూదాలకు అడ్డుకట్ట పడడం లేదు. గత ఏడాది కాలంలో 1361 మందిపై కేసులు నమోదు చేసి, రూ.20,17,475, 180 కోళ్లు, 202 కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల గోపాలపురం మండల పరిధిలోని దొండపూడి, కొవ్వూరుపాడు గ్రామాల్లో పోలీసులు దాడులు నిర్వహించి 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. రూ.15 వేలు నగదు, రెండు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నారు.

ఇటీవల గోపాలపురంలో స్వాధీనం చేసుకున్న కోడికత్తులు, తయారీ సామగ్రి

కఠిన చర్యలు తప్పవు..

సంక్రాంతి నేపథ్యంలో గ్రామాల్లో ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నాం. ప్రతి స్టేషన్ పరిధిలో దాడులు చేస్తున్నాం. హద్దు మీరి ఎవరైనా జూద శిబిరాలు, కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

– దేవకుమార్, డీఎస్పీ, కొవ్వూరు

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P No. 6/2025 in O.S No. 511/2022

Between:

ముళ్ళపూడి మల్లీశ్వరి ... డిక్రీ హోల్డర్

మరియు

గద్దే శ్రీహరి రావు ...జడ్జిమెంట్ డెటార్

పై నెంబరు E.P నందు శ్రీ కోర్టు వారు షెడ్యూలు దాఖల ఆస్తిని ది.19-01-2026న పై కోర్టు నందు వేలం జరుపుదురు. వేలం నందు పాల్గొనువారు ది.19-01-2026న ఉదయం 10.30 గ.లకు పై కోర్టునందు హాజరు అయ్యి వేలం నందు పాల్గొనవచ్చును. సదరు వేలం నందు పాల్గొనువారు వారి ఆధార్ కార్డులు తీసుకొని రావలెను మరియు అఫిడవిట్లు దాఖలు చేయవలెను. సదరు వేలం నందు పాల్గొనువారు షెడ్యూలు ఆస్తిని ఆలపాటి సూర్యారావుగారికి ఉన్న తనఖా బాకీని వహించి పాడుకొనవలెను.

షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా, అనంతపల్లి సబ్ డివిజన్, నల్లజర్ల మండలం, అనంతపల్లి గ్రామం, R.S No. 536/1, య.0.98 టుకు హద్దులు: **తూర్పు:** గద్దే భాస్కరరావుగారి భూమి, **దక్షిణం:** గద్దే చిన నరసింహారావుగారి భూమి, **పడమర:** పోలవరం కాలువ, **ఉత్తరం:** గద్దే చిన వీరాస్వామిగారి భూమి

పై హద్దుల మధ్య గల భూమి అందుగల 15HP బోర్ మోటర్, ఎలక్ట్రికల్ సర్వీస్ నందు 1/5వ వంతు వాటా మరియు రివాజు మార్గము మరియు ఇరిగేషన్ బోది హక్కులతో సహా

D.H.R కిమ్మత్తు Rs.12,00,000/– per acre

అమీనా కిమ్మత్తు Rs.38,00,000/–

Tadepalligudem, సం/- G.K.దుర్గాదేవి, సెల్: 99855 92776

Dt: 02-01-2026 డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేటు

ట్రాఫిక్ నియమాలతో ప్రమాదాల నివారణ

నిడదవోలు, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చని విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ సత్తి బాపిరెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం నిడదవోలు ఆర్టీసీ డిపోలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాపిరెడ్డి మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో వేగ నియంత్రణ, హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. డిపో మేనేజర్ టి.ధనుంజయ, ట్రాఫిక్ ఇన్‌చార్జి ఎన్ఎన్ వర్మ, ఆఫీస్ ఇన్‌చార్జి నజిరుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

పుణ్య గోదావరి సంస్కృతికి మూలం

కొవ్వూరు పట్టణం: గౌతముని తపో ఫలంతో ఉద్భవించిన పుణ్య గోదావరి సంస్కృతి, సంప్రదాయాలకు మూలమని గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు అన్నారు. పుష్యమాస పూర్ణిమ సందర్భంగా 244వ మాసోత్సవ మహానీరాజన కార్యక్రమాన్ని శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణపతిపూజ, పుణ్యాహవచనం, గోదావరిమాతకు శ్రీసూక్త విధానంలో ప్రత్యేక పూజ, అష్టోత్తర నామావళి, కుంకుమార్చనలు చేశారు. మహా నీరాజనం సమర్పించి దీపోత్సవం, వేదస్వస్తి నిర్వహించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఉండ్రాజవరం: తాడిపర్రులోని క్రీస్తు కృపా మందిరంలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, యువతులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంఘకాపరులు మానుకొండ ప్రసాదరావు, వేము దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగ రుద్రయాగం ప్రారంభం

తాళ్లపూడి, న్యూస్‌టుడే: తాళ్లపూడి శివాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగ రుద్రయాగం శుక్రవారం నుంచి ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఉదయం నుంచి ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్ష రుద్రాక్షల పూజ, నవగ్రహ హోమాలు, లక్ష పుష్పార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి పరమేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ శ్రీరామ్, మండల అధ్యక్షుడు దుర్గారావు, నాయకులు పూజల్లో పాల్గొన్నారు.

In The Court of II Addl. Junior Civil Judge: Kovvur

O.S. No. 54/2022

Between:

1. Smt. Vemavarapu Gangamma, W/o Late Bhusanam, R/o Brahmanagudem, Chagallu Mandal ...Plaintiff

Vs

1. Koyye Nandamma (Died)
2. Seeli Chandra Sekhar
3. Seeli Sony, D/o Chittibabu, Aged 24 years, Female, D.No: 3-69, Munipalli Village, Nidadavole Mandal ...Defendants

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది (Seeli Sony)కి కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను సదరు ప్రతివాది evade చేస్తున్న కారణం చేత Paper Publication ద్వారా ది.06-01-2026న వాయిదా అని తెలియజేయడమైనది. సదరు వాయిదాకు 3వ ప్రతివాది హాజరు కాని యెడల ఆమెను exparte చేసి పరోక్షమున తదుపరి గ్రంథము జరుపబడునని తెలియజేయడమైనది.

Nandigam Subbarao, M.A., M.A., B.L., Advocate, Nidadavole, E.G.Dist., Cell: 92475 63882

రైతులకు రాజముద్రతో పాసుపుస్తకాలు

ఎమ్మెల్యే ముప్పిడి

తాళ్లపూడి, చాగల్లు, ఉండ్రాజవరం, నల్లజర్ల: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు భూ యజమాని హక్కు పత్రం - పట్టాదారు పాసుపుస్తకం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. తాడిపూడిలో జరిగిన కార్యక్రమంలో రాజముద్ర కలిగిన పాసుపుస్తకాలను ఆయన శుక్రవారం రైతులకు అందించారు. వైకాపా ప్రభుత్వం పాసుపుస్తకాలపై పేర్లు, ఫొటోలు వేసుకుని రైతులను ఇబ్బందులకు గురి చేసిందని, రీసర్వే పేరుతో రైతుల మధ్య తగాదాలు సృష్టించిందన్నారు. పల్లె పండగ 2.0లో భాగంగా రూ.5 లక్షలతో సీసీ రహదారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణిసుస్మిత, ఏఎంసీ ఛైర్మన్ శ్రీరామ్, తాడిపూడి సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు, తెదేపా, భాజపా మండల అధ్యక్షులు సిద్దా దుర్గారావు, రామకృష్ణ, తహసీల్దార్ లక్ష్మీలావణ్య, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిపూడిలో పట్టాదారు పాసుపుస్తకం అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, నాయకులు. చిత్రంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత

● చాగల్లు మండలం నేలటూరు, ఉండ్రాజవరం మండలంలోని వెలగదుర్రు, నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామసభలు నిర్వహించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించారు. ఆయా తహసీల్దార్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వ్యత్యాసాలు సరిచేస్తేనే ప్రయోజనం..

కొవ్వూరు పట్టణం: గతంలో చేసిన సర్వే, ఆ తర్వాత రీసర్వే సందర్భంగా భూమి విస్తీర్ణంలో వ్యత్యాసాలు తలెత్తాయని, వాటిని సరి చేకుండా పట్టాదారులు పాసుపుస్తకాలు ఇవ్వడం వల్ల ప్రయోజనం ఏమిటని కొవ్వూరు మండలం పెనకనమెట్టకు చెందిన ముత్యాల రాంబాబు, మరికొందరు రైతులు ప్రశ్నించారు. ఆ గ్రామంలో శుక్రవారం రీసర్వే గ్రామ సభ నిర్వహించారు. గామసభను బహిష్కరిస్తున్నట్లు తీర్మానం చేయనున్నామని, న్యాయం చేయాలంటూ తహసీల్దార్ దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.



సమాధానం ఇవ్వడం... సమస్యగా మారితే..!

సెల్‌ఫోన్‌లో నోటిఫికేషన్ శబ్దం వచ్చిందా.. వెంటనే బదులివ్వాలనే తొందర.. తింటున్నా, వాష్‌రూమ్‌లో ఉన్నా, తల్లిదండ్రులతో మాట్లాడుతున్నా.. చేతివేళ్లు కీబోర్డుపైకి వెళ్లాల్సిందే. మితిమీరిన ఈ ఎవైలబిలిటీ భవిష్యత్తును గందరగోళంలో పడేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

మనకు నచ్చిన వారి మెసేజ్ నోటిఫికేషన్ వచ్చిన వెంటనే రిప్లై ఇవ్వాలన్న ఆలోచన మొదట మంచిగానే అనిపిస్తుంది. బాధ్యతగా ఉంటున్నామని, ఎదుటివారికి ఎప్పుడూ అవసరమైన విలువిస్తున్నామని మన భావం. అలవాటుగా మొదలైన ఈ తంతు ఏదో చేస్తున్నా, ఆఖరికి నిద్రలో కూడా ఆ రిప్లై గురించే ఆలోచించే స్థాయికి చేరేలా చేస్తుంది. చివరకు మెదడు దీనికి బానిసగా మారడంతో మన లక్ష్యాలు, బాధ్యతలను కూడా మర్చిపోతుంటాం. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఉండదు...అలాగే కాలం చేజారాక బాధపడినా ప్రయోజనం శూన్యం.

● వివేక్ సెకండియర్ చదువుతున్న రోజే ఎంత పనిలో ఉన్నా సరే నోటిఫికేషన్ శబ్దం వస్తే చాలు ఆ పని ఆపేసి రిప్లై ఇస్తాడు. ఇవ్వకపోతే ఏమనుకుంటారోనన్న ఆందోళన దీనికి కారణం. ఒక సారి వాష్‌రూమ్‌లో ఉన్నప్పుడు మెసేజ్ వచ్చింది. ఆ శబ్దం విని ఫోన్ తీసే క్రమంలో కాలు జారి కిందపడ్డాడు. కాసేపాగి కూడా రిప్లై ఇవ్వచ్చన్న విచక్షణ కూడా అతడిలో లేకపోయింది.

● కొత్తగా సాఫ్ట్‌వేర్ జాబ్‌లో చేరిన అనూజకు మంచి పేరు తెచ్చుకోవాలని కోరిక. అందుకే బాస్, సహోద్యోగులకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఆఫీస్ వాట్సప్ గ్రూప్‌లో యాక్టివ్‌గా ఉండేది. ఏ టాస్క్ ఇచ్చినా నేనున్నా అంటూ తీసుకునేది. కొన్నాళ్ల తర్వాత తాను తీరికలేని పనిలో ఉన్నా సరే పనులు చెప్పడం మొదలుపెట్టారు. మితిమీరిన ఎవైలబిలిటీ ఇంత చేటు చేస్తుందని ఆమెకు ఆలస్యంగా అర్థమైంది.

డ్రగ్స్ కన్నా తక్కువేం కాదు..

● క్రష్ లేదా గర్ల్ ఫ్రెండ్ విషయంలో అబ్బాయిల్లో ఇన్‌స్టంట్ రిప్లైయింగ్ మరీ విపరీతానికి చేరుతోంది.

● వెంటనే బదులివ్వాలని చేస్తున్న పని పక్కనపెట్టి మరీ ఫోన్ పట్టుకుని కూర్చుంటున్నారు.

● బదులు రాకపోతే మానసిక ఆందోళనకు గురవుతుంటారు.

● డ్రగ్స్ సమయానికి తీసుకోకపోతే ఎదురయ్యే అనుభవం కన్నా ఇది తక్కువేమీ కాదు.

● ఈ అలవాటు క్రమంగా కెరీర్‌ను దెబ్బతీయడమే కాక మానసిక అనారోగ్యానికి దారితీస్తుంది.

● పైగా ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వెంటనే ప్రతిస్పందించే వారికి కాలగమనంలో అంత విలువా ఉండదు.

మనసు చెదిరి.. కాలం కరిగి..

● కంపల్సివ్ రెస్పాన్సివ్‌నెస్, నోటిఫికేషన్ డ్రివెన్ బిహేవియర్, ఇన్‌స్టంట్ రిప్లైయింగ్.. పేరేదైనా ఈ దురలవాటు మానసికంగా చేటు చేస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

● ముఖ్యంగా అప్పటికే మనం చేస్తున్న పని ఆగుతూ సాగుతూ ఫలితం అనుకున్నంత ప్రభావవంతంగా ఉండదు.

● మెదడులో ఆలోచనలు ఎప్పుడూ ఆ నోటిఫికేషన్ చుట్టే తిరుగుతుండటంతో కుదురుగా కూర్చోలేని స్థాయికి చేరిపోతాం.

● క్రమంగా చేతిలోని కాలం కరిగిపోతుంది.

● మన ఎవైలబిలిటీ ఎదుటివారికి అలుసుగా మారి బంధాలు బీటలు వారుతాయి.

● ఆఖరికి ఒత్తిడి, కుంగుబాటు, అభద్రతా భావం వంటి సమస్యలు ఎదురవుతాయి.

● తల్లిదండ్రులు, స్నేహితులతో సరిగ్గా మాట్లాడకపోవడంతో వారి ప్రేమకూ దూరం కావాల్సి వస్తుంది.

● ఇన్‌స్టంట్ మెసేజింగ్ చూడ్డానికి నిమిషాల వ్యవహారంగా కనిపిస్తున్నా.. ఒక దశకు వచ్చేసరికి సరిదిద్దుకోలేని సమస్యగా మారిపోతుంది.

ఇలా ప్రయత్నిద్దాం..

● రోజుకు కొద్ది సమయాన్నే రిప్లైలకు కేటాయించాలి.

● ఆఫీస్ బాస్, కొద్ది మంది కుటుంబ సభ్యుల మెసేజ్‌లకు నోటిఫికేషన్ వచ్చే సెట్టింగ్స్ ప్రయత్నించవచ్చు.

● మెసేజ్ నోటిఫికేషన్ శబ్దం, ఫోన్ లైట్ మన మెదడులో ఉత్సాహం పెంచుతాయి. ఇది రిప్లై ఇచ్చేలా ఉత్తేజపరుస్తుంది.

● అందుకే ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టుకుంటే క్రమంగా మెదడు అలవాటు పడుతుంది.

● ఇంతకు ముందు వెంటనే రిప్లై ఇచ్చే వారు.. ఇప్పుడేంటి ఇలా అని కొందరు అడగవచ్చు.

● దానికి ఆచరణీయ సమాధానం ఇవ్వకుండా కాస్త బిజీగా ఉంటున్నానని చెప్పవచ్చు.

● లేదంటే కాల్ యు లేటర్, ఐయామ్ బిజీ.. లాంటి మెసేజ్‌లను ఆటోమేటిక్‌గా వెళ్లేలా ఎంచుకుని ఎనేబుల్ చేసుకోవచ్చు.

- ఈనాడు, ఆంధ్రప్రదేశ్ డెస్క్

హత్యాయత్నం కేసులో వంశీకి.. అరెస్టు నుంచి ఉపశమనం

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరంలోని మాచవరం పోలీసులు నమోదు చేసిన కేసులో వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు వంశీని అరెస్ట్ చేయొద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. బెయిల్ పిటిషన్‌పై సంక్రాంతి సెలవుల అనంతరం విచారించనున్నట్లు పేర్కొంటూ విచారణను వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు శుక్రవారం ఈ ఉత్తర్వులిచ్చారు. తనపై దాడికి పాల్పడ్డారంటూ నూతక్కి సునీల్ అనే వ్యక్తి ఫిర్యాదు ఆధారంగా వంశీ తదితరులపై హత్యాయత్నం, వివిధ సెక్షన్ల కింద మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం వంశీ హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం నాటి విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది సత్యశ్రీ వాదనలు వినిపించారు. అయితే, పిటిషనర్‌పై మొత్తం 19 కేసులున్నాయని, ఆ వివరాలేవీ బెయిల్ పిటిషన్లో పేర్కొనలేదని ఏపీపీ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. న్యాయమూర్తి స్పందిస్తూ ఘటన జరిగిన 16 నెలల తర్వాత కేసు పెట్టారని గుర్తుచేశారు. ముందస్తు బెయిల్‌పై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు సమయం లేనందున.. తదుపరి విచారణ వరకు పిటిషనర్‌ను అరెస్ట్ చేయొద్దని పోలీసులను ఆదేశించారు.

కాకినాడ ఐఐఎఫ్‌టీకి రూ.57.10 కోట్ల విడుదల

ఈనాడు, అమరావతి: కాకినాడలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.57.10 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని ఐఐఎఫ్‌టీ బ్యాంకు ఖాతాకు బదిలీ చేయాలని పేర్కొంది.

పెద్ద చేపలపై నిఘా పెంచాం

- బినామీల గుట్టువిప్పేందుకు కృత్రిమ మేధ టూల్స్ వినియోగం
- అవినీతి, అక్రమాస్తుల కేసు నమోదైన మూడేళ్లలో శిక్షలు పడేలా చేస్తాం
- ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్

ఈనాడు, అమరావతి: 'వివిధ ప్రభుత్వశాఖల్లో తీవ్ర అవినీతిపరులైన కొన్ని పెద్ద చేపలపై నిఘా పెంచాం. ఈ ఏడాదిలో అక్రమాస్తుల కేసులు భారీగా నమోదుచేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాం' అని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్ తెలిపారు. గత సంవత్సరం అక్రమాస్తుల కేసులు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ ఏడాది వాటిని మరింత పెంచుతామని అన్నారు. కొందరు బినామీల పేరిట అక్రమాస్తులు కూడబెడుతున్నారని, వారి గుట్టు విప్పేందుకు త్వరలో కృత్రిమమేధ (ఏఐ) టూల్స్ వినియోగిస్తామని చెప్పారు. ప్రధానంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సమాచారం, బ్యాంకు లావాదేవీల వివరాలు విశ్లేషించి బినామీ సంబంధాలు వెలికి తీస్తామని అన్నారు. విజయవాడలోని ఏసీబీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతేడాది ఏసీబీ పనితీరు, ఈ సంవత్సరం లక్ష్యాలను వివరించారు. 'ఏసీబీ కేసుల్లో విచారణ పూర్తయ్యి శిక్ష పడేసరికి 10-12 ఏళ్లు పడుతోంది. ఇకపై మూడేళ్లలో విచారణ పూర్తిచేయించి శిక్షలు పడేలా చేయాలనేది లక్ష్యం. అందుకు తగినట్లు సిద్ధమవుతున్నాం' అని వివరించారు. ఇతర ప్రధానాంశాలివి.

★ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా కూడా ఏసీబీకి ఫిర్యాదు చేసే వ్యవస్థను త్వరలో అందుబాటులోకి తెస్తాం. వివిధ శాఖల్లో అవినీతిపై ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వస్తున్న ఫిర్యాదులు ఏసీబీకి చేరుతున్నాయి. వాటి ఆధారంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారిని నియమించాం.

★ ఏసీబీ కేసుల్లో కనీసం 75% మేర శిక్షలు పడాలనేది లక్ష్యం. అంతకుముందుతో పోలిస్తే గతేడాది శిక్షల శాతం పెరిగింది. మొత్తం 36 కేసుల్లో విచారణ పూర్తికాగా.. 12 కేసుల్లో (46%) శిక్షలు పడ్డాయి. ఏసీబీలో ఉండాల్సిన సిబ్బందిలో 55-60% మందే ఉన్నారు. సిబ్బందిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరాం.

ట్రాప్ కేసుల్లో ఎక్కువమంది రెవెన్యూ శాఖ ఉద్యోగులే

★ గతేడాది మొత్తం 69 ట్రాప్ కేసులు (లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం) నమోదు చేయగా.. అందులో 19 కేసుల్లో (25.73%) నిందితులు రెవెన్యూశాఖ ఉద్యోగులే ఉన్నారు. పాస్‌బుక్‌లు, మ్యుటేషన్లు, కొలతల కోసం లంచాలు తీసుకుంటూ వీరు పట్టుబడ్డారు.

★ రెవెన్యూ తర్వాత అత్యధికంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉద్యోగులపై 5 ట్రాప్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో హోమ్, ఫైనాన్స్ శాఖలున్నాయి.

★ లంచం తీసుకున్న వారిపై, అవినీతి అధికారులపై ఏసీబీకి టోల్‌ఫ్రీ నంబర్: 1064 లేదా 9440440057 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటాం.

గతేడాది ఏసీబీ నమోదుచేసిన కేసులు	
ట్రాప్ కేసులు	69
అక్రమాస్తుల కేసులు	8
నేరపూరిత దుష్ప్రవర్తన	7
రెగ్యులర్ ఎంక్వైరీస్	19
ఆకస్మిక తనిఖీలు	12
మొత్తం	115

బీసీల భద్రతకు చట్టం చేయడం హర్షణీయం

విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల భద్రతకు రక్షణ చట్టాన్ని తీసుకురావడం హర్షణీయమని అఖిల భారత వెనుకబడిన తరగతుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. కొన్నేళ్లుగా బీసీలకు జరుగుతున్న అన్యాయానికి అడ్డుకట్ట వేయడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టం ప్రధాన ఉద్దేశం మానవ హక్కుల్ని కాపాడడమేనని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని, ఇందుకోసం తమిళనాడు తరహాలో చట్టం చేయాలని ఆయన సూచించారు.

8న విజయవాడలో బీసీ ఉద్యోగుల సభ: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ.. రెండు తెలుగు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల సభను ఈ నెల 8న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు బీసీ ఐకాస ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు హాజరవుతారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్‌ప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని తీర్పునిచ్చింది. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నాయి' అని మండిపడ్డారు.

ఒప్పంద పత్రాలను చూపుతున్న క్యూపీఆర్ఐ ముఖ్య ప్రతినిధి అపర్ణ, ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ చంద్రశేఖర్. చిత్రంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి తదితరులు

వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు నిలువరించే వ్యూహం

క్యూపీఆర్ఐ సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఒప్పందం

ఈనాడు, అమరావతి: వైద్య విద్యార్థుల్లో ఒత్తిడి, ఆత్మహత్యలు తగ్గించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు మానసిక వికాసం దిశగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం.. క్యూపీఆర్ఐ సంస్థతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి, క్యూపీఆర్ఐ ముఖ్య ప్రతినిధి, ప్రవాసాంధ్రురాలు..డాక్టర్ అపర్ణ ఉప్పల పాల్గొన్నారు. తొలి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు, వైద్య విద్య బోధకులకు ఎంపిక చేసిన తేదీల్లో ఈ శిక్షణ ఇస్తారు. ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ క్యూపీఆర్ఐ సంస్థతో ఒప్పందం ఐదేళ్లు కొనసాగుతుందన్నారు.

రెండు విమానాల అత్యవసర ల్యాండింగ్

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం రెండు విమానాలు అత్యవసరంగా ల్యాండయ్యాయి. హైదరాబాద్ విమానాశ్రయంలో ఉదయం ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో పలు విమానాలను దారి మళ్లించారు. దిల్లీ, ముంబయి నుంచి వచ్చిన ఇండిగో సంస్థకు చెందిన రెండు విమానాలను స్థానిక విమానాశ్రయంలో ఉదయం 9 గంటల సమయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించారు. గంటసేపటి తర్వాత అవి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్లాయి.

మాట్లాడుతున్న ఆంధ్రగీర్వాణ విద్యాపీఠం కార్యదర్శి టీఎన్‌వీ రమణమూర్తి

సంస్కృత భాష జనవ్యాప్తం కావాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: సంస్కృతికి మూలమైన సంస్కృత భాషను జనవ్యాప్తం చేయాలని సంస్కృత భారతి అఖిల భారత బాల కేంద్ర ప్రముఖ్, సంస్కృత కళాశాల అధ్యాపకుడు డాక్టర్ ఉపద్రష్ట వెంకట రమణమూర్తి అన్నారు. కొవ్వూరు వాగ్దేవి జోగమ్మ వేద సంస్కృత కళాశాల (ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం)లో 'సరళ మానక సంస్కృతం' అంశంపై శుక్రవారం కార్యశాల నిర్వహించారు. సంస్కృత భాషా సమితి సహకారంతో రెండు రోజులపాటు జరిగే కార్యక్రమాన్ని పీఠం కార్యదర్శి టీఎన్‌వీ రమణమూర్తి ప్రారంభించారు. సంస్కృత భాష వైశిష్ట్యం, సరళంగా ఉచ్చరించడం, ప్రావీణ్యం సాధించడంపై రమణమూర్తి వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భారతీయ భాషా సమితి శైక్షనిక విభాగం సమన్వయకర్త డాక్టర కె.గిరిధరరావు, శిక్షాశాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు సాల సీతారామశర్మ, సచిన్ ద్వివేది మాట్లాడుతూ పాణిని వ్యాకరణ బద్ధంగా సంస్కృత భాషను వినియోగించవచ్చన్నారు. బోధనా పద్ధతుల పునరుద్ధరణకు ఈ కార్యశాల తోడ్పడుతుందన్నారు. సంస్కృత భాషా పండితులు కెకె రామ్‌టెక్, డాక్టర్ ఎం.రఘువీర, ప్రభల శ్రీవల్లి మాట్లాడారు. కళాశాల ప్రధానాచార్యులు గౌరీశంకర షెణాయ్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో మెదడుకు మేత

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పోటీలు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరు మండలంలో వాడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్' అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని సమాధానాలను రాసి ప్రతిభ చాటారు. బి.దుర్గ అక్షయ (10వ తరగతి), ఎ.దేదీప్య, పి.దీపిక (8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయుడు బి.యుగంధర్‌కుమార్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో వాడపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యుగంధర్‌కుమార్, తదితరులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

★ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్' అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. ఎస్.దుర్గామహేష్ (ప్రథమ ఎంపీసీ), టి.సునందరాజు, జె.సూర్యవర్ధన్ (ద్వితీయ ఎంపీసీ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ ఐ.నాగజ్యోతి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. అధ్యాపకులు ఎస్.రమణ, బీఏఆర్ విశ్వనాథం పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్ నాగజ్యోతి, తదితరులు

సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

నేడు, రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొవ్వూరు పట్టణం: దొమ్మేరు సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ కాపవరం ఫీడరులో అభివృద్ధి పనులు చేపడుతున్నందున శని, ఆదివారాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. దొమ్మేరు, కాపవరంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

నిడదవోలు: నూతన లైన్, బ్రేకర్ ఏర్పాటు నిమిత్తం ఈనెల 3, 4వ తేదీల్లో తాడిమళ్లలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గృహ, వాణిజ్య, పరిశ్రమ, వ్యవసాయ విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

★ ఆర్వోబీ పనుల నిమిత్తం నిడదవోలు టౌన్-1 ఫీడర్ పరిధిలో గాంధీబొమ్మసెంటర్, రైల్వేగేట్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఈఈ తెలిపారు.

రహదారి నిర్మాణానికి భూమి పూజ

పెరవలి: మండలంలోని కానూరు-నడుపల్లి రహదారి నిర్మాణానికి సర్పంచులు భావన మధుపూర్ణచందు, బీరా సత్యవేణి శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కానూరు-1 ఎంపీటీసీ సభ్యురాలు కోలా లక్ష్మీపార్వతి, కూటమి నాయకులు వాకలపూడి వీర్రాజు, చిట్టూరి వెంకటనారాయణ పాల్గొన్నారు.

దుబ్బు దుబ్బుకూ ఎడం పాటించాలి

ఉండ్రాజవరం: వరినాట్లు వేసేటప్పుడు దుబ్బు దుబ్బుకూ నిర్ణయించిన రీతిలో ఎడం పాటించడం వల్ల పైరు ఏపుగా పెరిగి అధిక దిగుబడి వస్తుందని మండల వ్యవసాయాధికారి బి.రాజారావు తెలిపారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిలకపాడు తదితర గ్రామాల్లో సిబ్బందితో పర్యటించి దాళ్వా సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. సొసైటీ అధ్యక్షుడు అనపర్తి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు చాట్రాది నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

కురుకూరులో దస్త్రాలు పరిశీలిస్తున్న సర్వేశాఖ ఆర్జేడీ వెంకటేశ్వరరావు

రైతులందరికీ న్యాయం చేస్తాం

దేవరపల్లి: భూ దస్త్రాలకు సంబంధించి సమస్యలను సత్వరమే పరిష్కరించి రైతులందరికి పూర్తి న్యాయం చేస్తామని సర్వేశాఖ ఆర్జేడీ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని కరుకూరు రైతు సేవా కేంద్రంలో దస్త్రాలను శుక్రవారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. గ్రామంలో 2,800 ఎకరాలు వ్యవసాయ భూమి ఉందన్నారు. రైతులు తమ సమస్యలను రెవెన్యూ అధికారులకు తెలియజేశారని, భూములను సర్వే చేసి పూర్తి వివరాలతో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని ఇందుకు రెండు నెలలు పడుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, మండల సర్వేయర్ డిల్లీశ్వరరావు పాల్గొన్నారు.

సేవలకు సత్కారం

ఉండ్రాజవరం: అఖిల భారత సాయి భక్తుల సమ్మేళనం నిర్వహణకు కృషి చేసిన పాలంగి శిర్డీసాయి ఆలయం కమిటీ కార్యదర్శి వెలివెల నాగరాజును ఆధ్యాత్మిక వేత్తలు, ప్రముఖుల ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. కమిటీ సభ్యులు సింహాద్రి జనార్దనరావు, అప్పనరాజు, భక్తులు పాల్గొన్నారు.

మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి

నిడదవోలు: వాసవి వనితా క్లబ్ ద్వారా ఈ ఏడాది పేదలకు ఉపయోగపడేలా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని వాసవి క్లబ్ అంతర్జాతీయ సహాయ కార్యదర్శి ఓలేటి శ్రీనివాస గుప్త అన్నారు. నిడదవోలు వాసవి వనితా క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని స్థానిక పచ్చిపులుసు వీర్రాజు, కావమ్మ ఆర్యవైశ్య కల్యాణ మండలంలో శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షురాలిగా వంకాయల వాసవి, కార్యదర్శిగా జవ్వాది శిరీష, కోశాధికారిగా ఉదయగిరి మణి తదితర కార్యవర్గ సభ్యులతో డిస్ట్రిక్ట్ గవర్నర్ కేదారిశెట్టి రవికుమార్, సునీత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పేద మహిళకు నిత్యావసరాలు అందించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షుడు మడిపల్లి భాస్కరం, వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి దుర్మరణం

సత్యవతి (పాత చిత్రం)

దేవరపల్లి, న్యూస్‌టుడే: మతి స్థిమితం లేక ఇంటి నుంచి వచ్చిన వృద్ధురాలు గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందారు. ఈ ఘటన దేవరపల్లి మండలం యర్నగూడెం జాతీయ రహదారిలో వంతెన వద్ద చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం కొవ్వూరు మండలం దొమ్మేరుకి చెందిన ఆకాశం సత్యవతి(78) ఐదేళ్లుగా మతి స్థిమితం కోల్పోయారు. ఆమె గురువారం సాయంత్రం 4 గంటలకు ఇంటి నుంచి బయటకు వచ్చేశారు. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో యర్నగూడెం జాతీయ రహదారిపై చిన్నాయిగూడెం వెళ్లే మార్గంలోని వంతెన సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గోపాలపురం సీహెచ్‌సీకి తరలించారు. ఆమె బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.సుబ్రహ్మణ్యం తెలిపారు.

బాలుడి అదృశ్యంపై కేసు

చాగల్లు: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలుడు గత నెల 31న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లవద్ద, పరిసరాల్లోను గాలించినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.నరేంద్ర తెలిపారు.

కొట్టి గాయపరిచిన సంఘటనపై..

నిడదవోలు: మండలం డి.ముప్పవరానికి చెందిన ముప్పి గంగరాజు, అతని భార్య ఈనెల ఒకటిన గొడవ పడుతుండగా రావిమెట్ల నుంచి ఆయన మామ చదలవాడ కృష్ణ, ఇతర కుటుంబ సభ్యులు వచ్చి సర్దుబాటు చేయాలని ప్రయత్నించారు. ఆ సమయంలో వారిని కొట్టి గాయపరిచిన గంగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమిశ్రగూడెం పోలీసులు తెలిపారు.

గ్యాస్ లీకై తాటాకిల్లు దగ్ధం

పెరవలి: మండలంలోని కాపవరంలో గ్యాస్ లీకై పార్ల భీముడు అనే వ్యక్తికి చెందిన తాటాకిల్లు శుక్రవారం సాయంత్రం దగ్ధమైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. తణుకు నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో బీరువా, ఫ్రిజ్, గ్రైండర్ కాలిపోయాయి. ఆస్తి నష్టం రూ.1.4 లక్షలు అంచనా వేశారు. తహసీల్దార్ నిరంజన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరకులు అందించారు.

కార్యదర్శి నిర్లక్ష్యంతో నష్టపోయాం

చనిపోయిన చేప పిల్లలను సచివాలయం ఆవరణలో వేసి ఆందోళన

దేవరపల్లి, న్యూస్‌టుడే: డీఎల్‌పీవో ఉత్తర్వులను కార్యదర్శి నిర్లక్ష్యం చేయడంతో చేపలు చనిపోయి నష్టపోయామని రజక సంఘం సభ్యులు ఆరోపించారు. చనిపోయిన చేప పిల్లలను సచివాలయం ఆవరణలో వేసి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే.. దేవరపల్లి పంచాయతీ పరిధిలో 3.39 ఎకరాల్లో ఉన్న పేరం చెరువును స్థానిక రజక సంఘం సభ్యులకు ఏళ్ల క్రితం కేటాయించారు. వారు పంచాయతీకి లీజు చెల్లిస్తూ అందులో చేపల పెంపకం, కులవృత్తి చేసుకుంటున్నారు. సుమారు రూ.1.40 లక్షలు విలువైన 1.5 టన్నుల చేప పిల్లలను శుక్రవారం చెరువులో వదులుతుండగా మరో సామాజిక వర్గానికి చెందిన కొందరు అడ్డుకున్నారని సంఘ సభ్యులు కొంజర్ల పోలిరాజు, నేతూరి సుబ్బారావు, కడల్లి సుబ్బయ్య, లింగాల భద్రయ్య, కొంజర్ల పోసియ్య వాపోయారు. పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లేందుకు సుమారు 20 సార్లు ఫోన్ చేసినా స్పందించలేదన్నారు. సీఐ నాగేశ్వర్ నాయక్‌ను కలిసి డీఎల్‌పీవో జారీ చేసిన ఉత్తర్వులు చూపించామని, అక్కడ నుంచి కార్యదర్శి నంబరుకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించలేదన్నారు. ఎంపీడీవో నాగార్జునరావు దృష్టికి తీసుకెళ్లగా డీఎల్‌పీవో ఉత్తర్వుల ప్రకారం చెరువు రజకులకు చెందుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి నిట్టా రవికిషోర్‌ను వివరణ కోరగా అది వర్గాలకు సంబంధించిన విషయమని, పంచాయతీకి సంబంధం లేదన్నారు. ఇరు వర్గాలతో మాట్లాడి పరిష్కరిస్తామని ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఆందోళన చేస్తున్న రజక సంఘం సభ్యులు

(c) eenadu

మండపేట
•మండపేట •అనపర్తి

జన్మభూమి హాల్ట్‌ను సాధించాం: నల్లమిల్లి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల కోరికమేరకు అనపర్తిలో జన్మభూమి రైల్వే హాల్ట్‌ను సాధించామని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. జనవరి 6న అనపర్తిలో జరిగే జన్మభూమి హాల్ట్ ప్రారంభోత్సవం, బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఎంపీ పురందేశ్వరి సహకారంతో అనపర్తిలో జన్మభూమి హాల్టును సాధించామన్నారు. గత వైకాపా పాలనలో అప్పటి ఎంపీ మార్గాని భరత్‌రామ్, అప్పటి ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి కబుర్లతో కాలక్షేపం చేశారే తప్ప సాధించిన ఏమీలేదన్నారు. కూటమి నాయకులు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యనమస్కారాలతో ఆరోగ్యానికి మేలు

రాజానగరం: సూర్యనమస్కారాల సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక ప్రశాంతత చేకూరుతుందని కానవరంలోని యోగా చైతన్య సంస్థ ప్రిన్సిపల్ ఎన్.శివశంకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కానవరంలోని తమ సంస్థ ద్వారా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈనెల 19 నుంచి ఫిబ్రవరి 17 వరకు ఉదయం ఆరు నుంచి ఏడు గంటల వరకు సూర్యనమస్కారాల శిక్షణ ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే పర్యటన నేడు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు మండలంలో అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శనివారం పర్యటించనున్నారు. పల్లెపండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా ఉదయం 9గంటలకు ఊలపల్లి, 10గంటలకి మెల్లూరు, 11గంటలకి ఆరికిరేవుల గ్రామాల్లో సిమెంటు రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.

కల్వర్టు శిథిలం.. భయంగా ప్రయాణం

మండపేట నుంచి అనపర్తి మండలంలోని పులగుర్త వెళ్లే దారిలో పంటకాలువపై ఉన్న కల్వర్టు శిథిలమయ్యింది. ఆ రహదారికి ఇరువైపుల రక్షణ గోడలు కూలిపోయి ప్రమాదకరంగా మారింది. నిత్యం విద్యార్థులు సైకిళ్లపై పలు పాఠశాలలకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై రభ శాఖ డీఈ సూర్యనారాయణరావును వివరణ కోరగా ప్రస్తుత రహదారి విస్తరణ చేయవలసి ఉందని ఆ క్రమంలో కల్వర్టు నిర్మాణం చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, మండపేట

పారదర్శకతకు పెద్దపీట.. అవకతవకలకు అడ్డుకట్ట

డిజిటల్ పద్ధతిలో డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలు

రాయవరం, న్యూస్‌టుడే: గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు బలమైన పునాది వేసిన స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీలు) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ మరో కీలక అడుగు వేసేందుకు సిద్ధమయ్యాయి. గతంలో సంఘాల ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలు, సమాచారంలో ఆలస్యం, సభ్యుల మధ్య అపోహలు తలెత్తేవి. ఈ సమస్యలను తగ్గించేందుకు ప్రభుత్వం, బ్యాంకులు కలిసి డిజిటల్ రికార్డులు, ఆన్‌లైన్ ట్రాకింగ్ విధానాలను ప్రోత్సహిస్తున్నాయి. ప్రస్తుతం మండపేట, అనపర్తి నియోజకవర్గాల్లో 11,964 స్వయం సహాయక సంఘాలు ఉండగా.. 1,19,640 మంది మహిళలు డ్వాక్రా సభ్యులుగా ఉన్నారు. వీరిలోని చురుకైన మహిళలను 'ఈ - నారీ' పేరుతో సరికొత్త వ్యవస్థ ఏర్పాటుచేసే పనిలో డీఆర్‌డీఏ అధికారులు నిమగ్నమయ్యారు. బ్యాంకు అనుసంధాన రుణాల నుంచి నెలవారీ వాయిదాల చెల్లింపుల వరకు మహిళలకు జీవనోపాదుల కల్పన, పారదర్శకత, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన నిమిత్తం ఇప్పటికే 'మన డబ్బులు-మన లెక్కలు' యాప్‌పై శిక్షణ ఇస్తున్నారు.

వెదురుపాకలో సమావేశమైన స్వయం సహాయక సంఘ మహిళలు

అర్హులు ఎవరంటే..

గ్రామాల్లోని సంఘాల సంఖ్య ఆధారంగా ప్రతి పది స్వయం సహాయక సంఘాలకు ఒక ఈ-నారీమణిని ఎంపిక చేస్తారు. కనీసం 25 సంఘాలు ఉన్న చోట ముగ్గురిని నియమించనున్నారు. అత్యధికంగా సంఘాలు ఉన్న చోట మెరుగైన విద్యార్హత ఉన్న వారిని మరో ఇద్దరు సీఆర్పీలు గుర్తిస్తారు. వారికి పదో తరగతి నుంచి డిగ్రీ విద్యార్హతతో 18 నుంచి 40 ఏళ్ల లోపు వయసు ఉండాలి. అధిక విద్యార్హత ఉన్నవారికి ప్రాధాన్యమివ్వనున్నారు. ఎంపిక పూర్తయిన అనంతరం నారీమణులతో పాటు, సీఆర్పీలకు అంశాలవారీగా శిక్షణ ఇస్తారు.

మండపేట, అనపర్తి నియోజకవర్గాల్లో గ్రామ సంఘాలు.. ఎస్‌హెచ్‌జీలు ఇలా..

మండలం	గ్రామ సంఘాలు	స్వయం సహాయక సంఘాలు
మండపేట	43	1897
కపిలేశ్వరపురం	46	1748
రాయవరం	47	1680
అనపర్తి	44	1588
రంగంపేట	42	1486
బిక్కవోలు	49	1846
పెదపూడి	54	1719

విజయదుర్గా పీఠంలో పౌర్ణమి పూజలు

రాయవరం, న్యూస్‌టుడే: వెదురుపాక విజయదుర్గాపీఠంలో పుష్య పౌర్ణమి పూజలు శనివారం నిర్వహించనున్నట్లు పీఠం పర్యవేక్షకుడు వీవీ బాపిరాజు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శనివారం వేకువజామునే అమ్మవారికి అభిషేకాలు, భవానీ శంకర అష్టలింగేశ్వరస్వామికి రుద్రాభిషేకం, శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి తులసీదళార్చనలు నిర్వహించనున్నామన్నారు. శ్రీచక్రంపై మహిళలతో సామూహిక కుంకుమార్చన జరుగుతాయన్నారు. పౌర్ణమి పూజల అనంతరం అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తాపేశ్వరం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని రామచంద్రపురం ఏఈ కె.రత్నాలరావు తెలిపారు. శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వెలగతోడు, మెర్నిపాడు, పాలతోడు గ్రామాలకు విద్యుత్తు ఉండదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | మండపేట: 80085 74183 | అనపర్తి: 95333 66637

సమస్య: రాజరత్నరోడ్డు పక్కన ఉన్న కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగునీటి ప్రవాహనికి ఆటంకం ఏర్పడుతోంది.
రామారావు, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం.
ఎం.సత్తిరాజు, మున్సిపల్ అధికారి మండపేట
- న్యూస్‌టుడే, మండపేట

ఘనంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

అనపర్తిలో తులసీవిశ్వనాథ్, వి.నీరజల గాత్ర కచేరి

అనపర్తి గ్రామీణం: అనపర్తి తిరిదే కల్యాణ మండపంలో శ్రీశారద సంగీత కళాసమితి ఆధ్వర్యంలో 27వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఎనిమిది రోజుల పాటు సాగనున్న ఉత్సవాల్లో భాగంగా తొలిరోజే స్వరాల జల్లు కురిసింది. రాజమహేంద్రవరానికి చెందిన విదుషీ వి.ఎల్.తులసీవిశ్వనాథ్ తన గాత్రమాధుర్యంతో సభాప్రాంగణాన్ని భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. గ్రామానికి చెందిన మారెళ్ల గంగరాజుశర్మ సౌజన్యం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మల్లిడి మాలతి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించగా, కర్రి పద్మావతి సహకారంతో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. సమితి అధ్యక్షుడు తమలంపూడి చిన్న ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్‌బాలకృష్ణారెడ్డి, శ్రీకృష్ణ ఫణీంద్ర, వెంకటమునీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్కి అవతారంలో శ్రీవారు


రాయవరంలో వేంకటేశ్వరస్వామి

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో దశావతార వేడుకల్లో భాగంగా శుక్రవారం పన్నెండవ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అంగల వెంకట కృష్ణ శోభనాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకాలు, తులసీదళార్చనలు నిర్వహించారు. పూజలనంతరం శ్రీవారు కల్కి అవతార రూపంలో భక్తులకు దర్శనమిచ్చి దివ్యానుగ్రహం ప్రసాదించారు.

లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు

పెదపూడి: పెదపూడి జనార్దన స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అర్చకులు పెద్దింటి వెంకటనరసింహాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవార్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో లక్ష్మీపారాయణం చేశారు.

ప్రత్యేక అలంకరణలో లక్ష్మీదేవి

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత

బిక్కవోలు: బిక్కవోలు జడ్పీ పాఠశాల విద్యార్థులకు స్థానిక బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ సభ్యులు బ్యాట్లను శుక్రవారం అందజేశారు. పాఠశాలలో 2017-18 సంవత్సరంలో పదోతరగతి చదివిన పి.సురేష్, సీహెచ్ త్రినాథ్, ఎస్ శిరీషలు రూ.9వేలు విలువైన బ్యాట్లను చాందిని శ్రీయ, డి.అలేఖ్య, బి.శిరీషలకు అందించారు.

బ్యాట్లతో బిక్కవోలు జడ్పీ పాఠశాల విద్యార్థులు

ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపుంటుందని తెదేపా నేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ కార్యకర్తలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి మాటను ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంతోపాటు పార్టీ అభ్యున్నతికి కార్యకర్తలు శ్రమించాలని సూచించారు.

క్షణముక్తేశ్వరస్వామికి మంత్రి సుభాష్ పూజలు

అయినవిల్లి, న్యూస్‌టుడే: ముక్తేశ్వరంలో ముక్తికాంత సమేత క్షణముక్తేశ్వరస్వామి వారిని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం దర్శించుకున్నారు. అలయ అర్చకుడు వేదాశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. స్థానిక నాయకులు కదలి పెద్ద, కముజు రామప్రసాద్, తోలేటి ఉమ, దంగేటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద పురస్కారాలకు ఎంపిక

అనపర్తి గ్రామీణం: వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్నవారిని స్వామి వివేకానంద పురస్కారాలకు ఎంపిక చేసినట్లు రామకృష్ణ మిషన్ సభ్యుడు ఎమ్.దుర్గాప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏటా అందించే 'స్వామివివేకానంద జీవన సాఫల్య పురస్కారం-2026'కు భాజపా సీనియర్‌నేత, హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆంధ్రశబరిమల ద్వారపూడి అయ్యప్పస్వామి దేవస్థానం వ్యవస్థాపకుడు ఎస్ఎల్ కనకరాజ్‌గురుస్వామి, ఇండియన్ రెడ్ క్రాస్‌సొసైటీ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ వైడిరామారావు, అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామిజీ మహారాజ్‌ను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 22న అనపర్తి మండలం దుప్పలపూడిలోని ఆర్.వి.ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగే స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతులమీదుగా రూ.25 వేలు నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలతో సత్కరించనున్నట్లు తెలిపారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

గోకవరం: మండపేటకు చెందిన మదర్‌థెరిస్సా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన పోటీల్లో గుమ్మళ్లదొడ్డి జడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. చిత్రలేఖనంలో ఏడుగురు, నృత్యంలో ముగ్గురు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రలేఖన ఉపాధ్యాయురాలు డీవీవీ శ్రీదేవితో పాటు విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు కె.లక్ష్మీకాంతం, ఎస్ఎంసీ ఛైర్మన్ పి.సురేష్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

బ్రిడ్జి కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో నేరుగా రెండో సంవత్సరంలో ప్రవేశానికి (లేటరల్ ఎంట్రీ) అవసరమైన అర్హత పరీక్షను ఎస్బీటీఈటీ వారు నిర్వహిస్తున్న నేపథ్యంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటీఐలో బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఐటీఐలో ఏదైనా రెండు సంవత్సరాల కోర్సును పూర్తి చేసి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులుగా పరిగణించబడతారని అన్నారు. ఈ కోర్సులో అభ్యర్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సంబంధిత ల్యాబ్ ప్రాక్టికల్స్ ఈ నెల 5 నుంచి ఫిబ్రవరి 4వ తేది వరకు ఉచిత శిక్షణ ఇస్తారని అన్నారు. బ్రిడ్జి కోర్సు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు అన్ని సర్టిఫికెట్లు, ఆధార్ జిరాక్స్ కాపీలు, పాస్ పోర్టుసైజు ఫొటోతో ఐటీఐ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

కాలువగట్లపై చెట్ల నరికివేత

కడియం, న్యూస్‌టుడే: కడియం నుంచి వేమగిరి వెళ్లే రహదారిలో కాలువగట్టుపై ఉన్న చెట్లను అటవీ శాఖ అనుమతులు లేకుండానే తొలగించారు. రేవు అభివృద్ధిలో భాగంగా తొలగించామని కొందరు స్థానికులు వివరించారు. పచ్చని చెట్లను తొలగించడం భావ్యం కాదని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో రమేశ్‌ను వివరణ కోరగా సంబంధిత పంచాయతీ సిబ్బందిపై విచారణ చేపడతామని బదులిచ్చారు.

దాతల సహకారంతో కళా వేదిక

మండపేట: స్థానిక పాలడుగు సత్యవతి డాక్టర్ చంద్రమౌళి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో వేగుళ్ల సూర్యారావు ట్రస్టు ఆధ్వర్యంలో రూ.5.50లక్షలతో నిర్మించిన కళా వేదికను శుక్రవారం ట్రస్టు అధినేత మాధవి బాబు సతీమణి వేగుళ్ల రేణుకాదేవి ప్రారంభించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయుడు ముంగర వెంకటరాజు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు, వార్షిక ఉత్సవాలు నిర్వహించేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం రేణుకాదేవిని సత్కరించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ట్రస్టు సభ్యులు వేగుళ్ల చైతన్య, కోఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నగరంలోని తాడితోట జీవీ మాల్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడికి సుమారు 50 ఏళ్ల వయసు ఉంటుందని పోలీసులు తెలిపారు. వీఆర్‌వో ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీలో భద్రపరిచినట్లు వివరించారు.

రైతుకు అండగా.. భూమికి రక్షణగా

రాజముద్ర వేసిన పాసు పుస్తకాల పంపిణీ

రాయవరం, అంగర, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన భూమి హక్కు పత్రాలు(పట్టాదారు పాస్‌పుస్తకం) పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని నదురుబాదలో సర్పంచి చింతపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామంలోని 570 మంది రైతులకు పట్టాదారు పుస్తకాలను ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వం జారీ చేసిన పుస్తకంలో తప్పులను సవరించి, రాజముద్రతో పుస్తకాలను అందిస్తున్నామన్నారు. మండలంలో 11,859 పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ బి.వెంకట భాస్కర్ తెలిపారు. ఎంపీడీవో ఎన్.కీర్తిస్పందన, కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.
● కపిలేశ్వరపురం మండలం నేలటూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే వేగుళ్ల, జేసీ మేఘా స్వరూప్ పాల్గొని, రైతులకు పాస్ పుస్తకాలు అందజేశారు. సర్పంచి వీరన్న, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో బానోజీరావు, కూటమి నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


నదురుబాదలో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు, తదితరులు

అనపర్తి గ్రామీణం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం రాజముద్రతో ముద్రించిన పాసుపుస్తకాలకే విలువ ఉంటుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలం మహేంద్రవాడలో రాజముద్రతో కూడిన భూపట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ... వైకాపా హయంలో ప్రచార యావతో సర్వేరాళ్లపైన, పాసుపుస్తకాలపైన జగన్ తన చిత్రాన్ని ముద్రించుకున్నారని విమర్శించారు. గ్రామంలో 1008 పాసుపుస్తకాలను పంపిణీ చేశామన్నారు. నూతన సంవత్సరం కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ఐదు రకాల భూములకు 22ఏ నుంచి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. తహసీల్దార్ అనీల్‌కుమార్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహేంద్రవాడలో పాస్‌పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బిక్కవోలు: బిక్కవోలు మండలం రంగాపురంలో శుక్రవారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను తెదేపా నేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
రంగంపేట: రంగంపేట మండలం సుభద్రంపేటలో రైతులకు పాసు పుస్తకాలను తహసీల్దారు కె.అనసూయ, సర్పంచి సాయితాతారావు పంపిణీ చేశారు.

రంగాపురంలో పంపిణీ చేస్తున్న తెదేపా నేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి

ఎమ్మెల్యే పౌరసన్మాన సభను విజయవంతం చేయాలి

అంగర, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడానికి అలుపెరగని కృషి చేసిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అభినందనీయుడని పలువురు అఖిల పక్ష నాయకులు పేర్కొన్నారు. మండపేట నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఎమ్మెల్యే వేగుళ్లకు ఈ నెల 4న పౌరసత్కారం చేస్తున్న సందర్భంగా కపిలేశ్వరపురం మండలం అంగరలో సన్నాహక సమావేశం నిర్వహించి, కరపత్రాన్ని ఆవిష్కరించారు.

కరప్రతం ఆవిష్కరిస్తున్న అఖిలపక్ష నాయకులు

రాయవరం, మండపేట గ్రామీణం న్యూస్‌టుడే: మండపేటలో ఆదివారం నిర్వహించనున్న పౌరసన్మాన సభకు పార్టీలకతీతంగా ప్రజలంతా స్వచ్ఛందంగా తరలిరావాలని నియోజకవర్గ ఐకాస సమన్వయకర్త కామన ప్రభాకరరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాయవరంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మండల స్థాయి జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాక నేడు

టి.నగర్(రాజమహేంద్రవరం): ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 08.30 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి రోడ్డు మార్గం ద్వారా బయల్దేరి 11 గంటలకు రాజమహేంద్రవరం చేరుకుంటారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో 'మహిళా విద్యావేత్తల సాధికారత వృత్తి, వ్యక్తిగత సమతుల్యత' అంశంపై జరగనున్న ఒకరోజు జాతీయ సింపోజియం కార్యక్రమంలో 12 గంటల వరకు పాల్గొంటారు. అనంతరం ర.భ. శాఖ అతిథిగృహానికి చేరుకుని పాత్రికేయుల సమావేశంలో మాట్లాడతారు. మధ్యాహ్నం 1.30 గంటలకు కాకినాడ జిల్లాలోని పెద్దాపురం మండలం కట్టమూరుకు చేరుకుంటారు. 3.10 గంటలకు కార్యక్రమాలు ముగించుకుని గుంటూరు జిల్లా తాడేపల్లికి తిరుగు ప్రయాణమవుతారని జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులు వివరంచారు.

పుష్కరాల పనులపై సమీక్ష

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాల నాటికి నగరంలో మౌలిక వసతులు మెరుగుపర్చాలని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, కాలువలు, వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, పుష్కర శిబిరాలపై నివేదిక అందజేయాలన్నారు. అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, ఎస్ఈ రీటా, ఎంహెచ్ఓ వినూత్న, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.
● నగరంలో కంబాలచెరువు పార్కును కమిషనర్ రాహుల్ మీనా సందర్శించారు. పార్కులో పర్యాటకులు మరింత ఆకర్షించే విధంగా చేపట్టాల్సిన పనులపై ఆదేశాలు జారీ చేశారు.

సమీక్షలో పాల్గొన్న కమిషనర్ రాహుల్ మీనా

ధ్రువపత్రంతో ప్రిన్సిపల్ రామచంద్రరావు తదితరులు

ఆర్ట్స్ కళాశాలకు ఐఎస్‌వో గుర్తింపు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో పునఃధ్రువీకరణ పత్రం వచ్చింది. కళాశాలలో పర్యావరణం, విద్యాసంస్థలు, సమాచార భద్రత, ఇంధనశక్తి తదితర విభాగాల్లో ఉత్తమ ప్రమాణాలకు ఐఎస్‌వో పత్రం దక్కటం గర్వకారణమని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు అన్నారు. పునఃధ్రువీకరణ ప్రక్రియలో ఈవా క్వాలిటీ సర్టిఫికేషన్ సర్వీసెస్ ఆడిటర్, కన్సల్టెంట్ శ్రీనివాస్ మద్దిపాటి సహకారం అందించారన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

అవగాహన కల్పిస్తున్న సీఐ టి.గణేష్

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ధవళేశ్వరం బస్టాండ్ సెంటర్లో లక్ష్మీ గణపతి ఆటో వెల్ఫేర్ అసోసియేషన్‌లోని ఆటో డ్రైవర్లకు, సీఐ టి.గణేష్ శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లైసెన్స్, ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు ఆటోలు ఇవ్వవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. రాత్రి సమయంలో తిరిగే ఆటోలకు పోలీస్ స్టేషన్ నుంచి పాసులు తీసుకోవాలని అన్నారు.

ఐడీఏ అధ్యక్షుడిగా చరణ్‌తేజ

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాజమహేంద్రవరం శాఖ అధ్యక్షుడిగా హ్యాపీ డెంటల్ ఆసుపత్రి అధినేత డాక్టర్ జీవీ చరణ్‌తేజ ఎన్నికయ్యారు. నగరంలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఐడీఏ కార్యదర్శిగా డాక్టర్ ఎం.పవన్, కోశాధికారిగా టి.రమేష్, ఉపాధ్యక్షులుగా పి.చంద్రశేఖర్, జి.సురేంద్రనాథ్ ఇతర కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీవీఆర్ చౌదరి, దంత వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

రైలు నుంచి జారిపడి ఒకరికి గాయాలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి రైల్వేస్టేషన్ సమీపంలో రైలు నుంచి జారిపడిన ఓ గుర్తుతెలియని వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. విశాఖపట్నం వైపు వెళ్లే రైలు నుంచి శుక్రవారం ఉదయం జారిపడడంతో క్షతగాత్రుడిని స్థానికుల సమాచారంతో 108వాహనంలో అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడనుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ తరలించారు. అయితే ఆ వ్యక్తి వద్ద ఫోన్, ఐడీకార్డులు, లభించకపోవడంతో ఎటువంటి వివరాలు లభ్యంకాలేదని పోలీసులు తెలిపారు.

(c) eenadu

ఈనాడు కర్ణాటక
శనివారం జనవరి 3, 2026

మద్యం దుకాణం ముందే అల్లుడి దారుణహత్య

శివమొగ్గ, న్యూస్‌టుడే : నిత్యం మద్యం తాగి వచ్చి తన కుమార్తెను వేధిస్తున్న అల్లుడు అరుణ్ (29)ను తిప్పేశ్ (55) అనే వ్యక్తి తన బావమరిది మంజునాథ్‌తో కలిసి హత్య చేశాడని పోలీసు అధికారులు వెల్లడించారు. రెండేళ్ల కిందట తిప్పేశ్ కుమార్తె యశ్వినిని అరుణ్ ప్రేమించి వివాహం చేసుకున్నాడు. మద్యం, గంజాయికి అలవాటు పడిన అరుణ్ కూలి చేయగా వచ్చిన నగదు మొత్తాన్ని మద్యం, మాదక ద్రవ్యాలు, విలాసాలకే ఉపయోగించేవాడు. కుమారుడు పుట్టినా అరుణ్ తీరు మార్చుకోలేదు. వినోబానగర ఏపీఎంసీ మార్కెట్ యార్డు సమీపంలో మద్యం దుకాణం వద్ద గురువారం రాత్రి మద్యం కొనుగోలు చేస్తున్న అల్లుడిపై ఇనుప రాడ్‌తో దాడి చేసి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన బాధితుడు చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లేలోగా మరణించాడు. వినోబానగర రాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రవాణా కార్యాలయంపై లోకాయుక్త దాడి

బీదర్, న్యూస్‌టుడే : హుమ్నాబాద్ పట్టణ శివార్లలోని రవాణాశాఖ కార్యాలయం, చెక్‌పోస్టులపై బెంగళూరు నుంచి వచ్చిన లోకాయుక్త అధికారులు శుక్రవారం ఉదయం దాడి చేశారు. వాహనదారుల నుంచి లంచాలు, మామూళ్లు తీసుకుంటున్నారని వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని దాడి చేశారు. లోకాయుక్త డీఎస్పీ వసంత నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ శంకర్, విజయకుమార్, ఇతర అధికారులు దాడుల్లో పాల్గొన్నారు. దాడి సమయంలో అధికారులు మహేశ్‌కుమార్, రవి శంకర, ప్రకాశ కార్యాలయంలోనే ఉన్నారు. దాడి సమయంలో కార్యాలయంలో లెక్కల్లోకి రాని నగదును జప్తు చేసుకుని విచారణ కొనసాగించారు.

రక్షించేందుకు వచ్చి.. చరవాణులు ఎత్తుకెళ్లారు

బెంగళూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వస్తున్న 'ట్రాన్స్ ఇండియా' సంస్థకు చెందిన బస్సు దేవనహళ్లి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం తెల్లవారుజామున స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. అక్కడే ఉన్న కొందరు స్థానిక యువకులు ప్రయాణికులను రక్షించేందుకు కదిలారు. ప్రమాద నేపథ్యంలో నిద్రలో పోయి చూస్తున్న వారి చరవాణులు తీసుకుని పరారయ్యారు. ప్రమాదంలో డ్రైవరు, సహ డ్రైవరు గాయపడ్డారు. పోలీసులు, అగ్నిమాపక దళ సిబ్బంది అక్కడకు చేరుకుని, బాధితులను రక్షించి, చికిత్స కోసం ఆసుపత్రులకు తరలించారు. క్రేను సాయంతో బస్సును పక్కకు తొలగించారు. దేవనహళ్లి గ్రామీణ రాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

దైవారాధన

కరావళి ప్రాంతంలో పేరెన్నికగన్న దైవారాధన నర్తకుల సంబరాలు మొదలయ్యాయి. 'ఒళ్లయదైవ' పేరిట దైవారాధన పట్టం మంగళూరు సమీప కటీల్ దుర్గాపరమేశ్వరి ఆలయానికి చేరువలోని దైవని ట్టయ్య కోవెలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు తరలివచ్చి దైవ వాక్కు వినడానికి ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా దైవ నర్తకుడి విన్యాసాన్ని చిత్రంలో చూడొచ్చు.

-న్యూస్‌టుడే, మంగళూరు

భగ్గుమన్న బళ్లారి

ఈనాడు, బెంగళూరు
న్యూస్‌టుడే, బళ్లారి, శివాజీనగర

గనులనాడు బళ్లారి భగ్గుమంది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు కొనసాగిన వరుస ఘటనలు ఉలిక్కిపడేలా చేశాయి. తుపాకీ కాల్పుల్లో ఒకరి మృతి, పలువురి ఆసుపత్రిపాలు, రాజకీయ నాయకుల ప్రత్యారోపణల నేపథ్యంలో ఈ ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఓ చిన్న సంఘటన రాజకీయ దుమారంగా మారటంతో ఆయన అసహనంతో సీనియర్లపై మండిపడ్డారు. జిల్లా ఇన్‌ఛార్జ్ జమీర్ అహ్మద్‌తో పాటు జిల్లా సీనియర్ నాయకులు మాజీ మంత్రి బి.నాగేంద్ర, గణేశ్‌లను ఈ పరిస్థితులను చక్కబెట్టాలని ఆదేశించారు. ఈ సంఘటనకు కేంద్రంగా మారిన ఎమ్మెల్యే భరత్‌రెడ్డి తీరు మార్చుకోవాలని సీనియర్ల ద్వారా చెప్పించారు. జిల్లా పరిస్థితిపై నివేదిక ఇచ్చేందుకు శుక్రవారం వచ్చిన జమీర్ అహ్మద్‌తో అసహనాన్ని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి భరత్‌రెడ్డితో వివరణ కోరేందుకు కూడా ఇష్టపడలేదని సమాచారం. మరోవైపు హోంమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ జిల్లా పోలీసు యంత్రాంగం నుంచి ప్రత్యేక నివేదిక తెప్పించుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఉద్రిక్తతలు నియంత్రించలేదని వివాదాన్ని బళ్లారి నూతన ఎస్పీ పవన్ నెజ్జూరును ఆ విధుల నుంచి తొలగిస్తూ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. బళ్లారి వలయ డీఐజీపీ సిఫార్సు మేరకు ఎస్పీని తొలగించారు. స్థానిక అధికారులు, పోలీసులను సమన్వయపరచటంలో విఫలమైన ఎస్పీని బాధ్యునిగా చేయాలని డీఐజీపీ సిఫార్సు చేశారు. తక్షణమే అమలయ్యే ఈ ఆదేశానుసారం ఈ సంఘటనపై విచారణకు సహకరించేలా ఆ అధికారి జిల్లా కేంద్రం నుంచి బయటకు వెళ్లకుండా నిషేధాన్ని విధించారు.

కాంగ్రెస్ కార్యకర్త మృతదేహాన్ని అందుకోవడానికి ఆసుపత్రికి చేరుకున్న నాయకులు..

- 'వాల్మీకి' పేరిట రాజకీయం
- పోలీస్- 144 సెక్షన్ విధింపు
- నూతన ఎస్పీపై వేటు
- సంఘటనపై సీఎం నిప్పులు

పరిస్థితి సమీక్షించేందుకు బళ్లారి చేరుకున్న భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర తదితరులు

రెండేళ్ల కిందటే..

బళ్లారిలో నారా భరత్‌రెడ్డి, గాలి జనార్దన్‌రెడ్డి మధ్య తగవులాట ఇప్పటిది కాదు. భరత్‌రెడ్డి తండ్రి నారా సూర్యనారాయణరెడ్డి, 'గాలి' సోదరుల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. 2023 ఎన్నికల తర్వాత ఈ కుటుంబాల మధ్య అంతరం మరింత పెరిగింది. బళ్లారిలో అడుగుపెట్టలేని నిబంధనతో గంగావతి నుంచి పోటీ చేసిన జనార్దన్‌రెడ్డి గెలుపొందినా, తన అడ్డాలో భరత్‌రెడ్డి గెలుపు గాలి కుటుంబానికి మింగుడుపడలేదు. ఈ ఆక్రోశం రెండేళ్ల కిందట అసెంబ్లీలోనూ ప్రతిబింబించింది. 2024 డిసెంబరులో సువర్ణసౌధలో ఉత్తర కర్ణాటక అంశంపై చర్చల సందర్భంగా భరత్‌రెడ్డి- జనార్దన్‌రెడ్డి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం, వ్యక్తిగతమైన దూషణలకు దారి తీసింది. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులు చెరిపివేయటం, బ్రాహ్మణి ఉక్కు కర్మాగారం పేరిట రైతుల భూములు సేకరించినా వారికి పరిహారం, ఉపాధి కల్పించలేదంటూ భరత్‌రెడ్డి చేసిన ఆరోపణలకు గాలి అభ్యంతరం తెలిపారు. సుప్రీంకోర్టులో విచారణలో ఉన్న అంశాలపై చర్చించటం సరికాదన్నారు. భరత్‌రెడ్డి కుటుంబం తనపై కుట్రతో ఏనాడైనా అంతం చేయాలని చూస్తున్నట్లు జనార్దనరెడ్డి సువర్ణసౌధలో ఆరోపించారు. బళ్లారిని రిపబ్లిక్‌గా మార్చిన జనార్దన్‌రెడ్డి ఆటలు సాగనివ్వబోమని జిల్లా కాంగ్రెస్ సీనియర్లు నాగేంద్ర కూడా ఆ సందర్భంగా ప్రకటించారు. తాజా సంఘటనలో ఈ కుటుంబాల మధ్య తగవులాట తీవ్రరూపం దాల్చి కాల్పులు, ఓ కార్యకర్త మరణానికి దారి తీసినట్లు రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 2013 ఎన్నికల ముందు గాలి 'బళ్లారి రిపబ్లిక్'ను వ్యతిరేకిస్తూ పాదయాత్ర చేసి, ఆ ఎన్నికల్లో విజయం సాధించారు. నేడు కాల్పుల సంఘటనను భాజపా రాజకీయంగా వాడుకోవాలని చూడటంపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్షలు పార్టీకి చేటు తెచ్చేలా మారకూడదని ఆయన సీనియర్లకు సూచించారు.

గాలి జనార్దన్‌రెడ్డి ఇంటి ముంగిట రక్తం చిందిన చోటు.. ఇక్కడే వివాదాలకు ఆజ్యం

ముఖ్యమంత్రి సీరియస్..

- 'భరత్‌రెడ్డితో ఏంటి మాట్లాడేది? మనకు గొడవలు అవసరం లేదు. అక్కడ (బళ్లారి) కార్యకర్త మరణించాడు. మనవారు వెళ్లి వాళ్ల (భాజపా నేతల) ఇళ్ల ముందు బ్యానర్ కట్టడం రాంగ్ డైరెక్షన్..' అంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తూనే బళ్లారి ఎమ్మెల్యేతో మాట్లాడేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిరాకరించారు.

అంతా స్వార్థం

- 'బళ్లారి ఘటనను భాజపా నాయకులు రాజకీయ స్వార్థానికి వాడుకుంటున్నారు. బ్యానర్ కట్టే విషయంలో జరిగిన గొడవలో కాంగ్రెస్ కార్యకర్త మరణించడం దురదృష్టకరం. ఈ విషయంలో భాజపానే ప్రజల సానుభూతి పొందేందుకు ప్రయత్నాలు చేస్తోంది' అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్ వ్యాఖ్యానించారు. ఇలాంటి వాటికి బెదిరేది లేదన్నారు.

అయ్యో పవన్..

ఈ పోలీస్ అధికారి పేరు పవన్ నెజ్జూరు. లోకాయుక్త ఎస్పీగా బెంగళూరులో పనిచేస్తున్న ఆయన గురువారం ఉదయమే బళ్లారికి చేరుకుని ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిస్థితులు తెలుసుకుని.. కుర్చీలో కుదురుగా కూర్చునేలోగానే మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి ఇంటి ముంగిట కాంగ్రెస్- భాజపా వర్గాల ఘర్షణ ఆయనను ఉక్కిరి బిక్కిరి చేశాయి. చివరికి పోలీస్ యంత్రాంగాన్నే ముప్పుతిప్పలు పెట్టాయి. గొడవలు.. తోపులాటలు.. కాల్పులు.. రక్తం చిందడంతో పవన్ నిలువలేని పరిస్థితి. బాధ్యతలు స్వీకరించిన కొద్ది గంటల్లోనే ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలనేందుకు ఆయన ఘటన ఓ ఉదాహరణ.

మా నేతలకు రక్షణేదీ?

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : బళ్లారిలో జరుగుతున్న హింసాత్మక ఘటనలను దృష్టిలో ఉంచుకుని మాజీ మంత్రి బి శ్రీరాములు, ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డికి భద్రత కల్పించాలని పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ) డాక్టర్ ఎంఏ సలీంను భాజపా నాయకులు కోరారు. విపక్ష నాయకులు అశోక్, చలువాది నారాయణ స్వామి, మాజీ మంత్రి మహేశ్ టెంగినకాయి తదితర నేతలు శుక్రవారం డీజీపీని కలిసి ఓ వినతిపత్రాన్ని అందించారు. జనార్దన్‌రెడ్డిపై పెట్రోలు బాంబు వేసి దాడికి కుట్ర జరుగుతున్న అనుమానం ఉందని అశోక్ తెలిపారు. తమ నేతలు ఇద్దరికీ రక్షణ కల్పించాలని వినతి పత్రంలో కోరారు.

డీజీపీ ఎంఏ సలీంకు వినతిపత్రాన్ని అందిస్తున్న భాజపా నేతలు

వివాదాలకు కేంద్రం

- గనినాడు బళ్లారి నగరంలో మహర్షి వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు సిద్ధమైన వేదిక ఇదీ. మైసూరు శిల్పి యోగిరాజ్ తీర్చిదిద్దిన ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శనివారం ప్రారంభించాల్సి ఉండగా.. స్వాగత బ్యానర్లు కట్టే విషయంలోనే గొడవలు మొదలయ్యాయి..

ఉద్యానగరిలో మరో వనసీమ!

విద్యా, వైద్యానికి 'కార్పొరేట్' చేయూత

ఈనాడు, బెంగళూరు : కర్ణాటక కార్పొరేట్ దిగ్గజాలు తమ సేవా హస్తాన్ని మరింత విస్తరించాయి. విద్య, వైద్య రంగాల్లో వేలాది కోట్లను సామాజిక సేవా కార్యక్రమాల్లో (సీఎస్ఆర్) భాగంగా సాయం అందించేందుకు సిద్ధం కావడంతో సర్కారు భూములు సమకూర్చాలని తీర్మానించింది. శుక్రవారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాలపై సర్కారు కీలకమైన తీర్మానాలు తీసుకుంది. ఆ వివరాలిలా..

- రాష్ట్రవ్యాప్తంగా అవయవాల స్వీకర్తల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో సర్కారు దేశంలోనే అతిపెద్ద అవయవమార్పిడి కేంద్రం, గ్యాస్ట్రోఎంట్రాలజీ సంస్థ ఏర్పాటు చేసేందుకు ప్రముఖ ఐటీ సంస్థ విప్రో అధినేత అజీమ్‌ప్రేమ్‌జీ ఫౌండేషన్ ద్వారా.. నిమ్హాన్స్ పరిసరాల్లో ఏర్పాటు చేయనుంది. అవసరమైన స్థలాన్ని సర్కారు ఇవ్వనుండగా, ఈ సంస్థ స్థాపనకు అయ్యే రూ.1000 కోట్ల వ్యయాన్ని అజీమ్‌ప్రేమ్‌జీ సంస్థ భరించనుంది. ఐదేళ్ల ప్రాజెక్టులో భాగంగా తొలి ఏడాది 300 పడలకు, మొత్తంగా ఐదేళ్లలో వెయ్యి పడకలతో ఈ వైద్య సంస్థ పూర్తి కానుంది. ప్రతి ఏటా అయ్యే నిర్వహణ వ్యయం రూ.350 కోట్లను అజీమ్ సంస్థ భరించనుంది. మూత్రపిండాలు, గుండె, కాలేయం వంటి అన్ని రకాల అవయవాల మార్పిడి వ్యవస్థలు ఈ సంస్థలో ఉంటాయని వైద్య విద్యాశాఖ మంత్రి శరణప్రకాశ్ పాటిల్ వెల్లడించారు.



బసవణ్ణ పేరిట మహా ఉద్యానవనం



అజీమ్ ప్రేమ్‌జీ సేవా దృక్పథం

యలహంకలో వనం

బెంగళూరులో ఇప్పటికే లాల్‌బాగ్, కబ్బన్‌పార్క్ వంటి ఉద్యానవనాలు ఉండగా.. మరో భారీ వనాన్ని తీర్చిదిద్దాలని సర్కారు నిర్ణయించింది. యలహంకలోని మాదప్పనహళ్లిలో విశ్వగురువు బసవణ్ణ జీవవైవిధ్య ఉద్యానవనం కోసం 153 ఎకరాల స్థలాన్ని సేకరించినట్లు అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే తెలిపారు. దీనికి రూ. 50.29 కోట్లు వ్యయం చేస్తారు. ఔషధ, వైవిధ్య పక్షిధామాలు ఇందులో ప్రత్యేక ఆకర్షణలు కానున్నాయి.

- గ్రామీణులకు ఏడాదంతా ఉపాధి, గ్రామీణ పాఠశాలలు, రహదారులు, శ్మశానాలు, ఆస్పత్రుల నిర్మాణానికి ఉపయోగపడే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వీబీ-జీ-రామ్-జీ పేరుగా మార్చి, ఈ పథకం ద్వారా జాతీయ రహదారులు నిర్మించేందుకు 60 శాతం కేంద్రం, 40శాతం రాష్ట్రం ఇవ్వాలన్న నిబంధనలు తేవటం సరికాదంటూ మంత్రివర్గం ఆక్షేపించింది. రాజ్యాంగంలోని ఉపాధి హక్కును ఉల్లంఘించే ఈ నూతన పథకాన్ని ఖండిస్తూ మంత్రివర్గ తీర్మానం చేసింది.
- ఇన్ఫోసిస్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో బెంగళూరు గ్రామీణ, శివమొగ్గ జిల్లాల్లోని వందకు పైగా ప్రభుత్వ పాఠశాలలను కర్ణాటక పబ్లిక్ శాలలుగా మార్చేందుకు రూ. 685 కోట్లను కేటాయిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 35 కోట్లతో 41 వేలకు పైగా విద్యోపకరణాల కొనుగోలుకు ఆమోదం తెలిపారు. ● బెంగళూరు పెరిఫెరల్ వలయ రహదారి భూసేకరణలో పరిహారానికి నిధులు సేకరణ, బెంగళూరు సబర్బన్ రైలు పథకానికి కేంద్ర, రాష్ట్రాలు కలిసి రూ. 2,135కోట్ల అంచనా వ్యయానికి ఆమోదం తెలిపారు. ● కిద్వాయ్ ఆస్పత్రిలో రేడియో డయాగ్నాస్టిక్ విభాగానికి అవసరమైన వ్యవస్థల కొనుగోలుకు రూ. 12కోట్లు, కలబురగితో పాటు పలు జిల్లాల్లో కాంగ్రెస్ కార్యాలయం కట్టడానికి స్థలాల మంజూరుకు ఆమోదం లభించింది.

ఏప్రిల్‌లో సీఈటీకి సన్నాహాలు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ఈ విద్యా సంవత్సరం ఏప్రిల్ 23, 24 తేదీల్లో ఇంజినీరింగ్, వ్యవసాయ విద్యలో ప్రవేశానికి ప్రత్యేకించిన సాధారణ ప్రవేశ పరీక్ష- సీఈటీ నిర్వహిస్తామని ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ వెల్లడించారు. కర్ణాటక ఇంజినీరింగ్, ఫార్మసీ, డీఫార్మా, వ్యవసాయం, హోమ్‌సైన్స్, పశువైద్య విద్య తదితర కోర్సుల ప్రవేశానికి 23న భౌతిక, రసాయన శాస్త్ర పరీక్షలు, ఏప్రిల్ 24న గణితం, బయాలజీ పరీక్షలు ఉంటాయన్నారు. ఈ నెల 17 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవలసి ఉంటుందని వివరించారు. ఎంఎస్సీ నర్సింగ్, ఎంపీటీ, ఎంఎస్సీ ఏహెచ్ఎస్ పరీక్షలను కర్ణాటక పరీక్ష ప్రాధికార జులై 18, కేఎస్ఈటీని అక్టోబరు 11, ఎంఫార్మా ప్రవేశ పరీక్షను నవంబరు 21న నిర్వహిస్తాయని తెలిపారు. సీఈటీకి సంబంధించిన మార్గదర్శకాల వివరాలున్న చిరు పుస్తకాన్ని వైద్య విద్య మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్, ప్రాధికార డైరెక్టర్ ప్రసన్న విడుదల చేశారు.

మోడు.. అందాల నెలరేడు!

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : లాల్‌బాగ్ జాతీయ ఉద్యానవనంలో పడిపోయిన చెట్టు కొమ్మలను దారు శిల్పాలుగా మార్చే కార్యశాల శుక్రవారం ప్రారంభమైంది. కర్ణాటక శిల్పకళా అకాడమి అధ్యక్షుడు ఎంసీ రమేశ్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ వైఎస్ పాటిల్, పర్యావరణ వేత్త డాక్టర్ ఏఎన్ యల్లప్ప రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆర్. గిరీశ్, ఆర్. చంద్రశేఖర్, డాక్టర్ ఎం. జగదీశ్, హెచ్‌టీ బాలకృష్ణ తదితరులు కొన్ని చెట్ల మోడులను కొంత చెక్కి కార్యశాలను ప్రారంభించారు. లాల్‌బాగ్‌లో నిర్వహిస్తున్న రెండో జాతీయ కార్యశాల ద్వారా వృథాగా పడేయవలసిన దుంగలను శిల్పాలుగా మలిచి ఇదే ఉద్యానంలో అమర్చుతామని ఎంసీ రమేశ్ తెలిపారు. దారు శిల్పాలతో పాటు, కొన్ని బండరాళ్లను కూడా శిల్పాలుగా మలిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

పడిపోయిన కాండానికి రూపునివ్వడానికి నిపుణుల రంగప్రవేశం

బాలల్లోనూ భయానక వ్యాధులు

చరవాణులు తెచ్చిపెట్టిన సమస్య

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : మారిపోతున్న జీవనశైలి, పాశ్చాత్య ఆహార పద్ధతి, ఎక్కువ సమయం టీవీలు, చరవాణుల ముందు కాలం గడుపుతన్న బాలల్లో అనారోగ్య సమస్యలు తీవ్రమయ్యాయి. జాతీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వైద్య, ఆరోగ్య పరీక్షల్లో 33.59 లక్షల మంది బాలలు వేర్వేరు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 93.41 లక్షల మంది బాలలు పేర్లు నమోదు చేసుకోగా, ఏప్రిల్ నుంచి నవంబరు మధ్యలో 80.27 లక్షల బాలలకు వైద్య పరీక్షలు పూర్తయ్యాయి. చర్మ, దంత, దృష్టి, శ్రవణ దోషాలు, శ్వాసకోశ, హృద్రోగ సమస్యలు, ఎదుగుదల తగ్గడం, నేర్చుకోవడం పట్ల ఆసక్తి లేకపోవడం, అపోష్టికత, రక్తహీనత తదితర సమస్యలను వైద్యులు గుర్తించి, చికిత్సలకు సిఫార్సు చేశారు.

సెల్‌ఫోన్లలో మునిగితేలుతున్న పసిమొగ్గలు

మండ్యకు రానున్న ప్రధాని

మండ్య, న్యూస్‌టుడే : మండ్య జిల్లా నాగమంగల తాలూకాలోని ఆదిచుంచనగిరి ప్రధాన మఠానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 23న రానున్నారు. బాలగంగాధరనాథ స్వామి సమాధి (గద్దుగె)ని ప్రారంభించి, నిర్మలానందనాథ స్వామి వార్షిక పట్టాభిషేకంలో పాల్గొంటారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తారని మఠం ప్రతినిధులు తెలిపారు.

అశ్లీల సందేశాలు పంపి.. కటకటాల పాలయ్యారు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : సినీనటుడు దర్శన్ భార్య విజయలక్ష్మిని కించపరిచేలా అశ్లీల సందేశాలను పంపించిన నిందితులు చంద్రు, నిఖిల్ అనే వ్యక్తులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. దావణగెరెలో డిసెంబరులో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ఆమె హాజరై ప్రసంగించారు. ఆ ప్రసంగాన్ని వక్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల్లో అశ్లీల సందేశాలను సృష్టించారనేది అభియోగం. 15 ఇన్‌స్టాగ్రామ్‌లలో 150 అశ్లీల సందేశాలను పంపారు. వాటికి వ్యతిరేకంగా ఆమె నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను గుర్తించడంలో జాప్యం జరుగుతుండటంతో ఇటీవల ఆమె నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్‌ను కలిసి న్యాయం చేయాలని కోరిన నేపథ్యంలో అధికారులు స్పందించారు.

సురేశ్‌కుమార్‌కు మోదీ ఫోన్!

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : బెంగళూరు నుంచి కన్యాకుమారి వరకు 702 కి.మీ. సైకిల్‌పై వెళ్లిన మాజీ మంత్రి, రాజాజీనగర ఎమ్మెల్యే సురేశ్‌కుమార్ (70) సాధనను ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు. కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌కు తన స్నేహితులతో కలిసి సైకిళ్లపై గత డిసెంబరు చివరి వారంలో ఆయన వెళ్లి వచ్చారు. గత ఏడాది తమ బృందం మొత్తం 8 వేల కిమీ సైకిల్ యాత్రను చేసి వచ్చామని ప్రధానికి తెలిపానని సురేశ్‌కుమార్ వెల్లడించారు. ఎమ్మెల్యే సాధనను ప్రధాని మోదీ, తన ఎక్స్ కార్ప్ ఖాతాలో పోస్టు చేశారు.

బనశంకరి కోవెలలో నవచండికా హోమం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : బనశంకరి ఆలయం జాతర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం నవచండికా హోమాన్ని నిర్వహించారు. మూల విరాట్టు ముందు వేర్వేరు వేపుళ్లను నైవేద్యంగా ఉంచారు. శనివారం మధ్యాహ్నం నుంచి రథారోహణ, రథోత్సవాలు మొదలవుతాయి. సాయంత్రం ఆరు గంటలకు శాకంబరీదేవిని ముత్యాల పల్లకిలో ఊరేగిస్తారు. రథోత్సవాన్ని పురస్కరించుకుని సారక్కి, జేపీనగర, కుమారస్వామి లేఅవుట్, బనశంకరి చుట్టుపక్కల ప్రాంతాల్లో వాహన సంచారంలో మార్పులు ఉంటాయని దక్షిణ విభాగం ట్రాఫిక్ రాణాల పోలీసులు తెలిపారు.

అమ్మవారికి నైవేద్యంగా వేర్వేరు వేపుళ్లు

కలబురగి కారాగారంలో అధికారుల తనిఖీలు

కలబురగి, న్యూస్‌టుడే : కలబురగి కేంద్ర కారాగారంలో మద్యం తాగుతూ, జూదం ఆడుతున్న వీడియోలకు సంబంధించి నలుగురు ఖైదీలపై కేసు నమోదు చేశారు. మద్యం, సిగరెట్లు తాగుతున్న వారిని ఆకాశ్, రాకేశ్, ప్రజ్వల్, కుమార్‌గా గుర్తించారు. వీరిపై ఇప్పటికే కేసు నమోదు కాగా, కారాగార శాఖ ఉన్నతాధికారి ఆనందరెడ్డి నేతృత్వంలో శనివారం నుంచి వారిని విచారిస్తారు.

ఆకాశవీధిలో విహారమెంతో హాయి!

మంగళూరు, న్యూస్‌టుడే : కరావళి ఉత్సవాల్లో భాగంగా మంగళూరులో హెలికాప్టర్ రైడ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు. సుల్తాన్ బతేరి నుంచి ప్రారంభమయ్యే ఈ పయనం మంగళూరు, చుట్టుపక్కల ప్రాంతాలపై ఏడు నిమిషాలు కొనసాగుతుంది. ప్రతి ప్రయాణంలో ఐదుగురికి అవకాశాన్ని కల్పిస్తున్నారు. పెద్దలకు రూ. 3500, 2-12 ఏళ్ల వయసు బాలలకు రూ. 2 వేలు, సీనియరు సిటిజన్లకు రూ. 2500 చెల్లించవలసి ఉంటుంది. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య హెలీ రైడ్లు నిర్వహిస్తున్నారు. ఆదివారంతో కరావళి ఉత్సవాలతో పాటు హెలీరైడ్ కూడా ముగుస్తుంది. గత వారం నుంచి హెలీ రైడ్‌ను నిర్వహిస్తుండగా నిత్యం పాతిక రౌండ్లలో ప్రయాణికులు వెళ్లి వస్తున్నారని స్మార్ట్ సిటీ ఎండీ అరుణ్ ప్రభ తెలిపారు. సుల్తాన్ బతేరి నుంచి టేకాఫ్ అయి అళివెబాగిలి, అక్కడి నుంచి ఉళ్లాల వరకు వెళ్లి తిరిగిరావచ్చు. విమాన ప్రయాణం చేసిన వారు కూడా హెలికాప్టర్ ప్రయాణ అనుభవం కోసం ఉడుపి, ఇతర ప్రాంతాల నుంచి మంగళూరుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

మంగళూరులో ఓ హెలికాప్టర్ వద్ద ప్రయాణికులు

అత్యాచారం కేసులో శిక్ష సబబే

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : బాలిక (13)పై అత్యాచారానికి పాల్పడి, పోక్సో చట్టం కింద కేసు నమోదైన అనంతరం నేరం రుజువు కావడంతో కోలారులోని న్యాయస్థానం ఒక నిందితునికి పదేళ్ల కారాగార శిక్ష, రూ. 10 వేల జరిమానా విధించింది. బాలిక ఏడు నెలల గర్భవతిగా ఉన్నప్పుడు నేరం వెలుగులోకి వచ్చింది. ప్రేమిస్తున్నానని నమ్మించి నిందితుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని గుర్తించారు. ఈ కేసులో నా వాదనలు పూర్తిగా ఆలకించలేదని, డీఎన్ఏ పరీక్షలు చేయించాలని, కేసు రద్దు చేయాలని కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో నిందితుడు వేసుకున్న అర్జీని న్యాయమూర్తి కొట్టివేశారు. దిగువ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు సబబుగా ఉందని జస్టిస్ జి బసవరాజు పేర్కొన్నారు.

మంటల్లో కార్లు

బెంగళూరు జేపీనగరలోని మంజునాథ్ అనే వ్యక్తి నివాసంలో రూ. 82 లక్షల విలువైన బీఎండబ్ల్యూ కారు, రూ. 50 లక్షల విలువైన టయోటా క్యామరి కారు మంటల్లో కాలిపోయాయి. గురువారం అర్ధరాత్రి 2.30 అనంతరం మంటలు చెలరేగాయి. అగ్నిమాపకదళ సిబ్బంది సమాచారం అందుకుని వచ్చేలోగా కార్లు, వాటిని ఉంచిన గ్యారేజీ పూర్తిగా ఇలా కాలిపోయాయి. (న్యూస్‌టుడే, మల్లేశ్వరం)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

సీబీఐ విచారణకు భాజపా పట్టు

ఎమ్మెల్యే భరత్‌రెడ్డిపై మాజీ మంత్రి శ్రీరాములు ధ్వజం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ మోకా తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారిలో బ్యానర్, ఫ్లెక్సీల తొలగింపు సందర్భంగా చోటుచేసుకున్న ఘర్షణ, కాల్పుల ఘటనలో యువకుడు మృతిచెందడంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా. సీబీఐ నేతృత్వంలో దర్యాప్తు జరిపించాలని మాజీ మంత్రి బి.శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిరుగుప్ప రహదారిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంఘటనలో అమాయకుడైన 26 ఏళ్ల యువకుడు రాజశేఖర్ రెడ్డి మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. మృతిచెందిన యువకుడు కాంగ్రెస్, భాజపా, జేడీఎస్‌కు చెందినవాడైనా సరే.. అలాంటి సంఘటన జరిగి ఉండకూడదు. యువతకు రాజకీయాల్లో ఎలా ఉపయోగించకుంటారనే దానిపై ఇది ఆధారపడి ఉంటుందన్నారు. యువతను తీసుకువచ్చి గొడవ సృష్టించి చిన్న చిన్న కారణాలతో వారిని బలి ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. జనార్దన్‌రెడ్డి నివాసం వద్ద ఉద్దేశపూర్వకంగా బ్యానర్ ఏర్పాటు చేయడం వంటి చిన్న సమస్యను అక్కడే పరిష్కరించుకోవాలన్నారు. జనార్దన్‌రెడ్డి దీనిపై ప్రశ్నించినప్పుడు ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అప్పుడు సతీష్‌రెడ్డి, ఇతర మద్దతుదారులు అకస్మాత్తుగా అతనిపై దాడి చేశారు. అక్కడే ఉన్న పోలీసులు తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులను చెదరగొట్టారు. ఈ సమయంలో సతీష్ రెడ్డి భద్రతా సిబ్బంది సినిమా శైలిలో కాల్పులు జరిపారని తెలిపారు. దీనికి ఎవరు అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. బహిరంగంగా కాల్పులు జరపడం ఎంతవరకు సరైనది అని ప్రశ్నించారు. కాల్పుల తర్వాత ఎవరి పాయింట్ 76 ఎం.ఎం. బుల్లెట్ దొరికిందని ప్రశ్నించారు. ఈ సంఘటనలో రెండు వర్గాల మధ్య రాళ్ల దాడి జరిగింది. మా బృందంలో చాలా మంది గాయపడ్డారని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులు జరిపిన కాల్పులు సందర్భంగానే యువకుడు మృతిచెందినట్లు తెలుస్తోంది. సతీష్ రెడ్డి ప్రముఖ వ్యక్తి కాదు. అతను గన్‌మెన్‌లను ఉంచుకుని దారుణానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. జనార్దన్‌రెడ్డి ఇంటిని తగలబెడతానని ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యే ముందుగానే పథకం ప్రకారం పెట్రోల్ బాంబులు తెచ్చాడని ఆరోపించారు. రాజకీయం, స్వార్థ ప్రయోజనాల కోసం వాల్మీకిని మధ్యలోకి తీసుకురావడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యే ఎక్కడ చదువుకున్నాడో ముఖ్యం కాదు. ఆయన సంస్కృతి కూడా చాలా ముఖ్యమన్నారు. సతీష్‌రెడ్డిని ఆసుపత్రిలో చేర్చే వరకు అతనికి ఏమి జరగలేదు. కేవలం బోగస్ బ్యాండేజ్ మాత్రమే అన్నారు. ఎమ్మెల్యేకు చిన్న వయస్సు, మంచి భవిష్యత్తు ఉంది. ఆయన వేగం తగ్గించుకోకుంటే ప్రమాదం జరగడం ఖాయమన్నారు. ఇలాంటి కాల్పులకు మేము భయపడం, హైకోర్టు, సీబీఐచే విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. జనార్దన్‌రెడ్డి, బి.శ్రీరాములు, సోమశేఖర్‌రెడ్డితో సహా మొత్తం ఏడుగురు గన్‌మెన్లు ఉన్నారు. వారి వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. యువకుడి శరీరంలో ఉన్న బుల్లెట్ ఒక ప్రైవేట్ తుపాకీ నుంచి వచ్చినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీ శాంత, భాజపా జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ మోకా, తదితరులు పాల్గొన్నారు.

'నారా కుటుంబంపై విమర్శలు సహించం'

మాట్లాడుతున్న బుడా మాజీ అధ్యక్షుడు నారా ప్రతాప్‌రెడ్డి, చిత్రంలో మేయర్ పూజారి గాదెప్ప, ముండరగి నాగరాజు తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి నుంచి జిల్లాలో ద్వేషపూరిత రాజకీయాలు ప్రారంభమయ్యాయి. ఆయన పరిపాలనలో జరిగిన అక్రమాలపై ఓ పుస్తకం రాయవచ్చు. అలాంటి వ్యక్తులు నారా కుటుంబం గురించి మాట్లాడే ముందు జాగ్రత్తగా ఉండాలి. మా కుటుంబానికి ఎలాంటి నేర నేపథ్యం లేదని బుడా మాజీ అధ్యక్షుడు నారా ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బళ్లారి నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాజపా ప్రభుత్వ హయాంలో 2008లో తొలిసారిగా బళ్లారిలో గన్‌మెన్‌లను చూశాను. జనార్దన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బళ్లారిలో దారుణాలు ప్రారంభమయ్యాయి. బళ్లారికి మొదట బ్యానర్ సంస్కృతిని పరిచయం చేసింది జనార్దన్‌రెడ్డి. తన పరిపాలనలో గడిగి చెన్నప్ప కూడలిలో రాత్రికి రాత్రే గడియార గోపురం కనిపించకుండా చేశారు. కర్ణాటక - సరిహద్దులోని సుంకలమ్మ ఆలయాన్ని కూల్చివేశారు. పరిశ్రమ కోసం కుమార్తె బ్రాహ్మణి పేరుతో రైతుల నుంచి వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి ఇతర కంపెనీకి స్థిరాస్తి వ్యాపారం చేశారని ఆరోపించారు. ఇలాంటి అనేక అక్రమాలకు పాల్పడిన జనార్దన్‌రెడ్డి అక్రమాల గని అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బళ్లారిలో వాల్మీకి విగ్రహం ఆవిష్కరణ, రోడ్లు, కూడళ్లను అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళ్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డిని చూసి తట్టుకోలేకపోయారు. బ్యానర్ సమస్యపై గొడవ సృష్టించారు. తన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు గొడవ అనే సాకుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు. బ్యానర్ తొలగింపు విషయం రెండు రోజుల ముందే చర్చించుకొని బ్యానర్ చింపి గొడవ సృష్టించారని తెలిపారు. గాలి జనార్దన్‌రెడ్డికి అభివృద్ధిపై మక్కువ ఉంటే వారి ప్రభుత్వం కేంద్రంలో ఉంది. కేంద్రంపై ఒత్తిడి తీసుకుని ఎన్ఎండీసీ పరిశ్రమను స్థాపించాలన్నారు. మండలి అధ్యక్షుడు ముండరగి నాగరాజు, మేయర్ పూజారి గాదెప్ప, నేతలు మానయ్య, ఎల్, మారెణ్ణ పాల్గొన్నారు.

పారదర్శకంగా దర్యాప్తు

నాలుగు కేసులు నమోదు చేశామన్న ఏడీజీపీ

వివరాలు వెల్లడిస్తున్న హితేంద్ర

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం సిరుగుప్ప రహదారి హవంబావిలో గురువారం రాత్రి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి నివాసం సమీపంలో జరిగిన ఘర్షణ, ఒక యువకుడి మృతిపై మొత్తం నాలుగు కేసులు నమోదు చేసినట్లు అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (శాంతిభద్రతలు) ఆర్.హితేంద్ర వెల్లడించారు. శుక్రవారం ఆయన ఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వేర్వేరు ఫిర్యాదులు ఆధారంగా మూడు కేసులు, ఒక స్వీయ నిరధన కేసు నమోదు చేశామన్నారు. ఒక యువకుడి మరణం, మహర్షి వాల్మీకిని అవమానించడం, దాడికి సంబంధించిన ఫిర్యాదులు నమోదు చేసినట్లు వివరించారు. బళ్లారిలోని రాజకీయ నాయకుల ప్రైవేట్ అంగ రక్షకుల చెందిన ఐదు తుపాకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారి సన్నిహితులకు చెందిన తుపాకులను కూడా గుర్తించే పనిలో ఉన్నట్లు చెప్పారు. దొరికిన తుపాకులను పోరెన్సిక్ పరీక్ష కోసం పంపామన్నారు. జనార్దన్‌రెడ్డి వద్ద తుపాకీ లేదని స్థానిక పోలీసులు తెలిపారని, అయితే వారిని తనిఖీ చేయాలని ఆదేశించామన్నారు. స్థానిక సిబ్బంది ఎవరూ తుపాకీని ఉపయోగించలేదన్నారు. మృతిచెందిన రాజశేఖర్ శరీరంలో లభించిన బుల్లెట్, స్వాధీనం చేసుకున్న తుపాకులను పోల్చి ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాలకు పంపామని తెలిపారు. తప్పు ఎవరిదైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాత్రి జరిగిన ఘర్షణపై బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అనుచరుడు చానాల్ శేఖర్, గాలి జనార్దన్‌రెడ్డి, గాలి సోమశేఖర్‌రెడ్డి, బి.శ్రీరాములు, మోక్షార్ శ్రీనివాస్, ప్రకాశ్‌రెడ్డి, రమణ, పి.పాలన్న, దివాకర్, మారుతి ప్రసాద్, దమ్మూరు శేఖర్, అలీఖాన్‌పై కేసులు నమోదవగా మిగిలిన మూడు కేసుల్లో గాలి జనార్దన్‌రెడ్డి పేరు ఉంది.

వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠాపన తాత్కాలికంగా వాయిదా

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, చిత్రంలో బుడా అధ్యక్షుడు జె.ఎస్.ఆంజనేయులు తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి మృతి నేపథ్యంలో బళ్లారి నగరంలో శాంతిభద్రతల దృష్ట్యా శనివారం జరగాల్సిన మహర్షి శ్రీవాల్మీకి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఉద్రిక్త పరిస్థితిలో వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల పెద్ద విపత్తు సంభవిస్తుందని పేర్కొంటూ జిల్లా యంత్రాంగం, ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే నివేదిక సమర్పించింది. ఈ నేపథ్యంలో విగ్రహాన్ని ఆవిష్కరించడం వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్త మృతి మాకు బాధ కలిగించింది. అయితే శనివారం బళ్లారి నగరంలో అజ్జ (వాల్మీకి) విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. గురువారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠకు అనుమతి లభించక పోవడం, గురువారం బళ్లారిలో రెండు వర్గాల మధ్య ఘర్షణతో బళ్లారి శాంతిభద్రతలు లోపిస్తాయని తాత్కాలికంగా వాయిదా వేశారు. ఫలితంగా సముదాయవర్గాలు నిరాశ చెందాయి.

దమ్ముంటే భరత్‌రెడ్డిని అరెస్టు చేయండి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర డిమాండ్

బీఎంసీఆర్‌సీకి తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు

బళ్లారి, న్యూస్‌టుడే: బ్యానర్, ఫ్లెక్సీ సమస్యలపై ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన హింస కారణంగా జనార్దన్‌రెడ్డి ఇంటి ముందుకు వేలాది మంది రౌడీలు, గుండాలు, కార్యకర్తలను తీసుకుని వచ్చి రాళ్లు విసిరారు. సతీష్‌రెడ్డి అనే వ్యక్తి ప్రైవేట్ గన్‌మెన్‌ల ద్వారా కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బి.వై.విజయేంద్ర పేర్కొన్నారు. బళ్లారి నగరం వాల్మీకి కూడలిలో వాల్మీకి విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా జరిగిన గందరగోళానికి కాంగ్రెస్ సిగ్గుపడాలన్నారు. వాల్మీకిని అన్ని వర్గాల ప్రజలు గౌరవించి పూజించాలనే ఆలోచనతో, మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప, మాజీ మంత్రి బి.శ్రీరాములు వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించారన్నారు. 25 ఏళ్ల క్రితమే బళ్లారి వాల్మీకి కూడలిలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారని తెలిపారు. ప్రస్తుతం రాజకీయ లబ్ధి కోసం నగర ఎమ్మెల్యే గుండాయిజం చేసి అనుమతి లేకుండా బ్యానర్లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి రాళ్లు రువ్వి, కార్యకర్తలపై కాల్పులు జరిపారని, ఇది క్షమించారని నేరమన్నారు. ఈ గుండాయిజం ద్వారా జనార్దన్‌రెడ్డి, శ్రీరాములు, గాలి సోమశేఖర్‌రెడ్డి తదితర భాజపా నేతలు, కార్యకర్తలను బెదిరించే శక్తి వారికి లేదన్నారు. బెళగావి సమావేశంలో ద్వేషపూరిత ప్రసంగ బిల్లును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ముందుగా ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డిని అరెస్టు చేయాలని విజయేంద్ర డిమాండ్ చేశారు. జనార్దన్‌రెడ్డి ఇంటిని తగలబెట్టి అంతం చేస్తానని రెచ్చగొట్టే చర్య తప్ప మరొకటి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చట్టంపై గౌరవం లేదన్నారు. గౌరవం ఉంటే ఎమ్మెల్యేను అరెస్టు చేసి చట్టం గురించి మాట్లాడాలన్నారు. ప్రశాంతంగా ఉన్న బళ్లారిలో శాంతిభద్రతలకు భంగం కలిగించారని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి గౌరవం ఉంటే కేసుపై సమగ్ర దర్యాప్తు కోసం హైకోర్టు న్యాయమూర్తిని నియమించాలని డిమాండ్ చేశారు. రెండు వర్గాల ఘర్షణతో గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాజపా కార్యకర్తలను విజయేంద్ర పరామర్శించారు. మాజీ మంత్రులు, బి.శ్రీరాములు, గాలి జనార్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి, సురేష్‌బాబు పాల్గొన్నారు.

ముగిసిన రాజశేఖర్‌రెడ్డి అంత్యక్రియలు

సతీష్‌రెడ్డిని బెంగళూరుకు తరలింపు

మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

గాయపడిన సతీష్‌రెడ్డి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరంలో కాంగ్రెస్ - భాజపా వర్గాల ఘర్షణలో మృతిచెందిన రాజశేఖర్‌రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం మధ్యాహ్నం ముగిశాయి. గురువారం రాత్రి గాలి జనార్దన్‌రెడ్డి నివాసం ముందు రహదారిపై రెండు వర్గాల నడుమ జరిగిన కాల్పుల్లో రాజశేఖర్ రెడ్డికి బుల్లెట్ తగిలి తీవ్రంగా గాయపడటంతో బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రానికి తరలించారు. బుల్లెట్ రాజశేఖర్‌రెడ్డి వీపు భాగంలోకి చొచ్చుకెళ్లి గుండెలో ఉన్నట్లు శవపరీక్షల్లో గుర్తించి బయటకు తీశారు. బుల్లెట్ ఐదు ముక్కలుగా విడిపోవడంతో వాటిని వైద్యులు బయటకు తీసి సీజ్ చేసి ప్రయోగశాలకు పంపారు. ఘర్షణపై చిత్రదుర్గం ఎస్పీ రంజిత్‌కుమార్ భండారి విచారణ అధికారిగా వ్యవహరిస్తున్నారు. అది ప్రభుత్వ భద్రతా సిబ్బంది ఉపయోగించిన బుల్లెట్ కాదు. ప్రైవేట్ భద్రతా సిబ్బంది జరిపిన కాల్పుల్లో తగిలిన బుల్లెట్‌గా గుర్తించినట్లు 'న్యూస్‌టుడే'కి అధికారులు తెలిపారు. శవ పరీక్ష అనంతరం భారీ భద్రత మధ్య రాజశేఖర్ మృతదేహాన్ని వారి నివాసం వద్దకు తీసుకుని వెళ్లి మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. ముందు జాగ్రత్తగా సండూరు సీఐ మహేష్ గౌడ నేతృత్వంలో డీఆర్‌పీ, కేఎస్‌ఆర్‌పీ పోలీసులతో ఇంటి వద్ద భద్రత ఏర్పాటు చేశారు. అంత్యక్రియలు నిర్వహించిన రహదారిలో 144 సెక్షన్ విధించారు. రాజశేఖర్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాకు చెందిన యువకుడిగా గుర్తించారు. కొన్నేళ్ల క్రితం తండ్రి సురేంద్ర జీవనోపాధి కోసం వచ్చి బళ్లారిలో స్థిరపడ్డారు. సురేంద్ర మొదటి నుంచి ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి అభిమాని, ఆయన వెంట తిరుగుతుండేవారు. ఇటీవల ఆయన మృతి చెందారు. కుమారుడు రాజశేఖర్ రెడ్డి ఈఏడాది అయ్యప్పమాల ధరించాడు. సమీప బంధువు మృతి చెందడటంతో మాల తీసివేశాడు. కొన్ని నెలలుగా బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి వెంట తిరుగుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఘర్షణలో గాయపడిన ఎమ్మెల్యే అనుచరుడు సతీష్‌రెడ్డిని మెరుగైన చికిత్స కోసం గురువారం రాత్రి ప్రత్యేక అంబులెన్స్‌లో బెంగళూరుకు తరలించారు.

గాయపడిన భాజపా కార్యకర్తలు

ప్రైవేటు ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

కాలిపోయిన దుప్పట్లు, కుర్చీలు

మంటలను ఆర్పేందుకు కిటికీలోంచి లోపలికి వెళ్లే ప్రయత్నం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఉన్న యూపీఎస్‌లో ఏర్పడ్డ సాంకేతిక సమస్యతో మంటలు చెలరేగి దుప్పట్లు, కుర్చీలు ఇతర ప్లాస్టిక్ పరికరాలు కాలిబూడిదైన ఘటన గురువారం రాత్రి జరిగింది. యూపీఎస్‌లో మంటలు కనిపించగానే అప్రమత్తమైన వైద్యులు, సిబ్బంది ఆ సమయంలో ఉన్న రోగులను వెంటనే బయటకు తీసుకొచ్చి పక్కనే ఉన్న మరో ఆసుపత్రికి తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. విలువైన పరికరాలు, యంత్రోపకరణాలను సిబ్బంది వేరే చోటికి చేర్చగలిగారు. అయినప్పటికీ అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోగా ప్లాస్టిక్ వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. సుమారు రెండు గంటలపాటు శ్రమించి మంటలను ఆర్పగలిగారు. హొసపేటె పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

EENADU Classifieds
JOBS
ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

బొబ్బట్లు సిద్ధం చేస్తున్న మహిళలు

యరడోణ నుంచి కొప్పళ జాతరకు 62 వేల బొబ్బట్లు

కారటగి, న్యూస్‌టుడే: ఈనెల 5న జరగనున్న దక్షిణ భారత కుంభ మేళాగా పిలిచే కొప్పళ గవి సిద్ధేశ్వర జాతర అన్న సంతర్పణకు కారటగి తాలూకా యరడోణ గ్రామం నుంచి 62 వేల బొబ్బట్లను ట్రాక్టర్‌లో పంపించారు. గ్రామంలోని దేవమ్మ దేవి ఆలయ ఆవరణలో 150మందికి పైగా మహిళలు నాలుగు రోజులు శ్రమించి 16 క్వింటాళ్ల ఆహార పదార్థాలతో ఈ బొబ్బట్లను సిద్ధం చేశారు. దాదాపు రెండు వారాల పాటు జరిగే ఈ ఉత్సవానికి రోజూ వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. భక్తుల అన్న సంతర్పణకు ఈ బొబ్బట్లను పంపిస్తున్నామని యరడోణ గ్రామ మహిళలు తెలిపారు.

'విద్యార్థినులకూ నెలకోసారి సెలవులకు ప్రతిపాదిస్తాం'

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి అనుమతించి, సూచన చేస్తే కళాశాలల విద్యార్థినులకు రుతుచక్ర సెలవును ఇస్తామని ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ తెలిపారు. రవాణా శాఖ ఉద్యోగినులు కూడా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థినులూ సెలవు కావాలని కోరుతూ వినతిపత్రాలు ఇచ్చారని చెప్పారు. ఆ పత్రాలను ముఖ్యమంత్రికి పంపించి, నిర్ణయం తీసుకోవాలని కోరానని తెలిపారు.

తాళమేశారో.. ఇళ్లు గుల్ల చేస్తారు

చోరీ కేసులో అక్కాతమ్ముడి అరెస్టు

నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి ఆభరణాలు

హొసపేటె, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇంటికి కన్నం వేసి దొంగతనాలకు పాల్పడుతున్న అక్కాతమ్ముడిని హరపనహళ్లి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.19.6 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, ఓ ఆటోను స్వాధీనం చేసుకున్నారు. హరపనహళ్లిలో ఉపాధ్యాయురాలి ఇంట్లో డిసెంబరు 30వ తేదీన పట్టపగలే చోరీ జరిగింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఎస్పీ డాక్టర్ సంతోష్ చవాణ్ నేతృత్వంలో సీఐ మహాంతేశ్ సజ్జన్, ఎస్సైలు శంభులింగ హిరేమఠ, మీనాక్షి సిబ్బంది సాయంతో కూపీలాగి నిందితులెవరని తెలియడంతో విస్తుపోవాల్సి వచ్చింది. బాధిత ఉపాధ్యాయురాలి ఇంట్లో పనిమనిషి మణిగేరి సంగీత(35), తన సోదరుడు మణిగేరి వెంకటేశ్ (30)తో కలిసి చోరీకి పాల్పడినట్లు గుర్తించి అరెస్టు చేశారు. ఇంతకు ముందు హరపనహళ్లిలో జరిగిన రెండిళ్లలో జరిగిన చోరీ కేసుల్లోనూ వీరు నిందితులు. 'నాకు ఎవరూ దిక్కు లేదు, ఇంట్లో పనిమనిషిగా నియమించుకోవాలంటూ నమ్మబలికి ఒంటరి మహిళలున్న ఇళ్లల్లో మాయమాటలతో పనికి చేరిన తరువాత మణిగేరి సంగీత, ఇంటి యజమానురాలి వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, నగదుపై వివరాలు తెలుసుకునేది. తరువాత తమ్ముడి సాయంతో ఇంటికి కన్నంవేసి దోచుకునేవారు. ఇద్దరిదీ హరపనహళ్లి తాలూకా కాయకదహళ్లి స్వస్థలం అని పోలీసులు తెలిపారు. కేసు నమోదైన కొద్ది గంటల్లోగా నిందితులను పట్టుకుని, కేసు పరిష్కరించిన అధికారులు, సిబ్బంది ఆనంద్, రవి దాదాపుర, మాలతేశ్ బిళిచోడు, యు.నాగరాజ్, వాసుదేవనాయక్, సిద్ధిముబారక్, ఎర్రిస్వామి, వసంత్‌కుమార్, నారనగౌడ, జగదీశ్, మాబుసాహేబ్, గురుప్రసాద్, ఇమామ్ సాహేబ్‌లను విజయనగర ఎస్పీ ఎస్. జాహ్నవి అభినందించారు.

అరళిహళ్లి తాండా ఉపాధ్యాయినికి దక్షిణ భారత పురస్కారం

ఉపాధ్యాయిని శాంత గడ్డద

విద్యార్థుల మధ్యలో కూర్చొని కలిక ఉపకరణాల ద్వారా పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయిని శాంత

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి తాలూకా సణాపుర గ్రామ పంచాయతీ పరిధి అరళిహళ్లి తాండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని శాంత గడ్డద దక్షిణ భారత ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని శ్రీగురు చైతన్య ఉపాధ్యాయ సంఘం జనవరి 3న నిర్వహిస్తున్న సావిత్రి బాయి పులే జయంతి సందర్భంగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనుంది. ఉపాధ్యాయిని శాంత 19 ఏళ్లుగా విద్యార్థులకు బోధిస్తున్న పాఠాలు, క్రియాశీలత, విధి నిర్వహణ తదితరాలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.

రేవునగరికి వందేభారత్!

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : బెంగళూరు నుంచి మంగళూరుకు వందే భారత్ రైలును అందుబాటులోకి తీసుకువస్తున్నామని కేంద్ర మంత్రి వి.సోమణ్ణ ప్రకటించారు. బెంగళూరు నుంచి మంగళూరుకు, ఉత్తర కర్ణాటక వరకు వందేభారత్ సేవలను విస్తరించాలన్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని మంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో కలిసి ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ప్రకటించారు. సకలేశపుర, సుబ్రహ్మణ్య రోడ్డు మధ్య 55 కిమీ ఘాట్‌లో విద్యుదీకరణ ఇప్పటికే పూర్తయింది. ఈ రైలు సేవలు అందుబాటులోకి వస్తే రెండు నగరాల మధ్య ప్రయాణం 8 గంటల నుంచి 3.5 గంటలకు తగ్గిపోతుంది.

సమ్మె అడ్డుకోవడానికి 'ఎస్మా'

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : తమ డిమాండ్లను పరిష్కరించాలని, వేతన పెంపు, ఆయా రవాణా సంస్థలకు రావలసిన బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది సమ్మెకు సిద్ధమవుతున్న వేళ సర్కారు స్పందించింది. వచ్చే ఆరు నెలల పాటు సమ్మెకు దిగకూడదని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి సమ్మెకు దిగితే ఎస్మా చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయా రవాణా సంస్థలకు జారీ చేసిన సర్క్యులర్‌లో ప్రభుత్వం పేర్కొంది.

మహిళా వైద్యశాలలకు గడ్డురోజులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : పేదలు, దిగువ మధ్యతరగతి వర్గాలకు ఉచిత వైద్యసేవలందిస్తున్న 'గర్భిణులు, బాలింతల ఆసుపత్రు'లను అభివృద్ధి పేరుతో గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) మూసివేసేయత్నాలు చేస్తోంది. నగరంలో ఇలాంటివి 28 ఆసుపత్రులు ఉండగా వాటిల్లో పది మూసివేయనున్నారు. కెంపేగౌడనగర, చామరాజపేట, శాంతినగర, తిమ్మయ్య రోడ్డు, జయనగర, ఆడుగోడి, యడియూరు, ఆజాద్, యశ్వంతపుర తదితర ప్రాంతాల్లో ఉన్న వారంతా ఇకపై ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లక తప్పదని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. నిర్వహణ కష్టంగామారడంతో వాటిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

అంబామఠం జాతరకు ఏర్పాట్లు పూర్తి

నేడు రూ.400 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు

అంబామఠం అంతటా సందడి..సీఎం కార్యక్రమానికి సిద్ధమవుతున్న వేదిక

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అంబామఠంలో జాతర ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఏటా జరిగే జాతరే కావచ్చు..ఈ ఏడాది విశేషంగా నిర్వహించే రథోత్సవం, అంబామాత జంబూసవారీని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభించనున్నారు. శనివారం నాటి వేడుక విశేషతను సంతరించుకుంది. జాతర జరిగే అయిదు రోజులూ ఆరు లక్షల మంది అంబాదేవి మాతను దర్శించుకుంటారు. ఒక్క రథోత్సవం రోజునే ఒకటిన్నర లక్షల మంది భక్తులు రథాన్ని దర్శించుకోనున్నారని తహసీల్దారు అరుణ్ వెల్లడించారు. సీఎం కార్యక్రమం ఉన్నందున ఈ జనం మరింత పెరుగుతారని భావిస్తున్నారు. సోమలాపూరు క్రాస్ నుంచి అంబామఠం వరకూ సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవునా మిరమిట్లు గొలిపే విద్యుత్తు దీపాల అలంకరణ చేశారు. శుక్రవారం సాయంత్రం కొప్పళ ఎంపీ రాజశేఖర్ హిట్నాళ్, స్థానిక ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. 2000 మంది పోలీసు కానిస్టేబుళ్లు అంబామఠంలో కాపలాగా దిగారు. రెండు రోజుల కిందటే సీఎం సింధనూరు పర్యటన ఖరారైంది. సీఎం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు బళ్లారి జిల్లా జిందాల్ నుంచి హెలికాప్టర్‌లో సింధనూరు పట్టణానికి చేరుకుంటారు. మూడు గంటల వరకూ జిల్లాస్థాయి అధికారుల సమావేశం జరుపుతారు. 3.30 గంటలకు సింధనూరు నుంచి అదే హెలికాప్టర్‌లో అంబామఠం చేరుకుంటారు. ఇక్కడి బహిరంగ సభలో సింధనూరు తాలూకాలో జరుపతలపెట్టిన సుమారు రూ.400 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుపుతారు. ఆపై అంబాదేవి రథోత్సవాన్ని ప్రారంభిస్తారు. సరిగ్గా సాయంత్రం అయిదు గంటలకు అంబామఠం నుంచి తిరిగి జిందాల్‌కు పయనమవుతారు.

మఠంలో ఏర్పాట్లు దగ్గరుండి చూస్తున్న ఎంపీ రాజశేఖర్, ఎమ్మెల్యే బాదర్లి



మైసూరు ప్యాలెస్ నమూనాలో స్వాగత ద్వారం

(c) eenadu

కార్యక్రమంలో పురాణ ప్రవచనం చేస్తున్న స్వామీజీ

పురాణ ప్రవచనాలతో మనస్సుకు ఉల్లాసం

సిరుగుప్ప: పురాణ ప్రవచనాల్లో పాల్గొని ఆలకిస్తే ఒత్తిళ్లతో ఉన్న మనస్సుకు ఉల్లాసం కలుగుతుందని విజయపుర రేవణ సిద్ధేశ్వర శాంతాశ్రమద కైవల్యానంద స్వామి పేర్కొన్నారు. శాలిగనూరు గ్రామంలో శ్రీరామలింగేశ్వర ఆలయంలో శ్రీశరణ బసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ యాంత్రిక జీవితంలో జీవనం కలుషితమై చంచలంగా తయారవుతుంది. దీంతో మనశ్శాంతి లేని జీవనం సాగిస్తున్న ప్రపంచంలో మహనీయుల చరిత్రను పురాణాలు, ప్రవచనాల ద్వారా అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని కోరారు.

ఘనంగా గవిసిద్ధేశ్వరుని తెప్పోత్సవం

గంగావతి: కొప్పళ గవిమఠం గవిసిద్ధేశ్వరుని తెప్పోత్సవం గురువారం రాత్రి ఘనంగా జరిగింది. వ్యాపారవేత్త మల్లికార్జున మాళగి సంకల్ప పూజ చేసి దీన్ని ప్రారంభించారు. మేళతాళాలతో గవిసిద్ధేశ్వరుని ఉత్సవమూర్తిని పల్లకిలో తరలించి విద్యుద్దీపాలతో అలంకరించిన తెప్పపై ప్రతిష్ఠించారు. హుబ్బళ్ళి శివాజ్ బృందం గంగాహారతి మధ్య కొలనులో గవిసిద్ధేశ్వరుని ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో జయజయధ్వానాలు చేస్తూ తిలకించారు.

గవిసిద్ధేశ్వరుని తెప్పోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

బళ్లారి క్షేత్రం బంగారం వంటిది: ఎంపీ తుకారాం

కంప్లి, న్యూస్‌టుడే: బళ్లారి క్షేత్రం బంగారం వంటిది. ఒక్కోసారి అనుకోకుండా ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయి. ఏ విషయంలోనైనా ముందు చూపుతో ఆలోచించి వెళ్తే బాగుంటుంది. జరిగిన ఘటన విషయమై అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు. తప్పు చేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు ఉంటాయి. బళ్లారి అంటే భయ వాతావరణం లేకుండా చూస్తారన్నారు. కొత్త సంవత్సరం అందరికీ శుభం జరగాలి. ఈ విషయమై పుట్టిన ఊరిలో నిన్న దేవిని పూజించానని తెలిపారు. ఎంపీ నిధులను క్షేత్రంలోని అన్ని విధాన సభ క్షేత్రాలకు సమానంగా పంపిణీ చేస్తామన్నారు. అంతకుముందు ఆయన బడేసాబ్ ఖాద్రి దర్గా ఉరుసులో పాల్గొన్నారు. ధర్మ గురువు సయ్యద్‌షా అబుల్ హసన్ ఖాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.శ్రీనివాస రావు, ఎం.సుధీర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కంప్లి దర్గా వద్ద ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ తుకారాం

నేడు రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్ రాక

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక సమాచార కమిషన్ కలబురగి బెంచ్ రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్ బి.వెంకట్‌సింగ్ జనవరి 3న బళ్లారి పర్యటనకు రానున్నారు. మధ్యాహ్నం బెంగళూరు నుంచి బయలుదేరి రాత్రికి బళ్లారికి చేరుకుని ప్రభుత్వ అతిథి భవనంలో విశ్రాంతి తీసుకుంటారు. జనవరి 3న ఉదయం 11 గంటలకు నగరంలో పాత జిల్లా పాలనాధికారి కార్యాలయం సభాభవనంలో వివిధశాఖాధికారులతో ప్రగతి పరిశీలన సమావేశంలో పాల్గొంటారని అధికారులు పేర్కొన్నారు.

21, 22 తేదీల్లో మైనారిటీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ యు.నిసార్ అహ్మద్ జనవరి 21, 22వ తేదీల్లో బళ్లారి పర్యటనకు రానున్నారు. జనవరి 20న సాయంత్రం 7గంటలకు బళ్లారి నగరానికి చేరుకుని అతిథి గృహంలో విశ్రాంతి తీసుకుంటారు. 21న ఉదయం 10 గంటలకు నగరంలోని జిల్లా కమిషనర్ కార్యాలయంలో ప్రధాన మంత్రి కొత్త 15 పాయింట్ల కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులతో ప్రగతి పరిశీలన సమావేశం నిర్వహిస్తారు. 3 గంటలకు ఎస్పీ కార్యాలయాన్ని సందర్శిస్తారు. 22న ఉదయం 10.30 గంటలకు నగరంలో జిల్లా పంచాయతీ నజీర్ సభాభవనంలో జిల్లా మైనారిటీ వర్గాల నాయకులతో సమావేశం నిర్వహిస్తారని అధికారులు పేర్కొన్నారు.

ఫిజియోథెరపీ కోర్సుల్లో ప్రవేశాలు

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రస్తుత సంవత్సరం నుంచి బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రం (బీఎంసీఆర్‌సీ) కొత్తగా బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ కోర్సు ప్రారంభిస్తున్నట్లు డైరెక్టర్ గంగాధరగౌడ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది 40 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు ప్రవేశ ప్రక్రియ జనవరి 5 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రాయితీ వాహనాల మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి: మత్స్యశాఖ 2025-26 ఏడాదికి నాలుగు చక్రాల వాహనాల కొనుగోలుకు రాయితీని అందిస్తున్నట్లు సంబంధిత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దళిత, గిరిజన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. వాహనం ఖరీదులో 50 శాతం రాయితీ లేకుంటే గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు అందజేస్తామన్నారు. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను జనవరి 12వ తేదీ లోపు కార్యాలయంలో సమర్పించాలన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

బళ్లారి: నగర సత్యం కళాశాల సమీపంలోని హెచ్చెల్సీ ఉప కాలువలో గుర్తుతెలియని మహిళ(65) మృతదేహాన్ని గ్రామీణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రంలో ఉంచాం. మృతురాలి సంబంధికులు ఉంటే పోలీసులను సంప్రదించాలన్నారు.

వాహనం ఢీకొని చోదకుడు దుర్మరణం

హొసపేటె, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని అజ్మల్ బాషా(56) అనే చోదకుడు దుర్మరణం చెందిన ఘటన శుక్రవారం కూడ్లిగి తాలూకా హొసహళ్లి సమీపం 50వ జాతీయ రహదారిలో జరిగింది. మృతుడిని తుమకూరు జిల్లావాసిగా గుర్తించారు. తను నడుపుతున్న లారీని రోడ్డుకి ఓ వైపు ఆపివేసి, హోటల్లో భోజనం చేయటానికి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. దీనిపై కేసు నమోదు చేసుకున్న కానాహొసహళ్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆందోళనకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆర్.మానసయ్య

పేదలకు భూహక్కు పత్రాలివ్వాలని ధర్నా

మాన్వి, న్యూస్‌టుడే: జిల్లాలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో సాగుచేసుకుంటున్న పేదలకు భూహక్కు పత్రాలు అందించాలని దళిత ప్రముఖుడు, క్రాంతికారి పోరాట సంచాలకుడు ఆర్.మానసయ్య డిమాండ్ చేశారు. లింగసుగూరు తాలూకా గురుగుంటా గ్రామంలో నిర్వహిస్తున్న నిరవధిక ధర్నాలో పాల్గొని మాట్లాడారు. గడిచిన 500 ఏళ్లుగా అరణ్యవాసులకు అటవీ చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదని ఆరోపించారు. గతంలో పాలించిన రాజ వంశస్తుల భూములకు సంబంధించి పహణి పత్రాల్లో అలాగే ఉన్నాయని, వీటిని ప్రభుత్వం పేదలకు వితరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎం.డి.అమీర్ అలి, గంగాధర్, తిప్పరాజ్ గజ్జలగట్ట, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రహదారి భద్రతపై జాగృతి ర్యాలీ

హొసపేటె, న్యూస్‌టుడే: రవాణా శాఖ ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి భద్రత దినోత్సవం సందర్భంగా 3వ తేదీన రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆర్టీవో దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ర్యాలీని గాంధీ కూడలిలో జిల్లా న్యాయమూర్తులు, పాలనాధికారి ప్రారంభిస్తారు. పునీత్‌రాజ్‌కుమార్, అంబేడ్కర్ కూడలిగుండా సాగే ర్యాలీ జిల్లా క్రీడామైదానంలో ముగియనుందన్నారు. సుమారు వెయ్యిమంది విద్యార్థులు, ఆటో, లారీ చోదకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

02-01-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1609.18	1626.09
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	110
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,796	8,844
నీటి నిల్వ (టి.ఎం.సి)	35.986	80.105

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

రోడ్డు భద్రతే జీవితాలకు రక్షణ

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరి జీవితం వారు సంచరించే రోడ్డుపై ఆధారపడి ఉంటుంది. జాగ్రత్తగా వాహనాలు నడపాలని జిల్లా న్యాయసేవా ప్రాధికారి సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని పేర్కొన్నారు. జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ, ప్రాంతీయ రవాణా అధికారి కార్యాలయం సంయుక్తంగా శుక్రవారం ప్రాంతీయ రవాణా అధికారి కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాస వేడుకల కార్యక్రమాన్ని న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు అపాయకరమైనవి, ప్రజా రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ నియమాలను పాటించాలన్నారు. నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి జనవరి 30వ తేదీ వరకు జిల్లాలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఏటా రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారి సంఖ్య మొదటి, రెండో ప్రపంచ యుద్ధాల్లో మృతుల సంఖ్యతో సమానమన్నారు. 2025 గణాంకాల ప్రకారం దేశంలో సుమారు 4.08 లక్షల రోడ్డు ప్రమాదాలు జరగగా 1.72 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. డ్రైవర్ వృత్తి సరిహద్దులో సైనికుల మాదిరిగా ఉంటుందన్నారు. వాహనాలకు బీమా చాలా ముఖ్యం.

మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని చిత్రంలో అధికారులు

ఏదైనా ప్రమాదం జరిగితే బీమా ద్వారా సాయం పొందవచ్చన్నారు. గ్రామాల్లో వాహనాల గురించి సమాచారాన్ని సేకరించి వారిలో అవగాహన కల్పించడానికి బీమా పంపిణీ చేయడానికి రవాణా శాఖ మెగా డ్రైవ్ నిర్వహించాలన్నారు. 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు వాహనాలు నడపడానికి అనుమతిస్తే పిల్లలు తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తూ , జరిమానా విధిస్తామన్నారు. ప్రాంతీయ రవాణా అధికారి కార్యాలయం ముఖ్య అధికారి ఆడివేశ గౌడ మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధికి రవాణా కీలకం. మంచి రవాణా వ్యవస్థ ఉన్న దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. వాయు, జల, ఉపరితల రవాణాలో రోడ్డును ఉపయోగించే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. రోడ్డు నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, పాటించాలన్నారు. ట్రాఫిక్ ఎస్.షఫీవుల్లా మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరూ శిరస్త్రాణాలు, ఇతర వాహనాలు డ్రైవింగ్ చేసే వారు తప్పకుండా సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ప్రాంతీయ రవాణా అధికారి నిజాముద్దీన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అధికారులు గోవిందప్ప, బసవరాజ్ బీరాదర్ పాల్గొన్నారు.

కొప్పళలో రహదారి సురక్షతా కరపత్రాలు విడుదల చేస్తున్న న్యాయమూర్తి మహాంతేశ దరగద

నియమాల ఉల్లంఘనే ప్రమాదాలకు కారణం

గంగావతి, న్యూస్‌టుడే: అత్యధిక రహదారి ప్రమాదాలకు సురక్షతా నియమాల ఉల్లంఘనే కారణం అని కొప్పళ సివిల్ న్యాయమూర్తి, న్యాయసేవల ప్రాధికార కార్యదర్శి మహాంతేశ దరగద పేర్కొన్నారు. ఆయన కొప్పళలో రవాణా శాఖ నిర్వహించిన రహదారి సురక్షతా మాసోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. పోషించే వారు ప్రమాదాల్లో మృతి చెందితే కుటుంబాలు చితికి పోతాయన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడిపే అవకాశం ఇవ్వరాదన్నారు. వాహనాల అమ్మిన వెంటనే కొన్నవారి పేరిట నమోదు చేసివ్వాలన్నారు. లేదంటే ప్రమాదాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రమాదాల నియంత్రణకు సహకరించాలని కోరారు. అదనపు ఎస్పీ ఆర్.హేమంతకుమార్, ఆర్టీవో ప్రభుస్వామి హిరేమఠ, బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు విజయకుమార్, మృత్యుంజయ, మంజునాథ్, విజయేంద్ర పాల్గొన్నారు.

నిందితుల్ని కఠినంగా శిక్షించాలని ధర్నా

మాన్వి, న్యూస్‌టుడే: హుబ్బళ్లి తాలూకా ఇనామ్ వీరాపుర గ్రామంలో ప్రేమించి పెళ్లి చేసుకున్న కుమార్తెను పరువుహత్య చేసిన కుటుంబ సభ్యుల్ని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. వివేకానంద అనే యువకుణ్ని ప్రేమించి పెళ్లి చేసుకున్న మాన్య అనే యువతిని కుటుంబ సభ్యులే హత్య చేయటం క్రూరమైన, హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణించి దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని దళిత సంఘాల నిర్వాహకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి రాసిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయం అధికారికి అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాలకు చెందిన అభ్రహం, సదానంద పన్నూరు, రవీంద్ర జానేకల్, వసంత కొట్నేకల్, రాజకుమార్, స్వామి దాస్, హనుమంతప్ప, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం అధికారికి వినతి పత్రం అందిస్తున్న దళిత సంఘాల కార్యకర్తలు

వాజ్‌పేయీ కూడలి ఏర్పాటుకు వినతి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర శివారు ప్రాంతంలో ఉన్న అటల్ బిహారి వాజ్‌పేయీ కాలనీ ఎదురుగా కూడలికి ఆయన పేరును పెట్టాలని యువసేన సోషియల్ యాక్షన్ క్లబ్ అధ్యక్షుడు మేకల ఈశ్వరరెడ్డి నేతృత్వంలో జిల్లా పాలనాధికారి కె.నాగేంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీ ప్రారంభమై 22 ఏళ్లు గడిచింది. ఈ కాలనీ నుంచి రాష్ట్ర రహదారి 132 రహదారిని కలుపుతుంది. రహదారి వేయకపోవడంతో దుస్థితికి చేరుకుంది. రహదారి, కూడలి అభివృద్ధితో పాటు వాజపేయీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కోరారు. బళ్లారి నగరం రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఉద్యానవనం దుస్థితికి చేరుకుంది. బుడా నేతృత్వంలో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేసి వాజ్‌పేయీ నామకరణం చేయాలన్నారు. సభ్యులు కృష్ణ, భాష, శ్రీనివాసరెడ్డి, మల్లప్ప, శ్రీనివాసరెడ్డి, జగన్నాథ, నారాయణ, వెంకటేశ్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

డీసీ కె.నాగేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంస్థ అధ్యక్షుడు మేకల ఈశ్వర్‌రెడ్డి తదితరులు

బాలలకు హక్కులపై అవగాహన అవసరం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: బాలలకు తమ హక్కులపై అడిగే స్వాతంత్ర్యం ఉంటే వారి మానసిక వికాసానికి ఉపయోగపడుతుందని జిల్లా పంచాయతీ కార్యనిర్వహణ అధికారి మహ్మద్ హ్యారిస్ సుమేర్ పేర్కొన్నారు. బైరాపుర ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పంచాయతీ, తాలూకా పంచాయతీ, గ్రామ పంచాయతీ, విద్యాశాఖ సంయుక్తంగా శుక్రవారం గ్రామంలో పిల్లల ప్రత్యేక హక్కులపై సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు తమ హక్కులపై అడిగే అలవాటుతో ప్రశ్నించే తత్వం పెరుగుతుందన్నారు. బాల భారత పౌరులైన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవర్చే కార్యక్రమం పాఠశాల, కుటుంబం నుంచే ప్రారంభం కావాలని పేర్కొన్నారు. అనంతరం పలు పోటీలు నిర్వహించి విజేతలకు ప్రమాణపత్రాలు, స్మరణికలు అందజేశారు. పాఠశాలకు ఎకరా భూమి దానం చేసిన సిద్ధప్పను సన్మానించారు. పంచాయతీ అభివృద్ధి అధికారిణి లీలావతి భండారి పంచాయతీ ద్వారా సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. జిల్లా బాలల సంక్షేమ అధికారిణి త్రివేణి, విద్యాశాఖాధికారి గురప్ప, మహిళా శిశు సంక్షేమ అధికారి ప్రదీప్, ప్రధానోపాధ్యాయుడు రామ్‌మోహన్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైరాపుర గ్రామంలో విద్యార్థులకు ప్రమాణ పత్రాలు అందిస్తున్న జడ్పీ సీఈవో మహ్మద్ హ్యారిస్ సుమేర్

విద్యార్థులకు అభినందన

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి కమ్మవారి విద్యా సంస్థ విజయ నగర ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు ఇటీవల హైదరాబాద్ గచ్చి బౌలి స్టేడియంలో జరిగిన 'కూచిపూడి కళా వైభవం-2' లో పాల్గొని గిన్నిస్ బుక్‌లో చోటు దక్కించుకున్నారు. 5,800 మంది కళాకారులు పాల్గొన్న కళా వైభవంలో ఈ పాఠశాల విద్యార్థులు ఖుషి విరాజ్, ఇషితా, వందన పాల్గొన్నారు. విద్యా సంస్థ ప్రతినిధులు విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో అభినందించారు. కమ్మ సంఘం అధ్యక్షుడు కె.ఎస్.ఎస్.వి.బి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి పి.రామచంద్ర రావు, ప్రధానోపాధ్యాయుడు కె.విష్ణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న విద్యా సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

ఏర్పాట్లు ఘనం .. అంతలోనే నైరాశ్యం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం వాల్మీకి కూడలిలో మహర్షి వాల్మీకి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నిర్వహించాలని భారీ ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని వాల్మీకి సముదాయానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, లోక్‌సభ సభ్యులతో పాటు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్, ఇతర మంత్రులను ఆహ్వానించారు. కార్యక్రమం కోసం కూడలిలో భారీ ఏర్పాట్లు చేశారు. నగరంలోని వాల్మీకి కూడలిలో నాలుగు వైపులా రహదారులను కాషాయమయం చేశారు. ఫ్లెక్సీలు, బ్యానర్లు నేతలు, కార్యకర్తలు కట్టారు. వాల్మీకి కూడలిలో వేదిక, తదితర వాటి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అంతలోనే గురువారం రాత్రి కాంగ్రెస్ - భాజపా కార్యకర్తల మధ్య ఘర్షణతో ఒకరు మృతిచెందిగా, పలువురు గాయపడ్డారు. నగరంలో శాంతిభద్రతలు లోపించాయి. దీంతో కార్యక్రమం నిర్వహిస్తే శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగే అవకాశాలు ఉన్నాయి. సాయంత్రం కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేయడంతో సముదాయ ప్రజలు, అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు.

కాషాయమయమైన నగరంలోని వాల్మీకి కూడలి

సిద్ధరామయ్యకు సమస్యల స్వాగతం

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని సింధనూరు పర్యటనకు శనివారం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు పలు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది 2023 ఆగస్టులో జిల్లా కేంద్రంలో బాధ్య మంత్రి శరణ ప్రకాష్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ప్రజా సమస్యల వేదిక అంచనాలకు మించి నాడు విజయవంతమైంది. అనేక ప్రజా సమస్యలకు పరిష్కారం లభించింది. ప్రజా వేదికలను తాలూకాలకు విస్తరిస్తామని మంత్రి ప్రకటనను ప్రజలు స్వాగతించారు. అయితే 30 నెలల్లో జిల్లాలో ఒకేసారి జరగడం గమనార్హం. తాలూకాల్లో అసలు జరపనేలేదు. జనాలు తమ గోడు విన్పించేందుకు, అధికారుల్లో కదలిక తెచ్చేందుకు ఏటా మూడుసార్లు అయినా నిర్వహించాలని కోరుకుంటున్నారు. తుంగభద్రకు గేట్లను అమరుస్తున్నందున రెండో పంటను వదులుకున్నారు. దాంతో ఎకరాకు రూ.25 వేల పరిహారాన్ని ఇవ్వాలని, వరి ధాన్యం క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహ ధనాన్ని చెల్లించాలని రైతు సంఘాలు ఒత్తిడి తెచ్చాయి. దళ్(ఎస్) విభాగం రాష్ట్రాధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి సింధనూరులో జరిగిన ర్యాలీలో ఇదే అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. అయితే ఇంతవరకూ అతీగతీ లేదు. గత ఖరీఫ్‌లో అతివృష్టితో పంటలను కోల్పోయిన రైతులకు గత నెలలో తొలి దశలో పరిహారాన్ని విడుదల చేశారు. రెండో దశ పరిహారం కోసం అన్నదాతలు నిరీక్షిస్తున్నారు.

కాకరగల్, జాలహళ్లి టోల్‌గేట్లపై

జాతీయ రహదారి ప్రాధికార నిబంధనల మేరకు 50 కిలోమీటర్ల లోపు రెండు టోల్‌గేట్స్ నెలకొల్పరాదు. దేవదుర్గ తాలూకా కాకరగల్, జాలహళ్లిలో అశాస్త్రీయంగా నిర్మించిన టోల్స్‌ను తొలగించాలని ఎమ్మెల్యే కరెమ్మ గేట్స్ వద్ద ధర్నా చేశారు. అనుకూలంగా ఎంపీ కుమారనాయక్ లేఖ ఇచ్చారు. ఫలితంగా ఒక నెల రోజులు బంద్ చేశారు.

ఎడమకాల్వలో నూతన అక్విడెక్ట్‌ను నిర్మించాలి

తుంగభద్ర ఎడమకాల్వలోని 15 అక్విడెక్ట్స్ శిథిలావస్థకు చేరుకున్నందున కొత్త నిర్మాణాల్ని సీఎం ప్రకటించాలి. జిల్లాలోని జొన్న కొనుగోలు కేంద్రాల్లో నమోదు ప్రక్రియను వెంటనే మొదలు పెట్టేలా ఆదేశాలు ఇవ్వాలి. ప్రకృతి విపత్తు పరిహారం అన్ని తాలూకాల్లోని రైతులకు వెంటనే విడుదల చేయాలి.

- చామరస్ మాలిపాటిల్ (రాజ్య రైతు సంఘం ఉపాధ్యక్షుడు)

తిరిగి కొనసాగిస్తున్నారు. దీనిపై స్పందించాలని దేవదుర్గ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రాయచూరులో కేఎస్ఆర్‌పీ (కర్ణాటక స్టేట్ రిజర్వు పోలీస్) రాయచూరులో స్థాపించాలన్న ప్రతిపాదనలకు ఆర్థిక శాఖ ఆమోదించలేదు. ఎందుకు తిరస్కరించారో స్పష్టం చేయాలన్న ప్రతిపక్ష ఎమ్మెల్యేల డిమాండుకు సర్కారు సమాధానం ఇవ్వలేదు. దీనిపై సీఎం ప్రకటన చేయాలని విపక్షాలు ఒత్తిడి తెస్తున్నాయి.

బోల్తాపడిన ట్రాక్టర్‌ను ఘటనా స్థలం నుంచి తొలగిస్తున్న క్రేన్

ట్రాక్టర్ బోల్తాపడి కార్మికుడి విషాదాంతం

హొసపేటె, న్యూస్‌టుడే: ఐదుగురు కూలీ కార్మికులతో వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడిన ఘటనలో అనూప్(19) అనే కార్మికుడు ట్రాలీ కింద నలిగి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన కూడ్లిగి తాలూకా హారకబావి శుక్రవారం వద్ద జరిగింది. మిగిలిన వారు స్వల్పగాయాలతో బయటపడ్డారు. మృతుడిని పశ్చిమబెంగాల్ వాసిగా పోలీసులు గుర్తించారు. కూలి పనుల కోసం కార్మికులను ఎక్కించుకుని కూడ్లిగి తాలూకా చిక్కజోగిహళ్ళి వైపు వెళ్తున్న ట్రాక్టర్ చోదకుడి అదుపుతప్పి బోల్తాపడింది. దీనిపై కానాహొసహళ్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికుడు అనూప్ మృతదేహం

సింధనూరుకు మంత్రి జార్కిహోళి రాక

రాయచూరు: ప్రజాపనుల శాఖ మంత్రి సతీష్ జార్కికిహోళి శనివారం జిల్లా పర్యటన ఖరారైంది. ఆయన రాణిబెన్నూరు(హావేరి జిల్లా) మున్సిపల్ మైదానంలో మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి. మధ్యాహ్నం 3.30 గంటలకు సింధనూరు జూనియర్ కళాశాల మైదానంలో నిర్మించిన తాత్కాలిక హెలిప్యాడ్‌లో దిగుతారు. అనంతరం సింధనూరు తాలూకా సోమలాపూరు గ్రామంలో జరిగే అంబామఠం రథోత్సవం, ఇతర ప్రగతి కార్యక్రమాల్లో పాల్గొంటారని మంత్రి వ్యక్తిగత కార్యదర్శి రాజప్ప తెలిపారు.

తపాలా కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్న మహిళా సంఘం కార్యకర్తలు

వినూత్నంగా ఉత్తరాల ఆందోళన

మాన్వి(హట్టి): రాష్ట్రంలో పరువు హత్యలు దురదృష్టకరమని, ప్రభుత్వం వీటిని తీవ్రంగా పరిగణించి నివారణ చర్యలు తీసుకోవాలని అఖిల భారత జనవాది మహిళా సంఘం కార్యకర్తలు హట్టి పట్టణంలోని తపాలా కార్యాలయం వద్ద ఉత్తరాలతో వినూత్న ఆందోళన నిర్వహించారు. వచ్చే బడ్జెట్ లోపు పరువు హత్యల నివారణ చట్టం చేసి అమలు చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి రాసిన ఉత్తరాలను తపాలా పెట్టెలో వేసి నినాదాలు చేశారు. మహిళలు నిర్భయంగా, స్వేచ్ఛగా జీవించే అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కె.ఎస్.శాంత, రజియాబేగం, దుర్గమ్మ, అంబమ్మ, లక్ష్మి, జయమ్మ, వాహిదా, సీఐటీయూ సంచాలకుడు రమేశ్, మహంతేశ్, అలీబాబా, నాగరాజ్ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు సంఘటితమవుదాం

మాన్వి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏర్పాటైన కమ్మవారి సంఘాలు సముదాయంలోని పేదల హక్కుల కోసం సంఘటితం కావాలని అఖిల కర్ణాటక కమ్మ సంఘాల అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ, కన్వీనర్ బూరుగుపల్లి శ్రీహర్ష, కమ్మసంఘాల అధ్యక్షులు పేర్కొన్నారు. మస్కి తాలూకా కమ్మవారి సంఘం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏర్పాటైన 41వ సంఘమని,అభివృద్ధికి ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. మస్కి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌పాటిల్ మాట్లాడుతూ కమ్మ సముదాయం వారు ఇక్కడికి వలస వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో దావణగెరె సంఘం వల్లూరి వెంకటరావు, రాయచూరు సంఘం బి.ప్రసాద్, సూర్యదేవర నాగేశ్వరావు, మద్దిపాటి శ్రీనివాస్, మాన్వి నుంచి జి.శ్రీనివాస్, సుంకర రాఘవేంద్ర తదితరులు ప్రసంగించారు.



మస్కి కమ్మవారి సంఘం లోగోను ఆవిష్కరిస్తున్న గారపాటి రామకృష్ణ తదితరులు

మస్కి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నూతనంగా ఏర్పడ్డ సంఘానికి గౌరవాధ్యక్షుడిగా జి.రాఘవులు, అధ్యక్షుడిగా మన్నే సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా మల్లిపూడి విశాఖ్, సహకార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కరుటూరి శ్రీనివాస్‌రావు, ఈదర సుధాకర్, బలుసు వెంకటరావు, కోశాధికారిగా రాయపాటి శ్యామ్‌ప్రసాద్ తదితరుల్ని పెద్దలు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. వల్లూరి నారాయణ, సూరిబాబు, సత్యనారాయణ, గుణ్ణం ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఎంపికయ్యారు. మస్కి తాలూకా కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ప్రముఖులను ఘనంగా సత్కరించారు.

పారదర్శకంగా విచారణ

■ నాలుగు కేసులు నమోదు చేశామన్న ఏడీజీపీ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం సిరుగుప్ప రహదారి హవంబావిలో గురువారం రాత్రి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి నివాసం సమీపంలో జరిగిన ఘర్షణ, ఒక యువకుడి మృతిపై మొత్తం నాలుగు కేసులు నమోదు చేసినట్లు అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (శాంతిభద్రతలు) ఆర్.హితేంద్ర వెల్లడించారు. శుక్రవారం ఆయన ఎస్పీ కార్యాలయంలో కలిసిన విలేకరులతో మాట్లాడారు. వేర్వేరు ఫిర్యాదులు ఆధారంగా మూడు కేసులు, ఒక స్వీయ నిందన కేసు నమోదు చేశామన్నారు. ఒక యువకుడి మరణం, మహర్షి వాల్మీకిని అవమానించడం, దాడికి సంబంధించి ఫిర్యాదులు నమోదు చేసినట్లు వివరించారు. బళ్లారిలోని రాజకీయ నాయకుల ప్రైవేట్ అంగ రక్షకుల(బాడీ గార్డులు)కు చెందిన ఐదు తుపాకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారి సన్నిహితులకు చెందిన తుపాకులను గుర్తించే పనిలో ఉన్నట్లు చెప్పారు. తుపాకులను ఫోరెన్సిక్ పరీక్ష కోసం పంపామన్నారు. జనార్దన్‌రెడ్డి వద్ద తుపాకీ లేదని స్థానిక పోలీసులు తెలిపారని, అయితే వారిని తనిఖీ చేయాలని ఆదేశించామన్నారు. స్థానిక సిబ్బంది ఎవరూ తుపాకీని ఉపయోగించలేదన్నారు. మృతిచెందిన రాజశేఖర్ శరీరంలో లభించిన బుల్లెట్, స్వాధీనం చేసుకున్న తుపాకులను పోల్చి ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాలకు పంపినట్లు ఆయన చెప్పారు. తప్పు ఎవరిదైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాత్రి జరిగిన ఘర్షణపై బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అప్పుడు చానల్ శేఖర్, గాలి జనార్దన్‌రెడ్డి, గాలి సోమశేఖర్‌రెడ్డి, బి.శ్రీరాములు, మోత్కార్ శ్రీనివాస్, ప్రకాష్‌రెడ్డి, రమణ, పి.పాలన్న, దివాకర్, మారుతి ప్రసాద్, దమ్మూరు శేఖర్, అలిఖాన్‌పై కేసులు నమోదవగా మిగిలిన మూడు కేసుల్లోనూ గాలి జనార్దన్‌రెడ్డి పేరు ఉంది.

అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (శాంతిభద్రతలు) ఆర్.హితేంద్ర

వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠాపన తాత్కాలికంగా వాయిదా

బళ్లారి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి మృతి నేపథ్యంలో బళ్లారి నగరంలో శాంతిభద్రతల దృష్ట్యా శనివారం జరగాల్సిన మహర్షి శ్రీవాల్మీకి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఉద్రిక్త పరిస్థితిలో వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల పెద్ద విపత్తు సంభవిస్తుందని పేర్కొంటూ జిల్లా యంత్రాంగం, ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నేపథ్యంలో విగ్రహాన్ని ఆవిష్కరించవద్దని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్త మృతి మాకు బాధ కలిగించింది. అయితే శనివారం బళ్లారి నగరంలో అజ్జ (వాల్మీకి) విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. గురువారం ముఖ్యమంత్రి సిద్దరామయ్య అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠకు అనుమతి లభించకపోవడం బళ్లారిలో రెండు వర్గాల మధ్య ఘర్షణతో బళ్లారి శాంతిభద్రతలు లోపిస్తాయని తాత్కాలికంగా వాయిదా వేశారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, చిత్రంలో బుడా అధ్యక్షుడు జె.ఎస్.ఆంజినేయులు తదితరులు

అంబి కొత్తనూరు సమీపాన శిల్ప ఉద్యానవనం

సేకరించి భద్రపరచిన శిల్పాలు

చరిత్ర చెక్కిన శిలాక్షరాలు!

➡ అంబి కొత్తనూరులో ప్రత్యేక వనం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : అలనాటి గ్రామీణ చరితకు, పాలెగాళ్ల పాలనకు దర్పణం పట్టే అనేకానేక రాతి శాసనాలు, శిల్పాలు, బొమ్మల ప్రదర్శనకు అంబి కొత్తనూరు వేదికగా మారింది. వివిధ ప్రాంతాల్లో అవన్నీ కాలగర్భంలో కలిసిపోకుండా సంరక్షించే చర్యలకు శ్రీకారం చుట్టారు. పురాతనకాల ఆనవాళ్లు, చరిత్ర ప్రతిరూపాల పరిరక్షణ లక్ష్యంగా పురావస్తు శాఖ అధికారులు అనేకానేక రాతి శిల్పాలను సేకరించారు. వాటి కోసం ప్రత్యేక ఉద్యానవనాన్ని కోలారు జిల్లా అంబి కొత్తనూరులో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చోళులు, హొయసళ, మైసూరు రాజులు, శ్రీరంగపట్టణ సుల్తానులు పరిపాలించిన ప్రదేశంగా కోలారు పరిసర పట్టణాలు, పల్లెలు గుర్తింపు పొందాయి. ఈ పరిధిలో లెక్కలేనన్ని ఆలయాలున్నాయి. వాటిలో కొన్ని కాలగర్భంలో కలిసిపోయాయి. కొండలకు నెలవైన కోలారు జిల్లాలో ఆయా పాలకులు విజయ సాధనలకు గుర్తుగా శాసనాల ఏర్పాటు, శిల్పాల ఆవిష్కరణలకు చర్యలు తీసుకున్నారు. అలాంటి చారిత్రకాంశాలు సేకరించి అంబి కొత్తనూరు ప్రత్యేక శిల్ప ఉద్యానవనానికి చేర్చారు. అరుదైన ఈ వనాన్ని ప్రత్యేక పర్యటక కేంద్రంగా విస్తరిస్తున్నామని సంబంధిత అధికారులు తెలిపారు.

దేవతా విగ్రహాలు, వీరగల్లులు

సమ్మె అడ్డుకోవడానికి 'ఎస్మా'

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : తమ డిమాండ్లను పరిష్కరించాలని, వేతన పెంపు, ఆయా రవాణా సంస్థలకు రావలసిన బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది సమ్మెకు సిద్ధమవుతున్న వేళ సర్కారు స్పందించింది. వచ్చే ఆరు నెలల పాటు సమ్మెకు దిగకూడదని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి సమ్మెకు దిగితే ఎస్మా చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయా రవాణా సంస్థలకు జారీ చేసిన సర్క్యులర్‌లో ప్రభుత్వం పేర్కొంది.

రేవునగరికి వందేభారత్!

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : బెంగళూరు నుంచి మంగళూరుకు వందే భారత్ రైలును అందుబాటులోకి తీసుకువస్తున్నామని కేంద్ర మంత్రి వి.సోమణ్ణ ప్రకటించారు. బెంగళూరు నుంచి మంగళూరుకు, ఉత్తర కర్ణాటక వరకు వందేభారత్ సేవలను విస్తరించాలన్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని మంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో కలిసి ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ప్రకటించారు. సకలేశపుర, సుబ్రహ్మణ్య రోడ్డు మధ్య 55 కిమీ ఘాట్‌లో విద్యుదీకరణ ఇప్పటికే పూర్తయింది. ఈ రైలు సేవలు అందుబాటులోకి వస్తే రెండు నగరాల మధ్య ప్రయాణం 8 గంటల నుంచి 3.5 గంటలకు తగ్గిపోతుంది.

అభియోగపత్రాన్ని దాఖలు చేసిన ఎన్ఐఏ

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : పరప్పన అగ్రహారలో ఖైదీగా ఉన్న ఉగ్రవాది నాసిర్‌కు వివిధ అంశాల్లో సహకారం అందించిన నిందితులపై ఇక్కడి ప్రత్యేక న్యాయస్థానంలో జాతీయ దర్యాప్తు సంస్థ శుక్రవారం అదనపు అభియోగపత్రాన్ని దాఖలు చేసింది. సీఏఆర్ ఏఎస్సై చాంద్ పాషా, వైద్యుడు డాక్టర్ నాగరాజ్, మరో ఉగ్రవాది జునైద్, అతని తల్లి అనిసా ఫాతిమా, తదితర 9 మందిపై ఇప్పటికే అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. తాజాగా అదనపు అభియోగపత్రాన్ని దాఖలు చేశామని దర్యాప్తు దళం అధికారులు తెలిపారు.

మొక్కజొన్న తోటకు నిప్పు

గదగ, న్యూస్‌టుడే : ముండరగి తాలూకా అత్తికట్టి గ్రామంలో వందెకరాల్లో సాగవుతున్న మొక్కజొన్న తోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి పరారయ్యారు. పొలం చుట్టూ, మధ్యలో పెట్రోలు పోసి, అనంతరం నిప్పుపెట్టడంతో రూ.60 లక్షల విలువైన పంట మొత్తం అగ్నికి ఆహుతైంది. గణేశ, గోపీ చౌహాన్ అనే సోదరులు స్థానికుల నుంచి పొలాన్ని కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగు చేస్తున్నారు. మంటల్ని గుర్తించి, వాటిని ఆర్పేందుకు అన్నదమ్ములు విఫలయత్నం చేశారు. చివరకు కుటుంబంతో కలిసి మంటల్లోకి దూకి బలవన్మరణానికి యత్నించారు. స్థానికులు అందరూ కలిసి వారిని పట్టుకుని సముదాయించారు. వారి ఫిర్యాదుతో ముండరగి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మహిళా వైద్యశాలలకు గడ్డురోజులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : పేదలు, దిగువ మధ్యతరగతి వర్గాలకు ఉచిత వైద్యసేవలందిస్తున్న 'గర్భిణులు, బాలింతల ఆసుపత్రు'లను అభివృద్ధి పేరుతో గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) మూసివేసేయత్నాలు చేస్తోంది. నగరంలో ఇలాంటివి 28 ఆసుపత్రులు ఉండగా వాటిల్లో పది మూసివేయనున్నారు. కెంపేగౌడనగర, చామరాజపేట, శాంతినగర, తిమ్మయ్య రోడ్డు, జయనగర, ఆడుగోడి, యడియూరు, ఆజాద్, యశ్వంతపుర తదితర ప్రాంతాల్లో ఉన్న వారంతా ఇకపై ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లక తప్పదని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. నిర్వహణ కష్టంగామారడంతో వాటిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పరువు హత్యల కట్టడికి చర్యలు

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : పరువు హత్యలను అడ్డుకునేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హెచ్‌సీ మహదేవప్ప తెలిపారు. హుబ్బళ్లి సమీపంలోని ఇనాం వీరాపురలో గర్భిణి మన్యా పాటిల్ (20) హత్యకు గురికావడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. మన్యాపాటిల్ కుటుంబ సభ్యుల చేతిలో దాడికి గురైన ఆమె భర్త, అత్తమామలు, ఇతర కుటుంబ సభ్యులు మొత్తం ఎనిమిది మందికి తలా రూ.2 లక్షల చొప్పున రూ.10 లక్షల పరిహారాన్ని ఆయన గురువారం అందజేశారు. పరువు హత్యలకు పాల్పడిన వారికి బెయిలు లభించకుండా, వేగవంతంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బంగారు పాదాలు మాయం

బాగలకోటె, న్యూస్‌టుడే : బాదామి తాలూకా ముమరెడ్డికొప్ప గ్రామంలోని యల్లమ్మ దేవాలయంలో అమ్మవారి బంగారు పాదాన్ని గుర్తు తెలియని నిందితులు దొంగిలించుకు వెళ్లారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఊయలలో ఉన్న అమ్మవారి చిన్న విగ్రహం కాలికి ఉన్న 12 గ్రాముల బంగారు పాదం దొంగతనమైనట్లు గురువారం గుర్తించారు. ఇదే గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఒక దర్గాలోకి చొరబడిన దొంగలు, హుండీని పగలగొట్టి, కానుకలను దోచుకుని పరారయ్యారు. రెండు కేసులను నమోదు చేసుకుని బాదామి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పైరసీదారు ఆటకట్టు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ఇటీవల విడుదలైన '45' చిత్రం పైరసీ కాపీలను విక్రయిస్తున్న ఒక వ్యక్తిని నటుడు, రాజ్యసభ సభ్యుడు జగ్గేశ్ సీసీబీ పోలీసులకు పట్టించారు. ఇటీవల నటుడు దర్శన్ నటించిన 'డెవిల్' సినిమాకు చెందిన 1500కు పైగా పైరసీ లింకులను అభిమానులు సామాజిక మాధ్యమాల నుంచి తొలగించారు. పైరసీకి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని జగ్గేశ్ సినీ అభిమానులను కోరారు.

నేటి నుంచి 'కోతలు'

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : అత్యవసర మరమ్మతులు, భూగర్భ విద్యుత్తు తీగల ఏర్పాటు, ఉప కేంద్రాల నిర్వహణను దృష్టిలో ఉంచుకుని శనివారం నుంచి జనవరి 19 వరకు నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు కోతలు ఉంటాయని బెస్కాం ప్రకటించింది. ఈ ప్రదేశాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు వరకు కోతలు ఉంటాయి. ఐటీ పార్కులు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థల ప్రతినిధులు కోతకు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. శని, ఆదివారాల్లో వడ్డరపాళ్య, అత్తిబెలె పారిశ్రామికవాడ, అత్తిబెలె టౌన్, మంచనహళ్లి, మాయసంద్ర, దాసనపుర, కంబళిపురం, చిక్కనహళ్లి, ఇండ్లబెలె, హారోహళ్లి, ఆనేకల్, కవలుహొసహళ్లి, గొరెనహళ్లి, హొంపళఘట్ట, చూడేనహళ్లి, హొన్నకళశపుర, కర్పూర, వీబీహెచ్‌సి అపార్ట్‌మెంట్, కాడ అగ్రహార, చిక్కహాగడె, పాత చందాపుర, సమందూరు, గుడ్డనహళ్లి చుట్టుపక్కల ప్రాంతాలలో కోత ఉంటుంది.



బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	60
క్యారెట్-	65
బీరకాయలు-	55
క్యాబేజి-	50
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	75
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	70
టమాటా(సాధారణ)-	55
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

వెండితెరకు కొండంత వెలుగు!

■ కొత్త ఏడాదిపై గంపెడాశలు

'45' చిత్రంలో శివరాజ్‌కుమార్, ఉపేంద్ర, రాజ్‌శెట్టి

'డెవిల్'లో దర్శన్

డాలి ధనంజయ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కరోనా అనంతరం మసకబారిన చందనసీమ వెండితెర.. క్రమంగా మెరుగులద్దుకుని కొత్త కాంతులతో మెరిసిపోవడం ప్రారంభించింది. కాంతార, కేజీఎఫ్ వంటి చిత్రాల హవాతో ఒక్కొక్కరే నడుంబిగిస్తున్నారు. ఓ హత్య కేసులో అరెస్టై, బెయిల్ పొందిన వేళ నటుడు దర్శన్ చక్కగా 'డెవిల్' సినిమా పూర్తి చేసి ప్రేక్షకులను కొంతలో కొంత మెప్పించడం తాజా కొసమెరుపు. అంతకన్నా ముందే కాంతార-చాప్టర్1 సృష్టించిన సందడి చెప్పనక్కరలేదు. 2025 సంవత్సరంలో 230 కన్నడ చిత్రాలు విడుదలయ్యాయి. 2026 సంవత్సరంలో ఈ సంఖ్య మరింత పెరగనుందని చిత్రరంగ ప్రముఖులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం సెన్సార్ అనుమతులు పొందిన అనేక చిత్రాలు విడుదలకు ఎదురు చూస్తున్నాయి. వాటికి థియేటర్ల సమస్య పెనుసవాల్. గడచిన ఏడాది బాక్సాఫీస్‌ను బద్దలుకొట్టినవి రెండే సినిమాలే. మిగతా కొన్ని చిత్రాలు ఆదాయం గడిచినా.. ఎక్కువ రోజులు ఆడలేదు. కేవలం వారానికే చాపచుట్టేసినవీ ఉన్నాయి. కాంతార-2 చిత్రం సాధించిన విజయం ఓ చరిత్రే. ప్రముఖ నటులు శివరాజ్‌కుమార్, ఉపేంద్ర, సుదీప్, దర్శన్, దునియా విజయ్, డాలి ధనంజయ్ తదితరుల చిత్రాలు విడుదలైనా వాటిల్లో కొన్నింటినే ప్రేక్షకులు ఆదరించారు. ఉపేంద్ర, శివరాజ్‌కుమార్, రాజ్‌శెట్టి నటించిన '45' చిత్రం విజయవంతంగా ప్రదర్శనకు నోచుకుంటోంది. దాదాపు 16 మంది నూతన నటులు ఈసారి వెండితెరకు పరిచయమయ్యారు. చిత్రరంగంలో ఎలాంటి వివాదాలూ తలెత్తకపోయిన 'పాన్ ఇండియా' చిత్రాలనుకున్నవి కొన్ని పెద్దగా ఆడలేదు. కొత్త ఏడాదిలో మెరుపులాంటి సినిమాలు అందిస్తామని నటీనటులు సవాళ్లు విసురుతున్న వేళ.. అభిమానుల ఆనందం ఇనుమడిస్తోంది.

కిచ్చ సుదీప్

దునియా విజయ్

జాతీయ చేనేత మేళా ప్రారంభం

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : కేంద్ర జౌళి శాఖ సహకారంతో మహాలక్ష్మి లేఅవుట్‌లోని రాణి అబ్బక్క ఆటల మైదానంలో ఏర్పాటు చేసిన జాతీయ చేతి మగ్గాల మేళాను మంత్రి శివానంద పాటిల్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కె గోపాలయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ నెల 15 వరకు కొనసాగే ఈ మేళాలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చేనేతలు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు అవకాశం కల్పించారు. నూలు వడకడం, పట్టు పురుగుల నుంచి దారాన్ని తీయడం, మగ్గాలపై చీరలు, వస్త్రాల నేత తదితరాలను వీక్షించేందుకు ఇక్కడ ఏర్పాట్లు చేశారు. తయారీదారుల నుంచి నేరుగా వస్త్రాలను కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఉండగా, ఈ నెల 15 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. జౌళి శాఖ, జౌళి మహామండలి అధికారులు, చేనేత సంఘాల ప్రతినిధులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

చరఖా తిప్పుతున్న అతిథులు గోపాలయ్య, మంత్రి శివానంద పాటిల్

సఫారీల విస్తరణకు చర్యలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : దశలవారీగా సఫారీలను ప్రారంభించేందుకు నిపుణుల అభిప్రాయాలను తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. అభిప్రాయాల సేకరణ కోసమే ప్రత్యేకంగా నిపుణుల సమితిని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే, మంత్రి భైరతి సురేశ్, అధికారులు, సఫారీ నిర్వహిస్తున్న ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యేలు, అధికారులతో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తున్న నేపథ్యంలో సఫారీలను తాత్కాలికంగా నిలిపి వేశామని గుర్తు చేశారు. బండీపుర, నాగరహొళలో ఎన్ని సఫారీలను నిర్వహించవచ్చనే అంశమై నివేదిక ఇచ్చిన అనంతరం తదుపరి నిర్ణయాన్ని తీసుకుంటామని చెప్పారు.

సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంత్రులు, అధికారులు

యంత్రంలో చిక్కి పసివాడిప్రాణం విలవిల

మండ్య, న్యూస్‌టుడే : నాగమంగల తాలూకా తావరకెరె గ్రామంలో తండ్రి తీసుకువస్తున్న డ్రిల్లింగ్ యంత్రంతో ఆడుతూ గాయపడిన దర్శన్ (11) అనే బాలుడు చికిత్స పొందుతూ మరణించాడు. బాలుని తండ్రి పుట్టస్వామి వృత్తి రిత్యా భవన నిర్మాణ కార్మికుడు. గోడలకు రంధ్రాలను పెట్టే డ్రిల్లింగ్ యంత్రాన్ని ఇంటి వద్ద వదిలి వెళ్లాడు. గురువారం మధ్యాహ్నం దానితో ఆడుతున్న సమయంలో అది ఒక్కసారిగా స్టార్ట్ కావడంతో బాలుని ఛాతీ, భుజం, చేతులకు గాయాలయ్యాయి. చికిత్స కోసం ఆదిచుంచనగిరి ఆసుపత్రిలో చేర్పించారు. కొంత సమయానికే అతను మరణించాడు. బెళ్లూరు ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

టిప్పు వారసుడే జమీర్: ముతాలిక్

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : కోగిలు లేఅవుట్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుని అక్రమంగా ఉన్న నివసిస్తున్న వారిలో ఎక్కువ మంది బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ముస్లింలు, రోహింగ్యాలు ఉన్నారని శ్రీరామసేన వ్యవస్థాపకుడు ప్రమోద్ ముతాలిక్ ఆరోపించారు. వారికి శాశ్వత నివాసాలను అందించేందుకు మంత్రి జమీర్‌ఖాన్ చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. జమీర్ తనకు తాను రెండో టిప్పు సుల్తాన్‌గా భావించుకుంటున్నారని విమర్శించారు. పలువురు కన్నడిగులు ఇప్పటికీ సొంత ఇల్లు లేక తాత్కాలికంగా గుడారాలు వేసుకుని ఉంటున్నారని, వారిపై ప్రభుత్వం ఎందుకు కరుణ చూపించడం లేదని ప్రశ్నించారు.

'విద్యార్థినులకూ నెలకోసారి సెలవులకు ప్రతిపాదిస్తాం'

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి అనుమతించి, సూచన చేస్తే కళాశాలల విద్యార్థినులకు రుతుచక్ర సెలవును ఇస్తామని ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ తెలిపారు. రవాణా శాఖ ఉద్యోగినులు కూడా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థినులూ సెలవు కావాలని కోరుతూ వినతిపత్రాలు ఇచ్చారని చెప్పారు. ఆ పత్రాలను ముఖ్యమంత్రికి పంపించి, నిర్ణయం తీసుకోవాలని కోరానని తెలిపారు.

పొలంలో చిరుత పిల్ల సంరక్షణ

మైసూరు : మైసూరు సమీపంలోని సీరగోడు గ్రామంలోని ఒక పొలంలోకి వచ్చిన ఆరు నెలల వయసున్న చిరుత పిల్లను రైతులు పట్టుకున్నారు. సమాచారం అందుకుని వచ్చిన అటవీశాఖ సిబ్బందికి ఆ పిల్లను అప్పగించారు. ఇదే గ్రామానికి చెందిన వెంకట రమణశెట్టి అనే రైతు తన మేకపిల్లలను పొలం గట్టున మేత కోసం విడిచి పెట్టారు. ఒక మేక పిల్ల వెనక్కు రాకపోవడంతో వెతుకుతూ వెళ్లగా చిరుత పిల్ల కనిపించడంతో దాన్ని సంరక్షిస్తున్నారు.

EENADU eClassifieds

JOBS

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

సీబీఐ విచారణకు భాజపా పట్టు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారిలో బ్యానర్, ఫ్లెక్సీల తొలగింపు సందర్భంగా చోటుచేసుకున్న ఘర్షణలో జరిగిన కాల్పుల ఘటనలో యువకుడు మృతిచెందడంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా సీబీఐ నేతృత్వంలో దర్యాప్తు జరిపించాలని మాజీ మంత్రి బి.శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిరుగుప్ప రహదారిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంఘటనలో అమాయకుడైన 26 ఏళ్ల యువకుడు రాజశేఖర్ రెడ్డి మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. మృతిచెందిన యువకుడు కాంగ్రెస్, భాజపా, జేడీఎస్‌కు చెందినవాడైనా సరే..అలాంటి సంఘటన జరిగి ఉండకూడదు. యువతకు రాజకీయాల్లో ఎలా ఉపయోగించకుంటారనే దానిపై ఇది ఆధారపడి ఉంటుందన్నారు. యువతను తీసుకువచ్చి గొడవ సృష్టించి చిన్న చిన్న కారణాలతో వారిని బలి ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. జనార్దన్‌రెడ్డి నివాసం వద్ద ఉద్దేశపూర్వకంగా బ్యానర్ ఏర్పాటు చేయడం వంటి చిన్న సమస్యను అక్కడే పరిష్కరించుకోవాలన్నారు. జనార్దన్‌రెడ్డి దీనిపై ప్రశ్నించినప్పుడు ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అప్పుడు సతీష్‌రెడ్డి, ఇతర మద్దతుదారులు అకస్మాత్తుగా అతనిపై దాడి చేశారు. అక్కడే ఉన్న పోలీసులు తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులను చెదరగొట్టారు. ఈ సమయంలో సతీష్ రెడ్డి భద్రతా సిబ్బంది సినిమా శైలిలో కాల్పులు జరిపారని తెలిపారు. దీనికి ఎవరు అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. బహిరంగంగా కాల్పులు జరపడం ఎంతవరకు సరైంది అని ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యక్తులు జరిపిన కాల్పుల వల్లే యువకుడు మృతిచెందినట్లు తెలుస్తోంది. సతీష్ రెడ్డి ప్రముఖ వ్యక్తి కాదు. అతను గన్‌మెన్‌లను ఉంచుకుని దారుణానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. జనార్దన్‌రెడ్డి ఇంటిని తగలబెడతానని ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యే ముందుగానే పథకం ప్రకారం పెట్రోల్ బాంబులు తెచ్చాడని ఆరోపించారు. రాజకీయం, స్వార్థ ప్రయోజనాల కోసం వాల్మీకిని మధ్యలోకి తీసుకురావడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీ శాంత, భాజపా జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ మోకా, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు, ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ మోకా తదితరులు

'నారా కుటుంబంపై విమర్శలు సహించం'

బళ్లారి, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి నుంచి జిల్లాలో ద్వేషపూరిత రాజకీయాలు ప్రారంభమయ్యాయి. ఆయన పరిపాలనలో జరిగిన అక్రమాలపై ఓ పుస్తకం రాయవచ్చు. అలాంటి వ్యక్తులు నారా కుటుంబం గురించి మాట్లాడే ముందు జాగ్రత్తగా ఉండాలి. మా కుటుంబానికి ఎలాంటి నేర నేపథ్యం లేదని బుడా మాజీ అధ్యక్షుడు నారా ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బళ్లారి నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాజపా ప్రభుత్వ హయాంలో 2008లో తొలిసారిగా బళ్లారిలో గన్‌మెన్‌లను చూశాను. జనార్దన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బళ్లారిలో దారుణాలు ప్రారంభమయ్యాయి. బళ్లారికి మొదట బ్యానర్ సంస్కృతిని పరిచయం చేసింది జనార్దన్‌రెడ్డి. తన పరిపాలనలో గడిగి చెన్నప్ప కూడలిలో రాత్రికి రాత్రే గడియార గోపురం కనిపించకుండా చేశారు. కర్ణాటక - సరిహద్దులోని సుంకలమ్మ ఆలయాన్ని కూల్చివేశారు. పరిశ్రమ కోసం కుమార్తె బ్రాహ్మణి పేరుతో రైతుల నుంచి వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి ఇతర కంపెనీకి స్థిరాస్తి వ్యాపారం చేశారని ఆరోపించారు. ఇలాంటి అనేక అక్రమాలకు పాల్పడిన జనార్దన్‌రెడ్డి అక్రమాలగని ఆగ్రహం వ్యక్తం చేశారు. బళ్లారిలో వాల్మీకి విగ్రహం ఆవిష్కరణ, రోడ్లు, కూడళ్లను అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళ్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డిని చూసి తట్టుకోలేకపోయారు. బ్యానర్ సమస్యపై గొడవ సృష్టించారు. తన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు గొడవ అనే సాకుతో ప్రజలను దారి మళ్లిస్తున్నారు. బ్యానర్ తొలగింపు విషయం రెండు రోజుల ముందు చర్చించుకొని దాన్ని చింపి గొడవ సృష్టించారని తెలిపారు. గాలి జనార్దన్‌రెడ్డికి అభివృద్ధిపై మక్కువ ఉంటే వారి ప్రభుత్వం కేంద్రంలో ఉంది. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని ఎన్.ఎం.డి.సి. పరిశ్రమను స్థాపించాలన్నారు. మండలి అధ్యక్షుడు ముండరగి నాగరాజు, మేయర్ పూజారి గాదెప్ప, జమానయ్య, ఎల్, మారెణ్ణ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బుడా మాజీ అధ్యక్షుడు నారా ప్రతాప్‌రెడ్డి, చిత్రంలో మేయర్ పూజారి గాదెప్ప, ముండరగి నాగరాజు తదితరులు

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

పుష్పాలంకరణలో బనశంకరీదేవి

బనశంకరీదేవికి పుష్పాలంకరణ

పావగడ, న్యూస్‌టుడే : బనశంకరి బడావణెలో బన్నద పౌర్ణమి సందర్భంగా జరుగుతున్న ఐదు రోజుల విశేష పూజల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం అమ్మవారిని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఉదయం అభిషేకం, అర్చన, మహామంగళారతి, సాయంత్రం అమ్మవారికి రంగురంగుల పుష్పాలతో అలంకరించారు. భక్తులు దేవాలయానికి వచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

పేదల హక్కులను కాపాడండి

బెంగళూరు (హలసూరు) : పేదలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను రక్షించేందుకు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు శ్రమించాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పిలుపునిచ్చారు. విధానసౌధలో కేఏఎస్ అధికారుల సంఘం, ఇతర సంఘాల ప్రతినిధుల కాలమానిని, దినచరిలను విడుదల చేసి మాట్లాడారు. దేశంలోని కుల వ్యవస్థ వేళ్లూనుకుని ఉందని, విద్య, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పిస్తేనే సామాజిక న్యాయం అందించేందుకు సాధ్యం అవుతుందని అధికారులకు హితవు పలికారు.

సంఘాల కాలమానినిలను విడుదల చేసి ప్రదర్శిస్తున్న సిద్ధరామయ్య

హోసూరు కబుర్లు

పోటీకి సిద్ధమంటున్న మహిళా నాయకురాలు

హోసూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో హోసూరు స్థానం నుంచి పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న నాయకులు దరఖాస్తులు సమర్పిస్తున్నారు. వారం రోజుల నుంచి ఈ పత్రాలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఎ.మురళీధరన్‌కు అందజేస్తున్నారు. శుక్రవారం కాంగ్రెస్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అందివాడి సరోజ తన సన్నిహితులతో కలిసి పార్టీ కార్యాలయంలో నామినేషను పత్రాలిచ్చారు. ఆమె వెంట డి.ఎం.కె. సీనియర్ బ్రిగేడియరు మునిరత్న, కాంగ్రెస్ నాయకులు లలిత, త్యాగరాజన్, మహదేవన్, కీర్తి గణేశన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

దరఖాస్తు పత్రాన్ని ఇస్తున్న సరోజ

16 నుంచి పశువుల జాతర

హోసూరు, న్యూస్‌టుడే: దక్షిణ పినాకిని నదీ తీరంలో ఆవులపల్లి డ్యాం పరిసరాల్లో వెలసిన సఫలమ్మ గ్రామ దేవత పశువుల జాతర ఈనెల 16న ప్రారంభమై 25వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ జాతర 300 ఏళ్ల క్రితం ఇంద్రాణి కమలమ్మ, ఆమె కుటుంబీకులు ప్రారంభించారు. పశువుల జాతరతో పాటు హోసూరులోని వివిధ ఆలయాల రథోత్సవాలు ప్రారంభమవుతాయి. రూ.15 కోట్లతో నిర్మిస్తున్న సఫలమ్మ ఆలయ నిర్మాణం ఈ ఉగాది నాటికి పూర్తి కానుంది. ఆలయ నిర్వాహక కమిటీ మరోవైపు భారీ ఎత్తున జాతర నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. జాతరకు మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక తదితర దూర ప్రాంతాల నుంచి వ్యవసాయానికి అనువైన పశువులను కొనుగోలు చేయడానికి పెద్ద సంఖ్యలో వ్యాపారులు వస్తారని అంచనా.

హత్య కేసు ఛేదించిన పోలీసులకు ప్రశంసలు

కృష్ణగిరి (డెంకణీకోట) న్యూస్‌టుడే: తొమ్మిది నెలల క్రితం డెంకణీకోట శివారు తిమ్మసంద్రం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో రక్తగాయాలతో శవంగా పడి ఉన్న సంగతి తెలిసిందే. డెంకణీకోట పోలీసులు మృతుడ్ని మాగడి పినాకిని ప్రాంతానికి చెందిన మునియప్ప(70) అని గుర్తించారు. ఈ కేసు దర్యాప్తు ఇన్‌స్పెక్టర్ గణేశ్‌కుమార్ చేపట్టారు. మునియప్పది హత్యగా నిర్ధారణ అయింది. ఆ రోజు గొర్రెలు అమ్మి రూ.16000 డబ్బు తీసుకు వస్తున్నారు. బిదిరెడ్డి గ్రామానికి చెందిన శక్తివేల్(19), ఉద్దనపల్లికి చెందిన చిన్నరాజు (21), నేర్లక్షి గ్రామానికి చెందిన నాగరాజు(25) ముగ్గురు కలిసి మునియప్పకు బాగా మద్యం తాగించి అతని వద్ద డబ్బులు లాక్కొని హత్య చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో నిందితులను గత నెల 20న డెంకణీకోట పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను అరెస్టు చేసిన సీఐ గణేశ్‌కుమార్, ఎస్.ఐ నాగరాజు, కానిస్టేబుళ్లు రంజిత్‌కుమార్, కణ్ణన్‌లను నేడు కృష్ణగిరి ఎస్పీ తంగదురై తన కార్యాలయానికి పిలిపించి ప్రశంసాపత్రాలిచ్చి అభినందించారు.

అధికారులను అభినందిస్తున్న ఎస్పీ

అత్యవసర సేవల కోసం ధర్నా

డెంకణీకోట న్యూస్‌టుడే: శివారు నాట్రాంపాళయం చుట్టుపక్కల గ్రామాల వారి సౌకర్యం కోసం ఆసుపత్రి నిర్మించాలి, ఉచిత బస్సు సౌకర్యం, హొగేనక్కల్ నుంచి ప్రధాన రోడ్డు నిర్మించాలి వంటి అత్యవసర సేవలు కోరుతూ శుక్రవారం గ్రామస్థులు రాస్తారోకో చేశారు. విషయం తెలిసిన వెంటనే డెంకణీకోట డీఎస్పీ ఆనందకుమార్, ఇన్‌స్పెక్టర్ సుమిత్ర, రేంజర్ గోవిందన్, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తగిన చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు రాస్తారోకో విరమించారు. అంతకుముందు అంచెట్టి-హొగేనక్కల్ ప్రధాన రహదారిపై సుమారు నాలుగు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది.

ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

ఎన్టీఆర్ ముఖచిత్రంతో కాలమానిని విడుదల

బాగలూరు,(బెరికె), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు దుర్యోధన నుడి వేషధారణలో ఉన్న చిత్రంతో ముద్రించిన 2026 నూతన సంవత్సర తెలుగు క్యాలెండర్‌ను చిన్నతిరుపతి సమీపంలోని గణగలూరుకి చెందిన నటరత్న సేవాసమితి రూపొందించింది. సంఘ అధ్యక్షుడు ఎన్.టి.ఆర్.రవి ఆధ్వర్యంలో శుక్రవారం ఆ క్యాలెండర్‌ను విడుదల చేశారు. తొలి ప్రతిని ఎన్టీఆర్ సంఘాధ్యక్షుడు బాగలూరు బి.బి.రాజణ్ణకు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులకు, స్థానిక తెలుగు మాతృభాషాభిమానులకు పంపిణీ చేశారు.

తెలుగు కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్ సంఘం అధ్యక్షుడు రవి, అభిమానులు

హైదర్‌వలి దర్గాను సందర్శించిన మంత్రి

ముళబాగిలు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆహార సరఫరాల శాఖ మంత్రి కె.హెచ్.మునియప్ప హైదర్‌వలి దర్గా సందర్శించి ప్రార్థనలు చేసి ఆశీస్సులు పొందారు. ఈ పవిత్ర ఉర్సు పండగ ఆధ్యాత్మిక విలువలు, శాంతి, సహజీవనాల్ని మరింత బలోపేతం చేస్తుందని చెబుతూ ప్రార్థనలు చేసి ఆశీర్వాదాలు పొందారు.

దర్గాలో మంత్రి మునియప్ప పూజలు

పాదచారిమార్గాల్లో ఆక్రమణల తొలగింపు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగర ప్రజలు స్వేచ్ఛగా సంచరించే విధంగా పాదచారిమార్గాల ఆక్రమణలు తొలగింపు పనులను గ్రేటర్ బెంగళూరు ప్రాధికార చేపట్టింది. కెంగేరి విభాగం పరిధిలోని మాల్తహళ్లి ప్రధాన రహదారులకు ఇరువైపులా పాదచారిమార్గాల ఆక్రమణలు తొలగింపు కార్యక్రమాన్ని ప్రాధికార సిబ్బంది మొదలు పెట్టారు. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు చేయకుండా శుక్రవారం ఉదయం హఠాత్తుగా సిబ్బంది అక్కడికి వచ్చి గట్టి పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలు తొలగించారు. పాదచారి మార్గంలో ఉన్న కిళ్లీ బంకులు, టీ బంకులు, ఆహార పదార్థాలను విక్రయించే బంకులు, తోపుడు బండ్లు తొలగించి వాహనాల్లో తరలించారు. ఆ రహదారి పక్కన పాదచారిమార్గాల్లో ఏర్పాటు చేసుకున్న ఎనిమిది బంకులు, 15 తోపుడు బండ్లు, ఆహార పదార్థాలు విక్రయించే నాలుగు బంకులను తొలగించినట్లు అధికారులు తెలిపారు. వాటితో పాటు పాదచారిమార్గాన్ని ఆక్రమించుకుని ఇళ్ల ముందు మెట్లు తదితర వాటిని నిర్మించుకున్నట్లు గుర్తించి, వాటిని జేసీబీ యంత్రంతో కూల్చివేశారు. పాదచారిమార్గంలో ఉన్న ఆక్రమణలను తొలగింపు ప్రక్రియ నిత్యం చేపడతామని అధికారులు తెలిపారు.

పాదచారిమార్గంలో నిర్మించిన మెట్లు తొలగిస్తున్న సిబ్బంది

బేకరిల్లో విస్తృత తనిఖీలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : యలహంక ప్రాంతంలోని వివిధ బేకరీల్లో గ్రేటర్ బెంగళూరు ప్రాధికార అధికారులు తనిఖీలు చేపట్టారు. నాశిరకం ఆహార పదార్థాలను ఉపయోగించి తయారు చేస్తున్న కేకులను ఆరోగ్యాధికారులు పరిశీలించారు. నాశిరకం కేకులు గుర్తించిన అధికారులు బేకరి యజమానికి రూ.18 వేలు జరిమానా విధించి వసూలు చేశారు. క్రిస్మస్, నూతన సంవత్సరం వేడుకలకు కొన్ని బేకరీల్లో ఇష్టమొచ్చినట్లు కల్తీ పదార్థాలతో కూడిన క్రీమ్ కేకులను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఉన్న బేకరీల్లో తనిఖీలు చేశారు. కల్తీతో పాటు నాశిరకం ఆహార పదార్థాలను ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

తనిఖీ చేసి జరిమానా విధిస్తున్న ఆరోగ్యాధికారులు

రహదారులను తవ్వకూడదు

బెంగళూరు (యశ్వంతపుర): నగర రహదారులు తవ్వకాలు చేపట్టకూడదని, ఒకవేళ తవ్వకాలు చేపడతే మార్క్స్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా అనుమతులు పొందాలని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు సూచించారు. శుక్రవారం ఇక్కడ వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. అనుమతులు లేకుండా రహదారి తవ్వకాలు చేపట్టకూడదన్నారు. ప్రతి నగర పాలికె వాటర్ జెట్టింగ్ యంత్రాలను కొనుగోలు చేసి, వాటిని పాదచారి మార్గాల శుభ్రతకు ఉపయోగించాలని సూచించారు. సమస్య ఉన్న రహదారుల్లో నెలకొన్న రహదారులను జీబీఏ, పోలీసు, జలమండలి అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని తెలిపారు. ఆయా కూడళ్లలో ఉన్న బస్టాప్‌లను ఇతర ప్రదేశాలకు తరలించాలన్నారు. పాదచారిమార్గాల్లో ఉన్న బెస్కాం విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, అపాయకరమైన తీగలను గుర్తించి తొలగించాలన్నారు. సమావేశంలో నగర పాలికె కమిషనర్లు రమేశ్, కె.ఎన్.రమేశ్, జేబీఏ, మెట్రో, బీడీఏ, డల్ట్, అగ్నిమాపక, బెస్కాం, కేపీటీసీఎల్, సంచార పోలీసు గేల్ తదితర సంస్థల అధికారులు హాజరయ్యారు.

ఉన్నతాధికారుల సమావేశంలో చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు

క్రికెట్ పోటీలను ఆపడం సరికాదు : అనిల్‌కుంబ్లే

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ సంబరాల సందర్భంగా తొక్కిసలాట, ప్రాణ నష్టం జరిగిందనే కారణంగా క్రికెట్ పోటీలను ఆపడం సరికాదని భారత మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే అభిప్రాయపడ్డారు. శుక్రవారం విధానసౌధలో క్రికెట్ పోటీల నిర్వహణపై ఆయన మాట్లాడుతూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టి పోటీలను నిర్వహించాలనేది అందరి అభిప్రాయమన్నారు. అమాయకులు ప్రాణాలను కోల్పోయారని, కుటుంబసభ్యులకు బాధ ఉంటుందన్నారు. కర్ణాటక క్రికెట్ సంఘం నూతన అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ బృందం పోటీల నిర్వహించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తారన్నారు. మార్గదర్శకాలు, సూచనలను అనుసరించి క్రికెట్ పోటీలను నిర్వహించాలని ప్రభుత్వం పేర్కొన్నట్లు గుర్తు చేశారు. అందుకు కొంచెం సమయం పడుతుందన్నారు. యశ్వంతపుర చిక్కనహళ్లిలో గనుల తవ్వకాల సందర్భంగా చిరుత మృతికి కుంబ్లే ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అటవీశాఖ దృష్టి సారించాలని సూచించారు. వన్యప్రాణులు మృతి చెందడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కన్నడ పరిరక్షణకు సమష్టి పోరాటం

కన్నడ సంఘాల పదాధికారులతో శివానంద శివాచార్య స్వామీజీ తదితరులు

తుమకూరు, న్యూస్‌టుడే : కన్నడ నాడు, నుడి సంస్కృతి రక్షణ కోసం అన్ని సంఘాలు ఐక్యంగా పోరాడాల్సి ఉందని హిరేమఠం శివానంద శివాచార్య స్వామీజీ పిలుపునిచ్చారు. నగర శివారులోని పాత నిజగల్ వద్ద గల హిరేమఠం తపోవనంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కన్నడ సంఘాల ఒక్కూటలను స్వామీజీ ప్రారంభించి ఈ సందర్భంగా పదాధికారుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వచనం పలికారు. కన్నడ రక్షణ కేవలం కన్నడ సాహిత్య పరిషత్తు, సాహితీవేత్తలది మాత్రమే కాదని అందరిదని స్వామీజీ పేర్కొన్నారు. ఒక్కూట జిల్లా అధ్యక్షుడిగా శ్రమజీవి వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు ఎ.గోపి గౌరవాధ్యక్షుడిగా దళిత సంఘర్ష సమితి జిల్లాధ్యక్షుడు పి.ఎన్. రామయ్య, కోశాధికారిగా కర్ణాటక రక్షణ సంస్కృతి వేదిక అధ్యక్షుడు కన్నడ ప్రకాశ్ తదితర పదాధికారులు ఎంపికైన వారిని అభినందించారు.

తండ్రీకొడుకులను కలిపిన ఇన్‌స్టాగ్రామ్ రీల్

చామరాజనగర, న్యూస్‌టుడే : ఊరు తెలియకుండా దారి తప్పి జిల్లాలోని యళందూరుకు చేరుకున్న ఒక వృద్ధుడిని మధ్యప్రదేశ్‌లోని తన కుమారుని వద్దకు చేర్చేందుకు ఇన్‌స్టాగ్రామ్ రీల్ సాయపడింది. మధ్యప్రదేశ్ దిందోరి జిల్లా అమర్‌పుర తాలూకా దన్నాని గ్రామానికి చెందిన ప్రీతంసింగ్ (60) కుటుంబ సభ్యులు కొన్ని నెలల క్రితం కూలి పనుల కోసం వచ్చారు. కుటుంబ నుంచి వేరుపడి వారిని చేరుకోలేక పోయాడు. వారి ఫోన్ నంబరు, తమ ఊరి వివరాలు చెప్పలేని అతన్ని పోలీసులు గత ఏడాది నవంబరు 11న సంతేమరహళ్లిలోని జ్ఞానసింధు వృద్ధాశ్రమంలో చేర్పించారు. వృద్ధాశ్రమంలో జీవిత ఆరోగ్య జాగృతి కల్పించేందుకు వచ్చిన సత్య ఎమ్మెకర్ కాంపెన్సిట్ ట్రస్టు ప్రతినిధి మహేశ్ అక్కడ ప్రీతంసింగ్ మరికొందరు వృద్ధులతో ఒక రీల్ చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. ఆ వీడియోను ప్రీతం కుమారుడు రాజేశ్‌సింగ్ ధుర్వి యళందూరుకు వచ్చారు. కుమారుడ్ని తండ్రి గుర్తు పట్టి దగ్గరకు వచ్చాడు. వృద్ధాశ్రమం నిర్వాహకుడు ఎం.మహదేవ స్వామి అతన్ని కుమారునికి అప్పగించి, జాగ్రత్తలు చెప్పి పంపించారు.

ప్రీతంసింగ్ (ఇప్పుడు), అప్పుడు (ఎడమ)

కన్నడ భాష మాత్రమే కాదు..ఓ సంస్కృతి

తుమకూరు, న్యూస్‌టుడే: కన్నడను కేవలం ప్రభుత్వ ఆదేశాలతో బతికించకోవడం సాధ్యం కాదని అది జన హృదయ భాష కావాలని కన్నడ అభివృద్ధి ప్రాధికార అధ్యక్షుడు పురుషోత్తమ బిళిమలె అన్నారు. నగరంలోని జిల్లాధికారి సభాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కన్నడ వాడకం అమలుకు సంబంధించి ప్రగతి పరిశీలనా సభలో ఆయన మాట్లాడారు. కన్నడ కేవలం భాష మాత్రమే కాదని ఓ సంస్కృతి అని పేర్కొన్నారు. సభాపతులు గౌరవిస్తూనే ఇతర భాషలను నేర్చుకోవడం ఉత్తమ లక్షణం అన్నారు. 1994లో ప్రారంభమైన కన్నడ అభివృద్ధి ప్రాధికార రాష్ట్ర వ్యాప్తంగా కన్నడ వాడక స్థితిగతులను గుర్తిస్తోందని జిల్లా పర్యటనల ద్వారా పాలనా వ్యవస్థలోని లోపాల సవరణకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తోందన్నారు. సభలో ప్రాధికార కార్యదర్శి సంతోష్ హానగల్, జిల్లా కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కె.ఎస్.సిద్ధలింగప్ప, కన్నడ అభివృద్ధి ప్రాధికార సభ్యుడు రవికుమార్ నీహా, అదనపు జిల్లాధికారి శిఫ్టి స్వామి, కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు సిద్ధలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కన్నడ అభివృద్ధి ప్రాధికార అధ్యక్షుడు పురుషోత్తమ బిళిమలె

హౌసింగ్ బోర్డు కాలనీలో 'కొత్త' సంబరాలు

యశ్వంతపుర విధానసభ క్షేత్రం యలహంక హౌసింగ్ బోర్డ్ కాలనీలో అపార్ట్‌మెంట్ నివాసులు కొత్త ఏడాదిని ఘనంగా ఆచరించారు. బాలలు, మహిళలు, యువతీ యువకులు కేకులు కోసి హ్యాపీ న్యూఇయర్ అంటూ అరుపులు, నృత్యాలతో సందడి చేశారు. అందరు కలిసి కట్టుగా సినిమా పాటలకు స్టెప్పులు వేస్తూ ఉత్సాహంగా గడిపారు. **- న్యూస్‌టుడే, బెంగళూరు (కెంగేరి)**

ఏఐ వినియోగంపై నేడు శిక్షణా శిబిరం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : కర్ణాటక మాధ్యమ అకాడమీ ఆధ్వర్యంలో పత్రికల్లో ఏఐ వినియోగంపై శనివారం శిక్షణా శిబిరాన్ని నిర్వహించనుంది. కుమారకృపా అతిథి గృహం సభాప్రాంగణంలో ఎమ్మెల్యే కె.శివకుమార్ ప్రారంభించనున్నారు. కర్ణాటక మాధ్యమ అకాడమీ అధ్యక్షురాలు అయేషాఖానం అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ పాత్రికేయుడు శివాజీగణేశన్, పర్యాటక శాఖ కార్యదర్శి అక్రంపాషా పాల్గొననున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో నలుగురి మృతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలోని హెచ్.ఎ.ఎల్ పాత విమానాశ్రయం, చిక్కబాణవార, హెబ్బాళ్ పోలీసుఠాణాల పరిధిలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. బెళ్లందూరు చెరువు వద్ద సైకిల్ వస్తున్న కాపలదారుడు సుమీత్‌కుమార్ (28)ను కారు ఢీకొనటంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. చిక్కబాణవార పోలీసుఠాణా పరిధిలోని ఆచార్య కళాశాల రహదారిలో రెండు ద్విచక్రవాహనాలు పరస్పరం ఢీకొనటంతో బకీద్ ఖాన్(26) మృతి చెందారు. హెబ్బాళ్ పోలీసుఠాణా పరిధిలోని అమృతహళ్లి ప్రధాన రహదారిలో ద్విచక్రవాహనం అదుపు తప్పి కిందపడటంతో వాహనదారుడు ఇన్నాతిపుర(24) మృతి చెందారు. నడిచివెళ్తున్న ముగ్గురు పాదచారులను వేగంగా వచ్చిన జీపు ఢీకొన్న ప్రమాదంలో ఇందిరానగర కదిరాయనపాళ్య నివాసి రోని (51) మృతి చెందగా ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

పారిశ్రామికవేత్త ఇంట్లో దొంగతనం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : సదాశివనగర పోలీసుఠాణా పరిధిలో పారిశ్రామికవేత్త ఇంట్లో పని చేస్తున్న భార్యభర్తలు ఆఇంట్లో రూ.1.37 కోట్లు విలువైన బంగారు నగలు, పది ఖరీదైన చేతి గడియారాలు దొంగిలించి పరారయ్యారు. గత నెల 30న పారిశ్రామికవేత్త అభిషేక్ నూతన సంవత్సరం వేడుకల కోసం కుటుంబ సభ్యులతో ఇతర రాష్ట్రాలకు వెళ్లారు. దాన్ని అవకాశంగా తీసుకొని ఇంట్లో పని చేస్తున్న పశ్చిమబెంగాల్ నివాసులు వాజీర్‌బేగం ఆమె భర్త శాహీర్ ఇంట్లో బీరువాలు తెరిచి బంగారు నగలు తదితర వస్తువులను దొంగిలించి పరారైనట్లు ఆయన స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు

కార్వార, న్యూస్‌టుడే : ఉత్తర కన్నడ జిల్లా యాణ సమీపంలోని హసెమనె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది విద్యార్థులు గాయపడ్డారు. దావణగెరెలోని జైన్ పీయూ కళాశాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు శిరసికి పర్యటనకు వచ్చారు. యాణలోని విభూతి ఫాల్స్‌కు వెళుతున్న సమయంలో బస్సు బోల్తా పడింది. గాయపడిన వారిని కార్వారలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నపాటి గాయాలైన వారిని అంకోలా, శిరసి ఆసుపత్రుల్లో చేర్పించారు. శిరసి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వివాహేతర సంబంధం..హత్య

ముళబాగిలు, న్యూస్‌టుడే: తాలూకాలోని బి.కొరవేనూరు గ్రామ శివార్లలోని నిర్జన ప్రాంతంలో జరిగిన హత్య కేసులో నిందితుణ్ని ముళబాగిలు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. గత నెల 26న కేజీఎఫ్ తాలూకా గన్నేరహళ్లిలో సురేశ్ మృతదేహం లభ్యమైంది. హత్య కేసులో నిందితుడు గన్నేరహళ్లి కె.వెంకటరెడ్డిని అరెస్టు చేశారు. తన సోదరుడి భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్న కారణంగానే హత్య చేసినట్లు నిందితుడు పోలీసులకు తెలిపాడు.

జిల్లాధికారిగా ప్రభు

చిక్కబళ్లాపుర జిల్లా నూతన జిల్లాధికారిగా జి.ప్రభు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన తుమకూరు జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు జిల్లాధికారిగా సేవలందించిన పీఎస్ రవీంద్ర ఆయనకు బాధ్యతలు అప్పగించారు. అదనపు జిల్లాధికారి డాక్టర్.ఎన్ భాస్కర్, ఇతర విభాగాల అధికారులు జిల్లాధికారికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. **- న్యూస్‌టుడే, చిక్కబళ్లాపుర**

విష గుళికలకు 50 గొర్రెలు బలి

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని పెన్నోబనహళ్లి గొల్లరహట్టి గ్రామంలో గురువారం రాత్రి విషపూరిత ఆహారం తిని 50 గొర్రెలు మృతి చెందాయి. గ్రామంలో జంపక్క, రామణ్ణ దంపతులు గొర్రెల కాపరులుగా జీవనం సాగిస్తున్నారు. విషపు గుళికలతో కూడిన మొక్కజొన్న మొక్కలను తిని మృత్యువాత పడినట్లు దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. పశు వైద్యాధికారి వరికేరప్ప, వైద్యులు ధరణి, సతీశ్‌శెట్టి, శివకుమార్, సిబ్బంది ఘటనాస్థలానికి వెళ్లి అస్వస్థతకు గురైన మిగిలిన గొర్రెలకు చికిత్స చేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందేవిధంగా చూస్తామని వైద్యాధికారి హామీ ఇచ్చారు.

మృతి చెందిన గొర్రెలను తిలకిస్తున్న గ్రామస్థులు

మహిళల బాస్కెట్‌బాల్ విజేత జైన్ విశ్వవిద్యాలయం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయం మహిళల బాస్కెట్‌బాల్ పోటీలో జైన్ విశ్వవిద్యాలయం జట్టు విజేతగా నిలిచింది. క్రైస్ట్ విశ్వవిద్యాలయం ఇండోర్ బాస్కెట్ బాల్ కోర్టులో జరిగిన ఫైనల్ పోటీల్లో జైన్ జట్టు 87-66 పాయింట్ల తేడాతో చెన్నైకు చెందిన ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం జట్టుపై విజయం సాధించింది. ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీల్లో దక్షిణ భారత తరపున 68 విశ్వవిద్యాలయాల జట్లు పాల్గొన్నాయి. ముగింపు వేడుకల్లో క్రైస్ట్ ఉపకులపతి ఫాదర్ జోసెఫ్, ఏఐయూ పరిశీలకుడు సి.వెంకటేశ్, క్రీడావిభాగం డైరెక్టర్ జార్జ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి, కార్యనిర్వాహక కార్యదర్శి సౌమ్యా జోసెఫ్ విజేత, రన్నర్‌అప్ జట్లకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. జైన్ విశ్వవిద్యాలయం క్రీడా విభాగం డైరెక్టర్ శంకర్, ప్రధాన కోచ్ పునీత్‌సురేశ్, కోచ్ లోకేశ్ పాల్గొన్నారు.

పతకం, జ్ఞాపికతో జైన్ విశ్వవిద్యాలయం క్రీడాకారిణులు

రేపు సీనియర్ మహిళల ఎంపిక ట్రయల్స్

బెంగళూరు (క్రీడలు) : కర్ణాటక క్రికెట్ సంఘం ఈనెల 4న శనివారం సీనియర్ మహిళల వన్డే పోటీలకు ఓపెన్ ఎంపిక ట్రయల్స్ ప్రక్రియను నిర్వహిస్తోంది. కేఎస్‌సీఏ బీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఈ ఎంపికల్లో పాల్గొనేందుకు ఆసక్తిగలవారు ఉదయం 8 గంటలలోగా పేర్లను నమోదు చేయించుకోవాలని కర్ణాటక క్రికెట్ సంఘం పత్రికా ప్రకటనలో తెలిపింది.

మూగజీవాలు చనిపోతున్నా పట్టించుకోరా ?

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : నగర శివార్లలో గనుల తవ్వకాలు, పేలుళ్ల కారణంగా మూగ జీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని యశ్వంతపుర ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఎస్.టి.సోమశేఖర్ ఆరోపించారు. గనుల తవ్వకాల గురించి విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ కెంగేరి సమీపం చిక్కనహళ్లి గ్రామ పంచాయతీ పరధిలో ఇటీవల ఒక చిరుత, చిరుత పిల్లలు మృతి చెందాయన్నారు. బండరాళ్లను పేల్చే సమయంలో చుట్టుపక్కల ఇళ్ల గోడలకు చీలికలు ఏర్పడ్డాయన్నారు. రోడ్లన్నీ దుమ్ముతో నిండిపోయాయన్నారు. ఈ కారణంగా స్థానికులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. భూగర్భ, గనులశాఖకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. గనుల తవ్వకాలను వెంటనే నిషేధించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విలేకర్లతో మాట్లాడుతున్న సోమశేఖర్

ఫిబ్రవరి 22న కమ్మ సాఫ్ట్‌వేర్ నిపుణుల సమావేశం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కాకతీయ కమ్మసేవా సమితి అధ్వర్యంలో కమ్మ సాఫ్ట్‌వేర్ నిపుణుల ఆత్మీయ సమావేశం ఫిబ్రవరి 22న నిర్వహిస్తామని సమితి వ్యవస్థాపకుడు రామారావు గంగవరపు తెలిపారు. శుక్రవారం ఇక్కడ ఆయన సమితి అధ్యక్షుడు సాధు దిలీప్‌తో కలిసి ఏడీజీపీ మువ్వా చంద్రశేఖర్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెళ్లందూరులోని న్యూహారిజన్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళ కమిషన్ అధ్యక్షురాలు రాయపాటి శైలజ, జనతా రాణి ట్రస్టు అధ్యక్షుడు యలమంచిలి వాసుదేవరావు, శ్రీవారి, స్నేహ హస్తాలు చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు అనుమోలు బాలమురళీకృష్ణ, సెయింట్ ఫిలోమినస్ సంస్థ వ్యవస్థాపకుడు వి.చంద్రయ్య నాయుడును ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు వంశీ ఏనుగంటి, గోపీనాయుడు పాల్గొన్నారు.

మువ్వా చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న రామారావు, సాధుదిలీప్

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

డీజీపీ ఎంఏ సలీంకు వినతిపత్రాన్ని అందిస్తున్న భాజపా నేతలు

మా నేతలకు రక్షణేదీ?

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: బళ్లారిలో జరుగుతున్న హింసాత్మక ఘటనలను దృష్టిలో ఉంచుకుని మాజీ మంత్రి బి.శ్రీరాములు, ఎమ్మెల్యే జనార్దనరెడ్డికి భద్రత కల్పించాలని పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ) డాక్టర్ ఎంఏ సలీంను భాజపా నాయకులు కోరారు. విపక్ష నాయకులు అశోక్, చలువాది నారాయణ స్వామి, మాజీ మంత్రి మహేశ్ టెంగినకాయి తదితర నేతలు శుక్రవారం డీజీపీని కలిసి ఓ వినతిపత్రాన్ని అందించారు. జనార్దనరెడ్డిపై పెట్రోలు బాంబు వేసి దాడికి కుట్ర జరుగుతున్న అనుమానం ఉందని అశోక్ తెలిపారు. తమ నేతలు ఇద్దరికీ రక్షణ కల్పించాలని వినతి పత్రంలో కోరారు.

ఏప్రిల్‌లో 'సీఈటీ'

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: ఈ విద్యా సంవత్సరం ఏప్రిల్ 23, 24వ తేదీల్లో ఇంజినీరింగ్, వ్యవసాయ విద్యల ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష- సీఈటీ నిర్వహిస్తామని ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ వెల్లడించారు. కర్ణాటక ఇంజినీరింగ్, ఫార్మసీ, డీఫార్మా, వ్యవసాయం, హోమ్‌సైన్స్, పశువైద్య విద్య తదితర కోర్సుల ప్రవేశానికి 23న భౌతిక, రసాయన శాస్త్ర పరీక్షలు, ఏప్రిల్ 24న గణితం, బయాలజీ పరీక్షలు ఉంటాయన్నారు. ఈ నెల 17 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవటానికి ఉంటుందని వివరించారు. జులై 18, కేసెట్‌ను అక్టోబరు 11, ఎంఫార్మా ప్రవేశ పరీక్షను నవంబరు 21న నిర్వహిస్తామని తెలిపారు. సీఈటీకి సంబంధించిన మార్గదర్శకాల వివరాలున్న చిరు పుస్తకాన్ని వైద్య విద్య మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్, ప్రాధికార డైరెక్టర్ ప్రసన్న విడుదల చేశారు.

భగ్గుమన్న బళ్లారి

- ✦ 'వాల్మీకి' పేరిట రాజకీయం
- ✦ పోలీస్- 144 సెక్షన్ విధింపు
- ✦ నూతన ఎస్పీపై వేటు
- ✦ సంఘటనపై సీఎం నిప్పులు

ఈనాడు, బెంగళూరు- బళ్లారి, న్యూస్‌టుడే: గనుల నగరం బళ్లారి భగ్గుమంది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు కొనసాగిన వరుస ఘటనలు ఉలిక్కిపడేలా చేశాయి. తుపాకీ కాల్పుల్లో ఒకరి మృతి, పలువురి ఆసుపత్రిపాలు, రాజకీయ నాయకుల ప్రత్యారోపణల నేపథ్యంలో ఈ ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఓ చిన్న సంఘటన రాజకీయ దుమారంగా మారటంతో ఆయన అసహనంతో సీనియర్లపై మండిపడ్డారు. జిల్లా ఇన్‌ఛార్జి జమీర్ అహ్మద్‌తో పాటు జిల్లా సీనియర్ నాయకులు మాజీ మంత్రి బి.నాగేంద్ర, గణేష్‌లను ఈ పరిస్థితులను చక్కదిద్దాలని ఆదేశించారు. ఈ సంఘటనకు కేంద్రంగా మారిన ఎమ్మెల్యే భరత్‌రెడ్డి తీరు మార్చుకోవాలని సీనియర్ల ద్వారా చెప్పించారు. జిల్లా పరిస్థితిపై నివేదిక ఇచ్చేందుకు శుక్రవారం వచ్చిన జమీర్ అహ్మద్‌తో అసహనాన్ని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి భరత్‌రెడ్డికి వివరణ కోరేందుకు కూడా ఇష్టపడలేదని సమాచారం. మరోవైపు హోంమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ జిల్లా పోలీసు యంత్రాంగం నుంచి ప్రత్యేక నివేదిక తెప్పించుకున్నారు.

ఎస్పీ సస్పెన్షన్..: జిల్లాలో ఉద్రిక్తతలను నియంత్రించటంలో విఫలమైన బళ్లారి నూతన ఎస్పీ పవన్ నెజ్జూరును విధులకు విరామమిస్తూ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. బళ్లారి వలయ డీఐజీపీ సిఫార్సు మేరకు ఎస్పీని తొలగించారు. స్థానిక అధికారులు, పోలీసులను సమన్వయపరచటంలో విఫలమైన ఎస్పీని బాధ్యునిగా చేయాలని డీఐజీపీ సిఫార్సు చేశారు. తక్షణమే అమలయ్యే ఈ ఆదేశానుసారం ఈ సంఘటనపై విచారణకు సహకరించేలా ఆ అధికారి జిల్లా కేంద్రం నుంచి బయటకు వెళ్లకుండా నిషేధాన్ని విధించారు.

రెండేళ్ల కిందటే..

నారా భరత్‌రెడ్డి, గాలి జనార్దనరెడ్డి మధ్య తగువులాట ఇప్పటిది కాదు. భరత్‌రెడ్డి తండ్రి నారా సూర్యనారాయణరెడ్డి, 'గాలి' సోదరుల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. 2023 ఎన్నికల తర్వాత ఈ కుటుంబాల మధ్య అంతరం మరింత పెరిగింది. బళ్లారిలో ఆయన పట్టులేని నియోజకవర్గం గంగావతి నుంచి పోటీ చేసిన జనార్దనరెడ్డి గెలుపొందినా, తన అడ్డాలో భరత్‌రెడ్డి గెలుపు గాలి కుటుంబానికి మింగుడు పడలేదు. ఈ ఆక్రోశం రెండేళ్ల కిందట అసెంబ్లీలోనూ ప్రతిబింబించింది. 2024 డిసెంబరులో సువర్ణసౌధలో ఉత్తర కర్ణాటక అంశంపై చర్చల సందర్భంగా భరత్‌రెడ్డి- జనార్దన్‌రెడ్డి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం, వ్యక్తిగతమైన దూషణలకు దారి తీసింది. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులు చెరిపివేయటం, బ్రహ్మణి ఉక్కు కర్మాగారం పేరిట రైతుల భూములు సేకరించినా వారికి పరిహారం, ఉపాధి కల్పించలేదంటూ భరత్‌రెడ్డి చేసిన ఆరోపణలకు గాలి అభ్యంతరం తెలిపారు. సుప్రీంకోర్టులో విచారణలో ఉన్న అంశాలపై చర్చించటం సరికాదన్నారు. భరత్‌రెడ్డి కుటుంబం తనపై కుట్రతో ఏదైనా అంతం చేయాలని చూస్తున్నట్లు జనార్దనరెడ్డి సువర్ణసౌధలో ఆరోపించారు. బళ్లారి రిపబ్లిక్ మార్పిన జనార్దనరెడ్డి ఆటలు సాగనివ్వబోమని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాగేంద్ర కూడా ఆ సందర్భంగా ప్రకటించారు. తాజా సంఘటనలో ఈ కుటుంబాల మధ్య తగువులాట తీవ్రరూపం దాల్చి కాల్పులు, ఓ కార్యకర్త మరణానికి దారి తీసినట్లు రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 2013 ఎన్నికల ముందు గాలి 'బళ్లారి రిపబ్లిక్'ను వ్యతిరేకిస్తూ పాదయాత్ర చేసి, ఆ ఎన్నికల్లో విజయం సాధించారు. నేడు కాల్పుల సంఘటనను భాజపా రాజకీయంగా వాడుకోవాలని చూడటంపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్షలు పార్టీకి చేటు తెచ్చేలా మారకూడదని ఆయన సీనియర్లకు సూచించారు.

భరత్ అరెస్టుకు భాజపా పట్టు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే గాలి జనార్దనరెడ్డిని లక్ష్యంగా చేసుకుని బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి దాడులను ప్రోత్సహిస్తున్నారని భాజపా ఆరోపించింది. బళ్లారిలో గురువారం రాత్రి ఘటనలకు భరత్‌రెడ్డి, ఆయన అనుచరుడు సతీశ్‌రెడ్డి, ఇతర మద్దతుదారులే కారణమని విపక్ష నేతలు అశోక్, చలువాది నారాయణస్వామి ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే భరత్‌ను అరెస్టు చేస్తేనే పరిస్థితులు అదుపులోకి వస్తాయన్నారు. వారు శుక్రవారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు. జనార్దనరెడ్డి అప్రమత్తం కావడంతో కాల్పుల నుంచి తప్పించుకున్నారన్నారు. ఏపీరక్త చరిత్రను బళ్లారికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలన్నారు.

సీఎంకు సమస్యల స్వాగతం

సిద్ధరామయ్య

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని సింధనూరు పర్యటనకు శనివారం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు పలు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది 2023 ఆగస్టులో జిల్లా కేంద్రంలో బాధ్య మంత్రి శరణ ప్రకాష్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ప్రజా సమస్యల వేదిక అంచనాలకు మించి విజయవంతమైంది. అనేక ప్రజా సమస్యలకు పరిష్కారం లభించింది. ప్రజా వేదికలను తాలూకాలకు విస్తరిస్తామని మంత్రి ప్రకటనను ప్రజలు స్వాగతించారు. అయితే 30 నెలల్లో జిల్లాలో ఒకేసారి జరగడం గమనార్హం.

తాలూకాల్లో అసలు జరపనేలేదు. జనాలు తమ గోడు విన్పించేందుకు, అధికారుల్లో కదలిక తెచ్చేందుకు ఏటా మూడుసార్లు అయినా నిర్వహించాలని కోరుకుంటున్నారు. తుంగభద్రకు గేట్లను అమరుస్తున్నందున రెండో పంటను వదులుకున్నారు. దాంతో ఎకరాకు రూ.25 వేల పరిహారాన్ని ఇవ్వాలని, వరి ధాన్యం క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహ ధనాన్ని చెల్లించాలని రైతు సంఘాలు ఒత్తిడి తెచ్చాయి. దళ్(ఎస్) విభాగం రాష్ట్రాధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి సింధనూరులో జరిగిన ర్యాలీలో ఇదే అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. అయితే ఇంతవరకూ అతీగతీ లేదు. గత ఖరీఫ్‌లో అతివృష్టితో పంటలను కోల్పోయిన రైతులకు గత నెలలో తొలి దశలో పరిహారాన్ని విడుదల చేశారు. రెండో దశ పరిహారం కోసం అన్నదాతలు నిరీక్షిస్తున్నారు.

ఎడమకాల్వలో నూతన అక్విడెక్ట్‌ను నిర్మించాలి



తుంగభద్ర ఎడమకాల్వలోని 15 అక్విడెక్ట్స్ శిథిలావస్థకు చేరుకున్నందున కొత్త నిర్మాణాల్ని సీఎం ప్రకటించాలి. జిల్లాలోని జొన్న కొనుగోలు కేంద్రాల్లో నమోదు ప్రక్రియను వెంటనే మొదలు పెట్టేలా ఆదేశాలు ఇవ్వాలి. ప్రకృతి విపత్తు పరిహారం అన్ని తాలూకాల్లోని రైతులకు వెంటనే విడుదల చేయాలి.

\- చామరస్ మాలిపాటిల్ (రాజ్య రైతు సంఘం ఉపాధ్యక్షుడు)

కాకరగల్, జాలహళ్లి టోల్‌గేట్లపై

జాతీయ రహదారి ప్రాధికార నిబంధనల మేరకు 50 కిలోమీటర్ల లోపు రెండు టోల్‌గేట్లు నెలకొల్పరాదు. దేవదుర్గ తాలూకా కాకరగల్, జాలహళ్లిలో అశాస్త్రీయంగా నిర్మించిన టోల్స్‌ను తొలగించాలని ఎమ్మెల్యే కరెమ్మ గేట్లు వద్ద ధర్నా చేసింది. అనుకూలంగా ఎంపీ కుమారనాయక్ లేఖ ఇచ్చారు. ఫలితంగా ఒక నెల రోజులు బంద్ చేశారు. తిరిగి కొనసాగిస్తున్నారు. దీనిపై స్పందించాలని దేవదుర్గ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రాయచూరులో కేఎస్‌ఆర్‌పీ (కర్ణాటక స్టేట్ రిజర్వ్ పోలీస్) రాయచూరులో స్థాపించాలన్న ప్రతిపాదనలకు ఆర్థిక శాఖ ఆమోదించలేదు. ఎందుకు తిరస్కరించారో స్పష్టం చేయాలన్న ప్రతిపక్ష ఎమ్మెల్యేల డిమాండుకు సర్కారు సమాధానం ఇవ్వలేదు. దీనిపై సీఎం ప్రకటన చేయాలని విపక్షాలు ఒత్తిడి తెస్తున్నాయి.

కన్నడ భాషాభివృద్ధికి కృషి

కన్నడ కాలమానిని విడుదల చేస్తున్న కమిషనర్ జుబిన్

రాయచూరు, న్యూస్‌టుడే: ఇతర భాషల ప్రభావమున్న రాయచూరు నగరం, చుట్టు పక్కల గ్రామాల్లో కన్నడ భాషాభివృద్ధికి, విస్తరణకు కృషి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహోపాత్ర కన్నడ సంఘాలకు సూచించారు. కన్నడ మిత్ర కూట మొత్తం కన్నడలో రూపొందించిన నూతన కాలమానిని కమిషనర్ శుక్రవారం నగరపాలక సంస్థ సభా భవనంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కన్నడలోనే క్యాలెండర్‌ను తయారు చేయడం అభినందనీయమన్నారు. ఈ నెలాఖారులో నిర్వహిస్తున్న రాయచూరు ఉత్సవ్‌లో అన్ని సంఘాల వారు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. మిత్ర కూట అధ్యక్షుడు అశోకకుమార్ జైన్ మాట్లాడుతూ సరిహద్దు గ్రామాల్లో కన్నడను రక్షించుకునేందుకు నిరంతరం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతినిధులు బషీర్ అహ్మద్, రఫిక్, రామణ్ణ మ్యాదర్, చంద్రశేఖర్ పాటిల్ పాల్గొన్నారు.

పరువు హత్యల నిషేధ చట్టం అవసరం

లేఖలను ప్రదర్శిస్తున్న ఆందోళనకారులు

రాయచూరు, న్యూస్‌టుడే: పరువు హత్యల నిషేధ చట్టాన్ని తేవాలని 'అఖిల భారత జనవాది మహిళా సంఘం' లేఖల ఉద్యమాన్ని ప్రారంభించింది. లింగసూగూరు తాలూకా హట్టిలో శుక్రవారం శ్రీకారం చుట్టింది. ప్రతినిధులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి చిరునామాకు రాసిన లేఖలను పోస్టు బాక్సులో వేశారు. ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యక్షురాలు కె.ఎస్.శాంతా ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఈ హత్యలు తరచూ జరగడం ఆందోళన కల్గిస్తోందన్నారు. కులాంతర వివాహం చేసుకున్న మహిళలు ధైర్యంగా బతికేందుకు చట్టం చేయాల్సి ఉందని చెప్పారు. ఈ ఏడాది బడ్జెట్‌లోనే ప్రవేశపెట్టి, ఆమోదింప చేయాలని ఒత్తిడి తెచ్చారు. ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సీఐటీయూ ముఖ్యులు రమేశ్ వీరాపూరు, అల్లాభక్షా, కట్టమని, మహిళా సంఘం సభ్యులు షాహీరా ఖాన్, రజియాబేగం, దుర్గమ్మ, దేవమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

ఆకాశవీధిలో విహారమెంతో హాయి!

మంగళూరులో హెలికాప్టర్ వద్ద ప్రయాణికులు

మంగళూరు, న్యూస్‌టుడే: కరావళి ఉత్సవాల్లో భాగంగా మంగళూరులో హెలికాప్టర్ రైడ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు. సుల్తాన్ బతేరి నుంచి ప్రారంభమయ్యే ఈ పయనం మంగళూరు, చుట్టుపక్కల ప్రాంతాలపై ఏడు నిమిషాలు కొనసాగుతుంది. ప్రతి ప్రయాణంలో ఐదుగురికి అవకాశాన్ని కల్పిస్తున్నారు. పెద్దలకు రూ.3500, 2-12 ఏళ్ల వయసు బాలలకు రూ.2 వేలు, సీనియరు సిటిజన్లకు రూ.2500 చెల్లించవలసి ఉంటుంది. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య హెలీ రైడ్లు నిర్వహిస్తున్నారు. ఆదివారంతో కరావళి ఉత్సవాలతో పాటు హెలీరైడ్ కూడా ముగుస్తుంది. గత వారం నుంచి హెలీ రైడ్‌ను నిర్వహిస్తుండగా నిత్యం పాతిక రౌండ్లలో ప్రయాణికులు వెళ్లి వస్తున్నారని స్మార్ట్ సిటీ ఎండీ అరుణ్ ప్రభ తెలిపారు. సుల్తాన్ బతేరి నుంచి టేకాఫ్ అయి అళివె బాగిలి, అక్కడి నుంచి ఉళ్లాల వరకు వెళ్లి తిరిగిరావచ్చు. విమాన ప్రయాణం చేసిన వారు కూడా హెలికాప్టర్ ప్రయాణ అనుభవం కోసం ఉడుపి, ఇతర ప్రాంతాల నుంచి మంగళూరుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

అంతర వర్సిటీ పోటీలకు నవోదయ విద్యార్థి

విశ్వసింహారెడ్డి

రాయచూరు, న్యూస్‌టుడే: అఖిల భారత అంతర విశ్వవిద్యాలయం బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రాజీవ్‌గాంధీ విశ్వవిద్యాలయం (బెంగళూరు) తరపున ఆడేందుకు నవోదయ ఫార్మసీ కళాశాల విద్యార్థి విశ్వసింహారెడ్డికి అవకాశం లభించింది. విశ్వవిద్యాలయం నిర్వహించిన అన్ని ప్రాబబుల్స్‌లోనూ గెలవడంతో జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఫార్మ్-డి అంతిమ ఏడాది కోర్సును అభ్యసిస్తున్నాడు. తమిళనాడు తిరుచానపల్లిలోని భారతిదాసన్ విశ్వవిద్యాలయం ఆవరణలో జనవరి 14 నుంచి 17 వరకు టోర్నీ జరగనుంది. విశ్వసింహారెడ్డిని నవోదయ సంస్థల అధ్యక్షుడు సుంకి రాజేంద్రరెడ్డి, ట్రస్టీ సుంకి స్వాతిరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ సుంకి అమృతరెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ హెచ్.దొడ్డయ్య, వ్యాయామ విభాగం నిర్దేశకుడు చంద్రకాంత్ అభినందించారు. జాతీయ పోటీల్లో విజేతగా నిలిచి వర్సిటీకి, నవోదయకు పేరు తేవాలని ఆకాంక్షించారు.

తాగునీటి సమస్య తీర్చరూ!

అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న స్థానికులు

రాయచూరు, న్యూస్‌టుడే: నగర పరిధి ఎల్‌బీఎస్ నగర్(29వ వార్డు)లోని సిద్ధప్ప హోటల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏర్పడిన తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ నివాసులు నగర పాలక సంస్థకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రముఖులు ఎం.డి.గౌస్ ముల్లా, మహదేవ అకీబ్ పాషా, ఫయాజ్, రియాజ్, నాగరాజ్, దిలీప్, మల్లు సంబంధిత అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. అల్లం ప్రభు కాలనీ నుంచి పాత ఆసుపత్రి వరకు ఉన్న రహదారిలో ఆరు ఇంచుల తాగునీటి పైప్ వేశారని, అయితే ఇదే లైన్ నుంచి కొత్త కనెక్షన్‌లు ఇవ్వడమే నీటి ఎద్దడికి కారణమని వివరించారు. వేసవి కాలం ప్రారంభం కాక మునుపే అదనంగా పైప్‌లైన్ వేయించి తాగునీటి ఇబ్బందులు తీర్చాలని విన్నవించారు.

మోడు.. అందాల నెలరేడు!

పడిపోయిన కాండానికి రూపం ఇవ్వడానికి నిపుణుల రంగప్రవేశం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: లాల్‌బాగ్ జాతీయ ఉద్యానవనంలో పడిపోయిన చెట్టు కొమ్మలను దారు శిల్పాలుగా మార్చే కార్యశాల శుక్రవారం ప్రారంభమైంది. కర్ణాటక శిల్పకళా అకాడమి అధ్యక్షుడు ఎంసీ రమేశ్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ వైఎస్ పాటిల్, పర్యావరణ వేత్త డాక్టర్ ఏఎన్ యల్లప్పరెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆర్.గిరీశ్, ఆర్.చంద్రశేఖర్, డాక్టర్ ఎం.జగదీశ్, హెచ్‌టీ బాలకృష్ణ తదితరులు కొన్ని చెట్ల మోడులను కొంత చెక్కి కార్యశాలను ప్రారంభించారు. లాల్‌బాగ్‌లో నిర్వహిస్తున్న రెండో జాతీయ కార్యశాల ద్వారా వృథాగా పడేయవలసిన దుంగలను శిల్పాలుగా మలిచి ఇదే ఉద్యానంలో అమర్చుతామని ఎంసీ రమేశ్ తెలిపారు. దారు శిల్పాలతో పాటు, కొన్ని బండరాళ్లను కూడా శిల్పాలుగా మలిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

చిరుత పిల్ల సంరక్షణ

మైసూరు: మైసూరు సమీప సీరగోడు గ్రామంలోని ఒక పొలంలోకి వచ్చిన ఆరు నెలల వయసున్న చిరుత పిల్లను రైతులు పట్టుకున్నారు. సమాచారం అందుకుని వచ్చిన అటవీశాఖ సిబ్బందికి ఆ పిల్లను అప్పగించారు. వెంకట రమణ శెట్టి అనే రైతు తన మేకపిల్లలను పొలం గట్టున మేత కోసం విడిచి పెట్టారు. ఒక మేక పిల్ల వెనక్కు రాకపోవడంతో వెతుకుతూ వెళ్లగా, అది వన్యప్రాణి దాడిలో మరణించినట్లు గుర్తించారు. స్థానిక రైతులతో కలిసి చిరుత కోసం వెతుకుతుండగా పిల్ల కనిపించింది. దాన్ని తల్లివద్దకు చేర్చేందుకు అటవీశాఖ చర్యలు చేపట్టింది.

పేదలకు భూహక్కు పత్రాలివ్వాలని ధర్నా

ఆందోళనకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆర్.మానసయ్య

మాన్వి,న్యూస్‌టుడే: జిల్లాలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో సాగుచేసుకుంటున్న పేదలకు భూహక్కు పత్రాలు అందించాలని దళిత ప్రముఖుడు, క్రాంతికారి పోరాట సంచాలకుడు ఆర్.మానసయ్య డిమాండ్ చేశారు. లింగసుగూరు తాలూకా గురుగుంటా గ్రామంలో నిర్వహిస్తున్న నిరవధిక ధర్నాలో పాల్గొని మాట్లాడారు. గడిచిన 500 ఏళ్లుగా అరణ్యవాసులకు అటవీ చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదని ఆరోపించారు. గతంలో పాలించిన రాజ వంశస్తుల భూములకు సంబంధించి పహణి పత్రాల్లో అలాగే ఉన్నాయని, వీటిని ప్రభుత్వం పేదలకు వితరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎం.డి.అమీర్ అలి, గంగాధర్, తిప్పరాజ్ గజ్జలగట్ట, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల పురోగతి కోసమే పరిషత్తు

రాయచూరు, న్యూస్‌టుడే: విద్య, ఆర్థిక, సామాజిక, సాహిత్య రంగాల్లో మహిళా పురోగతి కోసమే ఈ నెల 4న కన్నడ భవన్‌లో మహిళా పరిషత్ కార్యకలాపాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సంస్థాపక అధ్యక్షుడు అణ్ణప్ప మేటిగౌడ వెల్లడించారు. ఆయన విలేకర్లతో మాట్లాడారు. కార్యక్రమాన్ని సాహితీవేత్త జయలక్ష్మి మంగళమూర్తి ప్రారంభిస్తారని, పరిషత్తు రాజ్యాధ్యక్షురాలు సర్వ మంగళ సక్రి అధ్యక్షత వహిస్తారని, జిల్లా అధ్యక్షురాలు బసమ్మ స్వాగతం పలుకుతారని వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులను ఆహ్వానించామన్నారు. వివిధ రంగాల్లోని 12 మంది మహిళా సాధకులకు పురస్కారాలను ప్రదానం చేస్తామని, నిర్వహించే కవితాగోష్ఠిలో 15 మంది కవులు పాల్గొంటారని తెలిపారు. పరిషత్తు బలోపేతం కోసం కార్యకలాపాల్లో పురుషుల్ని భాగస్వాములు చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో కల్యాణ కర్ణాటక ప్రాంతానికి విస్తరించాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్నటు చెప్పారు. సమావేశంలో జిల్లా ప్రతినిధులు సరితా, ధర్మావతి పాల్గొన్నారు.

సీఎం సీరియస్..

బెంగళూరు, న్యూస్‌టుడే: 'భరత్‌రెడ్డితో ఏంటి మాట్లాడేది? మనకు గొడవలు అవసరం లేదు. అక్కడ (బళ్లారి) కార్యకర్త మరణించాడు. మనవారు వెళ్లి వాళ్ల (భాజపా నేతల) ఇళ్ల ముందు బ్యానర్ కట్టడం రాంగ్ డైరెక్షన్..' అంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తూనే బళ్లారి ఎమ్మెల్యేతో మాట్లాడేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిరాకరించారు.

అంతా స్వార్థం

● 'బళ్లారి ఘటనను భాజపా నాయకులు రాజకీయ స్వార్థానికి వాడుకుంటున్నారు. బ్యానర్ కట్టే విషయంలో జరిగిన గొడవలో కాంగ్రెస్ కార్యకర్త మరణించడం దురదృష్టకరం. ఈ విషయంలో భాజపానే ప్రజల సానుభూతి పొందేందుకు ప్రయత్నాలు చేస్తోంది' అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్ వ్యాఖ్యానించారు.

గోవధ నిషేధ చట్టాన్ని జారీ చేయండి

విలేకరులకు వివరిస్తున్న స్వామీజీ

రాయచూరు, న్యూస్‌టుడే: ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు జాతరల్లో జంతువులను బలి ఇవ్వకుండా గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విశ్వ ప్రాణి కల్యాణ మండలి, నిర్మూలన చైతన్య మహా సంఘం అధ్యక్షుడు దయానంద స్వామీజీ జిల్లా యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సింధనూరు తాలూకా సోమలాపూరులోని అంబామఠంలో ఈ నెల 3 నుంచి 7 వరకు నిర్వహించనున్న అంబామఠం జాతరలో మూగజీవాలను వధించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చంపినట్లు తేలితే జిల్లా, తాలూకా యంత్రాంగాలు న్యాయస్థాన ఆదేశాల్ని ధిక్కరించినట్లు అవుతుందన్నారు. దేవాలయాలు దివ్యాలయాలు కావాలే కానీ..వధాలయాలుగా మార్చేందుకు అవకాశం కల్పించొద్దని విజ్ఞప్తి చేశారు. నోరులేని జీవాలను చంపొద్దని కోరుతూ జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కలబురగి కారాగారంలో అధికారుల తనిఖీలు

కలబురగి, న్యూస్‌టుడే: కలబురగి కేంద్ర కారాగారంలో మద్యం తాగుతూ, జూదం ఆడుతున్న వీడియోలకు సంబంధించి నలుగురు ఖైదీలపై కేసు నమోదు చేశారు. మద్యం, సిగరెట్టు తాగుతున్న వారిని ఆకాశ్, రాకేశ్, ప్రజ్వల్, కుమార్‌గా గుర్తించారు. వీరిపై ఇప్పటికే కేసు నమోదు కాగా, కారాగార శాఖ ఉన్నతాధికారి ఆనందరెడ్డి నేతృత్వంలో శనివారం నుంచి వారిని విచారిస్తారని అధికారులు తెలిపారు.

పరువుహత్య నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

తహసీల్దార్ కార్యాలయం అధికారికి వినతి పత్రం అందిస్తున్న దళిత సంఘాల కార్యకర్తలు

మాన్వి,న్యూస్‌టుడే: హుబ్బళ్లి తాలూకా ఇనామ్ వీరాపుర గ్రామంలో ప్రేమించి పెళ్లి చేసుకున్న కుమార్తెను పరువుహత్య చేసిన కుటుంబ సభ్యుల్ని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. వివేకానంద మాదిగ అనే యువకుణ్ని ప్రేమించి పెళ్లి చేసుకున్న మాన్య అనే యువతిని కుటుంబ సభ్యులే హత్య చేయటం క్రూరమైన, హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణించి నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని దళిత సంఘాల నిర్వాహకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి రాసిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయం అధికారికి అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాలకు చెందిన అబ్రహాం, సదానంద పన్నూరు, రవీంద్ర జానేకల్, వసంత కొట్నేకల్, రాజకుమార్, స్వామిదాస్, హనుమంతప్ప, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మండ్యకు రానున్న ప్రధాని

మండ్య, న్యూస్‌టుడే: మండ్య జిల్లా నాగమంగల తాలూకాలోని ఆదిచుంచనగిరి ప్రధాన మఠానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 23న రానున్నారు. బాలగంగాధరనాథ స్వామి సమాధి (గద్దుగె)ని ప్రారంభించి, నిర్మలానందనాథ స్వామి వార్షిక పట్టాభిషేకంలో పాల్గొంటారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తారని మఠం ప్రతినిధులు తెలిపారు.

అశ్లీల సందేశాలు పంపి.. కటకటాల పాలయ్యారు

బెంగళూరు (యశ్వంతపుర): సినీనటుడు దర్శన్ భార్య విజయలక్ష్మిని కించపరిచేలా అశ్లీల సందేశాలను పంపించిన నిందితులు చంద్రు, నిఖిల్ అనే వ్యక్తులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. దావణగెరెలో డిసెంబరులో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ఆమె హాజరై ప్రసంగించారు. ఆ ప్రసంగాన్ని వక్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల్లో అశ్లీల సందేశాలను సృష్టించారనేది అభియోగం. 15 ఇన్‌స్టాగ్రామ్‌లలో 150 అశ్లీల సందేశాలను పంపారు. వాటికి వ్యతిరేకంగా ఆమె నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్‌ను కలిసి న్యాయం చేయాలని కోరిన నేపథ్యంలో అధికారులు స్పందించారు.

దుకాణం ముందే అల్లుడి హత్య

శివమొగ్గ, న్యూస్‌టుడే: నిత్యం మద్యం తాగి వచ్చి తన కుమార్తెను వేధిస్తున్న అల్లుడు అరుణ్ (29)ను తిప్పేశ్ (55) అనే వ్యక్తి తన బావమరిది మంజునాథ్‌తో కలిసి హత్య చేశాడని పోలీసు అధికారులు వెల్లడించారు. రెండేళ్ల కిందటే తిప్పేశ్ కుమార్తె యశశ్వినిని అరుణ్ ప్రేమించి వివాహం చేసుకున్నాడు. మద్యం, గంజాయికి అలవాటు పడిన అరుణ్ కూలి చేయగా వచ్చిన నగదు మొత్తాన్ని మద్యం, మాదక ద్రవ్యాలు, విలాసాలకే ఉపయోగించేవాడు. కుమారుడు పుట్టినా అరుణ్ తీరు మార్చుకోలేదు. వినోబానగర ఏపీఎంసీ మార్కెట్ యార్డు సమీపంలో మద్యం దుకాణం వద్ద గురువారం రాత్రి మద్యం కొనుగోలు చేసుకుంటున్న అల్లుడిపై ఇనుప రాడ్‌తో దాడి చేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లేలోగా మరణించాడు. వినోబానగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రవాణా కార్యాలయంపై లోకాయుక్త దాడి

బీదర్, న్యూస్‌టుడే: హుమ్నాబాద్ పట్టణ శివార్లలోని రవాణాశాఖ కార్యాలయం, చెక్‌పోస్టులపై బెంగళూరు నుంచి వచ్చిన లోకాయుక్త అధికారులు శుక్రవారం ఉదయం దాడి చేశారు. వాహనదారుల నుంచి లంచాలు, మామూళ్లు తీసుకుంటున్నారని వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని దాడి చేశారు. లోకాయుక్త డీవైఎస్పీ వసంత నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు శంకరప్ప, విజయకుమార్, ఇతర అధికారులు దాడుల్లో పాల్గొన్నారు. దాడి సమయంలో అధికారులు మహేశకుమార, రవి శంకర, ప్రకాశ కార్యాలయంలోనే ఉన్నారు. దాడి సమయంలో కార్యాలయంలో లెక్కలోకి రాని నగదును జప్తు చేసుకుని విచారణ కొనసాగించారు.

సింధనూరుకు మంత్రి జార్కిహోళి రాక

రాయచూరు, న్యూస్‌టుడే: ప్రజాపనుల శాఖ మంత్రి సతీష్ జార్కిహోళి శనివారం జిల్లా పర్యటన ఖరారైంది. ఆయన రాణిబెన్నూరు(హావేరి జిల్లా) మున్సిపల్ మైదానంలో మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి.. మధ్యాహ్నం 3.30 గంటలకు సింధనూరు జూనియర్ కళాశాల మైదానంలో నిర్మించిన తాత్కాలిక హెలిప్యాడ్‌లో దిగుతారు. అనంతరం సింధనూరు తాలూకా సోమలాపూరు గ్రామంలో జరిగే అంబామఠం రథోత్సవం, ఇతర ప్రగతి కార్యక్రమాల్లో పాల్గొంటారని మంత్రి వ్యక్తిగత కార్యదర్శి రాజప్ప తెలిపారు.

హక్కుల సాధనకు సంఘటితమవుదాం

మస్కి కమ్మవారి సంఘం లోగోను ఆవిష్కరిస్తున్న గారపాటి రామకృష్ణ తదితరులు

మాన్వి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏర్పాటైన కమ్మవారి సంఘాలు సముదాయంలోని పేదల హక్కుల కోసం సంఘటితం కావాలని అఖిల కర్ణాటక కమ్మ సంఘాల అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ, కన్వీనర్ బూరుగుపల్లి శ్రీహర్ష, కమ్మసంఘాల అధ్యక్షులు పేర్కొన్నారు. మస్కి తాలూకా కమ్మవారి సంఘం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏర్పాటైన 41వ సంఘమని, సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. మస్కి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌పాటిల్ మాట్లాడుతూ కమ్మసముదాయం వారు ఇక్కడికి వలస వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో దావణగెరె సంఘం వల్లూరి వెంకటరావు, రాయచూరు సంఘం బి.ప్రసాద్, సూర్యదేవర నాగేశ్వరావు, మద్దిపాటి శ్రీనివాస్, మాన్వి నుంచి జి.శ్రీనివాస్, సుంకర రాఘవేంద్ర తదితరులు ప్రసంగించారు.

మస్కి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

నూతనంగా ఏర్పడ్డ సంఘానికి గౌరవాధ్యక్షుడిగా జి.రాఘవులు, అధ్యక్షుడిగా మన్నే సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా మల్లిపూడి విశాఖ్, సహకార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కరుటూరి శ్రీనివాస్‌రావు, ఈదర సుధాకర్, బలుసు వెంకటరావు, కోశాధికారిగా రాయపాటి శ్యామ్‌ప్రసాద్ తదితరుల్ని పెద్దలు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. వల్లూరి నారాయణ, సూరిబాబు, సత్యనారాయణ, గుణ్ణం ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఎంపికయ్యారు. మస్కి తాలూకా కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ప్రముఖులను ఘనంగా సత్కరించారు.

వర్సిటీలు ఆవిష్కరణలకు వేదికలుగా మారాలి

కవి ఆచార్య ప్రఫుల్లకు పురస్కారంతో సత్కరిస్తున్న వీసీ గీతాంజలి, ఇతర ప్రముఖులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయాలు ఆవిష్కరణలకు వేదికలుగా నిలవాలని సమాజ హితం, జాతి ప్రయోజనాలు ధ్యేయంగా పరిశోధనలు జరగాలని భారత వాతావరణ అధ్యయన ప్రధాన కార్యాలయం(ఢిల్లీ) డైరెక్టర్ జనరల్(డీజీ) డాక్టర్ మృత్యుంజయ మహాపాత్ర అన్నారు.

● భంజవిహార్ ఆవిర్భావ వేడుకల్లో ప్రతి సంవత్సరం సాహితీ రంగంలో నిష్ణాతులైన వారికి 'కవి సామ్రాట్ ఉపేంద్ర భంజదేవ్ జాతీయ పురస్కారం', రూ.లక్ష నగదు అందజేస్తారు. ఈ ఏడాదిలో ప్రముఖ కవి ఆచార్య ప్రఫుల్ల కుమార్ మహంతికి 'భంజ సమ్మాన్'తో సత్కరించింది. దక్షిణ ఒడిశా జిల్లాల్లో అంతరించిపోతున్న ప్రాచీన కళలకు జీవం పోస్తున్న కళాకారులు జగదీష్ పాణిగ్రాహి, రాజేంద్రపాడిలకు 'లోకసంస్కృతి సమ్మాన్' పురస్కారాలు అందజేశారు.

● శుక్రవారం బ్రహ్మపుర విశ్వవిద్యాలయం(భంజవిహార్) 60వ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో భారత్ ముందంజ వేసేలా, సాధించాల్సిందెంతో ఉందన్నారు. ఈ లక్ష్యం నెరవేర్చడానికి వర్సిటీలు కీలక పాత్ర పోషించాలన్నారు. జ్ఞాన శోధనకు అంతం లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. వర్సిటీలు జన చైతన్య కార్యక్రమాలను చేపట్టాలన్నారు. బ్రహ్మపుర ఐజర్ సంచాలకుడు ఆచార్య అశోక్ కుమార్ గంగూలీ, శాస్త్రవేత్త ఆచార్య యు.టి.రావు, వివిధ అంశాలపై అవగాహన కలిగించారు.

● భంజవిహార్ ఉపకులపతి(వీసీ) ఆచార్యిణి గీతాంజలిదాస్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో పీజీ కౌన్సిల్ అధ్యక్షుడు ఆచార్య ఎస్.కె.త్రిపాఠి, రిజిస్ట్రార్ సచ్చిదానందనాయక్, ఇతర అధికారులు, ఆచార్యులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ రిపోర్టర్, పత్రిక, వర్సిటీ సంచికలు వేదికపై అతిథులు ఆవిష్కరించారు.

పాలకులకు పట్టదు.. స్థానికులకు తప్పదు

కాలువపై వంతెన లేక గ్రామస్థుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ఏళ్లు గడుస్తున్నా కాలువపై వంతెన నిర్మించకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా రావడం లేదని కొరాపుట్ జిల్లా దశమంత్‌పూర్ సమితి చికాంబ పంచాయతీ మరిచాగూడ గ్రామస్థులు వాపోతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మించకపోవడంతో కాలువలో రాళ్లు వేసి కష్టంగా రాకపోకలు సాగిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో తమ గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండటం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' సర్పంచి సైబెన్ జానీని అడగ్గా దీని గురించి సమితి అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

– న్యూస్‌టుడే, జయపురం

పెరిగిన విమాన ఛార్జీలు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో నూతన సంవత్సరంలో విమాన ఛార్జీలు పెరగటంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జయపురం-భువనేశ్వర్‌కు ఇకపై రూ.4,620, జయపురం-విశాఖపట్టణానికి రూ.3,040 ఛార్జీలు వసూలు చేయనున్నట్టు విమానయాన శాఖ ప్రకటించింది. 2022 అక్టోబరు 31 నుంచి జయపురంలో విమానసేవలు ప్రారంభం కాగా, మొదట్లో భువనేశ్వర్‌కు రూ.999 వసూలు చేయగా, క్రమంగా రూ.2,999, రూ.3,675కి పెంచింది. విశాఖపట్నానికి రూ.1,999, రూ.2,415 ఛార్జీ చేశారు. ఇప్పుడు ఒక్కసారిగా రూ.వెయ్యి చొప్పున పెంచడంతో స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

వారం రోజుల్లో రూ.32 కోట్ల మద్యం తాగేశారు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లో మద్యం విక్రయాలు తారస్థాయికి చేరాయి. డిసెంబరు 25 నుంచి 31 మధ్య ఏకంగా రూ.32 కోట్ల మద్యం తాగేశారు. అబ్కారీ శాఖ వర్గాల సమాచారం మేరకు.. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో డిసెంబరు 31న విస్తృతంగా దాడులు నిర్వహించిన ఆబ్కారీ సిబ్బంది రూ.1.43 కోట్లు విలువ చేసే మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. వీటికి సంబంధించి 35 మంది అరెస్టు కాగా, నాలుగు వాహనాలను సీజ్ చేశారు. 15,879 లీటర్ల అక్రమ మద్యం, 758 లీటర్ల సుంకం చెల్లించిన మద్యం, 1,40,050 లీటర్ల పులియబెట్టిన ఊట, 63 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

అలరించిన ధనుయాత్ర.. !

బరగఢ్, న్యూస్‌టుడే: ప్రపంచ ప్రఖ్యాత బరగఢ్ ధనుయాత్ర గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. గోపపురి కేంద్రంగా నిర్మించిన కార్యక్రమాల్లో భాగంగా కంసుడి రాజదర్బార్ పట్టం ప్రేక్షకులను కట్టిపడేసింది. యాత్రకు పరిసర ప్రాంతాల ప్రజలు పోటెత్తారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. ప్రత్యేక నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా రాధాకృష్ణుడి రంగ వల్లిక ఆకట్టుకుంది.

మెహతాబ్ అమరజీవి: సీఎం

మహనీయుని విగ్రహం వద్ద సీఎం, ఉపముఖ్యమంత్రి, సభాపతి తదితర ప్రముఖులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ముఖ్యమంత్రి ఉత్కళకేసరి హరేకృష్ణ మెహతాబ్ దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆ మహనీయుడు అమరజీవిగా ప్రజల హృదయాల్లో ఉన్నారని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ప్రస్తుతించారు. శుక్రవారం మెహతాబ్ వర్ధంతి పురస్కరించుకుని అసెంబ్లీ ఆవరణలోని ఆయన విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన మెహతాబ్ రాష్ట్ర ప్రజలకు మార్గదర్శిగా అభివర్ణించారు. ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిఢ, శాసన సభాపతి సురమాపాఢి, కటక్ ఎంపీ భర్తృహరి మెహతాబ్, సీఎల్పీ నేత రామచంద్ర కడం తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

● శుక్రవారం మధ్యాహ్నం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'హూ ఈజ్ హూ' ఆంగ్ల పుస్తకం, కాలమానిని ఆవిష్కరణ జరిగింది. ముఖ్యమంత్రి మోహన్, ఉపముఖ్యమంత్రి ప్రభాతి, సభాపతి పాఢి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ పుస్తకంలో రాష్ట్రానికి, దేశానికి ఎనలేని సేవలందించిన ప్రముఖుల వివరాలున్నాయి.

బస్సు.. తుస్సు..!

● మారుమూల ప్రాంతాలకు మెరుగుపడని రవాణా సదుపాయాలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే

ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 'ముఖ్యమంత్రి బస్సు సేవా యోజన' బస్సు సేవలు కొరాపుట్ జిల్లాలో ఫలితం ఇవ్వడం లేదు. గ్రామీణ ప్రాంతాలు ఇక్కడ అధికం.. ప్రజల రాకపోకలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో బిజద ప్రభుత్వం 'బిజూ మో గాడి యోజన', 'లక్ష్మీ బస్సు' సేవలు ప్రారంభించగా అవి గిరిజన ప్రజలకు ఉపయోగ పడ్డాయి. భాజపా హయాంలో మాత్రం పెద్దగా ఫలితమివ్వలేదు.

● జిల్లాలో 14 సమితులు ఉండగా, అత్యధిక శాతం గ్రామాలకు రవాణా సదుపాయాలు అంతంత మాత్రమే. గిరిజనులు తమ గ్రామాల నుంచి ఎక్కడికి వెళ్లాలన్నా నడుచుకుంటూ లేదా ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిందే. కమాండర్లు, జీపులు, వ్యాన్లు, ఆటోలు లెక్కకు మించిన ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తుంటారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

● జిల్లాలో పొట్టంగి, నారాయణ పట్టణం, నందపూర్, బందుగాం, తదితర గ్రామీణ ప్రాంతాల గిరిజనులు రవాణా సదుపాయాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

● మెరుగైన రవాణా సదుపాయాల కోసం 2016 జూన్ 30న మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బస్సు సేవలను ప్రారంభించారు. సుమారు 20 బస్సులు జిల్లాలో నడిపేలా ఏర్పాట్లు చేశారు. జయపురం నుంచి కుంద్రా, నందపూర్, లమతాపుట్, పాడువా, దమన్‌జోడి, కొట్పాడు, బొయిపరిగుడ, లక్ష్మీపూర్, కొరాపుట్ ప్రాంతాలకు తిరుగుతుండేవి. కేవలం గిరిజనులకే కాకుండా, ఉద్యోగులకు, విద్యార్థులకు ఈ సేవలు అనుకూలంగా ఉండేవి. కొన్నాళ్లు బస్సులు బాగానే తిరిగినా ప్రైవేట్ బస్సు యాజమాన్యంతో చోటుచేసుకున్న వివాదం సేవలపై తీవ్ర ప్రభావం చూపింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా సిటీ బస్సుల సేవలు మూల పడ్డాయి. అసలు సేవలకు బ్రేక్ ఎందుకు పడిందో అంతు చిక్కడం లేదు. గత 10 ఏళ్లుగా సిటీ బస్సు సేవలు పూర్తిగా నిలిపివేశారు.

సిమిలిగుడ బస్టాండ్‌లో నిలిపి ఉంచిన బస్సులు

● ప్రస్తుతం బస్సులు జయపురంలో నిరుపయోగంగా పడిఉన్నాయి. రూ.కోట్లు విలువ చేసే బస్సులు తుప్పు పడుతున్నాయి. రాజకీయ నేతలు, అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

● 2024 ఎన్నికల్లో బిజద ఓటమి పాలయ్యాక అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం నవీన్ ప్రభుత్వం ప్రారంభించిన లక్ష్మీ బస్సు సేవలపై దృష్టి సారించలేదు. దీంతో అనేక బస్సులు నిరుపయోగంగా మారాయి. కొరాపుట్ జిల్లాకు సంబంధించి 50 బస్సులు సిమిలిగుడ కొత్త బస్టాండ్‌లో నిలిపి ఉంచారు. కొరాపుట్ ఎమ్మెల్యే రఘురామ్ మచ్చో వద్ద విషయం ప్రస్తావించగా రవాణా శాఖ మంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

బాధ్యతగా విధులు నిర్వహించండి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సమృద్ధ ఒడిశా ధ్యేయంగా ప్రభుత్వం కార్యక్రమాలు ప్రారంభించిన నేపథ్యంలో అవి సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) అనూగార్గ్ భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్ ప్రిన్సిపల్ కార్యదర్శులను ఆదేశించారు. సీఎస్ బాధ్యతలు చేపట్టిన ఆమె గురువారం రాత్రి ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, అధికారులతో సమావేశమయ్యారు. నిర్ణీత వ్యవధిలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించాలన్నారు. అధికారులు తమ కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామాలకు వెళ్లాలని పథకాల ఫలాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా ఆరా తీయాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు మార్చి 31లోగా ఖర్చు చేసేలా చూడాలన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ పద్దులు సిద్ధం చేయాలని ఆయా శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులను సీఎస్ ఆదేశించారు.

లోక్‌సేవాభవన్ ప్రిన్సిపల్ కార్యదర్శులతో సీఎస్ అనూగార్గ్ సమావేశం

వాహనం కనిపించదు..
మృత్యువు కరుణించదు..

● మంచు కారణంగా పెరుగుతున్న ప్రమాదాలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో ఉష్ణోగ్రతలు క్షీణిస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఉదయం పది గంటలైనా.. సూర్యుడు కనిపించడం లేదు. జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడుతున్నారు. దీంతోపాటు మరో సమస్య ప్రధానంగా జిల్లాను వేధిస్తోంది. మంచు కురుస్తుండటంతో రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. నవంబరు నుంచి ఫిబ్రవరి వరకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.

పొట్టంగిలో ఇటీవల జరిగిన ప్రమాదంలో నుజ్జయిన లారీ

● ఇటీవల పొట్టంగి ఘాట్ రోడ్డుపై లారీలు, సునాబెడ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న విషయం తెలిసిందే. నెల కిందట జరిగిన ప్రమాదాలు మంచు తీవ్రంగా కురవడంతో జరిగినవే. ● గత మూడేళ్లలో మంచు ప్రభావంతో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 18 మంది మృతి చెందగా 22 మంది గాయపడ్డారు. 60 పశువులు మరణించాయి. ● మరోవైపు రోడ్లపై ఇష్టానుసారంగా భారీ వాహనాలు ఆపేస్తుండటంతో వాటిని ఢీకొని వాహనదారులు చనిపోతున్న ఘటనలు ఉన్నాయి. ● ఇష్టాను సారంగా డ్రైవింగ్ చేయకుండా, అతి జాగ్రత్తగా రోడ్లపై వాహనాలు నడిపించాలని, వేగం పనికిరాదని అధికారులు సూచిస్తున్నారు.

ప్రముఖుల రాకతో లోక్ భవన్‌లో సందడి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా గురువారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌భవన్ ప్రముఖులతో కళకళలాడింది. ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిఢ, శాసనసభాపతి, మంత్రి సూర్యవంశీ తదితరులు గవర్నర్ కంభంపాటి హరిబాబును మర్యాదపూర్వకంగా కలుసుకుని ముచ్చటించారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ శత్రుఘ్న పూజారి, ఎన్‌సీసీ డిప్యూటీ సంచాలకుడు కమాండర్ విక్రమ్‌సింగ్ తదితరులు గవర్నర్‌ను కలిసిన వారిలో వారిలో ఉన్నారు.

గవర్నర్ హరిబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి సూర్య వంశీ సూరజ్

అభివృద్ధి కమిషనర్‌గా దేవ్‌రంజన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారుల స్థాయిలో గురువారం రాత్రి స్వల్ప మార్పులు, సాధారణ పాలనా విభాగం(జీఏ) అధికారవర్గాలు జారీ చేసిన వివరాల మేరకు ఇంతవరకు అనూగార్గ్ అభివృద్ధి కమిషనర్(డీవో)గా విధులు నిర్వహించారు. ఆమె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా బాధ్యతలు స్వీకరించడంతో పలు విభాగాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి.

అధికారి	-	కేటాయించిన శాఖ
దేవ్‌రంజన్‌కుమార్‌సింగ్	-	అభివృద్ధి, ప్రణాళిక, సమన్వయశాఖ, రెవెన్యూ శాఖ
హేమంత్‌శర్మ	-	హోం, సమాచార పౌరసంబంధాల శాఖ
శోభాశర్మ	-	జలవనరుల శాఖ
భాస్కరజ్యోతి శర్మ	-	అటవీ, పర్యావరణ శాఖ
రాజేష్ ప్రభాకర్ పాటిల్	-	సహకార శాఖ

ప్రిన్సిపల్ కార్యదర్శులతో సీఎం భేటీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి గురువారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో వివిధ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులతో సమావేశమయ్యారు. 'విజన్ డాక్యుమెంట్-2036' గురించి కూలంకషంగా చర్చించారు. స్వతంత్ర ఒడిశా శతాబ్ది వేడుకల లోపు రాష్ట్రం అన్నిరంగాల్లో ముందంజలో ఉండాలని, నెరవేర్చాల్సిన బాధ్యత కార్యదర్శులపైనే ఉందని సీఎం చెప్పారు.

సీఎస్ అనూగార్గ్, ఇతర కార్యదర్శులతో సీఎం మోహన్

జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు ఒడిశా జట్లు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: చెన్నై (తమిళనాడు)లోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 4 నుంచి 11 వరకు జరగనున్న 75వ సీనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు ఒడిశా జట్టు సిద్ధమైంది. ఒడిశా బాస్కెట్‌బాల్ సంఘం తరపున ఎంపిక చేసిన పన్నెండుమంది చొప్పున పురుషులు, మహిళా జట్లు పోటీల్లో తలపడనున్నట్లు సంఘం ప్రతినిధి అశోక్‌కుమార్ సాహు శుక్రవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. పోటీల్లో రాష్ట్ర జట్లు అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, అసోం, మేఘాలయ జట్లతో తలపడతాయని సాహు తెలిపారు. జట్లతో కోచ్, మేనేజర్లుగా ప్రహ్లాద్ బెహరా, ఆశిష్ సింగ్, ప్రదీప్ బెహరా, శశికాంత్ నాయక్, శుభశ్రీ సాహు, రాజేంద్ర ఖుంటియాలు చెన్నైకు బయల్దేరి వెళ్తారని సాహు తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులు, చిత్రంలో సంఘం ప్రతినిధులు

ఈ నెల 25 నుంచి ఖండగిరి మేళా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ పరిధిలోని ఖండగిరిలో చారిత్రాత్మక మేళా ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 7 వరకు జరగనుంది. ఈ వేడుకల్లో పెద్దసంఖ్యలో జిత్రా(నాటక) ప్రదర్శనలు, వివిధ పోటీలు జరుగుతాయి. మరోవైపు ఖండగిరి గుహల్లో ఏర్పాటయ్యే హోమంలో సాధువులు పాల్గొంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం భువనేశ్వర్ నగర మేయరు సులోచనా దాస్ అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. పెద్దసంఖ్యలో సందర్శకులు రానుండగా మంచినీరు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సులోచన విలేకరులకు తెలిపారు.

నీలగిరి మాజీ ఎమ్మెల్యే మృతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లా నీలగిరి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే అక్షయ ఆచార్య(78) శుక్రవారం మృతిచెందారు. కొన్నాళ్లుగా ఆయన క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్నారు. 1980 నుంచి 85 వరకు, 1990 నుంచి 1995 వరకు(రెండు సార్లు) ఆచార్య అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. ఎమ్మెల్యేగా బాలేశ్వర్ జిల్లాకు సేవలందించిన ఆచార్య మృతితో నీలగిరిలో శోకఛాయలు అలముకున్నాయి. సీఎం మోహన్‌చరణ్ మాఝి, మాజీ సీఎం నవీన్ పట్నాయక్ తదితరులు సంతాపం తెలిపారు.

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలెంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్
రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే
ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255, 9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే ప్రతీ ఆదివారం శెలవు

6 నుంచి చిలికా పక్షుల ఉత్సవాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఈ నెల 6 నుంచి 8 వరకు చిలికా జాతీయ పక్షుల ఉత్సవాలు జరగనున్నాయి. ఈ వేడుకలకు సంబంధించి గురువారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి గణేశ్‌రామ్ సింగ్ ఖుంటియా అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. పక్షుల ఉత్సవాల్లో భాగంగా బోట్ రేసింగ్, పంథ నివాస్‌లో సందర్శకులతో వివిధ పోటీలు నిర్వహిస్తారు. ఈ వేడుకలు పర్యాటక శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడా ప్రారంభిస్తారు.

జాతీయ బాక్సింగ్ పోటీలకు గంజాం క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: నొయిడా (ఉత్తర ప్రదేశ్)లో ఈ నెల 4 నుంచి 10 వరకు జరగనున్న 9వ మహిళా ఇలైట్ జాతీయ బాక్సింగ్ పోటీలకు రాష్ట్ర జట్టు సిద్ధమైంది. బృందంలో నలుగురు గంజాం క్రీడాకారిణులు ఎ.రీతూరావు, మనస్విని సాబత్, సుతిష పాణిగ్రహి, శ్యామా ముఖిలు స్థానం పొందినట్లు గంజాం జిల్లా బాక్సింగ్ విభాగం కార్యదర్శి కె.ప్రభాకరరావు శుక్రవారం సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. కోచ్‌గా రేణు మహాపాత్ర్, మేనేజరుగా బుల్లు పాత్ర్ తదితరులు వెళ్లారు.

ఏడాదంతా సాగు... లాభాలు కొనసాగు

● కూరగాయలు పండించడంలో మాలిగూడ భేష్

ఆకుకూరలు, క్యాబేజీ పంట

జయపురం, న్యూస్‌టుడే: దేశీయ విత్తనాలు, ఎరువులు ఉపయోగిస్తూ సేంద్రియ పద్ధతిలో అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని వివిధ కూరగాయలు, పండ్లు, పువ్వులు సాగుచేస్తూ మాలిగూడ భేష్ అనిపించుకుంటుంది. జయపురం పట్టణానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న డంగరబించి పంచాయతీ కె.మాలిగూడలో 46 కుటుంబాలు నివసిస్తున్నాయి. కొండపై నుంచి ప్రవహించే నీరు గ్రామానికి చేరుకుంటుంది. దాంతో ఏడాది పొడుగునా గ్రామానికి సాగునీరు అందుబాటులో ఉండటంతో అక్కడ ప్రజలు ఆ నీటిని సద్వినియోగం చేసుకుంటూ, సొంతంగా ఎరువులు, గత్తం తయారు చేసి ఆరోగ్యకరమైన పంటను పండిస్తున్నారు.

సేంద్రియ ఎరువులు వినియోగం

గ్రామంలో 5-6 ఎకరాల్లో వరి, రాగులు, మూడు ఎకరాల్లో పువ్వులు, 10 ఎకరాల్లో పళ్ల సాగు చేయగా, అత్యధికంగా 20 ఎకరాల్లో సీజనల్ కూరగాయలు పండిస్తూ లాభాలబాట పడుతున్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల నేల సారవంతం పెరుగుతుందని, ఏళ్లు గడుస్తుండగా యువత కూడా వ్యవసాయంపై మొగ్గు చూపుతున్నారని, 46 కుటుంబాల్లో దాదాపు 40 కుటుంబాలు వ్యవసాయం చేస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు.

అన్నివేళలా పచ్చదనం

ఏడాది పొడుగునా వివిధ సాగులు చేస్తుండటంతో ఆ ప్రాంతమంతా పచ్చదనం నిండిపోయి సస్యశ్యామలంగా కనిపిస్తుందని, పట్టణ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కాసేపు వచ్చి ఇక్కడ సమయం గడుపుతూ ఆహ్లాద అనుభూతిని పొందుతారని స్థానికులు చెప్పుకొచ్చారు.

మార్కెట్లలో సరసమైన ధరలకు

గతంలో గ్రామానికి వెళ్లే రహదారి ఉండేది కాదు. దాంతో తమ ఉత్పత్తులు రవాణా చేయడానికి సమస్యగా ఉండేది. ఇప్పుడు రహదారులు నిర్మించడంతో మహిళలు ప్రతిరోజూ తాజా కూరగాయలు జయపురం, బొయిపరిగుడ మార్కెట్లలో తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. పట్టణ వాసులు నాణ్యమైన, ఆరోగ్యవంతమైన కూరగాయలు అందుబాటులో దొరుకుతుండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కొండ పైనుంచి వస్తున్న వాగునీరు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
THE EENADU WAY CLASSIFIEDS
ఈనాడు క్లాసిఫైడ్స్
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

(c) eenadu

జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక మహాత్మాగాంధీ క్రీడా మైదానంలో భారత రత్న అటల్‌బిహారీ వాజ్‌పేయీ స్మారక డే అండ్ నైట్ జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీలు గురువారం రాత్రి ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్‌కుమార్ వీటిని ప్రారంభించారు. తరవాత ఆయన క్రీడాకారులతో కరచాలనం చేసి బాగా ఆడాలని ప్రోత్సహించారు. పోటీల్లో పద్మనాభపూర్, బ్రహ్మపుర పోలీసు, పానా బ్రదర్స్ (భంజనగర్), లియో ఎఫ్‌సీ (కొరాపల్లి), బ్రహ్మపుర ఎలెవెన్, నటరాజ్ ఎఫ్‌సీ, పతిత పావన్ ఎఫ్‌సీ, చంద్రగిరి ఎఫ్‌సీ, జిరాంగో ఎఫ్‌సీ తదితర జట్లు తలపడుతున్నాయి. తొలిరోజు నిర్వహించిన ప్రారంభ మ్యాచులో బ్రహ్మపుర పోలీసు జట్టు 1-0 గోలుతో పద్మనాభపూర్ జట్టుపై గెలుపొందింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతినిధి అశోక్ కుమార్ శుక్లా, విశ్రాంత జిల్లా క్రీడాధికారి అక్షయ కుమార్ పట్నాయక్, మైదానం ఇన్‌ఛార్జి ప్రశాంతకుమార్ పాణిగ్రహి, జీడీఏ ప్రధాన కార్యదర్శి జె.కామేశ్వరరావు, గంజాం జిల్లా ఫుట్‌బాల్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

వార్డుల్లో శుద్ధ తాగునీటి యంత్రాల ఏర్పాటు

తాగునీటి యంత్రాన్ని ప్రారంభించిన మేయరు దొళాయి, కమిషనర్ రాజేషిర్కె, చిత్రంలో కార్పొరేటరు సాబత్ తదితరులు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని పలు వార్డులలో శుద్ధ తాగునీటి యంత్రాలు ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం స్థానిక 26వ వార్డులోని గుసానినువాగాం ప్రాంతంలో చండీ వీధి కూడలి, గుసానినువాగాం పోలీసు ఠాణా వద్ద, 27వ వార్డులో పెద్ద మఠం, ఉత్తరేశ్వర మందిరం కూడలి తదితర ప్రాంతాల్లో శుద్ధ తాగునీటి యంత్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించారు. బీఈఎంసీ మేయరు సంఘమిత్ర దొళాయి, కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కెలు అతిథులుగా హాజరై వీటిని ప్రారంభించారు. వార్డ కార్పొరేటర్లు దిరేష్ సాబత్, నీలకంఠ సాహు, పార్వతి ప్రధాన్, వార్డుల ప్రముఖులు పాల్గొన్నారు.

గుణుపురం-హైదరాబాద్‌ల మధ్య రైలు నడపాలి

● ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి

రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ సీఎం రమేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రూపేష్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుణుపురం-హైదరాబాద్‌ల మధ్య రైలు నడపాలంటూ ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ సీఎం రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పూరీ జిల్లాలోని స్వస్తి హోటల్‌లో కమిటీ ఛైర్మన్ సీఎం రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రూపేష్ మాట్లాడుతూ పర్లాఖెముండి రైల్వే స్టేషన్ ప్రాంతంలో శాంతినగర్-కింగ రైల్వే రహదారి మధ్యలో ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, భద్రక్ నుంచి పలాసకు వస్తున్న ప్యాసింజర్ రైలు రాత్రి వేళలో పలాసలో నిలిపివేస్తున్నారని, గుణుపురం వరకు పొడిగించాలని, గుణుపురం-హైదరాబాద్‌ల మధ్య రైలు నడపాలని రూపేష్ తెలిపారు.

స్పందన సభకు వస్తే మానసిక ప్రశాంతత

ప్రసంగిస్తున్న రవీంద్ర, వేదికపై కృష్ణ మూర్తి, గౌరీ ప్రసాద్, తులసీ దాస్

రాయగడ, న్యూస్‌టుడే: స్పందన సాహితీ సాంస్కృతిక సంస్థ నిర్వహించే సభకు హాజరు కావడంతో ఒత్తిడి దూరమై మానసిక ప్రశాంతత లభిస్తుందని విశాఖపట్నం నుంచి వచ్చిన ధనిక్ భారత్ విద్యాసంస్థల అధికార ప్రతినిధి రావుల రవీంద్ర అన్నారు. గురువారం రాత్రి రామలింగేశ్వర ఆలయ కల్యాణ మండపంలో నిర్వహించిన సాహితీ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అధ్యక్షుడు గుడ్ల గౌరీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కార్యదర్శి డాక్టర్ పతివాడ తులసీదాస్, సాహితీ కార్యదర్శి సింగిడి రామారావు, సాంస్కృతిక కార్యదర్శి కృష్ణ మూర్తి పట్నాయక్ పాల్గొన్నారు.

పునరుద్ధరణ పనులు శుభారంభం

దేవాంగ శివలోకంలోని శివుని విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్న బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్. చిత్రంలో ఇతర ప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలో 4వ వార్డులోని వేర్వేరు చోట్ల జరిపిన అభివృద్ధి పనులకు గురువారం శుభారంభం జరిగింది. నగర శివారులోని దేవాంగ శివలోకం శ్మశానంలో రూ.40.61 లక్షలు, ధోబా బొందొ (చెరువు) ఒడ్డున నేతాజీ సుభాష్ చంద్ర బోస్ బాలల పార్కులో రూ.45.47 లక్షలతో పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఆయా చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ పాల్గొని ప్రారంభోత్సవాలు జరిపారు. స్థానిక ప్రముఖులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన పుష్పుణి ఉత్సవం

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులుగా...

వివిధ వేషధారణలో కళాకారులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో శుక్రవారం ఘనంగా పుష్పుణి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వివిధ వేషధారణల్లో కళాకారులు, నృత్య ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రారంభ జ్యోతిని మైదానం వరకు ఊరేగించారు. 15 రోజులు ఈ ఉత్సవాలు జరుగుతాయని, ఆదివాసీలు తమ పరంపర ఉత్పత్తులను విక్రయించుకున్నారని సబ్ కలెక్టర్ సస్యరెడ్డి తెలిపారు.

టెన్నిస్, త్రోబాల్‌లో కాంస్యం

కాంస్య పతకంతో రాష్ట్ర క్రీడాకారులు: చిత్రంలో నిర్వాహకులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఒడిశా సాఫ్ట్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన 19వ సబ్ జూనియర్ జాతీయ సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు కాంస్య పతకం గెలుచుకున్నారు. ఖుర్దాలోని బరునెయి గ్లోబల్ స్కూల్లో నిర్వహించిన పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు తృతీయ స్థానంలో నిలిచి పతకం కైవసం చేసుకున్నారు. రాష్ట్ర క్రీడా శాఖ ఈ వివరాలను 'ఎక్స్' వేదికగా పోస్టు చేసి అభినందనలు తెలిపింది.

★ కేరళలోని కొట్టాయంలో జరిగిన 47వ సీనియర్ జాతీయ త్రో బాల్ పోటీల్లో ఒడిశా జట్టు క్రీడాకారులు తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుచుకున్నారు. ఇందులో గురువారం జరిగిన మ్యాచ్‌లో ఒడిశా జట్టు క్రీడాకారులు 2-1 పాయింట్లతో మధ్యప్రదేశ్ జట్టు క్రీడాకారులపై విజయం సాధించి తృతీయ స్థానంతో ఈ పతకం కైవసం చేసుకున్నారు. రాష్ట్ర క్రీడాశాఖ ఆ వివరాలను 'ఎక్స్' వేదికగా పోస్టు చేసి జట్టు క్రీడాకారులను అభినందించింది. ఒడిశా త్రోబాల్ సంఘం వ్యవస్థాపకుడు కృష్ణ చంద్రదాస్, అధ్యక్షుడు బసంత సింగ్ ఉపాధ్యక్షుడు మధుసూదన్ మిశ్ర తదితరులు జట్టుకు అభినందనలు తెలిపారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

నవరంగపూర్ జిల్లా టెంటులిఖుంటి సమితిలోని పలు గ్రామాల వృద్ధులకు మాచ్‌గావ్ సర్పంచి తిరుపతి మహంతి శుక్రవారం దుప్పట్లు అందజేశారు. సమితి అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్ నాయక్, మాజీ సర్పంచి పద్మన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, నవరంగపూర్

ఓంసా డిమాండ్లు పరిశీలిస్తున్నాం

ముఖేష్ మహలింగ్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఒడిశా వైద్యసేవల సంఘం(ఓంసా) డిమాండ్లను పరిశీలిస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహలింగ్ అన్నారు. ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లాడుతూ వాటిలో నాణ్యమైన డిమాండ్లను పరిష్కరించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ఓంసాలో వ్యక్తిగతంగా రెండుసార్లు చర్చలు జరిపినట్లు గుర్తు చేసిన మహలింగ్ గత ప్రభుత్వం వైద్యులను మోసగించిందని ఆరోపించారు. కానీ మా సర్కారుపై వీరికి విశ్వాసం ఉందని, దానిని కోల్పోకుండా వైద్యుల డిమాండ్ల పరిష్కారానికి తమవంతుగా ప్రయత్నిస్తామన్నారు. ఇందు కోసం సాధారణ పాలన, ప్రజా ఫిర్యాదుల శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన డిమాండ్ల పరిశీలనకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఆరోగ్య, ఆర్థిక శాఖల కార్యదర్శులు, న్యాయశాఖకు చెందిన వ్యక్తులు సభ్యులుగా ఉన్నట్లు మంత్రి వెల్లడించారు.

షిరిడి సాయిబాబా మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

ర్యాలీలో సాయిభక్తులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ హాల్ టౌన్‌షిప్‌లో బి-జోన్‌లోని సాయిబాబా మందిరంలో గురువారం రాత్రి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త సంవత్సరం సందర్భంగా సాయిబాబాకు పాలాభిషేకం చేశారు. భక్తులు ర్యాలీ నిర్వహించారు.

పట్టణ వాసులకు మరిన్ని సౌకర్యాలు

ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పట్టణ వాసులకు ఈ ఏడాదిలో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ముఖ్యమంత్రి 'సహరి వికాస యోజన' కార్యక్రమాలు కట్టుదిట్టంగా అమలవుతాయి. గురువారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర్ అధ్యక్షతన రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలకు సంబంధించి సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమంలో పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషాపాడి, సంచాలకుడు అరిందం డకువా ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన 28 ఎన్‌ఏసీల్లో అభివృద్ధి పనులు, నూతన నిర్మాణాలకు కేటాయింపులు జరుగుతాయన్నారు.

నేడు రారసం సాహితీ సదస్సు

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ రచయితల సంఘం(రారసం) వారు శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక రాజ్‌భవన్‌లో సాహితీ సదస్సు నిర్వహించనున్నారు. కవులు సంక్రాంతి, పౌష్యమాసం, హేమంత రుతువు అనే అంశాలపై స్వీయ కవితలు, సాహితీ ప్రక్రియలతో హాజరు కావాలని అధ్యక్షుడు టీవీఎన్‌ఆర్ అప్పారావు కోరుతున్నారు.

అలరించిన శాస్త్రీయ సంగీత కచేరీ

దేవస్థానం ఆవరణలో కచేరీ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర నగరంలోని పురాతన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం రాత్రి జరిగిన కర్ణాటక సంగీత కచేరీ భక్తుల్ని అలరించింది. 'శ్రీ కృష్ణ గాన లహరి' ఆధ్వర్యంలో దేవస్థానం ఆవరణలో జరిగిన ఇందులో విశాఖపట్నం, విజయనగరం, మైసూరుకు చెందిన కళాకారులు ఎస్.శ్రీవిద్య, వి.విజయశ్రీ, టి.దేవి సుజాత, వి.అర్ష శరణ్య, హరి శరణ్యలు మధుర గీతాలతో అలరించారు. వయోలిన్‌పై హెచ్.రామ చరణ్, మృదంగంపై ఎం.ఏడుకొండలు చక్కని సహకారం అందించారు.

తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం

పార్టీ పతాకాన్ని ఎగురవేస్తున్న సూర్యప్రకాష్‌రావు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: తృణమూల్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం నిర్వహించారు. పార్టీ నాయకుడు ఎస్.సూర్యప్రకాశ రావు పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా వ్యవహరించాలని, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆదేశాలను తప్పకుండా పాటించాలని కార్యకర్తలను కోరారు.

10 నుంచి అందుబాటులోకి గ్రీన్ స్టిక్కర్లు

ద్విచక్ర వాహనానికి కాలుష్య పరీక్ష నిర్వహిస్తున్న ఉద్యోగి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా వాహనాలకు కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలకు సంబంధించి గ్రీన్ స్టిక్కర్ల విషయమై చోదకులకు సర్కారు ఊరటనిచ్చింది. ఈ నెల 10 నుంచి అన్ని ప్రాంతీయ రవాణా అధికారి(ఆర్టీఓ) కార్యాలయాల్లో ఇవి లభించనున్నట్లు స్పష్టం చేసింది. దీనికి సంబంధించి రాష్ట్ర రవాణా శాఖ నోటిఫికేషన్ జారీ చేస్తూ పీయూసీసీ గడువు కలిగి ఉన్న వాహనదారులు సంబంధిత ఆర్టీఓ కార్యాలయాల నుంచి వీటిని పొందేందుకు అర్హులని వెల్లడించింది.

ప్రచార రథం ప్రారంభించిన ఎమ్మెల్యే

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్‌లో ప్రభుత్వ పథకాల ప్రచార రథాన్ని ఎమ్మెల్యే రఘురాం మచ్చో ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా అవగాహన కల్పించడమే ఈ ప్రచార రథం లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. మొత్తం 14 సమితుల్లో అన్ని గ్రామ పంచాయతీల్లో పర్యటించి పథకాల అమలు తీరు, అర్హత, నమోదు కానీ వారి వివరాల నమోదు ప్రక్రియ అన్ని వివరంగా ప్రచారం చేస్తూ ప్రచార రథం పర్యటన సాగుతుందని ఎమ్మెల్యే అన్నారు.

జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రఘురాం మచ్చో

కరాటే పోటీల్లో సునాబెడకు పతకాలు

పతకాలు సాధించిన విజేతలతో కోచ్ మహేష్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: జాతీయ కరాటే పోటీల్లో సునాబెడకు బహుమతుల పంట పండింది. భువనేశ్వర్‌లో ఇటీవల ఉత్కళ్ కరాటే స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన 15వ జాతీయ కరాటే పోటీల్లో సునాబెడ హాల్ టౌన్‌షిప్‌కు చెందిన ఉత్కళ్ కరాటే స్కూల్ నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. 8 స్వర్ణ, 15 రజత, 14 కాంస్య పతకాలు సాధించి సునాబెడకే గర్వంగా నిలిచారు. విజేతలకు కరాటే స్కూల్ అధ్యక్షులు మనోజ్‌కుమార్ పట్నాయక్, కోచ్ మహేష్ బారెల్ తదితరులు అభినందించారు.

నందన్‌కానన్‌కు రికార్డుస్థాయిలో సందర్శకులు

నందన్‌కానన్ జూలాజికల్ పార్కుకు 2025లో రికార్డు స్థాయిలో సందర్శకులు పోటెత్తారు. దీంతో రూ.23 కోట్లకు పైగా ఆదాయం సమకూరడం గమనార్హం. జూ అథారిటీ వర్గాల సమాచారం మేరకు.. 2025లో 40,20,539 మంది సందర్శించారు. 2024లో సందర్శకుల సంఖ్య 37,99,632 నమోదు కాగా రూ.22 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. 2024తో పోలిస్తే గతేడాదిలో రూ.1.06 కోట్లు అధికంగా ఆదాయం సమకూరినట్లు అథారిటీ వర్గాలు స్పష్టం చేశాయి. – న్యూస్‌టుడే, రాయగడ పట్టణం

కమ్ముకున్న చీకట్లు...



పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రోడ్లపై అధిక ప్రాధాన్యత ఇస్తామని పురపాలక సంస్థ అధికారులు ప్రకటనలు చేస్తున్నా.. సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిమిలిగుడ పట్టణాల్లో 15 శాతం వీధి దీపాలు పనిచేయక రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఒక పక్క అధ్వానమైన రహదారి దానికి తోడు కటిక చీకటిలో వెళ్లడం ప్రమాదకరంగా ఉందని వాపోతున్నారు. పురపాలక సంస్థ అధ్యక్షులు రాజేంద్ర కుమార్ పాత్రను ప్రశ్నించగా వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సిమిలిగుడ

అడవి పందుల బెడద.. అన్నదాతలకు వ్యథ

ధాన్యం బస్తాలకు పరదాలు కప్పి, బ్లీచింగ్ వేస్తున్న రైతు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే దాకా రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు దాటి వచ్చి, ఇప్పుడు అడవి పందుల భయంతో రైతన్నలు ఆందోళనలు చెందుతున్నారు. జిల్లాలోని గుసాని సమితిలోని పలు పంచాయతీల్లో అడవి పందులు తిరుగుతూ ధాన్యం బస్తాలను నాశనం చేస్తుందని, దీంతో రైతులు ధాన్యం బస్తాలు చుట్టూ పరదాలు కప్పి, ముళ్ల కంపలు వేసి, బ్లీచింగ్ పౌడర్ జల్లుతున్నారు. మండీలు తెరిచినా ఇంకా కొనుగోలు చేయడంలేదని కర్షకులు ఆందోళన చెందుతున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

విజ్ఞాన ప్రదర్శనలో మెరిసిన గుప్తా

అతిథుల చేతుల మీదుగా ట్రోఫీ, ప్రశంసాపత్రం అందుకుంటున్న గుప్తా

జయపురం, న్యూస్‌టుడే: కేంఝర్‌లో జరిగిన 52వ రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనలో కొరాపుట్ జిల్లా కొట్పాడ్‌కు చెందిన విద్యార్థి మెరిశాడు. చాందిలి ఉన్నత పాఠశాలలో చదువుతున్న గుప్తా హరిజన్ 'ఇంధన శక్తి'తో పనిచేసే పొయ్యి ప్రాజెక్టును రూపొందించాడు. కోల్‌కతాలో జనవరిలో జరగనున్న జోనల్ స్థాయి ఈస్టర్న్ ఇండియా సైన్స్-2026లో తన ప్రాజెక్టును ప్రదర్శించేందుకు ఎంపికైంది.

తహసీల్దారు కార్యాలయాల్లో న్యాయవాదుల నియామకం

శివశంకర్ పతి ఏకంబర్ బిసోయి

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా పపదహండి తహసీల్దారు కార్యాలయంలో ప్రజలకు సేవలు అందించేందుకు తహసీల్దారు ఆధీనంలో ఉన్న వివిధ ప్రయోజనాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు మైదల్‌పూర్‌కు చెందిన ఏకంబర్ బిసోయిని ప్రభుత్వ న్యాయవాదిగా నియమించారు. ఉమ్మర్‌కోట్ తహసీల్దారు ప్రభుత్వ న్యాయవాదిగా శివశంకర్ పతిని నియమించారు. వారి నయామకంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

శ్రీక్షేత్రంలో బారులు తీరిన భక్తులు

కొరాపుట్, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరం మొదలు కావడంతో స్థానిక శబరి శ్రీక్షేత్రానికి భక్తులు బారులు తీరారు. భక్తులతో శబరి శ్రీక్షేత్ర ప్రాంగణం కిటకిటలాడింది. దర్శనానికి అక్కడికి చేరుకున్న భక్తులు బారులు తీరారు.

వేడుకగా ప్రభుత్వ పాఠశాలలో బుక్ డే

పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న సాయి శ్రీధర్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వం కొత్త విద్యా సంవత్సరం తొలి రోజే ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఖరగ్‌పూర్ పట్టణ మలంచా ప్రాంతంలో ఉన్న తెలుగు విద్యాపీఠం ఉన్నత పాఠశాలలో వేడుకగా బుక్ డే జరిపామని, విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందజేశామని ప్రధానోపాధ్యాయుడు ఆర్.సాయి శ్రీధర్ తెలిపారు.

అభివృద్ధి పనులపై కలెక్టర్ ఆరా

లమతాపుట్ బ్యాంకు శాఖ వద్ద పాలనాధికారి

మాచ్‌ఖండ్, న్యూస్‌టుడే: లమతాపుట్‌లో పర్యటించిన కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ శుక్రవారం సమితి కార్యాలయంలో అభివృద్ధి పనులు సమీక్షించారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. నూతనంగా సమితి కేంద్రంలో ప్రారంభించిన భారతీయ స్టేట్ బ్యాంకు శాఖకు సందర్శించారు. బీడీవో జయంత్ కుమార్ మెహెర్ పాల్గొన్నారు.

EENADU Classifieds
JOBS
ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ప్రత్యేక అలంకరణలో శ్రీవారు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని కేవీటి వీధి శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు కొనసాగుతున్నాయి. శుక్రవారం స్వామి వారు చందన లేపనం స్వీకరించి దేవేరులతో భక్తులకు దర్శనమిచ్చారు.

చెట్టు కొమ్మ పడి ఒకరి దుర్మరణం

మృతి చెందిన హడిమాఝి

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: కాశీపూర్ సమితి టికిరి ప్రధాన మార్కెట్‌లో ఎండిన చెట్టు కొమ్మ పడి హడి మాఝి(40) శుక్రవారం మృతి చెందాడు. ఆయన టికిరి పంచాయతీ కులిజోడి గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఐఐసీ బిశ్వనందని బాగ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సరకుల కోసం సంతకు వెళ్లి కొనుగోలు చేస్తున్న సమయంలో రోడ్డు పక్కన ఉన్న చెట్టుకొమ్మ పడటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. అగ్నిమాపక సిబ్బంది సహాయంతో కొమ్మను తొలగించి, పరీక్షకు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటికి చేరుకునేలోపు మృత్యుఒడికి

జయపురం, న్యూస్‌టుడే: కూలి పని చేసుకొని నడుచుకుంటూ ఇంటికి వస్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మృతిచెందిన ఘటన కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సదరు సమితి బాత్రిపుట్ గ్రామానికి చెందిన బరుణ్ పోర్జా(35) గురువారం రాత్రి పని పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. స్థానికులు ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

మంటల్లో కాలిపోయి ఒకరు..

జయపురం, న్యూస్‌టుడే: చలి కోసం మంట వేసుకోగా, ఆ మంటల్లో కాలిపోయి వ్యక్తి మృతిచెందిన ఘటన కొరాపుట్ జిల్లా కుంద్రా సమితిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సదరు సమితి బలాపుట్ గ్రామానికి చెందిన ధనపతి పోర్జా(45) గురువారం రాత్రి ఇంటి ప్రాంగణంలో నిద్రపోయాడు. చలి వేస్తుండటంతో పక్కనే అగ్నిమంట వేసుకున్నాడు. అర్ధరాత్రి గాఢనిద్రలో ఉన్న ధనపతి దుస్తులకు అగ్గి తగిలి శరీరం కాలిపోయింది. వెంటనే జయపురం జిల్లా ప్రధానాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు..

సిమిలిగుడ, న్యూస్‌టుడే: పొట్టంగి సమితి దేవ్ పొట్టంగి గ్రామ పంచాయతీకి చెందిన గిలిగుడ-సొలపగుడ కూడలి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. సనోపట్టు గ్రామానికి చెందిన సంతోష్ బురిడి, బబ్లు హంతల్ మరో ద్విచక్ర వాహనంపై పుకిలీ వైపు వెళ్తుండగా, ఎదురుగా బుడి అంబగుడకు చెందిన బుడు సాగర్(29) తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని పొట్టంగి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే బుడు సాగర్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

చికిత్స పొందుతూ ఒకరు..

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కె.సింగుపూర్ పరిసలి పంచాయతీ బుడిని గ్రామంలో గుంపులుగా వచ్చిన ఏనుగులు దాడిలో తీవ్రంగా గాయపడిన బాలసికాక చికిత్స పొందుతూ బ్రహ్మపురం ఎంకేసీజీ ఆసుపత్రిలో గురువారం రాత్రి మృతి చెందాడు. గత నెల 3న పొలం పనులకు వెళ్తున్న ఆయన్ను గ్రామ సమీపంలోని ఏనుగుల గుంపు దాడి చేసిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన బాలసికాకను రాయగడ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అనంతరం బ్రహ్మపుర ఎంకేసీజీ ఆసుపత్రికి తరలించారు. నెల రోజులపాటు చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

తప్పిన పెను ప్రమాదం

పర్లాఖెముండి: గజపతి జిల్లా ఆడవా ఠాణా పరిధిలో శుక్రవారం 20 మందితో వెళ్తున్న పోలీసు బస్సు ప్రమాదం నుంచి బయటపడింది. ఠాణా పరిధిలోని గరడమ పంచాయతీ ప్రాంతంలో అక్రమంగా చేపడుతున్న గంజాయి పంటను నాశనం చేసేందుకు వెళుతున్న సమయంలో బలిగండ ఘాట్ మలుపు వద్ద బస్సు బ్రేక్ ఫెయిలయింది. చోదకుడు చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

బాలుడి మృత్యువాత

గోపాలపూర్: పూరీ బొడొదండొ పరిధిలోని ఆసుపత్రి జంక్షన్ వద్ద శుక్రవారం శ్రేయాన్స్(5)ను బొలెరో వాహనం ఢీకొంది. తీవ్ర గాయాలైన బాలుడ్ని ఆసుపత్రిలో చేర్పించగా.. కొద్ది సేపటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ బాలుడు పూరీకి చెందినవాడు. తన తాతయ్యతో కలిసి బిస్కెట్లు కొనుగోలు చేయడానికి వచ్చి ప్రమాదం బారిన పడ్డాడు. వాహన చోదకుని నిర్లక్ష్యమే దీనికి కారణమని ప్రజలు కొద్దిసేపు రాస్తారోకో చేశారు. ఎస్పీ ప్రతీక్‌సింగ్ చేరుకుని పరిస్థితి చక్కదిద్దారు. ఈ ఘటనపై సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 4 లక్షలు బాలుడి కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించారు.

గంజాయి మొక్కలు ధ్వంసం

జయపురం, న్యూస్‌టుడే: అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను అధికారులు శుక్రవారం ధ్వంసం చేశారు. కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి గోవిందపల్లి అటవీ ప్రాంతంలో రాష్ట్ర రహదారి-25కి ఆనుకొని గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసు, ఆబ్కారీ అధికారులు సంయుక్తంగా పంటను ధ్వంసం చేశారు. సాగుచేసిన వారిని గుర్తించి త్వరలో అదుపులోకి తీసుకుంటామని ఠాణాధికారి డంబరుదొర తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లాస్థాయి క్రీడా సాంస్కృతిక పోటీలు మూడు, నాలుగు తేదీల్లో జరగనున్నాయని పశ్చిమ బెంగాల్ జిల్లా ప్రాథమిక కౌన్సిల్ ఓ ప్రకటనలో తెలిపింది. గంగాధర్ స్పోర్ట్స్ అకాడమీ మైదానంలో జరగనున్నాయని, జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఇందులో పాల్గొంటారని తెలిపింది.

నేటి నుంచి పుస్తక మేళా

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ 26వ అతిపెద్ద పుస్తకమేళా జనవరి 3న స్థానిక గీతాంజలి భవన్‌లో ప్రారంభమై 11వ తేదీన ముగుస్తుందని సంస్థ ప్రధాన కార్యదర్శి దేవాసి చౌదరి ప్రకటించారు. కవి సమ్మేళనం, పిల్లలకు క్విజ్, చిత్రలేఖన, ఇతర పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ప్రకటించారు.

(c) eenadu

అనుమానాస్పద స్థితిలో ప్లంబర్ మృతి

నాచారం, న్యూస్‌టుడే: అనుమానాస్పదంగా ఓ యువకుడు మృతి చెందాడు. హైదరాబాద్‌లోని నాచారం ఠాణా సీఐ ధనుంజయ, స్థానికుల వివరాల ప్రకారం.. జాజ్‌పూర్ జిల్లాకు చెందిన నారాయణ బెహరా(32) మల్లాపూర్ ఓల్డ్‌మీర్‌పేట్ శాంతినగర్‌లో ఉంటూ ప్లంబర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఇంట్లో చనిపోయి ఉన్నాడు. భార్య స్థానికులకు చెప్పగా వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తన భర్త గురువారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చాడని.. అప్పుడే కంటి పైభాగంలో దెబ్బ తగలడంతో కట్టు కట్టుకుని వచ్చి నిద్రపోయాడని ఆమె చెప్పింది. ఉదయం 10 గంటలైనా నిద్ర లేవకపోవడం, శ్వాస కూడా లేకపోవడంతో పక్కింటి వారికి చెప్పగా వారొచ్చి పరిశీలించి మృతిచెందినట్లుగా గుర్తించరాని తెలిపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు వచ్చి మృతదేహాన్ని గాంధీకి తరలించారు. నారాయణ బెహరా, బిహార్‌కు చెందిన మరో యువకుడితో కలిసి రాత్రి మద్యం తాగినట్లు సమాచారం. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతిపై అనుమానాలున్నాయని, హత్య చేశారా? చనిపోయారా? అన్న విషయం దర్యాప్తులో తెలుస్తుందని పోలీసులు చెప్పారు.

నిధులు మళ్లించిన ఫారెస్టర్ అరెస్టు


జయకుమార్ జువాద్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రూ.55 లక్షల ప్రభుత్వ నిధులు దారి మళ్లింపు కేసులో విజిలెన్స్ అధికారులు ఓ అటవీ శాఖాధికారిని అరెస్టు చేశారు. విజిలెన్స్ వర్గాల సమాచారం మేరకు.. కలహండి జిల్లా టి.రాంపూర్ సెక్షన్ ఫారెస్టర్‌గా జయకుమార్ జువాద్ విధులు నిర్వహిస్తున్నారు. అటవీశాఖ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి భూసార సంరక్షణ, కార్మిక వేతనాలు వోచర్ ముద్రణ తదితర అంశాలకు సంబంధించి జయకుమార్ రూ.55 లక్షలకు పైగా నిధులు దారి మళ్లించారు. కంపా, అటవీకరణ తదితర పథకాలకు సంబంధించి నిధులను ఆయన కాజేసినట్లు ఆరోపణల నేపథ్యంలో జయకుమార్‌ను అరెస్టు చేశారు. దీని వెనుక ఇంకెవరి హస్తముందోనన్న కోణంలో విచారణ కొనసాగుతున్నట్లు విజిలెన్స్ వర్గాలు వెల్లడించాయి.

సస్య రక్షణపై శిక్షణ

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలోని పి.కోనవలస రైతు సేవా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పీఎంఆర్‌కేవై పథకం అమల్లో భాగంగా సస్య రక్షణపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ శారదా మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడుతూ బహుళ పంటలు పండించాలని సూచించారు.

రుణం కట్టండి.. రసీదు తీసుకోండి!!

స్త్రీ నిధిలో అవకతవకలకు అడ్డుకట్ట

– న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

స్వయం సహాయక సంఘాల్లో మహిళలను ఆర్థికంగా ఆదుకునేందుకు 48 గంటల్లోనే రుణాలు అందిస్తోంది స్త్రీనిధి కో-ఆపరేటివ్ సంస్థ. యూనిట్ల ఏర్పాటుకు సైతం అండగా నిలుస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బంది చేతివాటం కారణంగా నిధులు పక్కదారి పడుతున్నాయి. సభ్యులు చెల్లింపులు చేస్తున్నా కొందరు బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం లేదు. ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు క్యాప్స్ పేరిట రీపేమెంట్ యాప్‌ను తీసుకొచ్చారు. నగదు కట్టిన వెంటనే రసీదు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు.

★ వంగర మండలం బాగెమ్మ పేట, పటువర్ధనం గ్రామాల్లో స్త్రీనిధి రుణాలను 90 రోజులుగా చెల్లించలేదు. ఆ రెండు ప్రాంతాల్లో సీఎఫ్‌లుగా పనిచేసిన ఇద్దరు మహిళలు ఇటీవల కారణం లేకుండా మానేశారు. అప్పటికే రూ.3 లక్షలు పక్కదారి పట్టినట్లు తేలింది. సభ్యులు చెల్లించినప్పటికీ సిబ్బంది ఆన్‌లైన్‌లో పొందుపర్చకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీనిపై విచారణ సాగుతోంది.

స్త్రీ నిధి చెల్లింపు రసీదు

ఆర్డర్ ఐడీ	202512280945321002369930
లావాదేవీ ఐడీ	3010002353456
లావాదేవీ తేదీ	28-12-2025 09:46
లావాదేవీ స్థితి	SUCCESS
చెల్లింపు రకం	UPI
మొత్తం	Rs. 2500.00
Vizianagaram	Merakamudidam VOA
	Rachagumadam,Andhra Pradesh
ఎస్.హెచ్.జి ఐడీ	010216060080101020
ఎస్.హెచ్.జి పేరు	Johancy
Samalu kurkala	చెల్లించిన మొత్తం ₹ 2500
24250216900468	అప్పు నిల్వ ₹ 27739.0

చెల్లింపులకు సంబంధించిన డిజిటల్ రసీదు

వారిదే బాధ్యత..

స్త్రీనిధి రుణాల మంజూరులో వీవో ఏలది కీలక పాత్ర. సంఘాల స్థితిగతుల ఆధారంగా అధికారుల సాయంతో బ్యాంకులకు వెళ్లి రుణాల మంజూరుకు కృషి చేయాలి. ఈక్రమంలో కొందరు కాసులకు కక్కుర్తి పడుతున్నారు. మరి కొందరు కమీషన్ వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. సీఎఫ్‌లు సక్రమంగా విధులు నిర్వహించకపోయినా పట్టించుకోవడం లేదని సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పటికే జరిగిన ఘటనల నేపథ్యంలో ఇక నుంచి అక్రమాలు జరిగితే వారినే బాధ్యులను చేయనున్నారు.

సమగ్ర వివరాలతో..

కొత్తగా తీసుకొచ్చిన ఈ విధానంతో సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. ప్రతి నెలా పొదుపు సభ్యులంతా వీవోఏ ద్వారా చెల్లింపులు పూర్తి చేయాలి. ఈమేరకు జిల్లాలోని 1045 మంది సిబ్బంది చరవాణుల్లో యాప్‌ను నిక్షిప్తం చేశారు. వారిని ఆశ్రయిస్తే డబ్బులు కట్టాక, విధిగా రసీదు ఇస్తారు. అందులో లావాదేవీ, సంఘం, సభ్యురాలి పేరు, సమయం తదితర వివరాలన్నీ ఉంటాయి. ఇప్పటివరకు కట్టింది, ఇంకా చెల్లించాల్సినదెంతో తెలుసుకోవచ్చు. అవసరమైతే వాట్సాప్ సాయంతో చరవాణికి పంపించుకునే వెసులుబాటు సైతం ఉంటుంది. ★ ప్రస్తుతం చాలాచోట్ల ఇంకా మాన్యువల్‌గానే ప్రక్రియ సాగుతోంది. దీనిని రద్దు చేసినట్లు అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు.

పొదుపు సభ్యులకు అవగాహన కల్పిస్తున్నాం..

రుణాల మంజూరు, వసూళ్లకు సంబంధించి ప్రతి క్లస్టర్‌కూ ఒక ఏపీఎం ఉన్నారు. జనరల్ ఏపీఎంలు సైతం కొనసాగుతున్నారు. వీరి ఆధ్వర్యంలో వీవోఏలు పనిచేయాలి. సభ్యుల నుంచి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు. యాప్ సాయంతో చెల్లింపులు చేసి, విధిగా రసీదు ఇవ్వాలి. ఇప్పటికే 283 పేటీఎం యంత్రాలిచ్చాం. ఈ ఆర్థిక ఏడాదిలో ఇప్పటివరకు 23,298 మందికి రూ.213.93 కోట్లు అందించాం. వచ్చే మూడు నెలల్లో 6800 మందికి రూ.68.95 కోట్లు ఇవ్వనున్నాం. **- చిట్టిబాబు, స్త్రీనిధి ఏజీఎం**

మామిడి తోటల్లో ఆశల పూత

నిలబెట్టుకుంటేనే దిగుబడి

– న్యూస్‌టుడే, విజయనగరం వ్యవసాయ విభాగం

జిల్లాలో వరి తరువాత ప్రధానంగా మామిడి పంటపైనే రైతులు ఆధారపడతారు. అన్ని మండలాల్లో కలుపుకొని 33 వేల హెక్టార్లలో తోటలు విస్తరించాయి. ఇందులో 30 వేల హెక్టార్ల మేర ఫలసాయం వస్తోంది. ఏటా 3 లక్షల టన్నుల వరకు దిగుబడి రావాల్సి ఉండగా.. చివరికొచ్చేసరికి 60 శాతమే చేతికందుతోంది. యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం, వాతావరణం మార్పు, పూత రక్షణకు చర్యలు కొరవడడం తదితర కారణాలతో ఈ పరిస్థితి కనిపిస్తోంది.

పూతతో ఉన్న చెట్టు

పెద్దఎత్తున ఎగుమతులు..

జామి, ఎస్.కోట, రామభద్రపురం తదితర మండలాల్లో తోటలెక్కువ. రకాన్ని బట్టి టన్ను రూ.35 వేల నుంచి రూ.55 వేల వరకు అమ్ముతున్నారు. రాష్ట్రంలో మామిడిని ఎక్కువగా ఎగుమతి చేసే జిల్లాల్లో మన ప్రాంతమూ ఉంది. అయితే స్థానికంగా తాండ్ర, బెల్లం తయారీ పెరగడంతో కొన్నేళ్లుగా ఎగుమతి శాతం తగ్గింది. ప్రస్తుతం దిల్లీ, ముంబయి, కోల్‌కతా, బరంపురం, బెంగళూరుకు పంట తరలుతోంది.

ఆశాజనకంగానే..

నవంబరులో పడిన వర్షాలతో చెట్లకు నీటి తడులు పుష్కలంగా అందాయి. ప్రస్తుతం అన్నిచోట్లా పూత కనిపిస్తోంది. అయితే ఉష్ణోగ్రతల్లో మార్పు, మంచు కారణంగా అక్కడక్కడా రాలిపోతోంది. ఈ పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె.చిట్టిబాబు సూచించారు.

నివారణ చర్యలివిగో..

★ తేనె మంచు పురుగు నివారణకు లీటరు నీటిలో 1.5 మి.లీ. మోనోక్రొటోఫాస్ లేదా 2 మి.లీ డైమిథోయేట్ కలిపి పూత మొదలయ్యే సమయం, పిందెలు తయారయ్యే ముందు చెట్టంతా పిచికారీ చేయాలి.

★ మొగ్గ దశలో కనిపిస్తే లీటరు నీటిలో 1.2 మి.లీ బ్యూప్రోఫెజిన్- 25 ఎస్.సి లేదా 0.3 గ్రాముల థయోమిథాక్సిమ్ కలిపి చల్లాలి.

★ మసికి కారణమైన శిలీంద్రాల నివారణకు లీటరు నీటిలో 2 మి.లీ హెక్సాకొనజోల్ లేదా మి.లీ ప్రొపికొనజోల్ కలిపి చల్లాలి.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీ పరిధిలో పాఠశాలలు, సచివాలయాలు, అంగన్‌వాడీలు ముస్తాబు చేసి పరిశుభ్రంగా ఉంచాలని డివిజనల్ పంచాయతీ అధికారి నాగభూషణరావు ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పెదమరికి పంచాయతీలో పర్యటించారు. ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థులకు గణితం పాఠం చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రం, పక్కా భవనం పనులు, సచివాలయంలో దస్త్రాలు పరిశీలించారు.

గడ్డి తరలిస్తున్న వాహనం దగ్ధం

సీతానగరం: మండలంలోని కాశాపేటకు చెందిన టి.సత్యంనాయుడు శుక్రవారం పశువుల కోసం పొలం నుంచి ట్రాక్టర్‌పై గడ్డి తీసుకెళ్తున్నారు. గ్రామంలో విద్యుత్తు తీగకు తాకడంతో తెగి మంటలు చెలరేగాయి. స్థానికులు బొబ్బిలి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా వారు చేరుకుని అదుపు చేశారు. ట్రాలీ, గడ్డి దగ్ధమై సుమారు రూ.50 వేలు నష్టం వచ్చినట్లు బాధితుడు తెలిపారు.

నీకు కుక్కరు.. నాకు స్టవ్

● పంచేసుకున్న వైకాపా నాయకులు ● రైతు భరోసా కేంద్రాల్లో కానరాని వైనం

ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

అన్నదాతలకు సేవలు అందిస్తామని చెప్పి గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను(ఆర్‌ఎస్‌కేగా పేరు మార్చారు) ప్రారంభించింది. సిద్ధమైన భవనాలకు రూ.కోట్ల విలువైన కియోస్క్‌లు, ఇతర పరికరాలను సమకూర్చింది. వాటిల్లో కుక్కర్లు, స్టవ్‌లు, గ్యాస్ సిలిండర్లు సైతం ఉండడం గమనార్హం. వాటి ఉపయోగం లేకపోవడంతో వైకాపా నాయకులు అప్పట్లోనే మాయం చేశారు. ప్రస్తుతం చాలాచోట్ల అవి కానరావడం లేదు. కొన్నిచోట్ల ఉన్నా నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

ఇదీ పరిస్థితి..: రెండు జిల్లాల్లో 791 కేంద్రాలున్నాయి. వీటికి రూ.7.11 కోట్ల విలువైన కియోస్క్ యంత్రాలు సమకూరాయి. ఆది నుంచి సాంకేతిక లోపాలతో మొరాయిస్తున్నాయి. ఒక్క కేంద్రంలోనూ కనీసం నెల పాటు ఇవి పనిచేసిన దాఖలాలు లేవు. మరమ్మతులు చేసి, వినియోగంలోకి తీసుకొచ్చే ఆలోచనా చేయలేదు. కొన్నింటినైతే కనీసం తెరవలేదు. దీంతో ప్రజాధనం వృథా అయింది.

రూ.లక్షల సామగ్రి: ఒక్కో కేంద్రానికి రూ.4 లక్షల విలువైన కుక్కర్, స్టవ్, గ్యాస్ సిలిండర్, గ్లాస్ డిస్‌ప్లే బోర్డులు, కియోస్క్, టీవీ, ఓపెన్ ర్యాకులు-2, బుక్ ర్యాకులు-2, పుస్తకాలు, కుర్చీలు-15, టేబుళ్లు-2, పెద్ద బల్ల-1, కంప్యూటర్, ప్రింటర్, తేమకొలిచే మీటర్, స్టేషనరీ, రికార్డులు అందించారు. వీటిల్లో ప్రస్తుతం కుక్కర్లు, స్టవ్‌లు, సిలిండర్లు కనిపించడం లేదు. అప్పట్లో కొందరు అధికారులు, నాయకులు పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది.

ఇది సాలూరు మండలం మామిడిపల్లిలోని రైతు సేవా కేంద్రంలో ఓ మూలన ఉన్న సిలిండర్. సీల్ కూడా తీయలేదు. కుక్కర్ మరో గదిలో ప్యాకింగ్‌లో ఉంది. స్టవ్ ఇక్కడ లేదు. సిబ్బందిని అడిగితే గతంలో పనిచేసిన వారు ఎవరికో ఇచ్చారని, సాలూరులోని ఓ ప్రైవేటు పురుగుల మందు దుకాణంలో ఉన్నట్లు తెలుస్తోంది.

అలంకారానికేనా?

ఆర్‌ఎస్‌కేల ద్వారా విత్తనాలు, ఎరువుల సరఫరా, భూసార పరీక్షలు, సలహాలు, పంటల కొనుగోలు, పెట్టుబడి సాయం తదితర సేవలు అందాలి. ఈమేరకు వాటికి సంబంధించిన వీడియోలు, ప్రత్యేక కార్యక్రమాలు, పథకాల అమలు తీరు, ఉపయోగాలను టీవీల్లో ప్రసారం చేయాలి. అప్పుడప్పుడూ గన్నవరం నుంచి శాస్త్రవేత్తలు మాట్లాడితే.. రైతులకు తెలియజేయాలి. ఈ ప్రక్రియ సైతం ఆగిపోయింది. దీంతో టీవీలన్నీ గోడలకు అలంకారంగా ఉన్నాయి. ప్రింటర్లు సైతం ఎక్కడా కనిపించడం లేదు. స్టేషనరీదీ అదే పరిస్థితి. సేవలు అందించాల్సిన వ్యవసాయ సహాయకులు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని అన్నదాతలు చెబుతున్నారు. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. యంత్రాలు, పరికరాల వినియోగంపై సమాచారం తీసుకుంటామని రెండు జిల్లాల వ్యవసాయాధికారులు వీటీ రామారావు, అన్నపూర్ణ 'ఈనాడు'కు తెలిపారు.

సంచరిస్తున్న ఏనుగుల గుంపు

వదలనంటున్న కరిరాజులు

కొమరాడ, న్యూస్‌టుడే: ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో గజరాజులు సంచరిస్తున్నాయి. పెళ్లిగుడ్డి(ఆంధ్ర), చీకటిలోవ(ఒడిశా) మధ్యలో కరిరాజులు తిష్ఠ వేశాయి. ఒడిశా భూభాగంలోకి వెళ్లే అవకాశాలున్నాయన్న సమాచారాన్ని ఆ ప్రాంత అటవీ అధికారులకు అందించారు. ఇరు రాష్ట్ర అధికారులు సంయుక్తంగా వాటి కదలికలను పరిశీలిస్తున్నారు. ఆ పరిసర ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా సమీప గ్రామ ప్రజలకు హెచ్చరిస్తున్నారు.

సురక్షితమైన డ్రైవింగ్‌తోనే భద్రత

పాలకొండ, న్యూస్‌టుడే: ఆర్టీసీ డ్రైవర్లు సురక్షితమైన డ్రైవింగ్‌తో క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని ఎస్సై కె.ప్రయోగమూర్తి పేర్కొన్నారు. పాలకొండ ఆర్టీసీ డిపోలో రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై పాల్గొన్నారు. డిపో మేనేజర్ బీఎస్‌ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. బదిలీపై వెళ్లనున్న ప్రయోగమూర్తిని ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ సెక్రటరీ బీకే మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఎస్సైను సన్మానిస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్, సిబ్బంది

ట్రైకార్‌కు జవసత్వాలు.. గిరి రైతుకు తోడ్పాటు

90 శాతం రాయితీతో వ్యవసాయ, ఉద్యాన పరికరాలు

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజన సహకార ఆర్థిక సంస్థ(ట్రైకార్)కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. వైకాపా గత ఐదేళ్లలో ట్రైకార్‌ను పక్కన పెట్టేసింది. ఒక్క యూనిట్ కూడా గిరిజనులకు ఇవ్వలేదు. ప్రస్తుత ప్రభుత్వం స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ టు ట్రైబల్ సబ్ స్కీమ్(ఎస్‌సీఏ టు టీఎస్‌ఎస్) కింద ఐటీడీఏకు నిధులు మంజూరు చేసింది. వీటిద్వారా సేద్యానికి తోడ్పాటునందించేలా అవసరమైన యంత్ర పరికరాలు అందించనున్నారు.

పదిశాతం చెల్లిస్తే చాలు..

ఎంపిక చేసిన లబ్ధిదారులకు 90 శాతం రాయితీతో పరికరాలు ఇవ్వనున్నారు. మిగతా పది శాతం రైతులే భరించాలి. తక్కువ విలువైనవి వ్యక్తిగతంగా, భారీ వ్యయం అయ్యేవి సంఘాలకు మంజూరు చేస్తారు. సీతంపేట ఐటీడీఏకు రూ.2.99 కోట్లు మంజూరయ్యాయి. దీని ద్వారా ఆయిల్ ఇంజిన్లు 80, మినీ ట్రాక్టర్లు 25, నూర్పు యంత్రాలు 12, పవర్ టిల్లర్లు 28, పవర్ వీడర్లు 53 ఇవ్వనున్నారు. పార్వతీపురానికి రూ.3.30 కోట్లు వచ్చాయి. పెద్ద ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజిన్లు, టార్పాలిన్లు, గడ్డికోత యంత్రాలు, బ్రష్ కటర్లు, డీజిల్, డ్రిప్ నెట్, గిల్ నెట్, మోపెడ్, ఐస్ బాక్స్ తదితరాలు ఇవ్వనున్నారు.

గతంలో ఇలా..

తెదేపా ప్రభుత్వ హయాంలో ట్రైకార్ ద్వారా గిరిజనులకు స్వయం ఉపాధి యూనిట్లు, వ్యవసాయ, ఉద్యాన యంత్ర పరికరాలు అందజేశారు. రెండు ఐటీడీఏల పరిధిలో 3,731 యూనిట్లు మంజూరు కాగా 3,184 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయి.

దరఖాస్తు చేసుకోవాలి

ఆసక్తి ఉన్న గిరిజన రైతులు ఐటీడీఏ వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే పీజీఆర్ఎస్‌లలో దరఖాస్తులు వచ్చాయి. దీనికి ఎకరా భూమి ఉండాలి. పంటలు పండిస్తుండాలి. గతంలో లబ్ధి పొంది ఉండరాదు. దరఖాస్తులు వచ్చిన తర్వాత పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తాం. **- ఎస్.వి.గణేష్, ప్రాజెక్టు ఉద్యాన అధికారి**

స్వచ్ఛ సాధనే అందరి లక్ష్యం

పార్వతీపురం పురపాలక, గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛమైన పరిసరాలు, వాతావరణం అందరి లక్ష్యం కావాలని, దీని నుంచి స్వచ్ఛ పార్వతీపురం గుర్తింపు తీసుకురావాలని కమిషనర్ డి.పావని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా శుక్రవారం 24వ వార్డులో 'మన వీధి-మన బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీ చేసి, అవగాహన కల్పించారు. కౌన్సిలర్ ఎం రవికుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ● వెంకంపేట పంచాయతీలో బందలుప్పి పీహెచ్‌సీ వైద్యాధికారి శంకరరావు స్వచ్ఛ పనులు పరిశీలించారు. సర్పంచి తీళ్ల కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

పట్టణంలోని 24వ వార్డులో స్వచ్ఛత కార్యక్రమంలో కమిషనర్ పావని, కౌన్సిలర్లు

భూ సమస్యలు లేకుండా చర్యలు

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ రెవెన్యూలో రీసర్వే పనులను సర్వే శాఖ ఏడీ లక్ష్మణరావు శుక్రవారం ప్రారంభించారు. మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారానికి రీసర్వే ఎంతగానో దోహదపడుతుందన్నారు. తొలివిడతలో అన్ని మండలాల్లో సర్వే పూర్తి చేసి, పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ హద్దులు నిర్ణయించి రైతులకు అప్పగించడం జరిగిందన్నారు. రెండో విడతలో సర్వేకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 22 లక్షల మందికి పుస్తకాలు అందించినట్లు తహసీల్దారు సత్యనారాయణ చెప్పారు.

సర్వేప్రతులను పరిశీలిస్తున్న ఏడీ లక్ష్మణరావు

వాహనాలకు హై సెక్యూరిటీ కావాలా..?

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

వాహనాల భద్రత కోసం కేంద్ర రవాణాశాఖ హై సెక్యూరిటీ నంబరు ప్లేటు అందిస్తోంది. వాహనాల చోరీలు, నకిలీ నంబరు ప్లేట్లతో వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ విధానాన్ని తీసుకొచ్చారు. అమలు తప్పనిసరి చేసింది. ఇది కేవలం వాహనాల భద్రతే కాదు.. నేరాలను నియంత్రించేందుకు ఉపయోగ పడుతోంది. 2019 ఏప్రిల్ ఒకటో తేదీకి ముందు రిజిస్ట్రేషన్ చేసిన పాత వాహనాలకు కూడా హై సెక్యూరిటీ నంబర్లు తప్పనిసరి అని కేంద్రం నిర్దేశించింది. దీంతో రవాణాశాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమంతో వాహన యజమానులకు అవగాహన కల్పిస్తున్నారు. 15 ఏళ్ల లోపు రిజిస్ట్రేషన్ చేసిన ద్విచక్ర, తేలికపాటి, ఇతర వాహనాలకు వెబ్‌సైట్ ద్వారా ఈ తరహా నంబరు ప్లేట్లు పొందేలా అవకాశం కల్పించారు.

★ 15 రోజుల తర్వాత ఎంపిక చేసిన షోరూంకు వెళితే, హై సెక్యూరిటీ నంబరు ప్లేట్‌ను వాహనానికి అమర్చుతారు. నిర్ణీత సమయంలో కొత్త ప్లేట్లను అమర్చుకోకపోతే వాహన తనిఖీల్లో రూ.500 నుంచి రూ.5 వేల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ఎంవీఐ గోవిందరాజులు స్పష్టం చేశారు.

నమోదు ఇలా...

★ వెబ్‌సైట్‌లో బుక్ హెచ్ఎస్ఆర్‌పీ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం పేరు, ఈ-మెయిల్ ఐడీ, రాష్ట్రం పేరు, వాహన రిజిస్ట్రేషన్ నంబరు, చరవాణి నంబరు, జిల్లా వివరాలను నమోదు చేసి, సబ్‌మిట్ చేయాలి. అలానే వాహనం నంబరు, చాసిస్ సంఖ్య వేయాలి. ★ వాహన కంపెనీలను అనుసరించి నంబరు ప్లేటు కోసం ద్విచక్రవాహనాలకు రూ.320 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తారు. నాలుగు చక్రాల వాహనాలకు రూ.600 నుంచి రూ.3వేల వరకు రుసుము ఉంటుంది. వీటిలో కావాల్సిన ఎంపిక చేసుకుని, ఓటీపీ ద్వారా ఆన్‌లైన్‌లోనే డబ్బులు చెల్లించాలి.

ప్రత్యేకతలివే..

★ **లేజర్ ఐడీ:** ప్రతి ప్లేట్‌పై యూనిక్ లేజర్ ఐడీ ఉంటుంది. ★ **క్రోమియం హోలోగ్రామ్:** నకిలీగా మార్చలేని విధంగా దీనిని రూపొందించారు. ★ **ఐఎన్‌డీ, బ్లూబాండ్:** దేశవ్యాప్తంగా ఏకరూపత. ★ **ట్రాకింగ్‌కు అనుకూలం:** నేర విచారణలో వాహన నంబరు ప్లేట్లను స్కాన్ చేయడం ద్వారా పోలీసులకు పూర్తి సమాచారం లభిస్తుంది. ★ **నాన్-రిమూవబుల్ స్నాప్‌లాక్:** ఒకసారి అమర్చితే ఇక తొలగించడం సాధ్యం కాదని రవాణాశాఖాధికారులు సూచిస్తున్నారు.

జిల్లాలో వాహనాలు : 5,00,797 ద్విచక్ర : 4,28,472 కార్లు : 28,545

వన్యప్రాణుల భయం.. సాగుకు దూరం!

న్యూస్‌టుడే, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

తూర్పు కనుమలకు సమీపంలోని అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల్లో వన్యప్రాణుల బెడదతో సాగు విస్తీర్ణం క్రమేపీ తగ్గుతోంది. వాటి వసతి, ఆహారానికి ఇబ్బందులు ఏర్పడుతుండటంతో జనావాసాలు, వ్యవసాయ భూముల వైపు వస్తున్నాయి. కొండలపై చెట్లు నరికివేయడమే సమస్యకు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు.

★ కంచిలి, సోంపేట మండలాల పరిధి అటవీ ప్రాంతంలో 5 వేల ఎకరాల మేర రబీ సాగుకు రైతులు దూరమయ్యారు. తూర్పు కనుములకు దగ్గరగా ఉండటంతో కోతులు, అడవి పందులు, ఇతర వన్యప్రాణులు స్వైరవిహారం చేస్తున్నాయి. పంటను కాపాడుకోలేక విసిగిపోయి పొలాలను ఖాళీగా ఉంచుతున్నారు. ఎంజీపురం, సువాగడ, సుంకిడి, బుషాభద్ర, రేఖాదేవిపురం, భైరిపురం, అర్జునాపురం తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది.

★ మందస, పలాస మండలాల పరిధిలో 7 వేల ఎకరాలకు పైగా వ్యవసాయం చేయలేని దుస్థితి. అడవి పందులు, కోతుల బెడదతో 20 పంచాయతీల పరిధిలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఖరీఫ్‌లో వరి పంటను వన్యప్రాణులు ధ్వంసం చేశాయి. తాళ్లగురంటి, భోగాపురం, చినకోస్త, పెద్దకోస్త, పొత్తంగి, సిరిపురం, కృష్ణాపురం, సాబకోట, మూలిపాడు తదితర ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించాయి.

ఇదీ పరిస్థితి ★ వరి, చెరకు, అరటి, మొక్కజొన్న పొలాలు, జీడి, మామిడి తోటల వైపు అడవి పందులు, జింకలు, ఎలుగుబంట్లు వస్తున్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.
★ అటవీ ప్రాంతంలో నీటి వనరులు తగ్గడంతో కూరగాయలు, ఇతర పంటల్ని నాశనం చేస్తున్నాయి.

ఇచ్ఛాపురం మండలం బిర్లంగిలో అడవి పందుల స్వైరవిహారంతో దెబ్బతిన్న వరి పైరు

రక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పిస్తే మేలు

పండ్ల తోటలు పెంచుతాం..

ఉపాధి హామీ పథకంలో భాగంగా అటవీ సరిహద్దు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. గతంలో రూ.40 లక్షలు మంజూరయ్యాయి. సకాలంలో బిల్లులు అందక నీరు పోయడం, కంచె ఏర్పాట్లు తదితర పనుల విషయమై వేతనదారులు శ్రద్ధ చూపక మొక్కలు పూర్తిస్థాయిలో పెరగలేదు. అటవీ సరిహద్దు ప్రాంతాలలో వన్యప్రాణులకు అవసరమైన పండ్ల తోటల పెంపకానికి చర్యలు తీసుకుంటాం. **- మురళీకృష్ణం నాయుడు, అటవీ రేంజ్ అధికారి, కాశీబుగ్గ**

శాస్త్రవేత్తల సూచనలు

★ వన్యప్రాణుల నుంచి పంటల్ని కాపాడుకోవడానికి అటవీ, సరిహద్దు ప్రాంతాల్లో బఫర్ జోన్లు ఏర్పాటు చేయాలి. ★ రైతులకు రాయితీపై సౌర ఫెన్సింగ్ ఏర్పాటుకు అవకాశమివ్వాలి.

★ అడవుల నుంచి అటవీ ప్రాంత సరిహద్దుల వరకు బయోఫెన్సింగ్‌కు చర్యలు తీసుకోవాలి.

★ వన్యప్రాణుల ఆహారానికి అవసరమైన పండ్ల తోటల పెంపకం, నీటి వనరులు ఏర్పాటు చేయాలి.

★ అటవీ సరిహద్దు ప్రాంతాల్లో వెదురు, అగావే, కానుగ, జట్రోఫా తదితర ముళ్ల జాతి మొక్కల్ని పెంచాలి.

★ సిట్రోనెల్ల జాతి మొక్కల్ని పెంచితే వన్యప్రాణులు మైదానాల వైపు రావు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో సత్ఫలితాలు

ప్రత్యామ్నాయ పంటల సాగుతో వన్యప్రాణులతో కలిగే ఇబ్బందులను అధిగమించొచ్చు. రబీలో అడవి పందుల బెడదతో కొంతమేర సమస్యలున్నాయి. పలాస, టెక్కలి, ఇచ్ఛాపురం, నియోజకవర్గాల్లోని అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అడవి పందుల్ని ఆకర్షించని పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. **-త్రినాథస్వామి, జేడీ, వ్యవసాయ శాఖ**

శిక్షణ ముగిసింది.. ఉపాధిపై ఆశ పెరిగింది

బుడితి కార్మికుల్లో నూతనోత్తేజం

– న్యూస్‌టుడే, సారవకోట

బుడితి గ్రామానికి చెందిన కంచు, ఇత్తడి కార్మికుల్లో నూతనుత్తేజం ప్రారంభమైంది. వీరిలో నైపుణ్యాన్ని పెంచి, మరిన్ని రకాల నగిషీ, డిజైన్ వస్తువులు తయారు చేయించాలనే ఆలోచనతో లేపాక్షి అధికారులు 4 నెలల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన అద్దాల రామకృష్ణ, సూర్యకళ దంపతులతోపాటు, కింతాడ బుజ్జిని మాస్టర్‌ను శిక్షకులుగా నియమించి 30 మంది కార్మికులకు శిక్షణనిచ్చారు. ఛత్తీస్‌గఢ్ చెందిన డిజైనర్ రాజేంద్ర పోయమ్ చేత కూడా మెలకువలు నేర్పించారు.

శిక్షణ పొందుతున్న కంచు, ఇత్తడి కార్మికులు

★ బిందెలు, చెంబులు, పేట్లు, దీపపు కుద్దులు తయారికే పరిమితమైన వీరు ఇక నుంచి గృహాలంకార వస్తువులైన గోడగడియారాలు, ఫ్లవర్‌వేజ్‌లు, బియ్యపు బుట్టలు వంటి డిజైన్ వస్తువులు కూడా తయారు చేయగలరనే విశ్వాసాన్ని పెంపొందించారు. దీంతో బుడితి కంచు, ఇత్తడి పరిశ్రమకు పూర్వ వైభవం వస్తుందన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

కార్మికులు తయారు చేసిన కొన్ని డిజైన్ వస్తువులు

యంత్రాలిస్తే మరింత ఊతం..

లేపాక్షిలో డిమాండ్ ఉన్న వస్తువుల తయారీపై కార్మికులకు శిక్షణ ఇచ్చాం. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన రాజేంద్ర పోయమ్ నుంచి చాలా వస్తువుల తయారీలో మెలకువలు నేర్పించాం. మా శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాలం ద్వారా డిజైన్లు తెలుసుకోవడానికి కంప్యూటర్లు, ప్రింటర్ల వంటి యంత్రాలు మాకు అందజేస్తే మరింత మేలు జరుగుతుంది. తద్వారా కార్మికుల ఆదాయం పెరిగి, బుడితికి పూర్వవైభవం వస్తుంది. **– అద్దాల రామకృష్ణ, మాస్టర్ శిక్షకుడు, బుడితి**

శిక్షణతో అవలీలగా...

ఎన్నో ఏళ్లుగా ఇత్తడి, కంచుతో వస్తువులు తయారు చేస్తున్నాం. శిక్షణ తీసుకున్న తరవాత డిజైన్ వస్తువుల తయారీతో పాటు కటింగ్, మౌల్డింగ్, డ్రాయింగ్‌పై పట్టుసాధించడం, ఆలయాలు, ఫ్లవర్‌వేజ్‌లు, మకరతోరణాలు, బియ్యం బుట్టలు వంటివి అవలీలగా తయారు చేయగలననే నమ్మకం మాలో పెరిగింది. **– వెలిచర్ల సాయికిరణ్, రమణమూర్తి, శిక్షణ పొందిన కార్మికులు, బుడితి**

(c) eenadu

కారుపై జారిపడిన మట్టి

నీలగిరి జిల్లాలో కుండపోత వర్షం
స్తంభించిన జనజీవనం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం నుంచి వర్షం కురుస్తోంది. కున్నూర్, పరిసర ప్రాంతాలలో రాత్రి 11 గంటల నుంచి కుండపోత వర్షం మొదలైంది. దీంతో కున్నూర్‌లోని ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మేట్టుపాలయం వెళ్లే రోడ్డులో కురుంబాడి ప్రాంతంలో మట్టి చరియలు విరిగి అటుగా వెళ్తున్న లారీపై పడ్డాయి. దీంతో ఆ రోడ్డుపై రెండు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది. అగ్నిమాపక, రహదారులశాఖ సిబ్బంది, పోలీసులు లారీని తొలగించి ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరించారు. అదేవిధంగా కున్నూర్-కొలక్కొంబై, సేలాస్ మార్గంలోని 7 ప్రాంతాలు, కున్నూర్-ఊటీ రోడ్డులోని 4 ప్రాంతాలలో మట్టి చరియలు జారిపడ్డాయి. కున్నూర్ వేలాంగణ్ణి ప్రాంతంలో భారీ వృక్షాలు నేలకూలాయి. కున్నూర్ రైల్వే కాంపౌండ్ ప్రాంతంలోని నివాసాలు నీటమునిగాయి. మూడు కార్లపై మట్టిచరియలు పడటంతో ధ్వంసమయ్యాయి. అదే ప్రాంతంలో మూడు విద్యుత్తు స్తంభాలు విరిగిపడగా సరఫరాకు అంతరాయం కలిగింది.

మౌంటైన్ రైలు సేవలు రద్దు..

విల్లివాక్కం: వర్షం కారణంగా మేట్టుపాలయం-కున్నూర్ మార్గంలో 10కి పైగా ప్రాంతాలలో మట్టిచరియలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో కోవై జిల్లా మేట్టుపాలయం రైల్వే స్టేషన్ నుంచి శుక్రవారం ఉదయం 7.10 గంటలకు మౌంటైన్ రైలు బయలుదేరింది. కల్లారుకు దగ్గరలో పట్టాపై మట్టిచరియలు పడటంతో రైలుని నిలిపేశారు. మేట్టుపాలయం-ఊటీ రైలు సేవలను రద్దు చేసినట్టు రైల్వే అధికారులు ప్రకటించారు.

తెన్‌కాశిలో 241 మి.మీ వర్షపాతం..

ట్రిప్లికేన్: తెన్‌కాశి జిల్లాలో గురువారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు భారీ వర్షం కురిసింది. మేక్కరై, వడకరై, సురండై, వాసుదేవనల్లూర్, శంకరన్‌కోవిల్, కడైయనల్లూర్, ఇలత్తూర్ తదితర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. గురువారం జిల్లాలో 241 మి.మీ వర్షపాతం నమోదైంది. కడనా నది జలాశయం పూర్తిగా నిండింది.

విజయ్ భాజపాతో కలిస్తే మంచిది
తమిళిసై సౌందరరాజన్

ప్యారిస్, న్యూస్‌టుడే: టీవీకే అధ్యక్షుడు విజయ్ తమతో కలిస్తే మంచిదని భాజపా సీనియర్ నేత తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. తూత్తుకుడి విమానాశ్రయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. విమానాశ్రయ విస్తరణ ప్రయోజనాలు అనుభవిస్తూ తమిళనాడుకు ప్రధాని ఏమీ చేయలేదని ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారని చెప్పారు. 2026 ఎన్నికల్లో అతి పెద్ద మార్పు వస్తుందన్నారు. పలు రాష్ట్రాల్లో విజయం సాధించి భాజపా కూటమి పాలన సాగిస్తోందన్నారు. ఊహల ఆధారంగా టీవీకే అధ్యక్షుడు విజయ్ బలంగా ఉన్నారని చెబుతున్నారని, తాము అనుభవం, పాలనపరంగా పటిష్ఠంగా ఉన్నామన్నారు. మంత్రి శేఖర్‌బాబుకు ఆలయాలు సొంతం కాదని, వాటి ప్రాంగణంలో నిల్చునే హక్కును ప్రజలే ఇచ్చారని గుర్తు చేశారు.

చెన్నై-సూరత్ ఎక్స్‌ప్రెస్ వేలో కీలక మార్పులు

- నాసిక్-సూరత్ మధ్య 371 కి.మీ కుదింపు
- కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం
- ప్రత్యామ్నాయ మార్గంతో అనుసంధానం
- దిల్లీతో చెన్నైకి కొత్త సరకు రవాణా నడవా

చెన్నై-నాసిక్-సూరత్ మార్గం నమూనా

ఇదివరకు ప్రతిపాదించిన చెన్నై-సూరత్ ఎక్స్‌ప్రెస్‌వేలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పర్యావరణ ఇబ్బందుల కారణంగా కొంతమార్గాన్ని ఉపసహరించుకున్న కేంద్ర ప్రభుత్వం చెన్నైతో అనుసంధానించేందుకు ప్రత్యామ్నాయ దారుల్ని వెతికింది. తద్వారా సూరత్, దిల్లీ ఆర్థిక నడవాతో ప్రత్యేక అనుబంధానికి దారులు తెరచుకుంటున్నాయి. ఇది దేశంలోని అతిపెద్ద ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలవనుంది. **ఈనాడు-చెన్నై**

సూరత్.. దేశంలోనే పెద్ద పారిశ్రామిక ప్రాంతం. ఈ నగరాన్ని దగ్గర చేసే అత్యంత కీలక ప్రాజెక్టు.. చెన్నై-సూరత్ ఎక్స్‌ప్రెస్‌వే. 'భారత్‌మాల పరియోజన' ప్రాజెక్టు కింద ఇదివరకు మంజూరు చేశారు. ఇప్పుడు ఈ మార్గం పలు అనివార్య కారణాలతో దారిమళ్లింది. చెన్నై-నాసిక్ మధ్య మార్పులు లేకపోయినా నాసిక్-సూరత్ మధ్య కీలక మార్పులతో అనుసంధానం చేసేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

రెండేళ్లలో పూర్తి చేసేలా..

మొదట్లో చెన్నై-సూరత్ రహదారిని 1271 కి.మీ మేర వేసేందుకు రూ.50 వేల కోట్లను ప్రతిపాదించారు. 6 వరుసల రహదారిగా వేయాలనేది లక్ష్యం. దాన్ని నాసిక్ వరకే కుదించారు. తాజాగా కేంద్ర కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం జరిగింది. ప్రాజెక్టులో భాగంగా నాసిక్-సోలాపూర్ మధ్య 374 కి.మీ మార్గానికి రూ.19,142 కోట్లతో నిర్మాణానికి కేంద్ర కేబినెట్ అనుమతిచ్చింది. రెండేళ్లలో ఈ నిర్ణీత మార్గాన్ని పూర్తిచేసేలా గడువు విధించింది. తాజా ప్రతిపాదనతో.. చెన్నై నుంచి వెళ్లనున్న ఈ విశాల రహదారి.. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి, కడప, కర్నూలు, అటు నుంచి తెలంగాణ, ఆ తర్వాత సోలాపూర్, అహ్మద్‌నగర్ మీదుగా నాసిక్ చేరుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కీలక ప్రాజెక్టుగా మారే అవకాశాలున్నాయి.

సమస్య ఎక్కడొచ్చిందంటే..

నాసిక్-సూరత్ మధ్య 371 కి.మీ మేర రోడ్డును కుదించడంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక విషయాల్ని వెల్లడించింది. ప్రధానంగా రహదారి కోసం భూసేకరణ సమస్యలు పెద్ద తలనొప్పిగా మారినట్లు స్పష్టం చేసింది. ఈ మార్గం అక్కడ పశ్చిమ కనుమల మీదుగా వెళ్తుంది. పర్యావరణ అనుమతులు పొందడంలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పెద్దఎత్తున హరితాన్ని అక్కడ కోల్పోవాల్సి ఉండటం, అడవులకు నష్టం జరుగుతుండటం లాంటివి తెరపైకి వచ్చాయి. న్యాయపరంగా సవాళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నాసిక్-సూరత్ మధ్య రహదారిని ఆపేశారు.

అనుసంధానించేలా..

మహారాష్ట్ర రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ(ఎంఎస్ఆర్‌డీసీ) గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేను వేస్తోంది. నాసిక్-సూరత్ మధ్య రవాణాకు ఇది ఉపయోగపడనుంది. ఈ దారి సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేలో బార్వీర్ ఖుర్ద్ నుంచి ముంబయి-అహ్మదాబాద్ ఎన్‌హెచ్-48ను అనుసంధానించేలా వస్తోంది. కాస్త దూరం పెరిగినా.. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యాక.. చెన్నై ఎక్స్‌ప్రెస్‌వేకి అనుసంధానించేలా నిర్ణయం తీసుకున్నారు. ఫలితంగా మారిన మార్గం ద్వారా దిల్లీ-చెన్నై మధ్య సరకు రవాణా కారిడార్‌కు కీలక బంధం అవనుంది.

ప్రయాణం 17 గంటలే..

6 వరసలుగా వేయనున్న ఈ ఎక్స్‌ప్రెస్‌వే ద్వారా చెన్నై-సూరత్ మధ్య ప్రయాణ సమయం 45 శాతం తగ్గనుంది. అంటే, 31 గంటల ప్రయాణం కాస్తా 17గంటలకు రానుంది. ఈ రహదారిని గంటకు 100-120 కి.మీ వేగంతో వెళ్లేలా డిజైన్ చేస్తున్నారు. ఈ మార్గాన్ని 8 రైల్వేస్టేషన్లు, 6 విమానాశ్రయాలు, 2 మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులు, 3 గతిశక్తి ఎకనమిక్ నోడ్స్‌ను కలుపుతూ తీసుకెళ్లనున్నారు. ఎగుమతి, దిగుమతులకు అత్యంత కీలకంగా మారనుంది.

ఐఐటీఎంలో గ్లోబల్ రీసెర్చ్ ఫౌండేషన్ కేంద్రం
ప్రారంభించిన కేంద్ర మంత్రి ఎస్.జైశంకర్

వడపళని, న్యూస్‌టుడే: 'ఐఐటీ మద్రాస్' ప్రపంచంలో మొట్టమొదటి బహుళ జాతీయ వర్సిటీగా అవతరించేందుకు 'ఐఐటీఎం గ్లోబల్ రీసెర్చ్ ఫౌండేషన్' కేంద్రాన్ని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్‌గా నిలవనుంది. శుక్రవారం నుంచి ఐఐటీఎంలో శాస్త్ర-2026 వేడుకలు ప్రారంభమయ్యాయి. మంగళవారం వరకు కొనసాగనున్నాయి. ఆ తర్వాత 8 నుంచి 12 వరకు 'సారంగ్ 2026' జరగనుంది. ఈ సందర్భంగా మంత్రి ఐఐటీఎం ఫెస్టివల్ ఫోర్ట్‌నైట్‌ను కూడా ప్రారంభించారు. ఐఐటీఎం డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి, ఆచార్యులు రఘునాథన్ రెంగస్వామి, గ్లోబల్ రీసెర్చ్ ఫౌండేషన్ సీఈఓ మాధవ్ నారాయణ్, అధ్యాపకులు,

పుస్తకావిష్కరణలో కేంద్ర మంత్రి ఎస్.జైశంకర్, వి.కామకోటి తదితరులు

విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు. ఐఐటీఎం గ్లోబల్ విస్తరణలో భాగంగా ప్రపంచంలోని ప్రముఖ బహుళ జాతి సంస్థలతో అవగాహన ఒప్పందాలు చేసుకుందని మంత్రి జైశంకర్ తెలిపారు. వాటిలో యూఎస్‌లో మూడు, యూకేలో ఒకటి, జర్మనీలో మూడు, దుబాయ్‌లో మూడు, సింగపూర్, మలేషియాతో సహా ఆసియా పసిఫిక్ ప్రాంతాల్లో మూడు, ఇండియా ఫర్ గ్లోబల్ కింద ఆరు ఉన్నాయని పేర్కొన్నారు. ఒప్పందాలతో ఉమ్మడి పరిశోధన, పరిశ్రమ, స్టార్టప్ సహకారం, డీప్ టెక్ ఆవిష్కరణలపై దృష్టి సారించనున్నాయని మంత్రి తెలిపారు. ఐఐటీఎం గ్లోబల్ రీసెర్చ్ ఫౌండేషన్ అనేది అంతర్జాతీయ సహకారాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన ప్రపంచవ్యాప్త ప్రోత్సాహక కార్యక్రమమని కామకోటి తెలిపారు. ఇక్కడ కనిపించే స్పందన, విజయం ఆధారంగా పలు దేశాలకు విస్తరిస్తామని ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ఎస్.జైశంకర్ 'ఇండియాస్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ గోయింగ్ గ్లోబల్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కామకోటి మంత్రికి జ్ఞాపిక అందజేశారు.

మాదకద్రవ్యాలను నిర్మూలించాలి
ముఖ్యమంత్రి స్టాలిన్

సమత్తువ నడైపయనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీఎం స్టాలిన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాల మార్గంలో వెళ్లకుండా కాపాడాలని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బానిసలుగా మారకుండా, తమిళనాడు కుల, మత ఘర్షణలు జరగకుండా అవగాహన కల్పించేలా ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో తిరుచ్చి నుంచి మదురైకు సమత్తువ నడైపయనం నిర్వహించనున్నారు. రోజూ 15 నుంచి 17 కి.మీ పాదయాత్ర చేయనున్నారు. 12న మదురైలో ఈ యాత్ర ముగియనుంది. తిరుచ్చి తెన్నూర్ రైతుల మార్కెట్ వద్ద ఈ కార్యక్రమాన్ని స్టాలిన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలను కచ్చితంగా నిర్మూలించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. దేశ సరిహద్దుల ద్వారా మాదకద్రవ్యాలు ప్రవేశించకుండా కేంద్ర ప్రభుత్వ నిరోధించాలన్నారు. పిల్లలను బాధ్యతతో పెంచాలని, వారు తప్పుడు మార్గంలో వెళ్లకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. కులమత ఘర్షణలు జరిగేలా బాధ్యతాయుత పదవుల్లో ఉన్న వాళ్లే మాట్లాడుతున్నారని చెప్పారు. తమిళనాడులోకి మాదకద్రవ్యాలు, మతపరమైన మత్తుపదార్థాలు ప్రవేశించకుండా మనం నిరోధించాలన్నారు. అనంతరం వైగో మాట్లాడుతూ... ఈ ప్రయాణంలో ప్రజలను కలిసినప్పుడల్లా ఈ స్వర్ణయుగ పాలన కొనసాగాలని అభ్యర్థిస్తానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూటమి పార్టీలకు మద్దతిచ్చి, వాటిని గెలిపించడానికి డీఎంకే పథకాలను తాను తెలియజేస్తానని పేర్కొన్నారు.

చెన్నై ఎగ్మూర్‌లో జరిగిన మలయాళ మార్గళి మహోత్సవంలో భాగంగా మోహినియాట్టం ప్రదర్శిస్తున్న కేరళ కళాకారులు -ఆర్కేనగర్, న్యూస్‌టుడే

ఓటమితోనే ఎక్కువ అనుభవం
ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్

ఉప రాష్ట్రపతికి పుస్తకం అందిస్తున్న ఉదయనిధి స్టాలిన్

పట్టా ప్రదానం చేస్తున్న సి.పి.రాధాకృష్ణన్

చెన్నై, న్యూస్‌టుడే: జీవితంలో అన్నింటినీ తట్టుకునే మనోస్థైర్యం ఉండాలని ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ తెలిపారు. రెండురోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం చెన్నై విచ్చేసిన ఆయనకు విమానాశ్రయంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉప ముఖ్యమంత్రి స్టాలిన్ స్వాగతం పలికారు. ఉదయనిధి పుస్తకం అందించారు. డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన 34వ స్నాతకోత్సవంలో పాల్గొని విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెన్నై ప్రాచీన నగరంగా ఉన్నా కొత్త మార్పులను సొంతం చేసుకోవడానికి వెనుకాడదన్నారు. చెన్నై సాగరతీరాలు ప్రాచీన తమిళుల సంస్కృతిని విశ్వవ్యాప్తం చేశాయని తెలిపారు. జయాపజయాలు జీవితంలో సహజమనే విషయాన్ని గుర్తించాలన్నారు. గెలిచినప్పుడు అహంకారం, ఓడినప్పుడు నిరుత్సాహం ఉండకూడదని సూచించారు. గెలుపు కన్నా ఓటమే ఎక్కువ అనుభవాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. నేటి యువ సమాజాన్ని చూస్తే 2047లోపు అన్ని రంగాల్లోనూ దేశం ప్రపంచంలో తొలి స్థానంలో ఉంటుందనే నమ్మకం కలుగుతోందని పేర్కొన్నారు. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్' గ్రూపు తరపున 'రాంనాథ్ గోయెంకా సాహిత్య సమ్మాన్' పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలోనూ ప్రత్యేక ఆహ్వానితులుగా ఉప రాష్ట్రపతి పాల్గొని పురస్కారాలు ప్రదానం చేశారు.

కమనీయం.. తాణుమాలయన్ స్వామి రథోత్సవం

రథాన్ని లాగుతున్న భక్తులు

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రసిద్ధ తాణుమాలయన్ స్వామి రథోత్సవం కనులపండువగా జరిగింది. కన్నియాకుమరి జిల్లా సుశీంద్రంలోని ప్రసిద్ధ తాణుమాలయన్‌స్వామి ఆలయంలో మార్గళి మాస ఉత్సవాలు గత నెల 25వ తేదీ నుంచి జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రథోత్సవం శుక్రవారం జరిగింది. మంత్రులు శేఖర్‌బాబు, మనోతంగరాజ్, ఎంపీ విజయ్ వసంత్, జిల్లా కలెక్టరు అళగుమీనా తదితరులు పాల్గొని రథాన్ని లాగారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అవనియాపురం జల్లికట్టు 15న

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తమిళుల వీర క్రీడ జల్లికట్టును పొంగల్ సందర్భంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మదురై జిల్లాలో జరిగే పోటీలను చూసేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు వస్తుంటారు. 15న పొంగల్ రోజున అవనియాపురంలో, 16న పాలమేడులో, 17న అలంగానల్లూర్‌లో పోటీలు నిర్వహించనున్నారు. మదురైలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు యజమానులు ఎద్దులకు ఈతకొట్టడం, మట్టి కొట్టడం, పరిగెత్తడం వంటి శిక్షణతో పాటు పోషకాహారం అందిస్తున్నారు. అవనియాపురంలో జల్లికట్టులో పాల్గొనే ఎద్దులకు శుక్రవారం వెటర్నరీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేశారు. ఎద్దుల కళ్లు, కొమ్ములు, దంతాలు, ఎత్తు తదితర వాటిని పశువైద్యులు పరీక్షించారు. అనంతరం దరఖాస్తుతో పాటు ఎద్దు, దాని యజమాని, సహాయకుడి చిత్రాలతో అర్హత ధృవీకరణపత్రాన్ని జారీ చేశారు.

ఎద్దు దంతాలను పరీక్షిస్తున్న వైద్యులు

జీసీసీ కమిషనర్ నివాసం ముట్టడి

చెన్నై, న్యూస్‌టుడే: పలు డిమాండ్లతో ఆందోళనలు చేస్తున్న చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ) శుభ్రతా కార్మికులు శుక్రవారం కమిషనర్ నివాసాన్ని ముట్టడించారు. జీసీసీ శుభ్రతా పనులను ప్రైవేటీకరించరాదని, ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో 5, 6వ జోన్ల శుభ్రతా కార్మికులు పలు దశలుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం జీసీసీ కమిషనర్ కుమరగురుభరన్ నివాసాన్ని ముట్టడించి ఆందోళనకు దిగారు. ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో వారిని అక్కడ భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు అరెస్టు చేసి సమీపంలోని మండపానికి తరలించారు.

కొత్త ఏడాది రోజున ప్రభుత్వ ఆస్పత్రుల్లో
545 మంది పిల్లలు జననం

ఆర్కేనగర్: కొత్త ఏడాది రోజున గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 545 మంది పిల్లలు జన్మించారు. చెన్నైలో 46 మంది, చెంగల్పట్టులో 20, కోవైలో 11, తిరుప్పూర్ 13, వేలూర్‌లో 8, తిరువణ్ణామలై 22 మంది, మరికొన్ని జిల్లాల్లోనూ పిల్లలు పుట్టారు. పుదుచ్చేరిలో 26 మంది పిల్లలు జన్మించారు.

ఓ ఆస్పత్రిలో పుట్టిన పిల్లలతో తల్లులు

గతేడాది రూ.2.07లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు

సైదాపేట, న్యూస్‌టుడే: గతేడాది రాష్ట్ర ప్రభుత్వంతో రూ.2.07 లక్షల కోట్ల పెట్టుబడికి ఒప్పందాలు కుదిరాయని పరిశ్రమలశాఖ మంత్రి టీఆర్బీ రాజా గురువారం ప్రకటనలో తెలిపారు. మొత్తం 270 అవగాహన ఒప్పందాలు చేసుకున్నట్లు తద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.

జాక్టో-జియో ప్రతినిధులతో మళ్లీ చర్చలు
పాత పింఛన్ విధానంపై నేడు కీలక ప్రకటన

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల డిమాండ్లపై జాక్టో-జియో ప్రతినిధులతో మంత్రులు మళ్లీ చర్చలు జరిపారు. పాత పింఛను అమలుపై ముఖ్యమంత్రి శనివారం కీలక ప్రకటన చేయనున్నట్లు మంత్రులు వెల్లడించారు. పాత పింఛను పథకాన్ని అమలు చేయాలని, ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సుదీర్ఘ కాలంగా పోరాడుతున్నారు. డిసెంబరు 22న జరిగిన చర్చలు కొలిక్కి రాకపోవడంతో ఈనెల 6న నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు జాక్టో-జియో ప్రతినిధులు ప్రకటించారు. పింఛను పథకాలను అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన కమిటీ ఇటీవల తన నివేదికను ముఖ్యమంత్రికి అందించింది. దానిపై ఇంకా నిర్ణయం వెలువడలేదు. ఈ నేపథ్యంలో సచివాలయంలో శుక్రవారం ఉదయం జాక్టో జియో ప్రతినిధులతో వేలు, తంగం తెన్నరసు నేతృత్వంలోని మంత్రుల బృందం చర్చలు జరిపింది. తర్వాత మీడియా ప్రతినిధులతో జాక్టో-జియో ప్రతినిధులు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్‌కు సంబంధించి శనివారం ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేయనున్నట్లు మంత్రులు తెలిపారని, తమ 23ఏళ్ల సుదీర్ఘకాల పోరాటానికి ఆ ప్రకటన పరిష్కారంగా ఉంటుందని నమ్ముతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటన తర్వాత రాష్ట్ర నిర్వాహకులు చర్చించి ఇప్పటికే ప్రకటించిన సమ్మెపై తగిన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. మిగతా డిమాండ్ల గురించి మంత్రులతో మాట్లాడామని, వాటిని ముఖ్యమంత్రి ప్రకటిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న జాక్టో-జియో ప్రతినిధులు

నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల వినియోగం
రూ.12.50 లక్షల జరిమానా

ప్యారిస్, న్యూస్‌టుడే: నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించినందుకు రాష్ట్రవ్యాప్తంగా రూ.12.50 లక్షలు జరిమానా విధించినట్లు కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది. స్థానిక సంస్థల సాయంతో కాలుష్య నియంత్రణ బోర్డు రాష్ట్రవ్యాప్తంగా గతనెల చివరివారం నుంచి 9,248 దుకాణాల్లో తనిఖీలు చేపట్టింది. 15.56 టన్నుల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు స్వాధీనం చేసుకుని, రూ.12.50 లక్షలు జరిమానా విధించినట్లు తెలిపింది. నిబంధనలు ఉల్లంఘించినందుకు గత ఆరు నెలల్లో 13 పరిశ్రమలు మూసేసినట్లు పేర్కొంది.

దుకాణాల్లో తనిఖీ చేస్తున్న అధికారులు

విజయ్‌తో కూటమి ఏర్పాటు చేసే ఆలోచన లేదు

సుదర్శన నాచ్చియప్పన్

చెన్నై, న్యూస్‌టుడే: విజయ్ నేతృత్వంలోని టీవీకేతో రాజకీయ కూటమి ఏర్పాటు చేసే ఆలోచన లేదని ఏఐసీసీ సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి సుదర్శన నాచ్చియప్పన్ వెల్లడించారు. ఓ తమిళ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సమకాలీన రాజకీయాలకు సంబంధించిన పలు విషయాలపై ఆయన స్పందించారు.

ప్రశ్న: ఎక్కువ సీట్లు ఇవ్వకున్నా డీఎంకేను అధికారంలో భాగస్వామ్యం కోరుతారా?

జవాబు: అధికారంలో భాగస్వామ్యాన్ని కోరే సమయం ఇది కాదు. మత ప్రాతిపదికన వేర్పాటును కలిగించే భాజపాను తమిళనాడులోకి అడుగు పెట్టనివ్వకూడదన్నదే కాంగ్రెస్ లక్ష్యం. ఇలాంటి పరిస్థితుల్లో అధికారంలో భాగస్వామ్యం కోరడం తగదు.

ప్ర: భాజపాను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ తన ఉనికి కోల్పోతుందా?

జ: డీఎంకే అనే బలమైన మిత్రుడు లభించడంతో కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఫలితంగా కాంగ్రెస్ మరింత వేళ్లూనుకుందనేది వాస్తవం.

ప్ర: విజయ్‌ను ప్రవీణ్ చక్రవర్తి ఎందుకు కలిశారు?

జ: కాంగ్రెస్‌లోని సుమారు 35 విభాగాలు ఉండగా అందులో ఒకదానికి ప్రవీణ్ చక్రవర్తి బాధ్యులుగా ఉన్నారు. ఆయన రాహుల్‌గాంధీకి సన్నిహితుడు కాదు. ఆయన విజయ్‌ను స్నేహపూర్వకంగా కలిసినట్లు చెప్పారు. రాజకీయ కూటమి గురించి మాట్లాడటానికి వచ్చినట్లు చెప్పి ఉంటే ఆయనపై చర్యలు తీసుకుని ఉండేవారు.

ప్ర: 1996లో రజనీకాంత్ కారణంగా కాంగ్రెస్‌లో చీలికలు వచ్చినట్లు ప్రస్తుతం విజయ్ ద్వారా చీలికలు వస్తాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి కదా?

జ: అప్పట్లో డీఎంకే-టీఎంసీ కూటమి కోసం రజనీకాంత్ ఎక్కడా ప్రచారం చేయలేదు. ఆయన జయలలితను మాత్రమే వ్యతిరేకించారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన విజయ్ భాజపా రాజతంత్రంలో చిక్కుకున్నారు. డీఎంకే-కాంగ్రెస్ ఓటు బ్యాంకును దెబ్బతీయొచ్చనే ఉద్దేశంతో విజయ్‌కు పరోక్షంగా భాజపా మద్దతిస్తోంది.

ప్ర: విజయ్‌తో కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశం కాంగ్రెస్‌కు ఉందా?

జ: అలాంటి ఉద్దేశమేమీ లేదు. ఇన్నాళ్లు కలిసి ఉన్న డీఎంకేను విడిచిపెట్టి విజయ్ వెనక ఎలా వెళ్లగలం.

ప్ర: పి.చిదంబరం, శశిథరూర్ వంటి నేతలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న వ్యాఖ్యలను ఎవరూ ప్రశ్నించరా?

జ: ఇలాంటి వారిని ఉద్దేశించే 'కొందరు లక్ష్మణరేఖ దాటుతున్నారు' అంటూ రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. తమకు సమస్య వచ్చేటప్పుడే పి.చిదంబరం, శశిథరూర్ ఇలా మాట్లాడుతున్నారు. హద్దు దాటేటప్పుడు అధిష్ఠానం కచ్చితంగా చర్యలు చేపడుతుంది.

ప్ర: 25 ఎమ్మెల్యే సీట్లు, 9 ఎంపీ సీట్లుగా కుదిస్తే కామరాజర్ పాలన ఎలా ఏర్పాటు చేస్తారు?

జ: కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. దానికి ఓటు బ్యాంకును పెంచాలి. ఆ పనులే ప్రస్తుతం జరుగుతున్నాయి. 2029లో రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం. ఆ తర్వాత జరిగేది చూడండి.

(c) eenadu

7న రాధానగర్ సబ్‌వే ప్రారంభం

నిర్మాణం పూర్తయిన సబ్‌వే

వడపళని, వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై క్రోంపేట రైల్వే స్టేషను సమీపంలో రాధానగర్ సబ్‌వేను 7వ తేదీ ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రారంభించనున్నారు. 2011లో రూ.14.75 కోట్ల వ్యయంతో రాష్ట్ర హైవేస్ విభాగం, దక్షిణ రైల్వే సంయుక్తంగా పనులు ప్రారంభించాయి. పలు సమస్యలు అడ్డురావడంతో నిర్మాణంలో జాప్యం జరుగుతూ వచ్చింది. హైవేస్ విభాగం తమ వంతు పనులు పూర్తి చేసినా దక్షిణ రైల్వే నుంచి జరగాల్సిన పనులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. గతంలో సెప్టెంబరులోనే ప్రారంభించాలని ప్రణాళికలు చేశారు. కుదరలేదు. రైల్వే స్టేషనుకు వెళ్లడానికి వీలుగా మూడు మీటర్ల వెడల్పుతో పాదచారులకు ప్రత్యేక మార్గాన్ని కూడా నిర్మించారు. 7వ తేదీ సబ్‌వే అందుబాటులోకి రానుంది.

19న డీఎంకే డెల్టా జోన్ మహిళా విభాగ మహానాడు

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే డెల్టా జోన్ మహిళా విభాగ మహానాడు ఈ నెల 19న తంజావూర్ జిల్లా సెంగిపట్టిలో జరగనుంది. ఈ మేరకు పార్టీ విడుదల చేసిన ప్రకటనలో... డిసెంబరు 29న తిరుప్పూర్ జిల్లా పల్లడంలో 'వెల్లుం తమిళ్ పెణ్‌గళ్' పేరిట డీఎంకే పశ్చిమ జోన్ మహిళా విభాగం మహానాడు జరిగిన నేపథ్యంలో ఈ నెల 19న సాయంత్రం 4 గంటలకు తంజావూర్ జిల్లా సెంగిపట్టిలో పార్టీ డెల్టా జోన్ మహిళా విభాగ మహానాడు జరగనుందని పేర్కొంది. పార్టీ ఉప ప్రధానకార్యదర్శి, ఎంపీ కనిమొళి అధ్యక్షతన జరగనున్న మహానాడులో పార్టీ అధ్యక్షుడైన ముఖ్యమంత్రి స్టాలిన్ కీలకోపన్యాసం చేయనున్నారని, పార్టీ ప్రధానకార్యదర్శి దురైమురుగన్, కోశాధికారి టి.ఆర్.బాలు, ఉప ప్రధానకార్యదర్శులు ఐ.పెరియసామి, పొన్ముడి, తిరుచ్చి శివ, రాజా తదితరులు పాల్గొననున్నారని తెలిపింది.

కళాశాల చదువు.. ఒత్తిడితో గుండెలు బరువు

సగం మంది విద్యార్థుల్లో భయాందోళన ■ 'క్యూఎస్ ఐ గేజ్' సర్వేలో వెల్లడి

- న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్రంలోని కళాశాల విద్యార్థులపై జరిపిన సర్వేలో 54శాతం మంది వారి చదువుల గురించి ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ఇందుకు ప్రధాన కారణం విద్య అనేది ప్రస్ఫుటంగా కనిపించింది. దేశీయ సంస్థల కోసం స్వతంత్ర విద్యా రేటింగ్ వ్యవస్థ అయిన 'క్యూఎస్ ఐ గేజ్' ఇటీవల నిర్వహించిన ఆన్‌లైన్ సర్వేలో తమిళనాడులోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి 56,381 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సర్వేలో ఆరోగ్యం, విద్యాసంస్థల క్యాంపస్‌లలో భద్రతకు సంబంధించిన అంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. చదువు కారణంగా 15శాతం మంది తరచూ ఒత్తిడికి గురవుతున్నామని, 39 శాతం మంది కొన్నిసార్లు మాత్రమేనని చెప్పారు. 45 శాతం మంది విద్యాపరమైన ఒత్తిడి కారణమని, 29 శాతం మంది విశ్రాంతి లేకపోవడం కూడా ఒత్తిడికి కారణంగా వివరించారు. 15శాతం మంది వ్యక్తిగత లేదా కుటుంబ సమస్యలు, పదిశాతం మంది సహచరులు, అధ్యాపకులతో ఉండే సంబంధాలను కారణాలుగా తెలిపారు. కొందరు సానుకూల ఆలోచన, ఒత్తిడి నిర్వహణ కార్యక్రమాలు, అనుకూల వాతావరణం, కౌన్సెలింగు వంటి కార్యకలాపాలుండాలని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

నిర్ణయం తెలియజేసే వీలుండాలి



కొందరయితే బోధకులతో బహిరంగ చర్చలు, అభిప్రాయాల సేకరణ, సూచనలందించేందుకు బాక్సులు లేదా ఆన్‌లైన్‌లో ఫారాలు ఏర్పాటు చేస్తే నిర్ణయం తెలియజేయడానికి వీలుగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా నైపుణ్యాభివృద్ధి పెరిగేందుకు కార్యశాలలు, సంస్థల నుంచి ఇంటర్న్‌షిప్ లేదా ప్రాజెక్టు అవకాశాలు కూడా కావాలని ఆశిస్తున్నారు. విద్యార్థులు, బోధకులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల నుంచి వారి ఆలోచనలు, ఎంతవరకు సంతృప్తిగా ఉన్నారో అర్థం చేసుకోవడానికి ఈ సర్వే లక్ష్యంగా చేసుకున్నామని క్యూఎస్ ఐ గేజ్ మేనేజింగ్ డైరెక్టర్ రవిన్ నాయర్ పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో 4.23 లక్షల మంది విద్యార్థులు, 67,262 మంది పూర్వ విద్యార్థులు, 42,656 మంది అధ్యాపకులు, 11,423 మంది తల్లిదండ్రులతో కలిపి మొత్తం 5.44 లక్షల మంది పాల్గొన్నారు.

భద్రతపై ఆందోళన

కళాశాల, వర్సిటీలోని క్యాంపస్ భద్రతపై 29శాతం మంది విద్యార్థులు రద్దీ, గందరగోళంగా ఉంటే తమకు అసురక్షితంగా అనిపిస్తోందన్నారు. అనురక్షిత సౌకర్యాలు (23శాతం), పేలవమైన వెలుతురు, చీకటి (19శాతం), భద్రతా సిబ్బంది లేకపోవడం (17శాతం), బెదిరింపు వేధింపులు (11శాతం) ఉన్నాయని పేర్కొన్నారు. సర్వేలో 92శాతం మంది క్యాంపస్‌లో బెదిరింపులు లేదా ర్యాగింగ్ వంటివి ఎదురు కాలేదన్నారు. 44శాతం మంది తాము చదువుతున్న విద్యాసంస్థల ద్వారా భవిష్యత్తుకు మార్గదర్శకం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

సెంగోట్టైయన్‌తో టీవీకే శ్రేణుల వాగ్వాదం

సెంగోట్టైయన్‌ను చుట్టుముట్టిన కార్యకర్తలు

ప్యారిస్, న్యూస్‌టుడే: సెంగోట్టైయన్ కారును టీవీకే శ్రేణులు అడ్డుకోవడం కలకలం రేకెత్తించింది. రాష్ట్రవ్యాప్తంగా టీవీకే నిర్వాహకులను నియమిస్తున్నారు. కొద్దిరోజుల కిందట తూత్తుకుడి జిల్లా కార్యదర్శి పదవి దక్కలేదని అజిత అనే మహిళ టీవీకే అధ్యక్షుడు విజయ్ కారును ముట్టడించి ఆందోళన చేయడంతో పాటు ఆత్మహత్యకు యత్నించింది. ఈ నేపథ్యంలో తిరుప్పూర్ జిల్లా వెళ్లకోవిల్‌లో టీవీకే కార్యాలయ ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ఆ కార్యక్రమం కోసం పార్టీ నిర్వాహక కమిటీ చీఫ్ కో-ఆర్డినేటర్ సెంగోట్టైయన్ వెళుతుండగా కొందరు ఆయన కారును అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. అందరూ గోబిచెట్టిపాళయంలోని కార్యాలయానికి రావాలని, అక్కడ మాట్లాడుకుని పరిష్కరించుకుందామని సెంగోట్టైయన్ చెప్పడంతో వెళ్లిపోయారు.

అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో జోక్యం ఉండదు

టీనగర్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తమ పార్టీ జోక్యం చేసుకోదని భాజపా తమిళనాడు అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ పేర్కొన్నారు. ఓ.పన్నీర్‌సెల్వంలాంటి పార్టీ మాజీ నేతలను ఎడప్పాడి పళనిస్వామి తిరిగి అన్నాడీఎంకేలోకి చేర్చుకుంటారా అన్న విలేకరులకు ప్రశ్నకు గురువారం నయినార్ పైవిధంగా జవాబిచ్చారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేను ఓడించడమే లక్ష్యమని, అందుకు అన్ని వ్యతిరేక పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈనెల 4, 5 తేదీల్లో భాజపా సీనియర్ నేత అమిత్ షా తమిళనాడు విచ్చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆ సందర్భంగా పొత్తులపై పూర్తి స్పష్టత వస్తుందని ప్రకటించారు.

రెండ్రోజుల్లో పొంగల్ కానుక టోకెన్ల పంపిణీ

టోకెన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: పొంగల్ కానుక పొందడానికి రేషన్‌కార్డుదారులకు రెండు రోజులలో టోకెన్లు పంపిణీ చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఇందుకుగాను టోకెన్లను ముద్రించి అన్ని జిల్లాలకు పంపామని, కానుక కిట్లోని వస్తువులు మరో రెండు రోజులలో వస్తాయని చెప్పారు. ముందుగానే చీరలు, ధోవతులు రేషన్ దుకాణాలకు పంపినట్టు తెలిపారు. టోకెన్లపై దుకాణం పేరు, నంబరు, కార్డుదారుల పేర్లు, రేషన్ కార్డు నెంబరు, గ్రామం, వీధి, కానుక పొందే తేదీ, సమయం ముద్రించినట్టు చెప్పారు. వీటిని రేషన్ దుకాణాల సిబ్బంది ఇళ్ల వద్దకే వచ్చి అందజేస్తారని పేర్కొన్నారు.

4, 5 తేదీల్లో ఇళ్ల వద్దకే రేషన్ సరకులు

విల్లివాక్కం: తాయుమానవన్ పథకం కింద రాష్ట్రంలో 65ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దకే రేషన్ సరకులు తీసుకెళ్లి అందజేస్తున్నారు. ఈ క్రమంలో 4, 5 తేదీలలో చెన్నై అన్నానగర్, ఆలందూర్, పెరుంగుడి, షోళింగనల్లూర్, తేనాంపేట, అడయారు, తిరువొత్తియూర్, మణలి, మాధవరం, తండయారుపేట, రాయపురం, తిరువీకానగర్, అంబత్తూర్, కోడంబాక్కం, వలసరవాక్కం జోన్లలో 990 రేషన్ దుకాణాల సేల్స్‌మెన్‌లు సరకులను ఇళ్ల వద్దకే తీసుకెళ్లి అందజేయనున్నారు.

దిండుగల్‌లో పులుల గణన 5న ప్రారంభం

ప్యారిస్, న్యూస్‌టుడే: పులుల గణన 5వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని ఆసక్తి ఉన్న వాలంటీర్లు పాల్గొనవచ్చని అటవీశాఖ ప్రకటనలో తెలిపింది. నాలుగేళ్లకోసారి నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అటవీశాఖ సహకారంతో దేశవ్యాప్తంగా ఈ గణన చేపతుడుంది. తమిళనాడులో చేపట్టిన గణనలో 2018లో 264 ఉన్నట్లు అంచనా వేసిన నేపథ్యంలో 2022లో 306 పులులు ఉన్నట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా పులుల గణన జనవరి 5 నుంచి ఫిబ్రవరి 28 వరకు జరగనుంది. తమిళనాడులో సత్యమంగళం టైగర్ రిజర్వ్‌లో ఉన్న సత్యమంగళం, భవానిసాగర్, వీళాముండి, టీఎన్ పాళైయం, కడంబూర్ తదితర అటవీ ప్రాంతాల్లో గతనెల 29న గణన ప్రారంభమైంది. ఈ ప్రాంతాలు మినహా కళక్కాడు, ముండంతురై, ఆనైమలై, ముదుమలై, మేగమలై మొదలైన టైగర్ రిజర్వ్, పొల్లాచ్చి, ఉడుమలైపేట్టై, కోయంబత్తూర్, దిండుగల్, కొడైకానల్, తేని, మదురై, అంబాసముద్రం, తెన్‌కాశి, కన్నియాకుమరి, ఈరోడు అసనూరన్, ధర్మపురి, హోసూర్ తదితర ప్రాంతాల్లో గణన జరగనుంది. పులుల పాదముద్రలు తదితర వాటిని ఆధునిక నిఘా ద్వారా నమోదు చేస్తారు. ఆసక్తి ఉన్న వాలంటీర్లు అటవీశాఖ కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొంది.

చెన్నైలో ఆదియోగి రథయాత్ర

రథంలోని ఆదియోగి విగ్రహం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కోవై ఈశా యోగా కేంద్రంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని చెన్నై నగరంలో ఆదియోగి రథయాత్ర నిర్వహిస్తున్నట్లు దక్షిణ కైలాస సమాఖ్య సభ్యులు గోపాల్, బాలాజీ, పురుషోత్తమన్ తెలిపారు. శుక్రవారం వీరు చెన్నై ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కోవైలోని ఈశా యోగా కేంద్రంలో ఫిబ్రవరి 15న మహాశివరాత్రిని వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఆదియోగి దర్శనానికి కోవైకి రాలేని భక్తుల కోసం ఆదియోగి విగ్రహంతో ఆదియోగి రథయాత్ర చెన్నై క్రోంపేటలో శుక్రవారం ప్రారంభించామని పేర్కొన్నారు. యాత్ర మేడవాక్కం, వేళచ్చేరి, నంగనల్లూర్, ఓఎంఆర్, అడయార్, మైలాపూర్, తిరువల్లిక్కేణి, పురసైవాక్కం, పెరంబూర్, తండయార్‌పేట, మణలి, పురసైవాక్కం, అంబత్తూర్, వలసరవాక్కం, ఆవడిలో ఈనెల 8వ తేదీ వరకు జరుగుతుందని వెల్లడించారు.

పొంగల్ కానుకలో రూ.5 వేల నగదివ్వాలి

సైదాపేట, న్యూస్‌టుడే: పొంగల్ కానుకలో రూ.5 వేల నగదు కూడా ఇవ్వాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... పొంగల్ కానుక పంపిణీకి రూ.248 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిందని చెప్పారు. వస్తువుల కిట్లతో పాటు నగదు కూడా ఇస్తారని ప్రజలు, పసుపు, బెల్లం కొనుగోలు చేస్తారని రైతులు ఎదురు చూస్తున్నారని అన్నారు. అయితే ప్రభుత్వం తక్కువ నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. కానుకలో ఏటా ఇచ్చే చెరకు, పచ్చి బియ్యం, చక్కెర కూడా ఇంకా కొనుగోలు చేయలేదని తెలిపారు. ఈసారైనా నాణ్యమైన వస్తువులు అందజేయాలని డిమాండ్ చేశారు.

రాతి శాసనాల డిజిటలైజేషన్

వడపళని, న్యూస్‌టుడే: పురావస్తు సర్వే శాఖ, డైరెక్టర్ ఆఫ్ ఎపిగ్రఫీ మైసూరులో భద్రపరచిన అన్ని రాతి శాసనాల డిజిటలైజేషన్ పనులను ప్రారంభించింది. ఇందుకోసం డిజిటలైజ్డ్ రాతి శాసనాలను అప్‌లోడ్ చేయడం, భారత్ షేర్డ్ రిపోసిటరీ ఆఫ్ ఇన్‌స్క్రిప్షన్స్(భారత్ ఎస్‌హెచ్ ఆర్ఐ) ప్రాజెక్టు కింద వాటిని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచింది. పండితులు, ఇతరులు 1:1 నిష్పత్తిలో అధిక నాణ్యతతో కూడిన, స్కాన్ చేసిన రాతి శాసనాలను చేసుకోవచ్చని ఏఎస్ఐ ఎపిగ్రఫీ డైరెక్టర్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న అన్ని డిజిటలైజ్డ్ రాతి శాసనాలు, ట్రాన్స్‌క్రిప్షన్‌లు, మెటాడేటాను ఉపయోగించుకోవచ్చని ప్రకటన తెలిపింది.

ఘనంగా లయన్స్ క్లబ్ వార్షికోత్సవం

మురళికి అవార్డు అందజేస్తున్న క్లబ్ గవర్నర్ బోస్

వడపళని, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ మద్రాస్ ఫోర్ట్ సెయింట్ జార్జి 45వ వార్షికోత్సవం గురువారం రాత్రి టీనగర్‌లో ఘనంగా జరిగింది. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎస్.బోస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏడాదిలో క్లబ్ చేసిన కార్యక్రమాల గురించి కార్యదర్శి హేమల్ ఆర్.జోషి చదివి వినిపించారు. మాజీ అధ్యక్షుడు ఆర్.మురళిని 'లయన్స్ మైల్‌స్టోన్ చెవ్‌రాన్ అవార్డు'తో బోస్ సత్కరించారు. ఈ సందర్భంగా లయన్, మొదటి వైస్ గవర్నర్ రాజేష్ ఎం.జోషి సావనీరును విడుదల చేసి బోస్‌కు అందజేశారు.

బాలుడి మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: ఈపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: నామక్కల్‌లో మురుగునీటి కాలువ కోసం తవ్విన గుంతలో పడి బాలుడు రోహిత్ మృతిచెందిన ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఇందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆరోపించారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... కమీషన్లు వసూలు చేయడం, టెండర్ల అవినీతిపై ఉన్న దృష్టి పనులు సురక్షితంగా చేయడంపై లేదని మండిపడ్డారు. బాలుడి తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మురుగునీటి కాలువలు తదితర పనులు చేసేటప్పుడు భద్రతా నిబంధనలు పాటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తంజావూరు తమిళ వర్సిటీ వెబ్‌సైట్‌లో వర్సిటీని స్థాపించిన ఎంజీఆర్ పేరు తొలగించడం సరికాదన్నారు. దీన్నిబట్టి ఎంజీఆర్ అంటే డీఎంకేకు ద్వేషం ఇంకా తగ్గలేదని తెలుస్తోందన్నారు.

అరుణాచలేశ్వరుని దర్శించుకున్న ఇళయరాజా

ఆలయ ప్రాంగణంలో ఇళయరాజా

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయానికి ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఇళయరాజా శుక్రవారం విచ్చేశారు. ఆయనకు వేద పండితులు స్వాగతం పలికి స్వామి, అమ్మ వారి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం నుంచి బయటకు వచ్చిన ఇళయరాజాను అభిమానులు చుట్టుముట్టారు. వారితో మాట్లాడిన ఇళయరాజా.. చాలా రోజుల తర్వాత త్వరలో తన కచేరి జరగనుందని, ఆదరించాలని కోరారు.

నిత్య నూతనం.. నిత్యశ్రీ గానం

గానం చేస్తున్న నిత్యశ్రీ మహదేవన్

సైదాపేట, న్యూస్‌టుడే: ప్రముఖ సంగీత విద్వాంసురాలు డాక్టర్ నిత్యశ్రీ మహదేవన్ గాన విన్యాసం నిత్య నూతనంగా ఉందని కళాభిమానులు కొనియాడారు. శ్రీ పార్థసారథి స్వామి సభ 125 వార్షిక సంగీత ఉత్సవాలు డిసెంబరు 16 నుంచి చెన్నై మైలాపూర్‌లోని విద్యా భారతి హాలులో వైభవంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గురువారం రాత్రి నిత్యశ్రీ గాత్ర కచేరి ఏర్పాటైంది. సుప్రసిద్ధ వాగ్గేయకారుల కృతులను శ్రావ్యమైన గానంతో పాడి సంగీత అభిమానులను అలరించారు. వయోలిన్‌పై బి.వి.రాఘవేంద్రరావు, మృదంగంపై ఐ.శివకుమార్, ఘటంపై సుకన్య రామగోపాల్ వాద్య సహకారం అందించారు.

పంచరత్న కృతుల బృందగానం

సైదాపేట: ఆళ్వారుపేటలోని నారద గాన సభ హాలులో త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవం శుక్రవారం ఉదయం జరిగింది. దాదాపు 150 మంది కళాకారులు త్యాగరాజస్వామి రచించిన ఘనరాగ పంచరత్న కృతులను భక్తిశ్రద్ధలతో బృందగానం చేసి త్యాగరాజస్వామికి సంగీత నిరాజనం అందించారు. ముఖ్య అతిథిగా కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సర్వస్వతి పాల్గొని కళాకారులను అభినందించి ఆశీర్వదించారు.

ఊటీలో ఆకట్టుకుంటున్న కాక్టస్ పుష్పాలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా ఊటీ బొటానికల్ గార్డెన్‌లో మంచులో కూడా వికసించే కాక్టస్ పుష్పాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. గార్డెన్‌లో రకరకాల పూల మొక్కలు శీతాకాలంలో పుష్పించవు. అయితే పశ్చిమ బెంగాల్, సిక్కిం నుంచి తెచ్చిన అంతరించిపోయే దశలో ఉన్న సింపిడియం ఆర్కిడ్, మంచులో కూడా పుష్పించే కాక్టస్ మొక్కలు మాత్రం చలికాలంలోనూ పూలు పూస్తాయి.

రైలులో ఉత్తరాది యువకుడిపై దాడి వీడియో

22 'ఎక్స్' ఖాతాలను బ్లాక్ చేయాలని లేఖ

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తిరుత్తణిలో రైలులో ఉత్తరాది యువకుడిపై జరిగిన దాడికి సంబంధించిన వీడియోలను పోస్ట్ చేసిన కంపెనీకి చెందిన 22 'ఎక్స్' ఖాతాలను బ్లాక్ చేయాలని తమిళనాడు సైబర్ క్రైం వింగ్ కేంద్రానికి లేఖ రాసింది. తిరుత్తణిలో రైలులో ప్రయాణిస్తున్న ఒడిశాకు చెందిన ఓ యువకుడిపై నలుగురు బాలురు కత్తితో దాడి చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కలకలం రేగింది. ఇటువంటి వీడియోలు యువతరాన్ని హింసాత్మక చర్యలకు పాల్పడటానికి ప్రేరేపిస్తాయని, ప్రజా అశాంతికి దారితీస్తాయని సైబర్ క్రైం బ్రాంచ్ డీజీపీ సందీప్ మిట్టల్ రాసిన లేఖలో పేర్కొన్నారు.

3,967 ఆలయాలకు కుంభాభిషేకం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పాలనలో 3,967 ఆలయాలకు కుంభాభిషేకం నిర్వహించినట్లు దేవాదాయశాఖ మంత్రి శేఖర్ బాబు తెలిపారు. కన్నియాకుమరి జిల్లా సుశీంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కన్నియాకుమరి జిల్లాలో 300కుపైగా ఆలయాల్లో జీర్ణోద్ధరణ పనులు జరిగాయన్నారు. 127 ఆలయాల్లో కుంభాభిషేకం జరిపినట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా డీఎంకే పాలనలోనే కుంభాభిషేకాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా 12 ఆలయాలకు చెందిన 20 రథాలను నిలిపేందుకు రూ.1.85కోట్ల వ్యయంతో షెడ్లను నిర్మించామన్నారు. ఆరు ఆలయాలకు చెందిన 8 కొలనులను రూ.2.19కోట్ల వ్యయంతో పునరుద్ధరించామన్నారు. సుశీంద్రం ఆలయంలోని కొలను పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

పుదుచ్చేరి జాలర్లు 11 మంది అరెస్టు

చెన్నై, న్యూస్‌టుడే: తమ సముద్ర జలాల్లోకి అక్రమంగా ప్రవేశించి చేపలు పట్టారన్న అభియోగంపై పుదుచ్చేరికి చెందిన 11 మంది జాలర్లను శ్రీలంక నావికా దళం అరెస్టు చేసింది. పుదుచ్చేరి కేంద్ర పాలితంలోని కారైకాల్‌కు చెందిన 11 మంది జాలర్లు కారైకాల్ ఫిషింగ్ హార్బరు నుంచి చేపలు పట్టేందుకు సముద్రంలోకి వెళ్లారు. శ్రీలంకలోని జాఫ్నాకు సమీపాన సముద్రంలో శుక్రవారం ఉదయం చేపలు పడుతున్న వారిని శ్రీలంక నావికాదళం అరెస్టు చేసి వారి బోటునూ స్వాధీనం చేసుకుంది. దర్యాప్తు తర్వాత వారిని జాఫ్నా మత్స్య శాఖ అధికారులకు అప్పగించినట్లు శ్రీలంక నావికా దళం తెలిపింది.

ఈపీఎస్ ముఖ్యమంత్రి కావాలని పూజలు

పళనిసామికి వెండి వేల్ అందిస్తున్న జయచంద్రన్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం కన్నిగైప్పేర్‌లోని జేఎన్ఎన్ ఇంజినీరింగ్ కళాశాల అధినేత జయచంద్రన్ అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని శుక్రవారం చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని ఆయన నివాసంలో కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వెండి వేల్‌ను బహూకరించారు. అనంతరం ఆయన పొన్నేరి సమీప ఆండార్‌కుప్పంలోని ప్రసిద్ధ బాలసుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి చేరుకుని రానున్న శాసనసభ ఎన్నికల్లో ఎడప్పాడి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జయచంద్రన్ తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఇటీవల దరఖాస్తు చేయడం గమనార్హం.

కొందరి స్వార్థంతో బలహీనమవుతున్న కాంగ్రెస్

కరూర్ ఎంపీ జ్యోతిమణి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కొందరి స్వార్థం కారణంగా కాంగ్రెస్ క్రమేణా బలహీనపడుతోందని కరూర్ ఎంపీ జ్యోతిమణి తన 'ఎక్స్' పేజీలో పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్ ఏజెంట్ల జాబితాను ఎన్నికల కమిషనర్‌కు అందజేయకుండా అడ్డుకోవాలని ఏ పార్టీ అనుకోదని, టీఎన్‌సీసీలో అదే జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. విధానపరమైన వైఖరులు, రాజకీయ కార్యకలాపాలను చులకన చేసే ప్రయత్నాలు బాధాకరమన్నారు. అధికారంలో లేకున్నా ప్రతి ఊరిలో కాంగ్రెస్ జెండాలను గర్వంగా మోస్తున్న కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయకూడదన్నారు. మతోన్మాద, వేర్పాటువాద కుట్రలకు లొంగకుండా సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, రాష్ట్ర హక్కుల కోసం పోరాడాలన్న రాష్ట్ర ప్రజల మనోభావాలను గుర్తించాలన్నారు. టీఎన్‌సీసీలో నియంత్రణ లేకుండా కొనసాగుతున్న పార్టీ అంతర్గత సమస్యలు తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. సైద్ధాంతిక రాజకీయాలను సీరియస్‌గా తీసుకోకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా కూడికలు, తీసివేతలు మాత్రమే చేస్తున్న కొందరి స్వార్థపరుల కారణంగా పార్టీ పతనం వైపు మెల్లగా పయనిస్తోందని పేర్కొన్నారు. దీన్ని ఆపాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, నిజమైన పార్టీ కార్యకర్తలు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

ట్వీట్ ఆశ్చర్యం కలిగిస్తోంది: సెల్వ పెరుంతగై

చెన్నై: కరూర్ కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణి తన 'ఎక్స్' పేజీలో చేసిన ట్వీట్ ఆశ్చర్యం కలిగిస్తోందని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై తెలిపారు. చెన్నైలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో ఎంపీ జ్యోతిమణి ట్వీట్‌ను చూసి దిగ్భ్రాంతి, ఆవేదన చెందినట్లు తెలిపారు. కరూర్ ఎన్నికల ఫారం, ఏజెంట్ నియామకం వంటివాటిలో సమస్య ఉండటం వాస్తవమేనని పేర్కొన్నారు. అధిష్ఠానం నుంచి ఇంకా సమాధానం రాని నేపథ్యంలో ఆమె చేసిన ట్వీట్ ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని తెలిపారు. ఆమె ఫిర్యాదు గురించి ముందే అధిష్ఠానానికి తెలిపినట్లు పేర్కొన్నారు.

'పరాశక్తి' విడుదలకు స్టే విధించలేం: హైకోర్టు

చెన్నై, న్యూస్‌టుడే: శివకార్తికేయన్ నటించిన 'పరాశక్తి' విడుదలకు స్టే విధించడానికి మద్రాసు హైకోర్టు నిరాకరించింది. డాన్ పిక్చర్స్ పతాకంపై సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్, రవి మోహన్, అథర్వ తదితరులు ముఖ్య తారగణంగా రూపొందిన 'పరాశక్తి' ఈనెల 10న విడుదల కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. తన కథను తస్కరించి నిర్మించినట్లు, విడుదలకు స్టే విధించాలని కో-డైరెక్టరు రాజేంద్రన్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అందులో... 1965లో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం నేపథ్యంతో 'సెమ్మొళి' పేరిట రాసిన కథను 2010వ ఏడాది దక్షిణభారత సినీ రచయితల సంఘంలో నమోదు చేశానని, ప్రస్తుతం దానినే 'పరాశక్తి' పేరిట నిర్మించారని తెలిపారు. ఆ పిటిషన్ శుక్రవారం న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి సమక్షంలో మళ్లీ విచారణకు వచ్చింది. పిటిషన్‌దారుని తరఫున హాజరైన న్యాయవాది.. తాము సినిమా విడుదలకు స్టే కోరడంలేదని, సినిమాపై హక్కును కోరుతున్నామన్నారు. డాన్ పిక్చర్స్ నిర్మాణ సంస్థ తరఫున హాజరైన న్యాయవాది... 15ఏళ్ల కిందటి కథను తస్కరించినట్లు చెప్పడం ఆమోదయోగ్యం కాదన్నారు. చారిత్రక కథను ఎవరైనా సినిమాగా తీయొచ్చని, అందరికీ తెలిసిన ఒక చరిత్రను తస్కరించి సినిమాగా తీయాల్సిన అవసరంలేదని తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. 'పరాశక్తి' విడుదలను దేని ఆధారంగా స్టే విధించగలమని ప్రశ్నించారు. కథ పిటిషన్‌దారునిదిగా చెప్పే ఆధారం ఉందా అని ప్రశ్నించారు. హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని నేపథ్యంగా చేసుకుని కథ రాసినంత మాత్రాన దానికి కాపీ రైట్ కోరలేరని తెలిపారు. హిందీ వ్యతిరేక ఉద్యమం సమయంలో విద్యార్థి నాయకుడిగా ఉన్న రామసామిని కలిసి ఆయన అనుభవాలను చిత్ర నిర్మాణ సంస్థ సేకరించిందని, చిత్రానికి స్టే విధించలేమని పేర్కొంది. తదుపరి విచారణ 28కి వాయిదా వేసింది.

కంటిచూపు కోల్పోయిన విద్యార్థినికి నష్టపరిహారం

మదురై ధర్మాసనం

చెన్నై, న్యూస్‌టుడే: ప్రయోగశాలలో రసాయనం పడి కంటిచూపు దెబ్బతిన్న విద్యార్థినికి నష్టపరిహారం అందించాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఆదేశించింది. తంజావూర్ జిల్లాకు చెందిన ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌లో.. ఓ ప్రభుత్వ పాఠశాలలో ప్లస్-1 చదివిన తన కుమార్తె 2024 ఫిబ్రవరి 9న ప్రయోగశాలలో ఉన్నప్పుడు పాఠశాల యంత్రాంగం అశ్రద్ధ కారణంగా సోడియం హైడ్రాక్సైడ్ పడి కంటిచూపు దెబ్బతిందని తెలిపింది. వైద్య ఖర్చుల కింద రూ.10 లక్షలు అందించాలంటూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, సంచాలకులు, కలెక్టరు, జిల్లా ముఖ్య విద్యాధికారిని ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ జి.ఆర్.స్వామినాథన్ తన ఉత్తర్వుల్లో... మునుపు రూ.50వేలు కారుణ్య మొత్తాన్ని అందించినట్లు ప్రభుత్వం పేర్కొందన్నారు. విద్యార్థినికి ఓ కంటికి ఆస్పత్రిలో చికిత్స అందించి చూపు పూర్తిగా రావడంతో పిటిషన్‌దారునికి పరిహారంగా రూ.1.25లక్షలు అందించాలని, ఇప్పటికే అందించిన కారుణ్య మొత్తాన్ని అందులో మినహాయించాలని ఆదేశించారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహనకు చర్యలు

ఏజెంట్లుగా 15వేల మంది ఆటో డ్రైవర్లు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు 15వేల మంది ఆటో డ్రైవర్లను ఏజెంట్లుగా నియమించారు. దీని గురించి రాష్ట్ర సైబర్ నేర విభాగ డీజీపీ సందీప్ మిట్టల్ మాట్లాడుతూ... సైబర్ నేరాలపై ఫిర్యాదులకు 1930 నంబరును సంప్రదించాలని, ఈ నంబర్ అందరికీ తెలిసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 30 రకాల నేరాల గురించి ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా కథ రూపంలో పుస్తకాన్ని ప్రచురించామని పేర్కొన్నారు. సినిమా థియేటర్లు, రేడియో ద్వారా డిజిటల్ అరెస్ట్ గురించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. 1930 నంబర్‌పై సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడానికి రాష్ట్రవ్యాప్తంగా 15వేల మంది ఆటో డ్రైవర్లను ఏజెంట్లుగా నియమించినట్లు తెలిపారు. వారికి శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. వారి ఆటోలపై 1930 నంబర్ స్టిక్కర్ అంటిస్తామని వెల్లడించారు.

తీరానికి కొట్టుకొస్తున్న బ్లూ డ్రాగన్లు

ప్యారిస్, న్యూస్‌టుడే: బ్లూ డ్రాగన్‌లు తీరానికి కొట్టుకొస్తుండటంతో చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తున్నారు. చెన్నై కాశిమేడు బీచ్‌లో ప్రమాదకరమైన బ్లూ డ్రాగన్లు తీరానికి కొట్టుకొస్తున్నాయి. అవి కరిస్తే నొప్పితో పాటు వాపు, వికారం, అలెర్జీలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినా వాటిని చూసేందుకు పెద్ద సంఖ్యలో జనాలు వస్తున్నారు.

తిరువణ్ణామలైకి ప్రత్యేక రైలు

వడపళని, న్యూస్‌టుడే: పౌర్ణమి గిరివలాన్ని పురస్కరించుకుని విళుపురం - తిరువణ్ణామలై - విళుపురం అన్‌రిజర్వ్‌డ్ ప్రత్యేక రైలును నడుపుతున్నట్టు దక్షిణ రైల్వే శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. * 06130 విళుపురంలో 3వ తేదీ 10.10కి బయలుదేరి తిరువణ్ణామలై అదే రోజు 11.45కి చేరుతుంది. * 06129 తిరువణ్ణామలైలో 3న 12.40కి బయలుదేరి అదే రోజు 14.15కి విళుపురం వెళ్తుంది. వెంకటేశపురం, మాంబలపట్టు, అయందూర్, తిరుకోయిలూర్, అడిచ్చానూర్, అందంపల్లం, తండరాయ్ స్టేషన్లలో ఆగుతుంది.

మెట్రో రైళ్లలో 46.73 కోట్ల మంది ప్రయాణం

వడపళని, న్యూస్‌టుడే: చెన్నైలోని మెట్రో రైళ్లలో 2015 జూన్ 29వ తేదీ నుంచి 2025 డిసెంబరు 31వ తేదీ వరకు 46,73,41,480 మంది ప్రయాణించారు. 2025లో 11.19 కోట్ల మంది ప్రయాణించినట్లు చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఎన్‌సీఎంసీ కార్డు, డిజిటల్, క్యూఆర్ కోడ్, ఇతర యాప్‌ల ద్వారా టికెట్లు పొందేవారికి 20శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపింది.

4న 'శ్రీ ఆంధ్ర కళా స్రవంతి' సంక్రాంతి సంబరాలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: 'శ్రీ ఆంధ్ర కళా స్రవంతి' తెలుగు కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ ఆదివారం చెన్నైలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగనున్నాయి. కొరట్టూర్ అగ్రహారం అన్నై అవెన్యూ రామాలయం వీధిలో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు నిర్వహించే వేడుకల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ముగ్గుల పోటీలు, కోలాటం, గంగిరెద్దు, వంటల పోటీలు జరుగుతాయి. 7 ఏళ్లలోపు చిన్నారులకు బోగిపళ్లు పోస్తారు. స్రవంతి వ్యవస్థాపక అధ్యక్షురాలు విజయలక్ష్మి ఉప్పులూరి నేతృత్వం వహిస్తారు.

EENADU Classifieds
JOBS
ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

కనువిందుగా నాట్యోత్సవాలు


భరతనాట్య ప్రదర్శన తిలకిస్తున్న పర్యాటకులు

మామల్లపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా మామల్లపురంలో పర్యాటకులను ఆకట్టుకునే విధంగా గతనెల 20వ తేదీ సీషోర్ టెంపుల్ సమీపంలో రాష్ట్ర పర్యాటకశాఖ తరఫున నాట్యోత్సవాలు ప్రారంభమయ్యాయి. 20వ తేదీ వరకు జరుగుతాయి. ప్రతిరోజు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ప్రాచుర్యం పొందిన కళలతో మిళితమైన సాంస్కృతిక కార్యక్రమాలు, కరగాట్టం, కీలుగుర్రాల ఆట, భరతనాట్యం, కథక్, ఇతర నృత్య ప్రదర్శనలు సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం చెన్నైకు చెందిన సాయికృప ప్రసన్న బృందం భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం) రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైలును ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

క్రైమ్ థ్రిల్లర్‌గా సుబ్రమణి

ఓ సన్నివేశంలో మిష్కిన్

చెన్నై, న్యూస్‌టుడే: ఆర్.కె.విన్సెంట్ సెల్వ దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'సుబ్రమణి'. ఇందులో దర్శకుడు మిష్కిన్, నట్టి ప్రధానపాత్రల్లో, తెలుగు బిగ్‌బాస్ ఫేమ్ దివ్య నాయికగా నటిస్తున్నారు. చెన్నై ఎక్స్‌ప్రెస్ ఫేమ్ జస్సూర్, లొళ్లుసభ స్వామినాథన్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తుండగా దర్శకుడు మిష్కిన్ ఓ కీలకమైన పాత్రలో నటిస్తున్నారు. 'యూత్', 'జిల్లా' తదితర చిత్రాలకు విన్సెంట్ సెల్వ వద్ద సహాయ దర్శకుడిగా మిష్కిన్ పనిచేయడం గమనార్హం. దీని గురించి దర్శకుడు మాట్లాడుతూ... సెట్‌లో మిష్కిన్ నటుడిగా ఉత్తమ ప్రతిభను కనబరచడంతో పాటు మళ్లీ తనకు సహాయ దర్శకుడిగానే మారారన్నారు. కొన్ని సన్నివేశాలకు ఆయనే చిత్రీకరించారని తెలిపారు. కథ, స్క్రీన్‌ప్లేను విన్సెంట్ సెల్వ అందించారు.

విక్రమన్ సినిమా చిత్రీకరణ పూర్తి

సంబరాల్లో చిత్రబృందం

చెన్నై: బిగ్‌బాస్ ఫేమ్ విక్రమన్ కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రానికి గోల్డెన్ గేట్ స్టూడియోస్ పతాకంపై ప్రీతి కరికాలన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో సస్ట్రిత నాయిక. జాన్సన్, దివాకర్ తదితరులు ఇతర తారాగణం. సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీని గురించి నిర్మాత తిలకవతి కరికాలన్ మాట్లాడుతూ... చిత్రాన్ని విడుదల చేయడం కోసం సరైన సమయాన్ని ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ప్రేక్షకుల వద్దకు చిత్రాన్ని సక్రమంగా చేర్చడానికి మార్కెటింగ్, ప్రమోషన్ పనులను ప్రణాళిక మేరకు చేపడుతున్నామని పేర్కొన్నారు. చిత్రం టైటిల్, టీజర్, ట్రైలర్, ఆడియో ఆవిష్కరణ, విడుదల గురించి త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

లక్ష్మీకాంతన్ కొలై వళక్కు ఫస్ట్‌లుక్ విడుదల

చెన్నై: దయాకర్ పద్మనాభన్ దర్శకత్వంలో వెట్రి, పాత్రికేయుడు రంగరాజన్ పాండే, లిసి ఆంటోని, శరవణన్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'లక్ష్మీకాంతన్ కొలై వళక్కు'. పెరియారిస్ట్ సుబ.వీరపాండియన్ ఓ ముఖ్యపాత్రలో నటిస్తోంది. చెన్నై, దాని పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టరును దర్శకుడు వెట్రిమారన్ విడుదల చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

ద్రౌపతి-2లో మెయిన్ విలన్‌గా చిరాగ్ జాని

చెన్నై: మోహన్ జి దర్శకత్వంలో రిచర్డ్ రిషి ప్రధానపాత్రలో రూపొందుతున్న చారిత్రక నేపథ్యం కలిగిన చిత్రం 'ద్రౌపతి-2'. చిత్రంలో ముగ్గురు ప్రతినాయకుల పాత్రలు ఉండగా ప్రధాన ప్రతినాయకుడిగా చిరాగ్ జాని నటిస్తున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టరును చిత్రబృందం విడుదల చేసింది. పాత్ర కోసం శరీర దృఢత్వం, తెలివిని తన నటనలో ప్రదర్శించే నటుడి కోసం అన్వేషించి చిరాగ్ జానిని ఎంపిక చేశామని దర్శకుడు వెల్లడించారు. ఆయన నటన చిత్రానికి బలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నకిలీ పత్రాలతో రూ.800కోట్ల ఆస్తుల అపహరణ

అన్నాడీఎంకే నేత సహా 12మందిపై కేసు నమోదు

అన్నాడీఎంకే నేత సెంథిల్‌కుమార్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: భర్త స్నేహితుల్లా నటించి నకిలీపత్రాల ద్వారా వృద్ధురాలి వద్ద రూ.కోట్ల విలువైన ఆస్తులు అపహరించిన అన్నాడీఎంకే నేత సహా పలువురిపై తమిళనాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. సింగపూర్‌కు చెందిన షేక్ సిరాజుద్దీన్‌కు తంజావూర్, నంజికోట్టై రోడ్, సిరాజ్‌పూర్‌నగర్, చెంగిపట్టిలో తోటలు సహా కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు ఉన్నాయి. 2015లో షేక్ సిరాజుద్దీన్ చనిపోయాడు. ఆయన భార్య ముహ్మదా బేగం(72) అనే వృద్ధురాలికి తంజావూర్‌కు చెందిన శ్రీవిద్య సుమతి అనే మహిళ పరిచయమైంది. ఆస్తులను తాను కాపాడుతానని ముహ్మదా బేగాన్ని చెప్పడంతో నమ్మిన ఆమె ఆ బాధ్యత అప్పగించారు. అనంతరం శ్రీవిద్య సుమతి.. షేక్ సిరాజుద్దీన్ సన్నిహిత స్నేహితులను చెప్పి తంజావూర్‌కు చెందిన అన్నాడీఎంకే సెంట్రల్ జిల్లా నిర్వాహకుడు, జయలిత కేబుల్ సెంథిల్‌కుమార్ తదితర కొందరిని తీసుకొచ్చి ముహమ్మదా బేగం వద్ద 2017 నుంచి 2022 వరకు నకిలీ పవర్ ఆఫ్ అటార్నీలు, సేల్ డీడ్‌లు సహా పత్రాలను తయారుచేసి వాటిపై సంతకాలు పొందారు. పలుచోట్ల ఉన్న ఆస్తులను బహుమతిగా ఇచ్చినట్లు నకిలీపత్రాలు తయారుచేసి వాటిని అపహరించారు. మూడు బ్యాంకుల్లో ముహమ్మదా బేగం పేరుతో ఖాతాలు తెరిచి డబ్బు లావాదేవీలు చేశారు. సమాచారం అందుకున్న ముహ్మదా బేగం సెంథిల్‌కుమార్ తదితరుల వద్ద ఆస్తి వివరాలు అడిగింది. వాళ్లు సరైన సమాధానరం ఇవ్వకుండా ఆమెను చంపేస్తామని బెదిరించారు. వృద్ధాప్యం కారణంగా ఏమీ చేయలేక ఆమె మౌనంగా ఉండిపోయింది. అనంతరం తన కుటుంబసభ్యులను పిలిచి నకిలీ పత్రాల ద్వారా రూ.800కోట్ల విలువైన ఆస్తులను అపహరించినట్లు కేబుల్ సెంథిల్‌కుమార్, ప్రకాశ్, రేవతి, భాస్కరన్, నాగరాజన్, జాని, శ్రీవిద్య సుమతి, చెల్లప్పన్, మణికంఠన్, ఆదిత్య, కవిత, సుజాత అనే 12మందిపై తంజావూర్ నేరవిభాగ పోలీసులకు ఫిర్యాదు అందించారు. సెంథిల్‌కుమార్ సహా 12మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరువణ్ణామలై నటరాజస్వామి సన్నిధిలో నేడు ఆరుద్ర దర్శనం

రాజ గోపురం ఎదుట భక్తుల రద్దీ

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయంలో ఆరుద్ర ఉత్సవాలు గత తొమ్మిది రోజులుగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు గురువారం రాత్రి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులను దర్శనానికి అనుమతించారు. శనివారం అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో ఆరుద్ర దర్శనం ఉంటుంది. ఆ సమయంలో నటరాజస్వామికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహిస్తారు. అప్పుడ కార్తిక దీపోత్సవాల సమయంలో అరుణగిరిపై వెలిగించిన మహాదీపం లోహపాత్ర నుంచి సేకరించిన కాటుకను స్వామివారి నుదుటిన పెట్టి దీపారాధన చేస్తారు. తరువాత కాటుకను భక్తులకు పంపిణీ చేస్తారు.

గిరి ప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు

తిరువణ్ణామలై: పున్నమి సందర్భంగా శుక్రవారం వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణకు తరలివచ్చారు. నాలుగు గంటలపాటు క్యూలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. గిరి ప్రదక్షిణ మార్గం భక్తులతో కిక్కిరిసింది.

అరంగనాథర్ ఆలయంలో మార్గళి పూజలు

స్వామి, అమ్మవార్లకు దీపారాధన చేస్తున్న అర్చకులు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా దేవదానంలోని ఉత్తర శ్రీరంగంగా పిలువబడే శ్రీరంగనాయకి సమేత అరంగనాథర్ ఆలయంలో మార్గళి ఉత్సవాలు వారం రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి దేవేరులు వివిధ వాహనాల్లో మాడ వీధుల్లో ఊరేగుతున్నారు. శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీ సాయిబాబా మందిరంలో..

ఊత్తుకోట: తిరువళ్లూర్ జిల్లా ఊత్తుకోట రెడ్డి వీధిలోని సాయిబాబా మందిరంలో మార్గళి మాస శుక్రవారం సందర్భంగా సాయిబాబాకు క్షీరాభిషేకం, గణపతి హోమం, హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

విళుప్పురం జిల్లాలో 55 మందిపై గూండా చట్టం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుప్పురం జిల్లాలో గతేడాది 12,887 కేసులు నమోదు కాగా అందులో 55 మందిని గూండా చట్టం కింద అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరవణన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతేడాది జిల్లాలో మొత్తం 12,887 కేసులు నమోదుకాగా అందులో 10,226 కేసుల దర్యాప్తు ముగించామని పేర్కొన్నారు. 32 హత్యలు జరగ్గా 68 మంది నిందితులను అరెస్టు చేశామని, అందులో 15 కేసుల్లో 42మంది నిందితులకు కోర్టు శిక్ష విధించిందని తెలిపారు. 489 చోరీ కేసులతో సంబంధమున్న 339 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.2.20 కోట్ల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించామని చెప్పారు. గంజాయి వేటలో భాగంగా 105 కేసుల్లో 250మందిని అరెస్టు చేసి రూ.24.20 లక్షల విలువైన 242 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, సారా, గంజాయి విక్రయాలు చేస్తున్న 55 మందిని గూండా చట్టం కింద అరెస్టు చేశామని తెలిపారు. పోక్సో చట్టం కింద 269 మందిని అరెస్టు చేశామని, అందులో 23 మందికి కోర్టు శిక్ష విధించిందని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి

ప్యారిస్, న్యూస్‌టుడే: సేలం జిల్లా మిన్నంది గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం కొందరు కారులో బయల్దేరారు. మార్గమధ్యంలో కారు అదుపుతప్పి ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ప్రమాదంలో కారులో ఉన్న చంద్రన్, ఆయన అన్న సౌందరపాండి ఘటనాస్థలిలోనే మృతి చెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. వారిని స్థానికులు మదురై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై తిరుప్పువనం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాణసంచా పేలి ఇద్దరు కార్మికులు...

ప్యారిస్: విరుదునగర్ జిల్లా సాత్తూర్ సమీపం కె.మెట్టుప్పట్టిలో శరవణన్ అనే వ్యక్తికి చెందిన వ్యవసాయ భూమిలో చట్టవిరుద్ధంగా బాణసంచా తయారీ చేపట్టారు. శుక్రవారం పేలుడు సంభవించి ఉత్తరాది రాష్ట్ర కార్మికులైన షకీల్ హుస్సేన్, షబికుల్ అలీ మృతిచెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదంగా మహిళా వీఏవో...

అరుణ (పాతచిత్రం)

పొన్నేరి: తిరువళ్లూర్ జిల్లా పొన్నేరి సమీపం అగరం గ్రామానికి చెందిన అరుణ(27) కీరైపాక్కం వీఏవోగా పని చేస్తున్నారు. ఈమె గురువారం రాత్రి ఇంట్లో క్రిమిసంహారక మందు తాగారు. అపస్మారక స్థితికి చేరడంతో కుటుంబీకులు చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇదిలా ఉండగా వీఏవోగా పనిచేస్తున్న శివభారతి అనే వ్యక్తి తిరుప్పాళైవనం పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. అరుణ, తాను ప్రేమించుకున్నామని, ఆమె మృతిలో అనుమానం ఉందని ఆరోపించారు. పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు...

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం పూవలైకి చెందిన హిదయతుల్లా(30) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా తడలో పంక్చర్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈయన శుక్రవారం ఉదయం అరుంబాక్కంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఆరంబాక్కం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ● చెన్నై ఎంజీఆర్ నగర్ మెయిన్ రోడ్డుకు చెందిన విజయ్ (27) కారు మెకానిక్. ఈయన తన స్నేహితురాలు జీవితతో కలిసి ద్విచక్ర వాహనంపై గురువారం సాయంత్రం మధురవాయల్ బైపాస్ రోడ్డులో వెళ్తుండగా మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. విజయ్ ఘటనా స్థలిలోనే మృతి చెందాడు. ● తిరువళ్లూరు జిల్లా పన్నూరుకు చెందిన అజిత్‌సాము(24) గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై మొళచ్చూరులో వెళ్తుండగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. సుంకువారుసత్రం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నీటి గుంతలో పడి బాలుడు...

విల్లివాక్కం: నామక్కల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బుధవారం నాలుగో వార్డు చిన్నముదలైపట్టి కడక్కల్ ప్రాంతంలో తీసిన గుంత ఊట నీటితో నిండింది. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం ఆ ప్రాంతంలో ఆడుకుంటున్న మణిగండన్, రతి దంపతుల కుమారుడు రోహిత్ ప్రమాదవశాత్తు గుంతలో పడ్డాడు. బాలుడు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పలుచోట్ల వెతికారు. గుంతలో మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. మృతుడి కుటుంబానికి మున్సిపల్ కార్పొరేషన్ తరఫున రూ.20 లక్షల పరిహారాన్ని ప్రకటించారు.

వైద్యం వికటించి వెల్డర్...

వేలూరు: తిరుపత్తూరు సమీపం పుదుక్కోట్టై ప్రాంతానికి చెందిన శక్తివేల్(34) వెల్డర్. ఈయన రెండు రోజులుగా దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్నారు. శుక్రవారం ఆర్‌ఎంపీ వైద్యుడు పార్తిబన్ వద్దకు వెళ్లారు. అతను ఏదో ఇంజక్షన్ చేశాడు. 20 నిమిషాల తర్వాత శక్తివేల్‌కు శ్వాస సమస్య తలెత్తింది. దీంతో కుటుంబీకులు అంబులెన్స్ ద్వారా తిరుపత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించాడని తెలిపారు. ఘటనపై తిరుపత్తూరు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పార్తిబన్ నకిలీ వైద్యుడని తేలడంతో అరెస్టుకు చర్యలు చేపట్టారు.

ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొట్టడంతో చెలరేగిన మంటలు

తప్పిన పెను ప్రమాదం

దగ్ధమవుతున్న బస్సు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా మిట్టపల్లి నుంచి ఓ బస్సు షూ కంపెనీ కార్మికులను ఎక్కించుకొని శుక్రవారం ఉదయం 6.30 గంటలకు కంపెనీకి బయలుదేరింది. కల్లావికి చెందిన మాధేశ్వరన్ డ్రైవరు. ఊత్తంగరై నాట్టాన్ కొట్టాయ్ జాతీయ రహదారిలో వెళ్తుండగా ముందు వెళ్తున్న కారుని ఓవర్‌టేక్ చేయాలని డ్రైవరు యత్నించాడు. ఈ క్రమంలో ఉన్నట్టుండి ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనం నుంచి మంటలు చెలరేగి బస్సుకు అంటుకున్నాయి. వెంటనే అందులోని కార్మికులు కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని మంటలు ఆర్పారు. ప్రమాదంలో బస్సు, ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమయ్యాయి.

క్రైం కార్నర్

భార్యను హత్య చేసిన భర్త

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా పల్లికొండ సమీపం కట్టుకొల్లైకి చెందిన కరుణాకరన్(43), కలైయరసి(33) దంపతులు. వీరికి ముగ్గురు కుమారులున్నారు. కరుణాకరన్‌కు భార్యపై అనుమానం ఉంది. ఈ విషయంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఇదిలా ఉండగా తనకు ద్రోహం చేస్తున్న భార్యను చంపడానికి కరుణాకరన్ పథకం పన్నాడు. గురువారం అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉన్న భార్యను విద్యుదాఘాతానికి గురయ్యేలా చేసి హత్య చేశాడు. మరుసటి రోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందిందని అందరినీ నమ్మించాడు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో పల్లికొండ పోలీసులు దర్యాప్తు చేపట్టి కరుణాకరన్‌ను అరెస్టు చేశారు.

రౌడీషీటర్ దారుణహత్య

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కన్నియాకుమరి జిల్లా పాల్‌కుళానికి చెందిన మారిముత్తు(34), మారియమ్మాల్ దంపతులు. మారిముత్తు సెప్టిక్ ట్యాంకు శుభ్రం చేసే వాహనం నడుపుతున్నాడు. గురువారం ఉదయం బయటకు వెళ్లిన అతను తిరిగి రాలేదు. దీంతో భార్య పలుచోట్ల వెతికి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు గాలింపు చేపట్టగా లీపురం సముద్ర తీరంలో కత్తి గాయాలతో మారిముత్తు మృతదేహం కనిపించింది. ప్రాథమిక దర్యాప్తులో.. అదే ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తులతో కలిసి మద్యం తాగాడని, డబ్బుల విషయంలో జరిగిన గొడవలో నలుగురు కలిసి మారిముత్తుపై కత్తులతో దాడిచేసి చంపినట్లు తేలింది. దీంతో నిందితులు నలుగురిని పోలీసులు అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడిపై పలు పోలీసు స్టేషన్లలో వివిధ కేసులు నమోదై ఉన్నాయి.

టీవీ ఆన్ చేయగానే పేలిన గ్యాస్ సిలిండర్

నేలమట్టమైన ఇల్లు.. ప్రాణాలతో బయటపడిన నివాసితులు

పేలుడు ధాటికి నేలమట్టమైన ఇల్లు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ముందుగానే ఇంట్లో గ్యాస్ లీకై ఉండగా టీవీ ఆన్ చేసిన వెంటనే సిలిండర్ పేలి ఇల్లు నేలమట్టమైన ఘటన చెన్నైలో జరిగింది. పోలీసుల కథనం మేరకు... చెన్నై విరుగంబాక్కం ప్రాంతంలోని నారాయణసామి వీధిలో భవన నిర్మాణ కార్మికుడు పెరుమాళ్(50) కుటుంబం నివాసం ఉంటోంది. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి పెరుమాళ్ కుమారుడు సేతు, కుమార్తె ఇంటి మొదటి అంతస్తులో నిద్రిస్తున్నారు. అప్పుడు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న పెరుమాళ్ నిద్ర పట్టకపోవడంతో టీవీ ఆన్ చేశాడు. వెంటనే వంట గదిలోని సిలిండర్ పెద్ద శబ్దంతో పేలింది. ఏం జరిగిందో గ్రహించేలోపే ఇల్లు మొత్తం నేలమట్టమైంది. అదృష్టవశాత్తు పెరుమాళ్, కుటుంబ సభ్యులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కారు డ్రైవర్ ఆత్మహత్య

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి శ్రీలంక శరణార్థుల శిబిరానికి చెందిన నిక్సన్(48) కారు డ్రైవర్. ఈయన కుమార్తె ఫెమీనా (14) రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. అప్పటినుంచి మనోవేదనతో ఉన్న నిక్సన్ గురువారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సిప్కాట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

6 కిలోల బంగారు బిస్కెట్లు స్వాధీనం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: శ్రీలంక నుంచి అక్రమంగా రవాణా చేసిన 6 కిలోల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీలంక నుంచి బోటు ద్వారా వేదారణ్యం సముద్ర తీరానికి బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులకు రహస్య సమాచారం అందింది. ఆ మేరకు గురువారం వేదారణ్యం తీరంలో నిఘా ఉంచారు. ఆరుక్కాట్టుతురై ప్రాంతంలో అనుమానాస్పదంగా కనిపించిన ద్విచక్ర వాహనాన్ని వెంబడించి అడ్డుకున్నారు. దానిపై ఉన్న వ్యక్తి సంచిలో సోదా చేసి 6 కిలోల బంగారు బిస్కెట్లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకొని తోప్పుతురైలోని కస్టమ్స్ కార్యాలయంలో అప్పగించారు. అనంతరం నిందితుడు నాగపట్టినం నెల్లుక్కడై ప్రాంతానికి చెందిన శివకుమార్‌ని అరెస్ట్ చేశారు.

బాలికపై అత్యాచారానికి యత్నించిన డ్రైవరు అరెస్టు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారయత్నం చేసిన డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి కథనం మేరకు.. తంజావూర్ జిల్లా తిరువిడైమరుదూర్ సమీపంలోని ఓ గ్రామంలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక తల్లిదండ్రులతో కలిసి ఉంటోంది. ఇదే ప్రాంతానికి చెందిన కారల్ మార్గస్ అనే వ్యక్తి రవాణా సంస్థలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తరచూ తాగి వచ్చిన స్థానికులను అసభ్యంగా దూషించేవాడు. ఇదిలా ఉండగా ఇంట్లో ఒంటరిగా ఉన్న తొమ్మిదో తరగతి బాలికపై అత్యాచారయత్నం చేశాడు. ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. పోలీసులు కారల్ మార్గస్‌ను అరెస్ట్ చేశారు.

కత్తులతో హల్‌చల్ చేసిన ఇద్దరు యువకులు...

వేళచ్చేరి: విళుప్పురం సమీపం కండమానడి ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి ఆ ప్రాంత యువకులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు యువకులు ప్రజలను భయాందోళనకు గురిచేసే విధంగా కత్తి, నాటుబాంబులతో హల్‌చల్ చేశారు. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో విళుప్పురం తాలూకా పోలీసులు దర్యాప్తు చేసి జాకీపురానికి చెందిన రంజిత్, నందగోపాల్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.

103 సవర్ల నగలు చోరీ చేసిన నిందితుడు...

అరెస్టయిన కృష్ణ

కోయంబత్తూర్: కోయంబత్తూర్ జిల్లా కునియముత్తూర్‌కి చెందిన జెబమార్టిన్ స్థానికంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయిని. ఈమె క్రిస్మస్‌కి కుటుంబంతో సొంతూరికి వెళ్లింది. డిసెంబర్ 26వ తేదీ ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉంది. బీరువాలో ఉన్న 103 సవర్ల బంగారు నగలు కనిపించలేదు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి నిందితుడు రామనాథపురానికి చెందిన కృష్ణని శుక్రవారం అరెస్టు చేశారు. చోరీ నగలను కుదువ పెట్టినట్లు తెలిసింది.

గుడిసెకు నిప్పు పెట్టిన దుండగులు

దంపతులు సజీవ దహనం

శక్తివేల్, అమిర్థం (పాతచిత్రాలు)

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా చెంగం సమీపం పకిరిపాలయం గ్రామానికి చెందిన శక్తివేల్(50), తమిళరసి దంపతులు. వీరికి ముగ్గురు కుమారులున్నారు. శక్తివేల్ అదే ప్రాంతానికి చెందిన సర్దార్ అనే వ్యక్తి పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. ఇదిలా ఉండగా అభిప్రాయ బేధాలతో భార్యాభర్తలు ఐదేళ్ల క్రితం విడిపోయారు. తమిళరసి ముగ్గురు కుమారులతో బెంగళూరులో నివసిస్తున్నారు. శక్తివేల్ మూడేళ్ల క్రితం తీర్థండవపట్టు గ్రామానికి చెందిన అమిర్థం అనే మహిళను రెండో వివాహం చేసుకున్నారు. అమిర్థానికి అప్పటికే ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. శక్తివేల్, అమిర్థం దంపతులు పొలంలోని పూరి గుడిసెలో నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి బయట తాళం వేసి గుడిసెకు నిప్పు పెట్టారు. మంటల్లో దంపతులు సజీవ దహనమయ్యారు. చెంగం పోలీసులు కాలిపోయిన మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో వ్యాను బోల్తా

13 మంది అయ్యప్ప భక్తులకు గాయాలు

ప్రమాదానికి గురైన వ్యాను

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నై తిరువొత్తియూర్ ఎల్లైయమ్మన్ ఆలయ వీధికి చెందిన గురుసామిచంద్రన్ అనే వ్యక్తి నేతృత్వంలో 24మంది గత నెల 28న పర్యాటక వ్యానులో శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్లారు. అక్కడ స్వామివారిని దర్శించుకుని గురువారం కుట్రాలం వెళ్లారు. అక్కడి నుంచి శుక్రవారం తెల్లవారుజామున తిరుచ్చెందూర్‌కు బయలుదేరారు. వ్యానుని తిరువొత్తియూర్‌కు చెందిన మురుగన్ నడిపాడు. తిరుచ్చెందూర్ రాణి మహారాజపురం ప్రాంతంలో వెళ్తుండగా వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభాలను ఢీకొట్టి రోడ్డు పక్కన కాలువలో బోల్తాపడింది. ప్రమాదంలో ప్రసాద్, అభిషేక్, చంద్రన్, రాహుల్ తదితర 13మంది గాయపడ్డారు. స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

అయ్యప్ప భక్తులపైకి దూసుకెళ్లిన వ్యాను

● పాదయాత్రగా వెళ్తుండగా ఘటన

● ఇద్దరి దుర్మరణం

కుమార్, రాంకీ (పాతచిత్రాలు)

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: శబరిమలకు పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప భక్తులపైకి వ్యాను దూసుకెళ్లిన ఘటనలో ఇద్దరు మృతిచెందారు. పోలీసుల కథనం మేరకు... దిండిగల్ జిల్లా వేడచందూర్ నుంచి అయ్యప్ప భక్తులు కొందరు వ్యానులో శబరిమలకు బయల్దేరారు. శుక్రవారం తెల్లవారుజామున తేని వద్ద వెళ్తున్న వ్యాను పాదయాత్రగా శబరిమల వెళ్తున్న అయ్యప్ప భక్తులపైకి దూసుకెళ్లింది. ప్రమాదంలో తేని జిల్లా ఆండిపట్టికి చెందిన కుమార్(55), రాంకీ(36) అక్కడికక్కడే మృతిచెందారు. వ్యాను డ్రైవరు దిండిగల్ జిల్లా మేలపాడియూర్‌కి చెందిన కుమార్(34)ను పోలీసులు అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు రాంకీ లాండ్రీ కార్మికుడు. ఇతనికి భార్య జ్యోతి, ఇద్దరు కుమారులున్నారు. కుమార్ మందుల దుకాణం నడుపుతున్నారు. ఈయన భార్య కల్పన తేని ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్నారు.

On the occasion of Pongal Presenting
India's biggest most awaited
Cotton & Silk Fab-2026®
Exhibition & Sale
10 Days Only
Visit Today Fully A/C Hall
Pure Silk Products directly Purchase by Weavers from Across India
VIJAYSHREE MAHAL
3rd Ave, Near K4 Police Station, Anna Nagar, Chennai
From : 01st to 12th Jan. 2026
Products on Display - Orissa : Sambhalpuri Ikkat Silk Saree, Bihar : Oragnic Tassar Silk Sarees, Suit & Stoles, Assam : Muga & Eri Silk Sarees, Karnataka : Creap Silk, Georgette Silk, Arini Silk & Printed Sarees, Tamilnadu : Kanjeevaram Silk Sarees & Designer Fancy Sarees, Andra Pradesh : Dharmavara, Uppada, Gadwal, Mangalagiri & Pochampalli Sarees, Uttar Pradesh : Mulbari Silk, Jamdani, Jamawar Silk Sarees & Chiffon Silk, Maharashtra : Designer Dress materials, Chhattisgarh : Exclusive Raw Silk Sarees, Kosa Silk, Tassar Suit & Duppatta, Madhya Pradesh : Maheswari, Chanderi Silk Sarees & Suit, West Bengal : Baluchari, Dhaka Masli, Gicha Sarees, Boutique Sarees, Kantha Sarees, Zordoshi, Jammu & Kashmir : Chinon Silk, Tady Silk Printed Sarees, Pashmina Shawls & Suit, Rajasthan : Kota Silk, Hand Block Print Dress & Sarees, Punjab : Fulkari Dress and many more...
All Credit & Debit Cards Accepted Call: 08850902824
Time: 10.30 am - 8.30 pm
Entry & Parking Free
Org. by : O.A.& C.

(c) eenadu

ఏలూరు దక్షిణపు వీధిలోని గంగానమ్మ జాతర వైభవంగా సాగుతోంది. రంగారావు కాలనీకి చెందిన మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి సారె సమర్పించారు.- న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

యూరియా.. పట్టుకొచ్చింది ఆ ఏరియా!

ఈనాడు-ఏలూరు

అన్నదాతలకు అందించే రాయితీ యూరియాతో ముదినేపల్లిలో నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఎరువు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు సరఫరా చేశారు? ఈ దుర్వినియోగానికి బాధ్యులెవరు అనే కోణంలో నివేదిక ఇవ్వాలని జిల్లా వ్యవసాయ శాఖను ఆదేశించారు. ఆ యూరియా కృష్ణా జిల్లా నుంచి సరఫరా అయినట్లు అనుమానిస్తున్నారు.

వాణిజ్య అవసరాలకు కమర్షియల్ యూరియా వినియోగించాలి. దీని బస్తా ధర రూ.1900 నుంచి 2100 వరకు ఉంది. ముదినేపల్లిలో నకిలీ ఇంజిన్ ఆయిల్ పరిశ్రమలో ప్రభుత్వ రాయితీ ఎరువులు పట్టుబడటంతో ఇటు వ్యవసాయ, అటు సహకార శాఖ వర్గాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. రెండు రోజులుగా జిల్లాలోని అన్ని సహకార సంఘాలకు సరఫరా చేసిన యూరియా, వాటి బ్యాచ్ నంబర్లు ధ్రువీకరించుకుని జిల్లా నుంచి సరఫరా కాలేదని స్పష్టతకు వచ్చారు.

నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీకి రాయితీ ఎరువు

కృష్ణా జిల్లా నుంచి తెచ్చినట్లు ప్రాథమిక నిర్ధారణ

పోలీసుల దర్యాప్తు ముమ్మరం

అసలు ఆ యూరియా ఎక్కడిది? ఎవరిచ్చారు? వాణిజ్య అవసరాలకు రాయితీ ఎరువులు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధం కదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తొలుత అక్కడ ఎరువులు గుర్తించింది కూడా వారే. స్థానిక వ్యవసాయాధికారులను పిలిచి అక్కడ ఉన్న 27 బస్తాలు అప్పగించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో తాము సరఫరా చేయలేదని.. ఇప్పటికే వ్యవసాయాధికారులు వాంగ్మూలం ఇచ్చారు. ఎక్కడి నుంచి తీసుకొచ్చారని నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీదారులను ప్రశ్నిస్తే వారు తొలుత నోరుమెదపలేదు. గట్టిగా ప్రశ్నిస్తే కృష్ణా జిల్లా నిడుమోలు నుంచి వచ్చిందని చెప్పినట్లు తెలిసింది. ప్రస్తుతం పోలీసులు అక్కడికి వెళ్లి విచారిస్తున్నారు.

రబీలో వరి సాగు లేక..

కైకలూరు నియోజకవర్గంలో రబీలో వరి సాగు లేదు. దీంతో అక్కడి సొసైటీలకు అసలు ఎరువుల కేటాయింపులే జరపలేదని సహకార శాఖ వర్గాలు అంటున్నాయి. బీఎస్-6 రకం ఇంజిన్లకు పొగ తక్కువగా రావటానికి ఈ ఇంజిన్ ఆయిల్ వాడతారు. ఆ ఉద్దేశంతోనే రాయితీ ఎరువులతో తయారు చేస్తున్నారని అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది.

• పౌర సేవ లేని సరఫరా 6లో • చక్కని దస్తూరి.. మార్కుల దిక్సూచి

చెబితే నయం.. ఉండదు భయం

- ఉమ్మడి జిల్లాలో కొందరికి క్యాన్సర్ లక్షణాలు
- ఎన్‌సీడీసీడీ 4.0 సర్వేలో వెల్లడి

కొయ్యలగూడెం, పాలకోడేరు, భీమవరం టూటౌన్, న్యూస్‌టుడే

క్యాన్సర్.. ఉమ్మడి జిల్లాలో చాప కింద నీరులా ఉంది. ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీ-సీడీ)-4.0 ద్వారా అనుమానిత వ్యాధిగ్రస్థులను గుర్తించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక సర్వే నిర్వహిస్తోంది.

ఉమ్మడి జిల్లాలో గతేడాది 3.0 సర్వే నిర్వహించినా ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ప్రభుత్వం 4.0 సర్వేకు శ్రీకారం చుట్టింది. గత సంవత్సరం సెప్టెంబరు 17న ప్రారంభించగా ఇప్పటి వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 34, ఏలూరులో 26 శాతం పూర్తయింది. మరో ఆరు నెలల్లో సర్వే పూర్తి చేయాల్సి ఉంది.

విస్సాకోడేరులో వృద్ధుడికి ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఇంటి వద్దే స్క్రీనింగ్

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య వివరాలను వైద్య సిబ్బంది పొందుపరుస్తారు. ధూమపానం, మద్యపానం, గుట్కా, పొగాకు వంటివి తాగే వారిని గుర్తించి రెండు, మూడు పర్యాయాలు పరీక్షలు చేస్తారు. రొమ్ము, ఇతర క్యాన్సర్ లక్షణాలు కలిగిన మహిళలకు పరీక్షలు నిర్వహిస్తారు. అనుమానం వస్తే వారిని సస్పెక్టెడ్ కేసుగా నమోదు చేసి తుది నిర్ధారణకు ఏలూరులో పీవోయూ కేంద్రానికి సిఫార్సు చేస్తారు. అక్కడ ఇప్పటి వరకు 330 కేసులకు చికిత్స చేస్తున్నారు.

ఏలూరు జిల్లాలో పరీక్షలు ఇలా..

మొత్తం జనాభా	16,77,086
ఇప్పటి వరకు పూర్తి	4,37,535
క్యాన్సర్ అనుమానితులు	
నోరు	8447
రొమ్ము	4097
గర్భాశయం	5654

తొలి దశలో నయం చేయవచ్చు

క్యాన్సర్ కణాలను తొలిదశలో గుర్తించి చికిత్స చేస్తే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో సర్వేను విస్తృతం చేశాం. గ్రామస్థాయిలో వ్యాధిగ్రస్థులను గుర్తించడపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఇందుకు ఎంఎల్‌హెచ్‌పీలకు పరీక్షల విధానంపై శిక్షణ ఇచ్చాం. రోగులకు ఉచితంగా చికిత్స అందించేందుకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పీవోయూ (క్యాన్సర్ నివారణ యూనిట్)ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ప్రజలు సర్వే సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరిస్తే వ్యాధి లక్షణాలను సులువుగా గుర్తించవచ్చు. చిన్న అనుమానం కలిగినా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాలను సంప్రదించాలి.- **డాక్టర్ కేఎంఆర్ కిశోర్, కె.నరేంద్రకృష్ణ, ప్రత్యేకాధికారులు, ఎన్‌సీడీసీడీ సర్వే**

ప్రాజెక్టు పనుల పరిశీలన

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం అథారిటీ సీఈఓ రమేశ్‌తో కలిసి ఈఎన్‌సీ, సీఈ కె. నరసింహమూర్తి శుక్రవారం ప్రాజెక్టు పనులు పరిశీలించారు. డీవాల్ నిర్మాణ ప్రాంతంతో పాటు గ్యాప్-1, 2లో జరుగుతున్న ఎర్త్ కమ్ రాక్‌ఫిల్‌డ్యామ్ నిర్మాణ ప్రాంతాలను సందర్శించారు. సంక్రాంతికి ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు పర్యటనకు రానున్న నేపథ్యంలో ఎక్కడెక్కడ పనులు చూపించాలనే దానిపై ఈఎన్‌సీ సిబ్బందితో సమీక్షించారు. పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, ఎస్సై పవన్‌కుమార్ ప్రాజెక్టులో రహదారులు, నిర్మాణ ప్రాంతాల వద్ద పరిస్థితిని పరిశీలించారు.

మడ తెట్టేస్తున్నారు!

ఏలూరులోకి భీమవరం అటవీ డివిజన్?

అదే జరిగితే తీరం రక్షణ కోల్పోయినట్లే

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, న్యూస్‌టుడే: తీర ప్రాంతానికి రక్షణగా నిలిచే అడవులను 'మడ' పెట్టేస్తున్నారు. వాటిని రక్షించాల్సింది పోయి.. తినేస్తున్నారు. ఇప్పటికే ఆక్రమించి కనుమరుగు మేర ఆక్వా చెరువులు తవ్వేశారు. తాజాగా జిల్లాలో మడ అడవుల లేటెస్టు నివేదిక తయారు చేసి పశ్చిమ గోదావరి డివిజన్‌ను ఏలూరు జిల్లాలో కలిపేందుకు పావులు కదుపుతున్నారు. దీని వల్ల ఉన్న అటవీ ప్రాంతం, అరుదైన జీవాల మనుగడ ప్రశ్నార్థకమవుతోందని అటు అటవీ శాఖాధికారులు.. ఇటు పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నరసాపురం, మొగల్తూరులో 1950 దశకంలో రెండు వేల ఎకరాల్లో మడ అడవులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వాటిని సంరక్షించేందుకు సెక్యూరిటీ గార్డు ఉండేవారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం పెద లంక, దర్భరేవు, వేములదీవి, బియ్యపుతిప్పలో 297 ఎకరాల్లో మాత్రమే ఉన్నాయి. అటవీ శాఖ సర్వేలో రాజుల్లంక నుంచి మర్రితిప్ప వరకు 1,172 ఎకరాల్లో మడ అడవులు ఉన్నాయని.. వాటిలో 571.62 ఎకరాలు పట్టాలుగా ఇచ్చినట్లు గుర్తించారు.

సమన్వయలోపం-శాపం

జిల్లాల పునర్విభజనలో భాగంగా భీమవరం కేంద్రంగా ఉన్న ప్రాదేశిక జిల్లా అటవీ డివిజన్‌ను ఏర్పాటు చేసి డీఎఫ్‌వో పోస్టును కేటాయించారు. అయినా మడ అడవుల సంరక్షణకు చర్యలు తీసుకోకపోగా రెవెన్యూ, అటవీ అధికారుల మధ్య సమన్వయ లోపంతో కనుమరుగవుతున్నాయి. మరోవైపు అడవులను నరికేసి ఆక్వా చెరువులు తవ్వేస్తుండగా వాటికి విద్యుత్తు కనెక్షన్, బోర్లకు అధికారులు ఎలా అనుమతిస్తున్నారని పర్యావరణవేత్తలు ప్రశ్నిస్తున్నారు.

కోరంగిని ఆదర్శంగా తీసుకుంటే..

కాకినాడ జిల్లా కోరంగిలో కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం (సీబీఈటీ) అభివృద్ధి చేయడంతో రూ.కోట్ల ఆదాయం వస్తోంది. మత్స్యకారులతో పాటు సుమారు 30 మంది ఉపాధి పొందుతున్నారు. అదే విధంగా జిల్లాలోనూ మడ అడవులను అటవీ శాఖకు అప్పగిస్తే బియ్యపుతిప్ప, దర్భరేవు ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధి చేయవచ్చు. అటవీ ప్రాంతాల్లో నగరవనాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.2 కోట్లు కేటాయిస్తున్నాయి. వాటిని రాబట్టి పర్యాటకంగానూ తీర్చిదిద్దవచ్చు. జిల్లాలో మడ అడవులు, భీమవరం డివిజన్‌ను ఏలూరు డివిజన్‌లో కలిపే విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో ఉందని డీఎఫ్‌వో కిరణ్ తెలిపారు.

వీటి ఆధారంగా..

అటవీ సంరక్షణ సవరణ చట్టం-2023 ప్రకారం రెవెన్యూ రికార్డుల్లో అటవీ, అటవీ పోరంబోకు అని నమోదై ఉంటే అవి ఆ శాఖ భూములే. గతంలో సబ్ కలెక్టర్ సూర్యతేజ మడ అడవులను పర్ర, గయ్యాలుగా రికార్డుల్లో నమోదు చేయించి, వాటి రక్షణకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రెండు హెక్టార్లలో అక్రమంగా ఆక్వా చెరువులు ఏర్పాటు చేశారని, 758 మడ చెట్లను నరికేసినట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇకపై ఇటువంటివి జరగకుండా ఉండాలంటే పూర్తిస్థాయిలో తమకు బాధ్యతలు అప్పగించాలని అటవీ శాఖ కోరుతుంది. మొగల్తూరు, బియ్యపుతిప్ప, పేరుపాలెం, వై.వి.లంకలో మడ అడవులను రెవెన్యూ శాఖ నుంచి బదిలీ చేయాలని ఇటీవల కలెక్టర్‌ను కోరారు.

పల్లె సేవ.. కొత్త తోవ!

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఓవైపు గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ.. మరోవైపు ప్రజలకు మెరుగైన సేవలందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అనేక నూతన సంస్కరణలకు శ్రీకారం చుడుతోంది. తాజాగా గ్రామ పంచాయతీల్లోనూ పురపాలక సంఘాల తరహాలో సేవలు అందుబాటులోకి తేనుంది. జిల్లాలో రూర్బన్ కింద 15 పంచాయతీలను ప్రతిపాదించగా.. వీటికి డిప్యూటీ ఎంపీడీవో(ఈవోపీఆర్డీ)లను నియమించనుంది. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణ తదితరాల పర్యవేక్షణకు అదనపు సిబ్బందిని కేటాయించనుంది.

ప్రతిపాదిత పంచాయతీలివే..

దొరమామిడి, బుట్టాయగూడెం, రెడ్డి గణపవరం, కామవరపుకోట, పరింపూడి, పోలవరం, టి.నరసాపురం, తోటకూరగొమ్ము, గుండుగొలను, భీమడోలు, పూళ్ల దెందులూరు, కైకలూరు, వట్లూరు, ప్రగడవరం.

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రూ.కోటి కన్నా ఎక్కువ వార్షికాదాయమున్న 15 పంచాయతీలను రూర్బన్‌లుగా మార్చేందుకు ప్రతిపాదించారు. వీటిలో పారిశుద్ధ్య పనులను ప్రజారోగ్య విభాగం పర్యవేక్షించనుంది. 10-25 మంది వరకు కార్మికులు సేవలందించనున్నారు. ఇంజినీరింగ్ విభాగంలో ఆర్థిక సంఘం, ఉపాధిహామీ నిధుల అనుసంధానంతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ బాధ్యత కూడా వీరిదే. గ్రామీణ ప్రణాళిక విభాగం కింద కొత్తగా చేపట్టనున్న నిర్మాణాలకు అనుమతులు జారీ చేస్తారు. రెవెన్యూ విభాగంలో ప్రజల నుంచి ఆస్తి పన్ను వసూలు, కొత్త నిర్మాణాలకు విధిగా పన్ను విధించేందుకు విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. 'రూర్బన్ పంచాయతీల్లో ప్రజలకు మెరుగైన, సులభతర సేవలు అందుతాయి. ప్రస్తుతం ప్రతిపాదిత దశలో ఉన్నాయి. త్వరలోనే ఏర్పాటయ్యే అవకాశముంది' అని డీపీవో కె.అనురాధ తెలిపారు.

5 నుంచి బ్రిడ్జి కోర్సు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఐటీఐ రెండేళ్ల కోర్సు 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై పాలిటెక్నిక్‌లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో చేరాలనుకునే వారికి ఈ నెల 5 నుంచి వచ్చే నెల 4 వరకు ఎంపిక చేసిన ఐటీఐల్లో బ్రిడ్జి కోర్సు నిర్వహిస్తున్నట్లు ఏలూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రధానాచార్యుడు డి.భూషణం తెలిపారు. మరిన్ని వివరాలకు సమీప ఐటీఐల్లో లేదా 08812-230269 నంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో కొత్త పాసుపుస్తకాలు: కలెక్టర్

దెందులూరు, న్యూస్‌టుడే: రైతులకు పాత భూ హక్కు పత్రాల స్థానంలో అధికార చిహ్నం, క్యూఆర్ కోడ్‌తో కొత్త పాసుపుస్తకాలు అందజేస్తున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. గోపన్నపాలెం గ్రామ సచివాలయంలో శుక్రవారం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో నిర్వహిస్తున్న సభలకు రైతులు హాజరై పాసుపుస్తకాలు పట్టుకెళ్లాలన్నారు. ఏమైనా అభ్యంతరాలుంటే.. వాటిని నమోదు చేసుకుని పరిష్కరిస్తామని ఆమె పేర్కొన్నారు. ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్, డీటీ శ్రీనివాసరావు, రీ సర్వే డీటీ రవిచంద్ర పాల్గొన్నారు.

రైతు వివరాలు పరిశీలిస్తున్న వెట్రిసెల్వి

మందుల్లేవు.. సేవలందవు!

ఆర్‌ఎస్‌కేలకు నిలిచిన సరఫరా

పరిశీలన

◀ ఉంగుటూరు మండలం యర్రమిల్లిపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో సుమారు 5 వేల మేకలు, గొర్రెలుండగా.. నులి పురుగుల నివారణ మందులు మాత్రమే ఉన్నాయి. 1,200 ఆవులు, గేదెలుండగా.. ఒక్క మందూ లేకపోవడం గమనార్హం.

☛ నాచుగుంట పంచాయతీ యర్రమళ్లలో ఆర్‌ఎస్‌కే పరిధిలో 500 గేదెలు, 200 ఆవులు, 8 వేల గొర్రెలున్నాయి. ప్రస్తుతం మందులు లేకపోవడంతో పాడి రైతులు మార్కెట్లో కొంటున్నారు.

☛ కొయ్యలగూడెం మండలం మంగపతిదేవిపేట ఆర్‌ఎస్‌కేలో మందుల్లేవు. కొన్నాళ్ల క్రితం చూడి ఆవుకు గడ్డపార తగిలి పొట్టకు తీవ్ర గాయమైంది. చికిత్సకు అవసరమైన మందుల్లేకపోవడంతో.. అయిదారు కిలోమీటర్ల దూరంలోని కొయ్యలగూడేనికెళ్లి రూ.వేలు వెచ్చించి వైద్యం చేయించారు.

ఉంగుటూరు, కొయ్యలగూడెం గ్రామీణ- న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో రైతు సేవా కేంద్రాల్లో(ఆర్‌ఎస్‌కే) మందులు అందుబాటులో లేవు. పాడి రైతులు ప్రైవేటు దుకాణాలకెళ్లి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. గత వైకాపా ప్రభుత్వం ఆర్బీకే(ప్రస్తుతం ఆర్‌ఎస్‌కే)లు ద్వారా పశు వైద్యాన్ని పాడి రైతుల ముంగిటకు తెచ్చామని గొప్పలు చెప్పుకొని.. మందులు మాత్రం సరఫరా చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

ప్రైవేటును ఆశ్రయిస్తూ..

ప్రథమ చికిత్సకూ మందుల్లేకపోవడంతో.. పాడి రైతులు ప్రైవేటు దుకాణాలపై ఆధారపడాల్సి వస్తోంది. దీంతో వారిపై ఆర్థిక భారం పడుతోంది. 'ఆర్‌ఎస్‌కేల్లో మందులకు బడ్జెట్ విడుదల కావాల్సి ఉంది. పాడి రైతులకు ఇబ్బందుల్లేకుండా పశు వైద్యశాలల్లో మందులు అందజేస్తున్నాం' అని పశు సంవర్ధక జేడీ బి.ప్రసాదరావు తెలిపారు.

జిల్లా సమాచారమిలా..

వెటర్నరీ డిస్పెన్సరీలు	105
పశు వైద్యశాలలు	23
గ్రామీణ వైద్యశాలలు	78
ఆర్‌ఎస్‌కేలు	374
ఆవులు	1,35,607
గేదెలు	5,06,110
మేకలు	1,98,810
గొర్రెలు	5,26,835

గతంలో గోపాల మిత్రలతో..

గతంలో మండల, గ్రామీణ పశువైద్యశాలలతో పాటు గోపాలమిత్రలతో సేవలందించేవారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ఆర్బీకేలు ఏర్పాటు చేసి.. తొలినాళ్లలో ఆక్సిటెట్రాసైక్లిన్, ఎన్రోఫ్లోక్ససిన్(యాంటీ బయోటిక్స్), మెలోక్సికామ్, మేగ్లామిన్(నొప్పి నివారణ), ఎవిల్ (ఎలర్జీ) గాయాలకు పూసే ఆయింట్‌మెంట్లు, జీర్ణశక్తి పెంపొందించే టానిక్‌లు తదితర మందులు సరఫరా చేసింది. చివరి సారిగా 2022 ఫిబ్రవరి 17న పంపిణీ చేయగా.. అప్పటి నుంచి మందుల ఊసే లేదు.

ఎరువులొచ్చాయ్..!

ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని రైతులకు రబీ సీజన్‌కు కావాల్సిన యూరియా, డీఏపీ బస్తాలు వ్యాగన్లలో వచ్చాయి. తాడేపల్లిగూడెంలోని గూడ్స్‌షెడ్డుకు శుక్రవారం వంద వ్యాగన్లు వచ్చాయి. వాటిలో 58 యూరియా కాగా 42 డీఏపీ వ్యాగన్లు అని గూడ్స్‌షెడ్డు నిర్వాహకులు దానయ్య తెలిపారు. వాటిని లారీల్లో పంపిణీదారులకు చేరవేస్తామన్నారు. గూడ్స్‌షెడ్డు ఆవరణంతా వందలాది లారీలు, శ్రామికులతో కళకళలాడుతున్న చిత్రమిది.

- ఈనాడు, తాడేపల్లిగూడెం





(c) eenadu

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం), రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 80086 21414 & 91549 18858 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పౌరసేవ లేని సరఫరా!

పరిశీలన

కొయ్యలగూడెం గ్రామీణ, పోలవరం, కామవరపుకోట, ఉంగుటూరు, న్యూస్‌టుడే: చౌకధరల దుకాణాల నిర్వహణ ఇష్టారాజ్యంగా ఉంది. ప్రభుత్వ మార్గదర్శకాలు గాలికొదిలేశారు. నిల్వల వివరాల సూచికల నిర్వహణ సక్రమంగా లేదు. వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరకులు అందజేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను పక్కన బెట్టేశారు. ఇంటికి వెళ్లి వేలి ముద్ర (బయోమెట్రిక్) వేయించుకుని సరకుల కోసం దుకాణం వద్దకు రమ్మని చెబుతున్నారు. ముద్ద నోట్లోకి వెళ్లాలంటే వృద్ధులు దుకాణం దగ్గరకు వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సిందే. బియ్యం వద్దనుకునే కొందరు కార్డుదారులకు దుకాణం దగ్గరే నగదు ఇచ్చే పరిస్థితులు కనిపించాయి. జిల్లాలోని పలు దుకాణాలను 'న్యూస్‌టుడే' బృందం శుక్రవారం పరిశీలించింది.

జిల్లాలో... మొత్తం దుకాణాలు: 1123 కార్డులు: 614839

వివరాలేవీ..? కొయ్యలగూడెంలోని 29వ నంబర్ రేషన్ దుకాణంలో ఏ రకం కార్డులు ఎన్ని అనే వివరాలేమీ లేవు. ఆ స్థానంలో ఆధ్యాత్మిక నినాదం రాసి ఉంది. స్టాకు వివరాలు కూడా 'న్యూస్‌టుడే' పరిశీలన సందర్భంలోనే సరిచేశారు. అదే సమయంలో చేతిలో సంచి ఏమీ లేకుండానే వచ్చిన ఒక కార్డుదారుడు స్మార్ట్ కార్డు తీసుకుని దగ్గరకు వస్తుండగా డీలరు సైగలతో అక్కడే ఆగి వెనుదిరగడం గమనార్హం. అలా అతడు ఎందుకు వెనుదిరిగాడన్నది ప్రశ్నార్థకం.



మోసుకోవాల్సిందే..

పోలవరంలోని బీసీ కాలనీకి చెందిన మల్లి రాములు కార్డుపై వయస్సు 72 సంవత్సరాలు ఉంది. రేషన్ దుకాణం వద్దకు కాలినడకన వచ్చి బయోమెట్రిక్ వేసి ఐదు కిలోల బియ్యం సంచి నెత్తిన పెట్టుకుని వెళ్లాడు. అరవయ్యేళ్లు పైబడిన జాబితాలో అతని పేరు లేదని డీలరు చెప్పారు. అధికారులు ఇచ్చిన జాబితాలోని వృద్ధులకైనా వారి ఇంటి నుంచి ఎవరొచ్చినా రేషన్ ఇస్తున్నామని, తర్వాత వారి వద్దకు వెళ్లి బయోమెట్రిక్ తీసుకుంటున్నామన్నారు.

వృద్ధులైనా బియ్యం కోసం దుకాణం వద్దకు వెళ్లాల్సిందే

మాటేశారు.. ఉడాయించారు

తడికలపూడిలో 19వ నంబర్ దుకాణం ఉదయం 7.30 గంటలకే తెరిచారు. ఈ దుకాణం వీధిలో చివరన రేషన్ బియ్యం కొనుగోలు చేసే వ్యక్తులు మాటేసుకుని ఉన్నారు. కార్డుదారుల వద్ద కిలో రూ.15లకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. 'న్యూస్‌టుడే' అక్కడకు చేరేసరికి అంతా ఉడాయించారు. పలు దుకాణాల వద్ద నిత్యం ఇదే తంతు నడుస్తోంది.

ముద్ర కోసమే ఇంటికి..

ఉంగుటూరు మండలం నారాయణపురంలో 75 ఏళ్ల వృద్ధురాలు రూపమ్మ ఇంటికి డీలరు వెళ్లి బయోమెట్రిక్ తీసుకున్నారు. రేషన్ కోసం మాత్రం దుకాణం వద్దకు రమ్మనడంతో చేసేది లేక దుకాణంలో బియ్యం తీసుకుని ఇంటికి మోసుకెళ్లారు.

చర్యలు తీసుకుంటాం..

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే డీలర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ చెప్పారు. విజిలెన్సు బృందాలను పంపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

బాస్కెట్‌బాల్ జాతీయ జట్టుకు ఎంపిక

ఏలూరు అర్బన్, నగరం- న్యూస్‌టుడే: చెన్నై వేదికగా ఈ నెల 4 నుంచి 10 వరకు జరగనున్న జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు జిల్లా నుంచి ఆరుగురు క్రీడాకారిణులు ఎంపికయ్యారు. ఎ.లాలీ అనిత, బి.లీలావతి, జి.నాగదేవి, ఆర్.మహతి, పి.నాగవినయశ్రీ, పీవీఎల్ ప్రవల్లిక అర్హత సాధించారన్నారు. జిల్లా నుంచి ఒకేసారి ఆరుగురు జాతీయ పోటీలకు ఎంపిక కావడం ఇదే ప్రథమమని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులను ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణారెడ్డి, జి.శ్రీనివాసరావు, శిక్షకుడు మురళీకృష్ణ అభినందించారు.

పురస్కారాలు అందుకుంటున్న జంగారెడ్డిగూడెం-1, 2, కొయ్యలగూడెం వేలం కేంద్రాల రైతులు కుర్మం కన్నయ్య, బండారు వెంకట సుబ్బారావు, షేక్ సయ్యద్ బాజీ

ఉత్తమ రైతులకు పురస్కారాలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: బోర్డు నిబంధనలకు అనుగుణంగా సాగు చేసి నాణ్యమైన పొగాకును ఉత్పత్తి చేసిన జిల్లాకు చెందిన ముగ్గురు ఉత్తమ రైతులుగా గుర్తింపు పొందారు. పొగాకు బోర్డు స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా గుంటూరులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాలను కొయ్యలగూడెం వేలం కేంద్రం నుంచి షేక్ సయ్యద్ బాజీ, జంగారెడ్డిగూడెం ఒకటో వేలం కేంద్రం నుంచి కుర్మం కన్నయ్య, రెండో వేలం కేంద్రం నుంచి బండారు వెంకటసుబ్బారావులు అందుకున్నారు. బోర్డు ఛైర్మన్ సీహెచ్ యశ్వంత్‌కుమార్, ఈడీ విశ్వశ్రీ, ఎన్‌జీఆర్‌పీ డైరెక్టర్ ఎం.శేషుమాధవ్, ఐటీసీ ఉద్యోగుల చేతుల మీదుగా ఈ పురస్కారాలు పొందారు. ఉత్తమ రైతులుగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని పురస్కారాలు పొందిన రైతులు పేర్కొన్నారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి రైతు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారని వారు చెప్పారు.

ఆయిల్‌పామ్‌లో అంతర పంటలతో అదనపు ఆదాయం

మాట్లాడుతున్న సంతోష్‌కుమార్

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా మిరియాలు, కోకో పంటలు వేయడం వల్ల రైతులు అదనపు ఆదాయం సాధించవచ్చని ఉద్యాన శాఖ ఏలూరు జిల్లా సహాయ సంచాలకులు కె.సంతోష్‌కుమార్ తెలిపారు. దర్భగూడెంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్‌లో సూక్ష్మ పోషక లోపాల నివారణకు మెగ్నీషియం 100 గ్రాములు, బోరాను 50 నుంచి 60 గ్రాముల చొప్పున ఎరువును దఫదఫాలుగా వేయాలని సూచించారు. పెదవేగి జాతీయ ఆయిల్ పాం పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఎంవీ ప్రసాద్, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం మండలాల ఉద్యాన అధికారులు ఎన్.ప్రసన్న లక్ష్మి, ధీరజ్‌లక్ష్మణ్, సర్పంచి కుంజా పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల రక్షణకు చట్టం తేవాలి

ఏలూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: కౌలు రైతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తేవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక అన్నే భవన్‌లో దేవాలయ కౌలు రైతులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం, రబీ పంట రుణాలు అందజేయాలని కోరారు. 2019 పంట సాగుదారు హక్కు చట్టం రద్దు చేయాలని కోరారు. కౌలు రైతులకు మేలు చేసేలా కొత్త చట్టం అమలు చేయాలన్నారు. దేవాలయ భూముల సాగుదారులకు కౌలు కార్డులు అందించాలని ఆయన కోరారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

నిస్వార్థ కమ్యూనిస్టు బర్ధన్: సీపీఐ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాడిన నిస్వార్థ కమ్యూనిస్టు నేత ఏపీ బర్ధన్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ అన్నారు. స్థానిక ఆర్‌ఆర్‌పేట స్ఫూర్తి భవన్‌లో సీపీఐ నగర సమితి ఆధ్వర్యాన శుక్రవారం బర్ధన్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాల సాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బర్ధన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. నాయకులు హేమశంకర్, వరప్రసాద్, లక్ష్మీఇందిర, సుధారాణి, విజయ, స్వాతి, అభిలాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్‌తో యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ అనేది యువతలో సేవాభావం సామాజిక బాధ్యతను పెంపొందిస్తుందని రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి ఎం.సుధాకర్ తెలిపారు. శుక్రవారం నూజివీడు ట్రిపుల్ ఐటీలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లక్ష్యం 'నాట్ మీ బట్ యూ' ప్రాముఖ్యాన్ని వివరించారు. గ్రామదీపిక, స్వచ్ఛత, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యూనిట్ అధికారులు అందిస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఎస్.అమరేంద్రకుమార్, ఏవో లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పీవీ లక్ష్మణరావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్(గర్ల్స్) బి.దుర్గాభవాని పాల్గొని వాలంటీర్లను ప్రోత్సహిస్తూ పలు అంశాలను మాట్లాడారు. 1,2,3,4,8,9వ యూనిట్లకు చెందిన ప్రోగ్రాం అధికారులు బి.లక్ష్మణరావు, ఎస్.ప్రతిమ, ఎం.సత్యదేవ్, యు.పావని, జి.భానుప్రియ, టి.శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ అధికారికి జ్ఞాపిక అందిస్తున్న ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్రకుమార్, ఏవో లక్ష్మణరావు

వారం రోజుల్లోపు గణన పూర్తి: సీపీవో

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఏడో చిన్న నీటి వనరులు, రెండో నీటి కుంటల గణనను 2023-24 ఆర్థిక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుని వారం రోజుల్లోపు పూర్తి చేయాలని జిల్లా అర్థ గణాంకాధికారి (సీపీవో) వాసుదేవరావు ఆదేశించారు. స్థానిక సీపీవో కార్యాలయంలో డివిజనల్, ఉప, మండల గణాంక అధికారులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. జిల్లాలో నీటి కుంటల గణన 99 శాతం పూర్తయిందన్నారు. పెదవేగి, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో గణనను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్న నీటి వనరుల పరిధిలో 64,699 భూగర్భ వనరులకు 61,490, 2,119 ఉపరితల నీటి పారుదల వనరులకు 1,092 పూర్తి చేశామని పేర్కొన్నారు.

నాలుగో రోజుకు దీక్షలు

పోలవరం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంగా పోలవరాన్ని ప్రకటించాలని కోరుతూ పోలవరం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. శుక్రవారం దీక్షల్లో గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణులు కూర్చున్నారు. పలువురు వారిని కలిసి సంఘీభావం ప్రకటించారు. పోలవరం జిల్లా చేసి ఉపయోగం లేదని, ప్రస్తుతం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో దేశస్థాయిలో పోలవరం పేరు మారుమోగుతుందని, గ్రామానికి ఒరిగిందేమీ లేదన్నారు. అన్ని విధాలుగా నష్టం జరిగిన పోలవరాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు.

చక్కని దస్తూరి.. మార్కుల దిక్సూచి

● పరీక్షల్లో మెరుగైన ఫలితాలకు విద్యార్థుల సన్నద్ధత

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించడంపై ప్రస్తుతం అందరి దృష్టి ఉంది. పరీక్షల్లో విద్యార్థుల చేతిరాత కీలకపాత్ర పోషించనుంది. సరైన సమాధానం రాసినా పేపరు దిద్దేవారికి అర్థమైనప్పుడు మాత్రమే ఫలితం ఉంటుంది. విద్యార్థులు గజిబిజిగా కాకుండా అర్థమయ్యేలా రాస్తే మంచి మార్కులు సాధించవచ్చని విద్యా నిపుణులు సూచిస్తున్నారు. త్వరలో పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో చేతిరాతపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

చేతిరాతను సాధన చేయిస్తున్న ఉపాధ్యాయిని

ఇలా చేస్తే మేలు.. ★ సున్నా, నిలువు గీతలపై సాధన చేయాలి. ★ ఆంగ్లం, తెలుగు భాషల్లో అపసవ్య, హిందీలో సవ్య దిశలో రాయడంపై సాధన చేయాలి. ★ ఆంగ్ల అక్షరాలు 3 మి.మీ, హిందీ, తెలుగు అక్షరాలు 4 మి.మీ పొడవు ఉండేలా రాయాలి. ★ అక్షరాల మధ్య స్పేస్ ఇవ్వాలి. ★ అందంగా రాస్తూనే వేగం పెంచి రాయడం కూడా కీలకం.

జిల్లా సమాచారం...	పదో తరగతి	ఇంటర్
విద్యార్థులు	24,288	34,506
పాఠశాలలు, కళాశాలలు	447	135



సాధన చేస్తున్నాం.. ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో దస్తూరి కోసం సాధన చేస్తున్నాం. పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా చక్కగా రాసేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారు. 30 రోజులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. - మొగదాటి సలోమి

దోష రహితంగా రచన.. పరీక్షల్లో అక్షర దోషాలు లేకుండా రాసే విధంగా అవగాహన కల్పిస్తున్నారు. కొట్టివేతలు, దిద్దివేతలు లేకుండా సాధన చేయిస్తున్నారు. తరగతి గదుల్లో చెప్పిన అంశాలను ప్రత్యేక తరగతుల్లో చదువుతున్నాం. - సురోజు ప్రణవి

అవగాహన కల్పిస్తున్నారు.. పరీక్షల సమయంలో నెమ్మదిగా రాస్తే సమయం సరిపోదు. వేగంగా రాసేటప్పుడు తప్పులు దొర్లకుండా, అక్షరాలు గుండ్రంగా రాసేలా, వాక్య నిర్మాణంలో జాగ్రత్త వహించే విధంగా ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారు. - ఎం.వెంకటలక్ష్మమ్మ, డీఈవో

సేద్యం కలిసిరాక.. అప్పులు తీర్చలేక

● విషం కలిపిన మద్యం తాగి యువకుడి ఆత్మహత్యాయత్నం
● చికిత్స పొందుతూ మృతి

తాళ్లపూడి, న్యూస్‌టుడే : వ్యవసాయంలో వరుస నష్టాలు రావడంతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక విషం కలిపిన మద్యం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా పోలవరం మండలం కొత్త పట్టిసీమకు చెందిన గంటా రాధాకృష్ణ(22) వ్యవసాయంలో నష్టాల కారణంగా భారీగా అప్పులు చేశాడు. వాటిని తీర్చే మార్గం లేక గత ఏడాది డిసెంబరు 31వ తేదీ సాయంత్రం ఇప్పుడే వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయటకు వచ్చాడు. తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పైడిమెట్ట ఎత్తిపోతల పథకం సమీపంలో విషం కలిపిన మద్యం తాగాడు. ఆ విషయం తన గ్రామానికి చెందిన ఒకరికి చరవాణి ద్వారా సందేశం పంపించడంతో తండ్రి శ్రీనివాసు, బంధువులు అక్కడకు చేరుకుని రాధాకృష్ణను చికిత్స నిమిత్తం తాళ్లపూడిలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్చారు. అక్కడి నుంచి పోలవరం ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. దీనిపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వేగులయ్య శుక్రవారం తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో జైలు, జరిమానా

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాకీ తీర్మానం నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని నేరానికి హనుమాన్ జంక్షన్‌కు చెందిన పొట్లూరి సుభాష్ చంద్రబోస్‌కు 6 నెలల జైలు, రూ.8 లక్షల జరిమానా విధిస్తూ నూజివీడు స్పెషల్ కోర్టు మెజిస్ట్రేట్ వేల్పుల కృష్ణమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. కోర్టు నుంచి వచ్చిన సమాచారం మేరకు. . హనుమాన్ జంక్షన్‌కు చెందిన ముప్పాల రమాదేవి 2021 సెప్టెంబరు 3న రూ.7 లక్షల నగదును సుభాష్ చంద్రబోస్‌కు అప్పుగా ఇచ్చారు. కొంతకాలం తరువాత రమాదేవి అప్పు చెల్లించాలని కోరగా సుభాష్ చంద్రబోస్ జనవరి 2023లో రూ.7 లక్షల చెక్కు ఇచ్చారు. ఆ చెక్కును రమాదేవి బ్యాంకులో వేయగా అకౌంట్‌లో నగదు లేదని తిప్పిపంపారు. దీంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించగా న్యాయమూర్తి జైలు, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారన్నారు.

అన్ని కాలాల్లోనూ ఒకేలా సాగదు!

● శీతాకాలంలో రొయ్యలకు గడ్డుకాలం
● అవగాహనతో సాగుచేస్తేనే మేలు

కలిదిండి, న్యూస్‌టుడే : ఆక్వా సాగుపై వాతావరణ ప్రభావం అత్యధికంగా ఉంటుంది. ఎండ.. వాన.. చలి. వీటిలో ఏది ఎక్కువైనా.. తక్కువైనా సమస్యే. కాలానుగుణంగా సాగు పద్ధతులు మార్చుకుంటేనే నష్టాల బారిన పడకుండా గట్టెక్కవచ్చంటున్నారు మత్స్యశాఖ అధికారులు. ముఖ్యంగా శీతాకాలంలో కచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

సాధారణ రోజుల్లో.. సాధారణ రోజుల్లో ఎకరాకు రొయ్య పిల్ల గరిష్ఠంగా 2 లక్షల వరకు వేసుకోవచ్చు. ఉష్ణోగ్రతలు నిలకడగా ఉండటానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. అందువల్ల మేత కౌంటుకు అనుగుణంగా తిన్నంత మేర వేసుకోవచ్చు. వాతావరణంలో ఆకస్మిక మార్పులు వస్తే తప్ప.. ఏరియేటర్లు నిరంతరంగా తిప్పాల్సిన అవసరం లేదు.

పట్టుబడి చేసిన రొయ్యలు

మేత తినవు.. శీతాకాలంలో ఎకరాకు 60 - 80 వేలు వేసుకుంటే మంచిది. వాతావరణం చల్లగా ఉండడం వల్ల రొయ్యల్లో జీర్ణ ప్రక్రియ తగ్గి మేత సరిగా తినవు. అందువల్ల సాధారణ రోజుల్లో కంటే 10-20 శాతం తగ్గించి వేయాలి. చెరువు అడుగు భాగంలో నీరు వేడిగా.. పైభాగంలో నీరు చల్లగా ఉంటుంది. చెరువంతా సమాంతర ఉష్ణోగ్రత ఉండే విధంగా ఏరియేటర్లు రాత్రి, పగలు ఆపకుండా తిప్పాలి. నీటిని తరచూ పరీక్ష చేయించుకోవాలి. సీడ్‌కు పీసీఆర్ పరీక్ష తప్పనిసరి. మంచిని కలగజేసే సూక్ష్మజీవులను మేతలో కలిపి చెరువులో వేయాలి.

నష్టాలొస్తాయి.. 'శీతా కాలంలో రొయ్య ఎదుగుదల ఉండదు. మేత తక్కువగా తినడం దీనికి ఓ కారణం. తిన్నా.. తినకపోయినా కౌంటు ఆధారంగా మేత వేసేస్తే.. 20 శాతం మేత చెరువు అడుగు భాగంలోకి దిగిపోతుంది. దీనివల్ల అమ్మోనియా పెరిగిపోయి.. పీహెచ్‌ను హెచ్చు స్థాయికి తీసుకెళ్తోంది. దీంతో రొయ్యలు ఒత్తిడికి గురవుతాయి. వైట్ స్పాట్ వంటి వ్యాధులొస్తాయి. వీటి నివారణకు మళ్లీ మందులు వాడడం వల్ల ఖర్చులు పెరుగుతాయి' అని మత్స్యశాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి బి.రాజ్‌కుమార్ తెలిపారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

గొలుగొండ, న్యూస్‌టుడే: మన్యం నుంచి మైదాన ప్రాంతానికి గంజాయి తరలిస్తూ ముగ్గురు పోలీసులకు పట్టుబడ్డారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ, గొలుగొండ ఎస్సై రామారావు కథనం ప్రకారం.. ముందస్తు సమాచారంతో ఏటిగైరంపేట వద్ద పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బ్యాగులతో కాలినడకన వస్తున్న వారిని ఆపి తనిఖీ చేయగా రెండు కేజీల గంజాయి లభ్యమైంది. నిందితులు ఏలూరి జిల్లాకు చెందిన ప్రశాంతకుమార్, హరీష్‌కుమార్, సుమంత్‌గా గుర్తించారు. వారిని నర్సీపట్నం కోర్టులో హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి?

ముసునూరు, న్యూస్‌టుడే: వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిందని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన ముసునూరు మండలం రమణక్కపేటలో జరిగింది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మత్తె జ్యోతి (40) శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటి వద్ద వాంతులు చేసుకుంటూ స్పృహ తప్పి కింద పడిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆటోలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. ఆసుపత్రి కాపలాదారుడు తప్ప ఆ సమయంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేరు. దీంతో సకాలంలో చికిత్స అందక కొంతసేపటికి ఆసుపత్రి ఆవరణ ఆటోలోనే మృతి చెందింది. వెంటనే వైద్యురాలు రమ్యకు ఫోన్ చేయగా తన డ్యూటీ 4 గంటల వరకేనని, స్టాఫ్ నర్సులు రాత్రి 8 గంటలకు వస్తారని చెప్పారన్నారు. సరైన సమయంలో చికిత్స అందక, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులు, సిబ్బంది వల్లే జ్యోతి మృతి చెందిందని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై వైద్యురాలు రమ్యని వివరణ కోరగా బాధిత కుటుంబ సభ్యులు ఫోన్ చేసిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరిశీలించగా జ్యోతి అప్పటికే మృతి చెందిందని తెలిపారు. అయితే ముగ్గురు స్టాఫ్ నర్సులకు ఇద్దరు మాత్రమే ఉన్నారన్నారు. ఒకరికి ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు, మరొకరికి రాత్రి 8 నుంచి ఉదయం 8 వరకు విధులు నిర్వహిస్తారన్నారు.

రైలు ఢీకొని వృద్ధుడి దుర్మరణం

తణుకు, న్యూస్‌టుడే: తణుకు రైల్వే అవుట్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుందని రైల్వే పోలీసులు తెలిపారు. తణుకు మండలం కోనాల గ్రామానికి చెందిన సనమండ్ర గాంధీ (60) గతంలో కొబ్బరికాయల దింపు పనులు చేసేవారు. పదేళ్ల క్రితం చెట్టు ఎక్కుతుండగా విద్యుత్తు తీగలు తగిలి ప్రమాదానికి గురికాగా కుడిచేయి తొలగించారు. అప్పటి నుంచి కొబ్బరి కాయలు కొని విక్రయిస్తూ జీవిస్తున్నారు. గురువారం ఇంటి నుంచి బయటకు వచ్చిన గాంధీ తిరిగి ఇంటికి వెళ్లలేదు. రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారంటూ శుక్రవారం పలు సామాజిక మాధ్యమాల్లో రావడంతో కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. మద్యం మత్తులో రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టి మృతి చెందినట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.

తీర్థయాత్రకు వెళ్లిన వారి ఇంట్లో చోరీ

ఆచంట, న్యూస్‌టుడే: తీర్థయాత్రకు వెళ్లిన వారి ఇంట్లో బంగారం, వెండి, నగదు చోరీ అయిన ఘటన వేమవరంలో శుక్రవారం జరిగింది. వీటి విలువ సుమారు రూ.18.50 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు.. గ్రామానికి చల్లా శివ సత్యనారాయణ వారం రోజుల క్రితం కుటుంబ సమేతంగా ఉజ్జయిని వెళ్లారు. గత నెల 29న స్థానికులు ఇంటి వెనుక తలుపులకు వేసిన తాళం పగలగొట్టి ఉండటం గమనించారు. ఈ విషయం సత్యనారాయణకు చరవాణి ద్వారా సమాచారం అందించారు. జనవరి 1 సాయంత్రం తిరిగి వచ్చిన ఆయన బంగారం, వెండి ఆభరణాలు, నగదు లేకపోవడం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించి, దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఆచంట ఎస్సై కె.వెంకటరమణ తెలిపారు.

ఆర్వోబీల నిర్మాణానికి వేగంగా భూ సేకరణ: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రైల్వే పైవంతెనల నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియను త్వరితం పూర్తి చేస్తామని కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో దూర దృశ్య సమావేశం నిర్వహించారు. ఆర్వోబీల నిర్మాణం, ఎరువుల పంపిణీ, ధాన్యం సేకరణ తదితరాలపై సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి వెట్రిసెల్వి, సీపీవో వాసుదేవరావు, డీఎంహెచ్‌వో అమృతం, డీఎస్‌వో విలియమ్స్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రభుత్వ సేవల్లో ప్రజల సంతృప్తి స్థాయి మరింత పెంచేలా చర్యలు చేపట్టామని ఆమె పేర్కొన్నారు.

కులవివక్ష రూపుమాపేందుకు కృషి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కులవివక్ష రూపుమాపేందుకు తమ కమిషన్ పనిచేస్తోందని ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్.జవహర్ అన్నారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా శుక్రవారం జంగారెడ్డిగూడెం వచ్చారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన 8 నెలల్లో పలు సమీక్షలు నిర్వహించామని, తన దృష్టికి వచ్చిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. పట్టణానికి వచ్చిన జవహర్‌ను పలువురు తెదేపా నాయకులు, పట్టణ ప్రముఖులు కలిశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -147 రిటైల్ ధర 174 చికెన్ విత్ స్కిన్ - 252, చికెన్ స్కిన్‌లెస్ - 287. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

స.హ.చట్టంపై అవగాహన అవసరం: డీఎఫ్‌వో

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని డీఎఫ్‌వో పి.వి.సందీప్ రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయంలో స.హ.చట్టంపై అధికారులు, సిబ్బందికి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకుముందు అమీనాపేట ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. స.హ. చట్టం ద్వారా ప్రతి పౌరుడు తనకు కావాల్సిన సమాచారం పొందవచ్చన్నారు. పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత గడువులోపు అందజేయాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

REAL ESTATE

HOUSE FOR SALE

ఖండవల్లి గ్రామంలో కామెట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. సెల్: 9392122526.

PLOT FOR SALE

భీమవరం భారతి విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది. అమ్మకమునకు కలదు. సంప్ర॥ సెల్: 9392122526.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సర్వీసెస్ తణుకులో పనిచేయుటకు 25మంది సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8గం॥డ్యూటీ, W/H, జీతం: 15000/- + PF +ESI. ✆ 95818 58667

JOBS

Wanted B.Com/M.Com/MBA Finance/CA IPCC Dropouts To Be Work as Field Executive in Kakinada, Bhimavaram in a Reputed Audit Firm. Interested Persons (Male Only) Contact: 70135 11502 or mail to kowthahr@gmail.com

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.25 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

పాఠశాలకు వితరణ

ఉంగుటూరు, న్యూస్‌టుడే: అక్కుపల్లి గోకవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు ఆంగ్ల ఉపాధ్యాయిని ఎం.నిర్మల రూ.15 వేలు విలువైన ప్రింటర్ వితరణ చేశారు. ఆమెను ప్రధానోపాధ్యాయులు లక్ష్మీచైతన్య, వెంకట్రావు అభినందించారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కండి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన శ్రేణులు సన్నద్ధం కావాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్టీసీ జోనల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. కొత్త ఏడాదిలో నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి డివిజన్‌లోనూ పోటీ చేసేలా అభ్యర్థులు సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు మణిహారం అమరావతి

విద్యార్థిని అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: రాష్ట్రానికి మణిహారంగా అమరావతి రాజధాని రూపుదిద్దుకుంటోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాల విడిది కార్యాలయంలో శుక్రవారం విజ్ఞాన యాత్రకు అమరావతి బయల్దేరిన కొప్పాక ఉన్నత పాఠశాల విద్యార్థుల బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. చింతమనేని మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అన్నివిధాలా అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అమరావతి అంతా తిరిగి.. అక్కడి విషయాలు తెలుసుకోవాలని సూచించారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం: బడేటి

అర్జీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చంటి

పవరుపేట(ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. పవరుపేటలోని విడిది కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలు పరిష్కరించాలంటూ నగరవాసులు అందజేసిన అర్జీలు స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల వినతులకు సత్వరం పరిష్కార మార్గం చూపాలని అధికారులకు సూచించారు. నాయకులు వెంకటరత్నం, కిశోర్ పాల్గొన్నారు.

గ్రామీణులకు మెరుగైన సేవలు

గణపవరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. భీమవరం నుంచి ఉండి, గణపవరం, అర్థవరం మీదుగా తాడేపల్లిగూడేనికి వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసును శుక్రవారం జెండా ఊపి వారు ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటి వరకు అర్థవరానికి ఆర్టీసీ బస్సు సదుపాయం లేకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడేవారన్నారు. ఇకపై ఎలాంటి సమస్య ఉండదని, మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చని వారు పేర్కొన్నారు.

అన్నదాతల అభ్యున్నతికి కృషి: జేసీ

రైతుకు పాసుపుస్తకం ఇస్తున్న అభిషేక్ గౌడ

పెదపాడు, న్యూస్‌టుడే: అన్నదాతల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జేసీ అభిషేక్ గౌడ అన్నారు. పాత ముప్పర్రు పంచాయతీ ఈదులకుంటలో రీ సర్వే తర్వాత ముద్రించిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను శుక్రవారం రైతులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. రీ సర్వే అనంతరం రాజముద్రతో ముద్రించిన పాసు పుస్తకాలను రైతులు అందుకోవాలన్నారు. పెదపాడు మండలానికి మొదట విడతగా 1,256 పాసుపుస్తకాలు వచ్చాయన్నారు. రీ సర్వేలో భాగంగా గ్రామాలవారీగా భూ సర్వే, భూ సరిహద్దులు, దస్త్రాలు సరిదిద్దడం తదితరాలు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తహసీల్దారు ఎ.కృష్ణజ్యోతి, రీ సర్వే డీటీ టి.రామారావు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలు నివారిద్దాం

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో మాతా శిశు మరణాలను నివారిద్దామని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో వైద్యాధికారులు, సిబ్బందితో శుక్రవారం ఆమె సమావేశమై మాట్లాడారు. మాతా శిశు మరణాలు సున్నా శాతానికి రావాలంటే వైద్యులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా సేవలందించాలన్నారు. ప్రసూతి సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని దిశానిర్దేశం చేశారు. స్కానింగ్ సమయంలో శిశువుకు ఏమైనా ఇబ్బందులుంటే తగిన వైద్య సేవలందించాలని ఆదేశించారు. డీఎంహెచ్‌వో అమృతం, డీసీహెచ్ఎస్ పాల్ సతీశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు
దెందులూరు శాసనసభ్యులు గౌ॥ శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
B.సుమతి, తహసీల్దార్, మరియు సిబ్బంది V.R.O's
తహసీల్దారు వారి కార్యాలయము, దెందులూరు

జన్మదిన శుభాకాంక్షలు
మా శ్రేయోభిలాషులు, దెందులూరు MLA గౌ॥ శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు.
Md. ఆమెలు జమ MPDO
మరియు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు
MPDO కార్యాలయము, పెదపాడు

జన్మదిన శుభాకాంక్షలు
అలుపెరగని ప్రజానాయకులు, దెందులూరు MLA శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు
ముదునూరి వెంకట సుబ్బరాజు
TDP నాయకులు, Ex. వైస్ ప్రెసిడెంట్
మొండికోడు, ఏలూరు రూరల్ మండలం

జన్మదిన శుభాకాంక్షలు
మా శ్రేయోభిలాషులు, దెందులూరు MLA గౌ॥ శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు.
తహసీల్దార్ మరియు సిబ్బంది, V.R.O's
తహసీల్దారు వారి కార్యాలయము, పెదపాడు

జన్మదిన శుభాకాంక్షలు
దెందులూరు శాసనసభ్యులు గౌ॥ శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
దేవళ్లాజు మురళీకృష్ణ, దేవళ్లాజు అనూరాధ
Ex. సర్పంచ్, నడిపల్లి, పెదవేగి మండలం

జన్మదిన శుభాకాంక్షలు
మా శ్రేయోభిలాషులు, దెందులూరు శాసనసభ్యులు గౌ॥ శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు
ది ఏలూరు టౌన్ ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ ర.జి.నెం: 83/1982
అధ్యక్షులు: కె. నాగేశ్వరరావు (అడిదారి) కార్యదర్శి: అడబాల సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులు, ఏలూరు

జన్మదిన శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
గౌ॥ శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు శాసనసభ్యులు, దెందులూరు
తాతా సత్యనారాయణ
PACS అధ్యక్షులు, పెదవేగి
కొమ్మిన సతీష్, పర్సన్
పోతురాజు రాటాలు, పర్సన్
R.S.V. ప్రసాద్, CEO
పెదవేగి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మరియు సిబ్బంది

Happy Birthday MLA Sir
జన్మదిన శుభాకాంక్షలు
దెందులూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, అలుపెరగని ప్రజా నాయకులు, దెందులూరు MLA శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలతో...
శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు MLA, దెందులూరు
ది ఏలూరు క్లబ్ - ఏలూరు
గుత్తా పిచ్చియ్యచౌదరి ప్రెసిడెంట్
గుత్తా బాలచందర్ కళాధర్ (రాజా), సెక్రటరీ
కన్నెగాళ్ల సుధీర్ సెక్రటరీ
కమిటీ మెంబర్స్
పాలడుగు రాజేంద్రప్రసాద్
అప్పికట్ల వెంకట రామాంజనేయులు
జాస్తి శ్రీరామ్
కలగర కిషోర్
గూడపాటి మధుసూదనరావు
చలసాని సత్యనారాయణ
అడవికొలను సూరిబాబు (బాబ్జీ)
రావూరి మాధవరావు
పయిడేటి రమేష్‌కుమార్

జన్మదిన శుభాకాంక్షలు
మా శ్రేయోభిలాషులు, దెందులూరు శాసనసభ్యులు గౌ॥ శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు.
సబ్బితి నరసింహమూర్తి

జన్మదిన శుభాకాంక్షలు
దెందులూరు MLA శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
పర్వతనేని రంగారావు
28 సొసైటీల విలీనీకరణ సంఘం సత్యనారాయణపురం, దెందులూరు మండలం

జన్మదిన శుభాకాంక్షలు
దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు శాసనసభ్యులు, దెందులూరు
వేగుంట రాణి కిషోర్ Ex. సర్పంచ్, గాలాయగూడెం

జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
ఈడ్పుగంటి అనిల్
పెదవేగి మండల TDP అధ్యక్షులు

జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
మరీదు సత్యనారాయణ, పర్సన్
చాదిమెళ్ళ అచ్చమ్మ, పర్సన్

జన్మదిన శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు, దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు
M.S. ఫైబర్స్
ఘంటా శేషుకాంత్
లక్ష్మీపురం, పెదవేగి మండలం

జన్మదిన శుభాకాంక్షలు
దెందులూరు శాసనసభ్యులు గౌ॥ శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
G.విజయకుమార్‌రాజు, తహసీల్దార్, మరియు సిబ్బంది V.R.O's
తహసీల్దారు వారి కార్యాలయము, ఏలూరు రూరల్ మండలం

జన్మదిన శుభాకాంక్షలు
మా శ్రేయోభిలాషులు, దెందులూరు MLA శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు.
పెదపాడు LSCS
చైర్‌పర్సన్: గారపాటి స్టాలిన్
పర్సన్స్: P. సురేష్, K. కాళు
CEO: D.V. సుబ్బారావు మరియు సిబ్బంది

జన్మదిన శుభాకాంక్షలు
దెందులూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు శాసనసభ్యులు, దెందులూరు
పెదర్ల రాంబాబు
విజయరాయి
పెదవేగి మండలం

జన్మదిన శుభాకాంక్షలు
ప్రజా మనిషి, దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
పరశురాం భాస్కర దీక్షిత్, సర్పంచ్, కొప్పాక
పరసా రమాదేవి, ఉప సర్పంచ్, కొప్పాక
R. సాయికృష్ణ, సెక్రటరీ, గ్రామ పంచాయతీ, కొప్పాక

జన్మదిన శుభాకాంక్షలు
దెందులూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
గుంజ క్రీస్తు మణి మధుబాబు, సర్పంచ్, దుగ్గిరాల
చింతమనేని శివగోపాల్, ఉప సర్పంచ్, దుగ్గిరాల
R. సాయికృష్ణ, సెక్రటరీ, గ్రామ పంచాయతీ, దుగ్గిరాల

జన్మదిన శుభాకాంక్షలు
అలుపెరుగని ప్రజానాయకులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
యలమర్తి శ్రీనివాసరావు, Ex. సర్పంచ్, సానిగూడెం
మద్ద రమణ, సానిగూడెం గ్రామ TDP ప్రెసిడెంట్
మన్నే ఈశ్వరరావు, సానిగూడెం గ్రామ TDP సెక్రటరీ
కూరం శెట్టి శ్రీనివాసరావు
సుగసాని శివాజి
ముళ్లపూడి సుధాకర్
నేక్కి శివ
దాసి దాసు
కూరంశెట్టి మోహన్

జన్మదిన శుభాకాంక్షలు
మా శ్రేయోభిలాషులు, సౌమ్యులు, దెందులూరు శాసనసభ్యులు గౌ॥ శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు.
జాస్తి ఐలు
జాస్తి విజయలక్ష్మి

దెందులూరు నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న రైతు బాంధవులు, దెందులూరు MLA శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు
మోటేపల్లి పవన్ హరిశ్చంద్రకుమార్
చైర్ పర్సన్, జాలిపూడి ఎల్.ఎస్.సి.ఎస్
ది జాలిపూడి విశాల సహకార పరపతి సంఘం లి॥ నెం. 2880, జాలిపూడి
సంఘ మెంబర్లు & CEO, సంఘ సిబ్బంది, ఏలూరు రూరల్ మండలం

జన్మదిన శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు, దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ కుసుమ హరనాధ ఆగ్రోప్యూరల్ ప్రైవేట్ లిమిటెడ్
అలివేరు H.O. విజయరాయి- 534475
పెదవేగి మండలం, ఏలూరు జిల్లా, Cell: 81792 92105
చెన్నా నాగబాబు, శ్రీను, చందు, ప్రీతమ్
శ్రీ కనకదుర్గ రైస్‌మిల్లు మాదేపల్లి

జన్మదిన శుభాకాంక్షలు
దెందులూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న దెందులూరు శాసన సభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
WE BUILD YOUR TRUST SBRI
శ్రీ బాలాజీ రెడీమిక్స్ ఇండస్ట్రీస్
జంగారెడ్డిగూడెం రోడ్, గోపన్నపాలెం, ఏలూరు, విజయవాడ
✆ 88862 23457, 98667 10777
B.M.పెట్రో ఏజెన్సీస్, BPCL డీలర్స్, విజయరాయి
CH.పాపిరెడ్డి, బలుసు ప్రసాద్

జన్మదిన శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషులు, స్నేహశీలి, దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు శాసనసభ్యులు, దెందులూరు
ముదుండి సురేంద్రవర్మ (MS)
పాందువ్వ, ఉండి మండలం, ప॥గో॥ జిల్లా

(c) eenadu

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **విశ్వబ్రాహ్మణ కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం), రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ఆక్రమణ.. ఆక్రందన!

యథేచ్ఛగా డ్రెయినేజీల పూడ్చివేత

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు కూడలి.. రెండు మండలాలు, మూడు పంచాయతీల కలయిక. ఈ ప్రాంతంలో మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. డ్రెయినేజీల ఆక్రమణలు పెరిగిపోవడంతో సమస్య జటిలమవుతోంది. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రానికి యాత్రికులు భీమడోలు కూడలి మీదుగానే వెళ్లాల్సి ఉంది. వందలాది వాహనాలు, వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు.

భీమడోలు నుంచి ద్వారకాతిరుమల వైపు వెళ్లే కూడలిలో.. రహదారి పక్కన డ్రెయినేజీ సమీపంలో బండరాయిలు, మట్టి గుట్టలు పేరుకుపోయిన దృశ్యమిది. ఈ మార్గంలో శ్రీవారి భక్తులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రమాదకరంగా మారి.. భీమడోలు, పోలసానిపల్లి, ఎం.నాగులపల్లి పంచాయతీల కలయిక భీమడోలు కూడలి. ఏలూరు- రాజమహేంద్రవరం, భీమడోలు- ద్వారకాతిరుమల రహదారి కూడలి కావడంతో.. ఈ ప్రాంతం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. కూడలిలోని హోటళ్లు, మాంసం దుకాణదారులు, చిరు వ్యాపారులు డ్రెయినేజీల్లో వ్యర్థాలు పడేస్తున్నారు. ద్వారకాతిరుమల క్షేత్ర రూపక దేవాలయం పక్కన చిన తిరుపతి వైపు వెళ్లే దారి మధ్య డ్రెయినేజీపై మూత లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంటోంది. మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతుండటంతో దుర్వాసన వస్తోంది. అక్కడే రాజమహేంద్రవరం వైపు వెళ్లే బస్సులు ప్రమాదకరంగా మలుపు తిరుగుతుంటాయి.

కల్వర్టు నిర్మించాలని.. కూడలి నుంచి ద్వారకాతిరుమల వైపు వెళ్లే రహదారిపై కల్వర్టు నిర్మించడం ద్వారా సమస్యకు పరిష్కారం చూపొచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు అర్జీలిచ్చినా స్పందన మాత్రం కరవైందని వాపోతున్నారు. ‘భీమడోలు కూడలిలో ద్వారకాతిరుమల వైపు కల్వర్టు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. దీన్ని స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ పరిశీలనకు పంపుతాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం’ అని ర.భ.శా. ఏఈ భాస్కరరావు తెలిపారు.

కొత్త పింఛన్ల మంజూరుకు చర్యలు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో కొత్త పింఛన్ల మంజూరుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. బావాయిపాలెంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలువురు తమ సమస్యలను ఏకరవు పెట్టగా.. వాటన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పత్సమట్ల మాట్లాడుతూ.. అటు సంక్షేమం, ఇటు అభివృద్ధికి ప్రభుత్వం సమ ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే.. వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తహసీల్దార్ దుర్గాప్రసాద్, ఎంపీడీవో విజయకుమారి, నాయకులు ముత్యాల స్వామి, నిమ్మల దొరబాబు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అర్జీని పరిశీలిస్తున్న పత్సమట్ల

త్వరగా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి

పెదవేగి న్యూస్‌టుడే: మండలంలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం బీఎల్వోలతో ఆయన సమావేశమై మాట్లాడారు. 2002 ఓటర్ల జాబితాకు 2025 జాబితాకు మ్యాపింగ్ చేయాలన్నారు. ఈ ప్రక్రియను బీఎల్వోలు బాధ్యతాయుతంగా చేపట్టాలన్నారు. తహసీల్దారు భ్రమరాంబ, ఎంపీడీవో నాగేంద్రకుమార్, ఎన్నికల ఉప తహసీల్దారు సీహెచ్‌యూవీ కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో వాహనాలు నడుపుదాం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: చోదకులంతా ఏకాగ్రతతో వాహనాలు నడిపినప్పుడే ప్రమాదాలు నివారించగలమని ఆర్టీవో ఎస్‌బీ శేఖర్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 55 రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అందులో సుమారు 23 మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రజా రవాణాధికారిణి షేక్ షబ్నం మాట్లాడుతూ.. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ కార్మికులకు వైద్య పరీక్షలు చేయించడంతోపాటు రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఏలూరు డిపో మేనేజరు బి.వాణి, ఏఎంవీఐ ఎస్.జగదీశ్, ఏఎంటీ రజని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్టీవో శేఖర్

మాట్లాడుతున్న మదీనాబాషా

వేధింపులకు పాల్పడితే ఉపేక్షించం: ఎస్సై

భీమడోలు, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినులపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే ఉపేక్షించమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మదీనాబాషా అన్నారు. పూళ్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. చట్టాలపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలన్నారు. బాలలపై లైంగిక దాడులు, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన, సైబర్ నేరాలు, డయల్ 112పై అవగాహన కల్పించారు.

నేటి నుంచి చేనేత వస్త్ర ప్రదర్శన

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: నారాయణపురంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో శని, ఆదివారాల్లో చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పొత్తూరి కృష్ణంరాజు తెలిపారు. స్థానిక ఆడిటోరియంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. ‘ప్రతి ఇంటా స్వదేశీ- ఇంటింటా స్వదేశీ’లో భాగంగా క్షత్రియ కార్పొరేషన్ ఆధ్వర్యాన వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ధర్మవరం, వెంకటగిరి, పోచంపల్లి, గద్వాల్, పొందూరు, కంచి, మంగళగిరి, బండారులంక, పెద్దాపురం, నారాయణపేట చీరలు, ఇతర వస్త్రాలు ప్రదర్శించనున్నట్లు చెప్పారు. వీటిని ప్రజలు కొనుగోలు చేసి చేనేత కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. అరకు కాఫీ, మిల్లెట్ బిస్కెట్ల స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలని భాజపా నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి కోరారు. భాజపా జిల్లా కార్యదర్శి నగరపాటి సత్యనారాయణ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణంరాజు

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

భీమడోలు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. భీమడోలు శాఖా గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని అభివృద్ధి కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. సూరప్పగూడెంలోని మంచినీటి చెరువులో పెరిగిన కర్రనాచు తొలగించాలని గ్రామస్థులు అర్జీ సమర్పించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు.

వినతి స్వీకరిస్తున్న వీరాంజనేయులు

పౌరసేవ లేని సరఫరా!

కొయ్యలగూడెం గ్రామీణ, పోలవరం, కామవరపుకోట, ఉంగుటూరు, న్యూస్‌టుడే: చౌకధరల దుకాణాల నిర్వహణ ఇష్టారాజ్యంగా ఉంది. ప్రభుత్వ మార్గదర్శకాలు గాలికొదిలేశారు. నిల్వల వివరాల సూచికల నిర్వహణ సక్రమంగా లేదు. వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరకులు అందజేయాలన్న ప్రభుత్వ ఆదేశాలు అమలు కావట్లేదు. ఇంటికి వెళ్లి వేలిముద్ర (బయోమెట్రిక్) వేయించుకుని సరకుల కోసం దుకాణం వద్దకు రమ్మని చెబుతున్నారు. ముద్ర వేసినా వృద్ధులు దుకాణం దగ్గరకు వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సిందే. బియ్యం వద్దనుకునే కొందరు కార్డుదారులకు దుకాణం దగ్గరే నగదు ఇచ్చే పరిస్థితులు కనిపించాయి. జిల్లాలోని పలు దుకాణాలను ‘న్యూస్‌టుడే’ బృందం శుక్రవారం పరిశీలించింది.

పరిశీలన

జిల్లాలో... మొత్తం దుకాణాలు: 1123 కార్డులు: 614839

వివరాలేవీ..? కొయ్యలగూడెంలోని 29వ నంబర్ రేషన్ దుకాణంలో ఏ రకం కార్డులు ఎన్ని అనే వివరాలేమీ లేవు. ఆ స్థానంలో ఆధ్యాత్మిక నినాదం రాసి ఉంది. స్టాకు వివరాలు కూడా ‘న్యూస్‌టుడే’ పరిశీలన సందర్భంలోనే సరిచేశారు. అదే సమయంలో చేతిలో సంచి ఏమీ లేకుండానే వచ్చిన ఒక కార్డుదారుడు స్మార్ట్ కార్డు తీసుకుని దగ్గరకు వస్తుండగా డీలరు సైగలతో అక్కడే ఆగి వెనుదిరగడం గమనార్హం. అలా అతడు ఎందుకు వెనుదిరిగాడన్నది ప్రశ్నార్థకం.

మోసుకోవాల్సిందే.. పోలవరంలోని బీసీ కాలనీకి చెందిన మల్లి రాములు కార్డుపై వయస్సు 72 సంవత్సరాలు ఉంది. రేషన్ దుకాణం వద్దకు కాలినడకన వచ్చి బయోమెట్రిక్ వేసి ఐదు కిలోల బియ్యం సంచి నెత్తిన పెట్టుకుని వెళ్లాడు. అరవయ్యేళ్లు పైబడిన జాబితాలో అతని పేరు లేదని డీలరు చెప్పారు. అధికారులు ఇచ్చిన జాబితాలోని వృద్ధులకైనా వారి ఇంటి నుంచి ఎవరొచ్చినా రేషన్ ఇస్తున్నామని, తర్వాత వారి వద్దకు వెళ్లి బయోమెట్రిక్ తీసుకుంటున్నామన్నారు.



వృద్ధులైనా బియ్యం కోసం దుకాణం వద్దకు వెళ్లాల్సిందే

మాటేశారు.. ఉడాయించారు తడికలపూడిలో 19వ నంబర్ దుకాణం ఉదయం 7.30 గంటలకే తెరిచారు. ఈ దుకాణం వీధిలో చివరన రేషన్ బియ్యం కొనుగోలు చేసే వ్యక్తులు మాటేసుకుని ఉన్నారు. కార్డుదారుల వద్ద కిలో రూ.15లకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. ‘న్యూస్‌టుడే’ అక్కడకు చేరేసరికి అంతా ఉడాయించారు. పలు దుకాణాల వద్ద నిత్యం ఇదే తంతు నడుస్తోంది.

ముద్ర కోసమే ఇంటికి.. ఉంగుటూరు మండలం నారాయణపురంలో 75 ఏళ్ల వృద్ధురాలు రూపమ్మ ఇంటికి డీలరు వెళ్లి బయోమెట్రిక్ తీసుకున్నారు. రేషన్ కోసం మాత్రం దుకాణం వద్దకు రమ్మనడంతో చేసేది లేక దుకాణంలో బియ్యం తీసుకుని ఇంటికి మోసుకెళ్లారు.



చర్యలు తీసుకుంటాం.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే డీలర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ చెప్పారు. విజిలెన్సు బృందాలను పంపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

బాస్కెట్‌బాల్ జాతీయ జట్టుకు ఎంపిక

ఏలూరు అర్బన్, నగరం- న్యూస్‌టుడే: చెన్నై వేదికగా ఈ నెల 4 నుంచి 10 వరకు జరగనున్న జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు జిల్లా నుంచి ఆరుగురు క్రీడాకారిణులు ఎంపికయ్యారు. ఏ.టాలీ అనిత, బి.లీలావతి, జి.నాగదేవి, ఆర్.మహతి, పి.నాగవినయశ్రీ, పీఎల్ ప్రవల్లిక అర్హత సాధించారన్నారు. జిల్లా నుంచి ఒకేసారి ఆరుగురు జాతీయ పోటీలకు ఎంపిక కావడం ఇదే ప్రథమమని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులను ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణారెడ్డి, జి.శ్రీనివాసరావు, శిక్షకుడు మురళీకృష్ణ అభినందించారు.

శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: స్థానిక పవరుపేటలోని గంగానమ్మ జాతర నేత్రపర్వంగా కొనసాగుతోంది. శుక్రవారం మేడల ప్రాంగణంలో పెద్దఎత్తున మహిళలు సామూహిక లక్ష కుంకుమార్చన పూజలు చేశారు. కొలుపుల కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

సామూహిక పూజలు చేస్తున్న మహిళలు

కిసుక్కుమనని కియోస్క్‌లు!

ఉంగుటూరు రైతు సేవా కేంద్రంలో కియోస్క్ యంత్రం మూలకు చేరిన దృశ్యమిది. అంతర్జాల సదుపాయం కల్పించకపోవడంతో.. రూ.లక్షలు విలువైన యంత్రం నిరుపయోగంగా తయారైంది.

ఉంగుటూరు, న్యూస్‌టుడే: రైతు సేవా కేంద్రాల్లో కియోస్క్ యంత్రాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. గత ప్రభుత్వం హయాంలో కోట్లాది రూపాయలు వ్యయంతో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన యంత్రాలు మూలకు చేరాయి. రైతులకు మెరుగైన సేవలు అందించాలన్న ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేయగా.. అనాలోచిత నిర్ణయాలతో ఆశయం నీరుగారింది.

నియోజకవర్గ వివరాలిలా..

మండలం	ఆర్‌ఎస్‌కేలు
ఉంగుటూరు	25
భీమడోలు	17
నిడమర్రు	14
గణపవరం	20

ప్రణాళిక లేక.. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసేందుకు కియోస్క్ యంత్రాలు సరఫరా చేసింది. అంతర్జాలంతోనే ఇవి పని చేస్తాయి. ప్రణాళిక లేమితో వైకాపా యంత్రాలిచ్చి అంతర్జాల సౌకర్యం కల్పించలేదు. దీంతో సిబ్బంది తమ ఫోన్లలోని హాట్ స్పాట్ ద్వారా కొన్ని రోజులు సేవలందించారు.

మరమ్మతులకు గురై.. తర్వాత చరవాణిలో దీనికి సంబంధించిన యాప్ ఉండటంతో కియోస్క్‌ల జోలికి వెళ్లడం మానేశారు. ఫలితంగా ఒక్కొక్కటిగా మూలకు చేరాయి. కొన్ని చోట్ల మరమ్మతులకు గురయ్యాయి. ఉంగుటూరు నియోజకవర్గంలో 76 రైతు సేవా కేంద్రాలు ఉన్నాయి. వీటికి సరఫరా చేసిన దాదాపు అన్ని కియోస్క్‌లు నిరుపయోగంగా మారాయి. దీంతో కూటమి ప్రభుత్వం వచ్చాక సొసైటీల ద్వారానే ఎరువులు విక్రయిస్తోంది.

కౌలు రైతుల రక్షణకు చట్టం తేవాలి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కౌలు రైతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తేవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక అన్నే భవన్‌లో దేవాలయ కౌలు రైతులతో శుక్రవారం సమావేశమై మాట్లాడారు. కౌలు రైతులకూ అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం, రబీ పంట రుణాలు అందజేయాలని కోరారు. 2019 పంట సాగుదారు హక్కు చట్టం రద్దు చేయాలని కోరారు. కౌలు రైతులకు మేలు చేసేలా కొత్త చట్టం అమలు చేయాలన్నారు. దేవాలయ భూముల సాగుదారులకు కౌలు కార్డులు అందించాలని ఆయన కోరారు.

జన్మదిన శుభాకాంక్షలు

రైతు బాంధవుడు, అపర భగీరథుడు, అలుపెరగని ప్రజా నాయకుడు, దెందులూరు MLA శ్రీ చింతమనేని ప్రభాకర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.

గారపాటి కొండయ్యచౌదరి చైర్‌పర్సన్ & పర్సన్స్, CEO & సిబ్బంది, LSCS దెందులూరు	ముసునూరి వీర వెంకట సత్యనారాయణ (శ్రీను) చైర్‌పర్సన్ & పర్సన్స్, CEO & సిబ్బంది, LSCS సీతంపేట
పసుమర్తి మధు చైర్‌పర్సన్ & పర్సన్స్, CEO & సిబ్బంది, LSCS జోగన్నపాలెం	బొడ్డేటి మోహన్‌బాబు చైర్‌పర్సన్ & పర్సన్స్, CEO & సిబ్బంది, LSCS పోతునూరు
పూజారి వెంకటేశ్వర్ల నాయుడు చైర్‌పర్సన్ & పర్సన్స్, CEO & సిబ్బంది, LSCS గాలాయగూడెం	వెలమాటి అనిల్‌కుమార్ చైర్‌పర్సన్ & పర్సన్స్, CEO & సిబ్బంది, LSCS కొవ్వలి

అభినందనలు

మాకు అత్యంత ఆత్మీయులు, స్నేహపాత్రులైన శ్రీ కాట్నేని లక్ష్మీకృష్ణప్రసాద్ గారు నేడు (3-01-2026) ఆంధ్రప్రదేశ్ కమ్మ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేయుచున్న శుభసందర్భముగా వారికి ఇవే మా హృదయపూర్వక అభినందనలు. ... చైర్మన్ శ్రీ నాదెండ్ల బ్రహ్మం చౌదరి గార్కి ... శుభాభినందనలు.

మీ.. **కొండపల్లి కేసుబాబు** (Ex.MPP)
మేనేజింగ్ డైరెక్టర్
అంజని ఆగ్రోటెక్ ఇండస్ట్రీస్, జంగారెడ్డిగూడెం

TENDER NOTICE

Action For Food Production (AFPRO)

Tender Notice for Supply of Tarpaulins with Branding

Date: 02.01.2026

Sealed tenders are invited from experienced and reputed manufacturers / suppliers / agencies for the supply of Tarpaulins with approved branding, as per AFPRO specifications.

The tender documents can be downloaded from the **website www.afpro.org.**

Tender submission deadline: 07.01.2026 Up to 5:00 PM

నిలిచిన తాగునీటి సరఫరా

నిడమర్రు, న్యూస్‌టుడే: నారాయణపురం నుంచి నిడమర్రు మండలంలో ఆరు గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచింది. గురువారం రాత్రి నుంచి పెదనిండ్రకొలను, దేవరగోపవరం, పత్తేపురం, ఆముదాలపల్లి, బైనేపల్లి, తోకలపల్లి గ్రామాలకు నీరందకపోవడంతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పత్తేపురం- తోకలపల్లి మధ్య పైపులైను దెబ్బతినడంతో.. కొల్లేరు తాగునీటి ప్రాజెక్టు నుంచి సరఫరా నిలిపివేశారు. శనివారం సాయంత్రానికి సరఫరా సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

ఎట్టకేలకు చెత్త తొలగింపు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: పెదవేగి మండలం లక్ష్మీపురం సమీప పోలవరం కుడికాలువ వెంబడి పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది ఎట్టకేలకు తొలగించారు. ‘చెత్త.. దుర్గంధమే అంతా’ శీర్షికన శుక్రవారం ‘ఈనాడు’లో ప్రచురితమైన చిత్ర కథనానికి ఎంపీడీవో నాగేంద్రకుమార్, సర్పంచి మేకా కనకనాగరాజ్ స్పందించి సమస్య పరిష్కరించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పెదపాడు, న్యూస్‌టుడే: వేగివాడ, తాళ్లగోకవరం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఆర్‌డీఎస్‌ఎస్ పథకం పనులు, చెట్ల కొమ్మలు నరికివేత కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.ఎం.అంబేడ్కర్ తెలిపారు.

గ్యాస్ బిళ్లలు మింగి యువకుడి ఆత్మహత్య

దెందులూరు, న్యూస్‌టుడే: భీమడోలు మండలం వడ్డిగూడేనికి చెందిన సత్తెనపల్లి రవి(33) భార్యతో కలిసి దెందులూరు మండలం పోతునూరులో రొయ్యల చెరువులకు కాపలా ఉంటున్నారు. మద్యానికి బానిసైన రవి.. శుక్రవారం ఉదయం చెరువు గట్టుపై పందికొక్కులకు పెట్టే గ్యాస్ బిళ్లలు మింగి ఇంటికొచ్చి అస్వస్థతకు గురయ్యారు. అతడిని ఆటోలో ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ద్విచక్ర వాహనాల ఢీ

భీమడోలు: పినకడిమి గ్రామానికి చెందిన కిన్నెర దుర్గారావు తన మిత్రుడితో కలిసి ద్విచక్ర వాహనంపై ద్వారకాతిరుమల దైవ దర్శనానికి వెళ్తున్నారు. మార్గం మధ్యలోని సూరప్పగూడెం సర్వీసు రోడ్డుపై మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ఘటనలో దుర్గారావుకు గాయాలు కాగా, విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

భూ వివాదాలకు రీ సర్వేతో పరిష్కారం

భీమడోలు, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేతో భూముల వివాదాలు పరిష్కరించుకోవచ్చని జిల్లా డిప్యూటీ సర్వే ఇన్‌స్పెక్టర్ టి.బి.ఎన్.వి.రమణారావు అన్నారు. మండల కేంద్రం భీమడోలులో రీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. భీమడోలు గ్రామ పరిధిలో 4,999 ఎకరాల భూమిని రీ సర్వే చేయనున్నట్లు చెప్పారు. ఇందుకు అయిదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి.. అత్యాధునిక పరికరాలతో ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల సర్వేయర్ ఎన్.ధర్మారావు, డీటీ పి.కామేశ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

భూముల పటాన్ని పరిశీలిస్తున్న రమణారావు తదితరులు

నిస్వార్థ కమ్యూనిస్టు బర్దన్: సీపీఐ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాడిన నిస్వార్థ కమ్యూనిస్టు నేత ఏపీ బర్దన్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ అన్నారు. స్థానిక ఆర్‌ఆర్‌పేట స్ఫూర్తి భవన్‌లో సీపీఐ నగర సమితి ఆధ్వర్యాన శుక్రవారం బర్దన్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాల సాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బర్దన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. నాయకులు హేమశంకర్, వరప్రసాద్, లక్ష్మీఇందిర, సుధారాణి, విజయ, స్వాతి, అభిలాశ్ పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -147 రిటైల్ ధర 174 చికెన్ విత్ స్కిన్ - 252, చికెన్ స్కిన్‌లెస్ - 287.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

వారం రోజుల్లోపు గణన పూర్తి: సీపీవో

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఏడో చిన్న నీటి వనరులు, రెండో నీటి కుంటల గణనను 2023-24 ఆర్థిక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుని వారం రోజుల్లోపు పూర్తి చేయాలని జిల్లా అర్థ గణాంకాధికారి (సీపీవో) వాసుదేవరావు ఆదేశించారు. స్థానిక సీపీవో కార్యాలయంలో డివిజనల్, ఉప, మండల గణాంక అధికారులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. జిల్లాలో నీటి కుంటల గణన 99 శాతం పూర్తయిందన్నారు. పెదవేగి, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో గణనను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

వృద్ధులకు సర్కారు బాసట

పెదవేగి న్యూస్‌టుడే: వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు కూటమి సర్కారు బాసటగా నిలుస్తోందని సర్పంచి శ్రీరామ్మూర్తి అన్నారు. మండల కేంద్రం పెదవేగిలో పలువురికి శుక్రవారం స్పౌజ్ పింఛన్లు అందజేశారు. నాయకులు కంచన మోహన్‌రావు, ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES — బంగారం బ్యాంకులో/ ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నచో విడిపించి అధిక మొత్తం ... Ph: 81422 92071.

SECURITY GUARDS — ... 95818 58667

HEALTH & CARE

JOBS — Wanted B.Com/M.Com/MBA Finance/CA IPCC Dropouts To Be Work as Field Executive in Kakinada, Bhimavaram in a Reputed Audit Firm. Interested Persons (Male Only) Contact: 70135 11502 or mail to kowthahr@gmail.com

AYURVEDIC — ... B.A.M.S., సెల్: 94401 74949.

REAL ESTATE

HOUSE FOR SALE — ... సెల్: 9392122526.

PLOT FOR SALE — ... సెల్: 9392122526.

గమనిక — ... 89776 39662, 89776 39663

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

నేడు సూచించిన కోడిగ్రుడ్ల ధర ... 6.25 ... 08819-224254

పోలవరం

•పోలవరం •చింతలపూడి

పురాతన నాణేలు, కరెన్సీ ప్రదర్శన

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: పురాతన నాణేలు, డిజిటల్ కరెన్సీ, విదేశీ కరెన్సీలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉంటే పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందని ప్రిన్సిపల్ డా.ఎన్.ప్రసాద్‌బాబు అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పురాతన నాణేలు, రూపాయి నోట్లు సేకరించే అలవాటుపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ దేశాల కరెన్సీ, నాణేలను ఆర్థికశాస్త్ర విద్యార్థులు ప్రదర్శించారు.

జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ

5వ స్థానం కైవసం చేసుకున్న అమ్మాజీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రిలో ఫార్మసీ అధికారిణిగా విధులు నిర్వర్తిస్తున్న ఇరపా అమ్మాజీ జాతీయ స్థాయి యోగాసన పోటీల్లో ప్రతిభ చూపారు. జనవరి డిసెంబర్ 29 నుంచి జనవరి 1 వరకు మహారాష్ట్రలో సంగమనేర్ ధ్రువ గ్లోబల్ స్కూల్‌లో జరిగిన జాతీయస్థాయి యోగాసన పోటీల్లో 5వ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది, పట్టణ ప్రముఖులు ఆమెకు అభినందనలు తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కన్నాయగూడెంలో ప్రధాన రహదారి పూర్తిగా పాడైంది. వాహనాల వేగానికి దుమ్ము ఎగిసిపడుతోంది.
- మద్దుకూరి ప్రసాద్, సతీష్, వెంకన్న, శేఖర్, సత్తిరాజు

✔ స్థానికుల సహకారంతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- రుక్సానా, పంచాయతీ కార్యదర్శి, పొంగుటూరు**

మ్యాపింగ్ వెంటనే పూర్తి చేయాలి

పోలవరం, బుట్టాయగూడెం, టి.నరసాపురం, న్యూస్‌టుడే: బీఎల్‌వోల వద్ద ఉన్న యాప్‌లో ఓటర్ల మ్యాపింగ్ చేసే ప్రక్రియ ఆశాజనకంగా లేదని, త్వరితగతిన పూర్తిచేయాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎంవీ.రమణ ఆదేశించారు. పోలవరంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం బీఎల్‌వోలతో నిర్వహించిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడారు. ఓటర్ల జాబితాను దగ్గర ఉంచుకుని వారి వివరాలు మ్యాపింగ్ వెంటనే పూర్తిచేయాలని త్వరలో సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందుగా ఈ పనులు పూర్తి చేయాలని చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ సాయిరాజు తదితరులు పాల్గొన్నారు. బుట్టాయగూడెం, టి.నరసాపురం తహసీల్దారు కార్యాలయాల వద్ద కూడా ఆయా మండలాల బూత్ లెవెల్ అధికారులతో ఆమె సమావేశాలు నిర్వహించారు.

పోలవరంలో మాట్లాడుతున్న ఆర్డీవో రమణ

వీరన్నకు ఘన నివాళి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అత్యున్నతమైన వ్యక్తిత్వంతోపాటు చివరి వరకు కమ్యూనిస్టుగా జీవించి ఎన్నో సేవలందించిన మహోన్నత వ్యక్తి మొగళ్లపు వీరన్న అని సీపీఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణరాజు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుంచె వసంతరావు అన్నారు. వీరన్న జయంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలోని ఆయన విగ్రహానికి శుక్రవారం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆసుపత్రి నిర్మాణానికి 5 ఎకరాలు, సబ్‌స్టేషన్ నిర్మాణానికి 2.5 ఎకరాలను దానంగా ఇవ్వడంతో పాటు సేవాకార్యక్రమాలు చేసిన మహాదాత వీరన్న అని కొనియాడారు.

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బాధల వేళ.. ఆర్థిక భరోసా..!

ముఖ్యమంత్రి సహాయ నిధితో సాంత్వన

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అనుకోని పరిస్థితుల్లో ఆరోగ్యం పాడై సహాయం కోసం ఎదురుచూసే బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా అందిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. దీర్ఘకాలిక వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యలకు మెరుగైన వైద్యం పొందలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వెన్నుదన్నుగా నిలుస్తోంది. గత వైకాపా హయాంలో సహాయం కోసం దరఖాస్తు చేసినా.. పట్టించుకొనే నాథుడు ఉండని పరిస్థితి. కూటమి సర్కారు అటువంటి వ్యవస్థను రూపుమాపింది. తరచూ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగే పనిలేకుండా ..దరఖాస్తు చేసుకున్న నెలల వ్యవధిలోనే సీఎంఆఫ్ చెక్కులు, ముందస్తుగా ఎల్‌వోసీలను అందిస్తూ బాధితులకు బాసటగా నిలుస్తోంది.

జంగారెడ్డిగూడెంలో ఫయాజ్‌కు చెక్కు అందిస్తున్న నాయకులు (పాత చిత్రం)

✪ జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ఎండీ ఫయాజ్ (20) నొయిడాలోని ఓ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. గత ఏడాది మే నెలలో ఫయాజ్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అతడి వైద్యానికి రూ.25 లక్షల వరకూ ఖర్చయింది. ఇంకా మెరుగైన వైద్యం అందించాల్సి ఉండటంతో తండ్రి ఫైజు కుమారుడిని స్వగ్రామం తీసుకొచ్చేశాడు. అనంతరం స్థానిక తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. అక్టోబర్‌లో రూ.11 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేశారు.

మండలం	లబ్ధిదారులు	సాయం(రూ॥)
చింతలపూడి	200	55,04,967
జంగారెడ్డిగూడెం	150	1,82,90,498
లింగపాలెం	125	92,48,015
కామవరపుకోట	145	1,05,57,723

✪ జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వి.సత్యనారాయణ కొంత కాలంగా మూత్రపిండాల జబ్బుతో ఇబ్బంది పడుతున్నారు. వైద్యానికి రూ.2.5 లక్షలు ఖర్చుకాగా సీఎంఆర్ఎఫ్ కింద రూ.90వేలు చెక్కు వచ్చింది.

నియోజకవర్గంలో.. చింతలపూడి నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులతోపాటు అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులకు ముందస్తుగా ఎల్‌వోసీలను అందించడంతో బాధితులు ఆర్థిక సాంత్వన పొందుతున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధిలో భాగంగా 620 మంది బాధితులకు రూ.4.36 కోట్ల చెక్కులను గత ఏడాది అందించారు. 46 మందికి రూ.96 లక్షల ఎల్‌వోసీల బాధితులకు ఇచ్చారు.

నూకాలమ్మకు విశేష పూజలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలో నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకాలు, మూలవిరాట్‌కు ఏకాదశ హారతి, ఇతర పూజాదికాలు వైభవంగా చేపట్టారు. పట్టణానికి చెందిన మోతుకూరి వీర వెంకట్రావు, పద్మావతి దంపతులు అమ్మవారి వెండి చీర తయారీ నిమిత్తం రూ.5,116 విరాళంగా అందించినట్లు ఆలయ శాశ్వత ఛైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు.

ఆధ్యాత్మిక ప్రగతికి భక్తిమార్గమే శరణ్యం

పోలవరం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక ప్రగతికి భక్తిమార్గమే శరణ్యమని బ్రహ్మశ్రీ విద్యాసాగర్ అన్నారు. పోలవరం గ్రామంలో దత్తసాయి సేవాసదన్‌లో శుక్రవారం సత్యసాయి సేవాసంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. భక్తులు సత్యసాయిబాబా చిత్రపటానికి పూజలు చేసి హారతులు ఇచ్చారు.

అష్టోత్తర కలశాలతో స్నపన

కలశాలకు పూజలు చేస్తున్న అర్చకులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గవరవరం సత్యనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని అష్టోత్తర కలశ స్నపన, స్వామివారికి అభిషేక పూజలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 108 కలశాలతో గ్రామోత్సవం చేశారు. అనంతరం ఆలయంలో పవిత్రజలాలు కలిగిన కలశాలకు విశేష పూజలు, మూలమంత్ర హోమాలు, మహాపూర్ణాహుతి కార్యక్రమాలను భక్తులు ఆద్యంతం తిలకించారు.

రీసర్వేతో రైతుకు పూర్తి హక్కులు

చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలుగో విడత రీసర్వే ప్రక్రియ సమర్థంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీసర్వే ద్వారా పక్కాగా భూముల స్వచ్ఛీకరణ జరుగుతుందన్నారు. ఇందులో చిన్న చిన్న లోపాలు దొర్లినా సరిదిద్దుకునేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

చింతలపూడిలో పాసుపుస్తకం అందజేస్తున్న రోషన్ కుమార్

ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ.. చింతలపూడి, న్యూస్‌టుడే: గణిజర్ల, రాఘవాపురం గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ స్థానిక క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన రూ.1.82 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

జంగారెడ్డిగూడెం పట్టణం, బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం పట్టెన్నపాలెం గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు పోల్నాటి బాజ్జి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించారు.

పట్టెన్నపాలెంలో..

✦ బుట్టాయగూడెం మండలంలో భూములు రీ-సర్వే చేసిన అచ్చియ్యపాలెం, కె.బొత్తప్పగూడెం, అమ్మపాలెం, కామయ్యకుంట గ్రామాల్లో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను తహసీల్దారు పీవీ చలపతిరావు శుక్రవారం అందజేశారు.

ఆర్థికంగా బలపరచడమే ప్రభుత్వ సంకల్పం

పట్టాదారు పాసు పుస్తకాలను చూపుతున్న ఎమ్మెల్యే బాలరాజు, నాయకులు, రైతులు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: రైతులను ఆర్థికంగా బలపరచడమే ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. కొత్తగా రూపొందించిన పట్టాదారు పాసుపుస్తకాలను పి.అంకంపాలెంలో శుక్రవారం ఆయన రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తమ ఫొటోలను పట్టాదారు పాసుపుస్తకాలపై ముద్రించుకుని ప్రచారానికి వాడుకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తుందని వెల్లడించారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, తహసీల్దారు ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దాతల చొరవతో.. కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: వసతిగృహాల విద్యార్థులకు మౌలిక వసతులను సమకూర్చడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. కొయ్యలగూడెంలోని బీసీ బాలికల పోస్ట్‌మెట్రిక్ వసతిగృహంలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని విద్యార్థినులకు దాతలు సమకూర్చిన పరుపులు, దుప్పట్లు అందజేశారు. కన్నాపురం వాసవీ దీపావళి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో సుమారు రూ.44వేల విలువైన రగ్గులు, పొంగుటూరుకు చెందిన వ్యాపారవేత్త కొల్లూరు సత్యనారాయణ రూ.10వేల విలువైన దుప్పట్లను సమకూర్చారు. ఈ మేరకు దాతలను ప్రోత్సహించిన తహసిల్దారు ఎన్.నాగరాజును ఎమ్మెల్యే అభినందించారు.

బాలాంబిక ఆలయ పునఃప్రతిష్ఠ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: బయ్యనగూడెంలో జీర్ణస్థితికి చేరిన బాలంబిక అమ్మవారి ఆలయానికి శుక్రవారం పునఃప్రతిష్ఠ చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అభిషేకాల అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు స్థానికులు తీర్మానించారు.

పునఃప్రతిష్ఠ హోమం క్రతువులో భక్తులు

శ్రీవారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవం

ద్వారకాతిరుమల (జంగారెడ్డిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామి వారు ఉభయ దేవేరులతో కలిసి ఊరేగారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

జంగారెడ్డిగూడెం ఎంపీడీవోకు అదనపు బాధ్యతలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట ఎంపీడీవో బి.శ్రీనివాసులు డిసెంబర్ 31న ఉద్యోగ విరమణ చేశారు. దీంతో జంగారెడ్డిగూడెం ఎంపీడీవో కృష్ణప్రసాద్ కామవరపుకోట ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు. సిబ్బంది అభినందనలు తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, ELURU
(Senior Division) Eluru District
EP 11/2024 OS 606/2014
Betwen :
Mullapudi Veera Raju..- DHR
V/S
Vaddi Rataiah.. - JDR

పై నెంబర్ గ్రంథములోని ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని డిక్రీ బాకీ వసూలు చేసుకొనుటకుగాను,JDR స్వాధీన హక్కు భుక్తంతో ఉన్న ఆస్తిని ది. 22/1/2026 తేదీన ఉదయం 10:30 నిమిషాలకు పై కోర్టు వారు ఎదుట బహిరంగంగా వేలం వేయబడును అని ఇందుమూలంగా తెలియజేయడం అయినది. కావున వేలము పాటలో పాల్గొనదలచిన వారు తమ ఆధార్ కార్డుతో పై కోర్టు వారి ఎదుట హాజరుకాగలరు.

షెడ్యూలు

Item No.2 : Amberpet Village in RS.No.710/2 Subsequintly Subdivided as R.S.No.710/2c1A an extent of Ac.0-30 cents and in R.S.No.710/1 an extent of Ac.0-27 in total Ac.0-57 Cents or 0.230 hectors of Land Boundd by
EAST = Land Belongs to Kurella Jayalakshmi
South = Water Chanel (Panta Bode)
West = Vaagu
North = Part Property of vaddi Venkatarao and Kucharla Somalamma
D.Hr.Value - 600000/-
Amina Value - 1995000/-
Market Value - 1197000/-
ఇట్లు
P. BHASKAR NARASIMHA MURTHY
ADVOCATE
ELURU
CELL : 9848143125

మహారాజశ్రీ చింతలపూడి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.ఎ.నెం. 66/2024 ఇన్ ఇ.పి.నెం. 19/2018 ఇన్ ఓ.ఎస్.నెం. 102/2015
బిట్వీన్:
శ్రీమతి తోట చిన్న వరలక్ష్మి ... పిటీషనర్
ఎదిరి
శ్రీ కొరిపల్లి సురేష్
శ్రీమతి బండారు రామసీత ... రెస్పాండెంట్స్‌టు
శ్రీమతి బండారు రామసీత
భర్త: వీర వెంకట సత్యనారాయణ
పట్టెన్నపాలెం గ్రామం, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా - 534455

పై నెంబరు వారెంటు గ్రంథములో మీరు 2వ రెస్పాండెంట్‌గా నోటీసును, ఇ.ఎ.నెం. 67/2024లో 2వ రెస్పాండెంట్‌గా నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై వారెంటు గ్రంథమునకు సంబంధించి శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ది. 20-01-2026వ తేదీ వాయిదా అయివున్నది. మీకు అభ్యంతరములు ఉన్న యెడల పై తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయముగా గానీ లేక మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అవ్వవలసినదిగాను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సం/- గోలి శ్రీనివాసరెడ్డి
పిటిషనర్ తరపు న్యాయవాది
చింతలపూడి, ఏలూరు జిల్లా.
ఫోన్. 81859 18515

ఎట్టకేలకు రోడ్డు వేశారు!

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం- జంగారెడ్డిగూడెం మార్గంలో రాకపోకలకు వాహన చోదకుల కష్టాలు తీరాయి. ఈ మార్గంలో అసంపూర్తిగా నిలిచిన రహదారి పనులను ఎట్టకేలకు పూర్తి చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ పథకం కింద బూసరాజుపల్లి శివారు కొత్త సింగన్నపల్లి కాలనీ నుంచి జంగారెడ్డిగూడెం బైపాస్ వరకు 5.8 కి.మీ. మేర రహదారి నిర్మాణానికి రూ.4.50 కోట్లు మంజూరు చేసింది. పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో చేపట్టిన పనులు ఏడు నెలల కిందట సాంకేతిక కారణాలతో నిలిచాయి. రహదారి దుస్థితిపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. తాజాగా రెండు లేయర్లు వేసి రహదారి నిర్మాణాన్ని పూర్తి చేశారు. 5.5 మీటర్ల వెడల్పుతో రోడ్డు వేశారు. ఇంకా రహదారికి ఇరుపక్కలా గ్రావెల్ వేయడం, వైట్‌లైన్ మార్కింగ్, అల్యూమినియం స్టడ్స్, గ్రామాల సమాచారం, ప్రమాద సూచికల బోర్డులు ఏర్పాటు చేసే పనులు చేయాల్సి ఉందని పంచాయతీరాజ్ మండల ఇన్‌ఛార్జి ఏఈ సత్యప్రకాశ్ తెలిపారు.

ఈ మలుపు దాటాలంటే గుబులే..!

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం-కొయ్యలగూడెం మండలాల సరిహద్దు కేఆర్‌పురం-కన్నాపురం గ్రామాల మధ్య తూర్పుకాలువ వద్ద మలుపు తిరిగే ప్రదేశంలో ర.భ.రహదారి వాహనచోదకుల రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. అసలే మలుపు ఆపై గోతులు ఉండటంతో దాటి వెళ్లేందుకు ఆందోళన చెందుతున్నారు. పోలవరం నియోజకవర్గాన్ని కలిపే ప్రధాన జాతీయ రహదారి ఇది. పోలవరం, ఐటీడీఏకు ఈ మార్గం నుంచే వెళ్తారు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తాయి. గోతులు పూడ్చేందుకు, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటుకు అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

అవి ఇవి అన్నీ

రిలే దీక్షలకు మద్దతు.. పోలవరం, న్యూస్‌టుడే: ప్రజాభిప్రాయం లేకుండా ప్రభుత్వం పోలవరం జిల్లా ప్రకటించిందని సీపీఎం మండల కార్యదర్శి కె.భాస్కర్ విమర్శించారు. శుక్రవారం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పోలవరంలో చేపట్టిన రిలేదీక్ష శిబిరాన్ని మండల కమిటీ సభ్యులు బి.భూచంద్రరావు, ఎం.చలపతిరావులతో కలిసి సందర్శించి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం.. పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం పంచాయతీ పరిధిలోని రామయ్యపేట పునరావాసకాలనీ ఎదురుగా జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అభిమళ్ల సత్యనారాయణ కుటుంబానికి పట్టిసీమ గ్రామానికి చెందిన మాదేపల్లి బాలుపవన్, రేఖటి ప్రత్యూష, తెలగంశెట్టి నాగవల్లి రూ.పది వేలు అందజేశారు.

పనుల పరిశీలన.. పోలవరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ నిధులు రూ.50 లక్షలతో మండలంలో చేపట్టిన పనులను శుక్రవారం ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు పరిశీలించారు. పోలవరంలోని స్టేట్‌బ్యాంకు నుంచి దిగువకు జరుగుతున్న సీసీ డ్రెయిన్ కాంక్రీట్ పనులను పరిశీలించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఎం.వెంకటరమణ, పోతుల శ్రీను, కోడి శ్రీను తదితరులున్నారు.

సీపీఐ నేత బర్ధన్‌కు నివాళి.. కుక్కునూరు, న్యూస్‌టుడే: సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ నాయకుడు ఏబీ బర్ధన్ వర్ధంతి కార్యక్రమాన్ని కుక్కునూరులో శుక్రవారం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

జూద శిబిరాలపై దాడి.. చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం పట్టాయిగూడెం గ్రామంలో గురువారం రాత్రి జూద శిబిరంపై దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.16,800 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఊటసముద్రంలో దాడి చేసి 10 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.11,450 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

సబ్‌సెంటర్ పనులు ప్రారంభం

ద్వారకాతిరుమల (జంగారెడ్డిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభించారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు ఘంటా శ్రీనివాసరావు తన తండ్రి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఇచ్చిన స్థలాన్ని యంత్రాల సాయంతో చదును చేశారు. సబ్‌సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

నేల చదును చేస్తున్న యంత్రం

ప్రాజెక్టు భూముల్లో చెట్ల నరికివేత వద్దు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఎర్రకాలువ జలాశయం భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.జీవరత్నం ఆరోపించారు. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి వద్ద ప్రాజెక్టు ప్రాంతంలో చెట్లను నరికి కలపను తరలిస్తున్న ట్రాక్టర్లను శుక్రవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామానికి చెందిన పలువురు భూస్వాములు పది రోజులుగా వివిధ రకాల చెట్లను పగలూ రాత్రి తేడా లేకుండా నరికి వాహనాల్లో తరలిస్తున్నారని చెప్పారు. ఇంత జరుగుతున్నా.. జలవనరుల అధికారులు స్పందించడం లేదని వెల్లడించారు.

కలప తరలిస్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకున్న నాయకులు

రాష్ట్ర స్థాయిలో మెరిశారు

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట మండలం రావికంపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నారని హెచ్ఎం భీమరాజు తెలిపారు. డిసెంబరు 20న కామవరపుకోట ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రదర్శనలో 9వ తరగతి చదివే శొంఠి చందు, మాన్యం మోహన్ పవన్‌కుమార్‌లు వేస్టు వాటర్ మేనేజ్‌మెంట్ స్కీమ్ ప్రదర్శన ద్వారా ఆకట్టుకున్నారు. అనంతరం డిసెంబరు 22న ఏలూరు ఈదర సుబ్బమ్మదేవి ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో జరిగిన ప్రదర్శనతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. దీంతో డిసెంబరు 23, 24 తేదీల్లో విజయవాడ పోరంకిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్నారని తెలిపారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

పొగాకు ఉత్పత్తులపై సుంకం పెంపు తగదు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తులపై అధిక సుంకం పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పొగాకు రైతు సంఘం నాయకులు కాజా టోల్ గేట్ వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. సుంకం నిర్ణయం వెనక్కు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతులకు మద్దతుగా నిలవాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. తాజాగా పన్నుల పెంపు కారణంగా వినియోగదారులు స్మగ్లింగ్, అక్రమ ఉత్పత్తుల వైపు మళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొయ్యలగూడెం వేలం కేంద్రం పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు కాకర్ల నంది, కరాటం రెడ్డిబాబునాయుడు, కాకర్ల శేషు, గెడా సత్తిబాబు, గద్దె శేషగిరిరావు, విల్లూరు రాంబాబు, సత్రం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాలు నివారిద్దాం

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో మాతా శిశు మరణాలను నివారిద్దామని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో వైద్యాధికారులు, సిబ్బందితో శుక్రవారం ఆమె సమావేశమై మాట్లాడారు. మాతా శిశు మరణాలు సున్నా శాతానికి రావాలంటే వైద్యులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా సేవలందించాలన్నారు. ప్రసూతి సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని దిశానిర్దేశం చేశారు.

రోడ్డుపై నిలిచిన ఆర్టీసీ బస్సు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు అర్ధాంతరంగా నిలిచిపోయిన ఘటన జంగారెడ్డిగూడెం మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. భీమవరం డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు శుక్రవారం ఉదయం జంగారెడ్డిగూడెం బస్టాండ్‌లో ప్రయాణికులను ఎక్కించుకుని భీమవరం వెళ్తుంది. ఈ క్రమంలోనే మండలంలోని దేవులపల్లి సమీపంలోని పెట్రోల్ బంకు వద్దకు వచ్చేసరికి ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో నడిరోడ్డుపై ఆగిపోయింది. దీంతో బస్సులోని సుమారు 30 మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో బస్సును అధికారులు రప్పించి ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న కార్యకర్తలు

పురాణాలపై అవగాహన అవసరం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే పురాణాలపై అవగాహన కలిగి ఉండాలని పాఠశాల డైరెక్టర్ కోరా నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ కోరా రేవతి రాణి అన్నారు. జంగారెడ్డిగూడెం కిడ్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సంక్షిప్త రామాయణంపై ఆర్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ బీకే విశ్వనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. అనంతరం పోటీ పరీక్షల్లో విజేతలకు బహుమతులు అందించారు.

కళ్లెదుటే ముప్పు.. ఏదీ కనువిప్పు?

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేలేరుపాడులోని అంబేడ్కర్ కూడలిలో ప్రధాన రహదారి పక్కన దుకాణ సముదాయాల మధ్య ఓ చెట్టు ఎండిపోయి ప్రమాదకరంగా మారింది. రెండేళ్ల కిందట వచ్చిన గోదావరి వరదలకు చెట్టు నీట మునగడంతో ఎండిపోయింది. ఈదురు గాలులకు కొమ్మలు విరిగి పడుతున్నాయి. దీంతో దుకాణదారులతో పాటు రహదారిపై వెళ్లే వారంతా భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని పలువురు కోరుతున్నారు.

ఏకాగ్రతతో వాహనాలు నడుపుదాం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: చోదకులంతా ఏకాగ్రతతో వాహనాలు నడిపినప్పుడే ప్రమాదాలు నివారించగలమని ఆర్టీవో ఎస్‌బీ శేఖర్ అన్నారు. ఏలూరు ఆర్టీసీ డిపో ఆవరణలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో రోజుకు సుమారు 23 మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రజా రవాణాధికారిణి షేక్ షబ్నం మాట్లాడారు.



నూజివీడు
• నూజివీడు • కైకలూరు

ప్రతిభ చాటి.. బహుమతులు పట్టి

విజేతలతో పాఠశాల ప్రతినిధులు

నూజివీడు, న్యూస్‌టుడే: నూజివీడులోని ఆర్చిడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి అంశాల్లో క్విజ్ పోటీలు చేపట్టారు. శ్రీహర్షిత(ప్రథమ), టి.వర్ష(ద్వితీయ), ఎస్.రుద్రిత్(తృతీయ) బహుమతులు సాధించారు. ఈ పోటీలను ఉపాధ్యాయులు యద్దనపూడి దీప్తి, షేక్ నజీమాలు పర్యవేక్షించారు. విజేతలకు పాఠశాల ఛైర్మన్ మేడా మోహనరావు, డైరెక్టర్లు హర్ష, రవి, ప్రిన్సిపల్ మొక్కపాటి రుక్మిణి బహుమతులు అందజేశారు.

కష్టపడే కార్యకర్తలకు అండగా పార్టీ

ప్రశంసాపత్రం అందిస్తున్న వీరమల్లు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: తెదేపాకు కార్యకర్తలే మూల స్తంభాలని, పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి తప్పక ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. వడాలిలో శుక్రవారం ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన వారిని ఆయన శాలువాలతో సత్కరించి మంత్రి నారా లోకేశ్ సంతకం చేసిన ప్రశంసా పత్రాలను అందించారు. నాయకులు నక్కా అప్పారావు, అనగాని తిరుమలరావు, కట్టా రామయ్య, గొర్రెల అర్జునరావు, బొర్రా సత్యనారాయణ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ? ముదినేపల్లి మంచినీటి చెరువు రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. చీకటిగా ఉండటంతో రాత్రులు ఆకతాయిల బెడద ఎక్కువగా ఉంటుంది. **- రజిత**

✔ ఫ్యూజు పోయిందన్నారు. వెంటనే సిబ్బందిని పంపి మరమ్మతులు చేయిస్తాను **- రమేశ్, పంచాయతీ కార్యదర్శి**

చాట్రాయి, న్యూస్‌టుడే: ? చనుబండలో నరసింహారావు పాలెం రోడ్డులో మోటారు వద్ద నీరు లీకేజీతో తాగు నీరు కలుషితమవుతూ అపరిశుభ్రంగా మారుతోంది. **- వెంకటేశ్వరరావు**

✔ కార్యదర్శితో పరిశీలన చేయించి వెంటనే పనులు చేసి కలుషితం కాకుండా చూస్తాం. **- విజయలక్ష్మి, ఈవోఆర్డీ, చాట్రాయి**

నూజివీడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం అంటే కొత్త ఆశలు, నిర్ణయాలు ఉంటాయి. ఈ ఏడాది ఏదో సాధించాలన్న తపన ప్రతి ఒక్కరిలో ఉంటుంది. చెడు అలవాట్లు మానేస్తామని, ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతామని, కెరీర్‌పై దృష్టి పెడతామని అనేక మంది తమకు తాము ప్రతిజ్ఞ చేస్తుంటారు. ఆశలు, ఆశయాలు నెరవేరాలంటే.. ఆచరణ ముఖ్యం. స్పష్టమైన కార్యాచరణ లేకపోతే ఎంత గొప్ప నిర్ణయమైనా ఫలించదు. సమయపాలన, ఓర్పు, క్రమశిక్షణతో ముందుకెళ్లినప్పుడే కలలు నెరవేరుతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ కొత్త సంవత్సరంలో కొంగొత్తగా సాగాలని ఉన్నత అధికారులు సూచిస్తున్నారు.

ఇలా చేద్దాం.. కొత్తగా జీవిద్దాం..!

పోటీ ప్రపంచంతో పరుగు తీయాల్సిందే..

యువత కెరీర్‌లో స్థిరపడాలంటే సమయాన్ని వృథా చేయకూడదు. పోటీ ప్రపంచంతో పరుగు తీయాలి. లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి. ఇతర వ్యాపకాలతో కాలక్షేపం చేస్తే కెరీర్‌పై ప్రతికూల ప్రభావం పడుతుంది. యువత చదువు, నైపుణ్యాల మెరుగుకు ప్రతి రోజు సమయం కేటాయిస్తేనే పోటీలో నిలబడగలరు. **- బి.వినూత్న, సబ్‌కలెక్టర్, నూజివీడు**

చరవాణి వాడకం తగ్గించాలి..

యువత సెల్‌ఫోన్ వాడకాన్ని నియంత్రించుకోవాలి. పుస్తకాలు చదవడంపై దృష్టి పెట్టాలి. యోగా, ప్రాణాయామం వంటి వాటికి ప్రాధాన్యమివ్వాలి. కొత్త ఏడాది నుంచైనా వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. **- కేవీవీఎన్‌వీ ప్రసాద్, డీఎస్పీ**

ఆరోగ్యానికి ప్రాధాన్యం..

యువత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. 30 ఏళ్ల వయసులోనే గుండెపోటు వంటి సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. వ్యాయామం లేకపోవడంతో చురుకుదనం తగ్గుతోంది. ఆహార అలవాట్లు మారాలి. ప్రతిరోజూ నడక, యోగా, వ్యాయామం చేయాలి. కొత్త ఏడాది ప్రారంభం నుంచి ఆరోగ్యకర జీవన శైలిని అలవర్చుకోవాలి. **- డా.ఎస్.పద్మావతి, డిప్యూటీ డీఎంహెచ్‌వో**

జూన్ నెలలో తప్పక ప్రారంభిస్తాం

మండవల్లి, న్యూస్‌టుడే: వచ్చే జూన్ నెల నుంచి మండవల్లి బీసీ వసతి గృహాన్ని తిరిగి ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల డీడీ నాగరాణి తెలిపారు. వసతి గృహం మూసివేయడంపై 'విద్యార్థుల లేక వసతిగృహం మూసివేత' శీర్షికతో 'ఈనాడు'లో శుక్రవారం కథనాన్ని ప్రచురించిన సంగతి పాఠకులకు విదితమే. దీనిపై స్పందించిన జిల్లా అధికారులు జూన్ నెలలో మండలం అంతటా ప్రత్యేక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచి పునఃప్రారంభించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

వైభవంగా ధనుర్మాస పూజలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలంలోని వైష్ణవాలయాల్లో ధనుర్మాస పూజలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గోదా అమ్మవారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆగిరిపల్లి శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో అష్టోత్తరం, తిరుప్పావై పాశురోత్సవాలను అర్చకులు వేదాంతం శేషుబాబు, అనంత కృష్ణల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుప్రభాత సేవ, స్నపన, అష్టోత్తర శతనామావళి, అమ్మవారి 18వ పాశురాన్ని నివేదించారు.

ఆలయాల్లో అర్చనలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని శోభనాచలుడి కొండపై ఉన్న దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం పుష్యమాసం చతుర్దశి సందర్భంగా మహాన్యాస పూర్వ ఏకవారాభిశేషనం, పంచామృత, ఫలామృతాలతో అభిషేకాలు, సహస్ర నామార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరాహ పుష్కరిణి సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయంలో లలితా సహస్ర నామార్చన, కుంకుమ పూజలను అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఈవో సీహెచ్ సాయి పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పురస్కారాలు అందుకున్న చిన్నారులు

చదువుతోనే సామాజిక స్థితిగతుల మార్పు

ముసునూరు, న్యూస్‌టుడే: ఆర్థిక, సామాజిక స్థితిగతులు మారాలంటే చదువే మార్గమని, కష్టపడి ఇష్టపడి చదవాలని పలువురు వక్తలు అన్నారు. చదువు-వివేచన నినాదంతో స్థాపించిన ఆముదాల తిరుపతయ్య, మేరీ రత్నావతి ఎడ్యుకేషన్ ట్రస్టు ఛైర్మన్ కాంతారావు ఆధ్వర్యంలో శుక్రవారం ముసునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పసుపులేటి రామకృష్ణారావు సమక్షంలో కాంతారావు చదువు, క్రీడల్లో సత్తా చాటిన 11 మందికి రూ.1000 చొప్పున నగదు అందించారు. పాఠశాలలో ఎక్కువగా, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పురస్కారాలు బహూకరించారు. ఉపాధ్యాయులను సత్కరించారు. ఎంపీటీసీ కొండా దుర్గాభవాని, జడ్పీటీసీ సభ్యుడు ప్రసాద్, సీపీఐ కార్యదర్శి కృష్ణప్రసాద్, వెంకట రామారావు, జనసేన నాయకుడు పాశం నాగబాబు పాల్గొన్నారు.

కెరియర్ ఎక్స్‌పోలో మండవల్లి విద్యార్థులు ప్రతిభ

విద్యార్థులతో ఉపాధ్యాయులు

మండవల్లి, న్యూస్‌టుడే: ఏలూరులో నిర్వహించిన కెరియర్ ఎక్స్‌పోలో సత్తాచాటిన మండవల్లి విద్యార్థులను హెచ్.ఎం. శ్రీనివాస్ శుక్రవారం అభినందించారు. విధి నిర్వహణలో ట్రాఫిక్ పోలీస్ పాత్రను వివరించిన మండవల్లి విద్యార్థులు ఎ. కుమారస్వామి, బి.హరికృష్ణ జిల్లాలో రెండో స్థానంలో నిలిచారు. విద్యార్థులు మరిన్ని ప్రాజెక్టును రూపొందించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విజయం సాధించిన విద్యార్థులు నాగబాబు, అజయ్‌లను హెచ్.ఎం., ఉపాధ్యాయులు అభినందించారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

వినతులు స్వీకరిస్తున్న వాసు తదితరులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టి పెట్టి పరిష్కారం చూపించాలని నూజివీడు మండల పార్టీ అధ్యక్షుడు యనమదల వాసు తెలిపారు. శుక్రవారం నూజివీడు పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు ఫోన్‌లు చేసి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. అన్ని శాఖల అధికారులు విధిగా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు ముసునూరు వెంకట సీతారామాంజనేయులు(రాజా), పార్టీ కార్యాలయ ప్రతినిధి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పదో రోజుకు చేరిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్ష

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్‌ఐటీలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్ష పదో రోజుకు చేరింది. శుక్రవారం దీక్షను కొనసాగించారు. ఎనిమిదేళ్ల నుంచి జీతాలు పెంచకపోవడంతో తాము పడుతున్న ఇబ్బందులు వారు ప్రస్తావించారు. సీఐటీయూ నాయకుడు రాజు, అనుబంధ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు ఏకేడీ ప్రసాద్ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

అధ్యయన సామగ్రి అందుకున్నవారితో యూటీఎఫ్ నాయకులు

సమాజంలో ఆదర్శంగా నిలవాలి

కైకలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత విద్యావంతులై సమాజంలో ఆదర్శంగా నిలిచే స్థాయికి చేరుకోవాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు దండే బెనర్జీ అన్నారు. మండలంలోని తామరకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన స్టడీ మెటీరియల్‌ను వేమవరప్పాడు ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం సామ్రాజ్యం ఆర్థిక సహకారంతో పదో తరగతి విద్యార్థులకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, యూటీఎఫ్ నాయకులు రవిశంకర్, చిట్టిబాబు, భాస్కరరావు, సీతామహాలక్ష్మి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం

శిబిరాన్ని ప్రారంభిస్తున్న వెంకట సీతారామాంజనేయులు(రాజా)

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యసేవలను మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని తెదేపా ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు ముసునూరు వెంకట సీతారామాంజనేయులు(రాజా) తెలిపారు. శుక్రవారం నూజివీడు మండలంలోని తుక్కులూరులో సత్యనారాయణ శంకర నేత్ర చికిత్సాలయం, కామినేని హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో గ్రామస్థులకు బీపీ, షుగర్, ఈసీజీ, గుండె తదితర వైద్యపరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ సర్పంచి తొమ్మండ్రు బుజ్జి, అన్నే సురేశ్, చందమాల సుందరరావు, వజ్జా రాము, అక్కినేని చందు తదితరులు పాల్గొన్నారు. కంటి వైద్యురాలు రుతుజ 87 మంది రోగులను పరీక్షించారు. వీరిలో 17 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. 21 మందికి కంటి అద్దాలు ఉచితంగానే ఇస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

5 నుంచి నరసింహారావుపాలెంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

చాట్రాయి, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా నరసింహారావుపాలెంలో ఈ నెల 5 నుంచి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు అంబేడ్కర్ యూత్ తెలిపింది. చాట్రాయి, ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట, రెడ్డిగూడెం, ఎ.కొండూరు, తిరువూరు మండలాల స్థాయిలో క్రీడాకారులకు ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. విజేతలకు వరసగా రూ.10,116, రూ.7,516, రూ.5,516, రూ.3,516 బహుమతులుగా అందిస్తామని తెలిపారు. క్రీడాకారులు 86396 21229, 63054 10397కు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

కలిదిండి, న్యూస్‌టుడే : బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని మానసిక నిపుణురాలు వి. హిమబిందు తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం ఎంఈవో-2 అనిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'లైంగిక దాడుల నివారణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బడుల్లో బాలికలను ఎప్పటికప్పుడు కంటికి రెప్పలా చూసుకోవాలన్నారు. బాల, బాలికల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని తెలిపారు. వాళ్లలో ఏమైనా పొరపాట్లు కనిపిస్తే ముందుగా తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. వాళ్లను నొప్పించకుండా మంచి, చెడులు వివరించే ప్రయత్నం చేయాలని సూచించారు. సామాజిక కార్యకర్త కమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండో పెళ్లి చేసుకున్నాడని అడిగినందుకు దాడి

కైకలూరు, న్యూస్‌టుడే: భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని భార్య, ఆమె కుటుంబ సభ్యులు ప్రశ్నించినందుకు వారిపై దాడి చేసిన ఘటనపై కైకలూరు గ్రామీణ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని భుజబలపట్నం గ్రామానికి చెందిన సిద్దాబత్తుల ఝాన్సీకి మండలంలోని కొట్టాడకు చెందిన జోషితో ఏడేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గతంలో అదనపు కట్నం తీసుకురావాలని భర్త, మామ తరచూ వేధిస్తుండేవారు. మనస్పర్థల నేపథ్యంలో 4 నెలల నుంచి ఝాన్సీ పుట్టింటి వద్దే ఉంటోంది. ఈ క్రమంలో ఇటీవల భర్త మరో మహిళలను వివాహం చేసుకున్నాడని బంధువుల ద్వారా తెలుసుకున్నారు. గత నెల 29న సోదరులు, కుటుంబ సభ్యులతో కలిసి భర్త ఇంటికి వెళ్లి ప్రశ్నించారు. దీంతో ఇరు కుటుంబాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఘర్షణకు దారి తీసింది. ఇందులో భర్త, అతని కుటుంబ సభ్యులు కలిసి ఝాన్సీతో పాటు ఆమె సోదరుడు, మరికొందరిపై దాడి చేసి గాయపరిచారు. దీనిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్సై రాంబాబు కేసు నమోదు చేసి చేసినట్లు తెలిపారు.

స్థల వివాదంలో మహిళపై..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వడాలికి చెందిన ఎల్.పెద్దిరాజుకు అతని సోదరుడు వెంకటేశ్వరరావు మధ్య తండ్రి ఇచ్చిన స్థలం విషయమై వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం పెద్దిరాజుతో, అతని సోదరుడు వెంకటేశ్వరరావు, వరలక్ష్మి దంపతులు గొడవ పడ్డారు. ఆ సమయంలో పెద్దిరాజు భార్య సీత అడ్డు వెళ్లడంతో కర్రతో ఆమె తలపై కొట్టగా రక్త గాయమైంది. స్థానికులు గుడివాడ ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యసేవలు అందించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారంతో లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రయాణం కారాదు.. విషాదం

కైకలూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో జాగ్రత్తలు పాటించండి.. ఓ ప్రమాదం కుటుంబంలో తీరని మనోవేదనను మిగుల్చుతోంది. రోడ్డు భద్రతా నిబంధనలు వాహనదారులపై జరిమానాల కోసం కాదు.. వారి ప్రాణ రక్షణ కోసం. ఇవి ఇటీవల రవాణా, పోలీసుశాఖ వాహన దారులకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో ఇస్తున్న సూచనలు. ఇవేవీ కొందరు వాహనదారుల చెవికెక్కడం లేదు. రవాణా వాహనాల్లో ప్రజలను తరలించడం. నలుగురికే పరిమితమైన ఆటో రిక్షాల్లో కిక్కిరిసిన ప్రయాణం.. అజాగ్రత్త, అతివేగంతో నిబంధనలు బేఖాతరు చేస్తున్నారు. ఇటీవల కైకలూరు నియోజకవర్గం వ్యాప్తంగా అనేక రోడ్డు

నిబంధనలు బేఖాతరు

ప్రమాదాలు చోటు చేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన కుటుంబాలు శోకసంద్రంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కళ్లెదుటే ఎన్నో ప్రమాదాలు కనిపిస్తున్నా వీరిలో ఏమాత్రం మార్పు రావడం లేదు.

ప్రమాదం పొంచి ఉన్నా..

కైకలూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి అనేక మంది మహిళలు ఉపాధి కోసం ప్రతిరోజూ పశ్చిమగోదావరి జిల్లాలోని రొయ్యల కర్మాగారాలకు వెళ్తున్నారు. వీరు వెళ్తున్న వాహనాలు ప్రమాదాలకు నెలవుగా మారాయి. నలుగురికే పరిమితమైన ఆటో రిక్షాలో ప్రమాదకర రీతిన 20 మంది వరకు ఎక్కుతున్నారు. చోదకులు నిబంధనలు అతిక్రమించడమే కాక 80 కిలో మీటర్లకు పైగా వేగంతో దూసుకు పోతూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. 165 నంబరు జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు అధ్వానంగా మారింది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇటువంటి రోడ్డుపై సైతం బ్రేకులపై కాలు మోపకుండా వాయువేగంతో దూసుకుపోతున్నారు. ఇక మత్స్యకారులు వెళ్తున్న వ్యాన్ల వేగం మాటల్లో వర్ణించడం సాధ్యంకాదు. దీనిపై గ్రామీణ సీఐ రవికుమార్‌ను సంప్రదించగా.. ఇప్పటికే నియోజకవర్గంలోని వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేస్తామని, వేగం కన్నా ప్రాణం ముఖ్యమని వాహనదారులు తెలుసుకోవాలన్నారు.

ఆటోలో కిక్కిరిసి కూర్చున్న మహిళలు

సత్వరం.. సమస్యల పరిష్కారం

రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం అందిస్తున్న రామకృష్ణారావు

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను సత్వరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ ఆర్.రామకృష్ణారావు అన్నారు. మండలంలోని దొడ్డిపట్ల, రాచపట్నంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందించారు. తహసీల్దార్ మాట్లాడుతూ జాయింట్ ఎల్పీ నంబర్లు ఉన్న వారంతా సబ్ డివిజన్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇందులో ఆర్.ఐ. వెంకటేశ్వరరావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, సర్పంచి అల్లూరి మంగారావు, వీఆర్వో రామస్వామి, రైతులు పాల్గొన్నారు.

నేడు వదర్లపాడులో.. వదర్లపాడు గ్రామ సచివాలయంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ రామకృష్ణారావు తెలిపారు. ఆధార్ నకలు, పాత పట్టాదారు పుస్తకాలను తీసుకురావాలని సూచించారు.

రాజముద్రతో పంపిణీ.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలో నూతన పట్టాదారు పుస్తకాలు పంపిణీ గ్రామసభలను శుక్రవారం ప్రారంభించారు. బొమ్మినంపాడు, అల్లూరు, కోమర్రులో గ్రామసభలు నిర్వహించి రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు లతీఫ్ పాషా మాట్లాడుతూ భూ సమస్యలు లేకుండా, ఎటువంటి తప్పులు లేకుండా నూతన పాసు పుస్తకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. చనిపోయిన వారి పేరిట వచ్చిన పాసు పుస్తకాలను సంబంధిత ధ్రువపత్రాలతో వారసులు దరఖాస్తు చేసుకుంటే వారి పేరిట మార్చుతారని సూచించారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దావు నాగరాజు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలా సొంత ఫొటోలతో కాకుండా రైతులందరికి రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆర్ఐ రాజశేఖర్, నాయకులు యర్రా రాంబాబు, వీఆర్వో శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సేవా పథం.. సామాజిక చైతన్యం

బోరవంచ సచివాలయం వద్ద ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులు సమాజ సేవ చేస్తూనే తమ భవితకు బాటలు వేసుకోవాలని ఆర్జీయూకేటీ డైరెక్టర్ డా.అమరేంద్ర కుమార్ తెలిపారు. నూజివీడు ఆర్జీయూకేటీ క్యాంపస్‌కు చెందిన ఎన్ఎస్ఎస్ 1, 3 యూనిట్లు ప్రత్యేక క్యాంపును శుక్రవారం వారి దత్తత గ్రామాల్లో సేవ, శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో బి.లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ లక్ష్మణరావు, పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి పెట్టండి: డీఎల్‌పీవో

మాట్లాడుతున్న సుందరి

ముసునూరు, న్యూస్‌టుడే: పంచాయతీల్లో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేసి పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలని డీఎల్‌పీవో సుందరి అన్నారు. శుక్రవారం ముసునూరు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటి పన్ను వసూళ్లు, ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంపై మండల స్థాయి అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిరంతరం సక్రమంగా జరగాలని, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో రహదారులను శుభ్రం చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు గద్దె రఘు మాట్లాడుతూ.. చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక పారిశుద్ధ్యానికి శ్రీకారం చుట్టిందన్నారు. అధికారులు, నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంపీడీవో ఏసుబాబు, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

మితిమీరిన ఆకతాయిల ఆగడాలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లిలో ఆకతాయిల ఆగడాలు మితిమీరుతున్నాయి. స్థానిక పశ్చిమ పాఠశాలకు సెలవు వస్తే చాలు ఆకతాయిలు చేరి ఆవరణ, వరండాల్లో చెత్తా చెదారాలు వేస్తున్నారు. పాఠశాల సిబ్బంది వాటిని శుభ్రం చేస్తున్నారు. గురువారం సెలవు కావడంతో శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చేసరికి తరగతి గది తెరచి ఉండి అందులోని పుస్తకాల చింపేసి, పిల్లల ఐరన్ టాబ్లెట్లు చిందరవందరగా పడేసి ఉన్నాయి. అంతేకాకుండా కోడి గుడ్లు, బియ్యం సైతం అపహరించారు. రాళ్లతో పగులగొట్టి తలుపు తెరచినట్లు ఉపాధ్యాయులు భావిస్తున్నారు. హెచ్.ఎం. రజిత స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

స్వచ్ఛత అంటే ఇదేనా..?

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పల్లెలు, పట్టణాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నా.. క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితులు దారుణంగా ఉంటున్నాయి. ఆగిరిపల్లి-నూగొండపల్లి ప్రధాన రహదారిలోని వేద పాఠశాల సమీపాన చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. అందులో పందులు పొర్లాడి మరింత దుర్గంధంగా మారుస్తున్నాయి. చెత్తాచెదారం తక్షణ తొలగింపునకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు తెలిపారు.

అవి ఇవి అన్నీ

మధ్యాహ్న భోజనంలో తేడాలొస్తే చర్యలే..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో ఏవైనా తేడాలొస్తే వారిపైన కఠిన చర్యలు ఉంటాయని నూజివీడు ఎంఈవో 1 మంద దేవవర ప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దేవరగుంట ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ గ్రామస్థులు నుంచి ఎంపీపీఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగుండటంగ లేదని ఫిర్యాదు వచ్చిందన్నారు. దీనిపై తనిఖీ నిర్వహించి ఏజెన్సీ నిర్వాహకులను హెచ్చరించినట్లు చెప్పారు. మరోసారి ఇటువంటి ఫిర్యాదుల వస్తే ఏజెన్సీని రద్దు చేసి మరొకరికి బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు ఎన్.నాగ చెన్నకేశవరావుకు పలు సూచనలు చేశారు. హైస్కూల్ హెచ్‌ఎం జి.రమాదేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కలిదిండి, న్యూస్‌టుడే : ప్రభుత్వ బడుల్లో చిన్నారులకు పెట్టే మధ్యాహ్న భోజనంలో నాణ్యత, రుచి ఉండాలని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు తెలిపారు. కోరుకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల, ఆవకూరు, కొచ్చెర్ల ప్రాథమిక బడులను శుక్రవారం ఎంఈవో - 2 అనిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ప్రాథమిక బడుల్లో వసతుల కల్పనకు మండల పరిషత్తు నుంచి నిధులు కేటాయిస్తామని ఎంపీపీ తెలిపారు.

పాఠశాలకు కంప్యూటర్ల వితరణ.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు కంప్యూటర్ పైన అవగాహన పెంపొందించాలని నూజివీడు ఐడీబీఐ బ్యాంకు మేనేజర్ ప్రదీప్ విజయ్ తెలిపారు. శుక్రవారం నూజివీడు మండలంలోని అన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.75వేలు విలువైన రెండు కంప్యూటర్లు, ఒక ప్రింటర్ బహూకరించారు. ప్రధానోపాధ్యాయిని విజయకుమారి మాట్లాడుతూ గ్రామీణ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు బహూకరించడం అభినందనీయమన్నారు.

రహదారి భద్రత వారోత్సవాలను విజయవంతం చేయండి... నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ప్రాంతీయ రవాణా యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న 37వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని నూజివీడు ఎంవీఐ కృష్ణవేణి తెలిపారు. శుక్రవారం కార్యాలయం ఆవరణలో శిక్షణతో భద్రత.. సాంకేతికత ద్వారా పరివర్తన అనే అంశం పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూజివీడు మానవత స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ పి.కృష్ణప్రసాద్, ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు ఈమని శేషయ్య, లయన్స్ క్లబ్ నుంచి ఎస్కే రఫీ, వాసవీ క్లబ్ నుంచి మానేపల్లి సతీశ్ కుమార్, సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు, ఎంవీఐ-2 అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతోనే భూమికి భద్రత..

పరిశీలిస్తున్న తహసీల్దారు రామకృష్ణ

కోరుకొల్లు(కలిదిండి), న్యూస్‌టుడే : భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా రీ సర్వే చేయించుకోవాలని, ఇది భూమికి భద్రత కల్పిస్తుందని తహసీల్దారు రామకృష్ణ తెలిపారు. కోరుకొల్లులో శుక్రవారం నాలుగో విడత రీ సర్వే ప్రారంభించారు. సర్వే వివరాలు రైతులు నోటీసుల ద్వారా అందిస్తామని, నిర్ణీత సమయంలో భూమికి చెందిన పత్రాలతో సర్వే రోజున భూమి వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు. సర్వేయర్ రమేశ్, ఆర్ఐ శ్యామల, వీఆర్వోలు పాల్గొన్నారు.

త్వరలో శోభనాచలుని అన్నదాన కమిటీ ఏర్పాటు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామి మాఘ మాస రథసప్తమి ఉత్సవాల సందర్భంగా త్వరలో నూతన అన్నదాన కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. స్వామివారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం అన్ని కుల సంఘాల నాయకులు, అన్నదాన కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
జంక్షన్ రోడ్ బ్రాంచి, నూజివీడు, ఏలూరు జిల్లా.

స్వాధీనత ప్రకటన
APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)
(తనఖాపెట్టబడిన స్టాక్స్ & మిషనరీ)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, జంక్షన్ రోడ్ బ్రాంచి, నూజివీడు, ఏలూరు జిల్లా యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13 (2) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణము మొత్తము **ది.31-08-2025వ** తేదీ నాటికి మొత్తము బకాయి **రూ.29,92,706/-** (అక్షరాల **ఇరవైతొమ్మిదిలక్షల తొంబైరెండువేల ఏడువందల ఆరు రూపాయిలు మాత్రమే**) మరియు చెల్లించవలసిన వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీత: **మెస్సర్స్ అంకిత ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రయిటర్: శ్రీ గుడిమెల్ల రవి కుమార్ తండ్రి: సుబ్బారావు,** డోర్ నెం.5-29, అంబేద్కర్ బొమ్మ దగ్గర, రేగుంట గ్రామం, యనమదల పోస్టు, నూజివీడు మండలం, ఏలూరు జిల్లా-521201. **అకౌంట్ నెంబర్లు. టియల్-42375075863, సిసి-42375050430** వీరిని కోరుతూ **ది:01-09-2025వ** తేదీన డిమాండు నోటీసును జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత/తనఖాదారు విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన తనఖాపెట్టబడిన స్టాక్స్ & మిషనరీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు ఈ రోజున సింబాలిక్ స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు/తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ తనఖాపెట్టబడిన స్టాక్స్ & మిషనరీ మీద ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి **ది.31-08-2025** నాటికి **రూ.29,92,706/-** మరియు తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీతలు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

షెడ్యూల్ "సి"

పార్ట్-I: తనఖాపెట్టబడిన స్టాక్స్, రిసీవబుల్స్, మొ॥నవి.
పార్ట్-II: తనఖాపెట్టబడిన మిషనరీ 1. బార్బెడ్ వైర్ మిషన్ 2. చైన్‌లింక్ మిషన్ 3.షాహెర్ పట్టి మిషన్

తేది : 29-12-2025
ప్రదేశం: నూజివీడు
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలోని వనదుర్గ అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 20 నుంచి ప్రారంభం కానున్న ఖడ్గమాల పూజలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు.

ఫిబ్రవరి 20 నుంచి అన్నవరంలో ఖడ్గమాల పూజ

కుటుంబసమేతంగా ఆయన సత్యనారాయణ స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. ఛైర్మన్ రోహిత్, ఈవో త్రినాథరావులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చాగంటి మాట్లాడుతూ ఖడ్గమాల స్తోత్రంతో ఉండే శ్రీ చక్రం ఇచ్చి ఈ పూజ చేసే అవకాశం భక్తులకు కల్పిస్తారన్నారు. అలాగే మాఘమాసంలో జరిగే కోటి తులసి అర్చనలోనూ అందరూ పాల్గొనాలని చెప్పారు.

ఈనాడు
కాకినాడ

అరెరే.. అమ్మ వణుకుతోంది..

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

ప్రస్తుతం రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సాయంత్రం 5 దాటితే చలిగాలులు వీస్తున్నాయి. దట్టంగా మంచు కురుస్తుండటంతో పాటు చలి వణికించేస్తోంది. ఈ సమయంలో చల్లటి నీటితో స్నానం చేయాలంటేనే చాలా కష్టం. ఈ సమయంలో రోగుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. మరోవైపు బాలింతలు, పసికందులకు తప్పనిసరిగా వేడినీళ్లు ఉండాలి. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మాత్రం అవి అందుబాటులో లేకపోవడంతో వారు నానా ఇక్కట్లు పడుతున్నారు.

జీజీహెచ్‌లో రోజుకు 15 నుంచి 20 వరకూ ప్రసవాలు జరుగుతుంటాయి. అనంతరం బాలింతలను వార్డులో ఉంచుతారు. ప్రస్తుతం వాతావరణం చల్లగా ఉండటంతో వీరికి స్నానం చేయడానికి వేడినీళ్లు తప్పనిసరి. ఆసుపత్రులోని ఓ వార్డులో మాత్రమే గీజరు ఉంది. మిగిలిన వార్డుల్లో లేకపోవడంతో చన్నీటి స్నానాలే చేస్తున్నారు. మరికొంతమంది బయట నుంచి రెండు పూటలా వేడినీరు కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారు. తాగేనీరు కూడా చల్లగా ఉండటంతో ఇంటి వద్ద నుంచి, లేదా బయట నుంచి కొనుగోలు చేసి తెస్తున్నామని బాలింతల సహాయకులు చెబుతున్నారు. ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం రోజుకు సుమారు 300 మందికి పైగా గర్భిణులు వస్తుంటారు.

జీజీహెచ్‌లో వేడినీళ్లు లేక ఇక్కట్లు

వారికి తాగడానికి వేడినీళ్లు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల తమ కుమార్తెను ప్రసవం నిమిత్తం జీజీహెచ్‌లో చేర్చామని, అప్పటినుంచి రెండు పూటలా వేడినీళ్లు కొనుక్కుంటున్నామని దుమ్ములపేటకు చెందిన ఓ వ్యక్తి వాపోయారు. అన్నివార్డుల్లోనూ గీజర్లు అందుబాటులోకి తెస్తామని వైద్యాధికారులు తెలిపారు.

బయట వేడినీళ్లు కొంటున్న బాలింత బంధువు

చర్యలు చేపట్టాలి..

వారం రోజుల కిందట జీజీహెచ్‌లో ప్రసవం అయ్యింది. బాలింతల వార్డులో చికిత్సపొందుతున్నా. స్నానం చేసేందుకు వేడినీళ్లు లేకపోవడంతో ఆసుపత్రి ప్రాంగణంలో రూ.20కు కొనుగోలు చేసుకుంటున్నాం. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.

- రమ, భైరవపాలెం

ఐఐఎఫ్‌టీ.. ఇక శరవేగమే

ఈనాడు, కాకినాడ: కాకినాడ జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టీ) క్యాంపస్ నిర్మాణ పనులు పూర్తిచేసేలా నిధుల విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. యు.కొత్తపల్లి మండలం కోనపాపపేట సమీపంలోని కాకినాడ సెజ్‌లో 25 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ నిర్మిస్తున్నారు. దీనికి రూ.229.81 కోట్లు వ్యయం. అందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.114.90 కోట్లు. ఇప్పటికే దశల వారీగా రూ.57 కోట్లు చెల్లించింది. మిగిలిన రూ.57.10 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలోనే అందించేలా ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీచేసింది.

ఈ ఏడాదే వినియోగంలోకి..

నిధుల విడుదలకు అడ్డంకులు తొలగడంతో ఐఎఫ్‌టీ క్యాంపస్ నిర్మాణం శరవేగంగా జరగనుంది. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం త్వరగా పూర్తిచేసి ఈ ఏడాది జూన్, జూలై నుంచి తరగతులు ప్రారంభించే అవకాశం ఉంది. యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే జేఎన్‌టీయూ క్యాంపస్‌లో చదువుతున్నవారికి వసతి సమస్య తీరనుంది.

నీటి పుంజం.. నిర్లక్ష్య ఫలితం

కాకినాడ గ్రామీణంలోని పెనుమర్తిలో తాగునీటి పైపులైన్ వాల్వ్‌ను శుక్రవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఆ తీవ్రతకు పైపులైన్ పగిలి భారీ ఒత్తిడితో నీరు పైకి ఎగజిమ్ముతూ మట్టిపాలైంది. భీమాబత్తుల సత్యనారాయణ అనే వ్యక్తి సమస్యను 'ఈనాడు-మేమున్నాం మీతోడుగా'కు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మారుతీరావుకు వివరించగా.. స్పందించి అర గంటలో సిబ్బందితో పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు. దాంతో నీటి వృథా ఆగింది. **- న్యూస్‌టుడే, సర్పవరం**

ఆరు నుంచి నాలుగు

ఐవీఆర్‌ఎస్‌లో అన్నవరం స్థానం

అన్నవరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఏడు ప్రధాన దేవస్థానాల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ అభిప్రాయ సేకరణలో అన్నవరం నాలుగో స్థానంలో నిలిచింది. నవంబరు నెల గణాంకాల్లో ఆరోస్థానంలో ఉండగా డిసెంబరు నెలలో నాలుగో స్థానంలో ఉంది. గత నెల కన్నా ఈ నెల కొంతస్థానం మెరుగుపడినా అసంతృప్తి శాతం తగ్గలేదు. పలు సేవలపై సంతృప్తి 67.9, అసంతృప్తి 32.1 శాతం ఉంది.

● **వీటిపై దృష్టి సారించాలి:** నిత్యాన్నదానం భక్తులకు సౌకర్యవంతంగా లేకపోవడం, ఆలస్యమవుతుండటంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రత్నగిరిపై క్యాంటీన్ లేక ఉదయం, రాత్రి సమయాల్లో ఆహారం అందడం లేదు. రాత్రి వేళల్లో నిత్యాన్నదానం నుంచి అల్పాహారం అందించే ఏర్పాట్లు చేయాలి. రూ.200 ప్రత్యేక దర్శనం టికెట్ తీసుకునే భక్తులకు ఉచితంగా అందించే ప్రసాదం ప్యాకెట్‌ను టికెట్‌తో పాటే అందించేలా ఏర్పాట్లు చేయాలి.

(c) eenadu

జూనియర్స్ శుభారంభం..
సీనియర్స్ వీరవిహారం

శ్యామలా సెంటర్, రాజానగరం, న్యూస్‌టుడే: ఈనాడు క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో జూనియర్లు శుభారంభం చేయగా.. సీనియర్లు బ్యాట్ ఝుళిపించారు. రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' ఈనాడు స్పోర్ట్సు లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు జరిగిన పోటీల్లో శుక్రవారం ఏబీఎన్, పీఆర్ఆర్ జట్టు, గైట్ ఇంజినీరింగ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 45 పరుగుల అత్యల్ప స్కోరు నమోదైంది. జూనియర్స్ మ్యాచ్‌లో మెగా జట్టు 104 పరుగుల మైలురాయిని నమోదు చేయడం తొలిసారి.

సత్తాచాటిన శ్రీరాజరాజేశ్వరి జట్టు క్రీడాకారులు

రాజరాజేశ్వరి గెలుపు..

సంహిత జూనియర్ కళాశాల (రావులపాలెం), శ్రీరాజరాజేశ్వరి జూనియర్ కళాశాల (పెద్దాపురం) మధ్య మ్యాచ్‌లో శ్రీరాజరాజేశ్వరి జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సంహిత జట్టు 7వికెట్ల నష్టానికి 92పరుగులు చేసింది. ఇందులో 30కు పైగా పరుగులు బైస్ రూపంలో రావడం విశేషం. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీరాజరాజేశ్వరి జట్టు కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 93 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా సాధించింది. జట్టులోని ఐ.గణేష్ 4 ఫోర్లతో 31 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే మోజెస్ (59 పరుగులు)

అర్ధ సెంచరీతో అదరగొట్టాడు..

ఆదికవి నన్నయ యూనివర్సిటీ, రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్) మధ్య మ్యాచ్‌లో ఆర్ట్స్ కళాశాల జట్టు గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆర్ట్స్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు మూడు వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. ఇందులో జి.మోజెస్ 30 బంతుల్లో 59 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నన్నయ యూనివర్సిటీ జట్టు రెండో ఓవర్లోనే కీలకమైన వికెట్లు కోల్పోయి పరుగులు చేయడంలో తడబడింది. 9 వికెట్ల నష్టానికి 60 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. మోజెస్ బౌలింగ్‌లోనూ రాణించి 2 ఓవర్లలో 5 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీశాడు. అతనే స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డేగా నిలిచాడు.

ప్రతిభ చాటిన రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల జట్టు

హోరాహోరీగా ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నీ

గెలుపొందిన గైట్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడాకారులు

గైట్ బౌలర్ల మెరుపులు..

ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్, గైట్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గైట్ జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్ జట్టు 10 ఓవర్లకు కేవలం 45 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. గైట్ జట్టులోని బౌలర్ కుమార్ 2 ఓవర్లు వేసి 5పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గైట్ జట్టు ఒక వికెట్ కోల్పోయి కేవలం 4.5 ఓవర్లలో 48 పరుగులు చేసి విజయకేతనం ఎగురవేసింది.

విజేతగా నిలిచిన పైడా ఇంజినీరింగ్ కళాశాల జట్టు

పైడా.. ఆఖరులో పుంజుకుని

పైడా ఇంజినీరింగ్ కళాశాల (కాకినాడ), గైట్ డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పైడా జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి గైట్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించగా నిర్ణీత 10 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 70పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పైడా జట్టు 6వికెట్ల నష్టానికి 9.4 ఓవర్లలో 74పరుగులు చేసి విజయం సాధించింది. ఒకానొక దశలో పైడా జట్టు ఓటమి అంచుల వరకు వెళ్లగా ఆఖరి ఓవర్లో బ్యాటర్లు పుంజుకొని జట్టును గెలిపించారు. ఈ జట్టులోని మాధవ్ 25 బంతుల్లో 32 పరుగులు చేసి చక్కని విజయం అందించాడు.

విజయం సాధించిన మెగా జూనియర్ కళాశాల జట్టు

మెగా విజయం..

మెగా జూనియర్ కళాశాల (రాజమహేంద్రవరం), శ్రీరాజరాజేశ్వరి (కాకినాడ) మధ్య మ్యాచ్‌లో మెగా జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన మెగా జూనియర్ జట్టు 6 వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. ఈ జట్టులో హృతికేష్ 16 బంతుల్లో 30 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీరాజరాజేశ్వరి జట్టు 7వికెట్ల నష్టానికి 71 పరుగులు మాత్రమే చేసింది.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL UNIVERSITY
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
Medical Partner: GSL
FM Partner: Mee FM
TV Partner: ETV ఆంధ్ర ప్రదేశ్
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు

నేటి మ్యాచ్‌లు (శనివారం)

గ్రౌండ్ - 1 **ఉదయం 8 గంటలకు:** కైట్- 2(కాకినాడ) X బీవీసీ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల(భట్లపాలెం). ● **ఉదయం 11 గంటలకు:** ఐడియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (కాకినాడ) X కైట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (కాకినాడ). ● **మధ్యాహ్నం 2 గంటలకు:** చైతన్య ఇంజినీరింగ్ కళాశాల X ఎస్‌కేజీఆర్ అండ్ ఎస్ఎస్ కుమారి జూనియర్ కళాశాల (తాళ్లపూడి)

గ్రౌండ్ - 2 **ఉదయం 8 గంటలకు:** కైట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(కాకినాడ) X మంగెన గైరయ్య కళాశాల(లక్కవరం) **ఉదయం 11 గంటలకు:** గొలుగూరి బాపిరాజు జూనియర్ కళాశాల(అనపర్తి) X దివ్య జూనియర్ కళాశాల (రాజానగరం).

65 అడుగుల సాయిబాబా

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: తుని మండలంలోని మరువాడ గ్రామంలో బాబా ఆలయం వద్ద సుమారు 120 అడుగుల ఎత్తుగల మహా స్తూపంపై 65 అడుగుల సాయిబాబా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ స్తూపంపై త్రిముఖ సాయిబాబా విగ్రహం చూపరులను ఆకట్టుకుంటుంది. గత వారం రోజుల ముందు నుంచి ప్రారంభమైన విగ్రహ ఆవిష్కరణ పూజలు పూర్తికావడంతో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

స్క్రబ్ టైఫస్ కేసుతో అప్రమత్తం

ప్రత్తిపాడు: మండలంలోని రాచపల్లికి చెందిన మహిళకు స్క్రబ్ టైఫస్ నిర్ధారణ కావడంతో పీహెచ్‌సీ యంత్రాంగం అప్రమత్తం అయ్యారు. గ్రామానికి చెందిన 64 ఏళ్ల నాగభూషణం వాంతులు, తలనొప్పి, జ్వరంతో బాధపడుతూ గత నెల 26న కాకినాడ జీజీహెచ్‌లో చేరారు. పరీక్షలు నిర్వహించగా ఆమెకు స్క్రబ్ టైఫస్ పాజిటివ్ అని వైరాలజీ నివేదిక వచ్చింది. దీంతో ఆమె అక్కడే చికిత్స పొందుతున్నారని రాచపల్లి పీహెచ్‌సీ డాక్టర్ గీతాసుధ తెలిపారు. రాచపల్లిలోని ఆమె నివాసం, పరిసర ప్రాంతాలను అప్రమత్తం చేయడంతో పాటు శుభ్రత చర్యలు చేపట్టారు. బాధితురాలు కోలుకుంటోందని డాక్టర్ చెప్పారు.

5న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 5న కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డెక్కన్ కెమికల్స్, హోండాయ్ మోబీస్, ఇసుజు మోటార్స్, ఇండో ఎంఐఎం, ఫాక్స్‌కాన్, బజాజ్ క్యాపిటల్ కంపెనీలు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో వివిధ పోస్టులకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు 7799376222 ఫోను నంబరు, www.vikasajobs.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. ఆసక్తి ఉన్నవారు సోమవారం ఉదయం 9 గంటలకు విద్యార్హత పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

ఫ్లెక్సీపై రప్పా రప్పా 2.0

● ఇద్దరు యువకుల బైండోవర్

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో ఏర్పాటుచేసిన ఓ ఫ్లెక్సీ చర్చనీయాంశమైంది. రప్పా రప్పా 2.0 అంటూ కొందరు వైకాపా కార్యకర్తలు దీనిని ఏర్పాటుచేయడంతో ప్రత్తిపాడు పోలీసులు స్పందించారు. ఆ ఫ్లెక్సీని ఎస్సై లక్ష్మీకాంతం తీయించివేశారు. ఆ గ్రామానికి చెందిన రాజా, దావీదులపై బైండోవరు కేసు నమోదు చేశారు. తహసీల్దార్ సూర్యప్రభ ముందు శుక్రవారం వారిని హాజరుపరిచారు. ఫ్లెక్సీలు వివాదాస్పదమై శాంతిభద్రతలకు భంగం కలగకూడదనే ముందస్తు చర్యగా బైండోవరు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బాలరాముని రాక.. పులకించిన భక్తజనం

బాలరాముని విగ్రహం, ధనస్సులకు పూజలు చేస్తున్న భక్తజనం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: అయోధ్య బాలరాముడి రాకతో రంగనాయకపురం రామనామ స్మరణతో మారుమోగింది. చల్లా శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో బంగారు పూత పూసిన బాల రాముని విగ్రహం, ధనస్సు, పాదుకలను తాళ్లరేవు మండలం రంగనాయకపురంలోని గణపతి, కోదండ రామాలయానికి శుక్రవారం తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా శ్రీనివాసశాస్త్రి మాట్లాడుతూ ప్రముఖ రామాలయాల్లో భక్తుల సందర్శనం కోసం తీసుకొస్తున్నామన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కట్టా ఆదినారాయణ, సొసైటీ అధ్యక్షుడు కొప్పిశెట్టి బాబి, సతీష్, చంటి, పొన్నమండ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	147-00
రిటైల్ లైవ్	174-00
డ్రెస్డ్	252-00
స్కిన్‌లెస్	287-00

గ్రేడ్-I వీఆర్వోలకు ఉద్యోగోన్నతులు

కాకినాడ కలెక్టరేట్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గ్రేడ్-1 గ్రామ రెవెన్యూ అధికారులు(వీఆర్వో)గా పనిచేస్తున్న 34 మందికి రెవెన్యూశాఖలో సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతులు కల్పించారు. ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసి, శుక్రవారం నియామకపత్రాలను అందజేశారు. వీరికి ఆయా జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు మాట్లాడుతూ రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగోన్నతులను రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో, కలెక్టర్ చొరవతో సాకారమయ్యాయని చెప్పారు. ఉద్యోగోన్నతుల కల్పనకు కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పరిపాలనాధికారి సాధనాల రామ్మోహన్ కృషి చేశారని పేర్కొన్నారు. సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మద్దాల బాపూజీ, రాష్ట్ర సహాయ కార్యదర్శి అనిశెట్టి రామకృష్ణ, సాధనాల యల్లేశ్వరరావు, అల్లాడి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోలకు నియామకపత్రాలు అందిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

ఉద్యోగ విరమణ అధికారులకు ఆత్మీయ సత్కారం

పోలీసు అధికారులను సత్కరించిన ఎస్పీ బిందుమాధవ్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ బిందుమాధవ్ ఆధ్వర్యాన వారి కుటుంబసభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉద్యోగ విరమణ పొందిన వారిలో కాకినాడ ఇంద్రపాలెం ఎస్సై పి.సమర్పణరావు, కాకినాడ ఆర్మ్డ రిజర్వ్ ఏఆర్ ఎస్సై వై.రామకృష్ణ, కాకినాడ మహిళా పీఎస్ హెచ్‌సీ కె.విజయకుమార్, సామర్లకోట పీహెచ్ హెచ్‌సీ సీహెచ్ మధుసూధనరావు ఉన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను అతిత్వరగా ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనా అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, ఏఆర్ ఇన్‌స్పెక్టర్ మూర్తి, జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు సత్యమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ డి.నెం.2-26-1, వార్డు నెం.5, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ-533003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1) M/s VSM ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీ పేకేటి వెంకట శైలేంద్ర కిశోర్‌బాబు, 70-19b-2-2, RTO ఆఫీస్ రోడ్, గుడారిగుంట, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533003. (ఋణగ్రహీత)
2) శ్రీ పేకేటి వెంకట శైలేంద్ర కిశోరబాబు, C/o పి. వీర కుమార్ రాజా, 9-245-7A, MDO ఆఫీస్ వెనుక వీధి, సవిత హాస్పిటల్, రమణయ్యపేట, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533005. (ఋణగ్రహీత)
3) శ్రీ తిరుమలశెట్టి వీరభద్రరావు, తండ్రి : గంగరాజు లేటు, డి నెం.3-89/4, మధురా నగర్, ఎస్. అచ్యుతాపురం, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533004. (హామీదారు కమ్ తనఖాదారు).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, కాకినాడ రమణయ్యపేట బ్రాంచ్ నుండి M/s VSM ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: శ్రీ పేకేటి వెంకట శైలేంద్ర కిశోర్‌బాబు వారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & అకౌంట్ నెం.	లోన్ మొత్తం & లోన్ తేది	వడ్డీతో కలిపి మొత్తం బకాయి	వడ్డీ రేటు
OD/OCC లోన్ అకౌంట్ నెం. 125003319716	రూ. 50,00,000/- తేది: 31.12.2022	రూ. 47,72,608.52 తేది.13.12.2025 నాటికి	10.40% (ROI) + 2% Penal Interest

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 22.12.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తేది.13.12.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 47,72,608.52 (అక్షరాల నలభై ఏడు లక్షల డెబ్బై రెండు వేల ఆరు వందల ఎనిమిది రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసును పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

గతంలో తూర్పు గోదావరి జిల్లా యొక్క పరిధి, ప్రస్తుతం కాకినాడ జిల్లా యొక్క పరిధి, కాకినాడ మండలం, ఎస్ఆర్ఓ-కాకినాడ, ఇంతకుముందు ఇంద్రపాలెం గ్రామ పంచాయితీ, ప్రస్తుతం సిరివెల్ల అచ్యుతాపురం ఏరియా, సూర్యారావుపేట గ్రామం, మధురానగర్, ప్రస్తుతం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి పన్ను రసీదు ప్రకారం, జిరాయితీ మెట్ట పాత సర్వే నెం.211, కొత్త సర్వే నెం.169/2 నందు విస్తీర్ణం ఎకరా 1.25 సెంట్లు భూమి ఆస్తిని ఇంటి స్థలం ప్లాటుగా విభజించబడినది, ప్లాట్ నెం.10 నందు విస్తీర్ణం 405 చ॥గ॥ లులోని విస్తీర్ణం 203.25 చ॥గ॥లు లేదా 169.94 చ॥మీ॥లులోని నిర్మించబడిన రెసిడెన్షియల్ (గ్రౌండ్+1) డూప్లెక్స్ ఫ్లోర్ భవనం డి నెం. 3-89/4 మరియు పన్ను రశీదు ప్రకారం అసెస్‌మెంట్ నెం.1060073506 తో కలదు. **హద్దులు :** **తూర్పు** : 68.0 అ॥లు లేదా 20.72 మీ॥లు : ప్లాట్ నెం.13 లోని స్థలం, **దక్షిణం** : 28.0 అ॥లు లేదా 8.53 మీ॥లు : ప్లాట్ నెం.11 లోని స్థలం, **పడమర** : 67.6 అ॥లు లేదా 20.47 మీ॥లు : ఈ రోజున కొనుగోలుదారుని ద్వారా తోటకూర మహేశ్వర తాతాజీ అలియాస్ తాతబ్బాయికి విక్రయించబడిన స్థలం, **ఉత్తరం** : 26.0 అ॥లు లేదా 7.92 మీ॥లు : రావుట మరియు పోవుట కొరకు వదిలిన 20 అ॥ల వెడల్పు గల స్థలం వీధి వైపున వదిలివేయబడినది.

ఈ హద్దుల యందు విస్తీర్ణం 203.25 చ॥గ॥లు = 169.94 చ॥మీ॥లులోని రెసిడెన్షియల్ భవనం అన్ని సాధారణ దారులు, నీటి సదుపాయాలు మరియు అన్ని ఈజిమెంట్ హక్కులు మొ॥వితో కలదు.

టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ తిరుమలశెట్టి వీరభద్రరావు, తండ్రి : గంగరాజు లేటు

తేది: 24.12.2025, ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విభిన్న ప్రతిభావంతులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఈ నెల 4న లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా అంధ విభిన్న ప్రతిభావంతులకు జిల్లాస్థాయి ఆటల పోటీలను కాకినాడ డీఎస్ఏ మైదానంలో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలకు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, శిక్షణా కలెక్టర్ మనీషా, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, కాకినాడ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, జిల్లా ఖజానా శాఖాధికారి గణేష్, ఆ శాఖ సహాయ సంచాలకులు ఏవీ శ్రీనివాస్ తదితరులు ప్రారంభించారు. పరుగు, టగ్ ఆఫ్ వార్, చెస్, క్రికెట్ తదితర ఆటల్లో గెలుపొందిన వారికి ఈనెల 4న బహుమతులు అందజేయనున్నారు. మూడు జిల్లాల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు, 50 మంది అంధ ఉద్యోగులు పాల్గొన్నారు.

పోటీలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం), రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

నష్టాలు మిగిల్చిన పంట

● యువ కౌలు రైతు ఆత్మహత్య

అప్పలరాజు (పాతచిత్రం)

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పొలం కౌలుకు తీసుకున్న ఆ యువ రైతు అప్పు చేసి పెట్టుబడి పెట్టినా దిగుబడి రాలేదు. మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన జగ్గంపేట మండలం గుర్రంపాలెంలో చోటుచేసుకుంది. ఈ గ్రామానికి చెందిన మువ్వల అప్పలరాజు (26) గొల్లలగుంటలో పది ఎకరాల పొలం కౌలుకు తీసుకుని రెండేళ్లుగా సాగు చేస్తున్నాడు. వర్షాభావ పరిస్థితులతో వరి దిగుబడి సరిగా లేక నష్టం వాటిల్లింది. పెట్టుబడుల కోసం అప్పటికే రూ.2.50 లక్షలు అప్పులు చేశాడు. బాకీలు చెల్లించాలంటూ ఒత్తిడి పెరగడంతో ఇటీవల నిజామాబాద్‌లో చెరకు నరికే పనికోసం వెళ్లి వచ్చాడు. అప్పులు ఇచ్చినవారు ప్రశ్నించడం, కుటుంబ కలహాలు, తల్లిదండ్రులు మందలించడంతో గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. అప్పలరాజుకు భార్య గంగాభవానీ, ఇద్దరు కుమార్తెలు తనూజ (2), వీర వైష్ణవి (9 నెలలు) ఉన్నారు.

బైక్ కొనుక్కునేందుకు డబ్బులివ్వలేదని..
ఉరేసుకుని యువకుడి బలవన్మరణం

సర్పవరం: ద్విచక్ర వాహనం కొనుక్కునేందుకు డబ్బులివ్వడానికి తండ్రి, భార్య నిరాకరించడంతో మద్యం మత్తులో వ్యక్తి ఉరేసుకుని మృతిచెందిన ఘటన ఇంద్రపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎస్సై వీరబాబు వివరాల ప్రకారం.. తూరంగి పగడాలపేటలో అనిల్‌కుమార్(32), సాయిశిరీష దంపతులు ఇద్దరు పిల్లలతో కలిసి అద్దె ఇంటిలో ఉంటున్నారు. కూలి చేసుకుని ఇంటిని నడుపుతున్న అనిల్‌కుమార్ కొన్నాళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. గురువారం రాత్రి తాగొచ్చి భార్య, తండ్రిని ద్విచక్ర వాహనం కొనేందుకు డబ్బులు ఇప్పించాలని గొడవ చేశాడు. వారు నిరాకరించడంతో ఇంటిలోనే ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తండ్రి వెంకటరమణ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్. స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 9396999669

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీకి పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191

HEALTH & CARE

AYURVEDIC

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

BHANUGUDI Jn., Srinagar Cly, Kakinada, 2BHK 1190 Sft/ 900 Sft. (50 Sqyds/40 Sqyds), S/N/E Facing, Car park, Lift & DG Facilities, 10+ Yrs. Constn., 5 Fl.Bld. on Main Rd., Close to Hosp/ Mark & Schools for Resi/Comm. ✆ Nihar: 9840979369.

HOUSE FOR SALE

KAKINADA CITY

సామర్లకోట గేటెడ్ కమ్యూనిటీలో కళ్యాణమండపం చేర్చి రోడ్ ఫేసింగ్ కమర్షియల్ & రెసి. ప్లాట్స్; KKD అచ్చంపేట దగ్గర ఇండివిడ్యువల్ హౌస్‌లు, విల్లాలు కలవు. ✆ 9391065819

RAJANAGARAM

రాజమండ్రి, గాడాల, లోరల్ స్కూల్‌కు ఎదురుగా E/F 2 BHK ఇండిపెండెంట్ హౌస్ రెడీ టు ఆక్యుపై. 37 లక్షలు మాత్రమే, 90% బ్యాంక్ లోన్. Note: IT రిటర్న్స్, సాలరీ స్లిప్స్ అవసరం లేదు. ✆ 7981281359, 9885028899

LAND FOR SALE

GENERAL

7.5 ఎకరాల భూమి తుని సమీపంలో (డి.పోలవరం) వ్యవసాయభూమి, 3 బోర్లు మామిడితోట, కొబ్బరి, సపోటా, గెస్ట్‌హౌస్ సౌకర్యం భూమిచుట్టూ (Barbed Wire) ✆ 70936 63737, 99660 92536.

PLOT FOR SALE

KAKINADA CITY

262.2 yds, S/F, Plot Ready to Const., in Kakinada Opp. APSP. Jawa Showroom. 30000/- Per Sq.yd. Ph. 80746 98885, Whatsapp 63092 79691.

GENERAL

రాజమండ్రి కోలమూరు నాలుగు రోడ్ల జంక్షన్ తరువాత రోడ్ నుంచి 3వ బిట్, దక్షిణ ఫేసింగ్, 200 గజాల స్థలం అమ్మకంనకు కలదు. ✆ 888 533 3336.

KKD, JNTU స్టేడియం వెనుక, తోట సుబ్బారావునగర్ రోడ్ నెం.2లో 375 చ॥గ॥ (45x75) S/F స్థలం బ్యాంక్ వేలంలో అమ్మబడును. 9393944595, 9848944595.

SECOND SALE

New Jewellery shop Furniture, cash counter, 2 display counters etc for sale ✆ Contact Cell: 98850 76741.

JOBS

Wanted B.Com/ M.Com/ MBA Finance/CA IPCC Dropouts To Be Work as Field Executive in Kakinada, Bhimavaram in a Reputed Audit Firm. Interested Persons (Male Only) Contact: 70135 11502 or mail to kowthahr@gmail.com

రాజమండ్రిలో ప్రముఖ రెడీమేడ్ గార్మెంటు షాపులో పనిచేయుటకు సేల్స్‌స్టాఫ్. డైలీవేజస్ (పు)-500/-, స్త్రీ-300-400/- కావలెను. Contact: 90523 81026.

ఇంటిపని వంటపనిలో అనుభవం కలిగిన 35 సం॥లోపు ఏ బాదరబందీలేని మహిళలు హైదరాబాద్‌లో ఇంటిలో పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. నమ్మకంతో పనిచేయుటకు ఇష్టం గలవారు సంప్ర॥. ✆ 98481 93191, 98493 49999.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జీలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-25 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు రూ.లలో)

గాంధీనగర్: టమాట- 36, వంకాయలు- 24, 34, 44, బెండకాయలు- 46, పచ్చిమిర్చి- 44, 48, 60, కాకరకాయ- 58, బీర- 60, క్యాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 30, క్యారెట్- 32, దొండకాయలు- 46, బంగాళాదుంపలు- 20, 25, ఉల్లి- 28, 32, దోసకాయలు- 30, చిక్కుడు- 20, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 24, కీరదోస- 24, బీన్స్‌కాయలు- 70, అల్లం- 68, క్యాప్సికం- 56, బొబ్బర్లు- 30, బీరకాయదుంపలు- 38, ఒకటి బొప్పాయి ఆనపకాయ- 25, 30, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 5, 7, మునగకాడ- 10, 14, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

బోధనేతర పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మసీదు సెంటర్, కాకినాడ నగరం: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా సొసైటీ(పాఠశాల విద్యా శాఖ) ద్వారా నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధనేతర పోస్టులను పొరుగు సేవల ప్రాతిపదికన 2026 సంవత్సరానికి భర్తీ చేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు డీఈవో పి. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏఎన్ఎం, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, వార్డెన్, పార్ట్‌టైమ్ టీచర్, చౌకీదార్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ తదితర పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. దరఖాస్తులను ఈ నెల 11వ తేదీ లోపు సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయంలో అందజేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

చీడీలపొర చెంత.. దుర్వాసనతో చింత

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక 42వ డివిజన్ గాంధీనగర్‌లోని పోలీసు క్వార్టర్స్ వెనక నుంచి వెళుతున్న చీడీలపొర ప్రధాన మురుగుకాల్వ శుభ్రం చేయక ప్రజలు దోమలు, దుర్వాసనతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చుట్టుపక్కల నివాసితులు వ్యర్థాలు కాల్వలోకి నేరుగా వదలకుండా చర్యలు తీసుకోవాలని స్థానికుడు కూర్మావరపు శ్రీనివాస్ విజ్ఞప్తిచేస్తున్నారు.

విద్యుత్తు పెట్టెకు మూత అమర్చారు..

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ శ్రీరామ్‌నగర్‌లోని 6 వీధిలో విద్యుత్తు స్తంభానికి ఏర్పాటు చేసిన విద్యుత్తు పెట్టె చేతికి అందే ఎత్తులో ఉండటం, వైర్లు పైకి వేలాడుతున్నాయి. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి మూతను అమర్చారు.

రాజముద్ర.. భూమికి భద్రత

- కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

రైతుకు పాసుపుస్తకాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, జేసీ అపూర్వభరత్, ఎమ్మెల్సీ రాజశేఖరం, ఎమ్మెల్యే నానాజీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వంలో హడావుడి రీ-సర్వే పేరుతో రైతులను నిలువెల్లా ముంచారు. పట్టాదారు పాసుపుస్తకాలపై అప్పటి సీఎం జగన్ బొమ్మను పెద్దదిగా వేసి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. దీంతో తప్పులుదొర్లి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి నాయకులు తాము అధికారంలోకి వస్తే రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దీని ప్రకారం శుక్రవారం నుంచి ఈనెల 9 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి, రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీకి శ్రీకారం చుట్టారు. జిల్లాకు 1,56,507 పట్టాదారు పాసుపుస్తకాలు చేరగా, శుక్రవారం 20 మండలాల పరిధిలో ఒకటి, రెండు చోట్ల గ్రామసభలు నిర్వహించి, రైతులకు వీటిని అందజేశారు. వీటిని అందుకున్న రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. చాలాచోట్ల రైతులతో కలిసి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కేకులు కోసి పంచారు. తొలి రోజు సుమారు 10వేల పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ జరిగినట్లు కలెక్టరేట్‌వర్గాలు తెలిపారు. ఈనెల 9 వరకు షెడ్యూల్ ఖరారు చేసి, గ్రామసభల్లో వీటిని అందించనున్నారు.

తప్పల్లేకుండా జారీ: జేసీ

ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు సంయుక్త కలెక్టర్ అపూర్వభరత్ తెలిపారు. శుక్రవారం కాకినాడ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ సమావేశ మందిరంలో కాకినాడ నగరం, గ్రామీణ నియోజకవర్గాలకు సంబంధించిన రైతులకు ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో రీ-సర్వేలో జరిగిన తప్పులను సరిచేసి, అత్యాధునిక టెక్నాలజీతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించినట్లు చెప్పారు. వీటిలో తప్పులు దొర్లితే వాటిని సరిచేసి, మళ్లీ ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, అధికారులు రైతులతో కలిసి కేకు కోసి, పంపిణీ చేశారు. డీఆర్వో వెంకటరావు, తహసీల్దారు వి.జితేంద్ర, కూటమి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, కటంకంశెట్టి బాబీ, కొల్లాబత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చాలా సంతోషంగా ఉంది



భూ హక్కుపై రైతుల్లో ఉన్న ఆందోళనను కూటమి ప్రభుత్వం తొలగించింది. మా సొంత ఫొటోలతో రాజముద్ర వేసి పట్టాదారు పాసుపుస్తకం పొందడం ఎంతో సంతోషంగా ఉంది. గతంలో ఇచ్చిన ఈ పత్రాలపై ఎంతో ఆందోళన చెందాం. ఆన్‌లైన్‌లో మా భూమి వివరాలు పరిశీలించుకుని విడిగా కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు.

- తల్లిబోయిన అప్పన్న, కాకినాడ అర్బన్ మండలం

అన్నీ సరిదిద్దారు

గత ప్రభుత్వంలో రాజకీయ నాయకుల ఫొటోలతో తప్పుల తడకగా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు. వీటిని అధికారులకు అప్పట్లో అప్పగించేశారు. దీనిపై ఎంతో ఆందోళన చెందాం. ఇప్పుడు అవన్నీ సరిదిద్ది, రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. మా భూమికి భద్రత కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన భరోసాకు రుణపడి ఉంటాం.

- చింతలపూడి సూరిబాబు, కూరాడ, కరప మండలం

సీఐకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కళాశాల విద్యార్థులు

న్యాయ విద్యార్థులకు అవగాహన

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ త్రీటౌన్ పీఎస్, పీఎస్ఆర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో న్యాయవిద్య విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోజువారీ పనితీరు, చట్టపరమైన విధానాలు, ఎఫ్ఐఆర్ నమోదు, డాక్యుమెంటేషన్ నిర్వహణ, తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. త్రీటౌన్ సీఐ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ బండ్లమూరి సంగీత, ఎస్సై శ్రీనివాస్, వీర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

23వ వార్షికోత్సవ విద్వత్సభ

సాంబమూర్తినగర్, గాంధీనగర్: ఈ నెల 23న విద్యుత్‌నగర్‌లోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయం వద్ద చల్లా జగన్నాథశాస్త్రి కళామందిర్‌లో శ్రీపాద శ్రీరామ నృసింహ ఘనాపాఠి ఘనట్రస్టు విద్వత్సభ జరగనున్నట్లు కార్యదర్శి బలుసు వ్యాఘ్రేశ్వరుడు తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు.

వసతిగృహాల్లో సౌకర్యాల కల్పనకు విరాళం

కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాల కల్పనకు కలెక్టర్ పిలుపు మేరకు వైద్య విద్యాశాఖలో పనిచేస్తున్న బీజే ఫార్మసిస్ట్ అసోసియేషన్, ఏపీఎన్‌జీవో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్ రూ.10వేల విరాళాన్ని అందించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏపీఎన్‌జీవో నాయకులతో కలిసి కలెక్టర్ షాన్‌మోహన్‌కు చెక్కును అందజేశారు. సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహనరావు, కార్యదర్శి పాలపర్తి మూర్తిబాబు, సహ అధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సరెళ్ల చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కాలమానిని ఆవిష్కరణ

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ రామారావుపేటలోని మెడ్వే సంజీవి ఆసుపత్రిలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు శుక్రవారం ఆవిష్కరించారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ దినేష్‌కుమార్, యాక్టివిటీస్ మేనేజర్ విజయ్ బాబు, సంక్రీత్, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులను అభినందిస్తున్న నాయుడు

క్రీడా పోటీల్లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

తైక్వాండోలో సిల్వర్ మెడల్ సాధించిన తనుశ్రీ

సాంబమూర్తినగర్, గాంధీనగర్: తాడేపల్లిగూడెంలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ పోటీలో ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి నాలుగోస్థానం సాధించారు. కేవీఎస్‌కే చైతన్యరెడ్డి, ఎస్ఎస్ఎస్ఎస్ శ్రీనివాసరెడ్డి, జి.దుర్గా ధనుష్, సిహెచ్.సాయిశంకర్, ఎస్‌కే అహ్మద్‌రజా, ఎన్‌జీఎన్ ఉమామహేశ్వరరావు బృందం ఈ పోటీలో విజయం సాధించింది. జాతీయ తైక్వాండో పోటీలో ఆదిత్య కళాశాలకు చెందిన గొర్లె నాగ తనుశ్రీ రజత పతకం సాధించింది. వారిని విద్యాసంస్థల ఛైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల కార్యదర్శి డా.నల్లమిల్లి సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు అభినందించారు.

ఆన్‌లైన్‌లో 'జీవన' ధ్రువపత్రాల స్వీకరణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల ప్రకారం జిల్లాలోని పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు వార్షిక జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలు(లైఫ్ సర్టిఫికెట్స్) ఈ నెల 1 నుంచి 'జీవన్ ప్రమాణ్ పోర్టల్' ద్వారా స్వీకరిస్తున్నామని జిల్లా ఖజానాధికారి ఎ.గణేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్స్ వ్యక్తిగత సీఎఫ్ఎంఎస్ లాగిన్ ద్వారా, ఏదైనా ఖజానాశాఖ కార్యాలయంలో వీటిని సమర్పించవచ్చునని సూచించారు. పింఛనుదారులు ఆధార్, మొబైల్‌నంబరు, పీపీవో సంఖ్య, బ్యాంకు ఖాతాను సరిచూసుకోవాలని కోరారు. ఫిబ్రవరి నెలాఖరులోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని, లేకుంటే ఏప్రిల్ 1న ఇచ్చే మార్చి పెన్షన్ నిలిపివేస్తారని తెలిపారు. కాకినాడ డివిజనల్ ఖజానా కార్యాలయంతో పాటు పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, తుని, జగ్గంపేట ఉప ఖజానా కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, ఇక్కడ సంప్రదించాలని సూచించారు.

విద్యే జీవితానికి పునాది

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎస్పీ బిందుమాధవ్

మసీదు సెంటర్ (కాకినాడ): విద్యే జీవితానికి పునాది అని, క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. కాకినాడ నరసన్ననగర్‌లో సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నచికేత విద్యార్థుల ఆవాసంలో 28 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. వారికి ఎస్పీ పుస్తకాలు, పెన్నులను అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఫ్లూట్‌తో గానం చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. సేవా భారతి అధ్యక్షుడు అల్లూరి శివరామకృష్ణయ్య, కార్యదర్శి డీఎస్ఎంఆర్ శర్మ, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, ఆర్మ్డ్ రిజర్వ్ సీఐ మూర్తి, టూటౌన్ సీఐ ఎం.అప్పలనాయుడు, డీసీఆర్బీ సీఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు వెళ్లనున్న కలెక్టర్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఈనెల 5న శిక్షణ నిమిత్తం ముస్సోరి వెళ్లనున్నారు. అక్కడ నెల రోజుల పాటు శిక్షణ తీసుకోనున్నారు. ఆయన తిరిగి ఫిబ్రవరి మొదటి వారంలో తిరిగివస్తారు.

అల్పాహారాన్ని రుచి చూస్తున్న కమిషనర్ సత్యనారాయణ

అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత పాటించండి

కాకినాడ నగరం: అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం ఆయన జగన్నాథపురం ఘాటీసెంటర్ వద్ద అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ప్రజలతో కలిసి అల్పాహారాన్ని రుచి చూశారు. ఎంహెచ్‌వో డా.పృథ్వీచరణ్ ఉన్నారు.

ఆదమరిచారో.. అంతే సంగతులు

కాకినాడ రెవెన్యూ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌కు వెళ్లే దారిలో మ్యాన్‌హోల్‌పై ఇనుప చట్రం లేక ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఏ మాత్రం అజాగ్రత్తగా వెళ్లినా ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

వ్యర్థాలు తగలబెట్టేస్తున్నారు..

కాకినాడ గొడారిగుంట బైపాస్ రహదారిలో పెద్దఎత్తున వ్యర్థాలు పేరుకుపోయాయి. వాటిని పారిశుద్ధ్య సిబ్బంది తొలగిస్తున్నా మళ్లీ యథాస్థితికి చేరుకుంటోంది. ఇదిలా ఉంటే ఈ వ్యర్థాలకు కొందరు వ్యక్తులు నిప్పంటిస్తుండడంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగ అలముకుంటోంది. దీంతో రాకపోకలు సాగించేవారు, సమీపంలో ఉన్న పళ్లంరాజునగర్, లక్ష్మీనగర్ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

అధ్వాన రహదారితో అవస్థలు

కాకినాడ రామారావుపేటలోని ప్రధానరహదారి పగిలిపోయి అధ్వానంగా దర్శనమిస్తోంది. దాంతో గుంతలా ఏర్పడింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు, స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

విభాగిని నిర్మించరూ..

కాకినాడ, గొడారిగుంట ప్రధాన రహదారి నిర్మించి ఏడాదికి పైగా అయినా డివైడర్ నిర్మించకపోవడంతో స్థానికులు, వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డివైడర్ లేకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తున్నారని ప్రమాదాలకు గురవుతున్నామని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

గంజాయి బ్యాచ్‌కు అడ్డుకట్ట

- విద్యార్థుల ఫిర్యాదుతో స్పందించిన ఆర్డీవో

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని శాలిపేట వద్ద ఉన్న నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో వేలాది మంది చదువుతున్నారు. ఈ పాఠశాల ఎడమవైపున ప్రహరీకి ఆనుకుని 40 ఎకరాల్లో విస్తరించిన మెక్లారిన్ ఉన్నత పాఠశాల మైదానం ఉంది. ఈ ప్రాంతం పొదలతో నిండి ఖాళీ ప్రదేశం ఉండడంతో గంజాయిబ్యాచ్ ఇక్కడ తిష్ఠ వేస్తోంది. ఈ నేపథ్యంలో శాలిపేట పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల ఇక్కడ నిర్వహించిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్యఅతిథులుగా వచ్చిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం సమక్షంలో కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు గంజాయి మూకల కార్యకలాపాలపై ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మల్లిబాబు ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. మెక్లారిన్ మైదానంలోకి ఇతరులు ఎవరూ రాకుండా చర్యలు చేపట్టారు. శాలిపేట బాలికల పాఠశాల వెనక భాగంలో నిత్యం పహారా కాసేలా సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆకస్మికంగా తనిఖీ చేయగా, అప్పటికే ఇక్కడున్న మూకలను గుర్తించి, మూడో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. వారొచ్చి అరెస్ట్ చేశారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. మెక్లారిన్ ఉన్నత పాఠశాల ప్రత్యేక అధికారిగా ఉన్న ఆర్డీవో ఇక్కడి పొదలను, వ్యర్థాలను తొలగించి, మరింత భద్రతా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

మురుగు వ్యవస్థ అస్తవ్యస్తం

ప్రధాన రహదారిలో శిథిలమైన కాలువ

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కాకినాడ మూడో డివిజన్ పరిధిలోని జయేంద్రనగర్‌లో సమస్యలు తిష్ఠ వేశాయి. వ్యాపారులు, ఉద్యోగస్తులు అధికంగా ఉండే ఈ ప్రాంతంలో మురుగు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ఎన్నో ఏళ్ల కిందట నిర్మించిన కాలువలు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని వీధుల్లో పూడిపోయాయి. మురుగు పారక దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని, సాయంత్రం అయ్యేసరికి దోమల కాటుకు గురవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది కాలువలు శుభ్రం చేస్తున్నా ప్రయోజనం చేకూరడం లేదు. రహదారులు సైతం దెబ్బతిన్నాయి. అక్కడక్కడ గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రహదారుల వెంట పిచ్చిమొక్కలు, ముళ్ల కంపలు పెరగడంతో పాములు సంచరిస్తున్నాయని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలోనే నగరపాలక సంస్థ స్థలం ఉంది. అందులో పిచ్చిమొక్కలు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. ఇకనైనా అధికారులు స్పందించి ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

నిర్మాణం చేపట్టాలి..

ఈ ప్రాంతంలో కాలువలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కాలువలు శిథిలమవడంతో అందులో మట్టి పూడిపోతోంది. దీంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోతోంది. రహదారులు సైతం దెబ్బతిన్నాయి. నగరపాలక అధికారులు ఇక్కడి సమస్యలపై దృష్టి సారించాలి.

- రామారావు, స్థానికుడు

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

సర్పవరం: రమణయ్యపేట డీ4 విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శనివారం వార్షిక మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు ఉండదని ఏఈ గౌతు రాజు శుక్రవారం తెలిపారు. ఏపీఎస్పీ ఏరియా, ఆంజనేయనగర్, రాయుడుపాలెం, శేషాద్రినగర్, సీటీసీ చర్చి, భీమేశ్వర అపార్ట్‌మెంట్ రహదారి తదితర ప్రాంతాల వారు సహకరించాలన్నారు.

భీమేశ్వరుడికి అభిషేకాలు

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వరాలయంలో స్వామివారికి శనివారం జన్మనక్షత్ర తిథిని పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి నీలకంఠం శుక్రవారం తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

ఉదారత చాటిన ఉపాధ్యాయుడు

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ, పరదేశమ్మపేట నగర పాలకసంస్థ ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు చింతా రామకృష్ణ నీటి ట్యాంకును పాఠశాలకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, గణేష్‌కుమార్, వెంకట్, సాయిబాబా, కనకమహాలక్ష్మి, శ్రీనివాసరావు, సూర్యనారాయణ తదితరులు అభినందించారు.

డ్వాక్రా సభ్యురాలికి చేయూత

సర్పవరం, న్యూస్‌టుడే: గొర్రిపూడికి చెందిన డ్వాక్రా సభ్యురాలు పద్మావతికి రూ.50 వేల విలువచేసే స్వయం ఉపాధి యూనిట్‌ను ఎమ్మెల్యే నానాజీ చేతుల మీదుగా అందించారు. ఎన్ఈసీసీ ఆర్థిక సాయంతో సెర్ప్ ఆధ్వర్యంలో ఆమెకు కాకినాడలో శుక్రవారం లబ్ధి చేకూర్చారు. ఎంపీడీవో శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వరరావు, ప్రసన్న, బుజ్జి, గోవిందు, మురళి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఐ శ్రీకాంత్‌బాబు

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: జాతీయ రహదారి మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం కాకినాడ రవాణా శాఖ కార్యాలయంలో 'శిక్షణతో భద్రత', 'సాంకేతికతతో పరివర్తన' అనే లక్ష్యంతో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీకాంత్‌బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరూ హెల్మెట్లు ధరించాలని, మద్యం తాగి వాహనాన్ని నడపరాదన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎం.హరినాథ్‌రెడ్డి, ఎన్.సబిత, అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.గౌరీశంకర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డి.బాబ్జి, డ్రైవింగ్ స్కూల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వగురువుగా భారత్ నిర్మాణమే ధ్యేయం

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డా.వెంకన్నరావు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు

కరప: హిందూ సమాజాన్ని సమైక్యపరచి మన దేశాన్ని విశ్వగురువుగా నిర్మించాలనే ధ్యేయంతో ఆర్ఎస్ఎస్ విశేష సేవలందిస్తోందని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు డా.బొండా వెంకన్నరావు అన్నారు. వేళంగిలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 4న నిర్వహించే హిందూ సమ్మేళనానికి సంబంధించి శుక్రవారం ఆయన ఆర్ఎస్ఎస్ ప్రతినిధులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. డా.బొండా సూర్యారావు, విజయభారతి, శాఖా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ముత్తారామన్న ధర్మసత్రం, కాకినాడ – దేవదాయ ధర్మదాయ శాఖ

బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ నగరం, మెయిన్ రోడ్డులో డోరు నెం.28-1-47రు గల శ్రీ ముత్తారామన్న ధర్మసత్రము షాపింగ్లో షాపును ఈక్రింది పట్టికలో తెలుపబడిన విధంగా బహిరంగ వేలంపాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల ఆదేశము ప్రకారం సత్రం కార్యాలయం వద్ద నిర్వహించబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

వ నెం.	విస్తీర్ణం & చిరునామా	లీజు కాలం	ప్రథమ ధరావతు	వేలం తేదీ, సమయం
1.	Shop No.7 (10' x 20')	3 సంIIలు (అప్పగించిన తేదీ నుండి)	20,000/-	ది.21-01-2026 బుధవారం ఉ.10 గంII

[illegible]

ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్, [illegible]

శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీ ఈవని సూర్యనారాయణ శాస్త్రి గారు

జననం: 13-08-1946

ది. 23-12-2025 మంగళవారం ఉదయంన హైదరాబాద్‌లో స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

– కుటుంబసభ్యులు

సెల్: 98484 33000

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు, నాయకులు

క్యాలెండర్ల ఆవిష్కరణ

తాళ్లరేవు: మండల పరిషత్తు ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు వాకపల్లి అప్పారావు ఆధ్వర్యంలో వార్షిక క్యాలెండర్లను ఎంఈవోలు ఎ.మంగాయమ్మ, మోకా ఉమ శుక్రవారం ఆవిష్కరించారు. శ్రీనివాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విశ్వగురువుగా భారత్ నిర్మాణమే ధ్యేయం

కరప: హిందూ సమాజాన్ని సమైక్యపరచి మన దేశాన్ని విశ్వగురువుగా నిర్మించాలనే ధ్యేయంతో ఆర్ఎస్ఎస్ విశేష సేవలందిస్తోందని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు డా.బొండా వెంకన్నరావు అన్నారు. వేళంగిలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 4న నిర్వహించే హిందూ సమ్మేళనానికి సంబంధించి శుక్రవారం ఆయన ఆర్ఎస్ఎస్ ప్రతినిధులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. డా.బొండా సూర్యారావు, విజయభారతి, శాఖా శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డా.వెంకన్నరావు తదితరులు

ప్రణాళికతో పది ఉత్తీర్ణత

సామర్లకోట: పదో తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని ప్రత్యేకాధికారి లక్ష్మీకిరణ్ సూచించారు. అయోధ్య రామపురం పీఎంశ్రీ మున్సిపల్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు సాయి రామకృష్ణ, ఉపాధ్యాయులు బ్రహ్మానందం, ప్రవీణ, త్రివేణి, దుర్గాప్రసాద్ తదితరులు వెంట ఉన్నారు.

శిరస్త్రాణంతో ప్రాణాలకు భద్రత

సామర్లకోట: శిరస్త్రాణం, వాహనాల రికార్డులు లేకుండా మోటారు సైకిల్ నడిపితే కేసులు నమోదు చేస్తామని సామర్లకోట ఎస్సై రాజా హెచ్చరించారు. శుక్రవారం స్థానిక సీబీఎం సెంటర్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీహరిరాజు పర్యవేక్షణలో వాహనాలను తనిఖీ చేశారు.

ఎట్టకేలకు ప్రహరీ నిర్మాణం

పిఠాపురం: పిఠాపురంలోని మంగాయమ్మారావుపేటలోని యూపీహెచ్ ముందు ప్రహరీ నిర్మాణ పనులు ఎట్టకేలకు మొదలయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో రూ.80 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రహరీ లేకపోవడంతో కొంత కాలం బరకాలు కట్టారు. సమస్య ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లడంతో బీపీఎస్ నిధుల నుంచి రూ.7 లక్షలు కేటాయించారు. ఎట్టకేలకు పనులు మొదలయ్యాయి.

విజేతలకు బహుమతులు

పెద్దాపురం: నూతన సంవత్సరం పురస్కరించుకుని పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో నిర్వహించిన సైన్స్ రంగోలి పోటీల విజేతలకు శుక్రవారం బహుమతులిచ్చారు. ముఖ్యఅతిథిగా సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు దగ్గర జోశ్యుల కృష్ణబాబు వారిని అభినందించారు. క్లబ్ గౌరవాధ్యక్షుడు బుద్ధ శ్రీనివాస్, అధ్యక్షురాలు అరుణ, రవివర్మ, వెంకట్రావు, సుధీర్‌కుమార్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలతో ప్రతిభకు మెరుగు

పిఠాపురం: విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొనడంతో ప్రతిభ మెరుగుపడుతుందని సహృదయ మిత్రమండలి ప్రధాన కార్యదర్శి చిన్నారి సతీష్ అన్నారు. శుక్రవారం పిఠాపురం సూర్యరాయ గ్రంథాలయంలో సంస్థ రజతోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. 120 మంది చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. అప్పారావు, గంగబాబు, సుబ్రహ్మణ్యం, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

వెద సాగు.. బాగు

– న్యూస్‌టుడే, పిఠాపురం

పిఠాపురం, కాకినాడ గ్రామీణం, పెద్దాపురం నియోజకవర్గాల్లో రబీ సాగు ఆలస్యమవుతోంది. జిల్లా నీటి యాజమాన్య కమిటీ సమావేశంలో డిసెంబరు నెలాఖరు నాటికి నాట్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించినా సాధ్యం కాలేదు. పీబీసీ(పిఠాపురం బ్రాంచి కెనాల్) ద్వారా డిసెంబరు 1 నుంచి నీటి విడుదల మొదలైంది. ఏలేరు ప్రాజెక్టు ద్వారా ఆ నెల 15న నీరు వదిలారు. వంతుల వారీ విధానం ద్వారా సరఫరా చేయడంతో శివారు పొలాలకు నీరు చేరడం లేదు. ఇటీవల పిఠాపురం రైతులు ఆందోళన చేసిన నేపథ్యంలో రెండు జలాశయాల నుంచి అధికంగా నీరు విడుదలవుతోంది. దాంతో రైతులు ఇప్పుడిప్పుడే నారుమళ్లు వేస్తున్నారు. మరికొందరు పలుచోట్ల వెద సాగు చేస్తున్నారు. నాట్లు ఆలస్యమైతే జనవరి నెలాఖరు వరకు కొనసాగుతాయి. ఈ విధంగా పంట సాగుచేస్తే వంతులవారీ విధానం కావడంతో మార్చి నాటికే పంట కాలువలు మూసేస్తారు. దాంతో రబీ చివరి దశలో సాగునీటి ఎద్దడి తప్పదని రైతులు చెబుతున్నారు. అదే జరిగితే పంట దిగుబడిపై ప్రభావం చూపి నష్టాలు, వేసవి నాటికి పంటలు పూర్తి చేయకుంటే మూడో పంటగా అపరాలు వేయడం సాధ్యపడదని అంటున్నారు. ఈ సమస్యలు అధిగమించాలంటే రైతులంతా వెద సాగుకు వెళ్తే మేలని వ్యవసాయశాఖ అధికారులు ప్రోత్సహిస్తున్నారు.

అస్తవ్యస్తంగా కాలువల వ్యవస్థ

ఏలేరు, పీబీసీల పరిధిలో కాలువలు కొన్నేళ్లుగా ఆధునికీకరణకు నోచుకోలేదు. గుర్రపు డెక్క, తూడు, ఇతర వ్యర్థాలతో నిండడంతో సాగునీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోంది. మరోపక్క రెండేళ్లుగా వరదలతో కాలువలకు గండ్లు పడ్డాయి. వాటిని నేటికీ పూడ్చలేదు. అధికంగా నీరు విడుదల చేస్తే పొలాలకు ముంపు సమస్య తప్పదనేది రైతుల వాదన. ఏలేరు ఆయకట్టు పరిధిలో రూ.30 లక్షలు, పీబీసీ పరిధిలో రూ.50 లక్షలతో కాలువల శుభ్రతకు జలవనరులశాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు. పనులు ఆలస్యమైతే పంట చివరి దశలో ఇబ్బందులు పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

సాగు విస్తీర్ణం ఇలా..

మండలం	పీబీసీ	ఏలేరు
పిఠాపురం	2135	21,027
గొల్లప్రోలు	5115	1044
కొత్తపల్లి	14076	---
పెద్దాపురం	--	9692
సామర్లకోట	5076	--
కాకినాడ రూరల్	2907	--
కరప	10,690	--

నారు అందుబాటులో లేక నీరొస్తున్నా ఖాళీగానే పొలాలు

త్వరిత సాగుతో మూడో పంట..

చాలా మంది రైతులు పది రోజుల నుంచే వెద సాగు ఆరంభించారు. మరికొందరు ఇప్పుడిప్పుడే నాట్లకు వెళ్తున్నారు. వెద సాగుతో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది. సాగునీటి ఎద్దడి ఇబ్బంది కూడా రాదు. పంట త్వరగా చేతికొచ్చి, మూడో పంటకు వెళ్లొచ్చని చెబుతున్నాం. సాగు ఆలస్యం కాకుండా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. - పి.స్వాతి, ఏడీఏ, పిఠాపురం

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

సర్పవరం: రమణయ్యపేట డీ4 విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శనివారం వార్షిక మరమ్మతుల నిమిత్తం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు ఉండదని ఏఈ గౌతు రాజు శుక్రవారం తెలిపారు. ఏపీఎస్పీ ఏరియా, అంజనేయనగర్, రాయుడుపాలెం, శేషాద్రినగర్, సీటీసీ చర్చి, భీమేశ్వర అపార్ట్‌మెంట్ రహదారి తదితర ప్రాంతాల వారు సహకరించాలన్నారు.

భీమేశ్వరుడికి అభిషేకాలు

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వరాలయంలో స్వామివారికి శనివారం జన్మనక్షత్ర తిథిని పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి నీలకంఠం శుక్రవారం తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

నాలుగు వేల మందితో లక్షపత్రి పూజ

పిఠాపురం: పి.దొంతమూరులోని రాజరాజేశ్వరీసమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శనివారం లక్షపత్రి పూజను నాలుగు వేల మందితో జరుపుతామని నిర్వాహకుడు కేవీపీఆర్ కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

భూహక్కే.. రాజముద్రతో దక్కే..

అన్నవరపేటలో పాస్ పుస్తకం ఇస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట గ్రామీణం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే చినరాజప్ప పేర్కొన్నారు. అన్నవరపేటలో శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆర్డీవో శ్రీమణి మాట్లాడుతూ ఈ నెల 9 వరకు గ్రామాల్లో పంపిణీ కొనసాగుతుందన్నారు. సమస్యలుంటే రైతులు అధికారులకు తెలపాలన్నారు. చంద్రశేఖరరెడ్డి, వెంకటలక్ష్మి, రంగనాగ్ తదితరులు పాల్గొన్నారు. ✦ **కరప:** తహసీల్దార్ దుర్గాప్రసాద్ పెనుగుదురు, నడకుదురుల్లో పాల్గొన్నారు. చంద్రశేఖర్, పవన్, దుర్గాప్రసాద్, మురళి, నానిబాబు పాల్గొన్నారు. ✦ **పిఠాపురం:** వైకాపా పాలనలో రైతుల ఆస్తిపై జగన్ ఫొటోలు వేసుకున్నారని, కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో పాస్ పుస్తకాలు అందిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి అన్నారు. శుక్రవారం పిఠాపురంలో పాస్ పుస్తకాల పంపిణీలో తహసీల్దార్ గోపాలకృష్ణతో కలిసి మాట్లాడారు. సర్వే రాళ్లపైనా పేర్లు, చిత్రాలున్నాయని రైతులు చెప్పారు. తిరగేసి పాతుకోవాలని వర్మ సూచించారు. నాయకులు కిషోర్, లక్ష్మి, జగదీష్, జయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ✦ **గొల్లప్రోలు:** స్థానిక వార్డు సచివాలయాల్లో పంపిణీలో డీటీ నాగసౌజన్య, ఆర్ఐ బాలకృష్ణ, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు. ✦ **కాజులూరు:** రామచంద్రపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ రిష్యంతోంద్ర జగన్నాధరెడ్డి, పెనుమళ్ల, అండ్రంగి గ్రామాల్లో తహసీల్దార్ రవీంద్రనాథ్ రాగూర్ ఆధ్వర్యంలో రైతులకు పాస్‌పుస్తకాలు అందజేశారు. ✦ **పెదపూడి:** ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి పెదపూడిలో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సొసైటీ ఛైర్మన్ గంగాధరాచారి, తహసీల్దార్ సీతాకుమారి తదితరులు పాల్గొన్నారు. ✦ **సర్పవరం:** తమ్మవరంలో 25 ఏళ్ల క్రితం ఏపీఐఐసీ సేకరించిన 295 ఎకరాల భూముల సమస్య త్వరలో పరిష్కారం వస్తుందని, రైతులకు త్వరలో శుభవార్త చెబుతామని, దీనికి కలెక్టర్ షాన్‌మోహన్, తహసీల్దార్ తదితరులు ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. గ్రామంలో శనివారం తహసీల్దార్ కుమారి అధ్యక్షతన ఎమ్మెల్సీ రాజశేఖరంతో కలిసి నానాజీ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు.

తమ్మవరంలో పాస్‌పుస్తకం అందిస్తున్న ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీ రాజశేఖరం

పిఠాపురంలో పాల్గొన్న వర్మ, రామస్వామి తదితరులు

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

కరప: ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్ అన్నారు. అరట్లకట్టలో శుక్రవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. 143 మంది వినతులిచ్చారన్నారు. ప్రకాష్‌గౌడ్, చలపతిరావు, నెహ్రూ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ మరమ్మతులకు నిధులు

గొల్లప్రోలు: శిథిలావస్థకు చేరిన గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయ భవనం మరమ్మతులకు కలెక్టర్ షాన్‌మోహన్ రూ.7.92 లక్షలు మంజూరు చేశారు. గత నెల 30న 'ఈనాడు'లో శిథిల భవనంలో భయంభయంగా విధులు శీర్షికతో వచ్చిన కథనానికి కలెక్టర్ స్పందించారు. చెక్కును కలెక్టర్ అందించారని తహసీల్దార్ రామ్‌కుమార్ తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

అమ్మవారి గుడిలో చండీహోమం

పెద్దాపురం: పార్వతి సుందరేశ్వర పెద్దాపురం మరిడమ్మ గుడిలో శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. వేదపండితులు నాగదేవర వేంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాదశర్మ, ఆదాయల విజయ్, నాని ఆధ్వర్యంలో జరిపించారు. ఆలయ ఏసీ విజయలక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

గంగానగరం అభివృద్ధికి సహకారం

పిఠాపురం: పిఠాపురం పట్టణం, విరవాడ గ్రామ పంచాయతీలకు మధ్యలో ఉన్న గంగానగరం ప్రాంత అభివృద్ధికి సహకారం అందిస్తానని డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి తెలిపారు. శుక్రవారం ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజల ఇబ్బందులు తెలుసుకున్నారు. శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ జగదీష్, నాయకులు సూర్యప్రకాష్, నానిబాబు, వీరబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible] Doc No 4347/2019 [illegible] 102 Sq.yds = 85.28 Sq.mts of site with house bearing D.No 2-104 out of 720 Sq.yds of site in S.No.320 Situated at Thimmapuram Village, Kakinada Rural Mandal, East Godavari District [illegible]

తెలియపరచపడెను. లేని యెడల ఎవరికీ ఎట్టి అభ్యంతరములు లేవని భావించి మా క్లయింటు ముందునకు సాగెదరు. తదుపరి ఎవరైననూ ఎట్టి అభ్యంతరములైననూ తెలిపిన యెడల అవి మా క్లయింటును బైండు చేయవు, అట్టివి చెల్లనేరవు.

వక్కలంక సత్యనారాయణమూర్తి
M(T). రాజశ్రీ, T. శ్రీరామ్ రత్నాకర్ అడ్వకేట్స్, డో.నెం.7-9-29, సాంబమూర్తి వీధి, రామారావుపేట, కాకినాడ. సెల్: 98490 12112

కల్వర్టులు కావాలండీ..

కొత్తపల్లి పంచాయతీ ముత్యాలమ్మ గుడి సెంటర్‌లోని నాలుగు ప్రాంతాల్లో మురుగు కాలువలపై కల్వర్టులు ధ్వంసమయ్యాయి. స్థానికులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఏడాదిగా సమస్య ఎదుర్కొంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో గోవింద రాజు కల్వర్టులు నిర్మిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

చెరువంతా గుర్రపుడెక్కే..

తాటిపర్తిలోని సంపర పేరయ్యచెరువు గుర్రపుడెక్కతో నిండి అధ్వానంగా మారింది. చెరువు గర్భం పూర్తిగా పూడుకుపోయి ఆయకట్టు పొలాలకు సాగునీరు సరిగా అందడం లేదు. ఈ చెరువు కళింగల శిథిలస్థితికి చేరింది. చెరువులో గుర్రపుడెక్క తొలగింపు, అభివృద్ధి పనులు నిర్వహించే చర్యలు చేపడతామని ఏఈ పద్మజ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఇదేం దారి.. చేయాలి సరి..

పెద్దాపురం నుంచి రాజానగరం వెళ్లే ఏడీబీ దారిలో ఆర్బీ పట్నం నాలుగు రహదారుల కూడలిలో వాహనాల వేగానికి కళ్లెం వేయడానికి పోలీసులు డ్రమ్ములు ఏర్పాటు చేశారు. కొందరు వాటిని పక్కకు తీసేయడంతో జంక్షన్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు భయపడాల్సిన పరిస్థితి ఉంది. ఎస్సై మౌనిక చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

అసంపూర్ణం అసౌకర్యం

పిఠాపురం మండలం జల్లూరులోని సచివాలయ భవన నిర్మాణంలో నాలుగేళ్లుగా కదలిక లేదు. గత ప్రభుత్వం హయాంలో సక్రమంగా బిల్లులు చెల్లించక పనులు పూర్తి చేయలేదు. ప్రస్తుతం పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఏఈ నూకరాజును అడగ్గా త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కరప: గొర్రిపూడికి చెందిన రాజు(44) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. మద్యం తాగొద్దని భార్య జ్యోతి గత నెల 28న మందలించింది. మనస్తాపం చెంది మర్నాడు పురుగుమందు తాగాడు. కుటుంబసభ్యులు కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందాడని, ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సునీత తెలిపారు.

బీరు బాటిల్‌తో దాడి.. ఒకరికి గాయాలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు రంగప్పచెరువు వీధికి చెందిన అంబటి సంతోష్ బీరు బాటిల్‌తో గత నెల 31న దాడి చేయగా లాజర్ గాయపడినట్లు ఎస్సై రామకృష్ణ శుక్రవారం తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.

ఫ్లెక్సీల వివాదంలో ఇరువర్గాలపై కేసులు

పెద్దాపురం: ఫ్లెక్సీల వివాదంలో దివిలికి చెందిన ఇరువర్గాలపై శుక్రవారం కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మౌనిక తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో ఇరువర్గాలకు వివాదం జరిగింది. పరస్పర ఫిర్యాదులతో కేసులు నమోదు చేశామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఫోన్ చేయండి: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ॥ 10 - మ॥ 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: స్థానిక సుబ్బయ్యమ్మపేటలో మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. - **రామారావు**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులతో శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: కొత్తపల్లి పంచాయతీ రవీంద్రపురం ప్రధాన రహదారి వెంట చెత్త పేరుకుపోయింది. - **స్థానికులు**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సిబ్బందిని పంపి చెత్తను తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: పిఠాపురంలో రెండు రోజులుగా పారిశుద్ధ్య పనులు జరగక వీధులు అధ్వానంగా ఉన్నాయి. - **రాంబాబు**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ వీధులు శుభ్రం చేయించి, కాలువల్లో పూడిక తీయించారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: గొల్లప్రోలు దేవీనగర్‌లోని కాలువ వ్యర్థాలతో మూసుకుపోయి మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. - **స్థానికులు**

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో వ్యర్థాలు తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: వేళంగిలోని కూరాడ తూము వద్ద చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. - **అవినాష్**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరికి చెప్పగా సిబ్బందితో వ్యర్థాలు తొలగించారు.

– న్యూస్‌టుడే, కరప

సమస్య: రమణయ్యపేట పంచాయతీ ఏపీఐఐసీ కాలనీలోని మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - **రామరాజు**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు సిబ్బందితో శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, రమణయ్యపేట

హమ్మయ్యా.. మురుగు తొలగింది

గొల్లప్రోలు: గొల్లప్రోలు మార్కెట్ సమీపంలో వ్యర్థాలతో కాలువ పూడుకుపోయి రెండు రోజులుగా మురుగు నిలిచి సమస్యగా మారింది. పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ శుక్రవారం సిబ్బందిని కేటాయించి పరిష్కరించారు. కాలువల్లో వ్యర్థాలు వేసేవారిపై కఠిన చర్యలు చేపడతామని కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు.

'నీళ్లు తోడడానికే భారీ వ్యయం'

సర్పవరం: అమరావతి భూముల్లో వర్షపునీరు బయటకు తోడడానికి, తుప్పలు తొలగించడానికి రూ.వందల కోట్లు ఖర్చు పెడుతున్నారని వైకాపా నాయకుడు కురసాల కన్నబాబు ఆరోపించారు. కాకినాడలో శుక్రవారం ఆయన మాట్లాడారు.

తాటాకు ఇల్లు దగ్ధం

సామర్లకోట: సామర్లకోట గణేష్‌కాలనీలోని సిద్ధనాతి ఈశ్వరరావుకు చెందిన తాటాకు ఇంటిలో శుక్రవారం ఉదయం మంటలు చెలరేగాయి. కొంతకాలంగా ఈ ఇంటిలో ఎవరూ ఉండకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. పెద్దాపురం ఏడీఎఫ్‌వో శ్రీహరిజగన్నాథం, సిబ్బంది వాహనంతో వచ్చి మంటల్ని అదుపు చేశారు. రూ.70 వేల ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుందాం

కాజులూరు: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మోహన్‌కుమార్ అన్నారు. శుక్రవారం గొల్లపాలెంలో నాకా బందీ నిర్వహించారు. పలువురికి జరిమానా విధించారు.

ద్వాక్రా సభ్యురాలికి చేయూత

సర్పవరం, న్యూస్‌టుడే: గొర్రిపూడికి చెందిన డ్వాక్రా సభ్యురాలు పద్మావతికి రూ.50 వేల విలువ చేసే స్వయం ఉపాధి యూనిట్‌ను ఎమ్మెల్యే నానాజీ చేతుల మీదుగా అందించారు. ఎన్ఈసీసీ ఆర్థిక సాయంతో సెర్ప్ ఆధ్వర్యంలో ఆమెకు కాకినాడలో శుక్రవారం లబ్ధి చేకూర్చారు. ఎంపీడీవో శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వరరావు, ప్రసన్న, బుజ్జి, గోవిందు, మురళి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి జనార్దన స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అర్చకులు పెద్దింటి వెంకటనరసింహాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవార్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో లక్ష్మీపారాయణం చేశారు.

మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు

పిఠాపురం: సంక్రాంతి సంబరాలు పిఠాపురంలో మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జేసీ అపూర్వభరత్ తెలిపారు. శుక్రవారం ఇక్కడి పాడా కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పీడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ ఈ నెల 9, 10, 11 తేదీల్లో పాతబస్టాండ్ వద్ద మున్సిపల్ మైదానంలో సంబరాలు జరుగుతాయన్నారు. కలెక్టర్ షాన్‌మోహన్ జేసీ అపూర్వభరత్‌కు వేడుకల నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. రూ.4.80 లక్షలు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవోను శుక్రవారం రాత్రి జారీ చేసింది. కాగా 10వ తేదీన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వేడుకల్లో పాల్గొంటారని రాష్ట్ర క్రియేటివిటీ, కల్చరల్ కమిషనర్ సీఈవో జీవోలో పేర్కొన్నారు. జడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఆర్డీవో మల్లిబాబు, సీఐ శ్రీనివాస్, తహసీల్దార్ గోపాలకృష్ణ, సీడీపీవో దుర్గాదేవి, కమిషనర్ కనకారావు, సీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న జేసీ అపూర్వభరత్

IN THE COURT OF THE III ADDL.DISTRICT JUDGE: KAKINADA
E.P. No.277/2021,ARC No.381/2019

Between:
M/s Shiram City Union Finance Ltd.,
Rep. though G.P.A Holder D.Rammohan, Regional Manager, Zonal Office, Rajahmundry
... **Decree Holder**

And

1.Tippaluru Venkatarao Naidu
2.KV Madhavi alias Tippaluru Vijaya Madhavi
3.Durga Prasad ..... **Judgment Debtor**

పై నెంబరు గ్రంథము నందు డిక్రీ బాకీ మరియు ఖర్చులు దర్మిలా వడ్డీ మరియు ఇతర ఖర్చులు వసూలు చేసుకునే నిమిత్తం 1వ JDR అయిన శ్రీ తిప్పలూరు వెంకటరావు నాయుడు గారి యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ క్రింది ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టు వారు **09.01.2026** తేదీన శ్రీ కోర్టు వారి ఆవరణలో ఉదయం.10.30 ని॥ల నుండి బహిరంగంగా వేలం నిర్వహించబడునని, కావలసినవారు శ్రీ కోర్టు వారి యెదుట జరుగు వేలం పాటలో పాల్గొని పాడుకోవలసినదిగాను యిందుమూలముగా యావన్మందికి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచటం అయినది. వేలం పాటలో పాల్గోనదలచిన వారు తదుపరి వివరముల కొరకు కాకినాడ 3వ అదనపు జిల్లా కోర్టు మరియు నజారత్ వారి ఆఫీసు నందు సంప్రదించగలరు.

SCHEDULE FILD BY THE DHR

East Godavari District, Previously Kakinada Sub-Registry,Presently Sarpavaram Sub-Registry Kakinada Rural Mandal, Sarpavaram Grampanchayat and Village,S.No.3,Plot No.22,Vacant Site to an extent of 300 Sq.Yds within the following boundaries with all easementary rights **East**: 45 Feet Road, **West**: 45 Feet Plot No.17 Site , **North**: 60 Feet Plot No.17 Site , **South**: 60 Feet Plot No.23 Site

Value of the Schedule property:

DHR విలువ	: రూ.10,00,000
అమీనావిలువ	: రూ.36,00,000
మార్కెట్ విలువ	: రూ.30,00,000
JDR విలువ	: ఇవ్వలేదు

కాకినాడ
02.01.2026

GSMN స్వామి, అడ్వకేట్,
గాంధీనగర్, కాకినాడ,సెల్: 9866191397, 7013511357

ఆలివ్ రిడ్లీకి ఆయువు పోద్దాం

–న్యూస్‌టుడే, కొత్తపల్లి

సముద్రపు జీవుల్లో ప్రత్యేకమైనవి ఆలివ్ రిడ్లీ తాబేళ్లు. అలాంటి హితకార జీవులు ఇటీవల ఉప్పాడ తీరానికి వచ్చి మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. తాళ్లరేవు నుంచి తుని వరకు సముద్ర తీరాన వీటి కళేబరాలు కనిపిస్తుండడంతో పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సముద్రంలో అత్యంత దూరం, బాగా లోతైన ప్రాంతంలో ఆలివ్ రిడ్లీ తాబేళ్లు సంచరిస్తాయి. మత్స్య సంపద వృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయి. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన జీవులు క్రమంగా కనుమరుగు అవుతుండడం పర్యావరణానికి అంత మంచిది కాదని నిపుణులు పేర్కొంటున్నారు. గతేడాది ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రిడ్లీల మృత్యువాతపై అధ్యయనం చేసి, సంరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారుల చర్యలే ఇక తరువాయి అని పలువురు పేర్కొంటున్నారు.

తాజాగా ఉప్పాడ తీరంలో..

ఉప్పాడ తీరంలో శుక్రవారం కొన్ని మృత తాబేళ్లు కనిపించాయి. వారం క్రితం మృతిచెంది ఉండొచ్చని స్థానిక మత్స్యకారులు పేర్కొన్నారు. సముద్రంలోని అత్యంత లోతైన ప్రాంతంలో జీవించే ఈ ఆలివ్ రిడ్లీ తాబేళ్లు ఏటా అక్టోబర్ నుంచి తీరానికి చేరుకుంటాయి. ఈ సమయంలో గుడ్లు పెట్టేందుకు హోప్ ఐలాండ్ ప్రాంతానికి వస్తాయి. జనవరి వరకు సమీపంలోనే సంచరిస్తూ గుడ్లు పెట్టి తిరిగి లోతైన ప్రాంతానికి వెళ్తాయి. ఈ గుడ్లను అటవీశాఖ అధికారులు సంరక్షించి పిల్లలను ఉత్పత్తి చేసి తిరిగి సముద్రంలోకి వదులుతారు. ఈ క్రమంలో ఇవి సంచరించే సమయంలో మర బోట్ల పంకాలు, వలలకు చిక్కుకుని ప్రాణాలు కోల్పోతాయి. వీటితోపాటు ఈ ప్రాంతంలో సముద్రంలో కలుస్తున్న కాలుష్యం కూడా మరో కారణంగా పలువురు పేర్కొంటున్నారు. ఈ నాలుగు నెలల సమయంలో ఆయా ప్రాంతంలో బోట్ల రాకపోకలు, వేట నిలుపుదల చేయడం మంచిదని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు.

అయిదు కిలోమీటర్ల దూరంలో వేట నిషేధించాలి

డిసెంబర్ నెలలో ఆలివ్ రిడ్లీ తాబేళ్లు సంతాన వృద్ధికోసం తీరానికి చేరుకుని జనవరి వరకు సమీపంలోనే సంచరిస్తాయి. వీటిలో మగ తాబేళ్లు వెంటనే లోతైన ప్రాంతానికి వెళ్లిపోతుంటాయి. ఆడ తాబేళ్లు గుడ్లు పెట్టేవరకు తీరం వెంట తిరుగుతుంటాయి. ఆ సమయంలో బోట్ల పంకాలు, వలల్లో చిక్కుకుని మృతి చెందుతున్నాయి. తీరానికి అయిదు కిలోమీటర్ల దూరం వరకు చేపల వేట నిషేధించడం వల్ల తాబేళ్ల ప్రాణ నష్టం తగ్గించవచ్చు. - డి.మహేష్‌బాబు, వన్యజీవ శాస్త్రవేత్త

శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీ ఈవని సూర్యనారాయణ శాస్త్రి గారు
జననం: 13-08-1946
ది. 23-12-2025 మంగళవారం ఉదయంన హైదరాబాద్‌లో స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
- కుటుంబసభ్యులు
సెల్: 98484 33000

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

చండీహోమంలో పాల్గొన్న చాగంటి కోటేశ్వరరావు దంపతులు

అన్నవరంలో చాగంటి దంపతులు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యనారాయణ స్వామిని ప్రముఖ ప్రవచనకర్త, ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కుటుంబసమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఛైర్మన్ రోహిత్, ఈవో త్రినాథరావులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమంలో పాల్గొని వేదపండితులు ఆశీర్వచనం గావించారు.

పార్టీ ఉన్నతికి కృషి చేసినవారికి గుర్తింపు

తుని గ్రామీణం: తెదేపా ఉన్నతికి కృషిచేసినవారిని గుర్తించి వారికి పార్టీ సముచితస్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. నియోజకవర్గ పరిధిలో పార్టీకి విశేష సేవలు దించిన 22 మంది గ్రామ స్థాయి కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి ధ్రువపత్రాలు అందించారు. యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, గాడి రాజబాబు, జి.అప్పలరాజు పాల్గొన్నారు.

ఉత్తమ కార్యకర్తలకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే దివ్య

దరఖాస్తుల ఆహ్వానం

శంఖవరం: శంఖవరంలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో ఐదు నెలలకు గానూ అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వీర్రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు, పౌరశాస్త్రం బోధనకు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి పీజీ బీఈడీ అర్హత కలిగి ఉండాలన్నారు. అర్హులై ఆసక్తి కలిగిన వారు శనివారం మధ్యాహ్నం 2 గంటలలోపు పాఠశాలను సంప్రదించాలన్నారు.

తుని గ్రామీణం: మండలంలోని హంసవరం ఆదర్శ పాఠశాలలో టీజీటీ హిందీ ఉపాధ్యాయిని పోస్టు ఖాళీగా ఉండటంతో అయిదు నెలల పాటు అతిథి అధ్యాపకుడిగా విధులు నిర్వహించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ శివలక్ష్మీ తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు 3వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు పాఠశాలలో సిబ్బందిని సంప్రదించాలని ఆమె సూచించారు. బీఈడీతోపాటు సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ అర్హత ఉండాలన్నారు.

1200 క్యూసెక్కుల నీటి విడుదల

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరంలోని ఏలేరు రిజర్వాయర్ నుంచి శుక్రవారం సాగుకు 1200 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేస్తున్నామని డీఈ శ్యామ్ ప్రసాద్ చెప్పారు. ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 86.56 మీటర్లు (24.11 టీఎంసీలు). ఏలేరులో ప్రస్తుతం 84.91 మీటర్ల స్థాయిలో 20.82 టీఎంసీల జలాలు ఉన్నాయి. ఎడమ ప్రధాన కాలువ నుంచి విశాఖ అవసరాలకు 175 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి ఏలేరుకి 256 క్యూసెక్కుల వంతున ఇన్‌ఫ్లో వస్తోంది.

5న ప్రత్యేక గ్రామసభలు

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలంలోని 26 పంచాయతీల్లో ఈనెల 5వ తేదీన ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తామని ఎంపీడీవో శివరామకృష్ణయ్య, జేఈ కాంచన తెలిపారు. ఎంజీనరేగా స్థానంలో వీబీ-జీ-రామ్‌జీ అనే నూతన చట్టం రావడంతో దానిపై అవగాహన కల్పించడానికి సభలు నిర్వహిస్తున్నామన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

తొండంగి: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే దివ్య అన్నారు. పి.అగ్రహారం ఎంపీడీవో సాయినవీన్, కార్యదర్శి బావన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కొల్లా సూరిబాబు, బెక్కం రాధాకృష్ణ, నామాల శుభద్రరావు, కొయ్యా కేశవ, బంటుపల్లి అన్వేష్, మురళి పాల్గొన్నారు.

రూ.20 లక్షలు ఎగ్గొట్టేందుకు ఎత్తులు

•తునిలో ఆశీలు వసూలు కావడంలేదంటూ గుత్తేదార్ల నిట్టూర్పు

– న్యూస్‌టుడే, తుని

తుని మెయిన్‌రోడ్డులోని చిరువ్యాపారాలు

తుని పురపాలక సంఘానికి ఆదాయం సమకూర్చే మార్గాల్లో రోడ్డుమార్జిన్, జనరల్ మార్కెట్ ఆశీల వసూలు హక్కులు కూడా ప్రధానంగా ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరిగిన వేలంపాటల్లో గుత్తేదార్లు పోటీపడి మరీ హక్కులు దక్కించుకున్నారు. అయితే కొన్ని నెలలు గడిచాక వివిధ కారణాలతో వసూలు కావడం లేదంటూ రూ.20 లక్షలు ఎగ్గొట్టేందుకు, మాఫీ చేయాలని వినతిపత్రాన్ని అధికారులకు సమర్పించారు.

తుపాను పేరుచెప్పి..

గతేడాది అక్టోబరులో కొన్ని రోజులు మొంథా తుపాను ఉండటంతో ఆశీలు వసూలు కాలేదనే సాకుచూపి తాము పాడిన రూ.38.70లక్షల హెచ్చుపాటలో ఏకంగా రూ.15 లక్షలు మాఫీ చేయాలని రోడ్డుమార్జిన్ గుత్తేదారు కోరారు. అదేవిధంగా జనరల్ మార్కెట్‌కు సంబంధించి హెచ్చుపాట రూ.11.08 లక్షలు కాగా, దీనిలో రూ.5 లక్షలు మాఫీకి గుత్తేదారు అర్జీ పెట్టుకున్నారు. ఏడాది మొత్తం ఆశీలు వసూలు కోసం రెండింటికీ కలిపి హెచ్చుపాటలు సుమారు రూ.50 లక్షలకు పాడగా, దీనిలో కేవలం 10 రోజులు తుపాను కోసం రూ.20 లక్షలు రద్దుచేయాలని కోరడం విడ్డూరంగా ఉందని పలువురు అంటున్నారు. అదేవిధంగా ప్రధాన మార్గాలు, కూడళ్లల్లో కొన్ని దుకాణాలు తొలగించారని గుత్తేదార్లు వినతిపత్రంలో పేర్కొనగా, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే గడిచిన ఆరేడు నెలల్లో పెద్ద సంఖ్యలో రోడ్లపై చిరువ్యాపారాలు పెరిగాయి.

గతంలోనూ ఇదే తంతు...

గతేడాది కూడా మూడు నెలల ఆశీల కిస్తీ పురపాలక సంఘానికి చెల్లించకుండా రోడ్డుమార్జిన్, జనరల్ మార్కెట్ గుత్తేదార్లు రూ.11.57 లక్షలు మాఫీ చేయాలని కోరగా, ఈ వ్యవహారం కోర్టులో ఉంది. ఇలాంటి సంఘటనలే దశాబ్దకాలంగా అనేకం జరిగి కోర్టు కేసులతో పెండింగ్‌లో ఉన్నాయి. పదేళ్ల క్రితం తయారు చేసిన గెజిట్ రేట్ల ప్రకారం వేలంపాటలు నిర్వహిస్తుండగా, గుత్తేదార్లు మాత్రం దానితో సంబంధం లేకుండా చిరువ్యాపారుల నుంచి ముక్కుపిండి ఎక్కువ వసూలు చేస్తున్నారు. ఇలా పురపాలక సంఘానికి కట్టాల్సిన నిధులు ఎగ్గొట్టి కోర్టు వివాదాల్లో చిక్కుకున్నవారు, మళ్లీ వేలంపాటల్లో పాల్గొనకూడదనే నిబంధనలుండటంతో తమ కుటుంబ సభ్యుల పేర్లతో పాల్గొని హక్కులు దక్కించుకుంటున్నారు.

కౌన్సిల్ ఆమోదిస్తేనే తదుపరి చర్యలు

గుత్తేదార్ల విజ్ఞప్తిని కౌన్సిల్ ఆమోదిస్తేనే తదుపరి చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు పంపుతాం. ప్రస్తుతం ఈ వినతులను కౌన్సిల్ ఆమోదించలేదు.

– ఎ.వెంకట్రావు, పురపాలక కమిషనర్, తుని

భూముల రీసర్వేతో రైతులకు ప్రయోజనం

జగ్గంపేట గ్రామీణం: ఆధునిక పరిజ్ఞానంతో భూముల రీసర్వే చేపట్టడం వల్ల హద్దుల స్పష్టంగా నిర్ధారించవచ్చని తహసీల్దార్ జవీవీ రమేష్ అన్నారు. మండలంలోని రాజపూడి, వెంగాయమ్మపురం, సీతారాంపురం, కృష్ణపురం గ్రామాల్లో శుక్రవారం రీసర్వే కార్యక్రమం ప్రారంభించారు. సర్పంచి భూసాల విష్ణుమూర్తి, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి రేకా బులిరాజు, సొసైటీ అధ్యక్షులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, అన్నవరం పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: పొదురుపాక గ్రామంలో చేపట్టనున్న భూముల రీసర్వేపై శుక్రవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ ఎం.సూర్యప్రభ రీసర్వే ప్రక్రియపై గ్రామస్థులకు వివరించారు. సర్వే జరిగే సమయంలో రైతులు, తమ భూవివరాలతో అందుబాటులో ఉండాలన్నారు. ఆర్ఐ గోపాలకృష్ణ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

రైతు ప్రతిష్ఠను పెంచిన కూటమి ప్రభుత్వం

కిర్లంపూడిలో పట్టాదారు పాస్‌పుస్తకాలతో ప్రజాప్రతినిధులు, రైతులు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కిర్లంపూడి మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట రవి, మండల తెదేపా అధ్యక్షుడు వీరంరెడ్డి కాశిబాబు, కిర్లంపూడి, వీరవరం సొసైటీ అధ్యక్షులు కుర్ల చిన్నబాబు, తోట గాంధీ తదితర నాయకులు పాల్గొని పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచి మహేంద్రాడ శ్రీలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతనంగా ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పాస్‌పుస్తకాలను రైతులకు అందజేశారు. తెదేపా నాయకులు తూము కుమార్, చదరం చంటిబాబు, గుడాల రాంబాబు, తహసీల్దార్ చిరంజీవి, ఉపతహసీల్దార్ సాయికిరణ్ సిబ్బంది, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

రాజముద్రతో రైతులకు పాస్‌పుస్తకాలు

తొండంగి, న్యూస్‌టుడే: తుని నియోజకవర్గం తొండంగి మండలం పి.అగ్రహారంలో శుక్రవారం ప్రభుత్వ పాస్‌పుస్తకాల పంపిణీ గ్రామ సభలను ఎమ్మెల్యే దివ్య.. తహసీల్దార్ కాంతారావు, ఎంపీడీవో సాయినవీన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల భూములకు సంబంధించిన పాస్‌పుస్తకాలపై జగన్ చిత్రపటంతో ముద్రించి అందించేవారు ముఖ్యమంత్రి చంద్రబాబు రాజముద్రతో పాస్‌పుస్తకాల పంపిణీ ప్రక్రియ చేపడుతున్నారన్నారు. నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, కొల్లా సూరిబాబు, బెక్కం రాధాకృష్ణ, నరహరశెట్టి సూర్యప్రకాష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

పి.అగ్రహారంలో పాస్‌పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే దివ్య

కర్ణాటక సంగీత గాన కచేరి

విజేతలతో నిర్వాహకులు

తుని పట్టణం: బెల్లపువీధిలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరిగిన కర్ణాటక సంగీత గాన కచేరి అందరినీ అలరించింది. కెబీ యూనివర్స్ ఆఫ్ క్లాసికల్ మ్యూజిక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులు వీణ, వేణువు, మృదంగం వంటి వాయిద్యాలతో తమ ప్రతిభచూపారు. ప్రముఖ సంగీత గురువు కృష్ణ బాబ్జీ, డాక్టర్ శరత్, తబల విద్వాంసుడు కూర్మపు గోవిందరావు చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందించారు.

శిరస్త్రాణం తప్పనిసరి

కోటనందూరు: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ఎస్సై రామకృష్ణ అన్నారు. టి.జె.నగరంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. యువతకు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. శిరస్త్రాణ ప్రాధాన్యత తెలిపి, దానిని ధరించాలని యువతతో ప్రతిజ్ఞ చేయించారు.

అన్న సమారాధన

తుని పట్టణం: పాతబజార్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస అన్నసమారాధన శుక్రవారం జరిగింది. దేవస్థానం ఛైర్మన్ కుక్కడపు బాలాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ప్రసాదం స్వీకరించారు.

దాడిచేశారని ఫిర్యాదు

తుని: తనపై ముగ్గురు యువకులు దాడిచేశారని పట్టణంలోని కొత్త పేటకు చెందిన పి.సతీష్ ఫిర్యాదు చేశారని ఎస్సై పాపారావు తెలిపారు. ఇంటి ముందు గురువారం అర్ధరాత్రి వీరవరపుపేటకు చెందిన లోహిత్, గణేష్ మరో వ్యక్తి అరుస్తుండగా వారించడంతో వారు కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రతిభతో బహుమతులు సాధించారు



సిద్ధార్థలో సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

వివేక కళాశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

తుని, న్యూస్‌టుడే: తుని పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. 'కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్' అంశాల్లో ఉన్న ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాశారు. న్యాయనిర్ణేతలుగా కళాశాల అధ్యాపకులే వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈపోటీల్లో వి.లాస్య, ఎస్.ఉత్తర, యు.కోమలి ప్రియ వరుసగా మూడు స్థానాలు సాధించారు. వీరికి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ కెవి దుర్గాదాస్, ప్రిన్సిపల్ డి.సురేష్, కరస్పాండెంట్ కెఎన్‌వి రంగారావు, ఏవో ఎ.నారాయణ మూర్తి చేతులమీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

బహుమతులతో విజేతలైన విద్యార్థులు

వివేక జూనియర్ కళాశాలలో..

పట్టణంలోని వివేక జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో జీవి మాధవి ప్రియ, ఎల్.అనంత లక్ష్మీ, బి.నందిని మొదటి మూడు స్థానాలు కైవశం చేసుకున్నారు. కళాశాల ఛైర్మన్ జి.కృష్ణ, కరస్పాండెంట్ గరగా మైథిలీ మహాలక్ష్మీ, ప్రిన్సిపల్ గరగా ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపల్ ఎస్‌వివి నాయుడు చేతులమీదుగా వీరికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించి, అభినందించారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులు

తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడికి సత్కారం

గండేపల్లి, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్తలకు, పార్టీకి అండగా ఉండే వ్యక్తి జిల్లా ఉపాధ్యక్షుడు కందుల చిట్టిబాబు అని జడ్.రాగంపేట ఎస్సీపేట యూత్ సభ్యులు అన్నారు. శుక్రవారం ఆయన 60వ జన్మదిన వేడుకలను బాబు జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత 30 ఏళ్లుగా గ్రామంలో సర్పంచిగా ఉంటూ తమ కష్టాల్లో అండగా ఉంటున్న వ్యక్తి ఆయన అని అన్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబుని సత్కరించారు. కంటే రాజు, వీరబాబు, తమ్మిరాజు, కిషోర్, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

కందుల చిట్టిబాబును సత్కరిస్తున్న యువత

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తొండంగి: ఏవీనగరం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో 33, 11 కేవీ విద్యుత్తు లైను పనుల కోసం శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈఈ వీరభద్రరావు తెలిపారు. ఏవీనగరం, శృంగవృక్షం, పెరుమాళ్లపురం, సీతారాంపురం, కోదాడ పంచాయతీల గృహ, వ్యవసాయ వినియోగదారులు సహకరించాలన్నారు. ● బెండపూడి ఫీడర్‌పై మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ వీరభద్రరావు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి దుర్మరణం

కోటనందూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై రామకృష్ణ వివరాల ప్రకారం.. కోటనందూరు గ్రామానికి చెందిన కొంకిపూడి ఏసుబాబు(30) బుధవారం రాత్రి కాకరాపల్లి సమీపంలో ద్విచక్రవాహనంపై నుంచి పడి గాయపడ్డాడు. బంధువులు చికిత్స నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం గురువారం కాకినాడ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఏసుబాబు భార్య దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే ఏసుబాబు మృతితో ఆయన భార్య, కుమార్తె, కుమారుడు, బంధువులు రోధిస్తున్నారు.

టిఫిన్ తెచ్చుకునేందుకు వెళ్తూ..

● ద్విచక్రవాహనాన్ని ఢీ.. ఆపై ట్రావెల్‌బస్సు దూసుకెళ్లి వ్యక్తి మృతి

బండారు దుర్గాప్రసాద్ (పాతచిత్రం)

గండేపల్లి: ద్విచక్రవాహనాన్ని ఢీకొని.. జాతీయరహదారిపై పడి వ్యక్తి మృతిచెందిన ఘటన గండేపల్లి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై శివనాగబాబు వివరాల ప్రకారం.. ఉప్పలపాడు గ్రామానికి చెందిన బండారు దుర్గా ప్రసాద్ (38)తాళ్లూరు శివారున ఉన్న పెట్రోలు బంకులో గత రెండేళ్లుగా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం ఆరున్నర గంటలకు టిఫిన్ తెచ్చుకునేందుకు ద్విచక్రవాహనంపై జగ్గంపేట వెళ్తున్నాడు. ఇతని వాహనం ముందు గడ్డిమోపుతో వెళ్తున్న మరొక ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో రోడ్డుకు కుడివైపున దుర్గాప్రసాద్ పడగా వెనుక నుంచి వేగంగా వచ్చిన ప్రైవేట్ పాఠశాల బస్సు తలపై నుంచి వెళ్లింది. దుర్గాప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందగా, మృతదేహాన్ని జడ్.రాగంపేట సీహెచ్‌సీకి తరలించారు. మృతునికి భార్య, తొమ్మిది, ఏడో తరగతి చదివే ఇద్దరు కుమారులున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
సుదీర్ఘ కాలంగా తెలుగుదేశం పార్టీకి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్ర కమ్మ సంక్షేమ మరియు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించబడి నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న మాకు అత్యంత ఆప్తులు, అందరి శ్రేయోభిలాషి శ్రీ పోతుల వెంకన్నచౌదరి (మోహనరావు) గారికి మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ పోతుల వెంకన్న చౌదరి (మోహనరావు) గారు
రాష్ట్ర కమ్మ సంక్షేమ మరియు కార్పొరేషన్ డైరెక్టర్
కంటిపూడి సత్యనారాయణ
ఛైర్‌పర్సన్
గండేపల్లి PACS
కేతిన వెంకన్నచౌదరి (బాబి)
Ex. PACS అధ్యక్షులు, N.T.రాజాపురం
మద్దిపాటి వెంకట్రావు
టీడీపీ సీనియర్ నాయకులు N.T.రాజాపురం
సానిపిని విశ్వేశ్వరరావు
Ex. PACS అధ్యక్షులు, N.T.రాజాపురం
కంటిపూడి రాజా
టీడీపీ యువ నాయకులు, N.T.రాజాపురం
తాళ్ళూరి రాంబాబు (రామన్న)
మండల క్రిస్టియన్ సెల్ మెంబరు, N.T.రాజాపురం
కానుకొనల వీరవెంకట సత్యనారాయణ
టీడీపీ సీనియర్ నాయకులు, N.T.రాజాపురం
సానిపిని వీర్రాజు చౌదరి (రాజేంద్ర)
టీడీపీ నాయకులు, N.T.రాజాపురం
కానుకొనల శ్రీనివాస్
గ్రామ టీడీపీ అధ్యక్షులు, N.T.రాజాపురం
కానుకొనల వెంకటేష్ (వాసు)
టీడీపీ బూత్ ఇన్‌ఛార్జి, N.T.రాజాపురం
బొల్లిన శ్రీనివాస్
యూనిట్ ఇన్‌ఛార్జి, N.T.రాజాపురం

ప్రమాణస్వీకార శుభాకాంక్షలు
సుదీర్ఘ కాలంగా తెలుగుదేశం పార్టీకి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్ర కమ్మ సంక్షేమ మరియు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించబడి నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న మాకు అత్యంత ఆప్తులు, అందరి శ్రేయోభిలాషి శ్రీ పోతుల వెంకన్నచౌదరి (మోహనరావు) గారికి మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ పోతుల వెంకన్న చౌదరి (మోహనరావు) గారు
రాష్ట్ర కమ్మ సంక్షేమ మరియు కార్పొరేషన్ డైరెక్టర్
కందుల చిట్టిబాబు కాకినాడ జిల్లా TDP ఉపాధ్యక్షులు, Z.రాగంపేట
తులా రాముడు Rtd. PRO, అన్నవరం దేవస్థానం, జగ్గంపేట
కందుల కొండయ్య చౌదరి (బాబ్జి) Z.రాగంపేట PACS ఛైర్మన్
జీను మణిబాబు జగ్గంపేట మండల TDP అధ్యక్షులు
ముసిరెడ్డి నాగేశ్వరరావు గ్రామ TDP అధ్యక్షులు కాట్రావులపల్లి
దేవరపల్లి మూర్తి జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, జగ్గంపేట
అడబాల భాస్కరరావు
పుష్కర ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్, ఉప్పలపాడు
శీలామంతుల వీరబాబు గ్రామ సర్పంచ్ తాళ్ళూరు
బొల్లంరెడ్డి రామకృష్ణ గండేపల్లి గ్రామ TDP అధ్యక్షులు, గండేపల్లి
పాలకుర్తి ఆదినారాయణ
PACS ఛైర్‌పర్సన్, P.నాయకంపల్లి
యర్రంశెట్టి వెంకటలక్ష్మి చంద్రరావు (బాబ్జి)
Ex. ZPTC, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, బొర్రంపాలెం
బొండా శ్రీనుబాబు Ex. సర్పంచ్ సుబ్బయమ్మపేట
కుంచే రామకృష్ణ గండేపల్లి మండల TDP మెయిన్ కమిటీ PACS డైరెక్టర్, సూరంపాలెం
ముత్యాల దుర్గారావు, గ్రామ సర్పంచ్, యర్రంపాలెం
ముత్యాల భాస్కరరావు, గ్రామ TDP అధ్యక్షులు, యర్రంపాలెం
పెనుమర్తి భాస్కరరావు
ఆత్మ కమిటీ డైరెక్టర్, యల్లమిల్లి

అమృతమూర్తికి అశ్రునివాళి
ప్రముఖ వైద్యులు, మాకు అత్యంత ఆప్తులు, సన్నిహితులు డా॥ ఏలూరి శేషగిరిరావు గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
డా॥ ఏలూరి శేషగిరిరావు గారు
MD (Gen. Med.), DCH
ఏరియా హాస్పిటల్, తుని
డా॥ K.V.దుర్గాదాస్, డా॥ N.V.సుబ్బారావు, డా॥ N.స్వప్నశ్రీ
డా॥ అడపా రఘునాథరావు, రఘు నర్సింగ్ హోమ్, తుని
డా॥ లాలం సత్యనారాయణ, మాధవి చిల్డ్రన్స్ హాస్పిటల్, తుని
డా॥ Ch.శ్రీమన్నారాయణ, డా॥ C.S.లక్ష్మి, తల్లీపిల్లల హాస్పిటల్, తుని
డా॥ P.కోటేశ్వరరావు, ENT Surgeon, తులసి ENT క్లినిక్, తుని
డా॥ M.ప్రదీప్, డా॥ M.శిరీషా, హారిక హాస్పిటల్, తుని
డా॥ K.మహేశ్వరరావు, DCHS, కాకినాడ
డా॥ చిత్రారెడ్డి కర్రి, శ్రీ సత్యసింహా హాస్పిటల్ & శ్రీ నరసింహా దయాబెటిక్ కేర్, తుని & అన్నవరం
పేరూరి కృష్ణమూర్తి (తేటగుంట కృష్ణ), సాయిదుర్గా స్టీల్స్, తుని
రావు జగ్గారావు, Ex. డైరెక్టర్: విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్, తుని
తటవర్తి రాజా, ఏరియా హాస్పిటల్ డైరెక్టర్, తుని
G.కుటేశ్వరరావు, Rtd. SBI ఆఫీసర్, తుని
కేతవరపు నాగేశ్వరరావు, ప్రొ॥ దేవి ఏజెన్సీస్, తుని
K.V.యరకయ్య, M.Sc, శ్రీ నటరాజ మెడికల్ స్టోర్స్, సూర్యజగపతి కాంప్లెక్స్, తుని
RAYMOND TAILORS, సానపల్లి నారాయణరావు & బాబ్జి, తుని
సారిక మెడికల్ లేబొరేటరి, మొల్లు కొండబాబు, తుని
రవితేజ క్లినికల్ లేబొరేటరి, ప్రొ॥ K.ముసలారావు, తుని
అడిగర్ల నర్సింహమూర్తి, తుని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, కొత్తకొట్టాం, కోటనందూరు మండలం
డా॥ నేరెళ్ళ సత్యనారాయణ, Ex.మున్సిపల్ కౌన్సిలర్
N.V.S.సాయిబాబా (సతీష్), అబ్బాయి డాక్టర్ క్లినికల్ లేబొరేటరి, తుని

(c) eenadu

చేనేతపురి ముస్తాబు

● నేడు నీలకంఠేశ్వరస్వామి కల్యాణం

సిద్ధమైన పందిరి

నీలకంఠేశ్వర జాతరకు చేనేతపురి ముస్తాబైంది. శనివారం ఉదయం పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం రాత్రి 12 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ఇందుకోసం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసింది. స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఐదో తేదీన నిర్వహించే మహా రథోత్సవానికి లక్షలాది మంది భక్తులు రానున్నారు. –న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

ఇసుక జలగలు

కర్నూలు మండల పరిధిలోని మునగాలపాడు వద్ద తుంగభద్ర నదిలో ఇసుకను యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. నేరుగా నదిలోకి ట్రాక్టర్లను తీసుకెళ్లి నింపుకొని ఒడ్డుకు చేరుస్తున్నారు. అక్కడ జల్లించి నాణ్యమైన ఇసుకను ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. కర్నూలు నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలకు వందల టిప్పుల ఇసుక తరలిపోతోంది. అయినప్పటికీ వివిధ శాఖల అధికారుల తనిఖీలు కానరావడం లేదు. జాతీయ రహదారి వంతెన పిల్లర్ల వద్ద నిబంధనలకు విరుద్ధంగా తవ్వేస్తున్నా చర్యలు శూన్యమే. ఈ నేపథ్యంలో వంతెనకు పెను ప్రమాదం పొంచి ఉందని పలువురు పేర్కొంటున్నారు. నదీ గర్భాన్ని తవ్వేస్తుండటంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. – ఈనాడు, కర్నూలు

తుంగభద్ర నదిలో ఇసుకను తవ్వుతూ..

ఒడ్డున జల్లెడ పడుతూ..

నాన్నే శిక్షకుడు

నా పేరు కార్తీక. నాన్న క్రికెటర్ కావడంతో క్రీడలపై ఆసక్తి కలిగింది. ఆయన ప్రోత్సాహంతో సాఫ్ట్‌బాల్ క్రీడపై ఆసక్తి కలిగింది. రోజూ నాన్నే దగ్గరుండి శిక్షణ ఇచ్చేవారు. నేను తొలిసారిగా 2023 అక్టోబరు 16న అనంతపురంలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో సబ్ జూనియర్ అండర్-11 విభాగంలో బౌలర్‌గా సత్తా చాటి బంగారు పతకం సాధించా. అది మరింత ఉత్సాహాన్నిచ్చింది. 2024 నవంబరు 16న అనంతపురంలోని ఆర్డీటీ మైదానంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో (పిచెర్) జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి ఉత్తమ క్రీడాకారిణిగా అవార్డు అందుకున్నా. అదే ఏడాది డిసెంబర్ 20న జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జరిగిన జాతీయ స్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ (పిచెర్)లో వెండి పతకం పొందా. గతేడాది అక్టోబరు 4 నుంచి 6 వరకు విశాఖపట్నంలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో ఉత్తమ క్రీడాకారిణిగా ఎంపిక చేశారు. ఈ నెలలో జాతీయ స్థాయి పోటీలు జరగనున్నాయి. అందులో రాష్ట్రానికి మరో పతకం తీసుకొని రావడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా.– న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

ఉల్లి రైతులకు రూ.99.92 కోట్లు

వాతావరణంలో మార్పులు.. ధరలు పతనమవడంతో తీవ్రంగా నష్టపోయిన ఉల్లి రైతులకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేసింది. కర్నూలు జిల్లా పరిధిలో 31,352 మంది రైతులకు సంబంధించి సుమారు రూ.99.92 కోట్ల మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేయనుంది. నంద్యాలలో 14వేల ఎకరాల్లో పంట సాగు చేసినా ఒక్కరికీ ఇవ్వకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

● కర్నూలు జిల్లాలో 8 నియోజకవర్గాల పరిధిలో 54,061.97 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేసి ప్రతిపాదనలు పంపారు. దీనిని పరిశీలించిన ప్రభుత్వం అన్నదాతలకు ఊరట కలిగించేలా నిర్ణయం తీసుకుంది.

నియోజకవర్గం	బాధిత రైతులు	విస్తీర్ణం (ఎకరాల్లో..)	మొత్తం (రూ.కోట్లల్లో)
కోడుమూరు	8,890	14,319.29	27.52
పత్తికొండ	7,620	16,986.49	33.27
ఆలూరు	4,100	8,257.56	15.40
పాణ్యం	2,526	4,253.92	8.43
ఎమ్మిగనూరు	3,422	4,511.27	6.11
మంత్రాలయం	4,027	4,620.99	7.09
ఆదోని	739	1,074.11	2.01
కర్నూలు	28	38.34	0.08 (వేలు)

● కోడుమూరు మండల కేంద్రంలోని జీవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈనెల 3న రైతుసభ నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు చేతులమీదుగా రైతుల ఖాతాలకు నేరుగా పరిహారం జమ చేసే ప్రక్రియ ప్రారంభించనున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

రైల్‌వన్‌లో రాయితీ

రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే శాఖ కొత్త సంవత్సరం శుభవార్త చెప్పింది. రైల్‌వన్ యాప్‌లో జనరల్ టికెట్లు కొనుగోలు చేస్తే 3 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఫోన్‌పే, గూగుల్‌పే, యూపీఐ, పేటీఎం వంటి అన్ని డిజిటల్ లావాదేవీలకు వర్తిస్తుంది. రైల్‌వన్ యాప్‌లో ఆర్-వ్యాలెట్ ద్వారా చెల్లిస్తే అదనంగా 3 శాతం క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. దీంతో ప్రయాణికులకు 6 శాతం మేర రాయితీ లభిస్తుంది. రిజర్వుడ్ టికెట్లకు ఇది వర్తించదు. ఈ రాయితీ జనవరి 14 నుంచి అమల్లోకి రానుంది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం దీన్ని అమలు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

వీరందరికీ ప్రయోజనం

- ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా నిత్యం 60కి పైగా రైళ్లు వెళ్తుంటాయి. సుమారు 10వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు.
- గుంటూరు-ఔరంగాబాద్, కాచిగూడ-గుంటూరు, గుంటూరు-తిరుపతి, మచిలీపట్నం-ధర్మవరం, నంద్యాల-కర్నూలు, నంద్యాల-రేణిగుంట, యశ్వంత్‌పుర్-సత్రగంజ్, గోవా-హావ్‌డా తదితర రైలు మార్గాలు ఉన్నాయి.
- గుత్తి, డోన్, విజయవాడ, విశాఖపట్నం, అనంతపురం, కర్నూలు, గుంటూరు, బళ్లారి, హుబ్బళ్లి, గుంతకల్లు ప్రాంతాలకు ప్రయాణించే వారు జనరల్ టికెట్లు తీసుకుంటారు.
- పరిశ్రమలు, హోటళ్లు వంటి వాటిలో పనిచేయడానికి అధికసంఖ్యలో బిహార్ నుంచి కార్మికులు వలస వస్తుంటారు. వీరంతా జనరల్ టికెట్లు తీసుకొని ప్రయాణిస్తుంటారు.

డౌన్‌లోడ్ చేసుకోండిలా..

ప్లే స్టోర్ నుంచి రైల్‌వన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మెయిల్ ఐడీ లేదా చరవాణి నంబరుతో రిజిస్టర్ అవ్వాలి. రైళ్ల రాకపోకల వివరాలు తెలుసుకోవచ్చు. యాప్‌లో ఆర్-వాలెట్ సౌకర్యం ఉంది. ఇందులో డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేసుకొని టికెట్ తీసుకుంటే అదనంగా 3శాతం రాయితీ లభిస్తుంది. నార్మల్ లేదా సీజనల్ టికెట్ ఏది కావాలో దాన్ని ఎంపిక చేసుకొని బుక్ చేసుకోవాలి.

మాంజా.. విసురుతోంది పంజా 6

తుంగలో వాలి.. కన్నడలో బేరం

పక్క రాష్ట్రానికి ధాన్యం తరలింపు ● ప్రభుత్వ ఆదాయానికి గండి

లారీలో లోడ్ చేసిన వరి ధాన్యం

తుంగభద్ర దిగువ కాల్వ పరిధిలో సాగైన వరి ధాన్యం సరిహద్దులు దాటుతోంది. కర్ణాటకలో కర్నూలు సోనాకు డిమాండ్ ఉండటంతో వ్యాపారులు కన్నేశారు. ఇక్కడికొచ్చి తక్కువ ధరకు కొనుగోలు చేసి మార్కెట్ సెస్సు చెల్లించకుండా గుట్టుగా అక్కడికి తీసుకెళ్లి లాభం పొందుతున్నారు. సరిహద్దులో తనిఖీ కేంద్రాల్లో సిబ్బంది కొంత సొమ్ము తీసుకొని రైట్ చెప్పేస్తున్నారు. ఒక లారీకి రూ.9వేల నుంచి రూ.11వేల వరకు మార్కెట్ శాఖకు సెస్సు రావాల్సి ఉంది. ఒక లారీకి రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు తీసుకొని పంపిస్తున్నారు. ఇలా మార్కెటింగ్ శాఖ ఆదాయానికి భారీగా గండిపడుతోంది.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు వ్యవసాయం

సెస్సు లక్ష్యం తుస్సు

● సరిహద్దు మండలాలైన హాలహర్వి, హోళగుంద, ఆదోని, మంత్రాలయం మండలాల్లో తనిఖీ కేంద్రాలున్నాయి. సెక్యూరిటీ గార్డులు, మార్కెట్ కమిటీ సిబ్బంది కలిసి వసూళ్లకు పాల్పడుతున్నారు. బిల్లు పుస్తకాలు వారి దగ్గరే ఉన్నా.. ఐదు లారీలు రవాణా చేస్తే.. ఒక లారీకి మార్కెట్ సెస్ వసూలు చేయడం.. డబ్బులు తీసుకొని మిగిలిన లారీలు పంపిస్తున్నట్లు ఫిర్యాదులొచ్చాయి. మరికొన్ని లారీలు రైతుల పేరుతో సరిహద్దు దాటిస్తున్నారు.

మార్కెట్ కమిటీ	ఆదోని	ఎమ్మిగనూరు
సెస్సు లక్ష్యం (రూ.కోట్లు)	18.00	8.50
నవంబరు వసూళ్లు (రూ.కోట్లు)	7.62	3.87

పొరుగులో పొందు లాభం

● తుంగభద్ర దిగువ కాల్వ నీటి ఆధారంగా 36వేల ఎకరాల్లో వరి సాగైంది. ఎకరానికి 25-35 సంచుల దిగుబడి వచ్చింది. క్వింటా ధాన్యానికి ఏ గ్రేడ్ రూ.2,389, సాధారణ రకం రూ.2,369 మద్దతు ధర ప్రకటించారు.

● ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో పొరుగు రాష్ట్రం(కర్ణాటక) వ్యాపారులు కన్నేశారు. తుంగా తీరంలో వాలిపోయారు. రూ.2,200 నుంచి రూ.2,300 వరకు ధర చెల్లిస్తున్నారు. కర్ణాటకకు తీసుకెళ్లి అక్కడ క్వింటాకు రూ.2,500 వరకు అమ్మేస్తున్నారు.

నేరుగా బియ్యం మిల్లులకు

● తుంగభద్ర తీరంలో కర్నూలు సోనా ఎక్కువగా సాగు చేస్తారు. ఈ బియ్యానికి అక్కడ డిమాండ్ ఎక్కువ. కర్ణాటక రాష్ట్రంలోని సిరుగుప్ప, రాయచూరు, బళ్లారిలో బియ్యం మిల్లులు ఎక్కువ. ఆయా ప్రాంతాలకు చెందిన కొందరు జిల్లాకొచ్చి తక్కువ ధరకు ధాన్యం తీసుకొని నేరుగా మిల్లులకు తరలిస్తున్నారు.

● ఒక లారీలో 320-400 సంచులు(ఒక సంచిలో 70కిలోలు) తీసుకెళ్తున్నారు. ఈ లెక్కన లారీలో 280 క్వింటాళ్ల నుంచి రూ. 225 క్వింటాళ్ల వరకు ధాన్యం ఉంటుంది. ఒక లారీపై రూ.35 వేల నుంచి రూ.50 వేల వరకు మిగులుతుంది. లాభం అధికంగా ఉండటంతో వ్యాపారులు దండిగా వస్తున్నారు. నిత్యం 15 నుంచి 20 లారీల్లో తరలి వెళ్తోంది.. తుంగా తీరంలో చేతికొచ్చిన వరి ధాన్యంలో 90 శాతం కర్ణాటక రాష్ట్రానికే వెళ్లినట్లు అంచనా.

పాసుపుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కలెక్టర్ డా.ఎ.సిరి తదితరులు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. కల్లూరు మండల పరిధి తడకనపల్లెలో శుక్రవారం రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ డా.ఎ.సిరి మాట్లాడుతూ.. జనవరి 9వ తేదీ వరకు 141 గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ గ్రామసభల్లో రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోందన్నారు. పొదుపు సంఘాలకు స్త్రీనిధి కింద మంజూరైన రుణ పత్రాలను అందజేశారు. ఆర్డీవో సందీప్‌కుమార్, కల్లూరు తహసీల్దారు ఆంజనేయులు, నగర కార్పొరేషన్ డైరెక్టర్ రామగిడ్డయ్య, సర్పంచి సహెరాబీ తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: జిల్లాలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలకు అనుబంధంగా ఉన్న వసతిగృహాల్లో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు సమగ్ర శిక్షా ఏపీసీ లోకరాజు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఈ నెల 11వ తేదీలోపు సమగ్ర శిక్షా కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ 3, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ 12, ఏఎన్ఎం 8, హెడ్ కుక్ 8, అసిస్టెంట్ కుక్ 13, వాచ్‌మెన్ 11, అటెండర్ 3, స్వీపర్ 1, స్కావెంజర్ 3, వార్డెన్ 4, పార్ట్ టైమ్ టీచర్ 9, చౌకిదార్ 2 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. దరఖాస్తు పత్రం, నోటిఫికేషన్ వివరాలకు https:///vmssakurnool.blogspot.com// వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

కంకర పరిచి.. వెన్నువిరిచి

● కోడుమూరు- వెల్దుర్తి మార్గంలో నరకయాతన

● దుమ్ము, రాళ్లతో ప్రయాణం ప్రాణసంకటం

ఇరువైపులా కంకరవేసి వదిలేశారు ఇలా..

కోడుమూరు- వెల్దుర్తి రహదారి విస్తరణ రాళ్లను దాటడం లేదు. . గుత్తేదారు ఇరువైపులా కంకర పరిచి మిగిలిన పనులు వదిలేశారు. . రాళ్లల్లో బస్సులు నడపలేమంటూ ఆర్టీసీ సర్వీసులు నిలిపివేసింది.. పది గ్రామాల ప్రజలకు ద్విచక్రవాహనాలు, ఆటోలే దిక్కయ్యాయి.. దుమ్ము, రాళ్లలో ప్రయాణం ప్రాణసంకటంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, కోడుమూరు, వెల్దుర్తి

28 కి.మీ.. రూ.20 కోట్లు

కోడుమూరు- వెల్దుర్తి రహదారి పత్తికొండ, కోడుమూరు నియోజకవర్గాలను అనుసంధానం చేస్తుంది. దారంతా గుంతలమయంగా మారింది. . దారిలో ప్రయాణం నరకయాతనలా మారింది. . బాగు చేయాలంటూ ఆయా గ్రామాల ప్రజలు గత వైకాపా సర్కారుకు విన్నవించినా పట్టించుకోలేదు.. 'కూటమి' ప్రభుత్వం వచ్చిన వెంటనే 28 కి.మీ. మేర రహదారిని బాగు చేసేందుకు రూ. 20 కోట్లు మంజూరు చేసింది. రోడ్డును 7 మీటర్ల వెడల్పు చేసి రెండు వరుసలుగా తీర్చిదిద్దాలి.. 12 కల్వర్టులు, వెంకటగిరి, గోరంట్ల గ్రామాల్లో సీసీ దారి వేయాలి.

తప్పని అవస్థలు..

- కోడుమూరు నుంచి వయా వెంకటగిరి, గోరంట్ల, లద్దగిరి వరకు రెండు వైపులా కంకర పోశారు. 14.5 కి.మీ. మేర ఇదే పరిస్థితి ఉంది. రాళ్లల్లో వెళ్లలేక వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు.
- రోడ్డుకు ఇరువైపులా ఉన్న 10 గ్రామాల ప్రజలకు వివిధ అవసరాల నిత్యం వెల్దుర్తి, కోడుమూరు వెళ్తుంటారు. పనులు ముగించుకొని రాత్రి వేళ బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారు.

పరిశీలన

గోరంట్ల సమీపంలో ప్రమాదకరంగా కల్వర్టు గుంతలు

● శిథిలావస్థకు చేరిన 12 కల్వర్టులను కొత్తగా నిర్మించాల్సి ఉంది. ఇందుకు సంబంధించి పెద్ద గుంతలు తవ్వి వదిలేశారు. కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు.

● కంకర పరిచి దానిపై ఎర్రమన్ను పోశారు. చదును చేయకపోవడంతో విపరీతమైన దుమ్ములేస్తోంది. ఓ వైపు కంకర రాళ్లు.. మరోవైపు దుమ్మును దాటి వెళ్లలేక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. "త్వరలో తారు పనులు చేపడతామని' డీఈ రమణ తెలిపారు.

నైపుణ్య ప్రాప్తి.. ఉద్యోగ దీప్తి

● యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు

● శిక్షణ కేంద్రాలు, కెరీర్ సర్వీస్ పోర్టల్స్‌కు శ్రీకారం

డిగ్రీ, ఇంజినీరింగ్, వృత్తివిద్యా పట్టాలు చేతిలో ఉన్నా 'కొలువు'దీరడం లేదు.. ఈ పరిస్థితిని గమనించిన 'కూటమి' ప్రభుత్వం యువతలో ఓ వైపు నైపుణ్యాలు పెంపొందిస్తూ.. మరోవైపు ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయబోతోంది. శిక్షణ పూర్తికాగానే ఉద్యోగమేళాలు నిర్వహించాలని నిర్ణయించింది. "నిరుద్యోగ యువత నైపుణ్యాలు పెంచుకుంటే భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. చదువుకు నైపుణ్యాలు తోడైతే ఉద్యోగాలు వెతుక్కుంటూ వస్తాయని" ఉపాధి కల్పనశాఖ అధికారిణి పి.దీప్తి పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

కౌశలం.. శిక్షణ మార్గం

- పది, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐటీ శాఖ ప్రణాళిక రూపొందిస్తోంది. అర్హతలను బట్టి అభ్యర్థులు, కంపెనీలు జాబ్ అగ్రిగేటర్లకు వారధిలా కౌశలం పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది.
- కర్నూలులో 1,36,689, నంద్యాలలో 1,18,995 మంది నిరుద్యోగ యువత ఈ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు. వీరికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానంలో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు.
- అభ్యర్థులు కంపెనీలతో నేరుగా మాట్లాడుకునేలా చూస్తారు. కౌశలం పోర్టల్‌లో రిజిస్టరైన కంపెనీలు, అగ్రిగేటర్లతో సంక్రాంతి తర్వాత ఐటీ జాబ్ ఫెయిర్ నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు.

ఒక్కసారి నమోదు చేసుకొంటే

- డైరెక్టరేట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ ఇటీవల ఎంప్లాయిమెంట్ వెబ్‌సైట్ www.employment.ap.gov.in ను అందుబాటులోకి తెచ్చింది. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, పాలిటెక్నిక్, డిగ్రీ పూర్తిచేసిన వారు ఈ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి. ఆధార్, మొబైల్ నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
- ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఉద్యోగ మేళాల సమాచారం, ప్రభుత్వ నోటిఫికేషన్ల వివరాలను తెలియజేస్తారు. ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలుంటే వీరిలో సీనియారిటీ ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. 1:20 నిష్పత్తిలో కంపెనీలకు స్పాన్సరింగ్ చేస్తారు.
- ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే పదో తరగతి చదివిన 20,849 మంది, ఇంటర్ విద్యార్హత కలిగిన 10,083 మంది, డిగ్రీ అభ్యర్థులు 12,990, ఇతరులు 21,531 మంది ఈ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని లైవ్‌లో ఉన్నారు. ఒక్కసారి రిజిస్టరైతే మూడేళ్ల పాటు కొనసాగుతారు.

దేశవ్యాప్త సమాచారం

- దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఏఏ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్న వివరాలను తెలియజేయడంతో పాటు.. నిరుద్యోగులు.. వివిధ సంస్థలను ఒకే వేదికపైకి తెస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్) వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చాయి. నిరుద్యోగులు చరవాణి నంబరు, ఆధార్ నంబరుతో www.ncs.gov.in వెబ్‌సైట్‌లో జాబ్‌సీకర్స్‌గా పేర్లు నమోదు చేసుకోవాలి.
- ఈ పోర్టల్‌లో దేశవ్యాప్తంగా ప్రైవేటు సంస్థల్లో ఉన్న ఉద్యోగ ఖాళీల వివరాలు కనిపిస్తాయి. జాబ్‌మేళాల వివరాలు ఉంటాయి. ఏ కోర్సు చదివిన వారికి ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్న కెరీర్ లిటరేచర్ ఇందులో ఉంటుంది.
- నిరుద్యోగ అభ్యర్థులు (జాబ్ సీకర్స్), ఉద్యోగాలు కల్పించే సంస్థలు (ఎంప్లాయర్స్)ను ఒకే వేదికపైకి తెస్తారు. ఇందులో నమోదైన అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాల ఆధారంగా ఆయా సంస్థలు ఉద్యోగాలకు ఎంపిక చేసుకునే అవకాశం ఉంది.
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 198 సంస్థలు ఎంప్లాయర్స్‌గా రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. కర్నూలు జిల్లాలో 62,451 మంది, నంద్యాల జిల్లాలో 26,077 మంది జాబ్ సీకర్స్‌గా నమోదయ్యారు.

మాటలు చెప్పారు.. మూటలు దాచారు

● వేలల్లో శ్రేయ ఇన్‌ఫ్రా బాధితులు

● రూ.206 కోట్ల వరకు సేకరణ

ఈనాడు, కర్నూలు, కర్నూలు నేర విభాగం, నందికొట్కూరు, న్యూస్‌టుడే : నగరంలోని బిర్లా కాంపౌండ్ కేంద్రంగా శ్రేయ ఇన్‌ఫ్రా అండ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జనాన్ని నిలువునా దోచుకుంది. అధిక మొత్తం ఆశ చూపి వారి ఆస్తులను కొల్లగొట్టింది. రూ.కోట్లు వసూలు చేసి చివరికి బోర్డు తిప్పేసింది. దీనిపై విచారణ జరిపిన సీఐడీ.. సదరు సంస్థ అక్రమాలను వెలుగులోకి తెచ్చింది.

2023 నుంచి వసూళ్లు

- కర్నూలు నగరంలో శ్రేయ ఇన్‌ఫ్రా అండ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2023 నుంచి కార్యకలాపాలు ప్రారంభించింది.
- రూ.లక్ష ఇస్తే నెలకు రూ.12 వేల చొప్పున 18 నెలలపాటు తిరిగి చెల్లిస్తామని ఆశ పెట్టారు. సంస్థలో డబ్బులు పెడితే భారీఎత్తున ఆర్థిక లబ్ధి చేకూరుతుందని నిర్వాహకులు నమ్మబలికారు.
- ఏజెంట్లను నియమించుకొని విస్తృత ప్రచారం చేయించారు. తొలుత నెలకు రూ.12 వేల చొప్పున చెల్లించడంతో ఆయా ఏజెంట్ల మాటలను చాలామంది నమ్మారు.
- ఒకటిన్నర సంవత్సరంలోనే పెట్టిన పెట్టుబడికి రెట్టింపునకు పైగా లాభం వచ్చే అవకాశం ఉండడంతో పలువురు భారీగా డిపాజిట్ చేశారు.

2024లో బోర్డు తిప్పేసి..

2024 జూన్ నుంచి నిర్వాహకులు పలువురికి చెల్లింపులు ఆపేశారు. క్రమంగా సంస్థను మూసేయడంతో వేలాది మంది బాధితులు రోడ్డున పడ్డారు. బాధితుడు అప్పటి ఎస్పీ బిందుమాధవ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కేసును సీఐడీకి బదిలీ చేశారు. ఉమ్మడి జిల్లా వాసులు సుమారు రూ.76 కోట్లు మోసపోయినట్లు పోలీసులు అంచనా వేశారు. రాయలసీమలోని మిగిలిన జిల్లాల వారు ఉన్నారు.

ఏజెంట్లతో ఎర

- ఏజెంట్లకు నిర్ణీత కమీషన్‌తోపాటు భారీ ప్రోత్సాహకాలను నిర్వాహకులు ఎరగా వేశారు.
- రూ.20 లక్షలు డిపాజిట్ చేయిస్తే స్కూటీ, రూ.50 లక్షల వరకు డిపాజిట్లు చేస్తే బైక్, రూ.కోటి చేస్తే కారు, రూ.5 కోట్లకు పైగా డిపాజిట్ చేయిస్తే కారు, ఇంటి స్థలాన్ని ఏజెంట్లకు ఇచ్చేవారు.
- నాగిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి అనే బాధితుడు, ఆయన కుటుంబసభ్యులు కలిపి సుమారు రూ.5.26 కోట్ల వరకు పెట్టుబడి పెట్టారు. రాజకీయ నాయకులు, పోలీసులు వీరి వలలో చిక్కారు.

51.55 ఎకరాల జప్తు

- శ్రేయ ఇన్‌ఫ్రా అండ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మొత్తం రూ.206 కోట్లు వసూలు చేసినట్లు సీఐడీ దర్యాప్తులో నిగ్గు తేలింది.
- కేసులో ఉన్న నిందితులు పారు మంచాలలో 51.55 ఎకరాలను కొనుగోలు చేయగా.. దానిని జప్తు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులిచ్చింది.
- ప్రస్తుతం ఆ పొలం విలువ రూ.4 కోట్లు మాత్రమే ఉండడంతో బాధితులకు నామమాత్రపు పరిహారం మాత్రమే దక్కే అవకాశం ఉంది.

(c) eenadu

గ్రేడ్-2 నర్సింగ్ పర్యవేక్షకురాలిగా శ్రీగౌరి

డా.రామగిడ్డయ్య చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకొంటున్న శ్రీగౌరి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: కడప జోన్ పరిధిలో శుక్రవారం ఆర్డీ డాక్టర్ రామగిడ్డయ్య ఆధ్వర్యంలో గ్రేడ్-2 నర్సింగ్ పర్యవేక్షకుల పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించారు. కర్నూలు సర్వజన వైద్యశాల స్టాఫ్‌నర్సుగా పనిచేస్తున్న శ్రీగౌరిని జీజీహెచ్ గ్రేడ్-2 పర్యవేక్షకురాలిగా పదోన్నతి లభించింది.

ఉద్యోగ ప్రకటన

H.P.M Aided High School, Ahobilam Road, Padakandla, Allagadda, Nandyal (Dist.)

Rc No. 1268/B2/2018, dt: 27-07-2025 Date: 03-01-2026

కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి వారు మా పాఠశాలకు క్రింద పేర్కొనబడిన ఎయిడెడ్ పోస్టులు భర్తీ చేయుటకు అనుమతి ఇచ్చియున్నారు. కావున GOMS No.1 Education (P.S.2) dt: 01-01-1994 మరియు GOMS No.58 dt: 22-06-2023 ప్రకారం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ విద్యార్హతకు సంబంధించిన పత్రాలను, దరఖాస్తు నకలుతో పాటు ఉపాధి నమోదు పత్రం జత చేసి తేది. 25-01-2026 లోపు ఆఫీసు కార్యాలయానకు పోస్టు ద్వారా కానీ లేదా స్వయంగా గానీ అందజేయవలయును.
https://cse.ap.gov.in/aided Recruitment Notification
Note: TET పరీక్ష ఉత్తీర్ణులు అయిన వారు మాత్రమే అర్హులు

పోస్టుల వివరాలు

క్రమ సంఖ్య	పోస్టు వివరాలు	ఖాళీల సంఖ్య	రోస్టర్ పాయింట్
1	School Asst. Social	01	OC General
2	School Asst. Telugu	01	OC General
3	Gr-II Hindi Pandit	01	OC General
4	PET	01	OC General

ఇట్లు: కరస్పాండెంట్

కమనీయంగా సహస్ర దీపాలంకరణ

నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం పౌర్ణమిని సందర్భంగా నేత్రపర్వంగా అమ్మవారి పల్లకి, ఊయల సేవలతోపాటు సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని ఆలయ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిని అందంగా అలంకరించి ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులున్నారు.
– న్యూస్‌టుడే, నందవరం(బనగానపల్లి గ్రామీణం)

శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన

ఆలయ ప్రాంగణంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకొని విశేష కార్యక్రమాలు జరిగాయి. మహామంగళహారతి అనంతరం గంగాధర మండపం వద్ద నుంచి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభమైంది. ధర్మప్రచారంలో కొలువైన శ్రీస్వామిఅమ్మవార్లకు అర్చకులు పూజలు నిర్వహించారు. ప్రచారరథం నందిమండపం, మల్లికార్జునసదన్, బయలు వీరభద్రస్వామి ఆలయం, వలయమార్గం, మల్లమ్మ కన్నీరు, పంచమఠాలు, పుష్కరిణి వరకు గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరిగింది. ఉత్సవమూర్తులను ఊయలలో కొలువుదీర్చారు. 15 మంది భక్తులు పరోక్షంగా తమ గోత్రనామాలతో లక్ష కుంకుమార్చనలు నిర్వహించుకున్నారు. ఈవో ఎం.శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

వాల్మీకి/బోయ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు వాల్మీకి/బోయ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' వాల్మీకి/బోయ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 03న), రేపు(ఆదివారం, జనవరి 04న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099 & 91547 72006

అనుమతులిచ్చి పరిశ్రమలను ప్రోత్సహించండి

మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులను మంజూరు చేయాలని ఏపీఐఐసీ జడ్ఎం, పరిశ్రమల శాఖ జీఎంలను జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా ఇండస్ట్రియల్ ఎక్స్‌పర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, త్వరితగతిన అనుమతులను మంజూరు చేయాలన్నారు. ఎంవోయూ చేసుకున్న పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జడ్ఎంకు సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద లబ్ధిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని ఎల్డీఎంను ఆదేశించారు. ఎంఎస్ఎంఈలకు సంబంధించి అవగాహన కల్పించి, ఎక్కువ మంది పారిశ్రామికవేత్తలుగా ఎదిగే విధంగా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం అశోక్‌కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్ కుమార్‌రెడ్డి, ఎల్డీఎం రామచంద్రరావు, ఏపీఐఐసీ జడ్ఎం మధుసూదన్‌రెడ్డి, డీపీవో భాస్కర్, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రాజామహేంద్రనాథ్ పాల్గొన్నారు.

నూనెగింజల సాగు పెంచుదాం

మద్దికెర, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో నూనెగింజల సాగుకు అనుకూలమైన భూములున్నాయని, వాటిలో క్రమేపీ సాగు పెంచేందుకు రైతులు ముందుకు రావాలని భారతీయ నూనెగింజల అభివృద్ధి సంస్థ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ దుర్గాప్రసాద్, లక్ష్మమ్మ, సురేశ్, బనవాసి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త రాఘవేంద్రచౌదరి తదితరులు పేర్కొన్నారు. మద్దికెర మండలంలోని బురుజుల, పెరవలి, అగ్రహారం తదితర గ్రామాల్లో సాగైన కుసుమ పంటను వారు వ్యవసాయ అధికారి రవి, సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ ప్రాంతం పొలాలు కుసుమ, ప్రొద్దుతిరుగుడు, ఆముదం పంటల సాగుకు ఎంతో అనుకూలమన్నారు. సాగు పెంచేందుకు నూనె గింజల అభివృద్ధి సంస్థ ఎంతగానో కృషి చేస్తోందన్నారు. వీటికి అవసరమైన రాయితీలను అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. కుసుమ సాగుకు ముందుకొచ్చే రైతులకు అవసరమైన విత్తనాలు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

మద్దికెరలో మాట్లాడుతున్న భారతీయ నూనెగింజల సంస్థ ప్రధాన శాస్త్రవేత్తలు

VASAVI POLYTECHNIC

[Sponsored by Vasavi Academy of Education (Reg.) Hyderabad-31]
[Approved by A.P. State Govt. and AICTE New Delhi]
BANAGANAPALLE - 518 124
NANDYAL DIST. ANDHRA PRADESH, Ph.No. 08515-227060

requires

S.No.	Post	Department	Qualification
1.	Lecturer	CSE, ECE	1st Class in B.Tech
		Maths, Physics, Chemistry	1st Class in M.Sc.,
		English	1st Class in M.A.,

- Qualifications: as per AICTE-2019 Regulations.
- Guidelines to Candidates are available on the website: **vasavipoly.ac.in**
- **Salary will be commensurate with qualifications and experience.**
- Filled-in application in the prescribed format (available on website) along with photocopies of relevant certificates, etc. **should be sent by post/courier or in person** so as to reach the undersigned within 20 days of this notification.

Secretary

జిల్లా కలెక్టరు వారి కార్యాలయము (పం.వి) కర్నూలు

టెండర్ ప్రకటన

రేఖ నెం. 10/Pts.A2/2026 తేది. 02.01.2026

కర్నూలు జిల్లాలోని అన్ని మండలములలో మండలం ఒక యూనిట్‌గా 'స్వచ్ఛరథం' నిర్వహణ కోసం దరఖాస్తులు అర్హులైన వ్యక్తులు/ సంస్థలు/ స్క్రాప్ డీలర్లు/ ఆపరేటర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. ప్రతి మండలము ఒక యూనిట్, కనుక విడివిడిగా దరఖాస్తులు చేసుకోవాలి. వర్తించే గరిష్ఠ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (మోడల్ I కి రూ. 25,000/నెల మోడల్-II కి రూ.21,000/నెల).

దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ

ఫేజ్-1 – (జనవరి 31లోపు ప్రారంభం) మండలాలు : 1. కర్నూలు (రూరల్), 2. ఆదోని, 3. కోడుమూరు, 4. పత్తికొండ, 5. కృష్ణగిరి, 6. ఆస్పరి, 7. కల్లూరు, 8. ఓర్వకల్లు. **(దరఖాస్తు స్వీకరణ : జనవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు)**

ఫేజ్-2 – (ఫిబ్రవరి 28లోపు ప్రారంభం) మండలాలు : 1. సి.బెళగల్, 2. గోనెగండ్ల, 3. దేవనకొండ, 4. నందవరం, 5. మద్దికెర, 6. మంత్రాలయం, 7. వెల్దుర్తి, 8. ఎమ్మిగనూరు **(దరఖాస్తు స్వీకరణ : ఫిబ్రవరి 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు)**

ఫేజ్-3 – (మార్చి 31లోపు ప్రారంభం) మండలాలు : 1. ఆలూరు 2. చిప్పగిరి, 3. హాలహర్వి, 4. కౌతాళం, 5. గూడూరు, 6. హొళగుంద, 7. పెద్దకడుబూరు, 8. కోసిగి, 9. తుగ్గలి. **(దరఖాస్తు స్వీకరణ : మార్చి 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు)**

★ స్క్రాప్ డీలింగ్, ఘనవ్యర్థాల సేకరణ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల నిర్వహణలో కనీసం మూడు (3) సంవత్సరాల ధృవీకరించదగిన అనుభవం కలిగి ఉండాలి.
★ స్క్రాప్ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల డీలింగ్ కోసం చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్/ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి.

దరఖాస్తుదారుడు దరఖాస్తును ఈ క్రింది పేర్కొనిన వాటిని జతపరచాలి

★ ఆధార్, పాన్ కాపీ ★ నివాసం లేదా సంస్థ రిజిస్ట్రేషన్ రుజువు ★ అనుభవ ధృవీకరణ పత్రం మరియు సహాయ పత్రాలు ★ స్క్రాప్ డీలింగ్ /MRF ఆపరేషన్ కోసం ట్రేడ్‌లైసెన్స్ ★ GST రిజిస్ట్రేషన్ (వర్తిస్తే) ★ గత మూడు సంవత్సరాల టర్నోవర్ స్టేట్మెంట్ మరియు IT రిటర్న్లు
★ స్వచ్ఛరథం కోసం ప్రతిపాదించబడిన వాహనం వివరాలు (RC కాపీ, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య ధృవీకరణ పత్రం, బీమా ధృవీకరణ పత్రం, ఫిట్నెస్ సర్టిఫికేట్). ★ బ్యాంక్ పాస్ బుక్ ★ ఉమ్మడి ఆపరేషన్ వివరాలు, వర్తిస్తే (స్క్రాప్ డీలర్ అమరిక వాహన యజమాని + ఆపరేటర్).
★ అధికారుల నుండి నెలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పొందడానికి బిడ్డర్ కోట్ చేసిన మొత్తం సీలింగ్ 1 - పరిమితి మోడల్ రూ. 25,000/-, మోడల్-II కి రూ. 21,000/- (మించకూడదు).
★ పాస్‌పోర్ట్ సైజు ఫొటోగ్రాఫ్ మరియు సంప్రదింపు వివరాలు
★ దరఖాస్తుదారుడు రూ. 10,000/- డిమాండ్ డ్రాఫ్టును MPDO చిరునామాతో దరఖాస్తుతో పాటు సమర్పించాలి. ఇది తిరిగి చెల్లించబడదు.
★ టెండర్ ఆమోదించుటకు గాని రద్దుపరచుటకు గాని మరియు వాయిదా వేయుటకు గాని జిల్లా పంచాయతీ అధికారి మరియు కన్వీనర్ వారికి పూర్తి అధికారము కలదు.

ఇతర వివరములకు జిల్లా పంచాయతీ అధికారి వారి కార్యాలయము వారిని సంప్రదించవలెను.

జిల్లా పంచాయతీ అధికారి, కర్నూలు.

మాంజా.. విసురుతోంది పంజా

■ సంక్రాంతి సందర్భంగా చైనా దారంతో జాగ్రత్త

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ అనగానే ముందుగా మనకు గుర్తుకు వచ్చేది గాలిపటాలు. ఈ సెలవుల్లో ఎక్కువగా చిన్నారులు, విద్యార్థులు, యువత పతంగులు ఎగురవేస్తూ సందడి చేస్తుంటారు. కొన్ని ప్రాంతాల్లో వీటికి సంబంధించిన పోటీలు సైతం నిర్వహిస్తుంటారు. గాలిపటాలు ఎగురవేసేందుకు సంప్రదాయ దారాన్ని మాత్రమే వినియోగించాలి. కానీ, దారం బలంగా ఉండాలని కొందరు నిషేధిత చైనా మాంజాలు(దారాలు) వినియోగిస్తున్నారు.

నిషేధిత చైనా మాంజా

పక్షులకూ ప్రమాదమే

పతంగులు ఎగురవేసేందుకు చైనా మాంజాతో పక్షులకూ ప్రమాదం పొంచి ఉంది. ఈ దారం తగిలితే పక్షుల రెక్కలు, ఒంటిపై మాంజా దారం కోసుకుపోయి చనిపోయే అవకాశాలున్నాయి. గాలిపటాలు చెట్లకు, విద్యుత్తు తీగలకు తగులుతున్న సమయంలో వాటిపై వాలే పక్షులకు చుట్టుకొని ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది.

విక్రయాలకు అడ్డుకట్ట వేయాలి

సంక్రాంతి సమయంలో నిషేధిత చైనా మాంజా విక్రయించే దుకాణాలపై ఆయా శాఖల అధికారులు దాడులు చేపట్టారు. అవసరమైతే దుకాణాల నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి చైనా మాంజా విక్రయించకుండా ఉత్తర్వులు జారీ చేయాలి. గ్రామాలు, పట్టణాలు, నగరాలు ఇలా అన్ని ప్రాంతాల్లోనూ విస్తృత తనిఖీలు చేపట్టి విక్రయాలు జరగకుండా చూడాలి.

నిషేధం ఉన్నప్పటికీ..

చైనా మాంజా పంజా విసురుతోంది. నిషేధం ఉన్నప్పటికీ ఆయా పట్టణాలు, నగరాల్లో విక్రయాలు సాగిస్తున్నారు. చాలా మంది ఈ మాంజాపై అవగాహన లేక వీటితో మేడలు, అపార్టుమెంట్లపై పతంగులు ఎగురవేస్తున్నారు. కొన్నిసార్లు అవి చెట్లకు చిక్కుకొని తెగిపోతున్నాయి. మాంజా వేలాడుతుంటుంది. ఆ మార్గంలో వెళ్లే ద్విచక్రవాహనచోదకుల మెడకు అది చుట్టుకొని ప్రాణాలు కోల్పోయే ఆస్కారం ఉంది.

అప్రమత్తత అవసరం

- భవనాలు, ఎత్తయిన ప్రదేశాల నుంచి గాలిపటాలు ఎగురవేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. పెద్దపెద్ద భవనాల పైనుంచి పతంగులు ఎగురవేసేటప్పుడు ఆ భవనానికి పిట్టగోడ ఉండేలా చూసుకోవాలి. లేదంటే చిన్నారులు పడిపోయే ప్రమాదం ఉంది.
- గాలిపటం తెగితే ఎగరేసిన వ్యక్తే మాంజాను తొలగించాలి.
- రహదారులపై పతంగులతో పిల్లలు రాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.
- బైక్‌పై వీధులు, సందుల్లో వెళ్లేటప్పుడు పరిసరాలు గమనిస్తూ తక్కువ వేగంతో ప్రయాణించాలి.
- ద్విచక్రవాహనంపై ప్రయాణించేటప్పుడు శిరస్త్రాణం పూర్తిగా ధరించాలి. మాంజా, రోడ్డు ప్రమాదం జరిగినా కాపాడుతుంది.
- గాలిపటాలు ఎగురవేసేందుకు కాటన్, పర్యావరణహిత దారాలు వాడటం మేలు. చైనా మాంజా దారాలు వినియోగించవద్దు.
- రోడ్లు, విద్యుత్తు తీగలు, చెట్లు, పైవంతెనల సమీపంలో పతంగులు ఎగురవేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్లపై మాంజా ఉంటే పురపాలక సిబ్బంది తొలగించాలి.
- ఎవరైనా చైనా మాంజాను ఉపయోగిస్తే.. పోలీసులకు సమాచారం ఇవ్వచ్చు.

పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు



ఉత్తమ కార్యకర్తలకు పురస్కారం అందజేస్తున్న జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఎమ్మెల్యే కేఈ

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు అధిష్ఠానం తగిన గుర్తింపునిస్తుందని తెదేపా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలువురిని ఎమ్మెల్యే కేఈతో కలిసి సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తుగ్గలి నాగేంద్ర, తిమ్మయ్యచౌదరి, సాంబశివారెడ్డి, సుధాకర్, తిరుపాల్‌నాయుడు, కె.శ్రీనివాసులు, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, తిరుపాల్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యంపై అవగాహన పెంచాలి

మొక్క నాటి నీరు పోస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: కాలుష్యంపై ప్రజల్లో అవగాహన పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, స్వచ్ఛంద సంస్థలకు శుక్రవారం స్థానిక న్యాయసేవాసదన్‌లో ఆయన పర్యావరణ పరిరక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ సందర్భంగా ఆయన, కాలుష్య నియంత్రణ మండలి అధికారి కిషోర్‌రెడ్డితో కలిసి న్యాయసేవాసదన్ వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆ శాఖ సహాయ అధికారి వెంకటకిషోర్, అధికారులు ఇమ్రాన్, రామకృష్ణ, ఎన్జీవో ప్రతినిధి రాయపాటి శ్రీనివాసులు, డిప్యూటీ లీగల్ ఎయిడ్‌కౌన్సిల్ శివరాం, న్యాయవాది బాలాజీ పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలను పకడ్బందీగా పంపిణీ చేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను ఈ నెల 9వ తేదీలోగా పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించగా కర్నూలు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా.ఎ.సిరి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జిల్లాల వారీగా ఆర్‌వోబీలు, ఆర్‌యూబీలు మంజూరు చేస్తున్నందున పనుల కోసం అన్ని విధాలా రైల్వే వారికి సహకరించాలన్నారు. అని శాఖల్లో సేవలు సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పలు అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించి సూచనలు చేశారు. అలాగే స్పెషల్ చీఫ్ సెక్రటరీలు సాయిప్రసాద్, కృష్ణబాబు పలు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డీఆర్వో వెంకటనారాయణమ్మ, సీపీవో భారతి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ వేణుగోపాల్‌రెడ్డి, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డీటీసీ శాంతకుమారి, దేవాదాయశాఖ ఏసీ సుధాకర్‌రెడ్డి, డీఎంహెచ్‌వో డా. భాస్కర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా సోమ్లానాయక్

సోమ్లానాయక్

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా పత్తికొండ మండలం జేఎం తండాకు చెందిన సుగాలి సోమ్లానాయక్ ఎంపికయ్యారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తాన ఎంపికకు చొరవ చూపిన ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకు సోమ్లానాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయస్థాయి విజేతలకు డీఐజీ అభినందన


బంగారు పతకాలు సాధించిన విజేతలతో డీఐజీ విక్రాంత్‌పాటిల్

కర్నూలు నేరవిభాగం, కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: గతేడాది డిసెంబర్ 27 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన 5వ జాతీయస్థాయి ట్రెడిషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో కర్నూలుకు చెందిన విమల్, స్కంధన్, మాధురి, లలిత, భవేష్, ప్రమోద్, శ్రీజలు బంగారుపతకాలు సాధించారు. హామిత్, క్రితిక, అవంతిక, తన్వీర్, ఇషిత, హుస్సేన్‌లు వెండి పతకాలు సాధించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం డీఐజీ విక్రాంత్ పాటిల్‌ను కలిసిన విజేతలను అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆంకాక్షించారు. ఏపీ ట్రెడిషనల్ ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, స్కంధన్ తండ్రి ఎస్సై శ్రీనివాసులు, మాధురి తల్లి కానిస్టేబుల్ మాధవి పాల్గొన్నారు.

SHRIRAM Finance
Website: http://www.shriramfinance.in./auction

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : లెవల్ -3, ఓక్ హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051.
ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : https://www.shriramfinance.in./auction
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్, గుండి, చెన్నై - 600032.
ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లి., జోనల్ ఆఫీస్ : డి.నెం. 50-760-114ఎ, 3వ అంతస్తు, శాంసంగ్ స్మార్ట్ ప్లాజా పైన, గాయత్రీ ఎస్టేట్, గూటి రోడ్డు, కర్నూలు - 518002
మరియు బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 50-760-114ఎ, 2వ అంతస్తు, శాంసంగ్ స్మార్ట్ ప్లాజా పైన, గాయత్రీ ఎస్టేట్, గూటి రోడ్డు, కర్నూలు - 518002

ఎస్. మస్తాన్‌బాషా (కస్టమర్), షేక్ కరిముల్లా (ఆస్తికి యజమాని) గార్లకి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) & 9 (1) నందలి నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా **డిమాండ్ నోటీసు తేది : 29-08-2024** ప్రకారం, సర్ఫేసీ చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూరిటీ క్రెడిటార్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన బకాయి ది. 29-08-2024 నాటికి **మొత్తం రూ. 1,16,68,610/-** లను తిరిగి పొందుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / చార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తుల మొత్తాన్ని ది. **14-02-2026న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల మధ్య "ఎక్కడ ఏది "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"**ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా తనఖాదారునికి మరియు హామీదారునికి నోటీసు ఇవ్వబడుతోంది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారునికి సర్ఫేసి చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూర్డ్ క్రెడిటార్‌లకు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా వడ్డీలో చెల్లించగలరు.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు/హామీదారులు / తనఖాదారు పేరు	తేది & మొత్తం 13 (2) డిమాండ్ నోటీసు	శ్రీ షేక్ కరిముల్లా గారికి చెందిన ఆస్తి వివరాలు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1) ఎస్. మస్తాన్ బాషా, తండ్రి : ఎస్. ఖాజా హుస్సేన్, హెచ్.నెం. 1-132-2బి, సుందరయ్య నగర్, కోడుమూర్ (గ్రా & మం), కర్నూలు జిల్లా - 518404. 2) షేక్ కరిముల్లా, తండ్రి : ఎస్. ఖాజా హుస్సేన్, హెచ్.నెం. 1-152-2బి, సుందరయ్య నగర్, కోడుమూర్ (గ్రా & మం), కర్నూలు జిల్లా - 518404. 2) యం. మహబూబ్ బాషా, తండ్రి : యం. గౌస్ మొహిద్దీన్, హెచ్.నెం. 127-సి, కమిటీ హాల్ దగ్గర, రైల్వే క్వార్టర్స్, గూటి రోడ్డు, డోన్, నంద్యాల జిల్లా - 518404.	ది. 29-8-2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 1,16,68,610/- (అక్షరాలా ఒక కోటి పదహారు లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల పది రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు, చట్టపరమైన ఛార్జీల తోపాటు ఋణ ఒప్పందం అకౌంట్ నెం. KURN4TF 1301310004	కర్నూలు జిల్లా, కోడుమూరు సబ్ డిస్ట్రిక్ట్, కోడుమూరు మండలం, కోడుమూరు గ్రామం, సర్కారు డ్రై ఎస్.నెం. 166/1 వద్ద ఎకరా 3.80 సెంట్లు అందలి ఎకరా 0.03 1/4 సెంట్లు దానికి తూర్పు నుండి పడమరకు 41 అ॥ మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 35 అ॥ విస్తీర్ణంలోని ఇల్లు దానికి చెందిన డి.నెం. 1-152/2బి. **హద్దులు : తూర్పు :** మస్తాన్ బాషా గారికి విక్రయించిన భూమి, **పడమర :** యం. వెంకటరామిరెడ్డి గారి స్థలము, **ఉత్తరం :** ఎస్.నెం. 166/2కి చెందిన స్థలము, **దక్షిణం :** 16 అ॥ వెడల్పు రాస్తా. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 273/2013, కోడుమూరు ఎస్.ఆర్.ఓ) ఆస్తికి చెందిన ఇతర ఏమైన అప్పులు : లేవు.	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు DD ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి : బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబాయి (MH) అకౌంట్ నెం. 230010200005265, IFSC CODE. UTIB0000230	14-02-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు	అధీకృత అధికారి : శ్రీ జి. రఘునాథరెడ్డి కాంటాక్ట్ నెం. 7995070891; కస్టమర్ కేర్ : 022-40081572; ఆస్తి తనిఖీ చేయు తేది : 09-02-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఆస్తికి చెందిన రిజర్వుధర : రూ. 45,52,000/- (నలభై ఐదు లక్షల యాభై రెండు వేల రూపాయలు మాత్రమే)
ఇ.యం.డి. అమౌంట్ : రూ. 4,55,200/- (అక్షరాల నాలుగు లక్షల యాభై ఐదు వేల రెండు వందల రూపాయలు మాత్రమే)
ఇ.యం.డి. సమర్పించుటకు చివరతేది : 12-02-2026, సమయం : ఉ. 10.00 నుండి సా. 05.00 వరకు
బిడ్ పెంపుదల : రూ. 20,000/- మరియు అలాంటి గుణిజాలలో

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది. 14-02-2026 లోగా పైన తెలిపిన మొత్తముతో పాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవాల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.
ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూద్రి మొబైల్ నెం. 9833922941, Mr.GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, జి. రఘునాథరెడ్డి, మొబైల్ నెం. 7995070891 నందు సంప్రదించగలరు.
బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ https://www.shriramfinance.in/auction ను చూడండి.
గమనిక : శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఆర్డర్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్'తో విలీనం చేయబడిందని సమాచారం. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్' పేరు డి. 30-11-2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా అమలులోకి వచ్చేలా మార్చబడినది. ది. 30-11-2022 నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్‌ను చూడగలరు)

ప్రదేశం : కర్నూలు, తేది : 31-12-2025 సం/- (అధీకృత అధికారి)

అనారోగ్య సమస్యలతో వ్యక్తి బలవన్మరణం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదోని పట్టణంలో జరిగింది. ఒకటో పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. పత్తికొండ మండలం పుచ్చకాయలమడకు చెందిన శ్రీనివాసులు(51) తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. గతనెల 30న ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారు. అనారోగ్యం తక్కువ కావడంలేదని మనస్థాపంతో అంబేడ్కర్ కూడలి వద్ద పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. మృతుడి భార్య హనుమంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

పురుగు మందు తాగి మహిళ..


తిమ్మమ్మ (పాత చిత్రం)

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో భర్తను భయపెట్టేందుకు పురుగుమందు తాగిన యువతి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఎమ్మిగనూరు మండలం కోటేకల్‌లో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కోటేకల్‌కు చెందిన రామాంజనేయులు, తిమ్మమ్మ(34)కు 16ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు సంతానం. రెండు ఎకరాల పొలం ఉంది. పంటలు పండక నష్టపోయి అప్పులు పెరిగాయి. భర్త ఇంటిని, పిల్లలను పట్టించుకోవడం లేదు. రుణాలిచ్చిన వారు ఒత్తిడి చేస్తున్నారు. భర్తను భయపెట్టాలని జనవరి 1న పురుగుల మందు తాగింది. ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక శుక్రవారం మృతి చెందింది. కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ బీరప్ప తెలిపారు.

తీవ్రంగా గాయపడిన యువకుడి మృతి

నాయక్ వీరేశ్(పాతచిత్రం)

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం అరేకల సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన నాయక్ వీరేశ్(35) శుక్రవారం తెల్లవారుజామున మృత్యుఒడికి చేరారు. తాలూకా పోలీసుల కథనం ప్రకారం..ఆదోని మండలం కపటి గ్రామానికి చెందిన వరసకు అన్నదమ్ములైన నాయక్ ఈరన్న(35), నాయక్ వీరేశ్(34) ఈనెల 1న ద్విచక్ర వాహనంపై ఎమ్మిగనూరు వెళ్లి, స్వగ్రామానికి వెళ్తుండగా.. గుర్తుతెలియని వాహనం ఢీకొని నాయక్ ఈరన్న మృతిచెందిన విషయం విదితమే. తీవ్రంగా గాయపడిన వీరేశ్ కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తాలుకా ఎస్సై రామాంజనేయులు తెలిపారు. ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, మట్టి ఖర్చులకు రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 738211 4647.

CELLPHONES

యశ్విన్ మొబైల్ రిపేర్ ట్రైనింగ్, చిప్‌స్థాయి హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మొబైల్ రిపేరి వర్క్ నేర్పించబడును. @ డి-మార్ట్ వెనుక, కర్నూలు. ✆ 91103 23814.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్ నందు ప్లాట్లు & ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును. శ్రీరామ్: 99853 43829.

FLAT FOR SALE

నంద్యాల చెక్ పోస్ట్ దగ్గరలో మేము కొత్తగా నిర్మించబోయే అపార్ట్ మెంటులో ఫుల్ పేమెంట్ తో 3 flats (1400 Sft, 3 BHK, 1100 Sft, 2BHK) Cost to Cost అమ్మబడును. ఆసక్తి గలవారు సంప్రదించండి. ✆ 72078 97528, 96189 22589.

కర్నూలు అమ్మ హాస్పిటల్ వెనుక లైన్ లో G+ 4 Floors వున్న ఇంటిలో 4th Floor Individual Flat (2600 SFT) అమ్మకానికి కలదు. సెల్: 63029 47836.

PLOT FOR SALE

కర్నూలు నుండి బెంగుళూరు హైవే ఆమకతాడు టోల్ గేట్ దగ్గర మెయిన్ రోడ్డుకు కమర్షియల్/ రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 99081 41706.

JOBS

ప్రముఖ ఆసుపత్రిలో పనిచేయుటకు టెలీకాలర్/ డేటాఎంట్రీ (only లేడీ మాత్రమే) కావలెను. అర్హత: బయోలాజికల్ సైన్స్ గ్రాడ్యుయేట్. వయస్సు 30 సం|| పైన ధారళంగా తెలుగు&ఇంగ్లీష్ మాట్లాడటం వచ్చిన వారికి కంప్యూటర్ పరిజ్ఞానం M.S. Excel&MS-Word సిస్టమ్ with Good Command కలవారికి ప్రాధాన్యత. సంప్ర:70361 74245.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ఎర్రచందనం & ఫార్మ ల్యాండ్స్ సేల్స్ మార్కెటింగ్‌లో అనుభవం కల్గిన ఏజెంట్స్ కావలెను. మంచి కమిషన్ ఇవ్వబడును. మరియు టూర్స్ కలవు. 83093 67895.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

బాలికలకు ఆదర్శం.. శివాని విజయం

శివానికి చెక్కు అందజేస్తున్న వెంకటేశ్వర్లరెడ్డి

మద్దికెర, న్యూస్‌టుడే: ఆత్మస్థైర్యంతో శివాని చదువుతో పాటు, క్రీడల్లో రాణిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు సాధించి.. బాలికలకు ఆదర్శంగా నిలిచిందని ఎంపీడీవో కొండయ్య, తదితరులు పేర్కొన్నారు. మద్దికెర మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆమెను అధికారులు, ప్రజాప్రతినిధులు సత్కరించారు. మాజీ సర్పంచి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ మల్లికార్జునయాదవ్ తదితరులు ఆమెకు చిరు సాయం అందించి ప్రోత్సహించారు.

రక్తహీనతతో జాగ్రత్తలు

తెర్నేకల్ (దేవనకొండ), న్యూస్‌టుడే: గర్భిణులు ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని జిల్లా సంచార నోడల్ అధికారి రఘు అన్నారు. తెర్నేకల్ గ్రామంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆకుకూరలు, పండ్లు, ఐరన్‌ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యుడు వెంకటేశ్వర్లు, ఆరోగ్య విస్తరణాధికారి రంగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరిలోని బీసీ కాలనీలో రెండు వారాల నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. కొత్తవి ఏర్పాటు చేయాలి. - రమేష్, చిప్పగిరి

✓: మూడ్రోజుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. - గోవిందరాజులు, సర్పంచి చిప్పగిరి

హొళగుంద, న్యూస్‌టుడే: ?: హొళగుందలోని తేరు ముందున్న విద్యుత్తు దీపాలు నిరంతరం వెలుగుతుండటంతో, విద్యుత్తు వృథా అవుతోంది. - నాగరాజు, హొళగుంద

✓: స్విచ్‌లు ఏర్పాటు చేయిస్తాం. - రాజశేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి హొళగుంద

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని కాలనీ ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉంది. వీధుల్లో వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయి. కుక్కలను పట్టించాలి. - భాగ్య, కాలనీవాసి

✓: త్వరలో కుక్కలను పట్టివేత పనులు చేపట్టి, సమస్యను దూరం చేస్తాం. - కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: రామదుర్గంలోని బీసీ కాలనీలో నిర్మించిన ఓవర్ ట్యాంకును ఏడాదిగా శుభ్రం చేయలేదు. నీరు దుర్వాసన వస్తోంది. - శ్రీనివాసులు, రామదుర్గం

✓: తాగునీటి ట్యాంకులను ఆరు నెలలకోసారి శుభ్రం చేస్తున్నాం. గ్రామ సిబ్బందితో మరోసారి శుభ్రం చేయిస్తాం. - రోజాలి, సర్పంచి రామదుర్గం, చిప్పగిరి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కనకదిన్నె గ్రామ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద రహదారి గుంతల మయంగా మారింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - గ్రామస్థులు, కనకదిన్నె

✓: గ్రామ సమీపంలోని గుంతల రహదారికి త్వరలో మరమ్మతులు చేపడతాం. - సునీల్, ఆర్‌అండ్‌బీ జేఈ, పత్తికొండ

ఆర్టీసీ ప్రయాణికుల భద్రత డ్రైవర్ల బాధ్యత

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఆర్టీసీ డ్రైవర్లదని ఆదోని మోటార్ వెహికల్ అధికారి శివారెడ్డి అన్నారు. ఆదోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం డిపో మేనేజర్ మహమ్మద్ రఫీక్ అధ్యక్షతన ఆర్టీసీ డ్రైవర్లకు రహదారి ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు రాత్రి పూట బస్సు నడిపే సమయంలో నిద్ర వచ్చినట్లు అనిపిస్తే వెంటనే పక్కకు ఆపి, ముఖం కడుక్కుని నడపాలని సూచించారు. రహదారి ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు.

పల్లె దారులకు రూ.కోట్లు.. తప్పనున్న పాట్లు

ఆదోని మండలం ఇస్వీ రహదారి దుస్థితి

ఆదోని గ్రామీణం, ఎస్కేడి కాలనీ, న్యూస్‌టుడే: పల్లె దారులను బాగు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గత ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామీణ రహదారులు అధ్వాన్నంగా మారాయి. రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. నిధుల కేటాయింపులు జరగలేదు. దీంతో పల్లెజనం ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆలూరు, ఆదోని, పత్తికొండ నియోజకవర్గంలో ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంతనింగ్ ప్రాజెక్టు (ఏపీఆర్ఆర్ఎస్‌పీ) కింద పలు రహదారులకు రూ.27.62 కోట్లు మంజూరయ్యాయి. గ్రామీణ రహదారులకు త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తెలిపారు.

ఏళ్లుగా రాళ్ల ప్రయాణం.. ఇక దూరం

దేవనకొండ మండలం పి.కోటకొండ దారి ఇది. ఈ దారిలో బేతపల్లి, బండ్లపల్లి, చెల్లెలచెలిమల, బంటుపల్లి, గుడిమిరాళ్ల, గుండ్లకొండ, ఎంకే.కొట్టాల, తువ్వదొడ్డి, నల్లచెలిమల తదితర గ్రామాల ప్రజలు నిత్యం కోడుమూరు, కర్నూలుకు ఈ దారిలోనే వెళ్లాల్సిన పరిస్థితి. 25 ఏళ్లుగా రాళ్లు తేలిన రహదారులపైనే పల్లె ప్రజలు ప్రయాణించారు. ఆటో చోదకులు తమ తమ ఆటోలు ఈ రాళ్లదారులపై వెళ్లి రిపేర్ల బారిన పడుతున్నాయని ఆవేదన చెందారు. విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రయాణం చేయాలంటే నరకయాతన పడేవారు. ప్రస్తుతం పి.కోటకొండ నుంచి బేతపల్లి వరకు 7.40 కి.మీ. రహదారికి కూటమి

ప్రభుత్వం రూ.4.07కోట్లు మంజూరు చేసింది. దీంతో 10 గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది.

రహదారి	కి.మీ.	నిధులు (రూ.లక్షల్లో)
హనువాళు - పెద్దహరివాణం	4.5	రూ.351
ఆదోని - ఇస్వీ	4.5	రూ.246
పెద్దహరివాణం - నాడంగ (కర్ణాటక)	2.7	రూ.150
పెద్దతుంబళం - కోస్గి	1.6	రూ.108
గణేకల్ అప్రోచ్ రహదారి	0.8	రూ.43
నారాయణపురం అప్రోచ్ రహదారి	0.448	రూ.38

మండలం	రహదారి	కి.మీ.	నిధులు (రూ.కోట్లలో)
దేవనకొండ	పి.కోటకొండ - బేతపల్లి	7.40	రూ.4.07
హోలగుంద	ఆలూరు - కొత్తపేట, నెరెణికి	5.93	రూ.1.33
హలహర్వి	మోకా - రాష్ట్ర సరిహద్దు అప్రోచ్	3.30	రూ.1.80
చిప్పగిరి	అప్రోచ్ రోడ్డు డేగలహాల్	2.70	రూ.1.49

దేవనకొండ, చిప్పగిరి, ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం రహదారుల నిర్వహకులకు నిధులు ఇవ్వకపోవడంతో చాలా గ్రామాల రహదారులు అధ్వానంగా మారాయి. ఈ కారణంగా రోడ్డు భవనాల శాఖ, పంచాయతీరాజ్ రహదారులు గుంతలు పడి అధ్వానంగా మారాయి. కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో రహదారుల్లో తరుచూ ప్రమాదాలు జరిగి గ్రామీణులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలూ లేకపోలేదు. కూటమి ప్రభుత్వం దశలవారీగా రహదారులకు రూ.27.62 కోట్ల నిధులు మంజూరు చేస్తోంది. మొదటి విడతగా మూడు నియోజకవర్గాల్లో 15 గ్రామీణ రహదారులకు నిధులు మంజూరయ్యాయి. దీంతో పాటు గ్రామాల్లో మురుగు కాల్వలు, సీసీ రహదారులకు నిధులు మంజూరయ్యాయి.

కటారుకొండకు రూ.8.23 కోట్లు

కటారుకొండ(కృష్ణగిరి), న్యూస్‌టుడే: మండలంలోని మల్యాల రైల్వేస్టేషన్ నుంచి తొగదొడ్డి స్టేజీ వరకు రూ.8.23 కోట్లతో తారురోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వ అనుమతులు వచ్చినట్లు పంచాయతీరాజ్ డీఈ శేషయ్య అన్నారు. పీఆర్ ఏఈ జాకీర్ హుసేన్, సర్పంచులు నక్కి లెనిన్‌బాబు, షహనాబీ, నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించి, సర్వే చేట్టారు. బొందిమడుగుల, బోయబొంతిరాళ్ల గ్రామాల మధ్యన రూ.1.32 కోట్లతో తారు రోడ్డు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు.

స్వర్ణామృత ఔషధం పంపిణీ 5న

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ఈ నెల 5వ తేదీన ఆవోపా ఆధ్వర్యంలో స్వర్ణామృత ఔషధం పంపిణీ చేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్‌గుప్తా శుక్రవారం తెలిపారు. అభయాంజనేయస్వామి ఆలయంలో ఉదయం ఏడు గంటలకు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు.

రసాయన ఎరువుల వాడకంతో ముప్పు

చిప్పగిరి, న్యూస్‌టుడే: రసాయన ఎరువుల వాడకం వల్ల ముప్పు పొంచి ఉందని, వాటిని తగ్గించాలని కర్నూలు డీఆర్‌సీలో పనిచేస్తున్న ఏడీఏ వేదవతి కోరారు. మండలంలోని నగరడోణ, రామదుర్గం, బెల్డోణలోని రైతు సేవా కేంద్రాల్లో శుక్రవారం శిక్షణ నిర్వహించారు. సేంద్రియ ఎరువులతో భూసారం పెరిగి మంచి పంట దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీరాం ప్రవీణ్, ఆర్‌బీకే సిబ్బంది సాయికృష్ణ, ప్రవీణ్, శ్రీనివాసులు, తెదేపా నాయకుడు గోవిందు పాల్గొన్నారు.

భక్తి మార్గం అనుసరించాలి

మద్దికెర, న్యూస్‌టుడే: భక్తి మార్గాన్ని అనుసరిస్తేనే.. ఉత్తమ ఫలితాలు గోచరిస్తాయని సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్వాహకులు విజయ్‌ప్రసాద్, అర్చకులు పేర్కొన్నారు. గత మాసం సుబ్రహ్మణ్యస్వామి వారి షష్ఠి ఉత్సవాలు విజయవంతం చేసేందుకు కృషి చేసిన వాలంటీర్లను వారు శుక్రవారం స్వామి వారి శేష వస్త్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు.

ఎస్సైలపై చర్యలు తీసుకోవాలని నిరసన

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కోర్టు నియమాలు పాటించకుండా వ్యవహరించిన చిప్పగిరి, పత్తికొండ ఎస్సైలపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యూజీ.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పది రోజుల కిందట పత్తికొండ కోర్టు హాలు నుంచి ఓ నిందితుడిని లాక్కెళ్లిన పోలీసు అధికారుల చర్యను నిరసిస్తూ పత్తికొండలో శుక్రవారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఓ న్యాయవాది అంబేడ్కర్ వేషధారణలో కనిపించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పత్తికొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మధుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీలో అంబేడ్కర్ వేషధారణలో ఓ న్యాయవాది

ప్రారంభం కాకముందే.. పగుళ్లు

గ్రామసభలు, పంచాయతీ సమావేశాలు జరగాలన్నా.. పంచాయతీ కార్యాలయాలు కీలకం. అలాంటి పంచాయతీ కార్యాలయం ప్రారంభానికి నోచుకోకముందే శిథిలావస్థకు చేరింది. హాలహర్వి మండలం టి.సాకిబండ గ్రామంలో పంచాయతీ కార్యాలయం గత తెదేపా ప్రభుత్వ హయంలో నిర్మాణం చేపట్టినా.. ప్రారంభించలేదు. ఫలితంగా భవనం అక్కడక్కడ చీలికలు వచ్చాయి. గ్రామంలో సమావేశాలు, సభల నిర్వహణకు గ్రామ చావిడే దిక్కైంది. దీన్ని అందుబాటులో తేవాలంటే కొంత నిధులు కేటాయించి మరమ్మతులు చేయిస్తే పంచాయతీ కార్యాలయం అందుబాటులో వచ్చే అవకాశం ఉందని, అధికారులు దృష్టిసారించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

నిధుల వ్యయం.. నిర్మాణం నిరుపయోగం

పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిరుపయోగంగా ఉన్న ఈ షెడ్డు (శీతలీకరణ కేంద్రం) పదేళ్ల కిందట రూ.10లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు. అరటి, నారింజ, టమాటా, ఇతర పండ్లు నిల్వ చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో జనరేటర్, ఏసీ సౌకర్యం అన్నీ ఉన్నాయి. అరటి ఇతర పండ్లు నిల్వ చేసేందుకు వ్యాపారులు ఎవరూ ముందుకు రావడం లేదు. పెద్దఎత్తున వచ్చే టమాటా సరకును నిల్వ చేసేందుకు స్థలం సరిపోవటంలేదు. దీంతో పదేళ్లుగా ఈ షెడ్డు నిరుపయోగంగా మారింది. ఇలానే ఉంచితే ఏసీ, ఇతర యంత్రాలు పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. – న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

పద్మశాలీ నగర్ దారిది!

ఆదోని పట్టణ శివారులోని పద్మశాలినగరలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. కాలనీలో 50 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారు. గత ఎనిమిదేళ్లుగా ఎలాంటి వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు, మురుగు కాల్వలు నిర్మించి, వీధిదీపాలు లేక అవస్థలు తప్పడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతులు సమర్పించినా.. పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. – న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

ఇక్కడ ముక్కు మూసుకోవాల్సిందే

ఆలూరు చెరువు కట్ట నుంచి కొట్టాలగేరి, సంతమార్కెట్‌కు వెళ్లేదారిలోని సీసీ రహదారిపై చెత్తాచెదారం కుప్పగా వేశారు. కర్నూలు- బళ్లారి ప్రధాన రహదారిలో పాదచారులు, దుకాణదారులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండ్ ఆవరణలో ఊడ్చిన చెత్త, ఇతరత్ర కుళ్లిన పండ్లు, కూరగాయలు అన్ని అక్కడే కుప్పగా వేశారు. దీంతో పశువులు అక్కడే ఉంటున్నాయి. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అటువైపుగా వెళ్లేవారు ముక్కుమూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది. పంచాయతీ అధికారులు గుర్తించి చెత్తను తరలించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆలూరు గ్రామీణం

విజ్ఞాన పోటీలు.. భవితకు వెలుగులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే పోటీల్లో పాల్గొనటం వల్ల మేధస్సు పెరుగుతుందని పత్తికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాలతి అన్నారు. ఈనాడు- ఈటీవీ ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పవన్‌కుమార్, రసూల్, లక్ష్మీనరసింహను ఆమె అభినందించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ కె.నారాయణ, ఉపాధ్యాయ బృందం సారాబీ, చంద్రశేఖర్, పెద్దయ్య, షేక్‌షావలి, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని మాలతి తదితరులు

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

క్రీడాకారుడు చరణ్‌దేవ్‌తో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి చరణ్‌దేవ్ శుక్రవారం చండీఘడ్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు బయల్దేరారు. అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపాడు. ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరుపున చరణ్‌దేవ్ ఆడుతున్నట్లు ప్రధానోపాధ్యాయుడు కె.రవి తెలిపారు. విద్యార్థిని, వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరచంద్రయాదవ్, గిడ్డారెడ్డి, నిర్మల, మహేశ్వరి, శ్రీనివాసులు, శ్రీరాములు, చక్రపాణి, బ్రహ్మానందరెడ్డి, మధుసుదన్, గోవిందు పాల్గొన్నారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దహరివాణం జడ్పీ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి మల్లికార్జున జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 కబడ్డీలో ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రామన్న తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున మల్లికార్జున ప్రాతినిధ్యం వహించనున్నాడు.

విద్యార్థి మల్లికార్జునతో ఉపాధ్యాయులు

ఉన్నత స్థానాలకు ఎదగాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సూచించారు. పత్తికొండ పట్టణంలోని సాంఘిక సంక్షేమ సమీకృత వసతి గృహంలో రూ.1.04 కోట్లతో నిర్మించిన అదనపు గదులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రేరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంక్షేమ వసతి గృహ అధికారి రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి రాధిక, ఆర్డీవో భరత్‌నాయక్, సంక్షేమశాఖ అధికారులు లీలావతి, బాబు, వెంకట్రాముడు, మద్దిలేటి ఇతర అధికారులు నాగిరెడ్డి, నాగముని, వసతి సంక్షేమ అధికారులు నాగరాజు, భవాని, పావని, పద్మావతి, సుంకన్న, వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు సాంబశివారెడ్డి, గోవర్ధన్‌నాయుడు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమీకృత వసతిగృహంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఈ

మార్కెట్ యార్డులో కుర్చీ వివాదం

ఆదోని మార్కెట, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కుర్చీ వివాదం తలెత్తింది. ఛైర్‌పర్సన్ శారద అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం పాలకవర్గ సమావేశం జరిగింది. ఛైర్‌పర్సన్ పక్కనే గౌరవ ప్రదంగా వైస్ ఛైర్మన్‌కు కుర్చీ వేయాలని విజయకృష్ణ కోరారు. నిబంధనల మేరకు అలా కుదరవని ఛైర్‌పర్సన్ తెలపడంతో.. ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వైస్ ఛైర్మన్ విజయకృష్ణతో పాటు సభ్యులు నేలపై బైఠాయించి నిరసన తెలిపారు. చివరరికి సభ్యులు సముదాయించడంతో లేచి కుర్చీలో కూర్చొన్నారు. సమావేశంలో పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ లోకేశ్వరి, యార్డు కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

నేలపై బైఠాయించి నిరసన తెలుపుతున్న మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ విజయకుమార్, డైరెక్టర్లు

భావితరాలకు ఆధ్యాత్మికతను పంచాలి

మద్దికెర, న్యూస్‌టుడే: మన పూర్వీకులు అందించిన జ్ఞానాన్ని రాబోయే తరాలకు అందించాలని, అప్పుడే సమాజం భక్తిమార్గం వైపు పయనిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. మద్దికెరలో మూడు రోజులుగా జరుగుతున్న హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం స్థానిక నగరేశ్వరాలయంలో వేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్లకు విశేష పూజలతో పాటు, గోవుపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

గోపూజలో పాల్గొన్న తితిదే డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, ఆర్యవైశ్యులు

మండల కేంద్రం చేయాలి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామాన్ని మండలం చేసే వరకు పోరాటం ఆగదని మండల సాధన కమిటీ నాయకులు ఆదినారాయణ, రాఘవేంద్ర ఆచార్ అన్నారు. ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో శుక్రవారం మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. దీక్షలో బీరప్ప, కారుమంచప్ప, గర్జప్ప కూర్చున్నారు. కార్యక్రమంలో శేషిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దహరివాణంలో గ్రామస్థుల దీక్ష

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో మృతిచెందిన ఆదోని మండలం కపటి గ్రామానికి చెందిన వీరేశ్ నాయక్, ఈరన్న నాయక్ కుటుంబాలను వైకాపా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రహదారి ప్రమాదంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

కార్మిక ప్రయోజనాలే లక్ష్యంగా పోరాటం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పలు ఉద్యమాలు చేపట్టిన ఏబీ బర్ధన్ అందరికీ ఆదర్శంగా నిలిచారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.రామచంద్రయ్య అన్నారు. పత్తికొండ చదువుల రామయ్య భవన్‌లో శుక్రవారం సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి ఏబీ బర్ధన్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు యు.కారుమంచి, కారన్న, రాజాసాహెబ్, గురుదాసు, రంగన్న, రాజప్ప, హనుమంతు, నాగరాజు, రఫి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి ప్రవర్తనపై ఆరా

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం ఓ పురపాలక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడిపై శుక్రవారం ఆదోని డివిజన్ ఉప విద్యాధికారి రాజేంద్రప్రసాద్ విచారణ చేపట్టారు. గత నెల ఓ విద్యార్థిని పట్ల ఉపాధ్యాయుడు అనుచితంగా ప్రవర్తించాడని, దీనిపై బాలిక తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఫిర్యాదు చేశారన్న ఫిర్యాదులు రావడంతో ఉప విద్యాధికారి పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు, విద్యార్థిని, తల్లిదండ్రులను విచారించారు. వారందరితో లిఖిత పూర్వకంగా వివరణ తీసుకున్నానని.. ఈ నివేదికలను జిల్లా విద్యాధికారికి పంపుతానని ఉప విద్యాధికారి తెలిపారు.

పీజీఆర్ఎస్ ఫిర్యాదుపై విచారణ

వెల్దుర్తి, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు ఉచితంగా అందించకపోవడంపై వెల్దుర్తి గ్రామానికి చెందిన విష్ణువర్ధిని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తిరుమల శుక్రవారం గ్రామంలో విచారణ చేపట్టారు. కుట్టు శిక్షణ పొందిన మహిళలతో ఆమె మాట్లాడారు. గ్రామంలో 150 మంది కుట్టుమిషన్ల శిక్షణ తీసుకున్నారని ఫిర్యాదుదారు తెలిపారు. ఆరు నెలలు గడిచినా మిషన్లు అందించలేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని బడ్జెట్ కేటాయింపు అనంతరం మిషన్లు అందుతాయని అధికారి పేర్కొన్నారు.

చుక్క నీరందించకుండానే.. శిథిలం

మద్దికెర, న్యూస్‌టుడే: కాలనీ ప్రజలకు దాహం తీర్చాలని నిర్మించిన తాగునీటి పథకాలు పనికిరాకుండా పోయాయి. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన నీటి పథకాలు నిరుపయోగంగా మారాయి. ఎలాంటి సేవలు అందించకుండానే శిథిలమయ్యాయి. గుత్తేదారులు, సంబంధిత అధికారులు వాటి గురించి పట్టించుకోవడం లేదు.

మద్దికెరలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో 220 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. ఇక్కడ 204 మంది పక్కా గృహాలు మంజూరు చేశారు. ఇప్పటికే కొందరు ఇళ్లు నిర్మించుకున్నారు. కొన్ని కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నాయి. ఇళ్ల నిర్మాణ సమయంలో లబ్ధిదారులకు నీటి అవసరాలు తీర్చేందుకు, ఉన్న వారికి తాగునీరు అందేలా రూ.15.50 లక్షలతో నీటి పథకం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కాలనీలో ఆరు చోట్ల మినీ ట్యాంకులు పెట్టారు. వీటి నుంచి వారికి నీరందక పోగా.. పూర్తిగా శిథిలమయ్యాయి. లబ్ధిదారులు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చుకొని నిర్మించుకున్నారు. మూడు ట్యాంకులు పూర్తిగా ముళ్లపొదల్లో మూసుకు పోగా, మరో మూడింటికి పగుళ్లిచ్చాయి. వాటిని మరమ్మతు చేసి నీరందించేలా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం - మయాంక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మద్దికెర

కాలనీలో ఉన్న మినీ ట్యాంకులు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. నిరుపయోగంగా మారిన వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు అవసరమైన మరమ్మతులు చేసేలా చూస్తాం. స్థానికులకు నీటి ఎద్దడి లేకుండా చేస్తాం.

జిల్లా సాధనకు ఐక్యతగా పోరాటం

ఆదోని ఎస్కేడీ కాలనీ, ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం ప్రతిఒక్కరు మద్దతు తెలపాలని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, దస్తగిరినాయుడు, కోదండ, కుంకునూరు వీరేశ్, టి.వీరేశ్ తదితరులు పిలుపునిచ్చారు. ఆదోని పట్టణంలో ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 48వ రోజుకు చేరాయి. ఆదోని పట్టణానికి చెందిన సౌత్‌జోన్ భాజపా నాయకులు దీక్షలో కూర్చొని మద్దతు తెలిపారు. దీక్షలో భాజపా సౌత్‌జోన్ అధ్యక్షుడు మాబాషా, నాయకులు రఘు, పగడాల కిరణ్, మాధవస్వామి, వడ్డే శేఖర్, రామకృష్ణ, నబీరసూల్, అజయ్ కుమార్, బసిరెడ్డి, గిరి, పరుశురాం, సాగర్, సన్నప్ప కూర్చొన్నారు.

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా కోసం చేపట్టిన దీక్షలు ఆలూరులో కొనసాగుతున్నాయి. మొలవల్లి గ్రామానికి చెందిన రైతులు ఐకాంత్, శ్రీరాములు, తిక్కన్న, గురుస్వామి, తోక రామాంజనేయులు, జలంధర్, రవిశర్మ, గిడ్డయ్య, రవికుమార్, బ్రహ్మయ్య దీక్షలో కూర్చున్నారు. వీరికి మహారాష్ట్రకు చెందిన రమాదేవి, యోగేష్, జేఏసీ నాయకులు భూపేష్, కత్తి రామాంజనేయులు, ఎల్లప్ప, పూల రామాంజనేయులు, చంద్రకాంత్ రెడ్డి మద్దతు తెలిపారు.

ఆలూరులో దీక్షలో కూర్చున్న మొలగవల్లి గ్రామస్థులు

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

రహదారులను పట్టించుకోని వైకాపా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఐదేళ్ల వైకాపా పాలనలో రహదారులకు పడిన గుంతలను పూడ్చలేదని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆరోపించారు. రూ.5 కోట్లతో చేపడుతున్న ఎమ్మిగనూరు-మాలపల్లి రహదారి పనులకు శుక్రవారం భూమి పూజ చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనలో ఒక్క రహదారి నిర్మించలేదని అన్నారు. మోకాలు లోతు గుంతల పడి అధ్వానంగా ఉండడంతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. కోసిగి రహదారిని ముప్పై ఏళ్ల క్రితం బీవీ మోహన్‌రెడ్డి రహదారి అభివృద్ధి చేశారు తప్ప వైకాపా పాలనలో విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం రావడంతో కోసిగి రోడ్డుకు మహర్దశ వచ్చిందన్నారు. రహదారిలో దాదాపు 60 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ గంగిరెడ్డి, ఆర్అండ్‌బీ డీఈ నాగరాజు, మున్సిపల్ డీఈలు నీరజా, రాజునాయక్, ఏఈ నరేష్, తెదేపా పట్టణ అధ్యక్షులు మహేష్, కుర్నీ కార్పొరేషన్ ఛైర్మన్ మిన్నప్ప, నాయకులు దేవేంద్ర పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన తిక్కారెడ్డి

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: నందమూరి బాలకృష్ణ అభిమానుల సంఘం క్యాలెండర్లను శుక్రవారం తెదేపా జిల్లా మాజీ అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆవిష్కరించారు. ఎన్‌బీకే ఫ్యాన్స్ అధ్యక్షుడు రహిమాన్ ఆధ్వర్యంలో క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పన్నాగస్వామి, చెన్నబస్సప్ప, దివాకర్‌రెడ్డి, కొట్రేష్‌గౌడు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

నందవరం, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని ముగతి గ్రామంలో రహదారిపై మురుగు ప్రవహిస్తోంది. అధికారులు స్పందించి మురుగును శుభ్రం చేయాలి. -భీమేష్

✔: విషయం సంబంధిత అధికారులకు తెలియజేసి, సమస్యను పరిష్కరించేలా చూస్తాం.
-విరుపాక్షిరెడ్డి, సర్పంచి, ముగతి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని హెచ్.మురవణి గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. -సోమప్ప

✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం.
-ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: ?: కంబదహాల్ గ్రామంలో బస్టాండు సమీప వీధిలో సీసీ రహదారి, కాలువలు నిర్మించాలి. -మేరీ కంబదహాల్ గ్రామం.

✔: గ్రామంలో సీసీ రహదారి, కాలువల నిర్మాణాలు సర్పంచి ఈరమ్మ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాం. -మహేశ్వరీ, డిప్యూటీ ఎంపీడీవో

?: సి.బెళగల్‌లో గుంతలుపడిన రహదారికి సీసీ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతుండటంతో బస్సు రాక ఇబ్బందిగా ఉంది. -షాన్వాజ్, సి.బెళగల్ గ్రామం

✔: రోడ్డు క్యూరింగ్ పనులు పూర్తికాగానే బస్సు నడిపేలా చర్యలు తీసుకుంటాం. -రమణ, ఆర్అండ్‌బీ డీఈఈ

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బి.దస్తగిరి

సంగాల(సి.బెళగల్), గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు ఎమ్మెల్యే బి.దస్తగిరి పేర్కొన్నారు. మండలంలోని సంగాల గ్రామంలో శుక్రవారం సర్పంచి బి.హనుమంతు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. శనివారం కోడుమూరులో మంత్రి చేతుల మీదుగా ఉల్లి పంట సాగుతో నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. తెదేపా కన్వీనర్ బి.చంద్రశేఖర్, వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, ఎంపీడీవో రాణెమ్మ పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. తన నివాసంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు.

అభివృద్ధి పనులకు అడుగులు

● రూ.1.46 కోట్లతో టెండర్లు
● కొన్ని ప్రాంతాల్లో తీరనున్న ఇక్కట్లు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: గత ఐదేళ్ల వైకాపా పాలనలో సీసీ రోడ్లు, తాగునీటి పనులను నిర్వీర్యం చేసింది. శివారు ప్రాంతాల్లో రోడ్లు, తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి శుద్ధజలం కొనుగోలు చేసి గొంతులు తడుపుకోవాల్సిన పరిస్థితి. కొన్నిచోట్ల రోడ్లు లేకపోవడంతో గుంతలతో ఇబ్బందులుపడ్డారు. రూ.కోట్లల్లో పన్నులు చెల్లిస్తున్నా.. నీటి సమస్య పరిష్కరించలేదు. ప్రభుత్వం కొన్ని నెలలుగా 15వ ఆర్థిక సంఘం కింద వచ్చిన నిధులతో తాగునీటి పైపులైన్లు, రోడ్లు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేసింది. వీటికి సంబంధించిన టెండర్లు పిలిచింది. టెండర్లు గత నెలలో పూర్తికావడంతో తాగునీటి పైపులైన్లు వేసే ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధం చేశారు.

ఆర్థిక సంఘం నిధులతో

పట్టణంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగునీటి అవసరాల కోసం నిధులు విడుదల చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.1,46,33,351 విడుదల చేసి వీటితో 30 పనులకు డిసెంబర్ 2వ తేదీన టెండర్లు పిలిచింది. వీటన్నింటినీ డిసెంబర్‌లో పూర్తి చేశారు. వీటిలో చాలా మేరకు టెండర్లు వేసేందుకు గుత్తేదారులు పోటీపడ్డారు. ఒక టెండరుకు లెస్ రూపంలో దక్కించుకొని పనులు చేసేందుకు ముందుకొచ్చారు.

టెండర్ల పనులు ఇలా..

★ శివన్ననగర్ కాలనీలో రూ. 8.79లక్షలతో తాగునీటి పైపులైన్ పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. 100 ఎంఎం పైపులు అమర్చి.. 2 కిలోమీటర్ల మేరకు పైపులైన్ వేస్తారు. కాలనీలో దాదాపు వెయ్యి నివాసాలకు నీటి వసతి కల్పిస్తారు.

★ ముగతిపేట, ఎన్టీఆర్ కాలనీ పరిధిలో (3,4వార్డుల్లో) ఏళ్ల తరబడి నీటి సమస్య తలెత్తుతోంది. వీటి కోసం రూ.11.71లక్షలతో దాదాపు 2.6 కిలోమీటర్ల పైపులైన్ వేస్తారు.

★ 17వ వార్డులో శక్తినగర్ కాలనీలో దాదాపు రూ.9.01లక్షలతో 1.2కిలోమీటరు పైపులైన్ టెండర్ల దశ పూర్తి అయింది.

★ 23వ వార్డులో రాధాకృష్ణ కాలనీలో రూ. 11.61లక్షలతో 2.4కిలోమీటర్ల మేరకు పైపులైన్ వేసి నీటి సమస్య తీరుస్తారు. శివారు ప్రాంతంలో ఉన్న కాలనీలకు రూ.19.95లక్షలతో 3 కిలోమీటర్ల పైపులైన్ వేసేందుకు టెండర్లు పూర్తయ్యాయి.

ఎమ్మిగనూరు పట్టణంలో వృథాగా ఉన్న ట్యాంకు

★ తిరుమల్‌నగర్ కాలనీలో 2.7 కిలోమీటర్ల పరిధిలో రూ.16.72లక్షలతో పైపులైన్ పనులు చేపట్టనున్నారు.

★ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు 15వ వార్డులో రూ.14.13లక్షలతో సీసీ డ్రైయిన్, 23వ వార్డులో రూ.6.97లక్షలతో, పట్టణంలో మిగిలిన శివారు ప్రాంతాల్లో కాలనీలో పనులకు ఆమోదించారు. డ్రైనేజీలు, కల్వర్టుల కోసం దాదాపు 22 పనులకు టెండర్లు పూర్తి అయ్యాయి. వీటన్నింటిని త్వరలో పనులు మొదలుపెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

త్వరలో పనులు అప్పగింత – గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేశాం. త్వరలో గుత్తేదారులకు పనులు అప్పగించి వేగవంతంచేసి అభివృద్ధి చేస్తాం.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగ సమస్యను పూర్తిగా విస్మరించిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అబ్దుల్ ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. నాయకులు అభి, బన్నీ, ఉదయ్, సురేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

క్యాలెండర్‌ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సమాజ సేవ కోసం స్వామి వివేకానందుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బీవీ నివాసంలో శుక్రవారం స్వామి వివేకానంద క్యాలెండర్లను చేనేత సంఘం నాయకులు బుడిగే నాగరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కుర్నీ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ మిన్నప్ప, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షుడు నరసప్ప, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు ఈరుకుంటయ్య శెట్టి, నాగరాజు, భీమేష్, రాజు, నవీన్, రవికుమార్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలో బీవీ నివాసంలో శుక్రవారం టౌన్ బ్యాంకు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు, వ్యాపారులకు త్వరగా నిధులు పంపిణీ చేయాలన్నారు.

పోటీలతో ఉజ్వల భవిష్యత్తుకు పునాది

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థినులు భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించాలంటే ప్రతిభ పోటీలు కీలకమని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసులు అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పోటీలను నిర్వహించారు. అధ్యాపకులు శ్రీనివాసులు మాట్లాడుతూ బాలికలు చదువు, పోటీ పరీక్షల్లో రాణిస్తే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొందవచ్చని అన్నారు. హర్షియ, హన్సిక, శాలిని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో కుమార్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు రాస్తున్న విద్యార్థినులు

బహుమతులు అందజేస్తున్న అధ్యాపక బృందం

ప్రజా సమస్యలపై పోరాటం

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న పార్టీ సీపీఐ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.మాధవ స్వామి అన్నారు. శుక్రవారం కోడుమూరు మండలంలోని వర్కూర్ గ్రామంలో సీపీఐ శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి శేషు కుమార్, మండల కార్యదర్శి రాజు, సీపీఐ నాయకులు సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పంపిణీ చేయాలి

రైతుకు నూతన పాసు పుస్తకం అందజేస్తున్న ఆదోని సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మంజూరు చేసిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పకడ్బందీగా పంపిణీ చేయాలని ఆదోని సబ్‌కలెక్టర్ అజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో జరుగుతున్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియను సబ్‌కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రైతుకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. మొదటి విడత కింద మండలంలో పది గ్రామాల్లో 9429 మందికి పాసు పుస్తకాలు ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ తిరుపతయ్య, కైలాడి సింగిల్‌విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, గురునాథరెడ్డి, నజీర్‌సాహెబ్, రమణ, మౌలాలి, పెద్దయ్య, అయ్యన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు పోతున్నా.. పట్టించుకోక..

కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలోని ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలలో కుళాయిలు విరిగి తాగునీరు వృథాగా పోతోంది. మొత్తం 6 కుళాయిలు ఉండగా అందులో కొన్నింటికి బిరడాలు సరిగా లేకపోవడంతో నిత్యం నీరు వృథాగా పోతోంది. గత కొన్ని నెలలుగా ఇలాగే పోతున్నా.. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

పని చేయక.. ప్రజలకు ఇబ్బందులు

మండల కేంద్రంలోని రెండు గ్రామ సచివాలయాల్లో కంప్యూటర్లు గత వారం రోజుల నుంచి పని చేయడం లేదు. దీంతో వివిధ గ్రామాల నుంచి పనుల పై వచ్చే వారు వెనుదిరిగి వెళ్తున్నారు. కంప్యూటర్లు పని చేయకపోవడంతో పెద్దకడుబూరు, రంగాపురం, చిన్నతుంబళం, చిన్నకడుబూరు గ్రామాల ప్రజలు తిరుగుముఖం పట్టారు. ఒకటో సచివాలయంలో రెండు యూపీఎస్‌లు, రెండో సచివాలయంలో యూపీఎస్, ప్రింటర్ మరమ్మతులకు గురైనట్లు సచివాలయ సిబ్బంది తెలిపారు. అధికారులు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పెద్దకడుబూరు

జల్ జీవన్‌తో తీరిన కష్టాలు

మండలంలోని పిల్లిగుండ్ల గ్రామంలో గతంలో నీటి ట్యాంకు ద్వారా నీటి సరఫరా జరిగేది. గ్రామానికంతా ఒకటే నీటి ట్యాంకు ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక అలాంటి గ్రామానికి జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి సౌకర్యం కల్పించారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్దే తాగునీరు పట్టుకుంటున్నారు. తాగునీటి కష్టాలు తీరాయని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తాగునీటి కోసం పనులు వదులుకొని నీటి ట్యాంకు వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితులుండేవన్నారు.
–న్యూస్‌టుడే, గోనెగండ్ల

ఆగిన పనులు.. తప్పని ఇక్కట్లు

మండలంలోని బురాన్‌దొడ్డి ఉన్నత పాఠశాలలో గత వైకాపా ప్రభుత్వంలో నాడు-నేడు రెండో విడతలో భాగంగా నాలుగు అదనపు భవనాల నిర్మాణాలు చేపట్టి అసంపూర్తిగా వదిలేశారు. గత రెండేళ్ల నుంచి పనులు సాగడం లేదని గ్రామస్థులు అంటున్నారు. ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు చదువుకొంటున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అసంపూర్తిగా నిలిచిన అదనపు గదుల నిర్మాణాలు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బురాన్‌దొడ్డి (సి.బెళగల్)

200 గదులతో భక్తులకు వసతి సౌకర్యం

భవనాన్ని పరిశీలిస్తున్న పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయం గురురాఘవేంద్ర భక్తుల వసతి సౌకర్యం 200 గదులతో నిర్మిస్తున్న భవన సముదాయాన్ని పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు శుక్రవారం పరిశీలించారు. భవిష్యత్తులో భక్తులకు వసతి సౌకర్యాలను గణనీయంగా పెంచుతున్నట్లు వారు తెలిపారు. రాఘవేంద్ర స్వామి మఠంలో శుక్రవారం స్వర్ణపల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు.

సంక్షిప్త సమాచారం

నందవరం,న్యూస్‌టుడే: గురజాల శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం చోరీ జరిగినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. రూ.45వేల విలువ చేసే సౌండ్ సిస్టం ప్రధాన వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు తెలిపారు.

నందవరం, న్యూస్‌టుడే: భూమిపై ఉన్న సర్వ హక్కులు యజమానికే చెందుతుందని ఉప తహసీల్దార్ మహేశ్, ఆర్ఐ రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నందవరం మండలంలో పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: కౌతాళం, మంత్రాలయం మండలంలో రాజముద్రతో కూడిన పొలం పట్టాదారు పాసు పుస్తకాలను శుక్రవారం కౌతాళం తహసీల్దార్ రజనీ కాంత్ రెడ్డి, మంత్రాలయం తహసీల్దార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: చదువుల్లో మెరుగుదల కోసం 10వ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక, ప్రాథమిక పాఠశాల స్థాయిలో జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను చేపట్టిందని కోడుమూరు ఎంఈవో-1 జె.రామచంద్రుడు తెలిపారు. మండలంలోని గోరంట్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు.

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: డీఐజీ విక్రాంత్ పాటిల్‌ను శుక్రవారం మంత్రాలయం సీఐ రామాంజులు కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్‌లో శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఎంఈవో జ్యోతి చేతులమీదుగా నూతన సంవత్సరం కాలమానిని, దైనందిని ఆవిష్కరించారు. డీటీఎఫ్ మండల బాధ్యులు సోమశేఖర్, నాగేశ్వరరావు, హుసేన్, రాజేశ్వరీ, మాధవిలత, వెంకటలక్ష్మీ రామాంజినేయులు గోపీ, మద్దిలేటి, విష్ణుతదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.8,613 మధ్యస్థ ధర రూ.8,600 కనిష్ఠ ధర రూ.4,300లకు వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.6,112 మధ్యస్థ ధర రూ.6,074 కనిష్ఠ ధర రూ.5,870 పలికింది. కందులు క్వింటా గరిష్ఠ ధర రూ.6,660 మధ్యస్థ ధర రూ.6,444 కనిష్ఠ ధర రూ.5,762 కొన్నారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: నేడు కోడుమూరు పట్టణంలో నిర్వహించే ఉల్లి రైతులకు ఊరట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొంటున్నారు. శుక్రవారం జీవీఆర్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాట్లను జిల్లా అధికారులు, మండల అధికారులు పర్యవేక్షించారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ పరిధిలోని ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం, మంత్రాలయం మండలాల్లో యూరియా కొరత లేకుండా రైతుసేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాల్లో అందుబాటులో ఉంచామని ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మహ్మద్ ఖాద్రి శుక్రవారం తెలిపారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వర్కూరులో సీపీఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాముడు జెండాను ఆవిష్కరించారు.

విద్యార్థుల సంఖ్యలో ఎమ్మిగనూరు పాఠశాల ప్రథమం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థుల నమోదు, అత్యధిక సంఖ్య ఉన్న పాఠశాలగా ఎమ్మిగనూరు ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి తెలిపారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయులతో సమావేశమై అభినందించారు. పాఠశాలలో 3358 మంది బాలికలు ఉండగా 51 సెక్షన్లుగా విభజించామని అన్నారు. 106 మంది ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సుజాత, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమం

డైరీని ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తామని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ అన్నారు. పట్టణంలోని ఎస్ఎన్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ ఖాజాబాషా, ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీధర్‌రెడ్డి, మన్సూర్‌బాషా, హరిప్రియ, ఎస్తేరురాణి, బవసరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

నందవరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎస్టీయూ రాష్ట్ర నాయకులు బసవరాజు, ప్రసన్నరాజు పేర్కొన్నారు. శుక్రవారం నందవరంలో నూతన క్యాలెండర్, డైరీలను మండల విద్యాధికారులు గోవింద్, రఘునాథ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సభ్యులు లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, రాఘవేంద్ర, ధర్మన్న, మహబూబ్ బాషా, మధు తదితరులు పాల్గొన్నారు.

శివాని దేశానికి ఆదర్శం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: దివ్యాంగురాలైన అంతర్జాతీయ స్థాయిలో షాట్‌పుట్, జావెలిన్ త్రో పోటీల్లో రాణించి జాతీయ బాల పురస్కారానికి ఎంపికైన శివాని దేశానికి ఆదర్శమని ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్ అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో శుక్రవారం శివానిని సన్మానించారు. ఉప్పర ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో శివానికి రూ.20వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరేంద్ర, రాముడు, ఉరుకుంద ఈరన్న సత్రం అధ్యక్షులు ఏపీ వీరన్న, ఉపాధ్యాయ సంఘం నాయకులు రామన్న, సుధాకర్, రామచంద్ర, ఎల్లప్ప, మహేష్, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

శివానిని సన్మానిస్తున్న ఉప్పర సంఘం అధ్యక్షులు, ప్రజలు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: కౌతాళం మండలంలో శుక్రవారం సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం ఉరుకుంద ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ చెన్నబసప్ప, కొట్రేష్ గౌడు తదితరులు పంపిణీ చేశారు. మొత్తం రూ.4,52,769 విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడు, కురుగోడు, శేఖర్, రంగస్వామి,బాపురం వెంకటరెడ్డి, చూడి ఈరన్న, సిద్ధు, మంజునాథ్,, రాజాబాబు, రహిమాన్,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నబిరసూల్ డిమాండు చేశారు. ఏపీ రైతు కార్మిక సంఘం నాయకుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భాజపా ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరరెడ్డి, భాస్కర్‌యాదవ్, పంపన్నగౌడ్, విరూపాక్షినాయుడు, బీటీ వెంకటేశ్వర్లు, చిన్న అనుమంతు, మల్లికార్జునగౌడ్, ఖాజా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

నందవరం, న్యూస్‌టుడే: నందవరం గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో నందవరం జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో యంఏ-11, గట్స్ నో గ్లోరీ జట్లు తలపడ్డాయి. విజేతగా నిలిచిన నందవరం యంఏ జట్టుకు రూ.25వేలు, గట్స్ నో గ్లోరీ జట్లు రూ.15వేలు నగదు బహుమతి అందజేసినట్లు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి తెలిపారు. నాయకులు జడ్పీటీసీ సభ్యుడు నిఖిల్ చక్రవర్తి, చుక్క మల్లేష్, బుజ్జిబాబు, శాంతిరాజు, బసవగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యకరమైన జీవితం

స్ప్రే విధానాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారులు రఘు, నూకరాజులు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమని జిల్లా సంచార నోడల్ అధికారి రఘు, జిల్లా మలేరియా అధికారి నూకరాజు అన్నారు. కోడుమూరు పట్టణంలో శుక్రవారం సంచార చికిత్స కార్యక్రమాన్ని వారు పరిశీలించారు ఇటీవల 4వ గ్రామ సచివాలయం పరిధిలో డెంగీ నిర్ధారణ అయిన పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీమంత్ మాదన్న, ఆరోగ్య విస్తరణాధికారి కృష్ణమోహన్, ఆరోగ్య పర్యవేక్షకులు కమల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

కథల పోటీల్లో పోలకల్ విద్యార్థిని ప్రతిభ

బహుమతులతో సి.శ్రావణి

పోలకల్ (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని పోలకల్ ఉన్నత పాఠశాల 7వ తరగతి చదువుతున్న చాపలకూర శ్రావణి కథల పోటీల్లో బహుమతి సాధించింది. తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో శ్రావణి కథకు బహుమతి లభించింది. రూ.500 నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందుకున్న శ్రావణిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.రమ అభినందనలు తెలిపారు. కథలు రాయడం నేర్పించిన తెలుగు ఉపాధ్యాయుడు పుల్లారామాంజినేయులు ,ఆర్.మాణిక్యమ్మ ,వెంకటరమణగౌడ్ , హరికృష్ణలను అభినందించారు.

పాసు పుస్తకాలకు రాజముద్ర

■ ఎట్టకేలకు పంపిణీ ప్రారంభం

గూడూరు గ్రామీణం, సి.బెళగల్, న్యూస్‌టుడే: రెవెన్యూ దస్త్రాల్లో నమోదైన పంట భూముల వివరాలతో రైతులకు అందించే పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ ఎట్టకేలకు ప్రారంభించారు. కొత్త పాసు పుస్తకాలు కార్యాలయానికి వచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పంపిణీకి నోచుకోలేదు. దీంతో రైతులు బ్యాంకుల నుంచి పెట్టుబడి రుణాలు, రాయితీ ఎరువులు, విత్తనాలు, బంగారంపై రుణాలు పొందేందుకు పట్టాదారు పాసు పుస్తకాలు లేక ఇబ్బంది పడ్డారు. నెలల తరబడి ఎదురుచూపుల తర్వాత పాసు పుస్తకాల పంపిణీ కొన్ని చోట్ల ప్రారంభించారు.

☛ గత ప్రభుత్వం భూసమస్యలు పరిష్కరిస్తామని, భూములకు సంబంధించిన సమస్యలు లేకుండా చేస్తామంటూ రీసర్వే ప్రారంభించింది. రీసర్వే పూర్తయిన చోట్ల భూములకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలపై రాజముద్రకు బదులు మాజీ ముఖ్యమంత్రి చిత్రం ముద్రించడంపై రైతులు అభ్యంతరం తెలిపారు.

రైతుల వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

☛ గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో అడంగల్‌లో, భూముల కొలతల్లో తేడాలు రావటం వంటి ఇబ్బందులు రైతులు ఎదుర్కొంటున్నారు.

☛ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చింది. అనంతరం అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం రీసర్వే జరిగిన గ్రామాల్లో వెబ్‌ల్యాండ్ ఆధారంగా కొత్త పాసు పుస్తకాలు అందజేసేందుకు పచ్చజెండా ఊపింది.

☛ తహసీల్దారు కార్యాలయాలకు కొన్ని నెలల కిందటే పాసు పుస్తకాలు చేరాయి. తొలుత గత ఏడాది ఆగస్టు 15న పంపిణీ చేస్తామన్నారు. తరువాత అక్టోబరు 2కి మారింది. అయితే ఇప్పటికీ పంపిణీ చేయకపోవటంతో రైతులు పాసు పుస్తకాలు ఎప్పుడు పంపిణీ చేస్తారోనని ఎదురు చూస్తున్నారు.

☛ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 2026 జనవరి 2 నుంచి 9 వరకు గ్రామసభలు ఏర్పాటు చేసి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

☛ మొదటి విడతలో భాగంగా గూడూరు మండలంలో 11 గ్రామాలకు గాను 2 గ్రామాలకు సంబంధించిన పుస్తకాల పంపిణీ శుక్రవారం ప్రారంభించారు. సి.బెళగల్ మండలంలోని 21 గ్రామాలకు గాను 5 గ్రామాలకు చెందిన 6991 మంది రైతులకు పంపిణీ చేపట్టారు. మిగిలిన గ్రామాలకు పాసు పుస్తకాలు రావాల్సి ఉందని అధికారులు తెలిపారు.

కష్టంలో ఆదుకున్న పింఛను

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న సచివాలయ ఉద్యోగి అనిల్‌కుమార్

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్ల గ్రామానికి చెందిన చిప్పె రుద్రమ్మకు వృద్ధాప్య పింఛనే ఆధారం. ఆమెకు ముగ్గురు కుమారులు కుమార్తె సంతానం. ఇద్దరు కుమారులు, కుమార్తె బెంగళూరులో స్థిరపడ్డారు. రుద్రమ్మ మూడు నెలల క్రితం బెంగళూరుకు వెళ్లింది. ప్రమాదవశాత్తు జారిపడి కాలు విరగడంతో అక్కడే వైద్యశాలలో చికిత్స పొందుతోంది. ఈనెల తీసుకోకపోతే పింఛన్ కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. వృద్ధురాలి ఆవేదన విన్న సచివాలయ ఉద్యోగులు స్పందించారు. మూడో సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ అనిల్‌కుమార్ బెంగళూరుకు వెళ్లి పింఛన్ అందజేశారు. ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయిన తనకు సకాలంలో పింఛన్ ఇచ్చి ఆసరా కల్పించి ఆదుకున్నందుకు వృద్ధురాలు కృతజ్ఞతలు చెప్పారు.

(c) eenadu

రాష్ట్రస్థాయి సైకిల్ పోలో పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులు

రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: శుక్ర, శనివారాల్లో మైదుకూరులో జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సైకిల్ పోలో పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించాలని న్యాయవాది శ్రీధర్‌రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులకు ఆయన శుక్రవారం క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సైకిల్ పోలో అసోసియేషన్ కార్యదర్శి నాగ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

అర్జీల స్వీకరణ

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మాధవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గంలోని ప్రజలు పలు సమస్యల పరిష్కారం కోసం ఆమెకు వినతులు ఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణ: 85010 05408, ఓర్వకల్లు: 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ?: చాణిక్యపురి కాలనీ, ఎ.క్యాంపు ప్రాంతాల్లో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. వెంటనే కాలువలను శుభ్రం చేయించాలి. – సందీప్, స్థానికుడు

?: స్టాంటన్‌పురంలో దోమల బెడద ఎక్కువైంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. – విజయ్, స్టాంటన్‌పురం

✔: ఆయా ప్రాంతాలను పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. దోమల నివారణకు బ్లీచింగ్ చల్లిస్తాం. – నగరపాలక అధికారులు

ప్రతిభ చాటి.. బహుమతి సాధించి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీల్లో మేధాశక్తి పెరుగుతుందని కేశవరెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.జయశ్రీ పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా వీకర్ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో బి.దీక్ష (తొమ్మిదో తరగతి), ఎస్.నూర (తొమ్మిదో తరగతి), ఎస్.ఐమాన్ బతుల్ (తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ఆమె బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో పాఠశాల నిర్వాహకులు

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ఓరియన్ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. జాయ్ చరణ్ (ఏడో తరగతి), షబ్బీర్ వలి (ఎనిమిదో తరగతి), కె.నిఖిల్ (తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్ వెంకటరమణ బహుమతులు అందించి అభినందించారు. ప్రతిభా పోటీల వల్ల భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

విజేతలతో పాఠశాల నిర్వాహకులు

నగర దారులు.. అడుగడుగునా గుంతలు

■ నాసిరకంగా పనులు ■ వాహనదారులకు తప్పని అవస్థలు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలో రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. ఎక్కడ చూసినా గుంతలు పడిన దారులే దర్శనమిస్తున్నాయి. వీధుల్లో సీసీ రోడ్లు అతుకుల బొంతల్లా మారాయి. వాటిని పూడ్చినా మళ్లీ గుంతలు పడుతూనే ఉన్నాయి. చేసిన పనులనే రెండు మూడు సార్లు చేయాల్సిన పరిస్థితి. నగరపాలక నిధులను ఖర్చు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోంది. రహదారికి ప్యాచ్ వర్క్ చేసిన కొన్ని నెలల్లోనే గుంతలు పడుతుండటం గమనార్హం. ఫలితంగా ప్రజా ధనం వృథా అవుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పురప్రజలు కోరుతున్నారు.

ఈ చిత్రం సీతారాంనగర్ సమీపంలోనిది. రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. రెండు మూడు సార్లు నగరపాలక నిధులతో రహదారికి ప్యాచీ పనులు చేశారు. నాసిరకంగా చేయడంతో మళ్లీ గుంతలు తేలాయి. దీంతో రాకపోకలు సాగించే వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే పనుల్లో నాణ్యత కొరవడిందని ప్రజలు విమర్శిస్తున్నారు. చెబుతున్నారు.

రూ.3 కోట్లు వెచ్చించినా..

నగరంలో 52 వార్డులు సుమారు 8 లక్షల జనాభా ఉంది. సీసీ రోడ్లు 500 కి.మీ.లకు పైగా, బీటీ రోడ్లు 20 కి.మీ. మేర నగరంలో ఉన్నాయి. నిర్మాణంలో లోపాలతో గుంతలు తేలి వాహనదారులకు నరకం చూపెడుతున్నాయి. ప్యాచ్‌వర్కులు సైతం నాసిరకంగా చేస్తుండటంతో కొన్ని నెలల్లోనే పరిస్థితి మొదటికొస్తోంది. నిధులను భారీగా వెచ్చిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఫలితాలు కానరావడం లేదు. అధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు శాపమవుతోంది. రెండేళ్ల కాలంలో నగరపాలిక దాదాపు రూ.3 కోట్ల వరకు రహదారుల మరమ్మతుల కోసం వెచ్చించినట్లు సమాచారం. ఇన్ని నిధులను ఖర్చు చేస్తున్నా గుంతల దారులే దిక్కవుతున్నాయి.

- బిర్లాగేటు సమీపంలో రోడ్డుపై తారు పోయి గుంతలు పడ్డాయి. ఇక్కడ రెండు మూడు సార్లు ప్యాచ్ పనులు చేశారు.
- కృష్ణానగర్ ప్రధాన రహదారిలో నాలుగేళ్ల కింద మరమ్మతు పనులు చేశారు. నాసిరకంగా పనులు చేయడంలో కంకర తేలింది.
- ఇటీవల కాలంలో నగరంలో సీసీ రోడ్లకు ప్యాచ్ వర్కులు చేశారు. చాలా చోట్ల క్యూరింగ్ చేయకుండా వదిలేశారు. రహదారి మధ్యలో కొంతభాగం వరకే ప్యాచ్ పనులు చేసి మిగతా వాటిని వదిలేశారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీలో కీలకమైన యువజన కాంగ్రెస్ విభాగాన్ని బలోపేతం చేసే దిశగా అధిష్ఠానం ఆలోచిస్తోందని రాయలసీమ జిల్లాల జోనల్ రిటర్నింగ్ అధికారి కరూర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో యువజన కాంగ్రెస్ నాయకుల ఎన్నిక ఉంటుందన్నారు. ఈ నెల 26వ తేదీతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందన్నారు. యువజన విభాగంలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి నాగమధు యాదవ్, జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కరూర్ సతీష్ కుమార్

స్వచ్ఛత పట్టదు.. మురుగు తొలగదు

నగరంలోని కాలువలు చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయి. దీంతో మురుగు ముందుకు కదలడం లేదు. స్థానిక చిల్డ్రన్స్ పార్కు సమీపంలో మహవీర్ చౌక్ వద్ద నెలలు తరబడి కాలువలను శుభ్రం చేయడం లేదు. నగరపాలక యంత్రాంగం క్రమం తప్పకుండా కాలువలను శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

ప్రమాదం తొంగి చూస్తోంది

బళ్లారి చౌరస్తా నుంచి కల్లూరుకు వెళ్లే జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్డులో విద్యుత్ స్తంభం ఓ వైపు వాలిపోయింది. అది ఏ క్షణాన కూలుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. అటు నేషనల్ హైవే అధికారులు గానీ, ఇటు నగరపాలక యంత్రాంగం గానీ పట్టించుకోకుండా గాలికొదిలేశారు. ప్రమాదం జరగక ముందే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

అందరి సమ్మతితోనే నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలో అందరి సమ్మతితోనే నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్లు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ తెలిపారు. ఏపీజీడీఏ అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మాజి మాస్టారు, ఆ సంఘం నాయకులు డా.విజయానంద్‌బాబు, డా.విజయ్‌శంకర్, డా.రమణ ఆధ్వర్యంలో శుక్రవారం నాలెడ్జ్ సెంటర్ నిర్మాణంపై ప్రిన్సిపల్‌తో మాట్లాడారు. క్రీడామైదానంలో నాలెడ్జి సెంటర్ నిర్మాణం చేపడితే ఒప్పుకోమన్నారు. దీనిపై ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. గత నెల 26న మంత్రి సమావేశం నిర్వహించి నాలెడ్జ్‌సెంటర్‌కు అనుమతి ఇచ్చారన్నారు. ఇప్పుడు ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఇవ్వాలని సంఘం నాయకులకు స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ తెలిపారు. నగరపాలక కార్యాలయంలో శుక్రవారం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పరిధిలోని ఆయా కాలనీల నుంచి 34 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఆయా విభాగాధిపతులు సమన్వయం చేసుకొని తక్షణమే సమస్యలను పరిష్కారించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తెలుసుకుంటున్న కమిషనర్ పి.విశ్వనాథ

● **నగర స్వచ్ఛత అందరి బాధ్యత:** నగరాన్ని స్వచ్ఛతలో జాతీయస్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ ఆదేశించారు. కమిషనర్ బంగ్లాలో శుక్రవారం 'స్వచ్ఛ సర్వేక్షణ్' మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం, ప్రజా ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవడం వంటి చిన్న చర్యలే పెద్ద మార్పునకు దారితీస్తాయన్నారు. ప్రతి వార్డులో ప్రజలను చైతన్యపరిచేలా ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు విద్యాసాగర్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పాలకొలనులో తహసీల్దారు విద్యాసాగర్, హుసేనాపురంలో తితిదే పాలక మండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో పట్టాలు పంపిణీ చేశారు. తహసీల్దారు మాట్లాడుతూ.. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 1365 మంది రైతులకు పాసుపుస్తకాలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు సీఎన్ సుధాకరరెడ్డి, సర్పంచులు సుజాతమ్మ, గోవర్ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాలకొలనులో పట్టాలు పంపిణీ చేస్తున్న విద్యాసాగర్

దొంగ పట్టాలిచ్చి మోసం చేశారు

ఓర్వకల్లు: మండలంలోని కాల్వ గ్రామంలో వైకాపా హయాంలో దొంగ పట్టాలిచ్చి మోసం చేశారని తితిదే పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గ్రామాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో పట్టాలిచ్చి, స్థలాలు చూపలేదని బాధితులు మొరపెట్టుకున్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పోరాటాలతోనే పరిష్కరించుకోవాలని ఏపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.వి.కిరణ్ పిలుపునిచ్చారు. స్థానిక కర్నూలు డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఈఈ శేషాద్రితో కలిసి డైరీ ఆవిష్కరణకు సంబంధించిన గోడపత్రాలను ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7న కర్నూలులోని ఎంఆర్‌సీ వేడుకల భవనంలో డైరీ ఆవిష్కరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బెళగల్ ఉసేని, డైరీ కమిటీ ఛైర్మన్ వై.సుబ్బన్న, పెద్దయ్య, శ్రీనివాసులు, నాగేషులు తదితరులు పాల్గొన్నారు.

బయో రీసోర్స్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వ ప్రోత్సాహం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే విధంగా పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. సహజ వ్యవసాయ జాతీయ మిషన్ సహకారంతో కల్లూరు మండలం తడకనపల్లెలో ఏర్పాటు చేసిన బయో రీసోర్స్ కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. ఈ కేంద్రం ద్వారా రైతులు స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందడుగు పడుతోందన్నారు. కలెక్టర్ డా.ఎ.సిరి మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో బయో రీసోర్స్ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వీటి ద్వారా జీవామృతం, ఘన జీవామృతం వంటి సహజ ఎరువులను స్థానికంగా తయారు చేసి అందిస్తారని తెలిపారు. రైతులు రసాయన ఎరువులు, పురుగు మందులపై ఆధారపడకుండా ప్రకృతి సిద్ధమైన విధానాలను అవలంబించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో సందీప్‌కుమార్, కల్లూరు తహసీల్దారు ఆంజనేయులు, సర్పంచి సహెరాబీ తదితరులు పాల్గొన్నారు.

కార్డుదారులకు రూ.20కే గోధుమపిండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేషన్ కార్డుదారులకు కిలో గోధుమ పిండిని రూ.20కే అందిస్తున్నట్లు జేసీ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. వడ్డెగేరిలోని చౌకదుకాణంలో శుక్రవారం జేసీ చేతుల మీదుగా కార్డుదారులకు గోధుమ పిండిని పంపిణీ చేశారు. నగరంలోని అన్ని చౌకధరల దుకాణాల్లో గోధుమ పిండిని అందుబాటులో ఉంచామన్నారు. కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చౌకదుకాణంలో నిత్యావసర వస్తువులను జేసీ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్, అర్బన్ ఏఎస్‌వో వెంకట రాజు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్డుదారులకు గోధుమ పిండిని పంపిణీ చేస్తున్న జేసీ నూరుల్ ఖమర్

బాలచంద్రారెడ్డికి అదనపు బాధ్యతలు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: నీటిపారుదలశాఖ కర్నూలు సర్కిల్ ఎస్ఈ బి.బాలచంద్రారెడ్డికి నంద్యాల ఎస్ఆర్‌బీసీ-2 సర్కిల్ ఎస్ఈగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయన శనివారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టనున్నారు. గత నెల 31న ఎస్ఈ రెడ్డిశేఖర్‌రెడ్డి పదవి విరమణ పొందడంతో ఖాళీ ఏర్పడింది. కర్నూలు సర్కిల్ రెగ్యులర్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టు అదనపు బాధ్యతలు నిర్వహిస్తుండగా.. తాజాగా ఎస్ఆర్‌బీసీ ప్రాజెక్టుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో సుధాకర్ పేర్కొన్నారు. మండలంలోని నన్నూరు ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వంద రోజుల కార్యక్రమంపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి పాఠ్యాంశాల్లో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: వాహన చోదకులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన తప్పనిసరి అని ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ అన్నారు. బళ్లారి చౌరస్తా సమీపంలోని ఆర్టీసీ జోనల్ శిక్షణ కళాశాలలో శుక్రవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని డ్రైవర్ల సమక్షంలో ప్రారంభించారు.

డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ట్రాఫిక్, రవాణా, ఆర్టీసీ అధికారులు

కార్యక్రమానికి ప్రజా రవాణాధికారి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. భద్రతకు మారుపేరైన ఆర్టీసీ పేరు నిలబెట్టాలన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారులు రవీంద్రకుమార్, నాగరాజ నాయక్, సుధాకర్‌రెడ్డి, గణేష్‌బాబు, కర్నూలు-1, 2 డిపో మేనేజర్లు సుధారాణి, శర్మ పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డైరీ ఆవిష్కరణ

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: గ్రామీణ నీటిసరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) కర్నూలు సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం 2026 డైరీని ఎస్ఈ సీహెచ్ మనోహర్ ఆవిష్కరించారు. పల్లె ప్రజలకు శుద్ధజలం అందించేందుకు ప్రతి ఇంజినీరు బాధ్యతగా విధులు నిర్వహించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న జల్‌జీవన్ మిషన్ పనులను మార్చిలోగా పూర్తి చేసే విధంగా గుత్తేదారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు సిద్ధం చేసిన ప్రణాళికలు అమలు చేయాలన్నారు. ఎఈఈలు దివ్య, మౌనిక, వేదస్వరూప, సురేఖ, సనాచౌదరి, అనంత్‌నాగ్, నూర్ అహ్మద్, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: ఓర్వకల్లులోని ఎంఆర్సీ భవనం వద్ద శుక్రవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డితో పాటు ఎంఈవోలు ఓంకార్‌యాదవ్, రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల ఎదుగుదలకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరయ్య, శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న నాయకులు

మాజీ ఎంపీని కలిసిన క్రీడా సంఘాల నాయకులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్‌ను క్రీడా సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా క్రీడల అభివృద్ధికి క్రీడా సంఘాలు ఏకతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్రీడా సంఘాల నాయకులు రామాంజనేయులు, హర్షవర్ధన్, విజయ్‌కుమార్, జాఫర్, మున్నా, చిన్న సుంకన్న, గంగాధర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీజీ వెంకటేష్‌ను కలిసిన క్రీడా సంఘాల నాయకులు

అనస్థీషియా హెచ్‌వోడీగా డాక్టర్ సుధీర్‌కుమార్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: కర్నూలు వైద్య కళాశాలలో అనస్థీషియా హెచ్‌వోడీగా డాక్టర్ సుధీర్‌కుమార్‌ను నియమిస్తూ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుత హెచ్‌వోడీగా పనిచేస్తున్న డాక్టర్ విశాల స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

లలితాపీఠంలో తిరుప్పావడ సేవ

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కర్నూలులోని వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాస పూజలు కొనసాగుతున్నాయి. పాతబస్తీ లలితాపీఠంలో శుక్రవారం వివిధ రకాల పిండి వంటలతో వేంకటేశ్వర స్వామి రూపాన్ని తీర్చిదిద్దారు. అనంతరం తిరుప్పావడ సేవ నిర్వహించారు. గోదాదేవికి సారె సమర్పించారు. పీఠాధిపతి గురు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అలాగే పాతబస్తీ దండగేరి రామాలయంలో శుక్రవారం రాత్రి గోదాదేవికి గ్రామోత్సవం నిర్వహించారు. మహిళలు అమ్మవారిని స్తుతిస్తూ పాటలు ఆలపించారు.

రామాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

బ్యాటరీ దొంగల హల్‌చల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులోని సాయినాథ్‌నగర్‌లో బ్యాటరీ దొంగలు హల్‌చల్ చేశారు. పలువురి వాహనాల బ్యాటరీలను అపహరించుకుపోయారు. శుక్రవారం రఘు అనే వ్యక్తి ఆటో బ్యాటరీని అపహరిస్తుండగా అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో నమోదైంది. అది పరిశీలించిన బాధితుడు దొంగ చిత్రాన్ని సేకరించాడు. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు. గతంలో అదే కాలనీలో పలు వాహనాల బ్యాటరీలు చోరీకి గురైనట్లు తెలిసింది.

అనుమతులు పొందండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కుడా పరిధిలో నాన్ అప్రూవల్ కింద నిర్మాణాలు చేపట్టిన వారు, ప్లాట్లు కొన్న వారు వెంటనే కుడా కార్యాలయానికి వచ్చి నిర్ణీత రుసుము చెల్లించి అప్రూవల్ చేసుకోవాలని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తెదేపా జిల్లా పార్టీ కార్యాలయం నుంచి శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లాల పరిధిలో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో కొంత మంది రెసిడెన్షియల్ అనుమతులు పొంది కమర్షియల్, బహుళ అంతస్తులు నిర్మించుకొంటున్నారు. వారంతా కుడా ఎల్ఆర్ఎస్ చేసుకొని బీపీఎస్ కింద ప్రభుత్వానికి రుసుము చెల్లించి రెగ్యులరైజేషన్ చేసుకోవాన్నారు. కుడా అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను ప్రభుత్వం కూల్చివేస్తుందని హెచ్చరించారు.

డీఈవోను కలిసిన వ్యాయామ ఉపాధ్యాయులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏపీ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు జోసెఫ్‌లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి చందునాయక్, ఆర్గనైజింగ్ కోశాధికారి శ్రీనివాసులు, ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ, సభ్యులు బిర్లా శ్రీనివాసులు, శేఖర్, చెన్నయ్యల బృందం డీఈవో ఎల్.సుధాకర్‌ను కలిశారు. వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను డీఈవోకు వివరించారు.

పట్టు వదలకుండా పైపైకి..

☛ షూటింగ్‌బాల్ పోటీల్లో సత్తా చాటుతున్న క్రీడాకారులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: కర్నూలు డీఎస్ఏ స్టేడియం 43వ రాష్ట్రస్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల షూటింగ్ బాల్ పోటీలకు వేదికైంది. ఈ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తా చాటి.. జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించడం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. వారిపై న్యూస్‌టుడే అందిస్తున్న ప్రత్యేక కథనం

ట్రోఫీ కోసం కసరత్తు - బి.ప్రవీణ్

నగరంలోని మద్దూర్‌నగర్‌కు చెందిన బి.ప్రవీణ్ సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో మైక్రో బయాలజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు పుణ్యవతి, శ్రీనివాసులు. తండ్రి ప్రైవేట్ ఉద్యోగి. ప్రవీణ్ 2021 ఆగస్టులో చిలకలూరిపేటలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించారు. 2022 అక్టోబర్‌లో శ్రీకాకుళంలో జరిగిన సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున సత్తా చాటారు. 2023 జులైలో కావలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జట్టు మూడో స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2024 నవంబర్‌లో అనంతపురంలో జరిగిన సీనియర్ రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో జట్టును నాల్గో స్థానంలో నిలిపారు. 2022 డిసెంబర్‌లో జరిగిన జాతీయస్థాయి సబ్‌జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో రాష్ట్రాన్ని రెండో స్థానంలో నిలిపారు. జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యమంటున్నారు ప్రవీణ్.

ఝాన్సీ జోరు.. జట్టుకు హుషారు

ఆత్మకూరుకు చెందిన ఝాన్సీ కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు లక్ష్మీదేవి, దేవదానం. తండ్రి ఆర్టీసీ కండక్టర్. మిత్రుల సూచనతో షూటింగ్ బాల్ క్రీడను ఎంపిక చేసుకున్న ఝాన్సీ రోజు సాధన చేశారు. 2023లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జరిగిన సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు. 2024 నవంబర్‌లో చీరాలలో జరిగిన జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో మెరిట్ సర్టిఫికేట్ అందుకున్నారు. 2024 డిసెంబర్‌లో బాపట్లలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో(జూనియర్) ఉత్తమ క్రీడాకారిణిగా అవార్డు సొంతం చేసుకున్నారు. 2025 డిసెంబరు 20 నుంచి 23 వరకు కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రెండోస్థానం సాధించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడమే లక్ష్యమని తెలిపారు.

(c) eenadu

లక్కీ ఉత్సవాలు 20-26

ఈనాడు

లక్కీ ఉత్సవాలు 20-26

ఒంగోలు 3-1-2026 శనివారం సిటీ సంపుటి 24 సంచిక 184

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 18

www.eenadu.net

Ongole, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Mahaboobnagar, Chennai, Bengaluru

(c) eenadu

EENADU SPORTS LEAGUE 2025

పరుగుల వరద పారించి.. ఉర్రూతలూగించి!

ఈఎస్ఎల్ ముగింపు వేడుకలో మాట్లాడుతున్న ఏకేయూ ఉపకులపతి డీవీఆర్ మూర్తి, వేదికపై ఈనాడు ఒంగోలు యూనిట్ ఇన్‌ఛార్జి ఎ.ఎస్.చక్రవర్తి, వెంకటరమణ నర్సింగ్‌హోం వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం రాఘవులు, క్విస్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, ఐఐఐటీ కళాశాల డీన్ రూపస్‌కుమార్, పీడీసీసీ అసోసియేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు

న్యూస్‌టుడే, సంతనూతలపాడు

దేశంలో క్రికెట్‌కు ఉన్న ఆదరణ ఎక్కువని, ప్రభుత్వాలు సైతం క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి డి.వి.ఆర్.మూర్తి పేర్కొన్నారు. సంతనూతలపాడు సమీపంలోని ట్రిపుల్ ఐటీ కళాశాల మైదానంలో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రీడా పోటీలు శుక్రవారంతో విజయవంతంగా ముగిశాయి. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ. . తన చిన్నతనంలో వసతులు లేకున్నా క్రికెట్ ఆడేవాళ్లమని గుర్తు చేసుకున్నారు. నేడు అన్ని వసతులతోపాటు క్రీడాకారులకు ప్రోత్సాహం అందుతుందన్నారు. గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని సూచించారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం జి.రాఘవులు, క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ హనుమంతరావులు మాట్లాడుతూ.. 'ఈనాడు' క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. వెంకటరమణ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లోనున్న ప్రతిభను బయటకు తీసుకువచ్చేందుకు ఇలాంటి పోటీలు చేపట్టిన 'ఈనాడు'కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ అసోసియేషన్ కార్యదర్శి కె.నాగేశ్వరరావు, ట్రిపుల్ ఐటీ కళాశాల డీన్ ఎం.రూపస్‌కుమార్, చలపతి ఇంజినీరింగ్ కళాశాల డీన్ కె.కిరణ్‌కుమార్, ఈనాడు ఒంగోలు యూనిట్ ఇన్‌ఛార్జి ఎ.ఎస్.చక్రవర్తిలు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా టి.నాగేంద్రబాబు, కె.ప్రేమ్‌కుమార్, టి.వినోద్‌కుమార్‌లు వ్యవహరించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథుల చేతులమీదుగా నగదు ప్రోత్సాహంతోపాటు, మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

◗ శుక్రవారం ట్రిపుల్ ఐటీ క్రీడా మైదానంలో జరిగిన ఈఎస్ఎల్-2025 పోటీల్లో సీనియర్స్ విభాగంలో రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్(ట్రిపుల్ ఐటీ కళాశాల) జట్టు, జూనియర్స్ విభాగంలో పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల జట్టు విజేతలుగా నిలిచాయి.

Medical Partner
వెంకటరమణ నర్సింగ్ హోమ్ (ప్రై) లిమిటెడ్ CARING YOUR LIFE

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Beverage Partner
CMR SHOPPING MALL The joy of life

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Regional Sponsor
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor
QIS EDUCATIONAL INSTITUTIONS ONGOLE

Digital Partner ఈనాడు.నెట్
TV Partner ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

◗ ఈఎస్ఎల్ తుది పోరులో బ్యాటర్ల హవా
◗ విజేతలుగా నిలిచిన ట్రిపుల్ఐటీ, పేస్ పాలిటెక్నిక్ కళాశాల జట్లు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా (సీనియర్స్)

మల్లేష్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా (జూనియర్స్)

యశ్వంత్

30 పరుగులతో పేస్ గెలుపు

జూనియర్స్ విభాగంలో పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల జట్టు ప్రభుత్వ జూనియర్స్ కళాశాల(కొండపి)పై 30 పరుగుల తేడాతో గెలుపొందింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పేస్ జట్టు 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 89 పరుగులు చేసింది. యశ్వంత్ 9 బంతుల్లో 22, శశికుమార్ 19 బంతుల్లో 17, విద్యాన్ 15 బంతుల్లో 13, సురేంద్ర 5 బంతుల్లో 12 పరుగులు చేశారు. బౌలింగ్‌లో కొండపి జట్టు క్రీడాకారులు మనోహర్, దత్తు రెండేసి వికెట్లు తీసుకున్నారు. బ్యాటింగ్‌కు దిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాల(కొండపి) జట్టు 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 59 పరుగులు మాత్రమే చేసింది. బౌలింగ్‌లో మోహన్, బాషా, వెంకీలు తలో రెండేసి వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ మ్యాచ్‌గా యశ్వంత్ నిలిచాడు.

మల్లేష్.. కెప్టెన్ ఇన్నింగ్స్..

సీనియర్స్ విభాగంలో రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్(ట్రిపుల్ఐటీ) జట్టు పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టుపై 34 పరుగుల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ట్రిపుల్ ఐటీ కళాశాల జట్టు 10 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 111 పరుగులు చేసింది. కెప్టెన్ మల్లేష్ 32 బంతుల్లో 53 పరుగులతో హాఫ్ సెంచరీ చేయగా.. సుభాష్ 7 బంతుల్లో 15, జయచంద్ర 9 బంతుల్లో 15 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టు ముందు భారీ స్కోర్‌ను ఉంచారు. బౌలింగ్‌లో పేస్ క్రీడాకారుడు భరత్‌సాగర్ మూడు వికెట్లు తీశాడు. బ్యాటింగ్‌కు దిగిన పేస్ జట్టు 10 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 77 పరుగులు మాత్రమే చేసింది. సాయివర్ధన్ 20 బంతుల్లో 27, సయ్యద్ ఇబ్రహీం 13 బంతుల్లో 16, మోబిన్ 13 బంతుల్లో 15 పరుగులు చేశారు. 53 పరుగులు చేసిన ట్రిపుల్ ఐటీ క్రీడాకారుడు మల్లేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

నేటి ఈఎస్ఎల్ క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు (3-1-2026)

సీనియర్స్ A.C. Stadium (Ground-1)
స్వాతి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి, వెంకటాచలం Vs శ్రీ వివేకా డిగ్రీ కాలేజి, కందుకూరు 11.00 A.M.

జూనియర్స్ A.C. Stadium (Ground-2)
గాయత్రి జూనియర్ కాలేజి, కందుకూరు Vs వోవెల్ జూనియర్ కాలేజి, నెల్లూరు 2.00 P.M.

ట్రోఫీ, ప్రైజ్‌మనీని అతిథుల చేతులమీదుగా అందుకుంటున్న సీనియర్స్ విభాగంలో విజేత ఎస్ఎన్‌పాడు ఆర్జీయూకేటీ (ఐఐఐటీ కళాశాల) జట్టు

సీనియర్స్ విభాగంలో రన్నర్స్ వల్లూరు పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు

కప్పు, నగదు బహుమతిని అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో విన్నర్స్ వల్లూరు పేస్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు

జూనియర్స్ విభాగంలో రన్నర్స్ కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించండి

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం మార్కాపురం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవ కాల పట్టికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఈనెల 1 నుంచి 31 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో ఓబులేసు, జిల్లా రవాణా శాఖ అధికారి సుశీల, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

కాల పట్టికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజాబాబు

అస్వస్థతతో స్పృహ తప్పిన ఎంపీడీవో

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సి.ఎస్.పురం మండల ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో స్థానిక సచివాలయం తనిఖీ చేశారు. అక్కడి సిబ్బందితో మాట్లాడుతూ ఒక్కసారిగా అస్వస్థతకు గురై స్పృహ తప్పి పడిపోయారు. అక్కడే ఉన్న ఉప ఎంపీడీవో వి.బ్రహ్మానందరెడ్డి, సిబ్బంది వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ప్రభుత్వ వైద్యాధికారి ఎస్.మురళి ప్రాథమిక చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న ఎంపీడీవో ప్రతాప్‌రెడ్డి

పొగాకు తోటలో గంజాయి సాగు

పొగాకు తోటలో గంజాయి మొక్కలు

అర్థవీడు, న్యూస్‌టుడే: పొగాకు తోటలో గంజాయి సాగు చేస్తున్న సంఘటన మాగుటూరులో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బోగెం తిరుపాలుకు చెందిన పొగాకు తోటలో గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం అందడంతో... కంభం అబ్కారీ సీఐ కొండారెడ్డి సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఏడు గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. పొలం యజమాని తిరుపాలుతో పాటు ఆయన ఇద్దరు కుమారులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తప్పిపోయిన పిల్లల అప్పగింత

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి మండలం జాఫ్లాపురం గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారులు తప్పిపోవడంతో తల్లిదండ్రులు, పోలీసులు ఆందోళనకు గురయ్యారు. చివరకు వారు క్షేమంగా దొరకడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు.. జనవరి ఒకటిన జాఫ్లాపురం గ్రామానికి చెందిన కె.మధు తన తొమ్మిదేళ్ల కుమారుడైన జీవన్ పాల్‌ను ఇంట్లో మందలించాడు. జీవన్‌పాల్ తన స్నేహితులైన బి.నాగచైతన్య, ఆర్.హర్షవర్ధన్‌లను తీసుకుని ఇంట్లో నుంచి బయటకు వచ్చాడు. 'మా నాన్న అరిచాడు, నేను ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నాను, మీరూ నాతో రండి' అని చెప్పడంతో వారు సరేనన్నారు. ముగురూ చీకటిపడేసరికి పొదిలి కొండపై ఉన్న శ్రీలక్ష్మీ నృసింహ స్వామి గోశాలకు చేరుకున్నారు. అక్కడే నిద్రపోయారు. శుక్రవారం ఉదయం గోశాలలో అన్నం తిని సీతమ్మవారికుంట వద్ద ఆడుకోసాగారు. శుక్రవారం ఉదయం తమ పిల్లలు కనిపించడం లేదని తల్లిదండ్రులు పొదిలి పోలీసులను ఆశ్రయించారు. వెంటనే పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. పొదిలి ఏఎస్సై సత్యనారాయణ, సిబ్బందితో జాఫ్లాపురం, కంభాలపాడు పరిసర ప్రాంతాల్లో వెతికారు. చివరకు సీతమ్మవారికుంట వద్ద ముగ్గురు పిల్లలు ఉన్నారనే సమాచారంతో అక్కడకు వెళ్లి పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. తల్లిదండ్రులను పిలిపించి పిల్లలను వారికి అప్పగించారు. సకాలంలో స్పందించి కేసును కొలిక్కి తెచ్చిన పోలీసు సిబ్బందిని సీఐ రాజేష్‌కుమార్ అభినందించారు.

పిల్లలను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

బలిజపాలెంలో పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న తహసీల్దారు వాసుదేవరావు

అరివేములలో రైతుకు పాసుపుస్తకం పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

అన్నదాతల అభ్యున్నతే లక్ష్యం

సి.ఎస్.పురం: కూటమి ప్రభుత్వం రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తుందని తహసీల్దార్ కేవీ ప్రసాద్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు బి.వెంకటేశ్వర్లు, తెదేపా మండల అధ్యక్షుడు బి.రమేష్ తెలిపారు. అరివేములలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు వాటిని అందజేశారు. గ్రామంలో 325 మంది రైతులకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అన్ని రకాల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. జిల్లా షీప్ సొసైటీ ఛైర్మన్ టి.గోపి, ఏవో మధుబాబు, వీఆర్వో మాలకొండయ్య, సర్వేయర్ మానస, సొసైటీ ఛైర్మన్ వెంకటరెడ్డి, సి.ఎస్.పురం సర్పంచి పద్మావతి, నాయకులు మాలకొండయ్య, ఎం.శ్రీనివాసులు, పి.రవికుమార్, బి.వెంకటాద్రి పాల్గొన్నారు. ● **పామూరు:** మండలంలోని తొమ్మిది గ్రామాలకు సంబంధించి మొత్తం 3,263 పాసుపుస్తకాలు మంజూరయ్యాయి. బలిజపాలెం, దాదిరెడ్డిపల్లిలో తహసీల్దారు వాసుదేవరావు పంపిణీ చేశారు. ఏఎంసీ వైస్ ఛైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు, సుబ్బారావు పాల్గొన్నారు. ● **హనుమంతునిపాడు:** దాసర్లపల్లిలో 30 మంది రైతులకు తహసీల్దారు ఎస్కే నాగుల్‌మీరా పాస్ పుస్తకాలు అందజేశారు. మండలంలోని ఏడు గ్రామాల్లోని రైతులకు 1,874 పాసుపుస్తకాలు వచ్చినట్లు తెలిపారు. సర్పంచి రాజమ్మ, ఆర్ఐ కృష్ణచైతన్య, వీఆర్వోలు పాల్గొన్నారు. ఈకేవైసీ, ఆధార్ అనుసంధానం చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

పాశవికంగా వృద్ధుడి హత్య

● బేస్తవారపేట బీసీ కాలనీలో ఘోరం

మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ నాగరాజు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ఓ వృద్ధుడు దారుణ హత్యకు గురయ్యాడు. బేస్తవారపేట బీసీ కాలనీలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తర్లుపాడు మండలం తాడివారిపల్లెకు చెందిన జయంపు కృష్ణయ్య (68), మోక్షగుండానికి చెందిన కొమరోలు చిన్నరంగయ్య కలిసి... గత తొమ్మిది నెలలుగా బీసీ కాలనీలోని అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. పొట్టేళ్ల మాంసం విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం... ఇంట్లోని మంచంపై రక్తపుమడుగులో విగతజీవిగా ఉన్న కృష్ణయ్యను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై రవీంద్రారెడ్డి సిబ్బందితో సహా అక్కడకు చేరుకుని పరిశీలించారు. అనంతరం.. మార్కాపురం డీఎస్పీ నాగరాజు, కంభం సీఐ మల్లికార్జున సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. ఫోరెన్సిక్ సిబ్బంది ఆధారాలు సేకరించారు. కృష్ణయ్య రెండు చేతులు, దవడ భాగంలో కత్తితో నరికిన ఆనవాళ్లు ఉండడంతో హత్యగా నిర్ధారించారు. చిన్న రంగయ్య ఆచూకీ లేకపోవడంతో అతడే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు కృష్ణయ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య గతంలోనే మృతి చెందింది. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తెదేపా ఉపాధ్యక్షుడిగా కంచర్ల కాశయ్య

తర్లుపాడు, న్యూస్‌టుడే: ఒంగోలు పార్లమెంటరీ తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా మార్కాపురం జిల్లా తర్లుపాడు మండలం తాడివారిపల్లెకు చెందిన కంచర్ల కాశయ్యను ఎంపిక చేసినట్లు స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. పార్టీ వ్యవస్థాగతమైనపట్టి నుంచి తెలుగుదేశానికి ఎన్నో రకాలుగా సేవలు అందించి పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సీనియర్ నాయకుడు కాశయ్యను అధిష్ఠానం గుర్తించడం జరిగిందన్నారు. పార్లమెంటరీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నేడు ఒంగోలులో జరుగుతుందని అందులో భాగంగా ఉపాధ్యక్షుడిగా కాశయ్య బాధ్యతలను తీసుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా కాశయ్య ఇంతటి అవకాశం తనకు రావడానికి మద్దతు ఇచ్చిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి, అధిష్ఠాన వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

మూగజీవాలకేం తెలుసు.. మందుల్లేవని!

◗ పశు పోషకులకు తప్పని ఇక్కట్లు

మార్కాపురం జిల్లాలో పశువులకు జబ్బు చేస్తే సకాలంలో మందులు అందక పశుపోషకులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న పశువులకు వ్యాధులు సోకితే సకాలంలో మందులు లభించకపోవడం వల్ల మృత్యువాత పడుతున్నాయని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, మార్కాపురం

అధికారులపై పెరిగిన ఒత్తిడి

ప్రభుత్వం నుంచి రావాల్సిన మందులు సకాలంలో పశువైద్యశాలలకు చేరకపోవడంతో పశుపోషకుల నుంచి అధికారులకు ఒత్తిడి ఎక్కువైంది. పశువైద్యులు, వైద్య సిబ్బంది ప్రభుత్వం నుంచి కోటా ఇంకా రాలేదని చెబుతున్నారు.

జిల్లాలో పశువుల వివరాలు

నియోజవకర్గం	తెల్లవి	నల్లవి	గొర్రెలు	మేకలు
గిద్దలూరు	8268	81938	230829	71430
కనిగిరి	6650	125857	382629	106410
మార్కాపురం	5464	70350	44251	215461
యర్రగొండపాలెం	4961	77012	228025	97241

230 రైతు సేవా కేంద్రాలు

◗ మార్కాపురం జిల్లాలో మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లో ఉన్న 21 మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో 230 రైతు సేవా కేంద్రాలున్నాయి. పశువైద్య కేంద్రాలు 50, ఏరియా వైద్యశాలలు 10, గ్రామీణ పశువైద్యశాలలు 30 వరకు ఉన్నాయి.

◗ వీటికి ఏడాదిలో నాలుగు విడతలుగా మందులు రావాల్సి ఉందని అధికారులు చెప్పారు. 2025 మే నెలలో వైద్యశాలలకు మందులు వచ్చినట్లు అధికారులు చెప్పారు. రైతు సేవా కేంద్రాలకు మందులు వచ్చి రెండేళ్లు అవుతోందని కొందరు సిబ్బంది తెలిపారు.

◗ గర్భకోశ, జీర్ణ సంబంధ, శ్వాసకోశ, చర్మ సంబంధ, నొప్పుల నివారణ, రోగ నిరోధక టీకాలు, గొంతువాపు వ్యాధి, గాలికుంటు., పశువులు ఎదకు రావడానికి కావలసిన మందుల కొరత తీవ్రంగా వేధిస్తోంది.

ఈ విషయంపై మార్కాపురం పశుసంవర్ధక శాఖ జిల్లా ఉప సంచాలకులు కె.రాఘవయ్య మాట్లాడుతూ వచ్చిన మందుల వరకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు.

చెట్టును కారు ఢీకొని యువకుడి దుర్మరణం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాల-ఆత్మకూరు నల్లమల ఘాట్ రోడ్డులో కారు అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో నంద్యాల జిల్లా నందికొట్కూరుకు చెందిన భరత్ (23) మృతి చెందాడు. ఎస్సై వెంకట రమణయ్య తెలిపిన వివరాల ప్రకారం భరత్ ముగ్గురు స్నేహితులతో కలిసి కారులో ఒంగోలు వెళుతుండగా మార్గ మధ్యలోని రోళ్లపెంట సమీపంలో అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ప్రమాదంలో భరత్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ముగ్గురూ స్వల్ప గాయాలతో బయట పడ్డారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 152, రిటైల్ లైవ్ - 179, చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్- 295

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

GST టర్నోవర్ మరియు ఇన్‌కంట్యాక్స్ రిటన్స్ ఆధారంగా ఎటువంటి హామీ లేకుండా బిజినెస్ లోన్స్ ఇవ్వబడును. కాంటాక్ట్ : 94944 02285.

REAL ESTATE

PLOT FOR SALE

ఒంగోలు గుంటూరు హైవే ఫేసింగ్ 24గడుల ఫ్లాట్ గడి:1,50,000/- మాత్రమే. గుండ్లకమ్మ డ్యామ్‌రోడ్ ఫేసింగ్ వెంచర్‌లో ఫ్లాట్:7 లక్షలు మాత్రమే. 99598 62819

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767

ఖాళీ స్థలం 20 అంకణములు అమ్మకానికి కలదు. కందుకూరు. సంప్రదించండి. Ph: 9398058081

TO LET

ఒంగోలు త్రోవగుంట కంపెనీల వద్ద హైవే ఆనుకొని 4000 SFT ఖాళీస్థలం, 1500SFT గొడౌను అద్దెకు ఇవ్వబడును. ✆ 98497 58507

COMMERCIAL

ఒంగోలు EKB ప్రక్కన ZUDIO షోరూమ్ ఎదురు 2000 SFT బిల్డింగులో 2nd ఫ్లోర్ కమర్షియల్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 97409 03676.

JOBS

ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ/ డిప్లమో అర్హతతో కనీసం 2 సం||లు అనుభవం ఉండాలి. ఆకర్షణీయమైన జీతం. అమరావతి రూఫింగ్ కంపెనీ. ఒంగోలు. ✆: 8121789333.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ఒంగోలులోని మా అడ్వకేట్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవంగల కంప్యూటర్ ఆపరేటర్, మరియు ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. ✆ 98665 88599.

గుంటూరులో కాంప్లెక్స్ నందు 40 సం.లోపు భార్యాభర్తలు (ఒ.సి.) వాచ్‌మెన్‌గా కావలెను. వేతనం: రూ. 17,000/- గృహ వసతి. ✆: 9849983681.

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు అన్నిసబ్జెక్టులకు JLs మరియు PROలు కావలెను. జీతం: 15వేలు నుండి 20 వేలు. సంప్ర|| 87126 95615

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు మార్కాపురం

శనివారం 3 జనవరి 2026 13

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం), రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

7న సీఎం చంద్రబాబు రాక



మార్కాపురం, న్యూస్‌టుడే: ఈ నెల 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లా పర్యటన ఖరారైంది. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం అందింది. సీఎం పర్యటన నేపథ్యంలో మార్కాపురంలో శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు అధికారులతో సమావేశం నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టును సందర్శించనున్నట్లు తెలిపారు. అనంతరం ఫీడరు కాలువకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఫీడరు కాలువ నిర్మాణానికి రూ.400 కోట్లు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు ఇటు అధికార యంత్రాంగం, కూటమి శ్రేణులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

పర్యాటకం.. పశ్చిమానికి ఆభరణం!

దృష్టిసారిస్తే మారనున్న మార్కాపురం రూపురేఖలు

పర్యాటకులను ఆకర్షిస్తేనే ఉపాధి అవకాశాలు

కంభం చెరువు

పర్యాటక చిత్రపటంలో ప్రత్యేక స్థానం కల్పిస్తే కొత్త జిల్లా మార్కాపురం బయట ప్రాంతానికి పరిచయమవుతుంది. ప్రకృతికి నెలవైన సందర్శనీయ క్షేత్రాలు ఎన్నో ఇక్కడ ఉన్నాయి. తక్కువ ఖర్చుతోనే ఆయా ప్రాంతాలను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తే వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివచ్చే అవకాశం ఉంది. తద్వారా జిల్లా అభివృద్ధికి బాటలు పడతాయి.

- ఈనాడు, మార్కాపురం

భైరవకోన జలపాతం వద్ద పర్యాటకులు

మార్కాపురం జిల్లాలో 3.32 లక్షల హెక్టార్లలో అడవులు విస్తరించి ఉన్నాయి. ప్రకృతి సహజ సిద్ధంగా ఇచ్చిన సంపదను సద్వినియోగం చేసుకుంటే పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది. ప్రధానంగా ఎకో టూరిజం, ట్రెక్కింగ్, జంగిల్ సఫారీ.. వంటివి ప్రోత్సహిస్తే రాష్ట్రంలోనే వారే కాకుండా ఇతర రాష్ట్రాల పర్యాటకులను ఆకర్షించవచ్చు. శ్రీశైలం శిఖరం వరకు ఉన్న అటవీ భూభాగాన్ని సద్వినియోగం చేసుకుంటే దేవాలయానికి వచ్చే వారు ఇటు వైపు వచ్చేందుకు ఆసక్తి చూపుతారు. దట్టమైన అడవులున్న గిద్దలూరులోనూ ట్రీహౌస్, జంగిల్ రిసార్ట్స్ వంటివి ఏర్పాటు చేస్తే పర్యాటకుల రాకపోకల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి. దోర్నాల వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. వీటిని వినియోగంలోకి తీసుకొచ్చేవిధంగా అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

ఆధ్యాత్మికంగా...

జిల్లా కేంద్రం మార్కాపురంలో చెన్నకేశవస్వామి ఆలయంతోపాటు జిల్లాలో భైరవకోన, నెమలిగుండం, త్రిపురాంతకం.. ఇలా ఎన్నో ప్రఖ్యాత క్షేత్రాలున్నాయి. ఇక్కడికి భక్తులు ఎన్నో వ్యయప్రయాసలకు గురై చేరుకున్నా వసతికి తగిన సౌకర్యాల్లేక తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి కనీసం మరుగుదొడ్లు, తాగునీరు వంటివి ఆయా క్షేత్రాల్లో లేకుండా పోయాయి. భక్తులకు వసతి పొందే విధంగా సౌకర్యాలు కల్పిస్తే ఇతర ప్రాంతాల నుంచి తరలి వచ్చే వారి సంఖ్య పెరుగుతుంది.

ఆ శాఖ రంగంలోకి దిగితేనే..

ప్రస్తుతం ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలోని ఓ చిన్న గదిలో జిల్లా పర్యాటకశాఖ కార్యాలయం కొనసాగుతోంది. గుంటూరు నుంచి ఒక అధికారి అప్పుడప్పుడు వచ్చి వెళుతున్నారు. సమీక్షలకు హాజరు కావడం తప్ప ప్రకాశం జిల్లాలో పర్యాటక అభివృద్ధికి బాటలు పడిందిలేదు. కొత్త జిల్లాలోనైనా పూర్తిస్థాయిలో అధికారులు, సిబ్బందిని కేటాయిస్తే పర్యాటకంగా అభివృద్ధి జరగడంతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

పనులపై అధికారులకు సూచనలిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ ఓబులేసు

కలెక్టర్ కార్యాలయానికి వచ్చే రహదారిలో యంత్రాలతో చేపడుతున్న చదును పనులు

కలెక్టరేట్‌కు సొబగులు

- శరవేగంగా అభివృద్ధి పనులు
- పర్యవేక్షిస్తున్న ఇన్‌ఛార్జి జేసీ

మార్కాపురం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన మార్కాపురం కలెక్టరేట్‌లో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పనులను జిల్లా ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ ఓబులేసు ఆధ్వర్యంలో ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, కలెక్టరేట్ ఏవో రవీంద్రారెడ్డి అధికారులు దగ్గరుండీ పర్యవేక్షిస్తున్నారు. మార్కాపురం-తర్లుపాడు రహదారిలోని వెలిగొండ నిర్వాసితుల కాలనీలో ఏర్పాటు చేసిన కలెక్టర్ కార్యాలయంలోని మూడు భవనాల్లో అధికారులు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అన్ని గదులను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడుతున్నారు. ప్రతి గదిని పూర్తి స్థాయిలో ఆధునికీకరిస్తున్నారు. కార్యాలయం ఆవరణలోని స్థలాన్ని మొత్తం ఫ్లోరింగ్ చేయడానికి ప్రణాళికలు రూపొందించి పనులు ప్రారంభించారు. మార్కాపురం- తర్లుపాడు రహదారిని పూర్తిగా సీసీ రహదారిగా తీర్చిదిద్దే పనులు ప్రారంభించారు. తర్లుపాడు రహదారి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేశారు. సోమవారం నాటికి కార్యాలయంలో పంకాలు, మరుగుదొడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రాథమిక పాఠశాలలోని రెండు భవనాలను కలెక్టర్, సంయుక్త కలెక్టర్ల క్యాంపు కార్యాలయాలుగా మార్పు చేయడానికి పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

ట్రిపుల్‌ఐటీ.. క్రికెట్‌లో మేటి

ఒంగోలు ట్రిపుల్‌ఐటీ కళాశాల మైదానంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి డీవీఆర్ మూర్తి హాజరయ్యారు. సీనియర్ల విభాగంలో రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ (ట్రిపుల్‌ఐటీ) జట్టు, జూనియర్స్ విభాగంలో పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల జట్లు విజేతలుగా నిలిచాయి. విజేత ట్రిపుల్‌ఐటీ కళాశాల జట్టును చిత్రంలో చూడొచ్చు. **- న్యూస్‌టుడే, ఎస్ఎన్‌పాడు**

కనిగిరి.. కబ్జాలతో ఉరి!

అక్రమార్కుల చేతుల్లో వేలాది ఎకరాలు

కనిగిరి ప్రాంతంలో విస్తారంగా ఖాళీ భూములున్నాయి. కనిగిరి, పామూరు, సీఎస్‌పురం, వెలిగండ్ల, హనుమంతునిపాడు, పీసీపల్లి మండలాల్లో సుమారు 60 వేల ఎకరాలకు పైగా పశువుల బీడు, వాగు పోరం బోకు, అసైన్డ్ భూములున్నాయి. గత పదేళ్లలో 20 వేల ఎకరాలు పరాధీనమయ్యాయి. వీటిని పలుకుబడి గల పెత్తందార్లు ఆక్రమించేసి అనుభవిస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఇద్దరు నేతలు వారి కుటుంబసభ్యులు, బంధువులు, ఇతర బినామీ పేర్లతో సీఎస్‌పురం, పీసీపల్లి, వెలిగండ్ల మండలాల్లో సుమారు 5 వేల ఎకరాలు కబ్జా చేసి పట్టాదారు పాసుపుస్తకాలు సైతం పొందారు.

- న్యూస్‌టుడే, కనిగిరి

ఆక్రమణలో పామూరు మండలం అయ్యనకోటలోని అసైన్డ్ భూములు

- పామూరు మండలం బోడవాడ, అయ్యవారిపల్లి, గుమ్మలంపాడు, కోడిగుంపల, బలిజపాలెం, బోడవాడ, అయ్యన్నకోట, బొట్లగూడూరు, కనిగిరి, ప్రాంతాల్లోని అసైన్డ్ భూములను గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి నాయకులు సుమారు వెయ్యి ఎకరాలు కబ్జా చేశారు. గతంలో ఆయా ప్రాంతాల్లో అధికారులు పర్యటించి అసైన్డ్, పశువులబీడు భూములు ఆక్రమణలు జరిగినట్లు బోర్డులు పెట్టారు. ఆక్రమణదారులు వాటిని తొలగించి తిరిగి పండ్ల తోటలు, జామాయిల్ తోటలు సాగు చేసుకుంటున్నారు..
- వెలిగండ్ల మండలం కంకణపాడు, అగ్రహారం, పందువ, తదితర ప్రాంతాల్లో రెండు వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణలో ఉన్నాయి. వీటిపై ప్రజలు, రైతులు ఆందోళనకు దిగడంతో రెవెన్యూశాఖ అధికారులు ఆక్రమణలు గుర్తించినా స్వాధీనం చేసుకోకుండా తాత్సారం చేస్తున్నారు.

ఫ్రీహోల్డ్ భూముల్లో అవకతవకలు

ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి ఉమ్మడి ప్రకాశం జిల్లా మొత్తంగా చోటుచేసుకున్న అవకతవకలు ఒక ఎత్తయితే ఒక్క కనిగిరి నియోజవర్గంలో జరిగింది ఒక ఎత్తు.. మొత్తం 90 వేల ఎకరాలకు పైగా ఫ్రీహోల్డ్‌లోకి భూములు వెళ్లగా, ఒక్క కనిగిరి నియోజకవర్గంలోని 13 వేల ఎకరాలకుపైగా ఎకరాలు ఈ నియోజకవర్గంలోనే ఉండడం విశేషం..ఇవన్నీ వైకాపా నేతల చేతుల్లోనే ఉన్నాయి. రెవెన్యూశాఖ అధికారులు గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపినా ఇంతవరకు చర్యల్లేవు. నేటికి వైకాపా నేతలు ఎంచక్కా కాజేసిన భూముల్లో స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నా అధికారులు స్వాధీనం చేసుకోలేదు. కనిగిరి, పామూరు, సీఎస్‌పురం మండలాల్లో 500 ఎకరాలకుపైగా దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలో ఉన్నాయి.. వీటిని దేవాదాయశాఖ అధికారులు గుర్తించినా ఇంతవరకు స్వాధీనం చేసుకోలేదు.

రైతుకు పట్టాదారు పుస్తకం అందజేస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కలెక్టరేట్, పీసీపల్లి, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. పీసీపల్లి మండలం చౌటగోగులపల్లిలో శుక్రవారం ఆయన కలెక్టర్ రాజాబాబు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి 311 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. తొలిరోజు జిల్లాలోని 8 గ్రామాల్లోని 3,505 మంది రైతులకు పంపిణీ చేశారు. జిల్లాలోని 21 మండలాల్లో ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 9వ తేదీ వరకు జరగనున్న గ్రామసభల్లో మిగిలిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయనున్నారు.

జిల్లా విభజన జరిగిపోయింది. పశ్చిమ ప్రాంత వాసుల చిరకాల కల మార్కాపురం జిల్లా సాకారమైంది. స్థానిక పాలనకు అధికార యంత్రాంగం ఇప్పటికే శ్రీకారం చుట్టింది. అదే క్రమంలో నిన్నటి దాకా ఉమ్మడిగా ఉన్న ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో పోలీసుశాఖకు సంబంధించి పలు మార్పులకు అస్కారం ఏర్పడింది. జిల్లా కేంద్రం మాదిరిగానే డీపీవో (జిల్లా పోలీసు కార్యాలయం), ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం, డీసీఆర్‌బీ (జిల్లా క్రైం రికార్డ్స్ బ్యూరో), స్పెషల్ బ్రాంచి, ఐటీ కోర్‌టీమ్, పోలీస్ కంట్రోల్‌రూం (పీసీఆర్), సీసీఎస్ (సెంట్రల్ క్రైంస్టేషన్), మహిళా పీఎస్, ట్రాఫిక్ పోలీసుస్ స్టేషన్ తదితర సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. అదే సమయంలో రెండు జిల్లాల్లో పోలీసు సబ్ డివిజన్లు, సర్కిళ్ల స్వరూపాల్లో మార్పులు, చేర్పులు జరగనున్నాయి..

- న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

మార్పులు... చేర్పులు

పోలీసు సబ్‌డివిజన్లు, సర్కిళ్లపై కసరత్తు

గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజనకు ముందు ఒంగోలు, చీరాల, కందుకూరు, దర్శి, మార్కాపురం సబ్ డివిజన్లు ఉండేవి. చీరాల సబ్ డివిజన్ బాపట్ల జిల్లాకు, కందుకూరు సబ్ డివిజన్ శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుకు జిల్లాకు వెళ్లిపోయాయి. ఒంగోలు, దర్శి, మార్కాపురం సబ్ డివిజన్లు మాత్రమే ఉండగా, కొత్తగా కనిగిరి సబ్ డివిజన్ ఏర్పాటైంది. కందుకూరు సబ్ డివిజన్‌లోని కందుకూరు, గుడ్లూరు సర్కిళ్లు నెల్లూరులో, చీరాల సబ్ డివిజన్‌లోని అద్దంకి గ్రామీణ, సంతమాగులూరు సర్కిళ్లు బాపట్ల జిల్లాకు వెళ్లిపోయాయి. తాజాగా మార్కాపురం జిల్లా ఏర్పాటుతో మార్కాపురం, కనిగిరి సబ్ డివిజన్లు పూర్తిగా, దర్శి పాక్షికంగా ఆ జిల్లాకు వెళ్లిపోయాయి. నెల్లూరు నుంచి కందుకూరు, గుడ్లూరు సర్కిళ్లు, బాపట్ల నుంచి అద్దంకి, సంతమాగులూరు సర్కిళ్లు ప్రకాశం జిల్లాలోకి వచ్చేశాయి.

ఆ రెండు సర్కిళ్లు..

దర్శి పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పొదిలి, త్రిపురాంతకం సర్కిళ్లు ఉండేవి. తాజాగా జరిగిన జిల్లాల విభజనలో పొదిలి సర్కిల్ మార్కాపురం జిల్లాలోని వెళ్లిపోయింది. త్రిపురాంతకం సర్కిల్ పరిధిలో ప్రకాశం జిల్లాలోకి వచ్చిన దొనకొండ, కురిచేడు మండలాలున్నాయి. వీటిని తిరిగి దర్శి సబ్ డివిజన్ పరిధిలోకి చేరాల్సి ఉంది. కొండపి సర్కిల్ గతంలో కనిగిరి సబ్ డివిజన్ పరిధిలో ఉండగా, దీన్ని గతంలో మాదిరి ఒంగోలు సబ్ డివిజన్‌లో కొనసాగిస్తారా..? శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నుంచి జిల్లాకు వచ్చిన కందుకూరు సబ్ డివిజన్‌లో కలుపుతారా. ? అనేది తేలాల్సి ఉంది. దర్శి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అద్దంకి సర్కిల్ చీరాల సబ్‌డివిజన్‌లో, ఆ తర్వాత ఏర్పాటైన సంతమాగులూరు సర్కిల్‌ను బాపట్ల సబ్ డివిజన్‌లో చేర్చారు. అద్దంకిని దర్శి సబ్ డివిజన్‌లోకి చేర్చే అవకాశం ఉంది.

పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ఏకేయూ ఉపకులపతి డీవీఆర్ మూర్తి, అధికారులు

బీపీఎడ్ పరీక్ష ఫలితాల విడుదల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలోని బీపీఎడ్-2 సెమిస్టర్ పరీక్ష ఫలితాలను శుక్రవారం ఉపకులపతి డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్ బి.హరిబాబు విడుదల చేశారు. రెండో సెమిస్టర్ కోర్సుకు సంబంధించి మొత్తం 911 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 891 మంది 97.80 శాతం ఉత్తీర్ణులయ్యారు. డీపీఎడ్ రెండో సెమిస్టర్ కోర్సుకు సంబంధించి మొత్తం 156 మంది పరీక్షలు రాయగా, 98.72 శాతంతో 154 మంది ఉత్తీర్ణులయ్యారు. విశ్వవిద్యాలయం , ఆయా కళాశాలల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపకులపతి అభినందించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం అధికారి సోమశేఖర, ఫైనాన్స్ ఆఫీసర్ కృష్ణారావు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎస్.శివరామ్ పాల్గొన్నారు.

పొదిలిలోని ఏటీఎంలో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో దొంగలు హడలెత్తిస్తున్నారు. తాళం వేసిన ఇళ్లు, ఏటీఎంలే లక్ష్యంగా చెలరేగిపోతున్నారు. గత మూడు రోజులుగా ప్రకాశం జిల్లా ఒంగోలు, మార్కాపురం జిల్లా దోర్నాల, పొదిలి తదితర ప్రాంతాల్లో చేతివాటం చూపారు. రూ. లక్షల విలువైన సొత్తును దోచుకెళ్లారు. ఏకంగా ఏటీఎంలను సైతం కొల్లగొట్టేందుకు యత్నించారు. క్రిస్మస్, కొత్త సంవత్సరం, సంక్రాంతి సెలవులు పూర్తిస్థాయిలో ప్రారంభం కాకముందే నేరగాళ్లు చెలరేగిపోవడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

- న్యూస్‌టుడే, పొదిలి, దోర్నాల, ఒంగోలు నేరవిభాగం

దొంగల హల్‌చల్

- తాళం వేసిన ఇళ్లు, ఏటీఎంలే లక్ష్యం
- నిందితుల కోసం పోలీసులు జల్లెడ

ఒంగోలు నగరంలోని రామ్‌నగర్‌లోని బ్యాంకు మేనేజర్ గొంగడి సుబ్బారావు ఇంట్లో ఈ నెల 23వ తేదీ అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆయన కుటుంబీకులు ఇంటికి తాళం వేసి క్రిస్మస్ వేడుకలకు పొన్నూరు వెళ్లిన సమయం చూసి దొంగలు చోరీకి పాల్పడ్డారు. సుమారు పది సవర్ల బంగారు వస్తువులు, రూ.60 వేలు నగదు దోచుకున్నారు. • దోర్నాల పట్టణంలోని ఇందిరానగర్‌లో ఒకే రోజు రాత్రి దొంగలు హల్‌చల్ సృష్టించారు. బుధవారం అర్ధరాత్రి వేళ ముసుగు దొంగలు ఇష్టారాజ్యంగా చెలరేగిపోయారు. వేర్వేరు వీధుల్లో నాలుగిళ్లలో చేతివాటం చూపారు. పల్లా శివ అనే వ్యక్తి ఇంట్లో 26 తులాల బంగారం, రూ.2.50 లక్షల నగదు అపహరించుకునిపోయారు. మిగిలిన మూడిళ్లల్లో దొంగలకు ఏమీ లభించలేదు. ఒక ఆర్ఎంపీ ద్విచక్ర వాహనాన్ని సైతం ఎత్తుకెళ్లారు. • తాజాగా గురువారం రాత్రి పొదిలిలో దొంగలు హల్‌చల్ సృష్టించారు. పాతూరులో ఓ ఏటీఎం, రెండు దుకాణాలు, ఓ ఇంట్లో చోరీకి యత్నించారు. ఒకే రోజు రాత్రి జరిగిన ఈ సంఘటనలు పొదిలి వాసులు, వ్యాపారులను తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

చేజారితే చేజిక్కించుకోవటం కష్టమే.!

ఒకసారి సొత్తు చోరీకి గురైతే తిరిగి పొందడం అత్యంత కష్టంతో కూడిన పని. ఈ నేపథ్యంలో సెలవుల్లో ఇళ్లు విడిచి బయటకు వెళ్లే వారు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్ఎంఎస్)ను వినియోగించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. వరస చోరీల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. దోర్నాలలో జరిగినే చోరీల్లో నేరగాళ్లు ముఖాలకు మాస్కులు, చేతులు గ్లౌజులు ధరించారు. ఎలాంటి ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారు. నేరాలన్నీ తెల్లవారుజామున జరిగాయి. ఒకేసారి మూడిళ్లలో మూడు చోట్ల దొంగతనం చేసినా ఏమీ దొరకకపోయేసరికి, పల్లా శివ ఇంట్లో చోరీకి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. నిందితులను గుర్తించామని, త్వరలో పట్టుకుంటామని మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు తెలిపారు.

రాజుపాలెం వద్ద రైల్వేట్రాక్ పనులు చేస్తున్న కూలీలు

తుది దశకు నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఇప్పటికే ఇంజినీరింగ్, ఇతర శాఖల అధికారులు పలుమార్లు ట్రాక్‌ను పరిశీలించారు. ఇక్కడ రైలునిలయంలోనూ పనులు పూర్తికావచ్చాయి. బుచ్చన్నపాలెం, మల్లవరం, రాజుపాలెం మీదుగా సాగే ఈ ట్రాక్ పనుల్లో ప్రస్తుతం కట్టపై కాంక్రీట్ లెవలింగ్ పనులు జరుగుతున్నాయి. రైల్వేలైను నిర్మాణ విభాగానికి సంబంధించిన అధికారులు వంతెనలు, మలుపుల వద్ద నిశితంగా పరిశీలిస్తున్నారు. కట్ట నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని అధికారులు తెలిపారు. పూర్తిస్థాయిలో పనులు పూర్తయితే మరోసారి ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు సమాచారం. కొత్త ఏడాది ఈ మార్గంలో రైలుసౌకర్యం అందు బాటులోకి వస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సాంకేతికతతో పులుల గణన!

- నల్లమలలోని ప్రధాన ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాల ఏర్పాటు

నల్లమలలో శనివారం నుంచి మూడో విడత పులుల గణన ప్రారంభం కానుంది. ఇందుకు అవసరమైన చర్యలను అటవీ శాఖ చేపట్టింది. దేశంలో ఎన్‌టీసీఏ నాలుగేళ్లకోసారి పులుల గణన నిర్వహిస్తుంది. మూడు విడతల్లో నిర్వహించే గణనలో ఇప్పటివరకు రెండు విడతలు పూర్తయ్యాయి. తొలి విడతలో డిసెంబరు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు చేపట్టారు. అటవీశాఖ సిబ్బంది తొలి మూడు రోజులు మాంసహార జంతువులు, మరో మూడు రోజులు శాఖహార జంతువులు, అటవీ స్థితిగతులు పరిశీలించి వృక్ష సంపద, వేట, మానవ ప్రమేయంతో అటవీ ప్రాంతానికి కలిగిన నష్టాలు, పులుల మల మూత్రాలు తదితర వాటిని సేకరించారు. వీటిని చరవాణిలో ఎం-స్ట్రైప్స్ ఎకలాజికల్ యాప్‌లో నిక్షిప్తం చేశారు. రెండో విడతలో ఎన్‌టీసీఏ శాటిలైట్ వ్యవస్థను ఉపయోగించి అడవుల స్థితిగతులు, వన్యప్రాణుల సంచారం పసిగట్టారు. పులుల గణనకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. అవి సంచరించే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఎదురెదురుగా రెండు ట్రాప్ కెమెరాలు బిగిస్తారు. వీటిలో బంధించిన చిత్రాలను సేకరించి వాటి చారలను పరిశీలిస్తారు. ఒకదానికి ఉన్న చార మరొక దానికి ఉండదు. దీంతో వాటి లెక్క పక్కాగా తేలుతుంది.

- న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

నల్లమల అటవీ ప్రాంతంలో పులులు

తొలుత మార్కాపురం డివిజన్‌లో...

మార్కాపురం, నంద్యాల, పల్నాడు జిల్లాల్లో విస్తరించి ఉన్న ఎన్ఎస్‌టీఆర్‌లో మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, ఆత్మకూరు అటవీ డివిజన్‌లు ఉన్నాయి. మార్కాపురం, ఆత్మకూరు అటవీ డివిజన్లలో శనివారం నుంచి పులుల గణన చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మార్కాపురం డివిజన్‌లోని మార్కాపురం, దోర్నాల, కొర్రప్రోలు, గంజి వారిపల్లె, నెక్కంటి, యర్రగొండపాలెం, వీపీసౌత్ అటవీ రేంజ్‌లోని 44 బీట్ల పరిధిలో 703 పాయింట్లను పులులు సంచరించే ప్రదేశాలుగా గుర్తించారు. ఆయా ప్రదేశాల్లో 1,406 కెమెరాలు ఏర్పాటు చేశారు. 40 మెగా పిక్సెల్ సామర్థ్యం, సెన్సార్ సిస్టంతో రూపొందించిన ఇన్ ఫ్రారెడ్ కెమెరాలు బిగించారు. ఫిబ్రవరి 10వ తేదీ వరకు కెమెరాలను ఉంచి పులుల చిత్రాలను సేకరించి ఆ సమాచారాన్ని ఎన్‌టీసీఏకు పంపిస్తారు.

నేటి నుంచి లెక్కింపు

ప్రకాశం, మార్కాపురం, కర్నూలు జిలాల్లో 2,36,100 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో ఈ నెల 3వ తేదీ నుంచి 40 రోజుల పాటు పెద్ద పులుల గణనను నిర్వహించనున్నాం. మార్కాపురం, అమ్మకూర్ డివిజన్‌లలో ముందుగా పులుల గణన ప్రారంభమవుతుంది.

-మహ్మద్ అబ్దుల్ రవూఫ్, డిప్యూటీ డైరెక్టర్, మార్కాపురం అటవీశాఖ

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

భూ సమస్యలకు సమూల పరిష్కారం

❖ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో మంత్రి స్వామి

పి.సి.పల్లి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేస్తూ... భూ సమస్యల సమూల పరిష్కారమే ధ్యేయంగా కూటమి సర్కారు చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. పి.సి.పల్లి మండలం చౌటగోగులపల్లిలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ పి. రాజాబాబుతో కలిసి... రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. వీటిలోని క్యూఆర్ కోడ్‌ను చరవాణి ద్వారా స్కాన్ చేస్తే స్థలం హద్దులు, ఏ ప్రాంతంలో పొలం ఉందన్న వివరాలు తెలుసుకోవచ్చన్నారు. 22ఏ నిషేధిత జాబితాలోని అయిదు రకాల భూముల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అనంతరం 311 మంది రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. సర్పంచి నసీబ్, ఇరిగేషన్ ఎస్ఈ ఇ.వరలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మానాయక్, ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ ఉష, ఎంపీడీవో కృష్ణారావు, తెదేపా మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, నాయకులు బాలసుబ్బయ్య, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

రాచర్ల, న్యూస్‌టుడే: గత ముఖ్యమంత్రి జగన్ పట్టాదారు పాసుపుస్తకాలపై తన ఫొటోలు ముద్రించుకుంటే... కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలు అందజేసి భూములకు భద్రత కల్పిస్తోందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. అనుములపల్లిలో శుక్రవారం నిర్వహించిన రీసర్వే గ్రామసభలో మాట్లాడారు. నియోజకవర్గంలో మొత్తం 9,094 మంది రైతులకు పాసుపుస్తకాలు అందించనున్నట్లు చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ కటికె యోగానంద్, సొసైటీ బ్యాంకు ఛైర్మన్ జీవన్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ బాలయ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి, వెంకటపతి, కాశయ్య, శ్రీనివాసులు, బత్తిని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

జగదాంబకు ప్రత్యేక పూజలు

మార్కాపురం పట్టణం,న్యూస్‌టుడే: పట్టణంలోని మార్కండేశ్వరస్వామి ఆలయంలో వెలిసిన జగదాంబ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మురుగు శుద్ధి... ఏదీ చిత్తశుద్ధి?

నిలిచిపోయిన సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులు

న్యూస్‌టుడే - గిద్దలూరు పట్టణం

గిద్దలూరు పట్టణంలో మురుగు నీటి శుద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ నిర్మాణానికి స్వచ్ఛభారత్ మిషన్ కింద రూ.10.06 కోట్లు విడుదల చేశారు. కొంగళవీడు రెవెన్యూ పరిధిలోని 1.36 ఎకరాలు ఇందుకోసం కేటాయించారు. గత ఏడాది మార్చి 9న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పనులకు భూమిపూజ చేశారు. రోజుకు 6.10 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేయాలన్నది లక్ష్యం. పదిహేను నెలల్లో నిర్మాణం పూర్తిచేయాల్సి ఉంది. పనులు ప్రారంభించి పది నెలలు పూర్తికావస్తున్నా నేటికీ ప్రాథమిక దశ దాటకపోవడం గమనార్హం.

చొరవ చూపితేనే...

ప్రస్తుతం మట్టి పనులు పూర్తి చేసి కాంక్రీట్ బెడ్ నిర్మించారు. కాంక్రీట్ గోడ నిర్మాణానికి ఇనుప చువ్వలు ఏర్పాటు చేసి... తరువాత పనులు చేపట్టకుండా వదిలేశారు. నగిలేరులో కలుస్తున్న మురుగు నీటిని శుద్ధి కేంద్రానికి తరలించేందుకు అక్కడ చెక్‌డ్యామ్ నిర్మించాల్సి ఉన్నా నేటికీ ఆ ఊసు లేదు. పనులు పర్యవేక్షించాల్సిన ప్రజారోగ్య విభాగం అధికారులూ పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులైనా చొరవ చూపి నిర్ణీత వ్యవధిలో పనులు పూర్తిచేయాల్సిన అవసరం ఉంది. విషయాన్ని పురపాలక ప్రజారోగ్యశాఖ డీఈ శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా... ప్రస్తుతం కూలీలు లేక పనులు నిలిచిపోయాయని, పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాంక్రీట్ బెడ్ నిర్మించి వదిలేసిన వైనం

ప్రశ్నలకు సమాధానం... వరించిన బహుమానం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా గిద్దలూరు సాయిచైతన్య జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన క్విజ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాల్గొని ఇచ్చిన ప్రశ్నావళికి చక్కగా సమాధానాలిచ్చారు. షేక్ మిస్బా కౌసర్, ఎన్.వి.దీక్షిత, ఎస్కే ఆర్షియా... ప్రతిభ చాటి వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ విక్టర్ పాల్, వెంకటేశ్వర్లు, అధ్యాపకుల చేతుల మీదుగా వీరికి బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ప్రతినిధులు

పక్కాగా విద్యా ప్రణాళిక అమలు

కంభం, న్యూస్‌టుడే: విద్యా ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఎంఈవోలు అబ్దుల్‌సత్తార్, శ్రీనివాసులు పేర్కొన్నారు. సీఆర్పీలు, సిబ్బందితో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యా పథకాల అమలును కృషి చేయాలన్నారు. చౌక్ సెంటర్‌లోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి... మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు.

పాఠశాలల తనిఖీ

రాచర్ల, న్యూస్‌టుడే: రాచర్ల జడ్పీ, చోళ్లవీడు ఉన్నత పాఠశాలలను ఎంఈవోలు గిరిధరరావు, మొయినుద్దీన్‌లు శుక్రవారం వేర్వేరుగా తనిఖీ చేశారు. పది విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ప్రత్యేక తరగతుల నిర్వహణపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ కచ్చితంగా పాటించాలన్నారు.

నేడు తెదేపా పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకారం

సి.ఎస్.పురం: ఒంగోలులోని ఏజీఎస్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం అయిదు గంటలకు నిర్వహించనున్న తెదేపా ఒంగోలు పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కార్యనిర్వాహక కార్యదర్శి నాగిశెట్టి చెన్నయ్య మాలకొండయ్య పిలుపు ఇచ్చారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగే వేడుకకు రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నట్లు చెప్పారు.

పేదల అభ్యున్నతికి కృషి

గిద్దలూరు పట్టణం: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. కంచిపల్లె పంచాయతీ రాజుపేటలో రాయితీపై నిర్మిస్తున్న పశువుల షెడ్లకు శుక్రవారం సాయంత్రం భూమిపూజ చేశారు. పశు పోషకులు, పాడి రైతులను అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతోందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు బుడతా మధుసూదన్ యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ సర్పంచి శ్రీనివాసరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114,
గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **గిద్దలూరు పట్టణం:** ముండ్లపాడు పంచాయతీ వెంకటాపురంలో గుండ్లమోటు దారిలో నిత్యం మురుగు నిలిచి సమస్యగా మారింది. దోమల బెడద పెరిగింది.– **వెంకటేష్**

✓: సిబ్బందిని పంపి ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపడతాం.
– **బి.రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో**

?: **గిద్దలూరు పట్టణం:** ముండ్లపాడు పంచాయతీ వెంకటాపురం పాఠశాల సమీపంలో పైపులైను పగిలి గత కొన్నాళ్లుగా తాగునీరు వృథాగా రోడ్డుపాలవుతున్నాయి.– **ఓబయ్య**

✓: పంచాయతీ కార్యదర్శితో పరిశీలింపజేసి మరమ్మతులు చేపడతాం.
– **అనూష, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

?: **అర్ధవీడు:** గన్నేపల్లి - బొమ్మిలింగం రోడ్డు నిండా గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం.– **నాగయ్య**

✓: పరిశీలించి రోడ్డు బాగుకు చర్యలు తీసుకుంటాం.– **నరసింహులు, ఆర్‌అండ్‌బీ డీఈ**

?: హనుమంతునిపాడు: మండలంలో వారానికి ఒక రోజే సాగర్ నీరు సరఫరా చేస్తున్నారు. గ్రామాల్లో బోర్లు పనిచేయక అవస్థలు పడుతున్నాం.– **ఎస్.బాలయ్య**

✓: పంపింగ్‌లో జాప్యం కారణంగా సమస్య తలెత్తుతోంది. మరో మోటారు వస్తే వారానికి రెండుసార్లు సరఫరా చేస్తాం.
– **శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

?: **కంభం:** హజరత్‌గూడెం బస్టాండ్ నుంచి జాతీయ రహదారి పైకి వచ్చే మార్గంలో చెత్త పేరుకుపోయి... పందులు గుంపులుగా సంచరిస్తున్నాయి.– **శ్రీనివాసులు**

✓: వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.
– **ఉమామహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి**

దారి... అధ్వానంగా మారి!

గిద్దలూరు మండలం కంచిపల్లె - చట్రెడ్డిపల్లె పంచాయతీ రాజ్ రహదారి దుస్థితి ఇది. గుంతలలతో పాటు పలు చోట్ల కంకర తేలి అధ్వానంగా తయారైంది. దీనికి తోడు ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి వాటి కొమ్మలు రోడ్డుపైకి విస్తరించడంతో మరిన్ని చిక్కులు తలెత్తుతున్నాయి. ఎదురెదురు వాహనాలు తప్పుకోవడం కష్టమవుతోంది. రాత్రి వేళ తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల వారు కోరుతున్నారు.– **న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం**

విద్యుత్తు చౌర్యం... సిబ్బంది చోద్యం

ముండ్లపాడు ఉప కేంద్రం పరిధిలోని కంచిపల్లె పంచాయతీ ఎస్సీకాలనీలో పరిస్థితి ఇది. కొందరు గృహ యజమానులు బాహాటంగానే ఇలా తీగలు ఏర్పాటు చేసుకుని విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్నారు. సిబ్బందికి విషయం తెలిసినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగా తమ ఇళ్లకు సరఫరాలో అంతరాయం కలుగుతోందని కొందరు స్థానికులు చెబుతున్నారు. ఉన్నతాధికారులైనా తగిన చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.– **న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం**

ఇసుక... ప్రమాదకరంగా!

నిత్యం రద్దీగా ఉండే అనంతపురం - అమరావతి జాతీయ రహదారిలో కంభం పట్టణంలో పరిస్థితి ఇది. ఓ వైపుగా ఇసుక పేరుకు పోవడంతో అటుగా వెళ్లే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమీపంలో యార్డు ఉండడం.. ఇసుక తీసుకెళ్లి, తెచ్చే వాహనాలు ఇక్కడ మలుపు తిరిగే క్రమంలో ఇసుక రాలుతుండడంతో సమస్య తలెత్తుతోంది. ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయాల్సిన అవసరం ఉంది.
– **న్యూస్‌టుడే, కంభం**

అల్లుకున్న నిర్లక్ష్యం

అర్ధవీడు మండలం మాగుటూరు సమీపంలో విద్యుత్తు స్తంభాల పరిస్థితి ఇది. నిండా పిచ్చి మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. సరఫరాకు సైతం తరచూ అంతరాయం ఏర్పడి... బసిరెడ్డిపల్లి, తండా గ్రామాలతో పాటు వ్యవసాయ బోర్లకు సమస్య తలెత్తుతోంది. అధికారుల దృష్టికి పలుమార్లు సమస్య తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని... ఇప్పటికైనా పరిస్థితిని చక్కదిద్దాలని రైతులు కోరుతున్నారు.
– **న్యూస్‌టుడే, అర్ధవీడు**

వసతుల సద్వినియోగంతో మంచి ఫలితాలు

కంభం, న్యూస్‌టుడే: రావిపాడు రోడ్డులోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి గురువారం రాత్రి తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు అభ్యసన సామగ్రి, శాలువాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. తాను కూడా పన్నెండేళ్లు హాస్టల్‌లోనే ఉండి చదువుకున్నట్లు తెలిపారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని వసతి గృహ సంక్షేమాధికారి కోటిరెడ్డికి సూచించారు. భవనం పరిసరాలు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు.

అభ్యసన సామగ్రి అందజేస్తున్న సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి

పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

కనిగిరి, న్యూస్‌టుడే: పన్నుల వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ తెలిపారు. ఇంటి, కుళాయి, ఖాళీ స్థలాల పన్ను, ఇతర విషయాలపై రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. పెద్ద మొత్తంలో పేరుకుపోయిన పన్ను బకాయిలపై దృష్టి సారించాలన్నారు. కొత్త గృహాలను గుర్తించి వెంటనే పన్ను వేయాలన్నారు. నీటి పన్నులు చెల్లించని గృహాలకు కనెక్షన్ తొలగించాలన్నారు. ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకుని ప్లాట్లు క్రమబద్ధీకరించుకునేలా చొరవ చూపాలన్నారు. మేనేజర్ ప్రసాద్, టీపీఎస్ సువర్ణకుమార్, ఆర్.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ పి.శ్రీధర్

సమావేశంలో మాట్లాడుతున్న డీఎం సయానాబేగం

ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యం

కనిగిరి: ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యమని కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయానాబేగం తెలిపారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు శుక్రవారం నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని పేర్కొన్నారు. ప్రయాణికులను గమ్యస్థానం చేర్చేవరకు వారి భద్రత బాధ్యత డ్రైవర్లదేనన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ... నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి, హనుమంతునిపాడు స్టేషన్ ఏఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

క్రికెట్‌లో ఉపాధ్యాయుడి ప్రతిభ

రాచర్ల, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన జట్టు సభ్యుడు, ఆకవీడు వ్యాయామ ఉపాధ్యాయుడు దాలియ తాతాజీని... ప్రధానోపాధ్యాయుడు ఎం.విజయభాస్కర్ రెడ్డి, ఇతర సిబ్బంది శుక్రవారం ఘనంగా సత్కరించారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం, రైల్వే ప్రాజెక్టుల భూసేకరణ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. అర్జీల పరిష్కార వివరాలను ఆన్‌లైన్లో పొందుపరిచే విధంగా చూడాలన్నారు. డీఆర్ఓ ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు, ఇతర అధికారులు

ప్రత్యేక జిల్లాతో అభివృద్ధికి ఊతం

కంభం, న్యూస్‌టుడే: మార్కాపురం కేంద్రంగా పశ్చిమ ప్రకాశాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయడంపై అన్ని వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి గిద్దలూరు నియోజకవర్గం ఎప్పుడూ జిల్లా కేంద్రానికి దూరంగానే ఉంది. 1969 వరకు కర్నూలులో, తరువాత ప్రకాశంలో కలిసినా అదే పరిస్థితి. దాదాపు 140 కిలోమీటర్ల దూరంలోని జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు వ్యయప్రయాసలు తప్పేవి కావు. స్థానికంగా సరైన వైద్యం, విద్య సౌకర్యాలు లేక గుంటూరు, కర్నూలు, ఒంగోలుకు వెళ్లాల్సి వస్తోంది. ప్రస్తుతం ప్రత్యేక జిల్లా ఏర్పాటు కావడంతో ఈ పరిస్థితిలో మార్పు వస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. వెలిగొండ పూర్తయితే తాగు, సాగు కష్టాలు తీరతాయని... కంభం చెరువును సైతం పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. వెనుకబడిన జిల్లాల కోటాలో రాయితీలు కల్పిస్తే పరిశ్రమలు సైతం వచ్చే అవకాశం ఉంది. నియోజకవర్గంలో సైనికులు, విశ్రాంత సైనికులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో జిల్లా సైనిక సంక్షేమ బోర్డు, సైనిక స్కూల్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.

ఖజానా కార్యాలయం బోర్డుపై జిల్లా పేరు మార్పు

జిల్లా ఇన్‌ఛార్జ్ అధికారుల నియామకం

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లాకు సంబంధించి పలు శాఖలకు జిల్లా ఇన్‌ఛార్జి అధికారులను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. మార్కాపురం జిల్లా ఆబ్కారీ ఇన్‌ఛార్జి అధికారిగా షేక్ ఆయేషాబేగంను ప్రభుత్వం నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆమె ప్రకాశం జిల్లా అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. పంచాయతీకి.. ఎం.వెంకటేశ్వరరావు ముస్లిం మైనార్టీకి.. జె.పార్థసారథి, ప్రజా రవాణ శాఖకు సత్యనారాయణ, ఖజానా శాఖకు కె.రాజ్‌కుమార్ ఇన్‌ఛార్జిగా ప్రభుత్వం నియమించింది. కె.రాజ్‌కుమార్ శుక్రవారం డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యాలయంలో విధుల్లో చేరినట్లు కార్యాలయం అధికారులు చెప్పారు.

సీటు మహాసభల జయప్రదానికి పిలుపు

మార్కాపురం పట్టణం: విశాఖపట్నంలో లో ఈనెల 4వ తేదీన జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు డీకేఎం.రఫీ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సభను జయప్రదం చేయాలని కోరుతూ ఎర్ర బెలూన్‌లు ఎగురవేసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాసభకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి రానున్న నేపథ్యంలో మార్కాపురం జిల్లా నుంచి సైతం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శివ కృష్ణారెడ్డి

రహదారి నిబంధనలు తప్పనిసరి

కంభం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ఎస్సై శివ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో శుక్రవారం వాహనదారులకు అవగాహన కల్పించారు. రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. లైసెన్స్, ఇతర పత్రాలు లేకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కట్ట మార్గంలో చిక్కులు

కంభం నుంచి చెరువు కట్టకు వెళ్లే దారి అలుగు వాగు వద్ద కోతకు గురై ప్రమాదకరంగా మారింది. తటాకం అందాలు చూసేందుకు నిత్యం పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. వాహనాలతో కట్టపైకి వెళ్లే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. సుమారు ఇరవై రోజుల పాటు అలుగు పారడంతో సమస్య తలెత్తింది. రైతులు తమ పంట ఉత్పత్తులు తీసుకెళ్లేందుకూ ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై ఆర్‌అండ్‌బీ జేఈ పాపారావు స్పందిస్తూ... రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.– **న్యూస్‌టుడే, కంభం**

పొగ మంచు... వాహనాలకు ముప్పు

కనిగిరి పట్టణాన్ని మంచు దుప్పటి కప్పేసింది. శుక్రవారం ఉదయం పది గంటల సమయంలోనూ భానుడి జాడ కానరాక వాహనదారులు లైట్లు వేసుకుని నెమ్మదిగా ప్రయాణాలు సాగించాల్సి వచ్చింది. దగ్గరగా వచ్చేవరకు ఎదురెదురు వాహనాలు కనిపించక చోదకులు అవస్థలు పడ్డారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, విధులకు వెళ్లే ఉద్యోగులు, వ్యాపారులు, వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడ్డారు. గిద్దలూరు, కొమరోలు ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ మంచుతో శనగ పంటకు మేలు కలుగుతుందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే బెట్టకు వచ్చిన పైరు జీవం పోసుకుంటుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
– **న్యూస్‌టుడే, కనిగిరి, గిద్దలూరు పట్టణం, కొమరోలు గ్రామీణం**

గిద్దలూరులో అనంతపురం - అమరావతి రహదారిపై పరిస్థితి

కనిగిరి - మార్కాపురం జాతీయ రహదారి కూడలిలో..

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా.. నా క్లయింట్ M/s ఉషాకిరణ్ సోలార్ సిటీ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ వారు, ప్రకాశం డి. కనిగిరి సబ్ డి. వెలిగండ్ల మండలం, రామలింగాపురం పంచాయితీలోని రామలింగాపురం గ్రామములో ఉన్నటువంటి య. 3.00 సెంట్లు మరియు య. 5.98 సెంట్లు వెరశి మొత్తము య.8.98 సెంట్లు 1305/2015 మరియు 1306/2015 డాక్యుమెంట్లు ద్వారా కనిగిరి సబ్ రిజిస్ట్రారు ఆఫీసు వద్ద చిల్లర రాఘవరావు గారి కుమారుడు అమర్‌నాథ్ మరియు చిల్లర రామారావు గారి కుమారుడు సత్యనారాయణరావు గార్ల వద్ద నుండి మెట్ట భూమిని కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనియున్నారు.

షెడ్యూలు-I : ప్రకాశం డి. కనిగిరి సబ్ డి. వెలిగండ్ల మండలం, రామలింగాపురం పంచాయితీ ఏరియాలోని రామలింగాపురం గ్రామములో నెం. 2 రు 1బి పట్టా దాఖలా 1) కోరుమెట్ట సర్వేనెం. 206/1 రు య. 5.44 సెంట్లు గల పూరా నెంబరు గల భూమిలో వ్యాప్తిన య. 2.44 సెంట్లు గల భూమిన్ని 2) కోరుమెట్ట సర్వే నెం. 206/2రు య. 3.54 సెంట్లు గల పూరా నెంబరు గల భూమిన్ని, 1 టు 2 అయిటములు కుల్లు య. 5.98 సెంట్లు గల ఏక ప్రదేశము గల భూమికి హద్దులు: **తూ :** గజ్జల వెంకటరెడ్డి వగైరాల భూమి, **ద :** నేను ఈ రోజున చిల్లర సత్యనారాయణరావు గారికి విక్రయించిన భూమి, **ప :** జక్కిరెడ్డి వెంకట సుబ్బయ్య భూమి, **ఉ :** జక్కిరెడ్డి వెంకట సుబ్బయ్య భూమి. ఈ హద్దులలోని సమిష్టిన య. 5.98 సెంట్లు లేక 2.42 హెక్టార్లు గల భూమిన్ని మామూలు దార్లు, గట్లు వగైరా సర్వ ఈజ్‌మెంట్ హక్కులున్నూ.

షెడ్యూలు-2 : ప్రకాశం డి. కనిగిరి సబ్ డి. వెలిగండ్ల మండలం, రామలింగాపురం పంచాయితీ ఏరియాలోని రామలింగాపురం గ్రామములో నెం. 2 రు 1బి పట్టా దాఖలా కోరుమెట్ట సర్వే నెం. 206/1 రు య. 5.44 సెంట్లు గల పూరా నెంబరు భూమిలో వ్యాప్తిన య. 3.00 శెంట్లు గల భూమికి హద్దులు: **తూ :** గజ్జల వెంకటరెడ్డి వగైరాల భూమి, **ద :** గజ్జల నాగరెడ్డి భూమి, **ప :** జక్కిరెడ్డి వెంకట సుబ్బయ్య భూమి, **ఉ :** ఈ రోజున చిల్లర అమర్నాథ్ గారికి విక్రయించిన ఈ నెంబరులోని భూమి. ఈ హద్దులలోని సమిష్టిన య. 3.00 శెంట్లు లేక 1.21 హెక్టార్లు గల భూమిన్ని, మామూలు దార్లు గట్లు వగైరా.

పై ఆస్తి మీద ఎవరేని వ్యక్తి (లు), సంస్థ (లు) లేదా ఎవరికైనా హక్కు, టైటిల్, క్లయిమ్ లేదా ప్రయోజనం ఉన్నా లేదా వాటిని కలిగియున్నట్లు ప్రకటిస్తున్నా వారు 7 రోజుల్లోగా తమ క్లెయిమ్(లు)కు మద్దతుగా అన్ని సంబంధిత డాక్యుమెంట్లుతో దిగువ సంతకం దారును సంప్రదించవచ్చును. సదరు గడువు ముగిసిన తర్వాత అందిన ఎట్టి క్లయిములు అంగీకరించబడవు. మరియు సదరు లావాదేవీలకు ఎలాంటి అక్షేపణలు లేవని భావించబడును. మరియు నా క్లయింట్ పైన తెలిపిన యజమానితో పైన తెలిపిన ఆస్తికి సంబంధించిన సదరు కొనుగోలు వ్యవహారంలో ముందుకు సాగుతాము.

సం/- **పులి శ్రీనివాసరావు,** అడ్వకేట్
డోర్ నెం. 41-20/5-58, కల్పన ప్రింట్స్ రోడ్డు, కృష్ణలంక, విజయవాడ - 520013. సెల్: 95535 27999

(c) eenadu

దరఖాస్తు చేశారా?

☛ ఎండీఎస్ఎల్‌లో 200 ఇంజినీరింగ్ డిప్లొమా, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లు
చివరి తేదీ: 2026, జనవరి 5

☛ బామర్ లారీలో మేనేజీరియల్ ఖాళీలు
చివరి తేదీ: 2026, జనవరి 4

ప్రాక్టీస్ బిట్స్

పర్యావరణ అంశాలు

1. అడాప్టేషన్ ఫండ్‌కు సంబంధించిన అంశాల్లో సరైనవి?

ఎ) వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పర్యావరణ అనుకూల పథకాలకు సాయం చేయడానికి ఈ నిధిని సృష్టించారు.

బి) వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ జీవ వైవిధ్య సమావేశానికి అనుగుణంగా స్థాపించారు.

సి) క్లీన్ డెవలప్‌మెంట్ మెకానిజం ప్రాజెక్టు కార్యకలాపాలు, ఇతర వనరుల నుంచి వచ్చే నిధులు అడాప్టేషన్ ఫండ్‌కు మద్దతు ఇవ్వడానికి ఉపయోగిస్తారు.

1) సి 2) ఎ, బి, సి 3) ఎ, బి 4) ఎ, సి

2. వియన్నా కన్వెన్షన్‌కు సంబంధించిన అంశాల్లో సరైనవి?

ఎ) 'వియన్నా కన్వెన్షన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ ది ఓజోన్' 1985లో కుదిరిన బహుపాక్షిక పర్యావరణ ఒప్పందం. ఇది ఓజోన్‌పొరను నాశనంచేయడంలో ప్రముఖపాత్ర వహించే సీఎఫ్‌సీల ఉత్పత్తిని తగ్గించడానికి చేసిన అంతర్జాతీయ ఫ్రేమ్‌వర్క్.

బి) 1985లో వియన్నా సమావేశంలో దీన్ని అంగీకరించారు. 1988,సెప్టెంబరు 22న అమల్లోకి వచ్చింది.

సి) భారతదేశం ఈ ఒప్పందాన్ని ఆమోదించలేదు.

1) బి, సి 2) ఎ, బి, సి 3) ఎ, బి 4) ఎ, సి

సమాధానాలు: 1–4; 2–3.

ఈనాడు ప్రతిభ

ఒంగోలు, శనివారం, జనవరి 3, 2026

VI

◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

పదో తరగతి — గణిత శాస్త్రం

బహుపదులు

ఫైనల్ పరీక్షలు 2026 — ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

2 మార్కులు

1. శూన్యాల మొత్తం, లబ్ధం వరుసగా –3, 2 అయ్యేలా ఒక వర్గ బహుపదిని రూపొందించండి.

సాధన: శూన్యాల మొత్తం $= \alpha + \beta = -3$

శూన్యాల లబ్ధం $= \alpha\beta = 2$

వర్గబహుపది $= k[x^2 - (\alpha + \beta)x + \alpha\beta], k \in R$

$= k[x^2 - (-3)\, x + 2]$

$= k[x^2 + 3x + 2]$

$= 1[x^2 + 3x + 2]$ ($k = 1$ అయితే) $= x^2 + 3x + 2$

$\therefore$ కావాల్సిన వర్గ బహుపది $= x^2 + 3x + 2$

2. బహుపది శూన్యాలు సమానంగా ఉండే వర్గబహుపదిని రూపొందించండి.

సాధన: బహుపది శూన్యాలు α, β అనుకుందాం.

ఇక్కడ $\alpha = \beta$ కాబట్టి $k[x^2 - (\alpha + \beta)x + \alpha\beta]$ లో $\alpha = \beta$ అయ్యే ఏవైనా విలువలు ప్రతిక్షేపించగా

ఉదాహరణకు $\alpha = \beta = 2, k = 1,$ అనుకుంటే, $1[x^2 - (2 + 2)x + 2.2]$

కావాల్సిన బహుపది $= x^2 - 4x + 4.$

3. ఒక శూన్యం, రెండో శూన్యానికి రెట్టింపు ఉండే ఒక వర్గ బహుపదిని రూపొందించండి.

సాధన: బహుపది శూన్యాలు α, β అనుకుందాం.

ఇక్కడ $\alpha = 2\beta$ కాబట్టి $k[x^2 - (\alpha + \beta)x + \alpha\beta]$ లో $\alpha = 2\beta$ అయ్యే ఏవైనా విలువలు ప్రతిక్షేపించగా

ఉదాహరణకు $\alpha = 2, \beta = 4, k = 1, 1[x^2 - (2 + 4)x + 2.4]$

కావాల్సిన వర్గ బహుపది $= x^2 - 6x + 8$

4. శూన్యాలు ఒక దానికొకటి విలోమాలుగా ఉండే వర్గ బహుపదిని రూపొందించండి.

సాధన: బహుపది శూన్యాలు α, β అనుకుందాం.

ఇక్కడ $\alpha = \frac{1}{\beta}$ కాబట్టి $k\left[x^2 - \left(\frac{1}{\beta} + \beta\right)x + \frac{1}{\beta}\beta\right]$ లో $\alpha = \frac{1}{\beta}$ అయ్యే ఏవైనా విలువలు ప్రతిక్షేపించగా

ఉదాహరణకు $\beta = \frac{1}{2}, \alpha = 2, k = 2,$

$$2\left[x^2 - \left(2 + \frac{1}{2}\right)x + 2.\frac{1}{2}\right] \Rightarrow 2\left[x^2 - \left(\frac{4+1}{2}\right)x + 1\right]$$

$$2\left(x^2 - \frac{5}{2}x + 1\right) \Rightarrow 2x^2 - 5x + 2$$

కావాల్సిన వర్గ బహుపది

$2x^2 - 5x + 2$

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు

రచయిత: డా.టీఎస్‌వీఎస్ సూర్యనారాయణమూర్తి

ఛాయలు చేసే చిత్రాలు!

ఇళ్లు లేదా భవనాలను నిర్మించేటప్పుడు సూర్యరశ్మి ఇంట్లోకి రావడానికి వీలుగా నీడలు ఎటువైపు పడతాయో ముందే గ్రహించి కిటికీలు, తలుపులను ఏర్పాటు చేస్తారు. ప్రాచీన కాలంలో నీడ పొడవును బట్టి సమయాన్ని లెక్కించేవారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో కొందరు ఆ పద్ధతిని పాటిస్తున్నారు. రీజనింగ్‌లో దిశలు అధ్యాయంలో భాగంగా నీడలు, వాటి అనువర్తనాలపై పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అడుగుతున్నారు. వాటి ద్వారా అభ్యర్థుల ప్రాదేశిక అవగాహనను, తార్కిక విశ్లేషణ సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. ఇందులో సూర్యుడి స్థానాన్ని అనుసరించి ఒక వ్యక్తి లేదా వస్తువు నీడ లేదా ఛాయ ఎటువైపు పడుతోందో ఊహించాల్సి ఉంటుంది. సమాధానాలను తేలికగా కనుక్కోవాలంటే దిక్కులు, వాటి మధ్య కోణాలపై స్పష్టత ఉండాలి. ఉదయం, సాయంత్రం సహా వివిధ సమయాల్లో నీడలు పడే స్థానాలను గుర్తుంచుకోవాలి.



జనరల్ స్టడీస్ — రీజనింగ్

నీడలు - అనువర్తనాలు

పోటీ పరీక్షల్లో దిశల అనువర్తనాల్లో భాగంగా నీడలపై ప్రశ్నలు అడుగుతుంటారు. ఉత్తరం, దక్షిణం, తూర్పు, పడమర అనే నాలుగు ప్రధానమైన దిక్కులు ఉన్నాయి. వాటితోపాటు ఈశాన్యం, ఆగ్నేయం, నైరుతి, వాయవ్యం అనే నాలుగు మూలలు ఉన్నాయి. ప్రతీ రెండు వరుస దిక్కులు లేదా మూలల మధ్య కోణం 90°లుగా ఉంటుంది. ఒక వ్యక్తి లేదా వస్తువు ఒక దిక్కుకు అభిముఖంగా ఉన్నప్పుడు సమయానుగుణంగా అతడి/వస్తువు నీడ ఏ దిశకు అభిముఖంగా ఉందో కనుక్కోవడం లాంటి అంశాలపైన అవగాహన కలిగి ఉండాలి.

★ సాధారణంగా వ్యక్తి నీడ ప్రధానంగా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్ర సమయం అనే మూడు అంశాలపైన ఆధారపడి ఉంటుంది.

సూర్యోదయ సమయానికి:

★ ఉదయం సమయాల్లో తూర్పు దిశకు అభిముఖంగా ఉన్న వ్యక్తి నీడ, అతడి వెనక వైపు అంటే పడమర వైపున ఉంటుంది.

★ ఉదయం సమయంలో ఉత్తర దిశకు అభిముఖంగా ఉన్న ఒక వ్యక్తి నీడ ఎల్లప్పుడూ అతడి ఎడమ వైపున ఉంటుంది.

మిట్ట మధ్యాహ్న సమయానికి:

★ మిట్ట మధ్యాహ్న సమయంలో సూర్య కిరణాలు నిట్టనిలువుగా పడటం వల్ల ఏ రకమైన నీడ ఏర్పడదు.

సూర్యాస్తమయ సమయానికి:

★ సాయంత్ర సమయాల్లో పడమర దిశకు అభిముఖంగా ఉన్న ఒక వ్యక్తి నీడ ఎల్లప్పుడూ తూర్పు వైపున ఉంటుంది.

★ ఇచ్చిన సమాచారం నుంచి ఉదయం సమయాల్లో నీడ ఎల్లప్పుడూ పడమర వైపు, సాయంత్ర సమయాల్లో నీడ ఎల్లప్పుడూ తూర్పు వైపున ఉంటుంది.

పైథాగరస్ సూత్రం

ఒక లంబకోణ త్రిభుజంలో కర్ణం మీది వర్గం మిగతా రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.



$AC^2 = AB^2 + BC^2$

మాదిరి ప్రశ్నలు

1. ఉదయం సమయంలో A, B అనే ఇద్దరు వ్యక్తులు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎదురెదురుగా నిల్చొని మాట్లాడుతున్నారు. ఒక వేళ B నీడ, A కు ఎడమ వైపున ఉంటే, A ఏ దిశకు అభిముఖంగా ఉంటాడు?

1) తూర్పు 2) ఉత్తరం 3) దక్షిణం 4) పడమర

వివరణ: ఇలాంటి సందర్భాల్లో వ్యక్తి నీడను ముందుగా అమర్చాల్సి ఉంటుంది. ఉదయం సమయం కాబట్టి నీడ పడమర వైపున ఉంటుంది.





B నీడ A కు ఎడమ వైపున ఉండాలంటే A అనే వ్యక్తి ఉత్తర దిశకు అభిముఖంగా ఉండాలి. **జ: 2**

2. సూర్యోదయ సమయంలో P, Q అనే ఇద్దరు వ్యక్తులు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎదురెదురుగా నిల్చొని మాట్లాడుతున్నారు. ఒక వేళ P నీడ Q కు కుడివైపున ఉంటే, P అనే వ్యక్తి ఏ దిశకు అభిముఖంగా ఉంటాడు?

1) దక్షిణం 2) తూర్పు 3) పడమర 4) ఉత్తరం

వివరణ:



సూర్యోదయ సమయం కాబట్టి నీడ పడమర వైపున ఉంటుంది.

P నీడ Q కు కుడివైపున ఉండాలంటే, Q అనే వ్యక్తి దక్షిణం వైపు, P ఉత్తరం వైపు ముఖం చేసి ఉండాలి. **జ: 4**

3. సాయంత్రం సమయంలో మనీష్, మృణాల్ అనే ఇద్దరు వ్యక్తులు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎదురెదురుగా నిల్చొని మాట్లాడుతున్నారు. ఒక వేళ మనీష్ నీడ మృణాల్‌కు ఎడమవైపు ఉంటే, మృణాల్ ఏ దిశకు అభిముఖంగా ఉంటాడు?

1) దక్షిణం 2) తూర్పు 3) పడమర 4) వాయవ్యం

వివరణ: సాయంత్రం సమయంలో వ్యక్తి నీడ ఎల్లప్పుడూ తూర్పు వైపున ఉంటుంది.



మనీష్ నీడ మృణాల్‌కు ఎడమవైపు ఉండాలంటే, మృణాల్ దక్షిణం వైపు, మనీష్ ఉత్తరం వైపునకు అభిముఖంగా ఉండాలి. **జ: 1**

4. సూర్యాస్తమయ సమయంలో సోను, మెహర్ అనే ఇద్దరు వ్యక్తులు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎదురెదురుగా నిల్చొని మాట్లాడుతున్నారు. ఒకవేళ సోను నీడ, మెహర్‌కు కుడి వైపున ఉంటే మెహర్ ఏ దిశకు అభిముఖంగా ఉంటాడు?

1) తూర్పు 2) పడమర 3) ఉత్తరం 4) దక్షిణం

వివరణ:



సోను నీడ మెహర్‌కు కుడి వైపున ఉండాలంటే మెహర్ ఉత్తరం వైపు అభిముఖంగా ఉండాలి. **జ: 3**

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

సరికొత్తగా కార్మిక చట్టాలు!

కరెంట్ అఫైర్స్ — రౌండప్ - 2025 — నవంబరు

వందేమాతరం గేయానికి గత నవంబరులో నూటయాభై ఏళ్లు పూర్తయ్యాయి. అదే నెలలో క్రికెట్, కబడ్డీ ప్రపంచకప్ పోటీల్లో భారత మహిళా జట్లు విజేతలుగా నిలిచాయి. పాత కార్మిక చట్టాలను ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా సవరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. స్టేట్ బ్యాంకు వ్యాపార పరిమాణం వంద లక్షల కోట్ల రూపాయలకు చేరింది. తాజా భారీ దానశీలుర జాబితాలో దేశంలో శివ్ నాడార్ అగ్రస్థానంలో నిలిచారు. భారత రాష్ట్రపతి తొలిసారిగా అంగోలా, బోట్స్‌వానా దేశాల్లో పర్యటించారు. విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో పదమూడు లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందాలు కుదిరాయి. 'జన భాగస్వామ్యంతో జల సంరక్షణ' విభాగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది. దక్షిణాఫ్రికాలో జీ-20 సమావేశాలు, థాయ్‌లాండ్‌లో మిస్ యూనివర్స్ పోటీలు నిర్వహించారు. ఇలాంటి ముఖ్యమైన పరిణామాలు, వార్తల్లో నిలిచిన స్థానిక, జాతీయ, అంతర్జాతీయ అంశాలు, కీలక నియామకాలు, క్రీడల విజేతల వివరాలను పోటీ పరీక్షార్థులు మరోసారి మననం చేసుకోవాలి.

ముఖ్యాంశాలు

✦ దేశంలోనే తొలిసారిగా నాలుగేళ్ల బీఎస్సీ వ్యవసాయ కోర్సును సంయుక్తంగా నిర్వహించేందుకు తెలంగాణ అగ్రివర్సిటీ, ఆస్ట్రేలియాలోని సిడ్నీ వెస్టర్న్ విశ్వవిద్యాలయాలు ఓ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

✦ దేశంలో ఆవిష్కరణలు, పరిశోధనల రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ రూ.లక్ష కోట్ల పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణ(ఆర్‌డీఐ) పథకాన్ని ప్రారంభించారు. నవంబరు 3న న్యూదిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కన్క్లేవ్ (ఈఎస్‌టీఐసీ) 2025లో మోదీ దీన్ని ప్రారంభించారు.

✦ తొలిసారి మహిళల వన్డే ప్రపంచకప్ 2025 విజేతగా భారత్ నిలిచింది. నవంబరు 2న ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా జట్టును ఓడించింది. భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా దీప్తి శర్మ (215 పరుగులు, 22 వికెట్లు) నిలిచింది.

✦ భారతీయ స్టేట్ బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.100 లక్షల కోట్ల మైలురాయిని చేరినట్లు ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి ప్రకటించారు. ఆస్తులపరంగా ప్రపంచంలో 43వ అతిపెద్ద బ్యాంకుగా ఎస్‌బీఐ నిలిచింది.

✦ అమెరికా మాజీ ఉపాధ్యక్షుడు, డిక్ చెనీగా ప్రసిద్ధి గాంచిన రిచర్డ్ బ్రూస్ చెనీ (84) నవంబరు 3న మరణించారు. 9/11 ఉగ్రదాడుల అనంతరం అఫ్గానిస్థాన్, ఇరాక్‌లపై అమెరికా చేపట్టిన భీకర దాడుల నిర్మాతగా ప్రసిద్ధి పొందిన డిక్ చెనీ అమెరికా చరిత్రలోనే అత్యంత శక్తిమంతమైన ఉపాధ్యక్షుడిగా ఖ్యాతిగాంచారు.

✦ 2007, జనవరి 1 తర్వాత జన్మించిన ప్రతిఒక్కరికీ పొగాకు వాడకాన్ని పూర్తిగా నిషేధించిన ఏకైక దేశంగా మాల్దీవులు వార్తల్లో నిలిచింది.

✦ ఉత్తర కొరియా మాజీ దేశాధినేత కిమ్ యోంగ్ నామ్ (97) మరణించారు. నవంబరు 3న 1998 నుంచి 2019 వరకు దేశాధ్యక్షుడిగా ఉన్నారు.

నవంబరు 22, 23 తేదీల్లో దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జీ-20 దేశాల శిఖరాగ్ర సదస్సు నిర్వహించారు. ప్రధాని మోదీ ఈ సదస్సులో పాల్గొని 'సమ్మిళిత, సుస్థిర ఆర్థికాభివృద్ధి' అనే అంశంపై ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదని, అది ఏ రూపంలో ఉన్నా తెగనాడాల్సిందేనని జీ-20 సదస్సు తీర్మానం చేసింది.

✦ భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ (34) న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికయ్యారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా భారత్‌లో జన్మించి అమెరికాలో స్థిరపడిన గజాలా హష్మీ విజయం సాధించారు. సిన్సినాటి మేయర్‌గా భారత సంతతికి చెందిన అఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికయ్యారు.

✦ ఎడెల్‌గివ్ హురున్ ఇండియా ఫిలాంత్రఫీ జాబితా-2025 ప్రకారం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ దేశంలో 2025లో దాతృత్వ కార్యక్రమాలకు అత్యధిక మొత్తం అందించిన వారిలో అగ్రస్థానంలో నిలిచారు. 2025లో ఈయన కుటుంబం రూ.2,708 కోట్లు దానం చేసింది. గత ఐదేళ్లలో దేశంలో అత్యంత దానశీలిగా శివ్ నాడార్ నిలవడం ఇది నాలుగోసారి. జాబితాలో తర్వాత స్థానాల్లో ముఖేష్ అంబానీ, బజాజ్ కుటుంబం, కుమార్ మంగళం బిర్లా కుటుంబం, గౌతమ్ అదానీ కుటుంబం ఉన్నాయి.

✦ జాతీయ గేయం వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నవంబరు 7న ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో స్మారక స్టాంపు, ప్రత్యేక నాణెం విడుదల చేశారు. ఏడాది పొడవునా జరిగే 'వందేమాతరం' ఉత్సవాలను ప్రారంభించారు.



ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియాన్ని నవంబరు 1న ఈజిప్ట్‌లో ప్రారంభించారు. దాదాపు రూ.8,320 కోట్ల వ్యయంతో కైరోలోని గాజా పిరమిడ్‌ల వద్ద నిర్మించిన ఈ మ్యూజియంలో ఈజిప్టు పురాతన నాగరికతను ప్రతిబింబించే 50 వేల కళాఖండాలు కొలువు దీరాయి.

✦ దేశంలోనే తొలిసారిగా ఆధునిక సాంకేతికతతో ఆరు గంటల్లోనే వివిధ జీవవ్యర్థ పదార్థాల (బయోవేస్ట్)ను పోషకాలు అధికంగా ఉండే జీవఎరువు (బయోఫెర్టిలైజర్)గా మార్చే భారీ పరిశ్రమను హైదరాబాద్‌లోని జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసేందుకు వియత్నాంకు చెందిన ప్రసిద్ధ జీవ ఎరువుల తయారీ సంస్థ 'బయోవే'తో అగ్రి వర్సిటీ ఒప్పందం కుదుర్చుకుంది.

✦ కర్బన ఉద్గారాలను పీల్చుకునే ఉష్ణమండల అరణ్యాల సంరక్షణ కార్యక్రమం (టీఎఫ్ఎఫ్ఎఫ్- ట్రాపికల్ ఫారెస్ట్ ఫర్ ఎవర్ ఫెసిలిటీ)లో భారత్ నవంబరు 8న పరిశీలకు రాలి హోదాలో చేరింది. బ్రెజిల్ రూ.12,500 కోట్ల డాలర్లతో టీఎఫ్ఎఫ్ఎఫ్ నిధిని ప్రారంభించింది. ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు ఈ కార్యక్రమానికి నిధులు సమకూరుస్తాయి.

✦ జన్యు శాస్త్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ఆధునిక శాస్త్రాన్ని పునర్నిర్మించిన మార్గదర్శక బయాలజిస్ట్, డీఎన్ఏ డబుల్ హెలిక్స్‌ను కనుక్కోవడంలో సహాయపడి, హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్‌కు నాయకత్వం వహించిన జేమ్స్ డి.వాట్సన్ (97) నవంబరు 6న న్యూయార్క్‌లో మరణించారు.

✦ నవంబరు 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆఫ్రికాలోని అంగోలాలో పర్యటించారు. అధ్యక్షుడు జోవో మాన్యుయేల్ గొన్ సాల్వెష్ లోరెన్సోతో సమావేశమయ్యారు. భారత రాష్ట్రపతి అంగోలాలో పర్యటించడం ఇదే తొలిసారి.

✦ నవంబరు 12 నుంచి 14 వరకు హైదరాబాద్‌లోని భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం (ఇన్‌కాయిస్)లో 32వ అంతర్జాతీయ సునామీ సదస్సు నిర్వహించారు.

✦ మూడు రోజుల బోట్స్‌వానా పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశాధ్యక్షుడు డ్యూమా గిడియోన్ బోకోతో నవంబరు 12న భేటీ అయ్యారు. 2026లో బోట్స్‌వానా, భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు 60వ ఏట అడుగుపెట్టనున్నాయి. భారతరాష్ట్రపతి బోట్స్‌వానాలో పర్యటించడం ఇదే మొదటిసారి.

✦ కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో జల్ సంచయ్ జన్ భాగీదారీ (జన భాగస్వామ్యంతో జల సంరక్షణ) విభాగం కింద తెలంగాణ జాతీయ స్థాయిలో తొలి ర్యాంకు సాధించింది.

✦ నవంబరు 10-13 వరకు ప్రపంచ ఆక్వాకల్చర్ సదస్సు-2025ను హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించారు.



నవంబరు 2న ఇస్రో సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి బాహుబలి రాకెట్‌గా పేరొందిన 'ఎల్‌వీఎం3-ఎం5' వాహక నౌక ద్వారా ఈ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టారు. 2013లో ప్రయోగించిన జీశాట్-7 ఉపగ్రహ స్థానంలో ఇది సేవలు అందిస్తుంది.

✦ భారత క్రీడాకారిణి అనుపమ రామచంద్రన్ మహిళల ప్రపంచ స్నూకర్ టైటిల్-2025ను నెగ్గింది. ప్రపంచ స్నూకర్ టైటిల్ (15-రెడ్) సాధించిన తొలి భారత మహిళా క్రీడాకారిణిగా ఆమె ఘనత సాధించింది.

✦ సీఐఐ భాగస్వామ్య సదస్సును ఏపీ ప్రభుత్వం విశాఖపట్నంలో నిర్వహించింది. మూడు రోజుల్లో 12 రంగాల్లో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు, 613 ఒప్పందాలు కుదిరాయి. తద్వారా 16.31 లక్షల మందికి ఉద్యోగావకాశాలు రానున్నట్లు అంచనా.

✦ టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టాటా ఎలక్ట్రిక్ మొబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శైలేజ్ చంద్ర 'ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ మోటార్ వెహికల్ మ్యానుఫ్యాక్చరర్స్' (ఓఐసీఏ) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.



మిస్ యూనివర్స్-2025 టైటిల్ విజేతగా ఫాతిమా బాష్ (మెక్సికో) నిలిచింది. థాయ్‌లాండ్‌లో జరిగిన ఈ పోటీల్లో తొలి రన్నరప్‌గా ప్రవీణార్ సింగ్ (థాయ్‌లాండ్), రెండో రన్నరప్‌గా వెనుజువెలాకు చెందిన స్టిఫానీ అబాసలీ నిలిచారు.

✦ భారతదేశపు మొదటి క్వాంటం డైమండ్ మైక్రోస్కోప్‌ను న్యూదిల్లీలో జరిగిన ఈఎస్‌టీఐసీ-2025 (ఎమర్జింగ్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్)లో ఆవిష్కరించారు. ఐఐటీ బాంబేలోని పీ-క్వెస్ట్ గ్రూప్ అభివృద్ధి చేసిన ఈ మైక్రోస్కోప్ న్యూరోసైన్స్, సెమీకండక్టర్ విశ్లేషణ, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో ఉపయోగపడుతుంది.

✦ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 17 ఏళ్ల కుంచల కైవల్య రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక వ్యోమగామి శిక్షణ కార్యక్రమానికి ఎంపికైంది. 2026 నుంచి 2029 వరకు ఫ్లోరిడాలో జరిగే శిక్షణ కార్యక్రమం అనంతరం కైవల్య 2029 అంతరిక్ష మిషన్‌లో పాల్గొంటుంది.

✦ సవరించిన భారత్ నెట్ పథకాన్ని పూర్తిగా అమలుచేసిన మొదటి రాష్ట్రంగా పంజాబ్ నిలిచింది.

✦ ప్రపంచంలో 2024లో అత్యధిక క్షయ కేసులు భారత్‌లోనే నమోదయ్యాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకటించింది. తర్వాత స్థానాల్లో ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, చైనా, పాకిస్థాన్ ఉన్నట్లు పేర్కొంది.

✦ వృక్షమాతగా గుర్తింపు పొందిన 'సాలుమరద' తిమ్మక్క (114) నవంబరు 14న బెంగళూరులో మరణించారు.

✦ ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీ(ఎఫ్ఐహెచ్) ఉత్తమ పురుష ఎంపైర్(2025)గా భారత హాకీ ఎంపైర్ రఘుప్రసాద్ ఎంపికయ్యారు. తన కెరీర్ మొత్తం మీద 198 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో విధులు నిర్వహించాడు.

✦ జేడీయూ అధినేత నీతీష్ కుమార్ నవంబరు 20న బిహార్ 22వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన సీఎం పదవి చేపట్టడం ఇది పదోసారి. 2000లో నీతీష్ తొలిసారి అధికారంలోకి వచ్చారు.

✦ దేశవ్యాప్తంగా కార్మికులందరికీ సామాజిక భద్రత న్యాయం అందించేందుకు నవంబరు 21న నాలుగు కార్మిక (లేబర్) కోడ్‌లను అమల్లోకి తీసుకొచ్చినట్లు కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో రూపొందించిన వేతనాల కోడ్-2019, పారిశ్రామిక సంబంధాల కోడ్-2020, సామాజిక భద్రత కోడ్-2020, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం- పని ప్రదేశాల్లో పరిస్థితుల కోడ్-2020 అనే నాలుగు కోడ్‌లు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి.

✦ కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి ఇస్తున్న ఆర్టికల్ 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తేవాలని కేంద్రం ప్రతిపాదించింది. చట్టసభల్లేని కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్-నికోబార్ దీవులు, దాద్రా-నగర్ హవేలీ, దమన్-దీవ్ ప్రస్తుతం అధికరణం 240 పరిధిలో ఉన్నాయి.

✦ మహిళల కోసం జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) 24 గంటలు అందుబాటులో ఉండే కొత్త హెల్ప్‌లైన్ నంబరు 14490ను నవంబరు 24న ప్రారంభించింది.

✦ నవంబరు 24న సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. దేశ న్యాయవ్యవస్థలో ఈ అత్యున్నత పదవి చేపట్టిన తొలి హరియాణా వాసిగా ఘనత సాధించారు. 2027, ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగుతారు.

✦ భారత అంధ మహిళల క్రికెట్ జట్టు తొలి టీ-20 వరల్డ్‌కప్ విజేతగా నిలిచింది. రన్నరప్‌గా నేపాల్ నిలిచింది.

✦ మహిళల కబడ్డీ ప్రపంచకప్‌ను భారత్ నెగ్గింది. నవంబరు 24న ఢాకాలో జరిగిన ఫైనల్లో భారత్ 35-28తో చైనీస్ తైపీని ఓడించింది. రీతూనేగి సారథ్యంలోని భారత జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టైటిల్ నిలబెట్టుకుంది.

✦ హైదరాబాద్ మహానగరం మరింత విస్తరించి బృహత్ నగరంగా మారనుంది. బాహ్యవలయ రహదారి (ఓఆర్‌ఆర్) లోపల, దాన్ని ఆనుకుని బయట ఉన్న 27 నగర, పురపాలక సంఘాలను గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.

అరవింద్ పనగడియా నేతృత్వంలోని 16వ ఆర్థిక సంఘం 2026-31 మధ్య కాలానికి రాష్ట్రాలకు పంపిణీ చేసే ఆర్థిక వనరులకు సంబంధించిన నివేదికను నవంబరు 17న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసింది. ఈ కొత్త సిఫార్సులు 2026, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. 2023, డిసెంబరు 31న 16వ ఆర్థిక సంఘాన్ని కేంద్రం ఏర్పాటు చేసింది.

✦ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ ప్రజాస్వామ్యం, ఎన్నికల సహాయ అంతర్జాతీయ సంస్థ (ఐడీఈఏ) అధ్యక్ష పదవికి ఎన్నికయ్యారు.

✦ ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంలో మానవ హక్కుల ఉల్లంఘనపై విచారణ జరిపేందుకు ఏర్పాటైన ప్యానెల్‌కు నేతృత్వం వహించేందుకు ఒడిశా మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్ ఎన్నికయ్యారు.

✦ ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం (జులై-సెప్టెంబరు)లో భారత్ 8.2 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది ఆరు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి.

రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్

(c) eenadu

సమర్థునికి పట్టాభిషేకం
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
ఒంగోలు పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు, శాసనసభ్యులు, కనిగిరి
స్నేహశీలి, మృదుస్వభావి మా ఆత్మీయ శ్రేయోభిలాషులు
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
నేడు టి.డి.పి. ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులుగా
ప్రమాణ స్వీకారం చేయుచున్న శుభ సందర్భంగా
వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ..
భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను చేపట్టాలని
ఆకాంక్షిస్తూ... మీ
రెడ్డి వెంకటరెడ్డి
దవనగిరి, కర్ణాటక

మార్కాపురం

•మార్కాపురం • యర్రగొండపాలెం

అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు, ఇతర అధికారులు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం, రైల్వే ప్రాజెక్టుల భూసేకరణ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. అర్జీల పరిష్కార వివరాలను ఆన్‌లైన్లో పొందుపరిచే విధంగా చూడాలన్నారు. డీఆర్ఓ ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

జిల్లా ఇన్‌ఛార్జ్ అధికారుల నియామకం

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లాకు సంబంధించి పలు శాఖలకు జిల్లా ఇన్‌ఛార్జి అధికారులను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. మార్కాపురం జిల్లా ఆబ్కారీ ఇన్‌ఛార్జి అధికారిగా **షేక్ ఆయేషాబేగం**ను ప్రభుత్వం నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆమె ప్రకాశం జిల్లా అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. పంచాయతీకి.. ఎం.వెంకటేశ్వరరావు ముస్లిం మైనార్టీకి.. జె.పార్థసారధి, ప్రజా రవాణ శాఖకు సత్యనారాయణ, ఖజానా శాఖకు కె.రాజ్‌కుమార్ ఇన్‌ఛార్జిగా ప్రభుత్వం నియమించింది. కె.రాజ్‌కుమార్ శుక్రవారం డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యాలయంలో విధుల్లో చేరినట్లు కార్యాలయం అధికారులు చెప్పారు.

కార్యాలయాల పేర్ల మార్పు షురూ..

మార్కాపురం మండల సమాఖ్య నూతన బోర్డు వద్ద సిబ్బంది

న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం: మార్కాపురం జిల్లా ఆవిర్భావంతో ప్రభుత్వ కార్యాలయాల నామఫలకాల మార్పు వేగవంతమైంది. స్థానిక ఎస్సీ బీసీ కాలనీ డ్వాక్రా బజారులోని వెలుగు కార్యాలయంలో సిబ్బంది మార్పులు చేపట్టారు. మండల మహిళా సమాఖ్య నామఫలకంలో జిల్లా పేరును మార్కాపురం జిల్లాగా మారుస్తూ నూతన బోర్డును ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఏపీఎం పిచ్చయ్య, స్త్రీనిధి ఏజీఎం చిన్నబుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

● **పొదిలి:** పొదిలి మండలం మార్కాపురం జిల్లాలో కలవడంతో నగర పంచాయతీలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా పేరును మార్చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, నగర పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయం తదితర చోట్ల ప్రకాశం జిల్లా స్థానంలో మార్కాపురం జిల్లా అని మార్పు చేయించారు. ఇప్పటి వరకు పొదిలి పోలీసు సర్కిల్ కార్యాలయం దర్శి సబ్ డివిజన్‌లో ఉండేది. ఇకపై పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల పోలీసుస్టేషన్లు, పొదిలి సర్కిల్ కార్యాలయం కనిగిరి సబ్ డివిజన్‌లోకి మారింది. దీంతో ఆయా కార్యాలయాల్లోను జిల్లా, సబ్‌డివిజన్ పేర్లను అధికారులు మారుస్తున్నారు.

పొదిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా పేరు మారిన బోర్డు

మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఉన్న చెంచు గిరిజన మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనీ కూటమి ప్రభుత్వం ఎక్కువగా పాటుపడుతోందని తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. స్థానిక వైటీసీలో కుట్టుపనిలో శిక్షణ పొందిన 60మంది చెంచు మహిళలకు శుక్రవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బారావు, చిట్యాల వెంగళరెడ్డి, గిరిజన నాయకులు అంజయ్య, ఈదన్న పాల్గొన్నారు.

▸ **యర్రగొండపాలెం:** ప్రజా సమస్యలపై తెదేపా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో పరిష్కార మార్గాలు చూపిస్తున్నామని తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సంబంధిత అధికారులకు వాటిని పంపించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ▸ యర్రగొండపాలెం పాస్టర్స్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎరిక్షన్‌బాబు రూ.లక్ష విరాళంగా ఇచ్చారని పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు చేదూరి లక్ష్మయ్య తెలిపారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పంటల సాగులో నానో యూరియా వాడకం విధానంపై మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ రైతులకు అవగాహన కల్పించారు. మర్రిపాలెంలో శుక్రవారం జరిగిన పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జొన్న పంటను పరిశీలించారు. నానో యూరియా వాడకంతో కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు పరిపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని పీఎస్‌కాలనీ, ఎస్సీబీసీకాలనీ, కంభంరోడ్డు, విజయటాకీస్ తదితర ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి
–కె.సుబ్బారావు, పట్టణవాసి

✓: ప్రస్తుతం పట్టణంలో వీధి కుక్కలను పట్టేందుకు ఒంగోలు నుంచి సిబ్బందిని పిలిపించాం. వాటికి కు.ని. వ్యాక్సిన్స్ వేయిస్తున్నాం. వాటి బెడద నుంచి పరిష్కారం చూపిస్తాం. –డీవీఎస్.నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

త్రిపురాంతకం, న్యూస్‌టుడే:

?: మండలంలోని సోమేపల్లి చర్చి వద్ద మురుగునీరు ప్రధాన రహదారిపై రావటంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించగలరు.
- స్థానికులు, సోమేపల్లి.

✓: మురుగు నీరు రోడ్డుపై ప్రవహించకుండా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.
రాజారావు, పంచాయతీ కార్యదర్శి, సోమేపల్లి.

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: మండలంలోని కాట్రకుంట రోడ్డు గుంతలు, చిల్లచెట్లతో రోడ్డు అధ్వానంగా ఉంది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రాత్రి వేళ మూలమలుపులు తెలియక ప్రమాదాలు జరుగుతున్నాయి. సమస్యను పరిష్కరించగలరు. వెంకటరావు, కాట్రకుంట

✓: రహదారి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే సమస్యను పరిష్కరిస్తాం. శ్రీనివాసరెడ్డి, పీఆర్ఏఈ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే

?: జమ్మిదోర్నాలో తాగు నీటి ట్యాంకు లేకపోవడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – నాగరాజు, జమ్మిదోర్నాల.

✓: జమ్మిదోర్నాలలో నీటి ట్యాంకు నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం .– భ్రమరాంబికదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, దోర్నాల.

పెద్దారవీడు, న్యూస్‌టుడే

?: ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారి అధ్వానంగా ఉంది. బడికి వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.– రాజు యాదవ్, సుంకేసుల.

✓: పరిశీలించి తాత్కాలిక మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తాం. – జాన్ సుందరం, ఎంపీడీవో, పెద్దారవీడు.

సాగర్ జలం.. తీర్చాలి పుర దాహం

▸ పైపులైన్ల పనుల్లో వేగం పెంచాలంటున్న ప్రజలు

పట్టణంలో నిర్మాణంలో సాగర్ పైపులైన్

న్యూస్‌టుడే, మార్కాపురం:

మార్కాపురం డివిజన్లో కాలాలతో సంబంధం లేకుండా ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. మార్కాపురంలో ప్రస్తుతం వారానికి రెండు రోజులు సాగర్ నీటి సరఫరా చేస్తున్నారు. అయినా ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతూనే ఉన్నారు. ఈ కొత్త సంవత్సరమైనా పైపులైన్ల నిర్మాణ పనులు పూర్తిచేసి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

35 వార్డులు, లక్షమంది జనాభా..

మార్కాపురం పట్టణంలో 35 వార్డులున్నాయి. పట్టణంలో అధికారికంగా 75 వేల మంది జనాభా ఉన్నారు. ఇటీవల పెరిగిన జనాభా పరంగా చూసుకుంటే లక్ష మంది ఉంటారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా నీటి వనరులు అందడం లేదని పుర ప్రజలు వాపోతున్నారు.

రూ.5.22 కోట్లతో నిర్మాణం..

మార్కాపురం పట్టణంలో పూర్తిగా మరమ్మతులకు గురైన అయిదు వార్డుల్లో నూతనంగా సాగర్ పైపులైన్ల నిర్మాణ పనులు రూ.5.22 కోట్లతో చేపట్టారు. 40 శాతం మేర పనులు పూర్తి అయ్యాయి. మరో 60 శాతం పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. అన్ని వార్డుల్లో సాగర్ పైపులైన్ల సమస్యను పరిష్కరించి నీటిని వారంలో కనీసం నాలుగు రోజులైనా సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పెద్దచెరువును మంచినీటి ట్యాంకుగా మార్చాలి

మార్కాపురం పట్టణ నడిబొడ్డున దాదాపు 500 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో చెరువు ఉంది. దీన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఎస్ఎస్ ట్యాంకుగా మార్చితే భవిష్యత్తులో నీటి కష్టాలు ఉండవని పలువురు కోరుతున్నారు. జిల్లా అయిన నేపథ్యంలో మంచినీటి చెరువుగా మార్పు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఒంగోలు నగర పాలికలో నడిబొడ్డున చెరువును మంచి నీటి చెరువుగా మార్చారని అంతేకాకుండా సంతనూతలపాడు వద్ద కూడా పట్టణానికి సమీపంలోనే మంచి నీటి చెరువు ఉందని ఆ విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రీసర్వే సద్వినియోగం చేసుకోవాలి

జమ్మనపల్లిలో భూముల రీసర్వేను పర్యవేక్షిస్తున్న తహసీల్దారు చిరంజీవి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే 4వ విడత కార్యక్రమాన్ని శుక్రవారం మార్కాపురం మండలంలో రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. జమ్మనపల్లి, పెద్దనాగులవరం, రాయవరం, మాల్యవంతునిపాడు గ్రామాల్లో తహసీల్దారు చిరంజీవి భూమిపూజ చేసి, అనంతరం పనుల పనితీరును పరిశీలించారు. ప్రజలు భూములకు సంబంధించిన పత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు, సర్వేయర్లు, ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు పాసుపుస్తకాలు అందజేస్తున్న అధికారులు, నాయకులు

▸ **పెద్దదోర్నాల, న్యూస్‌టుడే:** భూముల రీసర్వేను విజయవంతం చేయాలని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి కోరారు. యడవల్లిలో శుక్రవారం ఆయన రీసర్వేను ప్రారంభించారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వం నూతన పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగేశ్వరరావు, వీఆర్వో శ్రీను పాల్గొన్నారు.

▸ **పొదిలి, న్యూస్‌టుడే:** భూముల రీసర్వే తరువాత ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేస్తున్నట్లు తహసీల్దార్ ఎం.వి.క్రిష్టారెడ్డి చెప్పారు. శుక్రవారం నిమ్మవరం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. మండలం మొత్తం 5099 పాసు పుస్తకాలు మంజూరయ్యాయన్నారు. ఈ గ్రామంలో 377 పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు, తెదేపా మండల అధ్యక్షులు అంజిరెడ్డి, ఎంవి పాలెం పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యడవల్లిలో రీసర్వేను ప్రారంభిస్తున్న తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి-మార్కాపురం మార్గంలో మాదాలవారిపాలెం సమీపంలో ఆటో, ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. వెంకట్రావు అనే వ్యక్తికి చేతికి గాయమైంది. మరో వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు. ఇరువురిని పొదిలి 108 సిబ్బంది సీహెచ్‌సీకి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.

పొగ మంచులో 'దారి' చూసుకో..

అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై పొగ మంచు కప్పేయడంతో వాహనదారులు శుక్రవారం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అర్ధరాత్రి దాటిన తరువాత మొదలైన పొగమంచు ఉదయం 8 గంటల వరకు త్రిపురాంతకంలోని బైపాస్‌ను కప్పేసింది. దీంతో దగ్గరికి వచ్చేవరకూ వాహనాలు కనిపించకపోవడంతో చోదకులు అవస్థలు పడ్డారు. -త్రిపురాంతకం, న్యూస్‌టుడే

జగదాంబ అమ్మవారికి పూజలు

పట్టణంలోని మార్కండేశ్వర స్వామి ఆలయంలో వెలిసిన జగదాంబ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం**

నియంత్రిక ఇచ్చారు.. సరఫరా మరిచారు

ఈ చిత్రంలో కనిపిస్తోంది నూతన నియంత్రిక. మార్కాపురం పట్టణానికి సమీపంలో ఉన్న తర్లుపాడు మండలంలోని సీతానాగులవరం గ్రామంలో ఉంది. ఇక్కడ లో వోల్టేజ్ విద్యుత్ అంతరాయాన్ని నివారించేందుకు రెండు 100కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను 4 నెలల క్రితం ఏర్పాటు చేశారు. అయితే వాటికి ఇంత వరకు సరఫరా కనెక్షన్ ఇవ్వకపోవడంతో అవి నిరుపయోగంగా దర్శమిస్తున్నాయి. దీంతో విద్యుత్ సమస్య గ్రామంలో అలానే మిగిలిపోయిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం**

చోదకులకు వైద్య పరీక్షలు తప్పనిసరి

మాట్లాడుతున్న మార్కాపురం ఎంవీఐ మాధవరావు

మార్కాపురం: ఆర్టీసీ డ్రైవర్లు తప్పనిసరిగా వైద్యపరీక్షలు చేయించుకోవాలని మార్కాపురం ఎంవీఐ మాధవరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంవీఐ మాట్లాడుతూ డ్రైవర్లు తప్పనిసరిగా నేత్రపరీక్షలు, ఏడాదికి ఒక్కసారి ఆరోగ్యో పరీక్షలు చేయించుకోవాలన్నారు. బస్సులు నడిపే సమయంలో చరవాణిలో మాట్లాడ వద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం నరసింహులు, అధికారులు పాల్గొన్నారు. ▸ **పొదిలి:** వాహనచోదకులు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్ సూచించారు. శుక్రవారం పొదిలి పెద్దబస్టాండ్ కూడలిలో నిబంధనలు పాటించని వాహనచోదకులకు జరిమానాలు విధించారు. వాహనాలు నడుపుతున్న మైనర్లను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ▸ **మార్కాపురం పట్టణం:** బైక్‌ను నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు శిరస్త్రాణం ధరించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఏ. మాధవరావు సూచించారు. జాతీయ భద్రతా మాస వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సమావేశంలో మాట్లాడారు.

ఇరు వర్గాల మధ్య ఘర్షణ

● ఏడుగురికి గాయాలు

ఘర్షణకు దిగిన వారితో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: యడవల్లిలో రెండు సామాజిక వర్గాల మధ్య గురు, శుక్రవారాల్లో జరిగిన ఘర్షణలో ఏడు మందికి గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం పాత కక్షల నేపథ్యంలో గురువారం ఒక వర్గానికి చెందిన వ్యక్తులు మరో వర్గానికి చెందిన బత్తుల ఏడుకొండలుపై దాడి చేసి గాయపరిచారు. గురువారం రాత్రి సమాచారం అందుకున్న ఎస్సై వెంకట రమణయ్య రెండు వర్గాలకు సర్దిచెప్పి పంపించారు. శుక్రవారం ఉదయం రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. బైకు నడిపి వెంకటేశ్వర్లు, శంకర్, యల్లమ్మ, సంఘవిలతో పాటు ఏడుకొండలు వర్గానికి చెందిన కుంచెల రాములు, వెంకటరాముడికి గాయాలయ్యాయి. వారిని పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించి ప్రాథమిక చికిత్సలు అందించారు. సమాచారం అందుకున్న మార్కాపురం సీఐ సుబ్బారావు, మార్కాపురం గ్రామీణ ఎస్సై అంకమ్మరావు, పెద్దారవీడు ఎస్సై సాంబశివయ్యలు ఇరు వర్గాలను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. దాడుల్లో పాల్గొన్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కందిలో కాయ ఈగ నివారణకు సూచనలు

పొదిలి, న్యూస్‌టుడే: కంది పంటలో కాయ ఈగ నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని దర్శి కృషివిజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ సూచించారు. శుక్రవారం మండలంలోని అక్కచెరువు గ్రామంలో జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని దీని నివారణకు ప్రొఫెనోఫాస్ 400 మి.లీ. లేదా థయాక్లోప్రిడ్ 100 మి.లీ. లను ఎకరానికి పిచికారీ చేయాలన్నారు.

సీఐటీయూ మహాసభల విజయవంతానికి పిలుపు

బెలూన్లతో ప్రచారం నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో లో ఈనెల 4వ తేదీన జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు డీకేఎం.రఫీ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సభను జయప్రదం చేయాలని కోరుతూ ఎర్రబెలూన్‌లు ఎగురవేసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాసభకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి రానున్న నేపథ్యంలో మార్కాపురం జిల్లా నుంచి సైతం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక విధానాలపై గర్జనను గట్టిగా వినిపించాల్సిన ఆవశ్యక ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె.సుబ్బరాయుడు, జి.హరి, చెన్నకేశవులు, పి.శ్రీను, కనకయ్య, శశిరెడ్డి పాల్గొన్నారు.

వానరాల దెబ్బకు ప్రజల బెంబేలు

పెద్దదోర్నాల: పెద్దదోర్నాలలోని సామాజిక ఆరోగ్యకేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణల్లో కోతులు అధికంగా సంచరిస్తున్నాయి. దీంతో రోగులు వైద్యశాలకు వెళ్లేందుకు భయపడుతున్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చెట్ల కింద కూర్చుని చదువుకునే సమయంలో కోతులు సంచరిస్తుండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారుల్లో ఉదయాన్నే కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతుండటంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి తప్పించాలని ప్రజలు కోరుతున్నారు.

పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంచరిస్తున్న వానరాలు

రోడ్లకు మరమ్మతులు.. సాఫీగా రాకపోకలు

☛ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ

న్యూస్‌టుడే, మార్కాపురం

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారుల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించింది. దీంతో రాకపోకలకు వాహనదారులకు ఇబ్బందులు తగ్గిపోతున్నాయి .గత వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్లను పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల ద్వారా రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు గుంతలమయమైన రహదారులను కూడా మరమ్మతులు చేపడుతున్నారు.

పశ్చిమంలో ఆర్అండ్ బీ నిధులతో..

మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల పరిధిలోని ప్రధాన రహదారుల్లో పనులు చేపట్టారు. వీటిల్లో 28 పనులను పూర్తి చేసి 284.74 కిలో మీటర్లు మేర పనులు పూర్తి చేసి ప్రజలకు రాకపోకలకు మార్గం సుగమం చేశారు. ఈ రహదారుల నిర్మాణానికి రూ.3.93 కోట్లు ఖర్చు చేశారు. రహదారులకు ఇరువైపులా చెట్ల తొలగింపు కార్యక్రమం కూడా చేపట్టారు. నూతనంగా డివిజన్‌లో 2025-26 ఏడాదికి 4 రహదారుల పనులకు రూ.7.05 కోట్లు, రాష్ట్ర రహదారులు వెడల్పు చేయడానికి 3 పనులకు రూ. 7.50 కోట్లు. అంతేకాకుండా నాబార్డు కింద 3 పనులకు రూ.3.80 కోట్లు మంజూరైనట్లు ఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

రూపు మారిన మార్కాపురం రోడ్డు

పంచాయతీరాజ్.. పల్లె పండుగ కింద..

యర్రగొండపాలెం: పశ్చిమంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పల్లెపండగ కార్యక్రమం ద్వారా పల్లెల్లో రహదారులన్నీ మెరుగ్గా మారాయి. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఉపాధిహామీ పథకం నిధులతో పల్లెపండగ పేరుతో 327 పనులకు 71.64 కిలోమీటర్ల మేర నిర్మాణం చేశారు. ఈ పనులకు రూ.45.24 కోట్లు ఖర్చు చేశారు. అదే విధంగా రహదారుల మరమ్మతులకు 24 పనులకు రూ.9.73 కోట్లు ఖర్చు చేసినట్లు ఈఈ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

(c) eenadu

సుంకేసుల బాట సమీపాన దెబ్బతిన్న రోడ్డు

34 కి.మీ.లు 100 గుంతలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నందికొట్కూరు-నంద్యాల మార్గంలో మిడుతూరు మండల పరిధిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గత వైకాపా ప్రభుత్వ పాలనలో రహదారులకు మరమ్మతులు చేయలేదు. నిధులు మంజూరు చేయాలని విన్నవించినా పట్టించుకోలేదు. ఫలితంగా ప్రయాణం నరకప్రాయంగా మారింది. గతేడాది ముగ్గురు మృత్యువాత పడగా 20 మందికి పైగా గాయపడ్డారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంలోనూ అధికారులు విఫలమయ్యారు.

▸▸ నందికొట్కూరు నుంచి నంద్యాల వరకు సుమారు 78 కిలోమీటర్లు ఉంది. మిడుతూరు మండల పరిధిలోని వీపనగండ్ల గ్రామం నుంచి తలముడిపి గ్రామం సమీపాన గని రహదారి వరకు 34 కి.మీ. పొడవునా విస్తరించి ఉంది.

▸▸ వీపనగండ్ల బాట, పాల డెయిరీ, ఉప విద్యుత్తు కేంద్రం, సుంకేసుల బాట, రోళ్లపాడు, తలముడిపి ప్రాంతాల వద్ద ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. 34 కి.మీ మార్గంలో వందకు పైగా గుంతలు ఉండటం గమనార్హం. దీంతో వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు.

▸▸ వీపనగండ్ల బాట నుంచి రోళ్లపాడు గ్రామం వరకు రహదారి మొత్తం గుంతలమయమైంది. రాత్రివేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. 2023లో సుమారు 40 ప్రమాదాలు జరగ్గా.. ఏడుగురికి పైగా మృత్యువాత పడ్డారు.

▸▸ 2024లో మరమ్మతులు చేసినా పనుల్లో నాణ్యత కరవైంది. గతేడాది సుమారు 15 ప్రమాదాలు జరిగాయి. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు మృత్యువాత పడ్డారు.

తంగడంచలో ఆహారశుద్ధి పరిశ్రమ

■ సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం చర్యలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: తంగడంచలో పరిశ్రమల ఏర్పాటుకు పట్టిన గ్రహణం వీడనుంది.. జూపాడుబంగ్లా మండలం తంగడంచ గ్రామంలో జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన సదుపాయాలు కల్పించి పరిశ్రమ ప్రారంభానికి అడుగులు పడుతున్నాయి. అక్కడ వసతుల కల్పనకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలనకు కమిటీ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ జి.రాజకుమారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఒప్పందం ప్రకారం పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమ, దానికి అదనంగా ఉల్లి పొడి తయారీ చేపట్టాలని జైన్ ఇరిగేషన్ సంస్థ నిర్ణయించింది.

● జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థ రూ.335 కోట్ల వ్యయంతో పీవీసీ, హెచ్‌డీపీఈ పైపులు, వ్యవసాయ ఉత్పత్తులు, స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలతోపాటు పలురకాల పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని 2017లో ప్రతిపాదించింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా సంస్థకు సహకారం అందించలేదు.

కన్నేసి.. కాల్వలో మన్నేసి

■ 100 మీటర్ల పొడవునా పూడ్చివేత ■ స్థిరాస్తి వ్యాపారుల బరితెగింపు

కాల్వను పూడ్చి.. పొలాన్ని చదును చేసి..

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : స్థిరాస్తి వ్యాపారులు బరితెగిస్తున్నారు. నంద్యాల పట్టణ సమీపంలో కేసీ కాల్వ నూనెపల్లె సప్లై ఛానల్‌లోని 2ఎల్ స్లూయిస్ ఫీడర్ ఛానల్‌పై కన్నేసిన అక్రమార్కులు దానిని ధ్వంసం చేసి పూడ్చేశారు. సర్వే నంబరు 203ఏ1బీ, 203ఏ1సీ, 203ఏ3బీలలో వెళ్లే ఈ ఫీడర్ ఛానల్‌ను మట్టితో పూడ్చేశారు. రెండెకరాల్లో స్థిరాస్తి వ్యాపారం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. పొలం మధ్యలో ఉన్న ఈ పంట కాల్వతో వ్యాపారానికి ఇబ్బంది కావడం.. దీనిని పూడ్చేయడం ద్వారా స్థలం కలిసిరావడంతో ఏకంగా దీనిని కనుమరుగు చేశారు. ఇక్కడ సెంటు స్థలం ధర రూ.10 లక్షల పైమాటే. ఎకరా రూ.కోటికిపైగా పలుకుతుండటంతో పొలం యజమానులూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

నిఘా నేత్రం

90 డిగ్రీల కోణంలో మరో కాల్వ

కేసీ పంట కాల్వను పూడ్చేసిన అక్రమార్కులు.. తమకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా.. గుట్టుచప్పుడు కాకుండా తమ స్థలానికి ఒక వైపు 100 మీటర్ల పొడవునా కాంక్రీట్ కాల్వ తవ్వారు. దీనిని పంట కాల్వ ఆకృతిలో కాకుండా.. స్థిరాస్తి వ్యాపారం పుంజుకున్న తర్వాత మురుగు నీరు వెళ్లేలా రూపకల్పన చేశారు. గతంలో ఉన్న పంట కాల్వలో నీళ్లు సాఫీగా ప్రవహించేలా ఉండేది. ప్రస్తుతం నిర్మించిన కాల్వ 90 డిగ్రీల కోణంలో ఉంది. దీంతో నీళ్లు గతంలోలా కాకుండా వంకరగా వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. పొలాలకు నీళ్లు సాఫీగా వెళ్లే అవకాశం లేదు.

పొలం చివరి వైపు నిర్మించిన కాల్వ

కొంతకాలం వేచి చూసి..

కొద్ది నెలల కిందట ఈ కాల్వను అక్రమార్కులు పూడ్చేశారు. సమాచారం అందుకున్న కేసీ కాల్వ అధికారులు వెంటనే దీనిని తెరిపించారు. ఆ తర్వాత కొద్ది కాలం పాటు వేచి చూశారు. ఇటీవల కాల్వకు కొద్ది రోజులపాటు నీటి విడుదల ఆగిపోయింది. వెంటనే రంగంలో దిగిన అక్రమార్కులు దీనిని పూడ్చేశారు. స్థలానికి మరోవైపు కాల్వను అంతేస్థాయిలో హడావుడిగా నిర్మించడం గమనార్హం. ప్రస్తుతం సాగునీటిని కేసీ కాల్వ అధికారులు తమ పరిధిలోని కాల్వ ద్వారా కాక నూనెపల్లె సప్లై ఛానల్ 2ఎల్ స్లూయిస్ ఫీడర్ ఛానల్ కింద ఉన్న ఆయకట్టుకు ప్రైవేటు కాల్వ ద్వారా నీరిచ్చే పరిస్థితి ఏర్పడింది.

ఆయకట్టకట

నూనెపల్లె ఛానల్ పరిధిలో ప్రస్తుతం కాల్వ పూడ్చేసిన ఫీడర్ ఛానల్ కింద 400 ఎకరాల ఆయకట్టు ఉంది. చివరి ప్రాంతానికి రబీ సీజనులో నీరందడం కనాకష్టంగా మారింది. ప్రస్తుతం సాఫీగా మారే ఛానల్ కాకుండా స్వప్రయోజనాల కోసం నిర్మించిన కాల్వతో వంకర తిరిగి పోయే సాగునీటితో చివరి ఆయకట్టు ఉన్న రైతులకు ఇబ్బందులు తప్పవు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

గోదాదేవికి తిరుప్పావై సేవ

అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున గోదాదేవి సన్నిధిలో తిరుప్పావైలోని పాశురాన్ని స్వామికి విన్నవించారు.
– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

నాన్నే శిక్షకుడు

నా పేరు కార్తీక. నాన్న క్రికెటర్ కావడంతో క్రీడలపై ఆసక్తి కలిగింది. ఆయన ప్రోత్సాహంతో సాఫ్ట్‌బాల్ క్రీడపై ఆసక్తి కలిగింది. రోజూ నాన్నే దగ్గరుండి శిక్షణ ఇచ్చేవారు. నేను తొలిసారిగా 2023 అక్టోబరు 16న అనంతపురంలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో సబ్ జూనియర్ అండర్-11 విభాగంలో బౌలర్‌గా సత్తా చాటి బంగారు పతకం సాధించా. అది మరింత ఉత్సాహాన్నిచ్చింది. 2024 నవంబరు 16న అనంతపురంలోని ఆర్డీటీ మైదానంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో (పిచెర్) జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి ఉత్తమ క్రీడాకారిణిగా అవార్డు అందుకున్నా. అదే ఏడాది డిసెంబర్ 20న జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జరిగిన జాతీయస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ (పిచెర్)లో వెండి పతకం పొందా. గతేడాది అక్టోబరు 4 నుంచి 6 వరకు విశాఖపట్నంలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో ఉత్తమ క్రీడాకారిణిగా ఎంపిక చేశారు. ఈ నెలలో జాతీయస్థాయి పోటీలు జరగనున్నాయి. అందులో రాష్ట్రానికి మరో పతకం తీసుకొని రావడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా.– న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

ఉల్లి రైతులకు రూ.99.92 కోట్లు

వాతావరణంలో మార్పులు.. ధరలు పతనమవడంతో తీవ్రంగా నష్టపోయిన ఉల్లి రైతులకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేసింది. కర్నూలు జిల్లా పరిధిలో 31,352 మంది రైతులకు సంబంధించి సుమారు రూ.99.92 కోట్ల మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేయనుంది. నంద్యాలలో 14వేల ఎకరాల్లో పంట సాగు చేసినా ఒక్కరికీ ఇవ్వకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

● కర్నూలు జిల్లాలో 8 నియోజకవర్గాల పరిధిలో 54,061.97 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేసి ప్రతిపాదనలు పంపారు. దీనిని పరిశీలించిన ప్రభుత్వం అన్నదాతలకు ఊరట కలిగించేలా నిర్ణయం తీసుకుంది.

నియోజకవర్గం	బాధిత రైతులు	విస్తీర్ణం (ఎకరాల్లో..)	మొత్తం (రూ.కోట్లల్లో)
కోడుమూరు	8,890	14,319.29	27.52
పత్తికొండ	7,620	16,986.49	33.27
ఆలూరు	4,100	8,257.56	15.40
పాణ్యం	2,526	4,253.92	8.43
ఎమ్మిగనూరు	3,422	4,511.27	6.11
మంత్రాలయం	4,027	4,620.99	7.09
ఆదోని	739	1,074.11	2.01
కర్నూలు	28	38.34	0.08 (వేలు)

● కోడుమూరు మండల కేంద్రంలోని జీవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈనెల 3న రైతుసభ నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు చేతులమీదుగా రైతుల ఖాతాలకు నేరుగా పరిహారం జమ చేసే ప్రక్రియ ప్రారంభించనున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

రైల్‌వన్‌లో రాయితీ

RailOne

రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే శాఖ కొత్త సంవత్సరం శుభవార్త చెప్పింది. రైల్‌వన్ యాప్‌లో జనరల్ టికెట్లు కొనుగోలు చేస్తే 3 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఫోన్‌పే, గూగుల్‌పే, యూపీఐ, పేటీఎం వంటి అన్ని డిజిటల్ లావాదేవీలకు వర్తిస్తుంది. రైల్‌వన్ యాప్‌లో ఆర్-వ్యాలెట్ ద్వారా చెల్లిస్తే అదనంగా 3 శాతం క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. దీంతో ప్రయాణికులకు 6 శాతం మేర రాయితీ లభిస్తుంది. రిజర్వుడ్ టికెట్లకు ఇది వర్తించదు. ఈ రాయితీ జనవరి 14 నుంచి అమల్లోకి రానుంది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం దీన్ని అమలు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

వీరందరికీ ప్రయోజనం

- ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా నిత్యం 60కి పైగా రైళ్లు వెళ్తుంటాయి. సుమారు 10వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు.
- గుంటూరు-ఔరంగాబాద్, కాచిగూడ-గుంటూరు, గుంటూరు-తిరుపతి, మచిలీపట్నం-ధర్మవరం, నంద్యాల-కర్నూలు, నంద్యాల-రేణిగుంట, యశ్వంత్‌పుర్-సత్రగంజ్, గోవా-హావ్‌డా తదితర రైలు మార్గాలు ఉన్నాయి.
- గుత్తి, డోన్, విజయవాడ, విశాఖపట్నం, అనంతపురం, కర్నూలు, గుంటూరు, బళ్లారి, హుబ్బళ్లి, గుంతకల్లు ప్రాంతాలకు ప్రయాణించేవారు జనరల్ టికెట్లు తీసుకుంటారు.
- పరిశ్రమలు, హోటళ్లు వంటి వాటిలో పనిచేయడానికి అధికసంఖ్యలో బిహార్ నుంచి కార్మికులు వలస వస్తుంటారు. వీరంతా జనరల్ టికెట్లు తీసుకొని ప్రయాణిస్తుంటారు.

డౌన్‌లోడ్ చేసుకోండిలా..

ప్లే స్టోర్ నుంచి రైల్‌వన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మెయిల్ ఐడీ లేదా చరవాణి నంబరుతో రిజిస్టర్ అవ్వాలి. రైళ్ల రాకపోకల వివరాలు తెలుసుకోవచ్చు. యాప్‌లో ఆర్-వాలెట్ సౌకర్యం ఉంది. ఇందులో డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేసుకొని టికెట్ తీసుకుంటే అదనంగా 3శాతం రాయితీ లభిస్తుంది. నార్మల్ లేదా సీజనల్ టికెట్ ఏది కావాలో దాన్ని ఎంపిక చేసుకొని బుక్ చేసుకోవాలి.

మాంజా.. విసురుతోంది పంజా 6

పాలేరు దాటేందుకు పరిష్కారం

■ హైలెవెల్ వంతెన నిర్మాణ పనుల్లో కదలిక ■ తాజాగా రూ.3.57 కోట్లు మంజూరు

బనగానపల్లి, అవుకు, న్యూస్‌టుడే : ఏటా పాలేరు వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తూ ఉంటుంది. బనగానపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో పంటలు నీట మునిగి రైతులు నష్టపోతుంటారు. ఆగిపోయిన వంతెన పనులు గుర్తించిన కూటమి ప్రభుత్వం నిధులు విడుదలకు అంగీకారం తెలిపింది.

పాలేరు వాగుపై నిర్మిస్తున్న వంతెన

ప్రణాళికాబద్ధంగా నిర్మించక..

వరద ముప్పు తగ్గించే ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో శివవరం-ఆకుమళ్ల రహదారిలో పాలేరు వాగుపై 130 మీటర్ల ఎత్తు, 9 మీటర్ల వెడల్పుతో రూ.7 కోట్ల కేంద్రం నిధులతో హైలెవల్ వంతెన నిర్మించారు. మధ్యలో పనులు ఆగిపోవడంతో రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొంది. స్థానిక రైతులు సమస్యను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ముఖ్యమంత్రితో మాట్లాడి రూ.3.57 కోట్ల నిధులు మంజూరు చేయించారు.

రక్షణ గోడల నిర్మాణం

కూటమి ప్రభుత్వం విడుదల చేసిన రూ.3.57 కోట్లతో ఆగిపోయిన పనులు చేపట్టనున్నారు. హైలెవెల్ వంతెనకు సమానంగా రక్షణ గోడ నిర్మిస్తారు. వంతెనకు రెండు వైపులా 160 మీటర్ల రోడ్డు నిర్మిస్తారు. చుట్టుపక్కల రైతుల పొలాల్లోకి వరద నీరు చేరకుండా మట్టి కట్టలు వేసి రక్షణ గోడ ఏర్పాటు చేస్తారు. వంతెన ఎత్తుగా ఉన్న నేపథ్యంలో మట్టి తోలి 320 మీటర్ల దూరం బీటీ వేస్తామని డీఈ మన్మథ బాబు తెలిపారు.

20 ఏళ్లుగా అవస్థలు

● పాలేరు వాగు కారణంగా అవుకు మండల పరిధిలోని శివవరం, చెన్నపల్లె, సంజామల మండలం కమలపురి, సంజామల చుట్టుపక్కల మరో ఐదు గ్రామాల రైతులు ఏటా నష్టపోతూ ఉంటారు. అవుకు రిజర్వాయర్ ఏర్పాటుచేసి 20 ఏళ్లు పూర్తైంది. అప్పటి నుంచి పొలాలు వరద ముంపునకు గురవుతూనే ఉన్నాయి.

● అవుకు రిజర్వాయర్ నిండితే గేట్లు ఎత్తడం, ఎస్సార్బీసీ లీకేజీ నీరు, సమీపంలో ఉన్న ఇతర ఉప కాల్వల నీరు, వర్షం నీరంతా కలసి పాలేరు వాగుకు చేరుతుంది. ఫలితంగా ఆయా గ్రామాల పరిధిలో ఏటా సుమారు 300 ఎకరాల వరకు వరి పంటకు నష్టం జరుగుతూ ఉంటుంది.

దరఖాస్తుల ఆహ్వానం

మీ కోసం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: జిల్లాలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలకు అనుబంధంగా ఉన్న వసతిగృహాల్లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు సమగ్రశిక్షా ఏపీసీ లోకరాజు శుక్రవారం తెలిపారు. ఈనెల 11వ తేదీలోపు సమగ్ర శిక్షా కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ 3, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ 12, ఏఎన్ఎం 8, హెడ్ కుక్ 8, అసిస్టెంట్ కుక్ 13, వాచ్‌మెన్ 11, అటెండర్ 3, స్వీపర్ 1, స్కావెంజర్ 3, వార్డెన్ 4, పార్ట్ టైమ్ టీచర్ 9, చౌకీదార్ 2 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు https:///vmssakurnool.blogspot.com// వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

రోగులకు వెన్నుదన్ను

■ సర్వజనాసుపత్రిలో శస్త్రచికిత్సలు

నంద్యాల పాత పట్టణం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలోని సర్వజన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలందుతున్నాయి. హైదరాబాద్, బెంగళూరు తదితర నగరాల్లో చేసే న్యూరో శస్త్రచికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చారు. క్లిష్టమైన ఆపరేషన్లు సైతం చేస్తూ పేదలకు సాంత్వన చేకూరుస్తున్నారు. నంద్యాల సర్వజన ఆస్పత్రికి ప్రతిరోజూ 1,200 నుంచి 1,500 వరకు ఓపీ ఉంటుంది. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన బాధితులు చికిత్స నిమిత్తం వస్తుంటారు. గతంలో అత్యవసర, సూపర్ స్పెషాలిటీ సేవల కోసం కర్నూలు పెద్దాస్పత్రికి రెఫర్ చేసేవారు. ప్రస్తుతం ఇవన్నీ అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా న్యూరో సర్జన్ విభాగంలో మెరుగైన సేవలు అందుతుండటంతో ఈ విభాగానికి రోగుల తాకిడి పెరిగింది.

ఓపీకే పరిమితం కాక..

మంగళ, గురు, శనివారాల్లో న్యూరో సర్జన్ ఓపీ ఉంటుంది. నిత్యం 80 నుంచి 100 వరకు ఓపీ నమోదవుతుండటం విశేషం. న్యూరో సర్జన్లు డా.రాజేశ్, డా.భరత్‌కుమార్‌రెడ్డిలు.. రోగులకు చేయూతనిస్తున్నారు. యూరాలజీ, నెఫ్రాలజీ లాంటి సూపర్ స్పెషాలిటీ సేవలు కేవలం ఓపీకే పరిమితమయ్యాయి. కానీ న్యూరో సర్జన్ విభాగంలో శస్త్రచికిత్సలు సైతం చేస్తుండటం విశేషం.

అరుదైన ఆపరేషన్లు చేసి..

- ❑ ఆస్పత్రిలో ఓ వ్యక్తికి ల్యాప్రోస్కోపీతో వెన్నెముక శస్త్రచికిత్సను మొట్టమొదటిసారిగా న్యూరో సర్జన్లు విజయవంతంగా నిర్వహించారు.
- ❑ రెండు రోజుల శిశువు తలలో రక్తం గడ్డకట్టినట్లు పిల్లల వైద్యులు గుర్తించారు. తప్పనిసరిగా శస్త్రచికిత్స అవసరమని తేల్చారు. ఎంతో సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను నంద్యాల సర్వజన ఆసుపత్రిలో న్యూరో సర్జన్ డా.రాజేశ్ ఆధ్వర్యంలో విజయవంతంగా చేయడం విశేషం.
- ❑ గుత్తి ప్రాంతానికి చెందిన ఓ మహిళకు వెన్నెముకలో కణితి ఉండగా గుర్తించి ఆపరేషన్ ద్వారా తొలగించారు.

ఏడాదికి 200 వరకు...

ఏడాదిలో మొత్తం 200 శస్త్రచికిత్సలు చేశారు. అందులో 160 వరకు మేజర్, 40 చిన్న ఆపరేషన్లు ఉన్నాయి. 3 ల్యాప్రోస్కోపీ శస్త్రచికిత్సలను విజయవంతంగా చేశారు. న్యూరో సర్జన్ విభాగానికి సంబంధించి ప్రత్యేకంగా ఓటీ (ఆపరేషన్ థియేటర్) ఉంటే మరింతమందికి సేవలందించే అవకాశముంటుంది.

నైపుణ్య ప్రాప్తి.. ఉద్యోగ దీప్తి

● యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు
● శిక్షణ కేంద్రాలు, కెరీర్ సర్వీస్ పోర్టల్స్‌కు శ్రీకారం

డిగ్రీ, ఇంజినీరింగ్, వృత్తివిద్యా పట్టాలు చేతిలో ఉన్నా 'కొలువు'దీరడం లేదు.. ఈ పరిస్థితిని గమనించిన 'కూటమి' ప్రభుత్వం యువతలో ఓ వైపు నైపుణ్యాలు పెంపొందిస్తూ.. మరోవైపు ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయబోతోంది. శిక్షణ పూర్తికాగానే ఉద్యోగమేళాలు నిర్వహించాలని నిర్ణయించింది. "నిరుద్యోగ యువత నైపుణ్యాలు పెంచుకుంటే భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. చదువుకు నైపుణ్యాలు తోడైతే ఉద్యోగాలు వెతుక్కుంటూ వస్తాయని" ఉపాధి కల్పనశాఖ అధికారిణి పి.దీప్తి పేర్కొన్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

కౌశలం.. శిక్షణ మార్గం

- పది, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐటీ శాఖ ప్రణాళిక రూపొందిస్తోంది. అర్హతలను బట్టి అభ్యర్థులు, కంపెనీలు జాబ్ అగ్రిగేటర్లకు వారధిలా కౌశలం పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది.
- కర్నూలులో 1,36,689, నంద్యాలలో 1,18,995 మంది నిరుద్యోగ యువత ఈ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు. వీరికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానంలో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు.
- అభ్యర్థులు కంపెనీలతో నేరుగా మాట్లాడుకునేలా చూస్తారు. కౌశలం పోర్టల్‌లో రిజిస్టరైన కంపెనీలు, అగ్రిగేటర్లతో సంక్రాంతి తర్వాత ఐటీ జాబ్ ఫెయిర్ నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు.

ఒక్కసారి నమోదు చేసుకొంటే

- డైరెక్టరేట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ ఇటీవల ఎంప్లాయిమెంట్ వెబ్‌సైట్ www.employment.ap.gov.in ను అందుబాటులోకి తెచ్చింది. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, పాలిటెక్నిక్, డిగ్రీ పూర్తిచేసిన వారు ఈ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి. ఆధార్, మొబైల్ నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
- ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఉద్యోగ మేళాల సమాచారం, ప్రభుత్వ నోటిఫికేషన్ల వివరాలను తెలియజేస్తారు. ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలుంటే వీరిలో సీనియారిటీ ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. 1:20 నిష్పత్తిలో కంపెనీలకు స్పాన్సరింగ్ చేస్తారు.
- ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే పదో తరగతి చదివిన 20,849 మంది, ఇంటర్ విద్యార్హత కలిగిన 10,083 మంది, డిగ్రీ అభ్యర్థులు 12,990, ఇతరులు 21,531 మంది ఈ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని లైవ్‌లో ఉన్నారు. ఒక్కసారి రిజిస్టరైతే మూడేళ్ల పాటు కొనసాగుతారు.

దేశవ్యాప్త సమాచారం

- దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఏఏ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్న వివరాలను తెలియజేయడంతో పాటు.. నిరుద్యోగులు.. వివిధ సంస్థలను ఒకే వేదికపైకి తెస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్) వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చాయి. నిరుద్యోగులు చరవాణి నంబరు, ఆధార్ నంబరుతో www.ncs.gov.in వెబ్‌సైట్‌లో జాబ్‌సీకర్స్‌గా పేర్లు నమోదు చేసుకోవాలి.
- ఈ పోర్టల్‌లో దేశవ్యాప్తంగా ప్రైవేటు సంస్థల్లో ఉన్న ఉద్యోగ ఖాళీల వివరాలు కనిపిస్తాయి. జాబ్‌మేళాల వివరాలు ఉంటాయి. ఏ కోర్సు చదివిన వారికి ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్న కెరీర్ లిటరేచర్ ఇందులో ఉంటుంది.
- నిరుద్యోగ అభ్యర్థులు (జాబ్ సీకర్స్), ఉద్యోగాలు కల్పించే సంస్థలు (ఎంప్లాయర్స్)ను ఒకే వేదికపైకి తెస్తారు. ఇందులో నమోదైన అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాల ఆధారంగా ఆయా సంస్థలు ఉద్యోగాలకు ఎంపిక చేసుకునే అవకాశం ఉంది.
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 198 సంస్థలు ఎంప్లాయర్స్‌గా రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. కర్నూలు జిల్లాలో 62,451 మంది, నంద్యాల జిల్లాలో 26,077 మంది జాబ్ సీకర్స్‌గా నమోదయ్యారు.

ఊపిరాడని ఊళ్లు

నిఘా విభాగం, న్యూస్‌టుడే: కారాగారం నుంచి విడుదలవుతున్న విషవాయువులు ఊళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఒకటి రెండు కాదు పది గ్రామాల ప్రజలు ఆ పరిశ్రమ చిమ్మే హానికర వాయువులు తట్టుకోలేక పోతున్నారు. డోన్ పట్టణానికి సమీపంలో ఏర్పాటైన ఓ రసాయన పరిశ్రమ నుంచి వచ్చే ఘాటైన వాసనల ధాటికి ఉడుములపాడు, జగదుర్తి, తాటిమానుకొత్తూరు, అబ్బిరెడ్డిపల్లె తదితర గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

పరిశ్రమ నుంచి వస్తున్న పొగ

ఈనాడు ఈటీవీ ఆంధ్రప్రదేశ్

ఉదయం.. సాయంత్రం

▸▸ సాయంత్రం, ఉదయం వేళల్లో ఘాటైన వాసనలు, శ్వాస పీల్చుకుంటే ముక్కుపుటలు అదిరిపోయేలా వచ్చే దుర్వాసనతో తరచూ రోగాల పాలవుతున్నామని ఆయా గ్రామాల వాసులు వాపోతున్నారు.

▸▸ విషవాయువుల బారిన పడి ఇటీవల తాటిమానుకొత్తూరులో కొందరు కళ్లు తిరిగిపడిపోయారు. ఒళ్లు, కాళ్ల నొప్పులతో ఆసుపత్రుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

▸▸ "పొగ ద్వారా చిన్నచిన్న రేణువులు కంట్లో పడి కళ్లు ఎర్రగా మారుతున్నాయి. నాయకులు, అధికారులకు సమస్య విన్నవించినా స్పందించడం లేదని" తాటిమానుకొత్తూరుకు చెందిన సుజాత వాపోయారు..

మొక్కుబడి తనిఖీలు

పరిశ్రమలో ఆరు నెలలకు ఓ సారి వ్యవసాయశాఖ జిల్లా అధికారి తనిఖీ చేయాల్సి ఉంటుంది. పీసీబీ అనుమతిచ్చిన పరిమితి మేరకు రసాయనాలు చేస్తున్నారా అనే విషయాలు పరిశీలించాల్సి ఉంటుంది. ప్రతి నెలా నమూనాలు సేకరణ చేయాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉంటుంది. వీటితో పాటు పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలు ఎలా వదులుతున్నారు అనే విషయాలు పరిశీలించాల్సి ఉంటుంది. ఇలాంటివన్నీ అధికారులు తనిఖీలు చేసే సమయంలోనూ రహస్యంగానే చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

పట్టు తప్పిపోతోంది

డోన్ ప్రాంతంలోని తాటిమానుకొత్తూరుతో పాటు పలు ప్రాంతాల్లో పట్టు పురుగుల కేంద్రాలపై ఈ పరిశ్రమ ప్రభావంతో తీవ్రంగా నష్టం వాటిల్లుతోందని స్థానిక రైతులు వాపోతున్నారు. ఈ వాయువులకు పట్టు పురుగులు పెరగవని, 10 కి.మీ. పైగా ఉండే సూదేపల్లెలోని పట్టు పురుగుల పెంపకంపై తీవ్ర ప్రభావం చూపుతోందని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

వాల్మీకి/బోయ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు వాల్మీకి/బోయ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి వాల్మీకి/బోయ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 03న), రేపు(ఆదివారం, జనవరి 04న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

వైభవంగా ఆరుద్రోత్సవ పూజలు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలోని మహానందీశ్వరస్వామివార్లకు లోక కల్యాణార్థం విశేషంగా ఆరుద్రోత్సవ పూజలు చేశారు. గురువారం రాత్రి 11 గంటల నుంచి వేకువజామున 3 గంటల వరకు ఆరుద్రోత్సవ పూజలతోపాటు అన్నాభిషేకం కార్యక్రమాలను నిర్వహించినట్లుగా వేదపండితులు రవిశంకరఅవధాని తెలిపారు. ఈ వేడుకను దేవస్థానం ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన దాతలు వారణాసి రామ్మోహన్‌రావు, విజయకుమారి దంపతులు చేపట్టారు.

కమనీయంగా సహస్ర దీపాలంకరణ

నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం పౌర్ణమిని సందర్భంగా నేత్రపర్వంగా అమ్మవారి పల్లకి, ఊయల సేవలతోపాటు సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని ఆలయ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిని అందంగా అలంకరించి ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులున్నారు.

– న్యూస్‌టుడే, నందవరం(బనగానపల్లి గ్రామీణం)

శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన

ఆలయ ప్రాంగణంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకొని విశేష కార్యక్రమాలు జరిగాయి. మహామంగళహారతి అనంతరం గంగాధర మండపం వద్ద నుంచి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభమైంది. ధర్మ ప్రచారంలో కొలువైన శ్రీస్వామిఅమ్మవార్లకు అర్చకులు పూజలు నిర్వహించారు. ప్రచారరథం నందిమండపం, మల్లికార్జునసదన్, బయలు వీరభద్రస్వామి ఆలయం, వలయమార్గం, మల్లమ్మ కన్నీరు, పంచమఠాలు, పుష్కరిణి వరకు గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరిగింది. ఉత్సవమూర్తులను ఊయలలో కొలువుదీర్చారు. 15 మంది భక్తులు పరోక్షంగా తమ గోత్రనామాలతో లక్ష కుంకుమార్చనలు నిర్వహించుకున్నారు. ఈవో ఎం.శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలి

కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఈనెలలో 80 శాతానికి పైగా ఉండేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా సానుకూల అవగాహన పెంపు, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, రైల్వే లెవల్ క్రాసింగ్ సమస్యలు, ఏజెంట్ స్పేస్‌కు డాక్యుమెంట్ అప్‌లోడ్స్ తదితర అంశాలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ బేతంచర్ల మండలంలోని మద్దిలేటి స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించి సౌకర్యవంతమైన దైవదర్శనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రసాదం నాణ్యతలో రాజీ లేకుండా ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎఫ్-లైన్ పిటిషన్ల పరిష్కారంలో డిజిటల్ అసిస్టెంట్లకు మరింత అవగాహన కల్పించి ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగంగా అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.

అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు తప్పవు

తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: అధిక ధరలకు యూరియా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. నంద్యాల మండల పరిధిలోని పలు విత్తనశుద్ధి కేంద్రాలు, ఎరువుల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. విత్తనాలు, అనుమతి పత్రాలు, నిల్వ, బిల్లు పుస్తకాలు తదితర వాటిని పరిశీలించారు. నిబంధనల ప్రకారం దుకాణాలు, విత్తనశుద్ధి కేంద్రాలు నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మాంజా.. విసురుతోంది పంజా

■ సంక్రాంతి సందర్భంగా చైనా మాంజాతో జాగ్రత్త

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ అనగానే ముందుగా మనకు గుర్తుకు వచ్చేది గాలిపటాలు. ఈ సెలవుల్లో ఎక్కువగా చిన్నారులు, విద్యార్థులు, యువత పతంగులు ఎగురవేస్తూ సందడి చేస్తుంటారు. కొన్ని ప్రాంతాల్లో వీటికి సంబంధించిన పోటీలు సైతం నిర్వహిస్తుంటారు. గాలిపటాలు ఎగురవేసేందుకు సంప్రదాయ దారాన్ని మాత్రమే వినియోగించాలి. కానీ, దారం బలంగా ఉండాలని కొందరు నిషేధిత చైనా మాంజాలు(దారాలు) వినియోగిస్తున్నారు.

నిషేధిత చైనా మాంజా

నిషేధం ఉన్నప్పటికీ..

చైనా మాంజా పంజా విసురుతోంది. నిషేధం ఉన్నప్పటికీ ఆయా పట్టణాలు, నగరాల్లో విక్రయాలు సాగిస్తున్నారు. చాలా మంది ఈ మాంజాపై అవగాహన లేక వీటితో మేడలు, అపార్టుమెంట్లపై పతంగులు ఎగురవేస్తున్నారు. కొన్నిసార్లు అవి చెట్లకు చిక్కుకొని తెగిపోతున్నాయి. మాంజా వేలాడుతుంటుంది. ఆ మార్గంలో వెళ్లే ద్విచక్రవాహనచోదకుల మెడకు అది చుట్టుకొని ప్రాణాలు కోల్పోయే ఆస్కారం ఉంది.

పక్షులకూ ప్రమాదమే

పతంగులు ఎగురవేసేందుకు చైనా మాంజాతో పక్షులకూ ప్రమాదం పొంచి ఉంది. ఈ దారం తగిలితే పక్షుల రెక్కలు, ఒంటిపై మాంజా దారం కోసుకుపోయి చనిపోయే అవకాశాలున్నాయి. గాలిపటాలు చెట్లకు, విద్యుత్తు తీగలకు తగులుతున్న సమయంలో వాటిపై వాలే పక్షులకు చుట్టుకొని ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది.

విక్రయాలకు అడ్డుకట్ట వేయాలి

సంక్రాంతి సమయంలో నిషేధిత చైనా మాంజా విక్రయించే దుకాణాలపై ఆయా శాఖల అధికారులు దాడులు చేపట్టారు. అవసరమైతే దుకాణాల నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి చైనా మాంజా విక్రయించకుండా ఉత్తర్వులు జారీ చేయాలి. గ్రామాలు, పట్టణాలు, నగరాలు ఇలా అన్ని ప్రాంతాల్లోనూ విస్తృత తనిఖీలు చేపట్టి విక్రయాలు జరగకుండా చూడాలి.

అప్రమత్తత అవసరం

● భవనాలు, ఎత్తయిన ప్రదేశాల నుంచి గాలిపటాలు ఎగురవేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. పెద్దపెద్ద భవనాల పైనుంచి పతంగులు ఎగురవేసేటప్పుడు ఆ భవనానికి పిట్టగోడ ఉండేలా చూసుకోవాలి. లేదంటే చిన్నారులు పడిపోయే ప్రమాదం ఉంది. ● గాలిపటం తెగితే ఎగరేసిన వ్యక్తే మాంజాను తొలగించాలి. ● రహదారులపై పతంగులతో పిల్లలు రాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. ● బైక్‌పై వీధులు, సందుల్లో వెళ్లేటప్పుడు పరిసరాలు గమనిస్తూ తక్కువ వేగంతో ప్రయాణించాలి.

● ద్విచక్రవాహనంపై ప్రయాణించేటప్పుడు శిరస్త్రాణం పూర్తిగా ధరించాలి. మాంజా, రోడ్డు ప్రమాదం జరిగినా కాపాడుతుంది.

● గాలిపటాలు ఎగురవేసేందుకు కాటన్, పర్యావరణహిత దారాలు వాడటం మేలు. చైనా మాంజా దారాలు వినియోగించవద్దు.

● రోడ్లు, విద్యుత్తు తీగలు, చెట్లు, ఫైవంతెనల సమీపంలో పతంగులు ఎగురవేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్లపై మాంజా ఉంటే పురపాలక సిబ్బంది తొలగించాలి. ● ఎవరైనా చైనా మాంజాను ఉపయోగిస్తే.. పోలీసులకు సమాచారం ఇవ్వచ్చు.

ఉపకార వేతనాలు పొందండి

మీ కోసం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి విద్యార్థుల చదువు కోసం దేశంలోని కార్పొరేట్ కంపెనీలు ఉపకార వేతనాలు అందిస్తున్నాయి. అర్హులైన విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకొని ప్రయోజనం పొందే అవకాశం కల్పిస్తున్నాయి. ఇది విద్యార్థుల చదువుకు ఊతంగా ఉంటుంది. ఉపకార వేతనాలకు buddy4study.com అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకొని పొందవచ్చు. ఏ కంపెనీలు అందిస్తున్నాయంటే..

ఆధార్ కౌశల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం

ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అనే కంపెనీ దివ్యాంగ విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన దివ్యాంగ విద్యార్థులకు చేయూత అందించేందుకు ఉపకారవేతనాలు అందిస్తున్నారు. గత విద్యాసంవత్సరంలో 60శాతం మార్కులు సాధించి ఉండాలి. 3 లక్షలలోపు ఆదాయం ఉన్న విద్యార్థులు అర్హులు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు జనవరి 13లోపు దరఖాస్తు చేసుకోవాలి. అర్హత సాధించిన వారికి ఏడాదికి రూ.10వేల నుంచి రూ. 50వేల వరకు ఉపకార వేతనం పొందుతారు.

మహీంద్రా బిగ్ బాస్ నయీ పెహచాన్

మహీంద్ర అండ్ మహీంద్ర లిమిటెడ్ కంపెనీ ట్రాక్టర్ మెకానిక్ పిల్లలకు ఈ ఉపకార వేతనాలు అందిస్తోంది. 1వ తరగతి నుంచి డిగ్రీ చదివే పిల్లలు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పిల్లలు గత ఏడాదిలో 50శాతం మార్కులు సాధించి ఉండాలి. మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగుల పిల్లలకు వర్తించదు. జనవరి 15లోపు దరఖాస్తు చేసుకోవాలి. అర్హత సాధిస్తే ఏడాదికి రూ.6 వేలు ఉపకార వేతనం ఇస్తారు.

మాట్లాడుతున్న వైద్యుడు రామకృష్ణయ్య

క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని అమెరికాలో స్థిరపడిన బనగానపల్లి పట్టణానికి చెందిన వైద్యులు గాధంశెట్టి రామకృష్ణయ్య పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన ఎన్ఆర్ఐ వైద్యులు రామకృష్ణయ్య సొంత నిధులు రూ.7 లక్షల విరాళంతో నిర్మించిన భోజనశాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు దాత సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఉపసర్పంచి బురాన్‌వుద్దీన్, విద్యార్థులు, ఉపాధ్యాయులున్నారు.

శ్రీశైలం, దోర్నాలలో వసతి సముదాయాలు నిర్మించాలి

ఈవో అనిల్ సింఘాల్‌కు వినతి పత్రం ఇస్తున్న రమేష్‌నాయుడు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలం, దోర్నాలలో వసతి సముదాయాలు నిర్మించాలని తితిదే ఈవో అనిల్ సింఘాల్‌ను శ్రీశైలం దేవస్థానం ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు కోరారు. తిరుపతిలోని తితిదే పరిపాలనా భవనంలో శుక్రవారం ఈవోను ఛైర్మన్ కలిసి వినతిపత్రం అందజేశారు. శ్రీశైలంలోని పాత తితిదే భవనం స్థానంలో రూ.9.80 కోట్ల అంచనాతో కొత్తగా జీ+2 కింద ఒక మ్యూజియం, వేదిక్ గ్రంథాలయం, వసతి సముదాయం, రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతం నుంచే వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రకాశం జిల్లా దోర్నాల వద్ద రూ.25 కోట్లతో వసతి సముదాయం నిర్మాణానికి సహకారం అందించాలని కోరినట్లు ఛైర్మన్ చెప్పారు. దీనిపై అనిల్ సింఘాల్ సానుకూలంగా స్పందించినట్లు ఛైర్మన్ తెలిపారు.

చెంచులకు స్పర్శ దర్శనం అభినందనీయం

శ్రీశైల మహాక్షేత్రంలో చెంచు గిరిజనులకు నెలలో ఒకరోజు శ్రీమల్లికార్జునస్వామి ఉచిత స్పర్శ దర్శనం కల్పించడం అభినందనీయమని సినీనటుడు సుమన్ అభిప్రాయపడ్డారు. తిరుమలలోని అతిథిగృహంలో శుక్రవారం బస చేసిన సుమన్‌ను శ్రీశైల దేవస్థానం ఛైర్మన్ పోతుగుంట రమేష్ శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు.

ముగిసిన మద్దిలేటయ్య బ్రహ్మోత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో గత నెల 28న ప్రారంభమైన ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ఈవో, ఉప కమిషనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో వేద పండితులు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

అనస్థీషియా హెచ్‌వోడీగా డాక్టర్ సుధీర్‌కుమార్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: కర్నూలు వైద్య కళాశాలలో అనస్థీషియా హెచ్‌వోడీగా డాక్టర్ సుధీర్‌కుమార్‌ను నియమిస్తూ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుత హెచ్‌వోడీగా పనిచేస్తున్న డాక్టర్ విశాల స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

బాలచంద్రారెడ్డికి అదనపు బాధ్యతలు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: నీటిపారుదలశాఖ కర్నూలు సర్కిల్ ఎస్ఈ బి.బాలచంద్రారెడ్డికి నంద్యాల ఎస్ఆర్‌బీసీ-2 సర్కిల్ ఎస్ఈగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయన శనివారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టనున్నారు. గత నెల 31న ఎస్ఈ రెడ్డిశేఖర్‌రెడ్డి పదవి విరమణ పొందడంతో ఖాళీ ఏర్పడింది. కర్నూలు సర్కిల్ రెగ్యులర్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టు అదనపు బాధ్యతలు నిర్వహిస్తుండగా.. తాజాగా ఎస్ఆర్‌బీసీ ప్రాజెక్టుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఉద్యోగ ప్రకటన

H.P.M Aided High School, Ahobilam Road, Padakandla, Allagadda, Nandyal (Dist.)

Rc No. 1268/B2/2018, dt: 27-07-2025 Date: 03-01-2026

కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి వారు మా పాఠశాలకు క్రింద పేర్కొనబడిన ఎయిడెడ్ పోస్టులు భర్తీ చేయుటకు అనుమతి ఇచ్చియున్నారు. కావున GOMS No.1 Education (P.S.2) dt: 01-01-1994 మరియు GOMS No.58 dt: 22-06-2023 ప్రకారం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ విద్యార్హతకు సంబంధించిన పత్రాలను, దరఖాస్తు, నకలుతో పాటు ఉపాధి నమోదు పత్రం జత చేసి తేది: 25-01-2026 లోపు ఆఫీసు కార్యాలయంనకు పోస్టు ద్వారా కానీ లేదా స్వయంగా గానీ అందజేయవలయును.

https://cse.ap.gov.in/aided Recruitment Notification

Note: TET పరీక్ష ఉత్తీర్ణులు అయిన వారు మాత్రమే అర్హులు

పోస్టుల వివరాలు

క్రమ సంఖ్య	పోస్టు వివరాలు	ఖాళీల సంఖ్య	రోస్టర్ పాయింట్
1	School Asst. Social	01	OC General
2	School Asst. Telugu	01	OC General
3	Gr-II Hindi Pandit	01	OC General
4	PET	01	OC General

ఇట్లు: కరస్పాండెంట్

కాలుష్యంపై అవగాహన పెంచాలి

మొక్క నాటి నీరు పోస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: కాలుష్యంపై ప్రజల్లో అవగాహన పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, స్వచ్ఛంద సంస్థలకు శుక్రవారం స్థానిక న్యాయసేవాసదన్‌లో ఆయన పర్యావరణ పరిరక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ సందర్భంగా ఆయన, కాలుష్య నియంత్రణ మండలి అధికారి కిషోర్‌రెడ్డితో కలిసి న్యాయసేవాసదన్ వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆ శాఖ సహాయ అధికారి వెంకటకిషోర్, అధికారులు ఇమ్రాన్, రామకృష్ణ, ఎన్జీవో ప్రతినిధి రాయపాటి శ్రీనివాసులు, డిప్యూటీ లీగల్ ఎయిడ్‌కౌన్సిల్ శివరాం, న్యాయవాది బాలాజీ పాల్గొన్నారు.

నూనెగింజల సాగు పెంచుదాం

మద్దికెరలో మాట్లాడుతున్న భారతీయ నూనెగింజల సంస్థ ప్రధాన శాస్త్రవేత్తలు

మద్దికెర, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో నూనెగింజల సాగుకు అనుకూలమైన భూములున్నాయని, వాటిలో క్రమేపీ సాగు పెంచేందుకు రైతులు ముందుకు రావాలని భారతీయ నూనెగింజల అభివృద్ధి సంస్థ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ దుర్గాప్రసాద్, లక్ష్మమ్మ, సురేశ్, బనవాసి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త రాఘవేంద్రచౌదరి తదితరులు పేర్కొన్నారు. మద్దికెర మండలంలోని బురుజుల, పెరవలి, అగ్రహారం తదితర గ్రామాల్లో సాగైన కుసుమ పంటను వారు వ్యవసాయ అధికారి రవి, సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ ప్రాంతం పొలాలు కుసుమ, ప్రొద్దుతిరుగుడు, ఆముదం పంటల సాగుకు ఎంతో అనుకూలమన్నారు. సాగు పెంచేందుకు నూనె గింజల అభివృద్ధి సంస్థ ఎంతగానో కృషి చేస్తోందన్నారు. వీటికి అవసరమైన రాయితీలను అందించేందుకు చర్యలు చేపడతామన్నారు.

సీఆర్‌పీఎఫ్ జవాను ఆత్మహత్య

భాస్కరన్(పాతచిత్రం)

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: సీఆర్‌పీఎఫ్ జవాను ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామీణ సీఐ ఈశ్వరయ్య తెలిపిన వివరాల ప్రకారం..రైతునగరానికి చెందిన సీఆర్‌పీఎఫ్ జవాను భాస్కరన్(43) రాజమండ్రిలోని 42 బెటాలియన్‌లో సీఆర్‌పీఎఫ్ జవానుగా పనిచేస్తున్నారు. ఇటీవల విధుల్లో భాగంగా బనగానపల్లెకు వచ్చారు. పని పూర్తికాకపోవడంతో రైతునగరంలోనే ఉంటున్నారు. భాస్కరన్ అప్పుడప్పుడు గొంతునొప్పితో బాధపడుతూ ఉండేవారు. శుక్రవారం రాత్రి నొప్పి ఎక్కువగా ఉందని భార్యతో చెప్పారు. ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ వెల్లడించారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరేసుకొని యువకుడి బలవన్మరణం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మనస్తాపానికి గురై ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన పాములపాడు మండలం కృష్ణారావుపేటలో చోటుచేసుకుంది. ఎస్సై తిరుపాలు కథనం ప్రకారం..గ్రామానికి చెందిన బొల్లు మహేశ్(35) రెండు నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ..ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నాడు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేనిసమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రహదారి ప్రమాదంలో రైతు మృతి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బనగానపల్లె రహదారిపై జరిగిన ప్రమాదంలో రైతు చిన్నవెంకటసుబ్బారెడ్డి(64) మృతి చెందినట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. కొణిదేడు గ్రామానికి చెందిన చిన్నవెంకటసుబ్బారెడ్డి శుక్రవారం ద్విచక్రవాహనంపై ఆలమూరు నుంచి కొణిదేడు వైపు వస్తూ తన పొలం వద్ద పక్కకు తిప్పడంతో మరో ద్విచక్రవాహనం ఢీకొట్టింది. చిన్నవెంకటసుబ్బారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

నందికొట్కూరు గ్రామీణం: పాములపాడు మండలంలోని కంబాలపల్లి సమీపంలో 340సీ జాతీయ రహదారిపై గాయపడిన వ్యక్తి శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై తిరుపాలు తెలిపారు. బీ తాండ్రపాడు గ్రామానికి చెందిన అమీర్‌బాషా(54) గతేడాది డిసెంబరు 28న ద్విచక్రవాహనంపై ఆత్మకూరు నుంచి తమ స్వగ్రామానికి వెళ్తుండగా.. కంబాలపల్లి సమీపంలో ఎద్దుల బండిని ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. కర్నూలు ఆసుపత్రిలో క్షతగాత్రుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య వసంతలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలపారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

Website: http://www.shriramfinance.in./auction

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: లెవల్ -3, ఓక్ హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051.
ఫోన్: 022-42410400, 022-40603100, వెబ్‌సైట్: https://www.shriramfinance.in./auction
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్, గుండి, చెన్నై - 600032.
ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లి., జోనల్ ఆఫీస్: డి.నెం. 50-760-114ఎ, 3వ అంతస్తు, శాంసంగ్ స్మార్ట్ ప్లాజా పైన, గాయత్రీ ఎస్టేట్, గూటి రోడ్డు, కర్నూలు - 518002
మరియు బ్రాంచి ఆఫీస్: డి.నెం. 50-760-114ఎ, 2వ అంతస్తు, శాంసంగ్ స్మార్ట్ ప్లాజా పైన, గాయత్రీ ఎస్టేట్, గూటి రోడ్డు, కర్నూలు - 518002

ఎస్. మస్తాన్‌బాషా (కస్టమర్), షేక్ కరిముల్లా (ఆస్తికి యజమాని) గార్లకి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ. 45,52,000/- ... ఇ.ఎం.డి. రూ. 4,55,200/- ... బిడ్ పెంపుదల: రూ. 20,000/-

[illegible]

ప్రదేశం: కర్నూలు, తేది: 31-12-2025 సం/- (అధీకృత అధికారి)

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 738211 4647.

CELLPHONES

యశ్విన్ మొబైల్ రిపేర్ ట్రైనింగ్, చిప్‌స్థాయి హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మొబైల్ రిపేరి వర్క్ నేర్పించబడును. @ డి-మార్ట్ వెనుక, కర్నూలు. ✆ 91103 23814.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలీ పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్ నందు ప్లాట్లు & ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును. శ్రీరామ్: 99853 43829.

FLAT FOR SALE

నంద్యాల చెక్ పోస్ట్ దగ్గరలో మేము కొత్తగా నిర్మించబోయే అపార్ట్ మెంటులో ఫుల్ పేమెంట్ తో 3 flats (1400 Sft, 3 BHK, 1100 Sft, 2BHK) Cost to Cost అమ్మబడును. ఆసక్తి గలవారు సంప్రదించండి. ✆ 72078 97528, 96189 22589.

కర్నూలు అమ్మ హాస్పిటల్ వెనుక లైన్ లో G+ 4 Floors వున్న ఇంటిలో 4th Floor Individual Flat (2600 SFT) అమ్మకానికి కలదు. సెల్: 63029 47836.

PLOT FOR SALE

కర్నూలు నుండి బెంగుళూరు హైవే అమకతాడు టోల్ గేట్ దగ్గర మెయిన్ రోడ్డుకు కమర్షియల్/ రెసిడెన్సియల్ ఓపెన్ ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 99081 41706.

JOBS

ప్రముఖ ఆసుపత్రిలో పనిచేయుటకు టెలికాలర్/ డేటాఎంట్రీ (only లేడీ మాత్రమే) కావలెను. అర్హత: బయోలాజికల్ సైన్స్ గ్రాడ్యుయేట్, వయస్సు 30 సం॥ పైన ధారళంగా తెలుగు&ఇంగ్లీష్ మాట్లాడటం వచ్చిన వారికి కంప్యూటర్ పరిజ్ఞానం M.S. Excel&MS-Word సిస్టమ్ with Good Command కలవారికి ప్రాధాన్యత. సంప్ర:70361 74245.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ఎర్రచందనం & ఫార్మ ల్యాండ్స్ సేల్స్ మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన ఏజెంట్స్ కావలెను. మంచి కమిషన్ ఇవ్వబడును. మరియు టూర్స్ కలవు. 83093 67895.

EENADU CLASSIFIEDS అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

నాణ్యమైన భోజనం అందిస్తున్నాం

అధికారులతో మాట్లాడుతున్న పురపాలక కమిషనర్ శేషన్న

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5లకే నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని పురపాలక కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. ఆయన శుక్రవారం అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, భోజనం ఎలా ఉందని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పాత పట్టణంలో ప్రాంతాల్లో పర్యటించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పురపాలక అధికారులు శివప్రసాద్‌రెడ్డి, శబరీష్, విక్రమ్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు భద్రతా నియమాలను వాహనచోదకులు తప్పక పాటించాలని ఆత్మకూరు అర్బన్ సీఐ మహేశ్వర్‌రెడ్డి సూచించారు. ఆర్టీసీ డిపోలో శుక్రవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిపో మేనేజరు వినయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని క్రాంతినగర్ రాయల్ ఫంక్షన్ హాల్ వెనుక కాల్వలను 10 రోజులకు ఒకసారి మాత్రమే శుభ్రం చేస్తున్నారు. ఇబ్బందులు పడుతున్నాం. **- డేవిడ్** ?: పట్టణంలోని ఆర్‌ఎస్ రోడ్డు, శ్యాంనగర్‌లో కుక్కల బెడద అధికమైంది. **- ప్రసన్న, శరత్** ?:నశ్యంవీధిలో దోమల బెడద అధికమైంది. **- లీల** ✔: త్వరలోనే కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. ఫాగింగ్ చేయిస్తాం. సమస్యలను పరిష్కరిస్తాం. **- లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: రహ్మత్‌నగర్‌లో కుక్కల బెడద అధికంగా ఉంది. చిన్న పిల్లలపై దాడులు చేస్తున్నాయి. చర్యలు తీసుకోవాలి. **-రఫిక్, స్థానికుడు**

✔: కుక్కలను పట్టివేస్తాం. **-రమేష్‌బాబు, కమిషనర్**

?: పెద్దపీర్ల వీధిలోని మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. **- బాలు, స్థానికుడు** ✔: కాలువలో పూడిక తొలగిస్తాం. **- జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు**

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రం మిడుతూరులోని బీసీ కాలనీ ఎదురుగా మురుగు కాలువ వ్యర్థాలతో నిండిపోయి దుర్వాసన వస్తోంది. శుభ్రం చేయాలి. **- నాగన్న, బీసీ కాలనీ, మిడుతూరు**

✔: మురుగు కాలువను శుభ్రం చేయిస్తాం. **- కల్యాన్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు**

?: కడుమురులో పైపాలం వెళ్లే దారిలో చెత్త పేరుకుపోయింది. తొలగించాలి. **- అజీజ్, గ్రామస్థుడు**

✔: చెత్తను తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుతాం. **- కల్యాన్‌సింగ్, కార్యదర్శి, కడుమూరు**

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పాణ్యం బస్టాండు సమీపంలోని బీసీ కాలనీలో మురుగు కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నాం. **- నశీమూన్**

✔: మురుగు కాల్వల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేశాం. **- వేంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి, పాణ్యం**

ప్రతిభా పోటీలతో విజ్ఞానం పెంపు

పోటీల్లో పాల్గొన్న నారాయణ పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలు విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంచుతాయని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ అంజనీదేవి అన్నారు. నంద్యాల పట్టణం పద్మావతీనగర్‌లో ఉన్న నారాయణ పాఠశాలలో ‘ఈనాడు’ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వెంకటరోహిణి, ప్రణయ్‌తేజ, నాగసంతోష్‌లకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు.

నందికొట్కూరు, న్యూస్‌టుడే : విద్యార్థులు తమ మెదడుకు పదును పెట్టి ప్రతిభ చూపారని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కెన్నడి అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. శశిప్రీతి, మేఘశ్యామ్, మనిదీప్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్లు కెన్నడి, నిర్మలా కెన్నడి, ఉపాధ్యాయుడు సంజీవ్ బహుమతులు అందజేశారు.

పరీక్ష రాస్తున్న సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు

ప్రమాదాలను మూసేయండి

☛ పట్టణంలో మూతలు లేకుండా మార్గబిలాలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే:

● నంద్యాల ఆర్టీసీ బస్టాండులో గతేడాది ఆగస్టులో ఓ వృద్ధురాలు మూత లేని డ్రైనేజీ మార్గబిలంలో(మ్యాన్‌హోల్) పడి మరణించింది. అధికారులు చర్యలు చేపట్టి డ్రైనేజీ పనులు చేపట్టారు.

● నంద్యాల రెవెన్యూ క్వార్టర్స్‌లో మార్గబిలానికి మూతలేకుండా ఉండేది. గతేడాది నవంబరులో ఓ వృద్ధుడు గుంతను చూడకుండా అందులో పడి గాయాలపాలయ్యాడు. స్థానికులు వృద్ధుడిని ఆసుపత్రికి తరలించి మార్గబిలాన్ని బండ వేసి మూసివేశారు.

నంద్యాల పట్టణంలో మురుగు కాల్వల్లో పూడిక తొలగించేందుకు రహదారులపై మార్గబిలాలను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ లేక కొన్ని మార్గబిలాలు దెబ్బతిన్నాయి, మరి కొన్ని కుంగి, మూతలేకుండా ప్రమాదకరంగా మారాయి. ప్రమాదాల బారిన పడకుండా వీటిపై స్థానికులు బండలు, మొద్దులు వంటివి ఏర్పాటు చేశారు. ఇనుప మార్గబిలాలను కొందరు దొంగలు ఎత్తుకెళ్లారు. మరికొన్నిచోట్ల నీటి వాల్వుల గుంతలపై ఏర్పాటు చేసిన మూతలను మూయకుండా తెరిచి ఉంచారు. వీటిని గమనించకుండా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై కొత్తమూతలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పరిశీలన

పట్టణంలో ఎక్కడెక్కడంటే..

● విశ్వనగర్‌లోని గాయత్రీ దేవాలయం సమీపంలో రహదారిపైనున్న మార్గబిలానికి మూత లేదు. పలువురు గుంతను గమనించక ప్రమాదాల బారిన పడ్డారు. స్థానికులు ఒక బండవేసి ఎండిపోయిన చెట్టు మొద్దును అడ్డంగా పెట్టారు. అధికారులు కొత్త మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

● ఎన్జీవోస్‌కాలనీ బ్యాంకు కోచింగ్ సెంటర్ ఎదురుగా రహదారి మధ్యలో మార్గబిలానికి మూతలేదు. ఒకే బండను ఏర్పాటు చేశారు. దీనిపై ప్రయాణిస్తూ ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

● లలితానగర్‌లో మార్గబిలానికి మూత లేదు. ఈ దారిలో విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి గుంత కనిపించక గాయాల పాలవుతున్నారు.

● వైఎస్సార్‌నగర్ బుడగజంగాల కాలనీలో మార్గబిలాలకు మూతలు లేవు. ఇనుప మూతలు కావడంతో దొంగలు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. గుంతలను గమనించకుండా పలువురు గాయాలపాలయ్యారు.

టెక్కె మార్కెట్ యార్డు ఎదురుగా పాదబాటపై మ్యాన్‌హోల్

● టెక్కె మార్కెట్ యార్డు వద్ద శిల్పా సహకార్ ఎదురుగా పాదబాటపై ఏర్పాటు చేసిన మార్గబిలం కుంగింది. పాదచారులు కిందపడుతున్నారు.

● ఎస్బీఐ కాలనీలో వాటర్ వాల్వుల గుంతలకు మూతలు తెరిచి ప్రమాదకరంగా ఉన్నాయి. వీటి పక్కనుంచే విద్యార్థులు ప్రయాణిస్తుంటారు.

● హరిజనవాడ, ఆత్మకూరు బస్టాండు, వైఎస్సార్‌నగర్, రెవెన్యూ క్వార్టర్స్, నడిగడ్డతోపాటు పలు ప్రాంతాల్లో మార్గబిలాలు ప్రమాదకరంగా ఉన్నాయి. వీటిని గమనించకుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే వీటిపై మూతలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

నంద్యాల గాంధీచౌక్: నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండు ప్రాంతంలోని నిమిషాంబదేవి ఆలయం, గాంధీచౌక్‌లోని కాళికాంబ చంద్రశేఖరస్వామి ఆలయంలోని స్వామిఅమ్మవార్లకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకాలు చేసి అమ్మవార్లకు అలంకరణలు చేశారు. సాయంత్రం కాళికాంబ ఆలయంలో రాహుకాల పూజలు చేశారు. కుంకుమార్చనలు జరిపించారు.

అడుగుకో గుంత.. ప్రయాణ చింత

తప్పించలేని దుస్థితి ఆత్మకూరు - సంగమేశ్వరం రహదారిలో నెలకొంది. ఈ రహదారిపై సంగమేశ్వరం, కొలనుభారతి క్షేత్రాలతోపాటు 20 గ్రామాల ప్రజలు నిత్యం ఆత్మకూరు పట్టణానికి, కొత్తపల్లి మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. గుంతలు తప్పించబోయి, ఎదురుగా వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

అదుపు తప్పితే అంతే

నంద్యాల పట్టణంలోని దేనియల్‌పురం కాలనీలో మురుగు కాల్వపై పైకప్పు లేకపోవడంతో ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం వాహనదారులతో రద్దీగా ఉండే రహదారి కావడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు ద్విచక్ర వాహనదారులు మురుగు కాల్వలో పడి గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాల్వపై పైకప్పు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

చెత్తకు నిప్పు.. ప్రాణాలకు ముప్పు

పురపాలక సంఘంలోని చెత్తనంతా వడ్లరామాపురం రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పడేస్తున్నారు. రాత్రిళ్లు చెత్తకు నిప్పంటించడంతో దాని నుంచి వెలువడే పొగ సమీపంలోని ఎస్పీజీ, ఏబీఎం, కాకులగడ్డ ప్రాంతాలను కమ్మేస్తోంది. ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. వడ్లరామాపురం, పంట పొలాలకు వెళ్లే రైతులు ఈ దట్టమైన పొగను దాటుకుని వెళ్లాల్సి ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

పునాదులు దాటని చెంచుల ఇళ్లు

మహానంది మండలం గాజులపల్లె ఆర్.ఎస్ గ్రామంలోని పది చెంచు కుటుంబాలకు ఇళ్లు మంజూరయ్యాయి. గుత్తేదారులకు ఈ పనులు అప్పగించారు. ఒక్కో ఇంటికి రూ.70 వేల చొప్పున రూ.7 లక్షల వరకు బిల్లులు వసూలు చేసుకున్నారని లబ్ధిదారులు చెబుతున్నారు. పునాదుల పేరుతో చుట్టూ గోడలు కట్టినా.. అందులో మట్టి నింపలేదు. ఇళ్ల నిర్మాణాలను జనవరికి పూర్తి చేస్తామంటూ కాలయాపన చేశారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, గాజులపల్లె ఆర్.ఎస్(మహానంది)

ఒరిగిన స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

పాణ్యం మండలం మద్దూరు గ్రామానికి సమీపంలో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. పెద్ద గాలి వాన తగిలితే పడిపోయే ప్రమాదం ఉంది. పొలంలో తీగాలు కిందికి వెలాడుతున్నాయి. దీంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభాలకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

సంక్షిప్త సమాచారం

పాణ్యం గ్రామీణం: పాణ్యంలో అనుమతులు లేకుండా సీసీ రహదారి నిర్మించడంపై తెదేపా మండలాధ్యక్షుడు జయరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆగ్రహం వ్యక్తంచేశారు. పాణ్యంలో వారు మాట్లాడుతూ.. బీకేసింగ్‌కాలనీలో తీర్మానాలు లేకుండా జడ్పీ నిధులతో రహదారి నిర్మించారన్నారు.

గోస్పాడు: పది, ఇంటర్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉప అకడమిక్ మానిటరింగ్ అధికారి యస్.సలీంభాషా పేర్కొన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు.

నంద్యాల విద్య: రామకృష్ణ కళాశాలలో వృత్తి మార్గదర్శకత్వం, ఉద్యోగ సలహా(కెరీర్ గైడెన్స్) అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత డా. రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నంద్యాల పట్టణం: గోస్పాడు మండల అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని ఎంపీపీ ఆర్థర్ సైమన్ పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో గోస్పాడులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు.

శ్రీశైలం ఆలయం: శ్రీశైలంలోని దేవస్థానం టోల్‌గేటు సమీపంలో సీఐ జీవన్ గంగనాథ్‌బాబు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు.

ఆత్మకూరు పట్టణం: ఏకలవ్యనగర్‌లో ఖాళీ స్థలంలో ఉన్న పేదల గుడిసెలను కూల్చివేస్తే ఉద్యమం చేపడతామని సీపీఎం కార్యదర్శి రణధీర్ హెచ్చరించారు. పురపాలక కమిషనర్ రమేష్‌బాబును కలిసి వివరాలు తెలుసుకున్నారు.

పగిడ్యాల: శ్రీశైలం రిజర్వాయర్‌లోని కృష్ణ నది పరివాహక ప్రాంతాల్లో అనుమతుల్లేకుండా మరబోట్లు తిప్పితే చర్యలు తీసుకుంటామని ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర, తహసీల్దార్ శివరాముడు హెచ్చరించారు. నెహ్రూనగర్ గ్రామంలో మరబోట్ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.

గాజులపల్లె(మహానంది): నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న గాజులపల్లె గ్రామానికి చెందిన శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త కలర్స్ రవినాథరావును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పరామర్శించారు.

నందికొట్కూరు: నీలిషికారీ కాలనీలో దుర్గాభవానీ అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డి భూమి పూజ చేశారు.

బండిఆత్మకూరు: వరి పంటకు ప్రత్యామ్నాయంగా మినుము, పెసర, జొన్న తదితర పంటలు సాగుచేసుకుంటే అధిక లాభాలు సాధించొచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏడీ చెన్నయ్య తెలిపారు. ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం ఏవో పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నేల ఆరోగ్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

మిడుతూరు: కలమందలపాడు ఉన్నత పాఠశాలకు సామాజిక బాధ్యత కింద ఆల్కెమ్ పొగాకు కంపెనీ ప్రతినిధులు కంప్యూటర్, ప్రింటర్, ఇన్వర్టర్లను అందజేసినట్లు ఆ కంపెనీ ఉప జనరల్ మేనేజర్ సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ఎ.కోడూరు(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఎ.కోడూరు గ్రామంలో శుక్రవారం జాయింట్ కలెక్టరు కార్తిక్, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రీసర్వే చేపట్టి రైతులను ఇబ్బందులకు గురిచేశారన్నారు. పాసుపుస్తకాల్లో తప్పులుంటే మరోసారి దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్‌రెడ్డి, టీజీపీ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్‌చౌదరి, మండలాధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి, ఒడ్డు మహాసూదన్ రెడ్డి, తహసీల్దారు పద్మావతి పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జేసీ కార్తిక్

నందికొట్కూరు గ్రామీణం: పాసు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, ఆర్డీవో నాగజ్యోతి

నందికొట్కూరు గ్రామీణం: రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. కొణిదేల గ్రామంలో కొత్త పట్టాదారు పుస్తకాలను రైతులకు ఎమ్మెల్యే, ఆర్డీవో నాగజ్యోతి పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

నంద్యాల పట్టణం: ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పేర్కొన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం గోస్పాడు మండలంలో రీ-సర్వే పూర్తి అయిన గ్రామాల రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

రీసర్వేకు రైతుల సహకారం అవసరం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో చేపడుతున్న రీసర్వేకు రైతులందరూ సహకరించాలని ఉప తహసీల్దారు శివశంకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం పాణ్యంలో రైతుల సమక్షంలో శుక్రవారం పూజలు చేసి రీసర్వేను ప్రారంభించారు. ప్రతి రైతు తమ పొలం వద్ద ఉండి సర్వే చేయించుకోవాలన్నారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

తెలుగు దేశం పార్టీలో చేరికలు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాండ్ర శివానందరెడ్డి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలంలోని ఎర్రమఠం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరాయి. అల్లూరులో శుక్రవారం కొత్తపల్లి తెదేపా మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, నాయకులు నారపురెడ్డి, చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంటు తెదేపా బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య వైకాపా నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రమేశ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: వైకాపా నంద్యాల పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జి పీవీ ప్రదీప్‌రెడ్డి శుక్రవారం తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంక్షించి యువత, వివిధ పార్టీల నేతలు తెదేపా వైపు చూస్తున్నారని తెలిపారు. ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలో ప్రదీప్‌రెడ్డితోపాటు సతీశ్, వినోద్, మధు, నరేశ్, శేఖర్, జైలాన్, షేక్షా, మధుమోహన్ మాలిక్ తదితరులకు ఫిరోజ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, ఉప్పరి సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినతులు సత్వరమే పరిష్కరించండి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం ఇచ్చే వినతులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అధికారులను ఆదేశించారు. కొణిదేల గ్రామ సచివాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవో నాగజ్యోతి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కనీస వసతుల కల్పనలో వైకాపా విఫలం

వెలుగోడు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజలకు కనీస వసతులు కల్పించడంలో విఫలమయిందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. వెలుగోడు మండలంలోని వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించి, సంబంధితా అధికారులతో మాట్లాడారు. వినతుల్లో రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు వంటివి ఉన్నాయి

పల్లె యువకులు.. ఆటల్లో మెరికలు

☛ ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థుల సత్తా

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులు సత్తా చాటుతున్నారు. పాములపాడు ఆదర్శ పాఠశాల ఇంటర్ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. పట్టుదలతో ఆటలు నేర్చుకొని.. కఠోర సాధనతో నైపుణ్యం మెరుగు పరుచుకుంటున్నారు. పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతూ.. ప్రిన్సిపల్ నాగరవీంద్ర, పీడీ సాయికృష్ణ ప్రోత్సాహంతో ఆటల పోటీల్లో ప్రతిభ చూపి విజేతలుగా నిలుస్తున్నారు. మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు.

మంచి క్రికెటర్‌గా గుర్తింపు తెచ్చుకోవాలి: జీవన్‌బాబు

పాములపాడు గ్రామానికి చెందిన శోభన్‌బాబు, యశోదమ్మ దంపతుల కుమారుడు జీవన్ బాబు. పాములపాడు ఆదర్శ పాఠశాలలో సీఈసీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. క్రికెట్‌పై మక్కువతో పాఠశాల పీడీ సాయికృష్ణా శిక్షణతో రాణిస్తున్నాడు. గతేడాది డిసెంబర్ మొదటి వారంలో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలో పాల్గొని తనదైన ప్రతిభ చూపి జిల్లా జట్టులో గుర్తింపు తెచ్చుకున్నాడు. మంచి క్రికెటర్‌గా పేరు తెచ్చుకోవాలని జీవన్‌బాబు చెబుతున్నారు.

క్రీడాకోటలో ఉద్యోగం సాధించాలి: ప్రణయ్‌కుమార్

పాములపాడు గ్రామానికి చెందిన రాజేశ్‌కుమార్, సుజాతమ్మ దంపతుల కుమారుడు ప్రణయ్ కుమార్. పాములపాడు ఆదర్శ పాఠశాలలో ఎంపీసీ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. బాల్‌బ్యాడ్మింటన్ అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. పాఠశాలలో చదువుకునేటప్పుడు సాయంత్రం వేలల్లో ప్రాక్టీస్ చేస్తుండేవాడు. గతేడాది నవంబర్ చివరి వారంలో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తనదైన ప్రతిభ చూపి ప్రశంసలు అందుకున్నాడు. క్రీడాకోటలో ఉద్యోగం సాధించడమే లక్ష్యమంటున్నాడు ప్రణయ్‌కుమార్.

రహదారి భద్రత.. మనందరి బాధ్యత

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: రహదారి భద్రత మనందరి బాధ్యత అని నంద్యాల ట్రాఫిక్ సీఐ చాంద్‌బాషా, డీపీటీవో రజియా సుల్తానా అన్నారు. నంద్యాల ఆర్టీసీ డిపోలో శుక్రవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రజియా సుల్తానా, చాంద్‌బాషాతోపాటు డీఎం మాధవీలత, ఎంవీహెచ్ శంకర్‌నాయక్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఎవరైనా ప్రమాదానికి గురైతే వెంటనే సహాయం చేయాలని లేదా అధికారులకు సమాచారమివ్వాలన్నారు. ఈనెల 2 నుంచి 31వ తేదీ వరకు నంద్యాలలో రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అసిస్టెంట్ మేనేజరు కిశోర్‌కుమార్, ఆర్టీసీ అధికారులు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చాంద్‌బాషా

ఉర్దూ భాషాభివృద్ధికి ఐక్య వేదిక ఏర్పాటు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసేందుకు భాషాప్రియులు, సాహిత్యసేవా సంఘాల, ఉపాధ్యాయ సంఘాలతో ఐక్య వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు ఉర్దూ సాహిత్య కమిటీ నాయకులు అబ్దుల్‌సమద్, అబ్దుల్‌అజీజ్ అన్నారు. జమాఅతె ఇస్లామి హింద్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈనెల 14వ తేదీన ఏర్పాటు చేసే సమావేశానికి హాజరు కావాలని కోరారు.

మహిళలకు రక్షణగా శక్తి యాప్

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు శక్తియాప్ నంబరు రక్షణగా ఉంటుందని శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫి, మౌనిక వివరించారు. మండలంలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం శక్తియాప్, బాల్యవివాహాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు మేరిసలోమి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయినులకు అభినందన

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయినులు సుజాత, ఐశ్వర్యబాయిను సన్మానించి, అభినందించినట్లు ప్రధానోపాధ్యాయులు దాసు తెలిపారు. మండలంలోని కొండజూటూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను శుక్రవారం మాజీ సర్పంచి గంగనారాయణ, ఉపాధ్యాయులు సంపత్‌కుమార్, సుభాన్, విద్యార్థులు, నాయకులు అభినందించారు.

సీమ హక్కులు కోరుతూ చైతన్య గీతం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాయలసీమ నీటి హక్కులు కోరుతూ రూపొందించిన చైతన్య గీతాన్ని ఏడేళ్ల బాలుడు యువన్ ఆవిష్కరించారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రెండేళ్లుగా సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన వార్షికోత్సవంలో పాల్గొంటున్న బాలుడితో ఆవిష్కరించారు. సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ సమాజంలో మరింత చైతన్యాన్ని కల్గించి సాగు నీటి హక్కుల సాధన దిశగా ప్రజలకు ఈ గీతం ప్రేరణ ఇస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. సమితి ఉపాధ్యక్షుడు శంకరరెడ్డి, ఏర్వ రామచంద్రారెడ్డి, మహేశ్వరడ్డి, చెరుకూరి వేంకటేశ్వరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: కుర్ణి సాలి సంఘం 2026 కాలమాన పట్టికను తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ఆవిష్కరించారు. తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కుర్ణి సంఘం అభివృద్ధి, సంక్షేమానికి సహకారం ఉంటుందని భరోసా నిచ్చారు. సంఘం అధ్యక్షుడు శివప్ప, రంగప్ప, బాల సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

గడివేముల, న్యూస్‌టుడే : గడివేముల పాత బస్టాండులో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. బిలకలగూడూరుకు చెందిన పరమేష్ ఆయన భార్య, ఏడాదిన్నర కుమారుడితో శుక్రవారం ద్విచక్రవాహనంలో గ్రామానికి వెళ్తుండగా లారీ ఢీకొట్టింది. చిన్నారి తలకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థులు లారీని అడ్డగించగా.. డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు వచ్చి లారీని అక్కడి నుంచి తొలగించారు. గడివేముల మీదుగా పరిశ్రమకు వెళ్లే లారీలు పగటి వేళలో నడపరాదని గ్రామస్థులు కోరుతున్నారు. తరుచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బస్సు బోల్తా.. ఆరుగురికి గాయాలు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : చాబోలు మెట్టవద్ద నెల్లూరు నుంచి కర్నూలు వైపు వెళ్తున్న ప్రైవేటు బస్సు అదుపు తప్పి శుక్రవారం బోల్తా పడినట్లు ట్రాఫిక్ సీఐ చాద్‌బాషా తెలిపారు. ఆరుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయని తెలిపారు. వారిని సర్వజన వైద్యశాలకు తరలించారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

మహిళ సమస్య వింటున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఆళ్లగడ్డ పురపాలిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాదిగా ప్రజలు తరలి వచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. వాటన్నింటినీ ఎమ్మెల్యే శ్రద్ధగా విని సమస్య పరిష్కారానికి అక్కడే ఉన్న అధికారులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో కమిషనర పి.కిశోర్, ఎంపీడీవో నూర్జహాన్ పాల్గొన్నారు.

ఆభరణాలు త్వరగా రికవరీ చేయండి

మద్దూరు(చాగలమర్రి), న్యూస్‌టుడే: మద్దూరు గ్రామంలో అపహరణకు గురైన లక్ష్మీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆభరణాలను త్వరగా రికవరీ చేసి సంక్రాంతి నాటికి సిద్ధం చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఎస్సై సురేష్, ఈవో సాయిజయచంద్రారెడ్డిలను ఆదేశించారు. గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం ఆమె సందర్శించి పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆలయ ఆవరణలో భజన మందిరం నిర్మాణానికి రూ.20లక్షలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. తమ సొంత నిధులతో ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం ఏర్పాటు, బండపరుపు నిర్మాణ పనులను చేపట్టనున్నామన్నారు.

ఐక్యతతోనే మండలాభివృద్ధి

అధికారులను ప్రశ్నిస్తున్న రసూల్

ప్యాపిలి, న్యూస్‌టుడే: అందరి సహకారంతోనే మండలాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గోకుల్ లక్ష్మి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తనకు జాబ్ కార్డు ఉన్నా, జాబితాలో మాత్రం బతికే ఉన్నా మరణించినట్లు చూపడం దారుణమని మండల కో ఆప్షన్ సభ్యుడు జలదుర్గం రసూల్ ఆందోళన వ్యక్తం చేశారు. బోయిన్‌చెర్వుపల్లె గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు శేఖర్ కొన్నేళ్ల క్రితం మినీ గోకులం షెడ్డు నిర్మించుకున్నా ఇంతవరకు బిల్లు రాకపోవడం ఏంటని అధికారులను అడిగారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోర్టు నిర్మాణానికి సహకరించాలని వినతి

బనగానపల్లి, న్యూస్‌టుడే: జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించాలని శుక్రవారం నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్నరాజాను బనగానపల్లి న్యాయవాదులు కోరారు. శుక్రవారం బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఖాజాఉశేన్ ఆధ్వర్యంలో ఆయన్ను కలిశారు. కోర్టు భవనం శిథిలావస్థకు చేరుకుందని కొత్త భవనానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు మండ్ల రఘురామిరెడ్డి, శ్రీనివాసమూర్తి, అల్లాఉద్దీన్, ఇర్ఫాన్, భాస్కర్, ముజవర్, రఫీ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మద్దూరు(చాగలమర్రి), న్యూస్‌టుడే: మద్దూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిలర్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. అలాగే చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జీవయ్య ఆధ్వర్యంలో కాలమానిని ఆవిష్కరించారు. నాయకులు నారాయణమూర్తి, రవిప్రకాష్‌రెడ్డి, హరిహరనాథ్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సారొస్తే సరే.. లేకుంటే సెలవే

■ ఏకోపాధ్యాయ బడుల్లో విద్యార్థుల ఇక్కట్లు

బనగానపల్లి, కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండటంతో విద్యార్థులు ఇక్కట్లు తప్పడం లేదు. దీంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో బడుల్లో తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండటంతో ఒక్కరే బోధిస్తున్నారు.

మీర్జాపురంలో ఒకే గదిలో ఐదు తరగతులకు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

కష్టంగా బోధన

ఒకే ఉపాధ్యాయుడు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు బోధించడం కష్టంగా మారింది. ఒక్క రోజు సెలవు తీసుకోవాలంటే మరో ఉపాధ్యాయుడు ఇక్కడికి రావాల్సి ఉంటుంది. ఒక్కోసారి ఉపాధ్యాయుల కొరత కారణంగా రాకపోతే ఆ రోజు పాఠశాలకు సెలవిచ్చే పరిస్థితి నెలకొంటున్నాయి. కొన్ని పాఠశాలల్లో 20 నుంచి 40 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఒక్కరే ఉపాధ్యాయుడు కొనసాగుతున్నారు. కొన్ని చోట్ల 20 లోపు విద్యార్థులు ఉంటున్నారు. ప్రధానంగా పల్లెలు, తండాల్లో ఇలాంటి పరిస్థితి ఉంది. ఒక్క ఉపాధ్యాయుడు ఉన్న చోట ఓ వాలంటీర్‌ను నియమిస్తే సౌకర్యంగా ఉంటుంది.

కొన్ని పాఠశాలలను పరిశీలిస్తే..

★ బనగానపల్లి, అవుకు, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, సంజామల మండలాలు ఉన్నాయి. ఇందులో బనగానపల్లి, కొలిమిగుండ్ల మండలాల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయి. బనగానపల్లి మండలంలో మొత్తం 54 ప్రాథమిక పాఠశాలలు ఉండగా సుమారు 10 చోట్ల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి.

★ మిట్టపల్లె, విరివాపురం, జంబులదిన్నె, నెలమగుండ్ల, సాదుకొట్టం, మాదాసుపల్లె, పసుపులతండా, కాలేనాయక్‌తండా, పత్తేనగర్, కటికవానికుంట గ్రామాల్లోని ఏకోపాధ్యాయ బడులు కొనసాగుతున్నారు. ఇక కొలిమిగుండ్ల మండలంలో 59 పాఠశాలలు ఉండగా 15 చోట్ల ఒక్క టీచర్ కొనసాగుతున్నారు.

★ మీర్జాపురం మెయిన్, డిపో పాఠశాలలు, నందిపాడు మెయిన్, స్పెషల్ పాఠశాలలు, పెట్నికోట మెయిన్, స్పెషల్ పాఠశాలలు, పెద్ద వెంతుర్ల బీసీ పాఠశాల, లక్ష్మాపల్లె, కమ్మవారిపల్లె, అంకిరెడ్డిపల్లె, కనకాద్రిపల్లె, గోర్విమానుపల్లె, బెలుం ఎస్సీ కాలనీ, నాయినపల్లె, కొలిమిగుండ్ల బీసీ పాఠశాలలకు ఒక్కరే ఉపాధ్యాయులు ఉన్నారు. అవుకు మండలంలో అన్నవరం, లింగంబోడు, నిచ్చెనమెట్ల పాఠశాలల్లో ఒక్కరే గురువు బోధన కొనసాగిస్తున్నారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు

-స్వరూప, ఎంఈవో, బనగానపల్లి

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. ఒకే ఉపాధ్యాయుడు ఉన్నచోట సెలవు పెడితే మరో ఉపాధ్యాయుడిని పంపించి అక్కడ పాఠశాల మూత పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఏకోపాధ్యాయ పాఠశాలలపై ప్రత్యేక చొరవ తీసుకొని నడిపిస్తున్నాం. విద్యార్థులు తక్కువ సంఖ్యలో ఉన్న చోట మాత్రమే ఒక్కరు ఉన్నారు. యాభై మంది విద్యార్థులు దాటితే ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు.

భూసర్వే పనులు ప్రారంభం

రుద్రవరం, న్యూస్‌టుడే: నరసాపురం గ్రామంలో సమగ్ర భూసర్వే పనులు ఆర్డీవో విశ్వనాథ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు ఎనిమిది గ్రామాల్లో సర్వే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామ సభల ద్వారా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: గొర్లగుట్ట గ్రామంలో ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -గొర్లగుట్ట గ్రామస్థులు
✔: పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం. - మల్లికార్జున, డిప్యూటీ ఎంపీడీవో.
?: పట్టణంలో పాతపేటలో ఇంటి వద్ద తాగునీటి పైపు లీకేజీ గుర్తించి. - రమేష్, బేతంచెర్ల
✔: సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. - మధుసూదన్‌రెడ్డి, ఏఈ మున్సిపల్.
శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: శిరివెళ్లలోని బ్రహ్మంగారి కాలనీలోని డ్రైనేజీ కాల్వలోని మురుగును తొలగించాలి. - సరస్వతి.
✔: సిబ్బందితో మురుగును తొలగిస్తాం. - అశ్వినీకుమార్, డిప్యూటీ ఎంపీడీవో, శిరివెళ్ల.
కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: స్థానిక ఎంపీఎస్‌ఆర్ కాంప్లెక్స్ సమీపంలో రోడ్డుపై మురుగు పారుతోంది. - రాజేష్, స్థానికుడు.
✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.
ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోటకందుకూరు గ్రామం ఆళ్లగడ్డ రస్తాలో చెత్తను పడేసి కాల్చేస్తున్నారు. - షరీఫ్, కోటకందుకూరు.
✔: చర్యలు తీసుకుంటాం. - నూర్జహాన్, ఎంపీడీవో.

సమగ్రంగా వివరాలు నమోదు చేయాలి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వేకు సంబంధించి ఎటువంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని పురపాలక కమిషనర్ ప్రసాద్‌గౌడ్ సచివాలయాల సిబ్బందికి సూచించారు. శుక్రవారం పోచా ప్రభాకర్‌రెడ్డినగర్‌లో సచివాలయాల సిబ్బంది చేస్తున్న సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేకు సంబంధించి తమ ఇళ్ల వద్దకు వచ్చిన సచివాలయాల సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు.

పోటీల్లో డిగ్రీ విద్యార్థి ప్రతిభ

అజారుద్దీన్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ లలిత, అధ్యాపకులు

బనగానపల్లి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ విద్యార్థి మహమ్మద్ అజారుద్దీన్ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ లలిత శుక్రవారం తెలిపారు. ఇటీవల నంద్యాలలో రాయలసీమ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు షాట్‌పుట్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ మహమ్మద్‌గౌసు, ఐకేసీ కోఆర్డినేటర్ బడేసాహెబ్, పీడీ ఆంజనేయులు అభినందించారు.

నీటి సరఫరాలో అంతరాయం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో రహదారి నిర్మాణ పనుల నేపథ్యంలో తాగు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. పట్టణంలోని 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16వ వార్డుల్లో ఈ నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు. తిరిగి ఈ నెల 6న నీటి సరఫరా ఉంటుందన్నారు.

ఆరుబయటే మధ్యాహ్న భోజనం

డోన్ పట్టణం కొత్తపేటలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తినేందుకు విద్యార్థినులు అవస్థలు పడాల్సి వస్తోంది. షెడ్డు లేకపోవడంతో ఆరుబయట ఎండలో, చెట్ల కింద దుమ్ముధూళి మధ్య భోంచేయాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలో 1,600 పైగానే విద్యార్థినులు అభ్యసిస్తున్నారు. భోజనం తినేందుకు షెడ్లను నిర్మిస్తే బాగుంటుందని బాలికల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇందుకు అధికారులు లేదా దాతలు ముందుకు రావాలంటున్నారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

పంట తడి.. రైతు కంట తడి

బనగానపల్లి మండలం ఇల్లూరుకొత్తపేట గ్రామం శివారులో కోవెలకుంట్లకు వెళ్లే ప్రధాన రహదారిలో అన్నదాతలు దారిపొడవునా నీటి గొట్టాలు వేసుకుని పొలానికి నీరు కట్టుకుంటున్నారు. సాగుకు నీరు అందుబాటులో లేకపోవడంతో దాదాపు అర కిలోమీటరు మేర ఎస్సార్బీసీ కాల్వ నుంచి మోటారుకు పైపులు అమర్చుకున్నారు. ఎకరానికి రూ.5 వేల మేర ఖర్చు అవుతోందని రైతులు చెబుతున్నారు.
– న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

అంగన్‌వాడీ కార్యకర్త లేక అవస్థలు

చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలోని నాలుగో అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహించే అంగన్‌వాడీ కార్యకర్త ప్రమీలమ్మ జాడ కనపించడం లేదు. ఆమె ఎక్కడుంతో ఎవ్వరికీ తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రమీలమ్మ గతేడాది 2025 ఫిబ్రవరి వరకు విధులు నిర్వహించారు. మార్చిలో అనారోగ్య సమస్యతో ఇంటివద్దే ఉండటంతో అప్పటి నుంచి ఆమెకు వేతనం నిలిపేశారు. విషయాన్ని స్థానికులు జిల్లా అధికారులకు లేఖ రూపంలో తెలియజేశారు. స్థానికంగా ప్రమీలమ్మకు బంధువులు లేకపోవడంతో ఇలాంటి దుస్థితి నెలకొందని గ్రామస్థులు భావిస్తున్నారు.
– న్యూస్‌టుడే, ముత్యాలపాడు(చాగలమర్రి)

కాల్వలో కలుపు మొక్కలు

ఉయ్యాలవాడ మండలం తుడుమలదిన్నె చెరువుకు నాపరాళ్లతో ఏర్పాటు చేసిన పంట కాల్వ అధ్వానంగా మారింది. కాల్వకు ఇరువైపులా కలుపు మొక్కలు పెరిగి నీటి ప్రవాహనికి అడ్డుగా మారింది. వంద ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రస్తుతం 50 ఎకరాలు మాత్రమే సాగునీరు అందుతోంది. జల మండలి అధికారులు కలుపు మొక్కల తొలగించి, ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, తుడుమలదిన్నె(ఉయ్యాలవాడ)

తిరుమలకు పాదయాత్ర

పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పంట దిగుబడులు ఇళ్లకు చేరిన శుభ సందర్భంగా వెంకన్న స్వామికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఆళ్లగడ్డ నుంచి ఏటా భక్త బృందం తిరుమలకు పాదయాత్రగా వెళ్లడం ఆనవాయితీ. ఇందులో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు పాదయాత్రగా తిరుపతికి బయలుదేరి వెళ్లారు. నాలుగైదు రోజుల్లో వీరు పాదయాత్ర చేస్తూ తిరుమలకు చేరుకోనున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

డోన్, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక వెంటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి మహిళలు సారె సమర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్‌శర్మ, రజని, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మద్దిలేటి నరసింహ స్వామి ఆలయ అధికారులకు పట్టణానికి చెందిన అక్షయ్‌కుమార్ పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని విరాళంగా అందజేశారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం తెదేపా కార్యాలయం ఆవరణలో హనుమాన్ సుందరకాండ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నియమాలు పాటించడం తప్పనిసరి

డోన్ పట్టణం, ఆళ్లగడ్డ, బనగానపల్లి, న్యూస్‌టుడే: రహదారి భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషా పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం రవాణా, పోలీసు, ఆర్‌అండ్‌బీ, ఆర్టీసీ, విద్యా శాఖల ఆధ్వర్యంలో అధికారులు, విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎంవీఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ ద్విచక్రవాహన దారులు హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. డ్రైవర్లు నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు నివారించవచ్చని బనగానపల్లి సీఐ మంజునాథ రెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. రహదారి ప్రమాదాల కట్టడి ప్రతి ఒక్కరి బాధ్యతని ఆళ్లగడ్డ గ్రామీణ సీఐ బీవీ రమణ అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆర్టీసీ గ్యారేజీలో కార్మికులతో ఆయన సమావేశమయ్యారు.

డోన్ పట్టణం: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

ఆళ్లగడ్డ: సీఐ బీవీ రమణకు జ్ఞాపికను అందిస్తున్న డీఎం సుబ్రహ్మణ్యం

సంక్షిప్త సమాచారం

చాగలమర్రి, న్యూస్‌టుడే: గొడిగనూరు గ్రామానికి చెందిన సీనియర్ తెదేపా నాయకులు లక్ష్మీరెడ్డి(81) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శుక్రవారం గ్రామానికి చేరుకుని తెదేపా నాయకుడి మృతికి సంతాపం తెలియజేశారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల, చింతకుంట్ల, భీమునిపాడు, సౌదరదిన్నె, పెద్దకొప్పెర్ల గ్రామాల్లో శుక్రవారం భూరీసర్వే కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని విద్యాశాఖ కార్యాలయంలో పీఆర్‌టీయూ నాయకులు ముకుందారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఈవోలు స్వరూప, శ్రీనివాసులు ఆ శాఖ వార్షిక కాలమానిని, డైరీని ఆవిష్కరించారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన సునీత, జగదీశ్ అనే విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇంగ్లిష్ స్పెల్ బీ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావు తెలిపారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే డీలర్లు రేషన్ సరకులను అందించాలని తహసీల్దార్ విజయశ్రీ శుక్రవారం పేర్కొన్నారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈవో స్వరూప ఆధ్వర్యంలో శుక్రవారం తొమ్మిదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మైహోమ్ సిమెంట్ కర్మాగారం ప్రతినిధులు ఉపకార వేతనాలు అందజేశారు.

అవుకు, న్యూస్‌టుడే: ఉప్పలపాడులో నూతన సంవత్సరం సందర్భంగా తెదేపా కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. ఈ మేరకు ఓ వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకుని విచారిస్తున్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: యాగంటిలో శనివారం ఆలయం పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హాజరు కానున్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: చింతకుంట్ల బాలసదన్‌లో అనాథ పిల్లలకు దుస్తులు, మిఠాయిలను రోటరీ క్లబ్ సభ్యులు అందజేశారు.

డోన్, న్యూస్‌టుడే: నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన సంవత్సర కాలమానిని శుక్రవారం పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషా ఆవిష్కరించారు. తిరుపాలు, మద్దయ్య, సోమన్న పాల్గొన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్తు సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. షరీఫ్, వీరబ్రహ్మం పాల్గొన్నారు.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: ధర్మవరం గ్రామంలో శుక్రవారం సుంకులమ్మ ఇంట్లో విద్యుదాఘాతంతో మంటలు చెలరేగడంతో మంటలు వ్యాపించాయి. డోన్ అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ముత్యాలపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్)ను శుక్రవారం ఎంఈవో అనురాధ పరిశీలించారు. పలు దస్త్రాలను తనిఖీచేశారు.

డోన్, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో జరుగుతున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలకు డోన్ నుంచి సీఐటీయూ నాయకులు తరలివెళ్లారు. జనవరి 4వ తేదీ నుంచి మహాసభలు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మీరాపురం గ్రామంలో శనివారం గ్రామ రెవెన్యూ సభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు నారాయణరెడ్డి తెలిపారు.

అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. ఆళ్లగడ్డ, డోన్, బనగానపల్లి నియోజకవర్గాల్లో రైతులకు కొత్త భూహక్కు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలకు రాజముద్రతో కొత్తగా ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. బేతంచెర్ల మండలం గొర్లగుట్ట, అంబాపురం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్.

బేతంచెర్ల: రైతులకు పాసుపుస్తకాలను అందజేసిన ఎమ్మెల్యే కోట్ల

ఆళ్లగడ్డ గ్రామీణం: కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

చిన్నారుల భవిత.. ప్రత్యేక చేయూత

◆ తల్లిదండ్రుల్లో చిగురిస్తున్న ఆశలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల చిన్నారులకు భవిత కేంద్రం ఆశాకిరణంలా నిలిచింది. వివిధ లోపాలతో పుట్టిన వారిలో ఎన్నో మార్పులు తెస్తోంది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఒక్కో భవిత కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను చేర్పించుకుని వారి ఆలనాపాలనా చూస్తూ విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ప్రతి రోజూ వ్యాయామ పరీక్షలను నేర్పిస్తూ వారానికి ఒక రోజు ఫిజియోథెరపీ వైద్యులు ద్వారా ప్రత్యేక పరీక్షలు, వ్యాయామాలు చేయిస్తూ వారిలో మార్పు తీసుకొస్తున్నారు. చాగలమర్రి పట్టణంలోని భవిత కేంద్రంలో 21 మంది దివ్యాంగ విద్యార్థులు ఉన్నారు. విభిన్న ప్రతిభావంతుల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం భవిత కేంద్రాల ద్వారా బంగారు బాట వేస్తుంది. ప్రత్యేక శిక్షణతో దివ్యాంగుల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నారు. వారిని పాఠశాలకు చేర్చుతున్న తల్లిదండ్రులకు ఎస్కార్ట్ కింద ఏటా రూ.3వేల నగదు కూడా అందజేస్తుంది. భవిత కేంద్రంలో చిన్నారులకు చక్కటి భోజనంతో పాటు వారిలో మార్పులు తీసుకొస్తున్నారు.

ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యుడు డా.సుబ్బనరసయ్య

సమీమ్ ప్రవర్తనలో మార్పు

చాగలమర్రి పట్టణానికి చెందిన మాబుఉసేన్, బషిరూన్ దంపతుల కుమార్తె సమీమ్ పుట్టినప్పటి నుంచి మానసిక దివ్యాంగురాలిగా ఉంది. ఒక చోట కూర్చోవడం సమయానికి తినడం లాంటివి చేసేది కాదు. దీంతో 2024 అక్టోబరులో స్థానిక భవిత కేంద్రంలో చేర్పించారు. భవిత కేంద్రంలో చేరినప్పటి నుంచి మార్పులు వచ్చాయి. ప్రస్తుతం ఒకే చోట కుదురుగా కూర్చోవడం, బొమ్మలు, వస్తువులకు ఒకే చోట చేర్చడం వస్తువులను గుర్తించడం చేస్తుంది. జంతువుల బొమ్మలను చూసి వాటి పేర్లు కూడా చెప్పగలుగుతోంది.

బొమ్మలు గీస్తున్న ధరణి

చాగలమర్రి పట్టణానికి చెందిన చలమయ్య, సావిత్రమ్మ దంపతుల కుమార్తె ధరణి పుట్టుకతో మానసిక దివ్యాంగురాలిగా జన్మించారు. రోజూ ఎలాంటి పనులు చేయలేని పరిస్థితుల్లో 2023 డిసెంబరులో స్థానిక భవిత కేంద్రంలో చేర్పించారు. నాటి నుంచి నేటికి చాలా మార్పులు వచ్చాయి. ప్రస్తుతం కరెన్సీని గుర్తించి లెక్కించడం, బొమ్మలు గీయడం నేర్చుకుంది. ఐఆర్టీలు మారన్న, జగదీశ్వర్‌రావుల శిక్షణలో అక్షరాలు రాయడం కూడా నేర్చుకుంది.

దేవదాయ ధర్మాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్.
శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానము
యస్.గుండాల గ్రామము, డోన్ మండలము, నంద్యాల జిల్లా.
బహిరంగ వేలం ప్రకటన
నంద్యాల జిల్లా, డోన్ మండలము, యస్. గుండాల గ్రామంలో వెలసియున్న శ్రీ లక్ష్మీచెన్నకేశ స్వామి దేవస్థానమునకు సంబంధించిన టి.టి.డి. కళ్యాణ మండపము నందు షామియానాలు, డెకరేషన్, డిస్కో డెకరేషన్ మరియు సప్లయర్స్ సామాన్లు వగైరా అలంకారములను దేవస్థానము వారు నిర్ణయించిన రేట్ల ప్రకారము సప్లై చేయుటకు గాను వేలము షరతులకు లోబడి రెండు (2) సంవత్సరములు అనగా తేది. 08-01-2026 నుండి తేది. 07-01-2028 వరకు లీజుకు ఇచ్చుటకు గాను సదరు కళ్యాణ మండపము నందు బహిరంగ వేలము తేది. 07-01-2026 బుధవారము ఉదయం గం॥ 11.00 లకు దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తిగలవారు దేవస్థానము కార్యాలయము నందు అడిగి తెలుసు కొనవచ్చును.
ఇట్లు
శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి సేవలో ...
గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు, భక్తాదులు యస్.గుండాల గ్రామము.
కె.శ్రీనివాసులు - గ్రేడ్ 1 కార్యనిర్వహణాధికారి, సెల్: 99697 93906

(c) eenadu

ఈనాడు పల్నాడు

శనివారం జనవరి 3, 2026 5

లోపాలు సవరించుకుంటేనే విజయం

ఐఈఎస్ 45వ ర్యాంకర్ వెంకటేష్

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, వినుకొండ

ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు ఎక్కువ మంది సాఫ్ట్‌వేర్ రంగాన్ని ఎంచుకుంటారు. కొంతమందే ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతారు. ఐఏఎస్, ఐపీఎస్‌లాగానే ఐఈఎస్ (ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసు) ఉంటుందనేది చాలామందికి తెలిసినా అటువైపు వెళ్లాలనుకునేవారు చాలా తక్కువ మంది ఉంటారు. కఠోర శ్రమ, పట్టుదలతో ప్రయత్నిస్తే తప్ప దానిని అందుకోలేరు. వినుకొండకు చెందిన తానికొండ వెంకటేష్ మూడేళ్లపాటు శ్రమించి లక్ష్యాన్ని చేరుకున్నారు. డిసెంబర్లో విడుదలైన ఐఈఎస్ ఫలితాల్లో 45వ ర్యాంకు సాధించారు.

✦ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తానికొండ శ్రీనివాసరావు, వెంకటరమణల కుమారుడు వెంకటేష్ రాజస్థాన్‌లోని బిట్స్ పిలానీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు.

✦ బీటెక్ చదువుతున్నప్పుడే చాలా మంది ఐఈఎస్‌కు సిద్ధమవుతుంటారని, తనకు అప్పుడు అవగాహన లేదని, బయటకొచ్చాక తెలిసిందని అంటారు వెంకటేష్. మొదటిసారి మెయిన్స్ వరకు.. రెండోసారి ఇంటర్వ్యూ వరకు వెళ్లి.. మూడోసారి అనుకున్నది సాధించానని తెలిపారు. ఎప్పటికప్పుడు లోపాలు తెలుసుకుని తర్వాత పరీక్షలో అధిగమించేలా శ్రమ పడ్డానన్నారు. ఒకట్రెండు సార్లు ఓటమి ఎదురైతే డీలా పడిపోకుండా లోపాల్ని సవరించుకుంటూ వెళ్తే విజయం తప్పకుండా వరిస్తుందని.. అందుకు తానే ఉదాహరణ అంటున్నారు.

క్విజ్‌తో మెదడుకు పదును

విజయంలో తల్లిదండ్రులతోపాటు సోదరుడు వెంకట అనిత్ ప్రోత్సాహం మరవలేనిదని వెంకటేష్ చెబుతున్నారు. ఫిజిక్స్‌పై బాగా పట్టు సాధించేందుకు విద్య సంబంధ యాప్‌ల్లో క్విజ్ పోటీల్లో పాల్గొని, జవాబుల కోసం మెదడుకు పదును పెట్టేవాడినని, అది ఐఈఎస్ విజయంలో కీలకపాత్ర పోషించిందన్నారు. మార్చి నాటికి సర్వీసులు ప్రకటిస్తారని.. రోడ్లు, రైల్వేలు, రక్షణ, ప్రజా పనులు, టెలీకమ్యూనికేషన్స్, విద్యుత్తు వంటి రంగాల్లో సేవలందించే అవకాశం ఉంటుందని వివరించారు.

తొలిరోజు అరకొరే!

పాసు పుస్తకాల పంపిణీకి సర్వర్ సమస్య

పెదకూరపాడులో భూ యజమానులకు పాసు పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ: పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకి సర్వర్ సమస్య ఎదురైంది. కొన్నిచోట్ల అయిదారుగురు రైతులకు ఇచ్చి మిగిలిన వారిని సచివాలయాలకు వచ్చి తీసుకెళ్లాలని సూచించి పంపించారు. కొన్ని చోట్ల పంపిణీ ప్రారంభమే కాలేదు. ఈ నెల 2 నుంచి గ్రామ సభల్లో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. క్షేత్రస్థాయిలో సిబ్బంది సన్నద్ధం కాలేదని కనిపించింది. సర్వర్ సమస్య కారణంగా పంపిణీ ప్రక్రియ ముందుకు సాగలేదు. చరవాణి యాప్‌లో రైతు బయోమెట్రిక్, ఫేస్ రికగ్నైజ్ అయ్యాక గ్రీన్ మార్క్ చూపిస్తేనే పుస్తకం పంపిణీ చేయాల్సి ఉంటుంది. కానీ సర్వర్ సరిగా పనిచేయకపోవడంతో ప్రక్రియ ముందుకు సాగలేదు. వీఆర్వోలకు మాత్రమే లాగిన్ ఇవ్వడంతో ఆలస్యమవుతోంది. సచివాలయ ఉద్యోగులకు కూడా ఇస్తే పంపిణీ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

❖ యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామంలో జాయింట్ ఎల్‌పీఎంలు, ఫొటోలు తప్పుగా ముద్రణ, పేర్లు మారడం, చనిపోయిన వారి పేరిట పాసు పుస్తకాలు రావడం వంటి కారణాలతో 185 వెనక్కి తీసుకున్నారు.

❖ నరసరావుపేట మండలం ఇస్సపాలెం, గుంటగార్లపాడు, ములకలూరు గ్రామాల్లో 3 వేల పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉండగా.. 35 ఇచ్చారు. ❖ సత్తెనపల్లి, పెదకూరపాడు మండలాల్లో కూడా కొందరికే ఇచ్చి మిగిలిన రైతులను సచివాలయాలకు వచ్చి తీసుకెళ్లాలని సూచించారు.

❖ చిలకలూరిపేట మండలం గొట్టిపాడు పోట్ల చిన్నవీరయ్యకు సర్వే నంబరు 16-1లో ఎకరా 31 సెంట్లు ఉండాల్సి ఉండగా.. పుస్తకంలో ఎకరా 29 సెంట్లు అని నమోదైంది. ఈదర వీరవసంతకుమారికి ఎకరా నాలుగు సెంట్లు ఉండాల్సి ఉండగా.. ఎకరా రెండు సెంట్లు మాత్రమే నమోదైంది.

❖ వినుకొండ నియోజకవర్గంలో పంపిణీ ప్రారంభం కాలేదు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడు పంచాయతీలోని ఐదు గ్రామాల్లో వెయ్యి మందికి ఇవ్వాల్సి ఉండగా.. 26 మందికే ఇచ్చారు.

ఏడాదిన్నరకే ఊడిపోతున్నాయ్!

వైఎస్సార్ క్లినిక్ నిర్మాణంలో కొరవడిన నాణ్యత

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని గొట్టిపాడులో వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.20.80 లక్షలు (మెడికల్, హెల్త్ గ్రాంట్ రూ.12.05, ఉపాధి పథకం నిధులు రూ.8.75 లక్షలు) వెచ్చించి వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనం నిర్మించారు. దీనిని అప్పటి మంత్రి విడదల రజిని 2024 ఫిబ్రవరి 6న ప్రారంభించారు. విలేజ్ క్లినిక్‌లనే కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లుగా మార్చింది. భవనం నిర్మించిన ఏడాదిన్నరకే గోడలు పగుళ్లు ఇవ్వడంతో పాటు ఎక్కడికక్కడ టైల్స్ ఊడిపోతున్నాయి. నిర్మాణ సమయంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. అప్పట్లో నిర్మాణ పనులను వైకాపా నేతలకు నామినేటెడ్ పద్ధతిన కట్టబెట్టారు. గొట్టిపాడు, మిట్టపాలెం, నాగభైరువారిపాలెం, గోరంట్లవారిపాలెం, ఈపూరివారిపాలెం గ్రామాల ప్రజలు వైద్య సేవలు పొందేందుకు ఇక్కడికి వస్తుంటారు. టైల్స్ ఊడిపోతుండటం, గోడలు పగుళ్లివ్వడం చూసి విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

టైల్స్ ఇలా..

నైపుణ్యం.. భవితకు సోపానం

స్కిల్ హబ్‌ల్లో నూతన కోర్సులు

ప్రపంచంతో పోటీపడే నైపుణ్యాల్ని పెంపొందించుకుంటే నిరుద్యోగ యువత, విద్యార్థులు తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవచ్చు. ఇందుకు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ, ఉద్యోగమేళాలు సద్వినియోగం చేసుకోవాలి. గత ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి డిసెంబరు 31వ తేదీ వరకు 20 జాబ్ మేళాలు నిర్వహించగా.. 3,135 మంది ఉద్యోగాలు సాధించారు. ఈ నెలలో ప్రారంభమవనున్న నైపుణ్య శిక్షణ కోర్సులను యువత అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉంది.

నరసరావుపేట, పెదకూరపాడు, న్యూస్‌టుడే

శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువత, విద్యార్థులు

పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్ఆర్‌బీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాచర్ల, ఎన్‌పీసీ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం నరసరావుపేట, క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సత్తెనపల్లి ప్రభుత్వ జూనియర్, వినుకొండ ఎస్‌జీకే ప్రభుత్వ డిగ్రీకళాశాలల్లో స్కిల్‌హబ్‌లు నిర్వహిస్తున్నారు. వీటిలో ఆటోమోటివ్ ఐఓటీ అప్లికేషన్ స్పెషలిస్టు, కస్టమర్ కేర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్(వాయిస్ అండ్ నాన్ వాయిస్), జూనియర్ ఎగ్జిక్యూటివ్-బీ2బీ కస్టమర్ రిలేషన్ (ఆటోమేషన్), డొమెస్టిక్ బయోమెట్రిక్ డేటా ఆపరేటర్, ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ అండ్ పెరిఫరల్స్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుల్లో పదో తరగతి ఆపై విద్యార్హత ఉన్నవారికి ఉచిత శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పొందిన యువతకు జాబ్ మేళాలు ఏర్పాటుచేసి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.

నియోజకవర్గం	జాబ్ మేళాలు	ఉద్యోగాలు పొందినవారు
నరసరావుపేట	3	805
వినుకొండ	3	1167
సత్తెనపల్లి	3	222
మాచర్ల	3	207
గురజాల	3	126
పెదకూరపాడు	2	152
చిలకలూరిపేట	3	456

దేశ, విదేశాల్లోని ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడమే కాకుండా జాబ్‌మేళాలతో యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు తెలిపారు.

చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా...

న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం

తెలుగు వెలుగులకు గుంటూరు నగరం ఏటుకూరు రోడ్డులోని సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ముస్తాబైంది. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులపాటు ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించనున్నారు. ఇందుకోసం ఐదు సువిశాల వేదికలను సిద్ధం చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై తెలుగు సంస్కృతి.. సంప్రదాయాలను అనుసరించి లక్ష్మీగణపతి హోమంతో శనివారం ఉదయం 5 గంటల నుంచే కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

❖ తొలిరోజు పద్మావతి వేంకటేశ్వరస్వామి కల్యాణం.. రెండోరోజు శివపార్వతుల కల్యాణం.. మూడోరోజు వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం నిర్వహించనున్నారు. ఇక్కడే విష్ణు సహస్రనామ, హనుమాన్ చాలీసా పారాయణాలు, అన్నమాచార్య సంకీర్తనలు ఉంటాయి.

ప్రాంగణంలో సరస్వతీ విగ్రహం

❖ ఘంటసాల, ఎస్పీ బాలు కళా వేదికపై పలు రాష్ట్రాల నుంచి వచ్చిన గాయకులు వీనులవిందుగా గానాలాపన చేయనున్నారు. ❖ మూడో వేదికను జానపద కళాప్రదర్శనలకు ఉద్దేశించారు. అంతరించిపోతున్న కళల ప్రదర్శనలు ఉంటాయి.

స్మరణ.. ❖ ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు సహా ఎన్టీఆర్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ తదితరుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. ❖ వివిధ ద్వారాలకు ధూళిపాళ సీతారామశాస్త్రి లాంటి చలన చిత్ర, నాటక రంగ ప్రముఖుల పేర్లు పెట్టారు.

తెలుగు సంబరం ఆరంభం నేడే

❖ శ్రీనాథమహాకవి పేరుతో ఏర్పాటు చేసిన వేదికపై సంప్రదాయ సాహిత్యంపై చర్చలు, సెమినార్లు, సుప్రసిద్ధ సాహిత్య ప్రముఖుల ప్రసంగాలు, అవధానాలు ఉంటాయి.

తెలుగింటి రుచులతో.... తెలుగునాట డొక్కా సీతమ్మ పేరు వినని వారుండరు. ఆమె ఔన్నత్యాన్ని తలచుకునేలా వంటశాలకు డొక్కా సీతమ్మ పేరు పెట్టారు.

కళల సమాహారంగా... తెలుగునాట విశేషాదరణ పొందిన, ప్రాచీన కళారూపాల ప్రదర్శనలుంటాయి.

హస్తకళా ప్రదర్శనలు... పుస్తకాల ప్రదర్శనలకు వీలుగా అంగళ్లు ఏర్పాటు చేశారు. వివిధ వస్తువుల విక్రయాలకు మరికొన్ని కేటాయించారు. హస్తకళా ప్రదర్శనల కోసం ఒక వేదిక నిర్మించారు. తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్టు పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ చెప్పారు.

9719.60 టన్నుల ధాన్యం కొనుగోలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో 9719.60 మెట్రిక్ టన్నుల ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు చేశామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు నారదముని శుక్రవారం తెలిపారు. రూ.22.89 కోట్ల విలువైన ధాన్యాన్ని 1413 మంది రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 100 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి 73 చోట్ల కొనుగోలు ప్రారంభించినట్లు వివరించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మద్దతు ధరకు ధాన్యం విక్రయించడంలో ఏమైనా ఇబ్బందులుంటే జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నంబరు 8897798430ను సంప్రదించాలని సూచించారు.

'పరీక్షా పే' రిజిస్ట్రేషన్లలో పల్నాడు ప్రథమం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పబ్లిక్ పరీక్షల భయం పోగొట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్షా పే చర్చ(పీపీసీ-2026) కార్యక్రమంలో పాల్గొనేందుకు చేపట్టిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పల్నాడు జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచింది. ఈ నెల 2వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో 18,84,234 మంది విద్యార్థులు, 1,03,217 మంది ఉపాధ్యాయులు, 22,854 మంది తల్లిదండ్రులు కలిపి మొత్తం 20,10,305 మంది నమోదయ్యారు. జిల్లాలో 1,21,791 మంది విద్యార్థులు, 5,600 మంది ఉపాధ్యాయులు, 1,106 మంది తల్లిదండ్రులు కలిపి మొత్తం 1,28,497 మంది నమోదయ్యారు. గతేడాది డిసెంబరు 1న మొదలైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 11న ముగియనుంది. ప్రధానమంత్రితో నేరుగా మాట్లాడే అవకాశాన్ని ఈ కార్యక్రమం ద్వారా కల్పించనున్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతామని డీఈవో రామారావు తెలిపారు.

పశు వైద్యం.. రైతన్నకు భారం

ఆసుపత్రుల్లో మందుల కొరత

రఘురామ్‌నగర్ (సత్తెనపల్లి), న్యూస్‌టుడే

జిల్లాలోని పశు వైద్యశాలల్లో మందుల కొరత వేధిస్తోంది. నిత్యం వందల సంఖ్యలో మూగజీవాలను వైద్య సేవల నిమిత్తం తోలుకువస్తున్నారు. ఔషధాలు బయట కొనుగోలు చేయాలని వైద్యులు చీటీలు రాసిస్తున్నారు. యాంటీబయోటిక్స్, బీ కాంప్లెక్స్ వంటి మందులకు డబ్బులు వెచ్చించాల్సి రావడంతో పశు పోషకులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయం తర్వాత పాడిపోషణపై ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తున్నారు. రైతు, కూలీ, మధ్యతరగతి కుటుంబాలు పాడి పోషణతో ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నాయి. వాతావరణ మార్పులతో వ్యాధులు పంజా విసురుతున్న తరుణంలో కీలకమైన మందులు ఆసుపత్రుల్లో లేవు. వాటి సరఫరా ఏడు నెలలకుపైగా నిలిచిపోయింది. సత్తెనపల్లి, చిలకలూరిపేట, నరసరావుపేట, పిడుగురాళ్ల, పెదకూరపాడు, వినుకొండ ఆసుపత్రులకు మూగజీవాల్ని అధికసంఖ్యలో తీసుకొస్తున్నారు.

✦ గేదెల్లో గొంతువాపు, ఆవుల్లో ముద్ద చర్మం, మేకల్లో మసర, కాలి, నోటి పుండ్లు వంటి జబ్బులు కనిపిస్తున్నాయి. కోళ్లకు కొక్కెర వ్యాధి సోకింది. గొర్రెల్లో నీలి నాలుక రోగం ప్రబలింది.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూగజీవాలు	
గేదెలు	8,82,347
పశువులు	95,927
గొర్రెలు	7,04,863
మేకలు	1,96,153
కోళ్లు	85,33,000

ఇండెంట్ పెట్టాం

జిల్లాలోని కొన్ని ఆసుపత్రుల్లో మందుల కొరత ఉన్నట్లు గుర్తించాం. రెండు త్రైమాసికాలకు కలిపి ఒకేసారి ఇండెంట్ పెట్టాం. ఏడీలు సేవలందిస్తున్న 14 ఆసుపత్రులకు రూ.3 లక్షలు చొప్పున, మండల స్థాయి వైద్యాధికారులు సేవలందించే 64 ఆసుపత్రులకు రూ.లక్ష చొప్పున, కిందిస్థాయి సిబ్బందితో నడుస్తున్న 37 గ్రామీణ కేంద్రాలకు రూ.50 వేలు చొప్పున మందులు కావాలని ఇండెంట్ పంపించాం. త్వరలోనే అన్ని ఆసుపత్రులకు మందులు వస్తాయి.

- డాక్టర్ రామారావు, పశుసంవర్ధక శాఖ జిల్లా పర్యవేక్షణాధికారి

పదకొండు నెలలుగా.. పడుతూ లేస్తూ ప్రయాణం

నరసరావుపేట మండలం కేశానుపల్లి పంచాయతీలోని లలితాదేవి కాలనీలో సిమెంట్ రోడ్లను పదకొండు నెలల కిందట తవ్వి వదిలేశారు. జల్‌జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాలని వీటిని తవ్వారు. కాలనీలో మూడు వీధులు ఉండగా ఒక్క వీధిలో మాత్రమే పైపులైన్ వేశారు. మిగిలినచోట్ల తవ్విన రోడ్డును పూడ్చలేదని, గుంతల కారణంగా రాత్రివేళ ప్రమాదాల బారినపడుతున్నామని, రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోందని కాలనీవాసులు చెబుతున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి తవ్విన రోడ్లను పూడ్చాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జానీబాషాను వివరణ కోరగా తవ్విన సిమెంట్ రోడ్లను త్వరలో పూడ్చి వేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, కాకతీయనగర్ (నరసరావుపేట)**

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది ...

తేది: 26.11.2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

జొన్నలు ఫుల్.. కందిపప్పు నిల్

నరసరావుపేట, అచ్చంపేట, న్యూస్‌టుడే

చౌకధరల దుకాణాల నుంచి అల్పాదాయ కుటుంబాలకు పంపిణీ చేసేందుకు ఈ నెలలో జొన్నలు అవసరం మేరకు సరఫరా చేయగా కందిపప్పు రాలేదు. సంక్రాంతికి అన్ని సరకులు అందుతాయని కార్డుదారులు భావిస్తే బియ్యం, పంచదార, జొన్నలు వంటి వాటితోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. బహిరంగ మార్కెట్లో కందిపప్పు కేజీ ధర రూ.110 నుంచి రూ.120 వరకు ఉంది. అదే చౌకధరల దుకాణాల్లో రూ.67కే అందజేస్తున్నారు. కందిపప్పు అందుతుందని ఆశపడితే మరికొంతకాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలాకాలం నుంచి కందిపప్పు పంపిణీ నిలిచిపోయింది.

పండగ వేళల్లో కార్డుదారులందరికీ గోధుమ పిండి అందుతుందని ఆశించారు. ఈ నెలలో జిల్లా కేంద్రం వరకే పరిమితం చేశారు. నరసరావుపేటలో కార్డుదారులకు పంపిణీ చేసేందుకు 34.25 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు. మిగిలిన పట్టణాలు, మండలాలకు అందలేదు.

❖ ప్రస్తుతం రాగులకు మంచి డిమాండ్ ఉంది. డీలర్ల వద్ద నుంచి వాటిని తక్కువ ధరపై తీసుకుందామని కార్డుదారులు భావిస్తే దుకాణాలకు రాగులు సరఫరా కాలేదు.

❖ జిల్లాలోని 1,289 చౌకధరల దుకాణాల పరిధిలోని 6,43,699 కుటుంబాలకు పంపిణీ చేసేందుకు 1,899 మెట్రిక్ టన్నుల జొన్నలు సరఫరా చేశారు. కార్డుదారులకు పుష్కలంగా జొన్నలు అందించేలా చర్యలు తీసుకున్నారు.

టిడ్కో ఇళ్లు ఇక చకచకా

వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన టిడ్కో ఇళ్ల నిర్మాణం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఇక చకచకా పూర్తయ్యే అవకాశముంది. జిల్లాలోని ఆరు ప్రధాన పట్టణాల్లో పనులు పునఃప్రారంభించనున్నారు. అవసరమైన సామగ్రిని గుత్తేదారు సంస్థలు పని ప్రదేశాలకు తరలిస్తున్నాయి.

వినుకొండ, నాదెండ్ల, న్యూస్‌టుడే

పట్టణ పేదల కోసం తెదేపా ప్రభుత్వం (2014-19) 12,512 టిడ్కో ఇళ్లు మంజూరు చేసింది. వాటిలో నరసరావుపేటలో 1,504.. చిలకలూరిపేట ఫేజ్-1లో నిర్మించిన 4,512 ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించారు. చిలకలూరిపేట ఫేజ్-2లో 1,008, నరసరావుపేట 1,536, పిడుగురాళ్ల 2832, మాచర్ల 1056, వినుకొండలో 1440 నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. ప్రభుత్వం తాజాగా వాటిని పూర్తి చేసేందుకు నిర్మాణ ఏజెన్సీలకు లక్ష్యాన్ని నిర్దేశించింది.

మంజూరైన ఇళ్ల వివరాలు	
విస్తీర్ణం (చ.అ.)	సంఖ్య
330	6,496
365	4,032
430	1,984

మౌలిక వసతుల కల్పన

గృహ సముదాయాల వద్ద రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సరఫరా, విద్యుత్తు సౌకర్యంతో పాటు మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (ఎస్టీపీ) ఏర్పాటు చేస్తున్నారు. టెండర్లు పూర్తి చేసి ఏజెన్సీలను ఖరారు చేశారు. చిలకలూరిపేటలో ఫేజ్-2 ఇళ్ల వద్ద ఇప్పటి వరకు 30 శాతం పనులు పూర్తయ్యాయి. సత్తెనపల్లిలో ఇప్పటివరకు మొదలు కాలేదు. పిడుగురాళ్ల, మాచర్ల వినుకొండ పట్టణాల్లో ఎస్టీపీ పనుల్లో పురోగతి కనిపించగా మిగిలిన పనులు 23 శాతం మాత్రమే జరిగాయి.

జూన్ నాటికి పూర్తి.. 'అన్ని ఏజెన్సీలు అవసరమైన సామగ్రి సమకూర్చుకుంటున్నాయి. పిడుగురాళ్ల, మాచర్ల మినహా మిగిలినచోట్ల పనులు మొదలయ్యాయి. జూన్ నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్న లక్ష్యం మేరకు పనులు చేస్తున్నాం' అని టిడ్కో జిల్లా విభాగం డీఈఈ సేతుబాబు తెలిపారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు ...

తేది: 26.11.2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

ఫోన్లు వదలండి.. పుస్తకాలు పట్టండి

పార్కులో పుస్తకాలు చదువుతున్న బాలలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో జీవితంలో ఉన్నతస్థితికి చేరుకోవచ్చని రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి కొత్త రామకృష్ణ అన్నారు. పట్టణంలోని వావిలాల పార్కులో అమరావతి సేవా సమితి ఆధ్వర్యంలో 'ఫోన్లు వదలండి.. పుస్తకాలు పట్టండి' పేరుతో ఓపెన్ బుక్ రీడింగ్ సెషన్‌ను శుక్రవారం నిర్వహించారు. రామకృష్ణ సేవా సంస్థకు పుస్తకాలు అందజేశారు. తమకు నచ్చిన పుస్తకాల్ని చిన్నారులు, యువత తీసుకుని చదివారు. ఓపెన్ బుక్ రీడింగ్ సెషన్లు అంతటా నిర్వహించాలని వక్తలు అన్నారు. సంస్థ బాధ్యులు వీరాంజనేయులు, రవిరాజా, నాగమల్లేశ్వరరావు, గోపి, బాబు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలుచేయాలి



మాట్లాడుతున్న డీఈవో రామారావు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉప విద్యాశాఖ అధికారులు, ఎంఈవో, సీఆర్పీలు, ఏఈలతో మండలంలోని లింగంగుంట్ల శంకరభారతీపురం పాఠశాలలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు జరుగుతున్న 75 రోజుల జీఎఫ్ఎల్ఎన్‌ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన నిధులకు సరిపడా బిల్లులు అప్‌లోడ్ చేయాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు విషయంలో రాజీ పడవద్దన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ వివరాలు అన్నీ టీఐఎస్‌లో నమోదు చేసుకోవాలని, తద్వారా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగేందుకు దోహదపడుతుందని చెప్పారు. పరీక్షా పే చర్చ నమోదులో పల్నాడు జిల్లా రాష్ట్రంలో ముందుండేలా కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి సుభాని, సమగ్రశిక్షా సిబ్బంది పూర్ణచంద్రరావు, పద్మారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (3 & 4 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

ఇద్దరు యువకుల దుర్మరణం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని ఇనుము లోడుతో వస్తున్న లారీ ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఉప్పలపాడు వై జంక్షన్ వద్ద చోటుచేసుకుంది. గ్రామీణ పోలీసుల కథనం మేరకు మండలంలో పమిడిపాడు గ్రామానికి చెందిన ఒంటిపులి కిరణ్ (25), వల్లెపు కోటేశ్వరరావు (35) వినుకొండ వైపు నుంచి నరసరావుపేట వస్తుండగా ఉప్పలపాడు వై జంక్షన్ వద్ద వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న గ్రామీణ ఎస్సై కిషోర్ ఘటనాస్థలిని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కిరణ్ అవివాహితుడని తెలిసింది. ఇద్దరు మృతి సమాచారంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబసభ్యులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు.

దేవదాయ ధర్మదాయశాఖ – ఆంధ్రప్రదేశ్
శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం
ఇస్సపాలెం గ్రామము – నరసరావుపేట మండలం – పల్నాడు జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, ఇస్సపాలెం గ్రామము నందు వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానము నందు ది:01.04.2026 నుండి ది: 31.03.2027 వరకు (సంవత్సర కాలము)నకు 1) కొబ్బరికాయలు పూజాద్రవ్యములు అమ్ముకొను హక్కునకు, 2) కిరాణా సరుకులు సప్లయినకు, 3) కొబ్బరి చిప్పలు ప్రోగుచేసికొను హక్కునకు, 4) భక్తులచే శ్రీ అమ్మవారికి సమర్పించిన చీరలు మరియు జాకెట్ ముక్కలు సేకరించుకొను హక్కునకు, 5) వార్షికముగా పూల దండలు సప్లయినకు. సదరు పై తెలియపరచిన అయిటములకు హక్కులు పొందుటకుగాను ది: 19.01.2026 ఉదయం గం.11.00లకు దేవస్థానం ఆవరణలో ఇ-ప్రొక్యూర్మెంట్, టెండర్ కమ్ బహిరంగ వేలము జరుపబడును. పై తెలియపరచిన 1,2 అయిటమునకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ కమ్ బహిరంగ వేలము ద్వార, మరియు 3, 4, 5 వ అయిటములకు టెండర్ కమ్ బహిరంగ వేలము జరుపబడుచున్నది. షెడ్యూలు పొందుటకు ఇతర వివరములకు దేవస్థానం కార్యాలయము పనివేళలలో తెలిసికొనవలసినదిగా తెలియపరచటమయినది.

బిడ్ డాక్యుమెంట్ తేది: 03.01.2026 ఉదయం గం॥ 10.00 లనుండి తేది 18.01.2026 మధ్యాహ్నం గం॥ 2.00ల వరకు డౌన్లోడ్ చేసుకొనవచ్చును. టెండరు దాఖలు పరుచుటకు ఆఖరి తేది: 19/01/2026 ఉదయం 10.30 am వరకు. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.inలో చూడవచ్చును.

ఇస్సపాలెం | కార్యనిర్వహణాధికారిణి
తేది.02-01-2026 | సెల్: 9701406739

పారిశ్రామికాభివృద్ధికి సహకారం అందిస్తాం: కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కృతికాశుక్లా

నరసరావుపేట అర్బన్: జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధించి తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. యడ్లపాడు మండలం కొండవీడులో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కు అభివృద్ధికి సంబంధించి సమావేశం కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఅగ్ని సంస్థ ప్రాజెక్టు ప్రమోటర్ డాక్టర్ శాస్త్రి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. ఇప్పటికే గుంటూరులో శ్రీఅగ్ని సంస్థ నానో టెక్నాలజీ తయారీ యూనిట్ నెలకొల్పినట్లు పేర్కొన్నారు. ఇస్రో, రక్షణ రంగానికి చెందిన సంస్థలకు సేవలందిస్తున్నట్లు వివరించారు. ఎంఎస్ఎంఈ పార్కులో నానో ఆధారిత 30 యూనిట్లు ఏర్పాటు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. రూ.200 కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు 1500 మంది ఉపాధి అవకాశాలు కలుగుతాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వ శాఖలతో సాధ్యత నివేదికలు, అంచనా వ్యయాలు తదితర అంశాలపై వివరాలు సేకరించి తదుపరి జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో పెట్టాలని అధికారులను ఆదేశించారు. డీఐసీ జీఎం శ్రీనివాస్, డీఆర్వో మురళి, ఏపీఐఐసీ అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

నరసరావుపేట అర్బన్: జిల్లాలో చట్టవిరుద్ధంగా ఇసుక తవ్వకాలు, రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇసుక అవసరాలు, లభ్యత, ఇసుక సరఫరా తదితర అంశాలపై చర్చించారు. కొత్తగా గుర్తించిన ఇసుక పాయింట్లు, యంత్ర పరికరాలు వినియోగించని ఇసుక రీచ్‌లు, పాక్షిక యంత్రాలు వినియోగించే రీచ్‌ల ద్వారా ప్రజలకు ఇసుక అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పాస్‌పుస్తకాల పంపిణీపై సమీక్ష

నరసరావుపేట అర్బన్: రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కృతికాశుక్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాల్లో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, ప్రజల్లో సానుకూల అవగాహన, రైల్వే లెవల్ క్రాసింగ్ తదితర అంశాలపై సమీక్ష చేశారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

తేది : 31.12.2025 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఖేలో ఇండియా కొత్త కేంద్రాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా క్రీడాభివృద్ధి అధికారి నరసింహారెడ్డి

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఇండియా సెంటర్స్ పథకం కింద జిల్లా స్థాయిలో పాఠశాలలు, అర్హత కలిగిన ఏజెన్సీలలో అందుబాటులో ఉన్న క్రీడా మౌలిక సదుపాయాల వినియోగాన్ని పెంచడానికి, అట్టడుగు స్థాయిలో క్రీడా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి జిల్లా స్థాయి ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయటానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి శుక్రవారం తెలిపారు. క్రీడలు, శిక్షణ మార్గాలను సమగ్రంగా, సమానంగా అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యం గల 15 క్రీడా విభాగాల్లో ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేయడానికి 130 అదనపు ఖేలో ఇండియా కేంద్రాల నోటిఫికేషన్‌ను ఎస్ఏఎల్ ఆమోదించిందని ఆయన వివరించారు.

ఏయే క్రీడా విభాగాల్లో.. సైక్లింగ్, తైక్వాండో, షూటింగ్, ఊషు, జిమ్నాస్టిక్స్, రోయింగ్, సెపక్‌తక్రా, కయాకింగ్ అండ్ కెనోయింగ్, కరాటే, సెయిలింగ్, ఈక్వెస్ట్రియన్, జూ-జిట్సు, కురాష్, స్క్వాష్, గోల్ఫ్ వంటి క్రీడా విభాగాల్లో ఆసక్తి గల వారు, గతంలో ఛాంపియన్‌లుగా నిలిచిన క్రీడాకారులు, శిక్షకులు, అసోసియేషన్ ప్రతినిధులు పైన తెలిపిన క్రీడా విభాగాల నుంచి 3 కంటే ఎక్కువ విభాగాలను ఎంచుకొని, వాటికి సంబంధించిన ధ్రువపత్రాలు, గుర్తింపు కార్డులతో నరసరావుపేటలోని కోడెల స్టేడియంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో ఈనెల 3 నుంచి 8వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించాలని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి కోరారు. మరిన్ని వివరాలకు 8712622574 నంబరులో సంప్రదించాలన్నారు.

కుక్క కోసం వెళ్లి కృష్ణానదిలో గల్లంతు

అమరావతి, న్యూస్‌టుడే : పెంచుకుంటున్న కుక్కపిల్ల నదిలో పడటంతో దానికోసం వెళ్లిన బాలుడు కృష్ణానదిలో గల్లంతు అయ్యాడు. ఈ సంఘటన మండల పరిధిలోని వైకుంఠపురంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన జానకిరామయ్య, ఝాన్సీ కుమారుడు నండూరు దేవ(17) గుంటూరులోని గురుకుల పాఠశాలలో చదువుకుంటున్నాడు. అతనికి మాటలు రావు. శుక్రవారం తల్లితో కలిసి వైకుంఠపురంలోని కృష్ణానదికి బట్టలు ఉతుక్కోవడానికి వెళ్లాడు. వాళ్లతో పాటు పెంపుడు కుక్కపిల్లను తీసుకెళ్లారు. తల్లి బట్టలు ఉతుకుతున్న సమయంలో కుక్కపిల్ల నదిలోకి వెళ్లడంతో దాని వెనక వెళ్లిన దేవ నీటిలో మునిగి గల్లంతయ్యాడు. తల్లి కేకలు వేయడంతో స్థానికులు వచ్చి వెతికినా కనిపించలేదు. ఎస్సై రాజశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసినట్లు సీఐ అచ్చయ్య తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కుమారి (పాతచిత్రం)

క్రోసూరు (అచ్చంపేట) న్యూస్‌టుడే: క్రోసూరు అందుకూరు రోడ్డు సమీపంలో ఆర్అండ్‌బీ రహదారిపై శుక్రవారం టిప్పర్ ఢీకొని మహిళ దుర్మరణం చెందారు. అచ్చంపేట మండలం ఓర్వకల్లుకు చెందిన కోట కుమారి (46) క్రోసూరులో ప్రైవేటు బ్యాంకులో రుణం తీసుకొని ద్విచక్రవాహనంపై భర్త పెదగంగయ్యతో కలసి వెళుతోంది. సత్తెనపల్లి నుంచి వస్తున్న టిప్పర్ ద్విచక్రవాహన్నాన్ని ఢీకొంది. టిప్పర్ చక్రాల కింద పడి తలకు బలమైన గాయం కావడంతో కుమారి అక్కడికక్కడే మృత్యువాత పడింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్రోసూరు పోలీసులు టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

GST టర్నోవర్ మరియు ఇన్‌కంట్యాక్స్ రిటన్స్ ఆధారంగా ఎటువంటి హామీ లేకుండా బిజినెస్ లోన్స్ ఇవ్వబడును. కాంటాక్ట్ : 94944 02285.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ MG ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళస్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

FLAT FOR SALE

PATTABHIPURAM

గుంటూరు, పట్టాభిపురం, NCC పార్క్ స్క్వేర్ ప్రాజెక్ట్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ నందు, 100% వాస్తుతో 1733చ.అ. 3BHK ప్రీమియం పుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మబడును. సంప్ర॥ 8121142332.

GENERAL

KLయూనివర్సిటీ (కెనాల్‌రోడ్) SP's గ్రీన్ నెస్ట్, 201, 1000 S.Ft., 2 BHK, W/F కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ కేవలం 32 ల॥కే. అమ్మకం. 7729972411.

PLOT FOR SALE

VINUKONDA

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

JOBS

Exp Principals, IIT, NEET, Civils Faculty & 6th - 10th all subjects Teachers (B.Ed/ M.Ed) Required. Interview: 4-1-26, 10Am-4Pm. Jonathan E.M. School, Pedaravuru, (Tenali). ✆ 91778 62662, 96038 65658.

Wanted Data Entry Operators - 100 Vacancies, Location Sattenapalli, Ph: 7013894058. Email: arfteam909@gmail.com.

female Tele Callers, Ql: B.Tech & MBA Only. Salary - 15K. Contact ✆: 83743 25002 & 88858 79076.

Wanted Sales Managers, Sales Executives, Technicians for Jaya Bharath Solar Gnt. Salary + Incentive. 93922 27337.

Wanted Marketing Managers to Work in a Reputed N.G.O. with Salary 32,000/- Near Benzi Circle, Vijayawada. 6304328479.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైం బిజినెస్ పార్టనర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అ: 10th, వ: 30-65 సం॥. 79892 46788.

గుంటూరు సిటీ ప్రజలకు న్యూ ఇయర్ & సంక్రాంతి శుభాకాంక్షలు. KKR ఫుడ్ కోర్ట్, బ్రాడీపేట 5/14, గుంటూరు. స్వచ్ఛమైన నేతి జీడిపప్పు మటన్ & చికెన్ బిర్యానీలు లభించును. డ్రింక్ ఫ్రీ. ఆర్డర్స్ కొరకు. 6301895461.

ప్రముఖ కంపెనీకి తెనాలి, బాపట్ల ఏరియాలలో పని చేయుటకు ఫెర్టిలైజర్స్ కంపెనీలో Min. 3 సం॥ల ఆపైన అనుభవం కల్గిన ఫీల్డ్ స్టాఫ్ కావలెను. 78938 61485.

గుంటూరు, ఆటోనగర్‌లో HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. 7799689889, 8074546302.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663.

గుంటూరులో ప్రముఖ హాస్పటల్ నందు సీనియర్ సిస్టర్స్,మెడికల్ షాపులో పనిచేయుటకు,రిసెప్షనిస్ట్, డాక్టరు గారు PA లు కావలెను. ఆసక్తిగలఅభ్యర్థులు 9247862689.

సూపర్‌వైజర్స్ (M), లేడీ వర్కర్స్ కావలెను. తెనాలి దగ్గర పెదరావూరు లోని చెప్పుల ఫ్యాక్టరీ కొరకు సంప్ర॥ 8 AM-6 PM/ 9 P.M. - 7 A.M. ✆: 9553383555.

GNT, గుజ్జనగుండ్లలో టిఫిన్ సెంటర్‌ను నడిపించుటకు హోటల్‌లో అనుభవం కల్గిన కుటుంబము గాని (లేదా) సిబ్బంది కావలెను. ✆: 99660 41818.

రాజశేఖర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, కొత్తపేట, గుంటూరులో పనిచేయుటకు 1) డ్యూటీ డాక్టర్, 2) ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT), 3) PRO's, 4) OT టెక్నీషియన్స్, 5) నర్సింగ్‌స్టాఫ్ కావలెను. 94907 93946, 83749 99059.

ఇంటీరియర్ డిజైనర్ కావాలి. Autocad, 3 dx Max/ Sketchup/ లేదా ఇతర ఇంటీరియర్ డిజైన్ సాఫ్ట్‌వేర్‌లలో నైపుణ్యం ఉండాలి. మాడ్యులర్ ఇండస్ట్రీలో 1-2 సం॥ అనుభవం అవసరం. అర్హత: డిప్లొమా/ బీటెక్. 89776 27857, 7674967857.

పూర్ణ ఎంటర్‌ప్రైజెస్, గోరంట్ల, గుంటూరు 1-3 సం॥ Tally, Exel లో అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. జీ:13k-15k/. 9390896165.

ప్రముఖ య్యూటూబ్ ఛానల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన కెమెరా మెన్, యాంకర్ M/F, స్క్రిప్ట్ రైటర్, ఎడిటర్స్ కావలెను. సం॥ 7997018666.

ప్రముఖ సోలార్ కంపెనీ ఆఫీసు నందు పనిచేయుటకు టెలికాలర్, కంప్యూటర్ ఆపరేటర్ (లేడీస్) కావలెను. సం॥ 79970 18666.

MARKETING/ SALES

జీతం 25వేలు. రియల్ ఎస్టేట్ సంస్థనందు పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. M/F రిటైర్డ్ Govt. ఎంప్లాయిస్, LIC ఏజెంట్స్. ✆ 9493585365.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

పురుగుల మందు తాగి ఆత్మహత్య

నవీన్ (పాతచిత్రం)

వెల్దుర్తి, న్యూస్‌టుడే: పొలానికి పురుగుల మందు పిచికారి చేయడానికి వెళ్లి అదే పురుగులమందు తాగాడు. పక్క పొలంలో పంటకు నీరు పెడుతున్న బావకు విషయం చెప్పి కాపాడమని వేడుకున్నాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఈఘటన మండాది గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. దాసరి నవీన్ 30 గ్రామంలోని రైతు పాపిరెడ్డి మిర్చి తోటలో ట్రాక్టర్‌తో మందులు పిచికారి చేయడానికి వెళ్లాడు. కాసేపటికి పురుగుల మందు తాగాడు. తన బావ ఏసోబును పిలిచి జరిగింది చెప్పాడు. అతను రైతు శంకర్‌రెడ్డితో కలిసి నవీన్‌ను మాచర్ల సర్వజనాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, రిటైల్ ధర - 179, చికెన్ విత్‌స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -147 రిటైల్ ధర 174 చికెన్ విత్ స్కిన్ - 252, చికెన్ స్కిన్‌లెస్ - 287.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 183 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

బీఈడీ మొదటి సెమిస్టర్ షెడ్యూల్ విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలల్లో మొదటి సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ శుక్రవారం విడుదల అయ్యింది. ఫిబ్రవరి 5 నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఈ ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. పరీక్షలు రాసే వారు ఈ నెల 27 లోపు, రూ.100 అపరాధ రుసుంతో ఈ నెల 28 లోపు ఫీజులు చెల్లించాలని సీఈ సూచించారు. ఫిబ్రవరి అయిదో తేదీన పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. కేవలం అయిదు రోజుల్లో ఆరు వేల మంది విద్యార్థుల వివరాలు పరిశీలించి హాల్ టికెట్లు జారీ చేయాల్సి ఉంది. ఇంత స్వల్ప వ్యవధి ఉన్నా... ఇప్పటి వరకు ఉన్నత విద్యామండలి నుంచి అనుమతుల జాబితా రాకుండా ఏ విధంగా పరీక్షలు నిర్వహిస్తారని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఒక వైపు ప్రవేశాలు పూర్తి కాకుండానే పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడంపై బీఈడీ కళాశాలల యాజమాన్యాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఎంటెక్ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో గతేడాది ఆగస్టులో నిర్వహించిన ఎంటెక్ రెండో ఏడాది రెండో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. పరీక్ష రాసిన 15 మంది ఉత్తీర్ణత సాధించారని సీఈ తెలిపారు. గతేడాది జులై, సెప్టెంబరులో నిర్వహించిన ఎమ్మెస్సీ గణితం, ఫిజిక్స్, ఆక్వాకల్చర్, ఎంసీఏ పునఃమూల్యాంకన ఫలితాలను సీఈ వెల్లడించారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డిమాండ్ నోటీసు

[illegible]

తేది: 10.12.2025, ప్రదేశం : గుంటూరు | సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

శైశవ దశలో వ్యాధి గుర్తిస్తే చికిత్స సులువు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: మానవ శరీరంలో తలెత్తే అనారోగ్య సమస్యలను శైశవ దశలో గుర్తిస్తే చికిత్స సులువని ఎయిమ్స్ మంగళగిరి అసోసియేట్ ప్రొఫెసర్ అలెక్స్ రొబెల్లో అన్నారు. ఐఐటీ హైదరాబాద్ సహకారంతో మెషీన్ లెర్నింగ్ ఇన్ హెల్త్‌కేర్ అనే అంశంపై ఏఎంరెడ్డి విద్యాసంస్థల్లో పది రోజుల పాటు నిర్వహించనున్న కార్యశాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాధుల నిర్ణయం, స్థాయి తదితర అంశాలను ఇప్పుడున్న స్కానింగ్ విధానాలతో పాటు అధునాతన పరికరాల ద్వారా కచ్చితంగా అంచనా వేయవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు మెషీన్ లెర్నింగ్ పరిజ్ఞానం వైద్యశాలల్లో వినియోగం, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. కేఎల్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జగన్నాథరావు, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు అట్లూరి శ్రీనివాసరెడ్డి, అట్లూరి శాంతి, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో అడ్డరోడ్డు నుంచి కోటప్పకొండకు వెళ్లే దారిలో వినాయకుడి గుడి సమీపంలో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు మొలిచి పాములు తిరుగుతున్నాయి. - **ప్రసాద్**

✔ పరిశీలించి ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి పాములు తిరగకుండా చర్యలు తీసుకుంటాం. - **సునీత, పారిశుద్ధ్య అధికారిణి** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

నైపుణ్యాల పెంపుతో అవకాశాలు మెరుగు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: సాంకేతిక అంశాలపై నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని కృష్ణవేణి డిగ్రీ అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్ర ప్రభుత్వ మానవవనరుల శాఖ సహకారంతో కళాశాలలో తృతీయ డిగ్రీ విద్యార్థులకు 20 రోజుల పాటు నిర్వహించిన ఎంఎస్ఎంఈ నైపుణ్యాల శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. దీనిలో భాగంగా పైథాన్ ప్రోగ్రామింగ్, కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ పరిజ్ఞానాల్లో నిపుణులు అవగాహన కల్పించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ యోగేశ్వరరావు, టీపీవో బాలకోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నుంచి రక్షణ పొందేందుకు భద్రత నిబంధనలు పాటించాలని అధికారులు తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో సహాయ ఎంవీఐలు పవన్, వంశీకృష్ణ ట్రాఫిక్ నిబంధనల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

నర్సింగ్, కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

చిలకలూరిపేట పట్టణం: పట్టణంలో అడ్డరోడ్డు వద్ద ఉన్న అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నర్సింగ్, కంప్యూటర్ కోర్సులతో పాటు స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ ఇప్పిస్తున్నట్లు నేర్పుతున్నట్లు సంస్థ నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. 18 - 35 సంవత్సరాలలోపు వారు అర్హులన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు 10వ తరగతి మార్కుల జాబితా, ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలు మరియు పాస్‌పోర్టు ఫొటోలతో అసిస్ట్ కార్యాలయం వద్దకు రావాలని సూచించారు.

5 నుంచి ఆధార్ ప్రత్యేక క్యాంపులు

వినుకొండ, న్యూస్‌టుడే: ఆధార్ బయోమెట్రిక్ (ఈకేవైసీ) నవీకరణకు ఈనెల 5నుంచి 9వ తేదీ వరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. వెల్లటూరు రోడ్డులోని నారాయణ టాలెంట్‌స్కూల్, రణా హుస్సేన్ పంజా సమీపంలోని నారాయణ హైస్కూల్లో శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో బయోమెట్రిక్‌తో పాటు ఫోన్‌నెంబర్, చిరునామాలో మార్పులు చేర్పులు, ఫొటోలు, ఇతర సవరణలు చేస్తారని కమిషనర్ తెలిపారు.

వేళాపాళా లేని పనులతో ఆటంకం

ఇబ్బందుల్లో ప్రజలు, విద్యార్థులు

అరండల్‌పేట (నరసరావుపేట సెంట్రల్), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం నరసరావుపేటలో లోడింగ్, అన్‌లోడింగ్‌కు వేళాపాళా లేకుండా పోతుండటంతో వాహనచోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుకాణదారులు, భవన యజమానులు తమ సామగ్రిని నిబంధనల ప్రకారం రాత్రి సమయాల్లో లోడింగ్, అన్‌లోడింగ్ చేసుకోవాలి. కొందరు ఉదయాన్నే, మరి కొందరు మిట్ట మధ్యాహ్నం ఇలా తమ ఇష్టమొచ్చిన సమయంలో నడిరోడ్డుపై వాహనాలు నిలిపి లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తూ ప్రజా రవాణాకు ఆటంకం కలిగిస్తున్నారు. అదేమని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. పట్టణంలో ప్రధానంగా మల్లమ్మ సెంటర్, కోట సెంటర్, శివునిబొమ్మ సెంటర్, పల్నాడు రోడ్డు, అరండల్‌పేట, రామిరెడ్డిపేట, నాగార్జున టాకీస్ సమీపంలో అధిక శాతం లోడింగ్, అన్‌లోడింగ్ కార్యకలాపాలు సాగుతుంటాయి. ఈ ప్రాంతాల్లో కొందరు నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతుంటారు. అంతేకాక ఉదయం సమయంలో మల్లమ్మసెంటర్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తి సకాలంలో విద్యార్థులు కళాశాలలకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవన నిర్మాణాలు చేసుకునే వారు అయితే ఓ వైపు వాహనాలు, మరో వైపు ఇంటి సామగ్రి రోడ్డుపైనే పోసి రాకపోకలు జరగకుండా ఏకంగా తాళ్లు కట్టడమో, రాళ్లు అడ్డుపెట్టడమో చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీస్, మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై ట్రాఫిక్ సీఐ లోకనాథంను అడగ్గా పగటి సమయంలో అన్‌లోడింగ్, లోడింగ్ చేసే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. అప్పటికీ వినకుంటే జరిమానా విధిస్తామన్నారు.

ఇటీవల అరండల్‌పేటలో మధ్యాహ్నం వేళ ఇలా..

కాలుష్య రహిత సమాజం సాధిద్దాం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: కాలుష్య రహిత సమాజ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. నరేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో సుగాలీ కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 'ఈ రోజు రక్షించు.. రేపు సురక్షితం' అనే అంశంపై విద్యార్థులకు శుక్రవారం అవగాన సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఆర్టికల్ 21 జీవించే హక్కులో భాగంగా మనం కాలుష్యాన్ని నివారించాలన్నారు. అప్పుడే మెరుగైన సమాజాన్ని నిర్మించుకోవచ్చునన్నారు. సదస్సులో న్యాయవాదులు పి. వెంకటేశ్వరరావు, ఎం. భానుప్రసాద్, ఎ. శివబాబు, హెచ్‌ఎం సుధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి నరేంద్రరెడ్డి

అశాంతి సృష్టిస్తే చర్యలు తప్పవు

వినుకొండ, న్యూస్‌టుడే: రప్పా.. రప్పా అంటూ బ్యానర్లు పెట్టి పౌర సమాజంలో అశాంతిని సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. పట్టణంలో కల్యాణపురి కాలనీ, సిద్ధార్థ నగర్‌లో ఏర్పాటు చేసిన రెండు 100కేవీ విద్యుత్తు నియంత్రికలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులాల మధ్య గొడవలు సృష్టించేందుకు ఇటీవల వైకాపా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే ఊరుకునేది లేదన్నారు. గడిచిన 18 నెలల కాలంలో వినుకొండ నియోజకవర్గంలో విద్యుత్తు సరఫరాకు రూ.11.86కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1683 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వెన్నపూస కాలనీలో ఇళ్లపై విద్యుత్తు తీగలు ఉన్నాయని స్థానికులు చెప్పడంతో వాటిని మార్చేందుకు అంచనాలు వేయాలని విద్యుత్తు శాఖ ఏఈ పిచ్చయ్యకు సూచించారు. కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ షకీల, తెదేపా పట్టణ అధ్యక్షుడు రోశయ్య, మాజీ అధ్యక్షుడు పూర్ణ, జానీబాషా, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగశ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నిశ్శంకర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రిక ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ఆంజనేయులు

ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు వినతి

వినుకొండ, న్యూస్‌టుడే: బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడు శివారు గ్రామాలైన చెంచుకుంటతండా, నిమ్మలసుబ్బయ్యకుంట తండా, లింగంగుంట్ల తండాలను కలిపి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు వచ్చి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆయన డీపీవోకు ఫోన్ చేసి తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల స్థలాలతో పాటు సాగుభూమి మంజూరు చేయించాలని రేమిడిచర్లలో పలు సామాజిక వర్గాల ప్రజలు కోరారు. పట్టణంలో సీతయ్య నగర్‌కు చెందిన ఓ వ్యక్తి వికలాంగ పింఛను మంజూరుకు వినతిపత్రం ఇచ్చారు.

ప్రజల ఆస్తులపై కన్నేసినందుకే జగన్‌ను సాగనంపారు

చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, న్యూస్‌టుడే: వారసత్వంగా రైతులకు సంక్రమించిన భూముల పాసు పుస్తకాలు, సర్వే రాళ్లపై తన బొమ్మలు వేసుకోవాలన్న జగన్ ప్రచార పిచ్చిని ప్రజలు భరించలేక వైకాపాను సాగనంపారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. నియోజకవర్గంలో గొట్టిపాడు, ఉన్నవ, అప్పాపురం గ్రామాల్లో రైతులకు కూటమి నాయకులతో కలిసి శుక్రవారం పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ భూముల హద్దులకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు మ్యాప్‌తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వ రాజముద్రతో రైతులకు అందించాలన్న సీఎం చంద్రబాబు నిర్ణయం తిరుగులేనిదన్నారు. ఎవరైనా కొత్త పాసు పుస్తకం పోగొట్టుకుంటే స్థానిక సచివాలయం ద్వారా నకలు పొందవచ్చన్నారు. గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు మాట్లాడుతూ మిర్చి రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కూటమి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, కామినేని సాయిబాబు, బండారుపల్లి సత్యనారాయణ, మద్దూరి వీరారెడ్డి, మల్లెల శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నవలో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

పొరపాట్లను సరిచేయండి.. తమకు అందించిన పట్టాదారు పాసు పుస్తకాలలో సర్వే నెంబర్లు తప్పుగా వేశారని, భూముల విస్తీర్ణం కూడా తగ్గిందని గ్రామాల్లోని రైతులు ఎమ్మెల్యే ప్రత్తిపాటికి శుక్రవారం విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఎన్ని పుస్తకాల్లో పొరపాట్లు జరిగాయో పరిశీలించి వీలైనంత త్వరగా వాటిని సరిదిద్ది రైతులకు కొత్త పాసు పుస్తకాలు అందించాలని రెవెన్యూ అధికారులను కోరారు. పాసుపుస్తకాల పంపిణీ అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి రైతుల నుంచి వినతులు స్వీకరించారు. గొట్టిపాడు గ్రామానికి పైపులైన్ల ద్వారా తాగునీరు అందించాలని ఆ గ్రామానికి చెందిన తాళ్లూరి సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. సమస్యపై దృష్టి పెట్టి అధికారులు వేసవి నాటికి పరిష్కరమయ్యేలా చూడాలని ఆదేశించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

చిలకలూరిపేట గ్రామీణ: మండలంలో యడవల్లి, కట్టుబడివారిపాలెం గ్రామాలకు కొత్త విద్యుత్తు లైన్ ఏర్పాటు పనుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ ఆర్. అశోక్‌కుమార్ తెలిపారు. యడవల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని పరిశ్రమలకు, గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దళితులంటే బొల్లాకు చిన్నచూపు

వినుకొండ, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దళితుల పట్ల చిన్న చూపుతో వ్యవహరిస్తున్నారని ఆ పార్టీ నాయకుడు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు స్పెనోమ్ విమర్శించారు. తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నెస్పీ కాలనీలో చర్చిని బొల్లా పడగొట్టించారని, ఏబీఎం చర్చి వ్యవహారాల్లో జోక్యం చేసుకుని వర్గాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.

నిర్బంధ వసూళ్లపై విచారణకు ఆదేశాలు

వినుకొండ, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం పేరిట అంగన్‌వాడీ కార్యకర్తల నుంచి రూ.500 చొప్పున వసూలు చేసిన విషయమై 'ఐసీడీఎస్‌లో కొత్త దందా' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఈ మేరకు జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల్లో విచారణకు ఆదేశాలు జారీ చేస్తూ ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి సీడీపీవోలకు సమాచారం పంపించారు. ఆరోపణలున్న ఆయా కార్యాలయాల్లో విచారిస్తామని ఆమె తెలిపారు.

తైక్వాండోలో 'పేట' విద్యార్థుల ప్రతిభ

శివసాయిశ్రీకర్, తేజనాయక్

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర తైక్వాండో పోటీల్లో సత్తా చాటి బంగారు, కాంస్య పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ ఎం.ఎస్. సుధీర్ శుక్రవారం తెలిపారు. తాజాగా తెనాలిలో నిర్వహించిన 2వ ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ కప్ పోటీల్లో భాగంగా ఎం. శివసాయిశ్రీకర్ అండర్-68 కిలోల విభాగంలో బంగారు పతకం, బి. తేజనాయక్ అండర్-63 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించారని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా అభినందించారు.

4న కంటి వైద్య శిబిరం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రొంపిచర్ల తితిదే కల్యాణ మండపంలో ఈనెల 4న ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచి పడాల చక్రారెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ సభ్యుడు పడాల జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, రోటరీక్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్, పడాల కృష్ణారెడ్డి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

గెలిచి.. బహుమతులు సాధించి..

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థుల సత్తా

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పాఠశాల, కళాశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. నరసరావుపేటలో రాజాగారికోట సెంటర్‌లోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల, మండలంలోని ములకలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం క్విజ్ పోటీ నిర్వహించారు. శ్రీచైతన్య పాఠశాలలో 9వ తరగతి విద్యార్థినులు నీలిమ, లక్ష్మీగీతిక, సుహానా రాణించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ శోభాదేవి, డీన్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయిని శ్రావిక బహుమతులు అందించి అభినందించారు.

నరసరావుపేట: బహుమతులు అందుకున్న విద్యార్థినులతో ప్రిన్సిపల్ తదితరులు

◆ నరసరావుపేట మండలం ములకలూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో విద్యార్థులు పావని (9వ తరగతి), మణికంఠ (7వ తరగతి), వర్షిణి (9వ తరగతి) రాణించి తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు ఎస్‌డీ రసూల్, ఉపాధ్యాయుడు సుందరరావు బహుమతులు అందించి అభినందించారు.

◆ చిలకలూరిపేట మోడరన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు పోటీ పడి తమ ప్రతిభను చాటారు. విజేతలైన విద్యార్థులు సింహాద్రి వేణు, షేక్ మోమిన్, బత్తుల బిందు భార్గవి (ఇంటర్ ద్వితీయ సంవత్సరం) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ జి.రాజు, డైరెక్టర్లు సీహెచ్ శ్రీరాములు, జీఎస్ఎం విష్ణుమూర్తి వారికి బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేశారు.

నరసరావుపేట: విజేతలతో ఉపాధ్యాయుడు

చిలకలూరిపేట: బహుమతులు అందుకున్న విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపల్ రాజు, డైరెక్టర్ శ్రీరాములు

దాతల సహకారం.. ఆలయాలు ప్రగతిపథం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: ప్రజల్లో భక్తి భావం వెల్లివిరుస్తోంది. గ్రామాల్లో పలువురు భక్తులు, దాతలు రూ.కోట్లలో విరాళాలు అందించి ఆలయాల నిర్మాణానికి కృషి చేస్తున్నారు. మండలంలో నూతన ఆలయాల నిర్మాణాలు, పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. దాతల సహకారంతో దేవాలయాల పనులు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. మండల పరిధిలో అన్నవరం, విప్పర్లపల్లి తదితర గ్రామాల్లో ఆలయాల నిర్మాణ పనులు చేపట్టారు. ఆయా గ్రామాల పరిధిలోని దేవాలయాలు ఈ ఏడాది పునః ప్రతిష్ఠ జరుపుకోనున్నాయి.

◆ అన్నవరంలో గ్రామానికి చెందిన నల్లపాటి రామస్వామి భవాని శంకరస్వామి ఆలయానికి 50 సెంట్ల స్థలాన్ని అందజేశారు. భక్తులు, గ్రామస్థులు, దాతల సహకారంతో రూ.2 కోట్లు పైగా వెచ్చించి భవానిశంకర స్వామి ఆలయం, అద్దంకమ్మ తల్లి, ఆంజనేయస్వామి విగ్రహం, వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపం నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులు తుది దశకు చేరాయి. ఏప్రిల్‌లో విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.

అన్నవరంలో రూపుదిద్దుకుంటున్న శివాలయం

రూ.2 కోట్లతో

మండలంలోని విప్పర్లపల్లిలో అత్యంత పురాతనమైన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గ్రామస్థులు, దాతలు, భక్తులు సమకూర్చిన రూ.2 కోట్లతో పనులు చేపట్టారు. జీవకళ ఉట్టిపడేలా రాతి కట్టడం తుది దశకు వచ్చింది. ఈ ఏడాది ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించాలని కమిటీ భావిస్తుంది.

ఈ-పంట నమోదు వేగవంతం చేయాలి

కనమర్లపూడి (శావల్యాపురం), న్యూస్‌టుడే : రబీలో ఈ-పంట నమోదును మరింత వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు తెలిపారు. కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి వెంబడి కనమర్లపూడి వద్ద వ్యవసాయ సిబ్బంది చేస్తున్న ఈ-పంట నమోదును శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో ప్రభుత్వ ప్రోత్సాహకం పొందడానికి, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభించడానికి పంట నమోదు ఎంతగానో దోహదపడుతుందన్నారు. రైతులంతా రబీలో సాగు చేసిన మొక్కజొన్న, పొగాకు, వరి పంటను కచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. అంతేకాకుండా జిల్లాలో ఎరువులకు కొరత లేదని, రైతులు అధైర్య పడవద్దని కోరారు. శావల్యాపురం మండలానికి మరో 100 టన్నులు యూరియ రానుందన్నారు. వీటిలో శావల్యాపురం సొసైటీకి, మతుకుమల్లి, శానంపూడి, వేల్పూరు, కారుమంచి సొసైటీ పరిధిలో వయ్యకల్లు గోదాముకు 20 టన్నుల చొప్పున కేటాయించామన్నారు. అవసరానికి మించి ఎరువుల వాడకంతో భూమి నిస్సారం అవుతుందని తెలిపారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి రామినేని రామారావు, వీఏఏ బ్లెస్సీ, స్థానిక రైతులు ఉన్నారు.

వేలాడుతూ వెళితేనే చదువులు

గ్రామీణ ప్రాంతాలకు బస్సులు లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు ఆటోల్లో పరిమితికి మించి ప్రమాదకరంగా ప్రయాణం సాగిస్తున్నారు. ఆటోల్లో కూడా చోటు లేక వేలాడుతూ వెళ్లాల్సిన పరిస్థితి. నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం నుంచి కోటప్పకొండ వద్ద ఉన్న జడ్పీహెచ్ఎస్‌కు విద్యార్థులు ప్రతిరోజూ ఇలా ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు లేకపోవడం వల్ల ఆటోలను ఆశ్రయిస్తున్నట్లు వారి తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఈ విషయమై నరసరావుపేట రూరల్ ఎస్సై కిశోర్‌ను వివరణ కోరగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్థులు ప్రమాదకర రీతిలో ప్రయాణించకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్**

వ్యవసాయం లాభసాటిగా మార్చడమే లక్ష్యం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. మండలంలోని ఇస్సపాలెంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ గ్రామసభలో ఆయన మాట్లాడుతూ రైతుల భూములపై అప్పులు తెచ్చుకునేందుకు పాసు పుస్తకాలపై జగన్ తన బొమ్మలను ముద్రించుకొన్నాడని దుయ్యబట్టారు. ఇస్సపాలెం, గుంటగార్లపాడు, ములకలూరు గ్రామాలకు చెందిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, తహసీల్దార్ వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ఇస్సపాలెంలో రైతుకు పాసు పుస్తకం ఇస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

వివాదాలకు తావు లేకుండా..

రొంపిచర్ల: వివాదాలకు తావు లేకుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు. మండలంలోని అన్నవరంలో శుక్రవారం రాత్రి రెవెన్యూ గ్రామసభ నిర్వహించి రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ చేశారు. ఏవైనా తప్పులు ఉంటే రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండి నిర్మల, తల్లపనేని భుజంగరావు, బ్రహ్మయ్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ - ఒకరి మృతి

యడ్లపాడు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందగా మరొకరు గాయపడిన ఘటన యడ్లపాడులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. యడ్లపాడుకు చెందిన షేక్ ఖాజావలి (31) ద్విచక్ర వాహనంపై జగ్గాపురం రోడ్డులోని జగనన్న కాలనీకి బయలుదేరాడు. అదే సమయంలో జగ్గాపురంనకు చెందిన కుంభా శ్రీనివాసరావు యడ్లపాడు వస్తుండగా చవిటి చెరువు వద్ద వాహనాలు అదుపు తప్పి ఢీకొన్నాయి. ప్రమాదంలో గాయపడిన ఖాజావలిని యడ్లపాడులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. శ్రీనివాసరావును నరసరావుపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

వాహనం ఢీకొని 12 జీవాలు..

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట - కోటప్పకొండ మార్గంలో యూటీ వద్ద శుక్రవారం రాత్రి మినీ వాహనం ఢీకొని ఒక పొట్టేలు, 11 గొర్రెలు మృతి చెందాయి. నరసరావుపేట మండలం మోపువారిపాలెంకు చెందిన రైతు ఉయ్యాల ఏడుకొండలు తన 60 గొర్రెలను కొష్టం వద్దకు తోలుకెళ్తున్నాడు. ఈ క్రమంలో కోటప్పకొండ వైపు నుంచి వస్తున్న మినీ వాహనం ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో మరో 21 గొర్రెలు, ఒక పొట్టేలుకు కాళ్లు విరిగాయి. మద్దిరాల వద్ద గ్రామస్థులు వాహనాన్ని అడ్డుకుని డ్రైవర్‌ను పోలీసులకు అప్పగించారు. ఎస్సై అనిల్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలను దొంగిలించి అటవీ ప్రాంతంలో దాచిపెడుతున్న వ్యక్తిని వినుకొండ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు వివరాలు వెల్లడించారు. ఓ ద్విచక్ర వాహనం చోరీ కేసుకు సంబంధించి వచ్చిన సమాచారంతో సీఐ ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎస్సై బాలకృష్ణ సిబ్బందితో కలిసి వెల్లటూరు రోడ్డులోని మిద్దెబావి కాలనీకి వెళ్లే దారి వద్ద వాహన తనిఖీలు చేస్తున్నారు. అదే సమయంలో బొల్లాపల్లి మండలం పేరూరుపాడుకు చెందిన వడితే సర్దార్‌నాయక్ వెల్లటూరు వైపు నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. దానికి ఎలాంటి పత్రాలు లేవు. విచారించగా దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. ఇతను సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పాత తాళాలు సేకరించి ద్విచక్ర వాహనాల దొంగతనం ప్రారంభించాడు. వినుకొండ, గుంటూరు, మంగళగిరి, విజయవాడ, ఒంగోలు, నాగార్జునసాగర్, మార్కాపురం తదితర చోట్ల వాహనాలు దొంగిలించి వెల్లటూరు అటవీ ప్రాంతంలో దాచాడు. దీంతో పోలీసులు రూ.8 లక్షల విలువైన 10 ద్విచక్ర వాహనాలతో పాటు ఎలాంటి వివరాలు లేని మరో 6 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు. ఎస్సై బాలకృష్ణతో పాటు సహకరించిన కానిస్టేబుళ్లు చాంద్‌బాషా, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావుకు డీఎస్పీ రివార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సైలు ఉదయలక్ష్మి, రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హనుమంతరావు, పక్కన సీఐ ప్రభాకర్, ఎస్సైలు

వేలం ప్రకటన

మహారాజశ్రీ నరసరావుపేట రెండవ అదనపు సివిల్ జడ్జి, జూనియర్ డివిజన్ కోర్టులో

E.P.No. 103/2024 in Dispute No. 96/2019

M/s. వెంకట తిరుమల చిట్‌ఫండ్ ప్రై.లిమిటెడ్- నరసరావుపేట .... DHR

వర్సెస్

బొలిశెట్టి వెంకటేష్ మరియు ఇతరులు .... JDR's

ఈ దిగువ షెడ్యూల్ దాఖలు ఆస్తి సంబంధించిన మూడు ఐటమ్స్‌ను ఇందలి JDR-1 అయిన బొలిశెట్టి వెంకటేష్ కి చెందిన ఆస్తి. ఇందలి DHR కు రావలసిన E.P వారెంట్ సొమ్మును రాబట్టు కొనుటకు ఇందలి JDR1 షెడ్యూల్ ఆస్తిని బహిరంగ వేలము ది 22-01-2026వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం జరుగుటకు నిర్ణయించడమైనది. కావున ఆసక్తి కలవారు ది 22-01-2026వ తేదీన పై కోర్టు వారి ఎదుట హాజరు అయి బహిరంగ వేలంలో పాల్గొనవలెను.

షెడ్యూల్ - ITEM-1: నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట మున్సిపల్ లిమిట్స్, నరసరావుపేట రెవిన్యూ విలేజ్, ... గ్రామ ... డి.నెం. 43/E, డ్రీమ్ హోమ్ అపార్ట్‌మెంట్ ఎదురుగా ... B.K. కాంప్లెక్స్ లోని ... 156.66 చదరపు గజముల విస్తీర్ణం ... 8/11వ వంతు వాటా భూమి అయిన 113.93 చదరపు గజములు ... R.C.C. Roof తో కట్టబడిన షాపు ... హద్దులు ... తూర్పు: ... పడమర: ... ఉత్తరం: ... దక్షిణం: ... 1858/2019.

షెడ్యూల్ - Item-2: నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట మున్సిపల్ లిమిట్స్, ... డ్రీమ్ హోమ్ అపార్ట్‌మెంట్ ... B.K కాంప్లెక్స్ ... నెంబరు -13, 162-84 చదరపు గజముల విస్తీర్ణం ... 8/11వ వంతు వాటా భూమి కలిగిన 118.429 చదరపు గజముల విస్తీర్ణం ... R.C.C Roof తో కట్టబడిన షాపు ... బొలిశెట్టి వెంకటేష్ షాపు నెం. 14 ... 1860/2019.

షెడ్యూల్ - Item No -3: నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ... డి.నెం. 43/E, డ్రీమ్ హోమ్ అపార్ట్‌మెంట్ ... B.K కాంప్లెక్స్ ... 165.97 చదరపు గజముల ... 8/11వ వంతు వాటా భూమి కలిగిన 120.70 చదరపు గజముల ... R.C.C Roof తో కట్టబడిన ... బొలిశెట్టి వెంకటేష్ షాపు నెం-13 ... 19-11 ...

ఈ మొదటి షెడ్యూల్ ఐటమ్‌కు సంబంధించిన DHR విలువ - Rs 20,00,000/-

ఈ మూడు షెడ్యూల్ ఐటమ్స్ సంబంధించిన ... విలువ - Rs 42,00,000/-

ఈ మూడు షెడ్యూల్ ఐటమ్స్ సంబంధించిన ... మార్కెట్ విలువ - Rs 38,83,760/-

వేలం తేదీ : 22-01-2026

నరసరావుపేట రెండవ అదనపు సివిల్ జడ్జి, జూనియర్ డివిజన్ కోర్టువారి

ఇట్లు: ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి,
DHR తరపు న్యాయవాది, నరసరావుపేట, Ph : 9573423304

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

49 మందికి రూ.64 లక్షలు పంపిణీ

లబ్ధిదారులతో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా ఇస్తోందని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్లలోని పార్టీ కార్యాలయంలో 49 మంది లబ్ధిదారులకు రూ.64.11 లక్షలు విలువైన చెక్కులు అందజేశారు. ✤ నియోజకవర్గంలో 2024-25లో 10లో 580 మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులకు రూ.50 వేల చొప్పున, రాష్ట్రా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన పావనీ చంద్రిక, కావ్యశ్రీలకు లక్ష చొప్పున ఎమ్మెల్యే ఇచ్చారు.

నేటి నుంచి క్రీడా పోటీలు

పిడుగురాళ్ల: సత్తిరెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. మండల స్థాయి క్రీడా పోటీలు శనివారం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోజు కబడ్డీ, వాలీబాల్ పోటీలుంటాయన్నారు. కబడ్డీకి 20 జట్లు, వాలీబాల్‌కు 15 జట్లు వచ్చాయన్నారు.

హెల్మెట్ ధరించకపోతే జరిమానా

వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకట్రావు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధిస్తామని పట్టణ సీఐ ఎస్.వెంకట్రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐలిల్ జంక్షన్ దగ్గర ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరిస్తే రక్షణ కవచంలా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. హెల్మెట్ అవశ్యకతను తెలుపుతూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

రైతు బజారు ఎప్పుడో?

✤ కార్యరూపం దాల్చని ప్రతిపాదనలు ✤ స్థల పరిశీలనలో అధికారులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

పట్టణంలో రైతు బజారు ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. మూడు పాలకవర్గాలు రైతు బజారు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపినా కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు, వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రైతు బజార్ల ఏర్పాటు చేయడానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు బజారు లేని చోట ఏర్పాటు చేసి రైతులు పండించిన ఉత్పత్తులు అమ్ముకునే విధంగా చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఇప్పుడున్న పిడుగురాళ్ల మార్కెట్‌యార్డు పాలకవర్గం సభ్యులు రైతు బజారు ఏర్పాటు చేయాలనే పట్టుదలతో ఉన్నారు. మరోవైపు మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులు స్థలాన్ని కేటాయించాలని ఆదేశాలు ఇచ్చారు. అయితే పిడుగురాళ్ల పట్టణంలో రైతు బజారు ఏర్పాటు చేయటానికి ప్రధాన సమస్య స్థలసేకరణ కావడంతో గతంలో మార్కెట్ యార్డు ఎదుట ఉన్న ఖాళీస్థలంలో ఏర్పాటు చేయాలని గతంలో ప్రతిపాదనలు తయారు చేసి పంపారు. ఆ స్థలం పట్టణ చివర ఉండటం వల్ల ప్రజలకు అంత ఉపయోగం ఉండదని మరోస్థలాన్ని పాలకవర్గం సభ్యులు, అధికారులు పరిశీలిస్తున్నారు.

40 సెంట్లపై దృష్టి

రైతులు పండించిన పండ్లు, కూరగాయలకు గిట్టుబాటు ధర లభించక అన్నదాతలు నష్టపోతున్నారు. మరోవైపు వినియోగదారుడికి తాజా పండ్లు, కూరగాయలు దొరకటం లేదు. ఎక్కువ ధరకు వాటిని కొనుగోలు చేయాల్సి వస్తుంది. అదే రైతు బజారు ఏర్పాటు చేస్తే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. దాంతోపాటు వినియోగదారులకు తాజా పండ్లు, కూరగాయలు తక్కువ ధరకు లభిస్తాయి. రైతు బజారు అనేది పట్టణ మధ్యలో ప్రధానరోడ్డు పక్కన ఏర్పాటు చేస్తే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుక స్థలాన్ని పరిశీలించుకున్నారు. నలభై సెంట్లు పైనే ఉన్న ఆ స్థలానికి ఆశాఖ అధికారులు దగ్గర అద్దె ప్రాతిపదికన స్థలాన్ని తీసుకునే ఆలోచన చేస్తున్నారు. పట్టణంలో రైతు బజారు లేకపోవటంతో ప్రధానరోడ్డులో ఎక్కడబడితే అక్కడ పండ్లు, కూరగాయల బండ్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ప్రధానరోడ్డులో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఇప్పటికైనా అధికారులు త్వరితగతిన రైతు బజారు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు, రైతులు కోరుతున్నారు.

సంక్షేమం అందిస్తా.. సమస్యలు పరిష్కరిస్తా

చినమక్కెన(పెదకూరపాడు), న్యూస్‌టుడే: గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ పథకాలపై అర్జీల రూపంలో సమస్యలు ప్రజల నుంచి ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. వాటిని ప్రణాళిక బద్ధంగా పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చినమక్కెన గ్రామంలో ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించి అధికారుల సమక్షంలో పరిష్కరించారు. వారసత్వ భూములను 22ఏ లో చేర్చడం ద్వారా ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలపగా రికార్డులు పరిశీలించి సత్వరం అన్నదాతలకు మేలు చేయాలంటూ ఎమ్మెల్యే తహసీల్దారు ధనలక్ష్మిని ఆదేశించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వెన్నా సాంబశివారెడ్డి, ఏటుకూరి బ్రహ్మయ్య, ఏటుకూరి రత్నకుమార్, ముంతాజ్, లీలావతి, సౌమిత్, సాగర్, నేతలు వెలగా సత్యం, అయ్యేశ్వరరావు, కట్టా సూరిబాబు, కోనంనేని శ్రీనివాసరావు, షేక్ సుభాని, బొజ్జా వెంకయ్య, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే ప్రవీణ్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు

పాసు పుస్తకాలపై ఫొటోలు జగన్ పిచ్చికి పరాకాష్ఠ

రెంటపాళ్ల(సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో పట్టాదారు పాసుపుస్తకాలపై, సరిహద్దు రాళ్లపై ఫొటోలు ముద్రించుకోవడం జగన్‌మోహన్ రెడ్డి పిచ్చికి పరాకాష్ఠ అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో భూయజమానులకు పాసుపుస్తకాలు అందజేశారు. ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ గత పాలనలో సొంత ఆస్తులు తమవేనని చెప్పుకునే స్వేచ్ఛ లేకుండా ప్రజలు జీవించారన్నారు. రైతులకు భరోసా కల్పించేలా కూటమి ప్రభుత్వం రాజముద్రతో పాసుపుస్తకాలు అందజేస్తోందన్నారు. రెంటపాళ్ల పర్యటనలో రప్పారప్పా ఫ్లకార్డులు ప్రదర్శించిన వారిని జగన్ సమర్థించడం వల్లనే వైకాపా శ్రేణులు అరాచకాలు చేస్తున్నాయన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు షేక్ జాన్‌సైదా మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటిగా మారాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని కృషి చేస్తోందన్నారు. ప్రజాదర్బారు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను ఎమ్మెల్యే కన్నా స్వీకరించారు. ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి, యార్డు ఛైర్మన్ కోమటినేని శోభారాణి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు దరువూరి నాగేశ్వరరావు, యార్డు మాజీ ఛైర్మన్ మక్కపాటి రామచంద్రరావు, సొసైటీ అధ్యక్షుడు కొనికినేని సత్యనారాయణ, పూజల వెంకటకోటయ్య, చెన్నమల్లు మోహన్‌బాబు, తహసీల్దారు చక్రవర్తి, స్థానికులు పాల్గొన్నారు.

రైతుకు పాసుపుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ రాజముద్ర, భూ యజమానుల చిత్రాలతో ముద్రించిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు భద్రత కల్పించనున్నాయని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం భూయజమానులకు ఎమ్మెల్యే పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. రాష్ట్ర తెదేపా నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, ఏటుకూరి బ్రహ్మయ్య, రత్నకుమార్, ముంతాజ్, లీలావతి తదితరులు ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

మాచవరం, న్యూస్‌టుడే : ఆయిల్ పామ్ సాగుపై శుక్రవారం పిల్లుట్ల, శ్రీరుక్మిణీపురం రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఉపాధ్యక్షుడు ఎం రామ్మోహన్ రావు మాట్లాడుతూ కంపెనీ ద్వారా ఆయిల్‌పామ్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సాగులో అవలంబించాల్సిన సమగ్ర, యాజమాన్య పద్ధతులు, మెలుకువలు, సస్యరక్షణ చర్యలు వివరించారు. మిరపలో రసం పీల్చే నల్ల తామర, తెల్లదోమ, నల్లి, పేనుబంక నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను జంగమేశ్వరపురం శాస్త్రవేత సైదా నాయక్ వివరించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి అంజలి, గ్రామ వ్యవసాయ సహాయకులు, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ చాటి.. బహుమతులు పట్టి

స్కాలర్స్ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్

విజేతలతో నారాయణ స్కూల్ ఉపాధ్యాయులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో పట్టణంలోని స్కాలర్స్ కళాశాల, నారాయణ స్కూల్‌లో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కాలర్స్ కళాశాలలో టి.భువనేశ్వరి, ఎస్‌కే అజీజ్, బి.భవ్యశ్రీలు విజేతలుగా నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. ✤ నారాయణ స్కూల్‌లో కె.శివసాయి చరణ్, డి హర్షవర్ధన్, ఎస్‌కేఎఫ్ పనీన్ వరసగా తొలి మూడు స్థానాలు సాధించారు. విజేతలకు ఉపాధ్యాయురాలు కేవీఎన్ సుజాత బహుమతులు అందజేశారు.

సీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ఆధునిక వసతులు, నిపుణులైన వైద్యులు స్థానికంగా అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని, రోగులు స్థానిక సీహెచ్‌సీలో వైద్యసేవలు పొందాలని పెదకూరపాడు సీహెచ్‌సీ వైద్యాధికారి విద్య అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా వైద్య సిబ్బందిని శుక్రవారం ఆసుపత్రిలో సత్కరించారు.

స్వర్ణనంది అవార్డుకు ఎంపిక

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : భరతమాత అన్నప్రసాద వితరణ కార్యక్రమం ద్వారా అన్నార్తుల ఆకలితీరుస్తున్న పట్టణానికి చెందిన న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావుకు హైదరాబాద్‌కు చెందిన విశ్వజనని ఫౌండేషన్ సంస్థ స్వర్ణనంది ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ నెల 4న విజయవాడలో అవార్డును దివ్వెల అందుకోనున్నారు. ఆయనను న్యాయవాదులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు అభినందించారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి

రెంటచింతల, వెల్దుర్తి, న్యూస్‌టుడే : రెంటచింతలలో 5,500 ఎకరాల రీసర్వే 52 రోజులపాటు జరుగుతుందని తహసీల్దార్ మేరి కనకం స్పష్టం చేశారు. తొలి విడత పూర్తికాగానే రెండోవిడత పాలువాయి, గోలి, జెట్టిపాలెం, తుమృకోట గ్రామాలలో కొనసాగుతుందన్నారు. ✤ వెల్దుర్తిలో రెవెన్యూ సిబ్బందితో కలిసి రీసర్వేను తహసీల్దారు రాజశేఖర్‌నాయక్ ప్రారంభించారు. గ్రామస్థులు సహకరించాలని కోరారు.

బాల్య వివాహాల్ని అడ్డుకోవడం సామాజిక బాధ్యత

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : బాలికల జీవితాల్ని బుగ్గిపాల్జేసే బాల్య వివాహాల్ని అడ్డుకోవడం ప్రజల సామాజిక బాధ్యత అని మిషన్ వాత్సల్య జిల్లా కోఆర్డినేటర్ సంతోషకుమారి అన్నారు. పట్టణంలోని ఆరోవార్డు సచివాలయంలో శుక్రవారం జిల్లా స్త్రీశిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాల్య వివాహ రహిత ఏపీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 18 ఏళ్లు నిండకముందే ఆడబిడ్డలకు వివాహాలు చేయడంతో ఆరోగ్యపరంగా ఎన్నో అనర్థాలుంటాయన్నారు. బాల్య వివాహాలపై టోల్‌ఫ్రీ నంబరు 1098 తోపాటు 100, 112లకు సమాచారం అందజేయాలని కోరారు. వార్డు కౌన్సిలర్ సత్యవాణి, అడ్మిన్ రమేష్, ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజలను తిప్పుకొంటే చర్యలే

దుర్గి, న్యూస్‌టుడే : వివిధ పనులకోసం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలను పదేపదే కార్యాలయం చుట్టూ, తమచుట్టూ తిప్పుకొంటే చర్యలు తప్పవని తహసీల్దార్ వరకుమార్ రెవెన్యూ సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యను కూలంకషంగా విని, మర్యాదపూర్వకంగా మాట్లాడి నిర్ణీత సమయంలో పూర్తిచేసి పంపాలని కోరారు.

సంక్రాంతికి ఐఆర్ ప్రకటించాలి

దుర్గి, న్యూస్‌టుడే : సంక్రాంతి కానుకగా 30 శాతం ఐఆర్‌ను రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జె.గంగాధరబాబు, కౌన్సిల్ సభ్యులు జీసీహెచ్ అనంతరామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఎస్టీయూ డైరీ, కాలమానిని ఎంపీడీవో సుగుణ, ఎంఈవో ఖాశిం లు ఆవిష్కరించారు. మండలాన్ని విద్యాపరంగా జిల్లాలో ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

విద్యా రంగానికి పెద్దపీట

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 30వ వార్డు నిర్మలానగర్ మసీదులో శుక్రవారం విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. మత గురువులు దువా చేశారు. రాష్ట్ర భట్రాజు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వెంకటేశ్వరరాజు, తెదేపా జిల్లా అధ్యక్షుడు జానీసైదా, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రామస్వామి పాల్గొన్నారు.

పాఠశాలలకు సామగ్రి అందజేత

రెంటచింతల, క్రోసూరు: క్రోసూరు మండలం దొడ్లేరు మెయిన్ ప్రాథమిక పాఠశాలకు పూర్వవిద్యార్థులు షేక్.హిదాయతుల్లా, కోటిరెడ్డి బీరువా, పది కుర్చీలు, భోజన ప్లేట్లు అందజేశారు. ✤ ఉపాధ్యాయిని దంపతులు సభాషిణి-శ్రీనివాసరావులు 120 మంది బాలబాలికలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంచికల్లు జడ్పీ హెచ్ఎం అహమ్మద్, ఆంజనేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ఉపవాస ప్రార్థనలు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: స్థానిక గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చిలో 40 రోజుల ఉపవాస ప్రార్థనలు శుక్రవారం ప్రారంభించారు. రెవరెండ్ దానియేలు ఆధ్వర్యంలో చర్చి వద్ద పావురాలను ఎగురవేసి అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలకు శాంతి, క్షేమాన్ని కలుగజేయాలని ప్రార్థించారు. సర్వమానవాళి పాడిపంటలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. 2017 నుంచి ఉపవాస ప్రార్థనలు జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిస్టర్ మహిమ, దానియేలు, పాస్టర్లు, సంఘ విశ్వాసులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వల్ప గాయాలు

అమరావతి, న్యూస్‌టుడే : విద్యార్థులను దించడం కోసం ఆగిన బస్సును వెనక నుంచి మరో కళాశాల బస్సు ఢీ కొట్టిన సంఘటన మండల పరిధిలోని దిడుగు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. అమరావతికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల బస్సు విద్యార్థులను ఎక్కించుకొని దిడుగు వైపు వెళ్లింది. అదే సమయంలో ధరణికోటలోని ఓ కళాశాల బస్సు విద్యార్థులను దించి అమరావతి వైపు వస్తుండగా ఢీకొట్టింది. దీంతో కళాశాల బస్సు డ్రైవర్ ముందు ఉన్న అద్దం పగిలి ధ్వంసమైంది. పాఠశాల బస్సులో ఉన్న విద్యార్థులు సీటు రాడ్లకు గుద్దుకొని స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలిసి వచ్చిన తల్లిదండ్రులు పిల్లలను తీసుకొని వెళ్లి పోయారు. పిల్లలు సురక్షితంగా బయట పడటంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

మత్తులో బైకుకు నిప్పు

కారంపూడి : చల్లా కోటి అనే యువకుడు మద్యం మత్తులో స్థానిక చెక్‌పోస్టు సమీపంలో తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి నుంచి తీసుకొచ్చి రోడ్డుపై పడేసి నిప్పు పెట్టాడు. సదరు యువకుడిని సీఐ శ్రీనివాసరావు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

అదృశ్యం కేసు నమోదు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పట్టణంలో ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వెనుక గోపిరెడ్డి వారి వీధిలో నివాసముంటున్న సెలూన్ షాపు నిర్వాహకుడు కందుర్తి అప్పారావు అదృశ్యంపై కేసు నమోదుచేసి గాలిస్తున్నట్లు సీఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు. గత నెల 29న సెలూన్ షాపుకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించక పోవడంతో పోలీసులను ఆశ్రయించారు.

స్థిరాస్తి వేలం ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు, సత్తెనపల్లి.

ఇ.పి.నెం.145/2024 ఇన్ ఓ.యస్ నెం.922/2023

బిట్వీన్: అన్నవరపు కోటేశ్వరరావు, తండ్రి. రామలింగం, మిట్టపాలెం గ్రామం, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా ... **డి.హెచ్.ఆర్**

మరియు

పసుపులేటి తిరుపతయ్య @ తిరుపతిరావు, తండ్రి లక్ష్మయ్య, మిట్టపాలెం గ్రామం, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా ...జె డి ఆర్

పై నెంబర్‌లో డిక్రీ బాకీని రాబట్టుకొనుటకు గాను డి. హెచ్.ఆర్ పై నెంబర్ ఇ.పి దాఖల జె డి ఆర్ స్వాధీన అనుభవము నందు గల ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్ట్ వారి ఎదుట ది. 20.01.2026న ఉదయం గం 10.30 లకు పై తెలిపిన కోర్ట్ లో బహిరంగ వేలము జరుపబడును. వేలము పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చునని యావన్మందికి తెలియపరచటమైనది. కావలసిన వారు పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు: పల్నాడు జిల్లా (పూర్వం గుంటూరు జిల్లా) - నరసరావుపేట రి॥డి క్రోసూరు సబ్॥ రి- అచ్చంపేట మండలం మిట్టపాలెం గ్రామ డి.నెం: 58-54-1E లో య 0.93 సెంట్లు మెట్ట భూమికి హద్దులు :- **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** పసుపులేటి నాంచారయ్య భూమి, **పడమర:** దేవాబత్తిన వెంకటేశ్వర్లు భూమి, **ఉత్తరం:** దొడ్డి వీరయ్య భూమి, ఈ హద్దుల మధ్య య 0.93 సెంట్లు మెట్ట భూమి.

డి.హెచ్.ఆర్ విలువ : Rs.10,89,000/-

ఫీల్డ్ అసిస్టెంట్ విలువ: Rs.15,00,000/-

సబ్-రిజిస్ట్రార్ సర్టిఫికెట్ ప్రకారం : Rs.13,95,000/-

NOTE: Dt. 03.09.2022 వ తేదిన PACS లిమిటెడ్ వేల్పూరు వారికి మోర్టిగేజ్ కు లోబడి వేలం పాట జరుగును.

వేలం తేది: 20.01.2026, **తదుపరి వాయిదా తేది:**- 04.02.2026

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సత్తెనపల్లి, Dt.:03.01.2026 — పక్కాల సూరి బాబు M.A., LL.B. డి.హెచ్.ఎర్ తరపు న్యాయవాది, సత్తెనపల్లి, Cell: 9949533599

వేలం ప్రకటన

మహారాజ శ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో సత్తెనపల్లి

E. P. No. 48/ 2021 in O.S no.86/2018

బిట్వీన్: గుంటుపల్లి నరసింహారావు -- **డిక్రీ హోల్డర్**

వర్సెస్

చింతపల్లి కోటేశ్వరరావు -- **జడ్జిమెంట్ /డెటార్**

పై నెంబరు ఇ.పి థాకాల డిక్రీ బాకిని రాబట్టుకొనుటకు గాను డిక్రీ హోల్డర్. జడ్జిమెంట్ డేటారు పై ఇ.పి దాఖలు చేయగా శ్రీ కోర్టువారు విచారించి. సదరు డిక్రీ బాకిని రాబట్టుటకు గాను జడ్జిమెంట్ డేట్టారు స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ దిగువ తెలిపిన స్థిరాస్తిని శ్రీ కోర్టువారు ది. 19.01.2026 తేదీన ఉదయం గం. 10.30 నిఃలకు పై కోర్టులో బహిరంగ వేలం జరుపుటకు నిర్ణయించి యున్నారు, కావున యావన్మందికి, తెలియజేయునది ఏమనగా కొనుగోలు చేయదలచిన వారు కోర్టు వారి షరతులకు లోబడి పై తేదీన శ్రీ కోర్టు వార్ ఎదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చునని తెలియపరచడమైనది.

షెడ్యూల్: ఐటమ్ నెం.1. గుంటూరు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా - సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రేషన్ - ముప్పాళ్ల మండలం - తొండపి గ్రామ పంచాయతీ ఏరియాలో - తొండపి గ్రామ డి.నెం.317/cలో య.1.85సెంట్ల భూమికి **హద్దులు: తూర్పు:** అన్నపురెడ్డి భాగయ్య భూమి హద్దు, **దక్షిణం:** గోవిందు పున్నయ్య భూమి హద్దు, **పడమర:** చింతపల్లి శ్రీను భూమి హద్దు, **ఉత్తరం:** మక్కెన వెంకటరావు భూమి హద్దు.

డిక్రీ హోల్డర్ విలువ: రూ 4,00,000/-

అమీనా విలువ : రూ 18,50.000/-

ఐటమ్ నెం.2. గుంటూరు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా-సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రేషన్- ముప్పాళ్ల మండలం-తొండపి గ్రామ పంచాయతీ ఏరియాలో- తొండపి గ్రామ డి.నెం.30 లో య.1.00 సెంట్ల భూమికి **హద్దులు: తూర్పు:** గొర్రెపాటి నాగేశ్వరరావు భూమి హద్దు, **దక్షిణం:** గొర్రెపాట ఏదేసు భూమి హద్దు, **పడమర:** యార్లగడ్డ శివయ్య భూమి హదు, **ఉత్తరం:** ముత్తినేని రామకోటేశ్వర రావు భూమి హద్దు.

డిక్రీ హోల్డర్ విలువ: రూ 4,00,000/-

అమీనా విలువ : రూ.13,00,000/-

నోట్ : ఆంధ్ర బ్యాంకు, దూళిపాళ్ళ బ్రాంచ్ వారికి తనఖాకి లోబడి వేలం జరుగును.

వేలం తేదీ : 19.01.2026, ఫరదర్ హీరింగ్ తేదీ : 27.01.2026

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

సత్తెనపల్లి, తేదీ:02.01.2026 — బి.యల్. చిన్నయ్య, డిక్రీ హోల్డర్ తరుపు న్యాయవాది, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, A.P. సెల్: 9848771757

వేలం ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, సత్తెనపల్లి

ఇ.పి.16/2025 ఇన్ ఓ.యస్.3/2023

బిట్వీన్: ధూళిపాళ్ళ సాంబశివరావు, తండ్రి వీరభద్రరావు, నివాసము చామర్రు గ్రామం, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా ..డి. హెచ్.ఆర్

మరియు

కొనకంచి వెంకటేశ్వర్లు, తండ్రి మల్లయ్య, నివాసము చామర్రు గ్రామం, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా, ప్రస్తుతం కేరాఫ్ పాతం అనంతరెడ్డి, డోర్.నెం.20-3-300, గౌతమి నగర్, 3వలైను, కొరిటిపాడు, గుంటూరు ..జె.డి.ఆర్

పై నెంబరులో డిక్రీ బాకీని రాబట్టుకొనుటకు గాను డి.హెచ్.ఆర్ పై నెంబరు ఇ.పి దాఖలా జెడి.ఆర్ స్వాధీన అనుభవమునందుగల ఈ దిగువ తెలిపిన షెడ్యూల్స్ దాఖలా స్థిరాస్థులను పై కోర్టు వారి ద్వారా ది.20.01.2026న ఉదయం గం.10.30లకు పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలము జరుపబడును. వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చునని యావన్మందికి తెలియపరచటమైనది. కావలసినవారు పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

వేలం కావాలసిన షెడ్యూల్స్

ఇ.పి. షెడ్యూలు దాఖలా 2వ ఐటం:- పల్నాడు జిల్లా - నరసరావుపేట రి॥జిల్లా-క్రోసూరు సబ్॥రి ఆఫీసు-అచ్చంపేట మండలం చామర్రు రెవిన్యూ, చామర్రు గ్రామ డి.నెం. 178లో య.1.00సెంట్లు మెట్ట భూమికి **హద్దులు:-తూర్పు:** కంఠమనేని లక్ష్మీ నరసమ్మ వగైరాల భూమి, **దక్షిణం:** గుంటుపల్లి ప్రకాశరావు వగైరాల భూమి, **పడమర:** చుండూరి అమ్మయ్య భూమి, **ఉత్తరం:** చుండూరి అమ్మయ్య భూమి.

ఈ హద్దుల మధ్య గల య. 1.00 సెంట్లు మెట్ట భూమి.

డి.హెచ్.ఆర్ విలువ రు.6,00,000/-లు.

అమీనా విలువ రు.13,00,000/-లు

యస్.ఆర్.ఓ విలువ రు.17,00,000/-లు.

ఇ.పి. షెడ్యూలు దాఖలా 3వ ఐటం:- పల్నాడు జిల్లా-నరసరావుపేట రి॥ జిల్లా-క్రోసూరు సబ్॥రి ఆఫీసు- అచ్చంపేట మండలం-అచ్చంపేట పంచాయితి, అసెస్మెంట్ నెం.801లో హౌస్.నెం.2-94/16, కమర్షియల్ షాపు విస్తీర్ణం 11.87చ.గ. అందులో చ.అ.179లో నిర్మించిన కమర్షియల్ షాపుకు **హద్దులు:- తూర్పు:** సూరె సాంబశివరావు, **దక్షిణం:** పల్లా నరసింహారావు, **పడమర:** కామన్ పాసేజ్ (నడవ), **ఉత్తరం:** సూరె వెంకట కోటిలింగం.

ఈ హద్దుల మధ్య గల 11.87 చ.గ.అందులో చ.అ.179లో నిర్మించిన కమర్షియల్ షాపు.

డి.హెచ్.ఆర్ విలువ రు.5,00,000/-లు.

అమీనా విలువ రు.11,00,000/-లు

యస్.ఆర్.ఓ విలువ రు.3,34,160/-లు.

వేలం తేది.20.01.2026, ఫర్‌దర్ హియరింగ్:- 27.01.2026

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సత్తెనపల్లి, తేది: 02.01.2026 — కొల్లా వెంకటేశ్వరరావు, యల్.యల్.బి, డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది, ఎన్‌రోల్.నెం.ఎ.పి/953/2003, సత్తెనపల్లి, సెల్: 9885541166

(c) eenadu

లక్కీ ఉత్సవాలు 20-26

ఈనాడు

లక్కీ ఉత్సవాలు 20-26

శ్రీకాకుళం 3-1-2026 శనివారం సిటీ సంపుటి 27. సంచిక 126

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 16 www.eenadu.net

Srikakulam, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

(c) eenadu

సినీనటి అనసూయ శుక్రవారం పార్వతీపురంలో సందడి చేశారు. ఇక్కడ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమెను చూసేందుకు అభిమానులు, యువత భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మాల్ ఆవరణలోని వేదికపై ఆమె పవన్ కల్యాణ్ పాటకు స్టెప్పులేసి కుర్రకారును ఉర్రూతలూగించారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, బృందం

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కాపు/తెలగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026 శనివారం), రేపు (04 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

కళ తప్పిన పీజీఆర్ఎస్

సీతంపేట, న్యూస్‌టుడే: మన్యంలోని సీతంపేట ఐటీడీఏలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు స్పందన కరవైంది. సమస్యలపై కేవలం ఏడు వినతులు మాత్రమే వచ్చాయి. ఏపీవో జి.చిన్నబాబు మాట్లాడుతూ గతంలో సోమవారం ఒకరోజే నిర్వహించగా, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈ వారం మందసలో జరగడంతో అధికారులంతా అక్కడికి వెళ్లిపోయారన్నారు.

వనిత.. ఆర్థిక భవిత

న్యూస్‌టుడే, మయూరికూడలి

పొద్దున్న లేచింది మొదలు.. రాత్రి నిద్రపోయే వరకు మహిళది అలుపెరగని పోరాటమే.. భర్త, పిల్లలు, అత్తమామలు, తల్లిదండ్రులు.. బంధాలు.. ఇబ్బందులు.. ఇలా ఒక్కటేమిటి చుట్టూ ఎన్నికష్టాలున్నా.. ఎన్ని నష్టాలున్నా అడుగు ముందుకేస్తున్నారు.. మరోవైపు కుటుంబ పోషణలోనూ భాగస్వామ్యమవుతూ ఆర్థిక బాటలు వేస్తున్నారు.. ఈ తరుణంలో ప్రభుత్వాలు సైతం వారికి అండగా నిలుస్తున్నాయి. పలు పథకాలతో భరోసా కల్పిస్తున్నాయి. నూతన సంవత్సర వేళ కలలు నిజం చేసుకునేందుకు ప్రోత్సహించనున్నాయి.

రాయితీగా..

పీఎం అజయ్ పథకం ద్వారా ఎస్సీ కార్పొరేషన్ కింద రుణాలు తీసుకుంటున్న వారిలో అర్హత కలిగిన వారికి రూ.50 వేల చొప్పున రాయితీ మంజూరు చేస్తున్నారు. ఇప్పటి వరకు 45 మందికి రూ.43 లక్షలు అందింది.

పీఎంఎఫ్‌ఎంఈ పథకం కింద మంజూరైన యూనిట్

ఉన్నతిలో ఉన్నతంగా..

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద జిల్లాలో 7,932 మందికి వడ్డీ లేకుండా రూ.37.15 కోట్లు మంజూరు చేశారు. ప్రతి నెలా 3 శాతం చొప్పున బ్యాంకులకు చెల్లిస్తే సరిపోతుంది. రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు పొందొచ్చు. గతంలో గరిష్ఠంగా రూ.50 వేల వరకు ఇచ్చేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.లక్షకు పెంచింది. ఈ ఆర్థిక ఏడాదిలో మహిళల్లో 1827 మందికి రూ.9.17 కోట్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఇప్పటికే 362 మందికి రూ.2 కోట్లు ఇచ్చారు.

టీటీడీసీలో చేపల పెంపకానికి తవ్విన పాండ్

ఆ బాధ్యత వారికే..

ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలను సైతం అతివలకే అప్పగించారు. 26 మండలాల్లో 27 ఎఫ్‌పీవోలు(రైతు ఉత్పాదక సంస్థ) 57 కేంద్రాల ద్వారా సుమారు 100 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు. ఇటీవల 15 ఎఫ్‌పీవోలకు కూటమి రూ.91.20 లక్షలు మంజూరు చేసింది.

రెండు విధానాలు..

సంఘాలు, సభ్యులకు రెండు విభాగాల్లో ఆర్థిక సాయం చేస్తున్నారు. ఎంసీపీ(మైక్రో క్రెడిట్ ప్లాన్- 1), ప్లాన్- 2 కింద ఇస్తున్నారు. రెండు కేటగిరీల్లో అవసరాలు, సొంత వాడకాలు, వ్యవసాయ పనులు, స్త్రీనిధి, ఉన్నతి, సీఐఎఫ్, అంతర్గత పొదుపు ద్వారా మంజూరు చేస్తున్నారు. 9 నుంచి 11 శాతం వడ్డీ పడుతోంది. బ్యాంకు లింకేజీ ద్వారా ఈ ఏడాదిలో 17,081 మందికి రూ.960 కోట్లు ఇవ్వాల్సి ఉండగా.. 5,250 మందికి రూ.460 కోట్లు ఇచ్చారు. స్త్రీనిధి ద్వారా 28,298 మందికి రూ.283 కోట్లకు గానూ 23,298 మందికి రూ.213.30 కోట్లు అందించారు.

భారీగా యూనిట్లు..: ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, ప్రతి ఇంట్లో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు 150 రకాల యూనిట్లను మంజూరు చేస్తున్నారు. రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు రుణం పొందవచ్చు.

రైతుల్లా మార్చేందుకు.

అధునాతన పద్ధతుల్లో కూరగాయలు, పూలు సాగు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. షేడ్‌నెట్ల పథకం కింద 450 మంది మహిళలను గుర్తించారు. దత్తిరాజేరు, టీటీడీసీలో షేడ్‌నెట్లు ప్రారంభించారు. రాయితీపై కొరమీను చేపలు ఇస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 40 మంది లబ్ధిపొందుతున్నారు. కంప్యూటర్, కుట్టు శిక్షణలు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ, డ్రోన్లు తదితర సేవలు సైతం అందుబాటులో ఉన్నాయి.

పాస్‌పుస్తకాలు అందిస్తున్న మంత్రి సంధ్యారాణి

77 వేల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 77 వేల మందికి పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్నట్లు స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం సాలూరు మండలం శివరాంపురంలో పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాజముద్రతోపాటు స్కానింగ్ సౌకర్యంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వీటిని రూపొందించినట్లు చెప్పారు. 250కి పైగా గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, మిగతా చోట్లా చేస్తున్నామన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ వైశాలి, జేసీ యశ్వంత్‌కుమార్, తహసీల్దార్ నీలకంఠరావు, నాయకులు భాస్కరరావు పాల్గొన్నారు.

కొత్త వత్సరాన.. ప్రగతి పరుగున

ఈనాడు, విజయనగరం

ఉమ్మడి జిల్లా వాసులు కొత్త ఏడాదిలో జిల్లా ప్రగతి పరుగులు తీయాలని కాంక్షించారు.. వారి ఆశలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పలు ప్రాజెక్టులకు నిధులు విదిల్చి.. అభివృద్ధి పనుల్లో జోరు చూపిస్తోంది. ఈ ఏడాది ప్రధాన ప్రాజెక్టుల పనులు పూర్తికానున్నాయి. ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

అదిగదిగో గగన విహారం

అనుకున్నట్లే భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ఏడాది జూన్‌లో ప్రారంభం కానుంది. 2,203 ఎకరాల్లో రూ.4,750 కోట్లతో చేపట్టిన తొలి దశ నిర్మాణం 95 శాతం పూర్తయింది. ఈ నెల 4న తొలి విమానం విమానాశ్రయం రన్‌వేపై దిగనుంది. ట్రయల్ రన్ పూర్తవుతుంది. దీని కార్యకలాపాలు ప్రారంభమైతే ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారుతుంది. చుట్టూ ఐటీ కంపెనీలు, నక్షత్ర హోటళ్లు వెలుస్తాయి. వేలమందికి ఉపాధి లభించనుంది.

వినియోగంలోకి రాయపూర్ రహదారి

విశాఖ-రాయపూర్ మధ్య రూ.16 వేల కోట్లతో నిర్మిస్తున్న ఆరువరుసల హరిత జాతీయ రహదారి ఈ ఏడాది చివరి నాటికి పూర్తి కానుంది. ఉమ్మడి జిల్లా పరిధిలో ఈ రోడ్డు దాదాపు పూర్తయింది. మధ్యలో రెండు చోట్ల స్థల సేకరణ ఆటంకం కలిగింది. కోర్టులో వివాదం నడుస్తోంది. పరిష్కారమై భూమి అప్పగిస్తే మూడు నెలల్లో పూర్తి చేసేందుకు గుత్తేదారు సిద్ధంగా ఉన్నారు. పెందుర్తి నుంచి మన్యం జిల్లా పాచిపెంట వరకు 99.62 కి.మీ. రోడ్డును రూ.3,215.81 కోట్లతో పూర్తి చేశారు.

తుది మెరుగులు దిద్దుకుంటున్న సీతానగరం వంతెన

ఆర్వోబీలు, వంతెనలు సిద్ధం

విజయనగరం-రాజాం మార్గంలో వేపాడపల్లి వద్ద ఆర్వోబీ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ★ విజయనగరం-రాయగడ మార్గంలో మానాపురం వద్ద ఆర్వోబీ నిర్మాణం పూర్తయింది. ఈ నెలలో అధికారికంగా ప్రారంభించే అవకాశముంది. ప్రస్తుతం రాకపోకలు సాగుతున్నాయి. ★ మన్యం జిల్లా సీతానగరం వద్ద వంతెన పూర్తయింది. ఈ నెలలో ప్రారంభిస్తారు. గజపతినగరం పరిధిలో చంపావతి నదిపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.6.50 కోట్లు మంజూరు చేసింది. టెండర్లు ఆహ్వానించారు.

సొంత స్థలంలో సీటీయూ తరగతులు

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి కేటాయించిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సీటీయూ) భవన నిర్మాణం [illegible] సలో వేగంగా సాగుతోంది. ఈ ఏడాది ప్రవేశాలు, వచ్చే విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి. 519.03 ఎకరాల్లో రెండు దశల్లో పనులు చేస్తారు. శాశ్వత భవనాల అంచనా వ్యయం రూ.834.83 కోట్లకు చేరింది. తొలి దశ పనులు 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నా 2026 నాటికి విద్యార్థుల బోధనకు అనువుగా అకడమిక్ బ్లాక్ పూర్తి చేసి అప్పగించనున్నారు.

గర్భిణుల చికిత్స వివరాల నమోదు తప్పనిసరి

జియ్యమ్మవలస: ఆసుపత్రుల్లో సిబ్బంది గర్భిణుల వైద్య పరీక్షల వివరాలు ఎంసీపీ కార్డుల్లో తప్పనిసరిగా పొందుపర్చాలని డీఎంహెచ్‌వో ఎస్.భాస్కరరావు అన్నారు. మండలంలోని [illegible] నిర్వహించిన డ్రైడే ఫ్రైడేను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం ఉంటుందన్నారు. ఇళ్లలో, కాల్వల్లో నీరు నిల్వ ఉండకూడదన్నారు. [illegible] అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్‌సీడీ అధికారి జగన్మోహనరావు, డీపీఎంవో రఘుకుమార్ ఉన్నారు.

వ్యాధులపై లోతైన పరిశీలన

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో తరచూ అనారోగ్యానికి గురవుతున్న వారికి ఏ వ్యాధులు వస్తున్నాయో వాటిపై లోతైన పరిశీలన చేయాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆదేశించారు. శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజారోగ్యమే ప్రాధాన్యతగా వైద్యులు పని చేయాలని, వ్యాధుల మూలాలపై దృష్టిసారించాలన్నారు. [illegible] వ్యాధులతో ఆసుపత్రుల్లో చేరే రోగుల సంఖ్యను తగ్గించేలా ప్రజా శిబిరాలను నిర్వహించాలన్నారు. గతేడాది డిసెంబరులో మలేరియా కేసులు తగ్గుముఖం పట్టడంపై అభినందించారు.

రెవెన్యూ క్లినిక్‌లతో మెరుగైన ఫలితాలు

రాష్ట్రంలో రెవెన్యూ క్లినిక్‌లతో పనిచేయడం ప్రారంభించామని సీసీఎల్ఏ సాయిప్రసాద్ తెలిపారు. కలెక్టర్లతో ఆయన దూరదృశ్య శ్రవణ సమావేశంలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యల పరిష్కారం దోహదపడతాయని పేర్కొన్నారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్లు వైశాలి, పవర్ స్వప్నిల్ జగన్నాథ్, డీఆర్వో హేమలత, డ్వామా పీడీ రామచంద్రరావు, డీఎంహెచ్‌వో భాస్కరరావు, డీసీహెచ్ఎస్ నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి, జేసీ, సబ్‌కలెక్టర్లు, డీఆర్వో, ఇతర అధికారులు

మూడో విడత స్వామిత్వ

గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ స్థలాలు, గ్రామ కంఠాలు అనుభవిస్తున్న వారికి హక్కులు కల్పించేందుకు వీలుగా స్వామిత్వ కార్యక్రమాన్ని పంచాయతీ పౌరశాఖ అమలు చేస్తోంది. ఇప్పటికే రెండు విడతల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జనవరి నుంచి మూడో విడత ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ ఆదేశించింది. ఈ మేరకు గ్రామ పంచాయతీ యంత్రాంగం సమాయత్తమవుతోంది. – న్యూస్‌టుడే, పార్వతీపురం

★ రెండో విడత 250 గ్రామాల్లో చేశారు. పూర్తిగా సర్వే యంత్రాంగాన్నే వదిలేయకుండా, సచివాలయ సిబ్బందిని వినియోగించారు. సాంకేతిక, ఇంజినీరింగ్ సహాయకులను వినియోగించుకున్నారు. వీరికి శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు సిద్ధం చేశారు.

★ పంచాయతీలు గుర్తించిన హద్దులు, స్థల విస్తీర్ణం నిర్ధారించాల్సిన బాధ్యత సర్వే విభాగానిదే ఉంది. [illegible] చేసిన తర్వాత ఫారం 13 ప్రకటన ఇచ్చారు.

జనవరి నుంచి 125 గ్రామాల్లో ప్రారంభం

★ జిల్లాలోని 125 గ్రామాల్లో మూడో విడత సర్వే చేపట్టేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇప్పటికే రెండు విడతలు పూర్తి చేసినప్పటికీ మొదటి విడత సర్వే ఎక్కడిది అక్కడే ఆగిపోయింది. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సర్వే యంత్రాంగమే నిర్వహించింది. గ్రామాల్లో రెవెన్యూపరంగా చేపట్టాల్సిన రీసర్వే ఒక వైపు, మరోవైపు స్వామిత్వ సర్వే చేయాల్సి రావడంతో ఇది వెనుకబడిపోయింది. మొదటి విడత కేవలం 10 గ్రామాల్లో మాత్రమే చేసినా, అది కేవలం గ్రౌండ్ ట్రూథింగ్‌కు మాత్రమే పరిమితమైంది.

సిద్ధమవుతున్నాం

మూడో విడత సర్వేకు సిద్ధం కావాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఆ మేరకు చర్యలు చేపడుతున్నాం. సిబ్బందికి శిక్షణ ఇచ్చాం. వెంటనే ప్రారంభించాలని ఆదేశించిన నేపథ్యంలో జనవరి నుంచి సర్వే నిర్వహించనున్నాం. –టి.కొండలరావు, డీజీపీవో

మూల్యాంకనంలో అవకాశం కల్పించాలి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి మూల్యాంకనం కేంద్రాల్లో తెలుగు, హిందీ సబ్జెక్టుల [illegible] రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జనార్దనరావు, వై.కృష్ణవేణి కోరారు. శుక్రవారం డీఈవో బ్రహ్మాజీరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం కాలమానిని ఆవిష్కరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్, తిరుపతిరావు, దుర్గాప్రసాద్, శివకుమార్, గోవిందరావు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈవో బ్రహ్మాజీరావు, సంఘ నాయకులు

కదలని కరిరాజులు

కొమరాడ, న్యూస్‌టుడే: ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని గ్రామాలను గజరాజులు వీడడం లేదు. పెళ్లిగుడ్డి(ఆంధ్ర), చీకటిలోవ(ఒడిశా) మధ్యలో ఏనుగుల గుంపు తిష్ఠ వేసింది. ఒడిశా భూభాగంలోకి వెళ్లే అవకాశం ఉందన్న సమాచారాన్ని స్థానికులు అటవీ అధికారులకు అందించారు. రెండు రాష్ట్రాల అధికారులు సంయుక్తంగా వాటి కదలికలను పరిశీలిస్తున్నారు. సమీపానికి ఎవరూ వెళ్లొద్దని ప్రజలను హెచ్చరించారు.

అభిప్రాయ సేకరణ.. చక్కదిద్దే యోచన

● ఐవీఆర్ఎస్‌తో వసతి గృహాల తీరుపై ఆరా

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం సంస్కరణలు చేపడుతోంది. ఇందులో భాగంగా హాస్టళ్లలో వార్డెన్ల పనితీరు, సౌకర్యాలు, మెనూ అమలు తదితర వాటిపై పరిశీలన చేపట్టారు. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం(ఐవీఆర్ఎస్) ద్వారా వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. వీటి ఆధారంగా సేవలు సంతృప్తికరంగా లేని చోట, అవి మెరుగయ్యేలా చూడడంతో పాటు అధికారులు మరింత బాధ్యతగా పనిచేసేలా చర్యలు తీసుకోనున్నారు.

వసతి గృహ విద్యార్థులు

జిల్లాలో ప్రీమెట్రిక్ వసతి గృహాలు ఎస్సీ 13, బీసీ 16, ఎస్టీ 59 నడుస్తున్నాయి. కళాశాల వసతి గృహాలు 28 ఉన్నాయి. ఎస్సీ, బీసీ హాస్టళ్లలో ఇప్పటికే చాలా మేర మరమ్మతులు చేపట్టారు. ఆట పరికరాలు అందించారు. ఎస్టీ వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, రక్షిత నీటి పరికరాల ఏర్పాటు చేపడుతున్నారు. వీటికితోడు వసతి గృహ సంరక్షకులు స్థానికంగా ఉండాలని ఇటీవల ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఏఏ అంశాలపై ఆరా...

వసతి గృహాల్లో విద్యార్థులకు మెను ప్రకారం భోజనం పెడుతున్నారా? భవనాల పరిస్థితి ఎలా ఉంది? స్వచ్ఛమైన తాగునీరు సమకూర్చుతున్నారా? వార్డెన్ సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా? పారిశుద్ధ్యం ఎలా ఉంది? అనే ప్రశ్నలకు ఐవీఆర్ఎస్ ద్వారా తల్లిదండ్రుల నుంచి సమాధానాలు రాబడుతున్నారు.

గత అయిదేళ్లూ గాలికి వదిలేశారు...

గత వైకాపా ప్రభుత్వ హయాంలో వీటి నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. దీంతో సేవలు పక్కదారి పట్టాయి. శిథిల భవనాలు, సదుపాయాల లోపంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ప్రవేశాలపైనా తీవ్ర ప్రభావం పడింది. వీటి ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటున్నారు. ఇవి పక్కాగా అమలవుతున్నది, లేనిది నిగ్గుతేల్చేందుకు సర్వే చేపట్టారు.

కచ్చితమైన సమాచారంతో ఫలితాలు

హాస్టళ్లలో పరిస్థితిని తెలుసుకొనేందుకు ఐవీఆర్ఎస్‌తో అభిప్రాయ సేకరణ చేపట్టాం. విద్యార్థుల తల్లిదండ్రులు కచ్చితమైన సమాచారమిస్తే వీటి అభివృద్ధి, మెరుగుకు అవకాశం ఉంది.
– అప్పన్న, బీసీ సంక్షేమ, సాధికారత అధికారి

జిల్లాలో ఇదీ పరిస్థితి.. ★ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు: 116 ★ ప్రీమెట్రిక్ హాస్టళ్లు: 88 ★ పోస్టుమెట్రిక్ వసతి గృహాలు: 28 ★ విద్యార్థులు: 23 వేల మంది

అడవుల పరిరక్షించండి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: జిల్లా అటవీ అధికారి ప్రసూన గుమ్మలక్ష్మీపురంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, మొక్క అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అడవుల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. అటవీ సంరక్షణ, మొక్కల పెంపకం, అభివృద్ధికి చేపడుతున్న చర్యలపై చర్చించారు.

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త

డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్

కలక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం

శరీరంలో సైలెంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్



రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే

ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ టి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.

9393752255, 9393122525

ఈ పథకం 10 రోజులు మాత్రమే ప్రతీ ఆదివారం శెలవు

పంటి వైద్యం.. ప్రభుత్వాసుపత్రిలోనే!

జిల్లా ఆసుపత్రిలో దంత వైద్యం బలోపేతమైంది. దశాబ్దాలుగా నడుస్తున్న ఈ విభాగంలో నిపుణులున్నా సరైన యంత్ర పరికరాలు లేక కేవలం పరీక్షల వరకే పరిమితమయ్యేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టింది. దీంతో ఆధునిక పరికరాలు సమకూరాయి. ఇక బయట వేలాది రూపాయలు వెచ్చించాల్సిన పనిలేదు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

★ బెలగాంకి చెందిన గౌరమ్మ కొన్నాళ్ల క్రితం పంటి నొప్పితో జిల్లా ఆసుపత్రికి రాగా.. రెండు పళ్లకు ఫిల్లింగ్ చేయాలని వైద్యులు ప్రైవేటు హాస్పిటల్‌కు పంపారు. అక్కడ రూ.3-4 వేలు ఖర్చవుతుందనడంతో మందులతో సరిపెట్టారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిల్లింగ్ సదుపాయం రావడంతో ఉచితంగా వైద్యం చేయించుకున్నారు.

పుచ్చిన పళ్లకు చికిత్స చేస్తున్న వైద్యుడు నాగశేఖర్

నోటి క్యాన్సర్ పరీక్షలు కూడా..

దంత విభాగంలో ఓపీ సేవలు అందిస్తున్నారు. పుచ్చిపోయిన పళ్లు తీయడం, పాడైన పళ్లు బాగు చేయడం, చిగుళ్ల వాపు తగ్గించడం, స్కేవింగ్ చేసి పళ్లకు ఉన్న గార తొలగింపు, రూట్ కెనాల్ చికిత్స ద్వారా పుచ్చిన పళ్లను బాగు చేయటం, పాడైన పళ్లకు సిమెంటు పెట్టి బాగు చేయడం, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ సేవలు బయట పొందాలంటే రూ.వేలల్లో వెచ్చించాల్సిన పరిస్థితి.

సమకూరిన పరికరాలు

గతంలో హ్యాండ్ స్కేవింగ్ పరికరం మాత్రమే ఉండేది. ఇప్పుడు వెల్ స్కోప్ పరికరం సమకూరడంతో నోటి క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే అవకాశం కలిగింది. పోర్టబుల్ ఎక్స్‌రే సాయంతో దంతాల్లో ఉన్న ఇన్ఫెక్షన్ గుర్తిస్తున్నారు. ఎపెక్స్ లొకేటర్, ఎండో మోటార్ రూట్ కెనాల్ చేసే పరికరాలు అందుబాటులో ఉన్నాయి. స్కేలర్ పరికరంతో పళ్ల గార తొలగిస్తున్నారు. గ్లాస్ బెడ్ స్టెరిలైజర్‌తోపాటు ఇతర స్టెరిలైజ్ పరికరాలు, ఎక్స్‌రేకు సహాయపడే ఆర్‌జీవీ యంత్రం అందుబాటులో ఉన్నాయి.

రోగులు పెరిగారు

దంత వైద్య విభాగంలో రోజుకు ఓపీలో 50 మందికిపైగా సేవలు పొందుతున్నారు. ఖైనీ, గుట్కా, సిగరెట్ వంటి అలవాట్లు మాన్పించేందుకు చూయింగ్ ఉచితంగా అందిస్తున్నాం. మానసిక వైద్య నిపుణులతో అవగాహన కల్పిస్తున్నాం. – శ్యామల, నాగశేఖర్, వైద్యులు

శ్రద్ధాంజలి

ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన వ్యక్తి, మృదుస్వభావి, స్నేహశీలి, వివాద రహితుడు, కుటుంబ నైతిక విలువలు నేర్పిన వ్యక్తి.. మీరు లేరని తిరిగి రారని మిక్కిలి చింతిస్తూ.. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

శోకతప్త హృదయాలతో..

భార్య : కాతా భాగ్యవతి మరియు కుటుంబసభ్యులు

కీ॥శే॥ కాతా రామారావు గారు
రిటైర్డ్ టీచర్
నర్సిపురం (గ్రామం), పార్వతీపురం (మండలం)
జననం : 01-07-1949 మరణం : 19-12-2025

పెద్దకర్మ : తే 04-01-2026 ది ఆదివారం నాడు నర్సిపురం గ్రామంలో మా స్వగృహము నందు జరుగును. ఇదే మా పిలుపుగా భావించి ఆత్మీయులందరూ రావలసినదిగా కోరుచున్నాము.

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి



ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

9000866020, 8008597609

(c) eenadu

యువతరం.. మేధోమథనం

ఉపయోగకరంగా ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాజెక్టులు

– న్యూస్‌టుడే, రాజాం

యువతరం ఆలోచనలు విభిన్నం.. ఆచరణలో పెడితేనే సత్ఫలితం.. కొందరు ఆ దిశగా ముందుకెళ్తున్నారు. ప్రాజెక్టులు తీర్చిదిద్ది ప్రదర్శనకు ఉంచారు. రాజాం జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 'స్టెప్ కోన్- 2026' పేరుతో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ సాంకేతిక సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. భావి ఇంజినీర్ల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. మరింత సానబెట్టి అద్భుత ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దుతామని రూపకర్తలు పేర్కొన్నారు.

సూచికలు: ★ ప్రాజెక్టు, ➾ కళాశాల, ✔ విద్యార్థులు, ❑ ప్రయోజనం

★ మొబైల్ రోబోటిక్ సిస్టమ్

➾ లెండి ఇంజినీరింగ్ కళాశాల ✔ ఎస్.ధనుంజయ్, ఎం.సన్యాసిరావు, ఎన్.రామలక్ష్మి ❑ ఆసుపత్రులు, పరిశ్రమలు లాంటి విభిన్న రంగాల్లో సేవలు అందించేలా తీర్చిదిద్దారు. చరవాణితో ఆపరేట్ చేయొచ్చు. అధిక ఉష్ణోగ్రతలు ఉన్న చోట.. మనుషులు వెళ్లలేని చోట దీనితో పనులు చక్కబెట్టొచ్చు.

ఎల్‌పీజీ గ్యాస్ లీకేజీ డిటెక్షన్ అండ్ అలర్ట్ సిస్టమ్

➾ ఎన్ఎస్ఆర్ఐటీ, పెందుర్తి ✔ ఆర్.చరణ్, వి.శామ్యూల్ అభిషేక్, బి.జయకిరణ్, ఎస్.భాగ్యలక్ష్మి ❑ గ్యాస్ లీకైతే వెంటనే అప్రమత్తం చేస్తుంది. చరవాణి, మెయిల్ఐడీకి సమాచారం పంపుతుంది. సిలిండర్ వద్ద రెగ్యులేటర్‌ను ఆఫ్ చేస్తుంది. వంటగదిలోని ఫెడస్టల్ పంకా తిరిగేలా చూసి గదిలో పేరుకు పోయిన గ్యాస్‌ను బయటకు పంపుతుంది. ఎంత లీకైందో వివరిస్తుంది. ఇంట్లో బజర్ ఆనె అప్రమత్తం చేస్తుంది.

★ ఆర్‌జీబీ స్క్రోలింగ్ టెక్స్ట్ డిసిప్లే యూజింగ్ ఎట్ మెగా 328-యు, ఈఎస్‌పీ 8266

➾ సాంకేతిక విద్యాపరిషత్, విశాఖ ✔ జి.బిన్నేష్, వి.మురళీధర్, వి.నవీన్ ❑ వివిధ ప్రచారాలు, వ్యాపారాల కోసం వినియోగించే ఎల్ఈడీ తెరలను పదే పదే మార్చే పనిలేకుండా దీన్ని తీర్చిదిద్దారు. నచ్చిన చిత్రాలు, సమాచారాన్ని ఇందులో పొందుపర్చొచ్చు. ఎన్ని సార్లు కావాలన్నా చరవాణితోనే మార్చుకోవచ్చు. దీనికో యాప్‌ను రూపొందించారు.

★ సోలార్ ఫార్మింగ్ యూనిట్

➾ జీఎంఆర్ఐటీ ✔ జయరాం, నందిని, సాయిశివాని ❑ ఒకేసారి నాలుగైదు సాళ్లలో దుక్కి చేసి, విత్తనాలు విత్తుకునేలా దీన్ని రూపొందించారు. పురుగు మందునూ పిచికారీ చేయొచ్చు. ఈ యంత్రానికి విద్యుత్తు అవసరం లేదు. సోలార్‌తో పనిచేస్తుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగుకు దోహదపడుతుంది

★ ప్రాజెక్టు: మల్టీమోడల్ రైల్వే ట్రాక్ ఇన్‌స్పెక్షన్ యూజింగ్ సెన్సార్ ఎనేబుల్డ్ గ్రౌండ్ రోబోట్, కంప్యూటర్ విజన్ డ్రోన్

➾ జీఎంఆర్ ✔ కె.సంతోషి దివ్య, ఎ.భార్గవి, బి.మాధవి, కె.జాన్ జకేరియా ❑ ట్రాక్‌లు విరిగిపోవడం, చెదిరిపోవడం వంటివి సెన్సార్‌తో ముందే పసిగడుతుంది. వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరవేస్తుంది. డ్రోన్ ఘటనా స్థలానికి వెళ్లి చిత్రాలు తీస్తుంది. పరిస్థితులను విశ్లేషించి ప్రమాద తీవ్రతను నివారించేందుకు వీలుంటుంది

★ డెన్సిటీ బేస్డ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్

➾ ఎన్ఎస్ఆర్ఐటీ, పెందుర్తి ✔ ఐ.దుర్గావెంకట్, పి.నాగరాజు, ఎస్.తనూజ, బి.వెంకటకృతి ❑ కూడళ్లు, రద్దీ రహదారులపై సెన్సార్లు ఏర్పాటు చేసి మానవరహితంగా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయొచ్చు. సిగ్నల్ లైట్లు, వీధి దీపాలకు విద్యుత్తు అవసరం ఉండదు. అంబులెన్సులు, అగ్నిమాపక శకటాలు వంటి అత్యవసర వాహనాలను గుర్తించి ముందుగా పంపేందుకు దోహదపడుతుంది.

నిజరూపంలో కనకమహాలక్ష్మి

పుష్యమాస పౌర్ణమి సందర్భంగా శుక్రవారం విజయనగరంలోని సిటీబస్టాండ్ అభయాంజనేయస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న కనక మహాలక్ష్మి అమ్మవారు నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకాలు, అర్చనలు, కుంకుమ పూజ చేపట్టారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

పడాల కల్యాణ్‌కు ఘన స్వాగతం

మాట్లాడుతున్న కల్యాణ్

బిగ్‌బాస్- 9 విజేత విజేత పడాల కల్యాణ్ తొలిసారిగా విజయనగరం జిల్లా కేంద్రానికి వచ్చారు. అభిమానులు, స్నేహితులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక ఫుట్‌బాల్ మైదానంలో విజయోత్సవ సంబరంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

సంక్రాంతికి.. సొంతింటికి

గుమడాం వద్ద జరుగుతున్న నీటి పథకం పనులు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణ పేదలను ఏళ్లుగా ఊరిస్తున్న టిడ్కో ఇళ్లు సంక్రాంతికి సొంతం కానున్నాయి. దీనికోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అసంపూర్తిగా నిలిచిపోయిన టిడ్కో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసింది. గత ప్రభుత్వం తాగు నీరు, మౌలిక సదుపాయాలు కల్పించకుండానే లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించింది. దీంతో రెండేళ్లుగా ఇళ్లకు తాళాలు వేసేశారు. చేసిన పనులకు రూ.2.56 కోట్లు బిల్లులు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బకాయిలు చెల్లించి పునఃప్రారంభించింది. సాలూరు పట్టణంలోని వేగావతి నది నుంచి సమ్మర్‌స్టోరేజీ ట్యాంకుకు నీరందించేందుకు రూ.4 కోట్లతో జరుగుతున్న నీటి పథకం పనులు జోరందుకున్నాయి. నాలుగు కిలో మీటర్ల పొడవున పైప్‌లైన్ వేశారు. మరో 20 మీటర్లతో పాటు నదిలో సంపు వద్ద ప్రధాన పైపులు అమర్చాల్సి ఉంది. పంప్ హౌస్ నిర్మాణం పూర్తయింది. విద్యుత్తు మోటార్లు సైతం వచ్చేశాయి. నియంత్రిక ఏర్పాటు చేయాల్సి ఉంది. నీటి సరఫరా ట్రైల్ రన్ వేసి సంక్రాంతికల్లా అందించేలా కసరత్తు చేస్తున్నారు.

అసంపూర్తి పనులకు మోక్షం..

టిడ్కో సముదాయం వద్ద రోడ్లు, కాలువ, మురుగునీటి వ్యవస్థ, విద్యుత్తు సరఫరా పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వీటిని పూర్తి చేసేందుకు మరో రూ.4.50 కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదనలు చేశారు. 365 చదరపు అడుగుల ఇళ్లు నిర్మించాల్సి ఉంది. లబ్ధిదారుల పేరిట గత ప్రభుత్వం తీసుకున్న రుణాలపై వడ్డీలు పెరిగి అవస్థలు పడుతున్నారు. దీన్ని తగ్గించేందుకు కూటమి సర్కారు నిధులు మంజూరు చేసింది. ఇవి కూడా త్వరలో ప్రారంభించనున్నారు. పూర్తయిన గృహాలకు తాగునీరు అందిస్తే 80 శాతం సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు చెబుతున్నారు. అందువల్ల నీటి పథకం పూర్తిపై దృష్టిసారించామన్నారు. ఏడు కల్వర్టులు, సంపు వద్ద పైపులు, విద్యుత్తు మోటార్లు అమర్చి నీరందిస్తామని టిడ్కో ఏఈ స్వాతి తెలిపారు.

మిగులు ఉపాధ్యాయులు 610 మంది

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

జిల్లాలో అవసరానికి మించి ఉపాధ్యాయులున్నారు. వీరి సంఖ్య వందల్లోనే ఉంది. తొలుత ఎక్కడ వినియోగించాలో తెలియక క్లస్టర్లలో(సముదాయ విద్యాలయాలు) నియమించారు. ఇటీవల డీఎస్సీ ద్వారా నియమించిన వారికి, ఎంటీఎస్ ఉపాధ్యాయులను పలు క్లస్టర్లకు పంపించారు. ఈక్రమంలో 610 మంది మిగులు ఉన్నట్లు తేల్చారు. ఇందులో ఎంటీఎస్, ఎస్జీటీలే ఎక్కువ. వెంటనే రప్పించి, అవసరమైన చోట సర్దుబాటు చేశారు.

అవసరమైన పాఠశాలల్లో సర్దుబాటు

ప్రత్యేక తరగతుల్లో పదో తరగతి విద్యార్థులు

ఇదీ పరిస్థితి..

జిల్లాలో 131 క్లస్టర్లు ఉన్నాయి. ఒక క్లస్టర్‌లో కనిష్ఠంగా 7 నుంచి గరిష్ఠంగా 15 పాఠశాలలు ఉంటాయి. వాస్తవానికి వాటిల్లో ఉపాధ్యాయుల అవసరం లేదు. సెలవులు పెడితే అక్కడకు వెళ్లి కొందరు పాఠాలు చెప్పాలి. దీని వల్ల ఏ రోజు ఎక్కువమంది ఉన్నారో తెలియని పరిస్థితి. ఇటీవల బదిలీల సమయంలో క్లియర్ వేకెన్సీలు లేకపోవడంతో కొందరికి క్లస్టర్లలో అవకాశం కల్పించారు.

పదో తరగతికి 55 మంది..

పదవీ విరమణ, మృతిచెందిన వారి ఖాళీల్లోనూ, విద్యార్థులు ఎక్కువ ఉన్న చోట మిగిలిపోయిన వారిని సర్దుబాటు చేశారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని కొరత లేకుండా చర్యలు చేపట్టారు. ఇలా 55 మందిని కేటాయించినట్లు డీఈవో యు.మాణిక్యం నాయుడు తెలిపారు.

జిల్లాలో ఇలా..

సబ్జెక్టు	గురువులు
ఎంటీఎస్	311
ఎస్జీటీలు	238
పీఎస్‌హెచ్ఎం	02
హిందీ	05
తెలుగు	27
ఆంగ్లం	05
గణితం	04
పీడీ	08
భౌతికశాస్త్రం	09
సాంఘిక శాస్త్రం	01

వ్యర్థాలకు కొత్త అర్థం

ఇంటి అలంకరణ సామగ్రి

వాడి పారేసిన వస్తువులతో అలంకరణ సామగ్రి తయారు చేస్తున్నారు. పేట సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల విద్యార్థినులు. పూల కుండీలు, ఇళ్లు ఉపయోగించే కప్పలు, పూల సజ్జలు, పక్షుల గూళ్లు తదితర రకాలను తీర్చిదిద్దుతున్నారు. శుక్రవారం సుమారు 40 ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. ప్రిన్సిపల్ యూనిస్‌పాత్రో, ఉపాధ్యాయులు సిబ్బంది వాటిని పరిశీలించారు. ఆనందంగా బహుమతి అందించారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

నేలపాలైన నల్లబంగారం

పట్టాలు మధ్యలో పడిన బొగ్గు

కొత్తవలస, న్యూస్‌టుడే: కంటకాపల్లి రైల్వే స్టేషన్‌కు సమీపంలో 841/22ఎ నుంచి 16ఎ కిలోమీటరు మధ్య మూడో లైన్ రైలు మార్గంలో దువ్వాడ నుంచి రాయగడ వైపు వెళ్తున్న గూడ్సు రైలు నుంచి శుక్రవారం తెల్లవారుజామున బొగ్గు జారిపడింది. రైలు వ్యాగన్ డోర్ ఊడిపోవడం వల్ల ఇలా జరిగినట్లు సమాచారం. రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఏర్పడలేదు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న డీఎం, ఉద్యోగులు

84 నగరాల్లో డోర్ డెలివరీ సదుపాయం

ఎస్.కోట, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని 84 నగరాల్లో డోర్ డెలివరీ సదుపాయం అందుబాటులో ఉందని డిపో ప్రబంధకుడు సుదర్శనరావు తెలిపారు. డోర్ డెలివరీ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. తక్కువ ఛార్జీలతో ఆర్టీసీ కొరియర్, పార్శిల్ సేవలు అందిస్తుందని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

శంబలనగరిలో మాధవ్

శృంగవరపుకోట మండలంలోని రాజీపేటలో శంబలనగరి ఆశ్రమాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ శుక్రవారం సందర్శించారు. అమ్మవారిని దర్శించుకున్నారు. ఆశ్రమ ప్రతినిధులు మాతాజీ లక్ష్మి, జీఎస్.రావు, మురళీధర్ ఆయనకు స్వాగతం పలికి ఆయన విశిష్టతను వివరించారు. మాధవ్ వెంట స్థానిక భాజపా నాయకులు ప్రసాద్, రూపేష్, అయిదు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

గురజాడ గృహానికి రూ.12.05 లక్షల మంజూరు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విజయనగరంలోని మహాకవి గురజాడ వెంకట అప్పారావు గృహం సాంస్కృతిక వారసత్వ సంపదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఏళ్ల నాటి ఆ ఇంటికి రక్షణ లేకపోవడంతో ఆకతాయిలు లోపలికి ప్రవేశిస్తున్న విషయాన్ని ఇటీవల గురజాడ వారసులు వెంకట ప్రసాద్, ఇందిర దంపతుల ద్వారా తెలుసుకున్న ఆయన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, కమిషనర్ నల్లనయ్యతో చర్చించారు. ఈమేరకు రూ.12.05 లక్షలు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ పూర్తయిందని, మరుగుదొడ్ల నిర్మాణం, పైకప్పు మరమ్మతులు, తలుపులు, కిటికీలకు పెయింటింగ్, ప్రహరీ పనులు జరగాల్సి ఉందన్నారు.

ఐఎన్ఐసెట్‌లో శ్రీవర్ధన్‌కు మొదటి ర్యాంకు

శ్రీవర్ధన్

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఐఎన్ఐసెట్(ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) డీఎం(డాక్టర్ ఆఫ్ మెడిసిన్) ప్రవేశ పరీక్షలో జిల్లాకు చెందిన డా.వంకా శ్రీవర్ధన్ అఖిల భారత స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. దిల్లీ ఎయిమ్స్‌లోని 'న్యూరో ఇమేజింగ్ అండ్ ఇంటర్‌వెన్షనల్ న్యూరో రేడియాలజీ' కోర్సులో ప్రవేశం పొందనున్నారు. నవంబరులో జాతీయ స్థాయిలో ఈ పరీక్ష జరగ్గా.. గత నెలలో ఫలితాలు వెలువడ్డాయి. వర్ధన్ ఎయిమ్స్‌లోనే ఎండీ రేడియాలజీ పూర్తి చేసి వైద్యుడిగా పనిచేస్తున్నారు. తల్లిదండ్రులు డా.ఉదయ్‌కుమార్, డా.పద్మావతి ఇద్దరూ వైద్యవృత్తిలో ఉన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	270	280

పార్వతీపురంలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 39వ శాఖ ప్రారంభం

రిబ్బను కత్తిరిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం, న్యూస్‌టుడే: సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 39వ శాఖ పార్వతీపురంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో శుక్రవారం ప్రారంభమైంది. ఎమ్మెల్యే విజయచంద్ర రిబ్బన్ కత్తిరించారు. సినీనటి అనసూయ జ్యోతి వెలిగించింది. పార్వతీపురానికి సంక్రాంతి ముందుగానే వచ్చిందని, అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. పార్వతీపురంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. తెదేపా అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షురాలు తేజోవతి, కౌన్సిలర్లు హాజరయ్యారు. వారిని ఎమ్మెల్యే సత్కరించారు. సంస్థ ఛైర్మన్ పొట్టి వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధా రాజమౌళి, హోల్‌టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు, ఆర్ఎస్‌బీ రిటైల్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చదరంగంలో ప్రతిభ.. విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: చదరంగంలో విజయనగరానికి చెందిన ఆర్.వి.మాధురి మోక్షిత సత్తా చాటింది. జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఈ బాలిక గతనెల 25న విశాఖపట్నంలో అంతర్జాతీయ చెస్ సమాఖ్య నిర్వహించిన టోర్నీలో ప్రతిభ చూపి, 1487 రేటింగ్ సాధించింది. ప్రధానాచారిణి ప్రభావతి తదితరులు శుక్రవారం అభినందించారు.

తలపడుతున్న హైదరాబాద్, విదర్భ క్రీడాకారిణులు

విజయనగరంలో ఉత్సాహంగా అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు

బౌలింగ్ వేస్తున్న క్రీడాకారిణి

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: బీసీసీఐ ఆధ్వర్యంలో విజయనగరంలోని విజ్జీ మైదానం, చింతలవలస సమీపంలో ఉన్న పీవీజీ.రాజు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అంతర్రాష్ట్ర ఎలైట్- బి క్రికెట్ పోటీలు శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. విజ్జీలో జరిగిన తొలి పోరులో మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 32.4 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కెప్టెన్ సాన్వీ(15), షేక్ ఆయేషా(19), అనన్య(20) రాణించారు. విదర్భ బౌలర్ ఆర్య నందన్వార్ 6.4 ఓవర్లలో 21 పరుగులిచ్చి 4 వికెట్లు తీసింది. 112 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విదర్భ 23.3 ఓవర్లలో 91కే కుప్పకూలింది. ఆర్య అభయ్ పంగ్డే ఒంటరి పోరాటం(39 బంతుల్లో 44 పరుగులు) చేసినప్పటికీ ఓటమి తప్పలేదు. ❋ మరోవైపు పీవీజీ.రాజు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గోవా, బరోడా జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన గోవా 35 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 64 పరుగులు చేసింది. 10.1 ఓవర్లలోనే బరోడా లక్ష్యాన్ని(67) ఛేదించింది.

కోరి తెస్తే.. మేనత్త ఇంటికే కన్నమేశారు

❖ సొత్తు తాకట్టుపెట్టి విలాసాలు ❖ భార్యాభర్తలే నిందితులు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ ఉపేంద్ర

రాజాం, న్యూస్‌టుడే: జల్సాలకు అలవాటు పడిన దంపతులు సొంత మేనత్త ఇంటికే కన్నం వేశారు. ఏమీ తెలియనట్లు అక్కడి నుంచి ఉడాయించారు. తాకట్టు పెట్టిన సొత్తుతో గోవా, హైదరాబాద్, భువనేశ్వర్‌లో జల్సాలు చేశారు. విమానం ఎక్కి ఎంజాయ్ చేశారు. పాత చరవాణులు, సిమ్‌లు మార్చేశారు. మిగిలిన సొత్తును ఆమదాలవలస, చీరాలలోని ఓ ప్రైవేటు ఆర్థిక సంస్థలో తాకట్టు పెట్టారు. హైదరాబాద్‌లో కొత్తచరవాణి కొన్నట్లు గుర్తించి ఐఎంఈఐ సంఖ్య ఆధారంగా పోలీసులు నిందితుల్ని గుర్తించారు. శుక్రవారం రేగిడి మండలం బాలకవివలస కూడలి వద్ద పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను రాజాం గ్రామీణ సీఐ హెచ్.ఉపేంద్ర తన కార్యాలయంలో వెల్లడించారు. బాలకవివలస గ్రామానికి చెందిన కిల్లారి కమల మేనకోడలు గాయత్రి బాపట్ల జిల్లా చీరాల మండలం వైకుంఠపురం గ్రామానికి చెందిన బాలాజీ అనే వ్యక్తిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. ఇంట్లో చెప్పకుండా చేసుకోవడంతో కన్నవారు వదిలేశారు. దీంతో మేనత్త కమల తన తమ్ముడు వేణుకు నచ్చజెప్పి గాయత్రి, ఆమె భర్తను తీసుకొచ్చి తమ్ముడి ఇంట్లో ఉంచారు. వీరికి నాలుగు నెలల వయసున్న కుమార్తె ఉంది. గతనెలలో కమల, ఆమె భర్త పొలం పనులకు వెళ్లి వచ్చేసరికి బీరువాలో సొత్తు గల్లంతైంది. కుమార్తెపై అనుమానంతో తండ్రి వేణు ప్రశ్నించారు. తమనే అనుమానిస్తారా అని నటించి, నెలల వయసున్న చిన్నారిని వదిలేసి దంపతులిద్దరూ ఉడాయించారు. నిందితుల్ని పట్టుకుని విచారించడంతో నిజాలు ఒప్పుకున్నారు. వీరి వద్ద రూ.లక్ష నగదు, అరతులం చెవిదిద్దులు, రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. తాకట్టు పెట్టినవాటిని రికవరీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఐ పేర్కొన్నారు. రేగిడి ఎస్సై బాలకృష్ణ, పీసీలు ఎస్.రామకృష్ణ, ఆర్.శివారావు, కె.మోహనరావులను సీఐ అభినందించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నారాయణరావు (పాతచిత్రం)

బలిజిపేట, కొమరాడ, న్యూస్‌టుడే: శుభకార్యానికి వెళ్తుండగా ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై జగదీష్‌నాయుడు వివరాల మేరకు. . బలిజిపేట గ్రామానికి చెందిన తెర్లాపు నారాయణరావు(33) గతనెల 26న కొమరాడ మండలం ఆర్తాం గ్రామంలోని బంధువుల ఇంటిలో జరిగే శుభకార్యానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అతను ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు ఆయనను విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. కుటుంబ పెద్ద మృత్యువాత పడడంతో బోరుమంటున్నారు. ఇక తమకు దిక్కెవరని కన్నీటిపర్యంతమవుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పోక్సో కేసు నిందితుడికి 20 ఏళ్ల జైలు, జరిమానా

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పోక్సో కేసు నిందితుడికి జైలు శిక్ష, జరిమానా పడింది. ఎస్పీ ఏఆర్.దామోదర్ వివరాల ప్రకారం బాడంగి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(14) అదృశ్యమైనట్లు గతేడాది డిసెంబరులో అప్పటి ఎస్సై తారకేశ్వరరావు కేసు నమోదు చేశారు. ఈక్రమంలో అదే ప్రాంతానికి చెందిన వి.వెంకటరమణ(23) ప్రేమిస్తున్నానని చెప్పి వెంట తీసుకెళ్లాడు. ఈక్రమంలో లైంగికంగా దాడి చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదైంది. బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యారెడ్డి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఇటీవల న్యాయస్థానంలో అభియోగపత్రాలు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానాతో పాటు, రూ.5 లక్షల పరిహారం మంజూరు చేస్తూ పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి శుక్రవారం తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ వివరించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్రీమియం ఒగోబాముష సాకి (బెన్నిన్) ముడి జీడిపప్పు (RCN) అత్యుత్తమ నాణ్యత, సరసమైన ధర, నేరుగా సరఫరా. బిజినెస్ వీసా, వసతి సౌకర్యాలు మేము ఏర్పాటు చేస్తాం. సంప్ర॥ 7893732377.

EDUCATION

SPOKEN ENGLISH

Grammar +Spoken English training project at Schools, Colleges, Hotels & Corporate Offices Convo English Institute, VZM C:7286066661.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

Managers: M/F వయస్సు: 30+ పేరొందిన కార్పొరేట్ కంపెనీ కొరకు. రెగ్యులర్/ వర్క్‌ఫ్రమ్ హోం. ప్రిఫరెన్స్ రిటైర్డ్/ వి.ఆర్.ఎస్. ప్యాకేజ్ 60,000/- నెలకు. ఇంటర్వ్యూలో నార్మ్స్ ప్రకారం డిసైడ్ చేయబడును. ఇంటర్వ్యూ 3 జనవరి. కాంటాక్ట్ లత: 8919731148, 9989245662.

Diploma Civil Engineer / site Supervisors needed for our Bangalore site free Lodging & Boarding provided experience in bridge road works preferred ✆ 9390369866 / 8688678555.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

బుడా పట్టణాభివృద్ధి సంస్థ (బుడా)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ఆసక్తి వ్యక్తీకరణ నోటీసు

EOI నోటీసు నం/ BUDA/PLG/EOI/01/2025-26, తేది 02/01/2026 పబ్లిక్ - ప్రైవేట్ పార్టనర్‌షిప్ (PPP) మోడల్/ఉమ్మడి అభివృద్ధి/ఏదైనా ఇతర ఆదాయ ఉత్పత్తి నమూనా కింద బుడా అధికార పరిధిలోని వ్యూహాత్మక ప్రదేశాలలో ప్రైమ్ ల్యాండ్‌ల అభివృద్ధికి ఆసక్తి గల పార్టీల నుండి ప్రతిపాదనలను ఆహ్వానిస్తుంది. మరిన్ని వివరాల కోసం http://tender.apeprocurement.gov.in ని సందర్శించండి.

మొబైల్ నెంబర్: 9440398295 సం/– శ్రీ సేథు మాధవన్ ఎస్., I.A.S., ఉపాధ్యక్షులు, బొబ్బిలి పట్టణాభివృద్ధి సంస్థ (బుడా), బొబ్బిలి

నార సంచులే వాడుదాం



సంచులను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తదితరులు

వేపాడ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు నార సంచులు వాడుదామని కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు వేపాడ మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన హరిత సమగ్ర గ్రామీణాభివృద్ధి సొసైటీ వారు సిద్ధం చేసిన నార సంచులను శ్రీకాకుళంలోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్, సొసైటీ వ్యవస్థాపకుడు ఆర్.హరిబాబు, కార్యదర్శి పి.తవిటినాయుడు, కోశాధికారి కె.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

(c) eenadu

ఆగండాగండి నేనొస్తున్నా..!

చెరకు లోడుతో వెళ్తున్న వాహనాలతో నగర వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఏటా ఈ సీజన్‌లో వివిధ ప్రాంతాల నుంచి విజయనగరం జిల్లా సంకిలి చక్కెర కర్మాగారానికి పాలకొండ మీదుగా తరలిస్తుంటారు. పట్టణ ప్రధాన రహదారి ఇరుకు కావడంతో, పరిమితికి మించి లోడుతో వాహనాలు వెళ్తుండడంతో ట్రాఫిక్ సమస్య వస్తోంది. ముఖ్యంగా ఏలాం నుంచి కార్గిల్ కూడలి అవస్థలు తప్పడం లేదు. నిబంధనలు మీరితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై కె.ప్రయోగమూర్తి తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

బలిజిపేట మండలం పరిధిలోని ప్రధాన రహదారుల్లో మలుపులు ప్రమాదకరంగా మారాయి. సూచిక బోర్డులు, వేగ నియంత్రికలు లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలం నుంచి గళావల్లి వైపు వెళ్లే మార్గంలో కొండ వద్ద ఈ పరిస్థితి కనిపిస్తోంది. దీనిపై రోడ్లు, భవనాల శాఖ జేఈ రామ్మోహనరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా, పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, బలిజిపేట

పునాది దాటని నిర్మాణం

పాచిపెంట మండలంలోని పి.కోనవలస పంచాయతీ చెరుకుపల్లి గ్రామంలో నిర్మించతలపెట్టిన అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో రూ.12 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ భవన నిర్మాణం సకాలంలో బిల్లులు రాక మూడేళ్లుగా పునాదులకే పరిమితమైంది. చిన్నారులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఈ విషయం జేఈ సత్యనారాయణ వద్ద ప్రస్తావించగా నిధులు విడుదల కాకపోవడంతో పనులు ఆగిపోయాయని, సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

ఖాళీ స్థలం.. రోగాల నివాసం

పాలకొండ నగర పంచాయతీ పరిధిలోని ఖాళీస్థలాలు అధ్వానంగా మారాయి. భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడతాయని చాలా మంది ఇళ్ల స్థలాలను కొనుగోలు చేశారు. కొందరు వాటిలో నిర్మాణాలు చేపట్టకుండా వదిలేశారు. ఇళ్ల వాడుక, వర్షం నీరు నిలిచి అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. దీంతో రోగాలు వ్యాపిస్తాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

పేరుకే తలుపులు.. నిండా రంధ్రాలు

అడ్డాపుశీల పంచాయతీ గదబవలస అంగన్‌వాడీ కేంద్రం దుస్థితి ఇది. ద్వారం కన్నులు పూర్తిగా పాడయ్యాయి. తలుపులు చెదలు పట్టి రంధ్రాలు పడ్డాయి. ఎప్పుడు ఊడిపడతాయో తెలియని పరిస్థితి. ఇక్కడికి 22 మంది వరకు చిన్నారులు, ముగ్గురు గర్భిణులు, నలుగురు బాలింతలు వస్తుంటారు. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై సీడీపీవో రేఖా రాణి వద్ద ప్రస్తావించగా పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	: 8008566244
పాలకొండ	: 8008574299
సాలూరు	: 8008766820
కురుపాం	: 9849044696

?: నారన్నాయుడువలస నుంచి శ్రీరంగరాజపురం వరకు గ్రావెల్ వేసి వదిలేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. తారు వేసి పూర్తి చేయాలి. **- గ్రామస్థులు** ❖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. **- అంబేడ్కర్, జేఈ** – న్యూస్‌టుడే, బలిజిపేట.

?: గంగాపురం పంచాయతీ కోరి గ్రామంలో కాలువలు పూడుకుపోయాయి. **- రామయ్య, కోరి.** ❖ క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- పాపారావు, ఉప ఎంపీడీవో.** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం.

?: ఎన్‌కే రాజపురం అమ్మవారి ఆలయం వద్ద కాలువలు పూడికతో నిండిపోయాయి. **- జి.సూర్యనారాయణ, ఉపాధ్యాయుడు** ❖ పూడికలు తొలగిస్తాం. **- రత్నరాజ్, కమిషనర్** – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

?: కురుపాం మండలంలోని గోలివాడ నుంచి బోరిబందిగూడ, బల్లేరి, కీడికేసు తదితర గ్రామాలకు వెళ్లే మార్గంలో ఉన్న గెడ్డపై వంతెన లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. **- రామకృష్ణ, స్థానికుడు** ❖ ఉన్నతాధికారులకు తెలియజేశాం, నిధులు మంజూరైతే పనులు చేపడతాం. **- జె.ఉమామహేశ్వరి, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

పండగకీ... పచ్చడి మెతుకులేనా?

మూడు నెలలుగా అందని వేతనాలు

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే

సంక్రాంతి సమీపిస్తోంది. ప్రతీ ఇంట సందడి నెలకొంటోంది. కానీ పాలకొండ నగరపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య సేవల విభాగంలో పని చేస్తున్న ఉద్యోగుల కుటుంబాల్లో మాత్రం వెలుగులు కానరావడంలేదు. వీరికి గత కొద్ది నెలలుగా వేతనాలు అందని పరిస్థితి. పారిశుద్ధ్య సేవల విభాగంలో 88 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరిలో పౌరశుద్ధ విభాగంలో 59 మంది, ప్రజారోగ్య విభాగంలో 29 మంది ఉన్నారు. వీరికి నెలకు వేతనాల రూపంలో రూ.22 లక్షలు మేర అవసరం ఉంది. నిధుల లేమి కారణంగా గత మూడు నెలలుగా ఇవ్వడం లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నారు. రూ.66 లక్షలు బకాయిలు ఉన్నాయి.

విధుల్లో పొరుగు సేవల సిబ్బంది

స్టాంప్‌డ్యూటీ విడుదల కాక..

గత 30 నెలలుగా స్టాంప్‌డ్యూటీ నిధులు విడుదల కావడంలేదు. ఏటా ఆస్తిపన్ను, స్టాంప్ డ్యూటీ కింద రూ.2.50 కోట్లు ఆదాయం సమకూరుతోంది. ఈసారి పట్టణంలో ఖాళీ స్థలాలపై పన్నులు పూర్తిస్థాయిలో వసూలు కాలేదు. వాణిజ్య ప్రకటనల ఆదాయమూ అంతంతే. నగర పంచాయతీ పరిధిలో ఉన్న 142 దుకాణాల ద్వారా ఆశించిన ఆదాయం సమకూరడంలేదు. ట్రేడ్ లైసెన్స్‌ల ద్వారా కూడా రావడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల ద్వారా రూ.70 లక్షలు ఆస్తిపన్ను రావాల్సి ఉన్నా రాలేదు.

ఆర్థిక భారం..

రోజురోజుకూ నిత్యావసరాల ధరలు అమాంతం పెరుగుతున్నాయి. ఈ సమయంలో జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. సంక్రాంతి నేపథ్యంలో ఇంటిల్లిపాదికి కొత్త దుస్తుల కొనుగోలు, ఇతర ఖర్చులు ఉంటాయి. జీతాల్లేక ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నారు.

నగరానికి చేకూరే నిధుల వివరాలివీ..

★ సాధారణ నిధులు	: రూ.8.55 లక్షలు
★ సాధారణ (వేతనాలు)	: రూ.10.28 లక్షలు
★ 15వ ఆర్థికసంఘం	: రూ.4.31 కోట్లు
★ ఎస్సీ, ఎస్టీ గ్రాంటు	: రూ.2.50 కోట్లు
★ జీజీఎంపీ	: రూ.39,611
★ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్	: రూ.6,226
★ యూపీహెచ్‌సీ గ్రాంటు	: రూ.46వేలు

త్వరలో చెల్లిస్తాం..

నగర పంచాయతీ పరిధిలోని పొరుగుసేవల విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాల బకాయిలు ఉన్నాయి. వీరికి త్వరలో పూర్తిస్థాయిలో జీతాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్తులో సిబ్బందికి ఇబ్బందులు లేకుండా చూస్తాం. – రత్నరాజ్, కమిషనర్, పాలకొండ నగర పంచాయతీ

పనుల వివరాలు దస్త్రాల్లో పొందుపర్చాలి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఉపాధి పనుల వివరాలు దస్త్రాల్లో పొందుపరచాలని కేంద్ర నోడల్ అధికారి, జలశక్తి 2.0 ప్రతినిధి వి.సుగుణాకర్ ఆదేశించారు. శుక్రవారం సహ ప్రతినిధి సంతోష్‌కుమార్‌తో కలిసి మండలంలో పనులను పరిశీలించారు. ములగ, వెంగళవలస, గోచెక్క, డోకిశీల, అడారు, జమదాల, బందలుప్పి పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పనులను పరిశీలించారు. పారంపాండ నిర్మాణాలలో నిబంధనలు పాటించకపోవడంతో అధికారులు, సిబ్బందిని నిలదీశారు. ఏపీవో, ఈసీ, సాంకేతిక, క్షేత్రసిబ్బందితో సమీక్షించి పలు సూచనలు చేశారు. గతేడాది ఆరంభం నుంచి చేపట్టిన పనుల నివేదిక ఇవ్వాలన్నారు. డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, ఏపీడీ శ్రీహరి, ఎంపీడీవో సత్యం, ఏపీవో కృష్ణారావు, ఈసీ కృష్ణ పాల్గొన్నారు.

వేతనదారులతో మాట్లాడుతున్న కేంద్ర ప్రతినిధి సుగుణాకర్

స్వచ్ఛ సాధనే అందరి లక్ష్యం

పార్వతీపురం పురపాలక, గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛమైన పరిసరాలు, వాతావరణం అందరి లక్ష్యం కావాలని, దీని నుంచి స్వచ్ఛ పార్వతీపురంగా గుర్తింపు తీసుకురావాలని కమిషనర్ డి.పావని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా శుక్రవారం 24వ వార్డులో 'మన వీధి-మన బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీ చేసి, అవగాహన కల్పించారు. కౌన్సిలర్ ఎం.రవికుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ★ వెంకంపేట పంచాయతీలో బందలుప్పి పీహెచ్‌సీ వైద్యాధికారి శంకరరావు స్వచ్ఛత పనులు పరిశీలించారు. సర్పంచి తీళ్ల కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

పట్టణంలోని 24వ వార్డులో స్వచ్ఛత కార్యక్రమంలో కమిషనర్ పావని, కౌన్సిలర్లు

ముస్తాబంటే స్వచ్ఛత.. అలంకరణ కాదు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ముస్తాబంటే అలంకరణ కాదని, స్వచ్ఛత అని కలెక్టర్ ప్రభాకర రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ముస్తాబు కార్యక్రమం ఆత్మీయ సత్కార సభలో పాల్గొన్నారు. కళాశాలలను దేవాలయాల్లా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. స్వచ్ఛత వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. ముస్తాబు కార్యక్రమం అమల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్యాకెట్ డైరీ ఆవిష్కరించారు. డీఐఈవో నాగేశ్వరరావు, డీఈవో బ్రహ్మజీరావు, ప్రిన్సిపాళ్లు శైలజారాణి, టి.రవికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

మర్యాదపూర్వక కలయిక

సాలూరు, న్యూస్‌టుడే: గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి ఐసీడీఎస్ ప్రాంతీయ సంయుక్త సంచాలకురాలు కేవీ రామలక్ష్మి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల పీవోలు శుక్రవారం మంత్రి కార్యాలయానికి వచ్చి పూలమొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పీవోలు శ్రీలత, నీలవేణి, శ్రీదేవి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. ★ జియ్యమ్మవలస: జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ డి.రామకృష్ణ, తెదేపా అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మణరావు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. శుక్రవారం తెదేపా సీనియర్ నాయకుడు పి.మరియదాసు, యువత అధ్యక్షుడు పి.రాజశేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత రెల్లి వీధిలో నిర్వహించిన బాల ఏసు బారసాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతా కలిసిమెలిసి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం కేకు కోసి పంచి పెట్టారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. క్రైస్తవ సోదరులు, నాయకులు పాల్గొన్నారు.

బాల ఏసు బారసాల కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్‌చంద్ర తదితరులు

గడ్డి తరలిస్తున్న వాహనం దగ్ధం

సీతానగరం: మండలంలోని కాశాపేటకు చెందిన టి.సత్యంనాయుడు శుక్రవారం పశువుల కోసం పొలం నుంచి ట్రాక్టర్‌పై గడ్డి తీసుకెళ్తున్నారు. గ్రామంలో విద్యుత్తు తీగకు తాకడంతో తెగి మంటలు చెలరేగాయి. స్థానికులు బొబ్బిలి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా వారు చేరుకుని అదుపు చేశారు. ట్రాలీ, గడ్డి దగ్ధమై సుమారు రూ.50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

రోడ్డు ప్రమాద కేసు నమోదు

వీరఘట్టం: మండలంలోని రేగులపాడు కూడలి వద్ద గురువారం జరిగిన రహదారి ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు. రాయగడ నుంచి సీతంపేట ద్విచక్ర వాహనంపై వెళ్తున్న షణ్ముఖరావును పాలకొండ నుంచి వస్తున్న వ్యాన్ ఢీ కొట్టడంతో స్వల్ప గాయాలయ్యాయి. పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా శుక్రవారం కేసు నమోదు చేశామని ఏఎస్సై తెలిపారు.

వ్యక్తికి గాయాలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు పనులు చేస్తుండగా కళ్లుతిరిగి పడిపోవడంతో వ్యక్తి గాయపడిన ఘటన శుక్రవారం పార్వతీపురంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. పట్టణంలోని జగన్నాథపురానికి చెందిన జి.గౌరి వైకేఎంలో సోలారు విద్యుత్తు పనులు చేస్తుండగా కళ్లు తిరిగి పడిపోవడంతో గాయాలయ్యాయి. స్థానికులు ఆయనను జిల్లా ఆసుపత్రికి తరలించారు.

సబ్‌ప్లాన్ నిధులు మళ్లించొద్దు

పాలకొండ: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లిస్తే సహించేదిలేదని సీపీఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి తోట జీవన్న పేర్కొన్నారు. పాలకొండలో శుక్రవారం మాట్లాడుతూ దళిత పథకాలు పునరుద్ధరించాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కార్యవర్గ సభ్యులు బి.రమణమూర్తి, జి.సూరయ్య, బి.మోహనరావు, ఎ.సీతమ్మ, జి.జనార్దన్, పి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల చెల్లింపునకు జాప్యం

కలెక్టరేట్ ప్రాంగణం: ఆరోగ్యశాఖకు అనుబంధంగా పని చేస్తున్న 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు డి.ఆనందరావు అన్నారు. శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. కనీస వేతనాలు చెల్లించేందుకు ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంలో విఫలమైందన్నారు. నాయకులు స్వామి నాయుడు, బీవీ రమణ, జి.వెంకటరమణ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

కలెక్టరేట్ ప్రాంగణం: చరవాణిలో మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపొద్దని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఏఎంవీఐ కాశీరాంనాయక్, సుమన్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ఆర్టీసీ డిపోలో అవగాహన కల్పించారు. చోదకులంతా నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి కళ్లు పరీక్షించుకోవాలన్నారు. జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వరరావు, డీఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. సీతంపేట: మండలంలో ఎస్సై వై.అమ్మనరావు వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

విద్యార్థులకు ఆటవిడుపు అవసరం

సీతానగరం: విద్యార్థులకు ఆటవిడుపు అవసరమని, వాటితో మానసిక ఆరోగ్యం కలుగుతుందని ఎంపీడీవో ప్రసాద్ అన్నారు. విశిష్ట పాఠశాలలో ముస్తాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఈవోలు సూరిదేముడు, వెంకటరమణ, నిర్వాహకుడు వెంకటనాయుడు, మాజీ సర్పంచి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమాలకు అడ్డుకట్ట.. వీబీజీ రామ్‌జీ

ఇకనుంచి 125 పని దినాలు

భామిని, న్యూస్‌టుడే

కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం అమలు చేస్తూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరును వీబీజీ రామ్‌జీగా మార్చింది. దీంతోపాటు 100 రోజుల పని దినాల్ని 125కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కనీస వేతన చెల్లింపులు సవరించడంతో కార్మికులకు మేలు చేకూరనుంది. ఇంతకుముందు వ్యవసాయం తదితర పనులు అధికంగా ఉన్న సమయాల్లో కూలీల కొరత లేకుండా 60 రోజుల పాటు ఆపేవారు. ఇకనుంచి గ్రామీణాభివృద్ధికి శాశ్వత పనులు చేపట్టనున్నారు. గతంలో దొంగ మస్టర్లు, వలసెళ్లిన వారి హాజరు వేయడంతో రూ.కోట్లు పక్కదారి పట్టేవి. నేడు ముఖహాజరు, ఈకేవైసీ చేయడంతో నేడు దీనికి అడ్డుకట్ట పడనుంది. అక్రమాలకు తావుండదు.

పనులు చేస్తున్న శ్రామికులు

5 నుంచి గ్రామ సభలు

దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 5 నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నారు. ఒక్కో సభ నిర్వహణకు రూ.2 వేలు కేటాయించారు. ఏప్రిల్ 1 నుంచి నూతన సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి తీసుకొచ్చి పూర్తి స్థాయిలో పథకం అమలు చేస్తారు.

వీటికి ప్రాధాన్యం..

నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, చెరువులు, కుంటల పునరుజ్జీవనం, వాటర్‌షెడ్ల అభివృద్ధి, బావుల తవ్వకం, మైక్రో ఇరిగేషన్ ఛానళ్ల నిర్మాణం. విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, పునరుత్పాదక ఇంధనం, సామాజిక సేవలకు ప్రాధాన్యమిస్తారు. వ్యవసాయం, పశువులు, చేపల పెంపకం, నైపుణ్య శిక్షణ, గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తారు.

జిల్లా	: పార్వతీపురం మన్యం
జాబ్‌కార్డుల సంఖ్య	: 2.1 లక్షలు
యాక్టివ్‌లో ఉన్నవి	: 1.93 లక్షలు
వేతనదారుల సంఖ్య	: 3.88 లక్షలు మంది
పనికి వెళ్తున్న వారు	: 3.41 లక్షలు

ఈకేవైసీ పూర్తి..

ఇప్పటికే జాబ్‌కార్డు పొందిన ప్రతి ఒక్కరికి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేశాం. 5 నుంచి అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నాం. - శ్రీహరిరావు, ఏపీడీ, సీతంపేట క్లస్టర్

బాధ్యతల స్వీకరణ

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యతనిస్తానని సీఐ **బి.వెంకటరావు** పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. మాదకద్రవ్యాలు, నాటుసారా అక్రమ రవాణా అరికడతామన్నారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన కె.మురళీధరరావు విశాఖకు బదిలీ అయ్యారు.

ఎస్సైగా జగదీష్ నాయుడు

కొమరాడ: కొమరాడ ఎస్సైగా జగదీష్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

పాచిపెంటకు అర్జున్.. పాచిపెంట: మండలానికి ఎస్సైగా లాలం అర్జున్ బాధ్యతలు స్వీకరించారు. పార్వతీపురంలో ఆరు నెలలు శిక్షణ ఎస్సైగా విధులు నిర్వహించారు. ఈయన స్వస్థలం అనకాపల్లి. ఆంధ్ర-ఒడిశా ఘాట్ రోడ్డులో ప్రమాదాలు, గంజాయి, మద్యం అక్రమ రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు.

రైతుల భూహక్కులకు ప్రభుత్వం భద్రత..!

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల భూ హక్కులకు పూర్తి భద్రత కల్పించడంతో పాటు, భూ వివరాల్లో స్పష్టత తీసుకురావడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని పెల్లివలస గ్రామంలో గిరిజన రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, పాలకొండ సబ్ కలెక్టర్‌తో కలిసి గుజ్జువాయిలో అందజేశారు. మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, తహసీల్దార్ కె.జయ, ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి ఉన్నారు. ★ **పాచిపెంట:** మండలంలో ఉప తహసీల్దార్ రంగారావు, ★ **సీతంపేట:** గడిగుడ్డి, పనుకువలసలో తహసీల్దార్ డి.శ్రీకన్య, రీసర్వే డీటీ కె.శ్రీవిద్య, ★ **సీతానగరం:** దయానిధిపురం పంచాయతీ పూనుబుచ్చింపేటలో ఎమ్మెల్యే విజయచంద్ర, **పార్వతీపురం గ్రామీణం:** పెదమరికిలో తహసీల్దారు సురేష్, ★ **కొమరాడ:** ఏడీ లక్ష్మణరావు, తహసీల్దార్ సత్యనారాయణ, ★**గుమ్మలక్ష్మీపురం:** కోసింగిభద్రలో ఎస్టీ కమిషన్ సభ్యుడు మల్లేశ్వరరావు, తహసీల్దార్ శేఖర్ రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు.

రైతులకు పాసుపుస్తకాలు అందజేస్తున్న జగదీశ్వరి, కలెక్టర్, సబ్ కలెక్టర్

పండ్ల పంపిణీ

పార్వతీపురం పట్టణం: జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మజీ రావు పట్టణ శివారులోని ఆశాజ్యోతి ఆశ్రమం విద్యార్థులకు శుక్రవారం పండ్లు పంపిణీ చేశారు. వారితో కొద్ది సమయం గడిపి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వృద్ధుడి అదృశ్యం

పార్వతీపురం పురపాలక: పార్వతీనగర్‌కి చెందిన వృద్ధుడు బి.అప్పలస్వామి కనిపించడం లేదని ఆయన కుమారుడు శ్రీనివాసరావు పట్టణ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గత నెల 28న సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని పలగర గ్రామంలో శశాంక్ మెమోరియల్ ఆహ్వాన క్రికెట్ టోర్నమెంట్‌ను బలిజిపేట ఎస్సై సింహాచలం, సత్యసాయి కన్వీనర్ వెలిది సుబ్బారావు శుక్రవారం ప్రారంభించారు. బలిజిపేట, బొబ్బిలి, వంగర, తెర్లాం మండలాలకు చెందిన 20 జట్లు పాల్గొంటున్నాయన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై సింహాచలం

సురక్షితమైన డ్రైవింగ్‌తోనే భద్రత

పాలకొండ, న్యూస్‌టుడే: ఆర్టీసీ డ్రైవర్లు సురక్షితమైన డ్రైవింగ్‌తో క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని ఎస్సై కె.ప్రయోగమూర్తి పేర్కొన్నారు. పాలకొండ ఆర్టీసీ డిపోలో రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై పాల్గొన్నారు. డిపో మేనేజర్ బీఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. బదిలీపై వెళ్లనున్న ప్రయోగమూర్తిని ఎంప్లాయీస్ యూనియన్ జోనల్ సెక్రటరీ బీకే మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఎస్సైను సన్మానిస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్, సిబ్బంది

సస్య రక్షణపై రైతులకు శిక్షణ

ధ్రువపత్రాలతో రైతులు, అధికారులు

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలోని పి.కోనవలస రైతు సేవా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పీఎంఆర్‌కేవై పథకం అమల్లో భాగంగా సస్య రక్షణపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ శారదా మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడుతూ బహుళ పంటలు పండించాలని సూచించారు. సస్య రక్షణపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం రస్తా కుంటుబాయి శాస్త్రవేత్త అమృత వీణా, ఏవో తిరుపతిరావు, పి.కోనవలస, చెరుకుపల్లి గ్రామాల రైతులు హాజరయ్యారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీ పరిధిలో పాఠశాలలు, సచివాలయాలు, అంగన్‌వాడీలు ముస్తాబు చేసి పరిశుభ్రంగా ఉంచాలని డివిజనల్ పంచాయతీ అధికారి నాగభూషణరావు ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పెదమరికి పంచాయతీలో పర్యటించారు. ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థులకు గణితం పాఠం చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రం, పక్కా భవనం పనులు, సచివాలయంలో దస్త్రాలు పరిశీలించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో

రూ.లక్షల వ్యయం.. ఫలితం శూన్యం..!

కురుపాం మండలంలోని పలు పంచాయతీల్లో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. ప్రధానంగా కురుపాం, కిచ్చాడ, పి.లేవిడి, నీలకంఠాపురం, గొటివాడ, మొండెంఖల్లులో గోడలకు బీటలు వారాయి. చెత్త కుండీలు పనికిరాని మొక్కలు మొలిచి అధ్వానంగా మారాయి. సేకరించిన చెత్తను తీసుకొచ్చి పక్కన పడేస్తున్నారు. కుప్పలు పేరుకుపోతున్నాయి. చెత్త తరలించే వాహనాలు సైతం మూలకు చేరాయి. పరిశీలించి, కేంద్రాలను వినియోగంలోకి తెస్తామని ఈవోపీఆర్డీ రమేష్‌బాబు తెలిపారు. - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

అభివృద్ధికే పరిమితం.. ఆచరణకు కాదు

మండలంలో తోటపల్లి నిర్వాసిత బాసంగి గ్రామ పునరావాసానికి సీమనాయుడువలస కూడలి వద్ద ప్రభుత్వం సుమారు 36 ఎకరాల భూమిని కేటాయించింది. ఆ స్థలంలో ఎనిమిదేళ్ల క్రితం రూ.3.5 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించారు. 256 మందికి ఇళ్ల పట్టాలు అందించారు. కానీ నేటికీ గృహాలు మంజూరు చేయలేదు. సీసీ రోడ్లు, డ్రైన్స్, విద్యుత్తు, రక్షిత పథకాలు పనికిరాని మొక్కలు మధ్య శిథిలమవుతున్నాయి. గృహనిర్మాణశాఖ ఏఈ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. – న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

(c) eenadu

ఈనాడు
పోలవరం
శనివారం జనవరి 3, 2026

సమాచార విప్లవం తప్పనిసరి..!

▲ కొత్త జిల్లాల్లో కమ్యూనికేషన్ విస్తరణే ప్రాధాన్య అంశం

– ఈనాడు, పోలవరం

ఇటీవల చింతూరు వద్ద ఘాట్ రోడ్డులో చిత్తూరుకు చెందిన బస్సు బోల్తా పడింది. ఈ సమయంలో యాత్రికులు ప్రమాద వివరాలను తెలిపేందుకు ఫోన్లో ఎన్నిసార్లు ప్రయత్నించినా సిగ్నల్స్ లేక సాధ్యపడలేదు. అటుగా వచ్చిన వాహనదారులు ప్రమాదాన్ని గమనించి సిగ్నల్ అందుబాటులో ఉండే ప్రాంతానికి వెళ్లి పోలీసులకు సమాచారమిచ్చారు. అప్పుడే సహాయక చర్యలు మొదలయ్యాయి.

రంపచోడవరంలో ప్రైవేటు నెట్‌వర్క్ సంస్థ ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్

నెట్‌వర్క్ లేక..

మన్యంలోని కొన్ని లోతట్టు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడితే సమస్య ఆ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించుకుందామంటే కనీసం రెండ్రోజులు పడుతోంది. ప్రధానంగా గోకవరం దాటిన తరువాత పోక్స్ పేట నుంచి సమస్య ప్రారంభమవుతుంది. రంపచోడవరం నుంచి ఎటపాక వరకు ఉన్న రోడ్డు మార్గంలో ఏ ఫోన్ నెట్‌వర్క్ అందుబాటులో ఉండదు. సమాచార వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో ఈ రెండు ఉదాహరణలు బట్టి అర్థం చేసుకోవచ్చు.

జిల్లా కేంద్రంలో ఆ రెండు సేవలే..

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల వెల్లువతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో ప్రజలకు సేవలందించాలన్నా సమాచార (కమ్యూనికేషన్) వ్యవస్థ అత్యంత కీలకం. ఇప్పటి వరకు జిల్లా కేంద్రాలకు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న రంపచోడవరం నియోజకవర్గంలో ఆ వ్యవస్థ బలహీనంగా ఉంది. కొత్త జిల్లాగా ఆవిర్భవించిన నేపథ్యంలో కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. జిల్లా కేంద్రంలో బీఎస్ఎన్ఎల్, మరో ప్రైవేటు నెట్‌వర్క్ సేవలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఒక్కోసారి విద్యుత్తు సరఫరా నిలిచిపోతే సిగ్నల్స్ నిలిచిపోవడం సర్వసాధారణం. మైదాన ప్రాంతాలకు ఆనుకుని ఉన్న మండల కేంద్రాలకు ఇతర నెట్‌వర్క్ సిగ్నల్స్ అందుబాటులో ఉన్నా వ్యవస్థ క్షేత్ర స్థాయిలో బలోపేతం కాలేదు. గ్రామాల్లో పరిస్థితి దారుణం. మారేడుమిల్లితో పాటు నాలుగు విలీన మండల కేంద్రాల్లో అన్ని నెట్‌వర్కులు అందుబాటులో ఉంటున్నా గ్రామాలకు సిగ్నల్ సదుపాయం ఉండడం లేదు.

టవర్లు ఏర్పాటు చేసినా..

రంపచోడవరంతోపాటు మన్యంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రైవేటు సంస్థల సెల్ టవర్లు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అందుబాటులోకి రాలేదు. విలీన మండలాల్లో భాగమైన కూనవరం లాంటిచోట్ల ఆన్‌లైన్ సేవల్లో అంతరాయాలతో పొరుగు ప్రాంతాలపై ఆధారపడాల్సి వస్తోంది. అన్ని ప్రాంతాల్లోనూ కమ్యూనికేషన్ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని త్వరలోనే ఆ సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ దినేశ్‌కుమార్ తెలిపారు. అవకాశం లేనిప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

పాపికొండలకు పర్యాటక శోభ

పోచవరం రేవులో బోట్లు, పర్యాటకులు

కేవలం శని, ఆదివారాల్లో పర్యాటకులతో కిటకిటలాడే పాపికొండల పర్యాటకం క్రిస్మస్ నుంచి ప్రతి రోజు వందల సంఖ్యలో వస్తున్న పర్యాటకులతో కళకళలాడుతోంది. పోచవరం పర్యాటక రేవు నుంచి పాపికొండలు అందాలు తిలకించేవారిలో పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రం వారే ఉంటారు. శుక్రవారం ఆరు బోట్లలో 400 మంది ప్రయాణించారు. క్రిస్మస్ నుంచి ఇప్పటివరకు 2వేల మైగా పర్యాటకులు వచ్చారు. ఈ నేపథ్యంలో పేరంటాలపల్లి శివాలయం, కొండమొదలు పర్యాటకులతో సందడిగా మారాయి. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ సిబ్బంది తనిఖీల అనంతరం బోట్లు విహార యాత్రకు వెళ్తాయి.

– న్యూస్‌టుడే, వరరామచంద్రపురం

అభివృద్ధి పవనం వీయాలి..



పాడేరు తరహాలో రవాణా కష్టాలు తీర్చాలని ఉప ముఖ్యమంత్రికి జిల్లా వాసుల వినతి

రంపచోడవరం, న్యూస్‌టుడే: మొనదేలిన రాళ్లు.. గుంతలు లోతు గుంతలు తేలిన రోడ్లు.. వర్షమొస్తే మోకాలి లోతు బురద.. కాలినడక తప్ప కొన్నిచోట్ల ప్రత్యామ్నాయం లేని మార్గాలు.. అత్యవసర పరిస్థితుల్లో నిండు గర్భిణులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని డోలికట్టి తీసుకెళ్లే దృశ్యాలు.. ఇవన్నీ ఏజెన్సీ జీవనంలో భాగమయ్యాయి. అధ్వాన రహదారులు గిరిజనుల జీవన విధానాన్ని దుర్భరంగా మారుస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మైదాన ప్రాంతాల్లో రోడ్ల సమస్యల విషయంలో ఏజెన్సీతో పోటీపడ్డాయి. ఇక గిరి పల్లెల పరిస్థితి చెప్పే పనిలేదు.

ఉప ముఖ్యమంత్రికి వినతి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారులకు మహర్దశ పట్టింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాడేరు ఏజెన్సీలో ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసిన ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చలించిపోయారు. అల్లూరి జిల్లా పాడేరు, అరకు నియోజకవర్గాల్లో పలు గ్రామాల్లో పక్కా రోడ్ల నిర్మాణాలకు అధికంగా నిధులు మంజూరు చేశారు. నిన్నటిదాకా ఛిద్రమైన దారులు నేడు అద్దంలా మారాయి. అల్లూరి జిల్లాలో భాగంగా ఉన్న రంపచోడవరం నియోజకవర్గం 'పోలవరం' పేరుతో కొత్త జిల్లాగా రూపాంతరం చెందింది. ఈ క్రమంలో మా పైనా వరాలు కురిపించాలని నూతన జిల్లా ప్రజలు కోరుతున్నారు.

● రంపచోడవరం ఏజెన్సీలో గత ప్రభుత్వం చేపట్టిన కొన్ని నిర్మాణ పనులు నేటికీ పూర్తికాలేదు. కొన్ని కేవలం కంకర పరచి వదిలేశారు. వీటికి కూటమి ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదనలు చేసి నివేదించారు.

రాళ్లు లేచి అస్తవ్యస్తంగా ఉన్న వెలగపల్లి-పెదనూతుల రహదారి

రాజవొమ్మంగి

● రాజవొమ్మంగి నుంచి లబ్బర్తి వెళ్లే నాలుగు కిలోమీటర్ల రోడ్డు, లబ్బర్తిపాడు-రాజపేట మధ్య కి.మీ. రోడ్డు మెటల్ లేచి పోయి శిథిలమైంది. ● రాజవొమ్మంగి-వయ్యేడు- బూరుగుపల్లికి 5 కి.మీ. రోడ్డుకు గిరిజన సంక్షేమశాఖ గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేశారు. నిర్మాణం ప్రారంభించలేదు. ● అమ్మిరేకుల నుంచి కిమ్ములగడ్డ 3కి.మీ. రోడ్డుకు శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభం కాలేదు. ● లోదొడ్డి నుంచి కిండంగి వరకు 3 కి.మీ. రోడ్డు పనులు మొదలుపెట్టలేదు.

రంపచోడవరం మండలం

నరసాపురం నుంచి బూరుగుబంద గ్రామానికి అయిదేళ్ల క్రితం పంచాయతీరాజ్(ప్రాజెక్టు) ద్వారా 5 కిలోమీటర్ల బీటీ రోడ్డు మంజూరైంది. మెటల్ పరచి బూడిద చల్లి వదిలేశారు. ▲ గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన రెండు కి.మీ. పందిరిమామిడి-మద్రివాడ రోడ్డు అసంపూర్తిగా ఉంది. ▲ వేములకొండ-తున్నూరు నాలుగు కిలోమీటర్ల రోడ్డు గుంతలుపడి అధ్వానంగా తయారైంది. గిరిజనులు పలు మార్లు గ్రీవెన్సులో విన్నవించినా ప్రయోజనం లేదు.

దేవీపట్నంలోనూ అదే దుస్థితి

పెదబారంగి కాలనీ నుంచి తాటివాడ, గిన్నేపల్లి, కొత్త గూడెం, డీఎన్ పాలెం, పెద్దూరు మీదుగా పాముగండి వరకు పది కిలోమీటర్ల రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. ▲ దొనలంకపాలెం-ములకలగూడెం రోడ్డు రాళ్లు తేలి గుంతలుపడి అధ్వానంగా ఉందని వేడుకుంటున్నారు. ▲ వెలగపల్లి చప్టా నుంచి దొనలంక, గంగవరం మీదుగా పెదనూతులకు 8 కిలోమీటర్ల రోడ్డు రాళ్లు తేలింది. నాలుగేళ్ల క్రితం గత పాలకులు రూ.5కోట్లతో పనులు ప్రారంభించి సగంలో వదిలేశారు..

గంగవరంలో అధ్వానం

కుసుమరాయి- కొమరవరం 5 కిలోమీటర్ల రోడ్డు గోతులతో నిండిపోయింది. ▲ గంగవరం నుంచి పిండి కొండవీధి వరకు ఆరు కిలోమీటర్ల రోడ్డు రాళ్లు లేచి పోయి గోతులుపడి అధ్వానంగా తయారైంది. ▲ గంగవరం నుంచి లక్కొండకు 4 కి.మీ. రోడ్డు ఏర్పాటు ఏళ్లుగా మంజూరుకు నోచుకోవడం లేదు.

విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీలో ఆశ్రమ, గురుకుల, ఏకలవ్య పాఠశాలల్లో మరమ్మతులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో బచ్చు స్మరణ్‌రాజ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, గిరిజన సంక్షేమ సహాయ సంచాలకులు, ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులతో పీవో సమీక్ష చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఇందులో భాగంగా అవసరమైన సదుపాయాలపై నివేదికను తయారుచేసి సమర్పించాలన్నారు. ప్రహరీ నిర్మాణం, మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్లకు మరమ్మతులను నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల ఆధార్‌లో పేర్లు, వయస్సు మార్పులు, చేర్పులతోపాటు అప్‌డేట్ చేయించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖన పోటీలను నిర్వహించి ఐటీడీఏ పరిధిలో విజేతలకు ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకల్లో బహుమతులందిస్తామన్నారు. పదో తరగతి పరీక్షలు మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా చూడాలన్నారు. ఏపీవో జనరల్ డీఎన్‌వీ రమణ, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, ఏటీడబ్ల్యూవోలు శంభుడు, కృష్ణమోహన్, ఏటీవో చిన్నిబాబు, డీడీ కార్యాలయ పర్యవేక్షకులు కిషోర్, ప్రిన్సిపల్స్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి: ఆదివాసీ ఐకాస

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటామని ఏపీ ఆదివాసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, ఆల్‌ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంగల శ్రీనివాసు పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటు నేపథ్యంలో స్థానిక పీఎంఆర్‌సీలో ఆదివాసీ నేతలు శుక్రవారం సమావేశమై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ రంపచోడవరం ప్రత్యేక జిల్లాను చేయాలని ఐకాస తరపున ఉద్యమాలు చేసినట్టు, ఈ క్రమంలో ప్రత్యేక జిల్లా చేస్తానని చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం హర్షణీయమన్నారు. నూతన జిల్లాలోని అన్ని శాఖల్లో కొలువులను ఆదివాసీలతో భర్తీ చేయాలన్నారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపినవారిలో ఆదివాసీ ఐకాస నాయకులు పొడియం పండుదొర, మడకం ప్రసాద్, చవలం శుభకృష్ణ, దూసరి కనకదుర్గ, కారం రామన్నదొర, పల్లాల రాజ్‌కుమార్‌రెడ్డి, తెల్లం శేఖర్, కర్రి సన్యాసిరెడ్డి, కుంజం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఐకాస నేతకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సంఘ సభ్యులు

'ఐక్యతతోనే జిల్లా అభివృద్ధి'

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పాటైన పోలవరం జిల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే ఆదివాసీలంతా ఐక్యంగా మెలగాల్సిన అవసరం ఉందని ఆదివాసీ స్వయంపాలన సమితి రాష్ట్ర కన్వీనర్లు పల్లాల చిన్నారెడ్డి, గరిడే బాబూరావు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మారేడుమిల్లిలో మాట్లాడుతూ రంపచోడవరాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని, తూర్పుగోదావరిలో కలపొద్దంటూ ఐక్యంగా పోరాడి సాధించుకున్నామని, అభివృద్ధి విషయంలోనూ ఐక్య పోరాటాలు అవసరమన్నారు. పెసా, అటవీ హక్కుల చట్టాలు, 1-70 చట్టాన్ని పటిష్ఠంగా అమలయ్యేలా చూడాలన్నారు. గిరిజనేతరులతో సమన్వయంతో మెలుగుతూ గిరిజన హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

పేరు మారుతోంది..

రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయ నామఫలకాలపై మూడేళ్ల క్రితం **తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ** అని ఉండగా, జిల్లాల విభజన తరువాత **ఏఎస్ఆర్ జిల్లా పాడేరు**గా ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో రంపచోడవరం కేంద్రంగా **పోలవరం** జిల్లాగా ఏర్పడటంతో అన్ని ప్రభుత్వ శాఖలు, పాఠశాలలు, కళాశాలల్లోని నామఫలకాలన్నింటినీ మార్పులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆయా విభాగాల అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్నిచోట్ల తాత్కాలికంగా కాగితాలు అతికిస్తుంటే, మరిన్ని చోట్ల కొత్త నామఫలకాలు ఏర్పాటు చేస్తున్నారు. తొలుత కలెక్టర్ కార్యాలయంతో ప్రారంభమైన మార్పు క్రమంగా జిల్లాకేంద్రంలోని అన్ని శాఖల్లోనూ చోటుచేసుకుంటోంది.

– ఈనాడు, పోలవరం

కారడివిలో 'సూర్య' కాంతులు

అది మైదాన ప్రాంతానికి దూరంగా దట్టమైన అరణ్యంలో ఉండే వలస గ్రామం. రాత్రయితే అక్కడి గిరిజనులు చిమ్మచీకట్లో మగ్గిపోవాల్సిందే. అత్యవసర పరిస్థితుల్లో బ్యాటరీ లైటు సాయంతో కాలినడకన మైదానం చేరుకుంటున్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి రెండు దశాబ్దాల క్రితం వలస వచ్చిన గొత్తికోయలు రామచంద్రాపురం పేరుతో ఆవాసం ఏర్పాటుచేసుకున్నారు. విద్యుత్తు సదుపాయం లేని తమకు వెలుగులు ప్రసాదించాలని ఏళ్లుగా విన్నవిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సూర్యఘర్ బిజిలీ ముఫ్తీ యోజన వీరికి వరంగా మారింది. కియాన్ ప్రాజెక్ట్సు అండ్ ఇండస్ట్రీస్ వారు లబ్ధిదారులు చెల్లించాల్సిన మొత్తాన్ని తానే భరిస్తూ ఉచితంగా వెలుగులు అందించేందుకు ముందుకొచ్చారు. గ్రామంలోని 45 కుటుంబాలకు అవసరమైన సోలార్ పలకలు, బ్యాటరీలు, షెడ్లు అమర్చారు. ఇళ్లలో రెండు ఫ్యాన్లు, నాలుగు దీపాలకు సరిపడా విద్యుత్తు ఇస్తూనే కొన్ని వీధి దీపాలను ఏర్పాటు చేశారు. రెండు వారాల క్రితం దాకా అంధకారంలో మగ్గిన వలసవాసులు నేడు విద్యుత్తు వెలుగుల మధ్య సంతోషంగా ఉన్నారు. కారడిలో ధైర్యంగా పనులు చేసుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, కూనవరం

మళ్లీ ప్రమాదం అయ్యేదాకా.. మారదా తీరు!

రాజవొమ్మంగి మండలంలోని బోర్నగూడెం- వైకుంఠపురం రహదారిలో వంతెనపై ఉన్న రెయిలింగ్ ఓవైపు రక్షణ లేకుండా ప్రమాదకరంగా మారింది. దాదాపు 20 అడుగుల లోతులో ప్రవహిస్తున్న వాగుపై నిర్మించిన వంతెనకు రక్షణ గోడలు (ఇనుప రైలింగ్) ఇబ్బందికరంగా ఉన్నాయి. దాదాపు 14 నెలల క్రితం ఆ ప్రదేశంలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి సమీపాన ఉన్న మామిడి చెట్టును ఢీకొని లోయలోకి దూసుకపోయి అవతలి ఒడ్డును ఢీకొంది. ఆ సమయంలో ఓవైపు రెయిలింగ్ విరిగిపోయింది. కొద్ది నెలల క్రితం స్థానిక యువకులు కర్రలతో తాత్కాలిక ఏర్పాటు చేశారు. అవి కూడా లేకుండాపోయాయి. సంజీవనగర్, చెర్వుకొమ్ముపాలెం, జెడ్డంగి, వైకుంఠపురం తదితర ప్రాంతాల ప్రజలు కాకినాడ, రాజమండ్రికి ఈ మార్గంలోనే వెళ్తుంటారు. ఆదమరచి ప్రయాణిస్తే వాగులో పడినట్లే. ర.భ. ఏఈఈ ప్రదీప్‌ను వివరణ కోరగా త్వరితగతిన రెయిలింగ్ పునరుద్ధరణకు చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

గలగల గోదారి.. ఇలా మురుగు చేరి

లక్షలాది మంది ప్రజలకు తాగునీరు, లక్షల ఎకరాలకు సాగునీరు అందించే గోదావరి నది రోజురోజుకూ కాలుష్యకాసారంగా మారుతోంది. రాజమహేంద్రవరం నగరంలో నివాసాల నుంచి, డ్రెయిన్ల నుంచి వచ్చిన మురుగునీటిని నగరపాలక అధికారులు వివిధ దశల్లో శుభ్రపరిచి అనంతరం గోదావరి నదిలో వదలాల్సి ఉంటుంది. పకడ్బందీగా జరగాల్సిన ఈ ప్రక్రియను సంబంధిత అధికారులు తూతూ మంత్రంగానే నిర్వహిస్తున్నారు. నల్లా ఛానల్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నుంచి నేరుగా మురుగు నదిలో కలిపేస్తున్నారు. దీంతో స్వచ్ఛమైన నదీ జలాలు నురగలతో నల్లగా మారిపోతున్నాయి. మురుగు నీటితో పాటు వచ్చిన వ్యర్థాలు నదిలో కలిసిపోయి ఘాట్ల వద్దకు చేరుతున్నాయి. 2027లో గోదావరి నదికి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో అఖండ గోదావరి ప్రాజెక్టు పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి నదీ పరిసరాలను, ఘాట్‌లను సుందరంగా తీర్చిదిద్దేందుకు రూ.వందల కోట్లను ఖర్చుచేస్తున్నాయి. ఈ సందర్భంలోనే గోదావరి నదిని కాలుష్యం నుంచి కాపాడడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

రాజమహేంద్రవరం నగరం నల్లా ఛానల్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్-I వద్ద నేరుగా నదిలోకి వదిలేస్తున్న మురుగు

డ్రైనేజీ పంపింగ్ స్టేషన్-I వద్ద తూతూమంత్రంగా శుభ్రపరిచే ప్రక్రియ

– ఈనాడు, రాజమహేంద్రవరం

జిల్లా వైద్యాధికారిపై ఫిర్యాదు

చింతూరు, న్యూస్‌టుడే: పాడేరు జిల్లా వైద్యాధికారి, లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వేధిస్తున్నారంటూ లక్ష్మీపురం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది శుక్రవారం ఐటీడీఏ ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ అధికారి శుభం నొఖ్వాల్‌కు ఫిర్యాదు చేశారు. ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట ధర్నా చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుష్టి జోగారావు మాట్లాడుతూ లక్ష్మీపురం పీహెచ్‌సీ వైద్యాధికారి మహిళా సిబ్బందిని వేధింపులకు గురి చేస్తుంటే.. దానికి జిల్లా వైద్యాధికారి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఓ మహిళా వైద్య సిబ్బందిని కించపరిచేలా వ్యవహరించారని.. అసోసియేషన్ నిలదీయడంతో క్షమాపణలు చెప్పి మళ్లీ అదే తంతు కొనసాగిస్తున్నారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సిబ్బంది చంద్రమ్మ, కుమారి, సమ్మక్క, నాగమణి, జయ, శశికళ తదితరులు ఉన్నారు.

పీవోకు వినతి పత్రం అందజేస్తున్న వైద్య సిబ్బంది

'104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

చింతూరు, న్యూస్‌టుడే: 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు సురేశ్ పేర్కొన్నారు. శుక్రవారం చింతూరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కొంతకాలంగా 104లో పని చేస్తున్న సిబ్బంది సమస్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. యాజమాన్యాన్ని ఎన్నిసార్లు కలిసి సమస్యలను వివరించినా పరిష్కరించడం లేదన్నారు. 104 సిబ్బందిఆ సమస్యలు పరిష్కరించాలంటూ ఈ నెల 6 నుంచి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఫిబ్రవరి 20 నుంచి అన్నవరంలో ఖడ్గమాల పూజ

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలోని వనదుర్గ అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 20 నుంచి ప్రారంభం కానున్న ఖడ్గమాల పూజ, సత్యదేవుని సన్నిధిలో మాఘమాసంలో జరిగే కోటి తులసి అర్చనలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. కుటుంబసమేతంగా ఆయన సత్యనారాయణ స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. ఛైర్మన్ రోహిత్, ఈవో త్రినాథరావులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేదపండితులు ఆశీర్వచనం గావించారు. శక్తిస్వరూపిణి, క్షేత్ర రక్షకులుగా కొలిచే వనదుర్గ అమ్మవారి ఆలయంలో భక్తులకు అమ్మవారి సమక్షంలో ఖడ్గమాల స్తోత్రంతో ఉండే శ్రీ చక్రం ఇచ్చి పూజ చేసే అవకాశం కల్పించనున్నారన్నారు. ఖడ్గమాలతో అమ్మవారికి పూజ చేయడం ఎంతో అదృష్టమని వివరించారు. తేదీ ప్రకటించిన తర్వాత భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులుకావాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే శిరీషాదేవి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఆదేశించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రజాదర్బార్‌ను నిర్వహించి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, రహదారులను ఏర్పాటు చేయాలని, కొండపోడు భూములకు పట్టాలను ఇప్పించాలని తదితర సమస్యలపై వినతులు సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్కరూ సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతోనే ప్రతివారం ప్రజా దర్బార్‌ను నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. ఇందులో భాగంగానే ప్రతి శుక్రవారం వచ్చే వినతులను సంబంధిత అధికారులకు అందిస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాసయాదవ్, తెదేపా మండల అధ్యక్షుడు అనంతమోహన్, నాయకులు పతివాడ రమణ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: ప్రజాదర్బార్‌లో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

వేడినీళ్లకు వెచ్చించాల్సిందే..!

● అసలే చలి.. ఆపై చన్నీటి స్నానం..

● జీజీహెచ్‌లో 'అమ్మ'కు అవస్థ

ప్రస్తుతం శీతాకాలం నేపథ్యంలో జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం పది గంటలు దాటినా చలి తీవ్రత తగ్గడం లేదు. ఈ సమయంలో వేడినీటి స్నానం, గోరు వెచ్చని నీరు తాగడం శ్రేయస్కరమని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. చన్నీటి స్నానం చేయాలంటే అందరికీ ఇబ్బందే. అదీ బాలింతలు, గర్భిణులు, పసికందులైతే ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముంది. రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మాతాశిశు విభాగంలో ప్రసవానికొచ్చిన గర్భిణులు, పురుడు పోసుకున్న బాలింతలకు చన్నీటితో కష్టాలు తప్పడం లేదు.

–న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం, కోటగుమ్మం

జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగంలో చికిత్స పొందుతున్న బాలింతలు

జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగానికి రోజుకు 150కు పైగా ఓపీతోపాటు 15 వరకు ప్రసవాలు జరుగుతాయి. గర్భిణులు, బాలింతలకు 100 పడకలున్నాయి.

కానరాని సౌకర్యం..

నిత్యం జిల్లాతోపాటు మన్యం, కోనసీమ ప్రాంతాల వాసులు ఎక్కువగా వస్తుంటారు. పురుడు కోసం వచ్చిన వారు వారం నుంచి పది రోజులు వార్డుల్లో ఉండాల్సి ఉంది. జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో మాతాశిశు విభాగాలకు వేడినీళ్ల కోసం గీజర్ల సౌకర్యం ఉంటుంది. ఇంత పెద్దాసుపత్రి అయినా ఇక్కడ ఆ సౌకర్యం లేక బాలింతలు, గర్భిణులు స్నానాలకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి.

బయట కొనుగోలు చేసి..

చలి తీవ్రత తట్టుకోలేక కొందరు ఆసుపత్రి బయట వేడి నీళ్ల బకెట్‌కు రూ.80 చెల్లించి కొనుగోలు చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగేందుకు సైతం వేడినీళ్లు రావడం లేదని వాపోతున్నారు. వాటిని లీటరు రూ.30-40 చెల్లించి కొనుగోలు చేసుకుంటున్నామని పోలవరం జిల్లాకు చెందిన ఓ బాలింత సహాయకురాలు ఆవేదన వ్యక్తం చేశారు. మన్యం ప్రాంతం నుంచి వచ్చే గర్భిణులు, బాలింతల సహాయకులు జీజీహెచ్‌లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వారి కోసం ప్రత్యేకంగా 'బర్త్ వెయిటింగ్ హాలు' పేరిట భవనం ఉండేది. సంబంధిత అధికారులు స్పందించి గీజర్ల కొనుగోలుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

(c) eenadu

జూనియర్స్ శుభారంభం.. సీనియర్స్ వీరవిహారం

శ్యామల సెంటర్, రాజానగరం, న్యూస్‌టుడే: ఈనాడు క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో జూనియర్లు శుభారంభం చేయగా.. సీనియర్లు బ్యాట్ ఝుళిపించారు. రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' ఈనాడు స్పోర్ట్స్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. శుక్రవారం జరిగిన పోటీల్లో ఏపీఎస్, పీఆర్ జట్టు, గైట్ ఇంజనీరింగ్ జట్టు మధ్య జరిగిన మ్యాచ్‌లో 45 పరుగుల అత్యల్ప స్కోరు నమోదైంది. జూనియర్ మ్యాచ్‌లో మెగా జట్టు 104 పరుగుల మైలురాయిని నమోదు చేయడం విశేషం.

సత్తాచాటిన శ్రీరాజరాజేశ్వరి జట్టు క్రీడాకారులు

రాజరాజేశ్వరి గెలుపు..

సంహిత జూనియర్ కళాశాల (రావులపాలెం), శ్రీరాజరాజేశ్వరి జూనియర్ కళాశాల (పెద్దాపురం) మధ్య మ్యాచ్‌లో శ్రీరాజరాజేశ్వరి జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సంహిత జట్టు 7వికెట్ల నష్టానికి 92పరుగులు చేసింది. ఇందులో 30కు పైగా పరుగులు బైస్ రూపంలో రావడం విశేషం. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీరాజరాజేశ్వరి జట్టు కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 93 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా సాధించింది. జట్టులోని ఎ.గణేష్ 4 ఫోర్లతో 31 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ (క్రికెటర్ ఆఫ్ ది డే) మౌజెన్ (59 పరుగులు)

అర్ధ సెంచరీతో అదరగొట్టాడు..

ఆదికవి నన్నయ యూనివర్సిటీ, రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్) మధ్య మ్యాచ్‌లో ఆర్ట్స్ కళాశాల జట్టు గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆర్ట్స్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు మూడు వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. ఇందులో జె.మౌజెన్ 30 బంతుల్లో 59 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నన్నయ యూనివర్సిటీ జట్టు రెండో ఓవర్లోనే కీలకమైన వికెట్లు కోల్పోయి పరుగులు చేయడంలో తడబడింది. 9 వికెట్ల నష్టానికి 60 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. మౌజెన్ బౌలింగ్‌లోనూ రాణించి 2 ఓవర్లలో 5 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీశారు. అతనే స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డేగా నిలిచాడు.

ప్రతిభ చాటిన రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల జట్టు

హోరాహోరీగా ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నీ

గెలుపొందిన గైట్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడాకారులు

గైట్ బౌలర్ల మెరుపులు..

ఏపీఎస్ అండ్ పీఆర్‌ఆర్, గైట్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గైట్ జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఏపీఎస్ అండ్ పీఆర్‌ఆర్ జట్టు 10 ఓవర్లు కేవలం 45 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. గైట్ జట్టులోని బౌలర్ కుమార్ 2 ఓవర్లు వేసి 5పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపుతిప్పారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గైట్ జట్టు ఒక వికెట్ కోల్పోయి కేవలం 4.5 ఓవర్లలోనే 48 పరుగులు చేసి విజయకేతనం ఎగురవేసింది.

విజేతగా నిలిచిన పైడా ఇంజినీరింగ్ కళాశాల జట్టు

పైడా.. ఆఖరులో పుంజుకుని

పైడా ఇంజినీరింగ్ కళాశాల (కాకినాడ), గైట్ డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పైడా జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచిన గైట్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించగా నిర్ణీత 10 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 70పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పైడా జట్టు 6వికెట్ల నష్టానికి 9.4 ఓవర్లలో 74పరుగులు చేసి విజయం సాధించింది. ఒకానొక దశలో పైడా జట్టు ఓటమి అంచుల వరకు వెళ్లగా ఆఖరి ఓవర్లో బ్యాటర్లు పుంజుకొని జట్టును గెలిపించారు. ఈ జట్టులోని మాధవ్ 25 బంతుల్లో 32 పరుగులు చేసి చక్కని విజయం అందించారు.

నేటి మ్యాచ్‌లు (శనివారం)

గ్రౌండ్ - 1 ఉదయం 8 గంటలకు: కైట్- 2(కాకినాడ) x బీవీసీ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల(భట్లపాలెం). ● ఉదయం 11 గంటలకు: ఐడియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (కాకినాడ) x కైట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (కాకినాడ). ● మధ్యాహ్నం 2 గంటలకు: చైతన్య ఇంజినీరింగ్ కళాశాల x ఎస్‌కేజీఆర్ అండ్ ఎస్ఎస్ కుమారి జూనియర్ కళాశాల (తాళ్లపూడి)

గ్రౌండ్ - 2 ఉదయం 8 గంటలకు: కైట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(కాకినాడ) x మంగిన గైరయ్య కళాశాల(లక్కవరం) ఉదయం 11 గంటలకు: గొలుగూరి బాపిరాజు జూనియర్ కళాశాల(అనపర్తి) x దివ్య జూనియర్ కళాశాల (రాజానగరం).

విజయం సాధించిన మెగా జూనియర్ కళాశాల జట్టు

'మెగా' విజయం..

మెగా జూనియర్ కళాశాల (రాజమహేంద్రవరం), శ్రీరాజరాజేశ్వరి (కాకినాడ) మధ్య మ్యాచ్‌లో మెగా జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన మెగా జూనియర్ జట్టు 6 వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. ఈ జట్టులో హృతికేష్ 16 బంతుల్లో 30 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీరాజరాజేశ్వరి జట్టు 7వికెట్ల నష్టానికి 71 పరుగులు మాత్రమే చేసింది.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL UNIVERSITY (DEEMED TO BE)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAHMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
Medical Partner: GSL
FM Partner: Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు

రైతుల హక్కుల పరిరక్షణ ఘనత చంద్రబాబుదే : మంత్రి దుర్గేష్

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్. వేదికపై రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ శేషారావు తదితరులు

నిడదవోలు, న్యూస్‌టుడే: రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసి, వారి హక్కులను పరిరక్షించిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు మండలం సూరాపురంలో 166 మంది రైతులకు శుక్రవారం పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో రీసర్వే చేసి భూములకు సంబంధించి 13,477 పట్టాదారు పాసు పుస్తకాలను క్రమపద్ధతిలో రైతులకు అందిస్తామన్నారు. వీటిలో లోపాలుంటే అధికారుల దృష్టికి తీసుకెళితే సరి చేస్తారన్నారు. మన తాత, నాన్న సంపాదించిన ఆస్తిపై ఎవరి ఫొటోలో ఉంటే ఎలా అని, అది మన కర్మ అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వాటిని తొలగించి రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తోందన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచి వద్దిరెడ్డి శ్రీలక్ష్మి, తహసీల్దార్ నాగరాజు నాయక్, కూటమి నాయకులు వెలగన సూర్యారావు, పోలిరెడ్డి వెంకటరత్నం, కొరశిఖ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మండపేట-కపిలేశ్వరపురం రోడ్డుకు రూ.70లక్షలు

మండపేట, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గం పరిధిలో మండపేట-కపిలేశ్వరపురం రహదారి నిర్మాణానికి రూ.70లక్షలు మంజూరైనట్లు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలోనూ ఈ రహదారికి రూ.85లక్షలు మంజూరు చేయడంతో కొంతమేరకు రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం రోడ్డు అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. మిగిలిపోయిన రోడ్డు పనులకు ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

ధవళేశ్వరం: పోలవరం ప్రాజెక్టు భూసేకరణ ప్రత్యేక కలెక్టరు ఎస్ సరళావందనం వృత్తినే దైవంగా భావించారని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్ అన్నారు. ప్రత్యేక కలెక్టరు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోల సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో 36 ఏళ్లుగా వివిధ హోదాలలో అంకితభావంతో పనిచేశారన్నారు. శాలువాతో సత్కరించారు. పీఏ టు స్పెషల్ కలెక్టర్ రాజేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్లు సతీష్, చంద్రశేఖర్, ముక్కంటి, నాగ మల్లేశ్వరరావు, ఆంజనేయులు, కనకరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ సభలో మాట్లాడుతున్న పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్

ఇద్దరికి ఉత్తమ రైతు పురస్కారం

పొగాకు బోర్డు ఈడీ విశ్వశ్రీ, ఛైర్మన్ యశ్వంత్ కుమార్ నుంచి పురస్కారం అందుకుంటున్న రామకృష్ణ, వెంకటేశ్వరరావు

గోపాలపురం: పొగాకు బోర్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుని సాగులో మంచి ఫలితాలు సాధించి రైతులకు అందించే ఉత్తమ పురస్కారానికి ఈ ఏడాది గోపాలపురం వేలం కేంద్ర పరిధిలో వాదాలకుంటకు చెందిన ఆచంట వెంకట రామకృష్ణ, దేవరపల్లి వేలం కేంద్రం రైతు వల్లేపల్లి వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు. గుంటూరులోని ఒక ప్రైవేటు పంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు బోర్డు ఈడీ విశ్వశ్రీ, ఛైర్మన్ యశ్వంత్ కుమార్ చేతుల మీదుగా వారు పురస్కారం అందుకున్నారు. వేలం కేంద్ర అధికారులు, పొగాకు రైతులు అభినందించారు.

రూ.లక్షలు వెచ్చించినా.. లక్ష్యానికి దూరం

● పర్యవేక్షణ లోపంతో నిరుపయోగంగా నీటితొట్టెలు

న్యూస్‌టుడే, తాళ్లపూడి, గోపాలపురం

పంచాయతీల్లో ఏర్పాటు చేసిన తొట్టెలు నిరుపయోగంగా మారాయి. కొన్నిచోట్ల పైపులైన్ లేకపోవడం, ఉన్నచోట లీకేజీలు ఇందుకు కారణంగా కనిపిస్తున్నాయి. దీంతో మూగజీవాల దాహార్తి తీర్చాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.

గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, చాగల్లు, తాళ్లపూడి తదితర మెట్ట ప్రాంత మండలాల్లో భూగర్భ జలమట్టం పరిస్థితి దయనీయంగా ఉంది. మిగిలిన డెల్టా మండలాల్లోనూ పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదు. వేసవిలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. మూగజీవాలు తాగునీటికి తహతహలాడుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి ఉపాధి హామీ పథకంలో నీటి తొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వాటికి పైప్‌లైన్ ఏర్పాటు చేసి పంచాయతీల పర్యవేక్షణలో నీరు నింపి.. పశుసంవర్ధక, పంచాయతీరాజ్‌శాఖలు నిర్వహణ చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు. గత తెదేపా హయాంలో నిర్మించిన కొన్ని నీటితొట్టెలు కొన్ని ఉపయోగంలో ఉన్నా... కొత్త వాటికి నిధులు మంజూరు చేశారు. దీంతో జిల్లాలో లక్ష్యానికి మించి నిర్మాణాలు చేపట్టారు. ఇందుకు ఒక్కొక్క దానికి రూ. 36 వేల చొప్పున జిల్లా మొత్తం మీద రూ. 79.92 లక్షలు మంజూరు చేశారు. తొట్టెల నిర్మాణాలు పూర్తి చేసినా.. చాలాచోట్ల పైపులైను ఏర్పాటు చేయలేదు. దీంతో నీటి వసతి లేక అలంకారప్రాయంగా మారాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పథకం లక్ష్యం నెరవేరలేదు. పశువుల దాహార్తి తీరక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూగజీవాలు తాగునీటికి ఇబ్బంది పడకుండా తొట్టెలను నిరంతరం నీటితో నింపి అందుబాటులోకి తీసుకు రావాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలిచ్చినట్లు డ్వామా ఏపీడీ రామ్‌ప్రసాద్ తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఇలా..

మండలాలు	19
నిర్మాణ లక్ష్యం	207
పూర్తయినవి	222
ఒక్కో దానికి	36వేలు
ఖర్చుచేసిన మొత్తం	79.92లక్షలు

నీరు లేక అలంకారప్రాయంగా..

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (03 జనవరి 2026, శనివారం), రేపు (04 జనవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

65 అడుగుల సాయిబాబా

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మరువాడ గ్రామంలో బాబా ఆలయం వద్ద సుమారు 120 అడుగుల ఎత్తుగల మహాస్తూపంపై 65 అడుగుల సాయిబాబా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ స్తూపంపై త్రిముఖ సాయిబాబా విగ్రహం చూపరులను ఆకట్టుకుంటుంది. గత వారం రోజుల ముందు నుంచి ప్రారంభమైన విగ్రహ ఆవిష్కరణ పూజలు పూర్తికావడంతో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గ్రేడ్-I వీఆర్వోలకు ఉద్యోగోన్నతులు

వీఆర్వోలకు నియామకపత్రాలను అందిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ కలెక్టరేట్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గ్రేడ్-1 గ్రామ రెవెన్యూ అధికారులు(వీఆర్వో)గా పనిచేస్తున్న 34 మందికి రెవెన్యూ శాఖలో సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతులు కల్పించారు. ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసి, శుక్రవారం నియామకపత్రాలను అందజేశారు. వీరికి ఆయా జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు మాట్లాడుతూ రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగోన్నతులను రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో, కలెక్టర్ చొరవతో సాకారమయ్యాయని చెప్పారు. ఉద్యోగోన్నతుల కల్పనకు కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పరిపాలనాధికారి సాధనాల రామ్మోహన్ చేసిన కృషి చేశారని పేర్కొన్నారు. సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మద్దాల బాపూజీ, రాష్ట్ర సహాయ కార్యదర్శి అనిశెట్టి రామకృష్ణ, సాధనాల యల్లేశ్వరరావు, అల్లాడి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర పోస్టులను దరఖాస్తుల ఆహ్వానం

మసీదు సెంటర్, కాకినాడ నగరం: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా సొసైటీ(పాఠశాల విద్యాశాఖ) ద్వారా నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధనేతర పోస్టులను పొరుగు సేవల ప్రాతిపదికన 2026 సంవత్సరానికి భర్తీ చేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు డీఈవో పి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏఎన్ఎం, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, వార్డెన్, పార్ట్‌టైమ్ టీచర్, చౌకీదార్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ తదితర పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. దరఖాస్తులను ఈ నెల 11వ తేదీ లోపు సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయంలో అందజేయాలన్నారు.

మద్యం మత్తులో గొడవ.. స్నేహితుడిపై హత్యాయత్నం

రాజానగరం: నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటూ మద్యం మత్తులో నలుగురు స్నేహితులు ఘర్షణ పడ్డారు. అందులో ఒకరిపై హత్యాయత్నం చేసిన ఘటన రాజానగరం పోలీసుస్టేషన్ పరిధిలోని కొంతమూరులో శుక్రవారం జరిగింది. కొంతమూరు భవానీపురానికి చెందిన ఆటోడ్రైవర్ మంద భరత్‌కృష్ణ తన ముగ్గురు స్నేహితులతో గురువారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు చేసుకున్నాడు. తెల్లవారుజామున నాలుగు గంటలకు భరత్‌కృష్ణ స్వల్ప గాయాలతో ఇంటికొచ్చాడు. తండ్రి రామకృష్ణ గమనించి కారణమడిగితే ప్రమాదం ఏం లేదని, చిన్న గొడవ జరిగిందని బదులిచ్చాడు. శుక్రవారం ఉదయం 6.30 గంటలకు అతని ముగ్గురు స్నేహితులు ద్విచక్రవాహనంపై భరత్‌కృష్ణ ఇంటికొచ్చారు. పని ఉందని అతనిని బయటకు తీసుకెళ్లారు. ఆపై తమ వెంట తెచ్చుకున్న చాకుతో అతని ఛాతి దిగువ భాగం, పొట్ట పైభాగంలో పొడిచి పరారయ్యారు. స్పృహ కోల్పోయిన భరత్‌కృష్ణను స్థానికులు గుర్తించి రామకృష్ణకు సమాచారం అందించారు. ఆయన వచ్చి కుమారుడిని చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. శస్త్రచికిత్స జరిగిందని, ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారని సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ తెలిపారు. దీనిపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని ఎస్సై ప్రియకుమార్ తెలిపారు.

సేద్యం కలిసిరాక.. అప్పులు తీర్చలేక

● విషం కలిపిన మద్యం తాగిన యువకుడు ● చికిత్స పొందుతూ మృతి

తాళ్లపూడి: వ్యవసాయంలో వరుస నష్టాలు రావడంతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక విషం కలిపిన మద్యం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా పోలవరం మండలం కొత్త పట్టిసీమకు చెందిన గంటా రాధాకృష్ణ(22) వ్యవసాయంలో నష్టాల కారణంగా భారీగా అప్పులు చేశాడు. వాటిని తీర్చే మార్గం లేక గత ఏడాది డిసెంబరు 31వ తేదీ సాయంత్రం ఇప్పుడే వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయటకు వచ్చాడు. తాళ్లపూడి మండలం పైడిమెట్ట ఎత్తిపోతల పథకం సమీపంలో విషం కలిపిన మద్యం తాగాడు. ఆ విషయం తన గ్రామానికి చెందిన ఒకరికి చరవాణి ద్వారా సందేశం పంపించడంతో తండ్రి శ్రీనివాసు, బంధువులు అక్కడకు చేరుకుని రాధాకృష్ణను చికిత్స నిమిత్తం తాళ్లపూడిలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్చారు. అక్కడి నుంచి పోలవరం ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. దీనిపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వేగులయ్య శుక్రవారం తెలిపారు.

స్క్రబ్ టైఫస్ కేసుతో అప్రమత్తం

ప్రత్తిపాడు: మండలంలోని రాచపల్లికి చెందిన మహిళకు స్క్రబ్ టైఫస్ నిర్ధారణ కావడంతో పీహెచ్‌సీ యంత్రాంగం అప్రమత్తం అయ్యారు. గ్రామానికి చెందిన 64 ఏళ్ల నాగభూషణం వాంతులు, తలనొప్పి, జ్వరంతో బాధపడుతూ గత నెల 26న కాకినాడ జీజీహెచ్‌లో చేరారు. పరీక్షలు నిర్వహించగా ఆమెకు స్క్రబ్ టైఫస్ పాజిటివ్ అని వైరాలజీ నివేదిక వచ్చింది. దీంతో ఆమె అక్కడే చికిత్స పొందుతున్నారని రాచపల్లి పీహెచ్‌సీ డాక్టర్ గీతాసుధ తెలిపారు. రాచపల్లిలోని ఆమె నివాసం, పరిసర ప్రాంతాలను అప్రమత్తం చేయడంతో పాటు శుభ్రత చర్యలు చేపట్టారు. బాధితురాలు కోలుకుంటోందని డాక్టర్ చెప్పారు.

5న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 5న కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డెక్కన్ కెమికల్స్, హోండాయ్ మోబీస్, ఇసుజు మోటార్స్, ఇండో ఎంఐఎం, ఫాక్స్‌కాన్, బజాజ్ క్యాపిటల్ కంపెనీలు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో వివిధ పోస్టులకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు 7799376222 ఫోను నంబరు, www.vikasajobs.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. ఆసక్తి ఉన్నవారు సోమవారం ఉదయం 9 గంటలకు విద్యార్హత పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

ఫ్లెక్సీపై రప్పా రప్పా 2.0

● కాకినాడ జిల్లాలో ఇద్దరు యువకుల బైండోవర్

ప్రత్తిపాడు: వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో ఏర్పాటుచేసిన ఓ ఫ్లెక్సీ చర్చనీయాంశమైంది. రప్పా రప్పా 2.0 అంటూ కొందరు వైకాపా కార్యకర్తలు దీనిని ఏర్పాటుచేయడంతో ప్రత్తిపాడు పోలీసులు స్పందించారు. ఆ ఫ్లెక్సీని ఎస్సై లక్ష్మీకాంతం తీయించివేశారు. ఆ గ్రామానికి చెందిన టి.రాజా, సీహెచ్.దావీదులపై బైండోవరు కేసు నమోదు చేశారు. తహసీల్దార్ సూర్యప్రభ ముందు శుక్రవారం వారిని హాజరుపరిచారు. ఫ్లెక్సీలు వివాదాస్పదమై శాంతిభద్రతలకు భంగం కలగకూడదనే ముందస్తు చర్యగా బైండోవరు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారం రేటు	147-00
రిటైల్ లైవ్	174-00
డ్రెస్డ్	252-00
స్కిన్‌లెస్	287-00

కూతురి కాపురాన్ని చక్కదిద్దేందుకు వెళ్లి..

- క్షణికావేశంలో గోదావరిలో దూకి మహిళ గల్లంతు
- కుమార్తె, మనుమరాలిని కాపాడిన స్థానికులు

ఈగల ధనలక్ష్మి (పాత చిత్రం)

కొవ్వూరు పట్టణం: కూతురి కాపురాన్ని చక్కదిద్దేందుకు వెళ్లి సమన్వయం కుదరదని తెలిసి ఆమె, మనుమరాలితో కలిసి చనిపోవాలనుకున్న ఓ తల్లి గోదావరిలో దూకి గల్లంతైంది. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం రోడ్‌కం రైలు వంతెనపై చోటుచేసుకుంది. బాధితులు, స్థానికుల వివరాల ప్రకారం.. దేవరపల్లి మండలం దుద్దుకూరుకు చెందిన ఈగల ధనలక్ష్మి(40) తన కుమార్తె విజయకుమారిని మండపేటకు చెందిన బూసాల విజయ్‌కుమార్‌కు ఇచ్చి 2020లో వివాహం చేశారు. వారికి నాలుగేళ్ల కుమారుడు మోక్షిత్, ఏడాదిన్నర కుమార్తె లక్ష్మీ ప్రసన్న ఉన్నారు. లారీ డ్రైవరుగా పని చేసే వినయ్‌కుమార్ భార్యను వేధిస్తున్నాడని, మనస్పర్థల కారణంగా కొన్నాళ్లుగా ఘర్షణ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ధనలక్ష్మి శుక్రవారం ఉదయం మండపేట వెళ్లారు. గొడవలు జరగడంతో కుమార్తె, మనుమరాలితో కలిసి మధ్యాహ్నం బయటకు వచ్చేశారు. ఆ సమయంలో మనుమడు పాఠశాలకు వెళ్లాడు. ముగ్గురూ రాజమహేంద్రవరం వచ్చి గోదావరిలో దూకాలని నిర్ణయించుకున్నారు. ఆటోలో వంతెనపైకి వచ్చారు. కొంతదూరం నడిచాక ఉన్నట్లుండి ధనలక్ష్మి గోదావరిలో దూకారు. ఆ వెంటనే విజయకుమారి దూకబోగా స్థానికులు అడ్డుకున్నారు. కొవ్వూరు పట్టణ పోలీసులు వెళ్లి రోదిస్తున్న విజయకుమారి, చిన్నారిని స్టేషనుకు తీసుకొచ్చారు. గల్లంతైన ధనలక్ష్మి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వాహన రాకపోకలు అరగంట పాటు నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్రమబద్ధీరించారు.

నా వల్లే అమ్మకు ఇంత కష్టం..

నేను బాగుండాలని, కుటుంబాన్ని చక్కదిద్దాలని అమ్మ కోరుకునేది. ముగ్గురం చనిపోవాలని అనుకున్నా అమ్మ నా కళ్ల ముందే గోదావరిలో దూకి గల్లంతైంది. ఇప్పుడు నేనేం చేయాలంటూ విజయకుమారి ఆవేదన చెందుతోంది. అభం శుభం తెలియని చిన్నారి చూపులు అక్కడ ఉన్న అందరినీ కలచివేశాయి.

మేమున్నాం.. మీకు తోడుగా
రంపచోడవరం 9490877172 | అడ్డతీగల 9491575045
దేవీపట్నం 7673936638 | గంగవరం 9493541083

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి-గుర్తేడు ప్రధాన రహదారిలోని ఉప్పరిగోతులు వద్ద ఘాట్ రోడ్డు శిథిలావస్థకు చేరుకుంది. దారంతా గోతులు ఏర్పడడంతో ప్రమాదకరంగా మారింది. ద్విచక్రవాహన దారులు అదుపు తప్పి పడిపోతున్నారు. – భగవతి, ఉప్పరిగోతులు, ✔: రహదారి మరమ్మతులకు చర్యలు చేపడతాం. – చైతన్య, డీఈఈ, గి.సం.ఇంజినీరింగ్ విభాగం

గుర్తేడులో సమస్యలు గుర్తించరూ..

ఇదీ స్వరూపం
మొత్తం గ్రామాలు: 59
పంచాయతీలు: 05
జనాభా: 13,228

స్థల సేకరణకు యత్నాలు..

వై.రామవరం, న్యూస్‌టుడే

రెండునెలల క్రితం వరకూ వై.రామవరం మండలంలో 17 పంచాయతీలు ఉండేవి. వాటిలో 5 పంచాయతీలను గుర్తేడు మండలంగా ఏర్పాటు చేశారు. అందులో బొడ్డగండి మేజర్ పంచాయతీ. మిగిలిన గుర్తేడు, పాతకోట, కానివాడ, దారగడ్డలు మైనర్ పంచాయతీలు. ఎగువ ప్రాంతంలో ఉన్న అయిదు పంచాయతీలను కలిపి ప్రస్తుత ప్రభుత్వం గుర్తేడు మండలంగా ఏర్పాటు చేసింది. మండలం ఏర్పాటు చేసిన నాటి నుంచి ఆయా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు అధికారులు స్థలాల సేకరణ ప్రారంభించారు. అంతేకాకుండా పోలవరం జిల్లా ఏర్పాటు చకచక జరిగిపోవడం.. ఈ నెల 1వ తేదీ నుంచి పరిపాలన ప్రారంభం కావడంతో గుర్తేడు మండల ప్రజల్లో ఆశలు చిగురించాయి. జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు.

అధ్వానంగా వై.రామవరం-గుర్తేడు రహదారి

ఇబ్బందులు ఇలా..

▪ వై.రామవరం నుంచి గుర్తేడు వెళ్లేందుకు గతంలో పనికి ఆహార పథకంలో భాగంగా రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. అప్పటి నుంచి రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. కంకర వేసి వదిలేశారు.

▪ గతంలోనే గుర్తేడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి తెచ్చినా సిబ్బంది ఉండేందుకు నివాస భవనాలను నిర్మించలేదు.

▪ పోలీసు స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా.. నేటికీ నిర్మాణం పూర్తి కాలేదు. ▪ మండలంలో సింగిల్ ఫేజ్ విద్యుత్తు మాత్రమే ఇప్పటికీ వినియోగంలో ఉంది. దీంతో లోవోల్టేజీ సమస్య వేధిస్తోంది. వీటన్నింటిపై అధికారులు దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని మండల వాసులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పరామర్శ

రంపచోడవరం, న్యూస్‌టుడే: బూసిగూడెం గ్రామంలో విద్యుదాఘాతం జరిగి బచ్చుల సత్యవతి ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోవడం బాధాకరమని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల సత్యవతి ఇల్లు కాలిపోవటంతో కట్టుబట్టలతో మిగిలిపోయారు. విషయం తెలిసిన వెంటనే బొజ్జిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యావసర సరకులు, కూరగాయలందించారు. ప్రభుత్వం ద్వారా ఇంటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

సత్యవతి కుటుంబానికి నిత్యావసర సరకులు అందిస్తున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

ఎస్సై ఆర్థిక సాయం

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరంలో జరిగిన అగ్నిప్రమాద బాధితుడు వేముల పల్లి రామారావుకు ఎస్సై రామకృష్ణ రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ధైర్యంగా ఉండాలన్నారు. బాధితులను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

రాయవరంలో భూ పట్టాల పంపిణీ

దేవీపట్నం, న్యూస్‌టుడే: వి.రామన్నపాలెం పంచాయతీ పరిధిలోని రాయవరంలో శుక్రవారం గిరిజన రైతులకు భూ పట్టాలను పంపిణీ చేసినట్టు తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కుటకరాయి 55, రాయవరం 74, అంగులూరు 67 మొత్తం 196 మంది రైతులకు పట్టాలు మంజూరయ్యాయన్నారు. రాయవరంలో పట్టాల పంపిణీ పూర్తి చేశామన్నారు.

పుష్కరాల పనులపై సమీక్ష

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాల నాటికి నగరంలో మౌలిక వసతులు మెరుగుపర్చాలని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్ల విస్తరణ, కాలువలు, వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, పుష్కర శిబిరాలపై నివేదిక అందజేయాలన్నారు. అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, ఎస్ఈ రీటా, ఎంహెచ్ఓ వినూత్న, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ▸నగరంలో కంబాలచెరువు పార్కును కమిషనర్ రాహుల్ మీనా సందర్శించారు. పార్కులో చేపట్టాల్సిన పనులపై ఆదేశాలు జారీ చేశారు.

ఆర్ట్స్ కళాశాలకు ఐఎస్‌వో గుర్తింపు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో పునఃధ్రువీకరణ పత్రం వచ్చింది. కళాశాలలో పర్యావరణం, విద్యా సంస్థలు, సమాచార భద్రత, ఇంధనశక్తి తదితర విభాగాల్లో ఉత్తమ ప్రమాణాలకు ఐఎస్‌వో పత్రం దక్కిందని గర్వకారణమని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు అన్నారు. పునఃధ్రువీకరణ ప్రక్రియలో ఈవా క్వాలిటీ సర్టిఫికేషన్ సర్వీసెస్ ఆడిటర్, కన్సల్టెంట్ శ్రీనివాస్ మద్దిపాటి సహకారం అందించారన్నారు.

మద్యం అనర్థాలపై అవగాహన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని జడ్డంగి ఎస్సై చినబాబు అన్నారు. గంజాయి, సారా తాగటంపై అనర్థాలు, రహదారి భద్రతా నియమాలపై దోనెలపాలెంలో శుక్రవారం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వాహన చోదకులు శిరస్త్రాణం ధరించాలని, మద్యం మత్తులో ధ్వనులు చేస్తూ వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. బాల్య వివాహాలతో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకులకు వాలీబాల్ కిట్ అందజేశారు.

యువకులకు వాలీబాల్ కిట్ అందజేస్తున్న ఎస్సై

రెండు నెలలుగా తాగునీటి కష్టాలు

దేవీపట్నం, న్యూస్‌టుడే: మన్యం, మైదాన ప్రాంతాల ప్రజలు దాదాపు రెండు నెలలుగా తాగునీటి కష్టాలు తప్పడం లేదు. సీతానగరం మండలం పురుషోత్తపట్నంలోని 'సత్యసాయి తాగునీటి పథకం' ద్వారా ఇందుకూరుపేటలో నిర్మించిన సత్యసాయి పంపు హౌస్‌కు ఆలం (పటిక) లేకపోవడంతో సరఫరా నిలిచిపోయింది. కొద్ది రోజుల క్రితమే ఆలం వచ్చింది. నీటి సరఫరా పునః ప్రారంభమవుతుందనుకుంటే ఇంతలోనే మోటార్లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో రెండు నెలలుగా నీటి సరఫరా లేక స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలవరం ముంపు గ్రామాల నిర్వాసితులు సైతం ఈ పథకంపైనే ఆధారపడుతుండడంతో వారికి కూడా నీటి కష్టాలు తప్పడం లేదు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వదలని మంచు.. తగ్గని చలి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: కొన్ని రోజులుగా మన్యంలోని మారేడుమిల్లి ప్రాంతాన్ని మంచు కమ్మేస్తుంది. ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. మారేడుమిల్లి చుట్టూ దట్టమైన అటవీ ప్రాంతాలు విస్తరించి ఉండడం.. ఎటుచూసినా కొండలతో ప్రకృతి అందాలు ప్రతిబింబిస్తుండడంతో మంచు దట్టంగా ఏర్పడి పరిసర గ్రామాలను కనిపించకుండా చేస్తున్నాయి. ఉదయం సుమారు 10 గంటల వరకు సూర్యుడు కనిపించడం లేదు. చలి తీవ్రత విపరీతంగా ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉష్ణోగ్రత కనిష్ఠంగా 10 డిగ్రీలు నమోదవుతుంది. వృద్ధులు, చిన్న పిల్లలు సాయంత్రమైతే ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణాలు చేసే వారు శ్వాస సంబంధిత సమస్యలతో అనారోగ్యానికి గురవుతున్నారు. గుడిస, చావడికోట, దుంపవలస, వలస వంటి పర్యటక ప్రదేశాలకు వెళ్లే సందర్శకులు మంచులో ప్రయాణం చేస్తూ అస్వస్థతకు గురవుతున్నారు.

మారేడుమిల్లిలో ఉదయం 10 గంటల సమయంలో

అసంపూర్తి భవనంతో ఇక్కట్లు

వై.రామవరం, న్యూస్‌టుడే: వై.రామవరం మండలం యార్లగడ్డ గ్రామంలో నిర్మించిన ఆరోగ్య కేంద్రం నిర్మాణం (వెల్‌నెస్ భవనం) అసంపూర్తిగా నిలిచిపోయింది. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన నిర్మాణ పనులు నేటికీ పూర్తికాలేదు. ఇప్పటికీ స్థానికులు, గర్భిణులు, బాలింతలు చికిత్స నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. రూ. 17.5 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని పూర్తి చేసేందుకు 2020 సంవత్సరంలో అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. తరువాత నిధులు మంజూరు కాక నిర్మాణాన్ని గాలికొదిలేశారు. భవనం అందుబాటులోకి రాకపోవడంతో ప్రాథమిక చికిత్స కూడా ఇబ్బంది పడుతున్నట్లు పలువురు ఆవేదన చెందుతున్నారు. దీనిపై సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ ఏఈ సత్యనారాయణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. అప్పట్లో నిధులు పూర్తిగా విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. మొత్తం రూ. 11 లక్షల వరకు మాత్రమే విడుదల చేయడం జరిగిందన్నారు. మిగిలిన నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.

మలుపుతో జాగ్రత్త

దేవీపట్నం, న్యూస్‌టుడే: మండలంలోని పెదభీంపల్లి ఆర్‌అండ్‌ఆర్ పునరావాస కాలనీ 2- పజుల్లా బాద్ గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారిపై ప్రమాదకరమైన మలుపు కారణంగా వాహనచోదకులు భయాందోళనకు గురవుతున్నారు. ఇక్కడ ఎటువంటి హెచ్చరిక బోర్డు లేకపోవడం, పక్కనే భారీ వృక్షం ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలవరం నిర్వాసితులు ఇందుకూరుపేట, పరిసర ప్రాంతాలకు రావడంతో రాకపోకలు పెరిగిపోయాయి. దీంతో రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందన్నారు. అధికారులు దీనిపై చర్యలు తీసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

వాగులో వ్యర్థాలను వదలడంపై ఆగ్రహం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి-చింతూరు ప్రధాన రహదారి, సోమిరెడ్డిపాలెంలోని కొండవాగులో సెప్టిక్ వ్యర్థాలను వదులుతుండడంతో సెప్టిక్ ట్యాంక్ వాహన సిబ్బందిని స్థానికులు అడ్డుకున్నారు. నిత్యావసరాలు, వస్త్రాలు ఉతికేందుకు వినియోగిస్తున్న కొండవాగులో వ్యర్థాలు కలపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి పర్యాటకంగా అభివృద్ధి చెందుతుండడంతో అతిథి గృహాలు విరివిగా పెరిగిపోయాయి. మరుగుదొడ్ల వ్యర్థాలను శుభ్రం చేసేందుకు వచ్చిన సెప్టిక్ ట్యాంక్ శుభ్రత వాహనాలు ఎక్కడబడితే అక్కడ వ్యర్థాలు వదిలేస్తున్నాయన్నారు. దీంతో స్థానికులు చర్మ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. కుండాడ సర్పంచి కుండ్ల ప్రభాకర్‌రెడ్డి, మారేడుమిల్లి పెసా కమిటీ ఉపాధ్యక్షుడు పల్లాల చిన్నారెడ్డి సంబంధిత వాహన సిబ్బందిని నిలదీశారు. పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా సాయి మందిరం వార్షికోత్సవం

మోతుగూడెం, న్యూస్‌టుడే: సద్గురు సాయి మందిరం 13వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణ సాయి నామస్మరణతో మార్మోగింది. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి పూజలు చేశారు. సాయి సేవకులు పప్పు విశ్వనాథం, కొట్టు శ్రీనివాసరావు, సత్యనారాయణ, అర్చక స్వామి శ్రీనివాసరావు అర్చనలు, పంచామృత, పాల, పుష్పాభిషేకాలు నిర్వహించారు. ఉదయం సామూహిక గురుపూజ చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సాయినాథుని పల్లకి సేవ చేశారు. కార్యక్రమంలో సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్ రాజారావు, ఎస్ఈ దినకర్, ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ, సివిల్ ఈఈ నాగశ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఆట వస్తువుల అందజేత

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరంలోని మోడల్ ప్రాథమిక పాఠశాలకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఆట వస్తువులను ఎంఈవో-2 లక్ష్మయ్య శుక్రవారం అందజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆట వస్తువుల గదిని ప్రధానోపాధ్యాయుడు అప్పారావుతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ.. ఆటలతో పిల్లల్లో చైతన్యం పెరిగి... చదువుపై ఆసక్తి రెట్టింపు అవుతుందన్నారు. ఎస్ఎంసీ ఛైర్మన్ దుర్గాభవాని, ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, ఉపాధ్యాయులు, సీఆర్టీలు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఎంఈవో-2 లక్ష్మయ్య, హెచ్‌ఎం అప్పారావు, ఉపాధ్యాయులు

సీఐటీయూ సభను జయప్రదం చేయాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 4న జరగనున్న సీఐటీయూ బహిరంగ సభను జయప్రదం చేయాలని సంఘం మండల కన్వీనర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. లాగరాయిలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలని కోరారు. అనంతరం సభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూర్యావతి, రాజేశ్వరి, సత్యవతి, బేబీ లలిత, దేవి తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు, మహిళలు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాస్ పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే శిరీషాదేవి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతంలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. శుక్రవారం మండలంలో గోగుమిల్లి గ్రామంలో ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ సాహిత్‌తో కలిసి రైతులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. వ్యవసాయ పెట్టుబడులకు ఎన్టీఆర్ రైతు భరోసా పేరుతో రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలాజీ, మండల తెదేపా అధ్యక్షుడు అనంతమోహన్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ సలాది బాపిరాజు, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి కారం సింహాచలందొర, నాయకులు పతివాడ రమణ రైతులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: తంటికొండ పంచాయతీ డి.మల్లవరంలో శుక్రవారం రైతులకు కొత్త పాస్ పుస్తకాలను తహసీల్దార్ సత్యనారాయణ పంపిణీ చేశారు. రాజముద్రతో ఉన్న పుస్తకాలను అందజేసినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి శుభలక్ష్మి, కూటమి నాయకులు లోవరాజు, నానాజీ పాల్గొన్నారు.

గోగుమిల్లిలో రైతులకు పాస్ పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి, ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ సాహిత్

నేనేం పాపం చేశానమ్మా?

ఆసుపత్రి మరుగుదొడ్డిలో మృత శిశువు

అరకులోయ, న్యూస్‌టుడే: అమ్మ ఒడిలో హాయిగా నిద్రపోవాల్సిన ఆ పసిపాప.. ఆసుపత్రి మరుగుదొడ్డిలో ప్రాణం లేకుండా కనిపించింది. కళ్లు తెరిచి ప్రపంచం చూడకముందే ప్రపంచాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయింది. నా పుట్టుక పాపమా అంటూ తల్లడిల్లుతూ ప్రాణాలొదిలింది. నవమాసాలు మోసి కన్న బిడ్డని ఓ తల్లి ఇలా వదిలేసింది. పురిటినొప్పులకు ఓర్చి.. బిడ్డకు జన్మనివ్వడమంటే చావు చివర అంచులు వరకు చేరుకోవడమే. అలా ప్రసవించిన బిడ్డను ఆసుపత్రి మరుగుదొడ్డిలో వదిలేసింది. అరకులోయ ప్రాంతీయ వైద్యకేంద్రంలోని మరుగుదొడ్లో పసికూన మృతదేహం కలకలం రేపింది. మరుగుదొడ్డిని శుభ్రం చేసేందుకు శుక్రవారం ఉదయం పారిశుద్ధ్య సిబ్బంది వెళ్లగా.. మరుగుదొడ్డి కప్పులో కాళ్లు మాత్రమే కనిపించేలా మృతదేహం కనిపించింది. అప్పుడే పుట్టిన ఆడబిడ్డగా వైద్యకేంద్రం సిబ్బంది గుర్తించారు. తమ ఆసుపత్రిలో జన్మించిన బిడ్డ కాదని వైద్యాధికారి రాము తెలిపారు. సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నామన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

ఆహ్వానిస్తోంది 'అమీబా'

ఆంధ్రాఊటీ అరకులోయను సందర్శించే పర్యాటకులకు ఆతిథ్యం అందించేందుకు అమీబా కాటేజీలు అందుబాటులోకి వచ్చాయి. అరకులోయలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలోని మయూరి హిల్ రిసార్ట్స్ ఆవరణలో అమీబా కాటేజీలు చాలా కాలంగా శిథిలావస్థకి చేరి నిరుపయోగంగా ఉన్నాయి. పర్యాటకశాఖ అధికారులు వీటికి మరమ్మతులు చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. 12 కాటేజీలు అందుబాటులోకి వచ్చాయి. – అరకులోయ, న్యూస్‌టుడే

తప్పులు సరిదిద్ది.. ప్రయోజనాలు చేకూర్చి..

రాజానగరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాల లబ్ధి ఎంపికలో వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్ల కారణంగా నేటికీ ఇబ్బందులు తప్పడం లేదు. వైకాపా హయాంలో కుటుంబ గణన చేసి మ్యాపింగ్ చేశారు. అప్పట్లో గ్రామ, వార్డు వాలంటీర్ల భాగస్వామ్యంతో హడావుడిగా చేయడంతో కొన్ని పొరపాట్లు జరిగాయి. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని సరిచేయడానికి తాజాగా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొచ్చింది. దీని కోసం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యుఎఫ్ఎస్-2025)కు శ్రీకారం చుట్టింది. తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణం నియోజకవర్గాల పరిధిలో 93 గ్రామ పంచాయతీలలో మూడు రోజుల క్రితం యుఎఫ్ఎస్ సర్వే ప్రారంభించారు. అందులో భాగంగా అన్ని గ్రామ, వార్డు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు ఆయా మండల కార్యాలయాల్లో ఇప్పటికే శిక్షణ ఇచ్చారు.

రాజానగరంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేస్తున్న సచివాలయ ఉద్యోగి

ఏం చేస్తారంటే..

● ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ● మృతిచెందినా, శాశ్వత వలస వెళ్లిన వారి పేర్లను తొలగిస్తారు. ● యుఎఫ్ఎస్ సర్వేకు సంబంధించిన యాప్‌లో వ్యక్తిగత, కుటుంబ స్థాయి వివరాలు నమోదు చేస్తారు. ● వ్యక్తిగత ఆధార్, పేరు, జనన తేదీ, చరవాణి నంబరు, ఉమ్మడి కుటుంబస్థాయిలో వివాహ స్థితి, తండ్రి, భర్త పేరు, వారి ఆధార నెంబర్లు, కులం, మతం, విద్యార్హత, నమోదు చేయనున్నారు. ● ఉపాధి, ఆదాయం, ఇల్లు, తాగునీరు, మరుగుదొడ్డి, అంతర్జాలం, ఎల్పీజీ కనెక్షన్లు, వాహనాలు, ఆస్తుల వివరాలు నమోదు చేస్తారు.

ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు..

ప్రభుత్వం లబ్ధిదారులకు అందించే సంక్షేమ పథకాలు వివిధ శాఖల ద్వారా అమలు అవుతున్నాయి. ఫించన్లు, పీఎం కిసాన్-అన్నదాత, సుఖీభవ, తల్లికి వందనం, ఆటోడ్రైవర్ల సేవలో, మత్స్యకార భృతి తదితర పథకాలు వేర్వేరు శాఖల పరిధిలో అమలు చేస్తున్నారు. వీటిని క్రోడీకరించి లబ్ధిదారులకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందించనున్నారు. ఆ వివరాల ఆధారంగా వారికి ఏయే పథకాలు అందించాలో ప్రణాళికలు రూపొందించనున్నారు.

సర్వీసు రహదారిలో ట్రాఫిక్ కష్టాలు

రాజానగరం, న్యూస్‌టుడే: జీజీయూ నుంచి నన్నయ విశ్వవిద్యాలయానికి వెళ్లే సర్వీసురోడ్డులో లారీలు, భారీ లోడు వాహనాలు నిలిపేస్తున్నారు. విశ్వవిద్యాలయానికి వెళ్లే విద్యార్థులు, అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. సమయం దాటిపోతుండడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సర్వీసు రహదారిలో ఎటువంటి వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బ్రిడ్జి కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో నేరుగా రెండో సంవత్సరంలో ప్రవేశానికి (లేటరల్ ఎంట్రీ) అవసరమైన అర్హత పరీక్షను ఎస్బీటీఈటీ వారు నిర్వహిస్తున్న నేపథ్యంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటీఐలో బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఐటీఐలో ఏదైనా రెండు సంవత్సరాల కోర్సును పూర్తి చేసి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులుగా పరిగణించబడతారని అన్నారు. ఈ కోర్సులో అభ్యర్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సంబధిత ల్యాబ్ ప్రాక్టికల్స్ ఈ నెల 5 నుంచి ఫిబ్రవరి 4వ తేది వరకు ఉచిత శిక్షణ ఇస్తారని అన్నారు. బ్రిడ్జి కోర్సు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు అన్ని సర్టిఫికెట్లు, ఆధార్ జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్టు సైజు ఫొటోతో ఐటీఐ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

4న 'చలో అనకాపల్లి'కి పిలుపు

ప్రత్తిపాడు: ఆదివాసీలపై అక్రమ కేసులు ఎత్తివేయాలని, న్యాయవాది పీఎస్ అజయ్‌కుమార్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సి.పి.ఐ(ఎంఎల్)లిబరేషన్ ఈ నెల 4న తలపెట్టిన చలో అనకాపల్లి విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘం రాష్ట్ర నేత రేచుకట్ల సింహాచలం పిలుపునిచ్చారు. అనకాపల్లి మండలం చటర్జీపురం ఆదివాసీల భూపోరాటంలో రెండు నెలలుగా నిర్బంధించారన్నారు. వారి తరపున న్యాయ పోరాటం చేస్తున్న న్యాయవాదిని అరెస్టు చేశారన్నారు. ఇందుకు నిరసనగా చలో అనకాపల్లికి తరలిరావాలని సింహాచలం కోరారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి ఆత్మహత్య

చింతూరు, న్యూస్‌టుడే: ఇద్దరు వ్యక్తులు వేర్వేరు చోట్ల ఆత్మహత్య చేసుకున్న ఘటనలు శుక్రవారం మండలంలో చోటుచేసుకున్నాయి. బొడ్రాయిగూడెంనకు చెందిన శ్యామల రామయ్య(38)కు కడుపునొప్పి రావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. పశువులను మేతకు తీసుకువెళ్లి ఇంటికి వచ్చిన అతని భార్య హుటాహుటిన చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. మరో సంఘటనలో పేగ పంచాయతీ సూరకుంట గ్రామానికి చెందిన తోడెం ముద్దరాజు (16) వ్యవసాయానికి వినియోగించే పురుగు మందు తాగడంతో ఏడుగురాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. అనంతరం చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ గిరిజన సంక్షేమ గురుకుల క్రీడా పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పీఎస్ఎన్ మూర్తి తెలిపారు. పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న చోడి లక్ష్మయ్య ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఈనెల 4 నుంచి నిర్వహిస్తున్న 69వ ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థిని ప్రిన్సిపల్ మూర్తి, కోచ్ శ్రీనివాస్ అభినందించారు.

పనసపుట్టుపై పాలనురగ

ప్రకృతి అందాలకు నిలయం మన్యం. పచ్చని చెట్లు, ఎత్తయిన కొండలు మన్యానికి మణిహారంగా నిలుస్తున్నాయి. దీనికితోడు చలికాలంలో దట్టంగా కురిసే మంచు తోడైతే అందాన్ని మాటల్లో వర్ణించలేం. పాల సంద్రంలాంటి మంచు అందాలతో డుంబ్రిగుడ మండలంలోని బోడికొండ పర్యాటకులను ఆకట్టుకుంటోంది. చాపరాయి జలవిహారికి కిలోమీటరు దూరంలో.. పాడేరుకు వెళ్లే జాతీయ రహదారిని ఆనుకుని పనసపుట్టు మోడల్ కాలనీ సమీపంలో ఇది ఉంది. ట్రెక్కింగ్‌కు ఈ కొండ అనుకూలంగా ఉంటుందని స్థానికులు తెలిపారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే



ఉన్న ఒక్కరూ బదిలీ

ఆర్డీవో కార్యాలయంలో శాశ్వత ఉద్యోగులు లేక పనులకు ఆటంకం

చింతూరు, న్యూస్‌టుడే: చింతూరు ఆర్డీవో కార్యాలయంలో శాశ్వత ఉద్యోగులు ఎవరూ లేరు. అందరూ ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్నవారే. రాష్ట్ర విభజనతో ఏర్పడిన చింతూరు డివిజన్‌కు ఎప్పుడూ ఉద్యోగుల కొరత వేధిస్తుంది. తాజాగా రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పడిన నేపథ్యంలో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఒక్క డిప్యూటీ తహసీల్దారును.. కూనవరం తహసీల్దారుగా బదిలీ చేశారు. దీంతో ఒప్పంద ఉద్యోగులతోనే కార్యాలయ పనులు నిర్వహిస్తున్నారు.

▼ప్రస్తుతం పోలవరం పరిహారం చెల్లింపులు ప్రభుత్వం చేస్తుండటంతో భూసమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యలతో విలీన మండలాల ప్రజలు ఇన్‌ఛార్జి పీవోకు వినతులు ఇస్తున్నారు. అవి ఏ మేరకు పరిష్కారం అవుతున్నాయో తెలియని పరిస్థితి. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొఖ్వాల్ యే చింతూరు ఐటీడీఏకు ఇన్‌ఛార్జి ప్రాజెక్టు అధికారిగా, చింతూరు ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఐటీడీఏలోనూ పూర్తిస్థాయి సిబ్బంది లేకుండా పోయారు.

నియామకాలు అవసరం..

డిప్యూటీ తహసీల్దార్లు ముగ్గురు, సీనియర్ అసిస్టెంట్లు ముగ్గురు, జూనియర్ అసిస్టెంటు, డీఎస్‌వో, డీఐఎస్‌వో, రికార్డు అసిస్టెంట్, చైన్‌మేన్, కంప్యూటర్ ఆపరేటర్ ఒక్కొక్కరు చొప్పున, ఆఫీసు సబార్డినేట్లు ముగ్గురు అవసరం. కొత్త జిల్లా ఏర్పాటైన నేపథ్యంలో సిబ్బందిని నియామకాలు కొలిక్కివస్తాయని భావిస్తున్నారు.

ఖాళీగా ఆర్డీవో కార్యాలయం

లక్ష్మీ ఉత్సవాలు 20-26

ఈనాడు

లక్ష్మీ ఉత్సవాలు 20-26

ఒంగోలు 3-1-2026 శనివారం సిటీ సంపుటి 24 సంచిక 184

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 18

www.eenadu.net

Ongole, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Mahaboobnagar, Chennai, Bengaluru

(c) eenadu

EENADU SPORTS LEAGUE 2025

పరుగుల వరద పారించి.. ఉర్రూతలూగించి!

న్యూస్‌టుడే, సంతనూతలపాడు

ఈఎస్‌ఎల్ ముగింపు వేడుకలో మాట్లాడుతున్న ఏకేయూ ఉపకులపతి డీవీఆర్ మూర్తి, వేదికపై ఈనాడు ఒంగోలు యూనిట్ ఇన్‌ఛార్జి ఎ.ఎస్.చక్రవర్తి, వెంకటరమణ నర్సింగ్‌హోం వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం రాఘవులు, క్విస్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, ఐఐఐటీ కళాశాల డీన్ రూపస్‌కుమార్, పీడీసీసీ అసోసియేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు

దేశంలో క్రికెట్‌కు ఉన్న ఆదరణ ఎక్కువని, ప్రభుత్వాలు సైతం క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి డి.వి.ఆర్.మూర్తి పేర్కొన్నారు. సంతనూతలపాడు సమీపంలోని ట్రిపుల్ ఐటీ కళాశాల మైదానంలో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్)-2025 క్రీడా పోటీలు శుక్రవారంతో విజయవంతంగా ముగిశాయి. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ. . తన చిన్నతనంలో వసతులు లేకున్నా క్రికెట్ ఆడేవాళ్లమని గుర్తు చేసుకున్నారు. నేడు అన్ని వసతులతోపాటు క్రీడాకారులకు ప్రోత్సాహం అందుతుందన్నారు. గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని సూచించారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం జి.రాఘవులు, క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ హనుమంతరావులు మాట్లాడుతూ.. 'ఈనాడు' క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. వెంకటరమణ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లోనున్న ప్రతిభను బయటకు తీసుకువచ్చేందుకు ఇలాంటి పోటీలు చేపట్టిన 'ఈనాడు'కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ అసోసియేషన్ కార్యదర్శి కె.నాగేశ్వరరావు, ట్రిపుల్ ఐటీ కళాశాల డీన్ ఎం.రూపస్‌కుమార్, చలపతి ఇంజినీరింగ్ కళాశాల డీన్ కె.కిరణ్‌కుమార్, ఈనాడు ఒంగోలు యూనిట్ ఇన్‌ఛార్జి ఎ.ఎస్.చక్రవర్తిలు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా టి.నాగేంద్రబాబు, కె.ప్రేమ్‌కుమార్, టి.వినోద్‌కుమార్‌లు వ్యవహరించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథుల చేతులమీదుగా నగదు ప్రోత్సాహంతోపాటు, మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

◗ శుక్రవారం ట్రిపుల్ ఐటీ క్రీడా మైదానంలో జరిగిన ఈఎస్‌ఎల్-2025 పోటీల్లో సీనియర్స్ విభాగంలో రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్(ట్రిపుల్ ఐటీ కళాశాల) జట్టు, జూనియర్స్ విభాగంలో పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల జట్టు విజేతలుగా నిలిచాయి.

Medical Partner
వెంకటరమణ నర్సింగ్ హోమ్ (ప్రై) లిమిటెడ్ SINCE 1969 CARING YOUR LIFE

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Beverage Partner
CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Regional Sponsor
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor
QIS EDUCATIONAL INSTITUTIONS ONGOLE

Digital Partner ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

◗ ఈఎస్‌ఎల్ తుది పోరులో బ్యాటర్ల హవా
◗ విజేతలుగా నిలిచిన ట్రిపుల్‌ఐటీ, పేస్ పాలిటెక్నిక్ కళాశాల జట్లు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా (సీనియర్స్)

మల్లేష్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా (జూనియర్స్)

యశ్వంత్

నేటి ఈఎస్‌ఎల్ క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు (3-1-2026)

సీనియర్స్ A.C. Stadium (Ground-1)
స్వాతి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి, వెంకటాచలం Vs శ్రీ వివేకా డిగ్రీ కాలేజి, కందుకూరు 11.00 A.M.

జూనియర్స్ A.C. Stadium (Ground-2)
గాయత్రి జూనియర్ కాలేజి, కందుకూరు Vs వోవెల్ జూనియర్ కాలేజి, నెల్లూరు 2.00 P.M.

30 పరుగులతో పేస్ గెలుపు

జూనియర్స్ విభాగంలో పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల జట్టు ప్రభుత్వ జూనియర్స్ కళాశాల(కొండపి)పై 30 పరుగుల తేడాతో గెలుపొందింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పేస్ జట్టు 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 89 పరుగులు చేసింది. యశ్వంత్ 9 బంతుల్లో 22, శశికుమార్ 19 బంతుల్లో 17, విద్యాన్ 15 బంతుల్లో 13, సురేంద్ర 5 బంతుల్లో 12 పరుగులు చేశారు. బౌలింగ్‌లో కొండపి జట్టు క్రీడాకారులు మనోహర్, దత్తు రెండేసి వికెట్లు తీసుకున్నారు. బ్యాటింగ్‌కు దిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాల(కొండపి) జట్టు 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 59 పరుగులు మాత్రమే చేసింది. బౌలింగ్‌లో మోహన్, బాషా, వెంకీలు తలో రెండేసి వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ మ్యాచ్‌గా యశ్వంత్ నిలిచాడు.

మల్లేష్.. కెప్టెన్ ఇన్నింగ్స్..

సీనియర్స్ విభాగంలో రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్(ట్రిపుల్‌ఐటీ) జట్టు పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ జట్టుపై 34 పరుగుల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ట్రిపుల్ ఐటీ కళాశాల జట్టు 10 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 111 పరుగులు చేసింది. కెప్టెన్ మల్లేష్ 32 బంతుల్లో 53 పరుగులతో హాఫ్ సెంచరీ చేయగా.. సుభాష్ 7 బంతుల్లో 15, జయచంద్ర 9 బంతుల్లో 15 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టు ముందు భారీ స్కోర్‌ను ఉంచారు. బౌలింగ్‌లో పేస్ క్రీడాకారుడు భరత్‌సాగర్ మూడు వికెట్లు తీశాడు. బ్యాటింగ్‌కు దిగిన పేస్ జట్టు 10 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 77 పరుగులు మాత్రమే చేసింది. సాయివర్ధన్ 20 బంతుల్లో 27, సయ్యద్ ఇబ్రహీం 13 బంతుల్లో 16, మోబిన్ 13 బంతుల్లో 15 పరుగులు చేశారు. 53 పరుగులు చేసిన ట్రిపుల్ ఐటీ క్రీడాకారుడు మల్లేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ట్రోఫీ, ప్రైజ్‌మనీని అతిథుల చేతులమీదుగా అందుకుంటున్న సీనియర్స్ విభాగంలో విజేత ఎస్‌ఎన్‌పాడు ఆర్‌జీయూకేటీ (ఐఐఐటీ కళాశాల) జట్టు

సీనియర్స్ విభాగంలో రన్నర్స్ వల్లూరు పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు

కప్పు, నగదు బహుమతిని అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో విన్నర్స్ వల్లూరు పేస్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు

జూనియర్స్ విభాగంలో రన్నర్స్ కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు

పీహెచ్‌సీల్లో అందుబాటులోకి వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ఈనాడు కథనానికి స్పందన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాంకేతిక సమస్యతో నిలిచిపోయిన ల్యాబ్ పరీక్షలను పునరుద్ధరించారు. డిసెంబర్ 24న 'ఈనాడు'లో 'వైద్య సేవలకు పరీక్షే' అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు స్పందించారు. ల్యాబ్ మిషనరీ సరఫరా చేసిన కంపెనీ సాంకేతిక నిపుణులను పిలిపించి ల్యాబ్ టెక్నీషియన్లకు నాగులుప్పలపాడు పీహెచ్‌సీలో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. గతంలో ఎర్బా అనే కంపెనీకి చెందిన రీఏజెంట్ల కిట్‌ను వినియోగించి రక్తపరీక్షలు చేసేవారు. ప్రభుత్వం మారాక ఆ సంస్థ రీఏజెంట్ల సరఫరా చేయకపోవడంతో ప్రత్యామ్నాయంగా వేరే కంపెనీవి తెప్పించి పీహెచ్‌సీలకు అందజేశారు. సాఫ్ట్‌వేర్‌లో ప్రోగ్రాం సరిగా సెట్ చేయకపోవడంతో పరీక్షలు చేయకుండా నిలిపివేశారు. దానిపై అవగాహన ఉన్నవారు ప్రోగ్రాంను అనుకూలంగా మార్చుకున్నారు. తెలియని వారు పరీక్షలు చేయకుండా నిలిపివేశారు. దీనివల్ల రోగులు ప్రైవేటుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాల్సి వచ్చింది. దీనిపై డీఎంహెచ్‌వో శిక్షణ ఏర్పాటు చేసి ఏ కంపెనీ రీ ఏజెంట్లు అయినా వినియోగించుకునేలా అవగాహన కల్పించారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

సంతమాగులూరు: నాగార్జునసాగర్ అద్దంకి బ్రాంచి కాలువలో బుధవారం రాత్రి గల్లంతైన సీహెచ్.రాంబాబు మృతదేహం శుక్రవారం లభ్యమైంది. సంతమాగులూరు మండల పరిధిలోని మక్కెనవారిపాలెం ప్రాంతంలో బంధువులు ఆయన మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాలేదు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించండి

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం మార్కాపురం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవ కాల పట్టికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఈనెల 1 నుంచి 31 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో ఓబులేసు, జిల్లా రవాణా శాఖ అధికారి సుశీల, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

కాల పట్టికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజాబాబు

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు డి.నెం.37-1-407/12, 1వంతస్తు, భాగ్యనగర్ 2వ లైన్, ఒంగోలు-523001.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
ఋణగ్రహీత: శ్రీ కదియాల సుబ్బారావు, తండ్రి: లేటు వెంకటేశ్వర్లు, డి.నెం. 1-121, వాటర్ ట్యాంక్ దగ్గర, రామచంద్రాపురం గ్రామం, బూసరపల్లి పోస్టు, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా-523226.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, చీమకుర్తి బ్రాంచ్ నుండి శ్రీ కదియాల సుబ్బారావు, తండ్రి: లేటు వెంకటేశ్వర్లు గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ప్రస్తుత తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 5734619000005	10.04.2015 తేదీన రూ.20,00,000/-	రూ.7,61,898/- 29.12.2025 తేదీ నాటికి	11.10%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 26.12.2025 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 7,61,898/- (అక్షరాల ఏడు లక్షల అరవై ఒక వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగాను షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి
ప్రకాశం జిల్లా, చీమకుర్తి సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, చీమకుర్తి మండలం, రామచంద్రాపురం గ్రామపంచాయతీ, రామచంద్రాపురం గ్రామ సర్వే నెం. 50/2 నందు మొత్తం ఎ. 1.82 సెంట్లలో ఎ. 0.20 సెంట్లు లేదా 121 గదిలు లేదా 968 చ.।।గ।। స్థలంతో అందులోని ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: పరుచూరి సింగయ్య యొక్క ఇల్లు, దక్షిణం: కదియాల రామసుబ్బులు యొక్క ఖాళీ స్థలం, పడమర: పిడతలపూడి రోడ్డు, ఉత్తరం: రోడ్డు.
(చీమకుర్తి ఎస్.ఆర్.ఒ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 990/2014 తేది 02/09/2014 గల ఆస్తి).
తేది: 29.12.2025, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పది విద్యార్థులను సన్నద్ధం చేయండి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులను పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని విద్యాశాఖ ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు మండలం ముక్తినూతలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఒక తెలుగు కవి గురించి అడగగా విద్యార్థి చెప్పకపోవడంతో సిలబస్ చెప్పారా లేదా అని ఆరా తీశారు. సిలబస్ పూర్తయిందని, రివిజన్ సమయంలో తరవుగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఒకటి నుంచి అయిదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న కార్యాచరణ ప్రణాళిక గురించి సమీక్షించారు. అనంతరం సమగ్ర శిక్షా కార్యాలయంలో పీఎంశ్రీ నిధులు వస్తున్న పాఠశాల హెచ్‌ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చిలోపు ఇచ్చిన నిధులు ఖర్చుచేసి బిల్లులు అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఎంఈవోలతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఒంగోలు ఎంఈవో టి.కిషోర్‌బాబు పాల్గొన్నారు.

ముక్తినూతలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి

పొగాకు తోటలో గంజాయి సాగు

పొగాకు తోటలోగంజాయి మొక్కలు

అర్థవీడు, న్యూస్‌టుడే: పొగాకు తోటలో గంజాయి సాగు చేస్తున్న సంఘటన మాగుటూరులో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బోగెం తిరుపాలుకు చెందిన పొగాకు తోటలో గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం అందడంతో... కంభం అబ్కారీ సీఐ కొండారెడ్డి సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఏడు గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. పొలం యజమాని తిరుపాలుతో పాటు ఆయన ఇద్దరు కుమారులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జడ్పీ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక దక్షిణ బైపాస్‌లోని పాత జడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు సీఈవో చిరంజీవి తెలిపారు. విద్యుత్తు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమం, వ్యవసాయ, నీటి పారుదల, విద్య, గృహ, వైద్య ఆరోగ్య, గ్రామీణ నీటి సరఫరా విభాగంపై సమీక్షించనున్నట్లు వివరించారు. అనంతరం 2026-27 ఆర్థిక సంవత్సర అంచనా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

104 వాహన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 104 వాహన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్బూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం 104 వాహన ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులపై భవ్య యాజమాన్య వేధింపులు, సంజాయిషీ నోటీసులు, సస్పెన్షన్ చర్యలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసిన 15 సీఎల్స్‌ను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. అయిదేళ్ల కాల పరిమితి పూర్తి చేసుకున్న 104 వాహన డ్రైవర్లకు నూతన స్లాబ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తగ్గించిన పీఎఫ్ స్లిప్పులు, నియామక పత్రాలు అందించాలన్నారు. 104 ఉద్యోగులకు రూ.10 లక్షల బీమా సౌకర్యంతోపాటు, పని భారాన్ని తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కోవూరి రవి వర్మ, ఉదయ్, శ్రీకాంత్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం.. ప్రాణానికి రక్షణ కవచం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు అన్ని ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాలు, కూడళ్లలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. శిరస్త్రాణం ఆవశ్యకతపై ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కల్పించారు. రహదారి భద్రత అనేది కేవలం పోలీసు బాధ్యత మాత్రమే కాదనీ, ఏదైనా ప్రమాదం జరిగితే బాధిత కుటుంబాలకు జరిగే నష్టం గురించి సోదాహరణంగా వివరించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, మాదకద్రవ్యాల వంటి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

మేదరమెట్లలో శిరస్త్రాణ ధారణపై ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఈతకు దిగిన యువకుడి గల్లంతు

వేలమూరిపాడు(అద్దంకి), న్యూస్‌టుడే : గుండ్లకమ్మ నదిలో ఈతకు దిగిన యువకుడు గల్లంతయ్యాడు. ఈ సంఘటన అద్దంకి మండలం వేలమూరిపాడు వద్ద చోటుచేసుకుంది. సీఐ సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు.. బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణంలో భాగంగా గుండ్లకమ్మపై వంతెన నిర్మిస్తున్నారు. పనుల్లో మధ్యప్రదేశ్ రాష్ట్రం, సియోని జిల్లా మొహగన్‌కలా గ్రామానికి చెందిన ముఖేష్‌కుమార్ పాల్గొంటున్నాడు. గురువారం సాయంత్రం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన అనంతరం గుండ్లకమ్మ నదిలో ఈతకు దిగి మునిగిపోయాడు. అతన్ని కాపాడేందుకు మరో యువకుడు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. శుక్రవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ సుబ్బరాజు గుండ్లకమ్మ ప్రాంతాన్ని పరిశీలించారు. నదిలో గాలించినా ఆచూకీ దొరకలేదు. గుత్తేదారు సంస్థ బాధ్యుల నుంచి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ముఖేష్‌కుమార్

కేజీబీవీల్లో ఖాళీ పోస్టుల భర్తీకి ప్రకటన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని టైప్-3, టైప్-4 కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న బోధనేతర సిబ్బంది ఖాళీలను అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయడానికి శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేశారు. దీనిపై సమగ్ర శిక్షా ఏపీసీ దాసరి అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. అర్హతగల మహిళా అభ్యర్థులు శనివారం నుంచి 11వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. పోస్టులు, అర్హతల వివరాలు డీఈవో ప్రకాశం వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. దరఖాస్తులు నేరుగా సమగ్రశిక్ష కార్యాలయంలో అందజేయాలన్నారు.

ఒకరి వెంట ఒకరు !

◗ 5 గంటల వ్యవధిలో దంపతుల కన్నుమూత

రమణ



ఏడుకొండలు

అద్దంకి, ముండ్లమూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో దంపతులు ఒకరి వెంట ఒకరు మృతిచెందడం విషాదం నింపింది. ఈ సంఘటన గురువారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ముండ్లమూరు మండలం పోలవరం బీసీ కాలనీకి చెందిన చల్లా ఏడుకొండలు, రమణ దంపతులు. వీరు గురువారం రాత్రి ఏడుగంటల ప్రాంతంలో మోపెడ్‌పై వెళుతుండగా, తిమ్మాయిపాలెం వద్ద కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన రమణ సంఘటనా స్థలం వద్దే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన భర్త ఏడుకొండలును ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో చేర్పించారు. గురువారం రాత్రి పన్నెండు గంటలకు ఆయన కూడా మృతిచెందారు. అయిదు గంటల వ్యవధిలోనే దంపతులిద్దరూ దూర తీరాలకు చేరడంతో బీసీ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల బంధువు తిరుపతిరాయుడు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ఏడుకొండలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దక్షిణాఫ్రికా వెళ్లొద్దన్నందుకు బలవన్మరణం

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఉలవపాడు మండలం చాగొల్లుకు చెందిన వంశీకృష్ణ (27) పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎస్సై సుబ్బారావు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. వంశీకృష్ణ కొంతకాలంగా దక్షిణాఫ్రికాలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల సొంతూరుకు వచ్చాడు. తిరిగి దక్షిణాఫ్రికా వెళ్లేందుకు నగదు కావాలని అడగ్గా.. అక్కడికి వెళ్లొద్దంటూ కుటుంబ సభ్యులు వారించారు. దీంతో గత నెల 21న పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం అతడిని తొలుత ఒంగోలుకు, అక్కడి నుంచి గుంటూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

58 పరుగులకే ఆలౌట్

న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడా విభాగం): నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలోని గ్రౌండ్-1, గ్రౌండ్-2ల్లో సీనియర్స్, జూనియర్స్ విభాగంలో పోటీలు సాగుతున్నాయి. శుక్రవారం సీనియర్స్ విభాగంలో గాయత్రి డిగ్రీ కళాశాల (కందుకూరు), ఆదిత్య డిగ్రీ కళాశాల (నెల్లూరు) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలుచుకున్న ఆదిత్య డిగ్రీ కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన గాయత్రి డిగ్రీ కళాశాల జట్టు 9.4 ఓవర్లకే ఆలౌట్ అయి 58 పరుగులే చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆదిత్య డిగ్రీ కళాశాల జట్టు కేవలం 4.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేసి విజయం సాధించింది. బౌలర్ తేజ రెండు ఓవర్లలో అయిదు వికెట్లు తీశాడు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో ।కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 152, రిటైల్ లైవ్ - 179, చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్- 295

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

GST టర్నోవర్ మరియు ఇన్‌కంట్యాక్స్ రిటన్స్ ఆధారంగా ఎటువంటి హామీ లేకుండా బిజినెస్ లోన్స్ ఇవ్వబడును. కాంటాక్ట్ : 94944 02285.

REAL ESTATE

PLOT FOR SALE

ఒంగోలు గుంటూరు హైవే ఫేసింగ్ 24గదుల ప్లాట్ గది:1,50,000/- మాత్రమే. గుండ్లకమ్మ డ్యామ్‌రోడ్ ఫేసింగ్ వెంచర్‌లో ప్లాట్:7 లక్షలు మాత్రమే. 99598 62819

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767

ఖాళీ స్థలం 20 అంకణములు అమ్మకానికి కలదు. కందుకూరు. సంప్రదించండి. Ph: 9398058081

TO LET

ఒంగోలు త్రోవగుంట కంపెనీల వద్ద హైవే ఆనుకొని 4000 SFT ఖాళీస్థలం, 1500SFT గొడౌను అద్దెకు ఇవ్వబడును. ✆ 98497 58507

COMMERCIAL

ఒంగోలు EKB ప్రక్కన ZUDIO షోరూమ్ ఎదురు 2000 SFT బిల్డింగులో 2nd ఫ్లోర్ కమర్షియల్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 97409 03676.

JOBS

ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ/ డిప్లమో అర్హతతో కనీసం 2 సం।।లు అనుభవం ఉండాలి. ఆకర్షణీయమైన జీతం. అమరావతి రూఫింగ్ కంపెనీ. ఒంగోలు. ✆: 8121789333.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ఒంగోలులోని మా అడ్వకేట్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవంగల కంప్యూటర్ ఆపరేటర్, మరియు ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. ✆ 98665 88599.

గుంటూరులో కాంప్లెక్స్ నందు 40 సం.లోపు భార్యాభర్తలు (ఒ.సి.) వాచ్‌మెన్‌గా కావలెను. వేతనం: రూ. 17,000/- గృహ వసతి. ✆: 9849983681.

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు అన్నిసబ్జెక్టులకు JLs మరియు PROలు కావలెను. జీతం: 15వేలు నుండి 20 వేలు. సంప్ర।। 87126 95615

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ వేదికగా నిలుస్తున్న 'ఈనాడు పెళ్లిపందిరి' విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం), రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

7న సీఎం చంద్రబాబు రాక



మార్కాపురం, న్యూస్‌టుడే: ఈ నెల 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లా పర్యటన ఖరారైంది. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం అందింది. సీఎం పర్యటన నేపథ్యంలో మార్కాపురంలో శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు అధికారులతో సమావేశం నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టును సందర్శించనున్నట్లు తెలిపారు. అనంతరం ఫీడరు కాలువకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఫీడరు కాలువ నిర్మాణానికి రూ.400 కోట్లు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు ఇటు అధికార యంత్రాంగం, కూటమి శ్రేణులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఒంగోలు ట్రిపుల్‌ఐటీ కళాశాల మైదానంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న దగిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్)-2025 క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి డీవీఆర్ మూర్తి హాజరయ్యారు. సీనియర్ల విభాగంలో రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ (ట్రిపుల్‌ఐటీ) జట్టు, జూనియర్స్ విభాగంలో పేస్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల జట్లు విజేతలుగా నిలిచాయి. విజేత ట్రిపుల్‌ఐటీ కళాశాల జట్టును చిత్రంలో చూడొచ్చు. **- న్యూస్‌టుడే, ఎస్‌ఎన్‌పాడు**

ఈ అక్రమార్కులు... అనకొండలు!

దర్శి ప్రాంతంలో అడ్డగోలుగా మట్టి తవ్వకాలు

చోద్యం చూస్తున్న జిల్లా అధికార యంత్రాంగం

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, దర్శి

పర్యావరణాన్ని రక్షణగా నిలిచే కొండలను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. కాసులే పరమావధిగా స్వార్థంతో తవ్వేస్తూ కనుమరుగు చేస్తున్నారు. అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాల్సిన జిల్లా అధికార యంత్రాంగం నెలవారీ ఆమ్యామ్యాలతో అటువైపు కనీసం కన్నెత్తి చూడడంలేదు. దీంతో వీరి అక్రమ తవ్వకాలకు అంతే లేకపోవడంతో కొంతకాలానికి ఇక్కడ కొండలు ఉండేవని చెప్పుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ☛ దర్శి మండలం వెంకటాచలంపల్లి, చందలూరు పరిధిలోని కొండల్లోని మట్టికి ప్రసిద్ధి. వీటిపై కన్నేసిన కొంతమంది నాయకులు అడ్డగోలుగా తవ్వేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎంతలా అంటే ఒకప్పుడు రోజువారీ పనులకు వెళ్లే వీరి జీవనం ప్రస్తుతం మూడు పొక్లెయిన్లు, ఆరు టిప్పర్లుగా మారింది. మట్టి అమ్మకాలతో రూ.కోట్లకు పడగలెత్తారు. కురిచేడు రహదారి పక్కన బాహాటంగానే తవ్వేస్తున్నా అడ్డుకునేవారులేరు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు నెలవారీ మామూళ్లు తీసుకుంటూ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో రోజుకు ఇక్కడ నుంచి 200 టిప్పర్ల వరకు మట్టి ఇతర ప్రాంతాలకు తరలిపోతోంది. ఒక్కో టిప్పరుకు దూరాన్ని బట్టి రూ.3,500 నుంచి రూ.8 వేలు వరకు వసూలు చేస్తున్నారు. సగటున రోజుకు రూ.10 లక్షల మేర అక్రమంగా ఆర్జిస్తున్నారు.

చందలూరు పరిధిలో కొండల వద్ద తవ్వకాలు

పంచేసుకున్నారు...

వెంకటాచలంపల్లితోపాటు చందలూరు పరిధిలోని పెద్దకొండ, గేటుకొండల్లో మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రధానంగా స్థిరాస్తి వెంచర్లు, గృహ నిర్మాణాలకు ఒప్పందం కుదుర్చుకుని మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో కొండను ఒక్కొక్కరు చొప్పున పంచేసుకున్నారు. వాళ్లే సొంతంగా కొనుగోలు చేసిన పొక్లెయిన్లతో మట్టిని తవ్వేసి వారి టిప్పర్లలోనే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రాజకీయ పెద్దలకు కప్పం కడుతుండడంతో వీరు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు సాగుతోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో తవ్వకాలు సాగించినవారే నేడూ తవ్వకాలు సాగిస్తుండడం గమనార్హం. పోతవరం పంచాయతీ పరిధిలోని కొండలనూ తవ్వేస్తున్నారు. ఎలాంటి సమస్య తలెత్తకుండా మట్టి తవ్వకాలు, విక్రయాలతో రూ.కోట్లలో సొమ్ము చేసుకుని పంచుకుంటున్నారు.

గుట్టగా మారిపోయిన వెంకటాచలంపల్లి కొండ

గుట్టలుగా మారిపోయి...

ప్రభుత్వ అధీనంలోని కొండలకు దిగువన డ్వామా అధికారులు మొక్కల పెంపకం చేపట్టారు. వీటి వెనుక కొండలను అక్రమార్కులు గుల్ల చేసుకుంటూ వెళ్లిపోతున్నారు. ఒకప్పుడు ఎత్తుగా కనిపించిన కొండలు ప్రస్తుతం గుట్టలుగా దర్శనమిస్తున్నాయి. కొండలను తవ్వేయడంతో కొండలపై పచ్చదనం హరించుకుపోతోంది. ఇష్టానుసారం మట్టి తరలించే క్రమంలో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సమీప గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శతాబ్ది ఉత్సవాలకు పీవీఆర్ పాఠశాల ముస్తాబు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలో చరిత్రాత్మక పీవీఆర్ పురపాలక ఉన్నతపాఠశాల శతాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగు తున్నాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో పెద్ద బెలూన్ ఎగురవేశారు. ఈ నెల 10, 11వ తేదీల్లో జరిగే ఉత్సవాలకు సన్నద్ధతగా ఒంగోలు నగరంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సంఘీభావ ర్యాలీ నిర్వహించనున్నారు. ర్యాలీలో పూర్వవిద్యార్థులందరూ పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ప్రస్తుతం ఇక్కడ చదువుతున్న విద్యార్థులతో కలిసి నగర ప్రధాన వీధుల్లో ప్రదర్శన చేపట్టారు. 1925 నుంచి ఇప్పటి వరకు పాఠశాలలో చదివిన పదోతరగతి విద్యార్థులకు ఆహ్వానాలు పంపారు. 10, 11వ తేదీల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సభ, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖులు, విశ్రాంత ఉపాధ్యాయులకు సత్కారాలు జరుగుతాయి.

బాబోయ్ దొంగలు

- తాళం వేసిన ఇళ్లు, ఏటీఎంలే లక్ష్యం
- నిందితుల కోసం పోలీసులు జల్లెడ

పొదిలిలోని ఏటీఎంలో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో దొంగలు హడలెత్తిస్తున్నారు. తాళం వేసిన ఇళ్లు, ఏటీఎంలే లక్ష్యంగా చెలరేగిపోతున్నారు. గత మూడు రోజులుగా ప్రకాశం జిల్లా ఒంగోలు, మార్కాపురం జిల్లా దోర్నాల, పొదిలి తదితర ప్రాంతాల్లో చేతివాటం చూపారు. రూ.లక్షల విలువైన సొత్తును దోచుకెళ్లారు. ఏకంగా ఏటీఎంలను సైతం కొల్లగొట్టేందుకు యత్నించారు. క్రిస్మస్, కొత్త సంవత్సరం, సంక్రాంతి సెలవులు పూర్తిస్థాయిలో ప్రారంభం కాకముందే నేరగాళ్లు చెలరేగిపోవడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

- న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

ఒంగోలు నగరంలోని రామ్‌నగర్‌లోని బ్యాంకు మేనేజర్ గొంగడి సుబ్బారావు ఇంట్లో ఈ నెల 23వ తేదీ అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆయన కుటుంబీకులు ఇంటికి తాళం వేసి క్రిస్మస్ వేడుకలకు పొన్నూరు వెళ్లిన సమయం చూసి దొంగలు చోరీకి పాల్పడ్డారు. సుమారు పది సవర్ల బంగారు వస్తువులు, రూ.60 వేలు నగదు దోచుకున్నారు. ● దోర్నాల పట్టణంలోని ఇందిరానగర్‌లో ఒకే రోజు రాత్రి దొంగలు హల్‌చల్ సృష్టించారు. బుధవారం అర్ధరాత్రి వేళ ముసుగు దొంగలు ఇష్టారాజ్యంగా చెలరేగిపోయారు. వేర్వేరు వీధుల్లో నాలుగిళ్లలో చేతివాటం చూపారు. పల్లా శివ అనే వ్యక్తి ఇంట్లో 26 తులాల బంగారం, రూ.2.50 లక్షల నగదు అపహరించుకునిపోయారు. మిగిలిన మూడిళ్లల్లో దొంగలకు ఏమీ లభించలేదు. ఒక ఆర్‌ఎంపీ ద్విచక్ర వాహనాన్ని సైతం ఎత్తుకెళ్లారు. ● తాజాగా గురువారం రాత్రి పొదిలిలో దొంగలు హల్‌చల్ సృష్టించారు. పాతూరులో ఓ ఏటీఎం, రెండు దుకాణాలు, ఓ ఇంట్లో చోరీకి యత్నించారు. ఒకే రోజు రాత్రి జరిగిన ఈ సంఘటనలు పొదిలి వాసులు, వ్యాపారులను తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

సొత్తు చేజారితే చేజిక్కించుకోవటం కష్టమే.!

ఒకసారి సొత్తు చోరీకి గురైతే తిరిగి పొందడం అత్యంత కష్టంతో కూడిన పని. ఈ నేపథ్యంలో సెలవుల్లో ఇళ్లు విడిచి బయటకు వెళ్లేవారు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను వినియోగించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. వరస చోరీల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. దోర్నాలలో జరిగినే చోరీల్లో నేరగాళ్లు ముఖాలకు మాస్కులు, చేతులు గ్లౌజులు ధరించారు. ఎలాంటి ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారు. నేరాలన్నీ తెల్లవారుజామున జరిగాయి. ఒకేసారి మూడిళ్లలో మూడు చోట్ల దొంగతనం చేసినా ఏమీ దొరకకపోయేసరికి, పల్లా శివ ఇంట్లో చోరీకి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. నిందితులను గుర్తించామని, త్వరలో పట్టుకుంటామని మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు తెలిపారు.

అన్నదాతల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో మంత్రి గొట్టిపాటి

టి.తక్కెళ్లపాడులో రైతుకు పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అన్నదాతల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పంగులూరు మండలం తూర్పు తక్కెళ్ల పాడులో శుక్రవారం ఆయన ఇన్‌ఛార్జి ఆర్డీవో లక్ష్మీప్రసన్నతో కలిసి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. తొలి రోజు 25 గ్రామాల్లోని 11,881 మంది రైతులకు స్థానిక ప్రజాప్రతినిధుల చేతులమీదుగా పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. పొన్నలూరు మండలం వెల్లటూరులో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, కలెక్టర్ పి.రాజాబాబు చేతుల మీదుగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. జిల్లాలోని 28 మండలాల్లోని గ్రామాల్లో ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 9వ తేదీ వరకు జరగనున్న గ్రామసభల్లో మిగిలిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తారు. తొలి రోజు డివిజన్ల వారీగా ఒంగోలు-11, అద్దంకి-6, కందుకూరు-8 గ్రామాల్లోని రైతులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ రాజముద్రతో భూమి యాజమాన్య హక్కుపత్రం, పట్టాదారు పాసు పుస్తకాలు ముద్రించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాలకులు దృష్టిసారిస్తేనే సూపర్ వైద్యం!

నేడు జీజీహెచ్ అభివృద్ధి కమిటీ సమావేశం

న్యూస్‌టుడే, ఒంగోలు వైద్యం

ఒంగోలు జీజీహెచ్ ఓపీ విభాగంలో బారులు తీరిన రోగులు

జిల్లాకు గుండె లాంటి జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులు ఆశించిన స్థాయిలో వైద్యసేవలందడంలేదు. మొత్తం ఏడు విభాగాల్లో సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి తెచ్చినా దానికి తగిన పరికరాలు అందుబాటులో లేవు. అంతేకాకుండా వైద్యులు పూర్తి సమయం అందుబాటులో లేరనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం శనివారం జరగనుంది. ప్రధానంగా తాగునీరు, మురుగునీటి వ్యవస్థపై చర్చించి ఇబ్బందులు తొలగించడానికి నిర్ణయం తీసుకుంటారు. వార్డులు, రోగుల గదుల్లో గచ్చులు పగిలిపోవడం, శీతల యంత్రాలు పనిచేయకపోవడం, మరుగుదొడ్లు మరమ్మతులకు గురై వినియోగంలో లేకపోవడం, తాగునీరు అన్ని విభాగాలకు అందకపోవడం తదితర సమస్యలతో సిబ్బంది, రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నర్సింగ్ కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో మూడో అంతస్తులో రోగులకు నిర్మించిన గదులను హాస్టల్, తరగతి గదులకు కేటాయించారు. సివిల్ వర్క్‌ల కోసం గత ఏడాది రూ.1.70 కోట్లతో టెండరు పిలిచి గుత్తేదారుకు పనులు అప్పగించారు. బిల్లులు రాలేదని పనులు పూర్తి చేయకుండా కాలం వెల్లబుచ్చుతున్నట్లు సమాచారం.

షెడ్లు నిర్మిస్తేనే పేదలకు మేలు... జీజీహెచ్‌కి రోగులతోపాటు వచ్చేవారికి తలదాచుకునే చోటు లేదు. రాత్రింబవళ్లు వరండాలో ఆరుబయట నిరీక్షించాల్సి వస్తోంది. సమస్యను గుర్తించిన మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ రాజాబాబులు రెండు షెడ్ల నిర్మాణానికి నిధులు అందుబాటులోకి తెచ్చారు. పనులు పూర్తయితే వెసులుబాటు కలుగుతుంది. జీజీహెచ్‌కి రోజూ సరాసరిన 1,100 మంది రోగులు వస్తుంటారు. వీరిలో 60 మంది ఇన్‌పేషంట్లుగా చేరతారని అంచనా. రద్దీకి తగినట్లు అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే యంత్రాలు లేవు. ఆ సౌకర్యాలు పెంచాల్సిన అవసరం ఉంది.

మార్పులు... చేర్పులు

పోలీసు సబ్‌డివిజన్లు, సర్కిళ్లపై కసరత్తు

జిల్లా విభజన జరిగిపోయింది. పశ్చిమ ప్రాంత వాసుల చిరకాల కల మార్కాపురం జిల్లా సాకారమైంది. స్థానిక పాలనకు అధికార యంత్రాంగం ఇప్పటికే శ్రీకారం చుట్టింది. అదే క్రమంలో నిన్నటిదాకా ఉమ్మడిగా ఉన్న ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో పోలీసుశాఖకు సంబంధించి పలు మార్పులకు అస్కారం ఏర్పడింది. డీపీవో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం, డీసీఆర్‌బీ, స్పెషల్ బ్రాంచి, ఐటీ కోర్‌టీమ్, పోలీస్ కంట్రోల్‌రూం, సీసీఎస్, మహిళా పీఎస్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తదితర సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. రెండు జిల్లాల్లో పోలీసు సబ్ డివిజన్లు, సర్కిళ్ల స్వరూపాల్లో మార్పులు, చేర్పులు జరగనున్నాయి..

- న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజనకు ముందు ఒంగోలు, చీరాల, కందుకూరు, దర్శి, మార్కాపురం సబ్ డివిజన్లు ఉండేవి. చీరాల సబ్ డివిజన్ బాపట్ల జిల్లాకు, కందుకూరు సబ్‌డివిజన్ శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుకు జిల్లాకు వెళ్లిపోయాయి. ఒంగోలు, దర్శి, మార్కాపురం సబ్ డివిజన్లు మాత్రమే ఉండగా, కొత్తగా కనిగిరి సబ్ డివిజన్ ఏర్పాటైంది. కందుకూరు సబ్ డివిజన్‌లోని కందుకూరు, గుడ్లూరు సర్కిళ్లు నెల్లూరులో, చీరాల సబ్ డివిజన్‌లోని అద్దంకి గ్రామీణ, సంతమాగులూరు సర్కిళ్లు బాపట్ల జిల్లాకు వెళ్లిపోయాయి. తాజాగా మార్కాపురం జిల్లా ఏర్పాటుతో మార్కాపురం, కనిగిరి సబ్ డివిజన్లు పూర్తిగా, దర్శి పాక్షికంగా ఆ జిల్లాకు వెళ్లిపోయాయి. నెల్లూరు నుంచి కందుకూరు, గుడ్లూరు సర్కిళ్లు, బాపట్ల నుంచి అద్దంకి, సంతమాగులూరు సర్కిళ్లు ప్రకాశం జిల్లాలోకి వచ్చేశాయి.

ఆ రెండు సర్కిళ్లు.. దర్శి పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో పొదిలి, త్రిపురాంతకం సర్కిళ్లు ఉండేవి. తాజాగా జరిగిన జిల్లాల విభజనలో పొదిలి సర్కిల్ మార్కాపురం జిల్లాలోని వెళ్లిపోయింది. త్రిపురాంతకం సర్కిల్ పరిధిలో ప్రకాశం జిల్లాలోకి వచ్చిన దొనకొండ, కురిచేడు మండలాలున్నాయి. వీటిని తిరిగి దర్శి సబ్ డివిజన్ పరిధిలోకి చేరాల్సి ఉంది. కొండపి సర్కిల్ గతంలో కనిగిరి సబ్ డివిజన్ పరిధిలో ఉండగా, దీన్ని గతంలో మాదిరి ఒంగోలు సబ్ డివిజన్‌లో కొనసాగిస్తారా..? శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నుంచి జిల్లాకు వచ్చిన కందుకూరు సబ్ డివిజన్‌లో కలుపుతారా.? అనేది తేలాల్సి ఉంది. దర్శి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అద్దంకి సర్కిల్ చీరాల సబ్‌డివిజన్‌లో, ఆ తర్వాత ఏర్పాటైన సంతమాగులూరు సర్కిల్‌ను బాపట్ల సబ్‌డివిజన్‌లో చేర్చారు. అద్దంకిని దర్శి సబ్ డివిజన్‌లోకి చేర్చే అవకాశం ఉంది.

అంగన్‌వాడీ.. నిర్లక్ష్యపు ఒడి!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలపై పర్యవేక్షణ లోపించింది. కందుకూరు మండలం కొండికందుకూరు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులు మధ్యాహ్న భోజనం చేసే సమయంలో వారితో పాటు కుక్కలు కూడా పక్కనే ఉన్నాయి. పొరపాటున అవి చిన్నారులు తినే ఆహారం తిన్నా, కరిచినా రేబిస్ వ్యాధి సోకే ప్రమాదం లేకపోలేదు. శుభ్రమైన ప్రదేశంలో సురక్షితమైన ఆహారం అందించాల్సిన నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని ఈ దృశ్యం అద్దం పడుతోంది. **-న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం**

బీపీఎడ్ పరీక్ష ఫలితాల విడుదల

పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ఏకేయూ ఉపకులపతి డీవీఆర్ మూర్తి, అధికారులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలోని బీపీఎడ్-2 సెమిస్టర్ పరీక్ష ఫలితాలను శుక్రవారం ఉపకులపతి డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్ బి.హరిబాబు విడుదల చేశారు. రెండో సెమిస్టర్ కోర్సుకు సంబంధించి మొత్తం 911 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 891 మంది 97.80 శాతం ఉత్తీర్ణులయ్యారు. డీపీఎడ్ రెండో సెమిస్టర్ కోర్సుకు సంబంధించి మొత్తం 156 మంది పరీక్షలు రాయగా, 98.72 శాతంతో 154 మంది ఉత్తీర్ణులయ్యారు. విశ్వవిద్యాలయం, ఆయా కళాశాలలస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపకులపతి అభినందించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం అధికారి సోమశేఖర, ఫైనాన్స్ ఆఫీసర్ కృష్ణారావు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎస్.శివరామ్ పాల్గొన్నారు.

శీతాకాలంలో చలి పెరగడం.. మంచు కురవడం సాధారణమే. జిల్లావ్యాప్తంగా శుక్రవారం తెల్లవారుజామున మంచు వానలా ఎడతెరిపి లేకుండా కురవడంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు బెంబేలెత్తిపోయారు. ఒంగోలు - కర్నూలు రహదారిని మంచు దుప్పటి కప్పేయడంతో లారీలను రోడ్డు పక్కనే నిలిపివేశారు. ఉదయం ఎనిమిది గంటల వరకూ ఈ ప్రభావం కనిపించింది. **-ఈనాడు, ఒంగోలు**

వైద్యారోగ్య శాఖలో విచారణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్‌ఎంల నియామకంపై విచారణ జరుగుతోంది. ల్యాబ్ టెక్నీషియన్లుగా తగిన అర్హతలు లేని వారిని తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో నియమించారని ఫిర్యాదులు వచ్చాయి. గతంలో ఇదే అంశంపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అప్పటి కలెక్టర్ నియమించిన త్రీమెన్ కమిటీ విచారణ జరిపినప్పటికీ, శాఖాపరంగా పెండింగ్‌లో ఉండటంతో ఎవరిపైనా చర్యలు లేవు. అప్పటి నియామకాలపై ఇటీవల మళ్లీ ఫిర్యాదులందాయి. వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న 15 మంది ఎల్‌టీలతోపాటు, కొందరు ఏఎన్‌ఎంలపై విచారణ చేపట్టారు. గుర్తింపు లేని సంస్థల్లో ల్యాబ్‌టెక్నీయన్ శిక్షణ పొంది ఉద్యోగాలు పొందినట్లు గుర్తించారు. ఆయా సంస్థలకు పత్రాలను పంపించి నిర్ధారించుకునేందుకు డీఎంహెచ్‌వో డి.వెంకటేశ్వర్లు చర్యలు చేపట్టారు.

ఎల్‌పీఎం చిక్కు.. రైతులకు ఉచ్చు!

ఏడాదిగా పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలు

పంట రుణాలు, సంక్షేమ పథకాలకు అడ్డంకి

న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే గ్రామాల్లోని రైతులకు సాంకేతిక చిక్కులు తెచ్చిపెట్టింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో 864 రెవెన్యూ గ్రామాలుండగా అందులో 408 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేశారు. క్షేత్రంలో ఉండాల్సిన విస్తీర్ణం కంటే తగ్గిందని కొందరు, ఎక్కువ మంది తమ భూములు సంయుక్త ఎల్‌పీఎంలో నమోదైనట్లు తహసీల్దార్ కార్యాలయాలు, కలెక్టరేట్ చుట్టూ నేటికీ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎల్‌పీఎం సమస్యతో చిన్న, సన్నకారు రైతులు సైతం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యలను గుర్తించిన కూటమి ప్రభుత్వం వాటిని పరిష్కరించాలని గతేడాది జనవరిలో రెవెన్యూశాఖను ఆదేశించినా రైతులకు కూడా అవగాహన కల్పించలేదు.

పరిష్కారంలో నిర్లక్ష్యం... సంక్షేమ పథకాలే కాదు.. రేషన్ కార్డు మంజూరు కావాలన్నా పదెకరాలకు మించి మెట్ట పొలం ఉండకూడదు. గతంలో ఒక భూమికి సంబంధించి ఒకే సర్వే నంబరు ఉండేది. దానికి చుట్టుపక్కల ఉన్న భూములకు అదే సర్వే నంబర్లను సబ్ డివిజన్ చేసి కేటాయించేవారు. సర్వే నంబర్ల స్థానంలో గత ప్రభుత్వం ఎల్‌పీఎం నంబరు వ్యవస్థను తీసుకొచ్చింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే గ్రామాల్లో అయిదారుగురు రైతులకు కలిపి ఒకే సంయుక్త ఎల్‌పీఎం (ల్యాండ్ పార్శిల్ మ్యాప్) నంబరును కేటాయించి భూ హక్కు పత్రాలను అందజేసింది. దీంతో సదరు నంబరులోని రైతులందరికీ 10 ఎకరాలకు మించి ఉన్నట్లు చూపిస్తోంది. దాంతో పంట రుణాలకే కాదు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మంజూరుకు సాంకేతిక చిక్కులు వెంటాడుతున్నాయి. ఏడాదిగా పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నా రెవెన్యూ శాఖాధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

☛ జరుగుమల్లి మండలం నందనవనం గ్రామ రెవెన్యూ సర్వే నంబరు 244లోని విస్తీర్ణం సంయుక్త ఎల్‌పీఎం 1456లో నమోదైంది. అందులో అయిదారుగురు రైతులకు చెందిన వ్యవసాయ భూములు కలిపి ఉండడంతో ఎవరైనా మ్యుటేషన్ లేదా వెబ్‌ల్యాండ్‌లో సవరణకు దరఖాస్తు చేయాలంటే తిరస్కరిస్తున్నారు.

☛ టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలేనికి చెందిన తొట్టెంపూడి వెంకటేశ్వర్లు 2024, జులైలో మృతి చెందాడు. సర్వే నంబరు 1, 23/1, 78లో నాలుగెకరాలకు పైగా పొలం ఉంది. వారసత్వంగా ఆయన భార్య తులశమ్మ పేరిట మార్పు చేయాల్సి ఉంది. ఇందుకు రెవెన్యూశాఖాధికారులను కలవగా సంయుక్త ఎల్‌పీఎంలో ఉందని సమాధానమిస్తున్నారు. దీంతో బాధితురాలు పంట రుణం నిమిత్తం అడంగల్ తీసుకోవాలన్నా సమస్యగా మారింది.

తూర్పునాయుడుపాలెంలో ఎల్‌పీఎంగా నమోదైన వ్యవసాయ భూమి

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

క్విజ్ పోటీ.. ప్రతిభ చాటి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం పేర్నమిట్ట వద్దగల శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలు, జనరల్ నాలెడ్జ్ అంశాలపై జరిగిన పోటీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు. వేముల విష్ణువర్ధన్ ప్రథమ, జి.జశ్వంత్ ద్వితీయ, బీవీ.శ్రీరామ్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల వైస్ ఛైర్మన్ సీతారామాంజనేయులు

జీవ ఎరువులతో భూసారం మెండు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: జీవ ఎరువులు వినియోగం ద్వారా భూమి సారాన్ని పెంపొందించడంతో పాటు ఖర్చులు తగ్గి, స్థిరమైన దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ రజనీ తెలిపారు. శుక్రవారం కొత్తపట్నం రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో పూర్వ అభ్యాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 30 మంది ఎస్సీ రైతులు పాల్గొన్నారు. అనంతరం జీవ ఎరువులను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి కిషోర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

? మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు పంచాయతీలో జాతీయ రహదారి తూర్పు వైపున చెరువు కట్ట పక్కనున్న విద్యుద్దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. దీని వల్ల విద్యుత్తు వృథా అవుతుంది. –జ్యోతి ప్రసాద్, ఏడుగుండ్లపాడు
✓ సిబ్బందిని పంపించి పరిశీలించి వీధి దీపాలు రాత్రిపూట మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకుంటాం. –చెన్నారెడ్డి, విద్యుత్తు ఏఈ

? మద్దిపాడులోని జాతీయ రహదారి సర్వీస్ రహదారి ఆయిల్‌మిల్ సమీపంలో చెత్త, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తున్నారు. అవి గాలికి ఎగిరి వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.
–శివకృష్ణ, వాహనదారుడు
✓ వెంటనే పరిశీలించి అక్కడ వ్యర్థాలను తొలగించి ఆ ప్రాంతంలో మళ్లీ ఎవరూ వేయకుండా చర్యలు తీసుకుంటాం.
–నూరుల్లా, పంచాయతీ కార్యదర్శి

? నాగులుప్పలపాడు మండలం నిడమానూరు ఎస్సీ కాలనీ సమీపంలో మురుగు కాలువలు పూడికలతో నిండిపోయాయి. దీంతో నీరు ముందుకు సాగని పరిస్థితి. దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి.
–శరత్‌చంద్ర, గ్రామస్థుడు
✓ పరిశీలించి వెంటనే కాలువలను శుభ్రం చేయిస్తాం. –రవికుమార్, ఎంపీడీవో

? భాగ్యనగర్ నాలుగోలైన్ 11వ అడ్డరోడ్డులో లారీలను నిలబెట్టడం వల్ల నివాసుల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.
–ఎం.హరీష్, స్థానికుడు
✓ టౌన్‌ప్లానింగ్ సిబ్బందిని పంపించి పరిశీలించాక సమస్య పరిష్కరిస్తాం.
– కె.వెంకటేశ్వరరావు, కమిషనర్

? రంగారాయుడు చెరువు రోడ్డులో విస్తరణ పనుల వల్ల మాంటిస్సోరి స్కూలు వీధిలోకి ట్రాఫిక్ మరల్చారు. అటువైపు ఉన్న వీధిదీపాలు వెలగనందున రాత్రివేళ ఇబ్బందిగా ఉంది. –స్థానికులు
✓ సిబ్బందిని పంపించి వెంటనే సమస్య పరిష్కరిస్తాం. – ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

– న్యూస్‌టుడే, మద్దిపాడు, నాగులుప్పలపాడు, ఒంగోలు నగరం

4న కమ్మ సేవా సంఘం ఆత్మీయ సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆత్మీయ సమావేశాన్ని ఈ నెల 4న ఉదయం 10 గంటలకు స్థానిక ఉత్తర బైపాస్‌లోని బృందావనం కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండవ మురళీకృష్ణ, ఆలా హనుమంతరావు తెలిపారు. సమావేశంలో జిల్లా కమ్మ సంఘం ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని ఓ ప్రకటనలో కోరారు.

6 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి పురస్కరించుకుని చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఒంగోలు కర్నూలు రహదారి లోకల్ హెల్త్ అవుట్ బాక్ జే వెనుక ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండు, మూడో బహుమతులుగా రూ.50 వేలు, రూ.25 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు యడ్లపల్లి సురేష్ (97041 12567), తిరుమల (88843 44595) ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

బ్యాట్‌తో మెరిపించి.. బంతితో మెప్పించి

యువ

▢ క్రికెట్ పోటీల్లో సత్తా చాటుతున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, సంతనూతలపాడు

వారంతా గ్రామీణ నేపథ్యమున్న క్రీడాకారులే. ఆటలపై మక్కువతో చిన్నతనం నుంచే తమకు ఇష్టమైన క్రికెట్‌ను నేర్చుకున్నారు. సరైన వసతులు లేకున్నా అందుబాటులో ఉన్న సౌకర్యాలనే ఉపయోగించుకుని బౌలర్లు, బ్యాటర్లుగా రాణిస్తున్నారు. ప్రస్తుతం కళాశాల స్థాయిలో చదువుతూనే వివిధ ప్రాంతాల్లో పోటీలకు వెళ్తూ జట్టు విజయంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. సంతనూతలపాడు సమీపంలోని ట్రిపుల్‌ఐటీ కళాశాలలో శుక్రవారం ఈఎస్ఎల్ ముగింపు వేడుకల సందర్భంగా విజేత జట్ల క్రీడాకారులు తమ ప్రస్థానాన్ని పంచుకున్నారు.

ట్రిపుల్‌ఐటీ కళాశాల మైదానంలో క్రికెట్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

రాష్ట్రస్థాయిలో విజయమే లక్ష్యం..

నా పేరు మల్లేష్. చిన్నతనం నుంచే క్రికెట్ ఆడేవాళ్లం. కళాశాల రోజుల నుంచి మ్యాచ్ బాల్‌తో సాధన చేస్తున్నాం. ప్రస్తుతం ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీఎస్ఈ 4వ సంవత్సరం చదువుతున్నా. మా సొంతూరు సత్తెనపల్లి. 'ఈనాడు'తో పాటు, అంతర్ కళాశాలల పోటీలు, సౌత్ జోన్ క్రికెట్ టోర్నీలో సత్తా చాటాను. బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణిస్తున్నా. ఈఎస్ఎల్ మూడు మ్యాచ్‌ల్లో రెండు హాఫ్ సెంచరీలు చేశా. గత ఏడాది కూడా మేమే ఈఎస్ఎల్ విజేతగా నిలిచాం. రాష్ట్రస్థాయిలో విజయం సాధించడమే లక్ష్యం

క్రికెటర్ కావడమే ధ్యేయం..

నా పేరు సుభాష్. బీటెక్ నాలుగో సంవత్సరం ఈఈఈ చదువుతున్నా. మాది మార్కాపురం. ట్రిపుల్ ఐటీలో సీటు రావడంతో ఇక్కడ చేరా. కళాశాలలో చేరినప్పటి నుంచి క్రికెట్‌పై ఇష్టంతో బ్యాటింగ్, బౌలింగ్ నేర్చుకున్నా. సౌత్ జోన్, అంతర్ కళాశాలల పోటీల్లో పాల్గొని సత్తా చాటాం. భవిష్యత్తులో బౌలర్‌గా మంచి క్రికెటర్‌గా రాణించడమే లక్ష్యం.

విశ్వవిద్యాలయ స్థాయిలో ఆడా..

నా పేరు సుధీర్. పేస్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్నా. సొంతూరు లింగసముద్రం. వ్యవసాయ కుటుంబం వల్లూరులో వసతిగృహంలో ఉంటూ చదువుకుంటున్నాం. 2018 నుంచి క్రికెట్‌ను ఆడుతున్నా. గతంలో ఈఎస్ఎల్‌తోపాటు, పలు యూనివర్సిటీల్లో జరిగిన పోటీల్లో పాల్గొన్నాం. చదువులోను రాణిస్తున్నాం. క్రికెట్ బాగా ఆడి రాబోయే రోజుల్లో మరింతగా రాణిస్తా.

ఆల్‌రౌండ్ ప్రదర్శనతో..

నా పేరు ఎన్.అఖిల్. పేస్ కళాశాలలో రెండో సంవత్సరం సీఎస్ఈ-ఐవోటీ చదువుతున్నా. ఒంగోలులో స్థిరపడ్డాం. కళాశాల రోజుల నుంచి క్రికెట్ ఆడుతున్నాం. చిన్నతనం నుంచి బ్యాటింగ్, బౌలింగ్‌లోనూ బాగా రాణిస్తున్నా. ప్రస్తుత ఈఎస్ఎల్‌లో ఆల్‌రౌండర్ ప్రదర్శనతో ఒక మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచా. గతంలోను కళాశాలల మధ్య జరిగిన పోటీల్లో పాల్గొని రాణించాం.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట

చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెంలో రైతుకు పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఏళ్లుగా పేరుకు పోయిన రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని శుక్రవారం ఆయన ప్రారంభించారు. తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తోందని చెప్పారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మద్దిపాడు మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ మన్నం రాజేశ్వరి, సహకార సంఘం అధ్యక్షులు జ్యోతి వేణు, బాపట్ల నియోజకవర్గ తెదేపా ఉపాధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు, నాయకులు గొట్టిపాటి రాఘవరావు, ఇస్తర్ల ఏడుకొండలు, పుట్టా బ్రహ్మయ్య, కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

▶ ప్రజా దర్బార్‌కు 25 వినతులు..

సంతనూతలపాడు: ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఒంగోలులోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్‌ను చేపట్టారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 25 వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారాలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజును ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు.

▶ 3,281 పాసుపుస్తకాలు సిద్ధం

మద్దిపాడు: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఏపీ పొగాకు పెంపకందారుల సమాఖ్య ఛైర్మన్ మండవ జయంత్‌బాబు తెలిపారు. మండలంలోని దొడ్డవరం, గుండ్లాపల్లి గ్రామాల్లో తహసీల్దార్ ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభల్లో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పాల్గొన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. తొలి విడతలో 8 గ్రామాల్లో భూయజమానులకు అందించేందుకు 3,281 పట్టాదారు పాసు పుస్తకాలను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి స్వర్ణలత, ఆర్ఐ రమణయ్య, తెదేపా నాయకులు స్వాములు, శ్రీనివాస్, పోకూరి శ్రీను, వడ్డెంపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విశ్వబ్రాహ్మణులతోపాటు, పురోహితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ఒంగోలులోని ఎన్జీవో హోమ్‌లో శుక్రవారం జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత్ పరిషత్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సంఘానికి చెందిన నాయకులు, ప్రతినిధులంతా ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను నూతన కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరికట్ల గోవర్ధనశాస్త్రి, హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ కిరణ్‌కుమార్, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకటరావు, సంఘం నూతన అధ్యక్షుడు పోతులూరి శివబ్రహ్మాచార్యులు, ప్రధాన కార్యదర్శి కడియంపాటి గౌరీశంకర్‌తోపాటు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఈ ప్రయాణం.. ఎంతో ప్రమాదం

చీమకుర్తి ప్రాంతంలోని గ్రానైట్ క్వారీలు, అనుబంధ పరిశ్రమల్లో వివిధ పనులు చేసే కార్మికులు ఆటోల్లో ప్రమాదకరంగా నిత్యం ప్రయాణాలు సాగిస్తున్నారు. లగేజీతోపాటు, అందులోనే కిక్కిరిసి వెళ్తున్నారు. ఈ చిత్రం సాగర్ ఒంగోలు బ్రాంచి కాలువ కట్టపై ఆటోలో కార్మికులు వెళ్తున్నది. ఏమాత్రం ఆటో అదుపుతప్పినా తగిన మూల్యం చెల్లించక తప్పదు. పోలీసు, రవాణా శాఖ అధికారులు వీరికి తగిన అవగాహన కల్పించాల్సి ఉంది. –న్యూస్‌టుడే, చీమకుర్తి

ఖాళీ స్థలం.. చెత్తమయం

ఈ చిత్రం ఒంగోలు నగరంలోని కమ్మపాలెం పార్కుకు వెళ్లే రహదారి పక్కనున్న స్థలంలోనిది. ఇక్కడ ఖాళీగా ఉన్న స్థలంలో అంతా వ్యర్థాలను పారబోస్తున్నారు. దీనివల్ల దుర్వాసన వస్తుందని అటుగా రాకపోకలు సాగించేవారు వాపోతున్నారు. ఇక్కడి చెత్తను పారిశుద్ధ్య సిబ్బంది తరలించకుండా నిప్పు పెడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి వ్యర్థాలను వేయకుండా చూడాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

ఉల్లాసం.. ఉత్సాహం

సంతనూతలపాడు సమీపంలోని ట్రిపుల్ ఐటీ కళాశాల మైదానంలో ఈఎస్ఎల్ ఫైనల్ మ్యాచ్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా బ్యాట్స్‌మెన్, బౌలర్లు తమ సత్తా చాటారు. అవకాశమే హద్దుగా బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు బాదేశారు. బౌలర్లు సైతం తమ లైన్‌అండ్ లెంగ్త్ బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ట్రిపుల్ ఐటీ విద్యార్థినులు కేరింతలు, చప్పట్లతో ఉత్సాహ పరిచారు. –ఈనాడు, ఒంగోలు

గోదాదేవి వైభవం

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఒంగోలు మండలం కరవది గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

–న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

హక్కుల సాధనకు పోరాటం

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సీఐటీయూ క్యాలెండర్‌ను ఎంపీడీవో జ్యోతి శుక్రవారం ఆవిష్కరించారు. వామపక్ష భావాలతో సీఐటీయూ కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందని పేర్కొన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు, నాయకులు బంకా సుబ్బారావు, ఆదిలక్ష్మి, వెంకటరవి తదితరులు పాల్గొన్నారు

ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంతనూతలపాడు: నిరుద్యోగ మహిళలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నట్లు ఎండ్లూరిదొంకలోని మహిళా ప్రాంగణం మేనేజర్ కె.మాధవి పేర్కొన్నారు. 15 నుంచి 45 ఏళ్లలోపు మహిళలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 99630 05209 ఫోన్ నంబరును సంప్రదించాలని తెలిపారు.

రీ సర్వేకు సహకరించాలి

ఇలపావులూరులో ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య తదితరులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో చేపట్టనున్న భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య సూచించారు. రీసర్వే గురించి అవగాహన కల్పిస్తూ శుక్రవారం ఆయా గ్రామాల్లో సభలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ.. మండలంలోని ఇలపావులూరు, చంద్రపాడు, పల్లామల్లిల్లో రీసర్వే చేపడుతున్నట్లు చెప్పారు. రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, హక్కు పత్రాల నకళ్లతో రీసర్వే సమయంలో హాజరై గట్లు చూపించాలని కోరారు. సర్వేయర్ మోజెస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి భద్రత.. అందరి బాధ్యత

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: రహదారి భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని సహాయ మోటారు వాహన తనిఖీ అధికారి ధర్మేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం 37వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు ప్రారంభం సందర్భంగా ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో సిబ్బందికి, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపరాదన్నారు. చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, సురక్షిత దూరం పాటించాలని సూచించారు. సహాయ ఎంవీఐ జయప్రకాష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వీయ అవగాహనతో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే గాయపడిన వారికి సహాయం చేసి 108 అంబులెన్స్, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆర్టీసీ బస్సుల్లో అత్యవసర సమయాల్లో ప్రయాణికులు ఎలా వ్యవహరించాలో మాక్‌డ్రిల్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు, రవికాంత్, వన్‌టౌన్ సీఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పొదుపు సంఘాల లెక్క తేల్చాలని వినతి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మెప్మా పరిధిలో దివ్యాంగుల పొదుపు గ్రూపులు ఎన్ని ఉన్నాయనేది స్పష్టమైన జాబితా ప్రకటించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా కోరారు. ఈ మేరకు మెప్మా ఇన్‌ఛార్జి పీడీ సత్యపాల్‌ను కలిసి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. కాలేషా మాట్లాడుతూ.. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు దాదాపు వంద ఉండగా, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కేవలం 33 మాత్రమే ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నాయన్నారు. వాస్తవంగా ఎన్ని నమోదయ్యాయి, వాటిలో బోగస్ గ్రూపులుగా గుర్తించి ఎన్నింటిని తొలగించారనే వివరాలు ప్రకటించాలని కోరారు. దీనిలో అక్రమాలకు పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తెలుగు మహాసభలకు ఆహ్వానం

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరులో ఈ నెల 3, 4, 5 తేదీల్లో జరిగే 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు పలువురు ప్రకాశం జిల్లా సాహితీవేత్తలకు ఆహ్వానాలు అందాయి. అవధాని మానేపల్లి నాగ కుమారశర్మ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వెంకటశ్రీనివాసులు, కళామిత్ర మండలి అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు, నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ తదితరులు పాల్గొననున్నారు. వివిధ సమ్మేళనాల్లో ఒంగోలుకు చెందిన నెమ్మాని సీతారామమూర్తి, ఉప్పలపాటి వెంకటరత్నం, బండారు సునీత, మైనంపాటి సాయికుమార్, సురపరాజు రాముశర్మ, పి.భాస్కర్, గోవిందరావు, నెమ్మాని హరిప్రియాదేవి, దేవరకొండ ప్రసన్న కుమారి తదితరులు తమ కవితలను వినిపించనున్నారు.

దుఃఖానికి కారణం కోరికలే

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: బౌద్ధ ధర్మ ఆచరణే భారత రాజ్యాంగమని ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్‌రావు పేర్కొన్నారు. బౌద్ధ ధర్మ ప్రచార కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ నుంచి ట్రంక్ రోడ్డు మీదుగా బాపూజీ దుకాణ సముదాయం వరకు శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మనుషుల్లో మితిమీరిన కోరికలే దుఃఖానికి కారణం అవుతున్నాయని, అవసరాలను పరిమితం చేసుకుని సుఖంగా జీవించాలన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ.. బౌద్ధ ధర్మంలో జ్ఞానం, శీలం, సర్వమానవ సమానత్వం ప్రధానమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు డి.లక్ష్మీనారాయణ, ఆనంద్, బి.సుబ్బారావు, శేషారెడ్డి, ఎంవీ.రమణయ్య, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న పలు సంఘాల నాయకులు

ధనుర్మాస ఉత్సవం.. ఆధ్యాత్మిక సౌరభం

▶ పూజల్లో భాగస్వాములవుతున్న మహిళలు

న్యూస్‌టుడే, చీమకుర్తి

సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాల్లోని అన్ని ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పదిహేడు రోజులుగా ఆలయాలు ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్నాయి. భారీ సంఖ్యలో మహిళలు వేకువజామునే దేవస్థానాలకు చేరుకొని గోదాదేవి వ్రతాలు నిర్వహిస్తున్నారు. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేస్తున్నారు. ఆయా ఆలయాల వద్దకు ప్రత్యేకంగా బస్సులు నడుపుతుండడంతో మహిళలు పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు.

▢ డిసెంబర్ 16 నుంచి ప్రారంభమై..

ఒంగోలు నగరంలోని చెన్నకేశవస్వామి, శ్రీగిరి వేంకటేశ్వర స్వామి ఆలయాలు, చీమకుర్తిలోని హరిహర క్షేత్రం, వేణుగోపాల స్వామి ఆలయం, చినతిరుమలగా వాసికెక్కుతున్న అగ్రహారం ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. డిసెంబరు 16న ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఈ నెల 15న గోదాదేవి కల్యాణంతో ముగియనున్నాయి. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేస్తున్నారు. ఆయా ఆలయాల్లో సుదర్శన హోమం, సామూహికు పుష్పార్చన తదితర ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో రోజూ వేకువ నుంచి ప్రత్యేక పూజలు, అర్చనలు ప్రారంభం అవుతున్నాయి.

చీమకుర్తి హరిహర క్షేత్రంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణంలో పాల్గొన్న మహిళలు

▢ సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో..

30 రోజుల పాటు గోదాదేవి వ్రతాలు నిర్వహిస్తున్నారు. రోజూ ఒక పాసురం చొప్పున ముప్పై పాసురాలను వేదపండితులు భక్తులకు వివరిస్తున్నారు. ఈ వ్రతాల్లో మహిళలు వందల సంఖ్యలో భాగస్వాములవుతున్నారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వేడుకగా జరుగుతున్నాయి. చీమకుర్తిలోని హరిహర క్షేత్రం, అగ్రహారం వెంకటేశ్వర స్వామి ఆలయాలకు చేరుకొనేందుకు శిద్దా ట్రస్టుల ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఈ నెల 14న అగ్రహారంలోని పుష్కరిణిలో శ్రీనివాసుని తెప్పోత్సవం, 15న స్వామి వారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవోలు, యూటీఎఫ్ ప్రతినిధులు

చీమకుర్తి: మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 క్యాలెండర్‌ను ఎంఈవోలు డి.వి.నరసింహారావు, కె.శివాజీలు శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా సంఘం కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు తాళ్లూరి రోజారావు, చలువాది శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఏ.వీరారెడ్డి, ఎన్.హరిప్రసాద్, పి.దేవదాసు, బి.వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడికి పాల్పడిన యువకుడిపై కేసు

మద్దిపాడు: కత్తితో దాడి చేసి ఇద్దరిని గాయపరచిన కేసులో యువకుడిపై మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నాగన్నపాలెం ఎస్సీ కాలనీకి చెందిన పాలెటి ప్రదీప్‌కుమార్ అలియాస్ అబ్బాస్ గురువారం రాత్రి మద్దుమాల ఆంజనేయులును, అడ్డుకున్న ఆర్.బ్రహ్మయ్యను కత్తితో గాయపరిచాడు. బాధితుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటసూర్య కేసు నమోదు చేశారు.

FLAT FOR SALE
2 BHK, East Facing, 4th Floor, Car Parking, Santhapet, beside Veterinary Hospital, (Agrigold Fortune sivani apartment). Price:36 lakhs.
Ph:789 3339 129

(c) eenadu

కందుకూరు

• కందుకూరు • కొండపి

అన్న క్యాంటీన్‌కు విరాళం

ఆర్థిక సాయం అందజేస్తున్న దాత కొండలరావు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: అన్న క్యాంటీన్‌కు విరాళాలు అందజేసే వారి కోసం ప్రభుత్వం అన్నసేవ పేరిట ప్రత్యేక కార్యక్రమం రూపొందించిందని అన్న క్యాంటీన్ ఛైర్మన్ ఉన్నం కొండలరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు, పెళ్లిరోజు, గృహప్రవేశం తదితర శుభకార్యాలతో పాటు పెద్దల జ్ఞాపకార్థం, వర్ధంతుల సందర్భంగా ఒక పూట లేదా ఒక రోజు అన్నసేవ చేయవచ్చన్నారు. ఉదయం టిఫిన్ ఒకరికి రూ.22, మధ్యాహ్నం, రాత్రి భోజనం పూటకు రూ.34 చొప్పున చెల్లించవచ్చన్నారు. ఈ మేరకు పట్టణంలోని వలేటి కొండలరావు తన తండ్రి వలేటి బాలగురవయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం 300 మంది భోజనం నిమిత్తం రూ.10,200 విరాళం అందజేశారని ఛైర్మన్ తెలిపారు.

విద్య, వైద్యం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి

టంగుటూరు, న్యూస్‌టుడే: పేదలకు విద్య, వైద్యం, ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని క్యాంప్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం పీపీపీ విధానం అనుసరిస్తుంటే జగన్ మాత్రం వ్యతిరేకిస్తున్నారన్నారు. 20 రాష్ట్రాల్లో 919 డయాలసిస్ కేంద్రాలు ఈ విధానంలో నడుస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామగోపి, కాకుమాని శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

4న ఉచిత కంటి వైద్య శిబిరం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 4న ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షలు చేసి, అవసరమైన వారికి పెదకాకానిలోని శంకర్ నేత్రాలయ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలను సులభంగా అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, దీన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డీఎల్పీవో కె.కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని శాఖవరం గ్రామంలో వాట్సాప్ గవర్నెన్స్‌పై అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రత్యేక నంబరు ద్వారా ఫిర్యాదులు, వినతులు, విద్యుత్తు బిల్లులు, పలు రకాల రెవెన్యూ ధ్రువపత్రాలు పొందవచ్చని డీఎల్పీవో చెప్పారు. అనంతరం గ్రామంలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీడీవో బి.రాంబాబు, ఎంపీడీవో వై.శంకరరావు, ఈవోపీఆర్డీ వెంకటనారాయణ, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, వడ్లమూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న అధికారులు

శిరస్త్రాణం ధరించి వాహనాలు నడపాలి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు విధిగా శిరస్త్రాణం ధరించి వాహనాలు నడపాలని సీఐ అన్వర్‌బాషా సూచించారు. శుక్రవారం 167బీ జాతీయ రహదారిపై ఓగూరు సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. శిరస్త్రాణం లేనివారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చోదక అనుమతులు పొందాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. అలా నడిపి ప్రమాదాలకు కారకులైతే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో గ్రామీణ ఎస్సై రాము, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు సూచనలు చేస్తూ జరిమానాలు విధిస్తున్న సీఐ అన్వర్ బాషా

టంగుటూరు, న్యూస్‌టుడే: వాహన చోదకులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు. టంగుటూరు టోల్‌ప్లాజా 16వ జాతీయ రహదారి సమీపంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు.

మురుగు నిల్వపై ఫిర్యాదు

లింగసముద్రం: లింగసముద్రంలో రోడ్డుకు ఇరువైపులా మురుగు నిల్వ ఉంటుందని మహిళలు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఎగువ భాగాన నివాసం ఉంటున్న కొందరు.. ఇళ్లలోని మురుగు నీటిని రోడ్డుపై వదులుతుండటంతో రాకపోకలు సాగించడం కష్టంగా మారిందన్నారు. వ్యాధుల నిర్వహణ ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను ఎంపీడీవోకు వివరించేందుకు వెళ్లగా.. ఆయన లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

మంచం పట్టిన సింగరాయకొండ

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే

సింగరాయకొండ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు విష జ్వరాలతో అల్లాడిపోతున్నారు. 20 రోజులుగా వంద మందికి పైగా బాధితులు మంచానికి పరిమితమయ్యారు. పది రోజుల కిందట సింగరాయకొండ బాలయోగినగర్‌లో ఓ మహిళ డెంగీతో ఆసుపత్రి పాలైంది. కాలువల్లో మురుగు పేరుకుపోవడంతో దోమలు వ్యాప్తి చెంది అంటు వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కందుకూరు రోడ్డులో చిందర వందరగా చెత్తాచెదారం

వీడని చెత్త.. తొలగని పూడిక

మండల కేంద్రం సింగరాయకొండలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పది రోజులకోసారి కూడా పనులు చేపడుతుండటంతో ఎక్కడికక్కడే చెత్త పేరుకుపోతోంది. స్థానిక కందుకూరు రోడ్డు, ప్రశాంతి సినిమా హాలు, బుంగబావి ప్రాంతం, ప్రధాన రహదారి వెంబడి వ్యర్థాలు నిల్వ ఉండి దోమలకు ఆవాస కేంద్రాలుగా మారాయి. మరోవైపు కాలువల్లో మురుగు నిలిచిపోవడంతో అటుగా వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో కుక్కలు, పందులు సంచరిస్తూ వ్యర్థాలను చిందరవందర చేస్తున్నాయి.

సిబ్బంది కార్యాలయాలకే పరిమితం

ఆరోగ్య సిబ్బంది వారికి కేటాయించిన గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు సూచించాలని అధికారులు ఆదేశించినా వారంతా కార్యాలయాలకే పరిమితమవుతున్నారు. అంటు వ్యాధుల నివారణపై సిబ్బంది పనితీరుపై వైద్యాధికారి వీరేందర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో జ్వరాలపై సర్వే చేయిస్తామని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. సింగరాయకొండలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారడంపై ఈవోపీఆర్డీ రమేశ్‌బాబు మాట్లాడుతూ సిబ్బంది కొరతతో కొన్ని ప్రాంతాల్లో చెత్త తరలింపులో జాప్యం జరుగుతోందని, వెంటనే తొలగించి బ్లీచింగ్ చల్లిస్తామని తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు

పొన్నలూరు, న్యూస్‌టుడే: క్షేత్ర స్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. మండలంలోని వెల్లటూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల పాస్‌పుస్తకాలపై జగన్‌మోహన్‌రెడ్డి తన ఫొటో వేసుకున్నారన్నారు. ఈ విషయాన్ని తెదేపా అప్పట్లో తీవ్రంగా వ్యతిరేకించిందని చెప్పారు. అధికారంలోకి వచ్చాక రాజముద్రతో తిరిగి పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు.. జిల్లాలో 68 వేలు, నియోజకవర్గంలో 14,600, వెల్లటూరు గ్రామంలో 342 క్యూఆర్‌కోడ్‌తో ముద్రించిన పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే ఏళ్లుగా ఉన్న సమస్యల పరిష్కారంలో భాగంగా ఐదు రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. ఇనామ్, చుక్కల, గయాల్ భూములకు సంబంధించిన సమస్యలను రెవెన్యూ క్లినిక్‌లలో పరిష్కరించుకునేలా ప్రభుత్వం మార్గదర్శకాలు ఇవ్వబోతుందన్నారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ రీసర్వే పూర్తైన గ్రామాల్లో రైతులకు నూతన పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కర్ణా తిరుపతమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, నాయకులు మన్నెం రమణయ్య, మల్లికార్జున, మండవ ప్రసాద్, మురళీమోహన్, కొండ్రగుంట శ్రీనివాసరావు, డి.మధుబాబు, కనపర్తి మనోజ్‌కుమార్, కందుకూరు సబ్‌కలెక్టర్ డి.హిమవంశీ, తహసీల్దార్ వి.పుల్లారావు, ఎంపీడీవో పి సుజాత పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజానికి క్రీడలు దోహదం

టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న విజయ్‌శ్రీనివాస్

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆరోగ్యకర సమాజానికి క్రీడలు దోహదపడతాయని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కె.విజయ్ శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం స్కందపురి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడల ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చన్నారు. పండగ సమయంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏపీ విద్య, సంక్షేమ మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, గోకరాజు హరికృష్ణ, రవితేజ, కొండయ్య, శశి, సుమన్, శ్యామ్ పాల్గొన్నారు.

నీరు కదలక.. దుర్గంధం భరించలేక

మండల కేంద్రం వలేటివారిపాలెం ఎస్సీ కాలనీలో అంకభూపాలపురం రహదారిలో మురుగు కాలువ వ్యర్థాలు, పిచ్చిమొక్కలతో నిండిపోయింది. దీంతో నీరు నిలిచింది. మరి కొన్ని చోట్ల పిచ్చిమొక్కలు కాలువను కమ్మేశాయి. దీంతో మురుగు కదలక దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఈవోపీఆర్డీ వెంకట నారాయణ మాట్లాడుతూ పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేపడతామని చెప్పారు. **- న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624
కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కారానికి క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, ఫొటోలను వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

? మండలంలోని నూకవరం పంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలోని ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. **-కోటయ్య, స్థానికుడు**
✓ సమస్యను ఇదివరకే సర్పంచి దృష్టికి తీసుకెళ్లా. త్వరలో మరమ్మతులు చేయిస్తాం.- **శారద, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

? వావిలేటిపాడు ఎస్సీ కాలనీలో కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. **-ఉసుపాటి, స్థానికుడు**
✓ పూడిక తీయించి దుర్వాసన రాకుండా చర్యలు చేపడతాం. **-తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, జరుగుమల్లి

? మండలంలోని మొగిల్లూరు ప్రధాన వీధిలో మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడంతో దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. **-సాకేత్ వర్మ**
✓ కాలువల్లో పూడిక తీయిస్తాం. **-అనూష, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, గుడ్లూరు

? పట్టణంలోని యర్రదబ్బపాలెం సచివాలయం సమీపంలో రోడ్డు కుంగి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **-ఎ.మాలకొండయ్య, యర్రదబ్బపాలెం**
✓ మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. **-బాలాజీ, మున్సిపల్ డీఈ** – న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

?కూచిపూడి పంచాయతీ చెంచురెడ్డిపాలెం బీసీ కాలనీలో బోరు మరమ్మతులకు గురికావడంతో నీటికి ఇబ్బంది పడుతున్నాం. **- బాలాజీ స్థానికుడు**
✓ వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **-నాగూర్ వలి, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, మర్రిపూడి

4న కమ్మ సేవా సంఘం ఆత్మీయ సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆత్మీయ సమావేశాన్ని ఈ నెల 4న ఉదయం 10 గంటలకు స్థానిక ఉత్తర బైపాస్‌లోని బృందావనం కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండువ మురళీకృష్ణ, ఆలా హనుమంతరావు తెలిపారు. సమావేశంలో జిల్లా కమ్మ సంఘం ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని ఓ ప్రకటనలో కోరారు.

నీటిలో వాహనదారులు ఇలా..

నేల చప్టా.. రాకపోకలకు తంటా!

మండలంలోని చెమిడిదిపాడు వద్ద నేల చప్టా అధ్వానంగా తయారైంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గుడ్లూరు-తెట్టు రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే మార్గంలో ఎలికేరు వరద చప్టా పైనుంచి ప్రవహిస్తుంది. ఆగస్టులో వర్షాలు ప్రారంభం నుంచి మార్చి చివరి వరకు పారుతుంది. చప్టాపై గోతులు పడటంతో రాత్రి సమయంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చెమిడిదిపాడు, స్వర్ణాజిపురం వాసులు అటుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఎత్తు చప్టా నిర్మించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గుడ్లూరు**

రహదారులు నిర్మించారు.. అనుసంధానం మరిచారు

గుడ్లూరు, న్యూస్‌టుడే

కాలనీలో సిమెంటు రహదారులు వేస్తున్నారంటే సంతోషించారు. ఇకపై మురుగు బాధలు ఉండవని భావించారు. సుమారు రూ.1.5 కోట్లతో నిర్మించిన రహదారులను అనుసంధానించకపోవడంతో ఏళ్ల తరబడి అవస్థలు పడుతున్నారు. ఇది మండలంలోని పొట్లూరు ఎస్సీ కాలనీ వాసుల పరిస్థితి. ఇక్కడ 120 గృహాలున్నాయి. సుమారు 500 మంది జనాభా ఉన్నారు. ఆరేళ్ల కిందట అంతర్గత రహదారులను సిమెంట్ కాంక్రీటుతో నిర్మించాలనే ఉద్దేశంతో నిధులు మంజూరు చేశారు. వాటితో 15 దారులు నిర్మించారు. అయితే అటూఇటూ అనుసంధానించాల్సి ఉండగా.. మురుగు కాలువలు నిర్మించాలనే ఉద్దేశంతో ఆ పనులు చేయలేదు. అప్పటి నుంచి పాదచారులు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో పడిపోతున్నారు. వాహనాలు తిరిగే వీలు లేకుండా మారింది. రహదారుల మధ్య మురుగు నిల్వ ఉండటంతో దోమలు పెరుగుతున్నాయి. వ్యాధులు ప్రబలుతున్నాయని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు.

నాలుగో వీధిలో ప్రమాదకరంగా మార్గం

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం

రహదారుల అనుసంధాన సమస్యను ఎమ్మెల్యే నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన ఆదేశాల మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం.

-వెంకటేశ్వరరావు, ఎంపీడీవో

ఆగని వృథా.. పట్టని వ్యధ!

విక్కిరాలపేట రహదారిలో రామతీర్థం జలాశయం నుంచి కందుకూరు సమ్మర్ స్టోరేజి ట్యాంకుకు నీటిని సరఫరా చేసే పైపులైన్ వాల్వు వద్ద నీరు వృథాగా పోతోంది. ఏళ్ల తరబడి ఈ సమస్య ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో నీరు రహదారిపైకి చేరుతుండటంతో సిబ్బంది దానికి పట్ట కట్టారు. ప్రస్తుతం అదికూడా లీకవుతోంది. ఇది నిరంతరం జరుగుతుండటంతో వాల్వు స్తంభం పాచి పట్టింది. మరమ్మతులు చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

కాపేసి.. కాటేసి!

పట్టణంలో వీధి కుక్కల స్వైర విహారం నానాటికీ పెరిగిపోతోంది. కాలనీల్లో గుంపులుగా తిరుగుతూ అటుగా వచ్చే వారిని భయాందోళనకు గురిచేస్తున్నాయి. దీంతో మహిళలు, చిన్నారులు బయటకు రావాలంటే బెంబేలెత్తిపోతున్నారు. గాయత్రినగర్, గుండంకట్టవీధి, ఉప్పుచెరువు, సుల్తాన్‌మొహద్దీన్‌నగర్, పోతురాజుమిట్ట, ఆనందాపురంరోడ్డు, ఎన్టీఆర్‌కూడలి, కోటారెడ్డినగర్ ప్రాంతాల్లో వీటి బెడద అధికంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. సమస్యపై మున్సిపల్ అధికారులు స్పందించి.. తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

రాజముద్రతో పాసుపుస్తకాల పంపిణీ

ఉలవపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బొమ్మ వేసుకున్నారని విమర్శించారు. శుక్రవారం మండలంలోని చాగొల్లులో రైతులకు పాసు పుస్తకాలు అందజేశారు. రీసర్వేలో జరిగిన తప్పులను సరిచేసి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ కంఠం పరిధిలో తమ పొలం ఉన్నట్లు చూపిస్తోందని వెంకటరమణ అనే రైతు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా.. ఆ విషయమై తహసీల్దార్ శ్రీనివాసులతో మాట్లాడి సరిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేశ్, సర్పంచి లతా చంద్రశేఖర్, తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారావు, నాయకులు నరసింహనాయుడు పాల్గొన్నారు.


చాగొల్లులో రైతుకు పాసు పుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొండికందుకూరులో నిర్వహించిన పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ హుస్సేన్, ఏవో అబ్దుల్ రహీం, వీఆర్వోలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహించి.. 181 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా న్యాయ విభాగం అధ్యక్షుడు శ్రీనివాసులు, గిరి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో జయమణి, ఏవో పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

లింగసముద్రం, న్యూస్‌టుడే: అన్నెబోయినపల్లెలో రైతులకు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. నాయకులు మనోహర్, వంకాయలపాటి మాల్యాద్రి, తహసీల్దారు హనుమాయమ్మ, ఎంపీడీవో కె.శ్రీనివాసులు, ఆర్‌ఐ రమణయ్య పాల్గొన్నారు.

జరుగుమల్లి: తుమాడులో తహసీల్దార్ పి.మురళీ ఆధ్వర్యంలో పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్ర, తోకల వెంకటేశ్వర్లు, వీఆర్వోలు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గుడ్లూరు, న్యూస్‌టుడే: గుండ్లపాలెంలో గ్రామసభ నిర్వహించి రైతులకు 400 పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. తహసీల్దారు బాలకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

చీడ పురుగుల నివారణపై అవగాహన

మాట్లాడుతున్న శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: రబీ పంటల్లో చీడ పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలని కందుకూరు విజ్ఞాన శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని పెట్లూరు గ్రామంలో ఏవో మాల్యాద్రి ఆధ్యక్షతన శుక్రవారం పీఎం-ఆర్కేవీవైలో భాగంగా రబీ పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులు, జీవన ఎరువుల వాడకం, వాటి ఉపయోగాలపై రైతులకు రెండ్రోజుల శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర్లు, ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ.. అతిథులుగా పాల్గొని పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశం

కొండపి గ్రామీణం(మర్రిపూడి) న్యూస్‌టుడే: మర్రిపూడి మండల ప్రజలకు ఆర్వో ప్లాంట్ నుంచి రోజుకి ఒక బబుల్ నీళ్లు అందించాలని కలెక్టర్ రాజాబాబు శుక్రవారం ఆదేశించారు. రామతీర్థం ప్రాజెక్టు నుంచి విడుదలయ్యే సాగర్ జలాల పైపులైన్లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో మండలంలోని 29 గ్రామాల ప్రజలకు నీటి కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో డిప్ బోర్, చేతి పంపులు, ఇండ్లలోని బోర్లు, ఇతర సౌకర్యాల ద్వారా గ్రామాల్లోని ప్రజలకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

శ్మశానవాటిక కబ్జాదారుడిపై చర్యలకు డిమాండు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాతసింగరాయకొండ పరిధిలో గిరిజనుల శ్మశానవాటిక కబ్జా చేసిన వైకాపా నేత చాన్‌బాషాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. స్థానిక అంబేడ్కర్ కాంస్య విగ్రహం వద్ద శుక్రవారం గిరిజన నాయకులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల కిందట గ్రామంలో సుమారు 4.50 ఎకరాల ప్రభుత్వ భూమిని.. రెవెన్యూ అధికారులు మల్లికార్జుననగర్, బాలిరెడ్డినగర్, పోతుల చెంచయ్య కాలనీ వాసులు.. శ్మశానవాటికగా వినియోగించుకునేందుకు కేటాయించారు.

గత వైకాపా ప్రభుత్వ హయాంలో చాన్‌బాషా.. తన తల్లి పేరిట నకిలీ పట్టా సృష్టించి గిరిజనులకు కేటాయించిన భూమిని ఆక్రమించి యంత్రాలతో చదును చేస్తుండగా ప్రశ్నించిన వారిపై మారణాయుధాలతో దాడిచేసి కులం పేరుతో దూషించాడు. దీంతో బాధితులు రెవెన్యూ, పోలీసు శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అట్రాసిటీ కేసు నమోదు చేశారు.. తప్ప ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కబ్జాదారుడిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం వినతిపత్రాన్ని అంబేడ్కర్ విగ్రహానికి కట్టారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కోటిమాదిగ, మాధవ, ప్రజా సంఘాల నాయకులు నాంచార్లు, లక్ష్మయ్య, బంగారుబాబు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

పథకం మూలకు.. గొంతు తడుపుకొనేందుకు అవస్థలు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్వోప్లాంట్ మూలకు చేరడంతో విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పెరిదేపి ఎంపీపీ జనరల్ పాఠశాలలో ఈ పరిస్థితి నెలకొంది. ఇక్కడ సుమారు 32 మంది విద్యార్థులు ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడులో సుమారు రూ.80 వేలతో ఏర్పాటు చేసిన ప్లాంట్ నిర్వహణ లేమి కారణంగా మూలకు చేరి ఏడాదవుతోంది. దీంతో విద్యార్థుల అవస్థలు చూసి పాఠశాల సమీపంలో ఉండే వ్యక్తి రోజుకు 2 బబుల్స్ ఉచితంగా అందజేస్తున్నారు. వీటిని రోజూ ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనంపై తీసుకొచ్చి విద్యార్థుల గొంతు తడుపుతున్నారు. కానీ.. అవి ఏమాత్రం సరిపోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఆర్వోప్లాంట్‌కు మరమత్తులు చేయించి వాడుకలోకి తేవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో-2 రామారావు మాట్లాడుతూ పలుమార్లు మరమ్మతులు చేయించినా పనిచేయక పోవడంతో వాటర్ బబుల్స్ ద్వారా నీరు తెచ్చేలా ఏర్పాటు చేశామన్నారు.

వాటర్ బబుల్ నీరు తాగుతున్న విద్యార్థులు

రాళ్లపాడు వెళ్లే మార్గంలో..

కమ్ముకున్న పొగమంచు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో శుక్రవారం పొగమంచు ధాటికి గ్రామీణ రహదారుల్లో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉదయం 9గంటల వరకు మంచు తెరలు వీడలేదు. దీంతో చలి తీవ్రత పెరిగి వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించకపోవడంతో నిదానంగా ప్రయాణాలు సాగించారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి, ఆత్మకూరు ఏ, వనపర్తి జిల్లా వారి కోర్టు
O.S.No.53 of 2023

Between:
G.రాజు మరియు ఇంకొకరు ... వాదులు
మరియు
N.పవన్‌కుమార్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

ప్రకటన

To,
శ్రీ వావిళ్ళ రాజశేఖర్‌రెడ్డి S/o వావిళ్ళ గట్టన్న, వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి వ్యాపారం, నివాసము: ఇంటి నెంబర్: 3-1-2A, దివివారిపాలెం, కందుకూరు, ప్రకాశం జిల్లా, (ప్రస్తుతం నెల్లూరు జిల్లా), PIN 523105,

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై దావాలోని వాదులు తమ యొక్క వ్యవసాయ భూమికి సంబంధించి మీపై "Suit for perpetual injunction" దావాను వేసి ఉన్నారు. కానీ మీకు కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు/నోటీసులు పంపినా అది మీకు తామీలు కాకుండా చేయుచున్నారు. కావున ఈ పత్రిక ముఖముగా తెలయజేయునది ఏమనగా పై కేసు వాయిదాను తేది: 09-01-2026 రోజున మీ యొక్క హాజరుకై వాయిదా వేయబడినది. కావున సదరు తేదీ రోజున మీరు కానీ, మీ యొక్క ప్లీడర్ ద్వారా కానీ ఉదయం 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేనియెడల మీ పరోక్షంగా కేసు తీర్మానించబడును.

ఇది మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి, ఆత్మకూరు ఏ, వనపర్తి జిల్లా వారి కోర్టు ఆదేశానుసారం.

ఇట్లు/- **B.VENKATESHWAR REDDY**
G.DINESH REDDY, P.MALLESH YADAV
Advocates
Wanaparthy. Pin: 509103. Cell: 9440239233

(c) eenadu

అద్దంకి
•అద్దంకి • దర్శి

లాభదాయకంగా వ్యవసాయం : మంత్రి గొట్టిపాటి

ముప్పవరంలో చెక్కు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తూర్పు తక్కెళ్లపాడులో తహసీల్దార్ పోతూరి శింగరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి రాజ్యాంగాన్ని తుంగలోతొక్కి పాసు పుస్తకాలపై తన బొమ్మ ముద్రించుకున్నారని ఎద్దేవా చేశారు. అద్దంకి నియోజకవర్గంలో 17 వేల పాసు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. తూర్పు తక్కెళ్లపాడులో రూ.20 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని మంత్రి ప్రారంభించారు. గ్రామంలో సమస్యలను సర్పంచి మేకల అంజయ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సత్వరం పరిష్కరించాలని ఆర్డీవో లక్ష్మీప్రసన్నను ఆదేశించారు. అద్దంకి ఇన్‌ఛార్జి ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ శింగరావు, ఎంపీడీవో కె.స్వరూప పొరాణి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, పీఆర్ డీఈ నాగేశ్వరరావు, ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, రావూరి రమేష్, బాచిన సురేష్ బాబు, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జె.పంగులూరు: పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ముప్పవరం క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి అద్దంకి నియోజకవర్గంలోని 147 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ సంచాలకులు నాగినేని రామకృష్ణ, మండల తెదేపా అధ్యక్షుడు రాజేంద్ర, సుధాకర్, సత్యనారాయణ, జాగర్లమూడి జయకృష్ణ, రావూరి రమేష్, చెన్నుపాటి హరిబాబు, గరిమిడి జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయం

▶ ఇన్‌ఛార్జి ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న

అద్దంకి, న్యూస్‌టుడే : రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఇన్‌ఛార్జి ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న అన్నారు. శుక్రవారం ఉదయం ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ప్రస్తుతం కార్యాలయ పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు అయిదుగురు సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. పూర్తిస్థాయి అధికారి ఏర్పాటైన అనంతరం సిబ్బంది నియామకం జరుగుతుందన్నారు. తాత్కాలిక సదుపాయాల్లో భాగంగా ర.భ. అతిథిగృహంలో కార్యాలయం కొనసాగుతున్నట్లు చెప్పారు. తహసీల్దార్ శ్రీచరణ్, ఆర్ఐ రామారావు (శంకర్) తదితరులు పాల్గొన్నారు.

ఫిల్టర్లు మూలకుచేరి.. పథకం 'నీరు'గారి

న్యూస్‌టుడే, తాళ్లూరు, దర్శి

☛ గ్రామాల్లో తప్పని ఇక్కట్లు

నాలుగున్నర దశాబ్దాల క్రితం దర్శి పట్టణ శివారులో ఏర్పాటుచేసిన మంచినీటి పథకం నిర్వహణ అధ్వానంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు తప్పడం లేదు. తొలుత దర్శితోపాటు తాళ్లూరు, ముండ్లమూరు మండలాల్లోని ప్రజలకు రక్షిత మంచినీటిని అందించేందుకు ఎన్ఎస్‌పీ ప్రభుత్వ సహకారంతో దీన్ని నెలకొల్పారు. తదుపరి అవసరాలు పెరిగిపోవడంతో కేవలం దర్శి మండలానికే పరిమితం చేశారు. దర్శిలోని మంచినీటి పథకం వద్ద నీటి నిల్వ కోసం భారీ జలాశయాన్ని ఏర్పాటుచేశారు. దీన్ని సాగర్ జలాలు, వాననీటి మళ్లింపుతో నింపుతున్నారు. అక్కడి నుంచి ఫిల్టర్ల బెడ్లకు సరఫరా చేసి శుద్ధిచేసిన తదుపరి నీటిని సంపులోకి, అక్కడి నుంచి మోటార్ల ద్వారా సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేశారు. దర్శి మండలంలోని 49 గ్రామాలకు పథకం ద్వారా నిత్యం సరఫరా చేయాలి. అయితే నిర్వహణ సరిగా లేకపోవడంతో రెండేళ్లుగా ఒకసారి సరఫరా చేస్తున్నారు. సంపు గోడలు దెబ్బతినడంతో గోనె సంచులతో కప్పారు. మొత్తం ఎనిమిది ఫిల్టర్ల బెడ్లలో మూడు మాత్రమే సక్రమంగా పనిచేస్తున్నాయి. దీంతో నిత్యం నీటిని సరఫరా చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి.

సక్రమంగా పనిచేయని ఫిల్టర్లు

సంపుపై ఏర్పాటుచేసిన గోనె సంచులు

పేదలకు ఆర్థిక భారం

పథకం పరిధిలోని ఎగువ గ్రామాలకు మాత్రమే మంచినీరు పూర్తి స్థాయిలో సరఫరా అవుతోంది. మిగతా వాటి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. దీంతో నీరందని గ్రామాల వారు ప్రైవేటు వ్యక్తుల వద్ద నుంచి కొనుగోలు చేసుకుంటున్నారు. ఇది పేదలకు ఆర్థిక భారంగా మారింది. దీనిపై ఇన్‌ఛార్జి ఏఈ వలీని సంప్రదించగా పథకం మరమ్మతులకు రూ.కోటి నిధులు మంజూరయ్యాయని, త్వరలో టెండర్లు ఖరారుచేసి పనులు ప్రారంభింపజేస్తామన్నారు.

అవీ... ఇవీ... అన్నీ...

అద్దంకి, న్యూస్‌టుడే : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా లక్ష తమలపాకుల పూజ జరుగుతుందని సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడు, పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకర్ ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్దఎత్తున హాజరు కావాలని సూచించారు.

వీఆర్వోల సంఘం కార్యవర్గం

సంతమాగులూరు, న్యూస్‌టుడే: మండల వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంతమాగులూరులో శుక్రవారం సంఘం సమావేశం జరిగింది. అధ్యక్షుడిగా కరీమ్, కార్యదర్శిగా ఎం.రామబ్రహ్మం, ఉపాధ్యక్షునిగా ఆర్.శ్రీనివాసరావు, కోశాధికాధికారిగా రాధికాకృష్ణవేణి, ఉప కార్యదర్శులుగా జ్యోతిబాబు, పిచ్చయ్య, సీహెచ్.బిక్షాలు, ఉప కోశాధికారులుగా చైతన్య, కె.కోటమ్మ, పూర్ణిమ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షుడు కరీమ్ తెలిపారు.

నేటి నుంచి గ్రామసభలు

ముండ్లమూరు: మండలంలోని రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసేందుకు శనివారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దారు ఆర్.శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని రీసర్వే జరిగిన గ్రామాల్లో పాసు పుస్తకాలు అందజేస్తామన్నారు. శనివారం భట్లపల్లిలో, 6వ తేదీన బసవాపురం, 7న శంకరాపురం, 8న అవిశనవారిపాలెం, 9న శింగన్నపాలెం, పంపిణీ చేస్తామన్నారు.

ఘనంగా కనకదుర్గమ్మకు పూజలు

దొనకొండ: దొనకొండ సమీపంలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం ఘనంగా పూజలు జరిగాయి. అమ్మవారిని పూలు, నిమ్మకాయలు, పసుపు, కుంకుమతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచి గణపతిపూజ, మంత్రపుష్పం, అభిషేకాలు జరిగాయి.

అలంకరణలో కనకదుర్గమ్మ

యోగాలో అద్వితీయ ప్రతిభ

● జాతీయస్థాయిలో శ్రుతి సత్తా

న్యూస్‌టుడే, జె.పంగులూరు :

జె.పంగులూరు మండలంలోని చందలూరు జడ్పీ పాఠశాల విద్యార్థిని శ్రుతి యోగాలో అద్వితీయ ప్రతిభతో రాణిస్తోంది. జాతీయ యోగాసన పోటీల్లో ఆమె మూడో స్థానం సాధించి సత్తా చాటింది. మహారాష్ట్రలో జరిగిన యోగాసన భారత్ జాతీయస్థాయి పోటీలు డిసెంబరు 29 నుంచి ఈ నెల 2వ తేదీ వరకు జరిగాయి. ఇందులో దేశం నలుమూలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. లెగ్ బ్యాలెన్స్ విభాగంలో సత్తాచాటి జాతీయస్థాయిలో 3వ స్థానంలో నిలిచి ఏషియన్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కొండా ప్రతిమ తెలిపారు. ఆమెను మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

అవార్డు అందుకుంటున్న శ్రుతి (వృత్తంలో)

విద్యార్థులకు దాత చేయూత

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని వైదన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం దాతల సాయంతో విద్యార్థులకు భోజన కంచాలు, గ్లాసులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి నాగేశ్వరరావు, తండ్రి అర్జునరావు జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులకు వంద ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఛైర్మన్ ఏలూరి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.మారుతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పంపిణీ చేస్తున్న దాత బొమ్మిశెట్టి నాగేశ్వరరావు

మంచినీటి ఫ్రిజ్ అందజేత

బల్లికురవ, న్యూస్‌టుడే: తహసీల్దార్ కార్యాలయానికి మంచినీటి ఫ్రిజ్‌ను దాత బల్లికురవ సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. భార్య గొట్టిపాటి అనురాధ జ్ఞాపకార్థం అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవినాయక్, కార్యాలయ సిబ్బంది, పావులూరి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల పరిశీలన

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పక్కనే నిర్మించిన టిడ్కో ఇళ్లను అద్దంకి పురపాలక కమిషనర్ డి.రవీంద్ర శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. మొత్తం 960 మంది పేదల కోసం 2019లో నిర్మాణాలు పూర్తి చేశారు. గత పాలకులు టిడ్కో ఇళ్ల ను పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాజాగా దీనిపై దృష్టి సారించింది. మరమ్మతులకు నిధులు మంజూరు కావటంతో రంగులు, విద్యుద్దీకరణ పనులు, ఇతరత్రా కార్యక్రమాలు జరుగుతున్నాయి. పూర్తిస్థాయిలో ఇళ్లను సిద్ధంచేసిన తరువాత లబ్ధిదారులకు అందించనున్నట్లు కమిషనర్ రవీంద్ర తెలిపారు. ఆయన వెంట ఏఈ నాగేశ్వరరావు ఉన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ రవీంద్ర

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

సేంద్రియ సాగుతో నేల ఆరోగ్యం

ముండ్లమూరు: సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా నేల ఆరోగ్యవంతంగా మారుతుందని డీఆర్‌సీ ఏడీఏ రామ్మోహన్ అన్నారు. ముండ్లమూరు రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు ఆధ్వర్యంలో పూర్వ అభ్యాస గుర్తింపుపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఏపీ సీఎన్ఎఫ్ నోడల్ అధికారిణి షేక్ కరీమున్నీసా కరపత్రాలను ఆవిష్కరించారు. అందజేశారు. కార్యక్రమంలో దర్శి ఏడీఏ బాలాజీనాయక్, ఏవో తిరుమలరావు, ప్రకృతి వ్యవసాయ ఎఫ్ఎంటీలు కోటయ్య, మురళి, యోగేశ్వరమ్మ, సుబ్బారావు, వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

బొమ్మాటలు

నేలకొరిగి..ముప్పుగా మిగిలి

కొరిశపాడు మండలం మేదరమెట్లలోని జాతీయ రహదారి వంతెన సమీపంలో సూచిక బోర్డు పడిపోయి నెల రోజులు దాటింది. గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వారికి ఇదెంతో ఉపయోగకరం. బోర్డు నేలకొరగడంతో వాహనచోదకులు నేరుగా జాతీయ రహదారి వంతెనపైకి వెళ్లి మళ్లీ తిరిగొస్తున్నారు. వాహనాలు అదుపుతప్పి రోడ్డుపక్కనున్న ఈ బోర్డును ఢీకొంటే ప్రాణాపాయం వాటిల్లే ప్రమాదముంది. సూచిక బోర్డును తిరిగి ఏర్పాటు చేయాలని చోదకులు కోరుకుంటున్నారు. – మేదరమెట్ల, న్యూస్‌టుడే

కాలువ ఇలా..నీరు పారేదెలా !

అధికారుల నిర్లక్ష్య వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పమిడిపాడు మేజర్ కాలువ నుంచి తమ్మవరం వరకు కాలువ ఉంది. ఈ కాలువలోని నీరే సమీపంలో సాగు చేస్తున్న రైతులకు ఆధారం. అయితే చెట్లు పెరిగి నీరు సక్రమంగా పారడం లేదు. చివరి పొలాలకు నీరు అందడం లేదు. ప్రస్తుతం శనగ, పొగాకు, మిరప సాగు చేస్తున్న రైతులు పొలాలకు నీరు పెట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి కాలువలో పెరిగిన చెట్లు, తుప్పలు తొలగించాలని రైతులు కోరుతున్నారు. – మేదరమెట్ల, న్యూస్‌టుడే

నిత్యం పగటి వెలుగులే !

వెలుగువారిపాలెం పంచాయతీ పరిధి గంగపాలెం ఎస్టీ కాలనీ వద్ద ప్రధాన రహదారిపై వీధి దీపాలు పగలూ, రాత్రి తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతున్నాయి. వీలున్నమేరకు విద్యుత్తు పొదుపుగా ఉపయోగించుకోవాలని, విద్యుత్తు వృథాకు తావులేకుండా ప్రజలు తోడ్పడాలని అధికారులు కోరుతున్నా స్పందన లేదు. ఈ విషయమై ఎంపీడీవో అజితను సంప్రదించగా వెంటనే విచారించి సమస్య పరిష్కరిస్తామన్నారు.
– తాళ్లూరు, న్యూస్‌టుడే :

టిప్పర్ల తాకిడితో రోడ్డంతా ఛిద్రం

దర్శి-చీమకుర్తి ప్రధాన రహదారిలో గుంటిగంగ సమీపాన రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మిగిలింది. 132/33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం ప్రాంతానికి సమీపాన ప్రధాన రహదారిలో కొంతమేర తారు లేచిపోయి కోతకు గురైంది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రావెల్ తరలించే టిప్పర్ల తాకిడి అధికంగా కావడంతో మరింత శిథిలమైంది. దీనిపై ర.భ.శాఖ డీఈ గోపీకృష్ణను సంప్రదించగా త్వరలోనే రహదారికి మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – తాళ్లూరు, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

కురిచేడు, న్యూస్‌టుడే:

?: మండలంలోని కురిచేడు పంచాయతీలోని కాటంవారిపల్లె గ్రామంలో గత కొన్ని రోజులుగా చెత్త సేకరణ జరగడం లేదు.

– నాగిరెడ్డి, స్థానికుడు

✓: చెత్త సేకరణ చేసే వాహనం మరమ్మతులకు గురైంది. నాలుగు రోజుల్లో ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తా.– కృష్ణయ్య, సర్పంచి

కోతి దాడిలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

తాళ్లూరు, న్యూస్‌టుడే : తూర్పుగంగవరంలో శుక్రవారం ఓ కోతి దాడి చేయడంతో వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన పాదర్తి సుబ్బులు ఇంటి వద్ద ఉండగా..ఓ వానరం ఒక్కసారిగా దాడిచేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని ఓ ఆసుపత్రిలో చేర్పించారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

అద్దంకి: అద్దంకి భవానీకూడలి వద్ద జరిగిన ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గురువారం ఉదయం ఎన్టీఆర్ నగర్‌కు చెందిన షేక్ నాగూర్‌వలీ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా లారీ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆయన్ను ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ శేషయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేదరమెట్లలో...

మేదరమెట్ల: ద్విచక్ర వాహనాన్ని బైక్ ఢీకొట్టడంతో ఒకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన కొరిశపాడు మండలం మేదరమెట్లలోని అద్దంకి రోడ్డులో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బొడ్డువానిపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వెళుతూ మరో వాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఓ యువకుడికి గాయాలయ్యాయి. వివరాలు తెలియాల్సి ఉంది.

బాలిక కిడ్నాప్ కేసు నిందితుడిని అరెస్టు చేయాలి

తాళ్లూరు, న్యూస్‌టుడే : దేకనకొండలో ఓ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు సత్వరం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య డిమాండ్ చేశాడు. తాళ్లూరులోని మండల కార్యాలయాల వద్ద శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తన ద్విచక్ర వాహనంపై బాలికను తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపించాడు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

స్త్రీశక్తితో ఆర్టీసీకి జవసత్వాలు

అద్దంకి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో స్త్రీశక్తి పథకంతో ఆర్టీసీ జవసత్వాలు పుంజుకుందని ప్రకాశం జిల్లా ప్రజారవాణాధికారి జి.సత్యనారాయణ అన్నారు. అద్దంకి నియోజకవర్గం ప్రకాశంలో విలీనం అయిన తరువాత తొలిసారిగా అద్దంకి వచ్చిన ఆయన బస్టాండ్, గ్యారేజీ పరిసరాలు పరిశీలించారు. ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందితో మాట్లాడారు. అనంతరం డిపో గ్యారేజి వద్ద విలేకరులతో మాట్లాడారు. కొవిడ్ అనంతరం ఆర్టీసీలో బస్సుల సంఖ్య తగ్గిందన్నారు. స్త్రీశక్తి పథకం అనంతరం ప్రకాశం రీజియన్‌లో అద్దంకి డిపో ఇంధన పొదుపులో మొదటి మూడుస్థానాల్లో నిలిచిందన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రజా రవాణాధికారి సత్యనారాయణ

ప్రయాణికుల ఆక్యుపెన్సీ 10 శాతం పెరిగినట్లు వివరించారు. అద్దంకిని బాపట్ల జిల్లాలో కలిపినప్పటికీ ఒంగోలుతో అనుబంధం కొనసాగినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తం 1500 విద్యుత్తు బస్సులు ప్రవేశపెట్టబోతున్నట్లు చెప్పారు. ప్రాధాన్యక్రమంలో అద్దంకి డిపోకు కేటాయిస్తామన్నారు. డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు ఉన్నారు.

6 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఎన్టీ రామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 6 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఒంగోలు కర్నూలు రహదారి లోకల్ హ్యాంగ్ అవుట్ కాఫీ కేఫ్ వెనుక ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండు, మూడో బహుమతులుగా రూ.50 వేలు, రూ.25 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు యడ్లపల్లి సురేష్ (97041 12567,) అనే ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

సర్వశ్రేయోనిధితో ఆలయాల జీర్ణోద్ధరణ

❖ భారీగా నిధుల మంజూరు

అద్దంకి, న్యూస్‌టుడే : చారిత్రక నేపథ్యం కలిగిన పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు ప్రభుత్వం కంకణం కట్టుకుంది. గ్రామస్థుల విరాళాలను బేరీజు వేసుకుంటూ సర్వశ్రేయోనిధి మంజూరు చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు గాను గ్రామస్థుల విరాళాలు రూ.1.83 కోట్లు సమకూర్చగా, రాష్ట్ర ప్రభుత్వ సర్వ శ్రేయోనిధి కింద రూ.4.02 కోట్లు మంజూరు చేసింది. ఆమేరకు గత ఏడాది డిసెంబరు మొదటి వారంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంజూరు అయిన నిధుల వివరాలను వెల్లడించారు. ఆయా నిధులతో శిథిలావస్థకు చేరిన ఆలయాలను పునరుద్ధరించి, భక్తుల్లో భక్తిభావం పెంచాలన్నదే ప్రభుత్వ ఆశయం. అద్దంకి మండలం ధర్మవరం భీమేశ్వరాలయం, రాళ్లపల్లి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం, నాగులపాడు వేణుగోపాలస్వామి ఆలయంతోపాటు సంతమాగులూరు మండలం కుందుర్రు భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానం, జె.పంగులూరు మండలం రేణంగివరం మూలస్థానేశ్వరస్వామి ఆలయం, బల్లికురవ రాముల వారి, శ్రీ ఆంజనేయస్వామి ఆలయాలున్నాయి.

నిర్మాణంలో ఉన్న రాళ్లపల్లి వీరాంజనేయస్వామి ఆలయం

చారిత్రక నేపథ్యం

అద్దంకి మండలం ధర్మవరం భీమేశ్వరాలయం క్రీ.శ.10వ శతాబ్దంలో రెండో అమ్మిరాజు గురువుకు జైనాలయం నిర్మించారు. పోషణ నిమిత్తం మరియంపల్లి గ్రామాన్ని దానంగా ఇచ్చారు. తరువాత కాకతీయుల కాలంలో జైనాలయం కాస్తా భీమేశ్వరాలయంగా మార్చారు. నాటి నుంచి పూజలు అందుకుంటున్నట్లు చారిత్రక పరిశోధకులు విద్వాన్‌జ్యోతి చంద్రమౌళి తెలిపారు. మిగిలిన దేవాలయాలు కూడా జీర్ణోద్ధరణకు నోచుకోనున్నాయి. ఈ విషయమై దేవాదాయ కార్యనిర్వహణాధికారి పుల్లగూర శైలేంద్రకుమార్‌ను వివరణ కోరగా సాంకేతిక అనుమతి వచ్చిన తరువాత టెండరు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

క్విజ్‌లో సత్తా చాటారు

ఎన్టీఆర్‌నగర్ (అద్దంకి), న్యూస్‌టుడే : క్విజ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు బహుమతులు సొంతం చేసుకున్నారు. శుక్రవారం కాకానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు ఉత్సాహంగా సాగాయి. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు అందించారు. అల్లం నరసింహ, కత్తి శ్రీవల్లి, సీహెచ్.హరీష్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పోటీల సమన్వయకర్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ముద్దన విష్ణుప్రసాద్, ఎం.వి.సురేష్‌బాబు, ఎన్‌కేవి.శ్రేష్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకుంటున్న విజేతలు

అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No. 9/2025 in OS No. 122/2020

చిట్టిబోయిన శ్రీనివాసరావు ...DHR

Vs

పూని అంజమ్మ వగైరాలు ...JDR's

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై DHRకి JDR's వద్దనుండి రావల్సిన బాకీ వసూలు పరచుటకు గాను JDR's తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు ఎదుట తేది: 19-01-2026న ఉదయం 10.30 ని.లకు బహిరంగముగా వేలము వేయుదురు. కావున ఆసక్తి ఉన్నవారు ఆ తేదీన పై కోర్టు ఎదుట హాజరై వేలములో పాల్గొని షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయగలరు.

షెడ్యూలు: (స్థిరాస్తివివరము) ప్రకాశంజిల్లా (పూర్వపు బాపట్ల జిల్లా) రిజిస్ట్రేషన్ అద్దంకి సబ్ రిజిస్ట్రేషన్, అద్దంకి మండలం, కలవకూరు గ్రామం - సర్వేనెంబర్ 329 మరియు 330 లోని య:2.00 సెంట్లు భూమికి **హద్దులు: తూర్పు**: పూని కొండలు భూమి, **దక్షిణం**: ఏటి పద్మ భూమి, **పడమర**: యర్రాకుల పిచ్చమ్మ భూమి, **ఉత్తరం**: గరిమిడి రామవయ్య భూమి.

DHR వ్యాల్యూ: Rs. 10,00,000/-
అమీనా వ్యాల్యూ: Rs. 20,00,000/-
వేలం తేది: 19-01-2026
ఫరదర్ హియరింగ్: 27-01-2026

అద్దంకి
తేది: 02-01-2026
ఇట్లు: వెలగపూడి సుబ్రహ్మణ్యం
DHR న్యాయవాది

(c) eenadu

లక్కీ ఉత్సవాలు 20-26

ఈనాడు

లక్కీ ఉత్సవాలు 20-26

నెల్లూరు 3-1-2026 శనివారం సిటీ సంపుటి 29 సంచిక 288

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 18

www.eenadu.net

Nellore, Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

(c) eenadu

GK స్పెషాలిటి హాస్పిటల్
DON'T JUST DREAM IT MAKE IT HAPPEN
డా॥ టి. గోపాలకృష్ణయ్య M.S. (Ortho)
Alam Tea Centre, Srinivasa Agraharam, Near Vijayamahal Centre, Nellore - 524 001. Cell: 98899 37799 88975 44005
WITH KNEE REPLACEMENT
అత్యాధునిక వసతులతో అందరికి అందుబాటులో మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్

సంక్రాంతి పండుగ సంబరాలు! మాడరన్ స్టోర్స్ విస్తృతశ్రేణి వస్త్రాలతో ఆరంభం!!
SUITINGS SHIRTINGS READYMADES
82 years
20% Discount on Selected Readymade Brands
Raymond
మాడరన్ స్టోర్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు. ☎ 0861 - 2326462
ఆదివారం షాపు తెరువబడును

దంతాలు లేవా?
అన్ని రకాల ఆహార పదార్థాలు తినలేకపోతున్నారా?
ఇంప్లాంట్స్‌తో దృఢమైన పళ్ళు మీ సొంతం చేసుకోండి
డా. కవిత రెడ్డి గారు
ఉచిత దంత చికిత్సలు
EHS (ఎంప్లాయిస్ హెల్త్ కార్డు), CGHS & ఆరోగ్య భద్రత ద్వారా
EMI సౌకర్యం కలదు
Dr. Kiran's SMILE GROUP of Dental Hospitals Pvt. Ltd.
Andhra Pradesh | Telangana | Karnataka | Kuwait
RTC బస్టాండ్ దగ్గర, రమేష్ రెడ్డి నగర్, నెల్లూరు
కాల్: 92464 34447

నూతన సంవత్సర మరియు సంక్రాంతి స్పెషల్ ఆఫర్..
న్యూ హ్యాండ్లూమ్ & హ్యాండీక్రాఫ్ట్ ఎక్స్‌పో-2025
సరికొత్త డిజైన్లకై నేడే విచ్చేయండి.. ఇండియన్ క్రాఫ్ట్
సమయం: ఉదయం 10.30 నుండి రాత్రి 9.30 వరకు
EXHIBITION - CUM - SALE
Exhibition-Cum-Sale of Over 10,000 Varieties of Handlooms & Handicrafts from All over the Country
BOOKS at 99/- 150/- 199/- 250/- 299/-
Org. By: Sangeeta Handlooms & Hathkargha Welfare Society, Lucknow
VENUE: కస్తూరిదేవి గార్డెన్ ఎదురుగా, Near KVR పెట్రోల్ బంక్, నెల్లూరు (A.P.) - 524003.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ సీఈవో రమేష్

పరుగుల వరద..

న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడా విభాగం)

ప్రతి బంతి బౌండరీయే.. బ్యాటర్స్ కొట్టిన షాట్‌లకు పరుగుల వరద పారింది. ధనిక్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్' (ఈఎస్ఎల్-2025) క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలోని గ్రౌండ్-1, గ్రౌండ్-2ల్లో సీనియర్స్, జూనియర్స్ విభాగంలో పోటీలు సాగుతున్నాయి. శుక్రవారం జరిగిన పోటీల్లో జట్లు పోటాపోటీగా తలపడ్డాయి.

నారాయణ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్ చింతారెడ్డిపాలెం, నెల్లూరు.

కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల విజయం

సీనియర్స్ విభాగంలో కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల(నెల్లూరు), ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల(నార్తురాజుపాలెం) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన కృష్ణచైతన్య కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 10 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేసింది. ఎస్‌కే అబ్బాస్ 32 బంతుల్లో ఆరు సిక్స్‌లు, నాలుగు ఫోర్లు కొట్టి 62 పరుగులు చేశారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 66 పరుగులే చేయగా.. 36 పరుగుల తేడాతో కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల జట్టు విజయం సాధించింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

అబ్బాస్

ఆరు వికెట్ల తేడాతో.. ఎస్వీయూ జట్టు విజయం

తిరుపతి ఎస్వీయూ మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యానగర్, ఎస్వీయూ కళాశాలల తిరుపతి జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన ఎస్వీయూ బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన ఎన్‌బీకేఆర్ 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన ఎస్వీయూ 9 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో ఎస్‌కే హుస్సైన్ (13 బంతుల్లో 5×4) 27 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. –న్యూస్‌టుడే, తిరుపతి

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

సల్మాన్

భారీ స్కోర్

ఉదయం విజయం సాధించిన కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల (నెల్లూరు) జట్టుతో డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాల (కావలి)కి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 10 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 154 భారీ స్కోర్ చేసింది. సయ్యద్ ఆతిక్ సల్మాన్ బ్యాటర్ కేవలం 34 బంతుల్లో ఏడు సిక్సులు, పది ఫోర్లు కొట్టి 98 పరుగులు చేశారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 65 పరుగులకే పరిమితం అయింది. ప్రత్యర్థి జట్టుపై కృష్ణ చైతన్య కళాశాల 89 పరుగులతో విజయం సాధించింది.

పోటాపోటీగా సాగుతున్న 'ఈఎస్ఎల్'

నేటి ఈఎస్ఎల్ క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు (3-1-2026)

సీనియర్స్ A.C. Stadium **(Ground-1)**

శ్రీ సాయి డిగ్రీ కాలేజి, కావలి x నారాయణ ఇంజినీరింగ్ కాలేజి, నెల్లూరు	8.30 A.M.
స్వాతి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి, వెంకటాచలం x శ్రీ వివేకా డిగ్రీ కాలేజి, కందుకూరు	11.00 A.M.
రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కాలేజి, కావలి x ఆంధ్ర ఇంజినీరింగ్ కాలేజి, ఆత్మకూరు	2.00 P.M.

జూనియర్స్ A.C. Stadium **(Ground-2)**

ఆదిత్య జూనియర్ కాలేజి, నెల్లూరు x టి.ఎన్.సి. ప్రభుత్వ కాలేజి, కోవూరు	8.30 A.M.
ప్రభుత్వ జూ॥ కాలేజి, వెంకటాచలం x ప్రభుత్వ జూ॥ కాలేజి, మనుబోలు	11.00 A.M.
గాయత్రి జూనియర్ కాలేజి, కందుకూరు x వోవెల్ జూనియర్ కాలేజి, నెల్లూరు	2.00 P.M.

ఏడు వికెట్లతో ఆదిత్య ప్రతిభ

సీనియర్స్ విభాగంలో గాయత్రి డిగ్రీ కళాశాల (కందుకూరు), ఆదిత్య డిగ్రీ కళాశాల (నెల్లూరు) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఆదిత్య డిగ్రీ కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన గాయత్రి డిగ్రీ కళాశాల జట్టు 9.4 ఓవర్లకే ఆలౌట్ అయి 58 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆదిత్య డిగ్రీ కళాశాల జట్టు కేవలం 4.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేసి విజయం సాధించింది. బౌలర్ తేజ రెండు ఓవర్లలో అయిదు వికెట్లు తీసి జట్టు విజయానికి కారణమయ్యారు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

తేజ

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
District Sponsor: RAO'S EDUCATIONAL INSTITUTIONS NELLORE
Organised by ఈనాడు ఈతరం క్లబ్

బీఎస్ఆర్ జూనియర్ కళాశాల జట్టు విజయం

జూనియర్స్ విభాగంలో బీఎస్ఆర్ జూనియర్ కళాశాల (ఆత్మకూరు), ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (వెంకటేశ్వరపురం) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన బీఎస్ఆర్ జూనియర్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుని.. నిర్ణీత పది ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 124 పరుగులు చేసింది. బ్యాటర్ కాలేశం కేవలం 21 బంతుల్లో మూడు సిక్సులు, నాలుగు ఫోర్లు కొట్టి 46 స్కోరు చేశారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ప్రభుత్వ పాలిటెక్నిక్ (వెంకటేశ్వరపురం) జట్టు 8.5 ఓవర్లలో 65 పరుగులు చేసి ఆలౌట్ అయింది. 59 పరుగుల తేడాతో బీఎస్ఆర్ జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

కాలేశం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

సాధిక్

జూనియర్స్ విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (బిట్రగుంట), ఏపీ మోడల్ స్కూలు, జూనియర్ కళాశాల (ఏఎస్ పేట) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఏపీ మోడల్ స్కూలు కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాల(బిట్రగుంట) జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 71 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఏపీ మోడల్ స్కూలు కళాశాల జట్టు 8.1 ఓవర్లలోనే ఆరు వికెట్లు కోల్పోయి 72 పరుగులు చేసింది. నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టి.సాధిక్ బౌలింగ్‌లో రెండు ఓవర్లలో మూడు వికెట్లు తీసుకున్నారు.

ఏపీ మోడల్ స్కూలు విజయం..

మళ్లీ విజేత.. ఉదయం గెలుపొందిన ఏపీ మోడల్ స్కూలు కళాశాల (ఏఎస్ పేట), డీబీఎస్ పాలిటెక్నిక్ కళాశాల (కావలి) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఏపీ మోడల్ స్కూలు కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన డీబీఎస్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఏపీ మోడల్ స్కూలు కళాశాల జట్టు కేవలం 4.5 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసి విజయం సాధించింది. టి. సాధిక్ బ్యాటర్ కేవలం 17 బంతుల్లో రెండు సిక్సులు, అయిదు ఫోర్లు కొట్టి 37 పరుగులు చేయగలిగారు.

అవస్థలతో ముడిబడి

వందేళ్ల విద్యాలయాన్ని ముసిరిన సమస్యలు

బిట్రగుంట, న్యూస్‌టుడే

వందేళ్ల నాటి బడి. ఆంగ్లేయుల హయాంలో ప్రారంభించారు. ఇక్కడ చదివిన వారు దేశవిదేశాల్లో స్థిరపడ్డారు. త్వరలో శతాబ్ది వేడుకలు చేసేందుకు పూర్వవిద్యార్థులు సన్నాహాలు చేస్తున్నారు. అక్కడ పరిస్థితులు మాత్రం దారుణంగా ఉన్నాయి. బోగోలులో 1926లో ఆంగ్లేయులు ఏడో తరగతి వరకు బోధించేందుకు విద్యాలయాన్ని ఏర్పాటుచేశారు. ఇందులో వేల సంఖ్యలో విద్యార్థులు చదువుకున్నారు. ఎందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు దివంగత అమర బచ్చుతో పాటు ఆ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అమెరికాలో స్థిరపడిన బచ్చు కృష్ణకుమార్ ఈ బడి పూర్వ విద్యార్థే.

దీర్ఘకాలంగా కష్టాలు

విద్యాలయంలో దీర్ఘకాలికంగా అసౌకర్యాలు తిష్ఠవేశాయి. దీంతో పెద్ద సంఖ్యలో ఉండాల్సిన విద్యార్థులు 72 మందికి మాత్రమే పరిమితమయ్యారు. అసంపూర్తిగా ఉన్న నాడు- నేడు భవనం వెక్కిరిస్తోంది. రెండు తరగతుల భవనాలతో పాటు వంట గది శిథిలమైంది. సరిపడా బల్లలు, ఆట స్థలం లేదు. ఈ వాతావరణం గమనించిన తల్లిదండ్రులు తమ పిల్లలను ఇందులో చేర్చేందుకు ఇష్టపడడం లేదు.

ఆగిన నాడు–నేడు భవనం

అనుమతిస్తే ఆదర్శం చేస్తాం

బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు

అమర బచ్చు ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీలు నేను, నా కుటుంబమంతా పూర్వవిద్యార్థులమే. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతాం. మా ట్రస్టు సూచించిన పేరును స్కూల్‌కు నామకరణం చేస్తే నిధులు కేటాయిస్తాం.

తెదేపాలోకి దేవుడే పంపించాడు

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

తోటపల్లిగూడూరు: తెలుగుదేశం పార్టీలోకి దేవుడే తనను పంపించారని, క్రమశిక్షణ గల వ్యక్తులతో కలిసి పనిచేసే అవకాశం కల్పించారని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తోటపల్లిగూడూరు మండలం ముంగలదొరువులో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన శుద్ధ జల కేంద్రాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి తదితరులతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ శుద్ధజల కేంద్రాల నిర్వహణ బాధ్యత వీపీఆర్ ఫౌండేషన్ తీసుకుంటుందని తెలిపారు.

● సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... జగన్ ఫొటో తొలగించి రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలు అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన స్ఫూర్తితోనే పరిశ్రమల సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. విద్యార్థినులకు సైకిళ్లు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఛైర్మన్ శివప్రసాద్, భాజపా జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, జనసేన నియోజవకవర్గ సమన్వకర్త సురేష్‌నాయుడు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, సహకార సంఘం అధ్యక్షులు సురేష్‌రెడ్డి, సర్పంచి కవిత, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

FINANCIAL SERVICES
GST టర్నోవర్ మరియు ఇన్‌కంట్యాక్స్ రిటన్స్ ఆధారంగా ఎటువంటి హామీ లేకుండా బిజినెస్ లోన్స్ ఇవ్వబడును. కాంటాక్ట్: 94944 02285.

REAL ESTATE
మన నెల్లూరు కంపెనీ, మన జిల్లాలోనే 56 ఎకరాల శ్రీ గంధం ఫామ్ ల్యాండ్ వెంచరును అద్భుతంగా డెవలప్ చేస్తున్నాం. మీ కంటితో చూసిన తరువాత నిర్ణయించుకోండి. ✆ 99088 22077.

FLAT FOR SALE
FLAT FOR SALE
నెల్లూరు వేదాయపాళెంలో N Square న్యూ అపార్ట్‌మెంట్ నందు (Each Floor One Flat) 2450 Sft గల 3 BHK లగ్జరీ ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మబడును.
98664 99009

HOUSE FOR SALE
★ నెల్లూరు, హరినాథపురం, 2వవీధి నాగసాయి మందిరం రోడ్డు దగ్గర 3 అంతస్తుల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. నెలకు 80 వేలు అద్దె వచ్చును. ✆ 98490 54028, 80950 83977

PLOT FOR SALE
ఖాళీ స్థలం 20 అంకణములు అమ్మకానికి కలదు. కందుకూరు. సంప్రదించండి. Phone Number: 93980 58081

JOBS
Escorts కావలి షోరూంలో పనిచేయుటకు కావలి, ఉదయగిరి నియోజకవర్గంలోని మండలాల వారీగా సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం, ఇన్‌సెంటివ్- 30,000/-. స్థానికులకు ప్రాధాన్యత. ✆ 9121284988,9014260271

తెలుగు మ్యారేజ్ బ్యూరో నెల్లూరు బ్రాంచ్ నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర: ✆ 98851 41567, 80740 26851.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను /పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు / ఆఫీస్ స్టాఫ్ ఉత్సాహవంతమైన యువకులు నెల్లూరు టౌన్‌లో పనిచేయుటకు కావలెను. ✆ 88854 23099

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. వివరాలకు.. నెల్లూరు 80080 01790
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయండి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బ్యాంకర్ల సమితి సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన కార్యాచరణ వివరాలను లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ మణిశేఖర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని, ఖర్చులు తగ్గి వ్యవసాయం మరింత సులభతరం అవుతుందన్నారు. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, డ్రోన్లు వంటి పరికరాల కొనుగోలుకు అన్ని బ్యాంకులు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. సమావేశంలో నాబార్డు డీడీఎం బాబు, వ్యవసాయశాఖ అధికారిణి సత్యవేణి, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ అధికారులు రమేష్‌నాయక్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ముగిసిన రాజశేఖర్‌రెడ్డి అంత్యక్రియలు

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో కాంగ్రెస్ - భాజపా వర్గాల ఘర్షణలో మృతి చెందిన రాజశేఖర్‌రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం ముగిశాయి. గురువారం రాత్రి గాలి జనార్దన్ రెడ్డి నివాసం ముందు రహదారిపై రెండు వర్గాల నడుమ జరిగిన కాల్పుల్లో రాజశేఖర్ రెడ్డికి బుల్లెట్ తగిలి తీవ్రంగా గాయపడటంతో బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రానికి తరలించారు. బుల్లెట్ రాజశేఖర్‌రెడ్డి వీపు భాగంలోకి చొచ్చుకెళ్లి గుండెలో ఉన్నట్లు శవ పరీక్షల్లో గుర్తించి బయటకు తీశారు. బుల్లెట్ ఐదు ముక్కలుగా విడిపోవడంతో వాటిని వైద్యులు బయటకు తీసి సీజ్ చేసి ప్రయోగశాలకు పంపారు. ఘర్షణపై చిత్రదుర్గం ఎస్పీ రంజిత్‌కుమార్ భండారి విచారణ అధికారిగా వ్యవహరిస్తున్నారు. అది ప్రైవేట్ భద్రతా సిబ్బంది జరిపిన కాల్పుల్లో తగిలిన బుల్లెట్‌గా గుర్తించినట్లు 'న్యూస్‌టుడే'కి తెలిపారు. శవపరీక్ష అనంతరం భారీ భద్రత మధ్య రాజశేఖర్ మృతదేహాన్ని హుసేన్‌లోని నివాసం వద్దకు తీసుకుని వెళ్లి మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. ముందు జాగ్రత్తగా సండూరు సీఐ మహేష్ గౌడ నేతృత్వంలో డీఆర్ఏ, కేఎస్ఆర్‌పీ పోలీసులతో ఇంటి వద్ద భద్రత ఏర్పాటు చేశారు. అంత్యక్రియలు నిర్వహించిన రహదారిలో 144 సెక్షన్ విధించారు. రాజశేఖర్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాకు చెందిన యువకుడిగా గుర్తించారు. కొన్నేళ్ల క్రితం తండ్రి సురేంద్ర జీవనోపాధి కోసం వచ్చి బళ్లారిలో స్థిరపడ్డారు. సురేంద్ర మొదటి నుంచి ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి అభిమాని, ఆయన వెంట తిరుగుతుండేవారు. ఇటీవల ఆయన మృతి చెందారు. కుమారుడు రాజశేఖర్ రెడ్డి ఈఏడాది అయ్యప్పమాల ధరించాడు. సమీప బంధువు మృతి చెందడటంతో మాల తీసివేశాడు. కొన్ని నెలలుగా బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి వెంట తిరుగుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

రుణ బకాయిలు చెల్లిస్తే వడ్డీ మాఫీ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ ద్వారా 2015-16, 2018-19 వరకు రుణాలు పొందిన ఎస్సీ లబ్ధిదారులు ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీలోగా రుణాలు చెల్లిస్తే వడ్డీని మాఫీ చేయనున్నట్లు ఎస్సీ సంక్షేమ శాఖ కార్యనిర్వాహక సంచాలకులు శోభారాణి ఓ ప్రకటనలో తెలిపారు. కొవిడ్ కారణంగా లబ్ధిదారులు ఆర్థికంగా నష్టపోవడంతో సకాలంలో రుణాలు చెల్లించలేకపోతున్నారని చెప్పారు. వారి ఇబ్బందులను గుర్తించి రుణాలపై గత ఏడాది ఆగస్టు 31వ తేదీ వరకు ఉన్న వడ్డీని మాఫీ చేయాలని నిర్ణయించారని, రుణం ఏప్రిల్ లోగా చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం
తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (జనవరి 3, శనివారం) రేపు (జనవరి 4, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు
● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ప్రేమ పేరుతో యువతిని గర్భిణిని చేసిన యువకుడు

కేసు నమోదు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ప్రేమ పేరుతో నమ్మించి పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఓ యువతిని యువకుడు గర్భిణిని చేశాడు. ఈ సంఘటనపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై ఇంద్రసేనా రెడ్డి వివరాల మేరకు.. సీతారామపురం మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువతి ఇంటర్మీడియట్ చదివి ఇంటి వద్ద ఉంటోంది. చదువుకునే సమయంలో ఉదయగిరి మండలం బోడబండ ఎస్సీ కాలనీకి చెందిన అఖిల్‌తో పరిచయం ఏర్పడింది. ఏడాదిగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను గర్భిణిని చేశారు. ఈ క్రమంలో యువతికి కడుపు నొప్పిగా ఉండటంతో గురువారం రాత్రి తల్లిదండ్రులు చికిత్స కోసం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు. వైద్యులు చికిత్స అందిస్తుండగా అబార్షన్ జరిగింది. దాంతో పోలీసులకు సమాచారమందించారు. వారు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ. 12,885
సవర ధర:	రూ. 1,03,080
వెండి గ్రాము :	రూ. 246.70

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	164
లేయర్	100
బ్రాయిలర్స్	286
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	314
లేయర్ మాంసం	170

(c) eenadu

దాగుడు మూతలు.. దాటవేతలు

అక్రమాలకు పాల్పడిన అధికారులు, గుత్తేదారులపై దృష్టిపెట్టని వైనం

ఈనాడు, నెల్లూరు: 'రాష్ట్రస్థాయి అధికారిని పంపి పరిస్థితిని చక్కదిద్దాలని ఆదేశిస్తే.. ఇంకేముంది 'పేదల ఇళ్లకు మంచి రోజులు వచ్చినట్లే' అనుకున్నారు. కానీ, జిల్లా పర్యటనకు వచ్చిన గృహనిర్మాణశాఖ ఎండీ అరుణ్ బాబు.. కేవలం సమీక్షలతో సరిపెట్టారు. గత ప్రభుత్వంలో అదర్ మెటీరియల్ పేరుతో అదనపు ధరలకు కొనుగోలు చేసిన కిటికీలు, తలుపులు, ఇతర సామగ్రిని లబ్ధిదారులకు ఎలాగైనా ఇవ్వాలని ఆదేశించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.'

వెంకటేశ్వరపురం లేఅవుట్‌లో ప్లింత్‌బీమ్ వరకు నిర్మించిన ఇల్లు. దీనికి సంబంధించి రూ.70వేలు ముందే కిందటే గుత్తేదారు ఖాతాలో జమయ్యాయి. నేటికీ ఈ ఇంటి పరిస్థితిలో మార్పు రాలేదు.

కట్టకుండానే చెల్లింపులు

పేదల ఇళ్ల నిర్మాణ బాధ్యతను తీసుకున్న వైకాపా సానుభూతిపరులు వాటిని నిర్మించకుండానే అదనంగా డబ్బు తీసుకుంటే.. తామేమీ తక్కువ తినలేదన్నట్లు పునాది దశ(ప్లింత్ బీమ్)లోనే.. బేస్‌మెంట్ స్థాయిలో ఇచ్చే మొత్తం వారి ఖాతాలో జమ చేశారు అధికారులు. నెల్లూరు నగర పరిధిలోని లేఅవుట్‌లో సుమారు 592 ఇళ్లకు రూ. 70వేల చొప్పున జమ చేశారు. ఇది జరిగి నాలుగేళ్లవుతున్నా.. ఇప్పటికీ నిర్మాణాలు ప్రారంభం కాలేదు. ఆత్మకూరు నియోజకవర్గంలోనూ ఓ కాంట్రాక్టర్ డబ్బు తీసుకుని.. ఇళ్ల నిర్మాణం చేపట్టలేని తెగేసి చెప్పారు. అదనంగా చెల్లించిన మొత్తాలను తిరిగి రాబట్టడంపైనా ఉన్నతాధికారులు దృష్టిసారించడం లేదనే విమర్శలు ఉన్నాయి.

అంటగట్టేందుకు యత్నం

పేదల ఇళ్లకు సంబంధించి తలుపులు, కిటికీలు, డోర్ ఫ్రేమ్‌లు.. ఇలా 13 రకాల వస్తువులను కొనుగోలు చేశారు. లబ్ధిదారులకు తెలియకుండానే వారి పేరుతో బుక్ చేశారు. డోర్ ఫ్రేమ్ రూ. 5,964, డోర్ షట్టర్ రూ.3,546, 19 రకాల ఎలక్ట్రికల్ పరికరాలు రూ.5,730, పీవీసీ, సీపీవీసీ పైప్‌లు రూ.4,410, గాల్వాల్యూమ్ షీట్ రూ.8,236, రంగులు(లీటర్ డబ్బా) రూ.998 తదితరాలు ఉండగా.. మార్కెట్‌లో తక్కువ ధరకే లభిస్తున్నాయని లబ్ధిదారులు చెబుతున్నారు. ఆ క్రమంలో వాటిని తీసుకునేందుకు ఆసక్తి చూపలేదు. దాంతో అవన్నీ ఏళ్లుగా గోదాముల్లోనే పరిమితమయ్యాయి. ప్రస్తుతం వాటిని పరిశీలించిన ఎండీ.. ఎలాగైనా లబ్ధిదారులకు అప్పగించాలని వర్గాని చెప్పినా వెనక్కు తీసుకురావడాన్ని చెప్పడంపైనా విమర్శలు నెలకొన్నాయి. గృహ నిర్మాణశాఖ పీడీ వేణుగోపాల్‌ను వివరణ కోరగా.. ఇంకా స్పష్టత రాలేదని సంబంధిత విడలేదు.

ప్రభుత్వ ఐటీఐలో బ్రిడ్జికోర్సు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని వెంకటేశ్వరపురం ప్రభుత్వ బాలుర ఐటీఐలో బ్రిడ్జి కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ కె.శ్రీధర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 5 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు నిర్వహిస్తామని, కోర్సు పూర్తిచేసి ఉత్తీర్ణులైన వారు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నేరుగా రెండో సంవత్సరంలో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. వివరాలకు కళాశాలలో కలవాలన్నారు.

వైభవం.. క్షేత్రోత్సవం

ధనుర్మాసం సందర్భంగా పెంచలకోనలో శుక్రవారం గోదాదేవికి ప్రత్యేక పుష్పాలతో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామికి విశేష పూజలు జరిగాయి.

– న్యూస్‌టుడే, రాపూరు

నేలమ్మకు శిక్ష.. కావాలో రక్ష!

అధిక రసాయనిక ఎరువుల వినియోగంతో దుష్ఫలితాలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: జిల్లాలో పచ్చని పంటలు పండే సాగు భూములు ప్రమాదంలో పడుతున్నాయి. ఇబ్బడిముబ్బడిగా వినియోగిస్తున్న రసాయనిక ఎరువులు, పురుగు మందులతో భూసారం దెబ్బతింటోంది. ఇదే పరిస్థితి కొనసాగితే పర్యావరణ సమతుల్యం దెబ్బతినడంతో పాటు పంట పొలాలు కాలుష్యానికి గురై ఉప్పు, చౌడు భూములుగా మారే ఆస్కారం ఉందన్న హెచ్చరికలు శాస్త్రవేత్తల నుంచి వస్తోంది.

25 వేల మట్టి నమూనాల విశ్లేషణ

గత ఏడాది జిల్లా భూసార పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో 25వేల మట్టి నమూనాలు విశ్లేషించగా.. 42 శాతం నేలలు ఆమ్ల క్షారత్వంతో ఉన్నట్లు తేలింది. దాంతో వీటిని సమస్యాత్మక భూములుగా పరిగణిస్తారు. 53 శాతం నేలల్లో సేంద్రియ కర్బనం, 98 శాతంలో నత్రజని తక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇక మొత్తం ఎనిమిది రకాల భూమిలోని జింక్, బోరాన్, ఐరన్, మాంగనీస్, పాస్ఫరస్, పొటాషియం, నైట్రోజన్, కాల్షియం, కాపర్, సల్ఫర్, మెగ్నీషియం, క్లోరిన్, హైడ్రోజన్, ఆక్సిజన్ తదితర 16 రకాల పోషకాలు కీలకం కాగా.. ఇందులో నైట్రోజన్, కాల్షియం, పొటాషియం, భాస్వరం, పొటాష్‌లు తగ్గుతున్నట్లు గుర్తించారు. ఇదే సమయంలో పంటలకు తీవ్ర నష్టం కలిగించే భాస్వరం 69 శాతం నేలల్లో అధికంగా ఉండటం గమనార్హం.

పంట పొలాల్లో భూసార పరీక్షలు చేస్తున్న వ్యవసాయశాఖ అధికార సిబ్బంది

7,755 కిలోల నుంచి 6,966కు..

జిల్లాలో రబీ సీజన్‌లో 2 లక్షల హెక్టార్లలో సాగు జరుగుతుండగా- 1.40 లక్షల హెక్టార్లలో వరి, మరో 40వేల హెక్టార్లలో వేరుశనగ, పత్తి, జొన్న, మినుము తదితర పంటలు వేస్తున్నట్లు వ్యవసాయశాఖ లెక్క. ఉద్యాన పంటలు మరో 50వేల హెక్టార్లలో ఉంటాయని అంచనా. ఒకప్పుడు వరి సాగులో ఎకరాకు నాలుగు పుట్లు, ఆ పైన దిగుబడి వచ్చిందన్న మాట వినిపించేది. ఇప్పుడు రెండున్నర, మూడున్నర పుట్లకే పరిమితమవుతోంది. వ్యవసాయశాఖ గణాంకాల ప్రకారం 2023-24 రబీలో హెక్టారుకు 7,755 కిలోల ధాన్యం దిగుబడి వస్తే.. 2024-25లో 6,966 కిలోలే వచ్చింది. ఇలా ఏటా సరాసరిన దిగుబడి తగ్గుతూనే ఉంది.

● దీనిపై జిల్లా భూసార పరీక్షా కేంద్రం ఏడీఏ కన్యక్య మాట్లాడుతూ.. సమగ్ర ఎరువుల యాజమాన్యం కీలకమన్నారు. భూసార పరీక్షలు చేయించుకుని.. వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎరువులు వినియోగించాలని.. రసాయనిక ఎరువులు, పురుగు మందుల అధిక వినియోగం తగదని సూచించారు.

రామతీర్థంలో రైతుకు పాసు పుస్తకం అందజేస్తున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, అధికారులు

రాజముద్రతో పాసు పుస్తకాలు

విడవలూరు, న్యూస్‌టుడే: రాజముద్రతో అన్నదాతలకు పాసుపుస్తకాలు అందజేస్తున్నామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు నియోజకవర్గం పరిధిలోని విడవలూరు మండలం రామతీర్థంలో శుక్రవారం ప్రభుత్వ రాజముద్ర ఉన్న నూతన పాసు పుస్తకాలు రైతులకు అందించారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

చైనా మాంజా.. అస్సలొద్దు!

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం): సంక్రాంతి.. పిల్లల మొదలు యువకుల వరకు ఎంతో ఇష్టమైన పండగ. ఎంచక్కా పోటీలు పడి గాలిపటాలు ఎగరవేస్తుంటారు. ఆ క్రమంలో సంప్రదాయ దారం వినియోగిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. చాలా మంది తెలిసో.. తెలియకో.. సాధారణ దారం తెగిపోతోందని.. చైనా మాంజాలు, ఇతర నిషేధిత దారాలు వాడుతున్నారు. ఇక్కడే సమస్య మొదలవుతోంది. కొన్నిసార్లు అవి తెగిపోయి.. వాహనదారులు, ప్రజలు గాయపడుతున్నారు. పక్షుల ఉనికికి ప్రమాదకరమవుతోంది.

నిఘా అవసరం

పండగ సమయంలో నెల్లూరులోని వీఆర్సీ సెంటర్, మద్రాస్ బస్టాండ్, కాపువీధి, ఆచారివీధి, మూలాపేట, నవాబుపేట, సంతపేట, కోటమిట్ట, మాగుంట లేఅవుట్, రంగనాయకులపేట, అయ్యప్పగుడి, జ్యోతినగర్ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి పతంగులు, దారాలు విక్రయిస్తుంటారు. ఈ క్రమంలో జోరుగా నిషేధిత దారం విక్రయిస్తుండగా.. పిల్లలు, యువకులు కొనుగోలు చేస్తున్నారు. ఆపై దాన్ని ఇష్టానుసారం వదిలేయడం సమస్యలు తెస్తోంది. పోలీసులు, అధికారులు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి మాంజా విక్రయాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

గత ఏడాది సంక్రాంతి పండగ సందర్భంగా నెల్లూరులోని కాపువీధి, ఆచారి వీధి తదితర ప్రాంతాల్లో మాంజాతో గాలిపటాలు ఎగరేస్తుండగా- అది కాస్త తెగి అయిదు పక్షులు మృత్యువాత పడగా.. మిద్దెపై ఉండే మొక్కలు నాశనమయ్యాయి.

కనుమ సందర్భంగా ఏటి పండగలో పిల్లలు గాలిపటాలు వదులుతుండగా- కొందరి చేతులకు గాయాలయ్యాయి. తీరా చూస్తే వారంతా నిషేధిత చైనా మాంజాను వాడినట్లు.. ఆ కారణంగానే ఆ పరిస్థితి నెలకొన్నట్లు గుర్తించారు.

చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను వినియోగించే వారిపై చర్యలు తీసుకుంటాం. నగరంలో గాలిపటాల విక్రయాలపై దృష్టి సారిస్తాం. నిషేధిత దారం విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

– చిట్టెం కోటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్

చిక్కుముడి వీడి.. విమానానికి దారి

దగదర్తి, న్యూస్‌టుడే: దగదర్తిలో విమానాశ్రయ నిర్మాణానికి చర్యలు వేగవంతమయ్యాయి. కూటమి ప్రభుత్వం చొరవతో భూసేకరణ ప్రక్రియలో ఏళ్లుగా ప్రతిబంధకంగా ఉన్న దామవరంలోని సర్వే నంబరు 1-1లోని చిక్కులు తొలగిపోయాయి. ఇందులోని 418 ఎకరాల మేత పోరంబోకు భూములకు పరిహారం ఇచ్చేందుకు మంత్రిమండలి ఆమోదం తెలపగా.. తాజాగా ఎకరాకు రూ. 13 లక్షలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది.

ఇలా ముగింపు

తాము కొనుగోలు చేసిన 300 ఎకరాలకు సంబంధించిన పరిహారాన్ని రైతులతో కలిసి ఆమోదయోగ్యంగా పరిష్కరించుకోవాలని పారిశ్రామికవేత్తలు నిర్ణయించారు. ఆ మేరకు పరిహారం విడుదల చేసిన తర్వాత ఇరువురు రాజీపడి కోర్టు వివాదాన్ని ఉపసంహరించుకోవాలి.

అలా చిక్కుముళ్లు

దామవరంలోని సర్వే నంబరు 1-1లో 700 ఎకరాల ఇనాం ఎస్టేట్ భూములు ఉండగా.. దామవరం దక్షిణ బీడుగా వ్యవహరించే వీటిపై అనేక చిక్కులు, న్యాయ వివాదాలు ఉన్నాయి. ఈ భూముల్లో 418.24 ఎకరాలను విమానాశ్రయ నిర్మాణం నిమిత్తం సేకరించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి 172 మంది రైతులు ఉండగా.. భూములు కొనుగోలు చేసిన మరో పది మంది పారిశ్రామికవేత్తలు ఉన్నారు. ఇరువర్గాలు కోర్టును ఆశ్రయించగా.. ప్రస్తుతం కోవూరు సివిల్ కోర్టు పరిధిలో ఉంది. దాంతో అధికారులు ఏం నిర్ణయం తీసుకోలేక ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జోక్యంతో రైతులు, పారిశ్రామికవేత్తల మధ్య రాజీ కుదిరింది.

అనంతరం రాజీపడిన మేరకు పరిహారాన్ని అందించే అవకాశం ఉంది. కాగా.. కొందరు ఈ విషయంలో కొంత అసంతృప్తిగా ఉన్నారు. పరిహారం మొత్తాన్ని పెంచాలని కోరుతున్నారు. ఇక భూములు అమ్ముకోని రైతులకు 118.24 ఎకరాలకు.. నేరుగా పరిహారం అందిస్తారు.

● దీనిపై మండల తహసీల్దారు కృష్ణ మాట్లాడుతూ.. దామవరంలోని మేతపోరంబోకు భూములకు సంబంధించిన భూసేకరణ వ్యవహారం కొలిక్కి వచ్చింది. ప్రభుత్వం పరిహారం నిర్ణయించడంతో తదుపరి చర్యలు తీసుకుంటాం. కోర్టు వ్యాజ్యాల ఉప సంహరణ అనంతరమే చర్యలు ఉంటాయి. ఇరువర్గాలు సహకరించి.. ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

కట్టతెగితే.. ప్రమాదమే!

కోట మండలం దైవాలదిబ్బ, పుచ్చలపల్లి సమీపంలో స్వర్ణముఖి మలుపుల వద్ద కరకట్టలు అధ్వానంగా మారి.. తెగే పరిస్థితి నెలకొంది. గత పదేళ్లుగా మరమ్మతులు చేపట్టలేదు. దీంతో నదిలోకి భారీగా నీరు చేరితే.. పరివాహక ప్రాంతాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వాకాడు బ్యారేజీ గేట్లు ఎత్తివేస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. ఇరిగేషన్ ఏఈ మునిరత్నంను వివరణ కోరగా.. నిధులు మంజూరైన వెంటనే పనులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కోట

పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

పదిలమైన లక్ష్యంతో..

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య), సంగం: పదో తరగతి పరీక్షలకు ఇటు విద్యార్థులు.. అటు విద్యాశాఖ పూర్తి సమాయత్తమవుతోంది. ఇప్పటికే ఆయా పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళిక అమలవుతోంది. సెలవు రోజులతో పాటు రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండగా- మరోవైపు పరీక్ష రుసుం చెల్లింపు, నామినల్ రోల్ పూర్తవడంతో.. ప్రభుత్వ పరీక్షల విభాగం తుది జాబితాను సిద్ధం చేసింది. పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరగనున్నాయి.

అధికారుల నియామకం.. గత ఏడాది 174 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఈ ఏడాది 175 కేంద్రాల్లో జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. 175 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, 175 డిపార్ట్‌మెంట్ అధికారులు, 1800 మంది ఇన్విజిలేటర్ల నియామకానికి జాబితా సిద్ధం చేశారు. పారదర్శకత కోసం ఆన్‌లైన్ విధానం ద్వారా వీరికి విధులు కేటాయిస్తారు. డివిజన్ల వారీగా పరిశీలిస్తే.. నెల్లూరు పరిధిలో 15,401, కావలి నుంచి 5,471, ఆత్మకూరు నుంచి 3,594 మంది.. మొత్తంగా 27,931 మంది పరీక్షలకు హాజరవుతున్నారు.

డాక్ సేవా యాప్‌తో.. అరచేతిలో పోస్టల్ సేవలు!

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: దైనందిన జీవితంలో మనిషికి అవసరమైన ఎన్నో సేవలను స్మార్ట్ ఫోన్ చేరువ చేసింది. వివిధ యాప్‌లతో ఉన్న చోట నుంచే పనులను చక్కదిద్దుకునే సౌలభ్యం పెరిగింది. తపాలాశాఖ సైతం తన సేవలను విస్తృతం చేసే క్రమంలో డాక్‌సేవా యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.

ఎక్కడి నుంచైనా..

ఇప్పటి వరకు స్పీడ్, రిజిస్టర్ పోస్టు తదితరాలు చేయాలంటే పోస్టాఫీసుకు వెళ్లాల్సి వచ్చేది. డాక్ సేవా యాప్ ఉంటే మనం ఉన్న చోటుకే పోస్టల్ సిబ్బంది వచ్చి.. వాటిని తీసుకుని.. మనం పంపాలనుకునే చిరునామాకు పోస్ట్ చేస్తారు. స్పీడ్, రిజిస్టర్ పోస్టు, మనీ ఆర్డర్, పార్సిల్ ఎక్కడుందో తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది. బీమా పాలసీ తీసుకోవాలన్నా, డిపాజిట్లు చేయాలన్నా యాప్‌తో ఇట్టే అయిపోతుంది. ఫిర్యాదులు, బీమా చెల్లింపులు, నెట్ బ్యాంకింగ్, పాసుపుస్తకం ఉన్నతీకరణ, పొదుపు ఖాతాలో నగదు జమ, తపాలా కార్యాలయాల చిరునామాలు తెలుసుకోవడం.. ఇలా ప్రతీది యాప్ ద్వారా ఉన్న చోటు నుంచే తెలుసుకోవచ్చు.

డౌన్‌లోడ్ సులభతరమే..

గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. సెల్ నంబరుతోనో, ఈ-మెయిల్ ఐడీతోనో రిజిస్టర్ కావాలి. ఓటీపీ ద్వారా లాగిన్ అయి సేవలు వినియోగించుకోవచ్చు. డాక్ సేవా యాప్‌పై విస్తృత ప్రచారం చేస్తున్నట్లు నెల్లూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసులు తెలిపారు.

కేజీబీవీల్లో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లాలోని కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించినట్లు సమగ్రశిక్షా అభియాన్ ఏపీసీ డి.వెంకటసుబ్బయ్య ప్రకటనలో పేర్కొన్నారు. ఒకేషనల్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్స్, ఏఎన్ఎం, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, పార్ట్‌టైమ్ టీచర్స్ ఇలా పలు పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేస్తామని, అర్హులైన వారు ఈ నెల 11వ తేదీలోగా నగరంలోని ఎస్ఎస్ఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

6న జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశం ఈనెల ఆరో తేదీ ఉదయం 10.30 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో జరగనుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రకటనలో తెలిపారు. నెల్లూరు ఎంపీ అధ్యక్షతన నిర్వహిస్తున్న సమావేశంలో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రగతిపై జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు.

గ్రామీణ యువ క్రికెటర్ల గుర్తింపునకు ఎంపికలు

నెల్లూరు(క్రీడా విభాగం), న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో అండర్-14 బాలుర టాలెంట్ స్పాటింగ్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, కె.శ్రీనివాసులు తెలిపారు. జిల్లాకు సంబంధించి ఈ నెల 11, 12 తేదీల్లో ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో ఎంపికలు జరుగుతాయని ఆసక్తిగల క్రీడాకారులు జనవరి 3వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

మద్యానికి బానిసై.. కుటుంబానికి భారమై

కంటేపల్లిలో తండ్రి చేతిలో కుమారుడి హతం

వెంకటాచలం, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన కుమారుడు నిత్యం భార్య, కుటుంబ సభ్యులను వేధిస్తున్నాడు. పలుమార్లు వారించినా.. హెచ్చరించినా.. అతడిలో ఎలాంటి మార్పురాలేదు. దాంతో విసుగు చెందిన తండ్రే.. కొడుకును కత్తితో పొడిచి హత్య చేశాడు. వెంకటాచలం మండలం కంటేపల్లి దళితవాడలో చోటు చేసుకున్న ఈ సంఘటన కలకలం రేపింది. హతుడి భార్య ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు... దాసరి రఘురామయ్య(46) స్థానికంగా ఉపాధి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. మద్యానికి బానిసైన ఈయన.. కుటుంబ సభ్యులను దూషిస్తూ.. తరచూ దాడి చేసేవాడు. గురువారం సాయంత్రం సైతం పూటుగా తాగి భార్య, కుమార్తెలను కొట్టాడు. రాత్రి 12 గంటల వరకు వీరంగం సృష్టించాడు. ఎంతకూ వినకుండా పెద్దగా కేకలు వస్తుండటంతో.. సమీపంలో నివాసం ఉంటున్న ఆయన తండ్రి చిన్న రమణయ్యకు చెప్పారు. ఆయన వెళ్లి చాలా సేపు సర్ది చెప్పేందుకు ప్రయత్నించినా వినిపించుకోలేదు. తిరిగి కుటుంబ సభ్యులపై దాడి చేశాడు. దాంతో కోపోద్రిక్తుడైన తండ్రి పక్కనే ఉన్న కత్తి తీసుకుని కుమారుడి పొట్టలో పొడిచాడు. తీవ్ర గాయాలైన రఘురామయ్య అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు.

దహనానికి యత్నిస్తుండగా...

హత్య జరిగినట్లు తెలిస్తే పోలీసులు కేసు నమోదు చేస్తారని భావించిన కుటుంబ సభ్యులు.. ఆ విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు. శుక్రవారం మధ్యాహ్నం మృతదేహాన్ని దహనం చేసేందుకు సిద్ధమవుతుండగా.. సమాచారం అందుకున్న వెంకటాచలం పోలీసులు శ్మశానం వద్దకు వెళ్లి స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఉచిత ఇసుక బ్యానర్ తప్పనిసరి

ముఖాముఖి

న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్): 'ఇసుక రవాణా సమయంలో ఎవరు తనిఖీ చేసినా.. రసీదు చూపించాలి. రవాణా వాహనాలకు 'ఉచిత ఇసుక రవాణా' బ్యానర్ ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి వాహనానికి జీపీఎస్ పరికరం అమర్చుకోవాలి. గనులు, భూగర్భ వనరులశాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇసుక పోర్టల్ రిజిస్ట్రేషన్ చేసుకుని భవన నిర్మాణ వివరాలు పొందుపరిచి.. అవసరమైన ఇసుక ఉచితంగా పొందొచ్చని ఆ శాఖ జిల్లా అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. ఉచిత ఇసుక రవాణా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటున్న అధికారితో 'న్యూస్‌టుడే' ముఖాముఖి.

రిజిస్ట్రేషన్ ఇలా.. ఇసుక పోర్టల్‌లో ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ల వివరాలు నమోదు చేయాలి. ఆపై ఓటీపీ ఎంటర్ చేసి.. నిర్మాణం, పూర్తి చిరునామా వివరాలు పూరించి సబ్మిట్ చేయాలి. అవన్నీ సరైనవైతే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నంబరుకు రసీదు కేటాయిస్తారు. దాన్ని రవాణాదారుడికి అందించాలి.

పంచాయతీ పరిధిలోనే... వాగులు, వంకలు, కాలువల్లో ఉన్న ఇసుక నిమిత్తం తొలుత గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. కూపన్లు తీసుకుని.. యంత్రాలు వినియోగించకుండా.. మనుషుల ద్వారా టైరు బండి, ట్రాక్టర్లతో తీసుకువెళ్లవచ్చు. అలాగని ఇతర గ్రామాలకు తరలించకూడదు.

రూ.40.28 లక్షల జరిమానా.. ఏడాదిలో ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాను అడ్డుకుని కేసులు నమోదు చేశాం. 81 వాహనాలు స్వాధీనం చేసుకుని రూ. 40,28,965 జరిమానాగా వసూలు చేశాం.

అదే తీరు.. ఏం మారలేదు!

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: వసతిగృహాల్లో విద్యార్థులను అసౌకర్యాలు వేధిస్తూనే ఉన్నాయి. ప్రధానంగా శుద్ధజలం అందడం లేదు. చాలాచోట్ల ఆర్వో ప్లాంట్లు పనిచేయకపోవడంతో.. పంచాయతీలు సరఫరా చేసిన నీటిపైనే ఆధారపడాల్సి వస్తోంది. కొన్నిచోట్ల ప్లాంట్లు ఉన్నా.. నిర్వహణను విస్మరించడంతో మూలకు చేరాయి.

161 చోట్ల.. 11,837 మంది

జిల్లాలోని వివిధ సంక్షేమశాఖల పరిధిలో 161 హాస్టళ్లు ఉండగా.. వీటిల్లో 11,837 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఆర్వో ప్లాంట్లు 42 వరకు ఉన్నా.. చాలా చోట్ల పనిచేయడం లేదు. దీంతో కొన్నిచోట్ల సమీప కేంద్రాల వద్ద కొనుగోలు చేసి.. తెచ్చుకుంటున్నారు. ఇందుకు అయ్యే ఖర్చును కొన్నిచోట్ల వార్డెన్లు భరిస్తుండగా.. మరికొన్నిచోట్ల విద్యార్థులే పెట్టుకోవాల్సి వస్తోంది. కొత్త ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు, ఉన్న వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు సంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నారు.

మారిన జిల్లా ప్రకారం..

● బీసీ వసతిగృహాలు 65 ఉండగా.. వీటిల్లో 3,700 మంది ఉంటున్నారు. వీటిల్లో దాతల సాయంతో ఏర్పాటు చేసిన 5 శుద్ధజల కేంద్రాలే ఉండటం గమనార్హం.

● 25 ఎస్సీ హాస్టళ్లలో 3,700 మంది ఉండగా.. 25 ప్లాంట్లు ఏర్పాటు చేశారు. వీటిలో 4 మూలకు చేరాయి. మరో 17 పనిచేయడం లేదు.

● పాత జిల్లా ప్రకారం.. 71 ఎస్సీ వసతిగృహాల్లో 4,522 మంది విద్యార్థులు ఉండగా... 12 ప్లాంట్లు ఉన్నాయి. దాతల చేయూతతో కొన్నిచోట్ల ప్యూరిఫయర్లు ఏర్పాటు చేసి.. కొంత వరకు స్వచ్ఛ నీటిని అందిస్తుండగా.. అవి వారి అవసరాల మేరకు సరిపోవడం లేదు.

కూరగాయల మార్కెట్ వద్ద వసతిగృహంలో నీటిని పట్టుకుంటున్న విద్యార్థినులు

ప్రథమ వర్ధంతి

నా భర్త గారు మంచికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో ప్రేమానురాగాలు నింపిన కీ॥ శే॥ డా॥ ఆదిమూలం వెంకటరమణయ్య గారు మా నుండి దూరమై 1 సం॥ కాలం గడిచినా నీ మధుర జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥ శే॥ డా॥ ఆదిమూలం వెంకటరమణయ్య గారు
జననం : 1948 మరణం : 3-1-2025
గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు
కమ్యూనిటీ పారా మెడికల్ అసోసియేషన్,
ఇండియన్ రెడ్‌క్రాస్ (ARV క్లినిక్)
శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, తూకుమానుమిట్ట

భార్య : ఆదిమూలం సీతమ్మ, RMP
Cell : 93478 95204
మనుమరాలు : నీలాది ఇందువదన
మనుమడు : నీలాది హర్షవర్ధన్

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu

కావలి
●కావలి ●ఉదయగిరి ●ఆత్మకూరు

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు, యూటీఎఫ్ నాయకులు

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి
వరికుంటపాడు, న్యూస్‌టుడే: తమ దృష్టికి వచ్చిన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని ఎంఈవోలు కొండయ్య, రమణయ్య తెలిపారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం నూతన సంవత్సరానికి సంబంధించి యూటీఎఫ్ క్యాలెండరు, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మనోహర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పులి సంచారంపై పరిశీలన
ఉదయగిరి : మండలంలోని అన్నంపల్లి సమీపంలోని జువ్విగుంట బాడవ వద్ద పులి సంచరించిన ప్రాంతాన్ని శుక్రవారం అటవీశాఖ సిబ్బంది పరిశీలన చేశారు కృష్ణారెడ్డిపల్లికి చెందిన దేవసాని శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులను తీసుకొచ్చేందుకు బుధవారం రాత్రి కుర్రపల్లికి వెళుతున్నారు. ఈక్రమంలో జువ్విగుంట బాడవ వద్ద బండగానిపల్లి అటవీ ప్రాంతానికి పెద్ద పులి వెళుతుండటాన్ని గుర్తించాడు. దాంతో రేంజ్ అధికారి బీఎస్ కుమారరాజా సూచనల మేరకు సిబ్బంది శ్రీనివాసులురెడ్డిని వెంటబెట్టుకొని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పులి సంచరించిన ఆనవాళ్లను గుర్తించలేక పోయినట్లు తెలిసింది.

మేమున్నాం.. మీకు తోడుగా!
(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: సంగం మండలం జంగాలకండ్రికలో ప్రాథమిక సహకారసంఘం భవనం రక్షణ గోడ కూలి ప్రమాదకరంగా ఉంది. వెంటనే దాన్ని పునర్నిర్మించాలి. **- సునీల్‌కుమార్, సర్పంచి**
సమాధానం: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వెంటనే నిర్మిస్తాం. **-బాలకృష్ణ, సి.ఈ.వో ప్రాథమిక సహకారసంఘం- సంగం, న్యూస్‌టుడే**

? పట్టణంలోని ఉదయగిరి వంతెనపై దీపాలు వెలగడం లేదు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. **- శ్రీనివాసులు, పాతూరు**
✓ వెంటనే దీపాలు ఏర్పాటు చేయిస్తాం.
- సాయిరాం, కావలి పురపాలిక కమిషనర్ - కావలి, న్యూస్‌టుడే

? పట్టణంలోని బాలకృష్ణారెడ్డినగర్‌లో నీటిసరఫరా వాల్వుగుంతల వద్ద అంతా మురికి కూపంలా మారింది. **- ఈశ్వరయ్య, స్థానికుడు**
✓ పరిశీలించి నివారణ చర్యలు తీసుకుంటాం.
- సాయిరాం, డీఈఈ, కావలి పురపాలికం

? మా ప్రాంతంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వాటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. **- రాజ్యలక్ష్మి, స్థానికురాలు**
✓ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాం. **- బషీర్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్, కావలి పురపాలికం - కావలి, న్యూస్‌టుడే**

? చేజర్ల మండలం ఆదూరుపల్లి కూడలిలో రహదారిపై నిర్మాణ సామగ్రి ఉంచుతున్నారు. రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. **- స్థానికులు**
✓ నిర్మాణ సామగ్రి అడ్డుగా ఉంచిన వారిపై చర్యలు తీసుకుంటాం: **తిరుమలరావు, ఎస్సై**

? అనంతసాగరం మండలం బొమ్మవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళల్లో ఇబ్బంది పడుతున్నాం. **-గురవయ్య, స్థానికుడు**
✓ పరిశీలించి వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. **- తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి**

అక్రమాలకు పాల్పడితే చర్యలు: డ్వామా పీడీ

పత్రాలు పరిశీలిస్తున్న పీడీ గంగాభవాని

దుత్తలూరు, న్యూస్‌టుడే: ఉపాధి పథకంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ గంగాభవాని హెచ్చరించారు. దుత్తలూరులోని మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు మండలంలో ఉపాధి పథకం కింద రూ. 5.65 కోట్లు ఖర్చు చేశారన్నారు. కొలతల్లో వ్యత్యాసాలు, దస్త్రాల్లో వివరాలు సక్రమంగా నమోదు చేయకపోవడం కారణంగా రూ. 3.59 లక్షలు రికవరీ చేయాలని ఆదేశించామన్నారు. రూ. 9.92 లక్షల విలువైన పనులకు సంబంధించి సర్వశిక్షా అభియాన్ అధికారులు దస్త్రాలు అందజేయకపోవడంతో ఆ నిధులనూ రికవరీకి ఆదేశించామన్నారు. విధుల్లో అలసత్వంగా ఉన్న ఏపీవో బ్రహ్మయ్యకు మెమో జారీ చేశామన్నారు. ఏపీడీ మృదుల, విజిలెన్స్ అధికారిణి విజయలక్ష్మి, ఎంపీడీవో చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై అవగాహన
దగదర్తి,న్యూస్‌టుడే: మండలంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించారు. మార్కెటింగ్‌పై ఆసక్తి ఉన్న వారికి రుణాలను మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం రవిచంద్ర, ఎంఏవో శ్రీధర్, ఏపీఎం లలిత, హరిచందన, వీవోఏ, వీఏఏలు పాల్గొన్నారు.

మైదానాలు లేక.. ఆటలకు నోచుకోక

న్యూస్‌టుడే, దుత్తలూరు:
చదువుతోపాటు మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి. భవిష్యత్తులో క్రీడారంగంలో భవితను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి విద్యార్థి దశ నుంచే సాధన చేయాల్సి ఉంటుంది. కానీ పాఠశాలల్లో సరైన క్రీడా మైదానాలు లేక విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు.

ఉదయగిరి నియోజకవర్గంలో మొత్తం ఎనిమిది మండలాలుండగా ప్రభుత్వ పాఠశాలలు 455, నాలుగు కేజీబీవీలు, నాలుగు ఏపీ ఆదర్శపాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 29,179 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రస్తుతం 187 పాఠశాలల్లో మైదానాలు లేకపోవడంతో ఆయా చోట్ల విద్యార్థులు పూర్తిగాఆటలకు దూరమవుతున్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్నా పుస్తకాలతోనే కుస్తీ పట్టాల్సిన పరిస్థితి ఉంది. ముఖ్యంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు వరండాలు, తరగతి గదులే ఆట స్థలాలుగా మారుతున్నాయి. స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాల సమయాల్లో ఆటల పోటీలు నిర్వహించాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

క్రీడా మైదానం లేని నందిపాడు ఉన్నత పాఠశాల

నియోజకవర్గంలో వివరాలు ఇలా...

మండలం	మొత్తం పాఠశాలలు	ఆట స్థలాలు లేనివి
దుత్తలూరు	52	37
కలిగిరి	69	25
వరికుంటపాడు	56	20
ఉదయగిరి	60	41
సీతారామపురం	46	21
కొండాపురం	65	10
వింజమూరు	48	11
జలదంకి	59	22

వ్యాయామ ఉపాధ్యాయులు లేరు
నియోజకవర్గంలో ఉన్నత పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఉన్నా పలు పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో ఖాళీగా ఉండే ప్రభుత్వ స్థలాలను పాఠశాలలకు కేటాయిస్తే ప్రయోజనం చేకూరుతుందని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

❖ దీనిపై కావలి డిప్యూటీ డీఈవో హరిప్రసాద్ మాట్లాడుతూ ఉన్నతపాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల కొరత, ఆటస్థలాలు లేని విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు.

ఎంతో అవసరం
జాన్, దీపక్, విద్యార్థులు, నర్రవాడ ఉన్నత పాఠశాల

మా పాఠశాలకు క్రీడా మైదానం లేదు. ఆటలు ఆడాలని ఉన్నా తరగతి గదులకే పరిమితమవుతున్నాం. ఉపాధ్యాయులు కూడా పోటీలు నిర్వహించలేక పోతున్నారు.

బస్సు షెల్టర్లు ఉన్నా... తప్పని నిరీక్షణ
అల్లూరు, న్యూస్‌టుడే: నగర పంచాయతీ కేంద్రమైన అల్లూరులో ప్రయాణికులకు సరైన సదుపాయాలు కరవయ్యాయి. బస్సు షెల్టర్లు ఉన్నా.. అవస్థలు తప్పడం లేదు. నెల్లూరు, కావలికి వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. అల్లూరులో గతంలో ఉన్న బస్టాండు శిథిలం కావడంతో ఆర్టీసీ అధికారులు పరిశీలించారు. కెనస్టార్ ఫౌండేషన్ సహకారంతో బస్ షెల్టర్లు నిర్మించారు. అయితే బస్సులు నిలిచే ప్రాంతానికి దూరంగా నిర్మాణం చేయటంతో నిరుపయోగంగా మారింది. పదుల సంఖ్యలో ప్రయాణికులు ఉండేందుకు వీలులేని పరిస్థితి ఏర్పడింది. అల్లూరు వైఎస్సార్ కాంప్లెక్స్ వద్ద బస్‌షెల్టర్ ఉంది. ఇక్కడ బస్సులు నిలిపేందుకు సదుపాయాలున్నాయి. కొందరు నాయకులు అడ్డుపడటంతో బస్సులు ఆగక.. ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అల్లూరుపేటలో బస్సు షెల్టర్ ఉన్నా ఇక్కడ తాగుబోతులకు స్థావరంగా మారింది. అదే ప్రాంతంలో కావలి రోడ్డు మలుపు వద్ద షెల్టర్ ఓ నాయకుడి సిపార్సుతో ఓ వ్యక్తి దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. ఇస్కపల్లి పోయే రోడ్డు మార్గంలోని బస్సు షెల్టర్‌లో ఓ కుటుంబం జీవనం సాగిస్తోంది. అల్లూరులోని గోగులపల్లి రోడ్డులో షెల్టర్లను ఆటోవాలాలు ఉండేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. దీంతో కూర్చునేందుకు వసతి లేకపోవడంతో రోడ్డుపైనే నిలబడాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి బస్సు షెల్టర్లను ప్రయాణికుల కోసమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అల్లూరు వాసులు కోరుతున్నారు.

రోడ్డుపై ప్రయాణికులు, విద్యార్థులు

పబ్బులేటిపల్లిలో నేత్ర వైద్యశిబిరం
సీతారామపురం : మండలంలోని పబ్బులేటిపల్లి సచివాలయం వద్ద శుక్రవారం 'వీపీఆర్ నేత్ర' వైద్యశిబిరం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 260 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కార్యక్రమ ఇన్‌ఛార్జి నేతి సాగర్ తెలిపారు. 130 మందికి కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. సింగారెడ్డిపల్లిలో శనివారం కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్షేత్రస్థాయి పర్యటనలతో సామాజిక అంశాలపై పట్టు
కలిగిరి, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు తీసుకువెళుతున్నట్లు కలిగిరి జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం లక్ష్మీశ్రీ తెలిపారు. శుక్రవారం వింజమూరు మండలంలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. నర్సరీలను పరిశీలించి మొక్కల గురించి తెలుసుకున్నారు. విత్తనాలు, అంటుకట్టడం, ఎరువుల వినియోగం, నారు పెంపకం, పండ్ల మొక్కలు ఇతర అంశాలపై ఉపాధ్యాయులు వివరించారు. వింజమూరు డంపింగ్ యార్డులోకి వెళ్లి వర్మికంపోస్టు తయారీ గురించి తెలుసుకున్నారు.

మామిడిమొక్కల రకాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

జలాశయానికి 4,316 క్యూసెక్కుల వరద
అనంతసాగరం : సోమశిల జలాశయంలో శుక్రవారానికి ఎగువ ప్రాంతాల నుంచి 4,316 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 73.800 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 328.110 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్ స్లూయిస్ ద్వారా 50, క్రస్ట్‌గేట్ల లీకేజీ ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 600క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 274 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

రోడ్డు గుంతలమయం.. ప్రయాణం నరకం

వెలగపాడు పంచాయతీ కొత్తూరు నుంచి అనంతపురం-శిద్దనకొండూరు ర.భ శాఖ ప్రధాన రహదారిని కలిపే రోడ్డు గోతులమయంగా తయారైంది. కలిగిరి నుంచి అనంతపురం, శిద్దనకొండూరులతో పాటు మరో 5 పంచాయతీలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కలిగిరి**

వినియోగంలోకి తీసుకురారూ..!

మంచాలపల్లి లోని ప్రధాన రహదారిపై ఉన్న ఆర్టీసీ బస్ షెల్టర్ నిరుపయోగంగా దర్శనమిస్తోంది. మందుబాబులకు అడ్డాగా మారింది. చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. దీంతో అక్కడ ఉండలేకపోతున్నామని బస్సుల కోసం ఎండలో, చెట్ల కింద పడిగాపులు కాయాల్సి వస్తోందని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, అనంతసాగరం**

కాలువ అధ్వానం.. పట్టించుకోక దైన్యం

మండలంలోని వాసిలి గ్రామంలో మురుగుకాలువలు అధ్వానంగా ఉన్నాయి. పశువైద్యశాల ప్రాంతంలో ఉన్న మురుగు కాలువలో పూడిక చేరింది. అడ్డుగా పడిన రాళ్లను తొలగించకపోవడంతో మురుగునీరు నిలిచి వాసన వస్తుండటంతో సమీప నివాసాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఆత్మకూరు**

విజేతలకు నగదు ప్రోత్సాహకం

సీతారామపురం, న్యూస్‌టుడే: సీతారామపురంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతగా సింగారెడ్డిపల్లి జట్టు నిలిచింది. వారికి ప్రథమ బహుమతిగా రూ.20వేలు తెదేపా మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులు సమకూర్చారు. రన్నర్స్‌గా నిలిచిన సీతారామపురం జట్టుకు రూ.10వేలు తులబంధుల సురేష్, మూడో స్థానంలో నిలిచిన సీతారామపురం ఉన్నతపాఠశాల జట్టుకు కొండమూరి పవన్‌కుమార్ రూ.5వేలు సమకూర్చారు. తెదేపా నాయకులు నగదు అందజేశారు.

బాధ్యతగా పని చేస్తేనే గుర్తింపు
కావలి, న్యూస్‌టుడే: బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఒకటో పట్టణ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఫతాన్ జమాల్‌వలికి జరిగిన అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు
సంగం : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మండలంలో శుక్రవారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది పాఠశాలల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో స్వామి వివేకానంద జీవితం ఆధారంగా పోటీ నిర్వహించారు. ఈ నెల 12వతేదీ విజేతలకు బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

గంగమ్మ ఆలయంలో చోరీ
ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని కొండాయపాళెం పంచాయతీ వెంకట్రావుపల్లి గ్రామ శివారు ప్రాంతంలో గంగమ్మ తల్లి ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల మేరకు గ్రామానికి చెందిన గంగయ్య శుక్రవారం ఉదయాన్నే ఆలయం వద్దకు వెళ్లి చూడగా ప్రధాన ద్వారం గ్రిల్స్, గర్భగుడి తాళాలు ధ్వంసం చేసి ఉండటాన్ని గుర్తించి గ్రామస్థులకు సమాచారమందించాడు. అమ్మవారి మెడలో ఉన్న ఎనిమిది గ్రాముల బంగారు తాళిబొట్టు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై ఆల శ్రీను సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. క్లూస్‌టీం వేలిముద్రలను సేకరించారు.

ఆటో బోల్తా.. విద్యార్థులకు గాయాలు

బోల్తా పడిన ఆటో

కావలి, న్యూస్‌టుడే: పాఠశాలలకు విద్యార్థులను తీసుకువెళుతున్న ఆటో బోల్తా కొట్టడంతో చిన్నారులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం ఉదయం కావలి పట్టణంలోని బుడమగుంట సమీపంలో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాల మేరకు బుడమగుంట, ఇందిరమ్మ కాలనీలకు చెందిన 20 మంది విద్యార్థులను జనతాపేటలోని పాఠశాలలకు ఆటోలో తీసుకువెళుతున్నారు. ఆ క్రమంలో ఆటో రోడ్డు మార్జిన్ దాటి ముళ్లపొదల్లోకి దూసుకెళ్లింది. దీంతో పలువురు విద్యార్థులకు గాయాలు కాగా శెట్టిపల్లి సమంత, బొట్లగుంట రోహిత్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రులకు తరలించారు. కావలి మండల విద్యాధికారి వెంకటసుబ్బయ్య తదితరులు చిన్నారులను పరామర్శించారు.

మురుగు కాలువలు.. పూడిక తొలగక అవస్థలు
అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిలలోని పలు వీధుల్లో మురుగు కాలువల వ్యవస్థ దుర్భరంగా ఉంది. ఏళ్ల క్రితం నిర్మించడంతో పలు చోట్ల కాలువలు ధ్వంసమయ్యాయి. ఇళ్ల నుంచి వచ్చే మురుగు రోడ్డుపైకి రావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా బస్టాండ్ సెంటర్లోని కలువాయి రోడ్డు వద్ద కాలువ పూడికతో నిండిపోయింది. వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన, దోమలతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య మాట్లాడుతూ సిబ్బందిని పంపి కాలువలోని పూడిక తీయించి బ్లీచింగ్ చల్లిస్తామన్నారు.

కలువాయి రోడ్డులోని ప్రధాన రహదారి పక్కన ఉన్న మురుగు కాలువ

వేడుకగా పాసు పుస్తకాల పంపిణీ

జంగాలకండ్రికలో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

పప్పులవారిపల్లిలో..

సంగం, బిట్రగుంట, కొండాపురం, అనుముద్రంపేట, ఉదయగిరి, వింజమూరు, న్యూస్‌టుడే: కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో రీసర్వే జరిగిన గ్రామాల్లో శుక్రవారం రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. అధికారులు, నాయకులు పాల్గొని అందజేశారు. సంగం మండలం జంగాలకండ్రికలో 178 మందికి పట్టాదారు పాసుపుస్తకాలను తహసీల్దారు సోమ్లానాయక్ రైతులకు పంపిణీ చేశారు. బోగోలు మండలంలో తహసీల్దారు శ్రీనివాసులురెడ్డి పంపిణీ చేశారు. ఈ నెల 9వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో అందజేస్తామన్నారు. సోమేశ్వరపురంలో డిప్యూటీ తహసీల్దారు భరత్ కుమార్ పంపిణీ చేశారు. కొండాపురం మండలంలోని మల్లవరప్పాడులో తహసీల్దారు సురేష్ బాబు ఆధ్వర్యంలో, ఉదయగిరి మండలంలోని ఆర్లపడియ పంచాయతీ పప్పులవారిపల్లిలో తహసీల్దారు రామ్మోహన్ 148 పాసుపుస్తకాలు అందించారు. ఏఎస్‌పేటలో రీసర్వే చేసిన గ్రామాల్లోని 260 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తహసీల్దారు అనిల్ కుమార్ తెలిపారు. వింజమూరు మండలంలోని బుక్కాపురంలో పాత పుస్తకాలు వెనక్కు తీసుకుని కొత్త పుస్తకాలు అందజేశారు. చేజర్ల మండలంలోని గొలపల్లిలో తహసీల్దారు ఆర్. మస్తానయ్య రైతులకు పాసుపుస్తకాలు అందజేశారు.

బిట్రగుంట: కార్యక్రమంలో అధికారులు, తెదేపా నాయకులు

ఆర్థికసాయం అందజేత
కొండాపురం, న్యూస్‌టుడే: భీమవరప్పాడు ఎస్సీ కాలనీలో గోసాల చినరామయ్య, చినమాలకొండయ్యలకు కోడె వెంకట్రావు ట్రస్టు తరపున రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని శుక్రవారం ట్రస్టు ఛైర్మన్ చెరుకూరి వెంకటాద్రినాయుడు అందించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారి సమస్యను తెలుసుకుని సాయం అందించారు.

పారిశుద్ధ్య కార్మికులపై పనిభారం తగ్గించాలి
కావలి, న్యూస్‌టుడే: పురపాలక పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పనిభారం తగ్గించాలని ఏఐఎఫ్‌బీ(ఆల్ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీ సుందరరామరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం కావలి పురపాలక కార్యాలయం ఎదుట టీయూసీసీ నేతాజీ మున్సిపల్ వర్కర్ల సంఘ జెండాన్ని ఆవిష్కరించారు. కావలిలో కనీసం 600 మంది వరకు విధులు నిర్వహించాల్సి ఉందన్నారు. అందులో సగం మంది కూడా లేరన్నారు. దీంతో పనిచేసే కార్మికులపైనే భారం పడుతుందన్నారు. వారి తరపున పోరాటం చేస్తామన్నారు.

రహదారి భద్రత.. అందరి బాధ్యత

మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్, పక్కన రవాణాశాఖాధికారులు

కావలి, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీఎస్పీ పీ శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఆర్టీసీ డిపోలో ఆర్టీవో మురళీధర్, ఎంవీఐ ఆర్. సుందరరావుల నేతృత్వంలో రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మితిమీరిన వేగంతో ప్రమాదాలు పొంచి ఉంటాయన్నారు. చరవాణిలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం తగదన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం ఆదినారాయణ, ట్రాఫిక్ అధికారిణి కల్పనారెడ్డి, సహాయ ఎంవీఐ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు. **ఉదయగిరి :** ఆర్టీసీ డ్రైవర్లు ప్రయాణికులకు సురక్షిత ప్రయాణాన్ని అందించాలని తహసీల్దారు రామ్మోహన్, డిపో మేనేజరు రమేష్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలను ప్రారంభించారు. సహాయ మేనేజరు నాగభూషణం, ఏఎంఎఫ్ నాగరత్నం, సూపర్‌వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** ప్రమాద రహిత ప్రయాణానికి డ్రైవర్లు బాటలు వేయాలని ఆత్మకూరు సీఐ గంగాధర్ రావు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు ఆర్టీసీ గ్యారేజ్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం శివకేశ్‌యాదవ్, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

హాజరైన డ్రైవర్లు

చిత్రం సందేశాత్మకం.. రాత అపూర్వం

చేజర్ల, న్యూస్‌టుడే: చిత్రమైనా, చేతిరాతైనా తమకు తామే సాటి అన్నట్లుగా రాణిస్తున్నారు ఆదూరుపల్లిలోని అంబేడ్కర్ గురుకులం బాలికలు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ జాతీయస్థాయిలో ప్రతిభ చూపుతున్నారు. జులైలో ఏబీఎన్‌వీకే(అఖిల భారతీయ నాగరిక్ వికాస్ కేంద్రం), రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయస్థాయి ఆన్‌లైన్ పోటీల్లో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చిత్రాలను, రాత ప్రతులు, వ్యాసాలు పంపారు. అందరూ ప్రశంసాపత్రాలు అందుకోగా.. ముగ్గురు విద్యార్థినులకు మెడల్స్ లభించాయి. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయటం, పోటీ పరీక్షలకు సిద్ధం చేయటం కోసం ఈ తరహా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

కళారత్న.. పూర్విత

మాది గూడూరు గ్రామీణ మండలం మిట్టాత్మకూరు. అమ్మ విజయలక్ష్మి, నాన్న గంగయ్య. ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్నా. చిన్నప్పటి నుంచి బొమ్మలు గీయడమంటే ఇష్టం. వాటిలో తర్ఫీదు పొందుతున్నాను. మనం వేసే ప్రతి చిత్రం ఒక సందేశాన్ని ఇచ్చేదిగా ఉండాలనుకుంటున్నా.. పర్యావరణం, బాలికా విద్య, క్రమశిక్షణ తదితర అంశాలపై నేను వేసిన చిత్రాలు జాతీయస్థాయిలో గుర్తింపునిచ్చాయి. ఏబీఎన్‌వీకే ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ పోటీల్లో నేనే గీసిన చిత్రానికి కళారత్న మెడల్ అందుకున్నా.. భవిష్యత్తులో మంచి చిత్రకారిణి అవుతా.

పావని.. రాతలో కళాశ్రీ

మాది నెల్లూరు. అమ్మ పుష్పరాణి, నాన్న శ్యాం. పదో తరగతి చదువుతున్నా.. మనం రాసే ప్రతి అక్షరం ఇతరులను ఆకర్షించేదిగా ఉండడమే కాదు. . వారిని చదివించేదిగా ఉండాలని నమ్ముతా. చిన్నప్పటి నుంచి ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రాక్టీసు చేస్తున్నా.. పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలంటే చక్కని దస్తూరి ఎంతో అవసరం. ఇటీవల చేతిరాత పోటీల్లో కళాశ్రీ పతకం అందుకున్నా. సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించాలనేదే లక్ష్యం.

గాలంట్రీ అవార్డుకు ఎంపిక : టి.శ్రుతి


చేజర్ల మండలం చిత్తలూరు మాది. తల్లిదండ్రులు మమత, పెంచలనర్సయ్య. తొమ్మిదో తరగతి చదువుతున్నా. ఇటీవల రక్షణ శాఖ, కేంద్ర మానవ వనరుల శాఖ సంయుక్తంగా నిర్వహించిన వీర గాథ ప్రాజెక్టు 5.0లో భాగంగా కెప్టెన్ విక్రమ్ బత్రా జీవిత చరిత్రపై దస్తూరి రాశా. జాతీయస్థాయిలో గాలంట్రీ అవార్డుకు ఎంపికయ్యా. చదువులో రాణించి ఉన్నతస్థాయికి చేరాలన్నది నా లక్ష్యం.

(c) eenadu

గూడూరు
• గూడూరు • కోవూరు • సర్వేపల్లి

ప్రజల సమస్యలు పరిష్కరించండి

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు అధ్వానంగా ఉన్నాయని, ప్రభుత్వ నిధుల సద్వినియోగం చేసుకోవాలని పలువురు సభ్యులు పేర్కొన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ ప్రసన్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. కోఆప్షన్ సభ్యుడు సయాద్ మాట్లాడుతూ పాత బజారువీధిలో తాగునీటి చేతిపంపును వినియోగంలోకి తేవాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

రెండో విడత రీసర్వే ప్రారంభం

కోట, న్యూస్‌టుడే: కోట మండలంలోని ఐదు గ్రామాల్లో శుక్రవారం రెండో విడత భూముల రీసర్వే ప్రారంభించినట్లు తహసీల్దారు జయజయరావు తెలిపారు. మండలంలోని సిద్ధవరం, చెందోడు, గూడలి, రుద్రవరం, మద్దాలి గ్రామాల్లో సర్వే బృందం సర్వేకు శ్రీకారం చుట్టింది. రుద్రవరంలో తహసీల్దారు ప్రారంభించారు.

పాఠశాల ప్రాంగణంలో మద్యం తాగుతున్నారని ఫిర్యాదు

కోట, న్యూస్‌టుడే: గోవిందపల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో రాత్రి సమయాల్లో కొందరు మద్యం తాగుతూ సీసాలను అక్కడే పడేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎంఈవో-2 మస్తానయ్య, ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణయ్య శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొందరిని గుర్తించి నిలదీసి అడిగితే వివాదాలకు వస్తున్నారని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విచారించి సమస్య పరిష్కరిస్తామని ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య : విడవలూరులో కామాక్షి నగర్‌లోని మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. దోమల బెడద అధికంగా ఉంది. – **స్థానికులు**

సమాధానం : పరిశీలించి కాలువల్లో పూడిక తీయించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. – **జగదీశ్, పంచాయతీ అధికారి**

? కోవూరు మండలం ఇనమడుగులో టెంకాయతోపు నుంచి నేతాజీ బొమ్మ వరకు కాలువ పూడికతో నిండింది.– **స్థానికుడు**

✓ తీయిస్తాం. – **శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ**

? కొడవలూరు మండలం చంద్రశేఖరపురంలో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. – **రవి**

✓ ఫాగింగ్ చేయిస్తాం.-**వి.సుబ్బారావు, ఎంపీడీవో**

? పొదలకూరు మండలం వనంతోపు నుంచి ఆల్తుర్తికి వెళ్లే ఇరువైపులా ముళ్లచెట్లు పెరిగి ఎదురొచ్చే వాహనాలు కనిపించక రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. – **చంద్రయ్య**

✓ ముళ్లచెట్లు తొలగిస్తున్నాం. బ్రాంచిరోడ్లు కూడాచేయిస్తాం.–**శ్రీనివాసులు, ర.భ ఏఈ**

? తోటపల్లిగూడూరు మండల పరిధిలోని కొత్తపాలెంలో మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయి. – **చంద్రశేఖర్**

✓ మురుగు కాలువలు శుభ్రం చేయిస్తాం. పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. – **పద్మావతి, సర్పంచ్**

? తోటపల్లిగూడూరు ఇస్కపాలెం గ్రామం వద్ద దొరువు పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు. చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలి. – **మోహన్, స్థానికుడు**

✓ తొలగిస్తాం – **చైతన్య, సర్పంచి**

? పొదలకూరు రూరల్ పరిధిలోని చిట్టేపల్లి హరిజనవాడలోని నీటి ట్యాంకు నుంచి నీరు వృథా అవుతోంది. – **పాపయ్య, స్థానికుడు**

✓ సిబ్బందికి చెప్పి సరి చేయిస్తాం.
– **యశ్వంత్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి**

విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెరగాలి

మాట్లాడుతున్న వీసీ శ్రీనివాసరావు

వెంకటాచలం, న్యూస్‌టుడే: విద్యార్థులు కేవలం తరగతి గదులకు పరిమితం కాకుండా సమాజంపై అవగాహన పెంచుకుని సామాజిక బాధ్యతతో ఉండాలని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు సూచించారు. వీఎస్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ 3వ యూనిట్ ఆధ్వర్యంలో కాకుటూరులో ఏర్పాటు చేసిన శిబిరాన్ని శుక్రవారం వీసీ ప్రారంభించి మాట్లాడారు. వాలంటీర్ల సేవలను భారత ప్రభుత్వం గుర్తించి వరుసగా మూడు సార్లు రాష్ట్ర ... ఉండన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త అల్లం ఉదయ్ శంకర్‌ను అభినందించారు. రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపల్ విజయ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన రంగవల్లుల పోటీలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు రంగవల్లులని డీఆర్‌డబ్ల్యూ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు తెలిపారు. గూడూరు పట్టణంలోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు ఎంతో ఇష్టమైన ముగ్గులను పోటాపోటీగా వేసి, ఎంతో సుందరంగా తీర్చిదిద్దారని నిర్వాహకులు పేర్కొన్నారు.

రంగవల్లులు వేస్తున్న కళాశాల విద్యార్థినులు

విధిని జయించి.. విజేతలుగా నిలిచి

పారా ఒలింపిక్స్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

పట్టుదల, కఠోర శ్రమ, సాధించాలనే తపన ఉంటే ఎంతటి పనైనా సాధ్యమని నిరూపిస్తున్నారు. దివ్యాంగులమని అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్నారు. అనేక కలలు కంటూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారు. తల్లిదండ్రులు, భవిత కేంద్రంలోని ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో తమలోని శక్తిని అంతా కూడబెట్టి సమాజానికి తమలోని గొప్పతనం చాటుతున్నారు. అదే మనోధైర్యంతో ఇటీవల శ్రీకాళహస్తిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష పారా ఒలింపిక్స్ జిల్లా స్థాయి క్రీడల్లో విజేతలుగా నిలిచారు. గూడూరు పట్టణానికి చెందిన విభిన్న ప్రతిభావంతులు పరుగు పందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావలిన్‌త్రో, డిస్క్‌త్రో వంటి క్రీడల్లో బంగారు, కాంస్య పతకాలు సాధించి అందరి మన్ననలు పొందారు.

క్రీడల్లో 'అను' ఘనత

గూడూరు పట్టణం బనిగిసాహెబ్‌పేటకు చెందిన విజయశేఖర్, తులసి దంపతుల కుమార్తె అను. వినికిడి లోపం ఉండడంతో అధైర్య పడకుండా ముందుకు సాగుతున్నారు. జడ్పీ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. క్రీడా ప్రతిభను చూసిన తల్లిదండ్రులు ప్రోత్సహించారు. పరుగుపందెం, జావలిన్‌త్రో, డిస్క్‌త్రోలో జిల్లా స్థాయిలో రాణించి బంగారు పతకం సాధించారు.

విజయాలు 'దీపిక' సొంతం

కోటేటిమిట్టకు చెందిన వినయ్‌కుమార్, ప్రశాంతి దంపతుల కుమార్తె దీపిక. స్థానిక ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. చిన్నతనం నుంచి వినికిడిలోపం ఉండడంతో కుంగిపోలేదు. లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావలిన్‌త్రో విభాగాల్లో జిల్లా స్థాయిలో రాణిస్తున్నారు. లాంగ్‌జంప్‌లో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకుని, అందరి మన్ననలు పొందారు. 2023లో లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచారు.

క్రీడల్లో 'విఘ్నేశ్' జోష్

వాలయానందాపురం ప్రాంతానికి చెందిన శివకుమార్, స్నేహ దంపతుల కుమారుడు విఘ్నేశ్. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు. చిన్నప్పటి నుంచి నడవలేకపోవడంతో అధైర్య పడకుండా లక్ష్యాన్ని చేరుకుంటూ అందరి మన్ననలు పొందుతున్నారు. లాంగ్‌జంప్, అండర్-17విభాగం 100మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకాలు సాధించారు. బరిలో దిగిన మొదటిసారి రెండు బంగారు పతకాలు సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

పరుగుపందెంలో 'భానుతేజ'ం

అశోక్‌నగర్‌కు చెందిన నాగరాజరావు, పద్మావతి దంపతుల కుమారుడు భానుతేజ. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు. మానసిక వైకల్యంతో ఇబ్బందులు పడుతూ నిరుత్సాహం చెందకుండా క్రీడల్లో రాణిస్తున్నారు. అండర్-14 విభాగంలో వంద మీటర్ల పరుగుపందెంలో తృతీయ బహుమతి సాధించి కాంస్య పతకాన్ని గెలుపొందారు. రాష్ట్ర స్థాయి పారా ఒలింపిక్స్ క్రీడలకు ఎంపికై అందరి చేత శభాష్ అనిపించుకున్నారు.

సమాజ సేవకే వీపీఆర్ ఫౌండేషన్

విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: సమాజ సేవకే వీపీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. విడవలూరు మండలం రామతీర్థంలోని ఎస్టీ కాలనీలో వీపీఆర్ ఫౌండేషన్ అమృతధార వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం వారు ఎమ్మెల్యే, తెదేపా జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డితో కలిసి ప్రారంభించారు. తొలుత రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో మల్లికార్జునరెడ్డి వారిని ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలను గురించి వివరించారు. త్వరలో కోవూరు నియోజకవర్గానికి ప్రత్యేకంగా వీపీఆర్ నేత్ర వైద్య పరీక్షల బస్సును ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆవుల వాసు, తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీవో నగేష్ కుమారి, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ● కోవూరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, పీహెచ్‌సీ, పడుగుపాడులోని పోలేరమ్మ అరుగు వద్ద వీపీఆర్ ఫౌండేషన్ అమృతధార ద్వారా వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు.

పంట కాలువ ఆక్రమణపై జేసీ విచారణ

విడవలూరులో రైతులను విచారిస్తున్న జేసీ వెంకటేశ్వర్లు

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరులోని మన్నాథరావుపేటలో ఎల్లేటి కాలువ ఆక్రమించారని రైతు దేవళ్ల శివకోటారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జేసీ వెంకటేశ్వర్లు శుక్రవారం విచారించారు. కాలువ ఆక్రమణ పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆక్రమించి నిర్మించిన రేకుల షెడ్డును తొలగించాలని ఆదేశించారు. అదేవిధంగా మరో కాలువ ఆక్రమణకు గురైందని తెలుపగా రికార్డుల్లో ఆ కాలువ లేదని ఫిర్యాదుదారునికి వివరించారు. రైతు శివకోటారెడ్డి మాట్లాడుతూ కాలువ లేకపోతే తన పొలానికి నీటి వసతి కల్పించాలని అధికారులను కోరారు. జేసీ వెంట తహసీల్దారు చంద్రశేఖర్, ఆర్ఐ సలాం, వీఆర్వో, సర్వేయర్లు ఉన్నారు.

జీవనశైలి మార్పులతో పెరుగుతున్న వ్యాధులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: జీవన ప్రమాణాల్లో మార్పుల వలన క్యాన్సర్ వ్యాధి వేగంగా వ్యాపిస్తుందని నెల్లూరు రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యాధికారిణి లక్ష్మీ తెలిపారు. గూడూరులోని సునీతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సారంగం శ్రీనివాసులు, సులక్ష్మీ, కన్యా కుమారి తదితరులు పాల్గొన్నారు.

రోగులతో మర్యాదగా వ్యవహరించాలి

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే రోగులతో మర్యాదగా వ్యవహరించాలని జిల్లా అదనపు వైద్యాధికారి ఖాదర్‌వలి అన్నారు. ఇందుకూరుపేట మండలం జగదేవీపేటలో ఉన్న పీహెచ్‌సీని శుక్రవారం సందర్శించారు. మండలంలో లెప్రసీ బాధితుల వివరాలు, కొత్తగా నమోదైన కేసుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి కిశోర్ కుమార్, సూపర్‌వైజర్ సతీష్‌బాబు, స్టాఫ్ నర్సు మొహన తదితరులు పాల్గొన్నారు.

అక్కంపేట అభివృద్ధికి కృషి

మనుబోలు, న్యూస్‌టుడే: అక్కంపేట గ్రామాభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నామని సర్పంచి జాంబవతమ్మ పేర్కొన్నారు. మండలంలోని అక్కంపేట పంచాయతీ సర్పంచి నారపరెడ్డి జాంబవతమ్మ సుమారు రూ.2.50 లక్షలు తన సొంత నిధులతో ఎలక్ట్రికల్ ఆటోను ఏర్పాటు చేయడంతో శుక్రవారం ఎంపీడీవో జలజాక్షి చేతులమీదుగా ప్రారంభించారు. గ్రామాల్లో చెత్త సేకరణకు ఎలక్ట్రికల్ ఆటోను ప్రారంభించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గరుడయ్య, నాయకులు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలించే ఎలక్ట్రికల్ ఆటో ప్రారంభిస్తున్న సర్పంచి, ఎంపీడీవో

తాగునీటి వృథా..!

కోట మండలం గోపాల్‌రెడ్డి ప్రతిమ రోడ్డులో మూడు రోజుల క్రితం పంచాయతీకి సంబంధించిన పైపులైన్ ధ్వంసమైంది. నీరంతా రోడ్డు పాలవుతుంది. దీనికి తోడు నీరు బురదమయమై కలుషితమవుతున్నాయి. ఇప్పటికైనా రోగాల బారిన పడకముందే అధికారులు స్పందించి నీటి వృథా అరికట్టాల్సిన అవసరముంది. పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ వెంటనే మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. – **న్యూస్‌టుడే, కోట**

పోలీసులు హెచ్చరించినా బేఖాతరు

కోటలోని బాలికల ఉన్నత పాఠశాల భవనాల సమీపంలోనే నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు ఇక్కడ వాహనాలు పార్కింగ్ చేయకూడదని నోటీసు బోర్డులు ఏర్పాటు చేసి పలువురిని హెచ్చరించారు. అయినప్పటికి అక్కడే వాహనాలు పెడుతున్నారు. ఎస్సై పవన్‌కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా పార్కింగ్ చేస్తే కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. – **న్యూస్‌టుడే, కోట**

మూడు నెలలకే మూలనపడ్డాయి

పొదలకూరు మేజరు పంచాయతీ ఆధ్వర్యంలో శుద్ధి నీరు రెండు రూపాయలకే అందించాలని మూడు చోట్ల ప్లాంట్లు రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. అయితే అవి ప్రారంభించిన తరువాత కనీసం మూడు నెలలు కూడా పనిచేయక మొరాయించాయి. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి తిరిగి పునరుద్ధరించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, పొదలకూరు**

ఉన్నది కూల్చేసి.. నిర్మాణం నిలిపేసి

ఏదైనా పనిచేస్తే రైతులకు, స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చేయాలి.. అయితే స్థిరాస్తి వ్యాపారుల లబ్ధి కోసం అధికారులు చేస్తున్న పనులు రైతులు, స్థానిక ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. ఏడాది క్రితం కోడూరు కాలువపై చింతోపు వద్ద వంతెన నిర్మాణం చేపట్టేందుకు ఉన్నది తొలగించారు. పనులు ప్రారంభించిన తరువాత అసంపూర్తిగా నిలిపేశారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మూగజీవాలు కాలువలో పడుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. – **న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు**

కుళాయి ఇలా.. నీరు పట్టుకునేదెలా..

ముళ్లచెట్ల మధ్య కనిపిస్తున్న మంచి నీటి కుళాయి మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీలోనిది. ఇక్కడి రక్షిత నీటి పథకం నుంచి కుళాయిల ద్వారా మంచి నీటిని విడుదల చేస్తున్నారు. ముళ్లచెట్ల మధ్యలో ఉండడంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. మండల అధికారులు సమస్య పరిష్కరించాలని విన్నవిస్తున్నారు. – **న్యూస్‌టుడే, సైదాపురం**

లారీ ఢీకొని వృద్ధుడి దుర్మరణం

గూడూరు పట్టణం : గూడూరు పట్టణ సమీపంలో పోటుపాలెం జాతీయ రహదారి కూడలి వద్ద ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొనడంతో వృద్ధుడు మృతిచెందిన ఘటన శుక్రవారం జరిగింది. గ్రామీణ ఎస్సై తిరుపతయ్య వివరాల మేరకు... చిత్తూరు జిల్లాకు చెందిన రామమూర్తి(64) చిల్లకూరులో వంట మాస్టర్‌గా పనిచేస్తూ జీవిస్తున్నారు. పనుల నిమిత్తం బయటకొచ్చి తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో చెన్నై నుంచి నెల్లూరు వైపు వెళుతున్న లారీ, ద్విచక్రవాహనంపై వెళుతున్న రామమూర్తిని ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వృద్ధురాలి బలవన్మరణం

కోట : శ్యాంసుందరపురానికి చెందిన పద్మమ్మ(55)అనే వృద్ధురాలు శుక్రవారం జీవితంపై విరక్తితో విష గుళికలు తిని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల కథనం మేరకు.. పద్మమ్మ ప్రైవేట్ వైద్యశాలలో పని చేస్తూ జీవనం సాగిస్తుండగా ఒక కుమారుడున్నారు. శుక్రవారం విషగుళికలు తిని అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రికి వైద్య చికిత్సల నిమిత్తం తీసుకెళ్లగా మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

కలువాయి, న్యూస్‌టుడే: మండలంలోని కలువాయి- తోపుగుంట మధ్య పొలాల్లో శుక్రవారం ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పరిశీలించి కలువాయిలోని వృద్ధుల ఆశ్రమంలో ఉంటున్న సురేశ్‌గా గుర్తించారు. ఎస్సై కోటయ్య కేసు నమోదు చేసి పంచనామాకు తరలించారు.

కలకలం రేపిన చిన్నారి మృతదేహం

ఇందుకూరుపేట: ఇందుకూరుపేటలోని జగనన్న కాలనీలో ఐదు నెలల చిన్నారి మృతదేహం కలకలం రేపింది. ఎస్సై నాగార్జునరెడ్డి వివరాల మేరకు.. స్థానికంగా నివాసముండే ఉండే మహిళ మగ బిడ్డకు జన్మనిచ్చింది. తీవ్ర అనారోగ్యంతో చిన్నారి చనిపోగా మృతదేహాన్ని తక్కువ లోతులో పూడ్చారు. కుక్కలు గుంతను తవ్వి మృతదేహాన్ని బయటకు తీశాయి. పోలీసులు విచారించి సంబంధీకులను గుర్తించి వారితో మాట్లాడారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

సైదాపురం: రైతుకు పాసు పుస్తకం ఇస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

గూడూరు, సర్వేపల్లి, వెంకటగిరి, కోవూరు బృందం, న్యూస్‌టుడే : ప్రజల సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. సైదాపురంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ సమస్యల్ని అర్జీల రూపంలో విన్నవించారు. మండలంలో దాదాపు 288 సమస్యలపై అర్జీలు అందాయని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. రీసర్వే నిర్వహించిన జోగిపల్లి, సముద్రాలవారి కండ్రిగ గ్రామాల్లోని రైతులకు భూమిహక్కును కల్పిస్తూ పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన చేతులమీదుగా అందించారు. గూడూరు మండలం అయ్యవారిపాలెంలో పట్టాదారు రైతులకు తహసీల్దారు ప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు కొండూరు వెంకటేశ్వర్లురాజు అందజేశారు. వెంకటాచలం మండలం నాగులవరం, కంటేపల్లి, ముత్తుకూరు మండలం నారికేళ్లపల్లిలో రెవెన్యూ ప్రత్యేక గ్రామ సభలు ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. కోట మండలం నెల్లూరుపల్లిలో 173 మందికి పాసుపుస్తకాలు ఇచ్చామని అధికారులు తెలిపారు. చిల్లకూరు తహసీల్దార్ శ్రీనివాసులు, ఇందుకూరుపేట మండలం కొత్తూరులో తహసీల్దారు మురళి, పడుగుపాడులో తహసీల్దారు సుబ్బయ్య, మనుబోలు మండలం బద్దెవోలులో అందజేశారు. ● పొదలకూరు మండలంలో రీసర్వే జరిగిన నందివాయి, డేగపూడి రాజుపాళెం గ్రామాల్లో 214 రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది. ఈకేవైసీ కూడా చేసి ఇవ్వాల్సి ఉండడంతో సర్వర్ పని చేయక 20 మందికి ఇచ్చామని తహసీల్దారు శివకృష్ణయ్య తెలిపారు. నందివాయిలో 180 మందికి 17, డేగపూడిరాజుపాళెంలో 34 మందిలో ముగ్గురికి మాత్రమే ఇచ్చామన్నారు. మండలంలో రీసర్వే జరిగిన 17 గ్రామాల్లో ఈనెల తొమ్మిది నాటికి పంపిణీ చేయాల్సి ఉందన్నారు. కొన్ని పుస్తకాలకు ఫొటోలు లేకుండా వచ్చాయని వాటిని మరోసారి అప్‌లోడ్ చేయాల్సి ఉందని చెప్పారు.

గూడూరులో రైతుకు పాసుపుస్తకం ఇస్తున్న తహసీల్దారు ప్రసాద్

వెంకటాచలం: పాసుపుస్తకాలు చూపుతున్న మహిళా రైతులు

లారీని ఢీకొని తీవ్రగాయాలు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: రోడ్డుపై లారీని నిలిపి ఉండడంతో ద్విచక్రవాహనచోదకుడు ఢీకొని తీవ్రగాయాలపాలయ్యాడు. బుచ్చి పురపాలక పరిధిలో ముంబయి రోడ్డుపై టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. బుచ్చిరెడ్డిపాళెం అనసూయానగర్‌కు చెందిన శీనయ్య రోడ్డుపై వెళుతుండగా టోల్‌ప్లాజా సమీపంలో రోడ్డులో లారీ ఆగింది. ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనంతో లారీని ఢీకొని తీవ్ర గాయాలై అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. దీనిపై పోలీసుల వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

విడవలూరు, న్యూస్‌టుడే: గతేడాది సెప్టెంబరులో వావిళ్లలో గుంజి నాగమ్మ ఇంట్లో అరవై గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేసిన కేసులో నిందితులు నరేశ్, వజ్రమ్మ, మధులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద 40 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సురేంద్రబాబు శుక్రవారం తెలిపారు. ఎస్సై నరేశ్‌ను ఎస్పీ అభినందించినట్లు పేర్కొన్నారు.

జూద స్థావరంపై దాడులు

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు మండలం ముదిగేడు గ్రామ పొలాల్లో కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించామని ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో రెండుకోళ్ళు, రూ.3000 నగదు ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

In The Court of The 1st Addl. Junior Civil Judge, Nellore
E.P.No.214/2023
O.S.No.155/2015
Bisetti Venkateswarlu ..D.H.R.
Vs
1. Veerepalli Indiramma
2. Veerepalli Siva Prasad ..J.D.Rs.

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్స్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తేదీ: 20-01-2026న ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

Sri Potti Sriramulu Nellore District, Gudur District Registration, Bujabuja Nellore, Sub-Registration, Kasumur Grama Panchayat, Kasumur Village, V.Sathram Mandal, Sy.No.386/1 an Extent of Ac.2.40 cents, Wet Land Within the following **Boundaries: East:** Road, **South:** Land of Veerepalli Babu Rao, **West:** Land of Baddika Bangaraiah, **North:** Road to some extent and the land of Marpidi Chalamaiah to some extent. With all easementary rights.

D.H.R. Value Rs.3,00,000-00
Market Value Rs. 22,72,800-00
Amina Value Rs.28,80,000-00

రామిరెడ్డి రోజారెడ్డి
డిక్రీ హోల్డర్ తరఫు అడ్వకేట్, నెల్లూరు.
Cell:94408 47450

ప్రచార ఆర్భాటం దండి..
పంచాయతీ ఆదాయానికి గండి

● నిత్యం గ్రామాల్లో వివిధ ప్రకటనలకు సంబంధించి ఫ్లెక్సీలు, బోర్డులు వెలుస్తుంటాయి. వ్యక్తిగతానివి కొన్నయితే, వ్యాపార ప్రకటనలు మరికొన్ని.. మేజర్ పంచాయతీలు మొదలుకొని పల్లెల్లో సైతం ప్రచారాలకు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక పంచాయతీ అధికారుల అనుమతి తప్పనిసరి కొందరు నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతోంది.

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

పొదలకూరు- నెల్లూరు మార్గంలో భారీ ఫ్లెక్సీలు, బోర్డులు

గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో 354 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జనాభా దృష్టిలో ఉంచుకొని అధికారులు ఆదాయ లక్ష్యాలను నిర్దేశిస్తారు. ఇంటి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్సు వంటివి ఉన్నాయి. స్థానికంగా ఫ్లెక్సీలు, బోర్డుల ఏర్పాటుకు సైతం పన్నులు వసూలు చేయాలి. వీటిని ఎక్కడైతే ఏర్పాటు చేస్తారో అక్కడి పంచాయతీ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే అనుమతిస్తారు. ఫ్లెక్సీలు, బోర్డుల కొలతలు ఏర్పాటు చేసిన రోజుల మేరకు పన్ను విధిస్తారు. దీని వలన ఆదాయం పెరగడంతో పాటు ఉన్నతాధికారులిచ్చిన లక్ష్యాలను సులువుగా చేరుకోవచ్చు.

అనుమతులున్న ఫ్లెక్సీలు, బోర్డులెన్ని..?

నాలుగు నియోజకవర్గాల పరిధిలో రోడ్డుకిరువైపులా భారీ ఫ్లెక్సీలు, బోర్డులు అధికారుల అనుమతులు తీసుకుని ఏర్పాటు చేసుకున్నవి ఎన్నంటే చెప్పడం సందిగ్ధమే. రోజుకో గ్రామంలో ఫ్లెక్సీలు వెలుస్తున్నా నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి పంచాయతీ అధికారులు పన్నులు విధించడం లేదనే విమర్శలున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేని ఫ్లెక్సీలు, బోర్డులు తొలగించాలని విన్నవిస్తున్నారు.

నియోజకవర్గాల వారీగా పంచాయతీలు..	
గూడూరు	75
కోవూరు	81
సర్వేపల్లి	116
వెంకటగిరి	82

వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డిప్యూటి రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ - నెల్లూరు వారి ఉత్తర్వులు మేరకు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా తిరుపతి జిల్లా నందలి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, కోట బ్రాంచికి అనుబంధ సంఘం అయిన చిట్టేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. L1177 చిట్టేడు నందు ఈ క్రింది తెలుపబడిన బకాయిదారుడు తమ కుటుంబ అవసరముల నిమిత్తం అప్పు తీసుకుని ఇంతవరకు పూర్తిగా చెల్లించనందున వారిపై చిట్టేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. L1177, చిట్టేడు వారు డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను ఈ క్రింద చూపబడిన స్థిరాస్తులను సేల్ ఆఫీసరు, డిఆర్ / ఓయస్‌డి వారి కార్యాలయము, నెల్లూరు వారిచే ఈ క్రింద తెలుపబడిన తేదీలో బహిరంగముగా ఆయా ప్రదేశములో వేలము వేయబడును. వేలము పాటకు సంబంధించిన ఇతర షరతులను ముఖ్య కార్యనిర్వహణాధికారి, చిట్టేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, చిట్టేడు వారి వద్ద నుండి గాని లేక సేల్ ఆఫీసర్ వారి కార్యాలయము జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నెల్లూరు వారి నుండి గాని పొందవచ్చును.

వరుస సంఖ్య	తీర్పు బకాయిదారుని పేరు, చిరునామా	జప్తు పిటిషను నెంబరు	రావలసిన బకాయి మొత్తము	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు: సర్వే నెంబరు	విస్తీర్ణం ఎకరాలలో	వేలము వేయబడు తేది మరియు సమయము	వేలము వేయబడు స్థలము
1.	చిట్టేటి వేణయ్య తండ్రి క్రిష్ణయ్య మద్దాలి కండ్రిగ(గ్రా) కేశవరం పోస్టు కోట మండలము తిరుపతి జిల్లా	59/25-26	రూ. 1224661 + వడ్డీ + ఇతర ఖర్చులు	354/P3	2-23	తేది 08-1-2026 ఉదయం 11.00 గంIIలకు	గ్రామ సచివాలయం మద్దాలి (గ్రా) కేశవరం పోస్టు కోట (మం) తిరుపతి జిల్లా
				వెరశి	2-23		

CEO : చిట్టేడు PACS
Cell: 9441037414

జి.వెంకట్, సేల్ ఆఫీసర్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, నెల్లూరు. సెల్: 99515 30046

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

హుండీ లెక్కింపులో భక్తులు, బ్యాంకు సిబ్బంది, దేవాదాయశాఖ అధికారులు

రంగడి హుండీ ఆదాయం రూ.27.25లక్షలు

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు జరిగింది. ఆగస్టు 22వ తేదీ నుంచి శుక్రవారం వరకు 132 రోజులపాటు భక్తులు వేసిన కానుకలను లెక్కించారు. 30న తేదీ ముక్కోటి ఏకాదశి, నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీల్లో రూ.9,52,792 వచ్చిందని అధికారులు తెలిపారు. అన్ని హుండీల లెక్కలను కలిపితే రూ.27,25,772 వచ్చినట్లు ఈవో శ్రీనివాసులురెడ్డి వివరించారు.

విద్యుత్తు సమస్యలకు తక్షణ పరిష్కారం

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్‌ఈ రాఘవేంద్ర

నెల్లూరు(విద్యుత్తు), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతి మంగళ, శుక్రవారాలు 'కరెంటోళ్ల జనం బాట' కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఎస్‌ఈ కె.రాఘవేంద్ర తెలిపారు. విద్యుత్తు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'కరెంటోళ్ల జనం బాట' కార్యక్రమం శుక్రవారం నగరంలోని కిసాన్ నగర్‌లో జరిగింది. ఎస్‌ఈ కె.రాఘవేంద్ర పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్తు వేలాడుతున్న తీగలు, దెబ్బతిన్న స్తంభాలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు తదితర సమస్యలను తెలుసుకొని ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి తక్షణ పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈలు బాలకృష్ణ, శ్రీధర్, డీఈఈ సునీల్‌కుమార్, ఏఈ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాసుపుస్తకాలపై నాయకుల ఫొటోలకు స్వస్తి

పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: గతంలో లాగా పట్టాదారు పాసుపుస్తకాలపై రాజకీయ నాయకుల ఫొటోలకు స్వస్తి పలికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక మంచి మార్పునకు నాంది పలికారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరురూరల్ నియోజకవర్గం పరిధిలోని కాకుపల్లిలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగు వేల పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉంటాం

నెల్లూరు(నగరపాలకసంస్థ): నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి రోజూ ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటలకు వరకు ప్రజలకు అందుబాటులో ఉంటామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, క్లస్టర్ ఇన్‌చార్జులు జలదంకి సుధాకర్, సాబీర్‌ఖాన్, కపర్తి గంగాధర్, కో క్లస్టర్ ఇన్‌ఛార్జి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

నెల్లూరు(రవాణా): రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం రవాణా శాఖ అధికారులు వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అక్కడ పనిచేసే సిబ్బందికి, దగ్గరలోని స్వాతి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంవీఐ గోపినాయక్ తెలిపారు. కార్యక్రమంలో రవాణాశాఖ సిబ్బంది స్వప్న, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

దోమా.. కుట్టకే!

ఫాగింగ్ మరిచిన నగరపాలక సంస్థ

నెల్లూరు నగరం వైఎస్ఆర్‌నగర్‌కు చెందిన శ్రీనివాసులు ప్రైవేటు ఉద్యోగి. మధ్య తరగతికి చెందిన ఆ కుటుంబం ఇంటిలోని దోమలను పారదోలడానికి రసాయన మందు ఉపయోగిస్తున్నారు. మందు కొనుగోలుకు నెలకు రూ.150 ఖర్చు చేస్తున్నారు. ఏడాదికి సుమారు రూ.1800 చేస్తున్నారు. అయినా దోమల బెడద తప్పడం లేదు. దోమకాటుతో ఇంట్లో పిల్లలు, పెద్దలు తరచూ జ్వరాల బారిన పడుతున్నారు. దీంతో వైద్య ఖర్చులకు ఏడాదికి కనీసం రూ.20 వేలు ఖర్చు చేస్తున్నారు.

ఈ సమస్యను ఒక్క శ్రీనివాసులదే కాదు.. నగరంలో లక్షలాది మంది ఎదుర్కొంటున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నెల్లూరులో వేల సంఖ్యలో దోమలు వృద్ధి చెందుతున్నా.. వాటి నివారణకు రూ.లక్షలు వెచ్చిస్తున్నా.. ఫలితం లేదు. పాలకవర్గం ఉన్నా.. లేనట్లుగానే ఉంది. మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడం, ఫాగింగ్ చేపట్టకపోవడంతో దోమలు నగరవాసుల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయి. ఏటా 100కి పైగా డెంగీ కేసులు నమోదు కావడం గమనార్హం.

యంత్రాలెక్కడ..?: గతంలో దోమల నియంత్రణ పరికరాన్ని రూ.8.5 లక్షలతో కొన్నారు. ఇలాంటివి నగరంలో మూడు ఉన్నాయి. వీటిని ఉపయోగించకుండా నిరుపయోగంగా మార్చారు. 54 డివిజన్లలో

రోడ్డుపై పారుతున్న మురుగు

ఫౌంటెయిన్‌లో దోమల లార్వా

పంపింగ్ యంత్రాలు అందించినా వాటిని వినియోగించడం లేదు. ఇటీవల మరో అయిదు కొనుగోలు చేశారు. వాటిని వినియోగించిన దాఖలాలు లేవు. నగరంలో పారిశుద్ధ్య కార్మికులు 1,477 మంది ఉన్నారు. వీరిలో ఔట్‌సోర్సింగ్ 877, పర్మినెంట్ 350, ప్రైవేటుగా 250 మంది ఉన్నారు. సిబ్బంది కొరతలేకున్నా ఎక్కడికక్కడ చెత్త కనిపిస్తోంది.

● దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ నందన్ తెలిపారు.

ఏటా నిధులు కేటాయిస్తున్నా..

నగరంలో 54 డివిజన్లు ఉండగా.. సుమారు పది లక్షల మంది జనాభా ఉన్నారు. నగరంలో యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ సక్రమంగా చేయడం లేదు. దీంతో పాటు స్ప్రేయింగ్ కూడా చేయాల్సి ఉన్నా.. ఎక్కడా కానరావడం లేదు. నగరపాలకసంస్థ బడ్జెట్‌లో దోమల నివారణ ఫాగింగ్‌కు రూ.30లక్షలు, ఆయిల్‌బాల్స్‌కు రూ.20లక్షలు, స్ప్రేయింగ్‌కు రూ.5లక్షలు కేటాయించారు. ఏటా బడ్జెట్ కేటాయించి నిధులు ఖర్చు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో నివారణ జరగడం లేదు. వీటితో పాటు పారిశుద్ధ్యం మెరుగుకు మరో రూ.10 కోట్ల వరకు ఖర్చు పెడుతున్నారు.

భవన నిర్మాణ అనుమతులు సరళీకృతం

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: మంత్రి నారాయణ ఆలోచనల మేరకు పట్టణ ప్రణాళిక విభాగంలో భవన నిర్మాణ అనుమతులను సరళీకృతం చేశారని నగరపాలకసంస్థ ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల అమలుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని, విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కమిషనర్ వైవో నందన్ మాట్లాడుతూ పథకాలను ఇప్పటి వరకు సద్వినియోగం చేసుకోని యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి సిటీప్లానర్ రఘునాథరావు, అసిస్టెంట్ సిటీప్లానర్ వేణు, సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, టీపీఆర్‌వో వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

భోగి మంటల్లో పర్యావరణ హిత వస్తువులనే వాడాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ): రానున్న భోగి పండగలో పర్యావరణ హితమైన వస్తువులనే భోగిమంటలో వేయాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. శుక్రవారం కార్యాలయంలో దిపీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సత్కరించి జ్ఞాపికను అందించారు. అనంతరం భోగి మంటలో హానికరమైన ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకూడదన్న ప్రచారం కల్పించే కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆవుపేడతో చేసిన పిడకలు, తాటాకులు, పాత వస్తువులు భోగిమంటలో వేయాలని తెలిపారు. టైర్లు, ట్యూబులు, ప్లాస్టిక్‌తో చేసిన వస్తువులు, రబ్బర్లు వేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి, అసోసియేషన్ సభ్యులు శాఖవరపు వేణుగోపాల్, ప్రసాద్ పాల్గొన్నారు.

పిన్నెల్లికి వైకాపా నేతల పరామర్శ

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని శుక్రవారం ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పరామర్శించారు.

పబ్లిక్ ప్రకటన

నా క్లయింటు ఘడియూరం విశ్వేశ్వర ప్రసాద్ తండ్రి లేట్ లక్ష్మీనరసయ్య నెల్లూరు యావన్మందికి తెలియజేయడం ఏమనగా తండ్రి లేట్ లక్ష్మీనరసయ్య తల్లి లేట్ కామేశ్వరమ్మకు 9 మంది సంతానము కలిగి ఉన్నారు. కాని నా క్లయింటుకు అన్నగారు అయిన లేట్ ఘడియూరం సుధాకృష్ణ మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు గూడూరులో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. కాని తేది 28-5-2021న ఆరోగ్యము బాగాలేనందున చనిపోయినాడు. ఘడియూరం సుధాకృష్ణకు రావలసిన బెనిఫిట్స్ మరియు డెత్ బెనిఫిట్స్‌ను నా క్లయింట్ ఘడియూరం విశ్వేశ్వరప్రసాద్‌కు ఇవ్వమని నా క్లయింట్ అన్నలు, అక్కలు, చెల్లెళ్లు ఎలాంటి అభ్యంతరములు ఉండవని అఫిడవిట్స్ ఇచ్చి ఉన్నారు. కాని ఎవ్వరికైనను ఏలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది 5-1-2026న జూనియర్ సివిల్ జడ్జి (డివిజన్) కోర్టు, గూడూరులో తెలుపుకొనవలసినది.

బి.ఎస్.రంగరాజన్, B.Com., B.L., అడ్వకేట్, నెల్లూరు సెల్ : 63039 81233

In the Court of the Principal Junior Civil Judge : Nellore
E.P.No. 65 / 2025
O.S.No. 736 / 2020
Bhogyam Venkata Rajesh Babu - DHR
Vs
Konduru Nageswari -JDR
Notice to JDR

Konduru Nageswari, W/o Late Venkateswarlu, R/o. DNo. 27-2-783, (27-10-528), Chunduru Leelavathi Nagar, NTR Nagar Road, Saraswathi Nagar, Nellore City, SPSR Nellore District.

పై నెంబరు కేసులో డిక్రీ హోల్డరు మీ మీద పై వారి కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డరు 21 రూల్ 66 నోటీసు నిమిత్తం తేది **19-1-2026**న వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం **10-30** గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

B.V.Sudheer Kumar, B.Com., LLB **Advocate, Nellore**

గుంత.. ప్రయాణికుల చింత

నెల్లూరు నగరం కొండాయపాలెం గేట్ మిలటరీకాలనీ వద్ద సైనిక భవన్ పరిసరాల్లో అప్రోచ్ రోడ్డు అధ్వానంగా ఉంది. గుంతలా మారడంతో అందులో మురుగునీరు చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయి. రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట)

ప్రమాదకర ప్రయాణం

నెల్లూరులోని ఎస్పీ కార్యాలయం ఎదురుగా ట్రాక్టరు ట్రక్కుపై ఓ కుటుంబం ప్రయాణిస్తున్న దృశ్యం ఇది. కూలీలు ఆటోలో వెళ్లాలంటే ఛార్జీలు అధికంగా చెల్లించాల్సి వస్తోంది. ప్రమాదకరంగా ట్రాక్టర్ ట్రక్కులో పేర్చిన ఇటుకలపై కూర్చొని ఇలా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నగరంలోని పరమేశ్వరి అవెన్యూలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్, ఫ్యూజ్‌బాక్స్‌లను చెట్లకొమ్మలు, తీగలు అల్లుకుంటున్నాయి. వీటివల్ల తరచూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని, ప్రమాదం పొంచి ఉందని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి మొక్కల తీగలు, చెట్టకొమ్మలు తొలగించాలని, చుట్టూ రక్షణ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(విద్యుత్తు)

బీపీఎస్ పథకం ఉపయోగించుకోండి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: అనుమతులు అతిక్రమించి చేపట్టిన నిర్మాణాలకు బీపీఎస్ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకునేలా చర్యలు తీసుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ పట్టణ ప్రణాళిక విభాగ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. పొగతోటలో భవనాలకు సంబంధించి ప్లాన్ మంజూరు, ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్సులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సిటీప్లానర్ రఘునాథరావు, ఈఈ రహంతుజానీ తదితరులు పాల్గొన్నారు.

15 రోజులకోసారి ప్రజా దర్బార్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: మంత్రి నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగర నియోజకవర్గంలో ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం 5/2, 13/1, 42/1, 50/1 వార్డు సచివాలయాల పరిధిలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులు, రోడ్లు, విద్యుద్దీపాలు, కాలువల నిర్మాణం తదితర అంశాలతో పాటు నూతన పింఛన్లు, ఇంటి స్థలాలకు పెద్దఎత్తున వినతులు వస్తున్నాయన్నారు. కార్పొరేటర్ కరిముల్లా, ప్రత్యేక అధికారి వాసుబాబు తదితరులు పాల్గొన్నారు. ●

నెల్లూరు(కలెక్టరేట్): నెల్లూరు నగరపాలకసంస్థ ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ కలెక్టర్ హిమాన్షు శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలిసి సత్కరించి, పూలబొకేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రూ.20కే కిలో గోధుమ పిండి

గోధుమ పిండిని పంపిణీ చేస్తున్న జేసీ వెంకటేశ్వర్లు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా రూ.20కే కేజీ గోధుమ పిండి అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం నగరంలోని కోటమిట్టలో గోధుమ పిండి పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలోని 109 షాపుల్లో కార్డుదారునికి కిలో వంతున అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి బి.లీలారాణి, ఏఎస్‌వోలు లక్ష్మీనారాయణ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Hon'ble I Additional Civil Judge (Senior Division) : Nellore
I.A. No: 40 /2025
I.P. No. 44/2019
Kondragunta Suresh
... Petitioner/ Petitioner
Vs.
1. Chilaka Padmaja Reddy
2. Shaik Khadar Basha
3. Kundanoor Suseela
4. Chilaka Krishna Reddy
... Respondents/ Respondents
Notice to Proposed Party
R4. Chilaka Krishna Reddy

పై నెంబరు కేసులో పిటిషనర్ మీపై ప్రపోస్డ్ పార్టీగా మిమ్మల్ని చేర్చమని పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు I.P. పిటిషన్‌లో మీ నోటీసు నిమిత్తం తే. 6-1-2026దికి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా వేసిన రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల సదరు పిటిషన్‌లో మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

ఎం.రమేష్ బాబు,
పిటిషనర్ తరఫు అడ్వకేట్, నెల్లూరు.

గ్రామాల్లో ఇంటింటా చెత్త సేకరణ తప్పనిసరి

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలో ఇంటింటా చెత్తసేకరణ తప్పనిసరిగా చేయాల్సిందే అని డీపీవో డి.వసుమతి ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో డీడీవోలు, డీఎల్‌పీవోలు, ఉప ఎంపీడీవోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక పారిశుద్ధ్య పనులు ప్రతి గ్రామంలో జరగాలన్నారు. సంక్రాంతి నాటికి అన్ని గ్రామాలు పరిశుభ్రంగా కనిపించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు శుభ్రం చేసి స్వచ్ఛమైన నీటిని అందించాలన్నారు. అందుకు ఏ లోపం వచ్చినా, స్థానిక అధికారులదే బాధ్యత అని స్పష్టం చేశారు.

సమీక్షలో అధికారులకు సూచనలు ఇస్తున్న డీపీవో వసుమతి

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: మనుమసిద్ధినగర్ మెయిన్‌రోడ్డులో కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. రోడ్డుపై గుంపులుగా చేరడంతో ప్రజల భయభ్రాంతులకు గురవతున్నారు. – లలిత్, స్థానికులు

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి

? టక్కేమిట్టలో కాలువలు సరిగా శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. – సుకన్య, స్థానికురాలు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.
– డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

? నగరంలోని పరమేశ్వరి నగర్ మూడో వీధిలో పందుల సంచారం ఎక్కువగా ఉంది. కొన్ని చనిపోయి దుర్వాసన వస్తోంది. –దేవిశ్రీ

✓పందులను నగరానికి దూరంగా తరలిస్తాం.
– డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అరవిందనగర్ ప్రాంతంలో వేగ నిరోధకాలు అధికంగా ఉన్నాయి. రాకపోకలకు సమస్యగా మారింది. – శ్రీనివాసులు, స్థానికుడు

✓ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – నందన్, కమిషనర్

–న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

కొత్త సంవత్సరం వేళ తెగ తాగేశారు..

గతేడాది కంటే రూ.4.21కోట్లు అధికంగా విక్రయం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది రూ.4.21కోట్ల విలువైన మద్యం అధికంగా తాగేశారు. జిల్లాలో 200 మద్యం దుకాణాలు ఉండగా, 34 బార్లు ఉన్నాయి. వీటిలో సగటున రోజుకు రూ.4కోట్ల మేర విక్రయాలు సాగుతుంటాయి. నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబరు 29న జిల్లాలో రూ.11,69,40,224, 30న రూ.9,07,44,902, 31న రూ.8,46,72,331, జనవరి ఒకటో తేదీన సుమారు రూ.1.27కోట్ల విలువజేసే మద్యాన్ని తాగారు. గతేడాది డిసెంబరు నెలలో రూ.139.58కోట్ల మద్యం విక్రయాలు జరగ్గా.. ఈ ఏడాది రూ.143.79 కోట్ల మేర జరిగినట్లు అధికారులు తెలిపారు.

ప్రయాణికుల భద్రతకు ఆర్టీసీ ప్రాధాన్యం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఛైర్మన్, అధికారులు

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ప్రయాణికుల భద్రతకు ఆర్టీసీ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. నెల్లూరు ఆర్టీసీ-1 డిపో గ్యారేజీలో శుక్రవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల నిబద్ధత వల్లే ఆర్టీసీలో సురక్షిత ప్రయాణం సాధ్యమనే గుర్తింపు వచ్చిందన్నారు. ఈ గుర్తింపును నిలబెట్టుకునేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఆర్టీసీ ఈడీ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చే బాధ్యత డ్రైవర్లదేనని చెప్పారు. ఈ సందర్భంగా మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీపీటీఓ షమీమ్, డిప్యూటీ సీఎంఈ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సిటీఎం రమేష్, నెల్లూరు-1, 2 డిపో మేనేజర్లు వెంకటేశ్వర్లు, కరిమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

మినీ బైపాస్‌లో బార్డర్ లైన్ పనులు

రోడ్డుపై బార్డర్ లైన్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో శెట్టిగుంట కూడలి నుంచి అయ్యప్పగుడి ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు కొత్త లేయర్ వేయడంతోపాటు, విస్తరణ పనులను రూ.14.69 కోట్లతో చేశారు. 90శాతానికి పైగా పనులు పూర్తి చేసి నెలలు గడిచిపోయింది. రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణకు రహదారి చిహ్నాలు, బార్డర్ లైన్స్ తదితర వాటిని ఏర్పాటు చేయలేదు. ఇదే విషయమై 'రోడ్డు సరే.. హెచ్చరికలేవీ? శీర్షికతో గతనెల 29న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి రోడ్డు చివర్ల, మధ్య బార్డర్ లైన్ పనులు వేగంగా చేయిస్తున్నారు. ప్రయాణికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నక్ష కార్యక్రమానికి సహకరించండి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: భారత ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలోని భూ వనరుల విభాగం ద్వారా నగరంలోని భూముల సర్వేను ఆధునికంగా, సాంకేతికంగా డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు నక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రజలు సహకరించాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే చేసే సమయంలో ప్రజలు తమ ఆస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను అందించి హద్దులు, ఇతర వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని కోరారు.

సవరణ

తేది: 22.12.2025న ఈనాడు దినపత్రిక నెల్లూరు ఎడిషన్‌లో ప్రచురితమైన మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, బద్వేల్ వారి యొక్క కోర్టు ప్రకటన సందు జెడి.ఆర్‌లలో ఒకరైన తిరుపాలయ్య పేరును తిరుపతయ్యగా చదువుకోగలరు.

ఎం.సుధాకర్‌బాబ్జి, వకీలు, కడప

In the Court of the V Addl. District Judge: Nellore
E.P. No. 615 / 2023
ARB Case No. ARC/FSBFL/1104
M/s. Five Star Business Finance Ltd., Represented at present by Authorised Signatory **Praveen Anand Babu Modukuri** Regional Legal Manager - D.Hr.
Vs
1. Judagiri Saikrishna and 2 others - J.Dr.s
Notice
To
Jdr1: Judagiri Sai Krishna. S/o. Hari Babu,
Jdr2: Judagiri Nagamani W/o. Hari Babu,
Jdr3: Judagiri Hari Babu S/o. Govinda Mandadi
J.Drs 1, 2 & 3 are residents of No. 20-988-1, Kondadibba, Mulapeta, Nellore City-524003.

పై నెంబరున డిక్రీహోల్డర్ జె.డి.ఆర్స్ తాలూకు స్థిరాస్తిని జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో E.P. దాఖలు చేసియున్నారు. సదరు E.P.లో మీకు ఆర్డర్ 21, రూల్ 54(1A) నోటీసు నిమిత్తం తే **05-01-2026**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10-30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Ch. సుభాషిణి, B.Sc., B.L.,
డిక్రీహోల్డర్ తరఫు అడ్వకేట్, నెల్లూరు.

పార్వీ సినిమాస్ (ఎం.ఐ) షెడ్యూల్ : తెరపై ఈనాడు

స్క్రీన్ 1.. శంబాలా, అవతార్ ఫైర్ అండ్ ఆష్ 3డి (తెలుగు) స్క్రీన్ 2..ఛాంపియన్, శంబాలా (తెలుగు) స్క్రీన్ 3 ..అఖండ 2, నువ్వు నాకు నచ్చావ్ (తెలుగు) **పార్వీ సినిమాస్ (స్ప్రెస్) ;** స్క్రీన్..1 అవతార్ ఫైర్ అండ్ ఆష్ 3డి, శంబాలా (తెలుగు) స్క్రీన్ 2. ఛాంపియన్, అఖండ2 (తెలుగు) స్క్రీన్ 3 సైకో సిద్ధార్థ, 45, (తెలుగు), ఇక్కిస్ (హిందీ) స్క్రీన్.5.. ధురంధర్ (హిందీ), ఈషా, సైకో సిద్ధార్థ **రైన్ సినిమా షెడ్యూల్** స్క్రీన్..1 అవతార్ ఫైర్ అండ్ ఆష్ 3డి, శంబాలా, వనవీర (తెలుగు) స్క్రీన్ 2. ఛాంపియన్, అఖండ2 (తెలుగు) స్క్రీన్ 3. 45, శంబాలా, మార్క్ (తెలుగు) స్క్రీన్ 4 సైకో సిద్ధార్థ, నీలకంఠా, దురంధర్ (హిందీ)

ఇరుకు రహదారులు.. ఇక్కట్లు

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

రజకవీధిలో పగిలిపోయిన రోడ్డు

నెల్లూరు నగరానికి నడిబొడ్డున ఉన్న రజకవీధిలో సమస్యలు తిష్ఠ వేశాయి. ఓ వైపున వీఆర్‌సీ కూడలి, మరో వైపు ఆచారివీధి నడుమ పలు సందుల కలయికతో వీధి విస్తరించింది. పాత నెల్లూరులో ఈ ప్రాంతంలో ఇది కూడా ఒకటి. వీధుల్లో విద్యార్థినులు, ఉద్యోగులకు ప్రత్యేక హాస్టళ్లు, ప్రముఖ విద్యాసంస్థలు, కంప్యూటర్ సెంటర్లతోపాటు జెరాక్స్ కేంద్రాలు ఉన్నాయి. పట్టుమని 25 అడుగులు కూడా వెడల్పు లేని రహదారులుగా మారిపోయి ఇబ్బందికరంగా మారిపోయింది. చిన్నపాటి వీధులుగా ఉండగా.. వాహనాలు ఉంచేందుకు జాగా లేని పరిస్థితి నెలకొంది. స్థానిక లీలామహల్ థియేటర్ పక్క నుంచి వెళ్లే రోడ్డు మొత్తం కంకర తేలి రోడ్డంతా ధ్వంసమైంది. దాదాపు సంవత్సరం నుంచి ఈ రోడ్డు దారుణంగా ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. స్థానికంగా ఉన్న సంగం నీటి పథకానికి సంబంధించిన పైపులు కూడా పలుచోట్ల ధ్వంసమై నీటి వృథా జరుగుతోంది. పలు నివాసాలకు పథకానికి సంబంధించిన ప్రత్యేక పైపులు కనెక్షన్ ఇవ్వలేదని. రోడ్డు బయటకు పైపులు వదిలేశారని స్థానికులు వాపోతున్నారు. స్థానికంగా ఉన్న మురుగుకాలువలు చిన్నవి కావడంతో వర్షం నీరు సరిగా పోక, చిన్నపాటి వర్షానికే జలమయం అవుతున్నాయి. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

కొత్త రోడ్లు మంజూరు చేయాలి: స్వప్న

రజకవీధి ప్రాంతంలోని పలుచోట్ల రోడ్ల తీరు దారుణంగా ఉంది. గతంలో ఎప్పుడో వేసిన రోడ్లు గుంతలమయంగా మారిపోయాయి. కొత్తవి నిర్మించాలి. కనీసం ప్యాచ్ పనులు కూడా చేయలేదు. ఏ వీధిలో చూసినా ఇదే పరిస్థితి.

అఖిల భారత మహాసభలకు జిల్లా కార్యకర్తలు

నెల్లూరు(ఏసీ నగర్), న్యూస్‌టుడే : విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలకు జిల్లా నుంచి బస్సులు, టెంపోలలో భారీగా ప్రజలు, కార్యకర్తలు వెళ్లారు. శుక్రవారం నగరంలోని మన్సూర్ భవనం నుంచి వెళుతున్న బస్సును మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ తేదీన విశాఖలో భారీ ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

మహాసభలకు వెళుతున్న కార్యకర్తలు

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన శ్రీమతి **తుంగ నైమిషరెడ్డి భర్త సన్నారెడ్డి వినోద్‌కుమార్, కోకాపేట, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ - 500075** అనువారు ఇచ్చిన అనుమతి మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా :- నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **శ్రీమతి ఉద్దండి సుజాత భర్త శ్రీనివాసులు, పప్పులవీధి, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు సిటీ** అనువారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనినారు. సదరు **ఉద్దండి సుజాత** గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **శ్రీమతి మద్దినేని రాగరంజిత భర్త అశోక్‌బాబు** అను వారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయపత్రం **తేది 25-03-2015 డాక్యుమెంటు నెం. 1940/2015** ద్వారా కొనుగోలు చేసినారని, సదరు **రాగరంజిత** గారు సదరు ఆస్తిని **శ్రీ వడ్లమూడి మునిప్రసాద్ తండ్రి మునెయ్య గారి** వద్ద నుండి రిజిష్టర్డు విక్రయపత్రం **తేది 30-08-2003 డాక్యుమెంటు నెం. 9436/2003** ద్వారా కొనుగోలు చేసినారని, సదరు **మునిప్రసాద్** గారు సదరు ఆస్తిని **శ్రీమతి తంబి వెంకటేశ్వరమ్మ భర్త వెంకయ్య** వగైరాల వద్ద నుండి రిజిష్టర్డు విక్రయపత్రం **తేది 20-06-1983 డాక్యుమెంటు నెం. 3058/1983** ద్వారా కొనుగోలు చేసినారని మరియు సదరు **ఉద్దండి సుజాత** గారి వద్ద క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు అనగా రిజిష్టర్డు విక్రయపత్రం **తేది 30-08-2003 డాక్యుమెంటు నెం. 9436/2003** పోయినదని, సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంటు పోయిన విషయం నెల్లూరు నగరం నవాబుపేట పోలీసుస్టేషన్‌లో రిపోర్టు ఇచ్చి, సదరు స్టేషన్ వారి వద్ద నుండి **తేది 23-10-2025**న Nontraceable Certificate కూడా పొంది వున్నారని చెప్పుచున్నారు. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి పరాధీనములు, ఆడమానములు, జప్తులు, లీజులు, క్లయిమ్లు, అగ్రిమెంట్లు, కోర్టు వ్యవహారములు లేవని చెప్పుచున్నారు. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికేని ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేది నుండి 7 రోజుల లోపల ఈ క్రింది అడ్రస్సుకు లిఖిత పూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపుకోవలసినది. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను బద్ధగించవు.

ఆస్తి షెడ్యూలు

నెల్లూరు రి॥డి॥ యిలాకా ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా, నెల్లూరు సబ్-రిజిస్ట్రారులో చేరిన, నెల్లూరు మునిసిపాలిటీలో చేరిన, ప్రస్తుతం నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో చేరిన, **నెల్లూరు బిట్-1 ఏరియాలోని సర్వే నెం. 1765రు య 0-80ట్లు భూమి లే-అవుట్ చేయబడి అప్రూవ్ కాబడిన ప్లాను దాఖలా నెం.112రు ప్లాటు 55 అంకణములు** లేక 367.895 చదరపు మీటర్లు లేక 440 చదరపు గజములు స్థలమునకు హద్దులు : **తూర్పు :** లేఅవుట్ రోడ్డు, **దక్షిణం :** నెం. 112-A రు ప్లాటు, **పడమర :** నెం. 99రు ప్లాటు, **ఉత్తరం :** నెం. 111రు ప్లాటు. **ఈ హద్దులలోని 55 అంకణములు లేక 367.895 చదరపు మీటర్లు లేక 440 చదరపు గజములు ఖాళీ స్థలమున్నూ యీ స్థలమునకు** సంబంధించిన యావత్తు ఈజ్‌మెంటు హక్కులతోటి.

పెనుబాక గంగాధరరెడ్డి, B.Com., B.L.,
అడ్వకేట్, రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు-3. సెల్: 98493 49333

(c) eenadu

ఈనాడు
శ్రీ సత్యసాయి
శనివారం జనవరి 3, 2026

మహిళా రైతుకు పట్టాదారు పాసుపుస్తకాన్ని అందజేస్తున్న మంత్రి, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, తెదేపా నాయకులు

రైతుల సంక్షేమమే కూటమి సర్కారు లక్ష్యం

■ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో మంత్రి సవిత

సోమందేపల్లి, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శుక్రవారం నాగినాయనిచెరువు గ్రామంలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌తో కలిసి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ గతంలో ఇనుప చైన్‌లతో కొలతలు వేయడం వలన కొంతమేర తేడాలు ఉండేవి. ప్రస్తుత ప్రభుత్వం రీసర్వే పనులను డిజిటల్ యంత్రాల సాయంతో చేయిస్తోంది. కొలతలు కచ్చితంగా ఉంటాయి. భూములు ఉన్న రైతులు దగ్గరుండి రీసర్వే పనులు గమనించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రీసర్వే పనులు తప్పులతడకగా మార్చేశారు. ఆపార్టీ నేతలు భూఅక్రమాలకు పాల్పడ్డారన్నారు. మోసాలు, ప్రచార యావతో పాసుపుస్తకాలు, సరిహద్దు రాళ్లపైన సీఎం జగన్ చిత్రాలు ముద్రించారు. కొత్త పాసు పుస్తకాలపై రాజముద్రతో పంపిణీకి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టడం ద్వారా రైతన్నలు, భూయజమానుల ఇబ్బందులను తొలగించినట్లు ఆమె వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 31,368 పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. సోమందేపల్లి, గోరంట్ల మండలాల్లో భూసమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలనే లక్ష్యంతో త్వరలోనే రెవెన్యూ క్లినిక్‌లు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు.

అరటి, దానిమ్మ అధరహో

రైతుల మోముల్లో ఆనందం

ధర్మవరం పట్టణం, ముదిగుబ్బ, న్యూస్‌టుడే: జిల్లాలో అరటి, దానిమ్మ ధరలు అమాంతం పెరిగాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సరిగ్గా రెండు నెలల కిందట అరటి ధరలు దారుణంగా పడిపోయాయి. ఎంతలా అంటే.. టన్ను కేవలం రూ.1,000 పలికాయి. అది కూడా కాయలకు ఎటువంటి తెగుళ్లు, మచ్చలు లేకపోతేనే కొనుగోలు చేశారు. ఎగుమతులు పడిపోవడంతో కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రాలేదు. దీంతో వందల ఎకరాల్లో అరటి గెలలు చెట్ల మీదే మగ్గి రాలిపోయాయి. కొందరు రైతులు గెలలను పశువులకు మేతగా వేయగా.. మరికొందరు తోటల్లోనే వదిలేశారు. దసరా, దీపావళి వంటి పెద్ద పండగలు వచ్చినా రైతులకు ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది. ఈ సీజన్‌లోని అరటి, దానిమ్మ పంట ఉత్పత్తులున్నా.. రైతులు నష్టాల బారిన పడ్డారు.

వాతావరణంలో మార్పులే కారణం

గత నెలలో వాతావరణంలో మార్పుల కారణంగా వర్షాలు కురిశాయి. దీంతో దానిమ్మ, అరటి పంటల విక్రయానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. డిసెంబరు మొదటి వారంలో టన్ను దానిమ్మ రూ.1.35 లక్షల నుంచి రూ.1.45 లక్షల వరకు పలికింది. వారం రోజుల తరువాత అక్కడక్కడ చిరుజల్లులు కురిశాయి. తేమ శాతం అధికం కావడం.. దానిమ్మకు మచ్చ తెగులు సోకడంతో ధరలు ఒక్కసారిగా రూ.70 వేల నుంచి రూ.80 వేలకు పడిపోయాయి. దీంతో రైతులు ఆందోళన చెందారు. గత వారం నుంచి రాత్రిపూట చలి ఉన్నా పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగాయి. దీంతో దానిమ్మకాయల పరిమాణం బాగా వృద్ధి చెంది మంచి రంగు తేలాయి.



చిల్లవారిపల్లిలో ఎగుమతులకు సిద్ధం చేస్తున్న అరటి

రెండు, మూడు నెలలు ఇవే ధరలు ఉండవచ్చు

- చంద్రశేఖర్, జిల్లా ఉద్యానశాఖాధికారి

బయట ప్రదేశాల్లో అరటి, దానిమ్మ పంట పూర్తయ్యింది. అందుకే మన మార్కెట్‌లోకి అవి రావడం లేదు. అరటిని బయట ప్రాంతాలకు ఎగుమతి చేస్తుండటంతో ధరలు పెరిగాయి. రెండు, మూడు నెలలపాటు ఇవే ధరలుండవచ్చు.

ధరలు, విస్తీర్ణం పరిశీలిస్తే..

- ■ ప్రస్తుతం టన్ను దానిమ్మ రూ.1.40 లక్షల నుంచి రూ.1.55 లక్షల వరకు ఉంది.
- ■ అరటి మొదటి కోత టన్ను రూ.18 వేల నుంచి రూ.22 వేలు
- ■ రెండో కోత రూ. 10 వేల నుంచి రూ.14 వేలు
- ■ ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా అరటి 950 హెక్టార్లు, దానిమ్మ 274 హెక్టార్లల్లో సాగులో ఉంది.

నేత్రపర్వం.. సత్యసాయి శ్రీగిరి రథోత్సవం

రథాన్ని లాగుతున్న భక్తులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తిలో సత్యసాయి శ్రీగిరి రథోత్సవం శుక్రవారం నేత్రపర్వంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమికి రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకుని పట్టణంలోని ప్రశాంతినిలయం ప్రవేశద్వారం వద్ద భక్తులు రథాన్ని వివిధ రంగుల పుష్పాలతో అలంకరించి, వేదమంత్రోచ్ఛారణ నడుమ లాగారు. గోకులం, గణేష్ కూడలి, పెట్రోల్‌బంక్, చిత్రావతి, గోవిందపేట, శివాలయం వీధుల మీదుగా ఏడు కిలోమీటర్లు రథోత్సవం నిర్వహించారు.

అండర్‌-15 రాష్ట్ర క్రికెట్ జట్టుకు కదిరి క్రీడాకారిణి

కదిరి, న్యూస్‌టుడే: అంతర్రాష్ట్ర అండర్‌-15 క్రికెట్ రాష్ట్ర బాలికల జట్టుకు కదిరి క్రీడాకారిణి తేజశ్విని ఎంపికైనట్లు కదిరి మండల క్రికెట్ సంఘ కార్యదర్శి ఎల్లప్ప, కోశాధికారి ముబారక్ తెలిపారు. ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి ప్రాబబుల్స్ క్రికెట్ పోటీల్లో తేజశ్విని పది వికెట్లు సాధించిందన్నారు. బ్యాటింగ్‌లో 42 పరుగులతో ప్రతిభ చాటినట్లు వివరించారు. గత సీజన్‌లోనూ తేజశ్విని రాష్ట్ర జట్టులో చోటు పొందటంతో పాటు 12 వికెట్లు తీసి జాతీయస్థాయి క్యాంపులో పాల్గొన్నట్లు తెలిపారు.

తేజశ్విని

'స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బాధ్యత మీదే'

పుట్టపర్తి, న్యూస్‌టుడే: 'తెదేపా అభ్యున్నతికి కార్యకర్తలే నిజమైన హీరోలు. కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు తప్పక సముచిత స్థానం కల్పిస్తాం' అని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి క్యాంపు కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా ఏపీలో కోటి సభ్యత్వాలు కలిగిన పార్టీ తెదేపేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూటమి పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యత కార్యకర్తలదేనని అన్నారు.

ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

విద్యుత్తు కనెక్షన్లకు నిరీక్షణ

● కార్యాలయాల చుట్టూ వినియోగదారుల ప్రదక్షిణ

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: నిబంధనల ప్రకారం విద్యుత్తు శాఖకు డబ్బులు చెల్లించినా సకాలంలో గృహ, వాణిజ్య సర్వీసులకు సంబంధించిన మీటర్లను వినియోగదారులకు అందించని పరిస్థితి నెలకొంది. దీంతో విద్యుత్తు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గృహాలు, వాణిజ్య సముదాయాలు నిర్మించుకునే సమయంలో ఒక సర్వీసు ఇచ్చారని... నిర్మాణాలు పూర్తిచేసుకుని మిగిలిన సర్వీసులు విడుదల చేయాలని దరఖాస్తు చేయగా మంజూరు చేయడం లేదని వాపోతున్నారు. ఒకే సర్వీసుతో పలు గృహాలకు వాడుతుండటంతో రూ. వేలల్లో బిల్లు వస్తోంది. కార్యాలయానికి వెళ్లి అడిగితే మీటర్లు లేవని.. దరఖాస్తు చేయవద్దని సిబ్బంది చెబుతున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

గోరంట్లలో మనోహర్ అనే వ్యక్తి నూతనంగా మూడు గృహాలను నిర్మించారు. భవన నిర్మాణ సమయంలో ఒక సర్వీసుకు రూ.2,800 చెల్లించారు. దీంతో వాణిజ్య విద్యుత్తు సర్వీసును విడుదల చేశారు. రెండు గృహాలకు నూతన సర్వీసులు విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసి రూ.14,920 కట్టారు. ఇప్పటికీ మీటర్లు ఇవ్వలేదు. ప్రస్తుతం మూడు గృహాలకు ఒకే సర్వీసు ద్వారా విద్యుత్తు వినియోగిస్తుండటంతో ప్రతి నెలా రూ.3వేల నుంచి రూ.5వేలకు పైగా బిల్లు వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

జిల్లా	గృహ,వాణిజ్య సర్వీసులకు దరఖాస్తులు	చెల్లించిన మొత్తం (రూ.లో)
అనంతపురం	500	28లక్షలు
శ్రీసత్యసాయి	700	35లక్షలు

కొత్త మీటర్లు రావడం లేదు

- శేషాద్రిశేఖర్, సంపత్‌కుమార్, ఎస్ఈలు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు

గతంలో గృహ, వాణిజ్య సర్వీసులకు ఐఆర్‌డీఏ మీటర్లు ఇచ్చేవాళ్లం. వాటికి ఐఆర్‌డీఏ మీటర్లు తొలగించి స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్నాం. ఇందులో భాగంగా ఐఆర్‌డీఏ నూతన మీటర్ల సరఫరా ఆగిపోయింది. ఈక్రమంలో మీటర్ల విడుదలలో కొంత జాప్యం జరుగుతోంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

ప్రాణాలు తీసే చైనా మాంజా మనకొద్దు!

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: సంక్రాంతి వస్తోందంటే చాలు పిల్లల హడావుడి అంతా ఇంతా కాదు. మరికొన్ని రోజుల్లో సంక్రాంతి సెలవులు ప్రారంభం కానున్నాయి. అన్ని వయసుల వారు మిద్దెలు, డాబాలు ఎక్కి పోటాపోటీగా గాలి పటాలు ఎగుర వేస్తుంటారు. అనంతపురం,

మెత్తని దారంతో పతంగులు ఎగరేద్దాం

తాడిపత్రి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం పట్టణాల్లో ప్రతి ఏటా ఎగురవేస్తుంటారు. ఈ క్రమంలో దారం తెగిపోకుండా ఉండాలనే ఆలోచనతో పిల్లలు చైనా మాంజాతో ఎగరేస్తుంటారు. ఈ దారం అత్యంత ప్రమాదకరమైంది. ఇప్పటికే ఎంతోమంది ఉసురుతీసిన ఈ చైనా మాంజాను ఇక నుంచైనా దూరం పెట్టాల్సిందే.

● పతంగులు ఎగుర వేసే క్రమంలో కొన్నిసార్లు అవి కరెంటు తీగలకు తగిలి ఏకంగా వైర్లు తెగిపోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. పతంగి చెట్లకు చిక్కుకున్న క్రమంలో మాంజా వేలాడుతూ ఉంటుంది. ఆ మార్గంలో వెళ్లే ద్విచక్ర వాహనదారుల మెడకు చుట్టుకుని గొంతు తెగి చనిపోయే ప్రమాదం ఉంది. పక్షులు సైతం వాటికి చిక్కుకుని చనిపోయిన ఘటనలు ఎన్నో..

జాగ్రత్తలు అవసరం..

- ● బైక్‌పై వీధులు, సందుల్లో వెళ్లేటపుడు పరిసరాలను గమనిస్తూ తక్కువ వేగంతో ప్రయాణించాలి. గాలిపటం తెగితే ఎగరేసిన వ్యక్తే మాంజా తొలగించాలి.
- ● పతంగులను ఎగరవేసేందుకు సంప్రదాయ పత్తితో తయారు చేసిన, పర్యావరణ హితదారాలను వాడటం మేలు.
- ● రోడ్లు, విద్యుత్తు తీగలు, చెట్లు, పైవంతెనల సమీపంలో పతంగులు ఎగరవేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చెట్లకు, తీగల్లో ఇరుక్కున్న గాలిపటాలను తీసేందుకు సాహసం చేయొద్దు.
- ● క్రీడా మైదానాల్లో గాలిపటాలను ఎగురవేయడం మేలు. ఇంటి డాబా, మేడలపై ఎగరవేసే క్రమంలో జాగ్రత్తలు ఉండాలి.

ఎందుకు ప్రమాదం?

చైనా మాంజా తయారీ ప్రమాదకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నైలాన్, సింథటిక్ ఫైబర్ దారాలతో దీన్ని తయారు చేస్తారు. గాజు పొడి, అల్యూమినియం ఆక్సైడ్, లోహ చూర్ణం, రంగులు, కృత్రిమ జిగురు మిశ్రమాన్ని పూసి ఎండలో ఆరబెడతారు. ఇలా చేయడం వల్ల తెగిపోకుండా పదునుగా ఉంటుంది. దారాన్ని గట్టిగా లాగితే చేయి తెగిపోయే ఆస్కారం ఉంది. మెడ, గొంతు లాంటి సున్నిత భాగానికి చుట్టుకుంటే గాయాల తీవ్రత అధికంగా ఉంటుంది. ఒక్కోసారి తీవ్ర రక్తస్రావమై ప్రాణం పోయే ప్రమాదం ఉందని వైద్యులు పేర్కొన్నారు.

నిఘా ఉంచుతాం

శ్రీనివాసరావు, డీఎస్పీ, అనంతపురం అర్బన్

సంక్రాంతి పండగకు పతంగులు ఎగురవేసే వారు చైనా మాంజాను ఉపయోగించకపోవడమే ఉత్తమం. విక్రయాలు జరుపుతున్న దుకాణాలపై దృష్టి పెడతాం. ఈ వస్తువు అమ్మకంపై నిషేధం ఉంది. ఎవరైనా విక్రయించినట్లు తేలితే చట్టపర చర్యలు తీసుకుంటాం. విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలి. త్వరలో విక్రయాలు జరిపే దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తాం. ప్రత్యామ్నాయ దారాలతో పతంగి ఎగరేయడం ఉత్తమం.

గిరిజన పాఠశాల ప్రిన్సిపల్ బదిలీ

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని సీజీ ప్రాజెక్టు వద్ద ఉన్న గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ మేరీ మార్గరేట్‌ను బదిలీ చేస్తూ అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 20న 'గురుకులంలో మెనూకు మంగళం' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన గురుకులం కార్యదర్శి మధుసూదన్‌రావు.. పాఠశాలకు వచ్చి విచారణ చేశారు. ప్రిన్సిపల్ తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఫిర్యాదు చేశారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో విచారించిన కార్యదర్శి నివేదికను ఉన్నతాధికారులకు పంపారు. దీంతో నంద్యాల జిల్లా మహానంది పాఠశాల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన ఆమెను తిరిగి ఆదే పాఠశాలకు బదిలీ చేస్తూ శుక్రవారం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అదే పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న సాదియా సమ్రీన్‌ను ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇన్‌ఛార్జి డీటీడబ్ల్యూవో రాజేంద్రనాథ్ తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

పెన్షనర్ల భవన్‌లో లైవ్ సర్టిఫికెట్ నమోదు కేంద్రం

అనంతపురం (రుద్రంపేట): లైవ్ సర్టిఫికెట్ ఆన్‌లైన్ నమోదు చేసుకునేందుకు జిల్లా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల భవన్‌లో నమోదు కేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్న గౌడ్, జయరామప్ప తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 28లోపు జీవన ప్రమాణ్ పోర్టల్ ద్వారా సంబంధిత ఉపఖజానా శాఖ అధికారికి సమర్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్, పెన్షన్ పుస్తకం,బ్యాంక్ ఖాతా నంబరు వెంట తీసుకురావాలని వివరించారు.

అందని వేతనాలు.. పల్లెల్లో నీటి వెతలు

■ శ్రీరామిరెడ్డి కార్మికుల నిరసన.. కష్టతరంగా కుటుంబ పోషణ

మడకశిర గ్రామీణం, గుడిబండ, న్యూస్‌టుడే: శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు 9 నెలలుగా జీతాలు అందకపోగా గతంలో ఇస్తున్న వాటిలోనూ కోత విధించి ఇచ్చేందుకు సంబంధిత గుత్తేదారులు సిద్ధం కావడంతో వారు పనులకు వెళ్లడం లేదు. ఫలితంగా గ్రామాలకు శ్రీరామిరెడ్డి తాగునీరు నిలిచిపోయింది. మడకశిర, పెనుకొండ, హిందూపురం నియోజకవర్గాల్లో సూపర్‌వైజర్లు, లైన్‌మెన్‌లు, ఆపరేటర్లు, ఫిట్టర్ తదితర విభాగాలలో దాదాపు 250 మంది పని చేస్తున్నారు. 9 నెలల వేతనాలు ఖాతాలకు జమ చేయకపోవడంతో కుటుంబాల పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ప్రతి నెలా వస్తేనే...

ప్రతి నెలా వచ్చే వేతనంతోనే కార్మికుల కుటుంబాలను పోషించుకుంటున్నారు. అవి అందకపోగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం ఇతర పనులు ఏవీ దొరకక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. చౌకదుకాణాలలో రేషన్ సరకులతో పొట్టనింపుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబంలో అనారోగ్యం బారిన పడితే బయట అప్పులు చేయాల్సి వచ్చిందని, పాఠశాలలకు వెళ్లే పిల్లలకు రూ.10లు కూడా ఇవ్వలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీరు అందకపోతే ఎలా

2007లో ప్రారంభమైన శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం వేలాది మంది ప్రజల దాహార్తిని తీరుస్తూ వచ్చింది. ప్రస్తుతం ఉన్న పళంగా పథకం ఆగిపోవడంతో ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. వేసవి సమీపిస్తున్న కొద్దీ గ్రామాలలో తాగునీటి పథకం బోర్లలో నీటి మట్టం తగ్గుతుంది. ఇలాంటి తరుణంలో శ్రీరామిరెడ్డి తాగునీరు ప్రజల దాహార్తిని తీర్చేది. ఈ మూడు నియోజకవర్గాలలో దాదాపు 2లక్షల మంది ఈ నీటిని వాడుకుంటున్నారు.

జీతాలను తగ్గించే ప్రయత్నం...

సాధారణంగా ఏ ఉద్యోగికైనా ఎంతో కొంత జీతం పెంచి ఇస్తారు. అయితే శ్రీరామిరెడ్డి తాగు నీటి పథకం కార్మికులకు మాత్రం అందుకు విరుద్ధంగా ఇచ్చే కొద్దిపాటి జీతంలోనూ కోత విధించి ఇస్తామని చెప్పడంతో కంగుతిన్నారు. గతంలో లైన్‌మెన్‌కు ఇస్తున్న రూ.12వేలకు గాను రూ.10వేలు, సూపర్‌వైజర్‌కు ఇస్తున్న రూ.21వేలకు గాను రూ.15వేలు ఇస్తామని చెప్పడం ఎంత వరకు సబబని ప్రశ్నిస్తున్నారు. సత్వరమే గతంలో ఇస్తున్న జీతాలను యథావిధిగా అందించాలని, ఇప్పటి వరకు అందాల్సిన జీతాలను వెంటనే ఖాతాలకు వేయాలని కోరుతున్నారు.

● ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్‌ను వివరణ కోరగా వారం రోజుల్లో జీతాలు అందించి కార్మికుల సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

దాటేందుకు అడ్డదారి.. నియంత్రించేవారేరీ?

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగడానికి రెప్పపాటు కాలం నిర్లక్ష్యం చాలు. ఎదురుగా వచ్చే వాహనాల వేగం పసిగట్టడం అంత తేలికైన వ్యవహారం కాదు. అటు ఇటు వాహనాల రాకపోకలు లేని సమయంలోనే రోడ్డు దాటాల్సి ఉంటుంది. ఇవేమీ పట్టించుకోకుండా.. అడ్డంగా పోనిస్తున్నారు. అనంతపురంలోని పాములరాయి గ్రామం వద్ద నుంచి కొత్తగా నిర్మించిన అనంతపురం అమరావతి జాతీయ రహదారికి చేరుకోవడానికి అన్ని వాహనాలు ఇలా అడ్డదారిలోనే ప్రమాదకరంగా వెళ్తున్నాయి. రాప్తాడు కూడలి వద్ద కూడా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా వాహనదారులు అడ్డంగా రోడ్డెక్కి.. విభాగినిపై రాంగ్ రూట్‌లో ఇవతలి వైపు ప్రమాదకరంగా వెళ్తున్నారు.

- ఈనాడు, అనంతపురం

బోధనేతర పనులను మినహాయించాలి

కొత్తచెరువు: ఉపాధ్యాయులకు బోధనేతర పనులను మినహాయించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఎస్‌టీఏ) రాష్ట్ర అధ్యక్షుడు కాడిశెట్టి శ్రీనివాసులు డీఈవో క్రిష్ణప్పను కోరారు. ఈమేరకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు టెట్ విషయంలో ఆందోళన చెందుతున్నారని, వారికి ఉపశమనం కలిగించాలని కోరారు. సొసైటీ, గురుకుల, రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలన్నారు. డీఈవోతో పాటు ఏడీలు విజయ్‌మోహన్, శ్రీనివాసులుతో కలిసి ఎస్‌టీఏ రూపొందించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారుతి ప్రసాద్, జయకృష్ణ పాల్గొన్నారు.



వైకుంఠ సమారాధన
మీ మరణం మాకు తీరనిలోటు. పవిత్రమైన మీ ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థిస్తూ...
భార్య: శ్రీమతి కంఠా విజయలక్ష్మి
కుమారుడు: కంఠా సంజయ్‌ప్రసాద్, కోడలు: కంఠా సుమలత
కూతుళ్లు: - అల్లుళ్లు: భవాని - అభిలాష్, నాగజ్యోతి - శ్రీధర్
మనుమళ్లు: రిత్విక్, జ్ఞాన్విక్
మనుమరాళ్లు: నేహా, కీర్తన
కీ॥శే॥ గొట్కూరు కంఠా ఆంజనేయులు గారు
జననం: 05-06-1949 మరణం: 23-12-2025
గమనిక: 03-01-2026 సాయంత్రం 7 గం॥లకు మా స్వగృహము D.No. 13-3-563, ఖాజానగర్, అనంతపురము నందు వైకుంఠ సమారాధన కార్యక్రమం జరుగును.

గంజాయి విక్రేతల అరెస్ట్

రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లిన పోలీసులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి శివారు ప్రాంతాన్ని అడ్డాగా మార్చుకుని గంజాయి విక్రయిస్తున్న నలుగురికి పోలీసులు ప్రత్యేక ట్రీట్మెంట్ ఇచ్చారు. కదిరికి చెందిన ఆంజనేయులునాయక్, పవన్‌కుమార్, సూరితోపాటు గంజాయికి అలవాటు పడిన అనంతపురానికి చెందిన ఆదిని శుక్రవారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. వీరు ఇతర ప్రాంతాల నుంచి గంజాయి కొనుగోలు చేసి, వాటిని ప్యాకెట్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. వారి నుంచి 1200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ నలుగురిని హిందూపురం రోడ్డులోని కోనేరు నుంచి ప్రధానరహదారుల మీదుగా పట్టణ పోలీస్‌స్టేషన్ వరకు నడిపించారు. అదేవిధంగా గంజాయికి అలవాటుపడిన మరో పది మందిని స్టేషన్‌కు తీసుకొచ్చి వారి తల్లిదండ్రుల సమక్షంలో డీఎస్పీతోపాటు సీఐ నారాయణరెడ్డి, ఎస్సైలు బాబ్జాన్, ధనుంజయరెడ్డి, భువనేశ్వరీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మత్తుపదార్థాలను అక్రమంగా తరలించినా, విక్రయించినా, వినియోగించినా కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు హెచ్చరించారు.

పట్టుబడిన వారిని రోడ్డుపై నడిపిస్తున్న పోలీసులు

వేగంగా దస్త్రాల పరిష్కారానికి చర్యలు!

ఆర్డీఓ, తహసీల్దార్లకు మరిన్ని అధికారాలు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: అనంత, శ్రీసత్యసాయి జిల్లాల రెవెన్యూ శాఖలో పేరుకుపోయిన సమస్యలు.. దస్త్రాల పరిష్కారంలో వేగం పెరగనుంది. జాయింట్ కలెక్టర్ల (జేసీ) నుంచి 17 రకాల అధికారాలను ఆర్డీఓ, తహసీల్దార్లకు బదలాయిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలకు ఉపక్రమించింది. రెండు జిల్లాల్లో దాదాపు 20 వేలకుపైగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో మండల, డివిజన్ కార్యాలయాల్లో కొన్ని రకాల దస్త్రాల పరిష్కార క్రమంలో అవినీతి, అక్రమాలు సాగుతున్నాయన్న అభియోగాల నేపథ్యంలో అనేక అధికారాలను తహసీల్దారు, ఆర్డీఓల నుంచి జేసీకి కట్టబెట్టారు. జేసీలకు బదలాయించిన తర్వాత సమస్యల పరిష్కారానికి నెలలు జాప్యం సాగుతోంది. దీంతో ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈనేపథ్యంలో ప్రభుత్వం మళ్లీ పలు అధికారాలను జేసీల నుంచి బదలాయించింది. ఇక నుంచి ప్రతి దస్త్రం ఈ-ఆఫీసు ద్వారానే కొనసాగాలి. ఏ చిన్న తప్పు, అక్రమం జరిగినా నేరుగా చర్యలకు ఉపక్రమించే అధికారాన్ని కలెక్టర్‌కు అప్పగించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో అనంత జిల్లాలో 32 మండలాల తహసీల్దార్లు, అనంత, గుంతకల్లు, కళ్యాణదుర్గం ఆర్డీఓలు, శ్రీసత్యసాయి జిల్లాలో 32 మండలాల తహసీల్దార్లు, పెనుకొండ, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, మడకశిర ఆర్డీఓలకు బదలాయించిన అధికారాలు ఇలా ఉన్నాయి.

● ఆర్డీఓలకు ఏడు రకాల అధికారాలను బదలాయించారు. భూ రీసర్వేలో తప్పులు సరిదిద్దడం, మ్యూటేషన్, ఆర్ఓఆర్, ఎల్‌పీఎంల సవరణ, కొత్త సర్వే నంబర్ల కేటాయింపు, భూమి స్వభావం, వర్గీకరణ మార్పులు, వివాద భూముల పరిష్కారం, ఇందులో చేర్పు,మార్పులు, ప్రభుత్వ భూమిని పట్టాగా మార్పు.. వంటి అధికారాలను కట్టబెట్టారు.

● జేసీల నుంచి తహసీల్దార్లకు పది రకాల అధికారాలు బదలాయించారు. వాటిలో కోర్టు ఆదేశాల కారణంగా అవసరమైన మార్పులు (సివిల్ కోర్టు/రెవెన్యూ కోర్టు), అన్యాక్రాంత భూమి, భూసేకరణ, కేటాయింపు, మాజీ సైనికోద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులకు భూమి కేటాయింపు, భూమార్పిడి, ఆధార్ అనుసంధానం, ఒక గ్రామంలో ఒక పట్టాదారుడికి ఎక్కువ ఖాతాలు ఉన్నా, నకిలీ సర్వే నంబర్ల తొలగింపు.. వంటి అధికారాలను కల్పించారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

కదిరి ఆలయ సమాచారం

కదిరి: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని నేడు వేకువ జామునే పూజలు ప్రారంభమవుతాయి. ఉదయం ఐదు నుంచి ఏడు గంటల వరకు అభిషేక పూజలు ఉంటాయి. తర్వాత 7.30నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 వరకు సర్వదర్శనం ఉంటుంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

Change Of Name I, A. Charan kumar s/o A. Janardhan Naidu resident of D-No: 5/30, kondepalli village, putlur mandal, anantapur district, Andhra Pradesh have changed my name to Allu Charan kumar for all future purposes.

REAL ESTATE

PLOT FOR SALE

ప్రముఖ కంపెని నందు AHUDA & Rera Approvalతో చేసిక New వెంచర్ హైవేకి అతి సమీపంలో రాప్తాడు దగ్గర ఇందులో క్లబ్ హౌస్@ స్విమ్మింగ్‌పూల్ కలదు. ✆ 6301532895

JOBS

Required Civil Site Supervisors/ Engg/ Diploma with or without Experience. Location Karnataka. Contact: 9347083151

ATP **ప్లైవుడ్** షాపు నందు అకౌంటెంట్‌గా Tally Input, Output మరియు GST Returns వేయడంలో అనుభవం గల జెంట్స్ మాత్రమే కావలెను. ✆ 8096006606

కావలెను: M.G.B Mobiles (మహీంద్రా కార్ షోరూమ్) నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా పని చేయుటకు డిగ్రీ పూర్తి చేసినవారు కావలెను. ఆటోమొబైల్ సేల్స్ నందు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును. సంప్ర: 8333929186.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Jr. కాలేజీలో Maths / Physics/ Chemistry/ Botany / Zoology/ Civics / Economics / Commerce / Sanskrit / English Sr & JR Faculty, Accountant, Computer Operator, Hostel Incharge, Receptionist, Wardens, Attender, MEOs కావలెను. ✆ 8125881231

ATP **టౌన్‌లో** **ప్రముఖహోటల్** నందు పనిచేయుటకు దోశ మాస్టర్, పార్శిల్ కట్టడంలో అనుభవం కల్గిన స్టాల్ బాయ్స్ కావలెను. సెల్: 9441143515, 9885149928

FACULTY/ TEACHERS

ప్రముఖ కార్పొరేట్ స్కూల్ గుంతకల్ నందు పనిచేయుటకు (హిందీ, ఇంగ్లీష్) హైస్కూల్ టీచర్లు మరియు (లేడి ప్రిన్సిపాల్) కావలెను. సంప్రదించండి: 9000088631, 9492740139.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

నవోదయం.. ఉజ్వల భవితవ్యం

విద్యాలయ పూర్వ విద్యార్థుల మనోగతం

నవోదయ విద్యాలయంలో కలిసిన పూర్వ విద్యార్థులు

లేపాక్షి, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: నవోదయ విద్యాలయాలు సర్వ ప్రగతి కేంద్రాలుగా, క్రమశిక్షణ, సహనశీలతకు నిలయాలుగా ఉన్నాయని పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జవహర్ నవోదయ విద్యాలయ అలూమిని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల 14వబ్యాచ్(2000-07) విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో మొదటి బ్యాచ్ నుంచి చదివి వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు వచ్చి తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారు తమ ఉన్నతికి నవోదయా విద్యాలయం ఎలా తోడ్పాటు అందించిందనే వివరాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

వ్యక్తిత్వ వికాసానికి పునాది

నవోదయ విద్యాలయం కేవలం విద్యామార్గానికే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి గట్టి పునాది వేసింది. ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలు, క్రమశిక్షణ, సహనశీలత నా ప్రతి అడుగులోనూ మార్గదర్శకంగా నిలిచాయి. ఇక్కడ నేను 3వబ్యాచ్ (1989-1996) వరకు చదవడంతోనే అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా రాణించగల్గుతున్నాను. ప్రస్తుతం నేను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్‌గా గుంటూరు హెడ్ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్నా. **-జనార్దన్‌రావు, జనరల్ మేనేజర్, ఏపీ గ్రామీణ బ్యాంకు, గుంటూరు**

విలువలతో కూడిన విద్య..

బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు కుటుంబంలో పుట్టిన నేను నవోదయలో విలువలతో కూడిన విద్యను నేర్చుకున్నా. ఇంటర్ వరకు ఇక్కడే చదివి బీటెక్ గేట్స్ కళాశాల గుత్తిలో, ఎంటెక్ ఎస్వీ విశ్వవిద్యాలయం, తిరుపతిలో చదివాను. బేగంపేటలో ఓ కంపెనీలో శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్నా. నా స్నేహితులతో కలిసి విద్యాలయంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాను. **-బి.రమేశ్, శాస్త్రవేత్త, ఆటోమెటిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లొరేషన్, బేగంపేట**

జీవిత పాఠాలు నేర్చుకున్నా

నవోదయ విద్యాలయంలో విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల తరహాలో గైడ్లు ఇచ్చి బట్టీ కొట్టించడం కాకుండా నిజ జీవితంలో మనిషికి ఉపయోగపడే జీవిత పాఠాలు నేర్పుతారు. విద్యార్థులను చదువుకు మాత్రమే పరిమితం చేయకుండా అంకితభావం. పెద్దల పట్ల గౌరవం కల్గి ఉండటం వంటి సద్గుణాలను నేర్పుతారు. ప్రస్తుతం నేను హైదరాబాద్‌లో ఐసీఐసీఐ బ్యాంకులో రీజినల్ బ్రాంచ్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నా. **- ఆర్ఎం.శ్యాంసుందర్, రీజినల్ బ్రాంచ్ మేనేజర్, ఐసీఐసీఐ బ్యాంక్, హైదరాబాద్**

దేశవ్యాప్త గుర్తింపు..

రైతు కుటుంబంలో పుట్టిన నాకు నవోదయలో చదవడంతోనే దేశవ్యాప్తంగా గుర్తింపు లభించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నవోదయ విద్యాలయ సమితి అసోసియేషన్‌తో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. ప్రస్తుతం నేను హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ కంపెనీలో డెలివరీ మేనేజర్‌గా పని చేస్తున్నా. **-కవితారుమాలే, డెలివరీ మేనేజర్, ఇన్ఫోసిస్, హైదరాబాద్**

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కమ్మ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, జనవరి 03న), రేపు (ఆదివారం, జనవరి 04న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఏడుగురు విద్యార్థుల డిబార్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న ఎంబీఏ ఎంసీఏ మూడో సెమిస్టర్ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కు పాల్పడుతున్న 7 మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు జీవీ రమణ తెలిపారు. హిందూపురంలోని ఎస్‌జీడీఎస్ డిగ్రీ కళాశాలలో ఎంసీఏ విద్యార్థులు నలుగురు, సప్తగిరి డిగ్రీ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులు ముగ్గురు డిబార్ అయినట్లు ఆయన తెలిపారు.

జాతీయ అండర్-19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

అమర్‌ను అభినందిస్తున్న డీవీఈఓ వెంకటరమణ నాయక్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని ఔరంగబాద్‌లో జరగనున్న పాఠశాల క్రీడల అండర్-19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా నుంచి అమర్ ఎంపికయ్యాడు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఈ బాలుడు ఇటీవల గుంటూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తాచాటాడు. జాతీయ పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తాడు. జాతీయ పోటీలకు ఎంపికైన అమర్‌ను డీవీఈఓ వెంకటరమణ నాయక్, పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణలు అభినందించారు.

ఎస్పీడీసీఎల్ క్వాలిటీ కంట్రోల్ సీజీఎంగా సంపత్‌కుమార్

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్తుశాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఈ)గా పనిచేస్తున్న కొమ్ము సంపత్ కుమార్‌కు ఎస్పీడీసీఎల్ సీజీఎం క్వాలిటీ కంట్రోల్‌గా పదోన్నతి కల్పిస్తూ సీఎండీ శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. కదిరికి చెందిన సంపత్ కుమార్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏఈ, డీఈఈ, ఈఈ, ఎస్ఈగా సుదీర్ఘ కాలం పనిచేశారు. ఆయన త్వరలోనే నూతన స్థానంలో బాధ్యతలు చేపడతానని వెల్లడించారు.

శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈగా మోసెస్



అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: ఎస్పీడీసీఎల్ విజిలెన్స్ ఎస్ఈగా పనిచేస్తున్న మోసెస్‌ను శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈగా నియమిస్తూ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గతంలో కదిరి డివిజన్ ఈఈగా నాలుగున్నర సంవత్సరం పనిచేశారు. త్వరలోనే నూతన స్థానంలో బాధ్యతలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

ఐటీఐ విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ఐటీఐ రెండేళ్ల కోర్సులో ఉత్తీర్ణులై డిప్లమో రెండో సంవత్సరంలో ప్రవేశం కోరుకునే విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు తరగతులు ఈనెల 5 నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ రాయపరెడ్డి తెలిపారు. నెలరోజులపాటు జరిగే ఈ తరగతుల్లో గణితం, భౌతిక, రసాయనశాస్త్రం సబ్జెక్టుల్లో థియరీ, ప్రాక్టికల్స్ బోధిస్తారని తెలిపారు. ఈ తరగతులు అనంతపురం ప్రభుత్వ ఐటీఐలోనే నిర్వహిస్తామన్నారు. బ్రిడ్జి కోర్సు పరీక్షలు ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు నిర్వహిస్తామని ఇందులో ఉత్తీర్ణులైన వారు ఎస్‌బీటెట్ ప్రవేశ పరీక్షకు అర్హత సాధిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రెండేళ్ల ఐటీఐ కోర్సు ఉత్తీర్ణులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిద్దాం

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో ఫైరోజాబేగం, ఏపీఎంఎల్‌టీ అసోసియేషన్ నాయకులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఆసుపత్రులకు వచ్చే రోగులకు ప్రేమతో మెరుగైన వైద్యసేవలందిద్దామని డీఎంహెచ్‌వో ఫైరోజా బేగం పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద నూతన సంవత్సర క్యాలెండర్లను ఆమె, ఏపీ ఎంఎల్‌టీ అసోసియేషన్ నాయకులతో కలిసి విడుదల చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో 60 రకాల రక్త పరీక్షలకుపైగా అందుబాటులో ఉన్నాయి. వీటి నిర్వహణ పనితీరు బాగుందని, జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదామన్నారు. కార్యక్రమంలో డీఐవో సురేష్, ఉప వైద్యాధికారి సునీల్‌కుమార్, డాక్టర్ నాగేంద్ర నాయక్, ఏపీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు లింగా రామ్మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ సునీత, గౌరవాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంధులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్

హిందూపురం. న్యూస్‌టుడే: అంధులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. అంధుల ఆరాధ్య దైవం లూయా బ్రెయిలీ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంజీఎం, ఎస్‌డీజీఎస్ కళాశాలలో అంధ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులు కొనసాగే రాష్ట్రస్థాయి అంధుల క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఛైర్మన్ మాట్లాడుతూ అంధులు క్రీడల్లో పాల్గొనటం ద్వారా పరస్పరం ప్రోత్సహించుకొనే తత్వం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో అంధ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.రవీంద్రబాబు, భారత అంధుల క్రికెట్‌జట్టు కెప్టెన్, అర్జున పురస్కార గ్రహీత ఐ.అజయ్‌రెడ్డి, సత్యసాయి జిల్లా శాఖ అంధ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథనాయుడు పాల్గొన్నారు. పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి ఏడు జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు వివరించారు.

'సీమలో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టాలి'

ఉమానగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రాయలసీమలో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు సాధించడానికి పాలకులు కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతామోహన్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అనంతపురం నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాయలసీమ నుంచి ఎంతోమంది ముఖ్యమంత్రులుగా పని చేశారు. వారు సీమ అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. మైక్రోసాఫ్ట్ దిగ్గజం సత్యానాదెళ్ల అనంతపురం జిల్లాకు చెందిన వారే. రాయలసీమను రతనాలసీమగా మార్చే శక్తి ఆయనకుంది. ఆయనతో తాను మాట్లాడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకొని మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు సీమకు తీసుకురావాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడం దేశద్రోహమని మండిపడ్డారు. టీటీడీలో వందల కిలోల బంగారు ఉంది. బంగారం వివరాలు వెల్లడించాలని బోర్డు ఈవోకి డిమాండ్ చేశారు. టీటీడీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను రాయలసీమ నిరుద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు ఇద్దరి ఎంపిక

పరిమళ

కె.ద్వారకనాథరెడ్డి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: చెన్నైలో జరగనున్న జాతీయస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ పోటీలకు జిల్లా నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి కె.నరేంద్ర చౌదరి ప్రకటించారు. రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ శిక్షణ శిబిరం గత నెల 15నుంచి ఈనెల 2 వరకు జరిగింది. ఈ శిబిరంలో క్రీడాకారుల ప్రతిభను పరీక్షించిన తర్వాత జిల్లా నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. గతంలో అంతర్జాతీయ స్థాయిలో ఆడిన కె.ద్వారకనాథరెడ్డి, పాఠశాల క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదిగిన పరిమళ మరోసారి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటడంతో వీరిని ఎంపిక చేశారు. పరిమళ గతంలో మూడుసార్లు శిక్షణ శిబిరాలకు ఎంపికైనా జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కలేదు. ఈసారి అసాధారణ ప్రతిభతో ఆకట్టుకోవడంతో ఆమెను సెలెక్టర్లు ఎంపిక చేశారు. ద్వారనాథరెడ్డి అనేక సార్లు జాతీయస్థాయికి ఎంపికై జిల్లా కీర్తిని రెపరెపలాడించాడు. జాతీయ స్థాయికి ఎంపికైన ఇద్దరిని జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి కె.నరేంద్రచౌదరి, కోశాధికారి హబీబుల్లా, పీడీ వెంకటేష్, సభ్యులు బలరామరావు, నాగరాజు, మనోజ్ తదితరులు అభినందించారు. ఈనెల 4 నుంచి 11 వరకు చెన్నైలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటి రాష్ట్ర జట్టును గెలిపించాలని ఆకాంక్షించారు.

సరిహద్దుల్లో కోడి పందేలు

స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు, పందెం కోళ్లు

మడకశిర, న్యూస్‌టుడే : కర్ణాటక సరిహద్దుకు ఆనుకుని ఉన్న మడకశిర నియోజకవర్గంలోని పలు మండలాల్లో కర్ణాటక, ఆంధ్రాకు చెందిన పలువురు కోడి పందేలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే పలుచోట్ల పందేలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతంలోని కొందరు పోలీసుల కన్నుగప్పి సరిహద్దు గ్రామాల్లో ఆడించడం మొదలు పెట్టారు. ఇక్కడి పోలీసులు దాడులు నిర్వహించడానికి వెళ్తే కర్ణాటక వైపు వెళ్లి తప్పించుకుంటున్నారు. నియోజకవర్గంలోని అగళి, రొళ్ల, గుడిబండ ప్రాంతాల్లో అత్యధికంగా గుట్టు చప్పుడు కాకుండా కోడి పందేలు ఆడుతున్నట్లు సమాచారం. సంప్రదాయంగా వస్తున్న ఈ ఆటతో బెట్టింగులు ఆడుతూ రూ.లక్షల్లో చేతులు మారుతున్నాయి.

స్థావరాలపై పోలీసుల దాడులు

రొళ్ల మండల పరిధిలోని జీఎన్‌పాళ్యం సమీపంలోని పొలాల్లో గురువారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. దాడి నిర్వహించిన సమయంలో దాదాపు 10మంది జూదరులు ఉన్నారు. అయితే ఇద్దరు మాత్రమే దొరికారు. వారితో పాటు మూడు పందేం కోళ్లు, 4 ద్విచక్రవాహనాలు, రూ.520 సొమ్ము దొరికింది. వాటిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై గౌతమి తెలిపారు. తప్పించుకున్న మరో 8మందిని త్వరలో పట్టుకుని కేసు నమోదు చేస్తామని ఆమె అన్నారు.

ప్రజలకు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్, శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపూర్ మం॥, తుమ్మకుంట గ్రామంలో 141.64 హెక్టార్ల (350 ఎకరాలు) విస్తీర్ణంలో ఇండస్ట్రియల్ పార్క్ లేఅవుట్ అభివృద్ధి కోసం, నిపుణుల మూల్యాంకన కమిటీ (EAC) ద్వారా మెస్సర్స్ నియోజన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు పర్యావరణ అనుమతులు మంజూరు చేయబడ్డాయి. పర్యావరణ అనుమతి గుర్తింపు నెం. EC25A3101AP5429421N, తేది: 31.12.2025, ఫైల్ నెం. 10/11/2014 -IA. III. భారత ప్రభుత్వం, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, ఐఎ విభాగం. పర్యావరణ అనుమతి ఉత్తర్వుల కాపీ MoEF & CC ఢిల్లీలోని పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ యొక్క పరివేశ్ పోర్టల్‌లో అందుబాటులో కలదు.

సం/-

మెస్సర్స్ నియోజన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ (అధీకృత సంతకందారు)

వాహన చోదకులు రహదారి నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.రాజశేఖర్

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: వాహనాలు నడిపే చోదకులు కచ్చితంగా రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.రాజశేఖర్, ప్రాంతీయ రవాణా అధికారి సురేష్ నాయుడు తెలిపారు. గురువారం అనంతపురంలోని డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కార్యాలయంలో రహదారి భద్రతపై వాహనదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వాహనాలు నడిపేటపుడూ చిన్నపాటి నిర్లక్ష్యం చేసినా ప్రమాదం జరిగి తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంటుందని వివరించారు. ఇటీవల జరిగిన కొన్ని ప్రమాదాల్లో కొంతమంది చనిపోవటం వల్ల వారి కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించుకోవాలని, ద్విచక్ర వాహనాలు నడిపే వారు తలకు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు.

5 నుంచి అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అనుబంధ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు ఈ నెల 5నుంచి ప్రారంభం కానున్నట్లు కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు సి.చక్రధర్‌రెడ్డి తెలిపారు. ఈ పోటీల కోసం ఆర్డీటీ మైదానంలో ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు. ఐదు రోజులపాటు ఈ పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ చూపిన వారిని అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ పోటీల్లో అనుబంధ డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలల జట్లు పాల్గొంటాయన్నారు. ప్రవేశ ఫారాలను కళాశాల పీడీ శ్రీనివాసుల నాయక్‌కు పంపాలని సూచించారు.

యల్లనూరు దాడి ఘటనలో ఇరువర్గాలపై కేసు

యల్లనూరు, బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : యల్లనూరు మండల కేంద్రంలో గురువారం తెదేపా, వైకాపా వర్గీయులు పరస్పరం దాడులు చేసుకున్న ఘటనలో ఇరు వైపుల నుంచి 36 మందిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ సత్యబాబు తెలిపారు. వైకాపా వర్గీయులు ఇచ్చిన ఫిర్యాదుతో తెదేపా మండల కన్వీనర్ రామాంజనేయులుతో సహా 22 మందిపై కేసు నమోదు చేశామన్నారు. తెదేపా వర్గీయులు ఇచ్చిన ఫిర్యాదుతో వైకాపా జడ్పీటీసీ సభ్యుడు విజయప్రతాప్‌రెడ్డితో సహా 12 మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అప్పుల బాధతో చేనేత కార్మికుడి ఆత్మహత్య

గంగాధర్

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని లక్ష్మీనగర్‌లో శుక్రవారం అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు గంగాధర్ (62) ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య అనురాధ రేషన్ దుకాణానికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న అతడు మగ్గానికి ఉరి వేసుకున్నాడు. గంగాధర్ కొన్నాళ్లుగా గుండెజబ్బుతో బాధపడుతున్నాడు. రెండుమార్లు స్టంట్లు వేశారు. మగ్గాల నిర్వహణకు, వైద్యం కోసం రూ. 5 లక్షల వరకు అప్పు చేశాడు. వాటిని తీర్చే మార్గం లేకపోవడం, ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. చేనేత జౌళిశాఖ ఏడీ రామకృష్ణ, ఏడీవో సుబ్బానాయుడు, రెవెన్యూ అధికారులు వివరాలు నమోదు చేసుకున్నారు. తెదేపా పట్టణాధ్యక్షుడు పరిశే సుధాకర్, చేనేత నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

తక్షణమే పశువ్యాధులను నిర్ధారించండి: జేడీఏహెచ్



సిబ్బందికి పరికరాలు అందజేస్తున్న జేడీఏహెచ్ ప్రేమ్‌చంద్, ఏడీఏహెచ్ రవిబాబు, శృతి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలోని పశువులు, జీవాలకు సోకిన వ్యాధుల నుంచి సేకరించిన నమూనా పరీక్షలు సకాలంలో నిర్ధారించాలని పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమ్ చంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరం సాయినగర్‌లోని పశు వ్యాధి నిర్ధారణ కేంద్రంలో నియోజకవర్గం ల్యాబ్ టెక్నీషియన్లు, ల్యాబ్ అటెండెన్సులకు ల్యాబ్ ఏడీఏ డాక్టర్ రవిబాబు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జేడీఏహెచ్ మాట్లాడుతూ.. పశువులు, జీవాల నుంచి వ్యాధి నిర్ధారణ కోసం రక్తం, మూత్రం, మలం, పాలు, కణజాలం వంటి పరీక్షలకు అవసరమైన నమూనాలు సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో బయటపడే లోపాలను సకాలంలో పశు పోషకులకు, కాపర్లకు అందజేయాలన్నారు. తద్వారా మరణాలను తగ్గించవచ్చన్నారు. నియోజకవర్గాల ల్యాబ్‌ల్లో విధుల పట్ల అలసత్వం లేకుండా పనిచేయాలన్నారు. అనంతపురం గ్రామీణం ఆకుతోటలపల్లిలో ఈనెల 7, 8 తేదీల్లో జరిగే పాల దిగుబడి పోటీలు విజయవంతం చేయాలని జేడీఏ పిలుపునిచ్చారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

రెండు వాహనాలు ఢీ.. ఇద్దరు డ్రైవర్ల మృతి



రఫిక్



రఘురాం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కొడికొండ చెక్‌పోస్టు నుంచి శిరకు వెళ్లే ఎన్‌హెచ్-544 జాతీయ రహదారిపై మడకశిర మండలం అగ్రంపల్లి వద్ద గురువారం అర్ధరాత్రి దాటాక ఐచర్, బొలెరో వాహనాలు ఢీకొన్న ఘటనలో డ్రైవర్లు ఎం.రఫిక్(32), రఘురాం(19) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు, మృతుల బంధువులు అందించిన వివరాల మేరకు.. మడకశిర పట్టణం వడ్రపాళ్యంనకు చెందిన రఘురాం బొలెరో వాహనంలో గుడిబండ నుంచి పశువులను హిందూపురం తీసుకెళ్లి అక్కడ వాటిని దించి రెండో దఫా గుడిబండ వస్తున్నాడు. అదే సమయంలో శివమొగ్గకు చెందిన ఎం.రఫిక్ ఐచర్ వాహనంలో కియా పరిశ్రమకు సంబంధించిన వస్తువులను పుణెలో దించి వస్తున్నాడు. రెండు వాహనాలు అగ్రంపల్లి వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృతి చెందారు. బొలెరోలో ఉన్న మరోవ్యక్తి భువనేశ్వర్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. రఘురాంకు ఇంకా పెళ్లి కాలేదు. అతడి తండ్రి శివానంద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. మృతదేహాలను పంచనామా నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎం.రఫిక్ చెన్నేకొత్తపల్లికి ఉపాధి కోసం వచ్చి..

కర్ణాటక రాష్ట్రం శివమొగ్గకు చెందిన రఫిక్ భార్య పిల్లలతో పాటు శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లిలో నివాసముంటున్నాడు. ఇతను గతంలో కియాలో కంటైనర్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. కార్పెంటర్, వెల్డింగ్ వంటి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. గురువారం ఐచర్ వాహనానికి వేరే డ్రైవర్ లేకపోవడంతో రఫిక్ వెళ్లాడు. ఇతడికి భార్య రేష్మ, ముగ్గురు సంతానం. ప్రస్తుతం ఆమె 7 నెలల గర్భవతి. రఫిక్ అందరితో ఎంతో కలివిడిగా ఉండేవాడు. విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులతో పాటు ఇతరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సంతాపాన్ని తెలియజేశారు.

ప్రముఖ

ఆర్థోపెడిక్ & రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ ఇప్పుడు మన అనంతపురంలో

ఉచితంగా చూడబడును (ప్రతి నెల రెండవ శనివారం)

10-01-2026

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు

Dr. R.Kartheek

MBBS, MS (Ortho),
Fellowship in Joint Replacement Surgery,
Fellowship in Knee Surgery (Netherlands),
Fellowship in Hip Preservation and Tumor Surgery (Switzerland)
Consultant Joint Replacement, Arthroscopy and deformity Correction Surgeon



ఎవరు సంప్రదించాలంటే?

- మోకాళ్ళు, తుంటి నొప్పులు మరియు మోకాళ్ల మార్పిడి చికిత్స
- కీళ్ల మార్పిడి చికిత్స తర్వాత ఇన్ఫెక్షన్ మరియు చీము పట్టినవాళ్ళు
- క్రీడలు మరియు లిగమెంట్ ఇంజురీవాళ్ళు, ఎముకల క్యాన్సర్ వాళ్ళు
- వంకరగా & దీర్ఘకాలికంగా ఎముకలు అతకని (Non-union) వాళ్ళు

కార్తీక్ ఆర్థో క్లినిక్

మహా డయాగ్నొస్టిక్ ప్రక్కన, సాయినగర్ 3వ క్రాస్, అనంతపురం.

అపాయింట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి

సెల్: 7989495687

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

మంటల్లో రూ.2.80 లక్షలు, 3 తులాల బంగారు ఆహుతి

కాలి బూడిదైన బీరువా

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండలంలోని దిన్నెమీదపల్లి హరిజనవాడ కాలనీలో శుక్రవారం ప్రమాదవశాత్తు జరిగిన విద్యుదాఘాతంతో తిరుమలయ్య ఇల్లు దగ్ధమైంది. మంటలు వ్యాపించి రూ.2.80 లక్షల నగదు, మూడు తులాల బంగారం కాలిబూడిదైంది. సర్వం కోల్పోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం పిల్లలను పాఠశాలకు పంపి తాను వ్యవసాయ పనులకు వెళ్లానని చెప్పారు. ఇంట్లో మంటలు వస్తున్నాయని చుట్టుపక్కల వారు తెలపడంతో వచ్చి చూసే సరికి పొగ కమ్ముకుందన్నారు. కుమార్తె వివాహం కోసం దాచుకున్న డబ్బులు మంటల్లో కాలి బూడిదవడంతో కుటుంబసభ్యులు రోదించారు. ఘటనా స్థలాన్ని తహసీల్దారు దేవేంద్రనాయక్, ఎస్సై వలిబాషా పరిశీలించారు. బాధిత కుటుంబానికి తహసీల్దారు నిత్యావసర వస్తువులు అందించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

ఐదుగురిపై కేసు నమోదు

రామగిరి: డిసెంబరు 31న అర్ధరాత్రి మద్యం మత్తులో వెంకటాపురం, చెర్లోపల్లి గ్రామాలకు చెందిన యువకుల మధ్య జరిగిన ఘర్షణలో చెర్లోపల్లికి చెందిన ఐదుగురిపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన లోచరణ్, నరేష్, బాలు, పవన్‌కుమార్, హర్షలపై కేసు నమోదైనట్లు వారు తెలిపారు. పోలీసులు విచారణ అనంతరం వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

కేకు తిని పలువురికి అస్వస్థత

బుక్కపట్నం: బుక్కపట్నం కొత్తఎస్సీ కాలనీలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేకు తిన్న పలువురు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కాలనీవాసులు వారిని పుట్టపర్తిలోని సత్యసాయి జనరల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని చెప్పారు. శుక్రవారం కాలనీలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురికి పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. వైద్యులు ప్రభాకర్‌రెడ్డి, సురేష్ కలుషిత ఆహారంతో కలిగే ఆరోగ్య నష్టాలను వివరించారు.

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

ఎస్టీయూ జిల్లా కార్యదర్శిగా రుద్రేశ్

పెనుకొండ, న్యూస్‌టుడే: ఏపీఎస్‌టీయూ(ఆంధ్రప్రదేశ్ స్కూల్‌టీచర్స్ అసోసియేషన్) జిల్లా కార్యదర్శిగా ఎం.రుద్రేశ్‌ను ఎంపిక చేసినట్లు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా ఎం.రుద్రేశ్‌మాట్లాడుతూ సంఘం బలోపేతం చేయడంతో పాటు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేలా పోరాటంలో పాల్గొంటామన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిని పలువురు సభ్యులు అభినందించారు.

గిరిప్రదక్షిణలో మార్పు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రతి నెలా మూడో ఆదివారం పట్టణంలోని గుడ్డం రంగనాథస్వామి ఆలయంలో గిరిప్రదక్షిణ నిర్వహించేవారు. కొన్ని కారణాల వల్ల ఈనెల 4న గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేంద్రుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రీసర్వేను వినియోగించుకోండి

పులమతిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

లేపాక్షి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీ సర్వేను రైతులు వినియోగించుకుని తమ భూములను పక్కాగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సౌజన్యలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని పులమతిలో శుక్రవారం 4వ విడత రీ సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై అవగాహన కల్పించారు. సర్పంచి అశ్వర్థనారాయణ, తెదేపా నాయకులు మారుతీప్రసాద్, కొటిపన్న, ఇబ్రహీంసాబ్, నరసింహప్ప, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి ముందస్తు సంబరాలు

కుసుమపుత్రి మహిళా మండలి సభ్యులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గతంలో పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండగ వచ్చిందంటే కుటుంబసభ్యులతో ఎంతో గొప్పగా జరుపుకొనేవారు. కాలానుగుణంగా అది మారిపోయింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో సంస్కృతి, సంప్రదాయాలు, పండగ విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో శుక్రవారం పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుసుమపుత్రి మహిళా మండలి సభ్యులు, చెరుకుగడలు, నవధాన్యాలు, రేణికాయలు, అనపకాయలు, బియ్యం, తృణధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల జ్యోతులతో వాసవిమాతకు హారతులు సమర్పించారు. కార్యక్రమంలో కుసుమపుత్రి మహిళా మండలి అధ్యక్షురాలు రూప, కార్యదర్శి నాగలక్ష్మి, కోశాధికారి వసంత, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ విక్రయాలపై జరిమానా.. ఊరికి నజరానా

గోరంట్ల పంచాయతీ కార్యదర్శి వినూత్న ఆలోచన

పాఠశాలలకు చెత్తసేకరణ బుట్టలు పంపిణీ చేస్తున్న డీపీవో, ఎంపీడీవో, తహసీల్దార్

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టడానికి ప్రభుత్వాలు ఎన్నో పథకాలు రూపొందిస్తున్నాయి. పథకాలు అమలౌతున్నా క్షేత్రస్థాయిలో విఫలమౌతున్నాయి. ఈక్రమంలో గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యదర్శి సాయిసంజయ్ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. పట్టణంలో ప్లాస్టిక్ విక్రయాలు చేస్తున్న దుకాణాలు, వినియోగిస్తున్న హోటళ్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.42వేలు జరిమానాల రూపంలో వసూలయ్యాయి. ప్రజల్లో అవగాహన పెంచాలన్న ఆలోచనతో ఆమొత్తంతో చెత్త సేకరణ బుట్టలు కొనుగోలు చేశారు. కార్యదర్శి ఆలోచనను అభినందిస్తూ జిల్లా పంచాయతీ అధికారి సమత, ఎంపీడీవో కమలాబాయి, తహసీల్దార్ మారుతిప్రసాద్, ఎంఈవో గోపాల్, తెదేపా నాయకులు స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో వాటిని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ ఆలోచనను ఇలాగే కొనసాగించాలని అధికారులు సూచించారు.

మొదటి విడతలో పాఠశాలలు, కార్యాలయాలకు..

మొదటి విడతలో 200 బుట్టలు కొనుగోలు చేసి పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు ప్రాతిపదికగా మరోవైపు అలాగే చెత్త ఏ ప్రాంతంలో ఎక్కువగా రోడ్లపైన కనిపిస్తోందో ఆ ఏరియా వాళ్లకు ముందుగా వీటిని అందిస్తామని తెలిపారు. ఇక ముందు జరిమానాల రూపంలో పోగయ్యే మొత్తంతో మరిన్ని బుట్టలు కొనుగోలు చేసి ప్రతి ఇంటికి అందివ్వాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెబుతున్నారు కార్యదర్శి. ఇలాగైన ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నదే తమధ్యేయంగా వివరించారు. చెత్తనుంచి సంపద తయారీలోనూ మేజర్ పంచాయతీ జిల్లా స్థాయి ప్రశంసలు అందుకున్న విషయం తెలిసిందే.

జాతీయ నైపుణ్య పోటీలకు ఎంపిక.. సత్కారం

విద్యార్థులతో ఎంఈవోలు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు

రొద్దం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి నైపుణ్య పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన హెచ్‌ఎం లక్ష్మీనారాయణమ్మ, ఉపాధ్యాయురాళ్లు నీలిమ, రెడ్డమ్మలను శుక్రవారం స్థానిక వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు సత్కరించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు అజయ్ కుమార్, ఆదర్శ, హర్షిణి, అనుష్కలు అగ్రికల్చర్ అండ్ ట్రేడ్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రూ.25లో వేల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం అందుకున్నారన్నారు. ఈ సొమ్మును పాఠశాలలో మరిన్ని ఉపయోగాల కోసం వినియోగిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు అరవింద్ కుమార్, -1, జయభాస్కర్ -2, కమిటీ సభ్యులు పవన్, లోకనాథ్, వేణుగోపాల్ రవిశంకర్, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: హౌస్సంపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో మురుగు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. -బాషా
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులతో తొలగిస్తాం. -భక్తవత్సలం పంచాయతీ కార్యదర్శి
సమస్య: ప్రైవేటు ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -లక్ష్మమ్మ
సమాధానం: కొత్త బల్బును ఏర్పాటు చేయిస్తాం. -ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి -న్యూస్‌టుడే, కొడిగెనహళ్లి(పరిగి)
సమస్య: తంబావహళ్లిలో మురుగు కాలువలు లేక నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. -చిత్తన్న
సమస్య: విరుపసముద్రం నుంచి కుంతపల్లెకు వెళ్లే రోడ్డు గుంతలమయం అయింది. -తిప్పేస్వామి
సమాధానం: కాలువలు, రోడ్డు నిర్మాణ పనులు ప్రతిపాదనలు పంపాం. -రామారావు, ఎంపీడీవో, అమరాపురం.
సమస్య: పరిగి రోడ్డులో ఉన్న మధురమీనాక్షి కల్యాణమండపం నుంచి హస్నాబాద్‌కు వెళ్లే రహదారిలో ఉన్న కాలువలో చెత్త పేరుకుపోయింది. -శ్రీనివాసరెడ్డి
సమాధానం: కార్మికులను పంపి శుభ్రం చేయిస్తా. -శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హిందూపురం. -న్యూస్‌టుడే, అమరాపురం, హిందూపురం సాంస్కృతికం

ప్రతిభా పాటవ పోటీలకు అనూహ్య స్పందన

విజేతలతో ప్రధానోపాధ్యాయురాలు సుధ, ఉపాధ్యాయుడు

హిందూపురం, న్యూస్‌టుడే: కిరికెరలోని ఎల్ఆర్‌జీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్' అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీకి విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన రావడంతో 400 మంది విద్యార్థులు భాగస్వాములయ్యారు. పోటీల్లో 8వ తరగతి చదువుతున్న బి.సుమంత్‌రెడ్డి ప్రథమ, 10వ తరగతికి చెందిన కెవిన్ అభిషేక్‌వినిర్ ద్వితీయ, 8వ తరగతి చదువుతున్న ప్రేమసాయి తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయురాలు సుధ, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోవాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రజల్లోకి వెళితేనే అసలైన సమస్యలు తెలుస్తాయని, ఆ దిశగా పరిష్కారానికి చర్యలు తీసుకోవచ్చని మండల మాజీ అధ్యక్షురాలు విద్యాధరణి పేర్కొన్నారు. స్థానిక ఒకటో సచివాలయం ఆవరణలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. కూటమి నాయకులు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రధాన రహదారితోపాటు చాలా ప్రాంతాల్లో నీటిని ఇష్టారాజ్యంగా రోడ్లపైకి వదులుతున్నారని దీంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని భాజపా నాయకులు విన్నవించారు.

రెవెన్యూ డివిజన్ మడకశిరకు ఓ వరం

మడకశిరలో క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రాజా, తెదేపా నాయకులు

మడకశిర, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే చిట్ట చివరన కర్ణాటక సరిహద్దులో ఉన్న మడకశిరకు ప్రభుత్వం ఆర్డీవో కార్యాలయాన్ని మంజూరు చేయడం ఒక వరం లాంటిదని మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజు తెలిపారు. పట్టణంలోని ప్రతివార్డులో తెదేపా, జనసేన, భాజపా నాయకులు కార్యకర్తలు, ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.
రొళ్ల : రొళ్లలోనూ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మడకశిర మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ గురుమూర్తి, కుంచటి వక్కలిగ సాధికార కన్వీనర్ పాండురంగప్ప, తెదేపా ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, సహకార సంఘం అధ్యక్షుడు గురుమూర్తి, కన్వీనర్ ఈరన్న, జనసేన అధ్యక్షుడు రంగప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారు ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని బూదిలి సమీపంలో 342వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం ద్విచక్రవాహనంలో గోరంట్లకు వస్తున్న మహబూబ్‌బాషా అనే వృద్ధుడిని బెంగళూరు నుంచి పుట్టపర్తికి వెళుతున్న కారు వెనుకనుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. తలకు బలమైన గాయం కావడంతో 108 వాహనంలో హిందూపురం వైద్యశాలకు తరలించారు.

పునాదిమీద నుంచి పడి ఒకరికి గాయాలు

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని గోనిపేటకు చెందిన కిష్టప్ప శుక్రవారం రాత్రి ఇంటి వద్ద మూత్రవిసర్జనకు వెళ్లి పునాది మీద నుంచి జారిపడి గాయాలపాలయ్యాడు. క్షతగాత్రున్ని కుటుంబ సభ్యులు పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్సై రంగడుయాదవ్ తెలిపారు. వివరాలిలా.. మండలంలోని కురు గ్రామానికి చెందిన తిప్పక్క(42) టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తుండేది. గత నెల 31న కుటుంబ సభ్యులతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో భర్త గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గగన్‌మహల్‌కు రక్షణ కల్పించండి

గగన్‌మహల్ వెనుక భాగంలో ఆవులు

పెనుకొండ, న్యూస్‌టుడే: ఐదు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీకృష్ణదేవరాయల వేసవి విడిది కోసం నిర్మించిన రాజసౌధం గగన్‌మహల్‌కు రక్షణ లేకపోవడంతో ఆవులు, ఆకతాయిలకు అడ్డాగా మారింది. పురావస్తు శాఖ ఆధ్వర్యంలో రాజభవనం నిర్వహణ, భద్రత కోసం వాచ్‌మెన్ ఉండేవారు. ఇటీవల తొలగించారు. కొత్త వాచ్‌మెన్‌ను నియమించకపోవడంతో పర్యాటకులు, పట్టణ వాసులు గగన్‌మహల్‌లోకి వెళ్లి గేట్లు వేయకపోవడంతో ఆవులు చొరబడుతున్నాయి. రాత్రులు ఆకతాయిలు చేరుతున్నారు. ఈవిషయాన్ని పురావస్తుశాఖ ఏడీ స్వామినాయక్ దృష్టికి తీసుకెళ్లగా వాచ్‌మెన్‌ను నియమించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అప్పటి వరకు తాత్కాలికంగా వాచ్‌మెన్‌ను నియమించి రక్షణ కల్పిస్తామని, గేటుకు తాళం వేయిస్తామన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయండి

చాగలేరు(చిలమత్తూరు) : మండలంలోని ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని ఎంపీడీవో హరికృష్ణ బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో భాస్కర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం చాగలేరు సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పూర్తి చేయాలని సూచించారు.

సచివాలయాల తనిఖీ

అగళి, న్యూస్‌టుడే: మండలంలోని ఇనగలూరు, హళ్లికెర గ్రామ సచివాలయాలను ఎంపీడీవో గంగాధర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ పథకాల జాబితా ప్రదర్శన, రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు.

సమస్య.. పరిష్కారం

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం.. మీకు తోడుగా దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారి శంకర్ స్పందించారు. పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానంలోని చెత్త, ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలను పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయించారు. దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

6న చింత ఫలసాయం వేలం

మడకశిర గ్రామీణం : గౌడనహళ్లి పంచాయతీ పరిధిలోని చింత చెట్ల ఫలసాయాన్ని ఈ నెల 6న వేలం వేయనున్నట్లు సర్పంచి పుట్టమ్మ, డిప్యూటీ ఎంపీడీవో మనోహర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే వేలం పాటలో పాల్గొనేవారు రూ.2వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: నలగొండ్రాయనపల్లి-పొప్పనపల్లి తండా వరకు రూ.3 కోట్లతో చేపడుతున్న బీటీ రహదారి పనులను మంత్రి శుక్రవారం పరిశీలించారు. బుస్సయ్యగారిపల్లి వద్ద వేసిన తారురోడ్డును చూపుతూ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు తమ ప్రభుత్వం గ్రామాల్లో సీసీ, బీటీ రహదారులను విరివిగా నిర్మిస్తున్నామని, మరోవైపు పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో సగర, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు చంద్రశేఖర్, భానుకీర్తి, సంజీవరెడ్డి, వెంకటేశ్, సిద్ధలింగప్ప, సూరి, చంద్రశేఖర్ నాయక్, రామకృష్ణ, రంగప్ప, అశ్వర్థప్ప, సోమశేఖర్, శరత్‌చంద్రారెడ్డి, హనుమంతు, అధికారులు మారుతిప్రసాద్, రెడ్డిశేఖర్, వెంకటలక్ష్మమ్మ, రవికుమార్, మహేశ్, డా.శాంతలక్ష్మి, శుభారాణి, నాగరాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బుస్సయ్యగారిపల్లి వద్ద కొత్తగా నిర్మించిన బీటీ రహదారిని చూపుతున్న మంత్రి సవిత

రూ.20లక్షల చెక్కుల పంపిణీ

పెనుకొండ : పేదల ఆరోగ్య రక్షణకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పంపిణీ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో రూ.20లక్షల చెక్కులను నియోజకవర్గంలోని 5మండలాలకు చెందిన 47మంది లబ్ధిదారులకు అందజేశారు. పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం ఆలస్యంపై ఆరా

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండలంలోని బూదిలి సమీపంలో ప్రవహించే చిత్రావతి నదిపై నూతన వంతెన నిర్మాణం ఆలస్యంపై పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖల జిల్లా అధికారులు శుక్రవారం పరిశీలించారు. నూతన వంతెన నిర్మాణానికి రూ.8.52 కోట్లు నిధులు మంజూరు కావడం, మంత్రి సవిత భూమిపూజ చేసి ఆరు నెలలు కావస్తున్నా పనులు ప్రారంభం కాలేదు. మరోవైపు చిత్రావతిలో నీరు ప్రవహిస్తున్నందున పనులకు ఇబ్బంది అవుతుందని గుత్తేదారు ఒడ్డును పొక్లెయిన్‌తో తొలగించడంతో రైతులు ఆందోళన చేసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో రెండు శాఖల ఎస్ఈలు విశ్వనాథరెడ్డి, సుబ్బరాయుడు, ఈఈలు గురుమూర్తి, శంకరయ్య, డీఈఈలు రమణారెడ్డి, తిరుమలరెడ్డి, ఏఈ లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో పాతవంతెన, తొలగించిన ఒడ్డును పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఒడ్డు తొలగించడానికి రైతులు ససేమిరా అన్నారు. గుత్తేదారు రమణారెడ్డి, సర్పంచి రామాంజనేయులు, మాజీ సర్పంచి శ్రీనివాసరెడ్డి, పలువురు రైతులు హాజరై తమ వాదనలు అధికారులకు వివరించారు.

'ప్రభుత్వ ఉద్యోగులకు ఎస్బీఐ బీమా ఆసరా'

హిందూపురం, న్యూస్‌టుడే: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బీమా ప్రభుత్వ ఉద్యోగులకు ఆసరాగా నిలుస్తుందని ఎస్బీఐ రీజినల్ మేనేజర్ డి.శశికుమార్ తెలిపారు. సోమందేపల్లిలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న రామచంద్రారెడ్డి 2025, మార్చి 19న విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఇతనికి ఎస్‌బీఐ బీమా పథకం కింద మంజూరైన కోటి రూపాయల చెక్కును శుక్రవారం రాత్రి బ్యాంకులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితుడి భార్య నారాయణమ్మ, కుటుంబ సభ్యులకు ఆ శాఖ రీజినల్ మేనేజర్ అందజేశారు. ఆర్‌ఎం మాట్లాడుతూ రామచంద్రారెడ్డికి ఎస్బీఐలో ఖాతా ఉండటంతో దీనిద్వారా ప్రతిమాసం జీతం తీసుకొనేవాడన్నారు. బ్యాంకు నూతనంగా తీసుకొచ్చిన కార్పొరేట్ శాలరీ ప్యాకేజీ కింద కుటుంబానికి ప్రమాద బీమా పథకం ద్వారా ఒక కోటి రూపాయలు మంజూరైందన్నారు. అందువల్ల ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దవాఖానా దారి.. మురుగుగా మారి

హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోడ్డుపై మురుగు ప్రవహిస్తూ రోగులకు ఇబ్బందిగా మారింది. ఆసుపత్రి ఆవరణలో ఉన్న నీటి సంపు నిండిన నీటితో పాటు సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు శుద్ధజల కేంద్రం నుంచి వచ్చే వృథా నీరు రోడ్డుపైకి రావడంతో ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ విషయమై సర్పంచి తిప్పేస్వామిని వివరణ కోరగా నీరు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

నీటి సరఫరా చేయాలి

శ్రీరంగరాజుపల్లిలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన కుళాయిలకు నీటి సరఫరా కాకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి. గతంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా గ్రామంలో పలుచోట్ల కుళాయిలు ఏర్పాటు చేశారు. నిర్వహణ లోపంతో చుక్క నీరు సరఫరా కావడం లేదు. ఈ విషయాన్ని డిప్యూటీ ఎంపీడీవో విజయభాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా ఇన్‌ఛార్జి కార్యదర్శి ఆనంద్‌తో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. -న్యూస్‌టుడే, కొడిగెనహళ్లి(పరిగి)

సర్వే పూర్తయిన చోట కొత్త పాసుపుస్తకాల పంపిణీ

తాళికెరలో చంద్రబాబు, పవన్, లోకేశ్‌లకు క్షీరాభిషేకం చేస్తున్న కన్వీనర్ లక్ష్మీనరసప్ప, నాయకులు

పెనుకొండ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం రాజముద్ర, భూ యజమాని చిత్రంతో ముద్రించిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ జోరుగా సాగుతోంది. శుక్రవారం పెనుకొండ మండలంలోని వాసుదేవపురం రెవెన్యూ గ్రామపొలం రీసర్వే పూర్తవ్వడంతో 128మంది రైతులకు తహసీల్దార్ స్వాతి నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.
గుడిబండ : గుడిబండలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో డా.కేశవరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, లింగాయతల అధ్యక్షుడు దుర్గేశ్, తాళికెరలో కన్వీనర్ లక్ష్మీనరసప్ప, భీమరాజు, కిష్టప్ప, జయన్నలు, కొంకల్లులో సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, రామాంజనేయులు తదితరులు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.
చిలమత్తూరు: సుబ్బరావుపేట గ్రామంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మండల తెదేపా కన్వీనర్ శ్రీనివాసులు, మండల జనసేన అధ్యక్షుడు చిన్నప్రవీణ్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరి గంగాధర్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మండల కో-ఆర్డినేటర్ రంగారెడ్డి, రాజశేఖర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పార్లపల్లిలో పాసుపుస్తకం అందజేస్తున్న ఆర్డీవో ఆనంద్‌కుమార్, తహసీల్దార్ కల్యాణ్‌చక్రవర్తి

గోరంట్ల మండలం బయనకుంటపల్లిలో..

గోరంట్ల : వానవోలు పంచాయతీ బయనకుంటపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని 206 మంది రైతులకు కొత్తపాసుపుస్తకాలను శుక్రవారం అందించారు. వీఆర్వోలు బాలకృష్ణ, అశోక్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.
మడకశిర: మండలంలోని ఉప్పార్లపల్లిలో ఆర్డీఓ ఆనంద్‌కుమార్, తహసీల్దార్ కల్యాణ్‌చక్రవర్తి, ఆర్ఐ సోమశేఖర్‌లు హాజరై పట్టాలు పంపిణీ చేశారు.

అనాథలకు ఆపన్నహస్తం

☛ వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి అన్నీ తానై సేవలు

ఆశ్రమంలోని వృద్ధులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మడకశిర మండలంలోని తులసీదామ వృద్ధాశ్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు తిమ్మప్ప 18 ఏళ్లుగా అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పించి వారికి సపర్యలు చేస్తున్నారు. ప్రారంభంలో 5 నుంచి 10 మందితో ఆశ్రమం ప్రారంభమైంది. క్రమేపి వృద్ధుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం 45 మంది ఉన్నారు.

దీనస్థితిని చూసి చలించిపోయి: తిమ్మప్ప ఆర్టీసీ డ్రైవర్. వివిధ ప్రాంతాల్లో డ్యూటీ చేసే సమయంలో అనాథవృద్ధుల దీనస్థితిని చూసి చలించిపోయాడు. తనవంతు సాయంగా వారికి సేవలించేందుకు సంకల్పించారు. దాతల సహకారంతో ఛత్రం సమీపంలో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభంలో కొంత మంది వృద్ధులకు సేవలందిస్తూ వచ్చారు. ఆంధ్రా నుంచే కాక కర్ణాటకలోని వివిధ ప్రాంతాల నుంచి ఆశ్రమానికి వచ్చే అనాథవృద్ధుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. దాతల సహకారంతో వారికి గదులు నిర్మించి కనీససౌకర్యాలు కల్పించారు. ఇప్పటి వరకు 300 మందికి పైగా వృద్ధులు ఇక్కడ ఆశ్రయం పొందారు. అయినవారు రోడ్డున పడేసి ఆహారం, నీరు కరవై ఎప్పుడో మృతి చెందాల్సిన వృద్ధులు ఈ తులసీదామ వృద్ధాశ్రమంలో మరికొన్ని రోజులు బతికి చివరి క్షణాలను ఎంతో సంతోషంగా గడుపుతున్నారు.

వృద్ధులకు అంత్యక్రియలు సైతం: తులసీదామ వృద్ధాశ్రమంలో పురాతన వేణుగోపాలస్వామి ఆలయం ఉంది. ఆశ్రమంలోని వృద్ధులు భగవంతుని ధ్యానం చేసుకుంటున్నారు. వయసు పైబడి మృతి చెందిన అనాథ వృద్ధుల తరపున కుటుంబ సభ్యులు ఎవరూ రాకపోతే అన్నీ తానై అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. తిమ్మప్ప వృద్ధులకు చేస్తున్న సేవలను పలువురు ప్రశంసిస్తున్నారు.

రహదారి నిర్మాణానికి భూమి పూజ

హిందూపురం సాంస్కృతికం : పట్టణంలోని 19వ వార్డులో రూ.20లక్షలతో చేపట్టనున్న రహదారి నిర్మాణానికి శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీలు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో తెదేపా పట్టణాధ్యక్షుడు వెంకటేశ్, వార్డు ఇన్‌ఛార్జి హనుమంతు, బాలాజీ కళాశాల ప్రిన్సిపల్ వీరభద్రప్ప, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

4న హిందూ సమ్మేళనం

హిందూపురం సాంస్కృతికం : హిందూ సమాజంపై అంకితభావం ప్రజల్లో వికసింపజేసే ఆలోచనలో ఆర్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని కోటలో ఈనెల 4న(ఆదివారం) ఉదయం 10గంటలకు హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు 'పురం' నిర్వహణ సమితి సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ధర్నా

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

గుడిబండ, న్యూస్‌టుడే: ఆరు నెలలుగా రాళ్లపల్లిలో తాగునీటి సమస్య ఉందని, వెంటనే పరిష్కరించాలని మహిళలు శుక్రవారం ఖాళీ బిందెలతో సచివాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. తాగునీటి పథకానికి చెందిన బోర్లలో నీరు సమృద్ధిగా ఉన్నా సరిపడ పైపులు బోర్లలోకి దించకపోవడంతో సమస్య నెలకొందన్నారు. పంచాయతీ కార్యదర్శి పరిపూర్ణాచారి ఉన్నతాధికారులతో మాట్లాడి సోమవారం లోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో శాంతించి వెనుదిరిగారు. కార్యక్రమంలో శాంతమ్మ, వినోదమ్మ, నీలావతి, రత్నమ్మ, రంగమ్మ, లక్కమ్మ, తిప్పక్క, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరిస్తాం

నంబులపూలకుంట: మండలంలోని పాఠశాలలు ఎక్కడెక్కడ దెబ్బతిన్నాయో తెలియజేయాల్సిన బాధ్యత విద్యా శాఖ అధికారులపై ఉందని ఎంపీడీవో పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ పార్థసారథి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఏపీ పాఠశాలలు మౌలిక వసతుల అవసరం ఉన్నాయో గుర్తించాలన్నారు. మండల కేంద్రంలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని సభ్యులు కోరగా ప్రణాళిక తయారు చేశామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బిందు తెలిపారు. గురుకుల పాఠశాలలో విద్యుత్తు సమస్య నెలకొందని, నియంత్రిక ఏర్పాటు చేయాలని ప్రత్యేకాధికారి రహీమ్ కోరారు. డిపాజిట్ చెల్లిస్తే ఏర్పాటు చేస్తామని ఏఈ సాలేహబాషా చెప్పారు. స్వర్ణాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్‌బాను, ట్రైబల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు సోమ్లా నాయక్, తహసీల్దార్ దేవేంద్రనాయక్, ఎంఈవో గోపాల్‌నాయక్, వైద్యాధికారి ఆనంద్‌వర్ధన్ పాల్గొన్నారు.

పాసుపుస్తకాల పంపిణీ పటిష్ఠంగా అమలు చేయాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ జిల్లాలో పటిష్ఠంగా అమలు చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతిలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, ప్రజా సానుకూల అవగాహన, రైల్వే లెవెల్ క్రాసింగ్స్ తదితర అంశాలపై ప్రభుత్వ కార్యదర్శి విజయానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వీసీలో కలెక్టర్‌తోపాటు జేసీ మౌర్య భరద్వాజ్ పాల్గొన్నారు. తర్వాత కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 9వరకు జిల్లాలోని డివిజన్, మండల స్థాయిలో రెవెన్యూ అధికారులు సిబ్బంది, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయాలన్నారు. శాఖల ద్వారా ప్రగతి సాధనకు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి: 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ లోపలికి వెళ్లే దారిలో చెత్త పేరుకుపోయింది. రోజూ శుభ్రం చేసి, డంపింగ్‌యార్డుకు తరలించాలి. - రాజానాయక్, నరేష్‌రెడ్డి, పార్థసారథినగర్

సమాధానం: చెత్త సేకరించాలని ఆదేశిస్తాం.

సమస్య: కదిరిగేట్ వద్ద మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. వాహనాలు వెళ్లే సమయంలో మురుగు దుకాణాల్లోకి చిమ్ముతోంది. కాలువను శుభ్రం చేయాలి. - రామశేషయ్య, మస్తాన్

సమాధానం: వంతెన సమీపంలో రోడ్డు పనులు చేస్తుండటంతో కాలువలోని మురుగు బయటకు వస్తోంది. దాన్ని నివారిస్తాం.

(పై ప్రశ్నలకు పట్టణ శానిటేషన్ అధికారి శ్యామ్ సన్ సమాధానిలిచ్చారు)
– న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

ముప్పై పడకల ఆసుపత్రి నిర్మాణం కలేనా?

ముదిగుబ్బలో అసంపూర్తిగా ఆసుపత్రి నిర్మాణం

స్థాయి పెరిగితేనే మెరుగైన వైద్యం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి కావడంతో నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతుంటాయి. క్షతగాత్రులను ముదిగుబ్బ ప్రభుత్వాసుపత్రికి తరలించినా ప్రథమ చికిత్స అనంతరం అటు కదిరి సీహెచ్‌సీ లేదా బత్తలపల్లి ఆర్డీటీ, అనంతపురం పెద్దాసుపత్రులకు తరలిస్తున్నారు. ముదిగుబ్బ నుంచి కదిరి 33 కిలోమీటర్లు, బత్తలపల్లి 31 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. అత్యవసర సమయాల్లో పెద్దాసుపత్రులకు తరలించేలోపే క్షతగాత్రుల ప్రాణాలు పోతున్నాయి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వైద్యశాల స్థాయి పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

● ముదిగుబ్బలో ఆరు పడకల సామర్థ్యంతో ఉన్న ప్రభుత్వాసుపత్రి పాతది కావడంతోపాటూ ఇరుకుగా ఉంది. 2018లో నూతన ఆసుపత్రి నిర్మించేందుకు రూ.90 లక్షల వ్యయంతో అప్పటి తెదేపా ప్రభుత్వంలో పనులు ప్రారంభించారు. శ్లాబు దశ వరకు చేపట్టాక 10 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ప్రతిపాదించారు. తర్వాత వైకాపా అధికారంలోకి వచ్చింది. ఐదేళ్లలో ఒక్క ఇటుక కూడా నిర్మించకపోవడంతో దిష్టిబొమ్మలా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నేటికీ పనులు కాలేదు.

అత్యవసరమైతే అంతే?

ప్రాథమిక ఆసుపత్రి కావడంతో ప్రసవాలు, ఆపరేషన్లు, ఇతర ఫైట్స్, కేసులన్నీ బత్తలపల్లి, కదిరి ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. ఆసుపత్రికి రోజూ 150కిపైగా రోగులు వస్తున్నారు. అంతేకాకుండా బుక్కపట్నం, నల్లమాడ, తలుపుల సరిహద్దులోని గ్రామాల ప్రజలు ఇక్కడికే వచ్చి చికిత్స చేయించుకుంటారు. 42వ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయి. రాత్రివేళల్లో క్షతగాత్రులను పీహెచ్‌సీకి తీసుకొచ్చినా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో మళ్లీ పెద్దాసుపత్రులకు తరలిస్తున్నారు. ముదిగుబ్బ పెద్ద మండలం కావడంతో ఇక్కడే సీహెచ్‌సీ నిర్మిస్తే మరిన్ని వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని ప్రజల నుంచి పెద్దఎత్తున డిమాండ్ ఉంది. ఆమేరకు పాలకులు దృష్టిసారించాలని కోరుతున్నారు.

ప్రతిపాదించాం

ఆసుపత్రి భవన నిర్మాణం సగం వరకు మాత్రమే పూర్తయ్యింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఆసుపత్రిలో పడకల స్థాయి పెంచాలని ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం. పరిశీలనలో ఉంది. **- రాజేంద్ర, వైద్యాధికారి**

రహదారి భద్రతపై అవగాహన తప్పనిసరి

కదిరి పట్టణం: అవగాహన కల్పిస్తున్న ఆర్టీఓ శ్రీనివాసులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: జాతీయరహదారి మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం కదిరి ఆర్టీఓ కార్యాలయంలో వాహన యజమానులు, చోదకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో రవాణా శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత తీసుకోవాలని ఆర్టీఓ శ్రీనివాసులు కోరారు. సమావేశంలో ఎంవీఐ వరప్రసాద్, అసిస్టెంట్ మోటారు వాహన తనిఖీ అధికారి రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం: స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ధర్మవరం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాణి హాజరై మాట్లాడారు. డ్రైవర్లు రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని బస్సులు నడపాలన్నారు. డీఎం సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్‌టీఐ రమణమ్మ, గ్యారేజీ అసిస్టెంట్ మెకానిక్ ఫోర్‌మెన్ సికిందర్, డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

కదిరి: ప్రయాణంలో నిబంధనలు పాటిస్తేనే రోడ్డు భద్రత సాధ్యమని అర్బన్ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. కదిరి ఆర్టీసీ డిపో గ్యారేజీలో శుక్రవారం రోడ్డుభద్రతా మాసోత్సవాలను ప్రారంభించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ రోడ్డు నియమాలను డ్రైవర్లు, సిబ్బందికి వివరించారు.

కదిరి: మాట్లాడుతున్న సీఐ నారాయణరెడ్డి

రోగులకు భోజన పొట్లాల పంపిణీ

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో 380 మంది రోగులు, వారి సహాయకులకు శుక్రవారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు అందజేశారు. గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. గాంధీనగర్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

వైకాపా నాయకుడిపై చర్యలకు డిమాండ్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని కిందపడేసి అవమానకరంగా వ్యవహరించిన అంబేడ్కర్ కోనసీమ వైకాపా జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని బలిజసంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు కదిరి పట్టణ ఎస్సై బాబ్జాన్‌కు వినతిపత్రం ఇచ్చారు.

తెదేపా గ్రామ కమిటీ ఎన్నిక

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చలమకుంట్లపల్లి గ్రామంలో శుక్రవారం మండల తెదేపా కన్వీనర్ హరికృష్ణ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడిగా సురేష్, ప్రధాన కార్యదర్శిగా మాధవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గంగమ్మ గుడి రమణ, కార్యదర్శి మల్లెల శ్రీనివాసులు, మాజీ సర్పంచి దొడ్డప్ప, అనుబంధ విభాగాల అధ్యక్షులు ప్రేమలత, ఆంజనేయులు, వినయ్‌కుమార్, నరసింహులు, తిరుపాల్ యాదవ్, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

క్విజ్ పోటీల్లో జూనియర్ బాలికల ప్రతిభ

కదిరి, న్యూస్‌టుడే: జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు ప్రతిభ చాటారు. కదిరిలోని జూనియర్ బాలికల కళాశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా నిర్వహించిన క్విజ్‌లో విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ చాటారు. పోటీలో సెకండ్ సీఈసీ కె.పవిత్ర ప్రథమ, ఎస్.సాఫియా ద్వితీయ, సెకండ్ ఎంపీసీ కె.నాగశ్రీ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ వెంకటేశ్వర ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కె.కవిత, కేవీఎస్ వరప్రసాద్, ఎస్.కౌసర్, సి.హరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

నల్లమాడ, న్యూస్‌టుడే: గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్‌ఐ సతీష్‌కుమార్ హెచ్చరించారు. మండల పరిధిలోని కుటాలపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి విలేజ్ విజిట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఆడపిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్యవివాహాలు చేస్తే జైలుకు పోవాల్సి ఉంటుందని హెచ్చరిక చేశారు. సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

నేడు కదిరి కుంట్లపల్లిలో ప్రజాదర్బార్

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కదిరి కుంట్లపల్లి గ్రామంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఆధార్, ఫోన్ నంబరు, అర్జీ వివరాలను జత చేయాలని సూచించారు. కదిరికుంట్లపల్లి పంచాయతీ పరిధిలోని అలంపూర్, కదిరి కుంట్లపల్లి గ్రామాల్లోని రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కొత్తగా ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అందజేస్తారని పేర్కొన్నారు. అలంపూర్ గ్రామానికి 141, కదిరికుంట్లపల్లి గ్రామానికి 303 నూతన పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చాయని రెవెన్యూ అధికారులు తెలిపారు.

భాజపా నాయకుడి ఇంట్లో తనిఖీలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిలోని ఓ భాజపా నాయకుడి నివాసంలో శుక్రవారం రాత్రి పోలీసులు తనిఖీలు చేశారు. సదరు నాయకుడి కుమారుడు గంజాయి విక్రయిస్తున్నట్లు డయల్ 100 నంబర్‌కు ఫోన్ రావడంతో పోలీసులు అప్రమత్తమై తనిఖీలు చేశారు. అయితే గంజాయి దొరకలేదని సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

'పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు చేయాలి'

ముదిగుబ్బ: నిషేధిత 22ఏ జాబితా నుంచి విముక్తి కల్పించిన భూములను మళ్లీ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటేనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిబంధనలు పెట్టడం సరికాదని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ పర్యటనలో భాగంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆర్డీవో మహేష్‌కు సీపీఐ నాయకులు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లారు. ఆర్డీవో సరైన సమాధానం చెప్పకుండా వెళ్లిపోవడంతో సీపీఐ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తిప్పయ్య, నాయుడు, భాస్కర్, వెంకటరాముడు, ప్రభాకర్, రమేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి పనులపై సమీక్ష

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మద్దివారిగొంది పంచాయతీ 153, 154 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన కమిటీ సభ్యులతో ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ వెంకటప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులపై చర్చించారు. ఎస్సీ కాలనీలో శ్మశానవాటిక, కమతంపల్లిలో సీసీ రహదారి, బోరుబావికి మోటార్, పైప్‌లైన్, బీసీ కాలనీలో ఆసుపత్రికి ప్రహరీ, హరిజనవాడలో నిలిచిన అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం, మద్దివారిగొందిలో పాఠశాలకు ప్రహరీ తదితర పనులను గుర్తించి పూర్తి చేసేలా తీర్మానాలు చేసుకున్నారు. దీనిపై అధికారులు, శాసన సభ్యుడితో చర్చించి ప్రతిపాదనలు పంపి పూర్తి చేసేందుకు అందరూ కలిసి రావాలని కోరారు.

భూసమస్యల పరిష్కారానికే రీసర్వే

మర్తాడులో రైతుకు పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న జేసీ మౌర్యభరద్వాజ్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: రైతులకు భవిష్యత్తులో భూసమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రీసర్వే పూర్తి చేస్తోందని జాయింట్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మర్తాడు గ్రామంలో రీసర్వే పూర్తి కావడంతో భూహక్కుపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేసీతోపాటు ఆర్డీవో మహేష్, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, తహసీల్దార్ నారాయణస్వామి హాజరై రైతులకు హక్కుపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీసర్వే అధికారి గంగన్న, వీఆర్వోలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణం: మండల పరిధిలోని తుమ్మల గ్రామంలో తహసీల్దార్ సురేష్‌బాబు రైతులకు పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేశారు. సర్వేయర్ మంజుల, వీఆర్వో ప్రసాద్, వాణి తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల పరిధిలోని మద్దివారిగొంది పంచాయతీలో భూరీసర్వే పూర్తయిన రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, తహసీల్దార్ బాబురావు, కూటమి నాయకులు పంపిణీ చేశారు. కమతంపల్లిలో 165, మద్దివారిగొంది గ్రామాలకు చెందిన 232 మంది రైతులకు పాసుపుస్తకాలు మంజూరైనట్లు తెలిపారు.

రైతుల మోములో ఆనందం కనిపించాలి: ఎమ్మెల్యే

నల్లమాడ, అమడగూరు (ఓబుళదేవరచెరువు): ప్రతి రైతన్న మోములో ఆనందం కనిపించేలా ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి సూచించారు. నల్లమాడ మండల పరిధిలోని చౌటకుంటపల్లి, అమడగూరు మండలంలోని చీకిరేవులవాండ్లపల్లిలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యేతోపాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు.

అమడగూరులో మహిళా రైతుకు పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

నాల్గో విడత భూ రీసర్వేకు భూమిపూజ

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చామాలగొంది, మల్లమీదపల్లి పంచాయతీల్లో నాల్గో విడత భూ రీసర్వేకు సర్పంచి శివప్పనాయుడు, తహసీల్దార్ బాబురావు, కూటమి నాయకులు భూమి పూజ చేసి ప్రారంభించారు. మల్లమీదపల్లి పంచాయతీలో 5456.56 ఎకరాలు, చామాలగొందిలో 3250.95 ఎకరాలు రీసర్వే చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు సహకరించాలని తహసీల్దార్, మండల సర్వేయర్ చందన సూచించారు. రెవెన్యూ అధికారులు చంద్ర, రామమోహన, సిబ్బంది పాల్గొన్నారు.

హాకీ లీగ్ విజేత గొట్లూరు జట్టు

విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం జగన్నాథం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలికల అండర్-12 హాకీ లీగ్ విజేతగా గొట్లూరు ఉన్నత పాఠశాల జట్టు నిలిచింది. శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్నాథం మాట్లాడుతూ ఫైనల్ మ్యాచ్‌లో గొట్లూరు బాలికల ఉన్నత పాఠశాల జట్టు రోటరీపురం జట్టుపై 3-0 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించిందన్నారు. ఈ సందర్భంగా హాకీ టీం సభ్యులను పాఠశాల పీడీ రమేష్, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

పుట్టపర్తి పట్టణం: పుట్టపర్తి ఎస్సైగా పి.శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ధర్మవరం టూటౌన్ ఎస్సైగా పనిచేసిన ఆయన బదిలీపై పుట్టపర్తికి వచ్చారు. స్టేషన్ సిబ్బందితో శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

కనగానపల్లి: విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓలు అరుణమ్మ, శ్రీదేవి పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని మానవ వనరుల కార్యాలయ ఆవరణలో పీఆర్‌టీయూసీ మండల శాఖ అధ్యక్షుడు రంగారెడ్డి అధ్వర్యంలో నూతన కాలమానిని, డైరీనూ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వారికి సూచించారు. పీఆర్‌టీయూసీ నాయకులు వేమారెడ్డి, శంకర్‌రెడ్డి, చిదంబరరెడ్డి, శ్యామల, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న అల్‌ఖైర్ వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు శుక్రవారం నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. అక్సా మసీదు ప్రాంతంలోని వంద కుటుంబాలకు చెందిన పేదలకు సరకుల కిట్లను ట్రస్టు అధ్యక్షుడు హాజీ అన్సర్‌బాషా అందజేశారు. కార్యక్రమంలో హాజీ అత్తార్ మహబూబ్‌బాషా, మండి నజీర్, అబ్దుల్‌రబ్, మన్సూర్, షబ్బీర్, మస్తాన్, అయూబ్ పాల్గొన్నారు.

సరకులు అందిస్తున్న ట్రస్టు సభ్యులు

ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కదిరి, న్యూస్‌టుడే: కదిరి తాలూకా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు రాయసం హరిప్రసాద్ తెలిపారు. కదిరిలో జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్న కార్యవర్గంలో కార్యదర్శి డి.సుధాకర్, గౌరవాధ్యక్షుడు జి.ఫకృద్దీన్, ఉపాధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీరామ్, సంయుక్త కార్యదర్శి మంజుల ఉన్నట్లు తెలిపారు.


అధ్యక్ష, కార్యదర్శులు

జామీయ మసీదు కమిటీ ఎంపిక

తాడిమర్రి: మండల కేంద్రంలోని జామీయ మసీదు నూతన కమిటీని ఖాజీ అల్లాబకాష్, వైద్యులు బుర్హానుద్దీన్ ఎంపిక చేశారు. శుక్రవారం మసీదులో జరిగిన కార్యక్రమంలో ముతవల్లీగా దిమ్మగుడి రఫీ, సెక్రటరీగా కమలాపురం నజరుల్లాను ఎన్నుకున్నారు. సానే ముతవల్లీగా ఖాదర్, సానే సెక్రటరీగా ముస్కిన్, ట్రెజరీగా చాంద్ బాషా, 13 మందితో కూడిన సభ్యులను మతపెద్దలు ఎన్నుకున్నారు.

క్రైమ్.. కార్నర్

బొలెరో వాహనం బోల్తా
పలువురు వ్యవసాయ కూలీలకు గాయాలు

బుక్కపట్నం, నల్లమాడ, న్యూస్‌టుడే: బుక్కపట్నం మండలంలోని చిలకలగడ్డపల్లి కొట్టాల సమీపంలో శుక్రవారం కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తాపడింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు.. నల్లమాడ మండలం బసిరెడ్డిపల్లికి చెందిన 24 మంది కూలీలు ముదిగుబ్బ మండలం పొడరాళ్లపల్లికి వ్యవసాయ పనులకు బయల్దేరారు. మార్గమధ్యలో చిలకలగడ్డపల్లి కొట్టాల వద్ద వాహనం స్టీరింగ్ యాక్సిల్ విరగటంతో అదుపు తప్పి బోల్తాపడింది. ప్రమాదంలో చెన్నకృష్ణమ్మ, ఓబుళమ్మ, కేశమ్మ, చిన్నమ్మ, లక్ష్మీనర్సమ్మ, జయమ్మ, గంగాదేవి, కళావతి, చెన్నకృష్ణమ్మ, అఖిల, యేసమ్మ, లక్ష్మీనరసింహ, రామాంజనేయులు, రత్నమ్మ, కాంతమ్మ, సుభద్ర, ఉత్తమ్మ, అరుణ తదితరులు గాయపడ్డారు. మిగిలిన వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను 108 అంబులెన్సులో నల్లమాడ, కదిరి ప్రభుత్వాసుపత్రులకు తరలించారు. వీరిలో కళావతి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అనంతపురానికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయంపై ఎస్ఐ నారాయణరెడ్డిని సంప్రదించగా ఫిర్యాదు అందితే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం ప్రధాన రహదారిపై గురువారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వృద్ధురాలు (70) మృతి చెందింది. ఆమె కొంతకాలంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉంటుంది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు రోడ్డు దాటే ప్రయత్నంలో వాహనం ఢీకొని మృతి చెందిందని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

తెదేపా కార్యకర్తపై వైకాపా నాయకుల దాడి

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం తెదేపా కార్యకర్తపై వైకాపా నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. వైకాపా మద్దతు సర్పంచి కరుణాకర్‌నాయుడు గ్రామంలో శానిటేషన్ చేస్తుండగా వెంకటరమణ ఇంటి సమీపంలో నీరు నిలిచి ఉంది. దీంతో ఆగ్రహించిన సర్పంచి దూషించాడు. ఈ క్రమంలో వెంకటరమణ తల్లికి సర్పంచికి మధ్య మాటమాట పెరిగి వాగ్వాదానికి దారి తీసింది. అక్కడే ఉన్న వెంకటరమణను వైకాపా నాయకులు, వైస్ ఎంపీపీ వెంగళరెడ్డి, తులసిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న వెంకటరమణ చిన్నాన్న కుమారుడు శేషు అక్కడికి చేరుకోగా అతన్ని కూడా కొట్టారు. స్థానికులు వెంకటరమణను బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. విషయం తెలుసుకున్న కూటమి నాయకులు ఆసుపత్రి వద్దకు వెళ్లి వెంకటరమణను పరామర్శించారు.

చీటీ డబ్బులు ఇవ్వడం లేదని ఫిర్యాదు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రాంతంలో గతంలో పని చేసిన ఒక ఉపాధ్యాయుడు చీటీల సొమ్ము, అప్పుగా ఇచ్చిన నగదు ఇవ్వకుండా నెలల తరబడి జాప్యం చేస్తున్నాడని సదరు ఉపాధ్యాయుడి నుంచి డబ్బు ఇప్పించాలని బాధితులు ధర్మవరం ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితులు ఇటీవల జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ను కలిసి న్యాయం చేయాలని కోరారు. దీంతో ధర్మవరం ప్రాంతం నుంచి బదిలీపై హిందూపురం ప్రాంతానికి వెళ్లిన ఉపాధ్యాయుడిని పోలీసులు ధర్మవరానికి రప్పించారు. దీంతో బాధితులు పోలీసుస్టేషన్‌కు చేరుకొని తమకు న్యాయం చేయాలని సీఐ నాగేంద్రప్రసాద్‌ను కోరారు. ఉపాధ్యాయుడి నుంచి వంద మందికి సంబంధించి రూ.5 కోట్లకుపైగా సొమ్ము రావాల్సి ఉందని బాధితులు పోలీసులకు తెలిపారు. విచారణ నిర్వహించి న్యాయం జరిగే విధంగా చూస్తామని సీఐ పేర్కొన్నారు.

బొగ్గుల వ్యాపారిని బెదిరించిన నలుగురికి రిమాండ్

బత్తలపల్లి న్యూస్‌టుడే: కమీషన్ ఇవ్వాలని బొగ్గుల వ్యాపారిని బెదిరించిన నలుగురిని బత్తలపల్లి పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని వేల్పుమడుగు గ్రామ సమీపంలో మహారాష్ట్రకు చెందిన సహ్రబోల పరశురాం రాథోడ్ కూలీలతో కలిసి బొగ్గులు కాల్చి తరలించేవాడు. ఇక్కడ బొగ్గులు కాల్చి అమ్ముకోవాలంటే తమకు డబ్బులు ఇవ్వాలని గ్రామానికి చెందిన నాగార్జునరెడ్డి, బత్తలపల్లికి చెందిన జగ్గు, సాంబ, కౌసిక్ బెదిరించారు. రాథోడ్‌ను జగ్గు ఇంటికి తీసుకెళ్లి నిర్బంధించారు. కొన్ని గంటల తరువాత వదిలిపెట్టారని బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

ప్రజల భాగస్వామ్యం.. పల్లెల్లో ప్రగతి సాకారం

ఎగువనిగ్గిడిలో నిర్మించిన నీటికుంట

తలుపుల, న్యూస్‌టుడే: కరవుకు నిలయమైన తలుపుల మండలంలో వనరుల అభివృద్ధే లక్ష్యంగా ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ (ఎఫ్‌ఈఎస్) సంస్థ సేవలందిస్తోంది. ప్రజా భాగస్వామ్యంతోపాటు ఓ బ్యాంకు సహకారంతో పది పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టింది. వర్షపునీటిని ఒడిసిపట్టి నిల్వ చేయడం, ఆ నీరు వేసవిలోనూ పశువుల దాహార్తికి ఉపయోగపడేలా చేయడం, అడవుల అభివృద్ధి, పచ్చదనం పెంచడం, వ్యవసాయంలో రైతులకు తోడ్పాటు, తదితర పనులు చేపట్టడంతో సత్ఫలితాలిస్తున్నాయి.

పది పంచాయతీల్లో ఎఫ్‌ఈఎస్ సేవలు

● మొదట తొమ్మిది మంది సభ్యులతో కమిటీని ఎన్నుకుంటారు. సభ్యులుగా రైతులు, రైతు కూలీలు, ఇతర అన్ని క్యాటగిరీలకు చెందిన వారు ఉంటారు. వారందరి అంగీకారంతోనే గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతారు. ఉపాధి పథకంలో కూలీలకు ఎంత వేతనం చెల్లిస్తారో.. అదే తరహాలో వేతనాలు చెల్లిస్తున్నారు. తలుపుల, పొలతలవాండ్లపల్లి, నూతనకాలువ, బండ్లపల్లి, పులిగుండ్లపల్లి, గుండువారిపల్లి, పెద్దన్నవారిపల్లి, పెన్నబడివాండ్లపల్లి, ఈదులకుంట్లపల్లి తదితర పంచాయతీలకు ఎఫ్‌ఈఎస్ సంస్థ సేవలను విస్తరించారు. సమీప అడవుల్లో వర్షపునీటిని ఒడిసిపట్టి నిల్వ చేసేందుకు 20 కుంటలను తవ్వించారు. ఒక్కో కుంటకు రూ.1.40 లక్షలు ఖర్చు చేశారు.

సత్ఫలితాలు వస్తున్నాయి

తలుపుల, గాండ్లపెంట మండలాల్లో సేవలు అందిస్తున్నాం. ప్రజల భాగస్వామ్యంతో వారికి నచ్చిన చోటే పనులు చేపడుతుండటంతో సత్ఫలితాలు వస్తున్నాయి. తలుపుల మండలంలో పది పంచాయతీల్లో ఇప్పటికి 30 కమిటీలు ఏర్పాటు చేశాం. 20 పశువుల నీటి కుంటలు నిర్మించాం. రైతులకు రాయితీపై వేపపిండి తదితర వాటిని అందిస్తున్నాం. **- మోహన్, ఇంజినీరు, ఎఫ్‌ఈఎస్**

వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు విరాళం

నగదు అందజేస్తున్న డాక్టర్ బత్తల హరిప్రసాద్

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతపురంలో వడ్డే ఓబన్న కాంస్య విగ్రహం ఏర్పాటుకు మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లికి చెందిన వైకాపా నాయకుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ.2 లక్షలు విరాళం అందజేశారు. శుక్రవారం ఆయన నివాసంలో కమిటీ సభ్యులకు మాజీ సర్పంచి బత్తల వెంకటరమణతో కలిసి నగదును అందజేశారు. కార్యక్రమంలో విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు జైరాం, దేవళ్ల మురళీ, దవళయ్య, వెంకటనారాయణ, వడ్డే గోపాల్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ల ఆవిష్కరణ

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎస్టీయూ క్యాలెండర్లను ఎంఈవోలు సుబ్బిరెడ్డి, గోపాల్‌నాయక్, జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. హెచ్‌ఎం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్లను ప్రదర్శిస్తున్న ఎంఈవోలు

CHANGE OF NAME

I, Narayanaswamy Peddaneni S/o. Peddineni Pullappa, D.No:1-116, NALLACHERLO PALLI VILLAGE, MUDIGUBBA MANDAL, SRI SATYA SAI DISTRICT. I have changed my name from Narayanaswamy peddaneni (old name) to **PEDDINENI NARAYANA SWAMY** (new name). Henceforth I am being called as **PEDDINENI NARAYANA SWAMY** for all future purpose.

(c) eenadu

లక్కీ ఉత్సవాలు 20-26

ఈనాడు

లక్కీ ఉత్సవాలు 20-26

శ్రీకాకుళం 3-1-2026 శనివారం సిటీ సంపుటి 27. సంచిక 126

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 16 www.eenadu.net

Srikakulam, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కాళింగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాళింగ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026 శనివారం), రేపు (04 జనవరి 2026 ఆదివారం)ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫోటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

ఈనాడు శ్రీకాకుళం

శనివారం జనవరి 3, 2026 13

అమ్మాయిలూ.. ఆడేద్దాం రండి..!

న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మహిళల క్రికెట్‌లో ప్రపంచ కప్ గెలవాలనే ఆశ గతేడాదిలో నెరవేరింది. ఆ స్ఫూర్తితో జిల్లాలో ఆటపై ఆసక్తి ఉన్న అమ్మాయిల్లో నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంకల్పించింది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) తోడ్పాటుతో శ్రీకాకుళం నగరంలో 'ఎర్రన్నాయుడు మెమోరియల్ ఉమెన్ అరేనా' పేరిట మహిళా క్రికెటర్లకు శిక్షణ ఇవ్వనుంది. ఎన్టీఆర్ నగరపాలకోన్నత పాఠశాల మైదానంలో టర్ఫ్, ఆస్ట్రో టర్ఫ్ వికెట్లు ఏర్పాటు చేశారు. వాటిని రేపు ప్రారంభించనున్నారు.

- ప్రస్తుతం జిల్లాలో బాలికలు క్రికెట్‌లో రాణిస్తున్నప్పటికీ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలదొక్కుకోలేకపోతున్నారు. టర్ఫ్ వికెట్ పిచ్‌లపై సాధన లేకపోవటమే అందుకు కారణమని గుర్తించి దీన్ని ఏర్పాటు చేశారు.
- క్రీడాకారిణులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా డ్రెస్సింగ్ రూం, వాష్ రూంలను నిర్మించారు.

ఎన్టీఆర్ నగరపాలకోన్నత పాఠశాల మైదానంలో సిద్ధం చేసిన పిచ్‌లు

- ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 7.30 గంటల వరకు ఇద్దరు మహిళా కోచ్‌ల ఆధ్వర్యంలో సాధన చేయిస్తారు.
- అండర్-15 వరకు జిల్లాలో క్రికెట్‌పై ఆసక్తి ఉన్న బాలికలకు ఇక్కడ శిక్షణ ఇస్తారు.
- జాతీయ స్థాయి క్రికెట్ నిపుణులు సైతం మెలకువలు నేర్పిస్తారని జిల్లా క్రికెట్ అసోసియేషన్ మెంటార్ ఇలియాజ్ మహ్మద్ తెలిపారు. ఎమ్మెల్యే గొండు శంకర్ చొరవతో నగరంలో దీన్ని ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు.

రెండు పిచ్‌లు ఎందుకంటే.. టర్ఫ్‌లపై బ్యాటింగ్ సాధన చేస్తే స్వ్కేర్, డ్రైవ్, కట్‌లు సులువుగా నేర్చుకోవచ్చు. ఆస్ట్రో టర్ఫ్ వికెట్ పిచ్ పేస్ బౌలింగ్ ఎదుర్కొనేందుకు, బాల్ బౌన్స్‌లు, బ్యాటింగ్‌లో నూతన పోకడలపై పట్టు సాధించొచ్చు. అందుకే రూ.2.30 లక్షలు వెచ్చించి.. ఆ రెండు పిచ్‌లను సిద్ధం చేశారు.

తుది అంకానికి ఇచ్ఛాపురం సిద్ధం..!



ఇచ్ఛాపురంలో సీఐలకు సూచనలు చేస్తున్న ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

నేడు 'అభ్యుదయం సైకిల్ యాత్ర' ముగింపు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

4 జిల్లాలు.. 51 రోజులు.. 1000 కిలోమీటర్లు.. ఒకటే లక్ష్యం.. మాదకద్రవ్యాల నిరోధంతోపాటు ప్రజలను చైతన్య పరిచేందుకు 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదంతో పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభ్యుదయం సైకిల్ యాత్ర తుది దశకు చేరుకుంది. నవంబరు 21న అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రారంభమైన యాత్రకు శనివారం ఇచ్ఛాపురంలో ముగింపు పలకనున్నారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర హోం మంత్రి అనితతో పాటు పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

ఎవరెవరు రానున్నారంటే.. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్‌జెట్టి, ఈగల్ టీం ఐజీపీ రవికృష్ణ, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్పీలు, ఇతర అధికారులు.

జిల్లాలో విశేష స్పందన.. గత నెల 15న సైకిల్ యాత్ర జిల్లాలో ప్రవేశించింది. 30 మండలాలను కలుపుతూ సాగిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పోలీసులతో పాటు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు. డిసెంబరు 31న యాత్ర ముగించాల్సి ఉన్నా.. ప్రజల అభ్యర్థన మేరకు మరికొన్ని రోజులు పొడిగించారు. ముగింపు సభకు ప్రజలు తరలిరావాలని ఎస్పీ మహేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.

బహిరంగ సభకు ఏర్పాట్లు.. శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ముగింపు అనిత ఇచ్ఛాపురం చేరుకుంటారు. పట్టణ రాజా వద్ద ముందుగా పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. అనంతరం సైకిల్ యాత్రలో పాల్గొని దాసన్నపేట సమీపంలోని రాజావారి మైదానానికి చేరుకుంటారు. అనంతరం ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్ అధ్యక్షతన జరిగే బహిరంగ సభలో పలువురు ప్రముఖులు ప్రసంగిస్తారు. భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు. వాటిని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి శుక్రవారం పరిశీలించారు. పైలాన్ నిర్మాణం, తదితర విషయాల్లో సూచనలు చేశారు. సైకిల్ యాత్రికులు శుక్రవారం మధ్యాహ్నం ఇచ్ఛాపురం పొలిమేరకు చేరుకున్నారు.

2.54 లక్షల మందికి పాస్ పుస్తకాలు

జిల్లావ్యాప్తంగా రెవెన్యూ గ్రామసభలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 9 వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో మొత్తం 2.54 లక్షల మంది రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించనున్నారు. అన్ని నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. టెక్కలి మండలంలో అక్కయ్యవలసలో జరిగిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. వైకాపా పాలనలో రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చారని ధ్వజమెత్తారు. అనంతరం రైతులకు క్యూఆర్ కోడ్‌తో ఉన్న పాస్ పుస్తకాలు అందజేశారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

కన్నెత్తి చూడరు.. కప్పేసినా అడగరు..!

- ఆక్రమణల చెరలో జగన్నాథసాగరం

రెవెన్యూ పరిధి: పలాస | సర్వే నంబరు: 113 | సాగరం విస్తీర్ణం: 59 ఎకరాలు

న్యూస్‌టుడే, కాశీబుగ్గ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ యథేచ్ఛగా సాగుతోంది. అక్రమార్కుల కన్నుపడితే చాలు రోజుల వ్యవధిలోనే ప్రాంతాల రూపు మారిపోతోంది. తాజాగా జంట పట్టణాలకు ప్రధాన తాగునీటి వనరైన జగన్నాథసాగరం ఆక్రమణల చెరలో చిక్కుకొంది. ఇప్పటికే లోపలి భాగాన్ని ఆక్రమించేస్తున్నారు. సమీపంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లలో సాగరంలోని కొంత భాగాన్ని కలిపేస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, పురపాలకశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జగన్నాథసాగరం లోపల వేసిన వ్యర్థాలు

- జగన్నాథ సాగరం గట్టు ప్రాంతంలో స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతోంది. పంట పొలాలన్నీ ఇళ్ల స్థలాలుగా మార్చేసి విక్రయించేస్తున్నారు. దీంతో కొందరు ఆక్రమణలకు తెర లేపుతున్నారు. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో లభ్యమవుతున్న భవనాల వ్యర్థాలను ట్రాక్టర్లతో తరలించి జగన్నాథసాగరం గట్టు పక్కన వేస్తున్నారు. తర్వాత చదును చేసి.. అనధికార లేఅవుట్లలో కలిపేస్తున్నారు.

గట్టు కనుమరుగు.. ఇప్పటికే సాగరంలో సుమారు పదెకరాలు ఆక్రమించేశారు. తాజాగా కొంతమంది లోపల భాగంపై కన్నేశారు. ఒకప్పుడు ఈ ప్రాంతంలో కాశీబుగ్గ నుంచి పలాస వెళ్లేందుకు గట్టు ఉండేది. ఇప్పుడు అది కనుమరుగైంది. ఆక్రమణలతో స్థిరాస్తి వ్యాపారులు గట్టు భాగాన్ని రహదారిగా చూపి ఇళ్ల స్థలాలుగా అమ్మేస్తున్నారు. ఈ అక్రమ వ్యవహారంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై తహసీల్దార్ కల్యాణచక్రవర్తిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అమ్మ.. రావట్లేదు.. నాన్నకి కుదరట్లేదు..!

- పీటీఎంల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపని తల్లిదండ్రులు

న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం, టెక్కలి పట్టణం

పిల్లలు బడికి వెళ్తున్నారు సరే.. అక్కడ ఎలా ఉంటున్నారు.. బాగానే చదువుతున్నారా.. ఇంట్లో ఏం చేస్తే మరింత మెరుగుపడతారు వంటి విషయాలు తెలుసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుంది. పాఠశాలలో జరిగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం)కు వెళ్తే ఆ విషయాలన్నీ తెలుస్తాయి. చాలా మంది అమ్మానాన్నలు టీచర్స్ మీటింగ్‌కు హాజరయ్యేందుకు ఏ మాత్రం ఆసక్తి చూపట్లేదు. ఇలాగే ఊరుకుంటే ఆ ప్రభావం పిల్లల భవిష్యత్తుపై పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

- టెక్కలి మండలం పోలవరం జడ్పీ హెచ్ఎస్‌లో జులై 10న జరిగిన మొదటి పీటీఎంకు 420 మంది హాజరుకాగా, డిసెంబర్ 7న జరిగిన రెండో సమావేశానికి ఆ సంఖ్య 157 మందికి పడిపోయింది. అదే మండలంలోని రావివలస ఎంపీపీ పాఠశాలలో మొదటిసారి 158 మంది రాగా.. రెండో మీటింగ్‌కు 40 మంది మాత్రమే వచ్చారు.
- లావేరు మండలం వెంకటాపురం జడ్పీ హైస్కూల్‌లో మొత్తం 453 మంది విద్యార్థులుండగా.. మొదటి పీటీఎంకు 245 మంది, రెండో దానికి 135 మంది మాత్రమే హాజరయ్యారు.

కఠినంగా వ్యవహరిస్తేనే మార్పు.. పిల్లల చదువు విషయంలో బాధ్యతగా వ్యవహరించని తల్లిదండ్రులపై ప్రభుత్వం కొంత కఠినంగా వ్యవహరిస్తే తప్ప పరిస్థితిలో మార్పు రాదని విద్యావేత్తలు అంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల(తల్లికి వందనం) డబ్బులు పడకపోతే కార్యాలయాల చుట్టూ వారాల తరబడి తిరిగే వారు బడిలో విద్యాపరంగా బిడ్డలు సాధించిన పురోగతి, ప్రవర్తన గురించి తెలుసుకునేందుకు సమయం కేటాయించకపోవడం బాధాకరమని చెబుతున్నారు. పీటీఎంలకు హాజరయ్యే వారికే సంక్షేమ పథకాల నగదు జమ చేసేలా నిబంధన తీసుకొస్తే పరిస్థితి మెరుగుపడొచ్చని అభిప్రాయపడుతున్నారు.

కలిగే నష్టాలు..

- చదువులో పురోగతి సాధించే వీలులేక మరింత వెనుకబడిపోతారు.
- చెడు అలవాట్లు, తప్పుడు సావాసాలను గుర్తించే అవకాశం ఉండదు.
- వాస్తవాలు తెలియవు.. పిల్లలు చెప్పేదే అటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నమ్ముతారు.
- తల్లిదండ్రుల కష్టం బూడిదలో పోసిన పన్నీరవుతుంది.

అక్కడ ఉండలేవు.. ఇక్కడ బతకలేవు..!

వన్యప్రాణులు ఆహార సేకరణలో భాగంగా వనం విడిచి జనవాసాల్లోకి వస్తున్నాయి. వజ్రపుకొత్తూరు మండలం డెప్పూరు సమీప జీడితోటలో శుక్రవారం ఇలా మూడు నెమళ్లు కనిపించాయి. పరిసర గ్రామాలైన కొండపల్లి, అనకాపల్లి, బహాడపల్లి దరి ప్రకృతి వనాలు, కొండలను అక్రమార్కులు నాశనం చేస్తున్నారు. దీంతో అటవీ ప్రాంతాల్లో నుంచి నెమళ్లే కాకుండా కోతులు, కొండ ముచ్చులు, కొండ చిలువలు, ఎలుగుబంట్లు జనవాసాల్లోకి వస్తున్నాయి. ఈ క్రమంలో వేటగాళ్లకు చిక్కి బలైపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

కష్టం దక్కకుంది.. దోపిడీ ఆగకుంది..!

న్యూస్‌టుడే, సోంపేట

ధాన్యం కొనుగోలు ప్రక్రియ విషయంలో అధికారులు ఒకలా చెబుతుంటే.. క్షేత్రస్థాయిలో మరో విధంగా జరుగుతోంది. మిల్లర్లు, దళారులు ఏకమై రైతుల్ని ఇబ్బంది పెడుతున్నారు. ఎకరా పంటను అమ్ముకోవాలంటే అన్నదాత కనీసం రూ.8 వేల వరకు నష్టపోవాల్సి వస్తోంది. రెండు, మూడు రోజులు సరకు మిల్లు వద్దే ఉండిపోతుండటంతో రవాణా ఖర్చుల భారం కూడా కర్షకులపైనే పడుతోంది.

ఇచ్ఛాపురం: ముచ్చింద్ర సమీపంలోని ఓ మిల్లు వద్ద రహదారిపై నిలిచిన వాహనాలు

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి..

- రైతు సొంతంగా ధాన్యం అమ్ముకోవాలంటే సవాలక్ష ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మిల్లర్లు సిండికేటుగా మారడంతో 80 కిలోల బస్తాకు కనీసం ఐదారు కిలోల ధాన్యం అదనంగా చెల్లించాల్సి వస్తోంది. గన్నీ బ్యాగు, లోడింగ్, అన్‌లోడింగ్ ఇలా ప్రతి దగ్గర రైతు మోసపోతున్నాడు. ప్రస్తుతం ధాన్యం డబ్బులు మాత్రమే రైతు ఖాతాలో జమవుతున్నాయి.
- మిల్లర్లు, దళారులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం వారి సరకు వెంటనే దించేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రైతు నుంచి బస్తాకు 8 కిలోలు దళారులు తీసుకుని.. అందులో 3 కిలోలు మిల్లర్లకిస్తున్నారు. అలా అయితే ఎలాంటి కొర్రీలు పెట్టకుండా వెంటనే బస్తాలు దించేస్తున్నారు.
- రైతులు తెచ్చే ధాన్యం రెండు, మూడు రోజులు మిల్లుల వద్ద ఉంచడంతో వాహనం అద్దె ఖర్చు రోజుకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు చెల్లించాల్సి వస్తోంది. ధాన్యం వెంటనే దింపకపోతే వాహనం అద్దె కోసమే రూ.10 వేల వరకు ఆర్థిక భారం పడుతోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'మిల్లర్లు నిబంధనలు అతిక్రమించి సమస్యలు సృష్టిస్తే ఫిర్యాదు చేయండి. చర్యలు తీసుకుంటాం.' అని పౌరసరఫరాలశాఖ డీఎం వేణుగోపాల్ తెలిపారు.

జిల్లాలో కొనుగోలు లక్ష్యం: 6.50 మెట్రిక్ టన్నులు | ఇప్పటి వరకు జరిగింది: 4.62 మెట్రిక్ టన్నులు

లోపాల్లేకుండా.. లెక్క తప్పకుండా..!

న్యూస్‌టుడే, రణస్థలం

నాలుగో విడత భూముల రీసర్వేకు సిద్ధం

భూముల రీసర్వే ప్రక్రియ ఏళ్ల తరబడి కొనసాగుతోంది. వైకాపా హయాంలో ప్రక్రియ అస్తవ్యస్తంగా జరిగింది. ఈ నేపథ్యంలో భూవివాదాలు, లోపాలకు తావు లేకుండా పారదర్శకంగా సర్వే జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రత్యేక బృందాలతో దశలవారీగా రెవెన్యూ గ్రామాల్లో సర్వే చేయిస్తోంది. శనివారం నుంచి నాలుగో విడత ప్రారంభించేందుకు అధికారులు అంతా సిద్ధం చేశారు.

గత ప్రభుత్వం 738 రెవెన్యూ గ్రామాల్లో 3.55 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సర్వే చేపట్టింది. అందులో అనేక లోపాలు తలెత్తి.. భూ యజమానులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొందరికి సమాచారం లేకుండా సర్వే చేశారని, విస్తీర్ణంలో తేడాలున్నాయని, భూ విస్తీర్ణం తగ్గిందని, జారీ చేసిన భూ హక్కు పత్రాల్లో వివరాలు తప్పుగా ఉన్నాయని రైతులను నుంచి పలు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అయినా అప్పట్లో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా సంబంధిత భూ యజమానులు, రైతుల సమక్షంలోనే రీసర్వే చేస్తున్నారు.

అంపోలులో రీ-సర్వే ర్యాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే శంకర్ తదితరులు

వాటిపై ప్రత్యేక దృష్టి.. జిల్లాలో రెవెన్యూ గ్రామాలుగానే కొనసాగుతున్నా అణువిద్యుత్తు, మూలపేట వంటి ప్రాజెక్టుల్లో కొన్ని కలిసిపోయాయి. అలాంటి వాటితో పాటు పురపాలికల్లో విలీనమైన 41 గ్రామాల్లో 20 వేల ఎకరాల్లో ఇంకా సర్వే చేయాల్సి ఉంది. రోవర్ సిగ్నల్ పని చేయని కొండప్రాంతాల పరిధిలో ఉన్న 72 గ్రామాల్లో 56,597 ఎకరాల్లోనూ ప్రక్రియ ముందుకు సాగట్లేదు. నాలుగో విడత రీసర్వేలో వాటిపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని సర్వేశాఖ ఏడీ వెంకటేశ్వరరావు తెలిపారు.

- జిల్లాలో వివరాలిలా.. • రెవెన్యూ గ్రామాలు: 1,466 • భూవిస్తీర్ణం: 9.90 లక్షల ఎకరాలు • మూడు విడతల్లో సర్వే పూర్తయ్యింది: 4.47 లక్షల ఎకరాలు

ఎందుకు ఆపేశారు సార్..?

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం కస్పా నౌపడ రెవెన్యూ పరిధిలో నాల్గో విడత రీ సర్వే పనులు నిలిపేయడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. చిన్నతుంగాం, వడ్డితాండ్ర, కస్పా నౌపడ, యామాలపేట, కోటపాడు, మేఘవరం, కాకరపల్లి, పాలతలగాం, బోరుభద్ర, శ్రీపురం రెవెన్యూ గ్రామాల్లో ప్రక్రియ జరగాల్సి ఉంది. ఆయా ప్రాంతాల్లో 1,200 ఎకరాలు ఉండటంతో ఇద్దరు సర్వేయర్లు, వీఆర్వో, వీఆర్‌ఏలను అధికారులు కేటాయించారు. కస్పా నౌపడలో నలుగురు సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు.

నౌపడలో రీ-సర్వే నిలుపుదలపై ఆందోళన

ఆశలపై అంతలోనే నీళ్లు.. ఈ ప్రాంతంలో మూలపేట పోర్టు నిర్మాణం జరుగుతుండటం, పారిశ్రామిక క్లస్టర్‌గా ప్రకటించిన నేపథ్యంలో భూముల ధరలు రూ.లక్షల్లో పలుకుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి రీసర్వే ప్రారంభమవుతుందని అధికారులు ముందు ప్రకటించి.. ఆకస్మికంగా నిలిపేశారు. భూసమస్యలు తీరుతాయని ఆశ పడితే.. ఇంతలో అధికారులు ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారో చెప్పాలని రైతులు కోరుతున్నారు. అధికారులు కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. చేయి తడిపితేనే నౌపడలో రీసర్వేకు మోక్షం కలుగుతుందేమోనని రైతులు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ బి.హేమసుందర్ మాట్లాడుతూ సిబ్బంది కొరత కారణంగా రీసర్వే పనులు ఆపామని, ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని తెలిపారు.

రూ.20కు కిలో గోధుమపిండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పౌరసరఫరాశాఖ ఆధ్వర్యంలో రేషన్ దుకాణాల్లో కార్డుదారులకు రూ.20కే కిలో గోధుమపిండి అందజేస్తున్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం రాయితీపై గోధుమపిండి పంపిణీని ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎస్‌వో సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త

డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్

కలక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం

శరీరంలో సైలెంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్



రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే

ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.

9393752255, 9393122525

ఈ పథకం 10 రోజులు మాత్రమే | ప్రతీ ఆదివారం శెలవు

మూడు ప్రధాన రైళ్లకు హాల్ట్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో మూడు ప్రధాన రైళ్లకు హాల్ట్ ఇవ్వడానికి రైల్వేశాఖ అనుమతించిందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తిలారులో బ్రహ్మపుర-విశాఖ, ఇచ్ఛాపురంలో పూరీ-అహ్మదాబాద్, బారువలో భువనేశ్వర్-న్యూ విశాఖ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతాయన్నారు. గతంలో ఈ విషయమై రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వగా హాల్ట్ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

20 ప్రభుత్వ పాఠశాలల్లో ఆడిట్

నరసన్నపేట, న్యూస్‌టుడే: పాఠశాలల్లో దస్త్రాల నిర్వహణ, నిధుల ఖర్చు తదితర అంశాలపై ఏజీ ఆడిట్ బృందం శుక్రవారం పలు పాఠశాలలను పరిశీలించింది. జిల్లాలో ప్రయోగాత్మకంగా 20 పాఠశాలలను ఎంపిక చేసి ఆడిట్ నిర్వహించింది. ఇందులో భాగంగా శుక్రవారం నరసన్నపేట మండలంలోని మడపాం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బొర్డు, రావులవలస తదితర పది పాఠశాలల్లో తనిఖీలు చేపట్టింది. అనంతరం అధికారులు ఎమ్మార్సీలో వివరాలు సేకరించారు. ఒక్కరోజులోనే లెక్క తేల్చడంపై పలువురు పెదవి విరుస్తున్నారు. ఈ బృందంలో ఐ.ఎల్.ఎన్.స్వాములు, ఎల్.సత్యనారాయణ, డి.భాస్కర్‌తో పాటు ఎంఈవోలు శాంతారావు, దాలినాయుడు ఉన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

మైదానంతో ఆడుకున్నారు..!

న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

క్రీడాకారుల శిక్షణ, సాధన నిమిత్తం ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని జగ్గుశాస్త్రుల పేటలో తెదేపా హయాంలో ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ క్రీడామైదానం నిర్మించారు. పోలీసు విభాగం, ఆర్మీలో ఉద్యోగాల కోసం యువత, క్రీడాకారులు ఉదయం, సాయంత్రం వ్యాయామం చేసుకునేవారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత క్రికెట్ స్టేడియంగా మారుస్తామని మైదానాన్ని కళావిహీనంగా మార్చారు.

జగ్గుశాస్త్రులపేట వద్ద క్రీడామైదానంలో భవనాలు కూల్చిన తర్వాత ఇలా..

వైకాపా హయాంలో గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం అస్తవ్యస్తం

- జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెదేపా హయాంలో రూ.2.10 కోట్లతో ఎన్టీఆర్ గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం నిర్మించారు. 2016లో సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అథ్లెటిక్స్, తైక్వాండోలో శిక్షణ ఇచ్చేవారు. రన్నింగ్ ట్రాక్ నిర్మించారు.
- వైకాపా అధికారం చేపట్టిన తర్వాత మైదానాన్ని క్రికెట్ స్టేడియంగా మారుస్తామని నిర్ణయించారు. అంతవరకు ఉన్న నిర్మాణాలు నేలమట్టం చేశారు. రన్నింగ్ ట్రాక్ తొలగించారు. శిలాఫలకం వేశారు. మూడేళ్ల తర్వాత ఇక్కడ స్టేడియం నిర్మించడం అసాధ్యమని ఏసీఏ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు చేతులెత్తేశారు. ఏసీఏ విడుదల చేసిన రూ.40 లక్షల నిధులు పక్కదారి పట్టాయన్న ఆరోపణలు సైతం వచ్చాయి.
- మైదానం జిల్లా కేంద్రానికి దూరంగా ఉండడం. బౌండరీ లైన్, గ్యాలరీ, పార్కింగ్, ఇతర భవనాల నిర్మాణానికి అనువుగా లేకపోవడమే స్టేడియం నిర్మాణానికి అడ్డంకిగా మారింది.

ముఖ్యమంత్రి దృష్టికి సమస్య.. 'స్టేడియం నిర్మాణం విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాను. అన్ని వసతులతో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తే ప్రపంచ స్థాయి క్రీడాకారులు తయారవుతారని చెప్పాను. ఎన్టీఆర్ గ్రీన్‌ఫీల్డ్ మైదానం పూర్వవైభవానికి కృషి చేస్తాను' అని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు.

గిరిజన దర్బార్‌కు వినతుల వెల్లువ

దర్బార్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శిరీష, ఏపీవో చినబాబు

మందస, న్యూస్‌టుడే: మందసలో శుక్రవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌కు వినతులు వెల్లువెత్తాయి. పలు మండలాల నుంచి గిరిజనులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు పేర్కొంటూ సీతంపేట ఐటీడీఏ ఏపీవో జి.చినబాబుకు వినతులు సమర్పించారు. బల్యాసాయికి రహదారి నిర్మించాలని, భూ హక్కుకు సంబంధించి మృతి చెందిన వారి వారసుల పేరుతో పట్టాలు మార్చాలని మహల్పడతోపాటు పలు గ్రామాల ప్రజలు కోరారు. చాపరాయి ప్రాంతంలో గిరిజనులకు చెందిన భూములు గిరిజనేతరులు ఆక్రమిస్తున్నారని, ఆ భూముల సాగు రైతులకు పట్టాలివ్వాలని జిల్లా రైతు సంఘం సభ్యులు విన్నవించింది. మందసలో గిరిజన సామాజిక భవనం, గిరిజన బాలికలకు ప్రత్యేకంగా వసతి గృహం ఏర్పాటు చేయాలని గిరిజన సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. దారుణంగా ఉన్న రహదారులను అభివృద్ధి చేయాలని, పాఠశాల భవనానికి మరమ్మతులు చేయాలని, భూ సమస్యలు పరిష్కరించాలని మెళియాపుట్టి మండలం సవర కొలిగాం గిరిజనులు, బుడార్సింగి పంచాయతీని విభజించాలని ఆరు గ్రామాల గిరిజనులు కోరారు. ఎమ్మెల్యే గౌతు శిరీష, ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, ఎంపీపీ దానయ్య, ఎంపీడీవో వెంకటరమణ పాల్గొన్నారు.

పొలంలోకి దూసుకెళ్లిన బస్సు

అలికాం- బత్తిలి రహదారిలో ఎల్‌ఎన్ పేట మండలం శ్రీనివాస్‌నగర్(తురకపేట) కూడలికి సమీపంలో ఓ ప్రైవేటు కళాశాల బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కన పొలంలోకి దూసుకెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హిరమండలంలోని ఓ ప్రైవేటు కళాశాలకు చెందిన బస్సు శ్యామలాపురం పునరావాస కాలనీకి చెందిన నలుగురు విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తుండగా తురకపేట కూడలి వద్ద ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సులో ఉన్న వారంతా క్షేమంగా బయటపడ్డారు.

– న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట

ఆదిత్యుని సేవలో గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

అరసవల్లిలో సూర్యనారాయణస్వామిని శుక్రవారం గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అనివెట్టి మండపంలో వేదాశీర్వచనం పలికి ప్రసాదాలు అందజేశారు. ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాద్ చిత్రపటాన్ని బహూకరించారు. ప్రధానార్చకుడు ఇప్పిలి శంకరశర్మ తదితరులు పాల్గొన్నారు. ★ గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రాన్ని జస్టిస్ సునీతా అగర్వాల్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో వాసుదేవరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, గార (శ్రీకూర్మం)

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులు

రైల్వే గేట్ల రహిత రాష్ట్రంగా మార్చాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రమాదాల నివారణకు రైల్వే గేట్ల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అమరావతి సచివాలయం నుంచి శుక్రవారం కలెక్టర్లతో దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైల్వే శాఖతో సంయుక్త కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి వారం ఆన్‌లైన్‌లో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే గేట్ల తొలగింపునకు కసరత్తు ప్రారంభించాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

కిమ్స్‌లో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

రోగితో శ్రీకాకుళం కిమ్స్ వైద్య బృందం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని కిమ్స్ ఆసుపత్రిలో తొలి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయిందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.గూడేన సోమేశ్వరరావు తెలిపారు. గత నెల 24న యూరాలజిస్టులు ఉమామహేశ్వరరావు, మురళి, బుడుమూరు రమణ, నెఫ్రాలజిస్ట్ బెందాళం గౌతమి బృందం లైవ్ రిలేటెడ్ కిడ్నీ శస్త్రచికిత్స నిర్వహించారని చెప్పారు. 32 ఏళ్ల మహిళ దాతగా, 28 ఏళ్ల మహిళ గ్రహీతగా ఉన్నారని వివరించారు. రోగి ఆరోగ్యం ప్రస్తుతం డిశ్చార్జికి అనువుగా ఉందని డా.గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని కిమ్స్ ఛైర్మన్ డా.బొల్లినేని భాస్కరరావు, డా.గూడేన సోమేశ్వరరావు అభినందించారు.

ఆరోగ్య కార్యదర్శుల ఉద్యోగోన్నతుల్లో అవకతవకలు

వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండ్యన్‌కు వినతిపత్రం అందజేస్తున్న వాబ యోగి తదితరులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా వైద్యారోగ్యశాఖలోని ఆరోగ్య కార్యదర్శుల ఉద్యోగోన్నతుల్లో అవకతవకలు జరిగాయని, వాటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండ్యన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సీనియార్టీ జాబితాను పారదర్శకంగా తయారు చేసి.. త్వరితగతిన ఉద్యోగోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సదరం నకిలీ ధ్రువపత్రాలపై విచారణ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్తు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి, జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, మెళియాపుట్టి మండల అధ్యక్షుడు ఎస్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	285	305

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



రైతుకు పట్టాదారు పాస్‌పుస్తకం అందజేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, చిత్రంలో ఎమ్మెల్యే శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

గార (అంపోలు, సతివాడ), న్యూస్‌టుడే: భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కోరారు. గార మండలం అంపోలులో శుక్రవారం నిర్వహించిన ర్యాలీకి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి హాజరయ్యారు. రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామంలో చేనేత వస్త్రాలయాన్ని సందర్శించారు. ఆర్డీవో సాయిప్రత్యూష, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రైతు పొలంలోనే పట్టాదారు పాస్‌పుస్తకం పంపిణీ

రణస్థలం మండలం వల్లభరావుపేటలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు రైతు పొలంలోనే పట్టాదారు పాస్‌పుస్తకాన్ని శుక్రవారం అందించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పాసుపుస్తకాన్ని, ప్రస్తుత రాజముద్రతో కూడిన పుస్తకాన్ని చూపి అప్పట్లో వ్యవస్థలు, రాజ్యాంగాన్ని తన వ్యక్తిగత ప్రతిష్ఠ పెంచుకోడానికి ఎలా వినియోగించుకున్నారో వివరించారు.

– న్యూస్‌టుడే, రణస్థలం

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ స్వాధీనత ప్రకటన

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

[illegible]

రుణగ్రస్తుని పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయిపడిన మొత్తం
1. రత్నాల (ప్రసాద రావు), S/O లేట్ వెంకటరావు, DNO: 5-43, శంభాన వీధి, తోటూరుపల్లి రోడ్, బిక్కిలి, (శ్రీకాకుళం), 9059056710. 2. సవలపు కృష్ణ S/O అప్పన్న, 1-62, దిమిలాడ, నందిగాం, (శ్రీకాకుళం). 3. సాపూరపు శంకర్రావు, D/O S. సోమేశ్వర రావు, 1-25, SC వీధి, గొప్పిలి, మెళియాపుట్టి, శ్రీకాకుళం	రూ. 71,71,539/- (రూపాయలు డెబ్బై ఒక లక్ష డెబ్బై ఒక వేల ఐదు వందల ముప్పై తొమ్మిది మాత్రమే) బుణ ఖాతా నెం ప్రకారం:- PALSATF1208310007 డిమాండ్ నోటీసు తేదీ:- 16.09.2025

ఋణగ్రహీత తనఖా ఉంచిన స్థిరాస్తి వివరణ డాక్యుమెంట్ నెం.2686/2010

[illegible]

స్థలం : శ్రీకాకుళం, తేదీ : 29.12.2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ స్వాధీనత ప్రకటన

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

[illegible]

రుణగ్రస్తుని పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయిపడిన మొత్తం
1. సొర్ర పురోత్తం, S/O సొర్ర మోహన రావు, బిడిమి గంగువాడ, (శ్రీకాకుళం), 532243, ఫోన్ నెం: 8500493502. 2. సొర్ర తారాబాయి, C/O సొర్ర పురుషోత్తం, బిడిమి గంగువాడ, (శ్రీకాకుళం), 532243, ఫోన్ నెం: 8790841515. 3. గొరకల కేశవరావు, S/O ఆదినారాయణ, శాసనం, (శ్రీకాకుళం), 532284.	రూ. 32,33,511/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల పదకొండు మాత్రమే) బుణ ఖాతా నెం ప్రకారం:- PALSATF2308250001 డిమాండ్ నోటీసు తేదీ:- 12.09.2025

ఋణగ్రహీత తనఖా ఉంచిన స్థిరాస్తి వివరణ

[illegible]

స్థలం : శ్రీకాకుళం, తేదీ : 29.12.2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భవితకు బాట..!

ఇంటర్ విద్యార్థులకు గ్రంథాలయాల తోడ్పాటు

కోటబొమ్మాళి జూనియర్ కళాశాల గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

ఇంటర్మీడియట్ దశ నుంచే విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకునేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జూనియర్ కళాశాలల్లో గ్రంథాలయాలు సిద్ధం చేసింది. వైకాపా పాలనలో చివరి మూడేళ్లు పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తిగా నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఇంటర్ విద్యకు జవసత్వాలు అందిస్తోంది. మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తోంది. ఇంటర్ అర్హతతో నిర్వహించే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే చర్యలు తీసుకుంది.

ఇదీ పరిస్థితి: జూనియర్ కళాశాలల్లో అవసరం మేరకు గ్రంథ పాలకులు లేకపోవడంతో అధ్యాపకులే పర్యవేక్షిస్తున్నారు. 38 కళాశాలలకు 10 మంది మాత్రమే ఉన్నారు. పూర్తి స్థాయిలో నియామకాలు జరిగితే చక్కటి ఫలితాలు సాధించే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. గ్రంథాలయాలకు ప్రత్యేకంగా గదులు కేటాయించాలని విద్యార్థులు కోరుతున్నారు.

❖ నేషనల్ బుక్ ట్రస్ట్ నుంచి భవిష్యత్తు లక్ష్యాల సాధన, వ్యక్తిగత (పర్సనాలిటీ) అభివృద్ధి, తెలుగు అకాడమీ పాఠ్యాంశాలు, ప్రముఖుల జీవిత చరిత్ర, పిల్లల అభ్యసన సామర్థ్యం తెలుసుకునే విలువైన పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచారు.

❖ తల్లిదండ్రుల సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి, లోపాలను పారదర్శకంగా తెలియజేస్తున్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రిన్సిపల్స్ వివరిస్తున్నారు.

అన్ని వసతులు

❖ ప్రభుత్వం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద సాధారణ, వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, సంచులు, ప్రోగ్రెస్ కార్డులు, 200 పేజీల రాత, అవసరమైన వారికి ప్రాక్టికల్ పుస్తకాలు, మాన్యువల్స్, ఆబ్జెక్టివ్ స్టడీ మెటీరియల్ అందజేశారు.

❖ ఈఏపీసెట్, నీట్ వంటి పోటీ పరీక్షలకు హాజరు కావడానికి అవసరమైన పుస్తకాలు సమకూర్చింది.

సద్వినియోగం చేసుకోవాలి..

జూనియర్ కళాశాలలకు చక్కటి, విలువైన పుస్తకాలను ప్రభుత్వం అందజేసింది. పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి మంచి స్టడీ మెటీరియల్ సమకూర్చింది. విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలి. గ్రంథాలయాలకు అవసరమైన మేరకు ప్రత్యేక గదులు కేటాయించాలని ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

– రేగ సురేష్‌కుమార్, డీవీఈవో, శ్రీకాకుళం

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు: 38 మొదటి సంవత్సరం విద్యార్థులు: 6,491 ద్వితీయ సంవత్సరం: 5,395 గ్రంథ పాలకులు: 10

నేటి నుంచి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ తైక్వాండో పోటీలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని వైఎస్ఆర్ పురపాలక కల్యాణ మండపంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు జరుగుతాయని ఏపీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను తెలిపారు. సుమారు 500 మంది క్రీడాకారులు హాజరవుతారని పేర్కొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అఖిల పక్ష నేతలు డిమాండు చేశారు. శ్రీకాకుళం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం అనుబంధ సంఘాల అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవ్య యాజమాన్యం 104 ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేస్తోందని విమర్శించారు. అక్రమ సస్పెన్షన్లను రద్దు చేయకుంటే పోరాటం ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. సీఐటీయూ అనుబంధ సంఘాల నేతలు మురళి, గోవర్ధనరావు, సీహెచ్ నారాయణ, ఎం.రామారావు, డి.మహేశ్, సాయిప్రకాష్, కల్యాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో రిమాండ్

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర గ్రామానికి చెందిన చెక్క రామారావుపై కోటబొమ్మాళి మండలం నిమ్మాడకు చెందిన కింజరాపు అప్పన్న మారణాయుధాలతో హత్యాయత్నానికి పాల్పడటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కింజరాపు అప్పన్న తమ్ముడితో సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్రకు చెందిన రామారావు మనవరాలికి రెండేళ్ల కిందట వివాహం జరిగింది. అనంతరం ఇరు కుటుంబాల మధ్య వివాదం రేగడంతో శ్రీకాకుళం మహిళా పోలీసుస్టేషన్‌లో రామారావు మనవరాలు అప్పన్న కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేయడంతో గతేడాది జూన్‌లో కేసు నమోదైంది. ఈ కేసు విషయమై గతనెల 31న చెట్లతాండ్రలో ఇరు వర్గాలు రాజీ ప్రయత్నంలో భాగంగా సమావేశమయ్యాయి. కక్ష పెట్టుకున్న అప్పన్న దాడికి పాల్పడ్డాడు. దీంతో బాధితుడు రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేశామని సంతబొమ్మాళి ఎస్సై వై.సింహాచలం చెప్పారు. అనంతరం నరసన్నపేట కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు.

మెట్లపై నుంచి జారిపడి మృతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస మండలం కుద్దిరాం గ్రామానికి చెందిన మజ్జి రాజారావు (41) తుమ్మపాలలోని ప్రైవేటు కంపెనీలో పని చేస్తూ అదే భవనం మేడపై నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి మెట్లపై నుంచి జారిపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం అనకాపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. భార్య అరుణ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై డి. శ్రీనివాసరావు తెలిపారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి సహకార సదస్సు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: నాబార్డు ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సహకార సదస్సు ప్రదర్శన శుక్రవారం ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత సహకార, స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన ఉత్పత్తులు ప్రదర్శించారు. నాబార్డు జిల్లా అధికారి కె.రమేష్‌కృష్ణ, చేనేత శాఖ సహాయ సంచాలకుడు టి.జనార్దనరావు, లీడ్ బ్యాంకు మేనేజరు పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కౌశల్‌లో మెరిశారు..!

క్విజ్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

పాఠశాల స్థాయి విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడానికి ప్రభుత్వం కౌశల్-2025 పేరిట ఇటీవల సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో ఆన్‌లైన్‌లో పోటీలు నిర్వహించింది. క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, రీల్స్ చేయడం అంశాల్లో జరిగాయి. క్విజ్‌లో జిల్లాకు చెందిన జట్టు రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానం సాధించింది. వారిని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

మంత్రి సత్యకుమార్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

ఎంపిక ఇలా..

❖ ఈ పోటీల్లో ఎనిమిది, తొమ్మిది, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా తరగతుల్లో నిర్వహించిన పోటీల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన వారిని ఎంపిక చేశారు.

❖ ఆరుగురిని రెండు జట్లుగా విభజించారు. మూడు తరగతుల్లో మొదటి స్థానంలో నిలిచిన ముగ్గురిని ఒక జట్టుగా, రెండో స్థానం సాధించిన ముగ్గురిని మరో జట్టుగా నిర్ణయించారు.

❖ ఆయా జట్లను ఇటీవల తిరుపతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలకు పంపారు.

❖ శ్రీకాకుళం నుంచి వెళ్లిన జట్టు ఐదో స్థానం సాధించింది. పలాస మండలం బొడ్డపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న పోతనపల్లి చిరంజీవి, మందస మండలం సొండిపూడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న టి.నిఖిత, పొందూరు మండలం వావిలపల్లిపేటలోని ఏపీ మోడల్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎ.మౌనిక సభ్యులుగా ఉన్నారు. వారికి ధ్రువపత్రం, జ్ఞాపికలను మంత్రి సత్యకుమార్ అందజేశారు.

మరింత రాణించేలా తర్ఫీదు

రాష్ట్ర స్థాయి పోటీల్లో ఐదో స్థానం సాధించిన విద్యార్థులకు అభినందనలు. చదువులో జిల్లా ఎప్పుడూ ముందంజలోనే ఉంటుంది. ప్రస్తుతం ఆటల్లోనూ ప్రతిభ కనబరుస్తున్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేలా..మరింత రాణించేలా తర్ఫీదు ఇస్తాం. ఈమేరకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. పోటీల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా తోడ్పాటు అందించడానికి అవసరమైన తోడ్పాటు అందిస్తాం.– ఎ.రవిబాబు, డీఈవో, శ్రీకాకుళం

ఆలిండియా బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు అంపైర్‌గా మోహన సాయినాథ్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ఆలిండియా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అంపైర్‌గా శ్రీకాకుళం నగరానికి చెందిన సంపతరావు మోహన సాయినాథ్ నియమితులయ్యారు. ఈమేరకు ఉత్తర్వులు అందాయని ఆయన తెలిపారు. ఈ నెల 3 నుంచి 9 వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ హైదరాబాద్‌లో జరగనుంది. ఆయన నియామకంపై జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కిల్లంశెట్టి సాగర్, మెట్ట అశోక్‌కుమార్, డా.గూడేన సోమేశ్వరరావు, సభ్యులు అభినందించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్రీమియం ఒగోబాముష సాకి (బెన్నిన్) ముడి జీడిపప్పు (RCN) అత్యుత్తమ నాణ్యత, సరసమైన ధర, నేరుగా సరఫరా. బిజినెస్ వీసా, వసతి సౌకర్యాలు మేము ఏర్పాటు చేస్తాం. సంప్ర॥ 7893732377.

JOBS

Diploma Civil Engineer / site Supervisors needed for our Bangalore site free Lodging & Boarding provided experience in bridge road works preferred ✆ 9390369866 / 8688678555.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ధర్మాన TVS, Opp:మాధవ మోటార్స్, డా॥ ముద్దాడ చిన్నబాబు హాస్పిటల్ ప్రక్కన, శ్రీకాకుళం నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్-2, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-2, ఫ్రంట్ డెస్క్ ఎగ్జిక్యూటివ్-1, మెకానిక్స్ (PDI)-3 కావలెను. సంప్ర: 9246631177.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

వాచ్‌మెన్ కావలెను. బాపట్లజిల్లా, రేపల్లె దగ్గర కళ్యాణమండపంలో పనిచేయుటకు 40 సం॥ల లోపు భార్యాభర్తలు కావలెను. వేతనం: 17,000/-. ✆:9849983681.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

మంచు తెరల్లో ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురంలో తెల్లవారుజామునుంచే పొగమంచు దట్టంగా కురుస్తోంది. ఉదయం 9 గంటల వరకు తగ్గడం లేదు. దాని ప్రభావంతో శుక్రవారం చలిగాలులు వీచాయి. దీంతో వయోవృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బంది పడ్డారు. కార్మికులు గుడారాలలోనే ఉండిపోయారు. పట్టణ వ్యాప్తంగా ఇంత దట్టంగా పొగమంచు చాలా అరుదు అని స్థానికులు తెలిపారు. ఈ వాతావరణం అనారోగ్యకరమని, తప్పనిసరిగా తల, చెవులు కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలని, శరీరంపై కూడా అలాంటివి ధరిస్తేనే బయటకు రావడం శ్రేయస్కరమని వైద్య నిపుణులు డా. సంతోష్, డా.నీలిమ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

తాగునీటికి కటకట

ఇచ్ఛాపురం పుర పరిధి 1, 2, 3 వార్డుల్లో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పురపాలకసంఘం నుంచి ట్యాంకర్లతో నీరు వస్తున్నా, అది కొంత మేరకే దాహం తీరుస్తోంది. ఆ వార్డుల్లో బావుల నుంచి నీరు తెచ్చుకొని రోజులు గడుపుతున్నారు. 38 ఏళ్ల పురపాలకసంఘంలో శివారు ప్రధాన సమస్య ఇదే. పుర మంచి నీటి కొత్త పథకం అమలు ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రస్తుతం ఎవరి పోడ కునా ట్యాంకర్లతో నీటిని అందిస్తున్నామని పుర కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పురుషోత్తపురంలో ట్యాంకు నీటిని సేకరిస్తున్న మహిళలు

విద్యార్థుల చేతుల్లోనే మేధోసంపత్తి

మేధోసంపత్తి విద్యార్థుల చేతుల్లోనే ఉంటుందని పలాస మదర్‌థెరిసా విద్యాలయం కరస్పాండెంట్ వజ్జ గంగాభవాని అన్నారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో కె.జస్విత(9వ తరగతి), ఎల్.శ్రావ్య(10వ తరగతి), డి.నవీన్(10వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ గంగాభవాని బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. పాఠశాల ఇన్‌ఛార్జి ఆర్.ప్రసాదరావు, ఉపాధ్యాయులు కె.జోగారావు, కె.శశిరేఖ, పి.లక్ష్మణరావు, డి.దుర్గారావు, ఆర్.కల్పన, వి.రంజిత పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

రాత పుస్తకాల వితరణ

పిడిమందస ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామ పూర్వ విద్యార్థులు రాత పుస్తకాలు సమకూర్చారు. వాటిని హెచ్ఎం జి.గంగాధర్ శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయులు చంద్రశేఖర్, యువత పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

ముస్తాబుతో ఆరోగ్యం.. ఆయుష్షు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారికి ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై చైతన్యం కల్పించేందుకు ప్రభుత్వం ముస్తాబు కార్యక్రమానికి నాంది పలికింది. ఇందులో చిన్నారులకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, బడికి ఎలా రావాలని అవగాహన కల్పిస్తారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు చేసిన ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు నిర్ణయించింది. శుభ్రతతోనే ఆరోగ్యం.. ఆరోగ్యంతో ఆయుష్షు నినాదంతో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాల్లోనూ ఈ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టింది.

భవానీపురంలో చిన్నారులకు శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న కార్యకర్తలు

★ శుభ్రమైన ఏకరూప దుస్తులు, పాదరక్షలు వేసుకుని, గోళ్లు కత్తిరించుకుని, తల దువ్వుకుని, పౌడర్ రాసుకుని బడికి రావాలని బాల్యం నుంచే నేర్పడం, పరిశుభ్రత లేకపోవడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు తదితర అంశాలపై చైతన్యం కల్పిస్తారు.

★ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, వసతిగృహాల్లో ముస్తాబు కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాల వద్ద అద్దం, దువ్వెన, సబ్బు, నెయిల్ కట్టర్, హ్యాండ్ వాష్, బకెట్, టవల్ తదితర వాటిని చిన్నారులకు ఉపయోగపడేలా అందుబాటులో ఉంచారు. ఇంటి నుంచి క్రమశిక్షణ లేకుండా సరిగా ముస్తాబు కాని చిన్నారులను పరిశీలించి ఈ కేంద్రాల వద్ద తీసుకెళ్లి వారికి శుభ్రతపై అవగాహన కల్పించడంతోపాటు నిత్యం బడికి వచ్చేటప్పుడు ఏ విధంగా ఉండాలో నేర్పిస్తారు.

నియోజకవర్గ వివరాలు..

ఐసీడీఎస్	అంగన్‌వాడీ కేంద్రాలు	పిల్లలు
ఇచ్ఛాపురం	260	7,968
సోంపేట	218	6,198
కాశీబుగ్గ	189	6,561
మందస	176	3,405

అవగాహన కల్పిస్తున్నాం..

కూటమి ప్రభుత్వం చేపడుతున్న ముస్తాబు కార్యక్రమం వల్ల చిన్నారులకు ఆరోగ్యపరంగా ఎంతగానో మేలు జరుగుతుంది. దీని ద్వారా ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలు చిన్ననాటి నుంచే నేర్చుకొనే వీలుంటుంది. దీంతో చిన్నారులకు అవగాహన కల్పిస్తున్నాం. – ఎం.రాజేశ్వరి, సీడీపీవో, ఇచ్ఛాపురం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

★ గొర్లివీధిలో నాలుగురోజుల కిందట కాలువలో మట్టిని తొలగించి, రోడ్డుపై వేశారు. - బెవరా రమేష్, ఇచ్ఛాపురం ★ చెత్తతో కూడిన మట్టిని తొలగించి సమస్యను పరిష్కరిస్తాం. - పి.ఉపేంద్ర కుమార్, ఎంఎస్ఐ, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

★ స్వేచ్ఛావతి అమ్మవారి వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. - కె.రమణమూర్తి, ఇచ్ఛాపురం ★ సమస్యను పరిష్కరిస్తాం. - వీర కిశోర్, ఏఈ, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మురుగు తొలగింపు

స్పందనకు వందనం

సోంపేట సామాజిక ఆసుపత్రి పక్కనున్న కాలువ మూసుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోతోంది. ఈ సమస్యపై ఇటీవల 'రోడ్డుపైనే మురుగు.. అందులోనే పరుగు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పంచాయతీ ఈవో శాంతికుమార్ స్పందించారు. మురుగు పారేలా చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

★ పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో మురుగునీటి అవుట్‌లెట్ తొలగింపు. ఈ సమస్యపై సోమవారం 'కాలువ అడ్డదిడ్డం.. చెత్త అడ్డం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. కార్మికులతో కాలువలో అడ్డంగా ఉన్న చెత్తను తొలగించారు. – న్యూస్‌టుడే, పలాస

ఇరుకు.. ఇబ్బంది..

మందస మండలం బీసీ-బొందుకారి రహదారి నుంచి బెల్లుపద్ర మీదుగా పుట్టూరు వెళ్లే రహదారి ఇది. రెండు వైపులా బెర్మల్లో పొదలు పెరగడంతో ఇరుకుగా మారింది. ఎదురెదురుగా వాహనాలు వచ్చేటప్పుడు తప్పించుకోలేకపోతున్నామని, ఒకవేళ అటుగా వెళ్తే ముళ్లు గీసుకుపోతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. నిర్వహణ పనులతో పొదలు తొలగిస్తామని ఐటీడీఏ ఏఈ ఇబ్రహీం తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

మురుగులో తాగునీటి వాల్వు

ఇచ్ఛాపురం 23వ వార్డు హడ్డివీధి వద్ద మురుగులో తాగునీటి గొట్టం ఉంది. దీంతోపాటు నిత్య కుళాయి నిర్వహణ యంత్రపరికరం (వాల్వు)కూడా ఉండటంతో తాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పుర కమిషనర్ నల్లి రమేష్ వద్ద ప్రస్తావించగా గతంలో ఆక్రమణ కాలువ, రోడ్డు లేని పరిస్థితిలో నీటి గొట్టం ఏర్పాటుచేశారు, కొత్త పథకంలో మార్పుచేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మలుపు ప్రమాదానికి పిలుపు

మకరాంపురం కూడలి నుంచి బి.గొనపపుట్టుగ వెళ్లే రహదారిలో ప్రమాదకర మలుపులున్నాయి. ముఖ్యంగా సాలినపుట్టుగ నుంచి మకరాంపురం వరకు సుమారు కిలోమీటరు పొడవునా 6 ప్రమాదకర మలుపులు వద్ద ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్అండ్‌బీ ఏఈ విక్రమ్ తెలిపారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

బావి కప్పేస్తోంది.. భయం పుట్టిస్తోంది

మండపల్లి సమీప ఎస్సీ కాలనీ వద్ద ఉన్న నేల బావిని పనికిరాని మొక్కలు మూసేశాయి. చాలా నెలలుగా ఇదే పరిస్థితి, బావి వద్ద నీరు సేకరించలేకపోతున్నామని, విషసర్పాలు సంచరిస్తుండటంతో భయాందోళనకు గురవుతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి పనికిరాని మొక్కలు తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏవో కె.రామారావును వివరణ కోరగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కాలువలు లేక.. నడవలేక..

ఇచ్ఛాపురం పట్టణం బెల్లువడ కాలనీలో కాలువలు సక్రమంగా లేకపోవడంతో రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తోంది. దారి పక్కనే పనికిరాని మొక్కలు ఉండటంతో అటు వెళ్లలేక, ఇటు మురుగులో నడవలేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పుర కమిషనర్‌ను వివరణ కోరగా.. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పాసు పుస్తకాల పంపిణీ

బుషాభద్రలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలతో అధికారులు, రైతులు

పలు రెవెన్యూ గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేపట్టారు. ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బృందం

కొత్తగా పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసు పుస్తకాల్లో రైతు పేరు, ఫొటో, ఆధార్ నంబరు, ఇతర వివరాలు తప్పుగా నమోదైతే వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. తప్పుగా ముద్రించిన పుస్తకాన్ని తీసుకుని వారం, పది రోజుల్లో మళ్లీ కొత్తది అందిస్తారని చెప్పారు. ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని

పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష, ఆర్డీవో వెంకటేశ్

పథకాలు సద్వినియోగపర్చుకోవాలి

ఆటో తాళాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

సోంపేట, న్యూస్‌టుడే: మత్స్యకారులకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న లగేజీ ఆటో వాహనాలను సద్వినియోగపర్చుకోవాలని, నూరు శాతం రాయితీతో అందించే చేప పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ సూచించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారు నిట్ట గోపాల్‌కు 40 శాతం రాయితీపై ఆటో అందజేశారు కంచిలి, సోంపేట మండలాలల పరిధిలో 14 చెరువుల్లో పెంచేందుకు చేపపిల్లలను అశోక్ పంపిణీ చేశారు. మత్స్యశాఖ అభివృద్ధి అధికారి కె.రవి, జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు శ్రీరాములు, మత్స్యకార ఐక్యవేదిక ప్రతినిధులు చంద్రమోహన్, రాజారావు, గోపాల్, బాబూరావు, తమ్మయ్య పాల్గొన్నారు.

జాగృతి సేవలు ఆదర్శనీయం.. సోంపేట,: ఉద్దానంలో విశేష సేవలతో జాగృతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు రాంబుడ్డి గణపతి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ కొనియాడారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాగృతి కాలమానిని అశోక్ ఆవిష్కరించారు. పేద విద్యార్థుల చదువులతోపాటు ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆర్థికంగా ఆదుకుంటున్నందుకు రాంబుడ్డిని అభినందించారు. కొర్లాం ఉపసర్పంచి వాసుదేవరావు, ప్రతినిధులు కృష్ణారావు, సంతోష్, రాజేష్ పాల్గొన్నారు.

బీసీ రక్షణ చట్టం చరిత్రాత్మకం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: బీసీల రక్షణ చట్టాన్ని అమలు చేసేందుకు ముందుకొచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని జాతీయ బీసీ సంక్షేమసంఘ ఏపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కాళ్ల జైదేవ్ అన్నారు. బీసీ నేతల విన్నపాల ఫలితంగా బీసీల రక్షణ కోసం ముసాయిదా చట్టాన్ని రూపొందించి, న్యాయ శాఖ సమీక్షకు పంపించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో తమకు అండగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కూటమి నేతలకు బీసీల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని జైదేవ్ ప్రకటించారు.

మట్టి పరీక్షలకు సహకరించండి

మందస, న్యూస్‌టుడే: మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో కార్గో విమానాశ్రయం ప్రతిపాదిత ప్రాంతాల్లో ఈ నెల 6 నుంచి 10 వరకు రైట్స్ సంస్థ ప్రతినిధులు పర్యటించి మట్టి నమూనాలు సేకరిస్తారని, దానికి ఆయా గ్రామాల రైతులు సహకరించాలని పలాస ఆర్డీవో జి.వెంకటేష్, న్యాయ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు కోరారు. ఈ విషయాన్ని మందసలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో అధికారులు వెల్లడించారు. అపోహలు నమ్మకుండా అభివృద్ధిని ఆహ్వానించాలన్నారు. భూములిచ్చే రైతులకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఎకరా ఇచ్చే వారికి అన్నింటితో ఆర్థిక వనరులుగా రూ.కోటి చెల్లిస్తుందని పేర్కొన్నారు. లాండు పూలింగ్ ద్వారా 20 సెంట్లు రైతుకు తిరిగి ఇస్తుందని తెలిపారు. భూ సేకరణ చట్టబద్ధంగా జరుగుతుందన్నారు. భూములిచ్చే రైతుల కుటుంబ సభ్యులకు అర్హత ఆధారంగా విమానాశ్రయంలో ఉద్యోగావకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. తహసీల్దారు ఎం.శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్, చిత్రంలో న్యాయ సలహాదారు వెంకటేశ్వరరావు

బహుమతుల ప్రదానం

విద్యార్థి దశ నుంచే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరుగుతుందని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన భగవద్గీత విజేతలకు శుక్రవారం కల్యాణి పాఠశాల ఆవరణలో బహుమతులు ప్రదానం చేశారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అప్రమత్తంగా ఉండండి

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: మరదరాజపురంలో శుక్రవారం పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. నారీ శక్తి, సైబర్ నేరాలు, సంకల్పం, మహిళలపై నేరాలు, బాల్య వివాహాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. అందరూ శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఎస్సై నరసింహమూర్తి పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరసింహమూర్తి

అంగన్‌వాడీల ప్రతిష్ఠ పెంచాలి

పలాస, మందస, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల ఆవశ్యకతను వివరిస్తూనే ప్రతిష్ఠ పెంచేలా పనిచేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. పలాస తెదేపా కార్యాలయం, మందసలో మినీ అంగన్‌వాడీ నుంచి పదోన్నతి పొందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. అనంతరం కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రీస్కూల్ కిట్లు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పి.విఠల్, సీడీపీవో పార్వతి, అరుణ, సూపర్‌వైజర్లు గంగమ్మ, లత పాల్గొన్నారు.

మందస: కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే శిరీష

స్పీడ్ స్కేటింగ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

విజేతలను అభినందిస్తున్న తులసీదాస్, మహేశ్వరి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: స్పీడ్ స్కేటింగ్‌లో జిల్లాస్థాయిలో అదరగొట్టి, స్వర్ణ పతకాలు అందుకున్న ఇచ్ఛాపురం విద్యార్థులను స్వర్ణభారతి విద్యాలయ అధ్యక్ష, సమన్వయకర్తలు చాట్ల తులసీదాస్, సీహెచ్. మహేశ్వరి అభినందించారు. గత నెల 29, 30 తేదీల్లో జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలు సోంపేటలో జరిగాయి. ఇందులో ఇచ్ఛాపురం స్వర్ణభారతి విద్యార్థులు 15 మంది పాల్గొనగా, వివిధ విభాగాల్లో పది స్వర్ణ, పది రజత, ఆరు కాంస్యపతకాలు లభించాయి. స్వర్ణ పతకాలు అందుకున్న పదిమంది తిరుపతిలో ఈ నెల 10, 11 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొంటారని తులసీదాస్ తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన బి.చంద్రావతి, కార్యదర్శి గోపాలకృష్ణ, విద్యార్థులను శుక్రవారం జరిగిన అభినందన కార్యక్రమంలో సత్కరించారు. ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పచ్చగా.. పర్యావరణహితంగా..

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వజ్రపుకొత్తూరు మండలం పలు పాఠశాలల్లోని ప్రాంగణాల్లో ఎక్కడ చూసినా పచ్చదనం పరవళ్లు తొక్కుతోంది. అక్కడి పరిసరాలు పలు రకాల అందమైన మొక్కలతో ఆహ్లాదానికి చిరునామాగా కనువిందు చేస్తున్నాయి. దీంతో విద్యార్థులు చదువుకోవడానికి అనువైన వాతావరణం ఏర్పడుతోంది. పిల్లలు కూడా వాటి మొక్కల నిర్వహణకు ఆసక్తి చూపుతున్నారు. అలాంటి పాఠశాలలను ఓ చూద్దాం రండి..

పాఠశాలల్లో మొక్కల పెంపకంతో ఆహ్లాదకర వాతావరణం

★ గోవిందపురం ఉన్నత పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థి, అదే పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన బమ్మిడి నరేంద్రకుమార్ పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారు. పాఠశాలలో పలువురు నేతల విగ్రహాలను నెలకొల్పడంతో పాటు 50కి పైగా పలు రకాల మొక్కలు నాటారు. అవి ఇప్పుడు ఏపుగా పెరగడంతో పచ్చదనం పరవళ్లు తొక్కుతోంది. ఇక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషితో మొక్కలు అభివృద్ధి చెందాయి.

★ పాతటెక్కలి ఉన్నత పాఠశాలలో నాడు 'ఈనాడు' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా పలు రకాల చెట్లు అక్కడ అభివృద్ధి చెందాయి. పాఠశాల మైదానం చుట్టూ పచ్చదనం అభివృద్ధి చెందడం పట్ల అక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఎంతగానో ఉందనడంలో సందేహం లేదు.

హుకుంపేట ఉన్నత పాఠశాలలో..

★ తీరప్రాంత మత్స్యకార గ్రామం హుకుంపేట ఉన్నత పాఠశాల ఒకప్పుడు ఇసుకమేటలతో పచ్చదనానికి దూరంగా ఉండేది. ప్రస్తుతం పాఠశాల చుట్టూ నాడూ-నేడు పథకం ద్వారా ప్రహరీ నిర్మాణం పూర్తవడంతో అక్కడ పచ్చదనం అభివృద్ధి చెందింది. ఎటు వైపు చూసినా పలు జాతుల మొక్కలతో అందంగా, పర్యావరణ హితంగా మారింది. ఈ పాఠశాలలను ఆదర్శంగా తీసుకుని మండలంలోని అన్ని పాఠశాలల్లో పచ్చదనం అభివృద్ధి పరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలా అన్ని పాఠశాలలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎంఈవో అన్నారు.

ఆలయ భూములు సక్రమంగానే ఉన్నాయి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కొజ్జిరియా గ్రామ పంచాయతీలోని జగన్నాథ స్వామి ఆలయ భూములన్నీ ఆలయ కమిటీ పరిరక్షణలో సక్రమంగానే ఉన్నాయని సర్పంచి పిట్ట కోదండం తెలిపారు. గత సోమవారం ఆలయ భూముల్లో 2.80 ఎకరాలు కబ్జాకు గురైనట్లు తహసీల్దార్‌కు కొంత మంది వ్యక్తులు ఫిర్యాదు చేయడంతో దేవాలయానికి సంబంధించిన కొత్త కొజ్జిరియా, పాత కొజ్జిరియా, రఘునాథపురం గ్రామస్థులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆలయ భూములు ఎవరూ అక్రమించలేదని, దీనిపై ఆకతాయిలు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు పద్మనాభం, జనసేన నాయకులు లింగరాజు, ఉప సర్పంచి గణపతి, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

కంచమ్మతల్లి హుండీ ఆదాయం లెక్కింపు

కంచిలి ప్రజల ఆరాధ్యదైవం కంచమ్మతల్లి హుండీ ఆదాయాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు. డిసెంబరుకు సంబంధించి హుండీ ఆదాయం రూ.43,364 వచ్చినట్లు దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు. దీన్ని ఆలయ అభివృద్ధి పనులకు ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

విద్యాసామగ్రి అందజేత

మందస మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పది విద్యార్థులకు యూటీఎఫ్ సౌజన్యంతో విద్యా సామగ్రి వితరణ చేసినట్లు మండల ప్రధాన కార్యదర్శి డి.ఈశ్వరరావు తెలిపారు. హరిపురం ఉన్నత పాఠశాల పది విద్యార్థులు 120 మందికి ఈ పుస్తకాలను శుక్రవారం అందజేశారు. వీటిని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తయారు చేయించినట్లు పూర్వపు జిల్లా కార్యదర్శి జి.రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

సున్నాడలో ఎన్ఎస్ఎస్ శిబిరం

పలాస డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పలాస మండలం సున్నాడ గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామంలో శుక్రవారం నుంచి వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. వెంకటలక్ష్మి తెలిపారు. మొదటి రోజు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పరిసరాల్లో శ్రమదానం చేసి వ్యర్థాలు తొలగించారు. స్థానికులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.మధు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

ఇచ్ఛాపురం జట్టు విజయం

మకరాంపురంలో శ్రీవృక్ష, ఫిజిక్స్‌వాలా విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీ-20 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం బ్రహ్మపుర (కెలాక్షి), ఇచ్ఛాపురం ఎఫ్‌సీసీ జట్ల మధ్య మ్యాచ్ జరగగా.. ఇచ్ఛాపురం జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్రహ్మపుర జట్టు 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేయగా.. ఇచ్ఛాపురం ఎఫ్‌సీసీ జట్టు 18.4 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసి విజయం సాధించింది. ఇచ్ఛాపురం జట్టుకు చెందిన రిషికి ఎంపీడీవో వి.తిరుమలరావు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందించారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

క్విజ్ విజేత ఎంఎన్‌పేట

వజ్రపుకొత్తూరు గ్రామీణం: అమలపాడు ప్రాథమిక పాఠశాలలో స్థానిక పూర్వవిద్యార్థుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన మండలస్థాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల క్విజ్ పోటీలు శుక్రవారం జరిగాయి. మంచినీళ్లపేట, కేఆర్‌పేట, గోవిందపురం పాఠశాలలు తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు వరుసగా రూ.5 వేలు, 3 వేలు, రూ.2 వేల నగదుతోపాటు జ్ఞాపికలు అందించారు. ఎంఈవో వెంకటరమణ, హెచ్ఎం వాసుదేవ్, బాలరాజు, షణ్ముఖరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యపై జేసీఐ స్పందన.. ఇచ్ఛాపురం: షరాబు వీధి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై జేసీఐ స్వచ్ఛంద వ్యక్తిత్వ వికాస సంస్థ ప్రతినిధులు స్పందించారు. వీధికి, ప్రధాన రహదారికి మధ్య అనుసంధానం సరిగా లేకపోవడంపై 'ఈనాడు'లో శుక్రవారం 'రాకపోకలకు అవస్థ' శీర్షికన వచ్చిన కథనానికి సంస్థ అధ్యక్షుడు జేసీ శ్రావణ్ పరిష్కారానికి చర్యలు చేపట్టారు. వెంకటరమణ, నానాజీ, షణ్ముఖరావు, జైదేవ్, రాము, సంతోష్‌సాహు, నవీన్, స్వరూప్, అనిత్ చౌదరి, నరేష్ సహకారం అందించారు.

ప్రమాదరహిత చోదకులుగా ఉండాలి

పలాస, న్యూస్‌టుడే: ఆర్టీసీ డ్రైవర్లు ప్రమాదరహిత చోదకులుగా ఉండాలని కాశీబుగ్గ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.రామకృష్ణ కోరారు. పలాస ఆర్టీసీ డిపో ఆవరణలో గురువారం రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభించారు. రహదారులపై ప్రయాణించే సమయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ప్రయాణ సమయంలో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తుండాలని కోరారు. మద్యం తాగి వాహనాలను నడపొద్దని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేంత వరకు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.ఎస్.నాయుడు, అసిస్టెంట్ మేనేజర్ కె.కరుణశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

ఉన్నా.. ఉపయోగం సున్నా

సారవకోట మండలంలోని వెంకటాపురం అంగన్‌వాడీ కేంద్రానికి 2022లో శుద్ధ జల పరికరాన్ని అందించడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది. ఇక నుంచి రక్షిత నీరందుతుందని అందరూ భావించారు. అమర్చిన 6 నెలలకే పరికరం మరమ్మతులకు గురైంది. సరఫరా చేసిన గుత్తేదారు, అధికారులు పట్టించుకోక పోవడంతో మూడేళ్లుగా దిష్టిబొమ్మలా మిగిలిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని పీవో వంశీప్రియ తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

బహిరంగ సభ విజయవంతం చేయాలి

హిరమండలం, న్యూస్‌టుడే: ఈనెల 4న విశాఖలో జరిగే సీఐటీయూ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.అప్పారావు, మండల కన్వీనర్ పి.కృష్ణారావు కోరారు. శుక్రవారం హిరమండలంలో వారు మాట్లాడుతూ.. పెద్ద సంఖ్యలో కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

శిరస్త్రాణాల వితరణ

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: పాతపట్నం నియోజకవర్గ భాజపా నాయకుడు సలాన శరత్‌కుమార్ వాహన చోదకులకు శిరస్త్రాణాలను వితరణగా అందించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై పి.రమేష్ బాబు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు సలాన రాఘవరావు, తాడేల భూపతిరావు, బి.పాపారావు, ఎన్.వెంకట్రావు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వరుని సేవలో గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

జలుమూరు, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్య తీర్థం దక్షిణ కాశీగా పేరొందిన శ్రీముఖలింగేశ్వరస్వామిని గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీత అగర్వాల్ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఈవో ఏడుకొండలు, అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. పేరు గోత్రనామాలతో స్వామికి ఏకవారాభిషేకం నిర్వహించారు. ఆలయ విశిష్టతను వివరించారు. స్వామి చిత్రపటం, శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. తహసీల్దారు జె.రామారావు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జస్టిస్ సునీత అగర్వాల్ దంపతులకు స్వామి చిత్రపటం అందిస్తున్న ఈవో ఏడుకొండలు

4న జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు

సారవకోట, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈనెల 4న ఉదయం 9:30 గంటలకు మండలంలోని అలుదు ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 'వికసిత్ భారత్‌పై విద్యార్థుల పాత్ర' అనే అంశంపై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక విజయాంబిక యువజన సంఘం గౌరవాధ్యక్షుడు చల్ల ఆనందరావు తెలిపారు. అదే రోజు 11 గంటలకు పదోతరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు 3వ తేదీ (శనివారం) సాయంత్రం 5 గంటల లోగా 97047 15741 నంబరుకు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలకు ఈనెల 12న బహుమతులు అందిస్తామన్నారు.

సారొస్తేనే చదువు..!

ఏకోపాధ్యాయ బడుల్లో దిగజారుతున్న ప్రమాణాలు

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు పెంచి కార్పొరేటుకు దీటుగా వాటిని తీర్చిదిద్దేందుకు కూటమి సర్కారు వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా వేసవి సెలవుల్లో ప్రత్యేక కార్యాచరణతో అధికారులు, ఉపాధ్యాయులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. అందిస్తున్న సౌకర్యాలు గురించి వివరించారు. అయినా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. మరోవైపు ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో 268 ప్రాథమిక పాఠశాలలుండగా అందులో 133 ఏకోపాధ్యాయ బడులే.

- 3 నుంచి 5 తరగతుల విద్యార్థులకు నాలుగు సబ్జెక్టులు ఉండటం, గురువు ఒక్కరే కావడంతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదు. ఇలాంటి పాఠశాలల్లో ఉపాధ్యాయుడు సెలవు పెడితే సీఎంఆర్‌టీ ఇతర పాఠశాలలకు చెందిన వారిని అక్కడికి పంపుతున్నారు.
- ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లల సంఖ్య పెరిగితే అదనంగా ఉపాధ్యాయుడిని నియమిస్తారు. కానీ ఇవేవీ అమలు కావడం లేదు.

లుకలాం ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న సీఆర్ఎంటీ

వివరాలు ఇలా..

మండలం	ప్రాథమిక పాఠశాలలు	ఏకోపాధ్యాయ బడులు
నరసన్నపేట	61	25
జలుమూరు	62	18
పోలాకి	76	48
సారవకోట	69	42
మొత్తం	268	133

పని భారంతో సతమతం

ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలల్లో విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు పని భారంతో సతమతమవుతున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చిన వెంటనే పిల్లలకు హాజరు వేయాలి. పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వివరాలను యాప్‌లో నమోదు చేయాలి. ఈ ప్రక్రియలో చరవాణి సంకేతాలు అందక తలకు మించిన భారంగా మారుతోందని గురువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులేకుండా చూస్తున్నాం

ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సెలవుపై వెళ్లిన రోజుల్లో సీఆర్ఎంటీలు, ఎంఎస్‌టీలు, ఎక్కువ మంది ఉన్న పాఠశాలల్లోని ఉపాధ్యాయులను సంబంధిత పాఠశాలలకు పంపి బోధన చేయిస్తున్నాం. సిబ్బంది సెలవులు సర్దుబాటు చేసేలా చర్యలు చేపట్టాం.

– శాంతారావు, శ్రీనివాసనాయక్, మాధవరావు, వెంకటరమణ, ఎంఈవోలు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

? నందిగాం మండలం పెద్దతామరాపల్లి గ్రామం సమీపంలో ఉన్న కొండల నుంచి అడవి పందులు గుంపులుగా వచ్చి పంట పొలాలు నాశనం చేస్తున్నాయి. అటవీ శాఖాధికారులు స్పందించాలి. **– ఒప్పిలి రామ్మూర్తి, స్థానికుడు**

✦ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తాం. అడవి పందులను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. **– జగదీశ్వరరావు, అటవీ శాఖాధికారి, టెక్కలి – న్యూస్‌టుడే, నందిగాం**

ఎవరికీ పట్టని వృథా..!

టెక్కలి పట్టణంలోని అంబేడ్కర్ కూడలి నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో తాగునీటి పైపులైన్‌కు రంధ్రం ఏర్పడి నీరు నిత్యం వృథాగా పోతోంది. దీంతో బురద నీరు వస్తోందని, శివారు ప్రాంతాలకు సరిపడా అందడం లేదని సమీప వీధుల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి వెంకటశ్రీనివాసరావు మాట్లాడుతూ.. పైపులైన్ మార్చేందుకు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో మాట్లాడతామని చెప్పారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

నిర్లక్ష్యంగా వదిలేశారు

పోలాకి మండలం మెట్టపేట గ్రామంలో ఇంటింటికీ తాగునీరు అందజేయాలన్న ఉద్దేశంతో ఆరు నెలల కిందట నీటి పథకం పనులు ప్రారంభించారు. ఏళ్ల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పట్టించుకునే వారే లేకుండా పోయారని పలువురు వాపోతున్నారు. బోర్లు, బావుల నుంచి నీరు తెచ్చుకుంటున్నారు. పనులు ప్రారంభిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ నరసింగరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

వీరు మారరు అంతే..!

నందిగాం మండలం కర్లపూడి గ్రామంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణం మధ్యలో నిలిచి పోయింది. 2003లో పనులు ప్రారంభించగా శ్లాబ్ వరకు పూర్తిచేశారు. బిల్లులు అందక గుత్తేదారు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో గ్రామంలో ఉన్న కొంత మంది మూగజీవాలను అందులో కట్టడం ప్రారంభించారు. దీంతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. గ్రామస్థులతో మాట్లాడి, పశువులు కట్టకుండా చూస్తామని పంచాయతీ కార్యదర్శి రాఘవరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

నిండా డెక్క.. కదలని నీటి చుక్క

కోటబొమ్మాళి మండలంలో వందల ఎకరాలకు సాగునీరందించే వంశధార కాలువతో అనుసంధానంగా ఉండే గెడ్డలు, చెరువుల్లో గుర్రపుడెక్క పేరుకుపోయింది. జర్జంగి నుంచి అక్కయ్యవలస, కొత్తపేట ప్రాంతాల్లో సుమారు 60 ఎకరాలకు సాగునీరందించే చిన్నగెడ్డ పరిస్థితిని చిత్రంలో చూడొచ్చు. సమస్యను పరిష్కరిస్తే మేలు కలుగుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఉన్నతాధికారులకు తెలియజేశామని నీటి పారుదల శాఖ ఏఈ లోకేశ్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

స్పందించారు.. ఆకలి తీర్చారు

స్పందనకు వందనం

వందరోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థులు సాయంత్రం వరకు పాఠశాలలకే పరిమితమవుతున్నారు. అల్పాహారం లేక అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఈనాడులో గతనెల 19న 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా' శీర్షికతో ప్రచురితమైన కథనానికి దాతలు స్పందించారు. శుక్రవారం ఎల్ఎన్‌పేట మండలానికి చెందిన ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.కె.మిశ్రో జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అల్పాహారం అందించారు. ప్రధానాచార్యులు ఎం.అంబిక, బి.రమాదేవి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వ సాయం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి సాయం అందిస్తోందని రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం మండలాలకు చెందిన 30 మందికి రూ.18 లక్షల చెక్కులను ఆయన అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టెక్కలి నియోజకవర్గంలో 218 మందికి రూ.2.80 కోట్ల సహాయం అందించినట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణమూర్తి, నేతలు కింజరాపు ప్రసాదరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బగాది శేషగిరి, కర్రి అప్పారావు, అజయ్, నాళ్ల చిన్ని, గజపతి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి సాయం పొందిన వారితో మంత్రి అచ్చెన్నాయుడు

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో మృతి చెందిన ఓ అనాథకు అభయం యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. కంట్రగడ గ్రామానికి చెందిన వాడవలస ఆనంద్ (65) అనే వృద్ధుడు కొన్నాళ్లుగా భిక్షాటన చేస్తూ జీవించేవారు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పంచనామా అనంతరం ఖననం చేసేందుకు అభయం యువజన సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు, ఇతర ప్రతినిధులు ముందుకొచ్చి ఆర్థికసాయం అందించారు.

ప్రశ్నపత్రాల కేటాయింపు

హిరమండలం, న్యూస్‌టుడే: ఈనెల 5 నుంచి పాఠశాలల్లో ఎఫ్ఏ- 3 పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని ఎంఈవో కె.రాంబాబు తెలిపారు. శుక్రవారం ఆయన పర్యవేక్షణలో సీఆర్ఎంటీలు ప్రశ్నపత్రాలను విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలలకు కేటాయించారు. ఎంఈవో-2 ఎస్.దాలయ్య పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మెళియాపుట్టిలో ద్విచక్రవాహనం చోరీకి గురైంది. టెక్కలి వెళ్లే రహదారి ప్రధాన కూడలిలో స్థానిక ప్రైవేటు వైద్యుడికి చెందిన బైక్‌ను గుర్తుతెలియని వారు ఎత్తుకెళ్లారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట ప్రాంతీయ ఆసుపత్రి సేవలపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైద్యులనుద్దేశించి మాట్లాడుతూ.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తుండటంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. సమయపాలన పాటించి, రోగులపై ఆదరణ చూపాలన్నారు. ఆసుపత్రి భవన నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలిగా బగ్గు అర్చనను నియమిస్తూ సమావేశంలో తీర్మానించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనుబాబు, కమిటీ సభ్యులు శిమ్మ జగన్నాథం, నల్లాన శాస్త్రి, కాళింగ, పొందర సంక్షేమ కార్పొరేషన్ల అధ్యక్షులు రోణంకి కృష్ణంనాయుడు, దామోదర నర్సింహులు, అదనపు డీఎంహెచ్‌వో తాడేల శ్రీకాంత్, తెదేపా నాయకులు శిమ్మ చంద్రశేఖర్, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు పాల్గొన్నారు.

ప్రాంతీయ ఆసుపత్రి నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి, కూటమి నాయకులు

ద్విచక్ర వాహనాలు ఢీ

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై హరిశ్చంద్రపురం పైవంతెన సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయిని జన్ని భారతి గాయపడ్డారు. నరసన్నపేట నుంచి ద్విచక్రవాహనంపై కోటబొమ్మాళి వస్తుండగా.. అదే మార్గంలో వస్తున్న మరో ద్విచక్రవాహనం ఆమెను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. క్షతగాత్రురాలిని నరసన్నపేట, అక్కడి నుంచి శ్రీకాకుళం తరలించారు. ఈమె కోటబొమ్మాళి మండలం మాసాహెబ్‌పేట పంచాయతీ సింహాద్రిపురంలో పనిచేస్తున్నారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: జర్జంగి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. సౌడాం గ్రామానికి చెందిన ఆదినారాయణ, సింహాచలం నరసన్నపేట వైపు నుంచి ద్విచక్రవాహనంపై వస్తుండగా వెనక నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు ఎస్ఐ సత్యనారాయణ చెప్పారు. చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

టెక్కలి, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు అన్నారు. శుక్రవారం టెక్కలిలో రేషన్ డిపోను ఆయన ప్రారంభించారు. నాణ్యమైన నిత్యావసర సరకులను పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కోళ్ల లవకుమార్, దల్లి రాజేంద్రప్రసాద్, రెయ్యి ప్రీతిష్, మామిడి నారాయణ, దవళ శ్రీను పాల్గొన్నారు.

సరకులు పంపిణీ చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు

జీడి, మామిడి తోటల్లో పూతే కీలకం.. ఎల్ఎన్‌పేట: జీడి, మామిడి తోటల్లో పూతే కీలకమని ఉద్యానవన శాఖాధికారి అయింతి కుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తబాలేరు, కొత్తజోగివలస గ్రామాల్లో ఆమె పర్యటించారు. సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు సూచించారు. హెచ్ఈవోలు తిరుపతిరావు, చైతన్య, ధర్మారావు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం

నరసన్నపేట, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వాటికి దూరంగా ఉండాలని ఏఎస్సై బి.తులసినాయుడు సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 ఆధ్వర్యంలో గొట్టిపల్లి, యాతపేటలో ప్రత్యేక శిబిరాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవికుమార్, పీవోలు ఢిల్లేశ్వరరావు, నాగరాజు పాల్గొన్నారు.

వేరొకరి పేరిట వివరాల నమోదు

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన పొలాన్ని వేరొకరి పేరిట నమోదు చేసి తనకు పాసుపుస్తకం ఇవ్వడం లేదని యారబాడు గ్రామానికి చెందిన కొమనాపల్లి భాస్కరరావు వాపోయారు. ఇటీవల రీసర్వే చేపట్టిన సమయంలో అందుబాటులో లేకపోవడంతో 9 సెంట్ల పొలాన్ని తనకు కాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని తహసీల్దార్ సత్యనారాయణ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ధ్వజస్తంభ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట మండలంలోని కోదడ్డపనస గ్రామ సమీప కొండపై కొలువైన అయ్యప్ప స్వామి ఆలయ సన్నిధిలో ధ్వజస్తంభం నిర్మాణానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శుక్రవారం రూ.5 లక్షలు విరాళంగా అందించారు. ఈ విషయాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు సింహాచలం తెలిపారు.

విద్యుదాఘాతంతో తీవ్ర గాయాలు

సారవకోట, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్‌కు చెందిన కొందరు మదనాపురం పంచాయతీ భవనంలో నెల రోజులుగా ఉంటూ పరిసర గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలు, తీగలు ఏర్పాటు పనులు చేస్తున్నారు. శుక్రవారం మదనాపురం సమీపంలో అన్సారీ పసల్ (కె.ఎస్.బాబు) అనే వ్యక్తి స్తంభం ఎక్కి పని చేస్తుండగా విద్యుత్తు తీగను తాకడంతో ఒక్కసారిగా కిందపడిపోయారు. హుటాహుటిన స్థానికులు టెక్కలి జిల్లా ఆసుపత్రికి, అక్కడ నుంచి శ్రీకాకుళంలోని సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. సదరు వ్యక్తికి కాలిన గాయాలయ్యాయని ఆసుపత్రి వర్గాలు సమాచారం అందించినట్లు ఎస్ఐ బి.అనిల్‌కుమార్ తెలిపారు.

డోల కుటుంబానికి ఎంపీ పరామర్శ

పోలాకి, న్యూస్‌టుడే: మాజీ శాసన సభ్యుడు డోల సీతారాములు భార్య విశాలాక్షి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని విజయనగరం ఎంపీ కె.అప్పలనాయుడు శుక్రవారం డోల గ్రామంలో పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు.

విద్యార్థులకు అభినందన

పోలాకి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పిరువాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల తూర్పుగోదావరిలో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో సీనియర్ విభాగంలో సత్తా చాటారు. దీంతో శుక్రవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం ముఖలింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మరెన్నో విజయాలు సాధించాలన్నారు.

నిధులు విడుదల చేయకపోవడం అన్యాయం

నరసన్నపేట, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను విడుదల చేయకపోవడం అన్యాయమని సీఐటీయూ జిల్లా శాఖ కోశాధికారి అల్లు సత్యనారాయణ అన్నారు. స్థానిక ఆదివరపుపేటలో సంతోషిమాత భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండటంతో కార్మికులకు సంక్షేమ ఫలాలు అందడం లేదని చెప్పారు. ఈనెల 4న విశాఖపట్నంలో నిర్వహించే సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సంఘ అధ్యక్షుడు తర్ల లక్ష్మణరావు, ప్రతినిధులు బి.సూర్యనారాయణ, శ్యామ్, ఆదినారాయణ, సింహాచలం పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మికులు

తీరంలో ఆలివ్ రిడ్లేల మృత్యుఘోష

సంతబొమ్మాళి మండలం భావనపాడు, మేఘవరం, గెద్దలపాడు, ఉమిలాడ తీరాల్లో ఆలివ్ రిడ్లే తాబేళ్ల మృత్యుఘోషపై జంతు ప్రేమికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భావనపాడు తీరంలో తాబేలు కళేబరాన్ని చిత్రంలో చూడొచ్చు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

కాసారం.. నిర్వహణ కష్టం

కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామంలోని ఊరచెరువులో పూడిక పేరుకుపోయింది. సుమారు 23 ఎకరాల్లోని ఈ కాసారం ఆయకట్టు 100 ఎకరాలు. ఐదేళ్లుగా నిర్వహణ పనులు చేపట్టక పోవడంతో పరిస్థితి ఇలా మారిందని దీంతో నీటి నిల్వ సామర్థ్యం కోల్పోయింది. సాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని తటాకాన్ని మెరుగుపరిచి ఇక్కట్లు తీర్చాలని రైతులు కోరుతున్నారు. దీనిపై నీటిపారుదల విభాగం ఏఈ ప్రసాద్ మాట్లాడుతూ చెరువును మెరుగుపరుస్తామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

కథ మళ్లీ మొదటికే..!

– న్యూస్‌టుడే, నందిగాం

నందిగాం మండలంలోని కవిటి అగ్రహారం సమీపంలో రైల్వే మార్గం ఉంది. గ్రామానికి సుమారు 1.2 కి.మీ. దూరంలో రైల్వే గేటు ఉండడంతో గ్రామస్థులు నిత్యం పట్టాల పైనుంచే రాకపోకలు సాగిస్తారు. దీంతో తరచూ ప్రమాదాలు జరిగేవి. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవతో గ్రామానికి దగ్గరలో 2024లో అండర్ పాసేజీ నిర్మించారు. కాలమేదైనా మోకాళ్ల లోతున నీరు నిల్వ ఉండటంతో వేరే దారి లేక ప్రజలు మళ్లీ పట్టాల మీద నుంచే నడుస్తున్నారు.

నీటి నిల్వతో బురదమయంగా మారిన అండర్ పాసేజీ

బోర్డుల ఏర్పాటు

రైల్వే అధికారులు పట్టాల మీద నుంచి రాకపోకలు చేయొద్దని హెచ్చరిక బోర్డులు పెట్టారు. అంతర్గత మార్గంలో నిత్యం నీరు ఉంటే ఎలా నడవాలని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఊరులో సుమారు 3 వేలకు పైగా జనాభా ఉంటుంది. రైల్వే మార్గం తూర్పు భాగాన 4 ప్రధాన వీధులు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉంది. వివిధ పనుల కోసం కాశీబుగ్గ, పలాస, పూండి ప్రాంతాలకు ప్రతి రోజు సుమారు 700 మందికి పైగా పట్టాల మీద నుంచే వెళ్తుంటారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

నీరు తోడిస్తాం... కవిటి అగ్రహారం అండర్ పాసేజీలో ఇంకుడు గుంత తవ్విస్తాం. మోటార్లు పెట్టి నీరు తోడిస్తాం. పైభాగంలో రేకులు అమర్చుతాం. చీకటి లేకుండా బల్బులు ఏర్పాటు చేయిస్తాం.

– లింగాచారి, రైల్వే అధికారి, శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్

రైతు సంక్షేమానికి కృషి

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించారు. అవగాహన ర్యాలీలు చేపట్టారు. రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఈనెల 9 వరకు పంపిణీ జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెళియాపుట్టి మండలంలో సాంకేతిక సమస్యతో పంపిణీలో కొంత అంతరాయం ఏర్పడింది. – న్యూస్‌టుడే బృందం

ఎరువులు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

సారవకోట, జలుమూరు, హిరమండలం, న్యూస్‌టుడే: ఎరువులు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయశాఖ ఏడీ ఎల్వీ మధు హెచ్చరించారు. సారవకోట మండలం అలుదు, జలుమూరు మండలం చల్లవానిపేటలో ఎరువుల దుకాణాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. సారవకోట మండలంలో 9 రైతు సేవా కేంద్రాల ద్వారా 4 వేల యూరియా బస్తాలు విక్రయించినట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయాధికారులు కె.రవికుమార్, వెంకటరావు కంఠయ్య పాల్గొన్నారు. ✦ రైతుసేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏవో బి.సంధ్య తెలిపారు. హిరమండలంలో ఎరువుల దుకాణాలను, రైతుసేవా కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. వ్యవసాయ సహాయకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలిచ్చారు. రాయితీ సద్వినియోగం చేసుకోవాలని అన్నదాతలకు సూచించారు.

అలుదులో దస్త్రాలు పరిశీలిస్తున్న ఏడీ మధు

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

మంచు దుప్పటి...

లావేరు, కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో గత వారం రోజులుగా పొగ మంచు దట్టంగా కురుస్తోంది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిపై రాకపోకలు సాగించేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. అర్ధరాత్రి నుంచి ఉదయం 9 గంటల వరకు మంచు తగ్గుముఖం పట్టడం లేదు. మంచు ప్రభావంతో ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది.

జాతీయ రహదారిపై దీపాల వెలుతురులో రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు

సంక్షిప్త సమాచారం

★ కిన్నెర: సైక్ సిద్ధార్థ ★ కీర్తన: మార్క్, మదం ★ కీర్తిక: వన వీర, దండోరా ★ మారుతి: శంబాల ★ సూర్య: 45 ★ సన్‌మ్యాక్స్: ఈషా ★ ఎస్వీసీ(రామలక్ష్మణ): అఖండ 2 ★ సరస్వతి: ఛాంపియన్

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

నారాయణ తిరుమలను దర్శించిన కేంద్ర మంత్రి

పాతబస్టాండ్: కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు శుక్రవారం శ్రీకాకుళం నగరం పీఎన్ కాలనీలోని నారాయణ తిరుమల క్షేత్రాన్ని దర్శించారు. ప్రత్యేక పూజల అనంతరం దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనులను అర్చకులు వివరించారు.

కేంద్ర మంత్రికి స్వాగతం పలుకుతున్న ఆలయ నిర్వాహకులు

సత్తా చాటారు.. బహుమతులు పొందారు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అరసవల్లిలోని నగరపాలకోన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎస్.ప్రవీణ్‌చంద్, వి.భానుప్రసాద్, ఆర్.విశాలి (9వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శంకరరావు, అన్నాజీరావు తదితరులు బహుమతులు అందజేశారు.

ఉత్సాహంగా క్విజ్ పోటీలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. టి.లోహిత, ఎన్.రాజేశ్వరి, పి.ఇలియానా (ఇంటర్ మొదటి సంవత్సరం) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ ఎం.కృష్ణవేణి, అన్నపూర్ణారావు తదితరులు బహుమతులు అందజేశారు.

అసంపూర్తి భవనాలకు మోక్షం..

2,500 జనాభాకు వైద్య సేవలందించేందుకు ఒక్కో భవనానికి రూ.17.50 లక్షలు ఉపాధి నిధులు వ్యయం చేసి నిర్మాణాలు ప్రారంభించారు. బీఎస్సీ నర్సింగ్ చదివిన మిడిల్ లెవల్ హెల్త్ ప్రొవైడర్‌ను నియమించారు. స్థానిక ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్ విధుల్లో ఉంటారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులందక, ఇతర కారణాలతో అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఒక్కో భవనానికి రూ.10 నుంచి రూ.12 లక్షల వరకు మంజూరు చేసింది.

– న్యూస్‌టుడే, పొందూరు, సరుబుజ్జిలి

గ్రామీణ ప్రజలకు వైద్య సేవలందించేందుకు హెల్త్ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వ శ్రీకారం చుట్టింది. గ్రామ సచివాలయాల పరిధిలో వీటిని నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. చాలాచోట్ల భవన నిర్మాణాల పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో అందుబాటులో ఉన్న ప్రైవేటు భవనాల్లో సిబ్బంది వైద్య సేవలందిస్తున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సరుబుజ్జిలి మండలం పాలవలసలో పునాది దశలో ఉన్న హెల్త్ క్లినిక్ సెంటర్

నియోజకవర్గంలో 76 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో 64 హెల్త్ క్లినిక్‌లు నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకు 12 భవనాల పనులు మాత్రమే పూర్తయ్యాయి. మరో 41 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. 10 చోట్ల ప్రారంభమే కాలేదు. వివిధ దశల్లో ఉన్నవి, భవనాలు ప్రారంభించిన వాటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

హెల్త్ క్లినిక్ భవనాల పనులకు నిధుల మంజూరు

నియోజకవర్గంలో పరిస్థితి..

మండలం	మంజూరు	పూర్తి	వివిధ దశల్లో ఉన్నవి
పొందూరు	23	01	14
సరుబుజ్జిలి	12	07	04
ఆమదాలవలస	16	03	11
బూర్జ	13	01	12

పనులు ప్రారంభమయ్యాయి..

నిలిచిపోయిన భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు నిధులు మంజూరు చేయగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. స్థలాలు లేని భవనాలకు రెవెన్యూ అధికారులతో మాట్లాడాం. ఇప్పటికే కొన్ని పనులు ప్రారంభించాం.

– దయాసాగర్, కూర్మానాథరావు, జ్యోతిలక్ష్మి, మణికుమార్, పొందూరు, సరుబుజ్జిలి, ఆమదాలవలస, బూర్జ మండలాల పంచాయతీ ఏఈలు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

సమస్య: శ్రీకాకుళంరోడ్డు రైల్వేస్టేషన్ జంక్షన్ వద్ద ఇష్టానుసారంగా ఆటోలు నిలపడంతో ప్రయాణం చేయడం కష్టంగా ఉంటుంది. – మురళి, ఆమదాలవలస.

సమాధానం: ఆటోలు నిలపకుండా తగు చర్యలు చేపడతాం. - బాలరాజు, ఎస్సై, ఆమదాలవలస.

?: పార్వతీశంపేటలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగటం లేదు. - శేఖర్, స్థానికుడు. ★: ప్రతి రోజూ పారిశుద్ధ్య పనులు చేస్తాం. - జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస.

-న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

యువకుడిపై దాడి..

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం వేణుగోపాలపురంలో జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి గాయపడ్డారు. పోలీసులు, బాధితుడి వివరాల ప్రకారం.. భూ తగాదా విషయంలో ఐదు రోజుల కిందట ఇజ్జురోతు బ్రహ్మాజీ గుమ్మడాం పంచాయతీ ఉప సర్పంచి దుర్గాశి ధర్మారావును దుర్భాషలాడటంతో మీసాల రామప్పడు అదే రోజు స్థానికుల సమక్షంలో ఖండించాడు. దీనిని బ్రహ్మాజీ మనసులో పెట్టుకుని శుక్రవారం తన అన్న ఇజ్జురోతు సూర్యారావుతో రామప్పడును రామమందిరం వద్దకు పిలిపించాడు. ఈ సమయంలో ఇరువురి మధ్య వాగ్వాదం నెలకొంది. బ్రహ్మాజీ సమీపంలో ఉన్న రాయితో రామప్పడును బలంగా కొట్టడంతో గాయపడ్డారు. స్థానికులు రణస్థలం సీహెచ్‌సీకి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.అప్పలసూరి తెలిపారు.

కాలువలు శుభ్రం చేశారు..

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొంచాడ గ్రామంలో మురుగునీరు రహదారిపై నిల్వ ఉండటంతో దుర్వాసనతో స్థానికులు ఇబ్బందిపడేవారు. ఈ విషయమై ఈనాడులో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. శుక్రవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది కాలువలు శుభ్రం చేశారు.

జీతాలు చెల్లించండి మహాప్రభో

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో పనిచేస్తున్న భద్రతా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ సిబ్బంది శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత ఏజెన్సీల యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పల్లెల్లో పక్కాగా రీసర్వే

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలంలోని ఏడు గ్రామాల్లో భూములు రీసర్వే పక్కాగా నిర్వహిస్తామని తహసీల్దారు జీవీఎల్ఈ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మురపాక పంచాయతీలో రీసర్వేను మండల సర్వేయరు శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. దీనిలో భాగంగా సర్వేపై ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెత్తతో చిక్కులు

ఆమదాలవలస మండలం కంచరాపువానిపేట వద్ద రహదారి చెత్తతో డంపింగ్ యార్డుగా మారింది. గ్రామంలోని చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించకుండా రోడ్డు పక్కనే పడేస్తున్నారు. ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. చెత్తను తొలగించేలా చర్యలు చేపడతామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు.

–న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఉద్యానం..నిరుపయోగం..

పొందూరు పట్టణంలో గల నెహ్రూ పార్కు నిర్వహణ సరిగా లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా తయారైంది. పార్కును ఉపయోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పార్కును అభివృద్ధి చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

దాహం తీరేదెలా..?

డకరవలస ప్రాథమిక పాఠశాల వద్ద తాగునీటి అవసరాల కోసం ఏర్పాటుచేసిన ట్యాపులు పాడయ్యాయి. దీంతో తాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వాటిని సరిచేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంఈవో వద్ద ప్రస్తావించగా పరిశీలించి సమస్యను పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

కూలే వరకు స్పందించరా..?

జి.సిగడాం మండలం ఆనందపురం గ్రామంలో తాగునీటి పథకం పూర్తిగా శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉంది. మరమ్మతులు చేపట్టకపోవడంతో గ్రామస్థులు నీటి పథకాన్ని తొలగించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రామకృష్ణ వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, జి.సిగడాం

పరిమితికి మించి ప్రయాణం..ప్రమాదం

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని పోలీసు అధికారులు ఆటో చోదకులకు సూచిస్తున్నా కొందరు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో కనిపిస్తున్న ఆటో ముందు సీట్లో ఇద్దరు, మధ్యలో ఏడుగురు, వెనక ఆరుగురు ప్రయాణిస్తున్నారు. నలుగురు మాత్రమే ప్రయాణించాలన్న నిబంధన ఉన్నా పర్యవేక్షణ లేకపోవడంతో అమలు కావడం లేదు. ఈ విషయమై ఎస్సై గంగరాజును 'న్యూస్‌టుడే' సంప్రదించగా పరిమితికి మించి తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

– న్యూస్‌టుడే, గార

పేదలకు అండగా ఉండాలి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పేదలకు అండగా ప్రతి ఒక్కరూ ఉండాలని మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీతాసాగర్ అన్నారు. శుక్రవారం తన నివాసంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. 13వ వార్డు ఇన్‌ఛార్జి విద్యాసాగర్ పాల్గొన్నారు.

పిల్లలపై లైంగిక వేధింపులు నివారించాలి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులను నివారించాల్సిన అవసరం తల్లిదండ్రులు, పాఠశాలలు, సమాజంపై ఉందని పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎస్.సాహితీప్రియదర్శిని అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో పావని తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై దాడికి యత్నం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: అంబేడ్కర్ కూడలిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ డి.రవిపై శుక్రవారం దుర్భాషలాడుతూ దాడికి యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని రెండో పట్టణ సీఐ పి.ఈశ్వరరావు తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో జిరాక్స్ దుకాణం నిర్వహిస్తున్న మిద్దె సందు మద్యం మత్తులో దాడికి యత్నించాడని పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కనకదుర్గాదేవికి ప్రత్యేక పూజలు

లావేరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో కొలువైన అమ్మవారికి శుక్రవారం అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేకే విమర్శలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక వైకాపా నేతలు విమర్శలు చేస్తున్నారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం సింగుపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, అభివృద్ధి మౌలిక సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పీఎంజే బాబు, సర్పంచి ఆదిత్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

ఇప్పిలిలో పుస్తకాలను రైతులకు అందజేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్

● శ్రీకాకుళం మండలం ఇప్పిలి, బలివాడ, కుందువానిపేట, కనుగులవానిపేట గ్రామాల్లోని రెవెన్యూ భూముల్లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపి ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఇప్పిలిలో పట్టాదారు పాస్‌పుస్తకాలను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో సాయిప్రత్యూష తో కలిసి శుక్రవారం అందజేశారు. ● వైకాపా ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దుపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం వంజంగిపేటలో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ● రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కూటమి ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, అన్నారు. రణస్థలం మండలం వల్లభరావుపేటలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

– కలెక్టరేట్(శ్రీకాకుళం), రణస్థలం, ఆమదాలవలస గ్రామీణం

రణస్థలం: ఎమ్మెల్యే ఈశ్వరరావు ఆధ్వర్యంలో..

ఆమదాలవలస: రైతులకు పుస్తకం అందిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాదర్బారులో వినతుల స్వీకరణ

జి.సిగడాం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే ప్రజాదర్బారును కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ఆనందపురం గ్రామంలో జరిగిన ప్రజాదర్బారు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానికులు నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. తెదేపా మండలాధ్యక్షుడు కుమరాపు రవికుమార్, భాజపా మండల అధ్యక్షుడు పైల విష్ణుమూర్తి, మాజీ ఎంపీపీ, పార్లమెంటు తెదేపా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలబొమ్మ వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బెవర జగన్నాథరావు, భాజపా జిల్లా కార్యదర్శి వజ్జపర్తి రఘురాం పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

ఆమదాలవలస పట్టణం, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అమరరాజా కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఉద్యోగాలు పొందిన యువతకు నియామక పత్రాలు అందించారు. నాయకులు తమ్మినేని గీతాసాగర్, సంపతిరావు మురళి, సనపల ఢిల్లీశ్వరరావు పాల్గొన్నారు. ● లోలుగు కేజీబీవీ పాఠశాలకు అదనపు కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు

నియామక పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

రహదారి భద్రత నియమాలపై అవగాహన అవసరం

ఆర్టీసీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఇన్‌ఛార్జి ఆర్టీవో గంగాధర్

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రహదారి భద్రత నియామాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని ఇన్‌ఛార్జి ఆర్టీవో పీవీ గంగాధర్ కోరారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని ఆర్టీసీ గ్యారేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. రహదారి భద్రత నిమయాలపై ప్రజలకు అవగాహన కల్పించి పాటించేలా చూడాలని సూచించారు. జిల్లా ప్రజా రవాణాధికారి సీహెచ్ అప్పలనారాయణ, ఆర్టీసీ శ్రీకాకుళం 1, 2 డిపోల మేనేజర్లు హెచ్.అమరసింహుడు, శర్మ, ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

నార సంచులే పర్యావరణానికి హితం

రణస్థలం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ సంచులు బదులు హరిత సంఘం తయారు చేసిన నార సంచులను వినియోగించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. శుక్రవారం శ్రీకాకుళంలోని మంత్రి కార్యాలయంలో ఆయన ఆవిష్కరించినట్లు సంఘ వ్యవస్థాపకులు ఆర్.హరిబాబు తెలిపారు. సొసైటీ సభ్యులు తవిటినాయుడు, ఆదినారాయణ ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘ జిల్లాశాఖ క్యాలెండర్‌ను బి.ఆర్.అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కె.ఆర్.రజని శుక్రవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. జిల్లాశాఖ కార్యవర్గ అధ్యాపకులు వీసీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘ జిల్లాశాఖ అధ్యక్షులు కె.చత్రపతి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

పోలీసు ఉద్యోగుల సంఘం..

పోలీసు ఉద్యోగుల సంఘం ప్రచురించిన క్యాలెండర్‌ను ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ, ఏవో గోపీనాథ్, పోలీసు ఉద్యోగుల సంఘ ప్రతినిధులు కృష్ణంనాయుడు, భుజంగరావు, జగదాంబ, అరుణకుమారి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం

నగరంలో సంక్రాంతి వరకు ట్రాఫిక్ ఆంక్షలు

● నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

● ట్రాఫిక్ సీఐ వానపల్లి రామారావు

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం

సంక్రాంతి పండగ నేపథ్యంలో శ్రీకాకుళం నగరం సందడి మారింది. వస్త్ర, ఇతర సామగ్రి కొనుగోలుకు గ్రామీణ ప్రాంతాల నుంచి వేలాదిగా నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్లు విశాలంగా ఉన్నా ఎక్కడ పడితే అక్కడ తోపుడు బళ్లు, ఆటోలు, వాహనాలు నిలపడంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రద్దీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాఫిక్ సీఐ వానపల్లి రామారావు పేర్కొన్నారు. ఆయన మాటల్లోనే..

రాత్రి 9 నుంచి భారీ వాహనాలకు అనుమతి

పెద్దపాడు, ఆమదాలవలస, కిమ్స్, నవభారత్, పొన్నాడ, వప్పంగి రోడ్లు నగరంలోకి ప్రవేశ మార్గాలు. వీటి గుండా నిత్యం వేలాది సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటిని నియంత్రించడంలో భాగంగా రద్దీ సమయాల్లో భారీ వాహనాలను నగరంలోకి ప్రవేశించడం సాధ్యం కాదు. అందువల్ల రాత్రి 9 నుంచి తెల్లవారుజామున 7 గంటల వరకు మాత్రమే ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నాం.

వానపల్లి రామారావు, ట్రాఫిక్ సీఐ, శ్రీకాకుళం

పుట్‌పాత్‌పై వ్యాపారాలు చేస్తే చర్యలు..

పుట్‌పాత్ వ్యాపారులు, తోపుడు బండ్లు, వస్త్ర, బంగారు దుకాణదారులు రహదారులను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. ప్రచార బోర్డులు పెడుతున్నారు. దీనివల్ల వాహనాల రాక పోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలు తొలగించాం. డ్రైవ్ ప్రతి రోజూ కొనసాగుతుంది. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

జీటీ రోడ్డులోకి కార్లు, ఆటోల రాకపోకలపై నిషేధం..

నగరంలో సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ ఆంక్షలు విధించాం. 1 నుంచి సంక్రాంతి పండగ వరకు జీటీ రోడ్డులో ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు అనుమతించం. చిన్న బరాటం వీధి, టౌన్ హాలు రోడ్లను వన్‌వేగా మార్చి రాకపోకలకు వీలు కల్పించాం. కళింగ, పాలకొండ, జడ్పీ రోడ్లలో రాకపోకలకు వీలుంటుంది. ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవు. నిర్దేశించిన రోడ్డు మధ్య భాగంలోనే ద్విచక్ర వాహనాలు నిలపాలి.

ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు

Raja Jewellers

★ Best Price ★ Best quality ★Best Designs

మా రాజా గోల్డ్ & సిల్వర్ షోరూం ప్రారంభించి నేటికి రెండు వసంతాలు పూర్తి అయిన సందర్భంగా మా అభిమాన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

అమరావతి హోటల్ ఎదురుగా, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం సెల్: 8143677916

ఎంత బంగారం కొంటే అంత వెండి ఉచితం

తరుగు, మజూరి, GST లేదు

అమృతమూర్తికి అశ్రుతాంజలి

జననం: 21-08-1939 మరణం: 23-12-2025

కీ॥శే॥ పుప్పాల శాంతకుమారి

W/o లేటు భాస్కరరావు, Rtd. Head Master

గైనెడి వీధి, శ్రీకాకుళం

మంచి, మానవత్వం, ప్రేమానురాగాలు, ఆప్యాయతలను మాకు పంచిపెట్టి, మా ఉన్నతికి శ్రమించి, మా అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిన నీ మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ అశ్రునయనాలతో

కుమారులు - కోడళ్లు - మనుమలు/మనుమరాండ్రు

వినాయక శ్రీరామారావు (రామ్‌జీ)- స్వర్ణశ్రీ - శ్వేత-రామ్‌నాథ్ రవితేజ-హైమ

ఆనంద్ మోహన్ - ఉదయచంద్రిక- హారిక - శివతేజ, దీపిక-సంజయ్, మౌనిక-రోహిత్

సీతారాం - అంజలి - లోహిత

కుమార్తె - అల్లుడు - మనుమళ్లు

మారెడ్ల కమల - దేవీప్రసాద్ - సందీప్ - భవ్య, సంజయ్-దీపిక

మునిమనుమలు/మునిమనుమరాండ్రు: ధ్రితిక, రుద్రాన్ష్, ఐరా, ఆయారా, మోక్షవిభ

పెద్దకర్మ: తే॥ 03-01-2026 శనివారం నాడు సుచిత్రా జం॥ మెడ్చల్ రోడ్, సికింద్రాబాద్ మా స్వగృహమందు జరుపబడును సెల్: 9440149977

(c) eenadu

ఈనాడు తిరుపతి



అక్కడ జల్లికట్టు.. ఇక్కడ పల్లె పట్టు!

చంద్రగిరి మండలంలోని కొత్తశానంబట్ల గ్రామంలో శుక్రవారం పశువుల పండుగ ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచే కాక జల్లికట్టుకు కేంద్రమైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి 200కి పైగా కోడెగిత్తలను తీసుకొచ్చారు. తిలకించేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. పశువుల కొమ్ములకు కట్టిన పలకలను చేజిక్కించుకునేందుకు యువత పోటీ పడ్డారు. శిబిరాలకూ గురైన వారిని 108లో దయాలకు తరలించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడంతో కొందరిపై కేసు నమోదు చేశారు. - న్యూస్‌టుడే, చంద్రగిరి

దారిచూపు గోవిందా

శ్రీవారి వైకుంఠద్వార దర్శనానికి రద్దీ కొనసాగుతోంది. భక్తులను రింగ్ రోడ్డులోని బాటగంగమ్మ ఆలయం మీదుగా క్యూలైన్లలోకి వదులుతున్నారు. దాదాపు ఆరు కిలోమీటర్ల భక్తులు క్యూలైన్లో నడుచుకుంటూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. రద్దీ అధికంగా ఉన్న సమయంలో హోల్డింగ్ పాయింట్లలో కాసేపు ఉంచుతున్నారు. సాయంత్రం తరువాత యాత్రికుల వసతి సముదాయంలో విశ్రాంతి తీసుకోవాలని సూచిస్తున్నారు. - న్యూస్‌టుడే, తిరుమల

క్వాంటమ్.. ఆసక్తి

- శిక్షణకు జిల్లా నుంచి 1,614 మంది నమోదు
- నేడు ఆన్‌లైన్‌లో ఆచార్యులకు అవగాహన

రాజధాని అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోంది. సిలికాన్ వ్యాలీ తరహాలో అభివృద్ధి చేస్తామని, సాంకేతిక విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా రెండు ప్రఖ్యాత సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల నమోదుకు అవకాశం కల్పించింది. 4 వారాల ఆన్‌లైన్ శిక్షణకు కేవలం రూ. 500కే ఇచ్చేలా ఏర్పాట్లు చేసింది. దీంతో ఇంజినీరింగ్, ఐఐటీ విద్యార్థులు నమోదుకు ఆసక్తి చూపారు. ఇంజినీరింగ్ కళాశాలల ఆచార్యులకు శనివారం ప్రభుత్వం ఆన్‌లైన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించనుంది. - న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)

నిర్ణయమిలా..

క్వాంటమ్ వ్యాలీ అవసరాలు తీర్చేలా రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మందికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం అమెరికాకు చెందిన క్వైజర్, హైదరాబాద్‌లోని 'క్యూబిక్ స్కార్డ్ సొల్యూషన్స్' సంస్థలతో ఒప్పందం చేసుకుంది. దరఖాస్తులు ఆహ్వానించగా 54 వేల మందికి పైగా ఆసక్తి చూపారు. వీరికి నాలుగు వారాల పాటు మొదటి విడత శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకు గాను ఒకరికి రూ. 2 వేల ఫీజుగా నిర్ణయించగా అందులో ప్రభుత్వమే రూ. 1500 చెల్లిస్తుంది. మిగిలిన రూ.500 విద్యార్థి భరించాలి. ■ మొదటి విడతలో క్వాంటమ్ కంప్యూటింగ్, డీప్ టెక్, ఏఐ, అల్గారిథంలపై ప్రాథమిక అవగాహన కల్పిస్తారు. ■ తొలి విడతలో శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో 3 వేల మందిని ఎంపిక చేసి రెండో విడత 8 వారాల శిక్షణ అందిస్తారు. క్యూబిక్ సంస్థ ధ్రువపత్రాలు అందిస్తుంది. వాషింగ్టన్‌లోని గూగుల్ క్వాంటమ్ ఏఐ, అయాన్ క్యూ కేంద్రాలను వర్చువల్‌గా సందర్శించే అవకాశం కల్పిస్తారు. ■ ఆ తర్వాత వ్యక్తిగత శిక్షణ తప్పనిసరి. ఆన్‌లైన్ తరగతులయ్యాక రెండు గంటలపాటు ఈ శిక్షణ ఉంటుంది. విద్యార్థులు ల్యాప్‌టాప్, మొబైల్ నుంచే హాజరుకావచ్చు. ■ తిరుపతి జిల్లాలో రెండు ప్రభుత్వ, నాలుగు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు, ఓ ఐఐటీకి చెందిన 1614 మంది నమోదు చేసుకున్నారు. ఇందులో ఎస్వీయూకు చెందినవారే 473 మంది ఉన్నారు.

విద్యార్థులకు వరమే

క్వాంటమ్ శిక్షణ డిగ్రీతోపాటు ఎంటెక్ చేసిన వారికి, చదివేవారికి ఉపయోగం. ఎమ్మెస్సీ, ఎంసీఏ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. నూతన సాంకేతిక విధానాలు నేర్చుకుంటే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. - జి.శ్రీనివాసులు, ప్రిన్సిపల్, ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల

డీడీఈ పీజీ ఫలితాల విడుదల

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీ యూనివర్సిటీ దూరవిద్య విభాగం గతేడాది ఏప్రిల్‌లో నిర్వహించిన పీజీ పరీక్షా ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఎంఏ, తెలుగు (ప్రీవియస్, ఫైనల్), హిస్టరీ (ప్రీవియస్) ఫలితాలను ప్రకటించారు. విద్యార్థులు పూర్తి వివరాలను వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించి తెలుసుకోవచ్చని పరీక్షల విభాగం అధికారులు తెలిపారు.

అవే తప్పులు.. అదే గారడీ

- పాసుపుస్తకాలు చూసి అన్నదాతల అవాక్కు
- పొరపాట్లు సరిదిద్దకుండానే పంపిణీ

కిందనున్న చిత్రంలోని రైతు పేరు కొడవలూరు సీతారామిరెడ్డి. ఈయనకు వాకాడు మండలం ఇప్పనట్టు రెవెన్యూలో 6.91 ఎకరాల పొలం ఉంది. రీసర్వేలో అధికారులు తప్పిదంతో 8 సెంట్లుగా నమోదైంది. అప్పట్లోనే రైతు అర్జీలకు శ్రీనా పరిష్కరించలేదు. ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేసిన పట్టాదారు పుస్తకంలోనూ అదే తప్పిదం పునరావృతమైంది. తనకున్న మిగిలిన 6.83 ఎకరాల పొలం ఎక్కడికి పోయిందని సీతారామిరెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఈ గ్రామంలోనే మరో 70 మంది వరకు రైతులూ ఇదేవిధంగా ఇబ్బందులు పడుతున్నారు.

ఈనాడు- తిరుపతి, న్యూస్‌టుడే, వాకాడు: పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం ఆదేశించినా పలు చోట్ల పరిస్థితిలో మార్పు లేదు. తిరుపతి జిల్లాలో ఇది ఎక్కువగా కనిపించిన చిత్తూరు జిల్లాలో తప్పులు దొర్లిన వాటిని పక్కన పెట్టినట్లు తొలిరోజు శుక్రవారం జరిగిన పంపిణీని బట్టి తెలుస్తోంది. జగన్ పాలనలో రీసర్వే లోపభూయిష్టంగా మారింది. తప్పిదాలు సరిదిద్దడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించింది. ప్రతి అర్జీపై అధ్యయనం చేసి రైతుల ఇక్కట్లు తొలగించాలని కలెక్టర్లు, రెవెన్యూ, రీసర్వే యంత్రాంగానికి సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించకుండానే తూతూమంత్రంగా ముగించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 95 శాతం దరఖాస్తులు పరిష్కరించామని చేతులు దులుపుకొన్నారు. పేర్లు, ఆధార్ వంటి ప్రాథమిక వివరాలు మాత్రమే అప్పట్లో సరిచేశారు. కీలకమైన విస్తీర్ణం, సంయుక్త ఎల్‌పీఎంల గురించి పట్టించుకోలేదు. దాంతో 1బీలోనూ అవే వివరాలు ఉన్నాయి. దీని ఆధారంగానే పాసుపుస్తకాలు ముద్రించారు. తాజాగా పంపిణీ చేసినప్పుడు వాటిని చూసి అవాక్కవడం అన్నదాతల వంతయింది. సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాల్లో ప్రధానంగా ఇలాంటి ఉదంతాలు వెలుగు చూశాయి. దీంతో మళ్లీ కొత్త పుస్తకాలు ముద్రించాల్సి వస్తోంది.

తడ : ముద్రణలో తప్పిదాలు రావడంతో గొల్లలమలుపులో పాసు పుస్తకాలు తీసుకోని రైతులు

చిత్తూరు జిల్లాలో రీసర్వే జరిగిన గ్రామాలు **319**

వచ్చిన పాసుపుస్తకాలు **70,000**

పంపిణీకి సిద్ధం చేసినవి **59,701**

తిరుపతి జిల్లాలో పంపిణీ చేయనున్నవి **26,112**

చిత్తూరులో పక్కనపెట్టి

తిరుపతి జిల్లాకు మొదటి విడతలో వచ్చిన 26,112 పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. చిత్తూరు జిల్లాకు 70వేలు రాగా 59,701 మాత్రమే అన్నదాతలకు ఇస్తున్నారు. మిగిలిన వాటిలో తప్పులు ఉన్నాయని గుర్తించి పక్కన పెట్టారు. దాంతో తొలిరోజు పెద్దగా రైతుల నుంచి అభ్యంతరాలు రాలేదు. ఈనెల 9 వరకు కార్యక్రమం ఉన్నందున లోటుపాట్లు అప్పటిలోగా తెలిస్తే అవకాశం ఉంది. విస్తీర్ణం, ఎల్‌పీఎంల పరంగా తప్పిదాలు ఉంటే ఇప్పుడైనా అన్నదాతల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని సరిదిద్దాలి. లేదంటే పంట రుణాలకూ ఇబ్బందులు తప్పవు. రైతులు సైతం రెవెన్యూ సిబ్బంది అడగ్గానే ఓటీపీలు చెప్పకుండా తప్పొప్పులు సరిచూసుకున్నాక ధ్రువీకరించుకోవాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

శివయ్యా.. ఇవెక్కడి పనులు

- ప్రారంభానికి ముందే రూ.1.80 కోట్ల పనుల్లో మరమ్మతులు

క్యూలైన్ల ఎత్తును తగ్గిస్తున్న సాంకేతిక సిబ్బంది

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: బృహత్తర ప్రణాళిక అమలులో భాగంగా శివయ్య గోపురం సమీపంలో రూ. 1.80 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతికతతో ఆర్జిత సేవా కౌంటర్లను ఆలయ అధికారులు సిద్ధం చేయించారు. వీటిని ఇంకా ప్రారంభించనేలేదు. అప్పుడే మరమ్మతులు చేపట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అప్పుడు ఆమోదించిన వారే

సాధారణంగా క్యూలైన్లు ఐదు అడుగుల ఎత్తు ఉంటాయి. ఇక్కడ రద్దీ సమయాల్లో భక్తులు క్యూలైన్లు ఎక్కేందుకు వీల్లేకుండా ఆరు అడుగుల ఎత్తు పెట్టారు. ప్రణాళిక దశ నుంచే పలు దఫాలుగా దేవాదాయశాఖ కమిషనర్, సంబంధిత ఎస్‌ఈ ఆదేశాలతో పనులు పూర్తి చేశారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న తరుణంలో క్యూలైన్ల ఎత్తు తగ్గించాలని ఉన్నతాధికారి ఆదేశించారని ఆలయ అధికారులు ముందూవెనుక ఆలోచించకుండా వాటిని నాలుగు అడుగులకు తగ్గించే పనులు ప్రారంభించారు. క్యూలైన్లు అందుబాటులోకి వచ్చాక భక్తులు వాటిని దాటుకుంటూ వెళ్లే పరిస్థితి వస్తే మళ్లీ పెంచరన్న గ్యారంటీ లేదు. దీనివల్ల నిధులు పెద్ద ఎత్తున వృథా కాకుండా ఆలయ అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

మంగంపేట చెక్కిన ముగ్గు

ఓబులవారిపల్లె మండలం మంగంపేటలోని బెరైటీస్ నిక్షేపాలు ప్రపంచంలోనే అతి పెద్ద దట్టమైన సింగిల్ లేయర్ గనులుగా గుర్తింపు పొందాయి. అధిక గిరాకీ సరేసరి. పెట్రోలియం, సహజవాయు పరిశ్రమల్లో డ్రిల్లింగ్ మడ్ (ప్రధానంగా మట్టిని చిక్కబరిచేందుకు)గా ఉపయోగిస్తారు. రంగులు, ప్లాస్టిక్, వైద్య పరికరాల తయారీలో ఇది కీలకమైన ఖనిజం. మంగంపేట చుట్టుపక్కల 74 టన్నుల నిక్షేపాలు ఉన్నట్లు 1975 పరిశోధకులు తేల్చారు. పరోక్ష, ప్రత్యక్షంగా పది వేల మంది కార్మికులకు ఉపాధి, ప్రభుత్వానికి వందల కోట్ల ఆదాయం సమకూరుతోంది. ప్రస్తుతం తిరుపతి జిల్లా పరిధిలో చేరడంతో ఆసక్తి నెలకొంది. - **న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె**

గోవిందరాజస్వామి గోపురం పనుల్లో బంగారు దోపిడీ

- ఈఓకు మరో ఫిర్యాదు అందజేత

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: స్థానిక గోవిందరాజస్వామి ఆలయ విమాన గోపురం బంగారు తాపడం పనుల్లో 50 కిలోల బంగారం దోపిడీ చేశారని పనుల్లో పాల్గొన్న బి.యోగేశ్వర్ తితిదే ఈఓకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్ జ్యోతి, సబ్ కాంట్రాక్టర్లు రహమతుల్లా బాబు, సయ్యద్ కరీంలు కలిసి ఆగమశాస్త్ర విరుద్ధంగా విగ్రహాలు ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. రాగి రేకుల ఫిట్టింగ్ కోసం గోపురానికి 200 రంధ్రాలు చేశారని, ఖాళీలు పూడ్చడానికి 100 కిలోల ఎంసీల్ కెమికల్ వాడి దానిపై బంగారు రంగు వేశారని అందులో పేర్కొన్నారు. బంగారు బిస్కెట్లను రేకులుగా మార్చే క్రమంలోనూ, పాత రేకులపై ఉన్న బంగారాన్ని గీకి పొడి రూపంలోనూ దోచుకున్నారని వెల్లడించారు. గతంలో వారిని విజిలెన్స్‌కు పట్టించినా తితిదే అధికారుల ఒత్తిడితో విడిచిపెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలను ప్రశ్నించిన తనపై హత్యాయత్నం జరగడంతో ప్రాణభయంతో వారణాసికి వెళ్లిపోయానని, నిందితుల కాల్ డేటా ఇతర అంశాలపై విచారించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పక్షుల పండగకు విచ్చుకోని ఆతిథ్యం రెక్కలు

నేలపట్టు కేంద్రం వద్ద నిరుపయోగంగా కలప గృహాలు

తడ, దొరవారిసత్రం, న్యూస్‌టుడే: నేలపట్టులోని అతిథి గృహాలు ఈనెల 10, 11న జరగనున్న పక్షుల పండగకు అక్కరకు రాకుండా పోయాయి. ఇక్కడి విహంగ వీక్షణకు విచ్చేసే అతిథుల కోసం ప్రభుత్వం రూ. 4 కోట్లు వెచ్చించి నిర్మించిన కలప గృహాలు, అతిథి భవనాలు, పున్నమి హోటల్ నిర్వహణ లేమితో పాడుబడ్డాయి. పండగ నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధమవుతున్నా స్వదేశీ దర్శన్ నిధులతో చేపట్టిన నిర్మాణాలు వినియోగంలోకి తేవడంలో విఫలమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చినా పరిస్థితి మారలేదు. వాటన్నింటినీ ఓ సంస్థకు అద్దెకు ఇచ్చినట్లు రెండేళ్లుగా చెబుతున్నా అందుబాటులోకి రావడం లేదు. 2001లో పక్షుల పండగ ప్రారంభించగా అప్పట్లో సూళ్లూరుపేట, నేలపట్టుతోపాటు తడ మండలంలోని భీములవారిపాళెం, తడ రేవులను పర్యాటక ప్రాంతాలుగా గుర్తించారు. తడకు కి.మీ. దూరంలోని రేవు సందర్శనకు అనువైన ప్రాంతం. ఇక్కడి ప్రాధాన్యం గుర్తించిన వన్యప్రాణి సంరక్షణ విభాగం గతంలో వాచ్ టవర్ నిర్మించింది. సేద తీరేందుకు రెండు షెడ్లు నిర్మించగా ప్రస్తుతం ముళ్లపొదల మధ్యలో చిక్కుకున్నాయి.

పటియాలా.. తర్వాత మన తిరుపతే

- ఆధునిక క్రీడా అకాడమీకి భూమిపూజ

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: తిరుపతి కేంద్రంగా జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆధునిక క్రీడా అకాడమీ అందుబాటులోకి రానున్నట్లు శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీశ్రీనివాస క్రీడా సముదాయంలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అకాడమీ భవన నిర్మాణానికి శుక్రవారం ఛైర్మన్ రవినాయుడు భూమిపూజ చేశారు. రవినాయుడు మాట్లాడుతూ దేశంలో పటియాలా తర్వాత తిరుపతిలో నిర్మించే క్రీడా అకాడమీ క్రీడాకారులకు సమగ్ర శిక్షణ అందించే కేంద్రంగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. అకాడమీలో సుమారు 200 మంది క్రీడాకారులకు సౌకర్యవంతమైన వసతి కల్పించే రెసిడెన్షియల్ వసతిగృహం, క్రీడాకారులకు అనుకూలంగా జాతీయ స్థాయి ప్రమాణాలతో వెయిట్ లిఫ్టింగ్ హాల్, సమావేశాలు, శిక్షణ శిబిరాలకు అనువుగా సమావేశ మందిరం, జూడో, లాన్ టెన్నిస్, బ్యాడ్మింటన్, చదరంగం వంటి ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు వివరించారు. ఈ ఏడాది జూన్‌కు అకాడమీని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్, వెయిట్ లిఫ్టింగ్ సంఘం సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఛైర్మన్ రవినాయుడు

ఖరీఫ్ సీజన్‌కు ధాన్యం సేకరణ

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ద్వారా జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణకు చర్యలు ప్రారంభించామని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కొనుగోలుపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 1,30,350 ఎకరాల్లో సుమారు 5.50 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. గ్రేడ్ ఏ క్వింటాలు రూ. 2389, సాధారణ రకం రూ. 2369గా నిర్ణయించినట్లు తెలిపారు. మూడోవారం లోపు ఈ-క్రాప్ బుకింగ్ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

విమాన రాకపోకలకు అంతరాయం

రేణిగుంట, న్యూస్‌టుడే : దట్టమైన పొగమంచు కారణంగా శుక్రవారం ఇండిగో విమానం ఆలస్యంగా వెళ్లింది. ఉదయం 8.20 గంటలకు హైదరాబాద్‌కు వెళ్లడానికి టేకాఫ్ కాగా అక్కడ పొగమంచు అధికంగా ఉందని, అనుమతులు ఇవ్వలేమని సమాచారం వచ్చింది. దీంతో పైలెట్లు విమానాన్ని వెనక్కి తీసుకువచ్చి ఆప్రాన్‌లో ఉంచారు. సుమారు 1.45 గంటల తరువాత అనుమతి రావడంతో తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లింది.

ఇక్కడా.. మట్టికొట్టారు

- జగనన్న లేఅవుట్ల అక్రమార్కుల్లో వణుకు

ప్రాంతాల వారీగా భూసేకరణ

చిందేపల్లి : ఎకరాలు: **407**

మంజూరైన ఇళ్లు: **10,500**

ఊరందూరు : ఎకరాలు: **175**

మంజూరైన ఇళ్లు: **4,650**

శ్రీకాళహస్తి : వైకాపా హయాంలో అవినీతి జలగలు మట్టినీ వదలిపెట్టలేదు. ఏర్పేడు మండలంలో చిందేపల్లి, శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని ఊరందూరులో జగనన్న కాలనీలను ఏర్పాటు చేశారు. ఊరందూరు కాలనీని ముఖ్యమంత్రి హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఇక్కడి కాలనీ అభివృద్ధికి వందలాది టిప్పర్లతో మట్టిని నింపడంలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు గతంలోనే అధికారులు గుర్తించడం విశేషం.

ఊరందూరు లేఅవుట్ కోసం ప్రారంభంలో వేసిన గ్రావెల్

బిల్లుల చెల్లింపుల్లో..

జగనన్న కాలనీల్లో భూసేకరణ, కాలనీల అభివృద్ధిలో జరిగిన అవినీతి, అక్రమాలను గుర్తించిన విషయం తెలిసిందే. అప్పట్లో క్యూబిక్ మీటరు మట్టి తవ్వకాలకు రూ. 75 నుంచి రూ. 86 వరకు చెల్లించారు. తరలింపునకు రూ. 23.30 నుంచి రూ. 75.30 వరకు నిర్ణయించారు. చుట్టుపక్కలే మట్టిని యథేచ్ఛగా తోడేసి ఇష్టానుసారం బిల్లులు పెట్టి రూ. కోట్లు దండుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల రికవరీలు జరుగుతున్న నేపథ్యంలో అక్రమార్కుల్లో వణుకు మొదలైంది.

46 మందికి ఉద్యోగోన్నతి

తిరుపతి (నగరం), చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: ఏపీఎస్పీడీఎల్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు 46 మందికి ఉద్యోగోన్నతలు కల్పిస్తూ ఆ సంస్థ సీఎండీ శివశంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఎస్‌ఈగా విధులు నిర్వహిస్తున్న ఎం.కృష్ణారెడ్డికి చీఫ్ ఇంజినీర్(ఆపరేషన్స్)గాను, శ్రీసత్యసాయి సర్కిల్ ఎస్‌గా విధులు నిర్వహిస్తున్న సంపత్‌కుమార్‌కి చీఫ్ ఇంజినీర్(క్వాలిటీ కంట్రోల్-ప్లానింగ్)గా ఉద్యోగోన్నతి కల్పించారు. తిరుపతి సర్కిల్‌లో ఎంఆర్‌టీ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్‌కు ఎస్‌ఈ(ఎంక్వైరీ, అసెస్మెంట్)గా ఉద్యోగోన్నతి కల్పించారు. నెల్లూరు సర్కిల్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా విధులు నిర్వహిస్తున్న వెంకటపవన్‌కుమార్‌కు తిరుపతి ఎంఆర్‌టీ విభాగం ఈఈగా ఉద్యోగోన్నతి ఇచ్చారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లుగా విధులు నిర్వహిస్తున్న హరిప్రసాద్, విజయ వెంకటేష్‌లను డీఈఈగా.. జూనియర్ స్థాయి నుంచి అసిస్టెంట్ ఇంజినీర్లుగా 28 మందికి, గ్రాడ్యుయేట్ జూనియర్ ఇంజినీరు నుంచి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లుగా ఆరుగురిని, జూనియర్ పర్సనల్ ఆఫీసర్ నుంచి పర్సనల్ ఆఫీసర్లుగా నలుగురికి, జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్లుగా ఇద్దరికి ఉద్యోగోన్నతి కల్పించారు.

కృష్ణారెడ్డి

తిరుచ్చిపై శ్రీపద్మావతీదేవి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారు శుక్రవారం రాత్రి తిరుచ్చిపై మాడ వీధుల్లో విహరించారు.

104 FM Tirupati ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

స్విమ్స్‌కు రూ.8.55 కోట్ల మంజూరు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్‌కు కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు సంచాలకుడు డాక్టర్ ఆర్‌వీ కుమార్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం (పీఎం-ఏబీహెచ్ఐఎం) కింద మైక్రోబయాలజీ విభాగంలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐఆర్‌డీఎల్) ల్యాబ్ నిమిత్తం రూ. 8.55 కోట్లు నిధులు మంజూరు చేశారు. మైక్రో బయాలజీ విభాగం పరిశోధన పథకానికి ప్రథమ సంవత్సర కాలపు గ్రాంట్‌ను విడుదల చేసినట్లు చెప్పారు. అంటువ్యాధుల నిర్ధారణ, పరిశోధనలు, ల్యాబ్ బలోపేతం నిమిత్తం వెచ్చించనున్నట్లు తెలిపారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి వెంకటరమణ, ప్రొఫెసర్ జయప్రద, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ సంచాలకుడి నుంచి పత్రం అందుకుంటున్న వైద్యులు

మ్యాప్స్ తొలగింపు.. దాతలే దిక్కు

తిరుమల, న్యూస్‌టుడే: ఎస్వీ మ్యూజియం ఆధునీకరణ పనుల నుంచి బెంగళూరుకు చెందిన మ్యాప్స్ సిస్టమ్స్ (సాఫ్ట్‌వేర్) సంస్థను తితిదే తొలగించింది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మ్యూజియాన్ని అందుబాటులోకి తీసుకురావాలని 2020లో నిర్ణయించి దాతల సహకారంతో పనులు ప్రారంభించారు. 3డీ, 7డీ టెక్నాలజీ కోసం టీసీఎస్ సంస్థ రూ. 125 కోట్లు, బెంగళూరుకు చెందిన మ్యాప్ సంస్థ రూ. 20 కోట్లు వెచ్చించడానికి ముందుకు వచ్చాయి. టీసీఎస్ సంస్థ అంతర్గత ఆధునికీరణ పనులు పూర్తిచేయడంతో పలు గ్యాలరీలు అందుబాటులోకి వచ్చాయి. మ్యాప్స్ సంస్థ సివిల్, ఎలక్ట్రికల్, ఏసీ డక్టింగ్ వర్క్స్‌ను కొంతవరకు చేసి నిలిపివేసింది. ఐదు గ్యాలరీల పనులు చేయాల్సిఉన్నా ఒక్క దానిలో మాత్రమే 80 శాతం పూర్తిచేసింది. ఈ నేపథ్యంలో తితిదే అధికారులు పలుమార్లు లేఖలు రాసినా పట్టించుకోలేదు. చివరకు గత సంవత్సరం జులైలోగా పూర్తిచేస్తామని చెప్పినా పట్టించుకోలేదు. దీంతో డిసెంబర్ 16న జరిగిన తితిదే ధర్మకర్తల మండలి తీర్మానం మేరకు సదరు సంస్థను అభివృద్ధి పనుల నుంచి తొలగించారు.

- నత్తనడకన ఎస్వీ మ్యూజియం నిర్మాణం

రూ.20 కోట్ల పనులు..

ప్రస్తుతం మ్యాప్స్ సంస్థ చేపట్టాల్సిన మిగిలిన పనులు పూర్తిచేసేందుకు ఆసక్తి కలిగిన దాతలను సంప్రదించి వారిచ్చే విరాళాలతో ఉచితంగా పూర్తిచేయాలని తితిదే బోర్డులో నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రూ. 20 కోట్ల కోసం ఏళ్ల తరబడి పనులు సాగదీయడంపైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధర్మకర్తల మండలి, అధికారులు చొరవతీసుకుని నూతన సంవత్సరంలోనైనా అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

(c) eenadu

పరుగుల వేట.. విజయాల బాట

EENADU SPORTS LEAGUE 2025

రసవత్తరంగా 'ఈనాడు' క్రికెట్ మ్యాచ్‌లు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రజెంట్స్) 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్' (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ మ్యాచ్‌లు జోరుగుసాగుతున్నాయి. తిరుపతిలోని ఎస్వీ హైస్కూల్ క్రికెట్ మైదానం, ఎస్వీయూ స్టేడియం వేదికగా సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో జరుగుతున్న మ్యాచ్‌లు రసవత్తరంగా సాగుతున్నాయి. నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న మ్యాచ్‌లో క్రీడాకారులు ప్రతిభ చాటుతున్నారు. శుక్రవారం జరిగిన 'ఈనాడు' క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్ | FM Partner: ETV BHARAT, ఈ FM Mee FM | TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by: ఈనాడు

గ్రౌండ్-1: ఎస్వీ హై స్కూల్ మైదానం

సిద్ధార్థ ప్రభంజనం..

విజయం సాధించిన సిద్ధార్థ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా వంశీ

తొలి మ్యాచ్‌లో సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ (ఎస్‌ఐఈటీ) పుత్తూరు, పీవీకేఎన్ డిగ్రీ కళాశాల చిత్తూరు జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన పీవీకేఎన్ ఫీల్డింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్ చేసిన సిద్ధార్థ నిర్ణీత 10 ఓవర్లలో 2 వికెట్లు నష్టపోయి 146 పరుగులు చేసింది. విజయం కోసం బరిలోకి దిగిన పీవీకేఎన్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 55 పరుగులే చేయగా సిద్ధార్థ 92 పరుగులతో విజయం సాధించింది. జట్టులో వంశీ (18 బంతుల్లో 5×4, 1×6) 35 పరుగులు, బౌలింగ్‌లో 2 ఓవర్లలో వికెట్ తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

లక్ష్యాన్ని ఛేదించిన.. సీకాం

గెలుపొందిన సీకాం జూనియర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా జయంత్

రెండో మ్యాచ్‌లో శ్రీవివేకానంద జూనియర్ కళాశాల పలమనేరు, సీకాం జూనియర్ కళాశాల తిరుపతి జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన శ్రీ వివేకానంద 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేసింది. స్వల్ప లక్ష్యాన్ని సీకాం 6.5 ఓవర్లలోనే ఛేదించి 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. జయంత్ (23 బంతుల్లో 8×4, 1×6) 48 పరుగులు, బౌలింగ్‌లో 2 ఓవర్లలో 2 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

హోరాహోరీ పోరులో.. శ్రీరామ గెలుపు

శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా దివాకర్

మూడో మ్యాచ్ శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల తిరుపతి, ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల తిరుపతి జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. టాస్ గెలిచిన ఎస్‌డీహెచ్‌ఆర్ బ్యాటింగ్‌తో 8 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన శ్రీరామ 5 బంతులు మిగిలి ఉండగానే గెలిచింది. జట్టులో దివాకర్ 2 ఓవర్లలో 5 వికెట్లు తీసి, 9 పరుగులిచ్చి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం

ఆరు వికెట్ల తేడాతో.. ఎస్వీయూ విజయం

విజయం సాధించిన ఎస్వీయూ కళాశాలల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎస్కే హుస్సేన్

తొలి మ్యాచ్‌లో ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యానగర్, ఎస్వీయూ కళాశాలల తిరుపతి జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన ఎస్వీయూ బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన ఎన్‌బీకేఆర్ 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన ఎస్వీయూ 9 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి విజయం సాధించింది. జట్టులో ఎస్కే హుస్సేన్ (13 బంతుల్లో 5×4) 27 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ఎమరాల్డ్స్.. విజయకేతనం

సత్తాచాటిన ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ప్రణయ్

రెండో మ్యాచ్‌లో గీతం జూనియర్ కళాశాల రామాపురం, ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల తిరుపతి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన గీతం బౌలింగ్ ఎంచుకోగా, ఎమరాల్డ్స్ 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 183 పరుగులతో అత్యధిక స్కోర్ చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన గీతం నిర్ణీత ఓవర్లలో 62 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఎమరాల్డ్స్ 121 పరుగుల భారీ తేడాతో జయకేతనం ఎగురవేసింది. జట్టులో ప్రణయ్ (31 బంతుల్లో 11×4, 2×6) 74 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ఆర్కే విద్యాలయ ప్రతిభ

గెలుపొందిన ఆర్కే విద్యాలయ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా సాయి లోహిత్ రెడ్డి

మూడో మ్యాచ్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల వరదయ్యపాళెం, ఆర్కే విద్యాలయ జూనియర్ కళాశాల చిత్తూరు జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన వరదయ్యపాళెం జట్టు బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్ చేసిన ఆర్కే 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన వరదయ్యపాళెం జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 59 పరుగులే చేయగా 22 పరుగుల తేడాతో ఆర్కే విద్యాలయ జట్టు గెలిచింది. జట్టులో సాయి లోహిత్ రెడ్డి (21 బంతుల్లో 4×4) 26 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

నేడు 03.01.2026

గ్రౌండ్-1: ఎస్వీ హై స్కూల్ మైదానం (జూనియర్స్, సీనియర్స్)

- **ఉదయం 8:00:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తిరుపతి × ఎస్వీ జూనియర్ కళాశాల, తిరుపతి (జూనియర్స్)
- ఉదయం 10:30: అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, తిరుపతి × బీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల, తిరుపతి (సీనియర్స్)
- మధ్యాహ్నం 2:00: శ్రీవిద్యాకేతన్ ఇంజినీరింగ్ కాలేజ్, రంగంపేట × సీకాం డిగ్రీ కళాశాల, తిరుపతి (సీనియర్స్)

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (జూనియర్స్, సీనియర్స్)

- **ఉదయం 8:00:** ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల, తిరుపతి × సీకాం జూనియర్ కళాశాల, తిరుపతి (జూనియర్స్)
- ఉదయం 10:30: సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, సి.గొల్లపల్లి × ఎస్వీయూ కళాశాలలు, తిరుపతి (సీనియర్స్)
- మధ్యాహ్నం 2:00: ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి × చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతి (సీనియర్స్)

రేపు 04.01.2026

గ్రౌండ్-1: ఎస్వీ హై స్కూల్ మైదానం (సీనియర్స్)

- **ఉదయం 8:00:** శ్రీరామ ఇంజినీరింగ్ కాలేజీ, తిరుపతి × సిద్ధార్థ ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, పుత్తూరు
- **ఉదయం 10:30:** గ్రౌండ్-1లో నేటి మ్యాచ్-2 విజేత × గ్రౌండ్-1లో నేటి మ్యాచ్ -3 విజేత
- **మధ్యాహ్నం 2:00:** కృష్ణతేజ కాలేజీ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి × గ్రౌండ్-2లో నేటి మ్యాచ్-3 విజేత

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గాండ్ల/తేలికుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గాండ్ల/తేలికుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', గాండ్ల/తేలికుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం) రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006, 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

శ్రీవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ఆలయం ఎదుట జస్టిస్ ఏఎస్ చందూర్కర్ కుటుంబం తదితరులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏఎస్ చందూర్కర్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ● శ్రీవారిని నాలుగో రోజు వైకుంఠ ద్వారంలో పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున శ్రీవారి అభిషేక సేవలో ఏపీ సీఎం కార్యదర్శి కార్తికేయ మిశ్ర, ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో సినీ హీరో సుమన్, గాయని మన్య చంద్రన్ దర్శించుకున్నారు. అనంతరం వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.

10న రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు

తిరుపతి (బైరాగిపట్టెడ): ఈనెల 10వ తేదీన తిరుపతి నగరంలో రాష్ట్ర స్థాయి అంధుల చెస్ పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన గోడప్రతులను తుడా ఛైర్మన్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ వైస్ ఛైర్మన్ దివాకర్ రెడ్డి శుక్రవారం నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. పోటీలను శ్రీ దివ్యాంగ కళాక్షేత్రం, వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో, తిరుపతి చెస్ అసోసియేషన్ నిర్వహించనుంది. దివ్యాంగ సేవా కేంద్రం ప్రెసిడెంట్ నెల్లూరు మునిలక్ష్మి, శ్రీనివాస సూరి, బాలాజీ చౌదరి పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, (పంచాయతీ వారి విభాగము), తిరుపతి జిల్లా, తేది: 02:01:2026.

రె.క.నెం.01/ DPRC/2026

టెండర్ ప్రకటన

తిరుపతి జిల్లాలో 1.చంద్రగిరి 2.శ్రీకాళహస్తి 3.సత్యవేడు మండలాలలో మండలం ఒక యూనిట్ గా "స్వచ్ఛ రథం" నిర్వహణ కోసం దరఖాస్తులు అర్హులైన వ్యక్తులు/ సంస్థలు/ స్క్రాప్ డీలర్లు/ ఆపరేటర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. ప్రతి మండలము ఒక యూనిట్ కనుక విడివిడిగా దరఖాస్తులు చేసుకోవాలి.

వర్తించే గరిష్ఠ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్:
- మోడల్-1 కి రూ: 25,000/ నెలకు ● మోడల్-11 కి రూ: 21,000/నెల,

దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ (టెండర్ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 7 రోజుల్లోపు).
- స్క్రాప్ డీలింగ్, ఘన వ్యర్థాల సేకరణ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల నిర్వహణలో కనీసం మూడు (3) సంవత్సరాల ధృవీకరించదగిన అనుభవం కలిగి ఉండాలి.
- స్క్రాప్ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల డీలింగ్ కోసం చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్/రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి.

దరఖాస్తుదారుడు దరఖాస్తును ఈ క్రింది పేర్కొనిన వాటిని జతపరచాలి.
- ఆధార్ /పాన్ కాపీ.
- నివాసం లేదా సంస్థ రిజిస్ట్రేషన్ రుజువు.
- అనుభవ ధృవీకరణ పత్రం మరియు సహాయక పత్రాలు.
- స్క్రాప్ డీలింగ్ /MRF ఆపరేషన్ కోసం ట్రేడ్ లైసెన్స్.
- GST రిజిస్ట్రేషన్ (వర్తిస్తే).
- గత మూడు సంవత్సరాల టర్నోవర్ స్టేట్మెంట్ మరియు IT రిటర్న్‌లు.
- స్వచ్ఛ రథం కోసం ప్రతిపాదించబడిన వాహనం వివరాలు (RC కాపీ, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య ధృవీకరణ పత్రం, బీమా ధృవీకరణ పత్రం, ఫిట్ నెస్ సర్టిఫికేట్.)
- బ్యాంక్ పాస్ బుక్,
- ఉమ్మడి ఆపరేషన్ వివరాలు, వర్తిస్తే (స్క్రాప్ డీలర్ అమరిక + వాహన యజమాని + ఆపరేటర్).
- అధికారుల నుండి నెలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పొందడానికి బిడ్డర్ కోట్ చేసిన మొత్తం సీలింగ్) పరిమితి మోడల్-1కి రూ:25,000/-, మోడల్-11 కి రూ:21,000/-, మించకూడదు.

పాస్పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ మరియు సంప్రదింపు వివరాలు
- అభ్యర్థులు తమ దరఖాస్తులు అవసరమైన పత్రాల తో కలిసి సంబంధిత పరిషత్ అభివృద్ధి అధికారులకు (MPDO) 03.01.2026 నుండి 08.01.2026 వరకు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల లోపు నేరుగా అందజేయాలని సూచించారు. ఆయా MPDOలు అందుకున్న దరఖాస్తులును జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయానికి అందిస్తారని వివరించారు.
- దరఖాస్తు దారుడు రూ. 10,000/- డిమాండ్ డ్రాఫ్ట్ ను MPDO చిరునామాతో దరఖాస్తు తో పాటు సమర్పించాలి. **ఇది తిరిగి చెల్లించబడదు.**
- టెండర్ ఆమోదించుటకు గాని రద్దుపరచుటకు గాని మరియు వాయిదా వేయుటకు గాని జిల్లా పంచాయతీ అధికారి మరియు కన్వీనర్, తిరుపతి వారికి పూర్తి అధికారము కలదు.

ఇతర వివరములకు -జిల్లా రిసోర్స్ పర్సన్ 9440709425, 9133828009. వారిని సంప్రదించవలెను.

జిల్లా పంచాయతీ అధికారి మరియు కన్వీనర్, తిరుపతి జిల్లా.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి - తిరుపతి (86730) 1వ అంతస్తు, ఎస్.వి. క్యాంపస్ బ్రాంచి, ఎస్.వి. యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగ్ వెనుక, ఎస్.వి. యూనివర్సిటీ, తిరుపతి జిల్లా, ఏపి - 517501.

E-mail- arb.tirupathi@unionbankofindia.bank.in; Ph : 9704207797

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, తిరుపతి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8 & 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలు, కో-ఆబ్లిగెంట్స్, తనఖాదారులు మరియు హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, తిరుపతి వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 28-01-2026న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఇ-వేలం తేది & సమయం : 28-01-2026, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : ఋణగ్రహీత : 1) మెస్సర్స్ బద్రి ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : మిస్. టీ. రెడ్డమ్మ, సర్వే నెం. 558/3, ప్లాట్ నెం. 295, వైకుంఠపురి లేఅవుట్, యర్రమరెడ్డిపాలెం గ్రామం, తుకివాకం గ్రామ పంచాయితీ, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా - 517506. 2) శ్రీమతి టి. రెడ్డమ్మ, భర్త : టి. సూరిబాబు, సర్వే నెం. 558/3, ప్లాట్ నెం. 295, వైకుంఠపురి లేఅవుట్, యర్రమరెడ్డిపాలెం గ్రామం, తుకివాకం గ్రామ పంచాయితీ, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా - 517506. హామీదారులు : 1) శ్రీ టి. సూరిబాబు, తండ్రి : టి. కాలప్ప, డి.నెం. 17-6-400, పూలతోట వీధి, తిరుపతి, తిరుపతి జిల్లా-517501. 2) శ్రీమతి ఈ. కాలమ్మ, భర్త : ఈ. సుబ్బయ్య, డి.నెం. 17-6-400, పూలతోట వీధి, తిరుపతి, తిరుపతి జిల్లా-517501.

బకాయి మొత్తం : ది. 30-09-2025 నాటికి రూ. 1,75,75,879/- (అక్షరాలా ఒక కోటి డెబ్బై ఐదు లక్షల డెబ్బై ఐదు వేల ఎనిమిది వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్, తిరుచానూర్ గ్రామ పంచాయితీ, వార్త నుండి మోపెడ్స్ రోడ్డు రెసిడెన్షియల్ ఏరియా, వార్డు నెం. 9, సర్వే నెం. 77/35 వద్ద ప్లాట్‌నెం. 26కి చెందిన 1650 చ॥అ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము టి. సూరిబాబు గారి పేరిట ఉన్నది. హద్దులు : తూర్పు : 3వ రోడ్డు (30 అ॥ల వెడల్పు రోడ్డు), పడమర : ప్లాట్ నెం. 32, ఉత్తరం : ప్లాట్ నెం. 25, దక్షిణం : ప్లాట్ నెం. 27.

రిజర్వు ధర : రూ. 61,88,000/- ధరావత్తు : రూ. 6,18,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 65,000/-

ఆస్తి నెం. 2 : ఈ. కాలమ్మ గారి పేరిట తిరుపతి జిల్లా, రేణిగుంట సబ్ డిస్ట్రిక్ట్, రేణిగుంట మండలం, యర్రమరెడ్డిపాలెం గ్రామ అకౌంట్స్, తిరుచానూర్ గ్రూప్ నెం. 21, నెం. 11 సర్వే నెం. 558/3, ప్లాట్ నెం. 295కి చెందిన 2457.75 చ॥అ॥లు లేదా 273.08 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (ఆర్.ఓ.సి. 1252/జి1/2007 ఇన్ ఎల్.పి.నెం. 41/జి1/2007, తేది : 03-01-2008) హద్దులు : తూర్పు : వాగు, పడమర : ప్లాట్ నెం. 294కి చెందిన ఖాళీ స్థలము, ఉత్తరం : 40 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 298కి చెందిన ఖాళీ స్థలము.

రిజర్వు ధర : రూ. 35,51,000/- ధరావత్తు : రూ. 3,55,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 40,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID: arb.tirupathi@unionbankofindia.bank.in లలో సంప్రదించవచ్చు.

తేది : 26-12-2025
ప్రదేశం : తిరుపతి

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, తిరుపతి

EENADU e Classifieds

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

గూడూరుకు 5 కి.మీ. పరిధిలో 1 3/4 ఎకరము పొలము అమ్మబడును. వివరములకు సెల్: ✆ 96522 14810.

THE EENADU CLASSIFIEDS WAY: B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు. వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B/W: రూ. 600 Colour: రూ. 800. ప్రకటనలపై 5% GST వర్తించును

JOBS

Tele Callers Female Qua: Any Degree & Basic system knowledge. N Sreenatha Reddy Recovery Agency, Bairagapattida, TPT ✆ 9032801545

Wanted Sales Executives For Leading Automobiles Hoshi Kia Tirupati. Qual: Any Degree. Con: 91007 73493. Email: hr@hoshikia.com

Wanted B.Com/M.Com/MBA Finance/ CA IPCC Dropouts To Be Work as Field Executive in Chittoor/ Tirupati in a Reputed Audit Firm. Interested Persons (Male Only) Contact: 70135 11502 or mail to kowthahr@gmail.com

తిరుపతిలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. Q: DMLT, B.Sc., MLT+పారా మెడికల్ బోర్డ్ రిజిస్ట్రేషన్ ✆ 90309 67624, 94926 93382.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

ఆలయం ఎదుట కుటుంబసభ్యులతో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.ప్రవీణ్‌కుమార్ తదితరులు

శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని నాలుగో రోజు వైకుంఠ ద్వార దర్శనంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.ప్రవీణ్ కుమార్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికారు. ముందుగా శ్రీవారిని దర్శించుకున్న న్యాయమూర్తి అనంతరం వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

న్యాయస్థానంలో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

పాల్గొన్న న్యాయమూర్తి పి.పూర్ణిమాదేవి, న్యాయవాదులు

పాకాల, న్యూస్‌టుడే: స్థానిక న్యాయస్థానం వద్ద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంగ్ల సంవత్సరాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాకాల జూనియర్ సివిల్ జడ్జి పి.పూర్ణిమాదేవి ముఖ్య అతిథిగా హాజరై కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను న్యాయవాదులు సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుస్వామినాయుడు, ఉపాధ్యక్షుడు బీసీ రెడ్డెప్పనాయుడు, కార్యదర్శి చంద్రమోహన్, ఏజీపీ కోరా మురళి, న్యాయవాదులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: జిల్లాలో స్వచ్ఛరథం ఆపరేటర్ల ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలదేవి తెలిపారు.

నగరంలో వరాహాలు నలభై తొమ్మిదేనంట!

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరపాలక సంస్థ అధికారిక లెక్కల ప్రకారం నగరంలోని వరాహాల సంఖ్య 49 అంట. పది సంవత్సరాలుగా దాదాపుగా ఇదే సంఖ్య కొనసాగుతోంది. అయితే నగరవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గుంపులుగా కనిపించే పందుల సంఖ్యతో పోల్చితే అధికారిక పందుల సంఖ్యలో చాలా వ్యత్యాసం ఉంటుంది. బురదలో సంచరించి తిరిగి రోడ్ల మీద పందులు కనిపించడం నగరవాసులకు చాలా ఇబ్బందికరంగా మారింది.

మహిళా కళాశాల వద్ద పెంపకం

శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల సమీపంలో ఓ పందుల పెంపక కేంద్రాన్ని అనధికారికంగా నిర్వహిస్తున్నారు. పద్మావతి డిగ్రీ కళాశాల నుంచి పద్మావతి జూనియర్ కళాశాల, పద్మావతి పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లే మార్గంలో ప్రజల రాకపోకలు చాలా తక్కువగా ఉంటాయి. ఈ ప్రాంతాన్ని కొందరు పందుల పెంపకానికి అడ్డాగా మార్చుకున్నారు. నిత్యం టన్నుల కొద్దీ ఆహార వ్యర్థాలను ఆటోల్లో తరలించి రైల్వే ట్రాక్ పరిసరాల్లో అక్కడక్కడ పందులకు అందిస్తుంటారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో ఉన్న పందులు రాత్రీపగలు జన సంచారం ఉన్న ప్రాంతాల్లోకి పరిగెత్తుకొస్తుంటాయి. ఈ పెంపక ప్రాంతానికి ఆనుకొని ఎస్వీయూ ఉద్యోగుల నివాస గృహాలు, తితిదే ఈవో, జేఈవోల నివాస గృహాలు, వేలాదిమంది విద్యాభ్యాసం చేసే విద్యాసంస్థలు, ఎస్వీయూ పోలీస్ స్టేషన్, పోలీస్ అతిథిగృహం లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలున్నాయి.

ఇదిగో ఇక్కడే ఎక్కువగా సంచారం

నగరంతో పాటు నగరానికి ఆనుకొని ఉన్న పలు ప్రాంతాల్లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ముఖ్యంగా రేణిగుంట రోడ్డు, తుమ్మలగుంట రోడ్డు, తిరుచానూరు రోడ్డులో పందులు ఎక్కువగా కనిపిస్తుంటాయి. పందుల పోషణ జరిగే ప్రాంతాలు కొన్ని నగరపాలిక పరిధిలో ఉండగా.. మరికొన్ని గ్రామీణ మండల ప్రాంతంలో ఉన్నాయి. తిరుపతిలో 2024 నవంబర్‌లో పందులను బంధించి వాటిని ఇతర ప్రాంతాలకు తరలించారు. ఇవన్నీ తిరుపతిని ఆనుకొని ఉన్న గ్రామీణ ప్రాంతాలకు చేరి.. అక్కడి నుంచి క్షేమంగా నగరపాలక పరిధిలో విహరిస్తున్నాయి. మురుగునీరు ఆవాసాలుగా చేసుకుని పలువురు పందులను పోషించి విక్రయిస్తున్నారు. కొందరు ఖాళీ జాగాల్లోకి, సిమెంటు కాలువల్లో కాకుండా బురదలో పారే నీరు ఉన్న ప్రాంతాల్లో వీటిని పోషిస్తున్నారు.

తిరుపతిలోని పద్మావతి అతిథి గృహం ఎదురుగా సంచరిస్తున్న పందులు

నియామకం

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూలో కంప్యూటర్ సెంటర్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా ఆర్.శ్రీనివాసులును నియమిస్తూ రిజిస్ట్రార్ భూపతినాయుడు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈడీపీ సెల్ విభాగంలో కూడా ఆయన బాధ్యతలు నిర్వహించాలని పేర్కొన్నారు.

క్రికెట్ విజేత మోహన్‌బాబు వర్సిటీ

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామంలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో జరుగుతున్న విజ్ఞాన్స్ మహోత్సవ్- 2కె26 జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో తిరుపతికి చెందిన మోహన్ బాబు విశ్వవిద్యాలయం జట్టు విజయం సాధించినట్లు ఉప కులపతి పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఫైనల్స్‌లో మోహన్ బాబు యూనివర్సిటీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 96 పరుగులు చేసింది. విజయవాడ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 90 పరుగులకే పరిమితమైందని చెప్పారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

నేడు కోదండరామాలయంలో శత కలశాభిషేకం

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీకోదండరామస్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా అష్టోత్తర శత కలశాభిషేకం జరగనుంది. ఉదయం 9 గంటలకు ఈ సేవ నిర్వహిస్తారు. భక్తులు రూ.50 చెల్లించి ఈ సేవలో పాల్గొనవచ్చు. ఆలయంలో 4వ తేదీన స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం జరగనుంది. గృహస్థులు(ఇద్దరు) రూ.500 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు.

భక్తిశ్రద్ధలతో ఓంశక్తి మాలధారణ

అలంకరణలో గంగమ్మ

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: రాయలచెరువులోని శ్రీఓంశక్తి భక్తులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో సుమారు వందమందికిపైగా శ్రీఓంశక్తి మాలధారణ చేశారు. అమ్మవారి ప్రతిమను శ్రీగంగమ్మ ఆలయంలో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఇరుముడులు కట్టి ఆలయంలో భద్రపరిచారు. **యర్రావారిపాలెం:** స్థానిక రాములవారి ఆలయ ప్రాంగణంలో ఓం శక్తి అమ్మవారికి గరిగె పూజ నిర్వహించారు. ఓం శక్తి మాల ధరించిన భక్తులు అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు.

పిల్లలకు పోషకాహారం అందించాలి

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: పిల్లలకు ప్రత్యేక పోషకాహారం అందించాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిణి వసంత బాయి, సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో కలిసి అంగన్‌వాడీ సేవలపై సమీక్షించారు.

రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆర్టీవో కె.అతిక నాజ్ స్థానిక తితిదే ఎస్‌జీఎస్, ఎస్వీ ఓరియంటల్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం అవగాహన కల్పించారు. రహదారి భద్రత, ట్రాఫిక్ సిగ్నల్స్ సమాచార, తప్పనిసరి హెచ్చరిక సంకేతాల గురించి తెలియజేశారు. డాక్టర్ పూజవాణి, హెచ్‌ఎం చంద్రయ్య, వే ఫౌండేషన్ ఛైర్మన్ పైడి అంకయ్య పాల్గొన్నారు

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ గంగాధర్‌రెడ్డి తెలిపారు. బైరాగిపట్టెడ, ఆర్సీ రోడ్డు, ఎంకేనాయుడు ఫీడర్ ప్రాంతాల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

తితిదే డైరీల కొరత

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదే రూపొందించిన 2026 నూతన సంవత్సరాది డైరీలు దొరక్క భక్తులు అవస్థలు పడుతున్నారు. ఐదు రోజులుగా తిరుమల, తిరుపతి, తిరుచానూరు తితిదే విక్రయ కేంద్రాల్లో డైరీలకు డిమాండ్ పెరిగింది. అందుకు తగ్గట్టుగా తితిదే ముద్రించకపోవడంతో భక్తులు డైరీల కోసం ఆయా విక్రయ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఖాతాదారుల ఆరోగ్య సంరక్షణకు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఏపీ గ్రామీణ బ్యాంక్ కుప్పంబాదూరు బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని కుప్పంబాదూరు బ్యాంక్ ఆవరణలో శుక్రవారం ఏపీ గ్రామీణ బ్యాంక్, డాక్టర్ అగర్వాల్ కంటి వైద్యశాల సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. వైద్య బృందం 65 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు.

జీవన సమతుల్యతకు ధ్యానమే మార్గం

ప్రసంగిస్తున్న స్వామి స్మరణానంద

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: మానవ జీవన సమతుల్యతకు ధ్యానమే ఉత్తమమైన మార్గమని రాంచీ యోగోద సత్సంగ సమాజం ఉపాధ్యక్షులు స్వామి స్మరణానంద పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ, తిరుపతి యోగోద సత్సంగ ధ్యాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం వర్సిటీ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో 'ధ్యానం, ఒత్తిడి, ఆందోళన, కలవరానికి విరుగుడు' అంశంపై ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. రిజిస్ట్రార్ రజని పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఈవో సింఘాల్, నేతలు

ఏపీటీఎఫ్ కాలమానిని విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

క్యాలెండర్ల ఆవిష్కరణ

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదే బీసీ ఉద్యోగుల కాలమానిని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ శుక్రవారం ఆవిష్కరించారు. స్థానిక పరిపాలన భవనంలోని ఆయన ఛాంబర్లో బీసీ అసోసియేషన్, ఉద్యోగ సంఘం నేతలు, ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ప్రతినిధులు గంగారాజ్ కుమార్ యాదవ్, రవీంద్రబాబు పాల్గొన్నారు.

- **తిరుపతి(వైద్య విభాగం), న్యూస్‌టుడే:** ఏపీ హంస తిరుపతి శాఖ క్యాలెండర్‌ను శుక్రవారం కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విడుదల చేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ, జిల్లా నాయకులు టాటాబాయి, ఇమ్రాన్, స్వర్ణలత, గోవర్ధన్ పాల్గొన్నారు.
- **తిరుచానూరు, న్యూస్‌టుడే:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం దైనందిని, కాలమానిని హెచ్‌ఎం ప్రధానోపాధ్యాయుడు మురళి ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటముని, నాయకులు రాజేంద్రన్, ఎల్లయ్య పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) నూతన జిల్లా, గ్రామీణ మండల కార్యవర్గాన్ని ఎంఈవో కార్యాలయంలో శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా మోహన్‌రెడ్డి, మండల గౌరవ అధ్యక్షుడిగా అవిలాల శేఖర్, అధ్యక్షుడిగా రంజిత్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా సౌజన్య, కోశాధికారిగా శేఖర్, కల్చరల్ కమిటీ కన్వీనర్‌గా రెడ్డిప్రసాద్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన సంవత్సర కాలమానిని ఇన్‌ఛార్జి ఎంపీడీవో దయాసాగర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు పద్మజ, శంకరయ్య, యూటీఎఫ్ నాయకులు గంగయ్య, మోహన్, సుమతి, వెంకట్రామయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

- **పాకాల, న్యూస్‌టుడే:** ప్రభుత్వ కళాశాలల ఉపాధ్యాయ సంఘం(జీసీటీఏ) కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్వీరమేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ జోనల్ కార్యదర్శి ఈశ్వరబాబు, పాకాల యూనిట్ కార్యదర్శి రమణమ్మ, సభ్యులు మాసులామణి, చిట్టికళావతి, మోహన్‌బెహరా, రేఖ తదితరులు పాల్గొన్నారు.
- **పాకాల:** ఎంఆర్సీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎస్టీయూ సంఘ కాలమానిని, దైనందినిని ఎంఈవోలు బాబ్జీ, లింగయ్య ఆవిష్కరించారు.
- దామలచెరువు ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సుమతమ్మ అధ్యక్షతన నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు.

కాలమానిని ఆవిష్కరణలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో, యూటీఎఫ్ నాయకులు

రాష్ట్ర రహదారి.. దర్జాగా కబ్జా

దుకాణాల ఏర్పాటు.. అద్దెల వసూలు

రోడ్డు స్థలంలో దుకాణం నిర్వహణ

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: అక్రమార్కులు తమ అక్రమాలకు కొత్త భాష్యం చెబుతున్నారు. కుంటలు, కాలువలు, చెరువులు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడాన్ని ఇప్పటి వరకు చూశాం. కానీ కొందరు ఏకంగా రాష్ట్ర రహదారులనే కబ్జా చేస్తున్నారు. ఆక్రమించుకుంటున్న స్థలాల్లో యథేచ్ఛగా కమర్షియల్ కాంప్లెక్సులు, దుకాణాలు, షెడ్లు నిర్మించేస్తున్నారు. అంతే కాదు అక్రమంగా అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. అడ్డుకోవాల్సిన ఆర్అండ్‌బీ అధికారులు చోద్యం చూస్తున్నారు.

దృష్టిసారించని అధికారులు

తిరుపతి-కరకంబాడి ప్రధాన మార్గం ఎంతో కీలకమైంది. తిరుపతి నుంచి చెన్నై-కడప జాతీయ రహదారిని కలుపుతూ ఈ రోడ్డును రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రహదారి నంబర్ 417గా గుర్తించింది. ఆర్అండ్‌బీ శాఖ రోడ్డును అదేస్థాయిలో అభివృద్ధి చేసింది. కానీ రోడ్డును అనుకుని ఉన్న భూమిని మాత్రం రక్షించలేకపోతోంది. స్థానిక అధికారులు దృష్టిసారించకపోవడంతో రోడ్డు భూమిని ఆక్రమణదారులు దర్జాగా కబ్జా చేసేస్తున్నారు. నాలుగు లైన్ల రహదారికి ఆనుకుని ఇరువైపులా ఉన్న ఇళ్లు, స్థలాల యజమానులు రోడ్డుకు సంబంధించిన స్థలాల్లో అక్రమంగా దుకాణాలు నిర్మించి, అద్దెలకు ఇస్తున్నారు. అంతేకాదు పెద్దఎత్తున తాత్కాలిక దుకాణాలు ఏర్పాటవుతున్నాయి. కృష్ణదేవరాయకూడలి నుంచి కరకంబాడి వరకు ఉన్న మార్గానికి ఇరువైపులా పెద్దసంఖ్యలో దుకాణాలను నిర్మించుకుంటున్నారు.

అభివృద్ధి పనులకు ఆటంకం

ప్రధానంగా మంగళం నుంచి కరకంబాడి వరకు పాత రహదారికి సంబంధించిన భూమిలో పూర్తిస్థాయిలో దర్జాగా దుకాణాల నిర్వహణ జరుగుతోంది. స్థానికంగా రోడ్డును పర్యవేక్షించే సిబ్బంది అడ్డు చెబుతున్నా సదరు దుకాణాల నిర్వహణదారులు ఖాతరు చేయడం లేదు. రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా పనులు చేయాలని ప్రయత్నిస్తున్నా అడ్డుపడుతున్నారు. పైస్థాయిలో అధికారులు దృష్టిసారించి, చర్యలు తీసుకోని కారణంగానే క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది ఆక్రమణదారులు ఖాతరు చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. 12 కిలోమీటర్ల దూరం ఉన్న రహదారి వెంబడి నానాటికీ అక్రమ దుకాణాల ఏర్పాటు పెరిగిపోతున్న నేపథ్యంలో రోడ్డు అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోంది. ఆక్రమణలు ఇలానే కొనసాగితే భవిష్యత్తులో రోడ్డు విస్తరణ పనులు చేపడితే ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది.

జూదరుల అరెస్టు: రూ.70 వేలు స్వాధీనం

చంద్రగిరి, న్యూస్‌టుడే: పాతశానంబట్ల సమీపంలోని స్వర్ణముఖి నది ఒడ్డున శుక్రవారం జూదం ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై రవిప్రకాష్ రెడ్డి తెలిపారు. నిందితుల నుంచి రూ.70,190, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ద్విచక్ర వాహనం అపహరణ

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: యర్రావారిపాళెం మండలం వీఆర్ అగ్రహారానికి చెందిన మనోహర్ రెడ్డి శుక్రవారం చిన్నగొట్టిగల్లులో వస్తువుల కొనుగోలుకు వచ్చారు. తన ద్విచక్ర వాహనానికి తాళాలు అలాగే ఉంచి పార్కింగ్ చేసి షాపింగ్‌కు వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తి వాహనాన్ని తీసుకుని వెళ్లిపోయాడు. దీంతో బాధితుడు ఎస్సై పవన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 44 మందికి రూ.10 వేలు చొప్పున తిరుపతి మూడో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి ఎం.సంధ్యారాణి శుక్రవారం జరిమానా విధించారు. ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణాచారి పర్యవేక్షణలో వాహన తనిఖీలు నిర్వహించారు.

తప్పిపోయిన బాలుడి గుర్తింపు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన వారణాసికి చెందిన కుటుంబంలోని బాలుడు శుక్రవారం తప్పిపోయాడు. పోలీసులు చైల్డ్‌ట్యాగ్ ద్వారా గుర్తించి బాలుడిని కుటుంబసభ్యులకు అప్పగించారు.

మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్

తిరుమల, న్యూస్‌టుడే: సర్వదర్శనం క్యూలైన్ సమీపంలో మతిస్థిమితం లేని వ్యక్తి శుక్రవారం హల్‌చల్ చేశాడు. ఓ వ్యక్తి తనకు సిగరెట్ కావాలంటూ అక్కడ పనిచేస్తున్న సిబ్బంది, భక్తులను ఇబ్బంది పెట్టాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు.

కార్యాలయాల్లో ప్రింటర్ల చోరీ

పాకాల, న్యూస్‌టుడే: పదిపుట్లబైలు రైతుసేవా కేంద్రానికి వేసిన తాళాలను గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి పగులగొట్టి కార్యాలయ గదిలోని ప్రింటర్‌ను అపహరించారు. అంతకు ముందు రోజు రాత్రి వల్లివేడు గ్రామ సచివాలయంలోనూ ప్రింటర్ చోరీకి గురైనట్లు స్థానికులు తెలిపారు. మొగరాల రైతు సేవా కేంద్రం వద్ద సైతం తాళాలను విరిచి చోరీ యత్నం జరిగినట్లు తెలియడంతో పాకాల సీఐ సుదర్శనప్రసాద్ ఈ ప్రాంతాలను పరిశీలించారు. క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరిస్తున్నట్లు ఆయన చెప్పారు.

In the Court of the prl. Junior Civil Judge of Tirupati
O.E.P.No.86/2022, O.S.No.215/2015
Penikalapati Sailaja ...Petitioner/D.Hr
V/s
1) Arani Subramanyam Mohan @ A.S.Mohan (Died on 18.01.2017) by L.Rs
2) Arani Subramnayam & 3 Others ...Respondents/J.Drs
U/o 21, Rule 54 CPC Notice to J.Dr. No.2 to 5
2) ఆరణి సుబ్రమణ్యం తండ్రి నారాయణ స్వామి
4) టి.పద్మావతి భర్త టి.రవిశంకర్
2, 4 నివాసము డి.నెం.12-5-565, ఎస్.కె.డి., నగర్, నియర్ తిలక్ రోడ్డు, తిరుపతి టౌన్,
3) వి.సి లక్ష్మి భర్త వి.ఎస్.చిట్టిబాబు, SKD స్టాఫ్ క్వార్టర్స్, కొంగారెడ్డిపల్లి, చిత్తూరు టౌన్
5) కె.వాసంతి భర్త కె.కుమార్, డి.నెం.51/ఎ, ఆర్.ఎ.ప్లాట్స్ శాస్త్రు ఎక్స్‌టెన్షన్, కొల్లత్తూరు, అంబత్తూరు తాలూకా, తిరువళ్ళూరు డిస్ట్రిక్ట్, తమిళనాడు.
పై E.P. ని తేది. 24.06.2016న కోర్టువారు ఇచ్చిన డిక్రీని అమలు పరచుటకు 1వ జె.డి.ఆర్. యొక్క E.P. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని జప్తు చేసి వసూలు చేయు నిమిత్తం J.Dr 2 టు 5 పైన వేసియున్నారు సదరు J.Dr 2 టు 5 తేది. 08.01.2026న ఉదయం 10.30 గం॥లకు నేరులోగాని లేక వకీలు ద్వారా హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది. 08.01.2026
బి.మల్లికార్జున రావు
వి.భాస్కర్, ఎం.రవికుమార్
D.Hr తరపు న్యాయవాదులు, తిరుపతి

వ్యర్థాలు వేయకూడదని..!

తిరునగరి గాలివీధి, కొంకావీధి మలుపులో ఉన్న కాళికమ్మ ఆలయ మార్గంలో పాదచారులు ఇష్టానుసారంగా వ్యర్థాలు వేస్తుండటంతో డంపింగ్ యార్డును తలపించేది. దుర్వాసనకు భక్తులు, దోమల బెడదకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వ్యర్థాలు వేయకుండా స్థానికులు, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మొదట మొక్కల కుండీలు ఏర్పాటు చేశారు. అనంతరం వినాయకుని గుడిని ఏర్పాటు చేశారు. స్థానికులు మొక్కలకు నీరు పోసి సంరక్షిస్తున్నారు. **-ఈనాడు, తిరుపతి**

రుయాలో రక్షణ చర్యలు

రుయా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న చిన్నపిల్లల ఆసుపత్రి వద్ద స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. అలాగే చలిగాలి, ఇతరులు లోపలికి ప్రవేశించకుండా రెండ్రోజుల క్రితం నూతన తలుపులు ఏర్పాటు చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. **-ఈనాడు, తిరుపతి**

అత్తూరులో కరెంటోళ్ల జనబాట

రేణిగుంట, న్యూస్‌టుడే: వినియోగదారుల సమస్యల పరిష్కారానికే 'కరెంటోళ్ల జనబాట' నిర్వహిస్తున్నట్లు ఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు. శుక్రవారం అత్తూరులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈఈ గంగాధర్‌రెడ్డి, డీఈఈ రమేష్‌బాబు ప్రజలతో పలు అంశాలపై చర్చించారు. రైతుతో అధికారులు చర్చించి చెట్టు కొమ్మలను తొలగించారు. ఏఈ హరిప్రసాద్, విద్యుత్తు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు

రేణిగుంట, న్యూస్‌టుడే: మండలంలోని అంకమ్మనాయుడుమిట్ట సమీపంలో రైల్వేగేటుకు కాస్త దూరంలో ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. శుక్రవారం రాత్రి జేసీబీతో భారీగా ఇక్కడ తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్లు నింపుతున్నారు. నాణ్యమైన మట్టి ఉండడంతో ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులకు తెలిసినా ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఒక ట్రిప్పు మట్టిని రూ.1500 చొప్పున విక్రయిస్తున్నారని, ఇలా రాత్రి వేళల్లోనే సుమారు 100 ట్రిప్పుల మట్టి తవ్వకాలు జరిగినట్లు తెలుస్తోంది.

గంగ రోడ్డు పాలు.. రోడ్డు గుంతలపాలు

తిరుపతి-కరకంబాడి మార్గంలో రెండు మద్దిమాన్లు(తితిదే క్వార్టర్స్) సమీపంలో తెలుగు గంగ పైపులైన్లు తరచూ లీకేజీకి గురవుతున్నాయి. గరుడ వారధికి కింది భాగంలోని పైపుల నుంచి నిరవధికంగా నీరు వృథాగా పోతోంది. మరో వైపు రోడ్డుపై నీరు ప్రవహిస్తున్న కారణంగా ఆ ప్రదేశంలో వాహనాల రాకపోకలకు రోడ్డు గుంతలమయైంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడటంతో పాటు రోడ్డు బురదమయమైపోతోంది. అయినా నగరపాలక సంస్థ కానీ, గరుడవారధి నిర్మాణ, నిర్వహణ సంస్థ కానీ పట్టించుకోవడం లేదు. పరిస్థితి ఇలానే కొనసాగితే సమస్య పెద్దదై ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది.

-న్యూస్‌టుడే, తిరుపతి(జీవకోన)

మజ్దూర్ యూనియన్‌లో చేరికలు

రేణిగుంట, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఎస్ కార్మికులు పలువురు తమ యూనియన్‌లో చేరడం హర్షణీయమని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ నాయకులు బుచ్చిరెడ్డి తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సీఆర్‌ఎస్ శాఖకు చెందిన నాయకులు పలువురు శుక్రవారం యూనియన్‌లో చేరారు. కార్మికుల సమస్యల పరిష్కారంపై యూనియన్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సంఘ్ వైస్ ఛైర్మన్ దేవలం రాజేష్, అతని అనుచరులు పెద్ద సంఖ్యలో చేరారు. యూనియన్ ఛైర్మన్ సదాశివరెడ్డి, కార్యదర్శి బాబు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి అన్నారావు కూడలి నుంచి భవానీనగర్ కూడలికి వెళ్లే మార్గంలో శుక్రవారం సుమారు 80 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపైనే చనిపోయాడు. స్థానికులు నగరపాలిక సిబ్బందికి సమాచారం ఇవ్వగా మధ్యాహ్నం వరకు ఎటువంటి స్పందన లేదు. దీంతో చుట్టుపక్కల వారు 100కు కాల్ చేశారు. అలిపిరి పోలీస్ స్టేషన్ నుంచి వచ్చిన ఇద్దరు కానిస్టేబుళ్లు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని అక్కడి నుంచి శ్మశానానికి తరలించగా.. అంత్యక్రియలు నిర్వహించారు.

సెల్‌ఫోన్‌లో నోటిఫికేషన్ శబ్దం వచ్చిందా.. వెంటనే బదులివ్వాలనే తొందర... తింటున్నా, వాష్‌రూమ్‌లో ఉన్నా, తల్లిదండ్రులతో మాట్లాడుతున్నా.. చేతివేళ్లు కీబోర్డుపైకి వెళ్లాల్సిందే. మితిమీరిన ఈ ఎవైలబిలిటీనే భవిష్యత్తును గందరగోళంలో పడేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

సమాధానం ఇవ్వడం... సమస్యగా మారితే..!

మనకు నచ్చిన వారి మెసేజ్ నోటిఫికేషన్ పడిన వెంటనే రిప్లై ఇవ్వాలన్న ఆలోచన మొదట మంచిగానే అనిపిస్తుంది. బాధ్యతగా ఉంటున్నామని, ఎదుటివారికి ఎవ్వరూ ఇవ్వనంత విలువిస్తున్నామని మన భుజం మనమే తట్టుకుని ఆనందపడతాం. అలవాటుగా మొదలైన ఈ తంతు ఏపని చేస్తున్నా, ఆఖరికి నిద్రలో కూడా ఆ రిప్లైల గురించే ఆలోచించే స్థాయికి చేరేలా చేస్తుంది. చివరకు మెదడు దీనికి బానిసగా మారడంతో మన లక్ష్యాలు, బాధ్యతలను కూడా మర్చిపోతుంటాం. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఉండదు...అలాగే కాలం చేజారాక బాధపడినా ప్రయోజనం శూన్యం.

- బీటెక్ సెకండియర్ చదువుతున్న రమేశ్ ఎంత పనిలో ఉన్నా సరే నోటిఫికేషన్ శబ్దం వస్తే చాలు ఆ పని ఆపేసి రిప్లై ఇస్తాడు. ఇవ్వకపోతే ఎవరేమనుకుంటారోనన్న ఆందోళన దీనికి కారణం. ఒకసారి వాష్‌రూంలో ఉన్నప్పుడు మెసేజ్ వచ్చింది. ఆ శబ్దం విని ఫోన్ తీసుకోవడానికి బయటకు వచ్చే క్రమంలో కాలు జారి కిందపడ్డాడు. కాసేపాగి కూడా రిప్లై ఇవ్వచ్చన్న విచక్షణ కూడా అతడిలో లేకపోయింది.
- కొత్తగా సాఫ్ట్‌వేర్ జాబ్‌లో చేరిన అనూజకు మంచి పేరు తెచ్చుకోవాలని కోరిక. అందుకే బాస్, సహోద్యోగులకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఆఫీస్ వాట్సప్ గ్రూప్స్‌లో యాక్టివ్‌గా ఉండేది. ఏ టాస్క్ ఇచ్చినా నేనున్నా అంటూ తీసుకునేది. కొన్నాళ్ల తర్వాత తాను తీరికలేని పనిలో ఉన్నా సరే పనులు చెప్పడం మొదలుపెట్టారు. మితిమీరిన ఎవైలబిలిటీ ఇంత చేటు చేస్తుందని ఆమెకు ఆలస్యంగా అర్థమైంది.

డ్రగ్స్ కన్నా తక్కువేం కాదు..

- క్రష్ లేదా గర్ల్ ఫ్రెండ్ విషయంలో అబ్బాయిల్లో ఇన్‌స్టెంట్ రిప్లైయింగ్ మరీ విపరీతానికి చేరుతోంది.
- వెంటనే బదులివ్వాలని చేస్తున్న పని పక్కనపెట్టి మరీ ఫోన్ పట్టుకుని కూర్చుంటున్నారు.
- బదులు రాకపోతే మానసిక ఆందోళనకు గురవుతుంటారు.
- డ్రగ్స్ సమయానికి తీసుకోకపోతే ఎదురయ్యే అనుభవం కన్నా ఇది తక్కువేమీ కాదు.
- ఈ అలవాటు క్రమంగా కెరీర్‌ను దెబ్బతీయడమే కాక మానసిక అనారోగ్యానికీ దారితీస్తుంది.
- పైగా ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వెంటనే ప్రతిస్పందించే వారికి కాలగమనంలో అంత విలువా ఉండదు.

మనసు చెదిరి.. కాలం కరిగి..

- కంపల్సివ్ రెస్పాన్సివ్‌నెస్, నోటిఫికేషన్ డ్రివెన్ బిహేవియర్, ఇన్‌స్టెంట్ రిప్లైయింగ్.. పేరేదైనా ఈ దురలవాటు మానసికంగా చేటు చేస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.
- ముఖ్యంగా అప్పటికే మనం చేస్తున్న పని ఆగుతూ సాగడంతో ఫలితం అనుకున్నంత ప్రభావవంతంగా ఉండదు.
- మెదడులో ఆలోచనలు ఎప్పుడూ ఆ నోటిఫికేషన్ చుట్టే తిరుగుతుడడంతో కుదురుగా కూర్చోలేని స్థాయికి చేరిపోతాం.
- క్రమంగా చేతిలోని కాలం కరిగిపోతుంది.
- మన ఎవైలబిలిటీ ఎదుటివారికి అలుసుగా మారి బంధాలు బీటలు వారుతాయి.
- ఆఖరికి ఒత్తిడి, కంగారు, అభద్రతా భావం వంటి సమస్యలు ఎదురవుతాయి.
- తల్లిదండ్రులు, స్నేహితులతో సరిగ్గా మాట్లాడకపోవడంతో వారి ప్రేమకూ దూరం కావాల్సి వస్తుంది.
- ఇన్‌స్టెంట్ మెసేజింగ్ చూడ్డానికి నిమిషాల వ్యవహారంగా కనిపిస్తున్నా.. ఒక దశకు వచ్చేసరికి సరిదిద్దుకోలేని సమస్యగా మారిపోతుంది.

ఇలా ప్రయత్నిద్దాం..

- రోజుకు కొద్ది సమయాన్నే రిప్లైలకు కేటాయించాలి.
- ఆఫీస్ బాస్, కొద్ది మంది కుటుంబ సభ్యుల మెసేజ్‌లకు నోటిఫికేషన్ వచ్చే సెట్టింగ్స్ ప్రయత్నించవచ్చు.
- మెసేజ్ నోటిఫికేషన్ శబ్దం, ఫోన్ లైట్ మన మెదడులో డోపమైన్‌ను పెంచుతాయి. ఇది రిప్లై ఇచ్చేలా ఉత్సాహపరుస్తుంది.
- అందుకే ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టుకుంటే క్రమంగా మెదడు అలవాటు పడుతుంది.
- ఇంతకు ముందు వెంటనే రిప్లై ఇచ్చేవారు.. ఇప్పుడేంటి ఇలా అని కొందరు అడగవచ్చు.
- దానికి అపరాధిలా సమాధానం ఇవ్వకుండా కాస్త బిజీగా ఉంటున్నానని చెప్పవచ్చు.
- లేదంటే కాల్ యు లేటర్, ఐయాం బిజీ.. లాంటి మెసేజ్‌లు ఆటోమేటిక్‌గా వెళ్లిపోయే ఐచ్ఛికాన్ని ఎనేబుల్ చేసుకోవచ్చు.

- ఈనాడు, ఆంధ్రప్రదేశ్ డెస్క్

హత్యాయత్నం కేసులో వంశీకి.. అరెస్టు నుంచి ఉపశమనం

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరంలోని మాచవరం పోలీసులు నమోదు చేసిన కేసులో వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు వంశీని అరెస్టు చేయొద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. బెయిల్ పిటిషన్‌పై సంక్రాంతి సెలవుల అనంతరం విచారించనున్నట్లు పేర్కొంటూ విచారణను వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు శుక్రవారం ఈ ఉత్తర్వులిచ్చారు. తనపై దాడికి పాల్పడ్డారంటూ సూతక్క సునీల్ అనే వ్యక్తి ఫిర్యాదు ఆధారంగా వంశీ తదితరులపై హత్యాయత్నం, వివిధ సెక్షన్ల కింద మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం వంశీ హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం నాటి విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది సత్యశ్రీ వాదనలు వినిపించారు. అయితే, పిటిషనర్‌పై మొత్తం 19 కేసులున్నాయని, ఆ వివరాలేవీ బెయిల్ పిటిషన్‌లో పేర్కొనలేదని ఏపీపీ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. న్యాయమూర్తి స్పందిస్తూ.. ఘటన జరిగిన 16 నెలల తర్వాత కేసు నమోదైన విషయాన్ని గుర్తుచేశారు. ముందస్తు బెయిలుపై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు సమయం లేదంటూ.. తదుపరి విచారణ వరకు పిటిషనరును అరెస్టు చేయొద్దని పోలీసులను ఆదేశించారు.

కాకినాడ ఐఐఎఫ్‌టీకి రూ.57.10 కోట్లు విడుదల

ఈనాడు, అమరావతి: కాకినాడలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.57.10 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని ఐఐఎఫ్‌టీ బ్యాంకు ఖాతాకు బదిలీ చేయాలని పేర్కొంది.

పెద్ద చేపలపై నిఘా పెంచాం

- బినామీల గుట్టువిప్పేందుకు కృత్రిమ మేధ టూల్స్ వినియోగం
- అవినీతి, అక్రమాస్తుల కేసు నమోదైన మూడేళ్లలో శిక్షలు పడేలా చేస్తాం
- ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్

ఈనాడు, అమరావతి: 'వివిధ ప్రభుత్వశాఖల్లో తీవ్ర అవినీతిపరులైన కొన్ని పెద్ద చేపలపై నిఘా పెంచాం. ఈ ఏడాదిలో అక్రమాస్తుల కేసులు భారీగా నమోదవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాం' అని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్ తెలిపారు. గత సంవత్సరం అక్రమాస్తుల కేసులు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ ఏడాది వాటిని మరింత పెంచుతామని అన్నారు. కొందరు బినామీల పేరిట అక్రమాస్తులు కూడబెడుతున్నారని, వారి గుట్టు విప్పేందుకు త్వరలో కృత్రిమమేధ (ఏఐ) టూల్స్ వినియోగిస్తామని చెప్పారు. ప్రధానంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సమాచారం, బ్యాంకు లావాదేవీల వివరాల విశ్లేషించి బినామీ సంబంధాలను వెలికి తీస్తామని అన్నారు. విజయవాడలోని ఏసీబీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతేడాది ఏసీబీ పనితీరు, ఈ సంవత్సరం లక్ష్యాలను వివరించారు. 'ఏసీబీ కేసుల్లో విచారణ పూర్తయ్యి శిక్ష పడేసరికి 10-12 ఏళ్లు పడుతోంది. ఇకపై మూడేళ్లలో విచారణ పూర్తిచేయించి శిక్షలు పడేలా చేయాలనేది లక్ష్యం. అందుకు తగినట్టు సిద్ధమవుతున్నాం' అని వివరించారు. ఇతర ప్రధానాంశాలివి.

★ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా కూడా ఏసీబీకి ఫిర్యాదు చేసే వ్యవస్థను త్వరలో అందుబాటులోకి తెస్తాం. వివిధ శాఖల్లో అవినీతిపై ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వస్తున్న ఫిర్యాదులు ఏసీబీకి చేరుతున్నాయి. వాటి ఆధారంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారిని నియమించాం.

★ ఏసీబీ కేసుల్లో కనీసం 75% మేర శిక్షలు పడాలనేది లక్ష్యం. అంతకుముందుతో పోలిస్తే గతేడాది శిక్షల శాతం పెరిగింది. మొత్తం 36 కేసుల్లో విచారణ పూర్తికాగా... 12 కేసుల్లో (46%) శిక్షలు పడ్డాయి. ఏసీబీలో ఉండాల్సిన సిబ్బందిలో 55-60% మందే ఉన్నారు. సిబ్బందిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరాం.

ట్రాప్ కేసుల్లో ఎక్కువమంది రెవెన్యూ శాఖ ఉద్యోగులే

★ గతేడాది మొత్తం 69 ట్రాప్ కేసులు (లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం) నమోదు చేయగా.. అందులో 19 కేసుల్లో (25.73%) నిందితులు రెవెన్యూశాఖ ఉద్యోగులే ఉన్నారు. పోస్టుబిల్లు, మ్యుటేషన్లు, కొలతల కోసం లంచాలు తీసుకుంటూ వీరు పట్టుబడ్డారు.

★ రెవెన్యూ తర్వాత అత్యధికంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉద్యోగులపై 5 ట్రాప్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో హోమ్, ఫైనాన్స్ శాఖలున్నాయి.

★ లంచం తీసుకున్న వారిపై, అవినీతి అధికారులపై ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్: 1064 లేదా 9440440057 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటాం.

గతేడాది ఏసీబీ నమోదుచేసిన కేసులు

ట్రాప్ కేసులు	69
అక్రమాస్తుల కేసులు	8
నేరపూరిత దుష్ప్రవర్తన	7
రెగ్యులర్ ఎంక్వైరీస్	19
ఆకస్మిక తనిఖీలు	12
మొత్తం	115

బీసీల భద్రతకు చట్టం చేయడం హర్షణీయం

విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల భద్రతకు రక్షణ చట్టాన్ని తీసుకురావడం హర్షణీయమని అఖిల భారత వెనుకబడిన తరగతుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. కొన్నేళ్లుగా బీసీలకు జరుగుతున్న అన్యాయానికి అడ్డుకట్ట వేయడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టం ప్రధాన ఉద్దేశం మానవ హక్కుల్ని కాపాడడమేనని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లను తీసుకొచ్చి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని, ఇందుకోసం తమిళనాడు తరహాలో చట్టం చేయాలని ఆయన సూచించారు.

8న విజయవాడలో బీసీ ఉద్యోగుల సభ: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ... రెండు తెలుగు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల సభను ఈ నెల 8న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు బీసీ జాతీయ ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు హాజరవుతారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్‌ప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించాలని తీర్పునిచ్చింది. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నాయి' అని మండిపడ్డారు.

ఒప్పంద పత్రాలను చూపుతున్న క్యూపీఆర్ఐ ముఖ్య ప్రతినిధి అపర్ణ, ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ చంద్రశేఖర్. చిత్రంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి తదితరులు

వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు నిలువరించే వ్యూహం

క్యూపీఆర్ఐ సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఒప్పందం

ఈనాడు, అమరావతి: వైద్య విద్యార్థుల్లో ఒత్తిడి, ఆత్మహత్యలు తగ్గించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు మానసిక వికాసం దిశగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం.. క్యూపీఆర్ఐ సంస్థతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి, క్యూపీఆర్ఐ ముఖ్య ప్రతినిధి, ప్రవాసాంధ్రురాలు..డాక్టర్ అపర్ణ ఉప్పల పాల్గొన్నారు. తొలి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు, వైద్య విద్య బోధకులకు ఎంపిక చేసిన తేదీల్లో ఈ శిక్షణ ఇస్తారు. ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ క్యూపీఆర్ఐ సంస్థతో ఒప్పందం ఐదేళ్లు కొనసాగుతుందన్నారు.

రెండు విమానాల అత్యవసర ల్యాండింగ్

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం రెండు విమానాలు అత్యవసరంగా ల్యాండయ్యాయి. హైదరాబాద్ విమానాశ్రయంలో ఉదయం ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో పలు విమానాలను దారి మళ్లించారు. దిల్లీ, ముంబయి నుంచి వచ్చిన ఇండిగో సంస్థకు చెందిన రెండు విమానాలను స్థానిక విమానాశ్రయంలో ఉదయం 9 గంటల సమయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించారు. గంటసేపటి తర్వాత అవి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్లాయి.

గ్రామీణ శాస్త్రవేత్తకు బ్యాంకాక్‌కు ఆహ్వానం



గల్లా చంద్రశేఖర్ నాయుడు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పొలాల్లో నులిపురుగులు (నెమటోడ్స్) నియంత్రణకు మూలికా ఔషధాన్ని తయారు చేసిన గల్లా చంద్రశేఖర్‌నాయుడుకు థాయ్‌లాండ్ నేషనల్ రీసెర్చ్ కౌన్సిల్(ఎన్ఆర్‌సీటీ) ఆహ్వానం లభించింది. బ్యాంకాక్‌లో ఈ నెల 5 నుంచి నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రదర్శనకు అవకాశం దక్కింది. ఈ మేరకు సమాచారం శుక్రవారం ఆయనకు అందింది. అంతేకాకుండా ఈ ఏడాది నిర్వహించబోయే బ్యాంకాక్ ఇంటర్నేషనల్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఇన్వెన్షన్, ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పొజిషన్‌లో ఆయన తయారు చేసిన ఔషధాన్ని చేర్చబోతున్నట్లు ఎన్ఆర్‌సీటీ తెలిపింది. ఆ పరిశోధనకు 2013లో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ద్వారా జాతీయ అవార్డు దక్కింది. చంద్రశేఖర్‌నాయుడు మాట్లాడుతూ నులిపురుగుల నియంత్రణకు ఆవిష్కరించిన ఔషధం ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడం ఆనందంగా ఉందన్నారు. స్వదేశీ రైతులు సద్వినియోగం చేసుకోవడం తమకెంతో ఆనందమన్నారు.

ఎట్టకేలకు అందిన పింఛను సొమ్ము

పింఛను నగదును బాధితులకు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది

చిట్టమూరు, న్యూస్‌టుడే: కోగిలి పంచాయతీ పరిధిలో 17 మందికి ఎట్టకేలకు పింఛను పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రావు పింఛను పంపిణీ చేయలేదంటూ బాధితులు శుక్రవారం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీలో మొత్తం 76 మందికి పింఛను పంపిణీ చేసేందుకు గతనెల 30వ తేదీన కార్యదర్శి రూ.3,96,500 నగదు డ్రా చేశారు. అందులో 59 మందికి పంపిణీ చేసి మిగతా 17 మందికి ఇవ్వలేదు. బాధితుల ఫిర్యాదుతో చివరకు ఎంపీడీవో తన వాహనంలో సచివాలయ సిబ్బందిని నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఉన్న కార్యదర్శి ఇంటికి పంపి 17 మందికి చెందిన పింఛను మొత్తం రూ.92 వేలు తెప్పించి పంపిణీ చేయించారు. కార్యదర్శికి ఆరోగ్యం సరిగా లేక ఆసుపత్రిలో చేరడంతో ఫోన్ ఎత్తలేకపోయారని, షోకాజ్ నోటీసు ఇస్తున్నామని ఎంపీడీవో తెలిపారు.

జీఆర్‌టీ జ్యువెలర్స్‌లో సంక్రాంతి ఆఫర్లు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: జీఆర్‌టీ జ్యువెలర్స్ సంక్రాంతి పురస్కరించుకుని వినియోగదారులకు ప్రత్యేకమైన ఆఫర్లు అందిస్తోంది. బంగారు ఆభరణాల వేస్టేజీపై 20% వరకు తగ్గింపు పొందొచ్చు. డైమండ్, అన్-కట్ డైమండ్ ఆభరణాలపై(సాలిటైర్లు మినహాయించి) డైమండ్ విలువపై 25% వరకు తగ్గింపు అందుబాటులో ఉంది. వెండి వస్తువుల వేస్టేజ్‌పై 25% తగ్గింపు, వెండి ఆభరణాలు ఎమ్మార్పీపై 10% తగ్గింపు లభిస్తుంది. ప్లాటినం ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు వర్తిస్తుందని జీఆర్‌టీ జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్లు జీఆర్ ఆనంద్ అనంత పద్మనాభన్, రాధాకృష్ణన్ తెలిపారు.

4న లూయిస్ బ్రెయిలీ జయంతి

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: లూయిస్ బ్రెయిలీ జయంతిని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఆధ్వర్యంలో 4వ తేదీన శివజ్యోతినగర్‌లో ఉన్న అంధుల శరణాలయంలో నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జనరల్ సెక్రటరీ విజయ శేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

కంకర క్వారీ వద్దు..

గొడవ పడ్డ ఇరువర్గాలు.. ఐదుగురికి గాయాలు

పుత్తూరు, న్యూస్‌టుడే: కృష్ణసముద్రం దళితవాడ సమీపంలో కంకర క్వారీకి మైనింగ్ అధికారులు ఇటీవల అనుమతులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు క్వారీ బ్లాస్టింగ్ వల్ల గ్రామంలో ఇళ్లు బీటలు వారుతాయని, భారీ టిప్పర్ల రాకపోకల వల్ల ప్రమాదాలు జరుగుతాయని, తమ గ్రామ పరిధిలో క్వారీ నిర్వహించడానికి వీలులేదని ఆ గ్రామ యువకులు పృధ్వీరాజ్, దివాస్, అశోక్, రాజేష్ తదితరులు అభ్యంతరం తెలిపారు. అదే గ్రామానికి చెందిన మధు సదరు క్వారీలో పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మధు.. క్వారీలోని మరో ఇద్దరితో కలిసి వచ్చి గురువారం రాత్రి గ్రామ యువకులతో గొడవ పడ్డారు. విషయం తెలిసిన గ్రామస్థులు అక్కడకు వెళ్లి ఇరువర్గాలకు సర్దుబాటు చేశారు. మరో గంట తరవాత మళ్లీ గొడవ మొదలై ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. దీంతో గ్రామానికి చెందిన రామరాజ్‌కు గాయాలవడంతో ఏఎస్ఐ పొన్నుస్వామి వచ్చి ఇరు వర్గాలతో మాట్లాడారు. సమస్యపై ఫిర్యాదు చేయాలే తప్ప గొడవపడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.

కృష్ణసముద్రం దళితవాడలో స్థానికులతో మాట్లాడుతున్న ఏఎస్ఐ పొన్నుస్వామి

బస చేసిన చోటే వంటావార్పు

ఈనెల 2వ తేదీ నుంచి తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి టోకెన్లు లేని భక్తులను అనుమతిస్తుండటంతో దూర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా విచ్చేస్తున్నారు. తిరుపతి బాలాజీ లింకు బస్టాండ్ వద్ద భక్తుల వాహనాల పార్కింగ్ ప్రదేశంలో శుక్రవారం సాయంత్రం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హరియాణా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన బస్సులు బారులుతీరాయి. భక్తులు ఇక్కడే వంటావార్పు చేసుకుంటూ కనిపించారు. - ఈనాడు, తిరుపతి

కార్వేటినగరాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలి

గాండ్లమిట్ట కూడలిలో నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలపక్ష నాయకులు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లాలో కార్వేటినగరాన్ని చేర్చాలంటూ అఖిలపక్ష నాయకులు శుక్రవారం గాండ్లమిట్ట కూడలిలో ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ తుడా పరిధిలో ఉన్న కార్వేటినగరాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని డిమాండ్ చేశారు. భౌగోళికంగా తమ మండలం తిరుపతి జిల్లాకు దగ్గరగా ఉందని, తితిదే పరిధిలోని వేణుగోపాలస్వామి ఆలయం, చారిత్రక ప్రాధాన్యం గల స్కంధ పుష్కరిణి, వరద వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఇక్కడ ఉన్నాయన్నారు. గతేడాది ఎన్నికల సమయాన నేటి సీఎం చంద్రబాబు.. తిరుపతి జిల్లాలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. తెదేపా జిల్లా నాయకులు తిరుమలనాథ్, పర్వేజ్, రవికుమార్, కాంగ్రెస్ నాయకులు గౌతంరాజు, గ్రామస్థులు ప్రసాద్, జయరాం, కుమార్, నిస్సార్, రఘు, శేఖర్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ పనులు ప్రారంభం

భిక్షాల గాలి గోపురానికి తెల్లరంగు వేస్తున్న కూలీలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే నెల 10వ తేదీ నుంచి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలకు సమయం తక్కువగా ఉండటంతో సంబంధిత పనుల నిర్వహణకు అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఆలయంలోని ప్రవేశ గోపురాలతో పాటు అనుబంధ గోపురాలకు రంగులు వేసే పనులు ప్రారంభించారు. సాంకేతిక కూలీలు గోపురాలకు నగిషీలు తీసుకువచ్చేలా తెలుపు రంగులతో వాటిని ముస్తాబు చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

తితిదే ట్రస్టులకు రూ.20 లక్షల విరాళం

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి విరాళం డీడీలు అందిస్తున్న కుప్పాల గిరిధర్ కుమార్ తదితరులు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన రైడాన్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్ రూ.10 లక్షలు, శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్‌కు గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య రూ.10 లక్షలు విరాళంగా అందించారు. స్థానిక తితిదే ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడికి దాతల తరపున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ రూ.20 లక్షల విలువైన డీడీలను అందజేశారు.

పొట్టకూటికి వచ్చి ప్రాణం వదిలాడు

ఏర్పేడు, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం వచ్చిన వలసకార్మికుడి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన ఏర్పేడు మండలంలోని వికృతమాలలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మహారాష్ట్రకు చెందిన స్వరాజ్(35) కొన్ని నెలలుగా కూలీగా జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం వికృతమాల సమీపంలోని ప్రైవేట్ భవనం నిర్మాణం వద్ద సిమెంట్, కంకర్ మిక్సర్ యంత్రం పనిచేయక పోవడంతో రిపేరు చేస్తుండంగా ఉన్నట్లుండి పై నుంచి మిక్సర్‌లో పడ్డాడు. దీంతో తీవ్రంగా గాయ పడటంతో స్థానికులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తపాలా ఉద్యోగి దుర్మరణం

చందు (పాత చిత్రం)

తొట్టంబేడు, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వాహనం ఢీకొని తపాలా ఉద్యోగి దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన శ్రీకాళహస్తి-తడ ప్రధాన రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వైయస్ఆర్ కడప జిల్లా వీరబల్లి మండలం మట్లీ కృష్ణాపురానికి చెందిన రమణయ్య కుమారుడు చందు(22) సూళ్లూరుపేట సమీపంలోని కోటపోలూరు తపాలా కార్యాలయంలో బీపీవోగా రెండేళ్ల క్రితం విధుల్లో చేరాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం విధులు ముగించుకున్న చందు తిరుపతిలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మార్గం మధ్యలో తొట్టంబేడు పీహెచ్‌సీ సమీపంలోని మలుపులో అతని ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లింది. 108 సిబ్బంది క్షతగ్రాతుడ్ని శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించిన కొద్దిసేపటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అప్పుల బాధతో కార్మికుడి ఆత్మహత్య

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: అప్పులతో మనస్తాపానికి గురై భవన నిర్మాణ కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. తూర్పు పీఎస్ ఎస్ఐ స్వాతి వివరాల మేరకు.. మదనపల్లికి చెందిన అమీరు (38) భవనాలకు పీయూపీ పనులు చేస్తుంటారు. ప్రస్తుతం తిరుపతి కొర్లగుంటలో నివాసముంటూ పనులు చేస్తుంటారు. 20 ఏళ్లుగా పని చేస్తున్నా.. ఆర్థికంగా ఎదగక.. చేసిన అప్పులు తీర్చకపోవడంతో మనస్తాపానికి గురయ్యారు. ఏడాది కిందటే ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ నేపథ్యంలో గతేడాది డిసెంబర్ 31న మదనపల్లికి వెళ్లి తమ్ముడితో కలసి సరదాగా గడిపి మరుసటి రోజు తిరుపతికి వచ్చారు. అప్పుడే భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఊరికి వెళ్లారు. ఒంటరిగా ఉన్న అమీరు స్నేహితుడు రియాజుద్దీన్‌కు సమాచారం ఇచ్చి.. ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. అతను ఇంటికొచ్చి చూసే సరికి ఉరికి వేలాడుతున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరీక్షల నిమిత్తం రుయాకు మృతదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కపిలేశ్వరాలయంలో ముగిసిన తెప్పోత్సవాలు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీకపిలేశ్వరస్వామి ఆలయంలో ఐదు రోజుల పాటు జరిగిన తెప్పోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. చివరిరోజు రాత్రి మనోన్మణి సమేత శ్రీచండికేశ్వర స్వామి, శ్రీచంద్రశేఖరస్వామి కపిలతీర్థం పుష్కరిణిలో తెప్పలపై తొమ్మిది చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిచ్చారు.

భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదే అనుబంధ ఆలయాల్లో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా సౌకర్యాల కల్పనకు కార్యాచరణను సిద్ధం చేయాలని ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలపై అధికారులతో ఆయన సమీక్షించారు. జేఈవో వి.వీరబ్రహ్మం, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి పాల్గొన్నారు.

(c) eenadu

శ్రీకాళహస్తి
• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

నిర్లక్ష్యంగా వ్యవహరించిన జేఎల్ఎంపై వేటు

పుల్లంపేట, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో బాధ్యతా రహితంగా వ్యవహరించిన విద్యుత్‌శాఖ జేఎల్ఎం శివరామిరెడ్డిపై సస్పెండ్ వేటు పడినట్లు అధికారులు తెలిపారు. పుల్లంపేట మండలం అనంతసముద్రం జేఎల్ఎంగా పనిచేస్తున్న శివరామిరెడ్డి రెండు రోజుల క్రితం విధులు నిర్వహిస్తున్న సమయంలో రెండు ప్రాంతాల్లో విద్యుత్తు మరమ్మతులు చేస్తున్నారు. ఒక ప్రాంతంలోని వ్యక్తి మరమ్మతులు పూర్తి అయినట్లు సమాచారం ఇవ్వడంతో రెండో వ్యక్తి గురించి మరచి విద్యుత్తు సరఫరాకు ఆదేశించారు. దీంతో రెండో వ్యక్తి విద్యుత్తు షాకుకు గురై మృతి చెందారు. దీంతో కార్పొరేటు కార్యాలయ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు ఆదేశాలు వచ్చాయన్నారు.

శ్రీపరశురామేశ్వరస్వామి సేవలో రా అధికారిణి

ఆలయాన్ని దర్శించుకుని వస్తున్న రా అధికారిణి మీనాక్షి

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏకశిలపై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కొలువుదీరిన పురాతనమైన గుడిమల్లం శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయాన్ని బెంగళూరుకు చెందిన రా అధికారిణి మీనాక్షి దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయానికి చేరుకున్న ఆమెకు ఈఓ రామచంద్రారెడ్డి స్వాగతం పలికి శ్రీఆనందవల్లీదేవి సమేత శ్రీపరశురామేశ్వరస్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితులు మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు, ప్రసాదాలను అందజేశారు.

ముందుకు సాగేదెలా..?

శ్రీకాళహస్తి మండలంలోని వేడాం సమీపంలో ప్రధాన రహదారిపై ఊట జలాలు ప్రవహిస్తుండటంతో రహదారి ధ్వంసమైంది. దీంతో శ్రీకాళహస్తి-ముసలిపేడు మధ్య రాకపోకలు సాగించే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిఏటా వర్షా కాలంలో ఇలాంటి సమస్య ఏర్పడుతుండటంతో రహదారులు కోతకు గురవుతున్నాయి. అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సి ఉంది.
- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి (గ్రామీణం)(ఏర్పేడు)

ప్రమాదకరంగా ఫ్యూజ్‌బోర్డు

పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ఫ్యూజ్‌బోర్డు ప్రమాదకరంగా మారింది. రేణిగుంట పంచాయతీలోని పాండురంగనగర్ ప్రధాన వీధిలో విద్యుత్తు దీపాలకు దీనిని ఏర్పాటు చేశారు. తలుపు లేక పోవడంతో ప్రమాదకరంగా మారింది. సంబంధిత పంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించిన స్పందించలేదని స్థానికులు తెలిపారు.
- న్యూస్‌టుడే, రేణిగుంట

వ్యర్థాలతో నిలిచిన మురుగు

రేణిగుంట పంచాయతీలో పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, సిబ్బంది పట్టించుకోక పోవడంతో ప్రజలకు శాపంగా మారింది. అన్నదానసత్రం వీధిలో సుమారు వారం రోజులుగా మురుగు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా మురుగు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబును వివరణ కోరగా వెంటనే శుభ్రం చేయిస్తామని తెలిపారు.
- న్యూస్‌టుడే, రేణిగుంట

దుమ్ము కొట్టుకుపోతున్నాం

వరదయ్యపాళెం: నిత్యం క్వారీ నుంచి వచ్చే భారీ వాహనాల రాకపోకలతో వ్యాపిస్తున్న దుమ్ముకు జీవించలేక పోతున్నామని పాదిరికుప్పం గ్రామస్థులు ఆందోళనకు దిగారు. సత్యవేడు మండలం చమర్తికండ్రిగలోని కంకర క్వారీల నుంచి వచ్చే వాహనాలను అడ్డుకుని మండలంలోని పాదిరికుప్పం వాసులు నిరసన తెలిపారు. భారీ వాహనాల అతివేగం కారణంగా తరచూ జరిగే ప్రమాదాలతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భయంతో బతుకుతున్నామని ఆవేదన చెందారు. దుమ్ముతో అనారోగ్యానికి గురౌతున్నామన్నారు. దుమ్ము నుంచి తమకు విముక్తి కలిగించాలని కోరారు. గ్రామస్థుల నిరసనతో క్వారీ వాహనాలు స్తంభించాయి.

మజ్దూర్ యూనియన్‌లో చేరికలు

రేణిగుంట, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఎస్ కార్మికులు పలువురు తమ యూనియన్‌లో చేరడం హర్షణీయమని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ నాయకులు బుచ్చిరెడ్డి తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సీఆర్ఎస్ శాఖకు చెందిన నాయకులు పలువురు శుక్రవారం యూనియన్‌లో చేరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ చిత్తశుద్ధి ఉందన్నారు. సంఘ్ వైస్ ఛైర్మన్ దేవలం రాజేష్, ఆతని అనుచరులు పెద్ద సంఖ్యలో చేరారు. యూనియన్ ఛైర్మన్ సదాశివరెడ్డి, కార్యదర్శి బాబు పాల్గొన్నారు.

కార్మికులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న నాయకులు

అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రైతుకు పాసు పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, ఆర్డీవో భానుప్రకాష్

నారాయణవనం, న్యూస్‌టుడే: అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ప్రభుత్వం అందించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌తో కలిసి రైతులకు పంపిణీ చేశారు. అనంతరం మహిళా మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సుమన్ కుమార్, ఎంపీడీవో అరుణ, తహసీల్దారు రోజారాణి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

తెలుగుగంగ ఆనకట్టపై పడేసిన వ్యర్థాలు

ప్లాస్టిక్ వ్యర్థాలు.. తప్పవు కష్టాలు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: అసలే మానవాళి మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రజలు ఆందోళనకు గురవుతుంటే.. పరిశ్రమల వ్యర్థాలను సామాజిక వనరులైన అడవులు, చెరువులు, కాలువల్లో పడేస్తుండటం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొందరు వ్యర్థాలను తరలించే వ్యాపారులు తమ వ్యాపార స్వార్థానికి వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేస్తూ ప్రకృతితో చెలగాటమాడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులోని తెలుగు గంగ ప్రధాన కాలువ ఆనకట్టపై ఈ వ్యర్థాలను యథేచ్ఛగా పడేస్తుండటంతో ఆనకట్ట ప్రమాదకరంగా మారి, తెలుగుగంగ కాలువకే ప్రమాదం పొంచి ఉంది.

గంగ.. ప్రమాదకరం

రెండు రాష్ట్రాల సరిహద్దులో గల తెలుగుగంగ కాలువ ఆనకట్టపై వివిధ పరిశ్రమల నుంచి కాంట్రాక్టు పొందిన 'వ్యర్థ' గుత్తేదారులు తమ స్వార్థ వ్యాపారానికి వ్యర్థాలను పడేస్తున్నారు. తమిళనాడు ప్రజలకు తాగునీరు అందించే ఈ కాలువకు ఒకవైపు ప్లాస్టిక్‌తో ముప్పు పొంచి ఉండగా, మరోవైపు రసాయనాలతో ప్రాణాంతక వ్యర్థాలు నీటిలో కలిసి పోవడంతో ప్రజల ఆరోగ్యం పాలిట ప్రమాదకరంగా మారింది.

బలహీనంగా కట్ట

వ్యర్థాలతో ఆనకట్ట బలహీనపడి గంగ ప్రధాన కాలువకు ముప్పు పొంచి ఉందని ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు. వివిధ పరిశ్రమల నుంచి వ్యర్థాలను రాత్రి వేళల్లో రహస్యంగా వాహనాలతో తరలించి ఎవరి కంట పడకుండా తప్పించుకుంటున్నారు. ఈ ప్రాంతంలో జనసంచారం లేకపోవడం వ్యాపారులకు వరంగా మారింది. ఇకనైనా రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులు ప్రజా ప్రయోజనాలు, ప్రజారోగ్యం దృష్ట్యా ఈ వ్యర్థాల నుంచి సామాజికవనరులైన తెలుగు గంగను కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

వ్యాపార స్వార్థం

ఆంధ్ర, తమిళనాడులను కలుపుతూ మన రాష్ట్రం నుంచి తమిళనాడుకు తాగునీరు అందించే తెలుగుగంగ కాలువ వ్యర్థాల కారణంగా ప్రమాదకరంగా మారింది. సత్యవేడు మండలంలోని రాష్ట్ర సరిహద్దు, అటు తమిళనాడు సరిహద్దులో తెలుగుగంగ కాలువ ఆనకట్టపై ఇష్టానుసారంగా వ్యర్థాలను పడేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. సరిహద్దు ప్రాంతం కావడం వ్యర్థాలతో వ్యాపారం చేసే వ్యాపారులకు ఇది వరంగా మారింది.

పట్టించుకోని అధికారులు

ఇటు ఆంధ్ర అధికారులు, అటు తమిళనాడు అధికారులు దీనిపై పట్టించుకోకపోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వుల్లా సాగుతోంది. వివిధ పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను తరలించేందుకు వ్యాపార కాంట్రాక్టు తీసుకునే వ్యాపారులు వీటిని తగుల బెట్టడం లేదా నిర్జీవ ప్రాంతంలో నిల్వ చేయాల్సి ఉంది. ధనార్జనే ధ్యేయంగా తమ స్వార్థ వ్యాపార ప్రయోజనాలకు వ్యాపారులు అడవులు, కాలువలు, చెరువులు, సరిహద్దులోని తెలుగుగంగ కాలువల్లో గుట్టుచప్పుడు కాకుండా పడేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ఎటువంటి నిఘా లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

సమస్య: నాగలాపురంలోని సాయినగర్‌లో చెత్తకుండీలు నిండి వ్యర్థాలు రహదారిపైనే ఉన్నాయి. దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడద అధికంగా ఉంది. **- గణపతి**

సమాధానం: చెత్తకుండీలలోని చెత్తను తరలించడంతో పాటు బ్లీచింగ్ పిచికారీ చేయిస్తాం. **- చిన్నదురైసుధ, సర్పంచి**

గణపతివీధిలో పారిశుద్ధ్య చర్యలు

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలోని గణపతివీధిలో పంచాయతీ సిబ్బంది శుక్రవారం పారిశుద్ధ్య పరిరక్షణ చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతంలో చెత్తా చెదారాలతో దుర్గంధం నెలకొనడంపై ఈ నెల 1వ తేదీన 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సర్పంచి చిన్నదురైసుధ స్పందించి కాలువలను శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: బీఎన్‌కండ్రిగ హోమియో ఆసుపత్రి ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేశారు. దీనిపై ఈ నెల 1వ తేదీన 'నియంత్రిక.. ప్రమాద ఘంటిక' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఏఈ చలపతి నియంత్రికకు కంచె ఏర్పాటు చేయించారు.

విజేతలతో విక్రం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్

విజేతలై నిలిచి.. బహుమతులు చేపట్టి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని విక్రం జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' సంయుక్త సారథ్యంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ఆవరణలో శుక్రవారం జరిపిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు పవన్‌కుమార్, ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి, పీఎం చేతన్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పాడి రైతుల ప్రయోజనాలకు కృషి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వ్యవసాయంతోపాటు పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అనంతరాజుపేటలో శుక్రవారం వారు పర్యటించారు. గ్రామానికి చెందిన పి.చలపతి గోకులం షెడ్డును ప్రారంభించారు. శెట్టిగుంట, ఉప్పరపల్లె, చియ్యవరం గ్రామాలలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనగలూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: రైల్వేకోడూరు డివిజన్‌కు కృషి చేస్తామని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. శుక్రవారం పెనగలూరు ఎంపీడీవో సభాభవనంలో ఎంపీపీ సౌందర్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తదితరులు

పెనగలూరు, పుల్లంపేట, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే రీ సర్వే నిర్వహించి కొత్త పట్టాదార పాసు పుస్తకాలు అందిస్తున్నట్లు ఆర్డీవో రామ్మోహన్ అన్నారు. శుక్రవారం పుల్లంపేట మండల పరిధిలోని ఊటుకూరు వెంకటంపల్లె గ్రామంలో ఆర్డీవో చేతుల మీదగా పట్టాదార పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. పెనగలూరు మండల పరిధిలోని జెట్టివారిపల్లెలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చేతుల మీదగా రైతులకు పట్టాదార పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.

విగ్రహాన్ని ధ్వంసం చేసిన నేతను అరెస్టు చేయాలి

వరదయ్యపాళెం: కాపుల మనోభావాలను దెబ్బతీసేలా శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ధ్వంసం చేసిన మాజీ మంత్రి, వైకాపా నేత చీర్ల జగ్గారెడ్డిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర కాపునాడు బలిజ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి పసుపులేటి విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. కొత్తపేట నియోజకవర్గం రావులపాళెంలో ప్రతిష్ఠకు సిద్ధంగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ధ్వంసం చేసిన వైకాపా నేతను అరెస్టు చేయాలని కోరుతూ శుక్రవారం బలిజ సేవాసంఘం నాయకులు పోలీస్ స్టేషన్ అధికారి సాయిబాబాకు ఫిర్యాదు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వర్లు, దిలీప్‌రాయల్, లోకనాథ్, మోహన్, రమేష్, మణికంఠ పాల్గొన్నారు.

తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో రవీంద్రనాథ్

కల్వర్టు ఏర్పాటు చేస్తేనే బడికి పంపుతాం

బీఎన్‌కండ్రిగ: కాలనీ నుంచి పాఠశాలకు వెళ్లే మధ్యలో కల్వర్టు ఏర్పాటు చేస్తేనే తమ పిల్లల్ని పాఠశాలకు పంపుతామని పిచ్చి గుంట కాలనీవాసులు తెలిపారు. శుక్రవారం బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పడంలో భాగంగా ఎంఈవో రవీంద్రనాథ్ పిచ్చిగుంట కాలనీలో పర్యటించారు. కాలనీ నుంచి జీఎన్‌కండ్రిగ పాఠశాలకు 25 మంది పిల్లలు రావాల్సి ఉండగా తల్లిదండ్రులతో మాట్లాడారు. కాలనీ నుంచి పాఠశాలకు వెళ్లే మధ్యలో పంటకాల్వ ప్రవహిస్తోందని, దాటేందుకు పిల్లలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కల్వర్టు ఏర్పాటు చేస్తేనే పిల్లల్ని పంపుతామని తెలిపారు. ఎంఈవో రవీంద్రనాథ్ సమస్యను ఎంపీడీవో వెంకటరత్నమ్మ దృష్టికి తీసుకువెళ్లడంతో పరిశీలించి కల్వర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.


రైతులకు ఈ-పాస్ పుస్తకాలు అందజేస్తున్న తెదేపా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి

కూటమి ప్రభుత్వంలో రైతులకు ప్రాధాన్యం

సత్యవేడు, న్యూస్‌టుడే: రైతుల భూముల భద్రతకు రాజముద్రతో ఈ-పాస్ పుస్తకాలు అందించడంతో కూటమి ప్రభుత్వానికే సాధ్యమని తెదేపా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మదనంజేరి గ్రామంలో తహసీల్దార్ రాజశేఖర్, నాయకులతో కలిసి పలువురు రైతులకు ఈ-పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, సర్పంచి బాలాజీ, నేతలు బాష, చిన్నా, మోహన్, బాలమురళి, రైతులు తదితరులు పాల్గొన్నారు. **వరదయ్యపాళెం:** తెదేపా నియోజకవర్గ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి చిలమత్తూరులో శుక్రవారం నూతన పంచాయతీ భవననిర్మాణానికి సర్పంచి ఎల్లా ప్రవీణ, నాయకులు కిషోర్ ఆధ్వర్యంలో భూమిపూజలో పాల్గొన్నారు. మత్తేరిమిట్టలో ఇటీవల మృతి చెందిన రాధాకృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

శ్రీకాళహస్తి(గ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీకాళహస్తి మండలం తెదేపా అధ్యక్షుడు కృష్ణయాదవ్ తెలిపారు. మండలంలోని ముచ్చువోలు సచివాలయ పరిధిలోని బోడవారిపల్లి, ముద్దుమూడిలో వంద మంది రైతులకు శుక్రవారం పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.

సాంకేతికతో అపార ప్రయోజనాలు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: నేటి కాలంలో సాంకేతికతపై అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యార్థినులకు అపారమైన ప్రయోజనాలున్నాయని శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.రాజశేఖర్ పేర్కొన్నారు. ఏరిస్ ఆగ్రో సంస్థ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు భూసార పరీక్షలు, డ్రోన్లపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: బీఈపీసీ సహకారంతో సేవా ఫౌండేషన్, స్కైఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ గోపాలరావుకాలనీ గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. శుక్రవారం తహసీల్దారు సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా 25మంది గిరిజన వృద్ధులకు దుప్పట్లు అందజేశారు.

87 విద్యుత్తు సమస్యల గుర్తింపు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని టి.కమ్మపల్లెలో విద్యుత్తుశాఖ సిబ్బంది శుక్రవారం కరంటోళ్ల జనబాట కార్యక్రమంలో 87 సమస్యలను గుర్తించినట్లు విద్యుత్‌శాఖ ఏఈ కుమార్‌నాయుడు తెలిపారు.

పాఠశాలలో మరుగుదొడ్డి ఏర్పాటు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్న విద్యార్థుల అవస్థలపై మానవత్వంతో స్పందించిన దాత శ్రీనివాసులురెడ్డి సేవాదృక్పథం అభినందనీయమని తహసీల్దారు సుధీర్‌రెడ్డి అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.7లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్డిని తహసీల్దారు ప్రారంభించారు.

ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు

రేణిగుంట, న్యూస్‌టుడే: మండలంలోని అంకమ్మనాయుడుమిట్ట సమీపంలో రైల్వేగేటుకు కాస్త దూరంలో ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. శుక్రవారం రాత్రి జేసీబీతో భారీగా ఇక్కడ తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్లు నింపుతన్నారు. నాణ్యమైన మట్టి ఉండడంతో ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులకు తెలిసినా ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఒక ట్రిపు మట్టిని రూ.1500 చొప్పున విక్రయిస్తున్నారని, ఇలా రాత్రి వేళల్లోనే సుమారు 100 ట్రిప్పుల మట్టి తవ్వకాలు జరిగినట్లు తెలుస్తోంది.

గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్‌కు సత్కారం

శ్రీకాళహస్తి: గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డిని గ్రంథాలయాల అధికారులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయాల సంస్థ కార్యదర్శి శర్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మునీంద్ర, తొట్టంబేడు గ్రంథాలయాధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

అత్తూరులో కరెంటోళ్ల జనబాట

రేణిగుంట, న్యూస్‌టుడే: వినియోగదారుల సమస్యల పరిష్కారానికే 'కరెంటోళ్ల జన బాట' నిర్వహిస్తున్నట్లు ఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు. శుక్రవారం అత్తూరులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈఈ గంగాధర్‌రెడ్డి, డీఈఈ రమేష్‌బాబు ప్రజలతో పలు అంశాలపై చర్చించారు. రైతుతో అధికారులు చర్చించి చెట్టు కొమ్మలను తొలగించారు. ఏఈ హరిప్రసాద్, విద్యుత్తు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైనందిని, కాలమానిని ఆవిష్కరణ

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో కొత్త ఆశయాలతో ఉత్తమ ఫలితాలను సాధించేలా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యారంగ పరిరక్షణకు కంకణబద్ధులవుదామని ఎంఈవో సరస్వతి పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సర డైనందిని, కాలమాన పట్టికలను ఎంఈవోల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎంఈవో గున్నయ్య, ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూడి శ్రీనుయాదవ్, సూరిబాబు, జిల్లా నాయకులు చిన్నయ్య, చెంగయ్య, శ్యాంసుందర్, ముజీబ్, గోకులకృష్ణ పాల్గొన్నారు.

కేవీబీపురం, బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: కేవీబీపురం ఎమ్మార్సీ కార్యాలయంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. డీవైఈవో టి.మహేశ్వరరావు, ఎంఈవో లక్ష్మీపతి పాల్గొన్నారు.

✦ బీఎన్‌కండ్రిగ ఎమ్మార్సీలో ఎస్టీయూ డైరీలు, క్యాలెండర్లను ఆ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఎంఈవోలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం, లక్ష్మీపతి, ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రయ్య, మునిశేఖర్, జిల్లా నాయకులు యువశ్రీ మురళి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఎస్టీయూ నూతన కాలమాన పట్టికలు, డైరీలను ఎంఈవోలు భువనేశ్వరి, బాలయ్యలు ఆవిష్కరించారు. పట్టణంలోని విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎస్టీయూ నేతల సమక్షంలో వీటిని ఆవిష్కరించారు. సుధాకర్‌యాదవ్, శ్రీనివాసులు, మురళి, కృష్ణయ్య, ధనకిషోర్, రమణయ్య, శ్రీహరి, మాధవమ్మ పాల్గొన్నారు. **పుల్లంపేట, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయ సంఘాలు విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎంఈవోలు చక్రధర్ రాజు, నాగతిరుమలరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ వద్ద ఎన్‌టీఏ నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

కాలమాన పట్టికలు ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ ప్రతినిధులు

నాలుగు దశాబ్దాలుగా నిరుపయోగం

- ఏడాదికి రూ.90 లక్షల ఆదాయం

కార్యాలయం చుట్టూ అపరిశుభ్రత

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రైల్వేకోడూరు మండల పరిధిలోని కే.బుడుగుంటపల్లె వద్ద 1982లో ప్రభుత్వ మార్కెట్ యార్డును నిర్మించారు. 14 ఎకరాల స్థలంలో కార్యాలయం, గోదాములు ఏర్పాటు చేశారు. అప్పట్లోనే సుమారు రూ.20 లక్షల వ్యయంతో వీటిని నిర్మించారు. రైతు ప్రాయోజిత కార్యక్రమాలకు నిర్దేశించబడిన ఈ నిర్మాణం గత నలభై ఏళ్లుగా నిరుపయోగంగానే ఉంది. రైతులు తాము పండించిన పంటలను నిల్వ చేసుకోవడం, గిట్టుబాటు ధరలు వచ్చినప్పుడు వాటిని విక్రయించుకోవడంవంటి కార్యక్రమాలు ఇక్కడ జరగాల్సి ఉంది. పట్టణానికి దూరంగా ఉండడం, మధ్యలో రైల్వే గేటు ఉండడం వంటి కారణాలతో రైతులు ఇక్కడికి రావడంలేదని అధికారులు చెబుతున్నారు. వ్యవసాయ పంటల రవాణాలో మార్కెటింగ్ శాఖ సెస్సులను వసూలు చేస్తుంది. కోడూరుతోపాటు ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలాల పరిధిలో పండించిన పంటలను రవాణా చేసేటప్పుడు పుల్లంపేట వద్ద తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇక్కడ రవాణా చేసే వారు సెస్సులు చెల్లించాల్సి ఉంటుంది. బొప్పాయి, అరటి, మామిడి వంటి పంటల రవాణాపై సెస్సు వసూలు చేస్తారు. పెద్ద లారీలకు రూ.1,500, పది టన్నుల వాహనాలకు రూ.1,000, చిన్న వాహనాలకు రూ.100 నుంచి 500 వరకు ధరలు ఉంటాయి. ఇలా ఏడాది మొత్తంలో రూ.90 లక్షల నుంచి కోటి వరకు ఆదాయం సమకూరుతోంది.

రైతులు రావడంలేదు

ఇక్కడ మామిడి, అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలనే పండిస్తున్నారు. అవి తోటల వద్దనే విక్రయం జరుగుతుంటాయి. నిల్వ చేసి గిట్టుబాటు ధరలు వచ్చినప్పుడు విక్రయించే పంటలు కావు. అందువల్ల రైతులు నేరుగా వ్యాపారులకు పొలాల వద్దనే విక్రయిస్తున్నారు. సెస్సుల రూపంలో వచ్చే ఆదాయంతో ఉద్యోగులు, సిబ్బందికి జీతాలు ఇవ్వాల్సి ఉంటుంది. పశు వైద్య శిబిరాలు, రహదారుల నిర్మాణంపై ఉన్నత స్థాయిలో అనుమతులు ఉండాలి. మార్కెట్ యార్డు పరిసరాలను త్వరలోనే శుభ్రం చేయిస్తాం.
- లక్ష్మీకాంత్‌బాబు, మార్కెట్ యార్డు కార్యదర్శి, రైల్వేకోడూరు

ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

ఇష్టారాజ్యంగా సచివాలయ సిబ్బంది

సత్యవేడు: ఆంబాక్కం సచివాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఏమాత్రం సమయ పాలన పాటించడం లేదు. శుక్రవారం ఉదయం గం.11.15లకు సిబ్బంది కార్యాలయానికి చేరుకోలేదు. అనంతరం వచ్చి మధ్యాహ్నం గం.3లకే ఇంటికి వెళ్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

(c) eenadu

సూళ్లూరుపేట
• సూళ్లూరుపేట • వెంకటగిరి

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట ఏపీఎస్ ఆర్టీసీ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రారంభ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ శ్రీమతి డి.కళ ప్రారంభించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ నైపుణ్యం, క్రమశిక్షణ, ఆధునిక సాంకేతికతను అనుస రించినప్పుడే రహదారి ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్

అధికార ప్రతినిధిని కలిసిన నాయకులు

నాయుడుపేట పట్టణం: భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డిని శుక్రవారం నెల్లూరులో నాయుడుపేట తెదేపా నాయకులు కలిసి సన్మానించారు. జీవీఆర్ నాయుడు, గంగా ప్రసాద్, రాజశేఖర్, ఎన్‌సీఆర్, మల్లికార్జున్ రెడ్డి, గాలి రాజేష్‌నాయుడు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 96188 78782
వెంకటగిరి : 80085 73966

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ? పట్టణంలోని రైల్వే స్టేష న్‌కి వెళ్లే రోడ్డుపై చెత్త వేయడం వల్ల దుర్వాసన వస్తోంది.
? కాలువల్లో మురుగు తొలగించకపోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. –చెంగయ్య స్థానికుడు
సమాధానం: మురుగును, చెత్తను సిబ్బందితో వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటాం. –చిన్నయ్య, కమిషనర్
? పట్టణంలోని ఆత్రేయ వీధిలోని రహదారి పక్కన మురుగు ముందుకు కదలక దుర్వాసన వస్తుంది.
– శ్రీనివాస్, స్థానికుడు
సమాధానం: తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.
– చిన్నయ్య, కమిషనర్

సూళ్లూరుపేట గ్రామీణం,న్యూస్‌టుడే: ? పట్టణంలోని ఆర్‌టీసీ బస్టాండు నుంచి హోలీక్రాస్ సర్కిల్ వరకు డివైడ ర్‌ల మధ్యలో ఉన్న ఎల్ఈడీ లైట్లు వెలగకపోవడంతో రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.
– చెంచుబాబు, స్థానికుడు
సమాధానం: పరిశీలించి బాగు చేయిస్తాం.
–పురపాలక కమిషనర్.

మలుపులో గుంత పూడ్చివేత

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: వెంకటగిరి రోడ్డు మలుపులోని గుంతల్ని గుత్తేదారు సంస్థ సిబ్బంది శుక్రవారం పూడ్చారు. ఇక్కడి మలుపులో గ్యాస్‌పైపులైన్ల కోసం గోతులు తీసి అలాగే వది లేయడంతో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. ర.భ అధి కారుల సూచనలతో సమస్య పరిష్కరించారు.

స్పందనకు వందనం

నాడు నిరుపయోగం.. నేడు ఉపయోగం

వాకాడు, న్యూస్‌టుడే: అలనాడు పల్లెల్లో తవ్విన కోనేర్లు నేటి ప్రజలకు జల వనరులుగా మారాయి. గత ఏడాదిలో కురిసిన వర్షాలకు ప్రస్తుతం నీటితో కళకళలాడుతూ ఉన్నాయి. దీంతో మూగజీవాలకు, పంటలకు ఈ నీరు ఎంతగానో ఉపయోగకరంగా ఉంది. గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాల పరిధిలోని పల్లెల్లో ఈ ఏడాది నీటికి ఏ కొరత ఉండదని రైతులు ఆనందపడుతున్నారు.

తూపిలి వద్ద నిండుగా ఉన్న కోనేరు

నాటి తెదేపా పాలనలో

2003 తెదేపా పాలనలో పల్లెల్లో ఈ చెరువుల అభివృద్ధికి కృషి చేశారు. పనికి ఆహారం పథకం ద్వారా నిధులు కేటాయించి పల్లెల్లో ప్రజల దాహార్తిని తీర్చారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోక పోవడంతో ప్రస్తుతం అవి అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. వీటన్నింటిని ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి చేస్తే పల్లెల్లోని మూగజీవాలకు తాగునీరు.. భూగర్భజలాలు పెరిగి సాగునీటి వనరులు పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. వాకాడు మండలంలోని తూపిలి, అందలమాల, వాలమేడు, కొండాపురం, తిరుమూరు, కల్లూరు, తదితర గ్రామాలతో పాటు చిట్టమూరు మండలంలో ఇవి వందకు పైగా ఉన్నాయి. వీటిపై అధికారులు, పాలకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు.

పుర ఆదాయానికి గండి.. పట్టించుకోరండి!

నాయుడుపేట, న్యూస్‌టుడే: ప్రధాన వ్యాపార కూడలిగా ఉన్న నాయుడుపేట పట్టణంలో వాణిజ్య పరమైన అద్దె గదులకు డిమాండ్ అధికంగా ఉంటుంది. చిన్నపాటి గది కూడా వేలల్లో అద్దె ఉంటుంది. ఇందుకు భిన్నంగా పురపాలిక సంఘం పరిధిలో గదుల నుంచి ఆశించిన స్థాయిలో రాబడి రావడం లేదు. ఏళ్ల తరబడి కొందరు వ్యాపారులు తమకు ఉన్న రాజకీయ పరపతితో గదులు దక్కించుకొని తక్కువ అద్దె చెల్లిస్తున్నారు.

పాత వాళ్లకే మళ్లీ

ప్రస్తుతం వాణిజ్య అద్దె గదులన్నీ ఎక్కువగా గత ప్రభుత్వంలో వైకాపా సానుభూతి పరులు దక్కించుకున్నారు. 2025 నవంబరు నాటికి వీరి గడువు పూర్తవుతుంది. రెండు నెలలు ముందే పురపాలిక అధికారులు బహిరంగ వేలం ప్రకటన చేసి వేలం నిర్వహించాలి. కూటమి ప్రభుత్వంలో ఇవి నిబంధనల ప్రకారం జరుగుతాయని భావించినప్పటికీ.. గతంలో ఉన్న అద్దెకు 33 శాతం పెంచి చడీచప్పుడు లేకుండా పాలకవర్గం తీర్మానంతో పాత వ్యాపారులకే గదులు కేటాయించారు.

నాయుడుపేట దర్గావీధిలో వాణిజ్య గదులు

వేలం నిర్వహించరు

పట్టణంలో ఇందిరా గాంధీ, చదలవాడ వెంకటసుబ్బమ్మ, సీకేఎం, వెంకటేశ్వర ఎన్‌జేఆర్ పేర్లతో నాలుగు వాణిజ్య సముదాయాల్లో 51 అద్దె గదులు ఉన్నాయి. వీటి ద్వారా ప్రస్తుతం నెలకు రూ.2.58 లక్షల రాబడి వస్తోంది. ప్రతి మూడేళ్లకు ఒక సారి బహిరంగ వేలం ద్వారా వ్యాపారులకు వీటిని కేటాయిస్తారు. పాట సమయంలో గతంలో ఉన్న దానికంటే పది శాతం ధర పెంచుతారు. బహిరంగంగా వేలం నిర్వహిస్తే ఇంకా ఎక్కువ ధర పలికే అవకాశం ఉంది. ఇందుకు భిన్నంగా ఉండడంతో జరుగుతుండటంతో నెలకు రూ. లక్ష వరకు పుర రాబడికి గండి పడుతుంది.

గదుల వివరాలు

సముదాయం	గదుల సంఖ్య	ప్రస్తుతం రాబడి
ఇందిర కాంప్లెక్స్	7	87,300
సీకేఎం కాంప్లెక్స్	9	73,800
ఎస్.వి కాంప్లెక్స్	7	49,850
ఎన్‌జేఆర్ కాంప్లెక్స్	28	1,48,000

పద్ధతి మార్చుకోరా?

● ఇందిర వాణిజ్య సముదాయంలోని అక్టోబరు నాటికి గడువు పూర్తయినప్పటికీ వైకాపా సానుభూతి పరులకు పది శాతం అద్దె పెంచి రెన్యువల్ చేస్తున్నారు.
● వాణిజ్య సముదాయాల్లో ఖాళీ అయిన గదులను తిరిగి పాటలు నిర్వహించకుండానే పరపతి కలిగిన వ్యక్తులకు తక్కువ అద్దెకు కేటాయించారన్న విమర్శలు ఉన్నాయి. వీటి గురించి కమిషనర్ ఫజులుల్లాతో ప్రస్తావించగా అద్దె పెంచి పాత వాళ్లకు ఇచ్చే వెసులుబాటు ఉందన్నారు.

లింగంపాడులో పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దారు శైలకుమారి

మీనాకుమారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉత్తమ మహిళా ఉపాధ్యాయినుల ఎంపిక

నాయుడుపేట, న్యూస్‌టుడే: సావిత్రి బాయి పులే జయంతి సందర్భంగా నాయుడుపేట మండలంలోని పలు పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. శనివారం జిల్లా, మండల కేంద్రాల్లో జరిగే కార్యక్రమంలో వీరికి విద్యాశాఖ అధికారులు అవార్డులు ప్రదానం చేయనున్నారు. జిల్లా ఉత్తమ మహిళా ప్రధానోపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఎల్.ఏ సాగరం హెచ్‌ఎం మీనాకుమారిని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు.

5న వాకాడులో ప్రజాదర్బార్

వాకాడు, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 5వ తేదీ ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం జరుగుతుందని తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ తెలిపారు. తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు మధురెడ్డి, కృష్ణమూర్తి అధికారులతో కలసి శుక్రవారం ఏర్పాట్లపై పర్యవేక్షించారు. ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే వద్ద అర్జీ రూపంలో విన్నవించుకోవాలని పేర్కొన్నారు.

దుస్తుల వితరణ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీనివాసపురం గిరిజన కాలనీలోని విద్యార్థులకు శుక్రవారం అమ్మా ఫౌండేషన్ నిర్వాహకురాలు కృష్ణవేణి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి పసుపు గంగరాజు, హెచ్‌ఎం మీనాకుమారి, జిలానీబాషా, కార్యదర్శులు సుధాకర్, సురేంద్రరెడ్డి, గిరి, రామ్మోహన్ పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

కాలమానిని ఆవిష్కరణ

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ఎస్టీయూ క్యాలెండర్లను నేతలు ఆవిష్కరించారు. ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ తాళ్లూరు శ్రీనివాసులునాయుడు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఎంఈవోలు, ఎస్టీయూ నేతలు కోటేశ్వరరావు, చెంచురత్నయ్య, పోతులూరు, సురేష్, గయాజుద్దీన్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, కూటమి నాయకులు

నాయుడుపేట పట్టణం: ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని ప్రాంతాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కారం చేస్తున్నామన్నారు. పుర ఛైర్మన్ కటకం దీపిక, కమిషనర్ ఎస్‌కే ఫజులుల్లా, పుర వైస్‌ఛైర్మన్ షేక్ రఫీ, ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, తెదేపా పట్టణాధ్యక్షుడు కంఠల కృష్ణారెడ్డి, మాజీ పుర వైస్‌ఛైర్మన్ అక్కిరాల సుబ్రహ్మణ్యం, పోలేరమ్మ కమిటీ ఛైర్మన్ సుబ్బారావు పాల్గొన్నారు.

వైకాపా కౌన్సిలర్ తెదేపాలో చేరిక

నాయుడుపేట, న్యూస్‌టుడే: పురపాలిక సంఘంలో 18వార్డు కౌన్సిలర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కొండూరు రామకృష్ణంరాజు తన అనుచర వర్గంతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గతంలో ఈయన తెదేపాలో పనిచేశారు. 2019లో వైకాపా నేతల ఒత్తిడితో ఆ పార్టీలో చేరారు. పెళ్లకూరు మండలానికి ఐదు మంది వార్డు మెంబర్లు, పలువురు వైకాపా కార్యకర్తలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి ఎమ్మెల్యే విజయశ్రీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మాజీ ఏఎంసీ ఛైర్మన్ హృష్యం, పుర వైస్ ఛైర్మన్ రఫీ తెదేపా నాయకులు శ్రీరామ్‌ప్రసాద్, రమేష్ నాయుడు, కట్టా వెంకటరమణారెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం

నాయుడుపేట: పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు భవిష్యత్తులో అధినాయకత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. శుక్రవారం నాయుడుపేట శ్రీనివాసా కల్యాణ మండపంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేశారు. 32 మంది కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ సంతకాలు చేసి ఇచ్చిన ప్రశంసా పత్రాలను అందజేశారు.

రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు

బాలాయపల్లి, డక్కిలి, దొరవారిసత్రం, ఓజిలి, న్యూస్‌టుడే: ఓజిలి మండలంలోని వెంకటరెడ్డిపాళెం, వాకాటివారి కండ్రిగ, రాజుపాళెం, బత్తలాపురం గ్రామాల్లో రైతులకు ఇన్‌ఛార్జి తహసీల్దారు రాజేంద్ర శుక్రవారం పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. దొరవారిసత్రం మండలంలో తహసీల్దారు శైలకుమారి రైతులకు పాసుపుస్తకాలు ఇచ్చారు. బాలాయపల్లిలో తహసీల్దారు విజయలక్ష్మి, తెదేపా మండల అధ్యక్షుడు సత్యనారాయణ, కయ్యూరు చెరువు అధ్యక్షుడు మస్తాన్ నాయుడు పంపిణీ చేశారు. లింగసముద్రం గ్రామంలో శుక్రవారం పట్టాదారు పుస్తకాలను రైతులకు సర్పంచి పంపిణీ చేశారు. తహసీల్దారు శ్రీనివాసులు, తెదేపా నేతలు ఏకాశ్రం రామచంద్రయ్య, నాయుడు, కోటేశ్వరరెడ్డి, దుగ్గి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **వాకాడు, చిట్టమూరు:** మండలాల్లోని రీసర్వే జరిగిన గ్రామాల్లోని పట్టాదారు పాసు పుస్తకాలను శుక్రవారం రెవెన్యూ అధికారులు, కూటమి నేతలు కలిసి పంపిణీ చేశారు. పలు పుస్తకాల్లో తప్పులు ఉన్నాయని రైతులు తెలిపారు.

తహసీల్దారుగా బాధ్యతల స్వీకరణ

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండల తహసీల్దారుగా రామయ్య శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈయన డిప్యుటేషన్‌పై గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తుండగా జిల్లాల పునర్విభజనలో చిట్టమూరుకు తిరిగి వచ్చారు. మండలంలోని రెవెన్యూ సమస్యలపై సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు తడ విద్యార్థి

తడ, న్యూస్‌టుడే: మండలంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి వి.గోకుల్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 6 నుంచి 9 వరకు ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో నిర్వహించనున్న 69వ జాతీయ స్కూల్ గేమ్స్ కబడ్డీ పోటీల్లో అతడు పాల్గొంటాడు. హెచ్‌ఎం హరిత విద్యార్థి గోకుల్‌ను, పీడీ రేవంత్‌ను అభినందించారు.

వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ ట్రాకర్‌లో వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని సీడీపీవో శంషాద్ బేగం అన్నారు. శుక్రవారం పట్టణంలోని పల్లె వీధి అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. బాలింతలు, గర్భవతులు, చిన్నారులకు ఈ యాప్ ద్వారా సరకులు పంపిణీ చేస్తామన్నారు. పిల్లలు పుట్టిన వెంటనే జనన ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని సూచించారు.

ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రికలు

నాయుడుపేట అగ్రహారపేట వెళ్లే మలుపు ఆనుకుని విద్యుత్తు నియంత్రికలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇక్కడి నియంత్రికలకు కంచె లేకుండా ఉన్నాయి. ఇక్కడ ఒక ప్రైవేటు పాఠశాల ఉంది. స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నివాసం కూడా ఇక్కడే ఉంది. ఈ ప్రాంతంలో ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. పొరపాటున ఇక్కడ ఉన్న ఇనుప చువ్వలు తగిలితే ప్రమాదం జరిగే అవకాశముంది. అధికారులు వీటికి రక్షణ కవచం ఏర్పాటు చేయాల్సి ఉంది. **-న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

అంచుకెళ్తే.. కాలువలోకే

తడలో ప్రయాణికులు ప్రమాదం అంచున ప్రయాణం చేస్తున్నారు. రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో మురుగు నీరు ప్రవహించే కాలువకు తూము ఏర్పాటు చేశారు. కానీ రెండు వైపులా రక్షణ గోడ ఏర్పాటు చేయడం మరిచారు. పైగా రోడ్డు అంచున పిచ్చిమొక్కలు పెరగడంతో కాల్వ ఉన్న విషయం కూడా గుర్తించడం కష్టంగా ఉంది. వాహనదారులు ఏమాత్రం ఆదమరచినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రైల్వే అధికారులు రక్షణ గోడ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, తడ**

మురుగు.. తొలగించేదెవరు!

సూళ్లూరుపేట మండలంలోని దేగలపాలెం గ్రామంలో పాఠశాల ఎదురుగా ఉన్న గుంతలో గ్రామంలోని మురుగు నీరు, గతంలో వచ్చిన వర్షాలకు నీరు చేరి దుర్వాసన వస్తోంది. దీంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే,సూళ్లూరుపేట గ్రామీణం**

రోడ్డు ప్రమాదంలో కార్మికురాలి మృతి

చెంచమ్మ (పాతచిత్రం)

తడ, న్యూస్‌టుడే: మండలంలోని కొండూరు పంచాయతీ పరిధిలోని సెజ్ రోడ్డు కూడలిలో శుక్రవారం కారు ఢీకొన్న ప్రమాదంలో అపాచీ కార్మికురాలు చెంచమ్మ (38) దుర్మరణం పాలైంది. పోలీసుల వివరాల మేరకు... ఆమె పరిశ్రమలో పని ముగించుకుని సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు బస్సు దిగి అవతలి వైపునకు వెళ్లే క్రమంలో కారు వేగంగా ఢీకొంది. తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితి లోకి వెళ్లింది. సహచర కార్మికులు ఆమెను 108 వాహనంలో సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. అనుపంబట్టుకు చెందిన ఆమెకు భర్త, ఇద్దరు చిన్న పిల్లలున్నారు. తడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీఐటీయూ సభను విజయవంతం చేయండి

వెంకటగిరి: ఈ నెల 4న విశాఖపట్నంలో ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగయ్య కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ సభలో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు.

సీనియర్ నేత మృతికి సంతాపం

రంగనాథం (పాతచిత్రం)

బాలాయపల్లి, వెంకటగిరి, న్యూస్‌టుడే: గాజులపల్లికి చెందిన కాసరం రంగనాథం(78) అనారోగ్య సమస్యలతో తిరుపతిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. రెండు దశాబ్దాలు నిడిగల్లు సొసైటీ అధ్యక్షుడిగా నెల్లూరు డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆయన మృతికి మాజీ ఏఎంసీ ఛైర్మన్ వెందోటి మధుసూదనరెడ్డి, నాయకులు సంతాపం తెలిపారు.

ఇద్దరిపై కేసు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: కాలగంధలోని తన పొలంలో బెండ, వంగ, నువ్వు పంటలతో పాటు పొలానికి వేసిన కంచె రాళ్లను శరత్‌చంద్ర, చినరంగయ్య అనే వారు ధ్వంసం చేశారని అక్కుర్తి రంగయ్య ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఆ ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రసూల్ తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

వెంకటగిరి: పట్టణంలోని ఘోషాసుపత్రి వద్ద శుక్రవారం మినీ వ్యాన్ అదుపు తప్పి కాలువలోకి దూసుకు వెళ్లింది. వాహనం పార్కింగ్ చేసేందుకు డ్రైవర్ వెళ్లే క్రమంలో ఇది చోటుచేసుకుంది. వాహనాన్ని స్థానికులు వెలుపలకు తీశారు. ఆ సమయంలో జనసంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో నిర్వహించబోతున్న 'ఫ్లెమింగో ఫెస్టివల్' కార్యక్రమంలో మెరుగైన విద్యుత్తు సరఫరా కోసం చెంగాళమ్మ విద్యుత్తు ఉపకేంద్రంలో 11కేవీ విద్యుత్తు లైన్లు, నియంత్రిక పనులు చేయనున్నారు. నేడు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఉపకేంద్రం పరిధిలోని జీఎన్‌టీ రోడ్డు, సూళ్లూరు, సాయినగర్, వనంతోపు, పరమేశ్వర్ నగర్, శ్రీనగర్ కాలనీ, మార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని డిస్కం ఏడీ ఆర్.శేఖర్ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: బేరిపేటకు చెందిన కడివేటి శంకరయ్య(65) నెల్లూరులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. వెంకటగిరి రోడ్డు మలుపులో సిమెంటు అంగడి వద్ద నిలబడి ఉండగా మేనకూరు వైపు వెళ్లే లారీ ఢీకొట్టడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి, నెల్లూరుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడి భార్య శుక్రవారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీవీపాళెం పడవల రేవును పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

పూడికతీతకు ప్రతిపాదనలు

తడ, న్యూస్‌టుడే: పక్షుల పండగ నేపథ్యంలో బోటు షికారుకు అనువుగా ఉండేందుకు బీవీపాళెం రేవులో పూడిక తీత పనులు చేపట్టేందుకు అధికారులు, నాయకులు శుక్రవారం పరిశీలించారు. రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టరు వెంకటేశ్వర్ సూళ్లూరుపేటలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో నాయకులు ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో శేఖర్ నాయక్, ఇరిగేషన్ డీఈ కస్తూరి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కె.శెల్వం, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మన పళని తదితరులు రేవుకు చేరుకుని ప్రతిపాదనలు సిద్ధం చేయించారు.

చెత్త సంపద.. నీటిలో నింపారు..!

పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు ఆదర్శ పంచాయతీలో చెత్తతో సంపద తయారు చేయకుండా.. నీటి గుంటను చెత్తతో నింపేస్తున్నారు. గత తెదేపా హయాంలో ఇక్కడి కేంద్రంలో చెత్తతో సంపద తయారు చేశారు. రాష్ట్ర స్థాయిలో ఆదర్శ పంచాయతీగా ఎంపికయ్యేలా చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చాక తయారీ కేంద్రం మరుగున పడింది. ఈ సమస్య గురించి ఇటీవల ఈనాడులో వార్త ప్రచురించగా.. అధికారులు చెత్తను శుభ్రంగా నీటి గుంటలో తోసేసి బ్లీచింగ్ చల్లారు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.
- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

సమస్యలు పరిష్కరించాలని వినతి

వెంకటగిరి: ఆర్టీసీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని ఎన్ఎంయూ జిల్లా అధ్యక్షుడు కుమార్ శుక్రవారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు వినతి పత్రం అందించారు. కార్మికులు చేస్తున్న ఆందోళనను విరమించాలని, సమస్య పరిష్కరిస్తామని ఆయన అన్నారు. జిల్లా కార్యదర్శి బాబు, డిపో కార్యదర్శి రత్నం, నేతలు గురవయ్య, రమేష్, బాబు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

షిప్ బిల్డింగ్ భూముల పరిశీలన

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ యూనిట్ భూములను సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి శుక్రవారం పరిశీలించారు. ఇప్పటి వరకు మండలం గూడూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండగా తాజాగా సూళ్లూరుపేట డివిజన్‌లోకి వెళ్లడంతో తొలిసారిగా ఆమె మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్, ఉప తహసీల్దార్ రఫీ, ఆర్ఐ అఖిల్, మండల సర్వేయర్ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

తూపిలిపాలెం వద్ద భూములు పరిశీలిస్తున్న సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి

పక్కాగా గృహ స్థలాల విక్రయం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పేదలకు గృహ వసతి కల్పించేందుకు కేటాయించిన స్థలాలను పలువురు అమ్మేస్తున్నారు. దళారులు ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. వైకాపా హయాంలో ఇళ్ల స్థలాల కేటాయింపులో అవకతవకలు జరిగాయి. నాడు ఈ స్థలాలను రాజకీయ నాయకుల అనుచరులు, పలుకుబడి కలిగిన వ్యక్తులే పొందారు. చాలా మంది లబ్ధిదారులకు మొండి చేయి చూపించారు. నాడు పట్టాలు పొందిన నేతల నేడు వాటితో వ్యాపారాలు చేస్తున్నారు. సొమ్ము చేసుకుంటున్నారు.

అధికారులు, మధ్యవర్తులు కలిసి నిర్వాకం

ఒక్కో ప్లాటు రూ.2.50 లక్షలు

నాయుడుపేట నుంచి సూళ్లూరుపేట వెళ్లే జాతీయ రహదారి ఆనుకొని టిడ్కో గృహాలకు పక్కనే 312 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. కొందరికి ఆరు అంకణాల చొప్పున స్థలం ఇచ్చారు. కొంత మంది నిర్మాణాలు పూర్తి చేసి నివాసం ఉంటున్నారు. మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. ఈ లేఅవుట్ జాతీయ రహదారి ఆనుకుని ఉండటంతో వైకాపా నాయకులు.. రాజకీయ పరపతి ఉపయోగించి కొన్ని స్థలాల్ని తమ అనుచరుల పేరుతో పొందారు. ప్రస్తుతం వాటిని మధ్యవర్తుల ద్వారా ప్లాట్లు రూ. 2.50 లక్షల చొప్పున అమ్ముతున్నారు. పట్టాలు పేదలు, మహిళలు, వృద్ధుల పేర్లతో ఉండటంతో వారికి కొంత నగదు ఇచ్చి మిగిలింది మధ్యవర్తులు కాజేస్తున్నారు. ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టిన వాళ్లు ఈ అమ్మకాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు.

నాయుడుపేట టిడ్కో సముదాయాన్ని ఆనుకుని పక్కా గృహాలకు కేటాయించిన స్థలాలు

అంతా ఒక్కటై

అధికారులు, మధ్యవర్తులు చేతులు కలిపి స్థలాల్ని అమ్మేస్తున్నారు. దళారులు చెప్పినట్లుగా వినకపోతే లబ్ధిదారుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వైకాపా హయాంలో పెత్తనం చేసి ఇప్పుడూ అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. అయ్యపరెడ్డిపాళెం, పుదూరు, శ్రీనివాసపురం లేఅవుట్లలోనూ అమ్మకాలు జరుగుతున్నాయి. ఇక్కడ వసతుల్లేక పోవడంతో కొందరు అమ్మేస్తున్నారు.

అధికారుల మాట

గృహ నిర్మాణ ఏఈ వెంకటేశ్వర్లును వివరణగా కోరగా ఇళ్ల పనులు మొదలుపెట్టని వారివి రద్దు చేశారన్నారు. కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లాను అడగగా.. ప్రభుత్వం కేటాయించిన స్థలాల్ని అమ్మకూడదని, సంబంధిత వ్యక్తులే ఇళ్లు కట్టుకుని నివాసాలు ఉండాలన్నారు.

ఎక్కడెక్కడ ఎన్ని ఉన్నాయంటే.. ✧ శ్రీనివాసపురం : 969 ✧ పుదూరు: 450 ✧ అయ్యప్పరెడ్డిపాళెం: 360 ✧ మర్లపల్లి వెళ్లే దారి ఆనుకుని: 175

29వ వర్ధంతి
మనసంతా మమతల నికుంజితం,
మాటంతా మధురాతి మధురిమం
బతుకంతా రాగసుమాల పరిమళం,
బాటంతా రసమయ రంజితం
గృహమంతా ఆనంద మందిరం చేసి,
అంతలోనే సుదూర తీరాలకు
తరలిపోయిన బాంధవీ.
క్షణం క్షణం మదిలో నీ మూర్తి
ప్రతి నిమిషం హృదిలో
నీ అనురక్తి, దినం దినం
స్ఫురించేను నీ సూక్తి
ప్రతి వసంతం నీవే మాకు
స్ఫూర్తి. ఆర్తితో...
B.K.ప్రసాద్ మరియు
కుటుంబ సభ్యులు వెంకటగిరి

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

విశాఖపట్నం 3-1-2026 శనివారం సిటీ సంపుటి 52 . సంచిక 144

రూ. 6-50 పేజీలు 16 www.eenadu.net

Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



(c) eenadu

నకిలీ పత్రాలు.. అక్రమ వ్యూహాలు

రూ.6 కోట్ల ప్రభుత్వ స్థలాల ఆక్రమణ

ఈనాడు–విశాఖపట్నం, మధురవాడ–న్యూస్‌టుడే

మధురవాడ ప్రాంతంలో ఎంతో విలువైన జీవీఎంసీ పార్కు, ప్రభుత్వ స్థలాలకు నకిలీ పత్రాలు సృష్టించి కొందరు తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. మధురవాడలోని ఆర్టీసీ కాలనీ సమీపంలో 2004లో శ్రీలక్ష్మీనగర్ పేరుతో 3.02 ఎకరాల్లో 29 ప్లాట్లతో ఓ ప్రైవేటు లే-అవుట్ వేశారు. కాలనీ అవసరాలను దృష్టిలో పెట్టుకుని 31 సెంట్లు పార్కు నిమిత్తం జీవీఎంసీకి ఇచ్చారు. ఇందులో సుమారు 500 గజాలకు ముగ్గురు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించారు. వాటిని ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో రూ.1.13 కోట్లకు తనఖా పెట్టారు. అయితే డబ్బులు చెల్లించలేదని... 500 గజాల స్థలంలో ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు నోటీసు బోర్డు పెట్టారు. దీంతో అసలు బాగోతం వెలుగులోకి వచ్చింది. బహిరంగ మార్కెట్‌లో నకిలీ పత్రాలు సృష్టించి తనఖా పెట్టిన స్థలం విలువ రూ.4కోట్లపైగానే ఉంటుంది.

శ్రీలక్ష్మీనగర్ లేఅవుట్‌లో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీకి తనఖా పెట్టిన పార్కు స్థలం ఇదే

ఆ స్థలానికి మరోవైపు: మధురవాడలో పార్కు స్థలానికి ఆనుకుని మరో సర్వే నంబరులో ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 200 గజాలు ఓ వ్యక్తి ఆక్రమించారు. సుమారు వంద గజాల్లో జీవీఎంసీ నుంచి ప్లాన్ పొంది ఏకంగా మూడంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. విచిత్రం ఏంటంటే... జీవీఎంసీకి ప్లాన్ కోసం పెట్టిన దస్త్రాల్లో శ్రీలక్ష్మీనగర్ లేఅవుట్‌కి చెందిన సర్వే నెంబరును ఇక్కడ చూపించడం. అలాగే ఆర్టీసీ కాలనీలో ఓ ఇంటికి సంబంధించిన ఇంటి పన్ను ఇక్కడ ప్లాన్‌లో చూపించారు. మిగిలిన వంద గజాల్లో ఓ షెడ్డు ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి అని తెలిసినా ఎలాంటి చర్యల్లేవు. ఆక్రమించిన 200 గజాల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.2కోట్లపైగానే ఉంటుంది.

అందరూ కుమ్మక్కు: నిర్మాణానికి ప్లాన్ అనుమతి కోరగానే క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ఇదేమీ లేకుండా సర్వే విభాగం, పట్టణ ప్రణాళిక అధికారులు నిర్మాణదారులతో కుమ్మక్కై ప్లాన్ అనుమతి ఇచ్చేశారనే ఆరోపణలొస్తున్నాయి. అక్రమం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ప్లాన్ రద్దు చేసి అనుమతులు ఆపేయాల్సి ఉన్నా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలోని షిప్‌యార్డు లేఅవుట్‌లో నకిలీ ప్లాటు నెంబర్లు, పత్రాలు సృష్టించి ప్రభుత్వ రాస్తా స్థలంలో భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చేశారు. విషయం తెలిసినా చర్యలు తీసుకోకుండా చేతులు కట్టేసుకొని ఉండిపోయారు.

ప్రభుత్వ స్థలంలో జీవీఎంసీ అనుమతులతో నిర్మిస్తున్న మూడంతస్తుల భవనమిదే

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు యాదవ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' యాదవ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జనవరి 03న), రేపు (ఆదివారం, జనవరి 04న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✦ మరిన్ని వివరాలకు 91549 18858, 80080 01616 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

నృత్యం... సమ్మోహనం

కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం అంతర్జాతీయ సంప్రదాయ నృత్య కాంగ్రెస్ (ఐ.టి.డి.సి.) ఛాప్టర్2-2026 కార్యక్రమం ప్రారంభమైంది. వివిధ దేశాల నుంచి, దేశంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి.
–న్యూస్‌టుడే, మద్దిలపాలెం

రాకాసి అలలకు చిక్కుకున్నా...బయటపడొచ్చు!

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులో వై.ఎం.సి.ఎ. ఎదురుగా గల తీరంలో శుక్రవారం సాయంత్రం 'సేఫ్ బీచ్.. సేఫ్ వైజాగ్' కార్యక్రమం నిర్వహించారు. సీపీ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ విశాఖ తీరాన్ని సురక్షితంగా తీర్చిదిద్దడానికి 'లైఫ్ బాయ్' కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. 16 ప్రాంతాల్లో రిమోట్ ప్రొఫైల్ లైఫ్‌బాయ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎవరూ సముద్రంలో మునిగిపోకుండా చర్యలు చేపడతామన్నారు. ఒక వేళ ఎవరైనా మునిగిపోతే లైఫ్‌బాయ్‌ను తక్షణం పంపిస్తామని చెప్పారు. డీసీపీ-1 మణికంఠ, ఏడీసీపీ, ఏసీపీ, రిమోట్ కంట్రోల్ లైఫ్‌బాయ్ ప్రతినిధులు పాల్గొన్నారు. 'లైఫ్‌బాయ్' పరికరాల ద్వారా ఎలా కాపాడవచ్చో నిర్వాహకులు ప్రయోగాత్మకంగా వివరించారు.

రిమోట్ కంట్రోల్‌తో పనిచేసే లైఫ్‌బాయ్ డెమోను పరిశీలిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ, అధికారులు

నేడు ఈఎన్‌సీకి తెలంగాణ గవర్నర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శనివారం తూర్పు నౌకాదళాన్ని(ఈఎన్‌సీ) సందర్శించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన విశాఖ చేరుకుని, బీచ్‌రోడ్డులోని హోటల్లో బస చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు హోటల్ నుంచి బయలుదేరి ఈఎన్‌సీకి వెళ్తారు. అక్కడ కార్యక్రమాలు ముగిసిన తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి తిరిగి హోటల్‌కు చేరుకుంటారు. రాత్రి 7.30 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు.

విశాఖ రిఫైనరీలో ఇంధన ఉత్పత్తి డెమో

సింధియా, న్యూస్‌టుడే: హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన విశాఖ్ రిఫైనరీ ప్రాజెక్టులో శుక్రవారం ఇంధన ఉత్పత్తి నమూనా ప్రదర్శన నిర్వహించారు. చమురు శుద్ధి ప్రక్రియ జరిపే 'హైడ్రోక్రాకర్ యూనిట్' (హెచ్‌సీయూ) నుంచి విమానయాన ఇంధనం (ఏవియేషన్ ఫ్యూయల్) ఉత్పత్తి జరిగే విధానంపై సంస్థ అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూ విభాగం వద్ద ఉద్యోగులు, సిబ్బంది బ్యానర్‌తో సందడి చేశారు.

since 1879 బొంబే డయింగ్ పండుగ ఆఫర్స్
కింగ్ సైజ్ MRP. 2899
క్వీన్ సైజ్ MRP. 2699
సింగిల్ కాట్ MRP. 1499
బెడ్‌షీట్ సెట్స్‌పై 60% డిస్కౌంట్
Raymond / TRIDENT
200 T.C. డబుల్‌కాట్ MRP. 2999
3 సెట్స్ కేవలం రు.3300 లకే
2 ప్యాంట్సు కొనండి 1 ప్యాంటు ఉచితం
మానస ద్వారకానగర్ ✆2710471 | మానస జగదాంబజంక్షన్ ✆2569343 | మానస అశీల్‌మెట్ట ✆2565646

స్థలాలు కొంటే... చుక్కలు చూపిస్తున్నారు!

వీఎంఆర్‌డీఏ యంత్రాంగం తీరుపై విమర్శలు

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)లో అంతర్గత విభాగాల మధ్య సమన్వయలోపం ప్రజలకు శాపంగా మారింది. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మధ్యతరగతి ప్రజల కోసం వీఎంఆర్‌డీఏ లేఅవుట్లు అభివృద్ధి చేసింది. వాటిల్లో స్థలాలు కొనుగోలు చేసిన వారికి సకాలంలో రిజిస్ట్రేషన్లు చేయాలి. కొందరైతే డబ్బులు చెల్లించి రెండేళ్లు అవుతున్నా ప్లాట్ అప్పగించని పరిస్థితి ఉంది. దీంతో కొనుగోలుదారులు విసిగిపోతున్నారు. అనవసరంగా వీఎంఆర్‌డీఏ ప్లాట్లు కొనుగోలు చేశామని వాపోతున్నారు. ఎంఐజీ ప్లాట్లకు మొత్తం డబ్బులు చెల్లించిన తర్వాత ప్రక్రియ పూర్తి చేయడానికి నెల, రెండు నెలలు తీసుకుంటున్నారు. ఆ తర్వాత సర్వే కోసం నెల, డాక్యుమెంట్ల తయారీకి మూడు నెలలకు మించి సమయం పడుతుంది.

▮ వీఎంఆర్‌డీఏలోని పలు విభాగాల్లో కొందరి నిర్లక్ష్యంతో పరిపాలనాపరమైన సమస్యలు వస్తున్నాయి. దీంతో ఆదాయం కోల్పోవడంతో పాటు పర్యవేక్షణ సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో పలు విభాగాల్లోని 44 మంది ఉద్యోగులను ఉన్నతాధికారులు ఇటీవల అంతర్గతంగా బదిలీ చేశారు. ఎస్టాబ్లిష్‌మెంట్, ఇంజినీరింగ్, ప్లానింగ్, లీగల్, రెవెన్యూ, ఎస్టేట్, అకౌంటింగ్, అలాట్‌మెంట్‌లో ఒక చోట నుంచి మరో చోటుకు మార్చారు. అందులో ఏవోలు, సీనియర్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉన్నారు. సమస్యలు ఎదురైన చోట కాకుండా పూర్తిస్థాయిలో మార్చడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ బదిలీ జాబితా కూడా కొందరికి నచ్చిన విధంగా రూపొందించారనే చర్చ సాగుతోంది.

▮ పలు విభాగాల మధ్య సమన్వయం కొరవడటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. తమ పనుల కోసం కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణ చేస్తున్నారు. కొందరైతే ఏడాది నుంచి ఆరు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

ఆలోచిస్తే.. ఆత్మహత్య చేసుకోరు!

ఈనాడు, విశాఖపట్నం

క్షణికావేశంతో ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు ఆయా కుటుంబాల్లో అంతులేని విషాదం నింపుతున్నాయి. విశాఖ పరిధిలో మహిళలతో పోలిస్తే పురుషులు ఎక్కువగా బలవన్మరణాలకు పాల్పడుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. వీరిలో 30 ఏళ్ల వయసు లోపు వారే ఎక్కువ. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, సన్నిహితులతో మాట్లాడటం ద్వారా ఆత్మహత్య ఆలోచనల నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఆ ఆలోచనల నుంచి బయటపడాలంటే..

■ ఒక్కోసారి సమస్యకు చావే పరిష్కారమని భావిస్తే.. ఎవరితోనైనా 10 నిమిషాలు మాట్లాడితే మనసు కుదుటపడుతుంది. తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలకు వెళ్తూ తీరిక లేకుండా ఉంటే.. బంధువులు లేదా స్నేహితులతో కొంత సమయం గడపాలి.

■ యువత ఎక్కువగా చదువు, ప్రేమ, పెళ్లి సంబంధిత విషయాల్లో ఆవేశంలో పరిస్థితులను అర్థం చేసుకోకుండా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. మనసులో ఆలోచనలు, సమస్యలను సన్నిహితులతో పంచుకుంటే.. అవతలి వ్యక్తులు దూరదృష్టితో ఆలోచించి దిశానిర్దేశం చేయగలరు.

■ ఏ విషయమైనా పంచుకునేలా చిన్నప్పటి నుంచే ఒకరిద్దరు స్నేహితులుండాలి. వారి సహకారంతో ఒక్కోసారి సమస్య నుంచి బయటపడేందుకు వీలుంటుంది.

■ ఆత్మహత్య ఆలోచనలు వస్తే స్వతహాగా కుదుటపడటం నేర్చుకోవాలి. శ్వాస వ్యాయామాలు చేస్తే చాలా వరకు ఉపశమనం లభిస్తుంది. జేపీఎంఆర్ (జాకోబ్‌సన్స్ ప్రొగ్రెస్సివ్ మజిల్ రియాక్షన్), యోగా, ధ్యానం అలవాటు చేసుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది.

■ 10 రోజులకుపైగా మానసిక ఒత్తిడికి గురై, ముభావంగా, విచారంగా ఉన్నా, నిద్ర పట్టకపోయినా, ఆకలి తగ్గిపోయినా.. డిప్రెషన్‌లోకి వెళ్తున్నట్లు గుర్తించాలి. వెంటనే కౌన్సెలర్‌తో మాట్లాడి సలహాలు తీసుకోవాలి. అప్పటికీ కుదుటపడకపోతే వైద్యులను సంప్రదించాలి.

జిల్లాలో పెరుగుతున్న బలవన్మరణాలు

కారణాలు	ఆత్మహత్యలు
అనారోగ్యం	74
కుటుంబ సమస్యలు	59
మాదక ద్రవ్యాలకు బానిసై...	55
అప్పులు	46
ప్రేమ సంబంధిత	22
మానసిక సమస్యలు	18
వివాహ సంబంధిత	10
ఇతర కారణాలు	29

✦ మరో 136 మంది మరణాలకు కారణాలు స్పష్టంగా వెలుగులోకి రాలేదు.

మాట్లాడితే మార్పు వస్తుంది... ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు తరచూ పిల్లలను పర్యవేక్షిస్తుండాలి. వారు ఆందోళనగా కనిపిస్తే నెమ్మదిగా మాట్లాడి, సమస్య తెలుసుకోవాలి. నిద్రలేమి, ప్రవర్తనలో మార్పుల వల్ల యువత ఎక్కువగా డిప్రెషన్‌లోకి వెళ్తున్నారు. అలాంటి వారిని గుర్తిస్తే బలవన్మరణానికి గురి కాకుండా నివారించడానికి వీలుంటుంది. –డాక్టర్ ప్రసన్న కుమార్, మానసిక వైద్య నిపుణులు, ప్రభుత్వ మానసిక ఆసుపత్రి

ఇటీవల జాతీయ నేర గణాంకాల సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. నగరంలో 2023లో 449 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2022లో 461 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు.

శిరస్త్రాణం లేదా.. లైసెన్స్ రద్దే!

మాధవధార, న్యూస్‌టుడే: శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడిపి, ప్రమాదాల బారిన పడిన వారిలో 80 శాతం మంది చోదకులు మృతి చెందుతున్నారు. తలకు తీవ్రగాయాలై చనిపోతున్నట్లు రోడ్డు భద్రతా కమిటీ నివేదికలు చెబుతున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, ఇతర నిబంధనలను పక్కాగా అమలు చేయటానికి అధికారులు చర్యలు చేపట్టారు.

✦ వాహన చట్టం ప్రకారం శిరస్త్రాణం లేకుండా మొదటి సారి పట్టుబడితే రూ.1,035 జరిమానా విధించి, మూడు నెలలు పాటు తాత్కాలికంగా లైసెన్సును రద్దు చేస్తారు. రెండో సారి చిక్కితే ఆరు నెలలు, మూడో సారీ పట్టుబడితే లైసెన్సును శాశ్వతంగా రద్దు చేస్తారు. మొదటి మూడు నెలల్లోనే మూడు సార్లు పట్టుబడితే ఆ సమయంలోనే లైసెన్సును రద్దు చేయనున్నారు. ఒక వేళ లైసెన్సు లేకుండా వాహనం నడిపి పట్టుబడితే వాహనాన్ని సైతం సీజ్ చేస్తారు.

✦ 2024 సెప్టెంబరు నుంచి 2025 డిసెంబర్ 30 వరకు రద్దు కోసం రవాణా శాఖకు వచ్చిన లైసెన్సులు: 1,49,189. **రద్దు చేసినవి:** 69,583

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలెంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్
రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే
ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255, 9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే | ప్రతి ఆదివారం శెలవు

PATIL RAIL INFRASTRUCTURE Pvt.Ltd.
Job Vacancy
Required Staff in Railway Projects Duvvada to Rajahmundry
● Site Engineers (Exp.1-5 Yrs) - 6 Nos.
● Site Supervisors (Exp. 0-3 Yrs) - 10 Nos.
Qualification: ITI/ Diploma/ Intermediate
Benefits: Accommodation and Food Provided by Company.
Civil Experience will be Preferred. Interested Candidate
Please Send CV to sravankumar@patilgroup.com
+91 99123 44563 + 91 9621351364. Singarayakonda

పర్యాటకం అదిరింది.. ఆదాయం పెరిగింది!

ఈనాడు, విశాఖపట్నం

విశాఖ, అరకు పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల తాకిడి పెరిగింది. పర్యాటక శాఖకు ఆదాయం ఆశించిన స్థాయిలో పెరిగింది. గత ఏడాది ఇదే సీజన్‌కు డివిజన్ నుంచి రూ.8 కోట్లు వస్తే ఈసారి రూ.9 కోట్లకుపైగా వచ్చింది. కొవిడ్-19 తర్వాత ఒక సీజన్‌లో విశాఖ డివిజన్‌కు ఆదాయం ఈ స్థాయిలో రావడం ఇదే మొదటిసారి.

▮ విశాఖలో పర్యాటక ప్రాంతాలకు అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలు కీలకం. రాష్ట్రం నుంచే కాకుండా...ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్రాల నుంచి ఎక్కువగా వస్తారు. వాతావరణం కూడా అనుకూలించింది. సందర్శకుల్లో చాలా మంది పర్యాటకాభివృద్ధి సంస్థ రిసార్టుల్లో ఉండేందుకు ఆసక్తి చూపారు. గత డిసెంబరులో దాదాపు అన్ని రోజుల్లోనూ విశాఖ, అరకు, అనంతగిరిలోని గదులు నిండిపోయాయి.

▮ విశాఖలోని అప్పూఘర్ హరితా హోటల్‌ను పునరుద్ధరించిన తర్వాత ఆక్యుపెన్సీ బాగా పెరిగింది. గత ఏడాది అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో రూ.14.61 లక్షల ఆదాయం వస్తే ఈ ఏడాది ఆ మూడు నెలల్లో రూ.1.46 కోట్లు వచ్చింది. అరకులోని మయూరి రిసార్టు నుంచి గత ఏడాది రూ.1.34 కోట్లు వస్తే ఈ సీజన్‌లో రూ.1.68 కోట్లు వచ్చింది.

బొర్రా గుహల వద్ద పర్యాటకుల సందడి

ప్రత్యేక ప్యాకేజీలపై దృష్టి: పర్యాటకుల నుంచి ఏపీటీడీసీ హోటళ్లకు డిమాండ్ పెరిగింది. పర్యాటక ప్రాంతాల్లో సాహస విన్యాసాలను ప్రారంభిస్తున్నాం. రుషికొండ బీచ్‌లో జల క్రీడలతో పాటు విహంగ వీక్షణకు పారామోటరింగ్ నిర్వహిస్తున్నాం. టూర్ ప్యాకేజీలకు సంబంధించి కొత్త బస్సులు తీసుకుంటే ఆదాయం మరింత పెరుగుతుంది. దానిపై దృష్టిసారిస్తున్నాం.
– జి.జగదీష్, డీవీఎం, ఏపీటీడీసీ

ఆదాయం ఇలా (రూ.లక్షల్లో-అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలకు)

యూనిట్	2024-25	25-26
ఏపీటీడీసీ హోటళ్లు	465	588
బొర్రా గుహలు	277	236
జల క్రీడలు	48.71	58.4
ప్యాకేజీలు	46.92	33.23

ఆధునిక వసతులు.. చికిత్సలు!

కేజీహెచ్ ఎముకల విభాగంలో సేవలిలా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్‌లో ఎముకల విభాగానికి ఇటీవల అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చారు. నిపుణులైన వైద్యులతో ప్రతి నెలా సుమారు 9 వేల మందికి ఓపీ సేవలు అందిస్తూ, మరో 400 మందికి కీలకమైన శస్త్రచికిత్సలు చేస్తూ బాధితులకు సాంత్వన చేకూర్చుతున్నారు.

పడకలు..సేవలు

▲ 180 పడకలతో కూడిన వార్డు, ఆధునిక పరికరాలతో సిద్ధం చేసిన ఆపరేషన్ థియేటర్, ఆరు పడకలతో కూడిన ట్రామా ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఉన్నాయి.

▲ బాధితులకు అవసరమైన ఎక్స్‌రే, సీటీస్కాన్, ఎంఆర్‌ఐ స్కాన్ వంటి పరీక్షలతో పాటు అన్ని రకాల రక్త, మూత్ర పరీక్షలు ఉచితంగా చేసి, మెరుగైన సేవలు అందిస్తున్నారు.

▲ ఇక్కడి ఎముకల విభాగానికి అనుబంధంగా పెదవాల్తేరులోని రాణిచంద్రమణిదేవి ఆసుపత్రి పిల్లల ఎముకల వైద్యసేవలకు కీలకపాత్ర పోషిస్తోంది. సెరెబ్రల్ పాల్సీ, పోలియో, ఇతర న్యూరోమస్కులర్ వంటి సమస్యలకు ఇక్కడ చికిత్స అందిస్తున్నారు.

▲ 'బాధితుల అవసరాలకు అనుగుణంగా సమగ్ర ఆర్థోపెడిక్ సేవలు అందిస్తున్నారు. పిల్లలకు పీడియాట్రిక్ ఆర్థోపెడిక్స్, ఎముకల క్యాన్సర్‌కు ఆర్థోపెడిక్ ఆంకాలజీ, మోకాలు, తుంటి ఎముక మార్పిడికి ఆర్థోప్లాస్టీ, తక్కువ చీలికలతో చేసే చికిత్సలకు ఆర్థోస్కోపీ, పుట్టుకతో, ఆ తర్వాత ఏర్పడే వైకల్యాల సవరణకు డీఫార్మిటీ కరెక్షన్, వెన్నెముక సమస్యలకు స్పైన్ క్లీనిక్, అగ్నిప్రమాద గాయాలకు ట్రామా క్లీనిక్ వంటి విభాగాలు అందుబాటులో ఉన్నాయి' అని విభాగం **అధిపతిగా డాక్టర్ టి.భవానీప్రసాద్** పేర్కొన్నారు.

బెల్లం మార్కెట్ కళకళ

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్ శుక్రవారం కళకళలాడింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు తీసుకువచ్చిన బెల్లం దిమ్మలతో యార్డు నిండిపోయింది. 11,556 దిమ్మలు అమ్మకం చేశారు. దీని విలువ దాదాపు రూ. 70 లక్షలు ఉంటుందని అంచనా. మార్కెట్‌కు ఆగస్టు నుంచి సీజన్ ప్రారంభమవుతుంది. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక బెల్లమని వ్యాపారులు తెలిపారు. వీటి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రత్యేక రకం క్వింటా రూ. 4,590 ధర పలికింది. తరువాతి రకాల సైతం రూ. 3,300కు అమ్మకం చేశారు. ఇక్కడ నుంచి బెల్లం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు బెంగాల్, ఒడిశా ప్రాంతాలకు ఎగుమతి అవుతుంది. సంక్రాంతి సీజన్ కావడంతో డిమాండ్ పెరిగింది.

వంట గ్యాస్ లీకుతో భయాందోళన

సిలిండర్‌ను బయటకు తీసుకొచ్చిన అగ్నిమాపక సిబ్బంది

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జగదాంబ కూడలి సమీపంలోని ఓ ఇంట్లో వంట గ్యాస్ లీకవడంతో స్థానికులు భయాందోళనతో పరుగులు తీశారు. యల్లమ్మతల్లి ఆలయం వీధిలోని అపార్ట్‌మెంట్ రెండో అంతస్తులో ఉంటున్న ఓ మహిళ శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో గాజువాక వెళ్లారు. అప్పటి నుంచి ఇంట్లోని సిలిండర్ నుంచి గ్యాస్ లీకవుతూనే ఉంది. స్థానికులు భయాందోళనతో రోడ్లపైకి వచ్చారు. గ్యాస్ లీకు ఎక్కడి నుంచో తెలియక విద్యుత్తు దీపాలు ఆర్పేసి పోలీస్‌స్టేషన్, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. రాత్రి 7 గంటలకు అగ్నిమాపక సిబ్బంది వచ్చి లీకేజీని గుర్తించారు. చాకచక్యంగా సిలిండర్‌ను బయటకు తీసుకొచ్చి లీకును అరికట్టారు. మహిళ ఇంటికి రాగానే, పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఏడాదిలో ఒకసారి ఏదైనా ఒక నగరంలో లగ్జరీ బ్రాండెడ్ గార్మెంట్స్ మరియు ఫుట్‌వేర్ వార్షిక స్టాక్ క్లియరెన్స్ సేల్‌ను మా కంపెనీ నిర్వహిస్తుంది. దుబాయ్, సింగపూర్, ముంబై మరియు ఢిల్లీలో మా వార్షిక సేల్‌కు మంచి స్పందన వచ్చినందున ఈ సంవత్సరం విశాఖపట్నంలో దీనిని మేము నిర్వహిస్తున్నాం. ఏదేని బ్రాండెడ్ మరియు ఆన్‌లైన్ షాపింగ్ స్టోర్స్‌తో పోల్చినా ఇది అతి తక్కువ ధరలకే అందించే విక్రయం అని ఖచ్చితంగా చెప్పగలం. 80% నుండి 90% వరకు తగ్గింపు కలదు మరియు అన్ని రకాల పరిమిత తాజా స్టాకు విక్రయానికి ఉంది. వినియోగదారులు ఇటువంటి అతిపెద్ద అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు ఎప్పుడూ ఎదురు చూస్తుంటారు. వినియోగదారుల షాపింగ్ ఆహ్లాదం కొరకు ఉ.9.00 నుంచి రా.10.00 గం.వరకు ఉండే విక్రయం అంతకన్నా ఒక గంట ముందే ప్రారంభం అవుతుంది. ఈ అమ్మకంలో పోల్చిచూసే ధరలు కేవలం 6 ఐటంలకు మాత్రమే ఇవ్వబడ్డాయి...
బ్రాండెడ్ జీన్స్ MRP 3495/- - 9995/- సేల్ ఆఫర్ వరకు 1200/-
లగ్జరీ బ్రాండెడ్ షర్ట్స MRP 2495/- - 9995/- సేల్ ఆఫర్ వరకు రూ. 1000/-
టీ-షర్ట్స MRP 995/- - 2495/- సేల్ ఆఫర్ వరకు రూ. 200-1000
లేడీస్ బ్రాండెడ్ కుర్తీస్ MRP 995/- - 3395/- సేల్ ఆఫర్ వరకు రూ. 500/-
కిడ్స్ బ్రాండెడ్ దుస్తులు MRP 2495/- - 2495/- సేల్ ఆఫర్ వరకు రూ. 350/-
బ్రాండెడ్ షూస్ MRP 3995/- - 9995/- సేల్ ఆఫర్ వరకు రూ. 1200/-
More than 60 Counters of 35,000 Garments & Footwear to choose from
అమ్మకం 5 రోజులు: శనివారం నుండి బుధవారం - 3, 4, 5, 6 & 7 జనవరి 2026
వేదిక: పామ్ బీచ్ హోటల్
బీచ్ రోడ్, వుడాపార్క్ సమీపాన, 505, బీచ్ రోడ్, కిర్లంపూడి లేఔట్, చిన్న వాల్తేరు, పాండురంగాపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
● ఉచిత ప్రవేశం/ పార్కింగ్ ● సమయం: ఉ.9.00 గం.నుండి రా.10.00 గం. వరకు ● కార్డులు/ డిజిటల్ చెల్లింపు ఆమోదించబడును. ● లగ్జరీ గార్మెంట్

(c) eenadu

5న 'ఈఎస్ఎల్' ఫైనల్ పోరు

▲ అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్న జట్లు
▲ ఆసక్తిగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025'

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు- ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు- స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' టోర్నీలో ఫైనల్ పోరు సోమవారం (ఈనెల 5న) జరగనుంది.

▲ జూనియర్స్ విభాగంలో విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) కళాశాల జట్టుతో కైట్స్ జూనియర్ కళాశాల జట్టు తలపడుతుంది. మహిళల విభాగంలో ఆదిత్య డిగ్రీ కళాశాల (గోపాలపట్నం) జట్టుతో విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల జట్టు పోటీ పడనుంది. సీనియర్స్ విభాగంలో ఫైనల్‌కు చేరిన గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు... శనివారం జరిగే సెమీస్‌లో గెలుపొందే జట్టుతో ఆడుతుంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల్లో ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు బౌలర్ జి.సురేష్ (4 వికెట్లు) 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా ఎంపికయ్యాడు.

▲ డాక్టర్ లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాల 'వర్సెస్' శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల (సీనియర్స్) : తొలుత డాక్టర్ లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. జట్టులో జీవీఎస్‌డీ.మణికంఠ 30, సీహెచ్.శ్రావణ్‌కుమార్ 10 పరుగులు చేశారు. శ్రీ కశ్యప్ జట్టు బౌలర్లు జి.శ్రీకర్ రెండు వికెట్లు తీయగా, నాయుడు, సతీష్ చెరో వికెట్ తీశారు. తర్వాత శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల జట్టు 9.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసింది. జట్టులో సుధీర్ 17, ఎన్.సతీష్ 16, శ్రీకర్ 10 పరుగులు చేశారు. బుల్లయ్య జట్టు బౌలర్లు నిశ్వాస్ రెండు వికెట్లు, శ్రీవర్ధన్ ఓ వికెట్ తీశారు.

గెలుపొందిన శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల జట్టు (సీనియర్స్)

విజయం సాధించిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ-పాలిటెక్నిక్ (జూనియర్స్)

▲ విశాఖ పాలిటెక్నిక్ కళాశాల 'వర్సెస్' సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాల (జూనియర్స్) : మొదట సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 59 పరుగులు చేసింది. జట్టులో జి.అంజినికుమార్ 26, టి.భరత్ 10 పరుగులు చేశారు. విశాఖ పాలిటెక్నిక్ కళాశాల బౌలర్లు నరేష్, జగదీష్, హేమసుందర్ తలో వికెట్ తీశారు. అనంతరం విశాఖ పాలిటెక్నిక్ జట్టు 9 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 62 పరుగులు చేసింది. జట్టులో ఎ.బాలభద్ర 22, జి.పవన్‌సాయి 10 పరుగులు చేశారు. సాంకేతిక జట్టు బౌలర్లు ప్రవీణ్ 2 వికెట్లు, భరత్, శ్రీనివాస్ చెరో వికెట్ తీశారు.

▲ అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ 'వర్సెస్' ఆంధ్ర మెడికల్ కళాశాల (సీనియర్స్) : అనిల్ నీరుకొండ జట్టు 10 ఓవర్లలో 72 పరుగులు చేసి ఆలౌటైంది. జట్టులో డి.అనిల్‌కుమార్ 17, కె.హరికృష్ణ 16 పరుగులు చేశారు. ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు బౌలర్లు జి.సురేష్ 4, యోగేంద్ర 3, దివ్యాన్షు 2 వికెట్లు తీశారు. తర్వాత ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు 8 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. జట్టులో బి.అంబేడ్కర్, బి.వేణుగోపాల్ చెరో 22 పరుగులు చేశారు.

గెలుపొందిన ఆంధ్ర మెడికల్ కళాశాల జట్టు (సీనియర్స్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

జి.సురేష్ (4 వికెట్లు)

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Gift Partner
KL UNIVERSITY
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner
Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

నేటి మ్యాచ్ (03-01-26)

▲ ఉదయం 8 గంటలకు : ఆంధ్ర మెడికల్ కళాశాల × శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల (సీనియర్స్)

04.01.26 ఆదివారం మ్యాచ్‌లు లేవు

05-01-26న జరిగే ఫైనల్ మ్యాచ్‌లు

▲ ఉదయం 8 గంటలకు : విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) × కైట్స్ జూనియర్ కళాశాల(జూనియర్స్)
▲ 10 గంటలకు : ఆదిత్య డిగ్రీ కళాశాల(గోపాలపట్నం)× విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (మహిళల విభాగంలో..)
▲ మధ్యాహ్నం 12 గంటలకు : గీతం డీమ్డ్ యూనివర్సిటీ జట్టు × శనివారం జరిగే మ్యాచ్‌లో విజేత జట్టు.

సఫ్దర్ హాష్మీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తమిళ యువ దర్శకుడు రాజు మురుగన్, తదితరులు

ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కమ్యూనిస్టు, సోషలిస్టు భావజాలాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తమిళ యువ దర్శకుడు, రచయిత రాజు మురుగన్ అన్నారు. ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న సీఐటీయూ జాతీయ మహాసభల్లో శుక్రవారం సాయంత్రం ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై మరిన్ని పోరాటాలు చేపట్టాలని కోరారు. కళలకు ఎల్లలు లేవన్నారు. వీధినాటకాల వైతాళికుడు సఫ్దర్ హాష్మీని అంతమొందించినా ఆయన కళారూపాలు ఏవీ కనుమరుగు కాలేదని గుర్తు చేశారు. సీఐటీయూ రాజీలేని పోరాటాలు చేస్తుండటం అభినందనీయమన్నారు. యువ దర్శకుడు అట్టాడ సృజన్ మాట్లాడుతూ జీవన శైలిలో కమ్యూనిస్టు పద్ధతులను అలవాటు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సాధారణ జీవనం ఓ పోరాటంగా మారిందన్నారు. పార్వతీపురం కుట్రకేసు కథాంశంగా సినిమా తీయాలని తన ఆకాంక్ష అని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు, ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్, డి.వై.ఎఫ్.ఐ. రాష్ట్ర కార్యదర్శి రామన్న, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్, శ్రామిక ఉత్సవ్ కన్వీనర్ రమాప్రభ తదితరులు పాల్గొన్నారు.

4న సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు రాక

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : విశాఖపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, దివంగత సీనియర్ న్యాయవాది ఎంకే.సీతారామయ్య చిత్రపటాన్ని ఆదివారం ఉదయం జిల్లా కోర్టు ప్రాంగణంలోని నూతన భవనంలో ఆవిష్కరించనున్నారు. న్యాయవాదుల సంఘం అధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఆయనతో పాటు, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సీహెచ్.మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ రవి చీమలపాటి, జస్టిస్ వి.శ్రీనివాస్, జస్టిస్ టి.మల్లికార్జునరావు, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, జస్టిస్ ఎ.హరిహరనాథశర్మ, జస్టిస్ జి.తుహీన్‌కుమార్, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ డీవీఎస్ఎస్.సోమయాజులు, జస్టిస్ వీఆర్‌కె.కృపాసాగర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్, తదితరులు పాల్గొంటారని సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.పార్వతీనాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

'జీఆర్‌టీ'లో స్వర్ణ సంక్రాంతి రాయితీలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : సంక్రాంతి నేపథ్యంలో 'జీఆర్‌టీ' జ్యువెలరీస్‌లో 'స్వర్ణ సంక్రాంతి' రాయితీలు అందుబాటులో ఉన్నాయని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు జీఆర్.ఆనంద్ అనంత పద్మనాభన్, జీఆర్.రాధాకృష్ణన్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బంగారు ఆభరణాల 'వీఏ'పై 20 శాతం, డైమండ్, అన్‌కట్ డైమండ్ ఆభరణాల్లో (సాలిటైర్లు మినహా) డైమండ్ విలువపై 25 శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు. వెండి వస్తువుల 'వీఏ'పై 25 శాతం, ఆభరణాల ఎమ్మార్పీపై 10 శాతం, ప్లాటినం ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 30 శాతం తగ్గింపు వర్తిస్తుందన్నారు.

114 ఆమోదం.. 25 వాయిదా..!

వాడీవేడిగా 'స్థాయీ' సమావేశం

సమావేశంలో మేయర్ పీలా శ్రీనివాసరావు, సభ్యులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'స్థాయీ' సమావేశంలో 139 అంశాలపై వాడీవేడిగా చర్చ జరిగింది. ప్రధాన అజెండాలో 87 అంశాలు, టేబుల్ అజెండాలో 52 అంశాలను ప్రతిపాదించారు. మొత్తం 139లో 25 అంశాలను వాయిదా వేసిన సభ్యులు, మిగిలిన 114 అంశాలకు ఆమోదం తెలిపారు. ★ యోగాంధ్ర నిర్వహణ సందర్భంగా వీఐపీలకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్లలో ఒక్కోదానికి రూ.6,600 నుంచి రూ.16 వేలు చొప్పున అద్దె చెల్లించే ప్రతిపాదన అంశాన్ని వాయిదా వేశారు. మరుగుదొడ్లకు సంబంధించి గత సమావేశంలో సూచించిన విధంగా అధికారులు సమాచారం ఇవ్వాలని స్థాయీ సభ్యుడు రాపర్తి కన్నా కోరారు. ప్రధాన వైద్యాధికారి సెలవులో ఉండటంతో, మిగిలిన అధికారులు సంతృప్తికర సమాధానం ఇవ్వకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు మేయర్, స్థాయీ ఛైర్మన్ పీలా శ్రీనివాసరావు ప్రకటించారు. ★ మెకానికల్ విభాగం ద్వారా పారిశుద్ధ్య వాహనాల మరమ్మతులకు రూ.47 లక్షలు ఖర్చు చేయడానికి ప్రతిపాదించిన అంశంతో పాటు, 2024-25 ఏడాదిలో బుచ్చిరాజుపాలెం నిరాశ్రయ కేంద్రంలో పని చేసిన వారికి వేతనాలు ఇచ్చే ప్రతిపాదనను స్థాయీ సంఘం తిరస్కరించింది. ★ సమావేశంలో స్థాయీ సభ్యులు కొణతాల నీలిమ, గంకల కవిత, దాడి వెంకట రమేష్, మొల్లి హేమలత, సేనాపతి వసంత, గేదెల లావణ్య, మాదంశెట్టి చినతల్లి, మొల్లి ముత్యాలనాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు. యూసీడీ పీడీ సమావేశానికి హాజరుకాకపోవడంపై సభ్యులు ప్రశ్నించారు.

జగదాంబ థియేటర్ కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
ఈ క్రింది చిట్ గ్రూపులు మా అనకాపల్లి బ్రాంచి వద్ద లభించును

చిట్ (గ్రూపు)	వ్యవధి నెలల్లో	నెలవారీ వాయిదా	చిట్ విలువ
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000

తదుపరి వివరాల కొరకు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎం. సుధీర్ గారిని సంప్రదించగలరు.
మొబైల్ నెం.లు 80082-46969, ల్యాండ్‌లైన్: 08924-224988.

సాగరతీరాన పల్లవించిన ఆనంద తాండవం..!

ఘనంగా అంతర్జాతీయ సంప్రదాయ నృత్య కాంగ్రెస్ వేడుకలు

కళాకారులతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, నిర్వాహకులు కె.వి.సత్యనారాయణ, విక్రమ్‌గౌడ్ తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖను సాంస్కృతిక రాజధానిగా అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో రెండు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సంప్రదాయ నృత్య కాంగ్రెస్ (ఐ.టి.డి.సి.) ఛాప్టర్2-2026 కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్‌లోని రవీంద్రభారతి తరహా ఆడిటోరియంను త్వరలో విశాఖలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నృత్య కాంగ్రెస్ ఛైర్మన్ కె.వి.సత్యనారాయణ మాట్లాడుతూ గంటాశ్రీనివాసరావు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు 300 మంది కూచిపూడి కళాకారులకు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా అవకాశం కల్పించారన్నారు. మణిపూర్ నృత్యకళాకారిణి, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దర్శిని జవేరి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంప్రదాయ కళలకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. కూచిపూడి, భరతనాట్యం లాంటి కళలను భావితరాలకు అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. నృత్య కాంగ్రెస్‌కు ఎనిమిది దేశాల నుంచి కళాకారులు వచ్చారని నిర్వాహకులు బత్తిన విక్రమ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన రామాయణ ఘట్టం నృత్యరూపకం విశేషంగా ఆకట్టుకుంది. సాయంత్రం అమెరికాకు చెందిన స్వాతి గుండపునేని అట్లూరి బృందం ప్రదర్శించిన సిద్ధి వినాయక, ఆనంద తాండవం నృత్యాలు అలరించాయి. తెలంగాణకు చెందిన ఎల్.చంద్రశేఖర్ స్త్రీ వేషధారణలో ఆంధ్రనాట్యం ప్రదర్శించి సభికుల మన్ననలు అందుకున్నారు. అనంతరం బ్రెజిల్ దేశస్థులు బలదేవ్, కమలాక్షి చేసిన భక్తి గీతాలాపన ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాకారులు సాయివెంకటేష్ (కర్ణాటక), అనుపమ మోహన్ (కేరళ), పి.రమాదేవి, ఎం.భారతి, సాజిన్(తెలంగాణ), కె.బాలకృష్ణ (తమిళనాడు), గంగాణి (న్యూఢిల్లీ) పాల్గొన్నారు.

20 ఏళ్ల జైలు.. రూ.25 వేల జరిమానా

బాలికపై లైంగికదాడి కేసులో తీర్పు

విశాఖలీగల్, న్యూస్‌టుడే : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నేరం రుజువు కావడంతో... నిందితుడికి, సహకరించిన నిందితురాలికి చెరో 20 ఏళ్ల జైలుశిక్ష, చెరో రూ.25వేల జరిమానా విధిస్తూ పోక్సో న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. నిందితులు చెల్లించే జరిమానాలో రూ.40 వేలను బాధితురాలికి పరిహారంగా ఇవ్వాలని సూచించారు. శుక్రవారం పోక్సో న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించిన కేసు వివరాలివి. విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఓ కుటుంబం భీమునిపట్నంలో ఉంటోంది. ఆ కుటుంబానికి చెందిన బాలిక (15) పదో తరగతి చదువుతోంది. భీమునిపట్నానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు హేమలత బాధిత చిన్నారితో పరిచయం పెంచుకుంది. గత ఏడాది ఏప్రిల్‌లో బాలికను చేపల తిమ్మాపురం తీసుకెళ్లింది. అక్కడ అదే గ్రామానికి చెందిన నూకరాజు అలియాస్ రాజు(32) ఉన్నాడు. 'రాజు నిన్ను ఇష్టపడుతున్నాడు... పెళ్లి చేసుకుంటాడు' అని మాయమాటలు చెప్పి, బాలికను అక్కడే విడిచిపెట్టి హేమలత వెళ్లిపోయింది. అనంతరం నిందితుడు బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. రెండు రోజుల తర్వాత విషయం తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్షవిధించారు.

మద్యం మత్తులో గొడవ.. ఒకరి మృతి

మైలపల్లి దిలీప్ (పాతచిత్రం)

మాధవధార, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఇరువురు మధ్య జరిగిన గొడవలో ఒకరు మృతి చెందారు. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్ఏడీ దరి వినోద్‌నగర్ ప్రాంతానికి చెందిన మైలపల్లి దిలీప్(38) స్లాబ్ సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం తన స్నేహితులు దారపు రమణ, బాలరాజు కలిసి విమాన్‌నగర్‌లోని రైల్వే అండర్ బ్రిడ్జి కిందకు వెళ్లి మద్యం తాగారు. రమణ, బాలరాజు అక్కడ నుంచి ఇంటికి వెళ్లిపోగా దిలీప్ మాత్రం అక్కడే ఉండిపోయాడు. పక్కనే రైల్వే ప్రహరీ పనులు నిమిత్తం వేరే రాష్ట్రం నుంచి వచ్చిన కొంత మంది వ్యక్తులు అక్కడ రేకుల షెడ్డు వేసుకొని నివాసముంటున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా వారు కూడా మద్యం తాగి పాటలు పెట్టుకొని డ్యాన్స్ చేస్తున్నారు. దిలీప్ కూడా కొంతసేపు వారితో డ్యాన్స్ చేశాడు. కొంత సమయం తర్వాత వారితో వాగ్వాదం జరిగింది. దీంతో ఒక వ్యక్తి పక్కనే ఉన్న కర్రతో దిలీప్ తలపై గట్టిగా కొట్టి పరారయ్యాడు. తలకు గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. దిలీప్ ఎంతకీ ఇంటికి రాకపోవడంతో రమణ వెనక్కి వచ్చి చూడగా అపస్మారక స్థితిలో ఉన్న దిలీప్‌ను చూసి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత మృతి చెందాడు.

★ స్నేహితుల్లో ఒక వ్యక్తితో దిలీప్‌కు గొడవలు ఉన్నాయని అతనే చంపించాడని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. అక్కడ పనిచేస్తున్న బిహార్, ఝార్ఖండ్ వాసులను విచారించారు. స్నేహితులు కాకుండా బయట వ్యక్తి కొట్టడంతో మృతి చెందాడని విచారణలో తేలింది. మృతి చెందిన దిలీప్‌కు ఐదేళ్ల క్రితం వివాహమైంది. మూడేళ్ల పాప పునర్విక ఉంది. భార్య చంద్రిక ప్రస్తుతం నాలుగు నెలల గర్భిణి. ఇంటి యజమాని మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

చికెన్ ధరలు
(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	133	130
లైవ్	160	150
డ్రెస్డ్	232	270
స్కిన్‌లెస్	264	280

EENADU eClassifieds

BUSINESS SERVICES
లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.
శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును. అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE
Coffee Shop for Sale. Reputed Franchise Outlet Ownership transfer only (Rented Primises). Opp. Sampathvinayaka Temple, CBM Compound. ✆ 7993712165, 8466079792.

EDUCATION
CRT, English Skills & Personality Development. Excellent Coaching with Multimedia Approach. Cont: 7780580303.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై ఉభయగోదావరి జిల్లాల్లో, వైజాగ్, విజయవాడ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 9396999669
ఆంధ్రప్రదేశ్‌లోGovt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదాలేదా నెలవారీవడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి 7386201191

PEOPLE CARE
OLD AGE HOME
గోల్డెన్ హోమ్ & హాస్పిటల్ Ex.ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సేవ్వ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086

REAL ESTATE
FLAT FOR SALE
MADHURAWADA
Madhuawada Chandrampalem E/F 1180 Sft. Furnished 2BHK 10Yrs. Old Flat Near NH-16 For Sale. Cont: 8125920193.
MVP COLONY
3B/R 2025 Sft. Delux Flats, Each Floor one Flat at MVP Sector-VI, Ready to Occupy. Contact: A.S.Rao. ✆ 8885556575.
SIRIPURAM
Excellent Three bedroom Flat 1212 Sft, Four Car Parkings, Full Granite flooring at prime area CBM Compound Near Sampath Vinayak temple. Contact: 9492569999
SEETHAMMADHARA
Rs.6999/Sft 3bhk Smart Flat 2450 sft Google Automation, Touch Swiches, Glass Lift, Generator, 2 parking. Ph: 7893126804

GENERAL
Chinawaltair Road Opp. 3Town Police Station 3BHK E/W 1539 Sft. Ready to Occupy in 3 Months Contact: 9573493811.

PREMIUM FLATS FOR SALE
READY TO OCCUPY
GATED COMMUNITY
In the HEART of The City
* Terms & Conditions Apply
PEDDAWALTAIR, VISAKHAPATNAM
LIMITED FLATS AVAILABLE
CONTACT: 7382516799 9290926882 6281980348
E-Mail: customers.gayathriestates@gmail.com

2BHK 1125 Sft. East & West Facing Flats for Sale at Pineapple Colony, Arilova with Car Park. 7396663627, 9985746625.

HOUSE FOR SALE
MURALINAGAR
266 Sqyds East Face Individual Old House Sale. Prime Locality, Muralinagar. Only Direct Parties Contact : 9000720732.

LAND FOR SALE
CHODAVARAM
Excellent Farmland 2 acres, with 2000 Sft G+1 guest house, 1000 Red Sandalwood trees and Srigandham plantation. 12 years old At Kandipudi village chodavaram. Contact: 9492569999, 9951606106.
GENERAL
పూసపాటిరేగ మం గోవిందపురం రోడ్డు, హైవేకి ½km తార్రోడ్డుఫేసింగ్ 9 ఎకరాలు కొబ్బరితోట & 4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం. 9440255187.

PLOT FOR SALE
BHOGAPURAM
CMR Gold Fields @ Savaravilli-Jn towards Sun-ray resort road premium Plots E/N facing 251, 267, 402, 533 Sq.yds 8309646918.
MADHURAWADA
మధురవాడ IT కంపెనీ Concentrix కి 2KM దూరంలో SKML లేఅవుట్ నందు 101.25+103.25 (204.50) సౌత్‌ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 9493694567.

GENERAL
VMRDA LP Housing Plots 167, 200, 220, 400, 600 S.Yds. SRO Sabbavaram-AKP Rd. Nr. Edu Hub @ Pallavanipalem, Gbvrm. Sport Reg./ Loan. ✆ 9346516388.

COMMERCIAL SPACE FOR SALE
GENERAL
1570 sft +100 sft car parking. Sri Vyshnavi Enclave, NAD Junction. Front open bike parking. ✆ 7702621117

TO LET
KURMANNAPALEM
TO-LET
A) 4 - BHK, Green City Heights @ VPL Green City, VADLAPUDI
B) 3 - BHK, Fully Furnished with A/C, Green City Heights @ VPL Green City, VADLAPUDI
✆ 98487 71300

COMMERCIAL
MURALINAGAR
1500 Sft. G/F & F/F Each Comml. Space Suitable for Banks/ Offices Opp. Vaibhava Venkateswara Temple, Muralinagar. ✆ 9849261662
2000 Sft Commercial Space for Rent (G/F) Full or Partial at Varma Complex Jn., Muralinagar. ✆ 9849128228.

JOBS
Jobs: A well established Real Estate Company is looking for *Team Leaders (One Year Experience in any Marketing) *Marketing Executives: Part Time/ Full Time (M/F) Preferably Retd. Employees/ LIC Agents/ Homemakers/ above 30 Yrs. MFA+ Commission. 9346202030, 7675964466.

RECRUITMENT
Are you RETIRED but not "TIRED"
A Leading MNC Looking for New Operations In Vizag
Age Limit: 55 yrs to 70 yrs (Male/Female).
A Great Opportunity for Retired Government / (State & Central) / Private Employees.
Offering An exciting Opportunity to attend "FREE" ONE DAY WORKSHOP for exploring the New Trending Opportunities in VIZAG exclusive for Retired Government (State & Central) / Private Employees.
NOTE: This Workshop Timings is from 9am to 3pm. (Breakfast, Lunch & Evening Snacks will be provided during training).
Call between 10AM to 7PM HR Ph: 83096 55089.
Kalyani, Aishwarya Towers, R&B Jn., Nr. NAD Kotha Road, Vizag.

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం||లు పైబడిన M/F హౌస్‌వైవ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం +Incen కలదు. 9550097707

Receptionist cum Telecaller & Assistants Work from your Area Earn Upto 30,000/- PM. AJA HCS. ✆ 91004 28173
Wanted Office Assistant (M/F) To Work in VIZAG. Need Fluency in English/Hindi & Computer Knowledge. Contact: ✆ 81252 91333.
Wanted Lab Technician to work from 8AM to 2PM in Diagnostic Centre Nr. Collector Office Jn., Visakhapatnam ✆ 7702022216.
అమెజాన్ సంస్థలో డెలివరీ చేయుటకు డెలివరీ అసోసియేట్స్ కావలెను. జీ|| 25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. 8885216128, 8919110170
Wanted Computer ఆపరేటర్ టైపింగ్ తెలుగు,ఇంగ్లీషులో ప్రావీణ్యం కల్గి స్పీడుగా టైప్ చేయగల Exp. కావలెను. 9989765615, 9912208283
ప్రైవేటు బ్యాంకు ఫైనాన్స్, లోన్స్, ఇన్సూరెన్స్‌లో 10th -డిగ్రీ, బి.టెక్. డిప్లమో MBA క్యాషియర్, టెలికాలర్, సిస్టం, అటెండర్. 8341177761, 8019647888.
ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ Water కంపెనీ నందు పనిచేయుటకు * ఎగ్జిక్యూటివ్ * డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. 8258889888, 6303814449.

SECURITY GUARDS
జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 50మంది 8గం|| డ్యూటీ, జీతం: 18815/- PF, ESI., సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex- Service) జీతం:22690/-, సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్‌ఆఫీసర్) జీతం: 30,000/- యూనిఫామ్-ఫ్రీ. ✆63091 17776

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **శంబాల** (మార్నింగ్, ఫస్ట్ షో), **ఈషా** (మ్యాట్నీ, సెకండ్ షో)
స్క్రీన్-2: **45**

నేడు ఫిర్యాదుల స్వీకరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ శనివారం ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు సబ్బవరం మండల తెదేపా అధ్యక్షుడు గండి ముత్యాలునాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులంతా హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

మినీ స్టేడియం ఏర్పాటు చేయరూ..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ శాప్ డైరెక్టర్లు పీబీవీఎస్ఎన్ రాజు, శైలజలకు శుక్రవారం ప్రిన్సిపల్ బి.శంకర్ ఓ వినతిపత్రాన్ని సమర్పించారు.

పెందుర్తి గోకాడ చెరువు వద్ద ఇలా..

కమ్ముకున్న పొగమంచు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలో కొన్ని రోజులుగా చలి తీవ్రత, పొగమంచు ప్రభావం పెరుగుతోంది. వేకువజాము నుంచి ఉదయం 9గంటల వరకు దట్టంగా పొగమంచు కమ్ముకుంటోంది. దీంతో రహదారుల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. ఉదయపు నడకకు వెళ్లే వారు అవస్థలు పడుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం ఊటగెడ్డ కూడలి నుంచి ఎన్టీపీసీకి వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. –పవన్, ఎన్టీపీసీ ✓: రహదారికి త్వరలో మరమ్మతులు చేయిస్తాం. –లలిత, ఆర్‌అండ్‌బి ఏఈ

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కేజీబీవీ వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. –డి.ఎస్.ఈశ్వరరావు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: బంగారమ్మపాలెంలో వాటర్ ట్యాంకు కూల్చేసి ఏడాది గడిచినా ఇంకా కొత్తది నిర్మించలేదు. –దాడి కన్నమనాయుడు, బంగారమ్మపాలెం ✓: ఈ విషయాన్ని మండల సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. –ఎంపీపీ బోకం సూర్యకుమారి, సబ్బవరం

ప్రాథమిక స్థాయిలో 'పునాది' బాగుండాలని..

విద్యార్థుల్లో పఠన, గణన నైపుణ్యంపై ప్రత్యేక దృష్టి

సర్కారు బడుల్లో 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక

పరవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు ఏటా పైతరగతులకు మారుతున్నా కొందరు చదవడంలో కంగారు, గణితంలో తడబాటు, అక్షరాలు గుర్తు పట్టలేకపోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక స్థాయిలో వారిని చక్కగా తీర్చిదిద్దడానికి విద్యాశాఖ ప్రత్యేక బోధన కార్యక్రమం అమలు చేస్తోంది. ఒకటి నుంచి అయిదో తరగతి వరకు ప్రతి విద్యార్థి పఠనం, సంఖ్యా శాస్త్రంలో లక్ష్యాలను సాధించేలా చూడడానికి ప్రభుత్వం జీఎఫ్ఎల్ఎన్ (గ్యారెంటెడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని డిసెంబరు 8, 2025న ప్రారంభించింది. ఇది 75 రోజుల పాటు అంటే మార్చి 24, 2026 వరకు అమలు కానుంది.

★ జీఎఫ్ఎల్ఎన్ అమలుకు ముందు డిసెంబరులో డైట్ విద్యార్థులు సచివాలయ ఉద్యోగులతో కలిసి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్‌లో బేస్‌లైన్ పరీక్ష నిర్వహించారు. ఆ పరీక్షలో వారికి వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను స్ట్రీమ్ (వెనుకబడిన), మౌంటైన్ (ద్వితీయశ్రేణి), స్కై (బాగా చదివే విద్యార్థులు)గా విభజించి 75 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కనీస అక్షర జ్ఞానం ఉండేలా చూడడమే ఈ కార్యక్రమం ప్రధానోద్దేశం.

నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాలలు విద్యార్థుల సంఖ్య

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పెందుర్తి	64	2282
సబ్బవరం	43	982
పరవాడ	52	1256
మొత్తం	159	4520

వివిధ అంశాలపై చార్టులు తయారు చేసిన విద్యార్థులతో ఉపాధ్యాయుడు

అమలు ఇలా..

ఇందులో భాగంగా మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3.30 గంటల వరకు తెలుగు, గణితం, ఆంగ్లంపై తరగతులు ఉంటాయి. 1, 2 తరగతులను ఒక భాగంగా, 3 నుంచి 5 తరగతులను మరో భాగంగా విభజించారు. ఈ ప్రణాళిక కింద రోజువారి కార్యక్రమాల కోసం అవసరమైన విద్యా సామగ్రిని సమగ్ర శిక్షా విభాగం పాఠశాలలకు సమకూర్చింది. చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, తెలుగు అక్షరాలు, పదాలు గుర్తించడం, పలికించడంతో పాటు గణితం మెలకువలు నేర్పించడం, ఇంగ్లిషుపై పట్టు సాధించేలా చేయడంతో పాటు ఆయా అంశాల్లో నైపుణ్యాలు సాధించేలా చేస్తున్నారు. కృత్యాధార బోధనతో పాటు చిన్నచిన్న పరీక్షలు నిర్వహించి హోంవర్క్ ఇస్తారు. ఈక్రమంలో ఉన్నత పాఠశాలలకు వెళ్లే సరికి విద్యార్థులను చదువులో చురుగ్గా తీర్చిదిద్దుతారు. ప్రాథమిక పాఠశాలల్లో ఈ కార్యక్రమం పక్కాగా అమలవుతోందని మండల విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

కాలుష్యం సమస్య పరిష్కారానికి కృషి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మాసిటీ, ఎన్టీపీసీ, హిందుజా కాలుష్య సమస్య పరిష్కారంతో పాటు నిరుద్యోగ యువతకు ఆయా సంస్థలలో ఉపాధి కల్పించడానికి కృషి చేస్తున్నట్లు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ఈ మేరకు కలెక్టర్ ఆధ్వర్యంలో త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. మన పల్లెకు-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన పరవాడ, రావాడ, కన్నూరు, పెదముషిడివాడలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. పరవాడలో కల్యాణ మండపం నిర్మాణానికి దశలవారీగా నిధులు మంజూరు చేస్తామన్నారు. వచ్చే ఏడాది పరవాడలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై పలువురు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం డ్వాక్రా సంఘాలకు రూ.1.38 కోట్ల స్త్రీనిధి రుణాల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీడీవో రమేశ్‌నాయుడు, సర్పంచులు సిరిపురపు అప్పలనాయుడు, మోటూరు సన్యాసినాయుడు, కూటమి నాయకులు పైలా జగన్నాథరావు, మాసరవపు అప్పలనాయుడు, కన్నూరు వెంకటరమణ, బొద్దపు శ్రీనివాసరావు, రెడ్డి శ్రీను, పైలా రామచంద్రరావు, వర్రి పరదేశినాయుడు, వెన్నెల నరసింగరావు పాల్గొన్నారు.

పన్నుల్లో సంస్కరణలతో అభివృద్ధి సాధ్యం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పారిశ్రామిక, మౌలిక వసతుల కల్పన వేగంగా జరగాలంటే ప్రస్తుతం అమల్లో ఉన్న పన్ను విధానంలో సంస్కరణలు తీసుకురావాలని ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం వారు దసపల్లా హిల్స్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణాభివృద్ధికి పన్ను తగ్గింపు చర్యలు ఉపకరిస్తాయన్నారు. విశాఖపట్నంలో మెట్రోరైలు, పోర్టు, తీరప్రాంతం, మాస్టర్‌ప్లాన్ రహదారుల అభివృద్ధి దృష్ట్యా పన్నులు తగ్గించాలని కోరారు. ఆయా విషయాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, నగరాభివృద్ధికి కృషి చేస్తామని మాధవ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ ఛైర్మన్ శోభన్‌ప్రకాష్, ప్రతినిధులు పవన్‌కార్తీక్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి అదృశ్యం

పెందుర్తి, న్యూస్‌టుడే: ఇద్దరు అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. విజయనగరం జిల్లా కొత్తవలస సమీప మంగళపాలెం గ్రామానికి చెందిన **మళ్ల దిలీప్** (24) పెందుర్తి మండలం చింతలగ్రహారంలోని సోదరి ఇంట్లో ఉంటున్నాడు. షీలానగర్‌లోని ఓ ప్రయివేటు సంస్థలో పని చేస్తుంటాడు. ఇదిలా ఉండగా గత నెల 29వ తేదీన ద్విచక్ర వాహనంపై విధులకు వెళ్లిన దిలీప్ తిరిగి రాలేదు. బంధువులు పలు చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. ★ నాయుడుతోట ప్రాంతానికి చెందిన ఓ మహిళ గత నెల 30వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సంబంధిత కుటుంబీకుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

రాకపోకలకు నిత్యం ఇక్కట్లే..

పాత పీహెచ్‌సీ కూడలిలో నో పార్కింగ్ బోర్డు వద్ద ఇలా..

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి బీఆర్టీఎస్ రహదారిలో పాత పీహెచ్‌సీ కూడలి నుంచి పెందుర్తి కూడలి వరకు నిత్యం ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహన చోదకులు, పాదచారుల సహనానికి పరీక్ష పెడుతోంది. ఈ ప్రాంతంలో రహదారి విస్తరణ జరగకపోవడంతో సేవామార్గాలు ఇరుకుగా మారాయి. మరోవైపు రహదారిని ఆనుకుని ఉన్న నడకదారుల వెంబడి వాహనాల పార్కింగ్ వల్ల సమస్య మరింత ఇబ్బందికరంగా ఉంటోంది. పలుచోట్ల ట్రాఫిక్ పోలీసులు నో పార్కింగ్ బోర్డులు పెట్టినా ప్రయోజనం లేకపోతోంది. పండగ రోజులను దృష్టిలో పెట్టుకుని జీవీఎంసీ, ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న తహసీల్దార్ చిన్నికృష్ణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం అంబేడ్కర్ గురుకుల విద్యార్థులు జాతీయ స్థాయి బాలుర సబ్‌జూనియర్ టెన్నికాయిట్ పోటీల్లో సత్తా చాటారు. ఈ పోటీలు డిసెంబరు 22 నుంచి 27వ తేదీ వరకు కేరళలో నిర్వహించారు. ఈ పోటీల్లో సబ్బవరం అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి ఒ.రవికిషోర్ (8వ తరగతి) డబుల్స్‌లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచారు. జె.సంపత్ వినయ్‌కుమార్ (9వ తరగతి) టీమ్ ఛాంపియన్‌షిప్ సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం సంబంధిత విద్యార్థులను తహసీల్దార్ బి.చిన్నికృష్ణ, ప్రిన్సిపల్ సీహెచ్ కేశవరావు అభినందించారు. పీడీ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన నియామకం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ఎస్సీ కాలనీకి చెందిన భూపతి అప్పారావుకు అనకాపల్లి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడుగా నియమిస్తూ జిల్లా భాజపా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు శుక్రవారం సంబంధిత నియామకపత్రాన్ని అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించిన పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. భాజపా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సామ్రాట్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు నెలలుగా అవస్థలే..

గుంతలతో ధ్వంసమైన రహదారి

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి జనచైతన్య లేఅవుట్‌లో రహదారి నిర్మాణ పనులు నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీలో రహదారుల నిర్మాణానికి మేయర్ పీలా శ్రీనివాసరావు రూ.కోటి నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు నాలుగు నెలల క్రితం శంకుస్థాపన కూడా జరిగింది. అయినా ఇంత వరకు పనులు ప్రారంభం కాకపోవడంతో కాలనీ వాసులకు అవస్థలు తప్పడం లేదు. రాత్రివేళ ఈ దారిలో ప్రయాణం ప్రమాదకరంగా ఉంటోందని నివాసితులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు దృష్టి సారించి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

'ఉక్కు యాజమాన్యం తీరు అమానుషం'

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: ఉక్కు ఉద్యోగులకు ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించడం సరికాదని తక్షణమే గత నెల జీతం చెల్లించాలని రీజనల్ లేబర్ కమిషనర్ (ఆర్‌ఎల్‌సీ) ఆదేశించినా ఖాతరు చేయకుండా రెండవ నెల కూడా ఉత్పత్తి ఆధారంగానే జీతం చెల్లించడం అన్యాయమని ఏఐటీయూసీ నాయకులు కె.ఎస్.ఎన్.రావు, డి.ఆదినారాయణ, బీఎస్‌ఎంఏ ప్రధాన కార్యదర్శి పాడి త్రినాథరావు అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డీపీఈ) అధికారులు సైతం ఈ విధానాన్ని తప్పుపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఉక్కు యాజమాన్యం తీరులో మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఇటీవల ఉత్పత్తితో ముడిపెట్టి చెల్లించని బకాయిలను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

పండగ రోజుల్లో హద్దు మీరితే చర్యలు తప్పవు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాబోయే సంక్రాంతి, ఇతర గ్రామ దేవతల పండగల నేపథ్యంలో ప్రజలు, నిర్వాహకులు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, వార్డుల్లోని రద్దీ ప్రాంతాల్లో హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కోడి పందేలు, పేకాట, గుండాట, జూదం చట్ట విరుద్ధమన్నారు. అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీనిపై ప్రజలు 112 నంబరుకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

బలరామావతారంలో దర్శనం

సింహాచలం, న్యూస్‌టుడే: భక్త బాంధవుడైన సింహాద్రినాథుడు బలరామావతారంలో అనుగ్రహించారు. సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా రాపత్తు వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం అప్పన్న స్వామి గ్రామ తిరువీధి వేడుక వైభవోపేతంగా జరిగింది.

మృతుని కుటుంబానికి చేయూత

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం కన్నూరు పంచాయతీ మడకపాలెం గ్రామానికి చెందిన పి.సురేశ్ ఇటీవల మృతి చెందాడు. ఈమేరకు గ్రామానికి చెందిన మడక శ్రీనివాసరావు బ్రదర్స్ రూ.50వేలు, కొందరు స్నేహితులు రూ.10వేలు సమకూర్చారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకుడు మడక వెంకటరమణ ఆధ్వర్యంలో మృతుని కుటుంబీకులకు ఎమ్మెల్యే పంచకర్ల చేతులమీదుగా పైమొత్తాన్ని అందజేశారు. మడక రమణ, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: మెరైన్ ఇంజినీరింగు విభాగంలో ఉపాధి అవకాశాలపై విశాఖ ఇంజినీరింగు కళాశాల విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఆయా విషయాలను క్యాంప్‌బెల్ షిప్పింగ్ మెరైన్ చీఫ్ ఇంజినీరు ప్రతాప్‌కుమార్, సినర్జీస్ మారిటైమ్ మెరైన్ చీఫ్ ఇంజినీరు లక్కోజు శ్రీనివాసరావు వివరించారు. ప్రిన్సిపల్ ప్రదీప్ వర్మ, ఏవో పి.సుబ్బరాజు, అకడమిక్స్ డీన్ శాంతారావు, సెమినార్ కోఆర్డినేటర్ కె.చందన పర్యవేక్షణలో మెకానికల్, ట్రిపుల్‌ఈ, ఈసీఈ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

5 నుంచి అధ్యాపకులకు 'ఎఫ్‌డీపీ'

పెందుర్తి, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకల సందర్భంగా పెందుర్తిలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో 'ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్' జరగనుంది. దీనికి సంబంధించిన ప్రచార గోడపత్రికలను శుక్రవారం ఏయూలో వీసీ ఆచార్య జి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు జరగనుందని, ఔత్సాహిక డిగ్రీ కళాశాలల అధ్యాపకులు శనివారంలోగా పేర్లు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎన్.ఈ.ఫ్లోరా, కార్యదర్శి టి.థియోఫిలస్ కోరారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ రాజశేఖర్, తదితరులు

వైభవంగా తిరుమంజనం

పూజలందుకుంటున్న శ్రీనివాసుడు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన బ్రహ్మాండ నాయకుడు వేంకటేశ్వర స్వామికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. వేదమంత్రాల నడుమ పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు చేపట్టారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావై సేవాకాలం నిర్వహించి 18వ పాశురాన్ని విన్నపం చేశారు. ఆరాధన, విశేష నివేదనలు సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వైదిక కార్యక్రమాల్లో పాల్గొని సామూహిక పాశుర పారాయణం చేశారు. అర్చకులు తీర్థగోష్ఠి నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.

తిరుప్పావై సేవాకాలంలో పాల్గొన్న భక్తజనం

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం తిరుప్పావై ప్రవచనం, పాశుర విన్నపం తదితర పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పారాయణం చేశారు. లక్ష్మీపురం పోర్టుకాలనీ కల్యాణ వేంకటేశ్వర, చింతలగ్రహారం కృష్ణాలయ మందిరాల్లోనూ ప్రత్యేక పూజలు జరిగాయి.

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు

పరవాడ రామాలయంలో..

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ, సినిమాహాల్ కూడలి, కలపాక, వాడచీపురుపల్లి, లంకెలపాలెం తదితర గ్రామాల్లో శుక్రవారం మేలుకొలుపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించాక స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగించి నగర సంకీర్తన చేపట్టారు. సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో..

క్రీడలతో మానసికోల్లాసం

సబ్బవరం న్యూస్‌టుడే: క్రీడలు ఆత్మస్థైర్యాన్ని, మానసిక వికాసాన్ని కల్గిస్తాయని సబ్బవరం డీఎస్ఎన్ఎల్‌యూ ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు అన్నారు. స్థానిక ప్రతిభా విద్యాలయంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. నిర్వాహకులు ఎ.రమణ మాట్లాడుతూ గడచిన 11 సంవత్సరాలుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది 17 విద్యాలయాల నుంచి విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. అనంతరం వక్తలను ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శాప్ డైరెక్టర్లు రాజు, శైలజ ఎంఈవో లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్ఎన్ఎల్‌యూ వీసీ సూర్యప్రకాశరావు

బ్యాంకుల పరిరక్షణకు జనచైతన్య యాత్ర

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిరక్షణ, బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, బ్యాంకింగ్ రంగంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి జనచైతన్య యాత్ర పేరుతో సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో శుక్రవారం సాయంత్రం రావులపాలెం యూనియన్ బ్యాంకు క్యాషియర్ ఎన్.ఎస్.రామరాజు విశాఖ నుంచి తిరుపతి వరకు 850 కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్ర చేపట్టారు. ఏపీ తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ముఖ్య కార్యదర్శి బి.ఎస్.రాంబాబు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో తగినంత సిబ్బంది లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా సోలో సైకిల్ యాత్ర నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు. విశాఖ బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం కార్యదర్శి ఆర్.వసంతరావు, నాయకులు మహేంద్ర, కమలాకర్, రమేష్, శ్రీనివాసులు, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకు పాసు పుస్తకాల పంపిణీ

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను భూయజమానులంతా తీసుకోవాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పరవాడ సంతబయలు వద్ద శుక్రవారం ఈ.బోనంగి పంచాయతీకి చెందిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురికి వాటిని అందజేశారు. పాసుపుస్తకాల్లో ఏమైనా తప్పులు దొర్లితే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ అరుణ్‌కుమార్, సర్పంచులు సిరిపురపు అప్పలనాయుడు, బొద్దపు శ్రీనివాసరావు, నాయకులు పైలా జగన్నాథరావు, కన్నూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



పట్టాదారు పుస్తకాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

జోనల్ కార్యాలయంలో దొంగలు పడ్డారు

వేపగుంట, న్యూస్‌టుడే: జోనల్ కార్యాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఏసీ యంత్రాల కాపర్ వైర్లు అపహరించుకుపోయారు. దీనికి సంబంధించి సిబ్బంది తెలిపిన వివరాలిలా.. కార్యాలయం చుట్టూ 10 ఏసీ బాక్సులున్నాయి. గురువారం అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని వ్యక్తి వైర్లు కత్తిరించాడు. తర్వాత వాచ్‌మెన్ గుర్తించి కేకలు వేయగా అతడిని ఇనుప రాడ్డుతో బెదిరించి పరారయ్యాడు. దీనిపై శుక్రవారం జెడ్సీ శంకరరావు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు ఘటనా స్థలికి చేరుకుని వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

★ జోనల్ కార్యాలయం వద్ద సరైన రక్షణ వ్యవస్థ లేకపోవడం, కార్యాలయ గోడల ఎత్తు తక్కువగా ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తులు సులువుగా ప్రవేశిస్తున్నారు. సెలవు రోజుల్లో కార్యాలయం గేట్లు తెరిచి ఉండడం విశేషం. ఇక్కడ సీసీ కెమెరాలున్నా పూర్తి స్థాయిలో పనిచేయడం లేదు. ఏడాదిన్నర క్రితం సుమారు రూ.50లక్షలు వెచ్చించి కార్యాలయాన్ని ఆధునికీకరించినా భద్రతను దృష్టిలో పెట్టుకుని ఆ మేరకు పనులు చేయించకపోవడం శోచనీయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి

పాఠశాల ప్రాంగణంలో మొక్క నాటుతున్న డీఈవో ప్రేమకుమార్

వేపగుంట, న్యూస్‌టుడే: ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని డీఈవో ప్రేమకుమార్ అన్నారు. వేపగుంట జడ్పీ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి కొద్దిసేపు మాట్లాడారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న దృష్ట్యా మరింత ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికతో విద్యార్థులను చదివించాలని సూచించారు. రైజింగ్‌స్టార్స్ (లెవెల్1) నుంచి షైనింగ్ స్టార్స్ (లెవెల్-2)లోకి వచ్చేందుకు 100 రోజుల ప్రణాళిక ఉపకరిస్తుందన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఓ మొక్క నాటారు. ప్రధానోపాధ్యాయిని కమలకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వసతి గృహాల పనితీరుపై ఆరా..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ప్రభుత్వ బీసీ బాలుర, ఎస్సీ బాలికల వసతిగృహాలను శుక్రవారం రాత్రి రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ సీహెచ్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహాల పరిసరాలతో పాటు వంటశాలలను, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కొద్దిసేపు బాలికలతో మాట్లాడారు. క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలని, ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. వార్డెన్లు రజని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బాలికలతో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి

పశుగణాభివృద్ధితో పాడి రైతులకు మేలు

లేగదూడల ప్రదర్శనలో పాల్గొన్న అధికారులు, నాయకులు

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పశువుల పెంపకాన్ని వృద్ధి చేయడం ద్వారా పాడిరైతులు ఆర్థికంగా బలోపేతమవుతారని పశు సంవర్ధక శాఖ డీడీ చంద్రశేఖర్ సూచించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెందుర్తి మండలం రాంపురంలో లేగదూడల ప్రదర్శన జరిగింది. మండలంలోని రాంపురం, పెదగాడి, పినగాడి, చింతలగ్రహారం, లక్ష్మీపురం గ్రామాల నుంచి పాడి రైతులు 72 లేగదూడలను ప్రదర్శనకు తీసుకువచ్చారు. ఉత్తమ లేగదూడలకు బహుమానాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, ఎంపీటీసీ సభ్యురాలు గండి హిమబిందు, పశుసంవర్ధక శాఖ ఈడీ శ్రీనివాసరావు, పశు వైద్యాధికారి డాక్టర్ గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణంతోనే ప్రాణాలకు భరోసా

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ నరసింహమూర్తి

పెందుర్తి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ఇద్దరూ తప్పనిసరిగా శిరస్త్రాణాలు ధరించాలని పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింహమూర్తి సూచించారు. పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీప బీఆర్టీఎస్ రహదారిలో శుక్రవారం ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శిరస్త్రాణం ప్రయోజనం, అతివేగం, చరవాణి డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలను వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రథమ వర్ధంతి



మంచికి మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, మా కుటుంబ ఉన్నతికై నిరంతరం శ్రమించిన మీరు మానుండి దూరమై సంవత్సర కాలం గడిచినను మీ జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో..

కీ॥శే॥ బొబ్బర అప్పారావు (మేస్త్రి) గారు
వేపగుంట
జననం: 01-07-1954, మరణం: 03-01-2025

భార్య: రమణమ్మ

కుమారులు - కోడళ్లు
బొబ్బర ముత్యాలరావు (Steel Plant) - మాధవి
బొబ్బర అప్పలరాజు (GVMC) - లోవ

కుమార్తెలు - అల్లుళ్లు
కంపర లక్ష్మీకాంత - నరసింగరావు (GVMC)
గంట్ల నూకరత్నం - మోహనరావు (NSTL)

మనుమలు - మనుమరాండ్రు
భాగ్యశ్రీ, రఘువీర్, హేమంత్, జోషిత, హేమంత్, శశిప్రీతము, హేమవర్షిణి

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- సైక్ సిద్ధార్థ
రాములమ్మ- శంబాలా
తాతా- 45
సప్తగిరి- ఛాంపియన్

గ్రామ దేవతల ఆలయాల ప్రారంభం

చిప్పాడ (తగరపువలస): భీమిలి మండలం పెదనాగమయ్యపాలెం గ్రామంలో చిప్పాడ దివీస్ కంపెనీ రూ.64 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన గ్రామ దేవతల ఆలయాలను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివీస్ సామాజిక బాధ్యతగా చేస్తున్న సేవా, అభివృద్ధి కార్యక్రమాలు అభినందనీయమన్నారు. పోలమాంబ, రమణ ముత్యాలమ్మ, దుర్గాలమ్మలకు పూజలు చేశారు. కార్యక్రమంలో దివీస్ డీజీఎం జగదీశ్, సీఎస్ఆర్ మేనేజరు సురేశ్‌కుమార్, నాయకులు, దివీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: దసపల్లాలేఅవుట్ (ఎండాడ) ప్రధాన దారిలో గోతు ప్రమాదకరంగా ఉంది.-స్థానికులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.- అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: బింద్రానగర్(మధురవాడ)లో మౌలిక వసతులు లేక ఇక్కట్లకు గురవుతున్నాం.
– చంద్రరావు ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం.
– అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: ఆరోవార్డు పరిధి గాయత్రీనగర్(పీఎం పాలెం)లో వీధి దీపాలు వెలగడం లేదు. – పీఎంపాలెం వాసులు ✓: విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపడతాం.
– వేణు, విద్యుత్ అధికారి

?: లక్ష్మీవానిపాలెం(పీఎంపాలెం) ఎస్‌బీఐ బ్యాంక్ దగ్గర రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. – స్థానికులు ✓: త్వరలో తారురోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – అయ్యప్ప నాయుడు, జోన్–2 కమిషనర్

విషతుల్యం.. గంభీరం గెడ్డ

కె.నగరపాలెం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే

ఒకప్పుడు స్వచ్ఛమైన తాగునీరు, సాగు నీటిని అందించే బీచ్‌రోడ్డులోని గంభీరం గెడ్డ కాలుష్య కాసారంగా మారింది. పలు గ్రామాలకు ప్రధాన నీటి వనరుగా ఉన్న ఈ గెడ్డ విషతుల్యం కావడం ఆందోళన కలిగిస్తోంది. గెడ్డలోని నీరు నల్లగా కనిపిస్తోంది. రసాయనాల వాసన రావడంతో పాటు తెల్లటి నురగలు వస్తున్నాయి. ఈ కలుషిత నీరు అటు ఎగువన పాతపరిదేశిపాలెం, కాపులుప్పాడ, బోయపాలెం నుంచి దిగువన ఉన్న నిడిగట్టు, చేపలుప్పాడ, కె.నగరపాలెం జీవీఎంసీ విలీన గ్రామ పంచాయతీల మీదుగా ప్రవహిస్తూ మంగమారిపేట-దిబ్బిడి పాలెం మధ్య బంగాళాఖాతంలో కలుస్తోంది.

★ **కంపెనీలే కారణం..:** గంభీరం గెడ్డ కలుషితం కావడానికి మారికివలస, బోయపాలెం పరిసర గ్రామాల్లోని ఫ్లైవుడ్, ఐస్, రొయ్యల ప్రాసెసింగ్ కేంద్రాలే ప్రధాన కారణం. ఈ కంపెనీల్లోని రసాయన వ్యర్థాలను గెడ్డలోకి విడిచిపెడుతున్నారు. ఫలితంగా నీరు కలుషితంగా మారుతోంది.

దిబ్బడిపాలెపం సమీప గంభీరం గెడ్డ వంతెన వద్ద నురగలు కక్కుతున్న జలం

★ **బలి అవుతున్న మూగజీవాలు:** అయిదారేళ్లుగా ఇది తీవ్ర సమస్యగా మారడంతో ఈ నీటిని తాగుతున్న పశువులు, పక్షులు, మూగ జీవాలు తరచూ మృత్యువాత పడుతున్నాయి. గెడ్డలోని పెరిగే చేపలతో పాటు సముద్రంలోని మత్స్యరాశులు చనిపోతున్నాయి. చేపలు కంపు కొడుతుండటంతో ఈ ప్రాంతంలో లభ్యమయ్యే వాటిని ఎవరూ కొనడానికి, తినడానికి ఇష్టపడటం లేదు. ఈ నీటిలో దిగినా, కాళ్లు, చేతులు శుభ్రం చేసుకున్నా చర్మసంబంధిత వ్యాధులు ప్రబలుతున్నాయి.

★ **భయాందోళనలో ప్రజలు..:** నురగలు కక్కుతూ కలుషితంగా మారిన నీటిని గెడ్డ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ నీరు తమ నీటి బోర్లలోకి, తాగునీటి పథకాల్లోకి చేరడంతో ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. దీనిపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, మండలంలోని ఉన్నతాధికారులకు చెప్పినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు

రైతులకు పాసు పుస్తకాలను అందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: ఎన్నికలకు ముందు చెప్పినట్లు రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి మండలం పెద నాగమయ్యపాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ గ్రామసభకు హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం పట్టాదారు పాసుపుస్తకాలపై వైకాపా అధినేత జగన్ బొమ్మను వేసి రైతులను భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. పాత భూహక్కు పత్రాల స్థానంలో ఎలాంటి తప్పులు లేని కొత్త పాస్ పుస్తకాలను ఈకేవైసీ వేయించుకుని రైతులకు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ఆనందపురంలో 7416, పద్మనాభంలో 2924, భీమిలిలో 3185 మంది రైతులకు పాసు పుస్తకాలను ఇవ్వనున్నామన్నారు. రీసర్వే పూర్తి చేసి అన్ని గ్రామాల్లోని రైతులకు ఈ ఏడాది డిసెంబరులో పట్టాపుస్తకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అనంతరం చిప్పాడ, నాగమయ్యపాలెం గ్రామాల్లోని 932 మంది రైతులకు పట్టా పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీమిలి మండల తహసీల్దారు పైలా రామారావు, తెదేపా మండల శాఖ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బోర రాధాకుమారి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అయినాడ గ్రామంలో పాసుపుస్తకాలు అందజేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ రామస్వామి నాయుడు

పద్మనాభం, న్యూస్‌టుడే: భూ వివాదాల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వే ప్రక్రియను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడం జరిగిందని ఏఎంసీ ఛైర్మన్ కె.రామస్వామినాయుడు అన్నారు. అయినాడ గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సారి భూ సర్వేను సాంకేతికతను జోడించి నిర్వహించడం వల్ల కచ్చితమైన కొలతలతో భూముల వివరాలు రూపొందించడం జరిగిందన్నారు. తహసీల్దార్ కె.ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా నాయకులు కె.దామోదరావు, కె.లీలావతి, కె.రమణ, కె.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పగలూ వెలుగులే..

సాగర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి-బీచ్‌రోడ్డు మార్గంలో..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి హెచ్‌బీ, ఎంఐజీ, ఎల్ఐజీ గృహ సముదాయాలు, రేషన్ డిపో మీదుగా బీచ్‌రోడ్డు వెళ్లే ప్రధాన మార్గంలోని పలు వీధి దీపాలు నిత్యం వెలుగుతూనే ఉంటున్నాయి. గత కొంతకాలంగా పలు వీధి దీపాల పరిస్థితి ఇదే మాదిరిగా ఉంటోంది. ఈ విషయాన్ని సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ విద్యుత్తు విభాగాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పది రోజులకే పగుళ్లు

కొమ్మాది, న్యూస్‌టుడే: కారుషెడ్ కూడలి నుంచి కొమ్మాది కూడలి వరకు ఇరువైపులా ఉన్న సేవారహదారుల్లో ఎన్‌హెచ్‌ఏఐ సంస్థ గత పది రోజులుగా తారురోడ్డు అభివృద్ధి చేస్తోంది. రాత్రివేళ హడావుడిగా పనులు చేస్తుండటంతో నాణ్యత లోపించి దెబ్బతిని బయటపడుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక జాతీయ రహదారితో పాటు సేవా రహదారులను సైతం అభివృద్ధి చేస్తోంది. ఎన్‌హెచ్ఏఐ సంస్థ అధికారుల పర్యవేక్షణ లోపంతో గుత్తేదారుడు నాసిరకంగా పనులు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వారం రోజులకే రహదారులు గోతులమయంగా మారితే.. ఇంకా చిన్నపాటి వర్షాలకు మరింత అధ్వానంగా మారనున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి నాణ్యతతో నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

చంద్రంపాలెం జాతరగట్టు సమీప సేవారహదారిలో..

అస్తవ్యస్తంగా సర్వీస్ రోడ్డు

వేములవలస వద్ద జాతీయరహదారికి ఆనుకుని ఉన్న మట్టిరోడ్డు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం కూడలి నుంచి వెల్లంకి వరకు పై వంతెన సుమారు ఒక కిలోమీటర్ ఉంటుంది. ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేసేందుకు మట్టి రోడ్డును వేసి జాతీయ రహదారుల అధికారులు విడిచిపెట్టారు. దీనిని స్థానికులు ఆనందపురం కూడలిలో తీవ్ర ట్రాఫిక్ దృష్ట్యా ప్రత్యామ్నాయ రోడ్డుగా రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల పడిన వర్షాలకు భారీగా గుంతలు పడి మరింత ఇబ్బందిగా మారింది. జాతీయ రహదారుల అధికారులకు వేములవలస పంచాయతీ పాలకవర్గం ఎన్ని సార్లు వినతులు ఇచ్చినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక పల్లె పండుగ పథకం ద్వారా సుమారు రూ.40 లక్షలు ఖర్చు చేసి కొంత మేర సిమెంట్ రోడ్డు వేసింది. మిగిలినది జాతీయ రహదారులకు సంబంధించిన స్థలం కావడంతో నిబంధనలను బట్టి అక్కడితో వదిలేశారు. దీంతో పలువురు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ఎట్టకేలకు మరమ్మతులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలో గతుకుల రోడ్లకు ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టడంతో రాకపోకలకు మార్గం సుగమమైంది. భీమిలి చిన్నబజారు నుంచి బొడ్డపాలెం క్రాస్ రోడ్డుకు వెళ్లే దొరతోట రోడ్డు, భీమిలి పోలీసు స్టేషను నుంచి తగరపువలస వెళ్లే రోడ్డు భవనాల శాఖకు చెందిన రోడ్డు ధ్వాన్నంగా గోతులమయంగా తయారయ్యాయి. దీంతో ఆ మార్గంలో వాహనచోదకులు తరచూ ప్రమాదాలకు గురయ్యేవారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గోతులను పూడ్చివేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రోడ్లు భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఇక్కడి రోడ్ల మీద ఏర్పడిన గోతులను తారు, నల్ల పిక్కతో పూడ్చివేసి రోలర్‌తో చదును చేస్తున్నారు. ఈ విషయమై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భీమిలి దొరతోట రహదారిలో గోతుల పూడ్చివేత

జూద శిబిరాలపై దాడి

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం చిప్పాడ పంచాయతీలోని ఆశిపాలెం గ్రామంలో జూదమాడుతున్న నలుగురు వ్యక్తులను విశాఖ సిటీ టాస్క్‌ఫోర్సు పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. వీరి నుంచి రూ.20,100 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పండగ నేపథ్యంలో జూద, కోడిపందాలు, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు తప్పవని హెచ్చరించారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం గొట్టిపల్లిలోని ఓ లేఅవుట్‌లో గుట్టుగా జరుగుతున్న జూద శిబిరంపై శుక్రవారం పోలీసులు దాడి చేసి ఏడుగుర్ని పట్టుకున్నారు. వీరి నుంచి రూ.4,100 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివ పేర్కొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీల్లో సత్తా

వంశీ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: చెన్నైలో బాస్కెట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి 11వ తేదీ వరకు జరగనున్న సీనియర్ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు సాగర్‌నగర్‌కు చెందిన బీటెక్ విద్యార్థి పి.బద్రీనాథ్ వంశీ అర్హత సాధించాడు. ఆయా వివరాలను సాగర్‌నగర్ బాస్కెట్‌బాల్ అకాడమీ (ఎస్ఎన్‌బీఏ) కార్యదర్శి, కోచ్ ఆర్.సునీల్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. విశాఖ నగరంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల పోటీల్లో ప్రతిభ కనబరచడంతో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఎంపికైనట్లు పేర్కొన్నారు.

అప్పన్న సన్నిధిలో విశ్రాంత ఐఏఎస్ అధికారి

కప్పస్తంభం వద్ద ఐవీ సుబ్బారావు దంపతులు

సింహాచలం, న్యూస్‌టుడే: భారత ఉప రాష్ట్రపతి మాజీ కార్యదర్శి, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ ఐవీ సుబ్బారావు శుక్రవారం సతీసమేతంగా సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ పర్యవేక్షకుడు సత్య శ్రీనివాస్ స్వామివారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

ఉరేసుకుని ఫార్మా ఉద్యోగి ఆత్మహత్య



బల్లా ధనుంజయ్

చిట్టివలస (తగరపువలస): చిట్టివలస విల్సన్‌పేటకు చెందిన ఓ ఫార్మా ఉద్యోగి ఉరేసుకుని మృతి చెందిన ఘటన ఇది. సీఐ తిరుమలరావు తెలిపిన వివరాలిలా.. అచ్యుతాపురంలోని ఓ ఫార్మా కంపెనీలో పని చేస్తున్న బల్లా ధనుంజయ్ (30) కొద్దికాలంగా జీవితంపై విరక్తితో ఉంటున్నారు. ఉద్యోగానికి కూడా సరిగా వెళ్లేవాడు కాదు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఇంటికి వచ్చాక వేలాడుతున్న కొడుకును చూసి తల్లి హతాశురాలైంది. చేతికందిన కొడుకు పెళ్లి కాకుండానే చనిపోవడంతో బోరున విలపించారు. మృతదేహానికి భీమిలి ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం పంచనామా చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూర్వ ఈవోకు సన్మానం

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయ ఈవోగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన నేమాని లక్ష్మీ నరసింహ శాస్త్రిని అనంతుని ఆలయంలో శుక్రవారం సత్కరించారు. మూడు సంవత్సరాల క్రితం పద్మనాభం ఈవోగా పని చేసిన సమయంలో ఆలయ అభివృద్ధికి పలు చర్యలు చేపట్టారు. ఇతని హయాంలోనే స్వామివారి పవిత్రోత్సవాలు పునఃప్రారంభమయ్యాయి. ఆలయానికి వచ్చిన ఆయన్ను ఉత్సవ కమిటీ ప్రతినిధులు సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

లక్ష్మీ నరసింహశాస్త్రిని సత్కరిస్తున్న దృశ్యం

సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక

అశ్వంత్‌ను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

కొమ్మాది, న్యూస్‌టుడే: కొమ్మాది చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతున్న సింగంపల్లి అశ్వంత్ సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.సురేష్ తెలిపారు. ఈనెల 1న ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన ఎంపికలో ప్రతిభ చూపడంతో ఈ అవకాశం దక్కిందన్నారు. జనవరి 3 నుంచి 6వ తేదీ వరకు కె.ఎల్. విశ్వవిద్యాలయం క్రీడామైదానంలో జరగనున్న సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయం పోటీల్లో జేఎన్‌టీయూ-వీ జట్టు నుంచి పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల యాజమాన్యం అభినందించింది.

పేదల సంక్షేమమే కూటమి ధ్యేయం

మధురవాడ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం, సంక్రాంతి పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు రాయితీపై గోధుమపిండి అందిస్తోంది. మధురవాడ పరిధి ఏడోవార్డులోని వాంబే కాలనీ, పిలకవానిపాలెం తదితర దుకాణాల్లో పిండి ప్యాకెట్ల పంపిణీని కార్పొరేటర్ పిల్లా మంగమ్మ ఆదేశాల మేరకు తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం నిర్వాహక కార్యదర్శి పిల్లా వెంకట్రావు శుక్రవారం ప్రారంభించారు. కార్డుకు కేజీ చొప్పున రూ.20కి అందజేస్తున్నారు. వార్డు తెదేపా అధ్యక్షుడు కానూరి అచ్యుతరావు, పోతిన నాయుడు పాల్గొన్నారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదల ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పేర్కొన్నారు. భీమిలిలోని పెద్దబజారు డిపో వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కార్డుదారులకు గోధుమ పిండి, రాగులను పంపిణీ చేశారు. నాయకులు సంకురు భుక్త జోగారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల పరిరక్షణకు జనచైతన్య యాత్ర

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిరక్షణ, బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, బ్యాంకింగ్ రంగంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి జనచైతన్య యాత్ర పేరుతో సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో శుక్రవారం సాయంత్రం రావులపాలెం యూనియన్ బ్యాంకు క్యాషియర్ ఎన్.ఎస్.రామరాజు విశాఖ నుంచి తిరుపతి వరకు 850 కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్ర చేపట్టారు. ఏపీ తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ముఖ్య కార్యదర్శి బి.ఎస్.రాంబాబు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో తగినంత సిబ్బంది లేకపోవంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

పన్నుల్లో సంస్కరణలతో అభివృద్ధి సాధ్యం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పారిశ్రామిక, మౌలిక వసతుల కల్పన వేగంగా జరగాలంటే ప్రస్తుతం అమల్లో ఉన్న పన్ను విధానంలో సంస్కరణలు తీసుకురావాలని ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం వారు దసపల్లాహిల్స్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణాభివృద్ధికి పన్ను తగ్గింపు చర్యలు ఉపకరిస్తాయన్నారు. విశాఖపట్నంలో మెట్రోరైలు, పోర్టు, తీరప్రాంతం, మాస్టర్ ప్లాన్ రహదారుల అభివృద్ధి దృష్ట్యా పన్నులు తగ్గించాలని కోరారు. ఆయా విషయాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, నగరాభివృద్ధికి కృషి చేస్తామని మాధవ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ ఛైర్మన్ శోభన్‌ప్రకాష్, ప్రతినిధులు ఎంపీ పవన్‌కార్తీక్, జి.శివకుమార్, పాండురంగ ప్రసాద్, ఓ.నరేష్, నరసింహారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రతినిధులు

అక్రమ నిర్మాణాల తొలగింపు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ కూడలి బీచ్‌రోడ్డు పరిసరాల్లో అక్రమంగా నిర్మించిన దుకాణ సముదాయాల తొలగింపు ప్రక్రియ శుక్రవారం ప్రారంభించారు. జీవీఎంసీ అధికారుల విజ్ఞప్తి మేరకు ముందుగా ఈపీడీసీఎల్ ఏఈఈ కల్యాణచక్రవర్తి పర్యవేక్షణలో ఆయా దుకాణాలకు విద్యుత్తు సరఫరాను నిలిపివేసి మీటర్లు తొలగించారు. ఇక్కడ ప్రభుత్వ స్థలాల్లో సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు నిర్మించి వ్యాపార కార్యకలాపాలు నిర్వర్తిస్తున్నారని మత్స్యకార సంక్షేమ సంఘాల ప్రతినిధులు టి.శంకర్‌రావు తదితరులు జీవీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలాల పరిరక్షణ దృష్ట్యా ఈ చర్యలు తీసుకున్నామని అధికారులు పేర్కొన్నారు. జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం, సచివాలయాల సిబ్బంది కె.రాజు, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు కార్యాచరణపై చర్చ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం స్థానిక వల్లభ గణపతి ఆలయ ప్రాంగణంలో సమావేశమయ్యారు. అసోసియేషన్ అధ్యక్షుడు కామిరెడ్డి అప్పారావు, కోశాధికారి గుడివాడ రామకృష్ణారావు తదితరులు మాట్లాడారు. ఈ ఏడాది సంఘం ఆధ్వర్యంలో సభ్యుల సంక్షేమార్థం చేపట్టనున్న భవిష్యత్తు కార్యాచరణ అంశాలపై చర్చించారు.

కార్యక్రమంలో పాల్గొన్న సంఘం సభ్యులు

బలరాముడిగా గోవిందరాజస్వామి

ఆలయం నుంచి పరివార సమేతంగా తిరువీధికి బయలుదేరిన స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: భక్త బాంధవుడైన సింహాద్రినాథుడు బలరామావతారంలో అనుగ్రహించారు. సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా రాపత్తు వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం అప్పన్న స్వామి గ్రామ తిరువీధి వేడుక వైభవోపేతంగా జరిగింది. అర్చకులు గోవిందరాజ స్వామిని హలాయుధంతో బలరాముడిగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. వేదమంత్ర పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ సింహగిరి మాడవీధుల్లో దేవదేవుడి తిరువీధి శోభాయమానంగా నిర్వహించారు. భక్తజనం స్వామిని దర్శించుకుని గోవింద నామస్మరణ చేశారు.

సింహాద్రినాథుడికి వైభవంగా గరుడ వాహన సేవ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో ఆర్జిత సేవల్లో భాగంగా శుక్రవారం గరుడ వాహన సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని వెండి గరుడ వాహనంపై కొలువుదీర్చారు. తులసీ దళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. భక్తులు పాల్గొని స్వామికి ప్రదక్షిణలు చేశారు.

కనులపండువగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య కల్యాణోత్సవం శుక్రవారం కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేద మంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఉదయం తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం జరిగాయి. అమ్మవారి సేవలో భాగంగా ఆండాళ్ అమ్మవారి బేడామండపం తిరువీధి నిర్వహించారు.

నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ఎమ్మెల్యే అర్జీల స్వీకరణ

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే గంటా వినతులు స్వీకరించారు. ప్రధానంగా రీసర్వే సమస్యలు, గ్రామాల్లో రోడ్లు, కాలువలు, శ్మశానవాటికలో షెడ్లు నిర్మాణం, మంచి నీటి ట్యాంక్, భూవివాదాలకు సంబంధించి 40 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో ఎంపీడీవో వి.జానకి, తహసీల్దార్ శ్రీనుబాబు, సీఐ వాసునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గంటాకు వినతి అందిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు బి.అప్పలస్వామి, తదితరులు

ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం జాతరగట్టుపై వెలిసిన దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆలయ కమిటీ బృందం ఆవిష్కరించింది. వేములవలసకు చెందిన శ్రీనివాసరావు, జగదీశ్వరి దంపతుల ఆర్థిక సహాయంతో ప్రసాద వితరణ చేపట్టారు. రేవళ్లపాలెం ప్రాంతీయులు పిల్లా అప్పలరాజు, వెంకటరమణ (చిన్ని) ఆర్థిక సహాయంతో మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన చేపట్టారు. జాయింట్ సెక్రటరీ పిల్లా మోహన్‌శివకృష్ణ, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ బృందం

ఆశయ సాధనకు కృషి

మధురవాడ, న్యూస్‌టుడే: సీపీఐ అగ్రనేత ఎ.బి.బర్ధన్ వర్ధంతి సందర్భంగా పార్టీ మధురవాడ కార్యాలయంలో ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. మత సామరస్యం, లౌకిక రాజ్యాంగ పరిరక్షణకు జీవితాంతం కృషి చేసిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. ప్రధాన కార్యదర్శిగా పార్టీని సమర్థవంతంగా నడిపించడంలో ఆయన పాత్ర ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బర్ధన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: రోడ్డు భద్రతా నియమాలను తప్పక పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాధవి పేర్కొన్నారు. సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్సులో శుక్రవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులకు రహదారి నియమాలను వివరించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సింహాచలం డిపో మేనేజర్ ఎస్.శరత్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సహాయ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరావు, గోపాలపట్నం ట్రాఫిక్ ఎస్ఐ సూరిబాబు, ఆర్టీసీ సహాయ మేనేజర్ రమణమూర్తి, సహాయ మెకానిక్ ఇన్‌ఛార్జి కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఆర్టీసీ, రవాణా, ట్రాఫిక్ అధికారులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సీఐ నల్లి సాయి అన్నారు. జాతీయరహదారిపై క్రికెట్ స్టేడియం కూడలి వద్ద శుక్రవారం ఏఎస్సై విజయకుమార్‌తో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ కలిగి ఉండాలని, శిరస్త్రాణం ధరించాలని, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ ఎన్.సాయి

'ఉక్కు యాజమాన్యం తీరు అమానుషం'

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: ఉక్కు ఉద్యోగులకు ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించడం సరికాదని తక్షణమే గత నెల బకాయి చెల్లించాలని రీజనల్ లేబర్ కమిషనర్ (ఆర్‌జేసీఎల్) ఆదేశించినా ఖాతరు చేయకుండా రెండవ నెల కూడా ఉత్పత్తి ఆధారంగానే జీతం చెల్లించడం అన్యాయమని ఏఐటీయూసీ నాయకులు కె.ఎస్.ఎన్.రావు, డి.ఆదినారాయణ, వీఎస్ఈయూ ప్రధాన కార్యదర్శి పాడి త్రినాథరావు అన్నారు. డిపార్టుమెంటు ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డీపీఈ) అధికారులు సైతం ఈ విధానాన్ని తప్పుపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఉక్కు యాజమాన్యం తీరులో మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఇటీవల ఉత్పత్తితో ముడిపెట్టి చెల్లించని బకాయిలను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

PUBLIC NOTICE

Under the instructions of my client of Visakhapatnam, we issue the following notice to general public that my client intends to purchase the under mentioned Property/Independent House bearing SFS-MIG House No.152, located in APHB Colony, situated in Survey No.363/1 of Madhurawada Village, Visakhapatnam District, Panchayat Door No.1-18, Assessment No.2349 having plinth area of 635.19 SFT situated in 233.33 Sq. Yards, Vide Regd. Doc.No.708/2002, in the 0/0 Sub-Registrar, Madhurawada, Visakhapatnam; boundaries & measurements (as per sale deed) are as detailed below :

East	: House No.SFS-MIG-138	=	35 feet
South	: House No.SFS-MIG-153	=	60 feet
West	: 33 feet wide road	=	35 feet
North	: 33 feet wide road	=	60 feet

Anyone having any right, title, claim, interest, charge, mortgage, sale agreements, court attachments, etc. on the above Property/Independent house, may submit his/her objection/s to the under signed with supporting proofs within ten days from the date of this publication; failing which it shall be construed that there is no tenable objection and my client shall proceed with the intended transaction.

Sri V. MANAVALLAYYA
Advocate
Flat No.2-B, Pragathi's Shivani Apartment,
D.No.4-69-10, Lawsonsbay Colony,
Peddawaltair, Visakhapatnam - 17.
Mobile No. 98663 39228 / 86390 36773.

(c) eenadu

విశాఖ తూర్పు

'ఉక్కు యాజమాన్యం తీరు అమానుషం'

ఉక్కునగరం(స్టీల్ సెక్టార్-3), న్యూస్టుడే: ఉక్కు ఉద్యోగులకు ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించడం సరికాదని తక్షణమే గత నెల బకాయి చెల్లించాలని రీజనల్ లేబర్ కమిషనర్ (ఆర్ఎల్సీ) ఆదేశించినా ఖాతరు చేయకుండా రెండవ నెల కూడా ఉత్పత్తి ఆధారంగానే జీతం చెల్లించడం అన్యాయమని ఏఐటీయూసీ నాయకులు కె.ఎస్.ఎన్.రావు, డి.ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పాడి త్రినాథరావు అన్నారు. డిపార్టుమెంటు ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డీపీఈ) అధికారులు సైతం ఈ విధానాన్ని తప్పుపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఉక్కు యాజమాన్యం తీరులో మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఇటీవల ఉత్పత్తితో ముడిపెట్టి చెల్లించిన బకాయిలను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ 12 గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్టుడే: ?: 11వ వార్డు అప్పరాజులనగర్, డ్రైవర్స్‌కాలనీలో కొన్ని వీధి దీపాలు నెల రోజులుగా వెలగడం లేదు. ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదు. – జి.అప్పలనాయుడు, డ్రైవర్స్ కాలనీ
✓ సిబ్బందిని పంపించి పనిచేయని దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయిస్తాం. – రామకృష్ణ,వీధి దీపాల పర్యవేక్షకులు.

విశాలాక్షినగర్, న్యూస్టుడే: ?: విశాలాక్షి నగర్ కైలాసగిరి కూడలిలోని రెవెన్యూ పార్కులో చీకటిపడితే మందుబాబులు, ఆకతాయిలు తిష్ఠ వేస్తున్నారు. – శరధ, విశాలాక్షినగర్
✓ నిఘా పెట్టి ఆకతాయిల ఆట కట్టిస్తాం. – మల్లేశ్వరరావు, ఆరిలోవ సీఐ.

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్టుడే: ?: పదోవార్డు ఇందిరానగర్‌లో జీవీఎంసీ కుళాయిల ద్వారా తాగునీరు సమయానికి ఇవ్వట్లేదు. ధార తక్కువగా వస్తుండటంతో నీరు సరిపోవటం లేదు. – నాగమణి, ఇందిరానగర్.
✓ కుళాయిలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – చంద్రశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్.

మద్దిలపాలెం, న్యూస్టుడే: ?: 16వ వార్డు ఇసుకతోట అంబేడ్కర్‌కాలనీలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. – రమణ, ఇసుకతోట.
✓ తక్షణమే సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగిస్తాం. – సూరిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

పెదవాల్తేరు, న్యూస్టుడే: ఈస్ట్‌పాయింట్ కాలనీ జీసీపీ దరి చెత్త పేరుకుపోయిందని బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి చెత్తను తొలగించారు.

విశాలాక్షినగర్, న్యూస్టుడే: పాతడెయిరీ ఫారం కూడలి నుంచి బీచ్‌రోడ్డుకు వెళ్లే రహదారిలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని శుక్రవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి వీధి దీపాల విభాగ సిబ్బంది రామ్‌శంకర్ స్పందించారు. సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించారు.

మద్దిలపాలెం, న్యూస్టుడే: 15వ వార్డు ఎంఎంటీకాలనీ ప్రాంతంలోని కాలువల్లో పూడిక తొలగించడంలేదని శుక్రవారం 'ఈనాడు'లో వచ్చిన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ స్పందించారు. తక్షణం సిబ్బందిని పంపించి పూడిక తీయించారు.

బస్సు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

పెదవాల్తేరు, న్యూస్టుడే: ప్రైవేటు బస్సు ఢీకొని వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. ఎంవీపీ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన రాములమ్మ (72) శుక్రవారం మధ్యాహ్నం ఆటోమోటివ్ వద్ద నడుస్తూ రోడ్డు దాటుతుండగా ఓ ప్రైవేటు బస్సు ఢీకొంది. ప్రమాదంలో ఆమె తలకు తీవ్రగాయాలు తగిలాయి. స్థానికులు వృద్ధురాలిని కేజీహెచ్‌కు తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.

మోసం చేశారని ఫిర్యాదు

పెదవాల్తేరు, న్యూస్టుడే: అగ్రిమెంటు పేరుతో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేయించుకొని డబ్బులు ఇవ్వడం లేదని బాధితులు ఎంవీపీ స్టేషన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన నండిక రామయమ్మ (55), నండిక నరసయ్య (58) తమ గ్రూప్ హౌస్‌లోని 16 గదులను విక్రయించడానికి 2023లో గొల్లలపాలెం ప్రాంతానికి చెందిన ఇద్దరి వ్యక్తులతో అగ్రిమెంటు చేసుకున్నారు. అయితే గడువు ముగిసినా డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రశ్నించారు. దీంతో 2025 సెప్టెంబరులో అగ్రిమెంట్ ధరపెంచి రూ.90లక్షలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మిగతా సగం డబ్బులు ఇవ్వకపోవడంతో మోసపోయినట్టు గ్రహించి ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదుచేశారు. సీఐ ప్రసాద్ ఇరువర్గాలను పిలిపించి విచారణ చేస్తున్నారు.

నూతన నియామకం



పెదవాల్తేరు, న్యూస్టుడే: ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) పరిపాలన విభాగం సహాయ సంచాలకునిగా(ఏడీ) షేక్ బాజిత్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన నగరంలోని ప్రాంతీయ మహిళా శిక్షణ కేంద్రం, విమ్స్ ఆసుపత్రి పరిపాలన అధికారి(ఏఓ)గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఏఎంసీకి బదిలీ అయ్యారు. ఇన్నాళ్లు ఏఎంసీ ఏడీగా పని చేసిన లోకనాథంకు ఉద్యోగ విరమణ కావడంతో ఈ పోస్టు ఖాళీ అయింది. బాజిత్‌ను విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు, డీడీ శ్రీనివాసకుమార్ తదితరులు అభినందించారు. ఒకటి, రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

6న దుకాణాల కేటాయింపు

పెదవాల్తేరు, న్యూస్టుడే: రైతుబజార్లో ఖాళీ అయిన దుకాణాలను (స్టాల్స్) అర్హులకు కేటాయించేందుకు వీలుగా 6న (మంగళవారం) సాయంత్రం కలెక్టరేట్‌లో డ్రా తీస్తామని జేసీ మయూర్‌అశోక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డ్వాక్రా, దివ్యాంగ విభాగాల్లో దరఖాస్తు చేసుకున్న వారికి డ్రా తీస్తామని, దరఖాస్తుదారులు నిర్ణీత సమయానికి కలెక్టరేట్‌కు రావాలని సూచించారు.

బరిలోకి దిగితే పతకమే..!

పెన్‌కాక్ శిలాట్ క్రీడలో నగర విద్యార్థుల సత్తా

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

ఒక పక్క చదువుకుంటూ మరో పక్క క్రీడల్లో రాణిస్తున్నారు నగరానికి చెందిన పలువురు విద్యార్థులు. జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలుస్తున్నారు. గతేడాది డిసెంబరు 28న శ్రీకాకుళం అరసవెల్లి ప్రాంతంలోని వారడ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పెన్‌కాక్ శిలాట్ పోటీల్లో వీరు సత్తా చాటారు. సీనియర్ కేటగిరిలో తలపడి బంగారు పతకాలు సాధించారు.

పోటీ ఏదైనా స్వర్ణం కైవసం: డిగ్రీ పూర్తి చేశా. నాన్న జోగారావు, పెయింటర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్నప్పటి నుంచి పెన్‌కాక్ శిలాట్ పోటీల్లో పాల్గొంటున్నా. 2016న నెల్లూరులో, 2017న శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించా. 2021న కర్ణాటకలో జగిరిన సౌత్‌జోన్ పోటీల్లోనూ బంగారు పతకం కైవసం చేసుకున్నా. 2023న మహారాష్ట్ర నాందేడ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో, 2024న కశ్మీర్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో, 2025న తమిళనాడులో జరిగిన సౌత్‌జోన్ పోటీల్లో బంగారు పతకాలు వరించాయి. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా.
– ఒలిశెట్టి వంశీకృష్ణ, పెదజాలరిపేట

ఆరో ఏట నుంచి శిక్షణ తీసుకుంటున్నా..: నాలుగో తరగతి చదువుతున్నా. ఆరోఏట నుంచి పెన్‌కాక్ శిలాట్‌లో శిక్షణ పొందుతున్నా. 2025 జూన్1న ఏయూలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రిటీన్ విభాగ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించా. గతేడాది సెప్టెంబరులో కర్ణాటకలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో, సబ్బవరం లా వర్సిటీలో జరిగిన ఖేలో ఇండియా పోటీల్లో తలపడి స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నా. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన టాండింగ్ (ఫైట్), తుంగల్ (కర్రసాము, కత్తిసాము) పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించా. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో సత్తా చాటడానికి నైపుణ్యాలు పెంచుకుంటున్నా.
– కోనాలి లిన్సి, విశాలాక్షినగర్

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక: ఏడో తరగతి చదువుతున్నా. ఆరోఏట నుంచి పెన్‌కాక్ శిలాట్ నేర్చుకుంటున్నా. 2024-25 తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారుపతకం సాధించా. 2025-26 అక్టోబరులో సబ్బవరంలో జరిగిన అంతరాష్ట్ర పోటీల్లో, ఏయూలో జరిగిన అంతర పాఠశాలల పోటీల్లో రజత పతకాలు కైవసం చేసుకున్నా. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన పోటీల్లో బంగారు పతకం దక్కింది. జనవరి 29న డెహ్రాదూన్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఈ పోటీల్లో సత్తా చాటి బంగారు పతకం సాధించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నా. క్రీడలతో చదువుకు ఎటువంటి ఆటంకం కలగడం లేదు. మానసిక ప్రశాంతత లభిస్తోంది.
– యువరాజ్ సాయివర్మ, శివాజీపాలెం

ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె

- ★ నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలి
- ★ విశాఖ ఉక్కుపై భాజపా కుట్రలను తిప్పికొడతాం
- ★ సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

మాట్లాడుతున్న తపన్‌సేన్ చిత్రంలో సి.హెచ్.నర్సింగరావు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: భాజపా పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతి చెందలేదని సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ విమర్శించారు. శుక్రవారం బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్‌సెంటర్ ప్రాంగణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త విద్యుత్తు సవరణ బిల్లుతో కార్పొరేట్లు లబ్ధి పొందేలా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నూతన ఉపాధి హామీ చట్టం గ్రామస్థాయిలో ఉపాధి ఉసురు తీసేస్తుందన్నారు. వీటన్నింటిపై ప్రభుత్వ విధానంలో మార్పు తేవడానికి సీఐటీయూ త్వరలో ఉద్యమం నిర్వహించనుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే నూతన కార్మిక చట్టాలకు నిరసనగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్లు వెల్లడించారు. భాజపా విధానాలతో సామాన్య ప్రజల ఆదాయాలు పడిపోతూ ఉపాధి తగ్గిపోతోందన్నారు. మరోవైపు దేశ ప్రజలను కులమతాల వారీగా విభజించే విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే లేబర్ కోడ్‌ను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కుపై భాజపా రాజకీయ కుట్రలను తిప్పికొడతామన్నారు. విద్యుత్తు చట్టాన్ని అమలు చేస్తే రైతులు నష్టపోతారని, తరువాత గృహ వినియోగదారులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్నారు. వీటన్నింటిపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్. నర్సింగరావు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈఓ ప్రేమకుమార్, సంఘం ప్రతినిధులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపుస్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం డీఈఓ ప్రేమకుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. డీఈఓ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సర సెలవులు బాగా ఆవిష్కరించారని, ఇది ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉంటుందని కితాబిచ్చారు. కార్యక్రమంలో అపుస్ సంఘ ప్రతినిధులు అవనాపు అరుణ్‌కుమార్, సుదర్శన్ పట్నాయక్, కాళ గోపీనాథ్, ఎం.శ్రీనివాస్, ఎం. రామలక్ష్మి, బండారు అప్పలరాజు, ఎంఎస్ నారాయణరావు, కె.కృష్ణయ్య, లగుడు అప్పారావు, చంద్రుడు నాయుడు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

దర్పణం

తడిలేక.. తలలు వాల్చేస్తున్నాయ్..!

హనుమంతువాక నుంచి ముడసర్లోవ వరకు బీఆర్టీఎస్ విభాగినులపై జీవీఎంసీ ఉద్యాన విభాగ సిబ్బంది ఏడాది క్రితం మొక్కలు నాటారు. వర్షాకాలంలో మొక్కలు బాగున్నాయి. ప్రస్తుతం నీరు లేక వాడిపోతున్నాయి. ఇప్పటికే కొన్ని మొక్కలు చనిపోయాయి. అధికారులు వెంటనే స్పందించి నీటిని అందించి మొక్కలను రక్షించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆరిలోవ

నత్తనడక పనులతో అవస్థలు

పదోవార్డు సుందర్‌నగర్ కొండవాలులో భూగర్భ డ్రైనేజి పనులు నత్తనడకన సాగుతుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకుదారి ఆపై రోడ్లు తవ్వేయడంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. ఒక రోజు పనిచేసి మూడు రోజులు చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇలా చేస్తే పనులు ఎన్నటికి పూర్తవుతాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పర్యవేక్షణ పెంచి పనులు చకచకా పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విశాలాక్షినగర్

ఆదమరిస్తే ప్రమాదమే..!

జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెం సాయిబాబా ఆలయం వద్ద రహదారి మధ్యలో గుంత పడింది. దీంతో కాలనీవాసులు ప్రమాదం జరగకుండా సిమెంట్ ఇటుకలతో పూడ్చారు. అయితే రాత్రిపూట ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనచోదకులు అది కనిపించక పడిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విభాగ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, శివాజీపాలెం(మద్దిలపాలెం)

సమతా కళాశాల కూడలి అభివృద్ధికి శంకుస్థాపన

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ సమతా కళాశాల కూడలిలో అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 40లక్షల వ్యయంతో ఆయా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సత్వరమే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో పార్టీ విశాఖ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడు పట్టాభిరామ్, వార్డు కార్పొరేటర్ జి. మంగవేణి, నాయకులు పోలారావు, కాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీమాత శోభాయాత్ర

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డు పాండురంగస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవీమాత పౌర్ణమి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం పల్లకీలో అమ్మవారిని ఉంచి ఊరేగింపు చేపట్టారు. ఆర్.కె.బీచ్ కాళీమాత ఆలయం వరకు ఈ శోభాయాత్ర జరిగింది. కార్యక్రమంలో దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, వాసవీక్లబ్ మహిళలు పాల్గొన్నారు.

శోభాయాత్రలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విద్యార్థులకు రాతపుస్తకాలు, రగ్గుల వితరణ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఇందిరానగర్‌లోని ఆనందమార్గ ఆశ్రమం ఆధ్వర్యంలో శుక్రవారం పదోవార్డు నేతాజీనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రగ్గులు, రాత పుస్తకాలు వితరణ చేశారు. పాఠశాలలోని సమస్యల గురించి ఆశ్రమ నిర్వాహకులు స్వామి సౌమ్యానంద అవదూత ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనానికి కంచాలు, గ్లాసులు, పాడైన మరుగుదొడ్లకు తలుపులు కావాలని కోరగా సమకూరుస్తామని సౌమ్యానంద అవదూత హామీ ఇచ్చారు.

బ్యాంకుల పరిరక్షణకు జనచైతన్య యాత్ర

సైకిల్ ర్యాలీలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిరక్షణ, బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, బ్యాంకింగ్ రంగంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి జనచైతన్య యాత్ర పేరుతో సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో శుక్రవారం సాయంత్రం రావులపాలెం యూనియన్ బ్యాంకు క్యాషియర్ ఎన్.ఎస్.రామరాజు విశాఖ నుంచి తిరుపతి వరకు 850 కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్ర చేపట్టారు. ఏపీ తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ముఖ్య కార్యదర్శి బి.ఎస్.రాంబాబు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో తగినంత సిబ్బంది లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా సోలో సైకిల్ యాత్ర నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు. విశాఖ బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం కార్యదర్శి ఆర్.వసంతరావు, నాయకులు మహేంద్ర, కమలాకర్, రమేష్, శ్రీనివాసులు, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పన్నుల్లో సంస్కరణలతో అభివృద్ధి సాధ్యం

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రతినిధులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పారిశ్రామిక, మౌలిక వసతుల కల్పన వేగంగా జరగాలంటే ప్రస్తుతం అమల్లో ఉన్న పన్ను విధానంలో సంస్కరణలు తీసుకురావాలని ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం వారు దసపల్లాహిల్స్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణాభివృద్ధికి పన్ను తగ్గింపు చర్యలు ఉపకరిస్తాయన్నారు. విశాఖపట్నంలో మెట్రో రైలు, పోర్టు, తీరప్రాంతం, మాస్టర్‌ప్లాన్ రహదారుల అభివృద్ధి దృష్ట్యా పన్నులు తగ్గించాలని కోరారు. ఆయా విషయాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, నగరాభివృద్ధికి కృషి చేస్తామని మాధవ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ ఛైర్మన్ శోభన్‌ప్రకాష్, ప్రతినిధులు ఎంవీ పవన్‌కార్తీక్, జి.శివకుమార్, పాండురంగ ప్రసాద్, ఓ.నరేష్, నరసింహారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చౌకధరల దుకాణాల్లో గోధుమపిండి పంపిణీ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సంక్రాంతి కానుకగా ప్రభుత్వం పేదలకు చౌకధరల దుకాణాల్లో గోధుమ పిండి ఇవ్వాలని నిర్ణయించింది. జనవరి 1 నుంచి కార్డుదారులకు కేజీ గోధుమపిండి రూ. 20చొప్పున విక్రయిస్తున్నారు. శుక్రవారం 22వ వార్డులోని 203 రేషన్ డిపో వద్ద కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ పంపిణీ ప్రారంభించారు.

రైళ్ల గమ్యాల కుదింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: వాల్తేర్ డివిజన్ కేకే.లైన్‌లో లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణ పనుల నేపథ్యంలో పలు రైళ్ల గమ్యాల కుదించనున్నట్టు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 6న విశాఖ-కిరండూల్(58501/02) రైళ్లు కొరాపుట్ నుంచి రాకపోకలు సాగిస్తాయన్నారు. 5న భువనేశ్వర్-జగదల్‌పూర్ (18447) కొరాపుట్‌లో నిలిచిపోగా, 6న జగదల్‌పూర్- భువనే శ్వర్ (18448) రైలు కొరాపుట్ నుంచి బయలుదేరుతుందన్నారు

ప్రణాళిక విభాగానికి 11 ఫిర్యాదులు

కార్పొరేషన్ న్యూస్‌టుడే : జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగంలో శుక్రవారం నిర్వహించిన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమానికి 11 ఫిర్యాదులు వచ్చాయి. ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు వినతులు స్వీకరించి, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. మధురవాడ జోన్‌కు- 2, తూర్పు-6, దక్షిణం-1, పెందుర్తి-2 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

అభివృద్ధికి దూరంగా.. సమస్యలకు నిలయంగా..!

10వ వార్డులోని సుందర్‌నగర్ దుస్థితి

కాలువలో నిలిచిపోయిన మురుగు

సుందర్‌నగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే

పదోవార్డు పరిధి సుందర్‌నగర్‌లో సమస్యలు తిష్ఠ వేశాయి. 40 ఏళ్ల క్రితం సీపీఎం నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో భూ పోరాటం చేసి ఏర్పాటు చేసుకున్న కాలనీ ఇది. ఆరేళ్లుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవటంతో కాలనీ సమస్యలకు నిలయంగా మారింది.

■ ఏ వీధిలోకి వెళ్లినా ఛిద్రమైన రహదారులే దర్శనమిస్తున్నాయి. కాలువలు శిథిలావస్థకు చేరుకుని మురుగు పారుదల కావడం లేదు. దీంతో దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారిపోతున్నాయి.

■ సామాజిక ప్రదేశాలలో చెత్త వేస్తుండటంతో డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. మంచినీటి కుళాయిలు సమయపాలన లేకుండా ఇస్తుండటంతో స్థానికులు రోజంతా ఎదురుచూపులు చూడాల్సి వస్తోంది. ఇచ్చే సమయం కూడా అరగంటకు మించి ఉండడం లేదని, ధార కూడా సన్నగా వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

■ కంబాల కొండ అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న కాలనీ కావడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, జ్వరాలు, చర్మవ్యాధులు, మలేరియా, బోదకాలు లాంటి వ్యాధుల బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. గతంలో 15 రోజులకు ఒకసారి దోమల నివారణ చర్యలు చేపట్టేవారని, ఇప్పుడు నెలైనా పట్టించుకోవటం లేదని చెబుతున్నారు. ■ వీధి దీపాలు వెలగక కాలనీలోని చాలా వీధులు అంధకారంలోనే ఉంటున్నాయి. రాత్రుళ్లు చిల్లరదొంగలు, ఆకతాయిలు బెడద ఎక్కువగా ఉంది.

■ వీధి కుక్కలు ఇటీవల ఎక్కువ అయ్యాయి. ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి సుందర్‌నగర్‌లో వదిలేస్తున్నారని, అవి వృద్ధులు, మహిళలు, చిన్నారులను కరిచేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.

■ **నివేదిక పంపించాం:** సుందర్‌నగర్‌లో రహదారులు, కాలువల పరిస్థితిపై నివేదిక పంపించాం. పక్కనే ఉన్న వివేకానందనగర్ కాలనీకి నిధులు విడుదల అయ్యాయి. అక్కడ పనులు నిర్వహించాం. ప్రస్తుతం ఇందిరానగర్‌లో పనులు జరుగుతున్నాయి. సుందర్‌నగర్‌కు నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభించి సమస్యలను పరిష్కరిస్తాం. – వెంకటరావు, జీవీఎంసీ డీఈ

డంపింగ్ యార్డును తలపిస్తున్న ఖాళీ ప్రదేశం

క్రీడాకారులతో ఆచార్య ఎన్.విజయమోహన్ తదితరులు

ఏయూ మహిళల యోగా జట్టు ఎంపిక

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: అంతర విశ్వవిద్యాలయాల యోగా పోటీల్లో పాల్గొనే ఏయూ మహిళల జట్టును శుక్రవారం ఏయూ వ్యాయామ విభాగంలో ఎంపిక చేశారు. జనవరి 5 నుంచి 9వ తేదీ వరకు బెంగళూరులో జరిగే పోటీలకు ఈ జట్టు వెళ్తుందని ఏయూ వ్యాయామ విభాగ డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్ తెలిపారు. ఎంపికైన పి.విజయలక్ష్మి, సి.హెచ్.శిరీష, బి.డిల్లీశ్వరి, ఎ.సరస్వతి, ఎ.నాగేశ్వరి, బి.వనజలను అభినందించారు. కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విభాగాధిపతి ఆచార్య పల్లవి, కోచ్ కె.వి.ఎన్.మూర్తి పాల్గొన్నారు.

5 నుంచి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏయూ సహకారంతో పెందుర్తి ఆదర్శ్ డిగ్రీకళాశాలలో ఈనెల 5నుంచి మూడు రోజులపాటు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్.డి.పి.) నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను శుక్రవారం వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. మూడు రోజులపాటు ఏఐ, డేటా అనలిటిక్స్, ఇంటర్ డిసిప్లినరి లెర్నింగ్ అంశాలపై పరిశ్రమల నిపుణులు, ఆచార్యులు ప్రత్యేక శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఆదర్శ్ డిగ్రీకళాశాల కరస్పాండెంట్ థియోఫిలస్, ప్రిన్సిపల్ ఎన్.ఇ.ఫ్లోరా, సమన్వయకర్త రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్ తదితరులు

నిబంధనలు పాటిస్తేనే రహదారి భద్రత

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ సిబ్బంది రహదారి భద్రతా నిబంధనలు తప్పక పాటించాలని ఎం.వి. ఇన్‌స్పెక్టర్ పి.రాజారావు సూచించారు. వాల్తేరు డిపో గ్యారేజీలో శుక్రవారం ఉదయం రహదారి భద్రతా మాసోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. డ్రైవర్లు అత్యంత అప్రమత్తంగా బస్సులను నడపాలన్నారు. ఎడమవైపు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని, రెండు వాహనాల మధ్య తగిన దూరం పాటించాలన్నారు. డిపోమేనేజర్ కె.సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 31 వరకు మాసోత్సవాలు జరుగుతాయన్నారు. నవంబరులో మంచి కె.ఎం.పి.ఎల్. సాధించిన డ్రైవర్లు ఇ.ఎస్.చలం, పి.కె.రాజులకు నగదు అవార్డులు అందజేశారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఆర్టీసీ డ్రైవర్లు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని ట్రాఫిక్ ఏడీసీపీ ప్రవీణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం విశాఖపట్నం, మద్దిలపాలెం డిపోల్లో జాతీయ భద్రతా మాసోత్సవాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నగరంలో సిగ్నల్స్ వద్ద డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చాక డ్రైవర్లపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లు, గ్యారేజి సిబ్బందికి బహుమతులు అందజేశారు. డిప్యూటీ మెకానికల్ ఇంజినీర్ ఎ.గంగాధరరావు, మద్దిలపాలెం, విశాఖపట్నం డిపో మేనేజర్లు ఉమామహేశ్వరరెడ్డి, ఎ.మణిమాధురి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏడీసీపీ ప్రవీణ్‌కుమార్

భానునగర్ భూములను 22ఏ నుంచి తొలగించాలి

కాలనీవాసులతో మాట్లాడుతున్న ఆర్డీవో సంగీత్‌మాథుర్ తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 16వ వార్డు భానునగర్ భూములను 22ఏ నుంచి తొలగించాలని కాలనీ వాసులు కోరారు. శుక్రవారం ఆర్డీవో సంగీత్ మాథుర్, అర్బన్ తహసీల్దారు ఎం.వి.వి.ప్రసాద్, సర్వేయర్ ఎస్.ఎం.నాయుడు, తూర్పుజోన్ కమిషనర్ కె.శివప్రసాద్, హౌసింగ్‌బోర్డు సిబ్బంది జి.ఎన్.ఎం.రాజు కాలనీని సందర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 19నెలలైనా తమ భూములను నిషేధిత జాబితా నుంచి ఎందుకు తొలగించడంలేదని స్థానికులు ప్రశ్నించారు. ఇప్పటికి నాలుగు సార్లు సర్వే చేసినా ఎటువంటి ఫలితం లేదన్నారు. తక్షణమే భూములపై తమకు హక్కు కల్పించేలా చూడాలని కోరారు. సంఘం సభ్యులు శివశంకర్, లాజరస్, ఒమ్మి జగ్గారావు, నాయుడు, కామేష్, సరస్వతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

'ఉక్కు యాజమాన్యం తీరు అమానుషం'

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు ఉద్యోగులకు ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించడం సరికాదని తక్షణమే గత నెల బకాయి చెల్లించాలని రీజనల్ లేబర్ కమిషనర్ (ఆర్‌ఎల్‌సీ) ఆదేశించినా ఖాతరు చేయకుండా రెండవ నెల కూడా ఉత్పత్తి ఆధారంగానే జీతం చెల్లించడం అన్యాయమని ఏఐటీయూసీ నాయకులు కె.ఎస్.ఎన్.రావు, డి.ఆదినారాయణ, వీఎస్ఈయూ ప్రధాన కార్యదర్శి పాడి త్రినాథరావు అన్నారు. డిపార్టుమెంటు ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డీపీఈ) అధికారులు సైతం ఈ విధానాన్ని తప్పుపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఉక్కు యాజమాన్యం తీరులో మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఐదేళ్లు ఉత్పత్తితో ముడిపెట్టి చెల్లించిన బకాయిలను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ.10 నుంచి మ.ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ వద్ద వీధి దీపం వెలగడం లేదు. రాత్రుళ్లు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. – రామకృష్ణ ✓: దీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – వార్డు సచివాలయం కార్యదర్శి

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు వనజారాణి కాలనీలోని కాలువలు వ్యర్థాలతో నిండి, మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. – ఆర్.కృష్ణారావు ✓: సిబ్బందిని పంపించి కాలువలు శుభ్రం చేయిస్తాం. – వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

న్యూస్‌టుడే, జగదాంబకూడలి: ?: జీవీఎంసీ 36వ వార్డు విశాఖ వేమనపేట ఎదురుగా ప్రభుత్వ గృహాల సమీపంలోని వేగనియంత్రిక లపై జీబ్రాగుర్తులు లేవు. వేగంగా ప్రయాణిస్తున్న వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. –వాసుపల్లి శ్రీను, స్థానికుడు ✓: పరిశీలించి, జీబ్రా గుర్తులు ఏర్పాటు చేయిస్తాం. –వరప్రసాద్, ఒకటో పట్టణ సీఐ.

● 6న దుకాణాల కేటాయింపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రైతుబజార్లలో ఖాళీ అయిన దుకాణాలను (స్టాల్స్) అద్దెలకు కేటాయించేందుకు వీలుగా 6న (మంగళవారం) సాయంత్రం కలెక్టరేట్‌లో డ్రా తీస్తామని జేసీ మయూర్‌అశోక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ద్వారా, దివ్యాంగ విభాగాల్లో దరఖాస్తు చేసుకున్న వారికి డ్రా తీస్తామని, దరఖాస్తుదారులు నిర్ణీత సమయానికి కలెక్టరేట్‌కు హాజరుకావాలని సూచించారు.

● రైల్లు గమ్యాల కుదింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తూ.కో.రైల్వే పరిధి వాల్తేర్ డివిజన్‌లోని కేకే లైన్‌లో లిమిటెడ్ హైట్ సబ్‌వే నిర్మాణ పనుల నేపథ్యంలో పలు రైళ్ల గమ్యాలు కుదించనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 6న విశాఖ- కిరండూల్(58501/02) రైళ్లు కోరాపుట్ నుంచి రాకపోకలు సాగిస్తాయన్నారు. 5న భువనేశ్వర్- జగదల్‌పూర్ (18447) కోరాపుట్‌లో నిలిపివేసి, 6న జగదల్‌పూర్- భువనేశ్వర్ (18448) రైలు కోరాపుట్ నుంచి బయలుదేరుతుందన్నారు.

● యువతి అదృశ్యంపై కేసు

మాధవధార, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కప్పరాడ బర్మాక్యాంప్‌లో నివసిస్తున్న షేక్ ఆఫ్రిన్ బాను(18) గోపాలపట్నంలోని ఒక ప్రైవేటు కళాశాలలో డిప్లొమా రెండో సంవత్సరం చదువుతోంది. గత వారం రోజుల క్రితం కళాశాలకు వెళ్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసిన వారు, కళాశాలలో పలువురిని వాకబు చేసినప్పటికీ ఎటువంటి ఆచూకీ లభించ లేదు. దీంతో తల్లి ఫరీనా కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, విభాగాధిపతులు

ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

కంచరపాలెం, న్యూస్‌టుడే: ఏయూ కన్వెన్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన శ్రామిక్ ఉత్సవ్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో కంచరపాలెంలోని ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పలు ప్రాజెక్టులు ప్రదర్శించి బహుమతులు సాధించారు. తేలికపాటి వాహనాలకు కర్బన ఉద్గారాలు, శబ్దం తగ్గించేందుకు ఆక్వా సైలెన్సర్ ఏర్పాటు, గుడ్డు పెంకు నుంచి బయోడీజిల్, నారింజ తొక్కల నుంచి లెమోనెన్ ఆయిల్ సంగ్రహణ తదితర ప్రాజెక్టులను కళాశాల ఆయిల్ టెక్నాలజీ అధ్యాపకుడు డాక్టర్ పి.కృష్ణారెడ్డి మార్గదర్శకంలో వాటిని ప్రదర్శించారు.. సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి విభాగాధిపతి డి.దామోదర్ తదితరులు పాల్గొన్నారు

పరిశుభ్రతకు ముస్తాబు.. ఆరోగ్యానికి క్రీడలు

చేపట్టనున్న కార్యక్రమాలు ఇవీ..

మాధవధార, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ, శారీరక ఆరోగ్యం పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ వసతి గృహాల్లో 'ముస్తాబు' కార్యక్రమంతో పాటు ప్రతిరోజూ క్రీడలకు కొంత సమయం కేటాయిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రత పెంచడంతో పాటు, వారి ఆరోగ్యంపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నారు.

పాఠశాలకు వచ్చే విద్యార్థులు స్నానం చేసుకొని తల దువ్వుకొని, శుభ్రమైన ఏకరూప వస్త్రాలు, బూట్లు ధరించి రావాలి. ఇవన్నీ పాటించకుండా విద్యాలయానికి వస్తే వెనక్కు పంపిస్తారు. ముందుగా దీనిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలకు పంపేలా చర్యలు తీసుకుంటారు. ఉదయం ప్రార్థన, సూర్యనమస్కారాలు, ఇతర శారీరక వ్యాయామాలు తప్పనిసరిగా చేయాలి. సాయంత్రం అన్ని తరగతులకు చివరి గంట క్రీడలకు కేటాయించాలి. దీని ద్వారా శారీరక దృఢత్వం, టీం వర్క్, ఉత్సాహం పెరుగుతుంది. ప్రైవేటు పాఠశాలల్లో సైతం క్రీడలకు కొంత సమయం కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ముస్తాబు కార్యక్రమంలో తరగతిలో విద్యార్థులంతా పాల్గొనేలా హౌస్ మాస్టర్ చూడాలి. ప్రధానోపాధ్యాయులు ఆకస్మిక తనిఖీలు చేయాలి. ప్రతి వారం ఫొటోలు, వివరాలు యాప్‌లో అప్‌లోడ్ చేయాలి.

చేతులు శుభ్రం చేసుకుంటున్న విద్యార్థులు

నియోజకవర్గంలో ఇలా..

పాఠశాలలు	విద్యార్థులు
ప్రాథమిక(14)	2125
ఉన్నత(8)	7234

వాకర్స్ పార్క్‌లో అనధికార శిలాఫలకం ఏర్పాటు

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 50వ వార్డు వాకర్స్ పార్క్‌లో జీవీఎంసీ ప్రోటోకాల్ అధికారుల అనుమతి లేకుండా జరగని పనులకు కూడా జరిగినట్టు పార్క్ కమిటీ సభ్యులు ముందుగా జీవీఎంసీ లోగో వేసి ఇష్టానుసారంగా వారి పేర్లను ముద్రించి శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడంపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్లలోపే వాకర్స్ పార్క్‌లో రూ.50 లక్షలతో వాకింగ్ ట్రాక్, ప్రహరీ, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే కేవలం రూ.20 లక్షలతో ఒక్క వాకింగ్ ట్రాక్ పనులు మాత్రమే పూర్తి చేశారు. మిగతా రెండింటికి ఇంకా నిధులు విడుదల కాలేదు. గత నెల 26న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు హాజరై వాకింగ్ ట్రాక్ పనులను మాత్రమే ప్రారంభించారు. మామూలుగా పార్క్ సభ్యులు వారు సొంతంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. కాని జీవీఎంసీ ప్రోటోకాల్ అధికారుల అనుమతులు తీసుకోకుండా జీవీఎంసీ పేరు, లోగోతో పెట్టి మొత్తం పనులు పూర్తయినట్లు శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయమై జీవీఎంసీ ఇంజినీరింగ్, ఇతర అధికారులను వివరణ అడగ్గా మేమూ ఎటువంటి శిలాఫలకాన్ని ఏర్పాటు చేయలేదని తెలియజేశారు. అనధికారికంగా పెట్టిన శిలాఫలకాన్ని వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

పార్క్‌లో ఏర్పాటు చేసిన శిలాఫలకం

సినీ రంగంలో రాణించాలంటే ప్రతిభ ఉండాలి

గురుద్వారా, న్యూస్‌టుడే: సినీ రంగంలో రాణించాలంటే ప్రతిభతో పాటు అదృష్టం ఉండాలని ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని దక్షిణం ఎమ్మెల్యే సీహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. వైజాగ్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పౌర గ్రంథాలయంలో 2025లో విడుదలైన కన్యాకుమారి చిత్ర ఉచిత ప్రదర్శన, చిత్ర నటీనటులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. తాను సైతం సినీరంగంలో అభిరుచికి తగ్గట్టుగా చిత్రాలు నిర్మించానన్నారు. గొప్ప సందేశాత్మక చిత్రాలను ఉచితంగా ప్రదర్శిస్తూ సినిమా, టేకింగ్ వంటి అంశాలను ప్రజలకు ఉచితంగా తెలియజేస్తున్న వైజాగ్ ఫిలిం సొసైటీని ఆయన అభినందించారు. రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వి.వి.రమణ, చిత్ర దర్శకుడు సృజన్, నటుడు చరణ్, నటీమణి గీతసైని, ఫిలిం సొసైటీ అధ్యక్షుడు ఏ.కాశీవిశ్వేశ్వరరావు, కార్యదర్శి నరవ ప్రకాశ్‌రావు, నిర్వాహక కార్యదర్శి బి.చిన్నారావు, ఆర్.శివకుమార్, ఉపాధ్యక్షురాలు ఉషారాణి, కోశాధికారి హుస్సేన్, రచయిత మేడా మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తదితరులు

సమస్యల పరిష్కారమే ధ్యేయం

కార్పొరేషన్ న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగంలో శుక్రవారం నిర్వహించిన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమానికి 11 ఫిర్యాదులు వచ్చాయి. ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు వినతులు స్వీకరించి, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. మధురవాడ జోన్‌కు-2, తూర్పు-6, దక్షిణం-1, పెందుర్తి-2 ఫిర్యాదులు వచ్చాయన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆయా సమస్యల్ని పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ప్రణాళికాధికారి ప్రభాకరరావు

మర్యాదపూర్వక కలయిక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షునిగా నియమితులైన చోడె వెంకటపట్టాభిరామ్‌ను శుక్రవారం ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మర్యాదపూర్వకంగా కలిసి, అభినందించారు. పార్టీ కార్యక్రమాలపై వారు చర్చించారు.

నూతన నియామకం



షేక్ బాజీత్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) పరిపాలన విభాగం సహాయ సంచాలకునిగా(ఏడీ) షేక్ బాజీత్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన నగరంలోని ప్రాంతీయ మహిళా శిక్షణ కేంద్రం, విమ్స్ ఆసుపత్రి పరిపాలన అధికారి(ఏఓ)గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదోన్నతిపై ఏఎంసీకి బదిలీ అయ్యారు. ఇన్నాళ్లు ఏఎంసీ ఏడీగా పని చేసిన లోక్‌నాథరావుకు బదిలీ అయింది. బాజీత్‌ను విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు, డీడీ శ్రీనివాస్‌కుమార్ తదితరులు అభినందించారు. ఒకటి, రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

సరకుల పంపిణీపై ఆరా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నగర పరిధిలోని చౌకదుకాణాల్లో రేషన్ కార్డుదారులకు కిలో రూ.20కే విక్రయిస్తున్న చెక్కి గోధుమపిండికి మంచి డిమాండ్ లభిస్తోందని డీసీఎస్ఓ వి.భాస్కర్‌రావు తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న డిపోలకు 320 టన్నుల మేర గోధుమ పిండి కేటాయించామన్నారు. శుక్రవారం ఆయన సర్కిల్-1, సర్కిల్-2 పరిధిలోని పలు రేషన్ డిపోలను సందర్శించి... విక్రయాలను పరిశీలించారు. సరకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆశీలుమెట్ట సమీప డిపోలో గోధుమపిండిని పంపిణీ చేస్తున్న డీసీఎస్ఓ భాస్కర్‌రావు

బాల్య వివాహాలతో తీవ్ర అనర్థాలు

అల్లిపురం, న్యూస్‌టుడే : బాల్య వివాహాలతో తీవ్ర అనర్థాలు ఎదురవుతాయని, వాటిని నియంత్రించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కార్పొరేటర్ కందుల నాగరాజు, రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్సై లక్ష్మి అన్నారు. శుక్రవారం అల్లిపురం సమీప నేరెళ్లకోనేరు అంగన్‌వాడీ కేంద్రాల్లో బాల్య వివాహాల నివారణ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలకు 18 ఏళ్లు నిండకుండా వివాహం చేయకూడదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కేంద్రంలో పోషకాహారం పంపిణీ చేశారు. కేంద్రం కార్యకర్తలు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో గోధుమ పిండి పంపిణీ

కంచరపాలెం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా ఈ నెల రేషన్ డిపోల్లో బియ్యం, ఉప్పు, చక్కెర, కందిపప్పుతో పాటు అదనంగా గోధుమ పిండి పంపిణీ చేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తరం నియోజకవర్గంలోని డిపో నెంబర్లు 68, 72 వద్ద 53, 54 వార్డుల జనసేన అధ్యక్షులు వింజుమూరి భాస్కర్, నీరుకొండ దివాకర్, కూటమి నాయకులు ఉప్పాడ శేఖర్, సత్యారావు, మాధవరావు, సురేంద్ర, వంశీ, కనకరాజు తదితరులు కార్డుదారులకు వీటిని అందజేశారు.

సేవలు మరువలేనివి

అల్లిపురం, న్యూస్‌టుడే : అల్లిపురం సమీప సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏబీ.బర్ధన్ వర్ధంతి నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బర్ధన్ సేవలు మరువలేనివని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. సమావేశంలో సీపీఐ నాయకులు ఎం.పైడిరాజు, కె.వనజాక్షి, ఎ.బేగం, ఎం.మన్మథరావు, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

బర్ధన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

ముమ్మరంగా వాహన తనిఖీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత 31వ తేదీ అర్ధరాత్రి 83 కూడళ్లలో పోలీసులు గస్తీ నిర్వహించి, 2721 వాహనాలను తనిఖీ చేశారని సీపీ పేర్కొన్నారు. బహిరంగంగా మద్యం తాగిన 99 మందిపై, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం, సరైన వాహన పత్రాలు లేని 644 మందిపై కేసులు నమోదు చేశారు. 2 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఆటలు, ముగ్గుల పోటీలకు ఏర్పాట్లు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సంక్రాంతి నేపథ్యంలో జగదాంబకూడలి సమీప రిలయన్స్ సెంట్రల్లో పిల్లలకు ఆటలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధి వెంకట్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 3, 4న పిల్లలకు ఆటలు, పాటలు, ర్యాంప్‌వాక్ తదితర అంశాల్లో, 10, 11న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు సంప్రదించాలన్నారు.

బలరాముడిగా గోవిందరాజు స్వామి

సింహాచలం, న్యూస్‌టుడే: భక్త బాంధవుడైన సింహాద్రినాథుడు బలరామావతారంలో అనుగ్రహించారు. సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా రాపత్తు వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం అప్పన్న స్వామి గ్రామ తిరువీధి వేడుక వైభవోపేతంగా జరిగింది. అర్చకులు గోవిందరాజ స్వామిని హలాయుధంతో బలరాముడిగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. వేదమంత్ర పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ సింహగిరి మాడవీధుల్లో దేవదేవుడి తిరువీధి శోభాయమానంగా నిర్వహించారు. భక్తజనం స్వామిని దర్శించుకుని గోవింద నామ స్మరణ చేశారు.

బ్యాంకుల పరిరక్షణకు జనచైతన్య యాత్ర

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిరక్షణ, బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, బ్యాంకింగ్ రంగంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి జనచైతన్య యాత్ర పేరుతో సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో శుక్రవారం సాయంత్రం రావులపాలెం యూనియన్ బ్యాంకు క్యాషియర్ ఎన్.ఎస్.రామరాజు విశాఖ నుంచి తిరుపతి వరకు 850 కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్ర చేపట్టారు. ఏపీ తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ముఖ్య కార్యదర్శి బి.ఎస్.రాంబాబు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో తగినంత సిబ్బంది లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా సోలో సైకిల్ యాత్ర నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు. విశాఖ బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం కార్యదర్శి ఆర్.వసంతరావు, మహేంద్ర, కమలాకర్, రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సైకిల్ ర్యాలీలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

పన్నుల్లో సంస్కరణలతో అభివృద్ధి సాధ్యం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పారిశ్రామిక, మౌలిక వసతుల కల్పన వేగంగా జరగాలంటే ప్రస్తుతం అమల్లో ఉన్న పన్ను విధానంలో సంస్కరణలు తీసుకురావాలని ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం వారు దసపల్లాహిల్స్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణాభివృద్ధికి పన్ను తగ్గింపు చర్యలు ఉపకరిస్తాయన్నారు. విశాఖపట్నంలో మెట్రోరైలు, పోర్టు, తీరప్రాంతం, మాస్టర్‌ప్లాన్ రహదారుల అభివృద్ధి దృష్ట్యా పన్నులు తగ్గించాలని కోరారు. ఆయా విషయాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, నగరాభివృద్ధికి కృషి చేస్తామని మాధవ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ ఛైర్మన్ శోభన్‌ప్రకాష్, ప్రతినిధులు ఎంవీ పవన్‌కార్తీక్, జి.శివకుమార్, పాండురంగ ప్రసాద్, ఓ.నరేష్, నరసింహారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రతినిధులు

ఘట్టమనేని ఫ్యాన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

అక్కయ్యపాలెం(దొండపర్తి), న్యూస్‌టుడే: గ్రేటర్ విశాఖ సిటీవైడ్ ఘట్టమనేని ఫ్యాన్స్ అసోసియేషన్ డైమండ్ పార్కు దొండపర్తి శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. సంఘం అధ్యక్షుడు జీరి రమేష్‌రెడ్డి, కార్యదర్శి బొట్టా వెంకటఅప్పారావు, మహేష్, రమేష్, జనచైతన్య శ్రీను, కృష్ణచేతన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, చిత్రంలో సంఘం సభ్యులు

'కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలి'

కార్పొరేషన్ న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలని సీఐటీయూ అఖిల భారత కార్యదర్శి సింధు అన్నారు. శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా ప్రతినిధులు, సిటూ సభ్యులు మెడకు ఉరితాళ్లు తగిలించుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రధాని మోదీ అవలంబిస్తున్న విధానాలు ప్రభుత్వరంగ పరిశ్రమలకు ఉరితాళ్లుగా మారాయన్నారు. తక్షణమే ఉక్కు ప్రైవేటీకరణ ప్రక్రియ నిలిపేయాలన్నారు. కేరళ కార్మికశాఖ మాజీ మంత్రి మెర్సీ, ఐద్వా నాయకులు ఆర్ఎన్.మాధవి, వై.సత్యవతి, బి.పద్మ, ఆర్.విమల, కె.మణి, కె.అనురాధ, బి.రమణి, కుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వినూత్నంగా నిరసన తెలుపుతున్న ఐద్వా ప్రతినిధులు

విద్యార్థి బలవన్మరణం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఎన్నో కలలు.. మరెన్నో ఆశలు.. నూతన ఏడాదిని ఆహ్వానిస్తూ మురిసిపోయిన ఆ విద్యార్థి ఆ మరుసటి రోజే ప్రాణాలు విడిచాడు. ప్రేమ వ్యవహారం కారణంగా నిండు జీవితాన్ని పోగొట్టుకున్నాడు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయంతో కుటుంబ సభ్యులకు దూరమై.. తీరని విషాదాన్ని నింపాడు. ఈ ఘటన విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. విశాఖ జిల్లా అక్కయ్యపాలెం రామచంద్రనగర్‌కు చెందిన ఒలిశెట్టి వెంకట ఉదయ్ తేజ(20) జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఈఈఈ చదువుతున్నాడు. అక్కడి వసతిగృహంలోనే ఉంటున్నాడు. ఉదయం నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకున్నాడు. తరగతులకు వెళ్లకుండా ఉండిపోయాడు. మధ్యాహ్నం తోటి మిత్రులు చేరుకుని పరిశీలించగా.. గదిలో పంకాకు వేలాడుతూ కనిపించాడు. అధ్యాపకుల సమాచారంతో పోలీసులు చేరుకుని పరిశీలించారు. చనిపోయే ముందు ఓ యువతితో చరవాణిలో చాటింగ్ చేసినట్లు తెలుస్తోంది. తేజ తండ్రి వెంకట శ్రీనివాసరావు ఆటో చోదకుడు. తల్లి కుసుమ గృహిణి. సోదరి చెన్నైలో ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. నిరుపేద కుటుంబం. ఆదుకుంటాడనుకున్న కుమారుడు అనంతలోకాలకు వెళ్లిపోవడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

వెంకట ఉదయ్ తేజ (పాతచిత్రం)

వేలం ప్రకటన

IN THE HONOURABLE COURT OF V ADDL CIVIL JUDGE JUNIOR DIVISION AT VISAKHAPATNAM

E P 168/2024, O S 545/2021

Between

Punnana Kumari W/o Chinnam Naidu D No 9-5-55/3, Laxminagar, Sivaji Palem Visakhapatnam -- DHR /Plaintiff

And

Siriki Parameswra Rao S/o Appa Rao, D No 26-22-18, Siriki Street, Velampeta, Visakhapatnam -- JDR /Defendant.

పై నెంబరు డిక్రీహోల్డర్ గారు, డిక్రీ బాకీని రాబట్టు నిమిత్తము అమలు పిటిషన్ దాఖలు చేయగా సదరు అమలు పిటిషన్ తేదీ:21.1.2026న పై కోర్టువారు ఎదుట బహిరంగవేలం వేయబడును, సదరువేలంలో పాల్గొనదలచిన వారు పై కోర్టు వారు ఎదుట పై తేదీ ఉదయం 10:30 గంటలకు హాజరై వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్: D No:26-22-18, Measuring an extant of 30-5 sq yards built 548 sft situated in survey No 314 Part, now with in the limits of velampeta GVMC SRO Visakhapatnam, Visakhapatnam Dist and within following boundaries as follows. East: D No 26.22.17; South: D No 26.20.7, West: C C Raod, North: C C Road, The Schedule Property in self - acquired Property of JDR and his wife that Property in Joint Property and Undivided and Unspecified the JDR ½ share in the also property i.e 30.5 Sqr yard.

DHR Value: 9,00,000/-

Amen Valve:30,00,000/-

వేలం తేదీ : 21.01.2026

PALLA BALAJI, ADVOCATE, Kailasnath Towers, Flat No 402, Sector -6, MVP Colony. Visakhapatnam Mob: 9550453775

Date : 02-01-2026

చోదకులకు శిరస్త్రాణం తప్పనిసరి

వాహన చోదకుడికి అవగాహన కల్పిస్తున్న ఎస్సై సుదర్శన్

గురుద్వారా, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చొన్న వ్యక్తులు శిరస్త్రాణం తప్పక ధరించాలని నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్సై సుదర్శన్‌రావు సూచించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు శుక్రవారం స్టేషన్ పరిధిలోని పలు కూడళ్లలో తనిఖీలు నిర్వహించారు. వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చొన్న వ్యక్తికి శిరస్త్రాణం ఉన్న వారినే పంపించి మిగతా వాహనాలను నిలిపివేశారు. తిరిగి శిరస్త్రాణం తెచ్చుకున్న తర్వాతే వారిని విడిచిపెట్టారు. రహదారి ప్రమాదాల్లో ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదనే లక్ష్యంతో ఈ విధంగా చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: భాజపా పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతి చెందలేదని సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ విమర్శించారు. శుక్రవారం బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్‌సెంటర్ ప్రాంగణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త విద్యుత్తు సవరణ బిల్లుతో కార్పొరేట్లు లబ్ధి పొందేలా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నూతన ఉపాధి హామీ చట్టం గ్రామస్థాయిలో ఉపాధి చేస్తుందన్నారు. వీటన్నింటిపై ప్రభుత్వ విధానంలో మార్పు తేవడానికి సీఐటీయూ త్వరలో ఉద్యమం నిర్వహించనుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే నూతన కార్మిక చట్టాలకు నిరసనగా ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్లు వెల్లడించారు. తక్షణమే లేబర్ కోడ్‌ను రద్దు చేసి పాతకార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. వీటన్నింటిపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నర్సింగరావు పాల్గొన్నారు.

శీతాకాలంలో మామిడి విక్రయాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: మండు వేసవిలో కనిపించే మామిడి పండ్లు శీతాకాలంలోనూ నగరంలో దర్శనమిస్తున్నాయి. ఈ సీజన్లో ఎక్కువగా రేగు, కమలాలు వంటివి మార్కెట్‌లో లభిస్తుంటాయి. ఈసారి కొన్ని మార్కెట్లలో వీటితో పాటు మామిడి పండ్లు కూడా కనిపించడంతో వినియోగదారులను ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో ఇప్పటికీ కొన్ని రకాల చెట్లు మామిడి దిగుబడి ఇస్తుండటంతో ఇవి మార్కెట్లోకి వస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

ఇలాగైతే ఆడుకునేదెలా..?

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రైల్వేన్యూకాలనీలో కె.ఎన్.ఎం.పాఠశాలలో క్రీడ, వ్యాయామ సామగ్రిని ఓ గోడ పక్కన ఇరుకుగా ఏర్పాటు చేశారు. దీంతో ఆడుకోవడానికి, వ్యాయామం చేసేందుకు వచ్చే పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ఆవరణలో విశాల స్థలం ఉన్నప్పటికీ మొక్కలు పెంచేందుకు నిర్మించిన డివైడర్లపై ఏర్పాటు చేశారు. దీంతో గోడను ఢీకొని గాయాలపాలవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాల యాజమాన్యం వీటిని అక్కడ నుంచి తొలగించి, విద్యార్థులకు అనుకూలంగా ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కె.ఎన్.ఎం. పాఠశాలలో గోడ పక్కన ఏర్పాటు చేసిన క్రీడా సామగ్రి

(c) eenadu

గాజువాక
• గాజువాక • విశాఖ పశ్చిమం

'ఉక్కు యాజమాన్యం తీరు అమానుషం'

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు ఉద్యోగులకు ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించడం సరికాదని తక్షణమే గత నెల బకాయి చెల్లించాలని రీజనల్ లేబర్ కమిషనర్ (ఆర్‌జేసీఎల్) ఆదేశించినా ఖాతరు చేయకుండా రెండవ నెల కూడా ఉత్పత్తి ఆధారంగానే జీతం చెల్లించడం అన్యాయమని ఏఐటీయూసీ నాయకులు కె.ఎస్.ఎన్.రావు, డి.ఆదినారాయణ, వీఎస్‌ఈయూ ప్రధాన కార్యదర్శి పాడి త్రినాథరావు అన్నారు. డిపార్టుమెంటు ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డీపీఈ) అధికారులు సైతం ఈ విధానాన్ని తప్పుపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఉక్కు యాజమాన్యం తీరులో మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఇటీవల ఉత్పత్తితో ముడిపెట్టి చెల్లించని బకాయిలను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

బాలికల రక్షణకు కఠిన చట్టాలు

సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై వెంకటలక్ష్మి

అగనంపూడి, న్యూస్‌టుడే: సమాజంలో బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేస్తోందని దువ్వాడ ఎస్సై పి.వెంకటలక్ష్మి చెప్పారు. అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటైన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సైబర్ క్రైమ్, పోక్సో, ర్యాగింగ్ వంటి చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపల్ ఎస్.కృష్ణవేణి, శక్తి టీమ్ సభ్యులు వినయ్, హేమసుందర్, స్పందన తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ: ?: కణితిరోడ్డు అజీమాబాద్‌లోని కాలువల్లో పూడికలు పేరుకుపోయాయి. -ప్రసాద్, కణితి రోడ్డు ✔: సిబ్బందితో శుభ్రత పనులు చేయిస్తాం. -కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

?: కూర్మన్నపాలెం శివారు మాతృశ్రీనగర్‌లో తాగునీటి పైపులైన్లు లీకవుతూ, నీరంతా వృథాగా పోతోంది. -చంద్రశేఖర్, కూర్మన్నపాలెం ✔: పరిశీలించి, పైపులైన్లకు మరమ్మతులు చేయిస్తాం. -కేదార్‌నాథ్, ఏఈ.

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: 82వ వార్డు సూర్యానగర్ కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారుదల కావడం లేదు. -అనంతరావు, సూర్యానగర్ ✔: వెంటనే మీ ప్రాంతంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. -రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆటలకు చోటు.. తీరనున్న లోటు..!

■ సిద్ధమవుతున్న ఇండోర్ స్టేడియం
■ మైదానం ఆధునికీకరణకు చర్యలు

గాజువాక, న్యూస్‌టుడే : ఇన్నాళ్లు సరైన క్రీడా వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న గాజువాక ప్రాంత యువకులకు... ఆరుబయట ఆటలు, ఇండోర్ స్టేడియంలో క్రీడాశిక్షణకు మార్గం సుగమమైంది.

■ కొత్తగా వినాయకనగర్‌లో చేపట్టిన ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులు చకచకా సాగుతున్నాయి. దీనికితోడు స్థానిక క్రీడా మైదానానికి నూతన సొబగులు అద్దడానికి యంత్రాంగం చర్యలు చేపట్టింది.

■ ఇప్పటికే 65వ వార్డు వికాస్‌నగర్‌లో రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం ఉన్నా... అది పట్టణవాసులకు దూరంగా ఉండడంతో గాజువాక నడిబొడ్డున వినాయకనగర్‌లో రూ.3 కోట్ల నిధులతో ఇండోర్ స్టేడియం రూపుదిద్దుకుంటోంది.

నిర్మాణంలో ఉన్న కొత్త ఇండోర్ స్టేడియం

ఇదీ పరిస్థితి...!

■ వినాయకనగర్‌లో జనావాసాల మధ్య 5.4 ఎకరాల విస్తీర్ణంలో క్రీడా మైదానం ఉంది. అందులో కొంత భాగాన్ని ఇండోర్ స్టేడియానికి కేటాయించారు. విశాలమైన పార్కింగ్ సదుపాయం, నాలుగు బ్యాడ్మింటన్ కోర్టులు, అనుబంధంగా వాక్ వేలు, వాలీబాల్ కోర్టు, ఆఫీస్ రూమ్, మరుగుదొడ్లు, మెట్రన్ రూఫ్, డ్రెస్సింగ్ రూమ్ తదితర వసతులు కల్పిస్తున్నారు.

మైదానంలో క్రీడాకారుల సందడి

■ ఇక్కడి మైదానం పూర్తిగా లోతట్టు ప్రదేశంలో ఉండడంతో గ్రావెల్ ఫిల్లింగ్‌తో చదును చేసి... జాతీయ బ్యాడ్మింటన్ ఫెడరేషన్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) మార్గదర్శకాలకు అనుగుణంగా ఆడిటోరియాన్ని నిర్మిస్తున్నారు.

■ ఆరుబయట మైదానంలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ కోర్టులను, వాకింగ్ ట్రాక్‌లను నవీకరిస్తున్నారు.

■ ఒక్కో బ్యాడ్మింటన్ కోర్టును 18 అడుగుల పొడవు, 13 అడుగుల వెడల్పుతో నిర్మించి, వుడెన్ ఫ్లోరింగ్, సింథటిక్ మ్యాట్లు ఏర్పాటు చేయనున్నారు. మరో రెండు నెలల్లో పనులు పూర్తి చేసి, ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించాలని అధికారులు యోచిస్తున్నారు.

■ ఇక్కడి మైదానానికి వినాయకనగర్ శివాలయం ఎదుట, ఇండోర్ స్టేడియానికి గొంతెన వానిపాలెం రోడ్డు వద్ద ముఖద్వారాలు ఏర్పాటు చేస్తున్నారు. క్రీడా వసతులు సమకూరుతుండడంతో క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నైపుణ్యాలే ఉపాధికి వారధి

సింధియా, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యకు నైపుణ్యాలు తప్పక నేర్చుకుంటే ఉపాధికి మార్గం సుగమం అవుతుందని హిందుస్థాన్ షిప్‌యార్డు షిప్‌బిల్డింగ్ డైరెక్టర్ కెప్టెన్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. విశాఖపట్నం సెమ్స్‌లో శుక్రవారం పార్వతీపురం-మన్యం జిల్లా నిరుద్యోగ యువతకు శిక్షణ తరగతులను ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించి మాట్లాడారు. ఐటీఐ వెల్డింగ్ ట్రేడు పూర్తయిన వారికి సమగ్ర తర్ఫీదు, ప్రాక్టికల్స్ పరిజ్ఞానాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్ (సెమ్స్)లో ఆధునిక ల్యాబ్ సదుపాయంతో ఉచితంగా మూడు నెలల శిక్షణను తమ సీఎస్సార్ నిధులతో ఇస్తుండటం శుభ పరిణామమన్నారు. సంస్థ సీవోవో కమాండర్ (ఆర్) గోపీకృష్ణ శివ్వం మాట్లాడుతూ ఈ బ్యాచ్‌లో మరింత మంది నిరుద్యోగ యువత కోసం ఈనెల 5వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సెమ్స్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో షిప్‌యార్డు చీఫ్ జనరల్ మేనేజర్ డి.శ్రీనివారావు, ఏజీఎం ఐ.బేగ్, డీజీఎం వి.ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెప్టెన్ జి.వెంకటేశ్వర్లు

బ్యాంకుల పరిరక్షణకు జనచైతన్య యాత్ర

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిరక్షణ, బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, బ్యాంకింగ్ రంగంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి జనచైతన్య యాత్ర పేరుతో సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో శుక్రవారం సాయంత్రం రావులపాలెం యూనియన్ బ్యాంకు క్యాషియర్ ఎన్.ఎస్.రామరాజు విశాఖ నుంచి తిరుపతి వరకు 850 కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్ర చేపట్టారు. ఏపీ తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ముఖ్య కార్యదర్శి బి.ఎస్.రాంబాబు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడిలోని శ్రీ బొర్రమాంబ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. శుక్రవారం స్థానికంగా సమావేశమైన సభ్యులు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోడుపువలస రామారావు, ప్రధాన కార్యదర్శిగా చిట్టాబత్తుల కనకరాజు, కోశాధికారిగా టి.అప్పలరాజు ఎన్నికయ్యారు. సభ్యులు ఎన్.శ్రీను, ఎస్.అప్పారావు, టి.రమణ తదితరులు పాల్గొన్నారు.

నేరుగా ఫిర్యాదులు స్వీకరించాలి

అగనంపూడి, న్యూస్‌టుడే: జిల్లా వినియోగదారుల హక్కుల కమిషన్‌లో ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించాలని వినియోగదారుల హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ పట్టా రామఅప్పారావు డిమాండ్ చేశారు. అగనంపూడిలో ఏర్పాటైన సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల 'ఈ జాగృతి' పేరిట అంతర్జాలం ద్వారా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేయడంతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దళిత సంఘం నాయకుడు ఎన్.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

హోమియో ఆసుపత్రి భవనానికి మోక్షం

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడిలోని హోమియో ఆసుపత్రికి త్వరలో సొంత భవనం సమకూరనుంది. చాలా ఏళ్లుగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి భవనంలో వైద్య సేవలను అందిస్తున్నారు. ఇరుకుగా ఉన్న భవనంలో సిబ్బంది, రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఎట్టకేలకు ఈ పరిస్థితిపై స్పందించిన ప్రభుత్వం సొంత భవనం నిర్మాణానికి ముందుకొచ్చింది. నేషనల్ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో రూ.30 లక్షలు కేటాయించారు. దీంతో శనివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు భూమి పూజ చేసి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని సూపరింటెండెంట్ డాక్టర్ పి.గోపీకృష్ణ తెలిపారు.

బాధిత కుటుంబాలకు సాయం

అగనంపూడి, న్యూస్‌టుడే: గోపాలపట్నం, మంగళపాలెం, కూర్మన్నపాలెం, దిబ్బపాలెంలోని నాలుగు పేద కుటుంబాలకు అగనంపూడిలోని సర్వహిత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం సాయం అందించారు. వివిధ కారణాలతో యజమానులు మృతి చెందడంతో ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. విషయం తెలుసుకున్న ట్రస్టు ప్రతినిధులు గంధోళి నరసింగరావు, పోతురాజు వెంకటరావు నెలకు సరిపడా నిత్యావసరాలు కొనుగోలు చేసి బాధితులకు అందజేశారు. ట్రస్టు వ్యవస్థాపకుడు గుదే సుశీల, సభ్యులు ఎం.మస్తాన్‌రెడ్డి, జామి గణేష్, వి.వెంకటరమణ, రామఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నేవీ అధికారిపై రౌడీషీటర్ దాడి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : యారాడ బీచ్‌కు వెళ్లిన నేవీ కమాండర్ అక్షయపటేల్, ఇతరులపై మల్కాపురానికి చెందిన రౌడీషీటర్ ఉదయ్, అతని మిత్రుడు నగేశ్ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై శుక్రవారం న్యూపోర్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. సీఐ కామేశ్వరరావు వివరాల ప్రకారం... డాల్ఫినోస్‌లో ఉంటున్న అక్షయపటేల్ తన భార్య, మరో నలుగురితో కలిసి గురువారం సాయంత్రం బీచ్‌కు వెళ్లారు. కారులో ఉన్న వారిని చూసి నగేశ్ ఎగతాళి చేస్తూ నవ్వాడు. దీనిపై అక్షయపటేల్ ప్రశ్నించగా, నగేశ్ దౌర్జన్యానికి దిగడంతో పాటు ఉదయ్‌ను పిలిపించి దాడికి పాల్పడ్డారు. స్వల్ప గాయాలైన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేశారు. సీఐ కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ శ్యామ్ దర్యాప్తు చేస్తున్నారు.

కళావేదిక ఏర్పాటుకు విన్నపం

గాజువాక, న్యూస్‌టుడే : కళలు, కళాకారులకు నెలువుగా ఉన్న గాజువాకలో ప్రత్యేకమైన కళావేదిక ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని సినీ నటుడు, జీవీఎంసీ ప్రచారకర్త ఐనవోలు ప్రసన్నకుమార్ కోరారు. శుక్రవారం ఆయన గాజువాక తహసీల్దార్‌ను కలిసి వినతితో పాటు, పుష్ప గుచ్ఛం అందించారు. గాజువాకలో సాంస్కృతిక వికాసానికి కృషి చేయాలని కోరారు.

తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రసన్నకుమార్

ప్రభుత్వ పాఠశాలలకు వితరణ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: మింది జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన రెడ్డిపల్లి అశోక్‌రామ్మూర్తి సాయం అందించారు. శుక్రవారం పాఠశాలల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గ్రామంలోని అరుణోదయ కళా సమితి ప్రతినిధుల చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం పీవీఎస్ఎస్ ఆంజనేయకు అందజేశారు. ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ.10 వేలు, ప్రాథమిక పాఠశాలకు రూ.25 వేలు, చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళా సమితి ప్రతినిధులు నానాజీరావు, వెంకటరావు, దాత అశోక్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మింది పాఠశాల హెచ్ఎం ఆంజనేయకు నగదు అందజేస్తున్న అశోక్, అరుణోదయ కళా సమితి సభ్యులు

పన్నుల్లో సంస్కరణలతో అభివృద్ధి సాధ్యం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పారిశ్రామిక, మౌలిక వసతుల కల్పన వేగంగా జరగాలంటే ప్రస్తుతం అమల్లో ఉన్న పన్ను విధానంలో సంస్కరణలు తీసుకురావాలని ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం వారు దసపల్లాహిల్స్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణాభివృద్ధికి పన్ను తగ్గింపు చర్యలు ఉపకరిస్తాయన్నారు. విశాఖపట్నంలో మెట్రోరైలు, పోర్టు, తీరప్రాంతం, మాస్టర్‌ప్లాన్ రహదారుల అభివృద్ధి దృష్ట్యా పన్నులు తగ్గించాలని కోరారు. ఆయా విషయాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, నగరాభివృద్ధికి కృషి చేస్తామని మాధవ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ ప్రెసిడెంట్ శోభన్‌ప్రకాష్, ప్రతినిధులు ఎంపీ పవన్‌కార్తీక్, జి.శివకుమార్, పాండురంగ ప్రసాద్, ఓ.నరేష్, నరసింహారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రతినిధులు

డ్రైవర్లు ఒత్తిడిని అధిగమించాలి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: సురక్షితంగా బస్సులను నడపాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ ఎస్సై శంకరరావు అన్నారు. ఆర్టీసీ రహదారి భద్రతా మాసోత్సవాల్లో స్టీల్ సిటీ డిపోలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉండదన్నారు. మితిమీరిన వేగం వల్ల ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చలేరన్నారు. డ్రైవర్లు ఒత్తిడిని అధిగమించి ప్రశాంతంగా వాహనాలను నడపాలన్నారు. బస్సుల నిర్వహణ బాధ్యత యాజమాన్యం విధిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌సిటీ డిపో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్సై శంకరరావు

4న హిందూ సమ్మేళనం

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే : ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 4న చినగంట్యాడ అమరావతి పార్కులో నిర్వహించే హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం గాజువాక తెదేపా కార్యాలయం వద్ద ఆర్ఎస్ఎస్ శ్రీనగర్ బస్తీ ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, కూటమి నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, కృష్ణంరాజు, జగదీశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా, తదితరులు

సమన్వయంతో ప్రజలకు సేవలందించాలి

గోపాలపట్నం, న్యూస్‌టుడే: కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో ప్రజలకు సేవలందించాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. గోపాలపట్నంలోని పశ్చిమ కార్యాలయంలో 89, 92వ వార్డుల సచివాలయ సిబ్బంది, కూటమి శ్రేణులతో శుక్రవారం రాత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో నాయకులు సచివాలయ సిబ్బంది, ప్రజల మధ్య వారధిలా పనిచేయాలన్నారు. వార్డుల్లోని పారిశుద్ధ్యం, మంచినీటి సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సచివాలయ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జెడ్సీ రాము, పీ-4 ప్రత్యేకాధికారిణి మాధవి, కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, సీఐలు సన్యాసినాయుడు, సురేశ్, డీఈ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

చేనేత, హస్తకళలను ప్రోత్సహించాలి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: చేనేత హస్తకళలను ఉక్కునగర వాసులు ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నారని చేనేత హస్తకళల సేవా సంఘం ప్రతినిధి హరీష్ అన్నారు. సంబంధిత సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రదర్శనను ఆదరించాలని కోరారు. సెక్టార్-5లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను శుక్రవారం కొనుగోలుదారులు సందర్శించారు.

నేడు పాఠశాల వార్షికోత్సవం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కునగరం శ్రిష్టి వరల్డ్ స్కూల్ వార్షికోత్సవాన్ని ఫ్యూచరైజ్-2026 పేరిట శనివారం నిర్వహించనున్నారు. సాయంత్రం 5గంటల నుంచి జరగనున్న ఈ వేడుకల్లో 700 మంది చిన్నారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని డైరెక్టర్ పి.సుశీలరాణి, ఈడీ మేఘన, సహాయ డైరెక్టర్ చంద్రిక పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కునగరం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ గిరి ప్రదక్షిణ శుక్రవారం ఘనంగా జరిగింది. ఉక్కునగరం పరిసర ప్రాంతాలకు చెందిన వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

రాయితీపై గోధుమ పిండి విక్రయం

అగనంపూడి, న్యూస్‌టుడే: రేషన్ డిపోల ద్వారా ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న గోధుమ పిండిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ 85వ వార్డు కూటమి నాయకులు సూచించారు. అగనంపూడిలోని డిపోల్లో శుక్రవారం గోధుమ పిండి ప్యాకెట్ల పంపిణీని కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రారంభించారు. కూటమి నాయకులు కర్రి దశేంద్ర, గవర సోమశేఖరరావు, విందుల రాజు, బి.సత్యనారాయణ, చందురమేష్ తదితరులు పాల్గొన్నారు.

బిగ్‌బాస్ సీజన్-9 విజేత కల్యాణ్‌కు అభినందనలు

మల్కాపురం, న్యూస్‌టుడే : బిగ్‌బాస్ సీజన్-9లో సామాన్యుడిగా అడుగుపెట్టి విజేతగా నిలవడం అభినందనీయమని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు అన్నారు. ఏకేసీ కాలనీలోని బంధువుల ఇంటికి వచ్చిన కల్యాణ్‌ని శుక్రవారం నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. కాలనీవాసులు చూపిస్తున్న అభిమానం, యువత సపోర్టుకు కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

సేవలతోనే వ్యక్తులకు గుర్తింపు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ఉత్తమ సేవలు అందించే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం 76వ వార్డు రిక్షాకాలనీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దేనిశెట్టి చిన్నారావును గ్రామ సంఘాల ఆధ్వర్యంలో సత్కరించారు. కూటమి నాయకులు బాలకృష్ణ, మురళీ, శంకరనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని గోపాలపట్నం ట్రాఫిక్ సీఐ సురేశ్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు చోట్ల వాహనచోదకులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. అతివేగం, అజాగ్రత్తతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. బీఆర్టీఎస్ మధ్యరోడ్డులో ఆటోలు, బైకులు, భారీ వాహనాలకు ప్రవేశం లేదన్నారు. అనంతరం హెల్మెట్లు, పత్రాలు లేని చోదకులకు జరిమానాలు విధించారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ సురేశ్

క్రీడా ప్రతిభకు ప్రశంసలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ఇటీవల నగరంలో జరిగిన జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీల్లో గాజువాకకు చెందిన క్రీడాకారిణి బిందుమాధవి రజతపతకం సాధించింది. ఏయూలో ఎమ్మెస్సీ చదువుతున్న మాధవిని శుక్రవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అభినందించారు. క్రీడాకారిణి తల్లిదండ్రులు అప్పలరెడ్డి, కమల, తెదేపా నాయకులు స్వరూపరాణి, గోమాడ వాసు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాధవిని అభినందిస్తున్న ఎమ్మెల్యే పల్లా తదితరులు

సీఎం సహాయనిధి అందజేత

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 90వ వార్డుకు చెందిన ఎం.జయలలిత, కె.కనకారావు ఇటీవల తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి సీఎం సహాయ నిధి మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే గణబాబు వారికి రూ.2,08,235 చెక్కు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, వార్డు తెదేపా అధ్యక్షులు ఎస్.అరుణ్‌కుమార్, నాయకులు ఎలమంచిలి ప్రసాద్, సురేశ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గాజువాక, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి గాజువాకలో 8 మంది లబ్ధిదారులకు రూ.3.86 లక్షల సాయం మంజూరైంది. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని, ఆయా చెక్కుల్ని బాధితులకు అందించారు. పార్టీ నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, శంకరరావు, సత్యారావు, దశేంద్ర, పోలరాజు తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ఏలేరు కాలువలో పడి వ్యక్తి మృతి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతి చెందినట్లు స్టీల్‌ప్లాంటు పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. పాత అగనంపూడికి చెందిన మామిడి పైడిరాజు(55) తాపీ పని చేస్తుంటాడు. శుక్రవారం ఉదయం 8గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. కాగా.. ఏలేరు కాలువలో ఓ మృతదేహం ఉన్నట్టు సమాచారం రావడంతో పోలీసులు పరిశీలించగా అది పైడిరాజుదేనని స్థానికులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు ఇన్‌ఛార్జి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన సెయిల్ డైరెక్టర్ మనీష్‌రాజ్ గుప్తాను ప్రధాన పరిపాలన భవనంలో ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కేవీడీ ప్రసాద్, నరసింహ, పట్నాల లోకేశ్, ప్రశాంత్ నాయక్, ఎ.ఆర్.వి. అప్పారావు పాల్గొన్నారు.

✦ ఉక్కు ఫైనాన్స్ విభాగం హెచ్ఓడీ రాంప్రసాద్‌ను ఇంటక్ అధ్యక్షులు పి.వి.రమణమూర్తి సారథ్యంలో నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సీఎండీని సత్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

వైభవంగా ధనుర్మాస పూజలు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి పరిధి శాంతినగర్ కాలనీలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా స్వామి వారికి 18వ పాశురాన్ని చదివి వినిపించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ కమిటీ పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందినట్లు దువ్వాడ పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. అగనంపూడి సమీప డొంకాడ కాలనీలో గుర్రం రాము (25), కుటుంబంతో నివాసముంటున్నారు. భార్య మైత్రి దువ్వాడలోని ఓ దుకాణంలో పని చేస్తోంది. ఆమెను ఇంటికి తీసుకెళ్లేందుకు శుక్రవారం రాత్రి రాము ద్విచక్ర వాహనంపై దువ్వాడ వస్తుండగా కొల్లఫారం సమీప అమ్మ అపార్టుమెంటు వద్ద బొలెరో వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఇతడికి ఏడాది క్రితమే వివాహం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

4న సీతానగరంలో వైద్య శిబిరం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : సామాజిక సేవలో భాగంగా పులిచెర్ల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం 75వ వార్డు సీతానగరం శివరామకృష్ణ ఆలయ ప్రాంగణంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పులిచెర్ల రవిశంకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

రేపు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

సింధియా, మల్కాపురం, న్యూస్‌టుడే : కార్మికుల పక్షాన పోరాటాలు చేసిన ఘనత సీఐటీయూకే దక్కుతుందని సిటూ నాయకులు పైడిరాజు, లక్ష్మణమూర్తి అన్నారు. శుక్రవారం వారు డాక్‌యార్డు గోదాముల వద్ద ముఠా కార్మికులతో, పలు పరిశ్రమల వద్ద కార్మికులతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈనెల 4న మధ్యాహ్నం 2 గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి టౌన్ కొత్తరోడ్డు వరకు నిర్వహించే ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

వార్షిక క్యాలెండర్ల ఆవిష్కరణ

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన వార్షిక క్యాలెండర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే పల్లా సతీమణి, ఏయూ ప్రొఫెసర్ పల్లా లావణ్య ఆవిష్కరించారు. కళాశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ ఎస్.చంద్రమహాలక్ష్మి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

✦ గాజువాక చైతన్యనగర్‌లోని జీవీకే ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, గురుమూర్తిరెడ్డి వేర్వేరుగా ఆవిష్కరించారు. సంస్థ ఏపీ రీజనల్ డైరెక్టర్ ఆర్.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: నాతయ్యపాలెం-అక్కిరెడ్డిపాలెం గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘ అధ్యక్షులు, కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ప్రదర్శిస్తున్న లావణ్య, తదితరులు

సమావేశంలో పాల్గొన్న నిర్వాసితులు

జీవనభృతి చెల్లించే వరకు పోరు

గాజువాక, న్యూస్‌టుడే : ఉక్కు నిర్వాసితులకు జీవనోపాధిని కోరుతూ ఈనెల 4న గాజువాకలో నిర్వాసితుల జేఏసీ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిర్వాసితులు భిక్షాటన ద్వారా వినూత్నంగా నిరసన తెలుపుతారని జేఏసీ అధ్యక్ష కార్యదర్శులు పితాని భాస్కరరావు, ఉమ్మడి అప్పారావు తెలిపారు. శుక్రవారం పెదగంట్యాడలో నిర్వహించిన ఉక్కు లేబర్ కాంట్రాక్టు యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఆరోజు ఉదయం పాతగాజువాక లంకా మైదానం నుంచి భిక్షాటన కొనసాగుతుందన్నారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.25 వేల జీవనభృతి చెల్లించే వరకు పోరు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

రహదారి భద్రతా నియమాలపై అవగాహన

సింధియా, న్యూస్‌టుడే: రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాల్సిందేనని గాజువాక ట్రాఫిక్ సీఐ షేక్ హుస్సేన్ సూచించారు. శుక్రవారం సాయంత్రం గాజువాక డిపోలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా బస్‌బేల్లో మాత్రమే ప్రయాణికుల కోసం బస్సులు నిలపాలని పేర్కొన్నారు. తొలుత భద్రతా మాసోత్సవాలను నెల రోజుల పాటు ఏ విధంగా నిర్వహించాలో సిబ్బందికి గాజువాక డిపో మేనేజర్ పి.మల్లేశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ ఇంజినీర్ కె.ఎస్.దుర్గాప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ ఎల్.తులసి, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ షేక్ హుస్సేన్

(c) eenadu

లక్కీ ఉత్సవాలు 20-26

ఈనాడు

లక్కీ ఉత్సవాలు 20-26

శ్రీకాకుళం 3-1-2026 శనివారం సిటీ సంపుటి 27. సంచిక 126

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 16 www.eenadu.net

Srikakulam, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కాపు/తెలగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026 శనివారం), రేపు (04 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు **91549 18858, 80080 01686**ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

పరికరాలు లేకుంటే చర్యలు తప్పవు

ఈనాడు, విజయనగరం: జిల్లాలోని 135 రైతు సేవా కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా కషాయాల తయారీకి సరఫరా చేసిన కుక్కర్, స్టవ్, సిలిండర్లు లేకుంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖాధికారి వీటీ.రామారావు పేర్కొన్నారు. 'నీకు కుక్కర్.. నాకు స్టవ్' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఆ సామగ్రి తప్పనిసరిగా ఉండాలన్నారు. వాటి వినియోగాన్ని పరిశీలిస్తామని చెప్పారు. సాఫ్ట్‌వేర్ మారడం వల్ల కియోస్కులను ప్రస్తుతం వినియోగించడం లేదన్నారు.

9వ తేదీలోగా పాసు పుస్తకాల పంపిణీ

దూరదృశ్య సమావేశంలో కలెక్టర్, జేసీ, అధికారులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఈనెల 9వ తేదీలోగా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీని పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రవాణా, ఆర్‌అండ్‌బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు దూరదృశ్య సమావేశం అనంతరం జిల్లా అధికారులకు కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు. సంయుక్త కలెక్టర్ సేధు మాధవన్ తదితరులు పాల్గొన్నారు. ● ఓడీఎఫ్, ఓడీఎఫ్ ప్లస్ పూర్తయిన గ్రామాలను ప్రకటించాలన్నారు.

వనిత.. ఆర్థిక భవిత

నూతన ఏడాది 2026 నవ్యదారి

న్యూస్‌టుడే, మయూరికూడలి

పొద్దున్న లేచింది మొదలు.. రాత్రి నిద్రపోయే వరకు మహిళలది అలుపెరగని పోరాటమే.. భర్త, పిల్లలు, అత్తమామలు, తల్లిదండ్రులు.. బంధాలు.. ఇబ్బందులు.. ఇలా ఒక్కటేమిటి చుట్టూ ఎన్నికష్టాలున్నా.. ఎన్ని నష్టాలున్నా అడుగు ముందుకేస్తున్నారు.. మరోవైపు కుటుంబ పోషణలోనూ భాగస్వామ్యమవుతూ ఆర్థిక బాటలు వేస్తున్నారు.. ఈ తరుణంలో ప్రభుత్వాలు సైతం వారికి అండగా నిలుస్తున్నాయి. పలు పథకాలతో భరోసా కల్పిస్తున్నాయి. నూతన సంవత్సర వేళ కలలు నిజం చేసుకునేందుకు ప్రోత్సహించనున్నాయి.

ఉన్నతిలో ఉన్నతంగా.. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద జిల్లాలో 7,932 మందికి వడ్డీ లేకుండా రూ.37.15 కోట్లు మంజూరు చేశారు. ప్రతి నెలా 3 శాతం చొప్పున బ్యాంకులకు చెల్లిస్తే సరిపోతుంది. రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు పొందొచ్చు. గతంలో గరిష్ఠంగా రూ.50 వేల వరకు ఇచ్చేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.లక్షకు పెంచింది. ఈ ఆర్థిక ఏడాదిలో మహిళల్లో 1827 మందికి రూ.9.17 కోట్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఇప్పటికే 362 మందికి రూ.2 కోట్లు ఇచ్చారు.

రాయితీగా.. పీఎం అజయ్ పథకం ద్వారా ఎస్సీ కార్పొరేషన్ కింద రుణాలు తీసుకుంటున్న వారిలో అర్హత కలిగిన వారికి రూ.50 వేల చొప్పున రాయితీ మంజూరు చేస్తున్నారు. ఇప్పటి వరకు 45 మందికి రూ.43 లక్షలు అందింది.

పీఎంఎఫ్ఎంఈ పథకం కింద మంజూరైన యూనిట్

టీటీడీసీలో చేపల పెంపకానికి తవ్విన పాండ్

ఆ బాధ్యత వారికే.. ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలను సైతం అతివలకే అప్పగించారు. 26 మండలాల్లో 27 ఎఫ్‌పీవోలు(రైతు ఉత్పాదక సంస్థ) 57 కేంద్రాల ద్వారా సుమారు 100 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు. ఇటీవల 15 ఎఫ్‌పీవోలకు కూటమి రూ.91.20 లక్షలు మంజూరు చేసింది.

రెండు విధానాలు.. సంఘాలు, సభ్యులకు రెండు విభాగాల్లో ఆర్థిక సాయం చేస్తున్నారు. ఎంసీపీ(మైక్రో క్రెడిట్ ప్లాన్- 1), ప్లాన్- 2 కింద ఇస్తున్నారు. రెండు కేటగిరీల్లో అవసరాలు, సొంత వాడకాలు, వ్యవసాయ పనులు, స్త్రీనిధి, ఉన్నతి, సీఐఎఫ్, అంతర్గత పొదుపు ద్వారా మంజూరు చేస్తున్నారు. 9 నుంచి 11 శాతం వడ్డీ పడుతోంది. బ్యాంకు లింకేజీ ద్వారా ఈ ఏడాదిలో 17,081 మందికి రూ.960 కోట్లు ఇవ్వాల్సి ఉండగా. 5,250 మందికి రూ. 460 కోట్లు ఇచ్చారు. స్త్రీనిధి ద్వారా 28,298 మందికి రూ.283 కోట్లకు గాను 23,298 మందికి రూ. 213.30 కోట్లు అందించారు.

భారీగా యూనిట్లు..: ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, ప్రతి ఇంట్లో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు 150 రకాల యూనిట్లను మంజూరు చేస్తున్నారు. రూ.50 వేల నుంచి రూ. 10 లక్షల వరకు రుణం పొందవచ్చు.

రైతుల్లా మార్చేం.. అధునాతన పద్ధతుల్లో కూరగాయలు, పూలు సాగు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. షేడ్‌నెట్ల పథకం కింద 450 మంది మహిళలను గుర్తించారు. దత్తిరాజేరు, టీటీడీసీలో షేడ్‌నెట్లు ప్రారంభించారు. రాయితీపై కొరమీను చేపలు ఇస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 40 మంది లబ్ధిపొందుతున్నారు. కంప్యూటర్, కుట్టు శిక్షణలు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, డ్రోన్లు తదితర సేవలు సైతం అందుబాటులో ఉన్నాయి.

కొత్త వత్సరాన.. ప్రగతి పరుగున

ఈనాడు, విజయనగరం

ఉమ్మడి జిల్లా వాసులు కొత్త ఏడాదిలో జిల్లా ప్రగతి పరుగులు తీయాలని కాంక్షించారు.. వారి ఆశలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పలు ప్రాజెక్టులకు నిధులు విదిల్చి.. అభివృద్ధి పనుల్లో జోరు చూపిస్తోంది. ఈ ఏడాది ప్రధాన ప్రజోపయోగ పనులు పూర్తికానున్నాయి. ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

అదిగదిగో గగన విహారం

అనుకున్నట్లే భోగాపురంలో అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ఏడాది జూన్‌లో ప్రారంభం కానుంది. 2,203 ఎకరాల్లో రూ.4,750 కోట్లతో చేపట్టిన తొలి దశ నిర్మాణం 95 శాతం పూర్తయింది. ఈ నెల 4న తొలి విమానం విమానాశ్రయం రన్‌వేపై దిగనుంది. ట్రయల్ రన్ పూర్తవుతుంది. దీని కార్యకలాపాలు ప్రారంభమైతే ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారుతుంది. చుట్టూ ఐటీ కంపెనీలు, నక్షత్రాల హోటళ్లు వెలుస్తాయి. వేలమందికి ఉపాధి లభించనుంది.

వినియోగంలోకి రాయపూర్ రహదారి

తుది మెరుగులు దిద్దుకుంటున్న సీతానగరం వంతెన

విశాఖ-రాయపూర్ మధ్య రూ.16 వేల కోట్లతో నిర్మిస్తున్న ఆరువరుసల హరిత జాతీయ రహదారి ఈ ఏడాది చివరి నాటికి పూర్తి కానుంది. ఉమ్మడి జిల్లా పరిధిలో ఈ రోడ్డు దాదాపు పూర్తయింది. మధ్యలో రెండు చోట్ల స్థల సేకరణకు ఆటంకం కలిగింది. కోర్టులో వివాదం నడుస్తోంది. పరిష్కారమై భూమి అప్పగిస్తే మూడు నెలల్లో పూర్తి చేసేందుకు గుత్తేదారు సిద్ధంగా ఉన్నారు. పెందుర్తి నుంచి మన్యం జిల్లా పాచిపెంట వరకు 99.62 కి.మీ. రోడ్డును రూ.3,215.81 కోట్లతో పూర్తిచేశారు.

సొంత స్థలంలో సీటీయూ తరగతులు

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి కేటాయించిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సీటీయూ) భవన నిర్మాణం కుంటినవలసలో వేగంగా సాగుతోంది. ఈ ఏడాది ప్రవేశాలు, వచ్చే విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి. 519.03 ఎకరాల్లో రెండు దశల్లో పనులు చేస్తారు. శాశ్వత భవనాల అంచనా వ్యయం రూ.834.83 కోట్లకు చేరింది. తొలి దశ పనులు 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నా 2026 నాటికి విద్యార్థుల బోధనకు అనువుగా అకడమిక్ బ్లాక్ పూర్తి చేసి అప్పగించనున్నారు.

ఆర్వోబీలు, వంతెనలు సిద్ధం

విజయనగరం-రాజాం మార్గంలో చీపురుపల్లి వద్ద ఆర్వోబీ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ★ విజయనగరం-రాయగడ మార్గంలో మానాపురం వద్ద ఆర్వోబీ నిర్మాణం పూర్తయింది. ఈ నెలలో అధికారికంగా ప్రారంభించే అవకాశముంది. ప్రస్తుతం రాకపోకలు సాగుతున్నాయి. ★ మన్యం జిల్లా సీతానగరం వద్ద వంతెన పూర్తయింది. ఈ నెలలో ప్రారంభిస్తారు. గజపతినగరం పరిధిలో చంపావతి నదిపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.6.50 కోట్లు మంజూరు చేసింది.

తప్పని నిరీక్షణ!

బొబ్బిలి మండలం కారాడ వద్ద ఏర్పాటు చేసిన చెరకు కాటా వద్ద రైతులకు పడిగాపులు తప్పడంలేదు. ఇక్కడ తూకం వేసి, సంకిలి చక్కెర కర్మాగారానికి లారీలపై పంట తరలిస్తున్నారు. డిసెంబరులో తూకం ప్రారంభించారు. లారీలు సక్రమంగా రావడంలేదని, రోజుకు రెండు మూడు మాత్రమే వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి వరకూ ఆరుబయటే నిరీక్షించాల్సి వస్తోందని వాపోతున్నారు. అదనంగా లారీలు పంపిస్తామని కర్మాగారం యాజమాన్యం హామీ ఇచ్చిందని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.

– న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

వరుస కడుతున్నాయ్!

పరిశ్రమల అనుమతులకు అధికారుల చర్యలు

పరిశ్రమల ప్రగతి సమీక్షకు హాజరైన అధికారులు

ఈనాడు, విజయనగరం

రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో జిల్లాకు కంపెనీలు బారులుదీరుతున్నాయి. రూ.వేల కోట్ల పెట్టుబడులతో ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారు. విశాఖలో రెండు నెలల కిందట సీఐఐ భాగస్వామ్య సదస్సులో కొన్ని ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. దీంతో ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

కొత్త పరిశ్రమలు ఇవీ.. జిల్లాలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు 8 కంపెనీలు ముందుకొచ్చాయి. ఇందులో సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్, స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్, స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇన్‌ఫ్రా లాజిస్టిక్స్ లిమిటెడ్, అన్నుమి స్పేస్ కార్పొరేషన్, జేఎస్‌డబ్ల్యూ ఇండస్ట్రీస్ పార్కు లిమిటెడ్, వైశాఖి గ్రోత్ కారిడార్, రుషిల్ డెకర్స్ ఎలైట్లాజిక్స్ ఎగ్జిమ్ ఏజెన్సీ, ఇండియా లిమిటెడ్ కంపెనీలు ఉన్నాయి.

యువత ఎదగాలి.. జిల్లాలో వివిధ పరిశ్రమలు నెలకొల్పేందుకు పలు కంపెనీలు ముందుకొచ్చాయని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి అన్నారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చైతన్యం నింపాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు వచ్చే దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశానికి జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం కరుణాకర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజరు ఎం.మురళీమోహన్ హాజరయ్యారు.

అమ్మకాలు ఫుల్

● రెండు రోజుల్లో రూ.11.56 కోట్లు తాగేశారు

ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, అయ్యన్నపేట: నూతన సంవత్సర వేడుకల వేళ జిల్లాలో మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. డిసెంబరు 31, జనవరి ఒకటిన మందుబాబులు పెద్దఎత్తున తాగేశారు. ఆ రోజుల్లో రూ.11.56 కోట్ల అమ్మకాలు జరిగినట్లు అబ్కారీ శాఖ తెలిపింది. విజయనగరం, గజపతినగరం, బొబ్బిలి ప్రాంతాల్లోని దుకాణాల వద్ద రద్దీ ఎక్కువగా కనిపించింది. సాధారణ రోజుల్లో రూ.3 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు సరకు బయటకెళ్తుంది. ఈ సారి మాత్రం రెండింతలు పెరిగినట్లు చెబుతున్నారు. బొబ్బిలిలో అత్యధికంగా రూ.1.63 కోట్లు, ఎస్.కోట పరిధిలోని తక్కువగా రూ.76.12 లక్షలు సరకు అమ్ముడైందని శాఖ జిల్లా అధికారి డి.శ్రీనాథుడు తెలిపారు.

అమ్మకాలు ఇలా..

రకం	కేసులు
ఐఎంఎల్	16,093
బీర్లు	6,235

పిల్లలూ.. ప్రధానితో మాట్లాడతారా..!

● పరీక్షా పే చర్చలో పాల్గొనేందుకు అవకాశం
● ఈ నెల 11 వరకు నమోదుకు గడువు

న్యూస్‌టుడే– రాజాం

పిల్లలూ.. మీరు 6 నుంచి 12 వరకూ చదువుతున్నారా.. నేరుగా ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడాలనుకుంటున్నారా? మీ ప్రశ్నలను ఆయనకు సంధించాలనుకుంటున్నారా? మీ అనుమానాలను నివృత్తి చేసుకోవాలనుకుంటున్నారా? అయితే మీకో సదావకాశం. పరీక్షా పే చర్చ- 2026 ద్వారా మీ లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చు. మీరు చేయాల్సిందల్లా పరీక్షా పే చర్చ యాప్ లేదా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవడమే.

ఏటా పరీక్షల ముందు కేంద్ర మానవ వనరులశాఖ ఆధ్వర్యంలో 2018 నుంచి ఈ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తోంది. వచ్చే ఏడాది 9వ ఎడిషన్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్షలను సమర్థవంతంగా, ఒత్తిడి లేకుండా ఎదుర్కోవడం, పరీక్షలంటే విద్యార్థుల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టడం దీని ముఖ్యోద్దేశం. నమోదుకు జనవరి 11 వరకు గడువుంది. పిల్లలు ప్రధానితో మాట్లాడే చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈవో యు.మాణిక్యంనాయుడు తెలిపారు. ఎంఈవోలు చొరవ చూపి, ఎక్కువ మంది నమోదయ్యేలా చూడాలన్నారు.

నమోదు ఇలా..

https://innovateindia.mygov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. స్టూడెంట్, టీచర్, పేరెంట్స్ అనే లాగిన్ దిగువున కనిపిస్తుంది. మీ మొబైల్ నంబర్, మెయిల్ ఐడీ వివరాలను పూర్తి చేసి, ఓటీపీతో లాగిన్ అవ్వాలి. విద్యార్థులు నేరుగా ఫోను నంబరు, జీ మెయిల్‌తో చేయొచ్చు. అవి లేకుంటే ఉపాధ్యాయుల లాగిన్ ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రాథమిక సమాచారం వివరాలను పూర్తిచేసి థీమ్‌ను ఎంచుకుని 500 అక్షరాల లోపు వివరించాలి. పరీక్ష పే చర్చకు ఎంపికైన వారికి పీపీసీ కిట్లను బహుమతిగా అందజేయనున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. టాప్ 10 లెజెండరీ వారియర్స్‌కు ప్రధానమంత్రి నివాసాన్ని సందర్శించే అవకాశం కల్పిస్తారు.

జిల్లాలో ఇంతవరకు నమోదు చేసుకున్నవారు

● విద్యార్థులు	: 75,864
● తల్లిదండ్రులు	: 5,009
● ఉపాధ్యాయులు	: 4,034

ఆశలకు ఉరి!

జేఎన్‌టీయూలో విద్యార్థి బలవన్మరణం

ప్రేమ వ్యవహారమే కారణం!!


వెంకట ఉదయ్ తేజ (పాతచిత్రం)

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఎన్నో కలలు.. మరెన్నో ఆశలు.. నూతన ఏడాదిని ఆహ్వానిస్తూ మురిసిపోయిన ఆ విద్యార్థి ఆ మరుసటి రోజే ప్రాణాలు విడిచాడు. ప్రేమ వ్యవహారం కారణంగా నిండు జీవితాన్ని పోగొట్టుకున్నాడు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయంతో కుటుంబ సభ్యులకు దూరమై. . తీరని విషాదాన్ని నింపాడు. ఈ ఘటన విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. విశాఖ జిల్లా అక్కయ్యపాలెం రామచంద్రనగర్‌కు చెందిన ఒలిశెట్టి వెంకట ఉదయ్ తేజ(20) జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఈఈఈ చదువుతున్నాడు. అక్కడి వసతిగృహంలోనే ఉంటున్నాడు. ఉదయం నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకున్నాడు. తరగతులకు వెళ్లకుండా ఉండిపోయాడు. మధ్యాహ్నం తోటి మిత్రులు చేరుకుని పరిశీలించగా.. గదిలో పంకాకు వేలాడుతూ కనిపించాడు. అధ్యాపకుల సమాచారంతో పోలీసులు చేరుకుని పరిశీలించారు. చనిపోయే ముందు ఓ యువతితో చరవాణిలో చాటింగ్ చేసినట్లు తెలుస్తోంది. అనంతరం చనిపోతున్నట్లు వాట్సప్ స్టేటస్‌లో పెట్టాడు. తేజ తండ్రి వెంకట శ్రీనివాసరావు ఆటో చోదకుడు. తల్లి కుసుమ గృహిణి. సోదరి చెన్నైలో ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. నిరుపేద కుటుంబం. ఆదుకుంటాడనుకున్న కుమారుడు అనంతలోకాలకు వెళ్లిపోవడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త

డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్

కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం

శరీరంలో సైలెంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్



రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే

ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.

9393752255, 9393122525

ఈ పథకం 10 రోజులు మాత్రమే | ప్రతీ ఆదివారం శెలవు

(c) eenadu

యువతరం.. మేధోమథనం

ఉపయోగకరంగా ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాజెక్టులు

– న్యూస్‌టుడే, రాజాం

యువతరం ఆలోచనలు విభిన్నం.. ఆచరణలో పెడితేనే సత్ఫలితం.. కొందరు ఆ దిశగా ముందుకెళ్తున్నారు. ప్రాజెక్టులు తీర్చిదిద్ది ప్రదర్శనకు ఉంచారు. రాజాం జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 'స్టెప్ కోన్- 2026' పేరుతో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ సాంకేతిక సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. భావి ఇంజినీర్ల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. మరింత సానబెట్టి అద్భుత ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దుతామని రూపకర్తలు పేర్కొన్నారు.

సూచికలు: ★ ప్రాజెక్టు, ➾ కళాశాల, ✔ విద్యార్థులు, ❑ ప్రయోజనం

★ మొబైల్ రోబోటిక్ సిస్టమ్

➾ లెండి ఇంజినీరింగ్ కళాశాల ✔ ఎస్.ధనుంజయ్, ఎం.సన్యాసిరావు, ఎన్.రామలక్ష్మి ❑ ఆసుపత్రులు, పరిశ్రమలు లాంటి విభిన్న రంగాల్లో సేవలు అందించేలా తీర్చిదిద్దారు. చరవాణితో ఆపరేట్ చేయొచ్చు. అధిక ఉష్ణోగ్రతలు ఉన్న చోట.. మనుషులు వెళ్లలేని చోట దీనితో పనులు చక్కబెట్టొచ్చు.

ఎల్‌పీజీ గ్యాస్ లీకేజీ డిటెక్షన్ అండ్ అలర్ట్ సిస్టమ్

➾ ఎన్ఎస్ఆర్ఐటీ, పెందుర్తి ✔ ఆర్.చరణ్, వి.శామ్యూల్ అభిషేక్, బి.జయకిరణ్, ఎస్.భాగ్యలక్ష్మి ❑ గ్యాస్ లీకైతే వెంటనే అప్రమత్తం చేస్తుంది. చరవాణి, మెయిల్ఐడీకి సమాచారం పంపుతుంది. సిలిండర్ వద్ద రెగ్యులేటర్‌ను ఆఫ్ చేస్తుంది. వంటగదిలోని పెడస్టల్ పంకా తిరిగేలా చూసి గదిలో పేరుకు పోయిన గ్యాస్‌ను బయటకు పంపుతుంది. ఎంత లీకైందో వివరిస్తుంది. ఇంట్లో బజర్ ఆన్ అయి అప్రమత్తం చేస్తుంది.

★ ఆర్‌జీబీ స్క్రోలింగ్ టెక్స్ట్ డిస్ప్లే యూజింగ్ ఎట్ మెగా 328-యు, ఈఎస్‌పీ 8266

➾ సాంకేతిక విద్యాపరిషత్, విశాఖ ✔ జి.బిన్నేష్, వి.మురళీధర్, వి.నవీన్ ❑ వివిధ ప్రచారాలు, వ్యాపారాల కోసం వినియోగించే ఎల్ఈడీ తెరలను పదే పదే మార్చే పనిలేకుండా దీన్ని తీర్చిదిద్దారు. నచ్చిన చిత్రాలు, సమాచారాన్ని ఇందులో పొందుపర్చొచ్చు. ఎన్ని సార్లు కావాలన్నా చరవాణితోనే మార్చుకోవచ్చు. దీనికో యాప్‌ను రూపొందించారు.

★ సోలార్ ఫార్మింగ్ యూనిట్

➾ జీఎంఆర్ఐటీ ✔ జయరాం, నందిని, సాయిశ్రావణి ❑ ఒకేసారి నాలుగైదు సాళ్లలో దుక్కి చేసి, విత్తనాలు విత్తుకునేలా దీన్ని రూపొందించారు. పురుగు మందునూ పిచికారీ చేయొచ్చు. ఈ యంత్రానికి విద్యుత్తు అవసరం లేదు. సోలార్‌తో పనిచేస్తుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగుకు దోహదపడుతుంది

★ ప్రాజెక్టు: మల్టీమోడల్ రైల్వే ట్రాక్ ఇన్‌స్పెక్షన్ యూజింగ్ సెన్సార్ ఎనేబుల్డ్ గ్రౌండ్ రోబోట్, కంప్యూటర్ విజన్ డ్రోన్

➾ జీఎంఆర్ ✔ కె.సంతోషి దివ్య, ఎ.భార్గవి, బి.మాధవి, కె.జాన్ జకేరియా ❑ ట్రాక్‌లు విరిగిపోవడం, చెదిరిపోవడం వంటివి సెన్సార్‌తో ముందే పసిగడుతుంది. వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరవేస్తుంది. డ్రోన్ ఘటనా స్థలానికి వెళ్లి చిత్రాలు తీస్తుంది. పరిస్థితులను విశ్లేషించి ప్రమాద తీవ్రతను నివారించేందుకు వీలుంటుంది

★ డెన్సిటీ బేస్డ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్

➾ ఎన్ఎస్ఆర్ఐటీ, పెందుర్తి ✔ ఐ.దుర్గావెంకట్, పి.నాగరాజు, ఎస్.తనూజ, బి.వెంకటకృతి ❑ కూడళ్లు, రద్దీ రహదారులపై సెన్సార్లు ఏర్పాటు చేసి మానవరహితంగా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయొచ్చు. సిగ్నల్ లైట్లు, వీధి దీపాలకు విద్యుత్తు అవసరం ఉండదు. అంబులెన్సులు, అగ్నిమాపక శకటాలు వంటి అత్యవసర వాహనాలను గుర్తించి ముందుగా పంపేందుకు దోహదపడుతుంది.

నిజరూపంలో కనకమహాలక్ష్మి

పుష్యమాస సందర్భంగా శుక్రవారం విజయనగరంలోని సిటీ బస్‌స్టాండ్ అభయాంజనేయస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న కనక మహాలక్ష్మి అమ్మవారు నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ముత్తైదువులు అర్చనలు, కుంకుమ పూజ చేపట్టారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

పడాల కల్యాణ్‌కు ఘన స్వాగతం

మాట్లాడుతున్న కల్యాణ్

బిగ్‌బాస్- 9 విజేత పడాల కల్యాణ్ తొలిసారిగా విజయనగరం జిల్లా కేంద్రానికి వచ్చారు. అభిమానులు, స్నేహితులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక ఫుట్‌బాల్ మైదానంలో విజయోత్సవ సంబరంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.
– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

సంక్రాంతికి.. సొంతింటికి

గుమడాం వద్ద జరుగుతున్న నీటి పథకం పనులు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణ పేదలను ఏళ్లుగా ఊరిస్తున్న సొంతింటి కల సంక్రాంతికి సాకారం కానుంది. దీనికోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అసంపూర్తిగా నిలిచిపోయిన టిడ్కో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసింది. గత ప్రభుత్వం తాగు నీరు, మౌలిక సదుపాయాలు కల్పించకుండానే లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించింది. దీంతో రెండేళ్లుగా ఇళ్లకు తాళాలు వేసేశారు. చేసిన పనులకు రూ.2.56 కోట్ల బిల్లులు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బకాయిలు చెల్లించి పునఃప్రారంభించింది. సాలూరు పట్టణానికి వేగావతి నది నుంచి సముదాయానికి నీరందించేందుకు రూ.4 కోట్లతో జరుగుతున్న నీటి పథకం పనులు జోరందుకున్నాయి. నాలుగు కిలో మీటర్ల పొడవున పైపులైన్ వేశారు. మరో 20 మీటర్లతో పాటు నదిలో సంపు వద్ద ప్రధాన పైపులు అమర్చాల్సి ఉంది. పంప్ హౌస్ నిర్మాణం పూర్తయింది. విద్యుత్తు మోటార్లు సైతం వచ్చేశాయి. నియంత్రిక ఏర్పాటు చేయాల్సి ఉంది. నీటి సరఫరా ట్రైల్ రన్ వేసి సంక్రాంతికల్లా అందించేలా కసరత్తు చేస్తున్నారు.

అసంపూర్తి పనులకు మోక్షం..

టిడ్కో సముదాయం వద్ద రోడ్లు, కాలువ, మురుగునీటి వ్యవస్థ, విద్యుత్తు సరఫరా పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వీటిని పూర్తి చేసేందుకు మరో రూ.4.50 కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదనలు చేశారు. 365 చదరపు అడుగుల ఇళ్లు నిర్మించాల్సి ఉంది. లబ్ధిదారుల పేరిట గత ప్రభుత్వం తీసుకున్న రుణాలపై వడ్డీలు పెరిగి అవస్థలు పడుతున్నారు. దీన్ని తగ్గించేందుకు కూటమి సర్కారు నిధులు మంజూరు చేసింది. ఇవి కూడా త్వరలో ప్రారంభించనున్నారు. పూర్తయిన గృహాలకు తాగునీరు అందిస్తే 80 శాతం సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు చెబుతున్నారు. అందువల్ల నీటి పథకం పూర్తిపై దృష్టిసారించామన్నారు. ఏడు కల్వర్టులు, సంపు వద్ద పైపులు, విద్యుత్తు మోటార్లు అమర్చి నీరందిస్తామని టిడ్కో ఏఈ స్వాతి తెలిపారు.

మిగులు ఉపాధ్యాయులు 610 మంది

అవసరమైన పాఠశాలల్లో సర్దుబాటు

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

జిల్లాలో అవసరానికి మించి ఉపాధ్యాయులున్నారు. వీరి సంఖ్య వందల్లోనే ఉంది. తొలుత ఎక్కడ వినియోగించాలో తెలియక క్లస్టర్లలో(సముదాయ విద్యాలయాలు) నియమించారు. ఇటీవల డీఎస్సీ ద్వారా ఎంపికైన వారికి, ఎంటీఎస్ ఉపాధ్యాయులను పలు క్లస్టర్లకు పంపించారు. ఈక్రమంలో 610 మంది మిగులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో ఎంటీఎస్, ఎస్జీటీలే ఎక్కువ. వెనక్కి రప్పించి, అవసరమైన చోట సర్దుబాటు చేశారు.

ప్రత్యేక తరగతుల్లో పదో తరగతి విద్యార్థులు

జిల్లాలో ఇలా..

సబ్జెక్టు	గురువులు
ఎంటీఎస్	311
ఎస్జీటీలు	238
పీఎస్‌హెచ్ఎం	02
హిందీ	05
తెలుగు	27
ఆంగ్లం	05
గణితం	04
పీడీ	08
భౌతికశాస్త్రం	09
సాంఘిక శాస్త్రం	01

ఇదీ పరిస్థితి..

జిల్లాలో 131 క్లస్టర్లు ఉన్నాయి. ఒక క్లస్టర్‌లో కనిష్ఠంగా 7 నుంచి గరిష్ఠంగా 15 పాఠశాలలు ఉంటాయి. వాస్తవానికి వాటిల్లో ఉపాధ్యాయుల అవసరం లేదు. సెలవులు పెడితే అక్కడకు వెళ్లి కొందరు పాఠాలు చెప్పాలి. దీని వల్ల ఏ రోజు ఎక్కడుంటున్నారో తెలియని పరిస్థితి. ఇటీవల బదిలీల సమయంలో క్లియర్ వేకెన్సీలు లేకపోవడంతో కొందరికి క్లస్టర్లలో అవకాశం కల్పించారు.

పదో తరగతికి 55 మంది..

పదవీ విరమణ, మృతిచెందిన వారి ఖాళీల్లోనూ, విద్యార్థులు ఎక్కువ ఉన్న చోట మిగిలిపోయిన వారిని సర్దుబాటు చేశారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని కొరత లేకుండా చర్యలు చేపట్టారు. ఇలా 55 మందిని కేటాయించినట్లు డీఈవో యు.మాణిక్యం నాయుడు తెలిపారు.

వ్యర్థాలకు కొత్త అర్థం

ఇంటి అలంకరణ సామగ్రి

వాడి పారేసిన వస్తువులతో అలంకరణ సామగ్రి తయారు చేస్తున్నారు జమ్మాదేవిపేట సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పులే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల విద్యార్థినులు. పూల కుండీలు, ఇళ్లు ఊడ్చుకునే కర్రలు, పూల సజ్జాలు, పక్షుల గూళ్లు తదితర రకాలను తీర్చిదిద్దుతున్నారు. శుక్రవారం సుమారు 40 ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. ప్రిన్సిపల్ యూవీకే.పాత్రో, ఉపాధ్యాయ సిబ్బంది వాటిని పరిశీలించారు. అనంతరం బహుమతులందించారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

నేలపాలైన నల్లబంగారం

పట్టాలు మధ్యలో పడిన బొగ్గు

కొత్తవలస, న్యూస్‌టుడే: కంటకాపల్లి రైల్వే స్టేషన్‌కు సమీపంలో 841/22ఎ నుంచి 16ఎ కిలోమీటరు మధ్య మూడో లైన్ రైలు మార్గంలో దువ్వాడ నుంచి రాయగడ వైపు వెళ్తున్న గూడ్సు రైలు నుంచి శుక్రవారం తెల్లవారుజామున బొగ్గు జారిపడింది. రైలు వ్యాగన్ డోర్ ఊడిపోవడం వల్ల ఇలా జరిగినట్లు సమాచారం. రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఏర్పడలేదు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న డీఎం, ఉద్యోగులు

84 నగరాల్లో డోర్ డెలివరీ సదుపాయం

ఎస్.కోట, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని 84 నగరాల్లో డోర్ డెలివరీ సదుపాయం అందుబాటులో ఉందని డిపో ప్రబంధకుడు సుదర్శనరావు తెలిపారు. డోర్ డెలివరీ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. తక్కువ ఛార్జీలతో ఆర్టీసీ కొరియర్, పార్శిల్ సేవలు అందిస్తుందని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

శంబలనగరిలో మాధవ్

శృంగవరపుకోట మండలంలోని రాజీపేటలో శంబలనగరి ఆశ్రమాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్ శుక్రవారం సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆశ్రమ ప్రతినిధులు మాతాజీ లక్ష్మి, జీఎస్.రావు, మురళీధర్ ఆయనకు స్వాగతం పలికి ఆయన విశిష్టతను వివరించారు. మాధవ్ వెంట స్థానిక భాజపా నాయకులు ప్రసాద్, రూపేష్, అయిదు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, శృంగవరపుకోట

గురజాడ గృహానికి రూ.12.05 లక్షల మంజూరు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విజయనగరంలోని మహాకవి గురజాడ వెంకట అప్పారావు గృహం సాంస్కృతిక వారసత్వ సంపదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఏళ్ల నాటి ఆ ఇంటికి రక్షణ లేకపోవడంతో ఆకతాయిలు లోపలికి ప్రవేశిస్తున్న విషయాన్ని ఇటీవల గురజాడ వారసులు వెంకట ప్రసాద్, ఇందిర దంపతుల ద్వారా తెలుసుకున్న ఆయన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, కమిషనర్ నల్లనయ్యతో చర్చించారు. ఈమేరకు రూ.12.05 లక్షలు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ పూర్తయిందని, మరుగుదొడ్ల నిర్మాణం, పైకప్పు మరమ్మతులు, తలుపులు, కిటికీలకు పెయింటింగ్, ప్రహరీ పనులు జరగాల్సి ఉందన్నారు.

ఐఎన్ఐసెట్‌లో శ్రీవర్ధన్‌కు మొదటి ర్యాంకు

శ్రీవర్ధన్

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఐఎన్ఐసెట్(ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) డీఎం(డాక్టర్ ఆఫ్ మెడిసిన్) ప్రవేశ పరీక్షలో జిల్లాకు చెందిన డా.వంకా శ్రీవర్ధన్ అఖిల భారత స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. దిల్లీ ఎయిమ్స్‌లోని 'న్యూరో ఇమేజింగ్ అండ్ ఇంటర్‌వెన్సనల్ న్యూరో రేడియాలజీ' కోర్సులో ప్రవేశం పొందనున్నారు. నవంబరులో జాతీయ స్థాయిలో ఈ పరీక్ష జరగ్గా.. గత నెలలో ఫలితాలు వెలువడ్డాయి. వర్ధన్ ఎయిమ్స్‌లోనే ఎండీ రేడియాలజీ పూర్తి చేసి వైద్యుడిగా పనిచేస్తున్నారు. తల్లిదండ్రులు డా.ఉదయ్‌కుమార్, డా.పద్మావతి ఇద్దరూ వైద్యవృత్తిలో ఉన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	270	280

పార్వతీపురంలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 39వ శాఖ ప్రారంభం

రిబ్బను కత్తిరిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం, న్యూస్‌టుడే: సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 39వ శాఖ పార్వతీపురంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో శుక్రవారం ప్రారంభమైంది. ఎమ్మెల్యే విజయచంద్ర రిబ్బన్ కత్తిరించారు. సినీనటి అనసూయ జ్యోతి వెలిగించింది. పార్వతీపురానికి సంక్రాంతి ముందుగానే వచ్చిందని, అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. పార్వతీపురంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. తెదేపా అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షురాలు తేజోవతి, కౌన్సిలర్లు హాజరయ్యారు. వారిని ఎమ్మెల్యే సత్కరించారు. సంస్థ ఛైర్మన్ పొట్టి వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధా రాజమౌళి, హోల్‌టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు, ఆర్ఎస్‌బీ రిటైల్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చదరంగంలో ప్రతిభ.. విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: చదరంగంలో విజయనగరానికి చెందిన ఆర్.వి.మాధురి మోక్షిత సత్తా చాటింది. జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఈ బాలిక గతనెల 25న విశాఖపట్నంలో అంతర్జాతీయ చెస్ సమాఖ్య నిర్వహించిన టోర్నీలో ప్రతిభ చూపి, 1487 రేటింగ్ సాధించింది. ప్రధానాచారిణి ప్రభావతి తదితరులు శుక్రవారం అభినందించారు.

తలపడుతున్న హైదరాబాద్, విదర్భ క్రీడాకారిణులు

విజయనగరంలో ఉత్సాహంగా అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు

బౌలింగ్ వేస్తున్న క్రీడాకారిణి

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: బీసీసీఐ ఆధ్వర్యంలో విజయనగరంలోని విజ్జీ మైదానం, చింతలవలస సమీపంలో ఉన్న పీవీజీ.రాజు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అంతర్రాష్ట్ర ఎలైట్- బి క్రికెట్ పోటీలు శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. విజ్జీలో జరిగిన తొలి పోరులో మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 32.4 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కెప్టెన్ సాన్వీ(15), షేక్ ఆయేషా(19), అనన్య(20) రాణించారు. విదర్భ బౌలర్ ఆర్య నందన్వార్ 6.4 ఓవర్లలో 21 పరుగులిచ్చి 4 వికెట్లు తీసింది. 112 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విదర్భ 23.3 ఓవర్లలో 91కే కుప్పకూలింది. ఆర్య అభయ్ పంగ్డే ఒంటరి పోరాటం(39 బంతుల్లో 44 పరుగులు) చేసినప్పటికీ ఓటమి తప్పలేదు. ✻ మరోవైపు పీవీజీ.రాజు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గోవా, బరోడా జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన గోవా 35 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 64 పరుగులు చేసింది. 10.1 ఓవర్లలోనే బరోడా లక్ష్యాన్ని(67) ఛేదించింది.

కోరి తెస్తే.. మేనత్త ఇంటికే కన్నమేశారు

❖ సొత్తు తాకట్టుపెట్టి విలాసాలు ❖ భార్యాభర్తలే నిందితులు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ ఉపేంద్ర

రాజాం, న్యూస్‌టుడే: జల్సాలకు అలవాటు పడిన దంపతులు సొంత మేనత్త ఇంటికే కన్నం వేశారు. ఏమీ తెలియనట్లు అక్కడి నుంచి ఉడాయించారు. తాకట్టు పెట్టిన సొత్తుతో గోవా, హైదరాబాద్, భువనేశ్వర్‌లో జల్సాలు చేశారు. విమానం ఎక్కి ఎంజాయ్ చేశారు. పాత చరవాణులు, సిమ్‌లు మార్చేశారు. మిగిలిన సొత్తును ఆమదాలవలస, చీరాలలోని ఓ ప్రైవేటు ఆర్థిక సంస్థలో తాకట్టు పెట్టారు. హైదరాబాద్‌లో కొత్తచరవాణి కొన్నట్లు గుర్తించి ఐఎంఈఐ సంఖ్య ఆధారంగా పోలీసులు నిందితుల్ని గుర్తించారు. శుక్రవారం రేగిడి మండలం బాలకవివలస కూడలి వద్ద పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను రాజాం గ్రామీణ సీఐ హెచ్.ఉపేంద్ర తన కార్యాలయంలో వెల్లడించారు. బాలకవివలస గ్రామానికి చెందిన కిల్లారి కమల మేనకోడలు గాయత్రి బాపట్ల జిల్లా చీరాల మండలం వైకుంఠపురం గ్రామానికి చెందిన బాలాజీ అనే వ్యక్తిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. ఇంట్లో చెప్పకుండా చేసుకోవడంతో కన్నవారు వదిలేశారు. దీంతో మేనత్త కమల తన తమ్ముడు వేణుకు నచ్చజెప్పి గాయత్రి, ఆమె భర్తను తీసుకొచ్చి తమ్ముడి ఇంట్లో ఉంచారు. వీరికి నాలుగు నెలల వయసున్న కుమార్తె ఉంది. గతనెలలో కమల, ఆమె భర్త పొలం పనులకు వెళ్లి వచ్చేసరికి బీరువాలో సొత్తు గల్లంతైంది. కుమార్తెపై అనుమానంతో తండ్రి వేణు ప్రశ్నించారు. తమనే అనుమానిస్తారా అని నటించి, నెలల వయసున్న చిన్నారిని వదిలేసి దంపతులిద్దరూ ఉడాయించారు. నిందితుల్ని పట్టుకుని విచారించడంతో నిజాలు ఒప్పుకున్నారు. వీరి వద్ద రూ.లక్ష నగదు, అరతులం చెవిదిద్దులు, రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. తాకట్టు పెట్టినవాటిని రికవరీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఐ పేర్కొన్నారు. రేగిడి ఎస్సై బాలకృష్ణ, పీసీలు ఎస్.రామకృష్ణ, ఆర్.శివారావు, కె.మోహనరావులను సీఐ అభినందించారు.

పోక్సో కేసు నిందితుడికి 20 ఏళ్ల జైలు, జరిమానా

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పోక్సో కేసు నిందితుడికి జైలు శిక్ష, జరిమానా పడింది. ఎస్పీ ఏఆర్.దామోదర్ వివరాల ప్రకారం బాడంగి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(14) అదృశ్యమైనట్లు గతేడాది డిసెంబరులో అప్పటి ఎస్సై తారకేశ్వరరావు కేసు నమోదు చేశారు. ఈక్రమంలో అదే ప్రాంతానికి చెందిన వి.వెంకటరమణ(23) ప్రేమిస్తున్నానని చెప్పి వెంట తీసుకెళ్లాడు. ఈక్రమంలో లైంగికంగా దాడి చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదైంది. బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యారెడ్డి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఇటీవల న్యాయస్థానంలో అభియోగపత్రాలు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానాతో పాటు, రూ.5 లక్షల పరిహారం మంజూరు చేస్తూ పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి శుక్రవారం తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ వివరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నారాయణరావు (పాతచిత్రం)

బలిజిపేట, కొమరాడ, న్యూస్‌టుడే: శుభకార్యానికి వెళ్తుండగా ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై జగదీష్‌నాయుడు వివరాల మేరకు. . బలిజిపేట గ్రామానికి చెందిన తెర్లాపు నారాయణరావు(33) గతనెల 26న కొమరాడ మండలం ఆర్తాం గ్రామంలోని బంధువుల ఇంటిలో జరిగే శుభకార్యానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అతను ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు ఆయనను విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. కుటుంబ పెద్ద మృత్యువాత పడడంతో బోరుమంటున్నారు. ఇక తమకు దిక్కెవరని కన్నీటిపర్యంతమవుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నార సంచులే వాడుదాం

సంచులను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తదితరులు

వేపాడ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు నార సంచులు వాడుదామని కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు వేపాడ మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన హరిత సమగ్ర గ్రామీణాభివృద్ధి సొసైటీ వారు సిద్ధం చేసిన నార సంచులను శ్రీకాకుళంలోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్, సొసైటీ వ్యవస్థాపకుడు ఆర్.హరిబాబు, కార్యదర్శి పి.తవిటినాయుడు, కోశాధికారి కె.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బుడా పట్టణాభివృద్ధి సంస్థ (బుడా)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ఆసక్తి వ్యక్తీకరణ నోటీసు

EOI నోటీసు నం/ BUDA/PLG/EOI/01/2025-26, తేది 02/01/2026 పబ్లిక్ - ప్రైవేట్ పార్టనర్‌షిప్ (PPP) మోడల్/ఉమ్మడి అభివృద్ధి/ఏదైనా ఇతర ఆదాయ ఉత్పత్తి నమూనా కింద బుడా అధికార పరిధిలోని వ్యూహాత్మక ప్రదేశాలలో ప్రైమ్ ల్యాండ్‌ల అభివృద్ధికి ఆసక్తి గల పార్టీల నుండి ప్రతిపాదనలను ఆహ్వానిస్తుంది. మరిన్ని వివరాల కోసం http://tender.apeprocurement.gov.in ని సందర్శించండి.

మొబైల్ నెంబర్: 9440398295 సం/- శ్రీ సేథు మాధవన్ ఎస్., I.A.S., ఉపాధ్యక్షులు, బొబ్బిలి పట్టణాభివృద్ధి సంస్థ (బుడా), బొబ్బిలి

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్రీమియం ఒగోబాముషు సాకి (బిన్నిన్) ముడి జీడిపప్పు (RCN) అత్యుత్తమ నాణ్యత, సరసమైన ధర, నేరుగా సరఫరా. బిజినెస్ వీసా, వసతి సౌకర్యాలు మేము ఏర్పాటు చేస్తాం. సంప్ర॥ 7893732377.

EDUCATION

SPOKEN ENGLISH

Grammar +Spoken English training project at Schools, Colleges, Hotels & Corporate Offices Convo English Institute, VZM C:7286066661.

JOBS

Managers: M/F వయస్సు: 30+ పేరొందిన కార్పొరేట్ కంపెనీ కొరకు. రెగ్యులర్/ వర్క్‌ఫ్రమ్ హోం. ప్రిఫరెన్స్ రిటైర్డ్/ వి.ఆర్.ఎస్. ప్యాకేజ్ 60,000/- నెలకు. ఇంటర్వ్యూలో నార్మ్స్ ప్రకారం డిసైడ్ చేయబడును. ఇంటర్వ్యూ 3 జనవరి. కాంటాక్ట్ లత: 8919731148, 9989245662.

Diploma Civil Engineer / site Supervisors needed for our Bangalore site free Lodging & Boarding provided experience in bridge road works preferred ✆ 9390369866 / 8688678555.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

(c) eenadu

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

బిందెడు నీటికి.. గంపెడు కష్టాలు

బొబ్బిలి పట్టణంలోని ప్రసాదనగర్ కాలనీలో కుళాయిల నుంచి నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు వదిలి అరగంట అయినా శివారువీధికి రాకపోవడంతో మహిళలు శుక్రవారం బిందెలతో నిరసన తెలిపారు. ప్రధాన వీధిలో సన్నటి ధార వచ్చింది. బిందెడు నీటి కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని వాపోతున్నారు. గంట సమయం మాత్రమే నీరు వదులుతున్నారని, అదీ రెండు రోజులకోసారి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకుంటామని పుర కమిషనర్ రామలక్ష్మి అన్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శుక్రవారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో).. ★ టమాటా: 55 ★ వంకాయలు: 40 ★ దొండ: 40 ★ బీర: 55 ★ బెండ: 60 ★ కాకర: 50 ★ చిక్కుడు: 40 ★ ఆనపకాయ (ఒకటి): 30 ★ అరటి (జత): 20 ★ మునగ: 100 ★ ఉల్లి: 35 ★ బంగాళదుంపలు: 25 ★ అల్లం: 80 ★ వెల్లుల్లి: 120 ★ పచ్చిమిర్చి: 70 ★ క్యాబేజీ: 30/40 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

✦ ఎస్‌వీసీ సీతారామా: **ఈషా** ✦ ఎస్‌వీసీ సీతారామా మినీ: **మదం** ✦ ఎస్‌వీసీ అప్సర: **అఖండ-2** – న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలిలో.. ✦ లక్ష్మీ థియేటర్: **ఛాంపియన్** ✦ వాసవి: **శంబాల** ✦ టీబీఆర్ స్క్రీన్-1: **అఖండ-2** ✦ టీబీఆర్ స్క్రీన్-2: **45, మదం** – న్యూస్‌టుడే, బొబ్బిలి

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. శుక్రవారం బొబ్బిలి మండలం కారాడ సచివాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. పలు సమస్యలపై వినతులు వచ్చాయి. ఇంటింటి కుళాయిలు, తాగునీరు, ఇళ్ల స్థలాలు, పారిశుద్ధ్య సమస్యలపై విన్నవించారు. సోములు చెరువుకు నీరు వచ్చేలా చూడాలని స్థానిక రైతులు కోరారు. ఇళ్ల ముందు పెంట కుప్పలు వేస్తున్నారని, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని వార్డు సభ్యులు చెప్పారు. ఎంపీడీవో రవికుమార్, పలు విభాగాల సిబ్బంది హాజరయ్యారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

బొండపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యంనాయుడు అన్నారు. శుక్రవారం బొండపల్లి మండలం గరుడబిల్లి ఉన్నత పాఠశాలను సందర్శించారు. అన్ని తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. హెచ్‌ఎం ఎన్.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి ఉచిత పశువైద్య శిబిరాలు

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం, దత్తిరాజేరు, మెంటాడ, బొండపల్లి మండలాల్లోని గ్రామ సచివాలయాల పరిధిలో ఈనెల 19 నుంచి 31 వరకు ఉచిత పశువైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. ఉచితంగా కొన్ని టీకాలు వేస్తామన్నారు. రూ.150కే ఆడదూడలు పుట్టేలా ఇంజెక్షన్లు చేస్తామన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నిలిచిన కొనుగోళ్లు.. అన్నదాతకు కన్నీళ్లు

న్యూస్‌టుడే – గరివిడి

• కల్లాల్లోనే ధాన్యం

గరివిడి మండలం ఏనుగువలసలో కొనుగోలు కాని ధాన్యం మూటలు కడుతున్న రైతులు

గతంతో పోల్చి చూస్తే ఈసారి ఖరీఫ్‌లో చీపురుపల్లి రెవెన్యూ డివిజన్‌లో ధాన్యం దిగుబడులు తగ్గాయి. ఎకరాకు సాధారణ దిగుబడి 25 క్వింటాళ్లు రావాల్సి ఉన్నా.. 22 నుంచి 23 క్వింటాళ్లే వచ్చాయి. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇంకా నిల్వలు ఉన్న ప్పటికీ కొనుగోలు లక్ష్యం పూర్తయిందనే కారణంతో రైతుసేవా కేంద్రాల్లో కొనుగోలు నిలిపివేశారు. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

వ్యవసాయాధికారులు చూపుతున్న ధాన్యం కొనుగోలు లెక్కలు (మెట్రిక్ టన్నుల్లో)

మండలం	దిగుబడుల అంచనా	కొనుగోలు లక్ష్యం	కొనుగోలు చేసింది
మెరకముడిదాం	23,320	15,732	17,377.2
గుర్ల	21,899	15,395	16,814.4
గరివిడి	17,537	12,534	13,189.8
చీపురుపల్లి	16,439	12,155	12,379.5
నెల్లిమర్ల	11,633	7,671	6,993.4

ట్రక్‌షీట్లు రావడం లేదు..

చీపురుపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని 66 రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టారు. లక్ష్యం పూర్తయిందని ప్రస్తుతం ట్రక్‌షీట్లు జనరేట్ కావడం లేదు. దీంతో రైతులు మిల్లులకు ధాన్యం తరలించడానికి అవకాశం లేకుండా పోయింది. ధాన్యం మిల్లుకు చేరినట్లు మిల్లరు నమోదు చేస్తేనే రైతు బ్యాంకు ఖాతాకు డబ్బులు జమవుతాయి. దీంతో ఇంకా ధాన్యం అమ్ముకోలేని రైతులంతా ట్రక్ షీట్ల కోసం తిరుగుతున్నారు. ఈ-పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నా.. లక్ష్యం పేరుతో కొనుగోలు చేయకపోతే తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు.

అనుమతుల కోసం ప్రతిపాదించాం..

లక్ష్యం పూర్తి కావడంతో ఆర్‌ఎస్‌కేల్లో ట్రక్ షీట్లు జనరేట్ కావడం లేదనే విషయం మా దృష్టికి వచ్చింది. ఇంకా రైతుల వద్ద నిల్వ ఉన్న ధాన్యం కొనుగోలుకు అనుమతి ఇవ్వాలని ప్రతిపాదనలు పంపాం. కొనుగోలుకు ఈ నెల 9 వరకు గడువు ఉన్నందున ఆ తరువాత అనుమతి వస్తుంది. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. – **కోటేశ్వరరావు, సహాయ సంచాలకుడు, చీపురుపల్లి వ్యవసాయ సబ్‌డివిజన్**

ఏడేళ్ల కష్టాలు తీరాయ్..!

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం కేఎస్‌పేట, చిన్నయ్యపేట గ్రామాలకు ఏడేళ్ల తరువాత బీటీ రహదారి పనులు చేపట్టారు. 2018లో తెదేపా ప్రభుత్వం కేఎస్‌పేటకు రూ.54 లక్షలు, చిన్నయ్యపేట రహదారికి రూ.51.53 లక్షలు కేటాయించింది. ఈ నిధులతో అప్పట్లోనే పనులు ప్రారంభించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా పనులను నిలిపేసింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవల ప్రభుత్వం స్పందించి, నిధులు మంజూరు చేయడంతో నిర్మాణం జరిగింది.

బీటలు వారిన భవనం.. అందులోనే వైద్యం

రాజాం మండలంలోని గడిముడిదాంలో పేదలకు వైద్య సేవలు అందించే విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం ప్రమాదకరంగా మారుతోంది. పలుచోట్ల బీటలు వారింది. నిర్మాణంలో నాణ్యతా లోపం వల్లే ఈ భవనం పాడైందని, ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సమస్యను పంచాయతీరాజ్ జేఈ ప్రభాకరరావు వద్ద ప్రస్తావించగా.. మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

రోడ్డు లేదు.. గోడు వినపడదు

రాజాం పట్టణం పరిధి బుచ్చింపేటలో రహదారి సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మట్టి రోడ్డు కావడంతో దుమ్ము, ధూళి రేగి అధ్వానంగా తయారవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వస్తే రహదారి బురదమయంగా మారుతోందని, కాలువలు కూడా లేకపోవడంతో వాడుకనీరు నిలిచిపోతోందని వాపోతున్నారు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయాన్ని పురపాలిక కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా.. సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

చెరువు గట్టు నిండా ఆక్రమణలే..!

రాజాం పట్టణంలోని డోలపేట శ్మశానవాటిక చెరువు గట్టు ఆక్రమణకు గురవుతోంది. దీనికి ఆనుకొని రాజాం- కాగితాపల్లి ఆర్‌అండ్‌బీ రహదారి గుండా ప్రైవేటు ఆసుపత్రులు, కళాశాలలు ఉన్నాయి. కొంత మంది గట్టును ఆనుకుని దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య కూడా తలెత్తుతోందని స్థానికులు వాపోతున్నారు. విషయాన్ని కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా.. ఆక్రమణలు గుర్తించి, తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

మెంటాడ, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని మండల ప్రత్యేకాధికారి చిట్టిరాజు వీఆర్వోలకు సూచించారు. శుక్రవారం సాయంత్రం ఎంపీడీవో కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని గ్రామాలవారీగా వచ్చిన అర్జీలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు అరుణకుమారి, ఎంపీడీవో సుదర్శన్, మండల సర్వేయర్ జ్యోతి, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

గజపతినగరం: విశాఖలో 4న జరగనున్న సీఐటీయూ మహాసభల విజయవంతానికి సిటు సభ్యులు కృషి చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు గొర్లె శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం బంగారమ్మపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మహాసభల ప్రాధాన్యతను వివరించారు. ✦ రామభద్రపురం: మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు పి.శంకరరావు కోరారు. రామభద్రపురంలో ర్యాలీ నిర్వహించారు.

18న ఖమ్మంలో ఉత్సవాలు

రామభద్రపురం: ఖమ్మంలో ఈనెల 18న జరగనున్న సీపీఐ శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు కోరారు. శుక్రవారం రామభద్రపురంలో విలేకరులతో మాట్లాడారు. భూమి లేని నిరుపేదలు, కార్మికులు తదితర వర్గాల కోసం సీపీఐ అనేక పోరాటాలు చేసిందన్నారు.

రైలు ప్రమాదాల నివారణకు చర్యలు

బాడంగి: రైల్వే లైన్ల పక్కనున్న గ్రామాల్లో ప్రమాదాలు నివారించేందుకు రైల్వే శాఖ చర్యలు తీసుకుంది. గేటు దాటి వెళ్తే ఆలస్యమవుతుందనే కారణంతో ప్రజలు సమీపంలోని అడ్డదారుల్లో పట్టాలు దాటుతుంటారు. అలాంటి సమయంలో అనుకోకుండా ప్రమాదాలు జరుగుతాయి. వాటిని నివారించేందుకు డొంకినవలసలో ట్రాకుకు ఇరువైపులా ఇనుప కంచె ఏర్పాటు చేశారు.

సంతలో సౌకర్యాలు కల్పించాలి

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: పెదమానాపురం సంతలో సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ హరికిరణ్ అన్నారు. శుక్రవారం కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో సంత అనుమతుల పునరుద్ధరణపై మాట్లాడారు. సంతలో పశువులకు తాగునీరు, గడ్డి సదుపాయాన్ని కల్పించాలన్నారు. మొక్కలు నాటాలన్నారు. సంతను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈవోపీఆర్డీ మనోరమ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

రామభద్రపురం: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని డిప్యూటీ డీఈవో మోహన్‌రావు అన్నారు. రామభద్రపురం ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులను శుక్రవారం పరిశీలించారు. విద్యార్థుల పరీక్ష పేపర్లను పరిశీలించారు. రోజూ అదనపు తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. హెచ్‌ఎం వంగపండు గోపాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమ విద్యార్థులకు సాయం

బొండపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఒంపల్లి గ్రామంలోని బ్రైట్ ఫ్యూచర్ అనాథ ఆశ్రమంలోని విద్యార్థులకు సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు దుస్తులు, నిత్యావసర సరకులను శుక్రవారం అందజేశారు. వారితో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

బొబ్బిలి	80085 74367
గజపతినగరం	80085 74332
రాజాం	80085 74308
గరివిడి	80085 74348

? రాజాం పట్టణం పరిధి సారథి రోడ్డులో కాలువ వ్యర్థాలతో నిండి ఉంది. దోమలు, దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నాం. – **స్థానికులు** ★ వెంటనే కాలువలోని వ్యర్థాలు తొలగింపజేస్తాం. – **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – రాజాం పట్టణం

? రామభద్రపురం పాఠశాల, ఎస్సీ కాలనీలో తాగునీటి బోర్లు పనిచేయడంలేదు. – **స్థానికులు** ★ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. బోర్లు బాగుచేయడానికి కృషి చేస్తాం. – **సూరిబాబు, ఈవో** – న్యూస్‌టుడే, రామభద్రపురం

? మద్దివలసలో చెత్తను సేకరించి గ్రామంలోని చెరువు సమీపంలో పడేస్తున్నారు. అనారోగ్యాల బారిన పడుతున్నాం. – **స్థానికులు** ★ చెరువు పక్కన చెత్త వేయకుండా చర్యలు చేపడతాం. – **కె.రామారావు, పంచాయతీ విస్తరణాధికారి** – న్యూస్‌టుడే, వంగర

? నందాం గ్రామంలోని ప్రధాన కాలువల్లో చెత్త పేరుకుపోయి, మురుగు నిలిచిపోయింది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – **స్థానికులు** ★ చర్యలు చేపడతాం. – **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – గంట్యాడ గ్రామీణం

రేషన్ తూకం సమస్య తీరింది

స్పందనకు వందనం

గజపతినగరం: రేషన్ బియ్యం తూకం వేయకుండా నేరుగా దుకాణాలకు రావడం వల్ల నష్టపోతున్నామని గజపతినగరానికి చెందిన డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై శుక్రవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. జిల్లా పౌర సరఫరా అధికారులు స్పందించారు. శుక్రవారం గోదాములో ఉన్న కాటాపై తూకం వేసి డీలర్లకు అందజేశారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

కారాడలో పాసుపుస్తకం అందిస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం కారాడలో పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే బేబినాయన శుక్రవారం పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో వచ్చిన పుస్తకాలను రద్దుచేసి, ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పుస్తకాన్ని అందజేయడం రైతులకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్డీవో రామ్మోహనరావు, తహసీల్దారు శ్రీను తదితరులు పాల్గొన్నారు. ✦ **చీపురుపల్లి గ్రామీణం, గుర్ల, గంట్యాడ గ్రామీణం, సంతకవిటి, రామభద్రపురం, బాడంగి:** పుర్రేయవలసలో ఆర్డీవో జీవీ సత్యవాణి.. గుర్ల మండలం ఆనందపురం, చింతలపేట గ్రామాల్లో తహసీల్దారు పి.ఆదిలక్ష్మి.. గంట్యాడ మండలం బోనంగిలో తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి.. సంతకవిటి మండలం కాకరాపల్లి, మందరాడ గ్రామాల్లో తహసీల్దారు బి.సుదర్శనరావు.. రామభద్రపురం, ఆరికతోట గ్రామాల్లో తహసీల్దారు రఫీజాన్.. బాడంగి, ఆకులకట్ట, కోటిపల్లి, పి.వెంకంపేట గ్రామాల్లో తహసీల్దారు వరప్రసాద్ పుస్తకాలు పంపిణీ చేశారు. ✦ **తెర్లాం, రేగిడి, మెంటాడ, గజపతినగరం, వంగర:** నందిగాం, నెమలాం, వి.చిన్నయ్యపేట గ్రామాల్లో తహసీల్దారు జి.హేమంత్‌కుమార్.. రేగిడి మండలం దేవుదళ పంచాయతీ గోపెంపేటలో తహసీల్దారు కృష్ణలత.. మెంటాడ మండలం బడేవలస, చల్లపేట గ్రామాల్లో తహసీల్దారు అరుణకుమారి.. గజపతినగరం మండలం డోలపాలెం, ఎం.వెంకటాపురం, బూడిపేట, దావాలపేట గ్రామాల్లో తహసీల్దారు రత్నకుమార్.. వంగర మండలం కొనంగిపాడు, ఇరువాడ, చంద్రంపేట గ్రామాల్లో తహసీల్దారు పిన్నింటి రామారావు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు.

ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్

జ్యోతి వెలిగిస్తున్న కొంగ గోపీకృష్ణ

రాజాం, న్యూస్‌టుడే: భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగనుందని శాస్త్రవేత్త, కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం జియోస్పేషియల్ ఇన్నోవేషన్ సెల్ ప్రధానాధికారి కొంగ గోపీకృష్ణ అన్నారు. శుక్రవారం రాజాం జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన 'స్టెప్‌కోన్- 2026' జాతీయ సాంకేతిక సదస్సును ప్రారంభించారు. 2030 నాటికి జియోస్పేషియల్ ఇన్నోవేషన్, పరిశోధనల ద్వారా ఆరు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే మనముందున్న లక్ష్యమని చెప్పారు. పరిశోధనల్లో విద్యార్థులు రాణిస్తే 2047 నాటికి వికసిత్ భారత్ కల సాకారమవుతుందన్నారు. బిల్డథాన్-2025, నీతి ఆయోగ్, అటల్ ఇన్నోవేషన్ మిషన్, స్కిల్ ఇండియా వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు దేశ సాంకేతికాభివృద్ధికి తోడ్పడుతున్నాయన్నారు. ప్రిన్సిపల్ సీఎల్‌వీఆర్‌ఎస్‌వీ ప్రసాద్, జీఎంవీఎఫ్ విద్యా విభాగం డైరెక్టర్ జె.గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

వేళాంగిణి మాత వార్షిక పండగ

క్రీస్తు పునరుత్థాన స్వరూప ఆవిష్కరణ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలం గింజేరు గ్రామంలో ఏర్పాటు చేసిన వేళాంగిణిమాత 13వ వార్షిక పండగను క్రైస్తవ సోదరులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఫాదర్ అంతయ్య ఆశీస్సులతో సోము రాంబాబు ఆధ్వర్యంలో క్రీస్తు పునరుత్థాన స్వరూప ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం ఫాదర్‌ను సత్కరించి, పేదలకు దుస్తులు, ఫలాలు పంపిణీ చేశారు.

సేవలకు సత్కారం

మోహనరావును సత్కరిస్తున్న మాజీ సైనికులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: మాజీ సైనిక సంక్షేమ సంఘ కార్యాలయంలో శుక్రవారం పలువురు మాజీ సైనికులను ఘనంగా సత్కరించారు. ఎస్‌బీఐలో విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ చేసిన సీహెచ్ మోహనరావు, బొబ్బిలి ప్రాంతంలో పచ్చదనానికి పాటుపడుతున్న గ్రీన్‌బెల్ట్ అధ్యక్షుడు ఎస్.వి.రమణమూర్తిని మాజీ సైని సంక్షేమ సంఘ అధ్యక్షుడు రేవళ్ల కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సత్కరించారు. మాజీ సైనికులకు నివాస స్థలాలు అందజేయాలని, తెల్ల రేషన్ కార్డు స్థానంలో డిఫెన్స్ వెటరన్ కార్డు అందజేయాలని డిమాండు చేశారు. గౌరవాధ్యక్షుడు మరడ రామినాయుడు, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి గోవిందనాయుడు, సంయుక్త కార్యదర్శి మోహనరావు, కోశాధికారి శర్మ పాల్గొన్నారు.

12 గ్రామాల్లో భూముల రీసర్వే.. దత్తిరాజేరు: దత్తిరాజేరు మండలంలోని 12 గ్రామాల్లో రీసర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దారు హరికిరణ్ శుక్రవారం తెలిపారు. ఆయా గ్రామాల్లో రైతులతో సభలు ఏర్పాటు చేశామన్నారు. రీసర్వే సక్రమంగా జరిగేందుకు సిబ్బందికి సహకరించాలని కోరారు. ✦ తాడెందొరవలస గ్రామంలో 342 మందికి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

అవస్థలు తీరాలి.. చదువులు సాగాలి

రేకుల షెడ్లలోనే గురుకుల పాఠశాల

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి గురుకుల పాఠశాలకు చారిత్రకంగా ఎంతో పేరుంది. ఇక్కడ చదువుకున్న వారిలో చాలామంది ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. కానీ నేడు కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. డార్మిటరీలు శిథిలావస్థకు చేరుకున్నాయి. తరగతి గదులు రేకుల షెడ్లలోనే ఉన్నాయి. తాగునీటి వసతి అంతంతమాత్రమే. బోర్ల నీటిని వినియోగిస్తున్నారు. స్నానాల గదులు, మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో లేవు. ఆరుబయట స్నానాలు చేయాల్సిన పరిస్థితి.

అన్నీ సమస్యలే..

పాఠశాలలో ప్రస్తుతం 480 మంది విద్యార్థులు ఉన్నారు. పూర్వ విద్యార్థులు సుమారు రూ.40 లక్షలు ఖర్చుచేసి ప్రత్యేకంగా డార్మిటరీ, కంప్యూటర్లు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. అయినా డార్మిటరీల కొరత ఉంది. తరగతి గదుల్లోనే విద్యార్థులు నిద్రించాల్సిన పరిస్థితి. ప్రత్యేక తరగతులు ఆరుబయట మైదానంలోనే నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే బేబినాయన పాఠశాల దుస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం తగు ప్రతిపాదనలు పంపాల్సిందిగా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. పాఠశాల ఆధునికీకరణకు రూ.2.50 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. అన్నిరకాల సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో నిధులు రానున్నాయన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపిక

రాజాం, న్యూస్‌టుడే: విజయవాడలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో ఈనెల 4 నుంచి 6 వరకు జరగనున్న అంతర్ విశ్వవిద్యాలయాల బ్యాడ్మింటన్ పోటీలకు రాజాం జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు **డి.ప్రవీణ్ కుమార్, వై.షణ్ముఖ్** ఎంపికైనట్లు కళాశాల పీడీ బీహెచ్ అరుణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ప్రిన్సిపల్ సీఎల్‌వీఆర్‌ఎస్‌వీ ప్రసాద్, జీఎంఆర్ వీఎఫ్ విద్యా విభాగం డైరెక్టర్ జె.గిరీష్, డీన్ వి.రాంబాబు విద్యార్థులను అభినందించారు.

పీజీఆర్‌ఎస్ ఫిర్యాదుపై విచారణ

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం మండలం సుందరాడ గ్రామంలో విక్రమనారప్పకోనేరు తమ పూర్వీకులదని, రెవెన్యూ దస్త్రాల్లో పేరు మారిపోయి ప్రభుత్వ భూమిగా నమోదైందని గ్రామానికి చెందిన వెంకట కూర్మ లక్ష్మీపతిరావు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డీవో రామ్మోహన్ ఫిర్యాదుదారులు, గ్రామ పెద్దల సమక్షంలో దర్యాప్తు నిర్వహించారు. ఫిర్యాదుదారుల దగ్గర ఉన్న పత్రాలు, రెవెన్యూ దస్త్రాలు పరిశీలించారు. చట్ట ప్రకారం చర్యలు చేపడతామని ఆర్డీవో తెలియజేశారు. తహసీల్దారు జి.హేమంత్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

కళలను ఆదరించాలి

తెర్లాం, న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపడుతున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సహకారంతో గ్రామాల్లో కళాజాత నిర్వహిస్తున్నారు. శుక్రవారం లోచర్ల ప్రాథమిక పాఠశాలలో ప్రదర్శన జరిగింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వీ రమణ, తెలుగు ఉపాధ్యాయులు కళాకారులను ఘనంగా సత్కరించారు. కళలను ఆదరించాలని విద్యార్థులకు సూచించారు.

ప్రయాణం.. నరకప్రాయం

వంగర మండలంలోని నీలయ్యవలస నుంచి అరసాడ వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా మారింది. శ్రీహరిపురం, భాగెంపేట, శ్రీహరిపురం ఆర్‌ఆర్ కాలనీ, పట్టువర్ధనం తదితర 10 గ్రామాల ప్రజల రాకపోకలకు ఇదే ప్రధాన మార్గం. విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరేళ్లుగా ఇదే దుస్థితి నెలకొందని వాపోతున్నారు. మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. సమస్యను పీఐయూ ఏఈ ఆనంద్ వద్ద ప్రస్తావించగా.. రూ.3.10 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. – న్యూస్‌టుడే, వంగర



(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

నేడు పలుచోట్ల నీటి సరఫరా బంద్

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరంలోని అంబటి సత్రం కూడలి వద్ద పైపులైను మరమ్మతు పనుల నేపథ్యంలో శనివారం పలుచోట్ల సరఫరా అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ పి.నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు. గంటస్తంభం వీధి, యాతవీధి, తెలకల వీధి, చిన్నపల్లెవీధి, కొలగట్లవారి వీధి, కుమ్మవీధి, కొండవీధి, బేరివానివీధి, ఆసప్ప, మేదర, చిన్నాల, చందాలవారి, కొట్టుమాపు, గౌడ, కోరాడ, పన్నీరువారి, గుండాలవారి, కోడిగుంటివారి వీధులు, గురజాడ అప్పారావు రోడ్డు, లక్ష్మణరావు వీధి, కానుకుంటివారి వీధి, పొత్తూరువారి వీధి, పట్టిపాటి, కానుకుర్తి, లంక వీధులు, నానాజాతుల పేట, ఆంధ్రా చిల్డ్రన్ ఆసుపత్రి ప్రాంతం, ఎరుకలపేట, గుంటూరుపాలెం ప్రాంతాలకు నీరు అందదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు.

104 వాహన తనిఖీ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: 104 వాహనం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా సమన్వయకర్త పీసీవీ.సాయిరాం సూచించారు. శుక్రవారం సతివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వాహనాన్ని తనిఖీ చేశారు. పలు విషయాలపై ఆరా తీశారు. డీఈవో డి.జగన్మోహన్, పోడకుడు ఎ.శ్రీనివాస్ ఉన్నారు.

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ: ఛాంపియన్ ★ శ్రీకృష్ణ: ఈషా ★ ఆదిత్య: దండోరా, వనవీర ★ లీలామహల్: గుర్రం పాపిరెడ్డి ★ రంజని (స్క్రీన్- 1: విరాట ఓ మామ, మారో ★ శివరంజని (స్క్రీన్-2: సైక్ సిద్ధార్థ, శంబాల ★ హేమగిరి: శంబాల ★ సప్తగిరి: సైక్ సిద్ధార్థ, అఖండ 2

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

బాలికపై లైంగిక దాడి కేసులో నిందితులకు జైలు

విశాఖలీగల్, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నేరం రుజువు కావడంతో... నిందితుడికి, సహకరించిన నిందితురాలికి చెరో 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.25 వేల చొప్పున జరిమానా విధిస్తూ పోక్సో న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఓ కుటుంబం భీమునిపట్నంలో ఉంటోంది. ఆ కుటుంబానికి చెందిన బాలిక (15) పదో తరగతి చదువుతోంది. భీమునిపట్నానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు హేమలత బాధిత చిన్నారితో పరిచయం పెంచుకుంది. గతేడాది ఏప్రిల్‌లో చేపల తిమ్మాపురం తీసుకెళ్లింది. అక్కడ ఆటో డ్రైవర్ పనిచేసే నూకరాజు అలియాస్ రాజు(32) వద్ద వదిలి వెళ్లిపోయింది. అనంతరం నిందితుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. రెండు రోజుల తర్వాత విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

వ్యక్తి అదృశ్యం..

పెందుర్తి, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు పెందుర్తి సీఐ సతీశ్‌కుమార్ తెలిపారు. విజయనగరం జిల్లా మంగళపాలెం గ్రామానికి చెందిన మళ్ల దిలీప్ (24) పెందుర్తి మండలం చింతలగ్రహారంలోని సోదరి ఇంట్లో ఉంటున్నాడు. షీలానగర్‌లోని ఓ ప్రైవేటు సంస్థలో పని చేస్తుంటాడు. గత నెల 29న ద్విచక్ర వాహనంపై విధులకు వెళ్లిన దిలీప్ తిరిగి రాలేదు. బంధువులు పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ తదితరులు

తాగునీటి సౌకర్యానికి రూ.77.85 లక్షల కేటాయింపు

• 22 అంశాలకు ఆమోదం • వాడీవేడిగా స్టాండింగ్ కమిటీ సమావేశం

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం వాడీవేడిగా జరిగింది. శుక్రవారం సాయంత్రం మేయరు వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అజెండాలోని అంశాలు చర్చకు వచ్చినప్పుడు సభ్యులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించడం లేదని, అవినీతి వ్యక్తుల సూచనలు పాటిస్తున్నారని మండిపడ్డారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వివరాలపై ఆరా తీశారు. ఖర్చులను తెలియజేయాలన్నారు. లేకుంటే సమావేశం జరగనీయబోమని పేర్కొన్నారు. దీంతో శనివారానికి వాయిదా వేస్తున్నట్లు మేయర్ ప్రకటించారు. దీంతో అందరూ బయటకు వెళ్లిపోయారు. కాసేపటి తరువాత మళ్లీ లోపలికి వచ్చారు.

సమష్టి కృషితో..

సభ్యులు, అధికారుల సమన్వయంతో పనిచేస్తే నగరం అభివృద్ధి చెందుతుందని మేయర్ పేర్కొన్నారు. అజెండాలోని 22 అంశాలను ఆమోదించారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నిబంధనల మేరకు అధికారులు పనిచేయాలని కోరారు. అనంతరం ఫ్లోర్ లీడర్ ఎస్వీవీ రాజేష్ మాట్లాడుతూ ఆదాయంపై దృష్టి సారించాలన్నారు. అన్నిరకాల పన్నులు వసూలయ్యేలా చూడాలని కోరారు. అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నామని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాధారణ నిధులు రూ.50 కోట్లు వెనక్కి వెళ్లడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ పి.నల్లనయ్య, స్టాండింగ్ కమిటీ సభ్యులు అల్లు చాణక్య, జీవీ. రంగారావు, రేగాన రూపాదేవి, సహాయ కమిషనర్ కె.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

అద్దెకు దుకాణాలు

★ ఎత్తు బ్రిడ్జి వద్ద నూతనంగా నిర్మించిన దుకాణాలను అద్దెకు ఇవ్వాలని నిర్ణయించారు ★ పలు అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్లకు ఆమోదం దక్కింది ★ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, నాన్-పీహెచ్ వర్కర్లకు దుస్తుల కొనుగోలు ★ మధుపాడ, నెల్లిమర్ల పంప్ హౌస్‌ల బాగు, తాగునీటి సరఫరాకు రూ.39.05 లక్షలు, రూ.38.80 లక్షల చొప్పున రూ.77.85 లక్షల కేటాయింపు ★ స్టాండింగ్ కౌన్సిల్‌కు చెల్లింపులు.. తదితర అంశాలకు ఆమోదం లభించింది.

భూసమస్యలకు త్వరితగతిన పరిష్కారం

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వేతో రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం వచ్చాక సమస్యలను పరిష్కరించి, అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. శుక్రవారం విజయనగరం మండలం దుప్పాడలో అన్నదాతలకు పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఇన్‌ఛార్జి తహసీల్దారు గాంధీ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. క్షేత్రస్థాయిలోనే రెవెన్యూ అర్జీలపై సిబ్బంది స్పందించేలా చూస్తామన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పి.అప్పలనరసింహరాజు, నాయకులు గంటా పోలినాయుడు, బొద్దుల నర్సింగరావు, ఈగల సత్యారావుయాదవ్, నడుపూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ★ అశోక్ బంగ్లాలో జరిగిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యేకు పలువురు వినతిపత్రాలు ఇచ్చారు.

పుస్తకాలు అందుకున్న రైతులతో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

ఎస్.కోట, వేపాడ, కొత్తవలస, ఎల్.కోట, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలకు చెక్ పెట్టేందుకే రీసర్వే నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే లలిత కుమారి తెలిపారు. పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా రీసర్వే చేయాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. 20 గ్రామాలకు సంబంధించి పాసుపుస్తకాలు వచ్చాయని శుక్రవారం నుంచి ఆయా గ్రామాల్లో పంపిణీ చేయనున్నట్లు తహసీల్దారు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బలక్ష్మి, ఎంపీపీ సోమేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు నాయుడు, శ్రీనివాసరావు, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ రమణాజీ, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కృష్ణ, తహసీల్దారు శ్రీనివాసరావు, తెదేపా మండలాధ్యక్షుడు అచ్చింనాయుడు తదితరులు పాల్గొన్నారు. ★ వేపాడ, కొత్తవలస, లక్కవరపు కోట మండలాల్లో ఆయా గ్రామాల్లో తహసీల్దార్లు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు

విజయవంతం చేయాలి

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: గుంటూరులో శనివారం నుంచి జరగనున్న తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని తెలుగు భాషా సేవా సంఘం అధ్యక్షుడు ఆర్.బి. రామానాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం గాజులరేగ నారాయణ పబ్లిక్ పాఠశాలలో మాట్లాడారు.

మత్తు చేతిలో చిత్తు కావొద్దు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నినదిస్తూ శుక్రవారం ఎల్.కోట పుర వీధుల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ర్యాలీ చేపట్టి, నాటకం ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ ప్రకాశరావు మాట్లాడుతూ మత్తుకు బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటకం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

యువత అన్నిరంగాల్లో రాణించాలి

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగమాధవి

పూసపాటిరేగ, భోగాపురం, న్యూస్‌టుడే: పూసపాటిరేగ ఎస్ఎంఎస్ ఫార్మా కంపెనీ ఎదురుగా ఉన్న మైదానంలో ఎన్‌పీఎల్ క్రీడా పోటీలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. యువత అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. యువత కోసం మరిన్ని క్రీడా వేదికలను ఏర్పాటు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. * రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే లోకం నాగమాధవి పేర్కొన్నారు. శుక్రవారం నందిగాం గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

విద్యావిభాగం, న్యూస్‌టుడే: భవిష్యత్తులో మనదేశం నైపుణ్య భారత్‌గా ఆవిర్భవించనుందని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ప్రశాంతకుమార్ మహంతి పేర్కొన్నారు. విద్యార్థులు క్వాంటమ్, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మహారాజా కళాశాలలో శుక్రవారం జరిగిన సదస్సులో మాట్లాడారు. నైపుణ్యాలతో కూడిన ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. మాన్సాస్ కరస్పాండెంట్ కె.వి.ఎల్.రాజు, విద్యాలయం ఫోరెన్సిక్ సైన్స్ విభాగం డీన్ రవికుమార్, కళాశాల ప్రధానాచార్యుడు సాంబశివరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రశాంత్‌కుమార్ మహంతి

పూర్తి వేతనాలు చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డి.జగన్‌మోహన్

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: భవ్య యాజమాన్యం తగ్గించిన వేతనాలను సవరించి పూర్తి స్థాయిలో చెల్లించాలని 104 ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామరాజు, కార్యదర్శి డి.జగన్‌మోహన్ డిమాండు చేశారు. శుక్రవారం నగరంలోని ఎల్బీజీ భవనంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు. యాజమాన్య ప్రతినిధులు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనను ఉద్ధృతం చేస్తామన్నారు.

గణిత పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

హర్షప్రియను అభినందిస్తున్న డీఈవో తదితరులు

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ మ్యాథమెటిక్స్ ఫోరం(ఏపీఎంఎఫ్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో గతేడాది డిసెంబరు 21న ఆన్‌లైన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి గణిత ప్రతిభా పరీక్షల్లో జరజాపుపేట ఉన్నత పాఠశాల ఆరో తరగతి విద్యార్థిని కాళ్ల హర్షప్రియ ప్రథమ స్థానంలో నిలిచి ప్రతిభ చాటింది. డీఈవో మాణిక్యం నాయుడు చేతులమీదుగా బంగారు పతకం, ధ్రువపత్రం, జ్ఞాపికను విద్యార్థినికి అందజేశారు. గణిత ఉపాధ్యాయుడు శివకు బంగారయ్యను అభినందించారు. విద్యార్థినిని హెచ్ఎం కామేశ్వరి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

చోదకులు అప్రమత్తంగా ఉండాలి

సూచనలు చేస్తున్న సీఐ నారాయణమూర్తి

శృంగవరపుకోట, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: చోదకులు అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని సీఐ నారాయణమూర్తి అన్నారు. ఎస్.కోటలో రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా ప్రజా రవాణా అధికారి వరలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. * రహదారి భద్రతపై ఆర్టీసీలో పనిచేస్తున్న సిబ్బందికి అవగాహన ఉండాలని రవాణా శాఖ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వై. శ్రావ్య పేర్కొన్నారు. శుక్రవారం విజయనగరం డిపో ఆవరణలో మాట్లాడారు.

పదింతల ఫలితమే లక్ష్యంగా..

వందశాతం ఉత్తీర్ణత సాధనకు ప్రత్యేక తరగతులు

కొండవెలగాడ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

న్యూస్‌టుడే, జరజాపుపేట (నెల్లిమర్ల), విజయనగరం గ్రామీణం, డెంకాడ, భోగాపురం

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఏడాది పదో తరగతి విద్యార్థులంతా శతశాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. మార్చి 16వ తేదీ నుంచి నిర్వహించనున్న పది పరీక్షలకు అధికారులు సిద్ధమవుతున్నారు. విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు, అధికారులు కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుతం నెల్లిమర్ల, విజయనగరం నియోజకవర్గాల్లో విద్యార్థులకు ప్రతి రోజూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

ప్రతి రోజూ పరీక్షలే

విద్యార్థుల విద్యా ప్రమాణస్థాయిని పెంచేందుకు విద్యార్థులకు రోజూ ఉదయం చెప్పిన పాఠ్యాంశాలకు మధ్యాహ్నం 2 గంటల సమయంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. తర్వాత రోజు మార్కులను వెల్లడిస్తున్నారు. దీనిలో ఏ, బీ గ్రేడ్‌ల వారీగా విద్యార్థులను షైనింగ్ స్టార్స్‌గా గుర్తిస్తారు. సీ, డీ గ్రేడ్లు వచ్చిన వారిని రైజింగ్ స్టార్స్‌గా గుర్తించి వారికి మరింత మెరుగైన బోధనకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. మరుసటి రోజు విద్యార్థులకు వచ్చిన మార్కులను ఆన్‌లైన్‌లో పొందుపర్చేందుకు ఏర్పాట్లు చేశారు. దీనివల్ల పాఠశాల స్థాయి విద్యార్థుల సామర్థ్యం ఉన్నతస్థాయి అధికారులు పర్యవేక్షిస్తారు. లోపాలను గుర్తించి వెనుకబడిన వారిపై మరింత శ్రద్ధ పెట్టేందుకు దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు.

విద్యార్థుల వివరాలు..

మండలం	ఉన్నత పాఠశాలలు	బాలురు	బాలికలు	మొత్తం విద్యార్థులు
నెల్లిమర్ల	19	505	616	1121
విజయనగరం	19	871	800	1671
డెంకాడ	9	241	301	542
పూసపాటిరేగ	13	389	402	791
భోగాపురం	11	305	331	636

ప్రగతి నివేదికల పరిశీలన

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు వంద రోజుల ప్రణాళికలను సిద్ధం చేశాం. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. రోజువారీ పరీక్షల్లో గ్రేడుల ఆధారంగా దృష్టిపెడుతున్నాం. ఈ తరగతుల పర్యవేక్షణకు మండలంలో ప్రత్యేకాధికారులను నియమించాం. రోజూ ప్రగతి నివేదికలను పరిశీలించి ఆ మేరకు అడుగులు వేస్తున్నాం.
– కేవీ.రమణ, డిప్యూటీ డీఈవో, విజయనగరం

జాతీయస్థాయి పోటీలకు నలుగురి ఎంపిక

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: గుడివాడలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో విజయనగరంలోని సత్య డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు రజత పతకాలు సాధించారు. వారిలో నరసయ్య(ముంజేరు), నితీష్(చింతలపేట), భానుప్రకాష్(గర్భాం), పి.లక్ష్మీపార్వతి(కెల్ల) తెలంగాణ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి టోర్నమెంటుకు ఎంపికైనట్లు ఖోఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కమలనాభరావు, గోపాలరావు తెలిపారు.

బ్యాడ్మింటన్‌లో సత్తా

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న వై. జశ్వంత్‌రెడ్డి ఈనెల 1న ఏయూలో జరిగిన అంతర కళాశాలల పురుషుల బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటి, సౌత్ జోన్ మీట్‌కు ఎంపికయ్యాడని ప్రిన్సిపల్ రామమూర్తి తెలిపారు. శుక్రవారం అభినందించారు.

నిందితుడికి జరిమానా

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్లలో గతనెల 31న రామతీర్థం కూడలిలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. పట్టణానికి చెందిన టి.శివకుమార్ మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ప్రత్యేక జేఎఫ్‌సీఎం న్యాయస్థానంలో ఎక్సైజ్ అధికారి రూ.10 వేల జరిమానా విధించినట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

హక్కులు తెలుసుకోవాలి

శృంగవరపుకోట: వినియోగదారుల హక్కులు, చట్టాలు తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రతినిధి ఐ.శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కేశవరావు ఆధ్వర్యంలో పీఎం ఉషా జీఐఈఐ కార్యక్రమంలో భాగంగా వినియోగదారుల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బడి బస్సుల్లో సౌకర్యం కల్పించాలి

వేపాడ: ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు బడి బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ రీజనల్ మేనేజరు డి.దొరకు వేపాడ మండలంలోని సింగరాయికి చెందిన సామాజిక కార్యకర్త అప్పారావు అరకులో వినతి పత్రం అందించారు.

మర్యాద పూర్వక కలయిక

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావును విశాఖ తెదేపా ఉత్తర పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ శుక్రవారం రాజాంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన స్వగృహంలో కాలమానిని ఆవిష్కరించారు.

ఫ్రైడే, డ్రైడే విధిగా పాటించాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని విధిగా పాటించాలని ప్రజలకు శృంగవరపుకోట మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరావు సూచించారు. వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలోని తుమ్మికాపల్లి గేటు ప్రాంతంలో డ్రైడే అమలు తీరును శుక్రవారం పరిశీలించారు. డెంగీ, స్క్రబ్ టైఫస్, మలేరియా తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు ఈశ్వరరావు, సహాయకుడు ఎల్.సత్యారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రెండు రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే

కొత్తవలస, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తవలస, రెల్లి రెవెన్యూ గ్రామాల్లో భూముల రీసర్వే శుక్రవారం నుంచి ప్రారంభించామని తహసీల్దారు బి.సునీత, మండల సర్వేయరు పున్నయ్య చెప్పారు. రైతులు అందుబాటులో ఉండి సిబ్బందికి సహకరించాలని కోరారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అయ్యన్నపేట: కోరుకొండ సమీపంలో ఉన్న పట్టాల పక్కన గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించామని జీఆర్పీ హెచ్‌సీ పి.రవికుమార్ తెలిపారు. 50 నుంచి 55 ఏళ్ల మధ్య వయసు ఉంటుందని, నీలం షర్టు, నలుపు ఫ్యాంట్ ధరించాడని, వివరాలు తెలిసిన వారు 94906 17089ను సంప్రదించాలన్నారు.

నేత్ర వైద్య శిబిరం

ఉడాకాలనీ: పోషకాహార లోపంతోనే కంటి సమస్యలు వస్తున్నాయని వైద్యురాలు మాధురి సుధా అన్నారు. శుక్రవారం మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల ఆవరణలో శ్రీసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, శ్రీపైడిమాంబ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s. SHRIRAM FINANCE LIMITED, DWARAKA NAGAR Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan **Mr. KEMBURI ANVESH** S/o Late K Raju by keeping the below mentioned schedule property of **SMT. KEMBURI SAROJINI** W/o Late K Raju as security by way of Registered Mortgage. As such if any one has any claims, charges, mortgages, Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices, otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Rajam Sub-District, Rajam Mandalam, Pogiri Gram panchayat and village accounts, Northern side of road leading from Rajam to Chilikapalem, zeriothy dry land covered by S.No.99-1 an extent of Ac.0.07cents in which Eastern side site measuring East to West 15 feet or 4.57 meters and North to South 45 feet or 13.72 meters totaling 75 Sq. yards of vacant site bounded by:

EAST	Vacant site of Surada Annapurnamma
SOUTH	Road leading from Rajam to Chilakapalem
WEST	Vacant site of Kemburi Suresh
NORTH	Vacant site of Grandhi Eswara Rao

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
VISAKHAPATNAM Cell No.9885166648
Dt.01.01.2026. Mail: sreenivaskoduri@gmail.com

చెరువులను కాపాడుదాం

ఎస్.కోట: కాలుష్యం, కబ్జాల బారి నుంచి కాలువలు, చెరువులను కాపాడుకుందామని పర్యావరణవేత్త, న్యాయవాది బి.రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం పర్యావరణ న్యాయ అక్షరాస్యత, సమాజ రక్షణ అనే అంశంపై స్థానిక ఏవీఎన్ జూనియర్, డిగ్రీ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించి ర్యాలీ చేపట్టారు. మండల న్యాయ సేవల కమిటీ, జియో స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా నిర్వహించిన సదస్సును కళాశాల డైరెక్టర్ ఎ.దేముడు ప్రారంభించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. కార్యక్రమంలో మండల న్యాయ సేవల కమిటీ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాళ్లు వరలక్ష్మి, సత్యవతి, డైరెక్టర్లు రమేష్ నాయుడు, సాయి పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న రామకృష్ణ తదితరులు

సన్మానాలు పొందిన వారితో రామారావు తదితరులు

భజన గురువులకు సత్కారం

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధి జరజాపుపేట ప్రాంతంలో భజన గురువులను శుక్రవారం వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు ఘనంగా సత్కరించారు. సత్యజ్ఞానానంద ఆశ్రమంలో రాధాకృష్ణ బైటో భజన బృందం సభ్యులకు శాలువాలు కప్పి, వస్త్రాలను అందజేశారు. ఆశ్రమ కమిటీ అధ్యక్షుడు, గరివిడి ఎంఈవో పోలుబోతు రామారావు, ఆశ్రమ నిర్వహణ పీఠాధిపతి సత్యజ్ఞానమాంబ చేతుల మీదుగా పంపిణీ చేశారు. భజన గురువులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పోలిపల్లిలో ప్రజా దర్బార్

భోగాపురం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. శుక్రవారం పోలిపల్లి తన స్వగృహం వద్ద సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ నిర్వహించారు. భూ సమస్యలు, సీసీ రహదారులు, కాలువల నిర్మాణాలను చేపట్టాలని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, రీ సర్వే వల్ల జరిగే పొరపాట్లు, గ్రామ పంచాయతీల విభజన కోసం దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

బాధితుల నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న బంగార్రాజు

మాట్లాడుతున్న ప్రసాదుల వరప్రసాద్

విద్య, వైద్యానికి ప్రాధాన్యం

విజయనగరం అర్బన్: ఎమ్మెల్యే అదితి గజపతిరాజు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాదుల వరప్రసాద్, నాయకులు ఐవీపీ.రాజు, గంటా రవి, పోలినాయుడు అన్నారు. అశోక్‌బంగ్లాలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. 18 నెలల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతిస్తున్నారని చెప్పారు. వేణుగోపాలపురం, ప్రశాంత్‌నగర్‌లో విద్యుత్తు సబ్‌స్టేషన్లు, 30 మందికి సీఎం సహాయనిధి, రూ.9 కోట్లతో 12 రహదారుల మంజూరు, ఘోసాసుపత్రిలో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకున్నారని వెల్లడించారు.

(c) eenadu

ఉండి మండలం మహదేవపట్నం, ఆరేడు, ఉండి బొండాడ మేజర్ డ్రెయిన్ వద్ద ఏర్పాటుచేసిన లేఅవుట్లు నివాస యోగ్యం కావటం లేదు. 226 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ముందుకు రాలేదు.

పెనుమంట్ర మండలం సత్యవరం శర్మపురంలో ఏర్పాటు చేసిన లేఅవుట్ నిరుపయోగంగా ఉంది. లబ్ధిదారులు ఆ స్థలాలు తమకు వద్దని స్పష్టం చేసినా అప్పట్లో రోడ్లు, విద్యుత్తు, తాగునీటి పనులకు రూ.35 లక్షల వరకు ఖర్చు చేశారు.

అదిగో ఊరన్నారు..
ఊరవతల విసిరేశారు..

వీరవాసరం మండలం అండలూరులో ఎకరం విస్తీర్ణంలో జగనన్న లేఅవుట్ వేసి 35 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. తర్వాత వచ్చిన అధిక వర్షాలకు పక్కనే ఉన్న జీఎండీపీ కెనాల్ నీరు లేఅవుట్‌ను ముంచేసింది. దీంతో భయపడిన లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవడానికి ముందుకు రాలేదు.

భీమవరం టౌన్, ఉండి, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే

గత ప్రభుత్వ నిర్వాకం

గత పాలనలో జిల్లాలో 625 లేఅవుట్లు ఏర్పాటు చేశారు. వాటిలో 47,362 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. నివాస యోగ్యం కాని ఆ లేఅవుట్లో ఇంటి నిర్మాణానికి ముందుకు రాకపోవడంతో అధికారులు పట్టాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. అయినా ఆసక్తి చూపలేదు. దీంతో జిల్లావ్యాప్తంగా 55 లేఅవుట్లు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయి. వీటిలో కొన్ని చోట్ల విద్యుత్తు, రహదారి, తాగునీటి సౌకర్యాలు కల్పించారు. మరికొన్నింట్లో ఇప్పటికీ భూమిని పూడ్చలేదు.

➜ బాలేపల్లిలో మూడు ఎకరాల్లో రెండు లేఅవుట్లు ఏర్పాటు చేసి వీరవాసరం, బాలేపల్లి, మెంటిపూడి గ్రామస్థులకు పట్టాలు మంజూరు చేశారు. 117 మందికి ఇల్లు మంజూరు చేసినా లేఅవుట్ గ్రామానికి ఆరు కి.మీ దూరంలో ఉండటంతో ఒక్కరంటే ఒక్కరు కూడా నిర్మించుకోలేదు.

పరిశీలన

కూటమి ప్రభుత్వం ఖాళీ లేఅవుట్లలో 17,056 ఇళ్ల నిర్మాణ అనుమతులు రద్దు చేసింది. లబ్ధిదారుల అర్హతపై విచారణ చేసి ఇళ్ల స్థలాలు మార్చే ఆలోచనలో ఉందని గృహ నిర్మాణ శాఖ పీడీ పిచ్చియ్య తెలిపారు.

జిల్లాలో లేఅవుట్లు: 625	ప్రస్తుతం మనుగడలో ఉన్నవి: 570	రద్దయినవి : 55
మంజూరైన ఇళ్లు 47,362	అక్కడ నిర్మించినవి : 30,306	రద్దయినవి : 17,056

దాతృత్వంతో..
సంబరబడి

నూతన పాఠశాల భవనం

రూ.60 లక్షలతో అదనపు గదుల నిర్మాణం

శృంగవృక్షం (పాలకోడేరు), న్యూస్‌టుడే: శృంగవృక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పారిశ్రామిక వేత్త దంపతుల దాతృత్వంతో విద్యార్థులకు తరగతి గదుల కొరత సమస్య తీరింది. రెండేళ్ల కిందట నాడు-నేడు పథకంలో రెండు తరగతి గదుల భవన నిర్మాణం చేపట్టారు. నిధులు రాకపోవడంతో పునాది స్థాయిలోనే పనులు నిలిచిపోయాయి. దీంతో గ్రామ పెద్దల చొరవతో హైదరాబాద్‌లో ర్యాంక్ సిలికాన్ పరిశ్రమ నిర్వహిస్తున్న అప్పలరాజు, పార్వతి దంపతులు ముందుకు వచ్చారు. స్థానికులైన పార్వతి తన తల్లిదండ్రులు సూర్యనారాయణ రాజు, సత్యవతి జ్ఞాపకార్థం కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.60 లక్షల వ్యయంతో రెండు గదులతో పాటు అదనంగా మరో రెండు గదుల భవనాన్ని నిర్మించారు. ఇటీవల ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో పాఠశాలలో తరగతి గదుల కొరత తీరింది.

దాతలు అప్పలరాజు, పార్వతి దంపతులు

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (03 జనవరి 2026, శనివారం), రేపు (04 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్ ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 80086 21414 & 91549 18858 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ఎరువులొచ్చాయ్..!

ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని రైతులకు రబీ సీజన్‌కు కావాల్సిన యూరియా, డీఏపీ బస్తాలు వ్యాగన్లలో వచ్చాయి. తాడేపల్లిగూడెంలోని గూడ్స్‌షెడ్డుకు శుక్రవారం వంద వ్యాగన్లు వచ్చాయి. వాటిలో 58 యూరియా కాగా 42 డీఏపీ వ్యాగన్లు అని గూడ్స్‌షెడ్డు నిర్వాహకులు దానయ్య తెలిపారు. వాటిని లారీల్లో పంపిణీదారులకు చేరవేస్తామన్నారు. గూడ్స్‌షెడ్డు ఆవరణంతా వందలాది లారీలు, శ్రామికులతో కళకళలాడుతున్న చిత్రమిది.

- ఈనాడు, తాడేపల్లిగూడెం

పుష్కరఘాట్ నిర్మాణాలకు రూ.108 కోట్లతో ప్రతిపాదనలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాలకు నరసాపురం పట్టణ, మండల పరిధిలో పలు పుష్కర ఘాట్‌లను అభివృద్ధి చేసి నిర్మాణాలు చేపట్టేందుకు రూ.108 కోట్లతో ప్రతిపాదనలు పంపామని ఏటిగట్ల పరిరక్షణ శాఖ నరసాపురం సెక్షన్ ఏఈ గండేపల్లి దుర్గాపవన్ తెలిపారు. వాటితో నరసాపురం పట్టణంలోని పొన్నపల్లి, అమరేశ్వరస్వామి ఆలయం, లలితాఘాట్, వలంధరరేవు, కొండాలమ్మ గుడి వద్ద, నందమూరి కాలనీ, స్మృతి వనం, పీచుపాలెంలో పుష్కరఘాట్‌లకు ప్రతిపాదనలు పంపామన్నారు. మండల పరిధిలోని పాత నవరసపురంలో కొత్తఘాట్ నిర్మాణం, లక్ష్మణేశ్వరం, రాజుల్లంక, దర్భరేవు, బియ్యపుతిప్ప గ్రామాల పరిధిలోని ఘాట్‌లను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

రక్షణ.. ఆమడదూరం

ఏలూరులోకి భీమవరం అటవీ డివిజన్?

అదే జరిగితే తీరం భద్రత కోల్పోయినట్లే

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, న్యూస్‌టుడే: తీర ప్రాంతానికి రక్షణగా నిలిచే అడవులను 'మడ'త పెట్టేస్తున్నారు. వాటిని రక్షించాల్సింది పోయి.. తినేస్తున్నారు. ఇప్పటికే ఆక్రమించి కనుచూపు మేర ఆక్వా చెరువులు తవ్వేశారు. తాజాగా జిల్లాలో మడ అడవులే లేవంటూ నివేదికను తయారు చేసి పశ్చిమ గోదావరి డివిజన్‌ను ఏలూరు జిల్లాలో కలిపేందుకు పావులు కదుపుతున్నారు. దీని వల్ల ఉన్న అటవీ ప్రాంతం, అరుదైన జీవాల మనుగడ ప్రశ్నార్థకమవుతోందని అటు అటవీ శాఖాధికారులు.. ఇటు పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నరసాపురం, మొగల్తూరులో 1950 దశకంలో రెండు వేల ఎకరాల్లో మడ అడవులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వాటిని సంరక్షించేందుకు సెక్యూరిటీ గార్డు ఉండేవారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం పెదలంక, దర్భరేవు, వేములదీవి, బియ్యపుతిప్పలో 297 ఎకరాల్లో మాత్రమే ఉన్నాయి. అటవీ శాఖ సర్వేలో రాజుల్లంక నుంచి మర్రితిప్ప వరకు 1,172 ఎకరాల్లో మడ అడవులు ఉన్నాయని.. వాటిలో 571.62 ఎకరాలు పట్టాలుగా ఇచ్చినట్లు గుర్తించారు.

సమన్వయలోపం-శాపం

జిల్లాల పునర్విభజనలో భాగంగా భీమవరం కేంద్రంగా ఏర్పడిన జిల్లాకు అటవీ డివిజన్‌ను ఏర్పాటు చేసి డీఎఫ్‌వో పోస్టును కేటాయించారు. అయినా మడ అడవుల సంరక్షణకు చర్యలు తీసుకోకపోగా రెవెన్యూ, అటవీ అధికారుల మధ్య సమన్వయ లోపంతో కనుమరుగవుతున్నాయి. మరోవైపు అడవులను నరికేసి ఆక్వా చెరువులు తవ్వేస్తుండగా వాటికి విద్యుత్తు కనెక్షన్, బోర్లకు అధికారులు ఎలా అనుమతిస్తున్నారని పర్యావరణవేత్తలు ప్రశ్నిస్తున్నారు.

వీటి ఆధారంగా..

అటవీ సంరక్షణ సవరణ చట్టం-2023 ప్రకారం రెవెన్యూ రికార్డుల్లో అటవీ, అటవీ పోరంబోకు అని నమోదై ఉంటే అవి ఆ శాఖ భూములే. గతంలో సబ్ కలెక్టర్ సూర్యతేజ మడ అడవులను పత్ర, గయ్యాలుగా రికార్డుల్లో నమోదు చేయించి, వాటి రక్షణకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రెండు హెక్టార్లలో అక్రమంగా ఆక్వా చెరువులు ఏర్పాటు చేశారని, 758 మడ చెట్లను నరికివేసినట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇకపై ఇటువంటివి జరగకుండా ఉండాలంటే పూర్తిస్థాయిలో తమకు బాధ్యతలు అప్పగించాలని అటవీ శాఖ కోరుతుంది. వేములదీవి, బియ్యపుతిప్ప, పేరుపాలెం, వై.వి.లంకలో మడ అడవులను రెవెన్యూ శాఖ నుంచి బదిలీ చేయాలని ఇటీవల కలెక్టర్‌ను కోరారు.

కోరంగిని ఆదర్శంగా తీసుకుంటే..

కాకినాడ జిల్లా కోరంగిలో కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం (సీబీఈటీ) అభివృద్ధి చేయడంతో రూ.కోట్ల ఆదాయం వస్తోంది. మత్స్యకారులతో పాటు సుమారు 30 మంది ఉపాధి పొందుతున్నారు. అదే విధంగా జిల్లాలోనూ మడ అడవులను అటవీ శాఖకు అప్పగిస్తే బియ్యపుతిప్ప, దర్భరేవు ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధి చేయవచ్చు. అటవీ ప్రాంతాల్లో నగరవనాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.2 కోట్లు కేటాయిస్తున్నాయి. వాటిని రాబట్టి పర్యాటకంగానూ తీర్చిదిద్దవచ్చు. జిల్లాలో మడ అడవులు, భీమవరం డివిజన్‌ను ఏలూరు డివిజన్‌లో కలిపే విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో ఉందని డీఎఫ్‌వో కిరణ్ తెలిపారు.

బలుసులమ్మకు ఊంజల్ సేవ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గల బలుసులమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ జరిగింది. సాయంత్రం 7 గంటలకు ఊంజల్ సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దాస్తే దాగేనా.. వస్తే ఆగేనా

- ఉమ్మడి జిల్లాలో కొందరికి క్యాన్సర్ లక్షణాలు
- ఎన్‌సీడీసీడీ 4.0 సర్వేలో వెల్లడి

పాలకోడేరు, భీమవరం టూటౌన్, న్యూస్‌టుడే

క్యాన్సర్.. ఉమ్మడి జిల్లాలో చాప కింద నీరులా ఉంది. ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నేషనల్ సెంటర్ ఫర్ డీసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీ-సీడీ)-4.0 ద్వారా అనుమానిత వ్యాధిగ్రస్థులను గుర్తించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక సర్వే నిర్వహిస్తోంది.

ఉమ్మడి జిల్లాలో గతేడాది 3.0 సర్వే నిర్వహించినా ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ప్రభుత్వం 4.0 సర్వేకు శ్రీకారం చుట్టింది. గత సంవత్సరం సెప్టెంబరు 17న ప్రారంభించగా ఇప్పటి వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 34, ఏలూరులో 26 శాతం పూర్తయింది. మరో ఆరు నెలల్లో సర్వే పూర్తి చేయాల్సి ఉంది.

విస్సాకోడేరులో వృద్ధుడికి ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఇంటి వద్దే స్క్రీనింగ్

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య వివరాలను వైద్య సిబ్బంది పొందుపర్చుతారు. ధూమపానం, మద్యపానం, గుట్కా, పొగాకు వంటివి తాగే వారిని గుర్తించి రెండు, మూడు పర్యాయాలు పరీక్షలు చేస్తారు. రొమ్ము, ఇతర క్యాన్సర్ లక్షణాలు కలిగిన మహిళలకు పరీక్షలు నిర్వహిస్తారు. అనుమానం వస్తే వారిని సస్పెక్టెడ్ కేసుగా నమోదు చేసి తుది నిర్ధారణకు ఏలూరులో పీవోయూ కేంద్రానికి సిఫార్సు చేస్తారు. అక్కడ ఇప్పటి వరకు 330 కేసులకు చికిత్స చేస్తున్నారు.

పశ్చిమ జిల్లాలో పరీక్షలు ఇలా..

మొత్తం జనాభా 15,66,396

ఇప్పటి వరకు పూర్తి 5,32,626

క్యాన్సర్ అనుమానితులు

నోరు : 8463

రొమ్ము 5097

గర్భాశయం: 6601

తొలి దశలో నయం చేయవచ్చు

క్యాన్సర్ కణాలను తొలిదశలో గుర్తించి చికిత్స చేస్తే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో సర్వేను విస్తృతం చేశాం. గ్రామస్థాయిలో వ్యాధిగ్రస్థులను గుర్తించడపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఇందుకు ఎంఎల్‌హెచ్‌వోలకు పరీక్షల విధానంపై శిక్షణ ఇచ్చాం. రోగులకు ఉచితంగా చికిత్స అందించేందుకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పీవోయూ (క్యాన్సర్ నివారణ యూనిట్)ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ప్రజలు సర్వే సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరిస్తే వ్యాధి లక్షణాలను సులువుగా గుర్తించవచ్చు. చిన్న అనుమానం కలిగినా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాలను సంప్రదించాలి. **- డాక్టర్ కేఎంఆర్ కిశోర్, కె.నరేంద్రకృష్ణ, ప్రత్యేకాధికారులు, ఎన్‌సీడీసీడీ సర్వే**

ఈనాడు-ఏలూరు

యూరియా..
పట్టుకొచ్చింది ఆ ఏరియా!

అన్నదాతలకు అందించే రాయితీ యూరియాతో ముదినేపల్లిలో నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఎరువు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు సరఫరా చేశారు? ఈ దుర్వినియోగానికి బాధ్యులెవరు అనే కోణంలో నివేదిక ఇవ్వాలని జిల్లా వ్యవసాయ శాఖను ఆదేశించారు. ఆ యూరియా కృష్ణా జిల్లా నుంచి సరఫరా అయినట్లు అనుమానిస్తున్నారు.

వాణిజ్య అవసరాలకు కమర్షియల్ యూరియా వినియోగించాలి. దీని బస్తా ధర రూ.1900 నుంచి 2100 వరకు ఉంది. ముదినేపల్లిలో నకిలీ ఇంజిన్ ఆయిల్ పరిశ్రమలో ప్రభుత్వ రాయితీ ఎరువులు పట్టుబడటంతో ఇటు వ్యవసాయ, అటు సహకార శాఖ వర్గాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. రెండు రోజులుగా జిల్లాలోని అన్ని సహకార సంఘాలకు సరఫరా చేసిన యూరియా, వాటి బ్యాచ్ నంబర్లు ధ్రువీకరించుకుని జిల్లా నుంచి సరఫరా కాలేదని స్పష్టతకు వచ్చారు.

నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీకి రాయితీ ఎరువు

కృష్ణా జిల్లా నుంచి తెచ్చినట్లు ప్రాథమిక నిర్ధారణ

పోలీసుల దర్యాప్తు ముమ్మరం

అసలు ఆ యూరియా ఎక్కడిది? ఎవరిచ్చారు? వాణిజ్య అవసరాలకు రాయితీ ఎరువులు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధం కదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తొలుత అక్కడ ఎరువులు గుర్తించింది కూడా వారే. స్థానిక వ్యవసాయాధికారులను పిలిచి అక్కడ ఉన్న 27 బస్తాలు అప్పగించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో తాము సరఫరా చేయలేదని.. ఇప్పటికే వ్యవసాయాధికారులు వాంగ్మూలం ఇచ్చారు. ఎక్కడి నుంచి తీసుకొచ్చారని నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీదారులను ప్రశ్నిస్తే వారు తొలుత నోరుమెదపలేదు. గట్టిగా ప్రశ్నిస్తే కృష్ణా జిల్లా నిడుమోలు నుంచి వచ్చిందని చెప్పినట్లు తెలిసింది. ప్రస్తుతం పోలీసులు అక్కడికి వెళ్లి విచారిస్తున్నారు.

రబీలో వరి సాగు లేక..

కైకలూరు నియోజకవర్గంలో రబీలో వరి సాగు లేదు. దీంతో అక్కడి సొసైటీలకు అసలు ఎరువుల కేటాయింపులే జరపలేదని సహకార శాఖ వర్గాలు అంటున్నాయి. బీఎస్-6 రకం ఇంజిన్లకు పొగ తక్కువగా రావటానికి ఈ ఇంజిన్ ఆయిల్ వాడతారు. ఆ ఉద్దేశంతోనే రాయితీ ఎరువులతో తయారు చేస్తున్నారని అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది.

గవర్నర్‌ను కలిసిన ఉద్యాన వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను విజయవాడలోని రాజ్‌భవన్‌లో వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ కె.ధనుంజయరావు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వర్సిటీలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ఇటీవల సాధించిన ప్రగతిని గవర్నర్‌కు వివరించారు. ఆయన మాట్లాడుతూ రైతులు నష్టపోకుండా తక్కువ పెట్టుబడితో సాగు పద్ధతులపై ప్రచారం చేయాలన్నారు.



✪ నరసాపురం మండలం పాత నవరసపురంలో డ్రెయిన్‌పై సుమారు 78 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన ఇది. ప్రస్తుతం శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉంది. దీని మీదుగా అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు, మలికిపురం, అంతర్వేది తదితర ప్రాంతాలకు వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు.

ఇంకా ఉందిగా.. పడనీ చూద్దాం

శిథిలావస్థలో ప్రధాన వంతెనలు

విస్సాకోడేరు (పాలకోడేరు), భీమవరం గ్రామీణ, ఉండి, వీరవాసరం, నరసాపురం గ్రామీణ, పోడూరు, న్యూస్‌టుడే

జిల్లాలో జాతీయ, రాష్ట్రీయ, ఆర్అండ్‌బీ రహదారులు 1568 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. ఆయా మార్గాల్లో కాలువలు, డ్రెయిన్లపై ఉన్న వంతెనలు శిథిలావస్థకు చేరి వాహన దారులను భయపెడుతున్నాయి. వాటి రక్షణ గోడలు దెబ్బతినగా పిల్లర్లు బీటలు తీయడంతో ప్రయాణం చేయాలంటే భయపడే పరిస్థితి నెలకొంది.

కీలకమైన చోట్ల ఇదీ పరిస్థితి

- భీమవరం నుంచి గుడివాడ మీదుగా విజయవాడ రాకపోకలు సాగించే ప్రధాన రహదారిలో కోపల్లె వంతెన కీలకం. ఇది శిథిలావస్థకు చేరడంతో కొత్త నిర్మాణానికి గతంలో మంజూరై మురిగిపోయిన నిధులు రూ.12 కోట్లు ఇటీవల తిరిగి రాబట్టారు. ఇది తప్ప గడిచిన ఐదేళ్లలో మిగిలిన వంతెనల నిర్మాణాలకు నిధులు విదిల్చిన దాఖలాలు లేవు.

✪ భీమవరం, పాలకొల్లు జాతీయ రహదారిలో భీమవరం సమీపంలో విస్సాకోడేరు వంతెన ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉన్న దీనికి ఇరువైపులా రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. ఏ మాత్రం అదుపు తప్పినా వాహనం కాలువలోకి దూసుకుపోవడం ఖాయం.

✪ తాడేపల్లిగూడెం, భీమవరం ప్రధాన రహదారిలో గరగపర్రు వద్ద ఉండి కాలువపై వంతెన శిథిలావస్థకు చేరింది. 1933లో నిర్మించారు. జిల్లా, వాణిజ్య కేంద్రాలను కలిపే కీలక వారధి. ప్రస్తుతం బలహీనపడగా భారీ వాహనాల రాకపోకలు నిషేధించారు.

పరిశీలన

- ఆచంట నియోజకవర్గంలో పోడూరు-మినిమించిలిపాడు మధ్యలో తాడేరు డ్రెయిన్‌పై ఉన్న వారధి శిథిలావస్థకు చేరింది.
- భీమవరం, నరసాపురం ఆర్ అండ్‌బీ మార్గంలో మత్స్యపురి వద్ద తొక్కోడు డ్రెయిన్‌పై ఐదు దశాబ్దాల కిందట నిర్మించిన వంతెన బలహీనంగా ఉంది. ఇక్కడ కొత్త నిర్మాణానికి నాటి ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా నెరవేరలేదు.
- భీమవరం నుంచి కాళీపట్నం వెళ్లే ప్రధాన రహదారిలో కాలువపై ఉన్న వంతెన పుష్కర కాలం ముందే దెబ్బతింది.
- ప్రతి నియోజకవర్గంలో 5 నుంచి 10 వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, నిధులు మంజూరు కావాల్సి ఉందని ఆర్అండ్‌బీ ఈఈ శ్రీనివాస్ తెలిపారు.

ఫిర్యాదు స్వీకరించండి.. సత్వరం పరిష్కరించండి

పెదఅమిరం(కాళ్ల), న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణరాజు అన్నారు. పెదఅమిరంలో సర్పంచి సోమేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం కొత్త పట్టాదారు పుస్తకాలు అందించారు. రెవెన్యూ క్లినిక్‌లో రైతుల భూ సమస్యలను వేగంగా.. పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వివిధ రకాల భూ సమస్యలపై రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఫిర్యాదు స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలో రీ సర్వే పూర్తయిన 110 గ్రామాల్లో 59 వేల పాసు పుస్తకాలను రైతులకు అందిస్తామని వివరించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ సుందర్‌సింగ్ పాల్గొన్నారు.

పాసు పుస్తకాలు చూపిస్తున్న ఉపసభాపతి, కలెక్టర్, జేసీ

ప్రగతి పథంలో పశ్చిమ : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చడంలో జిల్లాలోని అన్ని శాఖలు ప్రగతి సాధించాయని కలెక్టర్ నాగరాణి తెలిపారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. '2025-26 ఆర్థిక సంవత్సరంలో ధాన్యం కొనుగోలు, యూరియా అందుబాటులో ఉంచిన అంశాల్లో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంది. ఖరీఫ్‌లో 67 వేల మంది రైతుల నుంచి 4.33 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.987 కోట్లు చెల్లించాం. రామకృష్ణమిషన్ సాయంతో వంద మంది మత్స్యకారులకు ఇచ్చేందుకు పీఎంలంకలో బోట్ల తయారీ జరుగుతోంది. తాడేపల్లిగూడెం, ఉండిలో చాక్లెట్ పరిశ్రమ యూనిట్లు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం. జిల్లాలో 60 మంది మహిళలకు సముద్రపు నాచు తయారీలో శిక్షణ ఇస్తున్నాం. గుర్రపుడెక్క నుంచి ఎరువు తయారు చేసేలా ఆరు చోట్ల మహిళా సంఘాలతో యూనిట్లు ఏర్పాటు చేశాం. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఆక్రమణలు తొలగించాం' అని తెలిపారు. సమావేశంలో డీఆర్వో శివన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పొరసేవ లేని సరఫరా! 6లో తపించి సాధించి.. కడకు కన్నీటిని మిగిల్చి..

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

పురస్కారాలు అందుకుంటున్న జంగారెడ్డిగూడెం-1, 2, కొయ్యలగూడెం వేలం కేంద్రాల రైతులు కుర్సం కన్నయ్య, బండారు వెంకట సుబ్బారావు, షేక్ సయ్యద్ బాజీ

ఉత్తమ రైతులకు పురస్కారాలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: బోర్డు నిబంధనలకు అనుగుణంగా సాగు చేసి నాణ్యమైన పొగాకును ఉత్పత్తి చేసిన జిల్లాకు చెందిన ముగ్గురు ఉత్తమ రైతులుగా గుర్తింపు పొందారు. పొగాకు బోర్డు స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా గుంటూరులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాలను కొయ్యలగూడెం వేలం కేంద్రం నుంచి షేక్ సయ్యద్ బాజీ, జంగారెడ్డిగూడెం ఒకటో వేలం కేంద్రం నుంచి కుర్సం కన్నయ్య, రెండో వేలం కేంద్రం నుంచి బండారు వెంకటసుబ్బారావులు అందుకున్నారు. బోర్డు ఛైర్మన్ సీహెచ్ యశ్వంత్‌కుమార్, ఈడీ విశ్వశ్రీ, ఎన్ఐఆర్‌సీఏ డైరెక్టరు ఎం.శేషుమాధవ్, ఐటీఏ అధ్యక్షుడు వైఏ చౌదరి సమక్షంలో ఈ పురస్కారాలు పంపిణీ చేశారు. ఉత్తమ రైతులుగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని పురస్కారాలు పొందిన రైతులు పేర్కొన్నారు. ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల నుంచి రైతు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారని వారు చెప్పారు.

ఎన్ఎస్ఎస్‌తో యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ అనేది యువతలో సేవా భావం సామాజిక బాధ్యతను పెంపొందిస్తుందని రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి ఎం.సుధాకర్ తెలిపారు. శుక్రవారం నూజివీడు ట్రిపుల్ ఐటీలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లక్ష్యం 'నాట్ మీ బట్ యూ' ప్రాముఖ్యాన్ని వివరించారు. గ్రామాభివృద్ధి, స్వచ్ఛత, ఆరోగ్యం అవగాహన కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యూనిట్ అధికారులు అందిస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఎస్.అమరేంద్రకుమార్, ఏవో లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పీవీ లక్ష్మణరావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్(గర్ల్స్) టి.దుర్గాభవాని పాల్గొని వాలంటీర్లను ప్రోత్సహిస్తూ పలు అంశాలను మాట్లాడారు. 1,2,3,4,8,9కు చెందిన ప్రోగ్రాం అధికారులు బి.లక్ష్మణరావు, ఎస్.ప్రతిమ, ఎం.సత్యదేవ్, యు.పావని, జి.భానువినోలియా, టి.శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ అధికారికి పుస్తకాన్ని బహూకరిస్తున్న డైరెక్టర్ అమరేంద్రకుమార్, ఏవో లక్ష్మణరావు

పౌరసేవ లేని సరఫరా!

కొయ్యలగూడెం గ్రామీణ, పోలవరం, కామవరపుకోట, ఉంగుటూరు, న్యూస్‌టుడే: చౌకధరల దుకాణాల నిర్వహణ ఇష్టారాజ్యంగా ఉంది. ప్రభుత్వ మార్గదర్శకాలు గాలికొదిలేశారు. నిల్వల వివరాల సూచికల నిర్వహణ సక్రమంగా లేదు. వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరకులు అందజేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను పక్కన బెట్టేశారు. ఇంటికి వెళ్లి వేలి ముద్ర (బయోమెట్రిక్) వేయించుకుని సరకుల కోసం దుకాణం వద్దకు రమ్మని చెబుతున్నారు. ముద్ద నోట్లోకి వెళ్లాలంటే వృద్ధులు దుకాణం దగ్గరకు వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సిందే. బియ్యం వద్దనుకునే కొందరు కార్డుదారులకు దుకాణం దగ్గరే నగదు ఇచ్చే పరిస్థితులు కనిపించాయి. జిల్లాలోని పలు దుకాణాలను 'న్యూస్‌టుడే' బృందం శుక్రవారం పరిశీలించింది.

పరిశీలన

జిల్లాలో... మొత్తం దుకాణాలు: 1123 కార్డులు: 614839

వివరాలేవీ..?

కొయ్యలగూడెంలోని 29వ నంబర్ రేషన్ దుకాణంలో ఏ రకం కార్డులు ఎన్ని అనే వివరాలేమీ లేవు. ఆ స్థానంలో ఆధ్యాత్మిక నినాదం రాసి ఉంది. స్టాకు వివరాలు కూడా 'న్యూస్‌టుడే' పరిశీలన సందర్భంలోనే సరిచేశారు. అదే సమయంలో చేతిలో సంచి ఏమీ లేకుండానే వచ్చిన ఒక కార్డుదారుడు స్మార్ట్ కార్డు తీసుకుని దగ్గరకు వస్తుండగా డీలరు సైగలతో అక్కడే ఆగి వెనుదిరగడం గమనార్హం. అలా అతడు ఎందుకు వెనుదిరిగాడన్నది ప్రశ్నార్థకం.

వృద్ధులైనా బియ్యం కోసం దుకాణం వద్దకు వెళ్లాల్సిందే

మోసుకోవాల్సిందే..

పోలవరంలోని బీసీ కాలనీకి చెందిన మల్లి రాములు కార్డుపై వయస్సు 72 సంవత్సరాలు ఉంది. రేషన్ దుకాణం వద్దకు కాలినడకన వచ్చి బయోమెట్రిక్ వేసి ఐదు కిలోల బియ్యం సంచి నెత్తిన పెట్టుకుని వెళ్లాడు. అరవయ్యేళ్లు పైబడిన జాబితాలో అతని పేరు లేదని డీలరు చెప్పారు. అధికారులు ఇచ్చిన జాబితాలోని వృద్ధులకైనా వారి ఇంటి నుంచి ఎవరొచ్చినా రేషన్ ఇస్తున్నామని, తర్వాత వారి వద్దకు వెళ్లి బయోమెట్రిక్ తీసుకుంటున్నామన్నారు.

మాటేశారు.. ఉడాయించారు

తడికలపూడిలో 19వ నంబర్ దుకాణం ఉదయం 7.30 గంటలకే తెరిచారు. ఈ దుకాణం వీధిలో చివరన రేషన్ బియ్యం కొనుగోలు చేసే వ్యక్తులు మాటేసుకుని ఉన్నారు. కార్డుదారుల వద్ద కిలో రూ.15లకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. 'న్యూస్‌టుడే' అక్కడకు చేరేసరికి అంతా ఉడాయించారు. పలు దుకాణాల వద్ద నిత్యం ఇదే తంతు నడుస్తోంది.

ముద్ర కోసమే ఇంటికి..

ఉంగుటూరు మండలం నారాయణపురంలో 75 ఏళ్ల వృద్ధురాలు రూపమ్మ ఇంటికి డీలరు వెళ్లి బయోమెట్రిక్ తీసుకున్నారు. రేషన్ కోసం మాత్రం దుకాణం వద్దకు రమ్మనడంతో చేసేది లేక దుకాణంలో బియ్యం తీసుకుని ఇంటికి మోసుకెళ్లారు.

చర్యలు తీసుకుంటాం..

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే డీలర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ చెప్పారు. విజిలెన్సు బృందాలను పంపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగరాణి

జంతువులను హింసించకూడదు: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జంతు హింసకు ఎవరూ పాల్పడకూడదని కలెక్టర్ నాగరాణి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా జంతు సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. సంక్రాంతికి కోడిపందేలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జంతు సంక్షేమం, చట్టాలపై చర్చించారు. సమావేశంలో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో శివన్నారాయణరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి కోటిలింగరాజు తదితరులు పాల్గొన్నారు. ★ భీమవరం పట్టణంలో మావుళ్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా ముందస్తు ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. ఆ అంశంపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరిగే వాటి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని పలు సూచనలు చేశారు.

బాస్కెట్‌బాల్ జాతీయ జట్టుకు ఎంపిక

ఏలూరు అర్బన్, నగరం-న్యూస్‌టుడే: చెన్నై వేదికగా ఈ నెల 4 నుంచి 10 వరకు జరగనున్న జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు జిల్లా నుంచి ఆరుగురు క్రీడాకారిణులు ఎంపికయ్యారు. ఏ.టాలీ అనిత, బి.లీలావతి, జి.నాగదేవి, ఆర్.మహతి, పి.నాగవినయశ్రీ, పీఎల్ ప్రవల్లిక అర్హత సాధించారన్నారు. జిల్లా నుంచి ఒకేసారి ఆరుగురు జాతీయ పోటీలకు ఎంపిక కావడం ఇదే ప్రథమమని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులను ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణారెడ్డి, జి.శ్రీనివాసరావు, శిక్షకుడు మురళీకృష్ణ అభినందించారు.

జాతీయ వాలీబాల్ పోటీలకు.. పోడూరు, న్యూస్‌టుడే: ఈ నెల 4 నుంచి 11వ తేదీ వరకు వారణాసిలో నిర్వహిస్తున్న 72వ సీనియర్ నేషనల్ వాలీబాల్ పోటీలకు జిన్నూరుకు చెందిన గుబ్బల శ్రీనివాస్ ఎంపికైనట్లు వాలీబాల్ జిల్లా కోచ్ పవన్‌కుమార్‌రాజు తెలిపారు. ఇప్పటి వరకు 4 సార్లు నేషనల్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడన్నారు. శ్రీనివాస్ పాలకొల్లులోని శ్రీ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీఏ చదువుతున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన అతడిని గ్రామ పెద్దలు, కళాశాల ప్రధానోపాధ్యాయిని రాజరాజేశ్వరి అభినందించారు.

నాలుగో రోజుకు దీక్షలు

పోలవరం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంగా పోలవరాన్ని ప్రకటించాలని కోరుతూ పోలవరం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. శుక్రవారం దీక్షలో గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణులు కూర్చున్నారు. పలువురు వారిని కలిసి సంఘీభావం ప్రకటించారు. పోలవరం జిల్లా చేసి ఉపయోగం లేదని, ఇప్పటికే ప్రాజెక్టు నిర్మాణం పేరుతో దేశస్థాయిలో పోలవరం నిత్యం మారుమోగుతుంది తప్ప గ్రామానికి ఒరిగింది ఏమి లేదన్నారు. అన్ని విధాలుగా నష్టం జరిగిన పోలవరాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు.

స.హ.చట్టంపై అవగాహన అవసరం: డీఎఫ్‌వో

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని డీఎఫ్‌వో పి.వి.సందీప్‌రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయంలో స.హ.చట్టంపై అధికారులు, సిబ్బందికి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకుముందు అమీనాపేట ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. స.హ.చట్టం ద్వారా ప్రతి పౌరుడు తనకు కావాల్సిన సమాచారం పొందవచ్చన్నారు. పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత గడువులోపు అందజేయాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు.

కులవివక్ష రూపుమాపేందుకు కృషి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కులవివక్ష రూపుమాపేందుకు తమ కమిషన్ పనిచేస్తోందని ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్.జవహర్ అన్నారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా శుక్రవారం జంగారెడ్డిగూడెం వచ్చారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన 8 నెలల్లో పలు సమీక్షలు నిర్వహించామని, తన దృష్టికి వచ్చిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. పట్టణానికి వచ్చిన జవహర్‌ను పలువురు తెదేపా నాయకులు, పట్టణ ప్రముఖులు కలిశారు.

తపించి సాధించి.. కడకు కన్నీటిని మిగిల్చి..

రైలు ప్రమాదంలో జవాను మృతి

బొండాడపేట(కాళ్ల), న్యూస్‌టుడే: నాన్నా దేశానికి సేవ చేయాలని ఉంది.. నన్ను చదివించు అన్నాడు. ఆ కొడుకు అనుకున్నది సాధించే వరకూ ఆ తండ్రి కష్టపడి చదివించాడు. అనుకున్నట్టుగానే కుమారుడు సీఆర్‌పీఎఫ్‌లో జవానుగా ఉద్యోగం సాధించాడు. ఇక ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేవు. కాని 9 నెలలు గడిచాయో లేదో వారి కలలను అడియాసలు చేసి రైలు ప్రమాదంలో మృతి చెంది తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు ఆ కుమారుడు.

ఊరేగింపుతో స్వగ్రామానికి నాని మృతదేహం

ఏ కష్టం రానివ్వనని మాటిచ్చి.. కాళ్ల మండలం బొండాడపేటకు చెందిన బొర్రా నాగరాజు, జయలకు ఇద్దరు సంతానం. కుమార్తె కాసాని దుర్గకు వివాహమైంది. కుమారుడు బొర్రా సత్యనారాయణ(నాని)(26) తల్లిదండ్రుల కష్టంతో సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించాడు. కనీసం ఇల్లు కూడా సరిగాలేని నాగరాజు కూలిపని చేసుకుంటూ కుమారుడ్ని చదివించారు. ఇటీవల సెలవుపై వచ్చిన నాని త్వరలో ఇల్లు కూడా కట్టి తల్లిదండ్రుకు ఏ కష్టం రానివ్వనని మాటిచ్చి వెళ్లాడు. డిసెంబర్ 31న దిల్లీ వద్ద జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందినట్లు సమాచారం రావడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. నాని మృతదేహాన్ని దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శుక్రవారం ఉదయం రాజమహేంద్రవరానికి తరలించారు. అక్కడి నుంచి సీఆర్‌పీఎఫ్ డిప్యూటీ కమాండర్ దినేష్‌కుమార్ శర్మ, ఎస్సై వెంకన్న.. ఎనిమిది మంది సిబ్బంది గ్రామానికి తీసుకొచ్చారు. జక్కరం కాటన్ పార్కు వద్దకు చేరుకున్న గ్రామస్థులు, యువత అక్కడి నుంచి భారీ ఊరేగింపుతో నాని మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు. మృతదేహానికి సీఆర్‌పీఎఫ్ డిప్యూటీ కమాండర్ దినేష్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో సర్పంచి మధుసూదనరావు, ఎస్సై శ్రీనివాసరావు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు చేశారు. మూడు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపి సిబ్బంది నివాళులర్పించారు.

చక్కని దస్తూరి.. మార్కుల దిక్సూచి

పరీక్షల్లో మెరుగైన ఫలితాలకు విద్యార్థుల సన్నద్ధత

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించడంపై ప్రస్తుతం అందరి దృష్టి ఉంది. పరీక్షల్లో విద్యార్థుల చేతిరాత కీలకపాత్ర పోషించనుంది. సరైన సమాధానం రాసినా పేపరు దిద్దేవారికి అర్థమైనప్పుడు మాత్రమే ఫలితం ఉంటుంది. విద్యార్థులు గజిబిజిగా కాకుండా అర్థమయ్యేలా రాస్తే మంచి మార్కులు సాధించవచ్చని విద్యా నిపుణులు సూచిస్తున్నారు. త్వరలో పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో చేతిరాతపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

చేతిరాతను సాధన చేయిస్తున్న ఉపాధ్యాయిని

ఇలా చేస్తే మేలు.. ★ సున్నా, నిలువు గీతలపై సాధన చేయాలి. ★ ఆంగ్లం, తెలుగు భాషల్లో అపసవ్య, హిందీలో సవ్య దిశలో రాయడంపై సాధన చేయాలి. ★ ఆంగ్ల అక్షరాలు 3 మి.మీ, హిందీ, తెలుగు అక్షరాలు 4 మి.మీ పొడవు ఉండేలా రాయాలి. ★ అక్షరాల మధ్య స్పేస్ ఇవ్వాలి. ★ అందంగా రాస్తూనే వేగం పెంచి రాయడం కూడా కీలకం.

జిల్లా సమాచారం...	పదో తరగతి	ఇంటర్
విద్యార్థులు	24,288	34,506
పాఠశాలలు, కళాశాలలు	447	135

సాధన చేస్తున్నాం.. ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో దస్తూరి కోసం సాధన చేస్తున్నాం. పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా చక్కగా రాసేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారు. దీనిపై 30 రోజులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. - **మొగదాటి సలోమి**

దోష రహితంగా రచన.. పరీక్షల్లో అక్షర దోషాలు లేకుండా రాసే విధంగా అవగాహన కల్పిస్తున్నారు. కొట్టివేతలు, దిద్దివేతలు లేకుండా సాధన చేయిస్తున్నారు. తరగతి గదుల్లో చెప్పిన అంశాలను ప్రత్యేక తరగతుల్లో చదువుతున్నాం. - **సురోజు ప్రణవి**

అవగాహన కల్పిస్తున్నారు.. పరీక్షల సమయంలో నెమ్మదిగా రాస్తే సమయం సరిపోదు. వేగంగా రాసేటప్పుడు తప్పులు దొర్లకుండా, అక్షరాలు గుండ్రంగా రాసేలా, వాక్య నిర్మాణంలో జాగ్రత్త వహించే విధంగా ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారు. - **ఎం.వెంకటలక్ష్మమ్మ, డీఈవో**

సేద్యం కలిసిరాక.. అప్పులు తీర్చలేక

- విషం కలిపిన మద్యం తాగి యువకుడి ఆత్మహత్యాయత్నం
- చికిత్స పొందుతూ మృతి

తాళ్లపూడి, న్యూస్‌టుడే : వ్యవసాయంలో వరుస నష్టాలు రావడంతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక విషం కలిపిన మద్యం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాలు ప్రకారం కొత్త పట్టిసీమకు చెందిన గంటా రాధాకృష్ణ(22) వ్యవసాయంలో నష్టాల కారణంగా భారీగా అప్పులు చేశాడు. వాటిని తీర్చే మార్గం లేక డిసెంబరు 31వ తేదీ సాయంత్రం ఇప్పుడే వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయటకు వచ్చాడు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పైడిమెట్ట ఎత్తిపోతల పథకం సమీపంలో విషం కలిపిన మద్యం తాగాడు. ఆ విషయం తన గ్రామానికి చెందిన ఒకరికి చరవాణి ద్వారా సందేశం పంపించడంతో తండ్రి శ్రీనివాసు, బంధువులు అక్కడకు చేరుకుని రాధాకృష్ణను చికిత్స నిమిత్తం తాళ్లపూడిలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్చారు. అక్కడి నుంచి పోలవరం ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. దీనిపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వేగులయ్య శుక్రవారం తెలిపారు.

తీర్థయాత్రకు వెళ్లిన వారి ఇంట్లో చోరీ

ఆచంట, న్యూస్‌టుడే: తీర్థయాత్రకు వెళ్లిన వారి ఇంట్లో బంగారం, వెండి, నగదు చోరీ అయిన ఘటన వేమవరంలో శుక్రవారం జరిగింది. వీటి విలువ సుమారు రూ.18.50 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు.. గ్రామానికి చల్లా శివ సత్యనారాయణ వారం రోజుల క్రితం కుటుంబ సమేతంగా ఉజ్జయిని వెళ్లారు. గత నెల 29న స్థానికులు ఇంటి వెనుక తలుపులకు వేసిన తాళం పగలగొట్టి ఉండటం గమనించారు. ఈ విషయం సత్యనారాయణకు చరవాణి ద్వారా సమాచారం అందించారు. జనవరి 1 సాయంత్రం తిరిగి వచ్చిన ఆయన బంగారం, వెండి ఆభరణాలు, నగదు లేకపోవడం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించి, దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఆచంట ఎస్సై కె.వెంకటరమణ తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో జైలు, జరిమానా

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాకీ తీర్మానం నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని నేరానికి హనుమాన్ జంక్షన్‌కు చెందిన పొట్లూరి సుభాష్ చంద్రబోస్‌కు 6 నెలల జైలు, రూ.8 లక్షల జరిమానా విధిస్తూ నూజివీడు స్పెషల్ కోర్టు మెజిస్ట్రేట్ వేల్పుల కృష్ణమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. కోర్టు నుంచి వచ్చిన సమాచారం మేరకు.. హనుమాన్ జంక్షన్‌కు చెందిన ముప్పాల రమాదేవి 2021 సెప్టెంబరు 3న రూ.7 లక్షలు సుభాష్ చంద్రబోస్‌కు అప్పుగా ఇచ్చారు. కొంతకాలం తరువాత రమాదేవి అప్పు చెల్లించాలని కోరగా సుభాష్ చంద్రబోస్ జనవరి 2023లో రూ.7 లక్షల చెక్కు ఇచ్చారు. దానిని బ్యాంకులో వేయగా అకౌంట్‌లో నగదు లేదని తిప్పిపంపారు. దీంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించగా న్యాయమూర్తి జైలు, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our BHIMAVARAM BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT I	50	40,000	20,00,000
LT T	50	10,000	5,00,000
FT VZ	40	1,25,000	50,00,000
FT N	40	12,500	5,00,000
FT U	40	7,500	3,00,000
TT D	30	50,000	15,00,000

Please Contact Branch Manager Mr.A.MADHAVA RAO, for futher details.
Mobile No. 9154987870, Landline: 08816-224967.

అన్ని కాలాల్లోనూ ఒకేలా సాగదు!

- శీతాకాలంలో రొయ్యలకు గడ్డుకాలం
- అవగాహనతో సాగుచేస్తేనే మేలు

కలిదిండి, న్యూస్‌టుడే : ఆక్వా సాగుపై వాతావరణ ప్రభావం అత్యధికంగా ఉంటుంది. ఎండ.. వాన.. చలి. వీటిలో ఏది ఎక్కువైనా.. తక్కువైనా సమస్యే. కాలానుగుణంగా సాగు పద్ధతులు మార్చుకుంటేనే నష్టాల బారిన పడకుండా గట్టెక్కవచ్చంటున్నారు మత్స్యశాఖ అధికారులు. ముఖ్యంగా శీతాకాలంలో కచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

పట్టుబడి చేసిన రొయ్యలు

సాధారణ రోజుల్లో.. సాధారణ రోజుల్లో ఎకరాకు రొయ్య పిల్ల గరిష్ఠంగా 2 లక్షల వరకు వేసుకోవచ్చు. ఉష్ణోగ్రతలు నిలకడగా ఉండటానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. అందువల్ల మేత కొంటుకు అనుగుణంగా తిన్నంత మేర వేసుకోవచ్చు. వాతావరణంలో ఆకస్మిక మార్పులు వస్తే తప్ప.. ఏరియేటర్లు నిరంతరంగా తిప్పాల్సిన అవసరం లేదు.

మేత తినవు.. శీతాకాలంలో ఎకరాకు 60 - 80 వేలు వేసుకుంటే మంచిది. వాతావరణం చల్లగా ఉండడం వల్ల రొయ్యల్లో జీర్ణ ప్రక్రియ తగ్గి మేత సరిగా తినవు. అందువల్ల సాధారణ రోజుల్లో కంటే 10-20 శాతం తగ్గించి వేయాలి. చెరువు అడుగు భాగంలో నీరు వేడిగా.. పైభాగంలో నీరు చల్లగా ఉంటుంది. చెరువంతా సమాంతర ఉష్ణోగ్రత ఉండే విధంగా ఏరియేటర్లు రాత్రి, పగలు ఆపకుండా తిప్పాలి. నీటిని తరచూ పరీక్ష చేయించుకోవాలి. సీడ్‌కు పీసీఆర్ పరీక్ష తప్పనిసరి. మంచిని కలగజేసే సూక్ష్మజీవులను మేతలో కలిపి చెరువులో వేయాలి.

నష్టాలొస్తాయి.. 'శీతా కాలంలో రొయ్య ఎదుగుదల ఉండదు. మేత తక్కువగా తినడం దీనికి ఓ కారణం. తిన్నా.. తినకపోయినా కొంటు ఆధారంగా మేత వేసేస్తే.. 20 శాతం మేత చెరువు అడుగు భాగంలోకి దిగిపోతుంది. దీనివల్ల అమ్మోనియా పెరిగిపోయి.. పీహెచ్‌ను హెచ్చు స్థాయికి తీసుకెళ్తోంది. దీంతో రొయ్యలు ఒత్తిడికి గురవుతాయి. వైట్ స్పాట్ వంటి వ్యాధులొస్తాయి. వీటి నివారణకు మళ్లీ మందులు వాడడం వల్ల ఖర్చులు పెరుగుతాయి' అని మత్స్యశాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి బి.రాజ్‌కుమార్ తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి?

ముసునూరు, న్యూస్‌టుడే: వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిందని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన ముసునూరు మండలం రమణక్కపేటలో జరిగింది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మత్తె జ్యోతి (40) శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటి వద్ద వాంతులు చేసుకుంటూ స్పృహ తప్పి కింద పడిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆటోలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. ఆసుపత్రి కాపలాదారుడు తప్ప ఆ సమయంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేరు. దీంతో సకాలంలో చికిత్స అందక కొంతసేపటికి ఆసుపత్రి ఆవరణ ఆటోలోనే మృతి చెందింది. వెంటనే వైద్యురాలు రమ్యకు ఫోన్ చేయగా తన డ్యూటీ 4 గంటల వరకేనని, స్టాఫ్ నర్సులు రాత్రి 8 గంటలకు వస్తారని చెప్పారన్నారు. సరైన సమయంలో చికిత్స అందక, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులు, సిబ్బంది వల్లే జ్యోతి మృతి చెందిందని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై వైద్యురాలు రమ్యని వివరణ కోరగా బాధిత కుటుంబ సభ్యులు ఫోన్ చేసిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరిశీలించగా జ్యోతి అప్పటికే మృతి చెందిందని తెలిపారు. అయితే ముగ్గురు స్టాఫ్ నర్సులకు ఇద్దరు మాత్రమే ఉన్నారన్నారు. ఒకరికి ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు, మరొకరికి రాత్రి 8 నుంచి ఉదయం 8 వరకు విధులు నిర్వహిస్తారన్నారు.

రైలు ఢీకొని వృద్ధుడి దుర్మరణం

తణుకు, న్యూస్‌టుడే: తణుకు రైల్వే అవుట్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుందని రైల్వే పోలీసులు తెలిపారు. తణుకు మండలం కోనాల గ్రామానికి చెందిన సనమండ్ర గాంధీ (60) గతంలో కొబ్బరికాయల దింపు పనులు చేసేవారు. పదేళ్ల క్రితం చెట్టు ఎక్కుతుండగా విద్యుత్తు తీగలు తగిలి ప్రమాదానికి గురికాగా కుడిచేయి తొలగించారు. అప్పటి నుంచి కొబ్బరికాయలు కొని విక్రయిస్తూ జీవిస్తున్నారు. గురువారం ఇంటి నుంచి బయటకు వచ్చిన గాంధీ తిరిగి ఇంటికి వెళ్లలేదు. రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారంటూ శుక్రవారం పలు సామాజిక మాధ్యమాల్లో రావడంతో కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. మద్యం మత్తులో రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టి మృతి చెందినట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

గొలుగొండ, న్యూస్‌టుడే: మన్యం నుంచి మైదాన ప్రాంతానికి గంజాయి తరలిస్తూ ముగ్గురు పోలీసులకు పట్టుబడ్డారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ, గొలుగొండ ఎస్సై రామారావు కథనం ప్రకారం.. ముందస్తు సమాచారంతో ఏటిగైరంపేట వద్ద పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బ్యాగులతో కాలినడకన వస్తున్న వారిని ఆపి తనిఖీ చేయగా రెండు కేజీల గంజాయి లభ్యమైంది. నిందితులు ఏలూరి జిల్లాకు చెందిన ప్రశాంతకుమార్, హరీష్‌కుమార్, సుమంత్‌గా గుర్తించారు. వారిని నర్సీపట్నం కోర్టులో హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

కలుపు మందు తాగి ఆత్మహత్య

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: కలుపుమందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని యాళ్లవానిగరువులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎస్.పైడిరాజు(55) యలమంచిలి మండలం అడవిపాలెంలోని రైస్‌మిల్లులో కూలి పని చేసుకుంటున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు కొరియర్ బాయ్ ఉద్యోగం చేస్తుండగా, కుమార్తెకు వివాహం అయ్యింది. పైడిరాజు మద్యానికి బానిసై కుటుంబ సభ్యులతో రోజూ గొడవపడుతుండేవాడు. మద్యానికి డబ్బులు ఇవ్వమని, లేకపోతే చనిపోతానని బెదిరించేవాడు. ఈ క్రమంలో డిసెంబర్ 31వ తేదీ రాత్రి ఇంటికి వచ్చి మేడపైకి వెళ్లి పడుకున్నాడు. భార్యకు వాసన రావడంతో ఏమిటని నిలదీసింది. కలుపుమందు తాగానని చెప్పాడు. దీంతో 108వాహనంపై పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సై జి.పృథ్వి కేసు నమోదు చేశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -147 రిటైల్ ధర 174 చికెన్ విత్ స్కిన్ - 252, చికెన్ స్కిన్‌లెస్ - 287. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

ప్రత్తిపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం ప్రత్తిపాడు వద్ద ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. తణుకు నుంచి ఏలూరు వెళ్తున్న తణుకు డిపో ఆర్టీసీ బస్సు హఠాత్తుగా శుక్రవారం రహదారి పక్కనే ఉన్న పంటబోదెలోకి దూసుకెళ్లింది. బస్సులో నలుగురు ప్రయాణికులు మాత్రమే ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. ఉన్నవారు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. కండక్టరు తెలిపిన వివరాల ప్రకారం డ్రైవర్‌కు కళ్లు తిరుగుతున్నట్లు కావడంతో తేరుకునే లోపు బస్సు బోదెలోకి వెళ్లిపోయిందన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం లేక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

నడిరోడ్డుపై నిలిచిన పల్లెవెలుగు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు అర్ధాంతరంగా నిలిచిపోయిన ఘటన జంగారెడ్డిగూడెం మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. భీమవరం డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు శుక్రవారం ఉదయం జంగారెడ్డిగూడెం బస్టాండ్‌లో ప్రయాణికులను ఎక్కించుకుని భీమవరం వెళ్తుంది. ఈ క్రమంలోనే మండలంలోని దేవులపల్లి సమీపంలోని పెట్రోల్ బంకు వద్దకు వచ్చే సరికి ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో నడిరోడ్డుపై ఆగిపోయింది. దీంతో బస్సులోని సుమారు 30 మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో బస్సును అధికారులు రప్పించి ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

SECURITY GUARDS
జైగణేష్ సెక్యూరిటీ సర్వీసెస్ తణుకులో పనిచేయుటకు 25మంది సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8గం॥ డ్యూటీ, W/H, జీతం: 15000/- + PF +ESI. ✆ 95818 58667

HEALTH & CARE

AYURVEDIC
మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడం, తగ్గడం, జాయింట్ పెయిన్స్ కొరకు సంప్ర॥ విజ్ఞాన్స్ ఆయుర్వేద, డా॥ విజయ్‌కుమార్, B.A, M.S., సెల్: 94401 74949.

JOBS
Wanted B.Com/M.Com/MBA Finance/CA IPCC Dropouts To Be Work as Field Executive in Kakinada, Bhimavaram in a Reputed Audit Firm. Interested Persons (Male Only) Contact: 70135 11502 or mail to kowthahr@gmail.com

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

REAL ESTATE

HOUSE FOR SALE
ఖండవల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. సెల్: 9392122526.

PLOT FOR SALE
భీమవరం భారతి విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది. అమ్మకమునకు కలదు. సంప్ర॥ సెల్: 9392122526.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.25 పై॥ తణుకు ఆఫీసు: 08819-224254

భీమవరం
•భీమవరం •ఉండి

రహదారి నిబంధనలు పాటించాలి: కలెక్టర్

రోడ్డు భద్రత మాసోత్సవం గోడపత్రాన్ని ఆవిష్కరించిన నాగరాణి, నయీంఅస్మీ తదితరులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ నాగరాణి అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించి గోడపత్రిన్ని ఎస్పీ అద్నాన్ నయీంఅస్మీతో కలిసి ఆమె శుక్రవారం ఆవిష్కరించారు. జనవరి 1న ప్రారంభమైన మాసోత్సవాలు 31 వరకు జరుగుతాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ఆ దిశగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కృష్ణారావు, మోటారు వాహన తనిఖీ అధికారులు ప్రసాద్, నరేంద్ర, సత్యనారాయణ, తేజ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం కాలమానిని ఆవిష్కరణ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం నూతన కాలమానిని కలెక్టర్ నాగరాణి శుక్రవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. వ్యవసాయంలో కౌలు రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉందుర్తి శ్రీనివాస్, మామిడిశెట్టి రామాంజనేయులు, కమిటీ ప్రతినిధులు కవురు శ్రీనివాస్, పిల్లి కామేశ్వరరావు, కూనపురెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మ సేవలో..

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మను కలెక్టర్ చదలవాడ నాగరాణి, కుమారుడు భరత్‌చంద్ర, తల్లితో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయాధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జునశర్మ, వేదపండితులు ప్రత్యేక పూజలు చేయించి శేషవస్త్రం, వేదాశీర్వాదం అందించారు. దేవాదాయ శాఖ తనిఖీదారు వి.వెంకటేశ్వరరావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందించినట్లు ఆలయాధికారి నగేష్ తెలిపారు.

శుభ్రతతో వ్యాధులు దూరం

శృంగవృక్షం(పాలకోడేరు), న్యూస్‌టుడే: వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని భీమవరం సబ్‌యూనిట్ అధికారి ఎస్ఎస్ఎన్ మూర్తి తెలిపారు. శుక్రవారం శృంగవృక్షం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో డ్రైడే డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.

శృంగవృక్షంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అనంతరం పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి, స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో కొల్లి ప్రసాద్, ఎం.కనక దుర్గ, ఎన్ దివ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి ప్రదర్శన

వీరవాసరం, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం వీరవాసరంలో 18 అడుగుల ఎర్ర జెండాతో సీఐటీయూ నాయకులు ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు జుత్తిగ నరసింహమూర్తి, నాయకులు బుర్ర అలమహేరాజు, బాలం విజయ్‌కుమార్, రాము, నారాయణమూర్తి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? 27వ వార్డు యాదవుల వీధిలో కుళాయి నీరు దుర్వాసన వస్తుంది. - స్థానికులు

? నర్సయ్యఅగ్రహారం పరిధిలో పైపులైన్లు మరమ్మతుల కారణంగా నీటి వృథాతోపాటు కలుషితమవుతుంది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. - లక్ష్మణరావు, స్థానికుడు

✔ అధికారులను ఆయా ప్రాంతాలకు పంపించి పరిశీలిస్తాం. సమస్యలు పరిష్కారం కాకపోతే నేనూ వెళ్లి చర్యలు తీసుకుంటాం. - కె.రామచంద్రారెడ్డి, పురపాలక కమిషనర్

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? గునుపూడి మీసేవ కేంద్రం ఎదుట, వెనుక ఉన్న చెత్త గుట్టలతో దుర్వాసన వస్తోంది. - కె.రాంబాబు, స్థానికుడు

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ఏసుసత్యనారాయణ, పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్

? 13వ వార్డు నల్లవారి వీధి, తోటకు వెళ్లే ప్రధానరహదారి మురుగు కాలువ వెంబడి ఉన్న పరివర్తకాల వద్ద తీగలకు పిచ్చి మొక్కలు పెరిగి పోయాయి. - ఆర్.సత్యనారాయణ

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ఎ.సునీత, విద్యుత్తు ఏఈ

వారానికో రోజే గ్రంథ పఠనం!

గ్రంథాలయాల్లో సగం చోట్ల ఖాళీగా పాలకుల పోస్టులు

ఉండిలో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనమిది. స్లాబ్ పెచ్చులు ఊడి.. గోడలు పగుళ్లిచ్చి.. వర్షం పడితే పలుపు ప్రాంతంలో చుట్టూ మురుగు చేరి అధ్వాన్నస్థితికి దర్పణంగా నిలుస్తోంది. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన ఉండిలో పాత భవనాన్ని పడేసి.. కొత్తది కట్టేందుకు రూ.60 లక్షల అంచనాలతో గత ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలు బుట్టదాఖలయ్యాయి. ఇక్కడి గ్రంథాలయ పాలకుడిని ఈ వేసవిలో పాలకొల్లుకు బదిలీ చేశారు. ఆయనకే ఒక్క రోజు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించడంతో మిగిలిన రోజుల్లో పుస్తకాలు బీరువాలకే పరిమితమవుతున్నాయి. వీరవాసరంలోని శాఖా గ్రంథాలయానికి కొన్ని నెలల నుంచి గ్రంథ పాలకుడి పోస్టు ఖాళీగా ఉంది. మొగల్తూరు పాలకుడికే వారానికిరోజు విధులు నిర్వహిస్తున్నారు. రాయకుదురులోనూ ఇదే పరిస్థితి. దీంతో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉపయోగపడుతున్న గ్రంథాలయాలు నిర్వీర్యమైపోతున్నాయని పలువురు వాపోతున్నారు.

ఉండి, వీరవాసరం, భీమవరం అర్బన్, ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: వారానికి రోజే తెరిచే గ్రంథాలయాల సంఖ్య పెరుగుతోంది. దీంతో పాఠకుల సంఖ్య తగ్గిపోతోంది. గత ప్రభుత్వ హయాంలో గ్రంథ పాలకుల పోస్టుల భర్తీ చేయలేదు. కొత్త పుస్తకాల కొనుగోళ్లకు నిధులు కేటాయించకపోవడం.. ఉన్న భవనాల నిర్వహణపై శ్రద్ధ చూపకపోవడం వంటివి కేంద్రాలు దాదాపు మూతపడే దశకు తీసుకెళ్తోంది. సగానికి సగం గ్రంథ పాలకుల పోస్టులు ఖాళీతో ఒక్కొక్కరు రెండేసి గ్రంథాలయాల్లో విధులు నిర్వర్తించాల్సిన దయనీయస్థితిని ఎదుర్కొంటున్నారు.

రాని కొత్త పుస్తకాలు.. ఉండి, భీమవరం నియోజకవర్గాల్లో భీమవరం, ఉండి, యండగండి, కోపల్లె, వీరవాసరం, రాయకుదురు, ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు, గొల్లలకోడేరుల్లో గ్రంథాలయాలున్నాయి. వీటిలో సగం చోట్ల పాలకుల పోస్టులు ఖాళీ. ఉండికి పాలకొల్లు, రాయకుదురుకు పాలకోడేరు, యండగండికి గొల్లలకోడేరు, కాళ్లకు కోపల్లె, వీరవాసరానికి మొగల్తూరు, భీమవరానికి యలమంచిలి శాఖా గ్రంథాలయాల పాలకులకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆరు రోజులు పుస్తక పఠనానికి అవకాశమే లభించడంలేదని పలువురు వాపోతున్నారు. పుస్తకాలు బీరువాలకే పరిమితమవుతున్నాయి. కొత్త పుస్తకాలు రాక సరైన ప్రోత్సాహం లభించడం లేదని యువత ఆవేదన చెందుతోంది. ఈఅంశంపై ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు స్పందిస్తూ కొత్త పోస్టుల నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇవాల్సి ఉందన్నారు. అందుబాటులోని సిబ్బందితోనే గ్రంథాలయాలు నడిచేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: పెదగరువు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో 11కేవీ కొత్త విద్యుత్తు లైన్ల ఏర్పాటు పనులు చేయనున్నట్లు ఆ శాఖ ఈఈ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రామాలతో పాటు ఆక్వా చెరువులు, గోదావరి ఆక్వా మెగాఫుడ్‌పార్కుకు సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నుంచి గుమ్ములూరు వెళ్లే రహదారిలో గాలిబ్ చెరువు వద్ద ఉన్న ఉపకేంద్రంలో మరమ్మతు పనుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గుమ్ములూరు రోడ్డు ఇండస్ట్రియల్, ఆకివీడు సమతానగర్, ఉండి మండలం చెరుకువాడ గ్రామాల పరిధిలోని ఆక్వా లైన్లకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

చిన్నారి అపహరణ కలకలం

ఆకివీడు, న్యూస్‌టుడే: కుప్పనపూడి గ్రామ శివారు తాళ్లకోడు ప్రాంతంలోని ఎన్టీఆర్ కాలనీలో శుక్రవారం సాయంత్రం 5 ఏళ్ల చిన్నారిని అగంతకుడు స్ప్రే చేసి అపహరించినట్లు ఆ ప్రాంతంలోని దివ్యాంగురాలు చెప్పారు. అయితే తాను నడవలేని పరిస్థితిలో కేకలు చేసినట్లు వివరించారు. ఆకుపచ్చ రంగు గౌను వేసుకున్న చిన్నారిని గుర్తుతెలియని వ్యక్తి ఎత్తుకుని తీసికెళ్లినట్లు ఆమె చెప్పారని స్థానికులు తెలిపారు. ఎస్సై నాగరాజు కాలనీకి వెళ్లి స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. దీనిపై ఇంకా స్పష్టత రాలేదని ఎస్సై తెలిపారు.

కర్షకుల సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం మండలం బేతపూడిలో పట్టాదారు పాసు పుస్తకాలను ఆయన రైతులకు అందజేసి మాట్లాడారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ వీటిని అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, వైస్‌ఛైర్మన్ బండి రమేష్‌కుమార్, తహసీల్దార్ రాంబాబు, సర్పంచి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బేతపూడిలో పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న రామాంజనేయులు

మిత్ర ఆసుపత్రి సహకారంతో బస్ షెల్టర్

పెదఅమిరం(కాళ్ల), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం పెదఅమిరంలో మిత్ర హాస్పటల్ నిర్మించిన బస్సు షెల్టర్‌ను ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు శుక్రవారం ప్రారంభించారు. రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన దీనిని ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో ప్రధాన కూడళ్లలో బస్సు షెల్టర్లతోపాటు ప్రజల రక్షణ కోసం సీసీ కెమేరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం మిత్రా ఆసుపత్రి యాజమాన్యంతోపాటు బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో వైద్యులు చుండూరి సాయిబాబు, మల్లేశ్వరి, విక్రాంత్, ప్రియాంక పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌ను పక్కాగా అమలు చేద్దాం : ఉపసభాపతి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం పరిధిలో శుక్రవారం ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు పర్యటించారు. తొలుత సిద్ధాపురం గ్రామ సచివాలయం వద్ద రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. అనంతరం కాళింగగూడెం, రాజులపేట గ్రామాల్లో రైతు సేవ కేంద్రాల నూతన భవనాలను ప్రారంభోత్సవం చేశారు. కాళింగగూడెంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించారు. అయా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించే ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపసభాపతి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందన్నారు. భూ-రీసర్వే పూరైన గ్రామాల్లో రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను హక్కుదారులపై రైతులకు అందజేస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం అమలుపై ప్రజలులో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి పక్కాగా అమలు అయ్యేలా కృషి చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు, ఆకివీడు సహకార సంఘం త్రిసభ్య కమిటీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు(రత్నం), తెదేపా మండల అధ్యక్షుడు కోపల్లి సాయిబాబు, సీనియర్ నాయకుడు మోటుపల్లి రామవరప్రసాద్, సర్పంచులు సి.చిట్టిబాబు, జి.అన్నపూర్ణ, ఎం.వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న రఘురామకృష్ణరాజు

నిర్మాణ పనులు ప్రారంభం

పెదకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: పెదకాపవరంలోని 31వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రం వద్ద మరుగుదొడ్డి వసతి లేక చిన్నారులు పడుతున్న ఇబ్బందులపై శుక్రవారం 'ఈనాడు'లో 'చిన్నారులే కదా అని నిర్లక్ష్యమా..' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి సీడీపీవో వాణీ విజయరత్నం స్పందించారు. శుక్రవారం కేంద్రానికి వచ్చి అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్డి నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.

శుభ్రం చేశారు.. **తోలేరు (వీరవాసరం), న్యూస్‌టుడే:** తోలేరు ర్యాపిండ్ శాండ్ వాటర్ ఫిల్టర్ నిర్వహణ దయనీయంగా ఉండటంతో ప్రజలకు శుద్ధ జలం అందడంలేదు. దీనిపై ఈనెల 2న 'ఈనాడు'లో 'కళ్లతో చూడలేం.. నోటితో తాగలేం' శీర్షికన ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి ఫణికుమార్ స్పందించారు. శుక్రవారం ఫిల్టర్ హౌస్ శుభ్రం చేయించే పనులు పూర్తి చేయించారు.

సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా ఆధ్వర్యంలో సమస్యల్ని సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. పార్టీ భీమవరం నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రజల నుంచి 47 అర్జీలు స్వీకరించారు. వాటిని ఆయా శాఖలకు పంపించి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఆమె అన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల కమిటీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సీతారామలక్ష్మి తదితరులు

పేదలను ఆదుకుంటున్న సహాయనిధి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆరోగ్యశ్రీలో లేని శస్త్ర చికిత్స చేయించుకున్న అనేక మందికి ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎం రిలీఫ్‌ఫండ్) అండగా నిలుస్తుందని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరంలోని ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం రూ.4 లక్షల విలువైన సహాయనిధి చెక్కులను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. అన్నివార్డులు, గ్రామాల నుంచి వచ్చిన దరఖాస్తులను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, వీరవాసరం జడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాష్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పట్టణ, రెండు మండలాల కమిటీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్నాయ్..పట్టించుకోండి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు శాంతినగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్తు పరివర్తకం, ఫీజు బాక్సు, తీగలు దిగువకు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ రహదారిపై నిత్యం వందల సంఖ్యలో స్థానికులు రాకపోకలు సాగిస్తారు. పశువులను తోలుకెళ్తుంటారు. పరివర్తకం ఉన్న ప్రాంతంలో భయపడుతూ దాటి వెళ్తున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయాన్ని ఏఈ రత్నాకర్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా పరిశీలించి ప్రమాదకరంగా ఉన్నవాటిని సరిచేయిస్తామని చెప్పారు.

కరెంటు స్తంభానికి తాటిచెట్టు మోడు ఊతమా..

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ఎక్కడైనా స్తంభానికి ఊతంగా మరో విద్యుత్తు స్తంభం వేసి భద్రత కల్పిస్తారు. భీమవరం 11వ వార్డు గరువుపేట కూడలిలో 33కేవీ లైన్లతో ఉన్న స్తంభానికి తాటి చెట్టుకు కట్టి వదిలేశారు. ప్రస్తుతం తాటిచెట్టు మోడుగా మారడంతో విరిగి పోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై విద్యుత్తు ఏఈ ఎ.సునీత మాట్లాడుతూ స్తంభాన్ని పరిశీలించి భద్రతకు చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యతోనే గుర్తింపు

పాలకోడేరు, న్యూస్‌టుడే: సమాజంలో ఒక్క విద్యతోనే గుర్తింపు, అభివృద్ధి సాధ్యమని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనరు కోడూరి రాధ తెలిపారు. వేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, కె.శారదాదేవి, కాశీ విశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో మానవత ప్రతినిధులు

నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో భీమవరం డాక్టర్ సీఎస్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ ఎండీ సలీంఖాన్ తెలిపారు. మహిళా జట్టులో టి.ఉమాభవాని, ఎం.ఎస్తేరు, కె.రాము, కె.మౌనిక, పురుషుల జట్టులో జి.త్రినాథ్, ఎన్.విలియం, బాలసాయి రామకృష్ణ, జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్‌లో ఏపీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఎం.బేబీరాణి, కె.హనోకును కరస్పాండెంట్ సత్యనారాయణ, అధ్యాపకులు కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారని ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా పల్లకీ ఉత్సవం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా జువ్వలపాలెం రోడ్డులో డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పద్మావతీ అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయప్రాంగణంలో అమ్మవారికి మేళతాళాలతో నిర్వహించిన పల్లకీ ఉత్సవంలో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ మంతెన రామ్‌కుమార్‌రాజు, సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నట్లు ఈవో సత్యనారాయణరాజు తెలిపారు.

పద్మావతి అమ్మవారికి గాజుల అలంకరణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : ధనుర్మాసోత్సవాల సందర్భంగా హౌసింగ్‌బోర్డు కాలనీలోని పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి కంకణోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామివారికి విశేష పూజ, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చన నిర్వహించి అనంతరం విశేషంగా గాజులతో అలంకరణ చేసి దర్శనం కల్పించారు.

5 నుంచి గ్రామ సభలు

ఉండి, న్యూస్‌టుడే: పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కోసం ఈనెల అయిదో తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ కె.నాగార్జున తెలిపారు. పాత పాసుపుస్తకాలు స్వీకరించి బయోమెట్రిక్ ద్వారా కొత్త పుస్తకాలు అర్హులైన రైతులకు పంపిణీ చేస్తామన్నారు. 5న వాంద్రం, ఆరో తేదీ ఉదయం పాందువ్వ ఖండ్రిక, మధ్యాహ్నం వెలివర్రు గ్రామాల్లో, ఏడో తేదీ ఉదయం పెదపుల్లేరులో, మధ్యాహ్నం కలిగొట్లలో సభలు నిర్వహిస్తామన్నారు. ఎనిమిదో తేదీన కలిసిపూడిలో సభలు నిర్వహిస్తామని వివరించారు.

కాలమానిని ఆవిష్కరణ

ఆకివీడు, న్యూస్‌టుడే: ఏపీజీఈఏ ఉద్యోగుల సంఘం ఆకివీడు తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫరూక్, ఆర్ఐ ఆంజనేయులు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘర్షణలపై రెండు కేసుల నమోదు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఒకటో తేదీ రాత్రి వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఘర్షణలకు సంబంధించిన రెండు కేసులు నమోదు చేశామని ఒకటో పట్టణ ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. విస్సాకోడేరు వంతెన దగ్గర కె.రవికుమార్‌రాజును గొరగనమూడికి చెందిన పి.రాజు భోజనం చేసే బల్లతో కొట్టి గాయపరిచాడన్నారు. గంగానమ్మ గుడికి సమీపంలో ముగ్గురు యువకులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అయిదుగురు యువకులు దాడి చేశారన్నారు.

రంగవల్లులే అందం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతికి రంగవల్లులు ఎంతో అందాన్నిస్తాయని గాయని స్మిత అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండురోజులపాటు నిర్వహించే సంక్రాంతి సంబరాలను శుక్రవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన స్మిత మాట్లాడారు. విద్యార్థినులు వేసిన రంగవల్లులతో కళాశాల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సందడి నెలకొందన్నారు. డైరెక్టర్ ఎం.జగపతి రాజు, ప్రిన్సిపల్ మురళీకృష్ణరాజు, పరిపాలన విభాగ అధికారి దిలీప్ చక్రవర్తి, పీడీ పి.సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులను పరిశీలిస్తున్న గాయని స్మిత

జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు

పెదఅమిరం(కాళ్ల), న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ పేరుతో జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాసరావు హెచ్చరించారు. పెదఅమిరంలో శుక్రవారం గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గుండాట, కోడిపందేలు వంటివి చట్టవ్యతిరేకమని వాటిపై హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ఆదేశాలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచి సోమేశ్వరరావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై శ్రీనివాసరావు

నేటి నుంచి సంక్రాంతి సంబరాలు

వీరవాసరం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని వీరవాసరంలోని కొల్లా భాస్కరమ్మ, గుండా లక్ష్మీరత్నావతి మెమోరియల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాశ్ నాయుడు తెలిపారు. సంక్రాంతి సంబరాలపేరుతో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈనెల 3 నుంచి 6 తేదీ వరకూ కబడ్డీ, 7 నుంచి 13 వరకు వాలీబాల్, క్రికెట్ పోటీలు, 13న ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

మన సంప్రదాయాలు తెలిపేలా...

భీమవరం సాంస్కృతికం : మన భారతీయ సంప్రదాయాలు తెలిపే సంక్రాంతి సంబరాలు ఏటా నిర్వహిస్తున్న శ్రీవిజ్ఞాన వేదిక నిర్వాహకులు అభినందనీయులని దాసాంజనేయ ఆలయ ఛైర్మన్ డి.త్రివిక్రమ్ అన్నారు. వేదిక కన్వీనర్ రంగసాయి ఇంటి వద్ద సంబరాల బ్రోచర్లు ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రంగసాయి మాట్లాడుతూ కవితలు, గొబ్బిళ్ల పాటలు, చిత్రలేఖనం, రంగవల్లుల పోటీలు ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్నవారు 99123 22269, 94901 49289 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రిలో ఫార్మసీ అధికారణిగా విధులు నిర్వర్తిస్తున్న ఇరపా అమ్మాజీ జాతీయ స్థాయి యోగాసన పోటీల్లో ప్రతిభ చూపారు. ఇటీవల డిసెంబర్ 29 నుంచి జనవరి 1 వరకు మహారాష్ట్రలో సంగమనేరు ధ్రువ గ్లోబల్ స్కూల్‌లో జరిగిన జాతీయస్థాయి యోగాసన పోటీల్లో 5వ స్థానం సాధించారు.

శ్రద్ధాంజలి

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషులు శ్రీ Ln. సన్నిధి రామవెంకటేశ్వరరావు గారు (వెంకన్నబాబు) గారి అకాల మరణానికి చింతిస్తూ.. దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..

శ్రీ Ln. సన్నిధి రామవెంకటేశ్వరరావు గారు (వెంకన్నబాబు), ఆకివీడు

గాట్టుముక్కల వెంకటసుబ్బరాజు
గాట్టుముక్కల బేబిరాణి, (అంగన్‌వాడి టీచర్)
రాజులపేట, చినకాపవరం

రక్తదానంలో స్ఫూర్తిగా నిలవాలి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రక్తదానం చేయడంలో పౌరసరఫరాల సంస్థ ఉద్యోగులు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని డీఎస్‌వో సరోజ పేర్కొన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రాయలంలోని జిల్లా రెడ్‌క్రాస్ భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. పలువురు ఉద్యోగులు రక్తదానం చేశారు. శిబిరాన్ని భీమవరంతో పాటు తణుకులో నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా ఛైర్మన్ శివరామభద్రిరాజు తదితరులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న సరోజ

గోదావరి మాతకు పంచ హారతులు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం వశిష్ఠ గోదావరి వద్ద శుక్రవారం రాత్రి పౌర్ణమి సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గోదావరి మాతకు పంచ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ.. ప్రకృతితో మమేకమై జీవించే సంస్కృతి మనదని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా జల వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

లైంగిక వేధింపుల నివారణపై అవగాహన

ఇరగవరం, న్యూస్‌టుడే: బాలలపై నిరంతర పర్యవేక్షణ, అవగాహన కల్పించడం ద్వారా లైంగిక వేధింపులకు గురికాకుండా కాపాడుకోవచ్చని జిల్లా ఆసుపత్రి(తణుకు) క్లినికల్ సైకాలజిస్ట్ ఎన్‌వీఆర్ కృష్ణారెడ్డి అన్నారు. 'చిన్నారులపై లైంగిక వేధింపులు' అనే అంశంపై ఇరగవరం మండల పరిషత్తు కార్యాలయంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. చిన్నారుల రక్షణకు అనేక చట్టాలున్నాయన్నారు. ఎంఈవో ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల్లో బాలురకు 'యువ', బాలికలకు 'సఖి' పేరిట గ్రూపులు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించేందుకు ఒక మోడల్ టీచర్‌ను ఏర్పాటు చేశామన్నారు.

రూ. 75 కోట్లతో అభివృద్ధి

'న్యూస్‌టుడే'తో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్

కాళ్ల, న్యూస్‌టుడే: గడిచిన ఏడాదిలో ఉండి, భీమవరం డివిజన్ పరిధిలో రూ.75 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు జరిగాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులు చేపట్టక వెనక్కి వెళ్లిన నిధులను ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో డివిజన్‌లో దాదాపు పనులు పూర్తి స్థాయిలో జరిగాయని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ టీ శ్రీనివాసరావు 'న్యూస్‌టుడే'కు వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

మైక్రో ఫిల్టర్ల ఏర్పాటు.. పంచాయతీరాజ్, జలజీవన్, కెనరాబ్యాంకు సహకారంతోపాటు రఘురామ మిత్ర బృందం ఆర్థిక సహాయంతో ఉండి నియోజకవర్గంలోని 66 పంచాయతీల్లో మైక్రో ఫిల్టర్లు ఏర్పాటుచేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందిస్తున్నారు.

వివిధ పనులకు గత ప్రభుత్వ హయాంలో ఉండి నియోజకవర్గం ఆకివీడు మండలం తాళ్లకోడుకు మంజూరైన రూ. 5కోట్లు వెనక్కి వెళ్లాయి. ఆ నిధులతోపాటు అయిభీమవరం గ్రామానికి రూ. 43.2 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్, పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామంలో పైపులైను కోసం రూ.55 లక్షలు, మోగల్లు గ్రామంలో పైపులైనుకు రూ. 1.12కోట్లు, కాళ్ల మండలం జక్కరం గ్రామానికి రూ. 40లక్షలతో ఓహెచ్ఎస్ఆర్, ఎమ్మెల్యే రఘురామ అదనపు నిధులు మంజూరు చేయించి వెనక్కి తీసుకొచ్చారు.

భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో డివిజన్ పరిధిలోని భీమవరం, ఉండి నియోజకవర్గంలో జిల్లా పరిషత్తు, జల్‌జీవన్, స్వచ్ఛభారత్ నిధులు రూ. 73 కోట్లతో 290 పనులు చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, మురుగునీటి పారుదల వంటి పనులను స్వచ్ఛ భారత్ నిధులు రూ. 12 లక్షల వ్యయంతో 78 పనులు పూర్తి చేశారు.

కాలువల ప్రక్షాళన: ఉండి నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే రఘురామ దాతలను ప్రోత్సహించి కాలువల ప్రక్షాళన చేపట్టారు.

స్థిరాస్తి వేలం ప్రకటన

మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (Junior Division) వారి కోర్టులో
E.P.No. 9/2023 in O.S.No. 47/2020

DHr: కోటన సత్యవతి
JDr: పితాని త్రిమూర్తులు

యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టు వారి ఎదుట ది. 19-01-2026 సం॥రం॥ తేదీన ఉదయం 10.30 గంటల నుండి బహిరంగ వేలం వేయబడును. పాడదలచుకొనిన వారు షరతులు తెలుసుకొని వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి: భీమవరం, గునుపూడి సబ్‌రిజిస్ట్రారు పరిధిలోగల పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, చినరంగనిపాలెం, భీమవరం టౌన్ పరిధిలో గల R.S.No. 230/8, డోరు నెంబరు: 10-4-39 య. 0-49 సెంట్లలో మధ్య య. 0.03 సెంట్లలో పడ్మరవైపు య. 0.72-6 చ.గ.ములు స్థలము అందులో రెండు అంతస్తుల RCC బిల్డింగ్‌కు హద్దులు: **తూర్పు:** మహ్మద్ మీరా షరీఫ్ గారి స్థలం, **దక్షిణం:** కొప్పిశెట్టి అప్పారావు గారి స్థలం, **పడ్మర:** సందు మార్గం, **ఉత్తరం:** ఈ నెంబరులో పితాని మాణిక్యమ్మ గారి స్థలం

యీ హద్దుల మధ్య స్థలం అందులో ఉన్న రెండు అంతస్తుల బిల్డింగు, సకల యీజిమెంటు హక్కులతో సహా

DHr Value: Rs. 12,50,000/-, Amin Value: Rs. 35,00,000/-

Sd/- K.Soma Sekhara Prasad
Advocate, Bhimavaram
Cell: 98487 77584, 78930 70584

భీమవరం
29-12-2025

(c) eenadu

నరసాపురం
• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

బీసీల రక్షణ చట్టం ముసాయిదా హర్షణీయం

పెనుగొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం బీసీల రక్షణ చట్టం ముసాయిదా రూపకల్పన చేయడం హర్షణీయమని బీసీ చైతన్య వేదిక ఆచంట నియోజకవర్గ అధ్యక్షుడు వేండ్ర రాము తెలిపారు. శుక్రవారం స్థానిక విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపంలో నిర్వహించిన బీసీ చైతన్య వేదిక నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ. . బీసీ చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్ రక్షణ కోసం రెండు సంవత్సరాలు పోరాటం చేశారన్నారు. బీసీలకు తెదేపాకు వెన్నెముకగా ఉండటంతో కూటమి ప్రభుత్వం బీసీలకు న్యాయం చేసిందని వివరించారు. కార్యక్రమంలో బీసీ చైతన్య వేదిక జాతీయ కార్యదర్శి ఎ.త్యాగరాజచారి, పెనుగొండ, పెనుమంట్ర, ఆచంట మండలాల అధ్యక్షులు మార్ని సూర్యప్రసాద్, కడలి వెంకటేశ్వరరావు, కేతా వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: శ్రీకృష్ణ దేవరాయ కాపు తెలగ బలిజ సంక్షేమ సంఘం, కాపు కార్తీక వనసమారాధన సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ చేయనున్నట్లు కన్వీనర్ వంగా నరసింహారావు శుక్రవారం తెలిపారు. వేతనాలకు ఇంటర్, పాలిటెక్నిక్ రెండో సంవత్సరం, డిగ్రీ, బీటెక్, పీజీ, మెడిసిన్ చదువుతున్న విద్యార్థులు అర్హులని, గత వార్షిక పరీక్షలలో 75శాతం పైన మార్కులు పొందిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్హులను వారి ప్రతిభ, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తుల కోసం స్థానిక రైల్వే గేటు వద్ద, గాంధీ బొమ్మల కూడలి వద్ద కలవాలని, వివరాలకు 99122 43612, 94943 37711, 94943 37012 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం: పితాని

పెనుగొండలో పట్టాదారు పాస్‌పుస్తకం అందిస్తున్న సత్యనారాయణ

పెనుమంట్ర, న్యూస్‌టుడే: రైతు శ్రేయస్సే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వెలగలేరు పంచాయతీ వద్ద నిర్వహించిన రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలా ప్రజాధనం వెచ్చించి సర్వే రాళ్లపై, పట్టాదారు పాస్ పుస్తకాలపై తమ ఫొటోలను వేయించుకునే నీచ సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల డబ్బును ప్రజల అభివృద్ధికే వినియోగిస్తుందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకాలను సరిదిద్దుతూ, ప్రతి గ్రామంలో ప్రతి రైతుకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందన్నారు. కార్యక్రమంలో తెదేపా గ్రామ అధ్యక్షుడు గుడిమెట్ల సతీశ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పెనుగొండ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అన్ని చర్యలు తీసుకుంటోందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం పెనుగొండ, కొఠాలపర్రు గ్రామాల్లో నిర్వహించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీలో ఆయన మాట్లాడారు.

ఆచంట, న్యూస్‌టుడే: రైతుకు ఏ చిన్న సమస్య రాకుండా రైతు సేవకు అంకితభావంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కందరవల్లి గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించారు.

ఆటిజం కేంద్రాల ఏర్పాటుకు పరిశీలన

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలో ఐదు ఆటిజం కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శ్యాంసుందర్ తెలిపారు. పాలకొల్లు మండలానికి సంబంధించి స్థానిక బీఆర్‌సీలోని ఉన్నత పాఠశాలలో కేంద్ర ఏర్పాటుకు శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. వచ్చే మూడు నెలల్లో భీమవరం, పాలకొల్లు, తణుకు, ఆకివీడు, పెంటపాడు ప్రాంతాల్లో కేంద్రాల ఏర్పాటు పూర్తి చేయనున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాల ఏర్పాటుకు పీఎంశ్రీ బడ్జెట్ ద్వారా రూ.1.90 కోట్లు నిధులు ఆమోదించారన్నారు. కార్యక్రమంలో సహిత విద్య సమన్వయకర్త టి.శ్రీనివాస్ పాల్గొని సీడబ్ల్యూఎస్ఎన్ పిల్లల శ్రేయస్సు కోసం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు.

సర్వేకు సహకరించండి

మొగల్తూరు, న్యూస్‌టుడే: సర్వే సజావుగా జరిగేందుకు రైతులు సహకరించాలని డీఐ కోలా శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మండలంలోని ముత్యాలపల్లి రెవెన్యూ గ్రామంలో చేపట్టిన రీసర్వేలో భాగంగా శుక్రవారం డ్రోన్‌ట్రూతింగ్ నిర్వహించారు. డీఐ ఆయా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మండల సర్వేయర్ బొబ్బిలి శ్రీనివాసరావు, పలువురు సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు

ఆచంట, న్యూస్‌టుడే: ప్రస్తుతం నారుమళ్లను దృష్టిలో ఉంచుకుని ఆచంట ఎల్ఎస్‌సీఎస్ పరిధిలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు తెలిపారు. రానున్న రోజుల్లో నాట్లు పూర్తయిన తరువాత అవసరానికి అనుగుణంగా ఎరువులు అందించడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. యూరియా గురించి 'ఈనాడు'లో వెలువడిన వార్తకు శుక్రవారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. రైతులందరికీ సరిపడినంత యూరియా సరఫరా చేయడం జరుగుతుందని భయాందోళనలకు గురి కావద్దన్నారు.

సంక్రాంతికి కొత్త శోభ

ఆచంట, న్యూస్‌టుడే: జిల్లాలో పడకేసిన పారిశుద్ధ్యాన్ని గాడిలో పెట్టడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. వచ్చే సంక్రాంతి నాటికి గ్రామాల్లో పెరిగిపోయిన చెత్త చెదారం తొలగించడంతో పాటు భవిష్యత్తులో చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాలు వినియోగంలోకి తీసుకురానున్నారు. జిల్లాలో ఒక్కో మండలానికి 3 నుంచి 5 పంచాయతీలకు చెత్త తరలించడానికి ట్రాక్టర్లు ఇచ్చి ట్రక్కులు ఇవ్వకపోవడం వల్ల నెలల తరబడి వృథాగా ఉన్నాయి. ఇటీవల కూటమి ప్రభుత్వం ట్రక్కులు అందజేసింది. దీంతోపాటు ప్రతి మండలంలో స్వచ్ఛరథం నిర్వహించడానికి జిల్లా పంచాయతీ అధికారులు దరఖాస్తులు పంపించారు.

వాహనాలు వినియోగంలోకి

నరసాపురం డివిజన్‌లోని మేజర్ గ్రామాల్లో చెత్త పేరుకుపోయింది. ట్రాక్టర్లు నిరుపయోగంలో ఉన్న 27 గ్రామాలకు తాజాగా ట్రక్కులు అందించారు. ఆచంట మండలానికి 4 ట్రక్కులు ఇవ్వగా 3 వినియోగంలోకి తీసుకొచ్చారు. గోదావరి మధ్య ఉన్న అయోధ్యలంక గ్రామానికి ట్రక్కు అందించినా దాన్ని గోదావరి పాయ దాటించి గ్రామం చేర్చడానికి అవకాశం లేకుండా పోయింది. ట్రక్కులు అందించిన గ్రామాలన్నింటిలో ఈ నెల 10 లోపు వినియోగంలోకి తీసుకురానున్నారు.

గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

పెనుమంచిలిలో ట్రాక్టర్‌లో చెత్త తరలిస్తు..

జిల్లాలో 409 పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు మొదలు పెట్టారు. ఈనెల 10 నాటికి గ్రామల్లోని వీధుల్లో చెత్తను తొలగించడానికి ప్రత్యేక పనులకు ఆదేశించారు. చెత్త నుంచి సంపద కేంద్రాలు 380 వరకూ ఉన్నా 40లోపు మాత్రమే నిర్వహణలో ఉన్నాయి. ఆచంటతో సహా మండలంలో ప్రధాన గ్రామాల్లో కేంద్రాలు నిరుపయోగంగా ఉండటంతో వాటి వద్ద చెత్త కొండలు దర్శనమిస్తున్నాయి. నరసాపురం మండలంలోని సీతారామపురం సౌత్, గొంది, మల్లవరం, లంక గ్రామాల్లో కేంద్రాలు వృథాగా ఉన్నాయి. పారిశుద్ధ్య పనులు గురించి డీఎల్‌పీవో ఐ.జ్యోతిర్మయిని సంప్రదించగా ఒకటి రెండు మినహా చెత్త తరలించే అన్ని వాహనాలు వినియోగంలోకి తీసుకువచ్చామన్నారు. భవిష్యత్తులో చెత్త నుంచి సంపద కేంద్రాలు కూడా నిర్వహణలోకి తీసుకొస్తామన్నారు.

కేంద్రాల వద్ద చెత్త కొండలు

సమస్యల పరిష్కారానికి దృష్టి సారించండి

గ్రామ సభలో ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే నాయకర్ అన్నారు. దర్భరేవు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. తాగునీటి సమస్య, రహదారులు, ఇళ్ల స్థలాల సమస్యపై గ్రామస్థులు ఇచ్చిన వినతులపై ఆయన స్పందించి మాట్లాడారు. గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన పలు ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు ఎమ్మెల్యే నాయకర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మొగల్తూరు, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. నాబార్డు నిధులు రూ.2.50కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఆయన శుక్రవారం భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు.

జాతర మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ

మొగల్తూరు, న్యూస్‌టుడే: నడివీధిలో ఈ నెల 14నుంచి 18వరకూ నిర్వహించనున్న ముత్యాలమ్మ జాతర మహోత్సవ గోడపత్రికను శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త గురుజు శ్రీనివాస్, మాజీ సర్పంచి మామిడిశెట్టి సత్యనారాయణ, పాలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి మాతకు పంచ హారతులు

హారతి ఇస్తున్న భక్తులు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం వశిష్ఠ గోదావరి వద్ద శుక్రవారం రాత్రి పౌర్ణమి సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గోదావరి మాతకు పంచ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ.. ప్రకృతితో మమేకమై జీవించే సంస్కృతి మనదని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా జల వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

కూర్మనాథుడిగా లక్ష్మీనారాయణుడు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ధనుర్మాస వ్రత మహోత్సవాలు పాలకొల్లు అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా స్వామివారిని కూర్మనాథుడిగా బుధవారం అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో ఏకాహం

పెనుగొండ, న్యూస్‌టుడే: స్థానిక నగరేశ్వర, మహిషాసురమర్దని, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. నగరేశ్వర స్వామికి అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమ పూజలు చేశారు. అనంతరం కాగజ్ నగర్ వాసవీ భజన మండలి సభ్యులు భక్తి శ్రద్ధలతో ఏకాహం నిర్వహించారు.

లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు..

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ధనుర్మాసం సందర్భంగా యతిరాజావల్లి తాయారు(లక్ష్మీదేవి)లో పాటు పలు ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారికి సహస్ర నామార్చనలు, కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేకువజాము నుంచి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.

ప్రజాసమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

అర్జీలు స్వీకరిస్తున్న రామరాజు

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చిన వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తామని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం 'ప్రజా వినతుల పరిష్కార వేదిక' నిర్వహించారు. ఈ సందర్భంగా 174మంది ప్రజలు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, సంక్షేమ పింఛన్లు మంజూరు కోరుతూ వినతులు అందించారని ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ తెలిపారు. కార్యక్రమంలో, మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం పదిలం.. భవనం శిథిలం



పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదం ఆరోగ్య ఉపకేంద్రం శిథిలమయ్యింది. దాంట్లోనే భవనంలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వర్షాకాలంలో శ్లాబు నుంచి వర్షం నీరు లీకవుతోంది. భవనం ఇరుకుగా ఉంది. దీంతో వైద్య శిబిరాలు నిర్వహించడానికి వీలు లేకుండా ఉంది. గర్భిణులు, బాలింతలు, పసిబిడ్డలతో ఆరుబయట కూర్చుంటున్నారు. భవనం రహదారికి పల్లంగా మారింది. దీంతో వర్షం నీరు చేరి ఆసుపత్రి ఆవరణ అంతా బురదగా మారుతోంది. అత్యవసర మరమ్మతులు సొంతంగా చేయించుకుంటున్నామని ఏఎన్ఎం వెంకటలక్ష్మి తెలిపారు.

రహదారి.. బీటలు వారి

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో రహదారి అధ్వానంగా ఉంది. సీసీ రహదారి పూర్తిగా బీటలు తీసింది. మరోవైపు మట్టి పేరుకుపోయింది. దీంతో రాకపోకలకు, వాహనాల మరమ్మతులతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. ఇటునుంచి నరసాపురం ప్రధాన రహదారికి ఎక్కువ మంది వాహనచోదకులు వెళ్తుంటారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

జాతీయ సమైక్యతా శిబిరంలో సత్తా

సాయికుమార్‌ను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ శిబిరంలో పాలకొల్లు ఏఎస్ఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ జె.సాయికుమార్ పాల్గొని మంచి గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానోపాధ్యాయిని టి.రాజ రాజేశ్వరి సాయికుమార్‌ను శుక్రవారం అభినందించారు.

ఉపాధ్యాయినికి సత్కారం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాలకొల్లు జీవీఎస్‌వీఆర్ఎం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఆర్.కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పులె అవార్డు గ్రహీత జి.నందినిని ఈ సందర్భంగా సత్కరించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.గణేశ్ భవానీ మాట్లాడుతూ తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయినిగా ఎదిగిన సావిత్రీబాయి పులె జయంతిని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని చేసుకుంటారన్నారు. కార్యక్రమంలో హెచ్.ఎం ఆర్.భవానీప్రసాద్, సభ్యులు నాగులకొండ మంగాదేవి, శిడగం రవిశేఖర్, పొన్నమండ ముత్యాలరావు, ఉపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రెడ్డి, లీలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

కళ్లజోళ్ల వితరణ

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతు ప్రయోజనాలకే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో గత నెల 23న చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కళ్లజోళ్లు అవసరమైన వారికి సహకార సంఘ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా 185 మందికి ఉచితంగా అందజేశారు.

రోగులకు పండ్లు..

నరసాపురం, న్యూస్‌టుడే: న్యూస్‌టుడే: పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు నాయకర్ ఛారిటబుల్ ట్రస్టు కన్వీనర్ బొమ్మిడి సునీత నాయకర్ పండ్లు పంపిణీ చేశారు.

జూద శిబిరంపై దాడి

మొగల్తూరు, న్యూస్‌టుడే: రామన్నపాలెం పంచాయతీ పిప్పళ్లవారితోటలో ఉన్న జూదకేంద్రంపై శుక్రవారం దాడి చేశామని ఎస్సై జి.వాసు తెలిపారు. ఈ దాడిలో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.16,270లు నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం గంగడపాలెంలో జూదం ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్సై కె.గురయ్య సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అదుపులోకి తీసుకొని రూ.2,210 స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

వరినాట్లు పూర్తి చేసుకోండి

పోడూరు, న్యూస్‌టుడే: నీటి లభ్యతను బట్టి దాళ్వా వరినాట్లు వారం రోజుల్లో పూర్తి చేసుకోవాలని ఏడీఏ మురళీకృష్ణ కోరారు. మండలంలోని కొమ్ముచిక్కాల, పి పోలవరం, కవిటం, జగన్నాథపురం, పండితవిల్లూరు గ్రామాల్లో జరుగుతున్న వరినాట్లను ఏడీఏ మురళీకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఎంటీయూ 1121, పీఆర్ 126 రకాలను రైతులు ఎక్కువగా సాగుచేస్తున్నారన్నారు. ముందస్తు దాళ్వా సాగు చేపట్టడం వలన ఏప్రిల్, మే నెలల్లో వచ్చే అధిక వర్షాల నుంచి పంటను కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. ఆయన వెంట ఏ.వో విశ్వేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారులు ఉన్నారు.

సాగు ఖర్చులు తగ్గించుకోవాలి

పోడూరు, న్యూస్‌టుడే: మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి సాగు ఖర్చులు తగ్గించుకునే విధంగా రైతులను చైతన్యపరచాలని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.ఎంవీ కృష్ణాజీ సూచించారు. పోడూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో విస్తరణాధికారుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. వ్యవసాయ పంచాంగాన్ని విస్తరణాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రమేశ్‌బాబు, ఆనంద్‌కుమార్, ఏడీఏ మురళీకృష్ణ, ఏ.వో విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

కోడి పందేలు వద్దు.. సంప్రదాయ క్రీడలు ముద్దు

ర్యాలీ చేస్తున్న అధికారులు

పోడూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగకు సంప్రదాయం ముసుగులో కోడిపందాలు, గుండాట, పేకాట, ఇతర జూద క్రీడలు, మద్యం విక్రయాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు సయ్యద్ మహ్మద్ ఫాజిల్ హెచ్చరించారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. కొమ్ముచిక్కాల పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ● కవిటం పంచాయతీ కార్యాలయ ఆవరణ వద్ద శనివారం ఉదయం 10గంటలకు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చేతుల మీదుగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పుస్తకాలు రైతులకు అందజేయనున్నట్లు తహసీల్దారు సయ్యద్ మహ్మద్ ఫాజిల్ తెలిపారు.

విధి నిర్వహణలో భద్రత ముఖ్యం

మాట్లాడుతున్న సీఐ యాదగిరి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ డ్రైవర్లకు విధి నిర్వహణలో రహదారి భద్రత ముఖ్యమని సీఐ బి. యాదగిరి అన్నారు. నరసాపురం ఆర్టీసీ డిపోలో శుక్రవారం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సిబ్బందికి ప్రమాదాల నివారణ చర్యలపై వివరించారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 31 వరకు నిర్వహిస్తునట్లు డిపో మేనేజర్ ఎస్.సుబ్బన్న రెడ్డి తెలిపారు. ఈ 30 రోజుల పాటు జరిగే కార్యక్రమాలను సిబ్బందికి వివరించారు.

పైపులైనుకు మరమ్మతులు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు గ్రామీణ పంచాయతీ పరిధి చిత్రాయి చెరువు గట్టు వద్ద 'తాగునీరు... మురుగుపాలు' అనే శీర్షికతో గత నెల 31న కథనం ప్రచురితమైంది. దీనిపై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి స్పందించి అక్కడ పగిలిపోయిన పైపులైను తొలగించి కొత్త పైపును ఏర్పాటు చేశారు.

ఇదేనా సంపద సృష్టి?

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపద తయారీ చేయాలని ప్రభుత్వం చెబుతున్నా కొందరు రహదారి పక్కనే గుట్టలుగా వేసి మంటలు పెడుతున్నారు. దీంతో రాకపోకలు సాగించేవారు కళ్లలో ఆ పొగ కమ్మేయడంతో కళ్లు మండుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు. శుక్రవారం కాపవరం నుంచి పాలకొల్లు వెళ్లే రహదారి పక్కనే రెండు చోట్ల, భగ్గేశ్వరం మడుగు కాలువ పక్కన రహదారిపై చెత్తకు నిప్పు పెడుతున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అలీని వివరణ కోరగా చెత్తను తగలబెట్టకుండా చూస్తామని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహన చోదకులపై చర్యలు తప్పవని పట్టణ సీఐ బి.యాదగిరి హెచ్చరించారు. పట్టణంలోని పలు కూడళ్లలో శుక్రవారం సీఐ ఆధ్వర్యంలో ఎస్సైలు సీహెచ్ జయలక్ష్మి, ఎస్ఎన్ ముత్యాలరావు వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని 21మంది వాహన చోదకులకు రూ.11వేలు అపరాధ రుసుము విధించారు. పన్నెండు మంది నుంచి అపరాధ రుసుము బకాయి రూ.4070లు వసూలు చేశామని తెలిపారు.

మహారాజశ్రీ తణుకు IIవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No. 32/2024 in O.S. No. 503/2023

DHR } తేతలి రాజా రెడ్డి S/o. సత్యనారాయణ రెడ్డి,

And

JDR} ఇవ్వల వెంకట సూర్యనరసింహరావు, S/o. వెంకటేశ్వరరావు

వేలం ప్రకటన

పై నెంబరు EP గ్రంథములో JDR కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల ఈ దిగువ చూపబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని పై నెంబరు EP బాకీ వసూలు చేయు నిమిత్తం ది. 20-01-2026 తేదీన ఉ. 11 గం. లగాయతూ పై కోర్టులో బహిరంగముగా వేలం వేయుట కొరకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసి యున్నారు. కనుక ఆసక్తి కలవారు శ్రీ కోర్టు వారు విధించే వేలం షరతులకు లోబడి వేలం లో పాల్గొని పాడుకొనవచ్చునని ఈ ప్రకటన ద్వారా తెలియ చేయడమైనది.

వేలం వేయబడు షెడ్యూల్ ఆస్తి

Lot No. 1: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిష్టర్, పెనుగొండ సబ్ రిజిష్టర్, పెనుగొండ మండలం, పెనుగొండ గ్రామ పంచాయతీ, పెనుగొండ గ్రామం లోని RS. No. 319/1 లో, డోర్ నెం. 14-11 రుగల చ.గ. 210.66 ర్లు స్థలములో ఈ Lot కు హద్దులు మరియు కొలతలు: -

తూర్పు: JDR యొక్క మిగిలిన స్థలం (Lot No. 2). 20'-00".

పడమర: రాజా వీధి 20'-0"

ఉత్తరం: పపొప్పుల సూరమ్మ గారి ఇంటి భాగము. 24'-0"

దక్షిణం: JDR యొక్క మిగిలిన స్థలం (Lot No. 2). 24'-00".

యీ హద్దుల మధ్య చ.గ.53.33 స్థలము మరియు ఇందలి యావత్తు రివాజు దారి మార్గములు, యావత్తు యిజ్మెంట్ హక్కులు.

Decree Holder Value : Rs. 6,32,867/-
Amina Value is Rs. 30,00,000/- for total site.
(As per Amina Lot No. 1 is valued Rs. 7,59,419/-)
As per MVC value : Rs. 2,13,320/-

సం/- **కంచర్ల సురేష్ బాబు**
తణుకు DHR తరపు అడ్వకేటు, తణుకు.
ది. 03-01-2026. Cell: 94401 11308

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

చెదరని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే ఆదర్శమూర్తి, మా మావయ్య గారు శ్రీ కావలి నరసింహారావు (అబ్బులు) గారి ఆకస్మిక మృతికి చింతిస్తూ.. శోకతప్త హృదయాలతో..

శ్రీ కావలి నరసింహారావు (అబ్బులు) గారు
కనకదుర్గ లేస్ ఇండస్ట్రీస్
నరసాపురం

అల్లుడు: కుమార్తె:
తాండాల నటేష్‌కుమార్ ధనశ్రీ
వియ్యంకులు: తాండాల నాగేశ్వరరావు - ఉమామహేశ్వరి (లేటు)
మనుమడు: లూకా సాయిసందీప్, Software Engineer
నటేష్‌కుమార్ లేస్ ఇండస్ట్రీయల్స్

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

చిరుదరహాసి, మా ఉన్నతికై నిత్యం కృషి చేసిన మా మార్గదర్శకులు మా గబ్బర్‌సింగ్ శ్రీ కావలి అబ్బులు గారి ఆకస్మిక మృతికి చింతిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..

శ్రీ కావలి నరసింహారావు (అబ్బులు) గారు
కనకదుర్గ లేస్ ఇండస్ట్రీస్, నరసాపురం

గబ్బర్‌సింగ్ ఫాలోవర్స్

కావలి రాంబాబు, హైదరాబాద్	కావలి రమేష్, శ్రీ దుర్గా హ్యాండీక్రాఫ్ట్స్
కావలి లక్ష్మణబాబు, హైదరాబాద్	దాసరి శేఖర్, రియల్ ఎస్టేట్, నరసాపురం
కావలి వెంకటరత్నం (అప్పాజి), USA	మండ సూరిబాబు, రేవంత్ లేస్ ఇండస్ట్రీస్
కావలి గిరీష్, హైదరాబాద్	రావి వెంకటరమణ, నరసాపురం
కావలి సుధీర్, హైదరాబాద్	రేపూరి శ్రీనివాస్ & బ్రదర్, చించినాడ
కావలి గోవర్ధన్, హైదరాబాద్	రేపూరి రామకృష్ణ, చించినాడ
పోలిశెట్టి సురేష్, USA	చింతా ముత్యాలరావు, ముత్యాలపల్లి
నూకల గంగాధర్ (బాబి), హైదరాబాద్	అనుశెట్టి శ్రీనివాస్, మొగల్తూరు
నూకల మధుసూదనరావు, UK	మండ శ్రీనివాస్, మండావారిగరువు

శ్రద్ధాంజలి

స్నేహశీలి, ప్రముఖ లేస్ ఎక్స్‌పోర్టర్, మా ఆప్తులు శ్రీ కావలి అబ్బులు గారి ఆకస్మిక మృతికి చింతిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..

శ్రీ కావలి నరసింహారావు (అబ్బులు) గారు
కనకదుర్గ లేస్ ఇండస్ట్రీస్, నరసాపురం

కలవకొలను వీరాస్వామి (కాకాజీ), శ్రీ జె.జె.లక్ష్మి & కో., సీతారామపురం	కలవకొలను తులసీరావు, రామకృష్ణ పరమహంస & కో, సీతారామపురం
మాదాసు గోపాలకృష్ణ, GOLDEN LACE EXPORTS, సీతారామపురం సౌత్	A.V.V.S.సాయిబాబ, ఇంపీరియల్ లేస్ ఎక్స్‌పోర్ట్స్, సీతారామపురం
గంగిసెట్టిల కాంతాజీ & వాసు, శ్రీ సాయి ఎక్స్‌పోర్ట్స్, నరసాపురం	దేవి నర్సింహమూర్తి, అప్సర హ్యాండీక్రాఫ్ట్స్, నరసాపురం
అడ్డగళ్ల బాబు, స్వర్ణ ఆంధ్ర లేస్ ఎక్స్‌పోర్ట్స్, సీతారామపురం	పులపర్తి ప్రతాప్, దేవి & కో, సీతారామపురం
పితాని రాంబాబు, పి.వీరయ్య & కో., పాలకొల్లు	చల్లా శ్రీహరిరావు, గోదావరి విలేజ్ క్రాఫ్ట్స్, పాలకొల్లు
అద్దంకి బ్రహ్మాజీ, A.V.ఎక్స్‌పోర్ట్స్, సీతారామపురం	బొలిశెట్టి కాశీవిశ్వనాథం & సన్స్, LAYOLA EXPORT'S, తిళ్లపూడి

(c) eenadu

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న ఎస్సై శ్రీనివాస్

తణుకు, న్యూస్‌టుడే: డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కడియాల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బస్సు డిపో ఆవరణలో డిపో మేనేజర్ సప్పా గిరిధర్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి వివిధ అంశాలను ఆయన వివరించారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ గొల్లపల్లి మురళి, కార్యాలయ సూపరింటెండెంట్ కొత్తలంక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తాం

జగన్నాథపురం, ప్రత్తిపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జగన్నాథపురంలోని నవాబుపాలెం, కొత్తూరు, అప్పారావుపేట గ్రామాల మధ్య జాతీయ ఉపాధి హామీ నిధులు రూ.1.72 కోట్లతో నిర్మిస్తున్న రహదారి పనులను ఆయన పరిశీలించారు. ముందుగా నాయకులతో కలిసి గ్రామంలో హజరత్ కాలే మస్తాన్ షా ఔలియా దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అభివృద్ధిని గాలికి వదిలేసి సొంత లాభం చూసుకున్న నాయకుడు కొట్టు సత్యనారాయణ అని విమర్శించారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు. అనంతరం ప్రత్తిపాడు- తణుకు రహదారిని పరిశీలించారు. సర్పంచి ఉంద్రజవరపు చంద్రిక, గూడపల్లి శ్రీనివాసరావు, అడపా ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేడు తిరుపతిపురంలో ప్రజాదర్బార్

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం తిరుపతిపురంలో శనివారం తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తారని ఎంపీడీవో శామ్యూల్ తెలిపారు. గ్రామంలో సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తారన్నారు.

రైతు సంఘం కాలమానిని ఆవిష్కరణ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం నూతన కాలమానిని కలెక్టర్ నాగరాణి శుక్రవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. వ్యవసాయంలో కౌలు రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉందుర్తి శ్రీనివాస్, మామిడిశెట్టి రామాంజనేయులు, కమిటీ ప్రతినిధులు కప్పర శ్రీనివాస్, పిల్లి కామేశ్వరరావు, కూసంపూడి సుబ్బరాజు పాల్గొన్నారు.

అటు దుమ్ము.. ఇటు గుట్టలు

న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం వన్‌టౌన్: పట్టణంలోని రహదారులపై దుమ్ము రేగుతుండడంతో ప్రయాణికులు, ప్రజలు నరక యాతన పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల అవస్థలు వర్ణనాతీతం. తాడేపల్లిగూడెంలో రోడ్ల అభివృద్ధి పనుల్లో నిబంధనలు పాటించక పోవడం వల్ల ప్రయాణికులకు శాపంగా మారుతోంది. పట్టణంలోని ప్రధాన, అంతర్గత రహదారుల నిర్మాణ పనుల్లో బయట పడుతున్న మట్టి, ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన మట్టి గుట్టలు నుంచి వెలువడే దుమ్ముతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

అంతర్గత రోడ్డు మలుపులో ఇలా..

రోడ్లపైనే నిర్మాణ సామగ్రి

పట్టణ ప్రణాళిక విభాగం నిర్లక్ష్యం వల్ల భవనాల నిర్మాణాలకు సంబంధించిన ఇసుక, సిమెంటు ఇటుకలు, చిప్స్ తదితర సామగ్రిని రోడ్లపైనే నిల్వ చేస్తున్నారు. అనుమతులు తీసుకున్నామనే నెపంతో బిల్డర్లు రహదారులను ఆక్రమించేస్తున్నారు. దీని వల్ల అంతర్గత రహదారుల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రతి వార్డుకు ఒక ప్లానింగ్ సెక్రటరీ ఉన్నప్పటికీ రోడ్లపై నిర్మాణ సామగ్రి నిల్వలపై చర్యలు తీసుకోవడం లేదు. ప్రజలు ఫిర్యాదు చేసినా పట్టించుకునే పరిస్థితి లేదు.

రహదారి వెంబడి మట్టి కుప్పలు

దుమ్ము, ధూళితో అనర్థాలు

దుమ్ము, ధూళి కారణంగా పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధూళి ఎగిసిపడి కళ్లలో పడటం, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారి వాహన చోదకులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు కొనసాగుతున్న రోడ్లపై నీటిని పిచికారీ చేయడం, నిర్మాణ సామగ్రి ఉంచిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై పురపాలక కమిషనర్ ఎం.ఏసుబాబు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ఉల్లంఘనదారులపై చర్యలు తీసుకుని రహదారుల వెంబడి దుమ్ము లేవకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం జీఆర్సీ కాలనీలో ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు మొలిచి విషపురుగులకు నిలయంగా మారింది - శ్రీకాంత్
✔ పిచ్చిమొక్కలు తొలగించేలా స్థల యజమానులపై చర్యలు చేపడతాం - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్
? మసీదు కూడలిలో కల్వర్టు వద్ద వ్యర్థాలు పేరుకుపోయి నీరు నిల్వ ఉండటంతో భరించలేని దుర్వాసన వస్తోంది - జయరామ్
✔ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

విద్యార్థినులతో ఉషారాణి, తదితరులు

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో స్థానిక మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపల్ యు.లక్ష్మీ సుందరీబాయి ఒక ప్రకటనలో తెలిపారు. సత్యసాయి జన్మదిన పురస్కరించుకుని గత ఏడాది సెప్టెంబరు 8న సత్యసాయి సేవ సంస్థల విద్యా విభాగం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల విజేతలను శుక్రవారం ప్రకటించగా అందులో వివిధ విభాగాల్లో వై.ఉజ్వల, కె.ధరణి ప్రథమ, ఎస్.మనీషా ద్వితీయ, జె.వినీల్‌గ్రేస్ తృతీయ స్థానాల్లో నిలిచినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను సుందరీబాయి, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి అభినందించారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

తణుకు, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత మహాసభలు విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు కామన మునిస్వామి కోరారు. మహాసభలు విజయవంతం కోరుతూ శుక్రవారం ఇరగవరం మండలంలోని పొదలాడ, యర్రాయిచెరువు గ్రామాల్లో సీఐటీయూ నాయకులు, కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. మునిస్వామి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలు, కార్మిక వర్గాలను కాపాడతామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నారని మండిపడ్డారు. రామాంజనేయులు, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కనకేశ్వరరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హలో కార్మిక - చలో విశాఖ

తణుకు, న్యూస్‌టుడే: కార్మిక, కర్షకుల అభివృద్ధి కాకుండా దేశం ముందుకు పోదని విషయాన్ని పాలకులు తెలుసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్ అన్నారు. హలో కార్మిక - చలో విశాఖ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. సీఐటీయూ నాయకులు చుక్క సూరిబాబు, యం.కొండయ్య, వి.వెంటరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రచార పిచ్చితో రూ.వేల కోట్లు వృథా

రైతుకు పట్టాదారు పాసు పుస్తకం అందిస్తున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో ప్రచార ఆర్భాటం తప్ప అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. శుక్రవారం తణుకు మండలం కోనాల గ్రామంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సరిహద్దు రాళ్లను వదలకుండా జగన్ బొమ్మలు వేయించుకున్నారని.. కేవలం దీని కోసమే రూ.2 వేల కోట్లు ఖర్చు చేశారంటే పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తరువాత రైతుల ఆత్మగౌరవం నిలబడేలా అధికారికంగా రాజముద్ర వేసి రైతులకు పట్టాదారు పాసు పుస్తకం అందజేస్తున్నారన్నారు.

★ గ్రామదర్శి కార్యక్రమంలో భాగంగా కోనాలలో పర్యటించి ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

★ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యం దక్కుతుందని.. ప్రజా దర్బార్ కార్యక్రమం దానికి నిదర్శనమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం తణుకు మండలం కోనాలలో ప్రజా దర్బార్ నిర్వహించగా అనేక మంది ప్రజలు తమ సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

★ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన 3.0లో భాగంగా గ్రామంలో అర్హులైన మహిళలకు ఉచిత గ్యాస్ స్టవ్, సిలిండర్లను పంపిణీ చేశారు.

పుస్తకాలు చూపుతున్న రైతులు, అధికారులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ గ్రామ సభలను మండలంలోని ఆయా సచివాలయాల్లో శుక్రవారం నుంచి ప్రారంభించినట్లు తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు. శుక్రవారం పాలి, పాలూరు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. మండలానికి 11,952 పుస్తకాలు అందినట్లు ఆయన చెప్పారు.

ర్యాలీలో ఉద్యోగులు

ఆర్టీసీ డోర్ డెలివరీపై ప్రచారం

తణుకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ డోర్ డెలివరీ కార్గో ద్వారా సరకులు మీ ఇంటి వద్దకే అతి తక్కువ ఖర్చులతో భద్రంగా చేరవేస్తారని తణుకు ఆర్టీసీ డిపో మేనేజర్ సప్పా గిరిధర్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్టీసీ డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం డిపో మేనేజర్ ఆధ్వర్యంలో డిపో నుంచి పట్టణంలోని ప్రధాన రహదారిలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ డోర్ డెలివరీ బుక్ చేసుకోండి, ప్రతి వారం బహుమతులు గెలుచుకోండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ జి.మురళి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజులపాటి వెంకటేశ్వరరావు, గ్యారేజ్ ఇన్‌ఛార్జి గూడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల నివారణపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న కృష్ణారెడ్డి

ఇరగవరం, న్యూస్‌టుడే: బాలల్లో నిరంతర పర్యవేక్షణ, అవగాహన కల్పించడం ద్వారా లైంగిక వేధింపులకు గురికాకుండా కాపాడుకోవచ్చని జిల్లా ఆసుపత్రి(తణుకు) క్లినికల్ సైకాలజిస్ట్ ఎన్ వీఆర్ కృష్ణారెడ్డి అన్నారు. 'చిన్నారులపై లైంగిక వేధింపులు' అనే అంశంపై ఇరగవరం మండల పరిషత్తు కార్యాలయంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. చిన్నారుల రక్షణకు అనేక చట్టాలున్నాయన్నారు. ఎంఈవో ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల్లో బాలురకు 'యువ', బాలికలకు 'సఖి' పేరిట గ్రూప్‌లు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించేందుకు ఒక మోడల్ టీచర్‌ను ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, ఉప ఎంపీడీవో వీవీ నారాయణ, ఎంఈవో ప్రసాదరావు పాల్గొన్నారు.

ఆవు దూడ ప్రాణాలు కాపాడిన పశువైద్యుడు

పట్టెంపాలెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: వీరంపాలెం గ్రామానికి చెందిన మాకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన ఆవుకి గురువారం పుంగనూరు గిత్త దూడ పుట్టింది. మల, మూత్ర విసర్జనలకు దూడ ఇబ్బంది పడుతోంది. దీంతో రైతు పట్టెంపాలెం పశువైద్యాధికారి టి.వి.విజయ్‌కుమార్‌ను ఆశ్రయించగా మల మూత్ర ద్వారాలు మూసుకొని పుట్టిందని నిర్ధారించారు. శస్త్ర చికిత్స చేసి దాని ప్రాణాలు కాపాడారు.

అడగరని.. అడ్డుకోరని

తాడేపల్లిగూడెం పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండు, ఏలూరు రోడ్లు ఆక్రమణలతో కుచించుకుపోతున్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. కొంతమంది వ్యాపారులు కాలువలపైన, రహదారులపై దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. వాటి ఎదుట ద్విచక్ర వాహనాలు, ఆటోలు అడ్డదిడ్డంగా నిలిపివేస్తుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నా ఆక్రమణలు తొలగించడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్టాండు రోడ్డు, ఏలూరు రోడ్డులో కనిపించిన దృశ్యాలివి.

- ఈనాడు, తాడేపల్లిగూడెం

ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా

ఏలూరు రోడ్డులో..

ముక్కుపుటాలదురుతున్నాయ్..

రేలంగిలో ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను రిక్షాల ద్వారా చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రానికి తరలించకుండా రైల్వే స్టేషన్‌కు వెళ్లేమార్గంలో గుట్టలుగా పడేస్తున్నారు. దీంతో దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్తకు నిప్పు పెడుతుండడంతో పొగ కారణంగా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వాపోతున్నారు. రైల్వే స్టేషన్‌కు వెళ్లే సమయంలో ముక్కుమూసుకొని వెళ్లాల్సివస్తోందని ప్రయాణికులు చెబుతున్నారు. చెత్త వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఇరగవరం**

ముమ్మరంగా వరినాట్లు

ప్రస్తుత రబీ సీజన్‌లో తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల్లో ఎటుచూసినా అన్నదాతలు ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులతో పొలం పనులు జోరందుకున్నాయి. పంట కాలువ ద్వారా నీరు, సకాలంలో ఎరువులు సమృద్ధిగా లభిస్తున్నాయని రైతులు చెబుతున్నారు. **- ఈనాడు, తాడేపల్లిగూడెం**

కమ్యూనిస్టు ఆశయ సాధనకు బర్దన్ కృషి

నివాళులర్పిస్తున్న నాయకులు

తణుకు, న్యూస్‌టుడే: అసమానతలు, దోపిడీ లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా కమ్యూనిస్టు ఆశయ సాధనకు జీవితాంతం కృషి చేసిన బర్దన్ జీవితం సీపీఐ శ్రేణులకు ఆదర్శం కావాలని సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి అన్నారు. సీపీఐ అగ్రనేత ఏబీ బర్దన్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక వంక సత్యనారాయణ సురాజ్య భవన్‌లో బర్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సీపీఐ నాయకులు ప్రసాద్, గుబ్బల వెంకటేశ్వరరావు, డీవీఎన్ హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

ఐశ్వర్య దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి గ్రామం రామన్నపేటలో కొలువైన ఐశ్వర్య దుర్గమ్మకు శుక్రవారం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నక్షత్ర హారతి, ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం అందించారు.

వైభవంగా అయ్యప్ప గ్రామోత్సవం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో కొలువైన అయ్యప్పస్వామికి మాలధారణ చేసిన భక్తులు శుక్రవారం గ్రామోత్సవం నిర్వహించారు. పల్లకిని రకరకాల పుష్పాలతో అలంకరించి అందులో స్వామిని కొలువుదీర్చారు.

ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరం

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం కడకట్ల జనతా ఆసుపత్రిలో ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిన్నం మణీంద్ర, కార్యదర్శి త్రిమూర్తులు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని బీవీఆర్ కళాకేంద్ర వ్యవస్థాపకుడు బుద్దాల వెంకటరామారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. వానపల్లి వెంకటేశ్వరరావు ఈ శిబిరానికి ఆర్థిక సహకారం అందించగా 114 మంది రోగులకు పరీక్షించి అవసరమైన వారికి మందులు అందించారు. ప్రాంతీయ ఛైర్‌పర్సన్ సుంకర శ్రీనివాస్, పూర్వ అధ్యక్షుడు మదన్‌మోహన్ అగర్వాల్, సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పరగూడెంలో గ్రామస్థులకు విందు

ఉప్పరగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం ఉప్పరగూడెంలో గ్రామస్థుల జైభీమ్ యూత్, పెంతకోస్తు చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా 30 రకాల పిండి వంటకాలతో సుమారు 3 వేల మందికి భోజనాలు వడ్డించారు. పెంతకోస్తు చర్చి పాస్టర్ ఎన్.జాన్‌బాబు, జయభీమ్ యూత్ ఏలూరు మను, చిన్నం శ్రీరామ్, ఏలూరు సురేష్, దాకే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

9 వరకు గ్రామ సభలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ నెల 9 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు. శుక్రవారం పాలి, పాలూరు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించామన్నారు. 3న తిరుపతిపురం, ఈడూరు, 5న బల్లిపాడు, స్కిన్నెరపురం, 6న గుమ్మంపాడు, ఆరవల్లి, 7న వరిఘేడు, కొమ్మర, 8న ఉనికిలి 9న కంచుమర్రు గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పాస్‌పుస్తకాల కోసం వ్యక్తిగతంగా గ్రామ సభలకు హాజరుకావాలని, పాత పాస్ పుస్తకాన్ని వెంట తీసుకురావాలని తెలిపారు.

గోదావరి మాతకు పంచ హారతులు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం వశిష్ఠ గోదావరి వద్ద శుక్రవారం రాత్రి పౌర్ణమి సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గోదావరి మాతకు పంచ హారతులు ఇచ్చారు.

పది విద్యార్థులపై మరింత పర్యవేక్షణ

తణుకు, న్యూస్‌టుడే: పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేలా ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించింది.

ఇరగవరం పాఠశాలలో పర్యవేక్షిస్తున్న విద్యాశాఖ అధికారులు

మెరుగైన ఫలితాలు సాధించేలా

పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం నూతన విధానం తీసుకొచ్చింది. ఈ మేరకు ప్రతి పాఠశాలకు ఒక అధికారిని నియమించింది. వారి పరిధిలోని పాఠశాలలను సమన్వయం చేసుకుని విద్యార్థులకు అందుతున్న బోధన తీరను పరిశీలిస్తారు. ఫలితాల్లో జిల్లాలోనే నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపేలా ప్రతి అధికారితో కలిసి చర్యలు తీసుకుంటున్నామని ఆయా మండలాల ఎంఈవోలు పేర్కొంటున్నారు.

నిత్యం తనిఖీలు..

తహసీల్దార్లు, ఎంపీడీవో, ఎంఈవో, ఇతర శాఖల అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో, డిప్యూటీ డీఈవో, డీఈవో, సమగ్ర శిక్షా అధికారులను సమన్వయం చేసుకుంటూ వంద రోజుల ప్రణాళిక మెరుగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకుంటారు. సబ్జెక్టు వారీగా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడం, ఇతర అంశాలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షిస్తారు. రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, ఇతర అంశాలను పరిశీలిస్తారు. విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనావేసి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు చర్చిస్తారు. ఎక్కువ రోజులు గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చేస్తారు.

వ్యర్థాలు తొలగింపు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సుబ్బారావుపేటలోని డి.ఎస్.చెరువులో శుక్రవారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్మికులు వ్యర్థాలను కొంతమేర తొలగించారు. చెరువు చుట్టూ పేరుకుపోయిన చెత్త, పిచ్చిమొక్కలు, పొదులను తొలగించి శుభ్రం చేశారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు వార్డుల పరిశీలన చేస్తూ డి.ఎస్.చెరువును దగ్గర ఉండి మరీ శుభ్రం చేయించారు. శానిటరీ సూపర్‌వైజర్ సోమేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Creditor I.P. No.50/2025

బిట్వీన్ :
బొమ్మిడి అప్పారావు ... పిటీషనరు
మరియు
1. కొయ్యా అప్పారావు
2. గుడివాడ అనూష
3. కొయ్యా మోహన్ సతీష్
4. కొయ్యా రమ్య సరస్వతి అలియాస్ పల్లా రమ్య సరస్వతి
5. కొయ్యా భద్ర రావు
6. కొయ్యా ప్రేమ్ కుమార్
7. కొయ్యా నవీన్
8. పిన్నింటి లక్ష్మీ
9. పిన్నింటి మురళీ కృష్ణ శ్రీనివాస్
10. పిన్నింటి గిరిధర్
11. పిన్నింటి భువనేశ్వరి అలియాస్ యలమంచిలి భువనేశ్వరి
12. దుగ్గిరెడ్డి శశికాంత్ రెడ్డి
13. చింతంరెడ్డి రమ్య కృష్ణ
14. ది అఫీషియల్ రిసీవర్ ... రెస్పాండెంట్లు

పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఒకటవ రెస్పాండెంటు అయిన కొయ్యా అప్పారావు గారు మరియు మిగిలిన 10 రెస్పాండెంట్లు కలిసి 12వ మరియు 13వ రెస్పాండెంట్లు వార్లకు వ్రాయబడిన రిజిష్టరు దస్తావేజు నెం.7498/2025 తేది.23.06.2025 గల దస్తావేజును తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీస్‌లో రిజిష్టరు కాబడిన దస్తావేజును రద్దు చేయుటకు గానూ ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో ది.19.01.2026 వ తేదీన పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది గానీ హాజరు అయ్యి తెలియపరచుకోవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మాణము చేయబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

తాడేపల్లిగూడెం
02-01-2026

శ్రీ ముత్యాల సునీల్ కుమార్
అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
సెల్ : 98481 58738

జీవ ఎరువుల వాడకం పెంచుదాం

గంగాధర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తాడేపల్లిగూడెం ఎరువుల డీలర్ శ్రీనివాసులు

బ్రహ్మానందరెడ్డిమార్కెట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవ ఎరువుల వాడకాన్ని పెంచుకోవడం ద్వారా భూమాతను కాపాడుకోవచ్చని తాడేపల్లిగూడెం వ్యవసాయ సహాయ సంచాలకుడు ఆర్.గంగాధర్ సూచించారు. ఈ మేరకు బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లోని వాణిజ్య మండలి భవనంలో ఎరువులు, పురుగు మందుల చట్టాలపై శుక్రవారం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో డీలర్లకు నిర్వహించిన డివిజినల్ స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రసాయనిక ఎరువులు, యూరియాకు బదులుగా బయో స్టిములేట్స్, బయో ఫెర్టిలైజర్స్, నానో యూరియా, నానో డీఏపీ, నానో ఫాస్ఫేట్, నానో జింకు, నానో కాపర్ వంటి బయో ఎరువుల వాడకాన్ని పెంచాలన్నారు. తాడేపల్లిగూడెం, పెంటపాడు, గణపవరం, మండలాల వ్యవసాయ అధికారులు వి.నారాయణరావు, చీర్ల రవికుమార్, ఆర్ఎస్ ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు, సొసైటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దార్ సునీల్ కుమార్

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెంచాలని తహసీల్దార్ ఎం.సునీల్‌కుమార్ సూచించారు. తాడేపల్లిగూడెం మండలం, పట్టణంలో కోడిపందేల నియంత్రణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీలతో ఆయన మండల పరిషత్తు కార్యాలయంలో రూరల్ సీఐ బి.రవికుమార్‌తో కలిసి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పందేలకు పాల్పడుతున్న వారిపై ఇప్పటికే బైండోవర్ కేసులు పెడుతున్నామని.. అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంపీడీవో వి.చంద్రశేఖర్, ఉప ఎంపీడీవో వాణి, ఎస్సైలు బాదం శ్రీను, నాగరాజు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంరక్షకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నమైనా వీడని పొగమంచు!

జనవరి నెల.. మంచుకురిసే కాలమని తెలుసు.. కానీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలైనా శుక్రవారం పొగమంచు వీడలేదు. తాడేపల్లిగూడెం నుంచి బాదంపూడి వెళ్లే మార్గంలోని రహదారికి ఇరువైపులా పొలాల్లో ఎటుచూసినా దట్టమైన పొగమంచు కనిపించింది. **- ఈనాడు, తాడేపల్లిగూడెం.**

ఈనాడు
వైఎస్సార్ కడప

శనివారం జనవరి 3, 2026

నేత్రపర్వం.. రాములోరి ఉత్సవం

ఒంటిమిట్ట, వేంపల్లె, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో భాగంగా ఒంటిమిట్ట కోదండ రామాలయంలో అధ్యయనోత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీతారామలక్ష్మణ మూర్తులను సుందరంగా అలంకరించి రంగ మండపంలో కొలువుదీర్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. ● వేంపల్లె మెయిన్ బజార్‌లోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి మూలవిరాట్‌ను సరస్వతీదేవి అలంకారంలో, బంగారు చీరతో ఉన్న ఉత్సవ విగ్రహాన్ని పుష్పక విమానం వాహనంలో కొలువుదీర్చారు.

అల్లంత ఎత్తుకు నిర్లక్ష్యం

లింగాల, న్యూస్‌టుడే: పులివెందుల నియోజకవర్గంలోని 299 గ్రామాలకు తాగునీరందించేలా వాటర్ గ్రిడ్ పథకం ఏర్పాటవుతోంది. ఈ పథకానికి చెందిన ఎయిర్‌వాల్వ్ వెలిదండ్ల కొండమోటు ఆంజనేయ విగ్రహం వద్ద శుక్రవారం లీకైంది. దీంతో నీరు ఇరవై అడుగుల ఎత్తు వరకు ఎగిసి పడింది. వాటర్‌గ్రిడ్, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది సకాలంలో ఘటనా స్థలానికి చేరుకోకుండా నిర్లక్ష్యం వహించారు. దీంతో నాలుగు గంటల పాటు లీకేజీ పర్వం కొనసాగింది. ఈ విషయమై మేఘ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ.. పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయిస్తామన్నారు.

ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. చిత్రంలో ఇన్‌ఛార్జి డీటీసీ వీర్రాజు, ఆర్టీవో మనీషా, బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు విజయభాస్కర్, ప్రసాద్ తదితరులు

ప్రమాద రహిత ప్రయాణాలే లక్ష్యం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాలకు తావులేకుండా సాఫీగా ప్రజలు ప్రయాణాలు సాగించాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని మంత్రి శుక్రవారం ప్రచార పత్రాలు, ఫ్లెక్సీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త ఏడాదిలో రోడ్డు ప్రమాదాలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. అనంతరం కడప డీటీసీ కార్యాలయంలో కడప ఇన్‌ఛార్జి డీటీసీ వీర్రాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రమాదాలు సాయంత్రం 5 నుంచి 7 గంటల మధ్యలో ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయని చెప్పారు.

మంత్రి.. తప్పిస్తే జగత్ కంత్రీ

- వైకాపా నేత భూదందాలు
- చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతున్న నాయకులు

సుందుపల్లిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన భవనం

ఈనాడు, కడప: అతను సుండుపల్లి మండలంలో వైకాపా నేతగా చలామణి అవుతున్నారు. పేరు మొదట్లో మంత్రి అని చేర్చుకున్నారు. అలా పిలిపించుకుని మురిసిపోతుంటారు. తీరులో మాత్రం అన్నీ కంత్రీ పనులే వెలగబెట్టారు. ఆ పార్టీ అధికారంలో ఉండగా ఇష్టారీతిన వ్యవహరించారు. ఆ మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టారు. అంటకాగిన అధికారుల తోడ్పాటుతో కుటుంబ సభ్యులు, బినామీల పేరిట రాయించుకున్నారు. అసైన్‌మెంట్ కమిటీ సిఫార్సులు లేకున్నా.. తనకు తానుగానే పట్టాలు తీసుకున్నారు. నిషేధిత జాబితాలోని భూములు, చెరువులు, వంకల్ని చెరబట్టారు. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో అతని వ్యవహారం మరోమారు తెర పైకి వచ్చింది.

● **ఇదీ విషయం:** సదరు వైకాపా నేత సుండుపల్లి మండలంలో తనతో పాటు కుటుంబ సభ్యులు, బినామీల పేర్లతో అక్రమంగా 300 ఎకరాల వరకు అక్రమంగా పొందారు. సుండుపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నంబరు 2169లో ఉన్న అప్పన్నకుంటను ఆక్రమించారు. అందులో అక్రమంగా భవనాన్ని నిర్మించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ వసతి గృహానికి గాను ప్రభుత్వానికి అద్దెకు ఇచ్చారు. మిడితాడు, సుండుపల్లి గ్రామ పంచాయతీల్లో దాదాపు 300 ఎకరాల వరకు ఆక్రమించారు. మొత్తం 26 సర్వే నంబర్ల కింద భూములను కాజేశారు.

● **విచారణ చేసిన యంత్రాంగం:** భూ అక్రమాలపై అప్పటి అన్నమయ్య కలెక్టర్ చామకూరి శ్రీధర్ విచారణకు ఆదేశించారు. రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి నేతృత్వంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలు వెలుగులోకి తెచ్చారు. సదరు నేత తనతో పాటు, భార్య(ప్రభుత్వ ఉద్యోగి), ఇతర కుటుంబ సభ్యుల పేరిట బొక్కిన భూములు, వెబ్‌ల్యాండ్‌లో అక్రమ నమోదులు, గయాలు, చెరువు భూముల ఆక్రమణలను గుర్తించారు. మొత్తం 38 పేజీలతో కూడిన విచారణ నివేదికను రూపొందించారు. ఆక్రమిత భూములన్నింటినీ రద్దు చేసి తిరిగి 22(ఎ) జాబితాలో చేర్చాలని అందులో సిఫార్సు చేశారు.

వత్తాసు పలుకుతున్న నేతాగణం

అక్రమాలపై నివేదిక అందుకున్న కలెక్టర్.. అంతలోనే బదిలీ కావడంతో విచారణ నెమ్మదించింది. తాజాగా అన్నమయ్య జిల్లా నుంచి కడపలోకి ఆ మండలం చేరింది. దీంతో ఈ వ్యవహారం కనుమరుగయ్యే అవకాశం ఉందా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. విచారణ నివేదికపై చర్యలు తీసుకోకుండా కొందరు నేతలు సదరు కంత్రీకి వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతుండటం ఇందుకు కారణం. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ స్పందించి విచారణ నివేదికను తెప్పించుకుని చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

హాకీ.. పోటాపోటీ

జాతీయ స్థాయి జూనియర్ హాకీ పోటీలు పులివెందులలోని క్రీడా ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు గెలుపు కోసం హోరాహోరీ పోరాడారు. తమిళనాడు, కర్ణాటక జట్లు తలపడగా 2-0 తేడాతో కర్ణాటక విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్, కేరళ మధ్య సాగిన పోటీలో 15-0 తేడాతో ఆంధ్రప్రదేశ్ గెలుపొందింది.

- న్యూస్‌టుడే, పులివెందుల

రూ.100కే వారసత్వ భూముల రిజిస్ట్రేషన్

- కూటమి ప్రభుత్వం నిర్ణయం
- జిల్లాలో లక్ష మందికి ప్రయోజనం

'రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది. ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువ రూ. 10 లక్షల్లోపుంటే రూ. 100, అంతకు మించితే రూ. వెయ్యి చొప్పున చెల్లించాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేశాం.'

- ఇవీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇటీవల చెప్పిన మాటలు

- న్యూస్‌టుడే, జమ్మలమడుగు

క్రయ విక్రయాల కోసం జమ్మలమడుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వేచి ఉన్న ప్రజలు

● **ఇదీ విషయం:** తండ్రి లేదా తల్లి మృతి అనంతరం వ్యవసాయ భూములు వారసుల పేరిట రెవెన్యూ దస్త్రాల్లో నమోదు కాకపోవడంతో భూములు మ్యుటేషన్ అవ్వక ఇబ్బంది ఉండేది. ఈ నేపథ్యంలో రైతులకు వారసత్వంగా సంక్రమించే వ్యవసాయ భూముల విషయమై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి పంపకం ఒప్పందాల రిజిస్ట్రేషన్ల విషయంలోనూ మార్పులు చేస్తూ రూ.10 లక్షల్లోపు విలువైన వ్యవసాయ భూమిని రూ. 100కే రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశాన్ని కల్పిస్తూ జీవో జారీ చేసింది. వీటిపై హర్షం వ్యక్తమవుతోంది.

● **ఎంతో ఉపయుక్తం:** జిల్లాలో బద్వేలు, జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు, మైదుకూరు, ముద్దనూరు, పులివెందుల, సిద్దవటం, వేంపల్లె, దువ్వూరు, కడప, కడప గ్రామీణ మొత్తం 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వారసులు సంబంధిత ధ్రువపత్రాలతో అధికారులను సంప్రదిస్తే ప్రక్రియ పూర్తి చేస్తారు. ఈ నిర్ణయంతో జిల్లాలోని మ్యుటేషన్, 1బీలు లేక అవస్థలు పడుతున్న జిల్లాలో సుమారు లక్ష మంది కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది.

● **ఈ పత్రాలు అవసరం:** ● తండ్రి వీలునామా రాయకుండా మరణించి ఉంటే ఆయన పేరు 1బీలో ఉండాలి.

● ఆ ఆస్తిని అతని భార్యతో సహా వారసులంతా పంచుకోవాలి.

● తండ్రి మరణ ధ్రువపత్రం, వారసులకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సమర్పించాలి.

● రూ. 100కే వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియ చేపడుతున్నట్లు జమ్మలమడుగు సబ్ రిజిస్ట్రార్ అజీజుల్లా చెప్పారు. అర్హులైన వారు సంబంధిత పత్రాలతో వస్తే చేస్తామని తెలిపారు.

పసిడిపురిలో ఏకశిలా చౌడేశ్వరి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పసిడిపురిగా పేరొందిన ప్రొద్దుటూరులో అష్టభుజి చౌడేశ్వరి ఆలయం ప్రసిద్ధి. ఆర్టీపీపీ- రామేశ్వరం మార్గంలోని పెన్నా సమీపంలో ఆహ్లాదకర వాతావరణంలో ఈ ఆలయం నిర్మితమైంది. ఇక్కడ కొలువుదీరిన యాభై అడుగుల అమ్మవారు ఎనిమిది భుజాలకు ఎనిమిది రకాల ఆయుధాలను ధరించి గంభీరంగా కనిపిస్తుంటారు. విగ్రహాన్ని ఏకశిలతో మలిచారు. వేముల మండలంలోని మల్లేల గనుల నుంచి తొలిచిన యాభై అడుగుల రాతిని వ్యయ, ప్రయాసలతో ఇక్కడికి చేర్చారు. ప్రతి పౌర్ణమి నాడు అన్నప్రసాదం, ఉగాది, కార్తిక జ్యోతులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంటారు.

ఆమె ఆర్థిక అక్షరాస్యతకు పెద్దపీట

సంఘాల వారీగా ఈ నారీల నియామకం

సమావేశమైన స్వయం సహాయక సంఘ సభ్యులు

జిల్లా సచివాలయం(కడప), కడప గ్రామీణ, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఆధునిక సాంకేతికను ఎప్పటికప్పుడు చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. సంఘాల్లో సభ్యులైన చురుకైన మహిళలకు 'ఈ నారీ' పేరుతో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు డీఆర్డీఏ అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. బ్యాంకు రుణాల నుంచి నెల వారీ వాయిదా చెల్లింపుల వరకు, జీవనోపాధుల కల్పన, ఆర్థిక అక్షరాస్యతపై మహిళా సంఘాల్లోని సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారు.

ఎంపికకు వీరు అర్హులు

● ప్రతి స్వయం సహాయక సంఘాలకు ఒక ఈ నారీమణిని ఎంపిక చేస్తారు. ● ఈ సంఖ్య గ్రామాల్లోని సంఘాలపై ఆధారపడి ఉంటుంది. ● 25 సంఘాలున్నచోట ముగ్గురిని., అంతకంటే ఎక్కువగా ఉంటే ఉన్నత చదువులు చదువుకున్న వారిని నియమిస్తారు. ● వీరిలో జీవనోపాధుల కింద మరో ఇద్దరిని సీఆర్పీలుగా తీసుకుంటారు. ● పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకుని 40 ఏళ్ల లోపున్న వారు అర్హులు. ● ఎక్కువ చదువున్నవారికి ప్రాధాన్యమిస్తారు. స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన పుస్తకాల నిర్వహణ తెలిసి ఉండాలి. ● ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత సీఆర్పీలకు సబ్జెక్ట్‌ల వారీగా శిక్షణ ఇస్తారు. * ఎంపికైన వారికి సమీపంలో ఉండే వీధులు, కాలనీల ఆధారంగా సంఘాలను మ్యాపింగ్ చేసే పనిలో ఏపీఎం, సీసీలు ప్రస్తుతమున్నారు.

జిల్లాలోని గ్రామ సంఘాలు	1,105
స్వయం సహాయక సంఘాలు	26,385
మొత్తం ఎస్‌హెచ్‌జీ సభ్యులు	2,57,580

(c) eenadu

కేఎస్ఆర్ఎంకు ఘన విజయం

కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) జట్టు 38 పరుగుల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. టాస్ గెలిచిన కేఎస్ఆర్ఎం జట్టు తొలుత బ్యాటింగ్ చేపట్టి పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. జట్టులో వి. గణేష్ 36 (4-ఫోర్లు, 1-సిక్స్), డి. గణేష్ 22 పరుగులు (4-ఫోర్లు) చేశారు. శ్రీశ్రీనివాస డిగ్రీ కళాశాల (మదనపల్లె) జట్టు బౌలర్ ఇమ్రాన్ రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం శ్రీశ్రీనివాస డిగ్రీ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 53 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో కిరణ్‌కుమార్ అజేయంగా 19 పరుగులు చేశాడు. కేఎస్ఆర్ఎం జట్టులో వి. గణేష్, జగదీష్, చైతన్య తలా ఒక్కో వికెట్ తీసుకున్నారు.



ఉత్కంఠ పోరులో ఆదిత్య గెలుపు

హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (మదనపల్లె) జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన గవర్నమెంట్ మెడికల్ కాలేజి (రిమ్స్, కడప) జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసింది. జట్టులో రమణ అజేయంగా 35 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశాడు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల బౌలర్ పార్థు సిద్ధార్థ 3 వికెట్లు తీసుకున్నాడు. ఆపై ఆదిత్య కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 9.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో తేజవర్ధన్ అజేయంగా 31 (4-ఫోర్లు), మహేష్ 21 పరుగులు చేశారు. గవర్నమెంట్ మెడికల్ కళాశాల జట్టు బౌలర్ అంజి రెండు వికెట్లు తీసుకున్నారు.

గెలుపే లక్ష్యం.. హోరాహోరీ పోరాటం

కొనసాగుతున్న ఈనాడు క్రికెట్ పోటీలు

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

మన్సూర్ అలీ (68 పరుగులు నాటౌట్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

హమీద్ (43 పరుగులు)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

లోకేశ్ (4 వికెట్లు, 16 పరుగులు)

చెలరేగిన మన్సూర్.. గెలిచిన శ్రీసాయి జట్టు

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి) జట్టు పది ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 133 పరుగుల భారీ స్కోరు సాధించింది. జట్టులో మన్సూర్ అలీ అజేయంగా 68 పరుగులు (7-ఫోర్లు, 5-సిక్స్‌లు), పుష్పరాజ్ 28 పరుగులు (4-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. శ్రీవైష్ణవి డిగ్రీ కళాశాల (రాజంపేట) బౌలర్లు వెంకటేష్, రెహమాన్ చెరో వికెట్ తీసుకున్నారు. ఆపై శ్రీవైష్ణవి జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 59 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో వెంకటేశ్ అజేయంగా 18 పరుగులు చేశాడు. శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ జట్టులో సుహైల్ రెండు వికెట్లు తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ జట్టు 74 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

టాస్ వేసి పోటీలు ప్రారంభిస్తున్న ధనిక్ భారత్ సంస్థ ఏజీఎం శ్రీనివాసులురెడ్డి

కడప క్రీడలు, న్యూస్‌టుడే : ఈనాడు క్రికెట్ పోటీలు ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. యువ క్రికెటర్లు పోటీ పడి ఆడుతున్నారు. పలువురు బ్యాట్స్‌మెన్లు నిలకడగా రాణిస్తూ పరుగుల వరద పారిస్తున్నారు. బౌలర్లు సైతం అదే రీతిన రాణిస్తూ ఆకట్టుకుంటున్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 ఆధ్వర్యంలో కడప నగర శివారులోని కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం మైదానాల్లో క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ధనిక్ భారత్ జూనియర్ కాలేజ్, గుంటూరు ఏజీఎం పాలేటి శ్రీనివాసులురెడ్డి, మైదుకూరు ఆర్ఎం జి. రవికుమార్, ప్రొద్దుటూరు ఆర్ఎం ఎస్. సుబ్బారెడ్డి శుక్రవారం నాటి క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. సీనియర్ మెన్స్ విభాగంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో శుక్రవారం స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా మన్సూర్ అలీ, హమీద్, లోకేశ్ నిలిచారు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

నేటి మ్యాచ్‌లు (03-01-2026) కేఎస్ఆర్ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్) ● ఉదయం 8.00 గంటలకు: సీకాం డిగ్రీ కాలేజ్ (కడప) - అన్నమాచార్య (రాజంపేట) ● ఉదయం 10.00 గంటలకు: ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్ (మదనపల్లె) - గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ (రిమ్స్), కడప ● మధ్యాహ్నం 1 గంటకు: శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి) - సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కాలేజ్ (కమలాపురం)

హమీద్ రాణింపు.. ఎస్ఆర్ఐటీ గెలుపు

మొదట బ్యాటింగ్ చేసిన అన్నమాచార్య (కడప) జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసింది. జట్టులో నవీన్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి అజేయంగా 66 పరుగులు (5-ఫోర్లు, 4-సిక్స్‌లు) చేశాడు. ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) బౌలర్లు సుబ్బు, దాదు చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం ఎస్ఆర్ఐటీ జట్టు బ్యాటింగ్ చేసి 8.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో హమీద్ 43 (3-ఫోర్లు, 4-సిక్స్‌లు), సంతోష్ అజేయంగా 24 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. అన్నమాచార్య జట్టు బౌలర్ రోహిత్ రెండు వికెట్లు తీసుకున్నాడు. హమీద్ రాణించడంతో ఎస్ఆర్ఐటీ జట్టు 7 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది.

రామిరెడ్డి ఫార్మసీ జట్టుదే గెలుపు

మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ఎన్‌బీ డిగ్రీ కళాశాల (బద్వేలు) జట్టు 9.5 ఓవర్లలో 67 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులో సుమంత్ 16, జిలాన్ 15 పరుగులు చేశారు. పి. రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (కడప) బౌలర్లు లోకేశ్ 4, పవన్ 3, నిఖిల్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం పి. రామిరెడ్డి ఫార్మసీ జట్టు 6.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో అఖిల్‌రాజ్ అజేయంగా 21 పరుగులు (3-ఫోర్లు), లోకేశ్, ప్రేమ్‌సాయి చెరో 16 పరుగులు చేశారు. ఎస్ఆర్ఎన్‌బీ జట్టు బౌలర్లు ప్రశాంత్, శివతేజ చెరో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో పి. రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జట్టు 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

వాల్మీకి రామాయణం రమణీయ ఇతిహాసం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యం తరతరాలుగా రమణీయ ఇతిహాసంగా విరాజిల్లుతోందని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టరు చింతకుంట శివారెడ్డి అన్నారు. ఒంటిమిట్ట రామయ్య క్షేత్రంలో తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో శుక్రవారం ధార్మిక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిరోజు శివారెడ్డి మాట్లాడుతూ విలువలు పతనమవుతున్న నేటి సమాజానికి సంస్కారాన్ని, మానవత విలువలను పెంచే గొప్ప గ్రంథాన్ని వాల్మీకి అద్భుతంగా రచించారన్నారు. శ్రీరామచంద్రమూర్తి, సీతమ్మ, లక్ష్మణుడు, భరతుడు, హనుమంతుడు, సుగ్రీవుడు, జాంబవంతుడు లాంటి ప్రతి పాత్ర ఆధునిక యుగానికి దివ్య సందేశం పంచుతుందని వివరించారు. మూర్తీభవించిన ధర్మస్వరూపుడు దాశరథి స్ఫూర్తితో నేటితరం యువత ఆదర్శ భావాలతో నడుచుకోవాలని హితవు పలికారు. అర్చకుడు వీణా రాఘవాచార్యులు పాల్గొన్నారు.

ఉపన్యాసం చేస్తున్న శివారెడ్డి

ఏపీ బర్దన్ యువతకు స్ఫూర్తి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : నేటి తరం యువతకు స్ఫూర్తి ప్రదాత దివంగత, సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏపీ బర్దన్ అని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పీవీ రమణ పేర్కొన్నారు. బద్వేలు ప్రాంతంలోని ఏపీ బర్దన్ నగర్‌లో జాతీయ ప్రధాన కార్యదర్శి ఏపీ బర్దన్ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీవీ రమణ మాట్లాడుతూ చిన్నతనం నుంచి సామాజిక భావాలతో ఉండే వారని, కమ్యూనిస్టు పార్టీలో చేరి అనేక పోరాటాలు చేసి జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి చేరుకున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

డీసీసీబీ బ్యాంకులో అవకతవకలు వెలికి తీస్తాం

నందలూరు, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వ హయాంలో డీసీసీబీ బ్యాంకులో కోటి రూపాయలు పైగా జరిగిన అవకతవకలు వెలికి తీసి.. బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెదేపా రాజంపేట ఇన్‌ఛార్జి చమర్తి జగన్ మోహన్ రాజు స్పష్టంచేశారు. శుక్రవారం నందలూరు సింగిల్ విండో అధ్యక్షుడిగా పసుపులేటి ప్రవీణ్‌కుమార్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ రైతులకు రుణాలు అందేలా కృషి చేస్తానని, అవకతవకలకు పాల్పడ్డ వైకాపా నాయకుడిపై చట్టపరంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ మాజీ ఛైర్మన్ యద్దుల సుబ్బరాయుడు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్య, మాజీ ఎంపీపీ పల్లె సుబ్రహ్మణ్యం, నాగిరెడ్డిపల్లె సర్పంచి సూర్యనారాయణ, నాయకులు వాసుదేవయ్య, వేణు, రాము పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న పసుపులేటి ప్రవీణ్ కుమార్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

రెడ్డి అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రెడ్డి అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జనవరి 03న), రేపు (ఆదివారం, జనవరి 04న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

సీతారాముల కల్యాణం నేడు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట కోదండ రామాలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం ఉదయం 9.30 గంటలకు సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఆలయ తనిఖీ అధికారి శుక్రవారం తెలిపారు. కల్యాణం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. జానకీరాముల పరిణయం ఆర్జిత సేవకు హాజరు కావాలంటే ఒక్కో టికెట్టుకు రూ. వెయ్యి చెల్లిస్తే ఇద్దరికి అనుమతిస్తామన్నారు.

GOVERNMENT MEDICAL COLLEGE, KADAPA

EMPLOYMENT NOTIFICATION

Applications are invited from the eligible candidates for recruitment of various Paramedical and Other posts under the control of DME, A.P., Vijayawada to work in IMH, Kadapa and CCC, GGH, Kadapa on Contract/Outsourcing basis in two Notifications. For further details visit on 03.01.2026 https://kadapa.ap.gov.in/

Sd/- Dr. T.Jamuna, M.D., Principal/Addl. DME, Kadapa.

Sd/- Collector & District Magistrate & DSC Chairman, Kadapa.

సరిహద్దుల్లో స్వాగత నామ ఫలకాలు

సుండుపల్లి, న్యూస్‌టుడే: జిల్లాల పునర్ విభజన నేపథ్యంలో సుండుపల్లి మండలం వైఎస్సార్ కడపలో విలీనమైంది. ఈ నేపథ్యంలో మండల సరిహద్దుల్లో జిల్లాకు స్వాగతం పలుకుతూ శుక్రవారం నామఫలకాలు ఏర్పాటు చేశారు. కడప- అన్నమయ్య జిల్లా సరిహద్దు ప్రాంతమైన సుండుపల్లి- రాయచోటి మార్గంలో తహసీల్దార్ మహబూబ్‌చాంద్ ఆధ్వర్యంలో వీటిని నెలకొల్పారు. అలాగే సుండుపల్లి- పీలేరు మార్గం నారాయణరెడ్డి చెరువు మొరవ సమీపంలో, పీలేరు-పింఛ మార్గంలోని పింఛ వద్ద, జిల్లేళ్లమంద- సుండుపల్లి మార్గం గోపాలకృష్ణాపురం సమీప సరిహద్దులో నామఫలకాలు ఏర్పాటు చేశారు.

సుండుపల్లి- రాయచోటి మార్గంలో ఏర్పాటు చేసిన స్వాగత నామ ఫలకం

ఉత్సవాలకు సన్నద్ధం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గండికోట కీర్తిని చాటి చెప్పేలా ఈ నెల 11వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆర్డీవో సాయిశ్రీ శుక్రవారం పరిశీలించారు. గండికోట ప్రాంగణం, వాహనాల పార్కింగ్, ఫుడ్‌కోర్ట్, స్టాల్స్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాలను చూశారు. ఉత్సవాలకు వచ్చే అతిథులు, పర్యాటకులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను వీలైనంత త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆర్డీవో వెంట డీఎస్పీ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో సాయిశ్రీ, డీఎస్పీ వెంకటేశ్వరరావు

మధ్యాహ్న భోజనం తనిఖీ

సుండుపల్లి: రాయవరం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం భోజనాన్ని సబ్ కలెక్టరు హెచ్‌ఎస్ భావన, రాయచోటి ఉప విద్యాధికారి నాగయ్య పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంట పరిశుభ్రంగా, నాణ్యతగా ఉండేలా జాగ్రత్తలు పాటించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. తహసీల్దారు మహబూబ్‌చాంద్, ఎంఈవో వెంకటేశునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాల అభివృద్ధికి నోడల్ అధికారులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు, రానున్న అయిదేళ్ల ప్రగతి పనులను పర్యవేక్షణ చేయడానికి సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ స్థాయి విజన్ కార్యాచరణ ప్రణాళిక (సీవీఏపీ) రూపకల్పనలో కీలక పాత్ర పోషించాలని అందులో ప్రస్తావించారు. కడపకు మనోజ్‌రెడ్డి (నగరపాలక కమిషనర్), కమలాపురానికి పి. జాన్ ఇర్విన్ (కడప ఆర్డీవో), మైదుకూరుకు బి. ఆదిశేషారెడ్డి (డ్వామా పీడీ), బద్వేలుకు ఎ. చంద్రమోహన్ (ఆర్డీవో), జమ్మలమడుకు ఎ. సాయిశ్రీ (ఆర్డీవో), ప్రొద్దుటూరుకు సి. ఓబులమ్మ (జడ్పీ సీఈవో), పులివెందులకు డి. రాజ్యలక్ష్మి (పీడీ, డీఆర్‌డీఏ), రాజంపేటకు హెచ్. ఎస్. భావన (సబ్ కలెక్టర్)ను నియమించారు. మండల, డివిజన్ స్థాయి అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి కార్యాచరణను సిద్ధం చేయాల్సి ఉంటుంది.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్

రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప, హౌసింగ్ బోర్డు కాలనీ, మారుతీనగర్, కడప., ఆం.ప్ర.

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, దిగువ వివరించబడిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప,(సెక్యూర్డ్ క్రెడిటర్)కు తనఖా పెట్టడం జరిగింది. సదరు ఆస్తులను ఇండియన్ బ్యాంక్,రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప,(సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. బ్యాంక్‌నకు చెల్లించవలసిన మొత్తాన్ని వసూలు చేయడానికి దిగువ వివరించబడిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.21.01.2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

1. శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్, (ఋణగ్రహీత, పార్టనర్ & తనఖాదారు), తండ్రి : శ్రీ షేక్ అబ్దుల్ సత్తార్, చిరునామా 1 : డోర్ నెం. 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001. చిరునామా 2 : 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
2. శ్రీమతి షేక్ మల్లిక షహజ్ (సహ-ఋణగ్రహీత), భర్త : శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్, చిరునామా 1 : డోర్ నెం. 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001. చిరునామా 2 : 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
3. శ్రీమతి షేక్ రుబియాన్ (సహ-ఋణగ్రహీత), భర్త : మహమ్మద్ సిరాజుద్దీన్, చిరునామా : 39/650-16-3, పక్కీర్ పల్లి, కేశవ రెడ్డి కళాశాల పక్కన, చిన్న చౌక్, కడప, ఆం.ప్ర.-516001.
4. శ్రీమతి షేక్ నవైలా మహీన్, (ఋణగ్రహీత), తండ్రి: షేక్ మొహమ్మద్ నవీద్, చిరునామా : 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001.
5. మెస్సర్స్ MDH పవర్ గేర్స్ (ఋణగ్రహీత), చిరునామా: 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
6. శ్రీమతి ఫిరోజా షాహీన్ (హామీదారు), భర్త : యస్.అబ్దుల్ సత్తార్, చిరునామా : 8/164, అల్మాస్‌పేట, కడప-516001.

బకాయి మొత్తం: తేది.29-12-2025 నాటికి: రూ.11,77,59,767.00/- (అక్షరాలా పదకొండు కోట్ల డెబ్బై ఏడు లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + మరియు తేది.30-12-2025 నుండి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తుల వివరములు : ఆస్తి-1 : కడప జిల్లా & కడప టౌన్, ఆల్మాస్‌పేట, గూడూరు గ్రామ పరిసరాలలో గల సర్వే నెం.351/1 లో సంగం ఫంక్షన్ హాల్ ఎదురుగా, డి.నెం.8/188-1 వద్ద 2468.4 చ.గ.లు విస్తీర్ణం గల స్థలములోని భవనము శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్ గారికి చెందినది. స్థలము ఏరియా : ఎ.0.51 సెంట్లు లేదా 2468.4 చ.గ.లు

హద్దులు: ఎల్‌యస్ఆర్ మరియు డాక్యుమెంట్ ప్రకారం: తూర్పు: సాయిపేట రోడ్డుకు మార్గము, పడమర: హక్కుదారుల ఆస్తి, ఉత్తరం: యస్.సనాయుల్లా గారి స్థలము, దక్షిణం: హక్కుదారుల ఆస్తి.

హద్దులు: ఈవిఆర్ ప్రకారం: తూర్పు : సాయిపేట రోడ్డుకు మార్గము, పడమర : అబ్దుల్ సత్తార్ గారి స్థలము, ఉత్తరం : యస్.సనాయుల్లా గారి స్థలము, దక్షిణం : అబ్దుల్ సత్తార్ గారి స్థలము.

రిజర్వు ధర : రూ.11,79,00,000/- ధరావతు : రూ.1,17,90,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ.1,00,000/- ఆస్తి ఐడి నెం.: IDIB7424195689

పైన పేర్కొన్న ఆస్తులపై ముందస్తు రుణ భారాలు: లేవు

ఇ-వేలం తేది & సమయం: 21-01-2026 ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం గం.04.00

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నంబర్ 8291220220, ఇమెయిల్ ID : -support.BAANKNET@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి support.BAANKNET@psballiance.com ని సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.8291220220 ని సంప్రదించండి. బిడ్డర్లు https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.

సంప్రదించండి: 1) అధీకృత అధికారి, శ్రీ మనీష్‌కుమార్, ఫోన్ నెం.94906 90276, బ్రాంచ్ మేనేజర్: శ్రీ టి.రామలింగయ్య, ఫోన్: 7901424694

తేది: 30.12.2025, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

తవణంపల్లె, న్యూస్‌టుడే: అరగొండ- చిత్తూరు ప్రధాన రహదారిలో ఐరాలక్రాస్ దగ్గర ఓ ప్రైవేటు పాఠశాల సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ నాయక్ కథనం మేరకు.. పోరుమామిళ్ల మండలం యల్లవపల్లికి చెందిన వంకరాజు సుధాకర్ కుమారుడు సురేశ్‌కుమార్ (21) చిత్తూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. గురువారం రాత్రి కాణిపాకం వచ్చి ద్వారకాపురం మీదుగా ద్విచక్ర వాహనంపై చిత్తూరుకు తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఐరాలక్రాస్ దగ్గర వాహనం అదుపుతప్పి దుకాణాన్ని ఢీకొట్టి కిందపడ్డాడు. ప్రమాదంలో ముక్కు, చెవులకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

అనుమానంతోనే మహిళ హత్య

నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : నాలుగేళ్లుగా సహ జీవనం చేస్తున్న ఆమె ప్రవర్తనపై అనుమానం రావడంతో హత్య చేసినట్లు కడప డీఎస్పీ ఎ. వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కడప డీఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు. రాజంపేట మండలం కొల్లావారిపల్లె పంచాయతీలోని వెంకటంపల్లిలో నివాసం ఉంటున్న మల్లిక ఈశ్వరమ్మ భర్త వెంకటసుబ్బయ్య అయిదేళ్ల కిందట మృతి చెందాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. జీవిత భాగస్వామి తనువు చాలించిన తర్వాత శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు మండలం ఓబులాయపల్లికి చెందిన యల్లపల్లి రత్నయ్య అలియాస్ రమణ (45)తో పరిచయం ఏర్పడింది. అనంతరం ఇద్దరు సహ జీవనం సాగిస్తున్నారు. గత నెల 16న మండలంలోని గుంటికాడిపల్లెలో రాజారెడ్డి మామిడి తోటలో కాపలా ఉండటానికి ఇద్దరూ పనిలో చేరారు. ఆమె ప్రవర్తనపై అనుమానం పెంచుకొని అతను గత నెల 20న రాత్రి గొడవపడ్డారు. ఈశ్వరమ్మ (40)ను రత్నయ్య కర్రతో తీవ్రంగా కొట్టి, కొడవలితో పొడిచి హత్య చేసినట్లు డీఎస్పీ తెలిపారు. మరుసటి రోజు వీఆర్వో శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేశారు. ఒంటిమిట్ట మండలం నడింపల్లి సమీపాన ఆంజనేయస్వామి గుడి వద్ద నిందితుడ్ని అరెస్టు చేసినట్లు చెప్పారు. విచారణ చేయగా నేరాన్ని అంగీకరించినట్లు వివరించారు. హత్యకు వాడిన కర్ర, కొడవలి, రక్తపు మరకలు ఉన్న పంచెను కాలువ తూము సమీపంలో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభావంతంగా పనిచేసిన సీఐ నరసింహరాజు, ఒంటిమిట్ట, సిద్దవటం ఎస్.ఐ.లు వి. శ్రీనివాసులు, ఎం. మహమ్మద్ రఫీ, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

మాట్లాడుతున్న కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, పక్కన ఒంటిమిట్ట సీఐ నరసింహరాజు, సిద్దవటం ఎస్.ఐ మహమ్మద్ రఫీ

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆7382114647.

TO LET

COMMERCIAL

సిద్ధవటం కోర్టు సమీపమున మెయిన్ రోడ్డులో ఉషా గార్డెన్, ఫంక్షన్ హాలు, రూములు బాడుగకు గానీ లీజుకు ఇవ్వబడును. Cell : 9949741939.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

JOBS

Mr. Korra's English & English PDTR Branch Wanted Tele Callers, Office Incharge, English Teachers. ✆ 7995492034, 9014078404.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను / పేషంట్స్‌ను / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

తెదేపా బలోపేతానికి సమష్టి కృషి

సుగవాసి ప్రసాద్‌బాబును సత్కరిస్తున్న తెదేపా నాయకులు

సిద్దవటం, న్యూస్‌టుడే : తెదేపా బలోపేతానికి సమష్టి కృషి చేయాలని తెదేపా రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట, మాధవరం-1 గ్రామానికి చెందిన తెదేపా నాయకులు శుక్రవారం రాయచోటిలో సుగవాసిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. తెదేపా నాయకులందరూ ఒకే తాటిపై ఉండి పార్టీ అభివృద్ధికి పాటుపడేలా చర్యలు తీసుకోవాలని తెదేపా రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, భగవాన్‌రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు కిరణ్‌కుమార్, నియోజకవర్గ అధికార ప్రతినిధి రామ్మోహన్ ఆయన దృష్టికి తెచ్చారు. తెదేపా నాయకులు సుధామురళి, రవిశంకర్, చాంద్ బాషా, వెంకటాద్రి, శివానంద, చెంగయ్య పాల్గొన్నారు.

క్రీడలు స్నేహానికి వారధులు

వీరబల్లి, న్యూస్‌టుడే : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అజంతుల్లా, ఎస్ఐ సుస్మిత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో మండల టోర్నీని వారు ప్రారంభించి మాట్లాడారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా క్రికెట్ టోర్నీ నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. పోటీల్లో క్రీడా స్ఫూర్తి చాటాలన్నారు. గొడవలకు తావు లేకుండా చూడాలన్నారు. మండలం నుంచి 54 జట్లు పాల్గొన్నాయి. విన్నర్స్ జట్టుకు రూ.40 వేలు, రన్నర్స్ జట్టుకు రూ.25 వేలు నగదు బహుమతితోపాటు కప్పు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు వీర నాగిరెడ్డి, సుభాష్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, నిర్వాహకులు పాల్గొన్నారు.

రోడ్డుపై స్తంభం.. రాకపోకలకు ఆటంకం

బద్వేలు, న్యూస్‌టుడే : బద్వేలు ఎన్‌జీవో కాలనీలో రోడ్డు విస్తరణ చేశారే కానీ రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించకుండా వదిలేశారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మార్గంలో సాయిబాబా, ఓంకారేశ్వరుడు, దత్తాత్రేయస్వామి, అనంతపద్మనాభస్వామి ఆలయాలు, పురపాలక కార్యాలయం, నిరాశ్రయుల ఆశ్రమం, మహిళా మార్ట్, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, గ్యాస్ ఏజెన్సీ ఉన్నాయి. దీంతో ఈ మార్గం ఎప్పుడూ వాహనాలు, పాదచారులతో రద్దీగా ఉంటోంది. విద్యుత్తు స్తంభాలకు ఉన్న స్టే వైర్‌లు రోడ్డుపైనే ఉన్నాయి. రహదారిపై వెళ్లే వారికి ఇవి దగ్గరకు వచ్చే వరకూ కనిపించవు. ఏమాత్రం అజాగ్రత్త వహించినా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించాలని పుర ప్రజలు విద్యుత్తు శాఖాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

గుంతల దారితో ప్రయాణానికి చింతలు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : పోరుమామిళ్ల అంబేడ్కర్ సర్కిల్ నుంచి కమ్మవారిపల్లెకు ఉన్న రహదారి ప్రమాదకరంగా ఉంది. కి.మీ. మేర ఉన్న రహదారి పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి.. వర్షాలు పడితే గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు జరుగుతున్నాయి. తాత్కాలికంగా కంకర వేసినా అధిక సామర్థ్యం ఉన్న వాహనాల వల్ల రహదారిపై గుంతలు ఏర్పడుతున్నాయి. అధికారులు శాశ్వత పరిష్కారం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు, నాయకులు సుజిత్‌కుమార్, భాస్కర్‌రెడ్డి కోరుతున్నారు.

రహదారిపై ఉన్న గుంతలను చూపుతున్న పౌర హక్కుల నాయకులు

తెగిన కాలువ పునరుద్ధరణ.. నీరు విడుదల

సుండుపల్లి, న్యూస్‌టుడే : వై.ఆదినారాయణరెడ్డి పింఛ జలాశయం ఎడమ కాలువకు 25 క్యూసెక్కుల నీటిని గురువారం విడుదల చేశారు. గత సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు అయ్యవారి చెరువు రింగ్‌బండ్ తెగి వచ్చిన వరద ప్రవాహం కారణంగా చెరుకువాండ్లపల్లి సమీపంలో ఎడక కాలువ గట్టు తెగిపోయింది. అప్పటి నుంచి ఎడమ కాలువకు నీటి సరఫరా నిలిపేశారు. సుమారు రూ.8 లక్షల అంచనా వ్యయంతో కాలువ పనుల పునరుద్ధరణ పనులు పూర్తి కావడంతో రైతుల ఆకాంక్షల మేరకు సాగు నీటిని విడుదల చేశారు. కాలువ చివరన ఉన్న అత్తకోడళ్ల కుంటలోకి కాలువ నీరు చేరుతోంది. నీటి విడుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలువ పనరుద్ధరణ జరగని వైనంపై గత నెల 13న 'కాలువలకు కట్ట కాలం' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన విషయం విదితమే.

రీ సర్వేలో సమస్యలుంటే తెలపండి

భాగంపల్లి గ్రామ సభలో పట్టాదారు పాసుపుస్తకం అందిస్తున్న అధికారులు, నాయకులు

సుండుపల్లి, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆదేశం మేరకు రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పాసు పుస్తకాల పంపిణీ జరుగుతోందని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన తెలిపారు. గురువారం భాగంపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ రీసర్వే సందర్భంగా ఏమైనా సమస్యలుంటే దరఖాస్తు చేసుకుని పరిష్కారం పొందాలని రైతులకు తెలియజేశారు. అనంతరం పాసు పుస్తకాల పంపిణీ చేశారు. భాగంపల్లి గ్రామానికి సంబంధించి 186 పాసు పుస్తకాలు వచ్చాయని తహసీల్దారు మహబూబ్‌చాంద్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి శ్రీలత, తిమ్మసముద్రం సింగిల్ విండో అధ్యక్షుడు ఎం.రామనాథరెడ్డి, డీటీ వినీత్ రెడ్డి, వీఆర్వో రవిశంకర, తెదేపా మండల అధ్యక్షుడు సి.రమేశ్‌నాయుడు, రాష్ట్ర కార్యదర్శి సి.మహేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గోపవరం : మండలంలోని కాలువపల్లెలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే పూర్తయిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, గోపవరం తహసీల్దారు త్రిభువన్‌రెడ్డి, కాలువపల్లె సర్పంచి శ్రీనివాసులు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బద్వేలు : క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పుస్తకాలు రూపొందించడం వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఆర్డీవో చంద్రమోహన్ అన్నారు. బద్వేలు మండలం బయనపల్లెలో శుక్రవారం తహసీల్దారు ఉదయభాస్కర్ రాజుతో కలిసి రైతులకు పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ త్వరలో రీసర్వే పూర్తి చేసి మిగిలిన రైతులకు కూడా పట్టాదారు పుస్తకాలు అందిస్తామన్నారు.

కలసపాడు : మండలంలోని ఎగువతంబళ్లపల్లెలో శుక్రవారం రెవెన్యూ గ్రామసభ ఏర్పాటు నిర్వహించి ఎగువతంబళ్లపల్లె, దిగువతంబళ్లపల్లె, శింగరాయపల్లె గ్రామాల్లోని 25 మంది రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు.

బద్వేలు : బయనపల్లెలో పట్టాదారు పుస్తకం పంపిణీ చేస్తున్న ఆర్డీవో చంద్రమోహన్, పక్కన తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు

కార్యక్రమంలో తహసీల్దారు మధురవాణి, డిప్యూటీ తహసీల్దారు మోహన్‌రాజు, వీఆర్వో విజయకుమారి పాల్గొన్నారు.

తప్పులతో ఆగిన పంపిణీ

అట్లూరు : రైతులకు పంపిణీ చేయాల్సిన పట్టాదారు పాసుపుస్తకాలల్లో ఆధార్ నంబరు, కులం, చరవాణి నంబర్లు తప్పుగా నమోదు కావడంతో మండలంలోని ఎస్.వెంకటాపురంలో శుక్రవారం జరగాల్సిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఆగింది. తహసీల్దారు సుబ్బలక్షుమ్మ, డిప్యూటీ తహసీల్దారు శిరీష సమావేశంలో రైతులకు పంపిణీ సమయంలో తప్పులను గుర్తించారు. వాటిని సవరించి తర్వాత పంపిణీ చేస్తామని అధికారులు రైతులకు చెప్పడంతో వెనుదిరిగారు.

తపాలా ఉద్యోగి దుర్మరణం

తొట్టంబేడు, న్యూస్‌టుడే : గుర్తుతెలియని వాహనం ఢీకొని తపాలా ఉద్యోగి దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన శ్రీకాళహస్తి- తడ ప్రధాన రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వైఎస్ఆర్ కడప జిల్లా వీరబల్లి మండలం మట్లీ కృష్ణాపురానికి చెందిన రమణయ్య కుమారుడు **చందు** (22) సూళ్లూరుపేట సమీపంలోని కోటపోలూరు తపాలా కార్యాలయంలో బీపీవోగా చేస్తున్నారు. శుక్రవారం విధులు ముగించుకుని అతను తిరుపతిలోని అమమ్మ ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మార్గం మధ్యలో తొట్టంబేడు పీహెచ్‌సీ సమీపాన మలుపులో అతని ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. 108 సిబ్బంది క్షతగ్రాతుడ్ని శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించిన కొద్దిసేపటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అతని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

కలసపాడు, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏపీటీఎఫ్ కాలమానిని నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.వి. రమణ, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు పి.వి.కృష్ణారెడ్డి, ఎం.ప్రభాకర్‌రెడ్డి, కె.కృష్ణారెడ్డి, భూపాల్‌రెడ్డి, కె.ఎస్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట డివిజన్‌లోకి ఒంటిమిట్ట సర్కిల్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : రాజంపేట పోలీస్ డివిజన్ పరిధిలోకి ఒంటిమిట్ట సర్కిల్ కార్యాలయాన్ని మార్పు చేయాలని ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రతిపాదించారు. గత కొన్నేళ్లుగా ఒంటిమిట్ట సర్కిల్ పరిధిలో ఒంటిమిట్ట, నందలూరు, సిద్దవటం మండలాలు ఉండేవి. వైకాపా పాలనలో జిల్లాల పునర్విభజనలో భాగంగా పరిపాలన సౌలభ్యం కోసం 2022లో కడప డివిజన్‌లోకి మార్చేశారు. నందలూరు మండలాన్ని మాత్రం రాజంపేట గ్రామీణ సర్కిల్‌లోకి చేర్చారు. వైఎస్సార్ కడప జిల్లాలోకి రాజంపేట నియోజకవర్గాన్ని విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట సీఐ కార్యాలయాన్ని రాజంపేట డివిజన్ పరిధిలోకి చేర్చేలా వారం రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు రానున్నాయి. ఇప్పటికే ఇక్కడి పోలీస్ అధికారులకు సంకేతాలు అందాయి. మునపటిలా మూడు మండలాలను ఈ సర్కిల్‌లోకి చేర్చుతారా, రెండింటికే పరిమితం చేస్తారో చూడాలి.

రహదారి విస్తరణకు డిమాండ్

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : పోరుమామిళ్ల - బసన్నపల్లి మార్గంలో రహదారిని విస్తరించాలని సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ డిమాండు చేశారు. ఆ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ రహదారిలో వెళ్లే వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని చెప్పారు. అధికారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మస్తాన్, కేశవ, ప్రసాద్, శ్రీనివాసులు, హసన్‌వల్లి, జైపాల్, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిద్దాం

మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం గోవర్ధన్‌రెడ్డి, చిత్రంలో ఎంవీఐ వినోద్‌కుమార్

బద్వేలు ఆర్టీసీ గ్యారేజీలో మాట్లాడుతున్న ఎంవీఐ శేఖర్‌రావు, పక్కన ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్

బద్వేలు, న్యూస్‌టుడే : ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎంవీఐ శేఖర్‌రావు పేర్కొన్నారు. బద్వేలు ఆర్టీసీ గ్యారేజీలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ చోదకులు అతివేగంతో వెళ్లరాదన్నారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం మానాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అనుసరించి బస్సులు నడపాలన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్లే కీలకమన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్, చోదకులు, కండెక్టర్లు పాల్గొన్నారు.

రాజంపేట : వాహన చోదకులు భద్రత ప్రమాణాలు పాటిస్తే వారితోపాటు ప్రయాణికులు కూడా సురక్షితంగా గమ్యానికి చేరుకుంటారని ఎంవీఐ వినోద్‌కుమార్, ఆర్టీసీ డీఎం గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసీ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ గ్యారేజీలో కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముందు వెళుతున్న వాహనాలను అధిగమించే క్రమంలో ఎదురుగా వచ్చే వాటిని గమనించకపోయినా, వేగాన్ని అంచనా వేయడంలో పొరపాటు జరిగినా పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని బస్సులను నడిపితే ఇటు సంస్థకు మేలు, అటు ప్రయాణికులకు, మీకు మంచి జరుగుతుందన్నారు.

అయిదు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

సిద్దవటం, న్యూస్‌టుడే : మండలంలోని టక్కోలులో శుక్రవారం ఇసుక అక్రమంగా తరలిస్తున్న అయిదు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న కడప, ఉక్కాయపల్లె, మాచుపల్లె గ్రామాలకు చెందిన అయిదు ట్రాక్టర్లను పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పామని తహసీల్దారు తిరుమలబాబు తెలిపారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టరు నరసింహాప్రసాద్, పోలీసులు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

బంగారు గొలుసు చోరీ

రాజంపేట, న్యూస్‌టుడే : రాజంపేట పట్టణం నూనెవారిపల్లి నుంచి రైల్వేస్టేషన్ రోడ్డుకు వెళ్లే మార్గంలోని రామాలయం వద్ద శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వచ్చిన వ్యక్తి జ్యోతి అనే మహిళ మెడలోని గొలుసును లాక్కెళ్లాడు. మహిళ ఇంటికి వెళుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. గొలుసు బంగారం కాదు. అయినా దానికున్న పూసలు మాత్రం బంగారమని, సుమారు రూ.1.5 లక్ష విలువ చేస్తాయని బాధితురాలు పట్టణ పోలీసులకు తెలిపారు. ఈ మేరకు పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు.



కేఎస్ఆర్ఎంకు ఘన విజయం

కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) జట్టు 38 పరుగుల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. టాస్ గెలిచిన కేఎస్ఆర్ఎం జట్టు తొలుత బ్యాటింగ్ చేపట్టి పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. జట్టులో వి. గణేష్ 36 (4-ఫోర్లు, 1-సిక్స్), డి.గణేష్ 22 పరుగులు (4-ఫోర్లు) చేశారు. శ్రీశ్రీనివాస డిగ్రీ కళాశాల (మదనపల్లె) జట్టు బౌలర్ ఇమ్రాన్ రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం శ్రీశ్రీనివాస డిగ్రీ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 53 పరుగులు మాత్రమే చేయగలిగింది.

జట్టులో కిరణ్‌కుమార్ అజేయంగా 19 పరుగులు చేశాడు. కేఎస్ఆర్ఎం జట్టులో వి.గణేష్, జగదీష్, చైతన్య తలా ఒక్కో వికెట్ తీసుకున్నారు.

ఉత్కంఠ పోరులో ఆదిత్య గెలుపు

హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (మదనపల్లె) జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన గవర్నమెంట్ మెడికల్ కాలేజ (రిమ్స్, కడప) జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసింది. జట్టులో రమణ అజేయంగా 35 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశాడు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల బౌలర్ పార్థు సిద్ధార్థ 3 వికెట్లు తీసుకున్నాడు. ఆపై ఆదిత్య కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 9.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో తేజవర్ధన్ అజేయంగా 31 (4-ఫోర్లు), మహేష్ 21 పరుగులు చేశారు. గవర్నమెంట్ మెడికల్ కళాశాల జట్టు బౌలర్ అంజి రెండు వికెట్లు తీసుకున్నాడు.

గెలుపే లక్ష్యం.. హోరాహోరీ పోరాటం

కొనసాగుతున్న ఈనాడు క్రికెట్ పోటీలు

చెలరేగిన మన్సూర్.. గెలిచిన శ్రీసాయి జట్టు

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి) జట్టు పది ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 133 పరుగుల భారీ స్కోరు సాధించింది. జట్టులో మన్సూర్ అలీ అజేయంగా 68 పరుగులు (7-ఫోర్లు, 5-సిక్స్‌లు), పుష్పరాజ్ 28 పరుగులు (4-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. శ్రీవైష్ణవి డిగ్రీ కళాశాల (రాజంపేట) బౌలర్లు వెంకటేష్, రెహమాన్ చెరో వికెట్ తీసుకున్నారు. ఆపై శ్రీవైష్ణవి జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 59 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో వెంకటేశ్ అజేయంగా 18 పరుగులు చేశాడు. శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ జట్టులో సుహైల్ రెండు వికెట్లు తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ జట్టు 74 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

టాస్ వేసి పోటీలు ప్రారంభిస్తున్న ధనిక్ భారత్ సంస్థ ఏజీఎం శ్రీనివాసులురెడ్డి

కడప క్రీడలు, న్యూస్‌టుడే : ఈనాడు క్రికెట్ పోటీలు ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. యువ క్రికెటర్లు పోటీ పడి ఆడుతున్నారు. పలువురు బ్యాట్స్‌మెన్లు నిలకడగా రాణిస్తూ పరుగుల వరద పారిస్తున్నారు. బౌలర్లు సైతం అదే రీతిన రాణిస్తూ ఆకట్టుకుంటున్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రెజెంట్స్) ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 ఆధ్వర్యంలో కడప నగర శివారులోని కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం మైదానాల్లో క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ధనిక్ భారత్ జూనియర్ కాలేజ్, గుంటూరు ఏజీఎం పాలేటి శ్రీనివాసులురెడ్డి, మైదుకూరు ఆర్ఎం జి. రవికుమార్, ప్రొద్దుటూరు ఆర్ఎం ఎస్.సుబ్బారెడ్డి శుక్రవారం నాటి క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. సీనియర్ మెన్స్ విభాగంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో శుక్రవారం స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా మన్సూర్ అలీ, హమీద్, లోకేశ్ నిలిచారు.

EENADU SPORTS LEAGUE 2025

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

మన్సూర్ అలీ (68 పరుగులు నాటౌట్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

హమీద్ (43 పరుగులు)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

లోకేశ్ (4 వికెట్లు, 16 పరుగులు)

నేటి మ్యాచ్‌లు (03-01-2026) కేఎస్ఆర్ఎం గ్రౌండ్ (సీనియర్ మెన్స్) ● **ఉదయం 8.00 గంటలకు:** సీకాం డిగ్రీ కాలేజ్ (కడప) - అన్నమాచార్య (రాజంపేట) ● **ఉదయం 10.00 గంటలకు:** ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్ (మదనపల్లె) - గవర్నమెంట్ డెంటల్ కాలేజ్ (రిమ్స్), కడప ● **మధ్యాహ్నం 1 గంటకు:** శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి) - సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కాలేజ్ (కమలాపురం)

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner ఈనాడు.నెట్
TV Partner ETV BHARAT ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

రామిరెడ్డి ఫార్మసీ జట్టుదే గెలుపు

మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ఎన్‌బీ డిగ్రీ కళాశాల (బద్వేలు) జట్టు 9.5 ఓవర్లలో 67 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులో సుమంత్ 16, జిలాన్ 15 పరుగులు చేశారు. పి.రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (కడప) బౌలర్లు లోకేశ్ 4, పవన్ 3, నిఖిల్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం పి. రామిరెడ్డి ఫార్మసీ జట్టు 6.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో అబిరోజ్ అజేయంగా 21 పరుగులు (3-ఫోర్లు), లోకేశ్, ప్రేమ్‌సాయి చెరో 16 పరుగులు చేశారు. ఎస్ఆర్ఎన్‌బీ జట్టు బౌలర్లు ప్రశాంత్, శివతేజ చెరో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో పి.రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జట్టు 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

హమీద్ రాణింపు.. ఎస్ఆర్ఐటీ గెలుపు

మొదట బ్యాటింగ్ చేసిన అన్నమాచార్య (కడప) జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసింది. జట్టులో నవీన్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి అజేయంగా 66 పరుగులు (5-ఫోర్లు, 4-సిక్స్‌లు) చేశాడు. ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) బౌలర్లు సుబ్బు, దాదు చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం ఎస్ఆర్ఐటీ జట్టు బ్యాటింగ్ చేసి 8.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో హమీద్ 43 (3-ఫోర్లు, 4-సిక్స్‌లు), సంతోష్ అజేయంగా 24 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. అన్నమాచార్య జట్టు బౌలర్ రోహిత్ రెండు వికెట్లు తీసుకున్నాడు. హమీద్ రాణించడంతో ఎస్ఆర్ఐటీ జట్టు 7 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది.

శివాలయం నగల మాయంపై విచారణ ప్రారంభం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు నడిబొడ్డున ఉన్న శివాలయంలో నగల మాయంపై కర్నూలులోని దేవాదాయశాఖ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిగింది. విచారణకు అప్పటి శివాలయం ఈవో, జిల్లా సహాయక కమిషనర్ శంకరబాలాజీ, విశ్రాంత ఈవో రామచంద్రాచార్యులు అధికారులు హాజరయ్యారు. వారి వాదనలను రాతపూర్వకంగా డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్‌కు అందజేశారు. ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య నగల నివేదికల జాబితాను అధికారికి అందచేశారు. దాతలు ఇచ్చిన నగల వ్యవహారంలో జాప్యం చేయకుండా విచారణ పూర్తి చేసి త్వరగా తేల్చాలని ఆలయ ఛైర్మన్, పట్టణంలోని భక్తులు కోరుతున్నారు.

నోడల్ అధికారుల నియామకం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు, రానున్న అయిదేళ్ల ప్రగతి పనులను పర్యవేక్షణ చేయడానికి సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ స్థాయి విజన్ కార్యాచరణ ప్రణాళిక (సీవీఏపీ) రూపకల్పనలో కీలక పాత్ర పోషించాలని అందులో ప్రస్తావించారు. కడపకు మనోజ్‌రెడ్డి (నగరపాలక కమిషనర్), కమలాపురానికి పి. జాన్ ఇర్విన్ (కడప ఆర్డీవో), మైదుకూరుకు బి.ఆదిశేషారెడ్డి (డ్వామా పీడీ), బద్వేలుకు ఎ.చంద్రమోహన్ (ఆర్డీవో), జమ్మలమడుకు ఎ. సాయిశ్రీ (ఆర్డీవో), ప్రొద్దుటూరుకు సి.ఓబులమ్మ (జడ్పీ సీఈవో), పులివెందులకు డి.రాజ్యలక్ష్మి (పీడీ, డీఆర్‌డీఏ), రాజంపేటకు హెచ్.ఎస్.భావన (సబ్ కలెక్టర్)ను నియమించారు. మండల, డివిజన్ స్థాయి అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి కార్యాచరణను సిద్ధం చేయాల్సి ఉంటుంది.

GOVERNMENT MEDICAL COLLEGE, KADAPA
EMPLOYMENT NOTIFICATION
Applications are invited from the eligible candidates for recruitment of various Paramedical and Other posts under the control of DME, A.P., Vijayawada to work in IMH, Kadapa and CCC, GGH, Kadapa on Contract/Outsourcing basis in two Notifications. For further details visit on 03.01.2026 https://kadapa.ap.gov.in/
Sd/- Dr. T.Jamuna, M.D., Principal/Addl. DME, Kadapa.
Sd/- Collector & District Magistrate & DSC Chairman, Kadapa.

గండికోట ఉత్సవాలకు సన్నద్ధం

ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో సాయిశ్రీ, డీఎస్పీ వెంకటేశ్వరరావు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గండికోట కీర్తిని చాటి చెప్పేలా ఈ నెల 11వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆర్డీవో సాయిశ్రీ శుక్రవారం పరిశీలించారు. గండికోట ప్రాంగణం, వాహనాల పార్కింగ్, ఫుడ్‌కోర్ట్, స్టాల్స్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాలను చూశారు. ఉత్సవాలకు వచ్చే అతిథులు, పర్యాటకులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను వీలైనంత త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆర్డీవో వెంట డీఎస్పీ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
రెడ్డి అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు రెడ్డి అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జనవరి 03న), రేపు (ఆదివారం, జనవరి 04న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు
● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

టీఎన్ఎస్ఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

కాలమానిని ఆవిష్కరిస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: కొత్త ఏడాదికి సంబంధించిన టీఎన్ఎస్ఎఫ్ క్యాలెండర్‌ను శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి నవీన్ రాయల్, జిల్లా అధికార ప్రతినిధి సిద్ధార్థ్, నియోజకవర్గం అధ్యక్షుడు మహేష్, సభ్యులు పాల్గొన్నారు. ● తెదేపా జిల్లా అధ్యక్షుడిగా భూపేష్‌రెడ్డి నియామకమైన సందర్భంగా ప్రొద్దుటూరుకు చెందిన నాయకులు శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, టౌన్‌బ్యాంకు ఛైర్మన్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు సిద్ధం

జమ్మలమడుగు: ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జమ్మలమడుగులోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మైదానం సిద్ధమైంది. అయిదు రోజులపాటు జాతీయ స్థాయి అండర్-14 బాలికల వాలీబాల్ పోటీలను ఘనంగా నిర్వహిస్తామని ఆర్గనైజింగ్ కార్యదర్శులు ప్రసాద్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు మాట్లాడారు. హెచ్ఎం బసిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పీడీలు అంకాల్‌రెడ్డి, హేమాంబ రెడ్డి, పీఈటీలు పాల్గొన్నారు.

నూనె గింజల సాగు లాభదాయకం

మాట్లాడుతున్న శాస్త్రవేత్త శిల్పకళ, చిత్రంలో అధికారులు

కొండాపురం, న్యూస్‌టుడే: నూనె గింజల సాగు అన్నదాతలకు అన్ని విధాలా లాభదాయకమని, పంటల మార్పిడి కింద ఈ పంటలను సాగు చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శిల్పకళ సూచించారు. శుక్రవారం రేగడిపల్లె గ్రామంలో ఏడీఏ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ నూనె గింజల ఉత్పత్తి పథకం గురించి రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోయా చిక్కుడు సాగు గురించి, పంటలో వచ్చే చీడపీడల నివారణ, విత్తనశుద్ధి ప్రాముఖ్యతను వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూనె గింజల సాగు విస్తీర్ణాన్ని పెంచాలనే ఉద్దేశంతో సోయాచిక్కుడు, ఆముదం విత్తనాలను రైతులకు ఉచితంగా ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు సాగు చేసినపంటలను ఈ-పంటలో నమోదు చేసుకోవాలని ఏడీఏ తెలిపారు. తద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏవో రామాంజులరెడ్డి, ఏఈవో రమేష్, నాయకులు బాలనాగేశ్వరరెడ్డి, పీవీ నరసింహారెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భూసార పరీక్ష చేయించుకోవాలి

మాట్లాడుతున్న డీఏవో చంద్రానాయక్

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని వ్యవసాయశాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ రైతులకు సూచించారు. ప్రొద్దుటూరు ఏడీఏ కార్యాలయంలో నూనె గింజల జాతీయ పథకం కింద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ అనితా, ఎంఏవో వరహరికుమార్, కేవీకే సమన్వయ కర్త అంకయ్య పాల్గొన్నారు.

నిర్వహణలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకు నిర్వహణపై అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో శుక్రవారం పురపాలక సంఘం అనంతపురం ప్రాంతీయ డైరెక్టర్ నాగరాజు విచారణ చేపట్టారు. బంకు ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఆదాయం, వ్యయాలు, కొనుగోలు తదితర ఆర్థిక అంశాలపై 450 పేజీలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. పెట్రోలు బంకు నిర్వహణలో అవినీతి చేసినట్లు ప్రాథమికంగా విచారణలో తేలితే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రత్యేక బృందంతో విచారణ చేయించి పూర్తి సమాచారంతో పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి నివేదిక పంపిస్తామని స్పష్టం చేశారు. అనంతరం డంపింగ్‌యార్డును పరిశీలించారు. ఆర్డీ వెంట ఇన్‌ఛార్జి కమిషనర్, పురపాలక ఇంజినీరు శ్రీనివాసులు, సహాయ కమిషనర్ మంజునాథ్‌గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న పురపాలక ప్రాంతీయ డైరెక్టర్ నాగరాజు

జాతీయ రహదారి విస్తరణకు ప్రతిపాదన / ఆక్రమణదారులకు తాఖీదులు జారీ

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు- జమ్మలమడుగు- మైదుకూరు పరిధిలోని 67వ జాతీయ రహదారి విస్తరణ పనులకు ఎన్‌హెచ్ ఇంజినీర్లు ప్రతిపాదించారు. జాతీయ రహదారి భద్రతా నిబంధనల మేరకు ఇటీవల నివేదికను ఆ శాఖ ఉన్నతాధికారులకు పంపారు. జమ్మలమడుగు నుంచి పెద్దశెట్టిపల్లె (ప్రొద్దుటూరు), కొత్తపల్లె కూడలి నుంచి విశ్వనాథపురం (మైదుకూరు) సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డు వరకు 2 మీటర్ల చొప్పున రహదారి విస్తరణకు గతంలోనే భూములను సేకరించారు. ప్రస్తుతం 7 మీటర్లతో డివైడర్లకు ఇరువైపులా నాలుగు వరుసల దారి ఉండగా అదనంగా మరో 4 మీటర్లు వెడల్పు చేయనున్నారు. దీంతో ఎన్‌హెచ్ పరిధిలోని స్థలాల్లో ఏర్పాటు చేసుకున్న 30 అక్రమ కట్టడాలను పక్కాగా గుర్తించి ఆక్రమణదారులకు తాఖీదులు జారీ చేశారు. వీటిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని డీఈ హెచ్చరించారు. ● కొత్తపల్లె కూడలి నుంచి విశ్వనాథపురం వరకు ఆక్రమణలను నిర్ధారించారు. మిగిలిన రహదారులు ఎంత మేరకు ఆక్రమించారో సర్వేలో గుర్తించడానికి ఎన్‌హెచ్ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని లింగాపురం, మూలవారిపల్లె సమీపంలో ఇళ్ల ప్రహరీలు, ర్యాంపులు, రేకుల వరండాలను ఏర్పాటు చేసుకున్న ఆక్రమణదారులకు తాఖీదులు జారీ చేశారు. ● ఈ విషయమై ఎన్‌హెచ్ డీఈ చంద్రశేఖర్‌రెడ్డిని వివరణ కోరగా శాఖాపరంగా పక్కాగా నిర్ధారించిన 30 మంది ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చామన్నారు. మిగిలిన చోట్ల వీఆర్వోల సర్వే ద్వారా గుర్తించడానికి కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. రహదారి విస్తరణకు ప్రతిపాదనలు పంపామని ఆమోదం రాగానే వీటి పనులు చేస్తామని స్పష్టం చేశారు.

లింగాపురం సమీపంలోని జాతీయ రహదారి స్థలంలో అక్రమ నిర్మాణం

పక్కాగా పదో తరగతి ప్రణాళిక

కడప విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న కార్యాచరణ ప్రణాళికను అన్ని కేజీబీవీలలో పక్కాగా అమలుచేయాలని జిల్లా సమగ్రశిక్ష అదనపు పథక సమన్వయకర్త (ఏపీసీ) ప్రేమంతకుమార్ అన్నారు. కడప నగరంలో శుక్రవారం జిల్లాలోని కేజీబీవీ ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. ఉత్తమ కేజీబీవీ ఉపాధ్యాయులకు శనివారం సావిత్రిబాయి పులే అవార్డులు ఇవ్వనున్నామన్నారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD
ఇండియన్ బ్యాంక్
రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప, హౌసింగ్ బోర్డు కాలనీ, మారుతీనగర్, కడప., ఆం.ప్ర.
స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, దిగువ వివరించబడిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప,(సెక్యూర్డ్ క్రెడిటర్)కు తనఖా పెట్టడం జరిగింది. సదరు ఆస్తులను ఇండియన్ బ్యాంక్,రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప,(సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. బ్యాంక్‌నకు చెల్లించ వలసిన మొత్తాన్ని వసూలు చేయడానికి దిగువ వివరించబడిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.21.01.2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.
1. శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్, (ఋణగ్రహీత, పార్టనర్ & తనఖాదారు), తండ్రి : శ్రీ షేక్ అబ్దుల్ సత్తార్, చిరునామా 1 : డోర్ నెం.8/188-1, అల్మాస్‌పేట, కడప-516001. చిరునామా 2 : 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
2. శ్రీమతి షేక్ మల్లిక షహజ్ (సహ-ఋణగ్రహీత), భర్త : శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్, చిరునామా 1 : డోర్ నెం.8/188-1, అల్మాస్‌పేట, కడప-516001. చిరునామా 2 : 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
3. శ్రీమతి షేక్ రుబియాన్ (సహ-ఋణగ్రహీత), భర్త : మహమ్మద్ సిరాజుద్దీన్, చిరునామా : 39/650-16-3, పక్కీర్ పల్లి, కేశవ రెడ్డి కళాశాల పక్కన, చిన్న చౌక్, కడప, ఆం.ప్ర.-516001.
4. శ్రీమతి షేక్ నవైలా మహీన్, (ఋణగ్రహీత), తండ్రి: షేక్ మొహమ్మద్ నవీద్, చిరునామా : 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001.
5. మెస్సర్స్ MDH పవర్ గేర్స్ (ఋణగ్రహీత), చిరునామా: 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
6. శ్రీమతి ఫిరోజా షాహీన్ (హామీదారు), భర్త : యస్.అబ్దుల్ సత్తార్, చిరునామా : 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
బకాయి మొత్తం: తేది.29-12-2025 నాటికి: రూ.11,77,59,767.00/- (అక్షరాలా పదకొండు కోట్ల డెబ్బై ఏడు లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + మరియు తేది.30-12-2025 నుండి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.
స్థిరాస్తుల వివరములు : ఆస్థి-1 : కడప జిల్లా & కడప టౌన్, ఆల్మాస్‌పేట, గూడూరు గ్రామ పరిసరాలలో గల సర్వే నెం.351/1 లో సంగం ఫంక్షన్ హాల్ ఎదురుగా, డి.నెం.8/188-1 వద్ద 2468.4 చ.గ.లు విస్తీర్ణం గల స్థలములోని భవనము శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్ గారికి చెందినది.
స్థలము ఏరియా : ఎ.0.51 సెంట్లు లేదా 2468.4 చ.గ.లు
హద్దులు: ఎల్‌యస్ఆర్ మరియు డాక్యుమెంట్ ప్రకారం: తూర్పు: సాయిపేట రోడ్డుకు మార్గము, పడమర: హక్కుదారుల ఆస్థి, ఉత్తరం: యస్.సనాయుల్లా గారి స్థలము, దక్షిణం: హక్కుదారుల ఆస్థి.
హద్దులు: ఈవిఆర్ ప్రకారం: తూర్పు : సాయిపేట రోడ్డుకు మార్గము, పడమర : అబ్దుల్ సత్తార్ గారి స్థలము, ఉత్తరం : యస్.సనాయుల్లా గారి స్థలము, దక్షిణం : అబ్దుల్ సత్తార్ గారి స్థలము.
రిజర్వు ధర : రూ.11,79,00,000/- ధరావతు : రూ.1,17,90,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ.1,00,000/- ఆస్థి ఐడి నెం.: IDIB7424195689
పైన పేర్కొన్న ఆస్తులపై ముందస్తు రుణ భారలు: లేవు
ఇ-వేలం తేది & సమయం: 21-01-2026 ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం గం.04.00
ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నంబర్ 8291220220, ఇమెయిల్ ID : -support.BAANKNET@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్‌లకు కాల్ చెయ్యగలరు.
PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి support.BAANKNET@psballiance.com ని సంప్రదించండి. అస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.8291220220 ని సంప్రదించండి.
బిడ్డర్లు https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నపుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.
సంప్రదించండి: 1) అధీకృత అధికారి, శ్రీ మనీష్‌కుమార్, ఫోన్ నెం.94906 90276, బ్రాంచ్ మేనేజర్: శ్రీ టి.రామలింగయ్య, ఫోన్: 7901424694
తేది: 30.12.2025, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

EENADU e Classifieds
BUSINESS SERVICES
JOBS
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆7382114647.
Mr. Korra's English & English PDTR Branch Wanted Tele Callers, Office Incharge, English Teachers. ✆ 7995492034, 9014078404.
ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663
TO LET
COMMERCIAL
సిద్ధవటం కోర్టు సమీపమున మెయిన్ రోడ్డులో ఉషా గార్డెన్, ఫంక్షన్ హాలు, రూములు బాడుగకు గానీ లీజుకు ఇవ్వబడును. Cell : 9949741939.
ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, పక్కన నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి ప్రజల ఉన్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం వారికి ప్రయోజనాలు చేకూర్చే చర్యలు చేపడుతోందని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి అన్నారు. స్థానిక తన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రూ.వేల కోట్ల అదనపు ఆర్థిక భారాన్ని భరించి విద్యుత్తు ఛార్జీలను తగ్గించిందన్నారు. కానిస్టేబుళ్ల నియామకాన్ని పారదర్శకంగా చేపట్టిందన్నారు. నాయకులు రామునాయుడు, కామిశెట్టి బాబు, టప్పా మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమతో ఉపాధి అవకాశాలు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు మండల పరిధిలోని కన్యతీర్థం వద్ద ఉక్కు శిలాఫలకాలను, శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా తీవ్రంగా వెనుకబడిన ప్రాంతమని, పరిశ్రమలు లేకపోవడంతో నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని మండిపడ్డారు. రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు, ప్రజాప్రతినిధులు కలిసి ఉక్కు పరిశ్రమ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు శ్యామ్‌ప్రసాద్, వెంకటరమణ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్తపల్లె పంచాయతీలోని రాజరాజేశ్వరి కాలనీలో రూ.కోటి నిధులతో సిమెంటు రహదారుల ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. కాలనీలో మురుగు కాలువల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు అవసరమైన మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. సోములవారిపల్లెలో రూ.5 లక్షలతో ఏర్పాటైన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, తెదేపా నాయకులు పంచాయతీ అధికారులు, సిబ్బందిపై ఫిర్యాదు చేశారు. వివిధ అవసరాల నిమిత్తం కార్యాలయానికి వెళ్తే సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగులు జవాబుదారీతనంతో బాధ్యతగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, సర్పంచి శివచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, కార్యదర్శి నరసింహులు, తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి చిత్రంలో తెదేపా నాయకులు

అన్నదాతకు ఆలంబన..
భూమికి రక్షణ

ప్రొద్దుటూరు గ్రామీణ, జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, చాపాడు, దువ్వూరు, కొండాపురం, జి.మఠం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు శుక్రవారం నుంచి పంపిణీ చేసింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రీసర్వే చేపట్టారు. ఈ ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రంతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు అందించారు. రీసర్వేలో లోపాలను సరిదిద్దలేదు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గాల వ్యాప్తంగా ఆయా సచివాలయాల్లో రైతులకు పాసు పుస్తకాలు అధికారులు, నాయకులు అందిస్తున్నారు. ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె, చాపాడు మండలం అన్నవరం సచివాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు పాల్గొన్నారు. జమ్మలమడుగు మండలం కొత్తగుంటపల్లెలో రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలను తెదేపా జిల్లా భూపేష్ రెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ పంపిణీ చేశారు.

✧ లబ్ధిదారులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లెలో రైతుకు పట్టాదారు పాసుపుస్తకాన్ని అందజేస్తున్న డీఆర్వో విశ్వేశ్వరనాయుడు

రాజముద్రతో ఇవ్వడం సంతోషం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్ చిత్రంతో కూడిన పాసుపుస్తకాలను మంజూరు చేశారు. అయితే ప్రస్తుతం రాజకీయ నాయకుల చిత్రాలు లేకుండా రాజముద్రతో ఇవ్వడం సంతోషంగా ఉంది. **- పి.లక్ష్మిదేవి, గుడిపాడు, దువ్వూరు మండలం**

రీసర్వేలోనూ తప్పులే



గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో చాలా తప్పులున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా రాజముద్రతో పాసు పుస్తకాలు అందజేశారు. **- వెంకటరామిరెడ్డి, తిమ్మాపురం, కొండాపురం మండలం**

కర్షకులకు భరోసా

భూ యాజమాన్య హక్కు పత్రం, కొత్త పాసు పుస్తకాల పంపిణీతో రైతులకు భరోసా లభించింది. పాత పుస్తకాలతో బ్యాంకుల్లో రుణం తీసుకోవాలన్నా, పొలం క్రయవిక్రయాలకు ఇబ్బందులు ఉండేవి. రాజముద్రతో కొత్త పుస్తకాలు ఇవ్వడంతో ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడింది. **- బాలగుర్రప్ప, కొత్తగుంటపల్లె, జమ్మలమడుగు మండలం**

దారి సౌకర్యం కల్పించాలని నిరసన

ఆందోళన చేస్తున్న భాజపా, రైతు సేవా సంఘం ప్రతినిధులు

మైదుకూరు, న్యూస్‌టుడే : మండలంలోని ఎల్లమ్మతల్లి దేవత ఆలయానికి దారి సౌకర్యం కల్పించాలని భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాచనూరు సుబ్బరాయుడు డిమాండు చేశారు. ఈ నెల 5వ తేదీలోగా సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం ఆలయం వద్ద భాజపా, రైతు సేవా సంఘం ప్రతినిధులు భక్తులతో చర్చించారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఎల్లమ్మ ఆలయానికి దారి లేకుండా కొందరు ఆక్రమించారని, భక్తుల రాకపోకలకు సమస్య సృష్టించడంపై నిరసన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం

చదువులబాబు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గుంటూరులో ఈ నెల 3, 4, 5 వరకు జరగనున్న మూడో తెలుగు ప్రపంచ మహా సభలో పాల్గొనేందుకు కేంద్ర అకాడమీ విభాగ బాలసాహిత్య పురస్కార గ్రహీత డీకే చదువుల బాబుకు ఆహ్వానం దక్కింది. ఈ మేరకు సదస్సులో వక్తగా ఉపన్యాసం చేసేందుకు అవకాశం కల్పించినట్లు శుక్రవారం ఆయన చెప్పారు.

ఉపకార వేతనాలతో విద్యార్థులకు సాయం

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతిభావంతులైన పేద విద్యార్థుల ఉన్నత చదువులను ప్రోత్సహించడానికి శ్రీమత్ పెద్ద అహోబిళ తొగటవీర క్షత్రియ సేవా సంఘం అన్నసత్రం ఆధ్వర్యంలో రూ.21 లక్షల ఆర్థిక సాయం చేయనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పల్లా శేషయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక వస్త్రభారతి సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారుల ఆహ్వాన పత్రాలను విడుదల చేశారు. 130 మంది బీటెక్ విద్యార్థులకు రూ.15 వేల చొప్పున, ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు రూ.50 వేలు చొప్పున మొత్తం రూ.21 లక్షల ఉపకార వేతనాలను ఈ నెల 4న స్థానిక వసంతపేటలోని తొగటవీర క్షత్రియ కల్యాణమండపంలో అందజేస్తామన్నారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు కంభం చిన్నపుల్లయ్య, కోశాధికారి నాగమయ్య, పల్లా శంకరనారాయణ, సలహాదారు చిమ్మని చౌడయ్య పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రాలను విడుదల చేస్తున్న సంఘం ప్రతినిధులు

వాహనదారులు నిబంధనలు పాటించాలి

మైదుకూరు, న్యూస్‌టుడే : శిరస్త్రాణం ఆవశ్యకతను చాటిచెబుతూ ముద్రించిన కరపత్రాలను శుక్రవారం మైదుకూరులో డీఎస్పీ జి.రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం సందర్భంగా బద్వేలు ఎంవీఐ శేఖర్‌రావు, పట్టణ సీఐ రమణారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టరు చిరంజీవితో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలని డీఎస్పీ సూచించారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీఎస్పీ రాజేంద్రప్రసాద్, అధికారులు

తాగునీటి వృథా.. ఎవరికీ పట్టదా..!

నీటి విలువ దాహం వేసినప్పుడు మాత్రమే బాగా తెలుస్తుంది. నీళ్లు వస్తున్నాయి కదా అని వృథా అవుతున్నా పట్టించుకోకపోతే అవి లేని రోజు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మైలవరం మండలం తొర్రివేములలో ట్యాంకు లేకపోవడంతో మోటారు నుంచి గంటల తరబడి నీరు వృథాగా పోతోంది. వచ్చే వేసవి కాలం దృష్ట్యా నీటిని వృథా కాకుండా చూడాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మైలవరం**

జమ్మలమడుగు ఉప కారాగారం తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి భార్గవి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక పాత బస్టాండ్‌లోని ఉప కారాగారాన్ని జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. సబ్ జైలును పరిశీలించి ఖైదీలతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దస్త్రాలను తనిఖీ చేసి స్టోర్ రూముతోపాటు వంటశాలను పరిశీలించారు. కార్యక్రమంలో జైలర్ హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

ప్రొద్దుటూరులో కోలాట నృత్యప్రదర్శన

మైదుకూరులో ప్రదర్శనగా వస్తున్న నాయీబ్రాహ్మణులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరంలో శుక్రవారం రాత్రి నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించారు. త్యాగరాజు చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఊరేగించారు. కళాకారుల వేంకటేశ్వర స్వామి వేషధారణ, కోలాట నృత్యం స్థానికులను ఆకట్టుకుంది.

మైదుకూరు, న్యూస్‌టుడే : వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి చిత్రపటంతో శుక్రవారం మైదుకూరులో నాయీబ్రాహ్మణులు ఊరేగింపు నిర్వహించారు. నాయీబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన వారు ప్రదర్శన చేశారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని డిమాండ్

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక, ప్రాథమిక ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ పేరుతో తీవ్ర ఒత్తిడికి గురిచేయడం తగదని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లు రఘునాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పోట్లదుర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సంఘం తరఫున మల్లు రఘునాథ్‌రెడ్డి పదోతరగతి విద్యార్థులకు మెటీరియల్ అందచేశారు.

మైదుకూరు : పదో తరగతి చదువుతున్న మైదుకూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు భూమిరెడ్డి రాములమ్మ ఛారిటబుల్ ట్రస్ట్, హెచ్‌సీసీ ఆసుపత్రి సహకారంతో శుక్రవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు గోశెట్టి రామమోహన్, సేవా సంస్థ ప్రతినిధులు కోగటం కొండారెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల: పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లు రఘునాథ్‌రెడ్డి

సర్వసభ్య సమావేశం 6న

ఖాజీపేట, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 6వ తేదీ ఉదయం 10.30 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివిజా సంపతి తెలిపారు. సమావేశానికి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: గంజాయి, మత్తు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని రెండో పట్టణ సీఐ ప్రసాద్‌రావు సూచించారు. నగరంలోని యానాది కాలనీలో ఈగల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు వల్ల యువత తమ జీవితాలను పాడు చేసుకుంటోందన్నారు. ఎన్‌డీపీఎస్ చట్టాలు, శిక్షలు చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

మైదుకూరు, న్యూస్‌టుడే : ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మైదుకూరు తాలూకా యూనిట్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. సంఘ తాలూకా అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాటాల నరసింహ ప్రతాప్ ఆధ్వర్యంలో స్థానిక పురపాలక కార్యాలయంలో కమిషనర్ వై.రంగస్వామి, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్‌నాయుడు, ఏవో నాగేంద్రబాబు, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీవో చైతన్య చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం ప్రతినిధులు వీరాంజనేయులు, పి.రుద్రయ్య, బి.హర్షవర్ధన్‌రాజు, పవన్‌కుమార్, విజ్జి వినీత్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చాపాడులో కాలమానిని, డైరీని ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

చాపాడు : ఎస్టీయూ నూతన కాలమానిని, డైరీలను శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవోలు రవిశంకర్, వంశీకృష్ణ ఆవిష్కరించారు. ఎస్టీయూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శీను, సంఘ నేతలు సుబ్బరాయుడు, చంద్రశేఖర్, బాలసుబ్రహ్మణ్యం, వెంకటరమణ, నందగోపాల్, చెన్నారెడ్డి, కృష్ణయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొత్త ఏడాదిలో ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

మైదుకూరులో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న పురపాలక కమిషనర్ రంగస్వామి, ఉద్యోగులు

ప్రాథమిక పాఠశాలగానే కొనసాగింపు

చాపాడు, న్యూస్‌టుడే: పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రభుత్వం చియ్యపాడు ఎస్సీ కాలనీ బడిలో 1, 2 తరగతులను ఉంచి 3, 4, 5 తరగతులను ప్రధాన పాఠశాలలో విలీనం చేసింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు గత ఆరు నెలలుగా ఆందోళనలు చేశారు. ఎక్కువ మంది విద్యార్థులు కాలనీలో ఉండగా, తమ ప్రమేయం లేకుండా విలీనం చేశారని జిల్లా కలెక్టరు కార్యాలయానికి వెళ్లి నిరసనలు చేపట్టారు. ఎట్టకేలకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు స్పందించి 1 నుంచి 5 తరగతులు ప్రాథమిక పాఠశాలగా గుర్తిస్తూ అనుమతులు మంజూరు చేశారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

మైదుకూరు, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని లెక్కలవారిపల్లె ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 75 మందికి కంటి పరీక్షలు చేశారు. 23 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. సర్పంచి లెక్కల జయభారత్‌రెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ మహబూబ్‌బాషా సహకారంతో నిర్వహించిన శిబిరంలో వైద్యురాలు సుజాత, సాంకేతిక నిపుణుడు షబ్బీర్ పాల్గొని కంటి పరీక్షలు చేశారు.

వ్యాపారుల మధ్య ఘర్షణ

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో కొంత మంది వ్యాపారుల ఆగడాలు మితిమీరుతున్నాయి. శుక్రవారం భక్తులు టెంకాయలు కొనే క్రమంలో వ్యాపారుల మధ్య ఘర్షణ జరిగింది.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

పెద్దముడియం, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన ఓబన్న ఈ నెల 1న రాత్రి హత్యాచారయత్నం చేసిన ఘటనపై బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుబ్బారావు తెలిపారు.

విద్యుత్తు బకాయిలు రద్దు చేయాలి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ, చేనేత విద్యుత్తు బకాయిలను రద్దు చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ మాజీ కమిటీ సభ్యుడు మేకల ఆంజనేయులు కోరారు. శుక్రవారం స్థానిక ఎస్సీ కాలనీలో విద్యుత్తు శాఖ అధికారులు జనంబాట కార్యక్రమంలో పట్టణ ఇన్‌ఛార్జి విద్యుత్తుశాఖ ఏఈ ఈశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఈ బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాలని పురపాలక అనంతపురం రీజనల్ డైరక్టర్ నాగరాజుకు సీఐటీయూ అనుబంధ సంస్థ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వినతిపత్రాన్ని అందచేశారు. మృతి చెందిన కార్మికుల స్థానంలో ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.2లక్షలు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలు త్వరగా ఇప్పించాలని కోరారు. సంఘ నాయకులు సాల్మన్, గుర్రమ్మ, రమాదేవి, ప్రసన్న, ప్రవీణ్, నరసింహులు, నీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేఎస్ఆర్ఎంకు ఘన విజయం

కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల (కడప) జట్టు 38 పరుగుల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. టాస్ గెలిచిన కేఎస్ఆర్ఎం జట్టు తొలుత బ్యాటింగ్ చేపట్టి పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. జట్టులో వి.గణేష్ 36 (4-ఫోర్లు, 1-సిక్స్), డి.గణేష్ 22 పరుగులు (4-ఫోర్లు) చేశారు. శ్రీశ్రీనివాస డిగ్రీ కళాశాల (మదనపల్లె) జట్టు బౌలర్ ఇమ్రాన్ రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం శ్రీశ్రీనివాస డిగ్రీ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 53 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో కిరణ్‌కుమార్ అజేయంగా 19 పరుగులు చేశాడు. కేఎస్ఆర్ఎం జట్టులో వి.గణేష్, జగదీష్, చైతన్య తలా ఒక్కో వికెట్ తీసుకున్నారు.

ఉత్కంఠ పోరులో ఆదిత్య గెలుపు

హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (మదనపల్లె) జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన గవర్నమెంట్ మెడికల్ కాలేజి (రిమ్స్, కడప) జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసింది. జట్టులో రమణ అజేయంగా 35 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశాడు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల బౌలర్ పార్థు సిద్ధార్థ 3 వికెట్లు తీసుకున్నాడు. ఆపై ఆదిత్య కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 9.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో తేజవర్ధన్ అజేయంగా 31 (4-ఫోర్లు), మహేష్ 21 పరుగులు చేశారు. గవర్నమెంట్ మెడికల్ కళాశాల జట్టు బౌలర్ అంజి రెండు వికెట్లు తీసుకున్నాడు.

గెలుపే లక్ష్యం.. హోరాహోరీ పోరాటం

కొనసాగుతున్న ఈనాడు క్రికెట్ పోటీలు

చెలరేగిన మన్సూర్.. గెలిచిన శ్రీసాయి జట్టు

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి) జట్టు పది ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 133 పరుగుల భారీ స్కోరు సాధించింది. జట్టులో మన్సూర్ అలీ అజేయంగా 68 పరుగులు (7-ఫోర్లు, 5-సిక్స్‌లు), పుష్పరాజ్ 28 పరుగులు (4-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. శ్రీవైష్ణవి డిగ్రీ కళాశాల (రాజంపేట) బౌలర్లు వెంకటేష్, రెహమాన్ చెరో వికెట్ తీసుకున్నారు. ఆపై శ్రీవైష్ణవి జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 59 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో వెంకటేశ్ అజేయంగా 18 పరుగులు చేశాడు. శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ జట్టులో సుహైల్ రెండు వికెట్లు తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ జట్టు 74 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

టాస్ వేసి పోటీలు ప్రారంభిస్తున్న ధనిక్ భారత్ సంస్థ ఏజీఎం శ్రీనివాసులరెడ్డి

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఈనాడు క్రికెట్ పోటీలు ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. యువ క్రికెటర్లు పోటీ పడి ఆడుతున్నారు. పలువురు బ్యాట్స్‌మెన్లు నిలకడగా రాణిస్తూ పరుగుల వరద పారిస్తున్నారు. బౌలర్లు సైతం అదే రీతిన రాణిస్తూ ఆకట్టుకుంటున్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రెజెంట్స్) ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 ఆధ్వర్యంలో కడప నగర శివారులోని కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం మైదానాల్లో క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ధనిక్ భారత్ జూనియర్ కాలేజ్, గుంటూరు ఏజీఎం పాలెటి శ్రీనివాసులురెడ్డి, మైదుకూరు ఆర్ఎం జి.రవికుమార్, ప్రొద్దుటూరు ఆర్ఎం ఎస్.సుబ్బారెడ్డి శుక్రవారం నాటి క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. సీనియర్ మెన్స్ విభాగంలో జరిగిన ఈ పోటీల్లో శుక్రవారం స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా మన్సూర్ అలీ, హమీద్, లోకేశ్ నిలిచారు.

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

మన్సూర్ అలీ (68 పరుగులు నాటౌట్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

హమీద్ (43 పరుగులు)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

లోకేశ్ (4 వికెట్లు, 16 పరుగులు)

నేటి మ్యాచ్‌లు (03-01-2026) కేఎస్ఆర్ఎం (గ్రౌండ్ (సీనియర్ మెన్స్) ● ఉదయం 8.00 గంటలకు: సీకాం డిగ్రీ కాలేజ్ (తిరుపతి) - అన్నమాచార్య (రాజంపేట) ● ఉదయం 10.00 గంటలకు: ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్ (మదనపల్లె) - గవర్నమెంట్ డెంటల్ కాలేజ్ (రిమ్స్), కడప ● మధ్యాహ్నం 1 గంటకు: శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (రాయచోటి) - సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కాలేజ్ (కమలాపురం)

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

హమీద్ రాణింపు.. ఎస్ఆర్ఐటీ గెలుపు

మొదట బ్యాటింగ్ చేసిన అన్నమాచార్య (కడప) జట్టు పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసింది. జట్టులో నవీన్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి అజేయంగా 66 పరుగులు (5-ఫోర్లు, 4-సిక్స్‌లు) చేశాడు. ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) బౌలర్లు సుబ్బు, దాదు చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం ఎస్ఆర్ఐటీ జట్టు బ్యాటింగ్ చేసి 8.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో హమీద్ 43 (3-ఫోర్లు, 4-సిక్స్‌లు), సంతోష్ అజేయంగా 24 పరుగులు (2-ఫోర్లు, 1-సిక్స్) చేశారు. అన్నమాచార్య జట్టు బౌలర్ రోహిత్ రెండు వికెట్లు తీసుకున్నాడు. హమీద్ రాణించడంతో ఎస్ఆర్ఐటీ జట్టు 7 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది.

రామిరెడ్డి ఫార్మసీ జట్టుదే గెలుపు

మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ఎన్‌బీ డిగ్రీ కళాశాల (బద్వేలు) జట్టు 9.5 ఓవర్లలో 67 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులో సుమంత్ 16, జిలాన్ 15 పరుగులు చేశారు. పి.రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (కడప) బౌలర్లు లోకేశ్ 4, పవన్ 3, నిఖిల్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం పి.రామిరెడ్డి ఫార్మసీ జట్టు 6.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో అఖిల్‌రాజ్ అజేయంగా 21 పరుగులు (3-ఫోర్లు), లోకేశ్, ప్రేమ్‌సాయి చెరో 16 పరుగులు చేశారు. ఎస్ఆర్ఎన్‌బీ జట్టు బౌలర్లు ప్రశాంత్, శివతేజ చెరో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో పి.రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జట్టు 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

ఆడి గెలిచిన డీసీసీబీ ఉద్యోగులు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఆటల పోటీల్లో డీసీసీబీ ఉద్యోగులు సత్తా చాటారు. సహకార వారోత్సవాలల్లో భాగంగా గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో డిసెంబర్ నెలాఖరున నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లా సహకార ఉద్యోగులు పాల్గొన్నారు. పలు విభాగాల్లో మన జిల్లా యంత్రాంగం విజేతలుగా నిలిచారు. వంద మీటర్లు, 2 వందల మీటర్ల పురుషుల విభాగం పరుగు (రెండు విభాగాల్లోనూ) పందెంలో డీసీసీబీలో ఏజీఎంగా పనిచేసే పి.చంద్రశేఖర్ ప్రథమ స్థానం దక్కించుకున్నారు. నాలుగొందల మీటర్ల పురుషుల విభాగం పరుగు పందెంలో డీసీసీబీలో స్టాఫ్ అసిస్టెంట్‌గా పనిచేసే డి.ప్రేమ్‌కుమార్ ప్రథమ స్థానం సాధించారు. చెస్‌లో నందలూరు పీఏసీఎస్ లో కార్యదర్శిగా పనిచేసే జె.ప్రదీప్ ద్వితీయ స్థానంలో నిలిచారు. షటిల్ బ్యాడ్మింటన్ (వెటరన్ విభాగంలో) డీసీసీబీ ఓఎస్‌డీ బి.గురప్ప ప్రథమ స్థానం సంపాదించారు. ఇవి కాక 4×100 రిలే పరుగు పందెం, 4×400 రిలే పరుగు పందెంలోనూ ద్వితీయ స్థానాన్ని జిల్లా సహకార ఉద్యోగులు సంపాదించారు. నాలుగు ప్రథమ, నాలుగు ద్వితీయ స్థానాలు పొంది రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా శుక్రవారం డీసీసీబీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి విజేతలు అభినందించారు. కార్యక్రమంలో బాధ్య సీఈవో రాజామణి, బ్యాంకు ఓఎస్‌డీ గురప్ప, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో విజేతలైన ఉద్యోగులతో డీసీసీబీ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి, ఇన్‌ఛార్జి సీఈవో రాజామణి

GOVERNMENT MEDICAL COLLEGE, KADAPA
EMPLOYMENT NOTIFICATION
Applications are invited from the eligible candidates for recruitment of various Paramedical and Other posts under the control of DME, A.P., Vijayawada to work in IMH, Kadapa and CCC, GGH, Kadapa on Contract/Outsourcing basis in two Notifications. For further details visit on 03.01.2026 https://kadapa.ap.gov.in/
Sd/- Dr. T.Jamuna, M.D., Principal/Addl. DME, Kadapa.
Sd/- Collector & District Magistrate & DSC Chairman, Kadapa.

అండర్-14 బాలుర టాలెంట్ స్పాటింగ్ ఎంపికలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలోని క్రికెట్ నెట్స్‌లో ఈ నెల 6, 7 తేదీల్లో అండర్-14 బాలుర టాలెంట్ స్పాటింగ్ (ప్రతిభ గుర్తించడం) ఎంపికలు జరగనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డిప్రసాద్ తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించని క్రీడాకారులు మాత్రమే హాజరు కావాలన్నారు. 2011 సెప్టెంబర్ తర్వాత జన్మించిన వారు ఎంపికలకు అర్హులన్నారు. హాజరయ్యే క్రీడాకారులు తమతో పాటు ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్ (ఫారం-5), బర్త్ ప్లేస్ సర్టిఫికెట్‌తో పాటు ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో హాజరు కావాలన్నారు. ఒరిజినల్స్‌తో పాటు ఒక సెట్ జిరాక్స్ తీసుకు రావాలన్నారు. ఇందులో ఎంపికైన వారికి క్రికెట్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంపికలకు హాజరయ్యేవారు తెల్లటి దుస్తులతో పాటు వారి క్రికెట్ కిట్ బ్యాగులతో హాజరు కావాలన్నారు.

గండికోట ఉత్సవాలకు సన్నద్ధం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గండికోట కీర్తిని చాటి చెప్పేలా ఈ నెల 11వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆర్డీవో సాయిశ్రీ శుక్రవారం పరిశీలించారు. గండికోట ప్రాంగణం, వాహనాల పార్కింగ్, ఫుడ్‌కోర్ట్, స్టాల్స్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాలను చూశారు. ఉత్సవాలకు వచ్చే అతిథులు, పర్యాటకులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను వీలైనంత త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆర్డీవో వెంట డీఎస్పీ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

బీసీ రక్షణ చట్టం అమూల్యం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: బీసీల సంక్షేమం కోసం రక్షణ చట్టాన్ని తీసుకురావడాన్ని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్, జాతీయ బీసీ మహాసభ స్వాగతిస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డీఎం ఓబులేసు యాదవ్ అన్నారు. కడపలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నేతలు బీసీలకు రక్షణ చట్టం తీసుకువస్తామనే హామీ ఇచ్చిందని దాన్ని ఇప్పుడు అమలు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. జాతీయ బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు రమణ, రాయలసీమ కన్వీనర్ భాస్కర్, అంకన్న, మల్లేష్, జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న అతిథి అధ్యాపకులు

ట్రిపుల్ ఐటీలో అతిథి అధ్యాపకుల వినూత్న నిరసన

వేంపల్లె, న్యూస్‌టుడే: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో డిమాండ్ల సాధనకు శుక్రవారం అతిథి అధ్యాపకులు మోకాళ్లపై కూర్చొని నిరసనకు దిగారు. కాంట్రాక్ట్ టీచింగ్ ఫ్యాకల్టీ అసోషియేషన్ అధ్యక్షుడు నజీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో అతిథి అధ్యాపకులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ మేరకు వారంతా ఇక్కడి అకడమిక్ బ్లాక్-2 వద్ద మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తమ హోదా మార్చడంతో పాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. అసోషియేషన్ ప్రతినిధులు నారాయణ, మహేంద్రరెడ్డి, చంద్రశేఖర్, రాజేశ్వరి, గిరిజ పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

రెడ్డి అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రెడ్డి అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జనవరి 03న), రేపు (ఆదివారం, జనవరి 04న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించండి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: ప్రతి రైతు తనకున్న పొలంలో కొంతైనా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేసేలా క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వనరుల కేంద్రం కడప ఉపసంచాలకులు నాగరాజు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం గ్రామ వ్యవసాయ, ఉద్యాన, ప్రకృతి వ్యవసాయం, వెలుగు సిబ్బందికి (పీఎం, ఎన్ఎఫ్ఎస్ఎమ్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

వేంపల్లె: రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని కడప ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కృష్ణప్రియ అన్నారు. ముతుకూరులో ఏర్పాటు చేసిన రాగిపంట ప్రయోగక్షేత్రాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ముతుకూరులో ఉన్న రాగిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వీఏఏ శివ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వనరుల కేంద్రం కడప ఉప సంచాలకులు నాగరాజు

కస్తూర్బాల్లో 35 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కడప విద్య, న్యూస్‌టుడే: కస్తూర్బా విద్యాలయాల్లో (కేజీబీవీ) ఖాళీగా ఉన్న 35 పోస్టులలో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను పొరుగు సేవల (ఔట్‌సోర్సింగ్) ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా సమగ్రశిక్ష అదనపు పథక సమన్వయకర్త ప్రేమంతకుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులనీ ఆసక్తి కలిగిన వారి నుంచి ఈ నెల 3 నుంచి 11వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. టైప్ 3 కేజీబీవీలలో 3 ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, 7 కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, 7 ఏఎన్ఎం, 2 అకౌంటెంట్, 4 అటెండర్, 5 అసిస్టెంట్ కుక్, 1 డే వాచ్ ఉమెన్, 2 నైట్ వాచ్ ఉమెన్, 1 స్కావెంజర్, టైప్ 4 కేజీబీవీలలో 1 వార్డెన్, 2 పార్ట్ టైం టీచర్లు ఖాళీ పోస్టులు భర్తీచేయనున్నట్లు చెప్పారు. పూర్తి చేసిన దరఖాస్తులు అర్హతకు సంబంధించిన ఆధారాలతో కడప నగరంలోని జిల్లా సమగ్రశిక్ష కార్యాలయంలో అందజేయాలన్నారు.

ఇండియన్ బ్యాంక్ (इंडियन बैंक Indian Bank, इलाहाबाद ALLAHABAD)

రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప, హౌసింగ్ బోర్డు కాలనీ, మారుతీనగర్, కడప., ఆం.ప్ర.

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన " అపెండిక్స్-IV-A " (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, దిగువ వివరించబడిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప,(సెక్యూర్డ్ క్రెడిటర్)కు తనఖా పెట్టడం జరిగింది. సదరు ఆస్తులను ఇండియన్ బ్యాంక్,రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప,(సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. బ్యాంక్‌నకు చెల్లించ వలసిన మొత్తాన్ని వసూలు చేయడానికి దిగువ వివరించబడిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.21.01.2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

1. శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్, (ఋణగ్రహీత, పార్టనర్ & తనఖాదారు), తండ్రి : శ్రీ షేక్ అబ్దుల్ సత్తార్, చిరునామా 1 : డోర్ నెం.8/188-1, అల్మాస్‌పేట, కడప-516001. చిరునామా 2 : 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
2. శ్రీమతి షేక్ మల్లిక షహజ్ (సహ-ఋణగ్రహీత), భర్త : శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్, చిరునామా 1 : డోర్ నెం.8/188-1, అల్మాస్‌పేట, కడప-516001. చిరునామా 2 : 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
3. శ్రీమతి షేక్ రుబియాన్ (సహ-ఋణగ్రహీత), భర్త : మహమ్మద్ సిరాజుద్దీన్, చిరునామా : 39/650-16-3, పక్కిర్ పల్లి, కేశవ రెడ్డి కళాశాల పక్కన, చిన్న చౌక్, కడప, ఆం.ప్ర.-516001.
4. శ్రీమతి షేక్ నవైలా మహీన్, (ఋణగ్రహీత), తండ్రి: షేక్ మొహమ్మద్ నవీద్, చిరునామా : 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001.
5. మెస్సర్స్ MDH పవర్ గేర్స్ (ఋణగ్రహీత), చిరునామా: 8/164, అల్మాస్‌పేట, కడప-516001.
6. శ్రీమతి ఫిరోజా షాహీన్ (హామీదారు), భర్త : యస్.అబ్దుల్ సత్తార్, చిరునామా : 8/164, అల్మాస్‌పేట, కడప-516001.

బకాయి మొత్తం: తేది.29-12-2025 నాటికి: రూ.11,77,59,767.00/- (అక్షరాలా పదకొండు కోట్ల డెబ్భై ఏడు లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + మరియు తేది.30-12-2025 నుండి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తుల వివరములు : ఆస్తి-1 : కడప జిల్లా & కడప టౌన్, అల్మాస్‌పేట, గూడూరు గ్రామ పరిసరాలలో గల సర్వే నెం.351/1 లో సంగం ఫంక్షన్ హాల్ ఎదురుగా, డి.నెం.8/188-1 వద్ద 2468.4 చ.గ.లు విస్తీర్ణం గల స్థలములోని భవనము శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్ గారికి చెందినది.
స్థలము ఏరియా : ఎ.0.51 సెంట్లు లేదా 2468.4 చ.గ.లు
హద్దులు: ఎల్‌యస్ఆర్ మరియు డాక్యుమెంట్ ప్రకారం: తూర్పు: సాయిపేట రోడ్డుకు మార్గము, పడమర: హక్కుదారుల ఆస్తి, ఉత్తరం: యస్.సనాయుల్లా గారి స్థలము, దక్షిణం: హక్కుదారుల ఆస్తి.
హద్దులు: ఈవిఆర్ ప్రకారం: తూర్పు : సాయిపేట రోడ్డుకు మార్గము, పడమర : అబ్దుల్ సత్తార్ గారి స్థలము, ఉత్తరం : యస్.సనాయుల్లా గారి స్థలము, దక్షిణం : అబ్దుల్ సత్తార్ గారి స్థలము.

రిజర్వు ధర : రూ.11,79,00,000/- ధరావతు : రూ.1,17,90,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ.1,00,000/- ఆస్తి ఐడి నెం.: IDIB7424195689

పైన పేర్కొన్న ఆస్తులపై ముందస్తు రుణ భారాలు: లేవు

ఇ-వేలం తేది & సమయం: 21-01-2026 ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం గం.04.00

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నంబర్ 8291220220, ఇమెయిల్ ID : -support.BAANKNET@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్‌లకు కాల్ చెయ్యగలరు. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి support.BAANKNET@psballiance.com ని సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.8291220220 ని సంప్రదించండి. బిడ్డర్లు https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నపుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.

సంప్రదించండి: 1) అధీకృత అధికారి, శ్రీ మనీష్‌కుమార్, ఫోన్ నెం.94906 90276, బ్రాంచ్ మేనేజర్: శ్రీ టి.రామలింగయ్య, ఫోన్: 7901424694

తేది: 30.12.2025, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

అప్పు తీర్చాలని ఒత్తిడి తేవడంతోనే ఆత్మహత్య!

మహేంద్రనాయక్ (దాచిన చిత్రం)

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: అప్పు తీర్చాలని పోలీసులు ఫోన్‌లు చేసి ఒత్తిడి చేయడంతోనే తన భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడని సౌజన్య ఆరోపించారు. గత నెల 31వ తేదీ కడప రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలపై ఓ యువకుడి మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. అతను సీకే దిన్నె మండలం గుర్రంగుంపు తాండాకు చెందిన మహేంద్రనాయక్ (30)గా పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో తమకు న్యాయం చేయాలంటూ శుక్రవారం కడప డీఎస్పీ కార్యాలయం వద్ద అతని భార్య బంధువులతో కలిసి ఆందోళన చేశారు. వివరాల ప్రకారం.. మహేంద్రనాయక్‌కు ఆరేళ్ల కిందట సౌజన్య అనే మహిళతో వివాహం కాగా ఇద్దరు సంతానం. అతను ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ క్రమంలో కుటుంబ అవసరాలకు మూడు నెలల కిందట మహేంద్రనాయక్ ఓ వ్యక్తి వద్ద రూ.లక్ష అప్పుగా తీసుకున్నారు. రోజుల్లోనే ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడంతో సదరు వ్యక్తి సీకే దిన్నె ఠాణాలో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీస్ సిబ్బంది మహేంద్రనాయక్‌కు పలుమార్లు ఫోన్ చేసి డబ్బులు కట్టాలంటూ తీవ్రంగా ఒత్తిడి తీసుకొచ్చారని సౌజన్య ఆరోపించారు. దీంతో డిసెంబర్ 31వ తేదీ ఆటోలో వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదని.. మరుసటి రోజు గురువారం రైలు పట్టాలపై శవమై పడి ఉన్నాడని రైల్వే పోలీసులు తమకు సమాచారం ఇచ్చారని ఆమె తెలిపారు. తన భర్త మృతిపై అనుమానాలున్నాయని.. విచారించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై నంద్యాల డెమో రైలుకు ఎదురెళ్లడంతో రైలు ఢీకొనే అతను మృతి చెందారని లోకో పైలట్ తెలిపినట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలో నాగేంద్రనాయక్‌తో తన భార్య తరఫు బంధువులు గొడవపడుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పలు అంశాలపై విచారిస్తున్నామని సీఐ బాలమద్దిలేటి తెలిపారు.

విద్యార్థుల్లో సేవాగుణం అవసరం

లింగాల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉన్నప్పుడే గ్రామాలు అభివృద్ధి బాట పడతాయని పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర కళాశాల డీన్ డాక్టర్ ఎమ్.మాధవ అన్నారు. పెద్దకుడాలలో జాతీయ సేవాపథకంలో భాగంగా శుక్రవారం నాలుగో సంవత్సరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జనవరి 8వ తేదీ వరకు నిర్వహించే సేవా శిబిరం ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచి శ్రీదేవి, ఇంజినీరు నజ్మా, డాక్టర్ జయమ్మ, అధ్యాపకులు అరుణ పాల్గొన్నారు.

హామీల అమలులో నిర్లక్ష్యం తగదు

వేంపల్లె, న్యూస్‌టుడే: కూటమి పార్టీలు ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల్లో నిర్లక్ష్యం తగదని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చేందుకు సూపర్‌సిక్స్ హామీలే ప్రధానమన్నారు. ప్రజలు వారు చెప్పిన మాటలు నమ్మి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. వెంటనే హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

వైవీయూ బోటనీ స్కాలర్ శైలజరాణికి డాక్టరేట్

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయం బోటనీ స్కాలర్ శైలజరాణికి వైవీయూ డాక్టరేట్ ప్రకటించింది. ఆ శాఖ ప్రొఫెసర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో నల్లమల్ల అడవిలోని అలంకార మొక్కలు అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి ఆమె సమర్పించారు. వీసీ మార్గదర్శకాలతో నియమితులైన పరీక్షలకు బోర్డు, వైవా వోస్ కమిటీ సిఫార్సుల ఆధారంగా పరిశోధకురాలు శైలజరాణికి డాక్టరేట్ అర్హత ఉన్నట్లు ప్రకటించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆7382114647.

TO LET

COMMERCIAL

సిద్ధవటం కోర్టు సమీపమున మెయిన్ రోడ్డులో ఉషా గార్డెన్, ఫంక్షన్ హాలు, రూములు బాడుగకు గానీ లీజుకు ఇవ్వబడును. Cell : 9949741939.

JOBS

Mr. Korra's English & English PDTR Branch Wanted Tele Callers, Office Incharge, English Teachers. ✆ 7995492034, 9014078404.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీ: 18-20k ✆ 89776 39662, 89776 39663

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

పేదల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వానికి ప్రధానం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వానికి ప్రధానమని కడప ఎమ్మెల్యే మాధవి అన్నారు. నగరంలోని రామాంజనేయపురం, ఫకీర్‌పల్లె, గౌస్‌నగర్ తదితర ప్రాంతాల్లోని చౌక దుకాణాల్లో గోధుమ పిండిని కార్డుదారులకు శుక్రవారం ఆమె పంపిణీ చేశారు. పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ సుబ్బరాయుడు, నగర అధ్యక్షుడు మన్సూర్‌అలీఖాన్, ప్రణవతి పాల్గొన్నారు.

← గోధుమ పిండి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారులు, సిబ్బంది

పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా మలేరియా అధికారిణి మనోరమ అన్నారు. సీకేదిన్నెలో శుక్రవారం దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి రాఘవేంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదం పైనే ప్రయాణం

ఆటోలో పరిమితికి మించి ప్రయాణించకూడదని, పోలీసులు, రవాణా శాఖ అధికారులు పదే పదే హెచ్చరిస్తున్నా.. కొందరు పట్టించుకోవడం లేదు. ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తూనే ఉన్నారు. కమలాపురం మండలం చిన్నచెప్పలి నుంచి లేటపల్లె, పొడదుర్తి, ఎర్రబల్లెలకు వెళ్లే ప్రయాణికులు, విద్యార్థులకు బస్సు సౌకర్యం లేదు. ఇదే అదనుగా కొందరు చోదకులు ఆటో టాప్‌లపై, ఇరువైపులా ఉండే కడ్డీలపై ప్రయాణికులను కూర్చుండబెట్టి తీసుకెళ్తున్నారు. ఆ మార్గంలో రోడ్లు కూడా గుంతలయంగా మారాయి. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాపాయం తప్పదు. **- న్యూస్‌టుడే, కమలాపురం**

అర్హులందరికీ పట్టాదారు పాసు పుస్తకాలు

కడప డివిజన్‌లో ఒక్క రోజే 397 మంది రైతులకు అందజేత

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్, పక్కన ఇన్‌ఛార్జి జేసీ విశ్వేశ్వరనాయుడు, రాజంపేట సబ్ కలెక్టర్ భావన

కడప డివిజన్‌లోని 397 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశామని కలెక్టర్ శ్రీధర్ అన్నారు. కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి జేసీ విశ్వేశ్వరనాయుడు, రాజంపేట సబ్ కలెక్టర్ భావనలతో ఆయన సమావేశం నిర్వహించారు. కమలాపురం మండలం లేటపల్లెలో ఆర్డీవో జాన్ ఇర్విన్‌తో కలిసి ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. పులివెందుల మండలం రాగిమానిపల్లెలో జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలను తహసీల్దారు నజీర్ అహమ్మద్‌తో కలిసి పంపిణీ చేశారు. లింగాల, వేముల, వేంపల్లె, చెన్నూరు, వల్లూరు:, లింగాల మండలాల్లో ఆర్డీవో జాన్ ఇర్విన్, ఆయా తహసీల్దార్లు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

ఆర్డీవో జాన్ ఇర్విన్‌తో కలిసి రైతుకు పాసుపుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

నిఘా నేత్రాల ఏర్పాటుకు రూ.లక్ష విరాళం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: నగర ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా ఏర్పాటు చేయనున్న నిఘా నేత్రాల కొనుగోలుకు భారత రత్న మహిళా మండలి అధ్యక్షురాలు మూలే సరస్వతి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు శుక్రవారం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డికి నగదు చెక్కును ఆమె అందజేశారు. దాతలు విరివిగా విరాళాలు అందిస్తే.. రక్షణ వలయంలో కడప నగరం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డికి చెక్కు అందిస్తున్న సరస్వతి

పోలీసుల అదుపులో అనుమానితుడు

పులివెందుల, న్యూస్‌టుడే: మాజీ మంత్రి వివేకా హత్యకేసులో నిందితుడైన సునీల్‌యాదవ్ భార్య ధనలక్ష్మిని గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించిన కేసును పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ డీఎస్పీ మురళీనాయక్ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు, ఎస్ఐ ఈ కేసును క్షుణ్నంగా పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో ఓ ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. ఘటన జరిగిన ప్రాంతంలో ఉన్న సీసీ ఫుటేజీ ఆధారంగా బ్రాహ్మణపల్లెకు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

జూదరుల అరెస్టు.. రూ.92,950 నగదు స్వాధీనం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప చిన్నచౌక్ ఠాణా పరిధిలో జూదమాడుతున్న వారిపై పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 92,950 నగదు స్వాధీనపరచుకున్నట్లు సీఐ ఓబులేసు తెలిపారు. అరెస్టైన వారిని శుక్రవారం సీఐ ఠాణాలో మీడియా ఎదుట హాజరు పరిచారు. చిన్నచౌక్ ఠాణా పరిధిలోని నానాపల్లిలో జూదమాడుతున్నట్లు సమాచారం రావడంతో సీఐ తమ సిబ్బందితో వెళ్లి వారిపై దాడులు చేశారు. వారి నుంచి రూ. 92,950 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సైలు రాజరాజేశ్వరరెడ్డి, రవికుమార్‌లు ఉన్నారు.

ఇరు వర్గాలపై కేసు నమోదు

లింగాల, న్యూస్‌టుడే: పార్నపల్లెలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం రాత్రి గ్రామ కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు విషయమై ఇరు వర్గాల నాయకులు ఘర్షణ పడ్డారు. ఈ విషయమై పరస్పర ఫిర్యాదులతో ఇరు వర్గాలకు చెందిన 11 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేషయ్య తెలిపారు.

లక్ష్యాన్ని సాధించేందుకు శ్రమించాలి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని సాధించేందుకు శ్రమించినప్పుడే ఉన్నత స్థానానికి చేరుకుంటారని ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రావు అన్నారు. పెండ్లిమర్రి ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కష్టపడి చదివి కళాశాలకు.. తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. కళాశాల ఉప ప్రిన్సిపల్ చెంద్రాయుడు, చెర్లోపల్లె సర్పంచి ఎస్వీ గంగిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాధవి ఔదార్యం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప శంకరాపురానికి చెందిన తెదేపా కార్యకర్త ప్రసాద్‌రెడ్డికి కడప ఎమ్మెల్యే మాధవి ద్విచక్ర వాహనాన్ని ఇప్పించి ఉదారతను చాటుకున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన వాహనాన్ని దుండగులు కాల్చి వేశారు. అప్పట్లో తెదేపా నేతలు శ్రీనివాసరెడ్డి, మాధవి దంపతులు పరామర్శించి కొత్త వాహనాన్ని ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం తమ సొంత నిధులతో వాహనాన్ని కొనుగోలు చేసి అప్పగించారు.

విద్యారంగ సంక్షేమమే ఎస్టీయూ ధ్యేయం

వేంపల్లె, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ, విద్యార్థి సంయుక్త విద్యా రంగ సంక్షేమమే రాష్ట్రోపాధ్యాయ సంఘం లక్ష్యమని దాన్నే పరమావధిగా తీసుకుని ముందుకెళ్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వరరెడ్డి అన్నారు. వేంపల్లెలోని జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందించారు.

రహదారి భద్రతే ప్రమాదాల నివారణకు సోపానం

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రయాణం చేసే సమయంలో తీసుకునే జాగ్రత్తలతో ప్రమాద రహిత సమాజంగా తీర్చి దిద్దవచ్చునని పులివెందుల డీఎస్పీ మురళీనాయక్, ఎంవీఐ బి. వి. ప్రసాద్‌లు తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలకు సంబంధించిన శుక్రవారం గోడపత్రాలను పులివెందుల డీఎస్పీ కార్యాలయంలో విడుదల చేశారు.

గోడపత్రాలు విడుదల చేస్తున్న డీఎస్పీ మురళీనాయక్, ఎంవీఐ ప్రసాద్

కడప నేరవార్తలు: శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడిపితే రూ. వెయ్యి జరిమానా విధిస్తామని కడప ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి తెలిపారు.

శుద్ధి నీటి కేంద్రం ప్రారంభం

కమలాపురం, న్యూస్‌టుడే: స్థానిక బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలకు శుద్ధి నీటి కేంద్రాన్ని దాదిరెడ్డిపల్లెకు చెందిన ఓబులాపురం జనార్దన్‌రెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుటుంబ సభ్యులు రూ.5 లక్షలు వెచ్చించి శుద్ధి నీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం దాతతో కలిసి హెచ్ఎం ఖాజా పర్వీన్ ప్రారంభించారు.

పక్కాగా పదో తరగతి కార్యాచరణ ప్రణాళిక

కడప విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న కార్యాచరణ ప్రణాళికను అన్ని కేజీబీవీ లలో పక్కాగా అమలుచేయాలని జిల్లా సమగ్రశిక్ష అదనపు పథక సమన్వయకర్త (ఏపీసీ) ప్రేమంతకుమార్ అన్నారు. కడప నగరంలో శుక్రవారం జిల్లాలోని కేజీబీవీ ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఉత్తమ కేజీబీవీ ఉపాధ్యాయులకు శనివారం సావిత్రిబాయి పులే అవార్డ్స్ ఇవ్వనున్నామన్నారు.

ఆలయాల ఈవో బాధ్యతల స్వీకరణ

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లె వృషభాచలేశ్వర గ్రూపు దేవస్థానాల ఈవోగా కె. సుభాష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గండి వీరాంజనేయస్వామి దేవస్థానంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై వేంపల్లె దేవస్థానానికి ఈవోగా వచ్చారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పీవీ రమణను కలిసి పలు విషయాలపై చర్చించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me.
బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్ కాలనీ, కడప

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: కడప-2 (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడతారు)**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) **పి.రామగంగిరెడ్డి**, తండ్రి పి.గంగిరెడ్డి, డి.నెం.80/24, రూకవారిపల్లి, కడప
2) **పి.గంగాదేవి** భర్త పి.రామగంగిరెడ్డి,డి.నెం.80/24, రూకవారిపల్లి, కడప
3) **కె.శివక్రిష్ణ**, తండ్రి కె.నారాయణ డి.నెం.37/1064, 1వ అంతస్తు, నెహ్రూనగర్, కడప
4) **పి.క్రిష్ణ చైతన్యరెడ్డి**, తండ్రి పి.గంగిరెడ్డి, డి..నెం.1/13, రూకవారిపల్లి, కడప

ఎన్‌పిఏ తేది: **31.03.2020** డిమాండ్ నోటీసు తేది: **18.12.2025**
ఋణ మొత్తం రూ.12,00,000 (పన్నెండులక్షల రూపాయలు మాత్రమే)
రుణఅగ్రిమెంట్ నెం. **CUDP4TF1812300004;**
బకాయి అమౌంట్: **రూ.49,27,131/-** (నలభైతొమ్మిది లక్షల ఇరవై ఏడు వేల ఒక వంద ముప్పై ఒక్కొ రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు
పి.రామగంగిరెడ్డి & పి.క్రిష్ణచైతన్య రెడ్డి పేరున పత్రంనెం.33/2019లో వున్న ఆస్తి వివరములు:- కడప జిల్లా,కడప అర్బన్ సబ్ జిల్లా, కడప మున్సిపల్ ఏరియా, కడప టౌన్, సాయిపేట వీధి, డి.నెం.8/1365 సమీపంలోని గూడూరు గ్రామలెక్కదాఖలా, సర్వేనెం.386/1ఎలో ఎ.19.63సెంట్లలో ఎ.0.07 సెంట్లు లేదా 338.8 చ.గ. హద్దులు:తూర్పు: ఇతరుల ఇల్లు, పడమర: శ్మశానవాటిక కాంపౌండ్ గోడ, ఉత్తర: రోడ్డు, దక్షిణం: సర్వేనెం.386/1ఎలోని భూమి.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీన పరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13)ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి,
తేది: 02.01.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్